ఈనాడు
అల్లూరి సీతారామరాజు

బుధవారం 11 ఫిబ్రవరి 2026

కన్నీళ్లకే కన్నీరొచ్చే కష్టం నీది చిన్నా!

పన్నెండేళ్ల ప్రాయమంటే..
ఇంట్లో అమ్మానాన్నలతో..
బడిలో స్నేహితులతో..
చేతిలో పుస్తకాలతో..
ఆడిపాడాల్సిన అందమైన బాల్యం
ఓ మధుర జ్ఞాపకం.
కానీ...
మమత కరవై.. బతుకు బరువై..
ఈరోజు ఎలా గడవాలో..
రేపు ఎలా గడపాలో తెలియక..
పట్టెడన్నం దొరక్క..
పట్టించుకునే మనిషి లేక..
కన్నీటికే కన్నీరు ఉప్పొంగేలా..
కష్టానికే కష్టమనిపించే
ఓ చిన్నారి గాథ ఇది.

అభిరామ్

చింతపల్లి, న్యూస్‌టుడే

జి.మాడుగుల మండలం గెమ్మెలి గ్రామానికి చెందిన వన్ను అభిరామ్ వయసు 12 సంవత్సరాలు. తండ్రి మద్యానికి బానిసై కొడుకును పట్టించుకోవడం మానేశాడు. తల్లి కూడా కుటుంబాన్ని వదిలేసి ఎటో వెళ్లిపోయింది. దీంతో నానమ్మే ఆ బాలుడిని చేరదీసి రెక్కల కష్టంపై పెంచుతూ వచ్చింది. వృద్ధాప్యం, అనారోగ్యంతో మంచానపడిన ఆమె సోమవారం మరణించింది. ఇంతవరకూ కంటికి రెప్పలా చూసిన నానమ్మ చనిపోవడం ఆ చిన్నారిని తీవ్ర వేదనకు గురిచేసింది. బాధ పంచుకునే తోడు లేక.. కష్టం చెప్పుకొనే దిక్కులేని పరిస్థితిలో విధి మరింత కర్కశంగా మారింది. మంగళవారం ఆ చిన్నారిని విషసర్పం కాటేసింది. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని చుట్టపక్కలవారు గమనించి 108కు సమాచారం ఇవ్వడంతో నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చేర్పించిన మేనమామ పేదరికం కారణంగా అతడి సంరక్షణ బాధ్యత చూడలేనని చెబుతున్నాడు. అత్యంత దయనీయంగా నర్సీపట్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ పన్నెండేళ్ల బాలుడు తనకు ఎదురైన వరుస కష్టాలను కన్నీళ్లతో చెబుతుంటే.. వింటున్న ప్రతి నయనం చెమ్మగిల్లింది. ఈ బాలుడి పరిస్థితి చూసి తాజంగి ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి సంతోష్‌కుమార్‌బాబు హృదయం ద్రవించింది. వైద్యం అందించడంతోపాటు అతని బాగోగులు చూసేందుకు ఆయన ముందుకు వచ్చారు. కనీసం బాలుడు కోలుకునే వరకైనా నా అన్నవాళ్లెవరూ వెంట ఉండే పరిస్థితి కనిపించలేదు. ఎంపీహెచ్ఈఓ అప్పలస్వామి ప్రస్తుతం ఆసుపత్రిలో ఉండి బాలుడి బాగోగులు చూస్తున్నారు. ప్రస్తుతం ఆరో తరగతి చదువుతున్న అభిరామ్ తనకు చదువుకోవాలని ఉందని.. ఎవరైనా చదివిస్తే పాఠశాలకు వెళ్తానని చెపుతున్నాడు. దాతలెవరైనా ముందుకు వచ్చి సాయం అందిస్తే ఆ చిన్నారికి మరో జీవితాన్ని ఇచ్చినట్టు ఉంటుందని... తనవంతు సాయం కొంత ప్రయత్నం చేస్తానని తాజంగి వైద్యాధికారి సంతోష్‌కుమార్‌బాబు తెలిపారు. పేగుబంధంతోపాటు విధి సైతం చిన్నచూపు చూసిన ఈ బాలుడిని ఆదుకోవాల్సింది మానవత్వమే.

అనకాపల్లి జేసీగా శౌర్యమాన్ పటేల్

అనకాపల్లి, న్యూస్‌టుడే: జిల్లా సంయుక్త కలెక్టర్‌గా 2022 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి శౌర్యమాన్ పటేల్‌ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం అమరావతిలో ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 2021 సివిల్ సర్వీస్ పరీక్షల్లో 281వ ర్యాంకు సాధించారు. ఐఐటీ కాన్పూర్‌లో విద్యాభ్యాసం చేశారు. పాడేరు సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. గతంలో జేసీగా నియమించిన మల్లవరపు సూర్యతేజ వ్యక్తిగత కారణాలతో విధుల్లో చేరలేదు. ఈ కారణంగా ఆయనను ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్‌గానే ప్రభుత్వం యథావిధిగా కొనసాగించనుంది.

బస్సులు రావు.. బాధలు తీరవు!

- మహిళలకు అక్కరకు రాని స్త్రీశక్తి
- గ్రామాలకు ప్రయాణం కాలినడకనే..

● చింతపల్లి మండలం ఎర్రబొమ్మలు, కొండవంచులు, తమ్మంగుల, కొత్తపాలెం, మామిడిపల్లి మీదుగా కొత్తపాలెం, పర్యాటక ప్రాంతాలైన లంబసింగి, తాజంగి గ్రామాలకు ఆర్టీసీ సర్వీసులు తిరగడం లేదు. అన్ని గ్రామాలకు తారురోడ్లు ఉన్నా బస్సులు తిరగడం లేదు. కొన్నేళ్ల క్రితం కొండవంచుల, తాజంగి గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిచేవి. కొన్నేళ్ల నుంచి ఈ మార్గాల్లో సర్వీసులు నిలిచిపోయాయి. ఈ గ్రామాల ప్రజలు ఏళ్ల తరబడి బస్సుల కోసం ఎదురు చూస్తున్నారు. ఆర్టీసీ సౌకర్యం లేక ప్రైవేటు వాహనాలనే ఆశ్రయించాల్సి వస్తోంది.

● అనంతగిరి మండలం డముకు - నిమ్మలపాడు వరకు గతంలో ఆర్టీసీ బస్సు నడిచేది. దాదాపు 12 గ్రామాల ప్రజలకు ఇది ఎంతో ఉపయోగపడేది. దీనిని రద్దు చేశాక ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇప్పుడు ములియగుడా - బొర్రా వరకు రోడ్డు సక్రమంగా ఉన్నా బస్సు సౌకర్యం లేకపోవడంతో 10 గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

ఈనాడు డిజిటల్, పాడేరు – న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు, చింతపల్లి గ్రామీణం

రహదారులు ఉన్నా రవాణా లేదు.. మన్యంలో కోట్ల రూపాయల ఖర్చుతో రహదారులు నిర్మించినా రవాణా సేవలు విస్తరించకపోవడంతో ప్రజలకు రవాణా కష్టాలు తప్పటం లేదు. పాడేరు ఐటీడీఏ పరిధిలో వున్న 11 మండలాల్లోని మారుమూల గ్రామాలకు పీఎంజీఎస్‌వై, పీఎం జన్‌మన్, గిరిజన సంక్షేమశాఖ కేటాయించిన పథకాల నుంచి గ్రామాలకు రహదారులు నిర్మించారు. పదేళ్ల వ్యవధిలో 600 గ్రామాలకు రోడ్డు సదుపాయం సమకూరింది. అయినా రవాణా సేవలు మాత్రం మెరుగుపడలేదు.

★ ముంచంగిపుట్టు మండలంలో గుమ్మశిగంపుట్టు నుంచి బరడ, లక్ష్మీపురం, బుంగాపుట్టు పంచాయతీలను కలుపుతూ ఒడిశా రాష్ట్ర సరిహద్దు వరకు రూ.కోట్ల ఖర్చుతో తారురోడ్డు నిర్మించారు. మరో రూ. 20 కోట్లు ఖర్చు చేసి వంతెనలు నిర్మించారు. రోడ్డు సదుపాయం సమకూరినా బస్సు సదుపాయం లేక 60 గ్రామాల గిరిజనులు రవాణా కష్టాలు పడుతున్నారు. స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినా గిరిజన మహిళలకు ఆ పథకం వినియోగపడటం లేదు.

కాలినడకన ప్రయాణం సాగిస్తున్న గిరిజన మహిళలు

మినీ బస్సుల ఊసే లేదు.. గతంలో గిరిజన ఉపప్రణాళిక నిధులతో కొనుగోలు చేసిన బస్సులను ఆర్టీసీ ఆధ్వర్యంలో చింతపల్లి, ముంచంగిపుట్టు, అరకు ప్రాంతాలకు నడిపేవారు. మినీ బస్సులను ఏర్పాటు చేయకపోవటం వల్ల రహదారులున్న గ్రామాలకూ రవాణా సేవలు సమకూరలేదు. గతంలో ట్రైకార్ రుణాలతో నిరుద్యోగ యువత ఆటోలు, జీపులు కొని రవాణా వినియోగించేవారు. మూడేళ్లుగా ఈ రుణాలు ఇవ్వడంలేదు.

పునరుద్ధరిస్తే ప్రయోజనం.. కొన్నేళ్ల కిందట అనకాపల్లి ఆర్టీసీ డిపో నుంచి రూడకోట వరకు, పాడేరు నుంచి కొరవంగి వరకు, పాడేరు నుంచి సుజనకోట వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులు నడిపేవారు. రహదారులు ఛిద్రమవ్వడంతో రద్దు చేశారు. రహదారులు అభివృద్ధి చేసినందున ఆ సర్వీసులను పునరుద్ధరిస్తే కొంత మేరకు ప్రజల రవాణా కష్టాలు తీరుతాయి. పెదబయలు మండలంలోని సీకరి, కొరవంగి, గోమంగి మీదుగా జి.మాడుగుల ప్రాంతాలకు బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తే సంస్థ ఆదాయంతో పాటు మరో 80 గ్రామాలకు రవాణా సేవలు అందుతాయి. ముంచంగిపుట్టు మండలంలో 120 గ్రామాలకు రోడ్డు సదుపాయం సమకూరింది. ఆయా గ్రామాలను కలుపుతూ రవాణా సౌకర్యం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.

ఆర్థిక నేరం కన్నుగప్పే యత్నంపై సీబీఐ నిఘా

విద్యాసంస్థ నిర్వాహకుడు, ఛార్టెడ్ అకౌంటెంట్ అరెస్ట్

ఈనాడు డిజిటల్ – అనకాపల్లి: ఆదాయపు పన్ను శాఖలో ఐఆర్ఎస్ హోదా కలిగిన ఓ ఉన్నతాధికారికి లంచం ఇవ్వజూపే ప్రయత్నంలో అనకాపల్లి జిల్లా నర్సీపట్నానికి చెందిన ఓ విద్యాసంస్థల నిర్వాహకుడు, ఆయన ఆర్థిక వ్యవహారాలు చూసే ఛార్టెడ్ అకౌంటెంట్ సీబీఐ అధికారుల వలకు చిక్కారు. సీబీఐ కాల్‌రికార్డులపై కన్నేసి.. వీరిని పట్టుకోవడం గమనార్హం. నర్సీపట్నానికి చెందిన ప్రముఖ విద్యాసంస్థల నిర్వాహకుడు నేరెళ్ల వెంకట రాజేష్, ఛార్టెడ్ అకౌంటెంట్ శరత్‌కుమార్‌ను ఈనెల ఐదోతేదీ రాత్రి సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ఈ విషయం ఆలస్యంగా మంగళవారం వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. విద్యాసంస్థకు చెందిన ట్రస్టు ఖాతా నుంచి రాజేష్ కొద్దిరోజుల క్రితం రూ. 2 కోట్ల వరకు తన వ్యక్తిగత ఖాతాకు బదిలీ చేసుకున్నారు. ఐటీ రిటర్నులు సమర్పించినప్పుడు ఈ లావాదేవీలకు సంబంధించిన లోపాలు గమనించిన ఆదాయపు పన్నుశాఖ అధికారులు ఛార్టెడ్ అకౌంటెంట్‌కు అభ్యంతరాలను తెలియజేశారు. ఈ వ్యవహారం నుంచి బయటపడేందుకు ఆదాయ పన్ను అధికారులకు లంచం ఇవ్వాలని, రూ. 20 లక్షల వరకు అడుగుతున్నారంటూ రాజేష్ దృష్టికి శరత్‌కుమార్ తీసుకెళ్లారు. దాదాపు రూ. 14 లక్షలు వరకు ఇచ్చేందుకు రాజేష్ సుముఖత వ్యక్తం చేయడంతో డబ్బులు పట్టుకువెళ్లేందుకు నర్సీపట్నం రమ్మని ఆ శాఖలోని ఉద్యోగులకు శరత్‌కుమార్ సూచించారు. ఈ వ్యవహారమంతా కాల్ రికార్డ్ ద్వారా నిఘా వేసిన సీబీఐ అధికారులు ఈనెల ఐదున ఆకస్మికంగా దాడి చేశారు. దాదాపు ఐదారు గంటలపాటు రికార్డులు తనిఖీ చేసి వీరిద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

వయసు తక్కువ దూకుడు ఎక్కువ!

వారంతా మైనర్లు. చేతిలో వాహనం ఉంటే దూసుకెళ్తున్నారు. తల్లిదండ్రులు వారిస్తున్నా. పెడచెవిన పెడుతున్నారు. పరిమితికి మించిన వేగంతో ప్రయాణిస్తూ ప్రమాదాలను కోరి ఆహ్వానిస్తున్నారు. వెళ్లాల్సిన బైకుపై ముగ్గురు ప్రయాణిస్తూ గాలిలో తేలిపోతున్నారు. సాయంత్రం పాఠశాలలు, కళాశాలలు వదిలే సమయంలో విద్యార్థినుల చుట్టూ చక్కర్లు కొట్టేందుకు బైక్‌లపై వస్తున్నారు. పద్దెనిమిదేళ్లలోపు పిల్లలకు మోటారు వాహన చట్టం, రహదారి భద్రతా నిబంధనలపై కనీస అవగాహన ఉండదు. వారికి డ్రైవింగ్ లైసెన్సు మంజూరు కాదు. మైనర్లు వాహనాలు నడపకూడదని పోలీసులు ఎంతగా ప్రచారం చేస్తున్నా ఫలితం ఉండటం లేదు. శిరస్త్రాణం ధరించకుండా రివ్వున దూసుకెళ్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. నర్సీపట్నంలో ఇటీవల కాలంలో ఇటువంటి ఘటనలు పెరుగుతుండటంతో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు.

లైసెన్స్ లేకుండా బైకు నడుపుతుండటంపై చలానా రాస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

కానిస్టేబుల్ నుంచి డీఎస్పీ వరకు అందరూ రోజూ సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల వరకు ముఖ్య కూడళ్లలో నిఘా పెడుతున్నారు. నిబంధనలను ఉల్లంఘించే వారిని ఫొటోలు తీసి ఇ-చలానాలు పంపుతున్నారు. కొందరిని ఆపి యాప్‌లో చెక్ చేసి పెండింగ్ చలానాలు ఉంటే అక్కడికక్కడే వసూలు చేస్తున్నారు. 18 ఏళ్లు వయసు నిండిన యువకులు లైసెన్సు లేకుండా పట్టుబడితే ఎల్ఎల్ఆర్‌కు దరఖాస్తు చేసి, స్లాట్ బుకింగ్ రసీదు చూపిన తరవాతే వాహనాన్ని అప్పగిస్తున్నారు. మైనర్లు పట్టుబడితే వాహనాన్ని స్టేషన్‌కు తరలించి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నారు.

– న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

★ నర్సీపట్నంలో ఇటీవల ఒక్కరోజులోనే 195 వాహనాలకు చలానాలు రాసి రూ. 58,560 జరిమానా విధించారు. 159 ఈ-చలానాలకు సంబంధించి రూ. 34,401 వసూలు చేశారు.
★ నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని పది స్టేషన్ల పరిధిలో 1,293 కేసులు నమోదు చేసి రూ. 3,61,885 జరిమానా విధించారు. 928 ఈ-చలాన్ల ద్వారా రూ. 1,93,496 వసూలు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ★ మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. వాహనం నడిపే వారితోపాటు వెనుక కూర్చున్నవారూ శిరస్త్రాణం ధరించాలని, రహదారి భద్రతా నిబంధనలు విధిగా పాటించాల్సిందేనని స్పష్టం చేశారు.

తగ్గని చలి.. వీడని మంచు

మన్యంలో చలి తీవ్రత మళ్లీ పెరిగింది. పొగమంచు దట్టంగా పడుతోంది. ఉదయం పది గంటల వరకు మంచు తెరలు తొలగడం లేదు. వాహన చోదకులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. కిలగాడ, కరిముఖిపుట్టు, జోలాపుట్టు, సుజనకోట ప్రాంతాల్లో మంగళవారం దారి కనిపించనంతగా పొగమంచు కమ్మేసింది. మత్స్యగెడ్డ పరివాహకంలో ఉన్న జోలాపుట్టు, పనసపుట్టు, సుజనకోట, దారెల, పెదగుడ ప్రాంతాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. పాడేరు సమీపంలోని వంజంగి మేఘాల కొండ సందర్శనకు వచ్చిన పర్యాటకులు మంచు అందాలను ఆస్వాదించారు. – న్యూస్‌టుడే, పాడేరు, ముంచంగిపుట్టు

పసుపు సాగు.. లాభాలు బాగు!

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

మన్యంలో పసుపు పంటను ప్రకృతి సిద్ధంగా పండిస్తారు. ఇక్కడ పండించే పంట నాణ్యత, ఛాయ అధికంగా ఉండడంతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. ఇక్కడి ఉత్పత్తి దేశ, విదేశాలకు ఎగుమతి అవుతుంది. వారపు సంతలే కేంద్రాలుగా పసుపు క్రయవిక్రయాలు సాగుతాయి. ప్రస్తుత సీజన్ ఆరంభమవుతున్న తొలి దశలోనే ధర రైతుకు ఆశాజనకంగా ఉండడంతో ఈసారి మంచి లాభాలు వస్తాయని రైతులు ఆశతో ఉన్నారు.

మన్యంలో కాఫీ, మిరియాల వంటి వాణిజ్య పంటల తరవాత పసుపు పండించేందుకు రైతులు మొగ్గు చూపుతారు. సాగులో ఎలాంటి ఎరువులూ వినియోగించారు. అందుకే మన్యంలో పంటకు అంతర్జాతీయంగా డిమాండ్ ఎక్కువ. వారపు సంతల్లో పసుపు కొమ్ములు కొనుగోలు చేసి కర్ణాటక, కేరళ రాష్ట్రాల మార్కెట్లకు తరలిస్తారు. అక్కడ నుంచి ఆస్ట్రేలియా, బెల్జియం, మలేసియా వంటి దేశాలకు ఎగుమతి చేస్తారు. 2023-24, 2024-25 సంవత్సరాల్లో అత్యధికంగా కేజీ ధర రూ. 60 నుంచి రూ. 70 వరకూ పలికింది. సీజన్ ముగింపులో రూ. 90 వరకూ చేరింది. ప్రస్తుత సీజన్ ఆరంభంలోనే కేజీ ధర రూ. 130 నుంచి రూ. 135 వరకూ పలుకుతుండటంతో రైతుల్లో సంతోషం నెలకొంది. రానున్న రోజుల్లో మరింత పెరగొచ్చని ఆశిస్తున్నారు.

పసుపు కొమ్ములను శుద్ధి చేస్తున్న గిరి రైతులు

■ జిల్లాలో పసుపు సాగు : 20 వేల హెక్టార్లు
■ రైతులు : 30 వేల మంది
■ మార్కెట్ : రూ. 100 కోట్లు సుమారు

సీజన్ ఆరంభం లోనే కేజీ రూ.135

అందని రాయితీలు ... పాడేరు ఐటీడీఏ ఉద్యాన విభాగం ఆధ్వర్యంలో గతంలో పసుపు శుద్ధి చేసే యంత్రాలు రాయితీపై రైతులకు అందించేవారు. విత్తనాలు, వ్యవసాయ సామగ్రి సైతం రాయితీపై అందించారు. వైకాపా హయాంలో రైతుకు తగు ప్రోత్సాహం లభించలేదు. అప్పట్లో అందించిన యంత్రాలు సైతం మరమ్మతులకు చేరి మూలన పడ్డాయి. ఐటీడీఏ తమకు శుద్ధి చేసే యంత్రాలు రాయితీపై అందిస్తే మరింత ఉత్సాహంగా సాగు చేస్తామని రైతులు చెబుతున్నారు.

రీసర్వే అమలుకు పటిష్ఠ ప్రణాళిక

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: భూవివాదాల పరిష్కారం, శాశ్వత భూహక్కుల పునరుద్ధరణ నిమిత్తం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీసర్వే 2.0ను పక్కాగా నిర్వహించేందుకు రెవెన్యూ అధికారులు మండలాల వారీగా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ సూచించారు. రీసర్వే అమలు, విధివిధానాలపై కలెక్టరేట్ నుంచి మంగళవారం అల్లూరి, పోలవరం జిల్లాల రెవెన్యూ అధికారులతో వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. రీసర్వేలో దొర్లిన తప్పులను సవరించేందుకు, కచ్చితమైన హద్దులు నిర్ణయించేందుకు రీసర్వే 2.0 చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించే ఈ సర్వేపై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. అధికారులు, మండల, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు కీలకంగా వ్యవహరించాలన్నారు. మ్యుటేషన్లు చేసే సమయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు, డిజిటల్ అసిస్టెంట్లు ద్వంద్వ వైఖరితో వ్యవహరించవద్దని స్పష్టం చేశారు. భూదస్త్రాల మార్పు సమయంలో పారదర్శకంగా, జవాబుదారీతనంగా ఉండాలని సూచించారు. రెవెన్యూ అధికారుల లాగిన్‌కు వచ్చే భూసంబంధ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలన తరవాతే పరిష్కరించాలన్నారు. ప్రతి వారం గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. ఈకేవైసీ పూర్తి చేయడంలో సాంకేతిక సమస్యలను అధిగమించాలన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి ఎదురవుతున్న అడ్డంకులను తొలగించాలన్నారు. ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ శ్రీపూజ, ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

అనుబంధ ఉత్పత్తులతో ఔరా!

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యంలో ఇప్పటివరకూ కేవలం పండ్ల సాగుకే పరిమితమైన కొందరు అభ్యుదయ రైతులు.. స్ట్రాబెరీ వంటి పండ్లతో అనుబంధ ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్‌లో అమ్ముతున్నారు. పర్యాటకులను ఆకట్టుకోవడం కోసం చింతపల్లి మండలంలోని లంబసింగి పరిసర ప్రాంతాల్లో చాలామంది రైతులు స్ట్రాబెరీ, అవకాడో, డ్రాగన్ వంటి పండ్ల తోటలను సాగు చేస్తున్నారు. కేవలం సీజనులో.. అదీ రెండు, మూడు నెలలు మాత్రమే అందుబాటులో ఉండే స్ట్రాబెరీ ఆ తరువాత చూద్దామన్నా కనిపించదు. కొందరు రైతులు స్ట్రాబెరీతో అనుబంధ ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. రాజుపాకలులో అభ్యుదయ రైతు రాజు స్ట్రాబెరీతో క్యాండీ తయారు చేస్తున్నారు. స్ట్రాబెరీని శాస్త్రీయ పద్ధతుల్లో సోలార్ డ్రయ్యర్లపై ఎండబెట్టడం వల్ల అవి చాలాకాలంపాటు నిల్వ ఉంటున్నాయి. వీటితోపాటు జామ్ తయారుచేసి.. చిన్న సీసాల్లో పెట్టి రూ. 100 నుంచి రూ. 150 వరకూ విక్రయిస్తున్నారు. విలువ ఆధారిత ఉత్పత్తుల వల్ల కాలంతో పని లేకుండా ఎప్పుడైనా స్ట్రాబెరీ రుచులను ఆస్వాదించవచ్చు.

రాజుపాకలులో స్ట్రాబెరీతో తయారుచేసిన అనుబంధ ఉత్పత్తుల అమ్మకాలు

సమాచార శాఖలో ఉద్యోగోన్నతులు

విశాఖపట్నం: జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖలో ఏపీఆర్ఓగా పని చేస్తున్న శ్రీనివాసరావుకు, ఏవీఎస్‌గా పని చేస్తున్న వెంకటరావుకు డివిజనల్ పీఆర్వోలుగా ఉద్యోగోన్నతులు లభించింది. మంగళవారం వారిని తోటి ఉద్యోగులు సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు కె.సదారావు మాట్లాడారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వీలుగా... మీడియాతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉద్యోగోన్నతి పొందిన శ్రీనివాసరావు అనకాపల్లి జిల్లాకు, వెంకట్రావు అల్లూరి జిల్లాకు బదిలీ అయ్యారు. కార్యక్రమంలో డివిజనల్ పీఆర్వో నారాయణరావు, ఏఐఈ రామకృష్ణ, పీఆర్వో కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రవాణా మార్గాల్లో డ్రోన్లతో నిఘా

చింతపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ చొరవతో జిల్లాలో గంజాయి సాగును పోలీసులు పూర్తిగా నియంత్రించగలిగారు. సాగు తగ్గడంతో సహజంగానే గంజాయికి గిరాకీ పెరిగింది. గతంలో కేజీ రూ.5 వేలు ఉండే ధర డిమాండ్ పెరగడంతో రూ.10 వేలకు చేరింది. స్మగ్లర్లు ఎప్పటికప్పుడు కొత్త మార్గాలను అనుసరించి పోలీసుల కళ్లుగప్పి వేర్వేరు మార్గాల్లో రహస్యంగా నిర్దేశిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలోనే ఒక్కోసారి పోలీసులకు చిక్కుతున్నారు. ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతమైన సీలేరు మొదలు గూడెంకొత్తవీధి, అన్నవరం, చింతపల్లి పరిధిలో పోలీసులు నిత్యం ప్రధాన మార్గాల్లో వాహన తనిఖీలు చేస్తున్నారు. షిఫ్టుల వారీగా రేయింబవళ్లు తనిఖీలు చేస్తుండటంతో గంజాయిని ప్రధాన మార్గాల్లో కాకుండా స్మగ్లర్లు అడ్డదారులు వెతుకుతున్నారు. ఒడిశాలోని దగుడుపల్లిలో గంజాయిని సాగు చేయడమే కాకుండా ఎక్కడా పోలీసుల కంటపడకుండా, ఎవరికీ అనుమానం రాకుండా అటవీ ప్రాంతం మీదుగా గూడెంకొత్తవీధి మండలం జర్రెల, అక్కడి నుంచి చింతపల్లి మండలం కోటగున్నాలకు తీసుకొస్తున్నారు. అక్కడ వాగు దాటించి మరీ గంజాయిని పెద్ద ఎత్తున నిల్వ చేశారు.

బ్లాక్‌స్పాట్లు గుర్తించాం... ప్రధాన మార్గాల్లో పోలీసుల నిఘా పెరగడంతో గంజాయిని తరలించేందుకు స్మగ్లర్లు ప్రత్యామ్నాయ మార్గాలు, అటవీ మార్గాన్ని ఎంచుకున్నట్లు గుర్తించాం. తరలిస్తూ పట్టుబడిన నిందితుల నుంచి కొంత కీలక సమాచారం లభించింది.

మాట్లాడుతున్న ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా, సీఐ వినోద్‌బాబు, ఎస్సై సాయిరామ్

గంజాయి రవాణాకు వీరు వినియోగించే మార్గాలను బ్లాక్‌స్పాట్లుగా గుర్తించి డ్రోన్లతో ప్రత్యేక నిఘా పెట్టనున్నట్లు చింతపల్లి ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా పేర్కొన్నారు. గంజాయికి సంబంధించి సమాచారం తెలిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

ముగిసిన ఇంటర్ ప్రయోగ పరీక్షలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సైన్సు గ్రూపు విద్యార్థులకు ఈనెల 1 నుంచి నిర్వహించిన ప్రయోగ పరీక్షలు మంగళవారంతో ముగిశాయని ఆర్.ఐ.ఒ. మురళీధర్ తెలిపారు. చివరి రోజు మంగళవారం ఉదయం 82 కేంద్రాల్లో జరిగిన పరీక్షలకు 1234 మందికిగాను 1226 మంది (99.35) శాతం హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం 80కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 1075 మందికి 1050 మంది (97.67) శాతం హాజరయ్యారని పేర్కొన్నారు.

ట్రాక్ నిర్మాణ పనుల పరిశీలన

విశాఖపట్నం, న్యూస్‌టుడే: తూర్పుకోస్తా రైల్వే కేకేలైన్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా మన్‌బార్-జరాతి స్టేషన్‌ల మధ్యలో నిర్మించిన ట్రాక్‌ను సౌత్ ఈస్టర్న్ సర్కిల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ బ్రిజేష్‌కుమార్ మిశ్రా పరిశీలించారు. మంగళవారం ఆయన వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఏజీ.శ్రీనివాస్, చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజినీర్ (నిర్మాణం) కేఎస్.వర్మ, ఇతర విభాగాల ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. రెండు ప్రధాన వంతెనలను పరిశీలించి, రైళ్ల రాకపోకలకు అనుమతులు ఇచ్చారు.

పరిశీలిస్తున్న బ్రిజేష్‌కుమార్ మిశ్రా, లలిత్‌బోహ్రా, తదితరులు

గవర్నమెంట్ నూతన G.O ప్రకారం
2025-26సం॥ B.Sc నర్సింగ్‌లో జాయిన్
అగుటకు చివరి అవకాశం. సంప్రదించండి
Emmanuel Education With Values
ఇమ్మానుయేల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ B.Sc(N)
మాకవరపాలెం, అనకాపల్లి జిల్లా - 531113
అర్హత: ఇంటర్మీడియట్ Bi.P.C/MPHW
Cell: 8639695304/ 9394412512

శ్రద్ధాంజలి

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిత్వంతో మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మాకు సమాజంలో గౌరవ స్థానం కల్పించిన మీరు మానుండి భౌతికంగా దూరమైనందుకు చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ నారంశెట్టి డిల్లేశ్వరరావు గారు
జననం: 01-01-1955 మరణం: 31-01-2026
భార్య: నారంశెట్టి రామకుమారి
కుమారులు - కోడలు : నారంశెట్టి వసంత కిషోర్ కుమార్ - లావణ్య
నారంశెట్టి అశ్వని కుమార్ - శిరీష
నారంశెట్టి రాజా - శ్రావణి
మనుమరాళ్లు : హాంసిని, చన్విత రాణి
మనుమలు : జితేంద్రకౌశిక్ నారాయణ్, మనిధర్, హన్సిత్, ప్రియాన్స్
వదిన గారు : నారం శెట్టి నాగమణి మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు
పెద్దకర్మ: తేది. 11-02-2026 బుధవారం ఉ॥ 11.00 గం॥ల నుండి ముంచంగిపుట్టు గ్రామంలో మా స్వగృహము నందు జరుపబడును.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

ఫీజు చెల్లించకపోయినా..
హాల్ టికెట్ ఇవ్వాల్సిందే

★ ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు మురళీధర్
★ 23 నుంచి 85 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఈనెల 23 నుంచి మార్చి 18వ తేదీ వరకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు (ఆర్.ఐ.ఒ.) పి.మురళీధర్ తెలిపారు. మంగళవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. 'జిల్లా వ్యాప్తంగా జంబ్లింగ్ పద్ధతిలో ఆయా కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ప్రతి కేంద్రంలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. ఆయా కేంద్రాల వద్ద కళాశాల కోడ్, చిరునామాలతో కూడిన సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం' అని ఆర్ఐఓ పేర్కొన్నారు.

పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులు: 80,956 మంది		
ప్రథమ: 40,158	బాలికలు	19,995
	బాలురు:	20,163
ద్వితీయ: 40,798	బాలికలు	20,333
	బాలురు:	20,465

85 పరీక్ష కేంద్రాలు ఇవే..: ప్రభుత్వ కళాశాలలు 5, ఎయిడెడ్ 1, గిరిజన సంక్షేమశాఖ 1, సాంఘిక సంక్షేమశాఖ 1, ప్రైవేట్ కళాశాలలు 77.

హాల్ టికెట్లు నిలుపుదల చేస్తే చర్యలు: కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజులతో హాల్ టికెట్లు ముడిపెట్టకూడదని ఆర్ఐఓ తెలిపారు. త్వరలో హాల్ టికెట్లు రానున్నాయని తప్పనిసరిగా విద్యార్థులకు జారీ చేయాల్సిందే అన్నారు.
★ ఎవరికైనా నిలుపుదల చేసినట్లు ఫిర్యాదులు వస్తే తక్షణమే సంబంధిత కళాశాల గుర్తింపు రద్దు చేస్తామన్నారు.
★ పరీక్ష కేంద్రాలపై ఆర్.ఐ.ఒ., జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి, హైపర్ కమిటీ, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు.
★ వీటితోపాటు పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆర్.ఐ.ఒ..కార్యాలయం, అమరావతిలోని ఇంటర్ బోర్డు కమిషనర్ కార్యాలయానికి అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బొంజుబాబు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో ఉపాధ్యక్షుడిగా లకే బొంజుబాబు ఎన్నికయ్యారు. విజయవాడ వేదికగా ఈ నెల 8న ఈ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడు ఆలపాటి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణ ప్యానల్ తరపున అల్లూరి జిల్లా నుంచి బొంజుబాబు ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘ జిల్లా నాయకులు శనివారం తెలిపారు. ఈయన అరకులోయ పద్మాపురం ఉద్యాన మేనేజరుగా, ప్రస్తుతం పాడేరు ఐటీడీఏ కాఫీ విభాగం ఏడీఏగా కొనసాగుతున్నారు.

వెబ్‌సైట్‌లో టీసీసీ హాల్‌టికెట్లు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు జరగనున్న డ్రాయింగ్, హ్యాండ్లూమ్ వీవింగ్, టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ తదితర టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) పరీక్షల హాల్‌టికెట్లు బీఎస్‌ఈ.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఈఓ ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లతో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఆధార్, పాస్‌పోర్ట్, పాన్‌కార్డు, ఓటర్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌ల్లో ఏదో ఒకటి తప్పని సరిగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి పాతనగరంలోని క్వీన్‌మేరీ బాలికోన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

విద్యార్థినులూ.. డ్రోన్ పైలట్ కావొచ్చు..!

'పీఎం ఉచ్చతర్ శిక్షా అభియాన్'తో అవకాశం
జిల్లాలో మూడు డిగ్రీ కళాశాలల్లో అమలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థినుల్లో నైపుణ్యాలను పెంచి ఉపాధి అవకాశాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం 'ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్' కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చింది. ఇటీవల డాక్టర్ వీఎస్‌కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రోన్లపై నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. ఇందులో భాగంగా డ్రోన్ పైలట్, సర్వీసింగ్, మైక్రో గ్రీన్, భూసార పరీక్ష అనే నాలుగు అంశాలపై ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ సంస్థకు చెందిన ప్రతినిధులు శిక్షణ ఇచ్చారు. మహిళా సాధికారితకు కేంద్ర ప్రభుత్వం ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు తెలిపారు.

శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

బ్యాచ్‌కు 50 మంది చొప్పున..: మొదట ఈ ప్రాజెక్టు విజయనగరం జిల్లా ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వచ్చింది. తర్వాత విశాఖ జిల్లాలో డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు కేటాయించారు. దీని కోసం సుమారు రూ.కోటి నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక్కో కోర్సులో 17 అంశాలు ఉంటాయి. శిక్షణ వారం రోజులపాటు కొనసాగుతుంది. ఒక్కో బ్యాచ్‌లో 50మంది విద్యార్థినులకు శిక్షణ ఇస్తారు. 800 మంది విద్యార్థినులకు తర్ఫీదు అందించేలా ప్రణాళిక రూపొందించామని ప్రిన్సిపల్ విజయబాబు తెలిపారు.

ఇతర కోర్సుల్లోనూ..: డిజిటల్ మార్కెటింగ్, సైబర్ సెక్యూరిటీ, మైక్రో గ్రీన్స్, వీడియో ఎడిటింగ్, ఎంబ్రాయిడరీ, డేటా సర్వీసెస్ వంటి కోర్సుల్లోనూ శిక్షణ ఇస్తారు. 'ప్రస్తుతం కళాశాలలో ఒక బ్యాచ్‌కు తర్ఫీదు ముగిసింది. రెండో బ్యాచ్ ఈ నెల చివరి వారంలో ప్రారంభమవుతుంద'ని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల వారికి వరం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం గ్రామీణ విద్యార్థినులకు వరమని చెప్పొచ్చు. ప్రధానంగా వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వారికి ఇది మంచి అవకాశం. డ్రోన్లతో పొలాల్లో పురుగుమందులు పిచికారీ చేయడం, విత్తనాలు చల్లడం వంటి అంశాలపై మెలకువలను నేర్చుకున్నాం. బయట ఈ శిక్షణ పొందాలంటే కనీసం రూ.5వేల వరకు ఫీజు వసూలు చేస్తారు.
– ఆర్.సునీత, డిగ్రీ ద్వితీయ సంవత్సరం, డాక్టర్ వీఎస్‌కృష్ణా కళాశాల

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీల్లో ఉపాధ్యాయినుల ప్రతిభ

ఉపాధ్యాయినులను అభినందిస్తున్న డీఈవో రామకృష్ణారావు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి టీచర్ లీప్ పోటీల్లో అల్లూరి జిల్లాకు చెందిన ఉపాధ్యాయినులు ప్రతిభ చూపారు. గుంటూరు వేదికగా మూడు రోజులుగా ఈ పోటీలు జరుగుతున్నాయి. జిల్లాకు చెందిన మహిళా ఉపాధ్యాయులు త్రోబాల్ విభాగంలో తృతీయ స్థానంలో నిలిచారు. వారిని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రామకృష్ణారావు మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులకు రెండు నెలల పాటు మండల, డివిజన్, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించారు. క్రికెట్, త్రోబాల్ పోటీల్లో రాణించిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరంతా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. సర్వశిక్షా అదనపు పథ సమన్వయకర్త స్వామినాయుడు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సూరిబాబు, కోచ్‌లు సింహాద్రి, రాజులమ్మ, చిన్నమ్మి పాల్గొన్నారు.

అరకులోయలో 6.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యంలో చలి తీవ్రత కొనసాగుతోంది. ఉదయం పది గంటలైనా మంచు తెరలు తొలగడం లేదు. అరకులోయలో మంగళవారం 7.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి చెప్పారు. ముంచంగిపుట్టులో 7.0, పెదబయలులో 8.8, హుకుంపేట 9.1, జి.మాడుగుల 10.3, చింతపల్లి 10.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు.

సాగు విస్తీర్ణం పెంపునకు చర్యలు

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంపునకు చర్యలు చేపట్టడంతోపాటు రైతులకు ఏడాది పొడవునా ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం వీసీలో పోలవరం, అల్లూరి జిల్లాల అధికారులతో వ్యవసాయం, అనుబంధ రంగాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. భూసార పరీక్షలు నిర్వహించి నూతన పంటల సాగు, అధిక ఉత్పత్తికి చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులందరూ ఫార్మర్ పోర్టల్‌లో నమోదయ్యేలా, అన్నదాత సుఖీభవ పథకం అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. ఉద్యాన పంటలకు జిల్లా వాతావరణం అనుకూలమని పేర్కొన్న కలెక్టర్ కాఫీ సాగు విస్తీర్ణం పెంపుతో పాటు అంతర పంటల సాగును ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసేందుకు మినీ స్టోరేజ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ శాతం తక్కువగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు.

రూ.కోటిన్నర విలువైన గంజాయి స్వాధీనం
ఇద్దరి అరెస్టు, నలుగురు పరారీ

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని అన్నవరం పోలీసులు సోమవారం రూ.కోటిన్నర విలువైన 308 కిలోల గంజాయి పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా తెలిపిన వివరాల ప్రకారం.. అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటగున్నాల వద్ద పెద్ద మొత్తంలో గంజాయి నిల్వ చేసినట్లు ఎస్సై సాయిరామ్‌కు సమాచారం వచ్చింది. సిబ్బందితో ఆయన అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. పోలీసులను చూసి ఐదుగురు వ్యక్తులు పారిపోయేందుకు యత్నించగా వెంబడించి వారిలో ఇద్దర్ని పట్టుకున్నారు. వీరిద్దరూ కోటగున్నాలకు చెందిన పాంగి చంటి, వంతల నగేష్‌గా గుర్తించారు. విచారణలో గంజాయి రవాణాకు సంబంధించి కీలక సూత్రధారుల వివరాలు తెలిశాయి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలానికి చెందిన అడుగుల ప్రకాశ్ కుమార్ గంజాయి రవాణాలో ముఖ్య పాత్ర పోషించినట్లు పట్టుబడిన ఇద్దరు వెల్లడించారు. ఒడిశాలోని చిత్రకొండ బ్లాక్ దగుడపల్లి గ్రామం నుంచి గంజాయిని అటవీ మార్గంలో జర్రెల, కోటగున్నాల ప్రాంతాలకు చేరవేస్తున్నట్లు చెప్పారు. ఇక్కడి నుంచి నర్సీపట్నం తరలించేందుకు సిద్ధం చేసిన గంజాయి పోలీసుల తనిఖీల్లో పట్టుబడింది. పరారీలో ఉన్న నలుగురు నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఏఎస్పీ చెప్పారు. రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. సీఐ వినోద్‌బాబు, ఎస్సై వెంకటరమణ పాల్గొన్నారు.

నిందితులతో ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా, సీఐ వినోద్ బాబు, ఎస్సైలు సాయిరామ్, వెంకటరమణ

గంజాయి గుప్పు.. కావాలి కనువిప్పు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో గంజాయి తాగుతున్న వారిపై పోలీసులు నిఘా పెట్టారు. ఇప్పటివరకు గంజాయి అమ్మకాలు, రవాణా చేసే వారిపైనే కేసులు పెట్టేవారు. వీటిని కొనుగోలు చేసి తాగుతున్న వారిని చూసీ చూడనట్లు వదిలేసేవారు. గంజాయి తాగుతున్న యువకుల సంఖ్య పెరుగుతుండటంపై ఈ నెల 7న 'గంజాయి గుప్పు' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన పోలీస్ సిబ్బంది మంగళవారం సాయంత్రం శంకరం వద్ద కొండ ప్రాంతాల్లో గంజాయి తాగుతున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు.

శంకరంలోని కొండ ప్రాంతాల్లో అనకాపల్లికి చెందిన ఉగ్గిన శేష మణికంఠ, జగ్గపల్లి జగదీశ్, రాజపూడి ఆదిత్య సాయి వెంకటేశ్ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ముగ్గురూ యువకులు డిగ్రీ, ఇంజినీరింగ్ చదువుతూ మధ్యలో ఆపేశారు. ప్రైవేటు కంపెనీలో పనిచేస్తూ గంజాయికి అలవాటు పడ్డారు. చిన్నచిన్న ప్యాకెట్లలో సులభంగా దొరకడంతో బానిసైనట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. వీరికి ఏఎంసీ కాలనీకి చెందిన యర్రంశెట్టి దుర్గాప్రసాద్ ప్యాకెట్ల రూపంలో గంజాయి అమ్మినట్లు గుర్తించి అతడిని అరెస్ట్ చేశారు. విడిగా ప్యాకెట్లుగా అమ్ముతున్న అనకాపల్లిలోని ఏఎంసీ కాలనీకి చెందిన ఒక మహిళను సైతం పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. వీరి వెనక ఇంకా ఎవరు ఉన్నారన్న దానిపై ఆరా తీస్తున్నారు.

నిరంతర నిఘా: నిర్మానుష్య ప్రాంతాల్లో యువకులు గంజాయిని తాగుతున్నారనే సమాచారంలో తనిఖీలు చేశాం. ముగ్గురు పట్టుబడ్డారు. గంజాయి తాగే వారిపైనా కేసులు పెడతాం. వీరికి ఎవరు అమ్ముతున్నదీ విచారణ చేస్తున్నాం. ప్యాకెట్లుగా అమ్మకాలు చేసే వారిపై నిరంతర నిఘా ఉంటుంది.
– రవికుమార్, అనకాపల్లి గ్రామీణ ఎస్సై

ఘోషాసుపత్రికి 'ఐఎస్ఓ' ధ్రువీకరణ

విశాఖపట్నం, న్యూస్‌టుడే : రోగుల భద్రత, సేవల్లో నాణ్యత, రికార్డుల నిర్వహణ, మౌలిక వసతులు... ఇలా వివిధ అంశాలు 'ఐఎస్ఓ' ప్రమాణాలకు అనుగుణంగా ఉండడంతో నగరంలోని ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రికి (ఘోషాసుపత్రి) ఐఎస్ఓ ధ్రువీకరణపత్రం అందజేశారు. ఐఎస్ఓ ప్రతినిధులు ఆసుపత్రిని సందర్శించి, వివిధ అంశాలు పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ సమక్షంలో వీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషాప్రసాద్‌కు ధ్రువీకరణపత్రం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉషాప్రసాద్ మాట్లాడుతూ.. అందరి సమన్వయంతో మెరుగైన సేవలు అందిస్తున్నామని, భవిష్యత్తులోనూ కొనసాగిస్తామన్నారు. సంస్థ ప్రతినిధి శివయ్య, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

శివరాత్రికి 110 ప్రత్యేక బస్సులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: శివరాత్రి సందర్భంగా ఆర్కేబీచ్, అప్పికొండ తీరాల్లో పుణ్యస్నానాలు చేసే భక్తుల సౌకర్యార్థం నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి 110 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్ఎం బి.అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం ఆర్ఎం కార్యాలయంలో వివిధ డిపోల మేనేజర్లు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించి, పలు అంశాలపై చర్చించారు. భీమిలి, ఆరిలోవ, రవీంద్రనగర్, పెందుర్తి, కొత్తవలస, సింహాచలం, గాజువాక, కూర్మన్నపాలెంతో పాటు కల్యాణపులోవకు 5, మత్స్యగుండంకు 15 బస్సులు నడిపేందుకు ఆర్ఎం నిర్ణయించారు. సమావేశంలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ గంగాధరరావు, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ కె.గంగాధర్, పర్సనల్ ఆఫీసర్ జె.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు చోరీకి యత్నం.. నిందితుడి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ అప్పలరాజు, ఎస్సై సత్యనారాయణ

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లిలో ఈనెల 6న అర్ధరాత్రి జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో (డీసీసీబీ) చొరబడి చోరీకి యత్నించిన కేసును నాలుగు రోజుల్లో చేధించారు. నిందితుడు అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట శివారు వెలగలపాడుకి చెందిన పంది ప్రభాస్ (20)గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ కేసుకు సంబంధించి సీఐ అప్పలరాజు, సెంట్రల్ క్రైం స్టేషన్ సీఐ అప్పలనాయుడు మంగళవారం దేవరాపల్లి పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డీసీసీబీ బ్యాంకులో గుర్తు తెలియని వ్యక్తి చొరబడి చోరీకి యత్నించాడంటూ బ్రాంచి మేనేజరు పూర్ణచంద్రరావు ఈనెల 7న పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగి విచారణ చేపట్టి, ఆధారాలు సేకరించారు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి ఆచూకీ కోసం నాలుగు బృందాలను పంపించారు. అనుమానితుడు పినకోట ప్రాంతానికి చెందిన వ్యక్తిగా పలువురు గుర్తించారు. నిందితుడు జీనబాడు వైపు నుంచి వస్తున్నట్లు మంగళవారం సమాచారం పోలీసులకు అందింది. ఈ మేరకు ఎస్ఐ సత్యనారాయణ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా వారికి చిక్కాడు. వెంటనే అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి చోడవరం కోర్టులో హాజరుపరిచారు. నాలుగు రోజుల్లోనే కేసు ఛేదించిన చోడవరం సీఐ అప్పలరాజు, ఎస్ఐ సత్యనారాయణతో పాటు సిబ్బందిని అనకాపల్లి డీఎస్పీ శ్రావణి అభినందించారు.

ఘాట్‌రోడ్డు మలుపులో ఆటో బోల్తా
ఐదుగురికి తీవ్ర గాయాలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా మర్రివాడ పంచాయతీ లూసాం, బలభద్రం ఘాట్ రోడ్డు మలుపులో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో కడప జిల్లా రాయచోటి మండలానికి చెందిన ఐదుగురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. మర్రివాడ పంచాయతీ అటవీ ప్రాంతంలో వాటర్ షెడ్ పథకంలో రాతి కట్టడం నిర్మాణాలు జరుగుతున్నాయి. కడప జిల్లా రాయచోటి మండలం గంగునాయుడు గ్రామానికి చెందిన పులతూరి వెంకటరమణ, ఆర్.రమణయ్య, బి.జయరాం, పి.వెంకటేష్, ఆర్.ఆంజనేయులు తదితరులు ఈ పనులు చేసేందుకు వచ్చారు. మంప పంచాయతీ చిక్కుడుపాడు గ్రామానికి చెందిన ఎ.శ్రీనివాస్ ఆటోలో పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ శ్రీనివాస్‌ను కాదని ఆంజనేయులు ఆటో నడుపుతుండగా ఈ ఘటన చోటుచేసుకుందని క్షతగాత్రులు చెప్పారు. వారిని అంబులెన్సులో రాజేంద్రపాలెం ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. వెంకటరమణ, రమణయ్య, జయరాం, వెంకటేష్, ఆంజనేయులు కాళ్లు, చేతులు, పొట్ట భాగంలో తీవ్రగాయాలయ్యాయి. బి.వినోద్, డి.రమణ, ఎ.శ్రీనివాస్ స్వల్పంగా గాయపడ్డారు. వైద్యాధికారిణి స్నేహలత, సీహెచ్‌ఓ ప్రశాంత్‌కుమార్, సిబ్బందితో క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం 108 అంబులెన్స్‌లో నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మంప ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులను రాజేంద్రపాలెం సర్పంచి సింహాచలం, గ్రామపెద్దలు చిన్నారావు, కృష్ణ, భాస్కరరావు పరామర్శించారు.

క్షతగాత్రునికి చికిత్స చేస్తున్న వైద్యాధికారిణి స్నేహలత

కారు ఢీకొని ద్విచక్ర వాహన చోదకుడికి..

డౌనూరు సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. నాతవరం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన నల్లబెల్లి రవితేజ, కోటవురట్ల మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన శ్రీను బైక్‌పై చింతపల్లి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. బైక్ నడుపుతున్న రవితేజ ముఖానికి తీవ్ర గాయాలు కాగా, శ్రీను స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మంప ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గేదెను ఢీకొట్టి..

చింతలపూడి పంచాయతీ లబ్బుర్తి కూడలికి సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. గొలుగొండ మండలం కృష్ణదేవిపేటకు చెందిన వై.కల్యాణం, బి.ప్రకాశ్, పి.నాని బైక్‌పై కాకరపాడు నుంచి స్వగ్రామానికి బయలుదేరారు. లబ్బుర్తి కూడలి సమీపంలో గేదెను ఓ కారు ఢీకొట్టి వెళ్లిపోయింది. కారు వెనుక వస్తున్న ముగ్గురూ గేదెను ఢీకొని కింద పడ్డారు. వీరిలో కల్యాణం చేయి విరగ్గా, మిగతా ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈశ్వరరావు, వరప్రసాద్ వాహనంలో రాజేంద్రపాలెం పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. ప్రథమ చికిత్స అనంతరం నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

చందనోత్సవానికి పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి

అభివృద్ధి పనులను ఈవో వెంకటరావుకు వివరిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై ఏప్రిల్ 20న జరిగే చందనోత్సవం సందర్భంగా లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సింహాచలం దేవస్థానం ఈవో జె.వెంకటరావు ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఇంజినీరింగ్ అధికారులతో కలిసి సింహగిరిపై జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చందనోత్సవానికి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన చోట తాత్కాలిక 'ఫుట్ ఓవర్ వంతెనలు' ఏర్పాటు చేయాలని సూచించారు. పటిష్టత, నాణ్యతలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం కొండ దిగువన కార్యాలయంలో సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులు, మౌలిక వసతుల మెరుగు, తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఈఈలు సీహెచ్.రమణ, రాంబాబు, డీఈ హరిరాజు, ఏఈ తాతాజీ, ఏఈ రవిరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ఏయూలో ఉద్యోగ మేళా

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎంప్లాయిమెంట్ అండ్ గైడెన్స్ బ్యూరో ఆధ్వర్యంలో ఈనెల 11, 12 తేదీల్లో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నారు. ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంట వరకు ఈ మేళా జరుగుతుందని యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్(యూఈఐ) డిప్యూటీ చీఫ్ దొరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. క్వెష్ క్రాప్ లిమిటెడ్ (విస్ట్రాన్), క్వెష్ క్రాప్ లిమిటెడ్ (పాక్స్‌కాన్), డెక్కన్ ఫైన్ కెమికల్స్(1)ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసిస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, భారత్ బ్యాంక్(లోన్స్ బజార్), ఎన్ఐఐటీ లిమిటెడ్, ఐసీఐసీఐ బ్యాంక్‌లు మేళాలో పాల్గొంటాయన్నారు. మొత్తం 1205 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తాయన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లమో, బీఎస్సీ, ఫార్మసీ తదితర కోర్సులు చేసిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు.

★ జిల్లా ఉపాధి కార్యాలయం, నేషనల్ కెరీర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఈనెల 13న ఉదయం 10గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయం సముదాయం, గర్ల్స్ ఐటీఐ సముదాయం, కంచరపాలెం ప్రభుత్వ ఐటీఐలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి డి.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు హాజరుకావాలని కోరారు.

దూరవిద్య అధ్యయన కేంద్రాలు యథాతథం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం దూరవిద్య, ఆన్‌లైన్ కేంద్రానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అధ్యయన కేంద్రాలు (స్టడీ సెంటర్లు)యథాతథంగా కొనసాగుతాయని కేంద్రం సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల గుంటూరు అధ్యయన కేంద్రం నుంచి ఒకరు, రాజమహేంద్రవరం 3, విజయవాడ 2, విజయనగరం 3, ఒంగోలు 1, శ్రీకాకుళం 3, కాకినాడ 3, ఏలూరు అధ్యయన కేంద్రం నుంచి ఒకరిని మొత్తం 17మందిని విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయానికి బదిలీ చేశారు. ఆయా బదిలీలు పూర్తిగా పరిపాలనాపరమైన నిర్ణయాలేనని సంచాలకులు పేర్కొన్నారు.

కేంద్ర సహకార బ్యాంకుల్లో మూడంచెల భద్రత

ఖాతాదారులతో మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ఉమ్మడి విశాఖ జిల్లాలోని కేంద్ర సహకార బ్యాంకుల్లో భద్రతను పటిష్ఠం చేయనున్నట్లు డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు పేర్కొన్నారు. నెల రోజుల్లోగా 32 బ్రాంచిల్లోనూ మూడంచెల భద్రతను కల్పించడానికి అవసరమైన చర్యల్ని యుద్ధప్రాతిపదికన చేపడతామన్నారు. దేవరాపల్లి బ్రాంచిలో ఈనెల 6న చోరీ యత్నం జరిగింది. ఈ క్రమంలో మంగళవారం ఆయన బ్యాంకును సందర్శించారు. జరిగిన ఘటనకు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. లోపాలను సరిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. సహకార సంఘాల అధ్యక్షుడు పూడి సత్యారావు, గొర్లె గోవింద, దొగ్గ దేముడు నాయుడు, తెదేపా నాయకుడు శరఖాన సూర్యనారాయణ తదితరులతో మాట్లాడారు.

ఏడాదిలోగా రుణం చెల్లిస్తే వడ్డీ మాఫీ

అన్నదాతలకు బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నట్లు ఛైర్మన్ కోన తాతావరావు చెప్పారు. తీసుకున్న రుణాన్ని ఏడాదిలోగా చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామన్నారు. బ్యాంకుల్లో రూ.1085 కోట్లు డిపాజిట్ సొమ్ము ఉండగా రూ.1615 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. జిల్లాలోని 98 పీఏసీఎస్‌ల ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 4 వేల కోట్ల వ్యాపారం చేయాలన్న లక్ష్యం ఉండగా రూ. 2,715 కోట్లు రుణాలుగా ఇచ్చినట్లు తెలిపారు. మార్చిలోగా మిగతా రుణాలు ఇస్తామన్నారు. సహకార సంఘాల్లో రూ. 53 కోట్ల వరకు మొండి బకాయిలు ఉన్నట్లు పేర్కొన్నారు. యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో కుటీర పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు రుణాలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. డీజీఎం శ్రీనివాసరావు తదితరులు వెంట ఉన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: సాగర పంచాయతీ టికిలిబెడ్డ గ్రామంలో మంగళవారం రాత్రి విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పాలకి ఆనందరావు ఇల్లు దగ్ధమైంది. ఇంట్లోని సామగ్రి, ధ్యానం కాలిపోయాయి. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరారు.



టికిలిబెడ్డలో ఆనందరావు ఇంట్లో కాలిపోయిన వస్తువులు

రైళ్లలో ఎమర్జెన్సీ కోటా పెంపునకు వినతి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖపట్నం మీదుగా వెళ్లే రైళ్లలో ఎమర్జెన్సీ కోటాను పెంచాలని ఎంపీ శ్రీభరత్ కోరారు. ఈ మేరకు మంగళవారం దిల్లీ పార్లమెంట్ కార్యాలయంలో రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. 'విశాఖలో తాత్కాలిక రైల్వేజోన్ కార్యాలయాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలి. విశాఖ నుంచి హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, చెన్నై, విజయవాడలకు డిమాండ్ తగ్గట్లుగా రైళ్లు నడపాలి. వందేభారత్ రైళ్లకు దువ్వాడ స్టేషన్‌లో హాల్ట్ కల్పించాలి. గాజువాక నియోజకవర్గంలో బహుళ రైల్వే భూగర్భ వంతెనలు, రైల్వే పైవంతెనలు నిర్మించాలి. ప్రయాణికుల రద్దీ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ రైల్వేస్టేషన్‌ను విస్తరించాలి. కొత్తవలస రైల్వేస్టేషన్‌లో ప్రశాంతి, రాయగడ ఎక్స్‌ప్రెస్‌లు, కోర్బా- విశాఖపట్నం రైళ్లకు హాల్టు కల్పించాలి' అని శ్రీభరత్ కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మాకవరం సమీపంలో గిరిజన బాలిక (16) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఎస్సై నాని తెలిపిన వివరాల ప్రకారం.. మాకవరంలో సోమవారం రాత్రి గ్రామదేవత జాతర జరిగింది. ఇక్కడకు సమీపంలో డుడుమ వెళ్లే మార్గంలో బాలిక మృతదేహం ఉన్నట్లు సమాచారం రావడంతో మంగళవారం ఉదయం పోలీసులు అక్కడకు చేరుకున్నారు. కుంకుమ రంగు టాప్, ఐస్‌గ్రీన్ కలర్ ప్యాంట్, నలుపు చున్నీ ధరించిన బాలిక తలకు బలమైన గాయంతో పడి ఉండటం గుర్తించామన్నారు. ఆచూకీ కోసం వాకబు చేయగా బరడ పంచాయతీ అడర్ల డిముకిపుట్టుకు చెందిన బాలికగా గుర్తించామన్నారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి వారు వచ్చిన తర్వాత ముంచంగిపుట్టు సామాజిక ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. వాహనంపై వెళ్తూ పడిపోవడం గానీ, గుర్తుతెలియని వాహనం ఢీకొని గానీ ఉండొచ్చని పేర్కొన్నారు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

గెడ్డలో పడి గిరిజనుడు..

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: దోడిపుట్టు పంచాయతీ రామ్‌పుట్టు సమీపంలో గెడ్డలో పడి ముక్కి దొన్ను (45) మృతి చెందాడు. ఎస్సై నాని తెలిపిన వివరాల ప్రకారం.. రామ్‌పుట్టుకు చెందిన బలరామ్‌తో కలిసి సోమవారం సుజనకోట పంచాయతీలో వివాహ వేడుకకు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. తిరుగు ప్రయాణంలో రామ్‌పుట్టు సమీపంలోని గెడ్డ వద్ద దొన్ను వాహనం దిగిపోగా బలరామ్ వెళ్లిపోయాడు. చాలా సేపటి వరకు రాకపోవడంతో దొన్ను కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి బలరామ్ గెడ్డ వద్దకు వచ్చారు. నీటిలో అపస్మారక స్థితిలో ఉన్న దొన్నును గమనించి బయటకు తీసి లబ్బూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడని ఎస్సై నాని చెప్పారు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వీసా నిబంధనల్లో పెనుమార్పులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: అమెరికా వీసా నిబంధనల్లో పెనుమార్పులు సంభవించాయని అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్ అటార్నీ నడదూర్ ఎస్.కుమార్ అన్నారు. బీచ్ రోడ్డు నోవోటెల్ హోటల్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది విద్యార్థులకు మంజూరు చేసిన ఎఫ్-1 వీసాల్లో 50 శాతం తగ్గుదల నమోదైందన్నారు. హెచ్-1బీ వీసా నిబంధనల్లో వచ్చిన మార్పులు, పెరిగిన ఫీజులు, గ్రీన్ కార్డు కోసం సుదీర్ఘకాలం వేచి ఉండాల్సిన దృష్ట్యా భారతీయులకు ఈబీ-5 ఇన్వెస్టర్ ప్రోగ్రాం ఒక సురక్షితమైన, వేగవంతమైన ప్రత్యామ్నాయంగా మారుతోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు ఎఫ్-1 వీసాల గుర్తింపు పొందిన యూనివర్సిటీలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్డ్	206	230
స్కిన్‌లెస్	234	240

(c) eenadu

కలగానే రోడ్డు నిర్మాణం

మారుమూల గిరిజన గ్రామాలకు వెళ్లేందుకు ఇప్పటికీ సరైన రోడ్డు లేదు. ఒకటే ఆశ ఉన్నా.. అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. పెదబయలు మండలం సీకరి పంచాయతీ వెలుపాలెం నుంచి పులుసుమామిడికి సుమారు ఆరు కిలోమీటరు దూరం ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో మౌలిక వసతుల కల్పనలో ఎమ్మెల్యే పాల్గొని విసిమస్కాలు.. చిట్టంరాయి, బైలుపేట గ్రామాలకు ఇప్పటివరకు రోడ్డు సదుపాయం లేక రాకపోకల సాగించేందుకు గిరిజనులు అవస్థలు పడుతున్నారు. గత ఐదేళ్ల అభివృద్ధిని గాలికొదిలేశారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కేంద్రానికి మారుమూల గ్రామాలను అనుసంధానం చేయకుండా నిధులు దారి మళ్లించడంతో ఈ పరిస్థితి నెలకొంది. పెదబయలు మండలం పరెడ పంచాయతీ లక్ష్మీపురం రహదారిని ఆనుకుని ఉన్న ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్టులో ఏళ్ల గడుస్తున్నా రోడ్డు అసంపూర్తిగా వదిలేశారు. అధికారులు స్పందించి నిర్మాణం పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెదబయలు గ్రామీణం

గూడెమండి.. అధికారులు ఉండరండి!

కీలక శాఖలకు అధికారుల్లేక ఇబ్బందులు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుతో అల్లూరి జిల్లా 11 మండలాలకు పరిమితమైంది. వీటిలో ఒడిశా సరిహద్దును ఆనుకుని గూడెంకొత్తవీధి మండలం ఉంది. 16 పంచాయతీలు, 355కు పైగా గ్రామాలున్న మండల కేంద్రంలో కీలకమైన ప్రభుత్వ శాఖల్లో కొన్నింటికి అధికారులు లేరు. వారి స్థానంలో ఇన్‌ఛార్జిలే కొనసాగుతున్నారు. పాలనాపరమైన ఇబ్బందులతో పాటు గిరిజనులకు సత్వర సేవలు అందడం లేదు.

- గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ శాఖలకు కార్యాలయాలున్నాయి. పంచాయతీరాజ్ విభాగానికి సంబంధించి రెగ్యులర్ జేఈ లేరు. ఇక్కడ విధులు నిర్వహించాల్సిన ఇంజినీరింగ్ అధికారి డిప్యుటేషన్‌పై పాడేరులో పనిచేస్తున్నారు. కొద్దికాలం కిందటి వరకు మండల బాధ్యతలు నిర్వహించిన జ్యోతిబాబు ప్రస్తుతం ఇన్‌ఛార్జి డీఈఈగా పాడేరు వెళ్లిపోయారు. ఆయన స్థానంలో చింతపల్లి మండలంలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌గా పనిచేసే ఉద్యోగికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు.

గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగం జేఈగా చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాలకు ఒకరే ఉన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టుకు సంబంధించి గూడెంకొత్తవీధి మండలం సీడీపీఓకు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆమె ఐసీడీఎస్ ప్రాజెక్టు పర్యవేక్షణకు పరిమితమయ్యారు.

- వెలుగు ఏపీఎం సూర్యారావు మరణంతో ఆ పోస్టు ఖాళీగా ఉంది. మండల విద్యాశాఖ అధికారులుగా ఇద్దరు ఉపాధ్యాయులకే అదనపు బాధ్యతలు అప్పగించారు. సహాయ గిరిజన సంక్షేమాధికారి (ఏటీడబ్ల్యూఓ) పోస్టును పూర్తిగా ఎత్తేశారు. చింతపల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్న ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి గూడెంకొత్తవీధి మండల బాధ్యతలు చూస్తున్నారు. గృహ నిర్మాణ సంస్థకు జేఈలు లేరు. సచివాలయ ఉద్యోగులకే ఆ బాధ్యతలు అప్పగించారు.

ఏటీడబ్ల్యూవో నివాసం ఉండేందుకు నిర్మించిన భవనం

- మండల పరిషత్తు కార్యాలయంలో ఈవోఆర్డీ పోస్టు ఖాళీగా ఉంది. పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. మండల ప్రత్యేకాధికారిగా ఉన్న ఆర్‌అండ్‌బీ ఈఈ బాలసుందరంబాబు ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఆయన స్థానంలో ప్రత్యేకాధికారిగా ఎవరినీ నియమించలేదు. గూడెంకొత్తవీధి పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శి లేరు. రింతాడ కార్యదర్శి సంకాడ, గూడెంకొత్తవీధి పంచాయతీల బాధ్యతలు చూస్తున్నారు. కీలకమైన శాఖలకు అధికారులు లేకపోవడంతో సకాలంలో సేవలు అందటం లేదు. ఇన్‌ఛార్జిలకు బాధ్యతలు అప్పగించడంతో వారిపై పనిభారం పెరగడంతోపాటు పర్యవేక్షణ కొరవడుతోంది. కలెక్టర్ చొరవ చూపి అధికారులను నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు: 89853 66570 అరకులోయ: 63034 86346 చింతపల్లి: 94404 07658

పెదబయలు, న్యూస్‌టుడే: పెదబయలు నుంచి పాడేరు వెళ్లే రహదారిలో అరడకోట - చుట్టుమెట్ట మధ్యలో కల్వర్టుకు ఒక వైపు రక్షణ గోడ దెబ్బతింది. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – రాంబాబు, అరడకోట, ✓ రక్షణ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేసి పంపుతాం. – శ్రీదేవి, ఏఈ, ఆర్‌అండ్‌బీ

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: పరెడ పంచాయతీ లక్ష్మీపురం గ్రామానికి కూతవేటు దూరంలో ఆర్‌అండ్‌బీ రహదారి మధ్యలో రంధ్రం పడి ప్రమాదకరంగా ఉంది. – రాజారావు, లక్ష్మీపురం, ✓ రోడ్డు కోతకు గురైంది. మరమ్మతు చర్యలు చేపడతాం. – శ్రీదేవి, ఏఈ, ఆర్‌అండ్‌బీ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: జోలాపుట్టు పంచాయతీ బొడ్డగుడ గ్రామంలో రైతు సేవా కేంద్ర భవన నిర్మాణం రెండేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయింది. – రామన్న, రైతు, ✓ నిధుల మంజూరుకు కోరుతూ ప్రతిపాదనలు పంపాం. – మురళీకృష్ణ, ఏఈ, ముంచంగిపుట్టు

దుమ్ముతో కళ్లు మండుతున్నాయ్!

ఆర్వీనగర్ నుంచి గూడెంకొత్తవీధి మీదుగా సీలేరు రహదారి పునర్నిర్మాణ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. గోతులతో నిండిన పాత రోడ్డును తొలగించి పిక్క, సిమెంటు, క్రషర్ డస్ట్ మిశ్రమం వేస్తున్నారు. నీటితో తడపకుండా వదిలేయడంతో వాహనాల రాకపోకలు సాగించే సమయంలో దుమ్ము లేస్తోంది. కార్లలో వచ్చే వారికి ఇబ్బంది లేకున్నా.. ద్విచక్ర వాహనాలపై వచ్చే వారు ఇబ్బంది పడుతున్నారు. దుమ్ము పడి కళ్లు మండుతున్నాయని వాపోతున్నారు. రోడ్డు పనులు చేసే గుత్తేదారు, పర్యవేక్షించే అధికారులు దుమ్ము లేవకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. – న్యూస్‌టుడే, గూడెంకొత్తవీధి

ఇలా ప్రయాణించొద్దు బ్రో!

మారుమూల గిరిజన గ్రామాలకు ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ఆటోలు, జీపులను ఆశ్రయించాల్సిన పరిస్థితి. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తుండటంతో వాహనాల వేగం నియంత్రణ కష్టమవుతోంది. ఈ క్రమంలో అదుపు తప్పి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. డుంబ్రిగుడ మండలం ఒంటిపాక కూడలి మీదుగా కొర్రా, బొడ్డాపుట్టు, పట్టం గ్రామాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఉదయం, సాయంత్రం వేళల్లో ఉంది. మిగతా సమయాల్లో ఆటోలు, జీపులకు వేలాడుతూ ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. – న్యూస్‌టుడే, డుంబ్రిగుడ

భవనం ఇలా.. సరకుల నిల్వ ఎలా?

దశాబ్దాల కిందట నిర్మించిన డీఆర్ డిపో భవనాలు శిథిలావస్థకు చేరాయి. నిత్యావసర సరకులను వాటిలో నిల్వ చేసేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ భవనాలకు మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావడంపై సంబంధిత అధికారులు దృష్టిసారించడం లేదు. సరకులను నిల్వ చేసేందుకు అద్దెకు ఇళ్లు తీసుకుంటున్నారు. గుంటసీమ పంచాయతీ కేంద్రంలోని డిఆర్ డిపో భవనం శిథిలావస్థకు చేరి పదేళ్లు అవుతోంది. మరమ్మతు చేస్తే చక్కగా వినియోగించుకోవచ్చు. వర్షానికి కారుతుండటంతో అద్దె భవనంలో సరకులు పంపిణీ చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి భవనాల మరమ్మతుకు చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. – న్యూస్‌టుడే, డుంబ్రిగుడ

ఎన్నాళ్లకెన్నాళ్లకు..

పెదబయలులో 36 ఏళ్ల కిందట గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ఏర్పాటైంది. సీతగుంట పంచాయతీ రోగులపాలెం వద్ద సుమారు 43 ఎకరాల విస్తీర్ణంలో 1985లో భవన నిర్మాణాలు ప్రారంభించి 1990లో ప్రారంభించారు. నాటి నుంచి ప్రహరీ లేదు. పశువుల సంచారంతో తరగతి గదులు, పాఠశాల ఆవరణను శుభ్రంగా ఉంచడం కష్టమయ్యేది. ఈ పాఠశాలను కళాశాల అప్‌గ్రేడ్ చేసి ఇక్కడే యువజన శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో పలు మండలాలకు మంజూరైన ఏకలవ్య పాఠశాలలు కొనసాగుతున్నాయి. 43 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ.కోట్లలో నిధులు అవసరం కావడంతో ప్రతిపాదనలు పంపినా ఇప్పటివరకు మంజూరు కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రత్యేక నిధులతో ప్రహరీ నిర్మాణం ప్రారంభమైంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా పూర్తి చేస్తామని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, పెదబయలు

వ్యర్థాలతో ప్రాణాలకు ముప్పు

ఆకలితో ఉన్న మూగజీవాలు పాలిథిన్ కవర్లతో సహ వ్యర్థాలను తింటూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నాయి. వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేస్తుండటంతో అవి పశువులకు ఆహారమవుతున్నాయి. పెదబయలులో పలువురు కిరాణా దుకాణాల సమీపంలో డంపింగ్ కేంద్రం ఏర్పాటైంది. నాటి నుంచి వినియోగంలోకి రాకపోవడంతో పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది వ్యర్థాలను సేకరించి కేంద్రం వద్ద పడేస్తున్నారు. వీటిలో ప్లాస్టిక్, పాలిథిన్ వ్యర్థాలు ఎక్కువగా ఉంటున్నాయి. పంచాయతీ అధికారులు స్పందించి సంపద కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకువచ్చి వ్యర్థాల నిర్వహణ చేపట్టాల్సిన అవసరముంది. – న్యూస్‌టుడే, పెదబయలు

దాతృత్వంతో రేకుల షెడ్డు నిర్మాణం

పోతురాజుబాబు గుడి వద్ద నిర్మించిన రేకులషెడ్డు

కొయ్యూరు, న్యూస్‌టుడే: జన్మభూమిపై మమకారంతో పోతురాజు బాబు గుడి వద్ద విశ్రాంత ఉద్యోగి రేకులషెడ్డు నిర్మాణం చేపట్టారు. రావణాపల్లి పంచాయతీ తోటలూరుకు జంపా అప్పారావు ఉద్యోగరీత్యా హైదరాబాద్ వెళ్లిపోయారు. ఎంఎంటీసీలో పదవీ విరమణ చేశారు. స్వగ్రామంలోని పోతురాజుబాబు గుడి వద్ద రేకుల షెడ్డు ఏర్పాటుకు మేనమామ పెదిశెట్టి సత్తిబాబు ద్వారా ముందుకొచ్చి నిర్మాణం పూర్తి చేశారు.

శివాలయానికి రహదారి నిర్మాణం

కొయ్యూరు: రేవళ్ల సమీపంలోని తిరుగల మెట్టపై శివాలయానికి వెళ్లేందుకు రోడ్డు లేక భక్తులు ఇబ్బందులు పడేవారు. రేవళ్ల సర్పంచి వెంకటలక్ష్మి స్పందించి సొంత నిధులు రూ.25 వేలతో పొక్లెయిన్ ఏర్పాటు చేసి కొండను తవ్వి గ్రావెల్ రోడ్డు నిర్మించారు. రహదారి అందుబాటులోకి రావడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కొండపైకి వేసి మట్టి రోడ్డు

చిన్నారులకు డీవర్మింగ్ తప్పనిసరి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: నులిపురుగుల నివారణలో భాగంగా ఈనెల 17న చేపట్టనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. కలెక్టరేట్‌లో వైద్యాధికారులు, సిబ్బందితో మంగళవారం సమీక్ష నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి కృష్ణమూర్తినాయక్‌కు పలు సూచనలు చేశారు. జిల్లాలో 19 ఏళ్లలోపు వారు 3.26 లక్షల మంది ఉన్నారని, వీరితోపాటు ఏడాదిలోపు వయసున్న 6,505 మంది చిన్నారులకు డీవర్మింగ్ మాత్రలు వేయాలని సూచించారు. అవగాహన సదస్సులు నిర్వహించాలని ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంఈవోలను ఆదేశించారు. ఐసీడీఎస్ పథక సంచాలకులు ఝాన్సీరాం పడాల్, డీఈవో రామకృష్ణారావు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

బంగారు కుటుంబాల దత్తత

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: కలెక్టర్ ఆదేశాల మేరకు బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని ఎంపీడీవో రమణబాబు చెప్పారు. మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం సమావేశమయ్యారు. 17 పంచాయతీల్లో 11 వేల మంది పేద కుటుంబాలు ఉన్నట్లు పీ-4 సర్వేలో గుర్తించామన్నారు. ఆయా కుటుంబాలను అవకాశం ఉన్న వారంతా దత్తత తీసుకుని అభివృద్ధి, సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపట్టేలా సచివాలయ కార్యదర్శులు దృష్టిసారించాలని సూచించారు. పాడేరు సబ్ కలెక్టరేట్ సమన్వయకర్త శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జి ఈవోఆర్డీ బాలకృష్ణ పాల్గొన్నారు.

సమన్వయంతో అభివృద్ధి సాధ్యం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ అప్పలరాజు చెప్పారు. మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండా పనులు చేపడితే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రజాప్రతినిధుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. దెబ్బతిన్న, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. జల్‌జీవన్ మిషన్ పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. సచివాలయాల్లో బదిలీపై వెళ్లిన సిబ్బంది స్థానాల్లో కొత్తవారిని నియమించకపోవడంతో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయన్నారు. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో డేవిడ్‌రాజు, తహసీల్దారు రాజ్‌కుమార్, వైస్ ఎంపీపీలు సత్యనారాయణ, కళ్యాణి, పీఆర్ డీఈ మధు, ఎంఈవో బాబూరావు, ఏటీడబ్ల్యూవో నాగశిరీషా, మండల ఇంజినీరింగ్ అధికారి మాణిక్యం, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నాగభూషణం, డిప్యూటీ ఎంపీడీవో సన్యాసిరావు, ఈవోఆర్డీ విజయకుమారి, సీడీపీవో చంద్రమణిదేవి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఎంపీపీ అప్పలరాజు

ప్రతిభా పరీక్షకు పేర్లు నమోదు చేసుకోండి

పాడేరు, న్యూస్‌టుడే: ప్రజ్ఞ వికాసం ప్రతిభా పరీక్షకు ఆసక్తి ఉన్న పదో తరగతి విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు జీవన్‌కృష్ణ, కార్తిక్ సూచించారు. ఈ నెల 26 వరకు నమోదు చేసుకోవచ్చన్నారు.

ఎంఈవోగా బాధ్యతల స్వీకరణ

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు మండల విద్యాశాఖాధికారి-1గా బి.విశ్వనాథం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎఫ్ఏసీగా పనిచేసిన సువర్ణరాజు, ఎంఈవో-2 సరస్వతీదేవి, కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

నేడు పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడి రాక

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జేడీ శీలం బుధవారం పాడేరు రానున్నారు. నాయకులు, కార్యకర్తల సమావేశంలో గిరిజన సమస్యలపై చర్చిస్తారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బుల్లిబాబు తెలిపారు.

నిస్వార్థ సేవలతో గుర్తింపు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో నిస్వార్థంగా సేవలందిస్తే తప్పక గుర్తింపు వస్తుందని ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి పేర్కొన్నారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల్లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో వసతి గృహ నిర్వాహకుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన సాంబశివరావును మంగళవారం సన్మానించారు. స్థానిక బాలుర ఆశ్రమ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఏటీడబ్ల్యూవో, వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరానికి స్పందన

కొయ్యూరు, న్యూస్‌టుడే: బంగారంపేట, రాజుపేట గ్రామాల్లో నాబార్డు, రాంకీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం పశువైద్య శిబిరం ఏర్పాటైంది. పశువైద్యాధికారి రాజేష్‌కుమార్, సిబ్బంది పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వ్యాక్సిన్లు వేశారు. మాతోట ప్రోగ్రాం సమన్వయకర్త హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి సర్వే

అనంతగిరి, న్యూస్‌టుడే: టోకూరు పంచాయతీ కేంద్రానికి రోడ్డు నిర్మించేందుకు పంచాయతీ రాజ్ జేఈ గణేష్ మంగళవారం సర్వే చేపట్టారు. సర్పంచి మోస్యతో కలిసి ములియగుడ నుంచి టోకూరు వరకు పరిశీలించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని సర్పంచి మోస్య చెప్పారు.

డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులు మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ప్రిన్సిపల్ విజయభారతి మాట్లాడుతూ.. చికెన్ బిర్యానీ, సమోసా, నూడిల్స్, జిలేబీ తదితర వంటకాలను విద్యార్థినులు తయారు చేసి ప్రదర్శనలో ఉంచారన్నారు. అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వంటల ప్రదర్శనలో డిగ్రీ విద్యార్థులు

సమాచారం ఇవ్వలేదని ఏపీడీ ఆగ్రహం

కొయ్యూరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం ఏపీవో అప్పలరాజుపై చింతపల్లి ఏపీడీ సీతయ్య ఫోన్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని కార్యాలయానికి ఏపీడీ సీతయ్య మంగళవారం ఉదయం 10.10 గంటలకు వచ్చారు. అప్పటికీ కార్యాలయ తలుపులు తీయలేదు. వెంటనే ఏపీవోకు ఫోన్ చేయగా ఆరోగ్యం బాగోలేదని, ఈ విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లి సెలవు పెట్టినట్లు సమాధానం ఇచ్చారు. తనకూ సమాచారం ఇవ్వాలి కదా అని మండిపడ్డారు. మండలంలో ప్రోగ్రెస్ తక్కువగా ఉందని, సిబ్బంది ఎందుకు సమయపాలన పాటించడం లేదని ప్రశ్నించారు.

భక్తిశ్రద్ధలతో గంగమ్మ జాతర

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మాకవరంలో గంగమ్మ తల్లి జాతర భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వారం రోజుల కిందట ప్రారంభమైన పండగ సందడి ప్రత్యేక పూజలతో మంగళవారం ముగిసింది. బుడియా వేషధారణలో భక్తులు మొక్కులు చెల్లించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఒడియా నాటకాలు, థింసా నృత్యాలు ఆకట్టుకున్నాయి. అమ్మవారిని ఊరేగించి అనుపోత్సవం నిర్వహించారు. మాకవరంలో ఉత్సవాలు ముగియడంతో సుజనకోటలో జాతరకు ఏర్పాట్లు చేస్తున్నారు.

మాకవరంలో పూజలందుకున్న పోతురాజు సమేత గంగమ్మ

15న వంగసార ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

చింతపల్లి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వేడుకలకు పెద్దగెడ్డ వంగసార గ్రామంలోని కాశీవిశ్వనాథ క్షేత్రం ముస్తాబవుతోంది. ఈనెల 15న ప్రత్యేక పూజలు, అభిషేకాలు, బిల్వార్చన జరుగుతాయని ఆలయ నిర్వాహకులు కృష్ణారావు చెప్పారు.

కుల ధ్రువపత్రాల జారీపై విచారణ చేపట్టాలి

అరకులోయ: ఎండపల్లివలసలో కొండదొర సామాజిక వర్గానికి సంబంధించి కుల ధ్రువపత్రం జారీపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే మత్స్యలింగం డిమాండు చేశారు. గ్రామానికి చెందిన ఎండపల్లి ఆదిత్య కొండదొర కుల ధ్రువీకరణ వాస్తవికతపై అరకులోయ తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేశారన్నారు. కొండదొర సామాజిక వర్గంలో ఎండపల్లి అనే ఇంటి పేరు ఎక్కడా లేదని తహసీల్దారు కుమారస్వామి దృష్టికి తీసుకెళ్లానన్నారు. గ్రామసభ నిర్వహించి వాస్తవాలు తెలుసుకున్న తర్వాతే ధ్రువపత్రం జారీ చేయాలని కోరినా పట్టించుకోలేదన్నారు. కుల ధ్రువపత్రాన్ని రద్దు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

సార్వత్రిక సమ్మెకు మద్దతు

పాడేరు పట్టణం, చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఈ నెల 12న జరగనున్న సార్వత్రిక సమ్మెకు ఆదివాసీ గిరిజన సంఘం మద్దతు ఇస్తోందని సంఘ జిల్లా అధ్యక్షుడు ధర్మన్నపడాల్, ప్రధాన కార్యదర్శి బాలదేవ్ మంగళవారం ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తోందని, లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి ఉక్కుపాదంతో అణిచివేస్తోందని ఆరోపించారు. సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ నాయకులు పాంగి ధనుంజయ్, చిరంజీవులు చింతపల్లి మండలం లోతుగెడ్డ కూడలిలో మంగళవారం ప్రచారం చేశారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

పాడేరు, న్యూస్‌టుడే: దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు అజశర్మ కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్, సహాయ కార్యదర్శి సుందరరావు, కోశాధికారి పోతురాజు, నాయకులు చిన్నారి, రేణుక, కాంతమ్మతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో అరకులోయలో ర్యాలీ జరిగింది. సీఐటీయూ, ఐటీడీఏ వర్కర్స్ యూనియన్, వీఆర్ఏ, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అరకులోయలో సీఐటీయూ నాయకుల ర్యాలీ

అక్రమ నిర్మాణాలను తొలగించాలి

జి.మాడుగుల, న్యూస్‌టుడే: మండలంలో అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని పెసా కమిటీ మండల అధ్యక్షుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక సాయిబాబా ఆలయం నుంచి రెవెన్యూ కార్యాలయం వరకు కమిటీ సభ్యులతో మంగళవారం ర్యాలీ చేశారు. శ్రీను, సూరిపడాల్, లక్ష్మణరావు, తిరుపతి పాల్గొన్నారు.

జి.మాడుగులలో పెసా కమిటీ సభ్యుల ర్యాలీ

'పది' విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

అరకులోయ బయలుదేరిన బాలికలతో ఉపాధ్యాయులు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చదువులో వెనుకబడిన పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరయ్యేందుకు పాడేరు, అరకులోయ బయలుదేరారని ఎంఈవో ప్రసాద్ చెప్పారు. స్థానిక జడ్పీ పాఠశాల హెచ్‌ఎం వరలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపిక చేసిన విద్యార్థులను తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. జడ్పీ పాఠశాల నుంచి 13 మంది బాలికలు, 16 మంది బాలురు ఎంపికయ్యారన్నారు. బాలికలకు అరకు ప్రభుత్వ పాఠశాలలో, బాలురకు పాడేరు ప్రభుత్వ పాఠశాలలో మార్చి పదో తేదీ వరకు ప్రత్యేక తరగతులు జరుగుతాయన్నారు. ఉపాధ్యాయులు చిట్టినాయుడు, బాలరాజు, శ్రీనివాస్, పావని పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఏకలవ్య ప్రిన్సిపల్ రమణారావు సూచించారు. పదో తరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు సభ ఏర్పాటైంది. విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. తహసీల్దారు అన్నాజీరావు, ఎంపీడీఓ రమణబాబు, ఎస్సై సురేష్, గురుకుల బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏకలవ్య ప్రిన్సిపల్ రమణారావు

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ఆదివాసీ ప్రాంతానికి ప్రత్యేకంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని నిరుద్యోగుల సంఘ జిల్లా కన్వీనర్ సత్యనారాయణ, ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ కన్వీనర్ రాధాకృష్ణ డిమాండు చేశారు. పాడేరులో మంగళవారం సమావేశమై పలు అంశాలపై చర్చించారు. గిరిజన ప్రాంతంలో ఉద్యోగాలను ఆదివాసీలతోనే భర్తీ చేయాలని, వచ్చే శాసనసభ సమావేశాల్లో జీవో నం.3 అమలు, ప్రత్యేక డీఎస్సీ, వంద శాతం ఉద్యోగాలు గిరిజనులకే కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని డిమాండు చేశారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని తీర్మానం చేశారు. జ్యోత్స్న, స్వాతిలత, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టీఏసీలో తీర్మానానికి డిమాండు

షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాలపై గిరిజన సలహా మండలి (టీఏసీ)లో తీర్మానం చేయాలని ఆదివాసీ ఐకాస జిల్లా అధ్యక్షుడు రామారావుదొర డిమాండు చేశారు. ఈ నెల 11న టీఏసీ సమావేశం జరగనున్న నేపథ్యంలో అజెండాలో 114వ అంశంగా చేర్చాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తవుతున్నా సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేరలేదన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఐదు వేల ఉద్యోగాలను కోల్పోయామని చెప్పారు. షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాలపై చట్టం చేయాలని ఆదివాసీ సత్యాగ్రహ యాత్రలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, ఎమ్మెల్యేలకు ఇప్పటికే విన్నవించినట్లు పేర్కొన్నారు.

పరిహారం అందించాలని వినతి

అరకులోయ, న్యూస్‌టుడే: బెర్రీబోరర్ సోకిన కాఫీ తోటలకు సంబంధించి పరిహారం అందజేయాలని ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ దొన్నుదొరకు పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. అరకులోయలో మంగళవారం ప్రజాదర్బార్ ఏర్పాటైంది. చినలబుడు పంచాయతీ పరిధిలోని కాఫీ రైతులు బెర్రీబోరర్‌తో తీవ్రంగా నష్టపోయామని, ప్రభుత్వం ప్రకటించిన పరిహారం నేటికీ అందలేదని పేర్కొన్నారు. నియోజకవర్గంలో కాలువలు, తాగునీటి సౌకర్యం, సీసీ రోడ్లు నిర్మించాలని కోరుతూ పలువురు వినతులు ఇచ్చారు. తెదేపా నాయకులు సుబ్బారావు, ఆనందరావు, బొంజుబాబు, దాసుబాబు, లక్ష్మి, గంగ, రాము పాల్గొన్నారు.

ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ దొన్నుదొరకి వినతిపత్రం ఇస్తున్న రైతులు

(c) eenadu

అమరావతి నిర్మాణాల పురోగతిపై నాబార్డు బృందం సంతృప్తి

మ్యాప్ పరిశీలిస్తున్న నాబార్డు సభ్యులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై నాబార్డ్ ప్రతినిధుల బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. మంగళవారం రాయపూడి సమీపంలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న బృందంలో ముంబయి ప్రధాన కార్యాలయానికి చెందిన చీఫ్ జనరల్ మేనేజర్ కె. ఇంకార్సల్, విజయవాడ ప్రాంతీయ కార్యాలయ డిప్యూటీ జనరల్ మేనేజర్ సి.ఆర్.అబువరాజన్, అసిస్టెంట్ మేనేజర్లు కార్తీక్, కె.గణేష్‌కుమార్ ఉన్నారు. వీరు సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబును కలిసి పనుల పురోగతిపై చర్చించారు. అనంతరం ఎల్‌పీఎస్ జోన్-7, ఎన్-10 రహదారి పనులను పరిశీలించారు. రైతుల రిటర్నబుల్ ప్లాట్ల అభివృద్ధికి సిద్ధం చేస్తున్న ఎల్‌పీఎస్ లేఔట్లలో మౌలిక వసతుల పనుల పురోగతిని ఏపీసీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులు వివరించారు. పర్యటనలో ఏపీ సీఆర్డీఏ ఫైనాన్స్, అకౌంట్స్ విభాగ గ్రూప్ డైరెక్టర్ కె.పాలేశ్వరరావు, ఎకనోమెట్రీషియన్ పి.సురేష్‌కుమార్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం అమరావతిలో ఏపీ సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారుల సమన్వయంతో అమలవుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులు సక్రమంగా, ప్రణాళికాబద్ధంగా సాగుతున్నాయని నాబార్డ్ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. రహదారులు, ఎల్‌పీఎస్ లేఔట్లలో జరుగుతున్న అభివృద్ధి పనులు దీర్ఘకాలిక అవసరాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు.

వాజ్‌పేయీ స్మృతివనం బాధ్యత ఏజీఐసీఎల్‌కు అప్పగింత

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతిలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ స్మృతివనం ప్రాజెక్టు పట్టాలెక్కనుంది. ప్రభుత్వం ఈ పనులను ఏజీఐసీఎల్(అమరావతి గ్రోత్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్)కు అప్పగించింది. ఈ ప్రాజెక్టు పర్యవేక్షణ, టెండర్ల ప్రక్రియ, కాంట్రాక్టుల, పరిపాలన వ్యవహారాలు చూడడం ఈ విభాగం బాధ్యత. సీఆర్డీఏతో సమన్వయం చేసుకుంటూ వివరణాత్మక నివేదికలు తీసుకుంటుంది. స్మృతివనంలో కాంస్య విగ్రహంతో పాటు సాంస్కృతిక కేంద్రం, పీఠం, వాజ్‌పేయీ జీవిత విశేషాలు, ఎగ్జిబిషన్ కమ్ మ్యూజియం, గ్రంథాలయం, పార్కులను తీర్చిదిద్దనున్నారు.

తిరగకుండానే... తాగేశారు!

- వాహనాల్లో ఇంధనం పేరిట మాయాజాలం
- జీఎంసీలో అక్రమార్కుల చేతివాటం

ఈనాడు, అమరావతి

జీఎంసీ వాహనాలు

వాహనాలు పెట్రోలు బంకుకు వెళ్తాయి... అక్కడ ఇంధన ఫుల్ ట్యాంక్ ఇంధనం నింపుతారు...

ట్యాంక్ సగం కూడా ఖాళీ అవ్వదు... అకస్మాత్తుగా మరమ్మతుకు గురయ్యాయని పక్కన పెడతారు..

మర్నాడు బాగైపోయిందంటూ చూపించి... మళ్లీ ఫుల్ ట్యాంక్ ఇంధనం నింపుతారు....

మరి... అంతకుముందు రోజు కొట్టించిన ఇంధనం ఏమైంది?

ఈ భేతాళ ప్రశ్నకు గుంటూరు నగరపాలక సంస్థలో సమాధానం ఉండదు... ఎందుకంటే అనేక దశల్లో... ఏళ్లుగా సాగుతున్న తంతు ఇది. అధికారుల నిర్లక్ష్యం... కొంతమంది స్వార్థం.. వెరసి జీఎంసీని ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తున్నాయి.

ఆరేళ్ల కాలంలో ఏటా కేవలం ఇంధనం పేరుతోనే రూ.10 కోట్లకు అటుఇటుగా లెక్కలు చూపించారంటే ఎంతలా తాగేశారో అర్థం చేసుకోవచ్చు. పైగా ఇండెంట్ బుక్‌లనూ ఎవరిష్టమొచ్చినట్టు వారు తీసుకెళ్లిపోతున్నారు.

గుంటూరు నగరపాలక సంస్థలో చెత్త తరలింపు, ఇతర పనులకు వాహనాలు వినియోగిస్తుంటారు. ఇందులో 220 ఈ-ఆటోలుండగా.. ప్రస్తుతం 103 మాత్రమే పని చేస్తున్నాయి. ట్రాక్టర్లు, కాంపాక్టర్లు, జేసీబీ, ఎయిర్ లిఫ్టింగ్ వాహనాలతో పాటు ఉన్నతాధికారుల కార్లు వినియోగంలో ఉన్నాయి. వీటికి డీజిల్, పెట్రోల్ పేరిట గత ఆరేళ్లుగా అడ్డగోలుగా కథ నడిపిస్తున్నారు. ఇష్టానుసారం బిల్లులు పెడుతూ దోపిడీకి పాల్పడుతున్నారు.

ఇదీ పరిస్థితి..

- గత ఆరేళ్లుగా.. ఏటా రూ.10 కోట్లకు అటుఇటుగా బిల్లులు పెడుతున్నట్టు రికార్డులు చెబుతున్నాయి.
- కొన్ని నెలల కిందట లెక్కలు పరిశీలిస్తే 20 రోజుల వ్యవధిలో ఏకంగా రూ.70 లక్షలు ఖర్చయినట్టు చూపించారు. ఓ నెలలో రూ.64 లక్షల బిల్లులు పెట్టారు.
- మరికొన్ని నెలల లెక్కలు చూడగా... రూ.80 లక్షల నుంచి రూ.1.10 కోట్ల వరకు చూపించారు.
- కొన్ని ప్రైవేటు వాహనాలకు అడ్డదారిలో జీఎంసీ ఇంధనం నింపడం అక్రమాలకు పరాకాష్ఠ.
- 2023-24లో రూ.8.07 కోట్లు, 2024-25లో రూ.8.68 కోట్లు, 2025-26లో అర్ధ సంవత్సరానికి రూ.2.97 కోట్లు వ్యయం చేసినట్టు ఉంది.

ఇదేం పద్ధతి?

ఇండెంట్ బుక్‌లను నిర్ణీతస్థాయిలో నిర్వహించాలి. వీటిని కొంతమంది ప్రజాప్రతినిధుల చేతులకిచ్చేశారు. వీటిని అధికారులు.. కొందరు డ్రైవర్లకూ ఇచ్చారు. ఎవరు ఎంత మొత్తంలో ఇంధనం నింపుతున్నారో తెలియని పరిస్థితి.

విజిలెన్స్ విచారణ అవసరం

ఈ అక్రమాలపై 3 నెలల క్రితం విజిలెన్స్ విచారణకు జీఎంసీ ఉన్నతాధికారులు సిఫార్సు చేసేందుకు సన్నద్ధమవగా... అనూహ్యంగా నివేదిక మూలకు చేరింది. వినియోగంలో ఉన్న వాహనాలెన్ని? రోజువారీ అవసరాలు? ఎంతమేర ఇంధనం వినియోగించారు?.. ఇలా అన్ని కోణాల్లోనూ విజిలెన్స్ విచారణ చేస్తే వాస్తవాలు నిగ్గు తేలతాయి.

మూడో దశతో మహర్దశ

మొదలైన అంతరవలయ రహదారి పనులు

ఈనాడు - అమరావతి

గుంటూరు నగరానికి కీలకమైన అంతర వలయ రహదారి మూడో దశ నిర్మాణ పనులు మొదలయ్యాయి. ఇప్పటికే 1, 2 దశలు పూర్తయ్యాయి. ఎట్టకేలకు ఏడేళ్లకు మూడో దశ పట్టాలెక్కడం గమనార్హం. గత తెదేపా హయాంలో నిధులు కేటాయించినా... వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం చేయడంతో ముందుకు కదల్లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మోక్షం కలిగింది. అంతరవలయ రహదారి పూర్తయితే పలు మార్గాలకు అనుసంధానం ఏర్పడి అభివృద్ధి వేగవంతమవుతుంది.

అంతరవలయ రహదారి మూడోదశ నిర్మించే ప్రాంతం

2010లోనే పనులు మొదలైనా......

■ అంతర వలయ రహదారిని 2005లో వీజీటీఎం ఉడా ప్రతిపాదించింది. ■ 2010-14లో తొలి దశలో ఆటోనగర్ నుంచి రెడ్డిపాలెం మీదుగా అమరావతి రోడ్డును అనుసంధానం చేస్తూ 4.7 కిలోమీటర్లు నిర్మించారు. ■ 2014లో అమరావతి రోడ్డు నుంచి స్వర్ణభారతినగర్ వరకు రెండో దశ 2 కిలోమీటర్లకు రూ.29.08 కోట్లతో నిర్మించారు. ■ మూడోదశలో స్వర్ణభారతినగర్ నుంచి పలకలూరు మార్గాన్ని అనుసంధానిస్తూ రూ.33 కోట్లతో నిర్మించేలా ప్రభుత్వం 2019లో గుత్తేదారుకు పనులు అప్పగించింది. అదే సంవత్సరం వైకాపా అధికారంలోకి రావడంతో నిలిచిపోయాయి. ■ 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక స్వర్ణభారతినగర్ వద్ద 180 ఇళ్లను తొలగించి.. వీరికి ప్రత్యామ్నాయంగా స్థలాలు, ఇళ్ల కేటాయించి భూసేకరణ సమస్యను పరిష్కరించింది. ■ ఆక్రమణలన్నీ తొలగిపోవడంతో ప్రస్తుత ధరలకు తగ్గట్లుగా సీఆర్డీఏ రూ.48 కోట్లు అవసరమని అంచనా వేసి నిధులు విడుదల చేసింది.

రహదారి నిర్మాణ వివరాలు ఇలా..

- శంకుస్థాపన: 2026 జనవరి 3
- మూడో దశ పొడవు: 4.25 కిలోమీటర్లు
- వెడల్పు: 80 అడుగులు; వరుసలు: 4
- సెంట్రల్ లైటింగ్ స్తంభాలు: 170
- మురుగునీటి రోడ్డు క్రాస్ చేయడానికి ఆరు బాక్స్ కల్వర్టులు, ఆరు పైపుకల్వర్టులు నిర్మిస్తారు
- యూజీడీ మ్యాన్‌హోల్స్ 112.

నిర్మాణం పూర్తయితే ...

- రాయలసీమ, హైదరాబాద్ వైపు నుంచి వచ్చేవారు పేరేచర్ల నుంచి నేరుగా అమరావతి, విజయవాడ చేరుకోవచ్చు.
- గుంటూరు నగరంలోని విద్యానగర్, గుజ్జనగుండ్ల, పట్టాభిపురం, ఎస్వీఎన్ కాలనీ, స్తంభాలగరువు, ఏటీ అగ్రహారం, శ్యామలానగర్, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాల నుంచి విజయవాడ వైపు ఇన్నర్ రింగ్ రోడ్డు ద్వారా వెళ్లొచ్చు.
- అటు పలకలూరు, ఇటు జేకేసీ కళాశాల రోడ్డు వైపు నుంచి అనుసంధానం ఏర్పడి ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుంది.
- లాంచామ్, అమరావతిరోడ్డుకు కలవడానికి నేరుగా అనుసంధానం కావడం వల్ల అభివృద్ధికి అవకాశాలు మెరుగవుతాయి.
- నగరంలో ట్రాఫిక్ కష్టాలకు తెర పడుతుంది.

గుండెను చూశాం.. మెదడును తాకాం..!

పిల్లలను ఆకట్టుకుంటోన్న జీఎంసీ రాష్ట్రస్థాయి మెడికల్ ఎగ్జిబిషన్

పుర్రెలు, అస్థిపంజరాలు, వెన్నెముక చూశా. అమ్మ కడుపులో బిడ్డ ఎలా ఉంటుందో అనేక దశల్లో చూపించడం బాగుంది. ఊపిరితిత్తులు, మెదడు ఎలా ఉంటాయో తెలుసుకున్నా. డీకంపోజ్ అయితే మెదడు ఎలా ఉంటుందో బాగా చెప్పారు. వీటిని బొమ్మల్లో చూడటం తప్ప నిజంగా చూడటం ఇదే మొదటిసారి. కొన్ని మైండ్ గేమ్స్ ఆడి బహుమతులు గెలుచుకున్నా. **- షేక్ అర్షద్, 7వ తరగతి, శ్రీవెంకటేశ్వర బాలకుటీర్, గుంటూరు**



మానవ అవయవాలు ఎలా పనిచేస్తాయి. అవి పాడైనప్పుడు ఎలాంటి ఆపరేషన్లు చేస్తారో తెలుసుకున్నా. 2 నెలల పిండం నుంచి రెండేళ్ల శిశువు మృతదేహాలు చూశా. కొన్ని మైండ్ గేమ్స్‌లో పాల్గొన్నా. మనం ఆరోగ్యంగా ఎలా ఉండాలి. ఎందుకు ఉండాలో అర్థమైంది. **- మహేష్ బాబు, హెలియోస్ పాఠశాల, చిలకలూరిపేట**

ఈనాడు - అమరావతి

గుండెను చూశారు.. మెదడును తాకారు.. ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం పనితీరును వివరణాత్మకంగా తెలుసుకోవడంతో పాటు.. మృతదేహం (కెడావర్) భాగాలపై వైద్య విద్యార్థుల అభ్యాసాన్ని నేరుగా పరిశీలించారు. గాయాలకు కుట్లు ఎలా వేస్తారు.. అవి చర్మాన్ని ఎలా అతికిస్తాయో స్వయంగా గమనించారు.. ఇలా మానవ శరీర నిర్మాణానికి సంబంధించి ఎన్నో ఆసక్తికర విషయాలను తెలుసుకుంటున్నారు చిన్నారులు. గుంటూరులోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వారం రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మెడికల్ ఎగ్జిబిషన్ ఇందుకు వేదికైంది. నిత్యం 2 వేల మంది వరకు సందర్శిస్తుండగా.. ఇందులో ఎక్కువమంది ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన చిన్నారులే. మంగళవారంనాటికి 14 వేల మంది ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. చిన్నారులు తమ ఆనందాన్ని, అనుభూతిని 'ఈనాడు'తో పంచుకున్నారు.

ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో గాయాలకు కుట్లు ఎలా వేస్తారో నమూనాపై నేర్పుతున్న జీఎంసీ వైద్య విద్యార్థులు

మానవ శరీరం గురించి పుస్తకాల్లో చదువుకున్నాం. వాటిని నేరుగా చూసే అవకాశం దక్కింది. మనిషి మెదడు, గుండె, ఊపిరితిత్తులు వంటివి నిజంగా చూస్తుంటే ఒళ్లు గగుర్పొడిచింది. అమ్మ కడుపులో బిడ్డ ఎలా ఉంటాడో, ఎలా డెలివరీ చేస్తారో బాగా చెప్పారు. మనిషి అవయవాలు ఎలా ఉంటాయో వివరంగా చెప్పారు. **- సుకుమార్, జయప్రతీక్, స్టెమ్స్కూల్, విద్యానగర్, గుంటూరు**

తెలియని ఎన్నో విషయాలు ఇక్కడ తెలిశాయి. ఇంటూబేషన్, మత్తు ఎలా ఇస్తారు. గుండె, ఊపిరితిత్తులు ఎలా కాపాడుకోవాలి. వీటి కోసం పనిచేసే యంత్రాల పనితీరు చూశాం. మెదడుకు శస్త్రచికిత్స చేసేటప్పుడు ఎందుకు మత్తు ఇవ్వరో చక్కగా వివరించారు. **- దివ్య, అశ్వినీలత, ప్రియాంక, సెయింట్ మేరీ కాలేజీ, చేబ్రోలు**

మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్న మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఏడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 15వ తేదీన మహాశివరాత్రి పురస్కరించుకుని భక్తులు త్వరగా దర్శనం చేసుకునేలా క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు అభిషేకాలు నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. తెల్లవారుజాము నుంచి దర్శనం కల్పిస్తున్నారు. క్యూలైన్లో ఉండే భక్తులకు ఉచితంగా తాగునీరు, పాలు, ప్రసాదాలు అందించనున్నట్లు చెప్పారు. తొలిరోజు సుప్రభాత సేవ, పంచహారతులు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం ధ్వజారోహణం నిర్వహించనున్నట్లు తెలిపారు. అమ్మవారు భ్రమరాంబదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు చెప్పారు.

మిర్చియార్డుకు లక్షకు పైగా బస్తాలు

విక్రయానికి వచ్చిన బస్తాలు

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చియార్డుకు మంగళవారం లక్షకు పైగా బస్తాలు వచ్చాయి. సీజన్ ప్రారంభమయ్యాక ఈ స్థాయిలో సరకు రావడం ఇదే ప్రథమం. ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు అమ్మకానికి ఆసక్తి కనబరుస్తున్నారు. ఫలితంగా బస్తాల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. మహా శివరాత్రి పండగ తర్వాత లక్షకు పైగా బస్తాలు వస్తాయని వ్యాపారులు, అధికారులు అంచనా వేశారు. అందుకు భిన్నంగా ముందుగానే సరకు పెరిగింది. మంగళవారం రైతులు 1,02,248 బస్తాలు యార్డుకు తరలించారు. అందులో 98,826 బస్తాలు విక్రయాలు జరిగాయి. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో 21,721 బస్తాలు నిల్వ ఉన్నాయి. ★ ఆర్మూర్ రకాలు మినహా అన్ని రకాల ధరలు రూ.20 వేలకు పైగానే పలుకుతున్నాయి. దేవనూరు డీలక్స్ ధర అధికంగా రూ.27,000 వరకు ఉండగా.. 341 రకాల మిర్చి ధర రూ.26 వేలు ఉంది. మిగత రకాల మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. తాలు రకాలకు కాస్త మెరుగ్గానే ధరలు లభిస్తున్నాయి. తాలు రకాల గరిష్ఠ ధర రూ.12,500 వరకు ఉంది.

పది ఫలితాల్లో అగ్రస్థానమే లక్ష్యం

- ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నాం
- 'ఈనాడు'తో జిల్లా విద్యాశాఖాధికారి సలీంబాషా

ఈనాడు, అమరావతి

గతేడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో గుంటూరు జిల్లా రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానంలో నిలిచింది. ఈసారి మొదటి స్థానమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేస్తున్నాం. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులకు ప్రత్యేక వసతిగృహాల్లో శిక్షణ ఇస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి సలీం బాషా చెప్పారు. పదో తరగతి పరీక్షల సన్నద్ధతపై మంగళవారం ఆయన 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

రైజింగ్ స్టార్స్.. షైనింగ్ స్టార్స్....

మార్చి 16 నుంచి పదో తరగతి పరీక్షలు మొదలవుతాయి. 27 వేల మంది హాజరుకానున్నారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 10,834 మంది ఉన్నారు. 149 పరీక్ష కేంద్రాల్లో పూర్తిస్థాయి వసతులుండేలా చూస్తాం. విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేస్తున్నాం. రోజూ ఒక్కో సబ్జెక్టుపై 20 మార్కులకు పరీక్ష పెడుతున్నాం. 0-11 మార్కులొచ్చిన వారిని రైజింగ్ స్టార్స్‌గా, 11-20 మార్కులొస్తే షైనింగ్ స్టార్స్‌గా విభజించాం.

ప్రత్యేక హాస్టల్స్‌లో శిక్షణ

ఫలితాల్లో వెనుకబడిన విద్యార్థులకు గుంటూరులో 3, తెనాలిలో 2 ప్రత్యేక వసతిగృహాలు ఏర్పాటు చేసి నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నాం. వీటిల్లో చేరేందుకు 404 మంది మొగ్గు చూపగా.. ప్రస్తుతం 178 మంది ప్రవేశం పొందారు. ఒకేషనల్ స్కిల్స్ కూడా నేర్పుతున్నాం.

ప్రాథమికాంశాలపై అవగాహనకు...

వచ్చే విద్యాసంవత్సరంలో పదిలోకి వెళ్లే విద్యార్థులకు వేసవి సెలవుల్లో బేసిక్స్ నేర్పించేందుకు ప్రత్యేక ఫోరమ్స్ ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో ఆసక్తి, చొరవ ఉన్న సబ్జెక్ట్ ఉపాధ్యాయులుంటారు. ఇది పూర్తిగా విద్యార్థులు, ఉపాధ్యాయుల ఇష్టంతో జరిగే కార్యక్రమం. ఉపాధ్యాయులు లేదా దాతలు అల్పాహారం ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నాం. ఏప్రిల్ 25 నుంచి మే 15 వరకు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు శిక్షణ ఉంటుంది. మళ్లీ జూన్ 1 నుంచి పాఠశాలలు తెరిచేవరకు నిర్వహిస్తాం.

6 నుంచి 9వ తరగతి వరకూ..

6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభిస్తాం. తెలుగు, ఆంగ్లం, గణితంలో కనీస ప్రాథమికాంశాలు అబ్బేలా సబ్జెక్ట్ ఉపాధ్యాయ ఫోరమ్స్‌తో శిక్షణ ఇప్పిస్తాం. పాఠశాలల్లో మిగిలిన మధ్యాహ్న భోజన పథకం బియ్యంతో పిల్లలకు అల్పాహారం తయారు చేయించి ఇవ్వాలన్న యోచన ఉంది. ఇటీవలే ఉపాధ్యాయుల అభిప్రాయాలు తీసుకున్నాం. మనబడి - మన భవిష్యత్తు పనులు అవసరం మేరకు తిరిగి పట్టాలెక్కించాలన్న ప్రయత్నం చేస్తున్నాం.

మంగళగిరిలో ఉద్యోగ మేళా 13న

మంగళగిరిలోని వీటీజీఎం-ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 13న ఉద్యోగ మేళా జరుగుతుందని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. కలెక్టరేట్‌లోని హాలులో మేళా పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. మేళాలో దాదాపు 15 కంపెనీలు పాల్గొంటాయని, 597 ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారని తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఫార్మసీ, పీజీ చదువుకున్న 18 నుంచి 25 సంవత్సరాల వయసున్న నిరుద్యోగ యువత.. వారి బయోడేటాతో మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి కొండా సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

-న్యూస్‌టుడే, కలెక్టరేట్

16న అర్ధరాత్రి నుంచి అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏఎన్‌యూలో ఈ నెల 16న అర్ధరాత్రి నుంచి ప్రారంభమయ్యే ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి పక్కాగా ఏర్పాట్లు చేయాలని సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ చెప్పారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో ఏర్పాట్లపై మంగళవారం సమీక్షించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి 8,598 మంది పురుష అభ్యర్థులు ఇందులో పాల్గొంటారన్నారు.

మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ

ఆర్మీ రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ రజత్ సువర్ణ ఏం చెప్పారంటే... ■ అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లరికల్ / స్టోర్ కీపర్, ట్రేడ్స్‌మెన్ తదితర విభాగాల్లో 10వ తరగతి, 8వ తరగతి విభాగాల్లో రిక్రూట్‌మెంట్ ఉంటుంది. ■ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ వివిధ దశల్లో ఉంటుంది. ■ స్పైక్ షూ లేదా సాధారణ బూట్లు ధరించడం మంచిది. ■ శారీరక పరీక్షల్లో భాగంగా పుల్‌అప్స్, లాంగ్‌జంప్ తదితర అంశాల్లో పరీక్షించి.. ఎంపికైన వారికి ఎత్తు, బరువు తదితర పరీక్షలు చేస్తాం. ■ ఎంపికైన వారితో పేరాగ్రాఫ్ రాయిస్తారు. అనంతరం డ్రగ్, వైద్య పరీక్షలు ఉంటాయి. ■ అభ్యర్థులు వారికి నిర్దేశించిన సమయంలో రిక్రూట్‌మెంట్ ప్రదేశానికి చేరుకోవాలి. ■ తుది పరీక్షల్లో ఎంపికైనవారికి రెండు, మూడు నెలల తర్వాత సులభ వైద్య పరీక్షలు నిర్వహించి, నియామకాలు చేపడతాం. ■ ఎంపికైన అభ్యర్థులకు వారి ఈ-మెయిళ్లకు నియామక ఉత్తర్వులు పంపుతాం. ■ కార్యక్రమంలో డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, ఏఎస్పీ హనుమంతు, డీటీసీ సీతారామిరెడ్డి, రవాణా శాఖ అధికారి కె.శ్రీహరి, అగ్నిమాపక శాఖ అధికారి కృష్ణారెడ్డి, డీఎస్‌వో కోమలి పద్మ, డీపీవో నాగ సాయికుమార్, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, సైనిక సంక్షేమ అధికారి ఆర్.గుణశీల తదితరులు పాల్గొన్నారు.

వారం రోజులుగా ఫ్రిజ్‌లో మాంసాహారం నిల్వ

- గుంటూరులో పలు రెస్టారెంట్లలో అధికారుల తనిఖీలు
- సమాచారం తెలిసి హోటళ్లు మూసేసిన నిర్వాహకులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: గుంటూరు నగరంలోని పలు బిర్యానీ సెంటర్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్స్ దుకాణాల్లో మంగళవారం ఆహార భద్రత నియంత్రణశాఖ, తూనికలు-కొలతలశాఖ అధికారులు దాడులు చేశారు. పది బృందాలుగా ఏర్పడి బ్రాడీపేట, అరండల్‌పేట, కింగ్స్ హోటల్‌సెంటర్, లాలాపేట, లక్ష్మీపురం, బృందావన్ గార్డెన్స్ సెంటర్, నగరాలు ప్రాంతాల్లో ఉన్న పలు హోటళ్లలో తనిఖీలు చేశారు. ఈ విషయం తెలిసి పలువురు నిర్వాహకులు రెస్టారెంట్లను మూసేశారు. మొత్తం 16 నమూనాలు సేకరించామని రాష్ట్ర జాయింట్ ఫుడ్ కంట్రోలర్ ఇన్‌ఛార్జి నూతలపాటి పూర్ణచంద్రరావు చెప్పారు.

★ లక్ష్మీపురం మెయిన్‌రోడ్డులో ఉన్న ఒక రెస్టారెంట్‌లో నిర్వాహకులు 60 కిలోల చికెన్, మటన్‌లను వారం రోజులుగా ఫ్రిజ్‌లో నిల్వ ఉంచినట్టు గుర్తించారు. ఇలా చేయడం వల్ల ఫంగస్ వ్యాపించి తిన్నవారు డయేరియా బారిన పడే ప్రమాదం ఉందని పూర్ణచంద్రరావు చెప్పారు. ★ ఒక స్వీట్ షాపు నిర్వాహకుడు 13 కిలోల పూర్ణాల పిండిని ఫ్రిజ్‌లో నిల్వ ఉంచారు. ★ అపరిశుభ్ర వాతావరణంలో స్వీట్లు తయారు చేస్తున్న వ్యాపారులకు నోటీసులిచ్చారు. ★ రెస్టారెంట్లలో మోతాదుకు మించి రంగులు కలిపినట్టు తేలింది. ★ నమూనాలను ల్యాబ్ పరీక్షకు పంపుతామని, నివేదిక వచ్చాక బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పూర్ణచంద్రరావు తెలిపారు. ★ కల్తీ, నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్టు గుర్తిస్తే 94403 79755 ఫోన్ నంబరుకు సమాచారం ఇవ్వాలి. ★ తనిఖీల్లో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లు బి.శ్రీనివాస్, జి.వెంకటేశ్వరరావు, తూనికలు-కొలతలశాఖ జాయింట్ కంట్రోలర్ ఎంఎన్ఎస్ మాధురి, డిప్యూటీ కంట్రోలర్ డీవీ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెస్టారెంట్‌లో తనిఖీ చేస్తున్న పూర్ణచంద్రరావు

450 గ్రాముల బంగారం చోరీ

తాళం వేసి ఉన్న ఇంట్లో అపహరణ

తాడికొండ, న్యూస్‌టుడే: తాళం వేసిన ఇంట్లో 450 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు కిలోల వెండిని దుండగులు చోరీ చేశారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు తాడికొండ మండలం పొన్నెకల్లుకు చెందిన కేసరి అశోక్‌రెడ్డి దంపతులు ఈ నెల 4న కుమారుడి వద్దకు హైదరాబాద్ వెళ్లారు. సోమవారం స్వగ్రామానికి వచ్చి ఇంటి గేటు తీసి చూస్తే ప్రధాన ద్వారాలు పగలగొట్టి ఉన్నాయి. సామాన్లు చెల్లాచెదురుగా పడేసి ఉన్నాయి. గదుల్లోని బీరువా, కబోర్డు తాళాలు పగలగొట్టి ఉన్నాయి. వాటిలో ఉండాల్సిన విలువైన వెండి, బంగారు ఆభరణాలు కనిపించలేదు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సుమారు 2 కేజీల వెండి, 450 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ జరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఐ వాసు పోలీసు బృందంతో వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్ ఆధారాలు, వేలిముద్రలు సేకరించింది. చోరీకి పాల్పడిన ప్రాంతంలో ముగ్గురు వేలుముద్రలు దొరికినట్లు సమాచారం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

పోలీసుస్టేషన్‌లో దొంగలు పడ్డారు!

150 గ్రాముల పుత్తడి మాయం

పొన్నూరు, న్యూస్‌టుడే: పోలీసుస్టేషన్‌లో దొంగలు పడ్డారు.. భద్రంగా ఉంచాల్సిన బంగారాన్ని రక్షకులే మాయం చేశారు. పొన్నూరు అర్బన్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారిని కొంత కాలం కిందట పోలీసు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. బదిలీపై వెళ్తున్న సమయంలో పోలీసుస్టేషన్‌లో భద్రంగా ఉన్న బంగారాన్ని అక్కడే విధులు నిర్వహిస్తున్న మరో రక్షక భటుడికి అప్పగించినట్లు రికార్డులో నమోదైనట్లు సమాచారం.

★ నాటి నుంచి నేటి వరకూ ఆ బంగారం రక్షకభటుడి ఆధీనంలోనే ఉన్నట్లు తెలిసింది. రేషన్ బియ్యం వ్యాపారి అంజి బర్నబాసు హత్య జరిగిన సమయంలో ఆయన శరీరంపై ఉన్న బంగారం, ఇతర కేసులో స్వాధీనం చేసుకున్న బంగారాన్ని కోర్టుకు అప్పగించారు. బంగారాన్ని పోలీసుస్టేషన్‌లో భద్రంగా ఉంచాలని కోర్టు అధికారులు పోలీసులకు అప్పగించారు.

★ ఇటీవల వేరే కేసులో విలువైన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకుని.. భద్రపరిచే సమయంలో అప్పటికే ఆ లాకర్‌లో ఉన్న సుమారు 150 గ్రాముల బంగారం కనిపించడం లేదని రక్షక భటుడు పోలీసు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. పోలీసు అధికారులు వెంటనే ఆ ప్రాంతాన్ని మరోసారి పరిశీలించాలని సూచించారు. మళ్లీ పరిశీలించినా బంగారం మాత్రం కనిపించలేదని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. రక్షక భటుడు జిల్లా పోలీసు ఉన్నతాధికారులను కలిసి ఇందులో తమ ప్రమేయం ఏమి లేదని చెప్పినట్లు సమాచారం. పోలీసుస్టేషన్‌లో బంగారం మాయం కావడంపై పోలీసు ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించి రహస్యంగా విచారణ చేపట్టినట్లు తెలిసింది. పోలీస్‌స్టేషన్‌లోని సీసీ టీవీ దృశ్యాలను అధికారులు పరిశీలిస్తున్నారు. బంగారం విలువ రూ.23 లక్షలు ఉంటుందని అంచనా.

విచారణ చేస్తున్నాం.. దీనిపై పొన్నూరు అర్బన్ సీఐ వీరనాయక్‌ను న్యూస్‌టుడే వివరణ కోరగా.. బంగారం మాయంపై విచారణ చేస్తున్నామని చెప్పారు.

సీడీఈలో 23 కొత్త కోర్సులకు అనుమతి

మార్చి 25లోపు దరఖాస్తులకు అవకాశం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్యా కేంద్రం (సీడీఈ)లో 23 పీజీ కోర్సుల నిర్వహణకు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో(డెబ్) అనుమతి ఇచ్చిందని సంచాలకులు ఆచార్య వెంకటేశ్వర్లు మంగళవారం చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు మార్చి 25లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పీజీ ఆర్ట్స్‌లో ఎంఏ ఆంగ్లం, హిందీ, తెలుగు, సంస్కృతం, ఎకనమిక్స్, హిస్టరీ పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, సోషల్‌వర్క్, జర్నలిజం, ఎంకామ్ అకౌంట్స్, బ్యాంకింగ్, ఎంబీఏ అనుబంధ కోర్సులు, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్‌ఫర్మేషన్ సైన్స్, సైన్స్ విభాగంలో ఎమ్మెస్సీ బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణితం, గణాంకాలు, కంప్యూటర్ సైన్స్, 8 ఎంబీఏ అనుబంధ కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు సంచాలకులు తెలిపారు.

మార్చి 8న ఎంసీఏ.. ఎంబీఏ ప్రవేశ పరీక్ష.. సీడీఈ పరిధిలోని ఎంసీఏ, ఎంబీఏ కోర్సుల్లో చేరే విద్యార్థులకు మార్చి 8న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు సంచాలకులు ఆచార్య వెంకటేశ్వర్లు చెప్పారు. ఈ కోర్సుల్లో చేరే విద్యార్థులు డిగ్రీ పూర్తి చేయాలని.. ఇంటర్, డిగ్రీల్లో గణితం కచ్చితంగా చదివి ఉండాలనే నిబంధన విధించామన్నారు. ఎంబీఏ ఫైనాన్స్, మార్కెటింగ్, హెచ్ఆర్ఎం, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ మేనేజ్‌మెంట్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ట్రావెల్ టూరిజం మేనేజ్‌మెంట్, బిజినెస్ ఎనలటిక్స్, ఐబీ మేనేజ్‌మెంట్ కోర్సులు ఉన్నాయని వీటిలో రెండింటిని మాత్రమే ఎంచుకోవాలనే నిబంధన విధించామని చెప్పారు. ఏపీ ఐసెట్ 25లో ర్యాంకులు సాధించిన అభ్యర్థులు నేరుగా కోర్సులో చేరవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

పూర్వవైభవం తీసుకొస్తాం: వెంకటేశ్వర్లు

దూరవిద్యా కేంద్రానికి పూర్వ వైభవం తీసుకొస్తామని సంచాలకులు ఆచార్య వెంకటేశ్వర్లు అన్నారు. దూరవిద్యా పరీక్షల్లో చూచిరాతకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నామన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏదైనా కేంద్రంపై ఆరోపణలు వస్తే వెంటనే రద్దు చేస్తున్నామని తెలిపారు.

(c) eenadu

శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయము
పశు పరిశోధనా స్థానం, లాంఫారం, గుంటూరు - 522034

టెండరు నోటీసు

టెండరు నోటీసు నెం. F/69/2019. తేది.10.02.2026 టెండరు ఐడి:881495 పశు పరిశోధనా స్థానం, లాంఫారం, గుంటూరు వారికి వరిగడ్డి సరఫరా కోసం వివిధ సంస్థల నుండి ఇ-టెండర్లు కోరబడుతున్నవి. పూర్తి వివరములను www.svvu.edu.in లేదా https://tenders.apeprocurement.gov.in నుండి పొందగలరు.

ప్రొఫెసర్ అండ్ ఆఫీసర్ ఇన్‌ఛార్జి

సైబర్ భద్రతపై అవగాహన తప్పనిసరి

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో మంగళవారం సేఫర్ ఇంటర్నెట్ డే-2026 సందర్భంగా జరిగిన సభలో సైబర్ నేరాల నుంచి రక్షించుకోవడం, వ్యక్తిగత సమాచారాన్ని సురక్షితంగా ఉంచుకోవడం తదితర అంశాలపై రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఏటా ఫిబ్రవరిలో రెండో మంగళవారం ప్రపంచవ్యాప్తంగా సేఫర్ ఇంటర్నెట్ డే అవగాహన దినోత్సవం చేసుకుంటారన్నారు. అంతర్జాలాన్ని సురక్షితంగా, బాధ్యతాయుతంగా వినియోగించాలనే అవగాహన ప్రజల్లో పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. అంతర్జాలం వల్ల విద్య, సమాచార మార్పిడి, వ్యాపారం వంటి అనేక లాభాలు ఉన్నప్పటికీ, సైబర్ మోసాలు, డేటా చోరీ, ఆన్‌లైన్ వేధింపులు, ఫేక్ న్యూస్ వంటివి కూడా జరుగుతున్నాయన్నారు. ఈనేపథ్యంలో విద్యార్థులు, యువత, ప్రజలు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె. ఖాజావలి, ఎన్ఐసీ జిల్లా సమాచార అధికారి పి.మోహన రాగిణి తదితరులు పాల్గొన్నారు.

స్థలం కొలతలు వేయడం లేదని యువకుడి ఆందోళన

రెవెన్యూ అధికారుల తీరుకు నిరసనగా సెల్‌టవర్ ఎక్కిన వైనం

చిన్నరాజుతో మాట్లాడుతున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు

మేడికొండూరు, న్యూస్‌టుడే: రెవెన్యూ అధికారులు స్థలం కొలతలు వేయడం లేదని ఆరోపిస్తూ మేడికొండూరులో యువకుడు సెల్‌టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. అధికారులు నచ్చజెప్పడంతో రెండున్నర గంటల తరువాత కిందకు దిగాడు. కొర్రపాడుకు చెందిన పుల్లగూర చిన్నరాజు మేడికొండూరులో మంగళవారం మధ్యాహ్నం సెల్ టవర్ ఎక్కాడు. విషయం తెలుసుకున్న ఎస్సై ఖాజీబాబు, రెవెన్యూ అధికారులు అక్కడకు వెళ్లారు. కిందకు దిగాలని చిన్నరాజుకు సూచించారు. అతను పట్టించుకోలేదు. అప్పటికే అతడి జేబులో ఉన్న ఒక కాగితం కింద పడేశాడు. తర్వాత సెల్ఫీ వీడియో విడుదల చేశాడు. దాంట్లో చిన్నరాజు మాట్లాడుతూ..కొర్రపాడులో తమ కుటుంబానికి స్థలం ఉంది..దాన్ని కొలత వేయాలని సంవత్సర కాలంగా మేడికొండూరు తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. మంగళవారం మరోసారి తహసీల్దారును కలిశాను. అయినా స్పందించలేదు. స్థలం కొలవకుండానే కొలతలు వేశామని చెబుతున్నారు. నాకేమైనా జరిగితే అధికారులు బాధ్యత వహించాలని చిన్నరాజు వీడియోలో పేర్కొన్నాడు. తర్వాత తహసీల్దారు రాఘవరావు అక్కడకు వచ్చారు. అందరూ కలిసి నచ్చజెప్పడంతో చిన్నరాజు ఎట్టకేలకు కిందకు దిగాడు. పోలీసులు అతడ్ని స్టేషన్‌కు తీసుకెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం రెవెన్యూ అధికారులు కొర్రపాడు గ్రామం వెళ్లారు.

చిన్నరాజు కుటుంబానికి న్యాయం చేస్తాం

తహసీల్దారు రాఘవరావు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ చిన్నరాజు కుటుంబానికి పూర్వీకుల నుంచి సంక్రమించిన స్థలాన్ని గతంలో రెండు సార్లు, నేను బాధ్యతలు స్వీకరించాక మరో 2 దఫాలు కొలిచాం. అతని వద్ద ఉన్న కాగితాల లెక్కలకు, ప్రస్తుతం స్థలం ఉన్న కొలతల మధ్య కొంత వ్యత్యాసం వస్తుంది. ఈ నేపథ్యంలో కోర్టును ఆశ్రయించాలని గతంలోనే సర్వేయర్లు వారికి సూచించారు. అదే చేయమని మంగళవారం కూడా చెప్పాం. అతను సెల్‌టవర్ దిగాక కొర్రపాడు వెళ్లి స్థలం, దానికి సంబంధించిన కాగితాలు మరోసారి పరిశీలించాం. దరఖాస్తుదారు, హద్దుదారులు, గ్రామ పంచాయతీ అధికారులతో మాట్లాడి తదుపరి చర్యలు తీసుకుంటాం. చిన్నరాజు కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

పారిశ్రామిక పార్కులకు స్థలాలు గుర్తించండి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కులకు స్థలాలు గుర్తించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో మంగళవారం అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో స్థలాలు గుర్తించినట్లు నివేదికలు అందాయని, మిగిలిన నియోజకవర్గాల్లో త్వరగా స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మండలాల్లో ఉన్న గృహ లేఔట్లు, మౌలిక వసతుల వివరాలు సమర్పించాలని ఆదేశించారు. లేఔట్‌లో స్థలాలు, ఇళ్ల లబ్ధిదారుల వివరాలు పొందుపర్చాలని స్పష్టం చేశారు. జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

అభ్యాసకుల నమోదు వేగవంతానికి ఆదేశం

కలెక్టరేట్(గుంటూరు): అక్షర ఆంధ్ర అభ్యాసకుల వివరాలు.. యాప్‌లో అప్‌డేట్ ప్రక్రియను వాలంటీర్లు వేగవంతం చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపై కలెక్టర్ మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రెండు రోజుల్లో యాప్‌లో నమోదు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాను అక్షరాస్యతలో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఉల్లాస్-అక్షర ఆంధ్ర కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాలు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR DISTRICT

E-PROCUREMENT SHORT TENDER NOTICE
Nit No.SE/AE2/APEWIDC/74/2025-26, Dated: 10.02.2026 (2nd Call)
Downloading commencement on 11.02.2026 and closing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited for Certain Furniture works in Guntur District with an Estimate cost Rs.10.00 Lakhs Further details may be viewed at **http://tender.apeprocurement.gov.in.** Contact APEWIDC Circle Office, Guntur - Mobile No.9703336838.
Note: Changes/ amendments if any will only be communicated through above e-procurement platform.
Sd/- Superintending Engineer, APEWIDC, Guntur.

నకిలీ నోట్ల చలామణి ముఠా అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ఆదినారాయణ, సీఐ శ్రీలక్ష్మి

చంద్రుగొండ, న్యూస్‌టుడే: తాళాలు వేసి ఉన్న ఇళ్లల్లో పట్టపగలే దొంగతనాలకు పాల్పడుతూ, నకిలీ నోట్లు చలామణి చేస్తున్న నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు కొత్తగూడెం డీఎస్పీ ఎల్.ఆదినారాయణ చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్లో(కొత్తగూడెం-విజయవాడ) మంగళవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఇది గమనించి పారిపోతుండగా నలుగురు నిందితులను పట్టుకున్నారు. వారిని విచారించగా నకిలీ రూ.500 నోట్లు లభ్యమయ్యాయి. వీరు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని తల్లాడ, ఏన్కూరు, చంద్రుగొండ, జూలూరుపాడు, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని పలు చోరీలకు పాల్పడ్డట్లు గుర్తించారు. ఇళ్ల తాళాలు పగలగొట్టి బీరువాల్లో నగదు, బంగారం, వెండి ఆభరణాలను అపహరించుకెళ్లారు. వీటిని విక్రయించి వచ్చిన డబ్బుతో హైదరాబాద్ నుంచి నకిలీ రూ.500 నోట్లు కొనుగోలు చేసి తెస్తున్నారు. వీటిని కొత్తగూడెం, చంద్రుగొండ, ఏపీలో చలామణి చేస్తున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.3.50 లక్షల విలువైన నకిలీ నోట్లు, రూ.50 వేల విలువైన అసలు నోట్లు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఏపీలోని గుంటూరు శారదాకాలనీకి చెందిన చల్లా సురేశ్, పత్తిపాడు మండలం గోరంట్లకు చెందిన జల్లేపల్లి వెంకటేశ్వరరావు, హైదరాబాద్‌కు చెందిన బండారి వంశీ, ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలానికి చెందిన గాదె నాగరాజులను అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు డీఎస్పీ ఆదినారాయణ తెలిపారు. నకిలీ కరెన్సీ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మీ, చంద్రుగొండ, జూలూరుపాడు, అన్నపురెడ్డిపల్లి ఎస్ఐలు శివరామకృష్ణ, రవి, విజయసింహారెడ్డి పాల్గొన్నారు.

తితిదేకు రూ.10 లక్షల విరాళం

తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరికి విరాళం డీడీ అందిస్తున్న దాత సుధారాణి కుటుంబం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు గుంటూరుకు చెందిన ఎన్.సుధారాణి రూ.10,01,116 విరాళంగా అందించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తితిదే అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్యచౌదరికి విరాళం డీడీని అందజేశారు. దాతలను అదనపు ఈవో అభినందించారు.

సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం

చెవిలో పువ్వులు పెట్టుకుని, అర్ధనగ్నంగా మోకాళ్లపై నిలబడి సహకార సంఘాల ఉద్యోగుల నిరసన

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆపేది లేదని వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల ఐక్యవేదిక నాయకులు నినదించారు. గుంటూరు శ్యామలనగర్‌లోని సహకార శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమాలు మంగళవారం 11వరోజు కొనసాగాయి. నిరసనలో భాగంగా ఉద్యోగులు మోకాళ్లపై అర్ధనగ్నంగా నిలబడి చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.వి.నాగేశ్వరరావు, జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మువ్వా వెంకటేశ్వరరావు, పి.సత్యనారాయణ, బాపట్ల జిల్లా అధ్యక్షుడు రాజేంద్రనాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్మోహనరావు, అంజిరెడ్డి, ఒంగోలు జిల్లా అధ్యక్షుడు పి.హనుమంతరావు, ఎం.మల్లికార్జున, కడప జిల్లా అధ్యక్షుడు ఐ.కొండయ్య, ప్రధాన కార్యదర్శి జి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం (క్వింటా ధరలు)

వచ్చిన టిక్కీలు	1,02,248
అమ్మకాలు	98,826
నిల్వలు	21,721
నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)	
334	13,500-23,000
నంబర్ 5	13,500-22,500
273	14,000-22,000
341	14,000-26,000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ	
తేజ	13,000-20,500
బాడిగ	14,000-25,000
దేవనూరు డీలక్స్	15,000-27,000
ఆర్మూర్	13,000-18,000
ఏసీ కామన్ వెరైటీ	
334	13,500-21,500
నెంబర్ 5	13,000-21,000
341	14,000-24,000
సూపర్ 10	13,500-22,500
ఏసీ స్పెషల్ వెరైటీ	
తేజ	13,000-19,000
బాడిగ	14,000-24,500
దేవనూరు డీలక్స్	15,000-25,000
తాలు	7,600-12,500

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

పింఛనులో 10 శాతం కోత

ఉపాసెల్ పూర్వ అధికారిపై చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ పరిధిలో పింఛన్ల పంపిణీలో అవకతవకలకు పాల్పడిన ఉపాసెల్ పూర్వ సూపరింటెండెంట్ ఎం.జాన్‌బాబుపై చర్యలు తీసుకుంటూ మంగళవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి సంబంధించి ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో అధికారులు విచారణ చేశారు. అవినీతి జరిగినట్లు తేలడంతో జాన్‌బాబుపై చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు నివేదించారు. పింఛనులో 10 శాతం చొప్పున ఐదేళ్లపాటు కోత విధించారు.

యార్డులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు

అధికారులతో మాట్లాడుతున్న జేడీ శ్రీనివాసరావు

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చి యార్డుకు సరుకు పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ సంయుక్త సంచాలకులు కాకుమాను శ్రీనివాసరావు సూచించారు. [illegible]

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.ల్లో)

[illegible]

91.9 FM Vijayawada
ఈఫ్ఎమ్ కార్యక్రమాలు సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వు నేను	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్	రా. 12 - ఉ. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
రికవరీ ఆఫీసర్-1 కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro1.drt_vskp@outlook.com. ఫోన్: 0891-2957044

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
R.P. No. 29 of 2019 in OA No. 478 of 2017

(1) కెనరా బ్యాంక్, చంద్రమౌళీ నగర్ బ్రాంచ్, గుంటూరు జిల్లా వర్సెస్ M/s. సాయి రాఘవేంద్ర కాటన్ ట్రేడర్స్ మరియు ఇతరుల మధ్యనున్న ఒ.ఎ. నెం. 478/2017నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్ (22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ 03.12.2019 తేదిన జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపబడినది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ. 10,92,41,758.63/- (అక్షరాల పది కోట్ల తొంభై రెండు లక్షల ... [illegible]

[illegible]

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 16.03.2026, సా. 4 గం.ల వరకు | వేలం తేది: 18.03.2026

[illegible]

షెడ్యూల్ ఆస్తి "ఏ": (ప్రత్తిపాడు యస్ఆర్ఒ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1308/2012 తేది 26.03.2012 ప్రకారం 2వ ప్రతివాది అయిన శ్రీ. మండల పాముల రెడ్డి పేరున గల ఆస్తి) గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు-యస్ఆర్ఒ, యనమండల గ్రామ పంచాయతీ పరిధి, సర్వే నెం. 733/డి, మొత్తం ఎ. 1.18 సెంట్లు విస్తీర్ణంలో ఎ.0.55 సెంట్లు లేదా 2662 చ॥గ॥ ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ప్రభుత్వ పాఠశాల మరియు తోడేటి తిరుపతయ్య యొక్క భూమి, దక్షిణం: ఆరావళి వెంకట కోటేశ్వరరావు యొక్క భూమి, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఆర్‌సిఎం లింక్ నెం. 253 భూమి.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.30-01-2026 న జారీచేయడమైనది)

సం/- అవసరాల అనీల్, రికవరీ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకొనబడిన బ్యాంక్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ పేర్కొన్న స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి పడిన దిగువ తెలిపిన బకాయిలు మొత్తం + వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను 'ఎక్కడ ఉన్నది అలాగే' "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నదో అలాగే" పద్ధతిలో తేది:27-02-2026న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

ఇ-వేలం తేది&సమయం: 27-02-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు

[illegible]

రిజర్వు ధర: రూ.1,12,59,000/-, ధరావత్తు: రూ.11,25,900/-, బిడ్ పెంపుదల: రూ.1,12,590/-

[illegible]

రిజర్వు ధర: రూ.13,79,000/-, ధరావత్తు: రూ.1,37,900/-, బిడ్ పెంపుదల: రూ.13,790/-

[illegible]

రిజర్వు ధర: రూ.69,00,000/-, ధరావత్తు: రూ.6,90,000/-, బిడ్ పెంపుదల: రూ.69,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.58,41,000/-, ధరావత్తు: రూ.5,84,100/-, బిడ్ పెంపుదల: రూ.58,410/-

[illegible]

తేది: 10.02.2026 ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మరియు మా జోనల్ కార్యాలయం చిరునామా, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034 మరియు బ్రాంచ్ ఆఫీస్ : పిడుగురాళ్ల వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక [illegible]

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. PIDUUTF1705120002, తేది: 16-05-2017

[illegible]

... లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద రుణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU e Classifieds

SECURITY GUARDS
సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. లక్ష్మీపురం మెయిన్‌రోడ్‌లో పని చేయుటకు, 12 గం॥లు డ్యూటీ, జీతం: 13000/-, వివరాలు: 7288004466

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్). ✆ 81422 92071.

TATA కంపెనీలో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీము లీడర్లు కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. ✆ 99089 85109.

గుంటూరులో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు MBA, B.Tech చేసి మార్కెటింగ్‌లో అనుభవం కలిగిన M/F కావలెను. Ph. No. 90000 13471, 94932 41199.

JOBS
TECHNICAL Skills Nerchukoni Job lo set avvali anukone vallaku sada avakasam. Training period 1 month. if you are ready to join Job after Course. No Interview. More detailes Contact: 8712625322 in between 8 am to 9 am. Limited Seats only.

We are hiring-USA Counselor 1.Student Counseling, 2.University Admissions &Visa Guidance &Excellent English, Comm. Skills, Int. Candidates Ladies Only. Gnt. +91 7780781382.

అకౌంటెంట్ (M/F) కావలెను. తెనాలిలోని ప్రముఖ జ్యూయలరీ షాపు కొరకు Tallyలో అనుభవం ఉన్నవారు మాత్రమే సంప్ర॥ ✆ 98665 57722.

గుంటూరు హౌసింగ్ బోర్డు మామిడి కళ్యాణ మండపం నందు గుమస్తా కావలెను. వయస్సు: 30 సం॥-40 సం॥లోపు. ఉ. 9 గంటల తరువాత. సంప్ర॥ 9441435555.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్(50), టెలీకాలర్స్(10), DDOలు(10) కావలెను. ✆ 78010 32689.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

తెనాలి

•తెనాలి •పొన్నూరు

మల్లేశ్వరస్వామి ఆలయ పాలక మండలి నియామకం

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థాన పాలక మండలి సభ్యులను నియమిస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చేబ్రోలు వెంకట భాస్కర పున్నారావు, కంభంపాటి వెంకయ్య, కోసూరి పూర్ణచంద్రరావు, కొమ్మూరి మల్లికార్జున రావు, భైరపునేని ధనలక్ష్మి, కొండా లత, ధూపాటి శివ శంకరరావు, వడ్లమూడి సువర్ణ లక్ష్మి, పుల్లం రాజేశ్వరి, బండారు మల్లేశ్వరి, వరికూటి వీర సుధాకరరావు, బాణావత్ మంగమ్మ, పాముదుర్తి నాగలక్ష్మితో పాటు ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ధనమహేశ్వర ప్రసాద్‌కు అవకాశం దక్కింది. రెండేళ్ల పాటు వీరు పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఎంపీఈడీ.. డీపీఈడీ ఫలితాల విడుదల

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని వ్యాయామ కళాశాలలో గతేడాది డిసెంబరులో నిర్వహించిన ఎంపీఈడీ, డీపీఈడీ పరీక్షల ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ మంగళవారం విడుదల చేశారు. ఎంపీఈడీ రెండో ఏడాది మూడో సెమిస్టర్‌లో 89 మంది పరీక్ష రాయగా 86 మంది, డీపీఈడీ రెండో ఏడాది మూడో సెమిస్టర్‌లో 215 మంది పరీక్ష రాయగా 210 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకన కోసం ఈ నెల 19 లోపు ఒక్కో పేపర్‌కు రూ.1860 చెల్లించాలన్నారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 6700
అత్యల్పం: 5000
సగటు: 6000

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పొన్నూరు 23వ వార్డు పార్కు రోడ్డులో వీధి దీపం వెలగడం లేదు. మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. **- కె. మధుబాబు, 23వ వార్డు** ✔ పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. **- షేక్ హసీనా, సహాయ ఇంజినీరు** ? పొన్నూరు 7వ వార్డులోని మురుగు నీటి కాలువలో వ్యర్థాలు పేరుకున్నాయి. **- పి.రాంబాబు, 7వ వార్డు**
✔ వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం.
- పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి
★ పట్టణ పరిధిలోని 2వ వార్డులో పేరుకుపోయిన చెత్తను కార్మికులు తొలగించారు. – న్యూస్‌టుడే, పొన్నూరు

అతివేగం.. అప్రమత్తంగా లేకపోవడంతోనే ప్రమాదాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

అతివేగం, అప్రమత్తంగా లేకపోవడమే ప్రమాదాల సంఖ్య పెరగడానికి కారణాలుగా పోలీస్ విభాగం గుర్తించింది. ప్రమాదాల నివారణకు పోలీసులతో పాటు అనుబంధ విభాగాలు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. హెచ్చరిక, అవగాహన ఫ్లెక్సీలు, వేగ నిరోధకాల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నారు.

కారణాలు ఇలా: ఇతర ప్రాంతాలతో అనుసంధానం, రద్దీ మార్గాల్లో ప్రమాదాలు అధికంగా చోటు చేసుకున్నాయి. ఎదుటి వాహనాలను ప్రమాదకరంగా ఓవర్ టేక్ చేయడం, నిర్లక్ష్య డ్రైవింగ్, వాహనాలు నడపడం సరిగ్గా రాకపోవడం, వ్యతిరేక దిశలో వాహనం నడపడం, మద్యం తాగి నడపడం, శిరస్త్రాణం ధరించకపోవడం, రాత్రి వేళ రోడ్డు సరిగ్గా కనిపించకపోవడం, నిద్ర మత్తు తదితర కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి.. ప్రాణాలు పోతున్నాయి.

అవగాహన పెంపునకు ఫ్లెక్సీల ఏర్పాటు..

2025లో తెనాలి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల వివరాలు ఇలా ఉన్నాయి.

పోలీస్ స్టేషన్	రోడ్డు ప్రమాదాలు	మృతులు
తెనాలి వన్ టౌన్	4	0
తెనాలి టూ టౌన్	4	2
తెనాలి త్రీ టౌన్	26	10
తెనాలి రూరల్	22	12
కొల్లిపర	9	4
పొన్నూరు టౌన్	13	4
పొన్నూరు రూరల్	17	10
చేబ్రోలు	39	16
మొత్తం	134	58

★ ఈ గణాంకాలు అధికారికంగా నమోదైనవి మాత్రమే. చాలా ప్రమాదాల్లో సంబంధితులు మాట్లాడుకోవడం, ఇతర కారణాలతో కేసుల వరకు చేరవు. ఒక్క ఏడాది ప్రమాదాలు 58 కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగల్చగా.. అంతకు మించిన వారి కుటుంబాలూ బాధితులుగా మారారు. ప్రాణాపాయం తప్పినా చాలా మంది బాధితులు కాళ్లు, చేతులు విరిగి, ఇతర తీవ్ర గాయాల బారిన పడి నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

బ్లాక్ స్పాట్ల గుర్తింపు

– బి.జనార్దనరావు, డీఎస్పీ

ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్న బ్లాక్ స్పాట్లను గుర్తించాం. ఆయా చోట్ల హెచ్చరిక బోర్డులు, అవగాహన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాం. అవసరమైన చోట్ల రంబుల్ స్ట్రిప్స్, బ్లింకర్స్‌కు ప్రణాళిక తయారు చేసుకున్నాం. విజువల్ పోలీసింగ్ సమయంలోనూ ఆయా ప్రాంతాల్లో అవకాశం ఉన్నంత వరకు సిబ్బందిని కేటాయిస్తున్నాం. శిరస్త్రాణం ధరించాలని అవగాహన కల్పిస్తున్నాం.

ఘనంగా శాస్త్రీయ సంగీత ఉత్సవాలు

కీర్తనలు ఆలపిస్తున్న సింధురాగేశ్వరి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: శ్రీసీతారామ గాన సభ తెనాలి ప్రాంత ప్రజలకు సుపరిచితం. నిర్వాహకులు సంగీత ఉత్సవాల పేరిట 1945 నుంచి ఆంధ్రా ప్యారిస్‌లో నాలుగు నెలలకోసారి మూడు రోజుల పాటు నిర్వహిస్తుంటారు. పట్టణానికి చెందిన నారుమంచి సుబ్బారావు ఈ సభ వ్యవస్థాపకులు. ఆయన మరణం తరువాత ఏఎన్‌యూ భౌతికశాస్త్రం ఆచార్యులు దివంగత నారాయణమూర్తి సభను ముందుకు నడిపించారు. 11 మంది సభ్యులతో ప్రారంభమైన ఈ సభ ప్రస్తుతం 200కి చేరింది. నారాయణ మూర్తి తరువాత ఆయన సతీమణి రమణి, సభ్యులు కార్యక్రమాలు నిరాటంకంగా నడిపిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి నుంచి పట్టణ బోసురోడ్డులోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. విజయవాడకు చెందిన మల్లాది సింధురాగేశ్వరి కీర్తనలు అలరించాయి. 11న మల్లాది శివానంద యశస్వి, 12న గుంటూరుకు చెందిన డాక్టర్ ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి హరికథాగానం అలరించనుంది.

విద్యార్థులకు అభినందన

ఇటీవల విడుదలైన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ డిగ్రీ మూడు, ఐదు సెమిస్టర్ల ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చింతల శ్రీనివాసరావు తెలిపారు. బీకాంలో 95 శాతం ఉత్తీర్ణతతో పాటు గణితంలో ఏడుగురు విద్యార్థులు 70కు 70 మార్కులు సాధించారన్నారు. కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. కళాశాల గౌరవ అధ్యక్షుడు బొల్లిముంత ఆంజనేయులు, డైరెక్టర్ ప్రిన్సిపల్ బొల్లిముంత శివరామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

అనుమతిలేని వెంచర్‌పై సీఆర్‌డీఏ కొరడా

పెదకాకాని, న్యూస్‌టుడే: తక్కెళ్లపాడులో అనుమతి లేకుండా వేసిన వెంచర్‌ను మంగళవారం సీఆర్‌డీఏ టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ పావని ఆధ్వర్యంలో సిబ్బంది ధ్వంసం చేశారు. కొన్ని నెలల కిందట ఓ వ్యక్తి రెండు ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయ భూమిలో ప్లాట్లుగా మార్చి రోడ్లు వేశారు. ఆ సమయంలో పక్కనే ఉన్న వాగును సైతం ఆక్రమించి రోడ్డుగా మార్చారు. దీనిపై గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో సీఆర్‌డీఏ అధికారులు వెంచర్ యజమానికి నోటీసులు అందజేశారు. నోటీసులోని గడువు దాటినా స్పందన లేకపోవడంతో.. చర్యలు తీసుకున్నట్లు సీఆర్‌డీఏ టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ చెప్పారు. మరో వైపు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సోమవారం సీఆర్‌డీఏ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు ఇచ్చినందుకే అధికారులు చర్యలు తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి.

వెంచర్‌లోని రోడ్డును ధ్వంసం చేస్తున్న జేసీబీ

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

పొన్నూరు, న్యూస్‌టుడే: వచ్చే నెల 14న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌లో కేసులను ఇరువురి ఆమోదంతో పరిష్కరించుకోవచ్చని పొన్నూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి పేర్కొన్నారు. మంగళవారం పొన్నూరు సివిల్ కోర్టు ప్రాంగణంలో పోలీసు అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ.. లోక్‌అదాలత్ కార్యక్రమంలో పోలీసు అధికారులు భాగస్వాములు కావాలని కోరారు. క్రిమినల్, సివిల్, కుటుంబ తగదాలు, చెక్ బౌన్స్ తదితర కేసులను పరిష్కరించుకునే వెసులుబాటు ఉందని వెల్లడించారు.

మాట్లాడుతున్న సివిల్ జడ్జి జి.రుక్మిణి

కులమతాల మధ్య చిచ్చుకు స్వస్తి పలకండి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: లడ్డూ ప్రసాదాన్ని వాడుకుని శ్రీవారి భక్తుల నమ్మకంతో ఆడుకోవడం తగదని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ.. కులమతాల మధ్య చిచ్చుపెట్టే చర్యలకు స్వస్తి పలకాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు.

సామాజిక భవనం ప్రారంభోత్సవం నేడు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం గుడివాడకు సామాజిక భవనం సమకూరింది. గ్రామ మాజీ సర్పంచి దివంగత మేడూరు బసవపున్నయ్య, సత్యవతమ్మ దంపతుల కుమార్తె, ప్రవాస భారతీయురాలు డాక్టర్ యలవర్తి రంగనాయకి రూ.25 లక్షల వితరణతో ఈ భవంతి నిర్మాణం జరిగింది. నిర్మాణ పనులను సర్పంచి యడ్లపాటి రాకేష్ పర్యవేక్షించారు. బుధవారం సాయంత్రం భవన ప్రారంభోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

గ్రంథాలయాలతో కలలు సాకారం చేసుకోండి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: గ్రంథాలయాలను వినియోగించుకుని కలలు సాకారం చేసుకోవాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యురాలు ఎం.పద్మజ సూచించారు. మంగళవారం తెనాలి శాఖ గ్రంథాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె లైబ్రరీ నిర్వహణ గురించి, ఈ పుస్తకాలు ఎలా ఉపయోగపడుతున్నాయని పాఠకులను అడిగి తెలుసుకున్నారు. కావాల్సిన అదనపు పుస్తకాల వివరాలను ఎప్పటికప్పుడు గ్రంథ పాలకులకు తెలియజేయాలని పేర్కొన్నారు. పూర్ణచంద్రరావు, ఎస్.లావణ్య పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి రూ.1.90 కోట్లు మంజూరు

పొన్నూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల్లో 11 సిమెంటు రహదారుల నిర్మాణ పనులకు రూ.1.90 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్ చెప్పారు. మంగళవారం విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ నిర్వహించిన సమావేశానికి ఆచార్య గంగాధర్, మాజీ వీసీ ఆచార్య వియ్యన్నారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విశ్వవిద్యాలయం స్థాపించి యాభై ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా తొలితరం విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ మాట్లాడుతూ.. జీవన్ ప్రమాణ్ తరహాలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యాప్‌ను తయారు చేస్తున్నామన్నారు. మాజీ వీసీ ఆచార్య వియ్యన్నారావు మాట్లాడుతూ.. నిధి పోర్టల్‌కు వెళ్లడం వల్ల ఈ నెల పింఛన్లు ఆలస్యంగా వచ్చాయన్నారు. రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, విశ్రాంత ఉద్యోగులు విష్ణువర్ధన్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను సన్మానిస్తున్న ఆచార్య గంగాధర్

డ్రోన్ల వినియోగంతో సమయం ఆదా

కొల్లిపర, న్యూస్‌టుడే: పురుగు మందు పిచికారీకి డ్రోన్ల వినియోగం లాభదాయకమని మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం తూములూరులో నిర్వహించిన రైతు సదస్సులో ఆయన మాట్లాడారు. జొన్న, మొక్కజొన్న వ్యవసాయ క్షేత్రాల్లో డ్రోన్ వినియోగంతో రైతులకు సమయం, కూలి ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు. క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్లు అద్దెకు లభిస్తున్నాయని తెలిపారు. ఏఈవో సోని, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఏవో

HEALTH HOSPITALS

భరోసా, బాధ్యతతో కూడిన సాధారణ, అత్యవసర వైద్య సేవలు మన హెల్త్ హాస్పిటల్స్ నందు

డా॥ అన్నె రత్న స్రవంతి
M.B.B.S., M.D., General Medicine
FGID (Fellowship in General Infectious Diseases, CMC Vellore)

ప్రతి రోజు :
ఉదయం గం॥ 9-00 ల నుండి
మధ్యాహ్నం గం॥ 2-00 ల వరకు
సాయంత్రం గం॥ 5-00 ల నుండి
రాత్రి గం॥ 8-00 ల వరకు

డయాబెటిస్ హెల్త్ ప్యాకేజి మరియు జనరల్ మెడిసిన్ కన్సల్టేషన్ కేవలం రూ. 999/- లు మాత్రమే

- డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గునియా వంటి విష జ్వరములు
- పాయిజన్ కేసులు
- థైరాయిడ్ సమస్యలు
- పాము కాటు, తేలు కాటు
- దీర్ఘకాలంగా ఉన్న డయాబెటిస్, బి.పి., సమస్యలు
- రక్త హీనత, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ తదితర ఆరోగ్య సమస్యలకు సాధారణ, అత్యవసర వైద్య సేవలు

24/7

హెల్త్ హాస్పిటల్స్, తెనాలి ✆ 08644 - 222229, 226060 Cell : 7036505555

నియామకపత్రాల అందజేత

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు నియామక పత్రాలను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ మంగళవారం అందజేశారు. ఈఈఈ, మెకానికల్ విభాగానికి చెందిన 16 మంది విద్యార్థులు తిరుపతి జిల్లా శ్రీసిటీ టీహెచ్‌కే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగాలు సాధించారు. వీరికి ఏటా రూ.2.8 లక్షల జీతం ఇవ్వనున్నారు. హైదరాబాద్‌కు చెందిన జియో స్పేషియల్ కంపెనీలో జీఐఎస్ ఇంజినీర్ ఇంటర్న్‌షిప్‌కు ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి ఏడాదికి రూ.2.5 లక్షల జీతం ఇవ్వనున్నారు. ఇంటర్న్‌షిప్ పూర్తయిన తర్వాత జీతం, హోదా పెరిగే అవకాశం ఉందని ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ తౌసీఫ్ అహ్మద్ చెప్పారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం అభినందించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య లింగరాజు, సహాయ ప్రిన్సిపల్స్ డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ పూర్ణచంద్రశేఖర్, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేయాలి

పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందిస్తున్న కార్మికులు

కొల్లిపర: పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ నాయకులు ములకాశివసాంబిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కొల్లిపర గ్రామ పంచాయతీ కార్మికులతో ఆయన సమావేశమయ్యారు. ఉద్యోగ నియామకాల్లో కాంట్రాక్టు పద్ధతిని ప్రభుత్వం వీడాలన్నారు. పనిచేస్తున్న కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ నెల 12వ తేదీన చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. సంఘ నాయకులు రమేష్, సంతోష కుమారి, కె.కోటయ్య, ఊ.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

బంగారం ఆశచూపి మోసగించిన ఉద్యోగి

పెదకాకాని, న్యూస్‌టుడే: బంగారం ఆశ చూపి మోసం చేసిన ప్రభుత్వ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం పెదకాకాని పోలీస్‌స్టేషన్ ఎదుట బాధితులు నిరసన తెలిపారు. 'పెదకాకాని పాతూరులో ఉండే కొందరు ముస్లిం మహిళలకు నంబూరుకు చెందిన మాధురితో పరిచయం ఏర్పడింది. పలువురు బ్యాంకు అధికారులతో పరిచయం ఉందని, తనఖా పెట్టిన బంగారం తక్కువకి వస్తుందని దాన్ని అమ్ముతానని మాధురి, ఆమె తండ్రి(ప్రభుత్వ ఉద్యోగి) చెప్పారు. ఆమె మాటలు నమ్మి వారు తొలుత తక్కువ మొత్తంతో కొనుగోలు చేసి లాభాలు పొందారు. ఏడాది కిందట రూ.కోటికి పైగా నగదు ఇచ్చామని.. కానీ బంగారం ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని వాపోయారు. గట్టిగా అడిగితే తమపై దౌర్జన్యం చేసి దాడికి పాల్పడి కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పెదకాకాని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తనకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న బాధితులు

చింతా మోహన్‌ను అడ్డుకున్న పోలీసులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: తిరుమల కల్తీ నెయ్యి ఘటనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ చింతా మోహన్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు వస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. విశ్వవిద్యాలయం వద్ద లడ్డూ వ్యవహారంపై మీడియా సమావేశం పెట్టేందుకు ఎలాంటి అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో ఆయన వెనుదిరిగారు. ఇలాంటి సున్నితమైన అంశాలను విశ్వవిద్యాలయం వద్ద నిర్వహించేందుకు ముందస్తు అనుమతి తీసుకోవాలని పోలీసులు చెప్పడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.

100 మంది విద్యార్థినులకు ఉద్యోగాలు

తెనాలి జేఎంజే మహిళా కళాశాలలో టాటా ఎలక్ట్రిక్, మరో రెండు సంస్థలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో డిగ్రీ చివరి ఏడాది చదువుతున్న 100 మంది విద్యార్థినులు ఉద్యోగాలు సాధించినట్లు కరస్పాండెంట్ సిస్టర్ థెరెసమ్మ, ప్రిన్సిపల్ సిస్టర్ శాంత, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ రోజ్లిన్ తెలిపారు. కళాశాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని అభినందించారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

బీసీ అట్రాసిటీ చట్టాన్ని ఆమోదించాలి

తెనాలి టౌన్, : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీ అట్రాసిటీ చట్టాన్ని ఆమోదించాలని ఏపీ నవ చైతన్య బీసీ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడిబోయిన గంగాయాదవ్ మంగళవారం డిమాండ్ చేశారు. తెనాలిలోని కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

రామచంద్రరావు మృతికి సంతాపం

తెనాలి టౌన్: తెనాలికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త, జనసేన నాయకుడు భావన రామచంద్రరావు ఆకస్మిక మృతిపై మంత్రి నాదెండ్ల మనోహర్ సంతాపం తెలిపారు. మంగళవారం భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పాత గొడవలతో ఒకరిపై దాడి

చేబ్రోలు, న్యూస్‌టుడే: పాత గొడవల కారణంగా యువకుడిపై కత్తితో దాడి చేసిన ఘటన మండలంలోని గుండవరంలో చోటు చేసుకుంది. ఎస్సై వీర నారాయణ కథనం మేరకు.. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో వెంకటేష్ అనే వ్యక్తి ఇంటికి వెళుతుండగా ఎస్.గోపి, టి.గోపి, శ్రీకాంత్ కలిసి వెంకటేష్‌పై కత్తితో దాడి చేయడంతో మెడపై గాయమైంది. స్థానికులు క్షతగాత్రుడిని 108లో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం బాధితుడి ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నిర్యాణం

శ్రీ నాయుడు రాజభూషన్ రావు గారు
(Retired RTC MF - Asst Engineer)
జననం : 18-09-1946 మరణం : 02-02-2026

అందరినీ నవ్వుతూ పలకరిస్తూ .. అందరి మంచి కోరే మంచి మనసున్న మనిషి ..
మా తండ్రి గారు
శ్రీ నాయుడు రాజభూషన్ రావు గారు
(Retired RTC MF - Asst Engineer)
ది. 02.02.2026 సోమవారం నాడు స్వర్గస్తులైనారు.

పెద్దకర్మ: తేది : 12-02-2026 గురువారం రోజున మా స్వగృహమునందు జరుగునని తెలియపరచటమైనది.

కార్యస్థలం :
ఇం.నెం.5 నీలా విశాల్ హౌసింగ్ సొసైటీ,
ప్రేమ్ సాగర్ ఎవెన్యూ, హస్మత్‌పేట,
బోయినపల్లి,
సికింద్రాబాద్ : 500015

భార్య : నాయుడు విజయ లక్ష్మి

ఇట్లు :
కుమారులు : నాయుడు సురేంద్ర కుమార్ జయ కనక దుర్గా మహేశ్వరి
రోహిత్ ప్రణవ్ - ప్రణీత్
కుమార్తె : కొత్త కుసుమ కుమారి
చంద్ర శేఖర్ - గీతిక శ్రీముక్త

పోలీసుల ఆకస్మిక తనిఖీ

తెనాలి టౌన్: తెనాలి త్రీ టౌన్ పరిధిలో మంగళవారం రాత్రి పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించడానికి బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు చేశారు. సీఐ సాంబశివరావు, సిబ్బంది పాల్గొన్నారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల నిర్వహణ నిమిత్తం ఈ నెల 11న బుధవారం తెనాలి పట్టణంలోని మార్కెట్, గంగానమ్మపేట పరిసరాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు సరఫరాలో అంతరాయం కలుగుతోందని డీఈ అశోక్‌కుమార్ మంగళవారం తెలిపారు.

బహిరంగ వేలము ప్రకటన

మహారాజశ్రీ తెనాలి 11వ అదనపు జిల్లా కోర్టులో
EP 1/18 in O.S.24/2015
Between Sangam Krishna Reddy -- Dhr
V/s
1. Vysam Saibabu 2. Vysam Ambka -- JDrs

పై కోర్టు వారు ది. 26-2-2026వ తేదీన వేలం వేయుటకు ఆర్డరు వేసియున్నారు. కొనదలచినవారు ది. 26-2-2026వ తేదీన ఉదయం 10.30 గంటలకు వేలం పాటలో పాల్గొనవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, తెనాలి మండలం, కఠెవరం గ్రామంలోని సర్వే నంబరు 289/1 ఎసెస్‌మెంట్ నెంబరు 1498లో గల 175 చదరపు గజాల స్థలము అందులో డోర్ నెంబరు 6-18/1 గా గల ఇంటికి హద్దులు:–
East: Site of Vysam Murali
South: Site of Vysam Ramesh
West: Joint Bazar
North: Property of Tadiboina Koteswara Rao
ఈ హద్దుల మధ్యగల 175 చ॥గ॥ల డాబా ఇల్లు మాత్రమే.
Dhr Value: Rs. 10,00,000/-
Ameena Value Rs.41,80,000/-

P.J.REDDY, B.A., B.L.
ADVOCATE (ఓబుల్‌రెడ్డి)
ఐతానగర్, తెనాలి. సెల్: 9490397967

యాప్ సేవలను సద్వినియోగం చేసుకోండి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా పంట నమోదు, పరికరాల అవసరాలు తెలియజేయడం వంటి పనులన్నీ స్వయంగా రైతులే చేసుకోవచ్చునని సహాయ వ్యవసాయ సంచాలకులు విజయబాబు తెలిపారు. తెనాలి మండలం పెదరావూరులో మంగళవారం రైతులతో నిర్వహించిన సమావేశంలో యాప్ అంశాలపై అవగాహన కల్పించారు.

ఘాట్ రహదారిలో ప్రమాదం

తెనాలి వాసి మృతి

న్యూస్‌టుడే, పెద్దదోర్నాల: నల్లమల ఘాట్ రహదారిలో మంగళవారం జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తెనాలికి చెందిన విష్ణుమొలకల బ్రహ్మేశ్వరరావు (50) ద్విచక్ర వాహనంపై శ్రీశైలం వెళుతూ మార్గమధ్యలోని మార్కాపురం జిల్లా, పెద్దదోర్నాల మండల పరిధి చిన్నారుట్ల సమీపంలో ముందుగా వెళుతున్న వాహనాన్ని అధిగమించబోయాడు. ఎదురుగా వస్తున్న తుఫాను వాహనం ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై నుంచి రహదారిపై పడ్డాడు. దీంతో తలకు తీవ్రగాయాలై అధిక రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పెద్దదోర్నాల ఎస్సై వెంకటరమణయ్య ప్రమాద స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు.

ముగ్గురు మంత్రులకు బెదిరింపు లేఖ

ఆకతాయి పనిగా తేల్చిన పోలీసులు

ఈనాడు, అమరావతి: రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్రతోపాటు వారి కుటుంబ సభ్యులకు మావోయిస్టుల నుంచి ముప్పు ఉందని సోమవారం ఆయా మంత్రుల క్యాంపు కార్యాలయాలకు లేఖలు వచ్చాయి. వీటిపై మంత్రి ఓఎస్‌డీ ఒకరు తుళ్లూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన పోలీసులు వాటిని నకిలీ లేఖలుగా గుర్తించి ఆకతాయిలు చేసినట్లుగా అనుమానిస్తున్నారు. లేఖలు ఒకే చిరునామా నుంచి రావడం, ఒక లేఖను జిరాక్స్ తీసి పంపడం, మూడు లేఖల్లోనూ ఒకే చరవాణి నంబరు ఉండటంతో ఆ నంబరుకు ఫోన్ చేసి ఆరా తీశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఒక గ్రామ సర్పంచి నంబరుగా తేల్చారు. సర్పంచి అంటే గిట్టనివారెవరో ఆయన నంబరు రాసి లేఖలు పంపినట్టు భావిస్తున్నామని పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

ప్రథమ వర్ధంతి

మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, అవిశ్రాంతంగా కుటుంబ అభివృద్ధికి పాటుపడి మీ సుదీర్ఘ జీవితంలో పోస్ట్ మాస్టార్‌గా మరియు దస్తావేజు లేఖరిగా ఉన్నత విలువలు పాటించుచు అనేక మంది మనసులు చూరగొని నిస్వార్థంగా సహాయసహకారాలు అందించి... కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా ఇంటి పెద్దగా నిండునూరేళ్ళు సంతోష జీవనం సాగించి నేటికి సంవత్సర కాలం గడిచినను మీ జ్ఞాపకాలను స్మరించుకుంటున్నాము శ్రీ రావులపల్లి రాజారావు గారి పవిత్రాత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...
ధర్మపత్ని : కీ॥శే॥ రావులపల్లి స్వరాజ్యలక్ష్మీ

కీ॥శే॥ రావులపల్లి రాజారావు గారు
పోస్ట్ మాస్టార్, దస్తావేజు లేఖరి, ఎడ్లపల్లి, చుండూరు (మం)
జననం : 05-12-1920 మరణం : 23-02-2025

కీ॥శే॥ రావులపల్లి రాజారావు గారి ధర్మపత్ని రావులపల్లి స్వరాజ్య లక్ష్మీ గార్ల స్మారక ప్రాంగణం, ఎడ్లపల్లి

కుమారుడు - కోడలు :
డా॥ రావులపల్లి కృష్ణమోహన్‌రావు - ప్రభావతి
GCIM
Senior Medical Officer (రిటైర్డ్)
మనుమలు - మనుమరాండ్రు
నిరంజన్‌బాబు M.S USA - మాధవి B.Tech USA
మునిమనుమడు : బాలకృష్ణ
(లేటు) రాజారాం M.Tech Solutions Manager, IBM, India - సౌమ్య B.Tech IBM, India
ముదిమనుమరాండ్రు : తేజస్విని, ప్రణతి
కుమార్తెలు : ఆలపాటి సరళాదేవి, ఆలపాటి గోపికుమారి

ప్రథమవర్ధంతి : ది. 11-02-2026 బుధవారం తెనాలి చెంచుపేట, అమరావతి ప్లాట్స్ వెంకటేశ్వరస్వామి దేవాలయం వెనుక మా స్వగృహము నందు జరుగునని తెలియజేయటమైనది. 9440794359, 9494790694

సైబర్ భద్రతపై అవగాహన తప్పనిసరి

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో మంగళవారం సేఫర్ ఇంటర్నెట్ డే-2026 సందర్భంగా జరిగిన సభలో సైబర్ నేరాల నుంచి రక్షించుకోవడం, వ్యక్తిగత సమాచారాన్ని సురక్షితంగా ఉంచుకోవడం తదితర అంశాలపై రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఏటా ఫిబ్రవరిలో రెండో మంగళవారం ప్రపంచవ్యాప్తంగా సేఫర్ ఇంటర్నెట్ డే అవగాహన దినోత్సవం చేసుకుంటారన్నారు. అంతర్జాలాన్ని సురక్షితంగా, బాధ్యతాయుతంగా వినియోగించాలనే అవగాహన ప్రజల్లో పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. అంతర్జాలం వల్ల విద్య, సమాచార మార్పిడి, వ్యాపారం వంటి అనేక లాభాలు ఉన్నప్పటికీ, సైబర్ మోసాలు, డేటా చోరీ, ఆన్‌లైన్ వేధింపులు, ఫేక్ న్యూస్ వంటివి కూడా జరుగుతున్నాయన్నారు. ఈనేపథ్యంలో విద్యార్థులు, యువత, ప్రజలు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, ఎన్ఐసీ జిల్లా సమాచార అధికారి పి.మోహన రాగిణి తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక పార్కులకు స్థలాలు గుర్తించండి

కలెక్టరేట్(గుంటూరు): జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కులకు స్థలాలు గుర్తించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో మంగళవారం అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో స్థలాలు గుర్తించినట్లు నివేదికలు అందాయని, మిగిలిన నియోజకవర్గాల్లో త్వరగా స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మండలాల్లో ఉన్న గృహ లేఔట్లు, మౌలిక వసతుల వివరాలు సమర్పించాలని ఆదేశించారు. లేఔట్‌లో స్థలాలు, ఇళ్ల లబ్ధిదారుల వివరాలు పొందుపర్చాలని స్పష్టం చేశారు. జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి పాల్గొన్నారు.

అభ్యాసకుల నమోదు వేగవంతానికి ఆదేశం

కలెక్టరేట్(గుంటూరు): అక్షర ఆంధ్ర అభ్యాసకుల వివరాలు.. యాప్‌లో అప్‌డేట్ ప్రక్రియను వాలంటీర్లు వేగవంతం చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపై కలెక్టర్ మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రెండు రోజుల్లో యాప్‌లో నమోదు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాను అక్షరాస్యతలో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఉల్లాస్-అక్షర ఆంధ్ర కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాలు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

స్థలం కొలతలు వేయడం లేదని యువకుడి ఆందోళన

రెవెన్యూ అధికారుల తీరుకు నిరసనగా సెల్‌టవర్ ఎక్కిన వైనం

చిన్నరాజుతో మాట్లాడుతున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు

మేడికొండూరు, న్యూస్‌టుడే: రెవెన్యూ అధికారులు స్థలం కొలతలు వేయడం లేదని ఆరోపిస్తూ మేడికొండూరులో యువకుడు సెల్‌టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. అధికారులు నచ్చజెప్పడంతో రెండున్నర గంటల తరువాత కిందకు దిగాడు. కొర్రపాడుకు చెందిన పుల్లగూర చిన్నరాజు మేడికొండూరులో మంగళవారం మధ్యాహ్నం సెల్ టవర్ ఎక్కాడు. విషయం తెలుసుకున్న ఎస్సై ఖాజీబాబు, రెవెన్యూ అధికారులు అక్కడకు వెళ్లారు. కిందకు దిగాలని చిన్నరాజుకు సూచించారు. అతను పట్టించుకోలేదు. అప్పటికే అతడి జేబులో ఉన్న ఒక కాగితం కింద పడేశాడు. తర్వాత సెల్ఫీ వీడియో విడుదల చేశాడు. దాంట్లో చిన్నరాజు మాట్లాడుతూ..కొర్రపాడులో తమ కుటుంబానికి స్థలం ఉంది..దాన్ని కొలత వేయాలని సంవత్సరకాలంగా మేడికొండూరు తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. మంగళవారం మరోసారి తహసీల్దారును కలిశాను. అయినా స్పందించలేదు. స్థలం కొలవకుండానే కొలతలు వేశామని చెబుతున్నారు. నాకేమైనా జరిగితే అధికారులు బాధ్యత వహించాలని చిన్నరాజు వీడియోలో పేర్కొన్నాడు. తర్వాత తహసీల్దారు రాఘవరావు అక్కడకు వచ్చారు. అందరూ కలిసి నచ్చజెప్పడంతో చిన్నరాజు ఎట్టకేలకు కిందకు దిగాడు. పోలీసులు అతడ్ని స్టేషన్‌కు తీసుకెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం రెవెన్యూ అధికారులు కొర్రపాడు గ్రామం వెళ్లారు.

చిన్నరాజు కుటుంబానికి న్యాయం చేస్తాం..

తహసీల్దారు రాఘవరావు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ చిన్నరాజు కుటుంబానికి పూర్వీకుల నుంచి సంక్రమించిన స్థలాన్ని గతంలో రెండు సార్లు, నేను బాధ్యతలు స్వీకరించాక మరో 2 దఫాలు కొలిచాం. అతని వద్ద ఉన్న కాగితాల లెక్కలకు, ప్రస్తుతం స్థలం ఉన్న కొలతల మధ్య కొంత వ్యత్యాసం వస్తుంది. ఈ నేపథ్యంలో కోర్టును ఆశ్రయించాలని గతంలోనే సర్వేయర్లు వారికి సూచించారు. అదేచేయమని మంగళవారం కూడా చెప్పాం. అతను సెల్‌టవర్ దిగాక కొర్రపాడు వెళ్లి స్థలం, దానికి సంబంధించిన కాగితాలు మరోసారి పరిశీలించాం. దరఖాస్తుదారు, హద్దుదారులు, గ్రామ పంచాయతీ అధికారులతో మాట్లాడి తదుపరి చర్యలు తీసుకుంటాం. చిన్నరాజు కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

మల్లేశ్వరుని గ్రామోత్సవం

పులివాహనంపై స్వామివారు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం: మంగళగిరి గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి మల్లేశ్వరుని పులి వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ప్రదక్షిణ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారిని ఊరేగించి ఆలయానికి తీసుకొచ్చారు. ఆలయ పాలక వర్గ సభ్యులు, అర్చకులు ఉత్సవాన్ని పర్యవేక్షించారు.

గంగానమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పెదవడ్లపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీగంగానమ్మ తల్లి పోతురాజుల ఆలయ 20వ వార్షికోత్సవాన్ని గ్రామస్థులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. గాజులు, చీరలు, నిమ్మకాయలతో అమ్మవారికి మొక్కులు చెల్లించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ నాగళ్ల సుబ్బారావు, యేళ్ల సాంబశివరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అఖండ జ్యోతియాత్రకు స్వాగతం

పెదనందిపాడు, న్యూస్‌టుడే: సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో భాగంగా పుటపర్తి ప్రశాంతి నిలయం నుంచి బయలుదేరిన సత్యసాయి అఖండ జ్యోతి యాత్ర జమ్మూకశ్మీర్ వెళ్లి అక్కడ నుంచి కొప్పర్రు, పెదనందిపాడు, ఉప్పలపాడుకు మంగళవారం రాత్రి చేరుకుంది. ఈ సందర్భంగా సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులు అఖండజ్యోతికి స్వాగతం పలికారు.

జ్యోతిని ఊరేగిస్తున్న భక్తులు

తితిదేకు రూ.10 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు గుంటూరుకు చెందిన ఎన్.సుధారాణి రూ.10,01,116 విరాళంగా అందించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తితిదే అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్యచౌదరికి విరాళం డీడీని అందజేశారు. దాతలను అదనపు ఈవో అభినందించారు.

తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరికి డీడీ అందిస్తున్న దాత సుధారాణి కుటుంబం

సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం

చెవిలో పువ్వులు పెట్టుకుని.. అర్ధనగ్నంగా మోకాళ్లపై నిలబడి సహకార సంఘాల ఉద్యోగుల నిరసన

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆపేది లేదని వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల ఐక్యవేదిక నాయకులు నినదించారు. గుంటూరు శ్యామలానగర్‌లోని సహకార శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమాలు మంగళవారం 11వరోజు కొనసాగాయి. నిరసనలో భాగంగా ఉద్యోగులు మోకాళ్లపై అర్ధనగ్నంగా నిలబడి చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.వి.నాగేశ్వరరావు, జేఏసీ నాయకులు మొవ్వా వెంకటేశ్వరరావు, పి.సత్యనారాయణ, బాపట్ల జిల్లా అధ్యక్షుడు రాజేంద్రనాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్‌మోహన్‌రావు, అంజిరెడ్డి, ఒంగోలు జిల్లా అధ్యక్షుడు పి.హనుమంతరావు, ఎం.మల్లికార్జున, కడప జిల్లా అధ్యక్షుడు ఇ.కొండయ్య, ప్రధాన కార్యదర్శి జి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	1,02,248
అమ్మకాలు:	98,826
నిల్వలు:	21,721

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	13,500-23,000
నంబర్ 5	13,500-22,500
273	14,000-22,000
341	14,000-26,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-20,500
బాడిగ	14,000-25,000
దేవనూరు డీలక్స్	15,000-27,000
ఆర్మూర్	13,000-18,000

ఏసీ కామన్ వెరైటీ

334	13,500-21,500
నెంబర్ 5	13,000-21,000
341	14,000-24,000
సూపర్ 10	13,500-22,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-19,000
బాడిగ	14,000-24,500
దేవనూరు డీలక్స్	15,000-25,000
తాలు	7,600-12,500

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

పింఛనులో 10 శాతం కోత

ఉపాసెల్ పూర్వ అధికారిపై చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ పరిధిలో పింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడిన ఉపా సెల్ పూర్వ సూపరింటెండెంట్ ఎం.జాన్‌బాబుపై చర్యలు తీసుకుంటూ మంగళవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి సంబంధించి ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో అధికారులు విచారణ చేశారు. అవినీతి జరిగినట్లు తేలడంతో జాన్‌బాబుపై చర్యలు తీసుకున్నారు. ఆయన ఉద్యోగ విరమణ చేసినందున పింఛనులో 10 శాతం చొప్పున ఐదేళ్లపాటు కోత విధించారు.

యార్డులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడండి

అధికారులతో మాట్లాడుతున్న జేడీ శ్రీనివాసరావు

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చి యార్డుకు సరకు పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ సంయుక్త సంచాలకుడు కాకుమాను శ్రీనివాసరావు సూచించారు. మిర్చియార్డులో అధికారులతో కలిసి మంగళవారం ఆయన పర్యటించారు. అన్ని గేట్లను తెరిచి క్రయవిక్రయాలు జరిగిన సరకు ఎప్పటికప్పుడు వెలుపలకు వెళ్లేలా చూడాలన్నారు. కమీషన్ ఏజెంట్లు బస్తాలను రోడ్డు మీద వరకు నెట్టు కట్టకుండా సూపర్‌వైజర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, కంటైనర్లు యార్డులోకి రాకుండా వెలుపలే ఉంచి లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గేట్ల ముందు ఎగుడుదిగుడుగా లేకుండా గుంతలు పూడ్చి వాహనాల రాకపోకలకు ఇబ్బందుల్లేకుండా చూడాలని పేర్కొన్నారు. మంచి నీటి వసతి, రైతు విశ్రాంతి భవనంలో సౌకర్యాలు మెరుగుపర్చాలని, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మార్కెటింగ్ డీడీ దివాకర్, ఏడీ సత్యనారాయణ చౌదరి, కార్యదర్శి చంద్రిక పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 120, రిటైల్ ధర - 147, చికెన్ విత్‌స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 248 చికెన్ స్కిన్‌లెస్ - 258.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
రికవరీ ఆఫీసర్-1 కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఈ-మెయిల్ ఐడి: ro1.drt_vskp@outlook.com. ఫోన్: 0891-2957044
ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఈ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
R.P. No. 29 of 2019 in OA No. 478 of 2017
[illegible]
బిడ్ల సమర్పణకు చివరి తేది: 16.03.2026, సా. 4 గం.ల వరకు | వేలం తేది: 18.03.2026
[illegible]
https://www.bankeauctions.com
[illegible]
షెడ్యూలు ఆస్తుల వివరములు
[illegible]
సం/- అమిత్ కుమార్, రికవరీ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
అసెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా: 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank
స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన
[illegible]
ఈ-వేలం తేదీ&సమయం: 27-02-2026, ఉ|| 12.00 గం||ల నుండి సా|| 05.00 గం||ల వరకు
[illegible]
రిజర్వు ధర: రూ.12,59,000/-, ధరావత్తు: రూ.1,25,900/-, బిడ్ పెంపుదల: రూ.12,590/-
[illegible]
రిజర్వు ధర: రూ.13,79,000/-, ధరావత్తు: రూ.1,37,900/-, బిడ్ పెంపుదల: రూ.13,790/-
[illegible]
రిజర్వు ధర: రూ.69,00,000/-, ధరావత్తు: రూ.6,90,000/-, బిడ్ పెంపుదల: రూ.69,000/-
[illegible]
రిజర్వు ధర: రూ.58,41,000/-, ధరావత్తు: రూ.5,84,100/-, బిడ్ పెంపుదల: రూ.58,410/-
[illegible]
తేది: 10.02.2026 ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR DISTRICT
E-PROCUREMENT SHORT TENDER NOTICE
Nit No.SE/AE2/APEWIDC/74/2025-26, Dated: 10.02.2026 (2nd Call)
Downloading commencement on 11.02.2026 and closing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited for Certain Furniture works in Guntur District with an Estimate cost Rs.10.00 Lakhs
Further details may be viewed at http://tender.apeprocurement.gov.in.
[illegible]
Sd/- Superintending Engineer, APEWIDC, Guntur.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
[illegible]
డిమాండ్ నోటీసు
[illegible]
పైన చెప్పబడిన విస్తీర్ణం 100 చ||గ||లు లేదా 83.61 చ||మీ||ల ఖాళీ ఇంటి స్థలం ప్లాట్ నెం.16 తో కలదు. (ఈ ఆస్తి గుంటూరు S.R.O. యొక్క డాక్యుమెంట్ నెం.8905/2014కి సంబంధించినది).
పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.
ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్). ✆ 81422 92071.

JOBS

TECHNICAL Skills Nerchukoni Job lo set avvali anukone vallaku sada avakasam. Training period 1 month. if you are ready to join Job after Course. No Interview. More detailes Contact: 8712625322 in between 8 am to 9 am. Limited Seats only.

We are hiring-USA Counselor 1.Student Counseling, 2.University Admissions &Visa Guidance &Excellent English, Comm. Skills, Int. Candidates Ladies Only. Gnt. +91 7780781382.

TATA కంపెనీలో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీము లీడర్లు కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. ✆ 99089 85109.

గుంటూరులో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు MBA, B.Tech చేసి మార్కెటింగ్‌లో అనుభవం కలిగిన M/F కావలెను. Ph. No. 90000 13471, 94932 41199.

అకౌంటెంట్ (M/F) కావలెను. తెనాలిలోని ప్రముఖ జ్యూయలరీ షాపు కొరకు Tallyలో అనుభవం ఉన్నవారు మాత్రమే సంప్ర|| ✆ 98665 57722.

గుంటూరు హౌసింగ్ బోర్డు మామిడి కళ్యాణ మండపం నందు గుమస్తా కావలెను. వయస్సు: 30 సం||-40 సం||లోపు. ఉ. 9 గంటల తరువాత. సంప్ర|| 9441435555.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్(50), టెలీకాలర్స్(10), DDOలు(10) కావలెను. ✆ 78010 32689.

SECURITY GUARDS
సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. లక్ష్మీపురం మెయిన్‌రోడ్‌లో పని చేయుటకు, 12 గం||లు డ్యూటీ, జీతం: 13000/-, వివరాలు: 7288004466

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న కళాశాల విభాగాధిపతులు మురళి, భానుప్రకాష్

ఆర్థిక విద్యపై ముగిసిన శిక్షణ

వట్టిచెరుకూరు: వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐఎస్ఎం, వివృతిల ఆధ్వర్యంలో.. సీఎస్ఈ, డేటా సైన్స్, ఏఐఎంఎల్ విద్యార్థులకు ఆర్థిక విద్యపై రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ మంగళవారం ముగిసింది. ఆర్థిక పెట్టుబడులు, మార్కెట్‌లో అవకాశాలపై ఆచార్యులు విజయ్‌కుమార్ అవగాహన కల్పించారు. స్టార్టప్‌లు ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని కిట్స్ ఛైర్మన్ కోయి సుబ్బారావు అన్నారు. ప్రిన్సిపల్ బాబు, కార్యదర్శి శేఖర్, హరిబాబు, మురళి, భానుప్రకాష్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందన: అనంతవరంలో మురుగు కాలువల్లో పిచ్చి మొక్కలు తొలగించాలని స్థానికులు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర నాయక్ కార్మికులతో పూడిక తీయించారు. ● రాయపూడిలో తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని స్థానికులు విన్నవించగా.. స్పందించిన ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి కుమార్ ట్యాంకులను శుభ్రం చేయించారు. **- న్యూస్‌టుడే, తుళ్లూరు**

క్రీడల్లోనూ రాణించండి

తాడికొండ,న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలు అందుకోవచ్చని తాడికొండ సీఐ కె.వాసు పేర్కొన్నారు. తాడికొండలోని భగవాన్

అఖిల్‌రెడ్డిని సన్మానిస్తున్న సీఐ వాసు, నాయకులు

శ్రీసత్యసాయిబాబా కళాశాలలో వి.వెంకట అఖిల్‌రెడ్డి ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల దిల్లీలో నిర్వహించిన ప్రపంచ షూటింగ్ బాల్ పోటీల్లో భారత్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి జట్టు రన్నరప్ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం అఖిల్‌రెడ్డిని సన్మానించారు. సీఐ వాసు, సీనియర్ నాయకులు హనుమంతరావు పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి కె.జయరావు, ప్రధానోపాధ్యాయిని కె.సునీతలక్ష్మి పాల్గొన్నారు.

తోపుడు బండ్ల పంపిణీ

తుళ్లూరు: తుళ్లూరు మండల తెదేపా మాజీ అధ్యక్షుడు జొన్నలగడ్డ కిరణ్ ఆర్థిక సహకారంతో తుళ్లూరు, రాయపూడి గ్రామాలకు చెందిన ఆరుగురు నిరుపేద కుటుంబాల వారికి మంగళవారం పండ్లు, కూరగాయలు విక్రయించే తోపుడుబండ్లు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు ఉమ్మడి అనిల్, హరికిరణ్, వెంకటేశ్వరరావు, శ్రీరాములు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని భార్గవపేట, తెనాలి రోడ్డు, వడ్లపూడి సెంటర్, షరాఫ్‌బజార్, బాప్టిస్ట్‌పేట, ఇస్లాంపేట, మార్కెట్‌కూడలి ప్రాంతాల్లో ఈనెల 11న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డీఈఈ సురేష్‌బాబు తెలిపారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మంగళగిరి, తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల పరిధిలోని గ్రామాలను కలుపుతూ వెళ్లే రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఈ రోడ్లను కనీసం పట్టించుకోలేదు. దీంతో రోడ్లు దెబ్బతిని రాళ్లు లేచి రాకపోకలకు నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి నాయకులు, ప్రజలు రోడ్లు నిర్మించాలని కోరడంతో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల నుంచి ప్రభుత్వం ప్రతిపాదనలు స్వీకరించి నిధులు మంజూరు చేసింది. నియోజకవర్గాల వారీగా నిధులు మంజూరైన ప్రధాన రహదారులను పరిశీలిస్తే..

అభివృద్ధి కానున్న గొట్టిపాడు-అబ్బినేనిగుంటపాలెం రోడ్డు

నియోజకవర్గాల వారీగా రోడ్లకు విడుదలైన నిధులు

నియోజకవర్గం	కిలోమీటర్లు	నిధులు (రూ.కోట్లలో)
మంగళగిరి	21.313	13.49
తాడికొండ	31.725	10.96
ప్రత్తిపాడు	17.897	10.94

● దుగ్గిరాల-పెదపాలెం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి చినపాలెం, దుగ్గిరాల-కొల్లిపర ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కంచర్ల, చింతలపూడి నుంచి దుగ్గిరాల-కొల్లిపర ఆర్‌అండ్‌బీ రోడ్డు, దుగ్గిరాల-నంబూరు ఆర్‌అండ్‌బీ రోడ్డులో పెనుమూలి నుంచి కొలకలూరు, పీవీ పూడి- పెదపాలెం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కృష్ణానది వీర్లపాలెం, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రారు కార్యాలయం నుంచి పసుపు మార్కెట్ యార్డు, దుగ్గిరాల-కొల్లిపర ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి ఈమని ఎస్సీ కాలనీ, కొమ్మమూరు కెనాల్ వంతెన మలుపు, పెదకొండూరు జడ్పీ రోడ్లకు నిధులు విడుదలయ్యాయి.

● గుంటూరు-నరసరావుపేట ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి వరగాని, గుంటూరు-సత్తెనపల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి గుడవల్లపాలెం, గుంటూరు-నరసరావుపేట ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పొనుగుపాడు, వేములూరిపాడు-అమీనాబాద్, పొన్నెకల్లు-గరికపాడు, తాడికొండ- నిడమర్రు గ్రామాలకి వెళ్లే రోడ్లకు నిధులు మంజూరయ్యాయి.

● వల్లూరివారిపాలెం- లక్ష్మీనరసింహపురం రోడ్డు, కొమ్మూరు- గార్లపాడు రోడ్డు, చిన లింగాయపాలెం నుంచి పొన్నూరు- వరగాని ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు, పాలపర్రు నుంచి అన్నవరం మీదుగా రాజుపాలెం వరకు, పీవీ రోడ్డు నుంచి పుసులూరు మీదుగా పమిడిపాడుపాలెం రోడ్డు, గొట్టిపాడు- అబ్బినేనిగుంటపాలెం రోడ్డు, చమళ్లమూడి- అనంతవరప్పాడు రోడ్డు పనులకు నిధులు విడుదలయ్యాయి.

త్వరలోనే పనులు చేపడతాం

గ్రామాలను కలుపుతూ వెళ్లే రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి.. త్వరలోనే నిర్మాణ పనులు చేపడతాం.

- ఏఈలు ఎ.వెంకటరత్నం, పి.వేణుబాబు, పంచాయతీ రాజ్

పేదల ఆరోగ్యానికి సీఎం భరోసా

సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

తాడికొండ, న్యూస్‌టుడే: గుంటూరులోని తాడికొండ తెదేపా కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో మొత్తం రూ.32,26,232 విలువైన చెక్కులు అందజేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయనిధి ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నారని తెలిపారు.

ఊరి బడిని కాపాడుకుందాం

రేవేంద్రపాడు (దుగ్గిరాల), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరిపైనా ఉందని ఎంఈవో-2 బీవీ కృష్ణారావు, యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు నాగకుసుమకుమారి అన్నారు. మంగళవారం రేవేంద్రపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ ఇచ్చిన పిలుపుమేరకు 'ఊరి బడిని కాపాడుకుందాం' గోడపత్రికను ఆవిష్కరించారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న బీవీ కృష్ణారావు, నాగకుసుమకుమారి తదితరులు

తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ బడులను కాపాడుకుంటూ ఉపాధ్యాయుల హక్కులు పరిరక్షించుకోవాలని నాగకుసుమకుమారి అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం, దేశభక్తి, సమానత్వ భావన అలవడతాయన్నారు. వృత్తి నైపుణ్యం ఉన్న టీచర్లు సర్కారీ స్కూళ్లలో ఉంటారని చెప్పారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'మలినేని'లో ఐఈటీఈ విద్యార్థి దినోత్సవం

వట్టిచెరుకూరు: పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో విజయవాడ ఇన్‌స్టిట్యూషన్, ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్ ఇంజినీర్స్(ఐఈటీఈ) సహకారంతో ఐఈటీఈ విద్యార్థి దినోత్సవం మంగళవారం నిర్వహించారు. 2024-25లో నిర్వహించిన సాంకేతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన పలు కళాశాలలకు బెస్ట్ ఐఎస్ఎఫ్ అవార్డులు, 2026 పురస్కారాలను ఐఈటీఈ ప్రతినిధులు అందించారు. ఈ సందర్భంగా విజయవాడ ఐఈటీఈ ఛైర్మన్ బి.సూర్యప్రసాదరావు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు వృత్తిపరమైన సంస్థలతో అనుసంధానం కావాలని సూచించారు. విజయవాడ కేంద్రం ఐఈటీఈ ప్రతినిధి డా.కె.వరప్రసాద్, మలినేని సంచాలకులు వెంకటేశ్వరరావు, కార్యదర్శి రియాజుద్దీన్, విట్, వీఆర్ సిద్ధార్థ, వీవీఐటీ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, విభాగాధిపతులు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

హాజరైన వివిధ విశ్వవిద్యాలయాల విభాగాధిపతులు, సమన్వయకర్తలు, ఆచార్యులు

అసెంబ్లీ సమావేశాలకు పటిష్ఠ బందోబస్తు

తుళ్లూరు, న్యూస్‌టుడే: అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పోలీసుశాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసింది. మంగళవారం గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, తుళ్లూరు డీఎస్పీ టి.మురళీకృష్ణతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో అనుకోని సంఘటనలు జరిగితే అధికారులు వెంటనే కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సమాచారం అందించాలని ఎస్పీ వకుల్‌జిందాల్ సూచించారు. అసెంబ్లీకి వచ్చే మార్గాల్లో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా చూడాలి. సున్నిత ప్రాంతాల్లో ముందస్తు విధ్వంస నిరోధక తనిఖీలు నిర్వహించాలి. బాడీవోర్న్ కెమెరాలు ధరించాలి. రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి హాజరకానున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవికుమార్, హనుమంతు, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, తుళ్లూరు సీఐ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు సూచనలు చేస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

12న సమ్మె జయప్రదం చేద్దాం

మంగళగిరి : ర్యాలీలో పాల్గొన్న నాయకులు

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వివిధ సంఘాల నాయకులు కోరారు. ఫిరంగిపురంలో ఇందుకు సంబంధించిన గోడప్రతులను మంగళవారం గ్రామ పంచాయతీ వర్కర్స్, రైతు సంఘం, సీఐటీయూ నాయకులు ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని, కొత్త లేబర్ చట్టాలు, విద్యుత్తు సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మార్పుల వెంగళరెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, ఇబ్రహీం, బాలయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం: మంగళగిరి పట్టణంలో 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, వైయస్సార్‌టీయూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

మేడికొండూరు, న్యూస్‌టుడే: దేశవ్యాప్త సమ్మె కరపత్రాలను మేడికొండూరులో మంగళవారం జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు బొట్ల రామకృష్ణ పంపిణీ చేశారు.

పంచాయతీ సమావేశం వాయిదా

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం మంగళవారం కోరం లేక వాయిదా పడింది. 11 గంటలకు సమావేశానికి సర్పంచి వి.రమాదేవి, ఉప సర్పంచి బి.వెంకటేశ్వరరెడ్డి, వార్డు సభ్యులు కాకాని సురేశ్, డబ్బూరి వెంకటేశ్వర్లు మాత్రమే హాజరయ్యారు. అర గంట పాటు వేచి చూసి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో షేక్ ఆదాం షఫీ ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
ప్రభుత్వ రంగ సంస్థ - ప్రాయోజిత బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చమల్లముడి బ్రాంచి, డి.నెం.1-37, చమల్లముడి, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా-522017. ఫోన్: 9121107055.

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారు నగలను ది.17-02-2026, మంగళవారం మధ్యాహ్నం 2-00 గం॥లకు మా బ్రాంచి ఆవరణములో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమ కట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.17-02-2026 ఉదయం 11-00 గం॥ల లోపు రూ.5,000/- ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్ర.సం.	అకౌంట్ నెంబరు	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	స్థూల బరువు
1	772430100030381	శ్రీ కోడూరి నాగరాజు, తండ్రి: కోటేశ్వరరావు, డి.నెం.6-39,	13.4
2	772430100030390	చమల్లముడి, వట్టిచెరుకూరు మండలం, పిన్‌కోడ్-522017.	11.7

1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీ చేసిన నోటీసులు (అవి ఏ కారణము చేతనైనను) తిరిగి వచ్చిన దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది, 2) విజయవంతమైన పాటదారుడు వేలం తేది సాయంత్రం 4:00 గం॥లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత భాద్యత వహించి పొందవలెను, 3) నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకొనవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు, 4) పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికంగా దాఖలు చేయుట తప్పనిసరి.
గమనిక: పైన ప్రచురించిన ప్రకటనలో పత్రికవారి అచ్చుతప్పులకు బ్యాంకువారు బాధ్యులు కాదు.
తేది : 11-02-2026, ప్రదేశం: చమల్లముడి — ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, చమల్లముడి బ్రాంచి గుంటూరు జిల్లా.

కూలిన వంతెన దిమ్మెలు.. ప్రమాద ఘంటికలు

వల్లూరు నుంచి చినలింగాయపాలెం వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డులో వాగుపై ఉన్న వంతెన దిమ్మెలు కూలిపోయాయి. దీంతో వల్లూరు వైపు నుంచి వచ్చే వాహనాలు మలుపు తిరుగుతూ వంతెన మీదకు వెళ్లే క్రమంలో అదుపు తప్పితే వాగులో పడే ప్రమాదం ఉంది. వాహనచోదకులు కాకుమాను నుంచి గుంటూరుకు ఈ దారిలో వెళ్తుంటారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం జరగక ముందే సూచిక ఏర్పాటు చేసి దిమ్మె నిర్మాణం చేపట్టాలని వాహనచోదకులు కోరుతున్నారు.

కాకుమాను: లింగంగుంటపాలెం వద్ద ఇలా..

- న్యూస్‌టుడే, కాకుమాను

దెబ్బతింటున్న కాల్వ గట్లు.. కర్షకులకు ఇక్కట్లు

చినకొండ్రుపాడు వద్ద కోతకు గురవుతున్న వంకాయలపాడు మేజరు కాల్వ గట్టు

వంకాయలపాడు మేజరు కాల్వలో సాగర్ జలాలు పుష్కలంగా ఉన్నప్పటికీ బలహీనంగా ఉన్న కాల్వ కట్టలు పలుచోట్ల కోతకు గురవుతున్నాయి. పక్కన ఉన్న రోడ్డు అంచు కాలువలోకి జారి పడుతుండడంతో రాకపోకలకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాల్వ కట్టలను పటిష్ఠం చేయాలని కర్షకులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, చినకొండ్రుపాడు (ప్రత్తిపాడు)

డేటా అనలిటిక్స్ శిక్షణ ప్రారంభం

మేడికొండూరు: ఎన్ఆర్ఐటీ కళాశాలలో మంగళవారం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డేటా అనలిటిక్స్ శిక్షణ ప్రారంభమైంది. దీనికి ముందుగా కళాశాల, ఐసీటీ అకాడమీ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐసీటీ అకాడమీ కోఆర్డినేటర్ ఎస్.దినకర్‌రెడ్డి, రాష్ట్ర ప్రాజెక్టు కోఆర్డినేటర్ డి. ప్రశాంత్, ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు.

కార్మిక హక్కులు తెలుసుకోండి

మేడికొండూరు: మేడికొండూరు మండలంలో మంగళవారం ప్రచారరథం ద్వారా వివిధ రంగాల కార్మికులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్మికశాఖ సహకారంతో గుంటూరుకు చెందిన దళిత బహుజన రీసోర్స్ సెంటర్(డీబీఆర్‌సీ) ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. డీబీఆర్‌సీ ప్రతినిధులు నిర్మల, ఈశ్వర్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులు గురించి తెలుసుకోవాలన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటి నాగేశ్వరరావుగారి కుమారుడు హరికృష్ణ ప్రతాప్, డోర్ నెం.11-877, మస్జిద్ స్ట్రీట్, మస్జిద్ దగ్గర, రత్నాల చెరువు, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503 వారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా:

నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని మోరం నరసింహారావుగారి కుమారుడు భావనాఋషిగారి నుండి విక్రయ ద.నెం.10198/2024, తేది.14-08-2024 ఎస్.ఆర్.ఓ మంగళగిరి ద్వారా రిజిస్టర్ పొందియున్నారు. సదరు ఆస్తికి లింకు విక్రయ దస్తావేజులు 1) 16775/2018, 2) 447/1977 యస్.ఆర్.ఓ మంగళగిరి అయివున్నవి.

మొదటగా షెడ్యూలు దాఖలా ఆస్తిని పెంటపాటి పూర్ణచంద్రరావుగారు విక్రయ ద.నెం.447/1977 ద్వారా విక్రయం పొందియున్నారు. సదరు పూర్ణచంద్రరావుగారు ఇంటెస్టేటుగా మరణించినారు. వారి కుటుంబ సభ్యులు వారి మరణధృవీకరణ పత్రం మరియు కుటుంబ సభ్యుల ధృవీకరణపత్రం తీసుకొనియున్నారు, వారితల్లి గారు తన కుమారుడు కన్నా ముందే మరణించియున్నారు వారి మరణధృవీకరణ పత్రం తీసుకొనియుండలేదు. ది.19-01-2026న ఒరిజినల్ లింకు విక్రయ ద.నెం.447/1977 నాక్లయింటు వద్ద పోయినది. సదరు విషయము మంగళగిరి టౌన్ పోలీసు వారికి రిపోర్టుఇచ్చి సర్టిఫికేట్ పొందయున్నారు ఆవిధంగా దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి నిర్వివాద ఆస్థి అని, సదరు విషయములు వాస్తవములని, సదరు దస్తావేజును ఏవిధంగాను దుర్వినియోగం చేయలేదని తెలియజేయుచున్నారు.

నాక్లయింటు సదరు ఆస్తి విక్రయించుట లేదా ఏదైనా నేషనలైజ్డ్ బ్యాంకు, ప్రైవేటుబ్యాంకు, ఇతర ఋణసంస్థలనుండి గానీ, వ్యక్తుల నుండి గానీ ఋణమును పొందగోరు చున్నారు. సదరు ఆస్తుల విక్రయం, తనఖాపై (డిసిబి బ్యాంక్ తనఖాకు లోబడి ఉంటుంది) ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ ఈ బహిరంగ ప్రకటన తేది నుంచి వారం రోజులలోగా నాకు లిఖిత పూర్వకంగా తెలియజేయవలెను. తదుపరి క్లెయిములు నా క్లయింటును గానీ, సదరు ఋణదాతలైన నేషనలైజ్డ్ బ్యాంకు, కార్పొరేట్/ ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణసంస్థలను గానీ వ్యక్తులనుగానీ బైండు చేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రారువారి యిలాకా, మంగళగిరి మునిసిపల్ ఏరియాలో చేరిన మంగళగిరి రెవెన్యూ గ్రామం తాలూకు డి.నెం.119, వార్డు నెం.11, డోర్ నెం.11-285ఎఫ్, అసెస్మెంట్ నెం. 1023011030రు దాఖలా చ.గ.149 1/4లు స్థిరాస్తి గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్లు గల ఆర్.సి.సి. డాబా యిల్లు స్థలమునకు హద్దులు:-తూర్పు:- పెంటపాటి అప్పారావుగారి ఆస్థి హద్దు, అ.42.00లు, దక్షిణం:- మునిసిపల్ రోడ్డు హద్దు, అ.31.3లు, పడమర:- కత్రు సాంబశివరావు గారి ఆస్తి హద్దు, అ.41.06లు, ఉత్తరం:- పెంటపాటి అప్పారావుగారి ఆస్థి హద్దు, అ.32.09లు.

మంగళగిరి, ది.11-02-2026

ఇట్లు, వాకా రామగోపాల్ గౌడ్, న్యాయవాది, డోర్ నెం.1-443, కొత్తపేట, మంగళగిరి, సెల్ నెం: 9848116475

ఐక్య ఉద్యమాలతోనే మహిళల సమస్యల పరిష్కారం

తాడేపల్లి, న్యూస్‌టుడే: మహిళల భద్రతకు ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఐక్య ఉద్యమాలతోనే మహిళా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర కార్యదర్శి సావిత్రి అన్నారు. కొలనుకొండ వద్ద ఉన్న ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీదేవి, పూర్వ కార్యదర్శి రమాదేవితో కలిసి మంగళవారం సావిత్రి విలేకరులతో మాట్లాడారు. కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల హక్కులను హరించేలా కేంద్రం నూతన చట్టాలను తీసుకొస్తుందని, వీటిని వ్యతిరేకించేందుకు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 12న జరిగే సార్వత్రిక సమ్మెకు ఐద్వా మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. నాయకులు శ్రీనివాసకుమారి, సత్యవతి, మస్తాన్‌బీ, శ్యామల, పూర్ణ, రమణి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

పార్కు పనులు వేగవంతం చేయండి

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం: నగర పరిధిలో నూతన పార్కుల అభివృద్ధి పనులను కమిషనర్ అలీంబాషా ఇంజినీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఎన్నారై వైద్యశాల వెనుక ప్రాంతంలో వైట్‌ఫీల్డ్ పార్కును పరిశీలించి నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. దీంతోపాటు కాజలో నిర్మాణంలో ఉన్న పార్కును పరిశీలించారు. శ్రీలక్ష్మీనృసింహస్వామి కాలనీలో కమిషనర్ అలీంబాష పారిశుద్ధ్య పనులు పరిశీలించారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: మనస్తాపానికి గురైన వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. నల్లపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు బాపట్ల జిల్లా భట్టిప్రోలుకు చెందిన పి.విద్యాసాగర్(33) గుంటూరులోని ఓ ఎలక్ట్రికల్స్ దుకాణంలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఎనిమిది సంవత్సరాల క్రితం తురకపాలేనికి చెందిన లక్ష్మిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. ఇద్దరి మధ్య స్పర్థలు రావడంతో 6 నెలలుగా విడిగా ఉంటున్నారు. ఈ క్రమంలో గోరంట్లలో నివాసం ఉంటున్న విద్యాసాగర్ మూడు నెలల క్రితం అదే ప్రాంతానికి చెందిన జ్యోతిని రెండో పెళ్లి చేసుకున్నాడు. వీరిద్దరి మధ్య కూడా కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో వారం రోజుల క్రితం జ్యోతి చెప్పకుండా ఇంటినుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపం చెందిన విద్యాసాగర్ మిమ్మల్ని మిస్ అవుతున్నానని బంధువులకు మంగళవారం మెసేజ్ పెట్టాడు. మెసేజ్ చూసిన కుటుంబసభ్యులు, బంధువులు అనుమానంతో గోరంట్లలోని ఇంటికి వచ్చి చూడగా అప్పటికే ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నల్లపాడు పోలీసులకు సమాచారం అందడంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని జీజీహెచ్‌కి తరలించారు. విద్యాసాగర్ సోదరి నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మంచికలపూడిలో యువకుడు..

మంచికలపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: మంచికలపూడికి చెందిన దున్నా వివేక్‌బాబు(25) సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివేక్‌బాబు ఐదేళ్లక్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం ప్రమాదకర మాత్రలు వేసుకున్నాడు. అదే రోజు రాత్రికి మృతి చెందాడు. మంగళవారం కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించినట్లు పోలీసులు చెప్పారు.

నదిలో గుర్తుతెలియని మృతదేహం

తాడేపల్లి, న్యూస్‌టుడే: సీతానగరం వద్ద కృష్ణానదిలో రైల్వే వంతెన మూడో పిల్లర్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వీరేంద్రబాబు తెలిపారు. స్థానికుల నుంచి వచ్చిన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం మృతదేహాన్ని నది నుంచి బయటకు తీసి పరిశీలించారు. మృతుడి చేతిపై పర్వీన్ జిపి అని పచ్చబొట్టు ఇంగ్లిష్ అక్షరాలు రాసి ఉన్నాయి. మృతుడి వయస్సు 35 సంవత్సరాలు ఉండవచ్చని భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు బిడ్డలతో సహా తల్లి అదృశ్యం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇద్దరు బిడ్డలతో సహా తల్లి అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు యర్రబాలెం గ్రామానికి చెందిన బోయలక్ష్మికి నానితో వివాహమైంది. పిల్లలు సిరాజ్(4), మౌనిక(1)తో సహా లక్ష్మి మంగళవారం అదృశ్యమైనట్లు భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమెకు మతిస్థిమితం సరిగా ఉండదని ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరి ఆచూకీ తెలిస్తే మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ 08645-232777, ఎస్సై 8688831363, సీఐ 8688831360 నంబర్లకు తెలియజేయాలని పోలీసులు సూచించారు.

'హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న కూటమి ప్రభుత్వం'

మంగళగిరి: తిరుమల లడ్డూ అంశంలో హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఆప్కో మాజీ ఛైర్మన్ చిల్లపల్లి మోహన్‌రావుతో కలిసి మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడారు. సిట్ నివేదిక ఇచ్చిన తరువాత కూడా అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నాయకులు వేణుగోపాలసోమిరెడ్డి, నాలి వెంకటకృష్ణ ఈదులమూడి డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తల్లీకుమార్తెలకు తీవ్రగాయాలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై పెనుగంచిప్రోలు మండలం కొణకంచి అడ్డరోడ్డు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లితోపాటు ఆరేళ్ల కుమార్తెకు తీవ్రగాయాలయ్యాయి. తెలంగాణా రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం, కొండగడప గ్రామానికి చెందిన వరికుప్పల వెంకటేష్ అమరావతిలో కంప్రెసర్ ట్రాక్టరు పనులు చేస్తున్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు మంగళవారం ఉదయం అమరావతి నుంచి స్వగ్రామానికి పల్సర్ బైక్‌పై భార్య రజిత, కుమార్తె అమృతవర్షిణితో కలిసి బయలుదేరారు. కొణకంచి అడ్డరోడ్డు వద్ద ఎదురుగా వచ్చిన మోటారుసైకిల్ వీరి బండిని ఢీకొంది. దీంతో తల్లి, కుమార్తె రోడ్డుపై పడ్డారు. అదే సమయంలో వెనకనుంచి వచ్చిన ట్రాక్టర్ వీరి పైగా వెళ్లడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్‌లో విజయవాడకు తరలించారు. రజిత చెయ్యి నుజ్జవ్వగా, అమృతవర్షిణి కాలు విరిగింది. రోజువారీ పనులు చేసుకునే కుటుంబం పరిస్థితి ఒక్కసారిగా తలకిందులు కావటంతో వెంకటేష్ కన్నీరుమున్నీరయ్యారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మెడలో బంగారు గొలుసు అపహరణ

తాడేపల్లి, న్యూస్‌టుడే: మహిళ మెడలోని 28 గ్రాముల బంగారు గొలుసును గుర్తుతెలియని దుండగుడు లాక్కొని పారి పోయినట్లు ఎస్సై ఖాజావలి తెలిపారు. సోమవారం రాత్రి జరిగిన ఈఘటనపై బాధితులు ఫిర్యాదు చేశారని చెప్పారు. వడ్డేశ్వరం గ్రామానికి చెందిన సత్యన్నారాయణ, మంగతాయారు దంపతులు చిరువ్యాపారం చేస్తుంటారు. సోమవారం రాత్రి దుకాణం ముందు కూర్చొని ఉండగా ముసుగు ధరించి హెల్మెట్ పెట్టుకుని ఓ గుర్తుతెలియని వ్యక్తి గాలిపటాలు కావాలని కోరాడు. దుకాణం నుంచి తీసి ఇస్తుండగా ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కుని పారిపోయాడు.

నిందితుడి అరెస్టు.. గొలుసు లాక్కొని పారిపోతున్న నిందితుడు సుభాష్ ద్విచక్ర వాహనాన్ని సీసీ ఫుటేజీల ద్వారా గుర్తించి అతనిని మంగళవారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. ఆన్‌లైన్లో ట్రేడింగ్‌కు అలవాటు పడి అప్పులపాలైన యువకుడు చోరీలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. అతని నుంచి బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. నాలుగు లక్షలు ఉంటుందని తెలిపారు. చోరీ జరిగిన 24 గంటల్లోనే నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. సీఐ వీరేంద్రబాబు ఎస్సై ఖాజావలి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 14, వంగ 19, బెండ 29, పచ్చిమిర్చి 37, కాకర 45, క్యారెట్ 27, క్యాబేజీ 18, బీర 24, దొండ 42, బంగాళదుంప 19, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 34, దోస 29, పొట్ల 24, చామ 22, గోంగూర 10, తోటకూర 15, చుక్కకూర 15, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 22, కీర 45, క్యాప్సికం 65, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 65, సొర 10, అరటి 8. - న్యూస్‌టుడే, పట్నంబజారు

గుంటూరు తూర్పు

ముగ్గురు మంత్రులకు బెదిరింపు లేఖలు

ఆకతాయి పనిగా తేల్చిన పోలీసులు

ఈనాడు, అమరావతి: రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్రతోపాటు వారి కుటుంబ సభ్యులకు మావోయిస్టుల నుంచి ముప్పు ఉందని సోమవారం ఆయా మంత్రుల క్యాంపు కార్యాలయాలకు లేఖలు వచ్చాయి. వీటిపై మంత్రి ఓఎస్డీ ఒకరు తుళ్లూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన పోలీసులు వాటిని నకిలీ లేఖలుగా గుర్తించి ఆకతాయిలు చేసినట్లుగా అనుమానిస్తున్నారు. లేఖలు ఒకే చిరునామా నుంచి రావడం, ఒక లేఖను జిరాక్స్ తీసి పంపడం, మూడు లేఖల్లోనూ ఒకే చరవాణి నంబరు ఉండటంతో ఆ నంబరుకు ఫోన్ చేసి ఆరా తీశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఒక గ్రామ సర్పంచి నంబరుగా తేల్చారు. సర్పంచి అంటే గిట్టనివారెవరో ఆయన నంబరు రాసి లేఖలు పంపినట్టు భావిస్తున్నామని పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

రెచ్చిపోతున్న దొంగలు

వరుస చోరీలతో జనం బెంబేలు

న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

గత నెల 29న కాకుమానువారితోటలోని ఓ ఇంట్లో దొంగ రూ. లక్షల విలువైన బంగారు, వెండి వస్తువులు చోరీ చేశాడు. మూడు రోజుల కిందట లాలాపేట ఐపీడీకాలనీలోని ఓ ఇంటి తాళాలు పగలకొట్టి బీరువాలోని బంగారు ఆభరణాలు దోచేశారు. తాజాగా పొన్నెకల్లులోని ఓ ఇంట్లో దొంగలు పడి సుమారు రూ. 50 లక్షల విలువైన బంగారు, వెండి వస్తువులు కాజేశారు.

గత కొద్ది రోజులుగా వరుస చోరీలతో జనం బెంబేలెత్తిపోతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా దొంగలు నేరాలకు పాల్పడుతున్నారు. గతంలో ఇళ్లకు రోజుల తరబడి తాళాలు ఉంటే వాటిని పగలగొట్టి చోరీలు చేసేవారు. ఇప్పుడు పట్టపగలు గంటల వ్యవధిలోనే దోచుకుపోతున్నారు. మూడు రోజుల కిందట ఇందిరా ప్రియదర్శినికాలనీకి చెందిన దంపతులు ఉదయం 11 గంటలకు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లి మధ్యాహ్నం 12.40 గంటలకు వచ్చి చూస్తే తాళాలు పగలకొట్టి ఉన్నాయి. సుమారు 246 గ్రాముల బంగారు ఆభరణాలు పోయాయి.

ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

పడకేసిన పోలీసు పెట్రోలింగ్..

ఈ చోరీల్లో పాతనేరస్థుల పాత్ర ఉందని భావిస్తున్నారు. రాజకీయ పరిణామాలు, వీవీఐపీల పర్యటనల బందోబస్తులో పోలీసులు బిజీగా ఉంటున్నారు. దీంతో పెట్రోలింగ్ ఉండడం లేదు. పాత నేరస్థులు రెచ్చిపోతున్నారని చెబుతున్నారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్‌తో ఉపయోగం..

చోరీల కట్టడికి పోలీసులు ఎల్‌హెచ్ఎంఎస్ పరికరాన్ని అందుబాటులోకి తెచ్చినా చాలామంది ఉపయోగించుకోవడంలేదు. దీనికితోడు ఇంటికి తాళం వేసి వెళ్లేవారు. హడావుడిలో లోపల తలుపుల గడియలు సరిగా పెట్టడం లేదు. ఇటీవల నులకపేటలోని ఓ ఇంట్లో దొంగ ఎలాంటి ఆయుధం లేకుండా తలుపులు గట్టిగా ఊపి లోపలకు చొరబడ్డాడు. ఆ దొంగ చేతులతోనే తలుపులు తొలగించి పదిచోట్ల చోరీలు చేసినట్లు పోలీసులు గుర్తించారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ కోరారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ మయూర్ అశోక్‌ను ఆయన కలిసి పలు విషయాలపై చర్చించారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఎన్టీఆర్, గౌతు లచ్చన్న, ఎన్జీ రంగా, అబ్దుల్ కలాం విగ్రహాల వద్ద ఐలాండ్ సెంటర్ల సుందరీకరణ పనులు చేపట్టాలని కోరారు. పాతగుంటూరు, డీఎస్‌నగర్ శ్మశానవాటికల్లో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. బొంగరాలబీడు కబేళా సెంటర్‌లో ఏసీ కమిటీ హాల్ నిర్మాణం చేపట్టాలన్నారు. ఆనందపేట, బీఆర్ స్టేడియం రిజర్వాయర్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఆటోనగర్‌లో కార్మికుల సంఖ్య పెరుగుతున్నందున నీటి సరఫరా మెరుగుపర్చాలన్నారు. కొత్తపేట పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని, ఆటోనగర్‌లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని కోరారు.

కమిషనర్ మయూర్ అశోక్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలోని పలు కళాశాలల్లో సైబర్ నిపుణులు జిల్లా లీడ్ బ్యాంక్ అధికారులతో కలసి మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ మోసగాళ్లు ఏపీకే ఫైళ్ల ద్వారా మొబైల్ ఫోన్లలోకి ప్రవేశించి వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ డేటా చోరీ చేసి ఖాతాల నుంచి డబ్బులు అక్రమంగా తీసుకునే విధానాన్ని ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా వివరించారు. అటువంటి ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లో డౌన్‌లోడ్ చేసుకోకూడదని హెచ్చరించారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలలో బ్యాంకు వివరాలు, ఆర్థిక సమాచారం పోస్టు చేయకూడదని చెప్పారు. సదస్సులో బ్యాంక్ మేనేజర్ మహిపాల్‌రెడ్డి, ఐటీకోర్ హెచ్‌సీ కిషోర్ పాల్గొన్నారు.

12 గంటల పనివిధానం రద్దు చేయండి

ప్రదర్శన నిర్వహిస్తున్న చిన ఆంజనేయులు, సురేష్‌బాబు, అంజిబాబు, మరియదాసు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పన్నెండు గంటల పనివిధానం రద్దు చేసి ఎనిమిది గంటల విధానం పునరుద్ధరించాలని ముఠా కార్మికుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చిన ఆంజనేయులు డిమాండ్ చేశారు. కార్మికులను కట్టుబానిసలుగా చేసే నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సివిల్ సప్లయిస్ కార్మికులు సమ్మెకు సహకరించాలని కోరుతూ మంగళవారం నగరంలో ప్రదర్శన నిర్వహించారు.

రహదారులపై చెత్త కనిపించకూడదు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: చెత్తరహిత, పరిశుభ్రమైన నగరంగా గుంటూరుని తీర్చిదిద్దడంలో ప్రజలను భాగస్వాములుగా చేయాలని కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. మంగళవారం కేవీపీ కాలనీలోని జీఎంసీ వెహికల్ షెడ్‌ని సందర్శించి కార్యకలాపాల గురించి తెలుసుకున్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పరిశీలించారు. ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ విధానం ఏర్పాటు చేయాలన్నారు. నగర రహదారులపై చెత్త కనిపించడానికి వీల్లేదని అందుకు తగిన విధంగా వాహనాలు, పుష్‌కాట్‌లు, కార్మికుల కేటాయింపుపై ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. పర్యటనలో ఎస్ఈ వెంకటేశ్వరరావు, సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ, ఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనారాయణ, ఈఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

★ కమిషనర్ మయూర్ అశోక్ మిర్చియార్డు వద్ద అన్నక్యాంటీన్‌ను పరిశీలించారు.

పుష్‌కాట్‌లను పరిశీలిస్తున్న కమిషనర్ మయూర్ అశోక్

పక్కాగా విద్యా ప్రణాళిక అమలు

ప్రత్యేక తరగతులను పరిశీలిస్తున్న డీఈవో సలీంబాషా

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: పాఠశాలల్లో పదోతరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన విద్యా ప్రణాళిక పక్కాగా అమలు చేయాలని డీఈవో సలీంబాషా ఆదేశించారు. మంగళవారం డీఈవో రైలుపేట గొలుసు కొండలరావు, నాంచారమ్మ బాలికోన్నత పాఠశాల, ఏటీ అగ్రహారం ఎస్‌కేబీఎం ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను పరిశీలించారు. పాఠశాలలో సౌకర్యాలు, భోజన వసతి, సబ్జెక్టుల వారీగా ఇస్తున్న శిక్షణ గురించి ప్రధానోపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఉపవిద్యాశాఖాధికారులు, ఎంఈవోలు, డీసీఈబీ కార్యదర్శులను ఆదేశించారు.

విద్యుత్తు అదాలత్‌లో 20 ఫిర్యాదుల పరిష్కారం

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల సమస్యలను సత్వరం పరిష్కరించటమే సీజీఆర్ఎఫ్ (కన్జ్యూమర్ గ్రీవెన్స్ రెడ్రస్సల్ ఫోరం) ప్రధాన ఉద్దేశమని ఛైర్మన్ విక్టర్ ఇమ్మానుయేల్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఆధ్వర్యంలో విద్యుత్తు భవన్‌లో మంగళవారం ప్రత్యేక అదాలత్, అవగాహన సదస్సు నిర్వహించారు. ఛైర్మన్ విక్టర్ ఇమ్మానుయేల్ మాట్లాడుతూ ప్రజల నుంచి 20 ఫిర్యాదులందాయని వాటిని అక్కడికక్కడే పరిష్కరించామన్నారు. బిల్లులు ఎక్కువగా వచ్చాయని అధిక ఫిర్యాదులందాయన్నారు. స్మార్ట్ మీటర్ల బిల్లుల్లో పొరపాట్లు వస్తున్నట్లు అధికారులు గుర్తించారని త్వరలో సమస్య పరిష్కరిస్తారని చెప్పారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు శాఖాపరమైనవి అయితే వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. పర్యవేక్షక ఇంజినీరు రమేష్, సాంకేతిక సభ్యులు క్రిష్ణనాయక్, ఆర్థిక సభ్యులు కృష్ణ, స్వతంత్ర సభ్యులు సునీత అదాలత్‌లో పాల్గొన్నారు. తొలుత లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు అందించిన వినియోగదారులతో మాట్లాడారు. డీఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

అదాలత్‌లో మాట్లాడుతున్న విక్టర్ ఇమ్మానుయేల్. పక్కన రమేష్ తదితరులు

అంగన్‌వాడీల వేతనాలు పెంచండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న మినీ సెంటర్లను ప్రధాన సెంటర్లుగా మార్చాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని ఏపీ అంగన్‌వాడీ సంఘం సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు కోరారు. మంగళవారం గుంటూరులోని ఐసీడీఎస్ డైరెక్టర్ వేణుగోపాలరెడ్డిని తన కార్యాలయంలో కలసి వినతిపత్రం అందించారు. అంగన్‌వాడీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుప్రజ, కార్యదర్శులు లలితమ్మ, జ్యోతి వినతిపత్రం అందించినవారిలో ఉన్నారు.

ఐసీడీఎస్ డైరెక్టర్ వేణుగోపాలరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న సుబ్బరావమ్మ, సుప్రజ, లలితమ్మ, జ్యోతి

కరెంటు కార్యాలయం వద్ద నిరసన

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: విద్యుత్తు చట్ట సవరణ వల్ల విద్యుత్తు ఉద్యోగులు, కార్మికులకే కాకుండా ప్రజలకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంప్రభాకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు చెప్పారు. విద్యుత్తు చట్ట సవరణ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నల్లచెరువులోని విద్యుత్తు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో పవన్, నాగరాజు, రాంబాబు, బాషా, శ్రీనివాసు, కోటి, రాము పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న రామకృష్ణ ప్రభు, కె.సూర్యనారాయణ, మహంకాళి శ్రీనివాసరావు

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని బాపూజీ కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణప్రభు అన్నారు. ఇటీవల ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విడుదల చేసిన మూడు, ఐదో సెమిస్టర్ ఫలితాల్లో చలమయ్య కాలేజీ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి మార్కులు సాధించారు. మంగళవారం సంగడిగుంటలోని చలమయ్యకాలేజీలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ, ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు... విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

పాదచారుల సమస్య తీరేనా..

జిల్లా కోర్టు నుంచి ఎస్పీ కార్యాలయానికి వెళ్లే మార్గంలో ఏర్పాటు చేసిన నడకదారి పాడైపోయి ఇబ్బందిగా మారిందని పాదచారులు వాపోతున్నారు. ఆ మార్గంలో ట్రాఫిక్ అధికంగా ఉండడంతో వీరి కోసం నిర్మించిన నడకదారి శిథిలావస్థకు చేరడంతో టైల్స్ ఊడిపోయి గుంతలుగా మారింది. నడిచి వెళ్లే క్రమంలో పక్కనే ఉన్న కాలువలో జారిపడే ప్రమాదం ఉండడంతో మరమ్మతులు చేయించాలని పాదచారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

అవినీతికి అడ్డుకట్ట వేయండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీలోని పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ విభాగాల్లో అవినీతికి అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవాలని జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి కోరారు. మంగళవారం ఆయన కమిషనర్ మయూర్ అశోక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నగరంలో అనధికార, అక్రమ కట్టడాలు పెరిగిపోయాయని, అనుమతి లేకుండా ప్రకటన బోర్డులు, హోర్డింగులు ఏర్పాటు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని కమిషనర్ దృష్టికి తెచ్చారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తోందని తెలిపారు.

దుమ్ముతో కష్టాలు ఇంకెన్నాళ్లు?

చిన్నేరుగుంట సెంటర్‌లోని రోడ్డు దారుణంగా ఉంది. ఇటీవల అధికారులు డస్ట్ పోసి వదిలేశారు. నాటి నుంచి వాహనదారులకు కష్టాలు మొదలయ్యాయి. వాహనాల వేగానికి దుమ్ము వ్యాపిస్తోంది. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ రోడ్డును నిర్మించాలని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా చర్యలు తీసుకోలేదని ఆ ప్రాంతవాసులు తెలిపారు. - న్యూస్‌టుడే, పట్నంబజారు

బస్టాండులో అధ్వానంగా ఫౌంటేన్

ఆర్టీసీ బస్టాండు సుందరీకరణపై అధికారులు నిర్లక్ష్యవైఖరి ప్రదర్శిస్తున్నారు. బస్టాండు ముందు భాగంలో ఏర్పాటు చేసిన ఫౌంటేన్ పాడై నెలలు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కళాహీనంగా మారడంతో బస్టాండు కళ తప్పుతుందని ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, పట్నంబజారు

12న సార్వత్రిక సమ్మెకు సమాయత్తం

నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఈ నెల 12న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో నగరంలో సన్నద్ధమవుతున్నారు. వివిధ కార్మిక సంఘాలవారు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి సమ్మెలో పాల్గొంటున్నట్టు తెలిపారు.

మిర్చియార్డు కార్మికుల నోటీసు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కొత్తగా లేబర్‌కోడ్‌లు తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 12న సమ్మెలో మిర్చియార్డులోని అన్ని కార్మిక సంఘాలు పాల్గొంటున్నట్టు వివిధ కార్మిక సంఘాల నాయకులు శ్రీనివాస్, బాబు, కృష్ణారెడ్డి, గోవిందరావు, నళినీకాంత్, రవి తెలిపారు. మంగళవారం మిర్చియార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి చంద్రికను కలిసి సమ్మె నోటీసులు అందించారు. 12న రైతులు మిర్చిబస్తాలు తీసుకురావద్దని సూచించారు.

చంద్రికకు సమ్మె నోటీసులు అందజేస్తున్న శ్రీనివాస్, బాబు, కృష్ణారెడ్డి, గోవిందరావు, నళినీకాంత్, రవి

మున్సిపల్ వర్కర్స్ సైతం...

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: సమ్మెలో పాల్గొనాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. మంగళవారం వసంతరాయపురం శానిటరీ కార్యాలయం వద్ద కార్మికులతో సమావేశమయ్యారు. నగర ఉపాధ్యక్షులు కోటి వీరాంజనేయులు, బండి ప్రసాద్, కోటమ్మ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న మాల్యాద్రి

యూటీఎఫ్ సంఘీభావ ప్రదర్శన

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: సమ్మెను విజయవంతం చేయాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం యూటీఎఫ్ కార్యాలయం నుంచి శంకర్ విలాస్ కూడలి వరకు ఉపాధ్యాయులు సమ్మె సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఏఎన్ కుసుమకుమారి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖరరావు, ఎం.కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు

కార్మిక, రైతు సంఘాల బైక్ ర్యాలీ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రైతులకు నష్టం చేకూర్చే నూతన విత్తన చట్టం రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం నగరంలో ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు. కృష్ణయ్య, నాగేశ్వరరావు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. మార్కెట్‌కూడలి నుంచి బీఆర్ స్టేడియం వరకు వెళ్లి అనంతరం సభ నిర్వహించి మాట్లాడారు. అంజిబాబు, మాల్యాద్రి, అరుణ్‌కుమార్, హనుమంతరావు, వీరాంజనేయులు, కోటేశ్వరరావు, సురభి, రూతు, రత్నం, డేవిడ్, నాని, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, రంగారెడ్డి, జగన్నాథం పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న కృష్ణయ్య, నాగేశ్వరరావు

జయప్రదానికి పిలుపు

పట్నంబజారు, న్యూస్‌టుడే: సమ్మెను ఆర్టీసీ ఉద్యోగులు జయప్రదం చేయాలని స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్ పిలుపునిచ్చారు. బస్టాండులో జరిగిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. సీఐటీయూ నగర కార్యదర్శి కె.శ్రీనివాస్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రవిశంకర్, రామకృష్ణ, ఆర్.శ్రీనివాసరావు, వి.వెంకటరెడ్డి, రామాంజనేయులు, అన్నా మేరీ తదితరులు పాల్గొన్నారు.

గేట్ మీటింగ్‌లో హరిప్రసాద్, రవిశంకర్ తదితరులు

13న త్రిపురనేని సాహితీ పురస్కారం

నవభారత్‌నగర్(గుంటూరు): కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి సాహితీ సమితి ఆధ్వర్యంలో ఈనెల 13న మానవతావాది మేదూరి సత్యనారాయణకు సాహిత్య పురస్కారం అందజేస్తున్నట్లు సమితి కార్యదర్శి వల్లూరి తాండవకృష్ణ మంగళవారం తెలిపారు. గుంటూరు జేకేసీ కళాశాల రోడ్డులోని ఆర్వీఆర్ విద్య కళాశాలలో గౌరవ అధ్యక్షుడు గద్దె మంగయ్య అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో సాహిత్య ప్రసంగం ఉంటుందని ఆయన వెల్లడించారు.

1న కృత్రిమ మేధపై కార్యశాల

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కృత్రిమ మేధ, చాట్‌బోట్ క్రియేషన్‌పై టెక్నో వర్క్‌షాప్ మార్చి 1న లాం చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తామని జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం టెక్నో వర్క్‌షాప్ గోడపత్రికను చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వైవీ ఆంజనేయులుతో కలిసి ఆవిష్కరించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు ఇటువంటి కార్యశాలలు నిర్వహిస్తున్నామన్నారు. వివరాలకు ఫోన్‌నెం.98480 25187లో సంప్రదించాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు, వైవీ ఆంజనేయులు

జీఎస్సార్ చౌదరికి కృష్ణ స్మారక పురస్కారం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: సెంట్రల్ ఎక్సైజ్ విశ్రాంత ఉద్యోగి, ప్రముఖ ఫిలిం జర్నలిస్ట్ గుమ్మడి సీతారామయ్య చౌదరికి ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సూపర్ స్టార్ కృష్ణ స్మారక పురస్కారాన్ని అందజేసింది. గుంటూరు కన్నవారితోటలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎఫ్‌టీపీసీ సంస్థ ప్రధాన కార్యదర్శి, సినీ నిర్మాత పాకలపాటి విజయవర్మ, సంయుక్త కార్యదర్శి ఆలపాటి శ్రీనివాస్, సినీ గేయ రచయిత తైదల బాబు ఈ పురస్కారాన్ని చౌదరికి ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా విజయ్‌వర్మ మాట్లాడుతూ కృష్ణ అభిమానిగా సీతారామయ్యచౌదరి ఎనలేని సేవలందించారన్నారు. సినీ అభిమానులకు సీతారామయ్య స్ఫూర్తి ప్రదాత అన్నారు. తైదల బాబు మాట్లాడుతూ కృష్ణ జీవిత చరిత్రను సంపూర్ణంగా సేకరించిన ఘనత సీతారామయ్యకే దక్కుతుందన్నారు. ఎఫ్‌టీపీసీ అధ్యక్షుడు చైతన్య జంగా, కార్యదర్శి విజయవర్మలకు జీఎస్సార్ చౌదరి కృతజ్ఞతలు తెలిపారు.

పురస్కారంతో జీఎస్సార్ చౌదరి

ఉత్సాహంగా అంతర్జాతీయ నాటకోత్సవాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో భారత్ రంగ్ పేరుతో అయిదు రోజులుగా నిర్వహించిన అంతర్జాతీయ నాటకోత్సవాలు మంగళవారం రాత్రి ముగిశాయి. దిల్లీ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, యడ్లపాడు 'వేదిక' సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. వేదిక అధ్యక్షుడు ముత్తవరపు సురేష్‌బాబు సారథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు భారీ కళా ప్రదర్శన ర్యాలీ విజ్ఞాన మందిరం పరిసర ప్రధాన వీధుల్లో వందలాది మంది కళాకారులు, విద్యార్థులతో ఉత్సాహంగా సాగింది. సాంస్కృతిక పోటీలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలలు, కళాశాలలు, అకాడమీలకు చెందిన విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు భారతీయ సంస్కృతికి అద్దం పట్టాయి. నరసరావుపేట వీఐటీ స్కూల్, రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థినులు, గుంటూరుకు చెందిన అను డ్యాన్స్ అకాడమీ వారు ప్రదర్శించిన నృత్యాలు హుషారెత్తించాయి. 'ఒన్స్ ఇన్ ఇండియా' ఆంగ్ల నాటకం అబ్బురపరిచింది.

బాలల నృత్య ప్రదర్శన

బహిరంగ ప్రకటన

నాక్లయింట్లు అయిన గుంటూరుసిటీ, ఆకుల వారి తోట 1వ లైను, డోర్.నెం.26-16-107 కాపురస్థులు దోవా ప్రకాశం గారి కుమారుడు చైతన్య మరియు వీరి భార్య తలకోల పద్మజ ఉరఫ్ దోవా పద్మజ గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి వారి పేరిటకు ది.02-04-2005న గుంటూరు యస్.ఆర్.ఓ.నందు విక్రయదస్తావేజు నెం.4582/2005గా రిజిస్టర్ అయివున్నది, ది.21-01-2026న నా క్లయింట్లు, వారి కుమారుడు దోవా చైతన్య ప్రకాష్ యొక్క విదేశీ చదువుల నిమిత్తము ... [illegible]

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజినల్ ఆఫీసు, విజయవాడ.

గోరంట్లలోని ప్రస్తుత శాఖను మార్చుటకు ఆవరణ కావలెను

... [illegible]

www.centralbankofindia.co.in

శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం

R.అగ్రహారం, గుంటూరు పట్టణము మరియు జిల్లా.

సీల్ టెండర్ ప్రకటన

... [illegible]

గుంటూరు ది.11.02.2026

అమ్మవారి సేవలో కార్యనిర్వాహణాధికారి మరియు ధర్మకర్తల మండలి

(c) eenadu

గుంటూరు పశ్చిమ

స్వచ్ఛ రథాలను విజయవంతం చేయాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా నిర్వహించేందుకు ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు అన్నారు. జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఎంపీడీవోలకు స్వచ్ఛ రథాల వినియోగంపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఎంపీడీవోలు వారి మండలాల్లో స్వచ్ఛ రథాల ఆపరేటర్లను ఎంపిక చేసి ప్రజల నుంచి వ్యర్థాలను సేకరించడంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేయడం ద్వారా విజయవంతం చేయవచ్చన్నారు.

మాట్లాడుతున్న జిల్లాపరిషత్తు సీఈవో జ్యోతిబసు

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం

కలెక్టరేట్(గుంటూరు): ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. ఆర్బీఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీలు జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుంచి రక్షణ పొందడం, క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లపైన ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

? శివరామ్‌నగర్ ఎనిమిదో లైన్‌లో రహదారి పక్కనున్న కాలువలో కొన్ని రోజులుగా మురుగు తీయడంలేదు. దీంతో దుర్వాసన, దోమల వల్ల ఇబ్బందులు పడుతున్నాం. **- స్థానికులు**
✔ పారిశుద్ధ్య సిబ్బందితో రోజూ కాలువలు తీసేలా చర్యలు తీసుకుంటాం. **- అంగడి వెంకటేశ్వరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
? మహాత్మాగాంధీ నగర్ గెల్సా రోడ్డులోని ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో పాములు, దోమలతో ఇబ్బంది పడుతున్నాం. **- స్థానికులు** ✔ స్థల యజమానులతో మాట్లాడతాం. పిచ్చి మొక్కలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- నాగేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ -న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 14, వంగ 20, బెండ 29, పచ్చిమిర్చి 38, కాకర 46, బీర 40, క్యాలిఫ్లవర్ 23, క్యాబేజి 18, క్యారెట్ 26, దొండ 45, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుళ్లు 34, దోస 32, సొర 14, పొట్లకాయ 26, అరటికాయ 10, పెద్ద చిక్కుళ్లు 44, బీట్‌రూట్ 24, మునగ 16, కీరదోసకాయ 49, బీన్స్ 65, క్యాప్సికం 66, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 45, అల్లం 75, వెల్లుల్లి 155, పండుమిర్చి 70. **- న్యూస్‌టుడే, పట్టాభిపురం**

నిర్వహణ మరచి.. నిరుపయోగంగా మార్చి..

ప్రజాధనం రూ.10 లక్షలు వృథాగా మారిన వైనం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం ఇది. కంకరగుంట రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద రూ.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆధునిక ప్రజా మరుగుదొడ్లను పాడు పెట్టారు. మహిళలు, పురుషులకు ప్రత్యేకంగా స్వచ్ఛభారత్ ప్రాజెక్టులో భాగంగా ఉచిత మూత్రశాలను నిర్మించారు. 2017లో అప్పటి ఎంపీ గల్లా జయదేవ్, మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. కొన్నాళ్ల పాటు దీనిని బాగానే వినియోగించారు. తర్వాత ప్రభుత్వం మారడంతో నిర్వహణ గాలికి వదిలేశారు. ఫలితంగా ఫ్లోరింగ్ దెబ్బతింది. నగరపాలక సంస్థ అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ప్రజా మరుగుదొడ్లు పనికిరాకుండా పోయాయి. ఇక్కడ పబ్లిక్ టాయిలెట్స్ ఉన్నప్పటికీ ఉపయోగం లేకుండా పోయాయని ప్రజలు విమర్శిస్తున్నారు. నిర్వహణ కొరవడడం.. పారిశుద్ధ్యం క్షీణించడంతో.. వాటిని ఎవరూ వినియోగించడం లేదు. ఇవి పాడైపోవడంతో బహిరంగ ప్రదేశాల్లో కొందరు మూత్ర విసర్జన చేస్తున్నారు.

నిర్లక్ష్యంతో నీరుగారుతున్న లక్ష్యం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచిపోయింది. ఇప్పటికీ ఈ ప్రాంతంలో మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావడంపై దృష్టి సారించ లేదు. పాలకులు, అధికారులు నిర్వహణ మరచిపోవడంతో పనికి రాకుండా పోతున్నాయి. ఫ్లోరింగ్‌కు ఏర్పాటు చేసిన టైల్స్ దెబ్బతిన్నాయి. జీఎంసీ అధికారులు ఎవరూ అటువైపు తొంగి చూడకపోవడంతో చెత్త, చెదారాలు, వ్యర్థాలతో పారిశుద్ధ్యం క్షీణిస్తుంది. మరుగుదొడ్లపై స్వచ్ఛ భారత్ అని తాటికాయంత అక్షరాలు కనిపిస్తున్నా ఆ ప్రాంతంలో అది అసలు కనిపించడమే లేదు. గంజాయి, మద్యం తాగే ఆకతాయిలకు ప్రజా మరుగుదొడ్లు ఆవాసాలుగా మారాయని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం దెబ్బతింటోంది.

అధ్వాన స్థితిలో మరుగుదొడ్లు

- చిన్నచిన్న మరమ్మతులు నిర్వహించి వీటిని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. దెబ్బతిన్న పార్కింగ్ టైల్స్‌ను తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసేందుకు పెద్దగా ఖర్చు కూడా కాదు. వ్యర్థాలను తొలగించి ప్రజా మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకొస్తే రూ.10 లక్షల ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా కాపాడిన వారవుతారని ప్రజలు గుర్తు చేస్తున్నారు. నగరపాలక సంస్థ పాలకులు, అధికార యంత్రాంగం ప్రజా మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

స్థలం బదలాయింపు దస్త్రం పంపండి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కృష్ణనగర్ రైతుబజార్‌కు స్థలం కేటాయించే దస్త్రాన్ని తక్షణమే క్లియర్ చేయాలని కమిషనర్ మయూర్ అశోక్ సూచించారు. మార్కెటింగ్ శాఖ సంయుక్త సంచాలకుడు కాకుమాను శ్రీనివాసరావు, సహాయ సంచాలకుడు సత్యనారాయణ చౌదరి, మార్కెటింగ్ డీఈ నారాయణ మంగళవారం కమిషనర్ మయూర్ అశోక్‌ను కలిశారు. రైతుబజార్‌కు స్థలం బదలాయింపు ప్రక్రియలో జరుగుతున్న జాప్యాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనికి కమిషనర్ అశోక్ స్పందించి తక్షణమే స్థలం బదలాయింపు దస్త్రాన్ని తనకు పంపాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.

రహదారులపై చెత్త కనిపించకూడదు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: చెత్త రహిత, పరిశుభ్రమైన నగరంగా గుంటూరుని తీర్చిదిద్దడంలో ప్రజలను భాగస్వాములుగా చేయాలని కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. మంగళవారం కేవీపీ కాలనీలోని జీఎంసీ వెహికల్ షెడ్‌ని సందర్శించి కార్యకలాపాల గురించి తెలుసుకున్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పరిశీలించారు.

జీఎంసీలో బగ్గీ ప్రారంభం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో బగ్గీని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ పుల్లల చంద్రశేఖర్, జీఎంసీ ప్రిన్సిపల్ ఎస్.వి.సుందరాచారి, వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్ మంగళవారం ప్రారంభించారు. సుమారు రూ.4 లక్షల వ్యయంతో జీఎంసీ 1966వ బ్యాచ్ పూర్వ విద్యార్థి డాక్టర్ అంబికాదేవి సహకారంతో దీనిని సమకూర్చారు. మంగళవారం అందుబాటులోకి తెచ్చారు. అనంతరం చంద్రశేఖర్ గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల, జీజీహెచ్ ప్రొఫెసర్లు, ఉద్యోగులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆసుపత్రిలో అవసరాలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారాలు చూపించారు.

బగ్గీని ప్రారంభిస్తున్న ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ వీసీ చంద్రశేఖర్, జీఎంసీ ప్రిన్సిపల్ సుందరాచారి, వైస్‌ప్రిన్సిపల్ శ్రీధర్ తదితరులు

వీవోఏలు పారిశ్రామికవేత్తలుగా మారాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని వీవోఏలు మొదటగా పారిశ్రామికవేత్తలుగా మారాలని, తద్వారా మిగిలిన సభ్యులను కూడా పారిశ్రామికవేత్తలుగా మార్చాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో వ్యవసాయ, వ్యవసాయేతర విభాగాల్లో జీవనోపాధుల కల్పనపై వీవోఏలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. సమావేశంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రసూన, వెలుగు డీపీఎం అశోక్‌కుమార్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఏపీఎంలు, వీవోఏలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి

సినీ అభిమానులకు సీతారామయ్య స్ఫూర్తి ప్రదాత

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: సెంట్రల్ ఎక్సైజ్ విశ్రాంత ఉద్యోగి, ప్రముఖ ఫిలిం జర్నలిస్ట్ గుమ్మడి సీతారామయ్య చౌదరికి ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సూపర్ స్టార్ కృష్ణ స్మారక పురస్కారాన్ని అందజేసింది. గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎఫ్‌టీపీసీ సంస్థ ప్రధాన కార్యదర్శి, సినీ నిర్మాత పాలపాటి విజయవర్ధన్, సంయుక్త కార్యదర్శి ఆలపాటి శ్రీనివాస్, సినీ గేయ రచయిత శ్రీధర బాబు ఈ పురస్కారాన్ని చౌదరికి ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా విజయవర్ధన్ మాట్లాడుతూ కృష్ణ అభిమానిగా సీతారామయ్యచౌదరి ఎనలేని సేవలందించారన్నారు. సినీ అభిమానులకు సీతారామయ్య స్ఫూర్తి ప్రదాత అన్నారు. శ్రీధర బాబు మాట్లాడుతూ కృష్ణ జీవిత చరిత్రను సంపూర్ణంగా సేకరించిన ఘనత సీతారామయ్యకే దక్కుతుందన్నారు. ఎఫ్‌టీపీసీ అధ్యక్షుడు చైతన్య జంగా, కార్యదర్శి విజయవర్మలకు జీఎస్సార్ చౌదరి కృతజ్ఞతలు తెలిపారు.

పురస్కారం అందుకుంటున్న జీఎస్సార్ చౌదరి

రోగుల సహాయకుల మరుగుదొడ్లు అధ్వానం

జీజీహెచ్ అత్యవసర వైద్య సేవల విభాగం ఆక్సిజన్ ప్లాంట్ సమీపంలో రోగుల సహాయకుల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు అధ్వానంగా మారాయి. దుర్గంధం వెదజల్లుతుండటంతో వాటిని వినియోగించాలంటే సహాయకులు ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మహిళలు, పురుషులకు వేర్వేరుగా సిరామిక్ టైల్స్‌తో నిర్మించిన ఫ్లోరింగ్ పూర్తిగా ధ్వంసం కావడంతో నడిచేందుకు సైతం వీలుగా లేదని సహాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూత్ర విసర్జన కోసం ఏర్పాటు చేసిన సింకుల్లో నీటి సరఫరా లేకపోవడంతో మరుగుదొడ్లలోనే ఆ పని కానిచ్చేస్తున్నారు. ఆసుపత్రి ఉన్నతాధికారులు స్పందించి మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించాలని రోగుల సహాయకులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, నగరంపాలెం**

ప్రమాదకరంగా ఫ్యూజ్ బాక్స్

బ్రాడీపేట 1/2వ అడ్డరోడ్డులో విద్యుత్తు ఫ్యూజ్ బాక్స్ ప్రమాదకరంగా పరిణమించింది. స్థానికంగా పాఠశాలల చిన్నారులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. ఫ్యూజ్‌బాక్సు తలుపులు తెరిచి ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశముంది. విద్యుత్తు సిబ్బంది ఫ్యూజ్ మార్చే సమయంలో తలుపులు తీసి వదిలేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫ్యూజ్‌బాక్సు మూత వేసి ఉంచేలా చూడాలని స్థానికులు, వాహనచోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, లాడ్జిసెంటర్**

ముగ్గురు మంత్రులకు బెదిరింపు లేఖలు

ఆకతాయి పనిగా తేల్చిన పోలీసులు

ఈనాడు, అమరావతి: రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్రలకు వారి కుటుంబ సభ్యులకు మావోయిస్టుల నుంచి ముప్పు ఉందని సోమవారం ఆయా మంత్రుల క్యాంపు కార్యాలయాలకు లేఖలు వచ్చాయి. వీటిపై మంత్రి ఓఎస్డీ ఒకరు తుళ్లూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన పోలీసులు వాటిని నకిలీ లేఖలుగా గుర్తించి ఆకతాయిలు చేసినట్లుగా అనుమానిస్తున్నారు. లేఖలు ఒకే చిరునామా నుంచి రావడం, ఒక లేఖను జిరాక్స్ తీసి పంపడం, మూడు లేఖల్లోనూ ఒకే చరవాణి నంబరు ఉండటంతో ఆ నంబరుకు ఫోన్ చేసి ఆరా తీశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఒక గ్రామ సర్పంచి నంబరుగా తేల్చారు. సర్పంచి అంటే గిట్టనివారెవరో ఆయన నంబరు రాసి లేఖలు పంపినట్టు భావిస్తున్నామని పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

13న మేడూరికి త్రిపురనేని సాహితీ పురస్కారం

నవభారత్ నగర్(గుంటూరు), న్యూస్‌టుడే: కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి సాహితీ సమితి ఆధ్వర్యంలో ఈనెల 13న మానవతావాది మేడూరి సత్యనారాయణకు సాహిత్య పురస్కారం అందజేస్తున్నట్లు సమితి కార్యదర్శి వల్లూరి తాండవకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జేకేసీ కళాశాల రోడ్డులోని ఆర్వీఆర్ విద్య కళాశాల ప్రాంగణంలో గౌరవ అధ్యక్షుడు గద్దె మంగయ్య అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో మేడూరి సత్యనారాయణ 'త్రిపురనేని రామస్వామిచౌదరి సాహిత్యం-నేటి ఆవశ్యకత' అనే అంశంపై ప్రసంగిస్తారని ఆయన వెల్లడించారు.

మేడూరి సత్యనారాయణ

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు అయిన గుంటూరుసిటీ, ఆకుల వారి తోట 1వ లైను, డోర్.నెం.26-16-107 కాపురస్తులు దోవా ప్రకాశం గారి కుమారుడు చైతన్య మరియు వీరి భార్య తలకోల పద్మజ ఉరఫ్ దోవా పద్మజ గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి వారి పేరిటకు ది.02-04-2005న గుంటూరు యస్.ఆర్.ఓ.నందు విక్రయదస్తావేజు నెం.4582/2005గా రిజిష్టర్ అయివున్నది. ది.21-01-2026న నా క్లయింట్లు, వారి కుమారుడు దోవా చైతన్య ప్రకాష్ యొక్క విదేశీ చదువుల నిమిత్తము విద్యా ఋణముకొరకు గుంటూరు మార్కెట్ ఏరియా లోగల కెనరాబ్యాంక్ గుంటూరు బ్రాంచ్ వారిని కలసి మాట్లాడుటకు ఒరిజినల్ దస్తావేజులను తీసుకొని వచ్చి బ్యాంకు అధికారులతో మాట్లాడిన తరువాత మరలా ఇంటికి వెళ్ళుటకు గుంటూరు కూరగాయల మార్కెట్ సందు ఆటోకోసం వేచి యున్న సమయంలో పోయినట్లుగా గమనించి సదరు బ్యాంకు నందు మరియు ఆ చుట్టుప్రక్కల అంతా ఎంత విచారించినను దొరికియుండలేదు. కావున సదరు ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అందజేసినవారికి తగిన పారితోషకం ఇవ్వబడును. అట్లుగాక సదరు దస్తావేజులను ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపినయెడల నా క్లయింట్లు తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులౌదురని అంతేగాక దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఏవిధమైన ఆక్షేపణలు వగైరాలు వున్నయెడల 7రోజులలోగా ఈ దిగువ చిరునామా సందు వ్రాతపూర్వకమైన ఆధారాలతో సంప్రదించగలరు.

షెడ్యూలు: గుంటూరు డి॥ & సబ్.డి॥, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ యేరియాలో చేరిన (గుంటూరు సిటీ, నగరం పాలెం, ఆకుల వారి తోట, 1వ లైన్ యేరియా) గుంటూరు మున్సిపల్ పాత వార్డు నెం.17రు, కొత్త వార్డు నెం.23రు, బ్లాకు నెం.2రు, టౌన్ సర్వే నెం.31రులో ఆస్తికి **హద్దులు**. **తూర్పు:** మున్సిపల్ రోడ్డుహద్దు., అ.45-5లు, **దక్షిణం:** అచ్చి పద్మజగారి ఆస్తిహద్దు, అ.51-5లు, **పడమర:** మున్సిపల్ రోడ్డుహద్దు.,అ.45లు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డుహద్దు, అ.50లు. ఈ హద్దుల మధ్యన గల చ.గ.255లు లేక చ.మీ.213.21ల్లు ఖాళీ నివేశన స్థలము మాత్రము.

మున్వర్ పాషా మొహమ్మద్, అడ్వకేట్,
డోర్.నెం.25-21-273, 2వ లైను, కె.వి.పి. కాలనీ,
గుంటూరు-522004. సెల్: 9246469599

గుజ్జనగుండ్ల సెంటర్.. ప్రయాణికులకు టెర్రర్

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: గుజ్జనగుండ్ల కూడలిలో ఒకవైపు రహదారి మధ్యలో గుంతలు.. మరోవైపు సిటీ బస్సులు నిలిపేస్తుండడంతో వాహనదారులు ఎటు వెళ్లాలో తెలియక అవస్థలు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే గుజ్జనగుండ్ల సర్కిల్‌లో రోడ్డుపై గుంతలు పడి నెలలు గడుస్తున్నా వాటిని పూడ్చడంలేదు. ఎస్వీఎన్ కాలనీ, పలకలూరు వైపుల నుంచి వచ్చే వాహనచోదకులు అధ్వాన రోడ్డుపై రాకపోకలు సాగించడానికి ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు అంచులో సిటీ బస్సులు నిలుపుతుండడం, వాటి వెనుకనే ఆటోలు బారులు తీరుతున్నాయి. దీంతో వాహనచోదకులు గుంతలు తప్పించే క్రమంలో రోడ్డు అంచులోకి దిగుదామంటే ప్రమాదాలకు గురవుతున్నారు. వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు అంచులో సిటీ బస్సు, మధ్యలో గుంతలు

అదాలత్‌లో 20 ఫిర్యాదుల పరిష్కారం

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల సమస్యలను సత్వరం పరిష్కరించటమే సీజీఆర్ఎఫ్ (కన్జ్యూమర్ గ్రీవెన్స్ రెడ్రస్సల్ ఫోరం) ప్రధాన ఉద్దేశమని ఛైర్మన్ విక్టర్ ఇమ్మానుయేల్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఆధ్వర్యంలో విద్యుత్తు భవన్‌లో మంగళవారం ప్రత్యేక అదాలత్, అవగాహన సదస్సు నిర్వహించారు. ఛైర్మన్ విక్టర్ ఇమ్మానుయేల్ మాట్లాడుతూ ప్రజల నుంచి 20 ఫిర్యాదులందాయని వాటిని అక్కడికక్కడే పరిష్కరించామన్నారు. బిల్లులు ఎక్కువగా వచ్చాయని అధిక ఫిర్యాదులందాయన్నారు. స్మార్ట్ మీటర్ల బిల్లుల్లో పొరపాట్లు వస్తున్నట్లు అధికారులు గుర్తించారని త్వరలో సమస్య పరిష్కరిస్తారని చెప్పారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు శాఖాపరమైనవి అయితే వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. పర్యవేక్షక ఇంజినీరు రమేష్, సాంకేతిక సభ్యులు క్రిష్ణనాయక్, ఆర్థిక సభ్యులు కృష్ణ, స్వతంత్ర సభ్యులు సునీత అదాలత్‌లో పాల్గొన్నారు. తొలుత లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు అందించిన వినియోగదారులతో మాట్లాడారు. డీఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విక్టర్ ఇమ్మానుయేల్. పక్కన రమేష్ తదితరులు

మద్యం సీసాలు, రాడ్లతో విద్యార్థిపై దాడి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: మద్యం సీసాలు, రాడ్లతో దాడికి పాల్పడిన కొందరిపై అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం కూచిపూడికి చెందిన కట్టా తరుణ్‌కుమార్ బ్రాడీపేటలోని నాలుగో లైనులోని ఒక భవనంలో అద్దెకు ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. అదే భవనంలోని మూడో అంతస్తులో అప్పారావు అద్దెకు ఉంటున్నారు. వాటర్ పైపులు ఆయన మరమ్మతులు చేయించారు. అందుకు సంబంధించిన డబ్బులు ఇవ్వాలని అప్పారావు.. తరుణ్‌కుమార్‌ను అడిగారు. డబ్బు ఇవ్వలేదని రెచ్చిపోయిన అప్పారావు మరికొందరితో కలిసి మద్యం సీసాలు, ఇనుపరాడ్లతో దాడి చేశారు. గాయాలపాలైన తరుణ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్సాహంగా అంతర్జాతీయ నాటకోత్సవాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో భారత్ రంగ్ పేరున అయిదు రోజులుగా సాగుతున్న అంతర్జాతీయ నాటకోత్సవాలు మంగళవారం రాత్రితో ముగిశాయి. దిల్లీ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, యడ్లపాడు వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. వేదిక అధ్యక్షుడు ముత్తవరపు సురేష్‌బాబు సారథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు భారీ కళా ప్రదర్శన ర్యాలీ విజ్ఞాన మందిరం పరిసర ప్రధాన వీధుల్లో వందలాది మంది కళాకారులు, విద్యార్థులతో ఉత్సాహంగా సాగింది. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక పోటీలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలలు, కళాశాలలు, అకాడమీలకు చెందిన విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు భారతీయ సంస్కృతికి అద్దం పట్టాయి. నరసరావుపేట వీఐటీ స్కూల్, రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థినులు, గుంటూరుకు చెందిన అను డ్యాన్స్ అకాడమీ వారు ప్రదర్శించిన నృత్యాలు హుషారెత్తించాయి. దయా ప్రకాష్ సిన్హా రచన, ఆయుషి త్రిపాఠి దర్శకత్వం వహించిన 'ఒన్స్ ఇన్ ఇండియా' ఆంగ్ల నాటకం అబ్బురపర్చింది. 'మౌర్య సామ్రాజ్య పతనానికి సంబంధించిన అంశాలు, దేశభక్తి కలగలిపి నాటకం రూపొందింది.

ఒన్స్ ఇన్ ఇండియా నాటకంలో ఓ సన్నివేశం, బాలల నృత్య ప్రదర్శన

టెన్నిస్ పోటీల్లో రన్నర్ ట్రోఫీ కైవసం

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ స్టేడియం టెన్నిస్ క్రీడాకారుడు లింగనేని శబరీష్ నరసరావుపేటలో జరిగిన ఓపెన్ టెన్నిస్ పోటీల్లో పురుషుల సింగిల్స్ పోటీల్లో రన్నర్‌గా నిలిచారని కోచ్ జీవీఎస్ ప్రసాద్ వెల్లడించారు. శబరీష్‌ను కోచ్ జీవీఎస్ ప్రసాద్ అభినందించారు. ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎన్టీఆర్ స్టేడియం టెన్నిస్ సభ్యులు, నార్త్ క్లబ్ టెన్నిస్ సభ్యులు సాంబశివరావు, టీవీ రావు తదితరులు ఆయన్ను అభినందించారు.

శబరీష్‌ను అభినందిస్తున్న ప్రసాద్

సార్వత్రిక సమ్మెకు ఏపీఎన్జీవో సంఘం మద్దతు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాల పిలుపుతో చేపట్టనున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు ఏపీ ఎన్జీఓ సంఘం మద్దతు తెలుపుతుందని జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు తెలిపారు. ఏపీ ఎన్జీఓ హోంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమ్మెకు సంఘీభావంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నాగూర్‌షరీఫ్, జిల్లా కార్యదర్శి శ్యామ్ సుందర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఘంటసాల శ్రీనివాసరావు

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీసు, విజయవాడ.
4వ అంతస్తు, ధూమ్ కాంప్లెక్స్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008.

గోరంట్లలోని ప్రస్తుత శాఖను మార్చుటకు ఆవరణ కావలెను

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు గుంటూరు జిల్లాలోని గోరంట్ల శాఖను మార్చుటకు ఇప్పటికే వున్న శాఖకు సమీపంలో **1000 - 1500** చ.అ.ల కార్పెట్టు ఏరియాతో సకల సదుపాయాలు, సౌకర్యాలతో సమృద్ధికరమైన విద్యుత్తు, పార్కింగ్ సౌకర్యాలతో గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి ఆఫర్లు ఆహ్వానించుచున్నది. ఈ వసతి వెంటనే ఇచ్చుటకు సిద్ధముగా ఉండవలెను. ఆసక్తి కలిగిన ఆఫరుదారులు **ది.03-03-2026 తేదీ సాయంత్రం 5.00 గం॥ల లోగా** పైన పేర్కొన్న చిరునామాకు రెండు వేర్వేరు కవర్లపైన "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" అని వ్రాసి మరియు టెక్నికల్ బిడ్‌తోపాటు రూ.5000/- బయానాను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, విజయవాడ పేరుమీద విజయవాడలో జమయ్యేలాగా డిమాండ్ డ్రాఫ్ట్‌ను తీసి వారి ఆఫర్లను సమర్పించవలెను. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ / గవర్నమెంటు డిపార్టుమెంట్స్‌కు చెందిన ఆవరణ కలిగియున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరములకు దయచేసి www.centralbankofindia.co.in కు లాగిన్ కాగలరు. బ్యాంక్ వారు ఎలాంటి కారణములు చూపకుండానే ఆఫర్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి హక్కు కలిగియున్నారు. సంప్రదించవలసిన మొబైల్ నెం: 6304906617, 6304906740.

ది రీజినల్ హెడ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్, విజయవాడ

12న సమ్మెలోకి మిర్చియార్డు కార్మికులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కొత్తగా లేబర్‌కోడ్‌లు తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 12న దేశ వ్యాప్త సమ్మెలో మిర్చియార్డులోని అన్ని కార్మిక సంఘాలు పాల్గొంటున్నట్లు వివిధ కార్మిక సంఘాల నాయకులు శ్రీనివాస్, బాబు, కృష్ణారెడ్డి, గోవిందరావు, నళినీకాంత్, రవి తెలిపారు. ఈ మేరకు మంగళవారం మిర్చియార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి చంద్రికను కలిసి సమ్మె నోటీసులు అందించారు. యార్డులో పనిచేసే ముఠా కార్మికులు, ఉద్యోగులు సమ్మెలో భాగస్వాములు అవుతున్నట్లు తెలిపారు.

సేల్స్ ఎగ్జిక్యూటివ్ చేతివాటం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అమరావతి రోడ్డులోని జోయాలుక్కాస్ బంగారు నగల దుకాణంలో సేల్స్ ఎగ్జిక్యూటివ్ చేతివాటం ప్రదర్శించాడు. పోలీసుల కథనం ప్రకారం.. షేక్ నజీర్.. షోరూమ్‌లోని బంగారు ఆభరణానికి ఉన్న లింకులను మూడు దఫాలుగా అపహరించాడు. సుమారు 12 గ్రాములు లింకుల విలువ రూ.2 లక్షలు ఉంటుందని బ్రాంచి మేనేజర్ ప్రదేష్ అరండల్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

హామీలు పక్కదారి పట్టిస్తున్నారు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, చిర్ల జగ్గిరెడ్డి గుంటూరు సిద్ధార్థనగర్‌లోని నివాసంలో మంగళవారం పరామర్శించారు. అనంతరం వెలంపల్లి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ ప్రజల గొంతు వినిపిస్తున్న అంబటిని ఇబ్బందులు పెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించి హామీలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ తిరుమల లడ్డూ ప్రసాదంలో విషయంలో కూటమి తప్పు మీద తప్పు చేస్తుందన్నారు. రెడ్‌బుక్ పాలన వల్ల రాష్ట్రం పరువు పోతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ జగన్ కనుసైగ చేస్తే తెదేపా నాయకుల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలన్నారు.

ఉచిత విద్యుత్తు అమలులో లోపాలు సవరించాలి

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: నాయీబ్రాహ్మణులకు ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్తు పథకం అమలులో లోపాలు సవరించాలని సవితా నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రావిపాటి వెంకట సాంబయ్య కోరారు. ప్రస్తుతం నాయీబ్రాహ్మణులు కాకుండా ఇతరులు రూ.కోట్ల పెట్టుబడులతో ఆధునిక సెలూన్ షాపులు నిర్వహిస్తున్నారని, దీంతో ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న నాయీబ్రాహ్మణులు ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఆదాయ ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకుని అర్హులైన నాయీబ్రాహ్మణుల సెలూన్ షాపులకు మాత్రమే ఈ పథకం వర్తించేలా చూడాలని డిమాండ్ చేశారు. సెలూన్ షాపుల ఆధునికీకరణకు తక్కువ వడ్డీతో ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని మంగళవారం ఓ ప్రకటనలో కోరారు.

'బీసీ మహిళా ఎమ్మెల్యే మాధవి చేసిన తప్పేంటి?'

గుంటూరు(జిల్లాపరిషత్), న్యూస్‌టుడే: 'బీసీ మహిళా ఎమ్మెల్యే గల్లా మాధవి చేసిన తప్పేంటి? ముఖ్యమంత్రి చంద్రబాబును దూషించిన వారిని ఆమె ప్రశ్నించడం తప్పా? గల్లా మాధవిపై వైకాపా నాయకులు అసభ్యకరంగా మాట్లాడటం తగదు.'.. అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. గుంటూరులోని ఏపీ ఎన్జీవోల కల్యాణ మండపంలో మంగళవారం మంత్రి సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. 'వైకాపా నాయకులకు మహిళలన్నా, అభివృద్ధి అన్నా నచ్చదు. ఎందుకంటే వారి నాయకుడూ అంతే. అసెంబ్లీ సాక్షిగా భువనమ్మను అసభ్యకరంగా మాట్లాడితే.. నాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందారు. రాజధాని అమరావతికి భూములిచ్చిన రైతులు, మహిళలతో పాటు మమ్మల్నీ అసభ్యకరంగా మాట్లాడి కేసులు పెట్టారు. గతంలో వైకాపా మంత్రులుగా పనిచేసిన మహిళలు సైతం ఎంత దారుణంగా మాట్లాడుతున్నారో చూస్తున్నాం. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, నారా లోకేశ్.. ఏదైనా సూచన ఇచ్చి ఉంటే.. వైకాపా వారు ఒక్కరు కూడా గడప దాటి బయటకు రాలేరు'.. అని హెచ్చరించారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం
R.అగ్రహారం, గుంటూరు పట్టణము మరియు జిల్లా.

సీల్డ్ టెండర్ ప్రకటన

గుంటూరు జిల్లా, గుంటూరు పట్టణమునందు R.అగ్రహారంలో వేంచేసియున్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంనకు సంబంధించి వివిధ రకముల

1.ప్రసాదము మరియు కిరాణా సరుకులు సప్లై చేయుటకు.
2.అమ్మవారి అలంకరణ నిమిత్తం పూలు, పూలదండలు సప్లై చేయుటకు.

ది.01.04.2026 నుండి ది.31.03.2027 వరకు సీల్డ్ టెండర్ కోరడమైనది. సీల్డ్ టెండర్ షెడ్యూలు ఫారములను ది.12.02.2026 నుండి ది.23.02.2026 వరకు ప్రతిరోజు ఉదయం గం.10.00 నుండి సాయంత్రం గం.05.00 వరకు ఇవ్వబడును. టెండర్ షెడ్యూలు పొందవలసినవారు రూ.500 రూపాయలు చెల్లించి రసీదు పొందవలెను. పూర్తిచేసిన టెండర్ షెడ్యూల్ ది.24.02.2026 ఉదయం 11 గంటల లోపు దేవస్థాన కార్యాలయము నందు టెండర్ బాక్స్ నందు వేయవలెను. టెండర్ షెడ్యూలను ది.24.02.2026. ఉదయము 12 గంటలకు దేవస్థాన ఆవరణలోని కార్యనిర్వహణ అధికారి, ధర్మకర్తల మండలి సభ్యులు మరియు డిపార్ట్మెంట్ పర్యవేక్షణ అధికారి, హాజరైన టెండర్ దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లను తెరచి తక్కువ మొత్తము కోట్ చేసిన టెండర్లలను టెండరుదారుని పేరున ఉన్నతాధికారులు ఆమోదపు ఉత్తర్వులకు మరియు టెండర్ షరతులు లోబడి ఆమోదించబడును. ఇతర వివరములకు దేవస్థానం కార్యాలయం నందు ఉదయము గం.10.00 నుండి సాయంత్రం గం.6.00 వరకు సంప్రదించగలరని కోరుచున్నాము.

గుంటూరు
ది.11.02.2026

అమ్మవారి సేవలో
కార్యనిర్వాహణాధికారి మరియు ధర్మకర్తల మండలి.

దురైకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే పూండి కలైవానన్

తండ్రి నిజాయతీ.. కుమారుణ్ని కాపాడింది!

చెన్నై(ఆర్కేనగర్), న్యూస్‌టుడే: కుమారుడి శస్త్రచికిత్సకు డబ్బులు పెద్ద మొత్తంలో అవసరమున్నా రోడ్డుపై దొరికిన బంగారు ఆభరణాలను పోలీసులకు అప్పగించిన ఓ పారిశుద్ధ్య కార్మికుడి వ్యక్తిత్వానికి బహుమానం లభించింది. ఇటీవల తమిళనాడు రాజధాని చెన్నైకు చెందిన ఓ వ్యక్తి తన కుమార్తె వివాహం కోసం కూడబెట్టిన 20 సవర్ల బంగారు నగలను వారి కుటుంబీకులు తిరువారూర్ తీసుకెళ్లినప్పుడు పోగొట్టుకున్నారు. ఆ ప్రాంతానికి చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు దురైకు ఆ ఆభరణాలు దొరకగా వాటిని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. అయితే దురై కుమారుడైన 34 ఏళ్ల సామ్రాజ్ మూడేళ్ల క్రితం స్నానాల గదిలో పడటంతో వెన్నెముక దెబ్బతింది. అప్పటి నుంచి మంచానికే పరిమితమయ్యాడు. చికిత్స కోసం పలు బ్యాంకుల్లో రుణాలు తీసుకొని ఖర్చు పెట్టినా పూర్తిగా కోలుకోలేదు. శస్త్రచికిత్సకు రూ.4 లక్షలు అవసరమవుతుందని వైద్యులు చెప్పడంతో సాయం చేయాలని దురై ఇది వరకే ప్రభుత్వానికి విన్నవించారు. ఈ పరిస్థితుల మధ్య తనకు బంగారు ఆభరణాలు దొరికినా నిజాయతీగా పోలీసులకు ఇచ్చేసిన దురై వ్యక్తిత్వానికి స్థానిక ఎమ్మెల్యే పూండి కలైవానన్ ముగ్ధుడయ్యారు. మంగళవారం తిరువారూర్ కలెక్టరేట్‌లో దురైను సన్మానించి, కుమారుడి వైద్య ఖర్చులకు తన సొంత నగదు రూ.4 లక్షల చెక్కును అందించారు. ఆ సాయం కావాలన్న తనను సంప్రదించొచ్చని సూచించారు.

ఏ సాకులు ఇక పనిచేయవు

జీవితంలో ఉన్నతస్థితికి చేరుకునేందుకు అవగాహన చేసుకోవలసిన అంశాలు..
✦ మీ లక్ష్యాన్ని సాధించేందుకు అడ్డుపడే సాకులు ఇక పనిచేయవని నిర్ణయించుకోండి.
✦ సురక్షితమని భావించే పరిధి మీ భవిష్యత్తును అడ్డుకుంటుందని తెలుసుకోండి.
✦ మీ కలల సాధనకు పడే శ్రమ, ఎదుర్కొనే ఇబ్బందుల విలువైనవిగా గుర్తించండి.
✦ మీ గమ్యం దిశగా సాగేందుకు అవసరమైన సాధన సంపత్తి మీ వద్ద ఉందని గ్రహించి ముందడుగు వేయండి.
– అనుష్క సోహం బథ్వాల్, ఆంత్రప్రెన్యూర్

స్థానిక ఓటర్ల జాబితా తయారీకి ప్రత్యేక సాఫ్ట్‌వేర్

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఈసీ నీలం సాహ్నీ

ఈనాడు, అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా, మున్సిపాలిటీ, మండల స్థాయిలో ఓటర్ల జాబితాలను సులువుగా తయారు చేసేలా ఎలక్ట్రోరల్ రోల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఆర్ఎంఎస్) పేరుతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాల్లో నుంచి మున్సిపాలిటీలు, పంచాయతీల వారీగా జాబితాల తయారీకి ఈ సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నట్లు వివరించారు. ఇదే విషయాన్ని రాజకీయ పార్టీలకు తెలియజేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ల జాబితా తయారీపై ఈనెల 8న నోటిఫికేషన్లు ఇచ్చిన ఎస్ఈసీ నీలం సాహ్నీ.. ఇదే విషయమై మంగళవారం విజయవాడలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈఆర్ఎంఎస్ సాఫ్ట్‌వేర్ వినియోగం, ఉపయోగాలను వివరించారు. తెదేపా, వైకాపా, జనసేన, భాజపా, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ సహా 13 పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల్లో ఏ గ్రామ ప్రజలు ఆ గ్రామంలోనే ఓటు వేసేలా ఏర్పాట్లు చేయాలని పార్టీల ప్రతినిధులు ఎస్ఈసీని కోరారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని, నామినేషన్లు ఆన్‌లైన్‌లో వేసుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. వారి విజ్ఞప్తులపై ఆమె సానుకూలంగా స్పందించారు. సమావేశంలో రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నేతల సమావేశంలో భాగంగా నాయకులతో మాట్లాడుతున్న ఎస్ఈసీ నీలం సాహ్నీ

ఓటర్ల డేటా భద్రం

ఎస్ఈసీ నీలం సాహ్నీ విలేకరులతో మాటాడుతూ.. 'దేశంలో పలు రాష్ట్రాలు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితాల తయారీ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించుకున్నాయి. తెలంగాణలోనూ ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో దీన్ని అమలు చేశారు. ఈ విధానంతో జాబితాల తయారీ, ముద్రణ కోసం ఓటర్ల డేటాను ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలకు ఇవ్వాల్సిన అవసరం ఉండదు. కలెక్టర్ల ఆధ్వర్యంలోనే అధికారులు జాబితాలు సిద్ధం చేయొచ్చు. కేంద్ర ఎన్నికల సంఘం సహకారంతో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాలు సేకరించాం. సర్వర్ల నుంచి జిల్లా, మండల, మున్సిపల్ అధికారుల లాగిన్‌కి డేటా వెళ్తుంది. వాటి నుంచి పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్లలోని వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయొచ్చు' అని వివరించారు.

వాదనలు విన్నాకే రక్షణ కల్పించే విషయంలో నిర్ణయం

- సినీ నటుడు మోహన్‌బాబుకు స్పష్టంచేసిన హైకోర్టు
- విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసులో తదుపరి విచారణ 12కు వాయిదా

ఈనాడు, అమరావతి: విద్యార్థి నాయకుడు /ఫిర్యాదిదారు వాదనలు విన్న తర్వాతే సినీ నటుడు, మోహన్‌బాబు యూనివర్సిటీ(ఎంబీయూ) ఛాన్స్‌లర్ మోహన్‌బాబుకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించే విషయంలో నిర్ణయం తీసుకుంటామని హైకోర్టు స్పష్టంచేసింది. ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తమ ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

ఎంబీయూ ప్రతిష్ఠను దెబ్బతీయాలని..

విద్యార్థి నాయకుల కిడ్నాప్ వ్యవహారంపై అందిన ఫిర్యాదు ఆధారంగా తిరుపతి జిల్లా తిరుచానూరు పోలీసులు ఈ నెల 9న పలువురిపై కేసు నమోదు చేశారు. తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని సినీ నటుడు మోహన్‌బాబు(ఏ-2) హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆయన తరఫున న్యాయవాది ఎస్.శశికిరణ్ మార్ వాదనలు వినిపిస్తూ.. కిడ్నాప్ ఘటనతో పిటిషనర్‌కు సంబంధం లేదన్నారు. ఘటన సమయంలో ఆయన అక్కడ లేరన్నారు. ఘటన తర్వాత హైదరాబాద్ నుంచి తిరుపతికి ప్రయాణించారని, అందుకు ఆధారాలుగా బోర్డింగ్ పాస్ వివరాలు కోర్టు ముందు ఉంచారు. ఎంబీయూ ప్రతిష్ఠను దెబ్బతీయాలని కొందరు కుట్ర పన్నుతున్నారన్నారు. కిడ్నాప్ వెనుక ఎవరున్నారనే విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మోహన్‌బాబుకు నోటీసు ఇచ్చి వివరణ తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని కోరారు.

పిటిషనర్ పాత్రపై ఆధారాలున్నాయి

★ నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవచ్చుకదా? అని న్యాయమూర్తి అడిగిన ప్రశ్నకు సహాయ పీపీ సందీప్ బదులిస్తూ.. 'విద్యార్థి సంఘ నేతల కిడ్నాప్ విషయంలో పిటిషనర్ పాత్రపై ఆధారాలున్నాయి. నేర ఘటన సమయంలో వర్సిటీ పీఆర్ఓ సతీష్(మొదటి నిందితుడు), మోహన్‌బాబుల మధ్య ఫోన్ సంభాషణలు జరిగాయి. కాల్ డేటా, మెసేజ్‌లను విశ్లేషించాల్సి ఉంది. ఎంబీయూలో అధిక ఫీజుల వసూలు చేస్తున్నారని ఆ కారణంగా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి, తిరిగి వెళుతున్న విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేశారు. వారిపై దాడి చేయడంతో నోరు, ముక్కు నుంచి రక్తం వచ్చి గాయాలు అయ్యాయి. పోలీసులు తక్షణం స్పందించి బాధితులను విడిపించారు' అని తెలిపారు. దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలని నోటీసులిస్తే ముందు ఏ-3 హాజరు కాలేదని తెలిపారు. దర్యాప్తు ప్రాథమిక దశలో ఉందని, అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వద్దని కోరారు. ★ ఎస్‌వీ ఉద్యమకారుడు, ఫిర్యాదిదారు రెడ్డికుమార్ తరఫున న్యాయవాది నల్లూరి మాధవరావు వాదనలు వినిపిస్తూ.. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే భవిష్యత్తులో అన్యాయంపై మాట్లాడానికి ఎవరూ ముందుకు రాలేరన్నారు. అక్రమాలను ప్రశ్నిస్తున్న వారి గొంతు నొక్కాలనే ఉద్దేశంతో కిడ్నాప్‌కు పాల్పడ్డారన్నారు. బాధిత విద్యార్థి నేతల తరఫున వకాలత్ దాఖలు చేశామని, పూర్తిస్థాయి వాదనలు వినిపించేందుకు సమయం కావాలని కోరారు. దీంతో విచారణ వాయిదా పడింది.

ప్రధానోపాధ్యాయుడి ప్రాణం తీసిన కేబుల్ వైర్

మెడకు చుట్టుకోవడంతో కిందపడి దుర్మరణం

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై పాఠశాలకు వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడికి కేబుల్ వైర్ మెడకు చుట్టుకోవడంతో కిందపడి దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటన బాపట్ల జిల్లా చీరాల మండలం గవినివారి పాలెంలో చోటుచేసుకుంది. పర్చూరు మండలం చెరుకూరుకు చెందిన అంగిరేకుల శ్రీనివాసరావు(58) గవినివారి పాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఈయన బాపట్లలో నివాసం ఉంటూ విధులకు వెళ్తుంటారు. మంగళవారం ఉదయం బైక్‌పై బడికి బయలుదేరారు. గవినివారి పాలెం వెలుపల ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న స్తంభాల మధ్య కేబుల్ తీగ అడ్డంగా కిందికి జారి ఉంది. ఇది గమనించని శ్రీనివాసరావు ముందుకు వెళ్లారు. ఈ సమయంలో స్థానికులు అక్కడ తీగ ఉందని గట్టిగా కేకలు వేసినా ఫలితం లేకపోయింది. అప్పటికే వైరు ఆయన మెడకు చుట్టుకోవడంతో ఒక్కసారిగా అదుపుతప్పి కిందపడి గాయపడ్డారు. కొంత దూరం ముందుకు వెళ్లి పొలాల్లో పడ్డారు. తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. డీఈఓ ఎల్.శ్రీనివాస్, పలువురు ఉపాధ్యాయులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. శ్రీనివాసరావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ మంత్రి లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. ఇది ఎంతో కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

శ్రీనివాసరావు

తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి డీడీలు అందిస్తున్న దాత గుత్తా శ్రీహర్షసాయి చౌదరి కుటుంబం ★ తితిదే ఛైర్మన్‌కు డీడీ ఇస్తున్న దాత మదన్మోహన్‌రావు, తితిదే బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు తదితరులు

తితిదే ట్రస్టులకు రూ.1.30 కోట్ల విరాళాలు

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన గుత్తా శ్రీహర్షసాయి చౌదరి మంగళవారం రూ.కోటి విరాళం అందించారు. కుటుంబ సభ్యులతో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసిన దాత విరాళానికి సంబంధించిన డీడీలను ఇచ్చారు. ఈ సందర్భంగా దాతను ఛైర్మన్ అభినందించారు. ★ తితిదే శ్రీ వేంకటేశ్వర ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన స్మార్ట్ సాఫ్ట్‌వేర్ అండ్ మోహన్ ఇండస్ట్రీస్ ఎండీ యలమంచిలి మదన్మోహన్‌రావు రూ.30 లక్షల విరాళం అందించారు. ఆలయంలోని రంగనాయకుల మండపంలో బీఆర్ నాయుడికి దాత విరాళం డీడీ అందజేశారు. తితిదే బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

స్వామి నా మొర ఆలకించారు: బండ్ల గణేష్

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని నమ్ముకుని నష్టపోయిన వారు లేరని, ఆయన్ను నిజాయతీగా కోరుకోవడంతో తన మొర ఆలకించారని సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ పేర్కొన్నారు. ఆయన చేపట్టిన సంకల్ప యాత్ర మంగళవారం తిరుమలకు చేరుకుంది. తిరుపతి నుంచి కాలినడకన అలిపిరి నడక మార్గంలో ఆయన తిరుమలకు చేరుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణలోని షాద్‌నగర్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి సంకల్పయాత్ర ప్రారంభించి 537 కిలోమీటర్లు 23 రోజులపాటు నిరంతరాయంగా నడిచి శ్రీవారి సన్నిధికి చేరుకున్నట్లు తెలిపారు. "ఆంధ్రప్రదేశ్‌కు నారా చంద్రబాబునాయుడు సీఎం కావాలన్న నా మొరను ఆలకించిన స్వామికి కృతజ్ఞతలు. నా జన్మలో ఇది గొప్ప మజిలీ. ఈ జన్మంతా శ్రీవారికి సేవలు చేస్తా" అని అన్నారు. బుధవారం వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత సీఎం చంద్రబాబును కలుస్తానన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే సురేష్ కాకర్ల, తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన తిరుమలలో బండ్ల గణేష్‌కు స్వాగతం పలికారు. మరోవైపు, తిరుమలకు చేరుకున్న అనంతరం బండ్ల గణేష్ తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు.

తిరుమలకు కాలినడకన చేరుకుని ఆఖరి మెట్టువద్ద కొబ్బరికాయ కొడుతున్న సినీ నిర్మాత బండ్ల గణేష్

రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులకు గంట సడలింపు

ఈనాడు, అమరావతి: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు, ఒప్పంద, పొరుగు సేవల సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, తదితర ముస్లిం ఉద్యోగులు సాయంత్రం పనివేళ ముగింపు కంటే ఒక గంట ముందుగా ప్రార్థనల నిమిత్తం బయలుదేరి వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ నెల 18 నుంచి మార్చి 19 వరకు ఈ వెసులుబాటు వర్తించనుంది. ఈ మేరకు అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులు, కలెక్టర్లకు ఆదేశాలిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్అజీజ్ హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

సంతృప్తికరంగా గుంటూరు.. వెనుకబాటులో ఎన్టీఆర్, కృష్ణా

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: 'గుంటూరు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులు ఎఫ్ఆర్ఎస్ హాజరు 100 శాతం వేస్తున్నారు. రాష్ట్రంలోనే గుంటూరు ప్రథమ స్థానంలో నిలిచింది. ఐవీఆర్ఎస్ సర్వేలోనూ ముందంజలో ఉంది. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల అధికారులు, ఉద్యోగుల పని తీరు తీసికట్టుగా ఉంది. జిల్లా, సబ్ డివిజన్ల అధికారులు వసతి గృహాలను నామమాత్రంగా తనిఖీలు చేస్తున్నారు. ఇలాగే ఉంటే మీ అందరిపై చర్యలు తప్పవు'.. అని ఉన్నతాధికారులు హెచ్చరించారు. గుంటూరులోని ఏపీ ఎన్జీజీవోల సంఘం కల్యాణ మండపంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం, మార్కాపురం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు చెందిన బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారులు, సహాయ బీసీ సంక్షేమాధికారులు, వసతి గృహాల అధికారులు, మహాత్మ జ్యోతిబా పులే గురుకులాల ప్రిన్సిపల్స్‌తో ప్రాంతీయ సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. జిల్లాల వారీగా హెచ్‌డబ్ల్యూవోల పనితీరును రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, ఆ శాఖ రాష్ట్ర ఎక్స్-అఫీషియో ముఖ్య కార్యదర్శి సత్యనారాయణ, సంచాలకులు మల్లికార్జున సమీక్షించారు. ★ ఎన్టీఆర్ జిల్లాకు చెందిన వసతి గృహాల పనితీరు తీసికట్టుగా ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ★ సమీక్షకు గైర్హాజరైన మైలవరం వసతి గృహం హెచ్‌డబ్ల్యూవో రమాదేవిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ వైఖరి మారకుంటే ఎన్టీఆర్ జిల్లా బీసీ సంక్షేమాధికారి, ఏబీసీడబ్ల్యూవోలు, హెచ్‌డబ్ల్యూవోలు అందరినీ వేర్వేరు జిల్లాలకు బదిలీ చేస్తామని హెచ్చరించారు.

★మచిలీపట్నం ఏబీసీడబ్ల్యూవో, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి డీబీసీడబ్ల్యూవోలు వసతి గృహాలను తక్కువగా తనిఖీ చేయడంపై ప్రశ్నించగా.. తనిఖీ చేశామని. ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదనడంతో మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.

★ 2024-25 పదో తరగతి వార్షిక పరీక్షల్లో బాపట్ల జిల్లా 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు ఆ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని అభినందించారు. పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి బీసీ సంక్షేమాధికారి అదనపు బాధ్యతలతో పూర్తి స్థాయిలో దృష్టి సారించలేకపోతున్నట్లు చెప్పడంతో కలెక్టర్‌కు లేఖ రాసి అదనపు విధులు తప్పిస్తామని ముఖ్య కార్యదర్శి సత్యనారాయణ ప్రకటించారు.

సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా అధికారులు

నాస్తిక మేళా విజయవంతం చేయండి

ప్రచారప్రతులను ఆవిష్కరిస్తున్న చార్వాకాశ్రమం, నాస్తిక సమాజం ప్రతినిధులు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నిడమర్రు చార్వాకాశ్రమంలో ఈనెల 13, 14 తేదీల్లో జరిగే 34వ జాతీయ నాస్తిక మేళా విజయవంతం చేయాలని చార్వాకాశ్రమం, నాస్తిక సమాజం ప్రతినిధి కె.స్టాలిన్ మంగళవారం తెలిపారు. ఈమేరకు జాతీయనాస్తిక మేళా ప్రచార ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ సమాజాన్ని సైన్స్, శాస్త్రీయ భావజాలం నుంచి చీకటి వైపు మళ్లించే ప్రయత్నం జరుగుతుందన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రగతిశీల శక్తులు తమ కార్యాచరణకు పదును పెట్టాలని కోరారు. ఒక ప్రత్యామ్నాయ ప్రజాస్వామ్య సంస్కృతి నిర్మాణానికి వేదికగా ఏటా నాస్తికమేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండురోజులు జరిగే మేళాలో భౌతిక వాదానికి సంబంధించిన ఉత్తేజకరమైన ఉపన్యాసాలు, వివిధ రూపాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కోరారు. నాస్తిక సమాజం ప్రతినిధులు షేక్ జిలానీబేగం, కోటేశ్వరరావు, జైబాబు, రవి, పార్థసారథి, సుధాకర్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిపై విచక్షణా రహితంగా దాడి

సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్

చేబ్రోలు, న్యూస్‌టుడే: ఓ విద్యార్థిని తొమ్మిది మంది కలిసి విచక్షణా రహితంగా కర్రలతో దాడిచేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై వీర నారాయణ కథనం మేరకు.. బాపట్ల జిల్లా చుండూరుకు చెందిన భరత్ ఏఎన్‌యూలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 5న చేబ్రోలులోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న తన స్నేహితుడు హేమంత్‌తో కలిసి వడ్లమూడిలో జరుగుతున్న యువజనోత్సవాలు తిలకించేందుకు వెళ్లాడు. హేమంత్‌కు అదే కళాశాలకు చెందిన శ్రీరామ్ అనే యువకుడి మధ్య వివాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో తనను శ్రీరామ్ భయపెడుతున్నాడని భరత్‌కు చెప్పడంతో శ్రీరామ్‌పై దాడి చేశాడు. దీంతో శ్రీరామ్ తన మిత్రులు ఎనిమిది మందితో కలిసి భరత్‌ను నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి కర్రలతో దాడి చేశారు. బాధితుని తండ్రి అరుణ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. భరత్‌పై దాడి చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా డాక్టర్ నందకిషోర్

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యునిగా గుంటూరు ఐఎంఏ శాఖకు చెందిన డాక్టర్ నందకిషోర్ ఎన్నికయ్యారు. మెడికల్ కౌన్సిల్ పాలకవర్గ సభ్యులకు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎన్నికలలో అత్యధిక ఓట్లు సాధించి గెలుపొందినట్టు డాక్టర్ నందకిషోర్ తెలిపారు. ఎన్నికలకు రాష్ట్ర సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర బాబు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారన్నారు. వైద్యుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని నందకిషోర్ చెప్పారు. ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు కిషోర్, గుంటూరు శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సేవకుమార్, సాయికృష్ణ, స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు అమర్, పలువురు వైద్యులు నందకిషోర్‌కు అభినందనలు తెలియజేశారు.



చక్రధరబాబు నుంచి ఎన్నిక ధ్రువపత్రం అందుకుంటున్న డాక్టర్ నందకిషోర్

జూన్ 2 లోపు రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించాలి

తుళ్లూరు: సీఆర్డీఏకు అందజేసిన రాజధాని రైతుల సమస్యలను జూన్ 2 లోపు పరిష్కరించాలని అమరావతి ఐకాస నాయకులు కోరారు. మంగళవారం మందడంలో రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు కట్టా రాజేంద్రప్రసాద్ నివాసంలో అమరావతి ఐకాస నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాదల శ్రీనివాస్, అనుమోలు బాలమురళీకృష్ణ, జమ్ముల శ్యామ్‌కిషోర్, ధనేకుల రామారావు, ఆకుల ఉమామహేశ్వరరావు, రాజశేఖర్‌రెడ్డి, ఆలూరి శ్రీనివాసరావు, బెల్లంకొండ నరసింహారావు తదితరులు మాట్లాడుతూ అమరావతి ఉద్యమంలో పాల్గొన్న రైతులపై పెట్టిన కేసులు కొన్ని రాజీపడడం, తొలగించడం జరిగింది. అవి ఆన్‌లైన్‌లో అప్‌డేట్ కాకపోవడంతో ఇతర దేశాలకు వెళ్లే రైతులు వీసాలు రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను అధికారులు పరిష్కరించాలని కోరారు. రైతులకు ఉన్న 3 ప్రధాన సమస్యలను గత సంవత్సరం సీఆర్డీఏ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లాం. అవి ఇప్పటివరకు పరిష్కారం కాలేదు. ఇందునిమిత్తం ఏర్పాటు చేసిన త్రీమ్యాన్ కమిటీ తీసుకున్న నిర్ణయాలను ఎప్పటికి అమలు చేస్తారనే విషయాన్ని రైతులకు తెలియజేయాలన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో చట్టం చేసేలా ప్రభుత్వం ప్రయత్నించాలని కోరారు. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో నిర్మాణాలకు సీఆర్డీఏ సూచించిన ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్ఎస్ఐ) రైతులకు నష్టం కలిగించేలా ఉందని చెప్పారు.

టిష్యూ అరటి.. ఆదాయం మేటి

రేవేంద్రపాడు (దుగ్గిరాల), న్యూస్‌టుడే

టిష్యూకల్చర్ అరటి రైతుకు మంచి ఆదాయాన్నిస్తోంది. శ్రద్ధతో సాగుచేస్తే నష్టాల అవకాశమే ఉండదు. అరటికి ప్రస్తుతం మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. గతేడాది కురిసిన విపరీతమైన వర్షాల కారణంగా లంక భూముల్లో పంట దెబ్బతింది. దాని ప్రభావమూ ధరలపై ఉంది. కాయ సిద్ధమైన వేళ వ్యాపారులే వచ్చి చేను దగ్గర కొనుగోలు చేసి తీసుకెళుతున్నారు. దీనివల్ల పంటను మార్కెట్‌కు తరలించే శ్రమా కర్షకునికి తప్పుతోంది. రేవేంద్రపాడు **రైతు వాసిరెడ్డి శ్రీనివాసరావు** టిష్యూకల్చర్ అరటిని వరుసగా రెండో ఏడాది సాగుచేస్తున్నారు. అందుకయ్యే ఖర్చు ఆదాయం ఆయన మాటల్లోనే..

ఎకరాకు వెయ్యి మొక్కలు..ఇది తొమ్మిది నెలల పంట. నాటిన ఏడునెలలకు గెల రావడం మొదలవుతుంది. తొమ్మిదో నెలకు పూర్తిగా తయారవుతుంది. మొదట నేల దుక్కి దున్నాను. దీనికి రూ.5 వేలు అయింది. దుక్కిలోనే కోళ్ల ఎరువు లేదా పశువుల ఎరువు నాలుగు ట్రక్కుల వరకూ వేశాను. దీనికి రూ.20 వేలు అయింది. ఒక వేళ దుక్కిలో వేసుకోలేకపోతే పంట అయిపోయాక చేను ఖాళీగా ఉన్నప్పుడూ వేసుకోవచ్చు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ నుంచి టిష్యూకల్చర్ అరటి మొక్కలు తెచ్చాను. అక్కడి నుంచి తెచ్చినందుకు, రవాణా, నాటినందుకు కూలి కలిపి ఒక్కొక్క మొక్కకు రూ.25 అయింది. ఎకరాకు 1000 మొక్కలు నాటాను. మొక్క నాటిన నెలకు తొలిసారి 20-20-0, యూరియా, పొటాష్ ఒక బస్తా చొప్పున వేశాను. ఇలా సాగు కాలంలో ఐదుసార్లు వేశాను. అంటే మొత్తం మీద 15 బస్తాల ఎరువు వేశాను. దీనికి రూ.25 వేలు అయింది. తెగుళ్ల నివారణకు పురుగుమందు పిచికారీ నిమిత్తం రూ.2 వేలు ఖర్చవుతుంది. గెల వచ్చే సమయంలో బరువు ఆపడానికి వెదురు బొంగులు వేస్తున్నాం. బొంగు వచ్చి రూ.125 అవుతోంది. 1000 మొక్కలకు కలిపి రూ.1.25 లక్షలు అవుతుంది. బొంగులు చేలో వేసినందుకు రూ.15, పంట అయ్యాక తీసేస్తే రూ.15 కూలి అవుతోంది. ఇందుకు మొత్తంగా రూ.30 వేలు ఖర్చు అయితే ఈ బొంగులు మూడేళ్లు పనికి వస్తాయి. కాబట్టి తడవకు రూ.50 వేలు లెక్కేసుకోవచ్చు. మూడేళ్ల తర్వాత పాత బొంగులు అమ్మేసుకోవచ్చు. కూరగాయల తోటలు వేసేవాళ్లు తీసుకెళతారు. అరటికి పెట్టే తడికి బొంగు అడుగు భాగం కొంత దెబ్బతింటుంది. అందువల్ల ఒక్కొక్కదానికి రూ.25 నుంచి రూ.30 తగ్గించి అమ్మేసుకోవచ్చు.

ఖర్చులు.. రాబడి ఇలా.. సాగు మొత్తం ఖర్చు రూ.2.02 లక్షలు అవుతోంది. టిష్యూకల్చర్ అరటి కాయ పెద్దది, రేటు బాగుంటుంది. గెల రూ.400 నుంచి రూ.500 కొంటారు. మనం పూర్తి గెలల దిగుబడి ఎకరాకు 800 మాత్రమే లెక్కేసుకోవాలి. ఇలా చూసినా ఆదాయం రూ.3.2 లక్షల నుంచి రూ.4 వరకు వరకు ఉంటోంది.

ప్రశ్న: వేసవిలో మినుము, పెసర పంటల సాగుకు అనువైన నేలలు, సేద్య విధానాలు ఏమిటి? - **రాంబాబు, పెదరావూరు, తెనాలి మండలం**

సమాధానం: వేసవిలో ఫిబ్రవరి నుంచి మార్చి 18 వరకు మినుము, పెసర విత్తనాలు విత్తుకోవచ్చు. వరి మాగాణుల్లో అయితే (రబీ వరి తరువాత) మార్చి ఆఖరు వరకు విత్తుకోవచ్చు. మినుము, పెసర రకాలు తక్కువ కాలంలో కాపునకు వచ్చి బెట్టను, వేడిని తట్టుకునేవిగా ఉండాలి. మినుములో జీబీజీ-1, టీబీజీ-104, ఎల్‌బీజీ-752, పీయూ 31 రకాలు అనుకూలం. ❖ పెసరలో ఐపీఎం 2-14, ఎల్‌జీజీ-460, ఎల్‌జీజీ-407, డబ్ల్యూజీజీ-42 రకాలు అనుకూలం. వేసవిలో మినుము, పెసరను అన్ని రకాల నేలల్లో పండించవచ్చు. చౌడు, మురుగు నీరు నిలిచే నేలలు పనికి రావు. ❖ విత్తన మోతాదు వేసవిలో ఆరుతడి పంటగా మినుముకు 8-10 కిలోలు ఎకరానికి, పెసరకు 6-7 కిలోలు ఎకరానికి..వరి మాగాణుల్లో ముందస్తుగా తొలకరిగా 10-12 కిలోలు(మినుము), 12 కిలోలు (పెసరకు) విత్తనం అవసరమవుతుంది.

ఎరువులు: ఎకరానికి 9 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం ఇచ్చే ఎరువలు వేయాలి. వరి మాగాణుల్లో ఎరువులు వాడాల్సిన అవసరం లేదు.

నీటి యాజమాన్యం: వేసవిలో పండించే పంటకు 25-30 రోజుల దశలో ఒకసారి, 45- 50 రోజుల దశలో మరోసారి తేలికపాటి తడులు ఇచ్చినట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చు.

కలుపు నివారణ: మెట్ట భూముల్లో సాగు చేసేటప్పుడు పెండిమిథాలిన్ 30 శాతం ద్రావణం ఎకరానికి 1.3 నుంచి 1.6 లీటర్లు లేదా పెండి మిథాలిన్ + ఇమజిథాపిర్ ఎకరానికి 1.0 లీటరు చొప్పున విత్తిన వెంటనే గాని, మరుసటి రోజున పిచికారీ చేయాలి. విత్తిన 20-25 రోజులప్పుడు గొర్రుతో అంతర కృషి చేయాలి. **- డాక్టర్ ఎం.నగేష్, ఆంగ్రూ ఏరువాక కేంద్రం సమన్వయకర్త**

– న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు (గుంటూరు)

జీవాల పిల్లల సంరక్షణ చర్యలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: శీతాకాలంలో జీవాల(గొర్రెలు, మేకలు) పిల్లల సంరక్షణతో మంద వృద్ధి, పోషణ లాభదాయకంగా ఉంటుందని ప్రత్తిపాడు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా. కె.సుగణ్యరావు చెప్పారు. ఈ నేపథ్యంలో పిల్లల సంరక్షణ గురించి ఆయన వివరించారు. ఫిబ్రవరి నెలలో ఈత శాతం అధికంగా ఉంటుంది. 90 శాతం జీవాలు, పిల్లలు ఆరుబయటే చలిలో ఉంటాయి. పశుసంవర్ధక శాఖ అంచనా మేరకు 30 శాతం పిల్లలు నెల రోజుల్లోపే చనిపోతున్నాయి. ఈ మరణాలు శీతాకాలంలో మరింత ఎక్కువ. పుట్టగానే ముక్కు రంధ్రాల్ని పొడిగుడ్డతో తుడిచి శ్వాస సరిగ్గా ఆడేలా చూడాలి. బొడ్డు కత్తిరించడానికి కొత్త బ్లేడు మాత్రమే వాడాలి. రెండు, మూడు రోజుల పాటు గాయంపై అయోడిన్ అద్దాలి. పుట్టిన 15 నిమిషాల్లోనే పాలు తాగించాలి. పిల్లల్ని తల్లి నాకేందుకు అందుబాటులో ఉంచాలి. పొదుగును తప్పనిసరిగా శుభ్రం చేయాలి. ధనుర్వాతం నివారణకు టీకా వేయించాలి. 3వ రోజు నుంచి 5వ రోజు వరకు లివర్ టానిక్/ కార్మినేటివ్ మిశ్రమాన్ని తాగించాలి. 15వ రోజున నట్టల నివారణ మందు వేయాలి. చలి తగలకుండా చిన్నపాటి పాకల్లో ఉంచాలి. ఖనిజ లవణ సుద్దలను పాకల్లో వేలాడదీయాలి. మూడు నెలల నుంచి పోషకాహారాలతో కూడిన దాణా పెట్టాలి.

వంగలో సస్యరక్షణ



పొన్నూరు, న్యూస్‌టుడే: వంగ తోటల్లో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను ఉద్యానశాఖ విస్తరణాధికారి శ్రేయ మానవి సూచించారు. వంగతోటల్లో రసం పీల్చే పురుగు ఆకుల అడుగుభాగాన చేరి రసాన్ని పీల్చేస్తుంది. ఫలితంగా ఆకులు పసుపు రంగుకు మారి ముడుచుకుని ఎండిపోతాయి. దీని నివారణకు ఫిప్రొనిల్ లీటరు నీటికి 2 గ్రాముల కలిపి పిచికారీ చేయాలి. తెల్లదోమ ఎక్కువగా ఉంటే ఎసిపెట్ 1.5 గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఎర్రనల్లి సోకిన తోటల్లో ఆకులు పాలిపోయి తెల్లగా మారతాయి. ఆకులపై సాలెగూడు వంటి తీగలు ఏర్పడతాయి. దీని నివారణకు లీటరు నీటిలో ప్రొపర్‌గైట్ 3 మి.లీ. మందును కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేయాలి.

(c) eenadu

ఈనాడు
అమరావతి
కృష్ణా
బుధవారం ఫిబ్రవరి 11, 2026 | 5

కరుణామయి.. మేరీమాత

గుణదల మేరీమాత ఉత్సవాలు రెండో రోజు మంగళవారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా.. దివ్య పూజాబలి సమర్పణకు వస్తున్న గురువులు. ధూపం వేస్తున్న విశాఖపట్నం అగ్ర పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల. - గుణదల, న్యూస్‌టుడే

బాసట మరుపు.. బాధల మలుపు

ఈ చిత్రం చూడండి... భవానీపురం స్వాతి థియేటర్ కూడలిలో సాయంత్రం వేళ ఇలా స్టాపర్లతో మూసేశారు. కనకదుర్గ పైవంతెన పొడవు 2.6 కి.మీ. రాజీవ్‌గాంధీ పార్కు దగ్గర మొదలైన ఈవంతెన ఎక్కితే 3 కి.మీ. దాటాక కుమ్మరిపాలెం దగ్గర దిగుతారు. కానీ అక్కడ యూటర్న్‌కు తావులేకుండా స్టాపర్లతో మూసేశారు. కాస్త ముందుకెళ్తే స్వాతిథియేటర్ నాలుగురోడ్ల కూడలి ఉన్నా.. అక్కడా స్టాపర్లతో దారి మూసేశారు. మరికొంతదూరం సాగి వెంకటేశ్వర ఫౌండ్రీ రోడ్డు కూడలిలో మలుపు తిరిగి రావాలి. అంటే.. 6 కి.మీ. వరకు మలుపు తిరిగే వీల్లేకుండా స్టాపర్లతో అడ్డుగోడలు కట్టేశారు. జాతీయ రహదారిపైనా ఇంతలా కట్టడి లేదనీ.. పెట్రోలు, సమయం వృథా, వాహన కాలుష్యం పట్టవా అని ప్రజలు వాపోతున్నారు. **ఈనాడు - అమరావతి**

విద్యుత్తు వినియోగంపై.. నిఘా

అందుబాటులో స్మార్ట్ మీటర్ యాప్

వెంకట్‌కు ఫిబ్రవరి కరెంట్ బిల్లు వచ్చింది. గత నెల కంటే రూ.200 ఎక్కువగా రావడంతో మీటరులో తేడా అంటూ గగ్గోలు పెట్టాడు. రాత్రి వేళ ఏసీ వాడటంతో బిల్లు ఎక్కువగా వచ్చిందని అధికారులు వచ్చి లెక్కలతో సహా చూపించడంతో ఇక నుంచి విద్యుత్తు వినియోగాన్ని నియంత్రించుకోవాలని నిర్ణయించుకున్నాడు.

మరి మనం కూడా విద్యుత్తు వినియోగాన్ని నియంత్రించుకోవాలంటే స్మార్ట్ మీటర్ యాప్ 'సెంట్రల్ పవర్ స్మార్ట్ మీటర్' అందుబాటులో ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే మన విద్యుత్తు వినియోగాన్ని ఎప్పటికప్పుడు చూసుకోవచ్చని సూచిస్తున్నారు. ఇక సౌర విద్యుత్తు వినియోగదారులు అయితే రోజూ ఎంత సౌర విద్యుత్తు ఉత్పత్తి అయ్యింది? ఎంత వాడుకున్నారు? ఎంత మిగులు విద్యుత్తును సంస్థకు ఇచ్చామో కూడా తెలుసుకోవచ్చు.

అనుమానాలు ఉన్నాయా..? స్మార్ట్ మీటర్లపై ప్రజల్లో అపోహలు ఉన్నాయి. వీటిని నివృత్తి చేసేందుకు అధికారులు వినియోగదారులకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ దిగువ ఉపకేంద్రాల పరిధిలో అధికారులు అందుబాటులో ఉంటారు.

ఫిబ్రవరి	ఎన్టీఆర్ జిల్లా	కృష్ణా
తేదీ 11	మొగల్రాజపురం	---
12- 16	భవానీపురం	---
17- 19	పటమట	డి1 గుడివాడ
20- 23	రింగ్‌రోడ్డు	డి1 బందరు

ఉపయోగాలెన్నో..: ఈ యాప్ ద్వారా అనేక రకాల సేవలు పొందవచ్చు. గంట గంటకూ నమోదయ్యే మీ వినియోగాన్ని చూసుకోవచ్చు. విద్యుత్తు పొదుపునకు సూచనలు తెలుసుకోవచ్చు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే చేయవచ్చు. బిల్లులు కూడా చెల్లించే వెసులుబాటు కూడా ఉంది.

క్యూఆర్ కోడ్‌లు.. ఆండ్రాయిడ్, ఐఫోన్ వినియోగదారులకు రెండు వేర్వేరుగా క్యూఆర్ కోడ్లు ఇచ్చారు. దీనిని స్కాన్ చేస్తే 'సెంట్రల్ పవర్ స్మార్ట్ మీటర్' యాప్ డౌన్‌లోడ్ అవుతుంది. స్మార్ట్ మీటరు ఉన్న వినియోగదారులే ఈ సౌకర్యాన్ని పొందవచ్చు. ముందుగా మీ విద్యుత్తు సర్వీసు నంబరు నమోదు చేసి దానికి పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకుని లాగిన్ అవ్వాలి. ఆ తరువాత మీ రోజువారీ వినియోగం యాప్‌లోనే కనిపిస్తూ ఉంటుంది.

– సూర్యారావుపేట, న్యూస్‌టుడే

కరకట్టలేరా.. అరికట్టలేరా..?

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం – న్యూస్‌టుడే, తోట్లవల్లూరు

విజయవాడ- అవనిగడ్డ కరకట్ట దారిపై ప్రయాణం నిత్య నరకంగా మారింది. అడుగడుగునా భారీ గుంతలు.. తరచూ ప్రమాదాలతో హడలిస్తోంది. ఏళ్లుగా అధ్వానంగా ఉన్నా అధికారులు.. పాలకుల కంటపడట్లేదు. విజయవాడ నుంచి దివిసీమకు దగ్గర దారి కావడంతో చుట్టూ తిరిగిరాలేక ఈ అధ్వాన రోడ్డులోనే ప్రయాణిస్తున్నారు. నిత్యం వందల ఆటోలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, కార్లు.. 20 నిమిషాలకో ఆర్టీసీ బస్సు తిరుగుతున్నాయి. తరచూ బస్సులు అదుపు తప్పుతున్నాయి. నిత్య ప్రమాదాల తీవ్రతతో... కాళ్లు, చేతులు విరగడం.. మంచాలకే పరిమితమై.. కుటుంబాలకు భారం అవుతున్నారు. కీలక మార్గాన్ని వైకాపా గాలికొదిలేసింది.. కూటమి ప్రభుత్వమైనా చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

మూడేళ్లుగా...

ప్రమాదాలు..	46
మృతులు..	24
క్షతగాత్రులు..	53

మానని గాయం...

అవనిగడ్డలో దుస్తుల వ్యాపారి కె. రమేశ్ 2024లో ఇంటర్ చదువుతున్న తన కుమార్తెను విజయవాడలో దింపి తిరిగి వస్తుండగా.. రాముడుపాలెం-కె.కొత్తపాలెం మధ్య గుంతలకు కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. రమేశ్ అక్కడికక్కడే మృతి చెందగా.. పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబానికి దుఃఖమే మిగిలింది.

రొయ్యూరు వద్ద చెరకు ట్రాక్టరు ఢీకొని రేపల్లెలో ఏసీల వ్యాపారి వెంకటేశ్వర్లు ప్రాణాలు విడిచారు.

తోట్లవల్లూరు వద్ద రెండు కార్లు ఢీకొని ఓ కారులో మంటలు చెలరేగి విశాఖ న్యాయవాది కన్నుమూశారు.

టిప్పర్.. టెర్రర్...

చోడవరం, రొయ్యూరు, తోట్లవల్లూరు, అప్పారావుపేట, శ్రీకాకుళం తదితరచోట్ల ఇసుక రేవులున్నాయి. వీటి ఎదురుగా గ్రామాల వంతెనలపై నుంచి రోడ్డు దాటేందుకే ఇసుక టిప్పర్లకు అనుమతి. ఇసుక దందా వెనుక ప్రజాప్రతినిధులు ఉండటంతో రాత్రీ పగలు వందల టిప్పర్లు పరిమితికి మించి లోడ్‌తో తిరుగుతున్నాయి. వీటి ధాటికి 8-10 అడుగుల వెడల్పు.. మోకాల్లోతు గుంతలు పడ్డాయి. మరింత కుంగి.. ఎక్కడికక్కడ ధ్వంసం అవుతున్నా అధికారులు నోరెత్తట్లేదు.

గుంతలతో గతి తప్పుతున్న వాహనాలు

మూడు సంవత్సరాల్లో 24 మంది బలి..

పెనమలూరు: పెదపులిపాక వద్ద అడుగడుగునా గుంతలతో ప్రయాణం నిత్య నరకమే...

గుంతలకు అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు

దివ్యాంగుడినయ్యా..

మాది చల్లపల్లి. నేను ద్విచక్ర వాహన మెకానిక్. మూడేళ్ల కిందట కరకట్ట రోడ్డులో బైక్‌పై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో కుడికాలు విరిగింది. నాకు భార్య, ఇద్దరు కుమార్తెలు. ఇంటికి ఆధారమైన నేనే వారికి భారంగా మారా. ఇప్పుడిప్పుడే కోలుకుంటూ కృత్రిమ కాలు సాయంతో నా వృత్తి చేసుకుంటున్నా. – మహమ్మద్ గౌస్ బాషా

భారీ పగుళ్లతో కలవరం..

రివర్ కన్జర్వేటర్ (ఆర్సీ) చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేస్తేనే ఇసుక టిప్పర్ల బెడద తగ్గుతుంది. కరకట్ట మరింత బలహీనపడితే విజయవాడ నుంచి మచిలీపట్నం మీదుగా అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక తదితర మండలాలకు 120 కి.మీ. తిరిగి రావల్సిందే. ఇప్పటికే కరకట్ట చాలా చోట్ల భారీ పగుళ్లతో కుంగింది.

ఆసాంతం గండాలే

విజయవాడ నుంచి పులిగడ్డ వరకు 60 కి.మీ. యనమలకుదురు, పెదపులిపాక, చోడవరం, మద్దూరు, రొయ్యూరు, వల్లూరుపాలెం, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, కళ్లంవారిపాలెం, దేవరపల్లి, గుర్విందపల్లి, ఐలూరు, అప్పారావుపేట, లంకపల్లి, శ్రీకాకుళం, వెలువోలు, నడకుదురు, కొత్తపాలెం తదితర గ్రామాల్లో దారి విపరీతంగా ధ్వంసమైంది.

నిధుల కోసం మరోసారి ప్రభుత్వానికి నివేదిస్తాం..

కరకట్ట పటిష్ఠానికి, కొత్త లేయర్ నిర్మాణానికి రూ.139 కోట్ల అంచనాల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. మరోసారి సమస్య తెలియజేస్తాం. **- ఆర్.రవికిరణ్, నీటిపారుదలశాఖ ఈఈ**

కాపాడుకోలేకపోయాం కన్నా..!

ద్విచక్రవాహనం ఢీకొని 10వ తరగతి విద్యార్థి మృతి ✪ ప్రమాద కారకులు ముగ్గురూ మైనర్లే

శ్రీహర్షవర్ధన్ (ఫైల్)

పెనమలూరు, న్యూస్‌టుడే: మితిమీరిన వేగం ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. కాసేపట్లో ఇంటికి వెళ్తా అనుకున్న బాలుడు మృత్యు ఒడికి చేరుకున్నాడు.. రక్తగాయాలతో ఉన్న కుమారుడిని చూసి ఆ తల్లిదండ్రులు సొమ్మసిల్లిపోయారు.. బాగా చదువుకుని ప్రయోజకుడవుతాడని ఆశపడ్డ ఆ అమ్మా, నాన్న కాపాడుకోలేకపోయాం కన్నా. ..అంటూ శోకసంద్రంలో మునిగిపోయారు.. పెనమలూరు పోలీసుల వివరాల ప్రకారం.. మొవ్వా శ్రీహర్షవర్ధన్(15) కానూరులోని నారాయణ పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. సోమవారం పాఠశాలకు వెళ్లగా స్టడీఅవర్ పూర్తయిన తర్వాత రాత్రి 8 గంటల సమయంలో నడుచుకుంటూ.. ఇంటికి బయల్దేరాడు. ఈ క్రమంలో రాజా చికెన్ సెంటర్ సమీపంలో ప్రధాన రహదారి దాటుతుండగా మితిమీరిన వేగంతో వస్తున్న ఓ ద్విచక్రవాహనం బాలుడిని బలంగా ఢీకొట్టింది. దీంతో శ్రీహర్షవర్ధన్ ఎగిరి రహదారిపై పడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ప్రాణాలు విడిచాడు. కాగా ప్రమాద సమయంలో ద్విచక్రవాహనంతో ఢీకొట్టిన ముగ్గురు బాలురు కూడా సమీపంలోని మరో పాఠశాలలో పదోతరగతి చదువుతున్నారు. వీరిలో ఒకరు తన తండ్రి ద్విచక్రవాహనాన్ని తీసుకొని స్టడీ మెటీరియల్ కోసం తన ఇద్దరు స్నేహితులతో కలిసి బయల్దేరి ప్రమాదానికి కారకుడయ్యాడు. ప్రమాదంలో వాహనం నడిపిన బాలుడికి కూడా తీవ్రగాయాలయ్యాయి.

✪ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న కొడుకుని బతికించుకోవడానికి తల్లిదండ్రులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. రక్తపు మడుగులో ఉన్న కుమారుడిని సుమారు రెండు.. మూడు ఆసుపత్రులకు తీసుకెళ్లినా కాపాడుకోలేకపోయామని కన్నీరు మున్నీరయ్యారు. తండ్రి వెంకటేశ్వరరావు మంగళవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురు బాలురు, వీరికి ద్విచక్రవాహనం ఇచ్చిన ఓ బాలుడి తండ్రి ప్రశాంత్‌బాబులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేగ నియంత్రణలు లేకనే

ప్రమాదం జరిగిన కామయ్యతోపు - కానూరు రహదారిని ఇటీవలే అభివృద్ధి చేశారు. అక్కడ వాహనాల వేగం పరిధి మించుతోందని.. వెంటనే వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని స్థానికులు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన శ్రీహర్షవర్ధన్ చదివే పాఠశాల యాజమాన్యం సైతం డిసెంబర్‌లో పాఠశాల జోన్‌లో స్పీడ్‌బ్రేకర్ ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని తాడిగడప పురపాలిక అధికారులకు అందజేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో స్పీడ్‌బ్రేకర్లు ఉంటే ప్రమాదం జరిగేది కాదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అవగాహనతోనే ఆర్థిక మోసాల నుంచి రక్షణ

ఎన్టీఆర్ కలెక్టరేట్: ఆర్థిక మోసాల నుంచి రక్షణ పొందేందుకు ఆర్థిక అక్షరాస్యత అవసరమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. బ్యాంకింగ్ సేవలు, బీమా, పింఛను, డిజిటల్ ఆర్థిక భద్రతపై అవగాహన, సరైన ఆర్థిక నిర్ణయాలను తీసుకోవడానికి అది కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆర్‌బీఐ-ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలకు ఈనెల 9వ తేదీ శ్రీకారం చుట్టారు. వారోత్సవాలు ఈనెల 13వ తేదీతో ముగుస్తాయి. ఈ క్రమంలో ప్రచార పత్రాలను కలెక్టరేట్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఎల్‌డీఎం ప్రియాంక, ఎస్‌బీఐ, కెనరా బ్యాంకుల సమన్వయకర్తలు జగదీష్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

గుడివాడ ఏరియా ఆసుపత్రికి కాయకల్ప అవార్డు

గుడివాడ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అందించిన జాతీయ స్థాయి కాయకల్ప అవార్డులలో గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రథమ స్థానంలో నిలిచిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఇందిరా దేవి మంగళవారం తెలిపారు. ఆసుపత్రిలో జాతీయ స్థాయి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నందుకు, ఐపీహెచ్‌ఎల్ ల్యాబ్‌కు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రశంసాపత్రాన్ని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేవీఎన్ చక్రధర్ బాబు అందించారన్నారు. సిబ్బంది సమష్టి కృషి ఫలితంగానే ఆసుపత్రికి జాతీయ స్థాయిలో అవార్డు, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రశంసా పత్రాలు అందాయన్నారు.

సైకిళ్లను వినియోగిద్దాం.. ఆరోగ్యాన్ని రక్షించుకుందాం

ఈ-సైకిళ్లపై మంత్రి రవీంద్ర, కలెక్టర్ బాలాజీ, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, తదితరులు

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: వ్యక్తిగత అవసరాలకు సైకిళ్లను వినియోగించుకోవడం ద్వారా పర్యావరణంతో పాటు ఆరోగ్యాలు కాపాడుకోవచ్చని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మచిలీపట్నం మార్కెట్ యార్డ్‌లో మంగళవారం డ్వాక్రా మహిళలకు ఎలక్ట్రికల్ సైకిళ్లు(ఈ-సైకిళ్లు) పంపిణీ కార్యక్రమంలో ఆయన, కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సబ్సిడీపై ఈ-సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. సైక్లింగ్ ద్వారా వృథా వ్యయాన్ని నియంత్రించవచ్చని చెప్పారు. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించే సంతోష ఆంధ్రప్రదేశ్ సాధ్యపడుతుందన్నారు. రూ.35 వేల విలువ చేసే సైకిల్‌ను రాయితీలో రూ.24 వేలకే అందజేస్తున్నట్లు తెలిపారు. మంగినపూడి బీచ్‌లో పర్యాటకుల కోసం కొల్లు ఫౌండేషన్ ద్వారా 10 ఈ-సైకిళ్లు అందుబాటులో ఉంచుతామని ప్రకటించారు. కార్యక్రమంలో పాల్గొన్న డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అరాచకమైనా.. వెలగని!

- వీధి దీపాల కోటాలో.. విద్యుత్తు వాడకం
- పల్లె నిధులతో కొడాలి వెంచర్‌కు వెలుగు

ఈనాడు, అమరావతి– ఈనాడు డిజిటల్, మచిలీపట్నం – న్యూస్‌టుడే, గుడివాడ

అధికారాన్ని అడ్డంపెట్టుని వైకాపా నేత కొడాలి నాని అడ్డగోలుగా విద్యుత్తు చౌర్యానికి పాల్పడ్డారు. వైకాపా హయాంలో.. గుడివాడ మండలం లింగవరంలో తన కొడాలి కన్వెన్షన్‌కు పక్కనే వేసిన వెంచర్‌లోని ప్లాట్లకు గ్రామపంచాయతీ పేరుతో వీధిదీపాలను వేసుకున్నారు. వీధిదీపాల కోటాలోనే.. ఏళ్లపాటు విద్యుత్తు అప్పనంగా వాడుకున్నారు. అనుమతుల్లేకుండా.. ట్రాన్స్‌ఫార్మర్లనూ పెట్టించుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలకే వెలుగు చూడగా.. విద్యుత్తు అధికారులొచ్చి అక్రమం నిజమేనని తేల్చినా.. ఏ చర్యలూ లేకపోవడం దారుణం.



పంచాయతీ నిధులతో ప్రైవేటు వెంచర్‌లో వేసిన విద్యుత్తు స్తంభాలు ఇవే..

వైకాపా అధికారంలో ఉండగా నాటి ముఖ్యమంత్రి జగన్ లింగవరంలో 2021లో పర్యటించారు. అప్పుడే.. కె. కన్వెన్షన్‌ను ఆనుకుని ఉన్న తన వెంచర్‌లో... అధికారులను బెదిరించి మరీ పంచాయతీ నిధులతో వీధిదీపాలు వేయించారు. ఈ ప్రైవేటు వెంచర్‌కు నాటి పంచాయతీ కార్యదర్శి పి.జనార్దనరావు పేరుతో కనెక్షన్ తీసుకున్నారు. 2021 నవంబరు 11న సర్వీసు నంబరుతో (6111 1150 01109) వీధిదీపాలు తన ఆధీనంలోని వెంచర్‌లో అక్రమంగా వేయించుకున్నారు. రూ.లక్షల బిల్లుల భారాన్ని లింగవరం పంచాయతీపై మోపారు.

నివేదికలు ఏమయ్యాయో..?

కొడాలి నాని అక్రమాలపై ఫిర్యాదులు అందటంతో 2025 ఏప్రిల్ 30న యాంటీ పవర్ థెఫ్ట్ స్క్వాడ్(ఏపీటీఎస్) ఆధ్వర్యంలో కె.కన్వెన్షన్, సబ్‌స్టేషన్‌లో తనిఖీలు చేశారు. రికార్డులు పరిశీలించి అక్రమాలు నిజమేనని తేల్చారు. ఎక్కడెక్కడ అక్రమాలు జరిగాయో తేల్చడానికి గత ప్రభుత్వంలో ఇక్కడ పనిచేసిన అధికారులనూ విచారించాలన్నారు. అక్రమాలకు పాల్పడిందెవరో.. విద్యుత్తు సామగ్రి మాయం చేసిన తీరు.. విద్యుత్తు చౌర్యానికి పాల్పడిన వైనంపై ఉన్నతాధికారులకు నివేదించారు. నెలలు గడిచినా.. విచారణ పేరుతో కాలయాపనే తప్ప చర్యల్లేవు.

విచ్చలవిడి వాడకం..

వైకాపా హయాంలో వైఎస్సార్ ఛారిటబుల్ ట్రస్టు పేరుతో గుడివాడలో కె.కన్వెన్షన్ వద్ద ఉన్న ఈ ప్రైవేటు వెంచర్‌లో సంక్రాంతి జూదాలు భారీగా జరిగాయి. రాత్రీపగలు భారీ తెరలు పెట్టారు. క్యాసినో, కోడిపందేలు విచ్చలవిడిగా జరిగాయి. అప్పట్లోనే జగన్ ఎండ్ల బండి పోటీలను ప్రారంభించడానికి వస్తున్నారని.. రైతుల ట్రాన్స్‌ఫార్మర్లను అక్రమంగా కె.కన్వెన్షన్ వెంచర్‌లో పెట్టించారు. విద్యుత్తు స్తంభాలను పైసా చెల్లించకుండా పంచాయతీ పేరుతో వేయించుకున్నారు. లక్షల యూనిట్ల విద్యుత్తు చౌర్యం చేశారు.

వేగవంతంగా కేసుల పరిష్కారానికి చర్యలు

మాట్లాడుతున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు. పక్కనే పోలీసు అధికారులు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: జిల్లాలో నమోదైన కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ విద్యాసాగర్ నాయుడు స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ రకాల కేసుల్లో నేరస్థులకు త్వరితగతిన శిక్షలు పడే విధంగా స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా పర్యవేక్షించనున్నట్లు వివరించారు. బాధితులకు సత్వర న్యాయం అందించే క్రమంలో కోర్టు మానిటరింగ్ సిస్టమ్ సిబ్బందిని పెంచుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం 41 న్యాయస్థానాలకు సంబంధించి 24 మంది సిబ్బంది (సీఎంఎస్) పని చేస్తున్నారని వారి సంఖ్యను 35కు పెంచుతున్నట్లు తెలిపారు. 2025 సెప్టెంబరు 15 నుంచి ఇప్పటి వరకూ 216 కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేయడంలో పోలీస్‌శాఖ విజయం సాధించిందన్నారు.

కీలక కేసుల్లో ముందడుగు...

✪ పమిడిముక్కల పోలీస్ స్టేషన్ పరిధిలో చెల్లిపై అఘాయిత్యానికి పాల్పడిన కేసులో నిందితుడిపై కేవలం 10 నెలల వ్యవధిలో విచారణ ప్రక్రియ పూర్తి చేయడంతో సోమవారం న్యాయమూర్తి శిక్షతో పాటు జరిమానా విధించారన్నారు.

✪ గన్నవరం స్టేషన్‌కు సంబంధించిన పోక్సో కేసులో నిందితుడు ప్రశాంత్‌కు 20 ఏళ్ల జైలు, కంకిపాడు హత్యకేసులో ముగ్గురు నేరస్థులకు జీవితఖైదు, బందరు తాలూకా స్టేషన్ పరిధిలో హత్యకేసులో నిందితులు వీరబాబు, మరో ఎనిమిది మందికి జీవితఖైదు, పామర్రు పరిధిలోని హత్యకేసులో ముద్దాయికి ఐదేళ్లు, ఉయ్యూరు, పెనమలూరు స్టేషన్లకు చెందిన వేర్వేరు పోక్సో కేసుల్లో నిందితులకు ఐదేళ్ల జైలు శిక్షలు పడ్డాయన్నారు.

✪ భవిష్యత్తులోనూ మరింత వేగవంతమైన చర్యలతో నేర రహిత సమాజ స్థాపనకు పోలీస్ యంత్రాంగం కట్టుబడి ఉంటుందన్నారు. సమావేశంలో ఏఎస్పీ వీవీ నాయుడు, డీఎస్పీలు సీహెచ్ రాజా, ధీరజ వినీల్ పాల్గొన్నారు.

స్వామి ఆదాయం రూ.7.37 లక్షలు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని మంగళవారం ఒక్కరోజే సుమారు 11వేల మందికి పైగా భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ సేవల ద్వారా ఆలయానికి రూ.7.37లక్షల ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావు తెలిపారు.

కాలువలకు 2,892 క్యూసెక్కుల నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: విజయవాడ నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టా పరిధిలోని పంట కాలువలకు మంగళవారం 2,892 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 2,304, కృష్ణా తూర్పు(కేఈ) ప్రధాన కాలువకు 502, గుంటూరు ఛానల్‌కు 86 క్యూసెక్కులను విడుదల చేశారు. కేఈ ప్రధాన కాలువ నుంచి కేఈబీకి 302, బందరు కాలువకు 200 క్యూసెక్కులు ఇస్తున్నారు.

దినేష్... దొరికాడు!

- గ్యాస్ ఏజెన్సీలో తుపాకీతో హల్‌చల్
- నగదుతో పరారైన ప్రధాన నిందితుడు

ఈనాడు, అమరావతి

గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి.. తుపాకీతో బెదిరించి... నగదు అపహరించుకెళ్లిన కేసులో ఒక నిందితుడు దొరికాడు. ఈ కేసులో దినేష్ ప్రధాన నిందితుడు. మరో ఇద్దరు నిందితులు భజరంగి, ధీరజ్‌ల ఆచూకీ ఇంకా దొరకలేదు. నేరం చేసిన తర్వాత వీరంతా రైలులో తమ రాష్ట్రమైన రాజస్థాన్ పారిపోయారు. విజయవాడ నుంచి అక్కడికి వెళ్లిన ప్రత్యేక బృందం నిందితుడిని అరెస్టు చేసింది. బుధవారం స్థానిక కోర్టులో హాజరుపరిచి అనంతరం ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తేనున్నారు.

ద్విచక్ర వాహనంపై ఖమ్మానికి...

తమను పనిలోంచి తొలగించారనే కోపంతో గ్యాస్ డెలివరీ బాయ్స్ దినేష్, భజరంగిలు స్నేహితుడు ధీరజ్‌ను తీసుకుని గత వారం రమ్యకృష్ణ ఏజెన్సీకి వెళ్లారు. అక్కడ తుపాకీతో బెదిరించి కౌంటర్‌లోని ఉద్యోగినుల నుంచి రూ.1.50 లక్షలు, రెండు ఫోన్లను ఎత్తుకెళ్లారు. వీరు ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. ఇది వీరు అద్దెకుండే ఇంటి కింద వ్యక్తిదని తేలింది. నిందితులు అదే బైక్‌పై ఖమ్మం వరకు వెళ్లారు. అక్కడ వాహనాన్ని ఆపి రైలులో హైదరాబాద్ వెళ్లారు. అక్కడ మరో రైలును పట్టుకుని రాజస్థాన్ చేరుకున్నారు.

ఇన్‌స్టాగ్రామ్‌లో సంభాషణలు...

నేరం చేశాక నిందితులు ఫోన్లను స్విచాఫ్ చేసుకున్నారు. తర్వాత మొబైళ్ల నుంచి సిమ్‌లను తొలగించారు. ఎవరి గ్రామాలకు వారు వెళ్లిపోయారు. ఫోన్లలో కాకుండా ఇన్‌స్టాగ్రామ్‌లో వీరు నిత్యం టచ్‌లో ఉండేవారు. బికనీర్ జిల్లా ధానోక్‌కు చెందిన దినేష్ తన స్వస్థలానికి వెళ్లిపోయాడు. భజరంగి జోధ్‌పూర్ వెళ్లాడు. వీరితో ఇటీవల వరకు కలసి పనిచేసిన రాజస్థాన్‌కు చెందిన వీరి స్నేహితుల సాయంతో ప్రత్యేక బృందం అక్కడకు వెళ్లింది. పోలీసుల జాడను పసిగట్టి మిగిలిన ఇద్దరు పరారయ్యారు. దినేష్ గ్రామానికి వెళ్లిన పోలీసులకు ఇంట్లో దొరికిపోయాడు. నిందితుడి నుంచి తుపాకీ కూడా స్వాధీనం చేసుకోగా.. . అది బొమ్మ తుపాకీగా తేలింది.



పోలీసులకు చిక్కిన దినేష్

పిల్లల విక్రయ కేసులో నిందితుడిగా బాబు

ఈనాడు - అమరావతి: పిల్లల విక్రయాల కేసులో కొత్తగా మరొకరిని పోలీసులు నిందితుడిగా చేర్చనున్నారు. పిల్లల్ని తీసుకొచ్చి కవితకు అప్పగించడంలో గుజరాత్‌కు చెందిన బాబు కీలక పాత్ర పోషించినట్లు తేలింది. ఇప్పటి వరకు ఈ కేసులో ఇతని పేరు లేదు. దీనిపై పోలీసులకు కొంత సమాచారం ఉంది. తాజాగా ముంబయికి చెందిన నిందితురాలు కవిత ఇంటరాగేషన్‌లో వెల్లడించింది. ఈ నేపథ్యంలో భవానీపురం, రెండో పట్టణ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో బాబు పేరును చేర్చనున్నారు.

రాజస్థాన్ గిరిజన కుటుంబాల పిల్లలే లక్ష్యం: అనిల్, సతీష్‌లు పిల్లల్ని తీసుకొచ్చి ముంబయిలో కవితకు ఇచ్చేవారు. ఆమె వారిని విజయవాడలో ఉన్న బలగం సరోజినికి విక్రయాల కోసం పంపేది. గతంలో అనిల్.. కవితకు చెందిన ఇంట్లో ఉండేవాడు. అక్కడికి అతని బంధువైన బాబు వస్తుండేవాడు. అలా కవితతో పరిచయమైంది. అనిల్, బాబు.. గుజరాత్‌లో జొతాసన్ గ్రామస్థులు. ఇది గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల సరిహద్దున ఉంది. అక్కడికి రాజస్థాన్‌కు చెందిన పలు గిరిజన కుటుంబాలు పనుల నిమిత్తం వస్తుంటాయి. వీరు పిల్లలను పోషించలేక రూ.30 వేలకు అమ్మేవారు. వీరి నుంచి పిల్లల్ని కొని కవితకు ఇచ్చేవారు. బంధువుల్లో పోషించే స్తోమత లేని పిల్లల్ని బాబు తీసుకుని కవితకు చేర్చేవాడు.

ఆ ఇద్దరు దొరికితే..: ఈ కేసులో ఇంకా ఇద్దరు నిందితులు దొరకాల్సి ఉంది. ముంబయి ముఠాలో పిల్లల రవాణాకు కొరియర్‌గా వ్యవహరించిన నూరి అరెస్టు కావాల్సి ఉంది. ఆమె థానే సమీపంలో ఉంటున్నట్లు తేలింది. అక్రమ రవాణాలో కవితకు సహాయం చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఒకసారి ముంబయి నుంచి పిల్లల్ని విజయవాడ తీసుకొచ్చి సరోజినికి అప్పగించింది. పోలీసులు ప్రధానంగా దిల్లీ ముఠాలో కీలక నిందితురాలైన ప్రియాంక అరెస్టుపై దృష్టి పెట్టారు. త్వరలో ప్రత్యేక బృందాన్ని పంపనున్నారు. గత నెలలో దిల్లీ, యూపీ వెళ్లిన ప్రత్యేక బృందం నుంచి కొద్దిలో తప్పించుకుంది. అప్పటి నుంచి ఆమె కదలికలపై నిరంతర నిఘా పెడుతున్నారు. కిరణ్‌శర్మకు సహాయం కోసం విజయవాడ వచ్చి భర్తి పోలీసులకు పట్టుబడింది. ఈమెను కస్టడీకి కోరుతూ మహిళా స్టేషన్ పోలీసులు వారెంట్ దాఖలు చేశారు. త్వరలో అదుపులోకి తీసుకుని విచారించే వీలుంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

బీమా.. పశుపోషకులకు ధీమా

మంటాడ (పమిడిముక్కల), న్యూస్‌టుడే

ప్రమాదవశాత్తు మరణించిన పశువులతో పశుపోషకులు ఆర్థికంగా నష్టపోకుండా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పశుబీమాను అందుబాటులోకి తెచ్చి నూతన విధానాలతో పశుపోషణను ప్రోత్సహిస్తున్నాయి. గత ప్రభుత్వంలో పశు బీమా ప్రీమియం చెల్లింపు భారం అయ్యింది. రైతు సంక్షేమం దృష్ట్యా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నూతన బీమా ప్రీమియంలో 85% భరిస్తూ.. బీమా కాలం 3 సంవత్సరాల వరకు అమలు చేసింది. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొనేందుకు ప్రభుత్వం తొలి విడతగా రూ.12 లక్షలు విడుదల చేసింది

పథకం వివరాలు

★ పాలు ఇస్తున్న 2-10 ఏళ్ల ఆవులకు, 3-12 వయస్సు గల గేదెలకు రూ.30వేల బీమాకు ప్రీమియం రూ.1920 కాగా రైతు తన వాటాగా రూ.288, నాటు జాతి పశువులకు రూ.15 వేల బీమాకు రూ.960 ప్రీమియం కాగా రూ.144 ప్రీమియం వాటాగా రైతు చెల్లించాలి. ★ మేకలు, గొర్రెలు, పందుల విషయంలో పశుబీమా రూ.6 వేలకు బీమా ప్రీమియంగా మొదటి, రెండవ, మూడు సంవత్సరాలకు వరుసగా 3%, 4.5%, 6.5% చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన 85% ప్రభుత్వమే చెల్లిస్తుంది.

ఎవరు అర్హులు: ఎస్సీ, ఎస్టీ వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వారందరూ అర్హులే. ఒక కుటుంబం లేక రేషను కార్డుపై పది పశువుల వరకు బీమా పొందవచ్చు.

ప్రభుత్వం రాయితీలకై కేటాయించిన సొమ్ము పూర్తికాగానే మళ్లీ కేటాయింపు ఉంటుంది. పై అర్హత గల పశు పోషకులు ఇతర వివరాలకు సమీప పశు వైద్యాధికారిని, సిబ్బందిని, సచివాలయాల్లోని పశువైద్య సహాయకులను సంప్రదించాలని **కృష్ణాపురం పశువైద్యాధికారి రామ్ నరేష్** తెలిపారు.

తెలుగు భాషను దశదిశలా చాటిన ఘనుడు శ్రీకృష్ణదేవరాయలు

'శ్రీకాకుళం శ్రీమహావిష్ణువు' గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ దుర్గాప్రసాదరావు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తదితరులు

శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి నివాళులర్పిస్తున్న జస్టిస్ దుర్గాప్రసాదరావు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

ఘంటసాల, న్యూస్‌టుడే: తెలుగు భాషను దశదిశలా చాటిన ఘనుడు శ్రీకృష్ణదేవరాయలు అని రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, రాష్ట్ర ప్రభుత్వ హైపవర్ కమిటీ ఛైర్మన్ జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు అన్నారు. మంగళవారం రాత్రి కృష్ణా జిల్లా శ్రీకాకుళంలో శ్రీకాకుళేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏపీ భాషా సాంస్కృతిక శాఖ, ఏపీ దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహకారంతో దివి ఐతిహాసిక మండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు మహోత్సవాలను జస్టిస్ దుర్గాప్రసాదరావు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఏపీ భాషా సాంస్కృతిక శాఖ సీఈవో రేగుళ్ల మల్లికార్జునరావు, తదితర ప్రముఖులతో కలసి ప్రారంభించారు. మొదట అతిథులకు రుత్వికులు భాస్కరాచార్యుల బృందంతో కలసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి సత్కరించారు. ఆలయంలో వారు ప్రత్యేక పూజలు జరిపారు. జస్టిస్ దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ రాయలు వారు ఆంధ్ర మహావిష్ణువును దర్శించి బస చేసినపుడు స్వామి వారు కలలో కన్పించి మహా కావ్యాన్ని రాయమని ఆదేశించగా ఆముక్తమాల్యద రచనను ప్రాంగణంలో ప్రారంభించడం గొప్ప విశేషమన్నారు. ఆముక్తమాల్యద ప్రబంధం పంచ మహా కావ్యాలలో ఒకటిగా ఖ్యాతి పొందడం తెలుగు ప్రజలకు గొప్ప వరమన్నారు. ఎమ్మెల్యే మండలి మాట్లాడుతూ తెలుగుజాతి చరిత్ర శ్రీకాకుళం నుంచే ప్రారంభం అయ్యిందని, మొదట ఆంధ్ర రాజులు ఇక్కడి నుంచే పాలన సాగించారని పేర్కొన్నారు. 1518 ఫిబ్రవరి 11న శ్రీకృష్ణదేవరాయలు శ్రీకాకుళం విచ్చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని 2007 నుంచి రాయలు వారి మహోత్సవాలను శ్రీకాకుళంలో జరుపుతున్నట్లు పేర్కొన్నారు. జస్టిస్ దుర్గాప్రసాదరావు, ప్రముఖ కవి దివంగత వేటూరి సుందరరామమూర్తి సతీమణి సీతామహలక్ష్మమ్మ, డాక్టర్ స్మితా మాధవ్ తదితర ప్రముఖులను ఘనంగా సత్కరించారు. తొలుత 'శ్రీకాకుళం శ్రీమహావిష్ణువు' గ్రంథాన్ని జస్టిస్ దుర్గాప్రసాదరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.సాయిబాబు, అభ్యుదయ తెలుగు అవధాని పాలపర్తి శ్యామలానందప్రసాద్, ఆలయ ఏసీ దాసరి శ్రీరామవరప్రసాద్, ఈవో చెన్నకేశవరావు, సీనియర్ పాత్రికేయులు మాశర్మ, కూటమి నాయకులు తుమ్మల చౌదరిబాబు, గొర్రెపాటి వెంకటరామకృష్ణ, తాడికొండ వెంకటేశ్వరారావు(చిన్నా), తోట కనకదుర్గ, కొల్లూరి వెంకటేశ్వరరావు, రవిప్రసాద్, కృష్ణమూర్తి, తహసీల్దార్ విజయప్రసాద్, ఎంపీడీవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తమాజేరులో శివాలయం నిర్మాణం

శివాలయానికి స్థల పరిశీలన చేస్తున్న గ్రామ నివాసితులు, పూర్వ విద్యార్థులు

కొత్తమాజేరు(చల్లపల్లి), న్యూస్‌టుడే: భక్తులకు శివుని స్పర్శదర్శనం కల్పించాలను సంకల్పంతో ...

బౌద్ధ సర్క్యూట్ ఏర్పాటుతో విస్తృత అవకాశాలు

ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌కు ప్రణాళిక అందిస్తున్న రాజ్యలక్ష్మి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ...

మహాశివరాత్రి సందర్భంగా పటిష్ఠ బందోబస్తు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: ... జిల్లాలోని ఏడు ప్రధాన శైవక్షేత్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయాల పరిసరాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. సీసీ కెమెరాల ద్వారా నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేసినట్టు చెప్పారు. ప్రజలు, భక్తులు పోలీస్ శాఖ చర్య చేపట్టే చర్యలకు సహకారం అందించాలని సూచించారు.

భక్తుల కోర్కెలు తీర్చే తల్లి... మేరీమాత

గుణదల ఉత్సవాలకు పోటెత్తిన విశ్వాసులు



కిక్కిరిసిన గుణదల రోడ్డు

సమిష్టి దివ్యపూజాబలి సమర్పిస్తున్న బిషప్‌లు పిల్లి ఆంథోనిదాస్, తెలగతోటి రాజారావు

కొండపైన శిలువను దర్శించుకుంటున్న విశ్వాసులు

ఇంటి పన్ను వసూళ్లలో చేతివాటం

నాలుగేళ్లుగా సుమారు రూ.4లక్షల వరకు గోల్‌మాల్

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే

గతంలో కట్టిన ఇంటి పన్ను రశీదు

గత వైకాపా ప్రభుత్వ హయాంలో తోట్లవల్లూరు గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను వసూళ్లల్లో, బిల్లు మార్పిడిలో సుమారు రూ.4లక్షల వరకు అవకతవకలు జరిగాయని రెండు నెలల కాలం నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంగళవారం గ్రామస్థులు ఇంటి పన్నులు చెల్లించడానికి వస్తే.. 2023, 24 నాటికి చెందిన ఇంటి పన్ను పెండింగ్ ఉందని సచివాలయం సిబ్బంది చెబుతుంటే ఆశ్చర్యపోతున్నారు. దీంతో బిల్లులు చెల్లించిన వారు కొంతమంది ఒరిజినల్ బిల్లులు చూపించగా..మరి కొంతమంది మేము ఇంటి పన్ను చెల్లించిన బిల్లు తర్వాత ఇస్తామని చెప్పడంతో.. కేవలం డబ్బులు కట్టామని బిల్లులు లేవని చెబుతున్నారు. ఈ అక్రమాలన్నీ తెదేపా ప్రభుత్వం ఇంటి పన్నులు ఆన్‌లైన్ చేయడంతో బయట పడుతున్నాయి. ఇప్పటికీ పన్ను చెల్లించినా.. బకాయిలు చూపిస్తున్న బిల్లులు ఉన్నవి, లేనివి కలిపి సుమారు 200 లకు పైగా బయట పడ్డాయి. దీంతో తోట్లవల్లూరు గ్రామ పంచాయతీలో భారీగా అక్రమాలు జరిగాయని.. పంచాయతీ అవకతవకలపై విజిలెన్స్ విచారణ చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. తాము డబ్బులు చెల్లించినా బిల్లులు ఇవ్వకుండా మళ్లీ బకాయిలు చూపించి కట్టమనడం దారుణమని వాపోతున్నారు.

సచివాలయంలో ఇంటి పన్ను చెల్లించడానికి వచ్చిన గ్రామస్థులు

☛ ఈ విషయంపై కార్యదర్శి శ్రీనివాసరావుని వివరణ కోరగా అధికారుల దృష్టిలో పెట్టానని తెలిపారు. చాలా బిల్లులు కట్టినా పంచాయతీ రికార్డుల్లో డ్యూ చూపిస్తున్నాయని, అందుకే తోట్లవల్లూరు గ్రామపంచాయతీ పాత బకాయిలు రూ.16 లక్షల వరకు ఉన్నాయని వివరించారు.

రేపు సిద్ధార్థ వైద్య కళాశాలలో స్టెమ్ సెల్ దాతల నమోదు

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వైద్యులు అమ్మన్న, ఏడుకొండలరావు సాయివిజయ, శివ

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: సిద్ధార్థ వైద్య కళాశాల అలూమ్ని, ధాత్రి సంస్థ సహకారంతో ఈ నెల 12వ తేదీ గురువారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్టెమ్‌సెల్ దాతల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఏడుకొండలరావు, సిద్ధార్థ పూర్వ విద్యార్థుల సంఘం (అలూమ్ని) ప్రతినిధి డా.అమ్మన్న, ధాత్రి ఫౌండేషన్ ప్రతినిధి డా.శివ తెలిపారు. మంగళవారం కళాశాలలోని ప్రిన్సిపల్ ఛాంబర్‌లో కార్యక్రమం గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... స్టెమ్ సెల్ దానం ప్రాధాన్యంపై అవగాహన కల్పిస్తామని, 18-50 సంవత్సరాల వయసు గలవారు ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. రక్త క్యాన్సర్, తలసీమియా, అప్లాస్టిక్ ఎనీమియా వంటి ప్రాణాంతక రక్త సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్న రోగులకు స్టెమ్ సెల్ మార్పిడి నిర్ధారిత ప్రాణ రక్షణ చికిత్స అని తెలిపారు. స్టెమ్ సెల్ దాతల నమోదు ప్రక్రియ సులభతరం, సురక్షితమైందని చెప్పారు. సమ్మతి పత్రం భర్తీ చేయడం, స్వాబ్ నమూనా తీసుకోవడం మాత్రమే ఉంటుందని తెలిపారు. ధాత్రి సంస్థ ప్రతినిధి సాయివిజయ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై చర్యలకు ఆదేశం

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఇందిరాదేవి గతంలో విధులకు హాజరు కాకుండా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టంను దుర్వినియోగం చేసి హాజరు నమోదు చేశారని వచ్చిన ఆరోపణలో భాగంగా ఆమెపై తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది. వెంటనే సంబంధిత శాఖ అధికారులు ఆమెపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేయాలని ప్రతిపాదించారు. 10 రోజులలో ఇందిరాదేవి రాత పూర్వకంగా తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం ఇవ్వాలన్నారు. ఈ విషయంలో ఇందిరాదేవి ఎలాంటి రాజకీయ పలుకుబడి వినియోగించరాదని, ఉన్నతాధికారులను ప్రభావితం చేయరాదని సూచించారు.

పరిశ్రమ నిర్వాహకులు న్యాయం చేయాలి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండలం ఎ.సీతారాంపురానికి చెందిన ఓ కార్మికుడు అనారోగ్యంతో మృతిచెందిన వ్యవహారం ఆందోళనకు దారితీసింది. వివరాల మేరకు..తాళ్లపూడి ఖాన్‌కుమార్(32) అనే వ్యక్తి కోడూరుపాడు పరిధిలో ఉన్న వెన్‌స్ట్రా ఇంపెక్స్ రసాయన పరిశ్రమలో పనిచేస్తూ ఏడాదిన్నర కిందట అనారోగ్యానికి గురయ్యాడు. అప్పట్నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, ఇటీవల ఆరోగ్యం బాగా దెబ్బతినడంతో విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చేర్పించామని బంధువులు తెలిపారు. మూడు వారాలకు పైగా చికిత్స అనంతరం సోమవారం రాత్రి ఖాన్‌కుమార్ మరణించాడు. పరిశ్రమలో హానికర రసాయనాల తయారీ కారణంగానే ఖాన్‌కుమార్ ఆరోగ్యం దెబ్బతిందని, అతడి మృతికి పరిశ్రమ నిర్వాహకులే కారణమంటూ కుటుంబ సభ్యులు, బంధువులు మంగళవారం ఉదయం మృతదేహంతో పరిశ్రమ వద్ద ఆందోళనకు దిగారు. ఘటనా స్థలానికి చేరుకున్న వీరవల్లి పోలీసులు, పరిస్థితి ఉద్రిక్తతకు దారితీయకుండా చర్చలు జరిపారు. మృతదేహంతో ఆందోళన చేయడం సరికాదని, సామరస్యంగా పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడాలని సూచించారు. గతంలో కూడా కొందరు ఇదే విధంగా మరణించారని, అసలు పరిశ్రమలో ఏం ఉత్పత్తి చేస్తున్నారనేది విచారణ నిర్వహించాలంటూ బాధితులు డిమాండ్ చేశారు. జనసేన నాయకుడు, ఆర్డీసీ డైరెక్టర్ గరికపాటి శివశంకర్ జోక్యం చేసుకుని న్యాయం చేసే బాధ్యత తాను తీసుకుంటానని, మృతదేహాన్ని ఇంటికి తరలించాలని నచ్చజెప్పడంతో బాధితులు శాంతించారు. ఆ తర్వాత శివశంకర్ పరిశ్రమ వర్గాలతో మాట్లాడి ఖాన్‌కుమార్ కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం ఇచ్చేలా ఒప్పించారు. దీంతో ఆందోళన సద్దుమణిగింది.

కార్మికుడి మృతదేహంతో బాధిత కుటుంబ సభ్యుల ఆందోళన

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయము
పశు పరిశోధనా స్థానం, లాంఫారం, గుంటూరు – 522034
టెండరు నోటీసు
టెండరు నోటీసు నెం. F/69/2019. తేది.10.02.2026 టెండరు ఐడి:881495 పశు పరిశోధనా స్థానం, లాంఫారం, గుంటూరు వారికి వరిగడ్డి సరఫరా కోసం వివిధ సంస్థల నుండి ఇ-టెండర్లు కోరబడుతున్నవి. పూర్తి వివరములను www.svvu.edu.in లేదా https://tenders.apeprocurement.gov.in నుండి పొందగలరు.
ప్రొఫెసర్ అండ్ ఆఫీసర్ ఇన్‌ఛార్జి

కల్తీ జరిగిందని సుబ్బారెడ్డే ఒప్పుకొన్నారు

మంత్రి కొల్లు రవీంద్ర

మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

పోతేపల్లి(మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: వైకాపా హయాంలో తిరుమల లడ్డూలో వాడిన నెయ్యి కల్తీ జరిగిందని అప్పటి తితిదే ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ఒప్పుకొన్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళవారం పోతేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కొందరు వైకాపా నేతలు కల్తీ జరగనట్లు సిట్ రిపోర్టు ఇచ్చిందని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జంతు కొవ్వు కలవలేదని చేస్తున్న వాదనలను కొట్టి పారేశారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. వైకాపా నాయకులు చేసిన తప్పుకు శిక్ష అనుభవిస్తారని చెప్పారు. తిరుపతి లడ్డూను కల్తీ చేసి అపచారం చేశారన్నారు. కల్తీ జరిగిన విషయాన్ని సుబ్బారెడ్డే అంగీకరించారని.. మిగిలిన వైకాపా నాయకులు మాటలకు విలువ లేదన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా బలోపేతానికి కలసికట్టుగా పనిచేయాలి

కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

పెదపారుపూడి, న్యూస్‌టుడే: గ్రామాలలో తెదేపా బలోపేతానికి అందరూ కలసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే కుమార్‌రాజా పేర్కొన్నారు. మంగళవారం పెదపారుపూడిలో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా కుమార్‌రాజా, తెదేపా జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి పాల్గొన్నారు. కుమార్‌రాజా మాట్లాడుతూ.. తెదేపా క్రమశిక్షణకు మారుపేరని పార్టీ నిబంధనలను అతిక్రమించి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని చెప్పారు. రాబోయే పంచాయితీ ఎన్నికలలో పార్టీని గెలిపించుకోవడానికి కలసికట్టుగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు. చలసాని రమేష్‌చౌదరి, సూరపనేని వెంకట సత్యనారాయణ, రాంబాబు, సమీర, ఆంజనేయులు, వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రహదారి పనులకు శ్రీకారం

కూచిపూడి, న్యూస్‌టుడే: మొవ్వ మండలంలో రూ.3.40కోట్లతో పలు రహదారులకు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా మంగళవారం భూమి పూజలు చేసి శిలా ఫలకాలు ఆవిష్కరించారు. తొలుత పెడసనగల్లు- అయ్యంకి పీఆర్ రహదారికి రూ.కోటితో పనులు ప్రారంభించారు. అనంతరం అయ్యంకి- కారకంపాడుకు రూ.50లక్షలు, కారకంపాడు అడ్డరోడ్డు నుంచి కొండవరం అడ్డరోడ్డుకు రూ.కోటి మంజూరవ్వగా.. కూచిపూడిలోని ఏడు అంతర్గత రహదారులకు రూ.50లక్షలు, పెదపూడిలో కాలనీ రహదారులకు రూ.40లక్షలతో పనులు ప్రారంభించారు. నాయకులు లింగమనేని రామలింగేశ్వరరావు, నన్నపనేని వీరేంద్ర, ఎఎంసీ ఛైర్మన్ దోనేపూడి శివరామయ్య, సర్పంచులు తూము పూర్ణచంద్రరరావు, కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మీ, తాతా రజని, సునీల్, పాల్గొన్నారు. అంతకుముందు మొవ్వ సెంటరులో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ శంకుస్థాపన చేశారు. ఎంపీపీ కొండేటి ఇందిర, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, వెంకటేశ్వరరావు, చిన్నా, తెదేపా నాయకులు శీలం బాబూరావు, మండవ బుజ్జికోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, పూర్ణచంద్రరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీస్ బలవన్మరణం

రామవరప్పాడు, న్యూస్‌టుడే: ఉరేసుకుని సచివాలయ మహిళా పోలీస్ మృతి చెందిన ఘటన పటమటలో పోలీస్‌స్టేషన్ పరిధిలోని నిడమానూరులో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నిడమానూరుకు చెందిన జోన్న లగడ్డ లలిత(44) కొండపావులూరు సచివాలయంలో మహిళా పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్నారు. భర్త విశ్వనాథరావు మోడల్ డైరీలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పని చేస్తుండగా.. పెద్ద కుమారుడు పశ్చిమ బెంగాల్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. చిన్న కుమారుడు తమిళనాడులో ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 7 గంటలకు విశ్వనాథరావు ఆఫీస్‌కు వెళ్లాడు. లలిత కూడా ఉద్యోగానికి వెళ్తానని భర్తకు చెప్పింది. తిరిగి 11 గంటల సమయంలో భర్త ఇంటికి వచ్చే చూసే సరికి బెడ్‌రూమ్ లోపల గడి పెట్టి ఉంది. ఎంత పిలిచినా పలకకపోవడంతో కింద అంతస్తులోని కొంతమంది సహాయంతో తలుపు పగలగొట్టి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతిచెంది ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు లేవని బంధువులు పేర్కొంటున్నారు. దీంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పవన్ కిశోర్ తెలిపారు.

సైబర్ కేసులో మరో ఏజెంట్ అరెస్టు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: చదువు తక్కువగా ఉన్నా సరే విదేశాల్లో 'డేటా ఎంట్రీ' ఉద్యోగం కల్పిస్తామంటూ నిరుద్యోగులకు ఆశ చూపి మోసగిస్తున్న ఏజెంట్‌ను మంగళవారం సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నగరానికి చెందిన ఓ వ్యక్తికి టెలిగ్రామ్ ద్వారా మయన్మార్‌లో ఉద్యోగం ఉందని నమ్మించారు. తీరా అక్కడికి వెళ్లాక చైనా వారు నిర్వహిస్తున్న సైబర్ నేర ముఠాకు చెందిన కంపెనీలో చేర్పించారు. గతేడాది అక్టోబర్‌లో అక్కడ మిలటరీ దాడులు జరగడంతో భారత రాయబార కార్యాలయం చొరవతో బాధితుడు క్షేమంగా నగరానికి చేరుకున్నాడు. ఆపై సైబర్ క్రైం పోలీసులకు తాను మోసపోయిన విషయంపై ఫిర్యాదు చేశాడు. దీంతో దర్యాప్తు చేసిన పోలీసులకు కృష్ణా జిల్లాకు చెందిన పిల్లి అవినాష్ అనే ఏజెంట్ విదేశీ ఉద్యోగాలంటూ ఎర వేసి ఇంటర్వ్యూలు చేసి మయన్మార్‌కు పంపుతున్నట్లు తేలడంతో అరెస్టు చేశారు. సంబంధిత నేర ముఠాల వద్ద ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున కమీషన్ తీసుకుని నిరుద్యోగులను అప్పగిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. అక్కడ యువతకు సైబర్ నేరాలు ఎలా చేయాలో శిక్షణ అందించి బలవంతంగా మోసాలకు పాల్పడేలా చేస్తున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఇదే తరహా మోసంలో ఇటీవల కోనసీమ జిల్లాకు చెందిన ఒక ఏజెంట్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES
FINANCIAL SERVICES
PEOPLE CARE
OLD AGE HOME
REAL ESTATE
FLAT FOR SALE
PLOT FOR SALE
LAND REQUIRED
REQUIRED WAREHOUSE 15,000 TO 20,000Sqft BETWEEN VIJAYAWADA AND GANNAVARAM CONTACT: 948 0834 451, 895 1379 154
JOBS
WANTED CMR TVS Authorised Dealer for TVS TWO Wheeler Requires: 1) SERVICE MANAGERS 2) SPARE PARTS MANAGERS 3) TECHNICIANS / HELPERS 4) SERVICE ADVISORS 5) SERVICE FLOOR SUPERVISOR 6) SPAREPARTS EXECUTIVES 7) SALES MANAGERS 8) ACCOUNTANTS/ CASHIERS. Branch Location: PAYAKAPURAM, BHAVANIPURAM, IBRAHIMPATNAM, NUZVIDU, ONE TOWN. E-mail: cmrtvshr@gmail.com 9154164883
BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
గమనిక

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన: నగరంలోని పరాసుపేట నుంచి చిలకలపూడి వెళ్లే దారిలో రహదారి పక్కన వేసిన చెత్త తొలగించకపోవడం లేదు. సమస్యను ఆ ప్రాంత వాసులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకు రాగా అధికారులకు వివరించగా సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు.
★ నగరంలోని సుల్తానాబాదులోని అంతర్గత డ్రెయిన్లో వ్యర్థాలు మేట వేసుకుపోయి మురుగు దిగువకు పారడం లేదు. సమస్యను ఆ ప్రాంత వాసులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకు రాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు. **- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

జిల్లాలో 25 వేల గ్యాస్ కనెక్షన్లు

మచిలీపట్నం రూరల్: మచిలీపట్నంలో మేఘా గ్యాస్ కనెక్షన్లను మంత్రి రవీంద్ర ఆర్టీసీ వైస్ ఛైర్మన్ కౌన్సిల్ నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణతో కలిసి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలో 25 వేల గ్యాస్ కనెక్షన్లు ఉన్న మేఘా గ్యాస్‌ను ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. తీరంలో అపారమైన గ్యాస్ నిక్షేపాలు ఉన్నాయన్నారు. ఇంటికి పైప్ లైన్ ద్వారా గ్యాస్ సరఫరా చేస్తుండగా, గ్యాస్ సిలిండర్ కోసం ఎదురు చూడవలసిన అవసరం ఉండదని అన్నారు.

మచిలీపట్నం
•మచిలీపట్నం •పెడన

ధర వరలు

టమాట 14, వంగ 20, బెండ 30, పచ్చిమిర్చి 36, కాకర 38, క్యాబేజీ 16, క్యారెట్ 26, దొండ 44, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 32, దోస 30, సొర 10, అరటికాయ 7.6, చిక్కుళ్లు 28, బీర 30, చామదుంప 24, మునగ 08/10, కంద 38, బీట్‌రూట్ 24, కీర దోస 44, బీన్స్ 55, క్యాప్సికం 65, అల్లంముల్లం 30, చిలకడదుంప 30, కొత్తిమీర 12/06, పుదీనా 15/05 బుధవారం రైతుబజారుకు సెలవు, గురువారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలే వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తిని 91823 61295లో సంప్రదించవచ్చు.

సినిమాలు

రేవతి: ఓం శాంతి శాంతి శాంతి: **మినీరేవతి:** అనగనగా ఒక రాజు **సిరికృష్ణ:** మన శంకరవరప్రసాదగారు **సిరివెంకట్:** బార్డర్ (ప్రేమిస్తే) - న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

పగటి వెలుగులు.. పట్టించుకునేదెవరు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

నగరంలోని చిలకలపూడిలో 9/247, 7/37, 5/333 విద్యుత్తు దీపం కొన్ని రోజులుగా పగలు, రాత్రి అన్న తేడా లేకుండా వెలుగుతూనే ఉంది. స్థానికులు, రాకపోకలు సాగించేవారు ఈ విషయాన్ని సంబంధిత సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

★ నగరంలో 46వ డివిజన్‌లో జిల్లా కోర్టు నుంచి ఈడేపల్లికి వెళ్లే రహదారి వెంట ఉన్న 46/104, 105, 106, 107, 134 విద్యుత్తు దీపాలు పగలే వెలుగుతున్నాయి. వీధి దీపాలపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఇలా పైపై పగటి పూట వెలుగుతుంటే.. మరో వైపు అనేక ప్రాంతాల్లో వీధి దీపాలు మరమ్మతులకు గురై రాత్రి పూట వెలగకపోవడం లేదు. నగరంలో 'న్యూస్‌టుడే' వివిధ ప్రాంతాల్లో పరిశీలించింది.

తరచూ సమస్యలు

నగరంలోని 50 డివిజన్‌ల్లో కలిపి మొత్తం 11,500కు పైగా వీధిదీపాలు ఉన్నాయి. వీటి నిర్వహణ బాధ్యతలను గుత్తేదారు సంస్థకు అప్పగించారు. కొంత కాలంగా వీటి నిర్వహణపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో వీధి దీపాలు ఉన్నాయన్న మాటే కానీ ఎప్పుడెక్కడ ఎప్పుడు వెలుగుతాయో.. ఎన్ని రోజులు ఆగిపోతాయో తెలియని పరిస్థితి. క్షేత్రస్థాయిలో ఉన్న ఈ సమస్యలను గుర్తించిన కమిషనర్ బాపిరాజు 10 డివిజన్లకు ఒక అధికారి చొప్పున పర్యవేక్షణ బాధ్యతలు కేటాయించారు. అయినా తీరు మాత్రం మారడం లేదని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి.

కొరవడిన పర్యవేక్షణ

పరిశీలన

నగరంలోని ఆర్టీసీకాలనీ, ఈడేపల్లి, వలందపాలెం, గొడుగుపేట ఇలా అనేక ప్రాంతాల్లో ఉన్న వీధి దీపాలు మరమ్మతులకు గురైతే వెంటనే స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు. సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని చెబుతున్నారు.

లక్ష్మీటాకీసు కూడలి నుంచి పరాసుపేట వెళ్లే రోడ్డు, జిల్లా పరిషత్ సెంటరు నుంచి చిలకలపూడి వెళ్లే దారిలో పలు చోట్ల సెంట్రల్ లైటింగ్‌కు సంబంధించిన దీపాలు పాడై పోయాయి. కొన్ని విద్యుత్తు స్తంభాలు కూలిపోగా వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడం లేదు. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డమని.. కూటమి ప్రభుత్వం అయినా చొరవ తీసుకుని వీధి దీపాలపై పర్యవేక్షణపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చిలకలపూడిలో ప్రధాన రహదారి పక్కన పగలు వెలుగుతున్న 9/247 వీధి దీపం

పోలీసు సిబ్బందికి ప్రశంసలు

డీఎస్పీ ధీరజ్‌కు నగదు రివార్డు అందజేస్తున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: పమిడిముక్కల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసు విచారణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి నిందితుడికి శిక్షపడేలా చేసిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అభినందించారు. నెల వ్యవధిలోనే విచారణ పూర్తి చేయడంలో చొరవ తీసుకున్న గుడివాడ డీఎస్పీ ధీరజ్‌వినీల్, పమిడిముక్కల సీఐ వై.చిట్టిబాబు, ఎస్సై బి.శ్రీను, విజయవాడ సీఎంఎస్ హెడ్‌కానిస్టేబుల్ పి.వెంకటేశ్వరరావు, పమిడిముక్కల కానిస్టేబుల్ వి.సురేష్‌కుమార్, హోంగార్డు కె.రవి, సుమన్‌లకు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నగదు రివార్డులు అందజేశారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి అనేక పథకాలు

మచిలీపట్నం(గొడుగుపేట): బ్రాహ్మణుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా జొన్నలగడ్డ విద్యాసాగర్ అనే వ్యక్తికి రూ.5 లక్షల రుణ చెక్కును ఆయన డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, తెదేపా రాష్ట్ర నాయకులు గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్, కలెక్టర్ డీకే బాలాజీ, సొసైటీ విజయవాడ బ్రాంచ్ మేనేజర్ జి.శ్రీనివాస్‌లతో కలిసి అందజేశారు. సొసైటీ ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. పలువురు నాయకులు, బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జగన్మోహనరావు కుటుంబానికి న్యాయశాఖ అండ

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: జగన్మోహనరావు కుటుంబానికి న్యాయశాఖ అండగా ఉంటుందని జిల్లా జడ్జి జి.గోపి అన్నారు. మంటాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మచిలీపట్నంకు చెందిన ఆళ్ల జగన్మోహనరావు మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం జిల్లా జడ్జితో పాటు పలువురు ప్రముఖులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ.. అంకిత భావంతో పనిచేసే జగన్మోహనరావు చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమన్నారు. అతడి భార్యకు న్యాయశాఖలో ఉద్యోగం ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, న్యాయశాఖ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు అడుసుమిల్లి వేణు, న్యాయవాదుల సంఘ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్యతోపాటు వివిధ పక్షాల నాయకులు గడ్డం రాజు, దేవనూరి వీరబాబు తదితరులు నివాళులు అర్పించారు. అంతిమయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

మంగినపూడి(మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: మచిలీపట్నం నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ.54 కోట్లు వెచ్చించినట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళవారం మంగినపూడి, పోతేపల్లిలో రూ.1.39 కోట్లతో 4 సీసీ రహదారులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మంగినపూడి బీచ్‌ను అభివృద్ధి చేయడంతో పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని, అందుకు అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. పోతేపల్లి జ్యువెలరీ పార్కును అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. డ్రైనేజీ సమస్య కారణంగా ఇబ్బంది పడే మహిళలు అనారోగ్యం పాలవుతున్నారని, త్వరలోనే రోడ్ల నిర్మాణంతో పాటు, డ్రైనేజీ పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. రాజ్యసభ సభ్యుడు మాజీ చిరంజీవి నిధులతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఆటోనగర్ ప్రాంతంలో ఓవర్‌హెడ్ ట్యాంకు లేకపోవడంతో తాగునీటికి ఇబ్బందిగా ఉందని, త్వరలోనే ఏపీఎమ్‌సీతో సంప్రదించి ఇక్కడ ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ కౌన్సిల్ నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, తహసీల్దార్ నాగభూషణం, ఎంపీడీవో వెంకటేష్, పీఆర్ డీఈ నరేష్, ఏఈ హరిబాబు, కూటమి నాయకులు గొర్రెపాటి గోపీచంద్, కాగిత వెంకటేశ్వరరావు, కె.మధుసూదనరావు, మధు, సోమశేఖర్, తిమోతి, పిచ్చేశ్వరరావు, నాగులమీరా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న మంత్రి రవీంద్ర

సైకిల్‌పై ప్రయాణం.. సంపూర్ణ ఆరోగ్యం

పెడన, న్యూస్‌టుడే: సైకిల్‌పై ప్రయాణంతో సంపూర్ణ ఆరోగ్యం సాకారమవుతుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ప్రభుత్వం ద్వారా మహిళలకు రాయితీపై అందిస్తున్న ఈ-సైకిళ్ల పథకాన్ని మంగళవారం పెడనలో ఆయన ప్రారంభించారు. డ్వాక్రా మహిళలు లేదా కుటుంబ సభ్యులకు రూ.10 వేల రాయితీపై ఈ సైకిళ్లను అందజేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ఒక్కో సైకిల్ ధర రూ.34 వేలు కాగా రూ.10 వేలు రాయితీపోను రూ.24 వేలు చెల్లించాలని అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. దశలవారీగా ఈ పథకాన్ని విస్తరిస్తామని పేర్కొన్నారు. తెదేపా మండల కన్వీనర్ కలపాటి ప్రసాద్, కూనపరెడ్డి వీరబాబు, వెలుగు సిబ్బంది తులసీబాబు, పావని పాల్గొన్నారు.

ఈ-సైకిళ్ల పంపిణీలో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

వాణిజ్య పంటలు పండించాలి

బంటుమిల్లి, న్యూస్‌టుడే: వరి సాగుతో పాటు తమకు ఉన్న భూమిలో కొంత భాగంలో వాణిజ్య పంటలు కూడా పండించాలని తద్వారా అధిక ఆదాయం సమకూరుతుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ రైతులకు సూచించారు. సాగులో వస్తున్న సాంకేతిక విధానాలు ప్రతి రైతు నేర్చుకోవాలని తద్వారా శ్రమ తగ్గడంతో పాటు అధిక దిగుబడులు వస్తాయన్నారు. మండలంలోని అర్తమూరులో జై భారత్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రైతు సదస్సు మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని స్టాళ్లను పరిశీలించారు. డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ, మల్లేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఓడుగు తులసీరావు, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి కూనసాని చిన్న, తెదేపా మండల కన్వీనర్ కూనపురెడ్డి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలు.. పూజలు.. అన్నసమారాధన

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని వివిధ దేవాలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈడేపల్లి ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో స్వామివారి నూతన విగ్రహ ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవాల్లో భాగంగా స్వామివారి వివిధ రకాల పువ్వులు, పెన్నులతో అలంకరించి వేదపండితుల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం మడమల రాంబాబు భాగవతార్‌తో ప్రదర్శించిన హనుమత్ సందేశం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. నగరంలోని పరాసుపేట సువర్చలాసమేత ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ ఆలపాటి రమేష్, సభ్యులు పర్యవేక్షించారు.

హరికథాగానం చేస్తున్న రాంబాబు భాగవతార్

పరాసుపేట ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు

అంతర్ విశ్వవిద్యాలయాల జట్టుకు ఎంపిక

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ విజయానంద డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని పుల్లేటి పావని కృష్ణా విశ్వవిద్యాలయ బాల్‌బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మధుసూదనరావు తెలిపారు. గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామం నుంచి దక్షిణ భారత స్థాయిలో పోటీ పడుతున్న విద్యార్థినిని పలువురు ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు అభినందించారు.

ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: మైత్రీ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. నగరంలోని చింతగుంటపాలెంకు చెందిన విద్యార్థిని మైనపు సత్యశ్రీనాగసాయి డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. ఫీజు చెల్లించేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న సంస్థ ప్రతినిధులు సంస్థ తరపున రూ.16 వేలు, సభ్యులు వల్లభనేని ఆంజనేయ ప్రసాద్ రూ.5 వేలు ఇచ్చినట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు వేణుకుమార్ తెలిపారు. సంస్థ ప్రతినిధులు వరప్రసాద్, రాధాకృష్ణ, మాణిక్యాలరావు, జన్ను లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలంపాట ఆదాయం రూ.85 వేలు

గుడిదిబ్బ(కృత్తివెన్ను), న్యూస్‌టుడే: కృత్తివెన్ను గుడిదిబ్బ గ్రామంలో కొలువైన శ్రీదుర్గాపార్వతీ సమేత నాగేశ్వరస్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా తాత్కాలిక దుకాణాలకు, వాహన పార్కింగ్‌కు మంగళవారం బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రభుత్వ ఆలయ తనిఖీదారు కె.శ్రీనివాసరావు వేలం పాట నిర్వహించగా.. రూ.85 వేల రాబడి వచ్చిందని ఈవో తెలిపారు. ఈ నెల 14 నుంచి 18 వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ ట్రస్టు ఛైర్మన్ చేకూరి వెంకట్రావు తెలిపారు.

ఆవరించిన పొదలు.. ఆందోళనలో ప్రజలు

నగరంలోని సర్కారుతోట పరిసర ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాల్లో ఆవరించిన పొదలతో ఆయా ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా ఎస్టేట్ ప్రాంతంలో ఎక్కువ శాతం పొదలు చిట్టడవిలా మారుతున్నాయి. దీంతో విష సర్పాలు సంచరిస్తున్నాయని స్థానికు భయపడుతున్నారు. ఇప్పటికే సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, పొదలు తొలగించేలా స్థల యజమానులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

చెత్త విభజన జరిగేలా.. శుభ్రత పాటించేలా

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంటి నుంచే చెత్త విభజన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నగరపాలక సంస్థ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలు వేర్వేరుగా వేసేలా గతంలో ఇంటింటికీ మూడు డస్ట్ బిన్‌లు అందజేశారు. చాలా మంది వాటిని వినియోగించకపోవడం, కొన్ని ప్రాంతాల్లో పంపిణీ చేయకపోవడంతో చెత్త విభజనకు సమస్యగా మారింది. ప్రస్తుతం ఇంటి పన్ను కట్టేందుకు నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ రెండు డబ్బాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇంటి వద్దే చెత్త విభజన చేసి అందించి స్వచ్ఛతలో భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

నిర్మాణం పునాదుల దశలోనే

నగరపాలక సంస్థ కార్యాలయ భవన నిర్మాణ పనులు పునాదుల దశలో ఆగిపోయి ఏళ్లు గడిచిపోతున్నాయి. కానీ భవన నిర్మాణం పూర్తి కాకపోవడం లేదు. నగరంలోని ప్రధాన రైల్వేస్టేషన్ సమీపంలో తెదేపా హయాంలో భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. వివిధ కారణాలతో అవి ఆగి పోగా, తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం కూడా ఆ భవనం గురించి పట్టించుకోలేదు. ఇటీవల అధికారులు పునాదులను ఆవరించిన పొదలు తొలగించారు. ఏళ్ల తరబడి అలాగే ఉండడంతో చేపట్టిన పనులు కూడా పాడై పోతున్నాయి. ఇప్పటికైనా పాలకులు చొరవ తీసుకుని భవన నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల్య వివాహ విముక్తి రథం నగరంతోపాటు బందరు మండలంలోని కోన, పోలాటితిప్ప, పల్లెతుమ్మలపాలెం తదితర ప్రాంతాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు డా.బి కీర్తి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సీహెచ్ ఉషారాణి మాట్లాడుతూ 100 రోజులపాటు వివిధ ప్రాంతాల్లో పర్యటించి బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు రథాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రథం వద్ద నిర్వహించిన సదస్సులో పాల్గొన్న బాలికలు

దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేద్దాం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: ఈనెల 12 నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం వివిధ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు, కార్మికవర్గ ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా చేస్తున్న చట్టాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. కోనేరు సెంటరు నుంచి ప్రారంభించిన ర్యాలీ వివిధ ప్రాంతాల మీదుగా సాగి తిరిగి కోనేరు సెంటరుకు చేరుకుంది. సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు ర్యాలీ ప్రారంభించారు. నాయకులు మాద వెంకటేశ్వరరావు, బూర సుబ్రహ్మణ్యం, టి.చంద్రపాల్, పి.ధనశ్రీ, ఎ.రమాదేవి, కొల్లాటి శ్రీనివాసరావు, చిరువోలు జయరావు తదితరులు పాల్గొన్నారు. .

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: ఈ నెల 12న నిర్వహిస్తున్న అఖిలభారత సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కృష్ణా జిల్లా ప్రధానకార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. కార్మిక, రైతు సంఘం, ఆక్వా రైతులు, ప్రజాసంఘాలు, సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా నాయకుడు మాజేటి శివ శ్రీనివాసరావు, మండల రైతు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఏడుకొండలు, రాంబాబు పాల్గొన్నారు.

వివిధ సంఘాల నాయకులు, కార్మికుల ర్యాలీ

కృత్తివెన్నులో రైతు కార్మిక సంఘాల నాయకుల నిరసన

నోబుల్ సేవలు చిరస్మరణీయం

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సుభకర్

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: నోబుల్ సేవలు చిరస్మరణీయమని నగరంలోని నోబుల్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.జె సుభకర్ అన్నారు. నోబుల్ కళాశాల వ్యవస్థాపకుడు రాబర్ట్ టర్లింగ్‌టన్ నోబుల్ జయంతి సందర్భంగా మంగళవారం కళాశాలలో స్పోర్ట్స్ అండ్ ఛారిటీ డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1843లోనే మచిలీపట్నంలో విద్యాసంస్థలు ఏర్పాటు చేయడంతోపాటు సమాజంలో రుగ్మతలు తొలగించడానికి కృషి చేసిన మహనీయుడు నోబుల్ అని అన్నారు. మహిళా సాధికారిత విభాగ అధ్యక్షురాలు పి.శాంతి, సభ్యులు పి.శాంతి, సభ్యులు పి.జ్యోత్స్న, కమలకుమారి, ప్రియదర్శిని, కోమలి పాల్గొన్నారు.

పదిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

పల్లెపాలెం(కృత్తివెన్ను), న్యూస్‌టుడే: పదో తరగతిలో విద్యార్థులంతా నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని డైట్ లెక్చరర్ అశోక్ ఆకాంక్షించారు. మండలంలోని లక్ష్మీపురం పల్లెపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం 100 రోజుల కార్యచరణ ప్రణాళికపై తనిఖీ చేశారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి.వి.ప్రసాద్, సూర్యప్రకాష్, యేసుపాదం, విజయ్‌కుమార్, ప్రభ, రేఖ, దుర్గాజ్యోతి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న అశోక్

అంతర్జాల భద్రతపై అవగాహన

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగర శివారులో వైజేఆర్ డీఎంఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఇన్ ఫార్మాటిక్స్ అధికారి బీజేఎస్ ఫణికృష్ణ, సాంకేతిక సహాయకులు సెల్వినా పాల్గొని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ ప్రాథమిక అవగాహనతో ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా.టి.రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ బి.నాగజ్యోతి, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొని సంబంధిత బ్రోచర్స్‌ను ఆవిష్కరించారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూ తయారీలో జరిగిన అక్రమాలపై నిజాలు నిగ్గు తేలినా వైకాపా నాయకులకు బుద్ధి రాలేదని తెదేపా నాయకులు మండిపడ్డారు. మంగళవారం నగరంలోని తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేర్ని కిట్టూ కూడా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. లడ్డూ కల్తీకి పాల్పడిన దోషులను న్యాయస్థానం శిక్షిస్తుందన్నారు. తెదేపా నగర అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, కార్పొరేటర్ చిత్తజల్లు నాగరాము, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్, తెదేపా నగర ఉపాధ్యక్షుడు వేమూరి సాయి రత్నారావు, బాలాజీ, అడపాల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

పెడన, పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం వాటర్ గ్రిడ్‌కు పెడనను అనుసంధానం చేసిందని అధికారులు తెలిపారు. పెడన మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించారు. ఎంపీపీ రాజులపాటి వాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల ప్రగతి, ప్రధాన సమస్యలపై చర్చ జరిగింది

★ సమావేశంలో పలువురు సర్పంచులు మండలంలో తాగునీటి సమస్యను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అత్యధిక జనాభా ఉన్న నందమూరులో పరిస్థితి దారుణంగా ఉందని సర్పంచి పరసా నరసింహారావు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నాగేశ్వరరావు స్పందిస్తూ.. ప్రభుత్వం రూ.5650 కోట్లతో ఉమ్మడి కృష్ణా జిల్లాలో చేపట్టిన వాటర్ గ్రిడ్‌లో పెడన అనుసంధానమైందని ఫలితంగా ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. మండలంలోని ఉప్పలకలవగుంట, నంది గామ సామూహిక నీటి పథకాలకు ఈ గ్రిడ్‌ను అనుసంధానంచేస్తామని చెప్పారు. అయితే ఈలోపుగా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సర్పంచి కోరారు.

ప్రొటోకాల్ రగడ: అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని చేవేంద్ర ఎంపీటీసీ సభ్యుడు అంకెం గిరిబాబు ఆందోళన వెలిబుచ్చారు. చేవేంద్రలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు పంచాయతీ కార్యదర్శి తమకు సమాచారం ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. మండల పరిషత్తు సమావేశం ఉందని ఒక్కరోజు ముందు చెప్పడం ఏంటని ప్రశ్నించారు.

వీధివీధినా బెల్టులు: సమావేశానికి హాజరైన ఎక్సైజ్ ఎస్సై శ్రీలక్ష్మిని ప్రజాప్రతినిధులు బెల్టుషాపులపై ప్రశ్నించారు. వీధివీధినా యథేచ్ఛగా నడుస్తున్న నియంత్రణ చేయకపోవడాన్ని ఆక్షేపించారు. కట్టడికి చర్యలు తీసుకుంటామని ఎస్సై చెప్పారు. ఈ సమావేశంలో వ్యవసాయం, విద్యుత్తు, వెలుగు, ఇరిగేషన్, పంచాయతీరాజ్ తదితర శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, నిధుల విడుదల తదితర వివరాలను సంబంధిత అధికారులు సమావేశానికి తెలియజేశారు. ఆర్అండ్‌బీ, వైద్యారోగ్యం, ఆర్టీసీ, డ్రెయినేజీ తదితర శాఖలకు చెందిన అధికారులు హాజరుకాలేదు. ఎంపీడీవో అరుణకుమారి, ప్రత్యేక ఆహ్వానితుడు రాజులపాటి అచ్యుతరావు, ఉపాధ్యక్షుడు యాదం రెడ్డి వరప్రసాద్ పాల్గొన్నారు.

హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు



పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

పెనమలూరు: విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్వహణలో భాగంగా పెనమలూరులో బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పెదఓగిరాల(ఉయ్యూరు గ్రామీణం): పెద ఓగిరాల టౌన్ ఫీడర్‌లో లైనుకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించనున్న నేపథ్యంలో బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గృహాలకు సరఫరా అయ్యే విద్యుత్తును నిలిపివేస్తున్నామని ఈఈ బి.వి.సుధాకర్ తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

గన్నవరం గ్రామీణం : గన్నవరం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా జీవీ.రామకుమారి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామకుమారిని కోర్టు కానిస్టేబుల్ చిన్నారావు, మహేష్, పవన్‌లతో కలిసి ఎస్సై ప్రతాప్ మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యురాలిగా ఉన్న రామకుమారిని ఇటీవల స్థానిక మెజిస్ట్రేట్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మెజిస్ట్రేట్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

అడ్డగోలుగా తవ్వేసి.. అవస్థల్లో నెట్టేసి

పోరంకి, తాడిగడప, న్యూస్‌టుడే: బందరు రోడ్డు విస్తరణ అనంతరం హైవేకి ఇరువైపులా డ్రెయినేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పోరంకి రామాపురంకాలనీ వెళ్లే రెండు ప్రధానమార్గాల్లో డ్రెయినేజీలను అడ్డగోలుగా తవ్వేశారు. ఈ ప్రధాన రహదారులు ద్వారానే కాలనీకి చెందిన వారు, చుట్టుపక్కల అపార్టుమెంటువారు, తాడిగడప కార్పొరేషన్ కట్టవాసులు రాకపోకలు సాగిస్తుంటారు. అలాంటి మార్గానికి రెండు వైపులా ఒకేసారి గోతులు తవ్వడంతో ప్రజలు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. వీరంతా కాలనీకి ఎదురుగా ఉన్న రోడ్డు ద్వారా విజ్ఞాన్ సెంట్రల్ స్కూల్ రోడ్డులోకి వెళ్లి అక్కడి నుంచి చుట్టూ తిరిగి పోరంకి సెంటర్‌కు వెళ్తున్నారు. రెండు మార్గాల్లో ఒకటికి గోతులు తవ్వి డ్రెయినేజీ నిర్మాణం పూర్తయిన తర్వాత మరో వైపు తవ్వే పనులు చేయాల్సింది. అలాకాకుండా ప్రజలను ఇబ్బంది పెట్టేలా ఇలా అనాలోచిత పనులు చేయడం తగదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స్పందించిన తాడిగడప పురపాలిక కమిషనర్ హేన జీర్ త్వరగా ఈ వైపు పని పూర్తి చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామని తెలిపారు.

రామాపురంకాలనీకి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్న నివాసితులు

రోడ్డు ప్రారంభంలో తవ్వేశారిలా

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

❖ బాపులపాడు మండలం రేమల్లెలో ప్రధాన చెరువు గట్టు వెంబడి ఉన్న తాగునీటి పైపులైను పలుచోట్ల దెబ్బతిని నీరు వృథాగా పోతున్న విషయాన్ని కార్యదర్శి ఆంజనేయులుకు తెలియజేయగా స్పందించారు. మంగళవారం నాటికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించారు. -న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

❖ కానూరు సనత్‌నగర్‌లో గత కొన్ని రోజులుగా మురుగుకాల్వలలో పూడికతీత పనులు జరగక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ హేన జీర్ సిబ్బందిని పంపి పూడికతీత పనులు చేయించి సమస్య పరిష్కరించారు.

❖ తాడిగడప బాలాజీనగర్, విద్యానగర్‌లలో గతకొన్ని రోజులుగా చెత్తకుప్పలు తీయడంలేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ కిరణ్ కుమార్ సిబ్బందిని పంపి చెత్తతీయించి సమస్య పరిష్కరించారు. – న్యూస్‌టుడే, కానూరు, తాడిగడప

ఆపన్న హస్తం లేదా..? పదేళ్లుగా ప్రతిష్టంభన

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

బాపులపాడు గ్రామ పంచాయతీలో ఇంటి పన్నుల తగ్గింపు వ్యవహారంపై అధికారుల ద్వంద్వ వైఖరిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భారీ మొత్తంలో పన్నులు పెంచుతూ 2014-15 సంవత్సరంలో అప్పటి పాలకవర్గం తీసుకున్న నిర్ణయంపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవడం, తగ్గించాలంటూ అనేక విజ్ఞప్తులు వెల్లడం, ఎలాంటి స్పందనా లేకపోవడం తెలిసిందే. పన్నుల చెల్లింపు గత నియారం పడిపోవడం ఇబ్బందికరంగా తయారైన నేపథ్యంలో, తాజాగా పన్నుల వసూళ్ల కోసం అధికారులు బాహాటంగానే 'హెచ్చరించడం' వివాదాస్పదంగా మారింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికార పార్టీ నాయకుల ఆందోళనలతో తగిన నిర్ణయం తీసుకుంటామంటూ ఉన్నతాధికారులు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

బాపులపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం

పన్నుల గణాంకాలు ఇలా..:

మొత్తం అసెస్‌మెంట్లు	: 4,237
పన్ను డిమాండ్	: రూ.5,25,85,582
బకాయిలు	: రూ.4,51,49,356
అసాధారణంగా పన్ను పెరిగిన అసెస్‌మెంట్లు	: 976

ఆశగా ఎదురుచూపులు

పన్నుల భారం నుంచి ఉపశమనం కల్పించాలని డిమాండ్లతో గత, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో గ్రామ సభలు, ప్రజాభిప్రాయ సేకరణ, ప్రత్యేక కమిటీల ఏర్పాటు చేశారు. డీపీవోలు సైతం ప్రత్యేక పరిశీలన చేశారు. ఏడాది కిందటి నుంచి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయి. సామాజిక ఉద్యమకారుడు వేమూరి రాము పవిత్ర నుంచి పోరాటం సాగిస్తున్నారు. తగ్గింపుకు ప్రభుత్వస్థాయిలో ప్రయత్నిస్తున్నామంటూ ఎప్పటికప్పుడు అధికారులు హామీలిస్తుండటంతో ప్రజలు బకాయిలు చెల్లించకుండా ఆశగా ఎదురు చూస్తున్నారు.

ప్రజల ఆగ్రహావేశాలు

తాజాగా ఇంటి పన్ను బకాయిలు చెల్లించని వారికి కుళాయిల ద్వారా నీటి సరఫరా నిలిపివేస్తామని, వారి ఇంటి నుంచి చెత్త కూడా సేకరించబోమంటూ ఈవో బి.ఎస్.పూర్ణిశ్వర్ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు విడుదల చేశారు. పన్నుల తగ్గింపు విషయంపై 6 నెలల కిందట కమిటీ ఏర్పాటు చేసి, దాని నివేదిక, ఉన్నతాధికారుల నిర్ణయం ఏమిటనేది వెల్లడించకుండా ఇలా చేయడం తగదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

స్పష్టత ఏదీ:

పన్నులు తగ్గించడం సాధ్యం కాదంటే ఆ విషయాన్ని బహిరంగ ప్రకటన చేసి, కొంత గడువు విధించి బకాయిలు వసూలు చేసేందుకు కార్యాచరణ చేపట్టాల్సి ఉండగా, అదేమీ లేకుండా ఇలా బెదిరింపులకు దిగడం సరికాదన్న వాదన వ్యక్తమవుతుంది. దీనిపై ఈవోపీఆర్డీ కె.లక్ష్మయ్యను 'న్యూస్‌టుడే' సంప్రదించగా, పన్నుల వసూళ్ల పురోగతి లేకపోతే ఉన్నతాధికారులు మెమోలు జారీ చేస్తున్నారని, బాపులపాడులో భారీగా బకాయిలు ఉండడం వల్లే కొంత నిర్బంధంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు.

కరాటేతో ఆత్మరక్షణ

కానూరు: కరాటేతో ఆరోగ్యంతో పాటు ఆత్మరక్షణ కూడా సాధ్యమవుతుందని తెదేపా మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర అన్నారు. మంగళవారం కానూరు సెయింట్ తెరెసా స్కూల్లో జోష్ కరాటే అకాడమీ రాష్ట్రస్థాయిలో బెల్ట్ సామర్థ్య పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ జాయిస్, కరాటే మాస్టర్ పి.సత్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏలూరు ఓబీసీ మోర్చా ఇన్‌ఛార్జిగా రామకృష్ణ

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ రజక సేవాసంఘం అధ్యక్షుడు కొండపల్లి రామకృష్ణను ఏలూరు ఓబీసీ మోర్చా ఇన్‌ఛార్జిగా నియమించారు. తన నియామకానికి సహకరించిన ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోపి శ్రీనివాస్, బీసీ ఆర్థిక కమిటీ కార్పొరేషన్ సెల్ స్టేట్ కన్వీనర్ కేశినేని సుబ్బారాయుడు, పీవీఎన్ మాధవ్‌కు రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

'నాటుబాంబుల ప్రయోగంతో భయపడుతున్నాం'

సావరగూడెం(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం ఏపీఐఐసీకి కేటాయించిన భూమి చదును పేరిట నాటుబాంబులతో అక్రమ మైనింగ్ చేపడుతున్నారని.. సత్వరమే వాటిని నిలిపివేయాలని గన్నవరం మండలం సావరగూడెం గ్రామస్థులు మంగళవారం ఆందోళన చేపట్టారు. వెదురుపావులూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.717/2లో ఏపీఐఐసీకి ప్రభుత్వం ఐదెకరాల భూమిని కేటాయించింది. సదరు భూమిని చదును నిమిత్తం టెండర్ పిలిచింది. టెండర్ దక్కించుకున్న సంస్థ సావరగూడెంకి ఆనుకొని ఉన్న కొండ ప్రాంతంలో అక్రమంగా భారీస్థాయి నాటుబాంబులను ఏర్పాటు చేస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా బాంబుల కారణంగా గ్రామంలోని ఇళ్లు కదలడంతో పాటు ఇళ్లల్లోని సామగ్రి చెల్లాచెదురుగా పడిపోతున్నాయని.. పలుమార్లు విద్యుత్తు సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నామని వాపోయారు. అదేమని ప్రశ్నించిన గ్రామస్థులపై క్వారీ నిర్వాహకులు బౌన్సర్లతో దాడులకు దిగుతున్నారని చెప్పారు. సత్వరమే క్వారీని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ.. మైనింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది సమస్యను పరిష్కరిస్తామని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

తవ్వకాలు జరిగే కొండ వద్ద గ్రామస్థుల నిరసన

ఈ-సైకిళ్లతో ఆరోగ్యం

డ్వాక్రామహిళలకు ఈ-సైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళల రోజువారీ కార్యకలాపాలను సులువు చేసుకునేందుకు రాయితీపై ఈ-సైకిళ్లను అందజేస్తుందని పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ అన్నారు. మంగళవారం పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని 40 మంది డ్వాక్రా మహిళలకు ఈ-సైకిళ్లను అందించారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ సైకిళ్లను బ్యాటరీతోనూ, సాధారణ సైకిల్‌గానూ తొక్కుతూ ప్రయాణించవచ్చని, దీనివల్ల ఆరోగ్యంతో పాటు పర్యావరణహితంగానూ ఉంటుందన్నారు. ఈ వాహనం విలువ రూ.35 వేలుండగా రాయితీ పోనూ రూ.24 వేలకే అందజేస్తున్నట్లు వివరించారు. రూ.24 వేలు చెల్లించి ఇతరులు కూడా ఈ సైకిళ్లను పొందవచ్చన్నారు. డ్వాక్రామహిళలకు ఈఎమ్ఐ పద్ధతిలో అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సైకిల్ వినియోగం ద్వారా నెలకు నిర్వహణ వ్యయం రూ.2 వేలు ఆదా కావడంతోపాటు 25 కిమీ వేగంతో 40 కిమీ దూరం ప్రయాణించవచ్చన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు, మండలాల ఏపీఎమ్‌లు పాల్గొన్నారు.

కళాశాల బస్ ఢీ.. ఒకరికి తీవ్రగాయాలు

పెనమలూరు, న్యూస్‌టుడే: కళాశాల బస్సు ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్దూరు జ్ఞానేశ్వర్ మద్దూరు నివాసి. ఇతను ఆటోనగర్‌లో మెకానిక్‌గా పని చేస్తుంటాడు. అతను మంగళవారం రాత్రి మద్దూరు నుంచి నగరానికి కరకట్ట మీదుగా ద్విచక్రవాహనంపై బయల్దేరాడు. కాసర్నేనివారిపాలెం- చోడవరం మధ్యకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న నున్న ప్రాంతానికి చెందిన ఓ కళాశాల బస్సు అదుపుతప్పి ఇతడిని ఢీ కొట్టగా తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇంటిపై దాడి.. పలువురిపై కేసు

పెనమలూరు, న్యూస్‌టుడే: ఇంటిపై దాడి చేయడంతో పాటు అద్దెకు ఉంటున్న మహిళ, ఇంటి యజమానిపై దాడి చేసి కొట్టిన పలువురిపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హసీనా అనే మహిళ యనమలకుదురు ఇందిరానగర్-1 లోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటోంది. ఈనెల 9వ తేదీన షేక్ బాజీ, భార్య, కుమారుడు హసీనా నివసిస్తున్న ఇంటిపై దాడికి దిగారు. ఇంట్లోకి వెళ్లి భౌతిక దాడి చేయాలంటూ ఈమెను కొట్టడంతో అడ్డుకోవడానికి వచ్చిన ఇంటి యజమాని రియాజ్‌తో పాటు కుటుంబ సభ్యులను కొట్టారు. సంఘటనపై హసీనా మంగళవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా షేక్ బాజీ, కుమారుడు, భార్య, మరికొందరిపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భారీ వాహనాల నిషేధం

కంకిపాడు, న్యూస్‌టుడే: ఉప్పులూరు వంతెనపై భారీ వాహనాల రాకపోకలను నిషేధిస్తున్నట్లు కంకిపాడు పోలీసులు తెలిపారు. వంతెన పైభాగం కొంతమేర ధ్వంసమైన విషయాన్ని గ్రామ పంచాయతీ అధికారులు పోలీసులకు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం నుంచి ద్విచక్ర, ఆటోలు, కార్లు, ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆదమరిస్తే ప్రమాదమే

బాపులపాడు మేడేపూడి సుబ్బారావు వీధిలో రహదారి అంచున ఉన్న చిన్నపాటి బావి ప్రమాదకరంగా మారింది. గతంలో తాగునీటి పైపులైను వాల్వ్ కోసం సిమెంట్ వరలతో దీనిని నిర్మించారు. దీనిపై ఎలాంటి పైకప్పు లేకపోవడం, చుట్టూ పొదలు పెరిగిపోయాయి. నిశితంగా గమనిస్తే తప్ప కనిపించని పరిస్థితి.. ఈ నేపథ్యంలో ఎంతో రద్దీగా ఉండే ఈ మార్గంలో రాత్రి వేళ రాకపోకలు సాగించే ప్రయాణికులు ప్రమాదానికి గురయ్యే పరిస్థితి నెలకొంది. అధికార్లు సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్**

చీకటి తొలగించారు

జాతీయ రహదారిపై కాలి నడక వంతెనలపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎట్టకేలకు తొలగించారు. పైభాగం మూసుకుపోయి చీకటిగా మారడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని వార్త ఈనాడులో ఇటీవల వార్తలు ప్రచురితమయ్యాయి. దీనికి స్పందించిన ఎన్‌హెచ్ఏఐ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది తొలగించారు. దీంతో పైభాగం స్పష్టంగా కనపడుతోంది. వీధి దీపాలను అమర్చడం ద్వారా సమస్యను చాలావరకు పరిష్కరించవచ్చని గ్రామస్థులు సూచిస్తున్నారు.

- న్యూస్‌టుడే, కంకిపాడు

పండగొస్తోంది.. పరిశీలించండి

కాటూరు రోడ్డు నుంచి అయ్యప్ప స్వామి దేవాలయం వైపు వెళ్లే సర్వీస్ రోడ్డు పక్కన ఇసుక గుట్టలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ మాత్రం అదుపు తప్పినా జారిపడిపోయే ప్రమాదం ఉందని ద్విచక్రవాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీరమ్మతల్లి తిరునాళ్ల నేపథ్యంలో అత్యధిక సంఖ్యలో భక్తులు ఈ రహదారిపై రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, గండిగుంట(ఉయ్యూరు గ్రామీణం)

పనులు జరుగుతున్నాయ్..

గన్నవరం మండలం కేసరపల్లి నుంచి కంకిపాడు వెళ్లే మార్గంలోని ఏలూరు కాలువ పైవంతెనకు మరమ్మతులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో అటుగా వెళ్లే బస్సులు, లారీలు, గూడ్స్ భారీ వాహనాలకు అనుమతి నిరాకరించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ వంతెన మరమ్మతులు పూర్తయ్యే వరకు ఆయా వాహనాలకు ప్రవేశం లేదని అధికారులు, ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ విషయాన్ని పరిసర ప్రాంత వాహనదారులు గమనించి సహకరించాలని ఓ ప్రకటనలో కోరారు.

- న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం

తరలించలేక.. తగలబెడితే ఎలా..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తున్నా.. కొన్నిచోట్ల పరిస్థితిలో ఆశించిన మార్పు రావడంలేదు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో నెలకొన్న పరిస్థితి ఇందుకు నిదర్శనం. శ్రీనగర్ కాలనీ ప్రధాన రహదారి వెంబడి మూడు రోజులుగా చెత్త సేకరణ సక్రమంగా జరపకపోవడంతో వ్యర్థాలన్నీ పేరుకుపోయాయి. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో వీటిని తరలించకుండా నిప్పు పెట్టడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. జనావాసాల మధ్య కాలుష్యం వెదజల్లేలా ఇలా చెత్తను తగలబెట్టడం సమంజసం కాదంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

రక్తదానం.. ప్రాణదానం

ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, విజయవాడ ఆంధ్రా హాస్పిటల్స్ సహకారంతో రక్తదానంపై విద్యార్థులకు డా.అచ్యుతరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముప్పై మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ప్రిన్సిపల్ డా.జీవీకేఎస్‌వీ.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు. **- గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే**

అందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛత

గండిగుంట (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజలందరి భాగస్వామ్యంతోనే గ్రామాల్లో స్వచ్ఛత సాధ్యమవుతుందని ఉయ్యూరు ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం గండిగుంట శివారు ఆనందపురం వద్ద స్వచ్ఛ రథం ప్రాధాన్యతపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను రహదారులపై వేయకుండా మీ ఇంటికి ముందుకు వస్తున్న స్వచ్ఛ రథంలో వేసి, నిత్యావసర సరకులు తీసుకోవాలని కోరారు.

మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఛైర్మన్ ప్రవీణ్

భారీగా అన్నసమారాధన

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు వీరమ్మతల్లి తిరునాళ్లలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దఎత్తున అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. బుధవారంతో తిరునాళ్లు ముగియనుండడంతో మంగళవారం కూడా భక్తులు పెద్దసంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం తిరునాళ్లలో సందడి నెలకొంది. దుకాణాలు జనంతో కిక్కిరిసిపోయాయి. భారీగా పోలీసులు నిఘా ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించారు.

వీరమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే.. వీరమ్మతల్లిని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మంగళవారం రాత్రి కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అమ్మవారికి నూతన వస్త్రాలు, పసుపుకుంకుమల్ని సమర్పించి పూజాది కార్యక్రమంలో పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పట్టణానికి చెందిన పుట్టి రాంబాబు ఆధ్వర్యంలో 350 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ఈవో పి.తారకేశ్వరరావు, అర్చకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SYED ANEES aged 48 years, Resident of Q. No. A- 05, Door No. 6-194-3; K.C.P. Officers Colony, VUYYURU Town and Mandal, Krishna District, A.P. – 521 165 have my surname incorrectly spelled as SAYYAD ANEES in my SSC marksheet (Corrected) and Passport. The correct spelling of my name is SYED ANEES and should be considered so for all purposes.
Hereby declare that I have changed my name from SAYYAD ANEES (Old Name) as SYED ANEES (New Name) (Aadhar & PAN Cards) S/o JAKAVULLA

విధుల నిర్వహణపై విమర్శలు

సావరగూడెం (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: గన్నవరం మండలం సావరగూడెం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల నిర్వహణ తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలో మొత్తం 21 మంది విద్యార్థులు చదువుతున్నట్లు రికార్డుల్లో నమోదుకాగా నిత్యం పాఠశాలకు వచ్చేవారి సంఖ్య కేవలం 11 మాత్రమే. అయినప్పటికీ ఇద్దరు(పురుష, మహిళ) ఉపాధ్యాయులను కేటాయించారు. విద్యార్థులను కనీసం పట్టించుకోవడం లేదని.. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆవరణలో ఆడిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఉపాధ్యాయులు తమ ప్రవర్తన మార్చుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని ఓ మండలస్థాయి ఉన్నతాధికారిణి హెచ్చరించినా వారు పద్ధతి మార్చుకోవడం లేదన్నారు. జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి నిబంధనల మేరకు ఒక ఉపాధ్యాయుని మాత్రమే తమ గ్రామంలో ఉంచడంతో పాటు పిల్లలకు మెరుగైన విద్య అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై గుడివాడ డీవైఈవో కొండా రవికుమార్‌ను వివరణ కోరగా సమస్య తన దృష్టికి వచ్చిందని.. వెంటనే చర్యలు చేపడతామన్నారు.

పాఠశాల సమయంలో కొందరు బయట తిరుగుతుండగా.. మరికొందరు తరగతిలో ఇలా..

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

తవ్వుతున్నా చూడరు.. తిప్పలనీ చెప్పరు

ఎక్కడికక్కడ చెరువుల తవ్వకాలతో ఇబ్బందులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: కృష్ణాజిల్లా నలుమూలలకు సాగునీటిని అందించే బుడమేరును ఆనుకొని ఏటా కొత్త చెరువులు పుట్టుకొస్తున్నాయి. మత్స్యశాఖ తాత్కాలిక అనుమతులతో పంట పొలాలను చెరువులుగా మారుస్తున్నారు. ఉంగుటూరు మండలం లంకపల్లి పరిధిలో కొత్తగా తవ్వకాలు చేపడుతున్న చెరువులతో దిగువ పంట పొలాలకు శాపంగా మారుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో పొలాల్లోని వరద దిగువకు వెళ్లే మార్గం లేక నీరు నెలల తరబడి నిలిచి పంటలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మరుసటి ఏడాది తాము కూడా చెరువులకు పొలాలను ఇవ్వాల్సిన దుస్థితి నెలకొందని వాపోతున్నారు.

లంకపల్లి వద్ద బుడమేరు నుంచి మోటర్ల సాయంతో నీరు తోడేస్తూ..

దాళ్వా సాగుదారుల గగ్గోలు .. చెరువులకు అనుమతులు ఇవ్వొద్దని పలువురు రైతులు కోరుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. మరోవైపు బుడమేరు ద్వారా దిగువకు వచ్చే నీటిని లంకపల్లి వద్ద చెరువుల నిర్వాహకులే తోడుకుంటున్నారు. దీంతో దిగువకు వచ్చే అరకొర నీరు కూడా రావడం లేదని దాళ్వాసాగుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అనధికార చెరువులకు అడ్డుకట్ట వేయాలని.. బుడమేరు ఆయకట్టు చివరి భూములకు సైతం నీరందేలా చెరువుల మోటార్లను తొలగించడంతో పాటు కాలువలోని గుర్రపుడెక్కను తొలగించాలని అన్నదాతలు కోరుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులను సంప్రదించగా.. చెరువుల తవ్వకంపై తమకు ఎటువంటి సమాచారంలేదని చెప్పడం గమనార్హం

కొత్తగా ఎనిమిది ఎకరాలను చెరువులు చేస్తున్నారిలా..

శ్రద్ధాంజలి

జననం 19-10-1961

మరణం 01-02-2026

కీ॥శే॥ రావి రామకృష్ణపరమహంస గారు

హనుమాన్‌జంక్షన్

మా ప్రియతమ మిత్రుడు, సహాధ్యాయి, సెంట్రల్ వాటర్ కమిషన్ నందు విశేష అనుభవముతో ఎన్నో జలవిద్యుత్ మరియు నీటిపారుదల ప్రాజెక్టుల రూపకల్పనలో పాలుపంచుకున్న సివిల్ ఇంజినీరు, విజయవాడ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘపు స్ఫూర్తిప్రధాత, వితరణశీలి

శ్రీ రావి రామకృష్ణ పరమహంస గారి అకాల మరణానికి చింతిస్తూ... మా ప్రగాఢ సంతాపము తెలియజేస్తూ.. వారి కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే శక్తి ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

విజయవాడ పాలిటెక్నిక్ 1977-1980 పూర్వ విద్యార్థులు

(c) eenadu

గుడివాడ
• గుడివాడ • పామర్రు • అవనిగడ్డ

జీయర్‌స్వామి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

మోపిదేవి, న్యూస్‌టుడే: శ్రీశ్రీశ్రీ త్రిదండి జీయర్‌స్వామి బుధవారం మోపిదేవి పర్యటన సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏర్పాట్లను తహసీల్దార్ హరనాథ్, వ్యక్తిగత కార్యదర్శి భవానీప్రసాద్, కోనేరు కరుణాకర్ తదితరులు పరిశీలించారు. మోపిదేవి జడ్పీ పాఠశాల ఆవరణలో దిగి భక్తులు, రైతులతో కలిసి పాదయాత్ర ప్రారంభిస్తారు. 8గ్రామాల మీదుగా అయోధ్య చేరుకుంటారు. మార్గమధ్యలో భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణ చేస్తారు. దేవాలయాల సందర్శనతో పాటు కరుణాకర్ సాగుచేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి, రైతులతో ముఖాముఖి, అనంతరం సభ జరుగుతుంది.

మోపిదేవి జడ్పీ పాఠశాల ఆవరణలో ఏర్పాట్ల పరిశీలనలో యంత్రాంగం

12వ పీఆర్సీ కమిషన్ ఛైర్మన్‌ను నియమించాలి

పామర్రు, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనర్లకు 12వ పీఆర్సీ కమిషన్ ఛైర్మన్‌ని నియమించాలని యూటీఎఫ్ నాయకులు ఎమ్మెల్యే కుమార్‌రాజాకు మంగళవారం వినతి పత్రం అందించారు. కరవుభత్యం బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అనంతరం ప్రభుత్వ బడి లోనే విద్యార్థులను చేర్పిద్దాం అనే గోడపత్రికను విడుదల చేశారు. జిల్లా కార్యదర్శి లంక నరేంద్ర, పీవీ రమణ, కౌన్సిల్ సభ్యులు కుమారి, విజయశ్రీ, రవీంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి అంకరవి, కార్యదర్శులు ఏవీ రమేష్, ఎస్‌కేవీ రమేష్, కోటేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: ? గుడివాడ పట్టణం దిట్టకవి శ్రీరాములు రోడ్డులో చెట్టు కొమ్మలు విరిగిపోయి కిందకు వేలాడుతూ ఉండడంతో రాత్రి సమయంలో వాహనదారులకు తగులుతున్నాయి. - కిరణ్ స్థానికుడు
✔ చెట్టుకొమ్మలను తొలగిస్తాం. - విద్యుత్ ఏఈ బాలాజీ

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: ❖ గుడివాడ పట్టణం కోతిబొమ్మ సెంటర్ నుంచి గుడ్‌మెన్‌పేట వెళ్లే ప్రధాన కాలువ, సత్యనారాయణ పురం నవత ట్రాన్స్‌పోర్టు రహదారి వెంబడి కాలువలో మురుగు వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తుందని మేమున్నాం మీకుతోడుగా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన మున్సిపల్ శానిటరీ సిబ్బంది వ్యర్థాలను తొలగించి సమస్యను పరిష్కరించారు.

మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల పరిష్కారంపై గుడివాడ మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్ ప్రత్యేక దృష్టి సారించారు. మున్సిపాల్టీ పరిధిలోని 25వ వార్డులో పర్యటించారు. పెదఎరుకపాడు శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఎంఎస్ గ్రిల్ ఏర్పాటు చేయడం తదితర సమస్యలను కల్పించాలని స్థానికులు కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ శ్మశానవాటిక అభివృద్ధికి సంబంధించి వ్యయ అంచనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. దారపురెడ్డి మహేశ్వరరావు, దారపురెడ్డి శేషు, మాచర్ల రామకృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కమిషనర్‌కు సమస్యలను వివరిస్తున్న వార్డు ప్రజలు

భగవద్గీత శ్లోకాల పోటీలు నేడు

పామర్రు(గ్రామీణం): మండలంలోని అడ్డాడలో మంచసాల, ఎన్టీఆర్ కాపీరం ఆధ్వర్యంలో చిన్నారులకు బుధవారం భగవద్గీత శ్లోకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు కాటూరు వెంకటమురళీకృష్ణ తెలిపారు. స్థానిక శ్రీ అరవింద విజ్ఞాన విహార ఆంగ్లమాధ్యమ పాఠశాల వేదికగా ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు నిర్వహిస్తున్నామన్నారు.

పదిహేను పంచాయతీల్లో నూరు శాతం పన్నుల వసూళ్లు

పామర్రు(గ్రామీణం): పామర్రు నియోజకవర్గంలో ఇంటి పన్నుల వసూళ్లలో మంగళవారం నాటికి పదిహేను పంచాయతీలు నూరుశాతం పన్నులు వసూళ్లు చేశాయి. నియోజకవర్గ పరిధి ఐదు మండలాల్లో 106 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో పామర్రు మండలంలో నెమ్మలూరు, కొరిమెర్ల, పెరిశేపల్లి, ప్రాజెక్టు, జమీదగ్గుమిల్లి పంచాయతీలు నూరుశాతం పన్నులు వసూళ్లు చేశాయి. మొవ్వలో కొండవరం, పాలంకిపాడు గ్రామ పంచాయతీలు, పమిడిముక్కలలో గోపువానిపాలెం, మామిళ్లపల్లి, ముళ్లపూడి, వేల్పూరు పంచాయతీలు వంద శాతం వసూలు చేశాయి.

సమాజ సేవలో మేము సైతం...

వివేకానందుని స్ఫూర్తితో ముందుకు సాగుతున్న విద్యార్థులు

చల్లపల్లి, న్యూస్‌టుడే

చల్లపల్లిలోని శ్రీవివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు సమాజ సేవలో ప్రత్యేకతను చాటుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కళాశాల ఏర్పాటైన నాటి నుంచి స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకుని కేవలం విద్యాభ్యాసానికే పరిమితం కాకుండా మానవసేవే మాధవసేవ అన్న భావనతో ముందుకు సాగుతున్నారు. అవసర సమయంలో ప్రాణాలను కాపాడే మహత్తరమైన రక్తదానాన్ని తమ బాధ్యతగా భావిస్తూ నిరంతరం రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

చల్లపల్లిలో రక్తదాన శిబిరంలో విద్యార్థులు

★ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం అవసరమైనప్పుడు ఈ కళాశాల విద్యార్థులు ముందుగా స్పందిస్తూ రక్తాన్ని అందిస్తున్నారు. విజయవాడ, మచిలీపట్నం పట్టణాల్లోని ప్రభుత్వాసుపత్రులకు వెళ్లి రక్తదానం చేసి పలువురి ప్రాణాలు కాపాడటం విశేషం.

★ కళాశాల విద్యార్థుల సేవా భావం చూసి చుట్టుపక్కల ప్రాంతాల యువత సైతం ప్రేరణ పొందుతున్నారు. రెడ్‌క్రాస్, లయన్స్ క్లబ్ వంటి సేవా సంస్థలు కూడా కళాశాల విద్యార్థులతో కలసి కార్యక్రమాలు చేపడుతున్నాయి.

★ కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు, ఎస్.ఆర్.వై.ఎస్.పి.కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ తగిరిశ సాంబశివరావు విద్యార్థులను ప్రోత్సహిస్తూ సేవా కార్యక్రమాలకు పూర్తి మద్దతు అందిస్తున్నారు. బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కూకళ్ల లక్ష్మణబాబు, కనపర్తి నాగసాయికృష్ణ, నలకుర్తి విజయ్‌కుమార్, షేక్ ఫరీద్.. ఇలా ప్రతి తరగతి నుంచి 10మందికిపైగా రక్తదానం ఇవ్వడానికి ముందుకు వస్తుంటారని అధ్యాపకులు వివరిస్తున్నారు.

తరచూ రక్తదానం చేసే విద్యార్థులు లక్ష్మణబాబు, నాగసాయికృష్ణ, విజయ్‌కుమార్, షేక్ ఫరీద్

వృద్ధుల సమస్యపై కదిలిన యంత్రాంగం

డోకిపర్రు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని డోకిపర్రుకు చెందిన 84 ఏళ్ల చౌటపల్లి డేవిడ్‌రాజు దంపతులు.. 55 ఏళ్లుగా ఉంటున్న తమ సొంత స్థలం నుంచి రాకపోకలకు వీలులేకుండా కొందరు గోడలు, పరదాలు కట్టేశారని, దీంతో వృద్ధాప్యంలో రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నామని కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి ఆదేశాలు రావడంతో మంగళవారం ఎంపీడీవో ఇమ్రాన్ సంబంధిత శాఖాధికారులతో ఘటనాస్థలాన్ని పరిశీలించి బాధితులతో మాట్లాడి సమస్యను పరిష్కరించి మార్గాన్ని చూపారు. ప్రభుత్వం వృద్ధుల సమస్యలపై తక్షణం స్పందించేలా ఆదేశాలిచ్చిందన్నారు.

విద్యార్థులకు అవగాహన

నందివాడ, గుడ్లవల్లేరు - న్యూస్‌టుడే: గుడ్లవల్లేరు ఉన్నత పాఠశాలలో, నందివాడ మండలంలోని లక్ష్మీనరసింహపురంలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్.ఐలు సత్యనారాయణ, పి.సుబ్రహ్మణ్యం పాల్గొని రోడ్డు భద్రత, బాలికల భద్రత, పోక్సో చట్టం తదితరాలపై వివరించారు. ఆపద ఎదురైతే 112, 1930 నెంబర్లను ఉపయోగించుకోవాలని సూచించారు.

వేగవంతంగా రహదారి నిర్మాణ పనులు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మోదుమూడి ప్రధాన రహదారి నిర్మాణ పనులు వేగవంతగా జరుగుతున్నాయి. మంగళవారం రహదారిని జేసీబీ సాయంతో తవ్వకం పనులు చేపట్టారు. దశాబ్దాలుగా రహదారి ఎటువంటి మరమ్మతులకు నోచుకోలేదు. వైకాపా ప్రభుత్వ హయాంలో కనీస మరమ్మతులు చేయలేదు. దీంతో రహదారిపై నడకే నరకప్రాయంగా మారింది. ఎమ్మెల్యే మండలిబుద్ధప్రసాద్ రహదారి అభివృద్ధికి పల్లె పండగ -2 కింద ఉపాధి హామీ పథకం నిధులు రూ.90లక్షలు మంజూరు చేయించారు. గత నెల 14న ఉపసభాపతి రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం ద్వారా ఆయన ప్రారంభించారు. మోదుమూడి వంతెన నుంచి ఎస్సీకాలనీ మూలవగ్గలపాలెం వరకు 2 కిలోమీటర్ల పొడవునా రహదారిని నిర్మాణం చేస్తున్నారు.

విద్యుత్తు చౌర్యం సామాజిక నేరం

మొవ్వ(కూచిపూడి),న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యం సామాజిక నేరమని.. ఇందుకు పాల్పడేవారు శిక్షార్హులవుతారని విద్యుత్తు విజిలెన్స్ ఈఈ సీహెచ్.వాసు తెలిపారు. మొవ్వ మండలంలో మంగళవారం మచిలీపట్నం ఈఈ గోపిందరావు సమక్షంలో విద్యుత్తు శాఖ సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించారు. పామర్రు సబ్‌డివిజన్ సిబ్బంది 36 బృందాలుగా ఏర్పడి 2922 సర్వీసులను తనిఖీ చేశారు. పరిమితికి మించి లోడ్ వినియోగిస్తున్న 140 సర్వీసులకు రూ. 3.48 లక్షలు అపరాధ రుసుము విధించారు.

సమావేశంలో మాట్లాడుతున్న వాసు

నూరు శాతం ఫలితాల సాధనకు కృషి

నాగాయలంక, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఫలితాలను సాధించేందుకు విద్యా శాఖ వంద రోజుల ప్రణాళికను ప్రారంభించి 40 రోజులు పూర్తయింది. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం అదనంగా రెండు గంటల పాటు బోధిస్తున్నారు. ప్రతి రోజు సాయంత్రం ఫలహారం అందిస్తున్నారు. మండలంలో ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. నాగాయలంకలో 114, భావదేవరపల్లిలో 42, తలగడదీవిలో 78, ఏటిమొగలో 12, ఎదురుమొండిలో 14 మంది వెరసి 260 మందిని సమాయత్తం చేస్తున్నారు. చేతి రాతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

రేషన్ షాపు డీలర్ సస్పెన్షన్

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వలోని రెండో నెంబరు రేషన్‌షాపు డీలరు శ్రీనివాసరావును సస్పెండ్ చేశారు.. ఒకటో నెంబరు రేషన్‌షాపు డీలరు కట్టా సుజాతను నియమిస్తూ ఆదేశాలు జారీ అయినట్లు మంగళవారం డిప్యూటీ తహసీల్దారు కొడాలి శ్రీనివాసరావు తెలిపారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ జరిపారు. 279 కిలోల బియ్యం లెక్క తేలకపోవడంతో డీలరును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఆర్డీవో నివేదిక పంపారు.

ఇన్‌ఛార్జికి సరకు స్వాధీనం చేయిస్తున్న అధికారి

ప్లాస్టిక్ వ్యర్థాలతో అలంకరణ వస్తువుల తయారీ

రేమాలవారిపాలెం(నాగాయలంక), న్యూస్‌టుడే: ప్లాస్టిక్ రహిత గ్రామాలే బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తాయని ఎంపీడీఓ కె.ఎం.చంద్రశేఖర్ అన్నారు. రేమాలవారిపాలెంలో ప్లాస్టిక్ వ్యర్థాలతో విద్యార్థులు తయారు చేసిన వస్తు ప్రదర్శనను సందర్శించి బహుమతులు అందించారు. పంచాయతీ కార్యదర్శి మండలి జాహ్నవి మాట్లాడుతూ గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సర్పంచి చోడిశెట్టి బుజ్జమ్మ, ప్రధానోపాధ్యాయులు బచ్చు రామచంద్రం, చోడిశెట్టి మాణిక్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

వస్తువులను తిలకిస్తున్న ఎంపీడీఓ కె.ఎం.చంద్రశేఖర్

స్వచ్ఛరథం నిర్వహణ కోసం ఇంటర్వ్యూలు

పెదపారుపూడి: గ్రామాల్లో పొడి చెత్త సేకరణ కోసం ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛరథం నిర్వహణ కోసం ఎండీయూల ఇంటర్వ్యూలను మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని 9 సచివాలయ పరిధిలో ఉన్న ఎండీయూలు (మొబైల్ డిస్పోజింగ్ యూనిట్) హాజరయ్యారు. ఇంటర్వ్యూలో ఎంపికైన వారు గ్రామాలలో ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా పొడి చెత్తను సేకరించి గ్రామస్థులకు నిత్యావసర వస్తువులు ఇవ్వడం జరుగుతుందన్నారు. డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

ఎండీయూలను ఇంటర్వ్యూ చేస్తున్న ఎంపీడీవో విమాదేవి

13 నుంచి జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

కౌతవరం(గుడ్లవల్లేరు): మండలంలోని కౌతవరం జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ఈ నెల 13,14,15 తేదీల్లో జాతీయ స్థాయి పురుషుల బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించనున్నట్లు పోటీల నిర్వాహకులు ఎ.శివశంకర్ వెల్లడించారు. కోశాధికారి వెంకటసుబ్బారావు, పింగళి బాలసుందరావు మెమోరియల్‌గా నిర్వహించనున్నట్లు ఈ పోటీలకు 8 రాష్ట్రాల నుంచి 17 పురుష జట్లు పాల్గొనున్నాయని, పోటీలను ఏపీ బి.సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని వెల్లడించారు.

పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవం నేడు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక ఏఏఎన్ఎం, వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల 45వ వార్షికోత్సవాన్ని బుధవారం రాత్రి నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ నిమ్మగడ్డ రాజశేఖర్ వెల్లడించారు. నాట్స్ మాజీ ఛైర్మన్, యూఎస్ఏకి చెందిన జేసీజీ అధ్యక్షులు గుత్తికొండ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

ప్రార్థనా మందిరం లీజు వివాదం.. ఇరువర్గాల ఫిర్యాదు

గుడివాడ, న్యూస్‌టుడే: లీజు వివాదంలో స్థల యజమాని గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని ప్రార్థనా మందిరాన్ని కూల్చేందుకు యత్నించారని సభ్యులు మంగళవారం ఆందోళనకు దిగారు. పి.ప్రదీప్ కుమార్ 2016 నుంచి స్థలాన్ని లీజుకు తీసుకుని మందిరం నిర్మించి ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో లీజు గడువు ముగిసిందని, ఖాళీ చేయాలని స్థల యజమాని కోరుతుండగా మరికొంత గడువును నిర్వాహకులు అడిగినట్లు తెలిసింది. ఈనేపథ్యంలో ఇటీవల విద్యుత్తు సరఫరాను స్థల యజమాని తన పలుకుబడితో తొలగింప చేశారని ఆరోపిస్తున్నారు. సోమవారం రాత్రి కొందరు అధికార పార్టీ నేతల అండతో మందిరాన్ని కూలదోసేందుకు యత్నించగా అడ్డుకున్న వారిపై దౌర్జన్యానికి దిగి, విలువైన వస్తువుల్ని అపహరించుకు పోయారని ప్రదీప్ ఆరోపిస్తున్నారు. ఈవిషయంపై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. లీజు పూర్తయినా ఖాళీ చేయడం లేదని, లీజు అగ్రిమెంట్ కూడా రద్దు చేసుకున్నట్లు స్థల యజమాని లోయ సత్యనారాయణ ప్రసాద్ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక నేరెళ్లపాలెంలోని సబ్ స్టేషన్ పరిధిలో తుంగలవారిపాలెం వెళ్లే ఫీడర్‌పై వాలిన చెట్ల కొమ్మలను తొలగించేందుకు బుధవారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఏడీఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. మండలంలోని గృహావసరాలకు, వ్యవసాయ సర్వీసులకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. ఎడ్లంక గ్రామానికి విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

మరో ఇద్దరికి చూపునిస్తూ...

నాగాయలంక: స్థానిక 13వ వార్డుకు చెందిన తలశిల బుల్లియ్య (65) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కళ్లు మరో ఇద్దరికి చూపునిస్తాయని మృతుని భార్య పద్మావతి కుమారుడు కిషోర్, కుమార్తె వెంకటలక్ష్మి ముందుకు వచ్చి సుదర్శి మానవత సేవ సంస్థ నిర్వాహకులు తలశిల రఘుశేఖర్, కనగంటి నారాయణల ఆధ్వర్యంలో విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేశారు.

బుల్లియ్య (పాత చిత్రం)

దొరికాడు.. మళ్లీ అదృశ్యమయ్యాడు!

గుడివాడ, న్యూస్‌టుడే: అదృశ్యం అయిన వ్యక్తి దొరికిన రోజునే మళ్లీ కనిపించకుండా పోయిన సంఘటనపై గుడివాడ వన్ టౌన్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామంలోని బడ్డీ కొట్టు వ్యాపారి తొండేపు చంద్రశేఖర్ జనవరి 22వ తేదీన ఇంటి నుంచి అదృశ్యం అయ్యాడు. దీంతో భార్య దుర్గాభవాని పెదపారుపూడి పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి నెల్లూరులో చంద్రశేఖర్‌ను గుర్తించి జనవరి 30న భార్యకు అప్పగించారు. అయితే ఆమె ఆదే రోజున గుడివాడకు చంద్రశేఖర్‌తో వచ్చి బంటుమిల్లి రోడ్డులో మెడికల్‌షాపు వద్ద మందులు కొనుగోలు చేస్తుండగా మళ్లీ అదృశ్యం అయ్యాడు. ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

స్వయం ఉపాధికి అందివచ్చిన సాయం

కూచిపూడి, న్యూస్‌టుడే

కుటుంబ పోషణకు స్వయం సహాయక సంఘం ద్వారా ఏర్పాటు చేసుకున్న విస్తరాకుల తయారీతో ఆ మహిళ ఆర్థికంగా ఉపాధి పొందుతోంది. దీంతోపాటు ఫ్లోర్‌మిల్ కూడా నిర్వహిస్తూ ఆత్మనిర్భరతకు, సాధికారతకు ప్రతీకగా నిలుస్తోంది. ఆమే.. మొవ్వ మండలం అవురుపూడికి చెందిన తొర్లపాటి నాగలక్ష్మి. చైతన్య స్వయం సహాయక సంఘం అందించిన శ్రీనిధితోపాటు రెండు సంవత్సరాల కిందట ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద డ్వాక్రా మహిళలకు అందించిన రూ.5లక్షల రుణాన్ని సద్వినియోగం చేసుకుంది. ఫ్లోర్‌మిల్, ప్లేట్ల తయారీ కేంద్రం ఉత్పత్తుల్ని పరిసర ప్రాంతాలలో కేటరింగ్ చేస్తున్న వారికి, దుకాణాలకు విక్రయిస్తోంది. స్వయం సహాయక సంఘం అందించిన సాయంతో నెలకు ఖర్చులు పోను రూ.20వేల వరకూ ఆదాయం పొందుతుందామె.

విస్తరాకుల తయారీని పరిశీలిస్తున్న వెలుగు ఏపీఎం శ్రీనివాస్, సీసీ జ్యోతి

ఎవరిమీద ఆధారపడకుండా తన కాళ్లమీద తాను నిలబడి స్వయం సహాయక సంఘం ద్వారా అందుకున్న రుణాన్ని ఆదాయంగా మలచుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని చెబుతుంది. స్వయం కృషితో కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకున్న నాగలక్ష్మిని వెలుగు ఏపీఎం శ్రీనివాసరావుతోపాటు పలువురు అధికారులు అభినందిస్తున్నారు.

రహదారుల నిర్మాణానికి కృషి

గుడివాడ(సత్యనారాయణపురం): గుడివాడ పట్టణం బేతవోలు శివారు నిమ్మతోటలో సరైన రహదారులు లేవని, వర్షాకాలంలో నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్‌కు స్థానిక మహిళలు మంగళవారం తెలిపారు. స్పందించిన ఆయన తాత్కాలికంగా రహదారికి మరమ్మతులు చేపట్టారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దృష్టికి తీసుకువెళ్లి రహదారుల నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు.

రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ

నాగాయలంక, న్యూస్‌టుడే: మండలంలోని సొర్లగొంది గ్రామస్థులు ఇటీవల అంతర్వేది వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం వారు తమ నివాసాల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు మంగళవారం బాధితుల నివాసాలకు వెళ్లి వారిని పరామర్శించారు. నాగాయలంక మండల తెదేపా అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, నాయకులు ఉప్పల ప్రసాద్, తాడేపల్లి పాపారావు పాల్గొన్నారు.

అలరించిన 'సిరికాకొలను చిన్నది' నృత్య నాటిక

ఘంటసాల, న్యూస్‌టుడే: శ్రీకాకుళంలో శ్రీకాకుళేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీకృష్ణదేవరాయలు మహోత్సవాల సందర్భంగా మంగళవారం రాత్రి డాక్టర్ స్మితా మాధవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన కళా బృందంచే నిర్వహించిన దివంగత కవి వేటూరి సుందరరామమూర్తి రచించిన 'సిరికాలకొలను చిన్నది' నృత్య నాటిక పలువురిని అలరించింది. ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో 150 మందికి పైగా పాల్గొన్నారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అందజేశారు. కూటమి నాయకులు మండలి రాజా, ముప్పనేని రవిప్రసాద్, సీతారామరాజు పర్యవేక్షించారు.

నృత్య నాటికలో డాక్టర్ స్మితా మాధవ్ బృందం

రైతుల ఖాతాల్లో నగదు పడలేదు

అవనిగడ్డ గ్రామీణం: అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు అందించే నగదు రెండో విడత వారి ఖాతాలకు జమ కాలేదని మంగళవారం జరిగిన అవనిగడ్డ మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఏవో శుభహారికను ఎంపీటీసీ సభ్యుడు బొప్పన భాను నిలదీసారు. ఉన్నతాధికారులకు జాబితాను సక్రమంగానే పంపామని రైతుల బ్యాంకు ఖాతాలకు ఎందుకు జమ కాలేదో అర్థం కావడంలేదని ఏవో శుభహారిక ఇచ్చిన సమాధానంతో అందరూ నివ్వెరపోయారు. అవనిగడ్డ మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ తుంగల సుమతి అధ్యక్షతన కాలక్షేపానికి జరినట్లుగా ఉంది. మధ్యాహ్నం గం.2లకు కాకుండా సాయంత్రం గం. 3.45లకు ప్రారంభమైంది. తహసీల్దారు అవనిగడ్డ శ్రీనివాసరావు, ఎంపీడీవో మరియాదేవి, పర్యవేక్షకురాలు వనజ, జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ, ఉప ఎంపీపీలు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, దిడ్లకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏవో శుభహారికతో వాగ్వాదానికి దిగిన ఎంపీటీసీ సభ్యుడు బొప్పన భాను

నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని పాడి రైతులు మరింత ముందుకు సాగాలని ఎమ్మెల్యే కుమార్‌రాజా అన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో స్థానిక పశువైద్యశాల ప్రాంగణంలో మొవ్వ సహాయ సంచాలకుడు డా. కోసూరు రవీంద్రరావు.. లేగదూడల ప్రదర్శన, అందాల పోటీలు మంగళవారం నిర్వహించారు. జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి ఎన్.సి.హెచ్.నరసింహులు, మచిలీపట్నం ఉపసంచాలకుడు డాక్టర్ ఎస్.నాగబూషణబాబు, మొవ్వ మండల పశువైద్యాధికారి డాక్టర్ డి.హరీష్ తదితరులు పాల్గొన్నారు.

లేగదూడల ప్రదర్శనలో ఎమ్మెల్యే కుమార్‌రాజా, అధికారులు

విద్యతోపాటు చట్టాలపై అవగాహన అవసరం

చల్లపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థినిలు విద్యతోపాటు వారి కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై మరింత అవగాహన కలిగి ఉండాలని చల్లపల్లి ఎస్.ఐ.డి.దుర్గాంజనేయులు చెప్పారు. మంగళవారం చల్లపల్లి నారాయణరావునగర్‌లోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినిలకు పోక్సోచట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆపద సందర్భాలు తలెత్తినప్పుడు వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్లు 100, 112లకు డయల్ చేయాలని సూచించారు. మహిళా సంరక్షణ పీసీ నాంచారమ్మ, అధ్యాపకులు, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్.ఐ. దుర్గాంజనేయులు

మత్తుకు బానిస కావద్దు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని ఎస్సై శ్రీధర్‌బాబు అన్నారు. పెదపారుపూడిలోని బాలుర వసతి గృహంలో విద్యార్థులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. పోక్సో చట్టం, సైబర్ నేరాలు, శక్తి యాప్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆపద సమయంలో శక్తి యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఎస్సైలు పి.ప్రకాశరావు, ఎ.దుర్గారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై శ్రీధర్‌బాబు

గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

పామర్రు, న్యూస్‌టుడే: మొవ్వ మండలంలో గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని మాజీ శాసన సభ్యుడు కైలే అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక వైకాపా కార్యాలయంలో నిడుమోలు గ్రామ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. గ్రామంలో ప్రస్తుత పార్టీ పరిస్థితులపై ఆరాతీశారు. పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేర గ్రామ పార్టీ కమిటీ, అనుబంధ విభాగాల కమిటీలు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.

12న పెయ్యిదూడల అందాల పోటీలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో ఈ నెల 12వ తేదీన పశువైద్యశాల పరిధిలో పెయ్యిదూడల(3 నెలల నుంచి ఒక సంవత్సరంలోపు) అందాల పోటీలు జరుగుతాయని చల్లపల్లి మండల పశువైద్యాధికారి, పురిటిగడ్డ, వక్కలగడ్డ పశువైద్యులు డాక్టర్ నందకిషోర్ తెలిపారు. లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని గ్రామాల రైతులు ఈ కార్యక్రమాన్ని వినియోగించాలని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే ప్రతిరైతుకూ బహుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు.

ఎజెండా లేకుండా సర్వసభ్య సమావేశాలా..

పమిడిముక్కల, న్యూస్‌టుడే: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలు ఎజెండా లేకుండా నిర్వహిస్తున్నారని.. సమావేశంలో ఏ విషయంపై చర్చించాలో తెలియని స్థితిలో ఉన్నామని సభ్యులు విమర్శించారు. మంగళవారం ఎంపీపీ కాసాని వేద సుప్రజ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్యసమావేశంలో గత కొంతకాలంగా మండలంలో ఎక్కడ ఏ పనులు చేయబోతున్నారు, జరుగుతున్న నిర్మాణాలు, ఆదాయ వ్యయాల వివరాలు సభ్యులుకు తెలియడం లేదనే అభిప్రాయం వెలిబుచ్చారు. రబీలో ఈక్రాప్ నమోదు, డ్వాక్రా సభ్యులకు సున్నావడ్డీ రుణాలు, మంజూరైన రోడ్ల గురించి పంచాయతీరాజ్ ఏఈ శరాబందిరాజు వివరించారు. జడ్పీటీసీ వెంకటరమణ, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, మీర్జా దియానత్ అలీ, ఎంపీడీవో వి.సీతారామరాజు, అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, ఎంపీడీవో జడ్పీటీసీ తదితరులు

మినుము పంటకు మూషికాల బెడద

మోపిదేవి, న్యూస్‌టుడే: మినుము పంటకు మూషికాల బెడద పట్టుకుంది. రైతుల్ని అవి కలవరపెడుతున్నాయి. మొక్కలను కొరికేసి నష్టం కల్గిస్తున్నాయి. వరిలో కూడా నష్టం కలిగించి, రెండో పంటపై దాడి చేస్తుండటంతో వాటిని పట్టేందుకు బుట్టలు పెడుతున్నారు. బుట్టలో పడితే ఒక మూషికానికి రూ.20 చెల్లించాలి. పూత, పిందె దశలో ఉన్న మినుముకు ఓ వైపు పురుగు ఆశిస్తుండగా, రెండో వైపు మూషికాల బెడదతో రైతులు సతమతమవుతున్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, దేవదాయ - ధర్మదాయ శాఖ
శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానము
వేమవరం గ్రామము, గుడ్లవల్లేరు మండలము, కృష్ణా జిల్లా.

ఆర్.సి. సంఖ్య : 72/2025 సీల్డు టెండర్లు/బహిరంగ వేలం ప్రకటన తేది: 10-02-2026

వ.నెం	ఐటమ్ వివరములు	సీల్డు టెండర్లు/ బహిరంగ వేలము	ధరావతు రూ.	కాల పరిమితి
1	శ్రీ అమ్మవారి దేవస్థానమునకు చెందిన 8 షాపులు లీజు (ఒక్కొక్క షాపు సైజు పొడవు, వెడల్పు 12x12)	బహిరంగ వేలము	25,000-00 (షాపు 1కి)	ది. 01-03-2026 నుండి ది. 28-02-2029 వరకు (3 Years)

1) A) సీల్డ్ టెండరు కొరకు టెండరు షెడ్యూలు జారీ చేయు తేది: 23-02-2026 నుండి ది.25-02-2026 సా.గం. 5-00ల వరకు. B) సీల్డ్ టెండర్లు దాఖలు చేయు తేది: 26-02-2026 ఉదయం 11.00 గంటల వరకు. C) బహిరంగ వేలం పాట తేది : 26-02-2026 గురువారం ఉదయం గం॥ 11-00లకు జరుగును. 2) మరిన్ని వివరములకు దేవస్థానం కార్యాలయము పనివేళలలో సంప్రదించగలరు.

శ్రీ అమ్మవారి సేవలో

ఈడే వెంకట విష్ణుమోహన్‌రావు
ఛైర్మన్ 91004 49599 మరియు
ధర్మకర్తల మండలి సభ్యులు

ఆకుల కొండలరావు
కార్యనిర్వహణాధికారి
99084 50979

దురైకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే పూండి కలైవానన్

తండ్రి నిజాయతీ.. కుమారుణ్ని కాపాడింది!

చెన్నై(ఆర్కేనగర్), న్యూస్‌టుడే: కుమారుడి శస్త్ర చికిత్సకు డబ్బులు పెద్ద మొత్తంలో అవసరమున్నా రోడ్డుపై దొరికిన బంగారు ఆభరణాలను పోలీసులకు అప్పగించిన ఓ పారిశుద్ధ్య కార్మికుడి వ్యక్తిత్వానికి బహుమానం లభించింది. ఇటీవల తమిళనాడు రాజధాని చెన్నైకు చెందిన ఓ వ్యక్తి తన కుమార్తె వివాహం కోసం కూడబెట్టిన 20 సవర్ల బంగారు నగలను వారి కుటుంబీకులు తిరువారూర్ తీసుకెళ్తున్నప్పుడు పోగొట్టుకున్నారు. ఆ ప్రాంతానికి చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు దురైకు ఆ ఆభరణాలు దొరకగా వాటిని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. అయితే దురై కుమారుడైన 34 ఏళ్ల సెల్వరాజ్ మూడేళ్ల క్రితం స్నానాల గదిలో పడటంతో వెన్నెముక దెబ్బతింది. అప్పటి నుంచి మంచానికి పరిమితమయ్యాడు. చికిత్స కోసం పలు బ్యాంకుల్లో రుణాలు తీసుకుని ఖర్చు పెట్టినా పూర్తిగా కోలుకోలేదు. శస్త్రచికిత్సకు రూ.4 లక్షలు అవసరమవుతుందని వైద్యులు చెప్పడంతో సాయం చేయాలని దురై పలు వర్గాలను అభ్యర్థించినా విఫలం. ఈ పరిస్థితుల మధ్య తనకు బంగారు ఆభరణాలు దొరికినా నిజాయతీగా పోలీసులకు ఇచ్చేసిన దురై వ్యక్తిత్వానికి స్థానిక ఎమ్మెల్యే పూండి కలైవానన్ ముగ్ధుడయ్యారు. మంగళవారం తిరువారూర్ కలెక్టరేట్‌లో దురైని సన్మానించి, కుమారుడి వైద్య ఖర్చులకు తన సొంత నగదు రూ.4 లక్షల చెక్కును అందించారు. ఏ సాయం కావాలన్నా తనను సంప్రదించొచ్చని సూచించారు.

ఏ సాకులు ఇక పనిచేయవు

జీవితంలో ఉన్నతస్థితికి చేరుకునేందుకు అవగాహన చేసుకోవాల్సిన అంశాలు..

✦ మీ లక్ష్యాన్ని సాధించేందుకు అడ్డుపడే సాకులు ఇక పనిచేయవని నిర్ణయించుకోండి.

✦ సుదీర్ఘకాలం భావించే వరకు మీ భవిష్యత్తుకు అడ్డంకి అని తెలుసుకోండి.

✦ మీ కలల సాధనకు పడే శ్రమ, ఎదుర్కొనే ఇబ్బందులు విలువైనవిగా గుర్తించండి.

✦ మీ గమ్యం దిశగా సాగేందుకు అవసరమైన సాధన సంపత్తి మీ వద్ద ఉందని గ్రహించి ముందడుగు వేయండి.

– అనుష్క సోహం బథ్వాల్, ఆంత్రప్రెన్యూర్

స్థానిక ఓటర్ల జాబితా తయారీకి ప్రత్యేక సాఫ్ట్‌వేర్

● రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్‌ఈసీ నీలం సాహ్నీ

ఈనాడు, అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా, మున్సిపాలిటీ, మండల స్థాయిలో ఓటర్ల జాబితాను సులువుగా తయారు చేసేలా ఎలక్టోరల్ రోల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఆర్‌ఎంఎస్) పేరుతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాల్లో నుంచి మున్సిపాలిటీలు, పంచాయతీల వారీగా జాబితాల తయారీకి ఈ సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నట్లు వివరించారు. ఇదే విషయాన్ని రాజకీయ పార్టీలకు తెలియజేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ల జాబితా తయారీపై ఈనెల 9న నోటిఫికేషన్ ఇచ్చినట్లు ఎస్‌ఈసీ నీలం సాహ్నీ.. ఇదే విషయమై మంగళవారం విజయవాడలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈఆర్‌ఎంఎస్ సాఫ్ట్‌వేర్ వినియోగం, ఉపయోగాలను వివరించారు. తెదేపా, వైకాపా, జనసేన, భాజపా, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం సహా 13 పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల్లో ఏ గ్రామ ప్రజలు ఆ గ్రామంలోనే ఓటు వేసేలా ఏర్పాట్లు చేయాలని పార్టీల ప్రతినిధులు ఎస్‌ఈసీని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని, నామినేషన్లు ఆన్‌లైన్‌లో వేసుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. వారి విజ్ఞప్తులపై ఆమె సానుకూలంగా స్పందించారు. సమావేశంలో రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నేతల సమావేశంలో భాగంగా నాయకులతో మాట్లాడుతున్న ఎస్‌ఈసీ నీలం సాహ్నీ

ఓటర్ల డేటా భద్రం

ఎస్‌ఈసీ నీలం సాహ్నీ విలేకరులతో మాట్లాడుతూ.. 'దేశంలో పలు రాష్ట్రాలు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితాల తయారీ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించుకున్నాయి. తెలంగాణలోనూ ఇటీవలే నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో దీన్ని అమలు చేశారు. ఈ విధానంతో జాబితాల తయారీ, ముద్రణ కోసం ఓటర్ల డేటాను ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలకు ఇవ్వాల్సిన అవసరం ఉండదు. కలెక్టర్ ఆధ్వర్యంలోని అధికారులు జాబితాలు సిద్ధం చేయొచ్చు. కేంద్ర ఎన్నికల సంఘం సహకారంతో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాలు సేకరించాం. సర్వర్ నుంచి జిల్లా, మండల, మున్సిపల్ అధికారుల లాగిన్‌కి డేటా వెళ్తుంది. వాటి నుంచి పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయొచ్చు' అని వివరించారు.

వాదనలు విన్నాకే రక్షణ కల్పించే విషయంలో నిర్ణయం

● సినీ నటుడు మోహన్‌బాబుకు స్పష్టంచేసిన హైకోర్టు

● విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసులో తదుపరి విచారణ 12కు వాయిదా

ఈనాడు, అమరావతి: విద్యార్థి నాయకుడు/ఫిర్యాదిదారు వాదనలు విన్న తర్వాతే సినీ నటుడు, మోహన్‌బాబు యూనివర్సిటీ(ఎంబీయూ) ఛాన్సలర్ మోహన్‌బాబుకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించే విషయంలో నిర్ణయం తీసుకుంటామని హైకోర్టు స్పష్టంచేసింది. ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తమ ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

ఎంబీయూ ప్రతిష్ఠను దెబ్బతీయాలని..

విద్యార్థి నాయకుల కిడ్నాప్ వ్యవహారంపై అందిన ఫిర్యాదు ఆధారంగా తిరుపతి జిల్లా తిరుచానూరు పోలీసులు ఈ నెల 9న పలువురిపై కేసు నమోదు చేశారు. తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని సినీనటుడు మోహన్‌బాబు(ఏ-2) హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆయన తరఫున న్యాయవాది ఎస్.అశ్వనికుమార్ వాదనలు వినిపిస్తూ.. కిడ్నాప్ ఘటనతో పిటిషనర్‌కు సంబంధం లేదన్నారు. ఘటన సమయంలో ఆయన అక్కడ లేరన్నారు. ఘటన తర్వాత హైదరాబాద్ నుంచి తిరుపతికి ప్రయాణించారని, అందుకు ఆధారాలుగా బోర్డింగ్ పాస్ వివరాలు కోర్టు ముందు ఉంచారు. ఎంబీయూ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే కొందరు కుట్ర పన్నుతున్నారన్నారు. కిడ్నాప్ వెనుక ఎవరున్నారనే విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మోహన్‌బాబుకు నోటీసు ఇచ్చి వివరణ తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని కోరారు.

పిటిషనర్ పాత్రపై ఆధారాలున్నాయి

★ నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవచ్చుకదా? అని న్యాయమూర్తి అడిగిన ప్రశ్నకు సహాయ పీపీ సందీప్ బదులిస్తూ.. 'విద్యార్థి సంఘ నేతల కిడ్నాప్ విషయంలో పిటిషనర్ పాత్రపై ఆధారాలున్నాయి. నేర ఘటన సమయంలో వర్సిటీ పీఆర్‌వో సతీష్(మొదటి నిందితుడు), మోహన్‌బాబుల మధ్య ఫోన్ సంభాషణలు జరిగాయి. కాల్ డేటా, మెసేజ్‌లను విశ్లేషించాల్సి ఉంది. ఎంబీయూలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే కారణంతో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి, వినతి ఇచ్చేందుకు వెళుతున్న విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేశారు. వారిపై దాడి చేయడంతో నోరు, ముక్కు నుంచి రక్తం వచ్చి గాయాలు అయ్యాయి. పోలీసులు తక్షణం స్పందించి బాధితులను విడిపించారు' అని తెలిపారు. దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలని నోటీసులిచ్చే ముందు విష్ణు (ఏ-3)పరారు కాలేదని తెలిపారు. దర్యాప్తు ప్రాథమిక దశలో ఉందని, అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వద్దని కోరారు.

★ ఎస్‌వీఏ ఉద్యమకారుడు, ఫిర్యాదిదారు రెడ్డిక మార్ తరఫున న్యాయవాది నల్లూరి మాధవరావు వాదనలు వినిపిస్తూ.. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే భవిష్యత్తులో అన్యాయంపై మాట్లాడానికి ఎవరూ ముందుకు రారన్నారు. అక్రమాలను ప్రశ్నిస్తున్న వారి గొంతు నొక్కాలనే ఉద్దేశంతో కిడ్నాప్‌నకు పాల్పడ్డారన్నారు. బాధిత విద్యార్థి నేతల తరఫున వకాలత్ దాఖలు చేశామని, పూర్తిస్థాయి వాదనలు వినిపించేందుకు సమయం కావాలని కోరారు. దీంతో విచారణ వాయిదా పడింది.

ప్రధానోపాధ్యాయుడి ప్రాణం తీసిన కేబుల్ వైర్

మెడకు చుట్టుకోవడంతో కిందపడి దుర్మరణం

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై పాఠశాలకు వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడికి కేబుల్ వైర్ మెడకు చుట్టుకోవడంతో కిందపడి దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటన బాపట్ల జిల్లా చీరాల మండలం గవినివారి పాలెంలో చోటుచేసుకుంది. పర్చూరు మండలం చెరుకూరుకు చెందిన అంగిరేకుల శ్రీనివాసరావు(58) గవినివారి పాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఈయన బాపట్లలో నివాసం ఉంటూ విధులకు వెళ్తుంటారు. మంగళవారం ఉదయం బైక్‌పై బడికి బయలుదేరారు. గవినివారి పాలెం వెలుపల ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న స్తంభాలకు కట్టిన కేబుల్ తీగ అడ్డంగా కిందికి జారి ఉంది. ఇది గమనించని శ్రీనివాసరావు ముందుకు వెళ్లారు. ఆ సమయంలో స్థానికులు అక్కడ తీగ ఉందని గట్టిగా కేకలు వేసినా ఫలితం లేకపోయింది. అప్పటికే వైరు ఆయన మెడకు చుట్టుకోవడంతో ఒక్కసారిగా అదుపుతప్పి కిందపడ్డారు. కొంత దూరం ముందుకు వెళ్లి పొలాల్లో పడ్డారు. తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. డీఈవో డి.శ్రీనివాస్, పలువురు ఉపాధ్యాయులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. శ్రీనివాసరావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ మంత్రి లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. ఇది తనను కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

శ్రీనివాసరావు



తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి డీడీలు అందిస్తున్న దాత గుత్తా శ్రీహర్షను చౌదరి కుటుంబం ★ తితిదే ఛైర్మన్‌కు డీడీని ఇస్తున్న దాత మదన్మోహన్‌రావు, తితిదే బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు తదితరులు

తితిదే ట్రస్టులకు రూ.1.30 కోట్ల విరాళాలు

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు హైదరాబాదుకు చెందిన గుత్తా శ్రీహర్షను చౌదరి మంగళవారం రూ.కోటి విరాళం అందించారు. కుటుంబ సభ్యులతో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసిన దాత విరాళానికి సంబంధించిన డీడీలను ఇచ్చారు. ఈ సందర్భంగా దాతను ఛైర్మన్ అభినందించారు.

★ తితిదే శ్రీ వేంకటేశ్వర ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన స్మార్ట్ సాఫ్ట్‌వేర్ అండ్ మోహన్ ఇండస్ట్రీస్ ఎండీ యలమంచిలి మదన్మోహన్‌రావు రూ.30 లక్షల విరాళం అందించారు. ఆలయంలోని రంగనాయకుల మండపంలో బీఆర్ నాయుడికి దాత విరాళం డీడీ అందజేశారు. తితిదే బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

స్వామి నా మొర ఆలకించారు: బండ్ల గణేష్

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని నమ్ముకుని నష్టపోయిన వారు లేరని, ఆయన్ను నిజాయతీగా కోరుకోవడంతో తన మొర ఆలకించారని సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ పేర్కొన్నారు. ఆయన చేపట్టిన సంకల్ప యాత్ర మంగళవారం తిరుమలకు చేరుకుంది. తిరుపతి నుంచి కాలినడకన అలిపిరి నడక మార్గంలో ఆయన తిరుమలకు చేరుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణలోని షాద్‌నగర్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి సంకల్పయాత్ర ప్రారంభించి 537 కిలోమీటర్లు 23 రోజులపాటు నిరంతరాయంగా నడిచి శ్రీవారి సన్నిధికి చేరుకున్నట్లు తెలిపారు. 'ఆంధ్రప్రదేశ్‌కు నారా చంద్రబాబునాయుడు సీఎం కావాలన్న నా మొరను ఆలకించిన స్వామికి కృతజ్ఞతలు. నా జన్మలో ఇది గొప్ప మట్టం. ఈ జన్మంతా శ్రీవారి సేవలు చేస్తా' అని అన్నారు. బుధవారం వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత సీఎం చంద్రబాబును కలుస్తానన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే సురేష్ కాకర్ల, తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన తిరుమలలో బండ్ల గణేష్‌కు స్వాగతం పలికారు. మరోవైపు, తిరుమలకు చేరుకున్న అనంతరం బండ్ల గణేష్ తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు.

తిరుమలకు కాలినడకన చేరుకుని అలిపిరి మెట్టువద్ద కొబ్బరికాయ కొడుతున్న సినీ నిర్మాత బండ్ల గణేష్

రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులకు గంట సడలింపు

ఈనాడు, అమరావతి: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు, ఒప్పంద, పొరుగు సేవల సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, తదితర ముస్లిం ఉద్యోగులు సాయంత్రం పనివేళ ముగింపు కంటే ఒక గంట ముందుగానే ప్రార్థనల నిమిత్తం బయటకు వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ నెల 18 నుంచి మార్చి 19 వరకు ఈ వెసులుబాటు వర్తించనుంది. ఈ మేరకు అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులు, కలెక్టర్లకు ఆదేశాలిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్‌అజీజ్ హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆరింటిపై పట్టు.. కొలువు సాధించేట్టు

న్యూస్‌టుడే, కానూరు, యనమలకుదురు, తాడిగడప

ఉద్యోగ భద్రత, కొంత ఒత్తిడికి దూరంగా ఉండవచ్చనే ఆలోచనలతో ప్రస్తుతం యువతీయువకుల చూపు ప్రభుత్వ కొలువులపై పడింది. దీంతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలలో ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు కొత్త సంవత్సరంలో విడుదల కానున్నాయి. ఏ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నా ప్రస్తుత తరుణంలో ఆరు సబ్జెక్టులైన అర్థమెటిక్, రీజనింగ్, ఇంగ్లిష్, కంప్యూటర్స్, జనరల్ అవేర్‌నెస్, కరెంట్ అఫైర్స్ లలో పట్టు సాధిస్తే ఉద్యోగం పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏఏ అంశాలు నేర్చుకోవాలో తెలుసుకుందాం.

అర్థమెటిక్స్‌లో రాణించాలి : కొమ్మూరి శ్రీధర్, శ్రీధర్స్ సీసీఈ కోచింగ్ సెంటర్

అర్థమెటిక్స్‌లో పట్టు సాధించాలంటే 8, 9, 10 తరగతుల్లోని వ్యాపారగణితం, సమస్యలను సాధన చేయాలి. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లో ఎక్కువ ప్రశ్నలు అడుగుతారు. వీటితో పాటు న్యూమరికల్ ఎబిలిటీ, అర్థమెటిక్, డేటా అనాలసిస్‌లపై ప్రశ్నలు ఉంటాయి. న్యూమరికల్ ఎబిలిటీలో పట్టు సాధనకు కూడికలు, తీసివేతలు, గుణించడం, భాగించడం, వర్గమూలాలు, భిన్నాలు, లెక్కల సాధన చేయాల్సి ఉంటుంది. **రీజనింగ్..** ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికల నుంచి బ్యాంకింగ్‌లో సాఫ్ట్‌వేర్ కొలువుల వరకు దోహదపడుతుంది. ఇందుకు పదాలపై పట్టు సాధించాలి. వర్గాలు, వర్గమూలాలు, ఘనాల సూత్రాలు నేర్చుకోవాలి. రీజనింగ్‌లో ప్రశ్నలు కాన్సెప్టుతో పాటు జనరల్ టాపిక్స్ పరీక్షించేవిగా ఉంటాయి.

ఆంగ్లం ప్రగతికి మార్గం : కొడాలి రామశేషాద్రిరావు, విద్యావేత్త

ఆంగ్లంలో నైపుణ్య సాధనకు ముందు వ్యాకరణంపై పట్టు అవసరం.. పదాలు, భాషాభాగాలపై, వొకాబులరీపై కసరత్తు చేయాలి. సినోనియమ్స్ నిమిత్తం పదాల అర్థాలు తెలుసుకోవాలి. వాటి వ్యతిరేక పదాలను సాధన చేయాలి. తెలుగు నుంచి ఆంగ్లంలోకి వాక్యాలను అనువదించాలి. ఇచ్చిన పాసేజ్ చదివి సమాధానాలు రాసే ప్రక్రియను సాధన చేయాలి. వీటితో పాటు ఆంగ్ల పత్రికలు చదివి, అర్థాలు తెలియని వాటిని తెలుసుకోవాలి.

కంప్యూటర్స్ పరిజ్ఞానం తప్పనిసరి: బీఎస్‌ఎన్ దుర్గాప్రసాదు, పోటీపరీక్షల నిపుణులు

ప్రస్తుతం అన్ని రకాల ఉద్యోగాలకు కంప్యూటర్స్ పరిజ్ఞానం పరీక్షించే ప్రశ్నలు అడుగుతున్నారు. కంప్యూటర్‌లో ప్రాథమిక పరిజ్ఞానం ఉండాలి. బేసిక్ డేటా ఇన్ఫర్మేషన్‌పై పట్టు ఉండాలి. అవుట్‌పుట్, ఇన్‌పుట్, డిజైన్‌లతో పాటు పరిజ్ఞానం అవసరం. **ఇలాగే జనరల్ అవేర్‌నెస్, జనరల్ నాలెడ్జిపై..** పట్టు సాధించాలంటే... జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక, క్రీడలు, సమకాలీన అంశాలను, చదవాలి. వార్తా పత్రికలను క్రమం తప్పకుండా చదవాలి..

6 సబ్జెక్టులు 99 కొలువులు : గ్రూపు బీ, సీ, విభాగాల ఉద్యోగాలు, స్టాఫ్ సెలక్షన్ కమిటీ ఉద్యోగాలు, సీబీఐ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ నార్కోటిక్, ఆదాయపన్ను శాఖ, అబ్కారీ, గణాంక అధికారి, కస్టమ్స్, ఎల్‌ఐసీ, బ్యాంకింగ్ ఉద్యోగాలు, కేంద్రీయ విద్యాలయం, ఆర్‌ఆర్‌బీ, ఆర్టీసీ, బీమా సంస్థలు, ఆహార రంగ సంస్థలు, ప్రైవేటు బ్యాంకులు, ఇలా మరిన్ని శాఖల్లో కలిపి 99 ఉద్యోగాలకు ఈ 6 సబ్జెక్టులు కీలకం.

'33 ఏళ్ల సర్వీసు నిబంధనపై ఆందోళన అవసరం లేదు'

గాంధీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే: 33 ఏళ్ల సర్వీస్ చేసిన వాళ్లు తప్పనిసరిగా రిటైర్ అవ్వాలని ప్రభుత్వం చెబుతున్న నిబంధన కొత్తది కాదని, గత నాలుగు దశాబ్దాలుగా ఆ నిబంధన ఉందని ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఏపీ ఐకాస ఛైర్మన్ ఎ.విద్యాసాగర్ స్పష్టం చేశారు. మంగళవారం విజయవాడ గాంధీనగర్‌లోని ఎన్జీజీవో హోంలో ఏపీ జేఏసీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ సవరణ చేయాలనుకున్నా ముందు ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించిన తర్వాత వారి అంగీకారంతోనే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందన్నారు. 20వ తేదీ లోపు సంఘాల అభ్యంతరాలను సర్కారు దృష్టికి తీసుకెళతామన్నారు. గత ఏడాది నవంబరులో ఆరు డిమాండ్లపై హామీ ఇవ్వడం జరిగిందని వీటిలో ఐదింటికి ఇప్పటికే ఉత్తర్వులు వెలువడడం జరిగిందన్నారు. ఈ నెల 12వ తేదీన వివిధ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు సంఘీభావంగా రాష్ట్రంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు చేపడతామని విద్యాసాగర్ తెలిపారు. ఏపీ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధి, ఐకాస సెక్రటరీ జనరల్ కేవీఎస్ ప్రసాద్, ఐకాస నాయకులు డీవీ రమణ, ఎం.రఘునాథరెడ్డి, జి.హృదయరాజు, బి.సాంబశివరావు, వై.శ్రీనివాసరావు, ఎన్.చంద్రశేఖర్ బండి శ్రీనివాసరావు, పీవీ సాయికుమార్ పి.మధుకరబాబు, బి.జానకి, ఎస్.విద్య, సీఎం దాసు తదితరులు పాల్గొన్నారు.

వేదికపై సంఘీభావం తెలుపుతున్న ఏపీ జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్, జేఏసీ నాయకులు రమణ, మంజుల, రఘునాథ్‌రెడ్డి, ప్రసాద్, హృదయరాజు, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు

రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై హర్షం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం రూ.1,198 కోట్లు విడుదల చేయడం విద్యార్థులపై ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మంత్రి నారా లోకేశ్ కృషితో విద్యార్థుల సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాది వేస్తుందన్నారు. విద్యకు అడ్డంకులు ఉండకూడదనే సంకల్పంతో తీసుకున్న ఈ చర్యను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నట్లు తెలిపారు. నారా లోకేశ్ మాటల్లో కాకుండా కార్యాచరణలో చూపిస్తున్న నాయకత్వం యువతలో నమ్మకం పెంచుతుందని నెట్టెం రఘురాం పేర్కొన్నారు.

ఏపీలో కలాం ఫౌండేషన్ సేవలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: న్యూదిల్లీ కలాం ఫౌండేషన్ వైజ్ఞానిక సేవలను ఏపీలో ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర కన్వీనర్ డి.శ్రీను తెలిపారు. డెమోక్రటిక్ పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘంతో అధికారిక ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. మంగళవారం గాంధీనగర్‌లోని డెమోక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ ఒప్పందం వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో వైజ్ఞానిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తామని చెప్పారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కేజీబీవీ కార్యదర్శి డి.దేవానందరెడ్డి మాట్లాడుతూ న్యూదిల్లీ కలాం ఫౌండేషన్ సౌజన్యంతో ఈ సేవలను ఏపీలో ప్రారంభించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర కన్వీనర్‌గా నియమిస్తూ ఇచ్చిన ఒప్పంద పత్రాన్ని అధ్యక్షుడు డి.శ్రీనుకు దేవానందరెడ్డి అందజేశారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వివిధ వైజ్ఞానిక ప్రదర్శనల్లో రాణించిన 68 మంది విద్యార్థులకు కలాం ఫౌండేషన్ అవార్డులతో సత్కరించారు. పీఆర్‌టీయూ నాయకులు జీవీఎస్ పెరుమాళ్ల, నున్న రాంబాబు, జ్ఞానేశ్వరరావు, పి.నాగరాజు, కోట సుందరరావు, ఇ.వెంకటరెడ్డి, కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

శ్రీనుకు ఒప్పంద పత్రం అందజేస్తున్న దేవానందరెడ్డి

వంకాయలు-20/24, టమాటా-13, బెండ-30, పచ్చిమిర్చి-36, కాకర-38, బీర-30/32, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజి-14, క్యారెట్-26, దొండ-42, బంగాళదుంప-21, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుళ్లు-32, దోస-20/30, సొర-12/14, పొట్ల-30, అరటికాయ-7/6, చామదుంప-22, అల్లం-72, మునగ-10/8, ఆకుకూరలు(కట్ట)-2.50, కంద-38, బీట్ రూట్-24, కీరదోస-44, బీన్స్-60/55, క్యాప్సికమ్-65, చింతకాయలు-65, నిమ్మ (డజను)-30/24, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22(నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. - **న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు**

శ్రీశైలం మల్లన్నకు పట్టు వస్త్రాల సమర్పణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలం మల్లన్నకు దుర్గగుడి తరపున పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ కుటుంబ సభ్యులతో కలిసి పట్టు వస్త్రాలు మంగళవారం సమర్పించారు. శ్రీశైలం దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈనెల 15న మహాశివరాత్రి నేపథ్యంలో శ్రీశైలం మల్లన్నకు భక్తుల సమక్షంలో కల్యాణం నిర్వహించనున్నారు. ఈసందర్భంగా దుర్గగుడి తరపున పట్టు వస్త్రాలను సమర్పించినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న దుర్గగుడి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో అంగన్‌వాడీల వేతనాలు పెంచడంతో పాటు మినీ సెంటర్లను ప్రధాన కేంద్రాలుగా మార్చాలని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ కోరారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా 2019 నుంచి వేతనాలు పెంచలేదని 2023లో 42రోజులు సమ్మె నిర్వహించగా వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి విస్మరించారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇటీవల కొన్ని సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయడం హర్షణీయమన్నారు. పెండింగ్‌లో ఉన్న 164 సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు ఎన్‌సీహెచ్ సుప్రజ, లలితమ్మ, వీఆర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మహిళా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు 'కేఆర్‌యూ' జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: తమిళనాడు రాష్ట్రం దిండిగల్‌లోని అన్నా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి జరిగే అంతర్ వర్సిటీ మహిళా బాల్ బ్యాడ్మింటన్ పోటీలో తలపడే కృష్ణా వర్సిటీ జట్టును ఎంపిక కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి వాసిరెడ్డి నాగేశ్వరరావు మంగళవారం వెల్లడించారు. కె.ఉమామహేశ్వరి, పి.భువనేశ్వరి, ఎ.రాజని (ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాల), జి.స్రవంతి, టి.అంకిత (విజయ వ్యాయామ విద్య కళాశాల, నున్న), కె.హరిసత్య హరిత (డాక్టర్ ఎల్‌హెచ్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం), ఎన్.హారిక (కేవీఆర్ కళాశాల, నందిగామ), కె.రమ్య (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తిరువూరు), పి.పావని సాయి (శ్రీవిజయానంద డిగ్రీ కళాశాల, పెడన), సీహెచ్ నాగ ధరణి (నోబుల్ కళాశాల, మచిలీపట్నం) జట్టులో చోటు దక్కించుకున్నారు.

వర్సిటీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

తగ్గుతున్న మిర్చి ధర

గంపలగూడెం, న్యూస్‌టుడే

మిర్చి ధరలు మళ్లీ పతనమవుతున్నాయి. రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇతర పంటల మాదిరి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించకపోవడంతో వ్యాపారులదే ఇష్టారాజ్యమైంది. ఇటీవల ఖమ్మం మార్కెట్‌లో రైతులు పెద్దఎత్తున ఆందోళన కూడా చేశారు. ఈ ఏడాది జనవరి మొదటి పక్షంలో తేజా రకం మిర్చి క్వింటాకు రూ.13వేలు- రూ.14వేలు ఉండగా, రెండో పక్షంలో రూ.20 వేలకు చేరింది. అన్నదాతల ఆనందం ఒకట్రెండు రోజులకే పరిమితమైంది. సోమవారం క్వింటా రూ.19,300 ఉండగా మంగళవారం రూ.18,500కు పడిపోయింది. తేజ రకం మిర్చికి ఆశించిన ధర లభించడం లేదని కర్షకులు వాపోతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లోని 16 మండలాల్లో 22,400 ఎకరాల్లో మిరప సాగవగా, ఇందులో తేజ రకమే ఎక్కువ. ఎకరాకు రూ.2 లక్షల వరకు పెట్టుబడి అవుతోంది. ఈ ఏడాది తెగుళ్లు, పురుగుల కారణంగా సగటు దిగుబడి 15 క్వింటాళ్ల వరకు ఉంటుందని అంచనా. ఆదిలోనే కొన్ని చేలల్లో మిరప మొక్కలను దిగుబడి లేక పీకేశారు. ఎర్ర బంగారానికి విదేశీ ఎగుమతులు ఉంటేనే ధరలు పెరుగుతాయని వ్యాపారులు చెబుతున్నారు. జనవరిలో చైనాకు ఎగుమతుల కారణంగా ధర రూ.14వేలు నుంచి రూ.20వేలకు చేరిందని, ప్రస్తుతం ఎగుమతులు ఆగిపోవడంతో ధర తగ్గుతోందంటున్నారు. చైనాకు ఎగుమతులు ఊపందుకుంటేనే మళ్లీ ధర పెరిగే అవకాశం ఉందంటున్నారు.

గంపలగూడెం మండలం చల్లంగుండ్లవారిపాలెం వద్ద మిరప కల్లం

గంజాయి పట్టివేత

అశ్వాపురం, న్యూస్‌టుడే: అశ్వాపురం మార్గంలో ద్విచక్రవాహనంపై తరలిస్తున్న ఏడు కిలోల గంజాయిని ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం మొండికుంట వద్ద పట్టుకున్నారు. ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై శ్రీహరిరావు, సిబ్బంది మొండికుంట వద్ద అశ్వాపురం మార్గంలో వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదంగా వస్తున్న ఓ ద్విచక్రవాహనాన్ని ఆపి తనిఖీ చేయగా ఏడు కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. సూర్యాపేట జిల్లా తెల్లబెల్లికి చెందిన బడేటి వెంకటేశ్, ఎన్టీఆర్ జిల్లా వెంగనాయకునిపాలేనికి చెందిన మోరుబోయిన గోపయ్య ఒడిశా రాష్ట్రంలోని మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు ఈ మార్గంలో తరలిస్తున్నారు. దీని విలువ రూ.4.60 లక్షలు ఉంటుంది. గంజాయితో పాటు ఇద్దరు నిందితులు, ద్విచక్రవాహనాన్ని, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని మణుగూరు ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. హెడ్ కానిస్టేబుల్ ఎంఏ కరీం, కానిస్టేబుళ్లు సుధీర్, వెంకట్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

కరుణామయి.. మేరీమాత

గుణదల మేరీమాత ఉత్సవాలు రెండో రోజు మంగళ వారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా.. దివ్య పూజాబలి సమర్పణకు వస్తున్న గురువులు. ధూపం వేస్తున్న విశాఖపట్నం అగ్ర పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల. - గుణదల, న్యూస్‌టుడే

బాసట మరుపు.. బాధల మలుపు

ఈ చిత్రం చూడండి.. భవానీపురం స్వాతి థియేటర్ కూడలిలో సాయంత్రం వేళ ఇలా స్టాపర్లతో మూసేశారు. కనకదుర్గ పైవంతెన పొడవు 2.6 కి.మీ. రాజీవ్‌గాంధీ పార్క్ దగ్గర మొదలైన ఈవంతెన ఎక్కితే 3 కి.మీ. దాటాక కుమ్మరిపాలెం దగ్గర దిగుతారు. కానీ అక్కడ యూటర్న్‌కు తావులేకుండా స్టాపర్లతో మూసేశారు. కాస్త ముందుకెళ్తే స్వాతిథియేటర్ నాలుగురోడ్ల కూడలి ఉన్నా.. అక్కడా స్టాపర్లతో దారి మూసేశారు. మరికొంతదూరం సాగి వెంకటేశ్వర ఫౌండ్రీ రోడ్డు కూడలిలో మలుపు తిరిగి రావాలి. అంటే.. 6 కి.మీ. వరకు మలుపు తిరిగే వీల్లేకుండా స్టాపర్లతో అడ్డుగోడలు కట్టేశారు. జాతీయ రహదారిపైనా ఇంతలా కట్టడి లేదనీ.. పెట్రోలు, సమయం వృథా, వాహన కాలుష్యం పట్టవా అని ప్రజలు వాపోతున్నారు. ఈనాడు - అమరావతి

విద్యుత్తు వినియోగంపై.. నిఘా

అందుబాటులో స్మార్ట్ మీటర్ యాప్

వెంకట్‌కు ఫిబ్రవరి కరెంట్ బిల్లు వచ్చింది. గత నెల కంటే రూ.200 ఎక్కువగా రావడంతో మీటరులో తేడా అంటూ గగ్గోలు పెట్టారు. రాత్రి వేళ ఏసీ వాడడంతో బిల్లు ఎక్కువగా వచ్చిందని అధికారులు వచ్చి లెక్కలతో సహా చూపించడంతో ఇక నుంచి విద్యుత్తు వినియోగాన్ని నియంత్రించుకోవాలని నిర్ణయించుకున్నారు.
మరి మనం కూడా విద్యుత్తు వినియోగాన్ని నియంత్రించుకోవాలంటే స్మార్ట్ మీటర్ యాప్ 'సెంట్రల్ పవర్ స్మార్ట్ మీటర్' అందుబాటులో ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే మన విద్యుత్తు వినియోగాన్ని ఎప్పటికప్పుడు చూసుకోవచ్చని సూచిస్తున్నారు. ఇక సౌర విద్యుత్తు వినియోగదారులు అయితే రోజూ ఎంత సౌర విద్యుత్తు ఉత్పత్తి అయ్యింది? ఎంత వాడుకున్నారు? ఎంత మిగులు విద్యుత్తును సంస్థకు ఇచ్చామో కూడా తెలుసుకోవచ్చు.

అనుమానాలు ఉన్నాయా..?

స్మార్ట్ మీటరుపై ప్రజల్లో అపోహలు ఉన్నాయి. వీటిని నివృత్తి చేసేందుకు అధికారులు వినియోగదారులకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ దిగువ ఉపకేంద్రాల పరిధిలో అధికారులు అందుబాటులో ఉంటారు.

ఫిబ్రవరి	ఎన్టీఆర్ జిల్లా	కృష్ణా
తేదీ 11	మొగల్రాజపురం	---
12- 16	భవానీపురం	---
17- 19	పటమట	డి1 గుడివాడ
20- 23	రింగ్‌రోడ్డు	డి1 బందరు

ఉపయోగాలెన్నో..: ఈ యాప్ ద్వారా అనేక రకాల సేవలు పొందవచ్చు. గంట గంటకూ నమోదయ్యే మీ వినియోగాన్ని చూసుకోవచ్చు. విద్యుత్తు పొదుపునకు సూచనలు తెలుసుకోవచ్చు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే చేయవచ్చు. బిల్లులు కూడా చెల్లించే వెసులుబాటు కూడా ఉంది.

క్యూఆర్ కోడ్‌లు.. ఆండ్రాయిడ్, ఐఫోన్ వినియోగదారులకు రెండు వేర్వేరుగా క్యూఆర్ కోడ్లు ఇచ్చారు. దీనిని స్కాన్ చేస్తే 'సెంట్రల్ పవర్ స్మార్ట్ మీటర్' యాప్ డౌన్‌లోడ్ అవుతుంది. స్మార్ట్ మీటరు ఉన్న వినియోగదారులే ఈ సౌకర్యాన్ని పొందవచ్చు. ముందుగా మీ విద్యుత్తు సర్వీసు నంబరు నమోదు చేసి దానికి పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకుని లాగిన్ అవ్వాలి. ఆ తరువాత మీ రోజువారీ వినియోగం యాప్‌లోనే కనిపిస్తూ ఉంటుంది.
- సూర్యారావుపేట, న్యూస్‌టుడే

కరకట్టలేరా.. అరికట్టలేరా..?

గుంతలతో గతి తప్పుతున్న వాహనాలు
మూడు సంవత్సరాల్లో 24 మంది బలి..

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం - న్యూస్‌టుడే, తోట్లవల్లూరు

విజయవాడ- అవనిగడ్డ కరకట్ట దారిపై ప్రయాణం నిత్య నరకంగా మారింది. అడుగడుగునా భారీ గుంతలు.. తరచూ ప్రమాదాలతో హడలిస్తోంది. ఏళ్లుగా అధ్వానంగా ఉన్నా అధికారులు.. పాలకుల కంటపడట్లేదు. విజయవాడ నుంచి దివిసీమకు దగ్గర దారి కావడంతో చుట్టూ తిరిగిరాలేక ఈ అధ్వాన రోడ్డులోనే ప్రయాణిస్తున్నారు. నిత్యం వందల ఆటోలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, కార్లు.. 20 నిమిషాలకో ఆర్టీసీ బస్సు తిరుగుతున్నాయి. తరచూ బస్సులు అదుపు తప్పుతున్నాయి. నిత్య ప్రమాదాల తీవ్రతతో... కాళ్లు, చేతులు విరగడం.. మంచాలకే పరిమితమై.. కుటుంబాలకు భారం అవుతున్నారు. కీలక మార్గాన్ని వైకాపా గాలికొదిలేసింది.. కూటమి ప్రభుత్వమైనా చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

మూడేళ్లుగా...	
ప్రమాదాలు..	46
మృతులు..	24
క్షతగాత్రులు..	53

మానని గాయం...

అవనిగడ్డలో దుస్తుల వ్యాపారి కె. రమేశ్ 2024లో ఇంటర్ చదువుతున్న తన కుమార్తెను విజయవాడలో దింపి తిరిగి వస్తుండగా.. రాముడుపాలెం-కె.కొత్తపాలెం మధ్య గుంతలకు కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. రమేశ్ అక్కడికక్కడే మృతి చెందగా.. పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబానికి దుఃఖమే మిగిలింది.

రొయ్యూరు వద్ద చెరకు ట్రాక్టరు ఢీకొని రేపల్లెలో ఏసీల వ్యాపారి వెంకటేశ్వర్లు ప్రాణాలు విడిచారు.

తోట్లవల్లూరు వద్ద రెండు కార్లు ఢీకొని ఓ కారులో మంటలు చెలరేగి విశాఖ న్యాయవాది కన్నుమూశారు.

టిప్పర్.. టెర్రర్...

చోడవరం, రొయ్యూరు, తోట్లవల్లూరు, అప్పారావుపేట, శ్రీకాకుళం తదితరచోట్ల ఇసుక రేవులున్నాయి. వీటి ఎదురుగా గ్రామాల వంతెనలపై నుంచి రోడ్డు దాటేందుకే ఇసుక టిప్పర్లకు అనుమతి. ఇసుక దందా వెనుక ప్రజాప్రతినిధులు ఉండటంతో రాత్రీ పగలు వందల టిప్పర్లు పరిమితికి మించి లోడ్‌తో తిరుగుతున్నాయి. వీటి ధాటికి 8-10 అడుగుల వెడల్పు.. మోకాల్లోతు గుంతలు పడ్డాయి. మరింత కుంగి.. ఎక్కడికక్కడ ధ్వంసం అవుతున్నా అధికారులు నోరెత్తట్లేదు.

పెనమలూరు: పెదపులిపాక వద్ద అడుగడుగునా గుంతలతో ప్రయాణం నిత్య నరకమే...

గుంతలకు అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు

దివ్యాంగుడినయ్యా..

మాది చల్లపల్లి. నేను ద్విచక్ర వాహన మెకానిక్. మూడేళ్ల కిందట కరకట్ట రోడ్డులో బైక్‌పై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో కుడికాలు విరిగింది. నాకు భార్య, ఇద్దరు కుమార్తెలు. ఇంటికి ఆధారమైన నేనే ఏళ్లుగా వారికి భారంగా మారా. ఇప్పుడిప్పుడే కోలుకుంటూ కృత్రిమ కాలు సాయంతో నా వృత్తి చేసుకుంటున్నా. - మహమ్మద్ గౌస్ బాషా

భారీ పగుళ్లతో కలవరం..

రివర్ కన్జర్వెన్సీ (ఆర్సీ) చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేస్తేనే ఇసుక టిప్పర్ల బెడద తగ్గుతుంది. కరకట్ట మరింత బలహీనపడితే విజయవాడ నుంచి మచిలీపట్నం మీదుగా అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక తదితర మండలాలకు 120 కి.మీ. తిరిగి రావాల్సిందే. ఇప్పటికే కరకట్ట చాలాచోట్ల భారీ పగుళ్లతో కుంగింది.

ఆసాంతం గండాలే

విజయవాడ నుంచి పులిగడ్డ వరకు 60 కి.మీ. యనమలకుదురు, పెదపులిపాక, చోడవరం, మద్దూరు, రొయ్యూరు, వల్లూరుపాలెం, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, కళ్లంవారిపాలెం, దేవరపల్లి, గుర్విందపల్లి, ఐలూరు, అప్పారావుపేట, లంకపల్లి, శ్రీకాకుళం, వెలువోలు, నడకుదురు, కొత్తపాలెం తదితర గ్రామాల్లో దారి విపరీతంగా ధ్వంసమైంది.

నిధుల కోసం మరోసారి ప్రభుత్వానికి నివేదిస్తాం..

కరకట్ట పటిష్ఠానికి, కొత్త లేయర్ నిర్మాణానికి రూ.139 కోట్ల అంచనాల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. మరోసారి సమస్య తెలియజేస్తాం. - ఆర్.రవికిరణ్, నీటిపారుదలశాఖ ఈఈ

సుస్థిర వృద్ధి.. సంకల్ప సిద్ధి!

★ మార్చి31 నాటికి లక్ష్యసాధనకు చక్కటి కసరత్తు
★ రూ.4,17,412 తలసరి ఆదాయం వైపు పరుగు..

ఈనాడు, అమరావతి

ఎన్టీఆర్ జిల్లా.. విజన్-2047 దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. మార్చి-31తో ఆర్థిక ఏడాది ముగియనున్న వేళ.. వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాల్లో ఈ ఏడాది లక్ష్యాలు చేరుకునేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. జీడీడీపీ... తలసరి ఆదాయం విషయంలో మంచి ఫలితాలు సాధిస్తున్న నేపథ్యంలో భవిష్యత్తులో మరింత వృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు.

లక్ష్యం దిశగా పయనం..

✪ 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.1,12,057 కోట్ల జీడీడీపీ(గ్రాస్ డిస్ట్రిక్ట్ డొమస్టిక్ ప్రొడెక్ట్) లక్ష్యంగా పెట్టుకున్నారు. 2024-25లో రూ.93,132 కోట్లు నుంచి 2026 ఫిబ్ర వరికి రూ.1,05,173 కోట్లు జీడీడీపీ సాధించారు. ✪ 2024-25లో జిల్లా తలసరి ఆదాయం రూ.3,47,623 మాత్రమే ఉండగా మంచి ఫలితాలు సాధిస్తున్నారు. 2025-26కి రూ.4,17,412 తలసరి ఆదాయం సాధన లక్ష్యం కాగా ఇప్పటికే రూ.3,91,390కి చేరుకున్నారు. ✪ ఇప్పటి వరకు జీవీఏ (గ్రాస్ వాల్యూ ఎడిషన్) వ్యవసాయ రంగంలో రూ.11,473 కోట్లు, పరిశ్రమల్లో రూ.20,190 కోట్లు, సేవారంగంలో 65,291 కోట్లకు చేరుకుంది.

కార్యాచరణ ఇలా... ✪ వ్యవసాయంలో వృద్ధి రేటు ఆశించిన మేర లేకపోవడంతో కలెక్టర్ సేంద్రియ సాగు ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రచించారు. రైతు సాధికార సంస్థ ద్వారా సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న రైతులకు శిక్షణ ఇస్తూ అధిక రాబడి పొందేలా చేయాలనేదే లక్ష్యం. జిల్లాలో సేంద్రియ సాగు చేసే రైతుల సంఖ్యను 20 వేల వరకు పెంచారు. ✪ పారిశ్రామిక పార్కుల ఏర్పాటు వేగవంతం ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నారు. రైజ్ పేరుతో మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడానికి గుంటుపల్లి దగ్గర ప్రత్యేక శిక్షణ కేంద్రం ఏర్పాటు కొలిక్కి వస్తోంది. ✪ జిల్లాలో పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి.. ఆంధ్రా ట్యాక్సీతో పర్యాటకాన్ని మరింత చేరువ చేయడంతో సేవల రంగాన్ని పురోగతి దిశలో నడిపిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే సేవారంగం ద్వారా సమకూరే ఆదాయం రూ.8 వేల కోట్లు పెరిగింది. రానున్న కాలంలో మరింత పెంచాలనేదే ప్రణాళిక.

జీవీఏ పథం... (రూ.కోట్లలో)

రంగం	2024-25 సాధన	2025-26 లక్ష్యం
వ్యవసాయం	10,895	12,632
పరిశ్రమలు	17,728	21,113
సేవా రంగం	58,629	69,220
జీడీవీఏ	87,252	1,02,965

అవగాహనతోనే ఆర్థిక మోసాల నుంచి రక్షణ

ఎన్టీఆర్ కలెక్టరేట్: ఆర్థిక మోసాల నుంచి రక్షణ పొందేందుకు ప్రతి ఒక్కరికీ ఆర్థిక అక్షరాస్యత అవసరమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. బ్యాంకింగ్ సేవలు, బీమా, పింఛను, డిజిటల్ ఆర్థిక భద్రతపై అవగాహన కలగడానికి, సరైన ఆర్థిక నిర్ణయాలను తీసుకోవడానికి అది కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీలు, పొదుపు అలవాట్లపై ప్రజలు మరింత చైతన్యం కావాలన్నారు. ఆర్‌బీఐ-ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలకు ఈనెల 9వ తేదీ సోమవారం శ్రీకారం చుట్టారు. వారోత్సవాలు ఈనెల 13వ తేదీతో ముగుస్తాయి. ఈక్రమంలో ప్రచార పత్రాలను కలెక్టరేట్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీఐసీ జీఎం మధు, ఎస్‌బీఐ, కెనరా బ్యాంకుల సమన్వయకర్తలు జగదీష్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

ఆఖరి పద్దూ.. బడాయే..!

రూ.1,968.13 కోట్లతో ప్రవేశపెట్టిన పాలకవర్గం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

విజయవాడ నగర పాలక సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం లభించింది. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన మంగళవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో రూ.1968.13 కోట్ల ప్రస్తుత బడ్జెట్, 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.1309.52 కోట్ల బడ్జెట్‌ను మేయర్ సభ ముందు ఉంచారు. అధికార, విపక్ష సభ్యుల అభ్యంతరాలు, ఆరోపణలు, సవరణల మధ్య బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు.
✪ మేయర్ భాగ్యలక్ష్మి 16 పేజీల బడ్జెట్‌ని సభలో చదివి వినిపించారు. గత, ప్రస్తుత ఆర్థిక సంవత్సరాల్లో ప్రజలకు మేలు చేసేలా బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు ఆమె తెలిపారు. గత ఐదేళ్లలో నగరాభివృద్ధికి నిధుల కేటాయింపు, చేపట్టిన పనుల గురించి వివరించారు. నగరాభివృద్ధికి పెద్దపీట వేశామని తెలిపారు.

ఉన్నవి లేనట్లు... లేనివి ఉన్నట్లు..

బడ్జెట్‌పై తెదేపా ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, ఉమ్మడి వెంకటేశ్వరరావు తదితర సభ్యులు స్పందించారు. మేయర్ ప్రసంగం తియ్యగా, మాటలు కోటలు దాటేలా ఉందని విమర్శించారు. ఉన్నవి లేనట్లు... లేనివి ఉన్నట్లు బడ్జెట్‌లో చూపించారని అన్నారు. విజయవాడ అంతా అభివృద్ధి చెందిందని, మరో పదేళ్లు ఎలాంటి పనులు చేపట్టాల్సిన అవసరం లేదన్నట్లు, అన్నీ తామే చేసేశామన్నట్లు చెప్పారని విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం తప్పులతడకగా సాగిందని పేర్కొన్నారు. నగరంలో 18 డివిజన్లు కొండ ప్రాంతంలో ఉన్నాయని, 2.50 లక్షల మంది నివాసం ఉంటున్నారని, ఆయా ప్రాంతాల అభివృద్ధికి రూ.5 కోట్లు మాత్రమే కేటాయించడం తగదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరం అభివృద్ధి చెందిందని, వసతులు కల్పించామని తెలిపారు.

కార్పొరేషన్ బడ్జెట్ (2026-27) రూ. కోట్లలో

రాక		పోక	
		రెవెన్యూ ఖర్చు	794.98
రెవెన్యూ ఆదాయం	923.53	క్యాపిటల్ వ్యయం	767.09
క్యాపిటల్ రాబడి	971.04	రుణాల తిరిగి చెల్లింపు	8.02
డిపాజిట్లు, అడ్వాన్సులు	73.56	డిపాజిట్లు, అడ్వాన్సులు	73.56
మొత్తం	1,968.13	మొత్తం	1,643.65

కౌన్సిల్‌లో మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి

ఆదాయాలు.. రూ. కోట్లలో

పన్నుల నుంచి	327.09
అసైన్డ్ రెవిన్యూ	81.90
పట్టణ ప్రణాళిక, ఇతర:	48.05
లైసెన్సు ఫీజులు, పరిపాలన ఛార్జీలు	7.14
అమ్మకం, అద్దెలు	0.95
మార్కెట్, రెమ్యూనరేటివ్ ఎంటర్‌ప్రైజెస్	45.30
నీటి సరఫరా, భూగర్భ డ్రెయినేజీ	76.83
ఇతర ఆదాయాలు	336.29
మొత్తం	923.55

ఖర్చులు...

జీతాలు	265.38
నిర్వహణ	298.02
రిపేర్లు	186.11
అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు	39.71
ఇతర ఖర్చులు	5.76
మొత్తం	794.98

అంతా అంకెల గారడీ

దారితెన్ను లేని బడ్జెట్ ప్రవేశపెట్టారని సీపీఎం సభ్యుడు బోయి సత్యబాబు ఆరోపించారు. నగరానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రూ.వందల కోట్ల నిధులు రావాల్సి ఉన్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదని అన్నారు. బడ్జెట్ అంతా అంకెల గారడిగా ఉందని విమర్శించారు. ఈ బడ్జెట్ నగరాన్ని దివాళా తీయిస్తుందని పేర్కొన్నారు. గుత్తేదారులకు రూ.250 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ఒప్పంద కార్మికులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉందని అన్నారు.

ఐదేళ్లలో అభివృద్ధి చేశాం

పాలక పక్షమైన వైకాపా సభ్యులు వెంకట సత్యనారాయణ, బండి పుణ్యశీల మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా గత ఐదేళ్లలో విజయవాడ నగరం అభివృద్ధి సాధించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం లేదని తెలిపారు. బుడమేరు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి నిధులు ఇప్పటివరకు రాలేదని, నగర పాలక సంస్థ సాధారణ నిధులు రూ.7.50 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

దినేష్... దొరికాడు!

☛ గ్యాస్ ఏజెన్సీలో తుపాకీతో హల్‌చల్
☛ నగదుతో పరారైన ప్రధాన నిందితుడు

ఈనాడు, అమరావతి

గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి.. తుపాకీతో బెదిరించి... నగదు అపహరించుకెళ్లిన కేసులో ఒక నిందితుడు దొరికాడు. ఈ కేసులో దినేష్ ప్రధాన నిందితుడు. మరో ఇద్దరు నిందితులు భజరంగి, ధీరజ్‌ల ఆచూకీ ఇంకా దొరకలేదు. నేరం చేసిన తర్వాత వీరంతా రైలులో తమ రాష్ట్రమైన రాజస్థాన్ పారిపోయారు. విజయవాడ నుంచి అక్కడికి వెళ్లిన ప్రత్యేక బృందం నిందితుడిని అరెస్టు చేసింది. బుధవారం స్థానిక కోర్టులో హాజరుపరిచి అనంతరం ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తేనున్నారు.

ద్విచక్ర వాహనంపై ఖమ్మానికి...

తమను పనిలోంచి తొలగించారనే కోపంతో గ్యాస్ డెలివరీ బాయ్స్ దినేష్, భజరంగిలు స్నేహితుడు ధీరజ్‌ను తీసుకుని గత వారం రమ్యకృష్ణ ఏజెన్సీకి వెళ్లారు. అక్కడ తుపాకీతో బెదిరించి కౌంటర్‌లోని ఉద్యోగినుల నుంచి రూ.1.50 లక్షలు, రెండు ఫోన్లను ఎత్తుకెళ్లారు. వీరు ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. ఇది వీరు అద్దెకుండే ఇంటి కింద వ్యక్తిదని తేలింది. నిందితులు అదే బైక్‌పై ఖమ్మం వరకు వెళ్లారు. అక్కడ వాహనాన్ని ఆపి రైలులో హైదరాబాద్ వెళ్లారు. అక్కడ మరో రైలును పట్టుకుని రాజస్థాన్ చేరుకున్నారు.

ఇన్‌స్టాగ్రామ్‌లో సంభాషణలు...

నేరం చేశాక నిందితులు ఫోన్లను స్విచాఫ్ చేసుకున్నారు. తర్వాత మొబైళ్ల నుంచి సిమ్‌లను తొలగించారు. ఎవరి గ్రామాలకు వారు వెళ్లిపోయారు. ఫోన్లలో కాకుండా ఇన్‌స్టాగ్రామ్‌లో వీరు నిత్యం టచ్‌లో ఉండేవారు. బికనీర్ జిల్లా ధానోక్‌కు చెందిన దినేష్ తన స్వస్థలానికి వెళ్లిపోయాడు. భజరంగి జోధ్‌పూర్ వెళ్లాడు. వీరితో ఇటీవల వరకు కలిసి పనిచేసిన రాజస్థాన్‌కు చెందిన వీరి స్నేహితుల సాయంతో ప్రత్యేక బృందం అక్కడకు వెళ్లింది. పోలీసుల జాడను పసిగట్టి మిగిలిన ఇద్దరు పరారయ్యారు. దినేష్ గ్రామానికి వెళ్లిన పోలీసులకు ఇంట్లో దొరికిపోయాడు. నిందితుడి నుంచి తుపాకీ కూడా స్వాధీనం చేసుకోగా... అది బొమ్మ తుపాకీగా తేలింది.

పోలీసులకు చిక్కిన దినేష్

కాలువలకు 2,892 క్యూసెక్కుల నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: విజయవాడ నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టా పరిధిలోని పంట కాలువలకు మంగళవారం 2,892 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 2,304, కృష్ణా తూర్పు(కేఈ) ప్రధాన కాలువకు 502, గుంటూరు ఛానల్‌కు 86 క్యూసెక్కులను విడుదల చేశారు. కేఈ ప్రధాన కాలువ నుంచి కేఈబీకి 302, బందరు కాలువకు 200 క్యూసెక్కులు ఇస్తున్నారు.

అరాచకమైనా.. వెలగని!

☛ వీధి దీపాల కోటాలో.. విద్యుత్తు వాడకం
☛ పల్లెనిధులతో కొడాలి వెంచర్‌కు వెలుగు

ఈనాడు, అమరావతి- ఈనాడు డిజిటల్, మచిలీపట్నం - న్యూస్‌టుడే, గుడివాడ

అధికారాన్ని అడ్డం పెట్టుని వైకాపా నేత కొడాలి నాని అడ్డగోలుగా విద్యుత్తు చౌర్యానికి పాల్పడ్డారు. వైకాపా హయాంలో.. గుడివాడ మండలం లింగవరంలో తన కొడాలి కన్వెన్షన్‌కు పక్కనే వేసిన వెంచర్‌లోని ప్లాట్లకు గ్రామపంచాయతీ పేరుతో వీధిదీపాలను వేసుకున్నారు. వీధిదీపాల కోటాలోనే.. ఏళ్ల పాటు విద్యుత్తు అప్పనంగా వాడుకున్నారు. అనుమతుల్లేకుండా.. ట్రాన్స్‌ఫార్మర్లనూ పెట్టించుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలకే వెలుగు చూడగా.. విద్యుత్తు అధికారులొచ్చి అక్రమం నిజమేనని తేల్చినా.. ఏ చర్యలూ లేకపోవడం దారుణం.

వైకాపా అధికారంలో ఉండగా నాటి ముఖ్యమంత్రి జగన్ లింగవరంలో 2021లో పర్యటించారు. అప్పుడే.. కె.కన్వెన్షన్‌ను అనుకుని ఉన్న తన వెంచర్‌లో... అధికారులను బెదిరించి మరీ పంచాయతీ నిధులతో వీధిదీపాలు వేయించారు. ఈ ప్రైవేటు వెంచర్‌కు నాటి పంచాయతీ కార్యదర్శి పి.జనార్దనరావు పేరుతో కనెక్షన్ తీసుకున్నారు. 2021 నవంబరు 11న సర్వీసు నంబరుతో (6111 1150 01109) వీధిదీపాలు తన ఆధీనంలోని వెంచర్‌లో అక్రమంగా వేయించుకున్నారు. రూ.లక్షల బిల్లుల భారాన్ని లింగవరం పంచాయతీపై మోపారు.

విచ్చలవిడి వాడకం..

వైకాపా హయాంలో వైఎస్సార్ ఛారిటబుల్ ట్రస్టు పేరుతో గుడివాడలో కె.కన్వెన్షన్ వద్ద ఉన్న ఈ ప్రైవేటు వెంచర్‌లో సంక్రాంతి జూదాలు భారీగా జరిగాయి. రాత్రీపగలు భారీ తెరలు పెట్టారు. క్యాసినో, కోడిపందేలు విచ్చలవిడిగా జరిగాయి. అప్పట్లోనే జగన్ ఎండ్ల బండి పోటీలను ప్రారంభించడానికి వస్తున్నారని.. రైతుల ట్రాన్స్‌ఫార్మర్లను అక్రమంగా కె.కన్వెన్షన్ వెంచర్‌లో పెట్టించారు. విద్యుత్తు స్తంభాలను పైసా చెల్లించకుండా పంచాయతీ పేరుతో వేయించుకున్నారు. లక్షల యూనిట్ల విద్యుత్తు చౌర్యం చేశారు.

నివేదికలు ఏమయ్యాయో..?

కొడాలి నాని అక్రమాలపై ఫిర్యాదులు అందటంతో 2025 ఏప్రిల్ 30న యాంటీ పవర్ థెఫ్ట్ స్క్వాడ్(ఏపీటీఎస్) ఆధ్వర్యంలో కె.కన్వెన్షన్, సబ్‌స్టేషన్‌లో తనిఖీలు చేశారు. రికార్డులు పరిశీలించి అక్రమాలు నిజమేనని తేల్చారు. ఎక్కడెక్కడ అక్రమాలు జరిగాయో తేల్చడానికి గత ప్రభుత్వంలో ఇక్కడ పనిచేసిన అధికారులనూ విచారించాలన్నారు. అక్రమాలకు పాల్పడిందెవరో.. విద్యుత్తు సామగ్రి మాయం చేసిన తీరు.. విద్యుత్తు చౌర్యానికి పాల్పడిన వైనంపై ఉన్నతాధికారులకు నివేదించారు. నెలలు గడిచినా.. విచారణ పేరుతో కాలయాపనే తప్ప చర్యల్లేవు.

పిల్లల విక్రయ కేసులో నిందితుడిగా బాబు

ఈనాడు - అమరావతి: పిల్లల విక్రయాల కేసులో కొత్తగా మరొకరిని పోలీసులు నిందితుడిగా చేర్చనున్నారు. పిల్లల్ని తీసుకొచ్చి కవితకు అప్పగించడంలో గుజరాత్‌కు చెందిన బాబు కీలక పాత్ర పోషించినట్లు తేలింది. ఇప్పటి వరకు ఈ కేసులో ఇతని పేరు లేదు. దీనిపై పోలీసులకు కొంత సమాచారం ఉంది. తాజాగా ముంబయికి చెందిన నిందితురాలు కవిత ఇంటరాగేషన్‌లో వెల్లడించింది. ఈ నేపథ్యంలో భవానీపురం, రెండో పట్టణ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో బాబు పేరును చేర్చనున్నారు.

రాజస్థాన్ గిరిజన కుటుంబాల పిల్లలే లక్ష్యం: అనిల్, సతీష్‌లు పిల్లల్ని తీసుకొచ్చి ముంబయిలో కవితకు ఇచ్చేవారు. ఆమె వారిని విజయవాడలో ఉన్న బలగం సరోజినికి విక్రయాల కోసం పంపేది. గతంలో అనిల్.. కవితకు చెందిన ఇంట్లో ఉండేవాడు. అక్కడికి అతని బంధువైన బాబు వస్తుండేవాడు. అలా కవితతో పరిచయమైంది. అనిల్, బాబు.. గుజరాత్‌లో జొతాసన్ గ్రామస్థులు. ఇది గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల సరిహద్దున ఉంది. అక్కడికి రాజస్థాన్‌కు చెందిన పలు గిరిజన కుటుంబాలు పనుల నిమిత్తం వస్తుంటాయి. వీరు పిల్లలను పోషించలేక రూ.30 వేలకు అమ్మేవారు. వీరి నుంచి పిల్లల్ని కొని కవితకు ఇచ్చేవారు. బంధువుల్లో పోషించే స్థోమత లేని పిల్లల్ని బాబు తీసుకుని కవితకు చేర్చేవాడు.

ఆ ఇద్దరు దొరికితే..: ఈ కేసులో ఇంకా ఇద్దరు నిందితులు దొరకాల్సి ఉంది. ముంబయి ముఠాలో పిల్లల రవాణాకు కొరియర్‌గా వ్యవహరించిన నూరి అరెస్టు కావాల్సి ఉంది. ఆమె థానే సమీపంలో ఉంటున్నట్లు తేలింది. అక్రమ రవాణాలో కవితకు సహాయం చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఒకసారి ముంబయి నుంచి పిల్లల్ని విజయవాడ తీసుకొచ్చి సరోజినికి అప్పగించింది. పోలీసులు ప్రధానంగా దిల్లీ ముఠాలో కీలక నిందితురాలైన ప్రియాంక అరెస్టుపై దృష్టి పెట్టారు. త్వరలో ప్రత్యేక బృందాన్ని పంపనున్నారు. గత నెలలో దిల్లీ, యూపీ వెళ్లిన ప్రత్యేక బృందం నుంచి కొద్దిలో తప్పించుకుంది. అప్పటి నుంచి ఆమె కదలికలపై నిరంతర నిఘా పెడుతున్నారు. కిరణ్‌శర్మకు సహాయం కోసం విజయవాడ వచ్చి భర్తి పోలీసులకు పట్టుబడింది. ఈమెను కస్టడీకి కోరుతూ మహిళా స్టేషన్ పోలీసులు వారెంట్ దాఖలు చేశారు. త్వరలో అదుపులోకి తీసుకుని విచారించే వీలుంది.

కనబడుటలేదు



ఈ ఫోటోలోని వ్యక్తి పేరు ఆలపాటి నాగేశ్వరరావు గారు, ఏలూరు. వయస్సు 57 సం॥ లు , 09.02.2026 నుంచి కనబడుటలేదు. AP39 CD 4113 సుజుకి ఏక్సస్125 స్కూటర్‌పై వెళ్ళారు ఆచూకీ తెలిసిన వారు దయచేసి తెలుపగలరు. తెలియజేసినవారికి తగిన బహుమతి ఇవ్వబడును
ఫోన్: 9848132791, 9885555789
9440451515, 9989273337

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our VIJAYAWADA BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT VV	50	2,00,000	1,00,00,000
LT V	50	1,00,000	50,00,000
LT CC	50	60,000	30,00,000
LT X	50	20,000	10,00,000
FT Z	40	25,000	10,00,000
TT X	30	20,000	6,00,000
FT N	40	12,500	5,00,000
LT T	50	10,000	5,00,000

Please Contact Branch Manager Mr. K. KRISHNA MOHAN, for further details.
Mobile No. 80082-23481, Landline: 0866-2433270, 2432870

(c) eenadu

నింగి నుంచి పసిగట్టి.. నేరస్థుల పనిపట్టి..

42 డ్రోన్లతో నిరంతర నిఘా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

ట్రిపుల్ రైడింగ్ చేస్తున్నారా..? ఎవరూ చూడడం లేదని సీసీ కెమెరాలు లేని ప్రాంతాల్లో వన్‌వేలో వేగంగా దూసుకుపోతున్నారా..?

సీసీ కెమెరాలు లేవని.. పోలీసులు రాలేరని ఇసుక తిన్నెల్లో జూదం ఆడుతున్నారా..? అయితే కష్టాలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్‌పై నిఘా ఉంచేందుకు ఆధునిక సాంకేతికత వినియోగిస్తున్నారు. డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతున్నారు. దాదాపు 3 కి.మీ పరిధిలో ఆకాశం నుంచి నిఘా వేస్తూ అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తున్నారు.

డ్రోన్‌ను గమనించి పారిపోతున్నారిలా..

ఎన్టీఆర్ కమిషనరేట్‌లో శాంతిభద్రతల పోలీస్ స్టేషన్లకు 28 డ్రోన్లు, 7 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లకు 14 డ్రోన్లు కేటాయించారు. వీటిని కమాండ్ కంట్రోల్ సెంటరుకు అనుసంధానం చేశారు. నిరంతరం ఈ కెమెరాల ద్వారా నిఘా ఉంచుతూ తక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌ల ఆటకట్టు

కృష్ణా నది గర్భంలోని ఇసుక తిన్నెల్లో జూదమాడుతుంటారు. రైల్వేయార్డుల పరిసరాల్లో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లు సంచరిస్తుంటాయి. వీరిని కట్టడి చేసేందుకు డ్రోన్ల ద్వారా నిఘా పెడుతున్నారు. స్కూళ్లు, కళాశాల పరిసరాల్లో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటున్నారు. ఇక ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా అస్త్రం యాప్ ద్వారా ట్రాఫిక్ నిలిచిపోయిన ప్రాంతాలను గుర్తించి తక్షణం అక్కడకు డ్రోన్ పంపించి ట్రాఫిక్ జామ్‌కు కారణాలు అన్వేషిస్తున్నారు. తద్వారా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. ధర్నాలు, రాస్తారోకోలపై నిఘా వీఐపీ బందోబస్తులో ప్రత్యక్ష ప్రసారాన్ని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేసి పర్యవేక్షిస్తున్నారు. సురక్షితమైన ప్రయాణమే లక్ష్యంగా డ్రోన్ సాంకేతికత వినియోగిస్తున్నట్లు ట్రాఫిక్ డీసీపీ షిరీన్‌బేగం వెల్లడించారు.

తెలుగు భాషను దశదిశలా చాటిన ఘనుడు శ్రీకృష్ణదేవరాయలు

'శ్రీకాకుళం శ్రీమహావిష్ణువు' గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ దుర్గాప్రసాదరావు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తదితరులు

ఘంటసాల, న్యూస్‌టుడే: తెలుగు భాషను దశదిశలా చాటిన ఘనుడు శ్రీకృష్ణదేవరాయలు అని రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, రాష్ట్ర ప్రభుత్వ హైపవర్ కమిటీ ఛైర్మన్ జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు అన్నారు. మంగళవారం రాత్రి కృష్ణా జిల్లా శ్రీకాకుళంలో శ్రీకాకుళేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఏపీ భాషా సాంస్కృతిక శాఖ, ఏపీ దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహకారంతో దివి ఐతిహాసిక మండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు మహోత్సవాలను జస్టిస్ దుర్గాప్రసాదరావు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఏపీ భాషా సాంస్కృతిక శాఖ సీఈవో రేగుళ్ల మల్లికార్జునరావు, తదితర ప్రముఖులతో కలసి ప్రారంభించారు. మొదట అతిథులకు రుత్వికులు భాస్కరాచార్యుల బృందంతో కలసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి సత్కరించారు. ఆలయంలో వారు ప్రత్యేక పూజలు జరిపారు. జస్టిస్ దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ రాయలు వారు ఆంధ్రమహావిష్ణువును దర్శించి బస చేసిన పుడు స్వామివారు కలలో కన్పించి మహా కావ్యాన్ని రాయమని ఆదేశించగా ఆముక్తమాల్యద రచనను ప్రాంగణంలో ప్రారంభించడం గొప్ప విశేషమన్నారు. ఆముక్తమాల్యద ప్రబంధం పంచ మహా కావ్యాలలో ఒకటిగా ఖ్యాతి పొందడం తెలుగు ప్రజలకు గొప్ప వరమన్నారు. ఎమ్మెల్యే మండలి మాట్లాడుతూ తెలుగుజాతి చరిత్ర శ్రీకాకుళం నుంచే ప్రారంభం అయ్యిందని, మొదట ఆంధ్ర రాజులు ఇక్కడి నుంచే పాలన సాగించారని పేర్కొన్నారు. 1518 ఫిబ్రవరి 11న శ్రీకృష్ణదేవరాయలు శ్రీకాకుళం విచ్చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని 2007 నుంచి రాయలు వారి మహోత్సవాలను శ్రీకాకుళంలో జరుపుతున్నట్లు పేర్కొన్నారు. జస్టిస్ దుర్గాప్రసాదరావు, ప్రముఖ కవి దివంగత వేటూరి సుందరరామమూర్తి సతీమణి సీతామహలక్ష్మమ్మ, డాక్టర్ స్మితా మాధవ్ తదితర ప్రముఖులను ఘనంగా సత్కరించారు. తొలుత 'శ్రీకాకుళం శ్రీమహావిష్ణువు' గ్రంథాన్ని జస్టిస్ దుర్గాప్రసాదరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.సాయిబాబు, అభ్యుదయ తెలుగు అవధాని పాలపర్తి శ్యామలానందప్రసాద్, ఆలయ ఏసీ దాసరి శ్రీరామవరప్రసాద్, ఈవో చెన్నకేశవరావు, సీనియర్ పాత్రికేయులు మాశర్మ, కూటమి నాయకులు తుమ్మల చౌదరిబాబు, గొర్రెపాటి వెంకటరామకృష్ణ, తాడికొండ వెంకటేశ్వరరావు(చిన్నా), తోట కనకదుర్గ, కొల్లూరి వెంకటేశ్వరరావు, రవిప్రసాద్, కృష్ణమూర్తి, తహసీల్దార్ విజయప్రసాద్, ఎంపీడీవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల కోర్కెలు తీర్చే తల్లి... మేరీమాత

గుణదల ఉత్సవాలకు పోటెత్తిన విశ్వాసులు

కిక్కిరిసిన గుణదల రోడ్డు

సమిష్టి దివ్యపూజాబలి సమర్పిస్తున్న బిషప్‌లు పిల్లి ఆంథోనిదాస్, తెలగతోటి రాజారావు

కొండపైన శిలువను దర్శించుకుంటున్న విశ్వాసులు

గుణదల, న్యూస్‌టుడే: విజయవాడ గుణదల మేరీమాత ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం రెండో రోజు ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా నెల్లూరు కథోలిక పీఠం సహాయక పీఠాధిపతి బిషప్ పిల్లి ఆంథోనిదాస్ హాజరై విశ్వాసులకు సందేశం ఇచ్చారు. మేరీమాత తన కుమారుడైన ప్రభువును సంపూర్ణమైన శిష్యురాలిగా జీవించారని, మనం కూడా ప్రభువుపట్ల పూర్ణంగా జీవించాలని సూచించారు. భక్తుల కోర్కెలు తీర్చే తల్లిగా మేరీమాత నీరాజనాలు అందుకుంటున్నారని పేర్కొన్నారు. అనంతరం విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావు, బిషప్ పిల్లి ఆంథోనిదాస్, మోన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్, పుణ్య క్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు, డయోసిస్‌కు చెందిన 110 మందికిపైగా గురువులు సమిష్టి దివ్యపూజాబలి సమర్పించారు. రెండో రోజు గుణదల కొండ మార్గాలన్నీ జన సంద్రంగా మారాయి. భారీ సంఖ్యలో విశ్వాసులు వేడుకలకు హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రేపు సిద్ధార్థ వైద్య కళాశాలలో స్టెమ్ సెల్ దాతల నమోదు

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వైద్యులు అమ్మన్న, ఏడుకొండలరావు, సాయివిజయ, శివ

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: సిద్ధార్థ వైద్య కళాశాల అలూమ్ని, ధాత్రి సంస్థ సహకారంతో ఈ నెల 12వ తేదీ గురువారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్టెమ్ సెల్ దాతల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఏడుకొండలరావు, సిద్ధార్థ పూర్వ విద్యార్థుల సంఘం (అలుమ్ని) ప్రతినిధి డా.అమ్మన్న, ధాత్రి ఫౌండేషన్ ప్రతినిధి డా.శివ తెలిపారు. మంగళవారం కళాశాలలోని ప్రిన్సిపల్ ఛాంబర్‌లో కార్యక్రమం గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... స్టెమ్ సెల్ దానం ప్రాణదానంతో సమానమని, 18-50 సంవత్సరాల వయసు గలవారు ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. రక్త క్యాన్సర్, తలసీమియా, అప్లాస్టిక్ ఎనీమియా వంటి ప్రాణాంతక రక్త సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్న రోగులకు స్టెమ్ సెల్ మార్పిడి నిర్ధారిత ప్రాణ రక్షణ చికిత్స అని తెలిపారు. స్టెమ్ సెల్ దాతల నమోదు ప్రక్రియ సులభతరం, సురక్షితమైనదని చెప్పారు. సమ్మతి పత్రం భర్తీ చేయడం, స్వాబ్ నమూనా తీసుకోవడం మాత్రమే ఉంటుందని తెలిపారు. ధాత్రి సంస్థ ప్రతినిధి సాయివిజయ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

చెవుటూరులో సాగిన సైకిల్ ర్యాలీ

జి.కొండూరు, న్యూస్‌టుడే: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మైలవరం ఏసీపీ వై ప్రసాదరావు సూచించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డ్రగ్స్‌పై దండయాత్ర సైకిల్ ర్యాలీ మంగళవారం మండలంలోని చెవుటూరు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. సైకిల్ ర్యాలీ చెవుటూరు చేరుకునేసరికి విద్యార్థులు, గ్రామస్థులు ఘనస్వాగతం పలికి వెంకటాపురం, కుంటముక్కల గ్రామాల మీదుగా సాగింది. కార్యక్రమంలో మైలవరం సీఐ దాడి చంద్రశేఖర్, జి.కొండూరు ఎస్సై కె సతీష్‌కుమార్, తెదేపా జిల్లా కార్యదర్శి పజ్జూరు రవికుమార్, తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంకా నాగేశ్వరరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఉయ్యూరు వెంకటనరసింహారావు, వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు, తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షుడు పామర్తి వెంకటేశ్వరరావు, డీసీ ఛైర్మన్ ఉమ్మడి వెంకటస్వామి, ప్రత్తిపాటి ఆదాం, రామిశెట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

కేరళలో భాజపా విజయం అద్భుత ఘట్టం

మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పక్కన తిరువనంతపురం మేయర్ రాజేష్, డిప్యూటీ మేయర్ ఆశ, కార్పొరేటర్లు, నాగభూషణం తదితరులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: కేరళ రాజధాని తిరువనంతపురంలో భాజపా తొలిసారి మున్సిపల్ కార్పొరేషన్‌ను దక్కించుకోవడం ఒక అద్భుత ఘట్టమని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ప్రధాని మోదీని కలిసేందుకు కేరళ ఎక్స్‌ప్రెస్‌లో దిల్లీ వెళ్తున్న కార్పొరేటర్లకు మంగళవారం విజయవాడ రైల్వేస్టేషన్‌లో భాజపా నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. గత 70 ఏళ్లలో కేరళ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. మార్క్సిస్టుల హింసాకాండలో సుమారు 76 మంది భాజపా కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. తిరువనంతపురం మేయర్‌గా ఎన్నికైన రాజేష్‌పై గతంలో రెండు సార్లు హత్యాయత్నాలు జరిగాయని, డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన ఆశ మూడు సార్లు కార్పొరేటర్‌గా గెలుపొందిన మహిళ అని కూడా చూడకుండా ఆమెపై కూడా దాడి చేశారన్నారు. విజయం సాధించిన 56 మంది కార్పొరేటర్లను ప్రధాని మోదీ స్వయంగా ఆహ్వానించారని తెలిపారు. శబరిమల పవిత్రతను కాపాడడంలో కేరళ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అనంతరం కార్పొరేటర్లను సత్కరించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా భాజపా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ప్రోటోకాల్ ఇన్‌ఛార్జి పాతూరి నాగభూషణం, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా, బొడ్డు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాలుగు నూతన ఇసుక రేవులకు ఏజెన్సీలు

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నాలుగు నూతన ఇసుక రేవులను గుర్తించారు. వీటిలో మాన్యువల్ పద్ధతిలో ఇసుక తవ్వకం నిమిత్తం ఇ-టెండర్ ప్రక్రియ ద్వారా ఏజెన్సీలను ఎంపిక చేయడానికి నిర్ణయించినట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని నగరంలోని కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట మండలం మల్కాపురం, చందర్లపాడు మండలం ఏటూరు, మున్నలూరు, ఫనిఆత్కూరు రేవులకు ఏజెన్సీలను ఎంపిక చేస్తామన్నారు. సెమీ మెకనైజ్డ్ పద్ధతిలో చందర్లపాడు మండలం పొక్కునూరు-4 రేవులో ఇసుక తవ్వకానికి ఇ-టెండర్ ద్వారా ఏజెన్సీ ఎంపిక చేయడానికి నిర్ణయించినట్టు వివరించారు.

పట్టా భూముల్లో ఇసుక వెలికితీతకు అనుమతులు

పట్టా భూముల్లో ఇసుక వెలికి తీయడానికి.. పట్టాదారులు జ్వాలా ప్రసాద్(మల్కాపురం, జగ్గయ్యపేట మండలం), గంటా లక్ష్మణ్ (దాములూరు, ఇబ్రహీంపట్నం మండలం)లకు అనుమతులు మంజూరు చేసినట్టు వెల్లడించారు. జిల్లాలో ఇసుకకు కొరత లేదన్నారు. అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిటీ మెంబర్ కన్వీనరు శ్రీనివాసకుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం

కనకదుర్గ ఆలయ బృహత్ ప్రణాళిక కొలిక్కి తెస్తాం

విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి వెల్లడి

ఈనాడు - అమరావతి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా నిర్దేశించుకుని.. ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన నియోజకవర్గ ర్యాంకింగుల్లో విజయవాడ పశ్చిమ అగ్రస్థానంలో ఉండడం ఆనందంగా ఉందన్నారు. ఇందులో ప్రజల సహకారం ఎంతో ఉందన్నారు. ఇప్పటి వరకు 25 శాతమే చేశాననీ, ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. మంగళవారం.. కానూరులోని తన నివాసంలో సుజనా చౌదరి విలేకరులతో మాట్లాడారు. 'నో చందా.. నో దందా' నినాదంతో తాను ముందుకు వెళ్తున్నానని చెప్పారు.

☛ ప్రజలకు వైద్యం అందించడంపై ప్రధానంగా దృష్టి సారించానని, గర్భిణులకు ప్రసూతి కేంద్రాల ఏర్పాటు, పాఠశాలల్లో స్వచ్ఛంద సంస్థల తోడ్పాటుతో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రజల చెంతకే వైద్య సేవలు అందించేందుకు మొబైల్ ఆరోగ్య వ్యాన్‌లను ప్రారంభించామన్నారు. పశ్చిమ నియోజకవర్గాన్ని మినీ భారత్‌గా పిలుస్తారనీ, ప్రజల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వివరించారు.

☛ కనకదుర్గ ఆలయం బృహత్ ప్రణాళిక ఖరారుకు వివిధ శాఖల పరంగా పలు సమస్యలు ఉన్నాయని చెప్పారు. త్వరలో ఎంపీ కేశినేని చిన్ని, దేవాదాయ శాఖ కమిషనర్‌తో చర్చలు జరుపుతామన్నారు. శాఖల మధ్య ఇబ్బందులను పరిష్కరించి.. నమూనాలను కొలిక్కి తీసుకువస్తామని సుజనా స్పష్టం చేశారు.

'చంద్రబాబుపై అంబటి వ్యాఖ్యలు సిగ్గుచేటు'

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైకాపా నాయకుడు అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ అన్నారు. మంగళవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాంబాబును గత 15 ఏళ్లుగా గమనిస్తున్నానని మీడియా సమావేశాల్లో చాలా చక్కగా మాట్లాడతారని కానీ ఆరోజు చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని జగన్ దీనిపై స్పందించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా గౌరవప్రదమైన స్థానంలో ఉన్నారని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా వ్యవహరించాలని అందర్నీ కలుపుకొని పోవాలని అలాకాకుండా ప్రతిపక్షాలను డౌన్ చేయడం సరికాదన్నారు. రూ.700 కోట్లకు సంబంధించి మద్యం కుంభకోణం నిందితుడు రాజ్ కెసిరెడ్డిని ఉద్దేశించి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు బాధాకరమని, అవి ఏపీకి చాలా మచ్చ అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఫైనాన్స్ కార్పొరేషన్లు తిరిగి ప్రారంభించడంతో పాటు ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో రూ.వేయి కోట్లు కేటాయించాలని కోరారు. సమావేశంలో దళిత నాయకులు అన్నవరపు కిషోర్, కత్తి అరుణ్‌కుమార్, మాధవ్, శ్రీకాంత్, సందీప్, వెంకటేష్, బాబి, దాసు, ప్రసాద్, సమీఉల్లా తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR DISTRICT
E-PROCUREMENT SHORT TENDER NOTICE
Nit No.SE/AE2/APEWIDC/72 & 73/2025-26, Dated: 10.02.2026 (3rd Call)
Downloading commencement on 11.02.2026 and closing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited for Certain Furniture & Lab Equipment works in NTR District with an Estimate cost ranging from Rs.50.00 Lakhs to Rs.80.00 Lakhs.
Further details may be viewed at http://tender.apeprocurement.gov.in.
Contact APEWIDC Circle Office, Guntur - Mobile No.9703336838.
Note: Changes/ amendments if any will only be communicated through above e-procurement platform.
Sd/- Superintending Engineer, APEWIDC, Guntur.

సంతృప్తికరంగా గుంటూరు.. వెనుకబాటులో ఎన్టీఆర్, కృష్ణా

సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా అధికారులు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: 'గుంటూరు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులు ఎఫ్ఆర్ఎస్ హాజరు 100 శాతం వేస్తున్నారు. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఐవీఆర్ఎస్ సర్వేలోనూ ముందంజలో ఉంది. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల అధికారులు, ఉద్యోగుల పనితీరు తీసికట్టుగా ఉంది. జిల్లా, సబ్ డివిజన్ల అధికారులు వసతి గృహాలను నామమాత్రంగా తనిఖీలు చేస్తున్నారు. ఇలాగే ఉంటే మీ అందరిపై చర్యలు తప్పవు'.. అని ఉన్నతాధికారులు హెచ్చరించారు. గుంటూరులోని ఏపీ ఎన్జీజీవోల సంఘం కల్యాణ మండపంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం, మార్కాపురం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు చెందిన బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారులు, సహాయ బీసీ సంక్షేమాధికారులు, వసతి గృహాల అధికారులు, మహాత్మ జ్యోతిబా పులే గురుకులాల ప్రిన్సిపల్స్‌తో ప్రాంతీయ సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. జిల్లాల వారీగా హెచ్‌డబ్ల్యూవోల పనితీరును రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, ఆ శాఖ రాష్ట్ర ఎక్స్-అఫీషియో ముఖ్య కార్యదర్శి సత్యనారాయణ, సంచాలకులు మల్లికార్జున సమీక్షించారు.

●● ఎన్టీఆర్ జిల్లాకు చెందిన వసతి గృహాల పనితీరు తీసికట్టుగా ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ●● విజయవాడలోని బాలికల వసతి గృహంలో ఆర్వో ప్లాంట్ లేకున్నా వారం రోజులకు నీటిని మార్పిస్తున్నామని హెచ్‌డబ్ల్యూవో రజిని చెప్పడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ●● సమీక్షకు గైర్హాజరైన మైలవరం వసతి గృహం హెచ్‌డబ్ల్యూవో రమాదేవిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ వైఖరి మారకుంటే ఎన్టీఆర్ జిల్లా బీసీ సంక్షేమాధికారి, ఏబీసీడబ్ల్యూవోలు, హెచ్‌డబ్ల్యూవోలు అందరినీ వేర్వేరు జిల్లాలకు బదిలీ చేస్తామని హెచ్చరించారు. ●● మచిలీపట్నం ఏబీసీడబ్ల్యూవో, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి డీబీసీడబ్ల్యూవోలు వసతి గృహాలను తక్కువగా తనిఖీ చేయడంపై ప్రశ్నించగా.. తనిఖీ చేశామని.. ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదనడంతో మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగులు ఎఫ్ఆర్ఎస్‌లో 26 శాతం మంది మాత్రమే హాజరు వేయడంపై మంత్రి నిలదీశారు. ●● 2024-25 పదో తరగతి వార్షిక పరీక్షల్లో బాపట్ల జిల్లా 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు ఆ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని అభినందించారు. ఎన్టీఆర్ జిల్లా అధికారి పనితీరుపై మంత్రి, ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి బీసీ సంక్షేమాధికారి అదనపు బాధ్యతలతో పూర్తి స్థాయిలో దృష్టి సారించలేకపోతున్నట్లు చెప్పడంతో కలెక్టర్‌కు లేఖ రాసి అదనపు విధులు తప్పిస్తామని ముఖ్య కార్యదర్శి సత్యనారాయణ ప్రకటించారు.

నీళ్ల కోసం.. రోడ్డెక్కిన రైతన్న

రాస్తారోకో చేస్తున్న వత్సవాయి మండల కర్షకులు

జగ్గయ్యపేట గ్రామీణం, బోనకల్లు, న్యూస్‌టుడే: 'చేతికి అందివస్తున్న మొక్కజొన్న నిలువునా ఎండిపోయే పరిస్థితి ఉంది.. వెంటనే నీళ్లు ఇచ్చి పంటను కాపాడాలని' కోరుతూ ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండల రైతులు మంగళవారం ఆంధ్రా-తెలంగాణ సరిహద్దులో వైరా-జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రోడ్డుపై బైఠాయించారు. బోనకల్లు బ్రాంచి కాలువ కింద వత్సవాయి, వీరులపాడు, నందిగామ మండలాలకు చెందిన భూములున్నాయి. ఈ కాలువ సామర్థ్యం 1350 క్యూసెక్కులు కాగా.. కేవలం 900 క్యూసెక్కుల నీటినే విడుదల చేయడంతో బోనకల్లు మండలం దాటి నీళ్లు వెళ్లడం లేదు. వత్సవాయికి కేవలం 30 క్యూసెక్కులు మించి రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బీబీసీకి పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి దాములూరు మేజర్‌కు 350 క్యూసెక్కులు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. ఆందోళన విరమింపజేసేందుకు ఎన్టీఆర్ జిల్లా ఎన్నెస్పీ డీఈ, ఏఈలు రైతుల వద్దకు వచ్చి నచ్చజెప్పినా శాంతించలేదు. ఖమ్మం సీఈవోతో మాట్లాడి నీటిని విడుదల చేయిస్తానని ఎన్టీఆర్ జిల్లా ఎన్నెస్పీ ఎస్ఈ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమింపజేశారు.

విద్యాభివృద్ధికి సహకారం అభినందనీయం

విద్యార్థికి చెక్కు అందజేస్తున్న అధ్యక్షుడు రాజయ్య, వేదికపై కార్యదర్శి లక్ష్మణరావు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఎంతో మంది పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు ప్రతిభావంతులకు ఉపకార వేతనాలు అందించి విద్యాభివృద్ధికి సహకరించడం అభినందనీయమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. సిద్ధార్థ ఫౌండేషన్ 27వ వార్షిక ఉపకార వేతనాల పంపిణీ మంగళవారం రాత్రి సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సిద్ధార్థ ఫౌండేషన్ అధ్యక్షుడు మలినేని రాజయ్య, కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు మాట్లాడుతూ.. 2025-26 విద్యా సంవత్సరానికి గాను సిద్ధార్థ విద్యార్థులతో పాటు వివిధ ప్రాంతాల్లో చదువుతున్న 750 మంది విద్యార్థులకు రూ.63 లక్షలు ఉపకార వేతనంగా ఇచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 19 వేల మంది విద్యార్థులకు రూ.8 కోట్లు అందించామని గుర్తు చేశారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు వెల్లంకి నాగభూషణరావు, సంయుక్త కార్యదర్శి నిమ్మగడ్డ లలితాప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతరప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

FINANCIAL SERVICES

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్, అన్నితరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

PEOPLE CARE

OLD AGE HOME

శివకేశవ హోమ్‌కేర్ సర్వీసెస్ ఇంటిపని, వంటపని, బేబికేర్ మంచానవున్న వృద్ధులకు 24గం|| మీ ఇంటి వద్దనే ఉండి సేవ చేయుటకు పంపించబడును. విజయవాడ. ✆ 96760 38666.

REAL ESTATE

FLAT FOR SALE

బందరురోడ్డు పప్పుల మిల్లు సెంటర్ కాస TVS ప్రక్కన నిర్మించిన 3BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. సంప్ర ✆ 94940 51157

చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ ప్రక్కన విమ్మేష్ ఫ్లాట్స్‌లో 3BHK 1st, 4th ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకము. ✆ 88851 15888, 88852 25888.

PLOT FOR SALE

రాజధాని అమరావతి, ఔటర్ రింగ్ రోడ్డు, కొత్త రైల్వేలైన్, ఇళ్ళ ప్రక్కన సెంటు కేవలం 2,49,999/- కొద్ది ప్లాట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 84989 73586.

LAND REQUIRED

REQUIRED WAREHOUSE
15,000 TO 20,000Sqft
BETWEEN VIJAYAWADA AND GANNAVARAM
CONTACT: 948 0834 451, 895 1379 154

JOBS

Rajesh TV(RTV) చానల్‌లో స్క్రిప్ట్ రాయగలిగి, తెలుగు అనర్గళంగా మాట్లాడగలిగి, ఇంటర్వ్యూస్ చేయగలిగిన M/F యాంకర్స్ జర్నలిస్టులు కావలెను. అనుభవాన్నిబట్టి జీతం ✆ 95530 26437

శ్రీశ్రీ హోటల్, బైపాస్ రోడ్, ఖమ్మం నందు పనిచేయుటకు జనరల్ మేనేజర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర: 99499 11636.

తెలుగు/ ఇంగ్లీష్/ హిందీ డి.టి.పి (F) ఆపరేటర్లు కావలెను. పేజ్‌మేకర్‌లో బుక్‌వర్క్ చేయటంలో అనుభవం ఉన్నవాళ్ళకి ప్రాధాన్యత. 77028 02426, 98484 07654

ఫిమేల్ నర్స్ కావలెను. విజయవాడ సీతారామపురం, ఏలూరు రోడ్డులో డైలీ ఇంటికి వచ్చి (2Legs) డ్రెస్సింగ్ చేయుటకు ఫిమేల్ నర్స్ కావలెను. ✆ 92472 88381.

MNC కంపెనీ VJAలో అడ్మిన్ ఇన్‌ఛార్జ్, అకౌంటెంట్, కస్టమర్‌సర్వీస్, డేటాఎంట్రీ, H.R వెరిఫికేషన్ సూ||వైజర్స్, జీ: 15K to 30K. ✆ 95058 38531.

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్ నందు కంప్యూటర్ అనుభవంగల టెలీకాలర్స్(లేడీ) & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (డిగ్రీ, 2వీలర్) కావలెను. ✆ 99495 58181, 81215 58181

విజయవాడలో ప్రముఖ కలర్ ల్యాబ్ నందు పనిచేయుటకు డెలివరీ బాయ్స్, హెల్పర్స్ బాయ్స్ కావలెను. Sal:12K-15K. సంప్ర: 96929 99999

WANTED
CMR TVS Authorised Dealer for TVS TWO Wheeler Requires
1) SERVICE MANAGERS
2) SPARE PARTS MANAGERS
3) TECHNICIANS / HELPERS
4) SERVICE ADVISORS
5) SERVICE FLOOR SUPERVISOR
6) SPAREPARTS EXECUTIVES
7) SALES MANAGERS
8) ACCOUNTANTS/ CASHIERS
Branch Location: ⋆PAYAKAPURAM ⋆BHAVANIPURAM ⋆IBRAHIMPATNAM ⋆NUZVIDU ⋆ONE TOWN
E-mail: cmrtvshr@gmail.com
9154164883

BR INFRACON నందు పనిచేయుటకు సైట్ ఇంజినీర్లు కావలెను. Q: డిప్లొమా, B.Tech/ M.Tech అర్హత కలిగి బిల్డింగ్స్, ఇరిగేషన్ వర్క్స్ నందు 3to4 సంవత్సరములు అనుభవం కలిగి విజయవాడ, రాజమండ్రి, ఏలూరు జిల్లాల నందు పనిచేయుటకు కావలెను. పూర్తి బయోడేటాను info@brinfracon.comకి పంపగలరు ✆ 79955 57831.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹ 1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

దోమలు.. దుర్వాసనతో ఇబ్బందులు

డ్రెయినేజీలో నిల్వ ఉన్న మురుగు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కొత్త వెంటేశ్వరస్వామి దేవాలయం రోడ్డులో ఉన్న శ్రీలక్ష్మీబాయి నిలయం వద్ద డ్రెయినేజీ పూడిక సరిగా తీయకపోవడంతో మురుగు నిల్వ ఉండి స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. మురుగు నిల్వ కారణంగా దోమలు విపరీతంగా పెరిగి స్థానికులు దోమకాటుకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి డ్రెయినేజీ పూడిక తీయించాలని స్థానికులు కోరుతున్నారు.

రేపు డయల్ యువర్ మున్సిపల్ కమిషనర్

ఈనాడు మీతోడు

వెంకటకృష్ణారావు

జగ్గయ్యపేట పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, చెత్త తరలింపు, వీధి దీపాలు, ఇంటి పన్నుల విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా? అయితే వీటి పరిష్కారానికి 'ఈనాడు' ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించే 'ఫోన్ ఇన్' కార్యక్రమంలో కమిషనర్ టీటీ వెంకటకృష్ణారావు పాల్గొంటారు. మీ ప్రాంత సమస్యలను ఫోన్‌లో ఆయన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారు. - **న్యూస్‌టుడే, జగ్గయ్యపేట గ్రామీణం**

98499 05823 | గురువారం (12-02-2026) | సమయం: ఉదయం 10.30 నుంచి 11.30 వరకు

మొక్కల తొలగింపు

కంచికచర్ల, న్యూస్‌టుడే: కంచికచర్ల వద్ద జాతీయ రహదారిపై నిర్మించిన బైపాస్ గోడపై మర్రి, రావి మొక్కలు పెరుగుతుండడంతో ఈ నెల 9న 'వేళ్లూనుతున్న నిర్లక్ష్యం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించి తొలగించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించరూ

నందిగామ: స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ కోరారు. మంగళవారం వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరావు, సూపరింటెండెంట్ సత్యనారాయణకు సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు వినతిపత్రం అందజేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఎండకు ఎండి.. వానకు తడిసి..

పుణ్యక్షేత్రంలో బస్ స్టేషన్ లేక నరకయాతన

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే:

పోలీస్ స్టేషన్ సెంటర్‌లో ప్రయాణికుల నిరీక్షణ

తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ పుణ్య క్షేత్రాల్లో ఒకటిగా పెనుగంచిప్రోలు విరాజిల్లుతోంది. దీనికి తగ్గట్టుగానే వేలాది మంది భక్తులు తిరుపతమ్మ దర్శనానికి తరలి వస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యం ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్ స్టేషన్‌కు నోచుకోవట్లేదు. జగ్గయ్యపేట ఆర్టీసీ డిపోకు పెనుగంచిప్రోలు ఆలయానికి వచ్చే భక్తులు, ఇతర ప్రయాణికుల వల్లనే పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుంది. ఈ విషయం ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులకు తెలిసినా బస్ స్టేషన్ నిర్మాణంపై దృష్టి సారించట్లేదని, ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పెనుగంచిప్రోలు నుంచి విజయవాడ, మధిర, జగ్గయ్యపేట, ఖమ్మం హైదరాబాద్ తదితర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సుల రాకపోకలు సాగిస్తుంటాయి. బస్సుల కోసం ప్రయాణికులు రోడ్డుపైనే గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం స్త్రీశక్తి పథకం ప్రవేశపెట్టడం ద్వారా 90 శాతంకు పైగా మహిళలు ప్రయాణిస్తున్నారు. కానీ వారికి షెల్టర్ అంటూ లేకపోవడం శోచనీయం. స్థానిక పోలీస్ స్టేషన్, సత్రం సెంటర్, చెరువు కట్ట, హైస్కూల్, పాత సినిమా హాలు సెంటర్ల వద్ద రోడ్లపై నిలిచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. నాలుగు రోడ్ల కూడలిగా ప్రధాన సెంటర్‌గా.. పోలీస్ స్టేషన్ సెంటర్‌లో పెద్ద సంఖ్యలో దుకాణాల ముందు, రోడ్డుపై ప్రయాణికులు వేచి ఉంటున్నారు. కనీసం కూర్చోవడానికి అవకాశం లేక నిలబడుతున్నారు. ఈ పరిస్థితుల్లో వృద్ధులు, మహిళలు, పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. బస్సులన్నీ నేరుగా ఆలయం వద్దకు వెళ్లి వెనక్కి వస్తుంటాయి. ప్రత్యేకంగా బస్ స్టాండ్ లేకపోవడం వల్ల ఇబ్బందికరంగా ఉంటోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇక ఉత్సవాల సమయంలో ఆలయం వద్దకు వెళ్లడానికి వీలు లేకుండా పోయింది. దీంతో ఆలయం వరకు నడిచి వెళ్లాల్సి ఉంటుంది. రెండు దశాబ్దాల క్రితం బస్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అప్పట్లో స్థలం విషయంలో ఇబ్బందులు రావడంతో నిధులు వెనక్కి వెళ్లాయి. తర్వాత ఎవ్వరూ పట్టించుకోలేదు.

మరుగుదొడ్లు లేక అవస్థలుపడుతున్నాం..

ముఖ్యంగా మహిళలు, పిల్లలకు శౌచాలయం అందుబాటులో లేకపోవడం వల్ల అవస్థలు పడుతున్నారు. ఇంటి నుంచి బయటకు వస్తే మళ్లీ గమ్యస్థానాలకు వెళ్లే వరకు నానా అవస్థలుపడుతున్నాం. ముఖ్యంగా పోలీసు స్టేషన్ సెంటర్‌లో మరుగుదొడ్లు లేకపోవడం వల్ల తీవ్ర అసౌకర్యంగా ఉంది. ఈ సమస్యపై అధికారులు స్పందించాలి.

- శివరాంబొట్ల కొండలు శర్మ, పెనుగంచిప్రోలు స్థానికుడు

తప్పిన ప్రమాదం

పెద్దాపురం(వీరులపాడు), న్యూస్‌టుడే: మండలంలోని పెద్దాపురంలో మంగళవారం అగ్ని ప్రమాదం సంభవించింది. అగ్నిమాపక అధికారి శివారెడ్డి తెలిపిన వివరాల మేరకు.. పెద్దాపురంలో జయంతి గ్రామానికి వెళ్లే రహదారిలో రోడ్డు పక్కన స్థానికుడు హనుమంతరావుకు చెందిన దుంగలకు నిప్పు అంటుకోవడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. శకటం సమయానికి సంఘటన స్థలానికి చేరుకోవడంతో ప్రమాదం తప్పిందని అగ్నిమాపక అధికారి తెలిపారు.

సహజ రంగుల అద్దకంపై శిక్షణ

నందిగామ గ్రామీణం: గ్రామీణ మహిళలకు జీవనోపాధి కల్పించాలనే లక్ష్యంతో విజయవాడ జిల్లా వనరుల కేంద్రం(డీఆర్‌సీ), గరికపాడు కేవీకే సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి కింద చేపట్టనున్న శిక్షణ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు వస్త్రాలపై సహజరంగుల అద్దకం (టైఅండ్‌డై), పుట్టగొడుగుల పెంపకంపై సాంకేతిక శిక్షణ ఇచ్చారు. కేవీకే గృహవిజ్ఞాన శాస్త్రవేత్త ఆర్. ప్రభావతి వీటి తీర్పునిచ్చారు.



సమకూరని షెడ్డు

పాఠశాల నుంచి ఇతర గ్రామాలకు వెళ్లే విద్యార్థులు ఎండలో రోడ్డుపై వేచి ఉండకుండా రేకుల షెడ్డును దాత సహకారంతో పాఠశాల ముందు ఏర్పాటు చేస్తున్నారు. అల్లూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పట్టెన్న వరం, చొటపల్లి, పెద్దాపురం, గూడెం మాధవరం గ్రామాల విద్యార్థులు ఇంటికి వెళ్లేటప్పుడు ఆటో, బస్సు కోసం ఎండలో నిల్చొని అవస్థలు పడుతున్నారు. కర మరియమ్మ తన కొడుకు నాని జ్ఞాపకార్థం రూ.లక్ష నిధులతో షెల్టర్ నిర్మాణం చేపట్టారు. ఆమె దాతృత్వం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, అల్లూరు(వీరులపాడు)

సేంద్రియ సాగులో రాష్ట్రం ప్రథమ స్థానం

జీవామృతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

చందర్లపాడు, న్యూస్‌టుడే: సేంద్రియ సాగులో దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ముప్పాళ్ల రైతు పోలకం నాగేశ్వరరావు సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న జామ, బొప్పాయి, సోర పంటలను, సోమశేఖర్‌కు చెందిన కొబ్బరి తోటను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. చీడపీడల నివారణకు రైతు తయారు చేసుకున్న జీవామృతాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముప్పాళ్ల, పున్నవల్లిలో ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తిదారుల సంఘాల కార్యకలాపాలపై ఆరా తీశారు. ప్రకృతి వ్యవసాయం వల్ల భూసారం పెరుగుతుందని, రోగాల బారి నుంచి కాపాడుకోవచ్చని చెప్పారు. అన్నదాతలు యూరియా వాడకం తగ్గించాలని సూచించారు. ఆర్డీవో బాలకృష్ణ, తహసీల్దార్ రామకోటేశ్వరరావు, సహకార సంఘ అధ్యక్షుడు నల్లని రవికుమార్, మండల వ్యవసాయాధికారి రమేష్, ఉత్పత్తిదారుల సంస్థల నిర్వాహకులు రావూరి రమేష్, వాసిరెడ్డి వంశీ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేలో తేడాలపై ధ్వజం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: గ్రామాల్లో భూముల రీసర్వే ప్రారంభమైనప్పటి నుంచి కొలతల్లో అవకతవకలు వల్ల ఇబ్బందులు వస్తున్నాయని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ మార్కపూడి గాంధీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, సుబ్బాయిగూడెం ఎంపీటీసీ సభ్యుడు వెల్ది ప్రభాకర్, సర్పంచి పాటిబండ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రీ సర్వేలో సిబ్బంది తప్పిదాల వల్ల బడు, పది సెంట్ల భూమి కొలతల్లో తక్కువగా వస్తున్నాయని ధ్వజమెత్తారు. సబ్ డివిజన్ అయిన భూముల్లోనూ ఇదే పరిస్థితి ఉందని చెప్పారు. దీనిపై రెవెన్యూ అధికారులు సరైన సమాధానం చెప్పట్లేదన్నారు. డిప్యూటీ తహసీల్దార్ నాగలక్ష్మీ మాట్లాడుతూ రైతులకు నోటీసులు ఇచ్చి వారి అభ్యంతరాలు తీసుకున్న తర్వాతే సర్వే చేస్తున్నామని చెప్పారు. ఏదైనా తేడాలు వస్తే పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వం హయాం నుంచి తమకు గౌరవ వేతనాలు అందటం లేదని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలు ఊట్ల నాగమణి, ఎంపీడీవో శ్రీనుకు వినతిపత్రం అందజేశారు. గౌరవవేతనాలు ఇవ్వాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసుకునే అవకాశం సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులకు ఇవ్వాలని, జీవీఎస్ ఎత్తివేయాలని కోరుతూ తీర్మానించారు. పంచాయతీరాజ్ ఏఈ సుందరరామయ్య మాట్లాడుతూ ముచ్చింతాల నుంచి శనగపాడు, లింగగూడెం నుంచి గౌరవరం వరకు పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వ్యవసాయశాఖ అధికారి రామసుబ్బారెడ్డి, పశువైద్యాధికారి అనిల్, సర్పంచులు దేవి, సుధాకర్, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ గాంధీ, జడ్పీటీసీ సభ్యురాలు నాగమణికి వినతిపత్రం ఇస్తున్న ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు

భూముల రికార్డులు పరిశీలన

రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దారు సురేష్‌బాబు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: భూముల రీసర్వే పనులు పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దారు నూతక్కి సురేష్ బాబు గ్రామ సర్వేయర్లను ఆదేశించారు. మంగళవారం కొండూరులో కొనసాగుతున్న రీసర్వే, భూముల రికార్డులను పరిశీలించారు. గ్రామంలో 1,430 ఎకరాల భూములుండగా 1150 ఎకరాల్లో రీసర్వే పూర్తయిందని తెలిపారు. భూముల విస్తీర్ణాలు, సరిహద్దు వివాదాలను పారదర్శకంగా, జవాబుదారీతనంగా నిర్వహించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దారు శ్రీరాములు, వీఆర్వో అంజయ్య, గ్రామ సర్వేయర్లు గాంధీ, మీన తదితరులు పాల్గొన్నారు.



గొయ్యుంది.. చూసి వెళ్లండి...

ప్రమాద చిహ్నం ఏర్పాటు చేసిన స్థానికులు

పెద్దాపురం నుంచి తిమ్మాపురం వెళ్లే రహదారిలో ఏర్పడిన గుంత ప్రమాదకరంగా ఉంది. దారిలో తూములు మధ్య దూరం పెరగడంతో గొయ్యి ఏర్పడింది. రాత్రి వేళ సాగాలంటే ఇబ్బంది తప్పడం లేదు. అధికారులు స్పందించి మరమ్మతులు చేసి గొయ్యి పూడ్చాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తిమ్మాపురం(వీరులపాడు)**

కోదండ రామాలయంలో విశేష పూజలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులోని జమ్మిచెట్టు కోదండ రామాలయంలో ఆంజనేయ స్వామి, సుబ్రహ్మణ్యం స్వామికి మంగళవారం ఆలయ పూజారి పరాంకుశం బాలకృష్ణమాచార్యులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామివార్లను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

సుబ్రహ్మణ్య స్వామికి పూజలు చేస్తున్న మహిళలు

ఉద్యాన పంటల్లో సమస్యలపై అవగాహన

జగ్గయ్యపేట గ్రామీణం: బూదవాడ గ్రామంలో ఉద్యాన పంటల్లో నెలకొన్న సమస్యలపై మంగళవారం ఉద్యానశాఖ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. కేవీకే ఉద్యాన విభాగ శాస్త్రవేత్త డా. కె. లక్ష్మీకళ పాల్గొని పంటను పరిశీలించారు. మిరప పంటలో ట్రైకోడెర్మా విరిడి ఉపయోగం, జీవన ఎరువుల వాడకం, జిగురు అట్టల ఆవశ్యకతను వివరించారు. ఉద్యానశాఖ అధికారి నీలిమ పాల్గొన్నారు.

మిరప పంటను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారులు

గుంతల పూడ్చివేత

గుంతలు పూడుస్తున్న సిబ్బంది

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఈనెల 6న 'దారులు బాగుపడేదెప్పుడో' శీర్షికతో ఈనాడు లో ప్రచురితమైన కథనానికి ఆర్అండ్‌బీ అధికారులు స్పందించారు. జగ్గయ్యపేట నుంచి జాతీయ రహదారికి వెళ్లే మార్గంలో ఉన్న గుంతలను సంస్థ డీఈ పరుశురాముడు దగ్గర ఉండి పూడ్పించారు. వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు.

రూ.80 లక్షలతో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర 29, 30, 31 వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 29వ వార్డులో డ్రెయినేజీ సమస్యలు, 30వ వార్డులో ఎర్రకాలువ కట్టపై ఉన్న కల్వర్టుల ఎత్తు పెంచాలని, 31వ వార్డులో అంతర్గత రోడ్ల పనులు తక్షణమే ప్రారంభించాలని స్థానికులు కోరారు. ఈ సమస్యలు పరిష్కరించడానికి రూ. 80లక్షల అంచనా వ్యయంతో త్వరలో పనులు చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. వార్డు కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తిరునాళ్ల ఏర్పాట్ల పరిశీలన

నందిగామ గ్రామీణం: దాములూరు శివారు కూడలి సంగమేశ్వరస్వామి దేవాలయం వద్ద మహాశివరాత్రి తిరునాళ్ల ఏర్పాట్లను తహసీల్దారు నూతక్కి సురేష్‌బాబు మంగళవారం పరిశీలించారు. ఎగ్జిబిషన్‌లో జెయింట్‌వీల్‌కు పోలీసు, అగ్నిమాపకశాఖల అనుమతులు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. దుకాణాల ఏర్పాటుకు వేలం నిర్వహిస్తామని కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచి రామారావు తెలిపారు. ఈవో ఎన్.నరసింహమూర్తి, డీటీ శ్రీరాములు, వీఆర్వో ముకుంద తదితరులు పాల్గొన్నారు.

వివరాలు ఆరా తీస్తున్న తహసీల్దారు

డిజిటల్ అసిస్టెంట్ మృతికి పలువురి నివాళి

గువ్వల అశోక్ (పాతచిత్రం)

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన గువ్వల అశోక్(33) గుండెపోటుతో మృతి చెందారు. వత్సవాయి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు అశోక్ జయంతిపురం గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. రోజుమాదిరిగా వాకింగ్‌కు వెళ్లిన సమయంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. భార్య గర్భవతి కాగా, ఏడాది వయసు పాప ఉన్నారు. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అశోక్ మృతదేహాన్ని తెదేపా సమన్వయ కమిటీ సభ్యుడు శ్రీరాం చిన్నబాబు, ఎంపీడీఓ జి.నితిన్ సందర్శించి ఘనం నివాళులు అర్పించారు. భీమవరంలోని అశోక్ ఇంటివద్ద ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని నివాళులు అర్పించారు.

రోడ్డు ప్రమాదంలో తల్లీకుమార్తెలకు తీవ్రగాయాలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై పెనుగంచిప్రోలు మండలం కొణకంచి అడ్డరోడ్డు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లితోపాటు ఆరేళ్ల కుమార్తెకు తీవ్రగాయాలయ్యాయి. తెలంగాణా రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం, కొండగడప గ్రామానికి చెందిన వరికుప్పల వెంకటేష్ అమరావతిలో కంప్రెసర్ ట్రాక్టరు పనులు చేస్తున్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు మంగళవారం ఉదయం అమరావతి నుంచి స్వగ్రామానికి పల్సర్ బైక్‌పై భార్య రజిత, కుమార్తె అమృతవర్షిణితో కలిసి బయలుదేరారు. కొణకంచి అడ్డరోడ్డు వద్ద ఎదురుగా వచ్చిన మోటారుసైకిల్ వీరి బండిని ఢీకొంది. దీంతో తల్లి, కుమార్తె రోడ్డుపై పడ్డారు. అదే సమయంలో వెనకనుంచి వచ్చిన ట్రాక్టర్ వీరి పైగా వెళ్లడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్‌లో విజయవాడకు తరలించారు. రజిత చెయ్యి నుజ్జవ్వగా, అమృతవర్షిణి కాలు విరిగింది. రోజువారీ పనులు చేసుకునే కుటుంబం పరిస్థితి ఒక్కసారిగా తలకిందులు కావటంతో వెంకటేష కన్నీరుమున్నీరయ్యారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

17, 18 తేదీల్లో రాష్ట్రస్థాయి ఎడ్ల పూటీ లాగుడు పోటీలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దాములూరు శివారు కూడలి సంగమేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో మహాశివరాత్రి తిరునాళ్లను పురస్కరించుకుని ఈ నెల 17, 18 తేదీల్లో తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పూటీ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నామని ఆలయ ఛైర్మన్ గింజుపల్లి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. విజేతలకు దాతల సౌజన్యంతో నగదు ప్రోత్సాహకాలు ఉంటాయని అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ పోటీలు ప్రారంభిస్తారని, బహుమతుల పంపిణీకి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం తదితరులు హాజరవుతున్నారని చెప్పారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కంచికచర్ల, న్యూస్‌టుడే: కంచికచర్ల విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని 2 టౌన్ ఫీడర్ లైనుకు బుధవారం మరమ్మతులు నిర్వహిస్తున్నందున మండల పరిషత్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, నవభారత్ కాలనీ, పశువుల ఆసుపత్రి మార్గం, జుజ్జూరు రోడ్డు, వసంత, ఇందిరా, మోడల్ కాలనీలు, హనుమాన్ పేట, తీగల బజార్, ప్రణీత కాలనీ, పొన్నవరం తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్తు శాఖ ఏఈ దిబ్బయ్య తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అన్నప్రసాదం వితరణ

నందిగామ గ్రామీణం న్యూస్‌టుడే : నందిగామ శివారు అనాసాగరం భక్తాంజనేయస్వామి దేవాలయంలో భక్తులకు మంగళవారం అన్నప్రసాదం వితరణ చేశారు. గత 33 మాసాలుగా ప్రతి నెలా రెండో మంగళవారం దాతల సౌజన్యంతో భక్తులకు అన్నదానం చేస్తున్నామని నిర్వాహకుడు గుండాల బాలాజీ తెలిపారు.

తక్కువ పెట్టుబడితో పుట్టగొడుగుల పెంపకం

పల్లగిరి (నందిగామ గ్రామీణం): పల్లగిరిలో జిల్లా వనరుల కేంద్రం(డీఆర్‌సీ), రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా మహిళలకు పుట్టగొడుగుల పెంపకంపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణ, అవగాహన తరగతులు మంగళవారం ముగిశాయి. డీఆర్‌సీ(విజయవాడ) డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ డి.వెంకటేశ్వర్లు, గరికపాడు కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త, శిక్షణ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.ప్రభావతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలు అందజేశారు. డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ మహిళలు, రైతులు తక్కువ పెట్టుబడితో పుట్టగొడుగులు సాగు చేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. వీటి సాగు కోసం బెడ్ తయారీ, గది ఉష్ణోగ్రత నిర్వహణ, తేమ శాతం, వరి గడ్డిని శుద్ధిచేయడం, విత్తనాల లభ్యతపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు అందిస్తున్న డీడీఏ వెంకటేశ్వర్లు, శాస్త్రవేత్త ప్రభావతి



(c) eenadu

విజయవాడ తూర్పు

అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ అగ్నిమాపక అధికారి మాల్యాద్రి పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లోని సినిమా థియేటర్‌ను అగ్నిమాపక శాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. మాల్యాద్రి మాట్లాడుతూ.. షోరూంలు, థియేటర్లలో మంటలు ఆర్పే పరికరాలను ఉంచుకోవాలని, వాటిని వినియోగించే విధానంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరికరాల వినియోగంపై అవగాహన కల్పించారు. అధికారి నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

'జోగి నోటి దురుసే అనర్థాలకు కారణం'

పటమట: మాజీ మంత్రి జోగి నోటి దురుసు గురించి ప్రజలకు తెలుసని... సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌లతో పాటు ఎంపీ శివనాథ్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమ బోర్డు ఛైర్మన్ పోతుల బాలకోటయ్య అన్నారు. మంగళవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. అన్ని అనర్థాలకు జోగి రమేష్ నోటి దురుసే కారణమని అన్నారు. పార్లమెంట్ అభివృద్ధే ధ్యేయంగా ఎంపీ శివనాథ్ ముందుకు సాగుతుంటే.. ఆయనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నాయకులు పేరం భుజంగరావు, మామిడి సత్యం పాల్గొన్నారు.

ఆహ్లాదం కొంతే.. అధ్వానమే అంతా!

ఆట వస్తువులు, గ్రీనరీ తొలగించడంతో దండమూడి వెంకటరత్నం పార్కు ఇలా..

పటమట, న్యూస్‌టుడే

సాయంత్రం వేళ సేద తీరేందుకు పార్కులకు వెళ్తున్న ప్రజలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. కొన్ని చోట్ల కనీస వసతులు లేకపోగా, మరికొన్నింటిలో విరిగిన ఆట వస్తువులు దర్శనమిస్తున్నాయి. ఉద్యానవనాల ఆధునికీకరణ పేరుతో చేపట్టిన పనులు నెలల తరబడి సాగుతున్నాయి. నిర్వహణ లేని చోట మందుబాబులకు, అసాంఘికశక్తులకు అడ్డాగా మారుతున్నాయి.

పటమట వివేకానంద కాలనీలో...

పటమట వివేకానంద కాలనీలోని యలమంచిలి కుటుంబయ్య పార్కులో పిల్లల ఆట వస్తువులతో పాటు ఓపెన్ జిమ్ ఉంది. 10, 11 డివిజన్ల నుంచి వృద్ధులు, మహిళలు, చిన్నారులు వెళ్తారు. వర్షం పడితే నీరు నిలుస్తోందని ఆధునికీకరణ పనులు చేపట్టారు. రెండు నెలల నుంచి పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఫలితంగా అంతా అస్తవ్యస్తంగా తయారైంది. పది రోజుల్లో పనులు పూర్తి చేయాలని గుత్తేదారుడికి రెండో నోటీసు అందజేశామని అధికారులు తెలిపారు.

కనీసం కూర్చొనే అవకాశం లేకుండా..: 11వ డివిజన్‌లోని దండమూడి వెంకటరత్నం పార్కు చెత్తతో నిండిపోయింది. గతంలో ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, గ్రీనరీ తొలగించారు. పార్కు మందుబాబులకు అడ్డాగా మారిపోయింది. సిమెంట్ బెంచీలు ధ్వంసమయ్యాయి. కనీసం కూర్చొనే అవకాశం లేకుండా పోయింది. అధికారులు వసతులు ఏర్పాటు చేయాలని డివిజన్ వాసులు కోరుతున్నారు.

వివేకానంద కాలనీలో..: 11వ డివిజన్ వివేకానంద కాలనీలోని మోడల్ పార్కుకు 2020 నుంచి తాళాలు వేశారు. స్థానికుల ఒత్తిడి మేరకు 2023లో ఐదు రోజుల పాటు తెరిచారు. తర్వాత మూసివేశారు. కొన్ని రోజుల నుంచి మళ్లీ తెరుస్తున్నారు. ఆ విషయం ప్రజలకు తెలియదు. వాకింగ్ ట్రాక్ కూడా ధ్వంసమైంది. నడిచేందుకు ఎవరూ రావడం లేదు. పార్కుకు రెండు వైపులా గేట్లు ఉంటే ఒకటే తెరుస్తున్నారు. చీకటి పడ్డాక కొందరు విద్యార్థులు చేరి గంజాయి తాగుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పార్కు రెండు గేట్లు తెరిచి, సమయాలు గోడలపై రాయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గంజాయి తాగుతున్న వారిని కట్టడి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

యలమంచిలి కుటుంబయ్య పార్కులో నిరుపయోగంగా నూతన ఆట వస్తువులు

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న అతిథులు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : సిద్ధార్థ మహిళా కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం, నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్, మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నెట్ భద్రతపై కళాశాలలో మంగళవారం సదస్సు నిర్వహించారు. నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎ.మధుసూదన్ మాట్లాడుతూ.. చరవాణులకు వివిధ ఇంటర్నెట్లు వినియోగించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు నష్టం చేకూర్చే అవకాశం ఉందని తెలియజేశారు. నేషనల్ ఇన్ఫర్మేషన్ డైరెక్టర్ గూడవల్లి గంగాధరరావు, కె.స్వాతివెంకటలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ వంగా రేవతి, సైంటిఫిక్ అధికారి కె.చలమారెడ్డి ఇంటర్నెట్ వినియోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రిన్సిపల్ వి.వి.సుబ్రహ్మణ్యకుమార్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి కాంతి తదితరులు పాల్గొన్నారు. ఇంటర్నెట్ భద్రతపై బ్రోచర్ ఆవిష్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కరెన్సీనగర్: 80085 74652

స్పందన: ✦ 3వ డివిజన్ గుణదల చిన్న రైస్ మిల్లు వంతెన వీధిలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానిక నివాసి కనకదుర్గ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు. ✦ 9వ డివిజన్ పటమట లంక రాఘవనగర్ వల్లూరు వెంకటరత్నం వీధిలో 9-58/61 విద్యుత్తు స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగడం లేదని స్థానిక నివాసి సురేష్ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. ✦ మూడో డివిజన్ నాగార్జున నగర్ ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానిక నివాసి పూర్ణచంద్రరావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల మందులు పిచికారీ చేయించారు. – న్యూస్‌టుడే, కరెన్సీ నగర్

వరద నీటి కాలువల ఆధునికీకరణపై చర్చ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో వరద నీటి కాలువల ఆధునికీకరణపై చర్చ సాగింది. కాలువల నిర్మాణానికి సీఆర్‌డీఏ నుంచి రూ.150 కోట్లు, పీపీపీ విధానం ద్వారా రూ.300 కోట్లు క్యాపిటల్ ఆదాయంలో చూపారు. ఆ విధానం వల్ల ప్రజలపై భారం పడుతుందని సభ్యులు పేర్కొన్నారు. చివరికి రూ.450 కోట్లను క్యాపిటల్ ఆదాయం నుంచి మినహాయిస్తూ బడ్జెట్ ఆమోదించారు. ✦ సభలో కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి లేఖ వచ్చినట్లు తెలిపారు. వరద నీటి కాలువల నిర్మాణానికి విజయవాడ, గుంటూరు, మంగళగిరికి రూ.600 కోట్లు చొప్పున వెచ్చించినట్లు లేఖలో పేర్కొన్నారని వెల్లడించారు. అందువల్లే రూ.450 కోట్లు క్యాపిటల్ ఆదాయంలో చూపించినట్లు వివరించారు. అందులో రూ.150 కోట్లు నగరపాలక సంస్థ చెల్లించాలని తెలిపారు. లేఖ మాత్రమే వచ్చిందని పూర్తి వివరాలు రాలేదని వెల్లడించారు. ✦ రైల్వే శాఖ నుంచి రావాల్సిన రూ.44 కోట్లు రాబట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని సీపీఎం సభ్యుడు బోయి సత్యబాబు పేర్కొన్నారు. ఫుడ్ కోర్టు ద్వారా నగరపాలక సంస్థకు పైసా ఆదాయం లేదని, గతంలో అభివృద్ధికి రూ.1.50 కోట్లు వెచ్చించారని, తిరిగి మరో రూ.50 లక్షలు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. ✦ వైకాపా వారికి రప్పా...రప్పా తప్ప ఏమీ తెలియదని, అందుకే 11 సీట్లకు పరిమితమయ్యారని తెదేపా సభ్యుడు బాలస్వామి పేర్కొన్నారు. దీనిపై వైకాపా సభ్యుడు స్పందిస్తూ బడ్జెట్‌పైనే మాట్లాడాలని సూచించారు. ✦ దోమల నివారణకు రూ.4 కోట్లు, కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లకు రూ.5 కోట్లు, యాంటీ రేబిస్ వ్యాక్సిన్‌లకు రూ.1.10 కోట్లు, జక్కంపూడిలో ఒప్పంద కార్మికుల జీతాలకు రూ.1.40 కోట్లు, మేయర్, కార్పొరేటర్ల గౌరవ వేతనాలకు రూ.1.16 కోట్లు కేటాయించారు. ✦ వార్డు సచివాలయాల అద్దెలు, విద్యుత్తు తదితర ఛార్జీలకు రూ.4.42 కోట్లు, డంపింగ్ యార్డు నిర్వహణకు రూ.4.9 కోట్లు, పార్కుల నిర్వహణకు రూ.13 కోట్లు వెచ్చించారు.

మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి

కౌన్సిల్ సభ్యుల బృంద చిత్రం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విజయవాడ నగరపాలక సంస్థ ప్రస్తుత కౌన్సిల్ పదవీ కాలం వచ్చే నెలతో ముగియనుంది. నగరపాలక సంస్థ బడ్జెట్ సమావేశం మంగళవారం నిర్వహించారు. అనంతరం ఆనవాయితీ ప్రకారం కౌన్సిల్ సభ్యులంతా మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి బృంద చిత్రం దిగారు.

ఆకట్టుకుంటున్న ఆభరణాల ప్రదర్శన

జ్యోతి వెలిగిస్తున్న జానకి, సుజాత, పీతల సుజాత, వసుంధర తదితరులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : నగరంలో వసుంధర డైమండ్ రూఫ్ షోరూమ్ ప్రారంభించి పదకొండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఎంజీ రోడ్డులోని లెమన్ ట్రీ ప్రీమియర్ హోటల్‌లో రెండ్రోజుల పాటు నిర్వహించే బంగారు, వజ్రాభరణాల ప్రదర్శనను మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి జానకి ప్రారంభించారు. షోరూమ్ ఎండీ వసుంధర మాట్లాడుతూ.. వివాహాల సీజన్ నేపథ్యంలో వధూవరులకు కావాల్సిన ఆభరణాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. రూ.2 లక్షలు, ఆపైన కొనుగోళ్లపై లక్కీ డ్రా తీసి విజేతకు డైమండ్ రింగ్ అందజేస్తామని ప్రకటించారు. బుధవారం వరకే ప్రదర్శన ఉంటుందని, ప్రజలు సందర్శించాలని కోరారు. రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి ఛైర్‌పర్సన్ పీతల సుజాత, బొండా సుజాత, షోరూమ్ హెడ్ అట్లూరి మేఘన తదితరులు పాల్గొన్నారు.

మూతలు తొలగించండి.. ప్రమాదాలు నివారించండి

వెటర్నరీ కాలనీ మొదటి రోడ్డులో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్‌కు కొత్త సిమెంటు మూతలు ఏర్పాటు చేశారు. పాతవి మాత్రం తొలగించ లేదు. ఫలితంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి వాహనాలు ఎగిరి పడుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. అధికారులు స్పందించి పాత మూతలు తొలగించి ప్రమాదాలు నివారించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. **- కరెన్సీనగర్, న్యూస్‌టుడే**

రోడ్డు ఆక్రమణ.. రాకపోకలకు అవస్థ

స్థానిక 10వ డివిజన్‌లోని హైటెన్షన్ రోడ్డు ఆక్రమణకు గురవుతోంది. లారీలు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు తదితర భారీ వాహనాలను రోడ్డుపై పార్కింగ్ చేస్తున్నారు. మందుబాబులు వాటిని అడ్డుగా చేసుకొని బహిరంగంగా మద్యం తాగుతున్నారు. ఆ రోడ్డుపై వాకింగ్ చేసే ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆక్రమణలు తొలగించాలని వాకర్లు కోరుతున్నారు. **- పటమట, న్యూస్‌టుడే**

రహదారి అనుసంధానం సరిగా లేక ఇక్కట్లు

కృష్ణలంక 20వ డివిజన్ తిరుమల రావు, మంటాడ వారి వీధుల మధ్యనున్న అంతర్గత రోడ్డు పల్లంగా ఉంది. వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళ వృద్ధులు, చిన్నారులు పడిపోతున్నారని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రెండు రహదారులను అనుసంధానం చేయాలని స్థానికులు కోరుతున్నారు. **-కృష్ణలంక, న్యూస్‌టుడే**

డ్రోన్‌తో సమస్యల గుర్తింపు సులభం

అయోధ్యనగర్‌లో అన్న క్యాంటీన్ పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: డ్రోన్ సర్వేలెన్స్‌తో సమస్యలను సులభంగా గుర్తించి పరిష్కరించవచ్చని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఏలూరు రోడ్డు, గుణదల, ఇన్నర్ రింగ్ రోడ్డు తదితర ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు. ధ్యానచంద్ర మాట్లాడుతూ... కాలువలు, తూముల్లో వ్యర్థాలు పేరుకుపోయినా.. డ్రోన్ ద్వారా పరిశీలించి తొలగించవచ్చని తెలిపారు. గుణదల మేరీమాత ఉత్సవాల చివరి రోజు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అయోధ్యనగర్‌లోని అన్న క్యాంటీన్‌ని పరిశీలించి సూచనలు చేశారు.

హెల్త్‌కేర్ రిఫార్మ్స్ వైద్యుల సంఘానికి అభినందన

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: హెల్త్‌కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో ఏపీ జూడా అధ్యక్షురాలు సీహెచ్ జాగృతి, ఉపాధ్యక్షుడు షేక్ ఖాజా షరీఫ్ మంగళవారం రాత్రి ఓ ప్రకటనలో అభినందనలు తెలిపారు. వైద్య రంగ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

ఈ-వనరుల వినియోగంపై శిక్షణ

మాట్లాడుతున్న వీసీ చంద్రశేఖర్, పక్కన సుధ, పవన్ కుమార్

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఆరోగ్య విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ మెడ్‌నెట్ కన్సార్షియం, డిజిటల్ లైబ్రరీ ఆధ్వర్యంలో అనుబంధ వైద్య కళాశాలల బోధనాచార్యులు, యూజీ, పీజీ విద్యార్థులు, లైబ్రేరియన్లతో 'ఈ-వనరులు' అనే అంశంపై ఆన్‌లైన్ శిక్షణ మంగళవారం విశ్వవిద్యాలయంలో ఇచ్చారు. జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ క్రమం తప్పకుండా చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ వివరించారు. ఎన్టీఆర్ మెడ్‌నెట్ కన్సార్షియం ద్వారా అందుబాటులో ఉన్న, నాణ్యత కలిగిన ఈ-వనరుల వినియోగాన్ని ప్రోత్సహించడం, అవగాహన కల్పించడం కార్యక్రమం లక్ష్యమని రిజిస్ట్రార్ డాక్టర్ సాయిసుధీర్ అన్నారు. కార్యక్రమాన్ని ఎన్టీఆర్ మెడ్‌నెట్, డిజిటల్ లైబ్రరీ సమన్వయకర్త డాక్టర్ కె.సుధ సమన్వయం చేయగా, అసిస్టెంట్ లైబ్రేరియన్ టి.పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'అమరావతికి ఆహ్వానం' చిత్ర బృందం సందడి

విజయవాడ సిటీ : నగరంలో 'అమరావతికి ఆహ్వానం' చిత్ర బృందం మంగళవారం సందడి చేసింది. బెంజి సర్కిల్‌లోని ఓ హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో హీరో శివ కంఠంనేని మాట్లాడుతూ.. ఇప్పటి వరకు అనేక హర్రర్ చిత్రాలు వచ్చాయని, ఈ సినిమా వాటికి భిన్నంగా ఉంటుందని తెలిపారు. సినిమాను ఈ నెల 13న విడుదల చేస్తామని, ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. హీరోయిన్లు ధన్య బాలకృష్ణ, నోరా ఎస్తేర్, దర్శకుడు జీవీకే, నటుడు హరీష్, సంగీత దర్శకుడు పద్మనాభ భరద్వాజ్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసం కేసులో ముగ్గురి అరెస్టు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట మోసం చేసిన ముగ్గుర్ని శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సీఐ ఈశ్వరరావు విలేకరులకు తెలిపారు. నగరంలోని కర్రా వీధికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఎస్.శ్రీనివాసరావు గతేడాది డిసెంబరు 21న ఆన్‌లైన్ ట్రేడింగ్‌పై అవగాహనకు యూట్యూబ్‌లో చూసి సబ్‌స్క్రిప్షన్ పొందారు. ప్రచారకర్త చెప్పిన ప్రకారం క్విబ్ (క్యూఐబీ) యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఆధార్, బ్యాంకు ఖాతా, పాన్ కార్డు నంబర్లు, ఇతర వివరాలు నమోదు చేశారు. ట్రేడర్ సూచించిన ఖాతాకు అదే నెల 22న రూ.50 వేలు, 23న షేర్ విలువ పెరిగిందని మరికొంత మొత్తాన్ని బదిలీ చేశారు. దశల వారీగా షేర్ల పేరిట జనవరి 16 వరకు రూ.1.03,55,000 చెల్లించారు. షేర్ ధనం తిరిగి పొందడానికి ప్రయత్నించే సమయంలో మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సైబర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. విజయవాడలోని కృష్ణలంకకు చెందిన దేవిరెడ్డి ప్రేమ్‌కుమార్, కేశినేని కిషన్ చౌదరి, రియాజ్ అహ్మద్ నిందితులని గుర్తించి అరెస్టు చేశారు. బాధితుడు పోగొట్టుకున్న మొత్తాన్ని రాబట్టాల్సి ఉంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (यूनियन बैंक ऑफ इंडिया / Union Bank of India)

అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకొనబడిన బ్యాంక్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ పేర్కొన్న స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి పడిన దిగువ తెలిపిన బకాయిలు మొత్తం + వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను 'ఎక్కడ ఉన్నది అలాగే' "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నదో అలాగే" పద్ధతిలో తేది:27-02-2026న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

ఇ-వేలం తేది&సమయం: 27-02-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది: ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఋణగ్రహీతలు / హామీదారులు / సహా ఋణగ్రహీతలు, బకాయి మరియు రిజర్వుధర, ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు మరియు హామీదారు: ఋణగ్రహీత/డైరక్టర్స్/ప్రొమోటర్స్: మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర బిజినెస్ హౌస్, డి.నెం.54-20-9-2, ప్లాటు నెం.2, 3వ లేన్, భారతీ నగర్, విజయవాడ-520008, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్స్: **1.శ్రీ మోటూరి రవి కుమార్ (పార్టనర్ & హామీదారు),** తండ్రి: సత్యనారాయణ, డి.నెం.54-14-5-1, ప్లాటు నెం.9, రోడ్డు నెం.11, 4వ లేన్, భారతీ నగర్, విజయవాడ-520008. **2.శ్రీ మోటూరి అనిల్ కుమార్ (పార్టనర్ & హామీదారు),** తండ్రి: సత్యనారాయణ, డి.నెం.54-14-5-1, ప్లాటు నెం.9, రోడ్డు నెం.11, 4వ లేన్, భారతీ నగర్, విజయవాడ-520008. **3.శ్రీ నేరెళ్ళ గంగాధరరావు (పార్టనర్ & హామీదారు):** తండ్రి: ఎన్.వి.శుభరత్నం, డి.నెం.8-3-168, ఇ 57 ఎ, రాజీవ్ నగర్, కమ్యూనిటీ హాలు దగ్గర, హైదరాబాద్-500045. **4. శ్రీ వాసిరెడ్డి మృత్యుంజయ ప్రసాద్ (పార్టనర్ & హామీదారు),** తండ్రి: సూర్యనారాయణ, హెచ్.నెం.1-2-48, విక-602, వెంకట కళ్యాణ రెసిడెన్సీ, నిజాంపేట్ రోడ్డు, సెవెన్ హిల్స్ గుడి ఎదురుగా, హైదరాబాద్-500072. **5.వాసిరెడ్డి నిర్మలా (పార్టనర్ & హామీదారు),** భర్త: సూర్యదేవర సుబ్బారావు, డి.నెం.2-62-1, శేకురు చేబ్రోలు, గుంటూరు జిల్లా-522213. హామీదారులు: **6.కనుమూరి శిరీషా,** భర్త: నేరెళ్ళ గంగాధరరావు, హెచ్.నెం.8-3-168, ఇ 57 ఎ, రాజీవ్ నగర్, కమ్యూనిటీ హాలు దగ్గర, హైదరాబాద్-500045. **7.సూర్యదేవర కనక దుర్గా,** భర్త: విఠల్ దయా సాగర్, డి.నెం.64-1-16, ఇండియన్‌బ్యాంక్ ఎదురుగా, పటమట బ్రాంచ్, పటమటలంక, విజయవాడ-520008.

బకాయి మొత్తం: తేది.31-12-2025 నాటికి రూ.6,01,52,749.37/- + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: సమాన తనఖా యొక్క ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, విజయవాడ, పటమట, కృష్ణవేణి స్కూలు రోడ్డు, డి మార్ట్ పటమట దగ్గర, రెవెన్యూ వార్డు నెం.10, డోర్ నెం.64-1-16, ఆర్ఎస్ నెం.66/4లోని 257.50 చ॥గ॥లులో గల ఆర్‌సిసి నివాస భూమి మరియు భవనం. **స్థలంకు హద్దులు : తూర్పు :** చెన్నుపాటి రాజారావు గారి ఆస్తి, **దక్షిణం :** వల్లూరు చంద్రశేఖర రావు గారి ఆస్తి, **పడమర :** చెన్నుపాటి శకుంతల గారి ఆస్తి, **ఉత్తరం :** 9' వెడల్పు రోడ్డు.

గమనిక : విశాఖపట్నంలోని డిఆర్‌టి వద్ద గల ఎస్.ఎ.నెం.64/2024 ఫలితాన్ని బట్టి అమ్మకం ఉంటుంది.

రిజర్వు ధర: రూ.91,01,000/-, ధరావత్తు: రూ.9,10,100/-, బిడ్ పెంపుదల : రూ.91,010/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ https://www.unionbankofindia.bank.in/auction-property/viewauction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం ఫోన్ నెం.8197549630 & Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం

ఈ నోటీసు ప్రకటన పైన తెలిపిన లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 10.02.2026
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

విజయవాడ పశ్చిమ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందన: ● చిట్టినగర్ విమలా బేకరీ పక్క వీధిలోని మురుగు కాలువలో పూడిక పేరుకుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? చిట్టినగర్ బస్టాప్ ఆవరణలో చెత్త పేరుకుపోయింది. **- భువనేశ్వరి, స్థానికురాలు.** ✔ కార్మికులతో చెత్త తరలిస్తాం. **- కృష్ణ, స్థానిక శానిటరీ అధికారి** ? సొరంగం మార్గం వద్ద మురుగు కాలువలో పూడిక పేరుకుంది. **- రాజేష్, స్థానికుడు.** ✔ సిబ్బందిని పంపి పూడిక తొలగిస్తాం. **- నరసింహారావు, స్థానిక శానిటరీ అధికారి. - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే: స్థానిక ఏకేటీపీఎం పాఠశాల విద్యార్థులకు వన్‌టౌన్ కృష్ణవేణి మార్కెట్‌లోని జవహర్ వస్త్ర దుకాణం అధినేతలు ఎం.జవహర్‌లాల్, ఎంవీ.పుల్లారావు తరఫున ఐర్వశ్య మంగళవారం నూతన వస్త్రాలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని చెప్పారు.

విద్యుత్తు స్మార్ట్ మీటర్లపై అవగాహన

భవానీపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్ మీటర్లపై అవగాహన కార్యక్రమాలను ఈనెల 12, 13 16 తేదీల్లో భవానీపురంలోని పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు ఈఈ పి.రవీంద్ర బాబు ఒక ప్రకటనలో తెలిపారు. 12న స్వాతి థియేటర్ సెంటర్ వద్ద, 13న ఆర్టీసీ వర్క్ షాపు రోడ్డులోని ఎస్ కన్వెన్షన్, 16వ తేదీ ఆహ్వానం కల్యాణ మండపం వద్ద నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల ఉపయోగాలను తెలియజేయటం జరుగుతుందని వెల్లడించారు. వినియోగదారులు వారి సందేశాలను ఆ సమావేశంలో నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు.

సమన్వయంతో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం

'ఈనాడు' ఫోన్‌ఇన్‌కు విశేష స్పందన

విద్యాధరపురం, న్యూస్‌టుడే

ప్రభుత్వ శాఖల సమన్వయం, ఉన్నతాధికారుల సహకారంతో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరిస్తాం అని వన్‌టౌన్ ట్రాఫిక్ ఏసీపీ రామచంద్రరావు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని వన్‌టౌన్, టూటౌన్, భవానీపురం పోలీసుస్టేషన్ల పరిధిలో ఎదురయ్యే ట్రాఫిక్ సమస్యలపై 'ఈనాడు మీతోడు' ఆధ్వర్యంలో 'డయల్ యువర్ ఏసీపీ' కార్యక్రమానికి నియోజకవర్గ వాసుల నుంచి మంగళవారం విశేష స్పందన లభించింది. వన్‌టౌన్ ట్రాఫిక్ సీఐలు ఉమామహేశ్వరరావు, సురేష్ సమక్షంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఏ విధంగా కృషి చేస్తారో ఫోన్‌ఇన్ కార్యక్రమంలో ఆయన వివరించారు.

? పాతబస్తీ తారాపేటలో నిబంధనలు అమలు కాకపోవడంతో మితిమీరిన వేగంతో వచ్చిన వాహన చోదకుల కారణంగా స్థానికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. **- నరహరశెట్టి నరసింహారావు, వన్‌టౌన్. ఏసీపీ:** నిబంధనలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధిస్తాం.

? దుర్గగుడి టోల్ గేటు నుంచి రథం సెంటరు వరకు శుక్ర, శని, ఆదివారాల్లో ఆటోలు ఇష్టం వచ్చినట్లు నిలపడంతో వాహన చోదకులకు ఇబ్బందిగా మారింది. దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారు. **- సత్యనారాయణ, వన్‌టౌన్. ఏసీపీ:** దుర్గగుడి టోల్‌గేటు వద్ద ఎదురవుతున్న ఇబ్బందులను దేవస్థానం ఈవో దృష్టికి తీసుకొచ్చాం. టోల్‌గేటును హెడ్ వాటర్ వర్క్స్ వద్ద పెట్టి ప్రొటోకాల్ వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు దేవస్థానం అధికారులు సహకరించాలి. ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం.

? పాతబస్తీ సామారంగం చౌక్‌లో గతంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తినప్పుడు కానిస్టేబుల్ లేదా హోంగార్డు బీట్ విధులు నిర్వర్తించే వారు. ప్రస్తుతం ఎవరూ లేరు. **- సాంబశివరావు, సామారంగం చౌక్. ఏసీపీ:** బీట్ కానిస్టేబుల్ లేదా హోంగార్డును నియమించే విషయాన్ని పరిశీలిస్తాం. భక్తులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సజావుగా ఉండేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రత్యేక డ్రైవ్‌లు కూడా నిర్వహిస్తున్నాం.

ఫోనులో ట్రాఫిక్ సమస్యలు తెలుసుకుంటున్న ఏసీపీ రామచంద్రరావు, పక్కన సీఐలు ఉమామహేశ్వరరావు, సురేష్

? కుమ్మరిపాలెం సెంటరు నుంచి సితార సెంటరుకు వెళ్లే మార్గంలో గుప్తా సెంటరు మసీదు వద్ద ఆక్రమణలు పెరిగిపోవడం, వాహనాలను రోడ్డు మీద నిలపడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. రాత్రి వేళల్లో కొందరు ఆకతాయిలు మహిళలు, కళాశాల విద్యార్థినులను వేధిస్తున్నారు. **- సత్యం, కుమ్మరిపాలెం సెంటరు. ఏసీపీ:** కార్పొరేషన్, శాంతి భద్రతల విభాగం పోలీసులతో కలిసి ఆక్రమణలను, ఆకతాయిలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటాం. ఆక్రమణదారులకు జరిమానాలు విధిస్తాం.

? కాళేశ్వరరావు మార్కెట్, చిట్టినగర్ సెంటరులోని సిగ్నల్ లైట్లు పని చేయకపోవడంతో తరచూ వాహనాల రాకపోకలకు నిలిచి పోతున్నాయి. **- విజయ్ కుమార్, కాళేశ్వరరావు మార్కెట్. ఏసీపీ:** సిగ్నల్ వ్యవస్థను మెరుగు పరిచేందుకు కార్పొరేషన్ అధికారులు సిద్ధమయ్యారు. త్వరలో ప్రధాన కూడళ్లలో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేస్తాం. సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

? సితార సెంటరు మోడరన్ టీ స్టాల్ వద్ద వాహనాలను అడ్డదిడ్డంగా నిలపడంతో లేబరుకాలనీకి వెళ్లే మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. **- గోపీ, లేబరుకాలనీ. ఏసీపీ:** వాహనాలు అడ్డదిడ్డంగా నిలపకుండా చర్యలు తీసుకుంటాం. సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ పోలీసులు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తారు.

? పంజాసెంటరులో అలీమ్ స్టాల్స్ సెంటరుకు దగ్గరలో ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. **- ఖాదర్ భాషా, వించిపేట. ఏసీపీ:** నిర్వాహకులకు మాట్లాడుతాం. ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోమని సిబ్బందికి ఆదేశాలు ఇస్తాం.

కూటమి పాలనలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుజనాచౌదరి, పక్కన విష్ణుకుమార్ రాజు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కూటమి పాలనలోనే వికసిత్ ఆంధ్రప్రదేశ్ సాధ్యమని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. కానూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేంద్ర బడ్జెట్‌పై మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సుజనాచౌదరి మాట్లాడుతూ.. రాష్ట్రానికి సంబంధించిన హైస్పీడ్ ట్రైన్ కారిడార్లు, ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం, వెనకబడిన జిల్లాల అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు. కేంద్రం నుంచి నిధులు సాధించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. వ్యవసాయానికి గోబుల్ బ్రాండింగ్, ప్రత్యేకించి కొబ్బరి, కోకో, జీడి మామిడి, పంటలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకు రావడమే లక్ష్యంగా పని చేస్తున్నారని కొనియాడారు. పర్యాటకం, ప్రకృతి ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం ప్రశంసనీయమన్నారు. శాసన సభా పక్షనేత విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ.. 175 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే సుజనాచౌదరి ప్రాతినిధ్యం వహిస్తున్న విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి మొదటి స్థానం రావడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో ఆయన చేస్తున్న సేవలకు ఇది గుర్తింపు అని తెలిపారు.

ఎమ్మెల్యే సుజనాచౌదరికి అభినందన

విద్యాధరపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి పనితీరులో ప్రథమ స్థానం దక్కిన సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, శాసన సభాపక్షనేత విష్ణు కుమార్ రాజు, పలువురు నాయకులు మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా కానూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సుజనాచౌదరిని సత్కరించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు కామినేని శ్రీనివాస్, పాతూరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. ● పశ్చిమకు పనితీరులో ప్రథమస్థానం రావడం పట్ల పలువురు కార్పొరేటర్లు ఎమ్మెల్యే సుజనాచౌదరిని సన్మానించి అభినందించారు. కార్పొరేటర్లు విజయకుమార్, నరేంద్రరాఘవ, మాధురి లావణ్య, రాజేష్, అఫ్రోజ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'నెయ్యి టెండర్ల నిబంధనలు మార్పు'

మాట్లాడుతున్న సదాశివం, చిత్రంలో నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: బోలే బాబా డెయిరీకి నెయ్యి సరఫరాకు టెండర్ల దక్కేలా తితిదే నిబంధనలను వైకాపా ప్రభుత్వ హయాంలో మాజీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి మార్చారని ఏపీ నాయీబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం పేర్కొన్నారు. గొల్లపూడిలోని బీసీ భవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. లడ్డూ తయారీలో రసాయనాలు వినియోగించినట్లు సిట్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొందని తెలిపారు. వైకాపా హయాంలో జరిగిన కల్తీ నెయ్యి వ్యవహారంతో కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. వైకాపా నాయకులు చేసిన తప్పులు ఒప్పుకోవాలని చెప్పారు. సిట్ నివేదిక ఆధారంగా నిందితులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో డైరెక్టర్లు నాగరాజు, శివ, శేషగిరిరావు, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలను సద్వినియోగం చేసుకోవాలి

కార్యశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న గోవిందరావు

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ రంగాలకు సంబంధించి జరిగే పరిశోధనలను సద్వినియోగం చేసుకుని నూతన ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని మైక్రోలింక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ సీఈవో వెలమల గోవిందరావు సూచించారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో 'బిల్ట్ స్మార్ట్ సిస్టమ్స్-ఏ హ్యాండ్స్ ఆన్ ఎంబెడ్డెడ్ సిస్టమ్' అనే అంశంపై వారం రోజుల పాటు నిర్వహించిన కార్యశాల మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను గమనించి వాటిల్లో పట్టు సాధించాలని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమల అవసరాలకు అనువైన మార్పులు తయారు చేయాలని సూచించారు. అనంతరం కళాశాల అధ్యక్షుడు మల్లికార్జునరావు, కార్యదర్శి అమర్‌సుధీర్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్.శరవణకుమార్, ఈసీఈ విభాగాధిపతి బాలకృష్ణ, అధ్యాపకులు సత్యనారాయణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ పరిశీలన

ఆహార పదార్థాలు పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

నగరపాలక సంస్థ: డ్రోన్ సర్వేలెన్స్‌తో సమస్యలను సులభంగా గుర్తించి పరిష్కరించవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఏలూరు రోడ్డు, గుణదల, ఇన్నర్ రింగ్ రోడ్డు తదితర ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు. ధ్యానచంద్ర మాట్లాడుతూ.. కాలువలు, తూముల్లో వ్యర్థాలు పేరుకుపోకుండా.. డ్రోన్ ద్వారా పరిశీలించి తొలగించవచ్చని తెలిపారు. గుణదల మేరీమాత ఉత్సవాల చివరి రోజు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అయోధ్యనగర్‌లోని అన్న క్యాంటీన్‌ని పరిశీలించి సూచనలు చేశారు.

ఓబీసీ మోర్చా జిల్లా ఇన్‌ఛార్జిగా నియామకం

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఓబీసీ మోర్చాను బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బలివాడ శివకుమార్ పట్నాయక్ తెలిపారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోపీశ్రీనివాస్ అన్ని జిల్లాల ఇన్‌ఛార్జిలను నియమించినట్లు తెలిపారు. అందులో భాగంగా తనను గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జిగా నియమించారని వివరించారు. గత 30 ఏళ్లుగా భాజపాలో కార్యకర్తగా అనేక సేవలు అందించి పలు బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపీశ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మేరీమాత ఉత్సవాలకు 24 గంటలూ బస్సులు

విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే: విజయవాడ గుణదల మేరీమాత ఉత్సవాలకు సిటీ బస్ పోర్ట్ నుంచి ప్రత్యేక బస్సులను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తుండడంతో 11వ తేదీన 24 గంటలు బస్సులు నడిపేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. మహిళలకు ఈ బస్సుల్లో ఉచితమని తెలిపారు.

'భక్తులపై పోలీసుల దాడి హేయం'

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: శ్రీశైలం దేవస్థానంలో పోలీసులు శివస్వాములపై లాఠీఛార్జ్ చేయడం హేయమైన చర్య అని, రాష్ట్ర ప్రభుత్వం కారకులపై చర్యలు తీసుకోవాలని శ్రీశైలం దేవస్థానం పాలకవర్గం మాజీ సభ్యుడు గురుమహంతు మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పాతబస్తీలోని ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మహాశివరాత్రి సమీపిస్తున్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకోవడం దారుణమన్నారు. బ్రహ్మోత్సవాలు, వాహన సేవ రద్దు చేయడం ఆలయ చరిత్రలో లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాలకవర్గంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

డ్రెయిన్లు.. ప్రమాదాలకు సంకేతాలు

చిన్న వర్షానికే నిండి రోడ్డు, కాలువ ఏకమై

చిట్టినగర్, న్యూస్‌టుడే: చిట్టినగర్‌లోని పలు ప్రాంతాల్లో ఓపెన్ డ్రెయిన్ల వల్ల ప్రమాదం జరుగుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిసిన వర్షాలు కురిస్తే చాలు వీధులు జలమయంగా మారతాయి. ఓపెన్ డ్రెయిన్లు సైతం వర్షపు నీటితో నిండిపోతుంది. దీని వల్ల కాలువ, రోడ్డు ఏకమై డ్రెయిన్ ఎక్కడుందో.. రోడ్డు ఏదో కనిపించక రాకపోకల సమయంలో అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. గతంలో పాతరాజరాజేశ్వరీపేట, కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంతంలో పిల్లలు పడిపోయి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు జరిగాయని స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు. జనసంచార ప్రాంతంలో ఉన్న ఓపెన్ డ్రెయిన్లపై రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్ల ఆయా ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

● **ప్రమాద ప్రాంతాలు:** టైలర్‌పేట, రామాలయం, ముక్కా వెంకట రమణ పద్మావతి ఎదురువీధి, కలరా ఆసుపత్రి ఎదురు వీధి, రాకేష్ పాఠశాల, దీన్‌దయాళ్‌నగర్ నుంచి ప్రధాన అవుట్ ఫాల్ డ్రెయిన్ ● **డివిజన్లు:** 49, 46
● **కొండ భాగం జనాభా:** సుమారు 20 వేలు
● **ఓటర్లు :** సుమారు 12 వేలు
● **ఇబ్బంది పడేది:** 3 వేలు మంది

దారంతా అంధకారం

పాతబస్తీ ఎర్రకట్ట పైవంతెన నుంచి కేదారేశ్వర పేట వెళ్లే రహదారి మార్గంపై రాత్రుళ్లు విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. ప్రతి రోజు ఈ ప్రాంతంలో అంధకారంలో నెలకొంటుందని స్థానికులు, వాహన చోదకులు చెబుతున్నారు. పైగా ఎర్రకట్టపై వంతెనపై ప్రమాదకర మలుపులు ఉన్నాయి. దీంతో రాకపోకల సమయంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాపోతున్నారు. విద్యుత్తు దీపాలు వెలిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

వ్యర్థాల చుట్టూ బారికేడ్లు..

విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో సిటీ బస్ పోర్ట్ నుంచి డిపార్చర్ బ్లాక్‌కు వచ్చే మార్గంలో కాలువ నుంచి సిల్ట్ తొలగించారు. తీసిన వ్యర్థాలను అక్కడే వేసి దాని చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో ప్లాట్‌ఫామ్‌ల వద్ద బస్సుల కోసం ఎదురు చూసే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర దుర్వాసన వస్తుందని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, విజయవాడ బస్టాండ్**

శిరస్త్రాణం ధరించకపోతే జరిమానా

గాంధీనగర్, న్యూస్‌టుడే: వానహచోదకులు శిరస్త్రాణం ధరించకపోతే భారీ జరిమానాలు తప్పవని మూడో ట్రాఫిక్ సీఐ కొత్తూరు కిశోర్‌బాబు హెచ్చరించారు. మంగళవారం బీఆర్‌టీఎస్ రోడ్డులో శిరస్త్రాణం ధరించని వాహనచోదకులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ప్రాణ రక్షకుడిగా పనిచేస్తుందని వాహనం నడిపేవారితో పాటు వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్లు ధరిస్తామని వాహనచోదకులతో సీఐ ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఐ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం.. కారు అద్దం ధ్వంసం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: కృష్ణలంక జాతీయ రహదారిపై వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం.. వాహనచోదకులను బెంబేలెత్తించింది. ఇనుపరాడ్ల లోడ్‌తో వెళుతున్న వ్యాన్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో రాడ్లు ఒక్కసారిగా జారిపోయాయి. ఎదురుగా ఆగి ఉన్న కారు వెనుక అద్దాన్ని ఢీ కొట్టడంతో అది పూర్తిగా ధ్వంసమైంది. కారు బదులు అక్కడ ద్విచక్రవాహన చోదకుడు ఉంటే ప్రాణాలకు ముప్పు వాటిల్లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ వాహనాలు నిలిచిపోగా ట్రాఫిక్ పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. పడిపోయిన ఇనుప రాడ్లను తొలగించి వ్యాన్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వ్యాన్ డ్రైవర్‌కు జరిమానా విధించారు.

దుకాణం యజమాని మోసం చేశారని ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: దుకాణం యజమాని మోసం చేశారంటూ వ్యాపారి ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. భవానీపురం మీరా సాహెబ్‌వీధిలో కొండ్రు సాయి గోపినాథ్ కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. రెండేళ్ల కిందట భవానీపురం కనకదుర్గ పైవంతెన సమీపంలో దుకాణాన్ని మురళీకృష్ణ, సుధా వద్ద నుంచి అద్దెకు తీసుకుని గోపినాథ్ నిర్వహిస్తున్నాడు. అడ్వాన్సుగా రూ.2.5 లక్షలు చెల్లించారు. దుకాణంపై యజమాని తీసుకున్న రుణం చెల్లించకపోవడంతో 2024 సెప్టెంబరులో బ్యాంకు అధికారులు వచ్చి తాళాలు వేసి సీజ్ చేశారు. నాలుగు నెలల తర్వాత బ్యాంకు అధికారులు తాళాలు ఇచ్చినట్లు యజమానులు తెలిపారు. అయితే అప్పటికే దుకాణంలోని సామాన్లు పాడై పోయాయి. సామగ్రి నష్టపరిహారం ఇవ్వాలని గోపినాథ్ కోరగా ఇస్తామని యజమానులు చెప్పారు. ఆ తర్వాత వేరొక వ్యక్తికి దుకాణాన్ని అద్దెకు ఇచ్చారు. ఈ ఏడాది జనవరి 28న మురళీకృష్ణ, సుధాలను అడ్వాన్సు, సామగ్రికి నష్టపరిహారం ఇవ్వాలని కోరగా దురుసుగా ప్రవర్తించారు. దీంతో గోపినాథ్ భవానీపురం పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాపీ కార్మికుడికి గాయాలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాతరాజరాజేశ్వరీపేటకు చెందిన రెడ్డి చంద్రరావు తాపీ కార్మికుడు. ఈనెల 8వ తేదీన పనిమీద బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తూ రోడ్డు దాటుతుండగా ద్విచక్రవాహనం ఢీకొంది. కిందపడిన అతనికి నడుము దగ్గర గాయమైంది. ఈ మేరకు బాధితుడు కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

దర్శనానికి వచ్చి.. అదృశ్యం

వెంకటేష్

విద్యాధరపురం, న్యూస్‌టుడే: దుర్గమ్మ దర్శనానికి వచ్చిన నెల్లూరు జిల్లా సజ్జపురం గ్రామానికి చెందిన గుంజి వెంకటేష్(40) కనిపించడం లేదని తండ్రి దర్శయ్య వన్‌టౌన్ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈనెల 7న దర్శనానికి వచ్చిన వెంకటేష్ తిరిగి ఇంటికి రాకపోవడంతో అతడి కుటుంబ సభ్యులు చుట్టు పక్కల, బంధువుల ఇళ్లల్లో విచారించిన అనంతరం తమకు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు పోలీసు కంట్రోల్ రూమ్, లేదా వన్‌టౌన్ పోలీసు స్టేషనుకు సమాచారం అందించాలని కోరారు. వన్‌టౌన్ సీఐ గుణరామ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం చేయొద్దు'

ఇందాద్ ఘర్ సమీపంలో ధర్నా చేస్తున్న ఎమ్మెల్సీ రుహుల్లా, వైకాపా మైనార్టీ నాయకులు నూర్‌ఫాతిమా, అలీమ్

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తే సహించమని ఎమ్మెల్సీ రుహుల్లా అన్నారు. అంజుమన్ ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు కూటమి ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా వన్‌టౌన్ ఇందాద్ ఘర్ సమీపంలో వైకాపా మైనార్టీ విభాగం నాయకులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ రుహుల్లా మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు సమావేశంలో గుంటూరుకు చెందిన అంజుమన్ ఆస్తులను ముస్లిమేతరుల ప్రయోజనాల కోసం వినియోగించే విధంగా తీర్మానాలు చేయడం విచారకరమన్నారు. వక్ఫ్ ఆస్తులను కాపాడతామని చెప్పిన బోర్డు సభ్యులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వైకాపా మైనార్టీ విభాగం నాయకులు ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో షేక్ నూర్ ఫాతిమా, సయ్యద్ అలీమ్, మీర్ హుస్సేన్, బాజీ బాబా పాల్గొన్నారు.

గుత్తేదారుడిపై డ్రైవర్ దాడి

చిట్టినగర్: వేముల పేరయ్యబాబు అలియాస్ ప్రకాష్ గుణదలలో ఉంటున్నాడు. అతను గుత్తేదారు. గత నెల 23న పేరయ్యబాబు గ్రానైట్ డెలివరీ చేసే వాహనం డ్రైవర్ గోపిచంద్‌తో వెల్వడం గ్రామం వెళ్లి అన్‌లోడ్ చేసి తిరిగి పాముల కాలువ వద్దకు వచ్చారు. అక్కడ మద్యం తాగారు. వాహనం నడిపే క్రమంలో మద్యం తాగి ఉన్నావని డ్రైవింగ్ చేయవద్దని పేరయ్యబాబు వారించాడు. ఈ నేపథ్యంలో గోపిచంద్ గుత్తేదారుడిపై దాడి చేయగా.. తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు కొత్తపేట పోలీసులకు బాధితుడిపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు

మంటలు ఆర్పే విధానం చూపుతున్న అధికారులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ అగ్నిమాపక శాఖ అధికారి మాల్యాద్రి పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లోని సినిమా థియేటర్‌ను అగ్నిమాపక శాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. మాల్యాద్రి మాట్లాడుతూ.. షోరూంలు, థియేటర్లలో మంటలు ఆర్పే పరికరాలను ఉంచుకోవాలని, వాటిని వినియోగించే విధానంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరికరాల వినియోగంపై అవగాహన కల్పించారు. అధికారి నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సిల్ సభ్యుల బృంద చిత్రం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విజయవాడ నగరపాలక సంస్థ ప్రస్తుత కౌన్సిల్ పదవీ కాలం వచ్చే నెలతో ముగియనుంది. నగరపాలక సంస్థ బడ్జెట్ సమావేశం మంగళవారం నిర్వహించారు. అనంతరం ఆనవాయితీ ప్రకారం కౌన్సిల్ సభ్యులంతా మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి బృంద చిత్రం దిగారు.

గుర్తు తెలియని వాహనం ఢీ

రెండు గేదెలు, దూడ మృతి

భవానీపురం, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గేదెలు మృతి చెందాయి. దీనిపై ఓ మహిళ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. భవానీపురంలో పి.సుజాత కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆమె గేదెలు మేపుతుంటారు. ఈనెల 9న సాయంత్రం గేదెలు కనిపించకుండా వెళ్లిపోయాయి. రాత్రి సమయంలో గొల్లపూడి వద్ద విజయవాడ బైపాస్‌పై ఆమెకు సంబంధించిన గేదెలను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో చనిపోయినట్లు సమాచారం వచ్చింది. వెళ్లి చూడగా రెండు గేదెలు, ఒక దూడ చనిపోయి ఉన్నాయి. మరో గేదె గొల్లపూడిలోని వెటర్నరీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. వాటి విలువ సుమారు రూ.3.30 లక్షలని వాపోయారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వరద నీటి కాలువల ఆధునికీకరణపై చర్చ

మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో వరద నీటి కాలువల ఆధునికీకరణపై చర్చ సాగింది. కాలువల నిర్మాణానికి సీఆర్‌డీఏ నుంచి రూ.150 కోట్లు, పీపీపీ విధానం ద్వారా రూ.300 కోట్లు క్యాపిటల్ ఆదాయంలో చూపారు. ఆ విధానం వల్ల ప్రజలపై భారం పడుతుందని సభ్యులు పేర్కొన్నారు. చివరికి రూ.450 కోట్లను క్యాపిటల్ ఆదాయం నుంచి మినహాయిస్తూ బడ్జెట్ ఆమోదించారు.

✤ సభలో కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి లేఖ వచ్చినట్లు తెలిపారు. వరద నీటి కాలువల నిర్మాణానికి విజయవాడ, గుంటూరు, మంగళగిరికి రూ.600 కోట్లు చొప్పున వెచ్చించినట్లు లేఖలో పేర్కొన్నారని వెల్లడించారు. అందువల్లే రూ.450 కోట్లు క్యాపిటల్ ఆదాయంలో చూపించినట్లు వివరించారు. అందులో రూ.150 కోట్లు నగరపాలక సంస్థ చెల్లించాలని తెలిపారు. లేఖ మాత్రమే వచ్చిందని పూర్తి వివరాలు రాలేదని వెల్లడించారు. ✤ రైల్వే శాఖ నుంచి రావాల్సిన రూ.44 కోట్లు రాబట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని సీపీఎం సభ్యుడు బోయి సత్యబాబు పేర్కొన్నారు. ఫుడ్ కోర్టు ద్వారా నగరపాలక సంస్థకు పైసా ఆదాయం లేదని, గతంలో అభివృద్ధికి రూ.1.50 కోట్లు వెచ్చించారని, తిరిగి మరో రూ.50 లక్షలు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. ✤ వైకాపా వారికి రప్పా...రప్పా తప్ప ఏమీ తెలియదని, అందుకే 11 సీట్లకు పరిమితమయ్యారని తెదేపా సభ్యుడు బాలస్వామి పేర్కొన్నారు. దీనిపై వైకాపా సభ్యుడు స్పందిస్తూ బడ్జెట్‌పైనే మాట్లాడాలని సూచించారు. ✤ దోమల నివారణకు రూ.4 కోట్లు, కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు రూ.5 కోట్లు, యాంటీరేబిస్ వ్యాక్సిన్‌లకు రూ.1.10 కోట్లు, జక్కంపూడిలో ఒప్పంద కార్మికుల జీతాలకు రూ.1.40 కోట్లు, మేయర్, కార్పొరేటర్ల గౌరవ వేతనాలకు రూ.1.16 కోట్లు కేటాయించారు. ✤ వార్డు సచివాలయాల అద్దెలు, విద్యుత్తు తదితర ఛార్జీలకు రూ.4.42 కోట్లు, డంపింగ్ యార్డు నిర్వహణకు రూ.4.9 కోట్లు, పార్కుల నిర్వహణకు రూ.13 కోట్లు వెచ్చించారు.

(c) eenadu

విజయవాడ మధ్య

నియోజకవర్గ సమస్యలను శాసనసభలో ప్రస్తావిస్తా: ఎమ్మెల్యే

మధురానగర్‌, న్యూస్‌టుడే: నియోజకవర్గ సమస్యలను పరిష్కరించేందుకు బుధవారం నుంచి జరిగే శాసన సభ సమావేశాలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గత సమావేశాల్లో ఆటో, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు, కాలుష్య నియంత్రణ మండలి సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించినట్లు గుర్తు చేశారు. మంగళవారం బీఆర్‌టీఎస్‌ రోడ్డులోని తన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు, వైకాపా ప్రభుత్వం ఆటోలపై విధించిన అక్రమ జరిమానాలు, ఆటో ఫిట్‌నెస్‌ సమస్యలను సభలో ప్రస్తావిస్తానన్నారు. సీఎన్‌జీ, ఎలక్ట్రిక్‌ ఆటోలను ప్రోత్సహించి కాలుష్య రహిత విజయవాడ లక్ష్యంగా పని చేస్తామన్నారు. టిడ్కో ఇళ్లను పూర్తి చేసి ఈ ఏడాది జులైలో లబ్ధిదారులకు అందించేలా శాసనసభలో చర్చిస్తానని వివరించారు. నగర పరిధిలో నూతన గృహాల నిర్మాణానికి స్థల సేకరణ, గృహ నిర్మాణ బడ్జెట్‌ పెంపు, కొత్త పెన్షన్ల మంజూరు తదితర అంశాలతో పాటు విజయవాడ నగరపాలకసంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులపై చర్చించి నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వివరించారు. ఆర్‌యూబీ, ఆర్‌వోబీలు పూర్తి చేయడంతో పాటు రాబోయే 3 నెలల్లో విజయవాడ సెంట్రల్‌ నియోజకవర్గ అభివృద్ధికి స్పష్టమైన రోడ్‌ మ్యాప్‌తో ముందుకు వెళతామని ఎమ్మెల్యే ఉమా వెల్లడించారు.

కాలనీల్లో రోడ్లకు మరమ్మతులు

గుంతలు పూడ్చివేత పనులు పర్యవేక్షిస్తున్న వీఎంసీ సిబ్బంది, పక్కన రామారావు తదితరులు

అజిత్‌సింగ్‌నగర్‌, న్యూస్‌టుడే: స్థానిక 58వ డివిజన్‌ ఇందిరా నాయక్‌ నగర్‌, నందమూరి నగర్‌, తోటవారి వీధి, గుండప్పు చలపతిరావు కాలనీ ప్రాంతాల్లో రోడ్లు గుంతలమయంగా ఉన్నాయి. స్థానిక నాయకులు నగరపాలక సంస్థ దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం నగరపాలక సంస్థ సిబ్బంది, స్థానిక తెదేపా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో కాలనీల్లో గుంతలకు మరమ్మతులు నిర్వహించారు. స్థానిక ప్రజా ప్రతినిధి ఎరుబోతు రామారావు మాట్లాడుతూ సుమారు రూ.9 లక్షల వ్యయంతో ఈ పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుత్తా వరప్రసాద్‌, సత్యేంద్రనాథ్‌, కనకల సాయి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు

పరికరాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ అగ్నిమాపక శాఖ అధికారి మాల్యాద్రి పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లోని సినిమా థియేటర్లను అగ్నిమాపక శాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. మాల్యాద్రి మాట్లాడుతూ.. షాపింగ్‌, థియేటర్లలో మంటలు ఆర్పే పరికరాలు ఉంచుకోవాలని, వాటిని వినియోగించే విధానంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరికరాల వినియోగంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అధికారి నరేష్‌, సిబ్బంది పాల్గొన్నారు.

'వైకాపా ప్రభుత్వంలో మైనార్టీలకు తీరని అన్యాయం'

మాట్లాడుతున్న గౌస్‌ బాషా, పక్కన గౌసియా తదితరులు

అజిత్‌సింగ్‌నగర్‌, న్యూస్‌టుడే: వక్ఫ్‌ బోర్డు ఆస్తులు, అంజుమన్‌ సంబంధించిన భూములను ప్రైవేట్‌ వ్యక్తులకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైకాపా నాయకులు చేస్తున్న ఆరోపణలను తెదేపా మైనార్టీ నాయకులు ఖండించారు. మంగళవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గం మైనార్టీ సెల్‌ అధ్యక్షుడు గౌస్‌ బాషా, పార్టీ పార్లమెంటు కార్యదర్శి గౌసియా మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వంలో మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. మైనార్టీల అభ్యున్నతి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.

'జోగి నోటి దురుసే అనర్థాలకు కారణం'

పటమట, న్యూస్‌టుడే : మాజీ మంత్రి జోగి నోటి దురుసు గురించి ప్రజలకు తెలుసని... సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌, మంత్రి లోకేశ్‌లతో పాటు ఎంపీ శివనాథ్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్ర సంక్షేమ బోర్డు ఛైర్మన్‌ పోతుల బాలకోటయ్య అన్నారు. మంగళవారం గురునానక్‌ కాలనీలోని ఎన్టీఆర్‌ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. అన్ని అనర్థాలకు జోగి రమేష్‌ నోటి దురుసే కారణమని అన్నారు.

కూచిపూడిలో రాణిస్తూ.. పతకాలు సాధిస్తూ.

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే:

సంస్కృతి సంప్రదాయాలకు నెలవైన కూచిపూడి నృత్యంపై పలువురు ఆసక్తి పెంచుకుని చక్కగా రాణిస్తున్నారు. గురువుల వద్ద శిక్షణ పొంది పలుచోట్ల ప్రదర్శనలు ఇస్తూ బహుమతులు సాధించి భళా అనిపించుకుంటున్నారు. చదువులోనే కాకుండా కళల్లోనూ ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి పట్టుదలతో కృషి చేస్తున్నారు.

పాఠశాలల్లో విద్యార్థులకు నృత్య శిక్షణ ఇస్తూ..

సత్యనారాయణపురానికి చెందిన వెల్పూరి రామచంద్రరావు, నాగదుర్గేశ్వరి దంపతుల కుమార్తె అయిన **నవ్యసువర్ణ** బీఏ పూర్తి చేశారు. కూచిపూడిపై ఆసక్తితో 15వ ఏట నుంచి శిక్షణ పొందారు. ఘంటసాల సంగీత కళాశాల ఆచార్యులు సింగారమణి సీహెచ్‌ అజయ్‌కుమార్‌ వద్ద ఏడేళ్లుగా డిప్లొమా చేసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. 150కి పైగా ప్రదర్శనలు ఇచ్చి దూరదర్శన్‌లో బీ గ్రేడ్‌ ఆర్టిస్ట్‌గా గుర్తింపు పొందారు. రాధ, సరస్వతీదేవి, లక్ష్మీదేవి, సత్యభామ వంటి పాత్రలు చక్కగా పోషించారు. శివగంగా, స్వర్ణనంది, అనంత పద్మనాభ నర్తన పురస్కారాలు అందుకున్నారు. శ్రీనటరాజ నేషనల్‌ అవార్డు, నాట్య కుసుమశ్రీ బిరుదులు సాధించారు. 2025 విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కూచిపూడి నృత్యంలో తెలుగు ఆఫ్‌ రికార్డ్స్‌ సర్టిఫికెట్‌ అందుకున్నారు. 2026లో గుడివాడలోని నిర్వహించిన నృత్య ప్రదర్శనలో సిద్ధేంద్ర కళాసాగర్‌ పురస్కారం దక్కించుకున్నారు. ప్రస్తుతం హంసధ్వని కూచిపూడి నృత్యాలయం, మడ్డి సుబ్బారెడ్డి పాఠశాలల్లో సుమారు 250 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తోన్నారు. కూచిపూడి కళను ప్రపంచానికి పరిచయం చేస్తానని అంటున్నారు నవ్యసువర్ణ.

మూడు వందలకు పైగా ప్రదర్శనలు

మాజేటి వెంకటరమణ, దుర్గ దంపతుల కుమార్తె **భానుశ్రీ** చిన్నతనంలోనే కూచిపూడి నృత్యంపై మక్కువ పెంచుకుంది. ఆరేళ్ల వయసు నుంచే నృత్య సాధన ప్రారంభించారు. గురువు సీహెచ్‌ అజయ్‌కుమార్‌ వద్ద శిష్యురాలిగా డిప్లొమా కోర్సులో సర్టిఫికెట్‌ సాధించింది. పీబీ సిద్ధార్థ కళాశాలలో బీబీఏ(బిజినెస్‌ అనలిటిక్స్‌) తృతీయ సంవత్సరం చదువుతోంది. దూరదర్శన్‌ నిర్వహించిన పరీక్షల్లో బీ గ్రేడ్‌ కళాకారిణిగా గుర్తింపు పొందింది. 300కు పైగా ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకుల ఆదరణ పొందింది. సత్యభామ, సీత, రాధ, గోపిక, పార్వతి పాత్రలు పోషించింది. నాట్య కుసుమశ్రీ, నాట్య కళా విశారద బిరుదులు అందుకుంది. 2020 చెన్నైలోని త్యాగరాజా ఆర్ట్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడిలో గిన్నిస్‌ వరల్డ్‌ రికార్డు సాధించింది. 2025 నుంచి ఎన్‌సీసీ క్యాడెట్‌గా బాధ్యతలు చేపట్టింది. కూచిపూడి ఖ్యాతిని నలు దిశలా చాటేందుకు కృషి చేస్తానని చెబుతోంది భానుశ్రీ.

కౌన్సిల్‌ సభ్యుల బృంద చిత్రం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విజయవాడ నగరపాలక సంస్థ ప్రస్తుత కౌన్సిల్‌ పదవీ కాలం వచ్చే నెలతో ముగియనుంది. నగరపాలక సంస్థ బడ్జెట్‌ సమావేశం మంగళవారం నిర్వహించారు. అనంతరం ఆనవాయితీ ప్రకారం కౌన్సిల్‌ సభ్యులంతా మేయర్‌ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్‌ ధ్యానచంద్రతో కలిసి బృంద చిత్రం దిగారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

సీతారాంపురం, న్యూస్‌టుడే: సీతారాంపురం సబ్‌ స్టేషన్‌ 11కేవీ గీతామందిర్‌, సత్యసాయి ఫీడర్ల పరిధిలోని విద్యుత్తు లైన్ల మరమ్మతులు, నిర్వహణ కోసం బుధవారం ఉదయం 8 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు. గీతామందిర్‌ ఫీడర్‌ పరిధిలో సీతారాంపురం, చుట్టుగుంట రైవస్‌ కాలువ గట్టు, లాల్‌బహదూర్‌శాస్త్రి రోడ్డు, పాత ఉపాధి కల్పనా కార్యాలయం రోడ్డు, కాకానినగర్‌, గీతామందిర్‌ రోడ్డు, మేదర బజార్‌, కోటిలింగాల వారి వీధి, నెహ్రూ వీధి, చాపరాలవారి వీధి, ఐనవోలువారి వీధి, రామా కార్పొరేషన్‌ ప్రాంతం, శాతవాహన కళాశాల వెనుకవైపు, ఐకాన్‌ పబ్లిక్‌ స్కూల్‌ ప్రాంతం, విశాలాంధ్ర రోడ్డు, సత్యసాయి ఫీడర్‌ పరిధిలో సీతారాంపురం రైవస్‌ కాలువ గట్టు, మల్లెల శ్రీరామమూర్తి వీధి, కొల్లిపర వారి వీధి, వీరమాచినేని రంగారావు వీధి, వారణాసి వారి వీధి, ఐనవోలు వారి వీధి, ఏలూరు రోడ్డు సీతారాంపురం సిగ్నల్‌ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వరద నీటి కాలువల ఆధునికీకరణపై చర్చ

మాట్లాడుతున్న మేయర్‌ భాగ్యలక్ష్మి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన బడ్జెట్‌ సమావేశంలో వరద నీటి కాలువల ఆధునికీకరణపై చర్చ సాగింది. కాలువల నిర్మాణానికి సీఆర్‌డీఏ నుంచి రూ.150 కోట్లు, పీపీపీ విధానం ద్వారా రూ.300 కోట్లు క్యాపిటల్‌ ఆదాయంలో చూపారు. ఆ విధానం వల్ల ప్రజలపై భారం పడుతుందని సభ్యులు పేర్కొన్నారు. చివరికి రూ.450 కోట్లను క్యాపిటల్‌ ఆదాయం నుంచి మినహాయిస్తూ బడ్జెట్‌ ఆమోదించారు. ★ సభలో కమిషనర్‌ ధ్యానచంద్ర మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి లేఖ వచ్చినట్లు తెలిపారు. వరద నీటి కాలువల నిర్మాణానికి విజయవాడ, గుంటూరు, మంగళగిరికి రూ.600 కోట్లు చొప్పున వెచ్చించినట్లు లేఖలో పేర్కొన్నారని వెల్లడించారు. అందువల్లే రూ.450 కోట్లు క్యాపిటల్‌ ఆదాయంలో చూపించినట్లు వివరించారు. అందులో రూ.150 కోట్లు నగరపాలక సంస్థ చెల్లించాలని తెలిపారు. లేఖ మాత్రమే వచ్చిందని పూర్తి వివరాలు రాలేదని వెల్లడించారు.

★ రైల్వే శాఖ నుంచి రావాల్సిన రూ.44 కోట్లు రాబట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని సీపీఎం సభ్యుడు బోయి సత్యబాబు పేర్కొన్నారు. ★ ఫుడ్‌ కోర్టు ద్వారా నగరపాలక సంస్థకు పైసా ఆదాయం రాలేదని, గతంలో అభివృద్ధికి రూ.1.50 కోట్లు వెచ్చించారని, తిరిగి మరో రూ.50 లక్షలు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. ★ వైకాపా వారికి రప్పా.. రప్పా తప్ప ఏమీ తెలియదని, అందుకే 11 సీట్లకు పరిమితమయ్యారని తెదేపా సభ్యుడు బాలస్వామి పేర్కొన్నారు. దీనిపై వైకాపా సభ్యులు స్పందించి బడ్జెట్‌పైనే మాట్లాడాలని సూచించారు. ★ దోమల నివారణకు రూ.4 కోట్లు, కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు రూ.5 కోట్లు, యాంటీరేబిస్‌ వ్యాక్సిన్లకు రూ.1.10 కోట్లు, జక్కంపూడిలో ఒప్పంద కార్మికుల జీతాలకు రూ.1.40 కోట్లు, మేయర్‌, కార్పొరేటర్ల గౌరవ వేతనాలకు రూ.1.16 కోట్లు కేటాయించారు. ★ వార్డు సచివాలయాల అద్దెలు, విద్యుత్తు తదితర ఛార్జీలకు రూ.4.42 కోట్లు, డంపింగ్‌ యార్డు నిర్వహణకు రూ.4.9 కోట్లు, పార్కుల నిర్వహణకు రూ.13 కోట్లు వెచ్చించారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

సత్యనారాయణపురం (గాంధీనగర్‌), న్యూస్‌టుడే: స్థానిక ఏజేఎమ్‌ఏ పాఠశాల విద్యార్థులకు వసంత్‌ కృష్ణ డేవ్‌ మార్కెట్‌లోని జవహర్‌ వస్త్ర దుకాణం అధినేతలు ఎం.జవహర్‌లాల్‌, ఎం.వీ.పుల్లారావు తరఫున ఐశ్వర్య మంగళవారం నూతన వస్త్రాలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు ఉమర్‌ అలీ, కృష్ణప్రసాద్‌, హిమేష్‌ తదితరులు పాల్గొన్నారు.

5,6 తేదీల్లో జాతీయ సెమినార్‌

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కళాశాల విద్య కమిషనర్‌ నారాయణభరత్‌ గుప్తా, చిత్రంలో భాగ్యలక్ష్మి, అప్పారావు తదితరులు

మాచవరం, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సార్‌ అండ్‌ సీవీఆర్‌ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో వచ్చే నెల 5, 6 తేదీల్లో 'రాష్ట్రంలో ఉన్నత విద్యకు సాధికారత'పై జాతీయ సెమినార్‌ నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్‌ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. 'ఎన్‌ఈపీ-2020, వికసిత్‌ భారత్‌ 2047కు జాతీయ విద్యా విధానం-2020 ప్రయాణం' అంశంపై సదస్సు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన గోడపత్రిక మంగళవారం మంగళగిరి రాష్ట్ర కళాశాల విద్య కమిషనరేట్‌ కార్యాలయంలో కమిషనర్‌ నారాయణ భరత్‌ గుప్తా చేతుల మీదుగా ఆవిష్కరించారని వివరించారు. జాతీయ సెమినార్‌ కన్వీనర్‌ సీహెచ్‌ అప్పారావు, ఐక్యూఏసీ సమన్వయకర్త జె.నాగేశ్వరరావు, రాజనీతిశాస్త్ర విభాగాధిపతి డీఎస్‌వీఎస్‌ బాలసుబ్రహ్మణ్యం, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన దోమల అగరబత్తి

మధురానగర్‌, న్యూస్‌టుడే: దోమల బాధ తట్టుకోలేక వెలిగించిన అగరబత్తి ఒక మహిళ ప్రాణాలను బలిగొంది. వెలిగించిన అగరబత్తీ పరుపుపై పడి మంటలు చెలరేగడటంతో నిద్రలోనే మరణించిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గుణదల పోలీసులు సోమవారం మధ్యాహ్నం కేసు నమోదు చేశారు. వారి కథనం ప్రకారం.. గుణదల 1వ డివిజన్‌ డీడీ నాయుడు వీధికి చెందిన అగ్రహారపు సుభాషిణి (58) ఆదివారం రాత్రి ఇంట్లో నిద్రపోయారు. దోమలు ఎక్కువగా ఉండడంతో నివారణ అగరబత్తీ వెలిగించారు. సోమవారం ఉదయం 7.30 గంటల సమయంలో తలుపులు తీయకపోవడంతో వాటిని బలవంతంగా తెరిచారు. మంచంపై కాలిన గాయాలతో చనిపోయి ఉన్న సుభాషిణిని గమనించారు. మృతురాలి కుమారుడు మహేష్‌ గుణదల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అనుమానాస్పద మృతి కింద పలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాన్‌ డ్రైవర్‌ నిర్లక్ష్యం.. కారు అద్దం ధ్వంసం

వాహనం పైనుంచి జారిపోయిన ఇనుప రాడ్లు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: కృష్ణలంక జాతీయ రహదారిపై వ్యాన్‌ డ్రైవర్‌ నిర్లక్ష్యం.. వాహనచోదకులను బెంబేలెత్తించింది. ఇనుపరాడ్ల లోడ్‌తో వెళుతున్న వ్యాన్‌ ఒక్కసారిగా బ్రేక్‌ వేయడంతో రాడ్లు ఒక్కసారిగా జారిపోయాయి. ఎదురుగా ఆగి ఉన్న కారు వెనుక అద్దాన్ని ఢీ కొట్టడంతో అది పూర్తిగా ధ్వంసమైంది. కారు బదులు అక్కడ ద్విచక్రవాహన చోదకుడు ఉంటే ప్రాణాలకు ముప్పు వాటిల్లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ వాహనాలు నిలిచిపోగా ట్రాఫిక్‌ పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. పడిపోయిన ఇనుప రాడ్లను తొలగించి వ్యాన్‌ను పోలీస్‌ స్టేషన్‌కు తరలించారు. వ్యాన్‌ డ్రైవర్‌కు జరిమానా విధించారు.

హెల్మెట్‌ ధరించకపోతే జరిమానాలు

ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐ కిషోర్‌బాబు

గాంధీనగర్‌, న్యూస్‌టుడే: వాహనచోదకులు హెల్మెట్లు ధరించకపోతే భారీ జరిమానాలు తప్పవని మూడో ట్రాఫిక్‌ సీఐ కొత్తూరు కిషోర్‌బాబు హెచ్చరించారు. మంగళవారం బీఆర్‌టీఎస్‌ రోడ్డులో శిరస్త్రాణం ధరించని వాహనచోదకులను గుర్తించి వారికి కౌన్సెలింగ్‌ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్‌ ప్రాణరక్షకుడిగా పనిచేస్తుందని వాహనం నడిపేవారితో పాటు వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్‌ ధరించాలని సూచించారు. హెల్మెట్లు ధరిస్తామని వాహనచోదకులతో సీఐ ప్రతిజ్ఞ చేయించారు. ఎస్‌ఐ కుమార్‌, సిబ్బంది పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల

(అడ్వర్టైజ్‌మెంట్స్‌) కొరకు

Cell: 98496 97616

సులభతరం.. వేగవంతం

గంటల వ్యవధిలోనే రిజిస్ట్రేషన్‌ ప్రక్రియ పూర్తి ● ఫలితాలిస్తున్న స్లాట్‌ బుకింగ్‌ విధానం

విజయవాడ(గాంధీనగర్‌), న్యూస్‌టుడే

సత్యనారాయణపురానికి చెందిన శ్రీనివాస్‌ ఫ్లాట్‌ రిజిస్ట్రేషన్‌ కోసం గాంధీనగర్‌ సబ్‌రిజిస్ట్రార్‌ కార్యాలయానికి వచ్చారు. స్లాట్‌ బుకింగ్‌ అందుబాటులో ఉండడంతో గంటల వ్యవధిలోనే రిజిస్ట్రేషన్‌ ప్రక్రియ పూర్తయింది. డాక్యుమెంట్లు కూడా అదేరోజు ఇచ్చేశారు.

☛ అయోధ్యనగర్‌కు చెందిన శ్రుతి మ్యారేజీ సర్టిఫికెట్‌ కోసం ఇక్కడకు వచ్చి అన్ని పత్రాలతో దరఖాస్తు చేయగా గంట వ్యవధిలోనే ధ్రువ పత్రం జారీ చేశారు.

గతంలో రిజిస్ట్రేషన్‌ కార్యాలయాల వద్ద దళారుల హవా కొనసాగేది. నిత్యం సర్వర్ల మొరాయింపుతో డాక్యుమెంట్లు రావడానికి రోజుల సమయం పట్టేది. స్టాంపుల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడేవారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ సమస్యలు దాదాపు తొలగిపోయాయి. ఈ నేపథ్యంలో గాంధీనగర్‌ సబ్‌ రిజిస్ట్రార్‌ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌ సేవలు ప్రజలకు సులభంగా.. వేగంగా జరుగుతున్నాయి. స్లాట్‌ విధానం అందుబాటులోకి రావడంతో ఆస్తుల రిజిస్ట్రేషన్‌ ప్రక్రియను ప్రజలు కార్యాలయానికి వచ్చిన అరగంట వ్యవధిలోనే పూర్తి చేసుకొని వెళ్లిపోతున్నారు. ఎనీవేర్‌ రిజిస్ట్రేషన్‌ సౌకర్యం అందుబాటులో ఉండడంతో ఇతర ప్రాంతాల్లో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్‌ చేయించుకునే వారికి కాలయాపన లేకుండా సంబంధిత రిజిస్ట్రార్‌ కార్యాలయం నుంచి త్వరగానే అనుమతులు లభిస్తున్నాయి.

సెలవు రోజుల్లోనూ సేవలు..: ఆదివారంతో పాటు పండగలు ఇతర సెలవు రోజుల్లోనూ రిజిస్ట్రేషన్‌ సేవలను ప్రభుత్వం ఇటీవల అందుబాటులోకి తెచ్చింది. దీనికి ముందుగా స్లాట్‌ బుక్‌ చేసుకోవాల్సి ఉంటుంది. సెలవు రోజుల్లో సిబ్బంది ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్‌ చేసేందుకు కార్యాలయానికి వస్తారు. అత్యవసరంగా విదేశాలకు వెళ్లే వారికి సౌకర్యవంతంగా ఉంటుంది. దీని కోసం రిజిస్ట్రేషన్‌ ఛార్జీలతో పాటు అదనంగా మరో రూ.5వేలు చెల్లించాల్సి ఉంటుంది.

★ గాంధీనగర్‌ సబ్‌ రిజిస్ట్రార్‌ కార్యాలయంలో రోజూ వందకు పైగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. గడచిన ఆరు నెలల్లో సుమారు వంద వరకు మ్యారేజీ సర్టిఫికెట్లు జారీ చేశారు. సెలవు రోజుల్లో సుమారు 10 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి.

ఎంతో సౌకర్యంగా ఉంది

గతంలో ఆస్తులు రిజిస్ట్రేషన్‌ చేయించుకోవాలంటే చాలా ఇబ్బందులు పడేవాళ్లం. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. స్లాట్‌ బుక్‌ చేసుకున్న సమయానికి వచ్చిన వెంటనే రిజిస్ట్రేషన్‌ ప్రక్రియ పూర్తవడం వల్ల సమయం ఆదా అవుతుంది. ఆన్‌లైన్‌లోనూ వెంటనే ఫోన్‌కు మెసేజ్‌లు వస్తున్నాయి.

- వి.వెంకటేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగి

సురక్షిత అంతర్జాల వినియోగంపై సదస్సు

మాచవరం, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సార్‌ అండ్‌ సీవీఆర్‌ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మహిళ)లో 'సురక్షిత అంతర్జాల వినియోగ దినోత్సవం-2026' సందర్భంగా కళాశాల ఐక్యూఏసీ, కంప్యూటర్‌ సైన్స్‌, ఎన్‌ఎస్‌ఎస్‌ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాలాన్ని సురక్షితంగా వినియోగించడంలో మెలకువలపై అవగాహన సదస్సును నిర్వహించారు. సైబర్‌ క్రైమ్‌ సబ్‌ ఇన్‌స్పెక్టర్లు రాజు, జి.విజయలక్ష్మిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతర్జాలంలో జరిగే మోసాలు, వాటిని ఎదుర్కొనేందుకు అవసరమైన మెలకువలను వారు వివరించారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్‌ వాలంటీర్లు సమాజంలో సైబర్‌ భద్రతపై అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఐక్యూఏసీ సమన్వయకర్త అరుణ, కంప్యూటర్‌ సైన్స్‌ విభాగాధ్యక్షురాలు, ఎన్‌ఎస్‌ఎస్‌ అధికారిణి లావణ్య, అధ్యాపకులు నాగలక్ష్మి, కె.బాలకృష్ణ, సుధారాణి, సత్యవాణి, సుమిత్ర, దివ్య, సువర్ణ, సంధ్యారాణి, తదితర అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

డ్రోన్‌తో సమస్యల గుర్తింపు సులభం

డ్రోన్‌ ద్వారా పరిశీలిస్తున్న కమిషనర్‌ ధ్యానచంద్ర

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: డ్రోన్‌ సర్వేలెన్స్‌తో సమస్యలను సులభంగా గుర్తించి పరిష్కరించవచ్చని నగర పాలక సంస్థ కమిషనర్‌ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఏలూరు రోడ్డు, గుణదల, ఇన్నర్‌ రింగ్‌ రోడ్డు తదితర ప్రాంతాల్లో కమిషనర్‌ మంగళవారం పర్యటించారు. ధ్యానచంద్ర మాట్లాడుతూ... కాలువలు, తూముల్లో వ్యర్థాలు పేరుకుపోయినా.. డ్రోన్‌ ద్వారా పరిశీలించి తొలగించవచ్చని తెలిపారు. గుణదల మేరీమాత ఉత్సవాల చివరి రోజు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అయోధ్యనగర్‌లోని అన్న క్యాంటీన్‌ని పరిశీలించి సూచనలు చేశారు.

భర్తను చూపించమంటూ వివాహిత ఆందోళన

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: భర్తను తనతో కలవనీయకుండా అత్త, బావలు దాచి ఉంచారని తన భర్తను వెతికి చూపించమంటూ ఓ యువతి మంగళవారం అజిత్‌సింగ్‌నగర్‌ పోలీస్‌ స్టేషన్‌ ఎదుట నిరసన వ్యక్తం చేసింది. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. కానీ తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఆమే తన అత్తను కొట్టినట్టు పోలీస్‌ స్టేషన్‌లో కేసు నమోదై ఉందని అజిత్‌సింగ్‌నగర్‌ పోలీసులు చెబుతున్నారు. అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన ఒక యువతికి 2020లో వివాహం జరిగింది. ఆమెకు ఒక కుమారుడు. ఆ తరువాత భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ క్రమంలో తన భర్తకు లేనిపోని చాడీలు చెప్పడంతో విడాకుల కోసం కోర్టులో కేసు వేశారని యువతి చెబుతోంది. తరువాత ఆమె పుట్టింటికి వెళ్లి కావలి 2వ పట్టణ పోలీస్‌ స్టేషన్‌లో వరకట్న వేధింపుల కేసు పెట్టింది. ఆ తరువాత భర్త ఆమెను కాపురానికి ఇంటికి తీసుకువచ్చారు. మళ్లీ వేధింపులు ఎక్కువ కావడంతో భర్తతో కలిసి పటమటలో కాపురం పెట్టారు. గత ఏడాది ఆగస్టులో పటమటలోని తన ఇంటికి వచ్చి బావ అత్యాచారం చేశారని దీనిపై పటమట పోలీసులు కేసు నమోదు చేశారని యువతి చెబుతోంది. గత ఏడాది డిసెంబరులో యువతి తన అత్తపై దాడి చేయడంతో అజిత్‌సింగ్‌నగర్‌ పోలీసులు కేసు నమోదు చేశారు.

పటమట కేసు అజిత్‌సింగ్‌నగర్‌కు బదిలీ

పటమట పోలీస్‌ స్టేషన్‌లో నమోదైన అత్యాచారం కేసును గత నెల 19న అజిత్‌సింగ్‌నగర్‌ పోలీస్‌ స్టేషన్‌కు బదిలీ చేశారు. దీనిపై అజిత్‌సింగ్‌నగర్‌ పోలీసులు మళ్లీ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ కేసు నమోదైన నాటి నుంచి యువతి భర్త, బావలు కనిపించడం లేదని వారి కోసం గాలిస్తున్నామని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

యువకుడి అదృశ్యం

మధురానగర్‌, న్యూస్‌టుడే: అజిత్‌సింగ్‌నగర్‌ ఎక్సెల్‌ ప్లాంట్‌ క్వార్టర్స్‌లో ఉండే ప్రశాంత్‌కుమార్‌ అనే యువకుడు సోమవారం రాత్రి నుంచి కనిపించడం లేదంటూ అజిత్‌సింగ్‌నగర్‌ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రశాంత్‌కుమార్‌ 10 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. అతడు ఫ్లెక్సీ ప్రింటింగ్‌ ప్రెస్‌లో పని చేస్తుంటాడు. భార్యాభర్తల మధ్య కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రశాంత్‌కుమార్‌ భార్య ప్రకాశ్‌నగర్‌లోని పుట్టింటికి వెళ్లిపోయింది. నున్న పోలీస్‌ స్టేషన్‌లో మూడు రోజుల క్రితం వేధింపుల కేసు పెట్టడంతో పోలీసులు సోమవారం మధ్యాహ్నం కౌన్సెలింగ్‌కు పిలిపించి ఆ తరువాత పంపేశారు. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఫోన్‌ స్విచ్‌ ఆఫ్‌ చేసి ఉండడంతో తల్లి శారద మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమ్మెకు వైకాపా కార్మిక సంఘం మద్దతు

సత్యనారాయణపురం(గాంధీనగర్‌), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు వైకాపా కార్మిక సంఘం పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు వైకాపా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో కార్మికులు రోడ్డునపడ్డారని కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్‌ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్‌ చేశారు.

అంబటి కుటుంబానికి పరామర్శ

కలెక్టరేట్‌(గుంటూరు), న్యూస్‌టుడే: మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, చిర్ల జగ్గిరెడ్డి గుంటూరు సిద్ధార్థనగర్‌లోని నివాసంలో మంగళవారం పరామర్శించారు.

यूनियन बैंक Union Bank of India

యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా

అస్సెట్‌ రికవరీ బ్రాంచ్‌ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్‌, ఆంధ్రాబ్యాంక్‌ బిల్డింగ్‌, ఆర్‌.ఆర్‌. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్‌ - 520001.

E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేదీ&సమయం: 27-02-2026, మ. 12.00 గంటల నుండి సా. 05.00 గంటల వరకు

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేదీ: ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

రిజర్వు ధర: రూ.2,83,50,000/-, ధరావత్తు: రూ.28,35,000/-, బిడ్‌ పెంపుదల: రూ.2,83,500/-

https://baanknet.com

https://www.unionbankofindia.bank.in/auction-property/viewauction-property.aspx

తేదీ : 10.02.2026

ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి, యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా, అస్సెట్‌ రికవరీ బ్రాంచ్‌, విజయవాడ

తిరువూరు

• తిరువూరు • మైలవరం

సమగ్ర యాజమాన్యంతో ఎలుకల నివారణ

మైలవరం, తిరువూరు, న్యూస్‌టుడే: సమగ్ర యాజమాన్యంతో ఎలుకల నివారణ చేపట్టవచ్చని జిల్లా వ్యవసాయాధికారి విజయకుమారి తెలిపారు. మంగళవారం ఇక్కడ సామూహిక ఎలుకల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు, ఏవో సంధ్యారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటనారాయణ తెలిపారు. తిరువూరు మండలం చిట్యాల, అంజనేయపురం గ్రామాలలో మంగళవారం వ్యవసాయాధికారి పద్మ సామూహిక ఎలుకల నిర్మూలనపై రైతులకు అవగాహన కల్పించారు.

డ్రగ్స్‌పై దండయాత్ర ప్రదర్శన నేడు

మైలవరం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డ్రగ్స్‌పై దండయాత్ర కార్యక్రమాన్ని ఈ నెల 11న మైలవరంలో నిర్వహిస్తున్నట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. మధ్యాహ్నం 1 గంటకు స్థానిక ఎల్‌హెచ్‌ఆర్ పాఠశాల నుంచి ప్రదర్శన ప్రారంభమై స్టేడియం వరకు కొనసాగుతుందని వివరించారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.





దారులు అధ్వానం.. ప్రయాణం నరకం

న్యూస్‌టుడే, విస్సన్నపేట

విస్సన్నపేట మండలంలో గ్రామీణ రహదారులు అధ్వానంగా తయారై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అడుగడుగునా గుంతల్లో పడుతూ లేస్తూ ప్రయాణాలు చేయాల్సిరావటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వర్షాకాలం గుంతల్లో నీరు నిలుస్తుండటంతో వాటిలో పడి ప్రయాణికులు గాయాలపాలవుతున్నారు. మారేమండ, కొండపర్వ, వేమిరెడ్డిపల్లి, కొర్లమండ, ముతరాసిపాలెం, నరసాపురం- చాత్రాయి రోడ్డు, విస్సన్నపేట -ఎ.కొండూరు రహదారి గుంతలు పడి, కంకర తేలి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఆర్‌అండ్‌బీ అధికారులు గాని, పంచాయతీ అధికారులు గానీ ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు వాపోతున్నారు. పల్లె రహదారులను బాగుచేసి రాకపోకలకు సౌకర్యవంతంగా చేయాలని వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

మరమ్మతులకు నోచుకోని విస్సన్నపేట - ఎ.కొండూరు రోడ్డు

ఆందోళన చేపడతాం

గ్రామీణ రహదారుల నిర్వహణను సంబంధిత అధికారులు గాలికి వదిలేశారు. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రహదారుల మరమ్మతులు చేపట్టకుంటే ఆందోళన చేపడతాం.

- వీసంపల్లి నాగరాజు, సీపీఎం మండల కార్యదర్శి

టెండర్లు పిలిచాం.. పనులు ప్రారంభిస్తాం

విస్సన్నపేట- ఎ.కొండూరు రోడ్డు శ్రీ సీతా రామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఆలయం నుంచి రెడ్డిగూడెం మండలం రేమూడి వరకు రూ.2 కోట్ల ఆర్‌అండ్‌బీ నిధులతో, మిగిలిన గ్రామాల రహదారుల మరమ్మతులకు టెండర్లు పిలిచాం. గుత్తేదార్లు ముందుకొస్తే వెంటనే పనులు ప్రారంభిస్తాం.

- గాయత్రి దేవి, అశోక్ బాబు, ఆర్ అండ్ బీ ఏఈలు, తిరువూరు డివిజన్

చనమోలుకు ఘన నివాళి

మైలవరం, న్యూస్‌టుడే: మాజీ మంత్రి చనమోలు వెంకట్రావు జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఇక్కడ ఆయన విగ్రహానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు గిరికుమార్, నాగేశ్వరరావు, దుర్గారావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలో పురపాలిక ఛైర్మన్ చిట్టిబాబు, ఎంపీపీ జోత్స్న, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు చనమోలు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. కౌన్సిలర్ నారాయణ, నాయకులు సైదులు, విఘ్నేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరు: జి.కొండూరు పులివాగు సమీపంలోని చనమోలు విగ్రహానికి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కేడీసీసీ మాజీ డైరెక్టర్ వేములకొండ రాంబాబు, వేములకొండ సాంబశివరావు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

రక్షణ దిమ్మెలు ఏర్పాటు చేయరూ

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: కుదప- రెడ్డిగూడెం రహదారి నుంచి రాఘవాపురం వెళ్లే రహదారిలో కోతులవాగుపై ఉన్న చప్టాకు రక్షణ దిమ్మెలు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. చప్టాపై కొంతమేర మాత్రమే ఇవి ఉన్నాయి. వేగంగా వచ్చే ద్విచక్ర వాహన చోదకులు అదుపు తప్పి వాగులోకి పడిపోతున్నారు. పూర్తి స్థాయిలో రక్షణ దిమ్మెలు ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యలపై సానుకూలంగా స్పందించాలి

మైలవరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని యూటీఎఫ్ మండల నాయకులు బి.సూర్య, జి.రామకృష్ణ పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం చంద్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు పోస్టుకార్డుల ద్వారా ప్రభుత్వానికి సమస్యలను నివేదించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి.శివపార్వతి, ఉపాధ్యాయులు గాంధీ, రవికుమార్, సుమిత్రాదేవి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోస్టు కార్డులను చూపుతున్న ఉపాధ్యాయులు

(c) eenadu

దురైకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే పూండి కలైవానన్

తండ్రి నిజాయతీ.. కుమారుణ్ని కాపాడింది!

చెన్నై(అర్సీనగర్), న్యూస్‌టుడే: కుమారుడి శస్త్ర చికిత్సకు డబ్బులు పెద్ద మొత్తంలో అవసరమున్నా రోడ్డుపై దొరికిన బంగారు ఆభరణాలను పోలీసులకు అప్పగించిన ఓ పారిశుద్ధ్య కార్మికుడికి వ్యక్తిగతంగా బహుమానం లభించింది. ఇటీవల తమిళనాడు రాజధాని చెన్నైకు చెందిన ఓ వ్యక్తి తన కుమార్తె వివాహం కోసం కూడబెట్టిన 20 సవర్ల బంగారు నగలను వారి కుటుంబసభ్యుల తిరువారూర్ తీసుకెళ్తున్నప్పుడు పోగొట్టుకున్నారు. ఆ ప్రాంతానికి చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు దురైకు ఆ ఆభరణాలు దొరకగా వాటిని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. అయితే దురై కుమారుడైన 34 ఏళ్ల సాల్మాన్ మాదేశ్ క్రితం స్థానిక గదిలో పడటంతో వెన్నెముక దెబ్బతింది. అప్పటి నుంచి మంచానికే పరిమితమయ్యాడు. చికిత్స కోసం పలు బ్యాంకుల్లో రుణాలు తీసుకొని ఖర్చు పెట్టినా పూర్తిగా కోలుకోలేదు. శస్త్రచికిత్సకు రూ.4 లక్షలు అవసరమవుతుందని వైద్యులు చెప్పడంతో సాయం చేయాలని దురై ఇది వరకే ప్రభుత్వానికి విన్నవించారు. ఈ పరిస్థితుల మధ్య తనకు బంగారు ఆభరణాలు దొరికినా నిజాయతీగా పోలీసులకు ఇచ్చేసిన దురై వ్యక్తిత్వానికి స్థానిక ఎమ్మెల్యే పూండి కలైవానన్ ముగ్ధులయ్యారు. మంగళవారం తిరువారూర్ కలెక్టరేట్‌లో దురైను సన్మానించి, కుమారుడి వైద్య ఖర్చులకు తన సొంత నగదు రూ.4 లక్షల చెక్కును అందించారు. ఏ సాయం కావాలన్నా తనను సంప్రదించొచ్చని సూచించారు.

ఏ సాకులు ఇక పనిచేయవు

జీవితంలో ఉన్నతస్థితికి చేరుకునేందుకు అవగాహన చేసుకోవలసిన అంశాలు..
✦ మీ లక్ష్యాన్ని సాధించేందుకు అడ్డుపడే సాకులు ఇక పనిచేయవని నిర్ణయించుకోండి.
✦ సురక్షితమని భావించే పరిధి మీ భవిష్యత్తుకు అడ్డంకి అని తెలుసుకోండి.
✦ మీ కలల సాధనకు పడే శ్రమ, ఎదుర్కొనే ఇబ్బందులు విలువైనవిగా గుర్తించండి.
✦ మీ గమ్యం దిశగా సాగేందుకు అవసరమైన సాధన సంపత్తి మీ వద్ద ఉందని గ్రహించి ముందడుగు వేయండి.

– అనుష్క సోహం బత్వాల్, అంత్రప్రెన్యూర్

స్థానిక ఓటర్ల జాబితా తయారీకి ప్రత్యేక సాఫ్ట్‌వేర్

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఈసీ నీలం సాహ్ని

ఈనాడు, అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా, మున్సిపాలిటీ, మండల స్థాయిలో ఓటర్ల జాబితాలను సులువుగా తయారు చేసేలా ఎలక్ట్రోరల్ రోల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఆర్ఎంఎస్) పేరుతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాల్లో నుంచి మున్సిపాలిటీలు, పంచాయతీల వారీగా జాబితాల తయారీకి ఈ సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నట్లు వివరించారు. ఇదే విషయాన్ని రాజకీయ పార్టీలకు తెలియజేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ల జాబితా తయారీపై ఈనెల 8న నోటిఫికేషన్లు ఇచ్చిన ఎస్ఈసీ నీలం సాహ్ని.. ఇదే విషయమై మంగళవారం విజయవాడలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈఆర్ఎంఎస్ సాఫ్ట్‌వేర్ వినియోగం, ఉపయోగాలను వివరించారు. తెదేపా, వైకాపా, జనసేన, భాజపా, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ సహా 13 పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల్లో ఏ గ్రామ ప్రజలు ఆ గ్రామంలోనే ఓటు వేసేలా ఏర్పాట్లు చేయాలని పార్టీల ప్రతినిధులు ఎస్ఈసీని కోరారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని, నామినేషన్లు ఆన్‌లైన్‌లో వేసుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. వారి విజ్ఞప్తులపై ఆమె సానుకూలంగా స్పందించారు. సమావేశంలో రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నేతల సమావేశంలో భాగంగా నాయకులతో మాట్లాడుతున్న ఎస్ఈసీ నీలం సాహ్ని

ఓటర్ల డేటా భద్రం

ఎస్ఈసీ నీలం సాహ్ని విలేకరులతో మాటాడుతూ.. 'దేశంలో పలు రాష్ట్రాలు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితాల తయారీ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించుకున్నాయి. తెలంగాణలోనూ ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో దీన్ని అమలు చేశారు. ఈ విధానంతో జాబితాల తయారీ, ముద్రణ కోసం ఓటర్ల డేటాను ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలకు ఇవ్వాల్సిన అవసరం ఉండదు. కలెక్టర్ల ఆధ్వర్యంలోనే అధికారులు జాబితాలు సిద్ధం చేయొచ్చు. కేంద్ర ఎన్నికల సంఘం సహకారంతో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాలు సేకరించాం. సర్వర్ల నుంచి జిల్లా, మండల, మున్సిపల్ అధికారుల లాగిన్‌కి డేటా వెళ్తుంది. వాటి నుంచి పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్లలోని వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయొచ్చు' అని వివరించారు.

వాదనలు విన్నాకే రక్షణ కల్పించే విషయంలో నిర్ణయం

- సినీ నటుడు మోహన్‌బాబుకు స్పష్టంచేసిన హైకోర్టు
- విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసులో తదుపరి విచారణ 12కు వాయిదా

ఈనాడు, అమరావతి: విద్యార్థి నాయకుడు /ఫిర్యాదిదారు వాదనలు విన్న తర్వాతే సినీ నటుడు, మోహన్‌బాబు యూనివర్సిటీ(ఎంబీయూ) ఛాన్సలర్ మోహన్‌బాబుకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించే విషయంలో నిర్ణయం తీసుకుంటామని హైకోర్టు స్పష్టంచేసింది. ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తమ ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

ఎంబీయూ ప్రతిష్ఠను దెబ్బతీయాలని..

విద్యార్థి నాయకుల కిడ్నాప్ వ్యవహారంపై అందిన ఫిర్యాదు ఆధారంగా తిరుపతి జిల్లా తిరుచానూరు పోలీసులు ఈ నెల 3న పలువురిపై కేసు నమోదు చేశారు. తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని సినీనటుడు మోహన్‌బాబు(ఏ-2) హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆయన తరఫున న్యాయవాది ఎన్.అశ్వినీకుమార్ వాదనలు వినిపిస్తూ.. కిడ్నాప్ ఘటనతో పిటిషనర్‌కు సంబంధం లేదన్నారు. ఘటన సమయంలో ఆయన అక్కడ లేరన్నారు. ఘటన తర్వాత హైదరాబాద్ నుంచి తిరుపతికి ప్రయాణించారని, అందుకు ఆధారంగా బోర్డింగ్ పాస్ వివరాలు కోర్టు ముందు ఉంచారు. ఎంబీయూ ప్రతిష్ఠను దెబ్బతీయాలని కొందరు కుట్ర పన్నుతున్నారన్నారు. కిడ్నాప్ వెనక ఎవరున్నారనే విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మోహన్‌బాబుకు నోటీసు ఇచ్చి వివరణ తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని కోరారు.

పిటిషనర్ పాత్రపై ఆధారాలున్నాయి

★ నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవచ్చుకదా అని న్యాయమూర్తి అడిగిన ప్రశ్నకు సహాయ పీపీ సందీప్ బదులిస్తూ.. "విద్యార్థి సంఘ నేతల కిడ్నాప్ విషయంలో పిటిషనర్ పాత్రపై ఆధారాలున్నాయి. నేర ఘటన సమయంలో వెంకట్(మరో నిందితుడు), మోహన్‌బాబు మధ్య ఫోన్ సంభాషణలు జరిగాయి. కాల్ డేటా, మెసేజ్‌లను విశ్లేషించాల్సి ఉంది. ఎంబీయూలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే కారణంతో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి, వినతి ఇచ్చేందుకు వెళుతున్న విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేశారు. వారిపై దాడి చేయడంతో నోరు, ముక్కు నుంచి రక్తం వచ్చి గాయాలు అయ్యాయి. పోలీసులు తక్షణం స్పందించి బాధితులను విడిపించారు" అని తెలిపారు. దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలని నోటీసులిచ్చినా మంచు విష్ణు (ఏ-3)హాజరు కాలేదని ధర్మాసనానికి తెలిపారు. దర్యాప్తు ప్రాథమిక దశలో ఉందని, అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వొద్దని కోరారు.

★ ఎస్ఎఫ్ఐ ఉద్యమకారుడు, ఫిర్యాదిదారు రెడ్డికుమార్ తరఫున న్యాయవాది నల్లారి మాధవరావు వాదనలు వినిపిస్తూ.. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే విద్యార్థుల్లో అన్యాయంపై మాట్లాడేందుకు ఎవరూ ముందుకు రారన్నారు. అక్రమాలను ప్రశ్నిస్తున్న వారి గొంతు నొక్కాలనే ఉద్దేశంతో కిడ్నాప్‌కు పాల్పడ్డారన్నారు. బాధిత విద్యార్థుల తరఫున వకాలత్ దాఖలు చేశామని పూర్తిస్థాయి వాదనలు వినిపించేందుకు సమయం కావాలని కోరారు. దీంతో విచారణ వాయిదా పడింది.

ప్రధానోపాధ్యాయుడి ప్రాణం తీసిన కేబుల్ వైర్

మెడకు చుట్టుకోవడంతో కిందపడి దుర్మరణం

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై పాఠశాలకు వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడికి కేబుల్ వైర్ మెడకు చుట్టుకోవడంతో కిందపడి దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటన బాపట్ల జిల్లా చీరాల మండలం గవినివారి పాలెంలో చోటుచేసుకుంది. పర్చూరు మండలం చెరుకూరుకు చెందిన అంగిరేకుల శ్రీనివాసరావు(58) గవినివారి పాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఈయన బాపట్లలో నివాసం ఉంటూ విధులకు వెళ్తుంటారు. మంగళవారం ఉదయం బైక్‌పై బడికి బయలుదేరారు. గవినివారి పాలెం వెలుపల ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న స్తంభాలకు కట్టిన కేబుల్ తీగ అడ్డంగా కిందికి జారి ఉంది. ఇది గమనించని శ్రీనివాసరావు ముందుకు వెళ్లారు. ఆ సమయంలో స్థానికులు అక్కడ తీగ ఉందని గట్టిగా కేకలు వేసినా ఫలితం లేకపోయింది. అప్పటికే వైరు ఆయన మెడకు చుట్టుకోవడంతో ఒక్కసారిగా అదుపుతప్పి కిందపడి జారిపోయారు. కొంత దూరం ముందుకు వెళ్లి పొలాల్లో పడ్డారు. తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. డీఈవో డి.శ్రీనివాస్, పలువురు ఉపాధ్యాయులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. శ్రీనివాసరావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ మంత్రి లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. ఇది తనను కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

శ్రీనివాసరావు

తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి డీడీలు అందిస్తున్న దాత గుత్తా శ్రీహర్షసాయి చౌదరి కుటుంబం ★ తితిదే ఛైర్మన్‌కు డీడీని ఇస్తున్న దాత మదన్‌మోహన్‌రావు, తితిదే బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు తదితరులు

తితిదే ట్రస్టులకు రూ.1.30 కోట్ల విరాళాలు

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన గుత్తా శ్రీహర్షసాయి చౌదరి మంగళవారం రూ.కోటి విరాళం అందించారు. కుటుంబ సభ్యులతో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసిన దాత విరాళానికి సంబంధించిన డీడీలను ఇచ్చారు. ఈ సందర్భంగా దాతను ఛైర్మన్ అభినందించారు.

★ తితిదే శ్రీ వేంకటేశ్వర ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన స్మార్ట్ సాఫ్ట్‌వేర్ అండ్ మోహన్ ఇండస్ట్రీస్ ఎండీ యలమంచిలి మదన్‌మోహన్‌రావు రూ.30 లక్షల విరాళం అందించారు. అనంతరం ఆయన రంగనాయకుల మండపంలో బీఆర్ నాయుడికి దాత విరాళం డీడీ అందజేశారు. తితిదే బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

స్వామి నా మొర ఆలకించారు: బండ్ల గణేష్

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని నమ్ముకుని నష్టపోయిన వారు లేరని, ఆయన్ను నిజాయతీగా కోరుకోవడంతో తన మొర ఆలకించారని సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ పేర్కొన్నారు. ఆయన చేపట్టిన సంకల్ప యాత్ర మంగళవారం తిరుమలకు చేరుకుంది. తిరుపతి నుంచి కాలినడకన అలిపిరి నడక మార్గంలో ఆయన తిరుమలకు చేరుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణలోని షాద్‌నగర్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి సంకల్పయాత్ర ప్రారంభించి 537 కిలోమీటర్లు 23 రోజులపాటు నిరంతరాయంగా నడిచి శ్రీవారి సన్నిధికి చేరుకున్నట్లు తెలిపారు. "ఆంధ్రప్రదేశ్‌కు నారా చంద్రబాబునాయుడు సీఎం కావాలన్న నా మొరను ఆలకించిన స్వామికి కృతజ్ఞతలు. నా జన్మలో ఇది గొప్ప ఘట్టం. ఈ జన్మంతా శ్రీవారికి సేవలు చేస్తా" అని అన్నారు. బుధవారం వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత సీఎం చంద్రబాబును కలుస్తానన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే సురేష్ కాకర్ల, తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన తిరుమలలో బండ్ల గణేష్‌కు స్వాగతం పలికారు. మరోవైపు, తిరుమలకు చేరుకున్న అనంతరం బండ్ల గణేష్ తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు.

తిరుమలకు కాలినడకన చేరుకుని ఆఖరి మెట్టువద్ద కొబ్బరికాయ కొడుతున్న సినీ నిర్మాత బండ్ల గణేష్

రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులకు గంట సడలింపు

ఈనాడు, అమరావతి: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు, ఒప్పంద, పొరుగు సేవల సిబ్బంది, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల సిబ్బంది, తదితర ముస్లిం ఉద్యోగులు సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట ముందుగానే ప్రార్థనల నిమిత్తం బయటకు వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ నెల 18 నుంచి మార్చి 19 వరకు ఈ వెసులుబాటు వర్తించనుంది. ఈ మేరకు అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులు, కలెక్టర్లకు ఆదేశాలిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్‌అజీజ్ హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

రైజ్ కేంద్రంతో మహిళా సాధికారత

గుంటుపల్లి (ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే: రైజ్ కేంద్రంతో మహిళా సాధికారత లభిస్తుందని జిల్లా కలెక్టరు లక్ష్మీశ అన్నారు. గుంటుపల్లిలోని రైజ్ కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు నిర్వహిస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాలను ఆయన మంగళవారం పరిశీలించారు. గ్రామీణ మహిళల స్వయం ఉపాధి పొందేందుకు ఈ కేంద్రం తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త సాధనలో ఈ కేంద్రం కీలకంగా నిలుస్తుందని వివరించారు. ఇక్కడ శిక్షణ పొందిన మహిళలు నిర్వహించే యూనిట్లకు ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ దశ వరకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్రంలో మహిళలకు అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉపాధి అవకాశాలు, మార్కెటింగ్ వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నాంచారరావు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

శిక్షణ పొందుతున్న మహిళలతో కలెక్టరు లక్ష్మీశ, ఇతర అధికారులు

ఉత్సాహంగా హ్యాకథాన్

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఏఐడీఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన హ్యాకథాన్ ఉత్సాహంగా సాగింది. సోమవారం ఉదయం ప్రారంభించిన కార్యక్రమం మంగళవారం ఉదయం ముగించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఆర్ఎం ఏపీ ప్రొఫెసర్ హేమకుమార్ మాట్లాడుతూ ఏఐ పరిణామం, వాస్తవ ప్రపంచ అభివృద్ధిపై లోతైన విశ్లేషణ సాగాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు తగిన నైపుణ్యాలను విద్యార్థులు నేర్చుకోవాలని సూచించారు. కళాశాల ఛైర్మన్ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రతి విభాగంలో విజేతలైన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.అప్పారావు, అధ్యాపకులు ఒ.రమాదేవి, రాజేంద్రబాబు, ఫణికృష్ణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న విద్యార్థులు

మహిళలు సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

మహిళలకు చదువు ఆవశ్యకతను వివరిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: మహిళలు సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తేనే తమ కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని ఎంపీడీవో బి.శ్రీనివాసరావు అన్నారు. అక్షర ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో చదువు నేర్చుకుంటున్న మహిళలతో సమావేశమయ్యారు. ప్రతి కుటుంబంలో విద్యావంతులైన మహిళలు ఉంటే ఆ కుటుంబాలకు కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. డిప్యూటీ ఎంపీడీవో భవాని, వాలంటీర్లు పాల్గొన్నారు.

అనధికార విద్యుత్తు వినియోగంపై చర్యలు తప్పవు

మైలవరం, న్యూస్‌టుడే: విద్యుత్తును అనధికారికంగా వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని విద్యుత్తు శాఖ ఎస్ఈ హనుమయ్య హెచ్చరించారు. మంగళవారం గణపవరం సబ్‌స్టేషన్ పరిధిలో విజిలెన్స్ సోదాలు నిర్వహించి, మీటర్లను తనిఖీ చేశారు. 41 బృందాలతో మీటర్లను తనిఖీలు చేసిన అనంతరం ఎస్ఈ మాట్లాడుతూ అనధికారిక వినియోగం గుర్తించి, అదనపు లోడు ద్వారా రూ.6.20 లక్షల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ ఈఈ హరిచంద్ర, విజిలెన్స్ డీఈ విజయకుమారి, ఏడీఈ ఐ.సుధాకర్, ఏఈలు పాల్గొన్నారు.

11 మందిపై కేసు

దుందిరాలపాడు(గంపలగూడెం), న్యూస్‌టుడే: దుందిరాలపాడులో ఇరువర్గాలు వ్యక్తిగత, పాత వివాదాల నేపథ్యంలో పరస్పరం దాడులకు పాల్పడగా బాధితులు ఫిర్యాదు మేరకు నిందితులపై మంగళవారం కేసులు నమోదు చేసినట్లు ఎస్సై జి.అనిల్ తెలిపారు. గ్రామానికి చెందిన మొగిలి శేషగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనపై దాడికి పాల్పడిన మొగిలి లక్ష్మి, హనుమంతరావు, చలపతిరావు, కొండ, కిషోర్, జమలయ్యపై కేసు నమోదు చేశారు. మొగిలి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మొగిలి కృష్ణ, శేషగిరి, మౌనిక, బి.అనూష, జి.అలివేలుపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దంపతులపై దాడి

కనుమూరు(గంపలగూడెం), న్యూస్‌టుడే: కనుమూరులో ఇంటి సరిహద్దు విషయమై యార్లగడ్డ వెంకటేశ్వరరావు, అప్పమ్మ దంపతులపై దాడికి పాల్పడిన తల్లీకుమారులు వంగల చుక్కమ్మ, బ్రహ్మంపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ ఎ.రాజశేఖర్ తెలిపారు. ఈ నెల 7న సంఘటన జరగ్గా గాయపడిన వెంకటేశ్వరరావు దంపతులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రిలో చేరారు. అక్కడ నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశామన్నారు.

జమ్మి గడ్డి తొలగించరూ..

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక రాఘవాపురం పాల కేంద్రం-2 దగ్గరలోని మురుగు కాల్వలో జమ్మిగడ్డి పెరిగి మురుగు పారుదలకు ఆటంకంగా మారింది. పెరిగిన జమ్మి గడ్డి, పూడిక తొలగించి మురుగు సక్రమంగా పారేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అలరించిన చిన్నారుల వేషధారణ

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక లీలావతి పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ వేషధారణలు అలరించాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లోని సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వస్త్రధారణ చేశారు. సామాజిక పరిస్థితులపై విద్యార్థులకు వేషధారణల ద్వారా అవగాహన కలుగుతుందని ప్రధానోపాధ్యాయుడు ఉడతా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

వివిధ వేషధారణలతో చిన్నారులు

జీరో ప్రమాదాలే లక్ష్యం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: జీరో ప్రమాదాలను సాధించేవరకూ యంత్రాంగమంతా కృషి చేయాలని ట్రాఫిక్ డీసీపీ షరీన్ బేగం అన్నారు. ప్రమాదాల నివారణపై అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, ప్రయాణికులు పాటించాల్సిన నిబంధనలపై మంగళవారం ఇబ్రహీంపట్నంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ రహదారుల వెంట ప్రమాదాల స్థాయిని జీరోకు తీసుకురావాలన్నారు. అదే విధంగా ఇబ్రహీంపట్నం పరిధిలో అత్యధికంగా కంకర టిప్పర్లు, యాష్ లారీల తోనే ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని రద్దీ సమయాల్లో కంకర, యాష్ రవాణా చేసే వాహనాల రాకపోకలు నిషేధించామని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని చెప్పారు. కార్యక్రమంలో పురపాలిక సంఘ ఛైర్మన్ చిట్టిబాబు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ట్రాఫిక్ డీసీపీ బేగం

'అభివృద్ధి, సంక్షేమం పక్కనపెట్టి పాలన'

తిరువూరు, న్యూస్‌టుడే: ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కనపెట్టి కూటమి ప్రభుత్వం పాలన చేస్తోందని తిరువూరు వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి స్వామిదాసు పేర్కొన్నారు. మంగళవారం ఇక్కడ విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కూటమి పార్టీకి చెందిన ఎమ్మెల్యేనే 'పల్లెకన్నీరు పెడుతోందని' ఫోన్ స్టేటస్‌లో పెట్టడం పాలనకు నిదర్శనమన్నారు.

తమ్ముడి కుటుంబానికి జోగి పరామర్శ

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు పట్టణంలో తమ్ముడు జోగి రాము కుటుంబాన్ని మాజీ మంత్రి జోగి రమేష్ మంగళవారం పరామర్శించారు. రాము అత్త సోమవారం మృతి చెందగా, కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు.

ఆర్వోపై చర్యలు తీసుకోవాలి

మైలవరం, న్యూస్‌టుడే: కొండపల్లి పురపాలికలో కార్మికురాలిని అసభ్య పదజాలంతో దుర్భాషలాడిన అధికారిపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి, కొండపల్లి ఆర్ఓపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో వీరమ్మ, శివ, మల్లేశ్వరి, రవి, ప్రశాంతి, భవాని పాల్గొన్నారు.

బాలికకు నచ్చచెప్పి.. బడిలో చేర్పించి

గోపాలపురం(ఎ.కొండూరు), న్యూస్‌టుడే: స్థానిక కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో ప్రథమ ఇంటర్ చదువుతున్న గోపాలపురం గ్రామానికి చెందిన లాకావతు లక్ష్మి పదిహేను రోజులుగా గైర్హాజరవుతోంది. సమాచారం అందుకున్న జీసీడీవో బి.విశ్వభారతి చొరవ చూపి సదరు విద్యార్థిని తిరిగి విద్యాలయానికి తీసుకొచ్చారు. బడులకు ఎక్కువ రోజులు రాని విద్యార్థులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. పది, ఇంటర్ పరీక్షలు సమీపిస్తుండటంతో ఉపాధ్యాయులను వారి వద్దకు పంపించి విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడించి తిరిగి బడికి తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో జీసీడీవో విశ్వభారతికి కేజీబీవీ విద్యార్థిని లక్ష్మి పక్షం రోజులుగా రావడం లేదని తెలిసి కేజీబీవీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ విజయసుందరితో కలిసి గోపాలపురంలో బాలిక ఇంటికి మంగళవారం వెళ్లారు. తల్లిదండ్రులకు, విద్యార్థినికి కౌన్సెలింగ్ చేశారు. చదువును నిర్లక్ష్యం చేయకూడదని హితబోధ చేశారు. దీంతో తల్లిదండ్రులు స్పందించి కుమార్తెకు నచ్చచెప్పి తిరిగి విద్యాలయానికి పంపించారు.

కేజీబీవీకి బయల్దేరిన బాలిక లక్ష్మి, పక్కన తల్లిదండ్రులు, ఉపాధ్యాయినులు

ఏకీకృత కుటుంబ సర్వే సమగ్రంగా నిర్వహించాలి

మైలవరం, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వేను సమగ్రంగా నిర్వహించాలని డీఎల్‌డీవో జ్యోతి సూచించారు. మంగళవారం స్థానిక 1వ గ్రామ సచివాలయాన్ని సందర్శించి, ఇప్పటి వరకు నిర్వహించిన సర్వే, సేకరించిన సమాచారం అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సంబంధించి కార్యదర్శి ఎండి రఫీని అడిగి తెలుసుకున్నారు.

కార్మిక లోకమంతా కదలాలి

కొండపల్లి, న్యూస్‌టుడే: కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా కొండపల్లి పారిశ్రామికవాడలో మంగళవారం ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సీహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులందరూ ఏకతాటిపైకి రావాలన్నారు. కార్యక్రమంలో మహేష్, విఠల్ తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గ్రామాల్లో ప్రచారం చేస్తూ విస్సన్నపేటకు మంగళవారం చేరుకున్న ప్రచార జాతకు సీఐటీయూ శ్రేణులు గాంధీ బొమ్మ సెంటర్‌లో ఘనస్వాగతం పలికారు. సీఐటీయూ మండల కన్వీనర్ ఆకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడారు.

ఎ.కొండూరు: కృష్ణారావుపాలెం, కోడూరు, మారేపల్లి, మత్రియా తండా, చైతన్యనగర్‌లో మంగళవారం సీపీఎం మండల కార్యదర్శి ఆనందరావు, వ్యకాస నాయకులు పర్యటించారు. 12న జరిగే సమ్మెలో పాల్గొనాలని ఉపాధి కూలీలకు కరపత్రాలు పంపిణీ చేశారు.

కొండపల్లిలో కార్మికుల ద్విచక్ర వాహన ప్రదర్శన

సాంకేతిక సమస్య.. సిబ్బంది కొరత

న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం

పంచాయతీలకు ప్రధాన ఆదాయ వనరు ఇంటి పన్నులే. ఏటా మార్చి 31 నాటికి వందశాతం వసూలు చేయాల్సి ఉంటుంది. దాదాపుగా అన్ని ప్రాంతాల్లో జనవరి నుంచి ఈ ప్రక్రియ ప్రారంభిస్తారు. కేవలం మూడు నెలల్లో వసూలు చేయడానికి సిబ్బంది నానా తంటాలు పడుతుంటారు. ఈ ఏడాది ఫిబ్రవరి 15 నాటికే ఇంటిపన్ను వసూలు వందశాతం పూర్తిచేయాలని అధికారులు పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి వస్తోంది. మరోవైపు ఇంటి యజమానుల నుంచి ఆన్‌లైన్ చెల్లింపులు చేపట్టాలని ఆదేశాలు జారీకావడం తలకు మించిన భారంగా ఉందని సిబ్బంది పెదవి విరుస్తున్నారు. మైలవరం నియోజవర్గంలో ఓ వైపు సర్వర్, నెట్‌వర్క్ సమస్యలకు తోడు రెగ్యులర్ కార్యదర్శులు లేకపోవడంతో వందశాతం వసూలు లక్ష్యం కష్టమేనని అధికారులు పేర్కొంటున్నారు. మైలవరం మండలంలో 13 పంచాయతీలకు 8 మంది, జి.కొండూరు మండలంలో 22 పంచాయతీలకు 13 మంది, ఇబ్రహీంపట్నం మండలంలో పది పంచాయతీలకు పది మంది, విజయవాడ రూరల్ మండలంలో 15 పంచాయతీలకు 14 మంది కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. కార్యదర్శులు లేని పంచాయతీల్లో ఇన్‌ఛార్జులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఆన్‌లైన్ చెల్లింపుపై యజమానికి అవగాహన కల్పిస్తూ..

మండలం	పన్ను లక్ష్యం	వసూలైంది
జి.కొండూరు	278.58	101.03
ఇబ్రహీంపట్నం	512.37	148.05
మైలవరం	390.33	120.44
విజయవాడ రూరల్	1136.30	392.29
రెడ్డిగూడెం	69.11	15.15

*ఇవీ సమస్యలు: ఆన్‌లైన్ చెల్లింపులకు తరచూ నెట్‌వర్క్ సమస్య ఉత్పన్నమవుతోంది. సర్వర్ పనిచేయకపోవడం లేదా బిజీగా ఉండడం జరుగుతోంది. గ్రామీణుల్లో ఎక్కువ మందికి ఆన్‌లైన్ పేమెంటుపై అవగాహన లేకపోవడంతో చెల్లింపులు కష్టమవుతున్నాయి. పంట నష్టాలు, ఆర్థిక ఇబ్బందుల వల్ల యజమానులు ఇంటిపన్ను చెల్లించడానికి నిరాకరిస్తున్నారు. ఒత్తిడి చేస్తే ఏం సౌకర్యాలు కల్పించారంటూ కార్యదర్శులను నిలదీస్తున్నారు. ప్రభుత్వ సర్వేలు వంటి అదనపు కార్యక్రమాలతోపాటు ఇంటి పన్ను వసూలు బాధ్యతలతో నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తోందని కార్యదర్శులు వాపోతున్నారు.

★ ఇంటి పన్ను వసూలులో సమస్యలు ఎదురవుతున్నా వాటిని అధిగమించి లక్ష్యాలను సాధించడానికి చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ పంచాయతీ కార్యదర్శుల సంఘం పేర్కొంది.

(c) eenadu

దురైకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే పూండి కలైవానన్

తండ్రి నిజాయతీ.. కుమారుణ్ని కాపాడింది!

చెన్నై(ఆర్కేనగర్), న్యూస్‌టుడే: కుమారుడి శస్త్ర చికిత్సకు డబ్బులు పెద్ద మొత్తంలో అవసరమున్నా రోడ్డుపై దొరికిన బంగారు ఆభరణాలను పోలీసులకు అప్పగించిన ఓ పారిశుద్ధ్య కార్మికుడి వ్యక్తిత్వానికి బహుమానం లభించింది. ఇటీవల తమిళనాడు రాజధాని చెన్నైకు చెందిన ఓ వ్యక్తి తన కుమార్తె వివాహం కోసం కూడబెట్టిన 20 సవర్ల బంగారు నగలను వారి కుటుంబీకులు తిరువారూర్ తీసుకెళ్లే సమయంలో పోగొట్టుకున్నారు. ఆ ప్రాంతానికి చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు దురైకు ఆ ఆభరణాలు దొరకగా వాటిని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. అయితే దురై కుమారుడైన 34 ఏళ్ల స్వామాక్ మూడేళ్ల క్రితం స్నానాల గదిలో పడటంతో వెన్నెముక దెబ్బతింది. అప్పటి నుంచి మంచానికి పరిమితమయ్యాడు. చికిత్స కోసం పలు బ్యాంకుల్లో రుణాలు తీసుకొని ఖర్చు పెట్టినా పూర్తిగా కోలుకోలేదు. శస్త్రచికిత్సకు రూ.4 లక్షలు అవసరమవుతుందని వైద్యులు చెప్పడంతో సాయం చేయాలని దురై ఇటీవల పలువురిని విన్నవించారు. ఈ పరిస్థితుల మధ్య తనకు బంగారు ఆభరణాలు దొరికినా నిజాయతీగా పోలీసులకు ఇచ్చేసిన దురై వ్యక్తిత్వానికి స్థానిక ఎమ్మెల్యే పూండి కలైవానన్ ముగ్ధుడయ్యారు. మంగళవారం తిరువారూర్ కలెక్టరేట్‌లో దురైను సన్మానించి, కుమారుడి వైద్య ఖర్చులకు తన సొంత నగదు రూ.4 లక్షల చెక్కును అందించారు. ఏ సాయం కావాలన్నా తనను సంప్రదించొచ్చని సూచించారు.

ఏ సాకులు ఇక పనిచేయవు

జీవితంలో ఉన్నతస్థితికి చేరుకునేందుకు అవగాహన చేసుకోవలసిన అంశాలు..

✦ మీ లక్ష్యాన్ని సాధించేందుకు అడ్డుపడే సాకులు ఇక పనిచేయవని నిర్ణయించుకోండి.
✦ సుదృఢమైన భావంతో పరిధి మీ భవిష్యత్తుకు అడ్డంకి అని తెలుసుకోండి.
✦ మీ కలల సాధనకు పడే శ్రమ, ఎదుర్కొనే ఇబ్బందులు విలువైనవిగా గుర్తించండి.
✦ మీ గమ్యం దిశగా సాగేందుకు అవసరమైన సాధన సంపత్తి మీ వద్ద ఉందని గ్రహించి ముందడుగు వేయండి.

- అనుష్క సోహం ఐద్వాల్, ఆంత్రప్రెన్యూర్

స్థానిక ఓటర్ల జాబితా తయారీకి ప్రత్యేక సాఫ్ట్‌వేర్

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్‌ఈసీ నీలం సాహ్నీ

ఈనాడు, అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా, మున్సిపాలిటీ, మండల స్థాయిలో ఓటర్ల జాబితాను సులువుగా తయారు చేసేలా ఎలక్టోరల్ రోల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఆర్ఎంఎస్) పేరుతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాల్లో నుంచి మున్సిపాలిటీలు, పంచాయతీల వారీగా జాబితాల తయారీకి ఈ సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నట్లు వివరించారు. ఇదే విషయాన్ని రాజకీయ పార్టీలకు తెలియజేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ల జాబితా తయారీపై ఈనెల 8న నోటిఫికేషన్ జారీ చేసిన ఎస్‌ఈసీ నీలం సాహ్నీ.. ఇదే విషయమై మంగళవారం విజయవాడలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈఆర్ఎంఎస్ సాఫ్ట్‌వేర్ వినియోగం, ఉపయోగాలను వివరించారు. తెదేపా, వైకాపా, జనసేన, భాజపా, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ సహా 13 పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల్లో ఏ గ్రామ ప్రజలు ఆ గ్రామంలోనే ఓటు వేసేలా ఏర్పాట్లు చేయాలని పార్టీల ప్రతినిధులు ఎస్‌ఈసీని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని, నామినేషన్లు ఆన్‌లైన్‌లో వేసుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. వారి విజ్ఞప్తులపై ఆమె సానుకూలంగా స్పందించారు. సమావేశంలో రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నేతల సమావేశంలో భాగంగా నాయకులతో మాట్లాడుతున్న ఎస్‌ఈసీ నీలం సాహ్నీ

ఓటర్ల డేటా భద్రం

ఎస్ఈసీ నీలం సాహ్నీ విలేకరులతో మాట్లాడుతూ.. 'దేశంలో పలు రాష్ట్రాలు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితాల తయారీ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించుకున్నాయి. తెలంగాణలోనూ ఇటీవలే నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో దీన్ని అమలు చేశారు. ఈ విధానంతో జాబితాల తయారీ, ముద్రణ కోసం ఓటర్ల డేటాను ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలకు ఇవ్వాల్సిన అవసరం ఉండదు. కలెక్టర్ ఆధ్వర్యంలోనే అధికారులు జాబితాలు సిద్ధం చేయొచ్చు. కేంద్ర ఎన్నికల సంఘం సహకారంతో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాలు సేకరించాం. సర్వర్ నుంచి జిల్లా, మండల, మున్సిపల్ అధికారుల లాగిన్ డేటా వెళ్తుంది. వాటి నుంచి పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ల వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయొచ్చు' అని వివరించారు.

వాదనలు విన్నాకే రక్షణ కల్పించే విషయంలో నిర్ణయం

- సినీ నటుడు మోహన్‌బాబుకు స్పష్టంచేసిన హైకోర్టు
- విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసులో తదుపరి విచారణ 12కు వాయిదా

ఈనాడు, అమరావతి: విద్యార్థి నాయకుడు/ఫిర్యాదిదారు వాదనలు విన్న తర్వాతే సినీ నటుడు, మోహన్‌బాబు యూనివర్సిటీ(ఎంబీయూ) ఛాన్సలర్ మోహన్‌బాబుకు అరెస్టు నుంచి రక్షణ కల్పించే విషయంలో నిర్ణయం తీసుకుంటామని హైకోర్టు స్పష్టంచేసింది. ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తమ ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

ఎంబీయూ ప్రతిష్ఠను దెబ్బతీయాలని..

విద్యార్థి నాయకుల కిడ్నాప్ వ్యవహారంపై అందిన ఫిర్యాదు ఆధారంగా తిరుపతి జిల్లా తిరుచానూరు పోలీసులు ఈ నెల 9న పలువురిపై కేసు నమోదు చేశారు. తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని సినీనటుడు మోహన్‌బాబు(ఏ-2) హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆయన తరఫున న్యాయవాది ఎస్.శశికిరణ్ వాదనలు వినిపిస్తూ.. కిడ్నాప్ ఘటనతో పిటిషనర్‌కు సంబంధం లేదన్నారు. ఘటన సమయంలో ఆయన అక్కడ లేరన్నారు. ఘటన తర్వాత హైదరాబాద్ నుంచి తిరుపతికి ప్రయాణించారని, అందుకు ఆధారాలుగా బోర్డింగ్ పాస్ వివరాలు కోర్టు ముందు ఉంచారు. ఎంబీయూ ప్రతిష్ఠను దెబ్బతీయాలని కొందరు కుట్ర పన్నుతున్నారన్నారు. కిడ్నాప్ వెనుక ఎవరున్నారనే విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మోహన్‌బాబుకు నోటీసు ఇచ్చి వివరణ తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని కోరారు.

పిటిషనర్ పాత్రపై ఆధారాలున్నాయి

★ నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవచ్చుకదా? అని న్యాయమూర్తి అడిగిన ప్రశ్నకు సహాయ పీపీ సందీప్ బదులిస్తూ.. 'విద్యార్థి సంఘం నేతల కిడ్నాప్ విషయంలో పిటిషనర్ పాత్రపై ఆధారాలున్నాయి. నేర ఘటన సమయంలో వర్సిటీ పీఆర్‌వో సతీష్(మొదటి నిందితుడు), మోహన్‌బాబుల మధ్య ఫోన్ సంభాషణలు జరిగాయి. కాల్ డేటా, మెసేజ్‌లను విశ్లేషించాల్సి ఉంది. ఎంబీయూలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే కారణంతో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి, వినతి ఇచ్చేందుకు వెళుతున్న విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేశారు. వారిపై దాడి చేయడంతో నోరు, ముక్కు నుంచి రక్తం వచ్చి గాయాలు అయ్యాయి. పోలీసులు తక్షణం స్పందించి బాధితులను విడిపించారు' అని తెలిపారు. దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలని నోటీసులిచ్చినా మంచు విష్ణు (ఏ-3) హాజరు కాలేదని ధర్మాసనానికి తెలిపారు. దర్యాప్తు ప్రాథమిక దశలో ఉందని, అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వొద్దని కోరారు.

★ ఎస్ఏబీ ఉద్యమకారుడు, ఫిర్యాదిదారు రెడ్డి కుమార్ తరఫున న్యాయవాది నల్లూరి మాధవరావు వాదనలు వినిపిస్తూ.. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే భవిష్యత్తులో అన్యాయంపై మాట్లాడానికి ఎవరూ ముందుకు రారన్నారు. అక్రమాలను ప్రశ్నిస్తున్న వారి గొంతు నొక్కాలనే ఉద్దేశంతో కిడ్నాప్‌నకు పాల్పడ్డారన్నారు. బాధిత విద్యార్థి నేతల తరఫున వకాలత్ దాఖలు చేశామని పూర్తిస్థాయి వాదనలు వినిపించేందుకు సమయం కావాలని కోరారు. దీంతో విచారణ వాయిదా పడింది.

ప్రధానోపాధ్యాయుడి ప్రాణం తీసిన కేబుల్ వైర్

మెడకు చుట్టుకోవడంతో కిందపడి దుర్మరణం

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై పాఠశాలకు వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడికి కేబుల్ వైర్ మెడకు చుట్టుకోవడంతో కిందపడి దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటన బాపట్ల జిల్లా చీరాల మండలం గవినివారి పాలెంలో చోటుచేసుకుంది. పర్చూరు మండలం చెరుకూరుకు చెందిన అంగిరేకుల శ్రీనివాసరావు(58) గవినివారి పాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఈయన బాపట్లలో నివాసం ఉంటూ విధులకు వెళ్తుంటారు. మంగళవారం ఉదయం బైక్‌పై బడికి బయలుదేరారు. గవినివారి పాలెం వెలుపల ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న స్తంభాలకు కట్టిన కేబుల్ తీగ అడ్డంగా కిందికి జారి ఉంది. ఇది గమనించని శ్రీనివాసరావు ముందుకు వెళ్లారు. ఆ సమయంలో స్థానికులు అక్కడ తీగ ఉందని గట్టిగా కేకలు వేసినా ఫలితం లేకపోయింది. అప్పటికే వైరు ఆయన మెడకు చుట్టుకోవడంతో ఒక్కసారిగా అదుపుతప్పి కిందకు జారిపోయారు. కొంత దూరం ముందుకు వెళ్లి పొలాల్లో పడ్డారు. తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. డీఈవో డి.శ్రీనివాస్, పలువురు ఉపాధ్యాయులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. శ్రీనివాసరావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ మంత్రి లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. ఇది తనను కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

శ్రీనివాసరావు


తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి డీడీలు అందిస్తున్న దాత గుత్తా శ్రీహర్షసాయి చౌదరి కుటుంబం ★ తితిదే ఛైర్మన్‌కు డీడీని ఇస్తున్న దాత మదన్మోహన్‌రావు, తితిదే బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు తదితరులు

తితిదే ట్రస్టులకు రూ.1.30 కోట్ల విరాళాలు

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన గుత్తా శ్రీహర్షసాయి చౌదరి మంగళవారం రూ.కోటి విరాళం అందించారు. కుటుంబ సభ్యులతో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసిన దాత విరాళానికి సంబంధించిన డీడీలను ఇచ్చారు. ఈ సందర్భంగా దాతను ఛైర్మన్ అభినందించారు.

★ తితిదే శ్రీ వేంకటేశ్వర ట్రస్టులకు హైదరాబాద్‌కు చెందిన స్మార్ట్ సాఫ్ట్‌వేర్ అండ్ మోహన్ ఇండస్ట్రీస్ ఎండీ యలమంచిలి మదన్మోహన్‌రావు రూ.30 లక్షల విరాళం అందించారు. ఆలయంలోని రంగనాయకుల మండపంలో బీఆర్ నాయుడికి దాత విరాళం డీడీ అందజేశారు. తితిదే బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

స్వామి నా మొర ఆలకించారు: బండ్ల గణేష్

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని నమ్ముకుని నష్టపోయిన వారు లేరని, ఆయన్ను నిజాయతీగా కోరుకోవడంతో తన మొర ఆలకించారని సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ పేర్కొన్నారు. ఆయన చేపట్టిన సంకల్ప యాత్ర మంగళవారం తిరుమలకు చేరుకుంది. తిరుపతి నుంచి కాలినడకన అలిపిరి నడక మార్గంలో ఆయన తిరుమలకు చేరుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణలోని షాద్‌నగర్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి సంకల్పయాత్ర ప్రారంభించి 537 కిలోమీటర్లు 23 రోజులపాటు నిరంతరాయంగా నడిచి శ్రీవారి సన్నిధికి చేరుకున్నట్లు తెలిపారు. "ఆంధ్రప్రదేశ్‌కు నారా చంద్రబాబునాయుడు సీఎం కావాలన్న నా మొరను ఆలకించిన స్వామికి కృతజ్ఞతలు. నా జన్మలో ఇది గొప్ప ఘట్టం. ఈ జన్మంతా శ్రీవారికి సేవలు చేస్తా" అని అన్నారు. బుధవారం వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత సీఎం చంద్రబాబును కలుస్తానన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే సురేష్ కాకర్ల, తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన తిరుమలలో బండ్ల గణేష్‌కు స్వాగతం పలికారు. మరోవైపు, తిరుమలకు చేరుకున్న అనంతరం బండ్ల గణేష్ తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు.

తిరుమలకు కాలినడకన చేరుకుని ఆఖరి మెట్టువద్ద కొబ్బరికాయ కొడుతున్న సినీ నిర్మాత బండ్ల గణేష్

రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులకు గంట సడలింపు

ఈనాడు, అమరావతి: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు, ఒప్పంద, పొరుగు సేవల సిబ్బంది, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల సిబ్బంది, తదితర ముస్లిం ఉద్యోగులు సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట ముందుగానే ప్రార్థనల నిమిత్తం బయటకు వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ నెల 18 నుంచి మార్చి 19 వరకు ఈ వెసులుబాటు వర్తించనుంది. ఈ మేరకు అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులు, కలెక్టర్లకు ఆదేశాలిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్‌అజీజ్ హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆరింటిపై పట్టు.. కొలువు సాధించేట్టు

న్యూస్‌టుడే, కానూరు, యనమలకుదురు, తాడిగడప

ఉద్యోగ భద్రత, కొంత ఒత్తిడికి దూరంగా ఉండవచ్చనే ఆలోచనలతో ప్రస్తుతం యువతీయువకుల చూపు ప్రభుత్వ కొలువులపై పడింది. దీంతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలలో ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు కొత్త సంవత్సరంలో విడుదల కానున్నాయి. ఏ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నా ప్రస్తుత తరుణంలో ఆరు సబ్జెక్టులైన అర్థమెటిక్, రీజనింగ్, ఇంగ్లిష్, కంప్యూటర్స్, జనరల్ అవేర్‌నెస్, కరెంట్ అఫైర్స్ లలో పట్టు సాధిస్తే ఉద్యోగం పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏఏ అంశాలు నేర్చుకోవాలో తెలుసుకుందాం.

అర్థమెటిక్స్‌లో రాణించాలి : కొమ్మూరి శ్రీధర్, శ్రీధర్స్ సీసీఈ కోచింగ్ సెంటర్

అర్థమెటిక్స్‌లో పట్టు సాధించాలంటే 8, 9, 10 తరగతుల్లోని వ్యాపారగణితం, సమస్యలను సాధన చేయాలి. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లో ఎక్కువ ప్రశ్నలు అడుగుతారు. వీటితో పాటు న్యూమరికల్ ఎబిలిటీ, అర్థమెటిక్, డేటా అనాలసిస్‌లపై ప్రశ్నలు ఉంటాయి. న్యూమరికల్ ఎబిలిటీలో పట్టు సాధనకు కూడికలు, తీసివేతలు, గుణించడం, భాగించడం, వర్గమూలాలు, భిన్నాలు, లెక్కల సాధన చేయాల్సి ఉంటుంది. **రీజనింగ్..** ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికల నుంచి బ్యాంకింగ్‌లో సాఫ్ట్‌వేర్ కొలువుల వరకు దోహదపడుతుంది. ఇందుకు పదాలపై పట్టు సాధించాలి. వర్గాలు, వర్గమూలాలు, ఘనాల సూత్రాలు నేర్చుకోవాలి. రీజనింగ్‌లో ప్రశ్నలు కాన్సెప్టుతో పాటు జనరల్ టాపిక్స్ పరీక్షించేవిగా ఉంటాయి.

ఆంగ్లం ప్రగతికి మార్గం : కొడాలి రామశేషాద్రిరావు, విద్యావేత్త

ఆంగ్లంలో నైపుణ్య సాధనకు ముందు వ్యాకరణంపై పట్టు అవసరం.. పదాలు, భాషాభాగాలపై, వొకాబులరీపై కసరత్తు చేయాలి. సినోనియమ్స్ నిమిత్తం పదాల అర్థాలు తెలుసుకోవాలి. వాటి వ్యతిరేక పదాలను సాధన చేయాలి. తెలుగు నుంచి ఆంగ్లంలోకి వాక్యాలను అనువదించాలి. ఇచ్చిన పాసేజ్ చదివి సమాధానాలు రాసే ప్రక్రియను సాధన చేయాలి. వీటితో పాటు ఆంగ్ల పత్రికలు చదివి, అర్థాలు తెలియని వాటిని తెలుసుకోవాలి.

కంప్యూటర్స్ పరిజ్ఞానం తప్పనిసరి: బీఎస్ఎన్ దుర్గాప్రసాదు, పోటీపరీక్షల నిపుణులు

ప్రస్తుతం అన్ని రకాల ఉద్యోగాలకు కంప్యూటర్స్ పరిజ్ఞానం పరీక్షించే ప్రశ్నలు అడుగుతున్నారు. కంప్యూటర్‌లో ప్రాథమిక పరిజ్ఞానం ఉండాలి. బేసిక్ డేటా ఇన్ఫర్మేషన్‌పై పట్టు ఉండాలి. అవుట్‌పుట్, ఇన్‌పుట్, డిజైన్‌లతో పాటు పరిజ్ఞానం అవసరం. **ఇలాగే జనరల్ అవేర్‌నెస్, జనరల్ నాలెడ్జిపై..** పట్టు సాధించాలంటే...జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక, క్రీడలు, సమకాలీన అంశాలను, చదవాలి. వార్తా పత్రికలను క్రమం తప్పకుండా చదవాలి..

6 సబ్జెక్టులు 99 కొలువులు : గ్రూప్ బీ, సీ, విభాగాల ఉద్యోగాలు, స్టాఫ్ సెలక్షన్ కమిటీ ఉద్యోగాలు, సీబీఐ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ నార్కోటిక్, ఆదాయపన్ను శాఖ, అబ్కారీ, గణాంక అధికారి, కస్టమ్స్, ఎల్ఐసీ, బ్యాంకింగ్ ఉద్యోగాలు, కేంద్రీయ విద్యాలయం, ఆర్ఆర్‌బీ, ఆర్టీసీ, బీమా సంస్థలు, ఆహార రంగ సంస్థలు, ప్రైవేటు బ్యాంకులు, ఇలా మరిన్ని శాఖల్లో కలిపి 99 ఉద్యోగాలకు ఈ 6 సబ్జెక్టులు కీలకం.

'33 ఏళ్ల సర్వీసు నిబంధనపై ఆందోళన అవసరం లేదు'

గాంధీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే: 33 ఏళ్ల సర్వీస్ చేసిన వాళ్లు తప్పనిసరిగా రిటైర్ అవ్వాలని ప్రభుత్వం చెబుతున్న నిబంధన కొత్తది కాదని, గత నాలుగు దశాబ్దాలుగా ఆ నిబంధన ఉందని ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఏపీ ఐకాస ఛైర్మన్ ఎ.విద్యాసాగర్ స్పష్టం చేశారు. మంగళవారం విజయవాడ గాంధీనగర్‌లోని ఎన్జీజీవో హోంలో ఏపీ జేఏసీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ సవరణ చేయాలనుకున్నా ముందు ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించిన తర్వాత వారి అంగీకారంతోనే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందన్నారు. 20వ తేదీ లోపు సంఘాల అభ్యంతరాలను సర్కారు దృష్టికి తీసుకెళతామన్నారు. గత ఏడాది నవంబరులో ఆరు డిమాండ్లపై హామీ ఇవ్వడం జరిగిందని వీటిలో ఐదింటికి ఇప్పటికే ఉత్తర్వులు వెలువడడం జరిగిందన్నారు. ఈ నెల 12వ తేదీన వివిధ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు సంఘీభావంగా రాష్ట్రంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు చేపడతామని విద్యాసాగర్ తెలిపారు. ఏపీ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధి, ఐకాస సెక్రటరీ జనరల్ కేఎస్ఎస్ ప్రసాద్, ఐకాస నాయకులు డీవీ రమణ, ఎం.రఘునాథరెడ్డి, జి.హృదయరాజు, బి.సాంబశివరావు, వై.శ్రీనివాసరావు, ఎన్.చంద్రశేఖర్ బండి శ్రీనివాసరావు, పీవీ సాయికుమార్ పి.మధుకరబాబు, బి.జానకి, ఎస్.విద్య, సీఎం దాసు తదితరులు పాల్గొన్నారు.

వేదికపై సంఘీభావం తెలుపుతున్న ఏపీ జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్, జేఏసీ నాయకులు రమణ, మంజుల, రఘునాథ్‌రెడ్డి, ప్రసాద్, హృదయరాజు, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు

రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై హర్షం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం రూ.1,198 కోట్లు విడుదల చేయడం విద్యార్థులపై ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మంత్రి నారా లోకేశ్ కృషితో విద్యార్థుల సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాది వేస్తుందన్నారు. విద్యకు అడ్డంకులు ఉండకూడదనే సంకల్పంతో తీసుకున్న ఈ చర్యను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నట్లు తెలిపారు. నారా లోకేశ్ మాటల్లో కాకుండా కార్యాచరణలో చూపిస్తున్న నాయకత్వం యువతలో నమ్మకం పెంచుతుందని నెట్టెం రఘురాం పేర్కొన్నారు.

ఏపీలో కలాం ఫౌండేషన్ సేవలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: న్యూదిల్లీ కలాం ఫౌండేషన్ వైజ్ఞానిక సేవలను ఏపీలో ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర కన్వీనర్ డి.శ్రీను తెలిపారు. డెమోక్రటిక్ పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘంతో అధికారిక ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. మంగళవారం గాంధీనగర్‌లోని డెమోక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ ఒప్పందం వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో వైజ్ఞానిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తామని చెప్పారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కేజీబీవీ కార్యదర్శి డి.దేవానందరెడ్డి మాట్లాడుతూ న్యూదిల్లీ కలాం ఫౌండేషన్ సౌజన్యంతో ఈ సేవలను ఏపీలో ప్రారంభించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర కన్వీనర్‌గా నియమిస్తూ ఇచ్చిన ఒప్పంద పత్రాన్ని అధ్యక్షుడు డి.శ్రీనుకు దేవానందరెడ్డి అందజేశారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వివిధ వైజ్ఞానిక ప్రదర్శనల్లో రాణించిన 68 మంది విద్యార్థులకు కలాం ఫౌండేషన్ అవార్డులతో సత్కరించారు. పీఆర్‌టీయూ నాయకులు జీవీఎస్ పెరుమాళ్ల, నున్న రాంబాబు, జ్ఞానేశ్వరరావు, పి.నాగరాజు, కోట సుందరరావు, ఇ.వెంకటరెడ్డి, కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

శ్రీనుకు ఒప్పంద పత్రం అందజేస్తున్న దేవానందరెడ్డి

ధర వరలు

వంకాయలు-20/24, టమాటా-13, బెండ-30, పచ్చిమిర్చి-36, కాకర-38, బీర-30/32, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజీ-14, క్యారెట్-26, దొండ-42, బంగాళదుంప-21, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుళ్లు-32, దోస-20/30, సొర-12/14, పొట్ల-30, అరటికాయ-7/6, చామదుంప-22, అల్లం-72, మునగ-10/8, ఆకుకూరలు(కట్ట)-2.50, కంద-38, బీట్ రూట్-24, కీరదోస-44, బీన్స్-60/55, క్యాప్సికమ్-65, చింతకాయలు-65, నిమ్మ(డజను)-30/24, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22(నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. - **న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు**

శ్రీశైలం మల్లన్నకు పట్టు వస్త్రాల సమర్పణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలం మల్లన్నకు దుర్గగుడి తరపున పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ కుటుంబ సభ్యులతో కలిసి పట్టు వస్త్రాలు మంగళవారం సమర్పించారు. శ్రీశైలం దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈనెల 15న మహాశివరాత్రి నేపథ్యంలో శ్రీశైలం మల్లన్నకు భక్తుల సమక్షంలో కల్యాణం నిర్వహించనున్నారు. ఈసందర్భంగా దుర్గగుడి తరపున పట్టు వస్త్రాలను సమర్పించినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న దుర్గగుడి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో అంగన్‌వాడీల వేతనాలు పెంచడంతో పాటు మినీ సెంటర్లను ప్రధాన కేంద్రాలుగా మార్చాలని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ కోరారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా 2019 నుంచి వేతనాలు పెంచలేదని 2023లో 42రోజులు సమ్మె నిర్వహించగా వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి విస్మరించారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇటీవల కొన్ని సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయడం హర్షణీయమన్నారు. పెండింగ్‌లో ఉన్న 164 సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు ఎన్‌సీహెచ్ సుప్రజ, లలితమ్మ, వీఆర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మహిళా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు 'కేఆర్‌యూ' జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: తమిళనాడు రాష్ట్రం దిండిగల్‌లోని అన్నా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి జరిగే అంతర్ వర్సిటీ మహిళా బాల్ బ్యాడ్మింటన్ పోటీలో తలపడే కృష్ణా వర్సిటీ జట్టును ఎంపిక కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి వాసిరెడ్డి నాగేశ్వరరావు మంగళవారం వెల్లడించారు. కె.ఉమామహేశ్వరి, పి.భువనేశ్వరి, ఎ.రాజని (ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాల), జి.స్రవంతి, టి.అంకిత (విజయ వ్యాయామ విద్య కళాశాల, నున్న), కె.హరిసత్య హరిత (డాక్టర్ ఎల్‌హెచ్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం), ఎన్.హారిక (కేవీఆర్ కళాశాల, నందిగామ), కె.రమ్య (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తిరువూరు), పి.పావని సాయి (శ్రీవిజయానంద డిగ్రీ కళాశాల, పెడన), సీహెచ్ నాగ ధరణి (నోబుల్ కళాశాల, మచిలీపట్నం) జట్టులో చోటు దక్కించుకున్నారు.

వర్సిటీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

తగ్గుతున్న మిర్చి ధర

గంపలగూడెం, న్యూస్‌టుడే

మిర్చి ధరలు మళ్లీ పతనమవుతున్నాయి. రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇతర పంటల మాదిరి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించకపోవడంతో వ్యాపారులదే ఇష్టారాజ్యమైంది. ఇటీవల ఖమ్మం మార్కెట్‌లో రైతులు పెద్దఎత్తున ఆందోళన కూడా చేశారు. ఈ ఏడాది జనవరి మొదటి పక్షంలో తేజా రకం మిర్చి క్వింటాకు రూ.13వేలు- రూ.14వేలు ఉండగా, రెండో పక్షంలో రూ.20 వేలకు చేరింది. అన్నదాతల ఆనందం ఒకట్రెండు రోజులకే పరిమితమైంది. సోమవారం క్వింటా రూ.19,300 ఉండగా మంగళవారం రూ.18,500కు పడిపోయింది. తేజ రకం మిర్చికి ఆశించిన ధర లభించడం లేదని కర్షకులు వాపోతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లోని 16 మండలాల్లో 22,400 ఎకరాల్లో మిరప సాగవగా, ఇందులో తేజ రకమే ఎక్కువ. ఎకరాకు రూ.2 లక్షల వరకు పెట్టుబడి అవుతోంది. ఈ ఏడాది తెగుళ్లు, పురుగుల కారణంగా సగటు దిగుబడి 15 క్వింటాళ్ల వరకు ఉంటుందని అంచనా. ఆదిలోనే కొన్ని చేలల్లో మిరప మొక్కలను దిగుబడి లేక పీకేశారు. ఎర్ర బంగారానికి విదేశీ ఎగుమతులు ఉంటేనే ధరలు పెరుగుతాయని వ్యాపారులు చెబుతున్నారు. జనవరిలో చైనాకు ఎగుమతుల కారణంగా ధర రూ.14వేలు నుంచి రూ.20వేలకు చేరిందని, ప్రస్తుతం ఎగుమతులు ఆగిపోవడంతో ధర తగ్గుతోందంటున్నారు. చైనాకు ఎగుమతులు ఊపందుకుంటేనే మళ్లీ ధర పెరిగే అవకాశం ఉందంటున్నారు.

గంపలగూడెం మండలం చల్లంగుండ్లవారిపాలెం వద్ద మిరప కల్లం

గంజాయి పట్టివేత

అశ్వాపురం, న్యూస్‌టుడే: అశ్వాపురం మార్గంలో ద్విచక్రవాహనంపై తరలిస్తున్న ఏడు కిలోల గంజాయిని ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం మొండికుంట వద్ద పట్టుకున్నారు. ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై శ్రీహరిరావు, సిబ్బంది మొండికుంట వద్ద అశ్వాపురం మార్గంలో వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదంగా వస్తున్న ఓ ద్విచక్రవాహనాన్ని ఆపి తనిఖీ చేయగా ఏడు కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. సూర్యాపేట జిల్లా తెల్లబెల్లికి చెందిన బడేటి వెంకటేశ్, ఎన్టీఆర్ జిల్లా వెంగనాయకునిపాలేనికి చెందిన మోరుబోయిన గోపయ్య ఒడిశా రాష్ట్రంలోని మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు ఈ మార్గంలో తరలిస్తున్నారు. దీని విలువ రూ.4.60 లక్షలు ఉంటుంది. గంజాయితో పాటు ఇద్దరు నిందితులు, ద్విచక్రవాహనాన్ని, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని మణుగూరు ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. హెడ్ కానిస్టేబుల్ ఎంఏ కరీం, కానిస్టేబుళ్లు సుధీర్, వెంకట్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

జిల్లా సంయుక్త కలెక్టర్‌గా శౌర్యమాన్ పటేల్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా సంయుక్త కలెక్టర్‌గా 2022 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన శౌర్యమాన్ పటేల్‌ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం అమరావతిలో ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 2021 సివిల్ సర్వీస్ పరీక్షల్లో 281వ ర్యాంకు సాధించారు. ఐఐటీ కాన్పూర్‌లో విద్యాభ్యాసం చేశారు. పాడేరు సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. గతంలో జేసీగా నియమించిన మల్లవరపు సూర్యతేజ వ్యక్తిగత కారణాలతో విధుల్లో చేరలేదు. ఈ కారణంగా ఆయనను ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్‌గానే ప్రభుత్వం యథావిధిగా కొనసాగించనుంది.

ఖర్చు రూ. కోటి.. ఉపయోగమేంటి?

పోలవరం కాలువపై నిర్మించిన ఈ వంతెన ఎవరి కోసం అనేది ప్రశ్నార్థకంగా మారింది. ములకలాపల్లికి రెండు కిలోమీటర్ల దూరంలో పోలవరం ఎడమ కాలువపై రూ. కోటి అంచనా వ్యయంతో ఈ వంతెన నిర్మించారు. ఈ వంతెనకు ఇటువైపు పోలవరం కాలువ గట్టు ఏటికొప్పాక గ్రామానికి వెళ్లే రోడ్డు ఉంది. వంతెనకు అవతల అటవీశాఖకు చెందిన కొండ తప్ప మరేమీ లేదు. నిర్మాణం పూర్తి చేశాక దీని వల్ల ఎవరికీ ఉపయోగంలేదని గుర్తించి అప్రోచ్ రోడ్డు వేయకుండా వదిలేశారు. దీనిపై ఈఈ జి.రామకోటేశ్వరరావు మాట్లాడుతూ తాను కొత్తగా విధుల్లో చేరానని వంతెనలన్నీ పరిశీలించాక వీటిపై ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. – ఎలమంచిలి, న్యూస్‌టుడే

సార్వత్రిక సమ్మెకు సంఘీభావం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక, ఉద్యోగ సంఘాల పిలుపుమేరకు ఈనెల 12న జరగనున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు ఏపీ ఎన్జీఓ సంఘం సంఘీభావం తెలుపుతున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 12న మధ్యాహ్నం 1 గంట నుంచి 2 గంటల వరకు భోజన విరామ సమయంలో కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన చేపడతామన్నారు. డివిజన్, తాలూకా కార్యవర్గ సభ్యులు స్థానికంగా జరిగే కార్యక్రమాలకు సంఘీభావం తెలపాలని కోరారు.

అందని జలం.. మారని జీవనం!

ఈనాడు డిజిటల్ – అనకాపల్లి

▸▸ ఎస్.రాయవరం మండలం పెట్టుగోళ్లపల్లిలో రూ. 1.09 కోట్లతో జల్‌జీవన్ మిషన్ పనులు చేపట్టి ఇంటింటి కుళాయి కనెక్షన్లు ఇచ్చారు. ఇటీవల హోంమంత్రి అనిత ప్రారంభించే సమయంలో లీకులుండటం గుర్తించి.. సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తర్వాత ఈ విషయంలో డీఈ, ఈఈలపై వేటువేశారు.

ఇంటింటికీ సరిపడా తాగునీరు అందించడమే లక్ష్యంగా జల్‌జీవన్ మిషన్ అమలులోకి తెచ్చారు. వైకాపా హయాంలో పనులు మొదలైనా ఎక్కడికక్కడ అస్తవ్యస్తంగా వదిలేశారు. వీటిని తిరిగి గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే.. గ్రామీణ నీటిసరఫరా విభాగం జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గ్రామాల్లో నీళ్ల ట్యాంకుల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. ఫలితంగా పథకాలు ప్రారంభించక ముందే చిల్లులుపడి నీరుగారుతున్నాయి. ఇటీవల ఎస్.రాయవరం మండలం పెట్టుగోళ్లపల్లి ట్యాంక్ నిర్మాణ పనుల్లో అలసత్వం వహించిన డీఈ, ఈఈలను సస్పెండ్ చేసినా.. గ్రామీణ నీటిసరఫరా విభాగంలో చలనం లేకుండా పోయింది.

నక్కపల్లి శివారులో నిరుపయోగంగా పైపులైన్లు

రాంబిల్లి మండలం దిమిలిలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో రూ. 20 లక్షలతో నీళ్లట్యాంకు నిర్మిస్తున్నారు. ప్రారంభం కాకముందే.. ట్యాంకుపై పుల నుంచి నీరు చిమ్ముతోంది. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతోనే లీకులు ఏర్పడ్డాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పర్యవేక్షణ కరవు... » ప్రతి ఇంటికీ రక్షిత నీటి కుళాయి, రోజుకు తలసరి 55 లీటర్ల నీటిని సరఫరా చేయడమే లక్ష్యంగా జల్‌జీవన్ మిషన్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. అనకాపల్లి జిల్లాలో దీనికి సంబంధించిన పనులు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి. దీనికి తోడు గుత్తేదారులు చేసిన పనులను క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షించడం లేదు. ఫలితంగా గుత్తేదారులు ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు కొనసాగిస్తున్నారు.

➤ నక్కపల్లి శివారులో నిర్మిస్తున్న మంచినీటి ప్రాజెక్టు కూడా నత్తనడకన సాగుతోంది. రూ.లక్షల విలువచేసే పైపులు నిరుపయోగంగా పడి ఉన్నాయి. ఇక్కడ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రాజెక్టుకు సంబంధించిన పైపులైన్లు దెబ్బతిని శుద్ధజలం వృథాగా పోతోంది.

➤ రాంబిల్లి మండలం పెదకలవలాపల్లి గ్రామంలో నీటి పథకం నిర్మాణానికి రూ. 40 లక్షలతో నిధులు కేటాయించారు. ట్యాంక్ నిర్మించేందుకు స్థలం కేటాయించకపోవడంతో ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు.

➤ దీంతోపాటు గుత్తేదారులకు సకాలంలో బిల్లులు మంజూరవడం లేదు. జిల్లాలో ఇప్పటివరకు చేసిన పనులకు రూ. 68 కోట్లకు పైగా నిధులు పెండింగ్ ఉన్నాయి. బిల్లులు చెల్లిస్తేగానీ పనులు చేయలేమంటూ కొన్నిచోట్ల గుత్తేదారులు చేతులెత్తేస్తున్నారు.

➤ **ప్రమాణాలు పాటించకపోతే చర్యలు:** జిల్లాలో జరుగుతున్న జల్‌జీవన్ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని గుత్తేదారులకు చెబుతున్నాం. పరీక్షలు కూడా చేస్తున్నాం. ఎక్కడైనా నాణ్యత లోపిస్తే గుత్తేదారుకు మిగతా బిల్లు నిలిపివేస్తాం. జిల్లాకు ఇంకా రూ. 68.85 కోట్ల బిల్లులు రావాల్సి ఉంది. వాటి జాప్యం కారణంగా నెమ్మదిగా పనులు సాగుతున్నాయి. మార్చి నెలాఖరుకు పనులు పూర్తి చేస్తాం. – అనిల్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ, అనకాపల్లి

జిల్లాలో జల్‌జీవన్ పనులిలా..	మంజూరైనవి: 1869	ఇప్పటివరకు పూర్తయినవి: 1187	వివిధ దశల్లో ఉన్నవి: 682

విరామం... ఒత్తిడికి దూరం

పాయకరావుపేట, న్యూస్‌టుడే

పరీక్షల కోసం అహర్నిశలు శ్రమించినా పరీక్ష రోజున ఒత్తిడికి గురవకుండా ఉండటం సవాలే. ఇంతవరకు ఇంటర్ విద్యార్థులు రోజు విడిచిరోజు, పదో తరగతి విద్యార్థులు వరుసగా పరీక్షలు రాయాల్సి వచ్చేది. దీంతో తీవ్రమైన ఒత్తిడికి లోనయ్యేవారు. దీనిని గుర్తించిన విద్యాశాఖ ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు వీలుగా పరీక్షల మధ్య విరామాన్ని తీసుకువచ్చింది. ఈ ఏడాది నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షల్లో సీబీఎస్ఈ విధానంలో పరీక్షలు జరుగనున్నాయి.

జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రస్తుతం ఇంటర్ ప్రథమ ఏడాది పరీక్షలు జరుగనున్నాయి. గతంలో వరుసగా పరీక్షలు జరిగి 12 రోజుల్లో పూర్తయ్యేవి. తాజాగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 23 రోజులపాటు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు జరుగుతాయి. అంతేగాక ఒకేరోజు.. ఒకే పరీక్ష విధానం తెచ్చారు. ఇంతకుముందు గణితం కొంతమంది, చరిత్ర, వృక్షశాస్త్రం తదితర పరీక్షలన్నీ ఒకే రోజు జరిగేవి. దీనివల్ల గందరగోళ పరిస్థితులు తలెత్తేవి. ఇక నుంచి ఒక్కో సబ్జెక్టుకు ఒక్కో రోజు కేటాయించారు. పదో తరగతి పరీక్షలకు సైతం పరీక్షలకు మధ్య విరామం ఉండేలా టైంటేబుల్ ప్రకటించారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జరగనున్నాయి.

» **మానసిక ఒత్తిడి దూరం...:** విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసే వీలుంది. మానసిక ఒత్తిడి తగ్గుతుంది. విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. విద్యార్థులకు దగ్గరలో ఉన్న పరీక్షా కేంద్రాలను కేటాయించాం. ప్రాక్టికల్ పరీక్షలు ఇప్పటికే పూర్తి చేశాం.
– మద్దిల వినోద్‌బాబు, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖాధికారి

★ జిల్లాలో ఇంటర్ పరీక్షా కేంద్రాలు: 85
★ ప్రథమ సంవత్సర విద్యార్థులు: 40 వేలు
★ ద్వితీయ ఏడాది విద్యార్థులు: 41వేలు
★ స్క్వాడ్‌లు: సిట్టింగు-4, ఫ్లయింగు: 4

కన్నీళ్లకే కన్నీరొచ్చే కష్టం నీది చిన్నా!

పన్నెండేళ్ల ప్రాయమంటే..
ఇంట్లో అమ్మానాన్నలతో..
బడిలో స్నేహితులతో..
చేతిలో పుస్తకాలతో..
ఆడిపాడాల్సిన అందమైన బాల్యం
ఓ మధుర జ్ఞాపకం.
కానీ...
మమత కరవై.. బతుకు బరువై..
ఈరోజు ఎలా గడవాలో..
రేపు ఎలా గడపాలో తెలియక..
పట్టెడన్నం దొరక్క..
పట్టించుకునే మనిషి లేక..
కన్నీటికే కన్నీరు ఉప్పొంగేలా..
కష్టానికే కష్టమనిపించే
ఓ చిన్నారి గాథ ఇది.

చింతపల్లి, న్యూస్‌టుడే

జి.మాడుగుల మండలం గెమ్మెలి గ్రామానికి చెందిన వన్ను అభిరామ్ వయసు 12 సంవత్సరాలు. తండ్రి మద్యానికి బానిసై కొడుకును పట్టించుకోవడం మానేశాడు. తల్లి కూడా కుటుంబాన్ని వదిలేసి ఎటో వెళ్లిపోయింది. దీంతో నానమ్మే ఆ బాలుడిని చేరదీసి రెక్కల కష్టంపై పెంచుతూ వచ్చింది. వృద్ధాప్యం, అనారోగ్యంతో మంచానపడిన ఆమె సోమవారం మరణించింది. ఇంతవరకూ కంటికి రెప్పలా చూసిన నానమ్మ చనిపోవడం ఆ చిన్నారిని తీవ్ర వేదనకు గురిచేసింది. బాధ పంచుకునే తోడు లేక.. కష్టం చెప్పుకొనే దిక్కులేని పరిస్థితిలో విధి మరింత కర్కశంగా మారింది. మంగళవారం ఆ చిన్నారిని విషసర్పం కాటేసింది. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని చుట్టుపక్కలవారు గమనించి 108కు సమాచారం ఇవ్వడంతో నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చేర్పించిన మేనమామ పేదరికం కారణంగా అతడి సంరక్షణ బాధ్యత చూడలేనని చెబుతున్నాడు.

అత్యంత దయనీయంగా నర్సీపట్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ పన్నెండేళ్ల బాలుడు తనకు ఎదురైన వరుస కష్టాలను కన్నీళ్లతో చెబుతుంటే.. వింటున్న ప్రతి నయనం చెమ్మగిల్లింది. ఈ బాలుడి పరిస్థితి చూసి తాజంగి ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి సంతోష్‌కుమార్‌బాబు హృదయం ద్రవించింది. వైద్యం అందించడంతోపాటు అతని బాగోగులు చూసేందుకు ఆయన ముందుకు వచ్చారు. కనీసం బాలుడు కోలుకునే వరకైనా నా అన్నవాళ్లెవరూ వెంట ఉండే పరిస్థితి కనిపించలేదు. ఎంపీహెచ్‌ఈఓ అప్పలస్వామి ప్రస్తుతం ఆసుపత్రిలో ఉండి బాలుడి బాగోగులు చూస్తున్నారు. ప్రస్తుతం ఆరో తరగతి చదువుతున్న అభిరామ్ తనకు చదువుకోవాలని ఉందని.. ఎవరైనా చదివిస్తే పాఠశాలకు వెళ్తానని చెపుతున్నాడు. దాతలెవరైనా ముందుకు వచ్చి సాయం అందిస్తే ఆ చిన్నారికి మరో జీవితాన్ని ఇచ్చినట్టు ఉంటుందని... తనవంతు సాయం కొంత ప్రయత్నం చేస్తానని తాజంగి వైద్యాధికారి సంతోష్‌కుమార్‌బాబు తెలిపారు. పేగుబంధంతోపాటు విధి సైతం చిన్నచూపు చూసిన ఈ బాలుడిని ఆదుకోవాల్సింది మానవత్వమే.

కుట్టు నేర్పారు.. ఉపాధి మరిచారు

నాలుగు నెలలైనా అందని మిషన్లు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

అతివల ఆర్థిక స్వావలంబనపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. వీరి ఉపాధికి రుణాలు మంజూరు చేయలేదు. నైపుణ్య శిక్షణను పూర్తిగా విస్మరించింది. కూటమి సర్కారు ఈ విషయంలో చొరవ చూపి మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించేందుకు ముందుకొచ్చింది. శిక్షణ పూర్తయి నాలుగు నెలలు అవుతున్నా.. కుట్టుమిషన్లు ఇవ్వడంలో జాప్యం చోటుచేసుకుంది. త్వరగా అందజేస్తే తమకు మేలు జరుగుతుందని లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

★ జిల్లాలో బేసిక్ టైలరింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం (బీటీటీపీ) కింద మహిళ్ళకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. బీపీఎల్ కుటుంబాలకు చెందిన వారిని మ్యాపింగ్ చేసి శిక్షణకు ఎంపిక చేశారు. జిల్లావ్యాప్తంగా 19 మండలాల్లో 2,268 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరిలో పూర్తిగా పట్టు సాధించిన వారికి ఉచితంగా మిషన్లు ఇస్తామని ప్రకటించారు. ముఖ ఆధారిత హాజరు నమోదు విధానంతో ఏర్పాట్లు చేశారు. అందరూ ఉత్సాహంగా 90 రోజుల శిక్షణకు హాజరయ్యారు.

★ లబ్ధిదారులందరికీ గతేడాది సెప్టెంబరులో శిక్షణ తరగతులు ముగిశాయి. 75 శాతం హాజరు ఉన్న వారంతా నాలుగు నెలలుగా కుట్టు మిషన్ల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రతి ఒక్కరికీ శిక్షణ ఇచ్చేందుకు రూ.21,798 నిర్ణయించగా ఇందులోనే మిషన్‌కు రూ.6,199 కేటాయించారు. మహిళలకు స్టైఫండ్ సొమ్మును మంజూరు చేయాల్సి ఉంది. అభ్యర్థులు తరచూ అధికారులను వాకబు చేసి మిషన్లు ఇంకా రాలేదని తెలుసుకుని నిరాశ చెందుతున్నారు.

★ బీసీ కార్పొరేషన్ ఈడీ జ్యోతిశ్రీని సంప్రదించగా.. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. లబ్ధిదారులకు చెల్లింపులు చేసేందుకు బిల్లుల మంజూరుకు పంపినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రాగానే అందరికీ మిషన్లు అందజేస్తామన్నారు.

వయసు తక్కువ దూకుడు ఎక్కువ!

వారంతా మైనర్లు. చేతిలో వాహనం ఉంటే దూసుకెళ్తున్నారు. తల్లిదండ్రులు వారిస్తున్నా.. పెడచెవిన పెడుతున్నారు. పరిమితికి మించిన వేగంతో ప్రయాణిస్తూ ప్రమాదాలను కోరి ఆహ్వానిస్తున్నారు. ఒక బైకుపై ముగ్గురు ప్రయాణిస్తున్నారు. సాయంత్రం పాఠశాలలు, కళాశాలలు వదిలే సమయంలో విద్యార్థినుల చుట్టూ చక్కర్లు కొట్టేందుకు బైక్‌లపై వస్తున్నారు. పద్దెనిమిదేళ్లలోపు పిల్లలకు మోటారు వాహన చట్టం, రహదారి భద్రతా నిబంధనలపై కనీస అవగాహన ఉండదు. వారికి డ్రైవింగ్ లైసెన్సు మంజూరు కాదు. మైనర్లు వాహనాలు నడపకూడదని పోలీసులు ఎంతగా ప్రచారం చేస్తున్నా ఫలితం ఉండటం లేదు. శిరస్త్రాణం ధరించకుండా రివ్వున దూసుకెళ్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. నర్సీపట్నంలో ఇటీవల కాలంలో ఇటువంటి ఘటనలు పెరుగుతుండటంతో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. కానిస్టేబుల్ నుంచి డీఎస్పీ వరకు అందరూ రోజూ సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల వరకు ముఖ్య కూడళ్లలో నిఘా పెడుతున్నారు. నిబంధనలను ఉల్లఘించే వారిని ఫొటోలు తీసి ఇ-చలానాలు పంపుతున్నారు. కొందరిని ఆపి యాప్‌లో చెక్ చేసి పెండింగ్ చలానాలు ఉంటే అక్కడికక్కడే వసూలు చేస్తున్నారు. 18 ఏళ్ల వయసు నిండిన యువకులు లైసెన్సు లేకుండా పట్టుబడితే ఎల్ఎల్ఆర్‌కు దరఖాస్తు చేసి, స్లాట్ బుకింగ్ రసీదు చూపిన తర్వాతే వాహనాన్ని అప్పగిస్తున్నారు. మైనర్లు పట్టుబడితే వాహనాన్ని స్టేషన్‌కు తరలించి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నారు.

– న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

లైసెన్స్ లేకుండా బైకు నడుపుతుండటంపై చలానా రాస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

★ నర్సీపట్నంలో ఇటీవల ఒక్కరోజులోనే 195 వాహనాలకు చలానాలు రాసి రూ.58,560 జరిమానా విధించారు. 159 ఈ-చలానాలకు సంబంధించి రూ.34,401 వసూలు చేశారు. ★ నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని పది స్టేషన్ల పరిధిలో 1,293 కేసులు నమోదు చేసి రూ.3,61,885 జరిమానా విధించారు. 928 ఈ-చలాన్ల ద్వారా రూ.1,93,496 వసూలు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ★ మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. వాహనం నడిపే వారితోపాటు వెనుక కూర్చున్నవారూ శిరస్త్రాణం ధరించాలని, రహదారి భద్రతా నిబంధనలు విధిగా పాటించాల్సిందేనని స్పష్టం చేశారు.

శివరాత్రికి 110 ప్రత్యేక బస్సులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : శివరాత్రి సందర్భంగా ఆర్కే బీచ్, అప్పికొండ తీరాల్లో పుణ్యస్నానాలు చేసే భక్తుల సౌకర్యార్థం నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి 110 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్ఎం బి.అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం ఆర్ఎం కార్యాలయంలో వివిధ డిపోల మేనేజర్లు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించి, పలు అంశాలపై చర్చించారు. భీమిలి, ఆరిలోవ, రవీంద్రనగర్, పెందుర్తి, కొత్తవలస, సింహాచలం, గాజువాక, కూర్మన్నపాలెంతో పాటు కల్యాణపులోవకు 5, మత్స్యగుండంకు 15 బస్సులు నడిపేందుకు ఆర్ఎం నిర్ణయించారు. సమావేశంలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ ఏ.గంగాధరరావు, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ కె.గంగాధర్, పర్సనల్ ఆఫీసర్ జె.తిరుపతి పాల్గొన్నారు.

చూడదు కన్ను.. తవ్వేయ్ మన్ను!

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పోలవరం కాలువ పక్కన గుట్టలుగా పోసిన కంకరను అక్రమార్కులు తరలిస్తున్నారు. అడ్డూ అదుపూ లేకుండా ఈ దందా సాగిస్తున్నా రెవెన్యూ, గనుల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రి పూట యంత్రాలను ఉపయోగించి ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపడుతున్నారు. జిల్లాలో పాయకరావుపేట మండలం నుంచి కశింకోట మండలం తాళ్లపాలెం వరకూ పోలవరం ఎడమ ప్రధాన కాలువ తవ్వారు. ఈ తవ్వకాల్లో వచ్చిన కంకరను కాలువ గట్టు పక్కన గుట్టలుగా పోశారు. దీనిని దర్జాగా వాహనాల్లో తరలించి అమ్ముకుంటున్నారు. ట్రాక్టరులో కంకరకు రూ. 1200, లారీ రూ. 5 వేలకు విక్రయిస్తున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన పరిశ్రమల స్థలాలు ఎత్తు చేయడానికి, రియల్ ఎస్టేట్‌లో ప్లాట్లు చదును చేయడానికి భారీగా దీనిని వినియోగిస్తున్నారు. రోజుకు 200 లారీలకు పైగా కంకర తరలిపోతోంది. పగలే దర్జాగా తరలిస్తున్నా అధికారులు కన్నెత్తి చూడలేదు. గతంలో భూగర్భ గనుల శాఖకు సీనరేజ్ చెల్లించి కంకర తీసుకెళ్లేవారు. ప్రస్తుతం రాత్రి సమయాల్లో రహస్యంగా తవ్వి అమ్ముకుంటున్నారు. కశింకోట మండలం అచ్యుతాపురం, ఎలమంచిలి మండలం పెదపల్లి, ములకలాపల్లి, ఏటికొప్పాక, ఎస్.రాయవరం మండలం దార్లపూడి ప్రాంతాల్లో భారీగా తవ్వకాలు చేపడుతున్నారు.

ములకలాపల్లి సమీపంలో కాలువ పక్కన తవ్వేసిన కంకర గుట్టలు

అనుమతులులేవు

పోలవరం కాలువ గట్ల పక్కన గుట్టలుగా పోసిన కంకరను తరలించడానికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. వీటిపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. గ్రామాల్లో వీఆర్వోలను అప్రమత్తం చేసి వీటి తరలింపును అడ్డుకుంటాం. – వరహాలరావు, తహసీల్దార్

ఆర్థిక నేరం కన్నుగప్పే యత్నంపై సీబీఐ నిఘా

విద్యాసంస్థ నిర్వాహకుడు, ఛార్టెడ్ అకౌంటెంట్ అరెస్టు

ఈనాడు డిజిటల్ – అనకాపల్లి: ఆదాయపు పన్ను శాఖలో ఐఆర్ఎస్ హోదా కలిగిన ఓ ఉన్నతాధికారికి లంచం ఇవ్వజూపే ప్రయత్నంలో అనకాపల్లి జిల్లా నర్సీపట్నానికి చెందిన ఓ విద్యాసంస్థల నిర్వాహకుడు, ఆయన ఆర్థిక వ్యవహారాలు చూసే ఛార్టెడ్ అకౌంటెంట్ సీబీఐ అధికారుల వలకు చిక్కారు. సీబీఐ కాల్ రికార్డులపై కన్నేసి.. వీరిని పట్టుకోవడం గమనార్హం. నర్సీపట్నానికి చెందిన ప్రముఖ విద్యాసంస్థల నేరెళ్ల వెంకట రాజేష్, ఛార్టెడ్ అకౌంటెంట్ శరత్‌కుమార్‌ను ఈనెల ఐదోతేదీ రాత్రి సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ఈ విషయం ఆలస్యంగా మంగళవారం వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. విద్యాసంస్థకు చెందిన ట్రస్టు ఖాతా నుంచి రాజేష్ కొద్దిరోజుల క్రితం రూ. 2 కోట్ల వరకు తన వ్యక్తిగత ఖాతాకు బదిలీ చేసుకున్నారు. ఐటీ రిటర్నులు సమర్పించినప్పుడు ఈ లావాదేవీలకు సంబంధించిన లోపాలు గమనించిన ఆదాయపు పన్నుశాఖ అధికారులు ఛార్టెడ్ అకౌంటెంట్‌కు అభ్యంతరాలను తెలియజేశారు. ఈ వ్యవహారం నుంచి బయటపడేందుకు ఆదాయ పన్ను అధికారులకు లంచం ఇవ్వాలని, రూ. 20 లక్షల వరకు అడుగుతున్నారంటూ రాజేష్ దృష్టికి శరత్‌కుమార్ తీసుకెళ్లారు. దాదాపు రూ. 14 లక్షలు వరకు ఇచ్చేందుకు రాజేష్ సుముఖత వ్యక్తం చేయడంతో డబ్బులు పట్టుకువెళ్లేందుకు నర్సీపట్నం రమ్మని ఆ శాఖలోని ఉద్యోగులకు శరత్‌కుమార్ సూచించారు. ఈ వ్యవహారమంతా కాల్ రికార్డ్ ద్వారా నిఘా వేసిన సీబీఐ అధికారులు ఈనెల ఐదున ఆకస్మికంగా దాడి చేశారు. దాదాపు ఐదారు గంటలపాటు రికార్డులు తనిఖీ చేసి వీరిద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

పెరగనున్న పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు

అనకాపల్లి: రాబోయే అయిదు రోజులు జిల్లాలో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణ విభాగం శాస్త్రవేత్తలు తెలిపారు. పరిశోధన కేంద్రం ఆవరణలో మంగళవారం వాతావరణ ఆధారిత సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఏడీఆర్ ముకుందరావు మాట్లాడుతూ పగటి ఉష్ణోగ్రతలు 30.7 సెల్సియస్ డిగ్రీల నుంచి 32.2 డిగ్రీలకు, రాత్రి 17 నుంచి 17.8 డిగ్రీలకు చేరుకుంటాయని తెలిపారు. చోడి, వరిలో అగ్గితెగులు, మొక్కజొన్నలో కత్తెర పురుగు సోకే అవకాశం ఉందన్నారు.

గవర్నమెంట్ నూతన G.O ప్రకారం 2025-26సం॥ B.Sc నర్సింగ్‌లో జాయిన్ అగుటకు చివరి అవకాశం. సంప్రదించండి
Emmanuel – Education With Values
ఇమ్మానుయేల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ B.Sc(N)
మాకవరపాలెం, అనకాపల్లి జిల్లా - 531113
అర్హత: ఇంటర్మీడియట్ Bi.P.C/MPHW
Cell: 8639695304/ 9394412512

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

పది, ఇంటర్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. కలెక్టరేట్ నుంచి మంగళవారం సంక్షేమ, వసతిగృహ, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 30 రోజులు ఎంతో కీలకమన్నారు. విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి రూపొందించిన 100 రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేయాలని పేర్కొన్నారు. డి-గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ఉత్తీర్ణులయ్యేలా తర్ఫీదు ఇవ్వాలన్నారు. చదువులో వెనుకబడి ఉన్న 300 మంది రెగ్యులర్ విద్యార్థులను సమీపంలో ఉన్న వసతిగృహాలకు పంపించి చదివించాలన్నారు. ప్రతి ఆదివారం మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక ఉపాధ్యాయులతో డయల్ యువర్ సబ్జెక్ట్ టీచర్ కార్యక్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్షల ఒత్తిడికి గురికాకుండా కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా ఆహార కలుషిత ఘటనలు జరిగితే బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావు నాయుడు, సాంఘిక సంక్షేమ అధికారి వరబాబు, బీసీ సంక్షేమశాఖ అధికారి శ్రీదేవి, సంక్షేమ, వసతిగృహ, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆదర్శమూర్తికి అశ్రుతాంజలి

నాన్న... మళ్ళీ ఎప్పుడు పుడతావు... అభిమానం.. ఆప్యాయతలు..
బంధాలు.. అనుబంధాలు మాకు పంచి, మమ్మలను ఉన్నతులుగా తీర్చిదిద్దినారు.
'నాయుడు మాస్టర్'గా ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించారు.
మీరు లేనిలోటు తీరనిది. మేము బ్రతికి ఉన్నంత కాలం మీ మధుర స్మృతులతోనే జీవిస్తాము.
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని సదా ఆ భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య: శ్రీమతి రాజాన జగ్గమ్మ
కుమార్తెలు - అల్లుళ్ళు:
శ్రీమతి కొల్లి సత్యవేణి - కొల్లి సత్యనారాయణమూర్తి రిటైర్డ్ టీచర్
మనుమడు, మనుమరాళ్ళు:
కొల్లి శ్వేతా శ్రావణి నాయుడు B.Com
శ్రీమతి కోరుపోలు హారిక చెల్లప్పనాయుడు B.Sc. (Hons) - కోరుపోలు కార్తీక్ MBA (IT & Strategy USA)
శ్రీమతి బండారు ప్రసూన - బండారు గోపాలకృష్ణ (లేటు)
మనుమడు, మనుమరాళ్ళు:
శ్రీమతి బండారు ప్రియాంక నాయుడు MS (CS) USA - దద్దనాల S.T. రామానాయుడు MBA (Fin) - USA
బండారు అప్పలనాయుడు MS (Computer), USA
శ్రీమతి మాసవరపు సునీత Ex. సర్పంచ్, వాడచీపురుపల్లి - మాసవరపు అప్పలనాయుడు Ex. MPP, పరవాడ
మనుమలు: డా॥ ఎమ్.యస్.ఎన్. చతుర్వేది MS (Gen Surgeon)
ఎమ్.ఎల్. సాయిచంద్ర MS (CS), USA
మునిమనుమలు, మునిమనుమరాళ్ళు:
చి॥ కోరుపోలు శ్రేయన్ శౌర్య, దద్దనాల ఐరా, దద్దనాల ఆధ్య
మరియు ఇతర కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు
కీ॥శే॥ రాజాన అప్పలనాయుడు గారు
(నాయుడు మాస్టర్)
రాజానపాలెం, అచ్యుతాపురం మండలం
జననం: 11-09-1944 మరణం: 26-01-2026
పెద్దకర్మ: తేది. 11-02-2026 బుధవారం రాజానపాలెం గ్రామంలో మా స్వగృహము నందు జరుపబడును.

(c) eenadu

ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయండి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: సత్యనారాయణపురంలో సత్యదేవుని ఆలయ ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆలయ కమిటీ ఛైర్మన్ అప్పికొండ గణేష్ విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్‌ను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ రాసిన లేఖను మంగళవారం ఆనంద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెయిరీ మాజీ ఛైర్మన్ ఆడారి తులసీరావు శంకుస్థాపన చేసిన ఈ రహదారిని పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పొలమరశెట్టి నూకరాజు, కప్పిరి తాతారావు, సత్యవేణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్‌కు ఆలయ చిత్ర పటాన్ని అందజేస్తున్న ఛైర్మన్, ధర్మకర్తలు

వెలగని దీపాలు.. కమ్మేస్తున్న చీకట్లు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

అనకాపల్లిలో వెలగని వీధిలైట్లతో అంధకారం నెలకొంది. వార్డుల్లో వీధిదీపాల నిర్వహణను పర్యవేక్షించడానికి పూర్తిస్థాయి ఏఈ లేక సచివాలయ సిబ్బందికి రెండు వార్డుల చొప్పున అప్పగించారు. దీంతో మొక్కుబడిగా నిర్వహణ సాగుతోంది. మరమ్మతులకు గురైన వీధిలైట్లు 48 గంటల్లోగా పునరుద్ధరించాల్సి ఉన్నా ఎక్కడా జరగడం లేదు. జీవీఎంసీ పరిధిలో జోన్లవారీగా వీధిలైట్ల మరమ్మతుల పనులను ప్రైవేట్ కంపెనీకి అప్పగించారు. పర్యవేక్షణ బాధ్యతలను ఏఈలకు అప్పగించారు. ఏఈలే లేని కారణంగా ఈ సమస్య జటిలమవుతోంది.

★ పట్టణంలోని ప్రధానమైన పూడిమడక రోడ్డులోని రామాలయం రెండో వీధిలో 15 స్తంభాలు ఉన్నాయి. వీటిలో మూడు లైట్లు వెలగడం లేదు. వీటిని మరమ్మతు చేపట్టాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు.

★ ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఫ్లైఓవర్ వరకు ఎప్పుడు చూసినా వాహనాల రద్దీ ఉంటుంది. ఇంత ప్రాధాన్యం కలిగిన రోడ్డులో కూడా లైట్లు వెలగని కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధాన రహదారిలో డివైడర్‌కు మధ్యలో వేసిన చెట్టు కొమ్మలు పెరిగిపోవడంతో విద్యుత్తు కాంతులు రహదారిపై పడడం లేదు. ఎల్‌ఈడీ లైట్లు ఉన్నా కాంతిని చెట్టుకొమ్మలు అడ్డేస్తున్నాయి. దీనికి తోడు ఈ ప్రాంతంలో కొన్ని లైట్లు మరమ్మతుకు గురయ్యాయి.

పూడిమడక రోడ్డు రామాలయం వీధిలో అంధకారం

★ శివారు కాలనీల్లో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఈ పరిణామాలు దొంగతనాలకు దారి తీస్తున్నాయి. పట్టణంలో నెలకొంటున్న వీధిలైట్ల సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మరమ్మతులు చేపడతాం

మరమ్మతుకు గురైన వీధిదీపాలను 48 గంటల్లోగా బాగుచేయాలని ఏఈలకు ఆదేశాలు జారీచేశాం. ఎక్కడైనా సమస్య ఉంటే నేరుగా జీవీఎంసీ జోనల్ కార్యాలయానికి ఫిర్యాదు చేయొచ్చు. వెంటనే చర్యలు తీసుకుంటాం.
– చక్రవర్తి, జీవీఎంసీ జోనల్ కమిషనర్

గంజాయి గుప్పు.. కావాలి కనువిప్పు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో గంజాయి తాగుతున్న వారిపై పోలీసులు నిఘా పెట్టారు. ఇప్పటివరకు గంజాయి అమ్మకాలు, రవాణా చేసే వారిపైనే కేసులు పెట్టేవారు. వీటిని కొనుగోలు చేసి తాగుతున్న వారిని చూసీ చూడనట్లు వదిలేసేవారు. గంజాయి తాగుతున్న యువకుల సంఖ్య పెరగడంపై ఈనెల 7న 'ఈనాడు'లో 'గంజాయి గుప్పు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పోలీస్ సిబ్బంది మంగళవారం సాయంత్రం శంకరం వద్ద కొండ ప్రాంతాల్లో గంజాయి తాగుతున్న ముగ్గురు యువకులను తొలిసారిగా అరెస్ట్ చేశారు.

శంకరంలోని కొండ ప్రాంతాల్లో అనకాపల్లికి చెందిన ఉగ్గిన శేష మణికంఠ, జగ్గుపల్లి జగదీశ్, రాజపూడి ఆదిత్య సాయి వెంకటేశ్ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ముగ్గురూ యువకులు డిగ్రీ, ఇంజినీరింగ్ చదువుతూ మధ్యలో ఆపేశారు. ప్రైవేటు కంపెనీలో పనిచేస్తూ గంజాయి తాగడానికి అలవాటు పడ్డారు. చిన్నచిన్న ప్యాకెట్లలో సులభంగా దొరకడంతో దీనికి బానిసైనట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వీరికి ఏఎంసీ కాలనీకి చెందిన యర్రంశెట్టి దుర్గాప్రసాద్ ప్యాకెట్ల రూపంలో గంజాయి అమ్మినట్లు గుర్తించి అతడిని అరెస్ట్ చేశారు. విడిగా ప్యాకెట్లుగా అమ్ముతున్న అనకాపల్లిలోని ఏఎంసీ కాలనీకి చెందిన ఒక మహిళను సైతం పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. వీరి వెనక ఇంకా ఎవరు ఉన్నారన్న దానిపై ఆరా తీస్తున్నారు.

నిరంతర నిఘా: నిర్మానుష్య ప్రాంతాల్లో యువకులు గంజాయిని తాగుతున్నారనే సమాచారంతో తనిఖీలు చేశాం. ముగ్గురు పట్టుబడ్డారు. గంజాయి తాగే వారిపైనా కేసులు పెడతాం. వీరికి ఎవరు అమ్ముతున్నదీ విచారణ చేస్తున్నాం. ప్యాకెట్లుగా అమ్మకాలు చేసే వారిపై నిరంతర నిఘా ఉంటుంది.
– రవికుమార్, అనకాపల్లి గ్రామీణ ఎస్సై

రూ.కోటిన్నర విలువైన గంజాయి స్వాధీనం

ఇద్దరి అరెస్టు, నలుగురు పరారీ

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని అన్నవరం పోలీసులు సోమవారం రూ.కోటిన్నర విలువైన 308 కేజీల గంజాయి పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా తెలిపిన వివరాల ప్రకారం.. అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటగున్నాల వద్ద పెద్ద మొత్తంలో గంజాయి నిల్వ చేసినట్లు ఎస్సై సాయికుమార్‌కు సమాచారం అందింది. సిబ్బందితో ఆయన అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. పోలీసులను చూసి ఐదుగురు వ్యక్తులు పారిపోయేందుకు యత్నించగా వెంబడించి వారిలో ఇద్దర్ని పట్టుకున్నారు. వీరిద్దరూ కోటగున్నాలకు చెందిన పాంగి చంటి, వంతల నగేష్‌గా గుర్తించారు. విచారణలో గంజాయి రవాణాకు సంబంధించి కీలక సూత్రధారుల వివరాలు తెలిశాయి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం నీలంపేటకు చెందిన అడుగుల ప్రకాశ్‌కుమార్ గంజాయి రవాణాలో ముఖ్య పాత్ర పోషించినట్లు పట్టుబడిన ఇద్దరూ వెల్లడించారు. ఒడిశాలోని చిత్రకొండ బ్లాక్ దగుడుపల్లి గ్రామం నుంచి గంజాయిని అటవీ మార్గంలో జర్రెల, కోటగున్నాల ప్రాంతాలకు చేరవేస్తున్నట్లు చెప్పారు. ఇక్కడి నుంచి నర్సీపట్నం తరలించేందుకు సిద్ధం చేసిన గంజాయి పోలీసుల తనిఖీల్లో పట్టుబడింది. పరారీలో ఉన్న నలుగురి కోసం గాలిస్తున్నట్లు ఏఎస్పీ చెప్పారు. రెండు బైకులు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. సీఐ వినోద్ బాబు, ఎస్సై వెంకటరమణ పాల్గొన్నారు.

నిందితులతో ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా, సీఐ వినోద్ బాబు, ఎస్సైలు సాయిరామ్, వెంకటరమణ

వీధి కుక్కల సంతతి పెరగకుండా చర్యలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: వీధి కుక్కల సంతతి పెరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. పట్టణంలోని సుంకరమెట్ట కూడలిలో యానిమల్ బర్త్ కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వీధి కుక్కలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుక్కలకు చేస్తున్న స్టెరిలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. కుక్కలను పట్టుకోవడం, స్టెరిలైజేషన్, వాటికి కల్పిస్తున్న వసతి అందిస్తున్న ఆహారం తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు అనుగుణంగా జరిగేలా పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. జోనల్ కమిషనర్ చక్రవర్తి, పశుసంవర్ధక, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

వీధి కుక్కలను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

చందనోత్సవానికి పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి

సింహాచలం, న్యూస్‌టుడే: ఏప్రిల్ 20న సింహగిరిపై జరిగే చందనోత్సవం సందర్భంగా లక్షలాదిగా తరలి వచ్చే భక్తులకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సింహాచలం దేవస్థానం ఈవో జి.వెంకటరావు ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఇంజినీరింగ్ అధికారులతో కలిసి సింహగిరిపై జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చందనోత్సవానికి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన చోట తాత్కాలిక 'ఫుట్ ఓవర్ వంతెనలు' ఏర్పాటు చేయాలని సూచించారు. పటిష్ఠత, నాణ్యతలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం కొండ దిగువన కార్యాలయంలో సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులు, మౌలిక వసతుల మెరుగు, తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఈఈలు సీహెచ్.రమణ, రాంబాబు, డీఈ హరిరామ్, ఏఈ తాతాజీ, ఏఈ రవిరాజు, తదితరులు పాల్గొన్నారు.

సింహగిరిపై అభివృద్ధి పనులను ఈవో వెంకటరావుకు వివరిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు

పరిశీలిస్తున్న బ్రిజేష్‌కుమార్ మిశ్రా, లలిత్‌బోహ్రా తదితరులు

ట్రాక్ నిర్మాణ పనుల పరిశీలన

విశాఖపట్నం, న్యూస్‌టుడే: తూర్పుకోస్తా రైల్వే కేకే లైన్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా మన్‌బార్-జరతి స్టేషన్ల మధ్యలో నిర్మించిన ట్రాక్‌ను సౌత్ ఈస్టర్న్ సర్కిల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ బ్రిజేష్‌కుమార్ మిశ్రా పరిశీలించారు. మంగళవారం ఆయన వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఏజీ.శ్రీనివాస్, చీఫ్ సిగ్నల్ అండ్ టెలికం ఇంజినీర్ (నిర్మాణం) కేఎస్.వర్మ, ఇతర విభాగాల ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. రెండు ప్రధాన వంతెనలను పరిశీలించి, రైళ్ల రాకపోకలకు అనుమతులు ఇచ్చారు.

చోరీకి యత్నించిన నిందితుడి అరెస్టు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : దేవరాపల్లిలో ఈనెల 6న అర్ధరాత్రి జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో (డీసీసీబీ) చొరబడి చోరీకి యత్నించిన కేసును నాలుగు రోజుల్లో చేధించారు. నిందితుడు అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట శివారు వెలగలపాడుకి చెందిన పంది ప్రభాస్ (20)గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ కేసుకు సంబంధించి సీఐ అప్పలరాజు, సెంట్రల్ క్రైం స్టేషన్ సీఐ అప్పలనాయుడు మంగళవారం దేవరాపల్లి పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డీసీసీబీ బ్యాంకులో గుర్తు తెలియని వ్యక్తి చొరబడి చోరీకి యత్నించాడంటూ బ్రాంచి మేనేజరు పూర్ణచంద్రరావు ఈనెల 7న పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగి విచారణ చేపట్టి, ఆధారాలు సేకరించారు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి ఆచూకీ కోసం నాలుగు బృందాలను పంపించారు. అనుమానితుడు పినకోట ప్రాంతానికి చెందిన వ్యక్తిగా పలువురు గుర్తించగా నిందితుడు జీనబాడు వైపు నుంచి వస్తున్నట్లు మంగళవారం సమాచారం పోలీసులకు అందింది. ఈ మేరకు ఎస్ఐ సత్యనారాయణ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా వారికి చిక్కాడు. వెంటనే అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి చోడవరం కోర్టులో హాజరుపరిచారు. నాలుగు రోజుల్లోనే కేసు ఛేదించిన చోడవరం సీఐ అప్పలరాజు, ఎస్ఐ సత్యనారాయణతో పాటు సిబ్బందిని అనకాపల్లి డీఎస్పీ శ్రావణి అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ అప్పలరాజు, ఎస్ఐ సత్యనారాయణ

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీల్లో ఉపాధ్యాయినుల ప్రతిభ

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి పోటీల్లో అల్లూరి జిల్లాకు చెందిన ఉపాధ్యాయినులు ప్రతిభ చూపారు. గుంటూరు వేదికగా మూడు రోజుల పాటు పోటీలు జరిగాయి. జిల్లాకు చెందిన మహిళా ఉపాధ్యాయులు త్రోబాల్ విభాగంలో తృతీయ స్థానంలో నిలిచారు. వారిని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రామకృష్ణారావు మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులకు రెండు నెలల పాటు మండల, డివిజన్, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించారు. క్రికెట్, త్రోబాల్ పోటీల్లో రాణించిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరంతా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. సర్వశిక్షా అదనపు పథ సమన్వయకర్త స్వామినాయుడు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సూరిబాబు, కోచ్‌లు సింహాద్రి, రాజులమ్మ, చిన్నమ్మి పాల్గొన్నారు.

ఉపాధ్యాయినులను అభినందిస్తున్న డీఈవో రామకృష్ణారావు

కేంద్ర సహకార బ్యాంకుల్లో మూడంచెల భద్రత

దేవరాపల్లి, న్యూస్‌టుడే : ఉమ్మడి విశాఖ జిల్లాలోని కేంద్ర సహకార బ్యాంకుల్లో భద్రతను పటిష్ఠం చేయనున్నట్లు డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు పేర్కొన్నారు. నెల రోజుల్లోగా 32 బ్రాంచిల్లోనూ మూడంచెల భద్రతను కల్పించడానికి అవసరమైన చర్యల్ని యుద్ధప్రాతిపదికన చేపడతామన్నారు. దేవరాపల్లి బ్రాంచిలో ఈనెల 6న చోరీ యత్నం జరిగిందన్న విషయం తెలుసుకున్న ఆయన మంగళవారం ఈ బ్యాంకుకి వచ్చారు. జరిగిన ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. లోపాలను సరిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. సహకార సంఘాల అధ్యక్షుడు పూడి సత్యారావు, గొర్లె గోవింద, దొగ్గ దేముడునాయుడు, తెదేపా నాయకుడు శరఖాన సూర్యనారాయణ తదితరులతో మాట్లాడారు.

★లాభసాటి పంటలు పండిస్తే రుణాలు : అన్నదాతలకు తమ బ్యాంకు ద్వారా రుణాలు అందిస్తామన్నారు. తీసుకున్న రుణాన్ని ఏడాదిలోగా చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామన్నారు. రూ.1085 కోట్లు డిపాజిట్ సొమ్ము ఉండగా రూ.1615 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. 98 పీఏసీఎస్‌ల ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 4 వేల కోట్ల వ్యాపారం చేయాలన్న లక్ష్యం ఉండగా రూ. 2,715 కోట్లు రుణాలుగా ఇచ్చినట్లు తెలిపారు. మార్చిలోగా మిగతా రుణాలు ఇస్తామన్నారు. సహకార సంఘాల్లో రూ. 53 కోట్ల వరకు మొండి బకాయిలు ఉన్నట్లు పేర్కొన్నారు. కుటీర, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు రుణాలు అందిస్తామన్నారు. డీజీఎం ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులతో మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక జిల్లా పరిషత్తు పాఠశాలలో 1980-81లో పదోతరగతి విద్యార్థులు మంగళవారం ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసుకొంటున్నారు. ఈ బ్యాచ్‌కు చెందిన పి.వి.శ్రీనివాసరావు మృతిచెందగా జయంతి రోజున మిత్రుని ఇంటికి వెళ్లి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం స్థానిక ఆలయ ప్రాంగణంలో పూర్వ విద్యార్థులు భేటీ అయ్యారు. నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొంటూ ఆనందంగా గడిపారు. అందరూ కలిసి భోజనాలు చేశారు. గొల్లలపాలెంలో నిర్మాణంలో ఉన్న శ్రీమన్నారాయణ ఆశ్రమానికి స్వామి వివేకానంద మదర్ థెరిస్సా ఛారిటబుల్ ద్వారా ఇదే బ్యాచ్‌కు చెందిన కొయిలాడ శంకరరావు రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంటకోట తులసీరావు, విశ్వనాథం, శ్రీరామమూర్తి, స్వామిచంద్రనాయుడు, చెలమాబాయి, కొయిలాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమావేశమైన పూర్వ విద్యార్థులు

నాలుగేళ్ల బాలికపై కోతి దాడి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని 16వ వార్డు శారదానగర్ మొదటివీధి అంగన్‌వాడీ కేంద్రం మేడపైన ఆడుకుంటున్న ఐదుగురు పిల్లలపై మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో కోతుల గుంపు దాడి చేసింది. నలుగురు చిన్నారులు తప్పించుకోగా పాసవి భార్గవి (4) ఓ కోతికి చిక్కి గాయపడింది. బాలిక చేతిలోని మిక్చర్ పొట్లం లాక్కునే ప్రయత్నంలో కోతి బాలిక నడుం భాగంలో గాయపరిచింది. దీంతో బాలికను కుటుంబ సభ్యులు ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. ఐసీడీఎస్ సీడీపీవో జి.వి.రమణి సిబ్బందితో కలిసి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి బాలిక ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆమె విలేకర్లతో మాట్లాడుతూ సాయంత్రం నాలుగు గంటలకు ఆయా పిల్లలను ఇళ్లకు తీసుకెళ్లి అప్పగించిందని తెలిపారు. గంట తరువాత ఈ పిల్లలు వచ్చి మేడపైన ఆడుకుంటుండగా ఈ ఘటన జరిగిందని వివరించారు. గాయపడిన బాలిక కోలుకుంటోందని వివరించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2024 model Bharat Benz 1917R, Regn No:AP39UZ2526. Contact Sundaram Finance Limited, Gajuwaka. Ph:9440909746.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ దరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్. అన్నితరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

INDUSTRY

INDUSTRIAL SHED

పెందుర్తి MSME ఇండస్ట్రియల్ పార్క్‌లో అద్దెకు షెడ్ కలదు. సైజు (65x150) సంప్ర॥ 9848294957, 9494126429.

PEOPLE CARE

OLD AGE HOME

అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

REAL ESTATE

FLAT FOR SALE

JAGADAMBA

Dabagardens 1025 Sft 2BHK 20yrs Old North Facing Flat For Sale. RK Towers beside Ramalayam behind BSNL. ✆ 9866677717.

HOUSE FOR SALE

MADDILAPALEM

Individual House for Sale H.B.Colony, Bhanu Nagar, 15Ft. Road, E/F, Opp: Appollo Pharmacy Road. Please Contact If you are Only Direct Buyer(Mediators Please Don't Contact). Ph: 7893766775.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

BHOGAPURAM

NH-5 కు అతిదగ్గరలో Bhogapuram Airport ఆనుకొని ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 9014367399.

PENDURTHI

చినముషిడివాడలో MSN ఉడా లేఅవుట్‌లో ఇంద్రాణి ఫంక్షన్ హాల్ సమీపంలో ప్లాట్‌నెం. 25, 183 1/2 చ॥గ॥ స్థలం అమ్మకంనకు కలదు. 8074640147.

WANTED

GENERAL

WANTED
One Independent Building for School purpose or old School setup for Long Lease in front of big road within main city of Vizag.
Contact Ph:
94408 78272

TO LET

COMMERCIAL

SIRIPURAM

Commercial Space VIP Towers Down with Very Good Connectivity Ideal for Offices, IT Cos, Startup Plug&Play, Gym's, Clinics, Guest Houses, Storage Spaces etc. 9573271122.

GENERAL

చినముషిడివాడ- సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ దరి 60F' రోడ్డును ఆనుకొని 1st ఫ్లోర్ 3000, గ్రౌండ్‌ఫ్లోర్ 1200 Sft అద్దె/ లీజుకి కలదు. గొడౌన్, బ్యాంక్‌లకు,ఆఫీస్‌లకు etc. 9848176888.

JOBS

Walk-in Interview. 1. Chief Admn. Officer: M/T 7 No's, P.G., 35+, Retd. Central/ State/ Insurance Sectors, Gr-1, Gaz. Officers. Salary+Perks 2.5 Lakhs, P.M. T&C Apply. 2. Senior Team Leaders: M/F, 12 No's, Degree, 30+, 3 years Admn. Exp. in any Sectors. Salary+ Perks 2 Lakhs, P.M. T&C Apply. 3. Co-ordinators: 15 No's, Educated Housewives, Work from Home, Part Timers. 1.50 lakhs P.M. T&C Apply. Int. on: 11th & 12th - Feb-2026. Con: General Manager, Rama Naidu, M.A., Ph: 7893784569.

Wanted Saree Shop 1) Cashiers, System Operators Content CreatorsEditors Salegirls, Security Gards. 6304492504, 8008352727.

Wanted Part / Full Time Sales Promoters for well reputed Real Estate Co. MVP Vizag. Ph: 9493244471, 9396972239.

Urgent Requirement following Senior Positions * Chief Administration Managers: 5 No's, M/F, Experienced / Retd. in any field. Interviews on: 11th & 12th Feb.26. ✆ 9553021026, 7702999763.

ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులో - ఫొటోషాప్ డిజైనర్స్ -2 సం॥ అనుభవం గలవారు సంప్రదించండి - అక్షర డిజిటల్ - ద్వారకానగర్, విశాఖపట్నం-16. ✆ 9290128958.

పార్ట్‌టైం హోమ్ ట్యూషన్స్ చెప్పడానికి సబ్జెక్ట్స్ వారీగా ట్యూటర్స్ అర్జంట్‌గా కావలెను. (LKG - ఇంటర్ అన్ని సబ్జెక్ట్స్). క్రిస్టియన్ ఎడ్యుకేషనల్ అకాడమీ, సీతమ్మధార, వైజాగ్. సంప్ర॥ 9121232327.

టోల్‌గేట్ & ఎయిర్‌పోర్ట్ కాంట్రాక్టర్స్ వద్దకు సూపర్‌వైజర్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ, ఫైర్&సేఫ్టీ, 10th-డిగ్రీ, ITI, B.టెక్. జీ: 20K-35K. 9573635594, 9121044796.

MVPలో ఫంక్షన్ హాల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్ మగవారు కావలెను. ఫోన్: 9573973946.

వైజాగ్, అల్లిపురం లాడ్జిలో పనిచేయుటకు ఆడవారైన బాత్‌రూమ్ క్లీనర్ కావలెను. ఫోన్: 9441335999.

DRIVERS

పరవాడ ప్లాస్టిక్ కంపెనీకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & డ్రైవర్స్ (హెవీ/లైట్) కావలెను. జీతం: 15 నుండి 20 వేలు సంప్ర॥ 9493969749/ 9848899279.

SECURITY GUARDS

వైజాగ్‌సిటీలో అన్ని ప్రాంతాల్లో పనికొరకు సెక్యూరిటి సూపర్‌వైజర్స్, గార్డ్స్, హౌస్‌కీపింగ్స్, ఆఫీస్ స్టాఫ్ లేడీస్ & జెంట్స్ కావలెను. రూమ్, భోజనం ఫ్రీ. జీతం: 18 వేలు, 36 వేలు. ✆ 6300071128.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

గుర్తు తెలియని ఒకరి మృతి

ఎలమంచిలి గ్రామీణం, నక్కపల్లి, న్యూస్‌టుడే: వివిధ ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఘటనల్లో ముగ్గురు మృతి చెందారు. ఏటికొప్పాక సమీపాన సోమవారం ఏపీ ఎక్స్‌ప్రెస్ ఢీకొని ఈ గ్రామానికి చెందిన చందనాడ రాము (31) మృతి చెందారు. విశాఖ నుంచి దిల్లీ వెళ్తున్న ఈ రైలును గుర్తించని ఆయన వరాహనది వంతెనపై పట్టాలు దాటుతుండగా ప్రమాదానికి గురయ్యారు. మంగళవారం పట్టాలపై మృతదేహాన్ని గుర్తించారు. తుని రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చందనాడ రాము (పాతచిత్రం)

ప్రమాదానికి గురైన అంబులెన్స్

కుమారుడి మృతదేహం తరలింపులో తండ్రికి గాయాలు

రాము మృతదేహాన్ని ఓ అంబులెన్స్‌లో తీసుకుని తండ్రి మాతయ్య తుని ప్రాంతీయాసుపత్రికి బయలుదేరారు. ఈ వాహనం జాతీయ రహదారిపై చినదొడ్డిగల్లు వద్ద అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో మాతయ్యతో పాటు డ్రైవరు బుచ్చిరామయ్య గాయపడ్డారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులతోపాటు మృతదేహాన్ని తుని ఆసుపత్రికి పంపించారు.

వాహనం ఢీకొని..

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: షేకిళ్లపాలెం కూడలి వద్ద జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున సుమారు 40 ఏళ్ల వయస్సు కలిగిన పురుషుడు రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొని మృతి చెందారు. గ్రామీణ ఎస్సై ఉపేంద్ర కథనం ప్రకారం.. అనకాపల్లి నుంచి తుని రహదారిలో ఒకరిని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలియలేదన్నారు. మృతదేహాన్ని అనకాపల్లి శవాగారానికి తరలించారు. కొక్కిరాపల్లి వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

అనకాపల్లిలో భవన నిర్మాణ కార్మికుడు..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ పనులు చేస్తూ కార్మికుడు జారిపడి మృతిచెందాడు. పూడిమడక రోడ్డులో నివసిస్తున్న పొలమరశెట్టి గోవింద (51) గవరపాలెంలోని విల్లూరి పరంధామయ్యవీధిలో మంగళవారం భవన నిర్మాణ పనులు చేస్తుండగా మంగళవారం జారిపడిపోయారు. తీవ్రంగా గాయపడిన ఆయనను చికిత్స జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆసుపత్రిలో బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి. భార్య మహలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ సత్తిబాబు తెలిపారు.

రోదిస్తు న్న బంధువులు

బైక్‌పై వస్తూ ఒకరికి తీవ్ర గాయాలు

మునగపాక: మునగపాక సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మండల కేంద్రంలో రహదారి విస్తరణ పనులు చేస్తున్నారు. ఇదే ప్రాంతంలో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను అచ్యుతాపురం నుంచి బైక్‌పై వస్తున్న నాగులాపల్లికి చెందిన శివాజీ ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శివాజీ తలకు బలమైన గాయాలై అపస్మారక స్థితికి చేరుకొన్నారు. బైక్‌ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఉక్కు డైరెక్టర్‌గా రాకేష్ నందన్ సహాయ్

ఉక్కునగరం, న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారం పర్సనల్ డైరెక్టర్‌గా డాక్టర్ రాకేష్ నందన్ సహాయ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖ ఉక్కు కంటే ముందుగా ఎన్టీపీసీ, ఐఓసీ, సీఐఎల్ వంటి సంస్థల్లో మానవ వనరుల విభాగంలో నాయకత్వ బాధ్యతలు నిర్వహించారు. మార్పు దశలో ఉన్న విశాఖ ఉక్కు సంస్థాగత లక్ష్యాల సాధనలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారని సంస్థ వర్గాలు భావిస్తున్నాయి.

బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ రాకేష్ నందన్ సహాయ్

రైళ్లలో ఎమర్జెన్సీ కోటా పెంచాలి: ఎంపీ

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖపట్నం మీదుగా వెళ్లే రైళ్లలో ఎమర్జెన్సీ కోటాను పెంచాలని ఎంపీ శ్రీభరత్ కోరారు. మంగళవారం రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను దిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు. 'విశాఖలో తాత్కాలిక రైల్వేజోన్ కార్యాలయాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలి. విశాఖ నుంచి హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, చెన్నై, విజయవాడలకు డిమాండ్ తగ్గట్లుగా రైళ్లు నడపాలి. వందేభారత్ రైళ్లకు దువ్వాడ స్టేషన్‌లో హాల్ట్ కల్పించాలి. గాజువాక నియోజకవర్గంలో బహుళ రైల్వే భూగర్భ వంతెనలు, రైల్వే పైవంతెనలు నిర్మించాలి. ప్రయాణికుల రద్దీ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ రైల్వేస్టేషన్‌ను విస్తరించాలి. కొత్తవలస రైల్వేస్టేషన్‌లో ప్రశాంతి, రాయగడ ఎక్స్‌ప్రెస్‌లు, కోర్బా-విశాఖపట్నం రైళ్లకు హాల్టు కల్పించాలి' అని శ్రీభరత్ కోరారు.

రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ శ్రీభరత్

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్‌డ్	206	230
స్కిన్‌లెస్	234	240

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

రాజా: **చిదంబరం గారు** రామచంద్ర: **సుమతీ శతకం** వెంకటేశ్వర: **హని** సత్యనారాయణ స్క్రీన్1: **అనగనగా ఒకరాజు,** స్క్రీన్2: **యుఫోరియా** పర్తిసాయి: **మన శంకర వరప్రసాద్‌గారు** షిర్డిసాయి: **విత్‌లవ్** **అచ్యుతాపురం:** శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **మన శంకర వరప్రసాద్‌గారు** స్క్రీన్-2: **అనగనగా ఒకరాజు**

ఒకే స్తంభానికి నాలుగు దీపాలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఇందన పొదుపు దినోత్సవం పేరుతో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించడం తప్ప అధికారులు పొదుపు చేయడానికి మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. కుమారపురంలో ఒకే విద్యుత్తు స్తంభానికి నాలుగు వీధి దీపాలను ఏర్పాటు చేశారు. వీటిలో రెండు పగలే వెలుగుతున్నా పట్టించుకోలేదు.

జల్‌జీవన్ పనులు పూర్తి చేయండి

నక్కపల్లి, న్యూస్‌టుడే: జల్ జీవన్ మిషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని పీఏసీఎస్ అధ్యక్షుడు కొప్పిశెట్టి బుజ్జి కోరారు. గ్రామంలో పనులను మంగళవారం సర్పంచి ప్రగడ వీరబాబు తదితరులతో కలిసి ఆయన పరిశీలించారు.

రహదారిపై గోతుల పూడ్చివేత

గోతులు పూడ్చుతున్న గ్రామజ్యోతి యువకులు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కొక్కిరాపల్లి యువకులు తారురోడ్డుపై గుంతలు పూడ్చారు. జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి వచ్చే రహదారి గుంతలు పడి వాహనదారులు గాయాలపాలవుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన గ్రామజ్యోతి యువకులు అలవల నాగ అప్పారావు, మజ్జి అశోక్, ఓంకార్ తదితరులు సామాజిక బాధ్యతతో గుంతలు పూడ్చారు. కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ పలువురు గ్రామపెద్దలు వీరిని అభినందించారు.

అదనపు భవనం.. నిలిచిన నిర్మాణం

రేగుపాలెంలో నిలిచిపోయిన పనులు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రేగుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. మూడేళ్ల కిందట అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని ప్రారంభించారు. నిధుల కొరతతో పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. విద్యార్థులకు ఆరుబయట.. వరండాల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. భవనాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

కూలిన కల్వర్టు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజుగారిబీడులోని పుంతరోడ్డులో కల్వర్టు కూలిపోయింది. రాకపోకలకు వీలుగా నేరెళ్ల కాలువపై దీన్ని నిర్మించారు. సోమవారం రాత్రి కాలువలోకి కూలిపోగా ఆ సమయంలో వాహనాలు నడవకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దీనిని పంచాయతీ ఈవో వై.సత్యనారాయణ, తెదేపా పట్టణశాఖ అధ్యక్షుడు యాళ్ల వరహాల బాబు పరిశీలించారు. కొత్త కల్వర్టు నిర్మాణానికి చర్యలు చేపడతామని చెప్పారు.

తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ముందస్తుగా క్రాష్ కార్యక్రమానికి ఈనెల 2న శ్రీకారం చుట్టారు. మూలకు చేరిన చేతిపంపులకు మరమ్మతులు చేపట్టి తిరిగి వినియోగంలోకి తెస్తున్నారు.

అనకాపల్లి మండలంలోని 32 పంచాయతీల పరిధిలో 909 చేతి పంపులు ఉన్నాయి. వీటిలో చాలా వరకు మరమ్మతులకు గురయ్యాయి. వేసవిలో గ్రామస్థులకు తాగునీటి ఇబ్బందులు రాకూడదని వీటిని వినియోగంలోకి తీసుకురావడానికి గ్రామాల వారీగా ప్రణాళిక సిద్ధం చేశారు. మార్చి 23 వరకు ఆయా గ్రామాల్లో సిబ్బంది పర్యటించి ప్రతి చేతి పంపును పరిశీలించి మరమ్మతులకు గురైన వాటిని బాగు చేసి అందుబాటులోకి తీసుకురానున్నారు. తాగునీటి ట్యాంకులను సైతం వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. ప్రధానంగా పైపులైన్ల మరమ్మతులపై దృష్టి పెట్టారు. దెబ్బతిన్న వాటిని యుద్ధప్రాతిపదికన బాగు చేయడానికి రంగంలో దిగారు.

తాగునీటి బోరుకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

▮ రూ. 9 లక్షలు వెచ్చించి మరమ్మతులకు అవసరమైన సామగ్రిని ముందుగానే కొనుగోలు చేశారు. ఇటీవల మండల పరిషత్ నిధులు విడుదల కావడంతో అందులోని 15 శాతం నిధులను తాగునీటి అవసరాలకు కేటాయించారు. మరో రూ.2 లక్షలు పైపులకు, సిబ్బందికి చెల్లించేలా ముందుగానే అంచనాలు సిద్ధం చేశారు. ఇప్పటికే 13 గ్రామాల్లో 160 బోర్ల మరమ్మతులు చేపట్టారు.

తాగునీటి ఇబ్బందులు రానివ్వం..: వేసవిలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు రానివ్వం. క్రాష్ కార్యక్రమంలో ద్వారా చేతి బోర్లకు మరమ్మతులు చేపడుతున్నాం. మండలంలో 909 బోర్లు ఉన్నాయి. వీటిలో ఇప్పటికే 160 బోర్లను పరిశీలించి మరమ్మతుకు గురైన వాటిని బాగుచేశాం. **– హిమబిందు, ఏఈ**

వినియోగిస్తే ఉపయోగం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: గవరపాలెంలోని రైతుబజార్ వినియోగంలో లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. 2007లో నిర్మించిన దుకాణాలు ఇప్పటికీ వినియోగంలోకి రాలేదు. రూ. లక్షలు ఖర్చుచేసి చేపట్టిన షెడ్లను రైతులకు కేటాయించాలని కోరుతున్నారు.

రోడ్డు మధ్యలో ట్రాన్స్‌ఫార్మర్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మండలకేంద్రంలోని కుమారపురంలో రోడ్డు వేసినా మధ్యలో ట్రాన్స్‌ఫార్మర్‌ను వదిలేశారు. రెండు శాఖల మధ్య సమన్వయ లోపమే దీనికి కారణం. దీనిని సురక్షిత స్థలానికి మార్పు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో..
E.P 14/2023 IN O.S 106/2019
వారాది కుమారి ...D.Hr.
VS
వేదూరి బంగారమ్మ ...J.Dr.

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా D.Hr కు చెల్లించవలసిన అమలు బాకీ J.Dr చెల్లించకపోవుటచే, J.Dr యొక్క ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని 27-02-2026 వ తేదీన ఉదయం గం॥ 10:30 నిమిషముల నుండి సాయంత్రం 5.00 గంటలలోపు వేలం వేయించాలని పై కోర్టువారు నిర్ణయించియున్నారు. కావున వేలంపాటలో పాల్గొనేవారు కోర్టు వారి ఇష్టిఆర్ షరతులకు లోబడి వేలంపాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్ ఆస్తి వివరములు

Visakapatnam District, Present Anakapalli District, Anakapalli Sub-Registry, Anakapalli Village with in the limits G.V.M.C., Anakapalli Village (Town Survey No.173/1, Railway Station Ward) and Anakapalli Mandal, Lakshmidevipeta Street, RCC Slabbed House Constructed in an area of 56 Square Yards bearing D.No. 5-5-29/2, bounded by on or towards:- **EAST:** House belongs to Molli Atchiyya, **SOUTH:** Municipal street road, **WEST:** House belongs to Varadi Sanyasi, **NORTH:** House belongs to Malla Sreeramulu. **MEASUREMENTS:** **East to West:** 7 Yards / 6.30 Meters, **North to South:** 8 Yards / 7.20 Meters. **DHR VALUE:** RS 9,00,000/-. **AMIN VALUE:** RS 10,00,000/-. **MARKET VALUE:** Rs 16,93,400/.

PURREY APPARAO
ADVOCATE, VISAKHAPATNAM
CELL: 9849357747

భక్తిశ్రద్ధలతో నల్లమారమ్మ జాతర

అమ్మవారిని దర్శించుకుంటున్న పీలా గోవింద

అనకాపల్లి/ గ్రామీణం, కొత్తూరు, కశింకోట, న్యూస్‌టుడే: సత్యనారాయణపురంలో మంగళవారం నల్లమారమ్మ జాతర ఘనంగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆయన అన్నసమారాధనను ప్రారంభించారు. తెదేపా మండల అధ్యక్షుడు కర్రి సన్యాసినాయుడు, సబ్బవరపు గణేష్, జోగా వెంకట రమణ, చిన్ని నాయుడు, పలకా సత్తిబాబు, నాని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. భట్లపూడిలో అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభించారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన చేపట్టారు. అనకాపల్లి కోటవీధిలోని భోగలింగేశ్వరస్వామిని గౌరీ పీఏసీఎస్ ఛైర్మన్ కర్రి మహాలక్ష్మినాయుడు మంగళవారం దర్శించుకున్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో పుష్ప అలంకరణకు రూ. 30 వేలు అందించారు. భక్తులకు ప్రసాదం అందించేందుకు 50 కేజీల పులిహోర, 50 కేజీల కొమ్ము సెనగలు అందిస్తానన్నారు. దేవస్థానం ఛైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ పాల్గొన్నారు. కశింకోట మండలం గొబ్బూరులో తలుపులమ్మ పుట్టుకోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి భరిణను పల్లకిలో ఊరేగించి దేవాలయంలో నిలిపారు.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మడుతూరు నూకాలమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచే భక్తులు బారులుదీరారు. ఆలయం ముందు అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు. సర్పంచి మోటూరు సంజీవ్, జనసేన జిల్లా కార్యదర్శి మోటూరు శ్రీవేణి, ఎంపీటీసీ సభ్యులు శనివాడ జువ్వాలనాయుడు, ఉప సర్పంచి చిన్నగోవిందు, బలిరెడ్డి శ్రీనివాసరావు, మలపరెడ్డి శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

గుడుపమ్మ అమ్మవారు

నక్కపల్లి, మునగపాక, న్యూస్‌టుడే: గుల్లిపాడులోని గూడుపమ్మతల్లి పండగ ఘనంగా జరిగింది. అమ్మవారికి కరెన్సీతో దండ వేశారు. నెల్లిపూడిలో పటాలమ్మతల్లి ఆలయ వార్షిక వేడుక సందర్భంగా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. మునగపాకలో పరదేశీమాంబ పుట్టుక ఉత్సవం ఘనంగా జరిగింది. కోలాటంతో ఆలయానికి చేరుకొని అమ్మవారికి పూజలు చేశారు. టెక్కలి దేవకిరావు, పరశురామ్, సూరి అప్పారావు, రాము పాల్గొన్నారు.

▼ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో మంగళవారం వివిధ వర్గాల ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. అనంతరం తుమ్మపాల మరిడిమాంబ జాతర గోడప్రతులను ఆవిష్కరించారు.

▼ ఎలమంచిలిలో ప్రశాంతితో పలు రైళ్లను నిలపాలి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి రైల్వేస్టేషన్‌లో ప్రశాంతితో సహా పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టు సౌకర్యం కల్పించాలని ఎంపీపీ రాజాన శేషు మంగళవారం రైల్వే అధికారులకు లేఖ రాశారు. దీన్ని డెయిలీ పాసింజర్స్ అసోసియేషన్ ద్వారా రైల్వే అధికారులకు పంపారు. రత్నాచల్, గరీబ్‌రథ్, మహబూబ్‌నగర్, చెన్నై ఎక్స్‌ప్రెస్‌లకు ఇక్కడ హాల్టు ఇవ్వాలని కోరారు.

▼ ఆకట్టుకున్న లేగదూడల ప్రదర్శన

కోటవురట్ల, న్యూస్‌టుడే: పాములవాకలో లేగదూడల ప్రదర్శన ఆకట్టుకుంది. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహకారంతో మంగళవారం దీనిని ఏర్పాటు చేశారు. సుమారు 44 లేగ దూడలను పలువురు రైతులు ఈ పదర్శనకు తీసుకొచ్చారు. ఏడీ లక్ష్మీనారాయణ, సహకార సంఘం పర్సన్ ఇన్‌ఛార్జి వేచలపు జనార్దన్, ఉప సర్పంచి శ్రీనివాసరావు, పశువైద్యాధికారులు నరేష్, హరిప్రియ, పుష్ప తదితరులు మేలుజాతి లేగదూడలను ఎంపిక చేసి సంబంధిత రైతులకు బహుమతులను అందించారు.

రూ.30 లక్షలతో భీమునిగుమ్మం రైల్వే కూడలి అభివృద్ధి

అనకాపల్లి, కొత్తూరు, న్యూస్‌టుడే: భీమునిగుమ్మం రైల్వే కూడలిని రూ.30 లక్షలతో అభివృద్ధి చేయనున్నారు. ఈమేరకు జోనల్ కమిషనర్ కె.చక్రవర్తి మంగళవారం దీనిని పరిశీలించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సూచనల మేరకు ఈ కూడలిని అందంగా తీర్చిదిద్దుతామన్నారు. చుట్టూ విద్యుత్తు దీపాలు, అందమైన మొక్కలు ఏర్పాటు చేస్తామన్నారు.

▮ కొత్తూరులో రూ. 29 లక్షలతో రెండు రహదారుల నిర్మాణ పనులను మంగళవారం కూటమి నాయకులు ప్రారంభించారు. మేడిశెట్టి సత్తిబాబు, పందల సత్య గోవింద్, బర్ల నాగరాజు, కోన శ్రీను, మేడిశెట్టి నూకరాజు, గణేష్ పాల్గొన్నారు.

కొత్తూరులో రోడ్డు పనులకు భూమి పూజ

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, తెదేపా మండల అధ్యక్షుడు చించెలపు ప్రదీప్ తెలిపారు. నామవరం ముస్లిం కాలనీలో సుమారు రూ.12 లక్షలతో ఏర్పాటు చేయనున్న సీసీ రహదారి పనులను ప్రారంభించారు.

పాసు పుస్తకాల్లో తప్పులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: జగ్గన్నపేటలో 250 మందికి చెందిన పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పులు దొర్లాయని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు తెలిపారు. ఈ గ్రామంలో పర్యటించిన రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ తప్పులు సరి చేయకుండా పుస్తకాలు ఎందుకు జారీ చేస్తున్నారని రెవెన్యూ అధికారులను ప్రశ్నించినా పట్టించుకోలేదన్నారు.

స్మార్ట్ మీటర్లపై అవగాహన

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్లపై ఈనెల 9 నుంచి 23 వరకు వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏఈలు శ్రీనివాసరావు, భానుప్రకాశ్ తెలిపారు. వీటితో ముందస్తు చెల్లింపులు, బిల్లు తేడాల నివారణ, అవసరాలకు తగ్గ వినియోగం ఇలా అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు.

క్రికెట్ మైదానం ప్రారంభం

నక్కపల్లి, న్యూస్‌టుడే: రాజయ్యపేటలో క్రికెట్ క్రీడా మైదానాన్ని మంగళవారం ప్రారంభించారు. నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, గింజాల లక్ష్మణరావు, కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, గోసల చినతాతారావు కొద్దిసేపు క్రికెట్ ఆడి ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలతో బల్క్‌డ్రగ్ కంపెనీ పనులు చేస్తున్న గుత్తేదారు దీన్ని అభివృద్ధి చేశారన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న వెంకటేష్

ఫార్మా మాఫియాను అరికట్టాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో మెడికల్, ఫార్మా మాఫియా ఆగడాలను అరికట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు కోరారు. అనకాపల్లి సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 14న అన్ని జిల్లా కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అద్దె సర్టిఫికెట్లతో అనుభవం లేని వ్యక్తులు దుకాణాలను నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా ఇబ్బందుల పాలుచేస్తున్నారన్నారు. వీటిపై పర్యవేక్షణ కొరవడిందని ఆరోపించారు. ప్రతినిధులు వియ్యపు రాజు, కె.త్రినాథ్, విత్తనాల పోతురాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఎలమంచిలి, న్యూస్‌టుడే ఎలమంచిలి పట్టణంలోని కొత్తపేట శివాలయం రోడ్డులో గోతులు పెద్దవి కావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ గోతులు పూడ్చి కొత్తగా రోడ్డు నిర్మించాలి. – సాయి, ఎలమంచిలి, ✓: రోడ్డులో గోతులు పూడ్చిస్తాం. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. నిధులు రాగానే కొత్త రోడ్డు వేస్తాం. – బాకూరి ప్రసాదరాజు, ఎలమంచిలి కమిషనర్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే తుమ్మపాల పంచాయతీ 15వ వార్డులో దోమలు బాగా పెరిగిపోయాయి. కాలువలను శుభ్రం చేయడం లేదు. – నాయుడు, తుమ్మపాల, ✓: సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. – ఈశ్వరరావు, తుమ్మపాల పంచాయతీ కార్యదర్శి

అనకాపల్లి, న్యూస్‌టుడే అనకాపల్లి శాంతినగర్‌లో దోమల బెడద ఎక్కువగా ఉంది. – కాండ్రేగుల పరమేశ్, అనకాపల్లి, ✓: దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. – రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్





(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: అనగనగా ఒకరాజు, ఆపరేషన్ పద్మ, సుమతీ శతకం, అనీ, ఆడి2: యుఫోరియా, ఆడి3: మన శంకర వరప్రసాద్ గారు, ఆడి4: ఎర్ర చీర, మిస్టర్ చిదంబరం గారు

చోడవరం: సాయిలక్ష్మి: బరాబర్ ప్రేమిస్తా, శ్రీసాయిలక్ష్మి: యుఫోరియా, పూర్ణా: మన శంకర వరప్రసాద్ గారు

నర్సీపట్నంలో జాబ్‌మేళా

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం రామారావుపేటలోని ఎం.ఎల్.ఎ.ఎస్ డిగ్రీ కళాశాలలో ఈనెల 13న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ పంపన తాతబ్బాయి తెలిపారు. హెటిరో, డెక్కన్ కెమికల్స్, రాయల్‌ఎన్‌ఫీల్డ్, టాటా ఎలక్ట్రానిక్స్, అపోలో టైర్స్, పేటీఎం, హెచ్‌డీఎఫ్‌సీ తదితర 19 కంపెనీల ప్రతినిధులు హాజరైన తమ అవసరాలకు తగిన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటాయని వివరించారు. ఇతర వివరాలకు 9848135866, 9966170337 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

అంచున పొంచివున్న ప్రమాదం

చీడికాడ మండలం అర్జునగిరి-తురువోలు ఆర్అండ్‌బీ రోడ్డు అంచున మర్రిమాను ప్రమాదకరంగా ఉంది. కొద్ది రోజుల క్రితం విద్యుత్తు కొత్త లైన్ ఏర్పాటు చేశారు. పనుల్లో భాగంగా భారీ మర్రిచెట్టును నరికేశారు. మొదలు రోడ్డు అంచులోనే వదిలేశారు. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డు అంచున ఉన్న మర్రిచెట్టు మొదలును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చీడికాడ

కొత్తరోడ్డులో ఆర్టీసీ బస్సుతో ట్రయల్‌రన్

రావికమతం, న్యూస్‌టుడే: పోతురాజుబాబు జాతర సందర్భంగా కల్యాణపులోవ గ్రామం నుంచి పోతురాజుబాబు ఆలయం వరకు కొత్తగా వేసిన మట్టి రింగ్ రోడ్డులో ఆర్టీసీ బస్సుతో మంగళవారం ట్రయల్‌రన్ నిర్వహించారు. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, నర్సీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్, కొత్తకోట సి.ఐ. కోటేశ్వరరావు, ఎస్.ఐ శ్రీనివాస్, ఎండోమెంట్ అధికారులు, తెదేపా నాయకులు ఆర్టీసీ బస్సులో రోడ్డు పరిశీలించారు. జాతరపేరుతో ఏటా ఆర్టీసీ 70 నుంచి 80 వరకు సర్వీసులు నడుపుతుంది. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు కోమటి శంకరరావు, ఎంపీటీసీ మాజీ బంటు శ్రీనివాసరావు, ఐటీడీపీ అధ్యక్షుడు గల్లా నానిబాబు పాల్గొన్నారు.

బస్సులో ఎమ్మెల్యే రాజు, ఆర్టీసీ మేనేజర్, సీఐ తదితరులు

దారి లేక.. గోడు వినే దిక్కులేక!

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సొంత ఇల్లు మంజూరైందని తెలియగానే ఎగిరి గంతేశారు. అద్దె ఇళ్ల కష్టాలకు తెరపడుతుందని సంబరపడ్డారు. ఆనందంగా పనులు మొదలు పెట్టారు. అప్పోసొప్పో చేసి ఇళ్లు పూర్తి చేసుకున్నారు. ఇంతలో వానాకాలం వచ్చింది. కాలనీకి వెళ్లేందుకు అధికారులు వేసిన కంకర రోడ్డు కొట్టుకుపోయింది. సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఐదేళ్లుగా కోరుతున్నా అధికారులు ఆలకించడం లేదు. మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు గళమెత్తినా స్పందన శూన్యం. రాకపోకలకు వీలు లేకపోవడం, మౌలిక సదుపాయాలు సమకూరకపోవడంతో పూర్తయిన ఇళ్లలో నివాసం ఉండేందుకు లబ్ధిదారులు వెనకంజ వేస్తున్నారు. ఇళ్ల చుట్టూ తుప్పలు పెరగడంతో అక్కడకు వెళ్లాలంటేనే

రాళ్లుతేలి అధ్వానంగా ఉన్న మార్గం

భయపడాల్సి వస్తోందని వాపోతున్నారు.

★ నర్సీపట్నం పురపాలక సంఘం 14వ వార్డు పరిధిలోకి వచ్చే సుబ్బారాయుడుపాలెం సమీపంలో పీఎంఏవై - వైఎస్ఆర్ (అర్బన్) పథకం కింద 2021లో భూ-సేకరణ చేశారు. జోగునాథునిపాలెం, సుబ్బారాయుడుపాలెం, పెద బొడ్డేపల్లి, అప్పన దొరపాలెం గ్రామాలకు చెందిన 55 మందికి ఇక్కడ ఇళ్లు ఇచ్చారు. ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.1.8 లక్షలు మంజూరు చేసింది. లబ్ధిదారులు మరో రెండు, మూడు లక్షల రూపాయలు అదనంగా భరించి పనులు మొదలు పెట్టారు. సగం ఇళ్లు పూర్తికాగా, మిగతావి గుమ్మాల ఎత్తులో, స్లాబు వరకు నిర్మించి వదిలేశారు.

★ కాలనీలో అంతర్గత రహదారుల నిర్మాణం జరగలేదు. నిర్మాణ సమయంలో ఇళ్లు కట్టుకోవడానికి కుండీలు నిర్మించి బోరు నుంచి నీరిచ్చారు. రక్షిత నీటి సదుపాయం కల్పించి కుళాయిలు వేయాల్సి ఉంది. విద్యుత్తు లైన్లు వేసినా గృహ ప్రవేశాలు జరగలేదన్న కారణంగా అధికారులు సరఫరా నిలిపివేశారు. సమస్యను హౌసింగ్ కార్పొరేషన్ ఏఈఈ గణేష్ దృష్టికి తీసుకువెళ్లగా.. కొట్టుకుపోయిన కంకర రోడ్డు స్థానంలో కొత్తగా రోడ్డు వేయాల్సిన అవసరముందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు.

నర్సీపట్నం - అనకాపల్లి ప్రధాన రహదారి నుంచి కిలోమీటరు లోపలకు చెరువు పక్క నుంచి గోర్జి మీదుగా కాలనీ వరకు అప్పట్లో తాత్కాలికంగా కంకర రోడ్డు నిర్మించారు. వర్షాలకు ఎగువ నుంచి వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో కంకర కొట్టుకుపోయింది. దారంతా గోతులమయమైంది. ద్విచక్ర వాహనాలు వెళ్లాలన్నా కష్టమే. రాత్రివేళ తుప్పల మధ్య నుంచి వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి.

రవాణా ఇబ్బందులకు చెక్

చోడవరం, న్యూస్‌టుడే

మండలంలోని రాయపురాజు పేట గ్రామస్థుల కల నెరవేరింది. రెండు దశాబ్దాలుగా రాకపోకలకు పడుతున్న ఇబ్బందులకు కూటమి ప్రభుత్వం చెక్ పెట్టింది. ఊటగెడ్డపై కల్వర్టు నిర్మాణంతో పాటు 2.5 కి.మీ. రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ఇందుకు గ్రామీణ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా పంచాయతీ రాజ్ శాఖ నుంచి రూ.2కోట్లు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు మంజూరు చేయించడంతో ఇబ్బందుల నుంచి మోక్షం కలిగిందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

★ బి-ఎన్ రహదారి పక్కనున్న అంబేరుపురం నుంచి రాయపురాజు పేట వెళ్లే మార్గం అధ్వానంగా ఉంది. రాయపురాజుపేట వాసులతో పాటు చౌడువాడ తదితర గ్రామస్థులకు దగ్గరదారి కావడంతో అధికంగా రాకపోకలు సాగించేవారు. ఊటగెడ్డపై ఉండే కల్వర్టు 2003, 2006లోనూ భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. ఆ తర్వాత 2022లో సర్పంచి చొరవతో గ్రామస్థులంతా చందాలు పోగు చేసుకుని తాత్కాలిక పనులు చేపట్టారు. ప్రస్తుతం అది వర్షాలకు దెబ్బతిని ఉండటంతో ఊట గెడ్డపై రాకపోకలు నిలిచిపోయాయి.

★ 2006 నుంచి ప్రభుత్వం రహదారి అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో వెంకన్నపాలెం మీదుగా చుట్టూ తిరుగుతూ రాయపురాజుపేట వాసులు రాకపోకలు సాగిస్తున్నారు. ఇన్నాళ్లకు ఎమ్మెల్యే రాజు చొరవతో మా గ్రామానికి మోక్షం కలిగిందని గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్ తెలిపారు.

రా.రా.పేట వద్ద ఊటగెడ్డ

నిధుల్లేకుండానే...

2023లో అప్పటి వైకాపా నేతలు రహదారి అభివృద్ధికి మార్కెట్ నిధులు రూ.84లక్షలు వచ్చాయంటూ ఆదరాబాదరాగా శంకుస్థాపన చేసి వదిలేశారు. కూటమి ప్రభుత్వం రాకతో ఎమ్మెల్యే రాజు రూ.2 కోట్లు మంజూరు చేయించి రోడ్డు సౌకర్యం కల్పించారు. గతంలో రాజు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కల్వర్టు నిర్మాణానికి కృషి చేసినా ప్రభుత్వం మారిపోవడంతో పనులు పట్టాలెక్కలేదు.

– బొడ్డేడ రామునాయుడు, సర్పంచి, రాయపురాజుపేట, చోడవరం మండలం

విద్యుత్తు సరఫరా నిలిపివేత

రావికమతం, న్యూస్‌టుడే: రోలుగుంట నుంచి కొత్తకోట వరకు 33 కేవీ విద్యుత్తు లైన్‌లో బుధవారం చెట్టు కొమ్మలు నరికే పనులు చేపడుతున్నట్టు డీఈ రామకృష్ణ చెప్పారు. కొత్తకోట సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 గంటలు నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామన్నారు.

రేడియం స్టిక్కర్ల ఏర్పాటు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: వాహనాల వేగాన్ని తగ్గించి ప్రమాదాల నివారణకు ఉపకరించేలా గబ్బాడ శివార్లలో రోడ్డు పక్కన ప్రత్యేకంగా అమర్చిన కర్రలకు గ్రామీణ ఎస్సై ఆధ్వర్యంలో సిబ్బంది రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలోని యువతతో కలిసి పోలీసులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వాహన చోదకులు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల బారిన పడకుండ ఉండేలా చూడాలన్న ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేసినట్టు ఎస్సై రాజారావు వివరించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

మాకవరపాలెం, న్యూస్‌టుడే: సరుగుడు కర్రలు తరలిస్తున్న ట్రాక్టర్ తూటిపాల సమీపంలో రహదారిపై మంగళవారం బోల్తాపడింది. నిత్యం రాకపోకలు అధికంగా ఉండే ఈ మార్గంలో ఘటన సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ట్రాక్టర్ తొట్టె చక్రాలు సరిగాలేకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని తోటి వాహనదారులు చెబుతున్నారు.

వరికుప్పల దగ్ధం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: కింతలి గ్రామంలో మంగళవారం అగ్నిప్రమాదం జరిగిందని అగ్నిమాపక అధికారి రాజేశ్వరరావు తెలిపారు. ఈ ఘటనలో కింతలి గ్రామానికి చెందిన చంద్రాన కొండబాబు, పట్నాల తాతబ్బాయి, డి. దేముడు, పి.అచ్చెంనాయుడికి చెందిన వరి కుప్పలు అగ్నికి ఆహుతయ్యాయి. ఆస్తినష్టం సుమారు రూ.2లక్షలు ఉండొచ్చన్నారు.

రెండు హుండీల చోరీ

రావికమతం, న్యూస్‌టుడే: దాసరయ్యపాలెంలోని వినాయక, భూలోకమ్మతల్లి గుడుల్లోని హుండీలు చోరీకి గురయ్యాయి. సోమవారం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఈ చర్యలకు పాల్పడినట్లు గ్రామస్థులు వేపాడ చినబాబు, ఉప్పులూరి ప్రసాద్ మంగళవారం రావికమతం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కోడిపందేల స్థావరంపై దాడి

బుచ్చెయ్యపేట: రాజాం గ్రామంలో కోడిపందేల శిబిరాలపై మంగళవారం పోలీసులు దాడి చేశారు. పండగ సందర్భంగా నూకాంబిక అమ్మవారి ఆలయం సమీపంలో కోడిపందాలు ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రెండు కోళ్లు, రూ.1300ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

న్యాయవాదులకు భద్రత సాధిస్తాం : రాజారామ్

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: రోజురోజుకు న్యాయవాదులు, వారి కుటుంబాలకు భద్రత లేకుండా పోతోందని ఏపీ బార్‌కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న హైకోర్టు న్యాయవాది రాజారామ్ అన్నారు. మంగళవారం ఆయన నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల భద్రత, సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

న్యాయవాదులతో మాట్లాడుతున్న రాజారామ్

రూ.6లక్షల పన్ను చెల్లింపు

చోడవరం, న్యూస్‌టుడే: గోవాడ చక్కెర కర్మాగార ఎండీ గోవాడ, అంబేరుపురం పంచాయతీలకు పన్ను రూపంలో రూ.6.13 లక్షల చెక్కును ఎంపీడీఓ సీతారామాస్వామికి ఎండీ వెంకటేశ్వరరావు మంగళవారం అందజేశారు. కర్మాగారం పంచాయతీలకు బకాయిపడిన రూ.23లక్షల చెల్లించాలని అధికారుల నుంచి ఒత్తిడి రావడంతో ఈ మొత్తాన్ని చెల్లించినట్లు తెలిపారు. అంబేరుపురానికి రూ.2.64 లక్షలు, గోవాడకు రూ.3.48 లక్షలు ఇచ్చినట్లు ఎంపీడీఓ తెలిపారు. కార్యదర్శులు కమల కుమార్(గోవాడ), వైకుంఠం(అంబేరుపురం), గంగాధర్ (అఖ్నపురం) ఉన్నారు.

ఎంపీడీఓ స్వామికి చెక్కును అందజేస్తున్న ఎండీ వెంకటేశ్వరరావు

పట్టుదలతో చదివితే విజయం మీదే

చీడికాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు పాఠ్యాంశాలను ప్రణాళిక ప్రకారం పట్టుదలతో చదివితే పబ్లిక్ పరీక్షలో అత్యుత్తమ మార్కులతో సాధించవచ్చని నన్నయ విశ్వవిద్యాలయం పూర్వపు ఉపకులపతి ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. అప్పలరాజుపురం సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో విద్యాదీవెన పేరిట పదో తరగతి విద్యార్థులందరికీ పరీక్ష సామగ్రిని సమకూర్చారు. సత్యసాయి భజన మండలి కన్వీనర్ కరణం లక్ష్మణనాయుడు, చిటికెల సూర్యనారాయణ, పాఠశాల చైర్మన్ నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని డిప్యూటీ డీఈవో సూచించారు. మంగళవారం రాత్రి ఆయన రామారావుపేటలో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఆరా తీశారు. హైస్కూళ్లో ప్రతిరోజు ఉదయం 6.30 నుంచి రాత్రి 9.30 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంపై ఉపాధ్యాయులను అభినందించారు.

విద్యార్థులతో పూర్వపు వీసీ ముత్యాలనాయుడు

ప్రభుత్వ స్థలాలు పరిరక్షిస్తాం

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం, కొత్తకోటలోని మండల పరిషత్‌కు చెందిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామని జడ్పీ సీఈఓ నారాయణమూర్తి తెలిపారు. రావికమతంలో ప్రభుత్వ స్థలం ఆక్రమణపై పీజీఆర్ఎస్‌లో చేసిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయి పర్యటించి అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్రమణలు తొలగించి స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు.

★ కొత్తకోటలో మండల పరిషత్‌కు చెందిన 2.17 ఎకరాల్లో చాలా వరకు అన్యాక్రాంతం అయింది. ఇక్కడి వాణిజ్య సముదాయంలోని దుకాణకు పదేళ్లుగా నామ మాత్రపు అద్దె వసూలు చేస్తున్నారు. అద్దె పెంచితే మండల పరిషత్‌కు ఆదాయం పెరుగుతుందని ఎంపీటీసీ సభ్యుడు పూడి దేవా సీఈవో దృష్టికి తీసుకెళ్లగా వీటిపై త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు.

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగవ్వాలని జడ్పీ సీఈఓ నారాయణమూర్తి అన్నారు. విజయరామరాజుపేటలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తడిపొడి చెత్త వేరు చేస్తున్న విధానాన్ని తెలుసుకున్నారు. చెత్తను సేకరించడంతో పాటు శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఆయనతో డిప్యూటీ ఎంపీడీఓ లోవరాజు, క్లాప్‌మిత్ర తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ స్థలాన్ని పరిశీలిస్తున్న సీఈవో నారాయణమూర్తి

ఎస్‌బీఐ సామాజిక సేవ

నర్సీపట్నం, న్యూస్‌టుడే: స్థానిక భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బీఐ) అధికారులు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా స్థానిక అంబేడ్కర్ గురుకుల పాఠశాల, మదర్ నర్సింగ్ కళాశాలకు పునర్వినియోగ శానిటరీ ప్యాడ్స్‌ను మంగళవారం అందజేశారు. ఇందులో బ్యాంకు అధికారులు, విద్యా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

పాఠశాలకు అందజేసిన శానిటరీ ప్యాడ్స్‌తో బ్యాంకు అధికారులు

వంతెన లేక అవస్థలెన్నో...

మన్యపురట్ల గ్రామంలో ఒక ప్రాంతం కాలువకు అవతల వైపున ఉండటంతో ఇక్కడి ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. కాలువపై కేవలం విద్యుత్తు స్తంభాలను వంతెనగా ఏర్పాటు చేసుకుని వాటిపై నుంచి నడుస్తున్నారు. ఇక్కడ మినీ వంతెన నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

– నాతవరం, న్యూస్‌టుడే

సమ్మె కరపత్రాల పంపిణీ

నర్సీపట్నం, న్యూస్‌టుడే: సీఐటీయూ దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆ సంస్థ ప్రతినిధులు, కార్మికులు మంగళవారం కరపత్రాల పంపిణీ చేశారు. స్థానిక ఆటో, లారీ, టాక్సీల స్టాండుల్లోని వారందరికీ వీటిని పంపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12న డ్రైవర్లంతా సహకరించాలని కోరారు. ఇందులో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ఈ నెల 12న జరగనున్న అఖిల భారత సమ్మెను జయప్రదం చెయ్యాలని సీఐటీయు మండలశాఖ అధ్యక్షుడు బి.టి.దొర పిలుపునిచ్చారు. ఈ మేరకు గోడపత్రికలను అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి మంగళవారం ఆవిష్కరించారు.

చీడికాడ, న్యూస్‌టుడే: సీఐటీయూ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె ఈనెల 12న జరగనుంది. ఇందులో పాల్గొనేందుకు మండలంలోని మధ్యాహ్న భోజనం, పాఠశాలలో పనిచేస్తున్న కార్మిక మండల యూనియన్ ప్రతినిధులు సీఐటీయూ మండల కార్యదర్శి దేముడునాయుడితో కలిసి మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బోర్ల తవ్వకం నిలిపివేత

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: బోర్ల తవ్వకాలను నిలిపివేస్తున్నట్లు బోర్‌వెల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్రి కె.చినబాబు తెలిపారు. విడిభాగాల ధరలు మూడు రెట్లు పెరగడంతో పనులు తగ్గిపోతున్నట్లు వివరించారు. ధరలు తగ్గేంత వరకు పనులు నిలిపివేస్తున్నామని వివరించారు.

పన్ను వసూలుపై దృష్టి పెట్టండి

చోడవరం, న్యూస్‌టుడే: మండలంలో ఇంటి పన్నుల లక్ష్యం చేరాలని కార్యదర్శులకు డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారిణి ఎస్.మంజులవాణి తెలిపారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. చోడవరం మండలంలో రూ.3.43 కోట్లకు చోడవరం పంచాయతీయే రూ.1.77కోట్లు పన్నులు వసూలు చేయాల్సి ఉందన్నారు. పన్నుల వసూలులో చోడవరం వెనకబడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీఓ సీతారామాస్వామి, డిప్యూటీ ఎంపీడీఓ అర్జునరావు పాల్గొన్నారు.

పశు వైద్యశాల పరిశీలన

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ పశు వైద్యశాలను మంగళవారం మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ చిట్టినాయుడు పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీడికాడ, పెదగోగాడ పశు వైద్యాధికారి రాఘవమ్మ, మణిలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో కంటైనర్ తొలగింపు

గొలుగొండ, న్యూస్‌టుడే: విశాఖ డెయిరీ పాల ఉత్పత్తుల అమ్మకం కంటైనర్ ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేశారని సర్పంచి రామకృష్ణ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం రెవెన్యూ, పోలీసు, ర.భ. శాఖల యంత్రాంగం పరిశీలన చేసి కంటైనర్‌ను జేసీబీతో తొలగించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నూకరాజు, ఎస్సై రామారావు, జేఈ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సంపద కేంద్రాల నిర్మాణాలపై పరిశీలన

మాడుగుల, న్యూస్‌టుడే: మాడుగుల మండలంలోని పది సంపద కేంద్రాలను ఎంపీడీఓ కొంకి మంగళవారం అప్పారావు పరిశీలించారు. షెడ్ల నిర్మాణ పనులు తొందరగా పూర్తి చేయాలని సర్పంచులతో సమీక్ష నిర్వహించారు. కేంద్రాల్లో వర్మి కంపోస్టు తయారుచేసి అందుబాటులోకి తెస్తే రైతులు రసాయనాలు తగ్గించే వీలుంటుందన్నారు.

చురుగ్గా శంఖుచక్రాల ఏర్పాటు పనులు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది వెంకటేశ్వరస్వామి కొండపై శంఖు చక్ర నామాల ఏర్పాటు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. భక్తులు, దాతల సహకారంతో పనులు చేపడుతున్నారు. రూ.6 లక్షల వ్యయంతో శంఖుచక్ర నామాలను ఏర్పాటు చేయిస్తున్నారు. ప్రస్తుతం పునాది కాంక్రీటు పనులు జరుగుతున్నాయి. జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు మంగళవారం కొండపై జరుగుతున్న పనులను పరిశీలించారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

దేవరాపల్లి, న్యూస్‌టుడే : దేవరాపల్లి శివారు రెల్లివీధిలో రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి రూ. 15.40 లక్షలు మంజూరు చేశారని సర్పంచి సబ్బవరపు పెంటమ్మ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు తెలిపారు. ఈ నిధులతో చేపట్టనున్న రెండు రోడ్లకు మంగళవారం భూమిపూజ చేశారు. ఉపాధిహామీ పథకం నిధులద్వారా ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మొల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ముమ్మర ఏర్పాట్లు

రావికమతం, న్యూస్‌టుడే: మహా శివరాత్రి సందర్భంగా మండలంలోని కొత్తకోటలో ఈనెల 15 రాత్రికి జాగరణ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి పి.వి.ఎస్.ఎన్.రాజు ఆధ్వర్యంలో గత 11 ఏళ్లుగా ఈ కార్యక్రమం వైభవంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో మట్టితో తయారు చేసిన శివుడి భారీ విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. జడ్పీ హైస్కూలు ఆవరణలో ఆదివారం సాయంత్రం నుంచి వేకువ జాము వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. ధ్యానముద్రలో రూపొందుతున్న శివుడి విగ్రహాన్ని మంగళవారం పి.వి.ఎస్.ఎన్.రాజు, జనసేన కార్యకర్తలు పరిశీలించారు.

ధ్యాన ముద్రలో తీర్చిదిద్దుతున విగ్రహం

గొలుగొండ, న్యూస్‌టుడే: ప్రముఖ శైవక్షేత్రం దారమఠం దారమల్లేశ్వరస్వామి ఆలయం మహాశివరాత్రికి ముస్తాబు చేస్తున్నారు. ఇప్పటికే గుడి బయటి వైపు రంగులు వేయడం పూర్తయినట్లు ఆనంద్ తెలిపారు. భక్తులకు ఇబ్బంది లేకుండా తాగునీరు, మహిళలకు స్నానాల గదులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు రెండు రోజుల్లో అందుబాటులోకి వస్తాయన్నారు.

రోలుగుంట, న్యూస్‌టుడే: రోలుగుంటలోని కాశీవిశ్వేర మృత్యుంజయ ఆలయంతోపాటు, నిండుగొండ మల్లికార్జునస్వామి ఆలయంలోనూ, బుచ్చెంపేట మినీకైలాసగిరి కొండను ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

గొలుగొండ, న్యూస్‌టుడే: ఊర్లో ఊడ్చిన చెత్తంతా చోద్యం జడ్పీ పాఠశాల దరి రోడ్డుపై పోస్తున్నారు. నాలుగు రోజులకు ఒకసారి చెత్తకు నిప్పు పెడుతున్నారు. వాహన చోదకులతోపాటు విద్యార్థులు పొగతో ఇబ్బంది పడుతున్నారు. – అప్పలనాయుడు, స్థానికుడు

✔: వాహనచోదకులు, విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. రోడ్డు పక్కన చెత్త పడేయకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం.

– అప్పారావు, పంచాయతీ కార్యదర్శి

రోలుగుంట, న్యూస్‌టుడే: సుజల స్రవంతి పథకం పేరుతో గతంలో ఏర్పాటుచేసిన తాగు నీటి పథకం ప్రస్తుతం వినియోగంలో లేదు. గ్రామంలో తాగునీటి సమస్య వేధిస్తోంది. – అప్పలకొండ, భోగాపురం

✔: నిధుల కొరత కారణంగా పనులు సాగట్లేదు. అవసరమైన నిధులను సమకూరిస్తే పునఃప్రారంభిస్తాం. – బండారు శ్రీనివాసరావు, సర్పంచి, కంచుగుమ్మల

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక నౌడువీధిలో రహదారి పక్కన చెత్త పేరుకుపోయింది. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించడం లేదు. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – శేఖర్, స్థానికుడు. ✔: పారిశుద్ధ్య కార్మికులను పంపించి చెత్తను తొలగిస్తాం. – శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి

బస్సు టైమింగ్స్ బోర్డు ఏర్పాటు

స్పందనకు వందనం

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బస్సు టైమింగ్స్ బోర్డును ఎట్టకేలకు ఏర్పాటు చేశారు. బస్సుల కోసం కాంప్లెక్స్‌కు వచ్చే ప్రయాణికులు ఈ బోర్డు కనిపించకపోవడంతో ఎప్పుడు ఏ బస్సు వస్తోందో తెలియక తికమకపడుతున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నెలకొన్న సమస్యలపై ఈ నెల 7తేదీన ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికుల అవస్థలపై 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీంతో స్పందించిన అనకాపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ అనుపమశ్రీ ఆదేశాల మేరకు బోర్డును ఏర్పాటు చేశారు.

గొలుగొండ, న్యూస్‌టుడే: నర్సీపట్నం - గొలుగొండ మధ్య అరిలోవ అటవీ ప్రాంతంలో మూడు చోట్ల కల్వర్టుల వద్ద గోతులు పడటంతో రాత్రి సమయంలో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన ఈ నెల 2న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన ర.భ.శా. అధికారులు కంకర, తారు మిశ్రమంతో గోతులు పూడ్చించారు.

రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్రగాయాలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: చింతలపూడి పంచాయతీ లబ్బుర్తి కూడలికి సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. గొలుగొండ మండలం కృష్ణదేవిపేటకు చెందిన వై.కల్యాణం, బి.ప్రకాశ్, పి.నాని బైక్‌పై కాకరపాడు నుంచి స్వగ్రామానికి బయలుదేరారు. లబ్బుర్తి కూడలి సమీపంలో గేదెను ఓ కారు ఢీకొట్టి వెళ్లిపోయింది. కారు వెనుక వస్తున్న ముగ్గురూ గేదెను ఢీకొని కింద పడ్డారు. వీరిలో కల్యాణం చేయి విరగ్గా, మిగతా ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈశ్వరరావు, వరప్రసాద్ వాహనంలో రాజేంద్రపాలెం పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. ప్రథమ చికిత్స అనంతరం నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

లక్ష్మీపురం వాసికి..

కొయ్యూరు, న్యూస్‌టుడే: డౌనూరు సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. నాతవరం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన నల్లబెల్లి రవితేజ, కోటవురట్ల మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన శ్రీను బైక్‌పై చింతపల్లి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. బైక్ నడుపుతున్న రవితేజ ముఖానికి తీవ్ర గాయాలు కాగా, శ్రీను స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మంప ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/s. SHRIRAM FINANCE LIMITED, Narsipatnam Branch, Narsipatnam, Anakapalli District** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. GOLAKONDA LENIN PRASAD** S/o G Nooki Naidu by keeping the below mentioned schedule property OF **Mr. GOLAKONDA NOOKI NAIDU** S/o Tirupatayya as security by way of Registered Mortgage. As such if any one has any claims, charges, mortgages, Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Erstwhile Visakhapatnam District, presently Anakapalli District, Narsipatnam Sub-District, Rolugunta Mandalam, Sarabhavaram Gram panchayat and village accounts zeriothy dry covered by S. No.22 an extent of 392 Sq. yards or 327.712 Sq. meters of vacant site is bounded by:

EAST	Panchayat Road
SOUTH	Remaining site of vendors
WEST	Site of Golukonda Bhu Lakshmi etc.,
NORTH	Passage and water shed

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar, Seethammadhara,Visakhapatnam-13.
Visakhapatnam Mobile No.9885166648
Dt.10.02.2026 Mail: sreenivaskoduri@gmail.com

శ్రద్ధాంజలి

జననం: 1-07-1947 మరణం: 26-01-2026
కీ॥శే॥ బొత్స మాతయ్య గారు
(Rtd. BSNL ఎంప్లాయ్)
శారదానగర్, నర్సీపట్నం

మంచికి మారుపేరుగా నిలిచి కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా నుండి భౌతికంగా దూరమైనందుకు చింతిస్తూ..
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య : లక్ష్మీదేవి
కుమారులు: శ్రీనుబాబు, అర్జునబాబు, నానిబాబు
మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

పెద్దకర్మ: తేది. 11-02-2026 బుధవారం, శారదానగర్, 2వ లైన్, నర్సీపట్నంలో మా స్వగృహం నందు జరుగును.

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1: శ్రీ చిదంబరం గారు
స్క్రీన్-2: మన శంకర వరప్రసాద్ గారు

విద్యా సామగ్రి అందజేత

చింతలగ్రహారం(వేపగుంట), న్యూస్‌టుడే: చింతలగ్రహారం జడ్పీ పాఠశాలలో మంగళవారం ఎస్‌టీయూ సహకారంతో 79 మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ అధ్యక్షులు పద్మావతి, ప్రధాన కార్యదర్శి పైడిరాజు, ప్రధానోపాధ్యాయిని నాగమణి, ఉపాధ్యాయులు వరహాలుదొర, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ పుస్తకాలను వినియోగించి విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధించాలని, నూరు శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని వారు కోరారు.

భూమి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ శానాపతి వసంత, కాలనీవాసులు

పార్కు అభివృద్ధి పనులకు శ్రీకారం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు పరిధిలోని చినముషిడివాడ ఎస్‌వీఎంఎల్ నగర్‌లో పార్కు అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత మంగళవారం శంకుస్థాపన చేశారు. రూ.20లక్షలతో చేపట్టిన పనుల్లో భాగంగా పార్కు చుట్టూ కంచె నిర్మాణం, వాకింగ్ ట్రాక్, వ్యాయామశాల ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మూర్తి, అంబిక, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ.10 నుంచి మ. ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ నుంచి తానాం వెళ్లే మార్గంలో ఊరచెరువు ప్రాంతంలో వీధిదీపాలు లేక రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్నాం. -అప్పలనాయుడు, పరవాడ ✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం. -మల్లికార్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో, పరవాడ

వేపగుంట, న్యూస్‌టుడే: ?: సింహపురికాలనీ బీఆర్టీఎస్ రహదారిలో గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి. -నాయుడు ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. -శంకర్‌రావు, జోనల్ కమిషనర్

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం బాలికల వసతిగృహం పక్కన వ్యర్థాలు పేరుకుపోయాయి. -పి.నాగేశ్వరరావు, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -పి.శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: మల్లునాయుడుపాలెం ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో చెత్త పేరుకుపోయింది. -కోటన రామునాయుడు, మల్లునాయుడుపాలెం ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -చైతన్య, మండల వార్డు, సచివాలయాధికారి, సబ్బవరం

అ వీ ఇ వీ

● నేడు నీటి సరఫరాకు అంతరాయం

పెందుర్తి, న్యూస్‌టుడే: తాటిపూడి ప్రధాన పైపులైను మరమ్మతుల నేపథ్యంలో బుధవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని పెందుర్తి జోన్ నీటి సరఫరా విభాగం ఏఈ రాజశేఖర్ తెలిపారు. నివాసిత, పరిశ్రమల బల్క్ వినియోగదారులతో పాటు తాటిపూడి ప్రధాన పైపులైను ద్వారా నీటి సరఫరా జరిగే ప్రాంతాలకు ఆయా సమయాల్లో సరఫరా ఉండదన్నారు.

● వివాహిత అదృశ్యం

పెందుర్తి, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఓ వివాహిత అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందని సీఐ సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలివి.. పెందుర్తి, జీవీఎంసీ యూఆర్ఎం కాలనీకి చెందిన దాడి హేమలత (47).. కుమారుడు శశిప్రీతమ్‌తో కలిసి ఉంటున్నారు. భర్త ప్రసాదరావు ఉద్యోగ రీత్యా మరో చోట ఉంటారు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న హేమలత జీవితంపై విరక్తి చెంది ఈ నెల 5న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అంతటా వెతికినా ఫలితం లేకపోవడంతో, ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో కుమారుడు పెందుర్తి పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

● నూతన కార్యవర్గం

వేపగుంట, న్యూస్‌టుడే: కృష్ణానగర్ ఐహెచ్ఆర్‌సీ (ఇండో హ్యూమన్‌రైట్స్ కేర్) సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను యువతీ యువకులు వినియోగించుకోవాలని సంస్థ ఛైర్మన్ రాజాన ప్రసాదరావు కోరారు. ఈ మేరకు మంగళవారం సంస్థ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నిర్వహించిన నూతన కార్యవర్గ ఎన్నికలో స్కిల్ డెవలప్‌మెంట్ సలహాదారుగా వి.జగన్నాథరావు, ఉత్తరాంధ్ర కార్యదర్శిగా బి.అప్పలరాజు, విజయనగరం జిల్లా ఉపాధ్యక్షులుగా పి.రవికుమార్, సంక్షేమ కార్యదర్శిగా ఎస్.మధు, జాయింట్ సెక్రటరీగా ఎం.రవి ఎంపికయ్యారు. వారికి ఛైర్మన్ నియామకపత్రాలు అందజేసినట్లు నూతన కార్యవర్గ ప్రతినిధులు పేర్కొన్నారు.

● ‘టిడ్కో లబ్ధిదారులపై వేధింపులు ఆపాలి’

కార్పొరేషన్, న్యూస్‌టుడే : టిడ్కో గృహ లబ్ధిదారులపై వేధింపులు ఆపాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడారు. గృహాల లబ్ధిదారులు వెంటనే రుణాలు చెల్లించాలని బ్యాంకు అధికారులు వేధిస్తున్నారన్నారు. ఒక్కో లబ్ధిదారుడు తక్షణమే రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు చెల్లించాలని కోరడంతో, పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి, తగిన న్యాయం చేయాలని కోరారు. ఆందోళనలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఎస్.వెంకటలక్ష్మి, ఇతర సంఘాల ప్రతినిధులు లక్ష్మి, రామకృష్ణ, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆత్మరక్షణకు ఆలంబన..
యుద్ధ విద్యపై పాఠశాలల్లో ఉచిత శిక్షణ

పరవాడ, న్యూస్‌టుడే: ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు చదువుకునే క్రమంలో పలు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. తల్లిదండ్రుల్లో వారి రక్షణకు సంబంధించి కొన్ని చోట్ల స్థానిక పరిస్థితుల ప్రభావంతో భయాందోళన నెలకొంటోంది. విద్యార్థి దశలోనే బాలికలు మార్షల్ ఆర్ట్స్ (యుద్ధ విద్య) బాగా నేర్చుకుంటే భవిష్యత్తులో ఆత్మరక్షణకు ఆలంబనగా నిలుస్తుంది. బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలనే లక్ష్యంతో సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో కరాటే, కుంగ్‌ఫూ, తైక్వాండో, జూడో, బాక్సింగ్ వంటి ఆత్మరక్షణ విద్యల్లోని మెళకువలను నిపుణులతో ప్రభుత్వం శిక్షణ ఇప్పిస్తోంది. రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ ప్రశిక్షణ్ కార్యక్రమం పేరిట దీన్ని అమలు చేస్తున్నారు.

దేశపాత్రునిపాలెం ఉన్నత పాఠశాలలో యుద్ధ విద్య నేర్చుకుంటున్న బాలికలు

● పెందుర్తి నియోజకవర్గంలో 32 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు 6 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో సుమారు 8వేల మందికిపైగా బాలికలు చదువుతున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వ అధికారంలో ఉన్న సమయంలో పాఠశాలల్లో బాలికలకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా సర్కార్ కొవిడ్ సమయంలో దీన్ని నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బాలికల భద్రతపై దృష్టి సారించి గత ఏడాది నవంబరు నెలలో యుద్ధవిద్యలపై శిక్షణ ప్రారంభించింది. దీన్ని తొలుత 23 రోజులు కొనసాగించారు. తర్వాత మరో రెండు నెలలు పొడిగించారు. ఇందుకోసం నిపుణులను నియమించారు. వారు 6 నుంచి ఇంటర్ వరకు చదివే బాలికలకు శిక్షణ అందిస్తున్నారు. ఒక పాఠశాలలో ఏడాదికి 20 శిక్షణ తరగతులు ఉంటాయి. ఒక్కోటి 90 నిమిషాలు. బోధన సమయానికి అవరోధం లేకుండా కోచ్‌లు తరగతులు నిర్వహించి యుద్ధవిద్యలో రాణించేలా తీర్చిదిద్దుతున్నారు.

ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటున్నాం. ఇందుకోసం పాఠశాలలో ఇస్తున్న శిక్షణ సద్వినియోగం చేసుకుంటున్నాం. ఎక్కడైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైతే వాటి నుంచి ఎలా బయటపడాలో మెలకువలు నేర్పించారు. కొద్దినెలలకే దీన్ని పరిమితం చేయకుండా ఏడాది పొడవునా ఈ శిక్షణ కొనసాగిస్తే మంచిది.
-దుంగం జాహ్నవి, పదో తరగతి, పరవాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల



ఇటీవల ఆడపిల్లలపై లైంగిక దాడులు జరుగుతున్న నేపథ్యంలో బాలికలకు యుద్ధ విద్య ఎంతో ఉపయోగం. ఇక్కడి విద్యార్థినులకు కరాటే, ధాంగ్‌టా, తైక్వాండోపై శిక్షణ ఇస్తున్నాం. బాలికలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ఈ సాధన వల్ల ఆరోగ్యంతో పాటు ఆత్మస్థైర్యం పెరుగుతుంది.
-మొల్లి తులసీరావు, మార్షల్ ఆర్ట్స్ శిక్షకుడు

వివిధ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

జ్ఞాపికలు అందుకున్న బాలలతో ఉపాధ్యాయులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ ఉక్కునగరంలో జరిగిన జిల్లాస్థాయి అబాకస్, వేద గణిత పోటీల్లో స్థానిక ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రధానోపాధ్యాయిని కవిత తెలిపారు. విద్యార్థులు ధార్మిక్, కృష్ణ జగదీశ్, అక్షయ్ కృష్ణ, ఆద్య, లలిత్ హసన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సంబంధిత బాలలను అభినందించారు.

వృద్ధాశ్రమంలో క్షవర సేవ

నిరాశ్రయులకు క్షవరం చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తికి చెందిన సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిరాశ్రయులకు క్షవర సేవ కార్యక్రమం జరిగింది. స్థానిక లయోలా వృద్ధాశ్రమంలో సుమారు 100 మంది వృద్ధులు, నిరాశ్రయులకు యువత క్షవరం చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు దాడి శ్రీను, సభ్యులు బయ్యవరపు సురేశ్, బయ్యవరపు చిన బాబు, పెద్దపల్లి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

తాడి గ్రామాన్ని తరలించాలి

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మా కాలుష్య కోరల్లో చిక్కుకున్న తమ గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించి కాలుష్యం నుంచి విముక్తి కల్పించాలని ఆ గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును మంగళవారం వీరంతా పెందుర్తిలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఫార్మా కాలుష్యం వల్ల పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యేకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ఈ సమస్య పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయం ప్రస్తావించానని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సానుకూలంగా ఉన్నారన్నారు. ఈ నెలలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో మరోమారు దీన్ని ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాడి గ్రామ అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పంచకర్లతో తాడి గ్రామ అఖిలపక్ష నాయకులు

వైభవంగా రామచంద్రమ్మ జాతర

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి పరిసర 14 గ్రామాల ఆరాధ్య దేవత శ్రీరామచంద్రమ్మ అమ్మవారి జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మాజీఎంపీపీ, ఉత్సవ కమిటీ ఛైర్మన్ మాసవరపు అప్పలనాయుడు, ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసన్, సర్పంచి శివలంక లక్ష్మి, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను మేళతాళాల నడుమ పుర వీధుల్లో ఊరేగించాక అనుపోత్సవం చేశారు. ఈ జాతరలో ఎల్‌ఈడీ విద్యుత్తు దీపాల హోర్డింగులు, వరాహ నరసింహ రూపాలతో ఏర్పాటు చేసిన సెట్టింగ్ ఆకట్టుకుంది. బాణసంచా కాల్పుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాత్రి 8 గంటల నుంచి 14 వేదికలపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పోలీసులు శాంతిభద్రతలు పర్యవేక్షించారు.

పూజలందుకున్న అమ్మవారు

తరలివచ్చిన భక్తజనం

కొండచిలువ హల్‌చల్

సింహపురికాలనీ(వేపగుంట), న్యూస్‌టుడే: సింహపురి కాలనీలో కొండచిలువ హల్‌చల్ చేసింది. ఉదయం అది కాలువలో ఉన్నట్టు స్థానికులు గుర్తించారు. వెంటనే పాములు పట్టే మణికి సమాచారం అందించారు. సుమారు 9 అడుగుల పొడవున్న దాన్ని పట్టుకునేందుకు ఆయన చాలాసేపు శ్రమించాల్సి వచ్చింది. స్థానికుల సహకారంతో ఎట్టకేలకు దాన్ని బయటకు తీసి ఓ గోనె సంచిలో బంధించారు. తర్వాత అటవీ ప్రదేశానికి తీసుకెళ్లి వదిలేశారు. ఈ కాలనీ కొండప్రాంతానికి దగ్గరగా తుప్పలతో కూడి ఉండడంతో ఇటీవల వీటి సంచారం అధికమైనట్లు కాలనీవాసులు అంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాలనీలో శుభ్రత చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పాఠశాలలో ఆత్మీయ కలయిక

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గొట్టివాడ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి రవీంద్రబాబు, సర్పంచి సాలాపు మీన అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. సర్కారు బడిలో చదివించడం వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాల గురించి వక్తలు వివరించారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థి నూకరాజు జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి 104 ఏరియా సమీప బాపూజీనగర్‌కు చెందిన చింతపల్లి శ్రీనివాసరెడ్డి, జ్యోతి రెడ్డి దంపతులు మంగళవారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో ప్రొటోకాల్ పర్యవేక్షకుడు త్రిమూర్తులు, పీఆర్వో నాయుడుకి అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ఘనంగా బంగారమ్మ పండగ

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామ దేవత బంగారమ్మ అమ్మవారి పండగ మంగళవారం ఘనంగా జరిగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజలు చేపట్టారు. గ్రామస్థులు జగన్మాతను దర్శించుకున్నారు. మహిళలు నూతన వస్త్రాలు, పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఊరేగింపు జరిగింది. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

భూలోకమాత అమ్మవారి పరస

చింతలగ్రహారం (వేపగుంట), న్యూస్‌టుడే: చింతలగ్రహారం పరిసర ప్రాంతాల ప్రజల ఆరాధ్యదైవం భూలోకమాత అమ్మవారి పరస మంగళవారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో పరస నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నాటక ప్రదర్శనలు అలరించాయి. ★ వేపగుంట సమీప సింహపురికాలనీ సీతారామాలయ వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం గణపతి హవనం పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పూజల్లో పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం లగిశెట్టిపాలెంలో దుర్గమాంబ, ఆరిపాక, టెక్కలిపాలెంలలో పైడితల్లమ్మ, బల్జిపాలెంలో పోలిపల్లి అమ్మవారి పండగలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి అమ్మవార్లను ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం ఆయా గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

పరదేశిమాంబకు నీరాజనం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ గ్రామప్రజల ఆరాధ్యదేవత శ్రీపరదేశిమాంబ అమ్మవారి పండగ మంగళవారం జరిగింది. భక్తులు ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మి, సర్పంచి సిరిపురపు అప్పలనాయుడు, నాయకులు పైలా శ్రీనివాసరావు, చుక్క రామునాయుడు, పైలా అప్పారావు(పెదబాబు), రెడ్డి శ్రీను, ఆలయ కమిటీ ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన ప్రారంభించారు. సాయంత్రం అనుపోత్సవం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

14న రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

అల్లిపురం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడాన్ని వ్యతిరేకిస్తూ 14న సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని పార్టీ జాతీయ సమితి సభ్యుడు జె.వి.సత్యనారాయణమూర్తి తెలిపారు. మంగళవారం అల్లిపురం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న 29 చట్టాలను ప్రధాని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయడంతో పాటు, ఇతర డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెకు సీపీఐ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగానికి సంబంధించిన నిందితులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ నగరంలో అంతర్గత రహదారులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలన్న జీవీఎంసీ ప్రతిపాదనలను సీపీఐ వ్యతిరేకిస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్, కార్యవర్గ సభ్యులు ఎం.పైడిరాజు, ఎం.మన్మథరావు సీఎస్.క్షేత్రపాల్‌రెడ్డి, ఎన్.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కోలాటం పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామంలో శ్రీరామచంద్రమ్మ పండగ సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి కోలాటం ప్రదర్శన పోటీలు మంగళవారంతో ముగిశాయి. ఈ పోటీల్లో లక్కవరం, సంపత్‌పురం, ముత్యాలమ్మపాలెం, వాడచీపురుపల్లి కోలాటం బృందాలు వరుస విజేతలుగా నిలిచాయి. వారికి రూ.15వేలు, 10వేలు, రూ.8వేలు, రూ.6వేలు చొప్పున నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను ఉత్సవ కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి కూండ్రపు శ్రీను, వియ్యపు చిన్నా, కూండ్రపు శ్రీరామ్మూర్తి, కూండ్రపు మధు, రొంగలి రమణమూర్తి, కూండ్రపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న ఉత్సవ కమిటీ ఛైర్మన్ అప్పలనాయుడు

★ వాడచీపురుపల్లిలో నిర్వహించిన జిలాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో చోడవరం, చోడవరం-1, పరవాడ, వాడచీపురుపల్లి జట్లు వరుస విజేతలుగా నిలిచాయి. వీరికి రూ.12వేలు, రూ.10వేలు, రూ8వేలు, రూ.6వేలు చొప్పున నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలు అందజేశారు.

రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

పెదగంట్యాడ : స్వతంత్రనగర్‌లోని చెత్తబదిలీ కేంద్రాన్ని తరలించాలని డిమాండు చేస్తూ యార్డు పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. 16 గ్రామాలకు సమస్యగా మారిన యార్డును ఖాళీ చేయించాలని, చెత్త దుర్వాసన నుంచి ముక్తి కలిగించాలంటూ ఆందోళనకారులు ప్లకార్డులతో నినదించారు. అఖిలపక్ష నాయకులు ఎం.రాంబాబు, ఎం.శంకరనారాయణ తదితరులు ప్రసంగించారు.

శిబిరంలో మాట్లాడుతున్న శంకరనారాయణ

నిర్మాణంలో ఉత్సాహం.. నిర్వహణ శూన్యం
దయనీయంగా సప్తగిరినగర్ పార్కు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే

జీవీఎంసీ అధికారులు పార్కుల నిర్మాణంలో చూపుతున్న ఉత్సాహం నిర్వహణలో చూపకపోవడంతో రూ.లక్షల ప్రజాధనం వృథా అవుతోంది. జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ సప్తగిరినగర్‌లోని పార్కు పరిస్థితి దయనీయంగా మారింది. ఇక్కడి అలమేలు మంగాదేవి ఆలయం వెనుక ప్రాంతంలో గతంలో పార్కు నిర్మించారు. కాలనీవాసులు సొంత నిధులతో కొంత మేర అభివృద్ధి చేయగా జీవీఎంసీ కంచె నిర్మించి బెంచీలు, ఆట వస్తువులు ఏర్పాటు చేసింది. కాలనీవాసులు పార్కు మధ్యలో చదువుల తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సరస్వతీ పార్కుగా నామకరణం చేశారు. పార్కు ఆవరణలో మొక్కలు నాటి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం పార్కు నిర్వహణ కొరవడి పాములకు ఆవాసంగా మారింది. తుప్పలు పెరిగిపోయి బెంచీల చుట్టూ పిచ్చిమొక్కలతో అపరిశుభ్రత నెలకొంది. ఎక్కడా పచ్చదనం కానరావడం లేదు.

శిథిలమైన పిల్లల ఆట వస్తువులు

★ పార్కు ఆవరణలో పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇనుప వస్తువులు తుప్పపట్టి ప్రమాదకరంగా మారాయి. గతంలో ప్రహరీ నిర్మించకుండా కంచె వేసి వదిలేయడంతో రక్షణ కొరవడింది. పార్కు మధ్యలో హైమాస్ట్ దీపాలున్నా నిరుపయోగంగా మారాయి. విద్యుత్తు మీటర్లున్న ప్రాంతంలో భద్రత కొరవడింది. అధ్వాన పరిసరాల నేపథ్యంలో కాలనీవాసులు పార్కును వినియోగించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పార్కును శుభ్రం చేయించి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

यूनियन बैंक ऑफ इंडिया | Union Bank of India — A Government of India Undertaking

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదివే
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.27.02.2026 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

తణుకు బ్రాంచ్ (49970) | **ఫోన్ నెం.08819-228699 , 223299**

1) ఋణగ్రహీత : 1) మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 2) శ్రీ బలుసు పద్మనాభం, మేనేజింగ్ పార్టనర్, మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 3) శ్రీమతి బలుసు వెంకటరత్నం, తండ్రి : వెంకటరావు, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.1-53, పసలపూడి (గ్రా.), ఉండ్రాజవరం (మం.,), పిన్-534156.,
4) శ్రీమతి బలుసు లలిత, భర్త : శ్రీ బలుసు పద్మనాభం, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 5) అలపాటి దేవికరాణి, భర్త : నెక్కలపూడి రమణ, పార్టనర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, సి-407, ప్యాలస్ హైట్స్, టోల్ గేట్ దగ్గర, శివాజీనగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం, పిన్-530046.

బకాయి మొత్తం : రూ.9,55,46,983/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు

స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.-1 : ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం కార్పొరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/1, 2, 4, 5, 6, 7, 8, 18, 19 & 78/2, 3, 4 లలో ఉన్న ఎ.2.82 సెంట్లు రెసిడెన్షియల్ సెమి అర్బన్ ఖాళీ భూమి యావత్తు ఆస్తి శ్రీ బలుసు పద్మనాభం, తండ్రి : వెంకటరావు గారి పేరున ఉన్నది.

ఐటమ్ నెం.1 : విశాఖపట్నం కార్పొరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/18లో ఉన్న ఎ 0.22 సెంట్లు భూమి యావత్తు ఆస్తి నకు హద్దులు : ఉత్తరం : శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, తూర్పు : శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, దక్షిణం : రోడ్, పడమర : శ్రీ పోతల చిన్నోడు గారి భూమి.

ఐటమ్ నెం.2ఎ : విశాఖపట్నం కార్పొరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం సందు మొత్తం ఎ 0.66 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/8లో ఎ 0.30 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/18లో ఎ.0.22 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/1లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/2లో ఎ 0.04 సెంట్ల భూమి. హద్దులు : తూర్పు : శ్రీ బొడ్డు సింహాచలం మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ పోతుల చిన్నోడు, శ్రీ పైలా సూరి బాబు మరియు శ్రీ బొడ్డు అప్పలకొండ మరియు ఇతరుల భూములు. ఉత్తరం : శ్రీ గౌరుపూటి అయ్యబాబు మరియు ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి.

ఐటమ్ నెం.2బి : విశాఖపట్నం కార్పొరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/5లో ఎ 0.13 సెంట్లు భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ లాలం సన్యాసి మరియు ఇతరుల భూమి, ఉత్తరం : శ్రీమతి గౌరుపూటి దావుడమ్మ మరియు ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ పైలా పడికొండ మరయు ఇతరుల భూమి.

ఐటమ్ నెం.2సి : విశాఖపట్నం కార్పొరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/19లో ఎ 0.24 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, ఉత్తరం : శ్రీ బండారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, దక్షిణం : కెనాల్ మరియు రోడ్.

ఐటమ్ నెం.2డి : విశాఖపట్నం కార్పొరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/2లో ఎ 0.50 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : పైలా పాడికొండ మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ బొడ్డు సింహాచలం గారి భూమి, దక్షిణం : రోడ్.

ఐటమ్ నెం.2 ఇ : విశాఖపట్నం కార్పొరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/6లో ఎ 0.11 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/7లో ఎ 0.16 సెంట్ల భూమి, మొత్తం ఎ 0. 27 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : ట్యాంక్ బండ్, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గౌరుపూటి సన్యాసి రావు గారి భూమి, దక్షిణం : శ్రీ పైలా యెర్రినాయుడు, శ్రీ గౌరుపాటి సన్యాసి రావు మరియు శ్రీ పైలా రమణబాబు గార్ల భూమి.

ఐటమ్ నెం.2 ఎఫ్ : విశాఖపట్నం కార్పొరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/4లో ఎ 0.03 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గౌరుపూటి అయ్యబాబు గారి భూమి, దక్షిణం : శ్రీ లాలం సన్యాసి గారి భూమి.

ఐటమ్ నెం.2 జి : విశాఖపట్నం కార్పొరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/3లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం. 78/4లో ఎ 0.67 సెంట్ల భూమి, మొత్తం ఎ 0.77 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ పైలా రాంబాబు మరియు శ్రీ పైలా అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి మరియు శ్రీ బొడ్డు సింహాచలం గార్ల భూమి, దక్షిణం : గెడ్డ.

మొత్తం ఐటమ్‌లు 2ఎ నుండి 2జి వరకు ఎ 2.60 సెంట్ల భూమి, మొత్తం అన్ని ఐటమ్‌లలో ఎ 2.82 సెంట్ల భూమి = 13,648.80 చ॥గజాల స్థలం.

రిజర్వు ధర : రూ.3,54,64,000/- | ధరావత్తు : రూ.35,46,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.3,55,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 27.02.2026 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనలు కొరకు దయచేసి https://baanknet.com లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్థుల ఉమ్మడి ఫ్లాట్ ఫారం) మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ల్ సందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: https://baanknet.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 02.02.2026, ప్రదేశం : భీమవరం | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

విముక్తి రథం.. అవగాహన పథం

వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఆనంద్, పీడీ అరుణకుమారి, డీసీపీఓ మంజునాథ్, తదితరులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేలా నిర్మాణాత్మక చర్యలకు ఉపక్రమించాలని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం ఐసీడీఎస్, జిల్లా బాలల పరిరక్షణ సమితి సంయుక్త సారథ్యంలో కలెక్టరేట్ ఆవరణలో బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు.

ప్రచారం: బాల్య వివాహాలు జరిగే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచేందుకు
- రానున్న మూడు మాసాలు విస్తృతంగా ప్రచారం
- నిందితులపై తీసుకునే కఠిన చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడం

ముగ్గురికి బాల్య వివాహం!

అనంతపురం (శ్రీనివాస్‌నగర్): జిల్లాలోని గుంతకల్లు నియోజకవర్గ పరిధిలో ముగ్గురికి బాల్య వివాహం జరిగినట్లు తెలుస్తోంది. ఉచిత సామూహిక వివాహాల్లో భాగంగా చోటు చేసుకున్నట్లు సమాచారం. విషయం బహిర్గతం కావడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఛైల్డ్‌లైన్-1098, సమగ్ర బాలల సంరక్షణ కమిటీ(ఐసీపీఎస్) ప్రతినిధులు రంగంలోకి దిగి ఆరా తీస్తున్నారు. సోమ, మంగళవారం నలుగురు సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి సదరు బాలికల వివరాలను సేకరించినట్లు సమాచారం. ఈనెల 8న పెళ్లిళ్లు జరిగాయి. ఓ ప్రజాప్రతినిధి సైతం హాజరైనట్లు తెలుస్తోంది. 8వ తరగతి చదివి డ్రాప్‌అవుట్‌గా ఉన్న బాలిక(13), ఇంటర్ మొదటి సంవత్సరం చదివే బాలిక(16), పదో తరగతి ఫెయిల్ అయిన మరొక బాలిక(15) ఉన్నట్లు సమాచారం. ఈ విషయం స్థానిక యంత్రాంగానికి తెలిసిన వివాహాలు జరగనట్లు బుకాయిస్తున్నారు. బాల్యవివాహాలు జరిగినట్లు సమాచారం లేదని, విచారిస్తున్నామని ఐసీడీఎస్ పీడీ అరుణకుమారి తెలిపారు.

సొంతింటి సాంత్వన

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: పేదలకు సొంతిల్లు అన్నది జీవితంలో ఓ గొప్ప అనుభూతి. గత తెదేపా హయాంలో టిడ్కో ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా కొన్ని ప్రాంతాల్లో తుది దశకు చేరే సమయంలో అప్పట్లో ప్రభుత్వం మారిపోయింది. సొంతింట్లోకి చేరాలన్న ఆశ అడియాశలు అయ్యాయి. గోడలకు వైకాపా రంగులు వేసి ఇళ్లలో కిచెన్, బండలు, తలుపులు, ఎలక్ట్రికల్ ఇతర సౌకర్యాలు కల్పించకుండా వదిలేశారు.

ప్రాంతం	మంజూరు	వివిధ దశల్లో ఉన్నవి
తాడిపత్రి	5184	4160
గుత్తి	96	96
పామిడి	1344	768
అనంతపురం	2304	432
గుంతకల్లు	2160	1440
రాయదుర్గం	1008	1008
ధర్మవరం	1440	1440
హిందూపురం	1200	1200
కదిరి	1104	1104
పుట్టపర్తి	432	432

- రోడ్లు, తాగునీరు, విద్యుత్తు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఐదేళ్లుగా పట్టించుకోకుండా ఉండటంతో పేదలు ఇళ్లలోకి చేరడానికి అవకాశం లేకుండాపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు ఇవ్వడంతో గుత్తేదారులు సౌకర్యాలను ఇళ్లలో ఏర్పాటు చేసి పనులను చక్కదిద్దారు.
- ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో వివిధ దశల్లో ఉన్నాయి. ఇందులో కొన్నింటిని ఉగాది సందర్భంగా.. తాడిపత్రిలో 2,304 ఇళ్లు ప్రారంభించాలని, మరికొన్ని ప్రాంతాల్లో జూన్, జులైలో ప్రారంభించాలని చకచకా పనులు చేస్తున్నారు.

తాడిపత్రిలో పూర్తయిన ఇళ్ల వద్ద శరవేగంగా పనులు

పెరిగిన అంచనాలు..

గతంలో మౌలిక సదుపాయాలకు టెండర్లు పిలిచి వదిలేశారు. ప్రస్తుతం మళ్లీ అంచనాలు సిద్ధం చేసి పంపారు. ఇప్పటికే ఏడేళ్లు కావడంతో అంచనాలు పెరిగి ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. అనంతపురం జిల్లాలో రూ.327.61 కోట్లు, శ్రీసత్యసాయి జిల్లాలో రూ.101.25 కోట్లు వెచ్చిస్తే వందశాతం పనులు పూర్తవుతాయని అంచనాలు సిద్ధం చేశారు.. పలు ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు నిర్మాణాలు, విద్యుత్తు, తాగునీరు ఇతరత్రా సౌకర్యాలన్నీ కల్పిస్తారు. కొన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు అన్నీ కల్పించి వాటిని ప్రారంభిస్తారు.

రమణీయ సూరీడు.. రంగులించెను సూడు!

మండుతున్న సూర్యునిలో.. కనువిందు రంగులెన్నో.. నగరంలోని అంబేడ్కర్ ఫ్లై ఓవర్ వంతెనపై సాయంత్రం వేళలో సగం పసుపు, సగం ఎరుపు రంగులో అగుపించింది. కొంతమంది యువత తమ చరవాణుల్లో నిక్షిప్తం చేసుకున్నారు. చలి వాతావరణంలో దుమ్ము, ధూళి కణాలు ఎక్కువగా ఉన్నపుడు.. గాలిలో తేమ శాతంలో తగ్గుదల ఉన్న సమయంలో ఇలాంటి సుందర దృశ్యం ఆవిష్కృతం అవుతుందని వాతావరణ శాస్త్రవేత్త నారాయణస్వామి చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, కమలానగర్**

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- **బీటీపీ కాలువ పనుల పరిశీలనలో సంయుక్త కలెక్టర్**

బోరంపల్లిలో భూరీసర్వేను తీరు తెలుసుకుంటున్న సంయుక్త కలెక్టర్ విష్ణుచరణ్, అహుడా ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామకృష్ణారెడ్డి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: జీడిపల్లి నుంచి భైరవాని తిప్ప వరకు చేపడుతున్న కాలువ పనులను బోరంపల్లి గ్రామం వద్ద అహుడా ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామకృష్ణారెడ్డితో కలిసి సంయుక్త కలెక్టర్ విష్ణుచరణ్ మంగళవారం పరిశీలించారు. మల్లాపురం బైపాస్‌లో అహుడా పక్కా ఇళ్ల నిర్మాణాల కోసం ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించి స్థానికులతో భూరీసర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. తదుపరి తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో ప్రజాసమస్యల పరిష్కార వేదికకు ఎన్ని అర్జీలు వచ్చాయి? వాటిని స్థితిగతులపై ఆరా తీశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గడువులోపు పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దారు భాస్కర్, కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, డీటీ బసవకుమార్, ఆర్ఐ రాంప్రసన్నకుమార్, మండల సర్వేయర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

నిలకడగా వృద్ధి.. పరుగులు పెట్టాలి ప్రగతి

ఈనాడు, పుట్టపర్తి: ఉమ్మడి అనంతపురం జిల్లాలో వృద్ధి రేటు నిలకడగా ఉంది. జిల్లా స్థూల దేశీయోత్పత్తి(జీఎస్‌డీపీ) పరంగా ర్యాంకుల్లో మార్పు లేదు. రాష్ట్రస్థాయిలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో శ్రీసత్యసాయి ఏ+, సేవా రంగాల్లో అనంతపురం ఏ+ గ్రేడ్‌తో మెరుగైన ప్రగతి సాధించాయి. సోమవారం అమరావతిలో ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన మంత్రులు, ఆయాశాఖల కార్యదర్శుల సమావేశంలో జిల్లాలు జరిగిన ప్రగతిపై సమీక్షించిన నివేదికల్లో ఈ అంశాలు వెల్లడయ్యాయి.

తలసరి ఆదాయంలో తగ్గిన ర్యాంకు

జిల్లా	సంవత్సరం	తలసరి ఆదాయం (రూ.ల్లో)	ర్యాంకు
అనంత	2024-25	2,65,255	9
	2025-26	2,85,492	11
జీఎస్‌డీపీ		(రూ.కోట్లలో)	
అనంతపురం	2024-25	70,932	9
	2025-26	76,849	9
సేవారంగం...			
అనంతపురం	2024-25	23,839	10
	2025-26	26,852	10
వ్యవసాయ అనుబంధం పర్వాలేదు			
అనంత	2024-25	27,757	4
	2025-26	29,149	4
పారిశ్రామికం యథాస్థితి			
అనంత	2024-25	14,012	10
	2025-26	14,848	10

ఆ మూడు భేష్..

రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వివిధ సూచికల ఆధారంగా ప్రభుత్వం కేటాయించిన గ్రేడ్‌లలో శ్రీసత్యసాయి జిల్లాలోని హిందూపురం, పెనుకొండ, కదిరి సత్తా చాటాయి. ఉత్తమ పనితీరుతో రాష్ట్రస్థాయిలో 5, 6, 7 స్థానాల్లో నిలిచి ఏ+ గ్రేడ్‌లు సాధించాయి.

నాణ్యతలేని బొరుగులు నాసిరకం బెల్లం

లోపాలు బహిర్గతం

✧ కర్రీలు, తినుబండారాల్లో నాసిరకం బెల్లం వాడుతూనే పైగా అధిక ధరకు అమ్ముతున్నారు. మధు పుల్కా సెంటర్ నిర్వాహకుడు (కర్రీ) పప్పులో నాసిరకం బెల్లం వినియోగిస్తున్న తీరు తేలింది. అతనిపై కేసు నమోదు చేశారు.

✧ అనుమతులు లేకుండా బొరుగుల తయారీ పరిశ్రమ నిర్వాహకులు సంచుల్లో, విడిగా పొట్లాల్లో ప్యాక్ చేసి అమ్మకాల్లో విక్రయిస్తున్న విషయం బహిర్గతమైంది. తయారీ, పదార్థాల వివరాలు, సెల్‌నంబరు లేకుండానే పొట్లాలను ముద్రించిన కేసులు న్నాయి.

బొరుగుల తయారీ పరిశ్రమలో బియ్యం నాణ్యతను పరిశీలిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారిణి తస్లీమ్.

అరవిందనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: హోటళ్లు, రెస్టారెంట్లు, తోపుడు బండ్లమీద చిరు వ్యాపారులు వినియోగించే ఆహార పదార్థాల్లో నాసిరకం, కల్తీ ఆనవాళ్లు కనిపిస్తున్నా చర్యలపై ఉదాసీన వైఖరే కొనసాగుతోంది. ప్రధానంగా బొరుగులు, బెల్లం, విడి ప్యాకింగ్ అమ్మకాల్లో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ఇటీవల తనిఖీ చేసిన అధికారులకు కొన్ని విస్తుపోయే వాస్తవాలు బయటకు వచ్చాయి..

కఠిన చర్యలు

కల్తీ రాయుళ్లపై కఠినచర్యలు తీసుకుంటున్నాం. జనవరిలో పది కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ చేసి, ఒక వ్యాపారిపై కేసు నమోదు చేశాం. తనిఖీలు ముమ్మరం చేస్తాం. **- తస్లీమ్, ఫుడ్ సేఫ్టీ తనిఖీ అధికారిణి.**

తనిఖీలో..

✧ బళ్లారి ఎస్టేట్‌లో వీఆర్ బొరుగుల పరిశ్రమ నిర్వాహకుడు వ్యాపార నిర్వహణకు అనుమతి కూడా తీసుకోలేదని అధికారుల తనిఖీలో తేలింది. పొట్లాలపై తయారుచేసిన వివరాలు, ఫిర్యాదుకు సెల్‌ఫోన్ నంబరు ముద్రించకుండా అమ్ముతున్నారు. దీనిపై కేసు నమోదు చేశారు.

✧ బుక్కరాయసముద్రంలో వెంకటేశ్వర ఫుడ్ ప్రొడక్ట్ నిర్వాహకులు అనుమతి తీసుకోకుండా, గతంలో తీసుకున్న పాత లైసెన్సుతో పొద్దుతిరుగుడు విత్తనాలను తయారు చేసి పొట్లాల్లో విక్రయిస్తున్న తీరును గుర్తించి, ఆయనపై కేసు నమోదైంది.

✧ గతంలో రాప్తాడు మండలం బండమీదపల్లిలో పాలసేకరణ కేంద్రం కల్తీ పాలు అమ్మకం వ్యవహారం విషయంలో ఆ వ్యాపారిపై తాజాగా ఈఏడాది జనవరి 31న జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ (జేఎఫ్‌సీఎం) కోర్టులో క్రిమినల్ కేసు వేశారు.

✧ నగరంలోని డైమండ్ స్టోర్ నిర్వాహకుడు గడువు మీరిన సరుకులు విక్రయిస్తున్న తీరు తనిఖీలో బయటపడింది. దీనిపై కేసు నమోదు చేశారు.

✧ జనవరి నెలలో పది కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేయగా, నాసిరకం సరకులు విక్రయిస్తున్న వ్యాపారులపై రెండు కేసులు నమోదు చేసినట్లు అధికారులు వివరించారు.

గొంతెండింది.. చిరు గళమెత్తింది

వారంతా చిన్నారులు.. తాము ఎదుర్కొంటున్న సమస్యపై నిరసన గళంతో హోరెత్తించారు. నేరుగా ప్రజాప్రతినిధి ఇంటికే వెళ్లి ప్రశ్నించారు. దాహార్తి తీర్చాలని అడిగారు. ఈ ఘటన మంగళవారం బ్రహ్మసముద్రం మండలం నాగిరెడ్డిపల్లిలో చోటుచేసుకుంది. జిల్లా పరిషత్తు పాఠశాలలో తాగునీటి సమస్య నెలకొనడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజులుగా ఇదే పరిస్థితి. ఇక్కడ 167 మంది విద్యార్థులు ఉన్నారు. మధ్యాహ్న భోజనం చేయడానికి ఇంటి నుంచే బాటిళ్లలో నీటిని తెచ్చుకుంటున్నారు. ప్లేట్లు కడుక్కోవడానికి నీరు లేవు. ఈ పరిస్థితి వారిలో ఆగ్రహాన్ని తెప్పించింది. సర్పంచి సందీప్ ఇంటి వద్దకు వెళ్లి ఖాళీ ప్లేట్లు, గ్లాసులతో ధర్నా నిర్వహించారు. సర్పంచి ఇంట్లో లేకపోవడంతో విద్యార్థులు వెనుదిరిగారు. ఎంఈవో ఓబుళపతి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ విద్యాశాఖాధికారులతో చర్చించి నీటి సమస్య తీర్చేలా కృషి చేస్తామన్నారు. **-న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం, బ్రహ్మసముద్రం**

తల్లీబిడ్డ క్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలి

కమలానగర్: ఆసుపత్రులకు వస్తున్న గర్భిణుల తల్లి, బిడ్డ క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబీదేవి అన్నారు. మంగళవారం డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో.. జిల్లావ్యాప్తంగా గత నెలలో జరిగిన మాతృ, శిశు మరణాలపై అధికారులు, వైద్య సిబ్బందితో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. పుట్లూరు మండల పరిధిలో సరస్వతి ప్రసవ సమయంలో మృతి చెందడంపై వైద్య సిబ్బందిపై మండిపడ్డారు. కుటుంబ సభ్యులు సిజేరియన్ వద్దంటే అవగాహన కల్పించాల్సిన వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించడంపై ప్రశ్నించారు. మహిళా సూపర్‌వైజర్, ఆరోగ్య కార్యకర్త, ఆశాలకు మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. తాడిపత్రిలోని నిహార ఆసుపత్రికి నోటీలు ఇవ్వాలని ఆదేశాలిచ్చారు.

రోగి.. ఔషధాలకు నీరసించి!

గుంతకల్లులో ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మందుల కోసం రోగులు పడరాని పాట్లు పడుతున్నారు. ఇక్కడ రెండు కౌంటర్లు ఉన్నాయి. ఒకటి పురుషులది కాగా మరొకటి స్త్రీలది. ఇవి రెండూ పక్కపక్కనే ఉంటాయి. ఓపీ ఎక్కువ రోజుల్లో మందులు కోసం మహిళలు అధిక సంఖ్యలో వస్తారు. వరుసలో నిలబడి మందులు తీసుకోవడానికి ఎక్కువ సమయం పడుతోంది. ప్రధానంగా వృద్ధులు, గర్భిణులు నీరసించి పోతున్నారు. ఓపీ ఎక్కువ ఉన్న రోజుల్లో రెండు కౌంటర్లను పెట్టాలన్న డిమాండ్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదు. **- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం**

గమనం.. గండం

పామిడి మండలం కల్లూరు రహదారిలో పెన్నానదిపై ఒక వంతెన ఉంది. ఈ వంతెనపై ఒక బస్సే వెళ్లేందుకు వీలుంది. ఎదురెదురుగా బస్సులు వస్తే ఇక నరకప్రాయమే. వంతెన రాక ముందే ముందే ఒక పక్కన బస్సు నిలిపితే అవతలి వైపు నుంచి వచ్చే బస్సు వంతెన దాటిన రావాల్సి ఉంది. ఇరువైపులా ఎటువంటి రైలింగ్ లేకుండా ప్రమాదకరంగా ఉంది. కనీసం సిమెంట్ దిమ్మెలు లేవు. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా వంతెన కిందకు వాహనం వెళ్లిపోవాల్సిందే. రాత్రి వేళ ఇక్కడ విద్యుత్తు దీపాలు కూడా లేవు. చాలా జాగ్రత్తగా వాహనాలను నడిపించాల్సి ఉంది. **- ఈనాడు, అనంతపురం0**

సాగులో సాంకేతికత సద్వినియోగం కీలకం

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: క్యాబ్ బుకింగ్ తరహాలోనే డ్రోన్ సేవలను ప్రభుత్వం రైతులకు అందుబాటులోకి తెచ్చిందని జిల్లా పరిపాలనాధికారి ఆనంద్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో శిక్షణ ఎస్పీ అశ్విన్ మణిదీప్, వ్యవసాయ సంయుక్త సంచాలకులు ముదిగల్లు రవితో కలిసి కలెక్టర్ గోడపత్రాలను విడుదల చేశారు. ప్లే-స్టోర్‌లో ఏపీఏఐఎంఎస్-2.0 ద్వారా లేదా క్యూఆర్‌కోడ్ ద్వారా వ్యవసాయ యంత్ర సేవలు పొందవచ్చని సూచించారు. డ్రోన్ కావాలని అప్‌లోడ్ చేస్తే వంద కిలోమీటర్ల పరిధిలో ఎక్కడికైనా వస్తోందన్నారు.

అనంతకు జలకళ

- పుష్కలంగా కృష్ణమ్మ.. తుంగభద్ర దీవెనలు
- ఉమ్మడి జిల్లాకు చేరిన జలాలు, కురిసిన వర్షపు నీరు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంత జిల్లా 'జల'కళలాడుతోంది. రెండు జిల్లాల ప్రజల వరప్రదాయినిగా భావించే కృష్ణమ్మ.. తుంగభద్ర నదుల దీవెనలు పుష్కలంగా లభించాయి. కృష్ణా జలాలు హంద్రీనీవా కాలువ, తుంగభద్ర జలాలు హెచ్చెల్సీ ద్వారా జిల్లాకు చేరుతున్న సంగతి తెలిసిందే. మరో వైపు.. కరవుకు నిలయంగా మారిన ఉమ్మడి జిల్లాలోనూ సాధారణ వర్షపాతం నమోదైంది. ఇలా.. గడిచిన ఎనిమిది మాసాల కాలంలో అనంత, శ్రీసత్యసాయి జిల్లాలకు 107.557 టీఎంసీలు చేరడం విశేషం. కాలువల్లో కొనసాగుతున్న ప్రవాహాలను మినహాయిస్తే... ప్రాజెక్టులు, చెరువులు, భూగర్భ జలాలను పరిగణలోకి తీసుకుంటే ప్రస్తుతం 63.667 టీఎంసీలు నిల్వ ఉంది. ఈనేపథ్యంలో గడిచిన ఖరీఫ్, రబీ సీజన్‌లలో కనీసం 2లక్షల ఎకరాలకుపైగా తడి, ఆరుతడి పంటలు సాగు చేసినట్లు తెలుస్తోంది.

వర్షపాతం: లోటు లేదు.. - వరుణుడు కరుణించడంతో లోటు వర్షపాతం నమోదు కాలేదు. అనంత జిల్లాలో సాధారణ వర్షపాతం 462.7 మి.మీ అయితే.. గతేడాది జూన్ నుంచి ఈనెల 10వ తేదీ దాకా 456.4 మీమీ(164టీఎంసీలు) వాన పడింది. శ్రీసత్యసాయి జిల్లా సాధారణ వర్షపాతం 529.2 మి.మీ కాగా.. ఇప్పటి దాకా 503.9 మీమీ (159టీఎంసీలు) పడింది. రెండు జిల్లాల్లో మొత్తంగా 323 టీఎంసీలు నేలపై పడినట్లే. ఇందులో 9 నుంచి 12 శాతం భూమిలోకి ఇంకిందని అంచనా. 12 శాతాన్ని పరిగణలోకి తీసుకుంటే.. రెండు జిల్లాల్లోనూ 38.76 టీఎంసీలు భూమిలోకి ఇంకింది. మిగతా నీరంతా వాగులు, వంకలు, నదుల ద్వారా దిగువనకు వెళ్లిపోయింది. ప్రస్తుతం రెండు జిల్లాల్లో 33.010 టీఎంసీలు భూమిలో నీరు ఉంది.

హంద్రీనీవా: గతేడాది జులై 17 నుంచి కృష్ణా జలాలను ఎత్తిపోస్తున్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా 44.042 టీఎంసీలను ఎత్తిపోయగా అనంత జిల్లా సరిహద్దుకే 42.560 టీఎంసీలు చేరాయి. ఇందులో రెండోవిడత కాలువ వెళ్లే శ్రీసత్యసాయి జిల్లాకే 24.052 టీఎంసీలు సరఫరా అయ్యాయి. ప్రస్తుతం జీడిపల్లి, గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి జలాశయాల్లో 4.659 టీఎంసీల నిల్వ ఉంది.

హెచ్చెల్సీ: గతేడాది జులై 19 నుంచి ఈ ఏడాది జనవరి 15వ తేదీ దాకా 29.131 టీఎంసీలు హెచ్చెల్సీకి విడుదల చేయగా.. జిల్లా సరిహద్దుకు 26.237 టీఎంసీలు చేరాయి. ప్రస్తుతం కణేకల్లు, పీఏబీఆర్, ఎమ్పీఆర్, చిత్రావతి, చాగల్లు, పెండేకల్లు, ముచ్చుకోట, సుబ్బరాయసాగర్.. జలాశయాల్లో కలిపి 17.298 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. ఇప్పటికీ పీఏబీఆర్ కుడి కాలువ, ఎమ్పీఆర్ దక్షిణ, ఉత్తర, టీబీసీ, పీబీసీ వంటి ఉప కాలువల్లో ప్రవాహాలు కొనసాగుతున్నాయి.

చెరువులు

అనంత జిల్లాలో 304, శ్రీసత్యసాయి జిల్లాలో 1180 చెరువులు ఉన్నాయి. వీటి సామర్థ్యం 22.89 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 6.59 టీఎంసీలు నిల్వ ఉంది. ఇందులోనే మధ్యతరహా నీటి ప్రాజెక్టులైన భైరవాని తిప్ప, పేరూరు, యోగివేమన జలాశయాల నీటి నిల్వ గణంకాలు ఉన్నాయి.

పేదింటి కుసుమాలు క్రీడాకిశోరాలు

బుక్కరాయసముద్రం, గుత్తి, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం, సిద్దరాంపురం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఇటు చదువులోనూ, అటు క్రీడల్లోనూ సత్తా చాటుతున్నారు.

వ్యవసాయ కుటుంబం నుంచి

పి.కొత్తపల్లికి చెందిన రామాంజనేయులు, రమణమ్మ వ్యవసాయం చేస్తూ కుమార్తె **నందినిని** సిద్దరాంపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదివిస్తున్నారు. 'రగ్బీ పోటీల్లో జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పలు బహుమతులు గెలుపొందాను. కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర జట్టు తరపున జనవరి 30న దిల్లీలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటాను. గత ఏడాది డిసెంబరులో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో విజేతగా నిలిచా.. జాతీయ స్థాయిలో సత్తా చాటి జాతీయ జట్టుకు ఎంపిక కావడమే లక్ష్యం' అని నందిని చెబుతోంది.

కూలికి వెళ్తేనే...

గుత్తి మండలం అనగానిపల్లికి చెందిన నాగరాజు, రమాదేవి కుమారుడు **చరణ్** బుక్కరాయసముద్రంలో ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ 10వ తరగతి చదువుతున్నాడు. "తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్తేనే కుటుంబం గడిచేది. ఈ కష్టాలను దగ్గర నుంచి చూశా.. ఇవి తొలగాలంటే ఎలాగైనా ప్రభుత్వ కొలువు సాధించాలని, చదువుతోపాటు ఆటల్లో సత్తా చాటాలని నిర్ణయించుకున్నా. నెట్‌బాల్ పోటీల్లో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తున్నా.. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ఏపీ తరపున పాల్గొన్నా' అని చరణ్ వివరించాడు.

అమ్మ కోసం..

భాగ్యనగర్ కాలనీకి చెందిన మున్నీ భర్త చనిపోవడంతో భవన నిర్మాణ పనులకు వెళ్లి కుమారుడు **గిరిబాబుని** బుక్కరాయసముద్రం పాఠశాలలో 8వ తరగతి చదివిస్తోంది. 'అమ్మ కష్టాలు కళ్లారా చూసిన నేను ఆమె నుంచి స్ఫూర్తిపొందాను. ఎంతోమంది వారిస్తున్నా అత్యంత క్లిష్టమైన జూడో క్రీడను ఎంపిక చేసుకున్నా.. కఠోరసాధనతో తొలుత ఇబ్బందిపడ్డాను. క్రమంగా ఆటలో మెలకువలు నేర్చుకున్నా.. ప్రత్యర్థులను ఓడించి రాష్ట్ర, జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపా. ఇటీవల ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన 69వ జాతీయ కురాష్ పోటీల్లో రాష్ట్రం తరపున పాల్గొని కాంస్య పథకం సాధించా.. ప్రభుత్వ ఉద్యోగం సాధించి తల్లిని బాగా చూసుకుంటా.. అని గిరిబాబు చెబుతున్నాడు.

విద్యార్థులకు ఊరట

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: ఫీజు రీయింబర్స్ బకాయిలు విడుదల కానుండటంతో విద్యార్థులకు ఊరట లభించనుంది. వైకాపా హయాంలో జగన్ పెట్టి వెళ్లిన బకాయిలను ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు పాత బకాయిలు విడుదల చేస్తున్నామని విద్యాశాఖ మంత్రి లోకేశ్ ప్రకటించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సొమ్ము జమ అయింది. ఇతర వర్గాల వారి బకాయిలు విడుదల కాలేదు. బకాయిలు చెల్లించని కారణంగా పలు కళాశాలల్లోని విద్యార్థులు ధ్రువపత్రాలు తీసుకోలేని పరిస్థితి ఉండేది. పాత బకాయిలు విడుదల కావడంతో విద్యార్థులకు ఉపశమనం లభించింది.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

అనంతపురం జిల్లాలో 2023-2024 సంవత్సరాలకు సంబంధించి మూడు విడతలు చెల్లించాల్సి ఉంది. 39 వేల మంది విద్యార్థులకు రూ.70కోట్లు విద్యార్థుల ఖాతాల్లో జమ కానున్నాయి. 2024-2025 సంవత్సరాలకు సంబంధించి 41,733 మంది రూ.57 కోట్లు కళాశాలల ఖాతాలకు జమ చేయాల్సి ఉంది. పాత బకాయిలతో పాటు కొత్తగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ జమ చేస్తారా అన్నది స్పష్టత రావాల్సి ఉంది.

- శ్రీసత్యసాయి జిల్లాలో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి పాత బకాయిలు 32 వేల మంది విద్యార్థులకు రూ.60 కోట్లు వరకు జమ కానుంది. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు చెల్లిస్తే 35 వేల మంది విద్యార్థులకు రూ.50 కోట్లు కళాశాలల ఖాతాలకు జమ చేయాల్సి ఉంది.

పెద్దకర్మ



జననం: 24-12-1946
కీ॥శే॥ శ్రీ తరిమెల వెంకట రంగారెడ్డి గారు
మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు, తరిమెల గ్రామం, శింగనమల మండలం
మరణం: 01-02-2026
భౌతికంగా మా నుండి మీరు దూరమైనా మీ మధురస్మృతులు మా మదిలో నిలిచే ఉంటాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...
భార్య: తరిమెల భారతి
కుమారుడు: తరిమెల మహీధర్ రెడ్డి, కోడలు: తరిమెల కౌసల్య
మనవళ్లు: తరిమెల అభిరామ్ రెడ్డి, తరిమెల సిద్ధార్థ్ రెడ్డి
సోదరులు: తరిమెల కోనారెడ్డి, తరిమెల జయప్రకాష్‌రెడ్డి
తరిమెల కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు
పెద్దకర్మ: నేడు 11-02-2026 బుధవారం ఉ॥ 11 గం॥ నుండి మ॥1 గం॥ మధ్య శింగనమల మం॥, తరిమెల గ్రామంలోని మా స్వగృహం నందు జరుపబడును. Cell : 9440844999, 9902804454

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి

మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

డాక్యుమెంటరీని ప్రదర్శిస్తున్న కమిషనర్ జబ్బారమియా, అధికారులు

గుత్తి కోటపై డాక్యుమెంటరీ విడుదల

గుత్తి, న్యూస్‌టుడే: చారిత్రక గుత్తి కోటపై కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయ భాస్కర్ రూపొందించిన డాక్యుమెంటరీని మంగళవారం పురపాలక కమిషనర్ జబ్బారమియా విడుదల చేశారు. కోటలోని చారిత్రక కట్టడాలతో కూడిన డాక్యుమెంటరీ తీయడంపై కమిషనర్ విజయ భాస్కర్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని లఘుచిత్రాలను రూపొందించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బాబాసాహెబ్, సుదర్శన్‌నాయుడు, జిలాన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్మ విక్రయాలు ఎలా?

- కొనుగోలు కేంద్రాల్లేక విలవిల
- రైతులను మోసగిస్తున్న దళారులు

యాడికి, న్యూస్‌టుడే: యాడికి మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు సుమారు 2500 ఎకరాల్లో నిమ్మకాయల సాగు చేపట్టారు. దిగుబడి విక్రయానికి కొనుగోలు కేంద్రాలు లేక రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. వారు నిర్ణయించిన ధరకే రైతులు అమ్మాల్సి వస్తోంది. ఇది అన్నదాతలకు గిట్టుబాటు కావడం లేదు. దళారులు రాయలచెరువులో నిమ్మకాయల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీరు రైతులను నిలువునా దోచేస్తున్నారు.

● వారంలో మూడు రోజుల్లో (ఆదివారం, మంగళవారం, శుక్రవారం) మార్కెట్ ఉంటుంది. రోజుకు వెయ్యి నుంచి రెండు వేల బస్తాల వరకు క్రయవిక్రయాలు సాగుతాయి.

బయటి మార్కెట్‌లో ఇదీ పరిస్థితి

హైదరాబాద్, హుబ్బళ్లి తదితర పట్టణాల్లో బస్తా (1100 నిమ్మకాయలు) రూ.ఐదు నుంచి రూ.ఏడు వేల దాక ధర పలుకుతోంది. ఇదే బస్తా ఇక్కడ రూ.1500 నుంచి రూ.3 వేలు దాటడం లేదు. ఇందులో వెయ్యికి రూ.10 కమిషన్, కూలి రూ.10 ఇవ్వాల్సి ఉంటోంది. దీంతోపాటు దోసెడు నిమ్మకాయలు పక్కన వేసుకుంటారు. డబ్బులు మాత్రం మండీ వారిచ్చిన సమయాల్లోనే తీసుకోవాలి. దళారులను కట్టడి చేసి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడుయాదవ్ పేర్కొన్నారు.

మండీలో విక్రయానికి వచ్చిన నిమ్మ కాయల బస్తాలు

హిందీ పండిట్ల అంతులేని వ్యథ

గుంతకల్లు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో హిందీ పండిట్ శిక్షణ కళాశాలలను మూసివేయడంతో నిరుద్యోగులు ఉద్యోగాలు పొందే అవకాశాన్ని కోల్పోతున్నారు. గుంతకల్లులోని దక్షిణభారత హిందీ ప్రచార సభకు చెందిన హిందీ పండిట్ శిక్షణ కళాశాలతో పాటు అనంతపురం, తెనాలి, రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్టణం తదితర పట్టణాల్లోని దాదాపు 14 శిక్షణ కళాశాలలను వైకాపా ప్రభుత్వం 2021 సంవత్సరంలో మూసివేసింది. కొన్ని కళాశాల్లో పరీక్షల సమయంలో అవకతవకలు జరుగుతున్నాయనే అనుమానంతో ఆయా కళాశాలలను పూర్తిగా మూసివేసింది. పరీక్షలను పటిష్ఠంగా నిర్వహించి నిరుద్యోగులను ఆదుకోవాల్సింది పోయి ఏకపక్ష నిర్ణయంతో కళాశాలలను ప్రభుత్వం మూసివేయడం అన్యాయమని నిరుద్యోగులు వాపోతున్నారు.

కూటమి ప్రభుత్వంపైనే భారం

హిందీ పాఠ్యాంశంలో డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ చదివిన వారు, హిందీ కోర్సులకు సంబంధించి విశారద పరీక్ష ఉత్తీర్ణులైనవారు హిందీ పండిట్‌లుగా నియామకం పొందాలంటే శిక్షణ కళాశాలలో ఏడాది శిక్షణ పొంది ఉత్తీర్ణులు కావాల్సి ఉంది. ప్రతి కళాశాలలో సంవత్సరంలో 60 మందికి శిక్షణ ఇస్తారు. ఇలాంటి పరిస్థితి లేకపోవడంతో ఉపాధ్యాయ నియామక పరీక్షకు అభ్యర్థులు హాజరయ్యే అవకాశం ఉండటం లేదు. కూటమి ప్రభుత్వం కళాశాలలను ప్రారంభించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులు కోరుతున్నారు. దీనిపై గుంతకల్లులోని కళాశాల నిర్వాహకులను వివరణ కోరగా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన వెంటనే కళాశాలను ప్రారంభిస్తామని చెప్పారు.

మూతపడిన హిందీ పండిట్ శిక్షణ కళాశాల

బుగ్గరామలింగేశ్వరుడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ప్రత్యేక అలంకరణలో బుగ్గరామలింగేశ్వరుడు, రాజరాజేశ్వరి అమ్మవారు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని పెన్నానది ఒడ్డున ఉన్న ప్రాచీన ఆలయం బుగ్గరామలింగేశ్వరుడి ఆలయంలో మంగళవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రామలింగేశ్వరుడు రాజరాజేశ్వరి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, అభిషేకాలు చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణలో రంగురంగుల విద్యుత్తు దీపాలను సుందరంగా అలంకరించారు. తాగునీరు, నీడ వసతి ఏర్పాటు చేశారు. జిల్లా దేవదాయ ఉప కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ వన్నూర్‌స్వామి, ఈవో రామాంజనేయులు, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి నిర్వహణకు సమన్వయంతో పనిచేయాలి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అధికారులు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: బంజారుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దామని కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాఘడ్‌లో జయంతి ఉత్సవాల సందర్భంగా కలెక్టర్ ఆనంద్ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం చక్కగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు సిబ్బంది కంట్రోల్ రూమ్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం సేవాలాల్ మహారాజ్, మాతా జగదంబ దేవి అమ్మవారి ఆలయాల్లో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆర్డీవో శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీనివాసులు, ట్రస్టు ఉపాధ్యక్షుడు కేశవనాయక్, జనరల్ కార్యదర్శి అశ్వర్థ నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఖాద్రీశుని హుండీ ఆదాయం రూ.91.29 లక్షలు

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. 54 రోజులలో హుండీకి రూ.91.29 నగదు ఆదాయం సమకూరిందన్నారు. విదేశీ కరెన్సీలో కెన్యా 400 షిల్లింగ్, సింగపూర్ 2, కెనడా 5 డాలర్లతో పాటు బంగారం 4 గ్రాములు, వెండి 170 గ్రాములు భక్తులు సమర్పించినట్లు వెల్లడించారు. లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయశాఖ తనిఖీ అధికారి ప్రసాద్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామీణ బ్యాంకు మేనేజరు రామప్పారెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కానుకలు లెక్కిస్తున్న భక్తులు

లేపాక్షిలో శివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి

కరపత్రాలు విడుదల చేస్తున్న ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్, తదితరులు

లేపాక్షి, న్యూస్‌టుడే: పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన లేపాక్షిలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఐదు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలను ఆదరించి అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా దేవాదాయశాఖాధికారి నరసింహరాజు, ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్ పేర్కొన్నారు. స్థానిక ఆలయంలో మంగళవారం ఆయన అధికారులతో కలిసి ఉత్సవాలకు సంబంధించి కరపత్రాలు విడుదల చేశారు. ఈనెల 14వతేదీ నుంచి 18 వరకు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 15వతేదీ ఉదయం ఆలయంలో రుద్ర హోమం, కల్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. రాత్రి జాగరణ సందర్భంగా సినీ గాయకులచే సంగీత కచేరీలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 16వతేదీ మధ్యాహ్నం 1గంటకు బ్రహ్మరథోత్సవం ప్రారంభం అవుతుందని భక్తులు 12గంటలకే ఆలయం వద్దకు చేరుకోవాలని ఆయన సూచించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

COMPUTER EDUCATION

Lasyakrish టెక్నాలజీస్, ATP వారి తరఫున, కంప్యూటర్ కోర్స్, మొబైల్ రిపేరీ నందు 3 నెలలు ఉచిత శిక్షణ + వసతి. కేవలం అమ్మాయిలకు మాత్రమే. ✆ 9642273066, 7674937927.

REAL ESTATE

LEASE/ RENT

స్కూలు లీజుకు కావలెను. అనంతపురం నగర పరిసరాలలో మంచి బిల్డింగ్ విశాలమైన గ్రౌండ్ అన్ని వసతులతో కూడిన స్కూల్ లీజుకు ఇవ్వదలుచుకొన్నవారు సంప్రః 9133399861.

LAND REQUIRED

ల్యాండ్ పార్ట్నర్స్ Land Partners కావలెను. మీ భూమిలో అపార్ట్‌మెంట్లు, విల్లాలు, వాణిజ్య ప్రాజెక్టులు నిర్మించుకోవాలనుకునే భూమి యజమానులు సంప్రదించగలరు. అభివృద్ధి చేయించుకొని లాభంపొందండి. ఆసక్తి కలవారు వెంటనే ఫోన్ చేయండి. ✆ 9133399861.

JOBS

Rajahamsa Grand ఇన్ Hotel నందు రూమ్‌బాయ్స్‌గా పనిచేయుటకు కావలెను. ✆ 9948266888.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

14న లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి

ఉమ్మడి జిల్లాల ఎస్పీలు, రెవెన్యూ అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

అనంతపురం (మూడో రోడ్డు), న్యూస్‌టుడే: మార్చి 14న ఉమ్మడి జిల్లాలోని అన్ని కోర్టుల్లో నిర్వహించే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు అన్నారు. ఆయన మంగళవారం అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఎస్పీలు, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. వచ్చే లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులకు పరిష్కారం చూపాలన్నారు. తమ పరిధిలోని కేసులను పరిశీలించి, కక్షిదారులతో మాట్లాడాలన్నారు. ఇరువర్గాలను ఒప్పించి రాజీ మార్గంలో కేసులను పరిష్కరించాలన్నారు. మండల, డివిజన్ స్థాయి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కక్షిదారులకు తగిన సూచనలు తెలియజేయాలన్నారు. లోక్ అదాలత్‌ది అంతిమ తీర్పు అవుతుందన్నారు. అప్పీలుకు వీలులేని తీర్పు అన్నారు. ఇరువర్గాలు విజయం సాధించామన్న సంతృప్తి దక్కుతుందని కక్షిదారులకు తెలపాలన్నారు. న్యాయ శాఖ ఉద్యోగులతో సమన్వయంతో పని చేస్తూ విజయవంతానికి పాటు పడాలన్నారు. ఎక్సైజ్ కేసులలో పరిష్కరించదగిన వాటిని గుర్తించాలన్నారు. రాజీ కాదగిన కేసులను రాజీ చేయించడానికి ఎక్సైజ్ అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి సత్యవాణి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజశేఖర్‌లు పలు కేసులను వివరించారు. ఎస్పీలు జగదీశ్, సతీష్‌కుమార్, డీఆర్వో మలోల పాల్గొన్నారు.

బర్డ్‌ఫ్లూ వ్యాప్తిపై అప్రమత్తత అవసరం: జేడీఏహెచ్

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో కోళ్లకు బర్డ్‌ఫ్లూ సోకింది. ఆయా జిల్లాల సరిహద్దులో ఉన్నాం. బర్డ్‌ఫ్లూ వ్యాపించకుండా జిల్లా అంతటా అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రేమ్‌చంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం సబ్‌డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో జేడీఏహెచ్ మాట్లాడుతూ.. జిల్లాలోని ఆయా మండల, పట్టణాల పరిధిలో ఉన్న కోళ్ల ఫారాలను తప్పనిసరిగా పశువైద్యులు తనిఖీలు చేయాలన్నారు. కోళ్ల యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. కోళ్ల రవాణా ఎక్కడ నుంచి జిల్లాకు దిగుమతి అవుతున్నాయో కూడా పరిశీలించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో బి-ఫార్మసీ పూర్తి చేసిన మహిళలకు పశుఔషధ విక్రయ కేంద్రాలను ఏర్పాటుకు అనుమతి ఇచ్చారన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద గ్రామాల్లో 18 ఏళ్లపైబడిన వారంతా పాల ఉత్పత్తుల ద్వారా పరిశ్రమ ఏర్పాటుకు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. పశువ్యాధి నిర్ధారణ కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ.. జిల్లాలో బర్డ్‌ఫ్లూ లేదన్నారు. అయినా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. బర్డ్‌ఫ్లూ సోకిన కోళ్లు, బాతుల ద్వారా మనుషులకు వ్యాపించే తీవ్రమైన వ్యాధి. ఇది సాధారణంగా జ్వరం, దగ్గు, గొంతునొప్పి, కండరాల నొప్పులు, శ్వాసకోశ సమస్యలు వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. డీడీఏహెచ్ డాక్టర్ రమేశ్‌రెడ్డి, డీఎల్‌డీఏ ఈవో డాక్టర్ వెంకటేశ్, ఏడీఏహెచ్‌లు శ్రీలక్ష్మీ, రాధిక పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేడీఏహెచ్ డాక్టర్ ప్రేమచంద్, డీడీఏహెచ్ రమేశ్‌రెడ్డి, ఈవో వెంకటేశ్

రైతులకు సూచనలిస్తున్న ఏవో వెంకట్‌కుమార్

ఎకరాకు 200 కిలోల జిప్సం వేసుకోండి

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: రబీలో బోర్ల కింద సాగుచేసిన వేరుసెనగ పంట ఊడ దశలో ఉంది. ఎకరాకు 200 కిలోల జిప్సం వేసుకుంటే కాయల మంచి దిగుబడి, నాణ్యతతో పాటు నూనె శాతం పెరుగుతోందని అనంతపురం గ్రామీణం వ్యవసాయాధికారి వెంకట్‌కుమార్ సూచించారు. మంగళవారం అనంతపురం గ్రామీణంలోని మన్నీలా, ఉప్పరపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులతో కలిసి పొలాలను సందర్శించారు. వేరుసెనగ, రాగి పంటలను పరిశీలించారు. పంటలకు పట్టిన తెగుళ్లపై రైతులకు ఏవో వివరించారు. ఏఈవోలు మురళీకృష్ణ, భాగ్యశ్రీ, రైతులు, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి ఆస్తుల సంరక్షణకు కృషి

యాడికి: యాడికి చెన్నకేశవస్వామికి సంబంధించి అన్యాక్రాంతమైన ఆస్తులను స్వాధీనం చేసుకుని ఆలయానికే చెందే విధంగా కృషి చేస్తామని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన దేవాలయంలో గ్రామస్థులతో చర్చించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఆలయానికి దాదాపు 1200 ఎకరాల భూమి ఉందన్నారు. దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖల ద్వారా సమగ్ర వివరాలను సేకరించామన్నారు. పురాతన శివాలయం చుట్టూ అక్రమ కట్టడాలను తొలగిస్తామన్నారు. చెన్నకేశవస్వామికి 599 గ్రాముల బంగారు, 18.600 కిలోల వెండి ఆభరణాలు ఉన్నాయని ప్రధాన అర్చకులు హరిస్వామి జేసీకి వివరించారు.

సిలిండర్లు రీఫిల్ చేస్తున్న ఇంటిపై దాడులు

పాలసముద్రం (గోరంట్ల), న్యూస్‌టుడే: పాలసముద్రంలో నివాస గృహాల నడుమ అనుమతులు లేకుండా భయానక వాతావరణంలో సిలిండర్లు రీఫిల్ చేస్తున్న భజంత్రీ ఆదినారాయణ అనే వ్యక్తి ఇంటిపై అందిన సమాచారం మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా 38 సిలిండర్లు లభించడంతో వాటిని జప్తుచేసి రెవెన్యూశాఖకు అప్పగించారు. ఇందులో సాధారణ, వాణిజ్య సిలిండర్లు ఉన్నాయి. తదుపరి చర్యల నిమిత్తం జిల్లా సంయుక్త కలెక్టర్‌కు నివేదిక పంపుతున్నట్లు అధికారులు వివరించారు. దాడుల్లో ఎస్సై గోపాలుడు, హెడ్‌కానిస్టేబుల్ భాస్కరనాయుడు, కానిస్టేబుళ్లు ఆదినారాయణ, నరేష్‌నాయుడు, సహాయ పౌరసరఫరా శాఖాధికారి రమేష్, మండల సీఎస్‌డీటీ శ్రీధర్, వీఆర్వో రమేష్ పాల్గొన్నారు.

దాయాదుల మధ్య ఘర్షణ.. ఒకరి మృతి

సోమఘట్ట(చిలమత్తూరు), న్యూస్‌టుడే: మండల పరిధిలోని సోమఘట్ట గ్రామంలో మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో ఇద్దరి దాయాదుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృత్యువాత పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. శంకరప్ప, తిరుపాల్(50)లు అన్నదమ్ముల పిల్లలు.. మంగళవారం సాయంత్రం ఇంటి స్థలం విషయంలో వీరిద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. వారి పిల్లలు వీరిని వేర్వేరు రూముల్లో ఉంచి గడియ పెట్టారు. రాత్రి మరోసారి బయటకు వచ్చి ఒకరినొకరు కొట్టుకున్నారు. ఈ ఘటనలో తిరుపాల్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే గ్రామస్థులు ఆయనను బాగేపల్లి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులకు గ్రామస్థులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికి చేరుకుని పలు కోణాల్లో విచారణ చేపడుతున్నారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

వజ్రకరూరు, కుందుర్పి, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం కొనకొండ్లలో గుంతకల్- ఉరవకొండ ప్రధాన రహదారిపై, కుందుర్పి మండలం బండమీదపల్లిలో మంగళవారం మహిళలు తాగునీటి ఇక్కట్లు తీర్చాలని రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. వార్డుల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, అరకొరగా వచ్చి ఆగిపోతున్నాయని వాపోయారు. అధికారులకు సమస్య విన్నవించినా పట్టించుకోవడంలేదని నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనలతో వాహనాలు కొంతసేపు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న కొనకొండ్లలో పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. బండమీదపల్లిలో రెండు రోజుల్లో తాగునీటి సమస్య తీరుస్తామని కుందుర్పి ఎంపీడీఓ లక్ష్మీశంకర్ పేర్కొన్నారు.

కొనకొండ్లలో ఖాళీ బిందెలతో రాస్తారోకో చేస్తున్న మహిళలు

కంకర పరిచారు.. తారు మరిచారు!

విడపనకల్లు మండలం పాల్తూరు నుంచి గాజుల మల్లాపురం వరకు సుమారు నాలుగు కిలో మీటర్లు ఉంటుంది. గుత్తేదారు 10 నెలల కిందట మూడు కిలో మీటర్ల వరకు కంకర వేసి అర్ధాంతరంగా నిలిపివేశాడు. మరో కిలో మీటరు ఉన్న మట్టిదారి గుంతలుగా మారగా.. ఇప్పటికే కంకర వేసిన ప్రాంతంలోనూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులు నిలిచిపోయి నెలలు గడుస్తున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాల్తూరు నుంచి గాజుల మల్లాపురానికి తారు రోడ్డు వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పాల్తూరు నుంచి గాజుల మల్లాపురం వెళ్లే దారి ఇలా..

- న్యూస్‌టుడే, విడపనకల్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(1951 నాటి నిబంధన LXIII రాష్ట్ర ఆర్థిక సంస్థ చట్టమునకు లోబడి)

#28/453-E2, కలెక్టర్ ఆఫీస్ దగ్గర, పెన్నార్ భవనం వెనుక, అనంతపురం- 515001. ఫోన్: 08554 275511

ISO 9001 : 2015 CERTIFIED CORPORATION

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8(6) & 9(1) తో కలిసి చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్థిర చర ఆస్తుల విక్రయానికి

ఇ-వేలం అమ్మకం ప్రకటన

అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొనబడినట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన క్రింది ఋణగ్రస్తులు మరియు హామీదారులనుండి బకాయిలు రాబట్టుకొనుటకు వారికి సంబంధించిన స్థిర/చర ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది" మరియు "ఏది అక్కడ ఉన్నదో అదే" ప్రాతిపదికన తేది. 16.03.2026 విక్రయించబడతాయని ఇందుమూలముగా ముఖ్యంగా ఋణగ్రహీత (లు), హామీదారు (లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా కూడా దిగున తెలుపబడినవి. డిమాండ్ నోటీసు తేది 06.01.2023 స్వాధీనత తేది : 04.09.2023 (రూ. లక్షలలో)

ఋణగ్రహీత/ హామీలు/హామీదారులు	31-01-2026 నాటికి బకాయి మొత్తం	స్థిరాస్తి వివరములు	రిజర్వు ధర (లక్షల రూ॥లో)	ధరావత్తు ధర (లక్షల రూ॥లో)	బిడ్ పెంపుదల మొత్తం
మెసర్స్ లక్ష్మి ఇండస్ట్రీస్, సర్వే నెం.115-1. శ్రీనివాసపురము, నందలపాడు గ్రామము, తాడిపత్రి మున్సిపాలిటీ మరియు మండలము, అనంతపురము జిల్లా. ప్రొ॥ శ్రీమతి డి. లక్ష్మిదేవి హామీదారులు : 1. శ్రీ డి. రాజేశ్వర రెడ్డి 2. శ్రీ డి. సుధీర్ రెడ్డి	రూ.39.46 లక్షలు మరియు 01.02. 2026 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు కలుప బడుతాయి.	ఐటమ్ నెం.1 : యూనిట్ కలిగిన భూమి మరియు భవనము, అనంతపురము జిల్లా, తాడిపత్రి మున్సిపాలిటి మరియు మండలము, నందలపాడు గ్రామము, సర్వే నెం. 115/1 నందు కలిగిన భూమి విస్తీరము 435.60 చ॥గు॥లు, దీనికి హద్దులు తూర్పు: లక్ష్మిదేవికి చెందిన ఆస్థి మరియు రోడ్డు, పడమర: డి.నారాయణమ్మకు చెందిన ఖాళీ స్థలం. ఉత్తరము: డి. నారాయణమ్మకు చెందిన ఖాళీ స్థలము, దక్షిణము: రోడ్డు (ప్రస్తుతము నివాస భవనము)	భూమి & భవనము మరియు ప్లాంటు & మెషినరీ ఐటమ్ నెం. 1 & 2 44.90	భూమి & భవనము మరియు ప్లాంటు & మెషినరీ ఐటమ్ నెం. 1 & 2 5.61	భూమి & భవనము మరియు ప్లాంటు & మెషినరీ ఐటమ్ నెం. 1 & 2 0.50
		ఐటమ్ నెం. 2 : ప్లాంటు మరియు మెషినరి: 90 mm. ఎక్స్‌ట్రుడర్ మిక్సర్, 65 mm. ఎక్స్‌ట్రుడర్ ట్విస్టింక్ మెషిన్, టెన్సిల్ టెస్టింగ్ మెషిన్, రాడ్ బ్రేకింగ్ మెషిన్	ప్లాంటు & మెషినరి ఐటమ్ నెం. 2. 6.27	ప్లాంటు & మెషినరి ఐటమ్ నెం.2. 0.78	ప్లాంటు & మెషినరీ ఐటమ్ నెం.2. 0.10
		ఐటమ్ నెం.3. అనంతపురము జిల్లా, తాడిపత్రి మున్సిపాలిటి మరియు మండలము, నందలపాడు గ్రామం సర్వే నెం.115/1 నందు 787.95 చ॥గు॥లు కల నివాస స్థలము. దీనికి హద్దులు: తూర్పు: పబ్లిక్ రోడ్డు, పడమర: ప్రకాష్ రెడ్డికి చెందిన ఖాళీ స్థలము, ఉత్తరము: చెన్నా రెడ్డికి చెందిన ఖాళీ స్థలము, దక్షిణము: 12 అడుగుల రోడ్డు	ఇంటి స్థలం ఐటమ్ నెం. 3. 104.19	ఇంటి స్థలం ఐటమ్ నెం.3 13.02	ఇంటి స్థలం ఐటమ్ నెం.3. 0.50

ఈ-వేలం యొక్క తేది మరియు సమయం : http://bankauctions.in ద్వారా తేది 16-03-2026న ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 12.30 గం॥ల వరకు అమితంగా 5 ని॥ల ఆటో ఎక్స్‌టెన్షన్‌తో

టెండరు నందు పాల్గొనదలచిన బిడ్డర్లు ఇ-ఆక్షన్ కొరకు సవివరమైన నియమనిబంధనల కొరకు మరియు టెండరు దాఖలు కొరకు వెబ్‌సైట్ : https://esfc.ap.gov.in & https://bankauctions.in చూడవచ్చును. మరియు వెబ్‌సైట్ నందు కల అన్ని నియమ నిబంధనలకు టెండరుదారులు కట్టుబడిఉండవలెను. ధరావత్తును అకౌంట్ నెం. 147711100000098, (IFSC Code UBIN0814776). యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అశోక్ నగర్, అనంతపురము శాఖకు నెఫ్ట్ లేదా ఆర్.టి.జి.ఎస్ ద్వారా చెల్లించవలెను. ధరావత్తుతో కూడిన టెండరును సమర్పించడానికి ఆఖరు తేది: 12.03.2026 సా॥ 5.00 గం॥లోపు ఈ వేలం టెండర్ ఫారం, డిక్లరేషన్, జనరల్ నియమనిబంధనలు ఆన్లైన్ వేలం అమ్మకం కలిగిన ఈ వేలం బిడ్ కొరకు : https://esfc.ap.gov.in/ & https://bankauctions.in. ద్వారా లభించును.

వివరములకు/ సందేహాల నివృత్తికి ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి మొబైల్ నెం. 7799881693 కు సంప్రదించగలరు.

తేది : 11-02-2026 అధీకృత అధికారి

స్థలం : అనంతపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ, అనంతపురం

పోలీసుల అదుపులో కబ్జాదారులు?

అనంత నేరవార్తలు, కమలానగర్, న్యూస్‌టుడే: నగరంలోని శారదానగర్‌లో విశ్రాంత అధ్యాపకులకు చెందిన ఇంటిని నకిలీ డాక్యుమెంట్లతో కాజేయడానికి ప్రయత్నించిన కేసులో మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇంటి యజమానులు కనకదుర్గ, శ్రీలక్ష్మిలు శారదానగర్‌లో తాము నివసిస్తున్న ఇంటిని హిందూపురానికి చెందిన శకుంతలకు జీపీ చేయించినట్లు, అలాగే శకుంతల, శేఖర్ పేరుపై జీపీ చేయించినట్లు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఇంటిని కొట్టేయడానికి ప్రయత్నించారు. దీనిపై ఇప్పటికే వన్‌టౌన్‌లో కేసు నమోదైంది. విచారణలో భాగంగా నగరానికి చెందిన అమర్‌నాథ్, హిందూపురానికి చెందిన శకుంతల, శేఖర్, సుబ్రహ్మణ్యంలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

'ఆచూకీ తెలపండి'

పోలీసులు తమ కుటుంబ సభ్యులను తీసుకెళ్లారని, వారి ఆచూకీ తెలపాలని ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకుడు సాయి, నగరంలోని విద్యుత్తు నగర్‌కు చెందిన మహిళ రామలక్ష్మి కోరారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ ఐదు రోజుల క్రితం అర్ధరాత్రి కొంతమంది పోలీసులమంటూ తన తల్లి శకుంతలను, అమర్నాథ్‌ను తీసుకెళ్లారని వాపోయారు. తమవాళ్లు ఎక్కడ ఉన్నారో చెప్పాలని వేడుకున్నారు.

హత్యకేసులో ముగ్గురి అరెస్టు

పెనుకొండ, న్యూస్‌టుడే: రొద్దం మండలంలోని పెద్దకోడిపల్లిలో ఈనెల 3వ తేదీన జరిగిన లింగమయ్య హత్య కేసులో సోమవారం ముగ్గురి నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ కె.రాఘవన్ వెల్లడించారు. మంగళవారం స్థానిక సర్కిల్ పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దకోడిపల్లికి చెందిన బి.మనోజ్, బి.నవీన్, జి.ప్రభాస్, లింగమయ్యలు స్నేహితులు. లింగమయ్య స్నేహితుల కుటుంబంలోని ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని కక్ష పెంచుకున్నారు. ఈక్రమంలో మనోజ్ ఈనెల 3వ తేదీన లింగమయ్యను రెండు కోడి కత్తులతో గొంతులో పొడిచి హత్యచేసిన విషయం తెలిసిందే. నవీన్, ప్రభాస్‌లు మనోజ్‌కు సహకరించి పరారీలో ఉన్నారు. సోమవారం రొద్దం మండలంలోని పెద్దమంతూరు శివారులో సీఐ కె.రాఘవన్, రొద్దం ఎస్సై కె.వీరాంజినేయులు సిబ్బందితో కలిసి నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రెండు కోడికత్తులు, మూడు చరవాణులు, ఓ ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు సీఐ వివరించారు. పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లు, రొద్దం ఎస్సై కె.వీరాంజినేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ కె.రాఘవన్

ఆకతాయిల పనులతో అరటిపంట దగ్ధం

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : తిమ్మాపురం సమీపంలో ఉన్న కొండకు కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి నిప్పు పెట్టడంతో గడ్డితోపాటు పచ్చని చెట్లు కాలిపోయాయి. దీంతోపాటు కొండ దిగువ భాగంలో భూమిని కౌలుకు తీసుకొని అరటి పంట సాగు చేస్తూ గ్రామానికి చెందిన భోగి ప్రభాకరరెడ్డికి తీవ్ర నష్టం జరిగింది. మంగళవారం ఉదయం వెళ్లి పంటను పరిశీలించిన రైతు ప్రమాదంలో కాలిపోయిన చెట్లను చూసి లబోదిబోమంటూ బోరున విలపించారు. దాదాపు 3.49ఎకరాల్లో పంటకునష్టం జరిగింది.

చేపల వేటకు వెళ్లి యువకుడి దుర్మరణం

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని మరువపల్లి గ్రామానికి చెందిన హరీష్(21) చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నాలుగు నెలలుగా మరువపల్లిలో నివాసం ఉంటున్న రత్నమ్మ మంగళవారం కుమారుడితో కలిసి వంట చెరకు కోసం చెరువు వద్దకు వెళ్లింది. రత్నమ్మ ఇంటికెళ్లగా చేపలు పట్టేందుకు వెళ్లిన కుమారుడు హరీష్ ఎంతకీ రాకపోవడంతో చెరువు వద్దకు వెళ్లింది. అక్కడ కుమారుడి చెప్పులు, చరవాణి బయట ఉండడం గమనించి కేకలు వేసింది. చుట్టుపక్కల వారు వచ్చి నీటిలో గాలించి హరీష్ మృతదేహాన్ని వెలికి తీశారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ వివరించారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

మడకశిర గ్రామీణం: మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన గణేశ్(37) మంగళవారం గ్రామ సమీపంలోని చింతచెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా.. గణేశ్‌కు ఏడేళ్ల క్రితం కర్ణాటకలో నేరేడుగుంటలో వివాహమైంది. రెండేళ్ల క్రితం భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో ఇద్దరు పిల్లలను తీసుకుని ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి పలుమార్లు బతిమిలాడినా కాపురానికి రాకపోవడంతో మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అతడి తండ్రి రామకృష్ణప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్ తెలిపారు.

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ



పది రోజులుగా పగలే వెలుగులు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు కాలనీల్లో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. డ్రైవర్ల కాలనీలో పది రోజులుగా నిత్యం వీధి దీపాలు వెలుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రాత్రిపూట వెలగకపోవడంతో చీకట్లు అలుముకుంటున్నాయి. సంబంధిత అధికారులు వీధి దీపాల నిర్వహణ సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై పీటర్ జగన్నాథ్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ దీపాల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. - న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

ఆలయ భూములు ఆక్రమిస్తే చర్యలు: ఈవో

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరు మండలం ముద్దలాపురంలోని పోతులరాజు స్వామి ఆలయానికి చెందిన భూమి ప్రస్తుతం బంజరుగా ఉందని, దానిని కొందరు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారన్న సమాచారం ఉందని ఆలయాల ఈవో రమేశ్‌బాబు పేర్కొన్నారు. స్థానికులతో కలిసి ఆయన మంగళవారం భూములు పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. ఆలయానికి 27.89 ఎకరాల భూమి సాగుకు అనుకూలంగా ఉందన్నారు. దీనిని కౌలుకు ఇవ్వడానికి త్వరలోనే బహిరంగ వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆక్రమార్కులు భూమిలోకి ప్రవేశిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కౌలు ద్వారా వచ్చే ఆదాయంతో ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం (గ్రామీణం): 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: గౌనూరులో బోరు వేసి ఏడాదైనా విద్యుత్తు మోటారు అమర్చలేదు. తాగునీటి సమస్య పరిష్కరించాలి. -గ్రామస్థులు

సమాధానం: అధికారులకు తెలియజేసి సమస్యను తీసుకెళ్లి మోటారు అమర్చేలా చర్యలు తీసుకుంటాం. -శీనానాయక్, ఏఈఈ

సమస్య: కురువపల్లి శిద్దరాంపురం వరకు రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. వెంటనే మరమ్మతులు చేయాలి. -రామాంజనేయులు, కురువపల్లి

సమాధానం: గుంతలు పడిన దారిని పరిశీలించి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపుతాం. -సుధాకర్ నాయక్, డీఈఈ

- న్యూస్‌టుడే, బొమ్మనహాళ్

కాలనీలు.. చిట్టడవులు!

ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారుల నిరాసక్తత

హావళిగిలోని జగనన్న కాలనీ దుస్థితి

ఉరవకొండ, విడపనకల్లు, న్యూస్‌టుడే: ఉరవకొండలో గత ప్రభుత్వం 2020లో 'జగనన్న కాలనీ' పేరుతో మూడు చోట్ల ఏర్పాటు చేసినా అవి నివాసాలకు అనుకూలంగా లేవు. వైకాపాకు చెందిన నాయకుల జేబులు నింపేందుకే వీటిని ఏర్పాటు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇళ్ల నిర్మాణాలకు అనువైనవి కావని తెలిసినా.. వైకాపా నాయకుల జేబులను నింపడమే లక్ష్యంగా అధిక ధరలకు రెవెన్యూ అధికారులు భూములు కొన్నారు. ఈ కాలనీల్లో లబ్ధిదారులు ఇళ్లను నిర్మించుకోవడానికి ముందుకు రాకపోవడంతో చిట్టడవులను తలపిస్తున్నాయి.

మూడుచోట్ల అదే దుస్థితి

ఉరవకొండలోని హోతూరు రహదారిలో ఒకచోట 280 ప్లాట్లు, మరోచోట 130 ప్లాట్లు, విడపనకల్లు మండలం హావళిగిలో 205 ప్లాట్లను వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల కిందట పంపిణీ చేసినా పలు కారణాలతో అక్కడ ఎవరూ ఇళ్లు నిర్మించుకోలేదు. సమీపంలో శ్మశానం ఉండడంతో లబ్ధిదారుల్లో నిరాసక్తత నెలకొంది. ఈ విషయం అధికారులకు తెలిసినా.. ఇవేమీ పట్టించుకోకుండా కాలనీలు ఏర్పాటు చేయడంతో ఈ దుస్థితి నెలకొంది. ఉరవకొండ పట్టణం జాతీయ రహదారి వైపు విస్తరిస్తుండగా జనావాసాలకు దూరంగా ప్లాట్లు కేటాయించడం ఏంటని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వానికి విన్నవిస్తాం...

ఉరవకొండలో ఏర్పాటు చేసిన 'జగనన్న కాలనీ' పరిసరాల్లో శ్మశానాలు ఉన్నాయనే కారణంతో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవడం లేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకునేలా చూస్తాం. - శైలజ, గృహ నిర్మాణ పీడీ

జాగ్రత్తలతోనే ఆరోగ్యానికి రక్ష

కళ్యాణదుర్గం (గ్రామీణం): వాహనాలు నడిపే సమయంలో ప్రతిఒక్కరు జాగ్రత్తలు పాటిస్తేనే ప్రాణాలకు రక్షణగా ఉంటుందని గ్రామీణ సీఐ గణేష్ పేర్కొన్నారు. మంగళవారం బోరంపల్లిలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ద్విచక్రవాహనదారులు శిరస్త్రాణం, కారు, ఇతర వాహనదారు సీటుబెల్టు ధరించాలన్నారు. పోక్సో, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. హెడ్‌కానిస్టేబుల్ వన్నూరుస్వామి, కానిస్టేబుళ్లు ప్రభాకర్, ముత్యాలేశ్వర, రామలింగ, పవన్, హనుమప్ప పాల్గొన్నారు.

డి.హీరేహాళ్: రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఓబుళాపురం గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరిస్తున్నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

గ్రామసభలో మాట్లాడుతున్న సీఐ గణేష్

12న సైబర్ నేరాలపై అవగాహన

కళ్యాణదుర్గం: సైబర్ నేరాలపై ఈనెల 12న కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శైలజారాణి పేర్కొన్నారు. సైబర్ సెక్యూరిటీ, సోషల్ మీడియా బాధ్యతాయుత వినియోగంపై రూపొందించిన కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు సూర్యనాగిరెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న ఎస్టీయూ సంఘం నాయకులు

న్యాయమైన హామీల అమలుకు డిమాండ్

కుందుర్పి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 13న కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ కుందుర్పిలో ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల న్యాయమైన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువకుడి మృతికి కారణమైన వాహనం గుర్తింపు

కళ్యాణదుర్గం (గ్రామీణం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మండలంలోని దానపల్లి వద్ద నాలుగు రోజుల కిందట జరిగిన రోడ్డు ప్రమాదంలో గణేష్ అనే యువకుడు మృతికి కారణమైన బొలెరో వాహనాన్ని గుర్తించినట్లు గ్రామీణ పోలీసులు తెలిపారు. ప్రమాద ఘటన అనంతరం వాహనం ఆపకుండా వెళ్లిపోయింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. నిఘానేత్రాల ద్వారా కర్ణాటకలోని దావణగెర సమీపంలోని పెద్దపల్లిలో బొలెరో వాహనాన్ని గుర్తించారు. ఈ వాహనం కళ్యాణదుర్గం మండలం దురదకుంట గ్రామానికి చెందినదిగా విచారణలో లేలిందన్నారు.

'ఫోన్‌కాల్స్‌ను నమ్మొద్దు'

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: 'తాను కమిషనర్‌ను మాట్లాడుతున్నాను.. ఇంటి పన్ను వెంటనే ఫోన్‌పే చేయండి' అంటూ పట్టణంలో పలువురికి ఫేక్ ఫోన్‌కాల్స్ వచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిని నమ్మవద్దని మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణభార్గవ మంగళవారం తెలిపారు. పన్నులు మున్సిపల్ కార్యాలయంలోని కౌంటరు లేదా ఆన్‌లైన్‌లో మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాంటి ఫోన్‌కాల్స్ వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

పాఠశాలలో సమస్యలపై ఆరా

కుందుర్పి, న్యూస్‌టుడే: తెనగల్లులో ఇటీవల ఎమ్మెల్యే అమిలినేని అభివృద్ధి పనులు ప్రారంభించడానికి వచ్చినప్పుడు ఉన్నత పాఠశాలలో నీటి, మరుగుదొడ్ల ఇబ్బందులను తల్లిదండ్రులు ప్రస్తావించారు. ఆయన వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఎంఈవో లక్ష్మీశంకర్ పాఠశాలను సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు. సమీప కాలనీలో తాగునీటి ఇక్కట్లు గుర్తించారు. కార్యక్రమంలో గ్రామ తెదేపా అధ్యక్షుడు గోపాల్, మాజీ సర్పంచి చన్నరాయప్ప, గవిసిద్ధ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బడిలో సాగు.. పిల్లల ఆరోగ్యం బాగు

పాఠశాల ఆవరణలో పెంచుతున్న గోంగూర

శెట్టూరు, న్యూస్‌టుడే: శెట్టూరు మండలం అయ్యగార్లపల్లి ప్రాథమిక పాఠశాలలో పిల్లల ఆరోగ్యం కోసం ఆవరణలో 'బడితోట' పేరుతో పది రకాల ఆకుకూరలు పెంచుతున్నారు. ఇక్కడ 1 నుంచి 5వ తరగతి వరకు సుమారు 114 మంది పిల్లలు ఉన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, దృఢత్వం కోసం పోషకాలు, పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడే ఆకుకూరలు, కూరగాయలైన వంగ, బెండ, మునగ, మిరప, టమాట, కొత్తిమీర, మెంతికూర, చుక్కకూర, గోంగూర తదితర పలు రకాలు పెంచడం విశేషం. వంట ఏజెన్సీ సిబ్బంది పాఠశాలలో మధ్యాహ్నం భోజన మెనూ పాటిస్తూనే ఆకుకూరలు అదనంగా వండి పెడుతుండటం గమనార్హం. ఉపాధ్యాయులతోపాటు, పిల్లలు ఈ తోటలో కలుపు తీయడంతోపాటు నీళ్లు పెట్టి సంరక్షిస్తారు. పిల్లల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు చూపుతున్న శ్రద్ధను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

ఆకుకూరలతో కంటిచూపు

పిల్లలకు కంటి చూపుతోపాటు ఆరోగ్యం, చదువుపై శ్రద్ధ, చురుకుదనం కలిగేలా ఆకుకూరలు చేస్తాయని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. విరామ సమయంలో

చిన్నారుల ఎదుగుదలకు బడితోట

ప్రతిరోజూ ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆకుకూరలతో కూడిన భోజనం చేయాలి. అందుకనే పిల్లలకు మధ్యాహ్నం ఆకు కూరలు అదనంగా అందిస్తున్నాం. ఉపాధ్యాయులతో చర్చించి పాఠశాల ఆవరణలోనే కూరగాయలు, ఆకుకూరలు పెంచాలని నిర్ణయించాం. - చిట్టిబాబు, హెచ్ఎం

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు పదోన్నతి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్(పారిశుద్ధ్య అధికారి)గా విధులు నిర్వర్తిస్తున్న అలీఖాన్‌కు కమిషనర్‌గా పదోన్నతి లభించింది. ప్రభుత్వం ఆయనను కడప జిల్లా కమలాపురం మున్సిపాలిటీ కమిషనర్‌గా నియమించగా.. మంగళవారం రిలీవ్ అయ్యారు. ఈ స్థానంలో మున్సిపాల్టీలో పనిచేస్తున్న తిప్పేస్వామికి పారిశుద్ధ్య అధికారిగా బాధ్యతలు అప్పగించారు.

కార్మికులకు కొత్త చట్టం

కళ్యాణదుర్గం (గ్రామీణం): కార్మికుల హక్కులు, వెట్టి చాకిరీ నిర్మూలనకు కొత్త చట్టం వచ్చిందని తహసీల్దార్ భాస్కర్, కార్మికశాఖ అధికారి సత్యనారాయణ, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు జయమ్మ, భానురాజు పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో కొత్తచట్టానికి సంబంధించిన గోడ పత్రాలు విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడారు.

అనాథలకు అన్నదానం

ఉరవకొండ: విడపనకల్లు మండలం గడేకల్లుకు చెందిన తెదేపా నాయకుడు యోక్ర హరి తన కొడుకు పునీత్‌చౌదరి జన్మదినం సందర్భంగా ఉరవకొండలోని అనాథ ఆశ్రమం, విరల్ దక్షిణ అనాథ వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చినందుకు ఆయన తెలిపారు. ఆ చిన్నారుల మధ్యనే ఈ వేడుకలు జరుపుకుని వారిలోనూ ఆనందాన్ని నింపే ప్రయత్నం చేశారు.

మానసిక వ్యాధులపై అవగాహన

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో మానసిక వ్యాధులతో బాధపడే వారికి ప్రతి మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో చికిత్సలు అందించనున్నట్లు మానసిక వైద్య నిపుణులు విశ్వనాథ్‌రెడ్డి, స్థానిక వైద్యాధికారి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చిన సందర్భంగా వారు మాట్లాడారు. ప్రత్యేక వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో ఈశ్వరయ్య, ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన్, రమణ, జానకి తదితరులు పాల్గొన్నారు.

సూచనలు చేస్తున్న వైద్య నిపుణుడు విశ్వనాథ్‌రెడ్డి

కాలువలు నిర్మించరూ!

కూడేరు మండలం ఉదిరిపికొండ పాఠశాల పరిసరాల్లో ప్రధాన దారిపై మురుగు పారుతోంది. విద్యార్థులు పాఠశాలకు రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు వెళ్లాల్సి వస్తోంది. దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని చూస్తున్న పంచాయతీ అధికారులు సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం లేదు. అధికారులు స్పందించి కాలువలు నిర్మించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కూడేరు (ఉరవకొండ)

రెండున్నరేళ్లుగా మరమ్మతులు కరవు

ఉరవకొండలోని పాతపేట ప్రధాన వీధిలోని సిమెంటు దారిని జలజీవన్ మిషన్ తాగునీటి పైపులైన్ వేసే నిమితం రెండున్నరేళ్ల కిందట అధికారులు తవ్వి... నేటికి మరమ్మతులు చేయించ లేదు. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ప్రజలు వాపోతున్నారు. వర్షం పడితే సిమెంటు దారి మధ్యలో నీరు నిలిచి బురదగా మారుతోంది. దీనిని పంచాయతీ అధికారులు గుర్తిస్తున్నా.. తగిన మరమ్మతులు చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇది ఇలాగే ఉంటే దారి మరింత దెబ్బతినే ప్రమాదం ఉంది. - న్యూస్‌టుడే, ఉరవకొండ

నిర్లక్ష్యపు డ్రైవింగ్.. ప్రమాదాలకు హేతువు

అనంతపురం- కళ్యాణదుర్గం రోడ్డులో బోరంపల్లి వద్ద ఇటీవల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అధికారులు ఈ ప్రాంతాన్ని 'బ్లాక్ స్పాట్'గా గుర్తించి 'ప్రమాదం జరిగే చోటు' నెమ్మదిగా వెళ్లాలని సూచికలు సైతం ఏర్పాటు చేశారు. అయినా ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యం వీడటం లేదు. బోరంపల్లి నుంచి చరవాణిలో మాట్లాడుతూ ఓ ద్విచక్రవాహనదారు ఆకస్మాత్తుగా కళ్యాణదుర్గం రోడ్డుపైకి రావడంతో.. అటుగా వస్తున్న ఇతర హనదారులు అప్రమత్తం అయ్యారు. లేకుంటే పెద్ద ప్రమాదం జరిగేది. ఈ దృశ్యం 'ఈనాడు' కెమెరాకు చిక్కింది. - ఈనాడు, అనంతపురం

వారం రోజులుగా తాగునీటి లీకేజీ

శెట్టూరు మండలం బసంపల్లికి వెళ్లే రోడ్డులోని రైతు మధుసూదన్ తోటలో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం పైప్‌లైన్ పగలడంతో వారంరోజులుగా లీకవుతోంది. దీంతో స్వచ్ఛమైన తాగునీరు వృథా అవుతుంది. నీటి సరఫరా ఆగినప్పుడు కలుషితాలు తిరిగి పైపుల్లోకి చేరుతుండటంతో నీళ్లు అపరిశుభ్రంగా మారుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఈ నీటిని తాగితే అనారోగ్యానికి గురవ్వాల్సి వస్తోందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి లీకేజీలు అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈవోఆర్డీ రఘురామ్‌రావు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ సంబంధిత ఇంజినీరుతో మాట్లాడి లీకేజీలు సరిచేయిస్తామని పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, శెట్టూరు

నిలిచిన మురుగు.. పెరిగిన దోమలు

రాయదుర్గం పట్టణంలోని చెన్నవీరస్వామి దేవాలయం సమీప కాలువల్లో మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. దీనికి తోడు దోమల ఉద్ధృతి విపరీతంగా పెరిగిందని స్థానికులు వాపోతున్నారు. ఈ మురుగు నుంచే కుళాయి పైపులు ఉండటంతో ఆ నీరు సైతం వాసన వస్తోందన్నారు. సంబంధిత అధికారులు మురుగు తొలగేలా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులను పంపి మురుగు తొలగించి దోమల నివారణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. - న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రాంగణ నియామకాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపల్ నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాలలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. చివరి సంవత్సరానికి చెందిన 13 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు చెప్పారు. సివిల్, మెకానికల్ విభాగంలో 66 సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

చెత్తసేకరణ తప్పనిసరి

కంబదూరు, న్యూస్‌టుడే: నిత్యం ఇంటింటికి వెళ్లి చెత్తసేకరణ తప్పనిసరని డీఎల్‌డీవో నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం కంబదూరులోని పలు వీధుల్లో పారిశుద్ధ్య కార్మికులు అపరిశుభ్రతను తొలగించిన సందర్భంగా మాట్లాడారు. వెలుగు కార్యాలయంలో నిర్వహించిన అక్షర సమావేశంలోనూ పాల్గొన్నారు. ఎంపీడీవో సూర్యనారాయణ ఉన్నారు.

'దాటవేసే ధోరణి సరికాదు'

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: బస్సుల కండీషన్లు, సమస్యలు పరిష్కరించడంలో డీఎం దాటవేత ధోరణి సరికాదని ఎంప్లాయీస్ యూనియన్ డిపో అధ్యక్షుడు వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సమస్యలపై ట్రాఫిక్ సూపర్‌వైజర్ షంషీర్‌కు వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా వారు మాట్లాడారు.

రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు

రాయదుర్గం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ఉద్యానవన పంటల సాగు చేసిన ప్రాంతాల్లో 71 ఆయకట్టు రోడ్ల అభివృద్ధికి రూ.166.43 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు పంచాయతీరాజ్ డీఈ సుధాకర్‌నాయక్ తెలిపారు.

క్రైమ్.. కార్నర్

కారును ఢీకొట్టిన ఐచర్

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని మూడు రోడ్ల కూడలి వద్ద జాతీయ రహదారిలో మంగళవారం ఐచర్ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బతినగా.. ఎవరికి ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే పోలీసులు చేరుకుని రాకపోకలకు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకున్నారు.

ఆత్మహత్యాయత్నంపై కేసు

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన రాజశేఖర్ ఈనెల 8న కోర్టు ప్రాంగణంలోని ఓ భవనం ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మంగళవారం కోర్టు సిబ్బంది మేరీకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జనార్దన్ నాయుడు తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరు మండలం జల్లిపల్లిలో ఈనెల 7న కురుబ సరస్వతి(35) జాతీయ రహదారి దాటుతుండగా ప్రైవేటు బస్సు ఢీకొంది. తీవ్రంగా గాయపడి ఆమె అనంతపురంలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు సీఐ రాజు పేర్కొన్నారు.

ఆరు పొట్టేళ్లు సజీవ దహనం

గుమ్మఘట్ట న్యూస్‌టుడే: శిరిగేదొడ్డికి చెందిన వడ్డే హనుమప్ప ఇంటి పక్కనే షెడ్డు వేసుకుని జీవాలు పెంచుకుంటున్నాడు. అతడి ఆరు పొట్టేళ్లు మంగళవారం ప్రమాదవశాత్తు మంటల్లో సజీవ దహనం అయ్యాయి. ఇరుగు పొరుగు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా.. ప్రయోజనం లేకపోయింది. దీనివల్ల సుమారు రూ.2 లక్షల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: ఉద్దేహాళ్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ నుంచి మంగళవారం రాత్రి కొలగానహళ్లికి చెందిన ఉమేష్, శింగానహళ్లికి చెందిన సురేష్‌లు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. లారీ ఢీకొనడంతో వీరిద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బొమ్మనహాళ్ ఎస్సై నబిరసూల్ క్షతగాత్రులను బళ్లారికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆభరణాల దుకాణంలో చోరీ

రాయదుర్గం పట్టణం: బళ్లారి రోడ్డులోని హారున్‌బాషకు చెందిన ఆభరణాల దుకాణం షెట్టర్‌ను సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి చోరీకి పాల్పడ్డారు. రెండున్నర కిలోల వెండి ఆభరణాలు చోరీ అయినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐదుగురు మొహాలకు ముసుగులు ధరించి చోరీకి వచ్చినట్లు సీసీ ఫుటేజీల్లో దృశ్యాలను పోలీసులు గుర్తించారు.

శివరామిరెడ్డి కాలనీలో ద్విచక్రవాహనం...

ఉరవకొండ: ఉరవకొండలో శివరామిరెడ్డి కాలనీలో షేక్ సమీర్‌కు చెందిన ద్విచక్ర వాహనం ఈనెల 8న చోరీకి గురైంది. ఈ వాహనాన్ని దొంగ తీసుకెళ్లే దృశ్యాలు సీసీ టీవీలో నమోదయ్యాయి. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

కొనసాగిన బ్రహ్మోత్సవాలు

కంబదూరు, న్యూస్‌టుడే: స్థానిక కమల మల్లేశ్వరస్వామి ఆలయంలో మూడోరోజు మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం మహాగణపతి, శివలింగానికి రుద్రాభిషేకం, అలంకరణ, కుంకుమార్చన, పంచామృత అభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భజనలో మారుతి విద్యామందిర్ విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం, కరెస్పాండెంట్ సురేంద్ర పాల్గొన్నారు.

అలంకరణలో శివలింగం

త్రిసభ్య కమిటీ నియామకం

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి త్రిసభ్య కమిటీని నియమించినట్లు సీఈఓ సురేష్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఛైర్మన్‌గా వజ్రకరూరుకు చెందిన దాదాఖలంధర్, డైరెక్టర్లుగా కొనకొండ్లకు చెందిన మోహన్‌రావు, పందికుంటకు చెందిన ఆదిలక్ష్మిలను నియమించారు.

భూసార పరీక్షల శిక్షణతో ఉపాధికి బాటలు

కళ్యాణదుర్గం: భూసార పరీక్షలపై రెండు రోజులపాటు ఇచ్చిన శిక్షణ ఉపాధికి ఉపయుక్తంగా ఉంటుందని ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శైలజారాణి పేర్కొన్నారు. మంగళవారం ఆ విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ శశికిరణ్, అధ్యాపకులు శ్రీనివాసనాయుడు, నీరజ, రామచంద్ర, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ శ్రీధర్ పాల్గొన్నారు.

విచ్చలవిడిగా కర్ణాటక మద్యం

విడపనకల్లు మండల కేంద్రంతోపాటు పలు ప్రాంతాల్లో కర్ణాటక మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. పక్క రాష్ట్రంలో తక్కువ ధరకు లభించే టెట్రా మద్యం పాకెట్లను సరిహద్దు గ్రామాల నుంచి విడపనకల్లుకు తరలించి విక్రయిస్తున్నారు. విడపనకల్లు, డొనేకల్లు శివారులో జాతీయ రహదారిపై ఉన్న ఆబ్కారీ శాఖకు చెందిన తనిఖీ కేంద్రాల్లో తనిఖీలు అంతంతమాత్రమే. దీంతో కర్ణాటక మద్యం సులుగా శివారు గ్రామాలకు చేరుతోంది. ఏపీలో మద్యం ధరలు ఎక్కువగా ఉండటం.. కర్ణాటక మద్యంకు తక్కువగా ఉండటంతో దీనికి డిమాండ్ పెరిగింది. ఉరవకొండ ఆబ్కారీ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ కర్ణాటక మద్యం రాకుండా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. - న్యూస్‌టుడే, విడపనకల్లు

విడపనకల్లులో పడేసిన మద్యం ఖాళీ డబ్బాలు

'అమెరికాతో ఒప్పందం తగదు'

విడపనకల్లు: సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతుసంఘం, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ ఆధ్వర్యంలో 12న దేశవ్యాప్తంగా చేపట్టే సమ్మె పోస్టర్లు విడుదల చేశారు. కేంద్రం అమెరికాతో చేసుకున్న ఒప్పందంతో వ్యవసాయానికి నష్టం ఎదురు కానుందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి వాపోయారు.

గోడ పత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సాయం

ఉరవకొండ, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలానికి చెందిన సురేశ్‌కుమార్ కూతురు కండరాల బలహీనతతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పట్టణంలోని డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మంగళవారం రూ.7 వేల ఆర్థిక సాయాన్ని యూపీఐ ద్వారా ఆ కుటుంబానికి పంపించారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఐదోతరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ జ్ఞానప్రసూన మంగళవారం పేర్కొన్నారు. ప్రస్తుతం నాలుగు, పదో తరగతి చదువుతున్న వారు దరఖాస్తు చేయడానికి అర్హులన్నారు. దీనిని తల్లిదండ్రులు గుర్తించి ఈనెల 19లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సస్యరక్షణతోనే దిగుబడులు సాధ్యం

కుందుర్పి, న్యూస్‌టుడే: రైతులు సరైన యాజమాన్య, సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితేనే అధిక మొత్తంలో దిగుబడులు సాధించవచ్చని కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ బాలాజీ, డాక్టర్ మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం కరిగానిపల్లి, అపిలేపల్లి గ్రామాల్లో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో కలిసి వేరుసెనగ, మొక్కజొన్న, రాగి తదితర పంటలు పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏవో విజయ్‌కుమార్, సర్పంచులు అతావుల్లా, నాగేంద్ర, ఏఈఓ కులశేఖర్‌రెడ్డి, పాతన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

స్వయం ఉపాధితో రాణించాలి

కళాశాల మహిళలకు కుట్టులో శిక్షణ ఇస్తున్న శిక్షకురాలు సంధ్య

గుంతకల్లు, న్యూస్‌టుడే : స్వయం ఉపాధితో మహిళలు రాణించాలని పలువురు సూచించారు. స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న మహిళలకు 100 మందికి కుట్టు శిక్షణ తరగతులను అధికారులు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షకురాలు సంధ్య శిక్షణ ఇస్తారన్నారు. కళాశాల ప్రధానాచార్యుడు లక్ష్మయ్య, అధ్యాపకురాలు, మహిళా సాధికారత విభాగం ఇన్‌ఛార్జి వాణిశ్రీ పాల్గొన్నారు.

కొత్త చట్టాల రద్దుకు డిమాండ్

నిరసన వ్యక్తం చేస్తున్న ఆశా కార్యకర్తలు తదితరులు

యాడికి, న్యూస్‌టుడే : కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. స్థానిక కూడలిలో ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు, సీపీఎం నాయకులు గోడ పత్రాలను విడుదల చేశారు. ఈ నెల 12న దేశవ్యాప్త సమ్మె చేస్తున్నట్లు సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. కేంద్ర దిగివచ్చి లేబర్‌కోడ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాయకుంట్ల మోహన్, బషీర్, రాఘవ, లక్ష్మీనారాయణమ్మ, శివకుమారి, ఎస్‌ఏ రాణి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

పోస్టుకార్డులను చూపుతున్న యుటీఎఫ్ నాయకులు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటీఎఫ్) రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్. వి. వి. రమణయ్య, బసవరాజులు డిమాండ్ చేశారు. రాష్ట్రశాఖ పిలుపుతో మంగళవారం మర్తాడు, కోటంక పాఠశాలల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పోస్ట్‌కార్డు ద్వారా పంపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2023 జులై నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులకు పే రివిజన్ జరగాలని, పీఆర్సీ కమిషన్ వేయాలన్నారు. సీపీఎస్ రద్దు చేయాలన్నారు. తమ డిమాండ్లను పోస్టుకార్డు ద్వారా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. ఈకార్యక్రమం యుటీఎఫ్ నాయకులు శ్రీనివాస్ బాబు, దేవదానం, ముక్తియార్, కృష్ణవేణి, అమర్నాథ్, గీతాంజలి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో దొంగలు పడ్డారు!

వ్యవసాయ మోటారుకు ఉన్న తీగలను కత్తిరించిన దొంగలు

బుక్కరాయసముద్రం, నార్పల, న్యూస్‌టుడే : శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా నెల కొన్ని రోజులుగా రైతులకు కునుకు లేకుండా పోతోంది. ప్రధానంగా వ్యవసాయ మోటార్లకు అమర్చుకున్న విద్యుత్తు తీగలను గుర్తు తెలియని దొంగిలిస్తున్నారు. ఫలితంగా పంటలకు నీరందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

ఐదు మండలాల్లో దయనీయ పరిస్థితి

బుక్కరాయసముద్రం, నార్పల, శింగనమల, యల్లనూరు, పుట్లూరు మండలాల్లో రైతులు బోర్లకింద ఉద్యాన పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నారు. గుర్తుతెలియని దొంగలు రాత్రికి రాత్రే విద్యుత్తు మోటార్లకు అమర్చుకున్న విద్యుత్తు తీగలను కత్తిరించి తీసుకెళ్తున్నారు. విద్యుత్తు తీగల్లోని రాగి కిలో రూ.వెయ్యికి పైగా ధర పలుకుతోంది. దీంతో దొంగలు చోరీ చేస్తున్నారు.

పోలీసుల చొరవ అవసరం

నియోజకవర్గంలో బుక్కరాయసముద్రం, పుట్లూరు, నార్పల, శింగనమల, యల్లనూరు మండలాల్లో 200 మోటార్లకు అమర్చిన తీగలు ఎత్తుకెళ్లారు. ఇలాంటి కేసుల్లో బుక్కరాయసముద్రంలో మాత్రమే రెండు దొంగల ముఠాలను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. మిగిలిన మండలాల్లో దొంగలను పట్టుకున్న దాఖలాలు కనిపించడం లేదు.

● పోలీసులు చొరవ తీసుకుని దొంగలపై నిఘా పెట్టి కఠినంగా శిక్షించాలని రైతులు పోలీసులను కోరుతున్నారు. దీనిపై సీఐ పుల్లయ్యను వివరణ కోరగా గ్రామాల్లో గుజిరీ కోసం వచ్చే వ్యక్తులపై రైతులు నిఘా ఉంచాలన్నారు. పొలాల వద్ద, గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని సీఐ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులో తిలక్‌నగర్‌లో 10వార్డులో 3వ క్రాస్‌లో సీసీ కాలువ నిర్మాణం చేపట్టారు. కాలువ లోతు ఉండటంతో పిల్లలు పడే అవకాశం ఉంది. **- గోపి**

సమాధానం: కాలువపై సీసీ కాంక్రీట్ దిమ్మెలను తొందరలో ఏర్పాటు చేస్తాం. **- హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం**

సమస్య: పాత గుంతకల్లులో కొన్ని కాలనీల్లో సీసీరోడ్డుపై మురుగు ప్రవహిస్తుంది. కాలువలు నిర్మించాలి. **- కుమార్**

సమాధానం: నిధులు వస్తే కాలువల నిర్మాణం చేపడతాం. **- హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం**

– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సమస్య: రెడ్డిపల్లి గ్రామంలో తాడిపత్రి వెళ్లే ప్రధాన రహదారి పక్కన రైస్‌మిల్ వద్ద విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. **-శంకర్, రెడ్డిపల్లి**

సమాధానం: విద్యుత్తుశాఖ సిబ్బందితో కలిసి స్తంభం ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపడతాం. **-ప్రతాప్, విద్యుత్తు శాఖ ఇంజినీరు, బుక్కరాయసముద్రం**

– న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం

సమస్య: తాడిపత్రిలోని టైలర్స్ కాలనీలో ప్రధాన దారిలో గత వైకాపా ప్రభుత్వంలో తవ్విన రహదారిని అలాగే వదిలేశారు. పెద్దఎత్తున గుంతలు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. **- చిన్నకుళ్లాయప్ప, వాహనదారుడు**

సమాధానం: ఇప్పటికే రహదార్లలో గుంతలు పడిన వాటిని పూడ్చేందుకు టెండర్లు పిలిచాం. త్వరలోనే వాటిని పూడ్చి సమస్యను పరిష్కరిస్తాం. **- నాగేంద్రప్రసాద్, మున్సిపల్ ఏఈ**

సమస్య : తాడిపత్రిలోని కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ కాలనీలో విద్యుత్తు నియంత్రిక వద్ద అపరిశుభ్రత నెలకొంది. **- రాజేశ్వరి**

సమాధానం: కాలనీలో ఉన్న చెత్తను శుభ్రం చేయిస్తాం. చెత్త ఎక్కడపడితే అక్కడ వస్తే అపరాధ రుసుం వసూలు చేస్తాం. **- నాగేంద్రప్రసాద్, మున్సిపల్ ఏఈ**

– న్యూస్‌టుడే,తాడిపత్రి

జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో తాడిపత్రి జట్టు జయకేతనం

మ్యాచ్‌లో అత్యధిక పరుగులు సాధించిన క్రీడాకారులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా కేంద్రంలో ఆర్డీటీ స్టేడియంలో అండర్ -12 శ్రీనివాసులు మెమోరియల్ టోర్నమెంట్‌లో తాడిపత్రి జట్టు విజయం సాధించింది. కదిరి జట్టుతో టాస్ గెలిసి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న తాడిపత్రి జట్టు నిర్ణీత 25 ఓవర్లలో 183 పరుగులు సాధించింది. ఇందులో హన్సిక్‌రెడ్డి 86 పరుగులు, కార్తిక్ 55 పరుగులు సాధించారు. తరువాత బ్యాటింగ్ దిగిన జట్టు 127 పరుగులకే ఆలౌట్ అయ్యారు. హర్షిత్ కన్నా మూడు వికెట్లు తీశారు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన క్రికెటర్లను పలువురు విద్యాధికారులు, శిక్షకుడు భార్గ అభినందించారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ గ్రామోత్సవం

పామిడి, న్యూస్‌టుడే: పట్టణంలోని వాణీనగర్‌లో వెలసిన రేణుకా ఎల్లమ్మ ఆలయ రెండో వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విశేష పూజల నడుమ అమ్మవారు ప్రత్యేకాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, డప్పు వాయిద్యాల మధ్య గొరవయ్యలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల గుండా ఊరేగించారు.

గడువులోగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

వివరాలు వెల్లడిస్తున్న డీఈ, అధికారులు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : నిర్ణయించిన గడువులోపు ఇళ్లను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు గృహనిర్మాణశాఖ డివిజనల్ ఇంజినీరు వాసుదేవరెడ్డి సూచించారు. మండలంలోని క్రిష్టిపాడుతోపాటు పలుగ్రామాల్లో నిర్మిస్తున్న పక్కాగృహాలను ఆయనతోపాటు మండల ఇంజినీరు నెట్టికంటయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ జ్యోతీశ్వరి, సహాయకులు ధనుంజయ, లక్ష్మీ పాల్గొని పరిశీలించారు. క్రిష్టిపాడులోని జగన్న లేఅవుట్లను పరిశీలించి ఇళ్లు పూర్తి చేసుకోని వారితో చర్చించి, త్వరగా పూర్తి చేసుకునేలా అవగాహన కల్పించారు.

సామాజిక తనిఖీలో అవినీతి బహిర్గతం

ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే : ఉపాధిహామీ పనుల్లో జరిగే లోపాలను సరిదిద్దేందుకే సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న ఏపీడీ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ. 15 కోట్ల ఉపాధి హామీ, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదికను మంగళవారం నిర్వహించారు. పలు గ్రామాల్లో సరైన కొలతలు లేకపోవడం, మొక్కలు నాటకపోయినా నాటినట్లు కాగితాల్లో చూపడాన్ని గుర్తించారు. మస్టర్లలో సంతకాలు లేకపోయినా కూలీ చెల్లించారని సామాజిక తనిఖీ బృందం అధికారుల దృష్టికి తీసుకువచ్చింది. విచారించిన అధికారులు రూ.12,928 రికవరీ చేయాలని ఆదేశించారు. రూ. 72 వేల జరిమానా విధించడంతో మొక్కలు లేని ప్రదేశంలో తిరిగి మొక్కలను నాటాలని ఆదేశించారు. డీవీవో శ్రీనివాసులు, ఎంపీడీవో రత్నాబాయి. ఏపీవోలు గంగరాజు, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

స్నేహితుల మధ్య ఘర్షణ ,పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: పెద్దవడుగూరులో శివాలయం వెళ్లే రోడ్డులో మంగళవారం స్నేహితుల మధ్య ఘర్షణ చేసుకోవడంతో ఒకరు గాయపడినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. యాడికి మండలం పుప్పాల గ్రామానికి చెందిన కుళ్లాయప్ప, నాగేంద్ర మంచి స్నేహితులు. పెద్దవడుగూరుకు వచ్చిన వీరు మద్యం తాగారు. ఈక్రమంలో మాటమాట పెరిగి గొడవ పడ్డారు. నాగేంద్ర తన స్నేహితుడైన కుళ్లాయప్పపై బీరుసీసా, రాయితో కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు.

గడ్డివామి దగ్ధం,యాడికి, న్యూస్‌టుడే: మండలంలోని తిప్పారెడ్డిపల్లిలో మంగళవారం గడ్డివామి దగ్ధమైంది. ట్రాక్టరులో గడ్డి వేసుకుని గ్రామానికి తరలిస్తుండగా మార్గమధ్యలో విద్యుత్తు తీగలు తగిలాయి. ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డి దగ్ధమైంది.

దుకాణాల్లో చోరీలకు విఫలయత్నం,గుంతకల్లు, న్యూస్‌టుడే : గత సోమవారం రాత్రి దొంగలు గుంతకల్లులోని మూడు దుకాణాల్లో చోరీ చేయడానికి విఫలయత్నం చేశారు. రెండు మందుల దుకాణాలు, ఒక సిగరెట్ల దుకాణంలో చోరీకి యత్నించారు. ఒక మందుల దుకాణానికి చెందిన బయటి తాళాన్ని ఇనుప రాడుతో విరగ్గొట్టారు. మరో మందుల దుకాణానికి చెందిన షెట్టర్‌ను తీసేందుకు ప్రయత్నించి విఫలమయ్యాయి. మరో చోట సిగరెట్ల దుకాణాన్ని తెరవడానికి ప్రయత్నం చేశారు.

యువకులపై కేసు నమోదు, గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో తిలక్‌నగర్‌లో లింగమూర్తి, అతని కుమారులు కృష్ణ, తరుణ్‌పై కొందరు యువకులు కర్రలు, రాళ్లతో వచ్చి దాడి చేసి గాయపరిచడంతో వారిపై మంగళవారం రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

జూదరుల అరెస్టు,గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో ఎస్‌కేపీ డిగ్రీ కళాశాల ఏరియాలో మంగళవారం సాయంత్రం జూదకేంద్రంపై దాడులు నిర్వహించి పదిమందిని అరెస్టు చేశారు. రూ.లక్ష నగదును స్వాధీనం చేసుకున్నట్లు గ్రామీణం ఎస్సై బాలముని తెలిపారు. కంపచెట్లలో జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు, గార్లదిన్నె, న్యూస్‌టుడే: కల్లూరుకు చెందిన సుభాష్ అనే వ్యక్తి అదృశ్యం అయినట్లు మంగళవారం పోలీసుకు ఫిర్యాదు చేశారు. సుభాష్ ఇంటి నుంచి రెండుమాసాల క్రితం ద్విచక్రవాహనంలో వెళ్లిపోయి ఇంతవరకు ఇంటికి రాలేదు. బంధువుల ఇళ్లవద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో చివరికి పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదుతో విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

కలెక్టర్ వాహనానికి ప్రమాదం

చాపాడు, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరు-ప్రొద్దుటూరు రహదారిపై చాపాడు వద్ద ప్రమాదవశాత్తు జిల్లా కలెక్టర్ వాహనాన్ని బొలెరో గూడ్సు వాహనం ఢీకొంది. మంగళవారం రాత్రి కలెక్టర్ ప్రొద్దుటూరు పట్టణంలో సమావేశం ముగించుకుని కడపకు వెళుతుండగా చాపాడు వద్ద వెనుక నుంచి వేగంగా వస్తున్న బొలెరో ఢీకొట్టింది. ఈ ఘటనలో కలెక్టర్ వాహనం బంపర్ దెబ్బతింది. కర్ణాటక రాష్ట్రం బళ్లారి నుంచి ప్రకాశం జిల్లా ఒంగోలుకు బీరకాయల లోడుతో బొలెరో వెళుతున్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం నాగులగుట్ట తండాకు చెందిన డ్రైవర్ వరదరాజులునాయక్‌ను అదుపులోకి తీసుకుని, వాహనాన్ని స్వాధీనం చేసుకుని స్థానిక వీఆర్వో అబ్దుల్‌ఖలీక్ ఫిర్యాదుతో కేసు నమోదుచేసి చాపాడు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ముళ్లపొదలు తొలగించరూ!

మండల పరిధిలోని జంతులూరు- గోవిందపల్లి గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ల కంపలు తొలగించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. జంతులూరు, నీలంపల్లి గ్రామాల ప్రజలతో పాటు, సెంట్రల్ యూనివర్సిటీ ఉద్యోగులు ఈ దారిలో అనంతపురానికి రాకపోకలు సాగిస్తుంటారు. ఎంపీడీవో సాల్మన్‌రాజును వివరణ కోరగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం

పైపులైన్ లీకేజీని సరిచేయండి

యల్లనూరు మండల పరిధిలోని అచ్యుతాపురం ప్రధాన రహదారిపై పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా పోతోంది. పరిసరాల్లో కాలువలు లేకపోవడంతో రోడ్డుపై నిలిచి మురుగుగా మారుతోంది. దీని కారణంగా వాహనదారులు, ప్రయాణికులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

–న్యూస్‌టుడే, యల్లనూరు

పడిపోతేనే స్పందిస్తారా?

గుత్తిలోని ఎన్టీఆర్ కూడలి వద్ద దాదాపు రెండేళ్ల నుంచి ఓ విద్యుత్తు స్తంభం కూలేందుకు సిద్ధంగా ఉంది. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వాహనదారులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి స్తంభానిన మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

12న దేశవ్యాప్త సమ్మె

శింగనమల, న్యూస్‌టుడే : నిదనవాడ గ్రామంలో మంగళవారం రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని, నూతన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ కరపత్రాలు విడుదల చేశారు. మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు రామాంజినేయులు మాట్లాడుతూ ఈనెల 12న దేశ వ్యాప్తంగా చేస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని, అనంతపురంలో జరిగే సదస్సుకు కార్మికుల, నిరుద్యోగులు, రైతులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన

యాడికి :యాడికి పీహెచ్‌సీని మంగళవారం శిక్షణ కలెక్టర్ సచిన్‌రహర్ పరిశీలించారు. ఆయన ఎలక్ట్రోల్ హెల్త్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. పీఎంఎస్ఎంఏ కింద గర్భిణిలకు అందుతున్న వైద్యంపై ఆరాతీశారు. ఆయనే స్వయంగా గర్భిణులకు భోజనం వడ్డించారు. వైద్యులు పరమేశ్వర్, సాయిసుమంత్‌రెడ్డి, తాడిపత్రి మలేరియా ఉప కేంద్రం అధికారి శ్రీనివాసులు, సీహెచ్‌వో జుబేదా తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి ఉత్సవాలు జయప్రదం చేద్దాం

కరపత్రాలు విడుదల చేస్తున్న ట్రస్టు సభ్యులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను బంజారాలే కాకుండా ఇతరులు కూడా విజయవతం చేయడానికి తోడ్పాటు ఇవ్వాలని సేవాలాల్ ట్రస్టు నాయకుడు, అఖిల భారత బంజారా సంఘం నాయకుడు వెంకటరమణ పిలుపునిచ్చారు. పట్టణంలోని సేవాలాల్ ఆలయం వద్ద జయంతి ఉత్సవాలకు చెందిన గోడపత్రాలను సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏటా గుత్తిమండలంలోని సేవాఘడ్‌లో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉత్సవాలు ఈనెల 13 నుంచి మూడు రోజుల పాటు జరుగుతాయన్నారు. ప్రభుత్వం ట్రస్టుకు రూ. 50 లక్షలను అందజేసిందన్నారు. బంజారా సంఘం నాయకులు రాజశేఖర్‌నాయక్, రెడ్డినాయక్, మోహన్‌నాయక్, రామునాయక్, కృష్ణమూర్తి నాయక్, తిరుపాల్ నాయక్, దేవేంద్రనాయక్ పాల్గొన్నారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు ఎవరూ మత్తుకు బానిసలు కాకుండా ఆసక్తితో ఉన్నత విద్యను అభ్యసించి ప్రయోజకులు కావాలని ఎస్సై ఆంజనేయులు సూచించారు. మత్తుపదార్థాలపై ఈగల్ క్లబ్ అవగాహనలో భాగంగా మంగళవారం పెద్దవడుగూరులో పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకరబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎస్సై, ఉపాధ్యాయులు, విద్యార్థులు

గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే : గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటన మండలంలోని ముచ్చుకోట గ్రామంలో మంగళవారం జరిగింది. వైఎస్సార్ కడప జిల్లా రైల్వే కొండాపురం గ్రామానికి చెందిన ప్రసాద్(55) లారీ నడుపుతూ అనంతపురం నుంచి తాడిపత్రి వైపు వెళుతుండగా ముచ్చుకోట సమీపంలో అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. లారీ పక్కకు నిలిపి స్టేరింగ్‌పైనే కుప్పకూలిపోయాడు.

భూసార పరీక్షలు తప్పనిసరి

ఈ-పంట నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఏఈవో హరి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు నేలలో లభ్యమయ్యే పోషకాలపై అవగాహన పెంచుకోవడం వల్ల ఏ నేలలో ఏ పంట వేస్తే మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకోవచ్చని ఏఈవో హరి అన్నారు. కేశవపురం గ్రామంలో మంగళవారం పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి పరీక్షల ఫలితాలు వల్ల పొలంలో పోషకాలు నత్రజని, పొటాష్, సూక్ష్మ పోషకాల లభ్యత వివరాలు తెలుసుకుని వాటికి అనుగుణంగా ఎరువులు వాడుకొని సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు. వరి పంటలో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ గురించి రైతులకు వివరించారు. అనంతరం గ్రామంలో ఈ-పంట నమోదు ప్రక్రియను పరిశీలించి నమోదు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీఈవో రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

'న్యాయవాది సుధాకర్‌రెడ్డి తీరు హాస్యాస్పదం'

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : మాజీ మంత్రి అంబటి రాంబాబు బెయిలుపై రావడంతో తిరిగి మరో కేసులో అరెస్టు చేయడంపై అతని న్యాయవాది సుధాకరరెడ్డి స్పందించిన తీరు హాస్యాస్పదంగా ఉందని మండల తెదేపా నాయకులు విమర్శించారు. పెద్దవడుగూరులోని తెదేపా కార్యాలయంలో మంగళవారం మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు కేశవరెడ్డి, దివాకరరెడ్డి, మండల సీనియర్ నాయకుడు బాలిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు చిరంజీవులు, మాజీ కన్వీనర్ వెకంటరామిరెడ్డి, యువనాయకులు శివకృష్ణయాదవ్, చంద్ర, విశ్వ, అంజి తదితరులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడును పట్టుకుని నానామాటలు అనడం అంబటి రాంబాబుకు తగదన్నారు. రాంబాబు న్యాయవాది సుధాకరరెడ్డి ఇదివరకు వైకాపా ప్రభుత్వంలో పీపీగా పని చేశారని, అప్పట్లో చంద్రబాబునాయుడు, జేసీ ప్రభాకరరెడ్డిలపై కేసులు కేసులు పెట్టి పలు రకాలుగా హింసించారని గుర్తు చేశారు.

లక్ష్యం ఘనం... అమలులో నిర్లక్ష్యం!

కొలిక్కిరాని రూ.8 కోట్ల నీటిశుద్ధి ప్లాంట్ పనులు

అర్ధాంతరంగా ఆగిపోయిన పంపింగ్ గది పనులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు పట్టణ ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న శుద్ధజల ప్లాంట్ నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. దీనిపై వివాదం ఉండటంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. ప్రధానంగా అమృత్ పథకం కింద కేటాయించిన రూ. 8 కోట్లతో గుత్తేదారు పనులను 2019లో ప్రారంభించారు. కరోనా కారణంగా పనులు ఆగిపోయాయి. ఫలితంగా గుత్తేదారు నిర్మాణ వ్యయం పెరిగిందని మొత్తాన్ని పెంచాలని అధికారులను కోరారు. దీనికి అధికారులు అంగీకరించకపోవడంతో పథకం పునాదులకే పరిమితం అయింది.

ప్రజలకు తప్పని ఎదురుచూపులు

ఎస్ఎస్‌ట్యాంకుల వద్ద ప్లాంటును నిర్మిస్తున్నారు. నీటిని సులభంగా పంపింగ్ చేయడానికి హంద్రీనీవా కాలువ గట్టున పంపింగ్ గది పనులు చేపట్టారు. ప్లాంటు నిర్మాణం, పంపింగ్ గది పనులు ఆరేళ్ల కిందటే ఆగిపోయాయి.

● పట్టణంలోని కుళాయిలకు శుభ్రమైన నీటిని అందించడానికి ఉద్దేశించిన పథకం కార్యరూపం దాల్చక పోతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వీరికి ఎదురుచూపులు తప్పడం లేదు. దీనిపై మున్సిపల్ ఈఈ ఇంతియాజ్‌ను వివరణ కోరగా పనులు ఆగిపోయిన విషయం వాస్తవమేనని, సమస్యను పరిష్కరించడానికి ఉన్నతాధికారులు కృషిచేస్తున్నారని వివరించారు.

ఉద్యోగులు నిబద్ధతతో పని చేయాలి : డీఆర్ఎం

రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

గుంతకల్లు, న్యూస్‌టుడే : రైల్వే ఉద్యోగులు విధుల్లో నిబద్ధతతో పని చేయాలని, అప్పుడే ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానాలు చేరుతారని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా పేర్కొన్నారు. మంగళవారం ఆయన అధికారులతో కలిసి గుంతకల్లు - రాయచూరు సెక్షన్‌ను పరిశీలించారు. మంత్రాలయం రైల్వే స్టేషన్‌లో భద్రతా పనులు, ప్రయాణికులకు కల్పించిన సౌకర్యాలను తనిఖీ చేశారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. రాయచూరు థర్మల్ పవర్ స్టేషన్‌లో రైల్వేకు చెందిన యార్డును తనిఖీ చేశారు. ఇక్కడ లోకో రన్నింగ్ సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి నిర్మించిన లోకోరన్నింగ్ గదిని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సీనియర్ డీఓఎం శ్రావణ్‌కుమార్, ఆర్టీసీఎస్ అధికారులు పాల్గొన్నారు.

భార్య ఆత్మహత్య కేసులో భర్త అరెస్ట్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : భార్య ఆత్మహత్య చేసుకొనేలా ప్రేరేపించిన భర్త సయ్యద్ షాఫీర్‌ను మంగళవారం అరెస్టు చేసినట్లు ఒకటో పట్టణ సీఐ మనోహర్ తెలిపారు. భర్త చెడు వ్యసనాలకు బానిసగా మారి సంసారాన్ని పట్టించుకోకుండా ఉంటూ భార్యను ఆత్మహత్యకు ప్రేరేపించినట్లు విచారణలో తేలిందన్నారు. మంగళవారం సాయంత్రం 3.30 గంటల ప్రాంతంలో నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు పంపించినట్లు సీఐ తెలిపారు.

నగదు, వెండి ఆభరణాల చోరీ

బాధితుల నుంచి వివరాలను తెలుసుకుంటున్న ఎస్సై

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం గ్రామంలో పార్వతమ్మ ఇంట్లో దొంగతనం జరిగింది. దుండగులు ఇంటి తాళం పగలగొట్టి రూ. లక్ష నగదు, 8తులాల వెండి ఆభరణాలు, దేవుడి వద్ద ఉన్న హుండీని ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన పార్వతమ్మ ఆదివారం ఇంటికి తాళం వేసి తాడిపత్రిలో ఉంటున్న కుమారుడి వద్దకు వెళ్లింది. తిరిగి మంగళవారం గ్రామానికి రాగానే ఇంటి తలుపులు తీయగా ఇంట్లో సామాన్లు, బీరవాల్లో దుస్తులు చిందరవందరగా పడి ఉన్నాయి. నగదు, వెండి ఆభరణాలు చోరీ జరిగినట్లు గుర్తించి బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కసాపురం పోలీస్‌స్టేషన్ ఎస్సై వెంకటస్వామి చోరీ జరిగిన ఇంటిని పరిలించి వివరాలు సేకరించారు.

న్యాయం చేయండయ్యా!

గార్లదిన్నె, న్యూస్‌టుడే : గార్లదిన్నెకు చెందిన జయలక్ష్మి అనే వివాహిత పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయంలో కారకులపై చర్యలు తీసుకోవాలని ఆమె కుమారుడు ప్రవీణ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు సోమవారం రాత్రి పోలీసులను ఆశ్రయించాడు. గార్లదిన్నె గ్రామం పొలంలో 1.7 ఎకరాల విస్తీర్ణం వ్యవసాయ భూమి గురించి తలగాసిపల్లికి చెందిన రమణారెడ్డి, వెంకటరామిరెడ్డి, నలపరెడ్డిల మధ్య భూసమస్య ఉండేదన్నారు. పొలంలోకి వెళ్లకుండా బెదిరించడం వల్లే తన తల్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నేడు కసాపురం దేవస్థానంలో బహిరంగ వేలం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో 11న బుధవారం 2026-27 ఆర్థిక సంవత్సరానికి వివిధ లైసెన్స్, లీజు సంబంధించి హక్కుల పొందటకు బహిరంగ వేలం పాటలు ఉంటాయని ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయరాజు తెలిపారు. మంగళవారం ఈవో మాట్లాడుతూ తలనీలాలు సేకరించే హక్కు, కొబ్బరికాయలు విక్రయించుకొనేందుకు, కొబ్బరి చిప్పల సేకరణ, చరవాణులు భద్రత, పార్కింగ్, టోల్గేట్ లీజు, బెడ్‌షీట్స్, చాపలు అద్దెకివ్వడం ,తాత్కాలికంగా హోటళ్ల నిర్వహణ, గోశాల ఎరువును సేకరణ, అగరబత్తులు, సుగంధ ద్రవ్యాలు, ఐస్‌క్రీమ్స్ విక్రయాలు, హుండీ ద్వారా వచ్చిన బియ్యం, బేడల కొనగోలు, భక్తుల లగేజీ భద్రత తదితర వాటికి హక్కుల పొందేందుకు సీల్డ్ టెండర్, బహిరంగ వేలం, ఈ-టెండర్‌లో పాల్గొనాలని ఈవో తెలిపారు.

(c) eenadu

అనంతపురం

సైబర్ మోసాలతో జాగ్రత్త

ప్రచార పత్రాలు చూపుతున్న ఏడీఐఓ భారతి తదితరులు

జిల్లా సచివాలయం: ఆన్‌లైన్ ద్వారా జరిగే సైబర్ మోసాలపై అత్యంత జాగ్రత్తగా ఉండాలని జాతీయ సాంకేతిక కేంద్రం(ఎన్ఐసీ) అదనపు డీఐఓ టి.భారతి పేర్కొన్నారు. సేఫర్ ఇంటర్నెట్ డే-2026ను పురస్కరించుకుని మంగళవారం ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. తొలుత అవగాహన ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. ఏడీఐఓ మాట్లాడుతూ అనుమానాస్పద లింకులు, న్యూస్ ఆర్టికల్స్ క్లిక్ చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆర్ట్స్ కాలేజీ పరీక్షల విభాగం ప్రొఫెసర్ శివకుమార్, ఎన్ఐసీ ఐఆర్ఏడీ మేనేజర్ సోమ్లానాయక్, అనిల్, అభిలాష్ పాల్గొన్నారు.

శేష వాహనంపై పరమేశ్వరుడు

అనంత సాంస్కృతికం: నగరంలోని మొదటిరోడ్డు శ్రీకాశీ విశ్వేశ్వరాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శేషవాహనంపై కాశీ విశ్వేశ్వరుడు పురవీధుల్లో విహరించారు. సాయంత్రం ఆలయంలో దీక్షా హోమం అనంతరం ఆలయ కమిటీ ఛైర్మన్ అమిలినేని నరేంద్రచౌదరి, ఈవో నాగేంద్రుడు ఆధ్వర్యంలో నగరోత్సవం నిర్వహించారు. ధర్మకర్తలు రాజు, చరణ్‌తేజ్, విష్ణువర్ధన్, ఆదిశేషయ్య, అనంతకుమారి, రాధ, వెంకట రమణమ్మ, శ్రీదేవి, రత్నమ్మ, వనితాబాయి, ఎక్స్ అఫిషియో సభ్యుడు కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

శ్రీనివాస్‌నగర్ : 8008573000
మూడోరోడ్డు: 8008573002
ఆజాద్‌నగర్: 9652620265

సమస్య: రెవెన్యూ కాలనీలోని పంచముఖ ఆంజనేయస్వామి వీధిలోని కృష్ణవేణి పాఠశాల వంక చివర్లో 13-1-817-18 నంబరున్న ఇంటి ముందు వీధిదీపాలు వారం రోజులుగా వెలగడంలేదు. **- చంద్రశేఖర్ ఆచారి**

సమస్య: కోవూర్‌నగర్‌లోని 6-2-485 ఇంటి నంబరు ముందున్న మురుగు కాలువ నిండిపోయింది. **- మంజుల, కోవూర్‌నగర్**

సమస్య: కోవూర్‌నగర్‌లోని నారాయణ కళాశాల సమీపంలోని వెనక రహదారుల పరిసర ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోయి, విషపురుగులు సంచరిస్తున్నాయి. **- మురళీకృష్ణ**

సమస్య: కోవూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నారాయణ పాఠశాలకు వెళ్లేదారిలో నాలుగు రోజులుగా మురుగు కాలువ స్తంభించిపోయింది. **- పద్మిని**

సమస్య: బళ్లారి రోడ్డులోని విద్యుత్తు సబ్‌స్టేషన్ ఎడమవైపున ఉన్న మురుగు కాలువలో ప్లాస్టిక్ కవర్లు, పేపర్లతో నిండుతోంది. **- నాగరాజు**

సమాధానం: వీధి దీపాలు వెలిగేలా, పిచిమొక్కలు తొలగించడంతో పాటు కాలువలను శుభ్రం చేయించి, మురుగు పారేలా చర్యలు తీసుకుంటాం. **- నరసింహ, నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి, శ్రీధర్‌చౌదరి ఎ. నారాయణపురం పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే: రాంనగర్(అనంతపురం)

నలభై రోజుల్లో.. పది వాహనాల చోరీ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో చోరీలు ఏదో మూలన నిత్యం జరుగుతూనే ఉన్నాయి. తాళం వేసిన ఇళ్లలోకి చొరబడి విలువైన నగలే కాకుండా ద్విచక్ర వాహనాలనూ దుండగులు ఎత్తుకెళ్తున్నారు. ఇటీవల నగరంలో చోటు చేసుకున్న చోరీలు నగరవాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

రికవరీ నామమాత్రం

బాధితులు పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు చేస్తున్నా రికవరీ మాత్రం అవడం లేదు. కేసుల ఛేదనలో పోలీసులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఏదైనా కేసులో దొంగలు పట్టుబడితే తప్పా వాహనాల ఆచూకీ తెలియరావడం లేదు.

పెట్రోలింగ్ ఎక్కడ?

చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. నగరంలో రాత్రివేళ పోలీసులు నిర్వహించే పెట్రోలింగ్ కొన్ని ప్రాంతాలకే పరిమితమవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధాన మార్గాలు, వీధుల్లో మాత్రమే బీట్లు నిర్వహిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు.

ఇటీవల జరిగిన ఘటనలిలా

గార్లదిన్నెకు చెందిన ఓ ఉద్యోగి ఆర్టీసీ బస్టాండుకు సమీపంలో ఓ బ్యాంకులో పనిచేస్తున్నాడు. రోజులాగే తన బైకును బ్యాంకు ఆవరణలో పార్క్ చేసి బయటకు వచ్చి చూడగా కనిపించ లేదు. అలాగే పీటీసీ మైదానంలోకి సాయంత్రం వేళ నడకకు వెళ్లిన విశ్రాంత ఉపాధ్యాయుడి విద్యుత్తు వాహనాన్ని మైదానం బయట పార్కింగ్ చేసి వెళ్లాడు. వాకింగ్ అనంతరం బైక్‌ను పరిశీలించగా అదృశ్యమైంది. శ్రీనగర్ కాలనీలో ఓ ప్రైవేటు ఉద్యోగి ద్విచక్ర వాహనాన్ని ఇంటి ఆవరణలో నిలిపి నిద్రించాడు. ఉదయం చూడగా బైక్ అపహరణకు గురైంది.

ఇక్కడే అధికం

నగరంలో జనవరి 1 నుంచి ఫిబ్రవరి 8 వరకు 10 ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. ఇందులో ఇళ్ల ముందు నిలిపి ఉంచినవే అధికం. చీకటి పడగానే దొంగలు వీధుల్లో సంచరిస్తూ నకిలీ తాళాలతో వాహనాలను అపహరిస్తున్నారు. ప్రధానంగా ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని బోయగేరి, భైరవనగర్, తిలక్‌రోడ్డు, కమలానగర్, పాతూరు మార్కెట్, త్రీటౌన్ పరిధిలో ఆర్టీసీ బస్టాండు, రెండో రోడ్డు, అరుణోదయ కాలనీ, నాలుగో పీఎస్ పరిధిలో బళ్లారి రోడ్డు, తదితర ప్రాంతాల్లో చోరీ కేసులు అధికంగా జరుగుతున్నాయి. దొంగిలించిన వాటిలో ఎక్కువగా విద్యుత్తు వాహనాలు ఉండటం గమనార్హం.

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీశ్

ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణపై కేంద్రం ద్వంద్వవైఖరి

ఆజాద్‌నగర్: జిల్లాలోని ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణపై కేంద్రం ద్వంద్వ వైఖరి పాటిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీశ్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లాకు వరప్రసాదంగా నిలిచిన ఆర్డీటీని నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ అంశంపై సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ కేంద్ర మంత్రులను కలవనున్నారని వెల్లడించారు. నారాయణస్వామి, శ్రీరాములు, నాయకులు అల్లీపీరా, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

ఏసీబీ అధికారి పేరుతో మోసం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఏసీబీ అధికారి పేరును ప్రస్తావిస్తూ ఓ వ్యక్తిని భయభ్రాంతులకు గురిచేసి, డబ్బు కాజేసిన ఘటన నగరంలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల మేరకు గ్రామీణంలోని ఉర్దూ పాఠశాల సమీపంలో నివాసముంటున్న శివరామ్‌కు వ్యాపారం ఉంది. అతడు 4న ఇంటి వద్ద ఉండగా సెల్‌ఫోన్‌కు చిత్తూరు జిల్లా చెర్లోపల్లికి చెందిన మాణిక్యం ఫోన్ చేశాడు. తాను ఏసీబీ ఇన్‌స్పెక్టర్ హమీద్ ఖాన్ మనిషని పరిచయం చేసుకున్నాడు. 'ముందస్తు అనుమతి లేకుండా లక్కీ డ్రా ఆఫర్లు ఇస్తున్నారు. ఇది నేరం. అందుకు గాను మీరు ప్రభుత్వానికి రూ.4,500లు జరిమానా కట్టాలి' అని బెదిరించాడు. బాధితుడు భయపడి నిందితుడు అడిగిన డబ్బులను ఫోన్ పే చేశాడు. మూడు రోజుల తర్వాత అనుమానం వచ్చి విచారించగా నకిలీ కాల్ అని తెలిసింది. దీంతో అనంత గ్రామీణం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

సమ్మె విజయవంతం చేయండి

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: గురువారం (12న) దేశవ్యాప్తంగా 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. ఆయా సంఘాల నాయకులు రాజారెడ్డి, నాగేంద్రకుమార్, ఏసురత్నం, ఓబిరెడ్డిలు మీడియాతో మాట్లాడారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికవర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని, యజమానులకు విపరీత లాభాలు తీసుకొస్తాయని అన్నారు.

తైక్వాండో ఆటగాళ్లకు అభినందన

అనంతపురం క్రీడలు: జాతీయ, రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించి జిల్లా కీర్తిప్రతిష్ఠలు ఇనుమడింపజేసిన క్రీడాకారులను అభినందించారు. హౌసింగ్‌బోర్డు రాజీవ్ పిల్లల పార్కులో ఛాంపియన్స్ తైక్వాండో అకాడమీ ఆరో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి క్రీడాకారులను సత్కరించారు. నగరపాలక సంస్థ ఉప కమిషనరు అంజయ్య, రాజీవ్ పిల్లల పార్కు అభివృద్ధి కమిటీ సి.లింగమనాయుడు, శిక్షకుడు రామాంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను సత్కరించారు.

అందుబాటులోకి రైల్వే వెయిటింగ్ హాల్

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: ఏడు నెలలుగా మూతపడ్డ రైల్వే వెయిటింగ్ హాలును ఎట్టకేలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. 'ఏడు నెలలుగా వెయిటింగ్ హాలు మూత' అనే శీర్షికతో 4న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనం రైల్వే అధికారుల్లో చలనం తీసుకొచ్చింది. ఎట్టకేలకు నూతన గుత్తేదారుడు వెయిటింగ్ హాలును ప్రారంభించారు. ప్రస్తుతం శీతల ప్రీపెయిడ్ వెయిటింగ్ హాలు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చింది. నూతనంగా నిర్మించిన భవనంలో ఒకటో నంబరు ప్లాట్‌ఫాంపై ఇది ఉంది.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : గౌరి : **విత్ లవ్,** గాయత్రి : **శ్రీచిదంబరం,** గౌతమి : **బరాబర్ ప్రేమిస్తా,** నీలిమ : **3,** త్రివేణి : **సుమతీ శతకం,** తరంగిణి : **అనగనగా ఒక రాజు,** తేజశ్విని : **భర్త మహాశయులకు విజ్ఞప్తి,** శాంతి : **మన శంకర వరప్రసాద్.** ఎస్వీ సినిమా, సుధా : **ఆరెంజ్, హనీ.**

నగరంలో నేడు

అనంత సాంస్కృతికం: గాయకుడు పద్మశ్రీ ఘంటసాల 52వ వర్ధంతి పురస్కరించుకుని బుధవారం నగరంలో పలు చోట్ల సంగీత స్వరార్చనలు జరగనున్నాయి.

కాయగూరల ధరలు

అరవిందనగర్: (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 20, రెండోరకం 10, ఉల్లిగడ్డలు 35, రెండోరకం 25, బంగాళాదుంపలు 35

ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందజేస్తున్న దాత వెంకట శివారెడ్డి

ఆలయ పునర్నిర్మాణానికి వితరణ

అనంత సాంస్కృతికం: ఒకటో రోడ్డు కాశీ విశ్వేశ్వర, కోదండ రామాలయ పునరుద్ధరణకు మంగళవారం పలువురు దాతలు రూ.5,40,580లు చెక్కుల రూపంలో విరాళాలందించారు. ఎర్రగుడి వెంకట శివారెడ్డి, వెంకటలక్ష్మి దంపతులు రూ.5 లక్షలు, దూపకుంట్ల హనుమంతుగారి సుబ్బయ్య, హనుమంతయ్య, రెడ్డప్పగారి లావణ్య ఒక్కొక్కరు రూ.10,116 చొప్పున మొత్తం రూ.30,348, వడ్డేమాని సరోజ, సంగా రంగనాయకులు మొత్తం రూ.10,232 విరాళం అందించారని తెలిపారు.

సతీష్‌నాయక్‌కు పీహెచ్‌డీ

రుద్రంపేట: స్థానిక రుద్రంపేట పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో సహాయ అధ్యాపకునిగా పనిచేస్తున్న సతీష్‌నాయక్ జేఎన్టీయూ మేనేజ్‌మెంట్ (ఎంబీఏ) విభాగంలో పీహెచ్‌డీ అందుకున్నారు. జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) అభివృద్ధిపై ప్రాథమిక సమాచారం ఆధారంగా పరిశోధన గ్రంథాన్ని సమర్పించినట్లు తెలిపారు. కళాశాల ఛైర్మన్ పల్లె కృష్ణకిశోర్ సతీష్‌నాయక్‌ను అభినందించారు.

ఎస్కేయూ మెస్ తనిఖీ

అరవిందనగర్: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని కామన్‌మెస్‌లో ఆహార భద్రత, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ దేవరాజ్, తనిఖీ అధికారిణి తస్లీమ్ బృందం ఆకస్మిక తనిఖీ చేసింది. ఎస్కేయూ వంటశాలలో ఆదివారం రాత్రి వడ్డించిన అన్నంలో పురుగులు రావడంతో ఈనాడులో కథనం ప్రచురితమైంది. కలెక్టరు ఆదేశాల మేరకు ఎస్కేయూలోని వంటగది, బియ్యం, సరకులను పరిశీలించామని ఏఎఫ్‌సీ దేవరాజ్ చెప్పారు.

'వక్ఫ్ ఆస్తులు ప్రైవేట్‌కు కట్టపెడితే ఊరుకోం'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: వక్ఫ్ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టపెడితే ఊరుకోబోమని మేయర్ వసీం, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మొఘల్ సైపుల్లా బేగ్‌లు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డుకు చెందిన భూములను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వకూడదంటూ కలెక్టర్ ఆనంద్‌కు వినతిపత్రం అందించారు. గుంటూరులో అంజుమన్ సొసైటీకి చెందిన 71.57 ఎకరాల భూములను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలని చూస్తున్నారని ఆరోపించారు.

క్వాంటం వ్యాలీ విజేతలకు సన్మానం

ఎస్కేయూ: అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ పోటీల్లో ప్రథమ బహుమతి దక్కించుకున్న ఎస్కేయూ ఇంజినీరింగ్ విద్యార్థులను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అనిత అభినందించారు. మోహన్, సఫాన్, ప్రశాంత్, వినీష్, భవ్య, పల్లవి హ్యాకథాన్‌లో విజేతలుగా నిలిచారు. వారికి రూ.50 వేలు నగదు బహుమతి, పతకాలు, ఉద్యోగాలు దక్కడం అభినందనీయమని వీసీ అన్నారు. రెక్టార్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు, ప్రిన్సిపల్ రామచంద్ర, అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం సీఈవో చంద్రమౌళి పాల్గొన్నారు.

అవకాశాల సద్వినియోగంతో భవిత

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: క్రికెట్ ఆటలో ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటేనే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని రాప్తాడు సీఐ హర్ష పేర్కొన్నారు. మంగళవారం అనంత క్రీడాగ్రామంలో జిల్లాస్థాయి అండర్-12 శ్రీనివాసుల స్మారక క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ మండలస్థాయిలో 43 జట్లు పాల్గొన్నాయని అందులో రాణించిన 9 జట్లను జిల్లాస్థాయికి ఎంపిక చేశామన్నారు. పోటీల్లో సత్తాచాటిన క్రికెటర్లను అంతర్ జిల్లా పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. పోటీలు 16 నుంచి 22 వరకు జరుగుతాయని వివరించారు. జిల్లా క్రికెట్ సంఘం సంయుక్త కార్యదర్శి సర్దార్, సభ్యులు కమలాకర్, టీవీ చంద్రమోహన్‌రెడ్డి, శిక్షకులు శర్మాస్‌వలి, నజీర్, భార్గవ్, సల్మాన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతపురం, ఆత్మకూరు, కదిరి, కళ్యాదుర్గం, తాడిపత్రి, హిందూపురం, జట్లు పోటీల్లో పాల్గొన్నాయి.

మురుగు ప్రవాహం.. దుర్గంధ భరితం

పీటీసీ మైదానం పక్కన లక్ష్మినగర్‌కు వెళ్లే రహదారిలో మురుగు బహిరంగంగా ప్రవహిస్తుండటంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఉదయం, సాయంత్రం క్రీడాకారులు, పాదచారులు మైదానానికి వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. నగర కార్పొరేషన్ అధికారులు స్పందించి మురుగు బహిరంగంగా ప్రవహించకుండా కాలువ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, రుద్రంపేట

దారిలో యమపాశాలు

పరిధి సోమనాథ్ నగర్ ప్రధాన రహదారిలో విద్యుత్తు నియంత్రికకు ఫీజు, తీగలు రోడ్డువైపునకు చొచ్చుకువచ్చాయి. దీంతో ప్రయాణికులు ఈ మార్గంలో వెళ్లాలంటే హడలిపోతున్నారు. ఈ దారి వెంట నిత్యం వాహనదారులు ప్రయాణిస్తుంటారు. ప్రమాదం జరగక ముందే విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి ఫీజు, తీగలను పక్కకు మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, రుద్రంపేట

ఆటోమేషన్‌ను సద్వినియోగం చేసుకోండి

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: సూక్ష్మసాగులో ఆటోమేషన్ పరికరాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని సూక్ష్మసాగునీటి పథక సంచాలకులు రఘునాథరెడ్డి కోరారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు చిన్న, సన్నకారు రైతులకు 55 శాతం, ఇతర రైతులకు 45 శాతం చొప్పున ప్రభుత్వం రాయితీతో అందిస్తోందని తెలిపారు. మంగళవారం ప్రాంతీయ ఉద్యాన శిక్షణ కేంద్రంలో ఆటోమేషన్‌పై రైతులకు, ఆర్ఎస్‌కేల సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ రైతు స్మార్ట్ మొబైల్ యాప్ ద్వారానే ఆటోమేషన్ పరికరాన్ని ఎక్కడి నుంచైనా ఆపరేట్ చేయవచ్చన్నారు. పొలమంతా సమానంగా నీరందుతుందని వివరించారు.

నేడు నగర కమిషనర్ బాధ్యతల స్వీకరణ

అనంత నగరపాలక: నగరపాలక సంస్థ కమిషనర్ జశ్వంత్‌రావు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన నగర కమిషనర్‌గా రావడం లేదంటూ గత మూడు రోజులుగా చర్చ సాగింది. బుధవారం ఉదయం 10.30 గంటలకు బాధ్యతలు స్వీకరించనుండటంతో కమిషనర్ ఛాంబర్లో ఆ దిశగా ఏర్పాట్లు పూర్తిచేశారు.

యువకుడి అదృశ్యం.. కేసు నమోదు

రాప్తాడు: పీహెచ్‌డీ చేస్తున్న యువకుడి అదృశ్యంపై మంగళవారం కేసు నమోదైంది. ఇటుకలపల్లి ఎస్సై విజయ్‌కుమార్ వెల్లడించిన వివరాలిలా.. నంద్యాల జిల్లాకు చెందిన ఎల్లా సాయి శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తున్నాడు. తనకు జాబ్ రాలేదనే మనస్తాపంతో సోమవారం తన మిత్రులకు దూరంగా వెళ్లి పోతున్నానని చెప్పి సిమ్ కార్డు తీసేశాడు. అప్పటి నుంచి అతడి ఆచూకీ తెలియడం లేదు.

ప్రయోగ పరీక్షలకు 27 మంది గైర్హాజరు

అనంతపురం విద్య: ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షల్లో మంగళవారం 27 మంది గైర్హాజరయ్యారు. ప్రాంతీయ పర్యవేక్షణాధికారి వెంకటరమణనాయక్ 2 కేంద్రాలు, వృత్తివిద్యాశాఖాధికారి గురవయ్య చెట్టి 2 కేంద్రాలు తనిఖీ చేశారు. ఉదయం జరిగిన ప్రయోగ పరీక్షల్లో జనరల్ విద్యార్థులు 522 మందికి 518 మంది హాజరయ్యారు. నలుగురు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన ప్రయోగపరీక్షల్లో 403 మందికి 398 మంది హాజరయ్యారు.

అవీ.. ఇవీ..

బీమా చెక్కు అందజేత

అనంత నేరవార్తలు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అనంతపురం ట్రాఫిక్ కానిస్టేబుల్ సతీశ్ కుటుంబానికి ఎస్పీ జగదీశ్ ఆర్థిక సాయం అందజేశారు. గ్రూపు పర్సనల్ యాక్సిడెంటు బీమా కింద సతీశ్ భార్య మంజుకు రూ.20.65 లక్షల విలువ జేసే చెక్కును అందించారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కమలానగర్: సక్షమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని విశ్రాంత అదనపు ఎస్పీ మల్లికార్జునవర్మ, సీఐ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఫిజియోథెరపీ క్లినిక్ వద్ద సక్షమ్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అరుణ్ చైతన్య, వైద్యురాలు నందిని సౌజన్యంతో మంగళవారం ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించారు.

ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ వేడుక

అనంతపురం విద్య: పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. అరవిందనగర్‌లోని బీసీ సంక్షేమ బాలికల వసతి గృహంలో పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిమ్మారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కేశవరెడ్డి, రామమూర్తి, చిదంబరరెడ్డి పాల్గొన్నారు.

'హామీలు అమలు చేయరేం'

అనంత నగరపాలక: ఇచ్చిన హామీలను అమలు చేయలేక కూటమి ప్రభుత్వం రోజుకో అంశాన్ని తీసుకొచ్చి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి విమర్శించారు. మంగళవారం వైకాపా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు రాజకీయంగా అభద్రతా భావంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. కోట్లాది మంది హిందువులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

'జేఎన్‌టీయూలో నిబంధనల ఉల్లంఘన'

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూలో విద్యాలయాల నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఏబీవీపీ నాయకులు విమర్శించారు. మంగళవారం ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకటగోపి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్‌కుమార్‌రెడ్డి జేఎన్‌టీయూను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడారు. జవహర్‌లాల్‌నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయాల చట్టం-2008ను ఉల్లంఘిస్తున్నారని ధ్వజమెత్తారు.

కల్యాణ మండపానికి విరాళం

చెక్కు అందజేస్తున్న పల్లె చంద్రశేఖర్‌రెడ్డి

తపోవనం: డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, విశ్రాంత అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె చంద్రశేఖర్‌రెడ్డి కల్యాణ మండపం నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం అందించారు. నగర శివార్లలో నిర్మించనున్న రెడ్డి సంఘం కల్యాణ మండపానికి విరాళం అందించారు. ఆ సంఘం ప్రతినిధి మధుసూదన్‌రెడ్డికి ఈ విరాళం అందించారు. పల్లె చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇటుకలు, ఇసుక, సిమెంటు విరాళంగా ఇస్తామన్నారు.

గ్లోబల్ పాఠశాలకు సీబీఎస్ఈ గుర్తింపు

కేకు కోస్తున్న పాఠశాల యాజమాన్య ప్రతినిధులు

అనంత నగరపాలక: గ్లోబల్ పాఠశాలకు సీబీఎస్ఈ గుర్తింపు రావడం ఒక సువర్ణ అధ్యాయం అని యాజమాన్య ప్రతినిధులు పేర్కొన్నారు. సీబీఎస్ఈ గుర్తింపు రావడంతో పాఠశాలలో కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. యాజమాన్యం దూరదృష్టి, డీన్ ఆంజనేయులు, ప్రధానాచార్యులు జ్యోతిర్మయి, తల్లిదండ్రుల విశ్వాసం వల్లే సాధ్యం అయిందన్నారు.

శుభస్వీకరణ

కీ॥శే॥ ఒడుగు వెంకటరెడ్డి @ OVR గారు

Amirican School of Nursing, Ananthapur,
Vimala School of Nursing, Anantapur
(OVR విద్యా సంస్థల అధినేత, తిరుపతి)

విద్యార్థుల సంక్షేమమే తన ధ్యేయంగా భావించి, తండ్రిలా బాధ్యత వహించి, ఎందరో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ప్రసాదించి, మా శ్రేయస్సు కొరకు అహర్నిశలు శ్రమించిన మా తండ్రిగారు శ్రీ ఒడుగు వెంకటరెడ్డి @ OVR గారు తేది. 29.01.2026న గురువారం స్వర్గస్థులైనారు.

తదుపరి కర్మక్రియలు తేది. 12.02.2026 గురువారం ఉ॥ 10 గంటలకు మా స్వగృహం బాలాజీ కాలనీ, డి.నెం.547, తిరుపతి నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

శోకతప్త హృదయాలతో...

కుమారుడు: ఒడుగు శ్రీకాంత్ రెడ్డి
మరియు కుటుంబ సభ్యులు

(c) eenadu

ఈనాడు అన్నమయ్య
బుధవారం ఫిబ్రవరి 11, 2026 5

దేవతామూర్తుల వేషధారణలో కళాకారులు

ముత్యపు పందిరిపై ముగ్ధ మనోహరుడు

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీనివాస మంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజైన మంగళవారం దేవదేవుడు ఉదయం సింహ వాహనంపై యోగ నార సింహుని రూపంతో భక్తలకు దర్శనమి చ్చారు. రాత్రి ముత్యపు పందిరి వాహ నంపై కాళీయ మర్దనుడిగా ముగ్ధ మనో హర రూపంలో దేవేరులతో కలసి విహరిం చారు. వాహన సేవల్లో దేవతామూర్తుల వేషధారణతో భక్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూప రింటెండెంట్ రమేష్‌బాబు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు మునికు మార్, ధనశేఖర్, కంకణభట్టర్ బాలాజీ రంగాచార్యులు, ఆలయ అర్చక బృందం బృందం పాల్గొన్నారు.



ముత్యపు పందిరిపై కాళీయ మర్దనుడి రూపంతో దేవేరులతో శ్రీనివాసుడి దర్శనం

ప్రభుత్వ సర్వీసులకూ ప్రీపెయిడ్

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: చరవాణి, టీవీ లకు వినియోగదారులు రీ ఛార్జింగ్ చేయడం చూస్తున్నాం. ఇదే తరహాలోనే ప్రభుత్వ విద్యుత్తు సర్వీ సులకు రీ ఛార్జింగ్ (ప్రీపెయిడ్) విధానానికి ఏపీఎస్పీ డీసీఎల్ సంస్థ శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ విద్యుత్తు సర్వీసులకు త్వరలో ప్రీ పెయిడ్ విధానాన్ని ప్రారంభి స్తున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ సోమ వారం జరిగిన అధికారుల సమీక్షలో పేర్కొన్నారు. ఈ దిశగా అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు.

స్మార్ట్ మీటరు

కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

జిల్లాలోని ప్రభుత్వ సర్వీసులకు ఇప్పటికే స్మార్ట్ మీటర్లు అమర్చారు. స్మార్ట్ మీటర్ల మొత్తానికి కమాండ్ కంట్రోల్ రూమ్ ఉంటుంది. ప్రీపెయిడ్ విధానంలో మూడు రోజుల ముందే బిల్లు చెల్లింపు గడువు ముగి యనుందని వినియోగదారునికి మెసేజ్ వస్తుంది. బిల్లు చెల్లించకుంటే ప్రభుత్వ సర్వీసుకు విద్యుత్తు సరఫరా ఆగిపోతుంది. తర్వాత బిల్లు చెల్లింపు జరిగిన గంట లోపే ఆటోమెటిక్‌గా సరఫరా పునరుద్ధరణ చేస్తారు.

అన్నమయ్య ప్రభుత్వ సర్వీసులు **13,390**

● ఈ ప్రక్రియ స్మార్ట్ మీటర్లు అమర్చిన కంపెనీ ఆధీనంలోనే కొన సాగుతోంది. పదేళ్ల పాటు కొన సాగనుండగా.. తర్వాత ఏపీఎస్పీ డీసీఎల్ పరిధిలోకి రానుందని ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు.

గుట్టకు గుండుకొట్టి.. మట్టి కొల్లగొట్టి!

తిరుపతి రోడ్డు ఎర్రగానిమిట్ట వద్ద యంత్రాల తవ్వకాలతో గుల్లవుతున్న గుట్ట

మదనపల్లె పట్టణం, పుంగనూరు, ములకలచెరువు, కురబలకోట, న్యూస్‌టుడే : కొండలు, గుట్టలను గుల్లచేస్తున్నారు. అభివృద్ధి ముసుగులో అవసరానికి మించి మట్టిని తోడేస్తున్నారు. మదనపల్లె పట్టణ శివారు ప్రాంతాల్లో యథేచ్ఛగా సాగుతున్న మట్టి దందా ఇది. ప్రత్యేకించి సెలవు రోజుల్లో భూకబ్జాదారులు, మట్టి మాఫియా చెలరేగిపోతోంది. జేసీబీలు, ఇటాచీలు వినియోగించి గుట్ట లను తోడేసి.. మట్టిని ఊడ్చేసి చదును చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎటు చూసినా గుట్టలు గుల్ల చేస్తున్న దృశ్యాలే కన్పిస్తున్నాయి. ప్రకృతి వనరుల విధ్వంసం కొనసాగుతోంది.

● ప్రస్తుతం పట్టణ శివా రులో గుంట (రెండున్నర సెంట్లు) రూ.40 లక్షలు ధర పలుకు తోంది. తిరుపతి వెళ్లే దారిలో ఎర్రగాని మిట్ట వద్ద గుట్టను తోడేసి అభివృద్ధి ముసుగులో వందల లోళ్ల మట్టిని తర లించారు. టిడ్కో ఇళ్లకు వెళ్లేదారిలో కుడివైపున ఉన్న గుట్టను తవ్వేస్తున్నారు.

● మదనపల్లె జిల్లా కేంద్రం కావడంతో భూమి ధరలు అనూహ్యంగా పెరిగాయి. దీంతో భూక బ్జాదారులు గుట్టలను ఆక్రమించి అభివృద్ధి పనులకు మట్టిని తోడుకుంటున్నామని నమ్మించి అవసరాలకు మించి తోడేస్తు న్నారు. ● బీకే పల్లె కాలనీ సమీపంలో ఉన్న గుట్టను మట్టి కోసం చాలా వరకు తవ్వేశారు. ఆ ప్రాంతంలో ఉన్న భూమిని కొందరు ఆక్రమించి ప్లాట్లు చేసి విక్రయిం చారు. ఇందులో కొంత భూమిని రెవెన్యూ అధికారులు ఆక్రమించుకున్నారు.

● పుంగనూరు మండలం ఏట వాకిలి చెరువులో యథేచ్ఛగా యంత్రాలు, ట్రాక్టర్లతో మట్టి తవ్వ కాలు సాగిస్తున్నారు. సుగాలిమిట్ట, బోయకొండ రోడ్డు, రొంపిచర్ల మండలం బోడిపాటివారిపల్లె నిరంతరాయంగా మట్టి తవ్వకాలు సాగుతున్నాయి. టిప్పర్ మట్టి రూ.3 వేలు, ట్రాక్టరు రూ.500 లతో అక్రమార్కులు మట్టిని తర లిస్తున్నారు. ఈ తవ్వకాలతో ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా ఆదాయం రావడం లేదు. నాటి వైకాపా ప్రభుత్వంలోనూ, నేటి కూటమి ప్రభుత్వంలోనూ తవ్వకాలు సాగుతూనే ఉన్నాయి.

ఎక్కడెక్కడ ఏం చేస్తున్నారంటే...

● కదిరి రోడ్డు అమ్మచెరువు మిట్టలో ఉన్న గుట్టలను భూక బ్జాదారులు మాయం చేస్తున్నారు. బండరాళ్లను పగలగొట్టి నిర్మాణాలు చేపడుతున్నారు. గుట్టను కొద్దికొద్దిగా తవ్వేసి గుంటలు లెక్కన అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు.

● బెంగళూరు రోడ్డు చిప్పిలి వద్ద, చీకలబైలు, కొళ్లబైలు, పొన్నూటిపాళెం సమీపంలోని గుట్టలు ఒక్కొక్కటిగా కను మరుగవుతున్నాయి. విచక్షణారహిత తవ్వకాలతో ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది.

పట్టువస్త్రాలతో ట్రస్టుబోర్డు సభ్యురాలు సుబ్బలక్ష్మి, ఏఈవో హరిదాస్, అధికారులు

మల్లన్న కదిలొచ్చె.. ముక్కంటి సంతసించె!

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివ రాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీశైలం శ్రీభ్రమరాంబిక సమేత శ్రీమల్లికార్జున స్వామి ఆలయం తరఫున అధికారులు ఇక్కడి శ్రీజ్ఞాన ప్రసూ నాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి మంగళవారం పట్టువస్త్రాలను సమర్పిం చారు. శ్రీశైలం ఆలయ ఏఈవో హరిదాస్, ట్రస్టు బోర్డు సభ్యురాలు సుబ్బలక్ష్మి దంప తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పేదలకు వరం పీఎం జేజేబీవై

▸ రూ.436తో రూ.2 లక్షల బీమా ▸ బ్యాంకు ఖాతా ఉన్న పేదలకు వర్తింపు

పీలేరు, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన (పీఎం జేజేబీవై) పేదలకు వరం. బీమా తీసుకున్న వ్యక్తి సహజంగా మరణిస్తే రూ.2 లక్షలు నామినీకి ఇస్తారు. ఏదేనీ బ్యాంకుల్లో ఖాతా ఉన్న 18-50 ఏళ్ల పేదలు రూ.436 బీమా స్కీంలో చెల్లించి బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయాలి. ఈ బీమా ఏడాది పాటు అమలులో ఉంటుంది. ఈ సమ యంలో బీమాదారులు సహజంగా, ఊహించని ప్రమాదంలో మృతి చెందితే 30 రోజుల్లో బీమా సొమ్ము కోసం దరఖాస్తు చేయాలి. దీంతో పాటు.. రేషన్, ఆధార్‌కార్డు, మరణ ధ్రువపత్రం, బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలి. ఈ పథకం కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

కైలాష్‌కు రూ.2 లక్షల చెక్కు అందజేస్తున్న మేనేజర్ హేమచంద్రయ్య

● **ఎవరికి వర్తించదంటే..** ప్రమాదకర పనులు చేసిన పుడు, తప్పుడు ప్రాతినిధ్యం, చట్టవిరుద్ధ కార్యకలాపాలు, మాదక ద్రవ్యాలు వినియోగిం చడం, ఆత్మహత్య చేసుకున్న పుడు బీమా సొమ్ము అందదు.

☛ పీలేరు మండలం తల పుల ఏపీ గ్రామీణ బ్యాంకులో బీమా చేసిన ముత్యా లమ్మ (36) అనారోగ్య సమ స్యతో మృతి చెందారు. ఆమె భర్త కైలాష్ నామినీ కావ డంతో బీమా సంస్థ మంజూరు చేసిన రూ.2 లక్షల చెక్కును గ్రామీణ బ్యాంకు మేనేజరు హేమ చంద్రయ్య ఇటీ వల అందజే శారు.

ఎప్పుడు తీసుకోవాలంటే...

అర్హులైన వారు బ్యాంకు ఖాతా ఉంటే.. మే 31వ తేదీలోగా నమోదు చేసుకోవాలి. కొత్త సభ్యులు ఆ ఏడాది వర్తించేందుకు యాక్టివేట్ చేసుకోవాలి. ప్రీమియం రూ.436 చెల్లించి ఆరోగ్యంగా ఉన్నట్లు స్వీయ ప్రకటన జతచేసిన తరువాత మాత్రమే కవరేజీ ప్రారంభమవు తుంది. బీమా వర్తింపు జూన్ ఒకటో తేదీన తొలగిస్తారు. మే చివరన మళ్లీ రూ.436 చెల్లించి స్వయంచాల కంగా బీమా పునరుద్ధరించుకోవాలి. ప్రధాన మంత్రి జె-1 యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది. బీమా తీసుకున్న వ్యక్తి మృతి చెందాక ధ్రువపత్రాలు సమర్పించి క్లెయిమ్ స్థితి ఆన్‌లైన్‌లో తనిఖీ చేసుకోవచ్చు. ఇంటర్నెట్‌లో ఆధారాలు ఉపయోగించాలి.

ప్రయోగాలకు బాసట.. భావి ఎడిసన్‌లకు బాట

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: తన ఆవిష్క రణల ద్వారా మానవ జాతిని ప్రభావితం చేసిన గొప్ప శాస్త్రవేత్తల్లో థామస్ ఆల్వా ఎడిసన్ ఒకరు. అమెరికాకు చెందిన ఈ శాస్త్రవేత్త. ఎలక్ట్రికల్ బల్బు, ఫోనోగ్రాఫ్, మోషన్ పిక్చర్ కెమెరా, టెలిఫోన్-టెలిగ్రాఫ్ పనితీరును మెరుగుపర చడం వంటి ఎన్నో అద్భుత ఆవిష్కరణలకు ఆద్యుడు. ప్రస్తుతం మనం వినియోగిస్తున్న అనేక వస్తువులకు ఎడిసన్ పరి శోధనలే మూలం. నేడు ఆయన జయంతి సంద ర్భంగా జిల్లాలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల పని తీరుపై కథనం.

■ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్ప థాన్ని పెంపొందించి వారిని పరిశోధనల దిశగా ప్రోత్సహించ డమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేసింది. దీంతో విద్యార్థులు తమలోని నైపుణ్యా లకు పదును పెట్టి భావి శాస్త్రవేత్తలుగా ఎదుగుతున్నారు.

■ ల్యాబ్ మంజూరుతో ఒక్కో పాఠశాలకు రూ.12 లక్షలు, ఏటా రూ.2 లక్షల వరకు నిర్వహణ నిధులు అందిస్తారు. నవ్యావిష్కరణలు చేసేలా టీచర్లు ప్రోత్సహిస్తారు.

జాతీయ స్థాయిలో గుర్తింపు

■ జిల్లాలోని కలికిరి సైనిక్ పాఠశాలలో 7వ తరగతి విద్యార్థి నిహాల్ కృష్ణ, గైడ్ టీచర్ చైతన్య ఆధ్వర్యంలో 'రిమోట్ కంట్రోల్ ఫీల్డ్ స్మోకర్' పరికరాన్ని రూపొందించాడు. పంట పొలాలపై సులభంగా క్రిమి సంహారక మందు లను పిచికారి చేయడం, కొలతలు తీయడానికి ఈ పరికరం ఉపయోగపడుతుంది. పూర్తి ఆటో మేటిగ్గా.. జీపీఎస్ అనుసంధానంతో ఇది పనిచేస్తుంది. 2.5 కిలోల బరు వును మోయగలదు. 2024లో ఇది జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రాజె క్టుగా ఎంపికైంది.

జిల్లాలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు: **23**

■ చిట్వేలు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మహమ్మద్ రిహాన్, షేక్ ముజాహిద్ గైడ్ టీచర్ శివనారాయణగౌడ్ ఆధ్వ ర్యంలో నర్సరీ శాంప్లింగ్స్ కోసం ఆటోమేటిక్ సన్‌షేడ్ ప్యాడ్‌ను రూపొందించారు. ఈ ప్రాజెక్టు జాతీయ స్థాయిలో మొదటి బహు మతి గెలుచుకుంది.

ముప్పు తప్పిస్తారు.. రెప్పలా కాస్తారు!

☛ పోలీసు విధుల్లో మహిళల సత్తా ☛ ఠాణాల్లో పెరుగుతున్న ప్రాతినిధ్యం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : నిత్యం ప్రజలను కంటికి రెప్పలా కాపలా కాసేది పోలీసు వ్యవస్థ. అలాంటి శాఖలో మహిళలు రాణించాలంటే చాలా ఇబ్బందులు ఉంటాయనేది ఒకప్పటి మాట.. నేడు పురుషులకు తామేమీ తీసిపోమని మహిళలు నిరూపిస్తున్నారు. కఠోర శిక్షణతో విధుల్లో చేరుతున్నారు. కేసుల పరిశీలన, పరిశోధనలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ వరకు మహిళల సంఖ్య పెరుగుతోంది. డీసీఆర్‌బీ, సీసీఎస్, శక్తి బృందం, ట్రాఫిక్, ఏఆర్, ట్రాఫిక్, ఐటీ విభాగాల్లో కొనసాగుతున్నారు. ఇది వరకు కంప్యూటర్ గదులకే పరిమిత మైన మహిళా సిబ్బంది ఇప్పుడు ఉన్న తాధికారుల ఆదేశాలతో ఎస్కార్ట్, స్టేషన్ ఇన్‌ఛార్జులు, సెంట్రీలు, కోర్టు విధులు, శాంతిభద్రతల అదనపు బందో బస్తులు వంటి బాధ్యతలు నిర్వహిస్తూ పురుషులకు తామేమీ తీసిపోమని నిరూపిస్తున్నారు. ప్రభుత్వం మహిళలకు కల్పించిన రిజర్వేషన్ కూడా మహిళల్లో చైతన్యం తెచ్చి ఉద్యోగాల్లో చేరేలా ప్రోత్సహిస్తోంది.

జిల్లాలో మహిళా సిబ్బంది

ఎస్ఐలు	5
ఏఎస్ఐలు	7
హెడ్‌కానిస్టేబుళ్లు	3
ఏఆర్ సిబ్బంది	7
కానిస్టేబుళ్లు	48

కవాతు చేస్తున్న మహిళా పోలీసు సిబ్బంది

జూదాలు కట్టడి చేశా

పెద్దమండ్యం మండలంలో కోడిపందాలు, జూదాలు ఎక్కువ. సారా, గంజాయి విక్రయాలూ సాగేవి. సగం నేరాలకు ఇవే కారణం. ఎస్ఐగా బాధ్య తలు స్వీకరించిన వెంటనే జూద నివారణ చర్యలపై దృష్టి సారించా. సంక్రాంతి సమ యంలో పకడ్బందీగా వీటిని అరికట్టా. ఒత్తి డులు ఎదురైనా అధిగమించా. మదనపల్లె రూరల్, ముదివేడు స్టేషన్ల పరిధిలో శిక్షణ ఎస్ఐగా పనిచేశా. అక్రమాలకు అడ్డాగా ఉన్న మండలంలో మహిళా ఎస్సైగా శాంతిభద్రత లకు ప్రాధాన్యం ఇస్తున్నా. ప్రజల సహకారం బాగుంది. **- పి.శ్రావణి, ఎస్ఐ, పెద్దమండ్యం**

ఖాకీ దుస్తులే ధైర్యం

మహిళగా ఉన్నప్పుడు పోలీసు లను చూస్తే భయం అనిపించేది. వ్యక్తిని శక్తిగా మార్చేది ఖాకీ దుస్తులే. ప్రస్తుతం పోలీస్ స్టేష న్‌కు రావాలంటేనే మహిళలు జంకుతున్నారు. అలాంటి వారికి అండగా నిలిచి న్యాయం చేయడం సంతృప్తినిస్తోంది. గ్రామీణ ఎస్సైగా ఓ మహిళ అదృశ్యం కేసును ఛేదించాను. ఆమెను భర్తే చంపినట్లు ఆధారా లతో సహా నిరూపించి శిక్ష పడేలా చేశాను. ఇలాంటివెన్నో విధుల్లో రాటుదేలేలా చేస్తాయి. ప్రస్తుతం మదనపల్లె పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్నా. ట్రాఫిక్ స్తంభించకుండా ఎప్పటిక ప్పుడు అప్రమత్తంగా ఉంటూ సవాలుగా తీసు కుని విధులు నిర్వర్తిస్తున్నా. **- గాయత్రి, ట్రాఫిక్ ఎస్ఐ, మదనపల్లె**

పేద చిన్నారులకు ఉచిత కార్పొరేట్ విద్య

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో చదువుకునేందుకు వీలుగా 25 శాతం సీట్లు కేటాయిస్తూ.. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అయిదేళ్లు నిండిన పిల్లలకు ఒకటో తరగతిలో ప్రవేశించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. 2026-27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో వారి నివాస సమీప ప్రాంతంలో ఉన్న ఏ ప్రైవేటు పాఠశాలనైనా ఎంచుకునే అవకాశం కల్పించారు. ఈ నెల 20వతేదీ నుంచి మార్చి 10లోపు http://e.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ఇవి తప్పనిసరి: ఐబీ/సీబీఎస్ఈ/ఐసీఎస్ఈ సిలబస్‌లు బోధిస్తున్న పాఠశాలల్లో ప్రవేశాలకు 02.04.2020 నుంచి 31.3.2021 మధ్య జన్మించి, అయిదేళ్ల వయసు నిండి ఉండాలి. స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశాలకు 02.6.2020 నుంచి 31.5.20221 మధ్య జన్మించి అయిదేళ్ల వయసు నిండి ఉండాలి. చిరునామా ధ్రువీకరణకు తల్లిదండ్రుల ఆధార్/ఓటరు/రేషన్/భూమి హక్కు పత్రాలు/ ఉపాధి పథకం జాబ్‌కార్డు/పాస్‌పోర్టు/డ్రైవింగ్ లైసెన్సు/ విద్యుత్తు బిల్లు/ అద్దె ఒప్పంద పత్రం ఏదైనా ఒకటి సమర్పించాలి. దరఖాస్తులను గ్రామ సచివాలయం/ మండల విద్యాధికారి కార్యాలయం/ పాఠశాలల్లో సమర్పించవచ్చు.

వివరాలకు **18004258599** టోల్ ఫ్రీ నంబరులో సంప్రదించవచ్చు

ఆవుల పబ్బం.. చరితకు దర్పం

పూర్వీకుల త్యాగాలు, నాడు గోవులకున్న ప్రాధా న్యాన్ని గుర్తుచేసే ఉత్సవమే ఆవుల పబ్బం. 13వ శతాబ్దంలో నెల్లూరు ప్రాంతాన్ని పరిపాలిస్తున్న మనుమసిద్ధి పశువుల మేతపై పుల్లరి పన్ను విధించాడు. ఆ ప్రాంతానికి పశువులను తీసుకొ చ్చిన కాటమరాజు దీనిని వ్యతిరేకించాడు. దీంతో ఇద్దరి మధ్య జరిగిన యుద్ధంలో కాటమ రాజు మరణించగా మద్దతుదారులు రాజు తమపై దండెత్తే అవకాశం ఉందని వివిధ ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వచ్చింది. కొందరు గడ్డంవారిపల్లె రెవెన్యూ పరిధిలోని ఎద్దలకొండకు వచ్చారు. యుద్ధంలో వీర మరణం పొందిన కాటమరాజును దైవంగా కొలుస్తూ పశువు లను పవిత్రంగా పూజిస్తూ వచ్చారు. నాటి నుంచి మహా శివరాత్రి ముందు వచ్చే గురు, శుక్రవారాల్లో ఆవుల పబ్బం పేరిట పండగ నిర్వహిస్తారు. సాంప్రదాయంగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఈ నెల 12, 13వ తేదీల్లో 15 గ్రామాలు ఐకమత్యంగా కలసి పరికిదొన సమీపంలోని ఎద్దలకొండలోని కాట మరాజు ఆలయం వద్ద నిర్వహిస్తారు. **- న్యూస్‌టుడే, చౌడేపల్లె**

కాటమరాజు విగ్రహం

రేపు తిరుపతిలో కిసాన్ మేళా

తిరుపతి (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ వర్సిటీ పరిధి లోని తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో వ్యవసాయశాఖ సహకారంతో ఈ నెల 12న కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు పరి శోధన స్థానం ఏడీఆర్ సుమతి తెలిపారు. 'సమగ్ర వ్యవసాయం' అనే అంశంపై నిర్వహిం చనున్న మేళాలో వ్యవసాయ, అనుబంధ రంగా ల్లోని సాంకేతిక అంశాల ప్రసంగాలు, రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి, ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. తిరుపతి, చిత్తూరు, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప జిల్లాల నుంచి రైతులు హాజ రుకానున్నట్లు తెలిపారు.

ఒకే వీధి.. రెండు రాష్ట్రాలు

పుంగనూరు మండలంలోని తమ్మరాజుపల్లెలోని కర్ణాటక ఇళ్లు

పుంగనూరు మండలం తమ్మరాజుపల్లెలో 22 ఇళ్లు ఒకే వీధిలో ఉన్నాయి. ఈ వీధిలో కొంత భాగం తర్వాత కర్ణాటక రాష్ట్రానికి చెందిన మూడు కుటుంబాలు ఉన్నాయి. గ్రామం ఒక్కటే, ఒకే వీధి.. కానీ రాష్ట్రాలు మాత్రం వేర్వేరు. భూములు సైతం కర్ణాటక రాష్ట్ర పరిధిలోకి రావడంతో రేషన్‌కార్డులు, భూముల పత్రాలు, పింఛన్లు, బూడిదేరు నుంచి అక్కడే పొందుతున్నారు. పండగలొస్తే అంతా కలిసిమెలిసి జరుపుకొంటారు. ఈ మూడు ఇళ్లను కిరిమిని మిట్ట మజరా కొత్తఇండ్లుగా పిలుస్తున్నారు. ఆంధ్రకు చెందిన ఇళ్లలో వారు కూడా తోటలు కాపాడుకుంటూ బెంగళూరుతో సంబంధాలు కలిగి ఉన్నారు. **- న్యూస్‌టుడే, పుంగనూరు**

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటలు, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించ నుంది. సోమవారం శ్రీవారిని 74,130 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.4.03 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద మంగళవారం భక్తులకు 15 వేల సర్వ దర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి బుధవారం వేకువ జామున మూడు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తు లకు మరో 2 వేల టోకెన్లు జారీ చేశారు.

పట్టాభిరామా.. తితిదేకు పట్టదు కనుమా!

పట్టాభి రామాలయ రాజగోపురం

ఘన చరితమున్న వాల్మీకిపురం పట్టాభిరామాలయంలో సిబ్బంది లేక ఇబ్బందులు తప్పడం లేదు. ఆలయంలో ఉషోదయాన సుప్రభాతం, అన్నమాచార్యుడి సంకీర్తనలను వినిపించేందుకు ఏర్పాట్లు ఉన్నా ఎలక్ట్రీషియన్ లేకపోవడంతో అవన్నీ మూగబోయాయి. ప్రధానాలయంతో పాటు పాండు రంగ, రంగనాథ, వీరంజనేయ, లక్ష్మీ, చెన్నకేశవ స్వాములు, వాల్మీకి మహర్షి, ఆళ్వార్ల ఉపాలయాలు ఉన్నాయి. వీటి నిర్వహణకు ముగ్గురు అర్చకులు అవసరం కాగా ఉన్నది ఒక్కరే. పరిచారికులు నలుగురికి ఇద్దరే ఉన్నారు. ముగ్గురు స్వీపర్లకు ఒక్కరూ లేరు. తితిదే అధికారులు పట్టించుకోకపోవడంతో పట్టాభి రామా పట్టించుకొనుమా అని భక్తులు వేడుతున్నారు. **- న్యూస్‌టుడే, వాల్మీకిపురం**

పన్ను నొప్పి.. తలబొప్పి

■ గ్రంథాలయాలకు అందని సెస్సు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో మండలానికి ఒక డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేస్తా మని గొప్పలు చెప్పి తుస్సు మనిపించారు. అప్పట్లో గ్రంథాలయాలకు చెల్లించాల్సిన సెస్సు కూడా చెల్లించకుండా చేతులెత్తేయడంతో గ్రంథాల యాల నిర్వహణ, అభివృద్ధి కుంటుపడింది. దీంతో చేసేదేమీలేక చాలీచా లని సౌకర్యాలతో నెట్టుకురావాల్సిన పరి స్థితి ఏర్పడింది. నేటికీ స్థానిక సంస్థల నుంచి పన్ను బకా యిలు ఖాతాలకు చేర కపోవడంతో నిర్వ హణ అధ్వానంగా మారింది. గ్రంథ పాలకులు, పాఠకుల ఇక్కట్లు వర్ణనాతీ తంగా మారాయి.

పీలేరు గ్రంథాలయం

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇదీ పరిస్థితి

● ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 171 గ్రంథాల యాలున్నాయి. వీటిలో రెగ్యులర్, పొరుగు సేవల్లో 48 మంది ఉద్యోగులు పనిచేస్తు న్నారు. ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా రూ.33 కోట్లు బకాయిలు అలానే ఉన్నాయి. మదన పల్లె, పీలేరు, రాయచోటి, పుంగనూరుల్లో లక్షల్లో బకాయిలు అలానే ఉండిపోయాయి.

నిర్వహణ చేయాల్సిందిలా..

పుర పాలికలు, పంచాయతీల్లో గ్రంథా లయాల అభివృద్ధికి ప్రత్యేక పన్ను ప్రజల నుంచి వసూలు చేస్తారు. ఆ మొత్తంలో గ్రంథాలయాలకు చెల్లించాలి. ఇలా చెల్లించిన సెస్సుతో సిబ్బందికి వేతనాలు, గ్రంథాలయాలకు కావాల్సిన పుస్తకాలు, గ్రంథాలు, దిన పత్రికలు, పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్త కాలు, ఉద్యోగ ప్రకటనలు, కావాల్సిన అభివృద్ధి పనులు చేపట్టడం తదితరా లకు వాటికి ఖర్చు చేస్తారు.

అన్నివిధాలా ఇక్కట్లు

ప్రజల నుంచి పంచాయతీ అధికారులు పన్ను వసూలు చేస్తున్నారు. గ్రంథాలయాలకు మాత్రం చెల్లించకుండా రూ.కోట్లలో బకాయిలు అలానే వదిలేశారు. దీంతో నిర్వహణ కుంటు పడుతోంది. పాఠకులకు కావాల్సిన పుస్తకాలు కొనుగోలు చేయాలన్నా సరిపడా నిధులు లేకపోవడంతో వీటి నిర్వహణ కష్టంగా మారిందని గ్రంథాలయ అధికా రులు చెబుతున్నారు.

బకాయిలు ఇస్తేనే మనుగడ

స్థానిక సంస్థలు బకా యిలు చెల్లిస్తేనే గ్రంథా లయాల మనుగడ సాధ్యం. నిర్వహణ సజావుగా సాగాలంటే ఆయా పురపాలికలు, పంచాయతీలు వెంటనే సెస్సు రూపంలో వచ్చిన నగదును ఖాతాల్లో జమ చేయాలి. రానున్న పోటీ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని పుస్త కాలు కొనుగోలు చేసి పాఠకులకు అందుబా టులో ఉంచాలంటే నిధుల కొరత వెంటా డుతోంది. **- శర్మ, జిల్లా కార్యదర్శి, గ్రంథాలయ సంస్థ**

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

పశుగ్రాసం.. ప్రభుత్వ సాయం

వీబీ-జీ రామ్-జీ పథకంలో వందశాతం రాయితీ

కలకడ, న్యూస్‌టుడే : జిల్లాలో రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. పశువుల పెంపకానికి ప్రభుత్వం చేయూతనిస్తోంది. గ్రాసం పెంచేందుకు రాయితీలు అందజేస్తూ పాడి పరిశ్రమను మరింత ప్రోత్సహిస్తోంది. వీబీ జీ రామ్ జీ పథకంలో పశుగ్రాసం పెంచే రైతులకు వంద శాతం రాయితీ లభిస్తోంది. భూమి దున్నడం, గ్రాసం విత్తనాలు, ఎరువులకు అవసరమైన నిధులు ఇవ్వడంతో జిల్లాలో పశుసంవర్ధకశాఖ రైతులకు అవగాహన కల్పిస్తూ గడ్డి సాగు వైపు దృష్టి సారించేలా చర్యలు చేపట్టింది.

సాగవుతున్న పశుగ్రాసం

పశుగ్రాసం పెంపకం..లభించే రాయితీలు (రూ.లలో)

విస్తీర్ణం (సెంట్లలో)	కూలీల వేతనం	సామగ్రి ధర	ఆర్థిక సాయం
50	15 వేలు	17,992	32,992
40	12 వేలు	14,394	26,394
30	9 వేలు	10,785	19,795
20	6 వేలు	7,197	13,195
10	3 వేలు	3,559	6,559

పాడి రైతులకు ఉపయోగం

పాడి పశువులకు తగిన పౌష్టికాహారం సులభంగా అందడంతో పాటు పాల ఉత్పత్తి పెరుగుతుంది. పాల దిగుబడితో రైతుల ఆర్థిక స్థిరత్వానికి దోహదం చేస్తోంది. రైతులకు వ్యవసాయ, విత్తన, ఎరువుల ఖర్చులకు ప్రభుత్వం పూర్తిగా రాయితీ ఇస్తోంది. పాడి పోషకులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటే ఎంతో ఉపయోగం. **- గుణశేఖర్‌పిళ్లై, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి**

ఇవీ వివరాలు..

ఒక్కో రైతుకు గరిష్ఠంగా 50 సెంట్ల వరకు పశుగ్రాసం సాగుకు అనుమతి ఉంది. జాబ్‌కార్డు కలిగిన రైతులకు మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది. అయిదెకరాల్లోపు భూమి కలిగిన ఎస్సీ, ఎస్టీ, సన్నకారు రైతులు అర్హులు. రైతు సేవా కేంద్రం, మండలంలోని పశువైద్యాధికారులను సంప్రదించి దరఖాస్తు చేయాలి. అధికారులు పరిశీలించి నీటి వసతి కలిగిన, మామిడి తోటలు కాకుండా బీడుగా ఉండే భూమిలో సాగు చేసుకొనే రైతులకు ఎంపిక చేస్తారు. అనుమతి లభించిన వారు అధికారుల పర్యవేక్షణలో పశుగ్రాసం పెంచాల్సి ఉంటుంది.

రాయల రాజసం.. సాంకేతిక దర్పణం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: గోపురాలు.. భగవన్నిలయాలైన ఆలయాలకు మార్గంగా నిలుస్తాయి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన రాజగోపురం చారిత్రాత్మక మహాకట్టడంగా ఎంతో గుర్తింపు పొందింది. విజయనగర రాజుల కాలంలో నిర్మించినప్పటికీ అప్పుడు.. ఇప్పుడూ ఎప్పుడూ తనదైన రాజసంతో భక్తకోటికి స్వాగతిస్తోంది.

నవయుగ నిర్మాణ సంస్థ నిర్మించిన రాజగోపురం

ఏళ్లనాటి కట్టడాలు..

1509 నుంచి 1529 దాదాపు ఇరవై ఏళ్ల పాటు రాజ్యపాలన చేసిన విజయనగర సామ్రాజ్యాధీశుడైన శ్రీకృష్ణదేవరాయలు 1516న శ్రీకాళహస్తిలో రాజగోపురాన్ని నిర్మించినట్లు చారిత్రాత్మక ఆధారాల ద్వారా తెలుస్తోంది. శత్రురాజైన గజపతులను ఓడించి తన విజయ ప్రస్థాన ప్రతీకగా 136 అడుగుల ఎత్తుతో ఏడు అంతస్థులతో ఈ మహాకట్టడాన్ని నిర్మించినట్లు ఆధారాలు విశదపరుస్తున్నాయి. అంతటి మహా కట్టడం.. 2010 మే 26వ తేదీన పేకముక్కలా కుప్పకూలింది.

సిమెంటు, స్టీలు వాడకుండా..

ప్రస్తుత రోజుల్లో.. చిన్నపాటి కట్టడమైనా సిమెంటు, స్టీలు లేకుండా నిర్మించడం కష్టమే. శ్రీకృష్ణదేవరాయలు హయాంలో నిర్మించినట్లుగానే ప్రస్తుతమున్న నూతన కట్టడాన్ని నిర్మించడం నేటి సాంకేతికతకు అద్దం పడుతోంది. కుప్పకూలిన రాజగోపురాన్ని సందర్శించిన ఐఐటీ నిపుణులు, గోపుర అధ్యయనాల బృందం పాత పద్ధతులతోనే తిరిగి గోపురాన్ని నిర్మించాలని సంకల్పించింది. ఈ నిర్మాణాన్ని ఉచితంగా కట్టించేందుకు నవయుగ నిర్మాణ సంస్థ ముందుకొచ్చింది. ఇంతటి మహాకట్టడం నిర్మాణంలో సిమెంటు, స్టీలు వాడకుండా గోపురాన్ని పునర్నిర్మించారు.

చరిత్రకు నిలువెత్తు నిదర్శనం

ప్రధానంగా సున్నంపొడికి కరగబెట్టిన బెల్లం, కరక్కాయల చూర్ణాన్ని కలిపి మిశ్రమంగా తయారు చేసుకుని తద్వారా నిర్మాణ పనులు చేపట్టారు. వాటి ద్వారా.. రాతిబండలు, ఇటుకలను ఎంచక్కా అమర్చుకుంటూ నిర్మాణం పూర్తి చేశారు. ఇక గోపురంపై నిర్మించిన బొమ్మలకు అరటిపండు గుజ్జుతో పాటు సున్నం, బెల్లం, కరక్కాయ మిశ్రమంతో తీర్చిదిద్దారు. 2017 ఫిబ్రవరి 1వ తేదీన నూతన గోపురానికి కుంభాభిషేకం నిర్వహించారు. సిమెంటు కట్టడాలైతే.. మహా అంటే.. వందేళ్లు.. ఇంకా అంటే 150 ఏళ్లు ఉంటే గగనమే. అదే పాత పద్ధతులతో నిర్మిస్తున్న ఈ గోపురం వెయ్యేళ్ల వరకు ఢోకా లేదని సాంకేతిక నిపుణుల బృందం స్పష్టం చేయడం విశేషం.

మల్లయ్యకొండకు 47 ప్రత్యేక బస్సులు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మహా శివరాత్రి సందర్భంగా తంబళ్లపల్లె మండలంలోని తంబళ్లపల్లె, అంగళ్లులో విస్తరించి ఉన్న మల్లయ్యకొండపై వెలసిన మల్లికార్జున ఆలయంలో విశేష పూజలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 15న కొండకు 47 ప్రత్యేక బస్సులు నడపనున్నామని మదనపల్లె ఒకటో డిపో మేనేజర్ డి.ఎ.రమణారెడ్డి తెలిపారు. తంబళ్లపల్లె కొండకు 37, అంగళ్లు 10 బస్సులు నడుస్తాయన్నారు. వీటితో పాటు 42 సాధారణ బస్సులు ఉంటాయన్నారు. ఏఈ రవికుమార్, టీఐ వాలేనాయక్, ఏడీసీ కృష్ణప్ప, ఎస్టీఐ రెడ్డెప్ప, కార్మిక పరిషత్ డిపో కార్యదర్శి నాగరాజు ఉన్నారు. ❖ తంబళ్లపల్లెలోని మల్లయ్య కొండ కింద నుంచి పైకి నడిచే సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వర్తించదని డిపో మేనేజరు తెలిపారు. జిల్లాలోని ఏ ప్రాంతం నుంచైనా కొండ కింద వరకు మాత్రమే ఉచిత ప్రయాణాలు ఉంటాయన్నారు. మహిళలు గమనించాలని సూచించారు.

గంజాయి.. నెల్లూరు టు శ్రీసత్యసాయి

రూ.44.65 లక్షల విలువైన 179 కిలోలు స్వాధీనం

రాయచోటి, న్యూస్‌టుడే: నెల్లూరు నుంచి శ్రీసత్యసాయికి భారీ స్థాయిలో తరలిస్తున్న గంజాయిని మదనపల్లెలో పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఎస్పీ ధీరజ్ కునుబిల్లి రాయచోటిలోని పోలీసు కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మదనపల్లె-తిరుపతి మార్గంలోని ఎర్రగానిమిట్ట వద్ద ముందస్తు సమాచారంతో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. నంబర్ ప్లేట్ లేని ఆటోను వెంబడించి పట్టుకోగా ఉల్లిపాయల బస్తాల మాటున రూ.44.65 లక్షల విలువైన 179 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. ఆటోలో గంజాయి తరలిస్తున్న మదనపల్లె ప్రాంతానికి చెందిన ఆవుల నాగరాజు, సుగుణను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. నెల్లూరు జిల్లా సరిహద్దుల నుంచి మదనపల్లె మీదుగా శ్రీసత్యసాయి జిల్లాకు గంజాయి తరలించాలని మహేష్ అనే వ్యక్తి వీరిని పంపినట్లు తేలిందన్నారు. అక్కడి వరకు చేర్చాలన్నదే ఒప్పందమని చెప్పారు. మహేష్‌తో పాటు మరో ముగ్గురు పరారీలో ఉన్నారని త్వరలోనే వారిని అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, డీఎస్పీ మనోహర్

జిల్లా బహిష్కరణకు చర్యలు.. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ చెప్పారు. రాయచోటి, మదనపల్లె, పీలేరు ప్రాంతాల్లో నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. గంజాయి విక్రయిస్తూ పదేపదే పట్టుబడిన ఇద్దరిపై పీడీ యాక్టు నమోదుతో పాటు జిల్లా బహిష్కరణకు చర్యలు తీసుకోనున్నామని ఆయన వివరించారు. గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన మదనపల్లె డీఎస్పీ మహేంద్ర, సీఐ కళా వెంకట రమణ, ఎస్సై రామకృష్ణారెడ్డి, పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

సకల పాపహరణం.. గోపూజా ఫలం

సనాతన ధర్మంలో గోమాతకు ఉన్న ప్రాభవం మరే ఇతర జంతువుకు లేదు. ఈ పూజనే సకల దేవతల పూజగా పిలుస్తారు. ఎందుకంటే అందరు దేవుళ్లు గోమాతలో కొలువుదీరి ఉంటారన్నది ఐతిహ్యం. అందుకే శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేకువజామున నిర్వహించే గోమాతపూజ విశేష ఆదరణ పొందుతోంది.

ముక్కంటి ఆలయంలో గోమాత పూజ

❖ ఆర్జిత సేవ రుసుం: రూ.200 ❖ ఎంత మందికి అవకాశం: ఒకరు ❖ పూజా సమయం: ఉదయత్పూర్వం 4 గంటలకు ❖ పూజా నిర్వహణ ప్రదేశం: ఆలయంలోని దక్షిణామూర్తి సన్నిధి ❖ పూజా ఫలం : ఆర్థికాభివృద్ధి, ఆరోగ్యసిద్ధి, ఐశ్వర్యం. పూజ తర్వాత భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనం. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

వినతులు సకాలంలో పరిష్కరించాలి: జేసీ

అధికారులతో మాట్లాడుతున్న జేసీ గోవిందరావు

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వినతులను సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జేసీ గోవిందరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. డీడీవో నారాయణరెడ్డి, డీఎస్‌డబ్ల్యూ కో-ఆర్డినేటర్ జగదీష్ పాల్గొన్నారు. ❖ **తిరుపతి(నేరవిభాగం):** ఉద్యోగ జీవితంలో క్రీడలు మానసికోల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని జేసీ గోవిందరావు పేర్కొన్నారు. రెండు రోజులుగా ఎస్వీయూ మైదానంలో నిర్వహిస్తున్న తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల ఎక్సైజ్ శాఖ స్పోర్ట్స్ మీట్‌ను మంగళవారం ప్రారంభించారు. ఉద్యోగులు ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. డీసీ విజయశేఖర్, ఏసీ శ్రీనివాసాచారి, తిరుపతి ఈఎస్ నాగమల్లీశ్వరరెడ్డి, ఏఈఎస్ వాసుదేవ చౌదరి పాల్గొన్నారు.

కావలెను
శ్రీరామ్ చిట్స్ & లైఫ్ ఇన్సూరెన్స్ కం॥ ప్ర. లిమిటెడ్ నందు పనిచేయుటకు యువతి/యువకులు కావలెను.
Qua : Any డిగ్రీ
Salary + Incentives
చిత్తూరు, మదనపల్లి, పలమనేరు, పాకాల, పుంగనూరు, కుప్పం, బంగారుపాళెం.
Divisional Manager : 9849824053
Branch Manager : 9000883237
అడ్రస్ : 11-458, II Floor Velkur Complex, OTK Road, CHITTOOR.

బహిరంగ వేలం
2026 ఫిబ్రవరి నెల : 11, 18, 26 తేదీలు

Vehicle No.	Description	Year
AP07TC2169	AL 3116 IL FBT	2012
TS08UD4449	AL 1616 IL FBT	2017
AP03AD4008	INNOVA EURO 4 2.5 G DIESEL 8 SEATER	2008
AP39NQ9120	VERNA CRDI SX(O) 1.6 DIESEL 5 SEATER	2012
AP04TW0649	AL 3118 IL FBT	2014
AP03CD1405	JCB 3DX	2016
AP39TV0056	MAHINDRA BOLERO PICK UP 1.7T BS6	2021
KA33A-8513	TOYOTA ETIOS DIESEL-P	2015
AP39TK0063	AL DOST PLUS	2020
AP03BJ4444	INNOVA EURO 3 2.5 VX DIESEL 7 SEATER	2015
AP27BD9189	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2016
AP39TN0131	MAHINDRA 475 DI XP PLUS	2020
AP03BW9198	ETIOS VX D DIESEL 5 SEATER	2017
AP26AW6886	ERTIGA VDI BS4 DIESEL 7 SEATER	2013
AP39UK0167	APE E-XTRA FX	2022
AP03TH1044	TATA ACE MEGA XL	2017
KA51C5933	CHEVROLET TAVERA NEO-P	2015
AP37TK5150	MAHINDRA BOLERO PICK UP 1.7T	2019
AP39TC9878	MAHINDRA BOLERO PICK UP 1.7T	2019
TN19J8590	SUMO GOLD EX BS4 DIESEL 8 SEATER	2013
AP03BX6606	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2016
AP39TF1928	FORCE TEMPO TRAVELLER-P	2015
AP39HA9106	JOHN DEERE 5310 HARVESTER	2015
AP03TB6775	SWARAJ MAZDA SARTAJ SCHOOL BUS-P	2013
AP03TB6774	SWARAJ MAZDA SARTAJ SCHOOL BUS-P	2013
AP39AC3935	NEW HOLLAND 3230	2019
AP16DP4966	SCROSS 1.3L ZETA DIESEL 5 SEATER	2016
AP39VF1877	AL 3123N FBT-T	2019
AP03AT4546	EECO 5 STR PETROL 5 SEATER	2011
AP39NS9882	ERTIGA ZDI BS4 DIESEL 7 SEATER	2014
AP03TB8822	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2014
AP03TA8436	BAJAJ RE DIESEL-P	2012
AP39JJ5562	JOHN DEERE 5310 HARVESTER	2021
AP39UP8838	TATA SIGNA 3525.TK BS6 FBT	2023
AP39NP9471	INNOVA EURO 3 2.5 G DIESEL 7 SEATER	2015
AP39NQ8623	ERTIGA VDI BS4 DIESEL 7 SEATER	2013
AP40A5547	SWIFT VXI BS6 PETROL 5 SEATER	2023
AP39WB6923	SWARAJ 843 XM	2022
AP39TH7397	MAHINDRA 275 DI TU	2019
AP31DJ1919	SCROSS 1.6L DELTA DIESEL 5 SEATER	2015
AP39NQ8355	ETIOS D 4D GD DIESEL 5 SEATER	2013
AP26TF1630	TATA LPK 2523 FBT	2016

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసులను పంపడమైనది. కాని ఖాతరు చేయనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి.
వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, NH No.205, తూకివాకం గ్రామం, RPR కన్వెన్షన్ సెంటర్ ప్రక్కన, తిరుపతి-517320
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
డి.నెం.19-03-13/కె, 1వ అంతస్తు, హోండ షోరూమ్ దగ్గర, రేణిగుంట రోడ్డు, తిరుపతి - 517501, ఆం.ప్ర. ఫోన్ : 0877-2221287, 90000 80798

పుంగమ్మ చెరువుకు జలహారతి

పుంగనూరు, న్యూస్‌టుడే: హంద్రీ-నీవా జలాలతో కుప్పం, పలమనేరు, పుంగనూరు, మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాలు సస్యశ్యామలం కానున్నాయని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పుంగమ్మ చెరువు 50 రాళ్ల మొరవ వద్ద జలహారతి ఇచ్చారు. పుర కమిషనరు మధుసూదనరెడ్డి, నాయకులు సమీపతియాదవ్, సీవీ రెడ్డి, రామకృష్ణంరాజు, కవిత, రెడ్డెప్పనాయుడు, మోహన్‌రెడ్డి, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

జలహారతి కార్యక్రమానికి వెళ్తున్న నాయకులు

హాల్ టికెట్లు సిద్ధం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: విజయవాడ కేంద్రంగా ఈనెల 14, 15వ తేదీల్లో నిర్వహించనున్న హెచ్ఎం అకౌంట్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల హాల్ టికెట్లు వెబ్‌సైటులో హాల్ టికెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, 10వ తేదీ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని డీఈవో కేవీఎన్ కుమార్ తెలిపారు. అలాగే ఈనెల 14న నిర్వహించనున్న పీఏటీ పరీక్షల హాల్ టికెట్లను https://www.bse.ap.gov.in లో మంగళవారం నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

రౌడీషీటర్ దారుణ హత్య

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పలు హత్య కేసుల్లో నిందితుడు, పుంగనూరు మండలానికి చెందిన రౌడీషీటర్ కర్ణాటక రాష్ట్రంలో దారుణ హత్యకు గురయ్యాడు. సంబంధిత వివరాలను సీఐ సుబ్బరాయుడు తెలిపారు. ఆరడిగుంట పంచాయతీ కురప్పల్లెకు చెందిన భాస్కర్ (27) సోమవారం రాత్రి ఆంధ్ర- కర్ణాటక సరిహద్దు ప్రాంతం హెబ్బాణిలో గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. నంగలి ఎస్సై విద్యశ్రీ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

భాస్కర్ (పాత చిత్రం)

భాస్కర్‌పై ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో పలు కేసులు నమోదయ్యాయి. 2021లో రామసముద్రంలో, 2025లో పుంగనూరు మండలంలో జరిగిన హత్య కేసుల్లో భాస్కర్ ప్రధాన నిందితుడు. పుంగనూరులో ఈయనపై రెండు మద్యం అక్రమ తరలింపు కేసులు నమోదయ్యాయి. కర్ణాటక రాష్ట్రం నందిగిరిధామ పోలీసు ఠాణా పరిధిలో డెకాయిట్ కేసు, 2023లో ముళబాగల్ తాలుకా నంగిలి పోలీసు ఠాణా పరిధిలో కిడ్నాప్ కేసు నమోదైంది. బెంగళూరు వైట్ ఫీల్డ్‌లో జరిగిన దొంగతనం కేసులోనూ ఈయన పేరుంది. భాస్కర్‌పై ఉన్న పోక్సో కేసును 2023లో కోర్టు కొట్టేసింది. ఆయన తండ్రి చిరంజీవి సైతం మూడేళ్ల క్రితం రామసముద్రం మార్గంలోని తోపు వద్ద అనుమానాస్పద స్థితిలోనే మృతి చెందారు.

సంతకాలు ఫోర్జరీ చేస్తే చర్యలు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: సాంకేతికను వినియోగించి హైసెక్యూరిటీ పత్రాలు, సంతకాలు ఫోర్జరీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీడీవో అమరనాథరెడ్డి హెచ్చరించారు. మంగళవారం బి.కొత్తకోటలోని మీసేవా కేంద్రాలు, ఇంటర్‌నెట్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించారు. డీడీవో మాట్లాడుతూ.. కొన్ని ఇంటర్‌నెట్ కేంద్రాల్లో అనధికారిక సంతకాలతో పత్రాలు జారీ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.

వైభవంగా గంగమ్మ జాతర

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని నాదెళ్ల నారాయణస్వామి కాలనీలో వెలసిన బాట గంగమ్మ జాతర మంగళవారం వైభవంగా ప్రారంభమైంది. ఆలయాన్ని వ్యవస్థాపక అధ్యక్షురాలు అలివేలమ్మ ఆధ్వర్యంలో విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ పూజారి శ్రీనివాసులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పూజలు చేశారు. సాయంత్రం వేళ మహిళలు గరిగెలను ఊరేగించారు.

అలంకరణలో అమ్మవారు

గరిగెలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

ఘాట్‌రోడ్డు మలుపులో ఆటో బోల్తా

ఐదుగురికి తీవ్ర గాయాలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా మర్రివాడ పంచాయతీ లూసాం, బలభద్రం ఘాట్ రోడ్డు మలుపులో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో అన్నమయ్య జిల్లా రాయచోటి మండలానికి చెందిన ఐదుగురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. మర్రివాడ పంచాయతీ అటవీ ప్రాంతంలో వాటర్ షెడ్ పథకంలో రాతి కట్టడం నిర్మాణాలు జరుగుతున్నాయి. అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం గంగునాయుడు గ్రామానికి చెందిన పులతూరి వెంకటరమణ, ఆర్.రమణయ్య, బి.జయరాం, పి.వెంకటేష్, ఆర్.ఆంజనేయులు తదితరులు ఈ పనులు చేసేందుకు వచ్చారు. మంప పంచాయతీ చిక్కుడుపాడు గ్రామానికి చెందిన ఎ.శ్రీనివాస్ ఆటోలో పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ శ్రీనివాస్‌ను కాదని ఆంజనేయులు ఆటో నడుపుతుండగా ఈ ఘటన చోటుచేసుకుందని క్షతగాత్రులు చెప్పారు. వారిని అంబులెన్సులో రాజేంద్రపాలెం పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. వెంకటరమణ, రమణయ్య, జయరాం, వెంకటేష్, ఆంజనేయులు కాళ్లు, చేతులు, పొట్ట భాగంలో తీవ్రగాయాలయ్యాయి. బి.వినోద్, డి.రమణ, ఎ.శ్రీనివాస్ స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులకు వైద్యాధికారిణి స్నేహలత, సీహెచ్‌వో ప్రశాంత్‌కుమార్, సిబ్బంది ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం 108 అంబులెన్స్‌లో నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మంప ఎస్సై శ్రీనివాస్ ఘటనా స్థలాన్ని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులను రాజేంద్రపాలెం సర్పంచి సింహాచలం, గ్రామపెద్దలు చిన్నారావు, కృష్ణ, భాస్కరరావు పరామర్శించారు.

క్షతగాత్రునికి చికిత్స చేస్తున్న వైద్య సిబ్బంది

'బాధిత బాలికకు న్యాయం చేస్తాం'

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పుంగనూరు పట్టణంలో 14 ఏళ్ల బాలికకు కర్ణాటక రాష్ట్రం రాయల్పాడుకు చెందిన రాజశేఖర్ (54)తో వివాహం జరిగిన విషయం విదితమే. ఈ ఘటనలో బాలికకు న్యాయం చేస్తామని చిత్తూరు జిల్లా పిల్లల సంరక్షణ కేంద్రం అధికారిణి రాధ తెలిపారు. మంగళవారం తహసీల్దారు రాము, సీడీపీవో రాజేశ్వరి, సిబ్బంది.. బాలిక తల్లిదండ్రులను విచారించారు. బాల్య వివాహం నేరమని అవగాహన కల్పించారు. ఆమెను చదివించడానికి ఒప్పించారు.

కోళ్లకు సోకింది బర్డ్ ఫ్లూనే

సదుం, న్యూస్‌టుడే: సదుం మండలంలో ఇటీవల అమ్మగారిపల్లె, పుట్టావారిపల్లెలో వేల సంఖ్యలో కోళ్లు మృతి చెందాయి. వీటికి బర్డ్‌ఫ్లూ సోకినట్లు అధికారులు నిర్ధారించారు. తర్వాత కంభవారిపల్లెలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ సైతం బర్డ్ ఫ్లూతోనే కోళ్లు మృత్యువాత పడ్డాయని పశు సంవర్ధక శాఖ జేడీ గుణశేఖర్‌పిళ్లై తెలిపారు. గ్రామానికి వెళ్లి కోళ్ల ఫారాలను పరిశీలించారు. ప్రజలు శుభ్రత చర్యలు పాటించాలన్నారు. ఫ్లూపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

కూలి పనికి వచ్చి.. కుప్పకూలి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: కూలి పనుల కోసం వచ్చిన ఓ భవన నిర్మాణ కార్మికుడు మృత్యువాత పడిన ఘటన మదనపల్లె మండలంలో సోమవారం జరిగింది. నిమ్మనపల్లె మండలం గౌనివారిపల్లెకు చెందిన ప్రభాకర్ (40) భవన నిర్మాణ కార్మికుడు. ఆయనకు భార్య రమణమ్మ, కుమార్తె ఉన్నారు. ఉదయం మదనపల్లె మండలం కొత్తపల్లె పంచాయతీలో ఇళ్ల నిర్మాణ పనులకు ప్రభాకర్ వచ్చారు. కొలతలు తీస్తుండగా కింద పడిపోయాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆయనను ఇంటి యజమాని, తోటి పనివారు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గ్రామీణ పోలీసులు విచారణ చేపడుతున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై వినతి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత, సహాధ్యక్షురాలు శ్రీలత, కార్యదర్శులు వెంకటరమణ, విజయ్‌కుమార్, నాయకులు ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. 12వ వేతన సవరణ కమిటీని నియమించాలన్నారు. రూ.30 వేల కోట్ల బకాయిలు, మూడు విడతల డీఏ, 2024 నుంచి ఉద్యోగ విరమణ గ్రాట్యూటీ, సరెండర్ సెలవుల నగదు చెల్లించాలన్నారు. నాయకులు సుధాకర్‌నాయుడు, సుధాకర్, శ్రీనివాసులు, నాగభూషణంనాయుడు, పయని, హసన్ ఉన్నారు.

ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అవినీతి బాగోతంపై లోతుగా విచారణ

రాయచోటి, న్యూస్‌టుడే: ఉన్నతాధికారుల కళ్లు కప్పి దొంగ బిల్లులు సృష్టించిన అక్రమార్కుల బాగోతం వెలికి తీసేందుకు పోలీసు ఉన్నతాధికారులు లోతుగా విచారణ చేపట్టారు. అక్రమాలు, హత్యలు, దోపిడీకి పాల్పడే దొంగలను అత్యాధునిక సాంకేతికతతో క్షణాల్లో పట్టేసే పోలీసు వ్యవస్థనే మోసగించడంపై శాఖ పరమైన దర్యాప్తు వేగవంతం చేశారు.

✪ 2022 ఏప్రిల్ 4న అన్నమయ్య జిల్లా ఏర్పాటైంది. ఇదే సమయంలో జిల్లా పోలీసు కార్యాలయ నిర్వహణకు అవసరమైన సిబ్బందితో పాటు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణకు పోలీసు అధికారులు, సిబ్బందిని రెండు ఉమ్మడి జిల్లాలకు చెందిన వారిని నియమించారు.

ఆ గుమస్తాలే కీలకం

దొంగ బిల్లులు చేయడంలో ఇద్దరు గుమస్తాలు ఆరి తేరినట్లు గుర్తించారు. ఒకరు గతంలోనే తప్పులు చేసి శాఖా పరమైన చర్యలకు గురవగా, మరొకరు కీలకంగా వ్యవహరించారనే విషయం వెలుగు చూసింది. దోచుకున్న 13 మంది పోలీసుల్లో 12 మంది ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన వారు. ఒకరిది ఉమ్మడి వైఎస్సార్ కడప. క్షేత్రస్థాయిలోనే కాకుండా జిల్లా పోలీసు కార్యాలయంలోని ఇతర విభాగాల్లో పని చేసే సిబ్బంది ఉండడం ఆ శాఖను కలవరపెడుతోంది.

నాలుగేళ్లుగా దొంగ బిల్లుల వ్యవహారం

✪ అప్పట్లో చిత్తూరు నుంచి వచ్చిన ఇద్దరూ గుమస్తాలు ఎస్పీ కార్యాలయంలో వేతన బిల్లుల చెల్లింపు విభాగంలో పనిచేస్తూ వచ్చారు. పోలీసులు, సిబ్బంది వేతనాలు, ఇతర అలవెన్సుల బిల్లులు చేస్తుండేవారు. దీంతో దుర్బుద్ధితో జేబులు నింపుకొనేందుకు కొత్త పంథాను ఎంచుకొన్నారు. వారికి తెలిసిన పోలీసులు, సిబ్బందితో చేతులు కలిపారు. ఇలా అందరూ కలిసి సొంత శాఖలోనే అక్రమాలకు పాల్పడ్డారు.

✪ ఎలాంటి అనుమతులు లేకుండానే వారి పేరిట ప్రతి నెలా రూ.30 వేల వరకు దొంగ బిల్లులు చేసి నగదు ఖాతాలకు జమ చేసుకుంటూ వచ్చారు. ఈ వ్యవహారం ఇటీవల జిల్లా కేంద్రం మార్పు సమయంలో వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న అధికారులు విస్తుపోవడంతో ఎస్పీ ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకొన్నారు. రూ.35 లక్షల వరకు ఈ వ్యవహారంలో దోచేశారని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనలో బాధ్యులైన ఇద్దరు గుమస్తాలతో పాటు లబ్ధి పొందిన మరో 13 మంది పోలీసులపై కేసు నమోదు చేశారు.

చర్యలు తీసుకుంటాం

నిధుల దుర్వినియోగం వ్యవహారం మా దృష్టికి రావడంతో విచారణ ప్రారంభించాం. 2022 నుంచి ఈ వ్యవహారం జరిగినట్లు తేలింది. రూ.37 లక్షల వరకు దుర్వినియోగం చేసి లబ్ధిపొందిన వారి నుంచి గుమాస్తాలు కమీషన్లు పొందుతూ వచ్చినట్లు ప్రాథమికంగా రుజువైంది. ఈ వ్యవహారంపై రాయచోటిలో పోలీసు కేసు నమోదైంది. విచారణ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం. **- ధీరజ్ కునుబిల్లి, ఎస్పీ**

EENADU Classifieds

BUSINESS SERVICES
BUSINESS OFFER
శ్రీ విఘ్నేశ్వర్ స్వామి ఇంటీరియర్ డిజైనర్స్ కబోర్డ్స్, డబుల్‌కాట్ విండోస్ ద్వారాలు అల్యూమినియం వర్క్ మరియు అపార్ట్‌మెంట్ వర్క్ ప్లానింగ్ మిషన్‌తో పాటు వర్క్స్ చేయబడును. ✆ 95812 56014.

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యుంగరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు ఆనుకొనిఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 95055 02346

LEASE/ RENT
GENERAL
COMMERCIAL SHOP PLACE FOR RENT
తిరుపతి కమర్షియల్ మున్సిపల్ కార్పొరేషన్ జంక్షన్‌లోని కరూర్ వైశ్యాబ్యాంక్ బిల్డింగ్ మొదటి అంతస్తులో మంచి వ్యాపారానికి అనువైన 550 చదరపు అడుగుల జాగా బాడుగకు కలదు.
-: CONTACT :- 90001 11272

JOBS
Wanted Telecallers, Marketing Executives & Counselors for reputed organization in Tirupathi. Con:7207073377.
Universal Educational Services Wanted Female Telecallers. Qualification: Any Degree, Tirupati ✆ 9676968115, 8179915301.
తిరుపతిలోని ప్రముఖ ... Age: 30 to 65, Qua: Inter-PG ... ✆ 76750 95860.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో అన్ని రకాల బిజినెస్ ప్రకటనలు
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తిస్తుంది
గమనిక

రాయచోటి

• రాయచోటి • పీలేరు

గంగమ్మ జాతర గోడప్రతులు ఆవిష్కరణ

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ఈ నెల 17, 18, 19వ తేదీల్లో మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ ఆలయంలో జరగబోయే జాతరకు సంబంధించి సీఐ కృష్ణంరాజునాయక్, మౌర్యారెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు యనమల మదన్‌మోహన్ మంగళవారం స్థానిక గంగమ్మ ఆలయంలో గంగమ్మ జాతర గోడప్రతులను ఆవిష్కరించారు. దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేశారు. రూ.5,28,846 ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు.

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న మౌర్యారెడ్డి, సీఐ, నాయకులు

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

గాలివీడు, న్యూస్‌టుడే: ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజరు భాస్కర్‌నాయక్ పేర్కొన్నారు. స్థానిక గేటు సమీపంలో పాత వెలుగు కార్యాలయంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేశారు. సీఎఫ్ఐ కౌన్సిలర్ పవన్‌కుమార్, స్వయం సహాయక గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న బ్యాంకు సిబ్బంది

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్సైట్: www.shriramfinance.me.
బ్రాంచ్ కార్యాలయము : ఎస్.ఎన్.కాలనీ, రాయచోటి, అన్నమయ్య జిల్లా

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు శాఖ కార్యాలయం రాయచోటి (ఇకపై కంపెనీ / లెందరు గా వ్యవహరించబడుతుంది)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (**SCUF**) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.09.02.2026** స లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాదారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) **ఎం.వెంకటేశ్వర నాయుడు** తండ్రి ఎం.వెంకట్రామయ్య నాయుడు, బిజినెస్ చిరునామా: జనరల్ ఫ్యాన్సీ స్టోర్, జగదాంబ వీధి, రాయచోటి, కడప జిల్లా - 516269, పర్మనెంట్ చిరునామా: డి.నెం.51/59-1, కొత్తపేట, రాయచోటి, కడప జిల్లా
2) **ఎం.సంధ్యారాణి,** తండ్రి వెంకటేశ్వరనాయుడు, డి.నెం.51/59-1, కొత్తపేట, రాయచోటి, కడప జిల్లా
3) **ఇంజేటి బాలక్రిష్ణారెడ్డి,** తండ్రి రెడ్డెప్పరెడ్డి, డి.నెం.5/76-ఎ, కొత్తపేట, రాయచోటి, కడప జిల్లా - 516269

డిమాండ్ నోటీసు అమౌంట్: రూ.28,32,823 /- (ఇరవై ఎనిమిది లక్షల ముప్పై రెండు వేల ఎనిమిది వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: RAYCHTF1304300002
డిమాండ్ నోటీసు తేది: 19.11.2025

స్థిరాస్తుల వివరములు

వైయస్‌ఆర్ కడప జిల్లా రాయచోటి సబ్‌జిల్లా, రాయచోటి మున్సిపాలిటీ కసబ గొల్లపల్లి (గ్రామఫీల్డ్స్) సర్వేనెం.124లో స్థలం పూర్తి విస్తీర్ణం ఎ.4.00సెంట్లు ఇందున ఎ.0.35 64/100 సెంట్లలో 133 చ.గ. హద్దులు: తూర్పు: 20అ. వెడల్పు గల రోడ్డు, పడమర: షేక్ అబ్దుల్ రజాక్ ఇతరులకు విక్రయించిన స్థలం, ఉత్తరం: జి.అశోక్ కుమార్‌రెడ్డికి విక్రయించిన స్థలం, దక్షిణం: కె.సీతారామయ్య, సి.ఫణిశేఖర్,ఎం.రామాంజనేయులు గార్ల స్థలం, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమరం 45అ., ఉత్తరం నుండి దక్షిణం: 26.6 అ. వెరశి 133.చ.గ.లు

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (**SFL**) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ **SFL** వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప/జోనల్ కార్యాలయం
తేది: 09.02.2026
సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శరవేగంగా గ్రామీణ రహదారుల నిర్మాణం

నంబేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని పలు ప్రాంతాల్లో తారురోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా సంబేపల్లె మండలం దేవపట్ల నుంచి చిన్నబిడికి వేస్తున్న తారురోడ్డు నిర్మాణం పూర్తి అయ్యింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి చొరవతో నియోజకవర్గంలోని పనులకు శ్రీకారం చుట్టారు. సంబేపల్లె మండలంలో గ్రామీణ సడక్ యోజన రోడ్ల కింద రూ.3.99 కోట్ల రూపాయలతో భ్లోజమ్ ఇన్ ఫ్రావెంచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పనులను పూర్తి చేశారు. దేవపట్ల నుండి చిన్నబిడికి వరకు 6 కిలోమీటర్లు రూ.1.87 కోట్లతో నరసారెడ్డిపల్లె నుంచి మోటకట్ల, దుద్యాల రోడ్డు పొట్టిరెడ్డిగారిపల్లె వరకు 5.09 కిలోమీటర్లకు రూ.2.12 కోట్లతో ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతం రోడ్లు గుంతలుపడి నిత్యం ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతుండేవారు. గతంలో వర్షాలు వస్తే మోకాటిగుంతలతో ఎన్నో అవస్థలు పడేవారని పలువురు వాహనదారులు తెలిపారు. నేడు ఆ ఇబ్బందులు తొలగినందుకు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దేవపట్ల నుంచి చిన్నబిడికి వేసిన తారురోడ్డు

విద్యార్థుల వివరాల సవరణకు అవకాశం

చిన్నమండెం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థుల వివరాల డేటాలో తప్పులుంటే సరిదిద్దుకొనేందుకు ఈ నెల 12వ తేదీ వరకు గడువు ఉన్నట్లు డీఈవో డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. యూ డైస్ ప్లస్ పోర్టల్ యాప్‌లో ఎడిట్ ఆప్షన్ అవకాశం ఉందన్నారు. ఒక్కో అభ్యర్థికి ఆరు సార్లు మాత్రమే ఇలా మార్పు ఉంటుందన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల విషయంలో మాత్రం ఎటువంటి మార్పులకు అవకాశం లేదని స్పష్టం చేశారు.

ప్రభుత్వ స్థలాక్రమణపై ఫిర్యాదు

గాలివీడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గోరాన్‌చెరువు పంచాయతీ వడిశలవంక పల్లి సమీపంలో ప్రభుత్వ స్థలంపై అక్రమార్కులు స్థిరాస్తిలో కబ్జా భూమిని కలుపుకుని కంచె ఏర్పాటు చేశారని గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై వీఆర్వో రవీంద్రారెడ్డి ఫిర్యాదు మేరకు సర్వే చేస్తామన్నారు.

లేబర్ కోడ్ల రద్దు కోరుతూ ఆందోళన

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: లేబర్ కోడ్లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 12వ తేదీన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె చేపడతున్నట్లు తెలిపారు. విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయకులు భాగ్యలక్ష్మి, రమణ, శంకరయ్య, దేవ, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన ర్యాలీలో నినాదాలు చేస్తున్న నాయకులు

మహారాజ రాజశ్రీ రాయచోటి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టునందు
O.S.No. 313/2024

The State Bank of India, Chinnamandem Branch by its branch Manager A.Anji Reddy, S/o Hanuma Reddy, age 40 years, Hindu and Successor in Office.
..Plaintiff
Vs
Yangathoti Geetha, W/o Kannemadugu Sreenivasulu, aged about 36 years, Hindu, Branch Post Master, Pandollapalli, R/o D.No. 05/102, Devarapalli, H/o Pandikunta (Vi & Po), Galiveedu Mandal, Annamaiah Dt.,
....Defendant

దావా సమను

పై నెంబరు యొక్క దావాలోని వాది అయిన SBI చిన్నమండెం వారు, ప్రతివాది అయిన మీపైన దావా లోను బాకీ నిమిత్తం పై కోర్టులో మీపైన దావా దాఖలు చేసివున్నారు. సదరు దావాలో సీవు హాజరు అగుటకుగాను వాయిదా 10.04.2026వ తేదీన ఉన్నది. ఆ దినం సీవు ఉదయం 10.30 గంటలకు వకీలు ద్వారా గానీ, [illegible]

" By Order of the Court "
రాయచోటి
తేది : 10.02.2026
శ్రీ [illegible], M.A., LL.B.,
[illegible] న్యాయవాది

ఉపాధ్యాయుల నిరసన

గాలివీడు, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయంగా ఇవ్వాల్సిన పీఆర్సీ, ఐఆర్ పెండింగ్ డీఏలను చెల్లించేందుకు ప్రభుత్వం రోడ్ మ్యాప్ ప్రకటించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జాబీర్ డిమాండు చేశారు. మండల నాయకులు మహబూబ్‌బాషా, ఖాదర్‌వలీ, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్లకార్డులను ప్రదర్శిస్తున్న యూటీఎఫ్ సభ్యులు

13 నుంచి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

రాయచోటి, న్యూస్‌టుడే: శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ ఈవో వెంకటరమణారెడ్డి బ్రహ్మోత్సవాల తేదీలు, ప్రధాన ఘట్టాల వివరాలు తెలియజేశారు. ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉమా మహేశ్వరస్వామి కల్యాణం

వాల్మీకిపురం: ఉమామహేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం ఆలయ అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 15న శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం శివరాత్రి ఉత్సవ పోస్టర్లు, కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు విడుదల చేశారు. అర్చకులు మదనాస్వామి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోసూరి చంద్రమౌళి, తెదేపా నాయకుల పీవీ.నారాయణ, మురళి, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విగ్రహ ప్రతిష్ఠ

సంబేపల్లె: మండలంలోని మోటకట్ల గ్రామంలో శ్రీ శివసాయి మందిరంలో నేడు నూతన విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందని ఆలయ ధర్మకర్తలు మంగళవారం తెలిపారు. శ్రీపార్వతి పరమేశ్వర, శ్రీ సీతా రామ లక్ష్మణ హనుమ, శ్రీ రాజరాజేశ్వరి,శ్రీ గంగమ్మ తల్లి ఉత్సవ విగ్రహ చలప్రతిష్ఠ మహోత్సవం నిర్వహిస్తామన్నారు.

విలువల విద్య తప్పనిసరి

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని మానవత స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం స్థానిక కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ నాగలక్ష్మి, మానవత మండలాధ్యక్షుడు, మాజీ ఎంపీపీ ఉమాపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతం చేయండి

చిన్నమండెం, న్యూస్‌టుడే: ఈ నెల 12న సమ్మెను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. సంఘ నాయకులతో కలిసి పోస్టర్లను విడుదల చేశారు.

వైద్య శిబిరంలో ఉచిత పరీక్షలు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: స్థానిక విశ్వమైత్రి స్కూల్ ఆవరణలో స్వాస్థ్య ఆసుపత్రి మదనపల్లె వారి సహకారంతో జీఎస్టీ, స్టేట్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ విశ్వనాథరెడ్డి, విశ్వమైత్రి స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. 90 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు నిరోశా, చంద్ర, విశ్వమైతి కరస్పాండెంట్ ఇంద్రనాథ్, వైద్యసిబ్బంది, విశ్వమైత్రి స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాన్సర్ వైద్య శిబిరం 13న

సంబేపల్లె, న్యూస్‌టుడే: శ్రీ వెంకట శివ సాయి దేవాలయంలో ఈ నెల 13వ తేదీన శుక్రవారం స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షులు పలవలి అమరనాథరెడ్డి మంగళవారం తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కెనరా బ్యాంకు మేనేజర్ లక్ష్మీ నారాయణ అన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చెన్నముక్కపల్లె పంచాయతీలోని వెలుగు కార్యాలయంలో బ్యాంకింగ్ సేవలపై ఎస్‌హెచ్‌జీ సభ్యులకు బ్యాంకు అధికారులు అవగాహన కల్పించారు. బ్యాంకు అధికారి మస్తాన్, ఏపీఎం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్సైట్: www.shriramfinance.me, బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.42/107-1, [illegible]

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు శాఖ కార్యాలయం కడప-2 (ఇకపై కంపెనీ / లెందరు గా వ్యవహరించబడుతుంది)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (**SCUF**) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.09.02.2026** స లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాదారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) **పి.రాజగోపాల్** తండ్రి పి.రాందాస్, డి.నెం.8/210-2ఎ, రవీంద్రనగర్, కడప
2) **పి.లక్ష్మీదేవి** భర్త పి.రాజగోపాల్, డి.నెం.8/210-2ఎ, రవీంద్రనగర్, కడప
3) **పి.రాందాస్,** తండ్రి పి.వెంకటరమణ డి.నెం.2/174, గౌకనపల్లి, అనంతపురం, ఆంధ్రప్రదేశ్
4) ఎస్.రియాజ్ తండ్రి ఫయాజ్, డి.నెం.1/146, ఆరేపల్లి, కడప
4) ప్రగతి స్టీల్స్ ప్రొప్రయిటర్ పి.రాజగోపాల్, డి.నెం.45/194/2, రాయచోటి రోడ్డు, కడప

డిమాండ్ నోటీసు అమౌంట్: రూ.43,63,337 /- (నలభై మూడు లక్షల అరవై మూడు వేల మూడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: CUDP4TF1701310014
డిమాండ్ నోటీసు తేది: 07.11.2025

స్థిరాస్తుల వివరములు

కడప జిల్లా రాయచోటి సబ్ జిల్లా, రాయచోటి మున్సిపాలిటీ, రాయచోటి టౌన్, బ్లాక్ నెం.37, రెసిడెన్షియల్ ఏరియా, సర్వేనెం.839,లో ఎ.9.22 సెంట్లలో ఎ.0.16 సెంట్లు స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 12అ. లేదా 3.6576మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 52 1/2అ. లేదా 16.002మీ. వెరశి 70 చ.గ. హద్దులు: డి.నెం.37/191 లోని 630 చ.అ.లకు : తూర్పు: జడపాల వెంకటస్వామి స్థలం, పడమర: రేపన జయ స్థలం, ఉత్తరం: కడప-చిత్తూరు రోడ్డు నుండి మిట్టవాండ్లపల్లికు 18లింకుల రోడ్డు దక్షిణం: 8అ. వెడల్పు గల రోడ్డు.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (**SFL**) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ **SFL** వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప/జోనల్ కార్యాలయం
తేది: 09.02.2026
సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్సైట్: www.shriramfinance.me.
బ్రాంచ్ కార్యాలయము : ఎస్.ఎన్.కాలనీ, రాయచోటి, అన్నమయ్య జిల్లా

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు శాఖ కార్యాలయం రాయచోటి (ఇకపై కంపెనీ / లెందరు గా వ్యవహరించబడుతుంది)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (**SCUF**) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.09.02.2026** స లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాదారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) ఎస్.అక్బర్ అహ్మద్ తండ్రి ఎస్.అల్లాబక్ష్, 65-66, నయాబ్‌సాబ్ వీధి, రాయచోటి
2) షేక్ అల్లాబక్ష్, తండ్రి షేక్ ఇమామ్‌సాబ్, డి.నెం.65/66, నయాబ్‌సాబ్ వీధి, రాయచోటి, కడప
3) షేక్ చాంద్ బేగం భర్త షేక్ ఇమామ్‌సాబ్, డి.నెం.65/66, నయాబ్‌సాబ్ వీధి, రాయచోటి, కడప
4) ఎస్.ఖాజాపీర్, తండ్రి అబ్దుల్ మజీద్, డి.నెం.65-162, నయాబ్‌సాబ్ వీధి, కడప

డిమాండ్ నోటీసు అమౌంట్: రూ.68,52,751 /- (అరవై ఎనిమిది లక్షల యాభై రెండు వేల ఏడు వందలయాభై ఒక్క రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: RAYCHTF1803170006 డిమాండ్ నోటీసు తేది: 15.10.2025

స్థిరాస్తుల వివరములు

షెడ్యూలు-1:- కడప జిల్లా, రాయచోటి సబ్ జిల్లా, రాయచోటి మండలం, రాయచోటి మున్సిపాలిటీ మాసపేట గ్రామలెక్కదాఖలా సర్వేనెం. డి.నెం.21/2లో ఎ.0.16 సెంట్ల స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 44.6అ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 18అ. వెరశి 89 చ.గ. హద్దులు: రాయచోటి 65 గజాలు తూర్పు: మయన అసివుల్లా ఖాన్ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: షేక్ అల్లాబక్ష్ మరియు చాంద్ బేగం స్థలం, దక్షిణం: బాషావల్లి మరియు మహబూబ్ ముక్తర్ స్థలం.

షెడ్యూలు-2:- కడప జిల్లా, రాయచోటి సబ్ జిల్లా, రాయచోటి మండలం, రాయచోటి మున్సిపాలిటీ మాసపేట గ్రామలెక్కదాఖలా సర్వేనెం. డి.నెం.21/2లో ఎ.0.14 సెంట్ల స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 50అ. లేదా 15.24మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 30అ.లేదా 9.144మీ. వెరశి 166.66చ.గ. హద్దులు: తూర్పు: జంగిలి పీర్ ఇల్లు, పడమర: సందు రాస్తా, ఉత్తరం: సందు రాస్తా, దక్షిణం: పాత బావి (పాడుబావి)

షెడ్యూలు-3:- కడప జిల్లా, రాయచోటి సబ్ జిల్లా, రాయచోటి మండలం, రాయచోటి మున్సిపాలిటీ మాసపేట గ్రామలెక్కదాఖలా సర్వేనెం. డి.నెం.21/2లో ఎ.0.16 సెంట్ల స్థలానికి

ఐటం నెం.1:- స్థలం కొలతలు: తూర్పు నుండి పడమర: 44 1/2అ. లేదా 13.56మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు: 15అ. లేదా 4.57మీ. మరియు పడమర వైపు: 20అ. లేదా 6.09మీ. వెరశి 86.52చ.గ. హద్దులు: తూర్పు: మైన అసివుల్లా ఖాన్ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: అక్బర్ అహ్మద్ స్థలం దక్షిణం: గాలివీడు వారి స్థలం మరియు ఐటం నెం.2 స్థలం.

ఐటం నెం.2:- స్థలం కొలతలు: తూర్పు నుండి పడమర: ఉత్తరం వైపు 13 1/2అ. లేదా 4.11మీ., దక్షిణం వైపు: 10 1/2 అ. లేదా 3.20మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: ఇరువైపులా 40అ. లేదా 12.19మీ. వెరశి 53.33చ.గ. హద్దులు: తూర్పు: మైన అసివుల్లా ఖాన్ స్థలం, పడమర: గాలివీడు వారు స్థలం మరియు రసూల్ స్థలం, ఉత్తరం: ఐటంనెం.1 స్థలం. దక్షిణం: ఇతరుల స్థలం
ఐటం నెం.1 & 2 వెరశి 139.85చ.గ. లేదా 116.91చ.మీ.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (**SFL**) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ **SFL** వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప/జోనల్ కార్యాలయం
తేది: 09.02.2026
సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్లాస్టిక్ వాడకం.. భవిష్యత్తు నాశనం

ఎక్కడ చూసినా పాలిథిన్ కవర్లే

కలికిరి, న్యూస్‌టుడే: సమాజంలో ప్లాస్టిక్ వాడకం ప్రతి రోజూ పెరిగిపోతోంది. ఎక్కడ చూసిన విచ్చలవిడిగా ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నారు. రానున్న రోజుల్లో ముప్పు తప్పదని సుప్రీంకోర్టు హెచ్చరిస్తూనే వస్తుంది. అయినా ప్రజల్లో, వ్యాపారస్థులలో మార్పులేదు. మదనపల్లె నియోజకవర్గాల్లో నిత్యం ప్లాస్టిక్ కవర్ల వినియోగం కనబడుతోంది. రోజూ మండలాల్లో 5వేల కిలోల ప్లాస్టిక్‌ని వినియోగిస్తున్నారు.

పంచాయతీల్లోనే చెత్త..

డివిజన్‌లోని పట్టణాలతో పాటు మండల కేంద్రాలు, మేజర్ పంచాయతీల్లోని దుకాణాలు, హోటళ్లు, టీ దుకాణాల్లో వినియోగించిన టీకప్పులు, ప్లాస్టిక్ కవర్లు గ్రామ సమీపాల్లోను, చెత్తకుప్పల్లోను పారేస్తుంటారు. కాలువల్లో మురుగుతో పాటు ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు నిల్వ ఉండటంతో మురుగు కూడా ముందుకు కదలని పరిస్థితి.

చర్యలు తీసుకుంటాం..

విచ్చలవిడిగా ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నారు. దీంతో భావితరాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. కూరగాయలు, దుకాణాల్లో సరకుల కొనుగోళ్లకు వెళ్లే సమయంలో కాగితం, వస్త్ర సంచులను తీసుకెళ్లే ఉత్తమం. దీన్ని వాడకంపై కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేసి, నివారణకు కృషి చేస్తాం. వాడకాన్ని నిషేధించడానికి చర్యలు తీసుకుంటాం.

- భానుమూర్తిరావు, ఎంపీడీవో, కలికిరి

'రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలి'

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: రాయచోటిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని జనసేన నేతలు డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో రాజంపేట పార్లమెంటరీ నేత రామా శ్రీనివాస్ మాట్లాడుతూ.. 44 నెలలు జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగించి రాజకీయ ప్రయోజనాల కోసం అన్యాయం చేశారన్నారు.

భూ సమస్యలను పరిష్కరించాలి

సంబేపల్లె, న్యూస్‌టుడే: రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి విశ్వనాథ డిమాండ్ చేశారు. మంగళవారం సంబేపల్లె తహసీల్దారుకు వినతి పత్రం ఇచ్చారు. నాయకులు చలపతిరెడ్డి, ప్రసాద్, బాబునాయక్, లలితమ్మ, ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులకు నోచుకోని కాజ్‌వే

పీలేరు, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో రూ.20 లక్షలతో నిర్మించిన కాజ్‌వే వర్షాలకు పింఛానది ఉద్ధృతంగా ప్రవహించి కొట్టుకుపోయింది. దీంతో పూర్తి స్థాయిలో పునర్నిర్మించేందుకు నిధులు లేక పనుల్లో జాప్యం జరుగుతూనే ఉంది. సమీపంలోని సదుం మార్గం నుంచి కొత్తపల్లె మార్గానికి వెళ్లేందుకు పీలేరు మండల పరిషత్ నిధుల్లో కొత్తగా ఇరువైపులా మట్టిరోడ్డు నిర్మించారు. మధ్యలో రెండు సిమెంటు గొట్టాలు, రాళ్లు వేసి పైన మట్టితో ఏర్పాటు చేశారు. దాంతో ఈ మార్గంలో వాహనాలు సదుం మార్గం నుంచి కొత్తపల్లె మార్గంలోకి తక్కువ సమయంలో వెళ్లేవి.

పరిశీలించిన నిరుపయోగం..

ప్రస్తుతం ఈ మార్గంలో ఏ వాహనం వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. కాజ్‌వేకి దిగువన 2012లో సీఎంగా నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి పింఛా నదిపై రూ.ఐదు కోట్లతో నిర్మించిన వంతెన ఉంది. ఈ వంతెనపై ప్రస్తుతం బస్సులు భారీ వాహనాలు సైతం సదుం మీదుగా పుంగనూరు, బెంగళూరుకు వెళ్తున్నాయి. ఈ మార్గానికి వెళ్లేందుకు దారి దగ్గర అవుతుంది. కొట్టుకుపోయిన ప్రాంతంలో కొత్త వంతెన నిర్మించేందుకు నిబంధనలు అంగీకరించారని కాజ్‌వే పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతామని ఆర్నెళ్ల కిందట పంచాయతీరాజ్ ఇంజినీర్లు కొట్టుకుపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ విషయం పంచాయతీ రాజ్ ఏఈ రామకృష్ణనాయక్‌ను వివరణ కోరగా.. కాజ్‌వే నిర్మాణానికి అనుమతులు రాలేదని వచ్చిన తరవాత పనులకు అంచనాలు వేసి పంపుతామన్నారు.

మాజీ ముఖ్యమంత్రి పరామర్శ.. చింతపర్తి: మండలంలోని చింతపర్తికి చెందిన సీనియర్ తెదేపా నాయకుడు, మాజీ సర్పంచి గట్టగాళ్ల రమణయ్య కుమారుడు భాస్కర్(44) సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిలు ఫోన్‌ద్వారా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

వ్యక్తి అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: గత డిసెంబరు చివరి వారం నుంచి కనపడటం లేదని, ఎన్ని చోట్ల వెతికినా ఆచూకి లభ్యం కాలేదని బాధితుడి భార్య షేక్ షాహీనాబేగం మంగళవారం స్థానిక ఎస్సై తిప్పేస్వామికి ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

శుభ్రతపై అవగాహన

స్పందనకు వందనం

గాలివీడు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్యం లోపించకుండా శుభ్రత పాటించాలని పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది పేర్కొన్నారు. మంగళవారం గాలివీడు బస్టాండు కాలువ వద్ద శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. 'ఈనాడు'లో మంగళవారం పెద్దూరు దారి.. అడుసు తొక్కాలి అనే శీర్షిక ద్వారా సమస్యను ప్రచురితమైంది. వైద్య, ఆరోగ్య సిబ్బంది స్పందించారు. అబైట్, బ్లీచింగ్ మందను మురుగు నీటిపై పిచికారి చేశారు. ఎంపీహెచ్‌ఏ మల్లికార్జున, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మదనపల్లె
• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

మేమున్నాం.. మీకు తోడుగా..
మదనపల్లె పట్టణం: 80085 74611
తంబళ్లపల్లె: 94416 29636
పుంగనూరు: 80085 74622
(10 AM TO 1 PM)

? చౌడేపల్లె మండలంలోని ఎగువమల్లోలపల్లెలో విద్యుత్తు దీపాలు లేక చీకట్లు అలుముకుంటున్నాయి. రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్నాం. - **రామకృష్ణ** ● విద్యుత్తు దీపాల కోసం ప్రతిపాదించాం. - **లోకేశ్, కార్యదర్శి** ? దొనపల్లెలో పైపులైను లీకులతో నీరు వృథాగా పోతోంది. - **గ్రామస్థులు** ● లీకులు గుర్తించి పరిష్కరిస్తాం. - మహేశ్, ఈవోపీఆర్డీ - చౌడేపల్లె

? పుంగనూరు పరిధిలోని నక్కబండ వీధుల్లో, ప్రధాన మలుపుల్లో దీపాలు వెలగడం లేదు. - **రామాంజులు** ● దీపాలు బాగు చేయిస్తాం. - మహేష్, డీఈఈ - న్యూస్‌టుడే, పుంగనూరు

? కందూరు సచివాలయం సమీపంలోని నాగులరాళ్ల వద్ద తాగునీటి సరఫరా పైపులైన్ గేట్‌వాల్వ్ పాడైంది. నీరు కలుషితం అవుతోంది. - **స్థానికులు** ● గేట్‌వాల్వ్ బాగు చేస్తాం. - జయశంకర్, కార్యదర్శి - సోమల

? కొత్త ఇండ్లు పంచాయతీ రంగారెడ్డికాలనీ రెడ్డెమ్మ వీధిలో రోడ్లకు ఇరువైపులా చెట్ల ఆకులు కుప్పలుగా పేరుకుపోయాయి. - **రఫీ** ● శుభ్రత పనులు చేయిస్తాం. - షర్ఫుద్దీన్, కార్యదర్శి ? సీటీఎం గ్రామంలో రోడ్డు పక్కన వ్యర్థాలు వేస్తున్నారు. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. - **రమేష్** ● వ్యర్థాలు తొలగిస్తాం. - **పవన్‌కుమార్, కార్యదర్శి** ? పొతబోలు పంచాయతీ ఓబుల్‌రెడ్డిగారిపల్లె చెరువులో కొందరు చెత్త వేస్తున్నారు. - **రమణప్ప** ● చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. - రాధమ్మ, డీపీవో

- న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణం

రూ.4 లక్షలతో రోడ్డు పనులు

నిమ్మనపల్లె: నల్లంవారిపల్లెలో రూ.4 లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్నట్లు పీఆర్ ఏఈ నాగరాజు, సర్పంచి శ్రీవాణి తెలిపారు. పనులు నాణ్యంగా చేపట్టాలని గుత్తేదారులను ఆదేశించారు.

బోయకొండపై స్కానర్ సేవలు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: బోయకొండ గంగమ్మ దేవస్థానానికి సంబంధించిన జనరల్ ఖాతాలు, నిత్యాన్నదానం, గోసంరక్షణ తదితర ఖాతాలకు స్కానర్లను ఈవో ఏకాంబరానికి ఏపీజీబీ చౌడేపల్లె శాఖ మేనేజరు సత్యనారాయణరెడ్డి అందజేశారు. ముందుగా స్కానర్లు ఉన్న పోస్టర్లను ఆవిష్కరించారు. ఇకపై విరాళాలను స్కానర్ ద్వారా అందించాలని సూచించారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఈవో ఏకాంబరం, మేనేజరు

కదల్లేని జీవనం.. పింఛనిస్తే బతుకుతాం

కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న బాధితులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ఒకరికి కాలు ఉండదు.. మరొకరు నడవలేరు.. కొందరు మంచానికే పరిమితం.. అయినప్పటికీ వారికి ఎలాంటి పింఛను రావడం లేదు. కుటుంబ పోషణ సక్రమంగా సాగడం లేదు. సచివాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. చివరికి 42 మంది సోమవారం కలెక్టరేట్‌ను ఆశ్రయించి అర్జీలు సమర్పించారు.

ఏడాదిగా తిరుగుతున్నా..

గతంలో ప్రైవేటు ఏజెన్సీలో పని చేసేవాడిని. 2024 డిసెంబరులో మధుమేహంతో ఒక కాలు తొలగించారు. మరో కాలుకు ఇన్‌ఫెక్షన్ సోకింది. ప్రస్తుతం ఏ పనీ చేయలేక పోతున్నా. భార్య వ్యవసాయ పనులకు వెళ్తేనే పూట గడుస్తోంది. పింఛను కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా. - **ఆనంద్, బసినికొండ**

ఆరు నెలలుగా తిప్పలు..

ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్నా. పుట్టుకతో దివ్యాంగుడిని. పింఛను వస్తోంది. కానీ సదరం ధ్రువపత్రంపై ఫొటో, అధికారుల సంతకం లేదు. కళాశాలలో సదరం ధ్రువపత్రం ఇవ్వాలని చెప్పారు. సదరం కేంద్రంలో వెరిఫికేషన్ పూర్తయినా సచివాలయంలో అంగీకారం తెలపడం లేదు. ఆరు నెలలుగా తిరుగుతున్నా. - **నాగేంద్రబాబు, రామారావుకాలనీ**

భూమి ఉందంటున్నారు..

నాలుగేళ్ల క్రితం కాలు తొలగించారు. అప్పటి నుంచి పింఛను కోసం దరఖాస్తు చేస్తున్నా. నాకు 1.20 ఎకరా ఉంటే 20 ఎకరాలు ఉన్నట్లు చూపించి దరఖాస్తు రిజెక్ట్ చేస్తున్నారు. నా భార్య పూల వ్యాపారం చేసి కుటుంబాన్ని పోషిస్తోంది. - **రామచంద్ర, దేవతానివీధి, మదనపల్లె**

ఇంటికే పరిమితం..

2021లో ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. పొట్ట, కాలుపై గాయాలయ్యాయి. కడుపునకు శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం ఏ పనీ చేయలేక ఇంటికే పరిమితం అయ్యాను. భార్య కూలి పని చేస్తేనే కుటుంబం గడుస్తోంది. - **రెడ్డెప్ప, ఎర్రంరెడ్డిగారిపల్లె**

14 నుంచి బ్రహ్మోత్సవాలు

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 14 నుంచి బి.సదులోని పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన చెన్నకేశవ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త అంజనేయరెడ్డి, ఎంపీపీ మాజీ చైర్మన్ పి.శ్రీనాథరెడ్డి తెలిపారు. 14న అంకురార్పణ, ధ్వజారోహణం, 15న రుద్ర హోమం, కల్యాణం, 16న పంచామృతాభిషేకం ఉంటాయన్నారు. ◆ **నేటి నుంచి సొల్లాపురమ్మ జాతర..** సోమల: పెద్దఉప్పరపల్లె సమీపంలోని సొల్లాపురం వద్దపల్లె, చీకలగుట్టపై వెలసిన సొల్లాపురమ్మ, గంగోడమ్మ జాతర బుధవారం ప్రారంభం అవుతాయని నిర్వాహకులు తెలిపారు. **మల్లయ్యకొండపై ఏర్పాట్లు..** ములకలచెరువు: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లయ్యకొండపై మహాశివరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెదేపా మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి తెలిపారు. మంగళవారం తంబళ్లపల్లెలో నాయకులు సమావేశమయ్యారు. ఉత్సవాలు విజయవంతమయ్యేలా చూడాలన్నారు. గ్రామ స్థాయిలో నాయకులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

గుంతల దారిలో అవస్థలు

రామసముద్రం- ముళబాగల్ రహదారి గోతులుగా మారింది. ద్విచక్ర వాహనాల్లో ప్రయాణం అంటనే చోదకులు హడలి పోతున్నారు. రోడ్డుపై ఏర్పడిన గోతులు ఏళ్లుగా పూడ్చకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దుకు వెళ్లే 6 కిలోమీటర్ల మేర ఇదే పరిస్థితి ఉంది. విషయం ఆర్‌అండ్‌బీ ఏఈ బూరయ్య వద్ద ప్రస్తావించగా.. మరమ్మతులు చేపడతామన్నారు. - **న్యూస్‌టుడే, రామసముద్రం**

కుప్పలుగా వ్యర్థాలు

పట్టణంలో వ్యర్థాలను రెండుగా విభజించి యార్డుకు తరలిస్తున్నామని పురపాలక అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ప్రతి ఇంటికీ నీలం, ఆకుపచ్చ రంగుల డబ్బాలు ఇచ్చారు. ఇళ్ల నుంచి తడి, పొడి చెత్త సేకరించాలి. కానీ బాలాజీ కాలనీ మిట్టలో కార్మికులు సేకరించిన వ్యర్థాలు ఇలా ఒకేచోట కుప్పగా వేస్తున్నారు. అలాంటప్పుడు ఇళ్ల నుంచి వేర్వేరుగా సేకరించడం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు.
- **న్యూస్‌టుడే, మదనపల్లె పట్టణం**

అసంపూర్తి భవనం... సేవలు గగనం

నిమ్మనపల్లె మండలంలోని అగ్రహారం సచివాలయ భవన నిర్మాణం గోడల స్థాయిలో ఆగిపోయింది. గత ప్రభుత్వ కాలంలో మంజూరైన భవనం పనులు సగం మేర చేశారు. కానీ బిల్లుల మంజూరులో జాప్యంతో ఆపేశారు. అప్పటి నుంచి అద్దె భవనంలో సచివాలయం సేవలు అందిస్తున్నారు. ఇరుకు గదిలో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. భవన నిర్మాణం పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, నిమ్మనపల్లె**



మురుగులో దిగితేనే.. వీధి దాటేది

మదనపల్లె మండలంలోని అంకిశెట్టిపల్లె పంచాయతీ గాంధీపురంలో కాలువలు శుభ్రం చేయడం లేదు. దీంతో మురుగు రోడ్డుపై పారుతోంది. మదనపల్లె నుంచి గ్రామానికి వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి ఉందని, అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, మదనపల్లె విద్య**

ఇక్కడ కాలువ ఉండాలే!

పుంగనూరు పట్టణం మధ్య నుంచి కౌండిన్య కాలువ పారుతోంది. పుంగమ్మ చెరువు పరవళ్లు తొక్కితే ఈ కాలువ నుంచి దిగువ భాగంలో ఉన్న చదళ్ల, లద్దిగం చెరువులకు నీళ్లు చేరుతాయి. కానీ కాలువ నిర్వహణను పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితికి చేరింది. ప్రస్తుతం పుంగమ్మ చెరువుకు కృష్ణా జలాలు వచ్చిన నేపథ్యంలో, ఈ కాలువ బాగు చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, పుంగనూరు**

భర్త మోసం చేశాడని భార్య ఆత్మహత్యాయత్నం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రేమించి పెళ్లి చేసుకున్న యువకుడు ఏడాది పాటు కలిసి ఉండి, ఇప్పుడు వదిలేశాడని మదనపల్లె చంద్రకాలనీకి చెందిన యువతి (20) పురుగు మందు తాగింది. సోషల్‌మీడియా ద్వారా పట్టణానికి చెందిన స్కూటర్ మెకానిక్ హేమంత్ ఆమెకు పరిచయం అయ్యాడు. ఏడాది క్రితం ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకొని చంద్రకాలనీలో ఉంటున్నారు. పది రోజుల క్రితం హేమంత్ ఫోన్ స్విచ్‌ఆఫ్ చేసి పరారయ్యాడు. ఆయన కుటుంబ సభ్యులకు విషయం చెప్పగా వారు మందలించి పంపించేశారు. దీంతో మనస్తాపానికి గురైన యువతి సోమవారం పురుగు మందు తాగింది. స్థానికులు గుర్తించి ఆసుపత్రిలో చేర్చారు.

ఆసుపత్రి వెనుక మృతదేహం

కల్లూరు, న్యూస్‌టుడే: కల్లూరు ప్రభుత్వాసుపత్రి వెనుక గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న ఎస్సై వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆయన వయసు 60 ఏళ్లు పైబడి ఉంటాయని తెలపారు. సగం శరీరం కాలిపోయి ఉండటంతో అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

క్రైం కార్నర్

నిప్పంటుకొని వృద్ధుడికి గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మండలంలోని బీఎస్ఆర్ వడ్డిపల్లెకు చెందిన వృద్ధుడు నాగప్ప కొన్నాళ్లుగా మంచానికే పరిమితమయ్యారు. సోమవారం మధ్యాహ్నం బీడీ వెలిగించగా మంచానికి నిప్పంటుకుంది. మంటలు వ్యాపించడంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. ఇంట్లో నుంచి పొగలు రావడాన్ని గుర్తించిన స్థానికులు పొలం పనులకు వెళ్లిన కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో ఆయనను ఆసుపత్రికి తరలించారు.

ఆదుకున్న అక్కపైనే తమ్ముడి దాడి

పుంగనూరు గ్రామీణం, పెద్దపంజాణి, న్యూస్‌టుడే: తమ్ముడు ఆర్థిక ఇబ్బందుల్లో ఉండగా నగలు, నగదు ఇచ్చి ఆదుకున్న అక్కపైనే తిరిగి దాడి చేసిన ఘటన పెద్దపంజాణి మండలం పొట్టిగానిపల్లెలో మంగళవారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. చౌడేపల్లె మండలం పొన్నిపెంటకు చెందిన జ్యోతి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమ్ముడి గోపీకి రూ.1.50 లక్షలు, 20 గ్రాముల బంగారం ఇచ్చారు. తిరిగి ఇవ్వకపోవడంతో సోమవారం పొట్టిగానిపల్లె వెళ్లి బంధువుల సమక్షంలో నిలదీశారు. దీంతో జ్యోతిపై గోపి, ఆయన భార్య అరుణ దాడి చేసి గాయపర్చారు. * **మదనపల్లె గ్రామీణం: మహిళ దాడి..** రాజారెడ్డికాలనీకి చెందిన వెంకటేశ్వరప్రసాద్ (54) ఇదే ప్రాంతానికి చెందిన లలిత్‌కుమార్ వద్ద రూ.2 లక్షలకు ఇంటిని లీజుకు తీసుకున్నాయి. వాణి అనే మహిళ ఇంటికి వచ్చి తాను ఇల్లు కొనుగోలు చేశానని , ఖాళీ చేయాలని కోరింది. దీంతో ఇద్దరి వాగ్వాదం చోటుకుంది. ఈ గొడవలో వాణి తన అనుచరులతో వెంకటేశ్వరప్రసాద్‌పై దాడి చేసింది. గాయపడిన ఆయనను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

అనాథకు అంత్యక్రియలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: బి.కొత్తకోట మండలంలోని హంద్రీనీవా కాలువ గట్టుపై ఓ వృద్ధుడు పురుగు మందు తాగి ప్రాణాలు కోల్పోయారు. 3 రోజులుగా ఆయనకు సంబంధించి ఎవరూ రాకపోవడంతో సోమవారం బి.కొత్తకోట పోలీసులు మదనపల్లె హెల్పింగ్ మైండ్స్ సంస్థ సభ్యులకు సమాచారం ఇచ్చారు. సంస్థ నిర్వాహకుడు అబుబకర్ సిద్ధిక్, సభ్యులు ఆసుపత్రి నుంచి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

సచివాలయ ఉద్యోగి మృతిపై విచారణ

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట నగర పంచాయతీ సచివాలయ ఉద్యోగి సుబ్రహ్మణ్యం (36) సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనపై మదనపల్లె డీడీవో అమరనాథరెడ్డి మంగళవారం విచారణ చేపట్టారు. మండల పరిషత్తు కార్యాలయంలో అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి తల్లి నీలమ్మ ఫిర్యాదు చేశారని పలువురు చెప్పారు. కమిషనర్ రమాదేవి, ఎంపీడీవో అబ్దుల్ షకూర్ వేర్వేరుగా నివేదికలు తయారు చేశారు.

ఆసుపత్రిలో ఓపీ చీటీల కోసం వేచిఉన్న రోగులు

స్కాన్ చేయండి.. ఓపీకి వెళ్లండి

అవగాహన లేక నిరీక్షిస్తున్న రోగులు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి నిరంతరం రోగుల తాకిడి కనిపిస్తుంది. ఇక్కడ ఓపీ కోసం వందల సంఖ్యలో వస్తుంటారు. వీరికి కొన్ని సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ తెలియక చీటీల కోసం గంటల తరబడి వరుసల్లో నిల్చొని ఇబ్బందులు పడుతున్నారు.

ఇలా చేయండి..

ఆసుపత్రిలో మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఓపీ ఏర్పాటు చేశారు. ఆయా చోట్ల క్యూఆర్ స్కానింగ్ ఏర్పాటు చేశారు. దీన్ని చరవాణిలో స్కాన్ చేస్తే అభ యాప్ ఓపెన్ అవుతుంది. అందులో వివరాలు నమోదు చేసుకోవాలి. అప్పటికే నమోదై ఉంటే లాగిన్ అయ్యి టోకెన్ పొందవచ్చు. ఓపీ వద్దకు వచ్చి టోకెన్ సంఖ్య చెబితే స్లిప్ ఇస్తారు. దాన్ని తీసుకొని వైద్యులను సంప్రదించాలి. రోగులకు అవగాహన లేకపోవడం, సిబ్బంది, అధికారులు అవగాహన కల్పించకపోవడంతో గంటల తరబడి రోగులు వరుసల్లోనే ఉంటున్నారు. ఒకసారి అభ యాప్‌లో నమోదైతే ఎక్కడ నుంచైనా సేవలు పొందవచ్చని ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సేవలు వినియోగించుకోవాలని, నిరీక్షణ లేకుండా చూడాలని సూచించారు.

సేవల వివరాలు..

✦ **అందుతున్న సేవలు:** గర్భిణులకు పరీక్షలు, ప్రమాద బాధితులకు శస్త్రచికిత్సలు, ఫిజియోథెరపీ సేవలు, టెలీ రేడియాలజీ, జనరల్ మెడిషన్, క్షయ విభాగం, చర్మ వ్యాధులు, చిన్న పిల్లలు, ఏఆర్‌టీ కేంద్రం, కంటి పరీక్షలు తదితరాలు.

✦ **రోగులు వచ్చే ప్రాంతాలు..** మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గంలో గుర్రంకొండ, వాయిల్పాడు, కర్ణాటక రాష్ట్రం తదితర ప్రాంతాల నుంచి.

✦ **రోజూ నమోదయ్యే ఓపీ:** సుమారు 700 నుంచి 800 మధ్య ఉంటుంది.

'ముస్లింల సంక్షేమానికి వైకాపా ఏం చేసింది?'

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ఐదేళ్ల పాలనలో ముస్లింల సంక్షేమానికి, వక్ఫ్‌బోర్డు భూముల పరిరక్షణకు ఏం చేశారో వైకాపా నాయకులు చెప్పాలని జామియా మసీద్ అభివృద్ధి కమిటీ కార్యదర్శి సికిందర్ అలీఖాన్, సభ్యులు సర్దార్ ఖాన్, అబూబకర్ ప్రశ్నించారు. వక్ఫ్‌బోర్డు భూములు సంరక్షించాలని ఆ పార్టీ నాయకులు కలెక్టరేట్‌లో అర్జీ ఇవ్వడం అర్థరహితమన్నారు. సమస్యలుంటే మసీదు కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. మసీదుకు చెందిన వక్ఫ్ భూమిలో షెడ్డు నిర్మిస్తామని పురపాలిక అనుమతికి దరఖాస్తు చేశామన్నారు. నాయకులు రఫీ, ఎస్.ఎ.మస్తాన్, దాదు, బాబ్‌జాన్ మాట్లాడారు.

పని ఒత్తిడి తగ్గించాలి

మదనపల్లె గ్రామీణం: సచివాలయ ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలని గ్రామ, వార్డు సచివాలయాల ఎంప్లాయీస్ సమాఖ్య అధ్యక్షుడు నాగరాజ డిమాండ్ చేశారు. బలవన్మరణానికి పాల్పడిన బి.కొత్తకోట సంక్షేమ సహాయకుడు సుబ్రహ్మణ్యంకు మంగళవారం నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. సచివాలయ ఉద్యోగులకు వివిధ రకాల సర్వేలతో అధికారులకు ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు.

ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పిద్దాం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పిద్దామని.. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందామని యూటీఎఫ్ నాయకులు పేర్కొన్నారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు రూపొందించిన గోడప్రతులను ఎమ్మార్సీ ఆవరణలో ఎంఈవోలు కేశవరెడ్డి, తిరుమలమ్మ ఆవిష్కరించారు. ప్రభుత్వ బడుల పటిష్ఠతకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సహదేవయ్య, మండలాధ్యక్షుడు సూర్యప్రకాశ్, కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి మురళి, కౌన్సిలర్ బాబురమేష్, జగన్‌మోహన్‌రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులు చూపుతున్న ఉపాధ్యాయులు

వందశాతం ఉత్తీర్ణతకు కృషి

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు చదవాలని ప్రత్యేక అధికారి, డీఎల్‌డీవో అమరనాథ్‌రెడ్డి సూచించారు. మంగళవారం తంబళ్లపల్లె ఆదర్శ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. పోటీతత్వంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

శుభ్రతతో వ్యాధుల దూరం

సోమల, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రతతో అంటు వ్యాధులకు దూరంగా ఉండొచ్చని వైద్యాధికారి బాలాజీ, మలేరియా సబ్ యూనిట్ అధికారి గంగయ్య, ఈవోపీఆర్డీ ఉదయ్‌భాస్కర్ అన్నారు. మండలంలోని పెద్దఉప్పరపల్లె పంచాయతీలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దోమల నివారణకు మురుగు కాలువల్లో మందుల పిచికారీ చేయించారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 12న సమ్మె చేస్తున్నట్లు సిటు మండలాధ్యక్షుడు డాక్టర్ చంద్ర తెలిపారు. అన్ని రంగాల్లోని కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొనాలన్నారు.

నూతన నియామకం

మదనపల్లె అర్బన్: ఆర్టీసీలోని నేషనల్ మజ్దూర్ యూనియన్ రెండో డిపో శాఖ గౌరవాధ్యక్షుడిగా జోలెపాళెం దేవేంద్రనాయుడు ఎన్నికయ్యారు. ఆయన టౌన్ బ్యాంకు డైరెక్టర్‌గా ఉన్నారు. తెదేపా పట్టణ శాఖ కార్యకలాపాల్లో చురుగ్గా ఉంటారు.

ఆలయానికి విరాళం

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మడికయ్యల శివాలయానికి రూ.50 వేల విరాళాన్ని చిప్పిలికి చెందిన పసుపులేటి హరిప్రసాద్ అందజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సాయం చేశామన్నారు. ఆలయ కమిటీ సభ్యుడు ఉన్నారు.

అమ్మవారికి సారె సమర్పణ

పుంగనూరు పట్టణంలోని పుంగమ్మ చెరువుకు మంగళవారం పూజలు చేసి మొరవ వదిలారు. పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం రంగారెడ్డి కుటుంబ సభ్యులు ఊరేగింపుగా వచ్చి పుంగమ్మకు పూజలు చేసి మొక్కులు చెల్లించారు. మొరవను చూసేందుకు పలు ప్రాంతాల ప్రజలు తరలివచ్చారు.
- న్యూస్‌టుడే, పుంగనూరు

కొత్తకోటలో.. ఈసారి ఎన్నికలు లేనట్లేనా..

అభివృద్ధికి దూరంగా నగర పంచాయతీ

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట.. నగర పంచాయతీగా మారినప్పటికీ అభివృద్ధి అడుగులు మాత్రం పడటం లేదు. ఇక్కడ ఎన్నికలు జరగకపోవడంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. అయిదేళ్ల క్రితం బి.కొత్తకోటలో ఎలాంటి ఎన్నికలు నిర్వహించలేదు. దాటవేత వైఖరి అవలంబించిన అప్పటి వైకాపా ప్రభుత్వం ప్రత్యేక అధికారులకు పాలనా బాధ్యతలు అప్పగించింది. వచ్చే నెల 17తో రాష్ట్రంలోని పురపాలక, నగర పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. ఈలోపు స్థానిక ఎన్నికల నిర్వహణకు ఈసీ ఆదేశాలతో ఓటర్ల జాబితాలు సిద్ధం చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. కానీ న్యాయపరమైన వివాదాలు ఉండటంతో బి.కొత్తకోటలో ఎన్నికల నిర్వహణ అనుమానంగా మారింది. దీంతో ఇంకా ఎన్నేళ్లు అభివృద్ధికి దూరంగా ఉండాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నారు.

రూ.3 కోట్లకు పైగా నష్టం..

మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న బి.కొత్తకోట డిసెంబరు 31, 2020న నగర పంచాయతీగా మారింది. ఈ సమయంలో పాలనా పగ్గాలను ప్రత్యేకాధికారులకు అప్పగించారు. పురపాలక ఎన్నికల కసరత్తులో భాగంగా అప్పటికి 21,765 ఓటర్లు ఉండగా 20 వార్డులుగా విభజించారు. తర్వాత రాజకీయ కారణాలతో అప్పటి వైకాపా ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేసింది. దీంతో కేంద్రం 15వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపును నిలిపేసింది. రూ.10 కోట్లతో చేపట్టిన కేంద్ర ప్రాయోజిత అమృత్ పథకం అమలులోనూ జాప్యం జరుగుతోంది. ఇప్పటికే ఈ నగర పంచాయతీకి రూ.3 కోట్లు వరకు రాకుండా ఆగిపోయినట్లు అంచనా.

తీర్పు ఏం వస్తుందో..?

బి.కొత్తకోట స్థాయి నగర పంచాయతీగా పెంచడాన్ని వ్యతిరేకిస్తూ న్యాయస్థానంలో ఒకరు కేసు దాఖలు చేశారు. అర్హత లేకుండా, స్థానికుల అభిప్రాయాలకు విరుద్ధంగా తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేసి మేజర్ పంచాయతీగా మార్చాలని కోరారు. దీనిపై ప్రస్తుతం కోర్టులో విచారణ సాగుతోంది. పురపాలక శాఖ న్యాయస్థానంలో వాదనను వినిపించినా తీర్పు రావాల్సి ఉంది. అప్పటివరకు ఎన్నికల నిర్వహణకు అవకాశం ఉండదు. ఇప్పటికిప్పుడు పురపాలకశాఖ చొరవ చూపి న్యాయస్థానం అనుమతి తీసుకుని ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. అయితే ఆ దిశగా ప్రయత్నాలు చేసేందుకు స్థానికంగా నాయకత్వ లేమి సమస్యగా మారింది. విషయం కమిషనర్ రమాదేవి వద్ద ప్రస్తావించగా.. ఎన్నికల నిర్వహణపై ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు.

క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్‌లో ప్రతిభ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: అమరావతిలో ఈనెల 6, 7 తేదీల్లో జరిగిన క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ గ్రాండ్ ఫైనల్స్‌లో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. తమ ప్రాజెక్టులను సమర్థంగా ప్రదర్శించి ఉత్తమ ప్రజెంటేషన్ ఇచ్చారని, సాంకేతిక నైపుణ్యాలు ప్రతిబింబించారని పేర్కొన్నారు. హ్యాకథాన్‌లో పాల్గొన్న బీటెక్ మూడో సంవత్సరం విద్యార్థులను ఛైర్మన్ రాంమోహన్‌రెడ్డి, అధ్యక్షుడు నాగమల్లారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు, అధ్యాపకులు అభినందించారు. వారికి ప్రశంసాపత్రాలు అందించారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న ఆదిత్య విద్యార్థులు

జాతీయ స్థాయి లెర్నింగ్ పోటీల్లో సత్తా

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మద్రాస్, ఎన్‌పీటీఈఎల్ సంయుక్తంగా గత ఏడాది జులై, డిసెంబరులో నిర్వహించిన నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్‌హాన్స్‌డ్ లెర్నింగ్ పోటీల్లో మిట్స్ కళాశాల 11వ స్థానం సాధించిందని ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్ తెలిపారు. మిట్స్ నుంచి 9,224 మంది సర్టిఫికెట్ కోర్సులకు హాజరవగా 7,155 మంది ప్రతిభ కనబర్చినట్లు చెప్పారు. 142 మంది గోల్డ్ రేటింగ్, 1,419 మంది సిల్వర్, 3,623 మంది ఎలైట్ రేటింగ్ పొందారన్నారు. 312 మంది టాపర్లుగా నిలిచారన్నారు. సోమవారం ఐఐటీ మద్రాస్‌లో కళాశాల తరఫున ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.పృథ్వీరాజన్ పురస్కారం అందుకున్నారు.

చెన్నైలో పురస్కారం అందుకుంటున్న ప్రొఫెసర్ పృథ్వీరాజన్

ఇంటిపేరు మార్పు (CHANGE OF SURNAME)

నేను, తుపాకుల వెంకట్రమణ (THUPAKULA VENKATRAMANA), తండ్రి తుపాకుల హనుమంతు (THUPAKULA HANUMANTHU), **నివాసం:** డి.నెం.7-20, పుణ్యాసముద్రం(?) గ్రామం, కురబలకోట మండలం, చిత్తూరు/అన్నమయ్య జిల్లా. **నా పాస్‌పోర్ట్ నెం: U3269192** మరియు ఇతర రికార్డుల్లో, నా ఇంటిపేరు మరియు నా కుటుంబ సభ్యుల ఇంటిపేర్లు స్పెల్లింగ్ పొరపాటు వల్ల "TUPAKULA" (పాత ఇంటిపేరు) అని తప్పుగా నమోదైనవి, సరైనది "THUPAKULA" (కొత్త ఇంటిపేరు). ఇంకా నా పాస్‌పోర్ట్‌లో నా భార్య పేరు జయమ్మ తుపాకుల (JAYAMMA TUPAKULA) (పాత పేరు) అని తప్పుగా ఉన్నది, సరైనది తుపాకుల ఉమాదేవి (THUPAKULA UMADEVI) (కొత్త పేరు), మరియు నా తల్లి పేరు తుపాకుల జయమ్మ (THUPAKULA JAYAMMA). ఇకపై నా కుటుంబ సభ్యుల పేర్లను సరైన ఇంటిపేరు "THUPAKULA"తో ఈ క్రింది విధంగా ధృవీకరిస్తున్నాను. **నా పేరు:** తుపాకుల వెంకట్రమణ (THUPAKULA VENKATRAMANA), **తండ్రి పేరు:** తుపాకుల హనుమంతు (THUPAKULA HANUMANTHU), **తల్లి పేరు:** తుపాకుల జయమ్మ (THUPAKULA JAYAMMA), **భార్య పేరు:** తుపాకుల ఉమాదేవి (THUPAKULA UMADEVI).

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) AT PUNGANUR.

O.E.P.No. 13/2023 in O.S.No. 48 /2011.
M.Vasanthamma ...**Decree holder.**
Versus
Bokkasam Reddeppa [Died By L.Rs] & 4 Others ...**Judgment debtors**

AUCTION NOTICE

It is hereby notified that the under mentioned immovable properties of the J.Drs will be sold in PUBLIC AUCTION in execution of the above decree on 06-03-2026 Friday in between 10.30 to 5.00 PM. in the premises of the above Court, The intending bidders can participate after verifying the conditions of sale.

SCHEDULE

Chittoor District Punganur Sub-district Battamdoddi dakhala.
1. S.No. 374/3 Wet Extent Ac. 1-67 Cents full. **Bounded by: East:** Own Land of Mortgager. **West:** B. Prasad, **North:** Onimi, **South:** Own Land of Mortgager. Water Bore 1/3rd Share
D.H.R. Value: Rs.1,67,000/-
Amin Value: Rs.12,00,000-00.
2. S.No. 374/4A Dry Extent Ac. 6-38 Cents Paiki Extent Ac. 1-50 Cents. **Bounded by: East:** B.Vijayananda **West:** R.Bhaskar Reddy, **North:** B.Prasad, **South:** R.Bhaskar Reddy.
D.H.R.Value: Rs.1,50,000/-
Amin Value: Rs.10,00,000-00
J.Dr's Value for Items 1 & 2 : Nil
As per E.C. No: 65274751 Dt: 23-05-2022 for 39 years i.e., from 01-01-1983 to 22-05- 2022, there are no encumbrances at all. Hence the afore said properties will be sold free of encumbrances.
Punganur Date: 05-02-2026.
/By Order of the Court/
Sd/- D.Venkatramaiah Chetty.
Advocate for Decree holder

(c) eenadu

దస్త్రాల్లోనే వసతులు..
దయనీయంగా రోగులు

బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రిలో పరిస్థితి

న్యూస్‌టుడే, బాపట్ల

జిల్లా కేంద్రం బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రిలో కనీస వసతులు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. దీనిని జిల్లా ఆసుపత్రిగా పరిగణించి వసతులు మెరుగుపరచాలన్న ప్రతిపాదనలు దస్త్రానికే పరిమితమయ్యాయి. దశాబ్దం క్రితమే అంబులెన్స్ మూలనపడినా కొత్తది కేటాయించలేదు. తాగునీటి సౌకర్యం కొరవడింది. మార్చురీ చిన్నది కావటంతో మూడుకు మించి మృతదేహాలు ఉంచే పరిస్థితి లేదు.

108 వాహనానికీ నిరీక్షణే..

ఆసుపత్రి ఓపీ విభాగానికి రోజూ 400 మందికిపైగా రోగులు వస్తున్నారు. ఇక్కడ ఆర్వో ప్లాంటే లేదు. దాతలు ఇచ్చిన నీటి శుద్ధి పరికరం పని చేయటం లేదు. బోరు నుంచి ట్యాంకు నింపి ఇస్తున్న నీరు శుభ్రంగా ఉండటం లేదు. వార్డుల్లో చికిత్స పొందుతున్న నిరుపేదలు అదే నీరు తాగాల్సిన దుస్థితి. ప్రాంతీయ ఆసుపత్రికి గతంలో ప్రత్యేక అంబులెన్స్ ఉండేది. ఇదే వాహనంలో గుంటూరు నుంచి ఔషధాలు తెచ్చేవారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను అంబులెన్స్‌లో జీజీహెచ్, గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రులకు తరలించేవారు. పదేళ్ల క్రితం వాహనం పాతదై దెబ్బ తింది. దాని స్థానంలో కొత్తది ఇవ్వాలని కోరినా ఫలితం లేదు. అత్యవసర వైద్య విభాగం(ఐసీయూ)లో ఆధునిక వైద్య పరికరాలు, వైద్య నిపుణులు లేరు. ప్రాథమిక చికిత్స చేసి జీజీహెచ్‌కు రిఫర్ చేస్తున్నారు. 108 వాహనం అందుబాటులో ఉండటం లేదు. జిల్లా కేంద్రంలో ఒకటే వాహనం ఉండటంతో అది వచ్చే వరకు రెండు, మూడు గంటలు వేచి ఉండాల్సి వస్తోంది. గర్భిణులు, రోడ్డు ప్రమాద క్షతగాత్రులు, గుండెపోటుకు గురైన వారిని అత్యవసరంగా తరలించటానికి ప్రైవేటు అంబులెన్స్‌లను ఆశ్రయించాల్సి వస్తోంది.

మూలకు చేరిన పాత అంబులెన్స్

మృతదేహాలు భద్రపరచడానికి అవస్థలే

ప్రాంతీయ ఆసుపత్రికి గత ప్రభుత్వ హయాంలో రెండు ఫ్రీజర్లు ఉన్న చిన్న మార్చురీని మాత్రమే నిర్మించారు. చీరాలకు చెందిన దాతలు మరో ఫ్రీజర్‌ను అందజేశారు. మృతదేహాలను భద్రపరచటానికి మూడు మాత్రమే ఉన్నాయి. గుర్తుతెలియని మృతదేహాలను రెండు మూడ్రోజులు ఫ్రీజర్లో భద్రపరుస్తున్నారు. ఒకేసారి నాలుగైదు మృతదేహాలు ఆసుపత్రికి వస్తే భద్రపరచటానికి ఫ్రీజర్లు లేక బయట ఉంచాల్సి వస్తోంది. మృతదేహాలు కుళ్లిపోయి ఆలస్యంగా వచ్చే కుటుంబ సభ్యులు కడసారి చూపునకు నోచుకోలేకపోతున్నారు. ఆసుపత్రిలోని సమస్యలపై సూపరింటెండెంట్ సిద్ధార్థ మాట్లాడుతూ ఆర్వో ప్లాంట్, విశ్రాంత గది నిర్మాణానికి ఆసుపత్రి ఆవరణలో స్థలం కేటాయించి ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించాం. మార్చురీ గదిలో బహుళ ఫ్రీజర్లు ఏర్పాటు చేయాలని కోరామన్నారు.

శైవక్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

బాపట్ల, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం జిల్లా నుంచి కోటప్పకొండకు 65 బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం విమల తెలిపారు. ఆమె మంగళవారం మాట్లాడుతూ చీరాల నుంచి 50, రేపల్లె నుంచి 15 బస్సులు కోటప్పకొండకు వెళ్తాయన్నారు. గోవాడకు బాపట్ల డిపో నుంచి పది, రేపల్లె నుంచి పది చొప్పున మొత్తం 20 బస్సులు నడుపుతామని చెప్పారు. అరవపల్లికి రేపల్లె నుంచి రెండు బస్సులు, చీరాల నుంచి కోటప్పకొండకు రూ.వంద, బాపట్ల నుంచి గోవాడకు రూ.50, రేపల్లె నుంచి గోవాడకు రూ.45, రేపల్లె నుంచి అరవపల్లికి రూ.10 ఛార్జీలుగా నిర్ణయించామన్నారు.

ఆర్టీసీ ఆర్ఎం విమల

దాతలు స్పందించేలా.. సౌకర్యాలు కల్పించేలా..

విద్యాంజలి పోర్టల్‌లో పాఠశాలల వివరాలు నమోదు

న్యూస్‌టుడే, బాపట్ల

దాతలను స్ఫూర్తిగా తీసుకుని విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 'విద్యాంజలి' పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. సేవాభావంతో ముందుకొచ్చే ప్రవాసాంధ్రులు, పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో సర్కారు బడులకు సౌకర్యాలు అద్దనున్నారు. పాఠశాలల అవసరాలు గుర్తించి వివరాలను విద్యాంజలి 2.0 పోర్టల్‌లో నమోదు చేయటానికి హెచ్ఎంలకు అవగాహన కల్పించేలా ఎంఈవోల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. పోర్టల్‌లో పాఠశాలలను ఎలా రిజిస్ట్రేషన్ చేసుకోవాలో వివరిస్తున్నారు.

డిజిటల్ ల్యాబ్‌లో కంప్యూటర్లు

- బాపట్ల మండలం నరసాయపాలెం అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో దాతలు రూ.50 లక్షల విరాళంతో అదనపు గదులు, డిజిటల్ ప్రయోగశాల నిర్మించి ఇటీవల ప్రారంభించారు. జమ్ములపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థి, ప్రవాసాంధ్రుడు సాగర్ రూ.3.28 లక్షలతో 58 సైకిళ్లు పంపిణీ చేశారు. కంప్యూటర్ ల్యాబ్‌కు రూ.10 లక్షల విరాళం ఇచ్చారు.
- కారంచేడులో దాత సహకారంతో గౌతమబుద్ధ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో యార్లగడ్డ నాయుడమ్మ ఓరియంటల్ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకుని రూ.12 లక్షలతో వసతులు కల్పించారు. సొసైటీ ద్వారా వేతనాలు చెల్లిస్తూ అదనంగా ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులను ఇళ్ల నుంచి పాఠశాలకు తీసుకెళ్లి తిరిగి తీసుకురావడానికి రూ.30 లక్షలతో బస్సుకొని నడుపుతున్నారు. రూ.5 లక్షలతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు.

హెచ్ఎంలకు శిక్షణ తరగతులు

విద్యాంజలి పథకం గతంలోనూ అమలులో ఉంది. అప్పట్లో పూర్తి స్థాయి డిజిటల్ ప్లాట్‌ఫాం లేదు. ఇప్పుడు పూర్తి ఆన్‌లైన్ విధానంలో చేయూత అందించటానికి ముందుకొచ్చే వారితో పాటు పాఠశాలలకు అవసరమైన వివరాలన్నీ పక్కాగా రిజిస్టర్ అయ్యేలా చర్యలు చేపడుతున్నారు. ఇందు కోసం https:////vidyanjali.education.gov.in వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చారు. జిల్లా వ్యాప్తంగా విద్యాంజలి స్కూల్ రిజిస్ట్రేషన్ ట్రైనింగ్ నోట్స్ పేరుతో ప్రధానోపాధ్యాయులకు ఈ నెల 11, 12న శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు.

వ్యయం అంచనా వివరాలు పొందుపరచాలి

పోర్టల్‌లో యూడైస్ కోడ్, పాఠశాల పేరు, చిరునామా, హెచ్ఎం పేరు, సెల్‌ఫోన్ నంబరు, ఈ-మెయిల్ ఐడీ తదితర వివరాల నమోదుతో రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాలల్లో సదుపాయాలు, అదనంగా కావాల్సినవి, అందుకయ్యే వ్యయం వివరాలు పొందుపరచాలి. ఆర్థిక సాయానికి ముందుకొచ్చే దాతలు వెబ్‌సైట్‌లోని వాలంటీర్ రిజిస్ట్రేషన్ విభాగంలో వివరాలు నమోదు చేయాలి. విద్యార్థులకు ఏదైనా సబ్జెక్టు బోధించే ఆసక్తి ఉన్న వారు పాఠశాలను ట్యాగ్ చేసుకుని సేవలందించవచ్చు. ఆసక్తి ఉన్న వారు జిల్లా, మండల విద్యాశాఖ కార్యాలయాల్లో సంప్రదిస్తే పోర్టల్‌లో నమోదుకు సహకారం అందిస్తామని డీఈవో శ్రీనివాస్ తెలిపారు.

మల్లన్న మురిసేలా తలపాగా..

సంప్రదాయంగా చీరాల వాసి రూపకల్పన

న్యూస్‌టుడే, జాండ్రపేట (చీరాల అర్బన్)

మహాశివరాత్రి రోజు శ్రీశైలంలోని గర్భాలయంపై ఉన్న నవనందులను కలుపుతూ తెల్లని వస్త్రాన్ని చుట్టడంతో పాటు తయారుచేయడం చీరాల వాసికే సొంతం. దాదాపు అయిదు దశాబ్దాలకుపైగా ఈ సంప్రదాయాన్ని పృథ్వీ వంశీయులు కొనసాగిస్తున్నారు. చీరాల మండలం దేవాంగపురి పంచాయతీ హస్తినాపురానికి చెందిన పృథ్వీ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు పాగాను అనువంశికంగా తయారు చేస్తున్నారు. నిరుడు ఆయన చనిపోవడంతో అతని కుమారుడు సుబ్బారావు ఈ సంవత్సరం మగ్గంపై నియమనిష్ఠలతో 300 మూరల పాగా తయారుచేశారు. శివరాత్రికి నాలుగు రోజులు ముందుగానే శ్రీశైలానికి తీసుకెళ్తారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాతో పాటు అనేక ప్రాంతాల్లో భక్తులు పాగాను తయారు చేస్తుండటం విశేషం.

ఆ నెలలో అంకురార్పణ

కార్తిక మాసం అంటే పరమశివునికి అత్యంత ప్రీతి. ఆ నెల ప్రారంభం రోజున పాగా తయారీకి అంకురార్పణ జరుగుతుంది. దీనికి ముందు స్వామికి ప్రత్యేక పూజలు చేస్తారు. దీన్ని తయారు చేసే రోజుల్లో మాలధారణ స్వాములు ఆచరించే నియమాలు పాటిస్తారు. ఇలా మహాశివరాత్రికి పది రోజుల ముందు వరకు దీని తయారీ కొనసాగుతుంది.

పూర్తయిన తలపాగా

మగ్గంపై నేస్తున్న సుబ్బారావు

లింగోద్భవ సమయంలో..

శ్రీశైలంలో మహాశివరాత్రి రోజు లింగోద్భవ సమయంలో ప్రధాన ఆలయంలోని అన్ని దీపాలు ఆపేస్తారు. ఆ సమయంలో దిగంబరుడైన సుబ్బారావు తాను తయారు చేసిన, ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన తెల్లని వస్త్రాన్ని (పాగా) స్వామివారి ఆలయ శిఖరం నుంచి దిగువనున్న నవనందులను కలుపుతూ చుడతారు. భక్తుల శివ నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగుతుండగా ఈ క్రతువు పూర్తి చేస్తారు. ఆ తర్వాత గుడిలోని దీపాలు వెలిగించడంతో భక్తులు పాగాను దర్శించుకుంటారు. అనంతరం ఆది దంపతుల కల్యాణం నిర్వహిస్తారు. స్వామి పెండ్లికుమారుడి అలంకరణలో భాగంగానే శివనామాలు పోలిన తెల్లటి వస్త్రాన్ని అలంకరించడమే తలపాగా ధరింపజేసినట్లు భక్తులు భావిస్తారు.

రైల్వేస్టేషన్- మార్కెట్ దారిలో అంధకారం

బాపట్లలోని రైల్వే స్టేషన్- మార్కెట్ రోడ్డు పట్టణంలోనే ప్రధాన మార్గం. ఇక్కడ నాలుగు రోజులుగా వీధి దీపాలు వెలగక రాత్రి వేళ అంధకారం అలముకుంటోంది. పాదచారులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. సమస్యను పురపాలక డీఈ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వెలగని దీపాల స్థానంలో కొత్తవి అమర్చి వెలిగేలా చూస్తామని చెప్పారు. -న్యూస్‌టుడే, బాపట్ల, బాపట్ల వెస్ట్

పది విద్యార్థులూ.. పొరపాట్లు సరిదిద్దుకోండి

న్యూస్‌టుడే, ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం) : విద్యార్థి జీవితంలో పదో తరగతి మార్కుల జాబితా కీలకం. ఇందులో ఏ చిన్న పొరపాటు ఉన్నా భవిష్యతులో ఇబ్బందులు తప్పవు. ముఖ్యంగా ఉద్యోగాలకు ఎంపికైన సమయంలో, తర్వాత అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో పదో తరగతి చదువుతున్న పలువురు విద్యార్థుల ఆధార్ వివరాలు పాఠశాల రికార్డుల్లోని వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తప్పుల సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యూడైస్ పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ ఇచ్చింది.

ఏమేం మార్చుకోవచ్చు

విద్యార్థి పేరు, తల్లిదండ్రుల పేర్లు, శరీరంలో గుర్తులు (మోల్స్), కులం, ఉపకులం, ఫొటో, సంతకాన్ని మార్చుకునే వీలుంది. పుట్టిన తేదీ మార్చుకోవడానికి అవకాశం లేదు. యూడైస్ మార్చిన వివరాలను పాఠశాల రికార్డుల్లో కూడా సరిదిద్ది డిప్యూటీ డీఈవో దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత హెచ్ఎంలపై ఉంది. ఆయన నుంచి నిర్ధారణ సంతకం తీసుకోవాలి.

మిగిలింది రెండు రోజులే..

పదో తరగతి విద్యార్థులు తమ వివరాల్లో తప్పుల సవరణ కోసం ఈనెల 7 నుంచి 12 వరకు మాత్రమే అవకాశం కల్పించారు. ఈ సమయం దాటిపోతే తర్వాత సవరణ చేసుకునేందుకు వీలుండదు.

-శివబాబు, డిప్యూటీ డీఈవో, బాపట్ల

13న మంగళగిరిలో ఉద్యోగ మేళా

మంగళగిరిలోని వీటీజేఎం-ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 13న ఉద్యోగ మేళా జరుగుతుందని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. కలెక్టరేట్‌లోని హాలులో మేళా పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. మేళాలో దాదాపు 15 కంపెనీలు పాల్గొంటాయని, 597 ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారని తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఫార్మసీ, పీజీ చదువుకున్న 18 నుంచి 25 సంవత్సరాల వయసున్న నిరుద్యోగ యువత.. వారి బయోడేటాతో మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి కొండా సంజీవరావు తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, గుంటూరు

గుండెను చూశాం.. మెదడును తాకాం..!

పిల్లలను ఆకట్టుకుంటున్న జీఎంసీ రాష్ట్రస్థాయి మెడికల్ ఎగ్జిబిషన్

ఈనాడు - అమరావతి

గుండెను చూశారు.. మెదడును తాకారు.. ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం పనితీరును వివరణాత్మకంగా తెలుసుకోవడంతో పాటు.. మృతదేహాల (కెడావర్లు) భాగాలపై వైద్య విద్యార్థుల అభ్యాసాన్ని నేరుగా పరిశీలించారు. గాయాలకు కుట్లు ఎలా వేస్తారు.. అవి చర్మాన్ని ఎలా అతికిస్తాయో స్వయంగా గమనించారు.. ఇలా మానవ శరీర నిర్మాణానికి సంబంధించి ఎన్నో ఆసక్తికర విషయాలను తెలుసుకుంటున్నారు చిన్నారులు. గుంటూరులోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వారం రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మెడికల్ ఎగ్జిబిషన్ ఇందుకు వేదికైంది. నిత్యం 2 వేల మంది వరకు సందర్శిస్తుండగా.. ఇందులో ఎక్కువమంది ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన చిన్నారులే. మంగళవారంనాటికి 14 వేల మంది ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. చిన్నారులు తమ ఆనందాన్ని, అనుభూతిని 'ఈనాడు'తో పంచుకున్నారు.

పుర్రెలు, అస్థిపంజరాలు, వెన్నెముక చూశా. అమ్మ కడుపులో బిడ్డ ఎలా ఉంటుందో అనేక దశల్లో చూపించడం బాగుంది. ఊపిరితిత్తులు, మెదడు ఎలా ఉంటాయో తెలుసుకున్నా. డీకంపోజ్ అయితే మెదడు ఎలా ఉంటుందో బాగా చెప్పారు. వీటిని బొమ్మల్లో చూడటం తప్ప నిజంగా చూడటం ఇదే మొదటిసారి. కొన్ని మైండ్ గేమ్స్ ఆడి బ్యాడ్జి గెలుచుకున్నా. - షేక్ అర్షద్, 7వ తరగతి, శ్రీవెంకటేశ్వర బాలకుటీర్, గుంటూరు

మానవ అవయవాలు ఎలా పనిచేస్తాయి. అవి పాడైనప్పుడు ఎలాంటి ఆపరేషన్లు చేస్తారో తెలుసుకున్నా. 2 నెలల పిండం నుంచి రెండేళ్ల శిశువు మృతదేహాలు చూశా. కొన్ని మైండ్ గేమ్స్‌లో పాల్గొన్నా. మనం ఆరోగ్యంగా ఎలా ఉండాలి. ఎందుకు ఉండాలో అర్థమైంది. - మహేష్ బాబు, హీలియోస్ పాఠశాల, చిలకలూరిపేట

ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో గాయాలకు కుట్లు ఎలా వేస్తారో నేర్పుతున్న జీఎంసీ విద్యార్థులు

మానవ శరీరం గురించి పుస్తకాల్లో చదువుకున్నాం. వాటిని నేరుగా చూసే అవకాశం దక్కింది. మనిషి మెదడు, గుండె, ఊపిరితిత్తులు వంటివి నిజంగా చూస్తుంటే ఒళ్లు గగుర్పొడిచింది. అమ్మ కడుపులో బిడ్డ ఎలా ఉంటాడో, ఎలా డెలివరీ చేస్తారో బాగా చెప్పారు. మనిషి అవయవాలు ఎలా ఉంటాయో వివరంగా చెప్పారు. - సుకుమార్, జయప్రతీక్, స్టెమ్‌స్కూల్, విద్యానగర్, గుంటూరు

తెలియని ఎన్నో విషయాలు ఇక్కడ తెలిశాయి. బ్లడ్‌డోనేషన్, మత్తు ఎలా ఇస్తారు. గుండె, ఊపిరితిత్తులు ఎలా కాపాడుకోవాలి. వీటి కోసం పనిచేసే యంత్రాల పనితీరు చూశాం. మెదడుకు శస్త్రచికిత్స చేసేటప్పుడు ఎందుకు మత్తు ఇవ్వరో చక్కగా వివరించారు. - దివ్య, అశ్వినీలత, ప్రియాంక, సెయింట్ మేరీ కాలేజీ, చేబ్రోలు

మిర్చియార్డుకు లక్షకు పైగా బస్తాలు

ఈ సీజన్‌లో ఇదే ప్రథమం

మిర్చియార్డు, న్యూస్‌టుడే: గుంటూరు మిర్చియార్డుకు మంగళవారం లక్షకు పైగా బస్తాలు వచ్చాయి. ఈ ఏడాది సీజన్ ప్రారంభమయ్యాక ఈ స్థాయిలో సరకు రావడం ఇదే ప్రథమం. మిర్చి ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు అమ్మకానికి ఆసక్తి కనబరుస్తున్నారు. ఫలితంగా యార్డుకు వచ్చే బస్తాల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. మహా శివరాత్రి పండగ తర్వాత లక్షకు పైగా బస్తాలు వస్తాయని వ్యాపారులు, అధికారులు అంచనా వేశారు. అందుకు భిన్నంగా ముందుగానే సరకు పెరిగింది. మంగళవారం రైతులు 1,02,248 బస్తాలు యార్డుకు తరలించారు. అందులో 98,826 బస్తాలు విక్రయాలు జరిగాయి. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో 21,721 బస్తాలు నిల్వ ఉన్నాయి. దీంతో నిల్వలు సైతం పెరిగాయి.

❖ ఆర్మూర్ రకాల మినహా అన్ని రకాల మిర్చి ధరలు రూ.20 వేలకు పైగానే పలుకుతున్నాయి. దేవనూరు డీలక్స్ ధర అధికంగా రూ.27,000 వరకు ఉండగా.. 341 రకాల మిర్చి ధర రూ.26 వేలు ఉంది. మిగత రకాల మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. తాలు రకాలకు కాస్త మెరుగ్గానే ధరలు లభిస్తున్నాయి. తాలు రకాల గరిష్ఠ ధర రూ.12,500 వరకు ఉంది. గతేడాదితో పోలిస్తే ధరలు పెరగడంతో వచ్చిన సరకులో సగం విక్రయించి కొంత నిల్వ పెట్టేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

విక్రయానికి మిర్చియార్డుకు వచ్చిన బస్తాలు

రైతేరాజు

లైన్ ఆకు సాగు.. లాభాలు బాగు 6లో

మిరప కోతల్లో జాగ్రత్తలు పాటిద్దాం

పరీక్షలంటే భయం వీడాలి: కలెక్టర్

గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. పదోతరగతిలో వెనుకబడిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేకంగా 30 రోజుల కార్యక్రమం చేపట్టింది. జిల్లాలో ఏడు కేంద్రాల్లో వెనుకబడిన విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నెల 9న కార్యక్రమం మొదలైంది. మంగళవారం గుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలోని ఈ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. శిబిరానికి వచ్చిన విద్యార్థులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. చదువులో ఎందుకు వెనకబడ్డారని, ఏఏ పాఠ్యాంశాలంటే ఇబ్బందిగా ఉందో అడిగి తెలుసుకున్నారు. పరీక్షలంటే భయం ఉండటం వల్లే వెనకబడుతున్నారని విద్యార్థులకు చెప్పారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. నిపుణులైన ఉత్తమ ఉపాధ్యాయులతో శిక్షణ అందిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏడు కేంద్రాల్లో దాదాపు 886 మందికి వసతితో కూడిన విద్య అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. డీఈవో డి.శ్రీనివాస్, ఆర్డీవో రామలక్ష్మి, తహసీల్దారు పద్మావతి, ఎంఈవోలు లాజర్, నవీన్‌కుమార్, దేవరాజు, శేషగోపాలం, హెచ్ఎం కవిత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్, చిత్రంలో డీఈవో శ్రీనివాస్, ఆర్డీవో రామలక్ష్మి

ఎక్కడెక్కడున్నా తొలగిస్తే మేలు

పేరలి కాలువలో వెదుళ్లపల్లి నుంచి ఆదర్శనగర్ వరకు గుర్రపు డెక్క పేరుకుపోయింది. మత్స్యకారుల చేపల వేటకు వెళ్లే క్రమంలో మర, సంప్రదాయ పడవలకు గుర్రపుడెక్క అడ్డు వచ్చి ఇబ్బంది పడుతున్నారు. ఇంజిన్లలో ఇరుక్కోవడంతో మరమ్మతులకు గురవుతున్నాయి. మరమ్మతుల రూపంలో రూ.వేల భారం పడుతోందని, కాలువలో నుంచి డెక్కను అధికారులు తొలగించేలా చర్యలు చేపట్టాలని మత్స్యకారులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, బాపట్ల

అసెంబ్లీ సమావేశాలకు పటిష్ఠ బందోబస్తు

తుళ్లూరు: అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పోలీసుశాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేసింది. మంగళవారం గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, తుళ్లూరు డీఎస్పీ టి.మురళీకృష్ణతో కలిసి సమీక్ష నిర్వహించారు. విధి నిర్వహణలో అనుకోని సంఘటనలు జరిగితే అధికారులు వెంటనే కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సమాచారం అందించాలని ఎస్పీ జిందాల్ సూచించారు. అసెంబ్లీకి వచ్చే మార్గాల్లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలి. గవర్నర్, సీఎం హాజరకానున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

నెల రోజుల్లో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

బాపట్ల, న్యూస్‌టుడే: ఎనిమిది గ్రామాలకు చెందిన రీ-సర్వే పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని నెల రోజుల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. అమరావతి నుంచి సీసీఎల్ఏ జయలక్ష్మి మంగళవారం నిర్వహించిన వీసీలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఐదు నియోజకవర్గాల పరిధిలోని పది గ్రామాల్లో మొత్తం 5,569 పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే 4,236 పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. ఈకేవైసీలో 76.6 శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని, మిగిలిన 23.4 శాతాన్ని త్వరలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జేసీ భావన, ఏడీ శేషగిరిరావు, ఆల్తాఫ్ పాల్గొన్నారు.

సహకార సంఘాల ద్వారా మెరుగైన సేవలు: సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి మెరుగైన సేవలు అందించనున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో మంగళవారం సహకార సంఘాల అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నాలుగు పెట్రోల్ బంకులు, జనరిక్ మందుల దుకాణాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 35 గోదాముల్లో అసంపూర్తి పనులు తక్షణమే పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు. డీసీవో శ్యాంసన్, జేడీఏ విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా సాగుదారులకు పండగే!

చురుగ్గా సమీకృత పార్కు నిర్మాణ పనులు

న్యూస్‌టుడే, బాపట్ల, నిజాంపట్నం

నిజాంపట్నం మండలం దిండిలో సమీకృత ఆక్వా పార్కు నిర్మాణ పనులు ప్రస్తుతం చురుగ్గా సాగుతున్నాయి. పీతలు, రొయ్యలు, పండుగప్ప హేచరీల నిర్మాణాన్ని గుత్తేదారు సంస్థ చేపట్టింది. పార్కుకు తీరంలోని 192 ఎకరాల భూములు కేటాయించారు. భవిష్యత్తులో ఇసుక నేలల్లో కట్టడాలు కుంగిపోకుండా ఆకృతులు మార్చి పటిష్ఠంగా నిర్మిస్తున్నారు. ఆక్వా పార్కు నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.88 కోట్లు కేటాయించాయి. పనుల టెండర్‌ను టీవీవీఎస్ఎన్- పీవీజీఎన్- ఓజీఎన్(జేవీ) సంస్థ దక్కించుకుంది. ఏపీ మారిటైం బోర్డు ప్రాజెక్టును పర్యవేక్షిస్తోంది. జీఎస్టీ పోను రూ.65.02 కోట్ల పనులు చేపడుతున్నారు. గత ఆగస్టులో భూములను గుత్తేదారు సంస్థకు మత్స్యశాఖాధికారులు అప్పగించారు. కేటాయించిన భూములు రొయ్యల చెరువులు కావడంతో వాటిని పూడ్చి చదును చేశారు. సెప్టెంబరు నుంచి నవంబరు వరకు అల్పపీడనాలు, తుపానుల ప్రభావంతో అధిక వర్షాలు కురిశాయి. దీంతో కాంక్రీటు పనులు జరగలేదు. డిసెంబరు నుంచి పనుల్లో వేగం పుంజుకుంది.

బ్రూడ్ స్టాక్ ట్యాంకు నిర్మాణం

ఇసుక నేలలు.. ఆకృతుల్లో మార్పు

ఇసుక నేలలు కావడంతో కట్టడాలు కుంగిపోకుండా సివిల్ ఇంజినీరింగ్ నిపుణుల సలహాలు తీసుకుని ఆకృతుల్లో మార్పులు చేస్తున్నారు. దీనివల్ల సీఫుడ్ ప్రాసెసింగ్ పార్కు, సముద్ర నాచు పార్కు, ఈటీపీ, వాటర్ మేనేజ్‌మెంట్, అలంకరణ చేపల టెక్నాలజీ పార్కు నిర్మాణ పనులు ఇంకా ప్రారంభించలేదు. ప్రస్తుతం పండుగప్ప, పీతలు, రొయ్యల హేచరీలకి సంబంధించి బ్రూడ్ స్టాక్ ట్యాంకులు, రా వాటర్ రిజర్వాయర్, బ్లోవర్ గదుల నిర్మాణ పనులు చేస్తున్నారు. పార్కుకు దక్షిణ, పడమర వైపున ఫెన్సింగ్ నిర్మాణం జరుగుతోంది. ఆక్వా పార్కు పూర్తయితే పండుగప్ప, పీతలు, టైగర్ రొయ్య పిల్లల కోసం జిల్లా రైతులు తమిళనాడు, పాండిచ్చేరి వెళ్లాల్సిన అవసరం ఉండదు. స్థానికంగా నాణ్యమైన పిల్లల్ని ఉత్పత్తి చేసి సాగుదారులకు విక్రయిస్తారు.

పురోగతిపై ఉన్నతాధికారుల సమీక్ష

ఈ ఏడాది ఆగస్టు నాటికి ఆక్వా పార్కు నిర్మాణాన్ని పూర్తి చేయాల్సి ఉన్నా ఆరంభంలో ప్రతికూల వాతావరణం వల్ల జాప్యం జరిగినందున అదనంగా మరో మూడు నెలల సమయం కావాలని గుత్తేదారు సంస్థ కోరింది. మత్స్యశాఖ జేడీ శ్రీనివాసనాయక్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతిని ప్రతివారం ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారన్నారు. వేసవిలో పనులు మరింత వేగంగా జరుగుతాయన్నారు. పార్కు నిర్మాణ పనుల్లో ఇప్పటివరకు మొత్తం రూ.65.92 కోట్ల పనులకు గాను రూ.7.43 కోట్ల పనులు జరిగాయని, 11.27 శాతం పూర్తయినట్లు తెలిపారు.

(c) eenadu

పదిలో ఉత్తీర్ణత సాధించేలా..

30 రోజులపాటు గురుకుల శిక్షణ

ముంతావారిసెంటరు (చీరాల అర్బన్), కనగాల, గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), కర్లపాలెం, న్యూస్‌టుడే: పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు మరో నెలరోజుల సమయం ఉంది. విద్యార్థులకు ప్రభుత్వ వందరోజుల ప్రణాళికను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. వీటికి సక్రమంగా హాజరు కాని వారిని గుర్తించి ప్రత్యేకంగా గురుకుల శిక్షణ ఏర్పాటు చేసింది. దీనికి కోసం ప్రత్యేకంగా బాలురు, బాలికలను ఎంపిక చేసిన ప్రత్యేక కేంద్రాల్లో ఉంచి చదివించేందుకు మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయుల ద్వారా జిల్లా వ్యాప్తంగా 806 మందిని గుర్తించారు. వీరంద రినీ తల్లిదండ్రుల అనుమతితో ఆయా కేంద్రాలకు పంపించారు. జిల్లాలో బాపట్ల పురపాలిక ఉన్నత పాఠశాల, గుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, కాకాణిపాలెం (అద్దంకి), చీరాల ఇంజినీరింగ్ కళాశాల కేంద్రాల్లో బాలురకు, బాలికలకు యాజలి జడ్పీ ఉన్నత పాఠశాల, కేజీబీవీ చీరాల, జేజీబీ బల్లికురవ పాఠశాలల్లో వసతితో కూడిన కేంద్రాలు ఏర్పాటు చేశారు.

గుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులు

ఈక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు రెండు రోజుల క్రితం శిక్షణ తరగతులు ప్రారంభించారు. నెలరోజుల పాటు ఇవి కొనసాగు

ప్రతిరోజూ పరీక్ష

వీరికి నిత్యం పరీక్ష నిర్వహించేలా ప్రణాళిక రూపొందించారు. వాటిలో తక్కువ మార్కులు వచ్చే వారిపై దృష్టి సారించి మరింత సానపెట్టి, పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కేంద్రాల్లో బోధించేందుకు ఉపాధ్యాయులను నియమించారు. వీరితో పాటు వ్యాయామోపాధ్యాయులకు విధులు కేటాయించారు. ఇప్పటి వరకు 675 మంది వారికి కేటాయించిన వసతి గృహాలకు చేరుకున్నారని డీఈవో డి.శ్రీనివాస్ తెలిపారు.

తాయి. ఉదయం 5 గంటలకల్లా నిద్రలేపి చదివించడం, కొంతసేపు యోగా, ధ్యానం చేయించడం, అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రికి భోజనం ఏర్పాటు చేస్తారు. కొంత సేపు ఆటలు ఆడించాలని కమిషనర్ కార్యాలయం నుంచి రోజువారీ ప్రణాళిక సైతం విడుదల చేశారు. బాలికల క్యాంపస్‌లో మహిళా సిబ్బందిని నియమించాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. వీరిని సంరక్షించే బాధ్యత ఎంఈవోలు, ఉప విద్యాశాఖాధికారులకు అప్పగించారు.

● విద్యార్థులు తమలోని సందేహాలను వ్యక్తపరచాలి. ఉపాధ్యాయులతో మాట్లాడితే వారు మీ సందేహాలను నివృత్తి చేస్తారు. తద్వారా భయం, ఒత్తిడి దూరమవుతాయి. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి, అప్పుడే జీవితంలో ఉన్నతంగా ఎదుగుతారు. ఇదే మంచి అవకాశం. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.

జిల్లాలో..

పది విద్యార్థులు	15944 మంది
వెనుకబడిన వారు	806
బాలురు	490
బాలికలు	316
వసతితో కూడిన కేంద్రాలు	07
పర్యవేక్షణ ఏర్పాటు చేసిన సిబ్బంది	55 మంది

పేద విద్యార్థులకు చేయూత

బాపట్ల, న్యూస్‌టుడే: సేవా సేతు ద్వారా దాతల సహకారంతో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు చేయూత అందించి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. బాపట్ల సేవా సేతు కార్యక్రమం కింద చీరాల సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహానికి ఏపీ రెవెన్యూ సేవల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రూ.90 వేల విలువైన బెంచీలు, చాపలు, క్రీడా పరికరాల కిట్లను కలెక్టర్ అందజేశారు. కలెక్టర్ రెవెన్యూ ఉద్యోగులను అభినందించారు. జేసీ భావన, ఇన్‌ఛార్జి డీఆర్వో లవన్న, సంక్షేమ శాఖాధికారి శివలీల, జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సురేష్‌బాబు, కార్యదర్శి ఓంకార్, చీరాల డివిజన్ అధ్యక్షుడు గోపీకృష్ణ, బాపట్ల యూనిట్ అధ్యక్షుడు మహబూబ్‌బాషా, కార్యదర్శి సమంతోకుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కలెక్టర్ వినోద్‌కుమార్‌కు క్రీడా పరికరాల కిట్లు అందజేస్తున్న రెవెన్యూ ఉద్యోగుల సంఘం నేతలు సురేష్‌బాబు, గోపీకృష్ణ, ఓంకార్

ప్రధానోపాధ్యాయుని మృతి బాధాకరం

బాపట్ల, న్యూస్‌టుడే: విధులకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో గవినివారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంగిరేకుల శ్రీనివాసరావు మృతి బాధాకరమని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. ప్రధానోపాధ్యాయుడి మృతిపై మంగళవారం కుటుంబసభ్యులకు కలెక్టర్ సంతాపం తెలిపారు. అంకితభావంతో పని చేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి శ్రీనివాసరావు అని కొనియాడారు. డీఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ హెచ్‌ఎం మృతి విద్యాశాఖకు తీరని లోటని పేర్కొన్నారు.

నులి పురుగుల నివారణతో ఆరోగ్యం బాగు

బాపట్ల: నులి పురుగుల నివారణతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి బాగా చదవగలుగుతారని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న జిల్లాలో మూడు నుంచి పందొమ్మిదేళ్లలోపు పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయనున్నారు. జిల్లాలో 3,39,850 మంది విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పోషణ లోపం ఉన్నవారికి మాత్రలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భోజనం చేసిన అనంతరం తర్వాత మాత్రలు నమిలి మింగాలన్నారు.

ఇంటర్ ఉత్తీర్ణతలో టాప్ 3లో నిలవడమే లక్ష్యం

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాను మొదటి మూడు స్థానాల్లో నిలపడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక అధ్యయన తరగతులు నిర్వహించాలన్నారు. ఈ నెల 23 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. జూనియర్ కళాశాలల్లో 400 మంది విద్యార్థులు గైర్హాజరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కొపూరు జూనియర్ కళాశాలలో నిర్వహించిన ప్రీ పబ్లిక్ పరీక్షల్లో మొత్తం 91 మంది విద్యార్థుల్లో 33 మంది ఉత్తీర్ణులు కాకపోవటంపై ప్రశ్నించారు. చీరాలలో 39 శాతం మాత్రమే ఉత్తీర్ణ సాధించటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలల ప్రిన్సిపల్స్, జిల్లా ఇంటర్ అధికారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సీపీవో షాలెంరాజును ఆదేశించారు. సర్వశిక్షా అభియాన్ కింద పాఠశాలల్లో 437 పనులకు రూ.29 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. డీఎంహెచ్‌వో విజయమ్మ, డీఈవో శ్రీనివాస్, డీఐవో జుబేర్ పాల్గొన్నారు.

రబీ సీజన్‌కు సరిపడా యూరియా

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ సీజన్‌కు సరిపడా యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ ఈ నెల 21 రోజుల్లో 7960 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందన్నారు. పీఏసీఎస్‌ వద్ద 1435 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల్లో 1607, జీసీఎంఎస్ కేంద్రాల్లో 207, ప్రైవేటు వ్యాపారుల వద్ద 1915, మార్క్‌ఫెడ్ గోదాముల్లో 2500, టోకు వ్యాపారుల వద్ద 276, కంపెనీ గోదాముల్లో 20 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు వివరించారు. 45 కిలోల యూరియా బస్తాకు రూ.266.50 చెల్లించాలన్నారు. అధిక ధర వసూలు చేసేవారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లైన్ ఆకు సాగు.. లాభాలు బాగు

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: లైన్ ఆకు సాగుతో రైతులు లాభాలు అందుకుంటున్నారు. ఏడాది పొడవునా ఈ పంట సాగుకు అనుకూలమే. బాపట్ల మండలం దరివాదకొత్తపాలెం, పోతురాజుకొత్తపాలెం, ఆసోదివారిపాలెం, కుక్కలవారిపాలెం, బేతపూడి, వెదుళ్లపల్లి, హనుమాన్‌నగర్, బసివిరెడ్డిపాలెం గ్రామాల్లో 100 ఎకరాలకు పైగా సాగు చేశారు. ఎక్కువమంది 10, 20 సెంట్లు చొప్పున చిన్న కమతాల్లో సాగు చేస్తున్నారు. ఈ ఆకును వివాహాల మండపాల్లో అలంకరణ, దండలు, గజమాలలకు ఉపయోగిస్తారు. ధర లేనిసమయంలో పశువులకు మేతగానూ ఉపయోగపడుతుంది. ప్రస్తుతం ధర కిలో రూ.15 పలుకుతోంది.

బాపట్లలో లైన్ ఆకు సాగు

ఖర్చు ఇలా..

ఎకరాకు 50 నుంచి 60 బస్తాలు (70 కిలో బస్తా) చొప్పున ఈ ఆకును పొలంలో రైతు నాటుతున్నారు. బస్తా రూ.1000 నుంచి రూ.1200 వరకు ఖర్చు అవుతుంది. లైన్‌ఆకు కొనుగోలు, కూలీ ఖర్చులు తదితరాలకు కలిసి ఎకరాకు రూ.90 వేల నుంచి రూ.లక్ష ఖర్చవుతోంది. ఒక్కసారి పొలంలో నాటితే 4 నుంచి 5 ఏళ్లు దిగుబడి వస్తుంది. నాటిన నెల రోజులకు కోతకు వస్తుంది. నెలకు ఒకసారి ఆకును కోస్తారు. తొలి పంట 80 బస్తాలుపైగా వస్తుంది. బస్తాకు రూ.1000 నుంచి రూ.1100 వరకు రాబడి ఉంటుంది. సాగు ఖర్చు మొదటి కోతలోనే వస్తుంది.

హైదరాబాద్, చెన్నైలకు ఎగుమతి

బాపట్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో పండిన లైన్ ఆకు హైదరాబాద్, చెన్నై, విజయవాడ తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. నిత్యం పదుల సంఖ్యలో బస్తాలు లారీల్లో తరలిస్తున్నారు.

ప్రస్తుతం ధర బాగుంది

లైన్ ఆకుకు ప్రస్తుతం మంచి ధర ఉంది. నాకున్న అర ఎకరంలో దిగుబడి బాగానే ఉంది. ఏడాదికి రూ.లక్ష నుంచి లక్షన్నర మిగులుతోంది. – అనిల్‌కుమార్, బేతపూడి

మిరప కోతల్లో జాగ్రత్తలు పాటిద్దాం

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: గురజాల డివిజన్ పరిధిలో మిరప కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో రైతులు తగు జాగ్రత్తలు, నాణ్యత ప్రమాణాలు పాటిస్తే విపణిలో మంచి ధర లభించే అవకాశం ఉందని పిడుగురాళ్ల ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు సూచించారు. కోతకు వచ్చే 20 రోజుల ముందు ఎలాంటి మందులు పిచికారీ చేయవద్దు. కోతకు ముందు పంటకు నీటితడులు ఆపేయాలి. కాయలు ఎర్రగా పండిన తరువాత కోత ప్రారంభించాలి. ఎక్కువగా పండితే నాణ్యత తగ్గుతుంది. పాలిథిన్ పట్టలపై సిమెంటు గచ్చుమీద ఎండబెట్టాలి. రాత్రి వేళల్లో మంచు బారిన పడకుండా పట్టలు కప్పి ఉంచాలి. పది శాతానికి మించి తేమ లేకుండా చూడాలి. మిరపకాయలు ఎండబెట్టడానికి ముందు అందులో దుమ్ము, దూళి చేరకుండా జాగ్రత్తపడాలి. వర్షాలు వస్తే కోతలు ఆపేయాలి. లేదంటే నాణ్యత తగ్గిపోతుంది. తాలు, మచ్చకాయలను గ్రేడింగ్ చేసి వేరుచేయాలి. శుభ్రమైన గోనె సంచుల్లో కాయలు నింపాలి. శీతల గిడ్డంగుల్లో నిల్వ చేస్తే రంగు మారదు. కాయలు నిగనిగలాడేలా కనిపించాలని రసాయనాలు ఉపయోగించవద్దు.

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

రైతేరాజు

ప్రశ్న: వేసవిలో మినుము, పెసర పంటల సాగుకు అనువైన నేలలు, సేద్య విధానాల ఏమిటి? - రాంబాబు, పెదరావూరు, తెనాలి మండలం.

సమాధానం: వేసవిలో ఫిబ్రవరి నుంచి మార్చి 18 వరకు మినుము, పెసర విత్తనాలు విత్తుకోవచ్చు. వరి మాగాణుల్లో అయితే (రబీ వరి తరువాత) మార్చి ఆఖరు వరకు విత్తుకోవచ్చు. మినుము, పెసర రకాలు తక్కువ కాలంలో కాపునకు వచ్చి బెట్టను, వేడిని తట్టుకునేవిగా ఉండాలి. మినుములో జీబీజీ-1, టీబీజీ-104, ఎల్‌బీజీ-752, పీయూ 31 రకాలు అనుకూలం. ❖ పెసరలో ఐపీఎం 2-14, ఎల్‌జీజీ-460, ఎల్‌జీజీ-407, డబ్ల్యూజీజీ-42 రకాలు అనుకూలం. వేసవిలో మినుము, పెసరను అన్ని రకాల నేలల్లో పండించవచ్చు. చౌడు, మురుగు నీరు నిలిచే నేలలు పనికి రావు. ❖ విత్తన మోతాదు వేసవిలో ఆరుతడి పంటగా మినుముకు 8-10 కిలోలు ఎకరానికి, పెసరకు 6-7 కిలోలు..వరి మాగాణుల్లో తొలకరిగా 10-12 కిలోలు(మినుము), 12 కిలోలు (పెసరకు) అవసరమవుతుంది. ❖ ఎరువులు: ఎకరానికి 9 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం ఇచ్చే ఎరువలు వేయాలి. – గుంటూరు, న్యూస్‌టుడే

❖ నీటి యాజమాన్యం: వేసవిలో పండించే పంటకు 25-30 రోజుల దశలో ఒకసారి, 45- 50 రోజుల దశలో మరోసారి తేలికపాటి తడులు ఇచ్చినట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చు. -డాక్టర్ ఎం.నగేష్, ఆంగ్రూ ఏరువాక కేంద్రం సమన్వయకర్త

తక్కువ పెట్టుబడి.. ఎక్కువ రాబడి

దాచేపల్లి, న్యూస్‌టుడే: సరైన ప్రణాళిక.. పంటల మార్పిడి చేస్తే తక్కువ విస్తీర్ణంలోనే ఎక్కువ రాబడి సాధించవచ్చని దాచేపల్లి పట్టణానికి చెందిన రైతు షేక్ సైదావలి నిరూపిస్తున్నారు. కూరగాయల సాగుతో ఆదాయం పొందుతున్నారు. ప్రస్తుతం తనకున్న అర ఎకరా పొలంలో సొరకాయ పంట సాగు చేసి లాభాలు గడిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

రూ.15 వేలలోపే ఖర్చు.. విత్తనాలు, ఎరువులు, ఇతర ఖర్చులు కలిపి రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఖర్చు అయింది. సొరకాయ సాగు చేసిన రెండు నెలల తర్వాత దిగుబడి మొదలైంది. ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టడంతో కాయలు నాణ్యంగా వచ్చాయి. దిగుబడి బాగుంది. తెగుళ్లు కూడా తక్కువే. కోతలు వరుసగా వస్తుండటంతో నిరంతర ఆదాయం లభిస్తోంది. మధ్యవర్తులతో పనిలేకుండా సొరకాయలను నేరుగా స్థానిక మార్కెట్లకు తీసుకెళ్లి విక్రయిస్తుండటంతో మంచి ధర దక్కుతోంది. ప్రస్తుతం కిలో రూ.10 నుంచి రూ.18 వరకు పలుకుతోంది. మొత్తం దిగుబడి 80 క్వింటాళ్ల వరకు వస్తుందని, అన్ని ఖర్చులు పోను సుమారు రూ.80 వేల వరకు మిగులుతుందని రైతు వివరించారు. కూరగాయల సాగుతో తక్కువ విస్తీర్ణంలో, తక్కువ వ్యవధిలో ఆదాయం లభిస్తుందని ఆయన తెలిపారు.

సొరకాయలు కోస్తున్న సైదావలి

పంట మార్పిడి చేస్తూ..

ఏడాది పొడవునా ఒకే పంట వేస్తే ఫలితం ఉండదు. అందుకే పంట మార్పిడి విధానం పాటిస్తున్నా. సేంద్రియ ఎరువులు వాడితే భూమి సారవంతంగా ఉంటుంది. ఆదాయం కూడా బాగా వస్తుందని సైదావలి చెబుతున్నారు.

జీవాల పిల్లల సంరక్షణ కీలకం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: శీతాకాలంలో జీవాల(గొర్రెలు, మేకలు) పిల్లల సంరక్షణతో మంద వృద్ధి, పోషణ లాభదాయకంగా ఉంటుందని ప్రత్తిపాడు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.కె.సుగణ్యరావు చెప్పారు. పిల్లల సంరక్షణ గురించి ఆయన వివరించారు. ఫిబ్రవరి నెలలో ఈత శాతం అధికంగా ఉంటుంది. పుట్టగానే ముక్కు రంధ్రాల్ని పొడిగుడ్డతో తుడిచి శ్వాస సరిగ్గా ఆడేలా చూడాలి. బొడ్డు కత్తిరించడానికి కొత్త బ్లేడు మాత్రమే వాడాలి. రెండు, మూడు రోజుల పాటు గాయంపై అయోడిన్ అద్దాలి. పుట్టిన 15 నిమిషాల్లోనే పాలు తాగించాలి. పిల్లల్ని తల్లి నాకేందుకు అందుబాటులో ఉంచాలి. ధనుర్వాతం నివారణకు టీకా వేయించాలి.

మాతృ మరణాల నివారణకు గట్టి చర్యలు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో మాతృ మరణాల నివారణకు వైద్యాధికారులు గట్టి చర్యలు చేపట్టాలని డీఎంహెచ్‌వో విజయమ్మ ఆదేశించారు. తన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి ఆసుపత్రిలో క్రమం తప్పకుండా పరీక్షలు చేయించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సురక్షిత కాన్పులు చేయాలని సూచించారు. గర్భిణులు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. డీసీహెచ్ఎస్ పద్మావతి, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ సిద్ధార్థ, వైద్యులు రామకృష్ణ హనుమాన్, సోమ్లానాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారులతో సమావేశం నిర్వహిస్తున్న డీఎంహెచ్‌వో విజయమ్మ

సార్వత్రిక సమ్మెకు మద్దతు

బాపట్ల: కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఈ నెల 12న చేస్తున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇస్తున్నట్లు ఏపీ ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.నాగేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ భోజన విరామ సమయంలో కలెక్టరేట్ వద్ద బుధవారం నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు. నూతన కార్మిక చట్టాలు రద్దు చేయాలని, వేతన సవరణ చేయాలని కోరారు. పీఎస్‌యూలు, సొసైటీల్లో పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలన్నారు. ఎన్జీవోల సంఘం కార్యదర్శి బొనిగెల ప్రసాదరావు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీ ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు

పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు

బాపట్ల, న్యూస్‌టుడే: విద్యా హక్కు చట్టం కింద జిల్లాలోని ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 2026-2027 విద్యా సంవత్సరానికి పేద కుటుంబాల విద్యార్థులకు ఒకటో తరగతిలో 25 శాతం సీట్లను ఉచితంగా కేటాయించినట్లు డీఈవో శ్రీనివాస్ తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ ఐదేళ్లు నిండిన పిల్లలకు ప్రవేశాల కోసం ఈ నెల 20 నుంచి మార్చి 10 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఆధార ఆధారంగా ప్రాథమిక వివరాలతో http:/// cse.ap.gov.in వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రత్యేక శిక్షణ కేంద్రం పరిశీలన

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చదువులో వెనుకబడిన పదో తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేక కేంద్రాలు నిర్వహిస్తుండగా చీరాల డివిజన్‌కు సంబంధించి మూడు కేంద్రాలు ఏర్పాటు చేశారు. చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో 190 మంది బాలురు, ఈపూరుపాలెం ఆదర్శ పాఠశాల వసతి గృహంలో 30 మంది, బల్లికురవ కేజీబీవీలో 50 మంది బాలికలు చొప్పున తీసుకొచ్చి ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. చీరాల ప్రాంతంలోని కేంద్రాలను డీఈవో శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. విద్యార్థులకు వసతులు రాజీ పడకుండా కల్పించాలన్నారు. ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం ఉపాధ్యాయులు బోధన తరగతులు, సాయంత్రం సీఆర్పీలు స్టడీ అవర్లు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

ప్రైవేటు అంబులెన్స్ ఛార్జీలు నియంత్రిస్తాం

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రైవేటు అంబులెన్స్‌లు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రిస్తామని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ త్వరలో పోలీసు, ఆర్టీవో, వైద్య ఆరోగ్యశాఖాధికారులు, ప్రైవేటు అంబులెన్స్ నిర్వాహకులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. నిర్ణీత ఛార్జీలు వసూలు చేసేలా చర్యలు చేపడతామన్నారు.

వెట్టిచాకిరి నిర్మూలనపై కరపత్రాల ఆవిష్కరణ

బాపట్ల, న్యూస్‌టుడే: అన్ని రంగాల్లో వెట్టిచాకిరిని ప్రభుత్వం నిషేధించిందని ఈఎస్ నరేష్‌కుమార్ అన్నారు. వెట్టిచాకిరి నిర్మూలనపై కార్మిక శాఖ, స్వచ్ఛంద సంస్థలు రూపొందించిన కరపత్రాలను ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈఎస్ మాట్లాడుతూ కార్మికులతో బానిసలుగా పని చేయించరాదన్నారు. బాధితులకు ప్రభుత్వం రక్షణ, పునరావాసం కల్పించి చట్టపరమైన సాయం చేస్తోందన్నారు. బాధితులు ఎలాంటి భయం లేకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. ఏఈఎస్ వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ నరహరి, డీబీఆర్సీ సమన్వయకర్త శ్రీలత పాల్గొన్నారు.

భూ వివాదంపై ఎస్సీ కమిషన్ సభ్యుల విచారణ

కమిషన్ సభ్యులకు వివరాలు వెల్లడిస్తున్న ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు

వేటపాలెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రామాపురంలో అన్ని రికార్డులు స్పష్టంగా ఉన్న తన భూమిలో నిర్మించిన రిసార్ట్‌ని తొలగిస్తున్నామని అన్ని విభాగాల అధికారులు బెదిరిస్తున్నారని బాధితుడు తాడేపల్లి ప్రసాద్ ఇటీవల ఎస్సీ కమిషన్‌కి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేయడానికి కమిషన్ సభ్యులు సీతారాం రావాడ, బాబుశ్రీపతి, భిక్షం మేకల, పాకనాటి గౌతమ్‌రాజ్, రామాంజమ్మ విచ్చేసి నేరుగా బాధిత కుటుంబ సభ్యులతో పాటు అధికారులతో మాట్లాడి, వివరాలు నమోదు చేసుకున్నారు. అంతకు ముందు వివాద స్థలాన్ని సభ్యులు పరిశీలించారు. జేసీ భావన, ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ గీతారాణి ఉన్నారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ మహ్మద్ మొయిన్ ఆధ్వర్యంలో గ్రామీణ సీఐ శేషగిరిరావు, ఈపూరుపాలెం ఎస్సై చంద్రశేఖర్ బందోబస్తు నిర్వహించారు.

నేడు చేనేత గర్జన సన్నాహక సమావేశం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: చేనేత గర్జనలో భాగంగా ఈనెల 12న 'చలో మంగళగిరి' కార్యక్రమం జరగనుంది. దీన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక గోలి సదాశివరావు కల్యాణ మండపంలో చేనేత ప్రతినిధుల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనరు దామర్ల శ్రీకృష్ణ, కో-కన్వీనరు అండగుండ నారాయణ తెలిపారు. సమావేశానికి చేనేతలందరు హాజరుకావాలని కమిటీ సభ్యులు మునగాల గిరిధర్, శ్రీలం వెంకటేశ్వర్లు, గద్దె బాబూరావు కోరారు.

లారీ ఢీకొని గృహిణి దుర్మరణం

మేదరమెట్ల, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొని ఓ గృహిణి దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటన ప్రకాశం జిల్లా మేదరమెట్లలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై మహ్మద్ రఫీ తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా మార్టూరు మండలం కోనంకి గ్రామానికి చెందిన మెడసరి మల్లేశ్వరి (42) మంగళవారం భర్తతో కలిసి కొరిశపాడు మండలం తమ్మవరానికి వచ్చారు. తిరిగి వారిద్దరూ ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరారు. మేదరమెట్ల బైపాస్‌లో వీరి వాహనాన్ని లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మల్లేశ్వరి అక్కడికక్కడే మృతిచెందగా, భర్త వెంకటేశ్వర్లుకు స్వల్ప గాయాలయ్యాయి. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి వైద్యశాలకు తరలించారు.

దశ దినకర్మకు వెళుతూ..

జె.పంగులూరు, న్యూస్‌టుడే : బంధువుల దశదిన కర్మకు వెళుతూ..ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి చెందారు. ఈ సంఘటన అద్దంకి మండలం కలవకూరు శివారులో చోటు చేసుకుంది. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు..మార్టూరు మండలం తాటివారిపాలేనికి చెందిన ఎం.శేషారావు (52) జ్వరంతో బాధపడుతున్నారు. గుర్రంవారిపాలెంలో బంధువుల దశదినకర్మ నిర్వహిస్తుండటంతో హాజరయ్యేందుకు బైక్‌పై బయల్దేరారు. రామకూరు-గుర్రంవారిపాలెం మధ్య మలుపులో వాహనం అదుపుతప్పి పడిపోయారు. వెంటనే గుర్తించిన రైతులు క్షతగాత్రుడికి సపర్యలు చేస్తుండగానే ఆయన మృతిచెందారు. సీఐ సుబ్బరాజు సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. మృతునికి భార్య, పదో తరగతి చదివే కుమారుడు ఉన్నట్లు బంధువులు తెలిపారు.

మనస్తాపంతో ఇద్దరి ఆత్మహత్య

చినగంజాం, న్యూస్‌టుడే: కుటుంబ సమస్యల కారణంగా మనస్తాపంతో ఓ వివాహిత ఉరేసుకొని మృతిచెందింది. ఎస్సై ఎస్.రమేష్ అందించిన వివరాల ప్రకారం... కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని భాగ్యనగర్‌కు చెందిన కర్రి ఉమ (36)ను మేనమామ సాయికుమార్‌కి ఇచ్చి సుమారు 16 ఏళ్ల క్రితం వివాహం చేశారు. వీరికి మోహన్‌సింహా (12), విజయ్ (10) కుమారులున్నారు. భార్యాభర్తల మధ్య మనస్పర్థల కారణంగా ఏడాది నుంచి భర్త సాయికుమార్ మరో మహిళతో వెళ్లి హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఉమకు కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. ఆమెకు అనారోగ్య సమస్యలున్నాయి. ఈ నేపథ్యంలో తన ఇద్దరు కుమారులతో కలిసి అత్త వెంకటేశ్వరమ్మ వద్ద ఉంటుంది. రోజూ మాదిరిగానే సోమవారం రాత్రి రేకుల షెడ్డులో తన రెండో కుమారుడు విజయ్‌తో కలిసి నిద్రకు ఉపక్రమించింది. అర్ధరాత్రి సమయంలో చున్నీతో ఉరేసుకొని మృతిచెందింది. మెలకువ వచ్చిన విజయ్‌కు తల్లి వేలాడుతూ ఉండటంతో రేకుల షెడ్డు పక్కనే మరో ఇంట్లో తన అన్న మోహన్‌సింహాతో కలిసి నిద్రిస్తున్న నాయనమ్మ వెంకటేశ్వరమ్మకు విషయం చెప్పాడు. సంఘటన స్థలాన్ని మంగళవారం ఎస్సై రమేష్, సిబ్బంది సందర్శించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

గుంటూరులో భట్టిప్రోలు వాసి..

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: మనస్తాపానికి గురైన వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. నల్లపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు భట్టిప్రోలుకు చెందిన పి.విద్యాసాగర్(33) గుంటూరులోని ఓ ఎలక్ట్రికల్స్ దుకాణంలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఎనిమిది సంవత్సరాల క్రితం తురకపాలేనికి చెందిన లక్ష్మిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. ఇద్దరి మధ్య స్పర్థలు రావడంతో 6 నెలలుగా విడిగా ఉంటున్నారు. ఈ క్రమంలో గోరంట్లలో నివాసం ఉంటున్న విద్యాసాగర్ మూడు నెలల క్రితం అదే ప్రాంతానికి చెందిన జ్యోతిని రెండో పెళ్లి చేసుకున్నాడు. వీరిద్దరి మధ్య కూడా కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో వారం రోజుల క్రితం జ్యోతి చెప్పకుండా ఇంటినుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపం చెందిన విద్యాసాగర్ మిమ్మల్ని మిస్ అవుతున్నానని బంధువులకు మంగళవారం మెసేజ్ పెట్టాడు. మెసేజ్ చూసిన కుటుంబసభ్యులు, బంధువులు అనుమానంతో గోరంట్లలోని ఇంటికి వచ్చి చూడగా అప్పటికే ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విద్యాసాగర్ సోదరి నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

సాగర్ విమానాశ్రయం పరిశీలన

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జున సాగర్ విజయపురిసౌత్ వద్ద ఉన్న విమానాశ్రయాన్ని దిల్లీకి చెందిన ఎయిర్‌పోర్టు ఉన్నతాధికారులు మంగళవారం పరిశీలించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సాగర్ విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించిన విషయం విదితమే. దీంతో ఎయిర్‌పోర్టు ప్లానర్ డిజైన్ కన్సల్టెంట్ సీఈఓ విక్రమ్ కుమార్ కర్ల, గ్రాండ్ థార్టాన్ అసిస్టెంట్ మేనేజరు ఆయుషి రాయ్ తదితరులు రన్‌వే, పరిసర ప్రాంతాలు, సాంకేతిక అవకాశాలను పరిశీలించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 120, రిటైల్ ధర - 147, చికెన్ విత్‌స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 248 చికెన్ స్కిన్‌లెస్ - 258.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్). ✆ 81422 92071.

JOBS

TECHNICAL Skills Nerchukoni Job lo set avvali anukone vallaku sada avakasam. Training period 1 month. if you are ready to join Job after Course. No Interview. More detailes Contact: 8712625322 in between 8 am to 9 am. Limited Seats only.

We are hiring-USA Counselor 1.Student Counseling, 2.University Admissions &Visa Guidance &Excellent English, Comm. Skills, Int. Candidates Ladies Only. Gnt. +91 7780781382.

TATA కంపెనీలో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీము లీడర్లు కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. ✆ 99089 85109.

గుంటూరులో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు MBA, B.Tech చేసి మార్కెటింగ్‌లో అనుభవం కలిగిన M/F కావలెను. Ph. No. 90000 13471, 94932 41199.

అకౌంటెంట్ (M/F) కావలెను. తెనాలిలోని ప్రముఖ జ్యూయలరీ షాపు కొరకు Tallyలో అనుభవం ఉన్నవారు మాత్రమే సంప్ర|| ✆ 98665 57722.

గుంటూరు హౌసింగ్ బోర్డు మామిడి కళ్యాణ మండపం నందు గుమస్తా కావలెను. వయస్సు: 30 సం||-40 సం||లోపు. ఉ. 9 గంటల తరువాత. సంప్ర|| 9441435555.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్(50), టెలీకాలర్స్(10), DDOలు(10) కావలెను. ✆ 78010 32689.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. లక్ష్మీపురం మెయిన్‌రోడ్‌లో పని చేయుటకు, 12 గం||లు డ్యూటీ, జీతం: 13000/-, వివరాలు: 7288004466

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

సీఎం సహాయనిధి మంజూరు పత్రాలు అందజేత

పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

అమృతలూరు, కొల్లూరు, న్యూస్‌టుడే: అమృతలూరు మండలం పాంచావవరం గ్రామానికి చెందిన నవీన్, కొల్లూరు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన వీరనాగ పార్థు అనారోగ్యంతో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. వీరికి మంజూరైన రూ.49,987, రూ.4 లక్షల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు గుంటూరు క్యాంపు కార్యాలయంలో మంగళవారం బాధిత కుటుంబాలకు అందజేశారు.

భూ సమస్యలపై ఆర్డీవోతో 'ఫోన్ ఇన్' రేపు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, అడంగల్, భూమి ఆన్‌లైన్‌లో నమోదు, భూ ఆక్రమణలు, శ్మశాన వాటికలు లేకపోవడం తదితర సమస్యలను రేపల్లె ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా ఈనాడు కల్పిస్తోంది. ప్రజలు సమస్యలను ఆర్డీవో రామలక్ష్మి సమాధానాలిచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. మీరు చేయాల్సిందల్లా కింది నంబర్లకు ఫోన్ చేయడమే.

87026 55890 | 80085 73136 | తేదీ: గురువారం (12-02-2026) | సమయం: ఉదయం 9 నుంచి 10 గంటల వరకు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల: 80085 73141, రేపల్లె: 80085 73136, వేమూరు: 91107 83738

? చావలి నుంచి భట్టిప్రోలు వెళ్లే మార్గంలో కోడెవారిపాలెం సెంటర్ నుంచి చెరువు స్థానిక శివారులో రోడ్డు పక్కన వేస్తున్నారు. **- స్థానికుడు, కోడెవరు**

✔ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం. **- రవికుమార్, ఎంపీడీవో -న్యూస్‌టుడే, వేమూరు**

? రేపల్లె మండలం బేతపూడి మసీదు ఏరియాలో రెండు చేతిపంపులు పనిచేయడంలేదు. **-కరిముల్లా, స్థానికుడు**

✔ వెంటనే చేతిపంపులను బాగుచేసేలా చర్యలు తీసుకుంటాం. **-ఉయ్యూరు నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి -న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్**

? మండలంలోని భవనంవారిపాలెం ప్రధాన రహదారికి ఆరుమంద్ర చానల్‌పై ఉన్న కల్వర్టు వద్ద ముళ్లపొదలు అల్లుకుపోయి ప్రమాదకరంగా ఉంది. **- గోవిందరెడ్డి, భవనం వారిపాలెం** ✔ పరిశీలించి వెంటనే ముళ్లపొదలు తొలగించి సమస్య పరిష్కరిస్తాం. **- శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి, భవనంవారిపాలెం - న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

చేతిపంపులకు మరమ్మతులు

స్పందన: రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ఏడో వార్డు అగ్రహారం రోడ్డులో రెండు, పెద్ద మసీదు సమీపంలో ఒక చేతిపంపు పనిచేయడంలేదు. మేమున్నాం.. మీకు తోడుగా శీర్షికన సమస్యను ఈనెల 10న ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన మున్సిపల్ ఏఈ శామ్యూల్ మంగళవారం సిబ్బందిని పంపి మూడు చేతిపంపులకు మరమ్మతులు చేయించారు.

వక్తృత్వ, వ్యాసరచన పోటీలు

ఖాజీపాలెం(పిట్టలవానిపాలెం),న్యూస్‌టుడే: పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం కేవీఆర్, కేవీఆర్, ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో 12న మంతెన వెంకటరాజు ఫౌండేషన్ సౌజన్యంతో ఆచార్య నాగార్జున, కృష్ణా, ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయాల అంతర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ తలశిల శివప్రసాద్ తెలిపారు. అదే రోజు హైదరాబాద్‌కు చెందిన డెక్కన్ ఫైన్ కెమికల్స్ వారు ఖాజీపాలెం డిగ్రీ కళాశాల, డీఎస్ రాజు జూనియర్ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్నారు.

శక్తి యాప్‌పై అవగాహన అవసరం

చావలి(వేమూరు), న్యూస్‌టుడే: మహిళలు, బాలికలు శక్తి యాప్‌పై అవగాహన పెంపొందించుకోవాలని ఎస్సై శ్రీనివాసరావు అన్నారు. చావలి ఉన్నత పాఠశాలలో బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. శక్తి యాప్ ఉపయోగాలను వివరించారు.

సదస్సుకు హాజరైన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్సై భార్గవ్, చిత్రంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు

మత్తుతో అనర్థం.. పట్టుదలతో చదివితే ప్రగతి

నగరం, న్యూస్‌టుడే: యువతను మాదకద్రవ్యాలు దెబ్బతీస్తున్నాయని నగరం ఎస్సై భార్గవ్, వెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో 'ఈటీవీ- ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం చైతన్య సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎస్సై భార్గవ్ హాజరై మాట్లాడారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని సృష్టించేది శక్తి సామర్థ్యాలు ఉన్న యువతే ఉన్నాయన్నారు. కానీ నేటితరం చెడు అలవాట్లతో బంగారు భవితను నాశనం చేసుకుంటోందన్నారు. మద్యం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు తీసుకున్న యువకులు విచక్షణ కోల్పోయి సమాజానికి భారమవుతున్నారని పేర్కొన్నారు. మత్తులో ద్విచక్రవాహనాలు నడిపి ప్రమాదాలకు గురై కుటుంబానికి ఆవేదన మిగులుస్తున్నారని చెప్పారు. మరి కొందరు మహిళలు, చిన్నారులు, వృద్ధులను వేధిస్తున్నారన్నారు. మాదకద్రవ్యాలు తీసుకున్న వ్యక్తులు అసహజంగా గుర్తించి కుటుంబ సభ్యులతో పాటు ప్రజల్లో దాడులకు పాల్పడుతున్నారన్నారు. ప్రమాదాలకు గురవుతున్న వారిలో 90 శాతం యువకులేనన్నారు. పెడదారి పడుతున్న యువతకు తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. డ్రగ్స్ నియంత్రణ సామాజిక బాధ్యత అని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణ, నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టిందన్నారు. మాదకద్రవ్యాల విక్రయించే వారి వివరాలను స్థానిక పోలీసులకు తెలియచేయాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసరావు, సురేష్, శివయ్య, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రికి తిరునాళ్ల ఆహ్వాన పత్రిక అందజేత

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న మంత్రి అనగాని తదితరులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా రేపల్లె మండలం చినఅరవపల్లిలో ఈనెల 15న జరిగే బాలకోటేశ్వరస్వామి తిరునాళ్లకు హాజరు కావాలని ఉత్సవ ఆహ్వాన పత్రికను అమరావతి సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు మంగళవారం ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కొమ్మూరు సత్యనారాయణస్వామి, ఈవో సుబ్బయ్య, పంచాయతీ వారు అందజేశారు. అనంతరం గోడపత్రిక ఆవిష్కరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని మంత్రి సూచించారు. కొమ్మూరు వెంకటేష్, బొందలపాటి మల్లికార్జునరావు, మారుతి పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి మంత్రి సాయం

చెరుకుపల్లి: చేతి కుటుంబానికి చెందిన మండల సీతమ్మ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, అనగాని శివప్రసాద్ దృష్టికి రావడంతో మృతురాలి మనుమడు, పార్టీ కార్యకర్త చిరంజీవికి స్థానిక నాయకుల ద్వారా రూ.10వేల ఆర్థికసాయం పంపారు. సాయాన్ని మృతురాలి కుటుంబానికి స్థానిక నాయకులు అందజేశారు.

చేనేత గర్జనలో పాల్గొనండి

మాట్లాడుతున్న రాష్ట్ర చేనేత నాయకుడు బాలకృష్ణ

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: చేనేత కార్మికుల సమస్యల కోసం ఈ నెల 22న మంగళగిరిలో నిర్వహించే చేనేత గర్జనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని రాష్ట్ర చేనేత కార్మిక సంఘం నాయకులు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ అన్నారు. స్థానిక రైలుపేట చేనేత సహకార సంఘం భవనంలో మంగళవారం చేనేత నాయకులతో ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర చేనేత కార్మిక సంఘం సహాయక కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, చేనేత నాయకులు పలు చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, కార్మికులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై అప్రమత్తతతో వ్యవహరించండి

మాట్లాడుతున్న డీఎల్‌డీవో పద్మావతి

గోవాడ, (అమృతలూరు), న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా గోవాడ క్షేత్రం వద్ద జరిగే ఉత్సవాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా విషయంలో పంచాయతీ అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని డీఎల్‌డీవో పద్మావతి అన్నారు. గోవాడ దేవస్థానం వద్ద మంగళవారం మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలగకుండా తాగునీరు, మొబైల్ మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలన్నారు. పంచాయతీ కార్మికులు దేవస్థానం పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. సర్పంచి మండవ విజయలక్ష్మి, ఎంపీడీవో శేషమాంబ, డిప్యూటీ ఎంపీడీవో ఉమాదేవి, వినయ్‌బాబు, ఏవో మధుసూదనరావు పాల్గొన్నారు. చాలని పక్షంలో ప్రైవేటు కార్మికులు ఏర్పాటు చేసుకుని దేవస్థానం పరిసరాలను

నేడు గోవాడలో సమీక్ష సమావేశం

అమృతలూరు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పురస్కరించుకుని గోవాడ బాలకోటేశ్వరస్వామి దేవస్థానం వద్ద జరుగనున్న ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం బుధవారం జరుగుతుందని ఆలయ ఈవో వీరభద్ర శ్రీనివాసవర్మ, కమిటీ అధ్యక్షుడు పావులూరి రమేష్ తెలిపారు. ఎస్పీ ఉమామహేశ్వర్, ఆర్డీవో రామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి ఉదయం 11గం. సంబంధిత అధికారులు హాజరు కావాలని వారు కోరారు.

మహాశివరాత్రికి ప్రత్యేక కార్యక్రమాలు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 15న గోవాడ క్షేత్రం లోని ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో ఉదయం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, 12 గంటలపాటు ఏకాదశేరు ఓం నమఃశివాయ నామ సంకీర్తన జరుగుతుందని అన్నదాన సత్రం అధ్యక్షుడు సాంబశివరావు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ అధ్యక్షుడు గడ్డిపాటి శ్రీనివాసరావు నేతృత్వంలో జిల్లాలోని పలు భజన మండళ్లు కార్యక్రమంలో పాల్గొంటాయని చెప్పారు. 10 వేల మందికి అన్నసంతర్పణ చేసేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

బాపట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

బాపట్ల టౌన్, రేపల్లె అర్బన్, కొల్లూరు, న్యూస్‌టుడే: కార్మికులకు తీవ్ర నష్టం చేసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ మజుందార్ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం లేబర్ కోడ్‌లు రద్దుచేయాలని, ఈ నెల 12న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ బాపట్ల, రేపల్లె పట్టణాల్లో నాయకులు బైక్ ర్యాలీలు నిర్వహించారు. మంగళవారం ఏఐటీయూసీ, సీఐ కొల్లూరు, లంక గ్రామాల్లో ప్రచారం చేశారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి కృషి

దస్త్రం పరిశీలిస్తున్న పద్మజ

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు సభ్యురాలు మగతాల పద్మజ అన్నారు. రేపల్లె గ్రంథాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పత్రిక, పుస్తక విభాగాలు దస్త్రాలు పరిశీలించారు. ఎప్పటి నుంచి అద్దె భవనంలో కొనసాగుతోంది, ఎంత మంది పాఠకులు వస్తున్నారో ఇన్‌ఛార్జి లైబ్రేరియన్ స్వాతికుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. చంద్రమౌళి పార్కులో కేటాయించిన 15 సెంట్ల స్థలంలో భవనాన్ని నిర్మించేలా కృషి చేస్తానని పద్మజ తెలిపారు.

రేపల్లెను స్వచ్ఛతకు నిలయంగా మార్చేందుకు కృషి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె పురపాలక సంఘ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మెప్మా సిబ్బంది, పర్యావరణ, ప్రజారోగ్య కార్యదర్శులు, మేస్త్రీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మన వ్యర్థాల నిర్వహణ, తడి-పొడి చెత్త వేరు చేయడం, ఇంటింటా వ్యర్థాల సేకరణ, ప్లాస్టిక్ నిర్మూలన, ప్రజలను భాగస్వాముల చేయడం, శుభ్రత ప్రమాణాలు, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రేపల్లె మంచి ర్యాంకు సాధించేందుకు అవలంబించాల్సిన పద్ధతులపై కమిషనర్ కాకర్ల సాంబశివరావు అవగాహన కల్పించారు. పట్టణ పరిశుభ్రత, పౌరుల జీవన ప్రమాణాలను మెరుగు పర్చడమే శిక్షణ ఉద్దేశమని తెలిపారు. పట్టణాన్ని స్వచ్ఛతకు, పర్యావరణ పరిరక్షణకు అవలంబించాల్సిన అంశాలపై శిక్షకుడు హరీష్ తర్ఫీదు ఇచ్చారు.

గ్రూప్ 2 విజేతకు సన్మానం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఆళ్లవారిపాలెం సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ గ్రూప్-2 పరీక్షలో విజయం సాధించి సెక్రటేరియట్‌లో అసిస్టెంట్ సెక్షన్ అధికారిగా ఉద్యోగం సాధించిన ఏ.ఓంకారమూర్తిని మండల పరిషత్తు సిబ్బంది మంగళవారం సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ నిరంతర సాధనతో ఉన్నత స్థానాన్ని పొందవచ్చని ఓంకార్ నిరూపించారన్నారు. ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్, ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభానీ, తహసీల్దారు సీహెచ్ పద్మావతి, మండల పరిషత్తు సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎక్కిదిగేందుకు ఇబ్బంది

యడ్లపల్లి నుంచి చెరువులోపాలెనికి వెళ్లే రోడ్డులో తుంగభద్ర సైడ్ ఛానల్‌పై ఉన్న వంతెన వద్ద అనుసంధాన రహదారి కుంగిపోయింది. ఆ మార్గంలో వెళ్లే వాహన చోదకులు ఎక్కి దిగేందుకు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు చొరవతీసుకుని అప్రోచ్ కుంగిన చోట మరమ్మతులు చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ రాజ్ శాఖ ఏఈ మరియదాసు మాట్లాడుతూ పరిశీలించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, చుండూరు**

రహదారి వెంట వ్యర్థాల పారబోత

మండలంలోని రహదారి అంచులు, కాలువలు, చెరువు కట్టల వెంబడి చెత్త వ్యర్థాలు, ఖాళీ కొబ్బరి బొండాలు, ఇతర వ్యర్థాలు వేస్తున్నారు. చందోలు సర్వీసు రోడ్డు పక్కన వేసిన ఇవి కుప్పలుగా పేరకుపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. డంపింగ్ యార్డు ఉన్నా ప్రయోజనం లేకుండా పోయింది. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, వాహన చోదకులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే పిట్టలవానిపాలెం**

రసీదు లేకుండా ధాన్యం తరలింపు

రోడ్డు పక్కన నిలిపిన ధాన్యం ట్రాక్టర్లు

బాపట్ల, న్యూస్‌టుడే: మార్కెట్ సెస్ చెల్లింపు రసీదు లేకుండా బాపట్లలో రైస్‌మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్న ట్రాక్టర్లను వెదుళ్లపల్లి చెక్‌పోస్టు వద్ద ఏఎంసీ సిబ్బంది మంగళవారం అడ్డుకున్నారు. సిబ్బందితో ట్రాక్టర్ డ్రైవర్లు వాగ్వాదానికి దిగారు. ఏఎంసీ ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రసీదు లేకుండా ధాన్యం రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
ప్రభుత్వ రంగ సంస్థ - ప్రాయోజిత బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చెరుకుపల్లి బ్రాంచ్, అంబేత్కర్ విగ్రహం దగ్గర, తెనాలి రోడ్డు, చెరుకుపల్లి, బాపట్ల జిల్లా. ఫోన్: 9100903273

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారు నగలను **ది.18-02-2026, బుధవారం మధ్యాహ్నం 2-00 గం॥లకు** మా బ్రాంచి ఆవరణములో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమ కట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.18-02-2026 ఉదయం 11-00 గం॥ల లోపు రూ.5,000/- ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్ర.సం	అకౌంట్ నెంబరు	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	స్థూల బరువు
1	771330100100945	శ్రీ కాటూరి శ్రీనివాసరావు, తండ్రి: నాంచారయ్య, మెట్టగౌడపాలెం, బలుసుపాలెం, చెరుకుపల్లి-522309.	16.3
2	771330100117103	శ్రీ దుండి శ్రీనివాసు రెడ్డి, తండ్రి: రోసిరెడ్డి, పొన్నపల్లి, చెరుకుపల్లి-522259.	13.6

1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీ చేసిన నోటీసులు (అవి ఏ కారణము చేతనైనను) తిరిగి వచ్చిన దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది, 2) విజయవంతమైన పాటదారుడు వేలం తేది సాయంత్రం 4:00 గం॥లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత భాద్యత వహించి పొందవలెను, 3) నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకొనవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు, 4) పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికంగా దాఖలు చేయుట తప్పనిసర.
గమనిక: పైన ప్రచురించిన ప్రకటనలో పత్రికవారి అచ్చుతప్పులకు బ్యాంకువారు భాద్యులు కాదు.
తేది : 10-02-2026, ప్రదేశం: చెరుకుపల్లి — ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, చెరుకుపల్లి బ్రాంచి, బాపట్ల జిల్లా.

వంతెన నిర్మాణానికి రూ.3.75 కోట్లు మంజూరుకు వినతి

మంత్రి జనార్దన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల: కర్లపాలెం మండలంలో తుమ్మలపల్లి-నర్రావారిపాలెం మధ్య పొన్నాల కాలువపై వంతెన నిర్మాణానికి రూ.3.75 కోట్లు మంజూరు చేయాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ విజ్ఞప్తి చేశారు. అమరావతి సచివాలయంలో మంత్రిని ఎమ్మెల్యే కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాల సమయంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో వినతిపత్రం అందజేశామన్నారు. పిట్టలవానిపాలెం తహసీల్దారు కార్యాలయ భవన నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యలపై మంత్రులు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

శివయ్యా.. మా మొర ఆలకించవయ్యా

అధ్వాన రోడ్లతో భక్తులకు అవస్థలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే:

రేపల్లె మండలం చినఅరవపల్లి నుంచి తుమ్మల, చినఅరవపల్లి నుంచి నల్లూరు వెళ్లే రహదారులు అధ్వానంగా మారాయి. రాకపోకలు సాగించేందుకు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఈనెల 15న చినఅరవపల్లి బాలకోటేశ్వరస్వామి తిరునాళ్ల నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో స్వామిని దర్శించుకునేందుకు మోళ్లగుంట, తుమ్మల, పోటుమెరక, బొందలగరవు, వడ్డివారిపాలెం, చాట్రగడ్డ, మైనేనివారిపాలెం తదితర గ్రామాల నుంచి భక్తులు ఈ రెండు మార్గాల ద్వారానే ప్రయాణిస్తారు. పెదఅరవపల్లి, నల్లూరుపాలెం, నెల్లూరువారిపాలెం, నల్లూరు, ఉప్పూడి నుంచి పెద్దపెద్ద ప్రభలు తీసుకొస్తారు. పట్టణం నుంచి పదుల సంఖ్యలో భక్తులు ప్రభలను తీసుకుని ఊరేగింపుగా స్వామివారి దర్శనార్థం గుడికి చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గుంతలు పడిన రోడ్లపై ప్రభలు తీసుకొచ్చేప్పుడు ఒరిగి పడే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. పాత పట్టణం నాల్గో వార్డు శివారు నుంచి చినఅరవపల్లి వరకు రోడ్లు పలుచోట్ల అధ్వానంగా మారింది. వేల సంఖ్యలో తరలివచ్చే భక్తజనానికి ఈ రోడ్లపై రాకపోకలు చేసేందుకు ఇబ్బందులు తప్పవని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై రహదారులు భవనాలశాఖ రేపల్లె ఏఈ విద్యాసాగర్ మాట్లాడుతూ చినఅరవపల్లి నుంచి గంగడిపాలెం వెళ్లే రహదారి విస్తరణ, అభివృద్ధికి ప్రభుత్వం రూ.49 కోట్లు మంజూరు చేసిందన్నారు. రోడ్ల మరమ్మతులకు నిధులు లేవని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని, తిరునాళ్ల నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం గుంతలు పూడ్చించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

పెదఅరవపల్లి వెళ్లే రహదారి ఇలా..

HEALTH HOSPITALS
భరోసా, బాధ్యతతో కూడిన సాధారణ, అత్యవసర వైద్య సేవలు మన హెల్త్ హాస్పిటల్స్ నందు
డా॥ అన్నె రత్న స్రవంతి
M.B.B.S., M.D., General Medicine
FGID (Fellowship in General Infectious Diseases, CMC Vellore)
ప్రతి రోజు : ఉదయం గం॥ 9-00 ల నుండి మధ్యాహ్నం గం॥ 2-00 ల వరకు సాయంత్రం గం॥ 5-00 ల నుండి రాత్రి గం॥ 8-00 ల వరకు
డయాబెటిస్ హెల్త్ ప్యాకేజి మరియు జనరల్ మెడిసిన్ కన్సల్టేషన్ కేవలం రూ. 999/- లు మాత్రమే
- డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గునియా వంటి విష జ్వరములు
- పాయిజన్ కేసులు
- థైరాయిడ్ సమస్యలు
- పాము కాటు, తేలు కాటు
- దీర్ఘకాలంగా ఉన్న డయాబెటిస్, బి.పి., సమస్యలు
- రక్త హీనత, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ తదితర ఆరోగ్య సమస్యలకు సాధారణ, అత్యవసర వైద్య సేవలు
24/7
హెల్త్ హాస్పిటల్స్, తెనాలి © 08644 - 222229, 226060 Cell : 7036505555

రోడ్డు ప్రమాదాల్లో అయిదుగురికి గాయాలు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: అప్పికట్ల సమీపంలో బాపట్ల-గుంటూరు రోడ్డుపై ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురు యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని స్థానికులు ప్రైవేటు వాహనంలో గుంటూరు వైద్యశాలకు తరలించారు. వారి వివరాలు తెలియరాలేదు. ప్రాణాపాయం లేదని స్థానికులు తెలిపారు.

నగరం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో రైతు గాయపడిన ఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం సజ్జావారిపాలెం శివారు దొరగారి వంతెన సమీపంలో రేపల్లె వైపునకు వెళ్తున్న కారు పొలం నుంచి రోడ్డుపైకి వస్తున్న రైతును ఢీకొంది. గాయపడిన రైతును స్థానికులు రేపల్లె వైద్యశాలకు తరలించారు. కారులో ఉన్న మరో వ్యక్తి భయపడి దూకేయడంతో స్వల్ప గాయాలయ్యాయి. ఘటనపై ఎస్సై భార్గవ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంపై ఫిర్యాదు అందలేదన్నారు.

జూద స్థావరంపై దాడి

కర్లపాలెం, న్యూస్‌టుడే: కర్లపాలెం డంపింగ్ యార్డు సమీపంలోని జూద స్థావరంపై మంగళవారం పోలీసులు దాడి చేశారు. జూదం ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.1,02,150 నగదుతో పాటు తొమ్మిది చరవాణులు, నాలుగు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవీంద్ర తెలిపారు.

పోగొట్టుకున్న చరవాణుల అందజేత

నిజాంపట్నం, న్యూస్‌టుడే: నిజాంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో జనవరిలో చరవాణులు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదులపై ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పోయిన ఫోన్ల జాడ కనిపెట్టి స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై కందుల తిరుపతిరావు ఏడుగురు బాధితులకు చరవాణులు అందజేశారు.

ఘంటసాల వర్ధంతి గోడప్రతుల ఆవిష్కరణ

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: సినీ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 52వ వర్ధంతి పురస్కరించుకుని పట్టణంలోని ఘంటసాల విగ్రహం వద్ద మంగళవారం ఘంటసాల అభిమాన సంఘ నాయకులు గోడప్రతులు ఆవిష్కరించారు. ఆల్‌ఇండియా ఘంటసాల చైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు కోట వెంకటేశ్వరరెడ్డి న్యాయవాది బి. రామమూర్తి, జి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు చేపట్టండి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: చెరుకుపల్లి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్న దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభానీ, తహసీల్దారు సీహెచ్ పద్మావతి, తెదేపా సీనియర్ నాయకుడు మొఖమాటం రాధాకృష్ణమూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు శొంఠి సుబ్బయ్య, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ రత్నప్రసాద్

విద్యుత్తు తీగలు సరిజేత

ఈనాడు కథనాలకు స్పందన

రాజోలు (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని రాజోలు వద్ద ఆర్ఎం డ్రెయిన్ ఒడ్డున విద్యుత్తు తీగలు కిందకు జారి చేతికి అందే ఎత్తులో ఉన్నాయి. సమస్యపై ఈనెల 8న ఈనాడులో 'చేతికి అందే ఎత్తులో ప్రమాదం' శీర్షికన ప్రచురితమైన కథనానికి చెరుకుపల్లి విద్యుత్తు శాఖ ఏఈ పోతురాజు స్పందించారు. మంగళవారం ఆయన సిబ్బందిని పంపి కిందకు వేలాడుతున్న విద్యుత్తు తీగలను సరిచేయించారు.

మురుగు సమస్యపై ఎంపీడీవోకు వినతి పత్రం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: తమ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న మురుగు కాలువ కారణంగా ఎగువ నుంచి వచ్చే మురుగు కాలనీలో తిష్ఠ వేసే ప్రమాదముందని, ఎగువ నుంచి వచ్చే మురుగు నీరు తమ కాలనీ నుంచి కాకుండా జాతీయ రహదారి పక్కన గల మెయిన్ డ్రెయిన్‌లోకి మళ్లించాలని చెరుకుపల్లి కాలనీ వాసులు మంగళవారం ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభానీకి వినతిపత్రం అందజేశారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.

Union Bank of India — పిట్టలవానిపాలెం బ్రాంచి-04191
పిట్టలవానిపాలెం గ్రామం & మండలం, బాపట్ల జిల్లా, పిన్-522324, ఫోన్: 9600191909
Email: ubin8084193@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సహ-ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తాకట్టు/ఛార్జ్ చేయబడిన, క్రింద వివరించిన స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పిట్టలవానిపాలెం బ్రాంచి యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకున్నారు. సదరు ఆస్తిని ది.13-03-2026న క్రింద పేర్కొన్న ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సహ-ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)ల నుండి సురక్షిత ఋణదాత అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పిట్టలవానిపాలెం బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి రాబట్టుకొనుటకు గాను "ఉన్నది ఉన్నట్లుగా", "ఏ స్థితిలోఉన్నదో అలానే" మరియు "ఏది ఉంటే అది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తుకు సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

ఇ-వేలం తేది మరియు సమయం : 13-03-2026 మ॥12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ లు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపుతో)

ఋణగ్రహీత(లు): 1. శ్రీ మరుబోయిన శివకృష్ణారెడ్డి, తండ్రి: సంజీవరెడ్డి, హౌస్ నెం.13-77, జి.ఎన్ పాలెం గ్రామ పంచాయతి, పిట్టలవానిపాలెం మండలం, బాపట్ల జిల్లా-522329, సహ-పూచీదారు(లు): 2. శ్రీ సంజీవరెడ్డి(దరఖాస్తుదారుని యొక్క తండ్రి), హౌస్ నెం.13-77, జి.ఎన్ పాలెం గ్రామ పంచాయతి, పిట్టలవానిపాలెం మండలం, బాపట్ల జిల్లా-522329.

బకాయి మొత్తం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము ది.31-12-2025 నాటికి రూ.8,47,652.72 పై॥ (అక్షరాల ఎనిమిది లక్షల నలభైఏడు వేల ఆరు వందల యాభై రెండు రూపాయలు మరియు డెబ్బై రెండు పైసలు మాత్రము) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
దిగువ వివరించిన ఆస్తికి సంబంధించిన రిజర్వు ధరను క్రింద పేర్కొన్న విధంగా నిర్ణయించడం జరిగినది మరియు ధరావత్తు దిగువ పేర్కొన్న విధంగా రిజర్వుధరలో 10% ఉంటుంది.

స్థిరాస్తి వివరములు
బాపట్ల జిల్లా-522329, పిట్టలవానిపాలెం, గోకరాజు నల్లిబోయినవారి పాలెం గ్రామ పంచాయతి, డి.నెం.13-77 నందలి శ్రీ మరుబోయిన శివకృష్ణా రెడ్డికి చెందిన 338 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు అందులో నిర్మించబడిన భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: దబ్బకూటి నాగేంద్రం యొక్క ఆస్తి, దక్షిణం: పంచాయతి సిసి రోడ్డు, పడమర: మరుబోయిన నాగిరెడ్డి యొక్క ఆస్తి, ఉత్తరం: తీత వెంకటేశ్వరరెడ్డి యొక్క ఆస్తి. దస్తావేజు ప్రకారం విస్తీర్ణం: 338.80 చ॥గ॥లు లేదా 283.27 చ॥మీ॥లు

రిజర్వుధర : రూ.12,75,000/- ధరావత్తు సొమ్ము : రూ.1,27,500/- బిడ్ పెంపుదల: రూ.12,750/-

పూర్వ భారముల యొక్క పట్టిక: ఏమీలేవు

విక్రయమునకు సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం క్రింద తెలిపిన లింక్ https://www.unionbankofindia.bank.in/auction-property/viewauction-property.aspx or https://baanknet.com ను దర్శించగలరు.
ప్రదేశం: పిట్టలవానిపాలెం, తేది: 02-02-2026
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పిట్టలవానిపాలెం బ్రాంచి, బాపట్ల జిల్లా.

(c) eenadu

చీరాల

•చీరాల • పర్చూరు

ఏ గ్రేడు సాధించడంపై మిఠాయిల పంపిణీ

కేకు కోస్తున్న పార్టీ నేత

వేటపాలెం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో చీరాల నియోజకవర్గం అభివృద్ధిలో ఏ గ్రేడు సాధించడంపై మంగళవారం రాత్రి రావూరిపేటలో తెలుగుదేశం నాయకులు కేకు కోసి, మిఠాయిలు పంచారు. కర్ణ శ్రీనివాసరావు, ఒలుకుల కోటయ్య, గుత్తి కుమార్, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప, శంకరరావు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేయడానికే పోటీపడతా

లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, న్యూస్‌టుడే: భక్తులు అత్యంత పవిత్రంగా చూసే తిరుపతి లడ్డూను కలుషితం చేసిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ లడ్డూకు సంబంధించిన వాస్తవాలు బయటకు రాకుండా జోగి రమేష్, అంబటి రాంబాబు వంటి వారితో డ్రామాలు ఆడిస్తూ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. చీరాలలో వైకాపా నాయకులు ఫ్లెక్సీల రాజకీయం చేస్తున్నారని, వారి తాటాకు చప్పుళ్లు తాను లెక్కచేయనన్నారు. ప్రజలకు మేలు చేయడానికి తాను పోటీపడతానని, అరాచకాలు చేయడానికి కాదని స్పష్టం చేశారు. అనంతరం 93 మంది లబ్ధిదారులకు రూ.68.94 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. మున్సిపల్ ఛైర్మన్ ఎం.సాంబశివరావు, ఏఎంసీ ఛైర్మన్ కె.జనార్దన్, నాయకులు పాల్గొన్నారు. ✦ సమాజంలో గౌరవం లభించాలంటే చదువొక్కటే మార్గమని, ప్రతి విద్యార్థి బాగా చదువుకోవడం ద్వారానే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. పద్మశాలీ కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన శ్రీమేధ కళాశాల వార్షికోత్సవంలో మాట్లాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 915484713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 6309994673 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

? పర్చూరు బస్టాండ్ లోపలికి వెళ్లే మార్గంలో చెత్త కుండీలో చెత్త తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. **-సుబ్బారావు** ✔ రెండ్రోజుల్లో చెత్త తొలగించి బ్లీచింగ్ చల్లించి ఇబ్బందులు లేకుండా చూస్తాం. **-ఎ.మస్తానరావు, పంచాయతీ కార్యదర్శి, పర్చూరు.** – న్యూస్‌టుడే, పర్చూరు

? ఇంకొల్లు పెద్దచెరువులో పశువులు దిగి నీటిని కలుషితం చేస్తున్నాయి. ఆ నీటినే శుద్ధి చేయకుండా గృహాలకు సరఫరా చేస్తున్నారు. చెరువు చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలి. **- కేవీ ఆంజనేయులు, ఇంకొల్లు** ✔ పంచాయతీలో సరిపడా నిధులు లేవు. నిధులు సమకూరిన వెంటనే రక్షణ కంచె ఏర్పాటు చేస్తాం. **- రామసుబ్బారెడ్డి, కార్యదర్శి, ఇంకొల్లు** – న్యూస్‌టుడే, ఇంకొల్లు

? మున్నంవారిపాలెం పరిధిలోని రైల్వేస్టేషన్ రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదు. **- ప్రసాదరావు, ప్రయాణికుడు, చినగంజాం** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తా. **- కె.సునీత, గ్రామ కార్యదర్శి, మున్నంవారిపాలెం** – న్యూస్‌టుడే, చినగంజాం

స్పందన: వెలిగిన దీపాలు.. **చీరాల:** రైల్వే పైవంతెన నుంచి కారంచేడు గేటుకు వెళ్లే రహదారిలో వీధి దీపాలు వెలగడంలేదని మంగళవారం 'ఈనాడు' 'మేమున్నాం మీతోడుగా'లో ఇచ్చిన సమస్యకు అధికారులు స్పందించారు. విద్యుత్తు విభాగం ఇన్‌ఛార్జి బాషా సిబ్బందిని పంపి లైట్లు వేయించారు.

స్థానిక పోరుకు సన్నాహాలు

చీరాలలో ద్వితీయశ్రేణి నాయకుల్లో ఆనందం

న్యూస్‌టుడే, చీరాల అర్బన్, వేటపాలెం

పంచాయతీ కార్యాలయం

స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నిక సంఘం సన్నాహాలు చేస్తోంది. దీనిలో భాగంగా కొత్త ఓటర్ల జాబితా తయారు చేయాలని నోటిఫికేషన్ సైతం జారీ చేసింది. మార్చి మొదటి వారంలో ఓటర్ల తొలి జాబితాను ఫొటోలతో ప్రచురించాలని, ఇదే సమయంలో వార్డుల వారీగా విభజించాలని ఆదేశించింది. దీంతో ఆ పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఎన్నికల సంఘ నిర్ణయంతో చీరాలలోని ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఆనందం నెలకొంది. పోటీ చేసేందుకు చాలా మంది ఉత్సాహం చూపుతున్నారు. తమ మనసులోని మాటను మిత్రులకు చెబుతున్నారు. ఇంకా పార్టీ అధినాయకుల దృష్టికి తీసుకెళ్లలేదు. కూటమి నేతలూ ఇప్పటికే ఏ పంచాయతీల్లో ఎవర్ని పోటీ చేయించాలనే ఆలోచనలో ఉన్నారు. కొన్ని పంచాయతీల్లో కొందర్ని ప్రచారం చేసుకోవాలని సూచించినట్లు సమాచారం.

న్యాయపరమైన సమస్యతో... చీరాల నియోజకవర్గంలోని చీరాల, వేటపాలెం మండలాల్లో 24 పంచాయతీలుండగా 2013లో వీటికి ఎన్నికలు జరిగాయి. వీరి పాలన 2018తో ముగిసింది. ఆ తరువాత పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించారు. ఈ సమయంలో పంచాయతీల పునర్విభజన జరగడంతో దీనిపై స్థానిక నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో పాటు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఫలితంగా 2021లో జరిగిన స్థానిక సంస్థల పోరులో ఒక్క వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీకి మాత్రమే ఎన్నికలు నిర్వహించారు. 2024లో న్యాయస్థానం పంచాయతీలను యథావిధిగా కొనసాగించాలని తీర్పు ఇచ్చింది. దీంతో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కొత్తపేటకు చెందిన కొందరు కోర్టుకు వెళ్లారు. అదే ఏడాది డిసెంబరులో నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించినా ఆ ప్రక్రియ జరగలేదు. దీంతో 2025 అక్టోబరు 3న ఈ పంచాయతీ సర్పంచితో పాటు వార్డు సభ్యుల ఎన్నిక కోసం నోటిఫికేషన్ జారీ చేసింది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన రెండో రోజు వార్డుల విభజన సక్రమంగా లేదని కొందరు న్యాయస్థానానికి వెళ్లడంతో స్టే విధించారు. ఎన్నికలు లేకపోవడంతో దాదాపు రూ.10 కోట్లుపైనే అన్ని పంచాయతీలు ఆర్థిక సంఘ నిధులు కోల్పోవాల్సి వచ్చింది. ఫలితంగా పంచాయతీల్లో అభివృద్ధి నత్తనడకన సాగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామీణ రహదారులకు ఉపాధి హామీ కింద నిధులు మంజూరు చేయడంతో వాటితో రోడ్లు నిర్మించారు. ఇక పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. వీటితో పాటు వీధిలైట్లు, ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడుతోంది. ఈసారి ఎన్నికలు జరిగితే ఆ సమస్య నుంచి గట్టెక్కినట్లే.

కంకర రాళ్లతో ఇబ్బందులు

రైలు పట్టాల మధ్య లేచిన కంకర రాళ్లు

సోపిరాల రైల్వేగేటు మధ్య ఉన్న రైలు పట్టాలను ఆనుకొని రెండు వైపులా లేచిన కంకర రాళ్ల వల్ల వాహన చోదకులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గేటు మధ్య నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇటీవల పట్టాల మధ్య మరమ్మతులు చేశారు. కానీ తరువాత తారు వేసి సరిచేయలేదు. దీంతో పట్టాలను ఆనుకొని కంకర రాళ్లు ఉండటంతో ద్విచక్ర వాహన చోదకులు, రిక్షా కార్మికులు, సైకిళ్లపై వెళ్లే విద్యార్థులు, నడిచి రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ నెల 15న మహాశివరాత్రి తిరునాళ్ల నేపథ్యంలో సోపిరాల, కొత్తపాలెం శివాలయాలకు లక్షకు పైగా భక్తులు స్వామివార్లను దర్శించుకునేందుకు వస్తారు. రాత్రి సమయంలో గేటు మధ్య రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు పరిశీలించి.. సోపిరాల గేటు ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని గేటు పట్టాల మధ్య తారుపోసి బాగు చేయాలని ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చినగంజాం

మహిళకు ప్రకృతి వ్యవసాయ కిట్ అందజేస్తున్న డీఆర్‌డీఏ పీడీ సింగయ్య

ప్రకృతి సేద్య ఉత్పత్తులపై దృష్టి సారించాలి

మార్టూరు, న్యూస్‌టుడే: మహిళలు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించి ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్‌డీఏ పీడీ బి.సింగయ్య చెప్పారు. మంగళవారం మండల పరిధి కోలలపూడిలో సెర్ప్, రైతు (ఆర్‌వైఎస్ఎస్) సాధికార సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయ సంఘాల్లోని సభ్యులకు 13 రకాల వస్తువులతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఆహార పదార్థాల లభ్యత, వినియోగాలపై అవగాహన కల్పించారు. మండలంలోని ఐదు గ్రామ సంఘాల పరిధిలో ఫుడ్ బాస్కెట్ కింద గ్రామానికి రూ.లక్ష చొప్పున రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. డీఆర్‌డీఏ డీపీఎం సునీత, ఆర్‌వైఎస్ఎస్ ఏపీఓ మోహన్, సోనియా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కప్పలవాగుపై శిథిల వంతెన తొలగింపు

పొక్లెయిన్‌తో తొలగిస్తున్న వంతెన శిథిలాలు

వంకాయలపాడు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: పాతచెన్నై రహదారి విస్తరణ పనులు ప్రారంభమైనట్లు ఆర్అండ్‌బీ డీఈ నళిని తెలిపారు. ఇంకొల్లు - పర్చూరు మధ్య 19 కిలో మీటర్ల రహదారి విస్తరణకు 2018లో రూ.22 కోట్లు మంజూరు చేశారు. సాగర్ కాలువలు, చిన్న వాగులపై వంతెనలు మాత్రం నిర్మించారు. రహదారికి ఇరువైపులా చెట్లు తొలగించారు. అనంతరం పనులు పూర్తిగా నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గుత్తేదారు రెండు సార్లు పనులు ప్రారంభించి, చేతులు దులుపుకొన్నారు. ఇటీవల ఆర్అండ్‌బీ శాఖ గుత్తేదారుకు నోటీసులు పంపడంతో పనుల్లో కదలిక ఏర్పడింది. ప్రధానంగా పూసపాడు అడ్డరోడ్డు- వంకాయలపాడు మధ్య కప్పలవాగుపై వంతెన శిథిలావస్థకు చేరడంతో గత ఆరేళ్లుగా వాగు తూర్పువైపు చప్టా ఏర్పాటు చేసి రాకపోకలు సాగిస్తున్నారు. ప్రస్తుతం వంతెన నిర్మాణం చేపట్టేందుకు పాత వంతెన శిథిలాలు తొలగించే పనులు చేపట్టారు. పర్చూరు-ఇంకొల్లు మధ్య రహదారి పనులు పూర్తిస్థాయిలో చేపట్టాలని గుత్తేదారును ఆదేశించామని, త్వరలో ప్రారంభమవుతాయని డీఈ నళిని తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

మార్టూరు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ ఎస్.కోటేశ్వరరావు సూచించారు. మంగళవారం స్థానిక వీఎస్ఆర్అండ్ఏఎం డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా కేవైసీ, సురక్షితమైన బ్యాంకింగ్ విధానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. డిజిటల్ అరెస్టుల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రిన్సిపల్ అంకమ్మచౌదరి, కౌన్సిలర్ జె.చినబాబు, జిల్లా కో-ఆర్డినేటర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కోటేశ్వరరావు

కొత్తపాలెంలో లేగదూడల ప్రదర్శన

ప్రదర్శన ప్రారంభిస్తున్న జిల్లా పశుసంవర్ధక శాఖ డాక్టరు వేణుగోపాల్ తదితరులు

వేటపాలెం, న్యూస్‌టుడే: ఏపీ పశుగణాభివృద్ధి సంస్థ, రాష్ట్రీయ గోకుల మిషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొత్తపాలెంలో మంగళవారం మేలుజాతి లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. దీన్ని జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు డాక్టరు బి.వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మినరల్స్, విటమిన్ టానిక్, డీవార్మింగ్ మందులను వాటి యజమానులకు పంపిణీ చేయడంతో పాటు బహుమతులు అందజేశారు. డీఎల్‌డీఏ డాక్టరు బి.మురళీకృష్ణ, చీరాల సహాయ సంచాలకుడు సజ్జా చిట్టిబాబు, పశువైద్యాధికారి భాగ్యశ్రీ, పుష్పలత పాల్గొన్నారు. ప్రదర్శనకు కొత్తపేట, పందిళ్లపల్లి, చినగంజాం పశువైద్యశాలల పరిధిలోని లేగదూడలను తీసుకొచ్చారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చీరాల, న్యూస్‌టుడే: నూతన విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు గంజిపాలెం, బోసునగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ బి.శంకర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

వేటపాలెం, న్యూస్‌టుడే: ఆమోదగిరిపట్నం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు శేఖరరావు, కంటి వైద్య సహాయకులు సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

మార్టూరు: స్థానిక వెంకయ్య ఆశ్రమంలోని వృద్ధులకు డాక్టర్ కొర్రపాటి లక్ష్మీనారాయణ, డాక్టర్ సుబ్రహ్మణ్యంలు మంగళవారం అన్నదానం చేశారు. రమాదేవి జయంతిని పురస్కరించుకుని అన్నదానం చేసిన దాతలను ఆశ్రమం నిర్వాహకుడు టి.శివరాజేష్ ధన్యవాదాలు తెలిపారు.

కోటయ్య వృద్ధాశ్రమానికి ఆర్థిక సాయం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని హరిప్రసాద్‌నగర్‌లో ఉన్న కోటయ్య అనాథ వృద్ధాశ్రమానికి కొత్తమాసు సుబ్బయ్య శ్రేష్ఠి సత్రం తరఫున దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాసరావు రూ.30 వేల చెక్కును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేయడానికి ముందుకొచ్చిన సత్రానికి, ఈవోకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

చీరాల గ్రామీణం: రహదారి ప్రమాదంలో మృతి చెందిన ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు మృతదేహాన్ని స్థానిక ఏరియా వైద్యశాలలో ఎమ్మెల్యే కొండయ్య మంగళవారం సాయంత్రం పరిశీలించారు. కుటుంబ సభ్యులు, బంధువులను పరామర్శించారు. కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

వక్తృత్వ, వ్యాసరచన పోటీలు

పిట్టలవానిపాలెం: పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం కేవీఆర్, కేవీఆర్, ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో 12న మంతెన వెంకటరాజు ఫౌండేషన్ సౌజన్యంతో ఆచార్య నాగార్జున, కృష్ణా, ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయాల అంతర్ కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ తలశిల శివప్రసాద్ తెలిపారు

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Ltd., Chirala branch issued the following notice to the general public.
My client intends to grant the loan to the applicant **Shaik Hussain S/o. Abdul Sattar,** R/o. Inkollu, Bapatla District, offered the following notice schedule property as a security of the Business Loan granted to the above said person and after scrutinasation of the documents pertaining to the notice schedule property by the way of registered mortgage as such if any one have any claims, charges, mortgages, sale agreements, court attachments, disputes etc., shall be informed to my client or to me within 5 days from the date of notice otherwise later objections will not bind my client in this regards.

SCHEDULE

Old Prakasam District, Present Bapatla District, Inkollu Sub-District, Inkollu Mandal, Inkollu Gram Panchayath and Village Accounts, Sy.No.555/1, Ward No.4, Door No.4 and 4/1, site measuring Eats to West on northern side 56.6 ft., East to West on southern side 42.6 ft., North to South on eastern side 14.6 ft., North to South on western side 53 ft total extent of 185.625 sq. yards, or 156 sq. mts., in that 448 sq. ft thatched House along with doors, door frames, windows, electrical fittings, etc, bounded on the
East : R & B Road Poramboke - 14ft. 06 inches. **West:** Panchayath Bazaar -53ft. **North:** R & B Road Poramboke - 56ft. 06 inches. **South:** Site of Chalicham Sambaiah - 42ft. 06 inches.

Place: Chirala Sd/- G. Srinivasulu
Date: 09-02-2026 Advocate, Chirala

బహిరంగ హెచ్చరిక ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, పొన్నూరు మున్సిపల్ టౌన్ కాపురస్తురాలు చీమకుర్తి లక్ష్మీ నరసింహా ప్రభాకర్ గారి భార్య చీమకుర్తి సుధారాణి నుండి సంజాయిషీ పొందిన మీదట యావన్మందికి తెలియపరచునది ఏమనగా - నా క్లయింటుకు తల్లిగారైన లేటు కొత్త రామకోటేశ్వరరావు గారి భార్య కొత్త శారదాదేవి ది.07-03-2023న వ్రాయించుకొని చీరాల సబ్ రిజిష్ట్రారు ఆఫీసులో రిజిష్టరు చేయించుకొన్న నెం.64/2023రు వీలునామా ప్రకారం దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులు కొత్త శారదాదేవి గారి మరణానంతరం నా క్లయింటు చీమకుర్తి సుధారాణి మరియు ఆమె అన్న గారైన కొత్త వెంకట శ్రీనివాసరావులకు సమాన హక్కులతో సంక్రమించివున్నవి. అయితే వాస్తవములను వక్రీకరించి, నా క్లయింటు సోదరుడైన కొత్త వెంకట శ్రీనివాసరావు షెడ్యూలు దాఖలా అస్తులు తనకు మాత్రమే సంపూర్ణ హక్కులతో సంక్రమించినవని చెప్పుకుంటూ సదరు ఆస్తులను తన పేరిట మార్పించుకొని పరాధీనము చేయుటకు ప్రయత్నించుచున్నట్లు తెలియవచ్చినది. నా క్లయింటుకు జాయింటు హక్కులు కలిగిన షెడ్యూలు దాఖలా ఆస్తులను ఏవరైనా కొనుగోలు చేసినా, తాకట్టు వగైరా వ్యవహారాదులకు పాల్పడినా, సదరు చర్యలు నాక్లయింటును బైండ్ చేయజాలవు, మరియు నాక్లయింటు వారలపై తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు వారలు బాధ్యులు కావలసివుండును. కావున యావన్మందిని ఈ బహిరంగ ప్రకటన పూర్వకముగా హెచ్చరించటమైనది.

షెడ్యూలు: 1వ అయిటం: బాపట్ల జిల్లా - చీరాల మున్సిపాలిటీ - పేరాల గ్రామము 10వ వార్డు-సర్వే నెం.305 మరియు టి.యస్.నెం.311రు దాఖలా 80 1/2చ.గ.ల నివేశన స్థలము మరియు అందులో కట్టబడివున్న 10-2-35 నెంబరు కలిగిన డాబా యిల్లు.
2వ అయిటం: డిటో జిల్లా - డిటో గ్రామము సర్వే నెం.320/12రు మరియు టి.యస్.నెం.414రు దాఖలా 214చ.గ.ల నివేశన స్థలములో అందులో నిర్మించబడివున్న డోరు నెం.21-1-156 & 21-1-156/1 కలిగిన డాబా యిల్లు మాత్రము.

పొన్నూరు పట్టికూటి లీలాప్రసాద్, అడ్వకేట్
10-02-2026 ఫోన్ నెం. 9177443303

చీకటి పడితే అంధకారమే!

ఇదీ చేనేతపురి-3 కాలనీ దుస్థితి

వేటపాలెం, న్యూస్‌టుడే

గత ప్రభుత్వ హయాంలో చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొత్తపాలేనికి వెళ్లే దారిలోని కొణిజేటి చేనేతపురి పక్కన 215 ప్లాట్లతో చేనేతపురి-3 పేరుతో కాలనీ ఏర్పాటు చేశారు. అక్కడ 170 గృహాలు పూర్తయ్యాయి. మిగిలినవి నేటికి పూర్తి కాలేదు. ప్రస్తుతం 50 కుటుంబాల వారు అక్కడ నివసిస్తున్నారు.

ఆరునెలలుగా అదే పరిస్థితి

కాలనీలో విద్యుదీకరణ పనుల్లో భాగంగా నియంత్రికలు, దాదాపు వందకుపైగా స్తంభాలు ఏర్పాటు చేశారు. ప్రారంభంలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. వీటిల్లో చాలా వరకు మరమ్మతులకు గురయ్యాయి. ఫలితంగా చీకటి పడితే కాలనీలో అంధకారం నెలకొంటోంది. ఆరునెలలుగా ఇదే పరిస్థితి. అయినా పంచాయతీ అధికారులు వీధి దీపాలు ఏర్పాటు చేయడం లేదు. సమస్యపై అధికారులకు విన్నవించినా సమస్య పరిష్కారం కావడంలేదని ఆ ప్రాంతవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చీకటి పడితే చాలు కాలనీ రహదారులపై మందుబాబులు హల్‌చల్ చేస్తున్నారు. దీంతో బయటకు రావాలంటే ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు వాపోతున్నారు. పనిమీద ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇంటికి చేరుకోవాలన్నా ఇదే పరిస్థితి. అధికారులు స్పందించి కాలనీలో లైట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్యపై చల్లారెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్తు సిబ్బంది లేకపోవడం సమస్యగా మారిందన్నారు. గతంలో ఆ కాలనీలో లైట్లు ఏర్పాటు చేశామని, తుపానుకు చాలా చోట్ల దెబ్బతిన్నాయన్నారు. వారం రోజుల్లో అన్ని చోట్ల వీధి దీపాలు పునరుద్ధరిస్తామని చెప్పారు.

సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

పర్చూరు, న్యూస్‌టుడే: కార్మికులు, రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 12న చేపట్టిన సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండి శంకరయ్య కోరారు. మంగళవారం సాయంత్రం స్థానిక బొమ్మల కూడలిలో సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.కొండయ్య, సీఐటీయూ నాయకులు కె.శ్రీనివాసరావు, డేవిడ్, బి.చిన్నదాసు, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

గోవులను రక్షించాలని వినతి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న గోవులు మృత్యువాత పడుతున్నాయి. రహదారులపై సంచరించే సమయంలో వాటి యజమానులు గుర్తించి తీసుకెళ్లే విధంగా చూడాలని, అనాథ ఆవులను సంరక్షించడానికి చర్యలు చేపట్టాలని గోసంరక్షణ సమితి నాయకులు, మున్సిపల్ కమిషనరు డానియేల్ జోసఫ్‌కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఇదే విధంగా ఆర్డీవో కార్యాలయంలో, ఒకటో పట్టణ పోలీసులకు విన్నవించారు.

ఘనంగా ఆలయాల వార్షికోత్సవాలు

ప్రత్యేక అలంకరణలో అయ్యప్ప స్వామి

చినగంజాం, న్యూస్‌టుడే: సోపిరాలలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయ ఏడో వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ టీఎస్ఆర్ ఆంజనేయులు, విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో హోమ పూజలు జరిగాయి. అనంతరం ధ్వజస్తంభం ముందున్న 18 బంగారు మెట్లపై పడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వేల మందికి అన్న సంతర్పణ చేశారు. పూజల్లో సమీప గ్రామాల వారు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలతో పాటు తహసీల్దార్ జె.ప్రభాకరరావు, ఎంపీడీవో కె.ధనలక్ష్మి, ఏఈ దాస్, ఏపీవో లక్ష్మీదేవి, పోలీస్, గృహ నిర్మాణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాబాకు పూజ చేస్తున్న భక్తులు

✦ చినగంజాం రైల్వేస్టేషన్ వద్ద ఉన్న శ్రీషిర్డీ సాయిబాబా ఆలయ పదో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామికి అభిషేక, హారతి పూజలు చేశారు. అనంతరం అన్న సంతర్పణ చేపట్టారు. సమీప గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జారిపడి తెదేపా నేత గోరంట్ల మృతి

మార్టూరు, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తూ మెట్లపై నుంచి జారిపడి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం... మండల పరిధి జొన్నతాళి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోరంట్ల వెంకటేశ్వర్లు(45) మంగళవారం ఉదయం తన ఇంట్లోని పై అంతస్థు నుంచి కిందకు దిగుతూ ప్రమాదవశాత్తూ కాలు జారి కింద పడ్డారు. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు మార్టూరు సీహెచ్‌సీకి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. భార్య శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు మార్టూరు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఎమ్మెల్యే ఏలూరి సంతాపం.. పార్టీలో ఎంతో క్రమశిక్షణ కలిగిన వెంకటేశ్వర్లు ఆకస్మికంగా మృతిచెందడంపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంకటేశ్వర్లు మృతి పార్టీకి ఎంతో తీరని లోటన్నారు. పార్టీ పరంగా కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. సంతాపం తెలిపిన వారిలో సర్పంచి శానంపూడి నాగేంద్రమ్మ, తెదేపా నాయకులు శివరాత్రి శ్రీనివాసరావు, కామేపల్లి హరిబాబు, కృష్ణచైతన్య, చిరంజీవి తదితరులు ఉన్నారు.

మొక్కజొన్నలో దిగుబడులకు నీటి తడులు ముఖ్యం

గొల్లపాలెం (ఇంకొల్లు), న్యూస్‌టుడే: సకాలంలో నీటి తడులు అందిస్తే మొక్కజొన్నలో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారిణి మేరమ్మ పేర్కొన్నారు. మంగళవారం గొల్లపాలెంలో మొక్కజొన్న సాగులో మెలకువల గురించి వివరించారు. మొక్కజొన్న తొలిదశలో కత్తెర పురుగు ఆశించి పైరును నష్టపరుస్తుందన్నారు. డ్రోన్ సాయంతో పురుగు మందులు చల్లుకోవాలనుకునేవారికి సర్వీసు ప్రొవైడర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ సహాయకులు బాజ్జిబా, అలెగ్జాండర్ రైతులు పాల్గొన్నారు.

ముందస్తు వైద్యపత్రాలు అందజేత

మార్టూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అత్యవసర వైద్య చికిత్స కోసం మంజూరైన ముందస్తు పత్రాలను లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు అందజేశారు. చింతగుంపల గ్రామానికి చెందిన లక్ష్మికి రూ.51,087, పర్చూరు మండలం కొడవలివారిపాలెం గ్రామానికి చెందిన అమర్తలూరి రాజేశ్వరికి రూ.49,492 విలువైన చెక్కులను అందించారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: కార్మికులకు తీవ్ర నష్టం చేసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ మజుందార్ అన్నారు. మంగళవారం ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం లేబర్ కోడ్‌లు రద్దుచేయాలని, ఈ నెల 12న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ బాపట్ల, రేపల్లె పట్టణాల్లో నాయకులు బైక్ ర్యాలీలు నిర్వహించారు.

శ్రద్ధాంజలి

జననం: 1937
మరణం: 01-02-2026

కీ॥శే॥ విష్ణుమొలకల శ్రీనివాసరావు (స్వాములు) గారు
మాజీ PACS డైరెక్టర్: పందిళ్ళపల్లి, కొత్తపేట - చీరాల
మాజీ కిసాన్ కేత్‌మజ్దూర్ కన్వీనర్ ఉమ్మడి ప్రకాశం జిల్లా

మంచికి మానవత్వానికి ప్రతీకగా నిలిచి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మా అభ్యున్నతికి బాటలు వేసిన మీరు లేలోటు తీరని. భౌతికముగా మీరు మాకు దూరమైనా మీ జ్ఞాపకాలు, ఆలోచనలు మరువలేనివి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని పరమేశ్వరుని మనసారా ప్రార్థిస్తూ..
శోకతప్త హృదయాలతో...

కుమారులు	- కోడళ్ళు	
విష్ణుమొలకల ఏడుకొండలు	- విజయలక్ష్మి	- కృష్ణసాయి; గీతాంజలి
విష్ణుమొలకల నారాయణరావు	- వరలక్ష్మి	-
విష్ణుమొలకల రామ	- లావణ్య	- శ్రీలేఖ ; కార్తీక్
విష్ణుమొలకల సాంబశివరావు	- విజయలక్ష్మి	- వైష్ణవి ; కృష్ణచైతన్య

పెద్దకర్మ: ది.11-02-2026, చీరాల, కొత్తపేట VV స్ట్రీట్‌లోని మా స్వగృహము నందు జరుగును, కావున తెలియజేయడమైనది.

(c) eenadu

ధ్వజారోహణం నిర్వహిస్తున్న అర్చకులు

కన్నప్ప సారథ్యం.. కైలాసనాథుని ధ్వజారోహణం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: నిరుపమాన భక్తికి నిదర్శనమైన భక్తకన్నప్ప సారథ్యంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కైలాసనాథస్వామి ఆలయం వద్ద ధ్వజారోహణ పట్టం ఉత్సవం రమణీయంగా సాగింది. ఆలయంలోని అలంకార మండపం నుంచి భక్తకన్నప్ప ఉత్సవమూర్తికి విశేష అలంకరణలు చేపట్టి కైలాసగిరి పర్వతశ్రేణుల్లో కొలువుదీరిన కైలాసనాథస్వామి ఆలయానికి తీసుకువెళ్లారు. భక్తుల శివనామస్మరణల మధ్య ధ్వజారోహణ పట్టాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టె సాయిప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

కొండపైకి భక్తకన్నప్ప ఉత్సవమూర్తి ఊరేగింపు

నేడు.. శివయ్యకు..

బుధవారం శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ధ్వజారోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. ఉదయం శ్రీజ్ఞానప్రసూనాంబికా సమేత సోమస్కందమూర్తి ఉత్సవ మూర్తులను వెండి అంబారీపై పల్లకి వీధుల్లో ఊరేగించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆలయంలోని ధ్వజస్తంభం వద్ద సంకల్ప పూజలు నిర్వహించి భక్తుల జయజయధ్వానాల మధ్య ధ్వజారోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.

విధుల రద్దు.. ఇక కుదరదంతే

- 'పది' ఇన్విజిలేటర్ల నియామకాల్లో మార్పు

పదోతరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రాజేంద్రప్రసాద్

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు వచ్చేనెల 16 నుంచి జరుగనున్న నేపథ్యంలో ఇన్విజిలేటర్ల నియామకాల్లో నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చింది. పరీక్షలు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(టిస్)లో నమోదు చేసిన ఉపాధ్యాయుల వివరాల ప్రకారం పరీక్షల ఇన్విజిలేటర్ విధులు కేటాయిస్తారు. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇన్విజిలేటర్లను నియమించే పనిలో నిమగ్నమయ్యారు. గతంలో జిల్లా స్థాయిలోనే డీఈవో, డిప్యూటీ ఈవోలు ఇన్విజిలేటర్లను నియమించేవారు. గతంలో పరీక్షల నిర్వహణ ఇన్విజిలేటర్లుగా నియమితులయ్యే ఉపాధ్యాయుల్లో కొందరు సాకులు చెబుతూ విధులు రద్దు చేయించుకునేవారు. ఇప్పుడు ఈ విధానానికి స్వస్తి పలికారు.

పరీక్షల ప్రారంభం	మార్చి 16 నుంచి
గుర్తించిన కేంద్రాలు	129
హాజరుకానున్న రెగ్యులర్ విద్యార్థులు	20,830 మంది
ప్రైవేటుగా రాస్తున్నది	1,951 మంది
ఇన్విజిలేటర్లు	1100 మంది
రూట్ ఆఫీసర్లు	28 మంది
కస్టోడియన్లు	33 మంది
స్టేషన్ కస్టోడియన్లు	33 మంది
బార్ కోడింగ్	79 మంది

కొందరికే మినహాయింపు

విధులకు 60 ఏళ్లు నిండిన ఉపాధ్యాయులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి మినహాయింపు ఇస్తారు. తెలుగు, ఇంగ్లిషు, హిందీ భాషా సబ్జెక్టులకు నాన్ భాషా సబ్జెక్టులైన గణితం, సైన్స్, సోషియల్ ఉపాధ్యాయులను నియమిస్తారు. భాషేతర సబ్జెక్టులైన గణితం, సైన్స్, సోషియల్ పరీక్షలకు భాషా ఉపాధ్యాయులకు విధులు కేటాయిస్తారు. గతంలో పరీక్ష జరిగే సబ్జెక్టు ఉపాధ్యాయులకు ఆ రోజు మినహాయింపు ఇచ్చేవారు. ఇప్పుడా పద్ధతిలో మార్పు కనిపించనుంది.

నాణ్యత లోపమా.. పర్యవేక్షణ శాపమా?

స్వల్ప కాలానికే దెబ్బతింటున్న రోడ్లు

పెనుమూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాగానే రహదారులపై శ్రద్ధ చూపుతోంది. అయితే పర్యవేక్షణ లోపం కారణంగా నాణ్యత లోపించి పనులు చేసిన కొద్దికాలానికే మళ్లీ యథాప్రకారం దుస్థితికి చేరుకుంటున్నాయి. దీంతో రూ.కోట్లు రోడ్ల పాలవుతున్నాయి తప్ప ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. ఇందుకు నిదర్శనమే చిత్తూరు జిల్లాలోని రోడ్ల దుస్థితి.

ఈ చిత్రంలో కనిపిస్తున్న రోడ్డు చిత్తూరు జిల్లా యాదమరి మండలం జోడిచింతల సమీపం తమిళనాడు సరిహద్దు కన్నికాపురం రోడ్డు. దూరం 8 కి.మీ. ఈ రోడ్డు వైకాపా పాలనలో నిర్లక్ష్యానికి గురై దుస్థితికి చేరుకుంది. కూటమి ప్రభుత్వం మరమ్మతులు చేపట్టింది. రూ.7.20 కోట్లు మంజూరు చేయగా 6 నెలల కిందటే పనులు పూర్తి చేశారు. నాణ్యతా లోపమో లేక పర్యవేక్షణ శాపమో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి.

❖ పెనుమూరు నుంచి నేండ్రగుంట వరకు 11 కి.మీ. ఉంది. ఇందులో పాకాల మండలం పద్దెపల్లె ఉన్నత పాఠశాల వరకు సుమారు 6 కి.మీ. చిత్తూరు ర.భ. పరిధిలోకి వస్తుంది. గత ఏడాది వర్షాలకు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. జనవరి మొదటి వారంలో మరమ్మతులు చేపట్టారు. పనులు పూర్తయిన పది రోజులకే మళ్లీ గుంతలు పడ్డాయంటే నాణ్యత ఏమాత్రం ఉందనే విషయం తేటతెల్లమవుతోంది.

❖ గుడిపాల మండలం చిత్తూరు-వేలూరు మార్గం నుంచి గొల్లమడుగు మీదుగా తమిళనాడు సరిహద్దు వరకు ఉన్న ర.భ.రోడ్డును ఏడాది కిందట మరమ్మతులు చేశారు. ఇందుకోసం ఉపాధి నిధులు రూ.2.30 కోట్లు వ్యయం చేశారు. అప్పుడే రోడ్డు దెబ్బతిని గుంతలు పడింది.

❖ మరమ్మతులు ఇంకా పూర్తికా లేదని, నాణ్యతగా చేపడతామని ర.భ.శాఖ ఈఈ శ్రీనివాసులు తెలిపారు.

ఇంకెప్పుడిస్తారు?

- యంత్ర పరికరాలకు అన్నదాతల ఎదురుచూపు
- త్వరలో ముగియనున్న ఆర్థిక సంవత్సరం

జిల్లాలో సాగు వివరాలు (హెక్టార్లలో..)

ఖరీఫ్ సీజన్	79 వేలు
రబీ సీజన్	29 వేలు
ఉద్యాన పంటల సాగు	73 వేలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: సాగులో పెట్టుబడి వ్యయాన్ని తగ్గించడానికి రైతులు ఉపకరణాలపై ఆధారపడుతున్నారు. వీటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి.. రాయితీపై రైతులకు అందజేస్తున్నాయి. గతంలో ఉమ్మడి జిల్లాకు రూ.35 కోట్లకు పైగా కేటాయించేవారు. జిల్లాల విభజన తర్వాత రూ.10 కోట్లకే పరిమితమైంది. మరో 45 రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.

ఉపకరణాలే ప్రధానం

సాగులో ట్రాక్టర్ వినియోగం కీలకం. ట్రాక్టర్ లేనిదే సాగు పనులు ముందుకు సాగవు. చిన్న, సన్నకారు రైతుల నుంచి పెద్ద రైతుల వరకు సాగులో ట్రాక్టర్ వినియోగమే అధికమైంది. ఖరీఫ్ సీజన్ ముగిసింది. రబీ సీజన్ చివరి దశలో ఉంది. ఇంతవరకు యాంత్రీకరణ ఊసే లేదు.

సర్వే పూర్తయినా..

జిల్లాలో యాంత్రీకరణ సర్వే పూర్తయింది. 314 రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులతో సిబ్బంది సర్వే చేపట్టి.. ప్రభుత్వానికి నివేదించారు.

అధిక నిధులిస్తేనే ఫలితం

గతేడాది రూ.75 కోట్లు కేటాయించగా ఈ ఏడాది కనీసం రూ.250 కోట్లు కేటాయించాలని అన్నదాతలు డిమాండు చేస్తున్నారు. రాయితీపై ట్రాక్టర్లు, వివిధ రకాల మడకలు, స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలు అందజేయాలని రైతులు కోరుతున్నారు.

ఇలా అయితే ఎలా?

సకాలంలో మార్గదర్శకాలు ఇవ్వకపోవడం వల్ల లక్ష్యాలు నెరవేరడం లేదు. బహిరంగ మార్కెట్లో వంద శాతం సొమ్ము వెచ్చించి రైతులు కొనే పరిస్థితి లేదు. అటు ప్రభుత్వం ఇవ్వకపోయే సరికి మార్కెట్లో వ్యాపారులు ధరలు పెంచేశారు. చిన్న, సన్నకారు రైతులు వంద శాతం ధర చెల్లించి కొనుగోలు చేయలేక అద్దె యంత్రాలపై ఆధారపడుతున్నారు. అవీ సకాలంలో లభించక పనులు వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

కనురెప్పే.. కాటేస్తోంది..!

- క్షణికావేశం.. బిడ్డలకు మరణశాసనం
- ప్రతి సమస్యకూ పరిష్కారం ఉందంటున్న నిపుణులు

● ఇటీవల హైదరాబాద్‌లో ఓ మహిళ ఇద్దరు బిడ్డలతో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ఆర్థికంగా ఉన్నవారే. ఏం కష్టం వచ్చిందో తెలియదుకానీ ఆ తల్లి ఇద్దరు పిల్లలతో రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నారు.

● పుత్తూరు మండలం నేసనూరుకు చెందిన కన్నెప్పరెడ్డి కుమార్తె పద్మ పైడిపల్లికి చెందిన శివశంకర్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. వీరికి తేజ, లాస్య ఇద్దరు కుమార్తెలు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన పిల్లలిద్దరికీ ఉరివేసి తనూ తనువు చాలించారు.

పుత్తూరు, న్యూస్‌టుడే: కడుపులో పడ్డ నలుసును కంటికి రెప్పలా చూసుకుంటూ నవమాసాలు మోసి.. ఈ బయట ప్రపంచంలోకి తెచ్చే అరుదైన అవకాశం అమ్మల సొంతం. గోరుముద్దలు తినిపించి కొండంత ధైర్యాన్ని నింపే ఆ అమ్మే.. అధైర్యంతో తల్లడిల్లుతోంది. కారణమేదైనా తనతోపాటు చిన్నారులను కాటికి తీసుకెళ్తోంది. మరణం ఎవరిదైనా దారుణమే.. మృత్యువు ఎంతటిదైనా ఘోరమే..! కానీ తన క్షణికావేశానికి మృత్యువును ఆహ్వానిస్తూ పిల్లలను సైతం బలిచేసే అధికారం తల్లికైనా ఎవరిచ్చారు? అనే ప్రశ్న అందర్నీ ఆలోచింపజేస్తోంది. ప్రతికూల పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని అనుకూలంగా మార్చుకోవాల్సిందిపోయి చిన్నారుల జీవితాల్ని చిదిమేస్తున్నారు. మారుతున్న కుటుంబ వ్యవస్థ, జీవనశైలితో నిత్యం ఏదోఒక ప్రాంతంలో ఇలాంటి ఘటనలు నిత్యకృత్యం కావడం ఆందోళన కలిగిస్తోంది.

కారణాలు ఇలా..

● పెళ్లి తర్వాత ఎన్నో ఊహించుకొని అత్తవారింట్లోకి అమ్మాయిలు వెళ్తుంటారు. తీరా అక్కడి పరిస్థితులు చూసి ఒక్కసారిగా తమ ఊహలకు భిన్నంగా ఉన్నాయని బెంబేలెత్తుతుంటారు. మానసికంగా కుంగిపోతారు.

● అమ్మాయి తల్లిదండ్రులు, అబ్బాయి అమెరికాలో ఉన్నాడనో పెద్ద హోదాలో ఉన్నాడనో వెనుకా ముందు చూడకుండా వివాహాలు జరిపిస్తున్నారు. దీంతో అనేక సర్దుబాటు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ● పెళ్లి అవ్వగానే వెంటనే స్వతంత్రంగా కాపురం పెట్టాలి అనే ఆత్రుత ఎన్నో జంటల్లో ఉంటోంది. ఇలాంటివారు ఒంటరిగా కష్టాల్ని ఎదుర్కొనే సమయాల్లో సరైన పరిష్కారం గుర్తించడంలో విఫలం అవుతున్నారు.

● ఉమ్మడి కుటుంబాలు తగ్గిన తరుణంలో తమ పిల్లల్ని ఎవరూ ఆదుకోరనే అభిప్రాయంలో ఉంటున్నారు. తర్వాత తమ పిల్లలు ఇబ్బందులు పడరాదని వారినీ బలిపెడుతున్నారు. ● కొంతమందికి మానసిక సమస్యలు ఉంటాయి. సరైన చికిత్సలు లేకుంటే అవి మరింత జఠిలంగా తయారవుతాయి. దీంతో బాధితులు విపరీతంగా ప్రవర్తిస్తుంటారు.

● భరించలేని ఆర్థిక సమస్యలు, పుట్టింట్లో, అత్తారింట్లోనూ సమస్యలతో మరికొందరు చిన్నచిన్న తగాదాలకు తనువు చాలిస్తున్నారు.

ఉరేసుకుని మృతి చెందిన పద్మ

చిన్నారులు తేజ, లాస్య (పాతచిత్రం)

అవగాహనతో పరిష్కారం సులభమే..

గతంలోకంటే ఇప్పుడు వ్యక్తుల జీవనశైలి పూర్తిగా మారిపోయింది. వాస్తవంలో జీవించడం తగ్గిపోయింది. ప్రతి విషయంలో ఎదుటి వారితో పోల్చుకుంటున్నారు. దీంతో ఎన్నో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సమస్యల్ని క్రమంగా అవగాహన చేసుకోవాలి. ప్రత్యామ్నాయాల్ని చూడాలి. అన్ని అంశాలను పద్ధతిగా ఆలోచిస్తే ఎంతటి సమస్యకైనా పరిష్కారం ఉంటుంది. స్నేహితులు, నిపుణుల సలహా కోరడంలో తప్పులేదు.

- డా.చంద్రశేఖర్, సూపరింటెండెంట్, వైద్య విధాన పరిషత్తు

వేగంగా ఎల్జీ పనులు

ఈనాడు- తిరుపతి: శ్రీసిటీలో గతేడాది మే 8న భూమిపూజ జరిగిన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల తయారీ ప్రాజెక్టు నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఆరేళ్లలో రూ.5,001 పెట్టుబడులు ఆ సంస్థ పెడుతుండగా 2వేల మందికి ఉపాధి లభిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 36 ప్రాంతాల్లో ఎల్‌జీ.. గృహోపకరణాలు తయారు చేస్తుండగా అతి పెద్ద ప్లాంటు అమెరికాలో ఉంది. రెండో ప్లాంటు శ్రీసిటీలోనే నెలకొల్పారని.. ఎక్కడా లేనంత వేగంతో ఇక్కడ అన్ని శాఖలు అనుమతులు ఇచ్చాయని సంస్థ ప్రతినిధులు కితాబు ఇచ్చారని పరిశ్రమల శాఖ కార్యదర్శి తాజాగా జరిగిన సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు. తద్వారా అంతే శీఘ్రంగా పనులు జరుగుతున్నాయని వివరించారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే) : నేరుగా వచ్చే భక్తులకు 10 గంటలు, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. సోమవారం 74,130 మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద మంగళవారం భక్తులకు 15 వేల సర్వ దర్శన టోకెన్లు జారీ చేశారు.

రేపు పరిశోధన స్థానంలో కిసాన్ మేళా

తిరుపతి (వ్యవసాయం) ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ వర్సిటీ పరిధిలోని తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఈనెల 12న కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు ఏడీఆర్ సుమతి తెలిపారు. 'సమగ్ర వ్యవసాయం' అనే అంశంపై నిర్వహించనున్న మేళాలో సాంకేతిక వినియోగం, రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి, ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు.

పన్ను నొప్పి.. తలబొప్పి

- గ్రంథాలయాలకు అందని సెస్సు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో మండలానికి ఒక డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని గొప్పలు చెప్పి తుస్సుమనిపించారు. అప్పట్లో గ్రంథాలయాలకు చెల్లించాల్సిన సెస్సు కూడా చెల్లించకుండా చేతులెత్తేయడంతో గ్రంథాలయాల నిర్వహణ, అభివృద్ధి కుంటుపడింది. దీంతో చేసేదేమీలేక చాలీచాలని సౌకర్యాలతో నెట్టుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది. నేటికీ స్థానిక సంస్థల నుంచి పన్ను బకాయిలు ఖాతాలకు చేరకపోవడంతో నిర్వహణ అధ్వానంగా మారింది. గ్రంథపాలకులు, పాఠకుల ఇక్కట్లు వర్ణనాతీతంగా మారాయి.

పీలేరు గ్రంథాలయం

నిర్వహణ చేయాల్సిందిలా..

పుర పాలికలు, పంచాయతీల్లో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక పన్ను ప్రజల నుంచి వసూలు చేస్తారు. ఆ మొత్తంలో గ్రంథాలయాలకు చెల్లించాలి. ఇలా చెల్లించిన సెస్సుతో సిబ్బందికి వేతనాలు, గ్రంథాలయాలకు కావాల్సిన పుస్తకాలు, గ్రంథాలు, దిన పత్రికలు, పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలు, ఉద్యోగ ప్రకటనలు, కావాల్సిన అభివృద్ధి పనులు చేపట్టడం తదితరాలకు వాటికి ఖర్చు చేస్తారు.

క్షేత్రస్థాయిలో ఇదీ పరిస్థితి

● ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 171 గ్రంథాలయాలున్నాయి. వీటిలో రెగ్యులర్, పొరుగు సేవల్లో 48 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా రూ.33 కోట్లు బకాయిలు అలానే ఉన్నాయి. మదనపల్లె, పీలేరు, రాయచోటి, పుంగనూరుల్లో లక్షల్లో బకాయిలు అలానే ఉండిపోయాయి.

అన్నివిధాలా ఇక్కట్లు

ప్రజల నుంచి పంచాయతీ అధికారులు పన్ను వసూలు చేస్తున్నారు. గ్రంథాలయాలకు మాత్రం చెల్లించకుండా రూ.కోట్లలో బకాయిలు అలానే వదిలేశారు. దీంతో నిర్వహణ కుంటు పడుతోంది. పాఠకులకు కావాల్సిన పుస్తకాలు కొనుగోలు చేయాలన్నా సరిపడా నిధులు లేకపోవడంతో వీటి నిర్వహణ కష్టంగా మారిందని గ్రంథాలయ అధికారులు చెబుతున్నారు.

బకాయిలు ఇస్తేనే మనుగడ

స్థానిక సంస్థలు బకాయిలు చెల్లిస్తేనే గ్రంథాలయాల మనుగడ సాధ్యం. నిర్వహణ సజావుగా సాగాలంటే ఆయా పురపాలికలు, పంచాయతీలు వెంటనే సెస్సు రూపంలో వచ్చిన నగదును ఖాతాల్లో జమ చేయాలి. రానున్న పోటీ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని పుస్తకాలు కొనుగోలు చేసి పాఠకులకు అందుబాటులో ఉంచాలంటే నిధుల కొరత వెంటాడుతోంది. **- శర్మ, జిల్లా కార్యదర్శి, గ్రంథాలయ సంస్థ**

ప్రభుత్వ సర్వీసులకు ప్రీపెయిడ్ సదుపాయం

- స్మార్ట్ మీటరుకే అవకాశం
- త్వరలో అమలుకు చర్యలు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: చరవాణి, టీవీలకు వినియోగదారులు రీ ఛార్జింగ్ చేయడం చూస్తున్నాం. ఇదే తరహాలోనే ప్రభుత్వ విద్యుత్తు సర్వీసుల(ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, వీధి దీపాలు, నగరపాలక, పురపాలక సంస్థలు, వాటర్ వర్క్స్)కు రీ ఛార్జింగ్(ప్రీపెయిడ్) విధానానికి ఏపీఎస్పీడీసీఎల్ సంస్థ శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ విద్యుత్తు సర్వీసులకు త్వరలో ప్రీపెయిడ్ విధానాన్ని ప్రారంభిస్తున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ సోమవారం జరిగిన అధికారుల సమీక్షలో పేర్కొన్నారు.

స్మార్ట్ మీటరు

● ప్రక్రియ స్మార్ట్ మీటర్లు అమర్చిన కంపెనీ ఆధీనంలోనే కొనసాగుతోంది. పదేళ్ల తర్వాత ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోకి రానుందని ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు.

అమలు చేయనున్న సర్వీసుల వివరాలు..

జిల్లా	సర్వీసులు
చిత్తూరు	13,896
తిరుపతి	19,492
అన్నమయ్య	13,390

కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలోని వాణిజ్య సర్వీసులకు స్మార్ట్ మీటర్లు అమర్చే ప్రక్రియ వేగంగా సాగుతోంది. ప్రభుత్వ సర్వీసులకు ఇప్పటికే స్మార్ట్ మీటర్లు అమర్చారు. వీటికే ప్రీపెయిడ్ సదుపాయాన్ని కల్పించనున్నారు. స్మార్ట్ మీటర్ల మొత్తానికి కమాండ్ కంట్రోల్ రూమ్ ఉంటుంది. ప్రీపెయిడ్ విధానంలో మూడు రోజుల ముందే బిల్లు చెల్లింపు గడువు ముగియనుందని వినియోగదారునికి మెసేజ్ వస్తుంది. బిల్లు చెల్లించకుంటే ప్రభుత్వ సర్వీసుకు విద్యుత్తు సరఫరా ఆగిపోతుంది. తర్వాత బిల్లు చెల్లింపు జరిగిన గంటలోపే ఆటోమెటిక్‌గా సరఫరా పునరుద్ధరణ చేస్తారు.

దేవేరులతో శ్రీనివాసుడి దర్శనం.. దేవతామూర్తుల వేషధారణలో కళాకారులు

ముత్యపు పందిరిపై ముగ్ధ మనోహరుడు

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మూడో రోజు మంగళవారం ఉదయం స్వామివారు సింహ వాహనంపై దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం యోగ నరసింహునిగా రాత్రి ముత్యపు పందిరి వాహనంపై కాళీయమర్దనుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం పుష్ప ఊయల పైనుంచి భక్తులను తన్మయపరచారు.

బ్రహ్మోత్సవాల్లో ఈనాడు : బుధవారం ఉదయం కల్పవృక్ష వాహనం, సాయంత్రం ఊంజల సేవ, రాత్రి సర్వభూపాల వాహనసేవలు జరగనున్నాయి.

వసతి గృహాల్లో మియావాకీ తోటలు

● పైలట్ ప్రాజెక్టుగా చంద్రగిరి మండలం

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: తక్కువ స్థలంలో చిట్టడవులను పెంచడాన్ని జపాన్ శాస్త్రవేత్త అకిరా మియావాకీ ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ విధానానికి ఆయన పేరునే మియావాకీగా పిలుస్తున్నారు. వేగంగా పెరిగే చెట్లను పెంచడం, నేల, అటవీ జీవ వైవిధ్యాన్ని పెంచడం, కార్బన్‌డయాక్సైడ్ నిర్మూలన, అటవీ స్థితిస్థాపకతను పెంచడం, సంప్రదాయకంగా నాటిన అడవుల కంటే మియావాకీ అడవులు ఎక్కువ స్థితిస్థాపకంగా ఉన్నట్లు స్పష్టమైంది. జపాన్ అనుసరిస్తున్న మియావాకీ పద్ధతిని రాష్ట్రంలోనూ అమలు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఇందులో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా చంద్రగిరి మండలాన్ని ఎంపిక చేశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహం(ప్రీమెట్రిక్) సముదాయంలోని ఎకరా స్థలంలో మియావాకీ చిట్టడవిని పెంచేలా సాంఘిక సంక్షేమశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. అక్కడ విజయవంతమైతే ఉమ్మడి జిల్లా పరిధిలో అనువైన స్థలం ఉన్న వసతి గృహాల్లో ఈ మియావాకీ తోటలను క్రమంగా పెంచనున్నారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని సాంఘిక సంక్షేమాధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

ఇవీ ప్రయోజనాలు

గాలిలో ఆక్సిజన్ శాతం పెరుగుతుంది. జీవ వైవిధ్యాన్ని పెంచేలా మియావాకీ తోటల్లో పక్షులు, చిన్న పాటి జంతువులు, కీటకాలు వృద్ధి చెందుతాయి. పట్టణీకరణతో వెలువడే వేడిని తగ్గించి చల్లదనాన్నిస్తుంది. శబ్ద కాలుష్యాన్ని తగ్గిస్తుంది. భూగర్భ జల మట్టం పెరిగేందుకు దోహదపడుతుంది.

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

అక్షరాలా రూ.6.55 కోట్లు

● ఖర్చు చేయక బ్యాంకు ఖాతాల్లో మగ్గుతున్న ప్రభుత్వ నిధులు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: బ్యాంకుల్లో ఏళ్ల తరబడి లావాదేవీలు నిర్వహించని ఖాతాలకు ఆధారాలు చూపితే సొమ్ములు చెల్లించడానికి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా చర్యలు చేపట్టింది. చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ శాఖలకు సంబంధించి 20 ఏళ్లుగా లావాదేవీలు జరిపిన ఖాతాలను గుర్తించారు. వాటిలో ఉన్న నగదుపై లెక్కలు తేల్చారు. బ్యాంకు ఖాతాల్లో ఖర్చు చేయకుండా ఉన్న నిధుల్ని మనుగడలోకి తీసుకొచ్చే పనులపై జిల్లా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. వివిధ శాఖల డీడీవోల ద్వారా ఈకేవైసీ చేసి, ఈ నిధుల్ని మనుగడలోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టారు. సీఎం చంద్రబాబునాయుడు ఈ విషయమై సోమవారం జిల్లా ఉన్నతాధికారులతో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

ప్రభుత్వ శాఖల ఖాతాలు	3,909
మొత్తం నగదు	రూ.6.55 కోట్లు
ఈకేవైసీ పూర్తయినవి	326
నగదు	రూ.4 లక్షలు

అభివృద్ధి పనులకు వినియోగించేలా చర్యలు

జిల్లాలో 79 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 3,909 ఖాతాల్లో 6.55 కోట్లు నిల్వ ఉన్నట్లు గుర్తించారు. 20 ఏళ్లలో చేపట్టిన పథకాల్లో కొన్ని నిలిచిపోయినా, వాటికి సంబంధించి తెరచిన ఖాతాల్లో సొమ్ములు మిగిలిపోయాయి. డీడీవోల పేరుతో ఉన్న ఖాతాలు వారు ఉద్యోగ విరమణ చేయడం, బదిలీ కావడం వంటి కారణాలతో మనుగడలో లేకుండా పోయాయి. ఇప్పుడు డీడీవోలుగా ఉన్న అధికారులతో ఈ ఖాతాలను మనుగడలోకి తెచ్చి.. ఆయా సొమ్ములను తిరిగి రప్పించి, అభివృద్ధి పనులకు వినియోగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటివరకూ 326 ఖాతాలకు కేవైసీ ప్రక్రియ పూర్తి చేసి రూ.4 లక్షల్ని మనుగడలోకి తెచ్చారు. ఈ నిధులు పూర్తి స్థాయిలో మనుగడలోకి వస్తే. . ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడనుంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

పర్యావరణ రక్షణకు ఎకోప్లాస్టిక్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పంలో ప్లాస్టిక్ అమ్మకాలతో పాటు వాడకం అధికంగా జరుగుతోంది. కూరగాయలు, టిఫిన్లు, ఇతర వస్తువులు తీసుకెళ్లేందుకు ఎక్కువగా ప్లాస్టిక్ కవర్లనే వినియోగిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు విక్రయాలు చేపడుతుంటారు. ప్లాస్టిక్ కవర్లలో కట్టిన కూరగాయలు ఉదయం నుంచి ఎండకు కవర్లలో చెమ్మెక్కి.. మరింత విషపూరితంగా మారుతుందని తెలిసినా ఏమీ చేయలేని పరిస్థితి. అడపాదడపా అధికారులు చేపట్టే దాడులతో కొన్ని రోజులు ప్లాస్టిక్ కవర్లు కనుమరుగైనా... చాపకింద నీరులా మళ్లీ కొనసాగుతోంది. ఇలాంటి తరుణంలో కుప్పం ప్రాంతాన్ని స్వచ్ఛ కుప్పంగా తీర్చిదిద్దేందుకు కడా ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ఎకోప్లాస్టిక్ కవర్లను ప్రవేశపెట్టారు.

ఎకోప్లాస్టిక్ కవర్లు

కవర్లలో మగ్గుతున్న కూరగాయలు

జోరందుకున్న ప్రచారం..

స్వర్ణ కుప్పం-స్వచ్ఛ కుప్పంలో భాగంగా సుస్థిరమైన జీవనశైలిని అలవరుచుకోవడానికి పర్యావరణ హితమైన ఉత్పత్తులను వాడాలంటూ ప్రచారం చేస్తున్నారు. కుప్పం పురపాలిక పరిధిలో ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా పర్యావరణానికి అనుకూలమైన(బయోడిగ్రేడబుల్) ఎకోప్లాస్టిక్ కవర్లను మెప్మా ద్వారా అమ్మకాలు ప్రారంభించారు. భూమిలో సులభంగా కలిసిపోయి, పర్యావరణంతో పాటు ప్రజల ప్రాణాలకు చెడు చేయని ఎకోప్లాస్టిక్ కవర్లను వాడేలా కడా, కుప్పం పురపాలిక అధికారులు ప్రచారాన్ని జోరందించారు.

లక్ష్యానికి సహకరించాలి

కుప్పం పురపాలికను స్వచ్ఛ కుప్పంగా మార్చడమే లక్ష్యంగా ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఎకోప్లాస్టిక్ కవర్లను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రజలు, వ్యాపారస్థులు స్వచ్ఛ కుప్పం లక్ష్యానికి సహకరించాలి. - శ్రీనివాసరావు, కమిషనర్, కుప్పం

రాయల రాజసం.. సాంకేతిక దర్పణం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: గోపురాలు.. భగవన్నిలయాలైన ఆలయాలకు మార్గంగా నిలుస్తాయి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన రాజగోపురం చారిత్రాత్మక మహాకట్టడంగా ఎంతో గుర్తింపు పొందింది. విజయనగర రాజుల కాలంలో నిర్మించినప్పటికీ అప్పుడు.. ఇప్పుడూ ఎప్పుడూ తనదైన రాజసంతో భక్తకోటికి స్వాగతిస్తోంది.

నవయుగ నిర్మాణ సంస్థ నిర్మించిన రాజగోపురం

ఏళ్లనాటి కట్టడాలు..

1509 నుంచి 1529 దాదాపు ఇరవై ఏళ్ల పాటు రాజ్యపాలన చేసిన విజయనగర సామ్రాజ్యాధీశుడైన శ్రీకృష్ణదేవరాయలు 1516న శ్రీకాళహస్తిలో రాజగోపురాన్ని నిర్మించినట్లు చారిత్రాత్మక ఆధారాల ద్వారా తెలుస్తోంది. శత్రురాజైన గజపతులను ఓడించి తన విజయ ప్రస్థాన ప్రతీకగా 136 అడుగుల ఎత్తుతో ఏడు అంతస్థులతో ఈ మహాకట్టడాన్ని నిర్మించినట్లు ఆధారాలు విశదపరుస్తున్నాయి. అంతటి మహా కట్టడం.. 2010 మే 26వ తేదీన పేకముక్కలా కుప్పకూలింది.

చరిత్రకు నిలువెత్తు నిదర్శనం

ప్రధానంగా సున్నంపొడికి కరగబెట్టిన బెల్లం, కరక్కాయల చూర్ణాన్ని కలిపి మిశ్రమంగా తయారు చేసుకుని తద్వారా నిర్మాణ పనులు చేపట్టారు. వాటి ద్వారా.. రాతిబండలు, ఇటుకలను ఎంచక్కా అమర్చుకుంటూ నిర్మాణం పూర్తి చేశారు. ఇక గోపురంపై నిర్మించిన బొమ్మలకు అరటిపండు గుజ్జుతో పాటు సున్నం, బెల్లం, కరక్కాయ మిశ్రమంతో తీర్చిదిద్దారు. 2017 ఫిబ్రవరి 1వ తేదీన నూతన గోపురానికి కుంభాభిషేకం నిర్వహించారు. సిమెంటు కట్టడాలైతే.. మహా అంటే.. వందేళ్లు.. ఇంకా అంటే 150 ఏళ్లు ఉంటే గగనమే. అదే పాత పద్ధతులతో నిర్మిస్తున్న ఈ గోపురం వెయ్యేళ్ల వరకు ఢోకా లేదని సాంకేతిక నిపుణుల బృందం స్పష్టం చేయడం విశేషం.

సిమెంటు, స్టీలు వాడకుండా..

ప్రస్తుత రోజుల్లో.. చిన్నపాటి కట్టడమైనా సిమెంటు, స్టీలు లేకుండా నిర్మించడం కష్టమే. శ్రీకృష్ణదేవరాయలు హయాంలో నిర్మించినట్లుగానే ప్రస్తుతమున్న నూతన కట్టడాన్ని నిర్మించడం నేటి సాంకేతికతకు అద్దం పడుతోంది. కుప్పకూలిన రాజగోపురాన్ని సందర్శించిన ఐఐటీ నిపుణులు, గోపుర అధ్యయనాల బృందం పాత పద్ధతులతోనే తిరిగి గోపురాన్ని నిర్మించాలని సంకల్పించింది. ఈ నిర్మాణాన్ని ఉచితంగా కట్టించేందుకు నవయుగ నిర్మాణ సంస్థ ముందుకొచ్చింది. ఇంతటి మహాకట్టడం నిర్మాణంలో సిమెంటు, స్టీలు వాడకుండా గోపురాన్ని పునర్నిర్మించారు.

సకల పాపహరణం.. గోపూజ ఫలం

సనాతన ధర్మంలో గోమాతకు ఉన్న ప్రాభవం మరే ఇతర జంతువుకు లేదు. ఈ పూజనే సకల దేవతల పూజగా పిలుస్తారు. ఎందుకంటే అందరు దేవుళ్లు గోమాతలో కొలువుదీరి ఉంటారన్నది ఐతిహ్యం. అందుకే శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేకువజామున నిర్వహించే గోమాతపూజ విశేష ఆదరణ పొందుతోంది.

ముక్కంటి ఆలయంలో గోమాత పూజ

సేవల ఫలాలు

- అర్జిత సేవ రుసుం: రూ.200
- ఎంత మందికి అవకాశం: ఒకరు
- పూజా సమయం: ఉదయాత్పూర్వం 4 గంటలకు
- పూజ నిర్వహణ ప్రదేశం: ఆలయంలోని దక్షిణామూర్తి సన్నిధి
- పూజ ఫలం : ఆర్థికాభివృద్ధి, ఆరోగ్యసిద్ధి, ఐశ్వర్యం. పూజ తర్వాత భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనం.

– న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

డీలర్లకు రూ.2.87 కోట్ల కమీషన్ విడుదల

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని 1379 చౌక దుకాణాల డీలర్లకు నాలుగు నెలలకు సంబంధించిన కమీషన్ నగదు రూ.2,87,59,687 విడుదలైంది. గత ఏడాది సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలలకు సంబంధించిన బియ్యం పంపిణీ కమీషన్ నగదు విడుదలైందని.. ఈ మొత్తం డీలరు బ్యాంకు ఖాతాకే జమైందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. కమీషన్ నగదు విడుదలపై ప్రభుత్వానికి చౌక దుకాణాల డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, నాయకులు రవీంద్రబాబు, జయరామనాయుడు, నరేంద్ర, యుగంధర్, మణి, వినోద్ కృతజ్ఞతలు తెలిపారు.

టిస్‌లో తప్పుడు సమాచారం ఉంటే చర్యలు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు టీచర్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్(టిస్)లో తప్పుడు సమాచారం పొందుపరిచిన వారిపై చర్యలు తీసుకోనున్నట్లు డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. భవిష్యత్తులో ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులు టిస్ డేటా ఆధారంగా రాష్ట్ర విద్యాశాఖ చేపట్టనుందని చెప్పారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత వివరాలను పరిశీలించి తప్పులుంటే సవరణ కోసం ఈ నెల 14లోగా ఆర్జేడీ కడపకు గాని, జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల టిస్ తాజా డేటా లీప్ యాప్‌లో అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సార్వత్రిక సమ్మెకు ఎన్జీవో సంఘం మద్దతు

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఏఐఎస్‌జీఈఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించే సార్వత్రిక సమ్మెకు ఏపీ ఎన్జీవో సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవులు, రమేష్ తెలిపారు. గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ప్రదర్శనలో ఉద్యోగ, ఉపాధ్యాయులు, పింఛనర్లు, కార్మికులు, మహిళా కార్యవర్గ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పారిశుద్ధ్యంపై ఫిర్యాదులొస్తే వార్డెన్‌పై చర్యలు: కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సంక్షేమ వసతి గృహాల్లో సంయుక్త తనిఖీలు చేపట్టి పిల్లల ఆరోగ్యంపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మంగళవారం సంయుక్త తనిఖీ బృందంలోని అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వసతిగృహాల్లో పారిశుద్ధ్యంపై ఫిర్యాదులొస్తే సంబంధిత వార్డెన్‌పై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జడ్పీ సీఈవో రవిప్రకాష్, డీపీవో సుధాకర్‌రావు, డీఎంహెచ్‌వో సుధారాణి తదితరులున్నారు.

ప్రభుత్వాసుపత్రి.. కళకళ

రంగులు వేసి.. ఏర్పాటు చేసిన అత్యవసర చికిత్స బోర్డు

చిత్తూరు (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ఎన్నో ఏళ్ల చరిత్ర ఉన్న చిత్తూరు ప్రభుత్వాసుపత్రి అపోలో సంస్థతో విలీనమైంది. అత్యాధునిక పరికరాలతో సేవలు అందిస్తూ.. కళకళలాడుతూ అంచెలంచెలుగా మార్పు చెందుతోంది. గతంలో 300 పడకలుగా ఉన్న ఆసుపత్రి ప్రస్తుతం 800కుపైగా పెరిగింది. 1200 ఉన్న ఓపీ ప్రస్తుతం 2,200కుపైగా చేరింది. అపోలో వైద్య విద్యార్థులూ సేవలు అందిస్తుండటంతో రోజురోజుకు రోగుల తాకిడి పెరుగుతోంది. గతంలో అత్యవసర విభాగమంటూ గోడపై పెయింట్ రాసుండగా.. ప్రస్తుతం అధికారులు ప్రైవేటు ఆస్పత్రి తరహాలో ఎర్ర రంగుతో 'అత్యవసర చికిత్స' అంటూ బోర్డు ఏర్పాటు చేశారు. రోగులతో పాటు వచ్చే సహాయకుల కోసం ఆస్పత్రి వెలుపలే వెయిటింగ్ స్థలాన్ని సిద్ధం చేసి, కుర్చీలు కూడా ఏర్పాటు చేశారు. వాటితో పాటు ఆస్పత్రికి రంగులు, వార్డులు, విభాగాలకు దారిని సూచించేలా గోడలపై రంగులతో రాతలు, సూచికలు ఏర్పాటు చేశారు. ఆసుపత్రి వెలుపలే ఏయే విభాగాలు ఎక్కడెక్కడ ఉన్నాయోనని బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. ప్రధానంగా ఆసుపత్రి విధుల్లో ఉన్న సిబ్బంది అందుబాటులో ఉండేలా వారికి వాకీటాకీలు ఇచ్చారు. అత్యవసర విభాగం వద్ద బౌన్సర్లను ఏర్పాటు చేయడం కొసమెరుపు. జిల్లా ప్రభుత్వ ప్రధానాసుపత్రి ప్రస్తుతం కార్పొరేట్ ఆస్పత్రిలా కనిపిస్తోంది.

అత్యవసర విభాగం వద్ద రోగుల సహాయకుల కోసం వసతులు

వంతెన నిర్మాణంతో సమస్యకు పరిష్కారం

నగరి, న్యూస్‌టుడే: దీర్ఘకాలంగా ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందిగా ఉన్న ఏకాంబరకుప్పం రైల్వే గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మించి పరిష్కార మార్గం చూపనున్నట్లు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్, రైల్వే శాఖ, రోడ్లు భవనాల శాఖ, రెవెన్యూ అధికారులతో మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైల్వే అధికారులు రూపొందించిన నమూనా మ్యాప్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే కలిసి పరిశీలించారు. నగరి నుంచి చిత్తూరు వైపు వెళ్లే వాహనాలకు రైల్వే గేటు సమస్య లేకుండా ప్రత్యేకంగా ఓవర్ బ్రిడ్జిని నిర్మించేలా అధికారులతో సమీక్షించారు. అందుకు అవసరమైన భూసేకరణకు సంబంధించి కలెక్టర్ రెవెన్యూ, ఇరిగేషన్, రోడ్లు భవనాల శాఖ అధికారులకు సూచనలిచ్చారు. సోమవారం అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంచనాలు తయారు చేయాలని చెప్పారు. ఈనెల 20వ తేదీలోగా నివేదిక అందించాలని సూచించారు. అతి త్వరగా వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్, ఎమ్మెల్యే రెండు గంటల పాటు నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చించారు. లబ్ధిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. కమిషనర్ బాలాజీ నాయక్, తహసీల్దార్ రవికుమార్, డీఎస్పీ అజీజ్, సీఐ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే భానుప్రకాష్

కావలెను

శ్రీరామ్ చిట్స్ & లైఫ్ ఇన్సూరెన్స్ కం॥ ప్ర. లిమిటెడ్ నందు పనిచేయుటకు యువతి/యువకులు కావలెను.

Qua : Any డిగ్రీ
Salary + Incentives

చిత్తూరు, మదనపల్లి, పలమనేరు, పాకాల, పుంగనూరు, కుప్పం, బంగారుపాలెం.

Divisional Manager : 9849824053
Branch Manager : 9000883237
అడ్రస్ : 11-458, II Floor Velkur Complex, OTK Road, CHITTOOR.

మొగిలికి ప్రత్యేక బస్సులు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మొగిలి గ్రామంలో వెలసిన స్వయంభు మొగిలీశ్వరస్వామి మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 15వ తేదీ పలమనేరు, చిత్తూరు, బంగారుపాళ్యం మండలంలోని పలు గ్రామాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు పలమనేరు డిపో మేనేజర్ అల్తాఫ్‌బాషా తెలిపారు.

బహిరంగ వేలం

2026 ఫిబ్రవరి నెల : 11, 18, 26 తేదీలు

Vehicle No.	Description	Year
AP07TC2169	AL 3116 IL FBT	2012
TS08UD4449	AL 1616 IL FBT	2017
AP03AD4008	INNOVA EURO 4 2.5 G DIESEL 8 SEATER	2008
AP39NQ9120	VERNA CRDI SX(O) 1.6 DIESEL 5 SEATER	2012
AP04TW0649	AL 3118 IL FBT	2014
AP03CD1405	JCB 3DX	2016
AP39TV0056	MAHINDRA BOLERO PICK UP 1.7T BS6	2021
KA33A-8513	TOYOTA ETIOS DIESEL-P	2015
AP39TK0063	AL DOST PLUS	2020
AP03BJ4444	INNOVA EURO 3 2.5 VX DIESEL 7 SEATER	2015
AP27BD9189	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2016
AP39TN0131	MAHINDRA 475 DI XP PLUS	2020
AP03BW9198	ETIOS VX D DIESEL 5 SEATER	2017
AP26AW6886	ERTIGA VDI BS4 DIESEL 7 SEATER	2013
AP39UK0167	APE E-XTRA FX	2022
AP03TH1044	TATA ACE MEGA XL	2017
KA51C5933	CHEVROLET TAVERA NEO-P	2015
AP37TK5150	MAHINDRA BOLERO PICK UP 1.7T	2019
AP39TC9878	MAHINDRA BOLERO PICK UP 1.7T	2019
TN19J8590	SUMO GOLD EX BS4 DIESEL 8 SEATER	2013
AP03BX6606	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2016
AP39TF1928	FORCE TEMPO TRAVELLER-P	2015
AP39HA9106	JOHN DEERE 5310 HARVESTER	2015
AP03TB6775	SWARAJ MAZDA SARTAJ SCHOOL BUS-P	2013
AP03TB6774	SWARAJ MAZDA SARTAJ SCHOOL BUS-P	2013
AP39AC3935	NEW HOLLAND 3230	2019
AP16DP4966	SCROSS 1.3L ZETA DIESEL 5 SEATER	2016
AP39VF1877	AL 3123N FBT-T	2019
AP03AT4546	EECO 5 STR PETROL 5 SEATER	2011
AP39NS9882	ERTIGA ZDI BS4 DIESEL 7 SEATER	2014
AP03TB8822	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2014
AP03TA8436	BAJAJ RE DIESEL-P	2012
AP39JJ5562	JOHN DEERE 5310 HARVESTER	2021
AP39UP8838	TATA SIGNA 3525.TK BS6 FBT	2023
AP39NP9471	INNOVA EURO 3 2.5 G DIESEL 7 SEATER	2015
AP39NQ8623	ERTIGA VDI BS4 DIESEL 7 SEATER	2013
AP40A5547	SWIFT VXI BS6 PETROL 5 SEATER	2023
AP39WB6923	SWARAJ 843 XM	2022
AP39TH7397	MAHINDRA 275 DI TU	2019
AP31DJ1919	SCROSS 1.6L DELTA DIESEL 5 SEATER	2015
AP39NQ8355	ETIOS D 4D GD DIESEL 5 SEATER	2013
AP26TF1630	TATA LPK 2523 FBT	2016

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క ఋణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసులను పంపడమైనది. కాని ఖాతరు చేయనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, NH No.205, తూకివాకం గ్రామం, RPR కన్వెన్షన్ సెంటర్ ప్రక్కన, తిరుపతి-517320

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం.19-03-13/కె, 1వ అంతస్తు, హోండా షోరూమ్ దగ్గర, రేణిగుంట రోడ్డు, తిరుపతి - 517501, ఆం.ప్ర. ఫోన్ : 0877-2221287, 90000 80798

హాల్ టికెట్లు సిద్ధం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: విజయవాడ కేంద్రంగా ఈనెల 14, 15వ తేదీల్లో నిర్వహించనున్న హెచ్ఎం అకౌంట్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల హాల్ టికెట్లు వెబ్‌సైటులో హాల్ టికెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, 10వ తేదీ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని డీఈవో కేవీఎన్ కుమార్ తెలిపారు. అలాగే ఈనెల 14న నిర్వహించనున్న పీఈటీ పరీక్షల హాల్ టికెట్లను https:///www. bse. ap. gov. in లో మంగళవారం నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

'స్వావలంబన్' అమలుకు వినతి

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: స్వావలంబన్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేయాలని పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం కింద మహిళా వ్యవస్థాపకులను ప్రోత్సహించి, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనివ్వాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

అవినీతి బాగోతంపై లోతుగా విచారణ

రాయచోటి, న్యూస్‌టుడే: ఉన్నతాధికారుల కళ్లు కప్పి దొంగ బిల్లులు సృష్టించిన అక్రమార్కుల బాగోతం వెలికి తీసేందుకు పోలీసు ఉన్నతాధికారులు లోతుగా విచారణ చేపట్టారు. అక్రమాలు, హత్యలు, దోపిడీకి పాల్పడే దొంగలను అత్యాధునిక సాంకేతికతతో క్షణాల్లో పట్టేసే పోలీసు వ్యవస్థనే మోసగించడంపై శాఖ పరమైన దర్యాప్తు వేగవంతం చేశారు.

2022 ఏప్రిల్ 4న అన్నమయ్య జిల్లా ఏర్పాటైంది. ఇదే సమయంలో జిల్లా పోలీసు కార్యాలయ నిర్వహణకు అవసరమైన సిబ్బందితో పాటు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణకు పోలీసు అధికారులు, సిబ్బందిని రెండు ఉమ్మడి జిల్లాలకు చెందిన వారిని నియమించారు.

ఆ గుమస్తాలే కీలకం

దొంగ బిల్లులు చేయడంలో ఇద్దరు గుమస్తాలు ఆరి తేరినట్లు గుర్తించారు. ఒకరు గతంలోనే తప్పులు చేసి శాఖాపరమైన చర్యలకు గురవగా, మరొకరు కీలకంగా వ్యవహరించారనే విషయం వెలుగు చూసింది. దోచుకున్న 13 మంది పోలీసుల్లో 12 మంది ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన వారు. ఒకరిది ఉమ్మడి వైఎస్సార్ కడప. క్షేత్రస్థాయిలోనే కాకుండా జిల్లా పోలీసు కార్యాలయంలోని ఇతర విభాగాల్లో పని చేసే సిబ్బంది ఉండడం ఆ శాఖను కలవరపెడుతోంది.

నాలుగేళ్లుగా దొంగ బిల్లుల వ్యవహారం

అప్పట్లో చిత్తూరు నుంచి వచ్చిన ఇద్దరూ గుమస్తాలు ఎస్పీ కార్యాలయంలో వేతన బిల్లుల చెల్లింపు విభాగంలో పనిచేస్తూ వచ్చారు. పోలీసులు, సిబ్బంది వేతనాలు, ఇతర అలవెన్సుల బిల్లులు చేస్తుండేవారు. దీంతో దుర్బుద్ధితో జేబులు నింపుకొనేందుకు కొత్త పంథాను ఎంచుకొన్నారు. వారికి తెలిసిన పోలీసులు, సిబ్బందితో చేతులు కలిపారు. ఇలా అందరూ కలిసి సొంత శాఖలోనే అక్రమాలకు పాల్పడ్డారు.

ఎలాంటి అనుమతులు లేకుండానే వారి పేరిట ప్రతి నెలా రూ.30 వేల వరకు దొంగ బిల్లులు చేసి నగదు ఖాతాలకు జమ చేసుకుంటూ వచ్చారు. ఈ వ్యవహారం ఇటీవల జిల్లా కేంద్రం మార్పు సమయంలో వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న అధికారులు విస్తుపోవడంతో ఎస్పీ ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకొన్నారు. రూ.35 లక్షల వరకు ఈ వ్యవహారంలో దోచేశారని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనలో బాధ్యులైన ఇద్దరు గుమస్తాలతో పాటు లబ్ధి పొందిన మరో 13 మంది పోలీసులపై కేసు నమోదు చేశారు.

చర్యలు తీసుకుంటాం

నిధుల దుర్వినియోగం వ్యవహారం మా దృష్టికి రావడంతో విచారణ ప్రారంభించాం. 2022 నుంచి ఈ వ్యవహారం జరిగినట్లు తేలింది. రూ.37 లక్షల వరకు దుర్వినియోగం చేసి లబ్ధిపొందిన వారి నుంచి గుమాస్తాలు కమీషన్లు పొందుతూ వచ్చినట్లు ప్రాథమికంగా రుజువైంది. ఈ వ్యవహారంపై రాయచోటిలో పోలీసు కేసు నమోదైంది. విచారణ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం. - **ధీరజ్ కునుబిల్లి, ఎస్పీ**

ఎస్వీయూ డిగ్రీ విద్యార్థులకు చివరి అవకాశం

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల విద్యార్థులు గతంలో పాత నిబంధనల ప్రకారం డిగ్రీ చదివి, ఇంకా కొన్ని పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని వారికి చివరిసారిగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎస్వీయూ పరీక్షల నియంత్రణాధికారి రాజమాణిక్యం ఓ ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఆయా జిల్లాల పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో చదివి అప్పట్లో డిగ్రీ వార్షిక పరీక్షలు రాశారు. ఈ విధానంలో తప్పిన విద్యార్థులకు చివరిసారి అవకాశం ఇస్తున్నట్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 26 నుంచి పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులు ఫిబ్రవరి 20 తేదీ నుంచి విశ్వవిద్యాలయానికి నేరుగా వచ్చి, తమ వ్యక్తిగత ధ్రువీకరణ ఆధారం చూపి, హాల్ టికెట్లు పొందవచ్చని అధికారులు తెలిపారు.

అధికారులతో మాట్లాడుతున్న జేసీ గోవిందరావు

సకాలంలో సమస్యలు పరిష్కరించాలి: జేసీ

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వినతులను సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జేసీ గోవిందరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. వినతుల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించమన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పొరబాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. **తిరుపతి(నేరవిభాగం):** ఉద్యోగ జీవితంలో క్రీడలు మానసికోల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని జేసీ గోవిందరావు పేర్కొన్నారు. రెండు రోజులపాటు ఎస్వీయూ మైదానంలో నిర్వహిస్తున్న తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల ఎక్సైజ్ శాఖ స్పోర్ట్స్ మీట్‌ను మంగళవారం ప్రారంభించారు. ఉద్యోగులు ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. డీసీ విజయశేఖర్, ఏసీ శ్రీనివాసాచారి, తిరుపతి ఈఎస్ నాగమల్లీశ్వరరెడ్డి, ఏఈఎస్ వాసుదేవ చౌదరి పాల్గొన్నారు.

అగ్రి ల్యాబ్‌కు రూ.50 లక్షలు

త్వరలో అందుబాటులోకి..

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లా వ్యవసాయ శాఖ ప్రయోగశాల(అగ్రి ల్యాబ్) త్వరలో అందుబాటులోకి రానుంది. ప్రయోగశాలకు అవసరమైన రసాయనిక మందులు, పరికరాల కొనుగోలుకు రూ.50 లక్షల నిధులు విడుదలయ్యాయి. జిల్లా రైతులకు ఎరువు లు, పురుగు మందులు నాణ్యమైనవి అందుబాటులోకి తెచ్చేందుకు జిల్లా కేంద్రంలో గత వైకాపా ప్రభుత్వం జిల్లా స్థాయి అగ్రి ల్యాబ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. తొలుత రూ.3.68 కోట్లతో పనులు చేపట్టారు. పనులను పోలీసు హౌసింగ్ కార్పొరేషన్‌కు అప్పగించారు. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ఆగిపోగా.. వైకాపా ప్రభుత్వం పనులను పూర్తిగా విస్మరించింది. రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిర్మాణానికి అదనంగా మరో రూ.2 కోట్లు విడుదల చేసింది. పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ పర్యవేక్షణలో భవన నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. రూ.50 లక్షలతో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో రసాయనిక మందులు, పరికరాల కొనుగోలు ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తికి చర్యలు చేపట్టామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి తెలిపారు.

CHITTOOR MUNICIPAL CORPORATION

Roc.No:1099/2024/TO Dated : 10-02-2026

E-PROCUREMENT TENDER NOTICE

Tenders are invited from eligibile contractors for **29 works** under General, District Collector Funds and NCAP Funds from **Rs.1.30 Lakhs** to **61.50 Lakhs** through e-procure ment by under signed.

Sl.No	Bid down loading starting date and time	Last date & time for receipt of Bids
1 to 6	11-02-2026@ 4.00 PM	27-02-2026@ 4.00 PM
7 to 15	11-02-2026@ 4.00 PM	19-02-2026@ 4.00 PM
16 to 29	12-02-2026@ 4.00 PM	20-02-2026@ 4.00 PM

Further details contact at **9849907886** during the office hours on all working days.

Sd/- P.Narasimha Prasad, Commissioner, Chittoor Municipal Corporation

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

రామకుప్పం, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. రామకుప్పం పోలీసుల వివరాల మేరకు... మండల పరిధిలోని కెంచనబల్లకు చెందిన ఆనందరావు... గ్రామాల్లో పాత్రలు విక్రయిస్తూ జీవనం సాగించేవారు. ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్నారు. ఆనందరావు భార్య శిల్ప(33) కూలి పనులకు వెళ్లేవారు. కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన శిల్ప మంగళవారం ఉదయం గ్రామ సమీపంలోని పెద్ద చెరువు కట్ట వద్ద ఉన్న చెట్టుకు ఉరేసుకున్నారు. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

బావిలో పడి యువకుడి మృతి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని నెల్లిపట్ల ఎస్టీ కాలనీకి చెందిన యువకుడు గజేంద్ర(31) మంగళవారం ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందారు. కాలనీకి చెందిన మునెప్ప వ్యవసాయ బావిలో మోటారు మరమ్మతు పనులకు వెళ్లారు. బావిలోకి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గజేంద్ర (పాతచిత్రం)

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీ విఘ్నేశ్వర స్వామి ఇంటీరియర్ డిజైనర్స్ కబోర్డ్స్, డబుల్‌కాట్ విండోస్ ద్వారాలు అల్యూమినియం వర్క్ మరియు అపార్ట్‌మెంట్ వర్క్ ప్లానింగ్ మిషన్‌తో పాటు వర్క్స్ చేయబడును. ✆ 95812 56014.

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతి IIT, IISERకేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల దగ్గరలో ఫైనల్ అప్రూవ్డ్ గల ప్లాట్లు అతి తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్. 99662 62221/ 95027 74175.

1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యంగరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు ఆనుకొనిఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 95055 02346

LEASE/ RENT

GENERAL

COMMERCIAL SHOP PLACE FOR RENT

తిరుపతి కమర్షియల్ మున్సిపల్ కార్పొరేషన్ జంక్షన్‌లోని కరూర్ వైశ్యాబ్యాంక్ బిల్డింగ్ మొదటి అంతస్తులో మంచి వ్యాపారానికి అనువైన 550 చదరపు అడుగుల జాగా బాడుగకు కలదు.

-: CONTACT :- 90001 11272

JOBS

Wanted Telecallers, Marketing Executives & Counselors for reputed organization in Tirupathi. Con:7207073377.

Universal Educational Services Wanted Female Telecallers. Qualification: Any Degree, Tirupati ✆ 9676968115, 8179915301.

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్ పర్సన్స్, రిటైర్డ్ పర్సన్స్, వివాహితులు కావలెను. Age: 30 to 65, Qua: Inter-PG పాన్‌కార్డు తప్పనిసరి ✆ 76750 95860.

THE EENADU WAY CLASSIFIEDS

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే

తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600
Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

చిత్తూరు

రేపటి నుంచి శివరాత్రి ఉత్సవాలు

పెనుమూరు, న్యూస్‌టుడే: సి.రామాపురం గ్రామంలో వెలసిన శ్రీప్రసన్న పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాలు ఈనెల 12 నుంచి 16 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త ఇ.ఈశ్వర్‌రెడ్డి, నిర్వాహకులు తెలిపారు.

'బీసీల సింహ గర్జన' విజయవంతం చేయండి

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏళ్లు గడుస్తున్నా బీసీలు రాజ్యాధికారానికి దూరంగానే ఉన్నారని బీసీవై పార్టీ చిత్తూరు జిల్లా యూత్ సమన్వయకర్త, పూతలపట్టు నియోజకవర్గ కన్వీనరు గంగా ఓంప్రకాష్ యాదవ్ అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు. బడుగుల్లో ఐక్యత నింపడానికి ఈ నెల 22న విజయవాడలో 'బీసీల సింహగర్జన' చేపట్టనున్నట్లు వెల్లడించారు.

శాకంబరిగా బంగారమ్మ

కార్వేటినగరం: బంగారమ్మ ఆలయంలో అమ్మవారు మంగళవారం శాకంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నారు.

నిబంధనలు పాటించాలి

పెనుమూరు: ఆటో, ప్రైవేటు వాహనాల డ్రైవర్లు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు.

బాధితులకు ఆర్థిక సాయం

చెక్కు అందిస్తున్న ఎస్పీ తుషార్‌డూడి, పోలీసు అధికారులు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: గుడిపాల పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్ జ్యోతీశ్వర్, మరో రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్యాలయ ఏఏవో బాలాజీ, వెంకటమోహన్‌లకు ఎస్పీ తుషార్‌డూడి మంగళవారం ఆర్థికసాయం అందించారు. గుడిపాల కానిస్టేబుల్ జ్యోతీశ్వర్‌కు ఐడీఆర్ఎఫ్ నిధుల నుంచి రూ.50 వేలు, ఏఏవో బాలాజీ వెంకటమోహన్, మధులకు చెరో రూ.25 వేలు చొప్పున చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఏఎస్పీ రాజశేఖర్‌రాజు, డీఎస్పీ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మామిడి రైతుల సదస్సు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: స్థానిక మార్కెట్ యార్డులో బుధవారం మామిడి పంట సస్యరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల ఉద్యాన శాఖ అధికారి సాగరిక తెలిపారు. ఈ సదస్సులో శాస్త్రవేత్తలు పంట దిగుబడికి తీసుకోవాల్సిన, తెగుళ్ల నివారణపై సలహాలు, సూచనలు ఇవ్వనున్నారని పేర్కొన్నారు.

ఇరుకు వీధులు.. ఆపై ఆక్రమణలు

- 108 వాహనాలకూ దారి కరవు
- ఇదీ పుత్తూరు పురపాలికలో పరిస్థితి

108 వెళ్లేందుకు వీలులేని గేటుపుత్తూరు వీధి

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు పురపాలిక ఆవిర్భవించి 20 ఏళ్లు గడుస్తోంది. మున్సిపాలిటీగా ఆవిర్భవించాక పట్టణం దినదినాభివృద్ధి చెందుతోంది. పిల్లల చదువుల కోసం వచ్చి పుత్తూరులో స్థిరపడుతున్న వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రియల్ వ్యాపారం బాగా పెరిగింది. గతంలో రియల్ వ్యాపారులు 20 అడుగుల రోడ్లు వేసి విక్రయించేశారు. ఇందులోనే మురుగు కాలువలు, విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయడంతో వీధులన్నీ దాదాపు 15 అడుగులకు కుచించుకుపోయాయి. దీంతో ఆ వీధుల్లో అత్యవసర సమయాల్లో 108 వెళ్లేందుకూ ఇబ్బందులు తప్పడంలేదు. గేటుపుత్తూరులోని గేటువీధి, వినాయకుని గుడివీధి, రజక కాలనీ, తదితర వీధుల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఎన్జీవో కాలనీలో అయితే పలు నివాసాలు గుట్టపై కట్టేశారు. అక్కడికి రోడ్లు కూడా సక్రమంగా లేదు. వీధి దీపాల పరిస్థితి అంతంత మాత్రమే.

పురపాలిక	పుత్తూరు
జనాభా	65 వేలు
వార్డులు	27
పురపాలికగా ఆవిర్భావం	2005

ప్రణాళికాబద్ధంగా చర్యలు

పట్టణంలో ప్రణాళికాబద్ధంగా అన్నీ చేపడతాం. పుత్తూరు మార్కెట్‌యార్డులో రైతుబజారు, సంత ఏర్పాటైతే 90 శాతం ఆక్రమణలు తొలగుతాయి. రోడ్డుపైకి వచ్చిన నిర్మాణాలు తొలగిస్తాం. జోన్లు ఏర్పాటు చేసి ఆయా జోన్లలో వ్యాపారాలు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటాం.

- నాగేశ్వరరావు, పురపాలిక కమిషనర్

వాహనదారులకు అవస్థ

పుత్తూరు మున్సిపాలిటీగా ఆవిర్భవించిన తరువాత మూడు పాలకవర్గాలు కొలువుదీరాయి. ఒక్క పాలకవర్గం కూడా పుత్తూరులో చోటుచేసుకున్న ఆక్రమణలపై దృష్టి సారించిన దాఖలాల్లేవు. ఉన్నదే ఇరుకైన రోడ్లు.. వాటిని కూడా ఆక్రమించడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో దివంగత నేత గాలి ముద్దుకృష్ణమనాయుడు పట్టణంలోని తిరుపతి-అరక్కోణం రోడ్డు, మండీ వీధుల్లో ఆక్రమణలు తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో అప్పటి అధికారులు రోడ్డుపైకి వచ్చిన ఆక్రమణలు పూర్తిగా తొలగించారు. అనంతరం అడిగేవారు లేకపోవడంతో యథావిధిగా నిర్మాణాలు చేపట్టారు. 108 వాహనం ఆసుపత్రికి వెళ్లే ప్రధాన దారికి ఇరువైపులా ఆక్రమణలు చోటుచేసుకున్నాయి. ఎన్నో దఫాలు రోగులను ఎక్కించుకుని వచ్చిన 108 వాహనం తిరుపతి-అరక్కోణంలో రోడ్డులోనే నిలిపి స్ట్రెచర్‌పై ఆసుపత్రికి తీసుకెళ్లిన సంఘటనలు లేకపోలేదు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

తవణంపల్లె, న్యూస్‌టుడే: సమస్య: తడకరలో మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. -స్థానికులు

సమాధానం: పంచాయతీ అధికారులతో వ్యర్థాలు, కలుపు మొక్కలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

- హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: సమస్య: మురుగానిపల్లి కృష్ణానగర్‌లో మురుగు కాలువలు నిర్మించాలి. -స్థానికులు

సమాధానం: కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేస్తాం. -వెంకట్రామిరెడ్డి, నగరపాలక ఎంఈ

మురుగు కాలువ శుభ్రం

వడమాలపేట, న్యూస్‌టుడే: మండలంలోని టీసీఅగ్రహారం గ్రామంలోని మురుగుకాల్వల్లో చెత్తాచెదారం నిండి దుర్వాసన వస్తుండడంతో ఈనాడులో 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వచ్చిన వార్తకు పంచాయతీ కార్యదర్శి ఆదిత్య స్పందించారు. కార్మికులతో మురుగు కాలువను శుభ్రం చేయించారు.

స్పందనకు వందనం

పిచ్చిమొక్కల తొలగింపు

గంగాధరనెల్లూరు: జీడీనెల్లూరు-ఆవలకొండ తారుమార్గంలో అంబోధరపల్లె మలుపులో విద్యుత్తు స్తంభానికి పిచ్చిమొక్క తీగలు అల్లుకుని ప్రమాదకరంగా ఉండటంపై ఈనాడులో వచ్చిన వార్తకు ఏఈ వరదరాజులు స్పందించారు. సిబ్బందితో తొలగింపజేశారు.

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

నగరి, న్యూస్‌టుడే: ఏకాంబరకుప్పం రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యపై 'మళ్లీ మొదటికొచ్చిన ట్రాఫిక్' శీర్షికన ఈనాడులో సోమవారం ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు. రైల్వే గేటు వద్ద ఉండాల్సిన బారికేడ్లు సీఎం సభకు తరలించగా.. వాటిని మళ్లీ మంగళవారం యథాస్థానంలో ఉంచి వాహనాల రాకపోకలు నియంత్రించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

పూతలపట్టు, న్యూస్‌టుడే: మండలంలోని పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం మండల అధ్యక్షుడిగా వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో ప్రధానకార్యదర్శిగా యోగానంద, ఉపాధ్యక్షులుగా బీబీ, కోశాధికారిగా వరప్రకాష్, సంయుక్త కార్యదర్శిగా దేవిక, మహిళా కార్యదర్శిగా జరీనాతాజ్, కార్యవర్గ సభ్యులుగా రజనీ, తేజ, లక్ష్మి, శ్రీరాములు, మధుకుమార్, మురళీకృష్ణ, నీలావతి, హేమలత, అనిత, సంధ్య, నిర్మల, శ్రీదేవి, యామిని, వెంకటరత్నం, చంద్రమౌళి, మనోజ్, మహేష్‌కుమార్ ఎన్నికయ్యారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

వడమాలపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఎంఈవో తులసీరాం అన్నారు. మంగళవారం ఎస్వీపురం ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన దామోదరంనాయుడు తన సతీమణి పార్వతమ్మ వర్ధంతి సందర్భంగా విద్యాసామగ్రి అందజేశారు. ప్రధానోపాధ్యాయులు నరేష్, వేమన విద్యాలయ అధ్యక్షుడు నారాయణ పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

పుత్తూరు, న్యూస్‌టుడే: సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పుత్తూరు నోడల్ బ్యాంకు మేనేజరు హరిత పేర్కొన్నారు. పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం పంచాయతీ కైలాసపురంలో ఆర్‌బీఐ సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఎఫ్ఎల్ కౌన్సిలర్ బాబు, వీబీఎస్ రాజు, హేమాద్రి, మహేష్, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అంతర్జాలాన్ని సురక్షిత పద్ధతుల్లో వినియోగించాలి

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: అంతర్జాలాన్ని సురక్షిత పద్ధతుల్లో వినియోగిస్తే ఎటువంటి ఇబ్బందులు ఎదురుకావని జిల్లా ఎన్‌ఐసీ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవాన్ని మంగళవారం స్థానిక పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఇంటర్నెట్ వినియోగంపై ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా ఐటీ మేనేజర్ రమేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు, అధ్యాపకులు

కార్మికుల సమ్మె విజయవంతానికి పిలుపు

పుత్తూరు, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి నాయకులతో కలిసి పిలుపునిచ్చారు. పుత్తూరులో మంగళవారం ఈ మేరకు గోడపత్రికలు ఆవిష్కరించారు.

● **నగరి, న్యూస్‌టుడే:** నగరి సీపీఐ పార్టీ కార్యాలయంలో సమ్మె గోడప్రతులను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కోదండయ్య, నాయకులు మంగళవారం ఆవిష్కరించారు.

నాలుగు రోజులు రైల్వే గేటు మూత

చిత్తూరు(కొంగారెడ్డిపల్లి): చిత్తూరు నగరంలోని మెసానికల్ మైదానం వద్ద ఉన్న రైల్వేగేటును నాలుగు రోజుల పాటు మూసేయనున్నట్లు ఆ శాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారులు తెలిపారు. స్థానికంగా వర్షపు నీరు పారేందుకు చేపడుతున్న డ్రైన్ పనుల కోసం ఈ నెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు గేటును మూయనున్నట్లు చెప్పారు.

గుంతలు, దుమ్ములో ప్రయాణం

చిత్తూరు నగరం సంతపేట పరిధిలోని చవటపల్లి-మురకంబట్టు మార్గంలో ప్రయాణం గుంతల రహదారిలో దుమ్ముతో అన్నట్లుగా మారింది. మరమ్మతు పనుల నిర్వహణ లేకపోవడంతో ఏళ్లుగా ఎటువంటి మార్పులేదు. వర్షాకాలంలో రోడ్డుపై బురద చేరుతోంది. నీరు తగ్గాక దుమ్ము రేగుతోంది. అధికారులు నిర్వహణ పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, చిత్తూరు(క్రీడలు)**

బోర్డు లేక.. ఇక్కట్లు తప్పక

బెంగుళూరు-చెన్నై జాతీయ రహదారి చిత్తూరు జిల్లా కేంద్రం మీదుగా వెళ్తుంది. నగర శివారులోని కలెక్టరేట్ వద్ద ఫ్లైఓవర్ నిర్మించారు. చెన్నై, వేలూరు వంటి ప్రాంతాల నుంచి నగరంలోకి రావాలంటే ఫ్లైఓవర్ ఎక్కకుండా పక్కన ఉన్న మార్గంలో రావాలి. ఇక్కడ సూచికలు, బోర్డులు ఏర్పాటు చేయకపోవటంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం ఓ కారు నగరంలోకి రావాల్సి ఉండగా.. బోర్డు ఏర్పాటు చేయకపోవటంతో ఫ్లైఓవర్ ఎక్కేశారు. వెంటనే తేరుకుని మళ్లీ వెనక్కు వచ్చి వంతెన పక్కనున్న మార్గంలో వెళ్లారు. నిత్యం అనేక మంది చోదకుల పరిస్థితి ఇలాగే ఉందని స్థానికులు వాపోతున్నారు.
- **ఈనాడు, చిత్తూరు**

మలుపు.. భీతిగొలుపు

ఆముదాల పంచాయతీ రంగాపురం క్రాస్ వద్ద మలుపు ప్రమాదకరంగా మారింది. చిత్తూరు-బలిజకండ్రిగ ప్రధాన రహదారిలో చాలాచోట్ల ప్రమాదకరంగా ఉన్న మలుపుల వద్ద హెచ్చరిక, సూచికలు బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. రహదారి పక్కన పిచ్చిమొక్కలు పెరిగి ఎదురొచ్చే వాహనాలు కనిపించడం లేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. - **న్యూస్‌టుడే, పాలసముద్రం**

ఏళ్లుగా.. అసంపూర్తిగా

కృష్ణజిమ్మాపురం పంచాయతీ కొండం గ్రామంలో నిర్మిస్తున్న సచివాలయ భవనం, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణాలు ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందాన నిలిచిపోయాయి. మండలానికి 9 సచివాలయ భవనాలు మంజూరయ్యాయి. మొదటిగా మండలంలో భూమిపూజ చేసిన ఈ భవనం సైతం ఇంకా పూర్తి కాలేదు. ఇప్పటికైనా అసంపూర్తి భవనాలపై దృష్టి సారించి పూర్తి చేస్తే ప్రజలకు సేవలందించడానికి అధికారులకు సులభంగా ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. - **న్యూస్‌టుడే, పాలసముద్రం**

నాడు-నేడు.. అక్రమాలు చూడు

చిత్తూరులోని కట్టమంచిలో ఉన్న నగరపాలిక ప్రాథమిక పాఠశాలలో వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు-నేడు కింద పనులు చేపట్టారు. మూడేళ్లు కూడా నిండకనే గోడలు నెర్రెలు చీలి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. భవనాలు పెచ్చులూడుతూ అక్రమాలకు ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి. నాణ్యత లేని నిర్మాణాలు చేపట్టి పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. - **ఈనాడు, చిత్తూరు**

క్రైం కార్నర్

ఇందిరా కాలనీలో కోళ్ల మృతి

కార్వేటినగరం, న్యూస్‌టుడే: ఆర్‌కేవీబీపేట పంచాయతీ ఇందిరా కాలనీకి సమీపంలోని రైతు గోపికి చెందిన కోళ్ల ఫారంలో మంగళవారం 450 కోళ్లు మృతి చెందాయి. నాలుగు రోజులుగా సుమారు 2 వేల కోళ్లు మరణించడంతో జిల్లా యంత్రాంగం సంఘటనా స్థలాన్ని పరిశీలించి కోళ్ల నుంచి నమూనాలను సేకరించారు. భోపాల్‌కు పరీక్షల నిమిత్తం పంపారు. పశు సంవర్ధకశాఖ జేడీ ఉమామహేశ్వరి కోళ్ల ఫారంను తనిఖీ చేసి.. వ్యాధి ఇతర ప్రాంతాలకు సోకకుండా బయో సెక్యూరిటీ చర్యలు చేపట్టారు.

ఏడుగురికి రూ.70 వేల జరిమానా

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ పట్టుబడిన ఏడుగురికి న్యాయస్థానం రూ.70 వేలు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ నిత్యబాబు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టగా.. ఏడుగురు మద్యం మత్తులో వాహనాలను నడుపుతున్నట్లు గుర్తించారు. దీంతో వారిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా.. న్యాయమూర్తి పరిమళదేవి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున రూ.70 వేలు జరిమానా విధించారు.

తప్పుడు ప్రచారంపై కేసు నమోదు

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: హెరిటేజ్ పాల ఉత్పత్తులపై సోషియల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు చిత్తూరు ఒకటో పట్టణ సీఐ మహేశ్వర్ తెలిపారు. సోషియల్ మీడియాలో ఎక్స్ వేదికగా వాయిస్ ఆఫ్ ఆంధ్ర పేరుతో ఓ వ్యక్తి హెరిటేజ్ పాల ఉత్పత్తుల్లోని పాలు, నెయ్యి '0' శాతం ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు చిత్తూరు తెదేపా పట్టణ అధ్యక్షుడు సాయికుమార్ ఫిర్యాదు చేశారు. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తూ.. సంస్థ పేరు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పేరును దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నట్లు సాయికుమార్ ఆరోపించారు. దీంతో కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

భూమి విషయమై ఘర్షణ

ఐరాల, న్యూస్‌టుడే: మద్దిపట్లపల్లె గ్రామంలో గ్రామకంఠం భూమి విషయమై కొందరు ఘర్షణ పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు కాణిపాకం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

ప్రోత్సాహంతో దివ్యాంగుల ఆరోగ్యం మెరుగుదల

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: ప్రత్యేక ప్రతిభావంతులను ప్రోత్సహించడంతోనే వారి ఆరోగ్యంలో మెరుగుదల వస్తుందని ఎంఈవో ఆంజనేయులశెట్టి అన్నారు. ఇటీవల జిల్లాస్థాయి సాంస్కృతిక, చిత్రలేఖన పోటీల్లో విజేతలుగా నిలిచిన దివ్యాంగులైన జయశ్రీ రేణుశ్రీ, కేతన్‌సాయి, కిషోర్, విష్ణు, వైభవ్‌ను స్థానిక హైస్కూలు ఆవరణలో మంగళవారం హెచ్‌ఎంలు సుబ్బరామయ్య, వసంత, ఉపాధ్యాయులు అభినందించారు. సహిత సమన్వయకర్తలు పుష్పావతి, వరదారెడ్డి పాల్గొన్నారు.

విజేతలను అభినందిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

పీహెచ్‌సీలో సిబ్బంది ఉండటం లేదు

సమావేశంలో ఎంపీపీ గీత, అధికారులు

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: బీఎన్‌ఆర్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని, మందుల కొరత ఉందని ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. శాఖల వారీగా అధికారులు మాట్లాడుతున్న నేపథ్యంలో ఆయా శాఖలపై ప్రజాప్రతినిధులు లోపాల్ని ప్రశ్నించారు. ప్రధానంగా బీఎన్‌ఆర్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సేవలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీపీ గీత, ఎంపీడీవో శ్రీనివాసులు సమస్యల్ని పరిష్కరిస్తామన్నారు. తహసీల్దారు కల్యాణి పాల్గొన్నారు.

'హిందువుల మనోభావాలు దెబ్బతీసిన వైకాపా'

ఐరాల, న్యూస్‌టుడే: శ్రీవారి లడ్డూ తయారీలో నాటి వైకాపా ప్రభుత్వం కల్తీ నెయ్యి ఉపయోగించి హిందువుల మనోభావాలు దెబ్బతీసిందని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన కార్యదర్శి ఎ.పి.శివయ్య ఒక ప్రకటనలో విమర్శించారు. చేసిన తప్పును అంగీకరించి క్షమించమని అడగాల్సింది పోయి.. వైకాపా నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.

మామిడిలో సస్యరక్షణతో నాణ్యమైన దిగుబడి

పెనుమూరు, న్యూస్‌టుడే: మామిడి పంటలో నాణ్యమైన దిగుబడులు పొందాలంటే సమగ్ర సస్యరక్షణ చర్యలు అవసరమని రాస్ కేవీకే శాస్త్రవేత్తలు సుధాకర్, శ్రీనివాసులు, అనిల్‌కుమార్ సూచించారు. మంగళవారం పెనుమూరులో కోకోకోలా ఫౌండేషన్ సహకారంతో మామిడిలో సమగ్ర పంట యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యానశాఖ అధికారిణి లక్ష్మీప్రసూన, ఏవో సుహార్‌లత, పులిగుంటీశ్వర ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు హరికృష్ణారెడ్డి, తెదేపా మండలాధ్యక్షుడు రుద్రయ్యనాయుడు పాల్గొన్నారు.

గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన అవసరం

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: విద్యార్థినులందరికీ గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన అవసరమని చిత్తూరు మహిళా పోలీసు స్టేషన్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. నగరంలోని బీఎస్ కణ్ణన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, బాల్య వివాహాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఎస్సై శివశంకర్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు

నక్కలవాగులోకి పారిశ్రామిక వ్యర్థాలు

వడమాలపేట, న్యూస్‌టుడే: కల్లూరు గ్రామ సమీపంలోని పారిశ్రామిక వ్యర్థాలు నక్కలవాగులో కలిసి విషపూరితం చేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని తిరుపతి కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ప్రభాకర్‌కు ప్రజలు మంగళవారం వినతిప్రతం అందజేశారు. పలుమార్లు పరిశ్రమ యాజమాన్యం, కాలుష్య నియంత్రణ మండలి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని విమర్శించారు. ఈఈ ప్రభాకర్ స్పందించి రెండు రోజుల్లో పరిశ్రమలపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

నియామకం

వేణుయాదవ్

నింద్ర: భాజపా ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని ఐర్‌కండ్రిగకు చెందిన వేణుయాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు చిత్తూరు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కైలాసం, జిల్లా భాజపా అధ్యక్షుడు జగదీశ్వర్‌నాయుడు ప్రకటించారు.

డ్రోన్ నిఘాతో నేరాల కట్టడి

పాలసముద్రం, న్యూస్‌టుడే: డ్రోన్ ద్వారా ప్రత్యేక నిఘా చేపట్టి మండలంలో నేరాలను కట్టడి చేయాలని కార్వేటినగరం సర్కిల్ సీఐ హనుమతప్ప పేర్కొన్నారు. మంగళవారం క్రిష్ణజిమ్మాపురం పంచాయతీ కొండం గ్రామ పరిసర ప్రాంతంలో సీఐ డ్రోన్‌తో తనిఖీలు చేపట్టారు. అసాంఘిక ప్రదేశాలను గుర్తించి చర్యలు చేపట్టారు. ఎస్సై రాజశేఖర్ పాల్గొన్నారు.

భాజపా జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడిగా వెంకటేష్

శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: భాజపా జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడిగా మండలంలోని జీఎంఆర్‌పురం గ్రామానికి చెందిన వెంకటేష్ యాదవ్ రెండోసారి ఎన్నికయ్యారు. చిత్తూరులో జరిగిన పార్టీ ఓబీసీ సమావేశంలో జిల్లా ఓబీసీ అధ్యక్షుడు కైలాసం వెంకటేష్ యాదవ్‌కు అవకాశం కల్పించారని మంగళవారం ఒక ప్రకటనలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజేంద్రన్, పార్టీ మండల అధ్యక్షుడు జ్యోతిరెడ్డి తెలిపారు.

ప్రణాళికతో చదివితే వందశాతం ఉత్తీర్ణత

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: ప్రణాళికబద్ధంగా చదివితే పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించవచ్చని ఉప సాంఘిక సంక్షేమాధికారి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన జీడీనెల్లూరులో సర్పంచి సుబ్రహ్మణ్యం, సంక్షేమాధికారిణి సులోచన, సమన్వయకర్తలు నళిని, వసంతతో కలిసి బాలికలకు పదోతరగతి ప్రణాళిక పుస్తకాలను పంపిణీ చేశారు.

కార్యశూరులు

★ క్రీడల్లో గంగమ్మగుడి విద్యార్థుల ప్రతిభ

శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: మండలంలోని గంగమ్మగుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడల్లో రాణిస్తున్నారు. వ్యాయామ దర్శకుడు లోకనాథం సహకారంతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడా ఆణిముత్యాలుగా వెలుగొందుతున్నారు. ఇటు పాఠశాలకు, అటు తల్లిదండ్రులకు పేరు తీసుకొస్తున్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో సత్తా

ఎస్సార్‌పురం మండలం అంకనపల్లి గ్రామానికి చెందిన కుమారస్వామి, దీప దంపతుల కుమారుడు **మధు** 10వ తరగతి చదువుతున్నాడు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన మధు పది పరీక్షలకు సన్నద్ధమవుతూనే బేస్‌బాల్ క్రీడలో పట్టు సాధించాడు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తాచాటాడు. మరింత శిక్షణ పొంది ఒలింపిక్స్‌లో రాణించడమే తన లక్ష్యమని చెబుతున్నాడు.

అండర్-19 వాలీబాల్‌లో..

గుడిపాల మండలం పచ్చనపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ, ప్రశాంతి దంపతుల కుమార్తె **ప్రియ** 9వ తరగతి చదువుతోంది. చిన్నప్పటినుంచి వాలీబాల్ క్రీడపై ఉన్న ఆసక్తికి తోడు వ్యాయామ ఉపాధ్యాయుడు లోకనాథం సహకారంతో ఆ క్రీడపై పట్టు సాధించింది. జాతీయ స్థాయిలో పతకం సాధించడమే లక్ష్యంగా శిక్షణ పొందుతోంది. ఇటీవల జరిగిన సెపక్‌తక్రా అండర్-19 బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయిలో పాల్గొని విజయం సాధించింది.

తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి

శెట్టివానత్తం గ్రామానికి చెందిన మురళి, అనిత దంపతుల కుమారుడు **కార్తీక్** 9వ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు కూలీలు. వారు పడుతున్న కష్టాన్ని చిన్నప్పటి నుంచి చూస్తున్న కార్తీక్ తను బాగా ఎదిగి తల్లిదండ్రుల కష్టాల్ని తీర్చాలనుకున్నాడు. చదువుపై దృష్టి సారిస్తూనే బేస్‌బాల్ క్రీడపై పట్టు సాధించాడు. ఇటీవల రైల్వేకోడూరులో జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో విజయం సాధించాడు. ఐపీఎస్ కావాలనేది తన లక్ష్యంగా చెబుతున్నాడు.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం

ఆశాజనకంగా మామిడి పూత

మామిడి పూత ఆశాజనకంగా ఉండటంతో రైతులు సంబరపడుతున్నారు. మంచు ప్రభావంతో మొన్నటి దాకా పూత ఆలస్యం కావడంతో రైతులు ఆందోళనకు లోనయ్యారు. ఎండ తీవ్రత పెరగడం, మందుల పిచికారీతో మామిడి చెట్లలో పూత విరబూసింది. గతేడాది తోతాపురికి గిట్టుబాటు ధర లేక మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది కొమ్మకొమ్మకూ మామిడి విరబూసి రైతుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. - న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె

ధర్నా విజయవంతం చేయండి

గంగవరం, న్యూస్‌టుడే: చిత్తూరు కలెక్టరేట్ వద్ద 13న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు రామ్మూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యావనరుల భవనం వద్ద ఇందుకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పురపాలిక పరిధిలోని శాంతి లే-అవుట్‌లో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. పారిశుద్ధ్య పనులు చేపట్టాలి.- మహేష్, కుప్పం

సమాధానం: పారిశుద్ధ్య పనులు చేపట్టేలా సిబ్బందిని ఆదేశిస్తాం. - శ్రీనివాసరావు, కమిషనర్

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: రెక్కమానుక్రాస్ వద్ద మురుగు కాలువలను శుభ్రం చేయాలి. - వీరభద్ర

సమాధానం: సిబ్బందిని పంపి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: సమస్య: తీర్థంలోని పసలమంద కాలనీలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ బోరుకు మోటారు అమర్చి నీటి సమస్య పరిష్కరించాలి. నెల రోజులుగా ప్రజలు తాగునీటి సమస్యతో అవస్థలు పడాల్సి వస్తోంది. - స్థానికులు

సమాధానం: తీర్థంలోని పసలమంద కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - సురేష్, కార్యదర్శి

శాంతిపురం, న్యూస్‌టుడే: సమస్య: కేపీమిట్టలోని ప్రాథమిక పాఠశాల పక్కన వీధిలో మురుగు నిల్వల వల్ల దోమలు, దుర్వాసన సమస్య ఎదురవుతోంది.- రామిరెడ్డి

సమాధానం: మురుగు తొలగించి పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం. - ఈశ్వరన్న, డిప్యూటీ ఎంపీడీవో

వంద పనులు.. రూ.77 లక్షల ఖర్చు

ఉపాధి పనుల వివరాలు చదువుతున్న డీఆర్‌పీ రవి

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని బండకిందపల్లె పంచాయతీలో గతేడాది ఉపాధి హామీ పథకంలో భాగంగా 100 పనులు చేశారని తనిఖీ సిబ్బంది రవి వివరించారు. గ్రామంలో వేతనదారులు, మెటీరియల్‌కు రూ.77 లక్షలు ఖర్చు చేశారన్నారు. జాబ్‌కార్డులు, కూలీల వివరాలు సేకరించి పూర్తిస్థాయిలో తనిఖీలు చేస్తామన్నారు. త్వరలో జరగనున్న సామాజిక తనిఖీ సమావేశంలో వివరాలు వెల్లడిస్తామన్నారు. సర్పంచి అఫ్సర్ బాషా, కార్యదర్శి రమణ, రైతులు, పాల్గొన్నారు.

కన్నుపడిందా.. కబ్జానే..!

✦ ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలకు యత్నం

పెద్దపంజాణి, బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూమిపై కన్నేశారు. రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన బోర్డును తొలగించారు.. ఎవరేం చేస్తారనే ధైర్యంతో నిర్మాణాలు చేపట్టారు. పెద్దపంజాణి మండలం చిన్నారికుంట, మట్టిగానిపల్లెలకు చెందిన కొందరు చిన్నారికుంట వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారు.

ప్రభుత్వ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి స్థలాన్ని చదును చేసేందుకు యత్నిస్తున్నారు. అంతే కాకుండా నిర్మాణాలకు అవసరమైన పునాదిరాళ్లను సైతం స్థలంలో ఉంచడం గమనార్హం.

చిన్నారికుంటకు తూర్పు భాగంలో 6.30ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. తులసమ్మగుడి-పెద్దారికుంట ప్రధాన మార్గంలో ఓ ప్రైవేటు హేచరీ సమీపంలో ఈ భూమి ఉంది. ఇక్కడ ప్రస్తుతం ఎకరా రూ. 50లక్షలు పలుకుతోంది. దీంతో అక్రమార్కుల కన్ను ప్రభుత్వ భూమిపై పడింది. స్థలాన్ని లేఅవుటుగా మార్చి విక్రయించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

చిన్నారికుంట సమీపంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి

చర్యలు తీసుకుంటాం

చిన్నారికుంట గ్రామం వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి మట్టి, రాళ్లను నింపుతున్నారనే విషయం మా దృష్టికి వచ్చింది. పరిశీలించి స్థలంలోకి ఎవరూ ప్రవేశించకుండా చర్యలు తీసుకుంటాం. - రామ్మూర్తి, తహసీల్దార్

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న నాయకులు

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని 30 మంది అనారోగ్య బాధితుల వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 43 లక్షల సాయాన్ని మండల నాయకులు బాధితులకు అందజేశారు. మంగళవారం బాధితుల ఇళ్ల వద్దకే వెళ్లి ఇందుకు సంబంధించిన చెక్కులను అందజేశారు. పేద కుటుంబాల్లో అనారోగ్యం బారిన పడిన వారిని ఆర్థికంగా ఆదుకునే క్రమంలో సీఎం చంద్రబాబునాయుడు సాయాన్ని అందిస్తున్నారని మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, మాజీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మంజునాథ్‌గౌడ, క్లస్టర్ ఇన్‌ఛార్జులు రాజేంద్ర, నాయకులు నాగరాజ, మణి గోపాల్, చంద్ర, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు. **కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే:** మండలంలోని జరుగు, మోట్లచేను పంచాయతీ కేంద్రాల్లో బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు రాజాగోపాల్, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి సాంబశివం, కడా సభ్యులు రామచంద్ర, క్లస్టర్ ఇన్‌ఛార్జి శ్రీనివాసులు పాల్గొన్నారు.



కుప్పం గ్రామీణ: మోట్లచేనులో వ్యక్తికి చెక్కు అందిస్తున్న నాయకులు

వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు

శాంతిపురం: మండల పరిధి జంగాలపల్లెలోని శ్రీభద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12న గురువారం నుంచి 16వ తేదీ సోమవారం వరకు జరుగుతాయని గ్రామస్థులు తెలిపారు. శుక్రవారం కల్యాణోత్సవం, శనివారం రుద్రాభిషేకం, రథోత్సవం, ఆదివారం రుద్రాభిషేకం, తోమాలసేవ, శివరాత్రి జాగారం, సోమవారం అగ్నిగుండం, వృషభవాహనసేవ తదితర ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

సమస్యలు విన్నారు.. పరిష్కారం చూపారు

స్పందనకు వందనం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణం రాధాకృష్ణా రోడ్డు, ఎంఆర్‌రెడ్డి కూడలి, ప్యాలెస్ రోడ్డు కూడలి ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య ఉండేది. ఈ విషయమై 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకుతోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అర్బన్ సీఐ శంకరయ్య ఆ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు. ✦ కుప్పం పట్టణం టీబీ రోడ్డులో మురుగు కాలువల్లో పారిశుద్ధ్య సిబ్బంది వ్యర్థాలు తొలగించారు.

మోటారుకు మరమ్మతు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని శెట్టిపల్లెలో పంచాయతీ మరమ్మతుకు గురైన బోరు మోటారును పంచాయతీ కార్యదర్శి ప్రభుదాస్ మంగళవారం బాగు చేయించారు.

కాలువలు శుభ్రం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రజకవీధిలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వీధిలోని కాలువల్లో మురుగు తొలగించి శుభ్రం చేశారు. దోమల నివారణకు ఫాగింగ్ చేశారు.

అధికారుల నిర్లక్ష్యం.. చోదకులకు సంకటం

పలమనేరులో..

పారిశ్రామికవాడ రోడ్డు

పలమనేరులోని పారిశ్రామికవాడలో రోడ్డు దుస్థితికి చేరింది. కంకర తేలి ఉండటంతో నడిచేందుకు.. వాహనాల్లో రాకపోకలు సాగించేందుకు వీల్లేని విధంగా దర్శనమిస్తోంది. అంతర్గత రోడ్లలో ఒక్కటి కూడా సక్రమంగా లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు చేయాల్సిన అవసరముంది.

శాంతిపురం మండలం చిన్నగాండ్లపల్లె రోడ్డులో ప్రమాదకర మలుపు

గ్రామీణ రోడ్లు, ప్రధాన మార్గాలు నిర్వహణ లేక దెబ్బతింటున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. గుంతలు పడిన రోడ్లను బాగు చేయకపోవడంతో ప్రయాణం ఇబ్బందిగా ఉంటోందని చోదకులు వాపోతున్నారు. మలుపులు, వేగ నియంత్రిక వద్ద ఎలాంటి సూచికలు లేకపోవడంతో చీకట్లో ప్రమాదాల బారిన పడుతున్నామని ద్విచక్ర వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **- పలమనేరు, శాంతిపురం, పెద్దపంజాణి, న్యూస్‌టుడే**

మలుపుల్లో ప్రమాద ఘంటికలు

శాంతిపురం మండలం చిన్నగాండ్లపల్లె బీటీ రహదారిలో ప్రమాదకర మలుపుల్లో తరచూ అనర్థాలు చోటుచేసుకొంటున్నాయి. కుప్పం-పలమనేరు జాతీయ రహదారి నుంచి పొన్నేపల్లె, ముల్లూరు, కృష్ణాపురం, చిన్నగాండ్లపల్లె మీదుగా కర్ణాటక సరిహద్దు వరకు దాదాపు ఆరు కిలోమీటర్ల పరిధి రోడ్డును ఇటీవల రూ.1.2 కోట్లలో అభివృద్ధి చేశారు. వాహనాల రాకపోకలు అధికం కావడం.. మలుపుల్లో సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

పెద్దపంజాణి మండలంలోని రాయలపేట-నాగిరెడ్డిపల్లె మార్గం అధ్వానంగా మారింది. కొన్నేళ్లుగా రోడ్డు మరమ్మతుకు నోచుకోలేదు. వడ్డికుంట మొరవ వద్ద తారురోడ్డు పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. విద్యార్థులు, వృద్ధులు ఈ మార్గంలో వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు.

లక్ష్యం నీరుగారుతోంది..!

పురపాలిక పరిధిలోని మోడల్ కాలనీలో తాగునీటి అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసిన నీటి ట్యాంకుపై సిబ్బంది నిర్వహణ లోపం కారణంగా నీరు నిండి పొంగి పొర్లుతోంది. ట్యాంకును శుభ్రం చేసి నెలల గడుస్తుండటంతో కలుషిత నీరు సరఫరా అవుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకు చుట్టూ పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి విషసర్పాలకు ఆవాసాలుగా మారింది. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా.. ట్యాంకును శుభ్రం చేయించి ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న ఎంపీపీ రెడ్డెప్ప

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామ, మండలస్థాయి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని ఎంపీపీ రెడ్డెప్ప పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. అభివృద్ధి పనుల ప్రగతిపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. బొల్లోనికుంట, ధర్మపురి గ్రామాల్లో పంచాయతీ బోర్లకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. లక్కనపల్లె జగనన్న కాలనీ, తీర్థం కాలనీలో మోటారు ఏర్పాటు, తిమ్మయ్యగారిపల్లెలో మినీ ట్యాంకు అమర్చి తాగునీటి సమస్య తీర్చాలని సభ్యులు కోరారు. రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ పారదర్శకంగా చేపట్టాలని ప్రజా ప్రతినిధులు అధికారులను ప్రశ్నించారు. దేవదొడ్డి చెరువుకు హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు విడుదల చేయాలని సర్పంచి ముంతాజ్‌బేగం విన్నవించారు. అధికారులు శాఖల వారీగా ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కేశవులు, ఎంపీడీవో ఆనంద బాబు, ఎస్సై చందనప్రియ, ఆర్ఐ దామోదర్ పాల్గొన్నారు.

వ్యర్థాలు వేస్తూ.. చెరువు పూడ్చుతూ..!

కుప్పం చెరువుకట్టపై ఉన్న ఖాళీ స్థలంలో కుప్పంలోని శిథిల భవనాల వ్యర్థాలను పారబోస్తున్నారు. దీని కారణంగా చెరువు స్థలం ఆక్రమణకు గురవడమే కాకుండా, చెరువులోకి వ్యర్థాలు చేరుతున్నాయి. చెరువులో నీటి సామర్థ్యం పెంచేందుకు మళ్లీ రూ.లక్షలు వెచ్చించి పూడిక తీయాల్సి వస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావు వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

మూగజీవాల దప్పిక తీర్చరూ..?

మండల పరిధి తిమ్మనాయనపల్లిలో పశువుల దప్పిక తీర్చేందుకు నిర్మించిన తొట్టె నీరులేక నిరుపయోగంగా దర్శనమిస్తోంది. దీంతో మూగజీవాలు దప్పిక తీర్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మూగజీవాల దప్పిక తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుడుపల్లె

మురుగు.. ఎప్పటికి కనుమరుగు

శాంతిపురం మండలం తుమ్మిశి పంచాయతీ తులసినాయనపల్లెలో మురుగునీటి నిల్వల వల్ల స్థానికులు దోమలు, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. కాలనీలో డ్రైనేజీ కాలువలు పూడిపోవడంతో.. నివాసాల ఎదుట మురుగు పేరుకుపోతోంది. నెలల తరబడి మురుగు నిల్వలతో అసౌకర్యం తప్పడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పారిశుద్ధ్యంను మెరుగుపరచాల్సిందిగా కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, శాంతిపురం**

నిర్మించి.. వినియోగం విస్మరించి

శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీలో వైకాపా ప్రభుత్వం ప్రచార్భాటంగా నిర్మించిన బీఎంసీ భవనం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. కుప్పం-పలమనేరు జాతీయ రహదారి సమీపంలో..మాదనపల్లె రోడ్డు పక్కన రూ.17 లక్షలతో నిర్మించిన భవనం అలంకారప్రాయంగా మారడంతో చుట్టూ పొదలు, పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి. అధికారులు స్పందించి భవనాన్ని సామాజిక అవసరాలకు వినియోగించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, శాంతిపురం**

మనస్తాపంతో వృద్ధుడి ఆత్మహత్య

గంగవరం, న్యూస్‌టుడే: మనస్తాపంతో వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఆలకుప్పంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రామకృష్ణప్ప(60) ఒంటరిగా ఉంటున్నారు. కుమారుడు, కుమార్తె బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లారు. ఈ క్రమంలోనే జీవితంపై విరక్తి చెంది గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తేనెటీగల దాడిలో ఇద్దరికి గాయాలు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధి మోట్లచేను గ్రామ సచివాలయం వద్ద పొలం పనులు చేస్తున్న రాజమ్మ, త్రిమూర్తిపై మంగళవారం తేనెటీగలు దాడి చేశాయి. సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగి పిచ్చి మొక్కలకు నిప్పు పెట్టడంతో ఈ ఘటన జరిగింది. బాధితులకు స్వల్ప గాయాలైనట్లు గ్రామస్థులు తెలిపారు.

క్రైం కార్నర్

ఆసుపత్రి వెనుక మృతదేహం

కల్లూరు, న్యూస్‌టుడే: కల్లూరు ప్రభుత్వాసుపత్రి వెనుక గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న ఎస్సై వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆయన వయసు 60 ఏళ్లు పైబడి ఉంటాయని తెలపారు. సగం శరీరం కాలిపోయి ఉండటంతో అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఏడుగురికి రూ.70 వేల జరిమానా

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ పట్టుబడిన ఏడుగురికి న్యాయస్థానం రూ.70 వేలు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ నిత్యబాబు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టగా.. ఏడుగురు మద్యం మత్తులో వాహనాలను నడుపుతున్నట్లు గుర్తించారు. దీంతో వారిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా.. న్యాయమూర్తి పరిమళదేవి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున రూ.70 వేలు జరిమానా విధించారు.

ఈ-పంట నమోదుతో ప్రయోజనం

✦ ఈనెల 20తో ముగియనున్న గడువు

ఈ-క్రాప్ బుకింగ్ చేస్తున్న జిల్లా అధికారులు

రామకుప్పం, న్యూస్‌టుడే: వ్యవసాయానికి ప్రోత్సాహం, అన్నదాతకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం వివిధ రకాల పథకాలు అమలు చేస్తోంది. ఆయా సేవలు రైతులకు పారదర్శకంగా అందించేందుకు ఈ-పంట విధానం ప్రవేశపెట్టింది. ప్రస్తుతం రబీలో సాగు చేసిన పంటల నమోదు ఈనెల 20 లోపు పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది సాగు చేసిన, సాగు చేయని భూములన్నింటినీ యాప్‌లో నమోదు చేయాలని అధికారులు ఆదేశాలు ఇవ్వడంతో వ్యవసాయ అధికారులు పొలం బాట పట్టారు.

సాగు చేయని భూములు సైతం...

ఈ-పంట నమోదు కోసం వ్యవసాయ శాఖ, పంట రకం, సర్వే నంబరు, సాగు విస్తీర్ణం, సాగునీటి వనరులు వంటి వివరాలు ఏటా ఈ-క్రాప్ నమోదులో చేస్తారు. కాగా ఈసారి పంట సాగు చేయని భూములను సైతం నమోదు చేయాల్సి ఉంది. ఎంపిక చేసిన సర్వే నంబరులోని పొలానికి వెళ్లి రైతుతో పాటు పంట చిత్రం, అలాగే సాగు చేయకున్నా చిత్రం తీసుకోవాలి. పూర్తి వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది.

క్షేత్రస్థాయిలో సమస్యలు

ఆధార్ నంబరు చరవాణి నంబరుకు అనుసంధానం అయి ఉండాలి. కొంత మంది రైతులు ఇంకా చేసుకోలేదు. దీంతో నమోదు ఆలస్యమవుతోందని అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఈ నెల 20 లోపు పూర్తిచేయాలని చెబుతున్నా ఆ సమయానికి పూర్తి చేసే పరిస్థితి కనిపించడం లేదు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో హెల్ప్‌లైన్

పలమనేరు, న్యూస్‌టుడే: రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖకు సంబంధించి సేవల విషయంలో ఇబ్బందులు ఉంటే టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చు. ఆ మేరకు పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మంగళవారం నుంచి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ప్రజల కోసం ఈ వెసులుబాటు కల్పించింది. పత్రాల రిజిస్ట్రేషన్ ఆలస్యం, సిబ్బంది అనుచిత ప్రవర్తన, అధిక రుసుము వసూలు, స్టాంప్ డ్యూటీ, మార్కెట్ విలువ సమస్యలు ఉంటే 1100 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

శాంతిపురం, న్యూస్‌టుడే: కెనమాకులపల్లె పంచాయతీలో యూరియా పంపిణీలో అక్రమాలు చోటుచేసుకోవడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు కుప్పం ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ నాగరాజు మంగళవారం విలేకరులకు తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా పంపిణీలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. రైతుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తున్నారనే విషయాన్ని కూడా కలెక్టర్‌తో పాటు ఏఎంసీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ప్రయోగాలతో విజ్ఞానం సొంతం

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

పలమనేరు, న్యూస్‌టుడే: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి ప్రయోగాలు చేయడం ద్వారా విజ్ఞానాన్ని సంపాదిస్తారని సీనియర్ జన విజ్ఞాన వేదిక నాయకులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జన విజ్ఞాన వేదిక నిర్వహించే యురేకా సైన్స్, ఎక్స్‌పో సైన్స్ ప్రయోగాల వీడియోలను జన విజ్ఞాన వేదిక కార్యాలయానికి పంపాలన్నారు. ఇన్నోవేషన్ టెక్నాలజీ, పర్యావరణ, వ్యవసాయం, అపోహలు, శాస్త్రీయ వివరణ అనే అంశాలపై వీడియోలను పోటీలకు పంపిస్తామన్నారు. వీటికి రాష్ట్రస్థాయిలో బహుమతులు ఉంటాయన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుగంధర్, గిరిధరమూర్తి, విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బాబు పాల్గొన్నారు.

ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించేందుకు ప్రాసెసింగ్ యూనిట్‌ను త్వరలో ప్రారంభిస్తున్నట్లు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. డంపింగ్ యార్డుకు చేరుకున్న యంత్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. త్వరలో యూనిట్‌ను ప్రారంభించి, చెత్త ద్వారా సంపద సృష్టి చేయనున్నట్లు ఆయన వివరించారు.

బోయకొండపై స్కానర్ సేవలు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: బోయకొండ గంగమ్మ దేవస్థానానికి సంబంధించిన జనరల్ ఖాతాలు, నిత్యాన్నదానం, గోసంరక్షణ తదితర ఖాతాలకు స్కానర్లను ఈవో ఏకాంబరానికి ఏపీజీబీ చౌడేపల్లె శాఖ మేనేజరు సత్యనారాయణరెడ్డి అందజేశారు. ముందుగా స్కానర్లు ఉన్న పోస్టర్లను ఆవిష్కరించారు. ఇకపై విరాళాలను స్కానర్ ద్వారా అందించాలని సూచించారు.

నేడు మామిడి రైతుల సదస్సు.. బంగారుపాళ్యం: స్థానిక మార్కెట్ యార్డులో బుధవారం మామిడి పంట సస్యరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల ఉద్యాన శాఖ అధికారి సాగరిక తెలిపారు.

శిథిల స్తంభం ఏ క్షణాన కూలేనో..!



కుప్పంలో విద్యుత్తు స్తంభం పరిస్థితి

వెలుగులు పంచే విద్యుత్తు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పలు చోట్ల విద్యుత్తు స్తంభాలు ఒరిగి పాడైనా.. తీగలు చేతి కందే ఎత్తులో ఉన్నా అధికారులు స్పందించడం లేదు. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు తెలిపినా చొరవ చూపడం లేదని ప్రజలు వాపోతున్నారు. **- కుప్పం పట్టణం, బైరెడ్డిపల్లె న్యూస్‌టుడే**

కర్ర సాయంతో..

బైరెడ్డిపల్లె మండలంలోని రామనపల్లెలో భజన మందిరం వద్ద విద్యుత్తు స్తంభం శిథిలమై ప్రమాదకరకంగా మారింది. స్తంభం అడుగు భాగంలో ఇనుప కమ్మీలు విరిగిపోవడంతో ఏక్షణాన కూలుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శిథిల స్తంభాన్ని మార్చడానికి కొత్తగా స్తంభం ఏర్పాటు చేసినా తీగలు మార్పు చేసి పాత స్తంభం తొలగించడంలో జాప్యం జరుగుతోంది. తీగలు చేతి కందే ఎత్తులో ఉండటంతో స్థానికులు కర్ర సాయంతో పైకి పెట్టారు.

తాత్కాలికంగా వెల్డింగ్ చేసి..

కుప్పం పట్టణ ప్రధాన రహదారిలోని పోలీసుస్టేషన్ ఎదురుగా ఉన్న విద్యుత్తు స్తంభం కింద భాగం చిలుము పట్టి ప్రమాదకరంగా మారింది. ఓ ఒరిగి ఉండటంతో తాత్కాలికంగా వెల్డింగ్ చేసి, విద్యుత్తు అధికారులు చేతులు దులుపుకొన్నారు. ఈ విషయమై రెస్కో ఎండీ సోమశేఖర్‌ను వివరణ కోరగా.. పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

(c) eenadu

దీవిలో శివరాత్రి వైభవం

మగసానితిప్పలో ఏర్పాట్లు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: బ్రహ్మసమేధ్యం పంచాయతీ పరిధి మగసానితిప్పలో కొలువైన కాలభైరవుడు తీరగ్రామాల్లోని మత్స్యకారుల ఇష్టదైవం. కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి చెందాడు. శివరాత్రి రోజున వివిధ గ్రామాల నుంచి వేల మంది భక్తులు తరలి వచ్చి పూజలర్పిస్తారు. మగసానితిప్ప సముద్రతీరంలో ప్రత్యేక దీవిగా ఉంది. ఈ గ్రామానికి జల మార్గం ద్వారా చేరుకోవాలి. వేల ఎకరాల్లో విస్తరించిన మడ అడవుల మధ్యలో ప్రవహించే వృద్ధగౌతమి, గౌతమి గోదావరి పాయలు, ఉప్పుటేరుల ద్వారా ఇక్కడికి మార్గం ఉంది. ఇక్కడే గోదావరి ఉపనదులు సముద్రంలో కలిసే సంగమం ఉంది. అలల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఈ పాయల నుంచి పదుల సంఖ్యలో పడవల ద్వారా భక్తులు తరలి వెళ్తారు. బలుసుతిప్ప నుంచి మగసానితిప్పకు సుమారు 45 నిమిషాల సమయం పడుతుంది. ఉప్పాడ, జి.మూలపాలెం, బలుసుతిప్ప, భైరవపాలెం, యానాం తదితర రచోట్ల నుంచి భక్తులు పడవల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడకు చేరుకుంటారు. మహాశివరాత్రి రోజున ఉదయం ఇక్కడ కాలభైరవునికి ప్రత్యేక పూజలు చేశారు. అదే రోజు రాత్రి జాతర, తీర్థం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. పదివేల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా. పడవల్లో ప్రమాదాలు జరగకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పర్యవేక్షిస్తున్నారు.

నందీశ్వరుడు, కాలభైరవుడు

తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో నన్నయ 'వందేమాతరం'

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయంలో 21 వేల మంది విద్యార్థులు, సిబ్బందితో ఇటీవల నిర్వహించిన వందేమాతరం 150 ఏళ్ల వేడుక తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదైంది. ఈ మేరకు మంగళవారం వీసీ ప్రసన్నశ్రీకి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు డా.సీకే రాయుడు, టి.వెంకటవరప్రసాద్ సంబంధిత రికార్డు ధ్రువపత్రాన్ని అందజేశారు. వీసీ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడానికి ఈ వేడుకలు నిర్వహించామన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేశారన్నారు.

శ్రీశైలానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

అమలాపురం గ్రామీణం: శివరాత్రి నేపథ్యంలో ఈ నెల 13, 14, 15 తేదీల్లో శ్రీశైలం వెళ్లేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు అమలాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ డి.ఎల్.ఎన్.శర్మ మంగళవారం తెలిపారు. ఉదయం 9.30, సాయంత్రం 5.30, 6.15, 6.45, రాత్రి 7.00 గంటలకు ప్రత్యేక సర్వీసులు బయలుదేరుతాయన్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో ఉదయం 5.00 గంటల నుంచి రాత్రి 7.00 గంటల వరకు కుండలేశ్వరానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని తెలిపారు.

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

అమలాపురం కలెక్టరేట్: ప్రభుత్వ పాఠశాలల్లోని పదోతరగతిలో మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ మహేశ్‌కుమార్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పదోతరగతి ఉత్తీర్ణత, విద్యాశాఖ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వెనుకబడిన వారిని గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. డీఈవో నాగేశ్వరరావు, సమగ్ర శిక్ష అధికారి మమ్మీ, అధికారులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఉద్యోగులు కదిలారు..!

అన్నవరం: అన్నవరం దేవస్థానంలో పలు విభాగాల ఉద్యోగులను అంతర్గత బదిలీ చేస్తూ ఈవో త్రినాథరావు ఆదేశాలిచ్చారు. నిబంధనల ప్రకారం బదిలీలు లేకపోవడంతో, ఆదేశాలు పట్టించుకోకపోవడంతో డిసెంబరు 25న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించారు. గత నెల ఏఈవో, పర్యవేక్షణాధికారులను బదిలీ చేశారు. తాజాగా సీనియర్, జూనియర్, రికార్డు అసిస్టెంట్లు, అటెండర్లు, ఎల్‌జీఎస్, కాంట్రాక్టు, పొరుగు సేవల ఉద్యోగులు 68 మందిని వివిధ విభాగాలకు మార్చారు.

వ్యవసాయ జిల్లా.. అభివృద్ధిలో డీలా!

అగ్రికల్చర్ అనుబంధ రంగాల్లో వెనుకబడిన వైనం

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

వ్యవసాయాధారిత జిల్లాగా పేరుగాంచిన కోనసీమ ప్రాంతం.. వాటి ఉత్పత్తుల తయారీ విభాగంలో మాత్రం వెనుకబడి ఉంది. వ్యవసాయాధారిత రంగాల అభివృద్ధిలో బాలారిష్టాలు దాటలేకపోతోంది. ఫలితంగా జిల్లా వాసుల తలసరి ఆదాయం, ఇతర రంగాల అభివృద్ధి అంతంత మాత్రంగానే నమోదవుతోంది. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతి నుంచి జిల్లాల వారీగా నిర్వహించిన సమావేశంలో వెల్లడించిన గణాంకాలు దీనికి నిదర్శనం. వరి, కొబ్బరి, ఆక్వా సాగుపైనే జిల్లా వాసుల జీవనాధారం ఆధారపడి ఉంది. ఈ మూడు రంగాలపైనే ప్రత్యేక దృష్టి సారించాలి.

కొబ్బరి ఉత్పత్తులు

జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి 3.25 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ధాన్యాన్ని ప్రాసెసింగ్ చేసి బియ్యంగా మార్చు చేసే బాయిలర్, రైస్ మిల్లులు జిల్లాలో అంతంత మాత్రంగానే ఉన్నాయి. మండపేట పరిధిలోని రైస్ మిల్లులు అందుబాటులో ఉండేవి. ఇటీవల ఆ నియోజకవర్గం తూర్పుగోదావరిలో కలిసిపోయింది.

ఆక్వా పార్కులు ఏవీ..?

48వేల ఎకరాలల్లో ఆక్వా సాగు జరుగుతోంది. ఈ రంగం ఆధారంగానే జీడీపీ రేటు కొంత మెరుగ్గా ఉంటుంది. రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లు స్థానికంగా లేక పోవడంతో ఆక్వా రైతులు ముడి సరకునే వ్యాపారులకు విక్రయిస్తున్నారు. వారు కాకినాడ, విశాఖలకు తరలించి అక్కడ ప్రాసెసింగ్ చేసి విదేశాలకు తరలిస్తున్నారు. వీటి ఏర్పాటుపైనా దృష్టి సారించాల్సి ఉంది.

నెలలు గడుస్తున్నా..

జిల్లాలో సుమారు 95వేల హెక్టార్లలో కొబ్బరి తోటలు ఉన్నాయి. పీచు ఉత్పత్తి, తాళ్ల తయారీలో చిన్నతరహా పరిశ్రమలు తప్ప మిగిలినవి ఏర్పాటు కాలేదు. అమలాపురం కేంద్రంగా అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఏర్పాటై సుమారు నాలుగేళ్లు కావస్తోంది. ఇప్పటి వరకు జిల్లాలో ఒక్క పరిశ్రమా ఏర్పాటు చేయలేదు. దీనిపై ప్రతి వారం సమీక్షలు నిర్వహిస్తున్నా.. ఫలితం కనిపించడం లేదు. ఉప్పలగుప్తం, మామిడికుదురు మండలాలల్లో కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు పెట్టినా కార్యరూపం దాల్చలేదు.

పెరుగుతున్న గోదావరి.. నీటి విడుదల నిలిపివేత

దేవీపట్నం, మోతుగూడెం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు వద్ద పనుల కోసం గేట్లను తెరిచి నీటిని కిందకు విడుదల చేయడంతో గండిపోశమ్మ ఆలయం వద్ద గోదావరి క్రమంగా పెరుగుతోంది. సోమవారం నుంచి గోదావరి నీటి మట్టం పెరుగుతూ మంగళవారం సాయంత్రానికి అమ్మవారి ఆలయం సమీపంలోకి చేరింది. దండంగి-డి.రావిలంక గ్రామాల మధ్య ఆర్ అండ్‌బీ రహదారి పైకి వరద నీరు చేరడంతో రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. పట్టిసీమ ప్రాంతంలో వేసి పంట్ల వద్దకు నీరు చేరడంతో రాకపోకలు సాగించే గ్రామస్థులు ఇబ్బందిపడ్డారు. ఈ నెల 15న మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్నందున పట్టిసీమ ఆలయానికి వెళ్లే భక్తులకు కూడా ఇబ్బందులు తప్పని పరిస్థితి ఉంది. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద నీటి నిల్వలు అధికంగా ఉండటం, గోదావరిలో నీటిమట్టం పెరుగుతుండటంతో సీలేరు ప్రాజెక్టుల్లో డొంకరాయి ప్రధాన ఆనకట్ట నుంచి విడుదల చేస్తున్న నీటిని నిలుపుదల చేశారు.

ప్లాస్టిక్ భూతం.. పనిపడదాం

ఉమ్మడి జిల్లాలోని 21 గ్రామాల్లో నిర్వహణ కేంద్రాలు

ఈనాడు, అమలాపురం: నగరాలు, పట్టణాలతో పాటు గ్రామాల్లోనూ వ్యర్థాల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే కాకినాడ జిల్లాలోని 7 పట్టణ స్థానిక సంస్థల్లో రూ. 35 కోట్లతో చెత్త శుద్ధి ప్లాంట్లు ఏర్పాటుచేస్తున్నారు. ఇప్పుడు ఉమ్మడి జిల్లాలో 21 చోట్ల ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు రానున్నాయి. ఆయా జిల్లాలు కలిపి ఒక్కో ప్యాకేజీగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ టెండర్లు పిలిచింది. గతంలో నిర్మించిన చెత్త నుంచి సంపద కేంద్రాలను ఈ యూనిట్లకు వినియోగించుకుంటారు.

అమలాపురంలో పేరుకున్న ప్లాస్టిక్ వ్యర్థాలు

వ్యర్థాల్లో 20 శాతం అవే..

ఇళ్లు, వాణిజ్య సముదాయాల నుంచి రోజూ సేకరిస్తున్న చెత్తలో 20 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలే. ఒక్క కాకినాడ జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థల నుంచే రోజూ 338 టన్నుల వ్యర్థాలు పోగవుతున్నాయి. వీటిలో 70 టన్నుల ప్లాస్టిక్ చెత్త. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలనుంచి కలిపి రోజూ సుమారు వంద టన్నులకు తక్కువ కాకుండా ఇవి ఉంటాయని సంబంధిత అధికారుల అంచనా. రీసైక్లింగ్ చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడానికి అవకాశం ఉన్నా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. డంపింగ్‌యార్డులో పోయడంతో భూమిలో ప్లాస్టిక్ పేరుకుపోయి పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయి.

జిల్లాలో నిర్వహణ యూనిట్లు ఎక్కడెక్కడంటే..

మండలం	గ్రామం
అమలాపురం	పేరూరు
పామర్రు	దంగేరు
కాట్రేనికోన	కాట్రేనికోన
రాజోలు	శివకోటి
అయినవిల్లి	ఎస్.మూలపాలెం
రావులపాలెం	రావులపాలెం

ఒప్పందం చేసుకోవాలి

యూనిట్లు దక్కించుకున్న గుత్తేదారు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, స్థానిక ఎంపీడీవోతో కలిసి ఒప్పందం చేసుకోవాలి. మొదటి రెండేళ్లు నిర్వహణ బాగుంటే అయిదేళ్లకు పొడిగిస్తారు. ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్ చేయాలి. ఇతర వ్యర్థాలను ఉప ఉత్పత్తుల తయారీకి వాడాలి. విద్యుత్తు ఛార్జీలు, జీతాలు, షెడ్ల నిర్వహణ గుత్తేదారు చూసుకోవాలి. యూనిట్ల నిర్వహణ కాలం పూర్తయ్యాక షెడ్లు, యంత్రాలను పంచాయతీలకు అప్పగించాలని జడ్పీ సీఈవో లక్ష్మణరావు తెలిపారు.

ఉగాది లక్ష్యం.. 6,440 ఇళ్లు

అసంపూర్తి నిర్మాణాల పూర్తికి చర్యలు

న్యూస్‌టుడే, అల్లవరం

పేద మధ్య తరగతి వర్గాల సొంతింటి కల సాకారానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఉగాది నాటికి వాటిని పూర్తి చేసేలా చర్యలు చేపట్టింది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేసేలా గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించింది. క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని వారాంతం లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 1.0లో 41,356 ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పటి వరకు 20,112 పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. వీటిలో ఉగాదికి 6,440 పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.

స్లాబ్ దశలో ఉన్నవి 429
పునాది దశలో: 4201
లింటల్ స్థాయిలో 1810

త్వరపడి నిర్మించుకుంటేనే మేలు..

వైకాపా ప్రభుత్వంలో జగనన్న కాలనీల(ప్రస్తుత పీఎం ఏవై-ఎన్టీఆర్) పేరుతో మంజూరు చేసిన పక్కా గృహాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, మెటీరియల్ ధరలు పెరిగిపోవడం వంటి కారణాల వల్ల పేదలు సొంతింటికి దూరమయ్యారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, బీసీలకు గృహ నిర్మాణాల పూర్తికి ప్రత్యేకంగా రూ. 75 వేలు, రూ. 50వేల చొప్పున ప్రత్యేక రుణాలు మంజూరు చేశారు.

అల్లవరం: బోడసకుర్రు లేఔట్‌లో నిర్మాణంలో ఉన్న ఇళ్లు

జిల్లాలో ఇలా..

ఉగాది నాటికి 6,440 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారులను ఆదేశించింది. శ్లాబు నిర్మాణానికి దగ్గరగా ఉన్న వాటిని ముందుగా ఎంపిక చేసి వాటి నిర్మాణం పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. తర్వాత మిగిలిన వాటిని పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.

వారం లక్ష్యాలతో..

ప్రతి వారం డివిజన్ల వారీగా లక్ష్యాలను నిర్దేశించాం. లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక రుణాలు తీసుకున్న వాటిని ముందుగా పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. **-నరసింహారావు, గృహ నిర్మాణ సంస్థ పీడీ**

ఓటరు జాబితాలపై దృష్టి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల పదవీకాలం ఈ ఏడాదిలోనే ముగియనుంది. నగర పంచాయతీ, పురపాలికలకు మార్చి 17, పంచాయతీలకు ఏప్రిల్ 2, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు సెప్టెంబరు 23, 24 వరకు సమయం ఉంది. ఈ నేపథ్యంలో మార్చి 9 నాటికి ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల ఉత్తర్వులు విడుదల చేసింది. 2026 జనవరి 1 అర్హత తేదీగా ఓటర్ల జాబితాను నవీకరించాలని పేర్కొంది. 2022 ఏప్రిల్ 4 జిల్లాల పునర్విభజన జరిగిన నేపథ్యంలో అమలాపురం కేంద్రంగా ఏడు నియోజకవర్గాలతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఏర్పడింది. ఇటీవల మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరిలో కలపడంతో ప్రస్తుతం 20 మండలాల్లో 343 పంచాయతీలు మిగిలాయి. అమలాపురం, రామచంద్రపురం పురపాలక సంఘాలు, ముమ్మిడివరం నగర పంచాయతీ ఉన్నాయి.

రిజర్వేషన్లపై అందరి దృష్టి..

స్థానిక సంస్థల ఎన్నికలకు రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. రాష్ట్ర విభజన తర్వాత 2021లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించారు. తాజాగా ఈ గణాంకాలు మారనున్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

గంగపుత్రులకు ఇంధన కష్టాలు

సఖినేటిపల్లి: సఖినేటిపల్లి మండలం అంతర్వేది పల్లి పాలెం మినీ ఫిషింగ్ హార్బర్‌లో గంగపుత్రులకు డీజిల్, ఐస్ వినియోగానికి తిప్పలు తప్పడం లేదు. రాష్ట్రంలో ఉన్న తీర ప్రాంత జాలర్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో అంతర్వేదిలో మినీ హార్బర్ నిర్మాణానికి 2016-19లో అప్పటి తెదేపా ప్రభుత్వం రూ. 32కోట్లతో నిర్మాణం చేపట్టింది. చేపల వేలం పాటకు ఒక భవనం, గేర్ షెడ్, క్యాంటీన్, పరిపాలన భవనం నిర్మించారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం ఏ పనులు చేపట్టలేదు. మత్స్యకారులకు అత్యవసరమైన డీజిల్ బంకు, ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేయక జాలర్లు దూర ప్రాంతాలలో ఉన్న బంకుల వద్దకు వెళ్లి డీజిల్, ఐస్ తెచ్చుకోవాల్సి వస్తోంది. సమయం వృథా, వ్యయ భారం అవుతోంది.

వ్యాన్‌లపై ప్లాస్టిక్ డబ్బాలతో డీజిల్ తీసుకొచ్చిన మత్స్యకారులు

సుమారు 3వేల మంది బోట్లలో వచ్చి..

స్థానిక జిల్లావారే కాకుండా ఇతర జిల్లాల నుంచి సుమారు 3వేల మంది మత్స్యకారులు వందకు పైగా బోట్లలో అంతర్వేది తీరానికి వస్తుంటారు. నెలకు తెప్పకు 600లీటర్లు, ఫైబర్ బోటుకు 1500లీటర్లు, సోనా బోటుకు 4500 లీటర్ల వరకు డీజిల్ అవసరం. ప్రభుత్వం తెప్ప, ఫైబర్ బోట్లకు 300లీటర్లకు, సోనాబోటుకు 3 వేల లీటర్లకు ఆయిల్ రాయితీ (లీటర్‌కు రూ. 9) ఇస్తోంది. హార్బర్‌లో ప్రభుత్వ రాయితీ బంకుగాని, ప్రైవేట్ బంకుగాని లేక ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తోంది.. వారు లీటర్‌కు అసలు ధరకంటే రూ. 2 అదనంగా తీసుకుంటున్నారని వాపోతున్నారు.

ఐస్‌దీ ఇదే పరిస్థితి..

చేపలు పాడవకుండా ఉండాలంటే ఐస్‌లో పెట్టాలి. ఇక్కడ ఐస్ ఫ్యాక్టరీ లేకపోవడంతో మలికిపురం, తాటిపాక, పాలకొల్లు, నరసాపురం తదితర ప్రాంతాల్లో ఉన్న ఫ్యాక్టరీలకు వెళ్లి తెచ్చుకోవాలి. ఒక్కో బోటుకు రెండు నుంచి 35 ఐస్ క్యాన్‌లు అవసరం. ఫ్యాక్టరీ వద్ద క్యాన్ రూ. 190 ఉంటే హార్బర్‌లో రూ. 260-300కు విక్రయిస్తున్నారు. దీంతో వచ్చే ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువ.

డీజిల్ బంకు నిర్మాణానికి కృషి

అంతర్వేది పల్లిపాలెం మినీ హార్బర్‌లో డీజిల్ బంకు నిర్మాణానికి ప్రత్యేక స్థలం కేటాయించాం. అప్కాఫ్ సంస్థ వారు పరిశీలించారు. ప్రైవేట్ సంస్థలూ వచ్చాయి. ఏడాది పొడవునా ఇతర ప్రాంతాల మత్స్యకారులు ఉండరంటూ ప్రైవేట్ సంస్థలు వెళ్లిపోయాయి. మంచినీరు లేక ఐస్ ఫ్యాక్టరీ కష్టం. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌కు వివరించాం. **- సిద్ధార్థవర్ధన్, మత్స్యశాఖ ఏడీ**

వివరాల సవరణకు అవకాశం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు తమ వివరాలు సరి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం అవకాశం కల్పించింది. పదో తరగతి విద్యార్థులకు మార్చి 16వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. కొంతమంది విద్యార్థుల ఆధార్, పాఠశాల ప్రవేశ దస్త్రాల్లో తేడాలు ఉన్నాయి. సవరణకు ఎప్పుడు అవకాశం ఇస్తారో.. వేటికి ఇస్తారోనని హైరానా పడ్డారు. ఈ నేపథ్యంలో ఈ నెల 12 వరకు సవరణకు అవకాశం కల్పిస్తూ విద్యా శాఖ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యూడైస్ పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం సవరణలకు అవకాశం కల్పించిన వాటిలో విద్యార్థి తల్లి, తండ్రి పేర్లు, పుట్టుమచ్చలు (మోల్స్), విద్యార్థి సంతకం, ఫొటో మార్పునకు అవకాశం కల్పించారు. ప్రధానోపాధ్యాయులు యూడైస్‌లో సవరణ చేసిన వివరాలను పాఠశాల దస్త్రాల్లోనూ సరిదిద్ది జిల్లా విద్యాశాఖ కార్యాలయం దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. పుట్టిన తేదీ మార్చుకోవడానికి మాత్రం అవకాశం లేదు. సవరణల విషయంలో.. విద్యార్థుల వివరాలు అన్నీ ఒకేసారి సరిదిద్దే అవకాశం కల్పిస్తే.. ఇబ్బందులు తలెత్తవని.. కొన్నింటికే సవరణకు అవకాశం కల్పించడంతో ఏం చేయాలో అర్థం కావడం లేదని ప్రధానోపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారు. ఈ నెల 12 లోగా ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు కోరారు.

టీచర్.. మీ బోధన భేష్

ఉపాధ్యాయిని హర్షిత తేజశ్రీకి మంత్రి లోకేశ్ అభినందన

ఈనాడు, కాకినాడ: కాకినాడ నగరం శంతనపూరి కాలనీలోని ముళ్లపూడి వెంకట్రావ్ మున్సిపల్ పాఠశాల ఉపాధ్యాయిని అడబాల హర్షిత తేజశ్రీని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. పిల్లల్లో ఒకరిగా కలిసిపోయి, ఆటపాటల ద్వారా పాఠాలు, నైతిక విలువలు, పరిశుభ్రత, ఆరోగ్యపు అలవాట్లను బోధించడాన్ని మెచ్చుకున్నారు. ఆటల ఆధారిత బోధనా పద్ధతులను సామాజిక మాధ్యమాల ప్రచారం చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని, తెలుగు భాష గొప్పతనం పిల్లలకు అర్థమయ్యేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తీరు బాగుందన్నారు. గత విద్యా సంవత్సరంలో 134 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను విద్యాశాఖ అధికారులు, తోటి ఉపాధ్యాయుల సహకారంతో ఈ ఏడాది 183 మందికి పెంచడంలో ఆమె కృషి ప్రశంసనీయమంటూ ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు.

వంతెన మరమ్మతులు ప్రారంభం

పి.గన్నవరం: పి.గన్నవరం వద్ద వైనతేయ గోదావరి నదీపాయపై ఉన్న డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెన మరమ్మతు పనులు మంగళవారం మొదలయ్యాయి. ముందుగా 34 ఎక్స్‌పెన్షన్ జాయింట్లలో ప్రత్యేకంగా తయారు చేసిన ఇనుపకడ్డీలు, స్ట్రిప్‌సీళ్లు అమర్చేందుకు వీలుగా రోడ్డు కట్టర్‌తో కటింగ్ పనులు చేపట్టారు. వీటికి ఆటంకం కలగకుండా ఉండేందుకు పి.గన్నవరం, లంకలగన్నవరం వైపున అడ్డుగా గ్రిల్స్ ఏర్పాటు చేశారు. కాటన్ అక్విడక్టు రోడ్డు వంతెనపై నుంచి ట్రాఫిక్‌ను మళ్లించారు. ఇక్కడ గతంలో సినిమా షూటింగ్ కోసం పగలుకొట్టిన పిట్టగోడ వద్ద రక్షణ చర్యలు చేపట్టారు. దీనిపై ద్విచక్ర వాహనాలు, ఆటోలు, చిన్న కార్లు వంటివి మాత్రమే రాకపోకలు సాగించేందుకు అనుమతించారు. ఆర్టీసీ బస్సులు, ట్రాక్టర్లు, టిప్పర్లు, లారీలు తదితర భారీ వాహనాలు వెళ్లేందుకు అనుమతులు లేవని జలవనరుశాఖ డీఈఈ భూపతి రాజు రవిప్రసాద్‌రాజు వెల్లడించారు. రాజోలు డిపో నుంచి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బస్సులు ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ జి.జేమ్స్‌కుమార్ తెలిపారు. వారపుసంత, రోజువారీ మార్కెట్ నిర్వహణకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని ఎంపీడీవో జి.మల్లికార్జునరావు వెల్లడించారు.

రోడ్డు కట్టర్‌తో పనులను పరిశీలిస్తున్న అధికారులు

ఇబ్బంది లేకుండా చర్యలు

డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెనపై మరమ్మతు పనులు చేస్తున్న కారణంగా ఎవరికీ ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టామని, దీనికి అందరూ సహకరించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ కోరారు. పనులు గడువులోగా పూర్తవుతాయన్నారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టం చేశామన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి సుభాష్

కోటిపల్లి-ముక్తేశ్వరం వంతెన సాధనే లక్ష్యం

రామచంద్రపురం: జిల్లా ప్రజల చిరకాల కోరిక కోటిపల్లి- ముక్తేశ్వరం రోడ్డు వంతెన సాధనే లక్ష్యంగా పనిచేస్తానని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు నియోజకవర్గంలో మరో రూ. 130కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. రామచంద్రపురంలో రూ. 2.08 కోట్లతో చేపట్టబోయే 12 అభివృద్ధి పనులకు మంగళవారం కూటమి నాయకులతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు, పోలిశెట్టి చంద్రశేఖర్, ఉండవిల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

కొలనులో సమస్యల ఈత

యానాం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ప్రమాణాలతో యానాం జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్మించిన ఈత కొలను అధ్వానంగా మారింది. 50 మీటర్ల పొడవు, 25 మీటర్ల వెడల్పుతో రూ. 3కోట్లు రిలయన్స్ సంస్థ సీఎస్సార్ నిధులు వెచ్చించి 2009లో దీనిని ఏర్పాటు చేశారు. ఉమ్మడి గోదావరి జిల్లాల నుంచి సైతం క్రీడాకారులు ఇక్కడికి వచ్చేవారు. ఈత కొలను ఉండటం వల్లే భారతీయ క్రీడాప్రాధికార సంస్థ శిక్షణ కేంద్రాన్ని యానాంలో ఏర్పాటు చేసింది. ఇందులోని నీటిని శుద్ధి చేసేందుకు వినియోగించే ప్రెషర్ ఫిల్టర్లు 2024 నుంచి పనిచేయడం లేదు. అనంతరం మరమ్మతులకు చేసిన ప్రయత్నాలు ఫలించ లేదు. ఈత కొలనులో నీరు నాచు రంగులోకి మారినా గత్యంతరం లేక కొన్నాళ్లు సాధన చేశారు. పరిస్థితి మరీ దిగజారడంతో కొద్ది నెలలుగా నిరుపయోగంగా మారింది. నాచు పేరుకుపోయి తెట్టులా కనిపిస్తోంది.

ఇక్కడ మాత్రమే..: అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన ఇటువంటి ఈత కొలను 200 కిలోమీటర్ల పరిధిలో లేదని శాయ్ సెంటర్ ఇన్‌ఛార్జి, ప్రధాన ఈత శిక్షకుడు ఎన్.ఉదయ కుమార్ తెలిపారు. రెండేళ్లలో రెండు అంతర్జాతీయ, పలు జాతీయ పతకాలు ఈత విభాగం క్రీడాకారులు సాధించారన్నారు. ఈత కొలను బాగుచేయించడానికి రెండు టెండర్లు ఖరారయ్యాయని, రూ. 21లక్షలతో ప్రెషర్ ఫిల్టర్లు, రూ. 22 లక్షలతో దుస్తులు మార్చుకొనే గదులు, ఇతర ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్లు ప్రజాపనులశాఖ అధికారులు తెలిపారు.

నాచు తెట్టుతో అధ్వానంగా ఇలా..

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం 15-05-1944
మరణం 02-02-2026
కీ॥శే॥ వెంటూరి సత్యనారాయణమూర్తి గారు
మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య: ఆదిలక్ష్మి
తమ్ముడు : వీరరాఘవయ్య మరదలు: వరలక్ష్మి
కుమారుడు : రామ్మోహన్ చౌదరి కోడలు : స్వరూపలలిత
కుమార్తె : కంటిపూడి రాధికరాణి అల్లుడు : ఆదినారాయణ (లేట్)
మనుమలు, మనుమరాండ్రు
వెంటూరి సాత్విక్-సౌమ్య,
వెంటూరి ఆష్మిత,
వల్లూరి అశోక్-రమ్యశృతి,
కంటిపూడి రాజ్‌సన్‌జ్యోత్- సుమాలిక
మునిమనుమడు: రియాన్
పెద్దకార్యం: ది.12-02-2026 గురువారం అశోక్‌నగర్, కాకినాడ మా స్వగృహమునందు జరుగును.

(c) eenadu

ఆలయ ప్రాంగణంలో క్యూలైన్ల నిర్మాణంపై ఆరా తీస్తున్న రాహుల్ మీనా

శివరాత్రి ఉత్సవాల్లో భక్తుల రక్షణే ముఖ్యం

పామర్రు, న్యూస్‌టుడే: గౌతమి గోదావరి తీరంలోని పవిత్ర పుణ్యక్షేత్రం కోటిపల్లిలో ఈనెల 15న జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులు, యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా స్థానిక సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం కోటిపల్లిని ఆయన సందర్శించి స్నానఘట్టాలను పరిశీలించారు. ఎక్కువ మంది ఒకేసారి స్నానానికి దిగకుండా బందోబస్తు ఉంచాలన్నారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక షెడ్లను రేవుకు దగ్గరగా ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. కోటిపల్లి- ముక్తేశ్వరం రేవులో తిరిగే పంట్లలో నిర్ణీత సంఖ్యలోనే యాత్రికుల్ని ఎక్కించాలని, గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. అవసరమైతే మరింత మంది సిబ్బందిని నియమిస్తామన్నారు. ఆయన వెంట డీఎస్పీ రఘువీర్ ఉన్నారు.

ద్రాక్షారామ: ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో శివరాత్రి ఏర్పాట్లను ఎస్పీ రాహుల్‌మీనా మంగళవారం పరిశీలించారు. తొలుత స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్, ఆలయ ఈవో, సహాయ కమిషనర్ దుర్గాభవాని, ద్రాక్షారామ ఎస్సై ఎం.లక్ష్మణ్ ఉన్నారు.

రక్షణ గోడ.. ఇదేం నిర్వహణ..

కాట్రేనికోన మండలం గచ్చకాయలపోరలో సముద్రపు పర్ర వెంట ఉన్న రోడ్డు కోతకు గురికాకుండా పదిహేనేళ్ల క్రితం గట్టు అంచున నిర్మించిన రాతి కట్టుబడి క్రమంగా పాడవుతోంది. సముద్రపు ఆటుపోటులకు ఇక్కడ అలల తాకిడి ఎక్కువగా ఉంటుంది. దాంతో రాతికట్టుబడి పాడై బండరాళ్లు నీటిలో కలిసిపోతున్నాయి. దీనిని ఇలానే వదిలేస్తే గట్టు మరింత ఛిద్రమయ్యే ఆస్కారం ఉంటుంది. సంబంధిత అధికారులు స్పందించి రాతికట్టుబడిని పటిష్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కాట్రేనికోన

విద్యార్థులకు తప్పదా ఈ యాతన

పి.గన్నవరం వద్ద వైనతేయ గోదావరినదిపై ఉన్న డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెనపై మరమ్మతులు మంగళవారం నుంచి మొదలయ్యాయి. ప్రజల రాకపోకలతో పనులకు ఆటంకం కలగకుండా పి.గన్నవరం, లంకలగన్నవరం వైపు అడ్డుగా గ్రిల్స్ ఏర్పాటు చేశారు. కాటన్ అక్విడక్టు రోడ్డు వంతెనపైనుంచి ట్రాఫిక్‌ను మళ్లించారు. దాంతో విద్యార్థులు ప్రత్యామ్నాయ మార్గంలో ప్రయాణం చేయాల్సివచ్చింది. లంకలగన్నవరం వైపు బస్సు దిగి.. ఇలా ప్రమాదకరంగా పి.గన్నవరం వాహనంపై నిల్చుని ప్రయాణించారు. – న్యూస్‌టుడే, పి.గన్నవరం

సాగుకు సాయం ఇలాగేనా..?

శంకరగుప్తం మేజర్ డ్రెయిన్‌లో గుర్రపు డెక్క ఇలా అలముకుని పొలాల నుంచి వచ్చే మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోంది. శంకరగుప్తం, చింతలమోరి, పడమటిపాలెం గ్రామాల పరిధిలో డ్రెయిన్ పొడవునా ఇలానే ఉండడంతో మురుగు పారక ఇతర మీడియం, మైనర్ డ్రెయిన్‌ల నుంచి వచ్చి చేరుతున్న మురుగు నీటితో శంకరగుప్తం డ్రెయిన్‌పై భారం పెరిగిపోతోందని రైతులు వాపోతున్నారు. చాలాచోట్ల ఆక్రమణలతో కాలువ కుంచించుకుపోగా.. ఇప్పుడు గుర్రపు డెక్కతో యాతన పెరిగిందని అంటున్నారు. ఏఈ రేష్మా వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

అందమైన అక్షరం.. అదే విజయ లక్షణం..

– న్యూస్‌టుడే, అంబాజీపేట

విద్యార్థి దశలోనే చేతి రాతను చక్కదిద్దుకోవాలంటారు ఉపాధ్యాయులు. ఇదే లక్ష్యంతో అంబాజీపేట మండలంలోని తొండవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, కాలిగ్రాఫర్ కుంచే బాలకృష్ణ విద్యార్థులకు చేతిరాతపై అవగాహన కల్పిస్తున్నారు. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు అందమైన దస్తూరి అలవర్చేందుకు ఈయన పుస్తకాలు కొనిచ్చి నిత్యం మెలకువలు నేర్పిస్తున్నారు. తెలుగు, ఇంగ్లిష్‌లనూ నేర్పుతున్నారు. విద్యార్థులను ప్రోత్సహించి పాఠశాల ఆవరణను నిత్యం శుభ్రం చేయడం అలవాటు చేసుకున్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో స్వాతంత్య్ర, గణతంత్ర దినోత్సవాలు తదితరాలకు ప్రశంసాపత్రాలు, ధ్రువీకరణ పత్రాలపై ఈయనతోనే అధికారులు అందమైన అక్షరాలతో అంశాలు రాయిస్తారు. సేవలకుగాను ఈయనకు ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారమూ దక్కింది.

తొండవరం జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు చేతిరాతను నేర్పిస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బాలకృష్ణ

చక్కగా నేర్చుకుంటున్నారు..

చేతిరాతపై ఇప్పుడు ప్రతిఒక్కరూ దృష్టి సారిస్తున్నారు. దీనికోసం ప్రత్యేకించి కోర్సులు ఉన్నాయి. మా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నేను ఉచితంగా నేర్పిస్తున్నా. వారంతా చక్కగా, శ్రద్ధగా నేర్చుకుంటున్నారు. - కుంచే బాలకృష్ణ, ఉపాధ్యాయుడు

పరీక్షలకు ముందు ఇలా చేయండి..

▲ ఏకాగ్రతతో కేవలం పది రోజులు ప్రణాళికాబద్ధంగా చేతిరాతను సాధన చేస్తే గుండ్రని అక్షరాలు సొంతం. ▲ మొదట ఫోర్ రూల్స్ పుస్తకంలో వివిధ రకాలుగా అక్షరాలు రాయండి. ▲ అక్షరాలు అన్నింటినీ ఒకే పరిమాణంలో గీతపై పొందికగా పేర్చినట్లు రాయాలి. ▲ అక్షరాలను కొంచెం పక్కకు వాల్చి రాసేలా కూడా సాధన చేయాలి. ▲ మొదట ఫోర్‌రూల్స్ తరువాత డబుల్‌రూల్స్ రాత పుస్తకంతో సాధన చేశాక సింగిల్‌రూల్స్‌కు రావాలి. ▲ అక్షరాలు వంకరటింకరగా, గజిబిజిగా ఉంటే పరీక్షల్లో మార్కులు తగ్గుతాయని గుర్తించాలి. అందమైన దస్తూరిపై శ్రద్ధ వహించాలి. ▲ పేజీకి 16 నుంచి 20 లైన్లకు మించకుండా రాయాలి. ▲ రెండు పదాల మధ్య ఒక అక్షరం లేదా '0' పట్టేంత ఖాళీ స్థలం వదలాలి. రెండు వరుసల మధ్య అర అంగుళం దూరం వదలాలి. ▲ రాసేటప్పుడు కంటికి, కాగితానికి 30-35 సెంటీమీటర్ల దూరం ఉండాలి.

అంతర్వేది కల్యాణోత్సవాల ఆదాయం రూ.1.24 కోట్లు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దివ్య కల్యాణోత్సవాల ఆదాయం రూ.1,24,26,945 వచ్చిందని అసిస్టెంట్ కమిషనర్ నాగ వరప్రసాద్ వెల్లడించారు. పది రోజుల కల్యాణోత్సవాల్లో లడ్డూ ప్రసాదం ద్వారా రూ.31,27,560, శీఘ్ర దర్శనం ద్వారా రూ23,12,800, కల్యాణ టికెట్ల ద్వారా రూ.3,09,400, సుదర్శన హోమానికి రూ.80,000, అభిషేకానికి రూ.67,800, ప్రధాన హుండీల ద్వారా రూ.54,83,401, గుర్రాలక్క హుండీ రూ.1,02,679, అన్నదానానికి రూ.8,97,373, కట్నకానుకలు రూ.8,310, కేశఖండనకు రూ.1,875, ఇతరాలు రూ.35,747 సమకూరిందని తెలిపారు.

వేదభూమి.. సదాస్మరామి

వేద సభలో పండితులు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వేదాల పరిరక్షణకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పలువురు వేదపండితులు ఉద్బోధించారు. ఆత్రేయపురం రాజరాజేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం వేదసభ గుళ్లపల్లి దత్తాత్రేయ ఘనాపాఠి అధ్యక్షతన సాగింది. జగత్కల్యాణమే వేదాల సారాంశమని ఆయన ఉద్ఘాటించారు. మనది వేదభూమి కావడం వల్లే మనధర్మం చెక్కుచెదరడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శివాలయం, వేణుగోపాలస్వామి ఆలయ ఛైర్మన్లు పులవర్తి కాశీవిశ్వనాథం, వేగేశ్న ప్రసాదరాజు, వాడపల్లి దేవస్థానం సభ్యుడు శిష్లా సూర్యకుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు సహకరించాలి

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 23వ తేదీ వరకు స్మార్ట్ మీటర్ల పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఈ బి.రాజేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు సమయంలో వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఆధునిక సాంకేతిక సేవలు అందించేందుకు ఇవి అవసరం అన్నారు. ఈ మీటర్ల ద్వారా విద్యుత్తు వినియోగ వివరాలు, ముందస్తు చెల్లింపులు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. మొబైల్ యాప్‌తోనూ వినియోగ సేవలను పొందొచ్చన్నారు.

పాడైన కూరగాయలతో భోజనమా?

▲ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు కిరణ్ ఆగ్రహం

రాజోలు, అమలాపురం కలెక్టరేట్, మామిడికుదురు, న్యూస్‌టుడే: ప్రభుత్వ వసతిగృహాల్లో రుచికరమైన ఆహారం అందించేందుకు చర్యలు చేపడతామని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు జక్కంపూడి కిరణ్ అన్నారు. రాజోలు మండలం శివకోటి ప్రభుత్వ గురుకుల వసతిగృహాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. పాడైన కూరగాయలు, గడువు ముగిసిన పల్లీ చిక్కీలను గుర్తించిన ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తెల్లవారు జామున నిద్రలేపి వంటగదిలో పనులు చేయిస్తున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. దీన్ని ఆనుకుని ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పాడైపోయిన కోడిగుడ్లను గుర్తించారు. కూనవరం ఎంపీపీ, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఆహారం రుచికరంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తానని వెల్లడించారు. అనంతరం మామిడికుదురు మండలం నైకాలపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించగా పాలు, గుడ్లు సరఫరా లేకపోవడాన్ని గుర్తించారు. అంతకుముందు కలెక్టరేట్‌లో పలు శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, అంగన్ వాడీల్లో లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో పోషకాహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీఎస్‌వో ఉదయ్‌భాస్కర్, తూనికల కొలతల అధికారి విశ్వేశ్వరరావు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

శివకోటి గురుకుల వసతిగృహంలో ఆహారం రుచి చూస్తున్న కిరణ్

నెల దాటినా పరిహారమేది?

– న్యూస్‌టుడే, మలికిపురం

ఇటీవల సంభవించిన ఇరుసుమండ బ్లోఅవుట్ ఘటనలో సమీప పొలాల్లో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జనవరి 5న ఇక్కడి ఓఎన్జీసీకి చెందిన మోరి-5 డ్రిల్లింగ్ సైట్‌లోని బావి నుంచి గ్యాస్ లీకైన విషయం తెలిసిందే. ఆ సమయంలో చుట్టూ ఉన్న వరిచేలు, కొబ్బరి, మామిడి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. నెల రోజులు దాటినా ఇంతవరకు ఆ సంస్థ అధికారులు తమను సంప్రదించలేదని, నష్టం గురించి సమాచారం తీసుకోలేదని కౌలురైతు పెచ్చెట్టి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రిల్లింగ్ సైట్‌ను ఆనుకుని సుమారు నాలుగు ఎకరాల పైబడి ఉందన్నారు. తూర్పు వైపు దాళ్వానాట్లు వేసిన చేలోంచి అప్పటికప్పుడు తాత్కాలికంగా రోడ్డు వేశారని, మంటలను అదుపు చేయడానికి చేలో పూర్తిగా కాలువ నీటితో నింపివేశారన్నారు. ఫలితంగా పూర్తిగా పంట నష్టపోయామని, దీనితో పాటు వంద కొబ్బరి చెట్లు, 250 వరకు కొబ్బరి మొక్కలు, మామిడి, టేకు చెట్లు పూర్తిగా మంటల్లో ఆహుతయ్యాయన్నారు. తనతో పాటు పలువురి పొలాలు పాడయ్యాయని వాపోయారు. ఈ క్రమంలో తాత్కాలిక రోడ్డు తొలగింపు పనులను మంగళవారం రైతులు అడ్డుకున్నారు. తమకు నష్టపరిహారం ఇచ్చాకే పనులు చేపట్టాలని భీష్మించడంతో తాత్కాలికంగా నిలిపివేశారు.

బ్లోఅవుట్ మంటలు ఆర్పడానికి వేసిన రహదారి తొలగింపును అడ్డుకోవడంతో నిలిచిపోయిన పనులు

అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం తేవాలి

● ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కె.సత్తిబాబు

మలికిపురం, న్యూస్‌టుడే: అసంఘటిత రంగంలోని కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం సమగ్ర చట్టం తీసుకురావాలని ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.సత్తిబాబు డిమాండ్ చేశారు. మలికిపురంలోని కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో బోణం చిన్నా అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలను బలపరుస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడంతో నిర్మాణ రంగానికి చెందిన కార్మికులకు ఎలాంటి చట్టాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బోణం చిన్నా, కొప్పిశెట్టి నాగార్జున మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, పాత పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	19,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-22,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

ద్విచక్ర వాహనం ఢీకొని.. బాలుడికి తీవ్ర గాయాలు

అమలాపురం పట్టణం: పేరూరు వై.జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనం ఢీకొని విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణ ఎస్సై కిషోర్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం... పేరూరు ఇందిరా కాలనీకి చెందిన బడుగు భరత్ ఓ ప్రైవేట్ పాఠశాలలో అయిదో తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం పాఠశాలకు నడిచి వెళ్తుండగా పేరూరు వై.జంక్షన్ వద్ద.. కె.గంగవరం గ్రామానికి చెందిన యువకుడు(రోడ్డు రోలర్ డ్రైవర్) రావు రామ్‌జీ ద్విచక్ర వాహనంతో బలంగా ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన భరత్‌ను ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిసింది.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

Maruti Fronx Delta-2024 Model AP40D D0699 నెంబరు గల వాహనము ఏ కండీషన్లో ఉన్నదో అదే కండీషన్లో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, D.No: 76-5-29, గానుగ వీధి, గాంధీపురం-2, రాజమండ్రి-533103. Cont. Cell: 94409 09764, 85006 67203.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/వాట్సాప్: 80748 57055.

GENERAL

కాకినాడ, మారుతినగర్, తిమ్మాపురం గ్రామ పంచాయతీ దగ్గర 350 చదరపు గజాల ఇంటి స్థలము అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: ✆ 9849138170.

JOBS

BR INFRACON నందు పని చేయుటకు సైట్ ఇంజనీర్లు కావలెను. Q: డిప్లొమా, B.Tech/ M.Tech అర్హత కలిగి బిల్డింగ్స్, ఇరిగేషన్ వర్క్స్ నందు 3 to 4 సంవత్సరములు అనుభవం కలిగి విజయవాడ, రాజమండ్రి, ఏలూరు జిల్లాల నందు పని చేయుటకు కావలెను. పూర్తి బయోడేటాను info@brinfracon.comకి పంపగలరు ✆ 79955 57831.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-85 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Union Bank of India
అమలాపురం బ్రాంచి (యుబిఐ)
కె.అగ్రహారం, బ్యాంక్ స్ట్రీట్, అమలాపురం, డా॥ బి॥ ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సెల్.98368 49409
స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన
ఇ-వేలం తేదీ & సమయం: 27.02.2026, మ॥12.00 గం॥ నుండి సా॥05.00 గం॥ వరకు
బకాయిమొత్తం తేది.21.04.2023 నాటికి రూ.13,37,269
రిజర్వుధర: 24,00,000/- ధరావత్తు: రిజర్వుధరలో 10%
https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx
తేది: 07.02.2026, ప్రదేశము: అమలాపురం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India
కొంకపల్లి బ్రాంచి, యస్‌కెబిఆర్ కాలేజ్ ప్రక్కన, అమలాపురం, ఫోన్.నెం. 8874197673
స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన
ఇ-వేలం తేదీ & సమయం: 27.02.2026, మ॥12.00 గం॥ నుండి సా॥05.00 గం॥ వరకు
బకాయిమొత్తం తేది.16.06.2024 నాటికి రూ.51,57,632.00/-
రిజర్వుధర: రూ.26,50,000/- ధరావత్తు: రిజర్వుధరలో 10%
https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx
తేది: 05.02.2026, ప్రదేశము: అమలాపురం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

AXIS BANK LIMITED
రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/ శాఖ): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డి.నెం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ - 520002.
స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
https://www.axisbank.com/auction-retail
https://www.bankeauctions.com
సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
వీరవరం బ్రాంచి, తూర్పుగోదావరి జిల్లా. ఫోన్: 9100903272, ఇ-మెయిల్: bm0181@apgb.bank.in
ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఇ-వేలం తేది మరియు సమయం: 27-02-2026 న ఉ॥ 11.00 గం॥లకు
IFSC Code: UBIN0CG7181
https://bankauctions.in, https://apgb.bank.in/tenders-auctions
స్థలము: వీరవరం, తేది: 07-02-2026 సం/- అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

(c) eenadu

తితిదే కల్యాణ మండపంలో వసతుల కల్పనకు వినతి

మలికిపురం, న్యూస్‌టుడే: మామిడికుదురులో గత మూడు సంవత్సరాలుగా మూతపడిన తితిదే కల్యాణ మండపంలో వసతులు సమకూర్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కూటమి నాయకులు కోరారు. ఈ మేరకు విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కల్యాణ మండపం మూసివేయడంతో పేదవర్గాల వివాహ తదితర శుభకార్యాలు నిర్వహించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని విన్నవించారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు ఈలి శ్రీనివాస్, ఇంటి మహేంద్ర, కంచి విశ్వనాథం, మేడా ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

మామిడికుదురు, న్యూస్‌టుడే: నగరం ఉప కేంద్రం పరిధిలో బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉప కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు ఆ సమయంలో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

బడి బస్సులపై కేసుల నమోదు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెంలో రవాణాశాఖ అధికారులు జరిపిన దాడుల్లో నిబంధనలు పాటించని రెండు బడి బస్సులపై కేసులు నమోదు చేసి రూ.10,200 అపరాధ రుసుము విధించారు. ఈ తనిఖీలు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నాయని జిల్లా రవాణాధికారి డి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 80085 74174
ఉ.10 - మ.1 ఫోన్‌నంబర్లు: 80085 74229 / 90323 93884

వీధి దీపాలకు మరమ్మతులు

రావులపాలెం గ్రామీణ: దేవరపల్లి శివారు చెల్లిరేవులో రాత్రి సమయంలో వీధి దీపాలు సక్రమంగా వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి శర్మ దృష్టికి తీసుకువెళ్లగా మరమ్మతులు చేయించారు.

ఆత్రేయపురం: పులిదిండిలో వీధి దీపాలు వెలగక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. విషయాన్ని సర్పంచి కనుమూరి సూర్యసుందర సీతాకుమారి వద్ద ప్రస్తావించగా లైన్లకు మరమ్మతులు చేయించారు.

రోడ్డుచెంత చెత్తాచెదారం శుభ్రం

రావులపాలెం పట్టణం: కొమరాజులంక రోడ్డు చెంతన చెత్తాచెదారం పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లడంతో సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

కాలువలో మురుగు తొలగింపు

అంబాజీపేట: మాచవరం పంచాయతీ పరిధి కొర్లపాటివారిపాలెం మురుగు కాలువలో వ్యర్థాలు, చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. విషయాన్ని సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, కార్యదర్శి కె.సత్యనారాయణ వద్ద ప్రస్తావించగా సిబ్బందితో మురుగు తీయించారు.

దాతకు చిత్రపటం అందిస్తున్న దేవస్థానం ఛైర్మన్ తదితరులు

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలోని నిత్యాన్నదాన పథకానికి ఇదే గ్రామానికి చెందిన సరిదే భాను మంగళవారం రూ.లక్ష విరాళం సమర్పించారు. ఈమెకు దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకట రాజు స్వామివారి చిత్రపటం అందించి అభినందించారు. భాను ఇదే ఆలయంలోని అన్నదాన సత్రంలో చిరుద్యోగి. తనకు వచ్చే కొద్దిమొత్తం భద్రపరిచి తరచూ విరాళం ఇస్తుంటారు.

ఆట ఏదైనా పతకం మాదే..

• సాఫ్ట్, బేస్‌బాల్ క్రీడల్లో పి.గన్నవరం బాలల సత్తా

– న్యూస్‌టుడే, పి.గన్నవరం

సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ క్రీడల్లో తలపడాలంటే తగినంత శిక్షణ ఉండాలి. వీటిల్లో పి.గన్నవరం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు దూసుకుపోతున్నారు. వ్యాయామోపాధ్యాయుడు మట్టపర్తి దుర్గాప్రసాద్ సారథ్యంలో రాటుదేలి వివిధ పోటీల్లో పాల్గొంటూ పతకాలు కైవసం చేసుకుంటున్నారు. గత నవంబరు, డిసెంబరు నెలల్లో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాస్థాయి క్రీడల్లో ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు.

సాఫ్ట్‌బాల్‌లో తర్ఫీదు పొందుతున్న విద్యార్థులు

మూడేళ్ల నుంచి శిక్షణ

నాకు క్రీడలంటే ఇష్టం. మూడేళ్ల నుంచి సాఫ్ట్‌బాల్‌లో శిక్షణ తీసుకుంటున్నాను. అండర్-19 విభాగంలో గత డిసెంబరులో గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. 100 మీటర్ల పరుగు పందెంలో సైతం ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారుపతకం సాధించాను. – చందాడి రిషిత, పదోతరగతి

బేస్‌బాల్‌లో పేరు తెచ్చుకుంటా

నాకు ఆటలంటే మక్కువ. గత ఏడాది అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన బేస్‌బాల్ పోటీల్లో పాల్గొన్నాను. చదువుతో పాటు ఆటలకు సమయం కేటాయిస్తున్నాను. భవిష్యత్తులో బేస్‌బాల్ క్రీడలో పేరు తెచ్చుకోవాలనే లక్ష్యంగా పెట్టుకున్నాను. ఆ దిశగా శిక్షణ తీసుకుంటున్నాను. – చందాడి విందుమాలిని, 8వ తరగతి

క్రీడా కోటాలో ప్రభుత్వ కొలువు లక్ష్యం

నేను బేస్‌బాల్, సెపక్‌తక్రాలో శిక్షణ పొందుతున్నాను. గత ఏడాది కడపలో జరిగిన అండర్-19 విభాగంలో రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో పాల్గొన్నాను. భవిష్యత్తులో క్రీడా కోటాలో పోలీసు శాఖలో ఎస్సై పోస్టు సాధించాలని లక్ష్యం పెట్టుకున్నాను. – కుండేగుల షణ్ముఖశ్రీహరి, 9వ తరగతి

రాజోలు మండల తెదేపా అధ్యక్షురాలిగా సునీత

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు మండల తెదేపా అధ్యక్షురాలిగా మలికిపల్లికి చెందిన అనుచూరి సునీత నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి నుంచి మంగళవారం ఉత్తర్వులు వచ్చాయని ఆమె తెలిపారు. గతంలో రాజోలు ఎంపీపీగా, గ్రామశాఖ అధ్యక్షురాలిగా పనిచేశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

సఖినేటిపల్లికి తాడి సత్యనారాయణ..

సఖినేటిపల్లి: సఖినేటిపల్లి మండల తెదేపా అధ్యక్షుడిగా తాడి సత్యనారాయణ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి, రాజోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమూల్య నుంచి నియామక పత్రం అందుకున్నట్లు ఆయన తెలిపారు. తెదేపా బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు.

మలికిపురానికి అడబాల సాయిబాబా..

మలికిపురం, న్యూస్‌టుడే: తెదేపా మలికిపురం మండలశాఖ అధ్యక్షుడిగా తూర్పుపాలెం గ్రామానికి చెందిన అడబాల సాయిబాబా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి, కార్యదర్శి గంధం పల్లంరాజు నుంచి నియామక ఉత్తర్వులు అందినట్లు చెప్పారు. గతంలో గ్రామ, మండల శాఖ అధ్యక్షుడిగా, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సభ్యుడిగా, ఆత్మ ఛైర్మన్‌గా పనిచేశారు.

స్లూయిస్‌ల నిర్మాణానికి కార్యాచరణ

మామిడికుదురు, న్యూస్‌టుడే: వైనతేయ నదీ తీరాన కడలి గ్రామంలోని ఆనుకుని లూటుకుర్రు-అదుర్రు మధ్య రూ.6.85 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రెండు అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల సంబంధించిన పనులకు చురుగ్గా కార్యాచరణ చేపట్టారు. వాడబోది, బల్లబంద మీదుగా డ్రెయిన్‌లకు సంబంధించి పాత స్లూయిస్‌ వద్ద క్రాస్‌బండు ఏర్పాటు చేస్తున్నారు. డ్రెయిన్‌లో నీరు సజావుగా పారుదల అయ్యేలా ఏర్పాట్లు చేశారు. శిథిల స్లూయిస్‌లను పూర్తిగా తొలగించే పనులను ఉపక్రమిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తికాగానే కొత్త నిర్మాణాలు చేపడతామని పశ్చిమ హెడ్‌వర్క్స్ రాజోలు ఉప డివిజన్ ఏఈఈ టీవీఎస్ మూర్తి తెలిపారు. ఆయా మీడియం డ్రెయిన్‌లో పారుదలకు ఎక్కడా నిలిచిపోకుండా అవసరమైన చర్యలు చేపట్టామన్నారు.

అదుర్రు బల్లబంద డ్రెయిన్ వద్ద క్రాస్‌బండ్ పనులు

దీర్ఘకాలిక సమస్యలపై దృష్టిసారిస్తాం

రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లో వేధిస్తున్న దీర్ఘకాల సమస్యల పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఎమ్మెల్యేలు దేవ వరప్రసాద్, గిడ్డి సత్యనారాయణ, బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం నుంచి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వారు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామీణ ప్రజల అవసరాలు తీరేలా నిధులు రాబట్టడానికి కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు, పి.గన్నవరం, రావులపాలెం పట్టణం

ముంపునీటి వెతలు తీరుస్తాం

సఖినేటిపల్లి, మలికిపురం మండలాల్లోని తీర ప్రాంతాల్లో సుమారు 6 వేల ఎకరాల మాగాణి భూముల్లో ఏళ్లకాలంగా ముంపునీటి సమస్య కారణంగా సాగు చేయలేని పరిస్థితి. ఉప్పునీటి కారణంగా దాదాపు లక్షకు పైగా కొబ్బరి చెట్లు దెబ్బతిన్నాయి. బాధిత రైతులకు పరిహారాన్ని అందజేయడంతో పాటు ముంపునీటి శాశ్వత పరిష్కారానికి డ్రెయినేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఆధునీకరించాల్సి ఉంది. దశాబ్దాల కాలంనాటి శిథిల అవుట్‌ఫాల్ స్లూయిస్‌లను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కొత్త నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. ఈ అంశాలను అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి పరిష్కారానికి కార్యాచరణ జరిగేలా కృషి చేస్తాను. వీటికి సంబంధించి చేసిన పలు సర్వేలతో పాటు ఎన్.డి.ఎం.ఎ.(నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ) పరిశీలనాంశాలతో ప్రణాళిక రూపొందించి సమర్థంగా అమలు చేసే దిశగా ప్రణాళికాయుతంగా చేపట్టాల్సిన పనులపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తాను.

– దేవ వరప్రసాద్, రాజోలు ఎమ్మెల్యే

రానున్న పుష్కరాల పనులకు ప్రతిపాదనలు

రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా వాడపల్లి, మందపల్లి, పలివెల, ర్యాలి, వానపల్లి, చింతలూరు వంటి క్షేత్రాలు, పుష్కర ఘాట్లు, ఏటిగట్లు, రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు చేశాం. డ్రెయిన్లు, కాలువల మరమ్మతులపై ప్రతిపాదనలు చేశాం. బొబ్బర్లంక నుంచి కొత్తపేట మండలం వానపల్లి వరకు, రాజవరం నుంచి గోపాలపురం, గంటి వరకు, బడుగువానిలంకలో లంకభూములు గోదావరి వరదల సమయంలో నదిలో కలిసిపోతున్నాయి. వీటివద్ద గ్రోయిన్స్, రివిట్మెంట్స్ నిర్మాణాలకు ప్రతిపాదనలు చేశాం. 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లొల్లలాకుల ఆధునీకరణకు చర్చిస్తాం. కాలువల ఆధునికీకరణకు కొత్తపేట, గోపాలపురం, ఆత్రేయపురం సెక్షన్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని విన్నవిస్తాం.

– బండారు సత్యానందరావు, కొత్తపేట ఎమ్మెల్యే

ఏటిగట్టు అభివృద్ధిపై..

రాజోలు మండలం పోడలంక నుంచి పి.గన్నవరం మీదుగా రావులపాలెం మండలం గోపాలపురం వరకు సుమారు 24 కిలోమీటర్ల మేర ఉన్న వశిష్ఠ ఎడమ ఏటిగట్టును తారురోడ్డుగా అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతపై ప్రస్తావిస్తాను. రావులపాలెం-పోడలంక ర.భ.శాఖ రాష్ట్ర రహదారి ఈతకోట వద్ద 216-ఎ జాతీయ రహదారిని, పోడలంక వద్ద పాత జాతీయ రహదారిని కలుస్తుంది. దీనిపై ప్రస్తుతం ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. రాజోలు నుంచి గోపాలపురం వరకు సుమారు 24 కిలోమీటర్ల మేర ఉన్న వశిష్ఠ ఎడమ ఏటిగట్టు రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల పరిధిలో వస్తుంది. అగ్రహారం నుంచి పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలో ఉంది. పోడలంక నుంచి గోపాలపురం వరకు వెడల్పు చేసి తారురోడ్డుగా అభివృద్ధి చేస్తే రావులపాలెం-పోడలంక ర.భ.శాఖ రహదారిపై ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుంది. ఏటిగట్టు రహదారిని అభివృద్ధి చేస్తే వందలాది ఎకరాల లంకలకు, భారీ వాహనాల రాకపోకలకు ఎంతగానో ఉపకరిస్తుంది. దీని గురించి చర్చిస్తాను.

– గిడ్డి సత్యనారాయణ, పి.గన్నవరం ఎమ్మెల్యే

వేలం ప్రకటన

మహారాజశ్రీ రాజోలు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No.32/2022 in O.S. No. 84/2017
Between:
[illegible]
Dhr Value : Rs. 3,12,753/-
Value : 70,00,000/-
Market Value : 18,63,400/-
V.కామేశ్వరరావు
Cell: 9849100051
10-02-2026

ప్రమాదకరంగా వంతెన

పి.గన్నవరంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయం రోడ్డు నుంచి నరేంద్రపురం వెళ్లే ర.భ.శాఖ రహదారిలో రాజులపాలెం శివారు మర్రిపుంత వద్ద గోరింకల ప్రధాన మురుగు కాలువపై వంతెన ప్రమాదకరంగా మారింది. ఎడమవైపున వింగ్‌వాల్ విరిగిపోయింది. రెయిలింగ్ దెబ్బతింది. కుందాలపల్లి, పప్పులవారిపాలెం, నరేంద్రపురం, మర్రిపుంత ప్రాంతాల నుంచి పి.గన్నవరం రావడానికి ఇది దగ్గర మార్గం. ఇక్కడ రూ.6 కోట్లతో రెండు వరుసల వంతెన నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపామని ర.భ.శాఖ డీఈఈ జి.రాజేంద్ర తెలిపారు. – న్యూస్‌టుడే, పి.గన్నవరం

పుంతదారి అధ్వానం

నేదునూరు పంచాయతీ పరిధిలో ప్రధాన పంటకాలువ పుంతదారి గుంతలు పడి, రాళ్లుతేలి అధ్వానంగా మారింది. పంటలకు ఎరువులు తరలించేందుకు, ధాన్యం, పశుగ్రాసం బయటకు తీసుకువచ్చేందుకు ఇక్కట్లు పడుతున్నామని స్థానిక రైతులు వాపోతున్నారు. ఈ రహదారికి మరమ్మతులు చేపట్టేవిధంగా చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి అన్వర్ తెలిపారు.

– న్యూస్‌టుడే, అయినవిల్లి

రెండున్నరేళ్లుగా స్లాబు దశలోనే..

అదుర్రు ఏటిగట్టు సమీపంలో రూ.7 లక్షల వ్యయంతో చేపట్టిన అంగన్‌వాడీ భవన నిర్మాణం పనులు స్లాబు దశలోనే నిలిచిపోయాయి. మంజూరైన నిధులు పూర్తిగా అందకపోవడంతో దాదాపు రెండున్నరేళ్లుగా అసంపూర్తిగా ఉండిపోయింది. అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని స్థానికులు విన్నపాలు చేస్తున్నారు. మిగతా పనులకు ప్రతిపాదనలు చేసి పంపిస్తామని పంచాయతీరాజ్ ఏఈఈ ఆనంద్ తెలిపారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

వినియోగంలోకి తెస్తే మేలు

ఆత్రేయపురంలో సంక్షేమశాఖ వసతిగృహ భవనం నిరుపయోగంగా మారింది. విద్యార్థులు లేక సుమారు 20 సంవత్సరాల క్రితం మూతపడింది. అందులో ఇప్పటివరకు సచివాలయం కొనసాగుతూ వచ్చింది. సొంత భవనం సమకూరడంతో ఇటీవల ఖాళీ చేసేశారు. ఇందులోకి తపాలాశాఖ కార్యాలయాన్ని మార్పుచేస్తే ప్రజలకు ఎంతో మేలు చేసినవారవుతారు. ఈ విషయాన్ని ఎంపీడీవో వెంకటరామన్ వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారులకు లేఖ రాస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

బహిరంగ ప్రకటన

[illegible]

... వరప్రసాద్‌బాబు [illegible], కొంతమంది స్థానిక అల్లరిమూకల సహకారంతో మా క్లయింటు స్వాధీన హక్కుభుక్తములకు ఇబ్బందులు కలిగించినను, మా క్లయింటు వారి యొక్క ప్రయత్నములు అడ్డుకొనియున్నారని, సదరు ఆస్తి మా క్లయింటు స్వాధీన హక్కుభుక్తములోనే ఉన్నదని, సదరు ఆస్తి విషయమై వారి యొక్క వాదనలన్నీ అసత్యములని మరియు సదరు ఆస్తి విషయమై వారితో ఎవరు ఏ లావాదేవీలు జరిగినను అవి నా క్లయింటుకు వర్తించవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రాజోలు,
ది.10-02-2026

మామిడిశెట్టి శ్రీనివాసరావు
అడ్వకేట్, 92472 85054

కోటి దీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న వెంకటరాజు

ఆధ్యాత్మిక భావనతో మెలగాలి

వాడపల్లి(ఆత్రేయపురం): ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావనతో మెలిగితే సుఖశాంతులు లభిస్తాయని ప్రవచనకారుడు మైలవరపు శ్రీనివాసరావు అన్నారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోవిందమాలధారుల రజతోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన భక్తులనుద్దేశించి అనుగ్రహభాషణం చేశారు. కోటి దీపోత్సవం, మహాపుష్ప యాగం నిర్వహించారు. దేవస్థానం ఛైర్మన్ వెంకటరాజు, ఈవో సూర్యచక్రధరరావు ప్రారంభించారు.



హనుమద్ వాహనంపై శ్రీవారు

ఆలమూరు: చింతలూరు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అధ్యయనోత్సవం, చూర్ణోత్సవం, మాఘమాస వ్రతం, సంవత్సరోత్సవం, భ్రమణోత్సవం నిర్వహించారు. హనుమద్ వాహనంపై శ్రీరామునిగా స్వామివారు దర్శనమిచ్చారు.

అన్యమత సిబ్బందిని తొలగించాలని వినతి

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి ఆలయంలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అన్యమత ఉద్యోగులను గుర్తించి వెంటనే తొలగించాలని విశ్వహిందూ పరిషత్, పలు భక్త సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు అధికారులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు అక్కిరెడ్డి సుబ్రహ్మణ్యం, అంతర్వేది దేవస్థానం సంరక్షణ సమితి అధ్యక్షుడు దొమ్మేటి ప్రభాకరరావు, తితిదే ధార్మిక సంఘ సభ్యుడు జి.నాగరాజు, సలాది సాయిరామ్, కూనపరెడ్డి రాము, అనిశెట్టి పండు పాల్గొన్నారు.

ప్రగతి బాటలో పల్లెలు: ఎమ్మెల్యే బండారు

కొత్తపేట, న్యూస్‌టుడే: పల్లెల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం కొత్తపేట మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం రూ.5.37 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడేలా చర్యలు చేపడుతున్నామన్నారు. రూ.3.57 కోట్లతో సీసీ రహదారులు, డ్రెయిన్లు, రూ.1.80 కోట్లతో వెల్‌నెస్ సెంటర్లు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. వాడపాలెం, పెదపేట, బండారుపేట, కొత్తపేట, మందపల్లి, పలివెల, గంటి, అవిడి, బిల్లకుర్రు, వానపల్లి గ్రామాల్లో పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో గనిశెట్టి వీరేష్, చింతం కృష్ణ, దర్నాల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాస్, పాలూరి సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

వానపల్లిలో గ్రామీణ ఆరోగ్య కేంద్రం పనులకు శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యానందరావు

లాభసాటి సాగు పద్ధతులపై అవగాహన

పి.గన్నవరం: వ్యవసాయ సాంకేతిక సలహా కమిటీలు వ్యవసాయాధికారులను అనుసంధానం చేసుకుంటూ రైతులకు లాభసాటి సాగు పద్ధతులపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సూచించారు. పి.గన్నవరం వ్యవసాయ సబ్‌డివిజన్‌కు సంబంధించి నూతనంగా ఏర్పాటైన ఆత్మ కమిటీ సమావేశం మంగళవారం పి.గన్నవరంలోని రైతుసేవా కేంద్రంలో జరిగింది. ఎ.డి.ఎ. సీహెచ్‌డీ విజయకుమార్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని కమిటీ నూతన ఛైర్మన్ ఆరుమిల్లి సత్యసాయిబాబు, జిల్లా కమిటీ నూతన సభ్యుడు పత్తి వీరవెంకటసత్యనారాయణ, సభ్యులను సత్కరించారు. సాగునీటి సంఘాల అధ్యక్షులు చొల్లంగి సత్యనారాయణమూర్తి, కొల్నాడ సత్యనారాయణరాజు, ఎంపీటీసీ సభ్యుడు ఆదిమూలం సూర్యనారాయణ, కూటమి నాయకులు వాసంశెట్టి కుమార్, తాటికాయల శ్రీనివాస్, పితాని రాంబాబు, అంబాజీపేట మండల వ్యవసాయాధికారి కె.ధర్మప్రసాద్, పి.గన్నవరం పశువైద్యాధికారి జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మ కమిటీ ఛైర్మన్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
ROSARB, రీజనల్ ఆఫీస్ : రాజమండ్రి
5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102. ఆంధ్రప్రదేశ్. ఫోన్: 0883-2490509, e-mail : sarrjy@bankofbaroda.com

ANNEXURE - I - REDEMPTION NOTICE

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూలు 6(2)&8(6) ప్రకారం నోటీసు)

బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSARB, రాజమండ్రి తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణ ఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో ROSARB, రాజమండ్రి యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSARB, రాజమండ్రి కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలోనున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం సందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

1) ఋణగ్రహీతల వివరములు: శ్రీ కొమరగిరి శ్రీ రామారావు, తండ్రి: శ్రీ వెంకటేశ్వర వర ప్రసాద్ బాబు, డోర్ నెం.1-146, సెంటర్, హై స్కూల్ దగ్గర, చింతలమోరి, శంకరగుప్తం, మలికిపురం మండలం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-553250, ఆంధ్రప్రదేశ్. శ్రీమతి కొమరగిరి విజయ లక్ష్మి, భర్త: శ్రీ వెంకటేశ్వర వర ప్రసాద్ బాబు, డోర్ నెం.1-146, సెంటర్, హై స్కూల్ దగ్గర, చింతలమోరి, శంకరగుప్తం, మలికిపురం మండలం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-553250, ఆంధ్రప్రదేశ్.

డిమాండ్ నోటీసు తేదీ:	స్వాధీనత నోటీసు తేదీ:	స్వాధీనత నోటీసు ప్రచురించిన తేదీ:	రూల్ 8(6) నోటీసు తేదీ:
25.01.2024	30.04.2024	01.05.2024	07-02-2026

స్థిరాస్తుల వివరములు:
డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు సబ్ రిజిస్ట్రార్, మలికిపురం మండలం, చింతలమోరి గ్రామ పంచాయతీ, శంకరగుప్తం గ్రామం, ఆర్.ఎస్ నెం.235/2 లోని మొత్తం ఎ. 1.34 సెంట్ల విస్తీర్ణంలో, 871.20 చ.గ. లేదా ఎ. 0.18 సెంట్ల విస్తీర్ణములో డోర్ నెం.1-190, అసెస్మెంట్ నెం.190 కలిగిన రెసిడెన్షియల్ ఆర్.సి.సి భవనము. దీనికి సరిహద్దులు: తూర్పు: ఉత్తరం వైపు పంచాయతీ రోడ్డు నుండి 12 అడుగుల వెడల్పు గల దారి, దక్షిణం: కొమరగిరి వెంకట హనుమ విజయ కుమార్ గారి స్థలం, పడమర: కామరాజు కృష్ణ రావు గారి భవనము, ఉత్తరం: కె. సత్య సాయి అరుణకుమార్ గారి స్థలం.

తేదీ: 10.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: రాజమండ్రి బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSARB, రాజమండ్రి

ఎట్టకేలకు పనులు మొదలయ్యాయ్

న్యూస్‌టుడే, మలికిపురం

మలికిపురం-చింతలపల్లి కళింగుల ర.భ.శాఖ రహదారికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. ఏళ్లతరబడి ఎదురు చూస్తున్న అభివృద్ధి పనులు మొదలయ్యాయి. దీనిపై ప్రయాణం అంటేనే ప్రయాణికులు భయపడిపోయేవారు. దీనికి ఆనుకుని ఉండే గ్రామాలకు కిరాయికి కూడా ఆటోలు రాని దుస్థితి ఉండేది. 2022-23లో ఓ గర్భిణి ఆటోలో వెళుతూ గర్భస్రావానికి గురైన పరిస్థితి ఓ ఉదాహరణ మాత్రమే. గత ఐదేళ్ల పాలనలో ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రజలు రాకపోకలకు నరకం చవిచూశారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక..

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దీని దుస్థితిపై దృష్టి పెట్టారు. మలికిపురం-కళింగులు మధ్య రోడ్డుకు గతంలో ఎన్డీబీ(న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు)లో రూ.12 కోట్లు మంజూరైనప్పటికీ గుత్తేదారు సకాలంలో పనులు చేపట్టకపోవడం.. ఆ తర్వాత ఇరువైపులా ట్రెంచ్ తవ్వి విడిచిపెట్టేయడం.. ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో దాన్ని మట్టితో పూడ్చివేయడం వంటి ప్రహసనాలతో నియోజకవర్గ ప్రజలు తీవ్ర అసహనానికి గురయ్యారు. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చొరవతో ఎన్డీబీ నుంచి రద్దు చేయించి వేరే ప్రాజెక్టులో నిధులు మంజూరు చేయించారు.

విశ్వేశ్వరాయపురంలో పొక్లెయిన్‌తో మట్టి తొలగింపు

తాజాగా రూ.4.10 కోట్లతో..

ఎండీఆర్(మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్స్)లో చింతలపల్లి కళింగులు కూడలి నుంచి లక్కవరం, విశ్వేశ్వరాయపురం మీదుగా మలికిపురం(గుడిమెళ్లంక వంతెన కూడలి) వరకు 5.9 కిలోమీటర్ల మేర అభివృద్ధికి రూ.4.10 కోట్లు మంజూరై ప్రస్తుతం పనులు మొదలయ్యాయి. కళింగులు నుంచి లక్కవరం గేటు వరకు 3 కిలోమీటర్లు, విశ్వేశ్వరాయపురం ప్లీడరు గారిఒడుపు నుంచి గుడిమెళ్లంక వంతెన వరకు 2.9 కిలోమీటర్ల మేర 5 మీటర్ల వెడల్పుతో బీటీగా అభివృద్ధి చేస్తారు. విశ్వేశ్వరాయపురంలోని వంతెన నుంచి గుడిమెళ్లంక వంతెన వరకు మాత్రం 650 మీటర్ల మేర 7 మీటర్ల వెడల్పుతో సీసీగా అభివృద్ధి చేస్తున్నట్లు ర.భ.శాఖ ఏఈ కె.రవీంద్ర చెప్పారు. ప్రస్తుతం అంచులు సరిచేయడం, శిథిలమైన చోట పొక్లెయిన్‌తో తిరగబెట్టి చదును చేయడం తదితర పనులు జరుగుతున్నాయి. రెండు నెలల కాలంలో మొత్తం పూర్తవుతాయని తెలిపారు.

హామీ నిలబెట్టుకున్నాం..

ఏళ్లతరబడి ఇబ్బంది పడుతున్న ప్రజలకు రోడ్డు సౌకర్యాన్ని మెరుగుపరుస్తామని కూటమి ప్రభుత్వం తరపున ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. దీంతో పాటు పలు రహదారులను అభివృద్ధి పరుస్తున్నాం.

– దేవ వరప్రసాద్, రాజోలు ఎమ్మెల్యే

(c) eenadu

నేడు విద్యుత్తు వినియోగదారుల సదస్సు

పామర్రు, న్యూస్‌టుడే: ద్రాక్షారామలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక స్థానిక 33/11 కె.వి. ఉపకేంద్రం ప్రాంగణం వద్ద జరగనుందని డీఈ కె.రత్నాలరావు తెలిపారు. కె.గంగవరం మండలం వినియోగదారులు కూడా ఇందులో పాల్గొనవచ్చని ఆయన సూచించారు. తమ సమస్యలకు అర్జీలిస్తే వెనువెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ బి.సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు సురేఖ, రాణి, ఎస్.సుబ్బారావు, ఆయా మండలాల విద్యుత్తు శాఖాధికారులు సిబ్బంది పాల్గొంటారన్నారు. ఉదయం 10.30నుంచి మధ్యాహ్నం 1.30 వరకు వినియోగదారులు ఈ సదస్సును వినియోగించుకోవచ్చని చెప్పారు.

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

రైతుబజార్‌లో ధరలు(కిలోకు)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: టమాటా- 20, వంకాయలు నలుపు - 30, తెలుపు - 28, బెండకాయలు - 40, పచ్చిమిర్చి - 43, కాకరకాయ - 44, బీరకాయలు - 42, కాలీఫ్లవర్ - 28, క్యాబేజీ - 20, క్యారెట్ - 30, దొండకాయలు - 45, బంగాళదుంపలు - 20, ఉల్లిపాయలు - 18, 25, గోరుచిక్కుడు - 36, దోసకాయలు - 28, చిక్కుడుకాయలు - 40, చేమదుంపలు - 38, కంద - 45, బీట్‌రూట్ - 30, కీరదోసకాయలు -32, అల్లం - 75, క్యాప్సికం - 75, చిలగడదుంపలు - 40, 50, గుమ్మడి -34, ఉసిరి - 80, ముల్లంగి - 45, కరివేపాకు - 100, నిమ్మకాయలు - 50, మామిడికాయ - 100, అనపకాయ - 18, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -18, ఆకుకూరలు కట్ట - 10, 15, కొత్తిమీర కట్ట - 8, కొబ్బరికాయ - 25.

మేమున్నాం.. మీకు తోడుగా

అమలాపురం విత్తనాల కాలువగట్టు రోడ్డుపై చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

సమస్య: అమలాపురం సూర్యనగర్ కెనాల్ రోడ్డులో చెత్త పేరుకుపోయింది. పందులు చెత్తను చిందరవందర చేయడంతో దుర్వాసన వస్తోంది. దోమలు పెరిగిపోయాయి. - **అహ్మద్, స్థానికులు**

సమస్య: విత్తనాలకాలువగట్టు రోడ్డు, కాలువలో చెత్త పడేస్తున్నారు. వీటిని తొలగించాల్సిందిగా కోరుతున్నాం. వేయకుండా చర్యలు తీసుకోవాలి. - **రాహుల్, వ్యాపారి**

సమస్య: ముమ్మిడివరంగేట్ ప్రధాన రహదారిపై కొబ్బరి బొండాల గుల్లలు, చెత్తవ్యర్థాలు పేరుకుపోయాయి. దోమలు పెరిగిపోయాయి. - **చిట్టిబాబు, స్థానికుడు**

సమస్య: మద్దాలవారిపేట మురుగుకాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. అపరిశుభ్రం నెలకొనడంతో వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలి. - **డేవిడ్, వ్యాపారి**

పరిష్కారం: ఈ సమస్యలపై ఆయా సచివాలయ కార్యదర్శులు స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగించి, బ్లీచింగ్ చల్లించారు.

– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718, ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

అవసరం మేర.. తాగునీటి ప్రాజెక్టులేవీ..?

● ప్రైవేటు ప్లాంట్లను ఆశ్రయిస్తున్న ప్రజలు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

వేసవి సమీపిస్తోంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి అదే స్థాయిలో ఉండనుంది. అవసరాలకు అనుగుణంగా నీటి పథకాలు ఏర్పాటు చేయక ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. నియోజకవర్గంలో చాలా గ్రామాలకు పూర్తి స్థాయిలో నీరు అందించలేని పరిస్థితి కనిపిస్తోంది. పలుచోట్ల రెండు నుంచి మూడు రోజుల వరకు అందడం లేదు. గ్రామాల్లో భూగర్భ జలవనరులు కలుషితమైన నేపథ్యంలో ప్రజలు ప్రైవేటు ప్లాంట్లు ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎదురౌతోంది. దీంతో ఆర్థిక భారం పడుతోంది.

మండలాల్లో ఇదీ పరిస్థితి..

ముమ్మిడివరం, అనాతవరం, ఐ.పోలవరం మండలంలో జి.మూలపొలం, మురమళ్ల, కాట్రేనికోన మండలంలో కందికుప్ప, నడవపల్లి, తాళ్లరేవు మండలంలో జి.వేమవరం, తాళ్లరేవు, గాడిమొగ, చినబొడ్డు వెంకటాయపాలెంలో 10 చోట్ల రక్షిత పథకాలు ఉన్నాయి. వీటిలో కొన్ని ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా.. మరికొన్ని ఆయా పంచాయతీల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. నియోజకవర్గ జనాభాకు అనుగుణంగా ఈ ప్రాజెక్టుల ద్వారా తాగునీరు అందించలేని పరిస్థితి నెలకొంది.

ముమ్మిడివరం పోలమ్మచెరువు తాగునీటి ప్రాజెక్టు

అయిదేళ్లలో ఒక్క ప్రాజెక్టూ నిర్మించలేదు..

నియోజకవర్గంలో గత అయిదేళ్లలో ఒక్క రక్షిత ప్రాజెక్టూ నిర్మించలేదు. ఓఎన్‌జీసీ సీఎస్ఆర్ నిధులు, జల్‌జీవన్ మిషన్ నిధులతో గ్రామాల్లో పైపులైన్‌లు, ఓహెచ్‌బీఆర్ (ట్యాంకులు) వంటి నిర్మాణాలు చేపట్టారు. ప్రజల అవసరాలకు సరిపడా ఆయా ట్యాంకులకు నీరు చేరాలంటే ప్రాజెక్టులు అదే స్థాయిలో ఉండాలి. ముమ్మిడివరంలో రూ.115 కోట్ల ఏఐబీ ప్రాజెక్టును గత వైకాపా ప్రభుత్వం గాలికొదిలేసింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం దాన్ని పట్టాలకెక్కించింది. ఈ ప్రాజెక్టు పూర్తయితేనే నగర పంచాయతీలో ప్రజలకు తాగునీటి ఇక్కట్లు తీరుతాయని భావిస్తున్నారు.

ఎక్కడ చూసినా..

● ముమ్మిడివరం పోలమ్మచెరువు ప్రాజెక్టు ద్వారా కమిని, అనాతవరం గ్రామాలు మినహా ముమ్మిడివరం నగర పంచాయతీతో పాటు 13 పంచాయతీలకు నీరు అందిస్తున్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా వీటి ద్వారా సరఫరా చేయలేకపోతున్నారు. ● అనాతవరంలో పథకం ఉన్నా.. గ్రామంలోని కొన్ని ఆవాస ప్రాంతాల గొంతుతడవని పరిస్థితి ఉంది. ● కాట్రేనికోన మండలంలో తీరగ్రామాల్లో పరిస్థితి మరీదారుణంగా ఉంది. ఎప్పుడు సరఫరా చేస్తారో తెలియక డ్రమ్ముల్లో నీటిని పట్టుకుని ఎంతో పొదుపుగా వాడుకోవాల్సి వస్తోంది. అక్కడ ప్రజలు ఎక్కడపడితే అక్కడ పైపులైన్‌లకు అనధికారికంగా గొట్టాలు ఏర్పాటు చేసుకుంటున్నారంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు.

వ్యాపారానికి రాయితీ సిలిండర్లు

● జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా వినియోగం

అమలాపురంలోని ఓ హోటల్లో దర్శనమిస్తున్న నాలుగు రాయితీ సిలిండర్లు

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

గృహ అవసరాలకు వినియోగించాల్సిన రాయితీ గ్యాస్ సిలిండర్లను హోటళ్లకు మళ్లిస్తున్నారు. పెద్దపెద్ద హోటళ్ల నుంచి రోడ్డు పక్కన రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, టీ పాయింట్లలో ఇవే విరివిగా కనిపిస్తున్నాయి. కొందరు వ్యాపారులు గ్యాస్ సరఫరా చేసే సిబ్బంది నుంచి వీటిని పొందుతున్నారు. ఈ వ్యవహారం బహిరంగంగానే జరుగుతున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. హోటళ్లు, టిఫిన్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, టీ స్టాళ్ల ఇలా ప్రతిచోటా నిర్వాహకులు నిబంధనల ప్రకారం 19 కేజీల వాణిజ్య సిలిండర్లు మాత్రమే వాడాల్సి ఉంది. అమలాపురం పట్టణంతోపాటు సమీప గ్రామాల్లోని రెస్టారెంట్లు, ఇతర ఆహారశాలల్లోనూ ఇదే పరిస్థితి ఉంది.

జిల్లాలోని వివరాలు
గ్యాస్ ఏజెన్సీలు : 32
మొత్తం గ్యాస్ కనెక్షన్లు : 5,40,000

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

కాట్రేనికోన, న్యూస్‌టుడే: దొంతికుర్రులోని సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని సుందరంగా అలంకరించి, సాయిబాబాకు కాకడ హారతి, పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు.

మంత్రి కృషితో నియోజకవర్గానికి 11వ ర్యాంకు

మంత్రి సుభాష్‌కు పురస్కారం అందజేస్తున్న జీవీ రావు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మంగళవారం మోడరన్ ఫౌండేషన్ తరఫున కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు 'ప్రజా విజేత' పురస్కారం అందజేశారు. మోడరన్ అధినేత జి.వి.రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో రామచంద్రపురానికి 11వ ర్యాంకు దక్కడం మంత్రి కృషికి నిదర్శనమని అభినందించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. ● చింతపల్లి సూరన్న నగర్‌కు చెందిన పలువురికి మంత్రి సుభాష్ ఆర్థిక సాయం చేశారు. భర్తను కోల్పోయిన అంగర కమల కుమారికి రూ.10వేలు, పేద విద్యార్థి యార్లగడ్డ మోహన్ సత్య దీప్‌కు రూ.5వేలు, అనారోగ్యంతో బాధపడుతున్న కుడుపూడి గ్రామానికి చెందిన పిల్లి శ్రీనుకు రూ.10వేల చెక్కులను మంత్రి కూటమి నాయకుల సమక్షంలో వారికి అందజేశారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

ద్రాక్షారామ : ద్రాక్షారామలోని డా॥బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల బాలుర పాఠశాల/ జూనియర్ కళాశాలల్లో 2026-27 విద్యాసంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీహెచ్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా రూ.100లు రుసుం చెల్లించాలని అన్నారు. 6 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఈనెల 19లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

20 నాటికి పంట నమోదు పూర్తి చేసుకోవాలి

పామర్రు, న్యూస్‌టుడే: రైతులందరూ ఈనెల 20 నాటికి ఈ పంట నమోదు పూర్తి చేసుకోవాలని రామచంద్రపురం ఏడీఏ బి.నాగకుమార్ సూచించారు. మండలంలోని సత్యవాడలో ఏవో ఎ.సద్గురుమూర్తి అధ్యక్షతన మంగళవారం రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

చెయ్యేరులో డీఎస్పీ విచారణ

కాట్రేనికోన: ఎస్సీ, ఎస్టీ కేసుకు సంబంధించి డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్ చెయ్యేరులో మంగళవారం విచారణ చేపట్టారు. ఓ వ్యక్తి దాడి చేశాడని వై.శ్రీనువాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడంపై ఆయన విచారణ చేపట్టారని ఎస్సై అవినాష్ తెలిపారు.

పాఠశాల బస్సులకు అపరాధ రుసుం

అమలాపురం గ్రామీణం : పాఠశాల బస్సులపై నిర్వహించిన తనిఖీల్లో పలు లోపాలను గుర్తించారు. అయిదు బస్సులపై కేసులు నమోదు చేసి రూ.32,200 అపరాధ రుసుం విధించినట్లు జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ఓవర్‌లోడ్, అతివేగం, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. తనిఖీల్లో పట్టుబడిన డ్రైవర్లపై ప్రాసిక్యూషన్ అమలు చేస్తామన్నారు. ఎంవీఐలు సురేష్‌కుమార్, కౌశిక్ పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలను విజయవంతం చేయాలి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గొల్లవిల్లిలో నిర్వహిస్తున్న అరిగెల శ్రీరంగయ్య వాలీబాల్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఈ నెల 15 నుంచి అయిదు రోజుల పాటు జరుగనున్న ఈ పోటీల కోసం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాట్లను మంగళవారం పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయనతో పాటు టోర్నమెంట్ అధ్యక్షుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, అరిగెల నానాజీ, మద్దింశెట్టి సురేష్, సలాది నాగరాజు, నరేష్, పీడీలు పాల్గొన్నారు.

వసతుల కల్పనకు కృషి

అమలాపురం గ్రామీణం: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. మంగళవారం వన్నెచింతలపూడిలో తాగునీటి ట్యాంకు, పీఏసీఎస్‌లో సమావేశ మందిరం, నూతన సిమెంటు రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సర్పంచి నక్కా రాజారత్ననాగవాణి, ఎంపీటీసీ సభ్యురాలు పరమట నాగమణి, పీఏసీఎస్ ఛైర్మన్ నడింపల్లి వెంకటరామరాజు, జంపన వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈదరపల్లిలో శాంతి కమిటీ ఏర్పాటు

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ వీరబాబు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఈదరపల్లిలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు గ్రామ పెద్దలతో కలిసి శాంతి కమిటీ ఏర్పాటు చేసినట్లు పట్టణ సీఐ వీరబాబు తెలిపారు. అమలాపురం ఈదరపల్లి సచివాలయంలో పట్టణ ఎస్సై కిషోర్‌బాబు ఆధ్వర్యంలో గ్రామస్థులతో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే పెద్దలందరూ ఒకచోట కూర్చుని వాస్తవాలను చర్చించుకోవాలని సూచించారు. ఏ అవసరం వచ్చినా పోలీసులను సంప్రదించాలన్నారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి

ర్యాలీ చేస్తున్న ఆటో డ్రైవర్లు

అల్లవరం : ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా ఆటో కార్మికులకు ఆదుకోవాలని కార్మిక సంఘాల నేతలు కోరారు. వారు అమలాపురం పట్టణం పరిధిలో ర్యాలీ నిర్వహించారు. ఉచిత బస్సు పథకం ప్రారంభ సమయంలో ఆటో కార్మికులకు అండగా నిలబడతామని ప్రకటించిందన్నారు. ఓలా, ఊబర్, ర్యాపిడో సంస్థలకు ధీటుగా ఉండేలా ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తామని చెప్పినా.. ఇప్పటి వరకు చర్యలు లేవన్నారు.

రహదారి గుంతలమయం

అమలాపురం ఈదరపల్లి వంతెన రోడ్డు నుంచి నల్లవంతెన బైపాస్‌రోడ్డుకు రహదారిలో గుంతలతో అధ్వానంగా మారింది. మురుగుకాలువపై సిమెంటు పలకలు తొలగించారు. స్థానికులు, అటుగా వెళ్లే వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఇక్కడి రోడ్డుపై బల్లలు వేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

కాలువలోకి జారి.. కలుషితంగా మారి

అమలాపురం- చల్లపల్లి ప్రధాన పంటకాలువ గట్లు చెత్తకు నిలయంగా మారాయి. గోపవరం వంతెన వద్ద మంగళవారం కనిపించిన దృశ్యమిది. కాలువ వెంబడి కొందరు వ్యర్థాలు, చెత్త వేయడంతో అవి కాలువలోకి జారిపోయి జలాలు కలుషితమవుతున్నాయి.

ఈ కాలువ దిగువన వందల ఎకరాల వ్యవసాయ భూములు, తాగునీటి ప్రాజెక్టులు ఉన్నాయి. –న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

పునాదుల్లోనే భవనం..

అమలాపురం మండలం సమనసలోని ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్‌నెస్ కేంద్రం పనులు పునాదుల్లోనే నిలిచిపోయాయి. గత వైకాపా పాలనలో ఈ భవన నిర్మాణాన్ని ప్రారంభించగా.. ఇప్పటికీ పనులు ముందుకు సాగడం లేదు. ప్రస్తుతం ఓ సామాజిక భవనంలో అరకొర వసతుల మధ్య ఆరోగ్య సేవలను ప్రజలకు అందించాల్సిన దుస్థితి నెలకొంది. అధికారులు చొరవ తీసుకుని ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

రణభేరి విజయవంతానికి పిలుపు

పామర్రు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ ప్రకటించిన ఫిబ్రవరి 17న విజయవాడలో జరగబోయే రణభేరి కార్యక్రమానికి మండలం నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తరలి వెళ్లాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు. చలో విజయవాడ రణభేరి 2.0 కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను వారు మంగళవారం ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. నాయకులు దాసరి శ్రీనివాసు, మాగాపు ప్రదీప్ కుమార్, ఎస్.రవి, సిహెచ్.శ్రీనివాసు తదితరులు మాట్లాడుతూ 12వ పీఆర్సీ కమిషన్ నియమించాలని, 29 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని తదితర డిమాండ్లతో ఈ రణభేరి జరుగుతుందన్నారు.

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP 123/2016 OS 97/1997

పేపకాయల వీరవెంకట సత్యనారాయణ (Died) వగైరా -Dhrs
మరియు
ఈతా జగపతిరావు (Died) వగైరా -Jdrs

వేలం ప్రకటన

పై నెంబరు గ్రంథములో Dhrsకు Jdrs వల్ల రావల్సిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం Jdrకు చెందినట్టి ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ది.18-03-2026న పై కోర్టు వారి వలన కోర్టు వారి ఎదుట ఉదయం గం.10.30 ని॥ లగాయితు వేలం వేయబడును. ఆసక్తిగలవారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు

Dr. B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా (పూర్వం తూ॥గో॥జిల్లా), రామచంద్రపురం సబ్ రి॥లో చేరిన రామచంద్రపురం మండలం, యేరుపల్లి గ్రామం తాలూకు జిరాయితీ పల్లం R.S.No.103 పూరా ఎ.7.06ట్లులో పడమర ఎ.1.10ట్లులో తూర్పు బాగం 0.75 ట్లుకు హద్దులు: తూర్పు: వట్టికూటి వారి భూమి; పడమర: Dhrకు చెందిన ఈ నెంబరు భూమి; ఉత్తరం: వట్టికూటి వారి భూమి; దక్షిణం: మేడిశెట్టి సత్యనారాయణ గారి భూమి పై హద్దుల మధ్యలో గల ఎ.0.75ట్లు భూమి అందలి సర్వం సహా.

Jdr విలువ : రూ.8,00,000/-
అమీనా విలువ : రూ.15,00,000/-
మార్కెట్ విలువ : రూ.9,07,500/-
(కోర్టు వారి అనుమతిని)

రామచంద్రపురం B.సూర్యనారాయణ, అడ్వకేట్
ది.10-02-2026. రత్నంపేట, రామచంద్రపురం
సెల్: 93944 12221, 73824 33400

సమన్వయంతో ఉత్సవాలు విజయవంతం

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో మాధవి

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని అమలాపురం ఆర్డీవో మాధవి సూచించారు. మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 15 నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలపై మంగళవారం ఆమె సమీక్షించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు, క్యూలైన్లు తదితర వాటిపై ఆర్డీవో దేవస్థాన అధికారులతో చర్చించారు. వైద్యులు, రెవెన్యూ, పంచాయితీ, పోలీసు, పారిశుద్ధ్యకార్మికులు, విద్యుత్తు, అగ్నిమాపక సిబ్బంది సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఆలయ ఛైర్మన్ రామకృష్ణంరాజు, సహాయ కమిషనర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గృహనిర్మాణ సాయం పంపిణీ



గృహ నిర్మాణం చెక్కును అందజేస్తున్న గొల్లపల్లి, చిత్రంలో పరిపాలనాధికారి అంకిత్‌కుమార్

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి మురికివాడల అభివృద్ధి సంస్థ అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 124 మంది లబ్ధిదారులకు ఉచిత గృహ నిర్మాణ సహాయాన్ని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ అతిథిగృహం వద్ద పీఎం 2.0 పథకం ద్వారా వంద మందికి రూ.కోటి, పీఎం 1.0 పథకం కింద 24 మందికి రూ.25 లక్షలు అందజేశారు. ప్రభుత్వ ఐటీఐ వద్ద 34 మంది నాయీబ్రాహ్మణులకు రూ.5.70 లక్షలు వ్యయంతో సాంఘిక సంక్షేమశాఖ సమకూర్చిన కుర్చీలు, అద్దాలు ఇతర పరికరాల కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పరిపాలనాధికారి అంకిత్‌కుమార్, స్లమ్ క్లియరెన్స్‌బోర్డు అధికారి పి.భాస్కరన్, సాంఘిక సంక్షేమశాఖాధికారి సూరంపూడి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా తరలిస్తే చర్యలు

కాట్రేనికోన: ఎవరైనా అక్రమంగా మట్టి, ఇసుక తవ్వకాలు, తరలింపు చేపడితే చర్యలు తప్పవని తహసీల్దారు రవికిరణ్ హెచ్చరించారు. సంబంధిత వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఎవరైనా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడితే తమకు సమాచారం అందించాలని కోరారు.

పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమలశాఖ అధికారి అరుణ

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారాలని రాష్ట్ర మధ్య తరహా కుటీర పరిశ్రమల బోర్డు డైరెక్టర్ అంబటి భూలక్ష్మి సూచించారు. ముమ్మిడివరం మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద జిల్లా పరిశ్రమల శాఖ అధికారి అరుణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో భూలక్ష్మి మాట్లాడారు. నిరుద్యోగ యువత, వ్యాపారులు, మహిళలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే విధంగా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. మండల మహిళా సమాఖ్య అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు

విద్యార్థులతో రాంబాబు, జి.వి.రావు, కృష్ణసాయి తదితరులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం రేవతి సైన్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు కె.శ్రీకృష్ణ సాయి ఆధ్వర్యంలో ఈనెల 8న నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల విజేతల వివరాలను మంగళవారం ఆయన వెల్లడించారు. రేవతి సైన్సు ఫౌండేషన్ అవార్డు 2026 అరవింద్ గుప్తా అవార్డు పేరున జరిగిన ఈ ఎగ్జిబిషన్‌లో మొత్తం 300 మంది విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. జిల్లా అకడమిక్ మోనిటరింగ్ సెల్ అధికారి పి.రాంబాబు, రామానుజన్ గణిత అకాడమీ అధ్యక్షులు డాక్టర్ కె.వి.వి.సత్యనారాయణ, మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి.రావు, డాక్టర్ చల్లా రవికుమార్ బహుమతులు అందజేశారన్నారు.

'లడ్డూపై అసత్య ఆరోపణలు'

రామచంద్రపురం : తిరుపతి లడ్డూపై కల్తీ నెయ్యి కలిపారని ముఖ్యమంత్రి అసత్య ఆరోపణలు చేస్తున్నారని రామచంద్రపురం నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ ఆరోపించారు. మంగళవారం పట్టణ వైకాపా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. లడ్డూపై చేస్తోన్న దుష్ప్రచారం పూర్తిగా అసత్యమని సుప్రీంకోర్టుకు సీబీఐ సమర్పించిన తుది ఛార్జిషీట్‌లో స్పష్టంగా పేర్కొన్నారని అన్నారు. పెమ్మిరెడ్డి మురళి, సర్పంచి పెంకే వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

ఊరి బడిని కాపాడుకుందాం

గోడపత్రిక ఆవిష్కరించిన అధికారులు, ఉపాధ్యాయులు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందామని ఎంపీడీవో రాజేశ్వరరావు, ఎంఈవో వెంకటరమణ పేర్కొన్నారు. ఊరి బడిని కాపాడుకుందాం కార్యక్రమంలో భాగంగా కాట్రేనికోన ఎమ్మార్సీ వద్ద మంగళవారం గోడపత్రికను అధికారులు ఆవిష్కరించారు. పేరిశెట్టి, పెద్దిరాజు, అబ్దుల్ సత్తార్, సుందరరావు, సౌజన్య, శ్యామల, గోపాలకృష్ణ, జగన్, రేణుకా ప్రసాద్, శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కొత్తపేట మండలం పరిధి గంటిలో దళిత యువకులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నేతలు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతనెల 2న గ్రామంలో తలెత్తిన వివాదంలో ముగ్గురు దళిత యువకులపై కొందరు దాడి చేసి గాయపరిచారన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేకూర్చాలని కోరారు.

గల్ఫ్‌లో మృతి.. స్వగ్రామానికి మృతదేహం

అమలాపురం కలెక్టరేట్ : కాట్రేనికోన మండలానికి చెందిన ఓ మహిళ గల్ఫ్‌లో మృతి చెందగా, మృతదేహాన్ని మంగళవారం అధికారులు స్వగ్రామానికి తరలించారు. అడవిపేటకు చెందిన పినిపే వెంకటలక్ష్మి(50) ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లారు. ఈ క్రమంలో అనారోగ్య సమస్యల కారణంగా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ ఈ నెల 6న మృతి చెందారు. కుటుంబ సభ్యులు కలెక్టరేట్‌లోని కేసీఎం కేంద్రాన్ని ఆశ్రయించారు. అధికారులు స్పందించి వెంకటలక్ష్మి మృతదేహాన్ని మంగళవారం స్వగ్రామానికి తరలించారు.

సర్వీస్ రహదారుల నిర్మాణం వేగవంతం

అమలాపురం కలెక్టరేట్: జొన్నాడ పైవంతెన వద్ద సర్వీస్ రహదారుల నిర్మాణం త్వరితగతిన ప్రారంభించి మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆర్డీవోలు, జాతీయ రహదారుల అధికారులతో సమీక్ష నిర్వహించారు. నూతనంగా నిర్మించనున్న 216ఈ రహదారికి అవసరమైన భూసేకరణ, డీపీఆర్‌ల తయారీని చేపట్టాలని ఆదేశించారు.

ఏప్రిల్‌లో జూనియర్ లైబ్రరీ అటెండెంట్ పరీక్ష

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి ఎగ్జామినింగ్ అథారిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న జూనియర్ లైబ్రరీ అటెండెంట్, గ్యాలరీ అసిస్టెంట్ పరీక్ష, మే 31న ఎల్‌డీసీ పరీక్ష నిర్వహించనున్నట్లు మెంబర్ సెక్రటరీ ఎస్.మురుగేశన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్టిస్ట్ పరీక్ష మే 31, జూన్ 7న జరుగుతాయన్నారు. ఇతర వివరాలకు https://recruitment.py.gov.in వెబ్‌సైట్‌లో అభ్యర్థులు పరిశీలించాలని మురుగేశన్ తెలిపారు.

భూములు కౌలుహక్కు బహిరంగ వేలం ప్రకటన

డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం మరియు గ్రామంలో గల శ్రీ సూరేశ్వర స్వామి వారి ఆలయం సంపూర్ణ హక్కుభుక్తంలో ముమ్మిడివరం గ్రామంలో గల రివిజన్ సర్వే నెంబర్ 440/1లో గల య 0.40 సెంట్లు మెరక భూమిని అప్పగించిన తేదీ నుండి 3 సం.ల కాలపరిమితికి కౌలు హక్కుకు ఇచ్చు నిమిత్తము ది.26-02-2026 గురువారం మధ్యాహ్నం గం॥ 12.00లకు ముమ్మిడివరం గ్రామంలో గల శ్రీ కార్నేషన్ సత్రం వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో కౌలుకు బహిరంగ వేలంపాట జరుపబడును. ఆసక్తి గలవారు 5000/- ధరావతు చెల్లించి, ఆధార్‌కార్డ్ జిరాక్స్ సమర్పించి పాటలో పాల్గొనవలెను. మిగిలిన పాట షరతులు పాట కాలమందు తెలియపరచబడును.

ముమ్మిడివరం, కార్యనిర్వహణాధికారి
ది.10-02-2026. సెల్ నెం: 9805361544, 9989154745

ప్రథమ వర్ధంతి

మాకు నువ్వు దూరమై ఏడాది గడిచినా.. నీతో ఉన్న జ్ఞాపకాలు పదిలం. నీ ప్రేమానురాగాలు మధురం. మా మదిలో మీ స్థానం సుస్థిరం.

భర్త: చొల్లంగి సత్యనారాయణ రిటైర్డ్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

కుమారులు: చొల్లంగి సోమేశ్వరరెడ్డి (కాంట్రాక్టర్), చొల్లంగి అప్పాజి (సీనియర్ పాత్రికేయులు) BRK న్యూస్ గోదావరి జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్
కోడళ్లు : పద్మకుమారి, శివాని (సర్పంచ్, ఇందుపల్లి)
అల్లుళ్లు : బొంతు వెంకట సూర్యనారాయణ, బొక్కా సత్యనాగ వరప్రసాద్
కుమార్తెలు: బొంతు చంద్రకళ, బొక్కా భాగ్యలక్ష్మి
మనుమరాండ్రు : చొల్లంగి సాయిచాందిని, డా॥ బొక్కా భవాని
మనుమలు : బొంతు నాగ సత్య యుగంధర్ - నందన, చొల్లంగి సాయి సత్య ధర్మతేజ్, చొల్లంగి శ్రీ షణ్ముఖ జశ్వంత్

సంవత్సరీకం: ది.11-02-2026 బుధవారం, అమలాపురం మండలం, ఇందుపల్లి గ్రామంలో మా స్వగృహమునందు జరుపబడును. 79951 89899, 94405 04414

(c) eenadu

ఈనాడు
తూర్పుగోదావరి
బుధవారం ఫిబ్రవరి 11, 2026

చీకట్లో మృత్యు శకటాలు

గామన్ వంతెన సమీపంలో కాతేరు వద్ద రహదారి పక్కన నిలిపిన లారీలు

రోడ్డుకు రెండు వైపులా వంతెన రక్షణకు చిన్న వాహనాలు మినహా విజయవాడ వైపు వెళ్లే భారీ వాహనాలను కాతేరు మీదుగా గామన్ వంతెనపైకి మళ్లిస్తున్నారు. రాజమహేంద్రవరం నుంచి రోజూ సుమారు 50 బస్సులు, భారీ వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నాయి. వీటితో పాటు కొన్ని వందల మంది రాకపోకలు సాగిస్తున్నారు. అంతటి ప్రధానమైన మార్గంలో కాతేరు అంబేడ్కర్ విగ్రహం నుంచి గామన్ వంతెన సర్వీస్ రోడ్డు వరకు సుమారు కిలోమీటరు మేర రాత్రిపూట విద్యుత్తు దీపాలు వెలగట్లేదు. దీనికితోడు రోడ్డుకు ఇరువైపులా లారీలు నిలుపుతున్నారు. జాతీయ రహదారిపై వాహనాలు నిలపడంతో జిల్లాలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పలువురు మృత్యువాతపడిన ఘటనలు ఉన్నాయి. అయినా సరే లారీలు వంటివి నిలపడం కలవరపాటుకు గురి చేస్తుంది. దీపాలు వెలిగేలా, వాహనాలు నిలపకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్

చెడును 'తొక్కే'సే సవారీ..

ఫ్రీడమ్ సభ్యులతో జిల్లా ఈగల్ ఫోర్స్ సభ్యులు

స్నేహితులను ఎంచుకోవడం ఎంతో ముఖ్యమని రెడ్ రోప్ నిర్వాహకురాలు క్రిసోలెట్ పేర్కొన్నారు. ఆమె నేతృత్వంలో 'మెడల్ ఫర్ ఫ్రీడమ్' పేరుతో విజయవాడ నుంచి విశాఖపట్నానికి 15 మంది విద్యార్థులు సైకిల్ యాత్ర ప్రారంభించారు. వీరు మంగళవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు విచ్చేశారు. యాత్రలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, భావోద్వేగాల నియంత్రణ, సురక్షిత పరిసరాలు, మాదకద్రవ్యాలతో నష్టాలు, సైబర్ నేరాల వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని క్రిసోలెట్ తెలిపారు. ఈగల్ బృందం సీఐ సూర్య మోహన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. జిల్లా ఈగల్ ఫోర్స్, రెడ్‌రోప్ ఎన్జీవో సమన్వయంతో జరిగింది. ఎన్‌డీపీఎస్ ఇన్‌స్పెక్టర్ బాలశౌరి, ఈగల్ బృందం ఎస్సై నరేష్, డాక్టర్ జె.సురేష్, కెప్టెన్ ఈసూబ్ బాషాషేక్ తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, దేవీచౌక్**

నిఘా

ఆక్ర'మించేసి'.. నిండా ముంచేసి..

బొమ్మూరు, హుకుంపేట, కడియం, కోరుకొండ, న్యూస్‌టుడే: అధికారుల పర్యవేక్షణ లోపం, అక్రమార్కుల ఇష్టారాజ్యంతో ప్రకృతి సహజ వనరులు ఆక్రమణలకు గురవుతున్నాయి. కొండలు, గుట్టలు, మట్టి, ఇసుక ఇలా ఒక ఎత్తు ఉంటే ప్రజల నీటి అవసరాలను తీర్చే చెరువులు సైతం కబ్జా అవుతున్నాయి. రాజమహేంద్రవరం, ఆ చుట్టుపక్కల చిక్కిపోతున్న ప్రధాన చెరువులపై 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం.

9 ఎకరాలు పూర్తిగా కనుమరుగు..

కోరుకొండ నుంచి శ్రీరంగపట్నం వెళ్లే రహదారిలో సత్తెమ్మతల్లి ఆలయం సమీపంలో సుమారు 10 ఏళ్ల క్రితం 'పేరయ్య గండి' పేరుతో చెరువు ఉండేది. 9 ఎకరాల విస్తీర్ణంలో ఉండి, సుమారు 80 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేంది. రానురాను ఆ చెరువును మట్టితో పూడ్చి తమ పూర్వీకులదని కొందరు స్వాధీనం చేసుకుని విక్రయించేశారు. ఆ తర్వాత పలువురి చేతులు మారింది. చెరువు ఉండే ప్రాంతం ఇప్పుడు భూమిగా మారిపోయింది. అదికాస్తా రియల్ఎస్టేట్‌గా రూపాంతరం చెందింది. ఈ చెరువును ఆక్రమణదారుల నుంచి కాపాడాలని స్థానిక పంచాయతీ, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా ప్రయోజనం మాత్రం ఉండట్లేదు.

ఒకప్పుడు చెరువు ఉన్న ప్రాంతం

రెండెకరాలు కబ్జా..

చెరువు చుట్టూ కనిపిస్తున్న ఆక్రమణలు

బొమ్మూరు చెరువు గతంలో 8.40 ఎకరాలు ఉండేది. గ్రామీణ నియోజకవర్గంలోని పదుల గ్రామాలకు నీటి అవసరాలు తీర్చేది. కొన్నేళ్లుగా దీని చుట్టూ తాత్కాలిక నిర్మాణాలు కడుతూ, ఆ తర్వాత పక్కాగా ఇళ్లు కట్టారు. ప్రస్తుతం దీని చుట్టూ 143 ఇళ్లు ఉండగా దాదాపు 2 ఎకరాల చెరువు ఆక్రమణలకు గురైంది. కొందరు ఇక్కడే నివాసం ఉంటుండగా, మరికొందరు వీటిని అద్దెకు ఇచ్చుకుని వేరే చోట ఉంటున్నారు. కొంతకాలం వీరి నుంచి పన్నులు వసూలు చేసి, ఆ తర్వాత వదిలేశారు. నిర్వహణ లేకపోవడంతో ఆదరణ అవసానదశకు మారింది. చెరువును పునరుద్ధరించి, దాని చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని నాయకులు చెబుతున్నా ఆచరణలోకి రావట్లేదు. పుష్కరాలకు అయినా అవుతుందని ప్రజలు భావిస్తున్నారు.

సుందరీకరణ చేస్తేనే..

కడియంలోని సుమారు 4.5 ఎకరాల విస్తీర్ణంలోని రంగాల చెరువు ఆక్రమణలకు నెలవుగా మారింది. గత తెదేపా హయాంలో ఆధునికీకరించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అయిదు లక్షలు మంజూరు చేస్తూ హామీ ఇచ్చారు. ఆ తర్వాత వచ్చిన వైకాపా సర్కారు పట్టించుకోలేదు. ప్రస్తుత కూటమి సర్కారు సుందరీకరణ పనులపై దృష్టి పెట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. లేదంటే మరింత కుచించుకుపోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతున్నారు.

3 నెలల్లో ఆహ్లాద పర్యాటకం

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): (జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ప్రతిపాదిత ప్రాజెక్టు పనులను పూర్తిస్థాయిలో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పర్యాటక, సాంస్కృతికశాఖ అధికారులతోపాటు బోట్ వెండర్స్, హౌస్ బోటింగ్ ఆపరేటర్లు, ఎకో స్పోర్ట్స్ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి నదీపరివాహక ప్రాంతాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని రాబోయే మూడు నెలల్లో పర్యాటకులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. హౌస్‌బోటింగ్, జల క్రీడల కార్యకలాపాలకు సంబంధించిన బోటు డ్రైవర్లకు నైపుణ్య శిక్షణ, ధ్రువీకరణ, లైసెన్సింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి కేంద్రం విడుదల చేసిన ఆర్థిక వనరులను వినియోగంలోకి తీసుకురావాలన్నారు.

వస్తున్నాయ్.. వస్తున్నాయ్.. చైతన్య రథచక్రాలు

● అన్నమయ్య జిల్లా పుంగనూరులో 14 ఏళ్ల బాలికను 54 ఏళ్ల వ్యక్తికి ఇచ్చి వివాహం చేయించడం అందర్నీ నివ్వెరపోయేలా చేసింది. జిల్లాలోనూ ఇప్పటికీ ఏదో చోట బాల్యవివాహాలు జరుగుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి.

బొమ్మూరు, హుకుంపేట, న్యూస్‌టుడే: సాంకేతికత పరుగులు పెడుతున్నా.. యువతులు అన్ని రంగాల్లో రాణిస్తున్నా. నేటికీ ఎక్కడోచోట బాల్యవివాహాలు జరుగుతున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని అవగాహన కార్యక్రమాలు పెడుతున్నా, చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నా ఇప్పటికీ జరుగుతుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ట్రస్ట్, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహ విముక్తి రథాన్ని తీసుకొచ్చింది.

బాల్య వివాహాల నియంత్రణపై అవగాహనకు వాహనం

బాల్య వివాహ విముక్తి రథం

ఇదీ సర్కారు లక్ష్యం..

చిన్నవయసులో పెళ్లి చేయడం అనేక అనర్థాలకు దారి తీస్తుంది. దీనిపై క్షుణ్నంగా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వాహనం రూపొందించారు. ఇది పల్లెల్లో రోజంతా తిరుగుతూ చైతన్యం కల్పిస్తుంది.

జిల్లాలో ఈ ప్రాంతాల్లో ప్రచారం..

బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌ను సాధిద్దాం అనే నినాదంతో కొన్ని అంశాలను పొందుపరిచారు. వాటిని ఆడియో రూపంలో ఇందులో ఉంచారు. ఇది ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు తిరుగుతూ ప్రచారం చేస్తుంది. బాల్య వివాహాలతో కలిగే నష్టాలను వివరిస్తుంది. అలాంటి సందర్భం ఎదురైతే ఎవరికి ఫిర్యాదు చేయాలో చెప్తారు. చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100, 112 గురించి చెబుతుంది. ఫిబ్రవరి 2న అందుబాటులోకి తీసుకురాగా జిల్లాలో రాజమహేంద్రవరం నగరం, గ్రామీణం, కడియం, కొవ్వూరు మండలాల్లో ప్రచారం చేసింది.

నిబంధనలు పాటించాలి..

అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండాకే పెళ్లి చేయాలి. అతిక్రమిస్తే చర్యలు తప్పవు. దీనికోసమే ఈ వాహనం. ఇందులో డ్రైవర్, క్రాఫ్ ఎన్‌జీవో ఉంటారు. అవసరమైన చోట అవగాహన కల్పిస్తారు.
- శ్రీదేవి, మహిళా శిశు సంక్షేమ శాఖ, పీడీ

ప్లాస్టిక్ భూతం.. పనిపడదాం

ఉమ్మడి జిల్లాలోని 21 గ్రామాల్లో నిర్వహణ కేంద్రాలు

ఈనాడు, కాకినాడ: నగరాలు, పట్టణాలతో పాటు గ్రామాల్లో కూడా వ్యర్థాల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఉమ్మడి జిల్లాలో 21 చోట్ల ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ల ఏర్పాటుకు అడుగులు వేస్తున్నారు. అయిదారు జిల్లాలు కలిపి ఒక్కో ప్యాకేజీగా స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ టెండర్లు పిలుస్తోంది. గతంలో నిర్మించిన చెత్త నుంచి సంపద కేంద్రాలను ఈ యూనిట్ల ఏర్పాటుకు వినియోగించుకుంటారు.

తూర్పులో ప్లాస్టిక్ నిర్వహణ యూనిట్లు ఎక్కడెక్కడంటే..

మండలం	గ్రామం
బిక్కవోలు	బిక్కవోలు
రాజానగరం	రాజానగరం
రాజమహేంద్రవరం గ్రామీణం	బొమ్మూరు
కొవ్వూరు	చాగల్లు
ఉండ్రాజవరం	వేలివెన్ను
నల్లజర్ల	పోతవరం
ద్వారకాతిరుమల	ద్వారకాతిరుమల
మండపేట	ఏడిద

వ్యర్థాల్లో 20 శాతం అవే..

రోజూ సేకరిస్తున్న చెత్తలో 20 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలుంటున్నాయి. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలన్నింటిలో కలిపి రోజూ సుమారు వంద టన్నులకు తక్కువ కాకుండా ఇవి ఉంటాయని అధికారులు చెబుతున్నారు. రీసైక్లింగ్‌తో కాలుష్యాన్ని తగ్గించడానికి అవకాశం ఉన్నా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. డంపింగ్‌యార్డుల్లో పోయడంతో ప్లాస్టిక్ పేరుకుపోయి పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయి.

ఒప్పందం చేసుకోవాలి

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు దక్కించుకున్న గుత్తేదారు స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్, స్థానిక ఎంపీడీవోతో కలిసి ఒప్పందం చేసుకోవాలి. మొదటి రెండేళ్లు నిర్వహణ చక్కగా చేస్తే అయిదేళ్లకు పొడిగిస్తారు. చెత్తను వర్గీకరించి, ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్ చేయాలి. విద్యుత్తు ఛార్జీలు, సిబ్బంది జీత భత్యాలు, షెడ్ల నిర్వహణ గుత్తేదారు చూసుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో వేయడం, కాల్చడం నిషేధం. యూనిట్ల నిర్వహణ కాలం పూర్తయిన తర్వాత ఆయా షెడ్లు, యాంత్రాలను పంచాయతీలకు అప్పగించాలని జడ్పీ సీఈవో లక్ష్మణరావు తెలిపారు.

దూరమవుతున్న అధ్యయన కేంద్రం

ఆర్ట్స్ కళాశాలలోని ఏయూ అధ్యయన కేంద్రం

దేవీచౌక్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తున్న దూర విద్య క్రమంగా వారికి దూరమవుతోంది. ప్రస్తుతం సార్వత్రిక ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పరిస్థితులు గందరగోళంగా మారాయి. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని ఏయూ అధ్యయన కేంద్రంలో పనిచేస్తున్న ముగ్గురు సిబ్బందిని బదిలీ చేసి విశాఖపట్నంలోని యూనివర్సిటీలో రిపోర్టు చేయమన్నారు. దీంతో దూర విద్య ద్వారా డిగ్రీ, పీజీ చదుతున్న విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. అధ్యయన కేంద్రాన్ని కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు.

400 మంది విద్యార్థులు..

1975లో ఇక్కడ స్టడీ సెంటర్ ఏర్పాటు చేశారు. గత వైకాపా హయాంలో రెండేళ్ల పాటు మూసేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2024 నవంబరులో పునరుద్ధరించారు. ప్రస్తుతం ఇక్కడ ముగ్గురు సిబ్బంది ఉండగా సుమారు 400 మంది చదువుతున్నారు. వీరిలో 150 మంది పీజీ, 250 మంది యూజీలో ప్రవేశాలు పొందారు. దీంతో విశ్వవిద్యాలయానికి రూ.36 లక్షల ఆదాయం లభించడం విశేషం.

వారికి తీవ్ర నష్టమే..

ఈ కేంద్రం ఉభయ గోదావరి జిల్లాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. కళాశాలలో రెగ్యులర్ ఫీజుల కంటే తక్కువగా ఉండటంతో పేద విద్యార్థులు, మధ్యలో చదువు ఆపేసిన వారు, చిరు ఉద్యోగులు, గృహిణులు సద్వినియోగం చేసుకుంటున్నారు. దీనిని మూసేస్తే ప్రతీదానికి విశాఖపట్నం వెళ్లాల్సి ఉంటుంది. వారాంతపు తరగతులు, ప్రయోగాలు, పరీక్షల షెడ్యూల్, ఫీజులు చెల్లింపు, అసైన్‌మెంట్ సబ్‌మిట్ చేయడం వంటి కీలక విషయాలు చెప్పేందుకు అందుబాటులో ఎవరూ ఉండరు. ధ్రువ పత్రాలు తీసుకోవాలన్నా విశాఖపట్నం వెళ్లాల్సిందే. ఈ నేపథ్యంలో పలువురు ఏయూ దూరవిద్యకు దూరమయ్యే అవకాశం ఉంది.

నౌకా నిర్మాణం.. ఇంకెంత దూరం!

ప్రతిపాదనల దశ దాటలేకపోతున్న తయారీ కేంద్రాలు

కాకినాడ తీరంలో నౌకా నిర్మాణానికి పలు కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. రూ.వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలతో వస్తున్నాయి. ఎటొచ్చీ అవి కార్యరూపంలోకి వచ్చే అంశంలో జాప్యం చోటుచేసుకుంటోంది. అవసరమైన భూముల కొరత, మౌలిక వసతుల సమస్యతో ప్రాజెక్టులను పట్టాలెక్కించలేని పరిస్థితి. **- ఈనాడు, కాకినాడ**

కాకినాడలో టగ్‌లు, ఓడలు

జిల్లాలో ప్రస్తుతం ప్రైవేటు రంగంలో శాన్ మెరైన్ కంపెనీ కొన్నేళ్లుగా నౌకల నిర్మాణం, మరమ్మతులు చేపడుతోంది. ఎలక్ట్రిక్ నౌకల నిర్మాణానికీ ముందుకొచ్చింది. ఇటీవల మ్యాట్ మెరైన్ సంస్థ రూ.100 కోట్లతో ఓడల మరమ్మతులు, టగ్‌ల నిర్మాణ పనులు మొదలెట్టింది. వీటికి అదనంగా మరికొన్ని కంపెనీలు కాకినాడ తీరంలో నౌకా నిర్మాణానికి వస్తున్నాయని చెబుతున్నారు. కావాల్సిన భూములు, పెట్టుబడులు, ఉపాధి వివరాలు వెల్లడిస్తున్నారు. తాజాగా సీఎం నిర్వహించిన మంత్రులు, ప్రభుత్వశాఖల కార్యదర్శుల సమావేశ నివేదికలోను వీటిని పొందుపర్చారు. అయితే ఆయా ప్రాజెక్టులు కాకినాడకు వచ్చే అవకాశం కనిపించడంలేదని అధికారులు వెల్లడిస్తున్నారు.

ప్రకటించినా.. ఖరారు కాక

● హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ కాకినాడ, శ్రీకాకుళం, తిరుపతి జిల్లాల్లో ఒక చోట శాటిలైట్ షిప్‌యార్డు ఏర్పాటుచేస్తుందని గతంలో ప్రకటించారు. కాకినాడ సీ పోర్టు సమీపంలో భూములు పరిశీలించారు. తర్వాత వేరే జిల్లాలో ఆసక్తి చూపినట్లు తెలిసింది. అధికారులు ఇప్పటికీ కాకినాడకు ఈ ప్రాజెక్టు వస్తుందని ఊరిస్తున్నారు.

● ఎస్‌హెచ్‌ఎం షిప్ కేర్ లిమిటెడ్ సంస్థను ఇటీవల విశాఖలో పెట్టుబడుల భాగస్వామ్య సంస్థకు ఆహ్వానించారు. రూ.వెయ్యి కోట్లతో కాకినాడలో నౌకల నిర్మాణం, మరమ్మతులు చేపట్టనుందని పేర్కొన్నారు. ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని ఇప్పుడు ఓ అధికారి చెబుతున్నారు.

● రెక్ట్రాన్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మూడు ప్రాంతాల్లో నౌకా నిర్మాణం చేపట్టనుందని ప్రతిపాదనల్లో చూపించారు. కాకినాడ, గంగవరం, విశాఖపట్నం పోర్టు సమీపంలో రూ.4500 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు చెప్పారు. ఎక్కడ కార్యకలాపాలు సాగించేది స్పష్టత రాలేదు.

డ్రై డాక్‌ను పట్టించుకోరా..

ప్రభుత్వ రంగంలోని పోర్టు పరిధిలో చిన్న నౌకలు, బార్జీల మరమ్మతులు చేపట్టే డ్రై డాక్‌ను నిరుపయోగంగా వదిలేశారు. కొద్దిపాటి నిధులతో పునరుద్ధరిస్తే నిర్వహణ పనులు జరిగేందుకు అవకాశముంటుంది. దీనివల్ల పోర్టుకు ఆదాయం, స్థానికులకు ఉపాధి లభిస్తుంది. యాంకరేజ్ పోర్టు అధికారి ధర్మశాస్త్ర వద్ద ప్రస్తావించగా డ్రై డాక్ పునరుద్ధరణకు గతంలో టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రాలేదని, మరోసారి పిలుస్తామన్నారు. నౌకా నిర్మాణ కేంద్రాల ప్రతిపాదనల సమాచారం తమ దగ్గర లేదన్నారు.

కలల వారధి..

జీరో పాయింట్ వద్ద స్తంభం నిర్మాణం

రాజమహేంద్రవరం శివారు దివాన్‌చెరువు వద్ద జాతీయ రహదారిపై రూ.326.61 కోట్ల అంచనాతో నిర్మిస్తున్న పైవంతెన పనులు వేగంగా సాగుతున్నాయి. దివాన్‌చెరువు నుంచి గామన్ ఇండియా రహదారి పైకి తిరిగే మలుపులో ఇనుపగడ్డర్లతో స్తంభాన్ని నిర్మిస్తున్నారు. 2.55 కిలోమీటర్ల మేర 38 స్తంభాలతో దీనిని నిర్మించనున్నారు. తొలుత సర్వీసు రహదారులు నిర్మించి, ట్రాఫిక్ అటు మళ్లిస్తున్నారు. సంబంధిత స్థలంలో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు. సీసీ మేజర్‌డ్రెయిన్ల నిర్మాణం దాదాపు పూర్తి కావొచ్చింది. సర్వీసు రోడ్డులో మట్టి, మెటల్, కంకర వేసి రోలింగ్ చేస్తున్నారు. గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో వేగంగా పూర్తి చేస్తున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, రాజానగరం**

పెరుగుతున్న జలాలు.. నీటి విడుదల నిలిపివేత

దేవీపట్నం: పోలవరం ప్రాజెక్టు వద్ద పనుల కోసం గేట్లను తెరిచి నీటిని కిందకు విడుదల చేయడంతో గోదావరి పెరుగుతోంది. ఈ క్రమంలో 15న మహాశివరాత్రి ఉత్సవాలకు పట్టిసీమ ఆలయానికి వెళ్లే భక్తులకు ఇబ్బందులు తప్పవు. ధవళేశ్వరం వద్ద నీటి నిల్వలు అధికంగా ఉండటం, గోదావరిలో నీటిమట్టం పెరుగుతుండటంతో సీలేరు ప్రాజెక్టులో డొంకరాయి ఆనకట్ట నుంచి విడుదల చేస్తున్న నీటిని నిలుపుదల చేశారు.

గోదారి తీరం.. ఉద్యోగుల స్వచ్ఛ పథం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ స్వచ్ఛతోత్సవ్‌లో భాగంగా ఉద్యోగులు మంగళవారం శ్రమదానం చేశారు. నగరంలోని కోటిలింగాల ఘాట్‌ను శుభ్రం చేశారు. స్వచ్ఛ నగర సాధనలో అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ కోరారు.
- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

ఘాట్ శుభ్రం చేస్తున్న కార్పొరేషన్ ఉద్యోగులు

పాఠశాల బస్సుల తనిఖీలు

టి.నగర్(రాజమహేంద్రవరం): జిల్లాలో అనధికారికంగా నిర్వహిస్తున్న పాఠశాల బస్సులు, ఆటోలను రవాణాశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 27 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు ఆర్టీవో సురేష్ మంగళవారం తెలిపారు. వాహనాల్లో పరిమితికి మించి పిల్లలను తీసుకెళ్లినా, నియమావళిని పాటించకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు సైతం పిల్లల భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా గుర్తిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు.

ఈ-పంట.. నమోదు అంతంతే..!

పది రోజుల్లో ముగుస్తున్న గడువు..

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: అధికవర్షాలు, తుపాన్లు, ఈదురుగాలుల వంటి ప్రకృతి విపత్తుల వల్ల జరిగే పంట నష్టాలకు పరిహారం అందించేందుకు ఈ-పంట నమోదు తప్పనిసరి. ఈ నెల 20 లోగా నూరుశాతం ఈ పంట నమోదు పూర్తి చేయాల్సి ఉంది. ప్రతి సీజన్‌లోనూ ఈ ప్రక్రియ నత్తనడకనే సాగుతోంది. ఈ సారి సర్వే నంబరులో నిర్దిష్ట యజమాని ఆధీనంలో ఉన్న సరిహద్దులు కలిగిన భూమి ప్రత్యేక భాగం (ల్యాండ్ పార్సిల్) వారీగా పంట నమోదు జరుగుతున్నా...వేగవంతంగా ముందుకు సాగడంలేదు. జిల్లాలో 3,09,328 ల్యాండ్ పార్సిల్‌కు సంబంధించి క్రాప్ బుకింగ్ జరగాల్సి ఉండగా 50.67 శాతమే పూర్తయింది.

రైతులే స్వయంగా..

రైతులే స్వయంగా ఈ ప్రక్రియ పూర్తి చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. దీంతోపాటు అధికారులు నమోదు చేసిన వివరాల్లో లోపాలు ఉన్న వాటిని సవరించుకునే అవకాశం కల్పించింది. జిల్లాలో 1.50 లక్షల ఎకరాల్లో వరిసాగు జరుగుతుంది. ఈ-పంట నమోదు ప్రక్రియను పూర్తికి ఇంకా 11 రోజులు మాత్రమే గడువు ఉంది.

తప్పిదాలు తెలుసుకోవచ్చు

ఈ-పంట నమోదు సమయంలో చోటు చేసుకున్న తప్పిదాలు తెలుసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించింది. **www.karshak.ap.gov.in** వెబ్‌సైట్‌లో ఆధార్ సంఖ్యతో లాగిన్ అయ్యి నమోదు సమయంలో ఇచ్చిన వివరాలు, సమాచారం సరిగ్గా ఉందో లేదో పరిశీలించుకోవచ్చు. లోపాలు గుర్తిస్తే వాటిని రైతులే సరిచేసుకుని సబ్‌మిట్ చేయవచ్చని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

ఇదీ ప్రక్రియ..

● ఏపీ ఏఐఎంఎస్ 2.0యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి చరవాణిలో డౌన్‌లోడ్ చేసుకోవాలి. ● ఆధార్ సంఖ్య ద్వారా పేరు, పొలం, ఇతర వివరాలు నమోదు చేయాలి. ● రైతు తన వ్యవసాయ భూమి వద్ద నిలబడి ఫొటో తీసుకుని దానిని సబ్‌మిట్ చేయాలి. వివరాలు రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకుడికి వెళ్తాయి.

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం 15-05-1944
మరణం 02-02-2026
కీ॥శే॥ వెంటూరి సత్యనారాయణమూర్తి గారు
మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య: ఆదిలక్ష్మి
తమ్ముడు : వీరరాఘవయ్య మరదలు : వరలక్ష్మి
కుమారుడు : రామ్మోహన్ చౌదరి కోడలు : స్వరూపలలిత
కుమార్తె : కంటిపూడి రాధికరాణి అల్లుడు : ఆదినారాయణ (లేటు)
మనుమలు, మనుమరాండ్రు
వెంటూరి సాత్విక్-సౌమ్య,
వెంటూరి ఆష్మితే,
వల్లూరి అశోక్-రమ్యశృతి,
కంటిపూడి రాజ్‌సన్‌జ్యోత్- సుమాలిక
మునిమనుమడు: రియాన్
పెద్దకార్యం: ది.12-02-2026 గురువారం అశోక్‌నగర్, కాకినాడ మా స్వగృహమునందు జరుగును.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

దాతృత్వ ప్రతీక.. దయనీయత వీడక..!

ప్రయాణికులు తాగేందుకు స్వచ్ఛమైన గోదావరి జలాలు అందించాలనే ఆశయంతో స్థానిక ఆర్టీసీ ప్రధాన బస్టాండ్ ప్రాంగణంలో పదేళ్ల కిందట లయన్స్ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఆదర్శ ఆధ్వర్యంలో దాతలు ఏర్పాటు చేసిన నిర్మాణం ఇది. నిర్వహణ కరవై కొన్నేళ్లుగా నిరుపయోగంగా మారింది. డిపో అధికారులు పట్టించుకోకపోవడంతో నిర్మించిన కొద్దికాలానికే మూతపడింది. నగరపాలక సంస్థ గోదావరి తాగునీటి పైపులైన్‌నూ తొలగించింది. పుష్కరాల నాటికి వినియోగంలోకి తేవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, వి.ఎల్.పురం (రాజమహేంద్రవరం)

రద్దీ మార్గం.. ప్రయాణం దుర్లభం

రాజమహేంద్రవరంలోని నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రైల్వేస్టేషన్ రోడ్డు పలుచోట్ల గుంతలతో అధ్వానంగా మారింది. నిత్యం రైళ్లు దిగి, ఎక్కేవారితోపాటు నగరంలోకి వచ్చివెళ్లేవారు ఈ దారి మీదుగానే ప్రయాణాలు సాగిస్తారు.

ఎవరైనా ఏమరపాటుగా ఉంటే ప్రమాదం బారిన పడాల్సిందే. ఈ దారిలో ట్రాఫిక్ ఇక్కట్లూ షరా మామూలే అన్నట్లుగా వాహనదారులు నిత్యం యాతనపడుతుంటారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఏవీఏరోడ్డు (రాజమహేంద్రవరం)

వంతెన అంటే.. ఇలా ఉంటదా..

కోరుకొండ మండల పరిధిలోని శ్రీరంగపట్నం వెళ్లే ప్రధాన రహదారిలోని పెద్ద వంతెన ఇది. దీని మీదుగా ప్రయాణం

సాగించాలంటే.. వాహన చోదకులు హడలిపోతున్నారు. ఎప్పుడు కూలుతుందో తెలియదు. రక్షణ గోడలు సరిగా లేకపోవడంతో వాహనాలు అదుపుతప్పితే 20 అడుగుల లోతులో కాలువలో పడిపోతామేమోననే ఆందోళన నెలకొంది. సంబంధిత శాఖ అధికారులు స్పందించి కొత్త వంతెనకు ప్రతిపాదించాలని పలువురు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కోరుకొండ

అంతర్వేది కల్యాణోత్సవాల ఆదాయం రూ.1.24 కోట్లు

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల ఆదాయం రూ. 1,24,26,945 వచ్చిందని ఏసీ నాగవరప్రసాద్ వెల్లడించారు. లడ్డూ ప్రసాదం ద్వారా రూ. 31,27,560, శీఘ్ర దర్శనం ద్వారా రూ.23,12,800, కల్యాణ టికెట్ల ద్వారా రూ.3,09,400, సుదర్శన హోమానికి రూ.80,000, అభిషేకానికి రూ.67,800, ప్రధాన హుండీల ద్వారా రూ. 54,83,401, గుర్రాలక్క హుండీ రూ.1,02,679, అన్నదానానికి రూ.8,97,373, కట్టుకానుకలు రూ.8,310, కేశఖండన రూ.1,875, ఇతరాలు రూ.35,747 సమకూరిందని తెలిపారు.

నర్సరీలపై 'తెల్ల దోమ' దాడి..!

కడియం, న్యూస్‌టుడే: కడియంలోని పచ్చని మొక్కలపై తెల్లదోమ దాడులు ప్రభావం చూపుతోంది. ఆకులపై వాలి ఆహారంగా మార్చుకుని కళావిహీనంగా మారుస్తున్నాయని నర్సరీ రైతులు వాపోతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈ సమస్య తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెల్లదోమ ప్రభావ తీవ్రత నివారణ అంశంపై జీపీలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు.

కడియపులంకలో తెల్లదోమ వ్యాప్తితో కళావిహీనంగా మారిన వాణిజ్య మొక్కలు

ప్రభావం ఇలా..

● తెల్లదోమ (రుగోస్ స్పైరలింగ్‌వైట్‌ఫ్లై) వల్ల కొబ్బరి, నర్సరీ మొక్కలపై ఆకుల అడుగు భాగంలో చేరి గుడ్లు పెడతాయి. దీంతో ఆకుమడత తెగులు వ్యాప్తిస్తుంది. ● పచ్చని ఆకుల నుంచి రసాన్ని పీల్చిపిప్పిచేస్తాయి. దీని వల్ల ఆకు పసుపురంగులోకి మారి దిగుబడి తగ్గుతుంది. ● కాల్షియం ఇది ఆకులపై విసర్జించి తెల్లటి బూజు ఏర్పడేలా చేసి నల్లటి పొడిగా ఆకులపై చేరుతుంది. దాంతో కిరణజన్య సంయోగక్రియ జరగక చెట్లకు అందాల్సిన పోషకాలు తగ్గి ఆశించిన మేర కొబ్బరి ఉత్పత్తి జరగడం లేదు. ● 'తెల్లదోమ వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా వేపనూనె పిచికారీ చేయాలి. బారీ (స్ప్రే)యర్లు సాయంతో నీటిని తెల్లదోమ విసర్జించిన గుడ్లపై పిచికారీ చేయాలి. బదనికలు (మిత్రపురుగులు) వినియోగించి సమస్య నివారించవచ్చు' అని జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎన్. మల్లికార్జునరావు అన్నారు.

డొక్కా సీతమ్మ అక్విడక్టు వంతెనకు మరమ్మతులు

వి.గన్నవరం: పి.గన్నవరం వద్ద వైనతేయ గోదావరి నదీపాయపై ఉన్న డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెన మరమ్మతు పనులు మంగళవారం మొదలయ్యాయి. ముందుగా 34 ఎక్స్‌పాన్షన్ జాయింట్లలో ప్రత్యేకంగా తయారు చేసిన ఉపకరణ డ్రిల్లు, స్లిప్‌సిల్ట్ అమర్చేందుకు వీలుగా రోడ్డు కట్టర్‌తో కటింగ్ పనులు చేపట్టారు. వీటికి ఆటంకం కలగకుండా ఉండేందుకు పి.గన్నవరం, లంకలగన్నవరం వైపున అడ్డుగా గ్రిల్స్ ఏర్పాటు చేశారు. కాజ్‌వే అక్విడక్టు రోడ్డు వంతెనపై నుంచి ట్రాఫిక్‌ను మళ్లించారు. ఇప్పుడు గతంలో సినిమా షూటింగ్ కోసం పడగొట్టిన పిట్ట గోడ వద్ద రక్షణ చర్యలు చేపట్టారు. దీనిపై ద్విచక్ర వాహనాలు, ఆటోలు, చిన్నకార్లు వంటివి మాత్రమే రాకపోకలు సాగించేందుకు అనుమతించారు. ఆర్టీసీ బస్సులు, ట్రాక్టర్లు, టిప్పర్లు, లారీలు తదితర భారీ వాహనాలు వెళ్లేందుకు అనుమతులు లేవని జలవనరుల శాఖ డీఈఈ భావనారాయణ, రవిప్రసాదరాజు వెల్లడించారు. రాజోలు డిపో నుంచి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బస్సులు ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ జి.జె.విక్టర్‌కుమార్ తెలిపారు. వారపుసంత, రోజువారీ మార్కెట్ నిర్వహణకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని ఎంపీడీవో జి.మల్లికార్జునరావు వెల్లడించారు.

రోడ్డు కట్టర్‌తో చేస్తున్న పనులను పరిశీలిస్తున్న అధికారులు

ఇబ్బంది లేకుండా చర్యలు

డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెనపై మరమ్మతు పనులు చేస్తున్న కారణంగా ఎవరికీ ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టామని, దీనికి అందరూ సహకరించాలని కలెక్టర్ ఆర్. మహేష్‌కుమార్ కోరారు. పనులు గడువులోగా పూర్తవుతాయన్నారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టం చేశామన్నారు.

డైవర్షన్ రాజకీయాలు సాగవు : మంత్రి దుర్గేష్

నిడదవోలు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక విపక్ష నేతలు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నిర్వహించిన పర్యాటక ఉత్సవాలకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభించిందన్నారు. ప్రభుత్వంపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారన్నారు. దీనిని సహించలేని వైకాపా నేతలు సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష హోదా లేకపోయినా అత్యుత్సాహం ప్రదర్శిస్తూ యాత్రల పేరుతో అశాంతి సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. పరామర్శల పేరుతో బలప్రదర్శనలు చేయాల్సిన అవసరం ఏముందని, ఆ యాత్రల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడటమే కాకుండా శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందన్నారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కీలక చట్టాలను కూటమి ప్రభుత్వం రూపొందిస్తుందని తెలిపారు. నిడదవోలు నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తామని, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు సమీకరిస్తున్నామన్నారు.

3న సత్యదేవుని దర్శన వేళల్లో మార్పులు

అన్నవరం, న్యూస్‌టుడే: మార్చి 3న చంద్ర గ్రహణం సందర్భంగా అన్నవరం సత్యదేవుని దర్శనాలు, సేవల వేళల్లో మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు. 3న మధ్యాహ్నం 3.20 గంటల నుంచి సాయంత్రం 6.47 గంటల వరకు చంద్రగ్రహణం ఏర్పడుతుందన్నారు. ఆ రోజున ఉదయం 7 గంటలకు నిత్యకల్యాణం, ఆయుష్యహోమం, వనదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యంగిర హోమం ప్రారంభిస్తామన్నారు. ఉదయం 9.30 గంటల లోపు ఆయా కార్యక్రమాలు పూర్తవుతాయన్నారు. తెల్లవారుజామున వ్రతాలు, పూజలు, కేశఖండన ప్రారంభించి 10 గంటల నుంచి దర్శనాలు నిలిపివేస్తామన్నారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ, పంచహారతులు రద్దు చేస్తామన్నారు.

ఇసుక ర్యాంపుల్లో పనులు కల్పించాలని రాస్తారోకో

పెరవలి, న్యూస్‌టుడే: ఇసుక ర్యాంపుల్లో పనులు కల్పించాలని కోరుతూ కానూరుకు చెందిన కార్మికులు మంగళవారం పెండ్యాల వెళ్లే రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. పెండ్యాల ప్రాంతానికి చెందిన ఇసుక ర్యాంపును ఇటీవల తెరిచారు. అందులో స్థానికులతోపాటు పరిసర గ్రామాల వారికి మాత్రమే పనులు కల్పిస్తున్నారని, తమకు అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు. పెరవలి, నిడదవోలు పోలీసులు అక్కడకు చేరి రాస్తారోకో విరమించాలని కోరగా అంగీకరించలేదు. ఈ క్రమంలో స్వల్ప ఉద్రిక్తత, తోపులాటలు చోటు చేసుకున్నాయి. పోలీసులు ఇరుపక్షాలతో మాట్లాడి సయోధ్య కుదర్చటంతో పరిస్థితి తాత్కాలికంగా సద్దుమణిగింది.

కార్మికులను తరలించే ప్రయత్నంలో పోలీసులు

సంస్కృతి, జీవనశైలి పరిచయం చేద్దాం

కడియం, న్యూస్‌టుడే: పర్యాటక శాఖ ప్రవేశపెట్టిన హోం స్టే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్‌తో పర్యాటకులకు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయ జీవనశైలిని పరిచయం చేద్దామని టూరిజం ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.మూర్తి అన్నారు. కడియం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పర్యాటక ప్రాజెక్టులను ప్రోత్సహించడం ద్వారా మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని వివరించారు. పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచే మండువా ఇళ్లు, పురాతన సౌందర్యాన్ని కలిగిన భవనాలు ఈ కోవలో నమోదు చేసుకుని ఆదాయం చేజిక్కించుకోవచ్చని పేర్కొన్నారు. దీనిపై ఆమోదయోగ్యమైన నిబంధనలను వివరించారు. ఆసక్తి కలిగిన ఔత్సాహికులను గుర్తించి వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏతో పాటు పలు శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో సూచనలిస్తున్న జిల్లా టూరిజం ప్రాజెక్టు డైరెక్టర్ మూర్తి

AXIS BANK LIMITED

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ఆర్థిక నేరాలపై విస్తృత అవగాహన

ధవళేశ్వరం, రంగంపేట, న్యూస్‌టుడే: జిల్లాలోని రంగంపేట, బొమ్మూరు పోలీస్‌స్టేషన్లను మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ సందర్శించారు. పలు రికార్డులను, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. నమోదైన కేసులపై ఆరా తీశారు. అనంతరం కేసుల పరిష్కారానికి సంబంధించి పలు సూచనలు చేశారు. జిల్లా అంతటా ఆర్థిక నేరాలు, సామాజిక మాధ్యమాలు, మాదకద్రవ్యాలు, రోడ్డు భద్రతా నియమాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళలు, బాలికలపై జరిగే నేరాలు, అదృశ్యం కేసులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని, పోలీసింగ్‌లో సాంకేతికను పూర్తిస్థాయిలో వినియోగించాలని చెప్పారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా గోదావరి ఘాట్లు, శివాలయాల పరిసరాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేస్తామన్నారు. క్యూలు, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఎస్పీ నరసింహ కిషోర్, డీఎస్పీలు బి.విద్య, భవ్యకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కేసుల వివరాలు పరిశీలిస్తున్న ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ నరసింహ కిషోర్

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ధ్రువీకరణ పత్రాన్ని ప్రతినిధుల నుంచి అందుకుంటున్న వీసీ ప్రసన్నశ్రీ, చిత్రంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు

తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో నన్నయ 'వందేమాతరం' వేడుకలు

వీసీకి ధ్రువపత్రం అందించిన ప్రతినిధులు

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలో 21 వేల మంది విద్యార్థులు, సిబ్బందితో ఇటీవల నిర్వహించిన వందేమాతరం 150 ఏళ్ల వేడుక తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదైంది. ఈ మేరకు మంగళవారం వీసీ ప్రసన్నశ్రీకి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు డా.సీకే రాయుడు, టి.వెంకటవరప్రసాద్ సంబంధిత రికార్డు ధ్రువపత్రాన్ని అందజేశారు. వీసీ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడానికి ఈ వేడుకలు నిర్వహించామన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేశారన్నారు. విద్యార్థులు, సిబ్బంది విశేష భాగస్వామ్యం వహించి సామూహికంగా ఆలపించిన జాతీయ గేయం దేశభక్తి, ఐక్యతకు శక్తిమంతమైన చిహ్నంగా నిలిచిందన్నారు. వందేమాతరం వేడుకలు విజయవంతంగా నిర్వహించి రికార్డు సాధించిన నేపథ్యంలో వీసీ ప్రసన్నశ్రీ కి రిజిస్ట్రార్ కె.వి.స్వామి, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

నెల దాటినా పరిహారమేది?

మలికిపురం: ఇటీవల అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో సంభవించిన ఇరుసుమండ బ్లోఅవుట్ ఘటనలో సమీప పొలాల్లో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జనవరి 5న ఇక్కడి ఓఎన్జీసీకి చెందిన మోరి-5 డ్రిల్లింగ్ సైట్‌లోని బావి నుంచి గ్యాస్ లీకైన విషయం తెలిసిందే. ఆ సమయంలో చుట్టూ ఉన్న వరిచేలు, కొబ్బరి, మామిడి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. నెల రోజులు దాటినా ఇంతవరకు ఆ సంస్థ అధికారులు తమను సంప్రదించలేదని, నష్టం గురించి సమాచారం తీసుకోలేదని కౌలురైతు పెచ్చెట్టి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రిల్లింగ్ సైట్‌ను ఆనుకుని సుమారు నాలుగు ఎకరాల పైబడి ఉందన్నారు. తూర్పువైపు దాళ్వానాట్లు వేసిన చేలోంచి అప్పటికప్పుడు తాత్కాలికంగా రోడ్డు వేశారని, మంటలను అదుపు చేయడానికి చేలో పూర్తిగా కాలువ నీటితో నింపివేశారన్నారు. ఫలితంగా పూర్తిగా పంట నష్టపోయామని వాపోయారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

bm0181@apgb.bank.in

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

రిజర్వు ధర: రూ.65,70,000/- ధరావత్తు సొమ్ము: రూ.6,57,000/- బిడ్ పెంపుదల: రూ.20,000/-

https://bankauctions.com మరియు https://apgb.bank.in/tenders-auctions

హోంగార్డు ఇంట్లో చోరీ

రూ.10 లక్షల విలువైన నగదు, బంగారం అపహరణ

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలులోని హోంగార్డు ఇంట్లో మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లోని భద్రపర్చిన రూ.4.10 లక్షల నగదు, బంగారు ఆభరణాలు దోచుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం ఉర్లంకుల సత్య కృష్ణప్రసాద్ కాకినాడలో హోంగార్డుగా పనిచేస్తున్నారు. సోమవారం రాత్రి ఆయన విధుల నిర్వహణకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవరూ లేరని నిర్ధరించుకున్న దొంగలు ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి లోనికి చొరబడ్డారు. విధులు ముగించుకుని మంగళవారం ఉదయం వచ్చిన ఆయన చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీరువాలో భద్రపర్చిన నగదుతో పాటు, బంగారు ఉంగరం, నాలుగు గ్రాముల బంగారు లక్ష్మీదేవి విగ్రహం, రెండు గ్రాముల వెంకటేశ్వరస్వామి లాకెట్, 8 గ్రాముల వెంకటేశ్వరస్వామి విగ్రహం అపహరణకు గురయ్యాయి. వీటి విలువ దాదాపు రూ.6 లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు. పోలీసులు క్లూస్ బృందంతో ఇంటిని పరిశీలించారు. జాగిలాలను రప్పించి దొంగలు ఎలా వెళ్లింది ఆరా తీశారు. చోరీ జరిగిన తీరును అనపర్తి సీఐ సుమంత్, బిక్కవోలు ఎస్సై తెలుసుకుని ఇంటితో పాటు పరిసరాలు పరిశీలించారు. ఘటనపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

చోరీ జరిగిన ఇంటి వద్ద ఆధారాలు పరిశీలిస్తున్న సీఐ సుమంత్, పోలీసులు

భార్య మృతికి కారకుడైన భర్త అరెస్ట్

రాయవరం, న్యూస్‌టుడే: చరవాణిలో ఎక్కువగా మాట్లాడుతోందని భార్య నుంచి భర్త సెల్ తీసుకోవడంతో ఆమె మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో భర్తను అరెస్ట్ చేసినట్లు మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు తెలిపారు. మంగళవారం సీఐ తెలిపిన వివరాల ప్రకారం రాయవరం మండలం సోమేశ్వరం గ్రామానికి చెందిన పాకలపాటి మహేష్ (పండు) గత నెల 9వ తేదీన రాత్రి భార్య వీరవెంకట లక్ష్మీదుర్గ ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడుతుందనే అనుమానంతో ఆమెను పరుష పదజాలంతో దూషించి ఫోన్ తీసుకున్నాడు. దీంతో మనస్తాపానికి గురైన ఆమె మరుసటి రోజు ఉదయం 6 గంటల సమయంలో ఇంట్లోనే ఫ్యాన్‌కి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఘటనపై ఎస్సై డి.సురేష్‌బాబు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. భర్త మహేష్‌ను నిందితుడిగా గుర్తించి మంగళవారం అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):		19,000
పాతకాయ:	గండేరా	30,500
	గటగట	29,000
కొత్తకాయ:	గండేరా	30,000
	గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		20,000-22,000
కొత్త (పచ్చి) కాయ		18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		5,000
కిలో		350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Maruti Fronx Delta-2024 Model AP40D D0699 నెంబరు గల వాహనము ఏ కండీషన్లో ఉన్నదో అదే కండీషన్లో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, D.No: 76-5-29, గానుగ వీధి, గాంధీపురం-2, రాజమండ్రి-533103. Cont. Cell: 94409 09764, 85006 67203.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/వాట్సాప్: 80748 57055.

GENERAL

కాకినాడ, మారుతినగర్, తిమ్మాపురం గ్రామ పంచాయతీ దగ్గర 350 చదరపు గజాల ఇంటి స్థలము అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: ✆ 9849138170.

JOBS

BR INFRACON నందు పని చేయుటకు సైట్ ఇంజనీర్లు కావలెను. Q: డిప్లొమా, B.Tech/ M.Tech అర్హత కలిగి బిల్డింగ్స్, ఇరిగేషన్ వర్క్స్ నందు 3 to 4 సంవత్సరములు అనుభవం కలిగి విజయవాడ, రాజమండ్రి, ఏలూరు జిల్లాల నందు పని చేయుటకు కావలెను. పూర్తి బయోడేటాను info@brinfracon.comకి పంపగలరు ✆ 79955 57831.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-85 పైII

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజమహేంద్రవరం

నరేంద్రపురంలో కుట్టుశిక్షణ తరగతులు

రాజానగరం, న్యూస్‌టుడే: డా.వినయ్ సుంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజనగరం మండలం నరేంద్రపురం (చెలకంపాడు) లో కుట్టుశిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. దాదాపు 50 మంది మహిళలు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు మాట్లాడారు. శిక్షకురాలిగా డి.భారతి వ్యవహరిస్తారన్నారు. శిక్షణకు అవసరమైన సామగ్రి అందజేశారు. మేనేజింగ్ ట్రస్టీ సుంకర వీరాస్వామి, కుమారి, నాగమణి, దేవి తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లో)

దేవీచౌక్, న్యూస్‌టుడే: టమాటా-17, వంకాయలు నలుపు-18/గులాబీ-28/తెలుపు-22/ దొమ్మేరు-28, బెండ-34, కాకర-40, బీర పందిరి-40, దొండ-38, క్యారెట్-24, బీట్‌రూట్-24, గోరు చిక్కుళ్లు-36, దోస-24, ఆనబకాయ-17/18, చిక్కుళ్లు-34, పచ్చిమిర్చి-40, బంగాళ దుంపలు-17, ఉల్లిపాయలు-20.

పారిశుద్ధ్య సమస్యలతో సతమతమవుతున్నారా..?

'ఈనాడు' ఆధ్వర్యంలో డయల్ యువర్ ఎంహెచ్‌వో

ఫోన్ చేయాల్సిన తేదీ : నేడు (బుధవారం)
సమయం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు

మీ ఇంటి వద్ద కాలువల్లో పూడిక సక్రమంగా తొలగించడం లేదా..?, వీధుల్లో చెత్త సేకరణ జరగడం లేదా, పారిశుద్ధ్య సమస్యలు ఉన్నాయా..వీటి పరిష్కారానికి 'ఈనాడు' ఆధ్వర్యంలో డయల్ యువర్ ఎంహెచ్‌వో నిర్వహించనున్నారు. సమస్యలు ఆలకించి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారిణి వినూత్న పరిష్కార మార్గాలు చూపుతారు. – న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

సాంకేతిక వికాసం.. భవిత ప్రకాశం

సాధన చేస్తున్న విద్యార్థినులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రస్తుత తరుణంలో ఏ చదువుకైనా కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ఎక్కువ ఫీజులు చెల్లించి కంప్యూటర్ విద్య నేర్చుకోలేరు. అలాంటి వారికి అవసరమైన కోర్సులను రాజమహేంద్రవరం కోరుకొండ రోడ్డులోని మఠంలోని రామకృష్ణ మఠంలో ఉచితంగా నేర్పిస్తున్నారు. ఆ వివరాలు..

నేర్పించే అంశాలు..

మఠం నిర్వహణలో నిష్ణాతులైన శిక్షకులతో రెండునెలలు నేర్పిస్తారు. 10వ తరగతి పూర్తిచేసిన వారు డీసీపీ, ఇంటర్ పూర్తిచేసిన వారు టాలీ కోర్సుల్లో చేరడానికి అర్హులు. స్పోకెన్ ఇంగ్లిష్‌లో చేరాలంటే కనీసం 8వతరగతి పూర్తి చేసి ఉండాలి. 35 ఏళ్ల లోపు ఎవరైనా చేరవచ్చు. మహిళలకు ఉదయం 6.30గంటల నుంచి 8.30గంటల వరకు, మగవారికి సాయంత్రం 5.30 గంటల నుంచి 7.30గంటల వరకు తరగతులు జరుగుతాయి.

భవిష్యత్తులో ఉపయోగం..



సీఏ చదువుతున్నా. గతేడాది ఇక్కడే టాలీ నేర్చుకున్నాను. ఇపుడు డీసీఏ చేస్తున్నాను. కంప్యూటర్ కోర్సులు చార్టెడ్ అకౌంటెంట్ కెరియర్‌కు ఉపయుక్తంగా ఉంటాయి. క్రమశిక్షణతోపాటు స్త్రీ, పురుషులకు వేర్వేరు తరగతులు ఉంటాయి.

- కె.దేవరజని, వేమగిరి

డీసీఏ నేర్చుకుంటున్నా..

మఠంలో గతేడాది స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకున్నాను. ఇతరులతో ధైర్యంగా మాట్లాడుతున్నా. ప్రస్తుతం ఎమ్మెస్సీ ఆక్వా కల్చర్ చేస్తున్నాను. భవిష్యత్తులో ఉద్యోగానికి ఉపయోగపడుతుందని డీసీఏ నేర్చుకుంటున్నా.

- ఎం.రమ్యకీర్తన, రాజమహేంద్రవరం

కంప్యూటర్ విద్య అవసరం..

స్వామీజీలు అందించే వ్యక్తిత్వ వికాస సందేశాలు, శిక్షణ బాగుంటాయి. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాను. కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని టాలీ నేర్చుకుంటున్నా. పూర్తయిన తర్వాత ధ్రువపత్రం కూడా ఇస్తారు.

- గుమ్మడి ప్రవల్లిక, పేరవరం

16 నుంచి శిక్షణ ఇస్తున్నాం..

పేద, మధ్యతరగతి విద్యార్థులు ఎక్కువ డబ్బులు చెల్లించి కోర్సుల్లో చేరలేరు. అలాంటి వారికోసమే నిర్వహిస్తున్నాం. సేవా కార్యక్రమాల్లో భాగంగా 2016 నుంచి మఠంలో కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణా తరగతులు ప్రారంభించాం. నిష్ణాతులైన వారితో రెండునెలలు తరగతులు నిర్వహించి ధ్రువపత్రం ఇస్తాం. ఇంత వరకు 50 బ్యాచ్‌లకు ఇచ్చాం. ఆసక్తి కలిగిన వారు చేరవచ్చు. శిక్షణ, సర్టిఫికెట్, కంప్యూటర్ల నిర్వహణ నిమిత్తం నామమాత్రపు రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

- స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్, రామకృష్ణ మఠం అధ్యక్షులు, రాజమహేంద్రవరం

ప్రయోగ పరీక్షలకు 449మంది హాజరు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షల్లో భాగంగా మంగళవారం ఉదయం 177, మధ్యాహ్నం 272మంది హాజరయ్యారని ఆర్ఐఓ ఐ.శారద ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర పనుల నిమిత్తం బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొంతమూరులోని కల్యాణ్‌నగర్, ఆదర్శ నగర్, జంగాలకాలనీ, నాలుగోవంతెన ప్రాంతం, శేషాద్రి లేఔట్, క్వారీ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

సేవలపై వాలంటీర్లకు శిక్షణ

దేవీచౌక్, న్యూస్‌టుడే: మహాశివరాత్రికి ఆయా ఆలయాలకు వచ్చే భక్తులకు అందించే సేవలపై రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్‌క్రాస్ వాలంటీర్లకు నగరపాలక సంస్థ అధికారులు మంగళవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు అందించే సేవలు, రద్దీ నియంత్రణ, తప్పిపోయిన చిన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రెడ్‌క్రాస్ సమన్వయకర్త రవితేజ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సుభాషిణిదేవీ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాజెక్టు పనుల వేగవంతానికి ఆదేశాలు

రాజమహేంద్రవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో పర్యాటక అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదిత ప్రాజెక్టుల పురోగతిపై కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం సమీక్షించారు. హౌస్‌బోట్స్ తయారీదారులను మరింత మందిని గుర్తించి, వారితో నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సరైన నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, మెరుగైన సేవలు అందించగలిగితే ప్రభుత్వం తరపున పర్యాటక ప్రచార కార్యక్రమాలకు ముందుంటామన్నారు. వారం రోజుల్లో పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కడియం నర్సరీ ప్రాంతంలో చేపడుతున్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రైనేజీల ద్వారా చెరువుల్లోకి మురుగు నీరు చేరకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగిన సాంకేతిక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్.మూర్తి, జిల్లా టూరిజం అధికారి పి.వెంకటాచలం, డీవీఎం పవన్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

పేపరుమిల్లు వద్ద మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

వి.ఎల్.పురం: కార్మిక హక్కుల పరిరక్షణకు ఈనెల 12న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో కార్మిక వర్గమంతా పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పేపరుమిల్లు వద్ద నిర్వహించిన గేట్ మీట్‌లో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా చట్టాలను రద్దు చేసి కొత్తగా వాటిస్థానంలో తీసుకొచ్చిన నాలుగు కొత్త లేబర్‌కోడ్‌లతో కార్మికులు హక్కులను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ నాయకులు ఎల్.రామారావు మాట్లాడుతూ ఐక్యంగా ఉండి హక్కులను కాపాడుకోవాలన్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్, పేపరుమిల్లు (సీఐటీయూ) యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి.అరుణ్, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ రాంబాబు, కొండలరావు, పేపరుమిల్లు యూనియన్ నాయకులు రాజేష్, కృష్ణ, నాయుడు, సత్యనారాయణ, శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న గ్రామీణ ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి

కాలువలను ఆధునికీకరించాలి: గోరంట్ల

టి.నగర్, న్యూస్‌టుడే: పుష్కరాల నాటికి కాలువలను ఆధునికీకరించాలని రాజమహేంద్రవరం గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. మంగళవారం నాగులచెరువు మార్కెట్, కోటిపల్లి బస్టాండ్ ప్రాంతాల్లో పర్యటించారు. మున్సిపల్ అధికారులతో కలిసి రోడ్లు, కాలువల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముంపు నివారణలో భాగంగా కాలువలను విస్తరించాలన్నారు. ప్రణాళిక ప్రకారం పనులు చేయాలన్నారు. ● కూటమి ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 23 మందికి మంజూరైన రూ.11.42 లక్షల విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందిస్తున్నామన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు

పుష్కరఘాట్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ నరసింహకిషోర్

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా రాజమహేంద్రవరంలోని గోదావరి నదిలో స్నానమాచరించేందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీసుశాఖ చర్యలు చేపట్టిందని ఏలూరు రేంజి ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన ఎస్పీ నరసింహకిషోర్‌తో కలిసి నగరంలోని పుష్కరఘాట్‌ను పరిశీలించి క్షేత్రస్థాయిలో భద్రత చర్యలపై ఆరా తీశారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు చేపట్టాలని ఆదేశించారు. సెంట్రల్‌జోన్ ఇన్‌ఛార్జి డీఎస్పీ శ్రీకాంత్, మూడోపట్టణ సీఐ వర్రి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పుష్కరాలకు శాశ్వత అభివృద్ధి

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పుష్కర నిధులతో నగరంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం 50వ డివిజన్‌లో తలపెట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో ముంపు నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్భాటాలు తప్ప ఎటువంటి కార్యాచరణ లేదన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నగరాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దుతామన్నారు.

హ్యాక్‌బోర్డ్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం

రాజానగరం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌కు చెందిన హ్యాక్‌బోర్డ్స్ కంపెనీ, రాజానగరం మండలం తూర్పుగోనగూడెంలోని ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. హ్యాక్‌బోర్డ్స్ సీఈఓ శ్రీమహేన్, కళాశాల ప్రిన్సిపల్ వై.రాజశ్రీరావు సంతకాలు చేసి పరస్పరం మార్చుకున్నారు. కళాశాల ఛైర్మన్ కె.ఉపేంద్రరెడ్డి మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా అధ్యాపకులు, విద్యార్థులకు హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్‌లు, రియల్‌టైమ్ ప్రాజెక్టులు, పరిశోధన కార్యకలాపాలకు అవకాశాలు ఉంటాయన్నారు. రోబోటిక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో విద్యార్థులు, అధ్యాపకులు పరిశ్రమలకు అనుగుణమైన ప్రాజెక్టులు చేపట్టేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు.

కంకర లేచి.. గుంతలమయంగా..

నగరంలోని స్థానిక శ్రీనగర్‌లోని రైతుబజారు వీధిలో రోడ్డు మొత్తం కంకర లేచి గుంతల మయంగా మారింది. ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు, రైతుబజారుకు వచ్చే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు రెండేళ్ల నుంచి రోడ్డు పరిస్థితి ఇలాగే ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. వెంటనే రహదారి నిర్మాణం చేపట్టి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, దేవీచౌక్

మొక్కేనని వదిలేస్తే ముప్పే...

స్థానిక విద్యుత్తు కాలనీలోని 16, 19వ స్వర్ణ వార్డు కార్యాలయ భవనం నిర్వహణ కరవైంది. సన్‌షైడ్‌లు, గోడలపై రావి, ఇతర మొక్కలు పెరుగుతున్నాయి. వీటిని తొలగించకుంటే ముున్ముందు గోడలు బీటలతో దెబ్బతినే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్వర్ణ వార్డు కార్యాలయ భవనంపై మొక్కలు తొలగిస్తే బాగుంటుందని అంటున్నారు. – న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

ఆదమరిస్తే అపాయం..

కాతేరు ఎంపీపీ మోడల్ పాఠశాల వద్ద పాత పిల్లర్ రూపంలో చిన్నారులకు ప్రమాదం పొంచి ఉంది. పాఠశాల ప్రధాన గేటు వద్ద వదిలేసిన పాత పిల్లర్ ఒకటి దెబ్బతిని ఊచలతో ఉంది. పిల్లలు బయటకు వచ్చే సమయంలో ఏమరుపాటుగా ఉంటే ఇబ్బందులు తప్పవు. అధికారులు స్పందించి పాఠశాల ప్రాంతంలోని ప్రమాదాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే

జారితే ఇబ్బందే..

నగరంలోని పలు కళాశాలకు వివిధ ప్రాంతాల నుంచి చదువు నిమిత్తం వచ్చే విద్యార్థులకు అవస్థలు తప్పట్లేదు. కొంతమంది పరుగెత్తుకుంటూ బస్సులు అందుకుంటూ, ఫుట్‌బోర్డులపై వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. పొరపాటున జారితే జీవితాంతం బాధపడక తప్పదు.

– న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

తప్పిన భారీ ప్రమాదం

దివాన్‌చెరువు సమీపంలోని గామన్ రహదారిపై భారీ ప్రమాదం తప్పింది. తునికి చెందిన ఆకుల శ్రీను, వైష్ణవి కుటుంబం మంగళవారం విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో దివాన్‌చెరువు వైపు వస్తున్న సమయంలో కారుటైరు పంక్చరై అక్కడి విభాగినిని, చెట్టును ఢీకొట్టింది. శ్రీను తల, చేతికి బలమైన గాయాలవడంతో జీజీహెచ్‌కు తరలించారు. మరో ముగ్గురితో పాటు చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. – న్యూస్‌టుడే, రాజానగరం

శివరాత్రి పర్వదినాన.. ఆకలి తీర్చే సత్రం

వేలమందికి అన్నం పెట్టే కోటిలింగాల పేటలోని పందిరి మహాదేవుడు సత్రం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: గోదావరి తీరంలోని దక్షిణ కాశీగా పిలుచుకునే రాజమహేంద్రవరం నగరంలోని కోటిలింగాలపేటలో కొలువైన కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. నగరంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీస్థాయిలో భక్తులు ఈ క్షేత్రానికి హాజరవుతారు. పూర్వకాలంలో సుదూర తీరాల నుంచి వచ్చే భక్తులకు ఆహారం, నీరు సమకూర్చేందుకు స్థానికులు కృషి చేసేవారు. అందులో దాత పందిరి మహదేవుడు ప్రత్యేకం.

1876లో కోటిలింగేశ్వర దేవస్థానానికి సమీపంలో శ్రీపందిరి మహదేవుడు కోటిలింగాల సత్రం స్థాపించి తన యావదాస్తిని పట్టా రాసి తన ఆశయాలు కొనసాగించాలని వీలునామా రాశారు. ప్రారంభంలో దాత ఉండగా శివరాత్రికి దేవస్థానానికి వచ్చే భక్తులకు భోజన సదుపాయం, వసతి కల్పించేవారు. వేదం నేర్చుకోవాలనే ఆసక్తి ఉంటే నేర్పించేవారు. పేద విద్యార్థులకు, వృద్ధులకు సహకారం అందించేవారు. ఆయన మరణానంతరం దేవాదాయ ధర్మాదాయశాఖ అధీనంలో సత్రం నడుస్తోంది.

దాత ఆశయాలకు అనుగుణంగా..

దాత మహదేవుడు ఆశయాలకు అనుగుణంగా సత్రం నిర్వహిస్తూ దాన ధర్మాలు కొనసాగిస్తున్నామని సత్రం సహాయ కమిషనర్ విశ్వనాథరాజు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినానికి వచ్చే భక్తులకు 4వేల నుంచి 5వేల మందికి అన్నదానం చేస్తామన్నారు. సత్రంలో తీర్థవిధులు నిర్వహించుకునేందుకు, బస చేయడానికి గదులు, హాళ్లు నామమాత్రపు రుసుముతో అద్దెకు అందిస్తున్నామన్నారు. అవసరమైన వారు తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

17 నుంచి శ్రీరంగధామంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: గౌతమఘాట్‌లోని శ్రీరంగధామంలో ఈనెల 17 నుంచి 23వ తేదీ వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం హోమశాలలో విశేష పూజలు, వాహన సేవలు జరుగుతాయని, ఆసక్తి కలిగిన భక్తులు పాల్గొనవచ్చని చెప్పారు.

అన్నదాన శిబిరాలకు అనుమతులు తప్పనిసరి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: శివరాత్రి సందర్భంగా రహదారులపై అన్నదాన కార్యక్రమాల కోసం దాతలు ఏర్పాటు చేసే శిబిరాలకు ముందస్తుగా పోలీసు శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని కమిషనర్ రాహుల్ మీనా మంగళవారం ప్రకటనలో తెలిపారు. అన్నదాన కేంద్రాలను మ్యాప్‌లో సూచించిన ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయాలన్నారు. భోజనం కోసం వినియోగించిన ప్లేట్లు, గ్లాసులు ఇతర వ్యర్థాలను కచ్చితంగా చెత్తబుట్టల్లోనే వేయాలన్నారు. కాలువల్లో వేయడం నేరమన్నారు. నో వెహికల్ జోన్లు, నో పార్కింగ్ జోన్లు వంటి నిబంధనలు అందరూ పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్వచ్ఛ నగరం.. అందరి కర్తవ్యం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: స్వచ్ఛ నగర సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మున్సిపల్ అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ తెలిపారు. మంగళవారం ఉద్యోగులు కోటిలింగాల ఘాట్‌ను శుభ్రం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే పనులకు ప్రజలు సహకారం అందించాలన్నారు. నదిలో వ్యర్థాలు వేయడంతో కలుషితం పెరుగుతోందన్నారు. ఆరోగ్యవంతమైన జీవన విధానం కోసం స్వచ్ఛతను ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ స్వచ్ఛతపై అందరిలో చైతన్యం రావాలన్నారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కొనసాగించాలన్నారు. నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు యేసు, డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ, కార్యదర్శి శైలజవల్లి, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, మేనేజరు శ్రీనివాసరావు, ఈఈ మదర్షాఅలీ, శానిటరీ సూపర్‌వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సంఘ సభ్యులు

నేడు పింఛనుదారుల సమావేశం

టి.నగర్, న్యూస్‌టుడే: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెన్షనర్ల అసోసియేషన్ 5వ సర్వసభ్య సమావేశం నేడు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అమరావతి సర్కిల్ ప్రతినిధులు కేవీఎస్ రామచంద్రరావు, పీఎస్‌వీఏ శర్మ, వామనమూర్తి మాట్లాడారు. మోరంపూడి బీఆర్‌కే గార్డెన్స్‌లో ఉదయం 10 నుంచి సమావేశం ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రంలో ఎస్‌బీఐ పింఛనుదారుల సమస్యలపై చర్చిస్తామన్నారు. 11 వేల మంది సభ్యులతో అసోసియేషన్ దేశంలో 17వ సంఘంగా గుర్తింపు సాధించినట్లు తెలిపారు. నాయకులు ఆదివిష్ణు, మోహన్‌దాస్, జార్జి ఆంటోని తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపినవారికి జైలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): మద్యం తాగి వాహనం నడిపిన 15 మందిపై కేసులు నమోదు చేశామని ట్రాఫిక్ సీఐ అబ్దుల్ నబీ మంగళవారం తెలిపారు. వారిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి పి.ఈశ్వరి 12 మందికి ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున జరిమానా విధించారన్నారు. ఇద్దరికి రెండు రోజుల జైలు, ఒకరికి మూడు రోజుల జైలు విధించారని వివరించారు.

పూర్వ విద్యార్థుల చేయూత

మంగళవారపుపేట వద్ద ఉన్న ట్రైనింగ్ కళాశాల ఆవరణలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. 68 మంది విద్యార్థులకు సాయంత్రం సమయంలో పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో అల్పాహారం అందిస్తున్నారు. మంగళవారం సాయంత్రం అల్పాహారం పంపిణీ చేశారు. పరీక్షలయ్యే వరకు అందిస్తామన్నారు. పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు చింతపెంట ప్రభాకర్, బొడ్డు బంగార్రాజు, ముత్తంగి వేణుగోపాల్, పందిరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

దాతలు సమకూర్చిన అల్పాహారం తింటున్న విద్యార్థులు

చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రోడ్డుకు ఇరువైపులా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి రక్షణగా గొడుగులు ఇచ్చామని స్వర్ణాంధ్రా సేవా సంస్థ నిర్వాహకుడు గుబ్బల రాంబాబు తెలిపారు. మంగళవారం లాలాచెరువులోని సంస్థ కార్యాలయంలో వ్యాపారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గొడుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు దాదాపు 5,400 మందికి గొడుగులు అందించామన్నారు. కావలసిన వారు ఫొటో, ఆధార్ కార్డుతో తమను సంప్రదిస్తే అందిస్తామన్నారు. దివ్య, మీరాకుమారి, హరికృష్ణ పాల్గొన్నారు.

నేటి నుంచి మురమండలో శూలాల సంబరం

కడియం, న్యూస్‌టుడే: మురమండ గ్రామం సూర్యాపేటలో కొలువైన శ్రీభద్రకాళీ సమేత వీరభద్రేశ్వరస్వామి ఆలయంలో బుధవారం నుంచి శూలాల సంబరం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అయిదు రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ పురోహితులు మాడా వీరభద్రస్వామి చెప్పారు. కార్యక్రమాల వివరాలను కడియం సీఐ వెంకటేశ్వరావుకు మంగళవారం ఆయన వివరించారు. ఈనెల 11న విగ్రహప్రతిష్ఠతో మొదలై 13న స్వామివారి కల్యాణం, 14న గ్రామోత్సవం, 15న 108 మంది దంపతులతో సామూహిక మహాలక్ష్మి గణపతి హోమం, 15న సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామోత్సవం, 16న భారీ అన్నసమారాధనతో సంబరాలు ముగుస్తాయని కమిటీ సభ్యులు వివరించారు. కార్యక్రమంలో యర్రా బసవేశ్వర వరప్రసాద్, సూర్యనారాయణ, చింతా రాజు, ఉపసర్పంచి వీరబాబు, దొంతంశెట్టి వెంకటేశ్వరరావు, బీరక వీరవెంకట సత్యనారాయణ, కర్రా వీరభద్రరావు, మల్లన్న, అందే వీరబాబు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

DOCUMENTS LOST

I, CHANDANA RAMESH, S/o Late CHANDANA NAGESWARA RAO, Resident of D.No.22-9-5/1, korukonda Road, Veerabhadrapuram, Near Bijili Ice Factory, Rajamahendravaram Urban, E.G.Dist., On 31-01-2026 at about 11:00 A.M., while I was going to take the colour Xerox copies of the Regd. Sale Deed Document No: 1349/12-13, relating to the Land of Ac. 4-00 Cents, in SY.No: 20/1, Sy.No: 21/1, dated 6th day of June, 2012, Registered at SRO., Malur, Karnataka State, while I was proceeding from my house D.No: 22-9-5/1, Korukonda Road, Veerabhadrapuram, Near Bijili Ice Factory, Rajamahendravaram Urban, E.G.Dist., to Devi Chowk Centre, Rajamahendravaram, when I reached the Xerox Center, I found the missing the same from my motor Cycle along with the side Document with the cover.

Cont: 86862 02828

(c) eenadu

ప్రయోగ పరీక్షలకు 449 మంది హాజరు

శ్యామలాసెంటర్: ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షల్లో భాగంగా మంగళవారం ఉదయం 177, మధ్యాహ్నం 272మంది హాజరయ్యారని ఆర్ఐఓ ఐ.శారద ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

17 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: గౌతమఘాట్‌లోని శ్రీరంగధామంలో ఈనెల 17 నుంచి 23వ తేదీ వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం హోమాలతో విశేష పూజలు, వాహన సేవలు జరుగుతాయని, ఆసక్తి కలిగిన భక్తులు పాల్గొనవచ్చని చెప్పారు.

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా రాజమహేంద్రవరంలోని గోదావరి నదిలో స్నానమాచరించేందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీసుశాఖ చర్యలు చేపట్టిందని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన ఎస్పీ నరసింహకిశోర్‌తో కలిసి నగరంలోని పుష్కరఘాట్‌ను పరిశీలించి క్షేత్రస్థాయిలో భద్రత చర్యలపై ఆరా తీశారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు చేపట్టాలని ఆదేశించారు. సెంట్రల్‌జోన్ ఇన్‌ఛార్జి డీఎస్పీ శ్రీకాంత్, మూడోపట్టణ సీఐ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ 10 - మ 1 మీకు సంబంధించిన ఫోన్ నంబర్లు

ధవళేశ్వరం: 91212 29057	కడియం: 91212 29062
బొమ్మూరు: 91549 78039	మోరంపూడి: 94935 92696
రాజానగరం: 98492 36167	కోరుకొండ: 80085 74213

వీధి దీపాలు వెలగడం లేదు

సమస్య: ప్రశాంతినగర్ మూడో వీధిలో వీధి దీపాలు వారం రోజులుగా వెలగడం లేదు. నేతాజీనగర్ రోడ్డులో కూడా ఇదే పరిస్థితి. - కరుణాకర్, స్థానికుడు

సమాధానం: మరమ్మతులు చేయించి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - కాశీ, గ్రామ కార్యదర్శి, బొమ్మూరు - న్యూస్‌టుడే, బొమ్మూరు

కార్మిక సమ్మె విజయవంతానికి పిలుపు

వి.ఎల్.పురం: కార్మిక హక్కుల పరిరక్షణకు ఈనెల 12న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో కార్మిక వర్గమంతా పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పేపరుమిల్లు వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటిస్థానంలో తీసుకొచ్చిన నాలుగు కొత్త లేబర్‌కోడ్‌లతో కార్మికులు హక్కులను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ నాయకుడు నల్లా రామారావు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి హక్కులను కాపాడుకోవాలన్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్, పేపరుమిల్లు (సీఐటీయూ) యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి. అరుణ్, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ రాంబాబు, కొండలరావు, పేపరుమిల్లు యూనియన్ నాయకులు రాజేష్, కృష్ణ, నాయుడు, సత్యనారాయణ, శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

కాలువలను ఆధునికీకరించాలి: గోరంట్ల

టి.నగర్, న్యూస్‌టుడే: పుష్కరాల నాటికి కాలువలను ఆధునికీకరించాలని రాజమహేంద్రవరం గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. మంగళవారం నాగలచెరువు మార్కెట్, కోటిపల్లి బస్టాండ్ ప్రాంతాల్లో పర్యటించారు. మున్సిపల్ అధికారులతో కలిసి రోడ్లు, కాలువల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముంపు నివారణలో భాగంగా కాలువలను విస్తరించాలన్నారు. ప్రణాళిక ప్రకారం పనులు చేయాలన్నారు. ● కూటమి ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 23 మందికి మంజూరైన రూ.11.42 లక్షల విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందిస్తున్నామన్నారు.

కాలువలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి

మద్యం తాగి వాహనం నడిపితే జైలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): మద్యం తాగి వాహనం నడిపిన 15 మందిపై కేసులు నమోదు చేశామని ట్రాఫిక్ సీఐ అబ్దుల్ నబీ మంగళవారం తెలిపారు. వారిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి పి.ఈశ్వరి 12 మందికి ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున జరిమానా విధించారన్నారు. ఇద్దరికి రెండు రోజుల జైలు, ఒకరికి మూడు రోజుల జైలు విధించారని వివరించారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర పనుల నిమిత్తం బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొంతమూరులోని కల్యాణ్‌నగర్, ఆదర్శనగర్, జంగాలకాలనీ, నాలుగోఅంతెన ప్రాంతం, శేషాద్రి లేఅవుట్, క్వారీ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

సేవలపై వాలంటీర్లకు శిక్షణ

దేవీచౌక్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఆయా ఆలయాలకు వచ్చే భక్తులకు అందించే సేవలపై రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్, రెడ్‌క్రాస్ వాలంటీర్లకు నగరపాలక సంస్థ అధికారులు మంగళవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు అందించే సేవలు, రద్దీ నియంత్రణ, తప్పిపోయిన చిన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రెడ్‌క్రాస్ సమన్వయకర్త రవితేజ, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త సుభాషిణి దేవీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాజెక్టు పనుల వేగవంతానికి ఆదేశాలు

రాజమహేంద్రవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో పర్యాటక అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదిత ప్రాజెక్టుల పురోగతిపై కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం సమీక్షించారు. హౌస్‌బోట్స్ తయారుదారులను మరింత మందిని గుర్తించి, వారితో నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సరైన నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, మెరుగైన సేవలు అందించగలిగితే ప్రభుత్వ తరఫున పర్యాటక ప్రచార కార్యక్రమాలకు ముందుంటామన్నారు. వారం రోజుల్లో పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కడియం నర్సరీ ప్రాంతంలో చేపడుతున్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రైనేజీల ద్వారా చెరువుల్లోకి మురుగునీరు చేరకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగిన సాంకేతిక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ ఎస్.వి.వి.ఎస్.మూర్తి, జిల్లా టూరిజం అధికారి పి.వెంకటాచలం, డీపీఎం పవన్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రూ.50 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కుడికాలును పోగొట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ పి.జోగారావు సతీమణికి ఏలూరు రేంజ్ ఐజి అశోక్‌కుమార్ రూ.50 లక్షల ప్రమాద బీమా చెక్కును మంగళవారం అందించారు. గత సంవత్సరం జరిగిన ప్రమాదంలో ఆయన కుడికాలు కోల్పోయారు. భారతీయ స్టేట్ బ్యాంక్ పోలీస్ సాలరీ ప్యాకేజీ ద్వారా మంజూరైన బీమా సొమ్మును జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్‌తో కలిసి ఐజీ అందించారు. కార్యక్రమంలో ఎస్బీఐ రీజనల్ మేనేజర్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మహిళకు చెక్కు అందిస్తున్న ఐజీ అశోక్‌కుమార్

నరేంద్రపురంలో కుట్టుశిక్షణ తరగతులు

రాజానగరం : డా.వినయ్ సుంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజనగరం మండలం నరేంద్రపురం (చెలకంపాడు) లో కుట్టుశిక్షణా తరగతులను మంగళవారం ప్రారంభించారు. దాదాపు 50 మంది మహిళలు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు మాట్లాడారు. శిక్షకురాలిగా డి.భారతి వ్యవహరిస్తారన్నారు. శిక్షణకు అవసరమైన సామగ్రి అందజేశారు. మేనేజింగ్ ట్రస్టీ సుంకర వీరాస్వామి, కుమారి, నాగమణి, దేవి పాల్గొన్నారు.

సాంకేతిక వికాసం.. భవిత ప్రకాశం

సాధన చేస్తున్న విద్యార్థినులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రస్తుత తరుణంలో ఏ చదువుకైనా కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ఎక్కువ ఫీజులు చెల్లించి కంప్యూటర్ విద్య నేర్చుకోలేరు. అలాంటి వారికి అవసరమైన కోర్సులను రాజమహేంద్రవరం కోరుకొండ రోడ్డులోని మఠంలోని రామకృష్ణ మఠంలో ఉచితంగా నేర్పిస్తున్నారు. ఆ వివరాలు..

నేర్పించే అంశాలు..

మఠం నిర్వహణలో నిష్ణాతులైన శిక్షకులతో రెండునెలలు నేర్పిస్తారు. 10వ తరగతి పూర్తిచేసిన వారు డీసీఏ, ఇంటర్ పూర్తిచేసిన వారు టాలీ కోర్సుల్లో చేరడానికి అర్హులు. స్పోకెన్ ఇంగ్లీష్‌లో చేరాలంటే కనీసం 8వతరగతి పూర్తి చేసి ఉండాలి. 35 ఏళ్ల లోపు ఎవరైనా చేరవచ్చు. మహిళలకు ఉదయం 6.30గంటల నుంచి 8.30గంటల వరకు, మగవారికి సాయంత్రం 5.30 గంటల నుంచి 7.30గంటల వరకు తరగతులు జరుగుతాయి.

కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం..

స్వామీజీలు అందించే వ్యక్తిత్వ వికాస సందేశాలు, శిక్షణ బాగుంటాయి. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాను. కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని టాలీ నేర్చుకుంటున్నా. పూర్తయిన తర్వాత ధ్రువపత్రం కూడా ఇస్తారు. - గుమ్మడి ప్రవల్లిక, పేరవరం

నిష్ణాతులతో తరగతుల నిర్వహణ

పేద, మధ్యతరగతి విద్యార్థులు ఎక్కువ డబ్బులు చెల్లించి కోర్సుల్లో చేరలేరు. అలాంటి వారి కోసమే నిర్వహిస్తున్నాం. సేవా కార్యక్రమాల్లో భాగంగా 2016 నుంచి మఠంలో కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణా తరగతులు ప్రారంభించాం. నిష్ణాతులైన వారితో రెండునెలలు తరగతులు నిర్వహించి ధ్రువపత్రం ఇస్తాం. ఇంతవరకు 50 బ్యాచ్‌లకు ఇచ్చాం. ఆసక్తి కలిగిన వారు చేరవచ్చు. శిక్షణ, సర్టిఫికెట్, కంప్యూటర్ల నిర్వహణ నిమిత్తం నామమాత్రపు రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

- స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్, రామకృష్ణ మఠం అధ్యక్షులు, రాజమహేంద్రవరం

ఎంతో ఉపయుక్తం..



సీఏ చదువుతున్నా. గతేడాది ఇక్కడే టాలీ నేర్చుకున్నాను. ఇపుడు డీసీఏ చేస్తున్నాను. కంప్యూటర్ కోర్సులు చార్టెడ్ అకౌంటెంట్ కెరియర్‌కు ఉపయుక్తంగా ఉంటాయి. క్రమశిక్షణతోపాటు స్త్రీ, పురుషులకు వేర్వేరు తరగతులు ఉంటాయి. - కె.దేవరజని, వేమగిరి

శిక్షణ బాగుంది..

మఠంలో గతేడాది స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకున్నాను. ఇతరులతో ధైర్యంగా మాట్లాడుతున్నా. ప్రస్తుతం ఎమ్మెస్సీ ఆక్వా కల్చర్ చేస్తున్నాను. భవిష్యత్తులో ఉద్యోగానికి ఉపయోగపడుతుందని డీసీఏ నేర్చుకుంటున్నా. - ఎం.రమ్యకీర్తన, రాజమహేంద్రవరం

స్వచ్ఛ నగరం.. అందరి కర్తవ్యం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: స్వచ్ఛ నగర సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని మున్సిపల్ అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ తెలిపారు. మంగళవారం ఉద్యోగులు కోటిలింగాల ఘాట్‌ను శుభ్రం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే పనులకు ప్రజలు సహకారం అందించాలన్నారు. నదిలో వ్యర్థాలు వేయడంతో కలుషితం పెరుగుతోందన్నారు. ఆరోగ్యవంతమైన జీవన విధానం కోసం స్వచ్ఛతను ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. పరిసరాల శుభ్రతను ప్రాధాన్యాంశంగా భావించాలన్నారు. బాబా జిల్లా అధ్యక్షుడు పిట్ట నాగేంద్ర మాట్లాడుతూ స్వచ్ఛత పై అందరిలో చైతన్యం రావాలన్నారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కొనసాగించాలన్నారు. నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు యేసు, డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ, కార్యదర్శి శైలజవల్లి, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, మేనేజరు శ్రీనివాసరావు, ఈఈ మదర్షాఆలీ, శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుంత మూయరు... సమస్య వీడదు

బొమ్మూరు శృతి ఆసుపత్రి సమీపంలోని కాలువపై ఏర్పడిన రంధ్రం విస్తరిస్తోంది. విద్యార్థుల వ్యాన్‌లు, ఆటోల రాకపోకలతో కుంగిపోతోంది. గుంతలో రాళ్లు, విరిగిన రేకులు అడ్డంగా పెట్టడంతో కాలువలో మురుగు పారడం లేదు. నేతాజీనగర్‌కు వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గం. రాత్రివేళల్లో వాహనాలు అదుపుతప్పి గుంతలో పడుతున్నాయని కాలనీ వాసులు చెబుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి కాశీ దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే గుంతను పూడ్చి వేస్తామన్నారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

ఆదమరిస్తే అపాయమే..

కొతేరు ఎంపీపీ మోడల్ పాఠశాల వద్ద పాత పిల్లర్ రూపంలో చిన్నారులకు ప్రమాదం పొంచి ఉంది. పాఠశాల ప్రధాన గేటు వద్ద వదిలేసిన పాత పిల్లర్ ఒకటి దెబ్బతిని ఊచలతో ఉంది. పిల్లలు బయటకు వచ్చే సమయంలో ఏమరుపాటుగా ఉంటే ఇబ్బందులు తప్పవు. అధికారులు స్పందించి పాఠశాల ప్రాంతంలోని ప్రమాదాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. – ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే

వ్యర్థాల తొలగింపు ఎన్నడు..?

కడియం ప్రధాన వీధిగా పేరొందిన తామెళ్లవారివీధిలో వ్యర్థాలు సకాలంలో తరలించక గుట్టలుగా పేరుకుపోయాయి. తీవ్ర దుర్వాసన వెదజల్లడంతో చుట్టుపక్కల వారు గగ్గోలు పెడుతున్నారు. శునకాలు చెత్తను చెల్లాచెదురు చేస్తుండడంతో సమస్య మరింత తీవ్రంగా మారుతోందన్నారు. దీనిపై గ్రామ కార్యదర్శి శ్రీనివాస రెడ్డిని వివరణ కోరగా సమస్యను వెంటనే పరిష్కరిస్తామని వివరించారు. – న్యూస్‌టుడే, కడియం

తప్పిన భారీ ప్రమాదం

దివాన్‌చెరువు సమీపంలోని గామన్ రహదారిపై భారీ ప్రమాదం తప్పింది. తునికి చెందిన ఆకుల శ్రీను, వైష్ణవి కుటుంబం మంగళవారం విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో దివాన్‌చెరువు వైపు వస్తున్న సమయంలో కారుటైరు పంక్చరై అక్కడి విభాగినిని, చెట్టును ఢీకొట్టింది. శ్రీను తల, చేతికి బలమైన గాయాలవడంతో జీజీహెచ్‌కు తరలించారు. మరో ముగ్గురితో పాటు చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. – న్యూస్‌టుడే, రాజానగరం

విశాఖకు కొండముచ్చు తరలింపు

రాజమహేంద్రవరంలో దాదాపు 15 మందిపై దాడి చేసి గాయపరిచిన కొండముచ్చును బుధవారం విశాఖలోని జంతు పరిరక్షణ కేంద్రానికి తరలించనున్నారు. ఈ మేరకు అటవీశాఖ రేంజ్ అధికారి దావీదురాజు తెలిపారు. గత పదిరోజులుగా దివాన్‌చెరువు పుష్కరవనంలోని బోనులో దీనిని బంధించి ఉంచారు.

– న్యూస్‌టుడే, రాజానగరం

జీజీయూలో ప్రాంగణ ఎంపికలు

రాజానగరం, న్యూస్‌టుడే: జీజీయూలోని స్కూల్ ఆఫ్ ఫార్మసీలో దివీస్ సంస్థ మంగళవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. డీన్ డా.ఎం.డి.ధనరాజు మాట్లాడుతూ ఫార్మా రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని, అకడమిక్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంతో పాటు పరిశ్రమలకు తగిన విధంగా శిక్షణకు సిద్ధంగా ఉండాలన్నారు. విద్యార్థులకు రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ప్రాంగణ అధికారి డా.టి.దీపన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పి.పావని, జి.మణిప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. వీజేఎస్ ఫార్మసీ కళాశాలలో సైతం దివీస్ సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. ప్రిన్సిపల్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు తాగునీరు అందించాలి

రాజానగరం: జల్‌జీవన్ మిషన్ నిధుల ద్వారా ప్రతి గ్రామానికి నీరు అందేలా చూడాలని భాజపా మండల శాఖ అధ్యక్షుడు ఆళ్ల శివనాగరాజు ఎంపీడీఓ జె.ఎ.ఝాన్సీకి వినతిపత్రం అందజేశారు. కలవచర్ల, నందరాడ, నరేంద్రపురం, సీతారాంపురం, కానవరం, పల్లకడియం, తోకాడ, మల్లంపూడి, పాత తుంగపాడు, రాధేయపాలెం తదితర గ్రామాల్లో ప్రజలకు గోదావరి నీరు రావడం లేదన్నారు. అడబాల గణపతిరావు, సత్తిబాబు, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

మెట్ట చెరువులకు గోదావరి జలాలు

రంగంపేట : వెంకటనగరం ఎత్తిపోతల పథకం ద్వారా మెట్ట మండలమైన రంగంపేటలోని తాగునీటి చెరువులకు గోదావరి జలాలను గురువారం నుంచి విడుదల చేయనున్నట్టు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఇటీవల ముకుందవరం, సుభద్రంపేట, రంగంపేట, ఈలకొలను, దొడ్డిగుంట తదితర గ్రామాల్లో పెద్దలు తనను కలిసి చెరువుల్లో నీరు అడుగంటిందని, వేసవిలో కష్టాలు తీవ్రమవుతాయని తెలిపారని పేర్కొన్నారు. గోదావరిలో నీరు తక్కువగా ఉండడంతో నీటి విడుదల కష్టమని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మూర్తి చెప్పడంతో ఉన్నతాధికారులకు పరిస్థితిని వివరించినట్టు పేర్కొన్నారు. వారు సానుకూలంగా స్పందించి నీటి విడుదలకు అనుమతిచ్చారని వెల్లడించారు.

టిడ్కో గృహ వాసుల మొర వినండి..

కలెక్టరేట్ వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్న టిడ్కో నిర్వాసితులు

ధవళేశ్వరం (కడియం), న్యూస్‌టుడే: ధవళేశ్వరం పరిధిలోని ఏపీ టిడ్కో నివాసితులు మంగళవారం కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఏ' బ్లాక్‌లో నివాసం ఉంటున్న లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు కేటాయించిన గృహాలు చివరిలో ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. రవాణా సదుపాయం లేక అవస్థలు తప్పడంలేదని, బస్సు సదుపాయం మావుళ్లమ్మ ఆలయం వరకే ఉందని చెప్పారు. అక్కడికి నడుచుకుంటూ చేరే సరికి బస్సు వెళ్లిపోతోందని వివరించారు. బస్సు సౌకర్యం కాలనీ వరకు పెంచాలని కోరారు. తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు అధికంగా ఉన్నాయని వాపోయారు. ముఖ్యంగా నివాసాలకు అతి సమీపంలో ఉన్న దళిత శ్మశానవాటికతో భయం భయంగా కాలం గడుపుతున్నామని చెప్పారు. సరిహద్దులో ప్రహరీ నిర్మించాలని కోరుతూ గతంలో వినతిపత్రం ఇచ్చినా ప్రయోజనం లేదన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టరేట్ అధికారులకు వినతిపత్రం అందించారు.

నేటి నుంచి మురమండలో శూలాల సంబరం

వీరభద్రేశ్వరస్వామి

కడియం, న్యూస్‌టుడే: మురమండ గ్రామం సూర్యాపేటలో కొలువైన శ్రీభద్రకాళీ సమేత వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో బుధవారం నుంచి శూలాల సంబరం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అయిదు రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ పురోహితులు మాడా వీరభద్రస్వామి చెప్పారు. కార్యక్రమాల వివరాలను కడియం సీఐ వెంకటేశ్వరావుకు మంగళవారం ఆయన వివరించారు. ఈనెల 11న విగ్రహప్రతిష్ఠతో మొదలై 13న స్వామివారి కల్యాణం, 14న గ్రామోత్సవం, 15న 108 మంది దంపతులతో సామూహిక మహాలక్ష్మి గణపతి హోమం, 15న సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామోత్సవం, 16న భారీ అన్నసమారాధనతో సంబరాలు ముగుస్తాయని కమిటీ సభ్యులు వివరించారు. కార్యక్రమంలో యర్రా బసవేశ్వర వరప్రసాద్, సూర్యనారాయణ, చింతా రాజు, ఉపసర్పంచి వీరబాబు, దొంతంశెట్టి వెంకటేశ్వరరావు, బీరక వీరవెంకట సత్యనారాయణ, కర్రా వీరభద్రరావు, మల్లన్న, అందే వీరబాబు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు లేవు.. మురుగు పారదు..

కొంతమూరు అఫీషియల్ కాలనీలో పేరుకుపోయిన మురుగు

– న్యూస్‌టుడే, కొంతమూరు

కొంతమూరు డాక్టర్స్‌కాలనీ, అఫీషియల్‌కాలనీ, భవానీనగర్‌లలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. నిత్యం జన సంచారంతో సందడిగా ఉండే ఆయా కాలనీల్లో 40 కుటుంబాలకు పైగా నివసిస్తున్నాయి. డాక్టర్స్‌కాలనీ, బ్రాహ్మణ అగ్రహారంలో సరైన రోడ్లులేక, మురుగు కాలువ వ్యవస్థలు నిర్మించలేదు. దీంతో మురుగు పారక స్థానికులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఆయా ప్రాంతాల్లో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయలేదు. పారిశుద్ధ్య పనుల విషయంలో అలసత్వం వహిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో మురుగు పేరుకుపోయి దోమలు విజృంభిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విష పురుగులు, సర్పాల సంచారం..

కొంతకాలంగా ఖాళీ ప్రదేశాల నుంచి చీకట్లో విషపూరిత పురుగులు, పాముల సంచారం పెరిగింది. రాత్రి సమయంలో ఇంటి నుంచి బయట తిరగాలంటే భయమేస్తోంది. అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటుచేయాలి.

– ఎండీ.ఖాన్ కొంతమూరు, స్థానికుడు

కాలువలు నిర్మించాలి..

మురుగుకాలువలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. గృహాల్లో వాడుకనీరు ఖాళీ స్థలాల్లోకి చేరి చెరువులను తలపిస్తోంది. పందులు, పశువులు మురుగునీటిలో చేరి మరింతగా గుంతలు పెడుతున్నాయి. అధికారులు స్పందించి కాలువలు నిర్మించాలి.

– లక్ష్మి, స్థానికురాలు

వంతెన.. దాటాలంటే దడే!

– న్యూస్‌టుడే, కోరుకొండ

కోరుకొండ మండలంలోని పలు వంతెనల మీదుగా ప్రయాణించాలంటే వాహనదారులు భయాందోళన వ్యక్తం చేసున్నారు. వీటిని దాటితే హమ్మయ్య అనుకునేవారెందరో. మరికొన్నింటిని చూస్తూ గుండె గుబేల్ అనాల్సిందే. ఏ వంతెన చూసినా ఏదో రూపంలో ప్రమాదాలకు సంకేతాలుగా మారుతున్నాయి. వీటిని

ఎక్కడెక్కడ అంటే..

● రాఘవపురం వెళ్లే ప్రధాన రహదారిలో వంతెనకు ఇరువైపులా ఉన్న రక్షణ గోడలు శిథిలమయ్యాయి. కింది భాగంలో కాలువ ప్రవహిస్తోంది.

రాఘవపురం వెళ్లే ప్రధాన రహదారిలో వంతెనకు ఇరువైపులా శిథిలమైన రక్షణ గోడలు

సీతానగరం, గోకవరం, దేవీపట్నం మండలాల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు ఇదే మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. ● కోరుకొండ బస్టాండ్ దగ్గర వంతెనతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేల సంఖ్యలో వాహనాలు దీని మీదుగా రాకపోకలు సాగిస్తాయి. ఎదురెదురుగా వచ్చినప్పుడు తప్పుకోవడానికి ఇరువైపులా సరైన రక్షణ లేదు. కిందనే పెద్ద కాలువ ఉండటంతో ప్రమాదం పొంచి ఉంది.

ప్రత్యేక దృష్టి పెడతాం

రాజానగరం నియోజకవర్గంలో శిథిల స్థితికి చేరిన వంతెనలపై దృష్టి సారిస్తాం. ముందుగా ప్రమాదకరంగా ఉన్నవాటిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. అధికారులతో మాట్లాడి వాటి మరమ్మతులకు అంచనా వేయించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం. ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటాం.

- బత్తుల బలరామకృష్ణ, ఎమ్మెల్యే, రాజానగరం

హ్యాక్‌బోర్డ్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం

రాజానగరం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌కు చెందిన హ్యాక్‌బోర్డ్స్ కంపెనీ, రాజానగరం మండలం తూర్పుగోనగూడెంలోని ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. హ్యాక్‌బోర్డ్స్ సీఈఓ శ్రీమహాన్, కళాశాల ప్రిన్సిపల్ వై.రాజశ్రీరావు సంతకాలు చేసి పరస్పరం మార్చుకున్నారు. కళాశాల ఛైర్మన్ కె.ఉపేంద్రరెడ్డి మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా అధ్యాపకులు, విద్యార్థులకు హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్‌లు, రియల్‌టైమ్ ప్రాజెక్టులు, పరిశోధనా కార్యకలాపాలకు అవకాశాలు ఉంటాయన్నారు. రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో విద్యార్థులు, అధ్యాపకులు పరిశ్రమలకు అనుగుణమైన ప్రాజెక్టులు చేపట్టేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించారు.

(c) eenadu

మండపేట

•మండపేట •అనపర్తి

కళల్లో భవిత విద్యార్థినుల ప్రతిభ

రంగంపేట: రాజమహేంద్రవరంలో ఇటీవల జరిగిన పోటీల్లో రంగంపేట భవిత కేంద్రం విద్యార్థినులు ప్రతిభ చాటారు. నృత్య పోటీల్లో గుండు శాంతి, పాకలపాటి వీరలక్ష్మి, మేడిశెట్టి మధురతనం, కొమరాడ వెంకట సత్యభవాని ప్రథమ బహుమతులు అందుకున్నారని ఐఈఆర్‌టీలు ముద్రగడ ప్రసాద్, అంజలి తెలిపారు. చిత్రలేఖనంలోను వీరు ప్రతిభ చూపారని పేర్కొన్నారు. జిల్లా సమగ్రశిక్ష అదనపు కోఆర్డినేటర్ సుభాషిణి, ఎంఈవో కె.శ్రీనివాసరావు విద్యార్థినులను అభినందించారు.

ప్రయోగ పరీక్షలకు 449మంది హాజరు

శ్యామలాసెంటర్ : ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షల్లో భాగంగా మంగళవారం ఉదయం 177, మధ్యాహ్నం 272మంది హాజరయ్యారని ఆర్ఐఓ ఐ.శారద ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

12 నుంచి ఉత్పత్తుల ప్రదర్శన

మండపేట, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం దానవాయిపేట ఎస్‌కేవీటీ కళాశాల మైదానంలో ఈనెల 12 నుంచి 14 వరకు పీఎం విశ్వకర్మ ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నట్లు లైవ్‌లీహుడ్ కేంద్రం నిర్వాహకుడు పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రదర్శనలో విక్రయించే ఔత్సాహికులకు స్టాళ్లు ఉచితంగా కేటాయిస్తామని తెలిపారు.

13న వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

రాయవరం: రాయవరం మండలం వెదురుపాకలో గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవాన్ని ఈనెల 13న నిర్వహించనున్నారు. ఆలయ ధర్మకర్త కొవ్వూరి మోహన్‌రెడ్డి మంగళవారం మాట్లాడుతూ గ్రామ శివారులోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో ఆరోజు ఉదయం 7.30 గంటలకు కల్యాణం జరిపిస్తామన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేస్తామని పేర్కొన్నారు.

పుష్కరాల పనులపైనే దృష్టి

మండపేట: వచ్చే సంవత్సరంలో గోదావరి పుష్కరాల నేపథ్యంలో దూరప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టనున్నట్లు ఎస్ఈసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చెప్పారు. మండపేట నియోజకవర్గం పరిధిలోని మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం మండలాల్లో పలు ఆలయాల అభివృద్ధి, గోదావరి తీరంలో ఘాట్ల వద్ద కనీస వసతులు, యాత్రికులకు సౌకర్యాలు కల్పించేందుకు, రహదారుల నిర్మాణాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. బుధవారం నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాల్లో ఆయా అంశాలు ప్రస్తావించి నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు.

వేగుళ్ల జోగేశ్వరరావు

ప్రతిపాదనలు ఇవి: నియోజకవర్గం పరిధిలోని మూడు మండలాల్లోని 47 దేవస్థానాలకు పెయింటింగ్, రక్షణ గోడల నిర్మాణాలు, స్వాగతద్వారాల నిర్మాణాలు, ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు రూ.7.74 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.

ఘాట్లు, కాలువల అభివృద్ధి కోసం: గోదావరి నదీపాయలు ఉన్న తాతపూడి, కపిలేశ్వరపురం, కోరుమిల్లితో పాటు మండపేట, రాయవరం మండలాల్లోని ప్రధాన కాలువల వద్ద ఘాట్లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు రూ.18.01 కోట్లతో అంచనాలు రూపొందించామన్నారు.

వంతెనలు, కల్వర్టులు

మండపేట మండలం అర్తమూరు పరిధిలోని పంటకాలువలపై వంతెనలు, రహదారులపై కల్వర్టుల నిర్మాణానికి రూ.70 లక్షలతో ప్రతిపాదనలు పంపాం.

ర.భ.శాఖ పరిధిలో

ర.భ. శాఖకు సంబంధించి రహదారుల విస్తరణ, నిర్మాణాల కోసం రూ.58 కోట్లతో పనులు చేపడతాం.

గోదావరి లంక గ్రామాల్లో

కపిలేశ్వరపురం మండలంలోని గోదావరి లంక గ్రామాలైన కేదార్లంక, నారాయణలంక, అద్దంకివారిలంక గ్రామాల్లో నాలుగు రహదారుల అభివృద్ధికి రూ.19.30 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.

ముఖాముఖి

వసతుల కల్పనే ధ్యేయం

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గోదావరి పుష్కరాల సమయానికి తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు కనీస వసతులు కల్పించడంతో పాటు వివిధ ప్రాంతాలను గోదావరి తీరానికి అనుసంధానించే అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తున్నట్లు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు. శాసనసభ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో అనపర్తి నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ప్రస్తావిస్తానని వివరించారు.

నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

- గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న తరుణంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ఆర్అండ్‌బీ రహదారులను అభివృద్ధి చేసే ప్రతిపాదనలపై వివరాలు ఆరా తీస్తాను. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రధాన, ప్రాచీన ఆలయాలను అభివృద్ధి చేసే పనులపై వివరాలు కోరి ఏయే పనులు చేపట్టాలో వివరిస్తాను.
- కాలువల వద్ద ఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటే ఎన్ని రూ.కోట్లతో పనులు చేపట్టి ఎప్పటిలోగా పూర్తిచేస్తారో వివరాలు ఆరా తీస్తాను.
- ఎరువులు, క్రిమి సంహారక మందుల వాడకంతో రోగాలు ప్రబలుతున్న నేపథ్యంలో రైతుల్లో చైతన్యం తీసుకువస్తున్న చర్యలను శాసనసభ ముందుంచుతాను.

గోదావరి డెల్టా పరిధిలో..

గోదావరి డెల్టాలో సాగునీటి కాలువలు, మురుగు కాలువల్లో పూడిక తొలగింపు, గుర్రపుడెక్క తొలగించి ప్రవాహాన్ని మెరుగుపర్చే అంశాన్ని వివరిస్తాను.

రక్షిత తాగునీటి పథకాలపై..

జల్ జీవన్ మిషన్ ద్వారా నిర్మాణం చేపట్టే రక్షిత తాగునీటి పథకాలకు జిల్లా పరిషత్ భూములు కేటాయించే నిబంధనలపై చర్చిస్తాం. ఇంకా నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధి, ప్రధాన సమస్యలను సభ దృష్టికి తీసుకువెళ్తాను.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
మండపేట: 80085 74183 ద్వారపూడి: 98490 93850
అనపర్తి: 95333 66637 అంగర: 97044 16418
రాయవరం: 80085 74185

మురుగు ముందుకు కదిలింది..

సమస్య: మండపేట మండలం ఏడిదలోని మెయిన్‌రోడ్డు డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారడంలేదు. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది.
- కె.సతీష్, ఏడిద

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాస్‌కు తెలియజేయగా స్పందించారు. సిబ్బందిని పంపించి మురుగు పారుదలకు చర్యలు తీసుకున్నారు.
- న్యూస్‌టుడే, ద్వారపూడి

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

రంగంపేట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు జాతీయ రహదారి, ఏడీబీరోడ్డుతో పాటు ప్రధాన రహదారులపై ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నట్లు ఏలూరు రేంజి ఐజీ జి.వి.జి.అశోక్‌కుమార్ తెలిపారు. మంగళవారం రంగంపేటలోని పోలీసు స్టేషన్‌ను ఎస్పీ నరసింహ కిషోర్, డీఎస్పీ విద్యలతో కలిసి ఆయన సందర్శించారు. వాహనాలు పరిమిత వేగంతో రాకపోకలు సాగించేలా, వాహనచోదకులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో గంజాయి సాగు తగ్గిందని, ఇతర రాష్ట్రాల నుంచి సరఫరా అవుతున్నట్లు గుర్తించి అరికట్టనున్నట్లు చెప్పారు. జిల్లాలో విద్యుత్తు నియంత్రికల్లోని సామగ్రి చోరీలు ఎక్కువయ్యాయని, దీనివల్ల మెట్ట రైతులు నష్టపోతున్నారనే విషయం ఐజీ దృష్టికి రావడంతో దీనిపై ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీకి సూచించారు. శిథిల భవనంలో కొనసాగుతున్న రంగంపేట పోలీసుస్టేషన్‌కు కొత్త భవనం నిర్మాణానికి రూ.20 లక్షలు కేటాయించినట్లు ఎస్పీ నరసింహ కిషోర్ చెప్పారు. కేసులు, ప్రమాదాలు, చోరీలకు సంబంధించి ఎస్సై శివప్రసాద్‌తో ఐజీ, ఎస్పీ చర్చించారు.

రంగంపేట పోలీసుస్టేషన్‌లో ఎస్పీ, డీఎస్పీలతో మాట్లాడుతున్న ఐజీ

మహాశివరాత్రికి ప్రత్యేక బందోబస్తు..

మహా శివరాత్రిని పురస్కరించుకుని తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాల్లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఐజీ అశోక్ కుమార్ ఆదేశించారు. ద్రాక్షారామ, పట్టిసీమ, భీమవరం తదితర పుణ్యక్షేత్రాల్లో తీసుకోనున్న జాగ్రత్తలపై ఎస్పీతో ఆయన సమీక్షించారు.

రేపటి నుంచి మెట్ట చెరువులకు గోదావరి జలాలు : ఎమ్మెల్యే

రంగంపేట, న్యూస్‌టుడే: వెంకటనగరం ఎత్తిపోతల పథకం ద్వారా మెట్ట మండలమైన రంగంపేటలోని తాగునీటి చెరువులకు గోదావరి జలాలను గురువారం నుంచి విడుదల చేయనున్నట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం రంగంపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ముకుందవరం, సుభద్రంపేట, రంగంపేట, ఈలకొలను, దొడ్డిగుంట తదితర గ్రామాల్లో పెద్దలు తనను కలిసి చెరువుల్లో నీరు అడుగంటిందని, వేసవిలో కష్టాలు తీవ్రమవుతాయని తెలిపారని పేర్కొన్నారు. గోదావరిలో నీరు తక్కువగా ఉండడంతో నీటి విడుదల కష్టమని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మూర్తి చెప్పడంతో ఉన్నతాధికారులకు పరిస్థితిని వివరించినట్లు పేర్కొన్నారు. వారు సానుకూలంగా స్పందించి నీటి విడుదలకు అనుమతిచ్చారని వెల్లడించారు.

జీజీయూలో ప్రాంగణ ఎంపికలు

రాజానగరం, న్యూస్‌టుడే: జీజీయూలోని స్కూల్ ఆఫ్ ఫార్మసీలో దివీస్ సంస్థ మంగళవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. డీన్ డా.ఎం.డి.ధనరాజు మాట్లాడుతూ ఫార్మా రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని, అకడమిక్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంతో పాటు పరిశ్రమలకు తగిన విధంగా శిక్షణకు సిద్ధంగా ఉండాలన్నారు. విద్యార్థులకు రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ప్రాంగణ అధికారి డా.టి.దీపన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పి.పావని, జి.మణిప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. వీజేఎస్ ఫార్మసీ కళాశాలలో సైతం దివీస్ సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. ప్రిన్సిపల్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాజెక్టు పనుల వేగవంతానికి ఆదేశాలు

రాజమహేంద్రవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో పర్యాటక అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదిత ప్రాజెక్టుల పురోగతిపై కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం సమీక్షించారు. హౌస్‌బోట్స్ తయారుదారులను మరింత మందిని గుర్తించి, వారితో నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సరైన నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, మెరుగైన సేవలు అందించగలిగితే ప్రభుత్వం తరఫున పర్యాటక ప్రచార కార్యక్రమాలకు ముందుంటామన్నారు. వారం రోజుల్లో పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కడియం నర్సరీ ప్రాంతంలో చేపడుతున్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రైనేజీల ద్వారా చెరువుల్లోకి మురుగునీరు చేరకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగిన సాంకేతిక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్.మూర్తి, జిల్లా టూరిజం అధికారి పి.వెంకటాచలం, డీవీఎం పవన్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అధికలోడు వాహనాలతో వెతలు

నిత్యం రద్దీగా ఉండే పెదపూడి ప్రధాన రహదారిలో అధిక లోడుతో తిరిగే వాహనాలతో ప్రయాణికులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం, సాయంత్రం తిరిగే వివిధ ప్రైవేటు పాఠశాలల బస్సులు, అధిక లోడు వాహనాలు కారణంగా మెయిన్‌రోడ్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్ని సమయాల్లో సుమారు గంటకుపైగా వాహనాలు నిలిచిపోతున్నాయి. అధికారులు పరిశీలించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పెదపూడి

నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడమే లక్ష్యం

మండపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విద్యుత్తు యూనిట్ ధర పెంచకుండా నాణ్యమైన సరఫరా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎస్ఈసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. గాంధీనగర్‌లో కొత్తగా ఏర్పాటుచేసిన నియంత్రికను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఇటీవల వాటర్ వర్క్స్ సమీపంలో ప్రారంభించిన సబ్‌స్టేషన్ నుంచి నేరుగా గాంధీనగర్‌కు నాణ్యమైన విద్యుత్తు సరఫరా అవుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మెరుగైన విద్యుత్తు సరఫరాకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఎదురైతే నంబర్ 1912కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని డీఈఈ సీహెచ్.శ్రీధర్ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి, విద్యుత్ శాఖ ఏఈ ముని సచివాలయ సిబ్బంది. కూటమి నాయకులు పాల్గొన్నారు.

నియంత్రికను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ల

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

మండపేట: వివిధ ఆసుపత్రుల్లో ఇటీవల శస్త్రచికిత్సలు చేయించుకున్న 17 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.11,61,729 విలువైన చెక్కులను ఎస్ఈసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అందించారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బాధితులు, వారి కుటుంబ సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

పట్టువస్త్రాలతో స్వామివారికి అలంకరణ

బిక్కవోలు, న్యూస్‌టుడే: మెళ్లూరులోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవంలో ఏడో రోజు స్వామివారిని పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆంజనేయునికి తమలపాకులతో, సింధూరతిలక పూజలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం కావడంతో పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీరామ సప్తాహ కార్యక్రమం మంగళవారం అయిదో రోజుకు చేరింది. శ్రీరామనామ పారాయణం నిరంతరాయంగా భక్తిభజనల రూపంలో చేస్తూనే ఉన్నారు.

స్వామివారి అలంకరణ

ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

అంగరలో ఆంజనేయస్వామి

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం అంగర ఖణ్వనదీ తీరంలో కొలువైన భక్తాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కొంపెల్ల రాంబాబుశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి గంగ సింధూరం, నాగవల్లీ దళాలతో అభిషేకాలు, ప్రత్యేకపూజలు జరిపించారు. ఏకాహిక భజనలో పలు గ్రామాల కళాకారులు ఆలపించిన భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. బుధవారం అన్న ప్రసాద వితరణ ఏర్పాటుచేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రతిభాపాటవ పోటీల్లో విజేతలకు ధ్రువపత్రాలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: మెళ్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో విజేతలైన విద్యార్థులకు మంగళవారం ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని అక్టోబరు 12న పాఠశాల విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. అప్పట్లోనే విజేతలను ప్రకటించినా అధికారుల నుంచి సర్టిఫికెట్లు అందకపోవడంతో పేర్లు ప్రకటించారు. ప్రభుత్వం నుంచి ధ్రువపత్రాలు, పుస్తకాలు రావడంతో విజేతలకు అందించామని హెచ్ఎం లక్ష్మి చెప్పారు.

కనులపండువగా సీతారాముల కల్యాణం

బిక్కవోలు, న్యూస్‌టుడే: పందలపాక వెలంపేట రామాలయంలో సీతారాముల శాంతి కల్యాణాన్ని మంగళవారం కనులపండువగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అర్చకులు గరిమెళ్ల సత్యప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం నుంచి ప్రత్యేకపూజలు జరిపించారు. అనంతరం కొవ్వూరుకు చెందిన కొటాని సత్యనారాయణ, వెంకటలక్ష్మి దంపతులు కల్యాణకర్తలుగా ఆదర్శమూర్తుల కల్యాణం నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చి కల్యాణమూర్తులను దర్శించుకున్నారు. అనంతరం అన్న ప్రసాదాలు అందించారు.

కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

సమ్మెను విజయవంతం చేయాలని ర్యాలీ

మండపేట, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 12న నిర్వహించే జాతీయ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం రైస్ మిల్లు జట్టు కార్మికులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేసి.. కార్మికులకు తీరని అన్యాయం చేశారన్నారు. ర్యాలీలో నేతలు చింతా రాజారెడ్డి, వెంటపల్లి భీమశంకరం, గంధం శ్రీను, చల్లా శ్రీను, ముగ్గొళ్ల బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో జట్టు కార్మికులు

తొలగని వ్యర్థాలు.. ఇబ్బందులు

మండపేట మండలం ద్వారపూడి బంగారమ్మకాలనీ నుంచి అనపర్తి వెళ్లే రహదారిలోని జువ్విబంద చెరువు గట్టుపక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు పోస్తున్నారు. ఇవన్నీ గుట్టలా తయారయ్యాయి. వాటి నుంచి దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఈ రహదారిలో నిత్యం విద్యార్థులు, చిరువ్యాపారులు రాకపోకలు సాగిస్తుంటారు. పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా వ్యర్థాలు తొలగించడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణను వివరణ కోరగా వెంటనే పరిశీలించి చెత్తంతా తొలగిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

మాజీ ఎంపీపీ మృతికి సంతాపం

అంగర, న్యూస్‌టుడే: మాజీ ఎంపీపీ కాదా వెంకటరాంబాబు మృతి గ్రామానికి తీరనిలోటని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు. రాంబాబు అకాల మృతితో మంగళవారం కపిలేశ్వరపురంలో నిర్వహించిన సంతాపసభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు బలవరెడ్డి సత్తిబాబు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, నెక్కంటి రాంజీ, గుత్తి నాగేశ్వరరావు, పువ్వల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India — A Government of India Undertaking
ద్వారపూడి బ్రాంచి, మెయిన్ రోడ్, ద్వారపూడి, మండపేట మండలం, తూ॥గో॥ జిల్లా.

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)ల నిబంధనలలో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం. 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు)

[illegible]

ఇ-వేలం తేదీ & సమయం: 27.02.2026 మ॥12.00 గం॥ నుండి సా॥05.00 గం॥ వరకు

[illegible]

స్థిరాస్తుల వివరములు

[illegible]

రిజర్వుధర: రూ.39,93,000/- ధరావత్తు: 3,99,300/-

[illegible]

https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx (or) www.unionbankofindia.co.in https://baanknet.com

తేదీ: 10.02.2026, ప్రదేశము: ద్వారపూడి సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
రామచంద్రాపురం బ్రాంచి
సూర్య సినిమాక్స్ కాంప్లెక్స్, రామచంద్రాపురం, సెల్. 99497 32725

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)/9(1)ల నిబంధనలలో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం. 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు)

[illegible]

ఇ-వేలం తేదీ & సమయం: 27.02.2026 మ॥12.00 గం॥ నుండి సా॥05.00 గం॥ వరకు

[illegible]

స్థిరాస్తుల వివరములు

[illegible]

రిజర్వుధర: రూ.13,50,000/- ధరావత్తు: రిజర్వుధరలో 10%

[illegible]

https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx (or) www.unionbankofindia.co.in https://baanknet.com

తేదీ: 07.02.2026, ప్రదేశము: రామచంద్రాపురం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు

ఉండ్రాజవరం : ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రధానోపాధ్యాయిని పి.బాలసునీత తెలిపారు. మండలంలోని తాడిపర్రు, ఉండ్రాజవరం తదితర గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవేశాల కోసం బుధవారం ఇంటింటా పర్యటించారు. తల్లిదండ్రులను కలిసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

తాళ్లపూడి : బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలని వైద్యాధికారిణి హారికా గుప్తా సూచించారు. తాళ్లపూడి పీహెచ్‌సీలో మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. బాలికల చదువుపై దృష్టిసారించాలని తల్లిదండ్రులకు వివరించాలన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం

తాళ్లపూడి : ఉపాధ్యాయ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు పోస్టుకార్డు ఉద్యమం చేపట్టినట్టు యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు శంకర్ తెలిపారు. పీఆర్సీ నియమించాలని, ఐఆర్ ప్రకటించాలని కోరుతూ ముఖ్యమంత్రికి రాసిన పోస్టు కార్డులను అన్నదేవరపేట జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద మంగళవారం ప్రదర్శించారు. ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, ఎం.రవి, పుల్లారావు, కె.శ్రీను, ప్రసాద్, కె.మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పోస్టు కార్డులు ప్రదర్శిస్తున్న యూటీఎఫ్ సభ్యులు

నల్లజర్లలో 'ఊరి బడిని కాపాడుకుందాం'

నల్లజర్ల : యూటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన 'ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పిద్దాం.. ఊరి బడిని కాపాడుకుందాం' కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను నల్లజర్ల జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈవో సత్యనారాయణ తదితరులు మంగళవారం ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయిని కోమలిచిత్ర, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మనోహర్‌కుమార్, బి.కిశోర్, ఆలీఅహ్మద్ పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

నిడదవోలు, న్యూస్‌టుడే: విజయవాడలో స్పోర్ట్స్ కెంపో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో నిడదవోలుకు చెందిన స్పోర్ట్స్ కెంపో అసోసియేషన్ విద్యార్థులు ప్రతిభ చూపి వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. బ్లాక్‌బెల్ట్ వెపన్ కేటగిరిలో ఎస్కే బాషా, బ్లాక్ బెల్ట్ బాలుర కటా విభాగంలో పి.కార్తికేయ, బ్రౌన్‌బెల్ట్ బాలుర కటా, కుమిటి విభాగాల్లో కె.కార్తిక్ బంగారు పతకాలు సాధించారు. బాలికల కటా, కుమిటి విభాగాల్లో ఐ.దీక్షిత శివానీ బంగారు, కటా విభాగంలో బి.శ్రీయక్షిత్ కాంస్య పతకాలు పొందారు. వీరిని పలువురు అభినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థులు

నిడదవోలు సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు సర్వతోముఖాభివృద్ధే ధ్యేయమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మండలంలోని విజ్జేశ్వరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. 11 నెలల కాలంలో ఇక్కడ రూ.60 లక్షలతో రికార్డుస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. స్థానికంగా పల్లెపండగ 1.0 కింద రూ.15 లక్షలతో సీసీ రహదారులు, రూ.25 లక్షలతో డ్రెయిన్లు, ప్రస్తుతం ఎస్సీ కాలనీలో రూ.14 లక్షలు, బీసీ కాలనీలో రూ.6 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. 2019-24 మధ్య కాలంలో వైకాపా ప్రభుత్వం రహదారులపై తట్ట మట్టి కూడా వేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గానికి శాస్కి స్కీం కింద రూ.29 కోట్లు, ర.భ.శాఖ ద్వారా రూ.31 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి పనులు పరుగులు పెటిస్తోందన్నారు. ● నియోజకవర్గానికి చెందిన 16 మందికి రూ.25.16 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు, ఎల్‌వోసీ పత్రాలను క్యాంపు కార్యాలయంలో మంత్రి అందించారు. నియోజకవర్గంలో ఇంత వరకు సీఎంఆర్ఎఫ్, ఎల్‌వోసీ, ప్రత్యేక ఆర్థికసాయం కింద 607 మందికి రూ.4.56 కోట్ల మేర లబ్ధి చేకూర్చమన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, డాక్టర్ టి.కల్యాణ్ చక్రవర్తి, భాజపా నాయకుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ● నిడదవోలు పట్టణంలో సోమవారం సాయంత్రం జరిగిన ఎస్ఎఫ్ఎస్ జూనియర్ కళాశాల బస్సు ప్రమాదంలో కిరాణా దుకాణానికి నష్టం వాటిల్లడంతో దానిని నిర్వహిస్తున్న మహిళకు యాజమాన్యం సమకూర్చిన రూ.లక్ష చెక్కును మంత్రి అందించారు. బాధితురాలితో మాట్లాడి అదనంగా పార్టీ తరపున మరో రూ.50 వేల ఆర్థిక సహాయం అందిస్తామని అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌కుమార్, బాలభారతి బాబు తదితరులు పాల్గొన్నారు.

విజ్జేశ్వరంలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మంత్రి దుర్గేష్

మేమున్నాం.. మీకు తోడుగా

మరమ్మతులు చేశారు..

కొవ్వూరు పట్టణం : కొవ్వూరు పట్టణ పరిధి ఔరంగాబాదులోని జగ్జీవన్‌రామ్ విగ్రహ సమీప వీధిలో పైపులైన్ దెబ్బతిని తాగునీరు వృథాగా పోతోంది. దీంతో తమకు నీరందడం లేదని శివారు ప్రాంతాలకు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పురపాలక ఏఈ సందీప్ దృష్టికి తీసుకు వెళ్లగా ఇంజినీరింగ్ సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయించారు.

స్పందనకు వందనం

దేవరపల్లి : దుద్దుకూరులోని గౌరీపట్నం పుంత రోడ్డులో పైపులైన్ లీకవుతుండడంతో స్థానికులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి రామచంద్రరావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించి మరమ్మతులు చేయించాయి.

పిచ్చి మొక్కల తొలగింపు..

గోపాలపురం : గుడ్డిగూడెం బీసీ ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా తయారవడంతో పిల్లలు, పరిసరాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మంగళవారం 'మేమున్నాం.. మీకు తోడుగా'లో ప్రచురితమైన సమస్యపై ఎంపీడీవో రాజ్‌మనోహర్ స్పందించారు. పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వాటి తొలగింపునకు చర్యలు తీసుకున్నారు.

తాగునీటి వృథాకు అడ్డుకట్ట.

తాళ్లపూడి : మండలంలోని గజ్జరం ఎస్సీ కాలనీలో పైపులైన్ లీకై తాగునీరు వృథాగా పోతుండడంతోపాటు పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. ఈ విషయం సర్పంచి గండి రాంబాబు, కార్యదర్శి శ్రీనివాసు దృష్టికి తీసుకెళ్లగా స్పందించి లీకులను సరి చేయించారు.

డ్రెయిన్ శుభ్రం చేయరూ..

సమస్య : బ్రిడ్జిపేట ప్రధాన డ్రెయిన్‌లో చెత్తాచెదారం పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. డ్రెయిన్ల వెంబడి పిచ్చి మొక్కలు పెరిగి శుభ్రత పనులు సరిగ్గా జరగడం లేదు. - ఆర్.ప్రతాప్, కొవ్వూరు

సమాధానం : డ్రెయిన్లలో మురుగు పారుదలతోపాటు పిచ్చి మొక్కల తొలగింపు పనులు చేపడతాం.
- ఎస్.వెంకట్రావు, పారిశుద్ధ్య అధికారి
- న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497
నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

మరమ్మతులతో మూలకు చేర్చారు

మండలంలోని దొండపూడిలో వైకాపా ప్రభుత్వ హయాంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి ప్లాంటు మూలకు చేరింది. ప్రారంభించిన తర్వాత కొంతకాలం బాగానే నడిచింది. పంచాయతీ ఆధ్వర్యంలో ప్లాంటు నిర్వహిస్తూ ప్రజలకు శుద్ధి చేసిన నీరు అందించారు. అనంతరం చిన్నచిన్న మరమ్మతులకు గురవడంతో చేయించకుండా వదిలేశారు. దాన్ని వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయం పంచాయతీ కార్యదర్శి పద్మనాభరావు దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు.- న్యూస్‌టుడే, గోపాలపురం

భూసేకరణ, నష్టపరిహారాలపై న్యాయ విచారణకు డిమాండ్

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : పోలవరం ప్రాజెక్టు భూసేకరణ, చింతలపూడి ఎత్తిపోతల పథకంలో జరిగిన అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ చేపట్టాలని లిబరేషన్ పార్టీ జిల్లా కన్వీనర్ బొంతా శ్యామ్‌రవిప్రకాష్ డిమాండ్ చేశారు. కొవ్వూరులోని పోలవరం ప్రాజెక్టు సబ్‌కలెక్టరు కార్యాలయం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. చింతలపూడి ఎత్తిపోతలకు సంబంధించి లబ్ధిదారులతో కుమ్మక్కై ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి కార్యాలయ అధికారులు గండి కొట్టారని ఆరోపించారు. గోపాలపురం మండలం భీమోలు, గుడ్డిగూడెం ప్రాంతాల్లో అవినీతి జరిగిందన్నారు. కొందరు లబ్ధిదారులకు ఇంకా సొమ్ము అందలేదన్నారు. దీనిపై జనవరిలో ఆర్డీవోకు ఫిర్యాదు చేశామని, సీబీఐతో దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కారుపాటి జైహింద్ ఆనంద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నబీపేటలో 'పొలం పిలుస్తోంది'

నల్లజర్ల : మండలంలోని నబీపేటలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి సోమశేఖరం డ్రాగన్, వంగ, టమాటా, క్యాబేజీ, మొక్కజొన్న తదితర పంటలను పరిశీలించి సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. జింక్ ప్యాకెట్లను అందజేశారు సేంద్రీయ ఎరువులు వాడాలని సూచించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

ఉండ్రాజవరం : మరమ్మతు పనుల్లో భాగంగా ఉండ్రాజవంలో బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. గ్రామంలోని బౌద్ధపీఠం, రామకృష్ణనగర్, చివటం రోడ్డు, రజక వీధి ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

దేవరపల్లి : గౌరీపట్నం విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతులు చేపడుతున్నందున గౌరీపట్నం, దుద్దుకూరు, కొండగూడెం గ్రామాల్లో బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ తెలిపారు.

కారు ఢీకొని తీవ్ర గాయాలు

నల్లజర్ల: ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి కారు ఢీకొన్న ఘటనలో చోదకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన నల్లజర్ల జాతీయ రహదారి శివారులోని ఆర్కే దాబా ఎదుట మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. నిడదవోలు మండలం అట్లపాడుకు చెందిన గుర్రాల వెంకన్న దంపతులు ద్విచక్ర వాహనంపై ఏలూరు వైపు వెళుతుండగా వెనుక నుంచి కారు ఢీకొంది. ఈ ఘటనలో వెంకన్న భార్య సురక్షితంగా బయటపడ్డారు. ఆ సమయంలో అటుగా వెళుతున్న నల్లజర్ల మానవత సంస్థ సభ్యులు బలుసు సత్యనారాయణ, జొన్నలగడ్డ రాంబాబు, గెడ జోగేందర్ ప్రసాద్ క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స చేసిన, 108కు సమాచారం అందించి తాడేపల్లిగూడెం ఆసుపత్రికి తరలించారు.

यूनियन बैंक ऑफ इंडिया | Union Bank of India — A Government of India Undertaking

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదివే

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.27.02.2026 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

పాలకొల్లు UBI బ్రాంచ్ (49840) — **ఫోన్ : 08814-224482**

1) 1) ఋణగ్రహీత పేర్లు & చిరునామా : బైనపాలెపు ఈశ్వర దుర్గాప్రసాద్, తండ్రి : నాగరాజు, డి.నెం.3-16-1/2, రజకుల వీధి, శివరావుపేట, భీమవరం-534202
హామీదారుడు: ఐర్రి జయరాజు, తండ్రి : గంటయ్య, గిరిజ ఎన్‌క్లేవ్, వై.ఎన్.కాలేజ్ ఎదురుగా, నర్సాపురం-534275, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం : రూ.71,05,404.86 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
2) ఋణగ్రహీత పేర్లు & చిరునామా : ఐర్రి జయరాజు, తండ్రి : గంటయ్య, గిరిజ ఎన్‌క్లేవ్, వై.ఎన్.కాలేజ్ ఎదురుగా, నర్సాపురం-534275, పశ్చిమ గోదావరి జిల్లా.
హామీదారుడు: బైనపాలెపు ఈశ్వర దుర్గాప్రసాద్, తండ్రి : నాగరాజు, డి.నెం.3-16-1/2, రజకుల వీధి, శివరావుపేట, భీమవరం-534202
బకాయి మొత్తం : రూ.73,25,016.51 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరిధిలోని, పాలకొల్లు మండలం, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, క్రొత్త వార్డు నెం.18, పాత వార్డు నెం.27, టి.యస్.నెం.424, ఆర్.యస్.నెం.178 వద్ద 508 చ.గ.లు విస్తీర్ణం గల నివాసిత స్థలము యావదాస్థి ఐర్రి జయరాజు గారి పేరున కలదు.
హద్దులు : తూర్పు : ఐర్రి కుమార స్వామి గారి స్థలము, పడమర : రామానుజుల వినోద శాస్త్రి మరియు ఇతరుల స్థలము, ఉత్తరం : పాలపర్తి నాగేశ్వర రావు గారికి చెందిన లే అవుట్ రోడ్డు మరియు [illegible]
రిజర్వు ధర : రూ.22,04,000/- ధరావత్తు : రూ.2,20,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.22,000/-

2) [illegible]
రిజర్వు ధర : రూ.21,87,000/- ధరావత్తు : రూ.2,18,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.22,000/-

3) [illegible]
రిజర్వు ధర : రూ.29,96,000/- ధరావత్తు : రూ.2,99,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.30,000/-

4) [illegible]
రిజర్వు ధర : రూ.20,65,000/- ధరావత్తు : రూ.2,06,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.21,000/-

భీమవరం మార్కెట్ బ్రాంచ్ — **ఫోన్ : 08816-234189**

5) [illegible]
రిజర్వు ధర : రూ.8,96,000/- ధరావత్తు : రూ.89,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.9,000/-

6) [illegible]
రిజర్వు ధర : రూ.36,92,000/- ధరావత్తు : రూ.3,69,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.37,000/-

7) [illegible]
రిజర్వు ధర : రూ.6,83,000/- ధరావత్తు : రూ.68,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.7,000/-

8) [illegible]
రిజర్వు ధర : రూ.17,91,000/- ధరావత్తు : రూ.1,79,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.18,000/-

తణుకు బ్రాంచ్ (49970) — **ఫోన్ నెం.08819-228699, 223299**

9) [illegible]
ఐటమ్ నెం.2డి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్‌ఎస్ నెం.78/2లో ఎ 0.50 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : పైలా పాడికొండ మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ బొడ్డు సింహాచలం గారి భూమి, దక్షిణం : రోడ్.
ఐటమ్ నెం.2 ఇ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్‌ఎస్ నెం.79/6లో ఎ 0.11 సెంట్ల భూమి, ఆర్‌ఎస్ నెం.79/7లో ఎ 0.16 సెంట్ల భూమి, మొత్తం ఎ 0. 27 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : ట్యాంక్ బండ్, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గొరుపూటి సన్యాసి రావు గారి భూమి, దక్షిణం : శ్రీ పైలా యెర్రినాయుడు, శ్రీ గొరుపాటి సన్యాసి రావు మరియు శ్రీ పైలా రమణబాబు గార్ల భూమి.
ఐటమ్ నెం.2 ఎఫ్ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్‌ఎస్ నెం.79/4లో ఎ 0.03 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గొరుపూటి అయ్యబాబు గారి భూమి, దక్షిణం : శ్రీ లాలం సన్యాసి గారి భూమి.
ఐటమ్ నెం.2 జీ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్‌ఎస్ నెం.78/3లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్‌ఎస్ నెం.78/4లో ఎ 0.67 సెంట్ల భూమి, మొత్తం ఎ 0.77 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ పైలా రాంబాబు మరియు శ్రీ పైలా అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి మరియు శ్రీ బొడ్డు సింహాచలం గార్ల భూమి, దక్షిణం : గెడ్డ.
మొత్తం ఐటమ్‌లు 2ఎ నుండి 2జి వరకు ఎ 2.60 సెంట్ల భూమి, మొత్తం అన్ని ఐటమ్‌లలో ఎ 2.82 సెంట్ల భూమి = 13,648.80 చ॥గ॥ల స్థలం.
రిజర్వు ధర : రూ.3,54,64,000/- ధరావత్తు : రూ.35,46,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.3,55,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 27.02.2026 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనలు కొరకు దయచేసి https://baanknet.com లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆన్లైన ఉమ్మడి ప్లాట్ ఫారం) మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ల నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: https://baanknet.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 02.02.2026, ప్రదేశం : భీమవరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అమృతమూర్తికి అశ్రునివాళి

శ్రీమతి యాగంటి నారాయణమ్మ గారు
W/o కీ॥శే॥ యాగంటి సత్యనారాయణ గారు, దేవరపల్లి
మరణం: 08-02-2026

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, ప్రేమ, ఆప్యాయతలను మాకు పంచిన అమృతమూర్తి శ్రీమతి యాగంటి నారాయణమ్మ గారి మరణం మాకు తీరనిలోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారులు: యాగంటి వెంకటేశ్వరరావు - కోడళ్లు: శ్రీమతి వెంకటలక్ష్మి
యాగంటి శ్రీనివాస్ - శ్రీమతి లక్ష్మీపద్మావతి
యాగంటి సాయిబాబు - శ్రీమతి దుర్గతులసి
మనుమలు: యాగంటి సతీష్‌కుమార్ - సాయిశృతి
యాగంటి బాలభాస్కర్ - డా॥ చందు స్పందన (స్పందన స్కిన్ & హెయిర్ క్లినిక్, తణుకు)
మనుమరాండ్రు: కొండ్రెడ్డి బాలభారతి - శ్రీరామ్
చింతమనేని తేజశ్రీ - మణికంఠ చౌదరి
యాగంటి నవ్యచౌదరి (USA)
యాగంటి సాహిత్యచౌదరి (కెనడా)
మునిమనుమడు: అభిరామ్ సాయి
మునిమనుమరాండ్రు: తేన్విత, శ్రీహద్విత

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

పెద్దకార్యం: ది.18-02-2026 బుధవారం, దేవరపల్లి గ్రామంలో మా స్వగృహమునందు జరుపబడును. కావున తెలియపర్చడమైనది.

శ్రద్ధాంజలి

మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి, మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మా మార్గదర్శకులు శ్రీ పొట్రు సత్యనారాయణ గారి మరణం మాకు తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, శోకతప్త హృదయాలతో...

శ్రీ పొట్రు సత్యనారాయణ గారు
కొవ్వూరు
జననం: 01-01-1946 మరణం: 02-02-2026

భార్య: సూర్యప్రభావతి (లేటు)

కుమారుడు : పొట్రు సోమేశ్వరరావు — కోడలు : శ్రీమతి సుమతీదేవి
కుమార్తె : శ్రీమతి కాకర్ల పద్మావతి — అల్లుడు : బుల్లిరాజు (తిరుగుడుమెట్ట)
తమ్ముళ్లు : పొట్రు కొండలరావు (లేటు) — మరదళ్లు : శ్రీమతి శేషారత్నం
పొట్రు బ్రహ్మానందం — శ్రీమతి సూర్యావతి
MD: దేవి సీఫుడ్స్
పొట్రు చంద్రమౌళి (లేటు) — శ్రీమతి విమల (లేటు)
పొట్రు కృష్ణమోహన్‌రావు — శ్రీమతి లక్ష్మీమారుతి
చెల్లెలు : ఉప్పలూరి స్వరాజ్యలక్ష్మి (లేటు) — బావ : సుబ్బారావు (లేటు)
మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమలు మరియు మునిమనుమరాండ్రు

పెద్దకార్యం: ది.12-02-2026 గురువారం, కొవ్వూరు పట్టణంలో బాపూజీ నగర్ (లిటరరీ క్లబ్ దగ్గర) మా స్వగృహమునందు జరుపబడును. కావున తెలియపర్చడమై

దుర్గకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే పూండి కల్యాణ్

తండ్రి నిజాయతీ.. కుమారుణ్ని కాపాడింది!

చెన్నై(అర్బన్‌), న్యూస్‌టుడే: కుమారుడి శస్త్ర చికిత్సకు డబ్బులు పెద్ద మొత్తంలో అవసరమున్నా రోడ్డుపై దొరికిన బంగారు ఆభరణాలను పోలీసులకు అప్పగించిన ఓ పారిశుద్ధ్య కార్మికుడి వ్యక్తిత్వానికి బహుమానం లభించింది. ఇటీవల తమిళనాడు రాజధాని చెన్నైకు చెందిన ఓ వ్యక్తి తన కుమార్తె వివాహం కోసం కూడబెట్టిన 20 సవర్ల బంగారు నగలను వారి కుటుంబీకులు తిరువారూర్ తీసుకెళ్లే సమయంలో పోగొట్టుకున్నారు. ఆ ప్రాంతానికి చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు దుర్గకు ఆ ఆభరణాలు దొరకగా వాటిని పోలీస్‌స్టేషన్లో అప్పగించారు. అయితే దుర్గ కుమారుడైన 34 ఏళ్ల సామ్రాజ్ మూడేళ్ల క్రితం స్నానాల గదిలో పడటంతో వెన్నెముక దెబ్బతింది. అప్పటి నుంచి మంచానికే పరిమితమయ్యాడు. చికిత్స కోసం పలు బ్యాంకుల్లో రుణాలు తీసుకుని ఖర్చు పెట్టినా పూర్తిగా కోలుకోలేదు. శస్త్రచికిత్సకు రూ.4 లక్షలు అవసరమవుతుందని వైద్యులు చెప్పడంతో సాయం చేయాలని దుర్గ ఇటీవల ప్రభుత్వానికి విన్నవించారు. ఈ పరిస్థితుల మధ్య తనకు బంగారు ఆభరణాలు దొరికినా నిజాయతీగా పోలీసులకు ఇచ్చేసిన దుర్గ వ్యక్తిత్వానికి స్థానిక ఎమ్మెల్యే పూండి కల్యాణ్ ముగ్ధులయ్యారు. మంగళవారం తిరువారూర్ కలెక్టరేట్లో దుర్గను సన్మానించి, కుమారుడి వైద్య ఖర్చులకు తన సొంత నగదు రూ.4 లక్షల చెక్కును అందించారు. ఆ సాయం కావాలన్నా తనను సంప్రదించొచ్చని సూచించారు.

ఏ సాకులు ఇక పనిచేయవు

జీవితంలో ఉన్నతస్థితికి చేరుకునేందుకు అవగాహన చేసుకోవలసిన అంశాలు..

✦ మీ లక్ష్యాన్ని సాధించేందుకు అడ్డుపడే సాకులు ఇక పనిచేయవని నిర్ణయించుకోండి.
✦ సుస్థిరమైనదని భావించే పరిధి మీ భవిష్యత్తుకు అడ్డంకి అని తెలుసుకోండి.
✦ మీ కలల సాధనకు పడే శ్రమ, ఎదుర్కొనే ఇబ్బందులు విలువైనవిగా గుర్తించండి.
✦ మీ గమ్యం దిశగా సాగేందుకు అవసరమైన సాధన సంపత్తి మీ వద్ద ఉందని గ్రహించి ముందడుగు వేయండి.

– అనుష్క సోహం బధ్వాల్, అంత్రప్రెన్యూర్

స్థానిక ఓటర్ల జాబితా తయారీకి ప్రత్యేక సాఫ్ట్‌వేర్

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఈసీ నీలం సాహ్ని

రాజకీయ పార్టీల నేతల సమావేశంలో భాగంగా నాయకులతో మాట్లాడుతున్న ఎస్ఈసీ నీలం సాహ్ని

ఈనాడు, అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా, మున్సిపాలిటీ, మండల స్థాయిలో ఓటర్ల జాబితాలను సులువుగా తయారు చేసేలా ఎలక్ట్రోరల్ రోల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఆర్ఎంఎస్) పేరుతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాల్లో నుంచి మున్సిపాలిటీలు, పంచాయతీల వారీగా జాబితాల తయారీకి ఈ సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నట్లు వివరించారు. ఇదే విషయాన్ని రాజకీయ పార్టీలకు తెలియజేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ల జాబితా తయారీపై ఈనెల 8న నోటిఫికేషన్లు ఇచ్చిన ఎస్ఈసీ నీలం సాహ్ని.. ఇదే విషయమై మంగళవారం విజయవాడలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈఆర్ఎంఎస్ సాఫ్ట్‌వేర్ వినియోగం, ఉపయోగాలను వివరించారు. తెదేపా, వైకాపా, జనసేన, భాజపా, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ సహా 13 పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల్లో ఏ గ్రామ ప్రజలు ఆ గ్రామంలోనే ఓటు వేసేలా ఏర్పాట్లు చేయాలని పార్టీల ప్రతినిధులు ఎస్ఈసీని కోరారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని, నామినేషన్లు ఆన్‌లైన్‌లో వేసుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. వారి విజ్ఞప్తులపై ఆమె సానుకూలంగా స్పందించారు. సమావేశంలో రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల డేటా భద్రం

ఎస్ఈసీ నీలం సాహ్ని విలేకరులతో మాటాడుతూ.. 'దేశంలో పలు రాష్ట్రాలు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితాల తయారీ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించుకున్నాయి. తెలంగాణలోనూ ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో దీన్ని అమలు చేశారు. ఈ విధానంతో జాబితాల తయారీ, ముద్రణ కోసం ఓటర్ల డేటాను ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలకు ఇవ్వాల్సిన అవసరం ఉండదు. కలెక్టర్ల ఆధ్వర్యంలోనే అధికారులు జాబితాలు సిద్ధం చేయొచ్చు. కేంద్ర ఎన్నికల సంఘం సహకారంతో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాలు సేకరించాం. సర్వర్ల నుంచి జిల్లా, మండల, మున్సిపల్ అధికారుల లాగిన్‌కి డేటా వెళ్తుంది. వాటి నుంచి పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్లలోని వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయొచ్చు' అని వివరించారు.

వాదనలు విన్నాకే రక్షణ కల్పించే విషయంలో నిర్ణయం

- సినీ నటుడు మోహన్‌బాబుకు స్పష్టంచేసిన హైకోర్టు
- విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసులో తదుపరి విచారణ 12కు వాయిదా

ఈనాడు, అమరావతి: విద్యార్థి నాయకుడు /ఫిర్యాదిదారు వాదనలు విన్న తర్వాతే సినీ నటుడు, మోహన్‌బాబు యూనివర్సిటీ(ఎంబీయూ) ఛాన్సలర్ మోహన్‌బాబుకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించే విషయంలో నిర్ణయం తీసుకుంటామని హైకోర్టు స్పష్టంచేసింది. ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తమ ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

ఎంబీయూ ప్రతిష్ఠను దెబ్బతీయాలని..

విద్యార్థి నాయకుల కిడ్నాప్ వ్యవహారంపై అందిన ఫిర్యాదు ఆధారంగా తిరుపతి జిల్లా తిరుచానూరు పోలీసులు ఈ నెల 3న పలువురిపై కేసు నమోదు చేశారు. తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని సినీ నటుడు మోహన్‌బాబు(ఏ-2) హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆయన తరఫున న్యాయవాది ఎస్. అశ్వనీకుమార్ వాదనలు వినిపిస్తూ.. కిడ్నాప్ ఘటనతో పిటిషనర్‌కు సంబంధం లేదన్నారు. ఘటన సమయంలో ఆయన అక్కడ లేరన్నారు. ఘటన తర్వాత హైదరాబాద్ నుంచి తిరుపతికి ప్రయాణించారని, అందుకు ఆధారాలుగా బోర్డింగ్ పాస్ వివరాలు కోర్టు ముందు ఉంచారు. ఎంబీయూ ప్రతిష్ఠను దెబ్బతీయాలని కొందరు కుట్ర పన్నుతున్నారన్నారు. కిడ్నాప్ వెనుక ఎవరున్నారనే విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మోహన్‌బాబుకు నోటీసు ఇచ్చి వివరణ తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని కోరారు.

పిటిషనర్ పాత్రపై ఆధారాలున్నాయి

★ నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవచ్చుకదా? అని న్యాయమూర్తి అడిగిన ప్రశ్నకు సహాయ పీపీ సందీప్ బదులిస్తూ.. "విద్యార్థి సంఘ నేతల కిడ్నాప్ విషయంలో పిటిషనర్ పాత్రపై ఆధారాలున్నాయి. నేర ఘటన సమయంలో వర్సిటీ పీఆర్వో సతీష్(మొదటి నిందితుడు), మోహన్‌బాబుల మధ్య ఫోన్ సంభాషణలు జరిగాయి. కాల్ డేటా, మెసేజ్‌లను విశ్లేషించాల్సి ఉంది. ఎంబీయూలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే కారణంతో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి, వినతి ఇచ్చేందుకు వెళుతున్న విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేశారు. వారిపై దాడి చేయడంతో నోరు, ముక్కు నుంచి రక్తం వచ్చి గాయాలు అయ్యాయి. పోలీసులు తక్షణం స్పందించి బాధితులను విడిపించారు" అని తెలిపారు. దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలని నోటీసులిస్తే మంచు విష్ణు (ఏ-3)హాజరు కాలేదని ధర్మాసనానికి తెలిపారు. దర్యాప్తు ప్రాథమిక దశలో ఉందని, అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వొద్దని కోరారు.

★ ఎస్ఎఫ్ఐ ఉద్యమకారుడు, ఫిర్యాదిదారు రెడ్డికుమార్ తరఫున న్యాయవాది నల్లూరి మాధవరావు వాదనలు వినిపిస్తూ.. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే భవిష్యత్తులో అన్యాయంపై మాట్లాడడానికి ఎవరూ ముందుకు రారన్నారు. అక్రమాలను ప్రశ్నిస్తున్న వారి గొంతు నొక్కాలనే ఉద్దేశంతో కిడ్నాప్‌నకు పాల్పడ్డారన్నారు. బాధిత విద్యార్థి నేతల తరఫున వకాలత్ దాఖలు చేశామని పూర్తిస్థాయి వాదనలు వినిపించేందుకు సమయం కావాలని కోరారు. దీంతో విచారణ వాయిదా పడింది.

ప్రధానోపాధ్యాయుడి ప్రాణం తీసిన కేబుల్ వైర్

మెడకు చుట్టుకోవడంతో కిందపడి దుర్మరణం

శ్రీనివాసరావు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై పాఠశాలకు వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడికి కేబుల్ వైర్ మెడకు చుట్టుకోవడంతో కిందపడి దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటన బాపట్ల జిల్లా చీరాల మండలం గవినివారిపాలెంలో చోటుచేసుకుంది. పర్చూరు మండలం చెరుకూరుకు చెందిన అంగిరేకుల శ్రీనివాసరావు(58) గవినివారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఈయన బాపట్లలో నివాసం ఉంటూ విధులకు వెళ్తుంటారు. మంగళవారం ఉదయం బైక్‌పై బడికి బయలుదేరారు. గవినివారిపాలెం వెలుపల ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న స్తంభాలకు కట్టిన కేబుల్ తీగ అడ్డంగా కిందికి జారి ఉంది. ఇది గమనించని శ్రీనివాసరావు ముందుకు వెళ్లారు. ఆ సమయంలో స్థానికులు అక్కడ తీగ ఉందని గట్టిగా కేకలు వేసినా ఫలితం లేకపోయింది. అప్పటికే వైరు ఆయన మెడకు చుట్టుకోవడంతో ఒక్కసారిగా అదుపుతప్పి కిందకు జారిపోయారు. కొంత దూరం ముందుకు వెళ్లి పొలాల్లో పడ్డారు. తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. డీఈవో డి. శ్రీనివాస్, పలువురు ఉపాధ్యాయులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. శ్రీనివాసరావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ మంత్రి లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. ఇది తనను కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి డీడీలు అందిస్తున్న దాత గుత్తా శ్రీహర్షసాయి చౌదరి కుటుంబం ★ తితిదే ఛైర్మన్‌కు డీడీని ఇస్తున్న దాత మదన్మోహన్‌రావు, తితిదే బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు తదితరులు

తితిదే ట్రస్టులకు రూ.1.30 కోట్ల విరాళాలు

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన గుత్తా శ్రీహర్షసాయి చౌదరి మంగళవారం రూ.కోటి విరాళం అందించారు. కుటుంబ సభ్యులతో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసిన దాత విరాళానికి సంబంధించిన డీడీలను ఇచ్చారు. ఈ సందర్భంగా దాతను ఛైర్మన్ అభినందించారు.

★ తితిదే శ్రీ వేంకటేశ్వర ట్రస్టులకు హైదరాబాద్‌కు చెందిన స్మార్ట్ సాఫ్ట్‌వేర్ అండ్ మోహన్ ఇండస్ట్రీస్ ఎండీ యలమంచిలి మదన్మోహన్‌రావు రూ.30 లక్షల విరాళం అందించారు. ఆలయంలోని రంగనాయకుల మండపంలో బీఆర్ నాయుడికి దాత విరాళం డీడీ అందజేశారు. తితిదే బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

స్వామి నా మొర ఆలకించారు: బండ్ల గణేష్

తిరుమలకు కాలినడకన చేరుకుని ఆఖరి మెట్టువద్ద కొబ్బరికాయ కొడుతున్న సినీ నిర్మాత బండ్ల గణేష్

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని నమ్ముకుని నష్టపోయిన వారు లేరని, ఆయన్ను నిజాయతీగా కోరుకోవడంతో తన మొర ఆలకించారని సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ పేర్కొన్నారు. ఆయన చేపట్టిన సంకల్ప యాత్ర మంగళవారం తిరుమలకు చేరుకుంది. తిరుపతి నుంచి కాలినడకన అలిపిరి నడక మార్గంలో ఆయన తిరుమలకు చేరుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణలోని షాద్‌నగర్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి సంకల్పయాత్ర ప్రారంభించి 537 కిలోమీటర్లు 23 రోజులపాటు నిరంతరాయంగా నడిచి శ్రీవారి సన్నిధికి చేరుకున్నట్లు తెలిపారు. "ఆంధ్రప్రదేశ్‌కు నారా చంద్రబాబునాయుడు సీఎం కావాలన్న నా మొరను ఆలకించిన స్వామికి కృతజ్ఞతలు. నా జన్మలో ఇది గొప్ప ఘట్టం. ఈ జన్మంతా శ్రీవారికి సేవలు చేస్తా" అని అన్నారు. బుధవారం వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత సీఎం చంద్రబాబును కలుస్తానన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే సురేష్ కాకర్ల, తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన తిరుమలలో బండ్ల గణేష్‌కు స్వాగతం పలికారు. మరోవైపు, తిరుమలకు చేరుకున్న అనంతరం బండ్ల గణేష్ తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు.

రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులకు గంట సడలింపు

ఈనాడు, అమరావతి: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు, ఒప్పంద, పొరుగు సేవల సిబ్బంది, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల సిబ్బంది, తదితర ముస్లిం ఉద్యోగులు సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట ముందుగానే ప్రార్థనల నిమిత్తం బయటకు వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ నెల 18 నుంచి మార్చి 19 వరకు ఈ వెసులుబాటు వర్తించనుంది. ఈ మేరకు అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులు, కలెక్టర్లకు ఆదేశాలిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్‌అజీజ్ హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

లేబర్ కోడ్లు రద్దు చేయాలి

నల్లజర్ల : కార్మిక వ్యతిరేక కోడ్లు రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు కొక్కిరిపాటి వెంకట్రావు డిమాండ్ చేశారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద సంఘం మండల కన్వీనర్ బొంగు వీరభద్రం అధ్యక్షతన మంగళవారం ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. కామేశ్వరరావు, శ్రీనివాసరావు, బాపనయ్య, శివకుమారి, విమలాబాయి, చంద్రకాంత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

నా క్లయింటు తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు మండలం, చాగల్లు గ్రామ కాపురస్తులు మేడికొండ సత్యనారాయణ గారి కుమారుడు విశ్వేశ్వరరావు గారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం,

నా క్లయింటు యొక్క **ఒరిజినల్ దస్తావేజు నెం. 1103/1989, Dt. 21-6-1989, SRO, కొవ్వూరు** నెంబర్లు గల దస్తావేజు ది. 05-2-2026వ తేదీన నా క్లయింటు చాగల్లు ఆంధ్రాబ్యాంకు వైపు వెళ్ళుచుండగా పడిపోయినది. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

ఎస్.కాశీ విశ్వేశ్వరరావు
అడ్వకేట్, చాగల్లు
తూర్పుగోదావరి జిల్లా
సెల్: 8978554125

మృతుల కుటుంబాలకు సాయం

దేవరపల్లి : ఇటీవల గామన్ వంతెనపై జరిగిన ప్రమాదంలో మృతి చెందిన దుద్దుకూరుకి చెందిన వెలగన కోట సత్యనారాయణ, తాతపూడి చిన్న సుబ్బారావు కుటుంబాలను జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి డి.సువర్ణ రాజు మంగళవారం పరామర్శించి, పార్టీ తరపున రూ. 10 వేలు చొప్పున సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి గంగరాజు, మాధారపు వెంకటేశ్వరరావు, శివ, గణపతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానం
తిమ్మరాజుపాలెం గ్రా।।, నిడదవోలు మం।।, తూ।।గో।।జిల్లా. సెల్ : 73826 08577

ఇ-ప్రొక్యూర్‌మెంటు / సీల్డు టెండర్లు / బహిరంగ వేలం కొరకు ప్రకటన

ఆర్.సి.నెం.3/2026 | తేది.10-02-2026

వ. సంఖ్య	వివరములు	ఇ-ప్రొక్యూర్‌మెంటు / సీల్డుటెండర్లు / బహిరంగ వేలం	ధరావత్తు మొత్తం	టెండరు షెడ్యూల్ ఖరీదు	కాలపరిమితి
1	దేవస్థానమునకు అవసరమగు కిరాణా సామాగ్రి సప్లయ్ చేయుట (రెగ్యులర్ జి.ఎస్.టి. డీలర్ అయియుండవలెను.	ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా మాత్రమే వేయవలెను.	రూ. 1,00,000/-	....	ది.01.04.2026 నుండి ది.31.03.2027 వరకు (1 సంవత్సరము కాలపరిమితికి మాత్రమే)
2	కూరగాయలు సప్లయి చేయుట	సీల్డుటెండరు	రూ. 5,000/-	రూ. 500/-	-డిటో-
3	పాలు, పెరుగు సప్లయి చేయుట	సీల్డుటెండరు	రూ. 5,000/-	రూ. 500/-	-డిటో-
4	పూలదండలు పుష్పాలంకరణకు	సీల్డుటెండరు	రూ. 5,000/-	రూ. 500/-	-డిటో-
5	లడ్డు, పులిహోర ప్రసాదములు కవర్లు సప్లయి చేయుట	సీల్డుటెండరు	రూ. 5,000/-	రూ. 500/-	-డిటో-
6	మేన్ పవర్ సప్లయి చేయుట	సీల్డుటెండరు	రూ. 5,000/-	రూ. 500/-	-డిటో-
7	తలనీలాలు (మొక్కుబడి జుట్టు) ప్రోగుచేసుకొని తీసుకుని వెళ్ళు లైసెన్స్ హక్కు	బహిరంగ వేలం	రూ. 25,000/-	---	పాట హక్కు స్వాధీనం చేసిన తేది నుండి (2 సంవత్సరముల కాలపరిమితి) (మొదటి సం.రం హెచ్చుపాటపై 10% పెంపుదలతో 2వ సం.రం చెల్లించు నిర్ణయం)

ముఖ్య షరతులు :
1. వ.నెం.1 ఇ-టెండర్ దాఖలు చేయువారు www.apeprocurement.gov.in ద్వారా లాగిన్ అయి టెండరు దాఖలు చేయవచ్చు.
2. ఎ) టెండరు షెడ్యూలు జారీ చేయు తేది. ది.25-02-2026 నుండి ది.27-02-2026 సాయంత్రం గం.5.00 ల వరకు దేవస్థానము కార్యాలయములో విక్రయించబడును.
బి) సీల్డు టెండర్లు టెండరు దాఖలు చేయు తేది.28-02-2026 ఉదయం గం.9.30 ల నుండి గం.10.30ల వరకు
సి) తేది.28-02-2026 ఉదయం. గం.11.00 లకు ముందుగా బహిరంగ వేలం పాట నిర్వహించి, పిమ్మట సీల్డ్ టెండర్లు తెరచి, అటు పిమ్మట ఇ-టెండరు తెరువబడును.
3. టెండరులో దాఖలు చేయువారు ధరావత్తు సొమ్మును డి.డి./సొమ్ము రూపములో కార్యనిర్వహణాధికారి, శ్రీ కోట సత్తెమ్మ అమ్మ వారి దేవస్థానం పేరు మీద తీసుకొని టెండర్ షెడ్యూల్‌కు జత చేసి టెండర్ బాక్స్ నందు వేయవలెను.
4. ప్రభుత్వం వారికి చెల్లించవలసిన పన్నులను వగైరా టెండరుదారుడే భరించవలెను.
5. మిగిలిన విషయములు కార్యాలయం పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును.
సెల్ 73826 08577, 96669 95151.

శ్రీ అమ్మవారి సేవలో....

శ్రీ దేవులపల్లి రవిశంకర్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్
వి.హరి సూర్యప్రకాష్, సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

సేంద్రియ సాగుతో.. ఆరోగ్యం.. ఆదాయం

ఆదర్శంగా నిలుస్తున్న పలువురు మహిళలు

న్యూస్‌టుడే, గోపాలపురం

వయస్సుతో సంబంధం లేకుండా రుగ్మతలు చుట్టుముడుతుండడంతో ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతున్నారు. ఆహారం విషయంలోనూ తగు జాగ్రత్తలు పాటిస్తున్నారు. ప్రకృతి సిద్ధ, సేంద్రీయ ఉత్పత్తులపై మక్కువ చూపుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ప్రకృతి విధానంలో పంటల సాగును ప్రోత్సహిస్తున్నాయి. గ్రామాల్లో ఆకుకూరలు, కూరగాయల పండించే వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ఐసీఆర్‌పీగా విధులు అప్పగిస్తున్నారు. ప్రకృతి విధానంలో వారు పంటలు సాగు చేస్తు.. ఆయా ఉత్పత్తులను వినియోగించడం వల్ల కలిగే లాభాలు, సాగు విధానంపై మిగిలిన వారికి సూచనలు, సలహాలు ఇస్తూ వారిని ప్రకృతి సాగు వైపు మళ్లిస్తున్నారు. వీరి సంఖ్య కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో వందల్లోనే ఉంటుంది. డివిజన్‌లో పాత, కొత్త కలిపి సుమారు 120 మంది వరకు ప్రకృతి వ్యవసాయ విభాగంలో ఐసీఆర్‌పీలుగా పని చేస్తున్నారు. నిత్యం ప్రజల వద్దకు వెళ్లి కనీసం కుటుంబానికి అవసరమైన బియ్యం, కూరగాయలు, ఆకుకూరలు వంటివి ఎటువంటి రసాయనాలు వినియోగించకుండ పండించి తినాలని చెబుతున్నారు. తద్వారా ఆరోగ్యం కాపాడుకోవడంతోపాటు ముందు తరాలకు నేల కలుషితం కాకుండా చేయవచ్చని వివరిస్తున్నారు. ఆ విధంగా ప్రతి మండల పరిధిలో సుమారు 80 నుంచి 100 వరకు ఏటీఎంలు ఏర్పాటు చేసి కూరగాయాలు, ఆకుకూరలు పండిస్తూ ఆరోగ్యంతోపాటు ఆదాయం పొందేందుకు కృషి చేస్తున్నారు.

కూరగాయలు, ఆకుకూరల పెంపకంపై రైతులు, సిబ్బందికి శిక్షణ ఇస్తున్న అధికారులు

- ఈమె గోపాలపురం మండలం వాదాలకుంటకు చెందిన ఎం.అరుణ. ఐదేళ్లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తు, అదే శాఖలో ఐసీఆర్‌పీగా పని చేస్తున్నారు. గ్రామానికి చెందిన రైతు జి.జోగేంద్రప్రసాద్ పొలంలో సుమారు 30 సెంట్లలో ఏడు రకాల ఆకుకూరలు, కూరగాయలు, తీగ, దుంప జాతి మొక్కలు పెంచుతున్నారు. ఉత్పత్తులను వారి ఇళ్లలో వినియోగించగా మిగిలిన వాటిని విక్రయిస్తున్నారు.

- ఈమె తాళ్లపూడి మండలం వేగేశ్వరపురానికి చెందిన టి.వెంకటలక్ష్మి. ఇంటి పెరడుతో పాటు 25 సెంట్లలో కూరగాయలు, ఆకుకూరలు, క్యాబేజీ, కాలీఫ్లవర్ తదితరాలను సేంద్రియ పద్ధతిలో పండిస్తున్నారు. తన కుటుంబంతోపాటు ఇతరులకు సైతం ఉత్పత్తులు అందిస్తూ, ఆరోగ్యంతోపాటు ఆదాయం పొందుతున్నారు.

మారెళ్లమూడి శివారులో చురుగ్గా పనులు

ఎన్నాళ్లకెన్నాళ్లకు..!

నల్లజర్ల, న్యూస్‌టుడే: మారెళ్లమూడి నుంచి జగన్నాథపురం, నల్లజర్ల మీదుగా 5 కి.మీ. బీటీ రహదారి గుంతలమయంగా మారడంతో ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు అవస్థలు ఎదుర్కొనే వారు. రోడ్డు నిర్మాణంపై పాలకుల హామీలు కార్యరూపం దాల్చక ఏళ్ల పాటు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే వెంకటరాజు చొరవతో రోడ్డు నిర్మాణం ప్రారంభించారు. ఇన్నాళ్లకు రోడ్డుకు మోక్షం కలుగుతుండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కాలువ ఇలా.. మురుగు లాగేదెలా..?

మండలంలోని గ్రామాల్లో మురుగు, వర్షపు నీరు కిందికి దిగడానికి వీలుగా ఏర్పాటు చేసిన ప్రధాన కాలువ ఇది. నిడదవోలు నుంచి ఉండ్రాజవరం మండలం మీదుగా తణుకు పట్టణం వరకు విస్తరించి ఉంది. గడ్డి, తుప్పలు పెరిగి రూపురేకలు కోల్పోయింది. మురుగు లాగడం లేదు. వర్షాలు కురిసినప్పుడు గ్రామాలు, పంట పొలాల్లో నీరు నిలిపోతుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిని శుభ్రం చేయించాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు. ప్రధాన కాలువను పరిశీలించి అభివృద్ధికి చర్యలు చేపడతామని డ్రెయిన్‌శాఖ ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

వరాహాల స్వైరవిహారం

దేవరపల్లి పంచాయతీ పరిధిలో వరాహాలు స్వైర విహారం చేస్తున్నాయి. గుంపులుగా సంచరిస్తూ ఇళ్లల్లోకి చొరబడి ఆహార పదార్థాలు, పరిసరాలను పాడుజేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. రేయింబవళ్లు ప్రధాన రహదారిపై తిరుగుతూ వాహనాలకు అడ్డుగా వస్తున్నాయని, వాటిని తప్పించే క్రమంలో ప్రమాలకు గురవుతున్నామని చోదకులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను డిప్యూటీ ఎంపీడీవో వై.రాజారావు దృష్టికి తీసుకు వెళ్లగా పెంపకం దారులకు నోటీసులు ఇస్తున్నామని, ప్రజలకు ఇబ్బంది ఎదురవకుండా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

పలక పగిలి.. ప్రమాదకరంగా

తాళ్లపూడి మండలం మలకపల్లి అంబేడ్కర్ వీధిలోని రోడ్డు మధ్యలో మురుగు కాలువపై ఏర్పాటు చేసిన సిమెంటు పలక పగిలిపోయి గుంత పడడంతో అటుగా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నాలుగు నెలలుగా ఇదే పరిస్థితి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని విద్యార్థులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో గుంతను గుర్తించలేక వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఈ విషయం ఇన్‌ఛార్జి కార్యదర్శి కామేశ్వరి దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి కొత్త పలక ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, తాళ్లపూడి

ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం



లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు పట్టణం : ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మెరుగైన వైద్య సేవలకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు మండలాలకు చెందిన 12 మంది వైద్య సేవలు, శస్త్రచికిత్సలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.6.30 లక్షలు విలువైన చెక్కులను మంగళవారం అందించారు. కొవ్వూరు తెదేపా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ, తెదేపా పక్ష నాయకుడు సూరపనేని చిన్ని, పట్టణ పార్టీ అధ్యక్షుడు అర్జెల్లి రామకృష్ణ, మద్దిపాటి ప్రకాశం, వేమగిరి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

దీర్ఘకాలిక, అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని.. సర్వేల పేరుతో సమయపాలన లేని పని భారంతో ఒత్తిడికి గురవుతున్నామని నియోజకవర్గ పరిధిలోని స్వర్ణగ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే ముప్పిడిని మంగళవారం కలసి వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వం తమకు ప్రొబెషన్ డిక్లరేషన్ తొమ్మిది నెలలు ఆలస్యంగా ఇచ్చిందని, దీంతో ఏటా ఆర్థికంగా నష్టపోతున్నామన్నారు. ఆరేళ్ల సర్వీసు పూర్తయినా ఆటోమెటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (ఏఏఎస్) ప్రకారం ఇంక్రిమెంటు ఇవ్వాలన్నారు. తమ సమస్యలను శాసనసభలో ప్రస్తావించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

కూటమితోనే గ్రామాల అభివృద్ధి

సీసీ రోడ్డుకి సంబంధించిన శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

గోపాలపురం, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. గంగోలు పంచాయతీ పరిధిలో సుమారు రూ. 1.50 కోట్లతో అభివృద్ధి పనులకు ఆయన మంగళవారం భూమి పూజ, ప్రారంభం కార్యక్రమం నిర్వహించారు. నరసన్నపాలేనికి ఉపాధి హామీ పథకం కింద రూ. 1.10 కోట్లతో 1.5 కిలోమీటర్ల సీసీ రోడ్డు, హుకుంపేట జమీందారు హోతా రాజాబాబు దానంగా ఇచ్చిన 10 సెంట్ల స్థలంలో రూ.32 లక్షలతో సచివాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. మినీ వాటర్ ట్యాంక్‌లను ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమయ్యారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచి దాకే గంగారాణి, తెదేపా మండల అధ్యక్షుడు కొర్లపాటి రాము, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కాకర్ల రామతులసి, గ్రామ కమిటీ అధ్యక్షులు గంగా ఈశ్వరుడు, వెంకటరమణ, నాయకులు రొంగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలి...

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన గ్రేడ్లలో నియోజకవర్గం 13వ స్థానంలో ఉందని, ప్రజల కోసం మరింత కష్టపడి పని చేస్తానని.. పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి అంతా సహకరించాలని ఎమ్మెల్యే కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వేళ్లచింతలగూడెంలోని మండల పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

ఈనాడు
ఏలూరు
బుధవారం ఫిబ్రవరి 11, 2026

లక్ష్మీమోదక గణపతి హోమం ఆరంభం


లక్ష్మీనరసింహస్వామి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురం సుందరగిరి పర్వతంపై కొలువైన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అతిరుద్ర సహిత శ్రీసుదర్శన నృసింహ ధన్వంతరి మహాయజ్ఞం ఏర్పాట్లు మంగళవారం ప్రారంభించారు. ఏటా మహాశివరాత్రి రోజు ఈ యజ్ఞం జరుగుతుంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఆలయ యాగశాలలో ప్రధాన యజ్ఞం ప్రారంభానికి సూచికగా ఋత్విజులు లక్ష్మీగణపతి హోమాన్ని నిర్వహించారు. ఇది ఈ నెల 12 వరకు జరుగుతుంది. ఈ సందర్భంగా పండితులు, ఋత్విజులు స్వామివారి మూల విరాట్‌కు ద్వివిధ్యంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్రం వరకు నిర్విరామంగా లక్ష్మీమోదక గణపతి హోమాన్ని జరిపారు. 13న అంకురార్పణ, ధ్వజారోహణ, నృసింహ హోమం, 14న కలశ ప్రతిష్ఠ, మహాగణపతి హోమం, 15న మహాశివరాత్రి సందర్భంగా మహాలింగార్చన, అతిరుద్ర సహిత శ్రీసుదర్శన నృసింహ ధన్వంతరి మహాయజ్ఞం, 16న కలశాభిషేకం, మహాశాంతి కల్యాణం జరుగుతాయని నరసింహ గురుజీ తెలిపారు. ఈ సందర్భంగా నిత్యం ఆలయంలో సాలిగ్రామ అభిషేకం, లక్ష బిల్వార్చన, లక్షతులసీ అర్చన జరుగుతాయని చెప్పారు.

కొల్లేరుపై త్వరలో సుప్రీంకోర్టుకు నివేదిక

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: కొల్లేరుపై త్వరలో సుప్రీంకోర్టుకు నివేదిక ఇవ్వనున్నట్లు ఎంపీ మహేశ్ కుమార్ తెలిపారు. మంగళవారం దిల్లీలో కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, కేంద్ర సాధికార కమిటీ సభ్యుడు సీపీ గోయల్‌ను ఎంపీ కలిసి కొల్లేరు సమస్యపై చర్చించినట్లు ఆయన విడిది కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. లక్షలాది మంది ఆక్వా రైతులు, ప్రజల ప్రయోజనాలకు సంబంధించి కొల్లేరు సమస్యపై దృష్టి సారించాలని ఎంపీ కోరినట్లు తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని, కొల్లేరుపై సుప్రీంకోర్టు సాధికార కమిటీకి నివేదిక అందిస్తామని చెప్పారన్నారు.

మరింత పెరిగిన వరద

నీట మునిగిన ఆవాసాలు

ఒడ్డుకు సామగ్రి తీసుకెళ్తున్న కూలీలు

కుక్కునూరు, న్యూస్‌టుడే: గోదావరిలో నీటిమట్టం మంగళవారం మరింత పెరిగింది. సోమవారం మిర్చి కూలీల ఆవాసాల చెంతకు చేరిన నీరు, తెల్లారేసరికి వాటిని ముంచేసింది. దీంతో కూలీలు అర్ధరాత్రి పూట మెరక ప్రాంతాలకు చేరి, తెల్లవారిన తర్వాత వేరే ప్రాంతానికి వెళ్లిపోయారు. అనూహ్యంగా వరద పెరగడంతో రైతుల విద్యుత్ మోటార్లు, ఆయిల్ ఇంజిన్లు మునిగాయి. ఎగువ ప్రాంతం నుంచి వరద చేరుతుండటంతో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. అయితే వరద వల్ల ప్రమాదం ఉండదని, బుధవారం నుంచి తగ్గిపోతుందని అధికారులు చెబుతున్నారు.

రోడ్డు పెరగలేదు ప్రమాదాలే పెరిగాయి

- కలాం ఎన్‌హెచ్‌-216హెచ్ విస్తరణ
- రెండేళ్లలో 35 మంది మృత్యువాత

ఈనాడు-ఏలూరు

ఆ రోడ్డుపై రక్తం ఏరులై పారుతోంది. విస్తరణకు నోచుకోక రెండేళ్లలో 35 మంది ప్రాణాలు తీసింది. ఇదెక్కడో కాదు జిల్లా పరిధిలోని హనుమాన్ జంక్షన్-నూజివీడు 216హెచ్ జాతీయ రహదారి. బందరు పోర్టుకు మెటీరియల్ చేర్చటానికి.. అటు నుంచి తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు తరలించటానికి ఇదే ప్రధాన మార్గం.

ఆంధ్రా, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కలిపేందుకు ఇది దగ్గర మార్గం కావటంతో వాహన రాకపోకలు ఎక్కువగా సాగుతున్నాయి. ప్రస్తుతమున్నది రెండు వరుసల రోడ్డు కావటంతో ముందు వెళ్లే వాహనాన్ని తప్పించే క్రమంలో ఎదురుగా వచ్చే వాటిని ఢీకొని చనిపోతున్న కేసులే ఎక్కువగా ఉంటున్నాయి. దీన్ని నాలుగు వరుసలుగా విస్తరించాలనే ప్రతిపాదన కాగితాలకే పరిమితమైంది. కనీసం లైటింగ్ ఏర్పాటు చేయకుండా జాతీయ రహదారుల యంత్రాంగం చోద్యం చూస్తోంది.

హనుమాన్‌జంక్షన్-నూజివీడు జాతీయ రహదారి

రాత్రి పూట ప్రయాణించే వాహనదారులకు ఆ మార్గంలో ముందు వెళ్తున్న వాహనాలు కూడా కనిపించని పరిస్థితి. కనీసం రోడ్డు మీద నడిచేవారు కనిపించని విధంగా అంధకారం రాజ్యమేలుతోంది.

ఎంత చెప్పినా..

ఈ రహదారిలో ఎక్కడా లైటింగ్ లేదని సోలార్ దీపాలు ఏర్పాటు చేయాలని గత నెలలో జరిగిన రోడ్డు భద్రతా సమావేశంలో పోలీసు, రవాణా శాఖ అధికారులు చెప్పినా ఇప్పటి వరకు అడుగు పడలేదు. రోడ్డు కేవలం 10 మీటర్ల వెడల్పే ఉంది. పైగా ఆక్రమణలతో మరింత కుచించుకుపోయింది. దీని విస్తరణపై ఇంతకు ముందే జాతీయ రహదారుల అధికారులు వచ్చి పరిశీలించి వెళ్లారు. తర్వాత తిరిగి చూడలేదు.

సంవత్సరాల వారీగా

ఏడాది	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2024	44	18	46
2025	41	17	43

మనుషులు కనిపించక

రహదారికి ఇరువైపులా మీర్జాపురం, మర్రిబంధం, సీతారాంపురం, తుక్కులూరు ఇలా ఏడెనిమిది ప్రధాన గ్రామాలున్నాయి. వాటికి చేరుకోవటానికి ఎక్కడికక్కడ రహదారి క్రాస్ చేయాలి. రాత్రి ఆరేడు గంటల తర్వాత దారి పొడవునా ఎక్కడా లైటింగ్ ఉండదు. దీంతో రహదారిపై వెళ్లే మనుషులు కనిపించక ప్రమాదాలకు గురై చనిపోతున్నారు. ఈ కేసులే పోలీసుల రికార్డులకెక్కుతున్నాయి. చిన్న గాయాలపాలైన కేసులు వందల్లోనే ఉంటాయి. అవేమీ నమోదు చేయడం లేదు.

వాతావరణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి శ్రీదేవి

కాలుష్య నివారణకు చర్యలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమంలో భాగంగా జిల్లా కోర్టు సముదాయంలో నిరంతర వాతావరణ గాలి నాణ్యత పర్యవేక్షణ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. జిల్లా జడ్జి ఎస్.శ్రీదేవి, కలెక్టర్ వెట్రిసెల్వి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ఏలూరు నగరంలో వాయు కాలుష్య స్థాయిలను రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తారని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా వాయు కాలుష్యాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నివారణకు చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కేంద్రం పనితీరుపై ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయానికి చెందిన జూనియర్ సైంటిఫిక్ అధికారి జగదీశ్, ఏలూరు పర్యావరణ ఇంజినీరు రామచంద్రమూర్తి సాంకేతిక ప్రదర్శన ఇచ్చారు.

వ్యవసాయంలో.. ర్యాంకింగ్

తర్వాత స్థానంలో పరిశ్రమలు.. సేవల రంగం

ఈనాడు-ఏలూరు

పరిశ్రమలు, సేవల రంగంలో జిల్లా మరింత ప్రగతిని సాధించాల్సి ఉందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. వ్యవసాయ, దాని అనుబంధ రంగాల నుంచి ఇతోధికంగా వస్తున్న ఆదాయానికి ఆ రెండు తోడైతే మంచి పురోగతి కనబరిచే జిల్లా స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ) బాగా పెరిగి మెరుగైన ర్యాంకు వస్తుంది. ప్రస్తుతం 5వ స్థానంలో ఉంది. ఆయా రంగాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యశాఖాధిపతులతో నిర్వహించిన సమీక్షలో జిల్లా ప్రగతి నివేదికలు విడుదల చేశారు. అందులో వ్యవసాయ, దాని అనుబంధ రంగాల్లో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. 2024-25లో రూ.50,240 కోట్లు.. 25-26లో రూ.53,436 కోట్ల ఆదాయాన్ని సాధించింది. పరిశ్రమలకు సంబంధించి 2024-25లో రూ.6997 కోట్లు, 25-26లో రూ.7127 కోట్లు మాత్రమే వచ్చింది. ఈ రంగంలో జిల్లా 22వ ర్యాంకుతో సరిపుచ్చుకోవాల్సి వచ్చింది.

23 తయారీ యూనిట్లకు ఐదే కార్యరూపం

తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ప్రగతి సూచీ నివేదికల్లో జిల్లా 84 మార్కులతో ఏ గ్రేడ్ సాధించింది. ఏ+గ్రేడ్‌కూ అవకాశాలు ఉన్నాయి. తయారీ కంపెనీలు, హోటళ్లు, పర్యాటకం, స్థిరాస్తి, సరకు ఎగుమతుల ఆదాయం సేవల రంగం పరిధిలోకి వస్తుంది. దీని ద్వారా 2024-25లో 23 తయారీ యూనిట్లు స్థాపించాలనేది లక్ష్యం కాగా.. కేవలం 5 యూనిట్లు మాత్రమే కార్యరూపం దాల్చాయి. మొత్తం 1115 మందికి ఉపాధి కల్పన లక్ష్యం కాగా కేవలం 120 మందికే ఉద్యోగాలు కల్పించారు. ఈ రంగంలో రాష్ట్రంలో 14వ స్థానంతో జిల్లా సరిపుచ్చుకోవాల్సి వచ్చింది.

రూ.3 వేల కోట్ల పైబడి ఆదాయం

సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు దిగుబడులు గణనీయంగా రావడంతో 24-25తో పోలిస్తే 25-26లో వ్యవసాయ, దాని అనుబంధ రంగాల్లో రూ.3 వేల కోట్లకు పైబడి ఆదాయం అదనంగా వచ్చింది. పరిశ్రమల రంగంలో కొత్తగా రావాల్సిన ఆవశ్యకతను కూటమి ప్రభుత్వం ఏడాది కిందటే గుర్తించి యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. జిల్లాలో వ్యవసాయ, ఫుడ్ పరిశ్రమల స్థాపనకు మంచి అవకాశం ఉంది. వాటి కోసం చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. వారికి భూములు, స్థలాలు కేటాయించాలని ప్రభుత్వం చెబుతోంది. ఇప్పటి వరకు ఒప్పందాలు కుదిరినా కార్యరూపం దాల్చలేదు. కోకో, కొబ్బరి, ఆయిల్‌పాం పరిశ్రమల స్థాపనపై దృష్టి సారించి వాటిని నెలకొల్పితే జిల్లా నుంచి పరిశ్రమల ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.

సమన్వయంతో పనిచేద్దాం.. ప్రథమంలో నిలుపుదాం

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన దూరదృశ్య సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై జిల్లా అధికారులతో మంగళవారం కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలూరు సమీపంలో కోకో సిటీ ఏర్పాటుకు తొలి అడుగులు వేయాలన్నారు. ప్రగతి తక్కువగా ఉన్న అధికారులు పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ 8వ స్థానంలో ఉందని, అయిదో స్థానంలోకి వచ్చేలా కృషి చేసి మద్యం గొలుసు దుకాణాలు లేకుండా ఎమ్మార్పీకే విక్రయించేలా చర్యలు చేపట్టాలన్నారు. జేసీ అభిషేక్ గౌడ, శిక్షణ ఐపీఎస్ జయాశర్మ పాల్గొన్నారు.

● జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. అధ్యక్షత వహించిన కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. ఆహార శుద్ధి యూనిట్లు 168 ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా 52 మాత్రమే నెలకొల్పడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ● క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలను ఎప్పుడు, ఎక్కడైనా వినియోగించుకునే అవకాశంపై ముద్రించిన గోడపత్రాలను మంగళవారం కలెక్టరేట్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు, ప్రజలు తమ అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేందుకు ఈ అవకాశం కల్పించినట్లు చెప్పారు.

గోడపత్రాలు విడుదల చేస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి, అధికారులు

ముగిసిన ఇంటర్ ప్రయోగ పరీక్షలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రయోగ పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. చివరి రోజు పరీక్షలకు 1031కి 98 హాజరు శాతంతో 1009 మంది రాశారు. ఉదయం 12 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు 508కి 496 మంది, మధ్యాహ్నం 20 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు 523కి 513 మంది హాజరయ్యారు. ఎటువంటి చూచిరాత కేసులు నమోదు కాలేదని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు.

పల్లెవాడ - చినరామవరం రైల్వేగేటు మూసివేత

కైకలూరు, న్యూస్‌టుడే: రైల్వే ట్రాకు అత్యవసర మరమ్మతుల నేపథ్యంలో కైకలూరు మండలం పల్లెవాడ రైల్వేస్టేషన్ సమీపంలోని పల్లెవాడ - చినరామవరం ఎల్‌సీ నంబరు 91 రైల్వే గేటును మూసివేస్తున్నట్లు రైల్వే సెక్షన్ ఇంజినీరు అబ్దుల్ రహమాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12న ఉదయం 7 గంటల నుంచి 26వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు రాకపోకలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. సమీప గ్రామాల ప్రజలు, వాహన దారులు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచించారు.

ప్రతిభకు వేదిక.. అవకాశం మీదిక!

కేంద్ర బడ్జెట్‌పై యువతకు క్విజ్ పోటీలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: విద్యార్థులు, యువతతో మమేకమయ్యేలా.. వారిలో స్ఫూర్తి నింపేలా ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమయం కేటాయిస్తున్నారు. గతంలో విద్యార్థుల్లో పరీక్షలంటే భయం తొలగించేందుకు, వందేభారత్ రైళ్ల ప్రారంభోత్సవం సందర్భంగా మరోసారి.. నేరుగా లేకుంటే వర్చువల్‌గా ప్రధాని విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఇలాంటి అవకాశమే మరోసారి కల్పించారు. 2026 కేంద్ర బడ్జెట్‌పై యువత అభిప్రాయాలను క్విజ్ పోటీల రూపంలో పంచుకునే సదావకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది.

ఈ పోటీలపై అన్ని కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు 'మై భారత్' ఉమ్మడి జిల్లా బాధ్యుడు రాము తెలిపారు.

ప్రధానితో మాట్లాడొచ్చు.. 'మై భారత్' వెబ్‌సైట్‌లో క్విజ్ వివరాలు పొందుపరిచారు. https://mybharat.gov.in/quiz వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసి పోటీలో పాల్గొనవచ్చు. 15-29 ఏళ్ల మధ్య వయసున్న వారు అర్హులు, క్విజ్‌లో 30 బహుళైచ్ఛిక ప్రశ్నలుంటాయి. వీటికి 15 నిమిషాల్లో సమాధానాలివ్వాలి. 30కి10 మార్కులు వస్తే అర్హత పొందినట్లు పరిగణిస్తారు. ఈ నెల 17వ తేదీ లోపు ఎప్పుడైనా ఆన్‌లైన్‌లో ఈ ప్రక్రియ పూర్తిచేయవచ్చు. పాల్గొన్న వారందరికీ ధ్రువపత్రాలు అందజేస్తారు. ఉత్తమ ప్రతిభ కనబరిచినవారికి ప్రధాని నరేంద్ర మోదీతో వర్చువల్‌గా మాట్లాడే అవకాశం కల్పిస్తారు.

అమాంతం పెరిగిన నిమ్మ ధర

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే : ఇటీవల కిలో రూ.10 నుంచి రూ.40 మధ్య దోబూచులాడుతున్న నిమ్మకాయల ధర ఒక్కసారిగా పెరిగింది. లక్ష్మీపురంలోని మార్కెట్ యార్డులో మంగళవారం కిలో రూ.70 పలికింది. దీంతో రైతులు, కౌలు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి నుంచి రోజుకు 3 నుంచి 5 లారీలు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంటాయి.

ఆహారం సమృద్ధి.. సంతానం వృద్ధి

- కొల్లేరుకు 60 లక్షల విహంగాలు
- పూర్తయిన పక్షుల గణన

కైకలూరు, మండవల్లి, న్యూస్‌టుడే: కొల్లేరు పరీవాహకం పరిధిలో దేశ, విదేశీ విహంగాలు సందడి చేస్తున్నాయి. ప్రతి ఏటా ఇక్కడకు వచ్చే వాటి కంటే వీటి సంఖ్య రెట్టింపైనట్లు అటవీ అధికారులు గుర్తించారు. పులికాట్ సరస్సు తరువాత కొల్లేరులోనే భారీ సంఖ్యలో పక్షులు ఉండటం విశేషం. 208 పక్షి జాతులను గుర్తించగా సుమారు 60 లక్షల విహంగాలు కొల్లేరులో సేదతీరుతున్నట్లు నిర్ధారించారు.

అనువైన ఆవాసం

అరుదైన చిత్తడి నేలల్లో కొల్లేరు సరస్సు ఒకటి. వర్షాకాలం ప్రారంభం నుంచి వేసవి దాకా సరస్సులో సమృద్ధిగా నీరు ఉంటుంది. దీంతో 90 రకాల చేపలు, చిట్టి నత్తలు, పీతలు, ఎన్నో రకాల కీటకాలతో ఆహారానికి కొదవ ఉండదు. 77 వేల ఎకరాల విస్తీర్ణంలో భారీ వృక్షాలు, కిక్కిస పొదలు.. ఆటపాక, మాధవపురం పక్షుల సంరక్షణ కేంద్రాల్లో చెట్లు, ఇనుప గ్రిల్స్ ఏర్పాటుతో సంతానోత్పత్తికి అనువైన ఆవాసం కలిగి ఉండటంతో పక్షుల సంఖ్య రెట్టింపైంది.

పరిరక్షణకు పటిష్ఠ చర్యలు..

పక్షులను సంరక్షిస్తే భవిష్యత్తు తరాలు బాగుంటాయి. వాటి పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నాం. గణనలో గుర్తించిన సమాచారాన్ని జాతీయ, రాష్ట్ర వన్యప్రాణి అధికారులకు తెలియజేస్తాం. దీంతో వీటి సంరక్షణకు అవలంబించాల్సిన విధానాలు, ఆవాసాల ఏర్పాటు, ఆక్రమణలు, కాలుష్య నివారణకు దోహదపడతాయి.

- బీఎన్ఎన్ మూర్తి, సీసీఎఫ్

అటవీ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, పర్యావరణ నిపుణులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, పక్షి ప్రేమికులు పక్షుల గణనలో పాల్గొన్నారు. కొల్లేరు విస్తరించిన 9 మండలాల్లోనూ అత్యాధునిక సాంకేతికత డ్రోన్ కెమెరా ద్వారా వీటిని శాస్త్రీయంగా లెక్కించి రికార్డు చేశారు. గతంలో రెండు పదుల సంఖ్యలో వచ్చిన అరుదైన పక్షి జాతులు ఈ సారి వేలాది ఉన్నట్లు గుర్తించారు.

అరుదైన జాతుల గుర్తింపు

ఇందులో గ్రేటర్ ఫ్లెమింగో, నార్తర్న్ పింటైల్స్, గాడ్విట్స్, లేసర్ విస్లింగ్ డక్, లిటిల్ స్టిల్స్, పెయింటెడ్ స్టార్క్స్, ఎగ్రెట్స్, గ్రేహెడెడ్, ల్యాప్‌పింగ్, షెల్ డక్, ఎరోషియన్ క్యూట్ గూళ్లు కట్టుకుని ఆహారాన్ని సేకరిస్తూ సంతానోత్పత్తి చేసుకుంటున్నాయి.

చెరువు మాయం.. గట్టు సాక్ష్యం

12.77 ఎకరాలు అన్యాక్రాంతం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: చెరువులను అభివృద్ధి చేసి భూగర్భ జలాలను పెంచాలని ప్రభుత్వం ఆలోచిస్తుంటే.. కొంతమంది అక్రమార్కులు వాటినే మాయం చేస్తున్నారు. సంరక్షించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లిలో సర్వే నంబరు 353లో ఉన్న 12.77 ఎకరాల పంచాయతీ చెరువు (మంచినీళ్ల కుంట) పూర్తిగా ఆక్రమణలకు గురైంది.

మంచినీళ్ల కుంట ఆక్రమించి మొక్కజొన్న సాగు

గుణ్ణంపల్లి గ్రామంలో ఎకరం భూమి రూ.40 లక్షలు పలుకుతుంది. దీంతో కొంత మంది కన్ను మంచినీళ్ల కుంట చెరువుపై పడింది. దానిని ఆక్రమించి మొక్కజొన్న, పచ్చగడ్డి, వరి పంటలు సాగు చేస్తున్నారు. ఏళ్ల తరబడి పండిస్తున్నా.. అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. అక్కడ చెరువు ఉన్నట్లు గట్టును చూస్తే తప్ప తెలియనంతగా ఆక్రమించారు.

పంచాయతీ ఆదాయానికి గండి

గతంలో ఈ చెరువులో చేపలు పెంచడానికి పంచాయతీ అధికారులు వేలం నిర్వహించేవారు. చెరువులో నీరు నిల్వ ఉండటం వల్ల భూగర్భ జలాలు పెరిగేందుకు దోహదపడేది. ప్రస్తుతం ఇది పూర్తిగా కబ్జా కోరల్లో చిక్కుకుంది.

సర్వే చేసి.. తొలగిస్తాం

ద్వారకాతిరుమల మండలంలో చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని రెండు ఫిర్యాదులు వచ్చాయి. వాటిని సర్వే చేసి తొలగిస్తాం. గుణ్ణంపల్లిలో ఉన్న చెరువు ఆక్రమణలు కూడా తొలగిస్తాం. **- జె.వి.సుబ్బారావు, తహసీల్దారు**

ఒడ్డుకు చేరకుండానే.. మృత్యు ఒడికి

తీరంలో ఆలివ్ రిడ్లే తాబేళ్ల కళేబరాలు

మొగల్తూరు, నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: మొగల్తూరు, నరసాపురం మండలాల పరిధిలో 19 కిలోమీటర్ల మేర ఉన్న సముద్ర తీరానికి గత రెండు రోజులుగా 29 ఆలివ్‌రిడ్లే తాబేళ్ల కళేబరాలు కొట్టుకువచ్చాయి.

వలల ప్రభావంతోనే.. ఆలివ్‌రిడ్లే తాబేళ్లు నవంబరు నుంచి మార్చి నెల మధ్య గుడ్లు పెట్టేందుకు సముద్ర లోతుల్లోంచి తీరానికి వస్తుంటాయి. ఈ క్రమంలో అవి మత్స్యకారుల వలలకు చిక్కుకుని, ఇంజిను బోట్ల ప్రభావంతో గాయాలపాలై మృతి చెందుతున్నాయి. జిల్లాలోని సముద్ర తీరంలో తాబేళ్ల గుడ్ల సేకరణ, సంరక్షణ బాధ్యతలను అటవీశాఖ నిర్వహిస్తోంది. గత నెలన్నరలో 1,315 గుడ్లు సేకరించి సంరక్షణ కేంద్రంలో భద్రపరిచారు.

పేరుపాలెంలో సముద్ర తీరానికి కొట్టుకువచ్చిన తాబేలు కళేబరం ఇది. చేపల వలలో చిక్కుకుపోవడం వల్ల ఇది మృత్యువాత పడినట్లు అధికారులు భావిస్తున్నారు.

సంరక్షణకు చర్యలు

తాబేళ్లను రక్షిస్తున్నామని, వాటి గుడ్లను సేకరించి పిల్లలు బయటకు వచ్చేవరకు సంరక్షణ బాధ్యతలు చూస్తున్నామని ఫారెస్టు రేంజర్ ఎం.కరుణకుమార్ తెలిపారు. తాబేళ్లకు హాని జరగకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై మత్స్యకారులకు అవగాహన కల్పించాలని ఆ శాఖ అధికారులకు సూచిస్తామని జిల్లా అటవీ శాఖాధికారి డీఏ కిరణ్ పేర్కొన్నారు.

మార్చి 2 నుంచి మూడో విడత పాస్ పుస్తకాల పంపిణీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో మూడో విడత పాస్ పుస్తకాలను మార్చి నెలలో పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. రాష్ట్ర భూపరిపాలనా శాఖ ముఖ్య కమిషనరు అన్ని జిల్లాల కలెక్టర్లు, డీఆర్వోలు, ఆర్డీవోలతో వీడియో సమావేశం నిర్వహించారు. ఏలూరు కలెక్టరేట్ నుంచి పాల్గొన్న వెట్రిసెల్వి మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ రాజముద్రతో పాస్ పుస్తకాలను మార్చి 2 నుంచి 9వ తేదీ వరకు అందజేస్తామని అన్నారు.

అడ్డుకుంటారు... అడుగు పడనివ్వరు

ఈనాడు ఏలూరు, కైకలూరు, న్యూస్‌టుడే

కొల్లేరు సమస్యను మానవతా దృక్పథంలో చూడాలని మూడు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న దానికి పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు సందర్భాల్లో చెబుతూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే కొందరు అధికారులు నిబంధనల పేరుతో కొల్లేరులో ఏం చేయాలన్నా అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలని చెప్పడం కొల్లేటివాసులు, కొందరు ప్రజాప్రతినిధులకు ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. కనీసం రహదారులకు నోచుకోవటం లేదని, తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని కొల్లేరు ప్రాంతానికి వెళ్లిన ప్రజాప్రతినిధులను స్థానికులు నిలదీయటం వంటివి ఇటీవల చోటుచేసుకున్నాయి. చివరకు ఇవి శాంతిభద్రతల సమస్యకు దారితీస్తున్నాయి.

డీఆర్సీలో గళమెత్తిన ప్రజాప్రతినిధులు

కొండగుట్టలు, అటవీ ప్రాంతాల్లో గిరిజనులకు రహదారులు నిర్మిస్తున్నారు. అక్కడ లేని చట్టాలు, అనుమతులు కొల్లేరు విషయంలోనే ఎందుకొస్తున్నాయి. ఇక్కడ నివసించేది మనుషులు కాదా? అని ఇటీవల జరిగిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో కొల్లేరు ప్రాంతానికి చెందిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ యంత్రాంగాన్ని నిలదీసి మధ్యలోనే వెళ్లిపోయారు. రహదారులు లేక ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే చింతమనేని అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతకు ముందే ఆ ప్రాంతంలో చేపల చెరువుల తవ్వకాలపై కొల్లేటివాసులకు, అటవీశాఖ అధికారులకు మధ్య తీవ్ర వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. ఇవి శాంతిభద్రతల సమస్యకు దారితీశాయి. అటవీ అధికారుల తీరుపై లంక గ్రామాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు.

జిల్లా అధికారిపై బదిలీ వేటు

ఏమైందో జిల్లా అధికారి బి.విజయతో పాటు రాజమహేంద్రవరం సర్కిల్ సీసీఎఫ్ మూర్తిని ప్రభుత్వం బదిలీ చేసింది. కొల్లేరు సమస్యపై సుప్రీంకోర్టు నియమించిన సాధికార కమిటీకి అవసరమైన నివేదికలను సీఎస్, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు వీరే అందజేస్తూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. 'నేను అభివృద్ధి పనులను అడ్డుకోలేదు. నిబంధనల మేరకే వ్యవహరించా. ఆయా పనులకు అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలని చెప్పా. బదిలీ అయిన మాట వాస్తవమే. ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు' అని జిల్లా అధికారి విజయ తెలిపారు.

అనుమతుల్లేక నిలిచిన పనులు మచ్చుకు కొన్ని..

● కైకలూరు మండలం గోకర్ణపురం నుంచి పైడిచింతపాడు 4 కి.మీ రహదారి. దీని మీదుగా 20 గ్రామాలకు వెళతారు. పెద్దింట్లమ్మ దేవస్థానానికి వెళ్లేందుకు ఏలూరు మీదుగా ఇదే దగ్గరి మార్గం. కనీసం దీనికి మరమ్మతులకు అవకాశమివ్వలేదని ఎమ్మెల్సీ వెంకటరమణ పేర్కొన్నారు. ● కైకలూరు సర్కారు కాలువ నుంచి పందిరిపల్లెగూడెం వరకు రూ.5 కోట్లతో తారురోడ్డు వేసినా అటవీ నిబంధనలతో మిగతా మార్గం వేయలేకపోయారు. ● మండవల్లి మండలం పెద ఎడ్లగాడి నుంచి పెనుమాకలంక 2.5 కిలోమీటర్ల రోడ్డు. దీని నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేశారు. ప్రజాప్రతినిధులు 3 సార్లు శంకుస్థాపన చేసినా అటవీ పరిధిలో ఉండటంతో సాధ్యపడలేదు. ● ఆటపాక-కోమటిలంక 2.5 కి.మీ దశాబ్దాలుగా కనీస మరమ్మతులకు నోచుకోలేదు.

కనబడుటలేదు



ఈ ఫోటోలోని వ్యక్తి పేరు
ఆలపాటి నాగేశ్వరరావు గారు, ఏలూరు.
వయస్సు 57 సం॥ లు , 09.02.2026 నుంచి
కనబడుటలేదు. AP39 CD 4113
సుజుకి ఏక్సస్125 స్కూటర్‌పై వెళ్లారు
ఆచూకీ తెలిసిన వారు దయచేసి తెలుపగలరు.
తెలియజేసినవారికి తగిన బహుమతి ఇవ్వబడును
ఫోన్: 9848132791, 9885555789
9440451515, 99892 73337

(c) eenadu

పది విద్యార్థులూ.. వివరాలు సరిదిద్దుకోండి!

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరి జీవితంలో పదో తరగతి మార్కుల జాబితా ఎంతో కీలకమైంది. ఇందులో ఏ చిన్న పొరపాటు ఉన్నా భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. ముఖ్యంగా ఉద్యోగాలకు ఎంపికైన సమయంలో.. ఆ తర్వాత అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం జిల్లాలో పదో తరగతి చదువుతున్న పలువురు విద్యార్థుల ఆధార్, పాఠశాల రికార్డుల్లోని వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తప్పుల సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యూడైస్ పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ ఇచ్చింది. దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎం.వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

జిల్లాలో ఇలా...
- పాఠశాలలు: 465
- విద్యార్థులు: 24,314
- పరీక్ష కేంద్రాలు: 130

ఏమేం మార్చుకోవచ్చు.. తల్లిదండ్రుల పేర్లు, శరీరంలో గుర్తులు(మోల్స్), కులం, ఉపకులం, ఫొటో, సంతకాన్ని మార్చుకునే వీలుంది. విద్యార్థి పేరు, పుట్టిన తేదీ మార్చుకోవడానికి మాత్రం అవకాశం లేదు. యూడైస్‌లో మార్చిన వివరాలు పాఠశాల రికార్డుల్లో కూడా సరిదిద్ది డిప్యూటీ డీఈవో దృష్టికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత హెచ్‌ఎంలపై ఉంది. ఆయన నుంచి నిర్ధారణ సంతకం తీసుకోవాలి.

మిగిలింది మరో రోజే.. పదో తరగతి విద్యార్థులు తమ వివరాల సవరణ కోసం ఈ నెల 12 వరకు మాత్రమే అవకాశం కల్పించారు. ఈ సమయం దాటిపోతే ఆ తర్వాత సవరణ చేసేందుకు వీలుండదు.

దొంగలనే పడతారా.. జీపునే నెడతారా!

నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసు వాహనమిది. నూజివీడు మండలంలోని ఆ జీపులో సిబ్బంది బలివే వెళ్లి తిరిగి నూజివీడు వస్తున్నారు. మార్గమధ్యలో తుక్కులూరు కూడలికి చేరగానే జీపు గేర్ పట్టేసింది. దీంతో రహదారిపై నిలిచిన జీపును స్థానికుల సాయంతో పోలీసులు ఇలా పక్కకు నెట్టారు. - ఈనాడు, నూజివీడు

రేపటి నుంచి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల క్షేత్రపాలకుడైన శ్రీభ్రమరాంబమల్లేశ్వరస్వామి ఆలయం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. ఈ నెల 12 నుంచి 18వ తేదీ వరకు ఈ ఉత్సవాలను ఆలయ అధికారులు వైభవంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే ఆలయం, ప్రాకారాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. స్వామివారి వాహనాలకు మెరుగులు దిద్దుతున్నారు. ఆలయం ముందు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాల్లో మొదటి రోజు స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలను చేస్తారు. 13న అంకురార్పణ, మంటపారాధన, ధ్వజారోహణ, 14న స్వామివారి గ్రామోత్సవం, 15న మహాశివరాత్రి సందర్భంగా రాత్రి 'లింగోద్భవకాల' అభిషేకం, అనంతరం స్వామి, అమ్మవార్ల కల్యాణ మహోత్సవం, గ్రామోత్సవం నిర్వహించనున్నారు. 16న రాత్రి 6గంటలకు గ్రామోత్సవం, 17న ఉదయం 9గంటలకు 'త్రిశూలస్నానం', వసంతోత్సవం, గ్రామోత్సవం, పూర్ణాహుతి, ధ్వజ అవరోహణ, రాత్రి 7గంటలకు ఆలయ ద్వాదశ ప్రదక్షిణలు, 18న రాత్రి 8గంటలకు పుష్పయాగోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయి.

ఆంధ్రప్రదేశ్ నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్
#55-17-2బి, 4వ అంతస్తు, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆటోనగర్, విజయవాడ-520 007.
Tender No: OPD/FFB AGENTS/TRANSPORT/157/2026 Dated: 11-02-2026
పామాయిల్ గెలల (FFB) సేకరణ మరియు రవాణా కొరకు e-టెండరు ప్రకటన
ఏ.పి. ఆయిల్ ఫెడ్ వారు నిర్దేశించిన ఏలూరు జిల్లా 1. తాళ్లగోకవరం, 2. వేగివాడ-1, 3. వేగివాడ-2, 4. ముండూరు, 5. వేములపల్లి, 6. ములగలంపాడు, 7. భోగోలు, 8. ముడిచర్ల, కాకినాడ జిల్లా. 1. ఏలేశ్వరం 2. ప్రత్తిపాడు, 3. ఈస్ట్ లక్ష్మీపురం, 4. గోనాడ, 5. బవురువాక మరియు అదర్ ప్రాసెసింగ్ యూనిట్స్. 1. గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్, చింతంపల్లి, 2. నవభారత్ లిమిటెడ్, జంగారెడ్డిగూడెం-3, 3 ఎఫ్ ఆయిల్ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎర్రనగూడెం, పామాయిల్ గెలల సేకరణ కేంద్రాలలో పామాయిల్ గెలలు సేకరణ మరియు రవాణా కొరకు ఆసక్తి మరియు అనుభవం గల వారి నుండి e-టెండర్లను ఆహ్వానించుచున్నాము. ఈ e-టెండరు షెడ్యూళ్ళను https://www.apoilfed. com or www.NeML.in ద్వారా తేది. 11-02-2026 ఉదయం 10.30 నుండి డౌన్లోడ్ చేసుకోగలరు. టెండర్ల దరఖాస్తు విధానం మరియు చివరి తేది వివరాలు టెండరు షెడ్యూళ్ళలో పొందుపరచడమైనది. ఇతర వివరాలకు ఫోన్ నెం.లు 9866550051/9849901554 సంప్రదించగలరు. సం/- వి.సి. & మేనేజింగ్ డైరెక్టర్.

కుక్క దాడిలో.. ఏడుగురికి గాయాలు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం మండలం ప్రగడపల్లి గ్రామంలో పెంపుడు కుక్క స్వైరవిహారం చేయడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. సోమవారం రాత్రి గ్రామంలోని ఏడుగురిని కరవడంతో వారందరిని తూర్పుగోదావరి జిల్లా గోకవరం ప్రాంతంలోని హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వ్యాక్సిన్ వేయించినట్లు స్థానికులు చెప్పారు. ఈ పరిస్థితిపై పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్‌ను సంప్రదించగా కుక్కను పట్టుకునేందుకు ఏర్పాటు చేశామని పొలాల్లోకి పారిపోయిందన్నారు.

'మానవత' నాగేశ్వరరావు ఏమయ్యారు?

కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు

ఈనాడు-ఏలూరు: మానవత సంస్థలో నియంత్రణ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఏలూరు నగరానికి చెందిన ఆలపాటి నాగేశ్వరరావు సోమవారం నుంచి కనిపించడం లేదు. ఆయన చాలా మందికి మానవత నాగేశ్వరరావుగా సుపరిచితుడు. భార్య ఫిర్యాదు మేరకు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆయన సన్నిహితులు ఏలూరుతో పాటు పలు ప్రాంతాల్లో విస్తృతంగా వెతుకుతున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో మంచి పేరు తెచ్చుకున్న ఆయన కనిపించకపోవడంతో విషయం తెలుసుకుని ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు సామాజిక సేవా కార్యక్రమాలు, మరోవైపు వడ్డీ వ్యాపారం(ఫైనాన్స్) పెద్దఎత్తున చేస్తారని తెలిసింది. ఈ క్రమంలో ఎవరైనా డబ్బులు తీసుకుని తిరిగి చెల్లించలేక ఏమైనా కిడ్నాప్ చేశారా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై పోలీసులు మాట్లాడుతూ.. 'కుటుంబీకులు, సన్నిహితుల నుంచి అన్ని వివరాలు తెలుసుకుంటున్నాం. ఆయన నుంచి ఎవరు ఫైనాన్స్ తీసుకున్నారు.. వారు ఎక్కడ ఉన్నారు అన్న విషయాలు ఆరా తీసే పనిలో ఉన్నాం. సోమవారం ఉదయం 10 గంటల తర్వాత శనివారపుపేట వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్నట్లు సీసీ ఫుటేజీ ఆధారంగా తేలింది. తర్వాత దుగ్గిరాల వైపు వెళ్తున్నట్లు వారి సన్నిహితులు చెప్పారు. చివరగా ఆయన ఫోన్ సిగ్నల్ సోమవారం సాయంత్రం నూజివీడు-హనుమాన్‌జంక్షన్ మధ్య మల్లవల్లి ప్రాంతంలో వచ్చింది. తర్వాత నుంచి స్విచాఫ్ అయింది' అని పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిస్తే స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలని ప్రజలను కోరారు.

జంతువుల కొవ్వు నూనె స్వాధీనం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులో పశువుల కొవ్వును కరగబెట్టి నూనె తీసి.. దాన్ని మార్కెట్‌లో విక్రయిస్తున్న వ్యక్తిని మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టణ ఎస్సై నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఆజాద్‌రోడ్డుపేటకు చెందిన కంచితోట అబ్బాయి అలియాస్ సాంబయ్య నుంచి నూనె డబ్బాల్లో కొవ్వు కరగబెట్టిన నూనె, జంతు ఎముకలు, వ్యర్థాలు కొన్నింటిని స్వాధీనం చేసుకున్నారు. కొవ్వు నుంచి తీసిన నూనెను ఎవరెవరికి విక్రయించాడు.. ఎన్ని నెలల నుంచి నిర్వహిస్తున్నాడు.. తదితర అంశాలు పూర్తి స్థాయిలో విచారించాల్సి ఉందని ఎస్సై తెలిపారు. స్పెషల్ బ్రాంచ్ అధికారుల నిఘాతో బహిర్గతం కావడంతో తప్పించుకుని పోయే వ్యక్తిని పట్టుకున్నారు.

జడ్పీ పాఠశాలల బలోపేతానికి వినతి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జడ్పీ ఉన్నత పాఠశాలలను బలోపేతం చేయాలని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ దంపతులు మంత్రి లోకేశ్‌ను కోరారు. అమరావతిలో మంగళవారం మంత్రిని కలిసి ఈ మేరకు విన్నవించినట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 369 జడ్పీ ఉన్నత పాఠశాలలుండగా 196లో మాత్రమే బోధనేతర సిబ్బంది ఉన్నారని, నియామక ఉత్తర్వులు ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదివే

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జ్‌లో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.27.02.2026 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

పాలకొల్లు UBI బ్రాంచ్ (49840) ఫోన్ : 08814-224482

1) 1) ఋణగ్రహీత పేర్లు & చిరునామా : బైనపాలెపు ఈశ్వర దుర్గాప్రసాద్, తండ్రి : నాగరాజు, డి.నెం.3-16-1/2, రజకుల వీధి, శివరావుపేట, భీమవరం-534202
హామీదారుడు: ఖర్రి జయరాజు, తండ్రి : గంటయ్య, గిరిజ ఎన్‌క్లేవ్, వై.ఎన్.కాలేజ్ ఎదురుగా, నర్సాపురం-534275, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం : రూ.71,05,404.86 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
2) ఋణగ్రహీత పేర్లు & చిరునామా : ఖర్రి జయరాజు, తండ్రి : గంటయ్య, గిరిజ ఎన్‌క్లేవ్, వై.ఎన్.కాలేజ్ ఎదురుగా, నర్సాపురం-534275, పశ్చిమ గోదావరి జిల్లా.
హామీదారుడు: బైనపాలెపు ఈశ్వర దుర్గాప్రసాద్, తండ్రి : నాగరాజు, డి.నెం.3-16-1/2, రజకుల వీధి, శివరావుపేట, భీమవరం-534202
బకాయి మొత్తం : రూ.73,25,016.51 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరిధిలోని, పాలకొల్లు మండలం, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, క్రొత్త వార్డు నెం.18, పాత వార్డు నెం.27, టి.యస్.నెం.424, ఆర్.యస్.నెం.178 వద్ద 508 చ.గ.లు విస్తీర్ణం గల నివాసిత స్థలము యావదాస్థి ఖర్రి జయరాజు గారి పేరున కలదు.
హద్దులు : తూర్పు : ఖర్రి కుమార స్వామి గారి స్థలము, పడమర : రామానుజుల వినోద శాస్త్రి మరియు ఇతరుల స్థలము, ఉత్తరం : పాలపర్తి నాగేశ్వర రావు గారికి చెందిన లే అవుట్ రోడ్డు మరియు ఇతరులు, దక్షిణం : రామానుజుల వినోద శాస్త్రి మరియు ఇతరుల స్థలము.
రిజర్వు ధర: రూ.22,04,000/- ధరావత్తు: రూ.2,20,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.22,000/-

2) ఋణగ్రహీత పేర్లు & చిరునామా : శ్రీ ఖర్రి కుమారస్వామి, తండ్రి : ఖర్రి గంటయ్య, ఇ.నెం.6-194, [illegible] పశ్చిమ గోదావరి జిల్లా-534236,
హామీదారులు: శ్రీమతి ఖర్రి శ్రీ వెంకటరమణ, [illegible] పశ్చిమ గోదావరి జిల్లా-534236.
బకాయి మొత్తం : రూ.70,76,877/-లు + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా-534260, పాలకొల్లు మండలం, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, ఆర్.యస్.నెం.178, [illegible]
హద్దులు : [illegible]
రిజర్వు ధర: రూ.21,87,000/- ధరావత్తు: రూ.2,18,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.22,000/-

3) ఋణగ్రహీత : శ్రీ పలివెల బాల విజయకుమార్, తండ్రి : [illegible] పశ్చిమ గోదావరి జిల్లా-534350.
హామీదారులు: [illegible] పశ్చిమ గోదావరి జిల్లా-534268
బకాయి మొత్తం : రూ.63,55,832.36 /- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర: రూ.29,96,000/- ధరావత్తు: రూ.2,99,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.30,000/-

4) ఋణగ్రహీత : శ్రీ మద్దెల్ల ఆశమ్మ, [illegible] పశ్చిమగోదావరి జిల్లా-534211.
హామీదారుడు: [illegible]
బకాయి మొత్తం : రూ.46,76,244.07 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర: రూ.20,65,000/- ధరావత్తు: రూ.2,06,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.21,000/-

బుధవారం మార్కెట్ బ్రాంచ్, భీమవరం ఫోన్ : 08816-234189

5) ఋణగ్రహీత : శ్రీ ఆకుల బాలాజీ గణేష్, తండ్రి : సత్యనారాయణ, డి.నెం.2-168, [illegible] పశ్చిమ గోదావరి జిల్లా.
హామీదారు: [illegible]
బకాయి మొత్తం : రూ.27,74,132.28 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర: రూ.8,96,000/- ధరావత్తు: రూ.89,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.9,000/-

6) ఋణగ్రహీత : శ్రీ సెన్నూరి సత్యనారాయణ, [illegible]
బకాయి మొత్తం : రూ.72,50,532.45 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర: రూ.36,92,000/- ధరావత్తు: రూ.3,69,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.37,000/-

7) ఋణగ్రహీత పేర్లు & చిరునామా : [illegible]
బకాయి మొత్తం : రూ.20,31,570.00 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర: రూ.6,83,000/- ధరావత్తు: రూ.68,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.7,000/-

8) ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.27,82,191/- పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర: రూ.17,91,000/- ధరావత్తు: రూ.1,79,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.18,000/-

తణుకు బ్రాంచ్ (49970) ఫోన్ నెం.08819-228699, 223299

9) ఋణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : రూ.9,55,46,983/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
ఐటమ్ నెం.2 ఇ : విశాఖపట్నం కార్పొరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/6లో ఎ 0.11 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/7లో ఎ 0.16 సెంట్ల భూమి, మొత్తం ఎ 0. 27 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : ట్యాంక్ బండ్, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గొరుపూటి సన్యాసి రావు గారి భూమి, దక్షిణం : శ్రీ పైలా యెర్రినాయుడు, శ్రీ గొరుపాటి సన్యాసి రావు మరియు శ్రీ పైలా రమణబాబు గార్ల భూమి.
ఐటమ్ నెం.2 ఎఫ్ : విశాఖపట్నం కార్పొరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/4లో ఎ 0.03 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గొరుపూటి అయ్యబాబు గారి భూమి, దక్షిణం : శ్రీ లాలం సన్యాసి గారి భూమి.
ఐటమ్ నెం.2 జి : విశాఖపట్నం కార్పొరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/3లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.78/4లో ఎ 0.67 సెంట్ల భూమి, మొత్తం ఎ 0.77 సెంట్ల భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ పైలా రాంబాబు మరియు శ్రీ పైలా అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి మరియు శ్రీ బొడ్డు సింహాచలం గార్ల భూమి, దక్షిణం : గెడ్డ.
మొత్తం ఐటమ్‌లు 2ఎ నుండి 2జి వరకు ఎ 2.60 సెంట్ల భూమి, మొత్తం అన్ని ఐటమ్‌లలో ఎ 2.82 సెంట్ల భూమి = 13,648.80 చ॥గ॥ల స్థలం.
రిజర్వు ధర : రూ.3,54,64,000/- ధరావత్తు : రూ.35,46,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.3,55,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 27.02.2026 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నింబంధనలు కొరకు దయచేసి https://baanknet.com లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల ఉమ్మడి ఫ్లాట్ ఫారం) మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ల్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: https://baanknet.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 02.02.2026, ప్రదేశం : భీమవరం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అనుమానాస్పద స్థితిలో గర్భిణి మృతి

పెళ్లైన 8 నెలలకే ఘటన

మండవల్లి, న్యూస్‌టుడే: వివాహమై ఏడాది కూడా నిండని 7 నెలల గర్భిణి అనుమానాస్పదంగా మృతి చెందిన హృదయ విచారకర ఘటన మంగళవారం మండల వ్యాప్తంగా కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ శివారు ఎనికేపాడుకు చెందిన ఎన్.మేఘన(24)కు 8 నెలల కిందట మండవల్లి మండలం నాగభూషణపురం గ్రామానికి చెందిన నాగుల్ల ప్రదీప్ అలియాస్ నానితో వివాహమైంది. భార్యాభర్తలిద్దరూ మండలంలోని లోకుమూడిలో నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం మేఘన ఏడో నెల గర్భిణిగా ఉంది. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారు జామున 3. గంటల సమయంలో ఛాతీ నొప్పి రావడంతో కైకలూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతురాలి తల్లిదండ్రులు హుటాహుటిన కైకలూరు చేరుకుని కుమార్తె మృతదేహాన్ని చూసి బోరున విలపించారు.

'సమగ్ర విచారణ చేయాలి'

గర్భిణి మేఘన మృతిపై ఆమె పుట్టింటి సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. మృతురాలి తల్లి పి. రమాదేవి తన కుమార్తె మృతిపై సమగ్ర విచారణ చేయాలని పోలీసులను కోరారు. అట్లతద్దె వాయినాల విషయంలో ఇరు కుటుంబాలకు మనస్పర్థలు రావడంతో మేఘనను పుట్టింటికి పంపించేశారు. అనంతరం భార్య సీమంతం చేయాలని తనతో పంపాలని ప్రదీప్ కోరడంతో ఈ నెల 4న పెద్దలు అంగీకరించి ఆయనతో పంపించారు. ఈ నెల 9న కుటుంబ సభ్యులతో మేఘన ఫోన్‌లో మాట్లాడగా.. మంగళవారం మృతి చెందినట్లు సమాచారం ఇచ్చారని రమాదేవి ఫిర్యాదులో పేర్కొన్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై రామచంద్రరావు తెలిపారు. అంతకు ముందు గ్రామీణ సీఐ రవికుమార్ మృతదేహాన్ని సందర్శించి వారి నివాసాన్ని పరిశీలించారు.

ఇంట్లో చొరబడి బంగారు గొలుసు చోరీ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఇంట్లోకి ప్రవేశించి బంగారు గొలుసు కాజేసిన దొంగలపై జంగారెడ్డిగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై వీరప్రసాద్ కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం పట్టణం అయ్యన్న కాలనీకి చెందిన దువ్వేల పాపమ్మ తన కుమారుడితోపాటు ఓ ఇంట్లో నివాసముంటున్నారు. అయితే కుమారుడు ఉద్యోగం లేకుండా ఖాళీగా ఉండటంతో వాళ్ల ఇంటికి వచ్చే పనిమనిషి మొడియం లీలావతి..తనకు తెలిసిన వాళ్ల ద్వారా ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికింది. ఈ క్రమంలో ధ్రువపత్రాలు తీసుకుని ఏలూరు వెళ్లాలని ఆమె చెప్పడంతో 9వ తేదీన బయలుదేరి వెళ్లాడు. అయితే ఇంట్లో పాపమ్మ ఒంటరిగా ఉండటంతో సోమవారం ఇద్దరు వ్యక్తులు వచ్చి మీ కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పింది తామేనంటూ ఇంట్లోకి ప్రవేశించారు. వారితో మాట్లాడుతూ పాపమ్మ వంటగదిలోకి వెళ్లడంతో అలమరాలోని రెండు కాసుల బంగారు గొలుసును దొంగలించి అక్కడి నుంచి పరారయ్యారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

మోటార్ సైకిళ్లపై తరలిస్తున్న గంజాయి పట్టివేత

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: మోటార్ సైకిళ్లపై గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని అనాజ్‌పూర్‌కు చెందిన బండారి శివ, ఉప్పల్ జైపూర్ కాలనీకి చెందిన దుదాని లక్ష్మణ్ సింగ్, నాగోల్‌కు చెందిన మూరగుంట్ల ఆనంద్ రెండు మోటార్ సైకిళ్లపై పది గంజాయి ప్యాకెట్లను రాజమహేంద్రవరం వైపు నుంచి హైదరాబాద్ తీసుకెళ్తున్నారు. ఎం.నాగులపల్లి పంచాయతీ పరిధిలోని అంబర్‌పేట బస్టాండ్ వద్ద మంగళవారం వాహనాలు తనిఖీలు చేస్తున్న ఎస్సై టి.సుధీర్, పోలీస్ సిబ్బందిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు అప్రమత్తమై ఆ ముగ్గురిని పట్టుకున్నారు. వారిని విచారించి సోదా చేయగా వారి వద్ద పది గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ గంజాయి విలువ రూ.6.45 లక్షలు ఉంటుందని స్థానిక ఎస్సై సుధీర్ తెలిపారు. గంజాయి ప్యాకెట్లు, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఆ ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE [SENIOR DIVISION] ELURU
E.P.No. 26/2025 O.S.NO. 348/2013
Between:
Gampala Maheswararao. ..DHR
VS
Kalneedi Ramarao (died) & others. ..JDRs

NOTICE

5th Judgement-debtor:
Smt. Perabattula Rani, W/o. Balaraju @ Nageswararao, resident of P.Narayanapuram via. Mulagalampalli, Ankampalem Post, Jeelugumilli Mandal, Eluru District.

Whereas the DECREE-HOLDER above named has filed the above Execution Petition for realization of decree debt by sale of properties of deceased 1st Judgement debtor Sri. Kalneedi Ramarao;

Whereas the notices ordered to you could not be served so far;

Whereas the Honourable court ordered notice of the above petition to the you by substituted service by way of publication;

You, the 5th Judgement-debtor in the above proceedings, hereby called upon to appear either in person or through an Advocate before the Court of Honourable Principal Civil Judge [Senior Division], Eluru on **03-03-2026 at 10.30 A.M.** and state your objections if any. Lest the petition will be decided exparte.

//By orders of Honourable Court//
Sd/- **DEVULAPALLI SREE RAM**
Eluru, **D.KRISHNA SASTRY**
Dt. 05-02-2026 Advocates, Eluru

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్). ✆ 81422 92071.

REAL ESTATE

FLAT FOR SALE

2BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. వృద్ధాశ్రమం ప్రక్కన చినఅమిరం, భీమవరం. ధర: 16,99,999/- సంప్రదించండి. ✆ 94414 58357.

PLOT FOR SALE

ఏలూరు నిమ్మకాయల యార్డ్ SMR ఇంటి దగ్గర ప్లాట్‌నెం. 183 240 చ॥గ॥ ఇంటి నిర్మాణమునకు అనువైన స్థలము అమ్మకము. ✆ 93810 31966.

JOBS

BR INFRACON నందు పనిచేయుటకు సైట్ ఇంజనీర్లు కావలెను. Q: డిప్లొమా, B.Tech/M.Tech అర్హత కలిగి బిల్డింగ్స్, ఇరిగేషన్ వర్క్స్ నందు 3to4 సంవత్సరములు అనుభవం కలిగి విజయవాడ, రాజమండ్రి, ఏలూరు జిల్లాల నందు పనిచేయుటకు కావలెను. పూర్తి బయోడేటాను info@brinfra-con.com కి పంపగలరు ✆ 79955 57831.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.85 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

ఏలూరు బ్రాంచ్, డి.నెం.25-5-116, ఫైర్ స్టేషన్ దగ్గర, ఎన్.ఆర్.పేట, ఏలూరు - 534002. పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. Email: eluru@bankofbaroda.com, Ph : 08812-253970

స్కాన్ చేయగలరు — నియమ నిబంధనల కొరకు

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన (APPENDIX- IV-A [See proviso to Rule 8 (6)])

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలు ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా **ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)**లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత/హామీదారు/ తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు (శ్రీమతి వేమూరి లక్ష్మి గారిచే తనఖా పెట్టిన ఆస్తి)	మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల
ఋణగ్రహీత: శ్రీ వేమూరి రవీంద్ర (అప్లికెంట్) మరియు తండ్రి: శ్రీ వేమూరి కోటేశ్వరరావు, **నివాసం:** డోర్ నెం.27-20-50, 17వ లైన్, శాంతినగర్, ఏలూరు, ఆంధ్రప్రదేశ్-534002. **శ్రీమతి వేమూరి లక్ష్మి (కో-అప్లికెంట్), నివాసం:** డోర్ నెం.27-20-50, 17వ లైన్, శాంతినగర్, ఏలూరు, ఆంధ్రప్రదేశ్-534002.	ఆంధ్రప్రదేశ్, ఏలూరు శాంతినగర్, 13వ రోడ్డు, అసెస్‌మెంట్ నెం.1075027064, డోర్ నెం.28-1-38, ఆర్.ఎస్.నెం.98/10, 98/11లోని 130 చ॥గ॥లు అందు క్రింద మరియు మొదటి అంతస్తులతో కూడిన నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీమతి వేమూరి లక్ష్మి గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** డోర్ నెం.28-4-36తో గల నిమ్మన సరోజిని గారి గోడ-23.6 అ॥లు, **పడమర:** 40 అ॥ల వెడల్పు రోడ్డు-22.0 అ॥లు, **ఉత్తరం:** పి.వి.ఆర్.వి. ప్రసాద్ గారి స్థలం-51.3 అ॥లు, **దక్షిణం:** ఉప్పు ఉళ్ళక్కి గారి స్థలం-51.9 అ॥లు.	తేది.07.02.2026 నాటికి 09700600005806 & 09700600005830 : రూ.61,41,688.40 పై + తేది.01-02-2026 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా.,	**12-03-2026** మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)	**రిజర్వు ధర: రూ.66,69,000/- ధరావతు : రూ.6,66,940/- బిడ్ పెంపుదల : రూ.50,000/-**
			స్వాధీనత స్వభావం: లాంఛనాత్మక	
			ఆస్తులను తేది.07-03-2026 న ఉ॥11.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.	

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction.htm నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, మొబైల్ నెం. 8291220220ను సంప్రదించగలరు.

తేది : 07-02-2026, ప్రదేశం : ఏలూరు సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

ఏలూరు
•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

వ్యాపార సముదాయం నిర్మించడం తగదు : ఎస్‌ఎఫ్‌ఐ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలంలోని ఎస్టీ బాలుర కళాశాలకు చెందిన పస తిగ్గిన స్థలంలో వ్యాపార సముదాయం నిర్మించడం తగదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ అన్నారు. ఆ సంఘ జిల్లా ముఖ్య నాయకుల సమావేశాన్ని మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించారు. లెనిన్ మాట్లాడుతూ శిథిల దశలో ఉన్న వసతి గృహంలో కొత్త భవనం నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా ఆ స్థలంలో వ్యాపార సముదాయం నిర్మించాలని ఐటీడీఏ అధికారి నిర్ణయించడం సరికాద న్నారు. ఇప్పటికే బుట్టాయగూడెం మండల విద్యార్థులు ఇంటర్, డిగ్రీ చదువుకు జంగారెడ్డిగూడెం, కొవ్వూరు తదితర ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. పి.సతీష్, కె.అమూల్య, ఎస్.శివాజీ, జి.రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

త్రో బాల్‌లో మహిళా జట్టు సత్తా

జట్టును అభినందిస్తున్న డీఈవో వెంకట లక్ష్మమ్మ తదితరులు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఈ నెల 8 నుంచి 10 వరకు గుంటూరులోని వ్యార్యర్స్ క్రికెట్ మైదానంలో నిర్వ హించిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయుల త్రో బాల్ మహిళా విభాగం క్రీడా పోటీల్లో ఏలూరు జిల్లా మహిళా త్రో బాల్ జట్టు రెండో స్థానం కైవసం చేసుకుంది. జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం.వెంకట లక్ష్మమ్మ, ఏలూరు డివి జన్ ఉప విద్యాశాఖాధికారిణి ఎస్.రవీంద్ర భారతి, మండల విద్యాశాఖాధికారి వి.అరుణ్ కుమార్ తదిత రులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో జట్టు సభ్యులను మంగళవారం అభినందించారు. ఎస్జీటీ కార్యదర్శి కె.అలీవేలు మంగ తదితరులు పాల్గొన్నారు.

పునాదులకే పరిమితం

గణపవరం, న్యూస్‌టుడే: జల్లికొమ్మరలో నాలుగేళ్ల క్రితం తలపెట్టిన వెల్‌నెస్ కేంద్ర నిర్మాణం పునాదుల దశలోనే దర్శనమిస్తోంది. బిల్లులు నిధులు విడుదల కాకపోవడంతో గుత్తేదారు పనులు చేపట్టేందుకు ముందుకు రాలేదు. దీంతో నిర్మాణం ప్రశ్నార్థకంగా మారింది. కూటమి ప్రభుత్వమైనా నిర్మాణాన్ని ప్రారంభించి పూర్తి చేస్తే వైద్యసేవలు పొందేందుకు అవ కాశం ఉంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

రుద్రభూమి రహదారిలో దుర్గంధం

గణపవరం, న్యూస్‌టుడే: ముప్పర్తిపాడు రుద్రభూమి రహదారికి వెళ్లే సీసీ రహదారి దుర్గంధభరితంగా తయారైంది. గ్రామంలో సేకరించిన చెత్త, వ్యర్థాలను రహదారి వెంబడి వేస్తుండటంతో అటుగా రాకపోకలు సాగించ లేని పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో ఎవరైనా మరణిస్తే ఆఖరి మజిలీకి రుద్రభూమికి వెళ్లే వారికి ఇక్కట్లు కనిపిస్తున్నాయి.

అసంపూర్తి నిర్మాణం.. అక్కరకురాని భవనం

నిడమర్రు (గ్రామీణం), న్యూస్‌టుడే: నిడమర్రు మండల పరిధిలోని దేవరగోప వరంలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం పనులు అసంపూర్తిగా నిలిచి పోయాయి. గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో శ్లాబ్ వేసి మధ్యలో వదిలేశారు. అధికారులు స్పందించి పనులు పూర్తి చేసి భవ నాన్ని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

పట్టించుకునే వారు లేక పనికిరాకుండా పోయి

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలు తహసీల్దారు కార్యాలయం వద్ద నిరుప యోగంగా ఉన్న జనరేటర్ ఇది. పట్టించుకునే వారు లేక ఇలా మారింది. ఈ కార్యాలయానికి దాదాపు దశాబ్దం క్రితం సమకూర్చిన ఈ పరికరాన్ని కార్యాలయ అవసరాలకు ఒక్కసారి కూడా ఉపయోగించిన దాఖలాలు లేవు. నిర్వహణ లోపంతో పనిచేయకుండా పోయింది. కార్యాలయ భవనం శిథిలమవడంతో మరో భవనంలోకి మార్చినా ఇప్పుడు కూడా ఈ జనరేటర్‌ను ఏర్పాటు చేయలేదు. దీని పరి కరాలకు ఉన్న విడి భాగాలు చోరీకి గురవుతున్నాయి. ఈ విషయమై తహసీల్దారు బి.రమాదేవి మాట్లాడుతూ పాత జనరేటర్‌ను భద్రపరుస్తామన్నారు.

పూతరేకుల అలంకరణలో రామభక్త హనుమ

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు నర సింహారావుపేటలోని కొత్త బస్టాండ్ సమీప దాసాంజనేయస్వామి ఆలయంలో రామభక్త హనుమాన్‌ని తమలపాకుల దండ, పూతరేకులతో నేత్రపర్వంగా అలంకరించి తమలపాకులతో అర్చనలు, పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సార్వత్రిక సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు

ఏలూరు ట్రూటౌన్, న్యూస్‌టుడే: కేంద్ర కార్మిక సంఘాలు 12న దేశ వ్యాప్తంగా చేయనున్న సార్వత్రిక సమ్మెకు సీపీఐ ఏలూరు జిల్లా సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. కేంద్రం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కార్మిక కోడ్‌లు తీసుకురావడం వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టమన్నారు.

ఏలూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు, గ్రామీణ పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి పి.కిషోర్ పిలుపునిచ్చారు. ఏలూరులోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు సమ్మెగోడ పత్రికలు ఆవిష్కరించారు.

విక్టరీ చాటుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

పింఛను మసాయిదా లోపాలను సరిచేయాలి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రస్తుతం అమల్లో ఉన్న పింఛను నిబంధనలను మారుస్తూ ప్రభుత్వం రూపొందించిన ముసాయిదాలో లోపాలను సరిచేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక పవరుపేట లోని నగరపాలకసంస్థ పాఠశాలలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. పింఛను ముసాయిదా నిబంధనలతో ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఉద్యోగుల భవిష్యత్తు భద్రత, వారి కుటుంబాల ఆర్థిక స్థిరత్వం పింఛను నిబంధనలపై ఆధారపడి ఉన్నాయని అన్నారు. ప్రతిపాదిత పింఛను నిబంధనలు ఉద్యోగులకు అనుకూలంగా లేవని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు జి.రవికుమార్, వెంకటరమణ, జి.మోహన్, ఈ.రామ్మోహన్, జి.రవీంద్ర, పి.ఆంజనేయులు, కె.కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

సత్తాచాటారు.. ఆంధ్రా జట్టుకు విజయాన్ని అందించారు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఏలూరులోని శనివారపుపేట జిల్లా పరిషత్తు పాఠశాలకు చెందిన విద్యార్థులు నవీన్ కుమార్, ఆకాశ్ సుందర్ ఈ నెల 7, 8 తేదీల్లో తిరుపతి ఎస్వీ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన దక్షిణ ప్రాంతీయ రాష్ట్ర స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో సత్తాచాటి ఆంధ్రప్రదేశ్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఆంధ్రా, తెలంగాణ మధ్య జరిగిన పోటీల్లో ఆంధ్రా జట్టు విజయంలో ఆకాశ్ సుందర్ జట్టు కెప్టెన్, నవీన్ కుమార్ ప్రతిభ కనబరచి సహకారం అందించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ప్రకాశరావు, వ్యాయామోపాధ్యాయిని పద్మజ, పలువురు ఉపాధ్యాయులు ఇద్దరు క్రీడాకారులను అభినందించారు.

నవీన్ కుమార్, ఆకాశ సుందర్‌ను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామోపాధ్యాయిని

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఉంగుటూరు విద్యుత్తు ఉపకేంద్రం నుంచి దొంతవరం వరకు ఉన్న గ్రామాల్లో లోవోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు 11 కేవీ దొంతవరం ఫీడర్ పనుల నిమిత్తం బుధవారం సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఈఈ అంబేడ్కర్ తెలిపారు. నీలాద్రిపురం, కొత్తగూడెంలో బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తామని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ? శ్రీరామ్‌నగర్‌లోని ఏవో రోడ్డు చివర గట్టుమీద ప్రాంతంలో చెత్త ఎత్తడం లేదు - సుధాకర్, స్థానికుడు

✓ చెత్తను తొలగింపజేస్తాం - భానుప్రతాప్, నగరపాలక కమిషనర్

రసాభాసగా మండల పరిషత్తు సమావేశం

పెదపాడు, న్యూస్‌టుడే : ప్రజా సమస్యలు, అభివృద్ధిపై చర్చించాల్సిన పెదపాడు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం రసాభా సగా మారింది. ఎంపీపీ బత్తుల రత్నకుమారి భర్త ఏసురాజు సమావేశ ప్రాంగణంలోకి ప్రవేశించి వేదికపై ఉన్న ఏఎంసీ ఛైర్‌పర్సన్ గారపాటి రామసీతపై కేకలు వేస్తూ వాగ్వాదానికి దిగడంతో వివాదానికి దారి తీసింది. పెదపాడు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ బత్తుల రత్నకుమారి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, మాట్లాడారు. అభివృద్ధి పనులపై సమీక్షించిన తరువాత ఆమె వెళ్లిపోయారు. అనంతరం వివిధ శాఖల అధికారులు అభివృద్ధి పనులపై వివరిస్తుండగా జోక్యం చేసుకున్న ఎంపీపీ రత్నకుమారి తహసీల్దారు సమావేశానికి రావడంలేదని నిలదీశారు. దీనిపై ఏఎంసీ ఛైర్‌పర్సన్ రామసీత కలుగజేసుకుని మాట్లాడారు. రీసర్వే కారణంగా హాజరు కావడంలేదని తహసీల్దారు కృష్ణజ్యోతి తనకు తెలిపినట్లు రామసీత తెలిపారు. దీనిపై ఎంపీపీ తనకు ప్రశ్నించే అధికారం ఉందని ఏఎంసీ ఛైర్‌పర్సన్‌తో వాదులాటకు దిగారు. బయట ఉన్న ఎంపీపీ భర్త ఏసురాజు సమావేశ ప్రాంగణంలోకి ప్రవేశించి ఏఎంసీ ఛైర్‌పర్సన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దురుసుగా మాట్లాడారు. సభ్యులు కానివారు సమావేశం లోపలికి రావడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రామసీత బయటకు వెళ్లిపోయారు. దీంతో సమావేశం అర్ధంతరంగా ముగించారు. సభ్యులు అసహనంతో బయటకు వచ్చేశారు.

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ

సేవలు అభినందనీయం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్వచ్ఛంద సంస్థ ద్వారా పేదలకు సేవలు అందించడం అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా స్థానిక బీజేవీజే పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మాన్యూల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని సూచించారు. ట్రస్ట్ ఛైర్మన్ ఎం.అను, రాజా మురళీకృష్ణ, ఎం.జైసై ఊర్య, విజయ్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

12న ఉచిత వైద్య శిబిరం.. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పుట్టినరోజు సందర్భంగా ఈనెల 12న పవరుపేటలోని బడేటి విడిది కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించను న్నట్లు తెదేపా మీడియా సమన్వయకర్త ప్రసాద్ తెలిపారు. స్థానిక ఆశ్రం ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక పవరుపేట అమ్మవారి జాతర ముగింపు సందర్భంగా అన్న సమారాధన నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

విద్యార్థినికి నగదు, పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బడేటి చంటి

ఆశా కార్యకర్తలు బాధ్యతాయుతంగా పని చేయాలి : ఎమ్మెల్యే

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తలు బాధ్యతాయుతంగా పని చేసి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. నిడమర్రు మండలానికి చెందిన ముగ్గురు మహిళలు ఆశా కార్యకర్తలుగా నియమితులయ్యారు. స్థానిక విడిది కార్యాలయంలో వీరికి మంగళవారం నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలను గత ప్రభుత్వం అన్ని విధాలా మోసం చేసిందన్నారు. పెదనింద్రకొలను పీహెచ్‌సీ వైద్యాధికారి సుబ్బరాజు వర్మ తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేస్తున్న ధర్మరాజు

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : చింతమనేని

దుగ్గిరాల(పెదవేగి), న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా పెదవేగి మండలం దుగ్గిరాల విడిది కార్యాలయంలో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ప్రభాకర్‌ను పలువురు నాయకులు, అధికారులు, మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి చింతమనేని వినతులు స్వీకరించి, వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.

కాలనీ రహదారిపై గోతులు పూడ్చివేత

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: గుండుగొలను గ్రామంలోని వందలాది ఇళ్లు ఉన్న వైఎస్‌ఆర్ కాలనీకి కాలువ గట్టే రహదారి, అది కూడా గోతులు పడి, రాళ్లు పైకి తేలి అవస్థలు పడుతున్న వైనంపై 'ఈనాడు'లో ఫిబ్రవరి 9న ప్రచురితమైన కథనంపై స్థానిక కూటమి నాయకులు స్పందించారు. కాలనీకి వెళ్లే కాలువ గట్టు రహదారిపై గోతులను గ్రావెల్ వేసి మంగళవారం పూడ్చారు.

శేషాచలానికి దారి చూపరూ..

పెదపాడు, న్యూస్‌టుడే : పెదపాడు మండలం గుడిపాడు పంచాయతీ శేషాచలపురం ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. గారపాటి సాంబశివరావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ గ్రామానికి డ్రెయిన్‌పై చప్టా నిర్మించారు. ఇది చాలకపోవడంతో పక్కనే మరో చప్టా నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. కొన్నేళ్ల తరువాత చప్టాలకు నిర్మించిన రక్షణ గోడలు శిథిలమయ్యాయి. దీంతో పాటు రెండు చప్టాల మధ్య ఖాళీ ప్రదేశం ఏర్పడటంతో రాత్రి సమయాల్లో కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రహదారిని నిర్మించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. దీనిపై ఇన్‌ఛార్జి పీఆర్ ఏఈ శివ మాట్లాడుతూ ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వివరించారు.

చెరువుగట్టు వెంబడే రహదారి

కొల్లేరు సమస్య పరిష్కరించాలని వినతి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొల్లేరు సమస్యను పరిష్కరించి అక్కడి ప్రజలను ఆదుకోవాలని కోరుతూ ఏపీ రాష్ట్ర వడ్డీల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేష్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కొల్లేరు ప్రజలు సాంప్రదాయ చేపల వేటలో సహజ సిద్ధమైన చేపలు దొరకక, చేపల చెరువులు ధ్వంసం చేయడంతో జీవనాధారాన్ని కోల్పోయి అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

అర్ధరాత్రి అందుబాటులో డ్రాప్ ఎట్ హోమ్ సేవలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అర్ధరాత్రి సమయాల్లో రవాణా సౌకర్యం లేక ఇబ్బంది పడే మహిళలకు జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటుందని పోలీసు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఒంటరిగా ఉన్నామని భయాందోళన చెందకుండా ఏలూరులోని పోలీస్ కంట్రోల్ రూమ్ 83329 50174 నంబరుకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు. రాత్రి 10 నుంచి తెల్లవారుజామున 4 గంటలు వరకు ఒంటరిగా ప్రయాణం చేసే మహిళల రక్షణ కోసం డ్రాప్ ఎట్ హోమ్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఆశ్రం సెంటర్‌లో ఒంటరిగా ఉన్న ఓ బ్యాంకు మహిళా ఉద్యోగి రక్షణ కోసం ఫోన్ చేస్తే తక్షణమే మహిళా రక్షణ బృంద సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని ఆమె ప్రయాణం సురక్షితంగా సాగేలా చర్యలు తీసుకున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: నేటి డిజిటల్ ప్రపంచంలో సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి చెందిన జిల్లా అదనపు ఇన్ఫర్మాటిక్స్ అధికారిణి పి.సుజాత అన్నారు. 'నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్'(ఎన్ఐసీ) ఆధ్వర్యంలో 'సైబర్ భద్రత' అనే అంశంపై మంగళవారం స్థానిక సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. చరవాణులకు వచ్చే ఓటీపీలను ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. తెలియని లింక్‌లపై ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దన్నారు. అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దన్నారు. ఎన్ఐసీ టెక్నికల్ అసోసియేట్లు ఎన్.మురళీకృష్ణ, పి.రవితేజ, సాంకేతిక ఇంజినీరు డి.శ్రీనివాస్ సైబర్ మోసాల బారిన పడకుండా ఉండేందుకు అనుసరించాల్సిన విధానాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

సొసైటీలో అవకతవకలపై విచారణ

పెదవేగి, న్యూస్‌టుడే : పెదవేగి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(పీఏసీఎస్)లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై డీసీవో అరిమిల్లి శ్రీనివాస్ మంగళవారం విచారణ చేపట్టారు. న్యాయవాది గుంటూరు బాబూ గణేష్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టినట్లు శ్రీనివాస్ తెలిపారు. సొసైటీ సభ్యుడు తిప్పభట్ల శ్రీరామ చంద్రమూర్తి(పెద్దరాముడు) పొలంపై రుణం తీసుకొని, ఏటా వడ్డీ చెల్లించడంతో రుణం ఎప్పటికప్పుడు రెన్యువల్ అవుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పెద్దరాముడు మృతి చెందారు. ఆ తర్వాత కూడా అతని పేరుపై రుణం రెన్యువల్ అయ్యింది. దీనిపై అప్పట్లోనే సహకార శాఖాధికారులు విచారణ నిర్వహించారు. మళ్లీ అదే విషయమై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు కె.నరసింహమూర్తి, జి. వెంకటేశ్వరరావు, సీనియర్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్, సొసైటీ కార్యదర్శి తాతా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విధిగా శిరస్త్రాణం ధరించాలి : సీఐ

ఉంగుటూరు : అవగాహన కల్పిస్తున్న రజనీకుమార్

ఉంగుటూరు, న్యూస్‌టుడే: చేబ్రోలు పోలీసులు ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎస్సై సూర్యభగవాన్ ఆధ్వర్యంలో ఉంగుటూరు టోలుగేటు వద్ద మంగళవారం శిరస్త్రాణం ధరించని ద్విచక్ర వాహనదారులతో శిరస్త్రాణాలు కొనిపించారు. నిడమర్రు సీఐ రజనీకుమార్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల్లో ఎక్కువ శాతం శిరస్త్రాణం ధరించకపోవడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరుగుతోందని వివరించారు. గణపవరం ఎస్సై మణి కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కలపర్రు(పెదపాడు), న్యూస్‌టుడే : రహదారి ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాల్సిన బాధ్యత ఉందని పెదపాడు ఎస్సై ఆర్.శ్రీను అన్నారు. కలపర్రు టోల్‌ప్లాజా వద్ద మంగళవారం ద్విచక్రవాహనదారులకు శిరస్త్రాణం వాడకంపై అవగాహన కలిగించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలను నడుపుతున్న పలువురు వాహనచోదకులతో అప్పటికప్పుడే వాటిని కొనుగోలు చేయించి వారిచే ధరింపచేశారు.

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: శిరస్త్రాణం లేకుండా ద్విచక్ర వాహనం నడపవద్దని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రమేశ్ సూచించారు. ఏలూరు సమీపంలోని వట్లూరు బైపాస్ రహదారి వద్ద మంగళవారం ద్విచక్ర వాహనాలను రవాణా శాఖాధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ మైనర్లు ద్విచక్ర వాహనాలను నడపకూడదన్నారు.

రైతులు ప్రకృతి వ్యవసాయ బాట పట్టాలి

మాట్లాడుతున్న వెంకటరత్నం

గణపవరం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం, ఆనందమయ జీవనం సాధ్యమని ప్రకృతి విభాగ ప్రాంతీయ సమన్వయకర్త గద్దె వెంకటరత్నం పేర్కొన్నారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ప్రణాళికపై మండలస్థాయి కన్వర్జన్స్ సమావేశం స్థానిక మహిళా సమాఖ్య భవనంలో మంగళవారం జరిగింది. ఏపీఎం అమీరున్నీసా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కోసం పచ్చిరొట్ట విత్తనాలపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి ఆర్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ మండలపరిధిలో 11 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో వీఏ, వీఏఏలు, సీసీలు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సాయం

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉగ్రవాద హింస, తీవ్రవాదం, సరిహద్దు కాల్పులు తదితర కారణాలతో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు జాతీయ బాలల నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తామని కలెక్టర్ వెట్రిసెల్వి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన పిల్లలకు 25 సంవత్సరాల వయసు వరకు విద్యకు సంబంధించిన మౌలిక అవసరాల కోసం ఆర్థిక సాయం అందిస్తారన్నారు. ఈ పథకాన్ని సమర్థంగా అమలు చేయడానికి జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారన్నారు. మరిన్ని వివరాలకు 08812-249883 నంబరులో సంప్రదించవచ్చని తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానము, అప్పనవీడు (గ్రామం) పెదపాడు (మండలం), ఏలూరు జిల్లా

సీల్డ్ టెండర్స్ / బహిరంగ వేలము కొరకు ప్రకటన

Rc.No. 51/2025-26 Date: 09-02-2026

వ. నెం.	వివరము	కాలపరిమితి	ధరావతు	టెండర్ షెడ్యూల్ ధర
1	శ్రీ స్వామివారి దేవస్థానమునందు లడ్డూ ప్రసాదం తయారీ (లేబర్ ఛార్జి) చేయు లైసెన్స్ హక్కు కొరకు	01-04-2026 నుండి 31-03-2027 వరకు (ఒక సంవత్సరం)	2,000/-	200/-
2	శ్రీ స్వామివారికి భక్తులు సమర్పించిన పంచెలు, శేష వస్త్రములు, ప్రోగు చేసుకొను హక్కునకు	01-04-2026 నుండి 31-03-2027 వరకు (ఒక సంవత్సరం)	2,000/-	200/-
3	శ్రీ స్వామివారి దేవస్థానము కౌంటర్ నందు ఆఫీసు కంప్యూటర్స్‌కు వాడుకొనుటకు పేపర్ రోల్స్ మరియు మెటీరియల్ సరఫరా చేయు లైసెన్స్ హక్కునకు	01-04-2026 నుండి 31-03-2027 వరకు (ఒక సంవత్సరం)	2,000/-	200/-
4	శ్రీ స్వామివారి అలంకరణ నిమిత్తం కావలసిన పట్టు వస్త్రములు శేష వస్త్రములు, వి.ఐ.పి.లకు కండువాలు, చీరలు, జాకెట్ ముక్కలు, సిబ్బంది యూనిఫాం మొదలగునవి సరఫరా చేయు లైసెన్స్ హక్కునకు	01-04-2026 నుండి 31-03-2027 వరకు (ఒక సంవత్సరం)	2,000/-	200/-

1) పైన ఉదహరించిన లైసెన్సు హక్కులు ఆంధ్రప్రదేశ్ దేవదాయ ధర్మదాయ శాఖ వారి ఉత్తర్వులు జి.ఒ.ఎం.ఎస్. నెంబరు లైసెన్సు రూల్స్ 866, తేది. 08-08-2003 మరియు జి.ఒ.ఎం.ఎస్.నెం. 426, తేదీ 9-11-2015 మరియు కమిషనరు, దేవదాయ ధర్మదాయ శాఖ వారి ఉత్తరువులు ఆర్.సి.నెంబరు 894/జె1/2019, తేది 28-01-2020ని అనుసరించి లైసెన్సు హక్కుల కొరకు టెండర్ / బహిరంగ వేలము దేవదాయ శాఖ అధికారుల, ధర్మకర్తల మండలి సమక్షములో జరుపబడును. 2) టెండర్ షెడ్యూల్ దేవస్థానము కార్యాలయము పనివేళలో ది. 11-02-2026 నుండి 15-02-2026 ఉ. 12 గంటల వరకు విక్రయించబడును. 3) సీల్డ్ టెండర్స్ దాఖలు చేయు తేది. 16-02-2026 ఉదయం 8 గం. నుండి 10 గం. వరకు అనంతరము బహిరంగ వేలం ఉదయం 11.00 గం.కు దేవస్థానము ప్రాంగణములో జరుగును. 4) మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలో ఉ. 9.00 నుండి సా. 5.30 తెలుసుకొనవచ్చును.

శ్రీ స్వామి వారి సేవలో....

అప్పనవీడు, 09-02-2026

సం/- పి.టి.వి.వి.సత్యనారాయణమూర్తి, కార్యనిర్వహణాధికారి, సెల్: 90596 94154

తల్లి మందలించిందని విద్యార్థిని ఆత్మహత్య

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరు ఇందిరమ్మకాలనీకి చెందిన 14 ఏళ్ల బాలిక ఏలూరు నగరంలోని బాలికోన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. తల్లి మందలించిందని ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయాల్లో చోరీ

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: గుండుగొలను గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న వివిధ ఆలయాల్లో సోమవారం రాత్రి చోరీ జరిగింది. గ్రామంలోని వినాయకుడి గుడి, గోపాల్ విలాస్ కూడలి వద్ద ఉన్న రామాలయంలలో హుండీలను చోరీ చేసేందుకు దొంగలు ప్రయత్నాలు చేసి తాళాలు పగులకొట్టారు. రామాలయంలో సుమారు రూ.15 వేల నగదును అపహరించారు. ఈవిషయమై ఆలయ కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై భీమడోలు పోలీసులు కేసు నమోదు చేశారు.

అవి ఇవి అన్నీ

ఎస్ఐవో నగర అధ్యక్షుడిగా సాజిద్.. ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: భారత విద్యార్థి ఇస్లామిక్ సంస్థ (ఎస్ఐవో) ఏలూరు నగర అధ్యక్షుడిగా మహ్మద్ సాజిద్ ఉల్లా ఎన్నికయ్యారని ఆ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అమీర్ యహీమా ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ నగర కోశాధికారిగా మహ్మద్ అమీన్, కార్యనిర్వాహక కార్యదర్శిగా మహ్మద్ ఉమర్ ఎన్నకయ్యారన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా సంఘ నాయకులు తెలిపారు.

కొల్లేరులో 20 వేల ఎకరాలకు మినహాయింపు ఇవ్వాలి.. నిడమర్రు, న్యూస్‌టుడే: కొల్లేరు అభయారణ్యంలో 20 వేల ఎకరాలను తొలగిస్తూ కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ జాతీయ వన్యప్రాణి బోర్డు తీర్మానం చేసినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని హైకోర్టులో రిట్ వేశామని పలువురు కొల్లేరు రైతులు తెలిపారు. 2018 మార్చి 27న జరిగిన జాతీయ వన్యప్రాణి బోర్డు సమావేశంలో తీర్మానం చేసినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.

సామాజిక సమస్యలపై అవగాహన అవసరం.. దెందులూరు, న్యూస్‌టుడే: వివిధ సామాజిక సమస్యలపై విద్యార్థుల్లో, సమాజంలో అవగాహన కల్పించడానికి ప్రారంభించిన పెడల్ ఫర్ ఫ్రీడమ్ సైకిల్ యాత్ర మంగళవారం గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలకు చేరుకుంది. ముఖ్య అతిథి, ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ జి.గిరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ నతానియేలు మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగి ఉన్నత శిఖరాలు అధిరో హించాలని సూచించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం.. ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు సర్వ జన ఆసుపత్రిలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు యునాని వైద్య విభాగం వైద్యాధికారి జి. రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందించనున్నట్లు ఆయన తెలిపారు.

రైతు సేవలకు పురస్కారం

నిడమర్రు, న్యూస్‌టుడే: అడవికొలను గ్రామానికి చెందిన భారతీయ కిసాన్ సంఘ రాష్ట్ర కార్యదర్శి పైడికొండల శివాజీ రైతులకు చేసిన సేవలకు గుర్తింపు లభించింది. విశ్వగురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డును ఈనెల 8న హైదరాబాద్‌లో ప్రదానం చేసినట్లు శివాజీ మంగళవారం విలేకరులకు తెలిపారు.

పోస్టు కార్డుల ఉద్యమం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ ఏలూరు మండలశాఖ ఆధ్వర్యంలో పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టినట్లు జిల్లా కార్యదర్శి నంబూరి రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు పోస్టు కార్డులు పంపారని తెలిపారు.



పోలవరం

•పోలవరం • చింతలపూడి

నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

చింతలపూడి, న్యూస్‌టుడే: వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీపీ బాణావతు రాంబాబు అన్నారు. మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ మండలంలో పంచాయతీల వారీగా నీటి ఎద్దడి తలెత్తే గ్రామాలను గుర్తించి పంచాయతీ కార్యదర్శులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు తమకు పెండింగ్‌లో ఉన్న నెలవారీ భత్యాలను విడుదల చేయాలని కోరారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులపై వివరించారు. జడ్పీటీసీ సభ్యులు మొగులమాటి నీరజ, ఉపాధ్యక్షులు గుత్తా కిశోర్, ఎంపీడీవో కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

'వ్యాపార సముదాయం నిర్మించడం తగదు'

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలంలోని ఎస్టీ బాలుర కళాశాలకు చెందిన వసతిగృహ స్థలంలో వ్యాపార సముదాయం నిర్మించడం తగదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ అన్నారు. ఆ సంఘ జిల్లా ముఖ్య నాయకుల సమావేశాన్ని మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ శిథిల దశలో ఉన్న ఎస్టీ బాలుర వసతి గృహంలో కొత్త భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సి ఉండగా ఆ స్థలంలో వ్యాపార సముదాయం నిర్మించాలని ఐటీడీఏ అధికారి నిర్ణయించడం సరికాదన్నారు. ఇప్పటికే బుట్టాయగూడెం మండలంలోని విద్యార్థులు ఇంటర్, డిగ్రీ చదువుకు రాజమహేంద్రవరం, కాకినాడ తదితర ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. పి.సతీశ్, కె.అమూల్య, ఎస్.శివాజీ, జి.రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కబడ్డీ టోర్నమెంట్‌కు ముగ్గురు పీడీలు

పోటీల్లో పాల్గొన్న రాణి, గంగచెల్లమ్మ, సత్యవతి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో చండీగఢ్‌లో జరుగుతున్న అఖిల భారత సివిల్ సర్వీసెస్ మహిళా కబడ్డీ టోర్నమెంట్‌కు జిల్లా నుంచి ముగ్గురు మహిళా ఫిజికల్ డైరెక్టర్లు వెళ్లారు. జీలుగుమిల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల పీడీ మడి గంగచెల్లమ్మ, బుట్టాయగూడెం మండలం తెల్లంవారిగూడెం బాలికల ఆశ్రమ పాఠశాల పీడీ తెల్లం సత్యవతి, చింతలపూడి మండలం ప్రగడవరం జడ్పీ ఉన్నత పాఠశాల పీడీ పోతర్లంక రాణి అక్కడకు వెళ్లారు. సోమవారం ప్రారంభమైన ఈ పోటీలు ఈ నెల 14 వరకు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ బృందం నుంచి తాము ఇప్పటికే నాలుగు టీంలతో తలపడి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నట్లు గంగచెల్లమ్మ చరవాణి ద్వారా 'న్యూస్‌టుడే'కు తెలిపారు. నాలుగేళ్లుగా తాము ఈ పోటీల్లో పాల్గొంటూ బహుమతులు సాధిస్తున్నట్లు పేర్కొన్నారు.

అటు వేదన.. ఇటు రోదన..!

చింతలపూడిలో సమస్యల నడుమ శవపరీక్షా కేంద్రం

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి పట్టణంలోని శవ పరీక్షా కేంద్రం భవనం శిథిలావస్థకు చేరడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. భవనం నిర్మించి ఏళ్లు గడుస్తున్నా.. ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ప్రజాసంఘాల నాయకులు చెబుతున్నారు. దీంతో భవనం గోడలు, చుట్టూ ఉన్న ప్రహరీ మొత్తం శిథిలస్థితికి చేరాయి. నాలుగు మండలాల్లో జరిగే హత్యలు, ఆత్మహత్యలు, అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వారి మృతదేహాలకు పంచనామా నిమిత్తం ఇక్కడికి తరలిస్తుంటారు. శిథిల భవనంలో ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో ఇక్కడికి వచ్చే మృతుల బంధువుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఎదురు చూస్తున్నా.. ఆ పనులు ఎప్పటికి పూర్తవుతాయో అర్థం కావడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

పాత భవనంలో ఇలా..

భరించలేని దుర్వాసన.. శవపరీక్ష కేంద్రం భవనం సమీపంలో చెత్త సంపద కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పట్టణంలో సేకరించిన వ్యర్థాలను అక్కడికి తరలిస్తున్నారు. పరిసరాలు మొత్తం అపరిశుభ్రంగా మారడంతోపాటు ఆ ప్రాంతం మొత్తం భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. మృతదేహాలకు శవపరీక్షలు జరిగే సమయంలో అక్కడ కాసేపు నిలబడదామంటే ముక్కు మూసుకోవాల్సి వస్తోందని మృతుల బంధువులు ఆవేదన చెందుతున్నారు. తమ వారిని కోల్పోయిన బాధతోపాటు ఇక్కడి దుర్గంధంతో ఆ ప్రాంతంలో నిలబడలేకపోతున్నామని వాపోతున్నారు. అక్కడ వేచి ఉండే వారికి కనీస వసతులైన తాగునీరు, కూర్చోవడానికి బల్లలు లేకపోవడంతో మరింత ఇబ్బంది పడుతున్నామని మృతుల బంధువులు చెబుతున్నారు.

పరిసరాలు శుభ్రం చేస్తాం.. శవ పరీక్షా కేంద్రం వద్ద పరిసరాలు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లుతాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పిస్తాం. త్వరలోనే వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తుంది. - **విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్, చింతలపూడి**

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ? జంగారెడ్డిగూడెం పట్టణంలోని పేరంపేట రోడ్డులో మురుగు కాలువలు పూడిక తీయలేదు. దీంతో దుర్గంధం వెదజల్లుతోంది. - **చందు, జంగారెడ్డిగూడెం**
✔ పూడిక తీయిస్తాం.- **కేవీ రమణ, కమిషనర్**

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలో సుప్రియన్‌పేటకు వెళ్లే రహదారి గుంతలమయమై ఇబ్బందికరంగా మారింది. - **ప్రతాప్**
✔ రహదారి గుంతలు పూడ్చేసి సమస్య పరిష్కరిస్తాం. - **రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**

చింతలపూడి, న్యూస్‌టుడే: ? రాఘవాపురంలోని డ్రెయిన్లను సక్రమంగా శుభ్రం చేయడం లేదు. - **సురేశ్, యర్రగుంటపల్లి.**
✔ శుభ్రం చేసేలా చర్యలు చేపడతాం. - **కామేశ్వరి, ఎంపీడీవో**

మండల వ్యవసాయాధికారిగా మీనాకుమారి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: టి.నరసాపురం మండల వ్యవసాయాధికారిణిగా కె.మీనాకుమారి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఏలూరు వ్యవసాయశాఖ కార్యాలయం సాంకేతిక విభాగంలో వ్యవసాయాధికారిణిగా పని చేసి, బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఏవోగా పనిచేసిన ప్రియాంక బదిలీపై కోటరామచంద్రాపురం వెళ్లారు.

సెల్‌టవర్ వద్దని వినతి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: తమ గ్రామం మధ్యలో సెల్‌టవర్ ఏర్పాటు చేయకుండా నిలువరించాలని కోరుతూ రాజుపోతేపల్లికి చెందిన పలువురు టి.నరసాపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతి పత్రాన్ని తహసీల్దార్ సత్య సాయిబాబాకు అందజేశారు.

నేడు పట్టిసీమలో ఆఖరి సమావేశం

పోలవరం, న్యూస్‌టుడే: గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం జంగారెడ్డిగూడెం ఆర్డీవో, ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఎంవీ. రమణ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో చివరి సమావేశం పట్టిసీమలో నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సాయిరాజు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని తెదేపా మండల అధ్యక్షుడు లంకా సత్యనారాయణ అన్నారు. తెదేపా మండల అనుబంధ సంఘాల సమావేశం మంగళవారం ద్వారకాతిరుమలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

12న వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

చింతలపూడి, న్యూస్‌టుడే: పట్టణంలోని విద్యుత్తు సబ్‌డివిజన్ కార్యాలయంలో ఈ నెల 12న నిర్వహించనున్న విద్యుత్తు సమస్యల పరిష్కార వేదిక(సీజీఆర్‌ఎఫ్) కార్యక్రమాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జంగారెడ్డిగూడెం ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జంగారెడ్డిగూడెంలో పొగాకు తోటను పరిశీలిస్తున్న విశ్వశ్రీ

నాణ్యమైన పొగాకు పండించాలి: ఈడీ

జంగారెడ్డిగూడెం పట్టణం,కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: సీటీఆర్‌ఐ నిబంధనలు, సూచనలు మేరకు నాణ్యమైన పొగాకు పండించాలని పొగాకు బోర్డు కార్యనిర్వహక అధికారి బి.విశ్వశ్రీ అన్నారు. జంగారెడ్డిగూడెంలోని పొగాకు రైతులు అల్లూరి రామకృష్ణ, కూచిపూడి రమేశ్‌లకు సంబంధించిన పొగాకు తోటలను ఆమె మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పొగాకు బోర్డు సూచించిన పరిమితి మేరకు పంటను పండించాలని సూచించారు. కొయ్యలగూడెం వేలం కేంద్రం పరిధిలోని సీతంపేటలో ఎన్‌వీ రాఘవరావు, బయ్యనగూడెంలోని పారేపల్లి సూరిబాబు పొలాల్లో పొగాకు తోటలను ఆమె పరిశీలించారు. ఈడీ విశ్వశ్రీకి రైతులు శ్రీవారి చిత్రపటాన్ని అందించి సత్కరించారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు కార్యదర్శి వేణుగోపాల్, బోర్డు ఆర్‌ఎం.జీఎల్‌కే ప్రసాద్, వేలం నిర్వహణాధికారులు తదితరులు పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెంలోని గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని పొగాకు బోర్డు ఈడీ బి.విశ్వశ్రీ దర్శించుకున్నారు.

రోగులకు అసౌకర్యం కలగకుండా సేవలు

చింతలపూడి, న్యూస్‌టుడే: ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వైద్యులు సేవలందించాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మంగళవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరలోనే పూర్తవుతాయన్నారు. వైద్యుల కొరత కూడా తీరడంతో రోగులకు నాణ్యమైన సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అనంతరం వార్డుల్లోకి వెళ్లి రోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొండ్రు దేవా, గుమ్మిశెట్టి భారతి తదితరులు పాల్గొన్నారు.

★ నగర పంచాయతీలో పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. నగర పంచాయతీకి నూతనంగా వచ్చిన ఆరు చెత్త రిక్షాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.

★ ఫాతిమాపురంలో నగరవనం నిర్మాణ పనులను ఎమ్మెల్యే రోషన్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో సందీప్ రెడ్డి, రేంజర్ హరగోపాల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్

చెస్ టోర్నమెంటుకు ఎంపిక

టి.నరసాపురం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ఫిడే ఓపెన్ రాపిడ్ రేటింగ్ చెస్ టోర్నమెంటుకు టి.నరసాపురం మండలం చిన్నగుర్వాయిగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థిని గుడికందుల చిరస్వి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.కన్నయ్య తెలిపారు.

లచ్చపేటను వేలేరుపాడులో కలపండి

కుక్కునూరు,న్యూస్‌టుడే: కుక్కునూరు మండలంలో ఉన్న లచ్చపేట ఆదివాసీ గ్రామాన్ని వేలేరుపాడు మండలంలో కలపాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

తాగునీటి సమస్య పరిష్కారమే ధ్యేయం

కొయ్యలగూడెం, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. రామానుజపురం, వేదాంతపురం, సరిపల్లి గ్రామాల్లో జలజీవన్ మిషన్ కింద మంజూరైన నిధులతో చేపట్టనున్న తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులను ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం సరిపల్లిలో నిర్వహించిన సభలో మాట్లాడారు. ★ తమ గ్రామంలో దెబ్బతిన్న ప్రధాన రహదారిని నిర్మించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు ధర్మారావుపేట గ్రామ వాసులు మొరపెట్టుకున్నారు. తమ గ్రామం మీదుగా మంగళవారం ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యేను ఆపి విన్నవించారు. ★ అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు జీలుగుమిల్లి, కొయ్యలగూడెం మండలాల్లో వినతిపత్రాలు అందజేశారు.

రామానుజపురంలో ట్యాంకు శంకుస్థాపనలో పాల్గొన్న చిర్రి బాలరాజు

దామరచర్లలో ఎల్‌ఈడీ వెలుగులు

కుక్కునూరు, న్యూస్‌టుడే: ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌యాదవ్ నిధులతో మండలంలోని దామరచర్ల గ్రామానికి ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటుచేశారు. రూ.5లక్షలు వ్యయంతో 230 దీపాలు రాగా వాటిని మంగళవారం తెదేపా మండలాధ్యక్షుడు ములిశెట్టి నాగు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు గ్రామానికి అందజేశారు.

లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ నిరసన

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను మార్చాలని కోరుతూ.. సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిరసన ప్రదర్శన చేపట్టారు.

నాగవాసుకు సన్మానం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఓ వైపు ఉద్యోగం చేస్తూ.. మరో వైపు అంతర్జాతీయ పోటీల్లో రాణిస్తున్న నాగవాసును ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సబ్ డీఎఫ్‌వో వెంకటసుబ్బయ్య అన్నారు. పూణేలో జరిగిన మాస్టర్స్ నేషనల్ రేస్ వాకింగ్ పోటీల్లో జంగారెడ్డిగూడెం అటవీ సెక్షన్ అధికారి సుంకర నాగవాసు బంగారు పతకాన్ని సాధించడంతో స్థానిక కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

చింతలపూడి, న్యూస్‌టుడే: లింగపాలెం ఎంఈవో రవీంద్ర ఎడవల్లిలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నాణ్యతలో రాజీ పడవద్దన్నారు. అనంతరం పాఠశాలలోని దస్త్రాలను ఆయన పరిశీలించారు.

'అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం వద్దు'

కుక్కునూరు, న్యూస్‌టుడే: దేశ ప్రజలను మోసగించేదిగా ఉన్న అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని కోరుతూ మంగళవారం సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో కుక్కునూరు మండలంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలంటూ ప్రచారం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చాలంటూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం పలు పాఠశాలల వద్ద గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ మండల కార్యదర్శి సరంగుల రమేశ్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చాలని ప్రచారం చేశారు.

గుంతల దారి.. అద్దంగా మారి..

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని అశ్వారావుపేట రోడ్డును బైపాస్ వరకు కలిపేందుకు గతంలో నూతన రహదారిని నిర్మించగా..ఓ కి.మీ. ఉండగా నిర్మాణ పనులు నిలిపివేశారు. దీంతో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి కాకర్ల జంక్షన్ వరకు గల రహదారి భారీ గోతులు పడి ప్రయాణించేందుకు వాహనదారులు ఏళ్ల తరబడి నరకం చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్‌అండ్‌బీ నిధులు రూ.80 లక్షలు మంజూరు కావడంతో కొద్ది రోజుల కిందట పనులు చేపట్టి నూతన రహదారిని నిర్మించారు. దీంతో రహదారి అద్దంలా మారడంతో వాహన చోదకులు సాఫీగా తమ ప్రయాణం సాగిస్తున్నారు.

శిరస్త్రాణాలతోనే ప్రాణరక్షణ

జంగారెడ్డిగూడెం పట్టణం, కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణం ధరించి రాకపోకలు సాగించాలని ట్రాఫిక్ ఎస్సై కుటుంబరావు అన్నారు. జంగారెడ్డిగూడెంలోని 'దేవరపల్లి - తల్లాడ' జాతీయ రహదారిపై మంగళవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిరస్త్రాణం లేని 50 మంది వాహనదారులతో నూతన శిరస్త్రాణాలు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వాహనదారులకు ఎస్సై కౌన్సెలింగ్ ఇచ్చారు. కొయ్యలగూడెంలో శిరస్త్రాణాలు లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు ఎస్సై వి.చంద్రశేఖర్ కౌన్సెలింగ్ ఇచ్చారు.

జంగారెడ్డిగూడెంలో కౌన్సిలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ ఎస్సై

కలుపు మందు కొడితే.. పంట ఎండిపోయింది!

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మొక్కజొన్న చేలో కలుపు మందు పిచికారీ చేస్తే ఆ పంట ఎండిపోయిందని బాధిత రైతు చేసిన ఫిర్యాదుతో అప్రమత్తమైన మండల వ్యవసాయాధికారి పోశారావు సిబ్బందితో కలిసి మంగళవారం ఆ పంటను పరిశీలించి వివరాలు సేకరించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పొంగుటూరుకు చెందిన రైతు రాజనాల సత్తిబాబు చొప్పరామన్నగూడెంలో ఆరెకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఇటీవల ఆ చేనుకు కలుపు మందు పిచికారీ చేయగా పంట ఎండిపోయి, కుచించుకుపోయింది. పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి కలుపు మందు కొనుగోలు చేసిన బిల్లులను పరిశీలించారు. అనంతరం మందును విక్రయించిన కొయ్యలగూడెంలోని దుకాణం వద్ద ఆ కలుపు మందు నమూనాలను సేకరించి పరీక్షల కోసం అమరావతిలోని కోడింగ్ కేంద్రానికి పంపామని వ్యవసాయాధికారి చెప్పారు.

దెబ్బతిన్న చేను పరిశీలిస్తున్న పోశారావు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: అరిపాటిదిబ్బలు ఉపకేంద్రం పరిధిల్లో ఆర్‌డీఎస్‌ఎస్ పనుల నిమిత్తం పొంగుటూరు, కన్నాయగూడెం గ్రామాల్లో బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.అహ్మద్‌ఖాన్ తెలిపారు.

సారా తయారీ స్థావరాలపై దాడులు

ఏలూరు గ్రామీణ; న్యూస్‌టుడే: ఎక్సైజ్ పోలీసు అధికారులు జంగారెడ్డిగూడెం స్టేషన్ పరిధిలోని నాటు సారా తయారీ స్థావరాలపై మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 17 లీటర్ల నాటు సారా, 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 8 మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.ఆవులయ్య తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జరిమానా

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: లక్కవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన కేసుల్లో ముగ్గురికి జంగారెడ్డిగూడెం స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ నక్కా వెంకటేశ్వర్లు జరిమానాలు విధించినట్లు ఏఎస్సై భాస్కరరావు మంగళవారం తెలిపారు. ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున జరిమానాలు విధించినట్లు ఆయన చెప్పారు.

లక్ష్యం ఘనం.. ఆచరణ శూన్యం

పోషణ వాటికల నిర్వహణ గాలికి..

వేలేరుపాడు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించేందుకు గతేడాది చేపట్టిన పోషణ వాటికల నిర్వహణ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. తొలినాళ్లలో ఆయా కేంద్రాల్లో ఓ మోస్తరుగా కూరగాయలు, ఆకుకూరలు పండించినప్పటికీ నీటి సదుపాయం లేకపోవడంతోపాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, సంబంధిత అధికారుల అలసత్వంతో పథకం మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది.

128 కేంద్రాల్లో.. పోలవరం నియోజకవర్గంలోని కొయ్యలగూడెం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, టి.నరసాపురం, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని 573 అంగన్‌వాడీ కేంద్రాలకు గాను, సక్షం పథకం ద్వారా సొంత భవనం, పక్కన విశాల స్థలం కలిగిన 128 అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిక చేశారు. దీనిలో భాగంగా ఎరువులు, పురుగు మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయలు, ఆకుకూరలు పండించేందుకు ఒక్కో కేంద్రానికి రూ.10 వేలు కేటాయించారు. ఆ మొత్తాన్ని భూమి చదును, సారవంతమైన మట్టి, ఎరువు తోలించేందుకు ఖర్చు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో మూడు నెలల పాటు ఆయా కేంద్రాల్లో వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరల సాగు చేపట్టారు. నీటి సరఫరా లేకపోవడంతో వర్షాకాలంలో మాత్రమే కూరగాయలు, ఆకుకూరలు పండించారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక ఆయా కేంద్రాల కార్యకర్తలు, అధికారులు పోషణ వాటికల నిర్వహణ గాలికొదిలేయడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.

కమ్మరిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో ఇలా..

పునరుద్ధరణకు చర్యలు.. 'పోషణ వాటికల పునరుద్ధరణకు అన్ని కేంద్రాల కార్యకర్తలు, ఆయాలకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం. పథకం పూర్తిస్థాయిలో అమలయ్యేందుకు తరచూ ఆయా కేంద్రాలకు సందర్శించి సూచనలు, సలహాలు అందిస్తాం.' అని కుక్కునూరు సీడీపీవో అనంతలక్ష్మి తెలిపారు.

కాంటూర్‌ల పేరుతో కాలయాపన వద్దు

ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి

కుక్కునూరు, న్యూస్‌టుడే: పోలవరం పునరావాస ప్రక్రియలో కాంటూర్‌ల పేరుతో కాలయాపన చేస్తున్నారని పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి ఆరోపించారు. ఆయన కుక్కునూరులో పర్యటించిన సందర్భంగా లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రభుత్వం చెబుతున్న పునరావాస ప్రక్రియను పరిశీలిస్తే మూడు దశల్లో ఉందన్నారు. ఇప్పటికీ మొదటిదశ 41.15 కాంటూర్‌లో పునరావాసం పూర్తికాలేదన్నారు. ఇక మిగిలిన రెండు దశలు పూర్తిచేయాలంటే మరో దశాబ్దం పట్టే సూచనలు ఉన్నాయని చెప్పారు. అనంతరం ఆయన కుక్కునూరులోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. మరుగుదొడ్లు, స్నానాల గదులు, నిద్రించే గదులు లేక బాలికల అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరగతి గదుల్లోనే నిద్రించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు.

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న గోపీమూర్తి

రామభక్తుల పాదయాత్ర

కుక్కునూరు,న్యూస్‌టుడే: భద్రాద్రి దివ్య రథోత్సవ పాదయాత్ర మంగళవారం కుక్కునూరు మండలంలో కొనసాగింది. కాకినాడ జిల్లా గొంచాల గ్రామం నుంచి ఈ నెల 3న బయలుదేరిన ఈ యాత్రకు కుక్కునూరు మండలంలో భక్తులు ఘనస్వాగతం పలికారు. ఉదయం కుక్కునూరు సమీపంలోకి చేరుకున్న ఆ భక్తులకు మండల తెదేపా అధ్యక్షుడు ములిశెట్టి నాగు అల్పాహారం అందించారు. మధ్యాహ్నం 12 గంటలకు కొండపల్లి గ్రామంలో ఆయనే భోజనాలు ఏర్పాటు చేశారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: భార్య పుట్టింటికి వెళ్లిపోయిందన్న మనస్తాపంతో బుట్టాయగూడెం మండలం రంగనాయకమ్మ కాలనీలో ఒక వ్యక్తి మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై దుర్గా మహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. మానుకొండ చందు(37)కు తెలంగాణ రాష్ట్రం అశ్వారావుపేట మండలం దమ్మపేటకు చెందిన ప్రవీణతో 14 సంవత్సరాల కిందట వివాహమయ్యింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. చందు తాగుడుకు బానిసై తరచూ భార్యతో గొడవలు పెట్టుకుంటూ వేధిస్తున్నాడు. ఇది తట్టుకోలేక భార్య పిల్లలను తీసుకుని పది రోజుల కిందట పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపం చెందిన చందు ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ట్రక్కు తిరగబడి ఒకరి మృతి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ట్రాక్టరు ట్రక్కు తిరగబడి కూలీ మృతి చెందాడు. జంగారెడ్డిగూడెం ఎస్సై వీరప్రసాద్ కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన జాలా ప్రసాద్ (49) వ్యవసాయ కూలీగా పనిచేస్తుంటాడు. సోమవారం రైతు సింహాచలంకు చెందిన పొగాకు తోటలో ప్రసాద్ పనికెళ్లాడు. అక్కడి నుంచి ట్రాక్టర్‌లో పొగాకు వేసుకుని ప్రసాద్ వెళ్తుండగా.. స్థానిక రాజారాణి కల్యాణ మండపం సమీపంలో ప్రమాదవశాత్తు ట్రక్కు తిరగబడింది. ఘటనలో ప్రసాద్ తీవ్ర గాయాలతో ఘటన స్థలిలోనే మృతిచెందాడు. దీనిపై ప్రసాద్ భార్య రత్నకుమారి ఫిర్యాదు మేరకు సోమవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

గొలుసు చోరీ దొంగ అరెస్టు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఒంటరి వృద్ధురాలిపై దాడిచేసి బంగారు గొలుసు లాక్కెళ్లిన దొంగను తడికలపూడి పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు జంగారెడ్డిగూడెం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఏఎస్పీ సుస్మిత విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కామవరపుకోట మండలం పాతూరు బీసీ కాలనీకి చెందిన వృద్ధురాలు కలకోటి వెంకటసత్యవతి భర్త చనిపోవడంతో ఓ ఇంట్లో ఒంటరిగా నివాసముంటున్నారు. అదే అదనుగా భావించిన కామవరపుకోట గ్రామం పాతూరుకు చెందిన అడవికొట్టు వెంకటేశ్వరరావు అలియాస్ చక్రి అలియాస్ అంజి ఈ నెల 7న రాత్రి వెంకట సత్యవతి ఇంటికి వెళ్లి తలుపు తట్టాడు. దీంతో తలుపు తెరిచిన వెంకట సత్యవతిపై వెంకటేశ్వరరావు దాడిచేసి వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును లాక్కుని అక్కడి నుంచి పారిపోయాడు. అయితే నిందితుడు ముఖానికి రుమాలు(గుడ్డ) కట్టుకుని ఉండటంతో వృద్ధురాలు గుర్తించలేకపోయింది. దీంతో బాధితురాలు తడికలపూడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. జంగారెడ్డిగూడెం సీఐ ఎంవీ సుభాశ్, ఎస్సై చెన్నారావులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టగా.. కామవరపుకోట గ్రామ శివారులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న అడవికొట్టు వెంకటేశ్వరరావును అదుపులోనికి తీసుకున్నారని ఏఎస్పీ తెలిపారు. విచారణలో భాగంగా ఒంటరి వృద్ధురాలిపై దాడిచేసి బంగారు గొలుసు కాజేసిన విషయం తేలిందన్నారు. నిందితుడు వెంకటేశ్వరరావు వద్ద నుంచి 14.600గ్రాముల బంగారు గొలుసు, ఇనుప రాడ్డు, ఓ ద్విచక్ర వాహనం, చరవాణి స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ వివరించారు. కేసు ఛేదనకు కృషి చేసిన సీఐ ఎంవీ సుభాశ్, తడికలపూడి ఎస్సై చెన్నారావు, ఏఎస్సై సంపత్‌కుమార్, పీసీలు ఎస్కే షాన్, ఎన్.రమేశ్, ఎ.సుధీర్‌లను ఆమె అభినందించారు.

నిందితుడిని చూపుతూ వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ

రోడ్డు ప్రమాదంపై కేసు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంపై జంగారెడ్డిగూడెం పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఎస్సై వీరప్రసాద్ కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెం గ్రామానికి చెందిన కోమటికుంట రామకృష్ణ ఈ నెల 8న ద్విచక్ర వాహనంపై జంగారెడ్డిగూడెం వచ్చాడు. తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి సమీపానికి వచ్చేసరికి రామకృష్ణను.. మరో ద్విచక్ర వాహనం ఎదురుగా ఢీకొట్టింది. ఘటనలో రామకృష్ణకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు అతడిని తొలుత జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రికి.. అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. దీనిపై క్షతగాత్రుడు రామకృష్ణ కుమారుడు హరీశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పబ్లిక్ ప్రకటన

ఇందుమూలముగా ప్రజలకు, భక్తులకు తెలియజేయునది ఏమనగా, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, యర్రంపేట గ్రామములో వేంచేసియున్న శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం మరియు వాటి స్థిర, చర ఆస్తులను హిందూ దేవదాయ, ధర్మదాయ శాఖ పరిధిలోనికి చేర్చి ఆంధ్రప్రదేశ్ ఛారిటబుల్ మరియు హిందూ రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ మరియు ఎండోమెంట్ చట్టం 1987 (చట్టం నెం.30/1987)నందలి సెక్షన్ 6 ప్రకారం పబ్లికేషన్ మరియు సెక్షన్ 43 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయుటకు గాను ఆలయ కమిటీ మరియు అర్చకులు కోరిన మేరకు నిర్ణయించడం జరిగినది.

కావున ఇందువిషయమై ఎవ్వరికైననూ ఏదైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన ఇచ్చిన తేదీ నుండి పది(10) రోజుల లోపుగా లిఖితపూర్వకముగా శ్రీయుత జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్, దేవదాయ, ధర్మదాయ శాఖ, ఏలూరు వారికి అందజేయగలరు.

సం/- ఛైర్మన్, శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం, యర్రంపేట

(c) eenadu

బఠాని సైజులో మామిడి పిందెలు ఉన్నప్పుడు నీటి తడులు అవసరం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మామిడి పిందెలు బఠాని సైజులో ఉన్నప్పుడు నీటి తడులు అవసరమని నూజివీడు ఉద్యాన నాధికారిణి ఆర్.హేమ తెలిపారు. మంగళవారం నూజివీడు మండలం హనుమంతులగూడెం, తుక్కులూరుగవల్లి, ముక్కొల్లుపాడు గ్రామాల్లో మామిడి రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా తోటలలో తేనె మంచు పురుగు నివారణ, బూడిద తెగులు, పక్షి కన్ను తెగులు, మసి మంగులకు పలు సూచనలు ఇచ్చారు.

హనుమంతులగూడెంలో రైతులకు సూచనలిస్తున్న ఉద్యానాధికారిణి హేమ

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య

మండవల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధనతో ఉత్తమ స్థాయి విద్య అందుతోందని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సీహెచ్ పిచ్చేశ్వరరావు మాస్టారు అన్నారు. ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం.. పాఠశాలలను బలోపేతం చేద్దాం అనే నినాదంతో యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పెరికేగూడెంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాలల్లో ఉన్న వసతులు, మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు ప్రభుత్వం అందిస్తున్న ఇతర విద్యా సంబంధ పథకాలపై అవగాహన కల్పించారు. ఇందులో యూటీఎఫ్ నాయకులు శ్రీనివాస్, ఆనంద్, రాజేశ్, మస్తాన్, సుబ్రమణ్యం, హెచ్‌ఎం కనకదుర్గ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న యూటీఎఫ్ నాయకులు

కనులపండువగా సుబ్రహ్మణ్యేశ్వరుడి కల్యాణం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కారం మిల్లు వీధి లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో వార్షిక కల్యాణ మహోత్సవం మంగళవారం కనుల పండువగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ గూడూరు రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణ క్రతువు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నిర్వాహకులు మల్లంపల్లి కొండలరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రమశిక్షణ.. స్కౌట్స్‌తో సాధన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువులతో పాటు సేవాభావం, దేశభక్తి, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు పెంపు, సమాజంలో నడవడిక తదితర రంగాల్లో విద్యార్థులను రాణించేలా సమగ్ర శిక్షా పీఎంశ్రీ పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను ఏర్పాటు చేసింది. నూజివీడులోని ఎస్‌ఆర్‌ఆర్ పాఠశాలలో విద్యార్థులు ఇందులో ఉత్సాహంగా చేరారు. పరీక్ష పే చర్చ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సైతం విద్యార్థులకు మార్కులపై వ్యామోహం వద్దు. జీవన నైపుణ్యాల మెరుగు దృష్టి సారించండి అని దిశా నిర్దేశం చేశారు. ఇందుకు అనుగుణంగా స్కౌట్స్ ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. పాఠశాలల్లో జరిగే వివిధ కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతారు. జిల్లాలో 53 పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలు అవుతోంది.

పీఎంశ్రీ పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏర్పాటుకు రూ.50 వేలు చొప్పున మంజూరు చేశారు. పాఠశాలలోని ఇద్దరు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఇందుకు రూ.10 వేలు కేటాయించారు. ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులతో చేయిస్తారు. రూ.30 వేలతో స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరిన విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించారు. రూ.10 వేలతో క్యాంపునకు తీసుకువెళతారు.

సమాజంతో సంబంధాలు మెరుగు

సమాజంతో సంబంధాలు మెరుగు పడతాయి. ఇటీవల సరస్వతీ ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నాం. అక్కడ భక్తులను లైన్‌లో పంపడం, ప్రసాదాలు పంపిణీ, భోజనాల వద్ద నిలబడి అందరికి ఆహారం, తాగు నీరు అందించాం. అందరు సరదాగా ఈ కార్యక్రమం నిర్వహించాం. - నాగరాజు నాయక్, భరత్‌కుమార్

క్రమశిక్షణ అలవడుతుంది..

మేము క్రమశిక్షణ విషయంలో జాగ్రత్తగా ఉంటాం. ఉపాధ్యాయులు పలు సూచనలు, సలహాలు అందిస్తున్నారు. వాటిన్నింటిని ఇప్పటినుంచే అవగాహన చేసుకుంటున్నాం. ఇతర విద్యార్థులకు ఆదర్శంగా ఉండేలా మా వంతు కృషి చేస్తాం. - కార్తీక్, వీరేంద్ర

దేశభక్తి పెరుగుతుంది..

భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా దేశభక్తి పెంపొందుతుంది. మాతో పాటు ఇతర విద్యార్థుల్లోనూ దీన్ని కల్పిస్తాం. ఇతరులతో కలిసి పనిచేయడం, సమయానికి రావడం, గౌరవం ఇవ్వడం తెలుస్తుంది. అదనంగా సేవా కార్యక్రమాలున్నాయి. సర్టిఫికెట్ వల్ల ప్రయోజనం ఉండటంతో ఇందులో చేరి శిక్షణ పొందుతున్నాం. - జశ్వంత్, రవీంద్ర

నాయకత్వ లక్షణాలు అబ్బుతాయి..

సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అబ్బుతాయి. సమాజంలో ఎలా ప్రవర్తించాలో అవగాహన ఉంటుంది. విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదుగుతారు.
- ఎ.రామకృష్ణ, స్కౌట్స్ ఇన్‌ఛార్జి, ఎస్‌ఆర్‌ఆర్ పాఠశాల, నూజివీడు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు: 80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు: 93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు: 73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి: 90594 84862	ముదినేపల్లి: 8008574693

కైకలూరు, న్యూస్‌టుడే: ? కైకలూరు బీసీ బాలుర వసతి గృహం రోడ్డులో కొన్ని రోజులుగా చెత్త సేకరించడం లేదు. పలు చోట్ల చెత్త కుండీలు నిండి వ్యర్థాలు రోడ్డుపై చిందరవందరగా పడి ఉన్నాయి. దుర్వాసన వెదజల్లుతోంది. - కేశవ్, కైకలూరు
✔ వెంటనే సమస్య పరిష్కరిస్తాం. - ఫణిరాజకుమారి, ఈవో

ఆయుర్వేద ఆసుపత్రికి రూ.25 లక్షలు

ముసునూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెదేపా మండలాధ్యక్షుడు గద్దె రఘు, గ్రామ అధ్యక్షుడు రంగు వాసు, నియోజకవర్గ జనసేన నాయకుడు పాశం నాగబాబు అన్నారు. ముసునూరు మండలం రమణక్కపేటలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల అభివృద్ధికి మంత్రి పార్థసారథి రూ.25 లక్షలు కేటాయించారు. నాయకులు మంగళవారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేట్ స్థాయిలో పేద, మధ్య తరగతి వర్గాలకు వైద్యం అందేలా కూటమి ప్రభుత్వం ఆసుపత్రులను బలోపేతం చేస్తోందన్నారు.

పార్కు స్థలాలు రక్షిస్తాం: కమిషనర్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు పురపాలక సంఘం పార్కు స్థలాల రక్షణ చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కొల్లాపాటి వీరయ్య తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆక్రమణలను ఉపేక్షించమని స్పష్టం చేశారు. పురపాలక స్థలం ఆక్రమణ, రియల్ ఎస్టేట్ వెంచర్‌కు రహదారి నిర్మాణం అంటూ మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. వెంటనే టీపీవో కె.వెంకటేశ్వరరావును సంఘటన స్థలానికి పంపించి విచారణ చేయించారు. అక్రమంగా నిర్మించిన రహదారిని గుర్తించిన అధికారులు ఈ విషయాన్ని కమిషనర్‌కు వివరించారు.

'పీఎంఎస్ఎంఏ'తో గర్భిణులకు ఆరోగ్య భరోసా

సూచనలు ఇస్తున్న జగన్మోహనరావు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్(పీఎంఎస్ఎంఏ) కార్యక్రమంలో గర్భిణుల ఆరోగ్యానికి భరోసా లభిస్తుందని వైద్యాధికారి డా.జె.జగన్మోహనరావు తెలిపారు. ఆగిరిపల్లి, ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా పోషకాహార ప్రాధాన్యం, తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ శ్మశాన వాటిక బాగుకు అంచనాలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఎస్సీ శ్మశాన వాటిక బాగుచేయడానికి పంచాయతీరాజ్ అధికారులతో అంచనాలు రూపొందిస్తామని డిప్యూటీ ఎంపీడీవో అశోక్ తెలిపారు. పెయ్యేరులోని ఎస్సీ శ్మశాన వాటికను మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రాంగణమంతా ముళ్లచెట్లు పెరిగి పోయాయని, ఖననం చేయడానికి స్థలం లేక రహదారి వెంబడి పూడ్చాల్సి వస్తోందని భాజపా ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మొవ్వా ఫణీంద్ర ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్థలం ఉన్నా ముళ్లచెట్లు, జమ్ము పేరుకుపోయి ఇబ్బందులు పడుతున్నామని పలువురు తెలిపారు. వెంటనే అంచనాలు రూపొందించి త్వరలోనే అభివృద్ధి పనులు నిర్వహించేలా చర్యలు చేపడతామని డిప్యూటీ ఎంపీడీవో తెలిపారు.

పాస్ పుస్తకాల్లో తప్పులు దొర్లకూడదు: సబ్‌కలెక్టర్

ముసునూరు, న్యూస్‌టుడే: రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు పంపిణీ చేయనున్న నూతన పట్టాదారు పాస్ పుస్తకాల్లో కొలతలు, హద్దులు తదితర వివరాలన్నీ పక్కాగా ఉండాలని, ఎక్కడా తప్పుల్లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న అన్నారు. మంగళవారం ముసునూరు మండలం గోపవరంలో పట్టాదారు పాసు పుస్తకాల ఈ-కేవైసీ ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల వేలిముద్రలు, భూమి విస్తీర్ణం తదితర వివరాలు, వ్యక్తిగత వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పాసు పుస్తకాలను పంపిణీ చేయాలన్నారు. వెరిఫికేషన్, ఈ-కేవైసీ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ ప్రశాంతి పాల్గొన్నారు.

పర్వతాపురంలో దరఖాస్తులు పరిశీలిస్తున్న రెవెన్యూ బృందం

చాట్రాయి, న్యూస్‌టుడే: పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పుల్లేకుండా మంజూరు చేసేందుకు రైతులు సహకరించాలని ఎంఆర్ఐ శ్రీనివాసరావు కోరారు. పర్వతాపురంలో మంగళవారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తులో ఇచ్చిన పత్రాలను విధిగా అధికారుల సమక్షంలో పరిశీలించాల్సి ఉందని, రైతులు తమ ఆధార్, ఇతర రెవెన్యూ దస్త్రాల్లో తప్పులను సరి చూసుకోవాలని కోరారు. రెవెన్యూ కార్యదర్శులు శోభన్‌బాబు, రజని, రమాదేవి, తెదేపా నాయకులు బొర్రా నాగేశ్వరరావు, దిలీప్‌కుమార్, మరైతులు పాల్గొన్నారు.

నిధుల వినియోగంపై విచారణ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆరోగ్యశ్రీకి సంబంధించి నిధులను సీనియర్ అసిస్టెంట్ ఒకరు సొంతానికి వినియోగించుకున్నారన్న ఫిర్యాదుపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు మంగళవారం నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రిలో విచారణ నిర్వహించారు. విచారణ అధికారులుగా వచ్చిన అనకాపల్లి డీసీహెచ్ఎస్ డా.శ్రీనివాసరావు, డా.ఫరీదుద్దీన్‌లు సీనియర్ అసిస్టెంట్ కిరణ్మయిని విచారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభియోగం వచ్చిందని ప్రూవ్ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. రికార్డులను తనిఖీ చేసి, విచారణ అనంతరం వివరాలను ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు. నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌ను వివరాలు అడుగుతున్న అనకాపల్లి డీసీహెచ్ఎస్ శ్రీనివాసరావు, ఫరీదుద్దీన్

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

నంబరు ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలను పట్టుకున్న ఎస్సై

కైకలూరు, న్యూస్‌టుడే: రోడ్డు భద్రతా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కైకలూరు పట్టణ ఎస్సై వెంకట్ కుమార్ అన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ద్విచక్ర వాహనాలకు నంబరు ప్లేట్లు లేకుండా ఇష్టానుసారంగా ప్రయాణాలు సాగిస్తున్న వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. వాహనదారులకు అపరాధ రుసుం విధించకుండా నంబరు ప్లేట్లు అమర్చేలా చర్యలు చేపట్టారు. ఎస్సై మాట్లాడుతూ శిక్షించే కన్నా వాహనదారులు భద్రతా నియమాలు పాటించేలా చేసేందుకు పోలీసు యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని యువత పోలీసుల సూచనలు తప్పక పాటించాలని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల చిన్నారుల శ్రేయస్సుకు మంత్రి కృషి

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల శ్రేయస్సు కోసం మంత్రి కొలుసు పార్థసారథి కృషి చేస్తున్నారని తెదేపా మండలాధ్యక్షుడు గద్దె రఘు, సర్పంచి చలసాని దామోదరరావు, గ్రామ అధ్యక్షుడు మేదరమెట్ల సురేంద్ర అన్నారు. ముసునూరు మండలం వలసపల్లి మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కొలుసు పెద రెడ్డియ్య యాదవ్ ట్రస్టు ద్వారా ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులకు ట్యూషన్ చెప్పడానికి డిగ్రీ చదివిన యువతీ యువకులను ఏర్పాటు చేసి, వారికి మంత్రి సహకారంతో జీతాలు ఇచ్చే ప్రక్రియను మంగళవారం వలసపల్లిలో ట్రస్టు కన్వీనర్ గోపీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 10 ఎలిమెంటరీ పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మంత్రి పాటుపడుతున్నారన్నారు.

క్రీడా దుస్తుల వితరణ

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని తామరకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భాజపా మండల అధ్యక్షుడు బోడావుల జగదీశ్, ఆయన సోదరుడు రాజేశ్ రూ.10 వేలు విలువ చేసే క్రీడా దుస్తులను మంగళవారం వితరణగా అందించారు. ఈమేరకు దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టూరి చంద్రశేఖర్, పలువురు ఉపాధ్యాయులను సత్కరించి అభినందనలు తెలిపారు.

అంచుకు వెళ్లారో.. గుచ్చుకుంటాయి ముళ్లు

కలిదిండి, న్యూస్‌టుడే: గుర్వాయిపాలెం నుంచి సంతోషపురం, భాస్కరరావుపేట, మూలలంక మీదుగా పెదలంక వరకు సుమారు 14 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ మార్గంలో రోడ్డుకు ఓ వైపు దారి పొడవునా ముళ్ల కంపలు పెద్ద ఎత్తున పెరిగి పోయాయి. ఇవి రోడ్డు అంచుల వరకు వ్యాపించాయి. ఏదైనా భారీ వాహనం వెళ్లే సమయంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనదారులు రోడ్డు పక్కకు వెళ్తుంటే.. ముళ్ల కంపలు ఒంటిని గుచ్చుకుంటున్నాయి. ఎక్కడ వాహనం ఢీ కొడుతుందోనన్న భయంతో రోడ్డు అంచుకు వెళ్లడం తప్పడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి ముళ్ల కంపలు ఎప్పటికప్పుడు తొలగించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

దారుణంగా ఉనికిలి రహదారి

మండవల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రానికి శివారున ఉన్న గ్రామాలు అభివృద్ధిని నోచుకోవడం లేదు. ఉనికిలి, ఇంగిలిపాకలంక గ్రామాలను అనుసంధానం చేస్తున్న రోడ్డు శిథిలావస్థకు చేరి దారుణంగా తయారయ్యింది. చిన్న పంచాయతీలు కావడంతో పంచాయతీల్లో నిధులు కొరతతో మౌలికసదుపాయాలు పొందే విషయంలో ఆయా గ్రామాల ప్రజలకు అన్యాయం జరుగుతోంది. సరైన రవాణా సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ ప్రజలు నిత్యం ప్రమాదాల అంచున ప్రయాణాలు సాగిస్తున్నారు. రాత్రి వేళల్లో వాహనదారులు గోతుల్లో పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. దీనిపై రోడ్లు భవనాల డీఈ అనిల్‌ను వివరణ కోరగా మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ట్యాంకుల శుభ్రతపై నిర్లక్ష్యం

నల్ల బోర్డుపై శుభ్రం చేసిన తేదీని నమోదు చేయని అధికారులు

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రజలకు రక్షిత మంచినీటిని అందించాలనే లక్ష్యంతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన మంచినీటి పథకాలు గాడి తప్పుతున్నాయి. తాగునీటి సరఫరా కోసం ప్రభుత్వాలు రూ.లక్షలు వెచ్చిస్తున్నా ప్రజలకు స్వచ్ఛమైన నీరందడం లేదు. ముసునూరు మండల వ్యాప్తంగా కొన్నాళ్లుగా ట్యాంకులను అధికారులు శుభ్రం చేయించడం లేదు. దీంతో నీరు అపరిశుభ్రంగా మారిపోయి దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకులను 15 రోజులకోసారి శుభ్రం చేయాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. క్లోరినేషన్ చేయకుండా నీరు సరఫరా చేస్తున్నారని.. వాటిని తాగ లేక గృహావసరాలకు మాత్రమే వినియోగిస్తున్నామని వాపోతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ సురేశ్‌ను వివరణ కోరగా శుభ్రం చేయిస్తామన్నారు.

కుక్కలు.. పిక్కలు పీకేస్తున్నాయ్..!

41 రోజుల్లో 155 మందికి గాయాలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు పట్టణ, మండల పరిధిలో కుక్కలు ప్రజల పిక్కలు పీకుతున్నాయి. జనవరి 1 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు జరిగిన దాడుల్లో 155 మంది తీవ్రంగా గాయపడ్డారు. కుయ్యో మొర్రో అంటూ చికిత్స కోసం నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చి సూది మందు పొడిపించుకుంటున్నారు. అయినప్పటికి అటు పురపాలికలు, మండల పరిషత్తు అధికారులు కుక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోకపోవడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం కుక్కల కోసం షెల్టర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఆ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. మంగళవారం రెండేళ్ల చిన్నారి నుంచి 60 ఏళ్ల వ్యక్తి వరకు కుక్కల బారిన పడ్డారు. నూజివీడుకు చెందిన ఉషారాణి, బి.శ్రీమన్నారాయణ, జి.ప్రభుకుమార్, ఎ.హర్షవర్ధన్ తదితరులు గాయపడిన వారిలో ఉన్నారు.

సకాలంలో సస్యరక్షణతో పంటకు మేలు

రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్తలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మినుములోని తెగుళ్లను సకాలంలో గుర్తించి సస్య రక్షణ చేపట్టడం ద్వారా పంటలను కాపాడుకొని మంచి దిగుబడి సాధించవచ్చని జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఫణికుమార్, నాగేంద్రలు సూచించారు. పెదపాలపర్రు, వడాలిలోని మినుము పైరును మంగళవారం శాస్త్రవేత్తలు, అధికారులు పరిశీలించి చీడ పీడలపై రైతులకు అవగాహన కల్పించారు. కాండం గజ్జి తెగులు, వేరు కుళ్లు తెగులు ఎక్కువగా కనిపించాయని వాటి నివారణకు కార్బండిజం మందును లీటరు నీటికి గ్రాము చొప్పున కలుపుకొని నేల బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాలని సూచించారు. వడాలిలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి ఉషాకుమారి చౌడును నివారించుకునే పద్ధతులపై అవగాహన కల్పించారు. మండవల్లి ఏడీఏ జి.వెంకటమణి, ఏవో వేణుమాధవ్‌లు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో సిగరెట్ పెట్టెల చోరులు

పట్టుకున్న నిందితులతో సీఐ రవికుమార్, ఎస్సై రామచంద్రరావు, పోలీసు సిబ్బంది

మండవల్లి, న్యూస్‌టుడే: మండలంలోని లోకుమూడి ఐటీసీ సిగరెట్ల గోదాములో జరిగిన చోరీ నిందితులను మండవల్లి పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై రామచంద్రరావు తెలిపిన వివరాల మేరకు.. జనవరి 6న లోకుమూడిలోని రత్నం ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన సిగరెట్ల గోదాములో 11 బాక్సుల సిగరెట్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదుపై సీఐ రవికుమార్ నేతృత్వంలోని ఎస్సై, పోలీసు సిబ్బంది దర్యాప్తు నిర్వహించి పలు వివరాలు సేకరించారు. ఈక్రమంలో పక్కా సమాచారంతో నిందితులు కోసం మంగళవారం తెల్లవారుజామున ఏలూరు రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. పోలీసులను చూసి మారుతి వ్యానులో తప్పించుకునేందుకు యత్నించిన ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. నిందితులు రాజస్థాన్‌కు చెందిన భూదారం, మనక్ కుమావత్‌గా గుర్తించారు. వీరి నుంచి 4 సిగరెట్ బాక్సులు, రెండు చరవాణులు, మారుతీ వ్యాన్ స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

యువతిపై దాడి కేసులో.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: తనతో సన్నిహితంగా మెలగడానికి నిరాకరించిందనే కారణంతో నూజివీడులో ఆదివారం ఒక యువతిపై ఓ వ్యక్తి దాడి చేసి గాయపర్చిన విషయం తెలిసిందే. నూజివీడులోని కొప్పుల వెలమపేటకు చెందిన బండారు సురేశ్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్వల్ప అనారోగ్యంగా ఉండటంతో నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనపై విచారణ నిర్వహిస్తామని సీఐ సత్యశ్రీనివాస్ తెలిపారు.

దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి

అడవినెక్కలం(ఆగిరిపల్లి), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం కుశలవ పారిశ్రామిక కేంద్రం దగ్గర మంగళవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కెవీకే ప్రసాద్, చంటి, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు, న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక విధానాలు, లేబర్ చట్టాలను రద్దు కోరుతూ సీఐటీయూ ఈ నెల 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ, వ్యవసాయ, కార్మిక సంఘ జిల్లా నాయకులు మంగళవారం కైకలూరు మండలం వ్యాప్తంగా ప్రచార ర్యాలీ చేపట్టారు.

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసేందుకు యత్నిస్తోందని ఏఐటీయూసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు తెలిపారు. మంగళవారం కార్మిక భవన్‌లో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు.

మండవల్లిలో సీఐటీయూ ప్రచార యాత్ర

మండవల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను అమలు చేస్తూ కార్మికులకు బానిసలుగా మార్చే కుట్ర చేస్తోందని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ ఆరోపించారు. ఈ నెల 12 చేపట్టే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని నినదిస్తూ మండవల్లిలో మంగళవారం ప్రజాసంఘాలతో కలిసి ప్రచార యాత్ర నిర్వహించారు. నాయకులు రాంబాబు, చెల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

తపాలాశాఖలో మెరుగైన సేవలు

ఆటపాక(కైకలూరు), న్యూస్‌టుడే: ఐటీ 2.ఓ నూతన సాంకేతికతతో తపాలాశాఖ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తోందని ఏపీ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ ఎంఎస్ బీపీ శ్రీదేవి అన్నారు. మంగళవారం కైకలూరు మండలం ఆటపాక బ్రాంచి తపాలా కార్యాలయాన్ని సందర్శించారు. అంతర్జాలం సహాయంతో ఖాతాదారులకు అందిస్తున్న సేవలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కైకలూరు, పల్లెవాడ సర్కిల్ పరిధిలోని పోస్టల్ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తపాలా శాఖ ఆధ్వర్యంలోని బీమా పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజలకు సేవలను చేరువ చేయాలన్నారు. లావాదేవీల్లో ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అవకతవకలను సహించే ప్రసక్తే లేదన్నారు. ఇందులో గుడివాడ డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్.కృష్ణమూర్తి, ఏఎస్పీ శ్రీనివాస్, సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సురేశ్‌కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీదేవి

'ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి'

చాట్రాయి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి కూలీలకు ఉపాధి లేకుండా కేంద్రప్రభుత్వం చేస్తోందంటూ చిత్తపూరు సచివాలయం ఎదుట సీపీఐఎంఎల్ లిబరేషన్ కార్యకర్తలు కూలీలతో కలిసి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. పాత పథకాన్ని మార్పుల్లేకుండా కొనసాగించాలని, పని కోసం దరఖాస్తు చేసిన పదిహేను రోజుల్లో పని చూపాలని వారు డిమాండ్ చేశారు. నేడు పథకాన్ని ఏమార్చి కూలీలకు పని ప్రదేశంలో ఎలాంటి వసతి, సదుపాయాల్లేకుండానే మొక్కుబడిగా పని కల్పించే రీతిలో అధికార యంత్రాంగం సన్నాహాల్లో ఉందని సీపీఐఎంఎల్ లిబరేషన్ మండల కార్యదర్శి కలపాల వెంకటేశ్వరరావు తెలిపారు. నాయకులు చాట్ల బాబూరావు, కలపాల జ్యోతి, ఆడుమిల్లి ధనలక్ష్మి, ఎ.వెంకటేశ్వరరావు కూలీలు పాల్గొన్నారు..

చిత్తపూరు సచివాలయం ఎదుట ధర్నా చేస్తున్న నిరసనకారులు

ఆర్థిక ఇబ్బందులతో పూలవ్యాపారి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులతో ఓ పూలవ్యాపారి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ సుందరయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ఏలూరు జిల్లా కలిదిండి, ప్రొద్దువాక సమీపంలోని కొచెర్ల గ్రామానికి చెందిన ఎస్.రమేశ్ (35) కుటుంబం బతుకుదెరువు కోసం కొంపల్లిలోని సెంట్రల్ పార్కుకు వచ్చి నివసిస్తోంది. ఆయన స్థానికంగా పూల వ్యాపారం నిర్వహించేవారు. ఆర్థిక ఇబ్బందులతో మానసిక వేదనకు గురయ్యాడు. మంగళవారం మధ్యాహ్నం ఆయన భార్య దుకాణం వద్దకు వెళ్లింది. ఇంట్లోనే ఉన్న రమేశ్ చీరకొంగుతో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. పిల్లలు పాఠశాల నుంచి వచ్చే చూసేసరికి గది తలుపులు మూసి ఉన్నాయి. ఆ విషయాన్ని వారు తాతకు చెప్పి ఇంటికి తీసుకొచ్చి చూసేసరికి ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బడి అవసరాలపై చర్చిస్తున్న కమిటీ సభ్యులు

పాఠశాల అభివృద్ధికి చేయూత

భాస్కరరావుపేట(కలిదిండి), న్యూస్‌టుడే : ఉప్పుటేరు తీరంలో ఎందరో విద్యార్థులకు ఉజ్వల భవితను అందించిన బడి అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని తెదేపా మండలాధ్యక్షుడు పోకల జోగిరాజు, పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మంతెన సుబ్బరాజు పేర్కొన్నారు. భాస్కరరావుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బడిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. పూర్వ విద్యార్థి పెన్మత్స ప్రసాదరాజు స్పందిస్తూ.. విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే విధంగా కళా వేదిక నిర్మాణానికి రూ.8 లక్షలు అందిస్తున్నట్లు ప్రకటించడంతో వెంటనే గుత్తేదారును పిలిపించి.. కళా వేదిక నమూనా ఖరారు చేశారు. త్వరలోనే పనులు ప్రారంభించాలని తీర్మానించారు. అభివృద్ధి కమిటీ సభ్యులు పోకల దుర్గాప్రసాద్, అల్లూరి సతీశ్‌రాజు, వేగేశ్న వాసురాజు పాల్గొన్నారు.

ఆక్వా చెరువు తవ్వకంపై ఫిర్యాదు

కలిదిండి, న్యూస్‌టుడే : కొచ్చెర్లలోని మంచినీటి చెరువుకు దగ్గర్లో ఆక్వా చెరువుల తవ్వకాలకు అనుమతులు ఇవ్వొద్దని గ్రామస్థులతో కలిసి కలెక్టరు, మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు అదే గ్రామానికి చెందిన కొమరపాలెపు వంశీ మహేశ్ మంగళవారం తెలిపారు. ఇప్పటికే 20 ఎకరాల విస్తీర్ణంలో రొయ్యలు, చేపల చెరువులు తవ్వడానికి పనులు ప్రారంభించారని చెప్పారు. గ్రామస్థులు వీటిని అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఆక్వా చెరువులు తవ్వితే తాగు నీరు కలుషితంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనధికారికంగా చెరువులు తవ్వినా.. అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు మంజూరు చేసినా ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: రొయ్యల చెరువులోని ఫ్యాన్ సెట్లు మరమ్మతులు చేస్తుండగా విద్యుత్తు షాక్ తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు మంగళవారం మృతి చెందిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. . బొమ్మినంపాడుకు చెందిన యర్రా బిందు మాధవ సాయి(31) న్యాయవిద్య చదువుకుని గ్రామంలో రొయ్యల సాగు చేస్తున్నారు. గత నెల 28న ఆ చెరువులోని ఫ్యాన్ సెట్టును ఎలక్ట్రీషియన్‌తో కలిసి మరమ్మతు చేయిస్తుండగా ప్రమాదవశాత్తు మాధవ సాయికి షాక్ కొట్టింది. అపస్మారక స్థితిలో ఉన్న అతనిని బంధువులు గుడివాడ ఆస్పత్రికి తీసెకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. తండ్రి శ్రీరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. సింగరాయపాలెం నుంచి యువకులు భారీ ర్యాలీగా తీసుకువెళ్లారు. మాధవ సాయికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

(c) eenadu

మరీ ఇంత నిర్లక్ష్యమా..?

ఇక్కడ రహదారి మధ్యలో కనిపిస్తున్నది నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి చెత్తను డంపింగ్ యార్డుకు తరలించే కాకినాడ నగరపాలక సంస్థకు చెందిన కాంపాక్టర్ ట్రక్ వాహనం. గత నెల సంక్రాంతి పండగ రోజుల్లో సంజయ్‌నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన ద్వారం ఎదుట విభాగినిని తాకటంతో యాక్సిల్ ఊడిపోయి అక్కడే ఆగిపోయింది. అధికారులు దానిని అప్పటినుంచి రోడ్డుపైనే వదిలేశారు. మరమ్మతులకు తీసుకెళ్లలేదు. కనీసం పక్కకూ తీయలేదు. దీంతో ఆ మార్గంలో డంపింగ్ యార్డు, లారీ ఓనర్స్ అసోసియేషన్‌కు వచ్చే వాహనాలకు తీవ్ర అడ్డంకిగా మారింది. రద్దీ సమయంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వదిలి దానిని పక్కకు తీసి మరమ్మతులు చేయించాలని నగరవాసులు కోరుతున్నారు. - ఈనాడు, కాకినాడ

పుష్కరిణికి కొత్త నీరొచ్చింది

పిఠాపురం పాదగయ క్షేత్రంలో నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి లక్ష మంది వరకు భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు చెబుతున్నారు. వీరి కోసం క్యూలైన్లు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పాదగయ పుష్కరిణిలో కలుషితమైన నీటిని తొలగించి కొత్త నీరు మళ్లించారు. పుణ్యస్నానాలు ఆచరించి, దర్శనం కోసం వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేశారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

ఎట్టకేలకు ఉద్యోగులు కదిలారు..!

68 మందికి అంతర్గత బదిలీలు

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం దేవస్థానంలో పలు విభాగాల ఉద్యోగులను ఎట్టకేలకు అంతర్గత బదిలీ చేస్తూ ఈవో త్రినాథరావు ఆదేశాలిచ్చారు. నిబంధనల ప్రకారం అంతర్గత బదిలీలు జరగకపోవడం, ఉన్నతాధికారుల ఆదేశాలు పట్టించుకోకపోవడం, కీలకమైన విభాగాల్లో పలువురు ఒకేచోట సుదీర్ఘకాలంగా విధులు నిర్వర్తిస్తుండటం తదితర అంశాలపై 'ఆ ఉద్యోగులు కదలరంతే' శీర్షికన డిసెంబరు 25న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గత నెలలో ఏఈవో, పర్యవేక్షణాధికారులను అంతర్గత బదిలీలు చేశారు. కొన్ని విభాగాల్లో పర్యవేక్షణాధికారులను మళ్లీ అక్కడే కొనసాగించడం, ఇతర మార్పులపై చర్చ జరిగింది. తాజాగా సీనియర్, జూనియర్, రికార్డు అసిస్టెంట్లు, అటెండర్లు, ఎల్‌జీఎస్, కాంట్రాక్టు, పొరుగుసేవల ఉద్యోగులను 68 మందిని వివిధ విభాగాలకు మార్చారు. ఆయా బదిలీలపై కూడా చర్చ జరుగుతుంది. అకౌంట్స్, సీఆర్వో (వసతిగదులు కేటాయించే), ఆలయ, పరిపాలనా తదితర ప్రధాన విభాగాల్లో ఉద్యోగులను మార్చకపోవడంపై ఆలయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాజకీయ పలుకుబడితో పలువురు అదే విభాగాల్లో కొనసాగుతున్నారని విమర్శలు వస్తున్నాయి.

ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాల్సిందే

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఉగాది నాటికి పూర్తి చేయాల్సిన గృహ నిర్మాణాలపై మంగళవారం స్థానిక హౌసింగ్ కార్యాలయంలో పథక సంచాలకుడు ఎన్వీవీ సత్యనారాయణ ఇంజినీర్లతో సమీక్షించారు. జిల్లాలో 13,588 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం లక్ష్యం కాగా, ఇప్పటికి 250 గృహాలను పూర్తి చేశామన్నారు. 2,510 గృహాలు ఒక దశ నుంచి మరో దశకు చేరాయని చెప్పారు. ఇంకా 13,338 గృహాల నూరుశాతం నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉందని, రోజువారీ లక్ష్యాలను అమలు చేయాలని ఆదేశించారు. కార్యనిర్వాహక ఇంజినీర్లు కేఎస్ఎన్ రెడ్డి, ఎల్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నౌకా నిర్మాణం.. ఇంకెంత దూరం!

కాకినాడ తీరంలో నౌకా నిర్మాణానికి పలు కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. రూ. వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలతో వస్తున్నాయి. ఎటొచ్చీ అవి కార్యరూపంలోకి వచ్చే అంశంలో జాప్యం చోటుచేసుకుంటోంది. అవసరమైన భూముల కొరత, మౌలిక వసతుల సమస్యతో ప్రాజెక్టులు పట్టాలెక్కని పరిస్థితి. - ఈనాడు, కాకినాడ

ప్రతిపాదనల దశ దాటలేకపోతున్న తయారీ కేంద్రాలు

కాకినాడ తీరంలో నిలిపిన ఓడలు

జిల్లాలో ప్రస్తుతం ప్రైవేటు రంగంలో శాన్ మెరైన్ కంపెనీ కొన్నేళ్లుగా నౌకల నిర్మాణం, మరమ్మతులు చేపడుతోంది. ఎన్నో ఏళ్లుగా నౌకల నిర్మాణానికి ముందుకొచ్చింది. ఇటీవల మ్యారిటైమ్ మెరైన్ సంస్థ రూ.100 కోట్లతో ఓడల మరమ్మతులు, టగ్‌ల నిర్మాణ పనులు మొదలెట్టింది. వీటికి అదనంగా మరికొన్ని కంపెనీలు కాకినాడ తీరంలో నౌకా నిర్మాణానికి వస్తున్నాయని చెబుతున్నారు. కావాల్సిన భూములు, పెట్టుబడులు, ఉపాధి వివరాలు వెల్లడిస్తున్నారు. తాజాగా సీఎం నిర్వహించిన మంత్రులు, ప్రభుత్వశాఖల కార్యదర్శుల సమావేశ నివేదికలోను వీటిని పొందుపర్చారు. అయితే ఆయా ప్రాజెక్టులు కాకినాడకు వచ్చే అవకాశం కనిపించడంలేదని అధికారులు వెల్లడిస్తున్నారు.

ప్రకటించినా.. ఖరారు కాక

● హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ కాకినాడ, శ్రీకాకుళం, తిరుపతి జిల్లాల్లో ఒక బోట్ శాటిలైట్ షిప్‌యార్డు ఏర్పాటుచేస్తుందని గతంలో ప్రకటించారు. కాకినాడ సీ పోర్టు సమీపంలో భూములు పరిశీలించారు. తర్వాత వేరే జిల్లాలో ఆసక్తి చూపిస్తున్నట్లు తెలిసింది. అధికారులు ఇప్పటికీ కాకినాడకు ఈ ప్రాజెక్టు వస్తుందని ఊరిస్తున్నారు.

● ఎస్‌హెచ్‌ఎం షిప్ కేర్ లిమిటెడ్ సంస్థను ఇటీవల విశాఖలో పెట్టుబడుల భాగస్వామ్య సంస్థకు ఆహ్వానించారు.

రూ. వెయ్యి కోట్లతో కాకినాడలో నౌకల నిర్మాణం, మరమ్మతులు చేపట్టనుందని పేర్కొన్నారు. ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని ఇప్పుడు ఓ అధికారి చెబుతున్నారు.

● రెక్టాన్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మూడు ప్రాంతాల్లో నౌకా నిర్మాణం చేపట్టనుందని ప్రతిపాదనల్లో చూపించారు. కాకినాడ, గంగవరం, విశాఖపట్నం పోర్టు సమీపంలో రూ.4500 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు చెప్పారు. ఎక్కడ కార్యకలాపాలు సాగించేది స్పష్టత రాలేదు.

డ్రై డాక్‌ను పట్టించుకోరా..

ప్రభుత్వ రంగంలోని పోర్టు పరిధిలో చిన్న నౌకలు, బార్జిల మరమ్మతులు చేపట్టే డ్రై డాక్ నిరుపయోగంగా వదిలేశారు. కొద్దిపాటి నిధులతో పునరుద్ధరిస్తే నిర్వహణ పనులు జరిగేందుకు అవకాశముంటుంది. దీనివల్ల పోర్టుకు ఆదాయం, స్థానికులకు ఉపాధి లభిస్తుంది. యాంకరేజ్ పోర్టు అధికారి వద్ద ప్రస్తావించగా డ్రై డాక్ పునరుద్ధరణకు గతంలో టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రాలేదని, మరోసారి పిలుస్తామన్నారు. నౌకా నిర్మాణ కేంద్రాల ప్రతిపాదనల సమాచారం తమ దగ్గర లేదన్నారు.

ప్లాస్టిక్ భూతం.. పనిపడదాం

ఉమ్మడి జిల్లాలోని 21 గ్రామాల్లో నిర్వహణ కేంద్రాలు

ఈనాడు, కాకినాడ: నగరాలు, పట్టణాలతో పాటు గ్రామాల్లో కూడా వ్యర్థాల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే కాకినాడ జిల్లాలోని 7 పట్టణ స్థానిక సంస్థల్లో రూ.35 కోట్లతో చెత్త శుద్ధి ప్లాంట్లు ఏర్పాటుచేస్తున్నారు. ఇప్పుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 21 చోట్ల ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ల ఏర్పాటుకు అడుగులు వేస్తున్నారు. ఆయిదారు జిల్లాలు కలిపి ఒక్కో ప్యాకేజీగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ టెండర్లు పిలుస్తోంది. గతంలో నిర్మించిన చెత్త నుంచి సంపద కేంద్రాలను ఈ యూనిట్ల ఏర్పాటుకు వినియోగించుకుంటారు.

వ్యర్థాల్లో 20 శాతం అవే..

ఇళ్లు, వాణిజ్య సముదాయాల నుంచి రోజూ సేకరిస్తున్న చెత్తలో 20 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలుంటున్నాయి. ఒక్క కాకినాడ జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థల నుంచే రోజూ 338 టన్నుల వ్యర్థాలు పోగవుతున్నాయి. వీటిలో 70 టన్నులు ప్లాస్టిక్ చెత్త. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి కలిపి రోజూ సుమారు వంద టన్నులకు తక్కువ కాకుండా ఇవి ఉంటాయని సంబంధిత అధికారులు చెబుతున్నారు. రీసైక్లింగ్ చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడానికి అవకాశం ఉన్నా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. డంపింగ్‌యార్డుల్లో పోయడంతో భూమిలో ప్లాస్టిక్ పేరుకుపోయి పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయి.

ఒప్పందం చేసుకోవాలి

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు దక్కించుకున్న గుత్తేదారు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, స్థానిక పంచాయతీతో కలిసి ఒప్పందం చేసుకోవాలి. మొదటి రెండేళ్లు నిర్వహణ చక్కగా చేస్తే ఆయిదేళ్ల వరకు పొడిగిస్తారు. గ్రామాల్లో సేకరించిన చెత్తను వర్గీకరణ చేసి ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్ చేయాలి. ఇతర వ్యర్థాలను ఉప ఉత్పత్తుల తయారీకి వాడాలి. విద్యుత్తు ఛార్జీలు, సిబ్బంది జీత భత్యాలు, షెడ్ నిర్వహణ గుత్తేదారు చూసుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో డంప్ చేయకూడదు. కాల్చడం, భూమిలో పాతిపెట్టడం నిషేధం. యూనిట్ల నిర్వహణ కాలం పూర్తయిన తర్వాత ఆయా షెడ్లు, యంత్రాలను పంచాయతీలకు అప్పగించాల్సి ఉంటుందని జడ్పీ సీఈవో లక్ష్మణరావు తెలిపారు.

జిల్లాలో ఎక్కడెక్కడంటే..

మండలం	గ్రామం
తొండంగి	ఎ.కొత్తపల్లి
ప్రత్తిపాడు	ధర్మవరం
పిఠాపురం	చిత్రాడ
కాకినాడ గ్రామీణ	రమణయ్యపేట
పెద్దాపురం	రంగంపేట
కిర్లంపూడి	బూరుగుపూడి
గండేపల్లి	గండేపల్లి

రూ.117 కోట్ల పనులపై ఉరుకులు.. పరుగులు!

నెలాఖరులోగా ఖర్చు చేయకుంటే మురిగిపోయే ప్రమాదం

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో చేపట్టిన పనులు కొండలా పేరుకుపోయాయి. పల్లె పండగ-1.0(2024-25), పల్లె పండగ-2.0 (2025-26) కింద జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు ఈ నిధులు కేటాయించారు. సకాలంలో పనులను గుర్తించకపోవడం, నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధుల తాత్సారం, పరిపాలనా ఆమోదంతో జరిగిన జాప్యంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ నెలాఖరులోగా అంటే.. 18 రోజుల వ్యవధిలో సుమారు రూ.120 కోట్ల విలువైన సీసీ, బీటీ, డబ్ల్యూబీఎం రోడ్లు, పంచాయతీ భవనాలు, ప్రహరీలు వంటి 1,028 పనులను పూర్తి చేయకుంటే నిధులు వెనక్కి పోయే ప్రమాదం పొంచిఉంది.

యు.కొత్తపల్లి మండలంలో జరుగుతున్న రహదారి నిర్మాణ పనులు

పథకం మారుతున్న నేపథ్యంలో..

కేంద్రం ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఉపాధిహామీలో మార్పులు చేసి, వీబీ-జీ రామ్ జీ పథకాన్ని ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఉపాధి పథకం కింద మంజూరైన పనులు పూర్తి చేసి, బిల్లులు అప్‌లోడ్ చేయకపోతే నిధులు విడుదలయ్యే అవకాశం లేదు. జిల్లా యంత్రాంగం వీటిని పూర్తి చేసేందుకు ఉరుకులు పరుగులు పెడుతోంది. ప్రజాప్రతినిధుల సహకారం అంతంతమాత్రంగా ఉండటం, శాఖల మధ్య సమన్వయ లోపంతో వీటిని పూర్తి చేయడం కత్తిమీదసాములా తయారైంది.

సాంకేతిక అవరోధాలు

గత పక్షం రోజులుగా పనులు వేగవంతం చేశారు. ఇప్పటికి రూ.44.90 కోట్ల మేర బిల్లులు అప్‌లోడ్ చేశారు. గత రెండు రోజులుగా వీటిని పొందుపర్చడానికి సాంకేతిక అవరోధాలు ఎదురవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఎస్ఐసీ పోర్టల్ సక్రమంగా పనిచేయడం లేదు. ప్రారంభించిన పనులను పూర్తి చేసి, బిల్లులు తయారు చేసి, వెనువెంటనే అప్‌లోడ్ చేసేలా ఏర్పాట్లు చేసినా, సాంకేతిక కారణాలతో సమస్యలు తలెత్తుతున్నాయని సిబ్బంది వాపోతున్నారు. ఉపాధి పనులు సకాలంలో పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని డ్వామా పీడీ వెంకటలక్ష్మి తెలిపారు.

పల్లె పండగ-2.0 కేటాయింపులు ఇలా..

ప్రతిపాదించిన పనుల సంఖ్య	మొత్తం నిధులు
963	రూ.117.74 కోట్లు

సీసీ రోడ్లు	883
బీటీ రోడ్లు	47
ప్రహరీలు	16
డబ్ల్యూబీఎం రోడ్లు	11
పంచాయతీ భవనాలు	04

● పల్లె పండగ-1.0 కింద 2024-25లో 1,573 పనులకు రూ.166 కోట్లు మంజూరు చేశారు. దీనిలో రూ.130 కోట్ల విలువైన 1,203 పనులు పూర్తి చేశారు.

నాచు తెట్టుతో అధ్వానంగా ఇలా..

కొలనులో సమస్యల ఈత

యానాం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ప్రమాణాలతో యానాం జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్మించిన ఈత కొలను అధ్వానంగా మారింది. 50 మీటర్ల పొడవు, 25 మీటర్ల వెడల్పుతో రూ.3కోట్లు రిలయన్స్ సంస్థ సీఎస్సార్ నిధులు వెచ్చించి 2009లో దీనిని ఏర్పాటు చేశారు. ఉమ్మడి గోదావరి జిల్లాల నుంచి సైతం క్రీడాకారులు ఇక్కడికి వచ్చేవారు. ఈత కొలను ఉండటం వల్లే భారతీయ క్రీడాప్రాధికార సంస్థ శిక్షణ కేంద్రాన్ని యానాంలో ఏర్పాటు చేసింది. ఇందులోని నీటిని శుద్ధి చేసేందుకు వినియోగించే ప్రెషర్ ఫిల్టర్లు 2024 నుంచి పనిచేయడం లేదు. అనంతరం మరమ్మతులకు చేసిన ప్రయత్నాలు ఫలించ లేదు. ఈత కొలనులో నీరు నాచు రంగులోకి మారినా గత్యంతరం లేక కొన్నాళ్లు సాధన చేశారు. పరిస్థితి మరీ దిగజారడంతో కొద్ది నెలలుగా నిరుపయోగంగా మారింది.

ఇక్కడ మాత్రమే..: అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన ఇటువంటి ఈత కొలను 200 కిలోమీటర్ల పరిధిలో మరెక్కడా లేదనిశాయ్ సెంటర్ ఇన్‌ఛార్జి, ప్రధాన ఈత శిక్షకుడు ఎన్.ఉదయకుమార్ తెలిపారు. రెండేళ్లలో రెండు అంతర్జాతీయ పతకాలు, పలు జాతీయ పతకాలు క్రీడాకారులు సాధించారన్నారు. త్వరితగతిన సిద్ధమైతే ఈ వేసవిలో ఎక్కువమంది శిక్షణ పొందడానికి అవకాశం లభిస్తుందన్నారు. కొలను బాగుచేయించడానికి రెండు టెండర్లు ఖరారయ్యాయని, రూ.21లక్షలతో ప్రెషర్ పిల్టర్లు, రూ.22 లక్షలతో దుస్తులు మార్చుకొనే గదులు, ఇతర ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

శైవక్షేత్రాల వద్ద భద్రత కట్టుదిట్టం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని శైవ క్షేత్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. ఎస్పీ బిందుమాధవ్, డీఆర్వో తిప్పే నాయక్‌తో కలిసి సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 13 నుంచి 18 వరకు పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి, సామర్లకోట భీమేశ్వరస్వామి ఆలయాలకు లక్షల్లో భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఆయా చోట్ల ఎలాంటి ఇబ్బంది రాకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. క్యూలైన్లు, నీటి సరఫరా, ఆహారం, స్నానఘట్టాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని, తాగునీరు నాణ్యతను పరీక్షించి, సరఫరా చేస్తామని, పాదగయ పుష్కరిణికి ఏలేరు ద్వారా కొత్త నీరు చేరే విధంగా విడుదల చేశామన్నారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తామని, రోజూ మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 3 గంటల మధ్యే వీఐపీ దర్శనాలకు అనుమతిస్తామన్నారు. ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాటికి అదనంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని, డ్రోన్ కెమెరాలను వినియోగించి క్యూలైన్లను క్రమబద్ధీకరిస్తామని పేర్కొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, చిత్రంలో ఎస్పీ బిందుమాధవ్

కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కర్మాగారాల్లో అత్యవసర భద్రతా ప్రమాణాలు తూచా తప్పకుండా పాటించాలని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జీవీవీఎస్ నారాయణ సూచించారు. కలెక్టరేట్‌లో ఆయన అధ్యక్షతన మంగళవారం రసాయన కర్మాగారాల యాజమాన్యాలతో జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. నారాయణ మాట్లాడుతూ కర్మాగారాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ఆన్‌సైట్ ఎమర్జెన్సీ ప్లాన్‌ను కచ్చితంగా పాటించాలన్నారు. మాక్ డ్రిల్‌ను తరచూ నిర్వహించాలని ఆదేశించారు. గ్యాస్ వంటి వాయువులు లీకైనప్పుడు ఫ్యాక్టరీ ప్రదేశంతో పాటు చుట్టుపక్కల ప్రజలను అప్రమత్తం చేయాలని, సెన్సార్లు విధిగా వినియోగించాలని సూచించారు. ప్రతిచోటా విధిగా అలారం సిస్టం పనిచేసేలా చూడాలని పేర్కొన్నారు. జిల్లా ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాను తయారీకి కన్సల్టెంట్‌ను ఎంపిక చేసి, త్వరలో రూపకల్పన చేస్తామన్నారు. జిల్లా అగ్నిమాపక అధికారి రాజేశ్, ఆర్డీవో శ్రీరమణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో సూచనలిస్తున్న జీవీవీఎస్ నారాయణ, అధికారులు

స్వయం ఉపాధి.. ఆర్థిక పెన్నిధి

'పీఎం అజయ్'తో ఎస్సీ మహిళలకు రాయితీ రుణాలు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా సభ్యులుగా ఉన్న షెడ్యూల్డ్ కులాల మహిళలకు స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు ప్రభుత్వం చేయూతనిస్తోంది. ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన(పీఎం అజయ్) కింద రాయితీ రుణాలను మంజూరు చేస్తోంది. ఎస్సీ కార్పొరేషన్, సెర్ప్ సంయుక్తంగా 2025-26 సంవత్సరానికి జిల్లాలో 172 మందికి రూ.2.50 కోట్లు విడుదల చేశారు. రూ.50 వేలు రాయితీ, లబ్ధిదారుని వాటా, సెర్ప్ ఆధ్వర్యంలోని ఉన్నతి పథకం ద్వారా రుణం కల్పించనున్నారు. నియోజకవర్గాల వారీగా అక్కడి డ్వాక్రా సంఘాల్లో ఎస్సీ మహిళల సంఖ్య ఆధారంగా 8, 9 యూనిట్లు మంజూరు చేశారు. ఈ నెలాఖరులోగా లబ్ధిదారులు యూనిట్లను గ్రౌండింగ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. మార్చి నెలాఖరులోపు ఈ నిధులు ఖర్చు చేయకపోతే వెనక్కి మళ్లే ప్రమాదం ఉంది.

పీఎం అజయ్ కింద గత ఏడాది ఏర్పాటు చేసిన యూనిట్

నియోజకవర్గం	మంజూరైన యూనిట్లు
జగ్గంపేట	26
ప్రత్తిపాడు	33
పిఠాపురం	27
తుని	26
పెద్దాపురం	18
కాకినాడ గ్రామీణం	17

గరిష్ఠంగా రూ.3 లక్షల రుణం

పీఎం అజయ్ కింద గరిష్ఠంగా రూ.3 లక్షలు, కనిష్ఠంగా రూ.లక్ష చొప్పున రుణసౌకర్యం కల్పిస్తున్నారు. ఎంత రుణం తీసుకున్నా రూ.50 వేలు రాయితీ మాత్రమే వర్తిస్తుంది. 172 మందికి రూ.2.50 కోట్లు మంజూరు కాగా, రూ.86 లక్షలు రాయితీ లభిస్తుంది. కిరాణా, ఫ్యాన్సీ, హోటళ్లు, కూరగాయలు, దుస్తులు తదితర చిన్న వ్యాపారాలకు రుణం ఇవ్వనున్నారు. 48 వాయిదాల్లో రుణం తిరిగి చెల్లించాలి.

ఇలా ఎంపిక చేశారు

20 నుంచి 35 ఏళ్లలోపు డ్వాక్రా సభ్యులై, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారిని ఎంపిక చేశారు. కొత్తగా వ్యాపారం చేసేవారికి ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామైఖ్య సంఘం ద్వారా లబ్ధిదారులను గుర్తిస్తారు. మండలానికి ఒక ఐస్‌క్రీం యూనిట్ నెలకొల్పాలనేది లక్ష్యం.

మరింత మందికి ప్రోత్సాహం

జిల్లాలో 2024-25లో 67 మంది ఎస్సీ మహిళలకు ఈ పథకం కింద రూ.కోటి మేర రుణాలు కల్పించాం. ఈ ఏడాది మరింత మందికి ప్రోత్సాహాన్ని అందిస్తున్నాం. లబ్ధిదారుల ఎంపిక పూర్తయింది. వీలైనంత త్వరగా యూనిట్లు నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటాం. - జి.శ్రీనివాసరావు, పీడీ, డీఆర్‌డీఏ-సెర్ప్, కాకినాడ

దోమ లాంటి ఈగ

ఆకారం చూసి దోమనో.. కాళ్లను చూసి ఇదేదో సాలెపురుగో అనుకుంటే పొరపాటే. క్రేన్ ఈగగా పిలిచే కీటకం ఇది. టిపులోయిడియా కుటుంబానికి చెందింది. వీటికి ఉండే పొడవాటి, సన్నని కాళ్లు, రెక్కలను చూసి ఇదేదో పెద్ద దోమగా భావిస్తారు. వీటి కాళ్లు పెళుసుగా ముట్టుకుంటే ఊడిపోయేలా సున్నితంగా ఉంటాయి. ఇవి మనుషులను కుట్టవు. చిత్తడి నేలల్లో నివసిస్తూ రాత్రి వేళల్లో విద్యుత్తు దీపాలను ఆకర్షిస్తాయి. దీని గురించి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జంతుశాస్త్ర అధ్యాపకులు బాబును అడగ్గా వేల ఏళ్లనుంచి వీటి మనుగడ ఉందని తెలిపారు. కాకినాడ నగరంలోని రాజేంద్రనగర్‌లో ఓ ఇంటి వద్ద కనిపించింది. - ఈనాడు, కాకినాడ

పెరుగుతున్న గోదావరి..

దేవీపట్నం, మోతుగూడెం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు వద్ద పనుల కోసం గేట్లను తెరిచి నీటిని కిందకు విడుదల చేయడంతో గండిపోశమ్మ ఆలయం వద్ద గోదావరి క్రమంగా పెరుగుతోంది. సోమవారం నుంచి గోదావరి నీటి మట్టం పెరుగుతూ మంగళవారం సాయంత్రానికి అమ్మవారి ఆలయం సమీపంలోకి చేరింది. దండంగి-డి.రావిలంక గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బీ రహదారిపైకి వరద నీరు చేరడంతో రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. పట్టిసీమ ప్రాంతంలో వేసి పంట్ల వద్దకు నీరు చేరడంతో రాకపోకలు సాగించే గ్రామస్థులు ఇబ్బందిపడ్డారు. ఈ నెల 15న మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్నందున పట్టిసీమ ఆలయానికి వెళ్లే భక్తులకు కూడా ఇబ్బందులు తప్పని పరిస్థితి ఉంది. గోదావరిలో నీటిమట్టం పెరుగుతుండటంతో డొంకరాయి ప్రధాన ఆనకట్ట నుంచి నీటి విడుదలను నిలుపు చేశారు.

రైతు చేతిలోనే 'ఈ-పంట'

నమోదుకు అవకాశం కల్పించిన వ్యవసాయ శాఖ

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతకు అందించే పెట్టుబడి సాయం నుంచి రాయితీ ఎరువులు పొందేందుకు, పండిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు 'ఈ-పంట (క్రాప్)' నమోదు తప్పనిసరి. ప్రతి ఏటా ఈ ప్రక్రియను వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వమే నిర్వహిస్తోంది. సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి రైతుల సమక్షంలోనే నమోదు చేస్తున్నారు. అయినప్పటికీ వివిధ కారణాలతో చాలా మంది రైతులు చేయించుకోలేకపోతున్నారు. ఫలితంగా పలు ప్రయోజనాలకు దూరమవుతున్నారు. అటువంటి పరిస్థితి రాకూడదని రైతులే తమ చరవాణిలో 'ఈ-క్రాప్' నమోదుకు అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. దీనికి ఈ నెల 20 వరకు గడువు ఇచ్చింది. ఇది చాలా మందికి వరం కానుంది.

నమోదు ఎలా అంటే..

● రైతులు తమ మొబైల్ ఫోన్‌లో గూగుల్ ప్లేస్టోర్ నుంచి apaims 2.0 మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ● ఆధార్ నంబరు ద్వారా రిజిస్ట్రేషన్ చేసి mpin సెట్ చేసుకోవాలి. ● ఆధార్ నంబర్ ఆధారంగా వెబ్‌ల్యాండ్‌తో అనుసంధానమైన రైతుకు చెందిన అన్ని కమతాల భూములు ఇందులో కనిపిస్తాయి. ● ఇప్పటి వరకు రైతు సేవా కేంద్రం సహాయకుడు నమోదు చేయని వాటికి సంబంధించి రైతులే స్వయంగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవచ్చు. ● ఆ సమయంలో రైతు పొలంలోనే ఉండి 20 మీటర్ల జియో రిఫరెన్సు హద్దులతో కూడిన ఫొటో తీసుకోవాలి. ● ఈ యాప్ సహకారంతోనే ఇప్పటికే నమోదు చేసిన పంట వివరాల్లో తప్పులుంటే వాటిపై ఫిర్యాదులు చేయొచ్చు.

జిల్లాలో వివరాలు(ఎకరాల్లో)

సాగు విస్తీర్ణం	2,01,667
ఈ-పంట నమోదు	1,43,725
ఇంకా చేయాల్సింది	57 వేలు

సద్వినియోగం చేసుకోండి..

'ఈ-పంట' నమోదుకు రైతులకే అవకాశం కల్పించడం మంచి పరిణామం. ఇప్పటివరకు చేయనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దీనిపై తమ శాఖ ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. సందేహాలుంటే రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలి. -ఎన్.విజయ్‌కుమార్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, కాకినాడ

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం 15-05-1944
మరణం 02-02-2026
కీ॥శే॥ వెంటూరి సత్యనారాయణమూర్తి గారు
మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య: ఆదిలక్ష్మి
తమ్ముడు : వీరరాఘవయ్య మరదలు: వరలక్ష్మి
కుమారుడు : రామ్మోహన్ చౌదరి కోడలు : స్వరూపలలిత
కుమార్తె : కంటిపూడి రాధికరాణి అల్లుడు : ఆదినారాయణ (లేటు)
మనుమలు, మనుమరాండ్రు
వెంటూరి సాత్విక్-సౌమ్య,
వెంటూరి ఆష్మిత,
వల్లూరి అశోక్-రమ్యశృతి,
కంటిపూడి రాజ్‌సన్‌జ్యోత్- సుమాలిక
మునిమనుమడు: రియాన్
పెద్దకార్యం: ది.12-02-2026 గురువారం అశోకనగర్, కాకినాడ మా స్వగృహమునందు జరుగును.

ధ్రువీకరణ పత్రం ప్రతినిధుల నుంచి అందుకుంటున్న వీసీ ప్రసన్నశ్రీ.. చిత్రంలో అధ్యాపకులు

తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో నన్నయ 'వందేమాతరం' వేడుక

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయంలో 21వేల మంది విద్యార్థులు, సిబ్బందితో ఇటీవల నిర్వహించిన వందేమాతరం 150 ఏళ్ల వేడుక తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదైంది. ఈ మేరకు మంగళవారం వీసీ ప్రసన్నశ్రీకి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు డా.సీకే రాయుడు, టి.వెంకటవరప్రసాద్ సంబంధిత రికార్డు ధ్రువపత్రాన్ని అందజేశారు. వీసీ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడానికి ఈ వేడుకలు నిర్వహించామన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేశారన్నారు. వీసీ ప్రసన్నశ్రీకి రిజిస్ట్రార్ స్వామి, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

బకాయిలు ఇవ్వండి.. బాధలు తీర్చండి

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు చలో కలెక్టరేట్ నిర్వహించారు. ఐక్య కూడలి నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా వచ్చి ఆందోళన చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి.హెచ్.లోవరాజు, ఎం.గంగాసూరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం బకాయిలు విడుదల చేసే వరకు విద్యార్థులను పరీక్షలకు అనుమతించేలా కళాశాలల యాజమాన్యాలను ఆదేశించాలని కోరారు. అనంతరం కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు సంజయ్, సాహిత్, జైరామ్, అమృత, ఆదర్శ తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

తల్లిదండ్రులే దైవాలండీ..

సమాజంలో ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను దైవాలుగా భావించి గౌరవించాలని డా.ఉమర్‌ఆలీషా అన్నారు. పిఠాపురంలోని శ్రీవిశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠంలో వార్షిక మహోత్సవంలో మంగళవారం ఆయన మాట్లాడారు. పీఠాధిపతి ఉమర్‌ఆలీషా మాట్లాడుతూ సామాజిక చైతన్యానికి బీజం వేసేది ఆధ్యాత్మికతత్వమని అన్నారు. ఆధ్యాత్మిక ప్రబోధం, సామాజిక సేవలను రెండు నేత్రాలుగా చేసుకుని ప్రపంచ శాంతికి పీఠం పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా పరతత్వ కీర్తన, తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో కరదీపికలు ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ రాజశేఖర్, కిమ్స్ వైద్యకళాశాల చైర్మన్ చైతన్యరాజు, సిద్ధాంతి గరిమెళ్ల వెంకటరమణ, గిడుగు క్రాంతి కృష్ణ, పేరూరి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, పిఠాపురం

క్రమశిక్షణతో మెలగండి

క్రమశిక్షణతో చదివితే విద్యార్థులు అత్యున్నత స్థానాలు సాధిస్తారని సినీ హాస్యనటుడు ఆలీ సూచించారు. సామర్లకోటలో సినిమా చిత్రీకరణలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మంగళవారం స్థానిక ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. విలువలతో కూడిన విద్యను అందిస్తే వారు ప్రయోజకులై సమాజాభివృద్ధికి తోడ్పడతారని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పినట్లు నడుచుకోవాలని చెప్పారు. పాఠశాల ప్రతినిధులు ప్రకాష్, సునీత, శ్రీగోరి తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, సామర్లకోట

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Maruti Fronx Delta-2024 Model AP40D D0699 నెంబరు గల వాహనము ఏ కండిషన్లో ఉన్నదో అదే కండిషన్లో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, D.No: 76-5-29, గానుగ వీధి, గాంధీపురం-2, రాజమండ్రి-533103. Cont. Cell: 94409 09764, 85006 67203.

JOBS

BR INFRACON నందు పని చేయుటకు సైట్ ఇంజనీర్లు కావలెను. Q: డిప్లొమా, B.Tech/ M.Tech అర్హత కలిగి బిల్డింగ్స్, ఇరిగేషన్ వర్క్స్ నందు 3 to 4 సంవత్సరముల అనుభవం కలిగి విజయవాడ, రాజమండ్రి, ఏలూరు జిల్లాల నందు పని చేయుటకు కావలెను. పూర్తి బయోడేటాను info@brinfracon.comకి పంపగలరు ✆ 79955 57831.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 81422 92071.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-85 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

REAL ESTATE

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/వాట్సాప్: 80748 57055.

GENERAL

కాకినాడ, మారుతినగర్, తిమ్మాపురం గ్రామ పంచాయతీ దగ్గర 350 చదరపు గజాల ఇంటి స్థలము అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: ✆ 9849138170.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

టీచర్.. మీ బోధన భేష్

▲ ఉపాధ్యాయిని హర్షిత తేజశ్రీకి మంత్రి లోకేశ్ అభినందన

ఈనాడు, కాకినాడ: కాకినాడ నగరం శంకరయ్యపేట కాలనీలోని ముత్యాలమ్మ వెంకట్రామ్ మునిసిపల్ పాఠశాల ఉపాధ్యాయిని అదబాల హర్షిత తేజశ్రీని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. పిల్లల్లో ఒకరిగా కలిసిపోయి, ఆటపాటల ద్వారా పాఠాలు, నైతిక విలువలు, పరిశుభ్రత, ఆరోగ్యపు అలవాట్లను బోధించడాన్ని మెచ్చుకున్నారు. ఆమె ఆధారిత బోధనా పద్ధతులను సామాజిక మాధ్యమాల ప్రచారం చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని, తెలుగు భాష గొప్పతనం పిల్లలకు అర్థమయ్యేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తీరు బాగుందన్నారు. గత విద్యాసంవత్సరంలో 134 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను విద్యాశాఖ అధికారులు, తోటి ఉపాధ్యాయుల సహకారంతో ఈ ఏడాది 183 మందికి పెంచడంలో ఆమె కృషి ప్రశంసనీయమంటూ ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు.

సత్యా.. చైతన్యా.. అధైర్యపడకండి..!

పిఠాపురం: అనారోగ్యంతో అమ్మానాన్నలు చనిపోయి.. ఆసరా కోల్పోయిన తమను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదుకోవాలని సామాజిక మాధ్యమంలో వీడియో పెట్టిన పిఠాపురం మండలం మాధవపురానికి చెందిన కె.సత్య, చైతన్యలకు పలువురు ముందుకొచ్చి అండగా నిలుస్తామని ధైర్యం చెప్పారు. పవన్‌కల్యాణ్ ఆదేశాలతో జనసేన జిల్లా ఫైవ్‌మెన్ కమిటీ సభ్యులు తుమ్మల రామస్వామి, ఓదూరి కిషోర్, జనసేన మండలాధ్యక్షుడు వెన్నా జగదీష్ తదితరులు మంగళవారం వారిని కలిసి పరామర్శించారు. చేయూత స్వచ్ఛంద సంస్థ ద్వారా వారికి ప్రతి నెలా రూ.2,500 ఇస్తామన్నారు. ఈ నెల సొమ్మును రామస్వామి అందించారు. చిల్డ్రన్స్ హోమ్‌లో ఆశ్రయం కల్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆ సంస్థ అధ్యక్షుడు డా.రవికుమార్ తెలిపారు. బాలుడి చదువు బాధ్యత తీసుకుంటామన్నారు. గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ సునీల్‌కుమార్ చైతన్యకు సైకిల్ కొనిచ్చారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	19,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-22,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

చరమాంకంలో చేదోడు

వృద్ధులకు సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ సేవలు

- న్యూస్‌టుడే, సర్పవరం

జీవిత చరమాంకంలో వివిధ కారణాలతో మానసిక ప్రశాంతత కోల్పోయి జీవిస్తున్న వృద్ధుల రక్షణకు జాతీయ, రాష్ట్ర, జిల్లా, నగర స్థాయిలో సీనియర్ సిటిజన్స్ సంఘాలు పని చేస్తున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 2010 ఏప్రిల్ 6న వృద్ధుల మూల అంకరాజు అధ్యక్షుడిగా ఉమ్మడి జిల్లా వృద్ధుల సంక్షేమ సంఘం ఏర్పడింది. దీనిలోని సభ్యులంతా వృద్ధులకు చేదోడు వాదోడుగా ఉంటూవస్తున్నారు.

రమణయ్యపేటలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు

గుర్తింపుకార్డులు ఇప్పించి పథకాలు..

జిల్లాల విభజన కారణంగా కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ పేరుతో సంఘం ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా బుద్ధరాజు సత్యనారాయణరాజు, ప్రధాన కార్యదర్శిగా ఆడబాల రత్నప్రసాదరావును ఎన్నుకున్నారు. వీరి ఆధ్వర్యంలో తరచూ సమావేశాలు నిర్వహించుకుంటూ సేవలు విస్తరిస్తున్నారు. వయోవృద్ధుల సంక్షేమశాఖ ద్వారా 60 ఏళ్లు దాటినవారికి గుర్తింపు కార్డులు ఇప్పించి, వారి ద్వారా సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్నారు. కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవో తదితర అధికారుల సహకారంతో ఇతర సేవలనూ అందిస్తున్నారు. మూడు నెలలకోసారి కలెక్టర్ ఆధ్వర్యంలో పలు అంశాలపై చర్చిస్తారు.

సేవా కార్యక్రమాలివీ..

రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ సంఘంలో అనుబంధ సంస్థగా గుర్తింపు పొంది కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వృద్ధులకు వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్లు ఇతర ఉపకరణాలు అందజేస్తున్నారు. నిపుణులైన వైద్యులతో ఆరోగ్య అవగాహన సదస్సులు, ఉచిత వైద్య, రక్త పరీక్ష శిబిరాలు, మందుల పంపిణీ, వేసవిలో చలివేంద్రాలతో పాటు పేదలు, విద్యార్థులకు అవసరమైన సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు.

ప్రభుత్వం దృష్టిసారించాలి..

కరోనా సమయంలో రైల్వేశాఖ వృద్ధులకు ఇచ్చే రాయితీ నిలిపివేసింది. దానిని పునరుద్ధరించాలి. తితిదే తదితర ప్రముఖ ఆలయాల్లోనూ సులభ దర్శనాలు కల్పించాలి. [illegible] వృద్ధుల సమస్యలు కొన్ని ఇప్పటికీ పరిష్కారం కావడం లేదు. వీటన్నింటిపైనా ప్రభుత్వం దృష్టి సారించాలి. ఇటీవల పెద్దాపురంలో వృద్ధుల ఆశ్రమ భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం శుభపరిణామం.

- బుద్ధరాజు సత్యనారాయణరాజు

21న కంచి కామకోటి విద్యాసంస్థల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

గాంధీనగర్: కంచి కామకోటి విద్యాసంస్థల్లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 21న కాకినాడ సూర్యకళా మందిరంలో ఉదయం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు విద్యాలయాల చీఫ్ కోఆర్డినేటర్ మాంధాత మాధవి తెలియజేశారు. మంగళవారం కాకినాడలో ఆమె మాట్లాడుతూ ఉపనయనమైన బ్రాహ్మణులకు విద్యా, వేదం, వైద్యంతోపాటు ఇంగ్లిష్, స్మార్తం, ఆగమం, వేదం, సంగీతం, రామాయణం, వంటి సబ్జెక్టుల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. నాయీ బ్రాహ్మణులకు నాదస్వరం, మంత్రసాని, నర్సింగ్‌లో, యాదవులకు గోవిజ్ఞానంలో, కుమ్మరులకు కుంభాకార విద్య, విశ్వ బ్రాహ్మణులకు తక్ష విద్య వంటి కుల వృత్తులతోపాటు, ఆంగ్లవిద్య బోధిస్తామన్నారు. కంచి చంద్రశేఖర సరస్వతి మహావిశ్వవిద్యాలయం కాంచీపురంలో ఇంజినీరింగ్, ఆర్ట్స్, సైన్స్, పారా మెడికల్, ఆయుర్వేదం, లా, నర్సింగ్ వంటి కోర్సులకు 2026-27 సంవత్సరానికి దరఖాస్తులు స్వీకరిస్తామని, వారికి వచ్చిన మార్కులను బట్టి ఉపకారవేతనం ఇస్తారని చెప్పారు. తమ విద్యా సంస్థల్లో వార్డెన్, వంటచేయడానికి ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.

3న సత్యదేవుని దర్శన వేళల్లో మార్పులు

అన్నవరం: మార్చి 3న చంద్ర గ్రహణం సందర్భంగా అన్నవరం సత్యదేవుని దర్శనాలు, సేవల వేళల్లో మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు. 3న మధ్యాహ్నం 3.20 గంటల నుంచి సాయంత్రం 6.47 గంటల వరకు చంద్రగ్రహణం ఏర్పడుతుందన్నారు. ఆ రోజున ఉదయం 7 గంటలకు నిత్యకల్యాణం, ఆయుష్యహోమం, వనదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యంగిర హోమం ప్రారంభిస్తామన్నారు. ఉదయం 9.30 గంటల లోపు ఆయా కార్యక్రమాలు పూర్తవుతాయన్నారు. తెల్లవారుజామున వ్రతాలు, పూజలు, కేశఖండన ప్రారంభించి టికెట్లు ఉదయం 7 గంటల వరకు, ప్రసాదం టికెట్లు 9.30 గంటల వరకు మాత్రమే విక్రయించి 10 గంటల నుంచి దర్శనాలు నిలిపివేస్తామన్నారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ, పంచహారతులు రద్దు చేస్తామన్నారు.

ఆంధ్రప్రదేశ్ నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్

#55-17-2బు, 4వ అంతస్తు, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆటోనగర్, విజయవాడ-520 007.

Tender No: OPD/FFB AGENTS/TRANSPORT/157/2026 Dated: 11-02-2026

పామాయిల్ గెలల (FFB) సేకరణ మరియు రవాణా కొఱకు e-టెండరు ప్రకటన

ఏ.పి. ఆయిల్ ఫెడ్ వారు నిర్దేశించిన ఏలూరు జిల్లా 1. తాళ్లగోకవరం, 2. వేగివాడ-1, 3. వేగివాడ-2, 4. ముండూరు, 5. వేములపల్లి, 6. ములగలంపాడు, 7. భోగోలు, 8. ముడిచర్ల, కాకినాడ జిల్లా. 1. ఏలేశ్వరం 2. ప్రత్తిపాడు, 3. ఈస్ట్ లక్ష్మీపురం, 4. గోనాడ, 5. బవురువాక మరియు ఆదర్ ప్రోసెసింగ్ యూనిట్స్. 1. గోద్రేజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్, చింతంపల్లి, 2. నవభారత్ లిమిటెడ్, జంగారెడ్డిగూడెం-3, 3 ఎఫ్ ఆయిల్ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎర్రనగూడెం, పామాయిల్ గెలల సేకరణ కేంద్రాలలో పామాయిల్ గెలలు సేకరణ మరియు రవాణా కొఱకు ఆసక్తి మరియు అనుభవం గల వారి నుండి e-టెండర్లను ఆహ్వానించుచున్నాము. ఈ e-టెండరు షెడ్యూళ్ళను https://www.apoilfed.com or www.NeML.in ద్వారా తేది. 11-02-2026 ఉదయం 10.30 నుండి డౌన్లోడ్ చేసుకోగలరు. టెండర్ల దరఖాస్తు విధానం మరియు చివరి తేది వివరాలు టెండరు షెడ్యూళ్ళలో పొందుపరచడమైనది. ఇతర వివరాలకు ఫోన్ నెం.లు 9866550051/9849901554 సంప్రదించగలరు. సం/- వి.సి. & మేనేజింగ్ డైరెక్టర్.

నగర పంచాయతీ కార్యాలయం, ఏలేశ్వరం

ఆర్.ఓ.సి.నెం.18/2026/ఏ1 ది.10-02-2026

బహిరంగ వేలం నోటీసు

ఏలేశ్వరం నగర పంచాయతీకకు రోజువారీ మార్కెట్, వారపు సంత, కబేళా ఫీజులు వసూలు చేసుకొను హక్కుకు 2026-27 సం॥నకు లైసెన్స్ ఇచ్చుటకు ది.20-02-2026 శుక్రవారము ఉదయం గం. 11.00ల నుండి ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయమునందు కమిషనరు వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వేరొక అధికారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. వేలమునందు పాల్గొనేవారు కాకినాడ జిల్లా గెజిట్ నోటిఫికేషన్ నెం. 05/2026, ఏలేశ్వరం నగర పంచాయతీకకు సంబంధించిన 2026-27 సందలి నియమ నిబంధనలకు లోబడి "బహిరంగ వేలం"నందు పాల్గొనవలయును.

ఇతర వివరముల కొరకు మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వార్లను గాని లేదా సంబంధిత గుమస్తా వారిని గాని కార్యాలయ పనివేళలయందు సంప్రదించవలసినదిగా కోరడమైనది. సం/-**కమిషనరు,** FAC, ఏలేశ్వరం నగర పంచాయతీ

ఇంటర్నెట్, ఏఐని దుర్వినియోగం చేయొద్దు

• కలెక్టర్ షాన్‌మోహన్

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఇంటర్నెట్, కృత్రిమ మేధస్సు(ఏఐ)ను దుర్వినియోగం చేయొద్దని, బాధ్యతగా వినియోగించాలని కలెక్టర్ షాన్‌మోహన్ కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆయన నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్(ఎన్ఐసీ) రూపొందించిన సేఫర్ ఇంటర్నెట్ డే-2026 అవగాహన గోడపత్రికను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటీపీ, ఆధార్, పాన్, బ్యాంకు వివరాలను ఎప్పుడూ వెల్లడించవద్దన్నారు. ఆంధ్రా పాలిటెక్నిక్‌లో 200 మంది విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఎన్ఐసీ ఏడీఐవో జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల తుది పోరు రేపు

ఉత్సాహంగా కొనసాగుతున్న హాకీ పోటీలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ డీఎస్ఏలో కోకనాడ గోల్డ్ కప్ హాకీ టోర్నమెంట్-2026లో మహిళల విభాగంలో పోటీలు తుదిదశకు చేరాయి. ఏడో రోజు మంగళవారం జరిగిన సెమీఫైనల్స్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జట్టుపై 3-2తో హాకీ హరియాణా, సాయి భోపాల్‌పై 2-0తో ఎన్‌సీవోఈ సోనిపట్ జట్టు విజయం సాధించాయి. గురువారం హరియాణా, సోనిపట్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

ప్రతిభ కనబరిచిన క్రీడాకారుడికి బహుమతి అందజేస్తున్న ముఖ్యఅతిథులు

క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన పురుషుల జట్లు

పురుషుల విభాగంలో హాకీ కర్ణాటక జట్టుపై 3-0తో ఇండియన్ ఆర్మీ, కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్‌పై 5-4తో ఐఓసీ జట్టు విజయం సాధించాయి. మొత్తం 8 జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. మంగళవారం జరిగిన మ్యాచ్‌లకు ముఖ్యఅతిథులుగా ఎ.శ్రీనివాస్, రమేష్ బాబు, శ్రీనివాసరాజు, కమల్ వాచ్ ప్రతినిధి వేణుగోపాల్, అదనపు ఎస్పీ లక్ష్మీపతి తదితరులు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని, మ్యాచ్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు అందజేశారు. కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్ ఫౌండర్ కె.రవిచంద్రప్రసాద్, క్లబ్ అధ్యక్షుడు ఎ.బాబ్జి, రాష్ట్ర హాకీ సంఘ జాయింట్ సెక్రటరీ రవిరాజు, కోచ్ నాగేంద్రకుమార్, పీడీలు సూరిబాబు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాల్లో అగ్నిమాపక సేవల విస్తరణ: ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్

రమణయ్యపేట: రాష్ట్రాల్లో అగ్ని ప్రమాదాల నివారణ, క్షతగాత్రులకు సత్వర సహాయక చర్యలు, సిబ్బందికి ఆధునిక శిక్షణ, అగ్నిమాపక సేవల విస్తరణ, ఆధునికీకరణకు కేంద్రం పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఏపీకి ఇప్పటివరకు రూ. 252.86 కోట్లు విడుదల చేసిందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం పార్లమెంట్ సమావేశంలో ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ సమాధానం చెప్పారు. ఎంపీ మాట్లాడుతూ ఇప్పటివరకు 28 రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిపాదనల ప్రకారం ఈ ఏడాది జనవరి 31 నాటికి రూ. 1798.20 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు.

జైలులో పరిచయం.. జల్సాల వ్యసనం

▲ క్రెడిట్ కార్డు పేరిట ఇద్దరు యువకుల మోసాలు

వరంగల్: పెట్రోలు బంకుల్లో క్రెడిట్‌కార్డు పేరిట మోసాలకు పాల్పడుతున్న ఇద్దరిని హనుమకొండ జిల్లా కమలాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం కాజీపేట ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. మహబూబాబాద్‌లోని రెడ్యానాయక్ కాలనీకి చెందిన రాపోలు శ్రీనివాస్, అతని స్నేహితుడైన ఏపీలోని కాకినాడ సర్పవరానికి చెందిన చింతాడ సాయికుమార్ కలిసి వరంగల్ నుంచి హుజూరాబాద్ మీదుగా ఈ నెల 3న కమలాపూర్‌లోని పెట్రోలు బంకు వద్దకు ఆటోలో వచ్చారు. అక్కడ పని చేసే జక్కు రాజును తమకు రూ.50 వేలు కావాలని, కావాలంటే క్రెడిట్ కార్డు ఇస్తామని, దాని ద్వారా తిరిగి తీసుకోవాలని చెప్పారు. రూ.2 వేలు కమీషన్ అడిగిన రాజు వారికి డబ్బులిచ్చాడు. కానీ వారు క్రెడిట్ కార్డుకు బదులు డెబిట్ కార్డు ఇచ్చి వెళ్లిపోయారు. ఫోన్‌లు స్విచ్ఛాఫ్ చేయడంతో అనుమానం వచ్చి రాజు కమలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు చరవాణి సిగ్నల్ల ఆధారంగా వారిద్దరినీ మంగళవారం కమలాపూర్‌లోనే పట్టుకున్నారు. వారి ఖాతాలోకి వచ్చిన డబ్బులతో డ్రీమ్ బుక్, యాక్షన్-777 అనే బెట్టింగ్ యాప్‌లలో ఆటలు ఆడి రూ.40 వేలు, రూ.3 వేల చొప్పున పోగొట్టుకున్నారని ఏసీపీ వెల్లడించారు. మిగతా డబ్బు రూ.6 వేలను మద్యం తాగి, జల్సాలకు ఖర్చుచేశారని పేర్కొన్నారు. శ్రీనివాస్‌పై గతంలో చాలా కేసులున్నాయి. వీరిద్దరూ జైలులో పరిచయమై విడుదలయ్యాక మళ్లీ క్రెడిట్‌కార్డు పేరిట ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో మోసాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కారన్నారు.

జిల్లా కలెక్టరు వారి కార్యాలయము (పంచాయతీ వారి విభాగము), కాకినాడ జిల్లా

ఇ.ఫైల్.నెం.63822/ఏ1/2025 ది. 10-02-2026.

టెండర్ ప్రకటన

కాకినాడ జిల్లాలో 1.గొల్లప్రోలు 2.జగ్గంపేట 3.కాజులూరు 4.కిర్లంపూడి 5.కోటనందూరు 6.పెదపూడి 7.ప్రత్తిపాడు 8.శంఖవరం 9.తొండంగి 10.తుని 11.యు.కొత్తపల్లి మరియు 12.ఏలేశ్వరం మండల యూనిట్‌లలో స్వచ్ఛ రథం నిర్వహణ కోసం దరఖాస్తులు అర్హులైన వ్యక్తులు/సంస్థలు/స్క్రాప్ డీలర్లు/ ఆపరేటర్ల నుండి ఆహ్వానించడమైనది. ప్రతి మండలము ఒక యూనిట్ కనుక విడివిడిగా దరఖాస్తులు చేసుకొనవలెను. వర్తించే గరిష్ఠ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ నెల ఒక్కింటికి రూ:25,000/-.

దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేది 17-02-2026 సాయంత్రం 5 గంటలలోపు

- స్క్రాప్ డీలింగ్, ఘన వ్యర్థాల సేకరణ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల నిర్వహణలో కనీసం మూడు (3) సంవత్సరాల ధృవీకరించదగిన అనుభవం.
- స్క్రాప్ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల డీలింగ్ కోసం చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్స్/ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి

దరఖాస్తుదారుడు దరఖాస్తునకు ఈ క్రింది పత్రములు జతపరచవలెను.

- ఆధార్ / పాన్ కాపీ,
- నివాసం లేదా సంస్థ రిజిస్ట్రేషన్ రుజువు.
- అనుభవ ధృవీకరణ పత్రం మరియు సహాయక పత్రాలు.
- స్క్రాప్ డీలింగ్/MRF ఆపరేషన్ కోసం ట్రేడ్ లైసెన్స్
- GST రిజిస్ట్రేషన్ (వర్తిస్తే).
- గత మూడు సంవత్సరాల టర్నోవర్ స్టేట్మెంట్ మరియు IT రిటర్నులు
- స్వచ్ఛ రథం కోసం ప్రతిపాదించబడిన వాహనం వివరాలు (RC కాపీ, డ్రైవింగ్ లైసెన్స్, కాలుష్య ధృవీకరణ పత్రం, బీమా ధృవీకరణ పత్రం, ఫిట్‌నెస్ సర్టిఫికెట్),
- బ్యాంక్ పాస్‌బుక్.
- ఉమ్మడి ఆపరేషన్ వివరాలు, వర్తిస్తే (ఆపరేటర్+వాహన యజమాని+స్క్రాప్ డీలర్ అమరిక).
- అధికారుల నుండి నెలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పొందడానికి బిడ్డర్ కోట్ చేసిన మొత్తం రూ:25,000/- మించకూడదు.
- పాస్‌పోర్ట్-సైజు ఫోటోగ్రాఫ్ మరియు సంప్రదింపు వివరాలు.
- దరఖాస్తు రుసుము కింద రూ. 10,000/- చెల్లించాలి, ఇది తిరిగి చెల్లించబడదు. ఇతర వివరములకు కార్యాలయపు ఫోన్ నెం. 88861 46899 నందు సంప్రదించవలెను.

సం/- **జిల్లా పంచాయతీ అధికారి (పూ.అ.భా)** మరియు **కన్వీనర్**

కాకినాడ జిల్లా, కాకినాడ

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

రాజేశ్వరినగర్ బ్రాంచి

గైగోలుపాడు జంక్షన్,కాకినాడ,సెల్.9014633217

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)/9(1)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం. 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లరు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యొక్క అధీకృత అధికారిచే లాంఛనంగా స్వాధీనం తీసుకొనబడిన బ్యాంక్ తనఖాలో/ ఛార్జీలో ఉన్న దిగువ పేర్కొన్న స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి పడిన దిగువ తెలిపిన బకాయిలు మొత్తం+వడ్డీ+కాస్ట్స్,ఇతర ఖర్చులతో సహ సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏదిఉన్నదో అలాగే" పద్ధతిలో తేది: 27.02.2026 న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

ఇ-వేలం తేది & సమయం: 27.02.2026, మ॥12.00 గం॥ నుండి సా॥05.00 గం॥ వరకు

ఋణగ్రహీత: 1)శ్రీ సత్యనారాయణ శర్మ జోస్యభట్ల తండ్రి: జె యస్ శర్మ, డి.నెం 1-32,రామేశ్వరం గ్రామం,పెదపూడి మండలం, కాకినాడ-533 006 కొలాటరల్ వారుకొలిమెంట్:2) శ్రీమతి. జోస్యభట్ల కుమారి, భర్త : శ్రీ జె సత్యనారాయణ శర్మ, డి.నెం 1-32,రామేశ్వరం గ్రామం,పెదపూడి మండలం, కాకినాడ-533 006 వారు చెల్లించవలిసిన బకాయిమొత్తం తేది.30.07.2024 నాటికి బకాయిమొత్తం రూ.28,03,040.93/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల మూడు వేల నలభై రూపాయల తొంభై మూడు పైసలు మాత్రమే)+ తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

స్థిరాస్తుల వివరములు

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, మాధవపట్నం గ్రామం, శివాలయం ఎదురు వీధి సమీప డో.నెం 3-141/5,ఆర్ యస్ నెం. 6/3యఫ్ , యస్ నెం. 78/2 & 6/11ఎ, యల్ పి నెం. 53/86, ప్లాట్ నెం.52(భాగం) లో 3.05సెంట్ల స్థలంలోని భాగం 60.00 చ॥గ॥ లలో నిర్మితమైన (జి+ 1) నివాస భవనము శ్రీ సత్యనారాయణ శర్మ జోస్యభట్ల గారికి చెందిన ఆస్తికి హద్దులు: తూర్పు : జనమంచి యజ్ఞ నారాయణ శర్మ గారికి చెందిన ప్లాట్ నెం. 52 లో మిగిలిన స్థలము, పడమర : 7అ॥ వెడల్పుగల నీటిపారుదల కాలువ, ఉత్తరం : ప్లాట్ నెం. 51లోని స్థలము, దక్షిణం : 20అ॥ వెడల్పుగల రోడ్డు.

రిజర్వుధర: రూ.25,50,000/- ధరావత్తు: రిజర్వుధరలో 10%

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 8(6)/రూల్9(1) క్రింద పై ఋణం తీసుకొన్న ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు పైన తెలిపిన తేదీన ఇ-వేలం జరుపబడుతుందని జారీ చేయబడుతున్న నోటీసుగా కూడా దీనిని పరిగణించాలి.

అమ్మకం యొక్క సవివరమైన, నియమ నిబంధనల కోసం ఈ వెబ్‌సైట్స్ https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx (or) www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం పోర్టల్: వెబ్‌పోర్టల్: https://baanknet.com లో సందర్శించగలరు

తేది: 06.02.2026, ప్రదేశము: కాకినాడ సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

(ప్రభుత్వ రంగ బ్యాంక్) (ప్రాయోజిత బ్యాంక్ - యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)

వీరవరం బ్రాంచి, తూర్పుగోదావరి జిల్లా. ఫోన్ : 9100903272, ఇ-మెయిల్ : bm0181@apgb.bank.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం వీరవరం బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం సందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు బకాయి మొత్తం : ది.07-02-2026 నాటికి రూ.1,34,52,769.20 పై॥ (అక్షరాల ఒక్క కోటి ముప్పై నాలుగు లక్షల యాభైరెండు వేల ఏడు వందల అరవైతొమ్మిది రూపాయలు మరియు పైసలు ఇరవై మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అదీ", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము, కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, వీరవరం బ్రాంచ్ వారిచే ఇ-వేలం" ద్వారా ది.27-02-2026 (వేలం యొక్క తేదీ) న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. ధరావత్తు సొమ్మును ది.26-02-2026, సా॥5.00 గం॥ల లోపు డిపాజిట్ చేయవలెను. ఇతర వివరములు ఈ దిగువ పేర్కొనబడినవి :

ఋణగ్రహీత(లు) : శ్రీ నంబూరి సుబ్బరాజు, తండ్రి : వెంకట సూర్యనారాయణరాజు, డి.నెం.1-62, మెయిన్ రోడ్, ఉచ్చిలి గ్రామము, ఆత్రేయపురం మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533235, హామీదారులు/ సహహామీదారులు : శ్రీ యర్రంశెట్టి శ్రీనివాస్, తండ్రి : వీర్రాజు, డోరు నెం.6-641/1, జగతావారివీధి, కడియం గ్రామము, కడియం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533126, తనఖాదారు/లు : శ్రీ నంబూరి సుబ్బరాజు, తండ్రి : వెంకట సూర్యనారాయణరాజు, డి.నెం.1-62, మెయిన్ రోడ్, ఉచ్చిలి గ్రామము,ఆత్రేయపురం మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533235.

ఇ-వేలం తేది మరియు సమయం : 27-02-2026 న ఉ॥11.00 గం॥లకు

ధరావత్తు సొమ్మును ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, వీరవరం బ్రాంచ్ వారి అకౌంట్ నెం.718111100000469, IFSC Code : UBIN0CG7181 కు ఆర్.టి.జి.యస్/నెఫ్ట్/ ఫండ్ ట్రాన్సఫర్ ద్వారా ది.26-02-2026 న సా॥5.00 గం॥లలోపు చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు :

ఆస్తి వివరములు : స్థలము మరియు ఆర్‌సిసి రూఫ్ జి ప్లస్ 1 రెసిడెన్షియల్ బిల్డింగ్, ప్రదేశం : తూర్పుగోదావరి జిల్లా, ఆత్రేయపురం మండలం, ఉచ్చిలి గ్రామము మరియు గ్రామపంచాయతీ, సర్వే నెం.: 33/1ఎ మరియు డి.నెం.1-54, విస్తీర్ణము : 706.43 చ॥గ॥ల విస్తీర్ణము అందులో ఒక్కొక్క అంతస్తు 1050 చ॥అ॥ల ప్లింత్ ఏరియా విస్తీర్ణముతో నిర్మించిన బిల్డింగ్ మరియు గ్రౌండ్ ఫ్లోర్ లోని 396 చ॥అ॥ల విస్తీర్ణము మరియు 1వ అంతస్తులోని 170 చ॥అ॥లు విస్తీర్ణము గల కిచెన్, డైనింగ్ ఏరియా. ఆస్తి యజమాని : శ్రీ నంబూరి సుబ్బరాజు, తండ్రి : వెంకట సూర్యనారాయణరాజు. దీనికి హద్దులు :

ఐటమ్ 1 : 515 చ॥గ॥లకు హద్దులు : తూర్పు : నంబూరి సత్యనారాయణ రాజుకు చెందిన గోడ -40.3 అ॥; దక్షిణం: వేగ్నేస అప్పల నరసింహరాజు, శివరామకృష్ణ రాజుకు చెందిన పై అంతస్తు బిల్డింగ్ కొంత విస్తీర్ణము మరియు స్థలము నుండి కొంత విస్తీర్ణము -115.6 అ॥; పడమర : ఉచ్చిలి నుండి వసంతవాడకు వెళ్ళు రోడ్డు -40.0 అ॥, ఉత్తరం : ఐటమ్ నెం.2 నుండి కొంత విస్తీర్ణము మరియు సరిపెళ్ళ సత్యనారాయణ రాజు యొక్క డాబా ఇంటి నుండి కొంత విస్తీర్ణము -115.06 అ॥.

ఐటమ్ 2 : 191.43 చ॥గ॥లకు హద్దులు : తూర్పు : నంబూరి సత్యనారాయణ రాజుకు చెందిన గోడ -44.09 అ॥; దక్షిణం: ఐటమ్ నెం.1 -41.00 అ॥; పడమర : సరిపెళ్ళ సత్యనారాయణ రాజు యొక్క డాబా ఇంటి నుండి కొంత విస్తీర్ణము మరియు స్థలము నుండి కొంత విస్తీర్ణము -44.09 అ॥, ఉత్తరం : ఉమ్మడి నడకమార్గం -36.0 అ॥.

రిజర్వుధర : రూ.65,70,000/- ధరావత్తు సొమ్ము : రూ.6,57,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

బిడ్డర్లు తమ బిడ్లను సమర్పించే ముందు మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో పాల్గొనడానికి ముందు, వేలం విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులకోసం వెబ్‌సైట్ : https://bankauctions.in మరియు https://apgb.bank.in/tenders-auctions ను సందర్శించాలని సూచించడమైనది. అధీకృత అధికారికి తెలిసినంత మేరకు ఈ ఆస్తిపై ఏవిధమైన బకాయిలు లేవు. ఆసక్తిగల బిడ్డర్ ఆస్తి ఉత్తమ సమాచారం కొరకు మరియు ఆస్తి తనిఖీ కొరకు అధీకృత అధికారిని ది.26-02-2026 (పని పనుల వేళలలో) లేదా అంతకంటే ముందు బ్యాంక్ పనివేళలలో సంప్రదించగలరు. మొబైల్ నెం.9121107061, 9100903272, మెయిల్ ఐడి : bm0181@apgb.bank.in ను సంప్రదించవచ్చు.

స్థలము : వీరవరం, తేది: 07-02-2026 సం/- అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్.

AXIS BANK LIMITED

రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/ శాఖ): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డి.నెం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ - 520002.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పీసీ-1, టీటీసీ ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి- 400708. సమోదిత కార్యాలయం: 'త్రిశూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) [illegible]

తెలిసినంతమేరకు ఎన్‌కంబ్రెన్స్‌లు (ఏదేని)	[illegible]
రిజర్వు ధర (రూ॥లలో)	రూ. 63,55,395/- [illegible]
ధరావతు (రూ॥లలో)	రూ. 6,35,540/- [illegible]
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 25,000/- [illegible]
ధరావతుతో పాటు బిడ్లు/ టెండరు దాఖలుకు చివరి తేదీ, సమయం మరియు ప్రదేశం	16-03-2026 సా. 5.00 గంటల లోపు [illegible]
బహిరంగ E-వేలం కొరకు తేదీ, సమయం మరియు ప్రదేశం.	17-03-2026 [illegible]

[illegible] https://www.bankeauctions.com [illegible]

తేది: 11-02-2026, ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ఓటర్ల జాబితా ప్రక్షాళనపై సమీక్ష

కాకినాడ, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రక్షాళనపై కాకినాడ నగర అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గ ఎన్నికల అధికారి, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఓటర్ల సంఖ్య అధికంగా ఉన్న పోలింగ్ కేంద్రాలు, చేయాల్సిన మార్పులపై చర్చించారు. సమావేశానికి ఆయా పార్టీల నుంచి తుమ్మల రమేష్, అడబాల సత్యనారాయణ, పి.శ్రీనివాస్, కృష్ణప్రసాద్, ఏసోబు, వీరబాబు తదితరులు పాల్గొని తమ సూచనలు తెలిపారు. అర్బన్ తహసీల్దార్ జితేందర్, ఎన్నికల డిటీ గోవిందరాజులు, అధికారులు హాజరయ్యారు.

కాకినాడ

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4క్లిక్స్- విత్ లవ్, ఎర్రచీర, ఓం శాంతి శాంతి శాంతిః, మన శంకరవరప్రసాద్ గారు, దేవీ మల్టీప్లెక్స్ 4క్లిక్స్- విత్ లవ్, హనీ, భర్త మహాశయులకు విజ్ఞప్తి, మన శంకరవరప్రసాద్ గారు, లక్ష్మి- యుఫోరియా, సత్యగౌరి - సుమతీ శతకం, తిరుమల- మన శంకరవరప్రసాద్ గారు, సీఅండ్‌సీ 1- 3, సీఅండ్‌సీ 2- నారీనారీ నడుమ మురారి, శ్రీప్రియ - అరేంజ్(ఉమ), శ్రీచిదంబరం గారు, పద్మప్రియ- అనగనగా ఒకరాజు, సూర్య(వాకలపూడి) - భర్త మహాశయులకు విజ్ఞప్తి, సూర్య 2- మన శంకరవరప్రసాద్ గారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

చెత్తను తరలించడం లేదు..

సమస్య: గాంధీనగర్ దుర్గగుడి తర్వాత లైన్‌లో రోడ్డు శుభ్రం చేసిన చెత్తను సకాలంలో తరలించడం లేదు. రోడ్డుకు ఇరువైపులా ఓపెన్ డ్రెయినేజీలు ఉండటం వల్ల దుర్వాసనతో దోమల బెడద ఎక్కువగా ఉంది. స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.
-ప్రసన్న, గృహిణి, గాంధీనగర్

సమాధానం: సిబ్బందిని పంపి చెత్తను తరలించేలా చర్యలు తీసుకుంటాం. ఓపెన్ డ్రెయినేజీని స్లాబులతో మూసేలా సంబంధిత అధికారులతో మాట్లాడతాం.
-డా.పృథ్వీచరణ్, ఎంహెచ్‌వో

దీపాలను బాగుచేయరూ..

సమస్య: కాకినాడ అయోధ్యనగర్ ప్రధాన రహదారిలో ఆదిత్య పీజీ కళాశాల వద్ద వీధి దీపాలు గత కొన్ని రోజులుగా వెలగడం లేదు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.
-స్థానికులు, అయోధ్యనగర్

సమాధానం: సిబ్బందిని పంపి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం.
-అర్జున్, ఏఈ, నగరపాలకసంస్థ

-న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

నిధులొచ్చేనా.. నైరాశ్యం వీడేనా?

బడ్జెట్‌లో కేటాయింపులపై నగరవాసుల ఆశలు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

కాకినాడ నగరపాలక సంస్థకు ఏటా రూ.70 కోట్ల మేర పన్నుల రూపంలో ఆదాయం సమకూరుతున్నా.. రూ.60 కోట్ల వరకు స్థానికంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి. ఈ దశలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ల రూపంలో నిధులొస్తాయని నగరవాసులు ఎంతో ఆశగా ఏడాదిగా ఎదురుచూస్తున్నారు. జగన్ ప్రభుత్వంలో స్మార్ట్‌సిటీ నిధులు దారి మళ్లించారు. కేంద్రం తన వాటా చెల్లించినా, రాష్ట్ర వాటా ఇవ్వకపోగా.. ఆ నిధులు వాడేశారు. కూటమి వచ్చాక గత బడ్జెట్‌లో ఏ విధమైన గ్రాంట్లు రాలేదు. ఈ ఏడాది అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఈ సారైనా కాకినాడ నగరాభివృద్ధికి నిధులిచ్చి ఆదుకోవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

● రూ.98 కోట్లతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ నాలుగేళ్లుగా మూతపడింది. నిర్వహణకు సొమ్ములేక రూ.కోట్ల విలువైన పరికరాలు పాడైపోతున్నాయి. 17 పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం నిధుల్లేక ఆగిపోయాయి. రూ.38 కోట్లతో చేపట్టిన నగరపాలక సంస్థ కొత్త కార్యాలయంలో చివరి దశలో నిలిచిపోయింది. స్మార్ట్‌సిటీ కార్పొరేషన్‌కు చెందిన రూ.100కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. వీటిని బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తే ప్రజలకు సౌకర్యాలు ఒనగూరే అవకాశం ఏర్పడుతుంది.

● పారిశుద్ధ్య నిర్వహణ కత్తిమీద సాములా తయారైంది. వాహనాలు మరమ్మతులకు గురై యార్డులో మూలుగుతున్నాయి. ఏడు కాంపాక్టర్ వాహనాలను సీఎస్ఆర్ కింద సమకూర్చడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఒక్కో వాహనానికి రూ.26 లక్షలు వెచ్చించాల్సి ఉంది. ఆర్థిక సంవత్సరం చివరి దశకు చేరడంతో కార్పొరేట్ సంస్థలు సీఎస్ఆర్ కింద నిధులిచ్చే పరిస్థితి కనిపించడం లేదు. పన్నుల సొమ్ములను స్థానికంగా వినియోగించడానికి అనుమతైనా ఇవ్వాలి. లేకుంటే ప్రత్యేక నిధులైనా మంజూరు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

● ఉప్పుటేరుపై మూడో వంతెన నిర్మాణాన్ని ఎన్‌హెచ్ విభాగానికి అప్పగించారు. దీనికి భూసేకరణ అవసరం ఉంది. అందుకు అవసరమయ్యే నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తే ఏళ్ల నాటి కల సాకారమయ్యే అవకాశం ఉంటుంది. కాకినాడ నగరాన్ని ట్రాఫిక్ చక్రబంధనం నుంచి తప్పించినట్లవుతుంది.

● 37 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న నగరంలో సుమారు 700 కిలోమీటర్ల మేర రహదారులు ఉన్నాయి. ఎనిమిదేళ్ల కిందట స్మార్ట్‌సిటీ నిధులతో రోడ్లు పునర్నిర్మించారు. తర్వాత చాలారోడ్లు పాడైపోయాయి. వీటికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసేందుకు నగరపాలిక వద్ద సొమ్ములేక గుంతలు పూడ్చి వదిలేస్తున్నారు. రహదారులు, కల్వర్టు, డ్రెయిన్ల అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

మంజూరుకు ప్రయత్నిస్తా

కాకినాడ నగరం: అసెంబ్లీ సమావేశాలను నగర అభివృద్ధి కోసం వినియోగించుకుంటాను. ప్రధానంగా నగరంలో నెలకొన్న కీలక సమస్యలను ప్రస్తావించి నిధుల మంజూరు కోసం ప్రయత్నిస్తాను. నగరంలో అనేక మంది ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు ఇస్తున్నారు. మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరతాను. గత తెదేపా హయంలోనే కాకినాడ స్మార్ట్‌సిటీగా ఎంపికైంది. అప్పట్లో పలు అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. తదుపరి వచ్చిన వైకాపా ప్రభుత్వం వాటిని పూర్తిచేయకుండా, నచ్చని పనులను రద్దు చేసింది. వాటి పనుల పూర్తికి నిధులు మంజూరు చేయాలని కోరతా. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఏటిమొగ మీదుగా మూడో వంతెన ప్రాధాన్యాన్ని వివరించి మరలా నిధులు మంజూరు చేయాలని విన్నవిస్తా. కాకినాడ జీజీహెచ్‌లో అదనపు పడకలు, భవనాల నిర్మాణం, ఇతర సదుపాయాలపై ప్రస్తావిస్తా. సంజయ్‌నగర్‌లో జనావాసాలకు సమీపంలో గల డంపింగ్ యార్డును వేరే చోటికి తరలించే అంశం, అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాలను పూర్తి చేయడంతో పాటు అదనపు గృహాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తాను.

- వనమాడి కొండబాబు, ఎమ్మెల్యే, కాకినాడ

కాకినాడ ఈఆర్వోగా సుధాకర్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగర అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఈఆర్వో)గా నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్‌యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ నగర నియోజకవర్గ ఈఆర్వోగా మున్సిపల్ కమిషనర్ బదులుగా అదనపు కమిషనర్‌ను నియమించారు. ప్రస్తుతం కమిషనర్(ఎఫ్ఏసీ)గా ఉన్న హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్వోగా ఉన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాలతో అదనపు కమిషనర్ సుధాకర్‌ను ఈఆర్వోగా ప్రతిపాదిస్తూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి లేఖ రాశారు.

రేపు వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జాతీయ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 12న కాకినాడలోని బోట్‌క్లబ్‌లో ఉదయం 6 నుంచి 9 గంటల వరకు వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ సహాయ సంచాలకుడు ఏవై శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు నేరుగా శిబిరానికి హాజరుకావచ్చని సూచించారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించాలి

సూచనలిస్తున్న మెప్మా పీడీ కనకరాజు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంచి, చైతన్యం తీసుకురావాలని మెప్మా పీడీ టి.కనకరాజు సూచించారు. మంగళవారం స్థానిక భానుగుడి కూడలిలోని పాత మీ-సేవ కేంద్రంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఆధ్వర్యంలో 'డిజి లక్ష్మి'లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ కాకినాడ బ్రాంచి సీనియర్ మేనేజర్ కె.రాజ్‌కుమార్ వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మెప్మా జీవనోపాధుల అధికారి రవిశంకర్, సిటీ మిషన్ మేనేజరు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఏటిమొగ ప్రాంతంలో పోలీసుల పల్లె నిద్ర

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ పోర్టు పోలీసుస్టేషన్ పరిధిలోని ఏటిమొగ ప్రాంతంలో ఆదివారం రాత్రి పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పోర్టు ఎస్సై ఎన్.సతీష్‌బాబు, సిబ్బందితో కలిసి కార్యక్రమంలో పాల్గొని గ్రామస్థులతో మమేకమయ్యారు. నేరాల నివారణ, ప్రజల భద్రత, మహిళలు, పిల్లల రక్షణ, పోక్సో చట్టంపై అవగాహన, బాల్యవివాహాల నివారణ, సైబర్ నేరాల నివారణ, డ్రగ్స్, గంజాయి దుష్ప్రభావాలు, రోడ్డు భద్రత, అసాంఘిక కార్యకలాపాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

సమ్మె విజయవంతం చేయాలని ప్రదర్శన

ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహిస్తున్న కేంద్ర కార్మిక సంఘాల నాయకులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలంటూ మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. భానుగుడి సెంటర్‌లో ప్రారంభమై ర్యాలీ మెయిన్‌రోడ్డు, జగన్నాథపురం, బ్రిడ్జ్, దేవాలయం వీధి, బాలాజీచెరువు మీదుగా కలెక్టరేట్ వద్ద ముగిసింది. సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.వెంకటరమణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఇఫ్టూ రాష్ట్ర నేత జె.వెంకటేశ్వర్లు, ఏఐసీటీయూ నేత తాళ్లూరి రాజు మాట్లాడుతూ కేంద్రం నిర్ణయాలపై పోరాడకుంటే కార్మికులు మనుగడ ఉండదని చెప్పారు. అన్ని రంగాల కార్మికులతోపాటు, వర్తకులు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలని కోరారు. వివిధ సంఘాల నాయకులు కె.సత్తిరాజు, ఎంవి.రమణ, వీరబాబు, వెంకట్రావు, ప్రసాద్, రామయ్య, భారతి, విజయ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతను బాధ్యతగా వినియోగించాలి

విజేతలైన విద్యార్థులతో జేఎన్‌టీయూకే ప్రొఫెసర్లు, అధికారులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కృత్రిమ మేధ(ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించడం ఎంతో అవసరమని జేఎన్‌టీయూకే ఉపకులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్ అన్నారు. జేఎన్‌టీయూకేలో ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ప్రాజెక్టు ఫేజ్ 3 కింద ఏఐ సక్రమ వినియోగంపై కార్యశాలను మంగళవారం నిర్వహించారు. వీసీ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీని సురక్షితంగా ఉపయోగిస్తూ దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. రెక్టార్ పి.సుబ్బారావు, ఓఎస్‌డీ డి.కోటేశ్వరరావులు ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ ముప్పులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీనియర్ ప్రొఫెసర్, కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కేవీ.రమణ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ఎదురయ్యే సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమైనవిగా పేర్కొన్నారు. ప్రొఫెసర్ ఏఎస్ఎన్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంటర్నెట్ భద్రత, ఏఐ వంటి అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

బియ్యం నిల్వలను పరిశీలిస్తున్న కమిషనర్ సత్యనారాయణ

వసతి గృహంలో తనిఖీలు

కాకినాడ నగరం, బాలాజీచెరువు, న్యూస్‌టుడే: జగన్నాథపురంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని మంగళవారం రాత్రి నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తాగునీరు, పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణపై పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లలో మూడు యూనిట్లు పనిచేయడం లేదని, అదనంగా తాగునీటి పైపును ఏర్పాటు చేయాలని, లైట్లు, మూడు పంకాలు లేవని విద్యార్థులు, హాస్టల్ వార్డెన్ సుదర్శన్ ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.

ఈ రహదారికి మరమ్మతులు చేపట్టరూ..!

కాకినాడ మూడో డివిజన్ పరిధిలోని సురేష్‌నగర్ మూడో వీధి మలుపు వద్ద రహదారిపై గుంత ఏర్పడటంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి మలుపు తిరిగే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నామని, సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

చీకట్లు.. రాకపోకలకు ఇక్కట్లు

కాకినాడలో పలుచోట్ల వీధిదీపాలు వెలగకం అంధకారం నెలకొంటోంది. శాంతినగర్ ప్రధాన రహదారిపై వీధిదీపం మరమ్మతులకు గురవడంతో చీకట్లు అలముకున్నాయి. ఇది కూడలి ప్రాంతం కావడంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దాంతో రాత్రి సమయంలో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని నగరవాసులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

శిరస్త్రాణం ధరించు.. ప్రాణాపాయం నివారించు

ద్విచక్రవాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎన్.రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక టౌన్ హాల్ కూడలి వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు శిరస్త్రాణం ధరిస్తే ఒకవేళ ప్రమాదం జరిగినా ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రిపుల్ డ్రైవింగ్ చేయరాదని, వేగంగా నడపరాదని తెలిపారు. ట్రాఫిక్ ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

రోడ్లు ఆక్రమిస్తే ఎలా?

కాకినాడ నగరంలో రోడ్లను ఆక్రమించుకుని వ్యాపార సముదాయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలకసంస్థ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఉదయం నగరంలోని రెండో వార్డులోని ఆర్టీవో రహదారి పరిసర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. రోడ్డుపైనే కొబ్బరి బొండాలను డంప్ చేస్తున్న వ్యక్తికి అపరాధ రుసుం విధించి వసూలు చేయాలని సూచించారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్, కాకినాడ నగరం

ఆకలి బాధలు అర్థం చేసుకోండయ్యా..!

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అయిదు నెలలుగా వేతనాలు ఇవ్వలేదు.. అప్పులు చేసి కుటుంబాలను నెట్టికొస్తున్నాం.. ఆకలి, అప్పుల బాధలతో అలమటిస్తున్నాం.. తమను ఆదుకోవాలని ఇంద్రపాలెం గ్రామ పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక ఇంద్రపాలెం ముసలమ్మతల్లి గుడి వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, ఆందోళన చేపట్టారు.

నిరసన తెలుపుతున్న కార్మికులు

ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి చింతపల్లి అజయ్‌కుమార్ మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థలో విలీనానికి ప్రతిపాదించిన గ్రామాల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఇంద్రపాలెం పంచాయతీలో గత కొన్నేళ్లుగా ప్రభుత్వ గ్రాంట్లు రాక, పాలకవర్గం లేక.. కార్మికులకు వేతనాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. పరిశ్రమల నుంచి రావాల్సిన రూ.76 లక్షలు తక్షణం విడుదల చేసి, కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతి పత్రం అందజేశారు.

ముగిసిన ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు

మసీదుసెంటర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల ప్రయోగ పరీక్షలు ముగిశాయి. చివరిరోజు 13 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 466 మంది, మధ్యాహ్నం 539 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కేశవరావు, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, సజావుగా సాగాయని పేర్కొన్నారు.

బకాయిల విడుదలతో కళాశాలలకు ఊరట

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కళాశాలలకు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పూర్తి బకాయిలు విడుదల చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు రుణపడి ఉంటామని నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ బాషా కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడమే కాకుండా ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందన్నారు. మొత్తం రూ.1198 కోట్లు విడుదల చేయడంతో యాజమాన్యాలకు ఊరట నిచ్చిందని చెప్పారు. సంఘ కార్యదర్శి కనకయ్య, ఉపాధ్యక్షుడు ఏబీ నాయుడు, గంటసాల బ్రహ్మాజీ, చీకట్ల ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డీఆర్వో టి.తిప్పేనాయక్ తెలిపారు. మంగళవారం ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా కార్యవర్గ ప్రతినిధులు ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. అర్హులకు ఉద్యోగోన్నతులు, ఇతర సమస్యలపై చర్చించారు. నూతనంగా విధుల్లో చేరిన డీఆర్వోను అభినందించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సవరపు చినపాపారావు, ఖండవల్లి చంద్రశేఖర్, పీవీవీకే దుర్గేశ్వరి, ముక్కే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డీఆర్వో తిప్పేనాయక్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సంఘ ప్రతినిధులు

వసతిగృహాల్లో సదుపాయాలకు విరాళం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు సదుపాయాల కల్పనకు సాంఘిక సంక్షేమశాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్స్ రూ.66,250 విరాళాన్ని అందజేశారు. కలెక్టర్ షాన్‌మోహన్‌కు సాంఘిక సంక్షేమశాఖ జేడీ ఎంఎస్ శోభారాణి ఆధ్వర్యంలో మంగళవారం చెక్కును అందించారు. రూ.33 వేలు సాంఘిక సంక్షేమశాఖ అధికారులు, సిబ్బంది, రూ.33,250 వెల్ఫేర్ అసిస్టెంట్స్ విరాళంగా ఇచ్చారు. వీరిని కలెక్టర్ అభినందించారు. పాలపర్తి దొర, షేక్ మహబూబ్ బాషా, మణికుమార్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు చెక్కును అందిస్తున్న ఉద్యోగులు

కార్యదర్శులపై పనిభారం తగ్గించాలని వినతి

కాకినాడ కలెక్టరేట్: స్వర్ణగ్రామ- స్వర్ణవార్డు కార్యదర్శులపై పనిభారం తగ్గించాలని గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల ఐకాస కోరింది. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్‌లో ఐకాస రాష్ట్ర వైస్ ఛైర్మన్ షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వు 11 ప్రకారం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి విధులు నిర్దేశించినా, అనధికార డిప్యూటేషన్లు, బూత్‌స్థాయి అధికారి విధులు, పనిభారం పెంచేశారని, సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక అక్షరాస్యతను పెంచాలి: కలెక్టర్

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతపై మరింత అవగాహన పెంచాలని కలెక్టర్ షాన్‌మోహన్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీల్లో జాగ్రత్తలు, ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణ వంటి అంశాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆర్‌బీఐ ఆధ్వర్యంలో ఈనెల 13 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తారని చెప్పారు. ఎల్‌డీఎం సీహెచ్‌ఎస్‌వీ ప్రసాద్ పాల్గొన్నారు.

శిక్షకులకు దరఖాస్తుల ఆహ్వానం

గాంధీనగర్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని జిల్లాలోని కాకినాడ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ స్కిల్ హబ్‌లో వెబ్ డెవలపర్ కోర్సుకు శిక్షణ ఇచ్చే ట్రైనరు నియామకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోపీకృష్ణ తెలియజేశారు. మరిన్ని వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్‌ను సంప్రదించాలన్నారు.

పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు

మసీదుసెంటర్: ద్విచక్రవాహనాల వల్ల జరిగే ప్రాణనష్టాలను నివారించాలనే లక్ష్యంతో ట్రాఫిక్-2 సీఐ డి.రామారావు ఆధ్వర్యంలో నగరంలో గత రెండు రోజులుగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మైనర్ డ్రైవింగ్‌కు పాల్పడిన 50 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. చలానాలు విధించి పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని హెచ్చరించారు.

15 మందికి జైలు

మసీదు సెంటర్ (కాకినాడ): మద్యం తాగి వాహనం నడిపిన 33 మందిపై కేసులు నమోదు చేశామని ట్రాఫిక్-1, 2 సీఐలు ఎన్.రమేష్, రామారావు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా 15 మందికి జైలు శిక్ష, 18 మందికి రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ మూడో స్పెషల్ అదనపు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ చింతా నాగేంద్రరావు తీర్పునిచ్చారని వెల్లడించారు.

నియంత్రికలతో భయం.. భయం

న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్



విద్యుత్తునగర్‌లో ప్రమాదకరంగా తీగలు

ఆకర్షణీయ నగరం కాకినాడలో విద్యుత్తు వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంటోంది. ఎప్పుడే రకమైన విపత్తు సంభవిస్తుందో చెప్పలేని పరిస్థితి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. నగర పరిధిలో చాలా ప్రాంతాల్లో నియంత్రికలకు కనీస రక్షణ కంచెలు లేకపోవడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. రద్దీ ప్రదేశాలు, విద్యాలయాలు, ఉద్యానాల వద్దనున్న నియంత్రికలు ప్రమాదకరంగా మారడంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దానికితోడు నియంత్రల వద్ద చెత్తా చెదారంతోపాటు పిచ్చి మొక్కలు పేరుకుపోవడం, స్తంభాలపై తీగ జాతి మొక్కలు అల్లుకుపోవడం వంటి పరిస్థితులు ప్రమాదాన్ని తలపిస్తున్నాయి. ప్రాణాపాయం జరిగిన తరువాత కాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ● మధురానగర్ వెళ్లే దారిలో ఓ విద్యుత్తు నియంత్రికకు రక్షణ కంచె లేకపోవడంతో పాటు కింది భాగాన చుట్టూ పిచ్చిమొక్కలు, పైన మొక్క తీగలు అల్లుకుపోయి ప్రమాదకరంగా ఉంది. ● విద్యుత్తునగర్‌లోని ఓ వీధి మలుపులో నియంత్రిక వద్ద చేతికి అందే ఎత్తులో తీగలు బయటకు వేలాడుతున్నాయి. పొరపాటున ఎవరికి తగిలినా ప్రమాదం బారినపడే ఆస్కారం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మధురానగర్‌లో నియంత్రణ వద్ద పిచ్చిమొక్కలు

CHANGE OF NAME
I, Undersigned **DOWRLA PADMAJA** (Old Name) W/o **DOWRLA RAMESH** Resident of Door.No : 3-158-17 Panduranga Street, Recharlapeta, Kakinada Urban Mandal, Kakinada District. Andhra Pradesh Changing my name from **DOWRLA PADMAJA** (Old Name) to **DOWRLA PADMAJA DEVI** (New Name) Shall Hence forth I am being called **DOWRLA PADMAJA DEVI** (New Name) for all Purposes.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

చెక్కులు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

రమణయ్యపేట: కాకినాడ గ్రామీణం వాకలపూడి తెదేపా కార్యాలయంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పలువురు అందుకున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు రూ.4 లక్షల సాయం అందించారు.

కార్యకర్తలకు భరోసా

కరప, న్యూస్‌టుడే: తెదేపా సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ.అయిదు లక్షల బీమా భరోసా ఉంటుందని జడ్పీటీసీ మాజీ సభ్యుడు నురుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. కరపలో మంగళవారం ఆయన కాకినాడ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవు వెంకటేశ్వరరావుతో కలిసి పలువురికి పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు.

కరపలో సభ్యత్వ కార్డులు ఇస్తున్న నురుకుర్తి వెంకటేశ్వరరావు

త్వరితగతిన ఈ-పంట నమోదు చేయాలి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: ఈ పంట నమోదు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా వ్యవసాయశాఖాధికారి ఎన్. విజయ్‌కుమార్ అన్నారు. గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలోని వ్యవసాయశాఖ విభాగాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేసి సిబ్బందితో సమీక్షించారు. గొల్లప్రోలులో 50 శాతం మాత్రమే ఈ పంట నమోదు జరిగిందని గుర్తించారు. చెందుర్తి, తాటిపర్తి, మల్లవరం, చేబ్రోలు రైతు సేవ కేంద్రాల సిబ్బంది ఈ పంట నమోదు తక్కువగా చేసిన సిబ్బందితో మాట్లాడారు. అనంతరం స్థానిక విలేకరులతో విజయ్‌కుమార్ మాట్లాడారు. వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు పి.స్వాతి, ఏవో సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందితో సమీక్షిస్తున్న జిల్లా వ్యవసాయశాఖాధికారి విజయ్‌కుమార్

ఫార్మర్ రిజిస్ట్రీతో అన్నదాతకు బాసట

పెద్దాపురం, న్యూస్‌టుడే: రైతులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 'ఫార్మర్ రిజిస్ట్రీ' నమోదు ప్రక్రియ చేపట్టింది. దీంతో అసైన్‌మెంటు పొలాల మినహా సాగు భూమి ఉన్న ప్రతి రైతుకు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తున్నారు. పీఎం కిసాన్‌తో పాటు భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది తప్పనిసరి కావడంతో అర్హత ఉన్న రైతులందరూ నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు.

ఇదీ ప్రయోజనం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సాయం, ఎరువుల రాయితీలు, పంటల బీమా, పంట దిగుబడుల విక్రయాలతో పాటు అవసరమైన పంట రుణాలు పొందడానికి ఈ సంఖ్య తప్పనిసరి కానుంది.

ఎలా నమోదు చేసుకోవాలంటే

● గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమాన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు చేస్తున్నారు. ఆధార్ కార్డు నంబరు, భూమి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌తో అనుసంధానించిన నంబరు వివరాలు వ్యవసాయ సహాయకులను అందిస్తే నమోదు చేస్తారు. అనంతరం రైతు చరవాణికి 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది. ఈ సంఖ్యతో మీ సేవా కేంద్రాల్లో స్మార్టు కార్డును డౌన్‌లోడు చేసుకోవచ్చు.

విధిగా చేయించుకోవాలి

ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే విధిగా ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి. భవిష్యత్తులో దీనినే ప్రామాణికంగా తీసుకుని పథకాలు అమలు చేస్తారు. రైతులందరూ సకాలంలో నమోదు చేసుకోవడం ద్వారా పీఎం కిసాన్ నిధులు సైతం రైతుల ఖాతాల్లో పడతాయి. తమకిచ్చిన లక్ష్యాన్ని అధిగమించడానికి పాటుపడతాం. – సంజీవ్ కుమార్, ముంశి, వ్యవసాయ అధికారులు, పెద్దాపురం, సామర్లకోట

మండలం	పెద్దాపురం	పిఠాపురం	కాకినాడ రూరల్	కాకినాడ టౌన్	గొల్లప్రోలు	కొత్తపల్లి	సామర్లకోట	కరప	కాజులూరు	తాళ్లరేవు
లక్ష్యం	10,588	13,284	3,764	298	11,284	6,669	10,826	11,629	12,894	9,646
నమోదు	9090	10,297	2,389	110	8,226	5,600	9,095	9,166	11,642	6,463

ప్రభుత్వ భూములు కాపాడాలని వినతి

సర్పవరం: కాకినాడ గ్రామీణ మండలం సర్పవరంలోని పీనుగుల పుంత ప్రాంతంలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని గ్రామస్థులు నిమ్మన సత్యానందం, పుల్ల శేషారావు, నందా పాండురంగడు డిప్యూటీ ఎంపీడీవో శ్రీరామాంజనేయులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. సర్వే చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

12న పెద్దల పండగ

రమణయ్యపేట, న్యూస్‌టుడే: కాకినాడ బోటు క్లబ్ ఉద్యానంలో ఈ నెల 12న విభిన్న ప్రతిభావంతులశాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల(పెద్దల) పండగ జరుగుతుందని, ఉచిత వైద్యశిబిరం, ఆటపాటలతో కూడిన పోటీలు నిర్వహిస్తున్నారని, ఉత్సాహంగా పాల్గొనాలని కోరుతున్నామని జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సత్యనారాయణరాజు తెలిపారు.

నూరుశాతం పన్ను వసూళ్లే లక్ష్యం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటి, కుళాయిపన్నులు నూరు శాతం వసూలు చేయడం ద్వారా అభివృద్ధి పనులు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని డీఎల్‌డీవో వాసుదేవరావు అన్నారు. గొల్లప్రోలు మండలం దుర్గాడలో అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు. కుటుంబ సర్వే నిర్వహణ తీరును తనిఖీచేశారు. ఆయన మాట్లాడుతూ ఇంతవరకూ జిల్లాలో 20 పంచాయతీల్లో నూరుశాతం ఇంటి పన్నులు వసూలైనట్లు చెప్పారు. మిగిలిన పంచాయతీల్లో ఈనెలాఖరునాటికి పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. దుర్గాడలో రూ.30 లక్షలు ఇంటిపన్నుల బకాయిలు ఈనెలాఖరునాటికి వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీవో సలాట్ రాజు, డిప్యూటీ ఎంపీడీవోలు కుమార్, వెంకటేశ్వరరావు, జనసేన మండల ఇన్‌ఛార్జి జ్యోతుల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న డీఎల్‌డీవో వాసుదేవరావు

పంట భూముల వివరాలు సరిచేసుకునే అవకాశం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: చెందుర్తిలో కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రించి జారీచేసేందుకు వివరాలు సరిచూసుకునే అవకాశం రైతులకు కల్పించినట్లు గొల్లప్రోలు తహసీల్దార్ రామ్‌కుమార్ తెలిపారు. చెందుర్తి సచివాలయంలో పంట భూముల వివరాలు సరిచూసుకునేందుకు రైతులు మంగళవారం తరలివచ్చారు. రైతువారీగా వివరాలను వీఆర్వోలు పరిశీలించి ఆన్‌లైన్‌లో మార్పులు చేశారు. రెండో విడతగా చెందుర్తి, చేబ్రోలులో రీసర్వే పూర్తిచేశారన్నారు. ఆర్ఐ బాలకృష్ణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

రీసర్వే వివరాలు సరిచూసుకునేందుకు వచ్చిన రైతులు

ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులతో కళకళలాడాలి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడులన్నీ విద్యార్థులతో కళకళలాడాలని, ఆదిశగా ఉపాధ్యాయులు కృషిచేయాలని గొల్లప్రోలు ఎంపీడీవో సలాట్ రాజు పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం ఊరు బడిని కాపాడుకుందాం అనే నినాదంతో యూపీఎఫ్ రూపొందించిన పోస్టర్‌ను గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంఈవో శ్రీనివాసరావు, ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చేదులూరి సూరిబాబు మాట్లాడారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అనిశెట్టి సీతారామరాజు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాకి నాగేశ్వరరావు, గొల్లపల్లి సూర్యనారాయణమూర్తి, ఎంవీ సత్యనారాయణ, రహిమాన్‌బీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో సలాట్ రాజు, ఎంఈవో శ్రీనివాసరావు

వల్లభస్వామి హుండీ ఆదాయం రూ.32 లక్షలు

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం మండలం తిరుపతి శ్రీశృంగార వల్లభస్వామి హుండీని మంగళవారం లెక్కించినట్లు ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. 97 రోజులకుగాను రూ.25,19,389లు, అన్నదానం హుండీ రూ.80,636 మొత్తం సుమారు రూ.32 లక్షలు వచ్చిందన్నారు. ఈవోలు కే.జగదీశ్వరరావు, దేవాలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్ మొయిళ్ల సంధ్య కృష్ణమూర్తి, పాలకమండలి సభ్యులు వంక మహేష్, జట్ల రాంబాబు, లక్కరాజు రామకృష్ణ, సర్పంచి మొయిళ్ల కృష్ణమూర్తి, అర్చకులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను దైవాలుగా భావించాలి

పిఠాపురం, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను దైవాలుగా భావించి గౌరవించాలని పీఠాధిపతి డా.ఉమర్ ఆలీషా అన్నారు. పిఠాపురంలోని శ్రీ విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠంలో వార్షిక మహాసభల రెండో రోజును ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో సామాజిక చైతన్యానికి బీజం వేసేదే ఆధ్యాత్మికతత్వమన్నారు. మానవుల్లో అంతర్లీనంగా ఉండే దైవత్వాన్ని వెలికితీయాలన్నారు. పరతత్వ కీర్తన, తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో కరదీపికలను ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కిమ్స్ వైద్య కళాశాల ఛైర్మన్ చైతన్యరాజు, తదితరులు హాజరయ్యారు. పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

మహిళలు.. ప్రకృతి సాగులో నిపుణులు

●రెండున్నర ఎకరాల్లో ప్రారంభమై వంద ఎకరాలకు విస్తరించి

న్యూస్‌టుడే, తాళ్లరేవు

ప్రకృతి సాగులో మహిళలు ఆదర్శంగా నిలుస్తున్నారు. తమకు సాటిలేదని నిరూపిస్తున్నారు. తోటి రైతులకు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. వ్యవసాయశాఖ- రైతు సాధికార సంస్థ, ప్రకృతి వ్యవసాయం విభాగాల సాయంతో స్వయం సహాయక సంఘాల మహిళలు రైతుసేవా కేంద్రం ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నారు.

ఒక్క గ్రామంతో మొదలై..

పి.మల్లవరం కేంద్రంగా ప్రకృతి వ్యవసాయాన్ని 2021లో ప్రారంభించారు. పి.మల్లవరం, పోలేకుర్రు, తోటపేటలో ప్రకృతి సాగుకు శ్రీకారం చుట్టారు. తొలుత రెండున్నర ఎకరాల్లో రసాయనాలు వాడకుండా వరి సాగు చేపట్టారు. ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్సు పర్సన్లుగా ముగ్గురు మహిళలు బాధ్యత తీసుకున్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, పెట్టుబడి ఖర్చులు తగ్గించేలా సాగు చేశారు. రెండున్నర ఎకరాల్లో మంచి దిగుబడి సాధించారు. 2023లో ఇంజరం, 2025లో కోరింగ, పి.మల్లవరం, జి.వేమవరం జార్జిపేట సుంకర పాలెం, పిల్లంక గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయానికి రైతులను సిద్ధం చేశారు. కమ్యూనిటీ రిసోర్సు పర్సన్ల సంఖ్య మూడు నుంచి పదికి పెరిగింది. సాగు విస్తీర్ణం రెండున్నర ఎకరాల నుంచి వంద ఎకరాలకు పెరిగింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై నెలలో 15 రోజుల పాటు రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు రాష్ట్ర మాస్టర్ శిక్షకురాలు ధనలక్ష్మి తెలిపారు. పి.మల్లవరంలో కృషిఅమృత్ గోవు ఆధారిత ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో నిర్వాహకుడు ధూళిపూడి వెంకటరమణ, మాస్టర్ శిక్షకురాలు ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఆకుమడులకు చీడ పీడలు పట్టకుండా వేప ఆకులు, గోవు మూత్రం, పేడ మిశ్రమంతో నీమాస్త్రం మహిళలు తయారు చేశారు.

పి.మల్లవరంలో నీమాస్త్రం తయారీ

వైభవంగా సప్తాహ మహోత్సవాలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు శివాలయంలో వార్షికోత్సవ శ్రీఉమా రామలింగేశ్వర సాయిదుర్గా సప్తాహ మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు మంగళవారం నిరవధిక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 16వ తేదీ వరకూ సప్తాహ మహోత్సవాలు కొనసాగుతాయని కమిటీ ఛైర్మన్ గొల్లపల్లి పెదబాబి తెలిపారు.

గొల్లప్రోలులో భజనలు చేస్తున్న భక్తులు

13 నుంచి ఉమారామలింగేశ్వర కల్యాణోత్సవాలు

గొల్లప్రోలు: దుర్గాడ శివాలయంలో శ్రీ ఉమారామలింగేశ్వరస్వామివారి కల్యాణ మహోత్సవాలు ఈనెల 13 నుంచి ప్రారంభమవుతాయని ఆలయ సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. 13వ తేదీ రాత్రి కల్యాణోత్సవం, 14న ప్రత్యేక వాహనంపై ఉత్సవమూర్తుల ఊరేగింపు, 17వ తేదీ రాత్రి శ్రీ పుష్పయాగంతో కల్యాణోత్సవాలు ముగుస్తాయన్నారు.

అధికలోడు వాహనాలతో వెతలు

నిత్యం రద్దీగా ఉండే పెదపూడి ప్రధాన రహదారిలో అధిక లోడుతో తిరిగే వాహనాలతో ప్రయాణికులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం, సాయంత్రం తిరిగే వివిధ ప్రైవేటు పాఠశాలల బస్సులు, అధిక లోడు వాహనాలు కారణంగా మెయిన్‌రోడ్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్ని సమయాల్లో సుమారు గంటకుపైగా వాహనాలు నిలిచిపోతున్నాయి. అధికారులు పరిశీలించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెదపూడి

మెట్లు ఇలా.. శుభ్రం చేసేదెలా..?

కరప మండలం ఉప్పలంక శివారు మొండి గ్రామంలోని మంచినీటి ట్యాంకు మెట్లు ధ్వంసం కావడంతో శుభ్రం చేసేందుకు వీలుపడడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. మెట్లు సరిగా లేక సిబ్బంది ఎప్పుడో ఒకసారి శుభ్రం చేస్తుండటంతో అపరిశుభ్రమైన తాగునీరు అంది రోగాల బారిన పడాల్సివస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏఈ వర్ధన్ దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, కరప

ప్రమాదకరంగా రక్షణ గోడలు

పెద్దాపురం మండలం కాండ్రకోట నుంచి మర్లావ గ్రామం వెళ్లే ఏలేరు కాలువపై వంతెన రక్షణ గోడలు పాడైపోయి ప్రమాదకరంగా ఉంది. లోపల ఇనుము తుప్పుపట్టి కన్పిస్తున్నాయి. వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన వంతెన కావడంతో నిత్యం వాహనాలతో రద్దీమయంగా ఉంటుంది. ర.భ.శాఖ డీఈఈ రాఘవరావు వంతెన గోడలు మరమ్మతులు చేయించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, పెద్దాపురం

పారిశుద్ధ్య పనులు మరిచారు

పిఠాపురంలోని ఇందిరానగర్‌లోని పార్కు సమీపంలో పలుప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టడం లేదని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. డ్రెయిన్ల వెంబడి పూడికలు తొలగించకపోవడం, శుభ్రం చేయక పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. కమిషనర్ కనకారావుకు చెప్పగా శుభ్రం చేయిస్తామన్నారు. –న్యూస్‌టుడే, పిఠాపురం

అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనాలు

పి.మల్లవరం పంచాయతీ పరిధిలోని కోడ్ నంబరు 50, 51 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం ఒకేచోట ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వంలో నాడు-నేడు ఫేజ్-2లో శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్ పేరుతో ఒక్కొక్క భవనానికి రూ.16 లక్షల చొప్పున కేటాయించి 2022లో పనులు ప్రారంభించారు. ప్రస్తుతానికి ఆ రెండు భవనాలు అసంపూర్తిగా మిగిలి పోయాయి. నిధులు లేక పనులు ఆగి పోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. అద్దె భవనాల్లో కేంద్రాలు నిర్వహిస్తున్నారు. దీనిపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిభవానీ మాట్లాడుతూ నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, తాళ్లరేవు

ఆశలన్నీ బడ్జెట్‌పైనే

పిఠాపురం,పెద్దాపురం, న్యూస్‌టుడే: ఏపీ అసెంబ్లీలో బుధవారం నుంచి బడ్జెట్ సమావేశంలో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణ నియోజకవర్గాల ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ బడ్జెట్ లోనైనా దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరవుతాయని ఆశగా ఎదురుచూస్తున్నారు. వైకాపా హయాంలోనే ఈ నియోజకవర్గాల్లో ఎక్కడా ముఖ్యమైన పనులకు నిధులు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వంలోనైన అక్కడి ఇబ్బందులు గురించి ప్రస్తావించి, నిధులు ప్రకటిస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నారు. అదే విధంగా ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గ సమస్యలపై ఏం చర్చిస్తారని ఉత్కంఠం నెలకొంది. పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్, కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పంతం నానాజీ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప నిధులు ఎంత తెస్తారోనని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

నిధుల అవసరం ఇలా..

పిఠాపురంలో ఆర్‌వోబీకి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాల్సి ఉంది. రూ.70 కోట్లు వరకు అవసరమని గతంలో కలెక్టర్ ప్రతిపాదలు పంపారు. ఎన్నో ఏళ్లుగా ఏలేరు ఆధునికీకరణ చేపట్టక రైతులు అతివృష్టి, అనావృష్టికి నష్టపోతున్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.300 కోట్లు వరకు అవసరం ఉంది. పేదలకు ఇళ్ల స్థలాలు సేకరించారు, వాటిని ఎత్తు చేసేందుకు రూ.50 కోట్లుకు అవసరం ఉంది.

పెద్దాపురంలో సమస్యలు ఇవీ..

పెద్దాపురం సీహెచ్‌సీని 100 పడకల ఆసుపత్రిగా మార్పు చేయాలి. స్వచ్ఛమైన గోదావరి జలాలు పుర ప్రజలకు అందించాలనే ప్రాజెక్టుకు రూ.50 కోట్లు అవసరం. సామర్లకోటలోని నీలమ్మ చెరువు అభివృద్ధి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి. కాకినాడ గ్రామీణంలో ఎన్నికలు నిర్వహించిన 6 గ్రామాలకు, రెండు అర్బన్ డివిజన్లకు 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించి, అభివృద్ధి చేయాల్సి ఉంది. శివారు ప్రాంతానికి సాగునీరు అందేలా కాలువల వ్యవస్థ మెరుగుకు నిధులు ఇవ్వాలి.

సమస్యలపై సభలో.. గళం వినిపిస్తా: ఎమ్మెల్యే నానాజీ

సర్పవరం: నేడు ప్రారంభమయ్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తిరుమల లడ్డూలో నెయ్యి కల్తీతోపాటు ఆహార కల్తీపై కూడా మాట్లాడతానని కాకినాడ గ్రామీణ నియోజకవర్గ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు(నానాజీ) తెలిపారు. కాకినాడ గ్రామీణ మండలంలోని రమణయ్యపేట, తూరంగి, వలసపాకల, వాకలపూడి, ఇంద్రపాలెం, చీడిగ గ్రామాలకు చాలా ఏళ్లుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు రాక అభివృద్ధి నిలిచిపోవడంతోపాటు సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. మండలం నుంచి కాకినాడ కార్పొరేషన్‌లో విలీనం చేసిన ఎస్.అచ్యుతాపురం స్వామినగర్‌కు కార్పొరేషన్ ఎన్నికలు జరపకపోవడంతోనూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నియోజకవర్గంలో పంట కాలువలు నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచాలి. ఆక్రమణలు తొలగించి, పూడిక తీయించాలి. భూకబ్జాలు పెరిగిపోయి స్థలాలు యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం కఠినమైన సమగ్ర చట్టం తీసుకురావాలని కోరతానన్నారు.

పురుగు మందుల విక్రయాలు నిలుపుదల

గొల్లప్రోలు: సరైన ధ్రువపత్రాలు లేని రూ.21,954 విలువైన పురుగు మందుల విక్రయాలను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు పి.స్వాతి తెలిపారు. గొల్లప్రోలులోని జశ్విత ఏజెన్సీస్‌లో ఏవో సత్యనారాయణ, సిబ్బందితో కలిసి మంగళవారం తనిఖీలు నిర్వహించారు. దస్త్రాలు, మందుల నిల్వలను పరిశీలించారు. ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేని క్రిమిసంహారక మందులను విక్రయించరాదని నిలుపుదల చేశారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో అయిదుగురికి గాయాలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా చేబ్రోలు శివారులో మంగళవారం జరిగిన రోడ్డుప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన అయిదుగురికి గాయాలయ్యాయి. వివరాలివి.. హైదరాబాద్‌కు చెందిన తిలక్, మురళి, శ్రీనాథ్, వెంకటేష్, వంశీలు కారులో అన్నవరం వెళ్తుండగా చేబ్రోలు బైపాస్ వచ్చేసరికి ముందు వెళ్తున్న లారీని ఢీకొన్నారు. దీంతో కారు ముందు భాగం ధ్వంసమవ్వడంతోపాటు కారులో ఉన్న అయిదుగురికీ గాయాలయ్యాయి. వీరిని కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. ప్రమాద స్థలాన్ని హైవే మొబైల్ పోలీసులు పరిశీలించారు. ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

రహదారి పనులు పూర్తిచేయించాలని ఫిర్యాదు

కాజులూరు, న్యూస్‌టుడే: కాజులూరు మండలం అయితపూడి నుండి తిప్పరాజుపాలెం మీదుగా నంది బొమ్మ సెంటరు వరకు రోడ్డు నిర్మించేందుకు అమలాపురానికి చెందిన మోపూరి శ్రీనివాస్ అనే వ్యక్తి కాంట్రాక్టు తీసుకున్నారు. జూన్‌లో గ్రావెల్ మాత్రమే వేసి మిలిగిన పనిని నేటి వరకు పూర్తి చేయకపోవడంతో గ్రావెల్ బయటకు వచ్చి పలువురు ప్రమాదాలకు గురయ్యారు. ఈ విషయంపై అనేక మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. కాంట్రాక్టర్ తప్పించుకుని తిరుగుతుండడంతో అతనిపై చర్యలు తీసుకుని రహదారి నిర్మాణం పూర్తి చేయించాలని కోరుతూ గొల్లపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సర్పంచి పెదిరెడ్డి చంద్రరావు గ్రామస్థులు ఉన్నారు.

శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం

కాండ్రకోట గ్రామం, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా

టెండర్లు ప్రకటన

కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ అమ్మవారి జాతర మహోత్సవములు సందర్భంగా వివిధ అంశముల కొరకు క్రింది పట్టిక ప్రకారం సీల్డ్ టెండర్లు ది.24-02-2026 ఉదయం 11.00 గంటల నుండి దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున సీల్డ్ టెండర్లు తెరవబడును.

క్ర.సెం	వివరం	కాలపరిమితి	ధరావత్తు	టెండర్ షెడ్యూల్ ఖరీదు
1.	ప్రసాదములు కొరకు కిరాణా సప్లై చేయుటకు	అప్పగించిన తేదీ నుండి 31-03-2027 వరకు	రూ.5.000/-	రూ.500/-
2.	ప్రసాదముల తయారీ మరియు ప్యాకింగ్ చేయుటకు	అప్పగించిన తేదీ నుండి 31-03-2027 వరకు	రూ.5.000/-	రూ.500/-
3.	ఎలక్ట్రికల్ డెకరేషన్ చేయుటకు	01-03-2026 నుండి 03-05-2026 వరకు	రూ.5.000/-	రూ.500/-
4.	టెంట్ సామాగ్రి సప్లై చేయుటకు	17-03-2026 నుండి 3-05-2026 వరకు	రూ.5.000/-	రూ.500/-
5.	తాటాకులతో చలువ పందిర్లు వేయుటకు	17-03-2026 నుండి 3-05-2026 వరకు	రూ.5.000/-	రూ.500/-
6.	శాఖాహార భోజనములు, టిఫిన్లు, టీలు సప్లై చేయుటకు	17-03-2026 నుండి 3-05-2026 వరకు	రూ.5.000/-	రూ.500/-
7.	మ్యాన్ పవర్, ఎస్.ఎం.ఆర్, సెక్యూరిటీ గార్డ్స్ సప్లై చేయుటకు	17-03-2026 నుండి 3-05-2026 వరకు	రూ.5.000/-	రూ.500/-
8.	శ్రీ అమ్మవారికి అలంకరించుటకు పువ్వుల దండలు, విడి పువ్వులు సప్లై చేయుటకు	అప్పగించిన తేదీ నుండి 31-03-2027 వరకు	రూ.5.000/-	రూ.500/-

సీల్డ్ టెండర్లు వేయదలచిన వారు ది.21-02-2026న ఉదయం 10.00 గంటల నుండి 23-02-2026 సాయంత్రం 5:00 లోపు దేవస్థానం కార్యాలయంలో టెండర్ షెడ్యూలు కొనుగోలు చేసుకుని, పూర్తిచేసిన టెండర్లు ది.24-02-2026న ఉదయం 10:00 లోపు దేవస్థానం వద్ద ఉంచబడిన టెండర్ బాక్సులో వేయవలెను. ఇతర వివరముల కొరకు దేవస్థానం కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును. సెల్ నెం. 9948566453.

కాండ్రకోట, తేదీ: 10-2-2026. కార్యనిర్వహణాధికారి

తాగి వాహనాలు నడపొద్దు

పిఠాపురం: తాగి వాహనాలు నడపొద్దని పిఠాపురం గ్రామీణ ఎస్సై జాన్‌బాషా హెచ్చరించారు. పిఠాపురం మండలం ఎఫ్‌కేపాలెం జంక్షన్ ఎస్సై ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముగ్గురు వ్యక్తులు మద్యం మత్తులో వాహనాలు నడుపుతుండగా కేసు నమోదు చేశారు. వారిని కోర్టులో ప్రవేశపెట్టగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.భారతి ముగ్గురికి తలో రూ.10 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని ఎస్సై చెప్పారు.

రెండు ట్రాక్టర్లు, జేసీబీ స్వాధీనం

పెద్దాపురం: పెద్దాపురం పట్టణ పరిధిలోని చింతల చెరువులో సోమవారం అర్ధరాత్రి అక్రమంగా మైనింగ్ చేస్తున్న వారి నుంచి రెండు ట్రాక్టర్లు, జేసీబీను స్వాధీనం చేసుకున్నట్లు పెద్దాపురం తహసీల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు.

భాజపా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు

స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి

తాళ్లరేవు, న్యూస్‌టుడే: గ్రామ స్థాయిలో భాజపా బలోపేతానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి కార్యకర్తలంతా సిద్ధం కావాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ కోరారు. కేశవపురంలో భాజపా జిల్లా కార్యవర్గ సభ్యుడు యనమండ్ర విజయకుమార్ స్వగృహంలో మంగళవారం మండల స్థాయి భాజపా సమావేశం విత్తనాల కరిమిల స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కొల్లకోటి వెంకటరెడ్డి, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సాధిక్, కోలా వీరబాబు, అనుసూరి రాము తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్ పనుల పరిశీలన

తాళ్లరేవు,న్యూస్‌టుడే: మురుగు సమస్యకు డ్రెయిన్ నిర్మాణంతోనే మోక్షం కలుగుతుందని, ప్రజలంతా సహకరించాలని ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ సుకీర్తి అన్నారు. నీలపల్లి ప్రధాన రహదారి నుంచి శ్రీరామ్‌నగర్ శివారు వరకు పంచాయతీ నిధులు రూ.4.30 లక్షలతో 110 మీటర్ల డ్రెయిన్ నిర్మాణ పనులను ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, గ్రామ పెద్దలు మంగళవారం పరిశీలించారు. డ్రెయిన్ నిర్మాణానికి అడ్డంకులు లేకుండా స్థానికులు సహకరించాలని కోరారు.

దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయండి

పిఠాపురం, కాజులూరు, పెద్దాపురం, సామర్లకోట, న్యూస్‌టుడే: ప్రజలంతా సార్వత్రిక సమ్మెకు మద్దతు పలకాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం పిఠాపురంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఉప్పాడ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ కన్వీనర్ చిన్న మాట్లాడుతూ ఈ నెల 12న నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ చేపడుతున్న సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ● కాజులూరు వేగుళ్ళమ్మ గుడి ఆలయంలో హనుమావతి అధ్యక్షతన 12న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాజశేఖర్, వల్లు రాజుబాబు కోరారు. ● బేవరేజస్ హమాలీ వర్కర్స్ రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు వి.కొండలరావు సామర్లకోట ఐఎంఎల్ డిపో వద్ద నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ● సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దాపురంలో ప్రదర్శన నిర్వహించారు.

పిఠాపురంలో నిరసన తెలుపుతున్న నాయకులు

(c) eenadu

12న దేశవ్యాప్త సమ్మె

రౌతులపూడి, జగ్గంపేట గ్రామీణం: ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రేపు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వామపక్షాల నాయకులు, సీఐటీయూ, రైతుకూలీ సంఘం నాయకులు, ఐఎఫ్‌టీయూ, పీడీయస్‌యూ(విజృంభణ), నాయకులు కోరారు. రౌతులపూడి, జగ్గంపేట విశ్రాంత ఉద్యోగుల భవనంలో వారు సమావేశమయ్యారు. సీఐటీయూ, వామపక్షాల నాయకులు సుజాత, చెక్కల రాజ్‌కుమార్, ఎస్పీసర్మ, రాజేశ్వరి, కస్తూర్య, అమ్మాజీ తదితరులు కోరారు.

28 వరకు వరకు ధాన్యం కొనుగోళ్లు

కోటనందూరు: ఫిబ్రవరి 28 వరకు ధాన్యం కొనుగోళ్లు కొనసాగిస్తామని ఏపీ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌కేలో మంగళవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది'లో ఆయన మాట్లాడారు. ఏఈవోలు జగ్గ అప్పారావు, సురేష్, శివకుమారి ఉన్నారు.

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

నెహ్రూ కాలనీలో రావులమ్మ జాతర

జగ్గంపేట గ్రామీణం: గ్రామదేవత శ్రీ రావులమ్మ జాతరను పురస్కరించుకుని నెహ్రూకాలనీలో మంగళవారం సంబరాలు నిర్వహించారు. సంక్రాంతి తర్వాత జగ్గంపేటలో కాలనీ, పేటల పేరుతో నెలరోజులు జరిగిన సంబరాలు నేటితో ముగిశాయి. వేషధారణలు, నృత్యాలు, డప్పులు, బాణసంచాతో కనులవిందుగా నిర్వహించారు.

నిత్యాన్నదానానికి విరాళం

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తాడేపల్లిగూడెంకు చెందిన పి.తేజ వెంకట్‌పాల్ రూ.1,00,116 విరాళాన్ని కృష్ణ వెంకట ముత్యం పేరుమీద అందించారు. ● [illegible] కోటి తులసి పత్రి పూజకు విజయవాడకు చెందిన [illegible] ప్రసాద్, స్వప్నలు రూ.1,11,116 విరాళాన్ని ఆన్‌లైన్ ద్వారా చెల్లించారు.

సమస్యలను చట్టసభలో ప్రస్తావిస్తాం..

నిధుల మంజూరుపై ఎమ్మెల్యేల ఆశాభావం

జగ్గంపేట గ్రామీణం, కిర్లంపూడి, ప్రత్తిపాడు, తుని పట్టణం, తుని గ్రామీణం, న్యూస్‌టుడే: నేటి నుంచి శాసనసభలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ప్రస్తావించి నిధులు సాధిస్తామని ఆశాభావంతో ఉన్నట్లు ఎమ్మెల్యేలు తెలిపారు. వారేమన్నారంటే..

ప్రధాన సమస్యలకు నిధులు తెస్తాం

● జగ్గంపేట నియోజకవర్గంలో మూడు ప్రధాన సమస్యలను బడ్జెట్ సమావేశంలో ప్రస్తావించి నిధులు రాబట్టేందుకు ప్రయత్నిస్తా. ● పుష్కర ఎత్తిపోతల పథకం పరిధిలో శివారు పంట కాలువల ఏర్పాటుకు సుమారు రూ.100 కోట్లు అవసరం. ఇవి అందుబాటులోకి వస్తే 31వేల ఎకరాలకు సాగునీరు పూర్తిస్థాయిలో అందుతుంది. ● ఏలేరు పూర్తిస్థాయిలో ఆధునికీకరణకు రూ.850 కోట్లు అవసరం. దీంతో 63 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ● నియోజకవర్గంలో పలు రోడ్ల విస్తరణ, అభివృద్ధికి రూ.50 కోట్లు అవసరం. రాజుపాలెం-రామవరం రహదారి నిర్మాణంతోపాటు కిర్లంపూడి-వేలంక రోడ్డు, గోకవరంలో పలు రోడ్లను అభివృద్ధి చేయాల్సి ఉంది. - జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట ఎమ్మెల్యే

సాగునీటి ప్రాజెక్టులను ప్రస్తావిస్తా..

ప్రత్తిపాడు నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధిపై బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావిస్తా. ఏలేరు ఆధునికీకరణ, సుబ్బారెడ్డి సాగర్ పొరుడల వ్యవస్థను పటిష్ఠం చేయడం, చంద్రబాబుసాగర్ కాలువల తవ్వకంతో నియోజకవర్గంలో సాగునీటి సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయి. వీటి పరిధిలోని వంతెనలు, కల్వర్టులు, ఏలేశ్వరంలోని అప్పనపాలెం వంతెన నిర్మాణానికి నిధులు కోరుతాను. - వరుపుల సత్యప్రభ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే

రైతన్నకు అండగా..

తుని నియోజకవర్గం తొండంగి మండలంలో ఆయకట్టుకు రెండో పంటకు ఏలేరు నుంచి ఏటా నీరందించి రైతుకు అండగా ఉండేలా చూస్తా. అన్నవరం గ్రామంలోని పంపా రిజర్వాయర్ ద్వారా ఏటా ఖరీఫ్ మండల పరిధిలోని 11 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ★ తాండవ నదిపై ఉన్న గ్రోయిన్లు శిథిలావస్థకు చేరుకోవడంతో రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు చేరడంలేదు. దీంతో రైతులు అవస్థలు పడుతున్నారు. తుని పట్టణ పరిధిలోని కర్ర భవనం నిర్మాణానికి నిధులు తదితర సమస్యలను సభలో ప్రస్తావించి నిధులు రాబట్టేందుకు కృషి చేస్తా. - యనమల దివ్య, తుని ఎమ్మెల్యే

గోప్యత లేదు..అవగాహనతోనే మేలు

సైబర్ నేరాలపై అప్రమత్తత తప్పనిసరి

న్యూస్‌టుడే - తుని

● తుని పురపాలక పరిధిలో వాట్సాప్ హ్యాక్ చేసిన దుండగులు ఆమె బంధువులు, స్నేహితులకు సంక్షిప్త సమాచారం పెట్టి రూ.లక్షల్లో డబ్బులు గుంజారు. విషయం తెలుసుకున్న ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ● ఇటీవల తుని పట్టణంలోని ఒక బంగారు దుకాణంలో పనిచేస్తున్న యువకుడు తోటి ఉద్యోగుల (ఆడ, మగ) ఫొటోలు సేకరించి, వాటిని ఏఐ ద్వారా అసభ్యంగా మార్చాడు. ● కొన్ని నెలల కిందట పట్టణానికి చెందిన ఓ యువతికి సామాజిక మాధ్యమంలో పరిచయమైన వ్యక్తి ఆమె ఫొటోలు మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేయసాగాడు. ఇలా ఒకటి కాదు రెండు కాదు..రోజూ ఏదో ఒక ప్రాంతంలో సాంకేతికతను ఉపయోగించి అనేక మంది సైబర్ నేరగాళ్లు వల విసురుతున్నారు. దీని నుంచి కొందరు తెలివిగా తప్పించుకుంటున్నా, మరికొందరు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు డిజిటల్ అరెస్టు అంటూ పోలీసులు మాట్లాడినట్లు సైబర్ నేరగాళ్ల నుంచి కాల్స్ రావడంతో పలువురు అవగాహన లేక, ఆందోళనకు గురై కుటుంబసభ్యులకు దూరమవుతున్నారు.

వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించొద్దు

ఒకప్పుడు వ్యక్తిగత గోప్యత ఉండేది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో ఆ మాటే లేదు. స్మార్ట్ ఫోన్లు, ఇతర పరికరాలు అందుబాటులోకి వచ్చి కాల్స్ ట్యాపింగ్, రికార్డింగ్ ఇతర విషయాలు సులువయ్యాయి. ఇదా వ్యాపారులు, ప్రజాప్రతినిధులకే కాకుండా ఉద్యోగులు, సామాన్యులకు [illegible] ముఖ్యమైన విషయాలకు భంగం కలుగుతోంది. ప్రస్తుత తరుణంలో 15-60 ఏళ్ల వయస్సున్న అన్ని వర్గాల వారు 'ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విటర్, ఇన్‌స్టా, టెలిగ్రామ్' వంటివి రోజూ వినియోగిస్తున్నారు. నగదు రహిత లావాదేవీల కోసం ఫోన్‌పే, తదితరాలను ఆశ్రయిస్తున్నారు. అనేక మందికి భద్రతాపరమైన అవగాహన లేక ఫోన్‌లాక్, పాస్‌వర్డ్ వంటివి పెట్టుకోవట్లేదు. దీంతో ఆఫర్ల ప్రకటనలు, బహుమతులు వచ్చినట్లు, రుణం మంజూరు అయ్యిందని సందేశాలు సైబర్ నేరగాళ్లు పంపి ఓటీపీలు అడుగుతున్నారు. మరికొందరికి లింక్‌లు పెట్టి క్లిక్ చేయాలంటున్నారు. అవివేకంగా స్పందిస్తే క్షణాల్లో ఖాతాల్లోని సొమ్ము కాజేస్తున్నారు.

తక్షణం ఫిర్యాదు చేయాలి

డిజిటల్ అరెస్టులు అనేవి లేనే లేవు. సైబర్ మోసాలు జరిగినపుడు తక్షణం పోలీసులకు ఫిర్యాదు చేయాలి. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు ఉంచొద్దు. ముఖ్యంగా మహిళలు, యువతులు జాగ్రత్త పడాలి. ఏటీఎం సెంటర్ల వద్ద నగదు తీసి పెట్టాలని అపరిచితులకు కార్డులు ఇవ్వకూడదు. - ఎం.గీతారామకృష్ణ, పట్టణ సీఐ, తుని

మరియగిరి.. దీవెనల సిరి

నేడు లూర్ధుమాత ఉత్సవం

న్యూస్‌టుడే-ప్రత్తిపాడు

ప్రత్తిపాడులోని మరియగిరి.. లూర్ధుమాత యాత్రా ఉత్సవాలకు ముస్తాబైంది. ఆర్‌సీఎం విశాఖ అగ్రపీఠం పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ప్రత్తిపాడులోని మరియగిరి, తిరుకుటుంబ దేవాలయం(ఆర్‌సీఎం చర్చి) ప్రసిద్ధి. ఏడు దశాబ్దాలుగా క్రైస్తవుల ఆరాధ్య క్షేత్రంగా ఉన్న మరియగిరికి ఏటా ఫిబ్రవరి 11న మేరీ మాత యాత్రా మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు తరలివచ్చే భక్తుల కోసం ప్రత్తిపాడు ఆర్‌సీఎం చర్చి ఫాదర్ ఒమ్మి మోహన్ ప్రసాద్ ఆధ్వర్యంలో చర్చికమిటీ ఏర్పాట్లు చేసింది. ఆర్‌సీఎం చర్చి నుంచి మరియాగిరి వరకు తేరులపై లూర్ధుమాతతో పురప్రదక్షిణ నిర్వహిస్తామని చర్చికమిటీ ప్రతినిధులు తెలిపారు.

భద్రత చర్యలపై మత్స్యకారులకు శిక్షణ

సూచనలిస్తున్న కమాండెంట్ ప్రసన్నకుమార్

ఏలేశ్వరం: వరదలప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటిలో మునిగే వారిని రక్షించడం తదితర అంశాలపై మత్స్యకారులకు ఎన్డీఆర్ఎఫ్ విజయవాడ పదో బెటాలియన్ కమాండెంట్ వీవీఎస్ ప్రసన్నకుమార్ మంగళవారం అవగాహన కలిగించారు. అప్పనపాలెం వంతెన వద్ద నిర్వహించిన ఈ సదస్సులో విపత్తుల సమయంలో ఎలా ఎదుర్కోవాలో సన్నద్ధం చేశారు. తహసీల్దార్ కుశరాజు, ఇన్‌స్పెక్టర్ సుశాంత్‌కుమార్ బెహరా, మత్స్యకారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

సమస్య: మండపం పంచాయతీ పరిధిలోని తాళ్లపాలెం గ్రామం నుంచి ప్రధాన రహదారికి వరకు రోడ్డు నిర్మించాలి. **- లచ్చబాబు, స్థానికుడు**

సమాధానం: ఆ గ్రామానికి సంబంధించి రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు విడుదల కావాల్సి ఉంది. **- కిశోర్, ఎంపీడీవో, శంఖవరం.** - న్యూస్‌టుడే, శంఖవరం

అవీ ఇవీ అన్నీ

ప్రతి కుటుంబానికి పోషకాహారం

ప్రత్తిపాడు : పోషకాహార సజ్జలను ఇంటింటికీ సరఫరా చేయగలిగే స్థాయికి డ్వాక్రా మహిళలు ఎదగాలని పీడీ శ్రీనివాసరావు అన్నారు. సెర్ప్, వ్యవసాయశాఖ, రైతు సాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పెద్దిపాలెంలో 60 మంది మహిళలకు పోషకాహార సజ్జలను పీడీ అందజేశారు. గురించి చర్చించారు. సంఘ మహిళలు మాధురి, అనంతలక్ష్మి, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

క్రమశిక్షణ అలవరచుకోవాలి

కోటనందూరు: విద్యార్థి క్రమశిక్షణతో మెలిగేలా మెరుగైన విద్యా ప్రమాణాలు నేర్పాలని ఎంఈవో శ్రీనివాస్ ఉపాధ్యాయులకు సూచించారు. ఎల్.డి.పేట ప్రాథమిక పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. భోజనం నాణ్యతపై సూచనలు చేశారు.

హిందూపరిషత్ కార్యకలాపాలపై చర్చ

ఏలేశ్వరం: లింగంపర్తి శివాలయంలో వీహెచ్‌పీ సభ్యులు సత్సంఘం ఏర్పాటు, ధర్మ రక్షానిధి, అన్యమత ప్రచారాలు, దేశ పరిస్థితుల గురించి చర్చించారు.

గ్రామాల అభివృద్ధికి చర్యలు

రౌతులపూడి: ఐదు గ్రామాలను స్వరాజ్య అభ్యుదయ సేవా సమితి, లిన్ని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని ఆ సంస్థల ప్రతినిధులు తెలిపారు. 25 కుటుంబాలకు టార్పాలిన్స్, చెత్త బుట్టలు, విద్యార్థులకు బెంచీలు తదితరాలను మంగళవారం అందజేశారు. యూబీఐ మేనేజరు సాయి లక్ష్మణ్, యాళ్ల పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

తుని పట్టణం: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పట్టణ సీఐ ఎం.గీతా రామకృష్ణ సూచించారు. బ్యాంకుకాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో అవగాహనసదస్సు నిర్వహించారు.

రైతులకు మేలు

శంఖవరం: ఉబరైజేషన్‌తో రైతులకు మేలు అని డీఏవో విజయ్‌కుమార్ అన్నారు. అన్నవరంలో సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు కావాల్సిన యంత్రపరికరాలను ఇంటి వద్ద నుంచే ముందస్తు రిజర్వేషన్ చేసుకుంటే డ్రోన్లు, ట్రాక్టర్, పవర్‌టిల్లర్లు అద్దెకు లభిస్తాయన్నారు.

విచారణ అధికారి నియామకం

తొండంగి: రౌతులపూడి మండలం ఎంఈవోగా గతంలో విధులు నిర్వహించి ప్రస్తుతం కొమ్మనాపల్లి హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న శెట్టి వెర్రి నాయుడుపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అతనిపై విచారణ చేపట్టాలని విద్యాశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణాధికారిగా కాకినాడలోని ఆర్జేడీ (పాఠశాల విద్య)ను నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విద్యార్థినికి సత్కారం

రౌతులపూడి: రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ చూపిన జి.తిరుమల దుర్గాదేవిని మంగళవారం సత్కరించారు. ఓం ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుల్లితెర నటుడు రెడ్డి కార్తికేయ, ఫౌండేషన్ ప్రతినిధులు సుర్ల శ్రీనివాస్, కొరుప్రోలు రమేష్ ఆమెను సన్మానించారు.

అడ్డదిడ్డంగా రాకపోకలు

జాతీయ రహదారిలో బెండపూడి, తమ్మయ్యపేట, రావికంపాడు కూడళ్ల వద్ద పలు వాహనాలు అడ్డదిడ్డంగా రాకపోకలు సాగిస్తున్నాయి. మంగళవారం ఓ లారీ అడ్డుగా తిరుగుతూ అటుగా వెళ్లేవారిని ఇబ్బందికి గురిచేసింది. ఇలాంటి రాకపోకలతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. అధికారులు దృష్టి పెట్టి వీటిని కట్టడి చేయాలి. - న్యూస్‌టుడే, తొండంగి

కల్వర్టుకు రంధ్రం.. పూడ్చకుంటే ప్రమాదం

రాజపూడిలో నర్సారావుపేట కాలనీలో కాలువపై నిర్మించిన కల్వర్టుకు రంధ్రం ఏర్పడి ప్రమాదాన్ని తలపిస్తుంది. వాహనదారులు ప్రమాదాలకు గురవడంతో స్థానికులు దుంగను అమర్చి రక్షణ చర్యలు చేపట్టారు. పంచాయతీ పాలకులు దృష్టిసారించి చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

తుప్పుపడుతున్న వాహనాలు

వివిధ కేసుల్లో పోలీసులు సీజ్ చేసిన వాహనాలు తుప్పుపట్టి పాడైపోతున్నాయి. తుని పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్ వద్ద బైకులు, వ్యాన్లు, కార్లు వంటివి పెద్ద సంఖ్యలో ఉంచారు. అయితే వీటికి ఏవిధమైన నీడ లేకపోవడంతో ఎండ, వానకు వాహనాలు పాడైపోతున్నాయి. ఆయా కేసులు తేలేవరకూ వీటికి షెడ్డు వేసి ఉంచాలని ఆయా వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, తుని పట్టణం

నిబంధనలు పాటించని వాహనాలకు జరిమానా

కోటనందూరు : రహదారి భద్రతా నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాస్ తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా టి.జె.నగరం రహదారిపై మంగళవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటించని 10 వాహనాలకు సుమారు రూ.40 వేలు జరిమానా విధించారు. వాహనాలకు బీమా, పర్మిట్, ఫిట్‌నెస్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలు కచ్చితంగా ఉండాలన్నారు. ఆటో, సామగ్రి తీసుకెళ్లే వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని స్పష్టం చేశారు.

లేగదూడల ప్రదర్శన

జగ్గంపేట గ్రామీణం: ఇర్రిపాకలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పాడి రైతులు లేగదూడలు ప్రదర్శన, పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనకు వచ్చిన ఆరోగ్యవంతమైన లేగదూడలను చూసి, రైతులతో మాట్లాడారు. సహజంగా జన్మించిన 55, కృత్రిమ గర్భధారణతో జన్మించిన మూడు లేగదూడలను రైతులు ప్రదర్శించారు. పంతం బాబు, కంబాల చిట్టిబాబులకు చెందిన ఆరోగ్యవంతమైన దూడలు ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నాయి. జె.డి కృష్ణమూర్తి, డి.డి. అంబేద్కర్, కాంతారావు, వియస్ వైద్యులు కల్యాణి, వినోద్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

చోరీకి పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలి



ధర్నా చేస్తున్న కార్యకర్తలు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: తిరుమాలిలో సాగునీటి బోరు సామగ్రి దొంగిలిస్తుండగా అడ్డుపడిన దళిత మహిళపై దౌర్జన్యం చేసిన వారిపై చర్య తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్ వినోద్‌మిశ్రా) ఆధ్వర్యంలో మంగళవారం ఏలేశ్వరం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన జరిగింది. నిందితులను అరెస్టు చేయాలని తహసీల్దార్ కుశరాజుకు వినతిపత్రం అందజేశారు. వినోద్‌మిశ్రా పార్టీ నాయకులు గండేటి నాగమణి, ఎస్.కుశల, అర్జునుడు తదితరులు పాల్గొన్నారు.

హంసవరంలో సారా బట్టీలపై దాడి

తుని గ్రామీణం: హంసవరం గ్రామ పరిధిలోని మామిడితోటల్లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న సారా బట్టీలపై పోలీసులు మంగళవారం మెరుపుదాడి చేశారు. సారా తయారు చేస్తున్న మూడు బట్టీలను ధ్వంసం చేశారు. నాటుసారా తయారీ కోసం నిల్వచేసిన సుమారు 5 వేల లీటర్ల బెల్లంఊటను పారబోశారు. ఈ బట్టీలను నిర్వహించే వారిపై ఆరా తీస్తున్నారు.

ఆరుగురిపై కేసు నమోదు

ప్రత్తిపాడు: ఇ.గోకవరం గ్రామంలో గుండాట శిబిరంపై సోమవారం రాత్రి పోలీసులు దాడి చేశారు. గ్రామంలో జరుగుతున్న కొండరాజులుబాబు పండగ సందర్భంగా శిబిరం నిర్వహిస్తుండగా ఎస్సై లక్ష్మీకాంతం, సిబ్బంది దాడి చేసి ఆరుగురుపై కేసు నమోదు చేశారు.

ముఖం కడుక్కుని ముందుకు సాగండి

కిర్లంపూడి: అర్ధరాత్రి దాటిన తరువాత భారీ వాహనాలను నడిపే వాహన చోదకులకు నిద్రమత్తు నుంచి ఉపశమనం కలిగించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. కృష్ణవరం టోల్‌ప్లాజా వద్ద ఎన్‌హెచ్‌పై ప్రయాణించే లారీలు, ఇతర వాహన చోదకులతో మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, ఎస్సైలు జి.సతీష్, రఘునందనరావు సుమారు 50 మంది భారీ వాహన డ్రైవర్లతో చల్లని నీటితో ముఖం కడిగించారు. అనంతరం వెచ్చని తేనీరు ఇచ్చి తాగిన తరువాత సురక్షితంగా ముందుకు సాగేలా చర్యలు తీసుకున్నారు.

గామన్ రహదారిపై తప్పిన భారీ ప్రమాదం

రాజానగరం: దివాన్ చెరువు సమీపంలోని గామన్ రహదారిపై భారీ ప్రమాదం తప్పింది. తునికి చెందిన ఆకుల శ్రీను, వైష్ణవి కుటుంబం మంగళవారం విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో దివాన్‌చెరువు వైపు వస్తున్న సమయంలో కారు టైరు పంక్చరై అక్కడి విభాగినిని, చెట్టును ఢీకొట్టి ఆగింది. శ్రీను తల, చేతికి బలమైన గాయాలవడంతో రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు తరలించారు. మరో ముగ్గురితో పాటు చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి.

ప్రమాదంలో దెబ్బతిన్న కారు ముందుభాగం

పాఠశాల వేదికకు సమకూరిన పైకప్పు

పాఠశాల షెడ్డును పరిశీలిస్తున్న ఎంపీపీ బుజ్జి

ఏలేశ్వరం: సి.రాయవరం ఉన్నత పాఠశాలలో వేదికకు పైకప్పు లేకపోవడంతో సభలు, సమావేశాలు ఏర్పాటుకు ఇబ్బందిగా ఉండేది. సమస్యను ఉపాధ్యాయ బృందం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి దృష్టికి తీసుకెళ్లగా మండల పరిషత్తు నిధులు రూ.లక్ష విడుదల చేశారు. ఆ నిధులతో వేదికకు పైకప్పును ఏర్పాటు చేయించి మంగళవారం దాన్ని ప్రారంభించారు.

ఏలేశ్వరం: 'ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం..ఊరి బడిని కాపాడుకుందాం' అంటూ మంగళవారం ఏలేశ్వరం యూటీఎఫ్ నాయకులు గోడ పత్రికను ఎంపీడీవో కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, యూటీఎఫ్ కార్యదర్శి జట్ల సోమరాజు, ఎంపీడీవో రవికుమార్, ఎంఈవో అబ్బాయి పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ స్ఫూర్తితో అన్నదానం

జగ్గంపేట గ్రామీణం: పాతపోలీసు స్టేషన్ ఆవరణలో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ ఆర్థిక సహకారంతో పేదలకు, బాటసారులకు, చిరు వ్యాపారులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మాదారపు వీరబాబు, గంధం శ్రీను, అడబాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఒకే యాప్‌తో.. అన్నదాతకు సేవలు

మీ కోసం

తొండంగి, న్యూస్‌టుడే: రైతులకు అన్ని రకాల సేవలు ఒకే మొబైల్ యాప్ ద్వారా అందనున్నాయి. ఏపీఏఐఎమ్స్ 2.0 అనే యాప్‌ను వ్యవసాయశాఖ అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వానికి - రైతుకు అనుసంధానంగా ఉండేలా ఈ యాప్‌ను రూపొందించారు. దీని ద్వారా రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని ఉండదు. తమ చరవాణిలో ఈ యాప్‌ను డౌన్‌లోడు చేసుకుని అనేక రకాల సేవలు ఇంటివద్ద నుంచే పొందవచ్చు. ఉదాహరణకు తుని నియోజక వర్గంలో 58 వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తుండగా సుమారు 26 వేల మంది రైతులు ఉన్నారు.

ఏపీఏఐఎంఎస్ యాప్

డౌన్‌లోడ్ ఇలా..

చరవాణిలో ప్లేస్టోర్‌కి వెళ్లి ఏపీఏఐఎంస్ 2.0 యాప్‌ను డౌన్‌లోడు చేసుకోవాలి. ఆధార్ నంబరుతో మొదట నమోదవ్వాలి. ఆధార్ నంబరు అనుసంధానమైన ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. అది నొక్కగానే రైతుకు సంబంధించిన సమగ్ర వివరాలు కనిపిస్తాయి. వాటిని ధ్రువీకరించాలి. ఆ తర్వాత రెండోసారి ఓటీపీ వస్తుంది. దాన్ని నొక్కగానే పిన్ క్రియేట్ చేసుకోవాలి. దీంతో డౌన్‌లోడ్ ప్రక్రియ పూర్తయినట్లే. ఆ తర్వాత ఓపెన్ యాప్‌లోకి వెళ్లాలంటే ఆధార్, పిన్ నంబరుతో లాగిన్ అవ్వాలి. అందులో రైతుల వివరాలు, భూమి విస్తీర్ణం, వస్తుంది. ఈ యాప్‌లో ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు, ఇతర వివరాలు తెలుసుకోవచ్చు.

అందరూ వినియోగించుకోవచ్చు

ప్రస్తుతం సగానికి పైగా రైతులు స్మార్ట్‌ఫోన్లు వాడుతున్నారు. పంటకు సంబంధించిన చీడపీడలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకోవచ్చు. ఈ-పంట నమోదు కూడా ఈ యాప్ ద్వారా చేసుకోవచ్చు. - ఎం.పద్మశ్రీ, ఏవో తొండంగి మండలం

బ్యాంక్ ఆఫ్ బరోడా

బैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

తుని బ్రాంచి

డి.నెం.6-7-1/2, బాలాజీ రోడ్డు, తుని-533401. తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ANNEXURE - I - REDEMPTION NOTICE

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూలు 6(2)&8(6) ప్రకారం నోటీసు)

బ్యాంక్ ఆఫ్ బరోడా, తుని బ్రాంచ్ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో **తుని బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, **బ్యాంక్ ఆఫ్ బరోడా, తుని బ్రాంచ్** కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి **భౌతిక స్వాధీనత** తీసుకోవటమైనది మరియు **SARFAESI** చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. **(ఎ)** ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా **(బి)** పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా **(సి)** ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా **(డి)** ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

I) **ఋణగ్రహీతల వివరములు: శ్రీ చిత్ర వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: చిత్ర అప్పలస్వామి,** డి.నెం.1-49, లచ్చిరెడ్డిపాలెం, రౌతలపూడి మండలం, కాకినాడ జిల్లా, పిన్ కోడ్: 533406.

డిమాండ్ నోటీసు తేది:	స్వాధీనత నోటీసు తేది:	స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది:	రూల్ 8(6) నోటీసు తేది:
25-08-2025	18-11-2025	23-11-2025	22-01-2026

స్థిరాస్తుల వివరములు:

ఎ షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా, తుని యస్ఆర్ఓ, తుని మండలం, తుని మునిసిపల్ ఏరియా, పెరవరం గ్రామము, బత్తాయి తోట స్ట్రీట్, టి.యస్. నెం.211, ఆర్.యస్. నెం.214, డి.నెం.5-12-3/1 నందు 600 చ॥గ॥ విస్తీర్ణము గల **ఖాళీస్థలమునకు హద్దులు: తూర్పు:** రాజా వీధి (మునిసిపల్ రోడ్డు); **దక్షిణం:** బత్తాయి తోట వీధి, రోడ్డు; **పడమర:** గంగేయుల వెంకట రమణ మూర్తి మరియు ఇతరులకు చెందిన ఇల్లు; **ఉత్తరం:** రాజా వీధి (మునిసిపల్ రోడ్డు). పైన పేర్కొన్న సరిహద్దుల మధ్యలోని 600 చదరపు గజాల ఖాళీ స్థలములో అవిభాజ్యపు భాగమైన 45 చ॥గ॥ విస్తీర్ణము, అన్ని సంబంధిత సూపర్ స్ట్రక్చర్లు, సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా. బి షెడ్యూలు: పైన పేర్కొన్న ఎ షెడ్యూలులోని సాయి మిత్ర అపార్ట్‌మెంట్, మొదటి అంతస్తులో 900 చ॥అ॥ విస్తీర్ణములోని ఫ్లాట్ నెం.202 **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** సెట్ బ్యాక్ స్థలము; **దక్షిణం:** సెట్ బ్యాక్ స్థలము; **పడమర:** ఫ్లాట్ నెం.F3; **ఉత్తరం:** లిఫ్ట్ మరియు ఉమ్మడి వరండా.

తేది: 22-01-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశము: తుని బ్యాంక్ ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా

బैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

తుని బ్రాంచి

డి.నెం.6-7-1/2, బాలాజీ రోడ్డు, తుని-533401. తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ANNEXURE - I - REDEMPTION NOTICE

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూలు 6(2)&8(6) ప్రకారం నోటీసు)

బ్యాంక్ ఆఫ్ బరోడా, తుని బ్రాంచ్ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో **తుని బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, **బ్యాంక్ ఆఫ్ బరోడా, తుని బ్రాంచ్** కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి **భౌతిక స్వాధీనత** తీసుకోవటమైనది మరియు **SARFAESI** చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. **(ఎ)** ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా **(బి)** పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా **(సి)** ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా **(డి)** ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

I) **ఋణగ్రహీతల వివరములు: 1) శ్రీ చోడిశెట్టి గిరీష్, తండ్రి: సిహెచ్.వెంకటరావు, 2) శ్రీమతి చోడిశెట్టి ప్రతిభ, భర్త: డి.చోడిశెట్టి గిరీష్, ఇరువురి నివాసం:** డి.నెం.6-6-35, ఆచంట వారి వీధి, వార్డు నెం.22, పాత బజారు, మెయిన్ రోడ్డు, తుని, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533401.

డిమాండ్ నోటీసు తేది:	స్వాధీనత నోటీసు తేది:	స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది:	రూల్ 8(6) నోటీసు తేది:
15-10-2024	04-02-2025	09-02-2025	22-01-2026

స్థిరాస్తుల వివరములు:

కాకినాడ జిల్లా, తుని మున్సిపల్ ఏరియా, తుని ఎస్ఆర్ఓ, తుని, పాత బజారు ఏరియా, మీర్జా వారి దొడ్డి, మండపాటి వారి వీధి, రివైజ్డ్ ఎస్.నెం.268/3 మరియు ఎస్.నెం. 268/2 లోని 478.37 చగలు లేదా 399.90 చ॥మీ॥ ల ఖాళీ స్థల విస్తీర్ణంలో పడమర వైపున డి.నెం.6-13-16తో గల ఇంటి యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** గోళ్ళ అపరంజి గారి ఇల్లు మరియు ఇతరుల స్థలం మరియు ఇల్లు - 94 అలు లేదా 28.67 మీ॥లు, **పడమర:** గెడ్డమూరి వెంకటరావు గారి స్థలం మరియు ఇల్లు, ప్రహరీ గోడ - 99.60 అ॥లు లేదా 30.37 మీ॥లు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు - 46.0 అ॥లు లేదా 14.03 మీ॥లు, **దక్షిణం:** శతపతి ప్రసాద్ గారి ఖాళీ స్థలం - 43.0 అలు లేదా 13.11 మీ॥లు., పైన **తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 478.37 చ॥గ॥ల ఖాళీ స్థలం సాధారణ దారులు, నీటి దారులు మరియు అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలదు.**

తేది: 22-01-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశము: తుని బ్యాంక్ ఆఫ్ బరోడా

విద్యార్థి ఉద్యమం సమీప ప్రాథమిక విద్యాలయాలను కలిపేయాలనే (మెర్జింగ్) సర్కారు ఆలోచనను విద్యార్థి సంఘాలు తప్పుబట్టాయి. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐడీఎస్ఓ, ఏఐఎస్ఏ తదితర సంఘాల నేతలు బెంగళూరు గాంధీభవన్‌లో మంగళవారం సమావేశమై.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ప్రకటించారు. విద్యార్థి, వామపక్ష పార్టీల నేతలు ఈ సమావేశంలో పాల్గొన్న దృశ్యం **(న్యూస్‌టుడే, బెంగళూరు)**

శ్రీమంతులపై తేనెవలలు

సుచిత్రపై ఫిర్యాదుల వెల్లువ

కార్వార, న్యూస్‌టుడే : సిద్ధాపురకు చెందిన సుచిత్రతో జ్యోతిషుడు కమలాకర భట్ కొన్ని రీల్స్‌లో నటించాడని పోలీసులు గుర్తించారు. నగదు కోసం సుచిత్ర శ్రీమంతులను ఆహ్వానించి తేనెవలలు (హనీట్రాప్) విసిరేదని సిద్ధాపుర ఠాణాకు ఫిర్యాదులు వచ్చాయి. కమలాకర భట్‌ను ఇలానే వలలోకి లాగి అతనితో సహ జీవనం చేస్తున్నట్లు అనుమానిస్తున్నారు. సాగరకు చెందిన ఓ వ్యక్తిని ఇలాగే హనీట్రాప్‌లోకి లాగి వారి సంసారాన్ని ఛిన్నాభిన్నం చేసింది. దీనికి సంబంధించి సుచిత్రపై సాగర ఠాణాలో కేసు నమోదైంది. కమలాకర భట్ ఆమె పేరిట ఎక్కువ ఆస్తులను రాయడం, తన లావాదేవీల నిర్వహణను ఆమెకే అప్పగించడంతో భర్త మహేశ్ నాయక్‌కు విడాకులు ఇచ్చేందుకు న్యాయవాదిని కూడా ఆమె సంప్రదించిందని సిద్ధాపుర ఠాణా పోలీసులు తెలిపారు.

మళ్లీ.. మొదలుపెట్టారు

సిద్ధు- డీకే : పైపైకే ఈ సామరస్య చర్చలు

ఈనాడు, బెంగళూరు : కన్నడనాట అధికార పక్ష నాయకత్వ పోరుకు తెరపడేలా కనిపించటం లేదు. అసెంబ్లీ సమావేశాల సమయంలో కాస్త విరామం కనిపించినా మళ్లీ పాత రాగం మొదలైంది. సభలో మా ఇద్దరి మధ్య ఎలాంటి గందరగోళం లేదని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి వెల్లడించినా అదంతా పైకి మాత్రమేనని నిరూపిస్తున్నారు. రానున్న బడ్జెట్ కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శాఖల వారీగా సమీక్ష పూర్తి చేశారు. మంగళవారం మలివిడత కసరత్తు సమావేశాలను మంత్రులతో కలిసి నిర్వహించారు. ఉపముఖ్యమంత్రిగా, కీలక శాఖలకు మంత్రిగా ఉన్న డీకే శివకుమార్ ఈ సమావేశాలు హాజరవటం తప్పనిసరి. పర్యటనల నిమిత్తం బడ్జెట్ సమావేశాలకు హాజరుకాలేనని ముఖ్యమంత్రికి లేఖ రాయటం చర్చనీయాంశం. పైగా మంగళవారం ఆయన దిల్లీకి వెళ్లటం కాకతాళీయం కాకపోయినా ప్రస్తుత రాజకీయ పరిణామాల మధ్య ఆసక్తికరమే.

మరో నాయకత్వం: సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌కు పోటీగా మరో నాయకత్వం అవసరమన్న డిమాండ్ పార్టీ నేతల నుంచి వస్తోంది. మాజీ మంత్రి హెచ్ ఆంజనేయ స్పందిస్తూ ముఖ్యమంత్రిగా తన పదవీ సమయాన్ని పూర్తి చేసిన తర్వాత సతీశ్ జార్ఖిహొళికి అవకాశం ఇవ్వాలని సిద్ధరామయ్యకు మనవి చేశారు. అహిందల నాయకుడిగా సిద్ధరామయ్యకు సరైన ప్రత్యామ్నాయం సతీశ్ జార్ఖిహొళి మాత్రమే. ఆయన పిలుపునిస్తే లక్షలాది అహింద నేతలు ముందుకు వస్తారని ప్రకటించారు. మరోవైపు అధిష్ఠానం నాయకత్వ పోరుపై మౌనంగా ఉండటాన్ని సీనియర్ నేతలు ప్రశ్నిస్తున్నారు. హోంమంత్రి జి.పరమేశ్వరతో పాటు కె.రాజణ్ణ మాట్లాడుతూ అధిష్ఠానం త్వరగా ఓ నిర్ణయానికి రావాలని అభిప్రాయపడ్డారు.



డీకేకు వెన్నుదన్నుగా రామనగర హుస్సేన్

వెళ్లి డీకేనే అడగండి

నాయకత్వ పోరుపై వస్తున్న వదంతులను ముఖ్యమంత్రి మరోసారి తోసిపుచ్చారు. మాధ్యమాలు అడిగిన ప్రశ్నకు ఆయన అసహనం వ్యక్తం చేస్తే పదేపదే అదే ప్రశ్న ఎందుకు అడుగుతారన్నారు. ఒకవేళ డీకే శివకుమార్ ఏదైనా చెప్పి ఉంటే ఆయన్నే అడగాలని సూచించారు. అధిష్ఠానం తీసుకునే నిర్ణయాన్ని మేమిద్దరం కట్టుబడి ఉంటామని, దిల్లీకి వెళ్తున్న కారణంగా బడ్జెట్ కసరత్తు సమావేశాలకు రాలేనని డీకే శివకుమార్ లేఖ రాశారని ఓ ప్రశ్నకు బదులిస్తూ ముఖ్యమంత్రి చెప్పారు.

అంతులేని రాజకీయ కోలాటం

నావైపు 136 మంది..

మీకు మద్దతుగా 90 మంది ఎమ్మెల్యేలు దిల్లీకి వస్తున్నారని తెలిసింది. నిజమేనా? అని అడగ్గా నాకు మద్దతుగా 136 మంది ఉన్నారని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ దిల్లీలో బదులిచ్చారు. నేను రాజకీయాల కోసం ఇక్కడకు రాలేదు. పార్టీ పనుల కోసం నాయకులతో చర్చించేందుకు వచ్చానన్నారు. నాకు, ముఖ్యమంత్రికి మధ్య రహస్య ఒప్పందాలేవీ లేవు. అంతా పార్టీ పెద్దల మధ్యనే కుదిరింది. అధిష్ఠానం ఏం సూచించినా మేమిద్దరం పాటిస్తామన్నారు. నేతల తరఫున పదేపదే మాట్లాడుతుంటే పార్టీకి నష్టమే తప్ప లాభం చేకూరదని చెప్పిన డీకే.. అందరూ నోరు మూసుకుని ఉండాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే చేసిన సూచనలను అందరూ పాటించాలని ఆదేశించారు. దిల్లీ పర్యటన కారణంగా బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనలేదు. సోమవారం అధికారులతో బడ్జెట్ గురించి చర్చించానన్నారు.

సిద్ధు తరవున.. యతీంద్ర

ఆ ఇద్దరి కలకలం: ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రుల నాయకత్వాలకు అనధికారిక ప్రచారకర్తలుగా మారిన యతీంద్ర, హెచ్ఏ హుస్సేన్ కాంగ్రెస్ రాజకీయాలను వేడెక్కిస్తున్నారు. అంతా సవ్యంగా ఉందనుకునేలోగా యతీంద్ర తన తండ్రి ఐదేళ్ల పాటు సీఎంగా కొనసాగుతారని ప్రకటించారు. ఆ వెంటనే రామనగర ఎమ్మెల్యే హెచ్ఏ ఇక్బాల్ హుస్సేన్ డీకే తరఫున మరో ప్రకటన చేస్తూ ఇరు శిబిరాల్లో గుబులు రేకెత్తించారు. ఐదారు నెలలుగా వీరిద్దరూ పార్టీలో కలకలం రేపుతున్నారు. మంగళవారం మరో అడుగు వేసిన ఇక్బాల్ హుస్సేన్.. డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావాలని 90 మంది ఎమ్మెల్యేలు అధిష్ఠానానికి మనవి చేయనున్నట్లు ప్రకటించారు. అంతటితో ఊరుకోక సిద్ధరామయ్య ఇప్పటికే సుదీర్ఘకాల ముఖ్యమంత్రిగా పని చేసి రికార్డు సృష్టించారు. ఇకనైనా తన కుర్చీని మా నాయకుడికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీకి అధికారాన్ని కట్టబెట్టిన డీకే వచ్చే రెండేళ్లకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండే అవకాశాన్ని సిద్ధరామయ్యే కల్పించారు. వీరిద్దరి నేతృత్వంలోనే 2028 ఎన్నికలు నిర్వహించాలని వ్యాఖ్యానించారు. ఇదే సందర్భంగా యతీంద్ర చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ తండ్రి, కొడుకుల మధ్య వాత్సల్యం రాజకీయాల్లో పని చేయదని చురకలంటించారు.

దొంగ నిద్ర

నిందితుడు దేవరాజ

ఏదో అత్యవసర పనిమీద ప్రేమనాథ హైదరాబాద్ పయనమయ్యారు. ఎలాగూ అంత దూరం వెళుతున్నాం కదాని.. కుటుంబ సభ్యులనూ వెంటబెట్టుకుని, గౌరీబిదనూరు పట్టణ ఆర్టీఓ కార్యాలయ సమీపంలోని తన ఇంటికి భద్రంగా తాళం వేసి బయలుదేరారు. మా ఇంటిని మీరూ ఓకంట కనిపెట్టండని ఇరుగు, పొరుగులకు విన్నవించి ఆయన భాగ్యనగరి బాటపట్టారు. నాలుగు రోజుల కిందట ఆయన అలా పయనమై వెళ్లగా.. సోమవారం తెల్లవారుజామున ఆ వీధిలో కలకలం రేగింది. ప్రేమనాథ లోగిలి నడవాలో ముసుగుదన్ని ఓ వ్యక్తి నిద్రపోవడాన్ని ఆ చీకట్లోనూ ఇరుగుపొరుగు వారు గుర్తించారు. 'ఆయన ఇంకా ఊరి నుంచి రాలేదు కదా.. ఇంత చలిలో ముసుగుదన్ని నడవాలో పడుకోవడమేంటి?' అని వారికి అనుమానం వచ్చింది. వారి అనుమానం బలపడిన క్రమంలో సమీప ఠాణాలో ఫోన్ మోగింది. రక్షకులు ఆగమేఘాలపై అక్కడికి చేరుకుని, ఆ ముసుగుదారిని తట్టి లేపితే.. ఆవులిస్తూ ఆ వ్యక్తి మేల్కొని బెంబేలెత్తిపోయాడు. తీరా చూస్తే.. అతనొక దొంగ. పేరు దేవరాజ. తోటి చోరుడితో కలిసి తాళం బిగించిన ప్రేమనాథ ఇంటికి వచ్చాడట. రాత్రంతా ఇల్లు శోధించి, దొరికిన నగలు, నగదు మూట గట్టుకున్నారట. వాటితో తిన్నగా బయటపడే సమయంలో దేవరాజ్‌కు ఎక్కడలేని నిద్ర ముంచుకొచ్చిందట. 'నీవు పదా.. ఇక్కడ కాస్త కునుకు తీసి వస్తా'నని తోటి దొంగను పంపేసి, నిద్రలోకి జారుకున్నాడు. రాత్రంతా కష్టపడిన క్రమంలో తెల్లవారుజామున అనుకున్నట్లు అరగంటలో నిద్రలేవలేక ముసుగుతన్నాడు. పక్కింటివారు అప్రమత్తం కావడంతో ఆ దేవరాజ్ చివరికి ఊచలు లెక్కబెట్టక తప్పలేదు. అతడిచ్చిన అనుపానలతో తోడుదొంగను వెదికే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. చిక్కబళ్లాపుర జిల్లాలో ఈ చోరీ ఘట్టం నేడు వైరల్‌గా మారింది.

– న్యూస్‌టుడే, చిక్కబళ్లాపుర

ఫస్ట్‌ర్యాంక్ విద్యార్థిని పుస్తకాలకు నిప్పు

దావణగెరె, న్యూస్‌టుడే : ఆరుండి గ్రామానికి చెందిన చంద్రమ్మ, చిక్కప్ప దంపతుల కుమార్తె తేజస్విని కంచికొప్ప ప్రాథమికోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని. చదువులో ఎప్పుడూ మొదటి ర్యాంకు విద్యార్థినే. నిత్యం మద్యం తాగి ఇంటికి వచ్చే చిక్కప్ప తన కుమార్తెను చదువు మానేయమని, కూలి పనులకు వెళ్లాలని గదురుతూ వచ్చేవాడు. చదువుకుంటానని చెబుతున్నా వినేవాడు కాదు. ఎంత చెప్పినా కుమార్తె వినకపోవడంతో ఆమె పుస్తకాలు, సంచికి నిప్పు పెట్టి కాల్చేశాడు. తండ్రి చేసిన పనికి అతనితో తేజస్విని గొడవ పడింది. స్థానికుల ఫిర్యాదుతో న్యామతి ఠాణా పోలీసులు ఆరుండి గ్రామానికి వచ్చారు. జరిగిన విషయాన్ని తెలుసుకుని ఇన్‌స్పెక్టర్ రవి ఆమెకు ధైర్యం చెప్పారు. చంద్రప్పను మందలించి, చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆమెకు కావలసిన అన్ని పుస్తకాలను రవి సొంత ఖర్చుతో కొనిచ్చారు. నోటు పుస్తకాల విషయంలో బాలికకు సహకారం అందించాలని పాఠశాల ఉపాధ్యాయులను కోరారు. కష్టంలో ఉన్న విద్యార్థినికి పుస్తకాలు కొనుగోలు చేసి ఇచ్చి, ధైర్యం చెప్పిన రవిని జిల్లా ఎస్పీ ఉమా ప్రశాంత్ అభినందించారు.

పద్దు పొడిచే వేళ జోరుగా కసరత్తు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : శాసనసభలో తన 17వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన కసరత్తును కొనసాగించారు. తన దిల్లీ పర్యటనను వాయిదా వేసుకున్న ముఖ్యమంత్రి.. జిల్లా పర్యటనలను కుదించుకుంటున్నారు. నిత్యం ఏదో ఒక అధికారిక కార్యక్రమంలో పాల్గొని, అనంతరం నేరుగా రేస్ కోర్సు రోడ్డులోని శక్తి సౌధకు చేరుకుంటున్నారు. ఇంధన, ప్రణాళిక, రెవెన్యూ, మహిళా-శిశు సంక్షేమం, చిన్నతరహా నీటి పారుదల, జలవనరులు, బెంగళూరు నగరాభివృద్ధి, నగరాభివృద్ధి, మునిసిపల్ వ్యవహారాలు, గృహనిర్మాణ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రులు, అధికారులతో వరుసగా సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హస్తిన పర్యటనలో ఉండడంతో ఆయన తన శాఖ సమావేశాలకు గైర్హాజరయ్యారు. కొన్ని శాఖల ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని ముఖ్యమంత్రి కొందరు మంత్రుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలో గ్రేటర్ బెంగళూరు ప్రాధికార ఎన్నికల నేపథ్యంలో గ్యారంటీ పథకాలను మరింత పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులు, మంత్రులకు సీఎం సూచించారు. గ్యారంటీ పథకాల నిర్వహణకు ప్రభుత్వం ఏటా రూ.60 వేల కోట్ల వరకు ఖర్చు చేస్తోంది. ఆర్థిక వనరుల సమీకరణకు ముఖ్యమంత్రి కత్తిమీద సాము చేస్తున్నారు. వివిధ వర్గాల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో ఉంచుకుని పద్దులో కొంత మేర రాయితీలు కల్పించే అంశాన్ని సీఎం పరిశీలిస్తున్నారని ముఖ్యమంత్రికి రాజకీయ కార్యదర్శి నసీర్ అహ్మద్ తెలిపారు. పలు పథకాలకు కేంద్రం నిధులు విడుదలకు ఏమాత్రం సహకారాన్ని అందించకపోవడం కూడా మరింత ఎక్కువ కసరత్తు చేయవలసి వస్తోందని ఆయన పేర్కొన్నారు.

మంత్రి కృష్ణ బైరేగౌడ, ఇతర నాయకులు, అధికారులతో కలిసి సమీక్షిస్తున్న సిద్ధరామయ్య

బాలుడిపై చిరుత దాడి

శ్రేయస్

చామరాజనగర, న్యూస్‌టుడే : హనూరు తాలూకా మలెమహదేశ్వర బెట్టకు కుటుంబ సభ్యులతో కలిసి పాదయాత్రలో వెళుతున్న శ్రేయస్ (8) అనే బాలునిపై చిరుత దాడి చేసింది. తాళగుట్ట నుంచి వెళుతున్న సమయంలో ఏడో మలుపు పొన్నాచ్చి క్రాస్ వద్ద పొదల్లోంచి చిరుత దూసుకొచ్చింది. దారిలో ఓవైపు నడుస్తున్న బాలునిపైకి లంఘించింది. దాని అంచనా తప్పి.. నడుస్తున్న బాలుడి చెవి భాగం మాత్రమే పంజాకు చిక్కింది. శ్రేయస్ కుటుంబ సభ్యులు, పాదయాత్రలో ఉన్న ఇతర భక్తులు పెద్దగా కేకలు వేయడంతో చిరుత అక్కడి నుంచి జారుకుంది. ఆ బాలుడిని సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చేర్చారు. బెంగళూరు దక్షిణ జిల్లా భువనహళ్లికి చెందిన శ్రేయస్ త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. గత నెల 21న మండ్య జిల్లా చీరనహళ్లి నుంచి బెట్టకు పాదయాత్రగా వెళుతున్న ప్రవీణ్‌పై చిరుత దాడి చేసి చంపిన విషయం తెలిసిందే. చిరుత కోసం డ్రోన్ వినియోగించి గాలింపు చేపట్టామని డీసీఎఫ్ భాస్కర్ తెలిపారు. కనకపుర సమీప సంగమ ప్రాంతంలో కావేరి నది దాటుకుని, మాదప్ప కొండను ఎక్కాలనుకునే భక్తుల సంఖ్య ఈసారి తగ్గింది. వన్యజీవుల సందడి ఎక్కువ కావడంతో అడవిదారిలో భక్తుల రద్దీ అంతంతమాత్రమే. ప్రత్యామ్నాయంగా వాహన సేవను ఉపయోగించుకుంటున్నారు.

రాజధాని శివార్లలో..

యశ్వంతపుర, సదాశివనగర, న్యూస్‌టుడే : బెంగళూరు నగర శివార్లలో చిరుతల సంచారం ఎక్కువైంది. ఇప్పటికే రెండుచోట్ల వాటి జాడలు గుర్తించగా.. సోమవారం రాత్రి అంజనాపురలో చిరుత సంచారాన్ని స్థానికులు కనిపెట్టారు. అంజనాపుర ఐదో జీ- బ్లాక్‌లో ఆ జంతువు వచ్చి వెళ్లినట్లు సీసీ కెమెరాల సమాచారంతో గుర్తించారు. ఈనెల 3, 6 తేదీల్లోనూ ఈ సమస్య ఎదురైంది. సందీప్ అనే వ్యక్తి ఇంటి వరండాలో అది తచ్చాడి వెళ్లింది. చీకటి పడితే జనసంచారం తగ్గిపోతోంది. బయటికి రావడానికి స్థానికులు హడలిపోతున్నారు.

చిట్టి కూనలు

చిక్కమగళూరు జిల్లా చంద్రకట్టె గ్రామానికి చెందిన ఓ రైతు ఇంట మంగళవారం మేక పిల్లల సందడి అంతా ఇంతా కాదు. తల్లిమేక ఏకంగా ఆరు పిల్లలను ఈనడం గమనార్హం. ఇదొక అరుదైన అంశంగా పశు సంవర్ధక శాఖాధికారులు ఆశ్చర్యపోయారు. ఇక ఆ రైతు ఇంట మేకల అరుపులు మార్మోగిపోయాయి **(న్యూస్‌టుడే, చిక్కమగళూరు)**

ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని దారుణంగా దూషించిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీరును కమలనాథులు తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. ప్రధానికి, దేశ ప్రజలకు సిద్ధు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బెంగళూరులోని భాజపా ప్రధాన కార్యాలయం 'జగన్నాథ భవన్'లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీలు చలువాది నారాయణ స్వామి, రవికుమార్ విలేకరులతో మాట్లాడారు. పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగించలేకపోవడానికి కారణం మహిళా ఎంపీలేనని ఆరోపించారు. రాజకీయాల్లో హుందాగా మెలగడం చాలా అవసరమని హితవు పలికారు. ముఖ్యమంత్రి తాను చేసిన వ్యాఖ్యలకు పశ్చాత్తాపపడి, క్షమాపణలు చెబితే ప్రజల దృష్టిలో హీరో అవుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌ను ప్రసన్నం చేసుకునేందుకే సిద్ధరామయ్య ఇటువంటి వ్యాఖ్యలు చేసి, తన స్థాయిని దిగజార్చుకుంటున్నారని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పలు కుంభకోణాలు జరిగాయని, ప్రధాని మోదీ పాలనలో అవినీతికి అవకాశం లేకుండా తీసుకుంటున్న చర్యలను ప్రజలు ముక్తకంఠంతో ప్రశంసిస్తున్నారని తెలిపారు.

సమావేశంలో నారాయణస్వామి, రవి

భర్త తీరుపై ఫిర్యాదు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : తనుండగానే మరో యువతిని వివాహమాడాడంటూ భర్తపై ఆ ఇల్లాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆమె అందించిన సమాచారం ప్రకారం సయ్యద్ ఇంతియాజ్ ఓ ప్రముఖ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీరు. మరో సమాజ యువతిని ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు. వారికి ఓ సంతానం. కోల్‌కతాకు చెందిన ఆయన ఇటీవల మరో యువతి ప్రేమలో పడ్డాడట. ఆయన పనిచేసే చోటే ఆమె విధులు నిర్వహిస్తోందని బాధితురాలు గుర్తించింది. ఇటీవల కొత్త యువతిని పెళ్లాడి, బీటీఎం లేఅవుట్‌లో కాపురం పెట్టాడని సమాచారం. బాధితురాలిని, ఆమె బిడ్డను కోల్‌కతాకు తీసుకెళ్లి, వదిలిపెట్టి వచ్చేయడంతో ఆమె ఆగ్రహానికి గురైంది. అక్కడి నుంచి బెంగళూరుకు తిరిగి వచ్చి, న్యాయవాది సాయంతో హైగ్రౌండ్ ఠాణాలో ఫిర్యాదు చేసింది.

చందన్ కుటుంబ సభ్యులకు పరమేశ్వర్ పరామర్శ

చందన్ కుమార్

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కెనడాలో దుండగుల తూటాలకు బలైన చందన్ కుమార్ (37) తల్లిదండ్రులను హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాసమూర్తి మంగళవారం కలిసి పరామర్శించారు. కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి వారికి ఫోన్ చేసి, చందన్ కుమార్ మృతదేహాన్ని త్వరగా భారత్‌కు తెప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ధైర్యం చెప్పారు. తమ కుమారుడికి మాతృభూమిలోనే అంతిమసంస్కారాలను చేయాలని కోరుకుంటున్నామని తల్లిదండ్రులు శైలజ, నందన్ కుమార్‌లు చెప్పారు. గత ఏడేళ్లుగా కెనడాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా పని చేస్తున్న చందన్, కన్నడ చిత్రాలను కెనడాలో విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు అతని స్నేహితులు తెలిపారు.

రుచి చూస్తే ఘనం ఆరగిస్తే దారుణం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఆరోగ్యాన్ని పాడుచేస్తున్న కల్తీ ఆహార పదార్థాలు ప్రజలను భయపెడుతున్నాయి. వాటిని నియంత్రించేందుకు రాష్ట్ర ఆహార సురక్షత, ఔషధ పరిపాలన శాఖతో పాటు గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. వేసవి ప్రారంభానికి ముందే ప్రాధికార అధికారులు హోటళ్లు, వీధి పక్కన విక్రయ కేంద్రాలపై ఓ కన్నేశారు. నిరుడు ఇదే వేసవి సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 14,200 ఆహార పదార్థాల నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించారు. వాటిల్లో 150 అసురక్షిత, 80 కల్తీ ఆహార పదార్థాలు ఉన్నట్లు ప్రయోగశాల నిపుణులు గుర్తించారు. అంతకు ముందు సంవత్సరం ఆరువేల ఆహార పదార్థాల నమూనాలను పరీక్షించగా 169 అసురక్షితం, 67 కల్తీవని తేల్చారు. ఈ క్రమంలోనే విషపూరిత రంగులు వేసి తయారు చేసే కబాబ్, కాటన్‌క్యాండి, గోబిమంచూరీలను నిషేధించారు. ర్యాపిడ్ టెస్ట్ ద్వారా కల్తీ కనిపెట్టేందుకు బెంగళూరు నగరంలోని కొన్ని మాల్స్‌లో ప్రయోగశాలలను ఏర్పాటు చేశారు. ఆ ప్రయోగశాలల్లో మాంసాహార పదార్థాలను పరీక్షించారు. మాల్స్‌ల్లో విక్రయిస్తున్న కబాబ్, కాటన్ క్యాండి, గోబిమంచూరీలో విషకారకాలు ఉన్నాయని వెల్లడి కావడంతో వాటి విక్రయాలను నిషేధించినట్లు ఆహార సురక్షిత కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. వేసవికాలంలో రహదారి పక్కన విక్రయించే ఆహార పదార్థాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలను హెచ్చరించారు. కొన్ని రకాల ఐస్‌క్రీమ్, పన్నీర్ తదితర 116 పదార్థాల్లో నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించగా వాటిలోనూ విషకారకాలు ఉన్నాయని వెల్లడైనట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఐస్‌క్రీమ్ తయారు చేసే కేంద్రాలపై ఇదివరకే అధికారులు దాడులు నిర్వహించారు. కొన్ని సంస్థల తీరును గుర్తించి తాఖీదులిచ్చారు. కల్తీ ఆహారాన్ని తయారు చేసేవారికి తాఖీదులు ఇచ్చినట్లు ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్‌గుండూరావు తెలిపారు. పన్నీరులో కాల్షియం, ప్రొటీన్ అంశాలు తక్కువగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారని తెలిపారు.

విషపూరితమైన రంగు వేసిన కబాబ్

గుర్తింపులేని దుకాణాల్లో ఆరోగ్యాన్ని పాడుచేసే రంగుల మిఠాయిలు

శయనోత్సవం

రాజధాని నగరంలోని వసంతపురలో వెలసిన చారిత్రక వసంతవల్లభరాయ ఆలయంలో స్వామి వారికి శయనోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సుగంధ పరిమళభరిత పుష్ప మండపంలో శ్రీదేవీ, భూదేవీ సమేతంగా స్వామి వారిని చక్కగా అలంకరించి, నైవేద్యాలను సమర్పించారు. ఈ వేడుక వీక్షణకు పెద్ద సంఖ్యలో భక్తులు కదలివచ్చారు. **(న్యూస్‌టుడే, కెంగేరి)**

మద్యం తాగొద్దంటే.. కుమార్తెను చంపేసింది

యాదగిరి, న్యూస్‌టుడే : జిల్లా కేంద్రం యాదగిరికి చేరువలోని రాజీవ్‌గాంధీనగరలో ప్రతిభ (11) అనే బాలికను ఆమె తల్లి నిర్మల గొంతు నులిమి హత్య చేసింది. పని నుంచి ఇంటికి వచ్చేసరికి తన కుమార్తె ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడిందని ఇరుగు పొరుగులను నమ్మించేందుకు విఫలయత్నం చేసింది. అనుమానంతో పోలీసులు ఆమెను అదుపులోనికి తీసుకుని విచారించిన సమయంలో అసలు నిజాన్ని చెప్పింది. నిర్మల నిత్యం మద్యం తాగి ఇంటికి వచ్చేదట. ఇదే విషయమై ప్రతిభ తన తల్లిని నిలదీసి, గొడవపడింది. మద్యం మత్తులో సోమవారం రాత్రి కుమార్తెపై దాడి చేసి గొంతు నులమడంతో ఆమె చనిపోయింది. బీదర్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సామాజిక వేదికపై రెచ్చగొడితే కొరడా

డాక్టర్ ఎం.ఎన్. సలీం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : వ్యక్తుల పరువు తీసే, ప్రజలను రెచ్చగొట్టేలా సామాజిక మాధ్యమాల్లో సమాచారాన్ని ప్రచారం చేయరాదని సర్వోన్నత న్యాయస్థానం సూచించిన నేపథ్యంలో కన్నడనాడుకు వర్తించేలా కొన్ని మార్గదర్శక సూత్రాలను సిద్ధం చేశామని డీజీపీ డాక్టర్ ఎం.ఎన్.సలీం వెల్లడించారు. ఇబ్బందికర సమాచారాన్ని విస్తృతం చేసే వ్యక్తులను ఇక ఉపేక్షించబోమని, కేసులు నమోదు చేస్తామని తేల్చిచెప్పారు. వ్యక్తి స్వేచ్ఛను హరించే వారిని ఉపేక్షించబోమన్నారు. సామాజిక మాధ్యమాల్లో పరువు తీశారని ఎవరైనా ఫిర్యాదు చేస్తే పోలీసులు స్వీకరిస్తారన్నారు. అనంతరం.. దాన్ని విచారించి కేసు నమోదు చేయాలని నిర్ణయించామన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించినా, దేశద్రోహానికి పాల్పడినా, హింసకు ఊతమిచ్చినా ముప్పు తప్పదన్నారు. రాజకీయ కక్షసాధింపు చర్యలనూ అంగీకరించేది లేదన్నారు. అలాంటి కోణంలో కేసులు వద్దేవద్దని సిబ్బందికి సూచించారు. రాజకీయ ఆధారిత పోస్టులపై కేసు నమోదు చేసేముందు ప్రభుత్వ అడ్వకేట్‌తో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ఆయా ఠాణాల అధికారులకు దిశానిర్దేశం చేశారు.

విద్యార్థిని కట్టు'కథ' విస్మయమే!

మంగళూరు, న్యూస్‌టుడే : బెళ్తంగడి పరిధిలోని ఒక కళాశాలకు వెళుతున్న విద్యార్థినికి మంగళూరులో చదువుకోవాలని ఆశ. వసతిగృహంలో ఉంటూ చదువుకుంటానని చెప్పినా కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. కొద్ది రోజులుగా ముగ్గురు అపరిచితులు తనను వెంటబడుతూ వేధిస్తున్నారని, తనను మంగళూరుకు పంపించాలని ఇంట్లో వారిని కోరింది. స్కూటీపై కళాశాలకు వెళుతుండగా, తనను ముగ్గురు అపహరించారని, చేతికి గాయాలు చేశారని, తప్పించుకు వచ్చానని ఆమె తన తల్లిదండ్రులకు చెప్పింది. వారు భయపడి పోలీసులకు సమాచారం అందించారు. ఎమ్మెల్యే హరీశ్ పూంజా కూడా ఠాణాకు వచ్చి బాలికకు రక్షణ కల్పించాలని కోరారు. ఆమె చెబుతున్నది కట్టుకథ అని అనుమానించిన పోలీసులు.. ఆమెను ప్రత్యేకంగా ప్రశ్నించడంతో అసలు విషయం చెప్పింది. మంగళూరులో చదివేందుకే ఈ నాటకం ఆడినట్లు చెప్పడంతో అందరూ కంగుతిన్నారు. విద్యార్థినికి హితవు పలికి ఇంటికి పంపించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

చరవాణి వాడకం తగ్గించి .. చదరంగంపై దృష్టి పెట్టండి

చదరంగం పోటీలను ప్రారంభిస్తున్న ఉపకులపతి మునిరాజు తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: క్రమం తప్పకుండా క్రీడలు ఆడితే ఆరోగ్యం, దీర్ఘాయుష్షు, ఆలోచన, జ్ఞానపకశక్తి పెరుగుతాయని ఉపకులపతి మునిరాజు పేర్కొన్నారు. బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం అంతర్ కళాశాల విద్యార్థులకు చదరంగం పోటీలను ఉపకులపతి ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల కాలంలో విద్యార్థుల్లో క్రీడా కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయి. వారిలో మొబైల్ వ్యసనం పెరిగింది. యువత దీని నుంచి బయటపడితేనే వారు తమ లక్ష్యాలను సాధించగలరని అన్నారు. ఇండోర్, అవుట్ డోర్ క్రీడలకు వాటి సొంత ప్రత్యేకతలు ఉన్నాయి. విద్యార్థులు ఆసక్తి, అభిరుచులకు అనుకూలంగా ఆటల్లో పాల్గొనాలన్నారు. క్రీడలు సంతోషకరమైన జీవితానికి ఒక వరం అన్నారు. విశ్వవిద్యాలయంలో క్రీడా నైపుణ్యానికి గొప్ప ప్రోత్సాహం లభిస్తోంది. విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో నిర్మిస్తున్న సముదాయాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు. ముఖ్య అతిథి చదరంగ నిపుణుడు వెంకటేష్ మాట్లాడుతూ పోటీదారులు పారదర్శక ఎంపిక కోసం మొత్తం ఎంపిక ప్రక్రియను చెస్ సాఫ్ట్‌వేర్ ద్వారా నిర్వహిస్తామన్నారు. చెస్ సంస్థ కార్యదర్శి నాగరాజ మాట్లాడుతూ చదరంగం ఆడటం వల్ల ఏకాగ్రత, ఆసక్తి, ఓపిక పెరుగుతాయన్నారు. విశ్వనాథన్ ఆనంద్, గణేశ్ వంటి ప్రతిభావంతులు మన దేశానికి గర్వకారణమన్నారు. ఇటీవల ఉజ్బెకిస్తాన్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో భారత పురుష, మహిళా చదరంగ పోటీల్లో బంగారు పతకాలు సాధించారు. క్రీడా విభాగం ఆచార్యులు శశిధర కల్లూర్, అధ్యాపకులు సంపత్ కుమార్, బి.కె.లింగప్ప పాల్గొన్నారు. కళాశాలల నుంచి 11 పురుష, ఆరు మహిళా జట్లు పాల్గొన్నాయి.

చదరంగంలో పోటీ పడుతున్న విద్యార్థులు

నులిపురుగుల నివారణకు చర్యలు

నులిపురుగుల నివారణపై గోడపత్రికలను విడుదల చేస్తున్న న్యాయమూర్తి, డీహెచ్‌వో, అధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: 1 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సు గల బాలలకు ప్రతి 6 నెలలకు ఒకసారి నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఇవ్వాలని జిల్లా న్యాయసేవా ప్రాధికార సభ్య కార్యదర్శి, న్యాయమూర్తి రాజేష్ ఎన్.హోసమని సూచించారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ, బండిహట్టి నగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంయుక్తంగా బండిహట్టిలో ఉన్న కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం నిర్వహించిన నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని న్యాయమూర్తి ప్రారంభించారు. ప్రారంభ దశలోనే రక్తహీనతను గుర్తించడం ద్వారా నులిపురుగుల నిర్మూలన మాత్రలు బాల్యాన్ని బలోపేతం చేయడంలో సహాయపడతాయన్నారు. రక్తహీనత కారణంగా సంభవించే పెరుగుదల మాంద్యం, ఇతర సాధారణ సమస్యలను గుర్తించడంలో సహాయపడుతుందని తెలిపారు. ఈ దశలో 1 నుంచి 2 ఏళ్ల పిల్లలకు 200 మిల్లీగ్రాముల మాత్రలు, 2 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లలకు 400 మిల్లీగ్రాముల మాత్రలు ప్రతి ఆరు నెలలకోసారి పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది సమక్షంలో ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లకు మాత్రలు వేసుకునే విధంగా ఆరోగ్య సిబ్బందితో సహకరించాలని కోరారు. జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖాధికారి డా. యల్లా రమేష్‌బాబు మాట్లాడుతూ శరీరంలో రక్తస్థాయి తగ్గడంతో రోగనిరోధక శక్తి తగ్గుతుంది. చిన్న వ్యాధులు కూడా చాలా కాలం పాటు నయం కావు. బాలికల్లో రక్తహీనత నిరంతరం కొనసాగితే కౌమారదశ సమస్యలు తీవ్రంగా మారుతాయన్నారు. ఆర్.సి.హెచ్. అధికారి డా.హనుమంతప్ప నులిపురుగుల మాత్రల ప్రాముఖ్యతను వివరించారు. జిల్లాలో 47,1,595 మంది పిల్లలకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. డా.వీరేంద్రకుమార్, యాస్మిన్, ప్రధాన ఆచార్యులు ప్రతాప్‌సింగ్, అధికారులు ఖుర్షీద్ బేగం, గిరీష్, మనోహర్, శాంతమ్మ, గంగమ్మ పాల్గొన్నారు.

విద్యార్థినికి మాత్ర వేస్తున్న న్యాయమూర్తి రాజేష్ ఎన్.హోసమని

నిర్మాతపై ప్రేమ్ ఫిర్యాదు

బెంగళూరు (గాంధీనగర): నిర్మాత కనకపుర శ్రీనివాస్ పలువురు నటులు, దర్శకులను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలపై ఆయా నటుల అభిమానులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆయన నిర్మాతగా వ్యవహరించిన 'కాటన్‌పేటె' సినిమా ప్రెస్‌మీట్ సందర్భంగా నటులు పునీత్ రాజ్‌కుమార్, దర్శన్, ధ్రువ సర్జా, దర్శకులు జోగి ప్రేమ్, ఏపీ అర్జున్‌లను ఉద్దేశించి ఇటీవల వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఆయనపై తాను పోలీసులకు, ఫిలిం ఛాంబర్‌లో ఫిర్యాదు చేశానని ప్రేమ్ తెలిపారు. పునీత్ రాజ్‌కుమార్‌తో సినిమా తీసేందుకు ప్రేమ్ రూ.9 లక్షల బయానా తీసుకున్నారని కనకపుర శ్రీనివాస్ ఆరోపించారు. సినిమా తీయకుండా తప్పించుకుని, నగదు కూడా వెనక్కు ఇవ్వలేదని చేసిన ఆరోపణలను ప్రేమ్ ఖండించారు. సారా గోవిందు సమక్షంలోనే నగదు వెనక్కు ఇచ్చానని ప్రేమ్ స్పష్టం చేశారు.

'సిద్ధు ప్రభుత్వం కూలడం తథ్యం'

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన రెడ్డి

హొసపేటె, న్యూస్‌టుడే: దేశంలో కాంగ్రెస్ పార్టీ పతన స్థితిలో ఉంది, రాష్ట్రంలో కూడా ఆ పార్టీ ప్రభుత్వం ఏ క్షణంలోనైనా కూలిపోవచ్చని గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన రెడ్డి జోస్యం పలికారు. మంగళవారం హొసపేటెలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధిష్ఠానాన్ని కలిసేందుకు ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ దిల్లీకి వెళ్లారు. ఆయన తిరిగి వచ్చిన తరువాత పరిస్థితులు ఎటూ దారితీస్తాయో చెప్పలేమన్నారు. అధిష్ఠానం చెబితే మాత్రం గద్దె దిగుతానని భీష్మించుకుని కూర్చొన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు అధికార వ్యామోహం అంటుకుందని ధ్వజమెత్తారు. విలువలు లేని సీఎంకి ప్రధాని మోదీని విమర్శించే నైతికత ఎక్కడిదని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వ వ్యవధి ఎప్పుడు ముగియనుందా? అని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారు. 2028లో భాజపా అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమంపై చిత్తశుద్ధిలేని ఈ ప్రభుత్వ హయాంలో తుంగభద్ర ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావని ధ్వజమెత్తారు. పదహారేళ్ల నుంచి నవలి సమాంతర జలాశయంపై తలో మాట చెబుతున్నారు, అడుగు ముందుకు వెళ్లలేదని ఎద్దేవా చేశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హంపీ అభివృద్ధిని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. భాజపా అధికారంలోకి వస్తే, రూ.500 కోట్లతో హంపీలో విజయనగర గత వైభవాన్ని చాటే థీమ్‌పార్క్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేంద్రం కొత్తగా అమలులోకి తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం పేరు మార్చడం కాంగ్రెస్‌కు మింగుడుపడటంలేదని ధ్వజమెత్తారు. సమావేశంలో ఎస్టీ మోర్చా రాష్ట్రాధ్యక్షుడు బంగారు హనుమంతు, జిల్లాధ్యక్షుడు సుగ్గళ్లి సంజీవరెడ్డి ప్రముఖులు అశోక్ జీరె, జగదీశ్ కమతగి, మధుసూదన్, నగరసభ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రూపేశ్‌కుమార్, జీవరత్నం, శంకర్‌మేటి పాల్గొన్నారు.

అప్రమత్తతతో బాలల ఆరోగ్య రక్షణ

చిత్తవాడ్గీ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను వేస్తున్న ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారులు

హొసపేటె, న్యూస్‌టుడే: కడుపులో నులిపురుగులు ఉంటే, అలాంటి వ్యక్తి శరీరక పెరుగుదల కష్టమవుతుందని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారి డాక్టర్ శంకర్ నాయక్ తెలిపారు. ఆ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ పరిధి చిత్తవాడ్గీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 6 నుంచి 19 ఏళ్ల బాలల్లో నులిపురుగులు పడే ప్రమాదం ఎక్కువ ఉంటుందని వివరించారు. బాలల శారీరక పెరుగుదలలో తేడా కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. జిల్లాలో మొత్తం 4,83,776 మంది బాలలకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు పంపిణీ చేసే లక్ష్యం పెట్టుకున్నామని వివరించారు. వైద్యాధికారులు జంబయ్య, వినోద్, సీడీపీవో సింధు ఎలిగారు, డీఈవో వెంకటేశ్ రామచంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

లోకాయుక్త వలలో ప్రజాపనుల శాఖ ఈఈ

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దేవదాస్

అకౌంటెంట్ మారుతి

హొసపేటె, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల బిల్లు మంజూరు చేయటానికి గుత్తేదారును లంచం డిమాండ్ చేసిన ప్రజాపనుల శాఖ హొసపేటె ఉపవిభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు దేవదాస్, అకౌంటెంట్ మారుతి మంగళవారం లోకాయుక్తకు దొరికిపోయారు. హడగలికి చెందిన గుత్తేదారు మహేశ్ హలగేరి పూర్తిచేసిన పనులకు బిల్లు మంజూరు చేయటానికి రూ.లక్ష లంచం అడిగారు. హొసపేటె కార్యాలయంలో లంచం ఇస్తుండగా లోకాయుక్త పోలీసులు పట్టుకున్నారు. లోకాయుక్త డిప్యూటీ సూపరింటెండెంట్ సచిన్ చెలువాది, ఇన్‌స్పెక్టర్లు రాజేశ్ లమాణి, అమరేశ్ హుబ్బళ్లి, సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

నేటి నుంచి కంప్లి ఉత్సవాలు

ఉత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణేశ్

కంప్లి, న్యూస్‌టుడే: నేటి నుంచి రెండు రోజులు జరగనున్న కంప్లి ఉత్సవాలకు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. బుధవారం ఉదయం రంగోలి, మెహందీ పోటీలు జరుగుతాయి. మంగళవారం ఏర్పాట్లను ఎమ్మెల్యే గణేశ్ అధికారులతో కలిసి పరిశీలించారు. మధ్యాహ్నం కోట పంపాపతి ఆలయం నుంచి సోమప్ప చెరువు వరకు కళా బృందాల ఊరేగింపు సాయంత్రం చెరువు వేదిక వద్ద భరతనాట్యం, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. అనంతరం వారణాసి గంగా హారతి, అర్చక బృందంతో తుంగభద్ర హారతి తర్వాత వివిధ రంగాల్లో సేవలందించిన వారికి సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 12న సుందరి చక్కెర ఫ్యాక్టరీ ఆవరణలో గండుగలి కుమార రామ వేదికపై మధ్యాహ్నం సాంస్కృతిక ప్రదర్శనలు, సాయంత్రం ఉత్సవ ఉద్ఘాటన తదితర కార్యక్రమాలు జరగనున్నాయని అధికారులు వివరించారు.

హంపీ వరకు బైకు ర్యాలీ

హొసపేటె, న్యూస్‌టుడే: హంపీ ఉత్సవాలకు ప్రచారం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మంగళవారం బైకు ర్యాలీ జరిగింది. పాలనాధికారి కార్యాలయం నుంచి హంపీ విరూపాక్ష ఆలయం వరకూ సాగిన ర్యాలీలో ప్రభుత్వ ఉద్యోగులు, సంస్థల ప్రతినిధులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 8 గంటలకు ర్యాలీని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. హంపీ, హొసపేటె, కమలాపురలో ఇప్పటికే ఉత్సవాల కళ కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. మూడు రోజుల ఉత్సవాలను తిలకించేందుకు కనీసం ఏడు లక్ష మంది వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 11న సాయంత్రం హంపీ తుంగభద్ర నదీ తీరంలో తుంగాహారతి కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఉత్సవాల ఏర్పాట్లు బుధవారం సాయంత్రానికి దాదాపు పూర్తవుతాయని తెలిపారు. జడ్పీ సీఈవో మహ్మదలి అక్రం షా, ఎస్పీ ఎస్.జాహ్నవి, అదనపు ఎస్పీ బాలకృష్ణప్ప, తహసీల్దార్ శ్రుతి మళ్లప్పగౌడ్రు పాల్గొన్నారు.

హంపీ ఉత్సవ ప్రచార బైకు ర్యాలీలో పాల్గొన్న జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి

సైబర్ సురక్షత అందరి బాధ్యత

గంగావతి,న్యూస్‌టుడే: సైబర్ సురక్షతను అందరూ తమ బాధ్యతగా స్వీకరించాలని జిల్లా సైబర్ నేరాల విభాగం డీవైఎస్పీ సిద్ధలింగనగౌడ పాటిల్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం కొప్పళలో సురక్షిత అంతర్జాల దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్, యూపీఐ చెల్లింపులు, ఈ-కామర్స్ వినియోగం పెరుగుతున్న కొద్దీ వంచకులు కొత్త పద్ధతుల్లో మోసాలకు దిగుతున్నారన్నారు. కొప్పళ పరసరాల్లో సైతం సైబర్ నేరాలు అధికమవుతున్నాయని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఓటీపీ, పిన్, సీవీవీలను ఎవరితోనూ పంచుకోరాదన్నారు. వంచనకు గురైన తక్షణం సైబర్ సహాయవాణి 1930కు సమాచారం అందించాలన్నారు. గంటలోగా సమీప పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలన్నారు. ఇలాంటి సందర్భాల్లో పోగొట్టుకున్న సొమ్ము తిరిగి పొందే అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఐసీ అధికారి బసవరాజ్ పాల్గొన్నారు.

కొప్పళలో సురక్షిత అంతర్జాల దినోత్సవంలో ప్రసంగిస్తున్న డీవైఎస్పీ సిద్ధలింగనగౌడ పాటిల్

శ్రీశైలానికి ప్రత్యేక బస్సు సర్వీసులు

బళ్లారి, న్యూస్‌టుడే: కల్యాణ కర్ణాటక రోడ్డు రవాణా విభాగం నుంచి మహా శివరాత్రి పండగ సందర్భంగా శ్రీశైల క్షేత్రానికి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు విభాగం నియంత్రణాధికారి ఇనాయత్ బాగాబాన్ తెలిపారు. బళ్లారి విభాగం నుంచి బళ్లారి, మోకా, కురుగోడు, సిరుగుప్ప, తెక్కలకోటె, హాళేకోటె చుట్టుపక్కల గ్రామీణ భక్తులు మహా శివరాత్రికి శ్రీశైలానికి వెళ్తున్నారు. వారిని దృష్టిలో ఉంచుకుని బుధవారం నుంచి 16వ తేదీ వరకు బస్సు సర్వీసులు నడుపుతామని పేర్కొన్నారు.

ప్రమాదకర విన్యాసాలు

బెళగావి, న్యూస్‌టుడే: పుట్టిన రోజుకు తన సహచరులతో కలిసి బైకు, జీపుల్లో వీలింగ్ చేస్తున్న రౌడీషీటరు సురేశ్ భజంత్రి, అతని ఆరుగురు అనుచరులను మురగోడ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. జగదీశ్ భజంత్రి, మంజునాథ నడమని, వినాయక చిక్కలదిన్ని, రవి దాసప్పనవర, గిరీశ్ ఆళజ్జ, వినాయక పుల్లిలను ఇతర నిందితులుగా గుర్తించారు. వీలింగ్, డ్రాగ్ రేసు వీడియోలను వీరు సామాజిక మాధ్యమాలలో పోస్టు చేశారు.

భక్తిశ్రద్ధలతో ఉడుసలమ్మ కుంభోత్సవం

ఉడుసలమ్మదేవికి విశేష అలంకరణ

కురుగోడు (బళ్లారి), న్యూస్‌టుడే: బాదనహట్టి గ్రామ ఆరాధ్య దైవంగా కొలిచే ఉడుసలమ్మ దేవి కుంభోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా ఉదయం ఉడుసలమ్మ దేవి, వద్దట్టి దుగ్గమ్మదేవి, సింధిగేరి సుక్లమ్మదేవి, శానవాసపుర సుంక్లాపార్వతి దేవీలను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కుల, మతాలకు అతీతంగా దేవికి కుంభం తీసుకుని వచ్చారు. తరలివచ్చిన భక్తులు అమ్మను దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కురుగోడు సీఐ విశ్వనాథ హిరేగౌడర్, ఎస్.ఐ సుప్రీత్ విరూపాక్షప్ప నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

అమ్మకు కుంభాలను తీసుకుని వస్తున్న భక్తులు

మంత్రిగారూ.. శివరాత్రికి గాంధీనగర్ రండి!

గాంధీనగర్ (సింధనూరు), న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా గాంధీనగర్‌లోని ప్రసిద్ధ శివ పంచాయతన క్షేత్రంలో మహా శివరాత్రి వేడుకలు మూడు రోజుల పాటు ఘనంగా ఆచరిస్తూ ఉత్సవాలకు క్యాంపు పెద్దలు రెండు జిల్లాల ప్రముఖులు అందరినీ ఆహ్వానిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆలయ సమితి అధ్యక్షుడు ముళ్లపూడి భాస్కర రావు, క్యాంపులోని ఇతర పెద్దలు కలిసి రాష్ట్ర కన్నడ సాంస్కృతిక శాఖ మంత్రి శివ రాజ్ తంగడికి శివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు. స్పందించిన మంత్రి తంగడిగి ఆదివారం శివరాత్రి నాడు గాంధీనగర్‌కు తప్పక వస్తానని, స్ఫటిక లింగాన్ని దర్శించుకుని ధన్యుడనవుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా క్యాంపు పెద్దలు మంత్రికి శివ పరివారం గల చిత్రపటాన్ని జ్ఞాపికగా అందించారు.

రాష్ట్ర కన్నడ, సాంస్కృతిక శాఖ మంత్రి శివారాజ్ తంగడిని వేడుకకు ఆహ్వానిస్తున్న గాంధీనగర్ పెద్దలు

తెక్కలకోటె చారిత్రక ప్రదేశాలను సంరక్షించాలి

మాజీ ఎమ్మెల్యే సోమలింగప్పకు వివరిస్తున్న నిపుణులు సమిత

తవ్వకాల్లో మట్టికుండలు లభించిన ప్రదేశాలను చూస్తున్న జనం

తెక్కలకోటె(బళ్లారి), న్యూస్‌టుడే: సంగనకల్లు మ్యూజియం డైరెక్టర్ సహా వివిధ విభాగాలకు చెందిన రాజకీయ నాయకులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, అధికారులు మంగళవారం ఇక్కడి గౌడ్రముళే కొండ ప్రాంతంలోని తవ్వకాలు స్థలాన్ని సందర్శించారు. బళ్లారిలోని సంగనకల్లులోని రాబర్ట్ బ్రూస్ ఫూట్ మ్యూజియం డైరెక్టర్ సంతోష్ మార్టిన్ మాట్లాడుతూ నేను రెండు సంవత్సరాలుగా తెక్కలకోటెను సందర్శిస్తున్నారు. ఇది రాతియుగం, నవీన శిలాయుగానికి చెందిన భారీ ప్రదేశమని వివరించారు. నమిత మొదటి దశ అధ్యయనంలో భారీ రాతి పరికరాలు, ఆధారాలు కనుగొన్నట్లు చెప్పారు. ఇప్పుడు మొదటి సారిగా రెండో దశలో పూర్తి మానవ అస్థిపంజరం వెలుగుచూసిందన్నారు. కార్బన్ డేటింగ్ తర్వాత దాని వయస్సును కచ్చితంగా నిర్ణయించవచ్చని తెలిపారు. తెక్కలకోటె పరిశోధకులకు అద్భుతమైన ప్రదేశం, దానికి సంరక్షించడానికి కృషి చేయాలన్నారు. 1964లో ఎం.ఎస్.నాగరాజురావు తవ్వకాలు జరిపి ఇక్కడి దహన సంస్కార పద్ధతులు, ఎముకలను కుండల్లో ఉండే ప్రత్యేకమైన పద్ధతి, పంటలు, ఆహారపు అలవాట్లు, తెలుసుకున్నారన్నారు. అధ్యయన దృక్కోణం నుంచి ఇది ముఖ్యమైన స్థావరమని మ్యూజియం మరో డైరెక్టర్ ఎం.అహిరాజ్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు మ్యూజియాన్ని సందర్శించి మరింత సమాచారం పొందవచ్చని మ్యూజియం సాంకేతిక సహాయకురాలు, పర్యవేక్షకురాలు గౌరి తెలిపారు.

రాజకీయ నాయకుల పరిశీలన

తవ్వకాలు స్థలాన్ని సందర్శించిన సిరుగుప్ప మాజీ ఎమ్మెల్యే ఎం.ఎస్.సోమలింగప్ప మాట్లాడుతూ నా బాల్యంలో నేను తిరిగిన కొండ ప్రాంతాలైన హిరేర్ల, హుడేదగుడ్డ, జక్కెర కొండ, బాలె తోట, వక్రాణిల్లో ఇప్పటికీ చరిత్రపూర్వ కాలం నాటి ఆనవాళ్లు ఉన్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం చారిత్రక ఆనవాళ్లను సంరక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ నాయకుడు నరేంద్ర సింహ మాట్లాడుతూ పాఠశాల, కళాశాల విద్యార్థులు, స్థానికులు ఇక్కడ లభించే శిలాజాలను చూడగలిగేలా చరిత్రపూర్వ ప్రదేశాలను మరింత అధ్యయనం చేయడానికి మ్యూజియం నిర్మించాలని కోరారు.

బడ్జెట్‌లో ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి నిధులు కేటాయించాలి

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ జనాభా ఆధారంగా 24.1 శాతం నిధులను కేటాయించాలని దళిత సంఘర్ష సమితి జిల్లా సంచాలకుడు జయణ్ణ డిమాండ్ చేశారు. మంగళవారం ఇక్కడ అధికారులను కలిసి వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ పథకాలకు సుమారు రూ.25 వేల కోట్ల ఎస్సీ, టీఎస్పీ నిధులను వినియోగించుకోవడంతో ఈ వర్గం ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు నిధులు అందటం లేదన్నారు. నిధుల దుర్వినియోగాన్ని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, టీఎస్పీ చట్టంలోని సెక్షన్ 7 (సి)ని రద్దు చేయడం ద్వారా నిధుల దుర్వినియోగాన్ని తప్పించవచ్చన్నారు. నేతలు శ్రీధర్, నాగరాజ్, అంజనామూర్తి, ప్రభాకర్, మంజప్ప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అధికారికి వినతి పత్రం సమర్పిస్తున్న డీఎస్ఎస్ కార్యకర్తలు

హిరియూరు ప్రజల గొంతు తడపండి

చెళ్లకెర(చిత్రదుర్గ), న్యూస్‌టుడే: హిరియూరు తాలూకాలోని సుమారు వంద గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడిందని, రానున్న వేసవిలో పరిస్థితి చేయిదాటకుండా చెరువులను నింపడానికి 0.307 టీఎంసీల నదీజలాలను కేటాయించాలని జిల్లా బాధ్యమంత్రి డి.సుధాకర్ రాష్ట్ర చిన్న నీటిపారుదల, భూగర్భ జలాల అభివృద్ధి శాఖ మంత్రి ఎన్ఎస్ బోసురాజుకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మంత్రి డి.సుధాకర్ బెంగళూరులో మంత్రిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. జవనగొండనహళ్లి పరిసర ప్రాంతాల్లోని 16 గ్రామాల చెరువులు, గాయత్రి జలాశయానికి వెంటనే వాణివిలాస్ సాగర్ జలాశయం నుంచి పైపుల ద్వారా నీటిని తరలించాలని కోరారు. తగిన చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులకు మంత్రి బోసురాజు సూచించారు.

మంత్రి బోసురాజుకు వినతి పత్రం అందిస్తున్న జిల్లా బాధ్యమంత్రి సుధాకర్

సైనిక విభాగ ఉద్యోగాల ఎంపికలోనూ అక్రమాలబాట

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : సైనిక విభాగంలో గ్రూపు- సీ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి నిర్వహించిన పరీక్షల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 18 మంది అభ్యర్థులపై హలసూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 8న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు కొనసాగాయి. వివిధ ప్రాంతాల అభ్యర్థులు పాల్గొన్నారు. అందులో ఇద్దరు అభ్యర్థుల సంచుల్లో ఎలక్ట్రానిక్ డివైస్‌లు గుర్తించారు. పరీక్ష కేంద్రం భద్రత సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదుతో హలసూరు పోలీసులు రంగంలోకి దిగి.. ఈ అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించి 18 మందిపై కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

మంత్రి కార్యాలయంలో చిరుద్యోగి చేతివాటం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: అతి ఎక్కువ భద్రత ఉన్న విధానసౌధలోని నగరాభివృద్ధి శాఖ మంత్రి బైరతి సురేష్ కార్యాలయంలో దొంగతనానికి పాల్పడిన డి.గ్రూపు ఉద్యోగిని విధానసౌధ పోలీసులు అరెస్టు చేశారు. ఆ వ్యక్తి ఎత్తుకెళ్లిన 300 గ్రాముల బంగారు నగలు, రూ.1.50 లక్షల నగదు సంచిని స్వాధీనం చేసుకున్నారు. మూడు రోజుల కిందట నవీన్ అనే వ్యక్తి ఏదో పని కోసం మంత్రి కార్యాలయానికి విచ్చేశారు. ఆయనే ఆ నగలు, నగదు మూటను అక్కడ పొరపాటున మరచిపోయి వెళ్లారు. తిరిగి ఆ కార్యాలయానికి వచ్చి చూస్తే కనిపించక పోవడంతో విధానసౌధ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఓ డి.గ్రూపు ఉద్యోగి చేతివాటాన్ని గుర్తించి, అదుపులోకి తీసుకుని సొమ్ము రికవరీ చేశారు.

పట్టుదలకు మారుపేరు మహర్షి భగీరథుడు

భగీరథ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి సతీశ్‌జార్ఖిహోళి, ఎమ్మెల్యేలు రఘుమూర్తి, గోవిందప్ప, శ్రీనివాస్, ఆధ్యాత్మిక గురువులు

చెళ్లకెర(చిత్రదుర్గ), న్యూస్‌టుడే: తన అకుంఠిత దీక్ష, తపస్సుతో మహర్షి భగీరథుడు భూలోకానికి గంగను తెచ్చారని, పట్టుదలకు మరో పేరు భగీరథుడని రాష్ట్ర ప్రజా పనుల శాఖ మంత్రి సతీశ్ జార్ఖిహోళి పేర్కొన్నారు. మంగళవారం హొసదుర్గం బ్రహ్మ విద్యానగర్‌లోని శ్రీ భగీరథ పీఠంలో ఏర్పాటు చేసిన శ్రీ భగీరథ జయంతి, పీఠాధిపతి పురుషోత్తమానందపురి స్వామి 27వ పట్టాభిషేకం ఉత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. వెనుకబడిన వర్గాల ప్రజలను సంఘటిత పరచి వారి సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో పురోభివృద్ధికి భగీరథ పీఠం కృషి చేస్తోందన్నారు. ఇదే సందర్భంగా పూలరేకులతో పీఠాధిపతి పురుషోత్తమానందపురి స్వామిని సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బి.జి.గోవిందప్ప, టి.రఘుమూర్తి, శ్రీనివాస్ మాజీ మంత్రి హెచ్.ఆంజనేయ, ఆధ్యాత్మిక గురువులు ఈశ్వరానందపురిస్వామి, ప్రసన్నానందపురిస్వామి, వచనానంద స్వామి, ఇమ్మడి సిద్ధరామస్వామి, బసవమూర్తి మాదర చెన్నయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

● **అధిష్ఠానం మాకు దేవాలయం :** కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తమకు దేవాలయంలాంటిదని, తమ సమస్యలను అక్కడికెళ్లి చెప్పుకొంటే పరిష్కార మార్గాలు లభిస్తాయని రాష్ట్ర ప్రజాపనుల శాఖ మంత్రి సతీశ్‌జార్ఖిహోళి పేర్కొన్నారు. మంగళవారం హొసదుర్గలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ఎగువ భద్రా సాగునీటి పథకానికి అవసరమైన నిధుల మంజూరుకు సంబంధించిన అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు.

(c) eenadu

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

కొత్త కార్మిక చట్టాలపై నిరసనకు పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక సంఘాల ప్రముఖులు

మాన్వి,న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక చట్టాల్ని రద్దుచేయాలని సీఐటీయూ తాలూకా అధ్యక్షుడు హెచ్.షర్ఫుద్దీన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇక్కడ విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 29 కార్మిక చట్టాల్ని విభజించి నాలుగు చట్టాలుగా మార్పు చేయడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఈ నెల 12న పట్టణంలో ఆందోళన నిర్వహిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే భవనం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన ఉంటుందన్నారు. సిద్ధరామయ్యస్వామి, థెరేసాచన్నప్ప, లక్ష్మీభాయి, రేఖా పాల్గొన్నారు.

రుణముక్త చట్టం తేవాలి

మాట్లాడుతున్న రైతు సంఘం అధ్యక్షుడు బసవరాజ్

సిరుగుప్ప, న్యూస్‌టుడే: దేశంలో రోజు రోజుకూ పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలు ఆపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల రుణముక్త చట్టం తేవాలని కర్ణాటక ప్రాంత రైతు సంఘం అధ్యక్షుడు యు.బసవరాజ్ పేర్కొన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో మంగళవారం రైతు సంఘం 12వ తాలూకా సమ్మేళనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల రుణాలు పూర్తిగా రద్దు చేయాలని, పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించాలన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకునే పేద రైతులకు హక్కు పత్రాలు మంజూరు చేయాలన్నారు. ప్రతినిధులు తిప్పయ్య, మారుతి, ఓబులేశప్ప, సురేశ్, ఈరమ్మ, హులెప్ప పాల్గొన్నారు.

ప్రజల వద్దకే నగర పాలన

మాట్లాడుతున్న మేయర్ పూజారి గాదెప్ప చిత్రంలో కమిషనర్ మంజునాథ, అధ్యక్షుడు అవ్వారు మంజునాథ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: నగర పాలికెను ప్రజల వద్దకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నట్లు మేయర్ పూజారి గాదెప్ప పేర్కొన్నారు. మంగళవారం బళ్లారి వాణిజ్య, పరిశ్రమ మండలి సభా భవనంలో నగర పరిశుభ్రతపై నిర్వహించిన సమావేశంలో మేయర్ మాట్లాడారు. అభివృద్ధి, పారిశుద్ధ్యం, ఆరోగ్యం ఇతర సమస్యలు పరిష్కరించడానికి నగర పాలికె ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ప్రజల సహకారం, సమన్వయం, సామరస్యం, నిరంతరం సంబంధాలు చాలా అవసరమన్నారు. సంఘాలు, సంస్థలు ఈ విషయంలో ఆసక్తి చూపించాలని కోరారు. బళ్లారి నగర పాలికెపై వస్తున్న అపప్రచారాన్ని తొలగించడానికి మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా పాలికె అధికారులను సంప్రదించి పనులు చేయించుకోవాలన్నారు. పాలికె కమిషనర్ మంజునాథ మాట్లాడుతూ నగర పాలికెకు ఎం.వై.ఎం.జి. పథకం కింద రూ. 140 కోట్లు విడుదల చేయగా ఇప్పటికే. రూ. 70 కోట్లతో పనులు ప్రారంభించినట్లు వివరించారు. 39 వార్డులకు చెందిన ప్రధాన రహదారులు వేస్తున్నట్లు తెలిపారు. 5 వేల అదనపు వీధి దీపాలను వేయిస్తున్నామని చెప్పారు. బళ్లారి వాణిజ్య, పరిశ్రమల మండల అధ్యక్షుడు అవ్వారు మంజునాథ నగరంలో నెలకున్న సమస్యలు, వాటి పరిష్కారం, ఏ ఖాతా, బీ ఖాతా సమస్యలను పరిష్కరించాలని కోరారు. సభ్యులు రామచంద్ర, రాఘవేంద్రరెడ్డి, శివమూర్తి, దొడ్డనగౌడ, ఐనాథరెడ్డి, వెంకటేష్, శ్రీనివాసరావు, అలివేలు సురేష్, రాజేష్ సమస్యలను లేవనెత్తారు. సభ్యుడు సొంత గిరిధర్, గౌరవ కార్యదర్శి కె.సి.సురేష్‌బాబు, మల్లికార్జునగౌడ, నాగల్లి రమేష్, డా.రమేష్ గోపాల్ పాల్గొన్నారు.

అక్రమాల దొంతరలు.. ఛేదిస్తున్న పోలీసులు

● 30 రోజుల్లో 127 కేసులు నమోదు ● రూ.86 లక్షల విలువైన వాహనాల పట్టివేత ● బియ్యం, యూరియా, ముడి ఇనుప ఖనిజం స్వాధీనం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం, జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అక్రమాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. బాధ్యతలు స్వీకరించిన 30 రోజుల్లో 127 కేసులు నమోదు చేసినట్లు జిల్లా పోలీస్ అధికారి డా. డి.సుమన్ పెన్నేకర్ వెల్లడించారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ 47 మట్కా కేసులు నమోదు చేసి 85 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశాం. జూదం ఆడుతున్న వారిపై 24 దాడులు చేసి 139 మందిపై కేసులు పెట్టాం. అక్రమ మద్యం విక్రయాలు, రవాణా చేస్తున్న వారిపై 25 దాడులు చేసి 26 మందిపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై 19 దాడులు చేసి 43 మందిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అక్రమంగా రేషన్ బియ్యం సేకరించే వారిపై 13 దాడులు చేసి 20మందిని జైలుకు పంపామన్నారు. రూ. 86 లక్షలు విలువైన 22 ద్విచక్రవాహనాలు. 26 ఇతర వాహనాలను స్వాధీనం చేసుకుని న్యాయస్థానానికి అప్పగించినట్లు వివరించారు. అక్రమాలను పూర్తిగా నివారించడానికి కోర్టు సర్చ్ వారెంట్ తీసుకుని కింగ్ పిన్‌గా మారిన ముగ్గురు ఇళ్లపై సోదాలు చేసినట్లు ఎస్పీ సుమన్ పెన్నేకర్ వెల్లడించారు. ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుందన్నారు. పదే పదే కేసులు నమోదు అవుతున్న వారిపై చట్ట ప్రకారం సరిహద్దు బహిష్కరణ, గుండా యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ఐజీపీ ఆదేశాలతో పోలీస్ స్టేషన్‌కు గట్టి సూచనలు చేశాం. ఎంతటి వారైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవల్సిందే అని గట్టిగా హెచ్చరించినట్లు ఎస్పీ తెలిపారు.

మట్కా కింగ్ పిన్ ఇంట్లో స్వాధీనం చేసుకున్న నగదు, చరవాణిలు, బ్యాంకు ఖాతా పుస్తకాలు

శివారులో రసాయనిక ఎరువు జప్తు

బళ్లారి నగర శివారు ప్రాంతమైన పారిశ్రామిక ప్రాంతం జీన్స్ అపెరల్ పార్క్‌లోని గోదాములో యూరియా నిల్వ చేసినట్లు సమాచారం అందిన వెంటనే ఉన్నత అధికారులు ఆదేశాలతో ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ పోలీసులు, వ్యవసాయశాఖాధికారులు ఒక్కసారిగా దాడి చేశారు. అక్రమంగా నిల్వ చేసిన 3,575 బస్తాల యూరియాను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 10లక్షలు ఉంటుందని ఎస్పీ సుమన్ తెలిపారు. తయారీ యూనిట్ల నుంచి రైతులకు రాయితీలతో సరఫరా చేస్తామని చెప్పి.. వేర్వేరు కంపెనీల సంచుల్లో యూరియాను నింపి నిల్వ చేశారు. దీనికి సంబంధించి ఏడుగురిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు తెలిపారు. అరెస్టు చేసిన వారిలో ఒకరు కేరళకు చెందిన వారన్నారు. గోదాములో నిల్వ చేసి... డిమాండ్ వచ్చిన సందర్భంలో రైతులకు ఎక్కువ ధరకు విక్రయించే ఆలోచనతో గోదాముల్లో నిల్వ చేసినట్లు తెలిసింది.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ డా.డి.సుమన్ పెన్నేకర్

గోదాములో యూరియాను స్వాధీనం చేసుకున్న అధికారులు

స్పాంజ్ ఐరన్ కంపెనీలకు ఖనిజం తరలించారు

సండూరు తాలూకా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎన్.ఎం.డి.సి.లోని 'సి' బ్లాక్ నుంచి ఎలాంటి పర్మిట్స్, అనుమతి లేకుండా బళ్లారి సరిహద్దులోని ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సాయి బాలాజీ స్పాంజ్ ఐరన్ ప్రైవేట్ లి., నోబుల్ ఇస్పాత్ ఎనర్జీ ప్రైవేట్ లి. కంపెనీలకు తరలించినట్లు సండూరు పోలీసులు గుర్తించారు. గని భూవిజ్ఞానశాఖాధికారులు రెండు పరిశ్రమలను పరిశీలించి వాటిలో నిల్వ చేసిన 1050 మెట్రిక్ టన్నులు, మరో పరిశ్రమలో 1437 మెట్రిక్ టన్నుల ముడి ఇనుప ఖనిజాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ సుమన్ పెన్నేకర్ తెలిపారు. దీనిపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు. గత నెల 17న ఎన్.ఎం.డి.సి.నుంచి అక్రమంగా ముడి ఇనుప ఖనిజం తరలిస్తున్న టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చినట్లు వివరించారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీ

విద్యార్థులు గీసిన చిత్రం

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి ఉత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు తాలూకా స్థాయి చిత్రలేఖన పోటీ మంగళవారం సత్యనారాయణ పేట పాఠశాలలో జరిగింది. పాఠశాలకు ఒక్కో విద్యార్థి చొప్పున తాలూకాలోని 20 ప్రాథమిక, 17 ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కంప్లి ఉత్సవాల్లో విద్యార్థుల్లో జాగృతి కలిగించేందుకు ఈ పోటీ నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ప్రాథమిక విభాగంలో చేతన పాఠశాల విద్యార్థిని స్పందన ప్రథమ, సాహితీ పాఠశాల అభిషేక్ ద్వితీయ, ఎస్.ఎం.రుద్రమ్మ పాఠశాల చంద్రమౌళి తృతీయ, ఆక్స్ జ్యోతి పాఠశాల వి.నిత్యశ్రీ ప్రోత్సాహక బహుమతులు గెలుపొందారు. ఉన్నత పాఠశాల విభాగంలో చేతన పాఠశాల జి.సింధన ప్రియ ప్రథమ, దేవసముద్ర ప్రభుత్వ పాఠశాల ఎం.ఎస్.శరణ ద్వితీయ, బాలికల ప్రభుత్వ పాఠశాల భారతి తృతీయ, విద్యా సాగర పాఠశాల శ్రీకాంత్ ఆచార్య ప్రోత్సాహక బహుమతులు గెలుపొందారు.

మంత్రి సంతోష్‌లాడ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

ఏడీసీ మహమ్మద్ ఝుబేర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సవితా సముదాయ సంఘం అధ్యక్షుడు, సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: బెంగళూరులో విధాన సభ ముందు కేంద్ర బడ్జెట్‌పై విచారిస్తున్న సమయంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సంతోష్ ఎస్.లాడ్ సవిత సముదాయం నిషేధించిన పదాన్ని ఉపయోగించి అవమానపరిచారు. ఆయన సవిత సముదాయానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరుతూ బళ్లారి జిల్లా సవితా సమాజ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, నగర అధ్యక్షుడు శివశంకర్, తాలూకా అధ్యక్షుడు రఘుకుమార్ మాట్లాడారు. సవితా సముదాయం ప్రజలు క్షౌర వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తూనే సమాజ సేవలో ముందు వరసలో ఉంటున్నారు. తమ సముదాయం నిషేధించిన పదాన్ని ప్రజాప్రతినిధులు ఉపయోగిస్తూ తమను అవమానపరుస్తున్నారు. గతంలో సి.టి.రవి, ప్రస్తుతం మంత్రి సంతోష్ ఎస్.లాడ్ ఉపయోగించారు. ఆయన తక్షణమే తమ క్షమాపణ చెప్పాలి. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని గట్టిగా హెచ్చరించారు.

నగర స్వచ్ఛతకు సహకరించాలి

మాట్లాడుతున్న మేయర్ పూజారి గాదెప్ప

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారిని పరిశుభ్రమైన నగరంగా మార్చడానికి అధికారులతో పాటు ప్రజలూ సహకరించాలని మేయర్ పూజారి గాదెప్ప కోరారు. నగర పాలికె ఆధ్వర్యంలో స్థానిక నల్లచెరువులోని వాల్మీకి భవనంలో స్వచ్ఛ భారత్ మిషన్ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన చిత్రలేఖనం పోటీలను ప్రారంభించి మాట్లాడారు. నగర అధికారులు, సిబ్బంది సహకరిస్తే సరిపోదని, 39వ వార్డుల ప్రజలు, నగర పాలికె అధికారులు, సిబ్బందికి సహకరించినప్పుడే సాధ్యమవుతుందన్నారు. ఇంట్లో, వాణిజ్య దుకాణాల్లో ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను రహదారులు, మురుగు కాలువల్లో పడేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే వాహనంలో వేయాలని సూచించారు. నగర పాలికె కమిషనర్ మంజునాథ మాట్లాడుతూ పరిశుభ్రతను ఒక సేవగా పిలుస్తాం. మనం నివసించే ఇంటి పరిసరాలు, కాలనీలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల నగరం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. ప్రాథమిక దశ నుంచి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించినట్లు వివరించారు. నగర పాలికె పర్యావరణ విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ మునాఫ్ పటేల్ మాట్లాడుతూ సుమారు 36 పాఠశాలలు, 300 మంది విద్యార్థులు చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం 1 నుంచి 3వ తరగతి వరకు, 4 నుంచి 7వ తరగతి వరకు, 8 నుంచి 10వ తరగతి వరకు మొత్తం మూడు విభాగాలుగా విభజించి చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ నెల 14న నిర్వహించిన మారథాన్‌లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు, బహుమతి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కుబేర, రాజేశ్వరి, జానకి నగర పాలికె సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం వేస్తున్న విద్యార్థులు

చిత్రలేఖనాన్ని చూపిస్తున్న విద్యార్థిని

సాహితీరంగంలో కువెంపు ప్రత్యేక ముద్ర

విద్యార్థినులకు సాహిత్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న కసాప ప్రతినిధులు, అధ్యాపకులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: రాష్ట్ర కవి కువెంపు తన సాహిత్యం, కవితలతో సమాజానికి జ్ఞానం అందించి తనదైన ముద్ర వేశారని సాహితీవేత్త సిద్ధలింగయ్య స్వామి పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్ఈఎస్, ఉపాధ్యాయినుల శిక్షణ (డీఎడ్) కళాశాలలో మంగళవారం కన్నడ సాహిత్య పరిషత్, జిల్లా, తాలూకా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతాబాయి, షణ్ముకప్ప బళిగార దత్తి ఉపన్యాస కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కువెంపు తన రచనల్లో ఉత్తమ సమాజ నిర్మాణం, ఉత్తమ జీవనం గురించి నేరుగా, దూర దృష్టితో అందించారన్నారు. విద్యార్థులు అలాంటి మహనీయుల అందించిన సాహిత్యం, కవిత పుస్తకాలు చదివితే జ్ఞానం వికసిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినులకు అనంతరం సాహిత్య పుస్తకాలు అందజేశారు. కసాప తాలూకా అధ్యక్షుడు డా.మధుసూదన కారిగనూరు, విశ్రాంత అధ్యాపకుడు శివకుమార్ బళిగార్, ప్రధాన ఆచార్యుడు మహమ్మద్ ఫయాజ్ పాల్గొన్నారు.

మానవతా విలువలు పెంపొందించుకోవాలి

వైద్య సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం

కంప్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం నేర్చుకుని మానవతా విలువలు పెంపొందించుకోవాలని కేసీబీ ఎడ్యుకేషనల్ ట్రస్టు కార్యదర్శి కె.ఎస్.చాంద్ బాషా సూచించారు. కంప్లి రెయిన్‌బో పాఠశాల, కళాశాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవం, ఏడు రంగుల ఉత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి విద్య అందించాలన్నదే ట్రస్టు ప్రధాన లక్ష్యమన్నారు. సమూహ సంస్థల విద్యా నిర్దేశకుడు డి.కె.హజీజ్ ఉల్ హక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుతోపాటు వారి ప్రతిభను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా వైద్య సీట్లు పొందిన విద్యార్థులను సత్కరించారు. ప్రముఖులు కె.ఎస్.షారుఖ్, కె.శ్రీనివాసరావు, భట్టా ప్రసాద్ మహబూబ్ బాషా, మూకయ్య స్వామి, హబీబ్ రహమాన్, పి.నాగేశ్వరరావు, ఎం.సుధీర్, సిద్ధప్ప పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని బహిష్కరిస్తాం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బంజారా సముదాయం అధ్యక్షుడు హనుమనాయక్

హొసపేటె, న్యూస్‌టుడే: కులవర్గీకరణలో బంజారా సముదాయానికి అన్యాయం చేసిన ఈ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో గుణపాఠం నేర్పుతామని ఆ సముదాయం జిల్లాధ్యక్షుడు హనుమనాయక్ స్పష్టంచేశారు. మంగళవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంలో బంజారా సముదాయం కృషి ఎంతైనా ఉందన్నారు. అయినప్పటికీ కులవర్గీకరణలో ఎవరినో మెప్పించడానికి బంజారా సముదాయానికి అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో ఈ నెల 14న దావణగెరె జిల్లా హొన్నాళి తాలూకా సూరుగొండనకొప్పలో బంజారా అభివృద్ధి మండలి నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సేవాలాల్ 287వ జయంత్యుత్సవాన్ని బహిష్కరించటానికి రాష్ట్రవ్యాప్తంగా సముదాయం ప్రజలు నిర్ణయాలు తీసుకున్నారని వెల్లడించారు. తమకు జరిగిన అన్యాయంపై మాటవరసకైనా సముదాయం పెద్దలతో ముఖ్యమంత్రి చర్చలు జరపలేదని ధ్వజమెత్తారు. బంజార సముదాయం బలమేమిటో చూపిస్తామన్నారు. సముదాయం ప్రముఖులు గోపీనాయక్, కృష్ణనాయక్, రమేశ్‌నాయక్, భద్ర నాయక్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ప్రభుత్వ ఉద్యోగుల క్రీడాపోటీలు

పోటీలో పరుగుతీస్తున్న ఉపాధ్యాయులు

హొసపేటె, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన ఉద్యోగుల క్రీడాపోటీలు మంగళవారం ఉల్లాసంగా ముగిశాయి. కబడ్డీ, ఖోఖో, గుండె విసిరే పోటీలు, జావెలిన్ త్రో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. చివరి రోజు జరిగిన పరుగు పందెంలో ఉపాధ్యాయుడు ప్రకాశ్ మొదటి స్థానంలో నిలిచారు. తీవ్ర ఒత్తిడిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకూ ఆటవిడుపుగా ఏటా క్రీడాపోటీలను ఏర్పాటు చేస్తున్నామని ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మల్లికార్జున తెలిపారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు.

బూత్ స్థాయిలోనే నకిలీ ఓటర్లకు అడ్డుకట్ట

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, పార్టీ కార్యకర్తలు

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ శాసనసభ్యుడు సోమలింగప్ప, ఇతర నాయకులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: బూత్ స్థాయిలో నకిలీ ఓటర్లకు అడ్డుకట్ట వేసి వీబీ జీ రామ్ జీ పథకం ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని మాజీ శాసనసభ్యుడు ఎం.ఎస్.సోమలింగప్ప కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని అభయ ఆంజినేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం భాజపా బూత్ స్థాయి అధ్యక్షులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా సమస్యల పరిష్కారం కోసం సర్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మృతి చెందిన వారు, రెండు చోట్ల ఓటు ఉన్నవారిని గుర్తించి సంబంధిత ఎన్నికల అధికారులకు దాఖలాలతో అందించాలన్నారు. కేంద్రం మనరేగా పథకంలో మార్పులు చేసి వీబీ జీ రామ్ జీ పథకాన్ని ప్రవేశ పెడుతుంది. కొత్త సాంకేతికతను ఉపయోగించి చేస్తే కూలీ కార్మికులు, రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ మోకా, తాలూకా అధ్యక్షుడు కుంట్నాళ్ మల్లికార్జున స్వామి, జడ్పీ మాజీ సభ్యురాలు రాధా ధరప్పనాయక్, టీపీ మాజీ అధ్యక్షురాలు సీతారామరాజు, ఇతర నాయకులు, పాల్గొన్నారు.

టిప్పర్ కింద పడి ఒకరి మృతి

మాన్వి,న్యూస్‌టుడే: పట్టణంలో మంగళవారం చోటుచేసుకొన్న రోడ్డు ప్రమాదంలో వాహనచోదకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. తాలూకాలోని మాడగిరి గ్రామానికి చెందిన చెన్నప్పగౌడ మూలిమని(55) బ్యాంకు పనిమీద ద్విచక్రవాహనంపై మాన్వి వస్తున్న క్రమంలో టిప్పర్ కింద పడ్డారు. దీంతో వాహనంతో పాటు ఆయన నుజ్జయ్యారు. రాయచూరు-సింధనూరు ముఖ్య రహదారి కర్ణాటక బ్యాంకు వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పీఐ సోమశేఖర్ కెంచరెడ్డి స్థల పరిశీలన చేసి కేసు నమోదు చేసుకున్నారు.

కలెక్టర్ వాహనానికి ప్రమాదం

చాపాడు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరు-ప్రొద్దుటూరు రహదారిపై చాపాడు వద్ద ప్రమాదవశాత్తు కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ వాహనాన్ని బొలెరో గూడ్స్ వాహనం ఢీకొంది. మంగళవారం రాత్రి కలెక్టర్ ప్రొద్దుటూరు పట్టణంలో సమావేశం ముగించుకొని కడపకు వెళ్తుండగా చాపాడు వద్ద వెనుక నుంచి వేగంగా వస్తున్న బొలెరో ఢీకొట్టింది. ఈ ఘటనలో కలెక్టరు వాహనం బంపరు దెబ్బతింది. కర్ణాటక రాష్ట్రం బళ్లారి నుంచి ప్రకాశం జిల్లా ఒంగోలుకు బీరకాయల లోడుతో బొలెరో వెళుతున్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం నాగులగుడ్డం తాండాకు చెందిన డ్రైవర్ వరదరాజులు నాయక్‌ను అదుపులోకి తీసుకుని, వాహనాన్ని స్వాధీనం చేసుకుని స్థానిక వీఆర్వో అబ్దుల్‌ఖలీక్ ఫిర్యాదు మేరకు చాపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

క్షతగాత్రులకు ఉచితంగా ప్లాస్టిక్ సర్జరీలు

రాయచూరు, న్యూస్‌టుడే: కాలిన గాయాలతో బాధ పడుతున్న వారికి ప్లాస్టిక్ సర్జరీ ఉచితంగా చేయిస్తున్నామని ఫ్రెండ్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ముఖ్యుడు పాయల్ షా తెలిపారు. ఆయన మంగళవారం ఇక్కడి పత్రికా భవన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 1995లో ఉచిత సేవలను ప్రారంభించామని వివరించారు. అమెరికాలోని రోటాప్లాస్ట్ ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన ప్లాస్టిక్ సర్జరీ నిపుణుల సహకారంతో ఈ చికిత్సలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 11న స్థానిక జేసీ భవన్‌లో రోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలతో జాగృతి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభ్యులు విజయ చౌదరి, యోగీశ్, బసవరాజ్, శంకర్, బోహరా, సాయి ప్రకాశ్ పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

10-02-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1602.45	1614.14
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,481	7,235
నీటి నిల్వ (టి.ఎం.సి)	24.857	46.406
గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు)	వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు	

మూఢనమ్మకాలపై శరణుల పోరాటం

బళ్లారి: రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

బళ్లారి, న్యూస్‌టుడే: మూఢనమ్మకాలు, కుల వ్యవస్థ, అసమానతలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించి న్యాయమైన సమాజాన్ని నిర్మించవచ్చని గ్యారంటీ అథారిటీ ప్రాధికార సంస్థ జిల్లా అధ్యక్షుడు చిదానంద పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, కన్నడ సాంస్కృతిక శాఖ, బళ్లారి నగర పాలికె సంయుక్తంగా మంగళవారం స్థానిక డా.రాజ్‌కుమార్ రహదారిలోని కన్నడ సముచ్ఛయ భవనంలో ఏర్పాటు చేసిన కాయక శరణ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించి మాట్లాడారు. 12వ శతాబ్దంలో కులతత్వం, అసమానత, బంధుప్రీతి ప్రబలంగా ఉండేవి. వచన ఉద్యమ సమయంలో కాయక ప్రాముఖ్యతను ప్రబోధించిన శరణుల త్యాగం, సేవలను నేడు మనమందరం గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. మదర చెన్నయ్య, సమాగర హరలయ్య, మదర ధూళమ్మ, దోహర కక్కయ్య, ఉరిలింగ పెద్ది వంటి శరణుల కాయక విధేయత, సమానత్వ సూత్రాలను గుర్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ జయంత్యుత్సవాన్ని జరుపుకొంటున్నట్లు వివరించారు. సాహితీవేత్త ఎన్.డి.వెంకమ్మ ప్రత్యేక ఉపన్యాసం చేశారు. విశ్రాంత అధ్యాపకాలు సుశీల శిరూర్ శరణలు ఆదర్శాలను వివరించారు. కార్యక్రమంలో రాజ్యాంగాన్ని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కంప్లికి చెందిన రాజు ఎమ్మిగనూరు వచన సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్నడ సాంస్కృతిక శాఖాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బళ్లారి: మాట్లాడుతున్న చిదానందప్ప

కంప్లి: జయంతిలో పాల్గొన్న అధికారులు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి తహసీల్దార్ కార్యాలయంలో కాయక శరణర జయంతి మంగళవారం భక్తి శ్రద్ధలతో జరిగింది. శరణుల చిత్ర పటానికి పూలమాల వేసి పూజలు జరిపారు. పలువురు అధికారులు మాట్లాడుతూ జయంతులు కేవలం ఆచరణకే పరిమితం కాకుండా శరణుల జీవిన సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రెవెన్యూ, విద్య, పుర సభ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గంగావతి,న్యూస్‌టుడే: కొప్పళ పరిపాలనా భవనంలో మంగళవారం కాయక శరణులకు ఘనంగా నివాళులర్పించారు. అదనపు జిల్లాధికారి సిద్రామేశ్వర ఇతర అధికారులతో కలిసి ధూళయ్య, మాదర చన్నయ్య, దోహర కక్కయ్య, సమగార హరళయ్యఉరి లింగ పెద్ది చిత్రపటాలకు పుష్పార్చన చేశారు. కార్యక్రమంలో కన్నడ, సాంస్కృతికశాఖ సహాయక సంచాలకులు కర్ణకుమార్, సాహితీవేత్త మహంతేశ మల్లనగౌడర, సేవాసమితి అధ్యక్షుడు రామణ్ణ కందారి పాల్గొన్నారు.

కొప్పళలో కాయక శరణులకు నివాళులర్పిస్తున్న అదనపు జిల్లాధికారి సిద్రామేశ్వర

చెళ్లకెర,న్యూస్‌టుడే: 12వ శతాబ్దంలోనే శరణ తత్వ సిద్ధాంతాలను పాటించిన దళిత వర్గానికి చెందిన వచనకారులు మాదర చెన్నయ్య, ధూళయ్య, కక్కయ్య, హరళయ్య తదితరులు ఆదర్శనీయులని తహసీల్దార్ రెహాన్ పాష పేర్కొన్నారు. మంగళవారం ఇక్కడ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన 12వ శతాబ్దంనాటి దార్శనికుల జయంతి కార్యక్రమములో నివాళి సమర్పించి మాట్లాడారు. సామాజిక పరివర్తననూ ఆశించి మూఢనమ్మకాలు, సామాజిక అసమానతలు, మహిళల పట్ల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. తాలూకా పంచాయతీ ఈవో శశిధర్, నగరసభ కమిషనర్ నాగవేణి, సీడీపీవో రాజానాయ్క పాల్గొన్నారు.

చెళ్లకెర తహసీల్దార్ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న తహసీల్దార్ రెహాన్ పాషా తదితరులు

ఆరోగ్య పరిరక్షణలో పరిశుభ్రత ముఖ్యం

సిరివార,(మాన్వి): ఆరోగ్య పరిరక్షణలో, పరిశుభ్రత, ఆహారం, వాతావరణం కీలక పాత్ర పోషిస్తాయని వైద్యులు పేర్కొన్నారు. మంగళవారం సిరివార, మాన్వి తాలూకాల్లో నులిపురుగు నివారణ, కుష్ఠువ్యాధిపై జాగృతి అభియాన్‌ను ప్రారంభించి వారు మాట్లాడారు. స్థానిక ఇందిరాగాంధీ వసతి పాఠశాలలో విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పించారు. డాక్టర్ సునీల్ సరోదె, ఆరోగ్య నిరీక్షణాధికారి భీమేశప్ప దొడ్డమని మాట్లాడుతూ 1నుంచి19 ఏళ్ల వారిలో నులిపురుగు వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. దీన్ని నిర్మూలించకుంటే ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందన్నారు. ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా మాత్రలు అందుబాటులో ఉంటాయన్నారు. తాలూకాలో 15రోజుల పాటు కుష్ఠువ్యాధిపై అవగాహన కార్యక్రమాలు, అభియాన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 2027 నాటికి కుష్ఠువ్యాధి సంపూర్ణ నిర్మూలన ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామణ్ణ, ఆరోగ్యాధికారులు శ్రీదేవి, యల్లాలింగ, అక్కమహాదేవి, సుమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

(c) eenadu

బలమైన నేత హనుమంతయ్య!

హనుమంతయ్య విగ్రహం వద్ద సిద్ధరామయ్య, ఇతర నేతలు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : దివంగత మాజీ ముఖ్యమంత్రి కెంగల్ హనుమంతయ్య రాష్ట్రంలో అత్యంత నిజాయతీపరుడైన, శక్తివంత నేత అని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రస్తుతించారు. హనుమంతయ్య జయంతిని పురస్కరించుకుని విధానసౌధ పశ్చిమ దిక్కున ఉన్న విగ్రహం వద్ద ముఖ్యమంత్రి మంగళవారం నివాళి అర్పించి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులను ఆకట్టుకుంటున్న విధానసౌధను నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుందని గుర్తు చేసుకున్నారు. కెంగల్ ఆదర్శాలను నేటి రాజకీయ నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నాయకత్వ మార్పునకు సంబంధించిన ప్రశ్నలకు సిద్ధు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అధికార మార్పిడికి సంబంధించి తాను మాట్లాడే అవసరం లేదన్నారు. పార్టీ అధిష్ఠానం ఎలా చెబితే అలా నడుచుకుంటానని వివరించారు. వారేం చెబితే అదే అంతిమమని, ముఖ్యమంత్రి పీఠానికి సంబంధించి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఏమైనా వ్యాఖ్యలు చేసి ఉంటే ఆయన్నే వివరణ అడగండని సూచించారు. ప్రస్తుతం బడ్జెట్‌కు ముందస్తు సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నానని తెలిపారు.

మృత్యుగంటలు ఆపేదెలా?

➠ ప్రమాదకర రహదారులు
➠ నిత్యం ట్రాఫిక్ ఇక్కట్లు

వలయ వర్తుల రహదారి (ఓఆర్ఆర్) పరిధిలో నిత్యం సంచార రద్దీ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఒకటే వేగం.. అదును దొరికితే దూసుకుపోవడమే.. దానికి తోడు అధ్వాన మార్గాల్లో తరచుగా చోటుచేసుకునే ప్రమాదాలతో బెంగళూరు నగర వాసులు హడలిపోతున్నారు. ఉద్యాననగర వ్యాప్తంగా ఎదురయ్యే చేదు అనుభవాల నుంచి బయటపడేందుకు అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ముప్పు తప్పడం లేదు. విపత్తులు తప్పించుకోవడానికి చేయాల్సిందేమిటనే కోణంలోనే ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

★ బెంగళూరు నగరంలో 64 ప్రమాదకరమైన రహదారులు ఉన్నట్లు ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. వాహనదారులు ఆయా మార్గాల్లో జాగ్రత్తగా సంచరించాలని హెచ్చరించారు. అతివేగం, సంచార రద్దీ, నియంత్రణ చర్యలు చేపట్టకపోవడమే ప్రమాదాలకు కారణంగా గుర్తించారు. నగరంలో 248 ప్రధాన కూడళ్లు ఉండగా వాటిల్లో 38 చోట్ల తరచుగా ముప్పు ముంచుకొస్తోంది. ఆయాచోట్ల తికమకపడే వారితోనే ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. నిత్యం చిన్న పెద్ద ప్రమాదాలకు లెక్కేలేదని పోలీసులు పెదవి విరుస్తున్నారు. పాత మద్రాసు రహదారి, తుమకూరు మార్గం, మైసూరు రస్తా, కనకపుర రహదారి, అంతర్జాతీయ విమానాశ్రయం రహదారితో పాటు వలయ వర్తుల రహదారి (అవుటర్ రింగ్ రోడ్డు)లో ప్రమాదకరమైన ప్రాంతాలు (బ్లాక్‌స్పాట్స్) ఉన్నట్లు గుర్తించారు.

నగర శివార్లలో ప్రమాదాలు నిత్యకృత్యం

మైసూరు రహదారి వంతెనపై తరచుగా స్తంభించే వాహనాలు

మైసూరు, తుమకూరు వైపు వెళ్లే దారుల తీరుపై అధికారులే ముప్పు తిప్పలు పడుతున్నారు. ఈ 64 బ్లాక్‌స్పాట్ ప్రదేశాల్లో గత ఏడాది 318 ప్రమాదాలు జరిగాయి. వాటి కారణంగా 198 మంది వాహనదారులు మృతి చెందారు. అర్ధరాత్రి దాటిన తరువాత, తెల్లవారుజాము ఎక్కువగా వాహనదారులు అదుపుతప్పుతున్నారు. ఇటీవల కాలంలో పలు వేగ నియంత్రణ చర్యలు చేపట్టడంతో పరిస్థితి అదుపులోకి వస్తోంది. వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరిస్తే ముప్పేమీ ఉండదని ట్రాఫిక్ అధికారులు భరోసా ఇస్తున్నారు.

మారథాన్‌లో తిరుగులేని శేష్‌రావు!

తమ బృందంతో శేష్ రావు ప్లాపికర్

సముద్ర తీరంలో పరుగు పెడుతున్న శేష్ రావు ప్లాపికర్

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే: గోవాలో నిర్వహించిన ఐరన్ మ్యాన్ 70.3 మారథాన్‌ను బెంగళూరు నగరానికి చెందిన శేష్ రావు ప్లాపికర్ పూర్తి చేశారు. ఫ్లెక్స్ వర్క్ స్పేస్ వ్యవస్థాపకునిగా, బీహైవ్ సంస్థ ఉద్యోగులు మెల్విన్ ముత్తణ్ణ, అనికేతన్, ఆదిశేష సందీప్ మూర్తి, రవీంద్ర, రితిక్ శివాజీలతో కలిసి ఆయన మారథాన్‌లో పాల్గొన్నారు. మారథాన్‌లో 70.3 మైళ్లను (113 కి.మీ.) సైక్లింగ్ (90 కి.మీ.), పరుగు (21.1 కి.మీ.), ఈత (1.9 కి.మీ.) విభాగాలను శేష్ రావు ఏడు గంటల 51 నిమిషాల 54 క్షణాల్లో పూర్తి చేశారు. ఐదో ఏడాది వరుసగా నిర్వహించిన ఐరన్ మ్యాన్ 70.3లో పాల్గొనేందుకు గత కొద్ది నెలలుగా కబ్బన్ ఉద్యానవనంలో అభ్యాసం చేసినట్లు ఆ విజేత తెలిపారు. గతంలో న్యూయార్క్ మారథాన్-2007లో పాల్గొనడంతో పాటు ట్రయథ్లాన్, ఈత, సైకిల్ రేస్‌లలో శిక్షణ పొందడంతో గోవాలో ఐరన్ మ్యాన్‌ను పూర్తి చేయగలిగానని చెప్పారు. సముద్రంలో ఈత కొడుతున్న సమయంలో జెల్లీ ఫిష్ కొరకడంతో కొంత లయ తప్పినా, నొప్పిని భరించి పోటీలో కొనసాగానని తెలిపారు. భవిష్యత్తులో ఫుల్ ఐరన్ మ్యాన్ (140.6 మైళ్లు)లో పాల్గొనడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

హంపీ వరకు బైకు ర్యాలీ

హంపీ ఉత్సవ ప్రచార బైకు ర్యాలీలో పాల్గొన్న జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి

హొసపేటె, న్యూస్‌టుడే: హంపీ ఉత్సవాలకు ప్రచారం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మంగళవారం బైకు ర్యాలీ జరిగింది. పాలనాధికారి కార్యాలయం నుంచి హంపీ విరూపాక్ష ఆలయం వరకూ సాగిన ర్యాలీలో ప్రభుత్వ ఉద్యోగులు, సంస్థల ప్రతినిధులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 8 గంటలకు ర్యాలీని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. హంపీ, హొసపేటె, కమలాపురలో ఇప్పటికే ఉత్సవాల కళ కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. మూడు రోజుల ఉత్సవాలను తిలకించేందుకు కనీసం ఏడు లక్షల మంది వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 11న సాయంత్రం హంపీ తుంగభద్ర నదీ తీరంలో తుంగాహారతి కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఉత్సవాల ఏర్పాట్లు బుధవారం సాయంత్రానికి దాదాపు పూర్తవుతాయని తెలిపారు. జడ్పీ సీఈవో మహ్మదలి అక్రం షా, ఎస్పీ ఎస్.జాహ్నవి, అదనపు ఎస్పీ బాలకృష్ణప్ప, తహసీల్దార్ శ్రుతి మళ్లప్పగౌడ్రు పాల్గొన్నారు.

హంపీ విరూపాక్ష ఆలయం వద్ద బైకు ర్యాలీలో పాల్గొన్న ఔత్సాహికులు

నిర్మాతపై ప్రేమ్ ఫిర్యాదు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: నిర్మాత కనకపుర శ్రీనివాస్ పలువురు నటులు, దర్శకులను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలపై ఆయా నటుల అభిమానులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆయన నిర్మాతగా వ్యవహరించిన 'కాటన్‌పేటె' సినిమా ప్రెస్‌మీట్ సందర్భంగా నటులు పునీత్ రాజ్‌కుమార్, దర్శన్, ధ్రువ సర్జా, దర్శకులు జోగి ప్రేమ్, ఏపీ అర్జున్‌లను ఉద్దేశించి ఇటీవల వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఆయనపై తాను పోలీసులకు, ఫిలిం ఛాంబర్‌లో ఫిర్యాదు చేశానని ప్రేమ్ తెలిపారు. పునీత్ రాజ్‌కుమార్‌తో సినిమా తీసేందుకు ప్రేమ్ రూ.9 లక్షల బయానా తీసుకున్నారని కనకపుర శ్రీనివాస్ ఆరోపించారు. సినిమా తీయకుండా తప్పించుకుని, నగదు కూడా వెనక్కు ఇవ్వలేదని చేసిన ఆరోపణలను ప్రేమ్ ఖండించారు. సారా గోవిందు సమక్షంలోనే నగదు వెనక్కు ఇచ్చానని ప్రేమ్ స్పష్టం చేశారు.

'మార్జాలం'పై దయలేదయా

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: గర్భంతో ఉన్న పిల్లిని అపహరించారని హరీశ్ అనే యువకుని ఫిర్యాదుతో తొమ్మిది మందిపై హెచ్‌ఏఎల్ ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. వ్యాస్లీ సాలేటర్ అపార్ట్‌మెంట్ ఆవరణలో ఆ పిల్లిని బలవంతంగా తీసుకువెళ్లి, వదిలి వచ్చారని ప్రాణి ప్రేమికుడు హరీశ్ ఆరోపించారు. అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు శ్రీరామ్, సెక్యూరిటీ మేనేజరు, ఇతర సిబ్బందిపై ఆయన ఫిర్యాదు చేశారు. ప్రాణి దౌర్జన్య నియంత్రణ చట్టం కింద హెచ్‌ఏఎల్ ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ప్రమాదకర విన్యాసాలు

బెళగావి, న్యూస్‌టుడే: పుట్టిన రోజుకు తన సహచరులతో కలిసి బైకు, జీపుల్లో వీలింగ్ చేస్తున్న రౌడీషీటరు సురేశ్ భజంత్రి, అతని ఆరుగురు అనుచరులను మురగోడ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. జగదీశ్ భజంత్రి, మంజునాథ నడమని, వినాయక చిక్కలదిన్ని, రవి దాసప్పనవర, గిరీశ్ ఆళజ్జ, వినాయక పుల్లిలను ఇతర నిందితులుగా గుర్తించారు. వీలింగ్, డ్రాగ్ రేసు వీడియోలను వీరు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు.

ఎర్రసిరాతో రాయ్ రాసిందేమిటి?

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: తుపాకీతో కాల్చుకుని బెంగళూరులో ఆత్మహత్యకు పాల్పడిన పారిశ్రామికవేత్త- 'కాన్ఫిడెంట్ గ్రూపు ఛైర్మన్ సీజే రాయ్ గత కొద్ది రోజులుగా మానసిక ఆరోగ్య నిపుణుడిని సంప్రదించారని ప్రత్యేక దర్యాప్తు దళం (సిట్) అధికారులు గుర్తించారు. ఆయన నివాసం నుంచి జప్తు చేసుకున్న తొమ్మిది పుటల డెత్ నోట్‌లో కొన్ని అంశాలను ఎర్ర సిరాతో రాశారని సిట్ అధికారులు తెలిపారు. అందులోని అంశాలను నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. విచారణ దశలో ఉన్నందున అన్ని అంశాలూ ఇప్పుడే బహిరంగపరచలేమని సిట్ అధికారులు పేర్కొన్నారు.

స్కానింగ్ కేంద్రాలపై నిఘా

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే: చిక్కబళ్లాపుర జిల్లాలోని ఎనిమిది ప్రభుత్వ ఆసుపత్రులు, 37 స్కానింగ్ కేంద్రాలపై నిఘా ఉంచామని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ మహేశ్ కుమార్ తెలిపారు. పుట్టబోయేది ఆడబిడ్డ అని తెలిసిన వెంటనే గర్భస్రావం చేయించుకునేందుకు ముందుకు వస్తున్న వారికి స్కానింగ్, గర్భపాతం చేయకుండా నిఘా ఉంచామని చెప్పారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టం కింద నమోదవుతున్న కేసులకు చికిత్సలు అందించే వైద్యులపైనా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తమ శాఖ అధికారులు, వైద్యులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై సూచనలు ఇచ్చారు.

ఆల్బేనియా నలభీముడి జోష్!

నిర్వాహక ప్రతినిధులు అందించిన ట్రోఫీ, స్మరణికలతో విజేతలు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే: ఇండియా ఇంటర్నేషనల్ హోటల్ మేనేజ్‌మెంట్ నిర్వహించిన అంతర్జాతీయ యంగ్ షెఫ్ ఒలింపియాడ్-2026లో విజేతగా ఆల్బేనియాకు చెందిన హెన్రి క్యుడారి నిలిచారు. ఇంగ్లాండ్‌కు చెందిన డొమెనిక్ థామస్, శ్రీలంకకు చెందిన నలభీముల జట్టు కంచు పతకాన్ని దక్కించుకున్నారు. ఫ్రాన్స్‌కు చెందిన మెలిస్ హెలీన్ ప్లేట్ ట్రోఫీను అందుకున్నారు. విజేతలకు ఐఐఎంహెచ్ అధ్యక్షుడు డాక్టర్ సుబర్ణో బోస్ పతకాలు, ట్రోఫీలు, ప్రోత్సాహకాలను అందజేశారు.

సైబర్ సురక్షత అందరి బాధ్యత

గంగావతి,న్యూస్‌టుడే: సైబర్ సురక్షతను అందరూ తమ బాధ్యతగా స్వీకరించాలని జిల్లా సైబర్ నేరాల విభాగం డీవైఎస్పీ సిద్ధలింగనగౌడ పాటిల్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం కొప్పళలో సురక్షిత అంతర్జాల దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్, యూపీఐ చెల్లింపులు, ఈ-కామర్స్ వినియోగం పెరుగుతున్న కొద్దీ వంచకులు కొత్త పద్ధతుల్లో మోసాలకు దిగుతున్నారన్నారు. కొప్పళ పరసరాల్లో సైతం సైబర్ నేరాలు అధికమవుతున్నాయని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఓటీపీ, పిన్, సీవీవీలను ఎవరితోనూ పంచుకోరాదన్నారు. వంచనకు గురైన తక్షణం సైబర్ సహాయవాణి 1930కు సమాచారం అందించాలన్నారు. గంటలోగా సమీప పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలన్నారు. ఇలాంటి సందర్భాల్లో పోగొట్టుకున్న సొమ్ము తిరిగి పొందే అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఐసీ అధికారి బసవరాజ్ పాల్గొన్నారు.

లోకాయుక్త వలలో ప్రజాపనుల శాఖ ఈఈ

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దేవదాస్ అకౌంటెంట్ మారుతి

హొసపేటె, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల బిల్లు మంజూరు చేయటానికి గుత్తేదారును లంచం డిమాండ్ చేసిన ప్రజాపనుల శాఖ హొసపేటె ఉపవిభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు దేవదాస్, అకౌంటెంట్ మారుతి మంగళవారం లంచం తీసుకుంటూ లోకాయుక్తకు పట్టుబడ్డారు. హడగలికి చెందిన గుత్తేదారు మహేశ్ హలగేరి పూర్తిచేసిన పనులకు బిల్లు మంజూరు చేయటానికి రూ. లక్ష లంచం అడిగారు. హొసపేటె కార్యాలయంలో లంచం ఇస్తుండగా లోకాయుక్త పోలీసులు పట్టుకున్నారు. లోకాయుక్త డిప్యూటీ సూపరింటెండెంట్ సచిన్ చెలువాది, ఇన్‌స్పెక్టర్లు రాజేశ్ లమాణి, అమరేశ్ హుబ్బళ్లి, సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

'నటేశ్‌పై ఎందుకంత ప్రేమ?'

మైసూరు, న్యూస్‌టుడే: మైసూరు నగరాభివృద్ధి సంస్థ (ముడా)లో అక్రమాలకు సంబంధించి గత కమిషనర్ డీబీ నటేశ్‌పై లోకాయుక్త ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని సహ కార్యకర్త స్నేహమయి కృష్ణ ఆరోపించారు. నటేశ్ రూ. 4.35 కోట్ల లంచాలను తీసుకున్నారని ప్రాథమిక నివేదికలో గుర్తించినా, ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. దీనిపై దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానంలో అర్జీ వేసుకున్నారు. అర్జీని విచారణకు స్వీకరించిన న్యాయస్థానం తదుపరి విచారణను 20వ తేదీకి వాయిదా వేసింది.

కన్నడ పతాకాన్ని అవమానించొద్దు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే: కన్నడ పతాకాన్ని అవమానించే రీతిలో పలువురు వినియోగించుకుంటున్నారని కర్ణాటక కన్నడ కహళె సమితి అధ్యక్షుడు ఎన్.గోవిందు ఆందోళన వ్యక్తం చేశారు. చలనచిత్ర, రాజకీయ, కన్నడ పోరాట నాయకుల చిత్రాలను కన్నడ బావుటా మధ్యలో ముద్రించి, ఎగురవేయడం సరికాదన్నారు. పసుపు, ఎరుపు వర్ణాల్లోని కన్నడ బావుటా గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కన్నడ ధ్వజాన్ని కర్ణాటక ప్రజలతో పాటు, దేశ, విదేశాల్లోని కన్నడిగులు, కన్నడ సంఘాల ప్రతినిధులు కూడా గౌరవించుకుంటున్నారని గుర్తు చేశారు.

కేంద్రం తీరుపై నిరసన

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: రాజ్‌భవన్ పేరును లోకభవనగా మార్చడం, హిందీ భాషను బలవంతంగా అమలు చేసేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను జాగృత కర్ణాటక ఖండించింది. ప్రజాస్వామ్యంలో సమాఖ్య వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని జాగృత కర్ణాటక ప్రతినిధులు పేర్కొన్నారు. రాజభవన్ పేరును రాజ్యభవన అని మార్చాలని కోరుతూ సమాఖ్య ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. కర్ణాటక అస్థిత్వాన్ని కాపాడుకునేందుకు తాము పోరాటాన్ని చేస్తామని వారు తెలిపారు.

మెట్రో స్టేషన్లో సదుపాయాలకు వినతి

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే: విధానవీధిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మెట్రో స్టేషన్ నుంచి ఉన్నత న్యాయస్థానం, విధానసౌధకు వెళ్లే మార్గాల్లో ఎస్కలేటర్లను ఏర్పాటు చేయాలని సహ కార్యకర్త టి నరసింహమూర్తి డిమాండ్ చేశారు. స్టేషన్‌లోకి వెళ్లే మార్గంలోనే ఎస్కలేటర్లు పని చేస్తున్నాయని, బయటకు వచ్చే చోట వాటిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. హైకోర్టు, విధానసౌధ వైపు వెళ్లేందుకు లిఫ్టులు సరిగా పని చేయడం లేదని, 71 మెట్లు ఎక్కి వెళ్లడానికి సీనియరు సిటిజన్లు, దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలిపారు. దీనిపై నమ్మ మెట్రో అధికారులకు నరసింహమూర్తి లేఖ రాశారు.

బసవరాజ్‌కు చుక్కెదురు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే: ముందస్తు బెయిలు కోసం కృష్ణరాజపురం ఎమ్మెల్యే, మాజీ మంత్రి భైరతి బసవరాజ్ వేసుకున్న అర్జీని ఉన్నత న్యాయస్థానం మంగళవారం కొట్టివేసింది. రౌడీషీటరు శివప్రకాశ్ అలియాస్ బిక్లు శివ హత్య కేసులో ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. గత ఏడాది డిసెంబరు 26 నుంచి బసవరాజ్ మధ్యంతర బెయిలు పొందారు. హత్యకు సంబంధించి విచారణ చేసేందుకు అనువుగా బెయిలు రద్దు చేయాలని భారతీనగర ఠాణా పోలీసులు వేసుకున్న అర్జీని జస్టిస్ ఎస్.సునీల్ దత్ యాదవ్ పరిగణనలోకి తీసుకుని భైరతి అర్జీని తోసిపుచ్చారు.

సైనిక విభాగ ఉద్యోగాల ఎంపికలోనూ అక్రమాలబాట

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : సైనిక విభాగంలో గ్రూపు- సీ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి నిర్వహించిన పరీక్షల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 18 మంది అభ్యర్థులపై హలసూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 8న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు కొనసాగాయి. వివిధ ప్రాంతాల అభ్యర్థులు పాల్గొన్నారు. అందులో ఇద్దరు అభ్యర్థుల సంచుల్లో ఎలక్ట్రానిక్ డివైస్‌లు గుర్తించారు. పరీక్ష కేంద్రం భద్రత సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదుతో హలసూరు పోలీసులు రంగంలోకి దిగి.. ఈ అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించి 18 మందిపై కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

మంత్రి కార్యాలయంలో చిరుద్యోగి చేతివాటం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: అతి ఎక్కువ భద్రత ఉన్న విధానసౌధలోని నగరాభివృద్ధి శాఖ మంత్రి భైరతి సురేష్ కార్యాలయంలో దొంగతనానికి పాల్పడిన డి.గ్రూపు ఉద్యోగిని విధానసౌధ పోలీసులు అరెస్టు చేశారు. ఆ వ్యక్తి ఎత్తుకెళ్లిన 300 గ్రాముల బంగారు నగలు, రూ.1.50 లక్షల నగదు సంచిని స్వాధీనం చేసుకున్నారు. మూడు రోజుల కిందట నవీన్ అనే వ్యక్తి ఏదో పని కోసం మంత్రి కార్యాలయానికి విచ్చేశారు. ఆయనే ఆ నగలు, నగదు మూటను అక్కడ పొరపాటున మరచిపోయి వెళ్లారు. తిరిగి ఆ కార్యాలయానికి వచ్చి చూస్తే కనిపించక పోవడంతో విధానసౌధ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఓ డి.గ్రూపు ఉద్యోగి చేతివాటాన్ని గుర్తించి, అదుపులోకి తీసుకుని సొమ్ము రికవరీ చేశారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	50
క్యారెట్-	55
బీరకాయలు-	50
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	75
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	70
టమాటా(సాధారణ)-	55
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	180
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

కబ్జాదారులపై.. ఉక్కుపాదం

ఆక్రమణలకు గురైన భూమిని స్వాధీనం చేసుకుంటున్న బీడీఏ అధికారులు

స్వాధీనం చేసుకున్న భూమిలో బీడీఏ బోర్డు ఏర్పాటు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: కబ్జాకు గురైన రూ.58.34 కోట్ల విలువ చేసే 36 సెంట్ల భూమిని బెంగళూరు అభివృద్ధి ప్రాధికార అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్కడ ఉన్న షెడ్లను తొలగించారు. పడమటి కార్డ్ రహదారిలోని నాలుగో స్టేజిలో బీడీఏకు చెందిన మైదానంపై కబ్జాదారులు కన్నేశారు. నిదానంగా ఆక్రమించుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. స్థానిక ప్రజలు పలుమార్లు బీడీఏ అధికారులకు ఫిర్యాదు చేశారు. అప్పటికే కొందరు భూమికి సంబంధించిన నకిలీ పత్రాలను సృష్టించారు. ఆ పత్రాల ఆధారంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆ వ్యాజ్యంలో బీడీఏకి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దాని ఆధారంగా జేసీబీ యంత్రాలతో మంగళవారం ఉదయం గట్టి పోలీసు బందోస్తు మధ్య ఆక్రమణలను తొలగించారు. చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేశారు.

నారాయణపురలోనూ విగ్రహాల గుర్తింపు

తవ్వకాల్లో దొరికిన విగ్రహాలు

బీదర్, న్యూస్‌టుడే: గదగ జిల్లా లక్కుండిలో జరుగుతున్న తవ్వకాల్లో పురాతన విగ్రహాలు, ఆలయ స్తంభాలు బయటపడినట్లే బీదర్ జిల్లా బసవకల్యాణ తాలూకా నారాయణపుర గ్రామంలోనూ కొన్ని శిల్పాలు, శాసనాలను గుర్తించారు. ఈ గ్రామంలో నిర్వహించిన హిందూ సమాజోత్సవ కార్యక్రమంలో భాగంగా భవానీ దేవాలయం వెనుక ఖాళీ స్థలాన్ని శుభ్రం చేస్తున్న సమయంలో శివలింగం, నాగసర్పాల విగ్రహాలు, ఐదు తలల నాగమూర్తి, ప్రాచీన శిలాశాసనాలు కనిపించాయి. వాటిని పురావస్తు శాఖ అధికారులు జప్తు చేసుకున్నారు. ఒకప్పుడు ఈ ప్రాంతంలో 108 దేవాలయాలు ఉండేవని, ఎనిమిదేళ్ల కిందట విష్ణువు, కాళికామాత విగ్రహాలు లభించాయని స్థానికులు తెలిపారు. ఇప్పటికీ గ్రామంలో ఇంటి నిర్మాణంలో పునాదుల కోసం భూమి తవ్వితే శిల్పాలు, శాసనాలు, ఇతర అవశేషాలు దొరుకుతాయని పేర్కొన్నారు. లక్కుండి తరహాలోనూ ఈ గ్రామంలోనూ తవ్వకాలు జరిపే అంశమై పురావస్తు శాఖ అధికారులు చర్చిస్తున్నారు.

వాటికన్ గురువుతో సిద్ధు సమాలోచన

ముఖ్యమంత్రి నుంచి స్మరణిక అందుకుంటున్న జార్జ్ జాకబ్

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే: వాటికన్ సిటీ నుంచి వచ్చిన మతగురువు, కార్డినల్ జార్జ్ జాకబ్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్, ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి నసీర్ అహ్మద్, వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు అలీబాబా, క్రిస్టియన్ డెవలప్‌మెంట్ బోర్డు అధ్యక్షుడు ఆచార్య జాఫట్ అకీబ్ బాబా తదితరులతో కలిసి జార్జ్ జాకబ్‌తో సమాలోచన చేశారు. ఈ భేటీ మర్యాదపూర్వకంగానే జరిగిందని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

సిద్ధు సర్కారు కూలడం తథ్యం: గాలి

మాట్లాడుతున్న గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన రెడ్డి

హొసపేటె, న్యూస్‌టుడే: దేశంలో కాంగ్రెస్ పార్టీ పతనా స్థితిలో ఉంది, రాష్ట్రంలో కూడా ఆ పార్టీ ప్రభుత్వం ఏ క్షణంలోనైనా కూలిపోవచ్చని గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన రెడ్డి జోస్యం పలికారు. మంగళవారం హొసపేటెలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధిష్ఠానాన్ని కలిసేందుకు ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ దిల్లీకి వెళ్లారు. ఆయన తిరిగి వచ్చిన తరువాత పరిస్థితులు ఎటూ దారితీస్తాయో చెప్పలేమన్నారు. అధిష్ఠానం చెబితే మాత్రం గద్దె దిగుతానని భీష్మించుకుని కూర్చొన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు అధికార వ్యామోహం అంటుకుందని ధ్వజమెత్తారు. విలువలు లేని సీఎంకి ప్రధాని మోదీని విమర్శించే నైతికత ఎక్కడిదని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వ వ్యవధి ఎప్పుడు ముగియనుందా? అని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారు. 2028లో భాజపా అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమంపై చిత్తశుద్ధిలేని ఈ ప్రభుత్వ హయాంలో తుంగభద్ర ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావని ధ్వజమెత్తారు. పదహారేళ్ల నుంచి నవలి సమాంతర జలాశయంపై తలో మాట చెబుతున్నారు, ప్రగతి అడుగు కూడా ముందుకు వెళ్లలేదని ఎద్దేవా చేశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హంపీ అభివృద్ధిని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. భాజపా అధికారంలోకి వస్తే, రూ.500 కోట్లతో హంపీలో విజయనగర గత వైభవాన్ని చాటే థీమ్‌పార్క్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేంద్రం కొత్తగా అమల్లోకి తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం పేరు మార్చడం కాంగ్రెస్‌కు మింగుడుపడటంలేదని ధ్వజమెత్తారు. ఎస్టీ మోర్చా రాష్ట్రాధ్యక్షుడు బంగారు హనుమంతు, జిల్లాధ్యక్షుడు సుగ్గళ్లి సంజీవరెడ్డి ప్రముఖులు అశోక్ జీరె, జగదీశ్ కమతగి, మధుసూదన్, నగరసభ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రూపేశ్‌కుమార్, జీవరత్నం, శంకర్‌మేటి పాల్గొన్నారు.

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ఆవుల్ని రక్షించిన రక్షణ దళ సభ్యులు

ముళబాగిలు, న్యూస్‌టుడే: కబేళాకు తరలిస్తున్న ఆవుల్ని జాతీయ రక్షణ దళం రక్షించింది. కొప్పళ జిల్లాలోని కుష్టగి నుంచి బెంగళూరులోని కబేళాకు ఓ కంటైనర్‌లో ఆవుల్ని తరలిస్తున్న సమాచారం అందుకొన్న రక్షణ దళం వాహనాన్ని అడ్డగించింది. సోమవారం రాత్రి 10 గంటలకు కోలారు జిల్లా కేజీఎఫ్ తాలూకా బెతమంగల సమీపంలో జాతీయ రక్షణ దళం మొత్తం 19 ఆవుల్ని పోలీసులకు స్వాధీనం చేసింది. కంటైనర్ డ్రైవర్ సయ్యద్‌ను పోలీసులకు అప్పగించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పలమనేరు, వి.కోట, బేతమంగల, సుందరపాళ్య మీదుగా చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేలో బెంగళూరుకు ఆవుల వాహనం ప్రయాణిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

27న సూపర్‌హిట్ విడుదల

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: బిగ్‌బాస్ కన్నడ రియాల్టీ షో 12వ ఎడిషన్ నటరాజ్ అలియాస్ గిల్లి నటించిన 'సూపర్‌హిట్' సినిమాను ఈ నెల 27న విడుదల చేస్తున్నట్లు నిర్మాత జి.ఉమేశ్, దర్శకుడు విజయానంద్ వెల్లడించారు. మంగళవారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో చిత్ర వివరాలను వారు వెల్లడించారు. పాటలు, సన్నివేశాలు, హాస్యం, కథనం అన్నీ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు. వి నాగేంద్ర ప్రసాద్ రచించిన పాటలకు, సాధుకోకిల సంగీతాన్ని అందించారు. గౌరవ్ శెట్టి, శ్వేతా, డ్రాగన్ మంజు, బీఎన్ మంగళ, నాగవర్ధన్, ప్రమోద్ శెట్టి, గిరి, కరిసుబ్బు, వంశీ, మంగళూరు మీననాథ తదితరులు నటించిన ఈ చిత్రాన్ని విజయలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్ విడుదల చేస్తోందని తెలిపారు.

హోసూరు కబుర్లు

నిరుపేదలకు లయన్స్ క్లబ్ ఆపన్నహస్తం

సాయం అందిస్తున్న సీనియర్ లయన్స్ క్లబ్ ఛైర్మన్ డాక్టర్ వై.వి.ఎస్.రెడ్డి

హోసూరు: పట్టణంలో గత 56 ఏళ్లుగా వివిధ వర్గాల అభ్యున్నతికి, పేదల విద్యాభివృద్ధికి విశిష్ట సేవలందించిన డాక్టర్ వై.వి.ఎస్.రెడ్డి 79వ పుట్టిన రోజును లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా ఆచరించారు. ఆయన అభిమానులు, లయన్స్ క్లబ్ పదాధికారులు మంగళవారం మీరామహల్‌లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వై.వి.ఎస్.రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆరు నిరాధార కుటుంబాలకు రూ.5 వేల చొప్పున డాక్టరు రెడ్డి నగదు సాయం అందించి ప్రోత్సహించారు. స్థానిక రామనాయక చెరువు సమీప బొటానికల్ గార్డెన్‌లో పౌరకార్మికురాలిగా పని చేస్తున్న మహిళ కుమార్తె గుండె జబ్బు చికిత్సకు విరాళాలకు ఆయన శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న బాలికను బెంగళూరు జయదేవ ఆసుపత్రి డాక్టర్లు పరిశీలించి గుండె మార్పిడి శస్త్రచికిత్స అవసరం కావచ్చని నివేదికలో పేర్కొన్నారు. ఆమెకు తనవంతుగా రూ.లక్ష విరాళాన్ని వై.వి.ఎస్.రెడ్డి ప్రకటించారు. బాలిక శస్త్ర చికిత్సకు తమ లయన్స్ క్లబ్ విరాళాలను సేకరించి ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. సముద్ర చారిటబుల్ ట్రస్టు ప్రాజెక్టు డైరెక్టరు సరళ నిరాధార మహిళలకు విందు భోజనం, ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యోగివేమన ట్రస్టు ఛైర్మను కేశవరెడ్డి, పారిశ్రామికవేత్త టి.వి.రాజు, మాజీ పంచాయతీ అధ్యక్షుడు జయకుమారరెడ్డి, విద్యా సంస్థ ఛైర్మను అశ్వత్థనారాయణ, లయన్ కుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమి పూజ

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్, కార్పొరేటరు ఇంద్రాణి

హోసూరు, న్యూస్‌టుడే: స్థానిక శాంతినగరు 33వ వార్డు కార్పొరేటరు ఇంద్రాణి తమ ప్రాంతంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వై.ప్రకాశ్‌కు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆయన తన నియోజక వర్గ నిధి నుంచి రూ.8 లక్షల్ని మంజూరు చేశారు. భవన నిర్మాణ పనులను ప్రారంభించడానికి భూమి పూజ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మేయరు ఎస్.ఎ.సత్య, ఉప మేయరు సి.ఆనందయ్య, డి.ఎం.కె. ప్రముఖులు మురుగేశ్, రవి, కాంగ్రెస్ ప్రముఖులు ప్రవీణ్‌కుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు.

దేవాదాయశాఖ వస్త్రాల వితరణ

వృద్ధ దంపతులను గౌరవిస్తున్న ప్రముఖులు

డెంకణీకోట న్యూస్‌టుడే: దేవాదాయ శాఖ తరపున వృద్ధ దంపతుల్ని గౌరవించే కార్యక్రమం మంగళవారం డెంకణీకోట బేటరాజస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. 32 జంటలకు పంచె, చీర, పండ్లు, పసుపు, కుంకుమ సామగ్రి బహుమతిగా ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో పట్టణ పంచాయతి అధ్యక్షుడు శ్రీనివాసన్, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వేల్‌రాజు, ఆరుక్మని, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

డెంకణీకోట న్యూస్‌టుడే: నియోజక వర్గ ప్రజల అత్యవసర పనులు, సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ అందుబాటులో ఉంటానని తళి ఎమ్మెల్యే రామచంద్రన్ అన్నారు. మంగళవారం కారండపల్లి నుంచి గాంధీనగర్, బాలేహక్కు దాక రూ.కోటి ఖర్చుతో తారురోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పూజలో జిల్లా కౌన్సిలర్ బూదట్టయప్ప, యూనియన్ కౌన్సిలర్ ప్రశాంత్, కృష్ణన్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

30 వేల ధ్రువ పత్రాల జారీ లక్ష్యం

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే: జిల్లాలో నిర్వహిస్తున్న 'రెవెన్యూ విలేజ్ క్యాంపెయిన్'కు చక్కని స్పందన లభిస్తోందని జిల్లా వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కనీసం 30 వేల రెవెన్యూ గ్రామ ధ్రువ పత్రాలు జారీ చేసే లక్ష్యాన్ని కలిగి ఉన్నామని చెప్పారు. జిల్లాధికారి ప్రభు, ఇతర అధికారులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ప్రస్తుతం 10 వేల మంది లబ్ధిదారులకు సామాజిక భద్రతా పథకం కింద పింఛను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా, తాలూకా కార్యాలయాల్లో 1.9 కోట్ల పేజీల రెవెన్యూ పత్రాలను స్కానింగ్ చేసి డిజిటలైజ్ చేశామన్నారు. వాటిలో 2 లక్షల పత్రాలను ఆన్‌లైన్‌లో రుసుం చెల్లించి పొందేందుకు అందుబాటులో ఉంచామని వివరించారు. పారిశ్రామిక అభివృద్ధి కోసం 8 వేల ఎకరాలను గుర్తించామని తెలిపారు. భూసేకరణకు కేఐడీబీ చర్యలు వేగవంతం చేసిందన్నారు. ప్రతిష్ఠాత్మక తాగునీటి ప్రాజెక్టు ఎత్తినహొళె వచ్చే ఏడాదికి పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా పంచాయతీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్ వై.నవీన్ భట్, అదనపు జిల్లాధికారి డాక్టర్ ఎన్ భాస్కర్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ సుధాకర్, అధికారులు

సబర్బన్ రైలు పనుల పరిశీలన

హొరమావు వద్ద సాగుతున్న సబర్బన్ రైలు నిర్మాణ పనులను కె.రైడ్ ఎండీ లక్ష్మణ్‌సింగ్ తదితరులు పరిశీలించారు

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: సబర్బన్ రైలు పథకంలో భాగంగా కనక కారిడార్ మార్గంలోని చిన్నసంద్ర నుంచి హొరమావు వరకు సాగుతున్న నిర్మాణ పనులు మంగళవారం ఇక్కడ కె.రైడ్ ఎండీ లక్ష్మణ్‌సింగ్ ఉన్నతాధికారులతో పరిశీలించారు. సాగుతున్న పనులను పరిశీలించిన ఆయన పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఆమార్గంలో వస్తున్న స్టేషన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. కనకకారిడార్ మార్గంలో భూస్వాధీన ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు.

వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు

గోవిందరాజనగరలో కార్డులు అందిస్తున్న జీబీఏ అధికారులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న వీధి వ్యాపారులకు గ్రేటర్ బెంగళూరు ప్రాధికార(జీబీఏ) అధికారులు గుర్తింపు కార్డులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. గోవిందరాజనగరలోని పాదచారి మార్గం పక్కన వ్యాపారం చేస్తున్న వీధి వ్యాపారులను అధికారులు గుర్తించారు. ఆప్రాంతంలో వందమందికి వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు అందించినట్లు అధికారులు తెలిపారు. నగరవ్యాప్తంగా ఉన్న 12వేల మంది వీధి వ్యాపారులు ఉన్నారని ఇప్పటి వరకు నాలుగు వేల మందికి గుర్తింపు కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గుర్తింపు కార్డులు ఉంటే ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుంచి రుణాలు మంజూరు, పోలీసు వేధింపుల నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. వీధివ్యాపారులందరికీ దశలవారీగా గుర్తింపు కార్డులు అందిస్తామన్నారు.

ఆసక్తికరంగా అంధుల చదరంగం పోటీలు

కిషన్‌గంగూలీ-సోమేంద్రా మధ్య పోటాపోటీ

బెంగళూరు (క్రీడలు) న్యూస్‌టుడే: భారత జట్టు ఎంపిక ట్రయల్స్‌లో భాగంగా బెంగళూరులో జరుగుతున్న 19వ ఏఐసీఎఫ్‌బీ జాతీయ అంధుల చదరంగం పోటీలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఐదో రౌండ్‌లో ఢిల్లీకి చెందిన సోమేంద్రా ప్రత్యర్థి కర్ణాటకకు చెందిన కిషన్‌గంగూలీ మధ్య గేమ్ పోటాపోటీగా జరిగింది. అఖిలభారత చెస్ సమాఖ్య, కర్ణాటక చెస్ సంఘం, రోటరీ క్లబ్ ఆఫ్ బెంగళూరు ఆధ్వర్యంలో మంగళవారం రామయ్య విశ్వవిద్యాలయం ద్వారకాహాల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో ఎనిమిదిసార్లు జాతీయ ఛాంపియన్ కిషన్‌గంగూలీ, సోమేంద్రా చెరీ 4 పాయింట్ల స్కోర్ సాధించడంతో పోటీ డ్రా అయింది.

తెలంగాణాకు చెందిన రిత్విక్ మారి (4 పాయింట్లతో), గుజరాత్‌కు చెందిన పాట్నీ అనికేత్ చంద్రకాంతబాయి (3 పాయింట్ల)పై గెలుపొందగా, మహారాష్ట్రకు చెందిన ఆర్యాన్ బి. జోషి(4 పాయింట్లతో) ప్రత్యర్థి తమిళనాడుకు చెందిన మారిముత్తు (3పాయింట్ల)పై విజయం సాధించాడు. మహారాష్ట్రకు చెందిన రోహిత్ ఎ.జాదవ్(4 పాయింట్లు), ప్రత్యర్థి ఢిల్లీకి చెందిన మాయాంక్‌శర్మపై గెలుపొందాడు.

హాజరైన బెంగళూరు నగర కమ్మవారి సంఘం ప్రముఖులు

కమ్మ మహానాడుకు ప్రముఖుల హాజరు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: తమిళనాడులోని పెరంబదూర్‌లో నిర్వహించిన కమ్మమహానాడుకు బెంగళూరు కమ్మవారి సంఘం ప్రముఖులు ఆర్‌వీహరీశ్, డాక్టర్ ఎం. రుక్మాంగధనాయుడు, కృష్ణమ్మనాయుడు, బీఎస్ వెంకటస్వామి నాయుడు తదితరులు హాజరయ్యారు. కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు జట్టి కుసుమ కుమార్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తదితరులను కలిసి చర్చించారు.

అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన నిర్వాహకుల ఆందోళన

ఆందోళన నిర్వహిస్తున్న కార్యకర్తలు, నిర్వాహకులు

తళి (డెంకణీకోట) న్యూస్‌టుడే: తళి బీడీఓ కార్యాలయం ఎదుట మంగళవారం మధ్యాహ్న భోజన నిర్వాహకులు, అంగన్‌వాడీ కేంద్ర ఆర్గనైజర్లు సంయుక్తంగా టైం స్కేల్ వేతనం ఇవ్వాలి, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న స్థలాలకు మమ్మల్నే భర్తీ చేయాలి, నివృత్తదారులకు డి.ఎ, జాతీయ ఆరోగ్యా బీమా ఇవ్వాలి, మహిళలకు ప్రసూతి సెలవు 12 నెలలు మంజూరు మొదలైన కోరికలు నెరవేర్చాలని ఆందోళన చేపట్టారు. నిరసనలో జిల్లా, తాలూకా, యూనియన్ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు. డెంకణీకోట, అంచెట్టి, దొడ్డమంచి, నాట్రాంపాళయం, తగట్టి, కోట్టైయూరు మొదలగు ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన ఆర్గనైజర్లు హాజరయ్యారు.

అంతకుముందు ఉదయం 9.30 నుంచి రెండు గంటలసేపు డెంకణీకోట బస్సు నిలయం వద్ద బస్సు కోసం ఎదురుచూసి విసిగిపోయి అక్కడ రోడ్డుపై నిరసనకు దిగారు. పోలీసులు, అధికారులు పూనుకొని వారికి నచ్చజెప్పారు. హోసూరు బస్సును తళి వైపు పంపడంతో వీరంతా ఇక్కడ ఆందోళనలో పాల్గొనడానికి బయలుదేరి వచ్చారు.

రిజర్వేషన్ల ఊసు మరిచారా?

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ ఉగ్రప్ప, హనుమంతయ్య తదితరులు

తుమకూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ, ఓబీసీ వర్గాల రిజర్వేషన్లను రాజ్యాంగంలోని షెడ్యూల్-9లోకి చేర్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం 2023లోనే లేఖ రాసినా నేటివరకు కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని రాష్ట్ర వాల్మీకి సమాజ వేదిక అధ్యక్షుడు, మాజీ లోకసభ సభ్యుడు వి.ఎస్.ఉగ్రప్ప ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమన్నారు. నగరంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. న్యాయమూర్తి నాగమోహన్‌దాస్ సమితి నివేదిక నేపథ్యంలో అప్పటి ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల రిజర్వేషన్‌ను 15నుంచి 17కు ఎస్టీలకు 3నుంచి 7శాతానికి పెంచింది. దీన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్పించడం ద్వారా రిజర్వేషన్ల పెంపు ప్రక్రియ వేగం పెంచాలని డిమాండ్ చేశారు.

రూ.36 లక్షల సొత్తు స్వాధీనం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: నకిలీ తాళాలను ఉపయోగించి ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న బనశంకరి నివాసి శరత్(26)ను బసవనగుడి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడ్ని సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా గుర్తించారు. బంధువుల ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. అతడి నుంచి రూ.36 లక్షల విలువ చేసే 241గ్రాములు బంగారు నగలు, 2400 గ్రాములు వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురి రౌడీషీటర్లకు అరదండాలు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: ఖాళీ ప్రదేశంలో నిలిపిన రూ.8లక్షలు విలువ చేసే ట్రాక్టర్, ట్రాలీ దొంగిలించిన రౌడీషీటర్లు జేపీనగర నివాసితులు సతీశ్‌కుమార్(62), రవిచంద్ర(28), మగన్‌పటేల్(50)లను కెంగేరి పోలీసులు అరెస్టు చేశారు. కెంగేరి ఉపనగర వళగేరహళ్లి పెట్రోల్ వద్ద నిలిపిన ట్రాక్టర్‌ను గత నెల29న దొంగిలించారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు ట్రాక్టర్, ట్రాలీస్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

నిందితుడికి బేడీలు

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: వివిధ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు మంజును మడివాళ పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.3.10లక్షల విలువ చేసే 14.5గ్రాములు బంగారు నగలు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

ప్లాస్టిక్ గోదాములో అగ్నిప్రమాదం

బెంగళూరు(బాణసవాడి): హుళిమావు పోలీసు ఠాణా పరిధిలోని బన్నేరుఘట్ట రహదారిలో ఉన్న దొడ్డకమ్మనహళ్లిలో ఉన్న ప్లాస్టిక్ గోదాములో మంగళవారం తెల్లవారు జామున ఒంటి గంటకు అగ్నిప్రమాదం చోటుచేసుకొంది. తక్షణం స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. తక్షణం నాలుగు అగ్నిమాపక వాహనాల్లో సిబ్బంది అక్కడకి చేరుకొని మంటలను ఆర్పారు. అప్పటికే సరకు మొత్తం కాలిబూడిదయినట్లు సమాచారం.

రౌడీషీటర్ దారుణ హత్య

భాస్కర్ (పాత చిత్రం)

ముళబాగిలు, న్యూస్‌టుడే: పలు హత్య కేసుల్లో నిందితుడు, పుంగనూరు మండలానికి చెందిన రౌడీషీటర్ కర్ణాటకలో దారుణ హత్యకు గురయ్యాడు. సంబంధిత వివరాలను సీఐ సుబ్బరాయుడు తెలిపారు. ఆరడిగుంట పంచాయతీ కురప్పల్లెకు చెందిన భాస్కర్ (27)పై ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో పలు కేసులు నమోదయ్యాయి. 2021లో రామసముద్రంలో, 2025లో పుంగనూరు మండలంలో జరిగిన హత్య కేసుల్లో భాస్కర్ ప్రధాన నిందితుడు. పుంగనూరులో ఈయనపై రెండు మద్యం అక్రమ తరలింపు కేసులు నమోదయ్యాయి. కర్ణాటక రాష్ట్రం నందిగిరిదామ పోలీసు ఠాణా పరిధిలో 1 డెకాయిట్ కేసు, 2023లో ముళబాగల్ తాలూకా నంగిలి పోలీసు ఠాణా పరిధిలో కిడ్నాప్ కేసు నమోదైంది. బెంగళూరు వైట్ ఫీల్డ్‌లో జరిగిన దొంగతనం కేసులోనూ ఈయన పేరుంది. భాస్కర్‌పై ఉన్న పోక్సో కేసును 2023లో కోర్టు కొట్టేసింది. సోమవారం రాత్రి ఆంధ్ర- కర్ణాటక సరిహద్దు ప్రాంతం హెబ్బాణిలో భాస్కర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. నంగలి ఎస్సై విద్యశ్రీ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఆయన తండ్రి చిరంజీవి సైతం మూడేళ్ల క్రితం రామసముద్రం మార్గంలోని తోపు వద్ద అనుమానాస్పద స్థితిలోనే మృతి చెందారు.

కొబ్బరి చెట్టు నుంచి పడి కూలీ మృతి

ఇమ్రాన్

పావగడ,న్యూస్‌టుడే: తాలూకాలోని పొన్నసముద్రం గ్రామానికి చెందిన మహబ్బాష, రహమత్‌బీ దంపతుల కుమారుడు ఇమ్రాన్(25) కొబ్బరి చెట్ల మీదకు ఎక్కి బొండాలు కోసే కూలీ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. సోమవారం తాలూకాలోని బళ్లేపల్లిలో కొబ్బరి చెట్టు పైకెక్కి కాయలను కోస్తున్న సమయంలో నడుముకు కట్టుకొన్న తాడు ఊడిపోవడంతో అదుపు తప్పి చెట్టుపై నుంచి కిందకు పడ్డాడు. అతని తల, వీపునకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. స్థానికులందించిన సమాచారం ప్రకారం వై.ఎన్.హొసకోట పోలీసులు అక్కడికి చేరుకొని స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పావగడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పంచానామా అనంతరం శవాన్ని బంధువులకు అప్పగించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇమ్రాన్‌కు సోదరుడు మొమీన్, తల్లి, తండ్రి ఉన్నారు. అతని మృతిపట్ల తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరౌతున్నారు.

బాస్కెట్‌బాల్ టోర్నీలో జైన్ జట్టు శుభారంభం

పాయింట్ కోసం తలపడుతున్న జైన్, డీఏ వర్సిటీ జట్ల క్రీడాకారిణులు

బెంగళూరు (క్రీడలు) న్యూస్‌టుడే: అఖిలభారత అంతర విశ్వవిద్యాలయం మహిళల బాస్కెట్‌బాల్ పోటీల్లో ఆతిథ్య జైన్ విశ్వవిద్యాలయం జట్టు 89-47 పాయింట్ల తేడాతో ఇందోర్‌కు చెందిన డీఏ విశ్వవిద్యాలయంపై గెలుపొంది శుభారంభం చేసింది. మంగళవారం కనకపుర సమీపంలో ఉన్న జైన్ విశ్వవిద్యాలయం గ్లోబల్ క్యాంపస్‌లో జరిగిన ఈ పోటీలో విజేత జట్టులో అహన 14, ధార 13 పాయింట్లను సాధించారు. టోర్నమెంట్ ఇతర లీగ్ పోటీల్లో క్రైస్ట్ విశ్వవిద్యాలయం 71-70 పాయింట్ల తేడాతో ఎన్ఎన్ఐపీఇ విశ్వవిద్యాలయం జట్టుపై గెలుపొందగా, చెన్నైకు చెందిన ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం జట్టు 76-55 పాయింట్ల తేడాతో హేమచంద్ విశ్వవిద్యాలయం జట్టుపై విజయం సాధించింది. పంజాబ్ వర్సిటీ జట్టు 73-62 పాయింట్ల తేడాతో ఎల్‌టీఎం విశ్వవిద్యాలయం జట్టుపై గెలుపొందింది.

శుభస్వీకరణ



కీ॥శే॥ ఒడుగు వెంకటరెడ్డి @ OVR గారు

1) SWAMY VIVEKANANDA SCHOOL OF NURSING.
2) SWAMY VIVEKANANDA COLLEGE OF NURSING.
3) SWAMY VIVEKANANDA COLLEGE OF PHARMACY.
4) SWAMY VIVEKANANDA COLLEGE OF PHYSIOTHERAPY.
5) ST.MARY SCHOOL OF NURSING.
6) ST.MARY COLLEGE OF NURSING.
7) LAKSHMIDEVI SCHOOL OF NURSING.
8) HITECH SCHOOL OF NURSING.
9) HOLY BETHAL SCHOOL OF NURSING.
10) LATHA SCHOOL OF NURSING.
11) O.V.R.SCHOOL OF NURSING.

MANDUR VILLAGE, BANGALORE - 49, KARNATAKA STATE

(OVR విద్యా సంస్థల అధినేత, తిరుపతి)

విద్యార్థుల సంక్షేమమే తన ధ్యేయంగా భావించి, తండ్రిలా బాధ్యత వహించి, ఎందరో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ప్రసాదించి, మా శ్రేయస్సు కొరకు అహర్నిశలు శ్రమించిన మా తండ్రిగారు **శ్రీ ఒడుగు వెంకటరెడ్డి @ OVR గారు** తేది. 29.01.2026న గురువారం స్వర్గస్తులైనారు.

తదుపరి **కర్మక్రియలు** తేది. 12.02.2026 గురువారం ఉ॥ 10 గంటలకు **మా స్వగృహం బాలాజీ కాలనీ, డి.నెం.547, తిరుపతి** నందు జరుగును.

కావున తెలియజేయడమైనది.

శోకతప్త హృదయాలతో...

కుమారుడు: **ఒడుగు శ్రీకాంత్ రెడ్డి** మరియు **కుటుంబ సభ్యులు**

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

సమస్యల పరిష్కారానికి రైల్వే మంత్రి హామీ

మాన్వి,న్యూస్‌టుడే: రైల్వే సమస్యల పరిష్కారానికి కేంద్ర రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి.కుమార్‌నాయక్ తెలిపారు. ఇటీవల తాను నైరుతి, దక్షిణ భారత రైల్వే ఉన్నతాధికారులతో సమావేశమైనప్పుడు అధికారులు తన దృష్టికి తెచ్చిన సమస్యల్ని మంత్రికి తెలిపినట్లు నాయక్ వెల్లడించారు. రాయచూరు-ఆల్మట్టి రైల్వే లైన్ నిర్మాణం పనులు త్వరగా ప్రారంభించాలని కోరగా మంత్రి అంగీకరించినట్లు చెప్పారు. విశాఖపట్నం-మహబూబ్‌నగర్ రైలు రాయచూరు వరకు పొడిగింపు విషయమై గద్వాల్ ఎంపీ డి.కె.అరుణతో మాట్లాడిన విషయాన్ని మంత్రికి మరోసారి గుర్తు చేసినట్లు కుమార్ తెలిపారు.

అమాత్యుడి కార్యాలయంలో చిరుద్యోగి చేతివాటం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: అతి ఎక్కువ భద్రత ఉన్న విధానసౌధలోని నగరాభివృద్ధి శాఖ మంత్రి భైరతి సురేశ్ కార్యాలయంలో దొంగతనానికి పాల్పడిన డి.గ్రూపు ఉద్యోగిని విధానసౌధ పోలీసులు అరెస్టు చేశారు. ఆ వ్యక్తి ఎత్తుకెళ్లిన 300 గ్రాముల బంగారు నగలు, రూ.1.50 లక్షల నగదు సంచిని స్వాధీనం చేసుకున్నారు. మూడు రోజుల కిందట నవీన్ అనే వ్యక్తి ఏదో పని కోసం మంత్రి కార్యాలయానికి వచ్చేశారు. ఆయనే ఆ నగలు, నగదు మూటను అక్కడ పొరపాటున మరచిపోయి వెళ్లారు. తిరిగి ఆ కార్యాలయానికి వచ్చి చూస్తే కనిపించక పోవడంతో విధానసౌధ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఓ డి.గ్రూపు ఉద్యోగి చేతివాటాన్ని గుర్తించి, అదుపులోకి తీసుకుని సొమ్ము రికవరీ చేశారు.

సామాజిక సేవలో ప్రజా భాగస్వామ్యం అవసరం

ప్రసంగిస్తున్న రాము పరిటాల

రాయచూరు, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని హృద్రోగనిపుణులు డాక్టర్ సురేష్ సగరద విజ్ఞప్తి చేశారు. నగరంలోని వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం బసవేశ్వర సభా భవనంలో లయన్స్ విభాగ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనం అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ క్లబ్ ఉద్దేశాలను నెరవేర్చేందుకు ప్రతి సభ్యుడు శక్తి మేర శ్రమించాలని కోరారు. విభాగం అధ్యక్షుడు రాము పరిటాల ప్రసంగిస్తూ క్లబ్ నిబద్ధత, నిజాయతీతో సేవలందిస్తున్నందునే ప్రజల ఆదరణ చూరగొందని తెలిపారు. సేవలను ఇంకా విస్తరించాలని అభిప్రాయపడ్డారు. జిల్లా మాజీ అధ్యక్షుడు గోపాలరావు మాట్లాడుతూ క్లబ్ కార్యకలాపాలు ఎక్కడ జరిగినా పాల్గొనాలని కోరారు. అలాగే సభ్యత్వాల్ని పెంచాలని సూచించారు. రాయచూరు క్లబ్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, కార్యదర్శి అమరేశ్, కోశాధికారి సచిన్ ప్రభు, ప్రతినిధులు ఉమా పరిటాల, మల్లికార్జున, గోవిందరాజులు, బసవరాజ్ గదగిన, యాదగిరి, కలబురగి, నారాయణపేట జిల్లా క్లబ్ ముఖ్యులు హాజరయ్యారు.

గగన విహారానికి భలే స్పందన

హెలికాప్టర్ రైడ్‌కు సిద్ధమైన ప్రయాణికులు

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు ఉత్సవ్‌ను పురస్కరించుకుని నిర్వహించిన హెలికాప్టర్ రైడ్‌కు అపూర్వ స్పందన దక్కింది. జిల్లా యంత్రాంగం అంచనాలకు మించి తరలి వచ్చారు. తల్లిదండ్రులు, పిల్లలు, పెద్దలు, వృద్ధులు ఉల్లాసంగా, ఉత్సాహంతో ప్రయాణించారు. నింగి నుంచి నేల అందాలను చూసి పరవశించారు. చరవాణులతో ఫొటోలు తీసుకుని సంబరపడ్డారు. వాటిని బంధువులు, మిత్రులకు పంపి ఆనందించారు. నగరంలోని మహాత్మాగాంధీ మైదానంలో ఫిబ్రవరి 4న మొదలైన రైడ్ 9వ తేదీ వరకు కొనసాగింది. ఈ ఆరు రోజుల పాటు రద్దీ నెలకొంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు హెలికాప్టర్ చక్కర్లు కొట్టింది. సందర్శకులు హెలికాప్టర్లో ప్రయాణించాలని ఉత్సుకత వల్ల టికెట్ ధర రూ.మూడున్నర వేలు అయినా వెనక్కి తగ్గలేదు. ఆన్‌లైన్‌లో పేర్ల నమోదుకు పోటీపడ్డారు. ప్రతి రోజూ 50 ట్రిప్పులు హెలికాప్టర్ తిరిగింది. సుమారు 300 మంది ఆకాశ మార్గంలో రాయచూరు అందాలను వీక్షించారు. మరికొన్ని రోజులు పొడిగించాలని పలు డిమాండ్లు వచ్చినా ముందు ప్రకటించిన విధంగా హెలిరైడ్‌ను ముగించారు. జిల్లాలో హెలిరైడ్‌ను తొలిసారి ఏర్పాటు చేశారు. ఏదైతే ఒకసారైనా మాకు ఈ భాగ్యం కల్పించారని ప్రజలు కొనియాడుతున్నారు.

సమయం కుదింపు

ప్రయాణ సమయాన్ని 10 నిమిషాలు ఖరారు చేశారు. అయితే ప్రయాణ ఆసక్తి చూపే వారి సంఖ్య అనూహ్యంగా పెరగడంతో సమయాన్ని కుదించారు. మానవి చెరువు, ఆర్టీవో కార్యాలయం, గద్వాల్ రహదారి, వైటీపీఎస్ మీదుగా సంచరిస్తూ ఐదు నిమిషాల్లో తిరిగి స్టేడియానికి హెలికాప్టర్ చేరుకునేది.

కొత్త కార్మికచట్టాలపై నిరసనకు పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక సంఘాల ప్రముఖులు

మాన్వి,న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక చట్టాల్ని రద్దుచేయాలని సీఐటీయూ తాలూకా అధ్యక్షుడు హెచ్.షర్ఫుద్దీన్ డిమాండ్ చేశారు. 29 కార్మిక చట్టాల్ని విభజించి నాలుగు చట్టాలుగా మార్పు చేయడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఈ నెల 12న పట్టణంలో ఆందోళన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే భవనం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన ఉంటుందన్నారు. దాన్లో వివిధ కార్మిక సంఘాలు పాల్గొనాలని తెలిపారు. సమావేశంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు సిద్దరామయ్యస్వామి, ఆల్లరదోష సమితి తాలూకా అధ్యక్షుడు చెన్నప్ప, లక్ష్మీబాయి, రేణా గోపాల్, సరస్వతి, లలిత, చెన్నమ్మ, రుద్రప్పనాయక్, సిద్దలింగయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దళిత నిధుల కోసం ఒత్తిడి

అధికారికి వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

రాయచూరు, న్యూస్‌టుడే: 'దళితుల జనాభా ఆధారంగా రాష్ట్ర బడ్జెట్‌లో 24.1 శాతం నిధులు ఇవ్వాలి. దళిత, గిరిజనుల సంక్షేమానికి కేటాయించిన ప్రత్యేక నిధులను గ్యారంటీ పథకాలకు మళ్లించొద్దు. దళిత సంఘర్షణ సమితి సంస్థాపకుడు దివంగత ఆచార్య బి.కృష్ణప్పకు కర్ణాటక రత్న పురస్కారాన్ని, ఆయన జయంతి జూన్ 9న సెలవు దినంగా ప్రకటించాలని' డీఎస్ఎస్ సీఎంపై ఒత్తిడి తెచ్చింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సహ సంచాలకుడు హనుమంతప్ప కాకరగల్ నాయకత్వంలో కార్యకర్తలు జిల్లా పాలనాధికారి కార్యాలయంలో అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఇళ్లు లేని పేదలు స్థలం కొనుగోలుకు రూ.5 లక్షలు, గృహాన్ని నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేయాలని కోరారు. అటవీ ప్రదేశంలో నివసిస్తున్న ఆదివాసీలకు వసతి కల్పించేందుకు సీఎం ఆదివాసీ గృహ భాగ్య యోజనను ప్రవేశపెట్టాలని విన్నవించారు. ఎమ్మెల్యేలకు వేతనాలు పెంచినట్లే దేవదాసీలు, వితంతవులు, వృద్ధులు, దివ్యాంగులకు కనీసం రూ.5 వేల పింఛను మంజూరు చేసేలా నిర్ణయం తీసుకోవాలని, వసతి పాఠశాలలు, నిలయాల్లో ఐదేళ్లుగా పనిచేస్తున్న వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఒత్తిడి చేశారు.

సమ్మెకు మద్దతు కోరుతూ బైక్ ర్యాలీ

ర్యాలీలో నినాదాలు చేస్తున్న కార్మికులు

రాయచూరు, న్యూస్‌టుడే: ఈ నెల 12న నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని కోరుతూ కార్మిక సంఘాలు మంగళవారం నగరంలో బైక్ ర్యాలీ చేపట్టాయి. మహాత్మా గాంధీ స్టేడియం వద్ద ప్రారంభమైన ప్రదర్శన అంబేడ్కర్ కూడలి, సూపర్ మార్కెట్, పటేల్ రహదారి, మహావీర్, చంద్రమౌళేశ్వర చౌక్‌లు, గంజ్ కూడలి, గోశాల్ రోడ్డు, స్టేషన్ సర్కిల్ మీదుగా తిరిగి స్టేడియానికి చేరుకుంది. ఈ సందర్భంగా సంయుక్త కార్మిక సంఘాల ప్రతినిధులు కె.జి.వీరేశ్, డి.ఎస్.శరణబసవ ప్రసంగిస్తూ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చేలా బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులకు కీడు చేసే నాలుగు చట్టాలను వెనక్కి తీసుకుని, ఉపాధి పథకంలో మార్పులను రద్దు చేసే వరకు పోరాటాన్ని వివిధ రూపాల్లో కొనసాగిస్తామని చెప్పారు. సంఘాల ప్రముఖులు మహేశ్, అజీజ్ జాగీర్దార్, ఎస్.ఎస్.వీరేశ్, అణ్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

శరణులు గొప్ప సంఘ సంస్కర్తలు

చిత్రపటాలకు పూజలు నిర్వహిస్తున్న ప్రముఖులు

రాయచూరు, న్యూస్‌టుడే: శరణులు వచనాలు, బోధనలతో సమ సమాజ స్థాపనకు శ్రమించారని రాయచూరు తహసీల్దార్ సురేశ్ వర్మ కీర్తించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రంగమందిరంలో కాయక శరణుల జయంతిని ఆచరించారు. కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడారు. బసవణ్ణ అనుభవ మంటపంలోని శరణులైన మాదార చెన్నయ్య, మాదార ధూళయ్య, ఉరిలింగ పెద్ది, డోహర కక్కయ్య, సమగార హరళయ్య శ్రామిక జీవనం గొప్పతనాన్ని వివరిస్తూ ఆధ్యాత్మికత సందేశాలు ఇస్తూ మార్పులకు కృషి చేశారని కొనియాడారు. ఆ మహనీయులు ఆశించిన సమానత సమాజం నిర్మాణానికి పాటుపడదామన్నారు. అధికారి డాక్టర్ బి.శరణప్ప ప్రసంగిస్తూ శరణులు 12వ శతాబ్దంలోనే ముందుచూపుతో ప్రజాస్వామ్య ప్రభుత్వానికి పునాది వేసిన ఆదర్శవంతులని ప్రశంసించారు. వ్యంగ చిత్రకారుడు ఈరణ్ణ బెంగాలి, ప్రముఖులు చెన్నప్పగౌడ పాటిల్, భీమరాజ్, ఎస్.రాజు, వేణుగోపాల్, యమునప్ప, హనుమంతప్ప వేదికను అలంకరించారు. నగరంలో ఉదయం శరణుల చిత్రపటాలతో ఊరేగింపు జరిగింది.

ఆరోగ్య పరిరక్షణలో పరిశుభ్రత ముఖ్యం

విద్యార్థులకు వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

సిరివార,(మాన్వి): ఆరోగ్య పరిరక్షణలో, పరిశుభ్రత, ఆహారం, వాతావరణం కీలక పాత్ర పోషిస్తాయని వైద్యులు పేర్కొన్నారు. మంగళవారం సిరివార, మాన్వి తాలూకాల్లో నులిపురుగు నివారణ, కుష్ఠువ్యాధిపై జాగృతి అభియాన్‌ను ప్రారంభించి మాట్లాడారు. స్థానిక ఇందిరాగాంధీ వసతి పాఠశాలలో విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పించారు. డాక్టర్ సునీల్ సరోదె, ఆరోగ్య నిరీక్షణాధికారి భీమేశప్ప దొడ్డమని మాట్లాడుతూ 1నుంచి19 ఏళ్ల వారిలో నులిపురుగు వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. దీన్ని నిర్మూలించకుంటే ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందన్నారు. ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా మాత్రలు అందుబాటులో ఉంటాయన్నారు. తాలూకాలో 15రోజుల పాటు కుష్ఠువ్యాధిపై అవగాహన కార్యక్రమాలు, అభియాన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 2027 నాటికి కుష్ఠువ్యాధి సంపూర్ణ నిర్మూలన ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామణ్ణ, ఆరోగ్యాధికారులు శ్రీదేవి, యల్లాలింగ, అక్కమహాదేవి, సుమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యానికి ఇద్దరి బలి

మల్లప్ప

మౌనమ్మ

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని దేవదుర్గ తాలూకాలో మంగళవారం చోటుచేసుకొన్న రహదారి ప్రమాదంలో ఇద్దరు మృత్యువాత పడ్డారు. ఎస్పీ అరుణాంగ్షు గిరి వెల్లడించిన వివరాలు. కరిగుడ్డ గ్రామస్థులు కొందరు దేవదుర్గకు ఆటోలో వెళుతున్నారు. మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో జాలహళ్లి-దేవదుర్గ ప్రధాన రహదారికి దగ్గర్లోని పొలం వద్ద ఆర్టీసీ బస్సును దాటే ప్రయత్నంలో ఎడమవైపునకు తిప్పడంతో ఆటో బోల్తా కొట్టి ప్రయాణికులు చెల్లాచెదరుగా కిందపడ్డారు. తీవ్ర రక్తస్రావమై మల్లప్ప(60), మౌనమ్మ(25) ఘటనా స్థలంలోనే ప్రాణాలు వదిలారు. 12 మందికి చిన్న, పెద్ద గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ దుర్గప్ప కుడి తొడకు దెబ్బ తగిలింది. క్షతగాత్రులను రాయచూరులోని రిమ్స్‌కు తరలించారు. దేవదుర్గ పోలీస్ ఠాణాలో కేసు నమోదైంది. బస్సు చోదకుడు సయ్యద్ యూనస్‌ను నిర్బంధించారు. ఎస్పీ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

క్షతగాత్రులకు ఉచితంగా ప్లాస్టిక్ సర్జరీలు

సమావేశంలో వివరిస్తున్న పాయల్ షా

రాయచూరు, న్యూస్‌టుడే: కాలిన గాయాలతో బాధ పడుతున్న వారికి ప్లాస్టిక్ సర్జరీ ఉచితంగా చేయిస్తున్నామని ఫ్రెండ్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ముఖ్యుడు పాయల్ షా తెలిపారు. ఆయన మంగళవారం ఇక్కడి పత్రికా భవన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 1995లో ఉచిత సేవలను ప్రారంభించామని, అప్పటి నుంచి నాలుగున్నర వేల మందికి శస్త్ర చికిత్సలు చేసినట్లు వివరించారు. అమెరికాలోని రోటాప్లాస్ట్ ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన ప్లాస్టిక్ సర్జరీ నిపుణుల సహకారంతో ఈ చికిత్సలు నిర్వహిస్తున్నామని, ఖర్చును తమ సంస్థ భరిస్తుందని వెల్లడించారు. జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 11న స్థానిక జేసీ భవన్‌లో రోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలతో జాగృతి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేర్లు నమోదు చేసుకునే బాధితులకు మే 12 నుంచి 23 వరకు బెంగళూరులోని జైన్ ఆసుపత్రిలో సర్జరీలు చేస్తారన్నారు. ప్రయాణ ఛార్జీలను చెల్లిస్తామని, ఉచితంగా మందులు ఇస్తామని, భోజన ఏర్పాట్లు చేస్తామని వివరించారు. సమావేశంలో సభ్యులు విజయ చౌదరి, యోగీశ్, బసవరాజ్, శంకర్, బోహరా, సాయి ప్రకాశ్ పాల్గొన్నారు.

కబ్జాదారులపై.. ఉక్కుపాదం

ఆక్రమణలకు గురైన భూమిని స్వాధీనం చేసుకుంటున్న బీడీఏ అధికారులు

స్వాధీనం చేసుకున్న భూమిలో బీడీఏ బోర్డు ఏర్పాటు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: కబ్జాకు గురైన రూ.58.34 కోట్ల విలువ చేసే 36 సెంట్ల భూమిని బెంగళూరు అభివృద్ధి ప్రాధికార అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్కడ ఉన్న షెడ్లను తొలగించారు. పడమటి కార్డ్ రహదారిలోని నాలుగో స్టేజిలో బీడీఏకు చెందిన మైదానంపై కబ్జాదారులు కన్నేశారు. నిదానంగా ఆక్రమించుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. స్థానిక ప్రజలు పలుమార్లు బీడీఏ అధికారులకు ఫిర్యాదు చేశారు. అప్పటికే కొందరు భూమికి సంబంధించిన నకిలీ పత్రాలను సృష్టించారు. ఆ పత్రాల ఆధారంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆ వ్యాజ్యంలో బీడీఏకి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దాని ఆధారంగా జేసీబీ యంత్రాలతో మంగళవారం ఉదయం గట్టి పోలీసు బందోస్తు మధ్య ఆక్రమణలను తొలగించారు. చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేశారు.

బసవరాజ్‌కు చుక్కెదురు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే: ముందస్తు బెయిలు కోసం కృష్ణరాజపురం ఎమ్మెల్యే, మాజీ మంత్రి భైరతి బసవరాజ్ వేసుకున్న అర్జీని ఉన్నత న్యాయస్థానం మంగళవారం కొట్టివేసింది. రౌడీషీటరు శివప్రకాశ్ అలియాస్ బిక్లు శివ హత్య కేసులో ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. గత ఏడాది డిసెంబరు 26 నుంచి బసవరాజ్ మధ్యంతర బెయిలు పొందారు. హత్యకు సంబంధించి విచారణ చేసేందుకు అనువుగా బెయిలు రద్దు చేయాలని భారతీనగర ఠాణా పోలీసులు వేసుకున్న అర్జీని జస్టిస్ ఎస్.సునీల్ దత్ యాదవ్ పరిగణనలోకి తీసుకుని భైరతి అర్జీని తోసిపుచ్చారు.

మంత్రిగారూ.. శివరాత్రికి గాంధీనగర్ రండి!

రాష్ట్ర కన్నడ, సాంస్కృతిక శాఖ మంత్రి శివారాజ్ తంగడిగిని వేడుకకు ఆహ్వానిస్తున్న గాంధీనగర్ పెద్దలు

గాంధీనగర్ (సింధనూరు), న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా గాంధీనగర్‌లోని ప్రసిద్ధ శివ పంచాయతన క్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు మూడు రోజులపాటు ఘనంగా ఆచరిస్తూ ఉత్సవాలకు క్యాంపు పెద్దలు రెండు జిల్లాల ప్రముఖులు అందరినీ ఆహ్వానిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆలయ సమితి అధ్యక్షుడు ముళ్లపూడి భాస్కరరావు, క్యాంపులోని ఇతర పెద్దలు కలసి రాష్ట్ర కన్నడ సాంస్కృతిక శాఖ మంత్రి శివరాజ్ తంగడిగికి శివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు. స్పందించిన మంత్రి తంగడిగి ఆదివారం శివరాత్రి నాడు గాంధీనగర్ తప్పక వస్తానని, స్ఫటిక లింగాన్ని దర్శించుకుని ధన్యుడనవుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా క్యాంపు పెద్దలు మంత్రికి శివ పరివారం గల చిత్రపటాన్ని జ్ఞాపికగా అందించారు.

సైనిక విభాగ ఉద్యోగాల ఎంపికలోనూ అక్రమాలబాట

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : సైనిక విభాగంలో గ్రూపు- సీ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి నిర్వహించిన పరీక్షల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 18 మంది అభ్యర్థులపై హలసూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 8న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు కొనసాగాయి. వివిధ ప్రాంతాల అభ్యర్థులు పాల్గొన్నారు. అందులో ఇద్దరు అభ్యర్థుల సంచుల్లో ఎలక్ట్రానిక్ డివైస్‌లు గుర్తించారు. పరీక్ష కేంద్రం భద్రత సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదుతో హలసూరు పోలీసులు రంగంలోకి దిగి.. ఈ అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించి 18 మందిపై కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

ఎర్రసిరాతో రాయ్ రాసిందేమిటి?

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: తుపాకీతో కాల్చుకుని బెంగళూరులో ఆత్మహత్యకు పాల్పడిన పారిశ్రామికవేత్త- 'కాన్ఫిడెంట్' గ్రూపు ఛైర్మన్ సీజే రాయ్ గత కొద్ది రోజులుగా మానసిక ఆరోగ్య నిపుణుడిని సంప్రదించారని ప్రత్యేక దర్యాప్తు దళం (సిట్) అధికారులు గుర్తించారు. ఆయన నివాసం నుంచి జప్తు చేసుకున్న తొమ్మిది పుటల డెత్‌నోట్‌లో కొన్ని అంశాలను ఎర్ర సిరాతో రాశారని సిట్ అధికారులు తెలిపారు. అందులోని అంశాలను నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు.

మార్జాలంపై దయలేదయా

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: గర్భంతో ఉన్న పిల్లిని అపహరించారని హరీశ్ అనే యువకుని ఫిర్యాదుతో తొమ్మిది మందిపై హెచ్ఏఎల్ ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. వ్యాన్షీ సాలిటేర్ అపార్ట్‌మెంట్ ఆవరణలో ఆ పిల్లిని బలవంతంగా తీసుకువెళ్లి, వదిలి వచ్చారని ప్రాణి ప్రేమికుడు హరీశ్ ఆరోపించారు. అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు శ్రీరామ్, సెక్యూరిటీ మేనేజరు, ఇతర సిబ్బందిపై ఆయన ఫిర్యాదు చేశారు.

ప్రమాదకర విన్యాసాలు

బెళగావి, న్యూస్‌టుడే: పుట్టిన రోజుకు తన సహచరులతో కలిసి బైకు, జీపుల్లో వీలింగ్ చేస్తున్న రౌడీషీటరు సురేశ్ భజంత్రి, అతని ఆరుగురు అనుచరులను మురగోడ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. జగదీశ్ భజంత్రి, మంజునాథ నడమని, వినాయక చిక్కలదిన్ని, రవి దాసప్పనవర, గిరీశ్ ఆళజ్జ, వినాయక పుల్లిలను ఇతర నిందితులుగా గుర్తించారు. వీలింగ్, డ్రాగ్ రేసు వీడియోలను వీరు సామాజిక మాధ్యమాలలో పోస్టు చేశారు.

కల్మఠ గారిగె జాతర షురూ

మాన్వి,న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏటా కల్మఠం ఆధ్వర్యంలో జాతర, వివిధ ధార్మిక కార్యక్రమాలను నిర్వహించటం పరిపాటిగా వస్తుంది. ఈ క్రమంలో మంగళవారం నీలగల్ బృహన్మఠం డాక్టర్ పంచాక్షరి శివాచార్య స్వామీజీ ధర్మధ్వజాన్ని ఆవిష్కరించటం ద్వారా జాతరను ప్రారంభించారు. ఈ నెల 14వరకు స్థానిక ధ్యానమందిరం వద్ద ఉదయం, మధ్యాహ్నం రాత్రి సమయాల్లో వివిధ ధార్మిక, సాంస్కృతిక, రైతు సమావేశం, వస్తుప్రదర్శన, ఉచిత ఆరోగ్య శిబిరం, జిల్లా స్థాయి నృత్యపోటీలు, హాస్య సంజె, స్వామీజీల ప్రవచనాలు, ప్రతి రోజూ రాత్రి ప్రభులింగశివలీల పురాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల్లో వివిధ మఠాలకు చెందిన మఠాధిపతులు, రాష్ట్రచిన్ననీటి పారుదల, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్.బోసురాజు, ఎమ్మెల్యేలు హంపయ్యనాయక్, బాదర్లి హంపనగౌడ, డాక్టర్ శివరాజ్ పాటిల్, ఎమ్మెల్సీలు ఎ.వసంతకుమార్, బాదర్లి బసవనగౌడ, మాజీ ఎమ్మెల్యేలు, సంఘ సంస్థల ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ మేరకి కల్మఠ విరూపాక్ష పండితారాధ్య స్వామీజీ వెల్లడించారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

10-02-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1602.45	1614.14
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,481	7235
నీటి నిల్వ (టి.ఎం.సి)	24.857	46.406

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

మృత్యుగంటలు ఆపేదెలా?

➠ ప్రమాదకర రహదారులు
➠ నిత్యం ట్రాఫిక్ ఇక్కట్లు

వలయ వర్తుల రహదారి (ఓఆర్ఆర్) పరిధిలో నిత్యం సంచార రద్దీ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఒకటే వేగం.. అదును దొరికితే దూసుకుపోవడమే.. దానికి తోడు అధ్వాన మార్గాల్లో తరచుగా చోటుచేసుకునే ప్రమాదాలతో బెంగళూరు నగరవాసులు హడలిపోతున్నారు. ఉద్యాననగర వ్యాప్తంగా ఎదురయ్యే చేదు అనుభవాల నుంచి బయటపడేందుకు అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ముప్పు తప్పడం లేదు. విపత్తులు తప్పించుకోవడానికి చేయాల్సిందేమిటనే కోణంలోనే ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

★ బెంగళూరు నగరంలో 64 ప్రమాదకరమైన రహదారులు ఉన్నట్లు ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. వాహనదారులు ఆయా మార్గాల్లో జాగ్రత్తగా సంచరించాలని హెచ్చరించారు. అతివేగం, సంచార రద్దీ, నియంత్రణ చర్యలు చేపట్టకపోవడమే ప్రమాదాలకు కారణంగా గుర్తించారు. నగరంలో 248 ప్రధాన కూడళ్లు ఉండగా వాటిల్లో 38 చోట్ల తరచుగా ముప్పు ముంచుకొస్తోంది. ఆయాచోట్ల తికమక పడే వారితోనే ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. నిత్యం చిన్న పెద్ద ప్రమాదాలకు లెక్కేలేదని పోలీసులు పెదవి విరుస్తున్నారు. పాత మద్రాసు రహదారి, తుమకూరు మార్గం, మైసూరు రాస్త, కనకపుర రహదారి, అంతర్జాతీయ విమానాశ్రయం రహదారితో పాటు వలయ వర్తుల రహదారి (అవుటర్ రింగ్ రోడ్డు)లో ప్రమాదకరమైన ప్రాంతాలు (బ్లాక్‌స్పాట్స్) ఉన్నట్లు గుర్తించారు. మైసూరు, తుమకూరు వైపు వెళ్లే దారుల తీరుపై అధికారులే ముప్పు తిప్పలు పడుతున్నారు. ఈ 64 బ్లాక్‌స్పాట్ ప్రదేశాల్లో గత ఏడాది 318 ప్రమాదాలు జరిగాయి. వాటి కారణంగా 198 మంది వాహనదారులు మృతి చెందారు. అర్ధరాత్రి దాటిన తరువాత, తెల్లవారుజాము ఎక్కువగా వాహనదారులు అదుపు తప్పుతున్నారు. ఇటీవల కాలంలో పలు వేగ నియంత్రణ చర్యలు చేపట్టడంతో పరిస్థితి అదుపులోకి వస్తోంది. వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరిస్తే ముప్పేమీ ఉండదని ట్రాఫిక్ అధికారులు భరోసా ఇస్తున్నారు.

నగర శివార్లలో ప్రమాదాలు నిత్యకృత్యం

మైసూరు రహదారి వంతెనపై తరచుగా స్తంభించే వాహనాలు

(c) eenadu

ఈనాడు
కర్నూలు
బుధవారం ఫిబ్రవరి 11, 2026

పోటీతత్వమే విజయ సోపానం

■ నాలుగు అంశాల్లో 12 మంది విజేతలు

■ 'ఈనాడు-ఈటీవీ' ఉమ్మడి జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీల్లో వక్తలు

మాట్లాడుతున్న క్లస్టర్ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ శ్రీనివాస్, వేదికపై ఈనాడు కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి అలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థి దశనుంచే పోటీతత్వాన్ని పెంపొందించుకుంటే విజేతలుగా నిలవొచ్చని క్లస్టర్ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు మంగళవారం కర్నూలు నగరంలోని క్లస్టర్ వర్సిటీలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో 'ఈనాడు- ఈటీవీ' నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో 65 వేల మంది విద్యార్థులు పాల్గొనడం గొప్ప విషయమన్నారు. అనంతరం జిల్లాస్థాయిలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి విద్యార్థుల్లో 12 మందిని విజేతలుగా ప్రకటించి బహుమతులు అందజేశారు. 'ఈనాడు' కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి అలి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో గత నాలుగేళ్లుగా ప్రతిభా పాటవ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా పోటీలు నిర్వహించేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ ఫమిదాబేగం, అధ్యాపకులు సవితాదేవి, రాజశేఖర్ వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రతిభా పోటీల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

దిగువన నాణ్యత వెక్కిరింత

- బోర్డు అధికారుల పర్యవేక్షణ కరవు
- గుత్తేదారుల ఇష్టారాజ్యం

తుంగభద్ర దిగువ కాల్వలో చేపట్టిన ఆధునికీకరణ పనుల్లో నాణ్యత తేలింది. నీళ్లు నిలిచిన సందర్భంలో పనులు చేయకుండా.. విడుదల చేసే సమయంలో చేపట్టడంతో ఈ పరిస్థితి నెలకొంది. రూ. కోట్లు నీటిలో కరిగాయి. పనులపై బోర్డు అధికారుల పర్యవేక్షణ కొరవడటం, చుట్టపుచూపుగా వచ్చిపోవడంతో గుత్తేదారులు ఇష్టానుసారంగా చేపట్టారు. – న్యూస్‌టుడే, ఆలూరు గ్రామీణ, హాలహర్వి, హొళగుంద

రూ.448 కోట్లు వెచ్చించి

- తుంగభద్ర దిగువ కాల్వ (ఎల్లెల్సీ) కింద ఖరీఫ్, రబీ సీజన్లలో 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి. 32 మంచినీటి పథకాలకు ఎల్లెల్సీ నీరే దిక్కు.
- చివరి ఆయకట్టుకూ నీళ్లు ఇవ్వాలన్న ఉద్దేశంతో తుంగభద్ర బోర్డు పరిధిలోని 0 నుంచి 250 కి.మీ. వరకు ఆధునికీకరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. 2022లో మొదలైన పనులు గతేడాది జులై వరకు చేపట్టారు. ఇందుకు రూ.448 కోట్లు వెచ్చించారు. తొమ్మిది ప్యాకేజీలుగా విభజించి పనులు మొదలుపెట్టారు.
- పనులు దక్కించుకున్న గుత్తేదారులు 2022 జూన్‌లో పనులు ప్రారంభించారు. 2024-2025లో జిల్లా సరిహద్దులో 136 కి.మీ. నుంచి 138 కి.మీ. వరకు, 155 కి.మీ. నుంచి 156 కి.మీ. వరకు, 220 కి.మీ. నుంచి 222 కి.మీ. వరకు చేపట్టారు.

బాపురం వద్ద 155 కి.మీ. నుంచి 156 కి.మీ. వరకు కాల్వ వెడల్పు చిన్నగా, లోతు ఎక్కువగా ఉండేది. దీంతో అక్కడ కాల్వను విస్తరించి లైనింగ్ పనులు చేపట్టారు. లైనింగ్‌కు.. గట్టుకు మధ్య దూరం ఏర్పడింది. మధ్యలో రాళ్లు నింపి పైన మట్టి పోశారు. వరద వస్తే లైనింగ్ కొట్టుకుపోయే పరిస్థితి నెలకొంది.

పనుల తీరిది

- 202 కి.మీ నుంచి 222 కి.మీ. పరిధిలో గతేడాది జూన్ నెలాఖరులో పనులు చేపట్టారు. ఇటీవల నీటి సరఫరా ఆపేయడంతో డొల్లతనం బయటపడింది. సిమెంటు కొట్టుకుపోవడంతో నాణ్యత తేలిపోయింది. పనులు చేసి ఏడు నెలలు గడవక ముందే పరిస్థితి ఇలా కావడమేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. గుత్తేదారుల జేబులు నింపేందుకే ఆయా పనులు చేశారన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి.
- 155 కి.మీ.- 156 కి.మీ. పరిధిలో కాల్వలో మెట్లు ఏర్పాటు చేశారు. అక్కడ నిర్మించిన రక్షణ గోడకు పగుళ్లు ఏర్పడ్డాయి.
- లైనింగ్ చేసే సమయంలో సరైన ప్రమాణాలు పాటించకపోవడంతో అక్కడక్కడా కడ్డీలు బయటకు తేలాయి.
- కాల్వ గట్టుపైనే రాకపోకలు సాగించేందుకు దారిని చదును చేయాల్సి ఉండగా.. అలాగే వదిలేశారు. దీంతో గుంతలు పడి రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉంది.
- రెండేళ్ల కిందట ఏర్పాటు చేసిన లైనింగ్ పనుల్లో చాలాచోట్ల దెబ్బతిని పగుళ్లిచ్చింది.

గ్రామోత్సవంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు

హంస వాహనంపై హరుడు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల మూడో రోజు మంగళవారం శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి హంస వాహనంపై కొలువుదీరి దివ్యమంగళ శోభతో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో శ్రీస్వామిఅమ్మవార్లను హంస వాహనంపై అధిష్ఠింపజేసి, అర్చకులు, వేదపండితులు పుష్పార్చనలు చేసి మంగళ హారతులు సమర్పించారు. మంగళవాయిద్యాల మధ్య ఉత్సవమూర్తులను గ్రామోత్సవానికి తీసుకువచ్చారు. ఉత్సవం ఎదుట కళాకారుల నృత్యాలు, శంఖు, ఢమరుక నాదాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గంగాధర మండపం నుంచి నంది మండపం, అక్కడి నుంచి వీరభద్ర స్వామి ఆలయం వరకు గ్రామోత్సవం కోలాహలంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన బుధవారం ఉత్సవమూర్తులకు మయూర వాహనసేవ జరగనుంది. సాయంత్రం 6 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

పాతాళగంగ వద్ద సందడి

రైలు రయ్.. రయ్

- విజయవాడకు సెమీ హైస్పీడ్ కారిడార్
- రైల్వేశాఖ మంత్రితో ముఖ్యమంత్రి భేటీ

ఈనాడు, కర్నూలు : కర్నూలు నుంచి విజయవాడ వెళ్లేందుకు సరైన సదుపాయాలు లేకపోవడాన్ని కూటమి ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో కర్నూలు నుంచి విజయవాడ వరకు సెమీ హైస్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటు చేసేలా కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరుపుతోంది. ఇందులో భాగంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం కలిశారు. ఏపీకి అవసరమైన పలు ప్రతిపాదనలను సమర్పించారు. అందులో విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్ రైల్ కారిడార్ ప్రతిపాదనను సైతం పొందుపరచారు.

శ్రీశైలానికి ఏర్పాటు చేసేలా..

- ప్రస్తుతం కోస్తాలోని పలు ప్రాంతాల భక్తులు మార్కాపురం వరకు వచ్చి అక్కడి నుంచి బస్సులో శ్రీశైలం వెళ్లాల్సి వస్తోంది. మార్కాపురం రైల్వేస్టేషన్ మార్కాపురానికి చాలా దూరం ఉంది.
- రైల్వేస్టేషన్ నుంచి బస్టాండుకు వచ్చేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి. వీటన్నింటినీ పరిష్కరించేందుకుగాను నూతన రైలు మార్గం నిర్మించేలా ప్రతిపాదించారు.

బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే..

ఇటీవల విడుదలైన బడ్జెట్‌లో హైదరాబాద్ నుంచి బెంగళూరు వరకు బుల్లెట్ రైలు ఏర్పాటు చేస్తామని కేంద్రం ప్రకటించింది. దీని గరిష్ఠ వేగం 350 కి.మీ.లు అయినప్పటికీ 320 కి.మీ.ల వేగంతో నడుపుతారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే కర్నూలు నుంచి బెంగళూరుకు కేవలం 1.20 గంటల్లో చేరుకోవచ్చు. బుల్లెట్ రైలు మార్గం నిర్మాణానికి అవసరమైన సర్వే పనులు కూడా రైల్వే అధికారులు గతంలో కొంతమేర నిర్వహించారు.

నంద్యాలకు నేరుగా నూతన మార్గం

కర్నూలు నుంచి నంద్యాలకు రైలులో వెళ్లాలంటే ప్రస్తుతం డోన్ మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. దీనికి ప్రత్యామ్నాయంగా దూపాడు నుంచి ఓర్వకల్లు మీదుగా బేతంచెర్ల లైనుకు కలిపేలా నూతన రైలు మార్గాన్ని ప్రతిపాదించారు. దీనిపై సర్వే కూడా జరిగింది. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు ఈ మార్గం కీలకం కావడంతో దీని నిర్మాణం త్వరలోనే ప్రారంభం కావాల్సి ఉంది.

రైలు పొడిగింపునకు అవకాశం

ప్రస్తుతం విశాఖ నుంచి మహబూబ్‌నగర్ వరకు నడుస్తున్న రైలు సర్వీసును కర్నూలు వరకు పొడిగించాలన్న ప్రతిపాదన ఉంది. దీనిపైనా అధికారులు కసరత్తు చేస్తున్నారు. కర్నూలు నుంచి హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వెళ్లేవారికి సౌకర్యంగా ఉంటుంది.

నీటిని దోచి.. బీడువార్చి

తుంగభద్ర నది ఎల్లెల్సీ చివరి ఆయకట్టు రైతులు అవస్థ పడుతున్నారు. అరకొరగా వచ్చే నీటిని కొందరు మళ్లించుకొంటున్నారు. ప్రధాన కాలువ ఎల్. పోలూరు రెగ్యులేటర్ వద్ద 6 ఎల్ వెట్ పిల్ల కాల్వ నుంచి జల చౌర్యం చేస్తున్నారు. దీంతో ప్రధాన కాలువ కింద ఉన్న అమడగుంట్ల, వెంకటగిరి తదితర గ్రామాల రైతులకు నీరందక ఇబ్బందులు పడుతున్నారు. చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో పులకుర్తి ఎత్తిపోతల పథకాన్ని గతంలో తెదేపా పూర్తి చేసింది. 2018-19లో రూ. 110 కోట్లతో పూర్తి చేసి నీరందిస్తోంది. అరకొరగా వచ్చే నీటిని దారి మళ్లిస్తున్నా సిబ్బంది పర్యవేక్షణ ఉండటం లేదు. "రెండెకరాలు కాలువ కింద కౌలుకు తీసుకుని వేరుసెనగ వేశా. రెండు తడులు పెడితే పంట చేతికొస్తుంది. కాల్వ గట్టున మట్టిని అడ్డుగా వేయటంతో నీరు రావటం లేదని" అమడగుంట్లకు చెందిన గిడ్డయ్య వాపోయారు.

– న్యూస్‌టుడే, కోడుమూరు గ్రామీణం

పైవంతెనపై ప్రాణాలు

- ఆదోని పట్టణవాసుల ఆందోళన
- కూలకముందే మేల్కొంటే మేలు

– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

వంతెన పైమార్గంలో కూలిన రక్షణ గోడలు

ఆదోని పట్టణంలోని పైవంతెనపై (ఆకాశ వంతెన) ఊపిరి బిగబట్టి ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఐదు దశాబ్దాల కిందట నిర్మించిన వంతెనపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అదేవిధంగా కింది నుంచి బళ్లారి, రాయచూర్ పట్టణాలకు, రైల్వేస్టేషన్, మార్కెట్ యార్డు, పరిశ్రమలకు వాహనాలు వెళ్తుంటాయి. ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి. రక్షణ గోడలు కూలాయి... ఇనుప చువ్వలు బయటకు తేలాయి. కేవలం మరమ్మతులతో సరిపెడుతున్నారు తప్ప శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టడం లేదు.

దారితప్పిన ప్రతిపాదనలు

- వంతెన నిర్మాణానికి రూ. 80 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. 700 మీటర్ల పొడవు ఉన్న వంతెన మార్గం.. ఏడు మీటర్ల వెడల్పు.. ఇరువైపులా చెరో మూడు మీటర్ల చొప్పున ఫుట్‌పాత్‌లు ఉన్నాయి. దీన్ని పది మీటర్లకు పెంచి.. ఇరువైపులా మూడు మీటర్ల చొప్పున ఫుట్‌పాత్‌లు నిర్మించాలని భావించారు. కింది భాగంలో రైల్వే ట్రాక్ ఉండటంతో ఆ భాగం పనులు మాత్రం రైల్వే శాఖ చేపట్టేలా నిబంధన ఉండటంతో రైల్వేశాఖకు ప్రతిపాదన చేశారు. మిగిలిన భాగం ఎన్‌హెచ్ విభాగం నిర్మించాల్సి ఉంది.
- వంతెన కింది భాగంలో ఆక్రమణలు తొలగించి.. ఇరువైపులా ఏడు మీటర్ల చొప్పున రహదారులు, మురుగు కాల్వలు నిర్మించాల్సి ఉంది. ఆయా ప్రతిపాదనలు ఇప్పటికే జాతీయ రహదారి విభాగానికి పంపామని, అనుమతులు వస్తే పనులు చేపడతామని ఓ అధికారి 'న్యూస్‌టుడే'కు వివరించారు.

అర్ధాంతరంగా వదిలేశారు

- ఈ వంతెన పదేళ్ల కిందట రహదారుల భవనాల శాఖ పరిధిలో ఉండేది. ఆదోని మీదుగా జాతీయ రహదారి (167) వెళ్లడంతో ఎన్‌హెచ్ కిందకు వెళ్లింది. శివారు ప్రాంతం మీదుగా వెళ్లే జాతీయ రహదారి పనులు పూర్తయ్యే వరకు తాత్కాలికంగా పట్టణంలోని పైవంతెనను వినియోగించుకోవాలని.. తర్వాత దాన్ని పూర్తిగా కూల్చివేసి కొత్తగా నిర్మించాలని భావించారు. ఇందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.
- మహాయోగి లక్ష్మమ్మవ్వ ముఖద్వారం నుంచి వంతెన అంచు వరకు విస్తరణ పనులు చేపట్టి కొత్త రహదారి నిర్మించారు. స్థలాలు, నిర్మాణాలు కోల్పోయిన వారికి పరిహారం చెల్లించారు. వంతెన వరకు వచ్చేసరికి పనులు నిలిపేశారు. దీనిపై భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తే కూలే ప్రమాదముందన్న ఉద్దేశంతో ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి పనులు పూర్తయ్యాకే.. వంతెన పనులు చేపడతారని మభ్యపెడుతూ వచ్చి వదిలేశారు.

సీసీ కెమెరా మరమ్మతులపై ఉచిత శిక్షణ

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని గ్రామీణ ప్రాంత యువకులకు సీసీ కెమెరాల ఇన్‌స్టాలేషన్, మరమ్మతుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ కె.పుష్పక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 9 నుంచి శిక్షణ ప్రారంభం అవుతుందన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై 19 నుంచి 50 ఏళ్లలోపు వయసున్న వారు అర్హులన్నారు. వివరాలకు బి.తాండ్రపాడు సమీపంలోని సంస్థ కార్యాలయం, 08518- 273710, 9000710508, 6304491236, 9666224931, 9440905477 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

అమ్మాయిలు.. క్రికెట్ కెరటాలు

కర్నూలుకు చెందిన కొందరు విద్యార్థినులు క్రికెట్‌లో సత్తా చాటుతున్నారు. బ్యాట్ చేతపట్టి పరుగుల వరద పారిస్తున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తున్నారు. ఎస్.రజియా సుల్తాన డిసెంబరులో ఎన్టీఆర్ జిల్లాలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యంలో జరిగిన మహిళా క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రతిభ చూపి త్వరలో తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. కౌసల్యాబాయి జాతీయస్థాయి పోటీలకు ఎంపికై ప్రస్తుతం మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో జరుగుతున్న అండర్-23 ఎక్స్‌పోజర్స్ క్రికెట్ టోర్నీలో ఆంధ్రా జట్టు తరఫున ఆడుతోంది. జాతీయస్థాయి పోటీల్లో మెరుగైన ప్రదర్శన చేసి ఆంధ్రప్రదేశ్‌కు ట్రోఫీ అందించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు వీరు చెబుతున్నారు.– న్యూస్‌టుడే, కర్నూలు క్రీడలు

రజియా.. తిరుగులేదయా

నగరంలోని బాలాజీనగర్‌కు చెందిన రజియా సుల్తాన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. క్రికెట్‌పై ఆసక్తితో బ్యాట్ పట్టింది. నాలుగేళ్ల నుంచి జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు పోటీల్లో పాల్గొంటోంది. ● 2024 డిసెంబరు 6 నుంచి 10వ తేదీ వరకు వైజాగ్‌లో ఏసీఏ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి వన్డే టోర్నీలో మూడు మ్యాచ్‌లలో 66 పరుగులు చేసింది. ● 2025 డిసెంబరు 21 నుంచి 24వ తేదీ వరకు గుంటూరులో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీలో మూడు మ్యాచ్‌లలో 99 పరుగులు చేసింది. ● ఈనెల 3వ తేదీ నుంచి కర్నూలులో జరుగుతున్న ఎం.ఎ.ఇస్మాన్ మెమోరియల్ అండర్-14 మిక్స్‌డ్ క్రికెట్ పోటీల్లో ఒక మ్యాచ్‌లో 50 పరుగులు చేసి కర్నూలు-బి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది.

కౌసల్య.. తగ్గేదేలే

వెల్దుర్తి మండలం ఎల్.తండాకు చెందిన కౌసల్యబాయి నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. క్రికెట్ పట్ల మక్కువతో 2019 నుంచి ఏసీఏ క్రికెట్ శిక్షకుడు శేఖర్ పర్యవేక్షణలో సాధన చేసి నైపుణ్యం సాధించింది. ● 2025 జూన్‌లో నెల్లూరులో ఏసీఏ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 క్రికెట్ టోర్నీలో నాలుగు పోటీల్లో 292 పరుగులు చేసింది. ఓ మ్యాచ్‌లో 117 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. ● 2025 ఆగస్టులో అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా క్రికెట్ పోటీల్లో రెండు మ్యాచ్‌లలో 82 పరుగులు చేసింది. ● 2025 ఆగస్టు 21న విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా టీ20 పోటీల్లో 29 పరుగులతో రాణించింది. ● 2025 డిసెంబరులో ముంబయిలో బీసీసీఐ నిర్వహించిన అండర్-19 జాతీయ స్థాయి సీనియర్ మహిళా క్రికెట్ పోటీల్లో ఒక మ్యాచ్‌లో 36 పరుగులతో నాటౌట్‌గా నిలిచి ఆంధ్రప్రదేశ్‌ను గెలిపించింది. ● ఈఏడాది జనవరిలో ముంబయిలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో మహారాష్ట్ర, పుణె జట్లతో జరిగిన మ్యాచ్‌లతో ఆంధ్రప్రదేశ్ తరఫున ఆడి ప్రతిభ చూపింది. ● ఈనెల 3వ తేదీ నుంచి కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరుగుతున్న ఎం.ఎ.ఇస్మాన్ మెమోరియల్ క్రికెట్ మిక్స్‌డ్ టోర్నీలో ఒక్క మ్యాచ్‌లో 26 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది.

పోలీసు బిల్లులనే తిరస్కరిస్తావా

కర్నూలు, న్యూస్‌టుడే : జిల్లా పోలీసుశాఖ నిధుల మంజూరుకు సంబంధించిన బిల్లుల తిరస్కరణ విషయంలో ఓ పోలీసు అధికారి తీరు వివాదాస్పదంగా మారింది. 2024లో వినాయక నిమజ్జనం, ఇతర ఉత్సవాల బందోబస్తు విధులు నిర్వర్తించిన దాదాపు 1500 మంది పోలీసులకు ఆహారం అందించారు. ఒక్కో పోలీసుకు ఆహారం అందించేందుకు రూ.150 ఖర్చయినట్లు జిల్లా పోలీసుశాఖ పరిపాలనా విభాగం అధికారులు బిల్లుల ప్రతిపాదనలు రూపొందించి స్థానిక బి.క్యాంపులోని ఖజానాశాఖ కార్యాలయానికి పంపారు. జిల్లా ఉన్నతాధికారి ఉత్తర్వుకు అనుబంధ బిల్లులు జతచేసి పంపకపోవడంతో ఖజానాశాఖ అధికారులు సదరు బిల్లును తిరస్కరించారు. జిల్లా పోలీసుశాఖ కార్యాలయంలోని పరిపాలనా విభాగం అధికారి ఒకరు ఈ విషయాన్ని ఓ పోలీసుస్టేషన్ అధికారికి చెప్పి బిల్లు మంజూరయ్యేలా చూడాలన్నారు. దీంతో ఆ పోలీసు అధికారి జోక్యం చేసుకుని తన సిబ్బందితో ఖజానాశాఖ సీనియర్ అకౌంటెంట్‌కు ఫోన్ చేయించి పోలీసుస్టేషన్ రమ్మని కబురు పంపారు. ఆయన రాకపోవడంతో ఆగ్రహించిన పోలీసు అధికారి ఆయన్ను పిలుచుకుని రమ్మని మంగళవారం తన సిబ్బందిని ఏకంగా సీనియర్ అకౌంటెంట్ ఇంటికి పంపారు. ఆయన తనకు కోర్టు పని ఉందని, ఇప్పుడు రాలేనని మధ్యాహ్నం వస్తానని చెప్పారు. చెప్పినట్లుగానే మధ్యాహ్నం స్టేషన్‌కు వెళ్లిన సీనియర్ అకౌంటెంట్‌ను గంట పాటు నిరీక్షింపజేసిన తర్వాత పోలీసు అధికారి అతనితో మాట్లాడారు. పోలీసు బిల్లులనే వెనక్కు పంపుతావా.. 2024 నాటి బిల్లులను తాము వెతుక్కుంటూ కూర్చోవాలా అంటూ సీనియర్ అకౌంటెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా బిల్లు మంజూరు చేయాలని హెచ్చరికలు జారీ చేసి పంపినట్లు తెలిసింది.

భక్తులు సంతృప్తి చెందేలా శివరాత్రి ఏర్పాట్లు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : భక్తులు సంతృప్తి చెందేవిధంగా మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డా.సిరి అధికారులను ఆదేశించారు. శివరాత్రి ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీసు, దేవాదాయశాఖ అధికారులతో మంగళవారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కర్నూలు జిల్లాలోని ప్రధాన శివాలయాల్లో భక్తులకు వసతులు కల్పించాలని, రద్దీని దృష్టిలో ఉంచుకుని బ్యారికేడ్లు సిద్ధం చేయాలని చెప్పారు. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. భక్తులకు మంచినీరు, ప్రసాదం అందజేయాలన్నారు. కాల్వబుగ్గ, జగన్నాథగట్టు, గురజాల, బ్రహ్మగుండం ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

18న నగరంలో టీసీసీ పరీక్ష

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఈనెల 18వ తేదీన చిత్రలేఖనం, చేనేత, టైలరింగ్, ఎంబ్రాయిడరీలో లోయర్, హయ్యర్ ట్రేడ్‌లో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) పరీక్ష నిర్వహిస్తున్నట్లు పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవిందనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల www.bse.ap.gov.in వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు పొందాలన్నారు.

ఈ-పంట.. నమోదు సాగదంట

- 50 శాతమే పూర్తి
- మిగిలింది 10 రోజులే

ఉమ్మడి కర్నూలు జిల్లాలో రబీ సీజన్‌లో 2,83 లక్షల హెక్టార్లకు పైగా వివిధ పంటలు సాగయ్యాయి. ఈ-పంట నమోదులో అలక్ష్యం వెంటాడుతోంది. ఈ నెల 20వ తేదీ వరకు నమోదు చేయాల్సి ఉంది. గడువు సమీపిస్తున్నా ఇప్పటికీ 50 శాతమే పూర్తైంది. క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యాన శాఖ సిబ్బంది నిర్లక్ష్యంతో అన్నదాతలకు తీవ్ర నష్టం కలుగుతోంది.

– న్యూస్‌టుడే, కర్నూలు వ్యవసాయం

అక్రమాలకు అవకాశం

- గత ఖరీఫ్ సీజన్‌లో సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లకనే ఈ-పంట నమోదు చేశారు. కంది సాగు చేసిన వెయ్యి మందికి పైగా రైతుల వివరాలు నమోదు చేయలేదు. వారు మద్దతు ధరకు సరకు అమ్ముకోలేకపోయారు.
- ఉల్లి నష్టపోయిన రైతులకు పంటనష్ట పరిహారం ఇస్తామని ప్రకటించగా దేవనకొండ మండలం బేతపల్లిలో ఓ వ్యవసాయ సిబ్బంది తన కుటుంబంలో ఏడుగురు ఉల్లి సాగు చేసినట్లు రాసుకొని పరిహారం తీసుకున్నారు. ఈ-పంట నమోదులో అక్రమాలకు పాల్పడటం కారణంగానే ఏకంగా 8-9 వేల హెక్టార్ల మేర ఉల్లి సాగు పెంచేశారు.

తప్పులు సరిచేసుకోవచ్చు

- రబీ సీజన్‌కు సంబంధించి ఈ.పంట నమోదులో కూటమి ప్రభుత్వం పలు మార్పులు చేసింది. ఈ.పంట నమోదులో ఏమైనా తప్పులుంటే వాటిని రైతులే సరిచేసుకునేందుకు అవకాశం కల్పించింది. www.karshak.ap.gov.in, www.agriculture.ap.gov.in వెబ్‌సైట్‌లలోకి వెళ్లి సరిచేసుకోవచ్చు.
- పైన తెలిపిన వెబ్‌సైట్‌లలో ఆధార్ సంఖ్యతో లాగిన్ అవ్వాలి. లేదా మొబైల్ ఫోన్ ద్వారా గూగుల్ ప్లేస్టోర్ నుంచి పంట నమోదు 2.0 యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆధార్ నంబరు ద్వారా రిజిస్ట్రేషన్ చేసి ఎంపిన్‌ను సెట్ చేసుకోవాలి. నమోదు సమయంలో ఇచ్చిన వివరాలను వ్యవసాయశాఖ సిబ్బంది ధ్రువీకరించి జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో నిర్దేశిత తేదీల్లో ప్రచురిస్తారు. సామాజిక తనిఖీల తర్వాత తుది జాబితాలను ప్రభుత్వానికి పంపుతారు.

పూర్తవుతుందా?

- ఈ-పంట నమోదులో ఉమ్మడి జిల్లాలు రాష్ట్రంలోనే వెనుకబడి ఉన్నాయి. 10 రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో వంద శాతం పూర్తవుతుందా.. లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.
- కర్నూలు జిల్లాలో 1,06,970 మంది రైతులకు సంబంధించి 2,89,225 ఎకరాల్లో సాగైన పంటల వివరాలను వ్యవసాయ, ఉద్యాన శాఖ సిబ్బంది నమోదు చేశారు. నంద్యాల జిల్లాలో 1,64,250 మంది రైతులకు సంబంధించి 4,83,069 ఎకరాలు నమోదు చేశారు.
- కర్నూలు జిల్లాలో మొత్తం 8,32,564 ల్యాండ్ పార్శిళ్లు ఉండగా.. అందులో 4,20,063 వరకు మాత్రమే ఈ. పంట నమోదు చేశారు. ఇప్పటి వరకు 50 శాతం మాత్రమే పూర్తవడం గమనార్హం. నంద్యాల జిల్లాలో 7,40,322 ల్యాండ్ పార్శిళ్లకుగాను 4,12,847 వరకు నమోదు చేశారు. మరో 3,27,475 ల్యాండ్ పార్శిళ్లు నమోదు చేయాల్సి ఉంది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కార్యాలయం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

ప్రతిభ చాటారు.. విజేతలుగా నిలిచారు

ఉపన్యాస పోటీల్లో ప్రసంగిస్తున్న విద్యార్థి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో పలువురు మెరిశారు. ఆగస్టు నుంచి జనవరి వరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. వీటిలో ప్రతిభ చాటిన వారికి జనవరి 30, 31 తేదీల్లో రీజనల్ స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది. ఇక్కడ రాణించిన వారికి కర్నూలు నగరంలోని క్లస్టర్ వర్సిటీలో మంగళవారం జిల్లాస్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాలు, అనుభవాలను ఇలా పంచుకున్నారు.

విజేతలతో అతిథులు, న్యాయ నిర్ణేతలు

విజేతల వివరాలు

- వ్యాస రచనలో ఎస్.మహెజబీన్ (రవీంద్ర టాలెంట్ స్కూల్, కర్నూలు), ఎస్.సబీరాబీ (సెయింట్ జోసఫ్ స్కూల్, కోవెలకుంట్ల), ఎస్.అమూల్య (నారాయణ స్కూల్, కర్నూలు), చిత్రలేఖనంలో కె.విశాల్ (రవీంద్ర విద్యా నికేతన్, కర్నూలు), రవితేజ (శ్రీగురురాజ స్కూల్, నంద్యాల), కె.అర్షియా (ఐడెల్ స్కూల్, కర్నూలు), ఉపన్యాసంలో ఎస్.వెంకటనీరజ్ (శ్రీగురురాజ స్కూల్, నంద్యాల), ఎ.సాయిహారిక (జడ్పీ హైస్కూల్, నందికొట్కూరు), ఎస్.సస్యశ్రీ (మాంటిస్సోరి స్కూల్, కర్నూలు), క్విజ్‌లో కార్తికేయ జయంత్ (అక్షరశ్రీ స్కూల్, ఆదోని), కె.సమీనాబాను (సెయింట్ జోసెఫ్ పాఠశాల, పత్తికొండ), ఎస్.అర్షియ (రవీంద్ర విద్యానికేతన్, కర్నూలు) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకున్నా

- వెంకటనీరజ్, 8వ తరగతి, శ్రీగురురాజ పాఠశాల, నంద్యాల

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం గొప్ప అవకాశం. జిల్లాస్థాయిలో బహుమతి అందుకోవడం సంతోషంగా ఉంది. ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నా. ఇక్కడ నేర్చుకున్న అంశాలు భవిష్యత్తులో ఉపయోగపడతాయని భావిస్తున్నా.

భావ వ్యక్తీకరణ నేర్చుకున్నా

- కృష్ణసాత్విక్, పదో తరగతి, శ్రీచైతన్య స్కూల్, డోన్

ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం ద్వారా భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు మెరుగుపర్చుకున్నా. ఏదైనా అంశాన్ని అర్థవంతంగా వివరించే విధానం తెలుసుకున్నా. పోటీలో పాల్గొనే ముందు అంశాలను క్షుణ్ణంగా నేర్చుకున్నా. దీంతో పుస్తకం చదవడం అలవాటైంది. ఈ పోటీల ద్వారా అలవడిన పోటీతత్వాన్ని ఉన్నత విద్యలో కొనసాగించి ఉత్తమ ఫలితాలు సాధిస్తా.

అభ్యసన సామర్థ్యం పెరిగింది

- మురళి, విస్‌డమ్ హైస్కూల్, బ్రాహ్మణకొట్కూరు

ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం ద్వారా చదవులో సమయపాలన అలవర్చుకున్నా. ఫలితంగా అభ్యసన సామర్థ్యం పెరిగింది. ఈ పోటీల ద్వారా గుర్తింపు లభించింది. భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో రాణించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి.

అనేక విషయాలు నేర్చుకున్నాం

- రుగ్వేద, ప్రకృతి, 9వ తరగతి, పెండేకంటి పబ్లిక్ స్కూల్, ఐ.కొత్తపేట, బనగానపల్లి

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం ద్వారా అనేక విషయాలు నేర్చుకున్నాం. అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుకున్నాం. ఇది పదో తరగతిలో ఉపయోగపడుతుంది. భవిష్యత్తులో పరిశోధనలకు మార్గదర్శకంగా ఉంటాయి. సామాజిక సమస్యలపై చిత్రలేఖనం ద్వారా ప్రజలను చైతన్యపరచవచ్చని తెలుసుకున్నాం.

గొప్ప అవకాశం

- హారిక, 8వ తరగతి, యశోద గార్డెన్ స్కూల్, పత్తికొండ

'ఈనాడు' ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం గొప్ప అవకాశం. ఈ పోటీల ద్వారా విద్యా ప్రణాళిక ఎలా చేసుకోవాలనే అంశాన్ని గ్రహించాను. భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో పాల్గొని బహుమతులు సాధిస్తాను.

నేరాల నియంత్రణకు డ్రోన్ గస్తీ

డ్రోన్‌లను పరిశీలిస్తున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నేరాల నియంత్రణే లక్ష్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన డ్రోన్‌లతో పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు ఎస్పీ విక్రాంత్‌పాటిల్ తెలిపారు. డీజీపీ కార్యాలయం నుంచి వచ్చిన మూడు డ్రోన్ కెమెరాలను మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ కెమెరాలు రాత్రి సమయాల్లో కూడా పనిచేస్తాయన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద ఆకతాయిలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగేవారు, జూదరులను గుర్తించేందుకు ఇవి ఉపయోగపడతాయని వివరించారు. పండగలు, జాతర్లు, ఉత్సవాలు, సభలు, సమావేశాల సందర్భంగా వీటితో నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసూదన్ రావు, సైబర్‌ల్యాబ్ సీఐ మస్తాన్‌వలి, ఆర్ఐ నారాయణ పాల్గొన్నారు.

శ్రీగిరిలో కళారాధన

నడక దారిలో భారీగా తరలివస్తున్న భక్తులు

ప్రత్యేక వేషధారణలో నృత్యం చేస్తూ..

ప్రవచనం చేస్తున్న చాగంటి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు మంగళవారం శ్రీశైలం వచ్చారు. ఆయనకు దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్‌నాయుడు, ఈవో ఎం.శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు. అనంతరం జగద్గురు మఠం సమీపంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద జ్యోతి వెలిగించి ప్రవచనం ప్రారంభించారు. శివానంద లహరి, సౌందర్య లహరి దివ్య ప్రవచనం భక్తులను అలరించాయి. బుధవారం కూడా చాగంటి ప్రవచన కార్యక్రమం జరుగనుంది.

దర్శనం కోసం క్యూలైన్లలో వేచివున్న భక్తులు

డోలు వాయిస్తున్న గిరిజన కళాకారులు

హజ్‌హౌస్‌కు స్థలం, నిధులు మంజూరు చేయండి

మంత్రి లోకేశ్‌ను కలిసిన రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హసన్‌బాషా, సభ్యుడు సూరి మన్సూర్ అలీఖాన్

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో హజ్‌హౌస్ నిర్మాణానికి 6- 7 ఎకరాల స్థలాన్ని కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హసన్‌బాషా, కమిటీ సభ్యులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కోరారు. ఈమేరకు మంగళవారం వారు ఉండవల్లిలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో హజ్‌హౌస్ నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యుడు సూరి మన్సూర్ అలీఖాన్ తెలిపారు.

ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యం



ట్రాక్‌ను పరిశీలిస్తున్న జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు వారి భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ చెప్పారు. అమృత్ స్టేషన్ పథకంలో భాగంగా కర్నూలు రైల్వేస్టేషన్‌లో రూ.46.62 కోట్ల వ్యయంతో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. డోన్ నుంచి కర్నూలు వరకు ప్రత్యేక రైలులో వచ్చి తనిఖీ చేశారు. ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ, వంతెనలను పరిశీలించారు. భద్రతా అంశాలపై సమీక్ష చేశారు. కర్నూలు రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలపై ప్రయాణికులను ఆరా తీశారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి: కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులతో పలు అంశాలపై మంగళవారం టెలీ కాన్ఫరెన్సు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఆసుపత్రుల్లో వైద్యులు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు కచ్చితంగా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. వాట్సప్ గవర్నెన్స్‌లో గత నెలలో జిల్లా అగ్రస్థానంలో ఉందని, ఈనెల కూడా జిల్లా స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్సులో జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డీపీవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీమఠం హుండీ ఆదాయం రూ.3.08 కోట్లు

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. 21 రోజులకు సంబంధించి హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. రూ.3,08,37,571 నగదు, 13 గ్రాముల బంగారం, 1018 గ్రాముల వెండిని భక్తులు కానుకలుగా సమర్పించినట్లు శ్రీమఠం అధికారులు తెలిపారు.

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

మందుల కొరతపై వైద్య సిబ్బందిని ఆరా తీస్తున్న కలెక్టర్

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టరు డా.ఎ.సిరి మంగళవారం మండలంలో పర్యటించారు. ఆమెకు ప్రజలు సమస్యల గోడు వెళ్లబోసుకొన్నారు. కలెక్టరు ముందుగా పెద్దకడబూరు దళితవాడలో పర్యటించగా స్థానికులు తాగునీరు, మురుగు కాల్వలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టరుకు విన్నవించారు. స్పందించిన కలెక్టరు తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి సాయికుమార్‌ను ఆదేశించారు. పంచాయతీల్లో సమస్యలపై ఎందుకు పురోగతి సాధించడం లేదని ఎంపీడీవో ప్రభావతిదేవిని ప్రశ్నించారు. అనంతరం ఆమె స్థానిక పీహెచ్‌సీని సందర్శించి అక్కడి సమస్యలపై ఆరా తీశారు. నిలిచిపోయిన ఇళ్లను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని హౌసింగ్ పీడీ చిరంజీవిని ఆదేశించారు.

అప్పుల భయంతో ఆత్మహత్య

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని కల్లూరు పోలీసుకాలనీకి చెందిన అనంతకుమార్ (50) అప్పుల భయంతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. తనకు సుపరిచితురాలైన ఓ మహిళకు పూచీపడి సిద్ధేశ్వర రెడ్డి వద్ద రూ.1.50 లక్షలు అప్పు ఇప్పించారు. ఆమె వడ్డీ సరిగా చెల్లించకపోవడంతో ఇతనే కట్టేవారు. సిద్ధేశ్వరరెడ్డి అసలు, వడ్డీ రెండూ కట్టాలని ఒత్తిడి చేయడంతో సోమవారం పురుగుల మందు తాగి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు.

అభయమాల

కోరిన కోరికలు తీర్చుతున్న మల్లన్న

ఆత్మకూరు, శ్రీశైలం నంది సర్కిల్, న్యూస్‌టుడే: భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో భక్తి ముఖ్యమైనది. నమ్మిన వారి కొంగు బంగారమై శ్రీగిరిపై వెలసిన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునులపై భక్తులకు అపార నమ్మకం. రాజుల కాలం నుంచే నల్లమల శివనామ స్మరణతో మార్మోగుతోంది. భగవంతునిపై నమ్మకం ఉంచి భక్తులు తమ కోర్కెలు తీర్చుకునేందుకు మాల వేసుకొని మండల దీక్ష బూనుతున్నారు. అచంచల దీక్షతో అడవి మార్గంలో పాదయాత్ర చేపడుతున్నారు. భక్తుల మనోభావాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

సంతానం కోసం దీక్ష చేపట్టా

- బజారి, దైవందిన్నె, ఎమ్మిగనూరు

మొదట్లో పెళ్లి కావాలని నాలుగేళ్లు శ్రీశైలానికి పాదయాత్ర చేశాను. పెళ్లై మూడేళ్లయినా పిల్లలు పుట్టకపోవడంతో సంతానం కోసం శివదీక్ష చేపట్టాను. మరుసటి ఏడాది కొడుకు పుట్టాడు. అప్పటి నుంచి 12 ఏళ్లుగా మాల వేస్తున్నాను. మొత్తం 16 ఏళ్లుగా పాదయాత్ర చేస్తున్నాను. పంటలు బాగా పండి ఆర్థికంగా స్థిరపడ్డాను. దేవునిపై నమ్మకంతో ఏటా మాల ధరించి పాదయాత్ర చేస్తున్నాను.

ఆర్థికంగా స్థిరపడ్డా

- కొత్తపల్లి చిన్న నాగన్న, కంపదహాల్, సిబెళగల్

మాది ఉమ్మడి కుటుంబం. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అన్న పెద్ద నాగన్న మూడేళ్లు శివమాల వేశారు. వ్యవసాయ పనులు చేస్తూ రోజు గుడికి వెళ్లటం ఇబ్బందిగా ఉండటంతో ఆ బాధ్యత నేను తీసుకున్నాను. 28 ఏళ్లుగా మాల వేస్తున్నాను. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయాయి. మూడు ఇళ్లు కట్టుకొని.. మూడెకరాల పొలం కొన్నాం. ఉమ్మడి కుటుంబంలో పిల్లలు ఏడుగురికి పెళ్లిళ్లు చేశాం. మాల వేశాక అన్ని కలిసొచ్చాయి. ఆర్థికంగా స్థిరపడ్డాం.

కొడుకు పుట్టాలని.. -రాముడు, బాపలదొడ్డి, పెద్దకడబూరు మండలం



కొడుకు పుట్టాలని శివ దీక్ష చేపట్టాను. ఏడాదికి కొడుకు పుట్టాడు. అప్పట్లో ఊర్లో నేనొక్కడినే మాల వేశాను. మరుసటి ఏడాది 8 మంది నాతో కలిసి మాల వేశారు. ఇప్పుడు 24 మంది గ్రామంలో మాల వేశారు. మాల వేశాక ఆర్థికంగా కలిసొచ్చింది. ఆరోగ్య సమస్యలు తగ్గాయి. అమ్మ గుండె నొప్పితో బాధపడేది. మందులు వాడటంతో దేవుని దయవల్ల ఆరోగ్యం కుదుటపడింది. దేవునిపై నమ్మకంతో 20 ఏళ్లుగా మాల వేస్తూనే ఉన్నాను.

అనుకున్న కోరికలు నెరవేరాయి

- చంద్రశేఖర్‌రెడ్డి బూదూరుగ్రామం, మంత్రాలయం

శివయ్యపై నమ్మకంతో ఆరేళ్ల పాటు మాల వేశాను. మొదట్లో సొంత ఇల్లు కట్టాలని, పిల్లల పెళ్లిళ్లు కావాలని 2004 నుంచి మూడేళ్లపాటు మాల వేశాను. పాదయాత్ర చేసి కోర్కెల కొండపై రాళ్లుపేర్చి మొక్కుకున్నాను. దేవుని దయంతో కొడుకుతో పాటు ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు జరిగాయి. కొడుక్కి బెంగళూరులో ఉద్యోగం వచ్చి అక్కడ స్థిరపడటంతో మేము అక్కడికి వెళ్లాం. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అన్ని బాగున్నాయి.

అగ్గిపెట్టెతో ఆటలు.. విద్యార్థినికి తీవ్ర గాయాలు

☛ ప్రభుత్వ బడిలో ఘటన.. హెచ్‌ఎం సస్పెన్షన్

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి హీనా

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కర్నూలు నగరం పాతబస్తీలోని చిన్న అమ్మవారిశాల సమీపంలో ఉన్న నగరపాలక ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో 3వ తరగతి విద్యార్థిని హీనా తీవ్రంగా గాయపడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 9న ప్రమాదం జరగగా.. ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలోనే ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించి గుట్టుచప్పుడు కాకుండా విద్యార్థినిని ఇంటికి పంపివేశారు. పరిస్థితి విషమంగా ఉండటంతో తల్లిదండ్రులు అదేరోజు సాయంత్రం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రస్తుతం బాలిక చికిత్స పొందుతోంది. బాధిత కుటుంబ సభ్యులు, విద్యాశాఖ అధికారులు తెలిపిన వివరాల మేరకు.. సోమవారం మధ్యాహ్నం నలుగురు పిల్లలు కలిసి పాఠశాల ఆవరణలో చిత్తు కాగితాలను కాల్చేందుకు వంటగది నుంచి అగ్గిపెట్టె తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. ఓ విద్యార్థి అగ్గిపుల్ల వెలిగించగా నిప్పురవ్వలు ఎగసి హీనా దుస్తులపై పడ్డాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో శరీరం కొంతభాగం కాలిపోయింది. ఇదే పాఠశాల ఆవరణలో పొట్టిశ్రీరాములు ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, పట్టణ ఆరోగ్యం కేంద్రం ఉన్నాయి. ఈ పాఠశాల ఎదుట నిత్యం జన సంచారం అధికంగా ఉంటుంది. అంతమంది ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నా సకాలంలో ప్రమాదాన్ని గుర్తించలేకపోయారు. విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారులు కర్నూలు అర్బన్ ఎంఈవో రహిమాన్‌తో విచారణ చేయించారు. దీనిపై డీఈవో సుధాకర్ మాట్లాడుతూ.. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి హెచ్‌ఎం జాన్సన్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రధానోపాధ్యాయులకు సూచనలు ఇచ్చామన్నారు.

ఎంఈవోలకు సంజాయిషీ నోటీసులు

పాతబస్తీలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో జరిగిన ప్రమాద ఘటనకు సంబంధించి డీఈవో సుధాకర్ మంగళవారం ఎంఈవోలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో 3వ తరగతి విద్యార్థిని గాయపడిన విషయం తెలుసుకోకపోవడంతో క్రమశిక్షణ చర్యల కింద ఎంఈవో-1 కె.నాగచౌడయ్య, ఎంఈవో-2 అబ్దుల్ రహిమాన్‌కు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/ శాఖ): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డి.నెం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ - 520002.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-I, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి - 400708. నమోదిత కార్యాలయం: 'త్రిషూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) మరియు 9(1)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

[illegible]

ఆస్తి వివరము

[illegible]

https://www.axisbank.com/auction-retail

https://www.bankeauctions.com

తేదీ: 11-02-2026
స్థలం: నంద్యాల

సం/- అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

పవర్ లిఫ్టింగ్‌లో వీరన్న ప్రతిభ

☛ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న యువకుడు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో చాలా మంది యువత పోటీపడి మరి జిమ్‌లో ఎక్కువ గంటలు కసరత్తు చేస్తున్నారు. పోటీల్లో పాల్గొనేందుకు శరీరదారుఢ్యం పెంచుకుంటున్నారు. వారిలో ఓ యువకుడు 12 ఏళ్లుగా జిమ్‌లో కఠోర కసరత్తు చేసి పవర్ లిఫ్టింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపుతున్నాడు.

రోజూ నాలుగు గంటల సాధన

నంద్యాల పట్టణం బైరమల్ వీధికి చెందిన యాదవరావు, ఇందుబాయి దంపతుల కుమారుడు వీరన్న స్వామి. పవర్ లిఫ్టింగ్ క్రీడలో రాణిస్తున్నాడు. తండ్రి దర్జీగా పని చేస్తున్నారు. 10వ తరగతిలోనే చదువుకు దూరమయ్యారు. దేహ దారుఢ్యంపై ఆసక్తితో స్థానిక హనుమాన్ వ్యాయామశాలలో శిక్షణ తీసుకుంటూ అనేక పోటీలో పాల్గొన్నాడు. రోజు క్రమం తప్పకుండా నాలుగు గంటల పాటు సాధన చేస్తూ పలు పోటీల్లో పాల్గొని జాతీయస్థాయిలో పతకాలు అందుకుంటున్నాడు.

ఆర్థికంగా ఆదుకుంటే మేలు

- వీరన్న స్వామి

పట్టణంలోని నందమూరినగర్‌లోని బేకరీలో కేక్ మాస్టర్‌గా పని చేస్తూ రోజు రూ.600 సంపాదిస్తున్నాను. ఆ డబ్బుతో ఇంటిని నడుపుతూ సమయం ఉన్నప్పుడు సాధన చేస్తున్నాను. శిక్షణ సమయంలో సరైన పోషకాహారం తీసుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయి. ప్రభుత్వ సహాయం అందితే మరింతగా రాణించి దేశానికి, రాష్ట్రానికి పేరు తీసుకొస్తాను. అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు నిత్యం సాధన చేస్తున్నాను.

పోటీల్లో ప్రతిభ

- 2019 ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 74 కిలోల విభాగంలో జాతీయస్థాయిలో రెండో స్థానంలో నిలిచారు.
- 2020 ఆదోనిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలో పవర్ లిఫ్టింగ్ 74 కిలోల విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు.
- 2022 విశాఖపట్నంలో జరిగిన ఏపీ స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటీలో బెంచ్ ప్రెస్‌లో ఓపెన్ ఛాంపియన్‌షిప్ 74 కిలోల విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు. దీంతో నిర్వాహకులు ఏపీ స్ట్రాంగ్ మెన్ బిరుదును ప్రదానం చేశారు.
- 2022 నంద్యాల రాష్ట్ర స్థాయిలో బెంచ్ ప్రెస్‌లో మొదటి స్థానంలో నిలిచాడు.
- 2023 జనవరిలో విశాఖపట్నంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం.
- 2023 ఆదోనిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించి స్ట్రాంగ్ మెన్ బిరుదు అందుకున్నాడు.
- 2024 హిమాచల్‌ప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకున్నాడు.
- 2024 నేపాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయస్థాయి పోటీల్లో బంగారు, రెండు వెండి పతకాలు అందుకున్నాడు.
- 2025 నేపాల్‌లోనూ పతకం అందుకున్నాడు.

డ్రైవింగ్ పనులకెళ్లి.. మృత్యుఒడికి

బొజ్జప్ప (పాత చిత్రం)

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ట్రాక్టరు డ్రైవింగ్ పనికి వెళ్లిన బొజ్జప్ప(58) అదే ట్రాక్టరు కింద పడి మృత్యుఒడికి చేరిన విషాద సంఘటన మంగళవారం సాయంత్రం ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో జరిగింది. పోలీసులు, మృత్యుఒడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. హాళగుంద మండలం గజ్జహళ్లి గ్రామానికి చెందిన బొజ్జప్పకు భార్య నాగవేణి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. బొజ్జప్ప కుటుంబం కొంత కాలంగా ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో నివాసం ఉంటున్నారు. బొజ్జప్ప ట్రాక్టరు డ్రైవరుగా పని చేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ క్రమంలో కంకరలోడు తెచ్చేందుకు ట్రాక్టరు నడుపుకొంటూ వెళ్తుండగా.. ప్రమాదవశాత్తు ట్రాక్టరు బోల్తాపడటంతో బొజ్జప్ప అదే ట్రాక్టరు కిందపడి, అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఇస్వీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహానికి పంచనామా నిర్వహించి శవపరీక్ష నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయి కన్నీరుమున్నీరుగా విలపించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Vehicle for Sale Bharat Benz Model 2024 AP39VE3947, KIA Sonet Model 2023 AP40AM1016, KIA Carens Model 2024 AP40EM2400, KIA Seltos Model 2025 TS338535 and Eicher 3019 Model 2024 AP39UV5958 for Details Contact. Sundaram Finance Limited, Kurnool. ✆ 94409 09740.

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

JOBS

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం రూ.10,000/- ల నుండి 15,000/- నో టార్గెట్. మంచి కమీషన్. 63055 97809.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

సెలవుపై పురపాలక కమిషనర్

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పురపాలక సంఘం కమిషనర్ కృష్ణ అష్వాద్ ఐదు రోజుల పాటు సెలవుపై వెళ్లారు. ఈ నెల 9వ తేదీన ఆయన బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం నుంచి 14వ తేదీ వరకు సెలవు పెట్టినట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి. వ్యక్తిగత కారణాలతో సెలవుపై వెళ్లినట్లు సమాచారం, తిరిగి 16న విధుల్లో చేరుతారని కార్యాలయ వర్గాలు తెలిపాయి.

భూసార పరీక్షలతో రైతుకు మేలు

మద్దికెర, న్యూస్‌టుడే: ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల సాగు సమయంలో అవసరమైన మేరకే రసాయనిక ఎరువులు వినియోగిస్తే.. పెట్టుబడి తగ్గుతుందని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిణి సునీత, వ్యవసాయ అధికారి రవి సూచించారు. మద్దికెర వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం వారు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

భక్తులపై లాఠీఛార్జి హేయం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీశైలంలో శివస్వాములపై పోలీసులు లాఠీఛార్జి చేయటం హేయమైన చర్య అని భాజపా పత్తికొండ నియోజకవర్గ కో-కన్వీనర్ గోవర్ధననాయుడు అన్నారు. ఎంతో భక్తితో పాదయాత్రగా దూరం నుంచి స్వామి దర్శనానికి వచ్చిన వారిపై దాడులు చేయటం దుర్మార్గమన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని ఎస్కేడీ కాలనీలోని సాయిబాబానగర్‌లో ఉదయం వేళ రహదారులు ఊడ్చి, చెత్త ఎత్తకుండా.. అలాగే వదిలేస్తున్నారు. – శ్రీ గౌడ్, ఆదోని

✔: ప్రజారోగ్య విభాగం సిబ్బందికి సూచించి, సమస్య పరిష్కరిస్తాం. – నాగేంద్రసాదన్, సహాయ కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని ఎలక్ట్రిక్ కార్యాలయం సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న ఫుట్‌పాత్ డ్రైన్‌పై సిమెంట్ దిమ్మెలు పగిలిపోయి ప్రమాదకరంగా మారాయి. – రాజు, ముకుంద రుడు ✔: సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం. – జిలాని, పంచాయతీ కార్యదర్శి, ఆలూరు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: గ్రామంలోని చెన్నకేశవ ఆలయానికి ఎదురుగా ఉన్న వాటర్ సమీపంలోని తాగునీటి మినీ ట్యాంక్ పాడైపోయి అపరిశుభ్రంగా మారింది. – గ్రామస్థులు, ఆర్.మండగిరి ✔: శుభ్రం చేయించి, నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటాం. – స్వాతి, పంచాయతీ కార్యదర్శి

హొళగుండ, న్యూస్‌టుడే: ?: హొళగుండ కర్ణమాగి ఎస్ఎస్ ట్యాంక్ నుంచి వందవాగిలి గ్రామానికి తాగునీటి సరఫరా చేసే పైప్‌లైన్ లీకవుతోంది. – రంగప్ప, వందవాగిలి ✔: సిబ్బందిని పంపి, లీకేజీ అరికట్టేలా చూస్తాం. – రామ్‌నీలా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, హొళగుండ

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని పెద్ద మసీదు దారి గుంతలు పడి అధ్వానంగా మారింది. మరమ్మతులు చేపట్టాలి. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – పాపయ్య, మద్దికెర

✔: పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. – వెంకటేశ్వర్లు, ఏఈ, మద్దికెర

హులేబీడు.. మతసామరస్యం చూడు

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరు మండలం హులేబీడు గ్రామంలోని సయ్యద్ హీరామొహిద్దీన్ సాహెబ్ దర్గా హిందూ, ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. వందల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ దర్గాకు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక నుంచి కూడా భక్తులు వస్తుంటారు. ఏటా శివరాత్రి పర్వదినానికి మూడు రోజుల ముందు ఉరుసు వైభవంగా నిర్వహిస్తారు. ఈ నెల 12 నుంచి ఉత్సవాలు ప్రారంభంకానున్నాయి.

● సుమారు 500 ఏళ్ల కిందట అరబ్ దేశానికి చెందిన హీరామొహిద్దీన్ రహమతుల్లా సాహెబ్ దేశ సంచారం చేస్తూ.. హులేబీడుకు వచ్చారు. కొన్నేళ్ల పాటు గ్రామంలో ఉంటూ ఆధ్యాత్మిక బోధనలు చేస్తూ.. అక్కడే సజీవ సమాధి అయ్యారు. ఆయన సజీవ సమాధి అయిన చోటే అప్పట్లో గ్రామస్థులు దర్గాను నిర్మించారు. ప్రతి గురువారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి దర్గాను సందర్శించి మొక్కులు తీర్చుకుంటారు.

హులేబీడులో హిరామొహిద్దీన్ దర్గా

ఉత్సవాలకు బంధుమిత్రులను ఆహ్వానిస్తారు.

ఆయన పేరుతోనే..

గ్రామంలో మొదీన్‌సాబ్, చిన్న మొదీన్, పెద్ద మొదీన్, మొదీనమ్మ.. అనే పేర్లే అధికంగా వినిపిస్తాయి. హీరా మొదీన్ దర్గా ఉండటంతో గ్రామంలో చాలా మంది ఆ పేరే పెట్టుకుంటున్నారు. హిందు, ముస్లిం అనే తేడా లేకుండా.

రేపటి నుంచి మొదలు

హీరామొహిద్దీన్ ఉరుసు ఉత్సవాలు ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తారు. నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. 12వ తేదీన గంధం, 13న ఉరుసు, 14న జియారత్ కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయి.

హొన్నూరు వలి ఉత్సవం

కరిదేముల(దేవనకొండ), న్యూస్‌టుడే: కరిదేముల గ్రామంలో వెలసిన హజరత్ హొన్నూరు వలి ఉరుసు మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఏర్పాట్లు పూర్తిచేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికే దర్గాను విద్యుద్దీపాలతో అలంకరించారు. ఉత్సవం తిలకించేందుకు బళ్లారి, పత్తికొండ, ఆదోని, కర్నూలు ప్రాంతాల నుంచే కాక తెలంగాణ, మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

పునాదులకు అవినీతి బీటలు

☛ నాసిరకంగా భవన నిర్మాణ పనులు ☛ పలు చోట్ల ఇదే పరిస్థితి

పత్తికొండ, మద్దికెర, తుగ్గలి, న్యూస్‌టుడే: ప్రభుత్వ భవనాలకు అవినీతి బీటలు తప్పడం లేదు. కనీసం ప్రారంభం కూడా గడవకముందే పునాదులు చెదురుతున్నాయి. గోడలకు పెద్ద పెద్ద పగుళ్లు ఏర్పడి, భయాందోళనకు గురిచేస్తున్నాయి. రూ.లక్షలతో చేపట్టిన నిర్మాణాల్లో నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజలకు సేవలందించాల్సిన భవనాలు భయాందోళన కలిగిస్తున్నాయి. పత్తికొండ నియోజకవర్గంలోని పలు మండలాల్లోని భవనాల దుస్థితి ఇది.

పత్తికొండలోని ఆర్డీవో కార్యాలయ భవనం ఇది. రూ.78 లక్షలతో తహసీల్దారు కార్యాలయం కోసం నిర్మించారు.

ఆపై పత్తికొండను డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయడంతో ఈ భవనంలో ఆర్డీవో కార్యాలయం నిర్వహిస్తున్నారు. ప్రారంభంలోనే పునాదుల్లో పగుళ్లు ఏర్పడినా ఎవరూ పట్టించుకోలేదు. ఇష్టారాజ్యంగా పనులు పూర్తిచేశారు. అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

అవినీతి భూకంపం వల్ల ఏర్పడిన పగుళ్లు ఇవి. నాసిరకం నిర్మాణంతో భవనం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. తుగ్గలిలో రూ.22లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనం ఇది. పునాదులు చెదురుతున్నాయి. భవనం చుట్టూ ఇలాంటి పగుళ్లు రావడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటం, గుత్తేదారు కనీస ప్రమాణాలు పాటించకపోవడంతో నిర్మించిన కొన్నేళ్లకే ఈ స్థితికి చేరుకుందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కనీస మరమ్మతులు కూడా చేపట్టడం లేదని తెలిపారు.

పాలిటెక్నిక్ పరీక్ష కేంద్రాల పెంపు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష (పాలిసెట్-2026) పరీక్ష కేంద్రాలను పెంచుతున్నట్లు ఆదోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, కో-ఆర్డినేటర్ డాక్టరు సి.చిన్నపురెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఆదోని పట్టణంతో పాటు ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ పట్టణాల్లో పాలిసెట్-2026 ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కేంద్రాలు పెంచుతూ సాంకేతిక విద్యా శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉపాధి హామీ పరిరక్షణకు యాత్ర

వెల్దుర్తి, న్యూస్‌టుడే: గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బజారన్న అన్నారు. స్థానిక పాతబస్టాండు సమీపంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఖాదర్‌బాషా అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వీబీ జీరామ్ జీగా పేరు మార్చడం సరికాదన్నారు. మహాత్మ గాంధీ పేరును పునరుద్ధరించాలని పేర్కొన్నారు. ఇందు కోసం ఈ నెల 16, 17న పత్తికొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిల పర్యటిస్తున్నారన్నారు. ఈ యాత్రను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బతుకన్న, ఖాజాహుషేన్, ఖాద్రిబాషా, లాజర్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఆ దారిలో ప్రయాణం నరకం

హొళగుంద నుంచి ఆదోనికి వెళ్తే ఇంటికి క్షేమంగా తిరిగి వస్తామనే నమ్మకం లేకుండా పోయిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దారంతా గుంతలు పడటంతో పాటు కొన్ని చోట్ల కోతకు గురైంది. రాకపోకలు సాగించాలంటే అవస్థలు తప్పడం లేదు. ఈ దారిలో బస్సులు నడపలేక.. రూట్ మారుస్తున్నారు. దీంతో గ్రామస్థులు, విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. చోదకులకు నడుము నొప్పి, ఇతర సమస్యలతో అనారోగ్యం బారిన పడుతున్నారు. వర్షకాలం వచ్చే లోపు రహదారి నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

బండరాయి ప్రమాదాన్ని ఆపేనా

పత్తికొండ-హోసూరు ప్రధాన రహదారి నుంచి ఆలయానికి వెళ్లే మార్గంలో హంద్రీనీవా ప్రధాన కాలువ పక్కన పలు విద్యుత్తు స్తంభాలు ఓ వైపు వాలి ఉన్నాయి. ఇక్కడ బండరాయికి ఆనుకొని ఉన్న విద్యుత్తు స్తంభం ప్రమాదరకంగా ఉంది. సంబంధిత అధికారులు వీటిపై దృష్టి సారించకపోతే నేలకూలే ప్రమాదం ఉంది. అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సమీప పొలాల రైతులు, భక్తులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పత్తికొండ గ్రామీణం

దేవమ్మవ్వకు నైవేద్యం

ఆలూరు కోటవీధిలోని దేవమ్మవ్వ ఆలయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా అభిషేకాలు, అర్చనలు, హోమాలు చేశారు. దేవమ్మవ్వ విగ్రహాన్ని వివిధ రకాల పూలతో అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు పట్టు వస్త్రాలు ధరించి, పెరుగన్నం తదితర నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. – న్యూస్‌టుడే, ఆలూరు

గూళ్యం.. జోడు రథోత్సవానికి సిద్ధం

గూళ్యం గ్రామంలో గురుశిష్యులైన సిద్ధేశ్వర, గాదిలింగేశ్వరస్వామి జోడు రథోత్సవం ఈ నెల 22న జరగనుంది.

ఇందులో భాగంగా రథాలకు ప్రత్యేక రంగులద్దే పనులు చేపట్టారు. ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేస్తున్నారు. ఆలయం లోపలి భాగంలో రంగులు వేస్తున్నారు. జాతర దగ్గరపడుతుండటంతో రంగులరాట్నం, వివిధ యంత్రాలతో నడిచే వినోద సాధనలు ఇప్పటికే చేరుకున్నాయి. మిఠాయి దుకాణాలు ఏర్పాటు చేసేందుకు వివిధ గ్రామాల వ్యాపారులు స్థలం లీజుకు తీసుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయనున్నట్లు ఆలయ కమిటీ నిర్వహణాధికారి రాధాకృష్ణ తెలిపారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

టీబీ ముక్త్ భారత్‌గా తీర్చిదిద్దుదాం

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: రాబోయే వంద రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా టీబీ ముక్త్ భారత్‌గా తీర్చిదిద్దేందుకు అందరం కృషి చేద్దామని వైద్యాధికారులు ఉదయ్‌శంకర్, పృథ్వీరాజ్, షహనాజ్ బేగం తెలిపారు. స్థానిక అర్బన్ ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలనపై సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిబ్బంది బాబురాజు, జ్ఞానేశ్వరి, మేరీఅరుణ, తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాల మధ్య రీసర్వే చిచ్చు

జొన్నగిరి(తుగ్గలి), న్యూస్‌టుడే: జొన్నగిరి గ్రామంలో మంగళవారం అధికారులు రీసర్వే చేపట్టారు. పొలం సరిహద్దుల విషయంలో రైతులు మల్లికార్జున, పుల్లన్న కుటుంబాలు మధ్య మంగళవారం గొడవ జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. రెండు కుటుంబాలు మధ్య చాలా కాలంగా పొలం వివాదం కొనసాగుతోందని తెలిపారు. రీ-సర్వే సయమంలో ఇరువురు రైతులు గొడవ పడటంతో పంచాయితీ ఠాణాకు చేరింది.

జాతీయ లోక్‌అదాలత్‌తో సత్వర న్యాయం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ లోక్‌అదాలత్‌తో సత్వర న్యాయం పొందొచ్చని ఆదోని జిల్లా రెండో అదనపు జడ్జి సుధ, సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ అన్నారు. ఆదోని జిల్లా కోర్టులో మంగళవారం సాయంత్రం జాతీయ లోక్‌అదాలత్‌పై పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆదోని కోర్టులో మార్చి 14న జరుగు జాతీయ లోక్‌అదాలత్‌ను జయప్రదం చేయాలని వారు కోరారు. సమావేశంలో ఆదోని మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుభాష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అర్చన, డీఎస్పీ హేమలత, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా రెండో అదనపు జడ్జి సుధ

ఓటరు జాబితాలో లోటుపాట్లు ఉండరాదు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఓటరు జాబితాను పక్కాగా తయారు చేయాలని ఆదోని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్ అన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్(సర్) కార్యక్రమంపై బీఎల్‌వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. బాధ్యతగా అందరూ పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఆదోని తహసీల్దారు శేషఫణి, ఎన్నికల ఉప తహసీల్దారు గాయత్రి, ఉప తహసీల్దారు బాబు, ఆదోని పురపాలక అధికారి శిరీష, బీఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్

ఆత్మ మాజీ ఛైర్మన్ మృతికి నివాళి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: మాజీ ఆత్మ ఛైర్మన్, ఆదోని మార్కెట్‌యార్డు మాజీ వైఎస్ ఛైర్మన్ ఫక్రుద్దీన్ మృతికి పలువురు తెదేపా నాయకులు నివాళి అర్పించారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆదోనిలో తెదేపా బాధ్యుడు మీనాక్షినాయుడు, సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పంపాపతి, తదితరులు ఫక్రుద్దీన్ మృతదేహానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

సుంకాలు రద్దు చేయాలి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తిలో చిరువ్యాపారుల నుంచి వసూలు చేసే సుంకాలను రద్దు చేయాలని చిన్న వ్యాపారుల జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు కోరారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో చిరువ్యాపారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. తమ సమస్యల పరిష్కారానికి ఈ నెల 12న చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అనిల్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మాధవస్వామి, బషీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పది నమూనా పరీక్షలు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థుల్లో తుది పరీక్షల భయం పోగొట్టేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజ్ఞా వికాసం పేరిట మోడల్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఎక్సైజ్ సీఐ సైదుల్ అన్నారు. ఆదోని పట్టణంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోడల్ పరీక్షలు నిర్వహించారు. సీఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు మోడల్ పరీక్షల ప్రశ్నాపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు సంజయ్, కార్యదర్శి శశిధర్, నాయకులు జగన్, యశ్వంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యం పెంచుకోవాలి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ప్రస్తుతం ప్రపంచమంతా ఏఐ చుట్టూ తిరుగుతోందని, విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలని అనతపురం హిమాలయన్ విశ్వవిద్యాలయం పూర్వపు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వేణుగోపాల్‌రావు అన్నారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం వాణిజ్య శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఏఐపై భవిష్యత్తు ప్రణాళిక అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టరు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం.. భక్తులకు అన్నదానం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: అధ్యాత్మిక సేవలో దాతలు, భక్తులు పాలు పంచుకుంటున్నారు. పంచాక్షరి నామం స్మరిస్తూ.. శివ భక్తులకు అన్నదానం చేస్తున్నారు. ఆదోని మండలం మండిగిరి పంచాయతీ పరిధిలోని బైపాస్ రహదారిలో ఏటా అన్నదాన శిబిరం ఏర్పాటు చేసి, మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం పాదయాత్ర భక్తులకు 15 ఏళ్లుగా అన్నదానం చేస్తున్నారు. నిర్వాహకుల సొంత ఖర్చులతో పాటు దాతల సహకారం ఏటా నిర్విరామంగా ఈ క్రతువును కొనసాగిస్తున్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి కొనసాగిస్తున్నారు. రోజూ ఉదయం 6.30 గంటల నుంచి రాత్రి వరకు అల్పాహారం, భోజన వసతి కల్పిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మహర్షి విజయ్‌కుమార్, జగన్, ఈరన్నగౌడు, భీమన్న, చెన్నబసయ్య, చంద్రయ్య, ఎర్రిస్వామి, మౌనయ్య, వెంకటేశ్ తదితరులు తెలిపారు. భక్తులకు అన్నదానం చేయడం.. పరమేశ్వరునికి సేవ చేసినట్లుగా భావిస్తున్నామని వారు పేర్కొంటున్నారు.

ఆదోని బైపాస్ రహదారిలో అన్నదాన శిబిరం

ఆదోనిలో క్రికెట్ క్రీడాకారుల ఎంపిక పోటీలు

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఆదోని క్రికెట్ అసోసియేషన్ ఉప కేంద్రంలో ఈ నెల 14న క్రీడాకారుల ఎంపిక పోటీలు జరుగుతాయని కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి దేవేంద్ర గౌడు, ఆదోని అసోసియేషన్ అధ్యక్షుడు విట్టా రమేశ్ తెలిపారు. కర్నూలు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-19, అండర్-23, సీనియర్స్ క్రీడాకారుల జిల్లా స్థాయి జట్ల ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల క్రికెట్ క్రీడాకారులు తమ ప్రతిభను పరీక్షించుకునేందుకు ఈ ఎంపిక పోటీలకు హాజరుకావాలని తెలిపారు. క్రీడాకారులు తమ జన్మదినం, ఆధార్ కార్డు, వ్యక్తిగత క్రికెట్ కిట్, వైట్ అండ్ వైట్ దుస్తులతో హాజరుకావాలన్నారు.

ప్రసంగిస్తున్న క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విట్టా రమేశ్

ఉద్యానవనం అభివృద్ధి చేయాలని వినతి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని రాంజల రోడ్డులోని ఉద్యానవనంలో అభివృద్ధి పనులు చేపట్టాలని హౌసింగ్ బోర్డు కాలనీ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్సీ బి.టి.నాయుడును కలిసి విన్నవించారు. అసోసియేషన్ కన్వీనర్ సత్యనారాయణ, కో-కన్వీనర్ అంపయ్య, సలహాదారు కట్టా స్వామిదాసు మాట్లాడుతూ.. ఉద్యానవనంలో వాకర్స్ ట్రాక్, పిల్లల ఆటల సామగ్రి ఏర్పాటు చేయడంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. పురపాలక కమిషనరుతో మాట్లాడి అభివృద్ధి పనులు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సభ్యులు ఖాదర్, ఈరన్న శెట్టి, జగదీశ్, ఈరన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేస్తున్న హౌసింగ్ బోర్డు కాలనీ వాసులు

ఆలూరులో దీక్షల విరమణ

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా ఏర్పాటుకు తమ పార్టీ కట్టుబడి ఉంటుందని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. ఆలూరులో జిల్లా సాధన రిలే నిరాహార దీక్షలు 61వ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం దీక్షల విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామానికి వచ్చిన సీఎం చంద్రబాబును కలిసి, వినతిపత్రం ఇచ్చేందు వెళ్లిన వారిని పోలీసులు అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలోని ఆదోని ఐకాస ఆదోని నాయకులు రఘురామయ్య, అశోకానంద రెడ్డి, కృష్ణమూర్తి, గోపాల్‌ఆచారి మాట్లాడారు. కార్యక్రమంలో ఆలూరు ఐకాస నాయకులు కత్తి రామాంజినేయులు, భూపేష్, ఎల్లప్ప, చంద్రకాంత్‌రెడ్డి, పూల రామాంజినేయులు, కొట్టాల రాజు మహేష్, మహేంద్ర, దాదా, మార్పు సంస్థ ప్రతినిధి వేమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దీక్షాశిబిరంలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి

శిరస్త్రాణం రక్షణ కవచం.. ప్రయాణం క్షేమం

☛ మద్యం మత్తుతో ముప్పే ☛ 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహన చోదకులు చాలా మంది శిరస్త్రాణం (హెల్మెట్) ధరించకుండా వాహనాలు నడుపుతున్నారని, ఇది ప్రమాదమని ట్రాఫిక్ సీఐ అబ్దుల్‌గౌస్ తెలిపారు. ఆదోని-ఎమ్మిగనూరు జాతీయ రహదారిపై ద్విచక్రవాహన చోదకులను ఆపి.. రహదారి పక్కన నిలబెట్టి అవగాహన కల్పించారు. శిరస్త్రాణం ప్రాణాలు కాపాడుతుందని, మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో పట్టుబడితే రూ.10వేలు జరిమానా, జైలు శిక్ష పడుతదన్నారు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు 18 ఏళ్ల వయసు దాటిన తర్వాతే వాహనాలు ఇవ్వాలని.. అలాకాకుండా మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా తప్పదన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు, హోంగార్డులు విరుపాక్షి, జిలానీ పాల్గొన్నారు.

మద్దికెర, న్యూస్‌టుడే: మద్యం మత్తులో వాహనాలు నడిపి, ప్రమాదాలు జరిగితే.. మీపై ఆధారపడిన కుటుంబాలు వీధిన పడతాయని మద్దికెర ఎస్సై హరిత అన్నారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనచోదకులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రయాణంలో మనం చేసే పొరపాట్లు ఇతరులకు ప్రాణసంకటం కారాదన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై శంకర్, సిబ్బంది రవినాయక్, జహీర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సాధించే వరకు పోరాటం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 87వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఆదోని ఆటోడ్రైవర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీరాములు, పాండు, లక్ష్మీనారాయణ, గోపి, జె.లక్ష్మీనారాయణ, సత్య, వెంకటేశ్, వీరేశ్, రామాంజి తదితరులు కూర్చొని మద్దతు తెలిపారు. ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, వీరేశ్ తదితరులు మాట్లాడారు. ఆదోని జిల్లా సాధించే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు.

దీక్షలో ఆదోని ఆటోడ్రైవర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు

పెద్దహరివాణం మండలం ఏర్పాటు చేయాలని విన్నపం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: పెద్ద హరివాణం మండలం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విన్నవిస్తామని శివస్వాములు తెలిపారు. గ్రామంలో శివస్వాములు మంగళవారం ప్రత్యేక పూజలు చేసి, ఊరేగింపు నిర్వహించారు. ఇరుముడి ధరించి శ్రీశైలం బయల్దేరి వెళ్లారు. వెంకటాపురం నుంచి శ్రీశైలం వరకు పాదయాత్ర చేసి, పెద్దహరివాణం మండలం ఏర్పాటు చేయాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తామని భక్తులు వెల్లడించారు.

పెద్దహరివాణం గ్రామంలో శివ స్వాముల ర్యాలీ

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

రామలింగేశ్వరుని హుండీ ఆదాయం రూ.2.8 లక్షలు

ఆలయంలో హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

గురజాల(నందవరం), న్యూస్‌టుడే: మహా శివరాత్రిని పురస్కరించుకొని గురజాల రామలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి హుండీని లెక్కించారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి కమలాకర్ ఆధ్వర్యంలో హుండీ లెక్కించినట్లు పేర్కొన్నారు. హుండీ ద్వారా రూ. 2,82,171 ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో రాంప్రసాద్ తెలిపారు. గతేడాది కంటే ఈ ఏడాది ఆదాయం రూ.10 వేల వరకు తగ్గిందన్నారు.

అభివృద్ధికి ముఖ్యమంత్రి వరాలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలుగొట్ల గ్రామసభలో ఎమ్మిగనూరు అభివృద్ధికి వరాలు జల్లు కురిపించారని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో మంగళవారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఆర్డీఎస్ కుడి కాలువ పూర్తి చేసే బాధ్యతను ముఖ్యమంత్రి తీసుకున్నారన్నారు. చేనేతల సంక్షేమానికి బనవాసి వద్ద ఇంటిగ్రేటెడ్ హ్యాండ్‌లూమ్ టెక్స్‌టైల్ పార్కు నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గురురాఘవేంద్ర ప్రాజెక్టు పనుల కోసం దాదాపు రూ.44 కోట్లు మంజూరు చేశారన్నారు. పట్టణంలో తాగునీటి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

వసతి కోసం రూ.138 కోట్లు మంజూరు చేశారన్నారు. కలుగొట్లలో శ్మశాన వాటికి ఎంపిక చేశారని చెప్పారు. ఎమ్మిగనూరు బైపాస్‌రోడ్డు కోసం రూ. 138 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు కేటీ వెంకటేశ్, కొండన్న, చంద్రన్న, కుర్ని కార్పొరేషన్ ఛైర్మన్ మిన్నప్ప, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మెనూ తప్పకుండా పాటించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థినులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించాలని, తనిఖీల సమయంలో లోపాలు కనిపిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి హెచ్చరించారు. మాచాని సోమప్ప బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి భోజన వసతి, మెనూ అమలు, బోధన ఇతర సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలు, విద్యార్థుల సంఖ్య పరంగా రెండోస్థానంలో నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. మొదట స్థానాన్ని సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 మధుసూదన్ రాజు, ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, తెదేపా అధ్యక్షులు మహేష్, రామకృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతోనే పాఠశాలల అభివృద్ధి

కోడుమూరు పట్టణం: సమాజ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి చర్యలు చేపట్టే విధంగా ఉండాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కోడుమూరు ఎంఈఓ1 జె.రామచంద్రుడు సూచించారు. మంగళవారం స్థానిక జీవీఆర్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ-2 అజారయ్య బాబు ఆధ్వర్యంలో విద్యాంజలి 2.0కు సంబంధించి ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

సి.బెళగల్: ?: చింతమానుపల్లె నుంచి లిమ్మందొడ్డి వరకు 2 కి.మీ మట్టి రహదారిని బీటీగా మార్చాలి. - **భాస్కరరెడ్డి, జయన్న, స్థానికులు** ✓: కోడుమూరు పంచాయతీరాజ్ డీఈఈ కర్రెన్న దృష్టికి తీసుకెళ్లి బీటీ రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - **రాణెమ్మ, ఎంపీడీవో, సి.బెళగల్** ?: కృష్ణదొడ్డిలోని ప్రాథమిక పాఠశాల సమీపంలో బోరుకు ఫ్లషింగ్ చేసి తాగునీరు అందించండి. - **రాముడు కృష్ణదొడ్డి గ్రామం** ✓: ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోనెనాయక్ దృష్టికి తీసుకెళ్లి బోరుకు ఫ్లషింగ్ చేయించి తాగునీరు అందిస్తాం. - **రాణెమ్మ, ఎంపీడీవో, సి.బెళగల్** ?: మారందొడ్డి గ్రామంలో ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేదు. తక్షణమే నిర్మించాలి. - **రాముడు, స్థానికుడు** ✓: సర్వశిక్ష అభియాన్ ఏఈ దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - **రాణెమ్మ, ఎంపీడీవో, సి.బెళగల్**

కోసిగి:?: మండల కేంద్రంలోని నాడిగేని గేరిలో కాలువలో మురుగు నీరు నిండి ఇళ్లలోకి దుర్వాసన వస్తోంది.- **మహేష్, స్థానికుడు** ✓: పారిశుద్ధ్య కార్మికులను పంపించి కాలువను శుభ్రం చేయిస్తాం. - **రంగస్వామి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, కోసిగి**

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: సోమప్పనగర్ కాలనీలో కాల్వలను శుభ్రం చేయడం లేదు. దుర్వాసన వెదజల్లుతోంది. - **శ్రీనివాసులు, స్థానికుడు** ✓: సిబ్బంది పంపించి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తాం. - **శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

నందవరం, న్యూస్‌టుడే: ?: ఇబ్రహీంపురం ఎస్సీ కాలనీలో వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదు. పంచాయతీ అధికారులు స్పందించి కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి. - **దానియేల్, ఇబ్రహీంపురం గ్రామం**
✓: విషయాన్ని పంచాయతీ అధికారులు, సర్పంచికి తెలియజేసి వీధిదీపాలు ఏర్పాటు చేయిస్తాం.
- **పుల్లయ్య, ఎంపీడీవో, నందవరం మండలం**

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగి మండల కేంద్రంలోని కాలనీలో విద్యుద్దీపాలు మూడు రోజులుగా వెలగడం లేదు. రాత్రిళ్లు చీకట్లో ఇబ్బందులు పడుతున్నాం. - **లక్ష్మిరెడ్డి, స్థానికుడు** ✓: సంబంధిత లైన్‌మెన్‌ను పంపించి విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు చేపడతాం. - **ఈరేష్, ఇన్‌ఛార్జి విద్యుత్ శాఖ ఏఈ, కోసిగి**

ఆసరా కోల్పోయి.. ఆదరణ కరవై

● అర్హత ఉన్నా మంజూరు కాని దివ్యాంగుల పింఛన్లు

కూలీకి వెళ్లగా సీసా గుచ్చుకుని..

ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు **నరసింహులు.** ఏనుగుబాల గ్రామం. పొలం పనులు చేస్తుండగా కాలిలో గాజుసీసా గుచ్చుకుంది. దీంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. గాయం తగ్గకపోవడంతో కర్నూలులో ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించినా అక్కడా తగ్గలేదు. సెప్టిక్ కావడంతో 2024లో కాలు తొలగించారు. చికిత్స కోసం దాదాపు రూ.లక్షపైగానే ఖర్చు చేసినా ఫలితం లేకుండాపోయిందని బాధితుడు వాపోయారు. 93 శాతం వైకల్యం ఉన్నా పింఛను మంజూరు కాలేదు. దీంతో కుటుంబ పోషణ కోసం భార్య సరోజమ్మ, కుమారుడు కూలి పనులకు వెళ్తున్నారు. ప్రభుత్వం స్పందించి పింఛను మంజూరు చేయాలని నరసింహులు కోరుతున్నారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: రెక్కాడితేనే గానీ డొక్కాడని కుటుంబాలు వారివి. కూలి పనులకు వెళితేనే ఆ కుటుంబాలు గడిచేది. వెళ్లిన చోట చిన్న ప్రమాదాల కారణంగా కాలు తొలగించడంతో ఆ కుటుంబాలకు ఇబ్బందులు నెలకొన్నాయి. ఇంటి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తులు దివ్యాంగులయ్యారు. వారికి ధ్రువపత్రాలు ఉన్నా గత ప్రభుత్వ హయాంలో పింఛన్లు మంజూరు కాలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో కొత్త పింఛన్ల కోసం బాధితులు ఎదురు చూస్తున్నారు.

మూడేళ్లుగా తిరుగుతున్నా..

ఈ చిత్రంలోని దివ్యాంగుడి పేరు **శాంతి రాజు,** దైవందిన్నె గ్రామం. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబమంతా కూలీ పనులతో జీవనం సాగిస్తున్నారు. సెంటు భూమి లేక పోవడంతో ఏటా గుంటూరు, ఇతర ప్రాంతాలకు పత్తి, మిరప కోతలకు వెళ్లేవారు. 2023లో కాలికి చిన్నపాటి గాయమైంది. కర్నూలు ఆసుపత్రిలో చికిత్స చేయించినా గాయం మానలేదు. దీంతో గాయం పెద్దదై కాలు తొలగించారు. 93 శాతం దివ్యాంగుడిగా గుర్తించినా ప్రభుత్వం పింఛను మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛను కోసం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదంటున్నారు. ప్రభుత్వం స్పందించి దివ్యాంగులను ఆదుకోవాలని కోరుతున్నారు.

ముందుకు కదలని మురుగు

మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల ఎదుట కాలువల్లో మురుగు పేరుకుపోయింది. దీంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దుకాణాలు, ఇళ్ల వద్ద కాలువల్లో మురుగు నిలిచి రాత్రి పూట దోమలు బెడద ఎక్కువైంది. దీంతో జ్వరాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువ శుభ్రం చేయించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోసిగి

చెత్తకు నిప్పు.. ఆరోగ్యానికి ముప్పు

మండలంలోని పెంచికలపాడులో వక్కిలేరు వాగు సమీపంలో రహదారి పక్కన చెత్తను వేసి నిప్పు పెడుతున్నారు. పొగ వ్యాపిస్తుంటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కర్నూలు- ప్రధాన రహదారి కావడంతో నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పొగ దాటికి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. - న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

కమ్మేసిన నిర్లక్ష్యం

మండలంలోని బైలుప్పలలో జలజీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికీ కుళాయి సౌకర్యం కల్పించారు. అప్పట్లో తాగునీరు సరఫరా చేసే నీటిట్యాంకు మోటారును గాలికి వదిలేశారు. దీంతో ట్యాంకు చుట్టూ పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోయి ట్యాంకు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. ట్యాంకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గోనెగండ్ల

సాంకేతిక రంగంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

ఎమ్మిగనూరు: ప్రభుత్వం స్కిల్‌హబ్ ద్వారా యువతకు సాంకేతిక రంగంలో ఇస్తున్న శిక్షణతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉద్యోగమేళా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యువత పలు కంపెనీల్లో బీటీ, రిటైల్, మార్కెటింగ్, బ్యాంకింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, తదితర రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. కళాశాలలో జరిగిన జాబ్‌మేళా కార్యక్రమంలో 218 మంది యువత పాల్గొనగా 69 మంది ఎంపికయ్యారు. జిల్లా నైపుణ్యాధికారి ఆనంద్‌రాజ్, సాయితేజ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులు

నిధుల కేటాయింపుపై హర్షం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పించిందని చేనేత సంఘం మాస్టర్ వీవర్స్ నాయకులు పేర్కొన్నారు. బనవాసి పొలం వద్ద ఉన్న టెక్స్‌టైల్ పార్కు పనులను మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేనేతల కోసం రూ.15 కోట్లు కేటాయించడం ఎంతో గర్వకారణమన్నారు. చేనేతల సంక్షేమానికి టెక్స్‌టైల్ పార్కులో ప్రత్యేక స్థలం కేటాయించారన్నారు. కార్యక్రమంలో మాస్టర్ వీవర్స్ నాయకులు చిన్న రంగస్వామి, పరమేశ్, నరసన్న, సిద్ధప్ప, నాగేష్, తిమ్మప్ప, తెదేపా అధ్యక్షుడు మహేష్, టౌన్‌బ్యాంకు ఉపాధ్యక్షుడు నరసప్ప, కుర్ని ఛైర్మన్ మిన్నప్ప పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన కార్మిక చట్టాలను తిరిగి పునరుద్ధరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం గోనెగండ్లలోని ఎస్‌బీఐ బ్యాంకు వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ, అంగన్‌వాడీ కార్మికులతో కలిసి ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఈ నెల 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కరుణాకర్, నబీరసూల్, వరలక్ష్మి, నాగలక్ష్మి, హుసేనమ్మ, బతకన్న, మునెప్ప, ఎల్లమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్లలో బ్యాంకు వద్ద కార్మికుల నిరసన

గోనెగండ్ల: దేశ వ్యాప్తంగా ఈ నెల 12న చేపట్టే సార్వత్రిక సమ్మెలో డప్పు కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి కరుణాకర్ మంగళవారం పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలను వ్యతిరేకంగా కార్మిక సంఘాలు పెద్దఎత్తున సార్వత్రిక సమ్మె ద్వారా ఉద్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రం ఉపాధిహామీ పనిని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని విమర్శించారు.

విద్యతో పాటు విలువలు నేర్చుకోవాలి

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు తల్లిదండ్రులు, సమాజంలోని పెద్దల పట్ల గౌరవంగా మెలగాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె. రమణ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం వీడ్కోలు సమావేశ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఆర్టీసీ డీఎంపై కలెక్టర్ ఆగ్రహం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు ఆర్టీసీ బస్టాండును జిల్లా కలెక్టర్ డా.సిరి మంగళవారం పరిశీలించారు. ఆర్టీసీ ప్రాంగణంలో మురుగుదొడ్లు, మూత్రశాలలు, పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం చేయడంపై డిపో మేనేజర్ మద్దిలేటినాయుడుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న ప్రయాణికులను సౌకర్యాలపై ఆరా తీశారు. తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర వసతులను పరిశీలించారు. బస్టాండులో శుభ్రత పాటించడం లేదన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే సస్పెండ్ చేస్తామని డీఎంను హెచ్చరించారు. నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే డిపోలో వసతులను ఎందుకు పరిశీలించలేదని ప్రశ్నించారు.

చేనేత సమస్యలపై కలిసికట్టుగా పోరాడుదాం

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: చేనేత సమస్యలపై నేతన్నలందరూ కలిసికట్టుగా పోరాటలకు సిద్ధమవ్వాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.మాధవ స్వామి పిలుపునిచ్చారు. పట్టణంలో మంగళవారం చేనేత కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 22న మంగళగిరిలో జరిగే రాష్ట్ర స్థాయి చేనేత గర్జన కార్యక్రమానికి ప్రతి నేతన్న హాజరై జయప్రదం చేయాలని

గోడపత్రాలను విడుదల చేస్తున్న చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు బి.మాధవ స్వామి

కోరారు. అనంతరం కార్యక్రమ గోడపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మహబూబ్ బాషా, చేనేత జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, మహిళలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి చెల్లించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని ఎన్ఐఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వీరేష్‌యాదవ్ మండిపడ్డారు. మంగళవారం ఎమ్మిగనూరులో సంఘం సమావేశం నిర్వహించారు. నిరుద్యోగ భృతి అంశంపై రాష్ట్ర క్యాబినెట్ భేటీలో చర్చించి త్వరగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టులను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రాఘవేంద్ర నాయక్, హరికృష్ణ, కళ్యాణ్‌వర్ధన్, రాము, తోసిఫ్, శివ, రాము పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ భార్గవి

గురజాలను సందర్శించిన డీఎస్పీ

నందవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం గురజాల గ్రామాన్ని సందర్శించారు. ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు జరగనున్నందున భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ శైవక్షేత్రానికి వేల సంఖ్యలో భక్తులు హాజరవుతారని, వారందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సై తిమ్మారెడ్డి, పోలీస్ సిబ్బంది భాస్కర్, వీరేష్, మల్లేష్, గ్రామ పెద్దలు శివారెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంజహళ్లి దర్గా పరిశీలన

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని గంజహళ్లిలో ఈ నెల 22 నుంచి జరగనున్న బడేసాహెబ్ స్వామి ఉరుసు ఏర్పాట్లపై సీఐ చంద్రబాబు దర్గాను మంగళవారం పరిశీలించారు. దర్గా ధర్మకర్త కుబేరరెడ్డి, పీఠాధిపతి పూలబాషాలను కలిసి కార్యక్రమాలు ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కల్పించాల్సిన ఏర్పాట్ల అంశాలపై ఎండీపీవో మణిమంజరితో చర్చించారు. ఉరుసుకు సుమారు లక్ష మంది భక్తులు హాజరయ్యే అవకాశాలున్నాయని గ్రామ పెద్దలు చెప్పారు. అనంతరం గ్రామంలో ప్రధాన కూడళ్లలో సీఐ పర్యటించారు. ఆయన వెంట విద్యుత్తు శాఖ ఏఈ సుధాకర్‌రావు, తెదేపా నాయకులు తిరుపతయ్య, కృష్ణమనాయుడు, హైమావతి తదితరులు ఉన్నారు.

ఉరుసు ఏర్పాట్లపై చర్చిస్తున్న సీఐ చంద్రబాబు

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రభుత్వం వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి 30 రోజులపాటు వసతితో కూడిన విద్యాబోధన అందించేందుకు శ్రీకారం చుట్టిందని డీఈవో ఎల్.సుధాకర్ తెలిపారు. మండలంలోని ఆదర్శ, జడ్పీ ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆయన సందర్శించి విద్యార్థుల విద్యాప్రమాణాలను పరీక్షించారు. మండలంలో పెద్దమర్రివీడు, కులుమాల, కైరవాడి గోనెగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలల్లో సీ, డీ గ్రేడ్ స్థాయిల్లో ఉన్న విద్యార్థులు సుమారు 25 మందిని గుర్తించారు. వీరందరికి ఆదోని బాలుర బీసీ, గోనెగండ్ల బీసీ బాలికల, కస్తూర్బా, ఆదర్శ వసతి గృహాల్లో వసతి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అక్కడే ఉపాధ్యాయులతో స్టడీ అవర్స్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పది విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఎంఈవోలు రామాంజినేయులు, నీలకంఠ ఒక విద్యార్థిని కేజీబీవీలో చేర్పించారు. కార్యక్రమంలో సీఎంవో ధనరాజ్, సీసీ నవీన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నాగభూషణం, విద్యావతి, షాహినాపర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో జిల్లా విద్యాధికారి ఎల్.సుధాకర్

శివభక్తులకు అన్నదానం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మహాశివరాత్రిని పురస్కరించుకొని రైతు భక్తుల కోసం అన్నదాన

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు

కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బనవాసి నవోదయ సమీపంలో ఉన్న రైతు పెద్దయ్య పొలంలో ప్రత్యేకంగా కాలినడక, ఇతర భక్తుల కోసం నాలుగు రోజులు పాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. రోజూ భక్తులు 500 నుంచి 600 మంది దాకా అన్నదానం చేస్తున్నట్లు వివరించారు.

ప్రత్యేక తరగతులను వినియోగించుకోండి

కోడుమూరు పట్టణం, గూడూరు: పది పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా నమూనా పరీక్షల్లో సీ, డీ గ్రేడ్ విద్యార్థులకు ఒక నెల పాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు డీఈఓ సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం కోడుమూరు శివారులోని ఆదర్శ పాఠశాలను ఆయన సందర్శించారు. గూడూరులోని సమీకృత సంక్షేమ వసతి గృహంలో బాలురకు, కేజీబీవీ పాఠశాలలో బాలికలకు ప్రత్యేక తరగతులు ఉంటాయని చెప్పారు. అలాగే గూడూరులోని ప్రత్యేక తరగతుల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

సంక్షిప్త సమాచారం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: నియోజకవర్గ స్థాయి వైకాపా కమిటీల ఏర్పాటు విషయంపై నిర్వహించిన సమావేశంలో తనను మాజీ ఎమ్మెల్యే కుమారుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి దూషించి అవమానంగా మాట్లాడారని ఆ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్లబండ గౌస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో మంగళవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది.

ఈర్లదిన్నె, మారందొడ్డి (సి.బెళగల్): మండలంలోని ఈర్లదిన్నె, మారందొడ్డి గ్రామాల్లో వెలసిన ఎల్లమ్మ దేవతాఆలయాల్లో మంగళవారం ప్రత్యేకపూజలు చేశారు.

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం): వైకాపా హయంలో మంత్రిగా పనిచేసి పార్టీ ఫిరాయించిన గుమ్మనూరు చంద్రబాబునాయుడు మెప్పు కోసం విమర్శలు చేయడం తగదని మంత్రాలయం సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వైకాపా నాయకులు హితవు పలికారు. వైకాపా హయాంలో కళ్లకు గంతులు ఎందుకు కట్టుకున్నావని ప్రశ్నించారు. మంగళవారం మంత్రాయంలో ఓ హోటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.

పోలకల్(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని పోలకల్‌లో చేపడుతున్న ఏకీకృత కుటుంబ సర్వేను మంగళవారం డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి పర్యటించారు. అలాగే ఇంటి పన్ను వసూళ్లపై కార్యాదర్శి సునీల్‌రాణిని ఆరా తీశారు.

పోలకల్ (సి.బెళగల్): పోలకల్‌లో మంగళవారం ఏవో మల్లేషుకు మార్ శనగ పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలిచ్చారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: శ్రీశైలం పాదయాత్ర భక్తులకు నాగలూటి వీరభద్రస్వామి ఆలయం ప్రాంగణంలో అన్నదానం నిర్వహించే కమిటీ సభ్యులకు మేఘన స్పోర్ట్స్ వారు టీషర్టులు అందజేశారు. వాటిని మంగళవారం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు ఉద్యమాలు ఆపేది లేదని సీపీఐ మండల కార్యదర్శి రంగన్న తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నాయకులు గోడపత్రాలను విడుదల చేశారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: కర్నూలులో ఈ నెల 17న జరగనున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి పర్యటనను కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు కాశింవలి కోరారు.

శివయ్యను కొలిచి.. సేవలో తరించి

★ పాదయాత్ర భక్తులకు దాతల సేవలు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తన నామస్మరణ చేసినంతనే వారి కోరికలను ఇట్టే తీర్చే దైవం శంకరుడు. ఎంత భక్తితో చేస్తే ముకంటి అంతలా లీనమవుతాడు. అంతటి మహిమాన్వితుడు కాబట్టే ఏటా శివరాత్రికి భక్తులు పాదయాత్రన శ్రీశైలానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వెళ్తుంటారు. ఆ భక్తులకు సేవ చేస్తూ తమ సేవా దీప్తిని చాటుకుంటున్నారు కొందరు దాతలు.

అన్నదానం స్వీకరిస్తున్న పాదయాత్ర భక్తులు

జిల్లా దాటి వచ్చి అన్నదానం

అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం దేవగిరికి చెందిన గ్రామస్థులు గత 15 ఏళ్లుగా శ్రీశైలానికి పాదయాత్రన వెళ్లే భక్తులకు అన్నదానం చేస్తున్నారు. కర్నూలు- బళ్లారి ప్రధాన రహదారిలో కోడుమూరు మండలం ప్యాలకుర్తి శ్రీసాయిబాబా తోటలో రోజు వందలాది మంది భక్తులకు సేవలందిస్తున్నారు. గ్రామస్థుల సాయంతో రూ.50 వేలతో కార్యక్రమాన్ని ప్రారంభించగా.. ప్రస్తుతం రూ.6 లక్షలకు పైగా ఖర్చు చేసి వారం రోజులపాటు ఆహారంతో పాటు వైద్య సహాయం, ఉచితంగా మందులు అందజేస్తున్నారు. వేకువజామున 3 నుంచి రాత్రి 11 గంటల వరకు అన్నదానం చేస్తున్నారు.

● కోడుమూరుకు చెందిన సుబ్బన్న కుటుంబ సభ్యులు శ్రీసాయిబాబా ఆలయం దగ్గర దారిపై వెళ్లే భక్తులకు గత పదేళ్లుగా ఉచితంగా అరటిపండ్లను అందజేస్తున్నారు. అదే గ్రామానికి చెందిన సుంకన్న ఈ ఏడాది నుంచి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. వారితోపాటు పలువురు కోడుమూరు పరిధిలో ప్రధాన రహదారిలో పలు సేవలందిస్తున్నారు. దాంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్వయంగా అనుభూతి చెందాం కాబట్టే..
- వెంకటేశ్, అనంతపురం జిల్లా



దేవగిరికి చెందిన మేము ఉగాదికి పాదయాత్రగా శ్రీశైలానికి వెళ్తుంటాం. ఆహారం, నీటి అవసరాలు, వైద్యం అవసరం ఉండేది. దారి వెంట పలుచోట్ల అన్నదాన సత్రాలు ఉండేవి. ఇక్కడి ప్రజలు శివరాత్రికి పాదయాత్రగా వెళ్తారని తెలుసుకుని అన్నదానం చేపట్టాం. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం అందిస్తున్నాం. బక్షాలు, పాయసం, లడ్డు, క్యారెట్ హల్వా.. ఇలా రోజు భోజనంలో ఒక స్వీటు ఉండేలా చూస్తున్నాం.

60 మందితో కలిసి..
- నాగభూషణం, అనంతపురం జిల్లా



దేవగిరికి చెందిన మేము దాదాపు 60 మంది కలిసి శివరాత్రికి పాదయాత్రన వెళ్లే భక్తులకు ఆహారం, వైద్య సేవలందిస్తున్నాం. భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వారి వస్తువులకు రేడియం స్టిక్కర్లు సైతం అతికిస్తున్నాం. శ్రీశైలం మల్లన్న ఆశీస్సులతో కార్యక్రమాన్ని చేపడుతున్నాం.



కర్నూలు

• కర్నూలు • పాణ్యం

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డా.సిరి, జేసీ నూరుల్ ఖమర్ తదితరులు

9 నుంచి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా ఈనెల 9 నుంచి 13 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించాలని కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లో మంగళవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు-2026 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేసీ నూరుల్ ఖమర్, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) రామచంద్రరావు, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, డీపీవో భాస్కర్ అధికారులు పాల్గొన్నారు.

ఎల్ఈడీ దీపాల విరాళం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : కాల్వబుగ్గ రామేశ్వర స్వామి ఆలయానికి సర్పంచులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మంగళవారం 30 ఎల్ఈడీ దీపాలను అందజేశారు. కాల్వబుగ్గలో తితిదే పాలకమండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్ సమక్షంలో ఆలయ కమిటీ ఛైర్మన్ నారాయణకు కాల్వ, హుసేనాపురం, సోమయాజులపల్లె, ఓర్వకల్లుకు చెందిన సర్పంచులు, పంచాయతీ సిబ్బంది వాటిని అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే :?: బుధవారపేటలోని వీధుల్లో మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు. వ్యర్థాలు పేరుకుపోయాయి. - **అశోక్**. ?: గీతానగర్, రాజీవ్‌నగర్‌లలో దోమల సమస్య తీవ్రంగా ఉంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. - **స్థానికులు**

✔: నగరంలోని కాలువల్లో పూడిక తీయిస్తాం. ఫాగించ్ చేయిస్తాం. - **నగరపాలక అధికారులు**

సార్వత్రిక సమ్మెకు ఎన్జీజీవోల మద్దతు

మాట్లాడుతున్న ఎన్జీజీవో సంఘం జిల్లా అధ్యక్షుడు జవహర్‌లాల్

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు ఈనెల 12న దేశవ్యాప్తంగా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలియజేస్తున్నట్లు జిల్లా ఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు వి.జవహర్‌లాల్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లో వివిధ సంఘాల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12న మధ్యాహ్నం భోజన విరామ సమయంలో కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఏపీ ఎన్జీజీవో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంసీ కాశన్న, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, కర్ణ, కోశాధికారి భాస్కర్‌నాయుడు, సంయుక్త కార్యదర్శి కృష్ణుడు, నగర కార్యదర్శి రామకృష్ణ, వెటర్నరీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మద్దిలేటి, పాఠశాల విద్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసయ్య, తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ-పంట.. నమోదుకు తంటా

- నెల రోజుల్లో సగం కూడా చేయలేదు
- మిగిలిన పది రోజుల్లో వందశాతం సాధ్యమేనా

కర్నూలు రూరల్ మండలంలో రబీ సీజన్ ఈ-పంట నమోదు చేస్తున్న వ్యవసాయ సిబ్బంది

కర్నూలు వ్యవసాయం, న్యూస్‌టుడే : రబీలో సాగైన పంటల నమోదు ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. అక్టోబరులో ప్రారంభమైన పంట కాలం ఈనెలతో ముగియనుంది. నెలరోజులుగా వ్యవసాయశాఖ ఈ-పంట నమోదు చేపట్టింది. ఈనెల 20వ తేదీలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈనెల 6వ తేదీ నాటికి కర్నూలు వ్యవసాయ సబ్ డివిజన్ మొత్తం 43.48 శాతం మాత్రమే నమోదు చేయగలిగారు. నెల రోజుల్లో సగం కూడా చేయలేని వారు.. మిగిలిన పది రోజుల్లో ఎలా పూర్తి చేస్తారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కర్నూలు వ్యవసాయ సబ్ డివిజన్‌లో ఈ-పంట నమోదు ప్రక్రియ ఇలా..

మండలాం	మొత్తం సాగుభూమి	ఈ-పంట నమోదు(ఎకరాల్లో)
కర్నూలు	51,809	15,826
కల్లూరు	43,255	13,439
కోడుమూరు	41,356	17,293
గూడూరు	30,791	9,954
ఓర్వకల్లు	52,152	15,415

ల్యాండ్ పార్సిళ్లలో వెనుకబాటు

పంటలు సాగు చేసిన భూములతో పాటు సాగుకు నోచుకోని ల్యాండ్ పార్సిళ్లను కూడా ఈ-పంట నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ల్యాండ్ పార్సిళ్ల నమోదులోనే తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇప్పటి వరకు డివిజన్ మొత్తంలో 80,409 (43.48 శాతం) ల్యాండ్ పార్సిళ్లను మాత్రమే నమోదు చేయగలిగారు. మరో 1,21,928 ఎంటర్ చేయాల్సి ఉంది. ఇందులో కోడుమూరు 49.86, కర్నూలు రూరల్ 42.92, కల్లూరు 40.27, ఓర్వకల్లు మండలంలో 38.49 శాతం మాత్రమే చేశారు.

రోజువారీ లక్ష్యాలతో ముందుకు..

రైతులు సాగు చేసిన పంటలతో పాటు సాగు చేయని భూముల వివరాలు కూడా నమోదు చేయాల్సి ఉండటంతో జాప్యం జరుగుతోందని వ్యవసాయశాఖ అధికారులు అంటున్నారు. ఈనెల 20వ తేదీ నాటికి పంట నమోదు పూర్తి చేసేందుకు వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బందికి రైతు సేవా కేంద్రాల వారీగా రోజువారీ లక్ష్యాలను నిర్దేశించారు. వందశాతం పంట నమోదే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు అధికారులు చెబుతున్నారు.

నిధులు వ్యయం.. కుండీలు మాయం

చెత్తకుండీలు మాయం కాగా మిగిలిన ఈ స్టాండు కృష్ణానగర్‌లోనిది. నగరంలోని పలు ప్రాంతాల్లో మూడేళ్ల కిందట స్టీలు, ప్లాస్టిక్ చెత్తకుండీలను ఏర్పాటు చేశారు. వాటిలో ప్రజలు చెత్త, వ్యర్థాలు వేస్తే నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేవారు. ఈ చెత్తకుండీలు కొంతకాలానికే మాయమయ్యాయి. దీంతో రూ.లక్షల్లో నిధులు వృథాగా మారాయి.

– న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలక సంస్థ

అభిలాష్.. ఆటల్లో భేష్

- జాతీయస్థాయి షూటింగ్ బాల్‌లో ప్రతిభ

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న అభిలాష్ ఆటల్లో రాణిస్తున్నాడు. వ్యాయామోపాధ్యాయుల ప్రోత్సాహంతో షూటింగ్ బాల్ క్రీడలను ఎంచుకున్నాడు. రెండేళ్లుగా నిత్యం సాధన చేస్తూ పట్టు సాధించాడు. పోటీల్లో సత్తా చాటుతూ విజయ పథంలో దూసుకెళ్తున్నాడు. పలు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి తమ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి ఉత్తమ క్రీడాకారుడిగా ప్రశంసలు అందుకుంటున్నాడు.

అభిలాష్

★ 2024 జులై 24న బి.క్యాంపులోని సిల్వర్ జూబ్లీ కళాశాల మైదానంలో జరిగిన జిల్లాస్థాయి షూటింగ్‌బాల్ పోటీల్లో రైట్ వింగ్‌లో ఆడి జట్టుకు పాయింట్లు అందించి గెలిపించాడు. బంగారు పతకం అందుకున్నాడు. ★ 2025 జులై 30న విఠల్‌నగర్‌లోని గుడ్‌షెప్పర్డ్ పాఠశాల మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రదర్శన చేసి స్వర్ణ పతకం సాధించాడు. ★ ఈనెల 6, 7 తేదీల్లో తిరుపతిలో జరిగిన దక్షిణ మండలం జాతీయస్థాయి షూటింగ్‌బాల్ పోటీల్లో సత్తాచాటి ఆంధ్రప్రదేశ్ జట్టు విజయంలో కీలక భూమిక పోషించాడు. ఏపీకి ట్రోఫీ అందించడంతో పాటు ఉత్తమ క్రీడాకారుడిగా బంగారు పతకం అందుకున్నాడు.

ఆధిక్యంలో కర్నూలు-డి జట్టు

భావన (74 పరుగులు)

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరుగుతున్న ఎం.ఎ. ఇస్పాన్ మెమోరియల్ అండర్-14 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం కర్నూలు-డి, కోడుమూరు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. మొదటి ఇన్నింగ్ ప్రారంభించిన కోడుమూరు జట్టు కర్నూలు బౌలర్ల దాటికి 21.4 ఓవర్లకు 71 పరుగులకే ఆలౌట్ అయ్యింది. శ్యామ్ చైతన్య 22, ఈశ్వర్ తనయ్ 14 పరుగులు చేశారు. కర్నూలు- డి బౌలర్లలో తులసీరామ్ 3, టి.కార్తిక 5 వికెట్లు తీశారు. అనంతరం మొదటి ఇన్నింగ్ ప్రారంభించిన కర్నూలు-డి ఆటగాళ్లు 62.2 ఓవర్లలో 261 పరుగులు చేశారు. భావన (74 పరుగులు) అర్ధ సెంచరీతో రాణించింది. సి.వి.అభిరామ్ 43, రిషి 37, గౌతమ్‌రెడ్డి 30 పరుగులు చేశారు. కోడుమూరు బౌలర్ సి.నరసింహ 5 వికెట్లు తీశారు. కర్నూలు- డి జట్టు 190 పరుగుల ఆధిక్యం సాధించిందని నిర్వాహకులు వెల్లడించారు.

చెరో ఐదు వికెట్లు తీసిన నరసింహ, కార్తీక

తాత్కాలిక కార్యాలయం నుంచి నగరపాలక సేవలు

సిబ్బందితో మాట్లాడుతున్న నగరపాలక కమిషనర్ విశ్వనాథ్

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సేవలను వెంకటరమణ కాలనీలో ఉన్న సైడ్‌ప్లాజాలోని తాత్కాలిక కార్యాలయం నుంచి అందిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. పాత, నూతన తాత్కాలిక కార్యాలయాలను మంగళవారం ఆయన పరిశీలించారు. పాత భవనాన్ని కూల్చివేత పనులు ప్రారంభించాల్సి ఉండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో కార్యాలయాన్ని మార్పు చేశామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, డీసీపీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే బడ్జెట్‌లో జిల్లాకు నిధులు కేటాయించండి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : 2026- 27 రైల్వే బడ్జెట్‌లో జిల్లాకు అధిక నిధులు కేటాయించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, నగర కార్యదర్శులు రాముడు, ఎం.రాజశేఖర్ డిమాండ్ చేశారు. కర్నూలు రైల్వేస్టేషన్‌లో మంగళవారం వారు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను కలిసి వినతిపత్రం అందజేశారు. కర్నూలు నుంచి విజయవాడకు ఇంటర్ సిటీ రైలు నడపాలని, కాచిగూడ నుంచి గుంటూరు వరకు వెళ్లే రైలును విజయవాడ వరకు పొడిగించాలని, మచిలీపట్నం రైలును పునరుద్ధరించాలని కోరారు.

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : కర్నూలు నుంచి అమరావతికి ఇంటర్ సిటీ రైలు నడపాలని, కర్నూలు రైల్వే స్టేషన్‌లో మౌలిక వసతులకు నిధులు కేటాయించాలని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను కోరారు. ఈమేరకు ఐఎన్‌టీయూసీ గూడ్స్ షెడ్ హమాలీ వర్కర్స్ నాయకులు కె.ఆనంద్, నగర అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్, హుండేకార్ తదితరులతో కలిసి వినతిపత్రం అందజేశారు.

వినతిపత్రం తీసుకుంటున్న జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : కర్నూలు నుంచి విజయవాడకు ప్రతిరోజు ఇంటర్ సిటీ రైలు నడపాలని కోరుతూ భాజపా నాయకులు దక్షిణ మధ్య రైల్వే జీఎంకు వినతిపత్రం అందజేశారు. పంచలింగాలలోని వ్యాగన్ వర్క్‌షాప్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో భాజపా నాయకులు కర్ని వెంకటేశ్వర్లు, సాయిప్రదీప్, ఉమామహేశ్వరప్ప, పవన్‌కుమార్, పరమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్స్ అనగా 1)కనికె ఈశ్వర్, S/o. కె.మల్లయ్య, R/o. H.No. 46/662-1, బుధవారపేట, కర్నూలు, 2) కె.మోహన్, S/o. కె.చిన్న పెద్దయ్య, R/o. H.No. 46/517-D7-1A, బుధవారపేట, కర్నూలు, 3)యం.కొండయ్య, S/o. యం.దేవయ్య, R/o. 46/517-D7-1A, బుధవారపేట, కర్నూలు, వారు దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను సదరు స్థిరాస్తి హక్కుదారులైన శ్రీమతి చేకూరి ప్రతీమ, W/o. Dr.విజయ కృష్ణ చౌదరి, R/o. H.No. 21-142-15, S.K.D, కాలనీ రోడ్, ఆదవాని టౌన్ మరియు పోస్ట్, కర్నూలు జిల్లా వారికి రిజిస్టరు గిఫ్ట్ డాక్యుమెంట్ నెం. 10503/2023, 10504/2023 & 4904/1997 డాక్యుమెంట్స్ ద్వారా హక్కు కలిగి ఉన్నారు. వారి నుండి నా క్లయింట్స్ Schedule స్థిరాస్తులను కొనుగోలు చేయుటకు నిశ్చయించుకున్నారు. కావున సదరు Schedule స్థిరాస్తులపైన ఎవరికైనా ఏవిధమైన ఆక్షేపణలుగాని, అభ్యంతరాలు గాని ఉన్న యెడల అట్టివాటిని నేటి నుండి ఏడు(7) దినములలోగా [illegible]

షెడ్యూల్: Item-1 [illegible]

షెడ్యూల్: Item-2 [illegible]

షెడ్యూల్: Item-3 [illegible] రోడ్డు, **ఉత్తరం:** 18 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** సి.ప్రదీప్ గారి నుండి ఈ దినము నేను దానముగా పొందిన భూమి.

కొలతలు: తూర్పు దిశ: 38.33 అడుగులు లేక 11.6829 మీ, **పడమర దిశ:** 36.33 అడుగులు లేక 11.0733 మీ. **ఉత్తరం దిశ:** 93 అడుగులు లేక 28.3464 మీ, **దక్షిణం దిశ:** 93 అడుగులు లేక 28.3464 మీ. వెరశి దీని మొత్తం విస్తీర్ణం 386 చ.గ॥.

Sd/- G.S.VIJAYA BHASKAR REDDY, B.A., B.L, ADVOCATE, H.No. 87-1077, Ganesh Nagar, Nandyal Road, Near Partha Sarathi Towers, KURNOOL. Cell: 93479 28866, 99854 74567.

సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు

రైతుల సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రైతు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ కిసాన్ జాగృతి యాత్ర చేపట్టనున్నట్లు వివిధ సంఘాల నాయకులు తెలిపారు. స్థానిక సీఆర్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో భారత రైతు సంఘం రాష్ట్ర నాయకులు జగన్నాథం, పంపన్నగౌడ్, కాంగ్రెస్ జైకిసాన్ నాయకుడు చక్రప్రకాశ్‌రెడ్డి, సీపీఐ ఎంఎల్ రైతు సంఘం నాయకులు సుంకన్న, స్వరాజ్య ఇండియా వేదిక నాయకుడు బి.శేఖర్ మాట్లాడారు. ప్రధాని మోదీ రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ ఈనెల 10 రోజుల పాటు జాతీయ కిసాన్ జాగృతి యాత్ర నిర్వహించనున్నామని, మార్చి 19న దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర ఈనెల 12న కర్నూలు నగరం చేరుకుంటుందన్నారు. 13న ఎస్టీయూ భవన్‌లో రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణారెడ్డి, మహేశ్, వెంకటస్వామి, దంభోలం శ్రీనివాసరావు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

కేవైసీపై విద్యార్థులకు అవగాహన

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా ఎల్‌డీఎం రామచంద్రరావు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రవీంద్ర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కేవైసీపై క్విజ్, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాల అవగాహనకర్త అమర్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో జరుగుతున్న మోసాలు, ఫేక్ కాల్స్, ఫిషింగ్ లింకులు, ఓటీపీ దుర్వినియోగం గురించి విద్యార్థులకు వివరించారు. ఖాతాల నిర్వహణ, ఆర్థిక క్రమశిక్షణ, డిజిటల్ బ్యాంకింగ్ జాగ్రత్తలు, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

'లడ్డూ ప్రసాదంపై అనవసర చర్చ తగదు'

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : తిరుమల లడ్డూ ప్రసాదంపై కూటమి నేతలు అనవసర చర్చ కొనసాగించడం తగదని వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. కర్నూలులో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాస్తవాలు తెలుసుకున్న భాజపా నేతలు ఎక్కడా ఈ చర్చ చేయడం లేదన్నారు. సీఎం చంద్రబాబు వైకాపాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. శ్రీశైలం లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని భక్తులు ఎక్కడైనా ఫిర్యాదు చేశారా అని ప్రశ్నించారు. కూటమి నేతలు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు.

'ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి'

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : తిరుమల లడ్డూ కల్తీ కేసుకు మూలం 2024లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన పరిణామాలేనని వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని తన స్వగృహంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబు హయాంలో సరఫరా అయిన నెయ్యి ట్యాంకర్ల నుంచి తీసుకున్న శాంపిల్స్‌పై చేసిన పరీక్షల ఫలితాలతోనే కేసు నమోదైందన్నారు. దీనికి చంద్రబాబునాయుడే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కాల్వబుగ్గ రామేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని తెదేపా నందికొట్కూరు ఇన్‌ఛార్జి గౌరు వెంకటరెడ్డి, తితిదే పాలకమండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్ అధికారులకు సూచించారు. కాల్వబుగ్గలో చేపట్టిన బ్రహ్మోత్సవ ఏర్పాట్లను మంగళవారం వారు పరిశీలించారు. కార్యక్రమంలో ఈవో మద్దిలేటి, ఆలయ కమిటీ ఛైర్మన్ నారాయణ, తెదేపా నాయకులు సుధాకర్‌రెడ్డి, బజారి పాల్గొన్నారు.

ప్రవే రాష్ట్ర కార్యదర్శిగా అరుణ

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక (ప్రవే) రాష్ట్ర కార్యదర్శిగా డా.గంధం అరుణను నియమించినట్లు జాతీయ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. ఈనెల 7, 8 తేదీల్లో కర్నూలు కేవీఆర్ కళాశాలలో వేదిక రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈసందర్భంగా రాయలసీమ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న అరుణను ఎంపిక చేసినట్లు వెల్లడించారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఈనెల 12న జరుగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప పిలుపునిచ్చారు. కర్నూలు రాజ్ విహార్ కూడలి వద్ద హమాలీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కరపత్రాలను విడుదల చేశారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ప్రభుత్వం టమాట రైతులకు ఎకరాకు రూ.30 వేల నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : లేబర్ కోడ్ల పునరుద్ధరణ కోసం ఈనెల 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ పిలుపునిచ్చారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్ర, అబ్దుల్ డిమాండ్ చేశారు. స్థానిక డీవైఎఫ్ఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని బండిమెట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో విద్యార్థిని తీవ్రంగా గాయపడటం దురదృష్టకరమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతను విస్మరించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 12న చేపడుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు షాజాహాన్, శ్రీధర్ పిలుపునిచ్చారు. ఓర్వకల్లులో మంగళవారం వారు కరపత్రాలు పంపిణీ చేసి సార్వత్రిక సమ్మెపై ప్రచారం చేశారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(ఒక భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అశోక్ నగర్ శాఖ, కర్నూలు
డో.నెం. 45/26-2బి, షాపింగ్ కాంప్లెక్స్, అశోక్ నగర్, కర్నూలు.
ఇమెయిల్ ఐడి: ubin0802930@unionbankofindia.bank.in

స్థిరాస్తుల అమ్మకం

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6)లోని అంశాలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద స్థిరాస్తులు అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ వివరించిన స్థిరాస్తి(టేబుల్‌లో వివరించినది) ఆనగా ఇదివరలో ఆంధ్రాబ్యాంకు ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖాచేసిన/ఛార్జిచేసిన దానిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడి, ఇదివరలో ఆంధ్రాబ్యాంకు ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఋణగ్రస్తుడు, గ్యారంటీదారుడు మరియు సహ-హామీదారుడుల నుంచి బకాయిపడిన మొత్తం (టేబుల్‌లో వివరించినది) వసూలుచేయుటకు సదరు స్వాధీనం చేసుకున్న స్థిరాస్తిని "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాస్థితి" ప్రాతిపదికన తేది **27-02-2026** మ.12.00 గం॥ల నుంచి సా 5.00 గం॥ల వరకు అమ్మబడునట్లుగా తెలుపుతూ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రస్తుడు(లు), సహ-హామీదారు మరియు గ్యారంటీదారుడు(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. రిజర్వుధర మరియు ఎర్నెస్టుమనీ డిపాజిట్ వివరాలు దిగువ వివరించడమైనది.

ఖాతా: ఋణగ్రస్తుడు/లు, గ్యారంటీదారుడు/లు మొ॥గు వారి పేరు. **దరఖాస్తుదారుడు:** మెసర్స్ పిపిఎస్ ఏజెన్సీస్, యజమాని శ్రీ పల్లె ఆనందకుమార్, షాప్ నెం.18, 3వ అంతస్తు, స్కంద షాపింగ్ మాల్, చాంద్‌ప్లాజా, కర్నూలు-518001. **సహ-దరఖాస్తుదారుడు:** శ్రీ పల్లె ఆనందకుమార్, తండ్రి పల్లె చిన్న సోమన్న, ఇ.నెం: 91-4-113, కెవిఐ రెడ్డి కాలనీ, స్టాంటన్‌పురం, వెంకటరమణ కాలనీ, కర్నూలు, కర్నూలు జిల్లా-518003.

నిర్మాణాత్మక స్వాధీనం క్రింద గల ఆస్తి

నివాసగృహం దక్షిణ భాగం మొత్తం, డో.నెం.91/4-113, అసెస్‌మెంట్ నెం.1016085413, ప్లింత్ ఏరియా గ్రౌండ్‌ఫ్లోర్ 500 చ.అ.లు, మొదటి అంతస్తు 500 చ.అ.లు, భూమి విస్తీర్ణం 66.66 చ.గ.లుతో 133.33 చ.గ.లు నుంచి ప్లాటు నెం.12 (తూర్పుదిశ భాగం) స.నెం.75లో మామిదాలపాడు గ్రామంలోని, ఉన్నచోటు: 91వ వార్డు, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ హద్దులకు లోబడి, కర్నూలు ఉపరిజిస్ట్రేషన్ పరిధి క్రింద మరియు కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లాలోది. **హద్దులు: తూర్పు:** సందురస్తా, **పడమర:** నాగేశ్వరరావు గారి అదేప్లాటు లోని మిగతా 1/2 భాగం స్థలం. **ఉత్తరం:** సురేష్ బాబు గారి మిగతా గృహం. 1/2 భాగం కానుక, **దక్షిణం:** 33 అ.ల వెడల్పు రోడ్.

రిజర్వు ధర: రూ. 21,87,000/- (రూపాయలు ఇరవై ఒక లక్ష ఎనభై ఏడువేలు మాత్రమే) ఇఎండి: రూ. 2,18,700/-, **బిడ్ పెంపుదల:** 22,000/- **శాఖ IFSC కోడ్: UBIN0802930**, ఖాతా సం. 029311980050000.

బకాయియున్న మొత్తం: రూ 23,37,606.00 (రూపాయలు ఇరవై మూడు లక్షల ముప్పై ఏడు వేల ఆరువందల ఆరు మాత్రమే)తో పాటు భవిష్యకాస్ట్‌లు, వ్యయాలు మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయిపడ్డ వడ్డీ.

ఇఎండి సమర్పించుటకు గల ఆఖరితేదీ: ఇ.వేలం పూర్తి అయ్యే వరకు

ఇ.వేలం జరిగే తేది మరియు సమయం: 27-02-2026 మ 12.00 గం.ల నుంచి సా.5.00 గం.ల వరకు. వేలం చివరి 10 నిముషాల్లో బిడ్ వేసినచో ప్రతిసారి 10 నిముషాల వంతున వేలం ముగింపు సమయం పొడిగించబడును.

విపులీకరించిన అమ్మకం నియమ నిబంధనలకు **www.unionbankofindia.bank.in** లో ఏర్పాటైన లింకు మరియు ఇ.వేలం సర్వీసు ఏర్పాటుదారుని వెబ్‌సైటు **https://baanknet.com** లో చూడవలెను.

తేదీ: 07-02-2026 స్థలం: కర్నూలు **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

మురుగు పారదు.. ముప్పు తొలగదు

- శివారు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానం

ఇది శరీన్‌నగర్‌లోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయం పక్కవీధి. మూడేళ్లుగా ఈ ప్రాంతంలో మురుగునీటి కాలువల్లేవు. తరచూ మురుగునీరు రహదారులపై పారుతోందని స్థానికులు చెబుతున్నారు.

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరపాలక పరిధిలోని శివారు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిస్థాయిలో లేక ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో కాలువలు ఏర్పాటు చేయలేదు. ఇళ్ల మధ్యనే మురుగు నిల్వ ఉంటోంది. పలు వీధుల్లో రహదారులపైనే మురుగు నీరు ప్రవహిస్తోంది. దీంతో స్థానికులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

ఇది కల్లూరు పట్టణం 29వ వార్డు వెంకటేశ్వరనగర్ పరిస్థితి. ఈ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేదు. స్థానికులే కచ్చా కాలువలు ఏర్పాటు చేసుకున్నారు. వర్షాకాలంలో ఈ కాలనీలోని వీధులన్నీ మురుగునీటితో అధ్వానంగా మారుతున్నాయి.

కల్లూరువైపు కన్నెత్తి చూడరు

- కల్లూరులోని 16 వార్డుల పరిధిలో సుమారు 3 లక్షల మంది నివసిస్తున్నారు. కోడుమూరు నియోజకవర్గం పరిధిలోని మూడు వార్డుల్లో సుమారు లక్ష మంది ఉన్నారు. పలు వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ లేదు.
- కల్లూరు వార్డుల్లో నెల రోజుల వ్యవధిలో రూ.4- 5 కోట్ల వ్యయంతో డ్రైనేజీలు, రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. చాలా కాలనీల్లో ఈ పనులు ప్రారంభమే కాలేదు. అన్ని కాలనీల్లో కాలువలు నిర్మించి పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని ప్రజలు కోరుతున్నారు.

విలీన గ్రామాలను పట్టించుకోరు

విలీన గ్రామాలైన దూపాడు, లక్ష్మీపురం, పందిపాడు, పెద్దపాడులో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. స్టాంటన్‌పురం, మాస మసీదు ప్రాంతం, మునగాలపాడు, మామిదాలపాడులో నేటికీ గ్రామ పంచాయతీ పాలనలో నిర్మించిన కాలువలు, సీసీ రోడ్లే దిక్కయ్యాయి. అవి అధ్వాన స్థితిలో ఉండటంతో పారిశుద్ధ్య లోపంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వాము గరిష్ఠ ధర రూ.28,888

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు మంగళవారం 1,701 క్వింటాళ్ల వాము దిగుబడులు వచ్చాయి. క్వింటా వాము కనిష్ఠ ధర రూ.2,022, మధ్యస్థం రూ.20,699, గరిష్ఠ ధర రూ.28,888 పలికింది. వాము పొట్టు రూ.6,099, ఎండుమిర్చి బ్యాడిగ రకాలు రూ.26,669, మిర్చి- 341 రకాలు రూ.24,101, దేవనూరు డీలక్స్ రకాలు రూ.24,009, తేజ రకాలు రూ.23,661 గరిష్ఠ ధరలు పలికాయి.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు బండిమెట్టలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన లలితాబాయి (43) చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈనెల 3న వారింట్లో గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఈమెతో పాటు కుటుంబ సభ్యులు తులసి, కిట్టు, లక్ష్మీబాయి గాయపడిన విషయం విదితమే. ఆరోజు నుంచి చికిత్స పొందుతున్న లలితాబాయి మంగళవారం మృతి చెందినట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులో మంగళవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు గాయపడ్డారు. చిన్నటేకూరుకు చెందిన ఎల్లప్ప ద్విచక్ర వాహనంపై వెళ్తూ కల్లూరు చెన్నమ్మ కూడలి వద్ద అదుపుతప్పి పడిపోయాడు. గాయపడిన ఇతన్ని స్థానికులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. పాతబస్తీ చిత్తారివీధికి చెందిన శ్రీకాంత్ రెడ్డి బుధవారపేట హంద్రీ వంతెనపై ప్రమాదానికి గురై గాయపడ్డారు.

చరిత్రలో నిలిచిపోయేలా పాకల బీచ్ ఫెస్టివల్

కనిగిరిలో 2కె రన్‌లో పాల్గొన్న పట్టణ వాసులు, విద్యార్థులు

కనిగిరి, న్యూస్‌టుడే: చరిత్రలో నిలిచిపోయేలా పాకల బీచ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ మండలం పాకల సముద్ర తీరంలో ఈ నెల 14, 15వ తేదీల్లో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ విజయవంతం చేయడానికి కనిగిరి పట్టణంలో మంగళవారం భారీ ఎత్తున 2కె రన్ నిర్వహించారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్తుశాఖ కార్యాలయం నుంచి కొత్తూరు ఆదియానందస్వామి కూడలి వరకు సాగిన 2కె రన్‌లో పెద్దసంఖ్యలో పట్టణ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, కోలాటాలు అలరించాయి. కళాకారులతో విద్యార్థులు, అధికారులు, తెదేపా శ్రేణులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. స్థానిక ఆర్టీసీ డిపో నుంచి పాకల బీచ్ ఫెస్టివల్‌కు ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, డీఎస్పీ పి.సాయిఈశ్వర్‌యశ్వంత్, ఇన్‌ఛార్జి ఆర్డీవో జాన్సన్, డీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దారు జయలక్ష్మి, కమిషనర్ పి.శ్రీధర్, ఆర్టీసీ డీఎం సయానాజీరు, పెద్దసంఖ్యలో కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

2కె రన్‌లో కలెక్టర్ రాజాబాబు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ బాలాజీ, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, అధికారులు, నాయకులు

పంచముఖ ఆంజనేయస్వామికి విశేష పూజలు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం త్రిపురాంతకంలోని బాలా త్రిపురసుందరీదేవి ఆలయ సమీపంలో పంచముఖ ఆంజనేయస్వామికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, అష్టోత్తర పూజలు నిర్వహించారు. స్వామిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.
–న్యూస్‌టుడే, త్రిపురాంతకం గ్రామీణం

సంకల్ప్ సిద్ధిరస్తు!

- ఇంటర్ విద్యార్థులకు ఈ నెల 20 వరకు ప్రత్యేక శిక్షణ
- పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం మెరుగుపరిచేందుకు కసరత్తు

ప్రభుత్వ కళాశాలల్లో చదివే ఇంటర్మీడియట్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు 'సంకల్ప్' కార్యక్రమం అమలు చేస్తున్నారు. ప్రధానంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించి ప్రతిఒక్కరూ ఉత్తీర్ణత సాధించేవిధంగా చేయడమే దీని ఉద్దేశం. ఇప్పటికే నిర్వహించిన ప్రీఫైనల్-1 పరీక్షల్లో మార్కుల ఆధారంగా ఎ, బి, సి గ్రేడ్లుగా విభజించి మంచి ఫలితాలు సాధించేందుకు కసరత్తు చేస్తున్నారు.
–ఈనాడు, ఒంగోలు

దర్శిలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 24 ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు కలిపి 5 వేల మంది వరకు విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం మెరుగుపరిచేందుకు విద్యాశాఖ గతేడాది నవంబరు 24వ తేదీన సంకల్ప్ కార్యక్రమం అమల్లోకి తీసుకొచ్చింది. విద్యార్థులు సన్నద్ధమయ్యేందుకు ప్రత్యేక విద్యాసామగ్రిని సైతం అందజేసింది. సబ్జెక్టు నిపుణులతో తరగతులు నిర్వహించడంతోపాటు విద్యార్థుల సందేహాలు సైతం నివృత్తి చేస్తున్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులతోపాటు ఏరోజుకారోజు స్లిప్ టెస్టులు నిర్వహించి వారిలో సామర్థ్యాలు పెంచేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షల్లో వచ్చిన మార్కులను ఎప్పటికప్పుడు ఇంటర్మీడియట్ బోర్డుకు ఆన్‌లైన్‌లో నివేదిస్తున్నారు. మార్కుల ఆధారంగా ఎవరు ఎక్కడ వెనుకబడి ఉన్నారో గుర్తించి పరీక్షల్లో రాణించేందుకు మానసికంగా సన్నద్ధం చేస్తున్నారు.

ప్రీఫైనల్ ఉత్తీర్ణత వివరాలు

సంవత్సరం	మొత్తం విద్యార్థులు	పరీక్ష రాసినవారు	ఉత్తీర్ణత సాధించినవారు	ఉత్తీర్ణత శాతం
ప్రథమ	2,765	1,745	1,052	60.29
ద్వితీయ	2,164	1,382	993	71.85

గ్రేడ్ల వారీగా విభజన

ఇప్పటికే ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ప్రీఫైనల్ నిర్వహించగా, ప్రథమ సంవత్సరంలో 60 శాతం, ద్వితీయ సంవత్సరంలో 71 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలు ఆధారంగా చూస్తే రాష్ట్రస్థాయిలో జిల్లా 14వ స్థానంలో ఉంది. మార్కుల ఆధారంగా గ్రేడులు కేటాయించి 'సి' గ్రేడులోని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఉన్న తక్కువ సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేవిధంగా చూస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులను సానపడుతున్నారు.

మంచి ఫలితాలు సాధిస్తాం

ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఫిబ్రవరి 20వ తేదీ వరకు సంకల్ప్ కార్యక్రమం కింద ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. కళాశాలలోనే మధ్యాహ్న భోజనం ఉండడంతో ఇక్కడే ఉంచి సాయంత్రం వరకు చదివిస్తున్నాం. గతేడాది కంటే మంచి ఉత్తీర్ణత సాధించేవిధంగా ముందుకెళ్తున్నాం.
– ఆంజనేయులు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

ఏడేళ్లుగా ఎదురుచూపులు

చిత్రంలో కనిపిస్తోంది ఉమ్మడి ప్రకాశం జిల్లాలో దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలం జమ్మలమడక సమీపంలో అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండలం చిన్నఅమ్మలమడక వరకు గుండ్లకమ్మ నదిపై అసంపూర్తిగా నిలిచిపోయిన వంతెన నిర్మాణం. 2019లో తెదేపా ప్రభుత్వం రూ.12 కోట్లతో వంతెన నిర్మాణ పనులు ప్రారంభించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం గాలికొదిలేసింది. నిధుల కొరతతోపాటు నిర్మాణ వ్యయం పెరిగిపోవడంతో గుత్తేదారులు పనులను మధ్యలోనే వదిలేశారు. వంతెన నిర్మాణం పూర్తయితే ముండ్లమూరు, దర్శి, అద్దంకి, బల్లికురవ మండలాల ప్రజలు రాష్ట్ర రాజధాని అమరావతికి సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలవుతుంది. కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి వంతెన నిర్మాణం పూర్తి చేయాలని ఆయా మండలాల ప్రజలు కోరుతున్నారు.
–ఈనాడు, ప్రకాశం, న్యూస్‌టుడే, అద్దంకి

మార్కాపురంలో 13న ఉద్యోగమేళా

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం మార్కాపురం పట్టణంలో ఈ నెల 13వ తేదీన రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఉద్యోగ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జె.రవితేజ తెలిపారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించే మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్, యాక్సిస్ బ్యాంక్, హెటెరో ల్యాబ్స్, డీబీఎస్ బ్యాంక్ వంటి 12 కంపెనీలు పాల్గొంటాయన్నారు. మరిన్ని వివరాలకు 7013950097లో సంప్రదించాలన్నారు.

ఏపీసీపీడీసీఎల్... రెండు సర్కిళ్లుగా విభజన

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

నూతన జిల్లాల ఏర్పాటుతో ప్రకాశం ఏపీసీపీడీసీఎల్ సర్కిల్ రెండు విద్యుత్తు సర్కిళ్లుగా ఏర్పాటు కానుంది. గతేడాది డిసెంబరు 31వ తేదీ నుంచి మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటైంది. ఈ మేరకు సీఎండీ పి.పుల్లారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2022లో జిల్లాల పునర్విభజన అనంతరం ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 38 మండలాలతోపాటు కందుకూరు నియోజకవర్గంలోని అయిదు మండలాలు కలిపి ప్రకాశం జిల్లా విద్యుత్తు సర్కిల్‌గా కొనసాగుతోంది. అదే సమయంలో అద్దంకిని బాపట్ల జిల్లాలో విలీనం చేయడంతో డివిజన్‌ను కూడా దాంట్లోనే కలిపారు. ఇటీవల జిల్లాల పునర్విభజన జరగడంతో అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు ప్రకాశంలో విలీనం కాగా; బాపట్ల సర్కిల్‌లో కొనసాగుతున్న అద్దంకి విద్యుత్తు డివిజన్‌ను తాజాగా జిల్లాలో కలిపారు. మార్కాపురం జిల్లాలో మొత్తం 21 మండలాలుండగా, దానికి అనుగుణంగా వినియోగదారులకు సత్వర సేవలందించేందుకు నూతన సర్కిల్ ఏర్పాటు చేశారు.

కనిగిరిలోకి ఆ రెండు మండలాలు

మార్కాపురం, కనిగిరి డివిజన్లు కలిపి మార్కాపురం సర్కిల్‌గా ఏర్పాటు చేశారు. అందుకు అనుగుణంగానే త్వరలో జిల్లా కార్యాలయ నిర్వహణకు అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేయనున్నారు. ఇప్పటివరకు దర్శి డివిజన్ పరిధిలో ఉన్న పొదిలి, కొనకనమిట్ల మండలాలను కనిగిరి డివిజన్‌లో విలీనం చేశారు. ప్రకాశం జిల్లాలో ఒంగోలు, అద్దంకి, కందుకూరు, దర్శి డివిజన్లు ఉండనున్నాయి. తదుపరి ఉత్తర్వులొచ్చే వరకు ప్రస్తుత ప్రకాశం సర్కిల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు మార్కాపురం బాధ్యతలు చూడనున్నారు. విద్యుత్తు సమస్యలకు సంబంధించి స్థానికంగా పరిష్కారం కాకుంటే యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం నియోజక వర్గాలకు చెందిన వినియోగదారులు, రైతులు వ్యయప్రయాసలతో ఒంగోలులోని జిల్లా కార్యాలయానికి వచ్చేవారు. నూతన సర్కిల్‌తో ఇక నుంచి అక్కడే పరిష్కార దిశగా చర్యలు తీసుకోనున్నారు.

ఓటరు సేవలు మరింత సులభతరం

ఎలక్ట్రానిక్ ఓటరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవాలా? ఓటరు కార్డులో చిరునామా మార్చుకోవాలా? మీరు ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకోవాలా..? ఈ సేవలన్నీ ఒకే చోట లభ్యమవుతాయి. ఇందుకు భారత ఎన్నికల సంఘం ఈసీఐనెట్ యాప్‌తో పాటు వెబ్ ఆప్షన్‌లోనూ అందుబాటులోకి తెచ్చింది. వీటి ద్వారా అన్ని రకాల ఓటరు సేవలు సులభంగా పొందవచ్చు. తొలుత చరవాణి నంబరు ఓటరు కార్డు నంబరులో రిజిస్టరు చేసుకుని ఉండాలి. గూగుల్ ప్లే స్టోర్‌లో నుంచి ఈసీఐనెట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. గతంలో మీ చరవాణి నంబరు ఓటరు కార్డు నంబరుతో ఎన్నికల పోర్టర్‌లో నమోదై ఉంటే సులువుగా లాగిన్ కావచ్చు. చరవాణి నంబరు నమోదు చేస్తే ఓటీపీ వస్తుంది. దీని ద్వారా ఈసీఐనెట్ యాప్‌లోకి వెళతారు. కొత్త ఓటరుగా ఫారం-6 ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు. చిరునామా మార్చుకోవచ్చు. చనిపోయినవారి ఓటర్లను జాబితా నుంచి తొలగించడానికి దరఖాస్తు చేయవచ్చు. మీ దరఖాస్తు ఏ దశలో ఉందో ట్రాక్ చేసుకోవచ్చు. కార్డులో తప్పులుంటే సరిచేసుకోవచ్చు. జాబితాలో మీ పేరు వెతుక్కోవచ్చు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన అనంతరం ఫిర్యాదులు చేసే వెసులుబాటుతోపాటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, వారి బయోడేటా, అఫిడవిట్లు ఇవన్నీ కూడా అందుబాటులో ఉంచుతారు. ఎన్నికల ఫలితాలను రౌండ్ల వారీగా తెలుసుకోవచ్చు. వెబ్ ఆప్షన్‌లోనూ ఇవి ఉన్నాయి.
–న్యూస్‌టుడే, సీఎస్‌పురం

ఐసీయూలో సర్కారు వైద్యం!

- నిపుణుల్లేక మార్కాపురం జీజీహెచ్‌లోని పడకలు ఖాళీ
- అత్యాధునిక వైద్యసేవలందక పేద రోగులకు తప్పని అవస్థలు

మార్కాపురం జీజీహెచ్ ఐసీయూలో ఖాళీగా ఉన్న పడకలు

న్యూస్‌టుడే, మార్కాపురం

పశ్చిమ ప్రకాశంలో పేదలకు కార్పొరేట్ వైద్యసేవలందించేందుకు మార్కాపురం జీజీహెచ్ (ప్రభుత్వ సర్వజన వైద్యశాల)ను ఏర్పాటు చేశారు. దీనికి అనుబంధంగా వైద్య కళాశాలను ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య నిపుణులను అందుబాటులో ఉంచి పేదలకు నాణ్యమైన వైద్య సేవలందించాలనేది లక్ష్యం. ప్రభుత్వ లక్ష్యం బాగానే ఉన్నా ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. రూ.లక్షలు ఖర్చు చేసి అత్యాధునిక వైద్య సేవల కోసం సిద్ధం చేసిన ఐసీయూ (అత్యవసర విభాగం) రోగుల్లేక వెలవెలబోతోంది. గతేడాది వైద్యశాలలో అన్ని రకాల వైద్య నిపుణులు అందుబాటులో ఉండడంతో వైద్య సేవలందుతాయనే నమ్మకంతో వైద్యశాలకు రోగులొచ్చేవారు. ప్రస్తుతం వారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. ఆసుపత్రిలో అత్యవసర సేవలున్నా సంబంధిత వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రోగులు ఇతర ప్రాంతాలకు పరుగులు పెడుతున్నారు. వైద్యశాలలో రోజుకు 600 వరకు ఓపీ, 40 వరకు ఐపీ నమోదవుతుండగా, అన్ని రకాల పరీక్షలకు 150 వరకు రోగులొస్తుంటారు.

రోగుల్లేక వెలవెల...

వైద్యశాలలో గతేడాది రూ.20 లక్షలతో ఆధునిక అత్యవసర వైద్యవిభాగం (ఐసీయూ) అందుబాటులోకి తీసుకొచ్చారు. మొత్తం 12 మానిటర్లు, ఆక్సిజన్ పరికరాలు, మిషన్లతో పాటు అత్యవసర సమయంలో వినియోగించే ఖరీదైన మందులతో వైద్యసేవలు ప్రారంభించారు. ఐసీయూ ప్రారంభించిన సమయంలో 35 మంది వైద్య నిపుణులుండగా, ప్రస్తుతం ఇద్దరు జనరల్ మెడిసిన్ వైద్యులు మాత్రమే ఉన్నారు. చిన్నపిల్లలు, గైనకాలజీ, చెవి, ముక్కు, గొంతు, ఎముకలు, చర్మ, దంత, జనరల్ సర్జన్ వైద్యులు 13 మంది ఉన్నారు. ఈ నేపథ్యంలో వైద్యుల కొరతతో అత్యవసర విభాగానికి వచ్చే రోగుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. వైద్యుల్లేరని, సేవలు అందడం లేదని ఒంగోలు, గుంటూరు, విజయవాడ, నరసరావుపేట, కర్నూలు, నంద్యాలకు వెళ్తున్నారు. గతంలో ఐసీయూకు నెలకు సగటున 200 వరకు ఓపీ ఉండగా, ప్రస్తుతం 80 వరకు నమోదవుతోంది. మరోపక్క ఇటీవల 53 మంది వైద్య సిబ్బందిని బదిలీ చేసింది. ఈ నేపథ్యంలో వైద్యసేవలందించేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది లేరని రోగులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై వైద్యశాల పర్యవేక్షణాధికారి డాక్టర్ రామచంద్రరావు ఉన్న వైద్యులతో ఐసీయూలో వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు.

కుక్కలున్నాయ్... పిక్కలు జాగ్రత్త

జిల్లా కేంద్రం మార్కాపురం పట్టణంలో కుక్కల సంచారంతో పట్టణ వాసులు భయాందోళన చెందుతున్నారు. కుక్కల దాడులపై స్థానికుల నుంచి అధికారులకు పెద్దఎత్తున ఫిర్యాదులు వెళుతున్నాయి. ఇటీవల ఓ పిచ్చి కుక్క దాడిలో 40 మంది గాయపడ్డారు. పట్టణంలోని కళాశాల రహదారితోపాటు ప్రధాన రహదారులు, కూడళ్లు, వీధుల్లో స్వైరవిహారం చేస్తుండడంతో బయటకు రావాలంటేనే భయ పడాల్సిన పరిస్థితి నెలకొంది.
–న్యూస్‌టుడే, మార్కాపురం

చీకట్లు తరిమేద్దాం... అంతటా ప్రకాశిద్దాం!

- రాష్ట్రస్థాయిలో ఉమ్మడి ప్రకాశం వెనుకబాటుతనం
- ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సమీక్షలో చర్చ

ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో రాష్ట్రంలో దిగువ నుంచి రెండో స్థానంలో నిలవడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా సోమవారం ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రులు, రాష్ట్ర సచివాలయ అధికారులతో నిర్వహించిన సమావేశంలో చర్చకు వచ్చింది. పనితీరు మెరుగుపరుచుకోవాలని జిల్లా అధికార యంత్రాంగానికి సీఎం దిశానిర్దేశం చేశారు.



– ఈనాడు, ఒంగోలు

వ్యవసాయం, దానికి అనుబంధ రంగాలైన పశుపోషణ, పౌల్ట్రీ రంగాల్లో ప్రగతి ఆధారంగా పాయింట్లు కేటాయించిన ప్రభుత్వం జిల్లా 75 పాయింట్లతో అట్టడుగున నిలిచింది. కాకినాడ జిల్లా 94 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఏప రంగాల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా వెనుకబడిందో ఉదహరించారు. లక్ష్యసాధనలో పత్తి 37, మినుములు 33, గుడ్ల ఉత్పత్తి 35, కోడి మాంసం 60, పట్టుపురుగులు 59 శాతం నమోదైనట్లు పేర్కొన్నారు. పాయింట్లు తక్కువగా నమోదు కావడంపై కలెక్టర్ రాజాబాబు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. కొండపి నియోజకవర్గంలో ఖరీఫ్ సాగు ఆలస్యంగా ప్రారంభమైందని, వివరాలు యాప్‌లో నమోదు చేయలేదని, నమోదు చేసి ఉంటే ర్యాంకు మెరుగుపడేదని కలెక్టర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. నమోదులో సాంకేతిక ఇబ్బందులు ఎదురైనా, వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించి జిల్లా అట్టడుగు స్థానం నుంచి పైకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

పారిశ్రామికీకరణపై దృష్టి అవసరం

జిల్లా వాసులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడాలంటే పరిశ్రమల ఏర్పాటు ఎంతో కీలకం. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి ఓ పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ఉంది. క్షేత్రస్థాయిలో ఆ దిశగా జిల్లా అధికార యంత్రాంగం ప్రయత్నాలు చేయాల్సి ఉంది. పరిశ్రమల రంగం విషయానికొస్తే ఉమ్మడి ప్రకాశం జిల్లా 76 పాయింట్లతో 18వ స్థానంలో నిలిచింది. 99 పాయింట్లుతో విశాఖ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంది. గ్రానైట్ అనుబంధ పరిశ్రమలు, పంట ఉత్పత్తులు, సముద్ర ఉత్పత్తులు ప్రాసెసింగ్‌కు విస్తారంగా అవకాశాలున్నందున ఆ దిశగా దృష్టి సారిస్తే ర్యాంకు మెరుగుపడటంతోపాటు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.

సేవల రంగం వికసించాలి

జిల్లా స్థూల దేశీయ ఉత్పత్తి మెరుగవ్వడంలో, ఉపాధి అవకాశాల విస్తరణలో సేవల రంగం (సర్వీస్ సెక్టార్) ఎంతో కీలకమైంది. జిల్లాను ఆనుకుని ఉన్న బాపట్ల పర్యాటకంగా అభివృద్ధి చెందుతోంది. ఇటీవల ఏర్పడిన ఈ జిల్లా రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలవగా, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఏడో స్థానంలో నిలిచింది. ఎంతో చరిత్ర ఉన్న ఒంగోలులో ఇప్పటికి స్టార్ హోటల్ ఒక్కటి అందుబాటులో లేకపోవడం గమనార్హం. హోటల్స్ వంటివి ఏర్పాటైతే పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందు తుంది. ప్రఖ్యాత విద్యాలయాలు తీసుకొస్తే దానికి అనుబంధంగా వసతిగృహాలు, శిక్షణ సంస్థలు వంటివి ఏర్పాటైతే సేవల రంగం విస్తరిస్తుంది. ఆ దిశగా జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రకృతి ప్రసాదించిన సముద్ర తీరాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దడం, జిల్లాలో ప్రముఖ దేవాలయాల్లో వసతులు మెరుగుపరిస్తే ఈ రంగం అభివృద్ధికి అడుగులు పడతాయి.

నల్లమలలో కాలిబాటన శ్రీశైలానికి వెళుతున్న భక్తులు

శివనామస్మరణలో నల్లమల

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే, శ్రీశైలంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు కాలినడకన వెళుతున్న వేలాది మంది భక్తుల శివనామస్మరణతో నల్లమల మారుమోగుతోంది. నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం వెంకటాపురం నుంచి భక్తులు నల్లమలలోకి ప్రవేశిస్తున్నారు. పులుల అభయారణ్యంలో 40 కి.మీల మేర కాలినడకన శ్రీశైలానికి చేరుకుంటున్నారు. ఆ మార్గంలోని దామెర్లకుంట, పెచ్చెరువు, భీముని కొలను తదితర ప్రాంతాల్లో పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులు అన్నప్రసాదం, అల్పాహారం, మజ్జిగ అందిస్తున్నాయి.

13 నుంచి పక్షుల గణన

న్యూస్‌టుడే, కంభం

కాలక్రమేణా కొన్ని రకాల పక్షులు కనుమరుగవుతున్న నేపథ్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు గ్రేట్ బ్యాక్‌యార్డ్ బర్డ్ కౌంట్ (జీబీబీసీ) కార్యక్రమం జరగనుంది. దీనిని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా, ఫౌండేషన్ ఫర్ ఎకోలాజికల్ సెక్యూరిటీ భాగస్వామ్యంతో నిర్వహించనున్నారు. దేశంలోని 70కిపైగా పక్షి పరిశీలన, ప్రకృతి, పరిరక్షణ సంస్థలను బర్డ్‌కౌంట్ ఇండియా సమన్వయం చేస్తోంది. దీంతో పక్షులు, వాటి స్థితిగతులను తెలుసుకునే వీలవుతుంది.

పాలిడ్ హారియర్

నమోదు ఇలా..

పక్షుల గణనను ఈ-బర్డ్ యాప్‌లో నమోదు చేస్తారు. ప్రత్యక్షంగా కనిపించినవి, పక్షి శబ్దాలు విన్నవాటిని యాప్‌లో నిక్షిప్తం చేస్తారు. కనీసం 15 నిమిషాల పాటు పక్షులను గమనించాలి. తెలియని పక్షి చిత్రం, రికార్డు చేసిన శబ్దాన్ని మెర్లిన్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే పక్షి వివరాలు కనిపిస్తాయి. ఈ నెల 12న ఇన్ టు ది వరల్డ్ ఆఫ్ బర్డ్స్ అనే ఉచిత ఆన్‌లైన్ కోర్సును ప్రారంభిస్తున్నారు. బర్డ్ కౌంట్ ఇండియా విడుదల చేసిన ప్రకటన ప్రకారం వీడియోలు, క్విజ్, ఫీల్డ్ ఆసైన్‌మెంట్ల ద్వారా పక్షుల పరిణామం, ప్రవర్తన, పర్యావరణ శాస్త్రం, సిటిజన్ సైన్సు వంటి అంశాలను కోర్సులో నేర్పిస్తారు.

గతేడాది 75 రకాల గుర్తింపు

గతేడాది జీబీబీసీలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి సుమారు 10 వేల మందికిపైగా పక్షి పరిశీలకులు పాల్గొన్నారు. దేశంలో సుమారు 1,300 రకాల పక్షి జాతులు ఉన్నట్లు గుర్తించారు. దేశ వ్యాప్తంగా గతేడాది ఫిబ్రవరి 14న 875 రకాల పక్షులను గుర్తించారు. రాష్ట్రంలో 151 రకాలను యాప్‌లో నమోదు చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనూ గతేడాది 75 రకాలు పక్షులు నమోదు చేశారు. వాతావరణ మార్పులతో కొన్ని రకాల పక్షులు అంతరించిపోతున్నాయి. యాప్‌ల్లో నమోదైన వివరాల ఆధారంగా పక్షులు సంరక్షణకు చర్యలు తీసుకోనున్నారు.

ఇక కరెంటు కష్టాలుండవ్..!

కొత్తగా 8 ఉపకేంద్రాల మంజూరు

న్యూస్‌టుడే, ఒంగోలు కలెక్టరేట్

పట్టణాలే కాదు...పల్లెల్లో సైతం యంత్ర పరికరాలు వినియోగం పెరగడం...చిన్న, మధ్య తరహా పరిశ్రమలు విస్తరించడంతో రోజురోజుకు విద్యుత్తు వినియోగం పెరుగుతోంది. తద్వారా దీర్ఘకాలంగా లోఓల్టేజీ సమస్య వెంటాడుతోంది. ప్రధానంగా వేసవిలో శీతల యంత్రాల వాడకంతో గ్రామీణ ప్రాంతాల్లోని పరివర్తకాల వద్ద తరచూ ఫీజులు పడిపోవడం పరిపాటిగా మారింది. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అవసరమైన చోట అదనంగా 33/11 కేవీ ఉపకేంద్రాల నిర్మాణంపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా గత ఏడాదిన్నరగా 7 ఉప కేంద్రాలు నిర్మించారు. మరో 10 కేంద్రాల పనులు పురోగతిలో ఉండగా; ఇప్పటికే పలుచోట్ల నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయి. తాజాగా ఉమ్మడి ప్రకాశం జిల్లాకు 8 మంజూరు కాగా; ఒక్కోదానికి రూ.4.50 కోట్ల చొప్పున కేటాయించారు. ఆయా ప్రాంతాల్లో త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు.

పల్లెలకు 24 గంటలపాటు సరఫరా: ఆర్డీఎస్ఎస్ (రీవ్యాప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం) కింద ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. మరో ఏడాదిలోపు పూర్తవుతాయి. గ్రామాలకు 24 గంటలపాటు త్రీఫేజ్ విద్యుత్తు ఇవ్వాలన్నదే పథకం ఉద్దేశం. ప్రస్తుతం పట్టణాలకు త్రీఫేజ్ సరఫరా కొనసాగుతోంది. గ్రామీణ ప్రాంతాలకు ఈ అవకాశం లేకపోవడంతో సరఫరాలో ఆటంకాలు ఎదురవుతున్నాయి. వ్యవసాయానికి ఇస్తున్న 9 గంటల సమయంలో మినహాయిస్తే మిగిలిన సమయం అంతా సింగిల్ ఫేజ్ సరఫరా అవుతోంది. దీంతో చిన్న, మధ్య తరగతి పరిశ్రమల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్లెలకు త్రీఫేజ్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా ఆర్డీఎస్ఎస్ ఫేజ్-1 పథకం కింద 2022లో జిల్లాకు రూ.800 కోట్లు నిధులు మంజూరయ్యాయి. అందులో కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన 40 శాతం కేటాయించాల్సి ఉంటుంది. నిధుల కొరతతో గత వైకాపా ప్రభుత్వం 10 శాతం పనులు మాత్రమే పూర్తి చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులను పట్టాలెక్కించింది. అవి పూర్తయితే గ్రామాల్లోని గృహ, వ్యవసాయ, పరిశ్రమలు ఇలా అన్ని కేటగిరీలకు 24 గంటల పాటు త్రీఫేజ్ సౌకర్యం అందుబాటులోకి రానుంది.

విద్యుత్తు సర్వీసుల వివరాలు

రకం	సర్వీసులు
గృహ	11,93,599
వాణిజ్య	1,34,845
పరిశ్రమ	32,090
వ్యవసాయ	2,37,151
ఇతర	4,967

టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో నూతనంగా నిర్మించిన విద్యుత్తు ఉపకేంద్రం

నియోజకవర్గాల వారీగా ఉపకేంద్రాల మంజూరు

నియోజకవర్గం	మండలం	ఉపకేంద్రం
కనిగిరి	కనిగిరి	గార్లపేట రోడ్డు
ఎస్ఎన్‌పాడు	చీమకుర్తి	పులికొండ
కొండపి	టంగుటూరు	పసుకుదురు
ఒంగోలు	ఒంగోలు	డీఎస్పీ కార్యాలయం
దర్శి	దర్శి	పెద్ద ఉల్లగల్లు
కనిగిరి	పీసీపల్లి	మురుగమ్మి
అద్దంకి	అద్దంకి	పేరాయపాలెం
అద్దంకి	జె.పంగులూరు	వి.కొప్పెరపాడు

(c) eenadu

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల

గిరిజన విద్యార్థులకు వరం

- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల
- ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

న్యూస్‌టుడే, పెద్దదోర్నాల:

కేంద్ర ప్రభుత్వం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి గిరిజన బాల బాలికలకు అక్షర జ్ఞానం అందిస్తోంది. అందులో పెద్దదోర్నాల మేజర్ పంచాయతీ పరిధిలోని తిమ్మాపురంలో ఏర్పాటుచేసిన పాఠశాల ఒకటి. ఉమ్మడి జిల్లాకు ఇదొక్కటే కావడంతో ప్రవేశాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటోంది. దీన్లో ఆరు నుంచి ఇంటర్ వరకు జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యనందిస్తున్నారు. దీంతో గిరిజన విద్యార్థులకు వరంగా మారింది. ఆంగ్ల మాధ్యమంలో సీబీఎస్ఈ సిలబస్‌ను బోధిస్తారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతిలో ప్రవేశానికి ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది.

పాఠశాల ప్రత్యేకతలివీ..

మొత్తం 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలో ఆరు నుంచి ఇంటర్ వరకు విద్యనందిస్తారు. ఒక్కొక్క తరగతిలో 60 మంది విద్యార్థులు వారిలో 30 మంది బాలురు, 30 మంది బాలికలు ఉంటారు. విశాలమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయ సౌకర్యాలు ఉన్నాయి. బాలబాలికలకు వేర్వేరుగా ఆధునిక సౌకర్యాలతో కూడిన డార్మిటరీలు, విశాలమైన భోజనశాల ఉన్నాయి. సాంస్కృతిక రంగాల్లో శిక్షణ, స్మార్ట్ విద్యా బోధనలో భాగంగా విద్యార్థులకు డిజిటల్, వర్చువల్ విధానంలో తరగతులు నిర్వహిస్తారు.

దరఖాస్తు తుది గడువు ఈ నెల 28

ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో అయిదో తరగతి చదివి ఉండాలి. తెలుగు మాధ్యమం చదివిన వారూ రాత పరీక్షకు అర్హులే. విద్యార్థి ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్, పాస్ ఫొటో చరవాణి నంబర్, అడ్రస్ తదితర వివరాలతో పెద్దదోర్నాల ఏకలవ్య పాఠశాలలో లేదా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

కడప కలెక్టర్ వాహనానికి ప్రమాదం

చాపాడు, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరు-ప్రొద్దుటూరు రహదారిపై చాపాడు వద్ద ప్రమాదవశాత్తు జిల్లా కలెక్టర్ వాహనాన్ని బొలెరో గూడ్సు వాహనం ఢీకొంది. మంగళవారం రాత్రి కలెక్టర్ ప్రొద్దుటూరు పట్టణంలో సమావేశం ముగించుకుని కడపకు వెళుతుండగా చాపాడు వద్ద వెనుక నుంచి వేగంగా వస్తున్న బొలెరో ఢీకొట్టింది. ఈ ఘటనలో కలెక్టరు వాహనం బంపరు దెబ్బతింది. కర్ణాటక రాష్ట్రం బళ్లారి నుంచి ప్రకాశం జిల్లా ఒంగోలుకు బీరకాయల లోడుతో బొలెరో వెళుతున్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం నాగులగుట్ట తాండకు చెందిన డ్రైవర్ వరదరాజులునాయక్‌ను అదుపులోకి తీసుకుని, వాహనాన్ని స్వాధీనం చేసుకుని స్థానిక వీఆర్వో అబ్దుల్‌ఖలీక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి చాపాడు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

విద్యాహక్కు చట్టంతో పేద విద్యార్థులకు ప్రయోజనం

మాట్లాడుతున్న భాజపా అసెంబ్లీ కన్వీనర్ పీవీ.కృష్ణారావు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం ప్రాంతంలోని పేద విద్యార్థులు విద్యా హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని భాజపా అసెంబ్లీ కన్వీనర్ పీవీ. కృష్ణారావు అన్నారు. మంగళవారం స్థానిక భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 5 సంవత్సరాలు నిండిన బాల, బాలికలు విద్యా హక్కు చట్టం కింద ప్రైవేటు పాఠశాలల్లో ఉచితంగా విద్యను చదివే అవకాశాన్ని ప్రవేశపెట్టిందని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపికైన తర్వాత పదో తరగతి వరకు ఉచితంగా విద్యను చదివేందుకు అవకాశం ఉందన్నారు. వివరాలకు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో సుబ్బారావు, చెంచయ్య, ప్రసాద్, సతీష్, శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.

నటరాజ అలంకరణలో నిర్మమహేశ్వరుడు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి శ్రీపార్వతీదేవి సమేత నిర్మమహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం రాత్రి స్వామివారు చంద్రవాహనంపై నటరాజ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదాతలు యాదాల వెంకటేశ్వర్లు, ఎం.సుధీర్‌కుమార్, సునీల్‌కుమార్, టి.సూర్యనారాయణ, వెంకట సీతారామాంజనేయ ప్రసాద్ కుటుంబ సభ్యులను మేళతాళాలతో దేవాలయానికి ఆహ్వానించారు. ఉభయదాతలు, బంధువులతో ఆగమ నిర్వాహకులు దరిశి సుధాకర్, కె.బాలకృష్ణ, ఎం.సుబ్బనరసయ్య, మంత్రపుష్పార్చన, పూజలు జరిపించారు. అనంతరం స్వామివారిని భక్తుల దర్శనం కోసం గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమాల్లో ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, ఈవో ఎన్.నారాయణరెడ్డి, దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బీచ్ ఫెస్టివల్‌కు సమన్వయంతో పనిచేయాలి

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న పాకల బీచ్ ఫెస్టివల్‌ను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. బీచ్ ఫెస్టివల్‌పై స్థానిక ప్రకాశం భవన్‌లో మంగళవారం జిల్లా అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నోడల్ అధికారిగా జడ్పీ సీఈవోను నియమించామన్నారు. సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీటి వసతి, పార్కింగ్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆహ్లాదం కలిగించేలా సాహస క్రీడలు, ఎగ్జిబిషన్, హెలికాప్టర్ రైడింగ్, లేజర్‌షోతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ కోర్టులను నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులను నడపాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో ఓబులేసు, జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, డీపీవో వెంకటేశ్వరరావు, డీఆర్డీఏ పీడీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రామాయపట్నం పోర్టుకు రైల్వేలైన్ ఏర్పాటుకు వినతి



రైల్వేమంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపీలు

అద్దంకి, తాళ్లూరు, న్యూస్‌టుడే : పిడుగురాళ్ల నుంచి అద్దంకి, ఒంగోలు మీదుగా రామాయపట్నంకు రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని ఒంగోలు, నరసరావుపేట ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు మంగళవారం దిల్లీలో వినతిపత్రం అందించారు. అద్దంకివాసులకు రైల్వేలైన్ కావాలంటూ స్థానిక యువకులు ఇటీవల ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి వినతి పత్రం అందించారు. నడికుడి నుంచి శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో భాగంగా కనిగిరి వరకూ రైల్వే లైన్ పనులు పూర్తయినందున సికింద్రాబాద్ నుంచి కనిగిరికి న్యూ డెమో రైలును నడపాలని వారు కోరారు.

మత్స్య సంపద పెంపుతో ఉపాధి

గుండ్లకమ్మ జలాశయం వద్ద చేపపిల్లల్ని నీళ్లలోకి వదులుతున్న మంత్రి, తదితరులు

మణికేశ్వరం (అద్దంకి), న్యూస్‌టుడే : మత్స్య సంపద పెంపుతో ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్తు మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి మండలం మణికేశ్వరం వద్ద గుండ్లకమ్మ నదిలో మంగళవారం ఉదయం 2.2 లక్షల చేపపిల్లల్ని వదిలారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మత్స్యశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు సీహెచ్ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వ హయాంలో మత్స్యకార కుటుంబాలను పెద్దఎత్తున ఆదుకున్నామన్నారు. రాయితీపై పడవలు, వలలు, మోపెడ్లు అందించినట్లు చెప్పారు. తద్వారా వారి జీవన ప్రమాణాల పెంపునకు తోడ్పాటు అందించామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మల్లవరం వద్ద పెద్దఎత్తున చేపపిల్లలను నదిలో వదిలినట్లు చెప్పారు. గుండ్లకమ్మ జలాశయం గేట్లు ధ్వంసమైనా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

గుండ్లకమ్మ జాలర్లకే అవకాశం: గుండ్లకమ్మ ఆధారంగా చేపల వేట సాగించే జాలర్లను గుర్తించి వారికి మాత్రమే వేటాడే హక్కు కల్పించినట్లు మంత్రి వివరించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచి రూతువేణి, తహసీల్దార్ శ్రీచరణ్, ఎంపీడీవో వరూధిని, డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు. ముందుగా మల్లేశ్వరస్వామి ఆలయంలో మంత్రి రవికుమార్ ప్రత్యేక పూజలు చేశారు.

మహిళలపై వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: దేశంలో మహిళలపై జరుగుతున్న వివక్ష, హింస, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. పద్మ పిలుపునిచ్చారు. పీవోడబ్ల్యూ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 'మహిళా చట్టాలు అమలు అనుభవాలు-న్యాయం కోసం మహిళల సుదీర్ఘ ప్రయాణం' పుస్తకాన్ని స్థానిక మాదాల నారాయణస్వామి భవన్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల రక్షణ కోసం రూపొందించిన చట్టాలు కాగితాలకే పరిమితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమల్లో ఉన్న లోపాలు, పోలీసు-న్యాయ వ్యవస్థ వైఫల్యాలను ఈ పుస్తకం బలంగా ఆధారాలతో వెలుగులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. మహిళా చట్టాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, అమలు ప్రభావవంతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఎస్.భారతి, కార్యదర్శి వి. మంజుల, ఉపాధ్యాయురాలు సీహెచ్.పద్మ తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు నిర్మూలనపై వైద్యాధికారులకు శిక్షణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: కుష్ఠు నిర్మూలన కోసం వైద్యాధికారులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ డి.వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం జీజీహెచ్ సమావేశ మందిరంలో లెప్రసీపై అవగాహన, గుర్తింపునకు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇచ్చారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. అనుమానితులకు పరీక్షలు చేయడం ద్వారా భవిష్యత్తులో వచ్చే అంగ వైకల్యాన్ని అరికట్టవచ్చన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యం నెరవేరడానికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. జీజీహెచ్ డెర్మటాలజీ హెచ్‌వోడీ డాక్టర్ ఏడుకొండలు, నెల్లూరు డామియన్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ సతీష్, డాక్టర్ అజిత మానస, పీఎంవో సూరిబాబు, పీహెచ్‌సీల వైద్యులు, ఫిజియోథెరపిస్టులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, హాజరైన వైద్యులు

సార్వత్రిక సమ్మె జయప్రదానికి ద్విచక్ర వాహన ర్యాలీ

మార్కాపురం, న్యూస్‌టుడే: ఈ నెల 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా నాయకులు అందె నాసరయ్య, డీకెఎం.రఫీలు కోరారు. మంగళవారం మార్కాపురంలో సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. కోర్టు కూడలి నుంచి పట్టణ ప్రధాన వీధుల మీదుగా దోర్నాల బస్టాండ్ నుంచి సప్తగిరి లాడ్జి నుంచి అమ్మవారిశాల మీదుగా మార్కాపురం- కంభం బస్టాండ్ కూడలి వరకు సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఉన్న వీవీ బీ రాంజీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు డి. సోమయ్య, గుమ్మా బాలనాగయ్య, ఏడుకొండలు, సుబ్బరాయుడు, హరి, నాగరాజు, కొండయ్య, నాగూర్ హుస్సేన్, రెహమాన్, సాయి, కాశిం, కేశవ, హరిబాబు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు అందె నాసరయ్య, డి.కె.ఎం.రఫీ

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ తీరుపై ఆగ్రహం

పి.గుడిపాడులో రికార్డులు పరిశీలిస్తున్న ఆహార కమిషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి

పి.గుడిపాడు(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి నిధులు ఖర్చు చేస్తున్నా.. క్షేత్ర స్థాయిలో నిర్వహణ సక్రమంగా ఉండటం లేదని ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యుడు ఇండేల లక్ష్మీరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని పి.గుడిపాడులోని 1, 2 అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం-2లో విద్యార్థుల హాజరు పట్టిక తప్పుగా వేయడాన్ని గుర్తించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, విద్యార్థులు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రం-1లో 10.30 గంటలు అయినా చిన్నారులు రాకపోవడం, కోడి గుడ్లు నిల్వ ఉండటం, రికార్డులు సక్రమంగా నమోదు చేయకపోవడం వంటి వాటిని పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పరిశీలించాలని, నిర్వహణ సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రాథమికోన్నత పాఠశాల్లో వంట అక్కడ చేయకుండా ఏజెన్సీ నిర్వాహకులు వారి సొంత ఇంటి వద్ద వండటంతో పాఠశాల్లోనే వండేలా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మానాయక్, డీఎస్‌వో పద్మశ్రీ, పౌర సరఫరాల శాఖ డీఎం వరలక్ష్మి, జిల్లా బాలికా సంరక్షణ అధికారి కె.హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరబోసిన మిర్చి మాయం

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: కల్లంలో ఆరబోసిన మిర్చిని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లిన సంఘటన త్రిపురాంతకం మండలంలోని మేడపిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కంచుపాటి శ్రీను, గుర్రం ఆదినారాయణకు చెందిన మిరపకాయలను కల్లంలో ఆరబోసి అమ్మేందుకు సిద్ధం చేశారు. అయితే వారు ఇంటికి వెళ్లిన సమయంలో గుర్తు తెలియని దుండగులు మూడు క్వింటాళ్ల మేర మిరపకాయలను ఎత్తుకెళ్లారు. తరువాత కల్లం వద్దకు వచ్చిన బాధిత రైతులు తమ మిరపకాయలను ఎవరో ఎత్తుకెళ్లారని గుర్తించి వాపోయారు. ప్రస్తుతం మిర్చికి మంచి ధర పలుకుతుండడంతో రూ.60 వేలకు పైగా నష్టపోయినట్లు బాధితులు వాపోయారు.

కంది రైతుకు మిగిలింది కష్టమే..

- కాయలు లేక మూగజీవాలకు మేతగా మారిన పంట

న్యూస్‌టుడే, మార్కాపురం, తర్లుపాడు:

సలకనూతలలో కంది కాయలు లేని పంట

మార్కాపురం నియోజకవర్గం మండలంలోని పలు ప్రాంతాల్లో కందిపంట ఈ ఏడాది రైతులకు తీవ్ర నష్టాలను మిగిల్చింది. కొనకనమిట్ల, పొదిలి, తర్లుపాడు ఖరీఫ్, రబీలో 28500 ఎకరాల్లో రైతులు కంది సాగు చేశారు. పంట సాగు చేసే సమయంలో తర్వాత పైరు ఏపుగా పెరిగినప్పుడు రైతులు సంతోషించారు. పూత, పిందె బాగా రావడంతో మంచి దిగుబడులు వస్తాయని ఆశ పడ్డారు. వర్షం తుపానులు, భారీ వర్షాలకు పూత, పిందె రాలిపోవడం, కాయదశలో తెగుళ్లసోకి, వర్షం లేక పంట దిగుబడి లేకపోవడంతో పెట్టుబడి ఖర్చులు కూడా రాని స్థితి దీంతో వందల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. పంట ఏపుగా ఉన్నా కాయలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మూగ జీవాలకు మేతగా వదిలేస్తున్నారు.

మండలం	కంది సాగు చేసిన ఎకరాలు
కొనకనమిట్ల	14వేలు ఎకరాలు
పొదిలి	12వేలు ఎకరాలు
తర్లుపాడు	2500 ఎకరాలు

అప్పులు మిగిలాయి

కొనకనమిట్ల గ్రామంలో గానుగపెంట రమణారెడ్డి 10 ఎకరాల్లో కంది పంట సాగు చేశారు. సకాలంలో వర్షాలు లేకపోవడంతో పూత పూర్తిగా రాలిపోవడంతో దిగుబడి లేకుండా పోయింది. పంట పెట్టుబడి రూ.2 లక్ష ఖర్చు అయిందని, పెట్టుబడి ఖర్చులు కూడా రావని, ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

మూడేళ్లుగా నష్టాలే...

చౌటపల్లె గ్రామంలో వెంకటయ్య ఐదు ఎకరాల్లో కంది పంట సాగు చేశారు. కాయలు లేకపోవడంతో పశువులకు మేతగా వదిలేశారు. మూడేళ్లుగా నష్టపోతూనే ఉన్నానని తమ ప్రాంతంలో రైతులందరిదీ ఇదే పరిస్థితని వాపోతున్నారు. ఏడాది రూ.75వేలు నష్టం రాగా, గతంలో చేసిన అప్పులూ తీరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉన్నతాధికారులకు వివరిస్తాం

కొని చోట్ల దిగుబడి లేక కంది చేలు వదిలేశారు. ఈ విషయమై జిల్లా అధికారులు తెలియజేశామని ఏవో ప్రకాష్ తెలిపారు.

ఉద్యోగోన్నతికి సిఫార్సు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని ప్రభుత్వ వైద్యకళాశాల (జీఎంసీ)లో పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్లలో అయిదుగురికి ప్రొఫెసర్లుగా ఉద్యోగోన్నతి కల్పించడానికి స్క్రీనింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. వైద్యవిద్య రాష్ట్ర కార్యాలయంలో సమావేశమైన కమిటీ రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న వారికి పదోన్నతులు కల్పించడానికి డీపీసీ స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఒంగోలు కళాశాలకు సంబంధించి పాథాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న వి.అరుణకుమారి, ఫిజియాలజీలో డాక్టర్ ఎం.రేవతి, అనస్థీషియా విభాగంలో డాక్టర్ పి.చలపతి, ఓబీజీలో ఏవీ స్వరాజ్యలక్ష్మి, ఈఎన్‌టీలో డాక్టర్ ఎ.అజయ్‌లు ప్రొఫెసర్ పోస్టులకు అర్హత పొందారు. త్వరలో ఏర్పడే ఖాళీల్లో వారిని నియమించనున్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 120, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

ఘాట్ రహదారుల్లో రెండు ప్రమాదాలు

- ఒకరి మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

న్యూస్‌టుడే, పెద్దదోర్నాల:

నల్లమల ఘాట్ రహదారుల్లో మంగళవారం జరిగిన రెండు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందగా.. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...

శ్రీశైలం రహదారిలో తెనాలి వాసి మృతి

తెనాలికి చెందిన విష్ణుమొలకల బ్రహ్మేశ్వరరావు (50) ద్విచక్ర వాహనంపై శ్రీశైలం వెళుతూ మార్గమధ్యలోని చిన్నారుట్ల సమీపంలో ముందుగా వెళుతున్న వాహనాన్ని అధిగమించబోతుండగా ఎదురుగా వస్తున్న తుఫాను వాహనం ఢీకొట్టింది. దీంతో అతను ద్విచక్ర వాహనంపై నుంచి రహదారిపై పడ్డాడు. తలకు తీవ్రగాయాలై అధిక రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై వెంకట రమణయ్య ప్రమాద స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు.

పెద్దమంతనాల సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ శివమాలధారులు

కారు ఢీకొట్టడంతో...

రాయచూర్‌కు చెందిన శ్రీనాథ్, చంద్రశేఖర్‌లు శివమాల ధరించి ద్విచక్ర వాహనంపై శ్రీశైలం వెళ్తున్నారు. మార్గమధ్యలోని పెద్దదోర్నాల-ఆత్మకూరు రహదారిలో పెద్దమంతనాల సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో ఇద్దరూ రహదారిపై పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యసిబ్బంది ప్రాథమిక చికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలించారు. ● పెద్దదోర్నాల-శ్రీశైలం రహదారిలోని చింతల సమీపంలో ఆర్టీసీ బస్సు, బొలెరో వాహనం ఢీకొన్నాయి. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. కొద్దిసేపు ఇరువైపులా వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది.

లారీ ఢీకొని మహిళ దుర్మరణం

మేదరమెట్ల, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి లారీ ఢీ కొట్టడంతో ఓ మహిళ దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటన మండలంలోని మేదరమెట్లలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై మహ్మద్ రఫీ తెలిపిన వివరాల ప్రకారం..బాపట్ల జిల్లా మార్టూరు మండలం కోనంకి గ్రామానికి చెందిన మెడసరి మల్లేశ్వరి (42) మంగళవారం భర్తతో కలిసి కొరిశపాడు మండలం తమ్మవరానికి వచ్చారు. తిరిగి వారిద్దరూ ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరారు. మేదరమెట్ల బైపాస్‌లో వీరి వాహనాన్ని వెనుక నుంచి దూసుకొచ్చిన లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మల్లేశ్వరి అక్కడికక్కడే మృతి చెందారు. భర్త వెంకటేశ్వర్లుకు స్వల్ప గాయాలయ్యాయి. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి వైద్యశాలకు తరలించారు.

దశదినకర్మకు వెళ్తూ.. వాహనం అదుపు తప్పి..

అద్దంకి, జె.పంగులూరు, న్యూస్‌టుడే: బంధువుల దశదిన కర్మకు వస్తూ..ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి చెందారు. ఈ సంఘటన అద్దంకి మండలం కలవకూరు శివారులో చోటు చేసుకుంది. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు..మార్టూరు మండలం తాటివారిపాలేనికి చెందిన ఎం.శేషారావు(52) జ్వరంతో బాధపడుతున్నారు. గుర్రంవారిపాలెంలో బంధువుల దశదిన కర్మ నిర్వహిస్తుండటంతో హాజరయ్యేందుకు బైక్‌పై బయల్దేరారు. రామకూరు-గుర్రంవారిపాలెం మధ్య మలుపులో వాహనం అదుపుతప్పి పడిపోయారు. వెంటనే గుర్తించిన రైతులు క్షతగాత్రుడికి సపర్యలు చేస్తుండగానే ఆయన మృతిచెందారు. సీఐ సుబ్బరాజు సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. మృతునికి భార్య, పదో తరగతి చదివే కుమారుడు ఉన్నట్లు బంధువులు వెల్లడించారు.

ఆటా.. చదువా..!

- క్రికెట్ పోటీలతో విద్యార్థుల నిగ్రహానికి పరీక్ష

న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు, మద్దిపాడు

నిడమానూరు ఉన్నత పాఠశాలలో పరీక్షలకు సన్నద్ధమవుతున్న పదో తరగతి విద్యార్థులు

ప్రస్తుతం టీ-20 క్రికెట్ ప్రపంచ కప్పు పోటీలు జరుగుతున్నాయి. ఆ తరువాత ఐపీఎల్ మ్యాచ్‌లు ఉన్నాయి. మే నెల వరకు నాన్‌స్టాప్ టోర్నమెంట్లు జరగనున్నాయి. మరో వైపు ఈ నెల 23 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పదోతరగతి విద్యార్థులకు మార్చి 16 నుంచి పరీక్షలు మొదలు కానున్నాయి. ఈ నేపథ్యంలో క్రికెట్ వైపు ఏమాత్రం దృష్టి మరల్చినా ఉత్తమ ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఉపాధ్యాయులు, అధ్యాపకులు చెబుతున్నారు.

సంఘర్షణ నుంచి బయటపడాల్సిందే..

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ ఏడాది పదోతరగతి 28,632 మంది, ఇంటర్ 41,451 మంది పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఈ సమయం వారికి ఎంతో కీలకం. చక్కగా చదువుకుందామని అనుకున్నా.. కొద్దిసేపయినా క్రికెట్ మ్యాచ్ చూద్దామనిపిస్తుంది. ఈ సంఘర్షణ నుంచి బయటపడలేకపోతే పరీక్షల్లో భంగపాటు తప్పదు. ఆట ఈసారి కాకపోయినా మరోసారైనా చూడొచ్చు. చదువు మాత్రం అలా కాదు. ఏడాదంతా కష్టపడి చదివి చివరి దశలో ఏకాగ్రతతో లేకపోతే కష్టమంతా వృథా అవుతుంది. అలా కాకుండా ఉండాలంటే చదువుపైనే మనసు లగ్నం చేయాలి.

తల్లిదండ్రులు ఏం చేయాలంటే..

క్రికెట్ అంటే కేవలం విద్యార్థులకే కాదు, తల్లిదండ్రులకు కూడా మక్కువే. ఈ పరిస్థితుల్లో వారే బాధ్యతగా వ్యవహరించాలి. పరీక్షలు, క్రికెట్ పోటీలు రెండూ ఒకే సమయంలో ఉండటంతో పిల్లలు క్రికెట్ వైపు ఆకర్షితులు కాకుండా చూడాల్సిందివారే. ఇందు కోసం వారు కఠినంగా వ్యవహరించాల్సిందే. పిల్లలు పుస్తకాలు పక్కనపడేసి, టీవీలకు అతుక్కుపోకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే సమయంలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు, స్వల్ప బహుమతులు ఇవ్వడం ద్వారా చదువుపై దృష్టిసారించేలా చూడవచ్చునని నిపుణులు సూచిస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్). ✆ 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

శివకేశవ హోమ్‌కేర్ సర్వీసెస్ ఇంటిపని, వంటపని, బేబీకేర్ మంచానవున్న వృద్ధులకు 24గం|| మీ ఇంటి వద్దనే ఉండి సేవ చేయుటకు పంపించబడును. విజయవాడ. ✆ 96760 38666.

JOBS

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలికాలర్స్(10), DDOలు (10) కావలెను. ✆ 78010 32689.

ఒంగోలులో గల కాలేజి నందు పనిచేయుటకు అనుభవం గల వంటమాస్టర్, హెల్పర్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్రదించగలరు. ఫోన్ నెంబరు: 94406 81862.

SECURITY GUARDS

నెల్లూరుజిల్లా గూడూరు పరిసర ప్రాంతాలలోకి అనుభవం ఉన్న ASO & సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12hrs డ్యూటీ, జీ.+PF, ESI, ఫ్రీ రూమ్, సబ్సిడి ఫుడ్. 96189 71229, 9550214234

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు..

B/W 5 లైన్ ప్రకటన రూ.275/- మాత్రమే

వివరాలకు..

97011 12824

ఒంగోలు 80087 09902

మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.

B&W : రూ. 500 Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

వైభవంగా మహాశివరాత్రి వేడుకలు ప్రారంభం

రథాన్ని లాగుతున్న భక్తులు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. సుబ్రహ్మణ్య మూలమంత్ర పూర్వక సర్పసూక్త హోమాలు, లఘుపూర్ణాహుతి తదితర ప్రత్యేక పూజలు జరిగాయి. వేదపండితులు ఎం.శివప్రసాద్‌శర్మ, అర్చకులు హోమాలు, ఇతర పూజలు నిర్వహించారు. వెలిగండ్ల మండలం బాపనపల్లికి చెందిన పెరుగు లక్ష్మీనారాయణ, కామేశ్వరి, హరినారాయణ, శివనారాయణమ్మ దంపతులు అశ్వవాహన సేవ, గ్రామోత్సవం, హోమాలకు ఉభయ దాతలుగా వ్యవహించారు. ఆలయ ఈవో ఎస్.నరసింహబాబు, వ్యవస్థాపక ధర్మకర్త కె.చిన్నఆదినారాయణ, దేవస్థానం సిబ్బంది ఏర్పాటుల్లు పర్యవేక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కొత్త చెరువు నీటి విడుదల నిలిపివేయండి

పామూరు, న్యూస్‌టుడే: పామూరులో వేసవిలో నీటి ఇబ్బందులు రాకుండా కొత్త చెరువు నుంచి నీటి విడుదలను వెంటనే నిలిపివేయాలని మంగళవారం సీపీఐ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. చేపల కోసం చెరువు నీటిని వదిలినట్లు తెలిసిందని, ప్రస్తుతం తూము ద్వారా స్వల్పంగా నీరు లీక్ అవుతుందని తెలిపారు. దీనిపై స్పందిస్తూ పంచాయతీ కార్యదర్శి పూర్తిగా లీకేజీని అరికడతామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో సయ్యద్ మౌలాలి, పాలపర్తి మస్తాన్‌రావు, సుబ్బారావు, మోహన్‌రావు, సూరిబాబు, కిషోర్‌బాబు, పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ: సీఎస్‌పురం, న్యూస్‌టుడే: సీఎస్‌పురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 2000-2005 వరకు ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు రూ.35,000 విలువైన రెండు బీరువాలు, తాగునీరు నిల్వచేసుకునే రెండు గంగాళాలను మంగళవారం వితరణగా ఇచ్చారు. వాటిని పాఠశాల ప్రధానోపాధ్యాయిని షేక్ ఖాదరున్నీసాబేగంకు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షేక్ వహిద్, ఎం.చిరంజీవి, బి.శోభన్‌బాబు, బి.జాన్‌బాబు, షేక్ రహెనా సుల్తాన్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు కమిటీ

నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ అందరివాడని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఒంగోలు బస్టాండ్‌లో అంబేడ్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుపై ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర సంఘాల నాయకులతో మంగళవారం స్థానిక ఏఎంసీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 10 అడుగుల విగ్రహం ఏర్పాటుకు సంబంధించి కమిటీని నియమించి, అంబేడ్కర్ జయంతి నాటికి పనులు పూర్తిచేయిస్తామని చెప్పారు. సమావేశంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు కోటపాటి శేషయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, కుడారి రామ్మోహన్, శివకాశయ్య, శాంతరాజ్, మాలకొండయ్య, తిరుపాలు, బ్రహ్మయ్య, జక్రయ్య, రాజు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి పక్కాగా ఏర్పాట్లు

సీఎస్‌పురం, న్యూస్‌టుడే: భైరవకోన, మిట్టపాలెం నారాయణస్వామి ఆలయాల్లో మహా శివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశించారు. ఆ మేరకు మంగళవారం అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు స్వామివారి దర్శనం త్వరితగతిన అయ్యేలా చూడాలని తెలిపారు. తాగునీరు అందుబాటులో ఉంచడంతో పాటు ప్రత్యేక క్యూలైన్లు, వాహనాలు నిలిపేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్తు తీగలు, దీపాలు వంటి విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఈవోలు డి.వంశీకృష్ణారెడ్డి, ఎస్.నరసింహబాబు, కనిగిరి డీడీవో కె.శ్రీనివాసరెడ్డి, విద్యుత్తు శాఖ ఈఈ డి.ఉమాకాంత్, సీఐ కె.శ్రీనివాసరావు, ఆర్టీసీ డీఎం షేక్ సయానాబేగం తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు ఉంటేనే పథకాల లబ్ధి!

● ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి ● కనిగిరి వ్యవసాయ సబ్‌డివిజన్‌లో 72 శాతం పూర్తి

–న్యూస్‌టుడే, సి.ఎస్.పురం, పామూరు

ఆర్మేపల్లి రైతు సేవాకేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

ప్రభుత్వం అందించే పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు రైతులు 'ఫార్మర్ రిజిస్ట్రేషన్' తప్పక చేయించుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. పట్టాదారు పాసుపుస్తం పొందిన ప్రతి రైతూ వివరాలను నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సహాయం, ఎరువుల రాయితీ, పంటల బీమాతోపాటు పంట ఉత్పత్తుల విక్రయాలు, బ్యాంకుల నుంచి వ్యవసాయ రుణాలు పొందడానికి ఫార్మర్ రిజిస్ట్రేషన్ సంఖ్య తప్పనిసరి. కనిగిరి వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని సి.ఎస్.పురం, పామూరు, కనిగిరి, పీసీ పల్లి, హనుమంతునిపాడు, వెలిగండ్ల మండలాల్లో 46,910 మంది రైతులు ఉండగా.. అందులో ఇప్పటికి 33,902 మంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తయింది. 13,008 మంది రైతులు ఇంకా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంది. నియోజకవర్గంలో 72 శాతం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయింది.

నమోదు ఎలాగంటే..

'రైతు సేవా' కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను గ్రామ వ్యవసాయ సహాయకులు చేస్తున్నారు. ఆధార్ నంబరు, పట్టాదారు పాసుపుస్తకం వివరాలు ఆధార్‌తో అనుసంధానించిన చరవాణి వివరాలు వ్యవసాయ శాఖ సహాయకులకు అందజేస్తే వారు నమోదు చేస్తారు. ఆ తర్వాత ఆధార్‌తో దీనిని అనుసంధానించాక రైతుల ఫోన్‌కు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది. ఈ సంఖ్యతో మీసేవా కేంద్రాల్లో స్మార్టు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

రైతులు సొంతంగానూ చేసుకోవచ్చు..

ప్రభుత్వ పథకాలు వర్తించేందుకు అర్హతలున్న రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. భవిష్యత్తులో పీఎం కిసాన్‌తో పాటు ఇతర పథకాల్లో లబ్ధి పొందాలంటే దీనినే ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది. వ్యవసాయ శాఖ ప్రారంభించిన రైతు మొబైల్ యాప్(www.apfr.agristack.gov.in)ను ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని స్వయంగా అన్నదాతలే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. లేదా సమీప రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలి. –షేక్ జైనులుబ్దీన్, ఏడీఏ, కనిగిరి

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114
గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: పీసీపల్లి: మండలంలోని తలకొండపాడు పంచాయతీ పరిధి చిరుకూరివారిపల్లిలో తాగు నీటి పైపులైన్లు పగిలి నీరు వృథాగా పోతోంది. **- స్థానికులు**

✓: పరిశీలించి పైపులైన్లకు మరమ్మతులు చేయిస్తాం. –బ్రహ్మాచారి, పంచాయతీ కార్యదర్శి హనుమంతునిపాడు, న్యూస్‌టుడే

?: హనుమంతునిపాడు నుంచి కొత్తూరుకు వెళ్లే దారిలో కనిగిరి రోడ్డు వరకు చిల్లచెట్లు పెరిగిపోయాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. –డి.నాగూర్

✓: చిల్లచెట్లు తొలగించి సమస్య పరిష్కరిస్తాం. –రంగసుబ్బారాయుడు, ఎంపీడీవో

బెంబేలెత్తిస్తున్న వానరాలు!

కోతుల బెడదతో పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. సమీపంలో కొండలు ఉండటం, అక్కడ సరైన ఆహారం లేకపోవడంతో గృహాలు, దుకాణాల్లోకి చొరబడి బీభత్సం సృష్టిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇళ్ల పైకప్పు పెంకులు, రేకులను ధ్వంసం చేస్తున్నాయి. మరోవైపు కొండల సమీపంలో ఆలయాలు ఉన్నాయి. దైవదర్శనం కోసం వెళ్లే వారిని వాటి చేష్టలతో భయపెడుతున్నాయి. చేతిలో ఉన్న వాటిని లాక్కొని పోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘం, అటవీశాఖ అధికారులు స్పందించి కోతుల బెడద తొలగించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కనిగిరి

కొత్త జిల్లా ఏర్పడినా పాత పేరేనా..!

ప్రతి కార్యాలయంపైనా కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా పేరు రాయాలని కలెక్టర్ ఆదేశించినా ఇప్పటికీ కొనిచోట్ల మార్చడంలేదు. మండలంలోని యర్రబాలెం సచివాలయంపై కొత్త జిల్లా పేరు రాయకుండా ఇప్పటికీ ప్రకాశం జిల్లా పేరు తొలగించలేదు. గ్రామంలోని పాఠశాల వద్ద పాత పేరే ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త జిల్లా పేరు రాయించాలని ప్రజలు కోరుతున్నారు. వెంటనే పాత పేరు తొలగించి కొత్తది రాయిస్తామని ఎంపీడీవో వీరభద్రాచారి తెలిపారు. - న్యూస్‌టుడే, కంభం

అపరిశుభ్ర ట్యాంకు.. తాగేదెలా నీరు

మండలంలోని ఆకవీడు సచివాలయ సమీపంలోని మినీట్యాంకు అపరిశుభ్రంగా ఉంది. పాచిపట్టి అధ్వానంగా మారింది. దానికి కుళాయిలు సరిగా లేవు. దాంతో నీరు పట్టుకునేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతంలో సుమారు వందకుపైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. సమీపంలో సచివాలయం ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మినీట్యాంకు, దాని పరిసరాలు బాగు చేయించాలని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ట్యాంకును బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి ట్యాంకు, పరసరాలను బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీవో వెంకటేష్ తెలిపారు. - న్యూస్‌టుడే, రాచర్ల

పాఠశాలలో అల్పాహారం పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు అల్పాహారం అందజేత

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేటలోని స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఎంఈవో-2 సీ.వి రమణారెడ్డి అల్పాహారాన్ని అందజేశారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆయన సొంత నిధులు వెచ్చించి అల్పాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

గ్యాస్ మంటలతో మహిళకు తీవ్ర గాయాలు

మంటల తాకిడికి దెబ్బతిన్న వంటగది

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలగురవమ్మ

పామూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఇనిమెర్లలో గ్యాస్ లీకై మంటలు అంటుకోవడంతో మహిళకు తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. గ్రామానికి చెందిన గొడ్డేటి బాలగురువమ్మ సోమవారం రాత్రి భోజనం అనంతరం గ్యాస్ ఆపకుండా నిద్రపోయారు. మంగళవారం తెల్లవారుజామున కూలి పనులకు వెళ్లేందుకు లేచి స్టవ్ వెలిగించేందుకు ప్రయత్నించగా.. వంటగదిలో గ్యాస్ నిండి ఉండటంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో వంటగది తలుపు, కిటికీలు ఊడిపోయాయి. మంటల్లో బాలగురవమ్మ చేతులు, కాళ్లు, ఛాతిపై తీవ్రంగా కాలిన గాయాలయ్యాయి. స్థానికులు ఆమెను పామూరు వైద్యశాలకు తరలించగా, మెరుగైన వైద్యం కోసం గుంటూరు ఆసుపత్రికి పంపించారు. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి ...

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : ముండ్లపాడు గ్రామ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వీఆర్వో రమణ మంగళవారం ఉదయం సంజీవరాయునిపేటకు వెళ్లి తిరిగి మోటారు సైకిల్‌పై వస్తున్నారు. అదే సమయంలో కడప జిల్లా కాశీనాయన మండలం ఇటుకలపాడుకు చెందిన మీనిగ కృష్ణయ్య అదేమార్గంలో ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. వారి వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో వీఆర్వో రమణతో పాటు కృష్ణయ్యకు గాయాలయ్యాయి. వీఆర్వో రమణ గాయపడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దారు ఆంజనేయరెడ్డికి సూచించారు.

హద్దురాళ్ల తొలగింపుపై కేసు నమోదు

రాచర్ల, న్యూస్‌టుడే: రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హద్దురాళ్లు తొలగించడంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. ఎస్సై కోటేశ్వరరావు కథనం మేరకు.. మండలంలోని మేడంవారిపల్లిలో రెవెన్యూ హద్దురాళ్లు ఏర్పాటు చేశారు. వాటిని గ్రామానికి చెందిన బిజ్జం మోహన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు తొలగించడంతో తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చిన్నారికి వీల్‌ఛైర్ అందజేత

రాచర్ల, న్యూస్‌టుడే : స్థానిక ఏబీఎం పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న పోలూరి పల్లవికి వీల్‌ఛైర్‌ను ఎంఈవో గిరిధరశర్మ మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

వెట్టి విమోచన వేదిక కరపత్రాల ఆవిష్కరణ

రాచర్ల, న్యూస్‌టుడే: వెట్టి విమోచనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వెట్టి చాకిరీ చేయించడం నేరమని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవోలు గిరిధరశర్మ, మొయినుద్దీన్, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ఏలియా, అన్నోజిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిని కాపాడుకుందాం

రాచర్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని ఎంఈవోలు గిరిధరశర్మ, మొయినుద్దీన్ అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్, జేపీ చెరువు, చోళ్లవీడు తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో మంగళవారం 'మన ఊరి బడిని కాపాడుకుందాం' గోడ పత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.రమణారెడ్డి, ఎస్.శ్రీనివాసులు, సుజాత, తిరుపతి, చెన్నకేశవులు, ప్రధానోపాధ్యాయుడు రామానాయక్, తదితరులు పాల్గొన్నారు.

జేపీ చెరువులో గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పాలిసెట్ కేంద్రాల ఏర్పాటుకు పరిశీలన

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు పట్టణంలో పాలిసెట్ కేంద్రాల ఏర్పాటు నిమిత్తం విశ్వభారతి, జీవనజ్యోతి జూనియర్ కళాశాల భవనాలను నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపక బృందం పరిశీలించింది. గిద్దలూరు ప్రాంత విద్యార్థులు పాలిసెట్ పరీక్షా కేంద్రాలకు దూరంగా వెళ్లాల్సి రావడంతో ప్రభుత్వం గిద్దలూరులోనే ఏర్పాటు చేస్తోందని బృంద సభ్యుడు డా.సురేష్‌బాబు తెలిపారు. స్థానికులు దరఖాస్తు చేసే సమయంలో ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. ఆయనతో పాటు ఎ.వి.రఘునాథరెడ్డి, కె.ఉమామహేశ్వరప్ప, ఎస్ఎం.షరీఫ్ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం అందించాలి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : కార్మికులకు కనీస వేతనం అందించాలని సిటు డివిజన్ నాయకుడు టి.ఆవులయ్య డిమాండ్ చేశారు. జాతీయ సమ్మెకు సంఘీభావంగా పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్త కార్మిక చట్టాలను రద్దు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని కోరారు. కార్యక్రమంలో సిటు నాయకులు పి.శ్రీనివాసులు, వీరయ్య, ఓబులేసు, చంద్రశేఖర్, చందు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన ర్యాలీ చేపడుతున్న కార్మిక సంఘం నాయకులు

హెచ్‌ఎంపాడులో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో రవికుమార్

విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు తన విశిష్ట సంఖ్యను రైతుసేవా కేంద్రంలో నమోదు చేయించుకోవాలని మండల ఏవో రవికుమార్ సూచించారు. ఆ మేరకు మంగళవారం మండల కేంద్రం హెచ్‌ఎంపాడులో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా రాయితీ పొందాలంటే తప్పనిసరిగా విశిష్ట సంఖ్య నమోదై ఉండాలన్నారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు కూడా నమోదు చేసుకునేందుకు వీలుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయకులు ఖదీర్ అహ్మద్, నవ్య, కల్యాణి, ఈశ్వరరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

శ్రీశైలం మహాశివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : శ్రీశైల దేవస్థానం కమిటీ సభ్యురాలు బోనేని రవణమ్మ మంగళవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మహాశివరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల రద్దీకి తగ్గట్టు దేవస్థాన కమిటీ సభ్యులు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బోనేని వెంకటేశ్వర్లు, గిద్దలూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ సభ్యుడు బుడతా మధుసూదన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాల పెంపునకు ప్రత్యేక కార్యక్రమం

సీఎస్‌పురం, న్యూస్‌టుడే: ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపునకు 75 రోజుల ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో రాజాల కొండారెడ్డి తెలిపారు. కోవిలంపాడు, చింతపూడి, నాగులవరం పాఠశాలలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. తెలుగు, ఆంగ్లం, గణితం పాఠ్యాంశాల్లో విద్యార్థుల సామర్థ్యాలు, ప్రగతిని పరీక్షించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు.

ఘనంగా కళాశాల వార్షికోత్సవం

పామూరు, న్యూస్‌టుడే: అక్షర జూనియర్ కళాశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కదిరి బాబూరావు, సత్యప్రసాద్, బొల్లా నరసింహారావు, యారవ శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినుల నృత్య ప్రదర్శన

అర్బన్ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు

కంభం, న్యూస్‌టుడే: స్థానిక అర్బన్ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచి బోడెయ్య, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక సచివాలయంలో మంగళవారం పంచాయతీ సిబ్బంది, స్థానికులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ టర్న్‌కాక్‌లు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. పైపులైన్ల లీకేజీలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రామ్మూర్తి, వార్డు సభ్యుడు సద్దాం హుస్సేన్, తెదేపా నాయకులు నూరుల్లా ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

బాలికతో యువకుల అనుచిత ప్రవర్తన

కనిగిరి, న్యూస్‌టుడే: బాలిక పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఇద్దరు యువకులను స్థానికులు పోలీసులకు అప్పగించిన సంఘటన మంగళవారం పట్టణంలోని తీగలగొందిలో చోటుచేసుకుంది. పాఠశాల వదిలిన తర్వాత బాలిక ఇంటికి వెళ్తున్న సమయంలో స్థానిక ఇందిరాకాలనీకి చెందిన ఇద్దరు యువకులు.. పూటుగా మద్యం తాగి.. బాలిక బ్యాగ్ పట్టుకుని లాగుతూ వెంబడించారు. దీంతో బాలిక భయపడి కేకలు వేయడంతో స్థానికులు సదరు యువకులను పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించారు.

యూరియా ఎక్కువైతే భూమి నిస్సారం

ఆముదం పంట పరిశీలిస్తున్న ఏవో అబ్దుల్ రఫీక్

బేస్తవారపేట, న్యూస్‌టుడే: యూరియా అధిక మొత్తంలో వాడటం వలన భూమి ఆరోగ్యం దెబ్బతిని క్రమంగా చౌడుబారీ నిస్సారం అవుతుందని ఏవో అబ్దుల్ రఫీక్ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని బసినేపల్లి, జెన్నివారిపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్‌లో పొలం సాగు చేస్తున్న రైతులందరూ రైతు సేవాకేంద్ర సిబ్బందిని సంప్రదించి ఈ-పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎంపీడీవో వీరభద్రాచారితో భాజపా నాయకులు

కంభం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కృషి చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి జేవీ నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు బాదం కిశోర్‌కుమార్ పేర్కొన్నారు. ఎంపీడీవో వీరభద్రాచారి, తహసీల్దార్ కిరణ్‌ను మంగళవారం కలిసి కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. కేంద్రం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాసశర్మ, బాదం మనోహర్, నాగేంద్ర, విశ్రాంత అధ్యాపకుడు మురళి, గురవమయ్య, బాలకృష్ణ, రమేష్, రామకృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవం ఏర్పాట్ల పరిశీలన

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి నిర్మమహేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 15, 16 తేదీల్లో జరిగే మహా శివరాత్రి, రథోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను పొదిలి సీఐ ఎం.రాజేష్‌కుమార్ పరిశీలించారు. ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, ధర్మకర్తలు, అర్చకస్వాములతో మాట్లాడారు. మహాశివరాత్రి కల్యాణం రోజు భక్తులు ఎంత మంది వస్తారో గమనించి దర్శనానికి ఇబ్బంది లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు.

(c) eenadu

మార్కాపురం

●మార్కాపురం ●యర్రగొండపాలెం

పర్యాటకరంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

2కే రన్‌ను ప్రారంభిస్తున్న దామచర్ల సత్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు

పొదిలి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర మారిటైంబోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య అన్నారు. మంగళవారం పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈనెల 14,15 తేదీల్లో జరిగే పాకల బీచ్ ఫెస్టివల్‌లో వాటర్‌రైడ్స్, హెలికాప్టర్ రైడ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

◆ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఫెస్టివల్‌లో పాల్గొనే వారికోసం ఆర్టీసీ అదనపు సర్వీసులను సైతం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జేసీ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో బీచ్ ఫెస్టివల్ కార్యక్రమంపై అవగాహన కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గాల్లో బెలూన్స్ ఎగిరేసి 2కె వాక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, దర్శి, యర్రగొండపాలెం తెదేపా ఇన్‌ఛార్జులు గొట్టిపాటి లక్ష్మి, ఎరిక్షన్ బాబు, పొదిలి ఏఎంసీ ఛైర్మన్ ఇమాంసాహెబ్, రాష్ట్ర నాయకులు స్వర్ణ గీత, బ్రాహ్మణ్, తహసీల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో వి.శ్రీనివాసరావు, సీఐ రాజేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు యూటీఎఫ్ మద్దతు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఈ నెల 12వ తేదీన కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు యూటీఎఫ్ మద్దతు తెలియజేస్తుందని సంస్థ జిల్లా కార్యదర్శి బి.శ్రీరాములు ప్రకటించారు. మంగళవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్లో ఆయన మాట్లాడుతూ 29 కార్మిక చట్టాల రద్దు వల్ల కేవలం కార్మికులకే కాక ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పి.వెంకటేశ్వర్లు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే

?: పట్టణంలోని వినుకొండ రోడ్డు శ్మశాన వాటిక సమీపంలో చెత్తా చెదారం పేరుకు పోయి తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. వెంటనే చర్యలు తీసుకోవాలి. – రవి, స్థానికుడు

✓: పంచాయతీ సిబ్బందిని పంపించి బాగు చేయిస్తాం. నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టి దోమలు వ్యాప్తిచెందకుండా చూస్తాం. – రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి

మార్కాపురం, న్యూస్‌టుడే

?: మార్కాపురం మండలంలోని వేములకోట గ్రామంలోని ఎస్సీపాలెం తాగునీటి ట్యాంకు నిరుపయోగంగా ఉంది. దానిని వినియోగం లోకి తీసుకురావాలని కోరుతున్నాం. – దేవానందం, వేములకోట

✓: ఎస్సీ పాలెంలో ఉన్న తాగునీటి ట్యాంకుకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటాం. – పెద్దిరాజు, పంచాయతీ కార్యదర్శి, వేములకోట

?: మార్కాపురం పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో ఎప్పటికప్పుడు కూరగాయల వ్యర్థాలను శుభ్రం చేయకపోవడం వల్ల అధ్వానంగా ఉంటోంది. దీంతో కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే చర్యలు తీసుకోగలరు. – శ్రీనివాసులు, మార్కాపురం

✓: మార్కాపురం కూరగాయల మార్కెట్‌లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటాం. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించడానికి కృషి చేస్తాం. – డి.వి.ఎస్.నారాయణరావు, మున్సిపల్ కమిషనర్, మార్కాపురం

పొదిలి, న్యూస్‌టుడే

?: పొదిలి నిర్మలా కాన్వెంట్ నుంచి పిచ్చిరెడ్డి కాలనీ, జగనన్న కాలనీలకు సిమెంటురోడ్డు సరిగ్గా లేక ఇబ్బంది పడుతున్నాం. వర్షాకాలంలో నడవడానికి వీలు లేకుండా గుంతలు ఉన్నాయి. వెంటనే మరమ్మతులు చేపట్టగలరు. – స్థానిక ప్రజలు

✓: నగర పంచాయతీలో నిధుల లభ్యతను బట్టి సిమెంటురోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేస్తాం. వీలైనంత తొందరగా సమస్య పరిష్కరిస్తాం. – ఎ.మారుతీరావు, కమిషనరు, పొదిలి

?: పట్టణంలోని చైతన్యనగర్‌లో పలు చోట్ల వీధిదీపాలు పనిచేయడంలేదు. రాత్రివేళ చీకట్లో బయటకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే లైట్లు వేయించండి. – జాన్, స్థానికుడు

✓: సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం. వీధి దీపాలు వెలిగేలా చూసి రాత్రి వేళ సమస్యలు తలెత్తకుండా చూస్తాం. – రామసుబ్బయ్య, పీఎస్

అక్రమార్కుల రాజ్యం.. అర్హులు అవస్థలమయం

పరిశీలన

☛ ఫ్రీహోల్డ్ భూములపై కొరవడిన స్పష్టత

న్యూస్‌టుడే, మార్కాపురం

మార్కాపురం డివిజన్లో వైకాపా ప్రభుత్వ హయాంలో భూముల అక్రమాలు అన్నీ ఇన్నీకావు. రెవెన్యూలోను జరిగిన అక్రమాలు అనేకం. ఆ సమయంలో కొందరు రెవెన్యూ అధికారులు, వైకాపా నాయకులు కుమ్మక్కై పేదల ముసుగులో భూముల విషయంలో దోపిడీకి పాల్పడ్డారు. అసైన్‌మెంట్ విషయంలో వందల కొద్ది ఎకరాల భూమిని నిబంధనలకు విరుద్ధంగా 'ఫ్రీ హోల్డ్' చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చినా అందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవడంలేదు. అదే సమయంలో నిజమైన లబ్ధిదారులు తమ సమస్య పరిష్కారం కాకపోవడంతో నేటికీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

మీ కోసంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి

2003 తరువాత ఇచ్చినవీ మార్చేశారు

మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లో వైకాపా హయాంలో 47,309.14 ఎకరాలు ఫ్రీహోల్డ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విచారణలో 9,406 ఎకరాలు ఫ్రీహోల్డ్‌లో అర్హతగా తేల్చారు. 2003కు ముందు పట్టాలిచ్చినవే నిబంధనల ప్రకారం ఫ్రీహోల్డ్ చేయాల్సి ఉండగా ఆ తర్వాత ఇచ్చినవి కూడా ఫ్రీహోల్డ్ కింద చేశారు.

నిజమైన లబ్ధిదారులకు అవస్థలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నవంబరు, డిసెంబరులో మండలాల వారీగా రెవెన్యూ అధికారులను ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అక్రమాలను గుర్తించింది. అనర్హులతో పాటు అర్హుల జాబితాను తేల్చారు. గత ఏడాది జనవరిలో అర్హుల దస్త్రాలను డిజిటలైజ్ చేశారు. ఫ్రీహోల్డ్ విచారణ నేపథ్యంలో భూముల రిజిస్ట్రేషన్లు కూడా పూర్తిగా నిలిచిపోయాయి. ప్రభుత్వం ఫ్రీహోల్డ్‌ను పొడిగిస్తూ వస్తోంది. ఫలితంగా నిజమైన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంట రుణాలు మంజూరు కాకపోవడంతో పాటు క్రయ, విక్రయాలు చేపట్టకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు.

ఉత్తర్వులు రావాల్సి ఉంది

ఈ విషయంపై మార్కాపురం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డిని వివరణ కోరగా ప్రభుత్వం నుంచి ఫ్రీహోల్డ్‌పై ఉత్తర్వులు రావాల్సి ఉందన్నారు. వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలను అసెంబ్లీలో చర్చించండి

బడిని కాపాడుకుందాం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని మార్కాపురం జిల్లా యూటీఎఫ్ నాయకులు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని కోరారు. మంగళవారం రాత్రి మార్కాపురంలోని జవహర్‌నగర్‌కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూటీఎఫ్ నాయకులు కలిసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం, ఊరి బడిని కాపాడుకుందాం పోస్టర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.శ్రీరాములు మాట్లాడుతూ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలన్నారు. అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు పి.ప్రభాకర్, పి.వెంకటేశ్వర్లు, ఎలమందారెడ్డి, వై.పాపయ్య, ఎం.శ్రీనివాసరెడ్డి, రామ్మోహన్ పాల్గొన్నారు.

◆ పొదిలి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు, పెద్ది రమణారెడ్డి, నాయకులు మార్కాపురం డిప్యూటీ డీఈవో ఎం.శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. పీఆర్‌టీయూ పొదిలి, కొనకనమిట్ల మండలాల నూతన కమిటీ ఎన్నికైనందున మంగళవారం పొదిలి ఎమ్మార్సీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. పీఆర్‌టీయూ నాయకులు జి.రమణారెడ్డి, డి.వెంకట్రావు, డి.వెంకట్రావు, సీహెచ్.శ్రీనివాసరెడ్డి, జిలానిబాషా, జి.రామ జాంరెడ్డి, బాలకాశిరెడ్డి, మాధవ, వెంకటేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

13న కలెక్టరేట్ ఎదుట ఎస్టీయూ ధర్నా

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలపై ఈ నెల 13న మార్కాపురం కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.దేశానాయక్ పిలుపు నిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ధర్నాకు ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పొదిలి: డిప్యూటీ డీఈవోకు వినతిపత్రం ఇస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

మహాశివరాత్రి భక్తులకు ఏర్పాట్లు చేయండి

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: త్రిపురాంతకం ఆలయాల్లో ఈ నెల 13 నుంచి 19 వరకు నిర్వహించనున్న మహా శివరాత్రి ఉత్సవాల గోడపత్రికలను నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మంగళవారం ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసేందుకు ఆలయ అధికారులతో కలిపి కమిటీని నియమించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో త్రిపురాంతకం ఆలయాల ఈవో డి.అనిల్ కుమార్, తెదేపా మండల కన్వీనర్ ఎం.వలరాజు, ఎన్నెస్పీ డీసీ అధ్యక్షులు డి.చలమయ్య, మండల మాజీ అధ్యక్షులు ఎం.శ్రీనివాసరెడ్డి, ఆలయాల ప్రధాన అర్చకులు ప్రసాద్ శర్మ, విశ్వనారాయణ శాస్త్రి, పలువురు పాల్గొన్నారు.

గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న ఎరిక్షన్ బాబు, ఈవో అనిల్ కుమార్ తదితరులు

దేవస్థానం ఛైర్మన్, అర్చకస్వాములతో మాట్లాడుతున్న సీఐ రాజేష్‌కుమార్

రథోత్సవం ఏర్పాట్ల పరిశీలన

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి నిర్మమహేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 15, 16 తేదీల్లో జరిగే మహా శివరాత్రి, రథోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను పొదిలి సీఐ ఎం.రాజేష్‌కుమార్ పరిశీలించారు. ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, ధర్మకర్తలు, అర్చకస్వాములతో మాట్లాడారు. మహాశివరాత్రి కల్యాణం రోజు భక్తులు ఎంత మంది వస్తారో గమనించి దర్శనానికి ఇబ్బంది లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. పోలీసుశాఖ పరంగా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం రథం అలంకరణ పనులు పరిశీలించారు.

శౌచాలయాల ఏర్పాటు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం వెళ్లే భక్తులకు పెద్దదోర్నాలలో అవసరమైన సౌకర్యాలను కల్పించారు. శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో పెద్దదోర్నాలలోని శివసదనం, శ్రీశైలం రహదారిలో పోలీసులు వాహనాలు నిలిపే ప్రదేశంలో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు.

లైవ్ ఫిష్... చూసి కొనండి

ఇక్కడ 'లైవ్ ఫిష్' లభించును. 'అప్పటికప్పుడే మీముందే చేపలు పట్టి అమ్మబడు'నంటూ చాలా చోట్ల ఇలాంటి విక్రయాలు చూస్తుంటాం. పట్టణ ప్రాంతాల్లో ఇవి ఎక్కువగా ఉంటాయి. వై.పాలెం పట్టణంలోనూ నాలుగైదు చోట్ల ఇలాంటివి కనిపిస్తాయి. కానీ వీటిని పరిశీలిస్తే విస్తుపోవడం ఖాయం. చిన్నపాటి గుంత ఏర్పాటుచేసి ఓ టార్పాలిన్ పట్ట పరిచి నీటితో నింపి చేపలను వదులుతున్నారు. నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలి. నీటిని మార్చకుండా వారాల తరబడి అలాగే ఉంచుతున్నారు. దీంతో ఇవి రంగుమారి అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. వీటిపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కొనుగోలుదారులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

బస్సులు లేవు.. వెళ్లక తప్పదు

శ్రీశైలంలో జరుగుతున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు తిలకించేందుకు వేలాది మంది భక్తులు వాహనాల్లో, కాలినడకన వెళుతున్నారు. కాలినడకన వెళ్లి మల్లన్నను దర్శించుకుని తిరుగు ప్రయాణం చేసే భక్తులకు అవసరమైన బస్సులను ఆర్టీసీ ఏర్పాటు చేయలేదు. దీంతో భక్తులు ప్రైవేటు వాహనాల్లో కిక్కిరిసి ప్రయాణిస్తున్నారు. జీబులు, ఆటోల టాపులపై ప్రమాదకరంగా ప్రయాణం సాగిస్తున్నారు. ఘాట్ రహదారుల్లోని లోయల సమీపంలో వాహనాలు ఏ మాత్రం అదుపు తప్పినా... భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

స్తంభాలు.. పటిష్ఠత ముఖ్యం

కొనకనమిట్ల మండలంలోని వద్దిమడుగు, కాట్రకుంట, చౌటపల్లె గ్రామాల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతుండగా అదే సమయంలో స్తంభాల పటిష్ఠతపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకదానికి మరొకటి సపోర్టుగా నిలిపితేనే గానీ కొనసాగాని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలని, అలాగే వృథా నివారణకు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఎంపీడీవో ఈశ్వరమ్మ వివరణ కోరగా దీనిపై కార్యదర్శులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. -న్యూస్‌టుడే, కొనకనమిట్ల (మార్కాపురం)

ఆదాయం ఉన్నా.. అభివృద్ధి సున్నా..

◗ మార్కెట్‌యార్డులో తొలగని అనిశ్చితి

–న్యూస్‌టుడే, యర్రగొండపాలెం పట్టణం

వై.పాలెం మార్కెట్ యార్డు కార్యాలయం

యర్రగొండపాలెం మార్కెట్ యార్డు ఆదాయంలో బాగానే ఉన్నా అందుకు తగిన అభివృద్ధి మాత్రం కనపించడం లేదు. వై.పాలెం నియోకవర్గంలోని వై.పాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు, దోర్నాల, పెద్దారవీడు మండలాల పరిధిలో ఈ మార్కెట్ యార్డు ఉంది.

ఏడాదికి రూ.1.50 కోట్ల వసూలు లక్ష్యం..

ఏడాదికి ప్రభుత్వం రూ.1.50కోట్లు వసూలు చేయాలని టార్గెట్ గా నిర్ణయించగా ప్రతి ఏడాది ఈ టార్గెట్‌ను సాధిస్తుంది. ఇంకా రెండు నెలలు వ్యవధి ఉన్నా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు రూ.1.20కోట్లు వసూలు చేశారు. ఇప్పటికి 80 శాతం టార్గెట్ పూర్తి చేశారు. దీని కార్యాలయం పరిధిలో కుంట, ఉమ్మడివరం వద్ద రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో ధాన్యం, మిర్చి, మొక్కజొన్న, పత్తి వంటి ఉత్పత్తులను రైతులు పండిస్తుంటారు. వీటిని దాచి నిల్వ చేసుకునేందుకు అవసరమైన గోదాము ఈ మార్కెట్ యార్డు పరిధిలో లేదు.

దోర్నాలలో గోదాము ఉన్నా వృథా..

ఈ యార్డు పరిధిలోని దోర్నాలలో వెయ్యి టన్నులు నిల్వగల గోదాము ఉన్నా ఇది ఆ మండల రైతులకు సక్రమంగా ఉపయోగ పడడం లేదు. ఈ మార్కెట్ యార్డులో వచ్చే ఆదాయంలో 25 శాతం ఉపయోగించుకునే అవకాశం ఉన్నా అందుకు పాలక వర్గం గాని, అధికారులుగాని చర్యలు చేపట్టడం లేదు. గతంలో అధికారులు వై.పాలెంలో 5 వందల టన్నుల నిల్వగల గోదాము నిర్మించాలనుకున్నా అది తుదిరూపం దాల్చలేదు. గోదాముకు అవసరమైన స్థలం ఉంది. మార్కెట్ యార్డుద్వారా రైతులకు రూ.2లక్షల లోపు రుణాలు అందించాల్సి ఉన్నా అటువంటి చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్నారు.

కోర్టు అభ్యంతరంతో కొలిక్కి రావడంలేదు

మార్కెట్ యార్డులో ఛైర్మన్ విషయంలో పాలక మండలిలో అనిశ్చితి నెలకొంది. ఇందుకు కొందరు అధికార పార్టీ నాయకుల తీసుకున్న నిర్ణయం కారణంగా పేర్కొంటున్నారు. దీంతో ఏఎంసీ ఛైర్మన్ నియామక విషయంలో గత డిసెంబర్‌లో రాష్ట్ర హైకోర్టు అభ్యంతరం తెలియజేసింది. దీంతో పాలకమండలిలో సంక్షోభం నెలకొంది. దీనికి ప్రభుత్వం నిధుల కేటాయించకం పోవడంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఈ విషయంపై మార్కెట్ యార్డు కార్యదర్శి హేమంత్‌ను సంప్రదించగా.. రైతు బంధు పథకానికి రైతులు రుణాలకు అర్జీలు పెట్టకోలేదన్నారు. హైకోర్టు తీర్పుతో పాలక మండలిలో సరైన నిర్ణయం తీసుకోలేక పోతున్నారని తెలిపారు.

విద్యార్థుల శారీరక దృఢత్వం పెంచడమే లక్ష్యం

క్రీడా దుస్తులను ప్రదర్శిస్తున్న ఎంఈవోలు, పీడీలు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు సర్వశిక్ష అభియాన్ క్రీడా దుస్తులను మంజూరు చేసింది. ఎంఈవోలు బి.మస్తాన్‌నాయక్, కొండలరావులు పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు కేటాయించిన 100 జతల క్రీడా దుస్తులను పీడీలు పి.రామానాయక్, హెచ్.రామానాయక్‌లకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థుల్లో శారీరక దృఢత్వం పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వ క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. అందులో భాగంగా వారికి అవసరమైన ఆట పరికరాలు, దుస్తులు పంపిణీ చేస్తోందన్నారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని పీడీలకు ఎంఈవోలు సూచించారు.

సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

మాట్లాడుతున్న ఎంపీపీ గురవయ్య

పెద్దారవీడు, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ గురవయ్య అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ గురవయ్య అధ్యక్షతన, ఎంపీడీవో జాన్ సుందరం ఆధ్వర్యంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రజాప్రతినిధులు అధికారులకు సహకరించాలని అన్నారు. ప్రస్తుతం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, నివేదికలను సమావేశంలో వివరించారు. అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: యర్రగొండపాలేనికి చెందిన తెదేపా నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త చీదెళ్ల నాగేశ్వరరావు మంగళవారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద 40 మంది పేదలకు, అనాథలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కొత్తమాసు సుబ్రహ్మణ్యం, గోళ్ల సుబ్బారావు, అచ్యుతరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కంది కోతల్లో జాగ్రత్తలు తీసుకోండి

పొదిలి, న్యూస్‌టుడే: కంది పంట కోసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పొదిలి ఏవో డి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పాములపాడు, ఈగలపాడు గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కంది కాయలు పూర్తిగా ఎండిన తరువాతనే కోసి కాయలు నుంచి గింజలు వేరుచేయాలన్నారు. గింజలకు పురుగులు ఆశించకుండా ఉండేందుకు ఎండబెట్టి బూడిద గాని, వేపాకులు కలపాలని చెప్పారు. రబీలోవేసిన పంటలకు ఈ-పంట యాప్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ఎగువ చెర్లోపల్లె, చిలకచెర్లలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్ నాయక్ మంగళవారం పరిశీలించారు. విత్తనం కోసం సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. విత్తనాలు ఇచ్చిన కంపెనీతో రైతులు తప్పనిసరిగా అగ్రిమెంట్ తీసుకోవాలని ఆయన సూచించారు.

పెద్దదోర్నాల: రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో జవహర్‌లాల్ నాయక్

ఇష్టారీతిన వెళ్తూ... ప్రమాదాలకు తావిస్తూ..

☛ కూడళ్ల వద్ద వాహనదారుల తీరు ☛ అధికారుల పర్యవేక్షణ అవసరం

–న్యూస్‌టుడే, త్రిపురాంతకం

వ్యతిరేక దిశలో ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు

గమ్యానికి త్వరగా చేరుకోవాలి, సమయం వృథా కాకూడదు అనే రీతిలో కొంతమంది వాహన చోదకులు ఆలోచిస్తున్నారు. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారనే ఆలోచన మాత్రం వీరికి రావడం లేదు. దీంతో రహదారులపై వ్యతిరేక దిశలో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితి త్రిపురాంతకం మండల పరిధిలో నెలకొంది.

జాతీయ రహదారిపై ప్రయాణిస్తూ..

అనంతపురం-అమరావతి జాతీయ రహదారి గుండా ప్రయాణిస్తూ త్రిపురాంతకం మండల కేంద్రంలోకి వచ్చేందుకు పలు వాహనాలు రాజుపాలెం, గణపవరం వైపు ఉన్న కూడళ్ల నుంచి వ్యతిరేక మార్గంలో త్రిపురాంతకంలోకి వస్తున్నాయి. దీంతో బైపాస్ గుండా ప్రయాణించే పలు వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. కొన్నిసార్లు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

త్రిపురాంతకం ఇరువైపులా ఉన్న జాతీయ రహదారి కూడళ్ల వద్ద వాహన చోదకులు నిబంధనలకు విరుద్ధంగా రహదారిని దాటుకుంటూ మండల కేంద్రంలోకి ప్రవేశిస్తున్నారు. అయితే ఇలా ప్రవేశించకుండా జాతీయ రహదారి అధికారులు ప్రత్యేక ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. అంతేకాక స్థానిక పోలీసుల సాయంతో ఆయా కూడళ్ల వద్ద ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ జాతీయ చోదకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అంతేకాక మండలంలోని ముడివేముల బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న వంతెన ఇరుకుగా మారడంతో అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

ప్రధానంగా ఆర్టీసీ బస్సులే..

నిబంధనల ప్రకారం జాతీయ రహదారి నుంచి త్రిపురాంతకంలోకి వచ్చే వాహనాలు మండల కేంద్రానికి ఇరువైపులా కూడళ్లలో ఉన్న సిగ్నల్స్ వద్ద రహదారి దాటుకుని లోపలికి రావాల్సి ఉంటుంది. అయితే ఆర్టీసీ బస్సులు మాత్రం అవేమీ పట్టనట్లు వ్యతిరేక దిశలో త్రిపురాంతకంలోకి వస్తుండడంతో.. వాటిని చూసిన ప్రైవేటు వాహన చోదకులు సైతం వ్యతిరేక దిశలోనే వస్తున్నారు. దీంతో బైపాస్ మీదుగా వెళ్లే వాహనదారులు తరచూ ప్రమాదాల పాలవుతున్నారు. అధికారులు ఈ విషయంలో వెంటనే స్పందించి త్రిపురాంతకానికి ఇరువైపులా ఉన్న కూడళ్ల వద్ద నిబంధనల అమలుకు పోలీసులు, జాతీయ రహదారి పర్యవేక్షణాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పాలిసెట్ కేంద్రాల ఏర్పాటుకు పరిశీలన

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు పట్టణంలో పాలిసెట్ కేంద్రాల ఏర్పాటు నిమిత్తం విశ్వభారతి, జీవనజ్యోతి జూనియర్ కళాశాల భవనాలను నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపక బృందం పరిశీలించింది. గిద్దలూరు ప్రాంత విద్యార్థులు పాలిసెట్ పరీక్షా కేంద్రాలకు దూరంగా వెళ్లాల్సి రావడంతో ప్రభుత్వం గిద్దలూరులోనే ఏర్పాటు చేస్తోందని బృంద సభ్యుడు డా.సురేష్‌బాబు తెలిపారు. స్థానికులు దరఖాస్తు చేసే సమయంలో ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. ఆయనతో పాటు ఎ.వి.రఘునాథరెడ్డి, కె.ఉమామహేశ్వరప్ప, ఎస్ఎం.షరీఫ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు కమిటీ

కనిగిరి, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ అందరివాడని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఒంగోలు బస్టాండ్‌లో అంబేడ్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుపై ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర సంఘాల నాయకులతో మంగళవారం స్థానిక ఏఎంసీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 10 అడుగుల విగ్రహం ఏర్పాటుకు సంబంధించి కమిటీని నియమించి, అంబేడ్కర్ జయంతి నాటికి పనులు పూర్తిచేయిస్తామని చెప్పారు. సమావేశంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు కోటపాటి శేషయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, కుడారి రామ్మోహన్, శివకాశయ్య, శాంతరాజ్, మాలకొండయ్య, తిరుపాలు, బ్రహ్మయ్య, జక్రయ్య, రాజు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
నంద్యాల
బుధవారం ఫిబ్రవరి 11, 2026

పోటీతత్వమే విజయ సోపానం

■ నాలుగు అంశాల్లో 12 మంది విజేతలు

■ 'ఈనాడు-ఈటీవీ' ఉమ్మడి జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీల్లో వక్తలు

మాట్లాడుతున్న క్లస్టర్ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ శ్రీనివాస్, వేదికపై ఈనాడు కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి అలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థి దశనుంచే పోటీతత్వాన్ని పెంపొందించుకుంటే విజేతలుగా నిలవొచ్చని క్లస్టర్ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు మంగళవారం కర్నూలు నగరంలోని క్లస్టర్ వర్సిటీలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో 'ఈనాడు- ఈటీవీ' నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో 65 వేల మంది విద్యార్థులు పాల్గొనడం గొప్ప విషయమన్నారు. అనంతరం జిల్లాస్థాయిలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి విద్యార్థుల్లో 12 మందిని విజేతలుగా ప్రకటించి బహుమతులు అందజేశారు. 'ఈనాడు' కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి అలి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో గత నాలుగేళ్లుగా ప్రతిభా పాటవ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ షమిదాబేగం, అధ్యాపకులు సవితాదేవి, రాజశేఖర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా పోటీల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

మృత్యు ఘాట్

ఘాట్ రోడ్డులో దూసుకెళ్తున్న ఇసుక వాహనాలు

■ బ్రహ్మోత్సవాల వేళ టిప్పర్ల పయనం
■ భయం.. భయంగా వెళ్తున్న భక్తులు

ఈనాడు, నంద్యాల: శ్రీశైల మల్లన్న క్షేత్రానికి భక్తజనం తరలివస్తోంది.. కొండలు.. కోనలు దాటి నడకదారిలో వస్తున్నారు.. వీరంతా శిఖరం వద్ద 'ఘాట్' రోడ్డు గుండా ఆలయానికి వెళ్లాల్సి ఉంటుంది.. ఇదే రోడ్డుపై వేగంగా వెళ్తున్న టిప్పర్లు భక్తులను భయపెడుతున్నాయి. మంగళవారం శ్రీశైలం సమీపంలోని చిన్నారుట్ల దగ్గర ఓ వాహనం ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. బ్రహ్మోత్సవాల వేళ ఇతర వాహనాలకు ఎలా అనుమతి ఇస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు. అధిక లోడ్‌తో వచ్చే టిప్పర్ల బ్రేకులు విఫలమైతే పెను ప్రమాదం సంభవించే ముప్పు ఉంది.

సున్నిపెంటలో సుమారు రూ.8.30 కోట్లతో సి.సి.రహదారుల పనులు జరుగుతుండగా... శ్రీశైలంలో రూ.83 కోట్ల వ్యయంతో అధునాతన హోటల్ నిర్మాణం జరుగుతోంది. ఇవికాక అనధికారికంగా పదుల సంఖ్యలో పనులు జరుగుతున్నాయి. ఆయా నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంటు, కంకర, చిప్స్ తదితరాలను టిప్పర్లలో పెద్దఎత్తున తరలిస్తున్నారు. మరోపక్క రోడ్డు విస్తరణలో భాగంగా కొన్ని భవనాలను తొలగిస్తున్నారు. ఆ శిథిలాలను కూడా అక్కడి నుంచి టిప్పర్లు, ట్రాక్టర్లలో వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు.

సామర్థ్యానికి మించిన బరువుతో..

- శ్రీశైలం ఘాట్ రోడ్డుపై టిప్పర్లు సామర్థ్యానికి మించిన లోడుతో వెళుతున్నాయి. అత్యధికంగా 25 టన్నుల సరకును మాత్రమే తరలించాల్సి ఉండగా ఏకంగా 40 టన్నుల నుంచి 50 టన్నుల వరకు తరలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.
- ఘాట్‌లో ఎత్తుల్లో ప్రయాణిస్తున్నప్పుడు టిప్పర్ నుంచి ఇసుక పడుతోంది.
- కొందరు టిప్పర్ల యజమానులు అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఎమ్మెల్యే పేరును ఇష్టారాజ్యంగా వినియోగిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యే బొమ్మ ఉన్న స్టిక్కర్లు అతికించుకొని అధికారులను బెదిరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

పెరిగిన వాహనాల సంఖ్య

సాధారణ రోజుల్లో దోర్నాల నుంచి శ్రీశైలం ఘాట్లో సుమారు 600 వాహనాలు అటవీశాఖ చెక్‌పోస్ట్ నుంచి వెళ్తుంటాయి. ఈనెల ఎనిమిదో తేదీన 1400వాహనాలు, తొమ్మిదో తేదీన 1600 వాహనాలు ప్రయాణించాయి. తెలంగాణ వైపు నుంచి ఈనెల 8వ తేదీన 1800 వాహనాలు, తొమ్మిదో తేదీన వెయ్యి వాహనాలు వచ్చాయి.

పట్టించుకోని అధికారులు

- బ్రహ్మోత్సవాలకు తండోపతండాలుగా భక్తులు వస్తున్నా వారి భద్రతకు పోలీసులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. రహదారుల్లో అసలు పోలీసుల జాడే ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- సాక్షి గణపతి ఆలయం పక్కన ఇరుకు రహదారి కావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీనికితోడు కొందరు రహదారుల పక్కనే రకరకాల వస్తువులు, చిరుతిళ్ల విక్రయిస్తున్నారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.
- తీవ్రమైన రద్దీ ఉన్న ప్రదేశాల్లో పోలీసులు చేతి మైకులతో హెచ్చరిస్తూ.. అవసరమైన సూచనలు చేయాలి. ద్విచక్రవాహనాలపై తిరుగుతూ ట్రాఫిక్ అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ఆయా ఏర్పాట్లు పెద్దగా లేవని పలువురు భక్తులు పేర్కొంటున్నారు.
- పోలీసింగ్‌లో డ్రోన్ల వినియోగం పెరగాలని ముఖ్యమంత్రి పదేపదే చెబుతున్నా వాటిని అవసరమైన సంఖ్యలో వినియోగించడం లేదని, వాటి జాడే కానరావడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

నడిరోడ్డులో ప్రమాద కంచె

నంద్యాల పట్టణంలోని నూనెపల్లె నుంచి బొమ్మలసత్రానికి వెళ్లే దారిలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయి. రహదారి మధ్యలో విభాగిని నిర్మాణానికి పనులు చేపట్టారు. రాత్రి సమయంలో వాహనదారులు ఏమాత్రం ఆదమరచినా రోడ్డు మధ్యలో నిటారుగా ఉన్న ఇనుప కడ్డీలు గుచ్చుకొని ప్రాణాలకే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి ఇనుప కడ్డీల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

కొలువు.. చదువు

ఇటీవల విడుదలైన ఎస్ఎస్‌సీ, అగ్నివీర్, రైల్వేతో పాటు మరికొన్ని ఉద్యోగాలకు యువకులు సిద్ధమవుతున్నారు. నంద్యాల నుంచి ఆత్మకూరు వెళ్లే దారిలో కొత్తపల్లె సమీపంలోని ఆవరణలో చెట్లకింద ఉదయం, సాయంత్రం విడతల వారీగా నిరంతర సాధన చేస్తూ గమ్యం దిశగా ముందుకెళ్తున్నారు. –న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

దొరికితే మహాప్రసాదం

■ లడ్డూల కోసం తప్పని పాట్లు
■ కనిపించని డిస్‌ప్లే బోర్డులు, కౌంటర్ నంబర్లు

ప్రసాద కౌంటర్ల వద్ద కానరాని నంబర్లు

ఆత్మకూరు, సున్నిపెంట, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకొని లడ్డూ ప్రసాదం కోసం వచ్చే భక్తులకు దేవస్థానం సిబ్బంది చుక్కలు చూపిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల నుంచి టికెట్ల రూపంలో డబ్బులు వసూలు చేయడంలో చూపిన శ్రద్ధ సౌకర్యాలు కల్పించడంలో చూపలేదు. కౌంటర్ నంబరు కనిపించక, ఎక్కడ ఇస్తున్నారో తెలియక, అడిగినా చెప్పేవారు లేక భక్తులు అవస్థలు పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో పవిత్ర క్షేత్రానికి అపవాదు తీసుకువస్తున్నారు.

ఇవీ సమస్యలు

- రూ.500, రూ.300 టికెట్లపై దర్శనం చేసుకున్న భక్తులకు ఉచిత లడ్డూలు ప్రసాద విక్రయ కేంద్రంలో 9, 10 కౌంటర్ల వద్ద ఇస్తున్నట్లు ఫ్లెక్సీలో రాశారు.
- ప్రసాద విక్రయ కేంద్రాల వద్ద కౌంటర్ నంబర్లు లేవు. భక్తులు ఒక కౌంటర్ వద్ద అడిగితే పక్క కౌంటర్‌కు వెళ్లమంటున్నారు. అక్కడ అడిగితే మరో కౌంటర్‌కు వెళ్లమంటున్నారు. అన్ని కౌంటర్లలో ఇదే సమాధానం వస్తుండటంతో భక్తులు అటూఇటూ తిరిగి విసిగిపోయి చివరికి వాగ్వాదానికి దిగుతున్నారు.
- కేంద్రాల వద్ద నోటీస్, డిస్‌ప్లే బోర్డులు లేవు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు భాష అర్థంకాక ఇబ్బంది పడుతున్నారు.
- క్యూలైన్ల వద్ద ఉన్న స్వచ్ఛంద వాలంటీర్లకు ఇతర భాషలు రాకపోవడంతో చెప్పలేకపోతున్నారు.
- బ్రహ్మోత్సవాలకు ముందు రూ.500 టికెట్‌కు రెండు, రూ.300 టికెట్‌కు ఒక లడ్డూ ఉచితంగా ఇచ్చేవారు. బ్రహ్మోత్సవాల్లో వాటిని ఇస్తున్నారా? లేదా తెలియడంలేదని, సిబ్బందిని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- మధ్యాహ్నం భోజన కోసం డ్యూటీ సిబ్బంది వెళ్లగా.. షిఫ్టు సిబ్బంది ఆలస్యంగా రావడంతో క్యూలైన్లు పెరిగిపోతున్నాయి.
- స్త్రీ, పురుషులకు ఒకే క్యూలైన్లు ఉండటంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారు.

ఇస్తారో.. ఇవ్వరో చెప్పాలి

– రాజశేఖర్‌రెడ్డి, నంద్యాల

ప్రసాదాల కౌంటర్ల వద్ద 9, 10 నంబరు కౌంటర్లు లేవు. రూ.500 టికెట్‌కు లడ్డూ ఇస్తారో? ఇవ్వరో? నోటీస్ బోర్డ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. క్యూలైన్లలో గంటల కొద్ది నిలబడి వెళ్తే మరో కౌంటర్ వద్దకు వెళ్లమన్నారు. అక్కడ మరో పక్కకు వెళ్లమన్నారు. భక్తులను అటూఇటూ తిప్పే బదులు.. ఇవ్వమని చెబితే డబ్బులు పెట్టి కొనుక్కుంటాం. దేవస్థానం వారు ఇదో రకమైన దోపిడీ చేస్తున్నారు.

కౌంటర్ల చుట్టూ తిరిగినా ఇవ్వలేదు

– చంద్రిక, గుంటూరు

రూ.500 టికెట్ తీసుకుని దర్శనం చేసుకున్నాం. ప్రసాదాల కౌంటర్ వద్ద నంబర్లు లేవు. లడ్డూ ఎక్కడ ఇస్తారని అడిగినా చెప్పేవారు కరవయ్యారు. డిజిటల్ పేమెంట్‌లు లేవు. నాన్న, నేను వేర్వేరు కౌంటర్‌లో నిలబడి అడిగినా మరో కౌంటర్‌కు వెళ్లమన్నారు. సరైన ఏర్పాట్లు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. పర్యవేక్షణ అధ్వానంగా ఉంది.

ఆలయ ప్రాంగణంలో కళాకారుల సందడి
గ్రామోత్సవంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు

హంస వాహనంపై హరుడు

■ శ్రీగిరికి పోటెత్తిన భక్తజనం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు మంగళవారం శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి హంస వాహనంపై కొలువుదీరి దివ్యమంగళ శోభతో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో శ్రీస్వామిఅమ్మవార్లను హంస వాహనంపై అధిష్ఠింపజేసి, అర్చకులు, వేదపండితులు పుష్పార్చనలు చేసి మంగళ హారతులు సమర్పించారు. మంగళవాయిద్యాల మధ్య ఉత్సవమూర్తులను గ్రామోత్సవానికి తీసుకువచ్చారు. ఉత్సవం ఎదుట కళాకారుల నృత్యాలు, శంఖు, ఢమరుక నాదాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గంగాధర మండపం నుంచి నంది మండపం, అక్కడి నుంచి వీరభద్రస్వామి ఆలయం వరకు గ్రామోత్సవం శోభాయమానంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన బుధవారం ఉత్సవమూర్తులకు మయూర వాహనసేవ జరగనుంది. సాయంత్రం 6 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం తరపున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

పాతాళగంగ వద్ద భక్తుల రద్దీ

శ్రీగిరికి అధికారుల పరుగు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, ఎస్పీ సునీల్ షొరాణ్ ప్రత్యక్షంగా పరిశీలించారు. సోమవారం క్యూలైన్లలో భక్తులు గంటలకొద్దీ వేచి ఉండలేక కంపార్ట్‌మెంట్ గోడలు ఎక్కి బయటకు వచ్చేశారు. కలెక్టర్, ఎస్పీలను వెంటనే శ్రీశైలం క్షేత్రానికి బయలుదేరాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి 11 గంటలకు కలెక్టర్ క్షేత్రానికి చేరుకున్నారు. దేవస్థానంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ మంగళవారం క్షుణ్నంగా పరిశీలించారు. కైలాస ద్వారం వద్ద ఉన్న నడక దారిని సందర్శించిన కలెక్టర్.. వేలాదిగా తరలివస్తున్న భక్తులతో మాట్లాడారు.

భక్తుల విన్నపం

భక్తుల సమస్యలు వింటున్న కలెక్టర్ రాజకుమారి, ఆలయ ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు, ఎస్పీ సునీల్ షొరాణ్ తదితరులు

- బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన జిల్లా కలెక్టర్ రాజకుమారికి పలువురు భక్తులు గోడు వెళ్లబోసుకున్నారు. స్నానపు గదుల వద్ద రూ.30 చొప్పున వసూలు చేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు కూడా శుభ్రంగా ఉండడం లేదన్నారు. తాత్కాలిక వసతి పొందే షామియానాలు, జర్మన్‌షెడ్ల వద్ద సేదతీరడానికి సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మట్టిపై కార్పెట్ వేయడం లేదని వాపోయారు. సకాలంలో స్పర్శ దర్శనం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శన ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ చెప్పారు.
- నంది సర్కిల్ వద్ద హాకర్ల తాకిడి ఎక్కువగా ఉంది. రహదారిపైనే హాకర్లు స్టాండ్లు వేసుకొని వ్యాపారాలు చేస్తున్నారు. ముఖ్య కూడలి రహదారుల్లో వచ్చి వెళ్లే వాహనాలు, భక్తుల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ట్రాఫిక్ పోలీసులు, దేవస్థానం ముఖ్య భద్రతాధికారి ద్వారా ఎప్పటికప్పుడు ముఖ్య కూడళ్ల వద్ద రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

రైలు రయ్.. రయ్

■ విజయవాడకు సెమీ హైస్పీడ్ కారిడార్
■ రైల్వేశాఖ మంత్రితో ముఖ్యమంత్రి భేటీ

ఈనాడు, కర్నూలు : కర్నూలు నుంచి విజయవాడ వెళ్లేందుకు సరైన సదుపాయాలు లేకపోవడాన్ని కూటమి ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో కర్నూలు నుంచి విజయవాడ వరకు సెమీ హైస్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటు చేసేలా కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరుపుతోంది. ఇందులో భాగంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం కలిశారు. ఏపీకి అవసరమైన పలు ప్రతిపాదనలను సమర్పించారు. అందులో విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్ రైల్ కారిడార్ ప్రతిపాదనను సైతం పొందుపరచారు.

బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే..

ఇటీవల విడుదలైన బడ్జెట్‌లో హైదరాబాద్ నుంచి బెంగళూరు వరకు బుల్లెట్ రైలు ఏర్పాటు చేస్తామని కేంద్రం ప్రకటించింది. దీని గరిష్ఠ వేగం 350 కి.మీ.లు అయినప్పటికీ 320 కి.మీ.ల వేగంతో నడుపుతారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే కర్నూలు నుంచి బెంగళూరుకు కేవలం 1.20 గంటల్లో చేరుకోవచ్చు. బుల్లెట్ రైలు మార్గం నిర్మాణానికి అవసరమైన సర్వే పనులు కూడా రైల్వే అధికారులు గతంలో కొంతమేర నిర్వహించారు.

నంద్యాలకు నేరుగా నూతన మార్గం

కర్నూలు నుంచి నంద్యాలకు రైలులో వెళ్లాలంటే ప్రస్తుతం డోన్ మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. దీనికి ప్రత్యామ్నాయంగా దూపాడు నుంచి ఓర్వకల్లు మీదుగా బేతంచెర్ల లైనుకు కలిపేలా నూతన రైలు మార్గాన్ని ప్రతిపాదించారు. దీనిపై సర్వే కూడా జరిగింది. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు ఈ మార్గం కీలకం కావడంతో దీని నిర్మాణం సైతం త్వరలోనే ప్రారంభం కావాల్సి ఉంది.

విశాఖ రైలు పొడిగింపునకు అవకాశం

ప్రస్తుతం విశాఖ నుంచి మహబూబ్‌నగర్ వరకు నడుస్తున్న రైలు సర్వీసును కర్నూలు వరకు పొడిగించాలన్న ప్రతిపాదన ఉంది. దీనిపైనా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇది సాకారమైతే కర్నూలు నుంచి హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వెళ్లేవారికి మరో రైలు అందుబాటులోకి వచ్చినట్లవుతుంది.

శ్రీశైలానికి ఏర్పాటు చేసేలా..

హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి రైలు మార్గం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఎప్పటినుంచో ఉంది. హైదరాబాద్ నుంచి శ్రీశైలం మీదుగా మార్కాపురం వరకు నూతన రైలు మార్గం నిర్మించాలని గతంలో ప్రతిపాదించారు. ప్రస్తుతం కోస్తాలోని పలు ప్రాంతాల భక్తులు మార్కాపురం వరకు వచ్చి అక్కడి నుంచి బస్సుల్లో శ్రీశైలం వెళ్లాల్సి వస్తోంది. మార్కాపురం రైల్వేస్టేషన్ మార్కాపురానికి చాలా దూరం ఉంది. రైల్వేస్టేషన్ నుంచి బస్టాండుకు వచ్చేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి. వీటన్నింటినీ పరిష్కరించేందుకుగాను నూతన రైలు మార్గం నిర్మించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిపాదించారు.

ఆర్థిక అక్షరాస్యత అవసరం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ పేర్కొన్నారు. ఆర్‌బీఐ ఆధ్వర్యంలో ఈనెల 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ పత్రాలను ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో పరిపాలనాధికారి సుభాకర్, ఎల్డీఎం రవీంద్రకుమార్, అరుణకుమారితో కలిసి ఆయన మంగళవారం ఆవిష్కరించారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు పాటించడం, డిజిటల్ లావాదేవీలను జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుంచి రక్షణ పొందడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సి ఉందని వివరించారు.

పదిలో ప్రతిభ చాటాలి

అవుకు న్యూస్‌టుడే : పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించి విద్యాబోధన, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి వివరాలు సేకరించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు.

గంగలో కలిసిన నాణ్యత

బండిఆత్మకూరు మండలం నారాయణాపురం గ్రామ సమీపంలో 9.2 కి.మీ వద్ద కాల్వకు ఇటీవల పడిన గండిని ఇసుక బస్తాలతో పూడ్చారు

■ రూ.120 కోట్లు పక్కదారి
■ గత ప్రభుత్వ హయాంలో పనులు
■ ఆళ్లగడ్డకు అందని సాగునీరు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే : ఆధునికీకరణ పేరుతో గత వైకాపా సర్కారు హయాంలో రూ.కోట్లు తెలుగు'గంగ'లో పోశారు.. పనులన్నీ నాసిరకంగా చేయడంతో ఎక్కడికక్కడ ప్రధాన కాల్వకు గండి పడింది.. ప్రస్తుత 'కూటమి' ప్రభుత్వం ప్రధాన కాల్వ సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించింది.. ప్రస్తుతం కాల్వలో 5 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది.. దాన్ని 8 వేల క్యూసెక్కులకు పెంచనున్నారు. ఇందుకు రూ.393.09 కోట్లతో అంచనాతో అధికారులు ప్రతిపాదించారు.

ఎక్కడికక్కడ చెదిరిపోయాయి

- ఆళ్లగడ్డ పరిధిలో పంట కాల్వలు మరమ్మతులు చేసేందుకు 2023లో రూ.18 కోట్లు మంజూరయ్యాయి. చాగలమర్రి పరిధిలోని చింతల చెరువు వద్ద 35, 36 బ్లాక్‌లలో చేసిన లైనింగ్ పనుల్లో నాణ్యత కరవైంది. ఒక బస్తా సిమెంట్‌కు ఆరు బస్తాల కంకర, 8 బస్తాల ఇసుక వినియోగించడంతో నెలల వ్యవధిలోనే లైనింగ్ దెబ్బతింది.
- రుద్రవరం పరిధిలోని 21వ బ్లాక్ వద్ద చేపట్టిన పనుల్లో మంచి మెటీరియల్ వినియోగించలేదు. సమీప వాగుల్లోని నాసిరకమైన ఇసుక వాడారు. కాల్వ గట్టు పటిష్ఠతకు పాత రాళ్లే ఉపయోగించడం గమనార్హం. క్యూరింగ్ కూడా సక్రమంగా చేయలేదు.
- 2005లో తెలుగుగంగ ప్రధాన కాల్వ నుంచి నీటిని పంట పొలాలకు తరలించేందుకు పనులు ప్రారంభమయ్యాయి. బ్లాక్ ఛానళ్లు, మేజరు, మైనర్, సబ్ మైనర్, ఫీల్డు ఛానళ్ల పనులు చేపట్టారు. 2009 నుంచీ పనులు ముందుకు కదలడం లేదు.

గండ్లు పడి.. పంటలు ఎండి

- తెలుగుగంగ ప్రధాన కాల్వ పరిధిలో 0 నుంచి 20 కి.మీ. వరకు లైనింగ్ చేపట్టేందుకు గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.300 కోట్లు మంజూరయ్యాయి. 0 కి.మీ నుంచి 18.20 కి.మీ వరకు, 18 కి.మీ నుంచి 42.566 కి.మీ వరకు లైనింగ్ పనులను రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీ దీనిని చేపట్టింది. నత్తనడకన చేస్తూ కేవలం రూ.120 కోట్ల మేర పనులు చేపట్టారు.
- చేసిన పనుల్లో నాణ్యత లేకపోవడంతో ప్రధాన కాల్వకు గండ్లు పడుతున్నాయి. 6 నుంచి 9వ బ్లాక్ మధ్యలో పనులు అధ్వానంగా చేశారు. దీంతో కాల్వకు నీటి విడుదల 2 వేల క్యూసెక్కులకే పరిమితం చేశారు.

చివరికి అందని నీరు

తెలుగుగంగ ప్రాజెక్టు కింద జిల్లాలో 1,24,459 ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టు ఉంది. ఒక్క ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలోనే 78 వేల ఎకరాలు సాగవుతున్నాయి. నీళ్ల సమృద్ధిగా ఉండే ఖరీఫ్ సీజన్‌లోనే 1,04,476 ఎకరాలకు నీళ్లు అందుతున్నాయి. ఇందుకు 22 టీఎంసీల నీటిని విడుదల చేస్తున్నారు. రబీ సీజనులో కేవలం 84 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు అందుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది నీటి వనరులు అందుబాటులో ఉన్నా లైనింగ్ పూర్తికాకపోవడంతో కాల్వకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయలేకపోయారు.

ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లె దారిలో పంట కాల్వకు నీరు రాకపోవడంతో పూడ్చేసి పంటలు వేసిన రైతులు
గతంలో తెలుగుగంగ పంట కాలువ ఉన్న పొలం

సీసీ కెమెరాలపై ఉచిత శిక్షణ

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి కర్నూలు జిల్లాలోని గ్రామీణ ప్రాంత యువకులకు సీసీ కెమెరా ఏర్పాటు, మరమ్మతులపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కెనరా బ్యాంకు స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్ పుష్పక్ తెలిపారు. పదోతరగతి విద్యార్హతతో పాటు 19-50 ఏళ్ల లోపు వయసున్న అభ్యర్థులు అర్హులన్నారు. ఆరు ఫొటోలు, రేషన్ కార్డు, ఆధార్, బ్యాంకు ఖాతా, విద్యార్హత జిరాక్స్ కాపీలతో కర్నూలు బి.తాండ్రపాడు డీఆర్‌డీఏ కార్యాలయం పక్కనున్న కెనరా బ్యాంకు-గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మార్చి 9 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయన్నారు. మరిన్ని వివరాలకు 9440905477 నంబరుకు ఫోన్ చేయాలన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

ప్రతిభ చాటారు.. విజేతలుగా నిలిచారు

న్యాయనిర్ణేతలు రాజశేఖర్, షమీదాబేగం, సవితాదేవి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో పలువురు మెరిశారు. ఆగస్టు నుంచి జనవరి వరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. వీటిలో ప్రతిభ చాటిన వారికి జనవరి 30, 31 తేదీల్లో రీజనల్ స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది. ఇక్కడ రాణించిన వారికి కర్నూలు నగరంలోని క్లస్టర్ వర్సిటీలో మంగళవారం జిల్లాస్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాలు, అనుభవాలను ఇలా పంచుకున్నారు.

విజేతలతో అతిథులు, న్యాయ నిర్ణేతలు

విజేతల వివరాలు

● వ్యాస రచనలో ఎస్.మహెజబిన్ (రవీంద్ర టాలెంట్ స్కూల్, కర్నూలు), ఎస్.సబీరాబీ (సెయింట్ జోసఫ్ స్కూల్, కోవెలకుంట్ల), ఎస్.అమూల్య (నారాయణ స్కూల్, కర్నూలు), చిత్రలేఖనంలో కె.విశాల్ (రవీంద్ర విద్యా నికేతన్, కర్నూలు), రవితేజ (శ్రీగురురాజ స్కూల్, నంద్యాల), కె.అర్షియా (ఐడెల్ స్కూల్, కర్నూలు), ఉపన్యాసంలో ఎస్.వెంకటనీరజ్ (శ్రీగురురాజ స్కూల్, నంద్యాల), ఎ.సాయిహారిక (జడ్పీ హైస్కూల్, నందికొట్కూరు), ఎస్.సస్యశ్రీ (మాంటిస్సోరి స్కూల్, కర్నూలు), క్విజ్‌లో కార్తికేయ జయంత్ (అక్షరశ్రీ స్కూల్, ఆదోని), కె.సమీనాబాను (సెయింట్ జోసెఫ్ పాఠశాల, పత్తికొండ), ఎస్.అర్షియ (రవీంద్ర విద్యానికేతన్, కర్నూలు) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకున్నా

- వెంకటనీరజ్, 8వ తరగతి, శ్రీగురురాజ పాఠశాల, నంద్యాల

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం గొప్ప అవకాశం. జిల్లాస్థాయిలో బహుమతి అందుకోవడం సంతోషంగా ఉంది. ఉపన్యాస పోటీలో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నా. ఇక్కడ నేర్చుకున్న అంశాలు భవిష్యత్తులో ఉపయోగపడతాయని భావిస్తున్నా.

భావ వ్యక్తీకరణ నేర్చుకున్నా

- కృష్ణసాత్విక్, పదో తరగతి, శ్రీచైతన్య స్కూల్, డోన్

ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం ద్వారా భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు మెరుగుపర్చుకున్నా. ఏదైనా అంశాన్ని అర్థవంతంగా వివరించే విధానం తెలుసుకున్నా. పోటీలో పాల్గొనే ముందు అంశాలను క్షుణ్ణంగా నేర్చుకున్నా. దీంతో పుస్తకం చదవడం అలవాటైంది. ఈ పోటీల ద్వారా అలవడిన పోటీతత్వాన్ని ఉన్నత విద్యలో కొనసాగించి ఉత్తమ ఫలితాలు సాధిస్తా.

అభ్యసన సామర్థ్యం పెరిగింది

- మురళి, విస్‌డమ్ హైస్కూల్, బ్రాహ్మణకొట్కూరు

ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం ద్వారా చదవులో సమయపాలన అలవర్చుకున్నా. ఫలితంగా అభ్యసన సామర్థ్యం పెరిగింది. ఈ పోటీల ద్వారా గుర్తింపు లభించింది. భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో రాణించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి.

అనేక విషయాలు నేర్చుకున్నాం

- రుగ్వేద, ప్రకృతి, 9వ తరగతి, పెండేకంటి పబ్లిక్ స్కూల్, ఐ.కొత్తపేట, బనగానపల్లి

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం ద్వారా అనేక విషయాలు నేర్చుకున్నాం. అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుకున్నాం. ఇది పదో తరగతిలో ఉపయోగపడుతుంది. భవిష్యత్తులో పరిశోధనలకు మార్గదర్శకంగా ఉంటాయి. సామాజిక సమస్యలపై చిత్రలేఖనం ద్వారా ప్రజలను చైతన్యపరచవచ్చని తెలుసుకున్నాం.

గొప్ప అవకాశం

- హారిక, 8వ తరగతి, యశోద గార్డెన్ స్కూల్, పత్తికొండ

'ఈనాడు' ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం గొప్ప అవకాశం. ఈ పోటీల ద్వారా విద్యా ప్రణాళిక ఎలా చేసుకోవాలనే అంశాన్ని గ్రహించాను. భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో పాల్గొని బహుమతులు సాధిస్తాను.

ట్రాక్‌ను పరిశీలిస్తున్న జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ

ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యం

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు వారి భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ చెప్పారు. అమృత్ స్టేషన్ పథకంలో భాగంగా కర్నూలు రైల్వేస్టేషన్‌లో రూ.46.62 కోట్ల వ్యయంతో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. డోన్ నుంచి కర్నూలు వరకు ప్రత్యేక రైలులో వచ్చి తనిఖీ చేశారు. ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ, వంతెనలను పరిశీలించారు. భద్రతా అంశాలపై సమీక్ష చేశారు. కర్నూలు రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలపై ప్రయాణికులను ఆరా తీశారు. ఆయన వెంట హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్‌వర్మ, ఇంజినీర్లు పాల్గొన్నారు.

వైభవంగా పార్వేటోత్సవం

రుద్రవరం (నక్కలదిన్నె), న్యూస్‌టుడే: పార్వేటోత్సవంలో భాగంగా ప్రహ్లాదవరదుడు, లక్ష్మీనృసింహస్వామి వారి పల్లకి మండలంలోని నక్కలదిన్నె గ్రామానికి మంగళవారం చేరుకుంది. గ్రామంలోని వివిధ తెలపులపై ఉత్సవమూర్తులు ప్రత్యేక పూజలు అందుకున్నారు. జనం పెద్దఎత్తున తరలివచ్చి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి రాక నేపథ్యంలో గ్రామం జనంతో కళకళలాడింది. సాయంత్రం చందలూరు గ్రామానికి పల్లకి చేరుకుంది.

← అలంకరణలో ఉత్సవమూర్తులు

ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలి

గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో, వైద్యాధికారులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పిల్లల్లో సాధారణంగా కనిపించే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, నీరసం, ఆందోళన, బరువు తగ్గడం వంటి సమస్యలకు కడుపులో నులి పురుగులు చేరడమే ప్రధాన కారణమని డీఎంహెచ్‌వో డా.ఆర్.వెంకటరమణ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఈనెల 17న నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవంపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆర్‌బీఎస్‌కే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం రెండు సార్లు 19 ఏళ్ల వయసు గల వారికి ఆల్బెండజోల్ 400మిల్లి గ్రాముల మాత్రలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. 17వ తేదీన అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు చదువుకు దూరంగా ఉన్న పిల్లలకు కూడా మాత్రలు వేయనున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదేళ్ల లోపు చిన్నారులకు మధ్యాహ్న భోజనం చేసిన అరగంట తర్వాత మాత్రలు మింగించాలన్నారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా.లలిత మాట్లాడుతూ మాత్రలు చప్పరించి నమిలి మింగే విధంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ అధికారి డా.కాంతారావు, అదనపు డీఎంహెచ్‌వో డా.శారదా, డీఈవో జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

నడక దారిలో భారీగా తరలివస్తున్న భక్తులు

కృష్ణదేవరాయ గోపురం క్యూలైన్ వద్ద తాగునీటి ఏర్పాట్లు

ప్రత్యేక వేషధారణలో నృత్యం చేస్తూ..

శ్రీగిరిలో కళారాధన

భక్తులకు ప్రవచనం వివరిస్తున్న చాగంటి కోటేశ్వరరావు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు మంగళవారం శ్రీశైలం వచ్చారు. ఆయనకు దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్‌నాయుడు, ఈవో ఎం.శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు. అనంతరం జగద్గురు మఠం సమీపంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద జ్యోతి వెలిగించి ప్రవచనం ప్రారంభించారు. శివానంద లహరి, సౌందర్య లహరి దివ్య ప్రవచనం భక్తులను అలరించాయి. బుధవారం సాయంత్రం కూడా చాగంటి ప్రవచన కార్యక్రమం జరుగనుంది.

దర్శనం కోసం క్యూలైన్లలో వేచివున్న భక్తులు

నృత్యం చేస్తున్న కళాకారిణులు

డోలు వాయిస్తున్న గిరిజన కళాకారులు

తిరుగు ప్రయాణంలో బస్సుల కోసం పాట్లు

పెద్దపులి సంచారం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పెచ్చెర్వులో అన్నదాన శిబిరానికి సరకులు రవాణా చేస్తున్న వాహనదారులకు ఓ పెద్దపులి రోడ్డుపై తిరుగుతూ కనిపించింది. వాహనదారులు చరవాణిలో చిత్రీకరించారు.

కన్నడ భక్తుడి మృతి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం వెలగలపూర్ గ్రామం సుగుటూర్ హబ్‌కు చెందిన శ్రీరాం గౌడ్(70) గుండెపోటుతో మృతిచెందారు. మంగళవారం ఉదయం పాతాళగంగలో స్నానం చేసి మెట్లు ఎక్కి పైకివచ్చి ఆయాసంతో వాహనంలో విశ్రాంతి తీసుకున్నారు. గుండెపోటు అధికమై అస్వస్థతకు గురికావడంతో శ్రీశైల క్షేత్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేసి బతికించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.

డోలీలో తరలింపు: అనంతపురానికి చెందిన రమేష్ అనే భక్తులు పాదయాత్రగా బయలుదేరాడు. భీముని కొలను వద్ద అతను అస్వస్థతకు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లారు. విషయం తెలుసుకున్న అటవీ సిబ్బంది అతనికి ప్రథమ చికిత్స చేసి డోలీలో మెట్ల మార్గం గుండా కైలాస ద్వారం వద్ద ఉన్న వైద్య శిబిరానికి చేర్చారు.

అభయమాల

■ కోరిన కోరికలు తీర్చుతున్న మల్లన్న

ఆత్మకూరు, శ్రీశైలం నంది సర్కిల్, న్యూస్‌టుడే: భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో భక్తి ముఖ్యమైనది. నమ్మిన వారి కొంగు బంగారమై శ్రీగిరిపై వెలసిన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునులపై భక్తులకు అపార నమ్మకం. రాజుల కాలం నుంచే నల్లమల శివనామ స్మరణతో మార్మోగుతోంది. భగవంతునిపై నమ్మకం ఉంచి భక్తులు తమ కోర్కెలు తీర్చుకునేందుకు మాల వేసుకొని మండల దీక్ష బూనుతున్నారు. అచంచల దీక్షతో అడవి మార్గంలో పాదయాత్ర చేపడుతున్నారు. భక్తుల మనోభావాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

సంతానం కోసం దీక్ష చేపట్టా

- బజారి, దైవందిన్నె, ఎమ్మిగనూరు

మొదట్లో పెళ్లి కావాలని నాలుగేళ్లు శ్రీశైలానికి పాదయాత్ర చేశాను. పెళ్లై మూడేళ్లయినా పిల్లలు పుట్టకపోవడంతో సంతానం కోసం శివదీక్ష చేపట్టాను. మరుసటి ఏడాది కొడుకు పుట్టాడు. అప్పటి నుంచి 12 ఏళ్లుగా మాల వేస్తున్నాను. మొత్తం 16 ఏళ్లుగా పాదయాత్ర చేస్తున్నాను. పంటలు బాగా పండి ఆర్థికంగా స్థిరపడ్డాను. దేవునిపై నమ్మకంతో ఏటా మాల ధరించి పాదయాత్ర చేస్తున్నాను.

ఆర్థికంగా స్థిరపడ్డా

- కొత్తపల్లి చిన్న నాగన్న, కంపదహాల్, సిబెళగల్

మాది ఉమ్మడి కుటుంబం. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అన్న పెద్ద నాగన్న మూడేళ్లు శివమాల వేశారు. వ్యవసాయ పనులు చేస్తూ రోజు గుడికి వెళ్లటం ఇబ్బందిగా ఉండటంతో ఆ బాధ్యత నేను తీసుకున్నాను. 28 ఏళ్లుగా మాల వేస్తున్నాను. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయాయి. మూడు ఇళ్లు కట్టుకొని.. మూడెకరాల పొలం కొన్నాం. ఉమ్మడి కుటుంబంలో పిల్లలు ఏడుగురికి పెళ్లిళ్లు చేశాం. మాల వేశాక అన్ని కలిసొచ్చాయి. ఆర్థికంగా స్థిరపడ్డాం.

కొడుకు పుట్టాలని.. -రాముడు, బాపలదొడ్డి, పెద్దకడమూరు మండలం

కొడుకు పుట్టాలని శివ దీక్ష చేపట్టాను. ఏడాదికి కొడుకు పుట్టాడు. అప్పట్లో ఊర్లో నేనొక్కడినే మాల వేశాను. మరుసటి ఏడాది 8 మంది నాతో కలిసి మాల వేశారు. ఇప్పుడు 24 మంది గ్రామంలో మాల వేశారు. మాల వేశాక ఆర్థికంగా కలిసొచ్చింది. ఆరోగ్య సమస్యలు తగ్గాయి. అమ్మ గుండె నొప్పితో బాధపడేది. మందులు వాడటంతో దేవుని దయవల్ల ఆరోగ్యం కుదుటపడింది. దేవునిపై నమ్మకంతో 20 ఏళ్లుగా మాల వేస్తూనే ఉన్నాను.

అనుకున్న కోరికలు నెరవేరాయి

- చంద్రశేఖర్‌రెడ్డి బూదూరుగ్రామం, మంత్రాలయం

శివయ్యపై నమ్మకంతో ఆరేళ్ల పాటు మాల వేశాను. మొదట్లో సొంత ఇళ్లు కట్టాలని. పిల్లల పెళ్లిళ్లు కావాలని 2004 నుంచి మూడేళ్లపాటు మాల వేశాను. పాదయాత్ర చేసి కోర్కెల కొండపై రాళ్లు పేర్చి మొక్కుకున్నాను. దేవుని దయంతో కొడుకుతో పాటు ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు జరిగాయి. కొడుక్కి బెంగళూరులో ఉద్యోగం వచ్చి అక్కడ స్థిరపడటంతో మేము అక్కడికి వెళ్లాం. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అన్ని బాగున్నాయి.

అగ్గిపెట్టెతో ఆటలు.. విద్యార్థినికి తీవ్ర గాయాలు

☛ ప్రభుత్వ బడిలో ఘటన.. హెచ్‌ఎం సస్పెన్షన్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : కర్నూలు నగరం పాతబస్తీలోని చిన్న అమ్మవారిశాల సమీపంలో ఉన్న నగరపాలక ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో 3వ తరగతి విద్యార్థిని హీనా తీవ్రంగా గాయపడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 9న ప్రమాదం జరగగా.. ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలోనే ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించి గుట్టుచప్పుడు కాకుండా విద్యార్థినిని ఇంటికి పంపివేశారు. పరిస్థితి విషమంగా ఉండటంతో తల్లిదండ్రులు అదేరోజు సాయంత్రం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రస్తుతం బాలిక చికిత్స పొందుతోంది. బాధిత కుటుంబ సభ్యులు, విద్యాశాఖ అధికారులు తెలిపిన వివరాల మేరకు.. సోమవారం మధ్యాహ్నం నలుగురు పిల్లలు కలిసి పాఠశాల ఆవరణలో చిత్తు కాగితాలను కాల్చేందుకు వంటగది నుంచి అగ్గిపెట్టె తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. ఓ విద్యార్థి అగ్గిపుల్ల వెలిగించగా నిప్పురవ్వలు ఎగసి హీనా దుస్తులపై పడ్డాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో శరీరం కొంతభాగం కాలిపోయింది. ఇదే పాఠశాల ఆవరణలో పొట్టిశ్రీరాములు ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, పట్టణ ఆరోగ్యం కేంద్రం ఉన్నాయి. ఈ పాఠశాల ఎదుట నిత్యం జన సంచారం అధికంగా ఉంటుంది. అంతమంది ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నా సకాలంలో ప్రమాదాన్ని గుర్తించలేకపోయారు. విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారులు కర్నూలు అర్బన్ ఎంఈవో రహిమాన్‌తో విచారణ చేయించారు. దీనిపై డీఈవో సుధాకర్ మాట్లాడుతూ.. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి హెచ్‌ఎం జాన్సన్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రధానోపాధ్యాయులకు సూచనలు ఇచ్చామన్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి హీనా

ఎంఈవోలకు సంజాయిషీ నోటీసులు

పాతబస్తీలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో జరిగిన ప్రమాద ఘటనకు సంబంధించి డీఈవో సుధాకర్ మంగళవారం ఎంఈవోలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో 3వ తరగతి విద్యార్థిని గాయపడిన విషయం తెలుసుకోకపోవడంతో క్రమశిక్షణ చర్యల కింద ఎంఈవో-1 కె.నాగచౌడయ్య, ఎంఈవో-2 అబ్దుల్ రహిమాన్‌కు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/ శాఖ): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డి.నెం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ - 520002.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-I, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి - 400708. నమోదిత కార్యాలయం: 'త్రిషూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) మరియు 9(1)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ చార్జిచేయబడిన మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువనీయబడిన స్థిరాస్తి లోన్ నెం.0395లో మెసర్స్ శ్రీ రామ ట్రేడింగ్ కంపెనీ, యజమాని: శ్రీ వంకదార వెంకట సుబ్రమణ్యం, శ్రీ వంకదార వెంకట సుబ్రమణ్యం & సుబ్బారావు మరియు శ్రీ వి. నాగ మోహన్ నుండి సెక్యూర్ క్రెడిటార్‌కు 16.06.2023 నాటికి రావల్సిన బకాయిలు రూ. 50,89,978/- (యాభై లక్షల ఎనభై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) (16.06.2023 వరకు వర్తించిన వడ్డీ ఈ మొత్తంలో కలిసి ఉంటుంది)లతో పాటు భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలను రాబట్టు కొనుటకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే ప్రాతిపదిక" 27.02.2026న విక్రయించబడుతుంది. అవసరమైన వివరాలను జతపరిచిన వేలం షెడ్యూలులో చూడండి.

తెలిసిన ఎన్‌కంబ్రెన్స్‌లు (ఏవేని)	లేవు
రిజర్వు ధర (రూ.లలో)	రూ. 51,45,300/- (యాభై ఒకటి లక్షల నలభై ఐదు వేల మూడు వందల రూపాయలు మాత్రమే)
ధరావతు (రూ.లలో)	రూ. 5,14,530/- (ఐదు లక్షల పద్నాలుగు వేల ఐదు వందల ముప్పై రూపాయలు మాత్రమే) బెంగుళూరు వద్ద చెల్లించబడేలా 'యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్' పేరిట తీసిన DD/PO ద్వారా
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 25,0000/- (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
ధరావతుతో పాటు బిడ్/టెండరు దాఖలుకై చివరి తేది, సమయం మరియు వేదిక	26.02.2026, సా॥ 5.00 గం॥ల వరకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, D.No: 30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002. శ్రీ షేక్ అజరుద్దీన్ గారి చిరునామాకు
బహిరంగ ఇ-వేలం తేది, సమయం మరియు వేదిక	27-02-2026న ఉ॥ గం॥ 11:00 నుండి మ॥ గం॥ 12:00 ల మధ్య వెబ్‌పోర్టల్ http://www.bank-eauctions.com వద్ద ప్రతి 5నిమిషాల అపరిమిత పొడగింపులతో, ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ వగైరాలు కల్గిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్స్ పైన తెలిపిన సర్వీసు ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్‌లో లభించును.

ఆస్తి వివరము

SRO, ఆళ్ళగడ్డ వద్ద తేది: 2-12-2009 నాటి డాక్యుమెంట్ నం. 3702/2009 ద్వారా శ్రీ వంకదర సుబ్రమణ్యం పేరిట రిజిష్టర్డు పార్టిషన్ డీడ్ ప్రకారం ఉన్న ఆస్తి, ఆళ్ళగడ్డ సబ్ రిజిస్ట్రేషన్ నంద్యాల జిల్లా, చాగలమర్రి గ్రామం & మండలం, మెయిన్ బజార్ వీధి, వార్డు నం. 13, సర్వే నెం. 746/1a1ab1, D.No: 13-81, 137.58 చ॥గజాల విస్తీర్ణపు నివాస ఆస్తి యావత్తు కొలతల ప్రకారం సరిహద్దులు: తూర్పు-పడమర: 19% అడుగులు, ఉత్తర-దక్షిణం: 63% అడుగులు, సరిహద్దులు: తూర్పు: మధుసూదన్ శర్మ ఇల్లు, దక్షిణం: కోట గడ్డ & రస్తా, పడమర: కె.నాగరాజు శర్మ ఇల్లు, ఉత్తరం: వి.రమేష్ బాబు ఇల్లు ఈ సరిహద్దుల పరిధిలో 137.58 చ॥గజాలు విస్తీర్ణం స్థలంతో 1620 చ॥అ॥ నిర్మించబడిన ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి ఫ్లోర్ కల్గిన ఆర్‌సిసి నిర్మాణాలు కలవు.

అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా https://www.axisbank.com/auction -retail నందు ఇవ్వబడిన లింక్‌ను మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ను చూడండి.

వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో జరుగును.

ఏదేని ఇతర సహాయం కొరకు, ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ షేక్ అజారుద్దీన్ , మొబైల్ నెం. 7330999018 మరియు శ్రీ కార్తిక్, మొబైల్ నెం.9080589635 వారిని కార్యాలయ వేళలో ఉ. 9.30 గం.నుండి సా. 4.00 గం.మధ్య సంప్రదించవచ్చును.

ఈ ప్రకటనను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) మరియు 9(1) క్రింద రుణగ్రహీతలకు 15 రోజుల నోటీసుగా పరిగణించవలెను.

తేది: 11-02-2026
ప్రదేశం: నంద్యాల

సం/- అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

పవర్ లిఫ్టింగ్‌లో వీరన్న ప్రతిభ

☛ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న యువకుడు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో చాలా మంది యువత పోటీపడి మరి జిమ్‌లో ఎక్కువ గంటలు కసరత్తు చేస్తున్నారు. పోటీల్లో పాల్గొనేందుకు శరీరదారుఢ్యం పెంచుకుంటున్నారు. వారిలో ఓ యువకుడు 12 ఏళ్లుగా జిమ్‌లో కఠోర కసరత్తు చేసి పవర్ లిఫ్టింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపుతున్నాడు.

రోజూ నాలుగు గంటల సాధన

నంద్యాల పట్టణం బైరమల్ వీధికి చెందిన యాదవరావు, ఇందుబాయి దంపతుల కుమారుడు వీరన్న స్వామి. పవర్ లిఫ్టింగ్ క్రీడలో రాణిస్తున్నాడు. తండ్రి దర్జీగా పని చేస్తున్నారు. 10వ తరగతిలోనే చదువుకు దూరమయ్యారు. దేహ దారుఢ్యంపై ఆసక్తితో స్థానిక హనుమాన్ వ్యాయామశాలలో శిక్షణ తీసుకుంటూ అనేక పోటీలో పాల్గొన్నాడు. రోజు క్రమం తప్పకుండా నాలుగు గంటల పాటు సాధన చేస్తూ పలు పోటీల్లో పాల్గొని జాతీయస్థాయిలో పతకాలు అందుకుంటున్నాడు.

ఆర్థికంగా ఆదుకుంటే మేలు

- వీరన్న స్వామి

పట్టణంలోని నందమూరినగర్‌లోని బేకరీలో కేక్ మాస్టర్‌గా పని చేస్తూ రోజు రూ.600 సంపాదిస్తున్నాను. ఆ డబ్బుతో ఇంటిని నడుపుతూ సమయం ఉన్నప్పుడు సాధన చేస్తున్నాను. శిక్షణ సమయంలో సరైన పోషకాహారం తీసుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయి. ప్రభుత్వ సహాయం అందితే మరింతగా రాణించి దేశానికి, రాష్ట్రానికి పేరు తీసుకొస్తాను. అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు నిత్యం సాధన చేస్తున్నాను.

పోటీల్లో ప్రతిభ

- 2019 ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 74 కిలోల విభాగంలో జాతీయస్థాయిలో రెండో స్థానంలో నిలిచారు.
- 2020 ఆదోనిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలో పవర్ లిఫ్టింగ్ 74 కిలోల విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు.
- 2022 విశాఖపట్నంలో జరిగిన ఏపీ స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటీలో బెంచ్ ప్రెస్‌లో ఓపెన్ ఛాంపియన్‌షిప్ 74 కిలోల విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు. దీంతో నిర్వాహకులు ఏపీ స్ట్రాంగ్ మెన్ బిరుదును ప్రదానం చేశారు.
- 2022 నంద్యాల రాష్ట్ర స్థాయిలో బెంచ్ ప్రెస్‌లో మొదటి స్థానంలో నిలిచాడు.
- 2023 జనవరిలో విశాఖపట్నంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం.
- 2023 ఆదోనిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించి స్ట్రాంగ్ మెన్ బిరుదు అందుకున్నాడు.
- 2024 హిమాచల్‌ప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకున్నాడు.
- 2024 నేపాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయస్థాయి పోటీల్లో బంగారు, రెండు వెండి పతకాలు అందుకున్నాడు.
- 2025 నేపాల్‌లోనూ పతకం అందుకున్నాడు.

వాము గరిష్ఠ ధర రూ.28,888

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు మంగళవారం 1,701 క్వింటాళ్ల వాము దిగుబడులు వచ్చాయి. క్వింటా వాము కనిష్ఠ ధర రూ.2,022, మధ్యస్థం రూ.20,699, గరిష్ఠ ధర రూ.28,888 పలికింది. వాము పొట్టు రూ.6,099, ఎండుమిర్చి బ్యాడిగ రకాలు రూ.26,669, మిర్చి- 341 రకాలు రూ.24,101, దేవనూరు డీలక్స్ రకాలు రూ.24,009, తేజ రకాలు రూ.23,661 గరిష్ఠ ధరలు పలికాయి. వేరుసెనగ కాయలు రూ.9,669, ఆముదాలు రూ.6,019, మొక్కజొన్నలు రూ.1,618, కందులు రూ.7,793, కందుల వడకలు రూ.4,166, శనగలు రూ.5,425, ఉల్లి రూ.1,469, కొర్రలు రూ.2,250, మినుములు రూ.8,580, సజ్జలను రూ.2,219తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

హజ్‌హౌస్‌కు స్థలం, నిధులు మంజూరు చేయండి

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో హజ్‌హౌస్ నిర్మాణానికి 6- 7 ఎకరాల స్థలాన్ని కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హసన్‌బాషా, కమిటీ సభ్యులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కోరారు. ఈమేరకు మంగళవారం వారు ఉండవల్లిలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో హజ్‌హౌస్ నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యుడు సూరి మన్సూర్ అలీఖాన్ తెలిపారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Vehicle for Sale Bharat Benz Model 2024 AP39VE3947, KIA Sonet Model 2023 AP40AM1016, KIA Carens Model 2024 AP40EM2400, KIA Seltos Model 2025 TS338535 and Eicher 3019 Model 2024 AP39UV5958 for Details Contact. Sundaram Finance Limited, Kurnool. ✆ 94409 09740.

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

JOBS

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం రూ.10,000/-ల నుండి 15,000/- నో టార్గెట్. మంచి కమీషన్.63055 97809.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పురపాలిక బడ్జెట్ రూ.102.54 కోట్లు

★ 2026-27 ఆర్థిక సంవత్సరానికి కౌన్సిల్ ఆమోదం

మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాబున్నిసా

నంద్యాల పట్టణం, నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పురపాలక సంఘం 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.102.54 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. గత ఏడాది బడ్జెట్‌తో పోలిస్తే రూ.66 కోట్లు ఎక్కువ. ఇందులో రెవెన్యూ రాబడులు రూ.64 కోట్లు కాగా, మూలధన రాబడులు రూ.38.54 కోట్లుగా ఉన్నాయి. రెవెన్యూ ఖర్చులు రూ.56.90 కోట్లు, మూల ధన ఖర్చులు రూ.41.77 కోట్లు. మొత్తం ఖర్చులు రూ.98,68,08,000గా పద్దులో చూపారు. మంగళవారం నంద్యాల మున్సిపాల్టీ 2025-26 సవరించిన బడ్జెట్ అంచనాలు, 2026-27 బడ్జెట్ అంచనాల ప్రత్యేక సమావేశం ఛైర్‌పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన కమిషనర్ శేషన్న నిర్వహించారు. పారిశుద్ధ్యానికి నిధులు కేటాయింపుపై వైస్ ఛైర్మన్ పాంషావలి, కో-ఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రహ్మణ్యం హర్షం వ్యక్తం చేశారు. అమృత్ పథకానికి రూ.10 కోట్లు మున్సిపల్ నుంచి ఇవ్వడం భారంగా ఉంటుందని చెప్పారు. కౌన్సిలర్ శ్యాంసుందర్‌లాల్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ స్కీం కింద రూ.15 కోట్లు వసూలు చేస్తే ఆదాయం పెరుగుతుందని సూచించారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న మాట్లాడుతూ బడ్జెట్‌కు అదనంగా మరో రూ.100 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి ఫరూక్ చెప్పారని వెల్లడించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, ఎంఈ గుర్రప్ప యాదవ్, డీఈలు నాగభూషనం రెడ్డి, రసూల్, పవన్‌కుమార్, ఏసీపీ నరసింహమూర్తి, రెవెన్యూ అధికారి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల
•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

రైతు వ్యతిరేక విధానాలు తగవు

బిల్లలాపురం(నంద్యాల గ్రామీణం),న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బిల్లలాపురం గ్రామం నుంచి బైక్ ర్యాలీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల వెంకట్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు. రైతు వ్యతిరేక విధానాలు తగవని అన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?:పట్టణంలోని ఎస్‌బీఐ కాలనీ రోడ్డులో, మాల్దార్‌పేటలో కాల్వలు శుభ్రం చేయడం లేదు. - **రాజు, సునీల్, స్థానికులు**
?:పట్టణంలోని టెక్కె, నీలిపేట ప్రాంతాల్లో కుక్కల బెడద అధికంగా ఉంది. - **లహరి, శీను స్థానికులు**
✔: కాల్వలు శుభ్రం చేయిస్తాం. కుక్కలను పట్టిస్తున్నాం. - **లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?:వెంగళరెడ్డినగర్‌లో కాలువపై కల్వర్టు ఏర్పాటు చేయాలి. - **శంకర్, స్థానికుడు.** ✔:కల్వర్టు అంశం పరిశీలిస్తాం. - **షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.** ?:పెద్ద బజారు నుంచి ఒడ్డెమాపురం రస్తాలో మురుగు కాలువలో పూడిక, వ్యర్థాలు పేరుకు పోయాయి. - **నాగరాజు, స్థానికుడు.** ✔: కాల్వలో పూడిక తొలగిస్తాం. - **జీవన్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టరు.**
పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?:మండలంలోని కొండజూటూరు, పిన్నాపురం గ్రామాల్లో దోమల బెడద ఎక్కువైంది. - **అమర్, రమణ** ✔:గ్రామాల్లో దోమల మందు పిచికారి చేయిస్తాం. - **వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపీడీవో, పాణ్యం**

స్వచ్ఛ పోటీకి సన్నద్ధం

★ ర్యాంకు సాధించేందుకు నంద్యాల పురపాలికలో చర్యలు

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో పురపాలక శాఖ స్వచ్ఛాంధ్ర పోటీలకు సిద్ధమవుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రపై పోటీలు నిర్వహించి ర్యాంకులు కేటాయిస్తారు. ఇందులో భాగంగా నంద్యాల పురపాలక శాఖ పోటీపడుతోంది. మంచి ర్యాంకు కోసం ప్రభుత్వం పురపాలికల మధ్య పోటీలు పెడుతుంటారు. పారిశుద్ధ్య పనులు, ఓడీఎస్, పచ్చదనం పెంపు, రహదార్లపై చెత్తాచెదారం లేకుండా ఉండటం, కాల్వలు శుభ్రంగా ఉండటం వంటి వాటిని పోటీల్లో పరిగణనలోకి తీసుకుంటారు. దీంతో రాష్ట్రంలోని పురపాలక అధికారులు ర్యాంకులు దక్కించుకునేందుకు సిద్ధం అవుతున్నారు.

పనులను పరిశీలిస్తున్న పుర కమిషనర్

ఇలా నిర్ణయిస్తారు..

పట్టణంలో జరిగే పారిశుద్ధ్య పనితీరు. బహిరంగ మూత్రశాలలపై అవగాహన. ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించడం. తడి, పొడి, హానికరమైన చెత్తను వేరు చేయడంపై అవగాహన. మురుగునీటిని శుద్ధి చేసే ప్రక్రియ. ఇంటి వద్ద చెత్తను శుద్ధిచేసి సేంద్రియ ఎరువు తయారు చేయడంపై అవగాహన వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని డిజిటల్ రూపంలో సమాచారాన్ని సేకరించి, పరిశీలించి ర్యాంకులను కేటాయిస్తారు.

పురపాలకం పేరు: నంద్యాల జనాభా : సుమారు 3 లక్షలు
వార్డులు: 42 పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య: రెగ్యులర్ 92
ఒప్పందం 328, ప్రత్యేకంగా తీసుకున్న కార్మికులు 60
మొత్తం మురుగు కాలువల విస్తీర్ణం: 383.55 కి.మీ
రోజువారి ఉత్పత్తి అయ్యే చెత్త: 110 మెట్రిక్ టన్నులు
ట్రాక్టర్లు: 15, కంపాస్టర్లు: పెద్దవి 2, చిన్నవి 4

మెరుగైన స్థానం సాధిస్తాం - బండి శేషన్న, పురపాలక కమిషనర్

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా మెరుగైన ర్యాంక్ సాధించేందుకు అధికారులు, సిబ్బంది, ప్రజల సహకారంతో పనిచేస్తున్నాం. పట్టణంలో పూడికతీత పనులు, వ్యర్థాలను తొలగించే పనులు చేస్తున్నాం. ఇంటి వద్దనే చెత్తను వేరు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రత్యేక నిధులు కేటాయించి నంద్యాల పురపాలక సంఘాన్ని అత్యుత్తమ ర్యాంక్‌లో నిలుపుతాం.

పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పురపాలక కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. పట్టణంలోని 24, 25వ వార్డుల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ప్రజలతో మాట్లాడి చెత్త సేకరణపై ఆరా తీశారు. పట్టణంలో ఎక్కడా చెత్త లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. పట్టణ ప్రజలు, వ్యాపారులు పన్నులను సకాలంలో చెల్లించాలని కోరారు. పట్టణంలోని క్రాంతినగర్, సాయిబాబానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. బకాయిల వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పన్నుల వసూళ్లు పూర్తి చేయండి

గడివేముల, న్యూస్‌టుడే: గ్రామపంచాయతీల్లో పన్నుల వసూళ్లు త్వరగా పూర్తిచేయాలని డీఎల్డీవో శివారెడ్డి ఆదేశించారు. గడివేములలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో కార్యదర్శులు ప్రతిరోజు ఇళ్ల వద్దకు వెళ్లి పన్నులు వసూళ్లు చేయాలని చెప్పారు. ఫిబ్రవరి 15 నాటికి లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. కుటుంబ సర్వేను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బందికి త్వరలో పదోన్నతులు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ మహిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం ఏకలవ్యనగర్‌లో పైప్‌లైన్ లీకేజీ కారణంగా నీరు వృథా అయ్యేది. ఈ సమస్యపై ఈ నెల 7వ తేదీన 'ఈనాడు' లో 'పైప్‌లైన్ లీకేజీ..నీరు వృథా' అనే చిత్ర వార్త ప్రచురితమైంది. స్పందించిన పురపాలక అధికారులు లీకేజీకి మరమ్మతులు చేయించి నీటి వృథాను అరికట్టారు.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

సమ్మెను జయప్రదం చేయండి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. నంద్యాలలో మంగళవారం వామపక్ష పార్టీల నాయకులు సీఐటీయూ కార్యాలయం నుంచి గాంధీచౌక్, బస్టాండు, శ్రీనివాస సెంటర్‌ల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్, వెంకట లింగం, మురళి, బి.శ్రీనివాసులు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి.. తప్పని తిప్పలు

పాణ్యంలోని మెయిన్ బజార్, బోయపేట, షాలిసాబ్‌గారి పేట, ఎస్‌బీఐ కాలనీలో గత వారం రోజులుగా తాగునీరు రాక అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం కష్టాలు పడుతున్నామని ఇప్పటి వరకు అధికారులు స్పందించడం లేదన్నారు. కాలనీ సమీపంలో ఉన్న శుద్ధజల కేంద్రం నుంచి వృథాగా వెళ్తున్న నీటిని పట్టుకుని దాహం తీర్చుకుంటున్నారు. ట్యాంకుకు నీటి సరఫరా చేసే బోరు పూడిపోయి నీరు తగ్గడంతో సమస్య ఏర్పడిందని, త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, పాణ్యం గ్రామీణం

బస్సుల్లేక ప్రయాణికులకు అవస్థలు

నంద్యాల ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులు బస్సుల కోసం పడిగాపులు గాస్తున్నారు. వచ్చే అరకొర బస్సుల్లో సీట్ల కోసం పాట్లు పడుతున్నారు. శివరాత్రి సందర్భంగా డిపోలో కొన్ని బస్సులను అదనంగా శైవ క్షేత్రాలకు తిప్పుతున్నారు. దీంతో మిగతా సర్వీసులు తక్కువగా ఉన్నందున బస్టాండులో బస్సుల కోసం గంటల సేపు వేచి చూస్తున్నారు. ప్రత్యామ్నాయ బస్సులను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

గుంత తవ్వారు.. పూడ్చేదెప్పుడు

నంద్యాల పట్టణంలో పలు ప్రాంతాలలో వివిధ పనుల నిమిత్తం గుంతలను తవ్వి అలాగే వదిలేశారు. పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లో ప్రైవేట్ కేబుల్ వైర్ల కోసం గుంతలను తవ్వారు. పనులు పూర్తై నెలలు గడుస్తున్నా గుంతలను పూడ్చకుండా అలాగే వదిలేశారు. వాహనదారులు ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా అదుపుతప్పి కింద పడే ప్రమాదం ఉంది. అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.- న్యూస్‌టుడే, నంద్యాల పురపాలకం

నియంత్రిక.. పట్టించుకోండిక

నంద్యాల పట్టణం బొమ్మలసత్రం ఎస్సీ వసతి గృహం పక్కన నియంత్రిక దిమ్మెకు పగుళ్లు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. దీని పక్కనుంచే నిత్యం విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. నియంత్రిక బరువుకు దిమ్మె కూలిపోతే ప్రమాదం జరుగుతుందేమోనని భయపడుతున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు దిమ్మెకు మరమ్మతులు చేయించాలని విద్యార్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం

★ 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్‌విత్ కమిషనర్

కాలనీవాసులతో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటరామిరెడ్డి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు పురపాలక పరిధిలోని కర్నూలు రహదారిలో ఉన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డి కాలనీలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని కమిషనర్ వెంకటరామిరెడ్డి హామీ ఇచ్చారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'వాక్‌విత్ కమిషనర్'లో భాగంగా మంగళవారం ఉదయం కాలనీలోని ప్రతి వీధిలో పర్యటించి కాలనీవాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.

ప్రధాన ఇబ్బందులు ఇలా..

- శివారు కాలనీల్లో నీరు సరిగా రావడం లేదు.
- రహదారి పక్కన ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలి.
- శివారులో కంప చెట్ల వల్ల విషపురుగులు వస్తున్నాయి.
- రెండు వీధుల్లో వీధి దీపాలు వెలగడం లేదు.

త్వరలో పరిష్కారం: శివారు కాలనీలకు నీరు సరఫరా అయ్యేలా చూస్తాం. కొత్తగా బోరు వేయించి కాలనీలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. కాలనీల్లోని రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలతో పాటుగా శివారు కాలనీలో ఉన్న కంప చెట్లను తొలగిస్తాం. పాడైన వీధి దీపాలను సరిచేసి ఒరిగిన స్తంభాలను సరి చేయిస్తాం.

అష్టాదళ పాద పద్మారాధన

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం సంజీవనగర్‌లోని కోదండ రామాలయంలో ఉన్న వేంకటేశ్వరస్వామికి భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో మంగళవారం అష్టాదళ పాదపద్మారాధనసేవ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామునే గణపతికి పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం 108 స్వర్ణ పుష్పాలతో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

ఫీజు బకాయిలపై ప్రస్తావించాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధీర్ అన్నారు. పట్టణంలోని గిరినాథ్ సెంటర్‌లో మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన చేపట్టారు. విద్యార్థులు పరీక్షల సమయంలో, ధ్రువపత్రాలు తీసుకునే సమయంలో ఫీజు బకాయిల వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. నంద్యాల నియోజకవర్గ మంత్రులు, ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరివర్ధన్, శివకుమార్, సాయికుమార్, విజయ్, అనిల్, ధను తదితరులు పాల్గొన్నారు.

గిరినాథ్ సెంటర్‌లో నిరసన చేపట్టిన ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆకతాయిలపై చర్యలు తీసుకోండి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో ఆకతాయిల వేధింపుల నుంచి విద్యార్థినులను రక్షించాలని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. పట్టణంలోని కళాశాలలు, హాస్టళ్లు, ప్రధాన కూడళ్ల వద్ద యువకులు ద్విచక్ర వాహనాలపై చక్కర్లు కొడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. షీటీంలు, పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సుశీలమ్మ, మున్నీ, పద్మ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఏపీ మహిళా సమాఖ్య నాయకులు

జన ఔషధికి విరాళం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి జన ఔషధి మెడికల్ దుకాణం ఏర్పాటుకు రాంకో సిమెంట్స్ లిమిటెడ్ రూ.3 లక్షల విరాళాన్ని అందజేసింది. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేయనున్న ఈ దుకాణానికి కొలిమిగుండ్లలో ఉన్న పరిశ్రమ యాజమాన్యం విరాళాన్ని అందజేసింది. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో డీఆర్వో రాము నాయక్‌ను రాంకో సహాయ జీఎం కె.శోభన్‌బాబు, రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ దస్తగిరి, కోశాధికారి నాగేశ్వరరావులు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి సుబాకర్ తదితరులు పాల్గొన్నారు.


డీఆర్వోకు చెక్కును అందజేస్తున్న ప్రతినిధులు

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బుడ్డా

వెలుగోడు, న్యూస్‌టుడే: టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చాటిన కె.పవన్‌కుమార్, పి.పవన్‌కుమార్‌లను మంగళవారం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అభినందించారు. ఇటీవల వెలుగోడులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీ వేల్పనూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణాచారి, ఉపాధ్యాయులు రవిశంకర్ శర్మ, శేషయ్య, పార్థసారధిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రతిభ చూపిన విద్యార్థులతో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

శివాలయంలో ధార్మిక కార్యక్రమాలు

పగిడ్యాల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఘణపురం గ్రామంలోని స్థానిక శివాలయంలో మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాహకుడు మల్లువెంకటరెడ్డి ధార్మిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన, గోపూజ, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలను ఐదు రోజుల పాటు కొనసాగించనున్నట్లు తెలిపారు. భక్తులకు రామాయణం విశిష్టతను వివరించారు. ధర్మప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్‌రెడ్డి, సర్పంచి ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎల్లయ్య, చంద్రన్న, వెంకటేశ్వర్లు, శివన్న, నాగమల్లయ్య, రాంభూపాల్ రెడ్డి, మల్లయ్య, చిన్నవెంకటేశ్వర్లు, వెంకటస్వామి, రాంరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ..ఆర్థికంగా ఎదగాలని శిల్పా మహిళా సహకార బ్యాంకు ఛైర్మన్ నాగినిరెడ్డి అన్నారు. శిల్పా సేవా సమితి కార్యాలయంలో రుణాలకు సంబంధించిన రూ.23 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ పూర్ణిమ, మేనేజరు హరిలీలా, శిల్పా సేవా సమితి సభ్యులు లక్ష్మీనారాయణ, సహదేవుడు, సిబ్బంది పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న బ్యాంకు ఛైర్మన్ నాగినిరెడ్డి

యూరియా పంపిణీలో వివాదం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బలపనూరు గ్రామంలో యూరియా పంపిణీ వివాదంగా మారింది. శుక్రవారం గ్రామానికి చేరుకున్న యూరియాను అధికారులు రైతులకు పంపిణీ చేయకపోవడంతో 1100 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు మంగళవారం పంపిణీ చేయడానికి పేర్ల నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో రైతుల మధ్య చిన్నపాటి ఘర్షణ చోటుచేసుకుంది. పోలీసులు ప్రవేశించి సమస్యను పరిష్కరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బిల్లలాపురం గ్రామానికి చెందిన బాలరంగయ్య(50) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు గ్రామీణ సీఐ ఈశ్వరయ్య తెలిపారు. రెండు రోజుల క్రితం బాలరంగయ్య గడ్డిమందుతాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా కుటుంబ సభ్యులు అతన్ని కర్నూలు సర్వజన వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వెల్లడించారు.

వృద్ధుడి అదృశ్యం

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అయ్యలూరు గ్రామానికి చెందిన హుసేన్‌వలి గత పదిరోజుల నుంచి కనపడటం లేదని భార్య మౌలాబి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు గ్రామీణ సీఐ ఈశ్వరయ్య తెలిపారు.

సంక్షిప్త సమాచారం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 13 నుంచి 18వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గురించి అన్ని ప్రభుత్వ శాఖాధికారులతో సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామని దేవస్థానం వారు మంగళవారం తెలిపారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పాణ్యం సమీపంలోని జంబులాపరమేశ్వరిదేవి ఆలయంలో తెదేపా నాయకుడు, నందికొట్కూరు తెదేపా ఇన్‌ఛార్జి గౌరు వెంకటరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని తమ్మరాజుపల్లె గ్రామం వద్ద కారు వెనక నుంచి ఢీకొనడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓర్వకల్లు మండలం కాలువ గ్రామానికి చెందిన మధురాజు గాయపడ్డాడు.

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: క్షయ నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని డిప్యూటీ ఎంపీడీవో తిరుపాడు, క్షయ సూపర్‌వైజర్ మస్తానయ్యలు వైద్య సిబ్బందికి సూచించారు.

మిడుతూరు, న్యూస్‌టుడే: మండలంలోని పైపాలెం-నాగలూటి గట్టుపై ఆసిఫ్ అనే యువకుడు పాముకాటుకు గురయ్యాడు. ఆసిఫ్‌ను వెంటనే మిడుతూరు సామాజిక వైద్యశాలకు తీసుకురావడంతో వైద్యులు తిరుపతి, ప్రజ్వల చికిత్స చేశారు.

శింగవరం(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దామని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసింహానాయక్, రత్నమయ్య అన్నారు. మండలంలోని బండిఆత్మకూరు, ఎ.కోడూరు, బి.కోడూరు, కడమలకాల్వ, ఈర్నపాడు, శింగవరం వెంగళరెడ్డిపేట, పార్నపల్లె తదితర గ్రామాల్లో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు.

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: మొక్కజొన్నలో కత్తెర పురుగు అధికంగా ఆశించిందని, రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని యర్రగుంట్ల గ్రామంలో రైతులు సాగుచేసిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు.

తమ్మడపల్లె, (మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండలం తమ్మడపల్లె గ్రామానికి చెందిన పేదరాలు వడ్ల జగదీశ్వరీకి ది నంద్యాల వాకర్స్ అసోసియేషన్ నిత్యావసర వస్తువులు అందజేశారు.

నందికొట్కూరు: ఖాజా అనే వ్యక్తిపై దాడి చేసిన నందికొట్కూరు పట్టణానికి చెందిన యువకుడు ఖాజాపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామచంద్రరావు తెలిపారు.

మహానంది, న్యూస్‌టుడే: మండలంలోని మహానందితోపాటు పలు గ్రామాల పంటపొలాల్లోని బోరు మోటర్లకు అమర్చిన విద్యుత్తు తీగలను దొంగతనం చేసినట్లు రైతులు లక్కాకుల చిన్నకాశయ్య, శ్రీనివాసులు, బోయ శంకర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'లాఠీఛార్జి చేసిన అధికారిని సస్పెండ్ చేయాలి'

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో ఈనెల 9న శివదీక్ష భక్తులపై లాఠీఛార్జి చేసిన ఏఎస్పీ యుగంధర్‌బాబును సస్పెండ్ చేయాలని మంగళవారం నరేంద్ర మోదీ విచార్ మంచ్ దక్షిణభారత ఇన్‌ఛార్జి ఎ.అరవింద్‌రెడ్డి డిమాండ్ చేశారు. లాఠీఛార్జి చేసిన పోలీస్ అధికారి శివదీక్ష భక్తులకు క్షమాపణలు చెప్పాలని కోరారు. లేనిపక్షంలో ఈనెల 14, 15న హిందూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేయనున్నట్లు అరవింద్‌రెడ్డి హెచ్చరించారు. దేవాదాయ శాఖకు ఐఏఎస్ అధికారిని కమిషనర్‌గా ప్రభుత్వం నియమించాలన్నారు. లాఠీఛార్జి ఘటనపై సమగ్ర విచారణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయాలని అఖిల భారత హిందూ మహాసభ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.మల్లికార్జున ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

గోల్ కొట్టి.. పతకాలు పట్టి

★ క్రీడల్లో రాణిస్తున్న ఫార్మసీ విద్యార్థినులు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ తమ ప్రత్యేకతను చాటుతున్నారు. నిత్య సాధనతో జట్టు విజయానికి కృషి చేసి పతకాలు అందుకుంటున్నారు. మండలంలోని శాంతిరాం ఫార్మసీ కళాశాలలో బీ-ఫార్మసీ, ఫార్మ్-డీ చదువుతున్న విద్యార్థులు త్రోబాల్‌లో రాణిస్తూ జట్టును విజేతగా నిలుపుతున్నారు. క్రీడలపై మక్కువతో వివిధ స్థాయిల్లో ప్రతిభ చాటి పతకాలు, ప్రశంసా పత్రాలను అందుకుంటున్నారు. ఈ ఏడాది జనవరి 29 నుంచి 31వ తేదీ వరకు తిరుపతిలోని కృష్ణతేజ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జట్టు మొదటి స్థానంలో నిలవడానికి కృషి చేశారు.

రెండు గంటలు సాధన

- సుజాత, బీ-ఫార్మసీ నాలుగో సంవత్సరం

నంద్యాల పట్టణం సాయిబాబా నగర్‌లో ఉంటున్నాం. తల్లిదండ్రులు శివరాజుఆచారి, రేణుకాదేవి. పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో పాల్గొంటూ పలు పతకాలు, ప్రశంసా పత్రాలు అందుకున్నా. 6వ తరగతి నుంచి రోజు రెండు గంటల పాటు సాధన చేస్తూ త్రోబాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నా. ఆటలో స్పీన్, క్యాచ్‌లలో నైపుణ్యం ప్రదర్శిస్తూ జట్టు విజయానికి తోడ్పడ్డాను. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా సాధన చేస్తున్నా. 2017, 2018లో కర్నూలు జిల్లా సెకండరీ పాఠశాలల అథ్లెటిక్స్ అసోసియేషన్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొని జూనియర్ అండర్-14 విభాగంలో విజేతగా నిలిచాను. 2023లో నెల్లూరు జిల్లాలోని గూడూరులో 11వ జేఎన్‌టీయూఏ ఇంటర్ కళాశాలల స్పోర్ట్స్ మీట్‌లో రెండో స్థానంలో నిలిచాను. 2025, 2026లో నిర్వహించిన జేఎన్‌టీయూఏ పోటీల్లో కళాశాల తరపున పాల్గొన్నాను.

జాతీయ స్థాయిలో ప్రతిభ

- కీర్తన, ఫార్మ్-డీ నాలుగో సంవత్సరం

నంద్యాల పట్టణం డేనియల్‌పురంలో ఉంటున్నాం. తల్లిదండ్రులు రమేష్‌వరప్రసాద్, ఎలిజిబెత్‌రాణి. పాఠశాల స్థాయి నుంచే జోనల్, జిల్లా పోటీల్లో త్రోబాల్‌లో ప్రతిభ చాటాను. రోజు రెండు గంటల పాటు సాధన చేస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాను. త్రోబాల్‌తో పాటు టెన్నికాయిట్‌లో రాణిస్తున్నాను. స్వీన్, హైసర్వీస్‌లలో ప్రత్యేకతను చూపుతూ జట్టు విజయానికి కృషి చేస్తున్నా. కళాశాల త్రోబాల్ జట్టు కెప్టెన్‌గా ఉంటూ సభ్యులకు సలహాలు, సూచనలు ఇవ్వడం, విజయానికి కృషి చేస్తున్నా. 2023 నెల్లూరు జిల్లాలోని గూడూరులో జరిగిన 11వ జేఎన్‌టీయూఏ ఇంటర్ కళాశాలల స్పోర్ట్స్ మీట్‌లో రెండో స్థానంలో నిలిచారు. 2025, 2026లో నిర్వహించిన జేఎన్‌టీయూఏ ఇంటర్ కళాశాలల స్పోర్ట్స్ మీట్‌లో కళాశాల తరపున పాల్గొన్నాను.

అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్
Apollo HOSPITALS HYDERABAD
ప్రఖ్యాత వైద్య నిపుణులు ఇప్పుడు
కర్నూల్, నంద్యాలలో
అపోలో మెడికల్ సెంటర్, కర్నూలు.
మేడిసిన్ డయాగ్నోస్టిక్ సెంటర్, నంద్యాల.
అపోలో మెడికల్ సెంటర్, కర్నూలు.
డా వరుణ్ కొమ్మలపాటి
MBBS, MS (Ortho), MRCS, ECFMG Cert.
కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్
12 ఫిబ్రవరి 2026
డా సంజయ్ కుమార్ అగర్వాల్
MBBS, MS (Gen. Surg.), M.Ch (CTVS)
18 ఫిబ్రవరి 2026
అపాయింట్‌మెంట్ కొరకు:
040-69321065 / 9030213838
1066

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

కొండపేట ప్రాంతంలో సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ ప్రసాద్‌గౌడ్

డోన్, న్యూస్‌టుడే : ప్రజల సమస్యలు పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు కమిషనర్ ప్రసాద్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన మంగళవారం ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజూ ఓ సచివాలయం పరిధిలోని వార్డుల్లో ఇంటింటికి స్వయంగా తామే వెళ్లి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేలా సచివాలయ సిబ్బందికి సూచిస్తామన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందికి బూట్లు తదితరాలు అందజేశారు.

డోన్‌లో రైల్వే జీఎం

డోన్, న్యూస్‌టుడే: దక్షిణమధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ మంగళవారం డోన్ వచ్చారు. రైల్వే భద్రతా తనిఖీల్లో భాగంగా కర్నూలు విచ్చేసిన ఆయన సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన ఉన్న ప్రత్యేక రైలు డోన్ రైల్వేస్టేషన్‌లో ఇంజిన్ మార్చుకునేందుకు కొంతసేపు ఆగింది. అనంతరం ఆయన ఆ రైలులో డోన్ నుంచి బయలుదేరి వెళ్లారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

?: నల్లగట్ల గ్రామంలోని బీసీ కాలనీలో ట్యాంకుల వద్ద కాలువలో పూడిక పేరుకుపోయింది. - రాజు
✔: పూడికతోపాటు ముళ్లపొదలు తొలగించేలా తగిన చర్యలు తీసుకుంటాం. - నూర్జహాన్, ఎంపీడీవో
- న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

?: సాయినగర్‌లో కాలువ మధ్యలో విద్యుత్తు స్తంభం ఉంది. మురుగు ప్రవహించడం లేదు. - మహేశ్ ✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ప్రకాశ్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో న్యూస్‌టుడే, కోవెలకుంట్ల గ్రామీణం

?: మండలంలోని ఆర్.బుక్కాపురం గ్రామంలో పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథాగా పోతోంది. వెంటనే మరమ్మతులు అవసరం. - గ్రామస్థులు ✔: సర్పంచికి చెప్పి పైపులైనుకు మరమ్మతులు చేయిస్తాం. - రాజశేఖర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ?: గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య అధికంగా ఉంది. - కాలనీవాసులు ✔: సమస్యను సర్పంచి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - మల్లికార్జున, డిప్యూటీ ఎంపీడీవో - న్యూస్‌టుడే, బేతంచెర్ల

శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే : పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రెడ్డి చెప్పారు. మండలంలోని బెలుం ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చక్కగా చదువుకుని మంచి మార్కులతో పాసవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఉసేనయ్య, ఉపాధ్యాయులు ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీడీవో నూర్జహాన్ పేర్కొన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి అభ్యసన తరగతులను ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో పదో తరగతి ఎంతో కీలకమన్నారు. ఈ 40 రోజులు చదువుపైనే శ్రద్ధ చూపాలన్నారు. పదిలో సాధించే మార్కులే ఉజ్వల భవిష్యత్తుకు సోపానంగా మారుతాయని చెప్పారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

కరాటేలో విద్యార్థినుల ప్రతిభ

పలుకూరు (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే : బనగానపల్లి మండలం పలుకూరు గ్రామంలోని వెంకటేశ్వర పాఠశాల విద్యార్థినులు కరాటేలో ప్రతిభ చాటారు. తెలంగాణ రాష్ట్రం మక్తల్‌లో నిర్వహించిన పోటీల్లో కటా విభాగంలో పూర్ణిమ బంగారు పతకం, పద్మప్రియ వెండి పతకం సాధించినట్లు కరస్పాండెంట్ రామపుల్లయ్య మంగళవారం తెలిపారు. ప్రతిభ చూపిన వారిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థినులతో పాఠశాల ప్రతినిధులు

పిక్కటిల్లేలా అరవాల్సిందే

● పట్టణంలో కుక్కల స్వైర విహారం ● ఏటా వందల సంఖ్యలో బాధితులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే : పట్టణ పరిధిలోని వివిధ వార్డుల్లో శునకాల బెడద అధికమైంది. ఎక్కడ పిక్కలు పట్టుకుంటాయోనని జనం తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. డోన్ పురపాలక సంఘం పరిధిలో 32 వార్డుల్లో 75 వేల మందికిపైగా నివసిస్తున్నారు. పట్టణంలో శునకాలు నిత్యం స్వైరవిహారం చేస్తున్నాయి. దాడి చేస్తుండటంతో వీధుల్లో తిరిగేందుకు జనం హడలుతున్నారు. పట్టణంలోని తారకరామానగర్, కేవీఎస్ కాలనీ, కొండపేట, పాతపేట, చిగురుమానుపేట, ఆటోనగర్, కొత్తపేట, సుందర్‌సింగ్ కాలనీ, టీచర్స్ కాలనీ, శ్రీరామానగర్ తదితర ప్రాంతాల్లో వీటి బెడద ఎక్కువగా ఉంది.

కేవీఎస్ కాలనీలో వీధి కుక్కల బెడద

కౌన్సిల్‌లో నిలదీసినా

● రాత్రివేళల్లో రాకపోకలు సాగించే వారి పరిస్థితి మరింత దయనీయమే. ఈనెల మొదటి వారంలో పట్టణంలోని శ్రీనివాసనగర్, కొండపేట, పాతపేట తదితర కాలనీలకు చెందిన పలువురిపై శునకాలు దాడి చేశాయి. దీంతో బాధితులు ఆస్పత్రుల పాలయ్యారు.

● పందులు, శునకాల బెడదతో జనం ఇబ్బందులు పడుతున్నారంటూ కౌన్సిల్ సభ్యులు పురపాలక సంఘం సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలంటూ తీర్మానించారు. ఆ తర్వాత తీసుకున్న చర్యలు శూన్యమే.

కుక్క కాటుకు గురైన బాధితుల వివరాలు

సంవత్సరం	కేసులు
2022-23	3,475
2023-24	4,205
2024-25	1,265
2025-26	710

నిధులు ఖర్చు చేస్తున్నా..

పట్టణంలో 1,000కిపైగా కుక్కలు ఉన్నాయని చెబుతున్నా అంతకు రెండింతలు ఉన్నట్లు అంచనా. గతంలో మున్సిపల్ అధికారులు వీటిని పట్టుకుని కు.ని.శస్త్రచికిత్సలు చేయించేలా చర్యలు తీసుకున్నారు. దీనికిగాను భారీగా నిధులు వెచ్చించారు. ఆ తర్వాత దీనిపై దృష్టి సారించకపోవడంతో సమస్య మొదటికి వచ్చింది. వాహనాల్లో రాకపోకలు సాగించేవారిపై కుక్కలు దూసుకెళ్తున్నాయి. ఫలితంగా పలువురు అదుపుతప్పి పడిపోయి ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. 2024-25లో శునకాలను పట్టుకోలేదు. 2025-26లో కొన్నింటిని పట్టుకుని కర్నూలుకు తరలించి కు.ని.శస్త్రచికిత్సలు చేయించడంతోపాటు యాంటీ రేబిస్ టీకాలు వేయించారు. దీనికిగాను ఒక్కోదానికి రూ.1,650 వరకు ఖర్చు చేశారు. ఇటీవల వివిధ ప్రాంతాల్లో 172 వీధి కుక్కలను పట్టించి టీకాయి వేయించినట్లు సిబ్బంది మున్సిపల్ పేర్కొంటున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అధ్వానంగానే ఉంది.

రహదారి ఏర్పాటుకు చొరవ

డోన్, న్యూస్‌టుడే: పట్టణ పరిధి.. 32వ వార్డులోని శ్రీనివాసనగర్‌లో ఉన్న రైతుమిత్ర కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యను స్థానికులు ఎమ్మెల్యే కోట్ల దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఆయన గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. దీంతో కాలనీలో మంగళవారం ట్రాక్టర్ల ద్వారా మట్టి తరలించి చదును చేసే పనులు చేపట్టారు. గ్రావెల్ రోడ్డు నిర్మించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీనివాసనగర్‌లో పూర్తైన రహదారి పనులు

బిల్లులు రాక.. పనులు సాగక

మండల పరిధిలోని మండ్లవానిపల్లె నుంచి ఎంబాయి గ్రామం వరకు గత ప్రభుత్వ హయాంలో బీటీ రోడ్డు వేశారు. ఎంబాయి నుంచి సీతారామాపురం గ్రామం వరకు బీటీ రోడ్డు వేసేందుకు బాగున్న మార్గాన్ని తవ్వేశారు. ఇప్పటివరకు 60 శాతం పనులు మాత్రమే జరిగాయి. ఫలితంగా వాహనదారులు రాకపోకలు సాగించలేని పరిస్థితి ఏర్పడింది. బిల్లులు రాకపోవడంతో గుత్తేదారుడు మధ్యలోనే ఆపేశారు. అధికారులు స్పందించి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జనం విన్నవిస్తున్నారు. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

ఖర్చులు.. తడిసి మోపెడు

మండల పరిధిలోని ఆర్.కృష్ణాపురం గ్రామానికి చెందిన సంజన్న 1.50 ఎకరాల్లో జనవరిలో మినుము వేశారు. ప్రస్తుతం నీరు అవసరమవడంతో సమీపంలోని తెలుగు గంగ పంట కాల్వలో ఉన్న అరకొర నీటిని ట్రాక్టర్ ఇంజిన్ ఏర్పాటు చేసుకొని మళ్లించుకుంటున్నారు. దీనికి గాను రోజుకు డీజిల్‌కు రూ.1,000 ఖర్చు చేస్తున్నారు. సొంత ట్రాక్టర్ కావడంతో కేవలం డీజిల్ ఖర్చు వస్తోందని.. లేకుంటే మరింత అదనపు ఖర్చు అయ్యేదని రైతు పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

స్వచ్ఛంగా కదలి... సేవలో తరించి

దిగువ అహోబిలంలోని కోనేరు స్వచ్ఛత కోసం ఆలయ సిబ్బంది నడుం బిగించారు. ఆలయ సీఈవో రామానుజన్ ఆదేశాల మేరకు గోపురం సమీపంలోని కోనేరులో 80 మంది సిబ్బంది కలిసి వ్యర్థాలు తొలగించారు. ఈనెల 20 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండటంతో చక్రస్నానం, తెప్పోత్సవం నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శుభ్రత పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.
- న్యూస్‌టుడే, అహోబిలం (ఆళ్లగడ్డ గ్రామీణం)

మనమిత్ర సేవలు వినియోగించుకోండి

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిఒక్కరూ మనమిత్ర సేవలు వినియోగించుకోవాలని ఉప ఎంపీడీవో అశ్విన్ కుమార్ పేర్కొన్నారు. మనమిత్ర యాప్ సేవలపై అవగాహన కలిగి ఉండి అవసరమైన సేవలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు. 95523 00009 మనమిత్ర వాట్సప్ ద్వారా సుమారు 200 వరకు సేవలను సులభంగా పొందే వీలుందని పేర్కొన్నారు. ఇంటి నుంచే సేవలు పొందొచ్చని చెప్పారు.

సంక్షిప్త సమాచారం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణంలోని అభయాంజనేయ స్వామికి మంగళవారం భక్తులు లక్ష తమలపాకులతో అర్చన చేశారు. మాఘమాసం చివరి మంగళవారం పురస్కరించుకుని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. వేకువ జామునే స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కార్మికుల హక్కుల రక్షణ కల్పించాలని కోరుతూ ఈనెల 12న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నేత సుబ్బయ్య కోరారు. ఈ మేరకు పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి సీడీపీవో నాగసుబ్బమ్మకు మంగళవారం వినతిపత్రం అందించారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బనగానపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మహ్మద్‌గౌస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. [illegible]

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో పాడి [illegible] వెటర్నరీ సిబ్బంది అందిస్తున్న సేవలు [illegible] మంగళవారం [illegible]

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: [illegible]

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే : మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం కింద రూ.63.79 లక్షల నిధులు విడుదలైనట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈ నిధులతో ఆయా గ్రామాల్లో వివిధ పనులు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు 10 కుర్చీలను పూర్వ విద్యార్థి, విశ్రాంత హెచ్‌ఎం నారాయణరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం [illegible] ఆధ్వర్యంలో నారాయణరెడ్డిని సన్మానించారు.

అవుకు న్యూస్‌టుడే: [illegible]

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: [illegible]

డోన్, న్యూస్‌టుడే: [illegible]

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: [illegible]

అరటిలో గెలవలేక

ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. మండల పరిధిలోని ఆలమూరు గ్రామానికి చెందిన బాలశంకర్ అనే రైతు 4 ఎకరాలు కౌలుకు తీసుకుని అరటి సాగు చేపట్టారు. ఎకరాకు రూ.40 వేల చొప్పున మొత్తం కౌలుకు రూ.1.60 లక్షలు ఖర్చు చేశారు. అరటి సాగుకుగాను ఎకరాకు రూ.1.25 లక్షలు వెచ్చించారు. నాలుగు ఎకరాలకు కలిపి రూ.5 లక్షల వరకు ఖర్చైంది. తీరా పంట చేతికొచ్చిన సమయంలో ధర పడిపోయింది. ధర ఆశాజనకంగా లేకపోవడంతో నష్టాలను మూటగట్టుకోవాల్సి వచ్చిందని రైతు బాలశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. అరటి నుంచి కాయలు తీసే సమయంలో వ్యాపారులు కొన్ని కాయలు మాత్రమే తీసుకుని మిగతావి పడేస్తున్నారని పేర్కొన్నారు. గెలలో మూడు డజన్ల వరకు వృథాగా పోతున్నాయని పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, ఆలమూరు (రుద్రవరం)

అరటికాయలను చూపుతున్న రైతు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

○ స్పందించిన ఎమ్మెల్యే కోట్ల

డోన్, న్యూస్‌టుడే: తమ్మరాజుపల్లె వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడగా అదే మార్గంలో వెళుతున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల స్పందించారు. డోన్ నుంచి విజయవాడకు వెళ్తున్న ఆయన ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఆగారు. సిమెంట్ నగర్‌కు చెందిన పూజారి గాయపడగా హుటాహుటిన అంబులెన్స్‌కు ఫోన్ చేసి క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కోట్ల

శివభక్తులకు అన్నదానం

భోజనం వడ్డిస్తున్న ఎస్సై అశోక్

అవుకు న్యూస్‌టుడే: మండలంలోని రామాపురానికి చెందిన శివ భక్తులకు స్థానిక ఎస్సై అశోక్ మంగళవారం తన సొంత ఖర్చులతో భోజనం సమకూర్చారు. గ్రామంలోని శివాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాలకు చెందిన దాదాపు 200 మంది భక్తులు పాల్గొన్నారు. మహాశివరాత్రి సమీపిస్తుండటంతో శ్రీగిరికి వెళ్లే భక్తులు రహదారిపై జాగ్రత్తగా వెళ్లాలని.. అవసరమైన నీళ్లు, ఆహారం వెంట ఉంచుకోవాలని సూచించారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

సీసీ రోడ్డు చేపట్టిన ప్రాంతంలో అధికారులు, తెదేపా నేతలు

చాకరాజువేముల (దొర్నిపాడు), న్యూస్‌టుడే: దొర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామంలో దాదాపు రూ.34 లక్షలతో సీసీ రహదారులు నిర్మిస్తున్నట్లు తెదేపా మండల నాయకుడు లింగుట్ల నాయుడు మంగళవారం తెలిపారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని చెప్పారు. ప్రస్తుతం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే చొరవతో దాదాపు రూ.34 లక్షలతో సీసీ రహదారులు నిర్మించేందుకు పనులు ప్రారంభించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ఏఈ పుల్లయ్య, ఎంపీడీవో సావిత్రి, తెదేపా నాయకులు పాములేటి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత తప్పనిసరి

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని. . అప్పుడే నులిపురుగుల నివారణ సాధ్యమవుతుందని పీహెచ్‌సీ వైద్యాధికారులు ఆంజనేయులు నాయక్, ముఖేష్‌కుమార్ అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురి అరెస్టు

నందవరం (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: నందవరం గ్రామ సమీపంలోని రైల్వే వంతెన ప్రాంతంలో జూద స్థావరంపై నందివర్గం ఎస్సై భూపాలుడు ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం దాడి చేశారు. ఈ సందర్భంగా ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ.35,080 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

భవన నిర్మాణాలకు నిధుల మంజూరు

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణాలకు రూ 1.44 కోట్లు విడుదలైనట్లు పీఆర్ ఏఈ వెంకటయ్య మంగళవారం తెలిపారు. ఇంజేడు, ఆర్.జమ్మలదిన్నె, హరివరం, అల్లూరు గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాలు చేపడుతామని పేర్కొన్నారు. ఇంజేడులో ఉపాధి పథకం కింద ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరైనట్లు ఆయన చెప్పారు.

క్రమశిక్షణతో ఉత్తమ ఫలితాలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: సంప్రదాయాలతో కూడిన విద్యను అందిస్తూ విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయమని వాసవీ క్లబ్ అధ్యక్షుడు రమణ పేర్కొన్నారు. బేతంచెర్ల పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో 'విలువతో విజయం వైపు పయనం' అంశంపై మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకిత భావంతో చదివి విజయ శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు మారుతీ కృష్ణశర్మ, కార్యదర్శి మద్దిలేటిస్వామి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు జనార్దన్, మధుసురేంద్ర బాబు, ప్రధానోపాధ్యాయుడు తిరుమలేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వాసవీక్లబ్ అధ్యక్షుడు రమణ

సేవా కార్యక్రమాలకు చేయూత అవసరం

డోన్, న్యూస్‌టుడే : రోటరీక్లబ్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు సభ్యుల సహకారం అవసరమని రోటరీక్లబ్ అధ్యక్షుడు జింకల కృష్ణ అన్నారు. స్థానిక రోటరీ భవనంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే డోన్‌లో రోటరీ క్లబ్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఆయన్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బలరాముడు, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అక్కాచెల్లెళ్లు.. తైక్వాండో రాణులు

○ పలు పతకాలు సొంతం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన నాజియా, ముఫ్తి అబ్దుల్ అజీజ్ దంపతుల సంతానమైన అయినియా, అయానాలు తైక్వాండోలో రాణిస్తున్నారు. అయినియా 6వ తరగతి, అయానా 4వ తరగతి చదువుతున్నారు. వీరికి మొదటి నుంచి క్రీడలంటే మక్కువ. ఈ నేపథ్యంలో తైక్వాండోపై దృష్టి సారించారు. క్రీడలో కావాల్సిన మెలకువలు నేర్చుకున్నారు. అవసరమైన ప్రోత్సాహం లభించడంతో వెనుదిరిగి చూడలేదు. ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొంటూ పతకాలు సొంతం చేసుకుంటున్నారు.

అయినియా.. ప్రతిభ అమోఘం

○ తైక్వాండోలో ముఖ్యమైన అటాకింగ్, డిఫెన్స్‌లో అయినియా రాణిస్తోంది. గతేడాది నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి వెండి పతకం అందుకుంది. జిల్లాస్థాయి స్కూల్‌గేమ్స్‌లో బంగారు పతకం సాధించడం విశేషం.

○ గతేడాది సెప్టెంబరు 12 నుంచి 14వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగిన మొదటి ఏషియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ తైక్వాండో ఛాంపియన్ పోటీల్లో బంగారు పతకంతోపాటు కుర్గి ఫైట్‌లో కాంస్య పతకం అందుకుంది.

అయానా.. విజేత

ఆయానా సైతం తైక్వాండాలో సత్తా చాటుతోంది. వేగంగా కిక్ విసరడమే కాక డిఫెన్స్‌లో ప్రత్యర్థి కిక్‌లను మధ్యలోనే అడ్డుకుంటూ విజయాలు సాధిస్తోంది. ఇప్పటివరకు జిల్లాస్థాయిలో 3 బంగారు పతకాలు సాధించింది. 2024 డిసెంబరులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. గతేడాది మొదట్లో నంద్యాలలో జరిగిన పోటీల్లో ప్రత్యర్థులను చిత్తు చేసి బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం విశేషం.

○ గతేడాది సెప్టెంబరులో హైదరాబాద్‌లో జరిగిన మొదటి ఏషియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ తైక్వాండో ఛాంపియన్ పోటీల్లో అయానా వెండి పతకం అందుకుంది. త్వరలో జరిగిన వివిధ పోటీలకు సన్నద్ధమవుతోంది.

ఆర్థిక సాయం అందజేత

డోన్, న్యూస్‌టుడే: ఉమ్మడి కర్నూలు జిల్లా నందమూరి బాలకృష్ణ, మోక్షజ్ఞ అభిమానుల సంఘం అధ్యక్షుడు ఎస్.హుసేన్‌పీరాకు నందమూరి బాలకృష్ణ అభిమానుల సంఘం నేతలు రూ.42 వేల ఆర్థిక సాయం అందించారు. ఇటీవల ఆయన అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుసుకున్న ఎన్‌బీకే సంఘం నాయకులు నగదు సేకరించి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బీకే డోన్ కన్వీనర్ చంద్రశేఖర్, కర్నూలు అధ్యక్షులు లతీఫ్, కోడుమూరు, ఎమ్మిగనూరు నాయకులు మాదన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సత్తా చాటాలి

డోన్: దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టే సార్వత్రిక సమ్మెతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగొచ్చేలా అందరూ ఏకం కావాలని సీఐటీయూ నాయకులు శివరాం, మాణిక్యంశెట్టి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ, మండల కమిటీలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కార్మిక వర్గం ఏర్పడినప్పటి నుంచి ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుతం దాడి జరుగుతోందని చెప్పారు. కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ధ్వజమెత్తారు. వందేళ్లకుపైగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం దారుణమని చెప్పారు. సార్వత్రిక సమ్మెతో కార్మికుల సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, శ్రీకాంత్, నాగమద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ నేత శివరాం

చికిత్స పొందుతూ వీఆర్వో మృతి

బేతంచెర్ల, న్యూస్‌టుడే : పెండేకల్లు గ్రామ వీఆర్వో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. బనగానపల్లికి చెందిన వెంకటరామయ్య (53) బేతంచెర్ల మండలం పెండేకల్లు వీఆర్వోగా పనిచేస్తున్నారు. శనివారం ఉదయం పెండేకల్లు వెళ్లి తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. మొదట బేతంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రికి.. అక్కడి నుంచి కర్నూలు తరలించారు. చికిత్స పొందుతూ చనిపోయినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. భార్య గంగా మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. వీఆర్వో మృతి పట్ల తహసీల్దారు నాగమణి, డీటీ మారుతి, ఆర్ఐ హేమనాథ్‌రెడ్డి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

Union Bank యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(ఒక భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ఆళ్లగడ్డ శాఖ
టి.బి.రోడ్, జూనియర్ కాలేజ్ దగ్గర, మెయిన్ రోడ్, ఆళ్లగడ్డ.
ఇమెయిల్ ఐడి: ubin0800201@unionbankofindia.bank.in
స్థిరాస్తుల అమ్మకం
[illegible]
తేది: 07-02-2026
స్థలం: కర్నూలు
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తహసీల్దారు కార్యాలయంలో తొలి వివాహం

నూతన వధూవరులతో తహసీల్దార్ దేబబ్రత

సిమిలిగుడ, న్యూస్టుడే: నందపూర్ తహసీల్ కార్యాలయంలో మంగళవారం తొలి వివాహం నమోదు జరిగింది. రాయ్సింగ్కు చెందిన రశ్మిత ముదిలి, మాలి బెలగాం పంచాయతీ జెంటపుట్కు చెందిన పర్దేవ్ గామెల్లు వివాహం కోసం తహసీల్దారు కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకున్నారు. పరిశీలించిన తహసీల్దార్ దేబబ్రత మహరణా అన్ని ఆధారాలు చూసి 1954 వివాహ చట్టం ప్రకారం నవ వధువరులతో ప్రమాణం చేయించి ముదిలి, సురా గుహల్ల సాక్షి సంతకాలతో ఇద్దరి వివాహం చేయించారు.

రెవెన్యూ సిబ్బంది పాన్, గుట్కా నమిలితే చర్యలు

అరవింద పాఢి

భువనేశ్వర్, న్యూస్టుడే: రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది కార్యాలయాల్లో పాన్, గుట్కా నమిలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా మంగళవారం బాధ్యతలు చేపట్టిన అరవింద పాఢి హెచ్చరించారు. ప్రతి శుక్రవారం అందరూ నేత వస్త్రాలు తప్పనిసరిగా ధరించాలని ఉత్తర్వులు జారీచేశారు. సిబ్బంది అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తహసీల్దారు, ఆర్.ఐ. కార్యాలయాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని, కార్యాలయాలకు వస్తున్న వారిని నిరాశకు గురి చేయొద్దని, గౌరవించాలని పాఢి ఆదేశించారు. ఎవరైనా లంచాలడిగితే వెంటనే బాధితులు తమకు తెలియజేయాలన్నారు.

ఆయుష్ వైద్యుల జీతాల పెంపు

భువనేశ్వర్, న్యూస్టుడే: నేషనల్ హెల్త్మిషన్ (ఎన్హెచ్ఎం) పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆయుష్ వైద్యుల జీతాలు పెంచుతూ సీఎం మోహన్చరణ్మాఝి మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు పెంచారు. 5 ఏళ్ల సర్వీసు చేసినవారికి నెలకు రూ.56,948లు, పదేళ్ల సర్వీసు ఉన్నవారికి రూ.80,467లు, 15 ఏళ్ల సర్వీసు దాటిన వారికి రూ.91,467లుగా నిర్ధారించారు. పెంచిన జీతాలు వెంటనే అమల్లోకి వస్తాయని సీఎంఓ పేర్కొంది. రాష్ట్రంలో ఆయుష్ వైద్యులు 2912 మంది ఉన్నారు.

చలాన్లు చెల్లించినవారికే ధ్రువపత్రాలు: హైకోర్టు

భువనేశ్వర్, న్యూస్టుడే: చలాన్ల బకాయిలు చెల్లించిన తర్వాతే కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాలు (పీయూసీసీ) అందుతాయని మంగళవారం హైకోర్టు స్పష్టం చేసింది. పీయూసీసీకి సంబంధించి దాఖలైన వ్యాజ్యాలన్నీ పరిశీలించిన న్యాయస్థానం నిబంధనల ఉల్లంఘనపై విధించిన చలాన్లు చెల్లించాల్సిందేనని తేల్చి చెప్పింది. దీనిపై సుదీర్ఘ విచారణ జరిగింది. రవాణాశాఖ అధికారులు, ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ (ఏజీ) పితంబర్ ఆచార్యులు కోర్టుకు అన్ని వివరాలు తెలియపర్చారు. ఈ నేపథ్యంలో బకాయిలు చెల్లించకుండా పీయూసీసీ ఇవ్వరాదని మోటారు వాహన చట్టంలో ఉన్నందున దీనిపై పునరాలోచన ప్రసక్తే లేదని, సొమ్ము చెల్లించిన వారికే ఈ పత్రాలు జారీ చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇవి లేకుంటే వాహనాలకు పెట్రోలు, డీజిల్ పొయ్యకూడదని రవాణాశాఖ డిసెంబరులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో వాహన చోదకుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ఆందోళనలూ జరిగాయి. ఎట్టకేలకు ప్రభుత్వం పీయూసీసీ వ్యవధి మార్చి నెలాఖరు వరకు పొడిగించింది. ఇదివరకిది జనవరి 31గా ఉన్న సంగతి తెలిసిందే. ఇంతలో న్యాయస్థానం తీర్పు రావడంతో రవాణాశాఖ ఇకముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకోనుందో వేచి చూడాలి.

ఆసుపత్రులకు ఆధునిక యంత్రాలు

సీఎం మోహన్

వైద్య వాహనాలకు జెండా ఊపుతున్న సీఎం మోహన్, పక్కన మంత్రి మహలింగ తదితర అధికారులు

వేదికపై మోహన్, మహలింగ, బాబూసింగ్

భువనేశ్వర్, న్యూస్టుడే: వైద్యసేవల్లో అంబులెన్స్లు కీలకమని, ప్రాణాపాయస్థితిలో ఉన్నవారిని సకాలంలో ఆసుపత్రుల్లో చేర్చగలిగితే జీవనదానం చేయొచ్చని, తమ ప్రభుత్వం అంబులెన్స్ సేవలకు ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి మోహన్చరణ్మాఝి చెప్పారు. మంగళవారం భువనేశ్వర్లోని కళింగ స్టేడియం ఆవరణలో ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన 250 కొత్త అంబులెన్స్లను శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 866 వైద్య వాహనాలు ఆపత్కాల సేవలు అందిస్తున్నాయని, ఇప్పుడీ సంఖ్య 1116కు పెరిగిందన్నారు. మహిళల ప్రసూతి సేవలకు మరో 500 జననీ ఎక్స్ప్రెస్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని సమితి కేంద్రాల నుంచి జిల్లాల్లోని ప్రధాన ఆసుపత్రులకు ఈ సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. కొత్తగా కొనుగోలు చేసిన వాటి కోసం రూ.111 కోట్లు ఖర్చు చేశామన్నారు. రాష్ట్రంలోని విమానాశ్రయాలకు అయిదేసి చొప్పున 'అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ (ఏఎల్ఎస్)' అంబులెన్స్లు ఉన్నాయని, నిత్యం 5 వేల మంది బాధితులను ఆసుపత్రులకు చేర్చగలుగుతున్నట్లు చెప్పారు. ఆసుపత్రులకు అత్యాధునిక యంత్ర సామగ్రి సమకూరుస్తున్నామని, దశల వారీగా వైద్యుల పోస్టులు భర్తీ చేస్తామని సీఎం చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి ముఖేష్ మహాలింగ, ఏకామ్ర ఎమ్మెల్యే బాబూసింగ్, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అశ్వథి.ఎస్, ఎన్హెచ్ఎం రాష్ట్ర శాఖ సంచాలకురాలు డాక్టర్ బృంద.డి తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెసీజీ ఆసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే బిక్రంకు చికిత్సలు

బ్రహ్మపుర నగరం, న్యూస్టుడే: న్యాయవాది పితబాస పండా హత్య కేసులో అరెస్టయి బ్రహ్మపుర మండల కారాగారంలో ఉన్న బ్రహ్మపుర మాజీ ఎమ్మెల్యే బిక్రంకుమార్ పండా అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను గట్టి పోలీసు భద్రత మధ్య మంగళవారం స్థానిక ఎమ్మెసీజీ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడి సర్జరీ విభాగంలో వైద్యులు చికిత్సలు చేపట్టారు. ఇటీవల అస్వస్థతకు గురైన పండాకు అధికారులు ఎమ్మెసీజీ ఆసుపత్రిలో వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించిన సంగతి తెలిసిందే.

రహదారుల విస్తరణ... ఇక వాహనాలు రయ్రయ్న..

ఇంజినీర్లతో మాట్లాడుతున్న మంత్రి హరిచందన్

భువనేశ్వర్, న్యూస్టుడే: రాష్ట్రంలోని అన్ని రహదారులను నాలుగు వరుసలుగా విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఇంజినీర్లకు ప్రజాపనులు, ఆబ్కారీ, న్యాయశాఖల మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ ఆదేశించారు. సోమవారం రాత్రి భువనేశ్వర్లోని లోక్సేవా భవన్లో రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'వికసిత్ ఒడిశా-2036' ధ్యేయానికి రహదారులు కీలకమని, కేంద్రం ఈ దిశగా నిధులు కేటాయిస్తోందని, నిర్ణీత వ్యవధిలో పనులు పూర్తిచేసే బాధ్యత ఇంజినీర్లదేనని చెప్పారు. భువనేశ్వర్లో ట్రాఫిక్ రద్దీ నియంత్రించడానికి ఔటర్ రింగ్ రోడ్ల పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న నేపథ్యంలో కటక్ నగరంలోనూ నిర్మాణాలకు డీపీఆర్ వెంటనే సిద్ధం చేయాలన్నారు. పశ్చిమ ఒడిశాతో తూర్పు ప్రాంతాన్ని అనుసంధానించే ఎన్హెచ్-55ను ఆరు వరుసలుగా విస్తరించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో ప్రజాపనుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్కుమార్ సింగ్, ఇంజినీర్ ఇన్ చీఫ్ లక్ష్మీకాంతపాడి, సివిల్ చీఫ్ ఇంజినీరు సత్యబ్రత బెహర తదితర అధికారులు పాల్గొన్నారు.

2.90 లక్షల మందికి నులిపురుగుల నివారణ మందు

రాయగడలోని కొత్తూరు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు చుక్కల మందు

రాయగడ పట్టణం, న్యూస్టుడే: రాయగడ జిల్లాలో మంగళవారం 2.90 లక్షల మందికి నులిపురుగుల నివారణ మందులు వేయించినట్లు ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. సంబంధిత అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో 1-19 ఏళ్ల లోపు 2,90,638 మందికి నులిపురుగుల నివారణ మందు ఇచ్చేందుకు లక్ష్యం నిర్దేశించినట్లు పేర్కొన్నారు. వీరితో పాటు గర్భవతి, బాలింత కాని 20-24 ఏళ్ల లోపు మరో 24,852 మంది మహిళలకు ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో మందుల పంపిణీకి లక్ష్యం విధించినట్లు అధికారులు స్పష్టం చేశారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు చెప్పారు.

దళిత మహిళ నియామకంపై గ్రామస్థుల వ్యతిరేకత

అంగన్వాడీ కేంద్రంలో కానరాని చిన్నారులు

కేంద్రపడలో 80 రోజులుగా తెరచుకోని అంగన్వాడీ కేంద్రం

రాయగడ పట్టణం, న్యూస్టుడే: ఒక దళిత మహిళను అంగన్వాడీ కేంద్రంలో నియమించడాన్ని గ్రామస్థులు వ్యతిరేకించడంతో 80 రోజులుగా కేంద్రం తెరచుకోవడం లేదు. కేంద్రపడ జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటన పలువురిని గందరగోళానికి గురిచేస్తోంది. రాజ్నగర్ పోలీసు స్టేషన్ పరిధి పదియామాల్ పంచాయతీ నువాగావ్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఎస్సీ వర్గానికి చెందిన ఓ మహిళను సహాయకురాలిగా నియమించారు. దీంతో గ్రామస్థులు వారి చిన్నారులను కేంద్రానికి పంపించేందుకు నిరాకరిస్తుండడం గమనార్హం. ఈ నేపథ్యంలో చిన్నారులు లేక ఆ అంగన్వాడీ కేంద్రం బోసిపోతోంది. శర్మిష్ఠ సెథి అనే మహిళను సహాయకురాలిగా నియమించడంతో ఈ పరిస్థితి నెలకొంది. 2025 నవంబరు 20 నుంచి కేంద్రానికి చిన్నారులను పంపించేందుకు గ్రామస్థులు నిరాకరించారు. దీంతో చిన్నారులతో పాటు గర్భిణులకు పౌష్టికాహారం అందడం లేదు. నవంబరు 20కి ముందు మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు 20 మంది చిన్నారులు కేంద్రానికి వచ్చేవారు, ఆ తర్వాత ఒక్కరూ హాజరుకావడం లేదని నిర్వాహకులు తెలిపారు. దీనిపై సీడీపీవో దీపాలి మిశ్ర స్పందిస్తూ ఇదివరకు పలుమార్లు గ్రామస్థులకు కౌన్సెలింగ్ నిర్వహించామని, అయినప్పటికీ వారి నుంచి ఎలాంటి సానుకూలమైన స్పందన కనిపించడం లేదన్నారు. ఈ విషయాన్ని జిల్లాస్థాయి ఉన్నతాధికారులకు తెలియజేశామని, వీలైనంత త్వరగా సమస్య పరిష్కారమవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

స్వచ్ఛ వాహనాలకు జెండా ఊపుతున్న మంత్రి బిభూతి

స్వచ్ఛ గోపాల్పూర్ ధ్యేయం కావాలి

గోపాలపూర్, న్యూస్టుడే: స్వచ్ఛ గోపాలపూర్ ధ్యేయంగా పారిశుద్ధ్య వ్యవస్థపై చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ప్రతి పంచాయతీలో పరిశుభ్రత బాగుండాలని రవాణా, వాణిజ్య, ఉక్కుగనుల శాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా పిలుపునిచ్చారు. మంగళవారం గోపాల్పూర్ పరిధిలోని రొండా గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వ్యర్థాల సేకరణ వాహనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పంచాయతీలకు 'స్వచ్ఛ-శుభ్రత' వాహనాలు కేటాయించామని, పారిశుద్ధ్యం పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ అంధుల క్రికెట్లో ఒడిశా గెలుపు

'ప్లేయర్ ఆఫ్ది మ్యాచు' బహుమతిని అందుకుంటున్న సుఖీరామ్ మాఝి

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్టుడే: దిల్లీలోని మోడర్న్ స్కూల్ క్రీడామైదానంలో జరుగుతున్న జాతీయ అంధుల పురుషుల క్రికెట్ సూపర్ సిరీస్ టోర్నీలో ఒడిశా జట్టు తొలి మ్యాచు గెలుపొందింది. ఇందులో సోమవారం నిర్వహించిన మ్యాచులో రాష్ట్ర జట్టు 147 పరుగుల తేడాతో ఉత్తరాఖండ్పై విజయం సాధించింది. ఈ మ్యాచులో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఒడిశా నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 248 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ బరిలోకి దిగిన ఉత్తరాఖండ్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 101 పరుగులు చేసి ఓటమి చవిచూసింది. మ్యాచులో రాష్ట్ర క్రీడాకారుడు సుఖీరామ్ మాఝి 113 పరుగులు చేయడంతో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచు'గా నిలిచాడు. బుధవారం ఒడిశా జట్టు కేరళ జట్టుతో తలపడనుందని క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది విజువల్లీ ఇంపెయిర్డ్ (సీఏవీఐ) అధ్యక్షుడు మహ్మద్ జాఫర్ ఇక్బాల్ మంగళవారం సాయంత్రం 'న్యూస్టుడే'కు చెప్పారు.

కిక్ బాక్సింగ్ పోటీల్లో 97 పతకాలు

పతకాలతో వివిధ కేటగిరీల రాష్ట్ర క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్టుడే: దిల్లీలో ఈ నెల 4 నుంచి 8 వరకు జరిగిన అయిదో వాకో ఇండియా ఓపెన్ అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో వాకో ఒడిశా కిక్ బాక్సింగ్ జట్టు రాణించింది. ఇందిరాగాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్లోని కేడీ జాదవ్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఇందులో రాష్ట్రానికి చెందిన సబ్జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీల క్రీడాకారులు వివిధ అంశాలలో పోటీపడి 30 పసిడి, 34 రజత, 33 కాంస్య పతకాలు సాధించారు. రాష్ట్ర క్రీడా శాఖ ఆయా వివరాలను 'ఎక్స్' వేదికగా పోస్టు చేసి పతక విజేతలకు అభినందనలు తెలిపింది.

సీయూఓకు రూ.609 కోట్ల నిధులు మంజూరు

సెంట్రల్ యూనివర్సిటీ

రాయగడ పట్టణం, న్యూస్టుడే: ఒడిశా సెంట్రల్ యూనివర్సిటీ (సీయూఓ)కి గత ఐదేళ్లలో రూ.609 కోట్లకు పైగా నిధులను మంజూరు చేశారు. లోక్సభలో కొరాపుట్ ఎంపీ సప్తగిరి ఉలక అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుకాంత్ మజుందార్ లిఖిత పూర్వకంగా బదులిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. గడిచిన ఐదేళ్లలో రూ.609.71 కోట్ల నిధులు మంజూరు కాగా, వీటిలో రూ.189 కోట్లను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) విడుదల చేసింది. సీయూఓ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడం లేదని, విద్యా సంబంధిత(అకడమిక్) కార్యకలాపాలు, గ్రంథాలయ భవనాలు, సిబ్బంది నివాసాలు, వసతి గృహాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రవేశాల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించాలన్న నిబంధనలకు యూనివర్సిటీ కట్టుబడి ఉందని మజుందార్ వెల్లడించారు.

బొలంగీర్ యువతి అదృశ్యం

కస్తూరీ సాహు

రాయగడ పట్టణం, న్యూస్టుడే: బొలంగీర్కు చెందిన ఓ యువతి రాయగడలో అదృశ్యమైన దాదాపు నెలరోజుల తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. రాయగడ జీఆర్పీ వర్గాల సమాచారం మేరకు బొలంగీర్ జిల్లా తురైకేలా స్టేషన్ పరిధి మందల గ్రామానికి చెందిన కస్తూరీ సాహు(20) అదృశ్యమైంది. జనవరి 11న తల్లి సత్యభామ, సోదరుడు లింగరాజ్లతో కలిసి కస్తూరీ గుంటూరులోని అలెప్పీ-ధన్బాద్ ఎక్స్ప్రెస్ రైలెక్కారు. రైలు రాయగడ చేరుకున్నాక కస్తూరీ బోగీలో కనిపించకపోవడంతో స్టేషన్ పరిసరాల్లో వెతకగా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో బొలంగీర్ వెళ్లిపోయిన బాధిత కుటుంబీకులు సోమవారం సాయంత్రం రాయగడ జీఆర్పీ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కస్తూరీ అదృశ్యమైన నెలరోజుల తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేయడం మిస్టరీగా మారింది.

తమిళనాడులో చిక్కుకున్న గంజాం జిల్లా కార్మికులు

బ్రహ్మపుర నగరం, న్యూస్టుడే: గంజాం జిల్లా దిగపొహండి సమితిలో బి.తురుబుడి పంచాయతీలోని లక్ష్మీనారాయణపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు కార్మికులు తిరుప్పూర్ (తమిళనాడు) జిల్లాలోని ఓ ప్రాంతంలో చిక్కుకున్నారు. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన బి.బుడురెడ్డి (32), బి.పూర్ణరెడ్డి (30), ఎస్.ధొబాదొర (31)లు మధ్యవర్తి ద్వారా పక్షం రోజుల కిందట తిరుప్పూర్ జిల్లాలోని ఓ బిస్కెట్ తయారీ పరిశ్రమలో వెల్డింగ్ పనులకు వెళ్లారు. అక్కడ పనులు లభించకపోవడంతో సొంతూరు తిరిగి వచ్చేందుకు రైల్వే స్టేషన్కు వెళ్లగా, అక్కడ మరో మధ్యవర్తి వారికి పరిచయమై పని కల్పిస్తానని చెప్పి ఓ పరిశ్రమకు తీసుకువెళ్లాడు. అక్కడ పరిశ్రమ నిర్వాహకులు ముగ్గురు కార్మికుల్ని ఓ గదిలో ఉంచి, వారి వద్దనున్న చరవాణులు కూడా తీసుకున్నారు. ఈ క్రమంలో సొంతూరు వెళ్లిపోతామన్న కార్మికులపై పరిశ్రమకు చెందిన ఒకరు దాడి చేశారు. కార్మికుల్లో ఒకరైన ధొబా దొర శుక్రవారం వేరొకరి ఫోను నుంచి తాము పడుతున్న బాధల్ని కుటుంబ సభ్యులకు తెలిపాడు. దీంతో ఆయనతోపాటు మిగిలిన ఇద్దరు కార్మికుల కుటుంబ సభ్యులు శనివారం ఠాణాలో ఫిర్యాదు చేసి, బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్కు విషయాన్ని తెలియజేశారు. ఆయన తిరుప్పూర్ జిల్లా ఎస్పీతో ఫోనులో మాట్లాడి, బాధిత కార్మికుల్ని కాపాడేందుకు సహకరించాలని కోరారు. అనంతరం దిగపొహండి పోలీసు స్టేషన్ నుంచి ప్రత్యేక బృందాన్ని అక్కడికి పంపించారు. మరోవైపు దిగపొహండి ఎమ్మెల్యే సిద్ధాంత్ మహాపాత్ర్ కార్మికుల వేధింపుల అంశాన్ని గంజాం పాలనాధికారి దృష్టికి తీసుకెళ్లారు.

శ్మశాన వాటిక రహదారి సమస్యకు తెర

శ్మశానం వద్ద తహసీల్దార్ దేవేంద్ర, సర్పంచి తిరుపతి తదితరులు

సిమిలిగుడ, న్యూస్టుడే: పొట్టంగి సమితి పుకిలి గ్రామంలో శ్మశాన వాటిక రహదారి సమస్యకు తెర పడింది. చాలా ఏళ్లుగా పుకిలి గ్రామంలో శ్మశానానికి వెళ్లేందుకు రహదారి లేక మృతదేహాలను అంత్యక్రియలకు తరలించేందుకు ప్రజలు అవస్థలు పడుతుండేవారు. జాతీయ రహదారి విభాగం ఆధ్వర్యంలో స్థలం ఉండడంతో రహదారి నిర్మాణం కోసం వివాదం నడిచింది. దీనిపై గ్రామస్థులు పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్ను సంప్రదించగా, ఆయన ఆదేశాల మేరకు రెవెన్యూ, ఎన్హెచ్ విభాగాధికారులు మంగళవారం పుకిలి గ్రామానికి వెళ్లి సర్పంచి తిరుపతి సారా, గ్రామస్థులతో చర్చించి శ్మశాన వాటికకు రహదారి నిర్మించేందుకు అంగీకారం తెలిపారు.

పంచాంగకర్తలు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

విలేకర్లతో మాట్లాడుతున్న అరవిందపాఢి, ఇరువైపులా కలెక్టర్, ఎస్పీ

గోపాలపూర్, న్యూస్టుడే: పంచాంగకర్తలు తప్పిదాలకు తావీయొద్దని, తిథి, నక్షత్రాలు, పర్వదినాలు, పండగలకు సంబంధించి స్పష్టత ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని పూరీ శ్రీక్షేత్ర పాలనాధికారి అరవిందపాఢి సూచించారు. మంగళవారం సాయంత్రం ఆలయ పాలనా కార్యాలయంలో 2026-27 సంవత్సరం పంచాంగాల ముద్రణకు ముందుగా సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీక్షేత్ర ముక్తిమండపం పండితులు, జోతిష్యశాస్త్ర ప్రవీణులు, పూజా పండాలు, పంచాంగకర్తలు పాల్గొన్నారు. గతేడాది శ్రీపంచమి (సరస్వతీ పూజ), అక్షయ తృతీయ, వినాయక చవితి, విజయదశమి, కుమారపౌర్ణమి, దీపావళి పండగలను ప్రజలు రెండేసి రోజులు చేసుకున్నారు. తిథి, నక్షత్రాల గణితాల్లో తేడాలు కనిపించాయి. శ్రీక్షేత్ర పంచాంగ రీత్యా మిగతావన్నీ ఒకేలా ఉండాలి. గతేడాది అది లోపించింది. రాష్ట్రంలో విశ్వసనీయత గల అయిదు భిన్న పంచాంగాలు ప్రాచుర్యంలో ఉండగా దేన్ని విశ్వసించాలో తెలియక ప్రజలు గందరగోళానికి గురయ్యారు.

ఈ ఏడాది పునరావృతం కారాదు

గత సంవత్సరం పరిస్థితి ఈ ఏడాది పునరావృతం కారాదన్న ధ్యేయంతో శ్రీక్షేత్ర యంత్రాంగం పంచాంగాల ముద్రణకు ముందుగా సమావేశం చేపట్టింది. ఏప్రిల్ 14న ఒడియా ఉగాది (మహాబిషువ సంక్రాంతి) కాగా కొత్త పంచాంగాలకు పూజలు, పఠనం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ముద్రణకు ముందుగా అరవింద పాఢి, శ్రీక్షేత్ర సేవల విభాగం అధికారులు, ముక్తిమండపం పండితులు, జ్యోతిష్యులు కూలంకషంగా చర్చించారు. పాఢి మాట్లాడుతూ శ్రీక్షేత్ర పంచాంగం, ఇతర పంచాంగాలన్నీ ఒకేలా ఉండాలని, సందేహాలకు తావీయకుండా ముద్రణ చేయాలని కోరారు. సమావేశంలో పూరీ పాలనాధికారి దివ్యజ్యోతి పరిడ, ఎస్పీ ప్రతీక్సింగ్ పాల్గొన్నారు.

ఆనాటి స్నేహం.. నేడు కలిసిన తరుణం

కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు

రాయగడ, గుణుపురం, న్యూస్టుడే: గుణుపురం ఉన్నత పాఠశాలలో 1974లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం అపూర్వంగా కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని ఉల్లాసంగా గడిపారు. 50 ఏళ్ల నాటి స్నేహ మాధుర్యం వారిని చిన్నపిల్లల్లా చేసింది. ఆటపాటలతో గడిపారు. ఏటా కలవాలని తీర్మానించుకున్నారు.

రూ.4,111.80 కోట్ల పెట్టుబడులకు పచ్చజెండా

సీఎస్ అనూగార్గ్ అధ్యక్షతన సింగిల్ విండో అధికారుల సమావేశం

భువనేశ్వర్, న్యూస్టుడే: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) అనూగార్గ్ అధ్యక్షతన మంగళవారం రాత్రి ఏకగవాక్ష సంఘం (సింగిల్ విండో) సమావేశం జరిగింది. రూ.4,111.80 కోట్ల విలువచేసే 23 మధ్య, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదముద్ర వేశారు. 9.924 మందికి ఉపాధి అవకాశాలుంటాయి. బాలేశ్వర్, భద్రక్, కటక్, దేవ్గఢ్, గంజాం, జాజ్పూర్, ఖుర్దా, కొరాపుట్, పూరీ, సంబల్పూర్, సుందర్గఢ్ జిల్లాల్లో ఫార్మా, విద్యుత్తు సామగ్రి, పర్యాటకం, లాజిస్టిక్స్, అల్యూమిన అనుబంధ ఉత్పత్తుల కర్మాగారాలు ఏర్పాటవుతాయి.

నిర్మించి 18 ఏళ్లు... వాడింది ఏడు నెలలు

పనికిరాని మొక్కలతో దర్శనమిస్తున్న మార్కెట్ కాంప్లెక్స్ భవనం

పర్లాఖెముండి, న్యూస్టుడే: గిరిజన ప్రజల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చుపెట్టి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు అనేక రకాల పథకాలు తీసుకొస్తున్న సమయంలో పలుచోట్ల కొన్ని భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలు పండించిన పంటలను అమ్ముకునేందుకు నిర్మించిన భవనం ప్రస్తుతం పాడుబడ్డ భవనంగా మారింది. దీంతో ప్రజలు రహదారి పక్కన వస్తువులను అమ్ముకునే పరిస్థితి నెలకొంది. జిల్లా యంత్రాంగం దీనిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రూ.20 లక్షల నిధులు వృథా

గజపతి జిల్లా ఆదివాసీ ప్రాంతమైన సాహి గ్రామంలో సుమారు రూ.20 లక్షల నిధుల వ్యయంతో నిర్మించిన మార్కెట్ కాంప్లెక్స్ భవనం ఇప్పుడు మందుబాబులకు అడ్డాగా మారి పిచ్చి మొక్కలతో శిథిలావస్థకు చేరుకుంది. 18 ఏళ్ల కిందట నిర్మించిన భవనం, సుమారు ఏడు నెలలపాటు ప్రజలు ఈ భవనంలో వ్యాపారం కొనసాగించారు. నాణ్యతతో నిర్మించకపోవడంతో వర్షానికి భవనం నుంచి లీకేజీ ఏర్పడి వస్తువులు నష్టం వాటిల్లడంతో వ్యాపారాలు మందగించాయి.

మార్కెట్ కాంప్లెక్స్ పరిస్థితి

శీతల గిడ్డంగి నిర్మించాలని డిమాండ్

ఈ ప్రాంతంలో పెద్ద మొత్తంలో సపోట, నారింజ, అరటి, కూరగాయలు ఉత్పత్తి అవుతున్నప్పటికీ, వాటిని నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం లేదు. ఫలితంగా రైతులకు నష్టం వాటిల్లుతోంది. దీనివల్ల కోల్డ్ స్టోరేజ్ నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

(c) eenadu

సినీ భక్తి గీతాల విభావరి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ విరాట్ పోతులూరు వీర బ్రహ్మేంద్ర స్వామీజీ భక్త సమితి ఆధ్వర్యంలో స్థానిక డైమండ్ ట్యాంక్ రోడ్డులోని మందిరంలో 'శ్రీ స్వామి వారి 56వ వార్షిక నవరాత్రోత్సవాలు' ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం రాత్రి మందిర ఆవరణలోని మండపంలో స్థానిక సంగీత సంస్థ 'రాగతరంగిణి' ఆధ్వర్యంలో 'సినీ భక్తి గీతాల విభావరి' నిర్వహించారు. భక్త సమితి అధ్యక్షుడు, సంగీత దర్శకుడు డి.వీరబ్రహ్మం పర్యవేక్షణలో జరిగిన ఇందులో గాయని, గాయకులు కె.శ్రీలక్ష్మి, బి.గణేష్, బి.శ్రీధర్, జి.రామారావు, రఘు తదితరులు పాల్గొని భక్తి మధుర గీతాలు ఆలపించారు.

గీతం ఆలపిస్తున్న గణేష్. చిత్రంలో వీర బ్రహ్మం తదితరులు

నేత్రదానం...మహత్కార్యం: గవర్నరు హరిబాబు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఇంద్రియాల్లో ప్రధానమైనది నేత్రమని, కార్నియా దానం మహత్కార్యమని, ఇందుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని గవర్నరు కంభంపాటి హరిబాబు పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి భువనేశ్వర్‌లో పాటియా పరిధిలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర చికిత్సాలయం (ఐ ఇన్‌స్టిట్యూట్)లో 'గిఫ్ట్ ఆఫ్ సైట్' కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నరు మాట్లాడుతూ 20,000 కార్నియాలు సేకరణ ఆషామాషీ కాదని, గిఫ్ట్ ఆఫ్ సైట్ సేవా కార్యక్రమం ద్వారా ప్రసాద్ నేత్రాలయం దీన్ని సాకారం చేసి ఎంతోమందికి చూపు ప్రసాదించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా హరిబాబు 'దృష్టి దాన్ ఐ బ్యాంకు' తిలకించారు. వైద్యులు ఆయనకు అంతా వివరించారు. కార్యక్రమంలో ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డా.ప్రశాంత్ గార్గ్, దృష్టిదాన్ బ్యాంకు కార్యదర్శి సరినీకర్త, కార్యనిర్వాహక అధ్యక్షురాలు డా.సుజాతదాస్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హరిబాబు, ఆసీనులైన నేత్రాలయం ప్రముఖులు

బీపీఎస్‌పీఏలో ఏవియేషన్ శిక్షణ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని 'బిజుపట్నాయక్ స్టేట్ పోలీస్ అకాడమీ' (బీపీఎస్‌పీఏ) ఆవరణలో మంగళవారం సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. రాష్ట్ర శాంతిభద్రతల శాఖ ఏడీజీ సంజయ్‌కుమార్ దీన్ని ప్రారంభించారు. భువనేశ్వర్, ఝార్సుగుడ, రవుర్కెలా, జయపురం విమానాశ్రయాల భద్రతా జవానులకు అత్యాధునిక శిక్షణనిస్తారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ విమానాశ్రయాల్లో విధులు నిర్వహిస్తున్న వారికి ఈ తరహా శిక్షణ ఎంతైనా అవసరమన్నారు. కార్యక్రమంలో బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ సంచాలకుడు ప్రదీప్ బాజ్వా, వాణిజ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దేవదత్త సురంజిత జెనా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వేదికపై సంజయ్, ప్రదీప్ తదితర అధికారులు

పారా బ్యాడ్మింటన్ ప్రపంచ పోటీలకు ఒడిశా క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బెహ్రెయిన్‌లోని మనమాలో ఈ నెల 8 నుంచి 14 వరకు జరుగుతున్న బీడబ్ల్యూఎఫ్ పారా బ్యాడ్మింటన్ ప్రపంచ పోటీలు-2026కు రాష్ట్రానికి చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఒడిశా పారా క్రీడా సంఘం తరఫున భారత జట్టులో క్రీడాకారులు దీప్‌రంజన్ బిశోయి, ప్రమోద్ భగత్, నురుల్ హసైన్ ఖాన్ స్థానం పొంది బెహ్రెయిన్‌కు వెళ్లినట్లు పారా క్రీడా సంఘం కార్యదర్శి సునీల్ ప్రధాన్ మంగళవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. పోటీల్లో ఎస్ఎల్-4, డబ్ల్యూహెచ్-2 కేటగిరీలలో నిర్వహించనున్న సింగిల్స్, డబుల్స్ అంశాల్లో వీరు తలపడతారని ప్రధాన్ తెలిపారు.

దీప్‌రంజన్ బిశోయి, ప్రమోద్ భగత్, నురుల్ హసైన్ ఖాన్

ఆసియా షూటింగ్‌లో రాణించిన మాన్యత

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: కొత్తఢిల్లీలో ఈ నెల 2 నుంచి 14 వరకు నిర్వహిస్తున్న ఆసియా షూటింగ్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారిణి మాన్యత సింగ్ సత్తా చాటింది. జూనియర్ మహిళా విభాగంలో పది మీటర్ల దూరం ఎయిర్ రైఫిల్ షూటింగ్ అంశంలో ఆమె ద్వితీయస్థానంలో నిలిచి రజత పతకం గెలుచుకుంది. రాష్ట్ర క్రీడా శాఖ ఆయా వివరాలను 'ఎక్స్' వేదికగా పోస్టు చేసి ఆమెకు అభినందనలు తెలిపింది.

పతకం, జ్ఞాపికతో మాన్యత సింగ్

రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ ఖుర్దా

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ఉత్కళ కరాటే స్కూల్‌లో మూడు రోజులు జరిగిన 32వ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. ఇందులో ఓవరాల్ ఛాంపియన్‌గా ఖుర్దా జట్టు నిలిచింది. రెండు, మూడు స్థానాల్లో కటక్, సుందరగఢ్ జట్లు నిలిచాయి. ముగింపు కార్యక్రమంలో అతిథులుగా హాజరైన బాజపా నాయకుడు జగన్నాథ్ ప్రధాన్, బిజయకుమార్ మిశ్ర విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో ఖుర్దా జట్టు 19 పసిడి, 14 రజత, 8 కాంస్య పతకాలు గెలుచుకుని మొదటి స్థానాన్ని దక్కించుకుంది. కటక్ జట్టు 8 పసిడి, 7 రజత, 7 కాంస్య పతకాలు గెలుచుకుని రెండో స్థానం, సుందరగఢ్ జట్టు 7 పసిడి, 2 రజత పతకాలతో మూడో స్థానం పొందింది. మొత్తం పోటీల్లో బరంపురం చెందిన సౌమెన్ సేనాపతి 622.05 కిలోల బరువులెత్తి 'ఉత్తమ స్ట్రాంగ్ మ్యాన్'గా ప్రత్యేక బహుమతి అందుకున్నారు. సుందరగఢ్‌కు చెందిన ప్రతిష్ఠా సింగ్ 422.05 కిలోల బరువులెత్తి 'ఉత్తమ స్ట్రాంగ్ ఉమన్'గా బహుమతి అందుకుంది. పతక విజేతలు మార్చి 24 నుంచి 28 వరకు కర్ణాటకలోని మంగళూరులో జరగనున్న జాతీయ సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటారని నిర్వాహక సంఘం కోచ్ హరిప్రసాద్ పట్నాయక్ మంగళవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

బహుమతులతో సౌమెన్, ప్రతిష్ఠా తదితరులు

పొట్ట పురుగులను నివారిద్దాం

కాశీనగర్, న్యూస్‌టుడే: సమితిలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ పొట్ట పురుగుల నివారణ దినోత్సవం జరుపుకున్నారు. కె.సీతాపురం గ్రామంలోని ఆరోగ్య కేంద్రంలో పిల్లలకు పొట్ట పురుగుల నివారణ మందు వేశారు.

నేడు ఘంటసాల స్వర నీరాజనం

రాయగడ, న్యూస్‌టుడే: అమరగాయకుడు ఘంటసాల వర్ధంతి సందర్భంగా గురువారం సాయంత్రం స్పందన సాహితీ సాంస్కృతిక సంస్థ స్వర నీరాజనం కార్యక్రమం నిర్వహించనుంది. స్థానిక స్టార్ట్ రోడ్‌లో రామలింగేశ్వర ఆలయ కల్యాణ మండపంలో సాయంత్రం 5 గంటలకు ప్రారంభం అవుతుంది.

కళాశాలల మధ్య సారస్వత్ పోటీలు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం విక్రమ్‌దేవ్ విశ్వవిద్యాలయం పరిసర ప్రాంతాల్లో మూడు రోజులుగా కళాశాలల మధ్య జరుగుతున్న సారస్వత్ పోటీలు మంగళవారం ముగిశాయి. అవిభక్త కొరాపుట్ జిల్లాల్లో వివిధ కళాశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు 22 విభాగాల్లో పాల్గొన్నారు.

శివరాత్రి ఏర్పాట్లపై చర్చ

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుడారి-చంద్రపూర్ రెండు సమితుల మధ్యలో త్రివేణి సంగమం సమీపంలో ఉన్న ప్రసిద్ధ శైవ క్షేత్రం మీనాజోల్‌లో శివరాత్రి ఏర్పాట్లపై ఆలయ ప్రాంగణంలో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో గుణుపురం సబ్ కలెక్టర్ దిలీప్ అభిషేక్ దుడాల్ పాల్గొని ఏర్పాట్లపై చర్చించారు.

భజన కళాకారులకు సత్కారాలు

బ్రహ్మపురలో మార్కెట్‌వీధిలోని శతాబ్దాల పురాతనమైన శ్రీ రేవణ సిద్ధేశ్వర స్వామి మందిరం ఆధ్వర్యంలో మంగళవారం భజన కళాకారులు, భక్తులను సత్కరించారు. మందిరం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు బి.కిరణ్ కుమార్ స్వామి, దేవాంగ ప్రముఖులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

బ్రహ్మపురలో కార్నియాదానం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక బయ్య వారి వీధికి చెందిన శిశింతి బాలకృష్ణారావు (66) సోమవారం సాయంత్రం ఇంట్లో కన్నుమూశారు. స్థానిక 'ఫ్రెండ్స్ హెల్పింగ్ క్లబ్ (ఎఫ్‌హెచ్‌సీ)' ప్రోత్సాహంతో కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకొచ్చారు. దీంతో సమాచారం అందుకున్న ఎమ్మెస్జీ వైద్య కళాశాల ఆసుపత్రి నేత్ర విభాగం వైద్యులు ఆయన నివాస భవనానికి చేరుకుని బాలకృష్ణారావు కార్నియాలు సేకరించారు. వాటిని నేత్రదాత కుటుంబ సభ్యులు వైద్యుల ద్వారా ఎమ్మెస్జీ నేత్ర బ్యాంకుకు దానం చేశారు.

సేకరించిన కార్నియాలను వైద్యులకు అందజేస్తున్న నేత్రదాత కుటుంబ సభ్యులు

దేశభక్తి గీతాల పోటీలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక 'ఆంధ్ర మహిళా సమాజం' ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కాపువీధిలోని సమాజం ఆవరణలో మహిళలు, బాలలకు దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు. సీనియరు విభాగంలో ఎం.సీతాదేవి, జూనియరు విభాగంలో వరుసగా మూడు స్థానాల్లో ఎస్.పుష్ప, ఎస్.భవ్య, పి.రిషిలు నిలిచారు. విజేతలకు సమాజం అధ్యక్ష, కార్యదర్శులు మోణింగి కామేశ్వరి, ఈ.రత్నమాలలు జ్ఞాపికలు అందజేశారు.

విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న నిర్వాహకులు

ఒకే దేశం - ఒకే ఎన్నిక

రాయగడ, న్యూస్‌టుడే: దేశంలో తరచూ ఎన్నికలు జరగడం వల్ల ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోందని, ఒకేసారి జరిగితే ఆర్థిక భారాన్ని తగ్గించొచ్చని, పాలనా ఆటంకాలు నివారించొచ్చని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీనిపై సంస్కరణలు తేనున్నారని భాజపా జాతీయ మండలి సభ్యుడు వై.గణపతి అన్నారు. మంగళవారం గుణుపురం మహిళా కళాశాలలో ఈ విషయంపై అవగాహన కల్పించి సంతకాల సేకరణ చేశారు.

అన్నదాతలకు న్యాయం చేయండి

రాయగడ, న్యూస్‌టుడే: అరుగాలం కష్టపడి రైతులు పండించిన ధాన్యం గింజలు కొనలేని అసమర్థ ప్రభుత్వం గద్దె దిగాలని, రైతులకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ బిజద పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం బిజద జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జగన్నాథ సరక నేతృత్వంలో కపిలాస్ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టారు.

మొబైల్ నెట్‌వర్క్ కల్పించండి

కేంద్రమంత్రికి విన్నవించిన ఎంపీ ఉలక

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాయగడ, కొరాపుట్ జిల్లాల్లో డిజిటల్ రంగానికి నోచుకోని వందలాది గ్రామాలకు మొబైల్ నెట్‌వర్క్ అనుసంధానించాలని ఎంపీ సప్తగిరి ఉలక కోరారు. ఈమేరకు మంగళవారం కేంద్ర సమాచారశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కొరాపుట్‌లో 459 మొబైల్ టవర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, దీంతో 89 గ్రామాలకు నెట్‌వర్క్ అనుసంధానం జరగలేదన్నారు. రాయగడలో మొత్తం 2,671 గ్రామాలకు 700 టవర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయగా, 546 మాత్రమే అందించగా 149 గ్రామాలు నెట్‌వర్క్‌కు నోచుకోకుండా ఉన్నాయని ఎంపీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో గ్రామాల వారీ నివేదికను సప్తగిరి మంత్రి సింధియాకు అందజేశారు.

సింధియాకు వినతిపత్రాన్ని అందజేస్తున్న సప్తగిరి

సత్యవ్రత హత్య కేసుపై దర్యాప్తు ముమ్మరం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్ శిశుభవన్ కూడలిలో ఆదివారం రాత్రి కారు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడగా, దీని వెనుక ఒక నిందితుని ప్రేమ వ్యవహారం ఉందని పోలీసుల దర్యాప్తులో స్పష్టమైంది. పూరీ జిల్లా బ్రహ్మగిరి ప్రాంతానికి చెందిన సత్యవ్రత ప్రధాన్ తన స్నేహితురాలు లీజాఖొయ్‌ను కలిసేందుకు భువనేశ్వర్ వచ్చాడు. ఆమెకు అంతకుముందే పరిచయమున్న నిందితుడు దినేష్ సాయంతో శిశుభవన్ కూడలిలో సత్యవ్రతను వెంబడించి గొంతు కోసింది. సోమవారం ఉదయం శిశుభవన్ ఫ్లైవంతెన పైనుంచి ప్రమాదవశాత్తూ దిగువకు జారిపడిన ఒక కారును తొలగిస్తున్న సమయంలో సీసీ కెమెరా పుటేజీని పోలీసులు పరిశీలించారు. అదే సమయంలో సత్యవ్రతను వెంబడించిన లీజాఖొయ్ గొంతుకోస్తున్న దృశ్యం పుటేజీలో కనిపించడంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. లీజాను కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించిన తర్వాత గుట్టు వీడింది. ఆమెకు అనేకమంది వ్యక్తులతో వివాహేతర సంబంధాలున్న విషయమై ప్రశ్నించేందుకు సత్యవ్రత రావడంతో ఆయనను అడ్డు తొలగించుకుంది. ఈ ఘటన తర్వాత దినేష్ పరార్ కాగా పోలీసులు గాలిస్తున్నట్లు డీసీపీ జగ్మోహన్ మీనా మంగళవారం విలేకర్లకు చెప్పారు.

ప్రమాదకర పాఠశాల భవనాల ధ్వంసం

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా జయపురం సమితిలో ఏళ్ల తరబడి మరమ్మతులకు గురైన, నిర్వహణకు నోచుకోని ప్రమాదస్థితిలో ఉన్న పాఠశాలలను త్వరలో ధ్వంసం చేయనున్నారు. అవసరమైన చోట్ల మరమ్మతులు చేస్తామని, మరికొన్ని చోట్ల నూతన భవనాలు నిర్మిస్తామని సమితి విద్యాశాఖాధికారి చందన్‌కుమార్ నాయక్ మంగళవారం మీడియాకు తెలియజేశారు.

దామపుట్‌లో ప్రమాదస్థితిలో ఉన్న పాఠశాల

భువనేశ్వర్‌లో దేహదారుఢ్య పోటీలు

విజేతలతో హైటెక్ అధినేత డాక్టర్ తిరుపతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ఉత్కళ మండపంలో మంగళవారం దేహదారుఢ్య పోటీలు జరిగాయి. ముఖ్యఅతిథిగా హైటెక్ వైద్య, విద్యాసంస్థల అధినేత డాక్టర్ తిరుపతి పాణిగ్రహి పాల్గొని విజేతలకు రూ. 7.25 లక్షల నగదు పురస్కారాలు తమ సంస్థ తరపున అందజేశారు. ఈ సందర్భంగా యువతీ యువకులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, దేహదారుఢ్యం కీలకమని చెప్పారు.

ఆక్రమణదారులపై చర్యలు తప్పవు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: రహదారులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం, దుకాణాలు ఏర్పాటు చేయడం వంటివి చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ అశుతోష్ కులకర్ణి అన్నారు. గుణుపురం ప్రజలు విజ్ఞప్తి మేరకు మంగళవారం శాంతినగర్ ప్రాంతం పరిశీలనకు వెళ్లిన ఆయన అధికారులు, ప్రజలతో చర్చించారు.

గ్రామస్థులు, అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయండి

కుల్దీప్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బజరంగ్‌దళ్ సభ్యులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో స్థానిక చెక్కగూడ సమీపాన ఉన్న ప్రేమికుల కొండ(ప్రేమ్ పాహడ్) వద్ద అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, వాటికి అడ్డుకట్ట వేయాలని బజరంగ్‌దళ్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం పురపాలక సంస్థ ఈవో కుల్దీప్‌కుమార్‌ను కలిసి సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు.

వయోజన అక్షరాస్యతలో నవరంగపూర్ టాప్

నవరంగపూర్, న్యూస్‌టుడే: వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడంలో రాష్ట్రంలో నవరంగపూర్ జిల్లా టాప్‌లో నిలిచింది. ఈ అంశంలో జిల్లా 64.77 శాతం విజయాన్ని సాధించింది. 16 జనవరి 2026 నాటి నివేదిక ప్రకారం జిల్లా మొదట స్థానంలో ఉన్నట్టు గుర్తించారు. 15 సంవత్సరాలపైన ఉన్నవారికి సంఖ్యా జ్ఞానం, చదవటం, రాయటం నేర్పించారు.

డాబుగావ్‌లో ఓ కేంద్రంలో నిరక్షరాస్యులకు చదువు చెబుతున్న టీచర్

భువనేశ్వర్‌లో 'రాజధాని ఫెస్ట్-2026'

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'రాజధాని ఫెస్ట్-2026' రెండు రోజుల వేడుకలు మంగళవారం ముగిశాయి. ముఖ్యఅతిథి న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, గౌరవ అతిథిగా హైటెక్ వైద్య, విద్యాసంస్థల అధినేత డాక్టర్ తిరుపతి పాణిగ్రహి మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించి రాష్ట్ర గౌరవం ఇనుమడింపజేయాలన్నారు. కార్యక్రమంలో దిగపొహండి ఎమ్మెల్యే, సినీనటుడు సిద్ధాంత్ మహాపాత్ర, ఏకామ్ర ఎమ్మెల్యే బాబూసింగ్ తదితర ప్రముఖులు, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. వారికి ప్రతిభా పురస్కారాలు అందజేశారు.

వేదికపై విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్న అతిథులు

రైతు సమస్యలపై ఆందోళన

సబ్ కలెక్టర్ నవీన్ చంద్రకు వినతిపత్రాన్ని అందచేస్తున్న అప్పలస్వామి

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల సమస్యలపై మంగళవారం కాంగ్రెసు పార్టీ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించింది. రాయగడ ఎమ్మెల్యే అప్పలస్వామి కద్రక అధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ నవీన్ చంద్రకు అందజేశారు. పార్టీ కార్యకర్తలు, రైతులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.

బరగఢ్‌లో న్యాయవాదుల భారీ ర్యాలీ

ఎస్పీని బదిలీ చేయాలంటూ డిమాండ్

బరగఢ్, న్యూస్‌టుడే: బరగఢ్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీష్మదేవ్ శరఫ్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లాలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపిస్తూ ఈ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు నిలబెట్టడంలో విఫలమైన ఎస్పీని వెంటనే బదిలీ చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ ఆదిత్య గోయల్‌కు అందజేశారు.

ర్యాలీలో పాల్గొన్న న్యాయవాదులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

విద్యార్థుల ఇబ్బందులు తీర్చండి

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా లక్ష్మీపూర్ సమితిలో బిజద విద్యార్థి సంఘ్ భారీ ర్యాలీ నిర్వహించింది. సమితి కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో యూజీసీ అమలు చేయాలని, విద్యార్థులు ఇబ్బందులు తీర్చాలని డిమాండ్ చేశారు. బిజద జిల్లా అధ్యక్షుడు జీను హిక్కాక తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా లయన్స్ క్లబ్

సిమిలిగుడ, న్యూస్‌టుడే: మహిళలకు లయన్స్ క్లబ్ అండగా ఉండి స్వయం ఉపాధికి ప్రోత్సహిస్తోందని సంఘ సేవకురాలు స్నిగ్ధ రాణి మిశ్ర అన్నారు. సిమిలిగుడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ (కుట్టు)పై పదిరోజుల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.

త్వరితగతిన అభివృద్ధి పనులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ సమితి గొల్లూరు గ్రామ పంచాయతీకి చెందిన రాయ్‌పాడు గ్రామంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి నిలుపుతుంది. గ్రామంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటోంది. అమలులో ఉన్న పలు పథకాలను వెంటనే మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

జోరిగావ్ ఐఐసీగా చరిత

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా జోరిగావ్ ఐఐసీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రదీప్ కుమార్ శబర్ బదిలీ అయ్యారు. మంగళవారం కొత్త ఐఐసీగా చరిత మడ్కామి బాధ్యతలు స్వీకరించారు. గతంలో చరిత కొరాపుట్ జిల్లా బొరిగుమ్మ ఠాణాలో విధులు నిర్వర్తిస్తూ ప్రస్తుతం ఉద్యోగోన్నతి పొందారు.

టవర్ పైకెక్కి ఆత్మహత్యాయత్నం

టవర్‌పై ఉన్న భుక్తజానీ

నవరంగపూర్, న్యూస్‌టుడే: టవర్‌పైకి ఎక్కి ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తిని పోలీసు, అగ్నిమాపక శాఖ సిబ్బంది సంయుక్తంగా రక్షించారు. నవరంగపూర్ జిల్లా టెంటులిఖుంటి సమితి ఖాతిగూడ ఠాణా పరిధిలో తగాపల్లి ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ఠాణాధికారి బిరేంద్ర బాగ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన భుక్తజానీ భార్య ఏడాది క్రితం మృతి చెందింది. కొద్ది రోజులుగా మానసిక వ్యాధితో బాధపడుతున్న జానీ మంగళవారం అదే ప్రాంతంలో ఉన్న బీఎస్ఎన్ఎల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నం చేశాడు. విషయం తెలుసుకున్న రెండు శాఖల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ఆయనను రక్షించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవరంగపూర్, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన నవరంగపూర్ జిల్లా పపదహండి ఠాణా పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. .. సదరు సమితి దొలేయిగూడ గ్రామానికి చెందిన జయసేన్‌బొత్ర(45) మంగళవారం దుల్‌పూర్ రహదారిపై నడుస్తున్న సమయంలో గుర్తు తెలియని వాహనం అతడ్ని ఢీకొట్టింది. స్థానికులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

రోడ్డు ప్రమాదంలో అమ్మమ్మ, మనవరాలి దుర్మరణం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించిన ఘటన జిల్లాలోని కాశీనగర్ పోలీస్ స్టేషన్ పరిధి ఖరడ గ్రామం సమీపంలో రాష్ట్ర రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అమ్మమ్మ, ఆమె బంధువైన మనవరాలు ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే..రాయగడ జిల్లాలోని పద్మాపూర్ సమితి ఇందుపూర్ పంచాయతీ దేబిరిసింగి గ్రామానికి చెందిన శ్రీరాములు కౌవర్త ఆయన భార్య ఇందుపూర్ పంచాయతీ నాయబ్ సర్పంచి కల్పన కౌవర్త (50) బంధువైన మనవరాలు పవిత్ర కౌవర్త(8)లు గుసాని సమితి కంటగడ్డ పంచాయతీ అరిబ గ్రామంలో గల తమ బంధువుల ఏకాదశ కార్యక్రమానికి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో అస్వస్థతకు గురైన శ్రీరాములు ద్విచక్ర వాహనాన్ని ఆపే ప్రయత్నంలో అదుపుతప్పి పడిపోయాడు. ఆ మార్గంలో వెళుతున్న కొందరు పాదచారులు క్షతగాత్రులను చికిత్స కోసం ఆటోలో పర్లాఖెముండిలోని జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. చికిత్స సమయంలో కల్పన మరణించగా, పవిత్ర అక్కడికక్కడే మరణించింది. శ్రీరాములు పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకుని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పంచానన్ బెహరా తెలిపారు. సమాచారం తెలుసుకున్న గుణుపురం ఎమ్మెల్యే సత్యజిత్ గమాంగ్ ఆసుపత్రికి చేరుకుని గాయపడిన వారి పరిస్థితిని తెలుసుకున్నారు.

పాఠశాలలో అగ్నిప్రమాదం

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని రాయ్‌ఘర్ బిజూ పట్నాయక్ మోడర్న్ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం అగ్నిప్రమాదం జరిగింది. ప్రధానోపాధ్యాయుల గదిలో ప్రమాదం జరగ్గా, అవసరమైన పత్రాలు, ఇతర సామగ్రి పూర్తిస్థాయిలో బూడిదయ్యాయి. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్టు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అగ్నిమాపక శాఖ సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేసి దర్యాప్తు ప్రారంభించారు.

పికప్ వ్యాన్‌ల ఢీ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ 13వ నెంబరు వార్డు నింపురా కనకదుర్గ మందిరానికి కొద్ది దూరంలో సోమవారం రాత్రి రెండు పికప్ వ్యాన్లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు చోదకులూ గాయపడ్డారు. వార్డు కౌన్సిలర్ బి.నాగేశ్వరరావు ఘటనాస్థలికి చేరి గాయపడిన ఇద్దరిని ఖరగ్‌పూర్ సబ్‌డివిజన్ ఆసుపత్రిలో చేర్పించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు.

ట్రక్కును ఢీకొన్న బస్సు

15 మంది గాయాలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: మిడ్నాపూర్-బాలేశ్వర్ 16వ నెంబర్ జాతీయ రహదారిపై బేల్దా వద్ద ఓ బస్సు ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొంది. ఈ ఘటనలో 15 మంది గాయపడ్డారు వారిని మిడ్నాపూర్ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు.

బాలికపై సామూహిక అత్యాచారం

ఒకడి అరెస్టు, మరో వ్యక్తి పరారీ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న కేసీయాడీకి చెందిన ఓ బాలికపై ఇద్దరు యువకులు సామూహిక అత్యాచారం చేశారు. కొన్ని రోజులు తర్వాత ఆమె గర్భవతి అని, ఇంట్లో వారికి తెలిసి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అందులో ఒక యువకుడిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు ప్రకటించారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

పురుగు మందు తాగి యువకుడి ఆత్మహత్య

నవరంగపూర్, న్యూస్‌టుడే: పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సమితిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సదరు సమితి నెహ్రూ పంచాయతీ నదిగూడ గ్రామానికి చెందిన యుధిష్ఠర్ బొత్ర(22) సోమవారం పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు అతడ్ని వెంటనే ఆసుపత్రికి తరలించగా, జిల్లా ప్రధానాసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. పరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

దాడిలో విద్యార్థికి గాయాలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఫుట్‌బాల్ మ్యాచ్‌లో తలెత్తిన వివాదం ఓ విద్యార్థి గాయపడటానికి దారితీసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలేశ్వర్ జిల్లా నీలగిరి స్టేషన్ పరిధి శాంతరగడిమా ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థుల మధ్య ఫుట్‌బాల్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా తలెత్తిన వివాదంలో తోటి విద్యార్థులు దాడి చేయడంతో బరుద్‌ఖానా గ్రామానికి చెందిన జయదేవ్ దాస్ కుమారుడు అభిరామ్ అనే తొమ్మిదో తరగతి విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. మైదానంలో అపస్మారక స్థితిలో పడి ఉన్న అభిరామ్‌ను అక్కడ పనిచేస్తున్న కూలీలు గుర్తించి శాంతరగడిమా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం ఫకీర్‌మోహన్ వైద్య కళాశాలకు తరలించారు.

నగల దుకాణంలో చోరీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాలేశ్వర్ జిల్లా సొరొ పట్టణంలోని నీలమణి నగల దుకాణంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. షట్టర్లను గ్యాస్ కటర్లతో కోసిన దొంగలు రూ.20 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు కాజేశారు. మంగళవారం ఉదయం దుకాణం తెరవడానికి వచ్చిన యజమాని రాజేంద్రసాహు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జాగిలం, సైంటిఫిక్ అధికారులు చేరుకుని అన్నికోణాల్లో దర్యాప్తు చేశారు.

(c) eenadu

న్యూస్‌టుడే, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం గ్రామీణం

ఉద్దానంలో తేనెలూరు..!

కొబ్బరి, జీడితోటల్లో అంతర పంటగా సాగు

కంచిలి మండలం మండపల్లి వద్ద సిద్ధమైన తేనె ఫ్రేమును చూపుతున్న రైతు

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలో యువత తేనె సాగుపై దృష్టి సారించారు. ఉద్దానం, గిరిజన, మైదాన ప్రాంతాల్లో నిరుద్యోగం కారణంగా ఎక్కువ మంది దీనిపై ఆధారపడుతున్నారు. ఉద్దానంలోని కొబ్బరి, జీడి తోటల్లో తేనె పెట్టెలు ఏర్పాటు చేసుకుంటే అదనపు ఆదాయం సమకూరుతోంది. దీనికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లభిస్తోంది.

భలే గిరాకీ

● మహేంద్రగిరులు, ఉద్దానంలోని కొబ్బరి తోటల మధ్య జీడి, మామిడి, చింత, కుంకుడు ఇతర పంటల పూత సమయంలో తేనె దిగుబడి ఎక్కువగా ఉంటుంది. నవంబరు నుంచి మార్చి వరకు అధికంగా లభిస్తుందని పెంపకందారులు తెలిపారు. పెట్టెల నుంచి వారానికి ఒకసారి సేకరిస్తారు.

● త్రికోణాకారపు పెట్టెల నుంచి కిలో వరకు.. శ్లాబు మాదిరిగా ఉండే వాటి నుంచి ఒకటిన్నర కిలోల వరకు లభిస్తోంది. ఎకరం తోటలో పదికి పైగా పెట్టెలు పెట్టుకునే అవకాశం ఉంది. నెలకు సుమారు 40 నుంచి 60 కిలోల వరకు తేనె లభిస్తోంది.

● స్థానికంగా కిలో రూ.1,600 నుంచి 1,800 వరకు ధర పలుకుతోంది. కుంకుడు తేనె రూ.2 వేలకు పైగా అమ్ముడుపోతోంది. నెలకు 50 కిలోల చొప్పున విక్రయిస్తే రూ.90 వేల వరకు అదనపు ఆదాయం సమకూర్చుకునే అవకాశం ఉంది. కుంకుడు తేనె లభిస్తే మరింత సొమ్ము ఆర్జించొచ్చు. దీన్ని ఆయుర్వేద మందులు, ఆరోగ్యం కోసం ఎక్కువగా వినియోగిస్తారు.

అదనపు ఆదాయం.. మా సోదరులతో కలిసి వ్యవసాయం చేస్తున్నా. పదేళ్లకు పైగా తేనె సాగులో అనుభవం ఉంది. పంట పొలాల్లో పెట్టెలు ఏర్పాటు చేసుకుంటే అదనంగా ఆదాయం లభిస్తుంది. ప్రభుత్వం నుంచి శిక్షణ తీసుకున్నా. రాయితీలు ఉపయోగించుకుంటున్నాం. – దిక్కల పార్వతీశం, మండపల్లి

యువత, మహిళలకు మేలు..

ఎకరా పొలంలో తేనె సాగుకు 8 పెట్టెలు ఇస్తున్నాం. ఒక పెట్టె ఖరీదు రూ.2 వేలు కాగా 40 శాతం రాయితీపై రూ.800కు అందజేస్తున్నాం. రాణి, ఇతర ఈగల్ని అంతే మొత్తానికి సమకూరుస్తున్నాం. యువత, మహిళలు, సన్నకారు రైతులు అదనపు ఆదాయం కోసం సద్వినియోగం చేసుకోవాలి.

– రత్నాల వరప్రసాద్, జిల్లా ఉద్యాన శాఖాధికారి, శ్రీకాకుళం

బాల్యంలో వెళ్లిపోయాడు.. వృద్ధాప్యంలో తిరిగొచ్చాడు

కుటుంబ సభ్యులతో నారాయణ దంపతులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: మైనర్‌గా ఉన్న సమయంలో పేదరికంలో ఉన్న కుటుంబాన్ని పోషించాలన్న ఉద్దేశంతో కూలి పని కోసం పొరుగు రాష్ట్రానికి వెళ్లి, వృద్ధాప్యంలో స్వగ్రామానికి భార్యతో కలిసి వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచాడు. వివరాల్లోకి వెళితే.. నవరంగపూర్ జిల్లా చందహండి రాణా బెహరాముండా గ్రామానికి చెందిన రూప్‌సింగ్ బాగ్ తన 14వ ఏట ఇల్లు విడిచి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కొంకెర జిల్లాకు వెళ్లాడు. అక్కడ రూప్‌సింగ్ తన పేరును నారాయణ సర్కార్‌గా మార్చుకొని కష్టపడ్డాడు. వెళ్లినప్పటి నుంచి గ్రామానికి ఒక్కసారి కూడా తిరిగిరాలేదు. దాదాపు 60 ఏళ్లుగా ఆయన నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడంతో కుటుంబ సభ్యులు రూప్‌సింగ్ మృతిచెంది ఉంటాడని భావించారు. మరోవైపు ఏళ్లు గడిచినా ఆయనకు పుట్టిన గ్రామంపై మమకారం పోలేదు. ఇల్లు, భార్య, పిల్లలతో సంతోషంగా ఉంటున్న నారాయణ కుటుంబీకులను చూసేందుకు మంగళవారం వచ్చాడు. గ్రామస్థులు దంపతులను స్వాగతించారు.

ఎలుగుల సంచారం

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎలుగుల సంచారం ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తోంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలని గ్రామస్థులను హెచ్చరిస్తున్నారు. కొరాపుట్, సునాబెడ, బొరిగుమ్మ, కుంద్రా, జయపురం ఘాట్‌రోడ్‌లపై ఎలుగుల సంచారం అధికంగా ఉంది.

కాలనీ వీధులలో సంచరిస్తున్న ఎలుగులు

గుప్తేశ్వరంలో పర్యటించిన కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్

మౌలిక సౌకర్యాల కల్పనపై చర్చ

కొరాపుట్, న్యూస్‌టుడే: పవిత్ర శైవక్షేత్రం గుప్తేశ్వరం అభివృద్ధి ప్రణాళిక రూపొందించేందుకు మంగళవారం కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ ప్రత్యేక బృందంతో జిల్లాలో పర్యటించారు. పర్యాటకులకు, బోల్‌భామ్ భక్తులకు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు తదితర అంశాపై అధికారులతో చర్చించారు.

రూ.కోటిన్నర విలువైన గంజాయి స్వాధీనం

● ఇద్దరి అరెస్టు, నలుగురు పరారీ

నిందితులతో ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా, సీఐ వినోద్‌బాబు, ఎస్సైలు సాయిరామ్, వెంకటరమణ

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని అన్నవరం పోలీసులు సోమవారం రూ.కోటిన్నర విలువైన 308 కేజీల గంజాయి పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా తెలిపిన వివరాల ప్రకారం.. అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటగున్నాల వద్ద పెద్ద మొత్తంలో గంజాయి నిల్వ చేసినట్లు ఎస్సై సాయిరామ్‌కు సమాచారం వచ్చింది. సిబ్బందితో ఆయన అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. పోలీసులను చూసి ఐదుగురు వ్యక్తులు పారిపోయేందుకు యత్నించగా వెంబడించి వారిలో ఇద్దర్ని పట్టుకున్నారు. వీరిద్దరూ కోటగున్నాలకు చెందిన పాంగి చంటి, వంతల నగేష్‌గా గుర్తించారు. విచారణలో గంజాయి రవాణాకు సంబంధించి కీలక సూత్రధారుల వివరాలు తెలిశాయి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం నీలంపేటకు చెందిన అడుగుల ప్రకాశ్‌కుమార్ గంజాయి రవాణాలో ముఖ్య పాత్ర పోషించినట్లు పట్టుబడిన ఇద్దరూ వెల్లడించారు. ఒడిశాలోని చిత్రకొండ బ్లాక్ దగుడుపల్లి గ్రామం నుంచి గంజాయిని అటవీ మార్గంలో జర్రెల, కోటగున్నాల ప్రాంతాలకు చేరవేస్తున్నట్లు చెప్పారు. ఇక్కడి నుంచి నర్సీపట్నం తరలించేందుకు సిద్ధం చేసిన గంజాయి పోలీసుల తనిఖీల్లో పట్టుబడింది. పరారీలో ఉన్న నలుగురు నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఏఎస్పీ చెప్పారు. రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. సీఐ వినోద్‌బాబు, ఎస్సై వెంకటరమణ పాల్గొన్నారు.

21 నుంచి జాతీయస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు

శ్రీకాకుళం సాంస్కృతికం న్యూస్‌టుడే: ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా సుమిత్ర కళాసమితి, కొన్నా చిన్నారావు, చిన్నమ్మడు స్మారక ట్రస్టు సంయుక్త నిర్వహణలో మూడు రోజుల పాటు జాతీయ స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహించనున్నారు. నగరంలో బాపూజీకళామందిరంలో ఈనెల 21, 22, 23 తేదీల్లో నాటిక పోటీలు జరుగుతాయని సభ్యులు తెలిపారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం..!

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తామని మోసానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.రమేష్‌బాబు సోమవారం పేర్కొన్నారు. మెళియాపుట్టి మండలం గొడ్డ గ్రామానికి చెందిన లిమ్మక గోపాలకృష్ణకు సీతంపేటకు చెందిన సంతోష్‌కుమార్ ఉద్యోగం ఇప్పిస్తామని విడతలవారీగా రూ.4 లక్షలు తీసుకొని మోసగించాడు. నిందితుడు పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

అలరించిన విద్యార్థుల ప్రదర్శన

వార్షికోత్సవంలో విద్యార్థుల ఒడిస్సీ ప్రదర్శన

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ సమితి లంజిగుడ గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఒడిస్సీ శాస్త్రీయ నృత్యరూపంలో ప్రదర్శించి అందరిని మంత్రముగ్ధులను చేశారు. ముఖ్యఅతిథిగా కొరాపుట్ ఎమ్మెల్యే రఘురాం మచ్ఛో పాల్గొని ప్రసంగించారు.

పైకి వెళ్లేదెలా.. శుభ్రం చేసేదెలా..!



బుడ్డెపుపేటలో ఏర్పాటు చేసిన ఓవర్‌హెడ్ ట్యాంక్ రక్షిత తాగునీటి పథకం చాలా కాలంగా మెట్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో పైకి ఎక్కేందుకు వీలు లేకుండా పోయింది. ట్యాంకు శుభ్రత ప్రశ్నార్థకమైంది. ఈ విషయమై గ్రామీణ నీటి సరఫరా శాఖాధికారి విష్ణుమూర్తిని వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం, నిధులు మంజూరు కాగానే చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ప్రహరీ లేక పాట్లు

గోవిందపురం ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలకు ప్రహరీ సౌకర్యం లేకపోవడంతో ఇక్కడ పెంచే మొక్కలను పశువులు ధ్వంసం చేస్తున్నాయి. గతంలో ఉన్న రక్షణ గోడ తిత్లీ తుపాను సమయంలో శిథిలమైంది. అప్పటి నుంచి నిర్మించలేదు. కొత్తది మంజూరైనట్లు అధికారులు చెబుతున్నా నిర్మాణ పనులు మాత్రం ప్రారంభించలేదు. దీనిపై ప్రధానోపాధ్యాయుడు హరిబాబును వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

మురుగు వ్యవస్థ లేక అవస్థ

ఇచ్ఛాపురం బెల్లుపడ కాలనీలో నాల్గో లైనులో వాడుకనీరు పోయే మార్గం లేదు. ఎవరికి వారు సొంతంగా గొట్టాలు అమర్చుకుని, మరో వీధిలోని కాలువకు అనుసంధానం చేసుకున్నారు. అలా చేయలేనివారు రోడ్డుపైకే నీరు వదిలిపెడుతుండటంతో ఆ ప్రాంతం అధ్వానంగా దర్శనమిస్తోంది. దీనిపై పుర కమిషనర్ నల్లి రమేష్‌ను వివరణ కోరగా పరిశీలించి పరిష్కార చర్యలకు ప్రతిపాదిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

లాభసాటి పంట.. సారికంద..!

శ్రీముఖలింగంలో నాటేందుకు సిద్ధంగా ఉన్న సారికంద విత్తనాలు

జలుమూరు, న్యూస్‌టుడే: దుంప జాతి పంటల్లో ఎక్కువగా వాడేది సారికంద ఒకటి. జిల్లాలోని జలుమూరు మండలం శ్రీముఖలింగంలో అధికంగా పండిస్తారు. చల్లని వాతావరణంలో నాట్లు వేస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని రైతు రమేష్ పండా పేర్కొన్నారు. 15 ఏళ్లుగా సాగుచేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 60 సెంట్ల విస్తీర్ణంలో వేశామన్నారు. బరంపురం, అస్కా తదితర ప్రాంతాల నుంచి విత్తనాలు కొనుగోలు చేస్తున్నామన్నారు. ● పొలం వెళ్లగా దుక్కిచేయడం, బోదులు తయారు చేయడం, విత్తనాలు నాటడం, ఎరువులు, పంట చేతికి అందేవరకు ఎకరాకు రూ.50 వేలు వరకు పెట్టుబడి అవుతుంది. మే చివరినాటికి పంట చేతికి అందుతుంది. 60 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. కిలో రూ.20 చొప్పున విక్రయిస్తే. రూ.1.20 లక్షల వరకు ఆదాయం వస్తుంది. పెట్టుబడి మినహా రూ.70 వరకు ఆదాయం వస్తుందన్నారు. ● జిల్లాలో 450 ఎకరాల వరకు పంట సాగు చేస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. ● పొలం పలుమార్లు దుక్కిచేయాలి. నీరు నిల్వలేకుండా దిన్నెలుగా తయారు చేయాలి. విత్తనం నాటే ముందు కార్బెండజిమ్ ద్రావణంలో 15 నిమిషాల విత్తనం నానబెట్టి తీసి కొద్దిసమయం ఆరబెట్టాలి. రెండో పర్యాయం మోనోక్రోటోఫాస్ ద్రావణంలో 15 నిమిషాలు నానబెట్టి ఆరబెట్టిన విత్తనం నాటేందుకు ఉపయోగించాలి. ముఖ్యంగా మొక్కకు మొక్కకు 12 సెంటీమీటర్ల దూరం ఉండేలా చూడాలి. తెగుళ్ల రక్షణ కోసం ఒక టన్ను పశువుల ఎరువులో 10 కిలోల ట్రైకోడెర్మా విరిడి పొడి, 100 కిలోల వేప పిండి చొప్పున, ఎకరాకు నాలుగు టన్నుల ఎరువు వేయాలి. దీంతో ఆకుముచ్చు తెగులు, దుంప కుళ్లు తెగులు రాకుండా నివారించుకోవచ్చని ఉద్యాన శాఖ అధికారిణి కత్తిరి సునీత తెలిపారు.

వారసత్వంగా పండిస్తున్నాం

సారికంద పంట మా కుటుంబానికి వారసత్వంగా వస్తుంది. ఖరీఫ్‌లో తేలిక రకం వరి పండిస్తాం. పొలం బాగా దుక్కి చేసి జనవరి మొదటి వారంలో పంట వేస్తాం. జూన్ మొదటి వారం పంట చేతికి అందుతుంది. దళారులు వచ్చి పొలం వద్ద నేరుగా కొనుగోలు చేస్తే క్వింటా రూ.2 వేలు పలుకుతుంది. గ్రామాలకు తరలించి విక్రయిస్తే మరింత ఆదాయం వస్తుంది. రబీలో వేసే ఆరుతడి పంటల్లో సారికంద లాభదాయకం. – రమేష్ పండా, రైతు శ్రీముఖలింగం

రైతేరాజు

బూడిద తెగులుతో మామిడికి నష్టం

డాక్టర్ వి.హరికుమార్

గ్రామాల్లో రైతులు పండించే జీడి, మామిడి, ఆయిల్‌పామ్ సాగులో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఆమదాలవలస కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ వి.హరికుమార్ అన్నారు. పురుగు, తెగుళ్లు ఆశించి నష్టపోతున్న రైతుల ప్రశ్నలకు ఆయన ఇలా సమాధానం ఇచ్చారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

ప్రశ్న: పూత దశలో ఉన్న మామిడి పంటను బూడిద తెగులు నాశనం చేస్తోంది. **-పి.గోవిందరావు, రణస్థలం**

సమాధానం: పూత సమయంలో ఏ మందులు పిచికారీ చేసినా.. రాలిపోయే అవకాశం ఉంది. పిందె దశలో ఉన్నప్పుడు హెక్సాకొనజోల్ 2 మి.లీ 1 లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ప్రశ్న: జీడి మామిడిలో పూత కాడలు ఎండిపోతున్నాయి. **- కె.రామారావు, పెద్దసవలాపురం**

సమాధానం: పొగ మంచు, తేమ వల్ల పూత దశలో బ్లైట్ తెగులు సోకుతుంది. నివారణకు కార్బండిజమ్ 1 గ్రాము 1 లీటరు నీటికి కలిపి పిచికారీ చేయొచ్చు.

ప్రశ్న: ఆయిల్‌పామ్ తోట వేసి 3 సంవత్సరాలు అవుతోంది. ఎలాంటి ఎరువులు వినియోగిస్తే అభివృద్ధిలోకి వస్తుంది. **- పి.కామేశ్వరరావు, ఎల్.ఎన్.పేట**

సమాధానం: ఆయిల్‌పామ్‌లో నాలుగు దఫాలుగా 3 నెలలకు ఒకసారి శాస్త్రవేత్తలు సిఫార్సు చేసిన ఎరువులు వేసుకోవాలి. రెండో సంవత్సరం ఆయిల్‌పామ్ ఒక్కో చెట్టుకు 2,610 గ్రాముల యూరియా, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 3,750 గ్రాములు, మ్యూరెట్‌ఆఫ్‌పొటాష్ 2000 గ్రాములు, మెగ్నీషియమ్ సల్ఫేట్ 500 గ్రాములు, బోరాన్ 100 గ్రాములు మొక్కల మొదళ్ల చుట్టూ వేసి మట్టితో కప్పాలి.

కొక్కెర వ్యాధి.. నాటు కోడికి ప్రాణగండం

– న్యూస్‌టుడే, జలుమూరు: కొక్కెర వ్యాధిని గుర్తించకపోతే నాటు కోళ్లు మృతి చెందే అవకాశాలు ఉన్నాయని అచ్యుతాపురం పశువైద్యాధికారి ముద్దాడ దీప్తి పేర్కొన్నారు. వ్యాధి సోకుకుండా లాసోటో (మందు) వాడాలన్నారు. కోడి పిల్ల 7 రోజుల దశలోను, అక్కడ నుంచి 21 రోజుల తరువాత ఈ మందును కంటిలో, ముక్కులో వేస్తే వ్యాధి రాకుండా ఉంటుంది. అలాగే ప్రతి 30 రోజులకు ఒక పర్యాయం వేసుకోవాలి. కోడి ముఖంపై కుండలు వచ్చే అవకాశం ఉంది. నివారణకు పాల్‌పాప్స్ అనే మందులో కోడి రెక్క వెంట్రుక తీసి ద్రావణంలో ముంచి కోడి రెక్కకు అదే ప్రాంతంలో పెట్టినట్లు అయితే వ్యాధి చాలా వరకు నివారించవచ్చు. 3 నుంచి 4 నెలలు వయస్సు ఉన్న 1 కిలో కోడికి పైపర్‌జోన్ అనే మందు 1 మి.లీ చొప్పున వేయాలి. కోడి పెరుగుదలకు విటమిన్సు, మినరల్ మందులు వాడుకుంటే మంచిదని దీప్తి తెలిపారు.

చోడి సాగుకు ఇదే అనుకూలం

సారవకోట, న్యూస్‌టుడే: వేసవిలో చోడి పంటకు ఫిబ్రవరి నెల అనుకూలమని ఏవో వెంకటరావు తెలిపారు. రాగులలో కాల్షియం, పీచు పదార్థాలు అధికంగా ఉంటాయన్నారు. నారు కోసం 2.5 కిలోలు, వెద రూపంలో సాగుకు 4 కిలోల విత్తనాలు అవసరమన్నారు. చివరి దమ్ములో 25 కిలోల డీఏపీ, 15 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ ఎరువు వేసుకొని నాటుకోవాలి. నాటిన 25 రోజులకు పైపాటుగా 25 కిలోల యూరియా, 55 రోజులకు 20 కిలోల యూరియా వేయాలని సూచించారు. పీక పురుగు నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటిలో లేదా కార్టాఫ్‌హైడ్రోక్లోరైడ్ 2గ్రా. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6గ్రా. లీటరు నీరు చొప్పున కలిపి పిచికారీ చేస్తే నివారించ వచ్చన్నారు. పై విధంగా సాగు చేస్తే ఎకరాకు 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు.

పారా మెడికల్ సిబ్బంది నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న పారా మెడికల్ సిబ్బంది

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని లక్ష్మణ్ నాయక్ వైద్య కళాశాల ఆసుపత్రి కేంద్రంలో పారా మెడికల్ సిబ్బంది తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. కళాశాల రిజిస్ట్రార్ ప్రవర్తన తమను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని ఆరోపిస్తూ రిజిస్ట్రార్ బదిలీ చేయాలని అంతా వ్యక్తం చేస్తున్నారు.

ఎందుకీ నిర్మాణం..?

తోటల్లో ఆకులు, ఇతర చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీకి పలు గ్రామాల్లో తోటల్లో ఉపాధి హామీ పథకంలో తొట్టెలు నిర్మించారు. ప్రస్తుతం ఆ తొట్టెలు నిరుపయోగంగా మారాయి. వీటి నిర్మాణాలను గాలికి వదిలేయడంతో చాలా శిథిలావస్థకు చేరుకున్నాయి. ఏపీవో మోహన్‌ను వివరణ కోరగా సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన కల్పించి వినియోగంలోకి తెస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కప్పేసి.. కనిపించకుండా చేసి

కంచిలి ప్రధాన రహదారి, స్థానిక జేఎంజే పాఠశాల మధ్యనున్న కాలువలో నిర్మాణ, ఇతర వ్యర్థాలతో పూడ్చేశారు. దీంతో భారీ వర్షాల సమయంలో వరద నీరు రోడ్డు మీదుగానే ప్రవహిస్తోంది. పూడికతీత చేసి కాలువను వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రాంబాబును వివరణ కోరగా పరిశీలించి, సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

పూర్తి చేస్తారా.. వదిలేస్తారా!

ఇచ్ఛాపురం మండలం ఇన్నేసుపేటలో రైతు సేవా కేంద్రం నిర్మాణ పనులు ఏళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయింది. పునాదులు పగుళ్లు వచ్చి శిథిలావస్థకు చేరుతోంది. ఈ విషయమై ఏవో కె.రామారావును వివరణ కోరగా సంబంధిత అధికారుల దృష్టి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

నీరు.. తాగాలంటే బెదురు

తాత్కాలిక ఉద్యోగులే పర్యవేక్షకులు కావడంతో అవస్థలు

– న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం

పురపాలక సంఘాల్లో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేస్తున్నామని అధికారులు ప్రకటిస్తున్నా.. మురుగు కాలువలు, వ్యర్థాల నడుమ ఏర్పాటు చేసిన పైపులైన్ల నుంచి సరఫరా అవుతున్న నీటిని తాగాలంటేనే జనం బెదిరిపోతున్నారు. పలాస, ఇచ్ఛాపురం పురపాలక సంఘాల పరిధిలో పలుచోట్ల ఈ పరిస్థితి నెలకొంది. కాశీబుగ్గ నెహ్రూనగర్ కూడలి వద్ద పవర్ బోరు నుంచి పక్కవీధికి వేసిన పైపులైనుకు రంధ్రం పడటంతో సిబ్బంది తాత్కాలికంగా రబ్బరు చుట్టి వదిలేశారు. దీంతో ఆ నీటిని తాగేందుకు ప్రజలు వెనుకంజ వేస్తున్నారు.

పలాస ముత్యాలమ్మ కోనేరు పక్కన మురుగునీటిలో పైపులైను

పురపాలక సంఘం: ఇచ్ఛాపురం	
వార్డులు	23
ఇంటింటి కుళాయిలు	1,359

ఇచ్ఛాపురం పుర పరిధిలో తాగునీటి సరఫరా చేసే పైపులైన్లు కొన్ని కాలువల్లో ఉన్నాయి. బందరు రోడ్డు, బస్టాండ్ కూడలి, గాంధీపార్కు, డబ్బూరి వీధి, స్వేచ్ఛావతి రోడ్డు ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. పర్యవేక్షణ సిబ్బంది లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. వార్డుల్లో పైపులైన్ల నిర్మాణాలకు స్థలం లేక కాలువల పక్కనే పైపులు వేశారు. సమీపంలో ఉండే ప్రజలంతా అక్కడే చెత్త పడేస్తుండటంతో పైపులు చెత్త, కాలువల మధ్యలో దర్శనమిస్తున్నాయి. పైపుల అతుకుల వద్ద శుభ్రం చేయాల్సి ఉన్నా అందుకు తగ్గ యంత్రాలు, సామగ్రి లేకపోవడంతో క్లోరినేషన్‌తోనే సరిపెడుతున్నారు. కాలువల వద్ద ఉండే పైపులు తొలగించామని, ఎక్కడైనా ఉంటే పరిశీలిస్తామని పుర కమిషనర్ ఎన్.రమేష్ తెలిపారు.

పలాస-కాశీబుగ్గ	
31	1,452

పలాస-కాశీబుగ్గ పుర పరిధిలో పైపులైన్ల లీకులు, కలుషిత నీటిపై పర్యవేక్షణ లేకపోవడంతో కాశీబుగ్గ డెంకివీధి, పలాస హడ్కోకాలనీ ప్రాంతాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. పైపులైన్ల కాలపరిమితి పూర్తవ్వడం, సిందూర జలసిరి ద్వారా వస్తున్న నీటి ప్రవాహాన్ని తట్టుకోలేక కాశీబుగ్గ పెట్రోల్ బంకు నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు పైపులు లీకవుతున్నాయి. పవర్‌బోర్లకు ఉండే ట్యాంకులు సైతం శుభ్రం చేయకపోవడంతో నాచు, పిట్టల వ్యర్థాలతో నిండిన నీటినే వార్డుల్లో వినియోగిస్తున్నారు. సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఎక్కడైనా కలుషిత నీటిని గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఇ.శ్రీనివాసులు తెలిపారు.

ప్రమాదవశాత్తు నదిలో పడి ఇద్దరి మృత్యువాత

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ సమితి పెట్టుయా బాద్ వంతెన వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో హోమ్ గార్డ్‌తో పాటు మరో యువకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆలస్యంగా అందిన వివరాల ప్రకారం.. నందపూర్ ఠాణాలో హోమ్ గార్డుగా పనిచేసే భగవాన్ కొరా(50) ఆదివారం రాత్రి విధులు పూర్తిచేసుకొని తన స్వగ్రామమైన నీలా దొరపుట్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తూ నందపూర్ సమీపంలో అదే గ్రామానికి చెందిన ఉగ్రేషన్ పంగి (33)కి లిఫ్ట్ ఇచ్చాడు. వాహనంపై ఇద్దరూ వెళ్తుండగా పెట్టుయాబాద్ వంతెన వద్ద అదుపుతప్పి నీటిలో పడి మునిగిపోయారు. సోమవారం ఉదయం ఇద్దరూ ఇళ్లకు చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు గాలించగా పెట్టుయాబాద్ వంతెన వద్ద హెల్మెట్‌తో పాటు కొన్ని గాజు పెంకులు ఉండడం కొంతమంది స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అగ్నిమాపక సిబ్బంది ద్వారా గాలింపు చర్యలు ప్రారంభించగా సోమవారం సాయంత్రం వంతెన కింద ఉన్న నీటిలో ద్విచక్ర వాహనంతో పాటు రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి. శవపరీక్షల కోసం తరలించారు.

చిన్నారుల రక్షణపై అవగాహన

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ సమితి దురుగూడ గ్రామంలో ఏక్తా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చిన్నారుల రక్షణపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలతోపాటు గ్రామ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామస్థులకు చిన్నారుల సంరక్షణ విషయంలో అవగాహన కల్పించారు.

(c) eenadu

పదో తరగతిలో 6.. ఇంటర్మీడియట్‌లో 18వ స్థానం.. పబ్లిక్ పరీక్షల ఫలితాలు వెలువడక ముందే ఇవేంటి అనుకుంటున్నారా? ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష సందర్భంగా విద్యాశాఖ రూపొందించిన నివేదికలో రాష్ట్రంలో జిల్లాకు వచ్చిన స్థానాలివి. చదువులో వెనుకబడిన (అనుత్తీర్ణులైన) విద్యార్థులు పదో తరగతిలో తక్కువ.. ఇంటర్‌లో ఎక్కువ మంది ఉన్నారు. శత శాతం ఉత్తీర్ణత సాధనకు మెరుగైన చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని వీటినిబట్టి స్పష్టమవుతోంది.

పదిలో 6 | ఇంటర్‌లో 18

విద్యాశాఖ నివేదికలో జిల్లా స్థానాలు
చదువులో వెనుకబడిన విద్యార్థులు

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, సత్తెనపల్లి

ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధనకు ఇంటర్ బోర్డు సంకల్ప్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ప్రీ ఫైనల్ పరీక్షల్లో ఫలితాలిలా.. ప్రథమ సంవత్సర విద్యార్థులు 1030 మంది ఉండగా 615 మంది పరీక్ష రాశారు. వీరిలో 386 మంది (62.76 శాతం) ఉత్తీర్ణులు అయ్యారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు 906 మంది ఉండగా 533 మంది పరీక్ష రాశారు. వీరిలో 376 మంది (70.54 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

❖ పదో తరగతి సమ్మేటివ్-1 ఫలితాలిలా.. 14,805 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. ఏ గ్రేడ్ (80-100) 1103.. బీ గ్రేడ్ (60-79) 4,092.. సీ గ్రేడ్ (35-59) 7,209.. డీ గ్రేడ్ (35 మార్కులలోపు) 1,586 మంది ఉన్నారు.

ప్రత్యేక తరగతుల్లో బాలురు

❖ పార్వతీపురం మన్యం జిల్లా ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 87.04 శాతం, ద్వితీయ సంవత్సరంలో 90.24 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో ఉంది. అక్కడి నుంచి స్ఫూర్తి పొందాల్సిన అవసరముంది. పదో తరగతిలోనూ మన్యం జిల్లాలో అనుత్తీర్ణుల సంఖ్య చాలా తక్కువగా ఉండటం పరిశీలనాంశం.

ఏకీకృతం.. ఎడతెగని ఆలస్యం!

కుటుంబ సర్వే వేగవంతానికి ప్రభుత్వం చర్యలు

రఘురామ్‌నగర్ (సత్తెనపల్లి), న్యూస్‌టుడే

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బీసీ రిజర్వేషన్ల పెంపుదలకు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. దాన్ని నెరవేర్చడంలో భాగంగా 24 నుంచి 34 శాతానికి రిజర్వేషన్లు పెంచబోతోంది. రిజర్వేషన్లకు ఏకీకృత కుటుంబ సర్వే (యూఎఫ్ఎస్) వివరాల్ని ప్రామాణికంగా తీసుకోవాలని నిర్ణయించింది. ఈ నెల 15లోపు సర్వే పూర్తి చేయాలని భావించినా చాలాచోట్ల నెమ్మదిగా సాగు..తోంది.

జిల్లాలో యూఎఫ్ఎస్ ప్రగతి ఇలా..	
గ్రామ, వార్డు సచివాలయాలు	538
సర్వే చేస్తున్న ఉద్యోగుల సంఖ్య	4,167
సర్వే చేయాల్సిన కుటుంబాలు	6,86,605
ఇప్పటివరకు పూర్తయినవి	2,71,102

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తాకీదులు.. సాంకేతిక సమస్యలన్నింటిని పరిష్కరించి సర్వే వేగవంతం చేయడంపై ఉన్నతస్థాయి నుంచి ప్రస్తుతం దృష్టి సారించారు. రోజుకు 25 గృహాల సర్వే పూర్తి చేయడం లక్ష్యంగా నిర్దేశించారు. రెండు, మూడు రోజులకు ఒకసారి ప్రగతిని పరిశీలించి సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉద్యోగులకు తాకీదులు ఇస్తున్నారు.

✦ 25 నివాస గృహాల సర్వేకుగాను చాలామంది ఉద్యోగులు 10 నుంచి 15 మాత్రమే పూర్తి చేస్తున్నారు. ఒక కుటుంబ సమగ్ర వివరాల సేకరణకు గంట నుంచి గంటన్నర సమయం పడుతోంది. సర్వర్‌తో పాటు సాంకేతిక సమస్యలు ఎదురైతే ఇంకా జాప్యం జరుగుతోంది.

✦ సర్వేలో భాగంగా కుటుంబంలో అందరి బయోమెట్రిక్ తీసుకోవాల్సి ఉంటుంది. ఒకే చరవాణి కాకుండా ప్రతి సభ్యుడి చరవాణి నంబర్లు నమోదు చేయాలి. చిన్నారులైతే వారి బయోమెట్రిక్ తప్పనిసరి. కుటుంబ సభ్యులందరూ ఒకచోట అందుబాటులో ఉంటేనే సర్వే ముందుకెళ్లే పరిస్థితి ఉంది. అందుకే ఉదయం 10 గంటల్లోపు.. సాయంత్రం 5 గంటల తర్వాత సచివాలయ ఉద్యోగులు ప్రజల ఇళ్లకు వెళ్లి సర్వే వివరాలు నమోదు చేస్తున్నారు.

ఏకీకృత కుటుంబ సర్వే త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సచివాలయ పర్యవేక్షక అధికారులు వివరించారు.

జిల్లా విద్యార్థికి అరుదైన గౌరవం

పరీక్షా పే చర్చలో రాష్ట్రం నుంచి ఒకే ఒక్కడు

నరసరావుపేట అర్బన్: ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 6న నిర్వహించిన పరీక్షా పే చర్చ కార్యక్రమంలో రాష్ట్రం నుంచి ఒకే ఒక్క విద్యార్థికి అవకాశం దక్కింది. ఆ ఒక్కరూ నరసరావుపేట మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి షేక్ జమీర్ బాషా కావడం గమనార్హం. ప్రధానితో నాలుగు గంటల పాటు సాగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్నాడు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు మంగళవారం రాజధాని అమరావతికి పిలిపించుకుని అభినందించారు. కలెక్టర్ కృతికాశుక్లా కలెక్టరేట్‌కు ఆహ్వానించి చర్చలో పాల్గొన్నందుకు ప్రత్యేక ప్రశంసాపత్రం అందజేశారు. రాష్ట్రీయ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సూచించారు. అతని వెంట పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

కొండవీడు ఉత్సవాల ఆదాయం రూ.15.87 లక్షలు

యడ్లపాడు, న్యూస్‌టుడే: కొండవీడు ఉత్సవాలు విజయవంతమయ్యాయి. అధికారిక గణాంకాల ప్రకారం ఉత్సవాలకు సుమారు 15 వేల మంది హాజరయ్యారు. రెండో రోజు అత్యధికంగా 10 వేల మంది తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా సందర్శకుల సౌకర్యార్థం పలు రకాల సాహస క్రీడలను నిర్వహించారు. ఆ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వానికి రూ.15.87 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. హెలీ రైడ్ సౌకర్యాన్ని 434 మంది సద్వినియోగం చేసుకుని కొండవీడు కోట అందాలను విహంగ వీక్షణం చేశారు.

నేడు అమరావతికి జర్మనీ కాన్సుల్ జనరల్

అమరావతి, న్యూస్‌టుడే: ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హస్పర్ బుధవారం అమరావతిని సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో సమావేశానికి సచివాలయానికి వస్తున్న ఆయన తొలుత అమరావతిని సందర్శిస్తారని అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటలకు విజయవాడలో బయలుదేరి 10.30 గంటలకు అమరావతి చేరుకుని మహాస్తూపాన్ని సందర్శించనున్నారు. ఇతర ప్రదేశాలను సందర్శించి మధ్యాహ్నం ఇక్కడి నుంచి బయలుదేరి వెళతారన్నారు.

ప్రమాదాలకు బాటేసి.. ప్రాణాలు తోడేసి..

రోడ్లపై వాహనాలు నిలిపివేత

✦ శావల్యాపురం మండలం కనమర్లపూడి వద్ద గత నెలలో తండ్రీకుమారులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ రహదారిపై ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొన్నారు. కుమారుడు అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా రోడ్డుపైనే ట్రాక్టర్‌ను నిలపడంతోనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు.

✦ నరసరావుపేట పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డుపై ట్రాక్టర్‌ను నిలిపి ఉంచారు. రాత్రి పూట విధులు ముగించుకుని వస్తున్న యువకుడు వెనుక నుంచి ఢీకొట్టి తీవ్ర గాయాల పాలయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. వారం రోజుల కిందట ఈ ఘటన జరిగింది. పూల కుండీలకు నీళ్లు పోసిన ట్రాక్టర్‌ను రోడ్డుపై ఆపడంతో ఈ ప్రమాదం జరిగింది.

నకరికల్లు వద్ద రోడ్డుపై నిలిపి ఉంచిన ట్రాక్టర్

ఈనాడు, నరసరావుపేట: జాతీయ, రాష్ట్రీయ రహదారులపై వాహనాలను నిలిపివేస్తుండటం ప్రమాదాలకు కారణమవుతోంది. కొందరు నిబంధనలను పాటించకుండా వాహనాల్ని రోడ్లపైన, పక్కన నిలుపుతున్నారు. వేగంగా ప్రయాణించే వాహన చోదకులు గమనించక.. రాత్రివేళ చీకట్లో, పొగమంచు కురిసేటప్పుడు సరిగ్గా కనిపించక వాటిని ఢీకొడుతున్నారు. ఓవర్‌టేక్ చేసే క్రమంలోనూ ప్రమాదాలకు గురవుతున్నారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నా అడ్డుకట్ట వేసే చర్యలు పెద్దగా కనిపించడంలేదు. ఫలితంగా వాహన చోదకులు కొందరు మృత్యువాత పడుతుండగా.. పలువురు క్షతగాత్రులవుతున్నారు. ట్రాఫిక్ నియమాలకు విరుద్ధంగా రహదారులపై వాహనాల్ని నిలిపే వారిపై పోలీసులు చర్యలు తీసుకుంటే ప్రమాదాల్ని అరికట్టే అవకాశం ఉంటుంది.

✦ జాతీయ, రాష్ట్రీయ రహదారుల్లో వాహనాలు ఎక్కువసేపు ఆపి ఉంచకుండా పెట్రోలింగ్ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారని ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని అన్ని పోలీస్ స్టేషన్లకు ఆదేశాలు జారీచేశామని వివరించారు.

రోడ్లపై ఆగి ఉన్న వాహనాలతో జరిగిన ప్రమాదాల్లో ఇలా..

ఏడాది	మృతులు	క్షతగాత్రులు
2023	19	35
2024	22	32
2025	29	37

జాగ్రత్తలు అవసరం

☛ రహదారులపై వాహనాలు ఆపాల్సి వస్తే సమీపంలో తప్పనిసరిగా సూచికలు పెట్టాలి.

☛ బారికేడ్ లాంటివి నిలిపి ఉంచాలి. వాహనం మరమ్మతుకు గురైతే నిలిపి ఉంచినట్లు సూచికలు పెట్టాలి.

☛ వాహనాల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు ఉంచాలి. తద్వారా రాత్రిపూట వాహనాలు ఆపినా వెనుక వచ్చే వారికి స్పష్టంగా కనిపిస్తుంది.

☛ రాత్రిపూట పోలీసులు పెట్రోలింగ్ చేసేటప్పుడు రోడ్డుపై నిలిపి ఉంచే వాహనాల్ని గుర్తించి వెంటనే అక్కడి నుంచి తొలగించే ప్రయత్నం చేయాలి.

యార్డుకు లక్షకు పైగా మిర్చి బస్తాలు

ఈ సీజన్‌లో ఇదే ప్రథమం

మిర్చియార్డు, న్యూస్‌టుడే: గుంటూరు మిర్చియార్డుకు మంగళవారం లక్షకు పైగా మిర్చి బస్తాలు వచ్చాయి. ఈ ఏడాది సీజన్ ప్రారంభమయ్యాక ఈ స్థాయిలో సరకు రావడం ఇదే ప్రథమం. మిర్చి ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు అమ్మకానికి ఆసక్తి కనబరుస్తున్నారు. ఫలితంగా యార్డుకు వచ్చే బస్తాల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. మహాశివరాత్రి పండగ తర్వాత లక్షకు పైగా బస్తాలు వస్తాయని వ్యాపారులు, అధికారులు అంచనా వేశారు. అయితే ఓ రోజు ముందుగానే సరకు పెరిగింది. మంగళవారం రైతులు 1,02,248 బస్తాలను యార్డుకు తరలించారు. అందులో 98,826 బస్తాల విక్రయం జరిగింది. అమ్ముడుపోని మిగిలిన సమయానికి యార్డులో 21,721 బస్తాలు నిల్వ ఉన్నాయి.

❖ ఆర్మూర్ రకం మినహా అన్ని రకాల మిర్చి ధరలు రూ.20 వేలకు పైగానే పలుకుతున్నాయి. దేవనూరు డీలక్స్ ధర అధికంగా రూ.27,000 వరకు ఉండగా.. 341 రకాల మిర్చి ధర రూ.26 వేలు ఉంది. మిగత రకాల మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. తాలు రకాలకు కాస్త మెరుగ్గానే ధరలు లభిస్తున్నాయి. తాలు రకాల గరిష్ఠ ధర రూ.12,500 వరకు ఉంది. గతేడాదితో పోలిస్తే ధరలు పెరగడంతో వచ్చిన సరకులో సగం విక్రయించి కొంత నిల్వ పెట్టేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

16 అర్ధరాత్రి నుంచి అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

మాట్లాడుతున్న జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

గుంటూరు, న్యూస్‌టుడే: ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఈ నెల 16వ తేదీ అర్ధరాత్రి నుంచి ఏఎన్‌యూలో జరగనుందని, ఇందుకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాల్లో ర్యాలీ ఏర్పాట్లపై మంగళవారం సమీక్షించారు. జేసీ మాట్లాడుతూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పురుష అభ్యర్థులు 8,598 మంది పాల్గొంటారన్నారు. ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా సక్రమంగా చేయాలని అధికారులకు సూచించారు. ఆర్మీ రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ రజత్ సువర్ణ మాట్లాడుతూ అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లరికల్/స్టోర్ కీపర్, ట్రేడ్స్‌మెన్ తదితర విభాగాల్లో 10వ తరగతి, 8వ తరగతి విభాగాల్లో రిక్రూట్‌మెంట్ జరుగుతుందన్నారు. శారీరక పరీక్షల్లో భాగంగా పులప్స్, లాంగ్‌జంప్ తదితర అంశాల్లో పరీక్షించి.. అందులో ఎంపికైనవారికి ఎత్తు, బరువు తదితర పరీక్షలు నిర్వహిస్తామన్నారు. తుది పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులకు రెండు, మూడునెలల తర్వాత సులభ వైద్య పరీక్షలు నిర్వహించి, నియామకాలు చేపడతామన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యం 37.14 కోట్లు వసూలు 13.44

ఇదీ ఇంటి పన్ను వసూళ్ల తీరు

నరసరావుపేట, వినుకొండ, న్యూస్‌టుడే

గ్రామాల్లో రక్షిత తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ, సీసీ డ్రెయిన్లు, రహదారులు, మౌలిక వసతుల కల్పనకు ఇంటి పన్ను రూపంలో వచ్చే ఆదాయమే ఆధారం. పల్లె ప్రగతికి దన్నుగా నిలిచే ఇంటి పన్ను వసూళ్లపై క్షేత్రస్థాయి ఉద్యోగులు, పర్యవేక్షక అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నూరు శాతం వసూళ్లతో పౌరసేవల మెరుగుకు అవకాశమున్నా ఆ దిశగా శ్రద్ధ లోపిస్తోంది. మరో 58 రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనుంది.

ఇంటి పన్ను చెల్లించాలంటే గతంలో గ్రామ సచివాలయం (పంచాయతీ భవనం) వరకు వెళ్లాల్సి ఉండేది. స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్లో ఎక్కడి నుంచైనా చెల్లించే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించింది. ఈ విషయమై ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఉద్యోగులు విఫలమయ్యారు. సచివాలయ ఉద్యోగులు, కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి వసూళ్లు చేపడితే ప్రగతి కనిపించే అవకాశం ఉంది.

డివిజన్	పంచాయతీలు	అసెస్‌మెంట్లు	డిమాండ్ (రూ.కోట్లలో)	వసూలు
గురజాల	134	1,23,173	10.97	4.39
నరసరావుపేట	225	1,41,856	12.53	4.67
సత్తెనపల్లి	167	1,34,181	13.63	4.37

☛ జిల్లావ్యాప్తంగా 526 గ్రామ పంచాయతీల పరిధిలోని 3,99,210 అసెస్‌మెంట్ల నుంచి రూ.37.14 కోట్ల ఇంటి పన్ను బకాయిలు వసూలు చేయాల్సి ఉండగా.. ఇప్పటివరకు 13.44 కోట్లు వసూలు చేశారు. ప్రగతి 36 శాతంగా నమోదైంది. స్పెషల్ డ్రైవ్‌తో గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను వసూళ్లలో ప్రగతి సాధిస్తామని డీఎల్‌పీవోలు తెలిపారు.

మల్లన్న మురిసేలా తలపాగా

సంప్రదాయంగా చీరాల వాసి రూపకల్పన

న్యూస్‌టుడే, జాండ్రపేట (చీరాల అర్బన్)

మహాశివరాత్రి రోజు శ్రీశైలంలోని గర్భాలయంపై ఉన్న నవనందులను కలుపుతూ తెల్లని వస్త్రాన్ని చుట్టడంతో పాటు తయారుచేయడం చీరాల వాసికే సొంతం. దాదాపు అయిదు దశాబ్దాలకుపైగా ఈ సంప్రదాయాన్ని పృథ్వీ వంశీయులు కొనసాగిస్తున్నారు. చీరాల మండలం దేవాంగపురి పంచాయతీ హస్తినాపురానికి చెందిన పృథ్వీ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు పాగాను అనువంశికంగా తయారు చేస్తున్నారు. నిరుడు ఆయన చనిపోవడంతో అతని కుమారుడు సుబ్బారావు ఈ సంవత్సరం మగ్గంపై నియమనిష్ఠలతో 300 మూరల పాగా నేశారు. శివరాత్రికి నాలుగు రోజులు ముందుగానే శ్రీశైలానికి తీసుకెళ్తారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాతోపాటు అనేక ప్రాంతాల్లో భక్తులు పాగాను తయారు చేస్తుండటం విశేషం.

పూర్తయిన తలపాగా

మగ్గంపై పాగా నేస్తున్న సుబ్బారావు

ఆ నెలలో అంకురార్పణ

కార్తిక మాసం అంటే పరమశివునికి అత్యంత ప్రీతి. ఆ నెల ప్రారంభం రోజున పాగా తయారీకి అంకురార్పణ జరుగుతుంది. దీనికి ముందు స్వామికి ప్రత్యేక పూజలు చేస్తారు. దీన్ని తయారు చేసే రోజుల్లో మాలధారణ స్వాములు ఆచరించే నియమాలు పాటిస్తారు. ఇలా మహాశివ రాత్రికి పది రోజుల ముందు వరకు దీని తయారీ కొనసాగుతుంది.

లింగోద్భవ సమయంలో..

శ్రీశైలంలో మహాశివరాత్రి రోజు లింగోద్భవ సమయంలో ప్రధాన ఆలయంలోని అన్ని దీపాలు ఆపేస్తారు. ఆ సమయంలో దిగంబరుడైన సుబ్బారావు తాను తయారు చేసిన, ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన తెల్లని వస్త్రాన్ని (పాగా) స్వామివారి ఆలయ శిఖరం నుంచి దిగువనున్న నవనందులను కలుపుతూ చుడతారు. భక్తుల శివ నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగుతుండగా ఈ క్రతువు పూర్తి చేస్తారు. ఆ తర్వాత గుడిలోని దీపాలు వెలిగించడంతో భక్తులు పాగాను దర్శించుకుంటారు. అనంతరం ఆది దంపతుల కల్యాణం నిర్వహిస్తారు. స్వామి పెండ్లికుమారుడి అలంకరణలో భాగంగానే శివనామాలు పోలిన తెల్లటి వస్త్రాన్ని అలంకరించడమే తలపాగా ధరింపజేసినట్లు భక్తులు భావిస్తారు.

ప్రభల తరలింపులో జాప్యం వద్దు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: మహాశివరాత్రికి ప్రభలు ఉదయం 11 గంటలలోపే సన్నిధానం (ప్రభల ప్రాంగణం) చేరుకునేలా చూడాలని పోలీసులను కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే కోటప్పకొండ తిరునాళ్లలో ట్రాఫిక్ నిర్వహణపై ఎస్పీ బి.కృష్ణారావుతో కలిసి ఆమె కలెక్టరేట్లో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. తిరునాళ్ల రోజు పోలీసులు తీసుకునే చర్యల్ని మ్యాప్ ద్వారా ఎస్పీ వివరించారు. 14వ తేదీ రాత్రి ఒంటి గంట నుంచే దైవ దర్శనాలు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. కొండపైకి 120 బస్సులు నడపాలని.. షిఫ్టుల వారీగా సిబ్బందిని, అదనపు బస్సులను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారిని ఆదేశించారు. నరసరావుపేట, చిలకలూరిపేట వైపు నుంచి వచ్చే బస్సులకు ఆయా దారుల్లో వేర్వేరు బస్టాండ్లు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. డ్రోన్లు, సీసీటీవీలతో కొండ ప్రాంగణాన్ని నిత్యం పర్యవేక్షించాలన్నారు. కొండపై నిర్మించిన నూతన మొబైల్ టవర్ ట్రయల్ రన్ పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమీక్షలో కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు తదితరులు

వీఐపీ దర్శన ఆన్‌లైన్ టికెట్లకు స్పందన

ఈనాడు, నరసరావుపేట: కోటప్పకొండ తిరునాళ్ల వీఐపీ దర్శన ఆన్‌లైన్ టికెట్లకు మంచి స్పందన లభించింది. మొదటిరోజు మంగళవారం రెండు వేలు విక్రయమైనట్లు అధికారులు తెలిపారు. మహాశివరాత్రి రోజు కొండపై రూ.300 వీఐపీ, రూ.200 శీఘ్ర దర్శనం, రూ.100 టికెట్లతో ప్రత్యేక దర్శనం కల్పించనున్నారు. ఇందుకు దేవాదాయ శాఖ మంగళవారం నుంచి ఆన్‌లైన్లో టికెట్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది వరకు వీఐపీ దర్శన టికెట్లు లేవు. ఉచిత వీఐపీ పాస్‌లు మాత్రమే ఉండేవి. ఏపీటీ ఈఎంపీఎల్ఈఎస్.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఈ నెల 14 వరకు టికెట్లు బుక్ చేసుకోవచ్చని ఆలయ అధికారులు తెలిపారు.

గుండెను చూశాం.. మెదడును తాకాం!

పిల్లలను ఆకట్టుకుంటున్న జీఎంసీ రాష్ట్రస్థాయి మెడికల్ ఎగ్జిబిషన్

ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో గాయాలకు కుట్లు ఎలా వేస్తారో నమూనాపై నేర్పుతున్న జీఎంసీ విద్యార్థులు

ఈనాడు, అమరావతి

గుండెను చూశారు.. మెదడును తాకారు.. ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం పనితీరును వివరణాత్మకంగా తెలుసుకోవడంతో పాటు మృతదేహాల (కెడావర్ల) భాగాలపై వైద్య విద్యార్థుల అభ్యాసాన్ని నేరుగా పరిశీలించారు. గాయాలకు కుట్లు ఎలా వేస్తారు.. అవి చర్మాన్ని ఎలా అతికిస్తాయో స్వయంగా గమనించారు.. ఇలా మానవ శరీర నిర్మాణానికి సంబంధించి ఎన్నో ఆసక్తికర విషయాలను తెలుసుకుంటున్నారు చిన్నారులు. గుంటూరులోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వారం రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మెడికల్ ఎగ్జిబిషన్ ఇందుకు వేదికైంది. నిత్యం 2 వేల మంది వరకు సందర్శిస్తుండగా.. ఇందులో ఎక్కువమంది ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన చిన్నారులే. మంగళవారంనాటికి 14 వేల మంది ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. చిన్నారులు తమ ఆనందాన్ని, అనుభూతిని 'ఈనాడు'తో పంచుకున్నారు.

మానవ అవయవాలు ఎలా పనిచేస్తాయి. అవి పాడైనప్పుడు ఎలాంటి ఆపరేషన్లు చేస్తారో తెలుసుకున్నా. 2 నెలల పిండం నుంచి రెండేళ్ల శిశువు మృతదేహాలు చూశా. కొన్ని మైండ్ గేమ్స్‌లో పాల్గొన్నా. మనం ఆరోగ్యంగా ఎలా ఉండాలి. ఎందుకు ఉండాలో అర్థమైంది. **- మహేష్‌బాబు, హిలియోస్ పాఠశాల, చిలకలూరిపేట**

తెలియని ఎన్నో విషయాలు ఇక్కడ తెలిశాయి. బ్లడ్‌డోనేషన్, మత్తు ఎలా ఇస్తారు. గుండె, ఊపిరితిత్తులు ఎలా కాపాడుకోవాలి. వీటి కోసం పనిచేసే యంత్రాల పనితీరు చూశాం. మెదడుకు శస్త్రచికిత్స చేసేటప్పుడు ఎందుకు మత్తు ఇవ్వరో చక్కగా వివరించారు. **- దివ్య, అశ్వినీలత, ప్రియాంక, సెయింట్ మేరీ కాలేజీ, చేబ్రోలు**

పుర్రెలు, అస్థిపంజరాలు, వెన్నెముక చూశా. అమ్మ కడుపులో బిడ్డ ఎలా ఉంటుందో అనేక దశల్లో చూపించడం బాగుంది. ఊపిరితిత్తులు, మెదడు ఎలా ఉంటాయో తెలుసుకున్నా. డీకంపోజ్ అయితే మెదడు ఎలా ఉంటుందో బాగా చెప్పారు. కొన్ని మైండ్ గేమ్స్ ఆడి బ్యాడ్జి గెలుచుకున్నా. **- అర్షద్, శ్రీవెంకటేశ్వర బాలకుటీర్, గుంటూరు**

ఏపీఆర్‌జేసీలో విద్యార్థుల గొడవ

జూనియర్లపై సీనియర్ల దాడి

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్‌లోని ఏపీఆర్‌జే కళాశాలలో సోమవారం అర్ధరాత్రి విద్యార్థుల మధ్య ఘర్షణ చెలరేగింది. జూనియర్లపై సీనియర్లు రాళ్లతో దాడి చేయడంతో అయిదుగురికి గాయాలయ్యాయి. ఏపీఆర్‌జేసీలో గత ఆదివారం సీనియర్ల వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఇందులో ఇద్దరు విద్యార్థుల మధ్య వివాదం తలెత్తింది. దీన్ని మనసులో పెట్టుకున్న ద్వితీయ సంవత్సర విద్యార్థి తోటి విద్యార్థులతో కలిసి అర్ధరాత్రి వేళ జూనియర్లపై ఒక్కసారిగా దాడికి దిగారు. రాళ్లతో దాడి చేశారు. దీంతో మొదటి సంవత్సరం సీఈసీ విద్యార్థి వెంకటేశ్వర్లునాయక్ కంటికి బలమైన గాయమైంది. అతడికి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స అనంతరం గుంటూరు శంకర్ నేత్రాలయానికి తరలించారు. మరో నలుగురు చంద్రశేఖర్, శ్రీనివాస్, యశ్వంత్, నిరంజన్‌కుమార్‌ల తలలకు గాయాలయ్యాయి. వారిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. మరికొందరికి కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. ఆ సమయంలో అడ్డు వచ్చిన ఓ అధ్యాపకుడికి గాయాలైనట్లు తెలిసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంతో చరిత్ర కలిగిన ఏపీఆర్‌జేసీలో విద్యార్థులు ఘర్షణకు దిగడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యవేక్షణ లోపంతోనే జరిగినట్లు చర్చించుకుంటున్నారు. విజయపురిసౌత్ ఎస్సై అశోక్ కళాశాలకు చేరుకుని గొడవకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను విచారించి కౌన్సెలింగ్ ఇచ్చారు. దీనిపై ప్రిన్సిపల్ సరోజిని మాట్లాడుతూ ఆహార పదార్థాలు వడ్డించే సమయంలో ఓ విద్యార్థికి రెండు అరటిపండ్లు ఇవ్వడంతో వివాదం నెలకొని ఘర్షణకు దారి తీసినట్లు తెలిపారు. గాయపడిన విద్యార్థులను ఆసుపత్రులకు తరలించి చికిత్స చేయిస్తున్నట్లు చెప్పారు.

వెంకటేశ్వర్లు నాయక్ కంటి వద్ద గాయం

గాయపడిన విద్యార్థులను వాహనంలో తరలిస్తూ..

సీడీఈలో 23 కొత్త కోర్సులు

మార్చి 25లోపు దరఖాస్తులకు అవకాశం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్యా కేంద్రం (సీడీఈ)లో 23 పీజీ కోర్సుల నిర్వహణకు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో(డెబ్) అనుమతి ఇచ్చిందని సంచాలకులు ఆచార్య వెంకటేశ్వర్లు మంగళవారం చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు మార్చి 25లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పీజీ ఆర్ట్స్‌లో ఎంఏ ఆంగ్లం, హిందీ, తెలుగు, సంస్కృతం, ఎకనమిక్స్, హిస్టరీ పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, సోషల్‌వర్క్, జర్నలిజం, ఎంకామ్ అకౌంట్స్, బ్యాంకింగ్, ఎంబీఏ అనుబంధ కోర్సులు, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, సైన్స్ విభాగంలో ఎమ్మెస్సీ బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణితం, గణాంకాలు, కంప్యూటర్ సైన్స్, 8 ఎంసీఏ అనుబంధ కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

ఆచార్య వెంకటేశ్వర్లు, సీడీఈ, సంచాలకులు

మార్చి 8న ఎంసీఏ, ఎంబీఏ ప్రవేశ పరీక్ష

సీడీఈ పరిధిలోని ఎంసీఏ, ఎంబీఏ కోర్సుల్లో చేరే విద్యార్థులకు మార్చి 8న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు సంచాలకులు ఆచార్య వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కోర్సుల్లో చేరే విద్యార్థులు డిగ్రీ పూర్తి చేయాలని.. ఇంటర్, డిగ్రీల్లో గణితం కచ్చితంగా చదివి ఉండాలనే నిబంధన విధించామన్నారు. ఎంబీఏ ఫైనాన్స్, మార్కెటింగ్, హెచ్ఆర్ఎం, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ మేనేజ్‌మెంట్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ట్రావెల్ టూరిజం మేనేజ్‌మెంట్, బిజినెస్ ఎనలటిక్స్, ఐబీ మేనేజ్‌మెంట్ కోర్సులు ఉన్నాయని వీటిలో రెండింటిని మాత్రమే ఎంచుకోవాలనే నిబంధన విధించామన్నారు. ఏపీ ఐసెట్ 25లో ర్యాంకులు సాధించిన అభ్యర్థులు నేరుగా కోర్సులో చేరవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

పూర్వవైభవం తీసుకొస్తాం

దూరవిద్యా కేంద్రానికి పూర్వ వైభవం తీసుకొస్తామని సంచాలకులు ఆచార్య వెంకటేశ్వర్లు అన్నారు. దూరవిద్యా పరీక్షల్లో చూచిరాతకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నామన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏదైనా కేంద్రంపై ఆరోపణలు వస్తే వెంటనే రద్దు చేస్తున్నామని తెలిపారు.

(c) eenadu

ఫార్మర్ యాప్‌లో నమోదు తప్పనిసరి

రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు

నూజెండ్ల, న్యూస్‌టుడే: ఏపీ ఏఐ ఎంఎస్ యాప్‌లో రైతుల వివరాలు కచ్చితంగా నమోదు అవుతున్నా యని జిల్లా వ్యవసాయాధికారి జగ్గా రావు అన్నారు. చింతలచెరువు పంచాయతీలో ఆయన మంగళ వారం పర్యటించి రైతులతో మాట్లా డారు. రైతు భూమి, పంట వివ రాలు ప్రభుత్వ రికార్డుల్లో నమోదవ్వ తాయని రైతులకు వివరించారు. యాప్ డౌన్‌లోడ్ చేసి చూపించారు. ప్రభుత్వం కల్పి స్తున్న పథకాల ప్రయోజనాలు వివరించారు. పంట నష్టపరిహారం, బీమా, రాయితీ ప్రభుత్వ పథకాలు సులభంగా పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులకు ఒకే గుర్తింపుతో అన్ని వ్యవసాయ సేవలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ఈ-పంట నమోదు తప్పనిసరి అన్నారు. దీని ద్వారా ప్రకృతి విపత్తుల సమయంలో నష్టప రిహారం పొందడానికి అవకాశం ఉన్నట్లు గుర్తించాలన్నారు. రైతులు సాగు చేసిన మిరప పంటను పరిశీలించారు. పంటలో త్రిప్స్, మైట్స్ వల్ల నష్టం, నివారణ చర్యలను రైతులకు తెలియజేశారు. మారుతున్న కాలంతో పాటు రైతులు మారాల్సిన అవసరాన్ని తెలుసుకో వాలన్నారు. ఏడీఏ రవికుమార్, ఏవో ఆంజనేయులు నాయక్ సిబ్బంది ఉన్నారు.

సాగర్ విమానాశ్రయం పరిశీలన

విమానాశ్రయంలో ఢిల్లీ అధికారులు

విజయపురి సౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ విజయపురిసౌత్ వద్ద ఉన్న విమానా శ్రయాన్ని ఢిల్లీకి చెందిన ఎయిర్‌పోర్ట్ ఉన్నతాధికారులు మంగళవారం పరిశీలిం చారు. జలవిహార్ ద్వారా ప్రభుత్వం సాగర్ విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించిన విషయం విది తమే. ఈ మేరకు ఎయిర్‌పోర్ట్ స్పానర్ డిజైన్ కన్సల్టెంట్ సీఈఓ విక్రమ్ కుమార్ కర్, గ్రాండ్ థార్టన్ అసిస్టెంట్ మేనేజరు ఆయుషి రాయ్ తదితరులు రన్‌వే, పరిసర ప్రాంతాలు, సాంకే తిక అవకాశాలను పరిశీలించారు. విమానాశ్రయంలో పైలెట్ శిక్షణ కేంద్రం గురించి ఆడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్ర, విద్యుత్తు ఏఈ కోటేశ్వరరావు, రెవెన్యూ శాఖ అధికారులు ఉన్నారు.

'పంజాబీ'పై పట్టు సాధించేలా!

పీఎంశ్రీ పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ

దేవరంపాడు ఆదర్శ పాఠశాలలో పంజాబీ అక్షరాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పంజాబీ భాషను చిన్నారులు ఇష్టంగా నేర్చుకుంటున్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా పీఎంశ్రీ పాఠశాలల్లోని విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం పంజాబీ భాషను నేర్పిస్తోంది. చిన్నారుల్లో దేశ భక్తి భావం, పరస్పర గౌరవం, జాతీయ సమైక్యత బలపడేలా ఆ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ఇక్కడి విద్యార్థులకు తెలియజేస్తున్నారు.

★ జిల్లాలో మూడు విడతల్లో 44 పాఠశాలల్ని పీఎంశ్రీ కింద ఎంపిక చేసి కేంద్ర ప్రభుత్వం అభి వృద్ధి చేస్తోంది. వీటిలో సింహభాగం జడ్పీ ఉన్నత పాఠశాలలే. ఏపీ ఆదర్శ, సంక్షేమ విద్యా లయాలు, కేజీబీవీలు కొన్ని ఉన్నాయి. 44 పాఠశాలల్లో పంజాబీ భాషను పిల్లలకు నేర్పడం, అక్కడి సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసే కార్యక్రమాల నిర్వహణకు ఒక్కో పాఠశాలకు రూ.25 వేలు చొప్పున నిధులను కేంద్రం కేటాయించింది.

★ ఆరు, ఏడు తరగతుల విద్యార్థులకు ప్రత్యే కంగా పంజాబీ భాషను నేర్పిస్తున్నారు. ప్రత్యే క పుస్తకాలను వినియోగిస్తున్నారు.

★ సులువుగా నేర్చేలా వీడియోలను తయారు చేసి కేంద్ర ప్రభుత్వం పీఎంశ్రీ బడులకు పంపిం చింది. వాటిని తెరపై ప్రదర్శిస్తున్నారు. నకరి కల్లు మండలం దేవరంపాడు ఏపీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు పంజాబీ భాషను నేర్చించడంలో ముందంజలో ఉంది.

★ పంజాబ్ రాష్ట్రానికి చెందిన ప్రత్యేక వంట కాలతో ఫుడ్ ఫెస్ట్, వస్త్రధారణ, పాటలు, నృత్యాలు, ఆటలు, సంభాషణ లఘునాటికలు ప్రదర్శిస్తు న్నారు. వివిధ పోటీలు నిర్వహించి ప్రతిభావంతు లకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నారు.

పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా అవసరం


మాట్లాడుతున్న ఎస్పీ కృష్ణారావు

మల్లమ్మ సెంటర్ (నరసరావు పేట), న్యూస్‌టుడే: పాత నేరస్థు లపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళ వారం జరిగిన నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ మాదక ద్రవ్యాలు, మహిళ లకు సంబంధించిన కేసుల్లో పెండింగులో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్లను తక్షణమే అమలు చేయాలన్నారు. అదృశ్యం కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. హత్యలు, అత్యాచా రాలు, ఆస్తి సంబంధిత కేసుల్లో నిర్దేశిత గడు వులోపు విచారణ పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల కేసుల్లో పదేపదే నేరాలకు పాల్పడే వ్యక్తులపై పీడీ, ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకో వాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. వేగ నియంత్రణ, ట్రాఫిక్ సూచనల కోసం 'స్టాప్ బోర్డులు' ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, వృత్తి నైపుణ్యాన్ని ఉపయోగించి కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ నేరాల నియంత్రణపై దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ జె.వి.సంతోష్, ఏఆర్ అదనపు ఎస్పీ సత్తిరాజు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఎన్‌ఈసీలో తగ్గేదేలే

ఆటలాడుతున్న విద్యార్థులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నరస రావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో 'ఈజీవీ తగ్గే దేలే స్టూడెంట్ స్పెషల్' కార్యక్రమం చిత్రీకరణ సందర్భంగా విద్యార్థులు సందడి నెలకొంది. గోపిక ప్రొడక్షన్స్ సంస్థ ఆధ్వర్యంలో రూపొందు తున్న 'తగ్గేదేలే స్టూడెంట్ స్పెషల్' 150వ ధారావాహిక పూర్తి చేసుకుంది. కార్యక్రమానికి యాంకర్‌గా వ్యవహరి స్తున్న రవి కళాశాలలో విద్యార్థులతో మంగళవారం ఆటలాడించారు. వారిలోని ప్రతిభను వెలికితీసేలా కార్యక్రమాలు సాగాయి. ఆటల్లో గెలిచిన వారికి బహు మతులు అందజేశారు. విద్యార్థులు ఉత్సా హంగా నృత్యాలు చేశారు. కళాశాలలో ఆయిదు రోజుల పాటు 18 ధారావాహికలు చిత్రీకరించను న్నట్లు నిర్వాహకులు తెలిపారు.

తితిదేకు రూ.10 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు గుంటూరుకు చెందిన ఎన్. సుధారాణి రూ.10,01,116 విరాళంగా అంది చారు. ఈ మేరకు మంగళవారం స్వామి తితిదే అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్యచౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఆమె వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు. దాతలను అదనపు ఈవో అభినందించారు.

హోంగార్డుల కుటుంబాలకు అండగా ఉంటాం

చెక్కు అందిస్తున్న అదనపు ఎస్పీ సంతోష్

మల్లమ్మ సెంటర్(నరస రావుపేట), న్యూస్‌టుడే: నిరంతరం ప్రజా క్షేమ స్ఫూర్తితో పాటుపడే హోంగా ర్డుల కుటుంబాలకు అండగా ఉంటామని అద నపు ఎస్పీ జె.వి.సంతోష్ అన్నారు. నరసరావుపేట ఇంటెలిజెన్స్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ గతేడాది ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన షేక్ ఖాసిం అలీ భార్య షర్మిలకు రూ.10.35 లక్షల చెక్కును మంగళ వారం అందజేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రజల సంరక్షణ, భద్రతకు నిరంతరం శ్రమించే పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిం చాలన్నారు. ఆయన వెంట బి-సెక్షన్ సూపరిం టెండెంట్ షేక్ ఎండీ షఫీఉల్లా ఉన్నారు.

కేంద్రీయ విద్యాలయానికి స్థల పరిశీలన

పాఠశాలలో పరిశీలిస్తున్న జేసీ సంజనా సింహ తదితరులు

మాచర్ల పట్టణం: రానున్న విద్యా సంవత్సరంలో కేంద్రీయ విద్యా లయంలో తర గతులు ప్రారం భిస్తామని జిల్లా జాయింట్ కలె క్టర్ సంజనా సింహా తెలి పారు. మంగళ వారం మాచర్ల బైపాస్ ప్రాంతంలోని ప్రభుత్వ భూమి 4.56 ఎకరాలను పరిశీలించారు. త్వరలో భవన నిర్మా ణాలు చేపడతామన్నారు. తొలుత పీడబ్ల్యూడీ కాలనీ లోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలోని గదుల్లో తర గతులు ప్రారంభిస్తామని ఆమె తెలిపారు. నూతన భవనం పూర్తయ్యాక అక్కడికి మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దారు కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, ఎంఈవోలు సురేష్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నైపుణ్యం వెలికితీయడానికి క్రీడా పోటీలు

నరసరావుపేట (క్రీడలు), న్యూస్‌టుడే: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిభ గల యువ క్రీడాకారులను (బాల, బాలికలు) గుర్తించి వారిలో క్రీడా నైపుణ్యం వెలికితీ యడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, ప్రతి నెల క్రీడా పోటీలు నిర్వహించేందుకు శాప్ లీగ్స్ స్పోర్ట్స్ క్యాలెండర్-2026 విడుదల చేసిందని జిల్లా క్రీడా భివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి మంగళవారం తెలి పారు. ఈ లీగ్ పోటీలు జిల్లా, రాష్ట్ర స్థాయిలో 31 ప్రాధాన్యత గల క్రీడా విభాగాల్లో ఉంటాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అత్యుత్తమ శాప్ క్రీడా శిక్షణ కల్పించి వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించడమే శాప్ లీగ్స్ ముఖ్య ఉద్దేశమన్నారు.

చదరంగం, సైక్లింగ్ విభాగాల్లో..

కలెక్టర్, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆదేశాలతో శాప్ లీగ్స్‌లో భాగంగా రెండు క్రీడాంశాల్లో నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో పోటీలు నిర్వహించనున్నారు. ఈనెల 17న చదరంగం, 24న సైక్లింగ్ విభాగాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి తెలిపారు. విజేతలైన చెస్ క్రీడాకా రులు ఫిబ్రవరి 21, 22 తేదీల్లో తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు, సైక్లింగ్ విభాగంలో గెలుపొందిన వారు ఫిబ్రవరి 28, మార్చి 1న తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామన్నారు.

నమోదు తప్పనిసరి

క్రీడా పోటీల్లో పాల్గొనే వారంతా శాప్ వెబ్‌సైట్‌లో వ్యక్తి గత వివరాలు, జిల్లా, క్రీడావిభాగం, కేటగిరీ వారీగా ఓపెన్ రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు చేసుకోవాలి. అలా చేసుకున్న క్రీడాకారులు మాత్రమే పోటీల్లో పాల్గొంటారని ఆయన వివ రించారు. గెలుపొందిన క్రీడాకారులకు క్రీడా శాప్ ద్వారా ప్రశంసాపత్రాలు జారీ చేస్తారన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడా కారులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.స్పోర్ట్స్.ఏపీ.జీవోవి.ఇన్ లో నమోదు చేసుకోవా లన్నారు. మరిన్ని వివరా లకు 8712622574 నంబ రులో సంప్రదించాలన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.ల్లో)

వేటపాలెం: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 120, లిఫ్టింగ్ ధర - 147, చికెన్ విత్‌స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

స్టువర్ట్ పురం/ చీరాల: లిఫ్టింగ్ ధర -120 లిఫ్ట్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 248 చికెన్ స్కిన్‌లెస్ - 258.

ప్రజాప్రయోజనానికి పెద్దపీట

వినుకొండ, న్యూస్‌టుడే: బ్యాంకులు ఫైనాన్షియల్ సూపర్ మార్కెట్‌లుగా మారా యని వ్యాపారంతో పాటు ప్రజాప్రయోజన పథకాలు అమలు చేస్తున్నాయని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ సుభాష్ అన్నారు. పల్నాడు రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం రుణ వితరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ చిరు వ్యాపారులకు సులభతరంగా రుణాలు ఇవ్వడంతో పాటు గృహాలకు సోలార్ ఏర్పాటు చేసుకునే వారికి 6.5శాతం తక్కువ వడ్డీకి ఇస్తున్నట్లు తెలిపారు. పీఎంఈ జీపీ, విశ్వకర్మ వంటి రుణాలకు విధి విధానాలను తెలుసుకొని కొత్త యూనిట్లకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో ఏడు శాఖల ద్వారా రూ.10.50 కోట్ల రుణాలు పంపిణీ చేశారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మరియు మా జోనల్ కార్యాలయం చిరునామా, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034 మరియు బ్రాంచ్ ఆఫీస్ : సత్తెనపల్లి వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు రుణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	ఎన్‌పిఎ తేది 31-05-2020	డిమాండ్ నోటీసు తేది 18.11.2025
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. STNLITF1901030005, తేది: 05.01.2019 1) శ్రీనివాస రెడ్డి కల్లి, తండ్రి : వెంకట రామి రెడ్డి కల్లి, డి నెం.1-9, 75 తాళ్లూరు పోస్ట్, పెదకూరపాడు మం, పల్నాడు జిల్లా-522436. 2) అరుణ కల్లి, భర్త : శ్రీనివాస రెడ్డి, డి నెం.1-9, 75 తాళ్లూరు పోస్ట్, పెదకూరపాడు మం, పల్నాడు జిల్లా-522436. 3) సుబ్బారెడ్డి గాడికోయ్య, తండ్రి : లింగారెడ్డి గాడికోయ్య, డి నెం.3-29, పాకలపాడు, పోస్ట్ సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా-522403.	ఋణం మొత్తం రూ. 14,00,000/- (పద్నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ. 55,06,207/- (యాభై ఐదు లక్షల ఆరు వేల రెండు వందల ఏడు రూపాయలు మాత్రమే) తేది.18.11.2025 నాటికి

ఋణ ఖాతా నెం.STNLITF1901030005 - పెదకూరపాడు ఎస్ఆర్ఓ డాక్యుమెంట్ నెం.2060/2017 ప్రకారం శ్రీనివాస రెడ్డి కల్లి గారికి చెందిన స్థిరాస్తి వివరములు :

ఇంతకుముందు గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు, నరసరావు పేట రిజిస్ట్రేషన్ జిల్లా, పెదకూరపాడు సబ్-జిల్లా, పెదకూరపాడు మండలం, 75 తాళ్లూరు గ్రామపంచాయతీ ఏరియా, 75 తాళ్లూరు గ్రామం, డి నెం.77/A1 నందు ఎ.2.45 సెంట్లలోని విస్తీర్ణం 211 చ॥గ॥లు లేదా 177.24 చ॥మీ॥లలోని ఇంటి స్థలం మరియు RCC రూఫ్ ఇల్లు మరియు ACC షీట్ రూఫ్ డోర్ నెం.1-9 మరియు అసెస్మెంట్ నెం.9 తో కలదు. హద్దులు: తూర్పు: జిల్లా పరిషత్ రోడ్ - 41 అ॥లు, దక్షిణం: కీసర వెంకట రెడ్డి గారి ఇల్లు- 46 1/2 అ॥లు, పడమర: మల్లెల సుబ్బయ్య ఇతరులు యొక్క స్థలం - 40 1/2 అ॥లు, ఉత్తరం: జొన్నల చంద్ర శేఖర్ రెడ్డి గారి ఇల్లు - 46 1/2 అ॥లు.

పైన చెప్పబడిన విస్తీర్ణం 211 చ॥గ॥లు లేదా 177.24 చ॥మీ॥లలోని ఇంటి స్థలం మరియు RCC రూఫ్ ఇల్లు మరియు ACC షీట్ రూఫ్ డోర్ నెం.1-9 మరియు అసెస్మెంట్ నెం.9 తో కలదు. (పెదకూరపాడు ఎస్ఆర్ఓ డాక్యుమెంట్ నెం.2060/2017 కి సంబంధించినది).

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులను (వర్తించు చోట్లల్లా) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూర్డు క్రెడిటార్ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఆయా చట్టాల క్రింద చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. సదరు ఋణగ్రహీతలు, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా నోటీసులో తెలిపిన ఆస్తులను అమ్మకం, లీజు లేదా మరేదైనా బదిలీ చేయకూడదు.

ప్రదేశం : గుంటూరు — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

(నోటీసు పాఠం పై నోటీసు వలెనే; బ్రాంచ్ ఆఫీస్ : చిలకలూరిపేట)

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	ఎన్‌పిఎ తేది 31-01-2021	డిమాండ్ నోటీసు తేది 10-12-2025
ఋణ ఖాతా నెం. CHLPTTF1804270005, తేది: 30-04-2018 1) గోనుగుంట్ల శ్రీనివాసరావు, తండ్రి : ఆంజనేయులు, డి.నెం.5-71/2, ఎడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా-522233. 2) గోనుగుంట్ల శిరీష, భర్త : రామ శ్రీనివాసరావు, డి.నెం. 5-71/2, ఎడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా-522233. 3) రావిక్రింద వెంకటరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, డి.నెం.3-130/1, కొత్తూరు, ఎడ్లపాడు, గుంటూరు-534002.	ఋణం మొత్తం రూ. 15,00,000/- (పదిహేను లక్షల రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ. 36,66,571/- (ముప్పై ఆరు లక్షల అరవై ఆరు వేల ఐదు వందల డెబ్బై ఒక రూపాయలు మాత్రమే) తేది 10-12-2025 నాటికి

గోనుగుంట్ల రామ శ్రీనివాస రావు గారికి చెందిన స్థిరాస్తి వివరములు :

గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, ఎడ్లపాడు మండలం, ఎడ్లపాడు గ్రామపంచాయతీ పరిధి, ఎడ్లపాడు గ్రామం, డి.నెం.267, 4వ బ్లాక్ లోని విస్తీర్ణం 358 చ॥గ॥లు లేదా 300.72 చ॥మీ॥ల ఇంటి స్థలం మరియు RCC రూఫ్ భవనం డోర్ నెం.4-249 మరియు అసెస్మెంట్ నెం.464 తో కలదు. హద్దులు: తూర్పు, దక్షిణం, పడమర, ఉత్తరం — 72.11 అ॥లు. (ఈ ఆస్తి S.R.O. చిలకలూరిపేట యొక్క డాక్యుమెంట్ నెం.941/1985కి సంబంధించినది).

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులను (వర్తించు చోట్లల్లా) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

ప్రదేశం : గుంటూరు — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

91.9FM Vijayawada — ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్). ✆ 81422 92071.

JOBS

TECHNICAL Skills Nerchukoni Job lo set avvali anukone vallaku sada avakasam. Training period 1 month. if you are ready to join Job after Course. No Interview. More detailes Contact: 8712625322 in between 8 am to 9 am. Limited Seats only.

We are hiring-USA Counselor 1.Student Counseling. 2.University Admissions &Visa Guidance &Excellent English, Comm. Skills, Int. Candidates Ladies Only. Gnt. +91 7780781382.

TATA కంపెనీలో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్ లీడర్లు కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. ✆ 99089 85109.

గుంటూరులో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు MBA, B.Tech చేసి మార్కెటింగ్‌లో అనుభవం కలిగిన M/F కావలెను. Ph. No. 90000 13471, 94932 41199.

అకౌంటెంట్ (M/F) కావలెను. తెనాలిలోని ప్రముఖ జ్యూయలరీ షాపు కొరకు Tallyలో అనుభవం ఉన్నవారు మాత్రమే సంప్ర॥ ✆ 98665 57722.

గుంటూరు హౌసింగ్ బోర్డు మామిడి కళ్యాణ మండపం నందు గుమస్తా కావలెను. వయస్సు: 30 సం॥-40 సం॥లోపు. ఉ. 9 గంటల తరువాత. సంప్ర॥ 9441435555.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్(50), టెలీకాలర్స్(10), DDOలు(10) కావలెను. ✆ 78010 32689.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. లక్ష్మీపురం మెయిన్‌రోడ్‌లో పని చేయుటకు, 12 గం॥లు డ్యూటీ, జీతం: 13000/-, వివరాలు: 7288004466

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

Union Bank of India — చిలకలూరిపేట బ్రాంచి-00771

సుబ్బయ్య తోట, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా-522616. ఫోన్: 9324800771

Email : ubin0800775@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ సహపూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిలకలూరిపేట బ్రాంచి వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి లాంఛనాత్మక స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము, కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిలకలూరిపేట బ్రాంచి వారిచే ఇ-వేలం" ద్వారా ది.27-02-2026న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది, రిజర్వుధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

ఇ-వేలం తేది మరియు సమయం : 27-02-2026 ఉ॥ 12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ లు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపుతో)

ఋణగ్రహీత(లు)/సహపూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1.మెస్సర్స్ షమంత గ్రానైట్స్ & ఎక్స్‌పోర్ట్స్, శ్రీమతి గోపాలం పుష్పవతి, భర్త: మల్లేశ్వరరావు, సర్వే నెం.172/2, గోపాలంవారిపాలెం గ్రామం, రాజాపేట గ్రామ పంచాయతీ, చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522324.

బకాయి మొత్తం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము ది.30-09-2025 నాటికి రూ.1,24,57,355/- (అక్షరాల ఒక కోటి ఇరవై నాలుగు లక్షల యాభైఏడు వేల మూడు వందల యాభైఐదు రూపాయలు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు: (ది.20-09-2018 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.6265/2018 ప్రకారం) ఆంధ్రప్రదేశ్-522324, పల్నాడు జిల్లా-522616, చిలకలూరిపేట మండలం, రాజపేట గ్రామపంచాయతీ, గోపాలంవారిపాలెం గ్రామము, సర్వే నెం.172/2 నందు శ్రీమతి గోపాలం పుష్పావతి, భర్త: మల్లేశ్వరరావుకు చెందిన ఎ.1.34 సెంట్లు లేదా 6485.60 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము మరియు అందులోని ఎసి షీట్ రూఫ్ షెడ్స్ కలుపుకొని ఫ్యాక్టరీ బిల్డింగ్ మరియు ఆర్‌సిసి రూఫ్ ఆఫీస్ బిల్డింగ్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: సర్కారు డొంక, దక్షిణం: పంచాయతీ వారి భూమి, పడమర: మాలెంపాటి నరసింహారావు; ఉత్తరం: మాలెంపాటి రామచంద్రరావు మొ॥ వారి భూమి.

MACHINERY & EQUIPMENT:

I. Automatic Vetical Bridge Type Multi Block Cutting Machines 14 blades,
II. Gantry Crane 60 ton capacity
III. Wire Saw Machine
IV. Air Compressor with all Accessories
V. Line Polishing Machine - China Make 16 Heads
VI. Pump Sets (Monobloc)
VII. Pipelines
VIII. Electrical transformer - 400 KVA, Switch Yard, Cables, Control Panel, Controls, Etc.

రిజర్వు ధర: రూ.1,24,11,000/- ధరావత్తు: రూ.12,41,100/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,24,200/-

పూర్వ భారముల యొక్క పట్టిక: ఏమీలేవు

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరములకు దయచేసి బ్యాంక్ సంబంధించిన లింక్ https://www.unionbankofindia.bank.in/auction-property/viewauction-property.aspx or https://baanknet.com ను దర్శించగలరు.

ప్రదేశం : చిలకలూరిపేట, తేది : 10-02-2026 — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిలకలూరిపేట బ్రాంచి, పల్నాడు జిల్లా.

Union Bank of India — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.

E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారిచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకొనబడిన బ్యాంక్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ పేర్కొన్న స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి పడిన దిగువ తెలిపిన బకాయిలు మొత్తం + వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను 'ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నదో అలాగే" పద్ధతిలో తేది:27-02-2026న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

ఇ-వేలం తేది&సమయం: 27-02-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు

ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది: ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఋణగ్రహీతలు / హామీదారులు / సహ ఋణగ్రహీతలు, బకాయి మరియు రిజర్వుధర, ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీతలు మరియు హామీదారు: ఋణగ్రహీత: 1) శ్రీమతి రామిశెట్టి లక్ష్మీ ప్రసన్న, భర్త: సుబ్బారావు, డి.నెం.08/12/02, కొండలరావుపేట, నరసరావుపేట, గుంటూరు-522601. కో-అప్లికెంట్/హామీదారు: 2.శ్రీ రామిశెట్టి సుబ్బారావు, తండ్రి: రామిశెట్టి జగన్నాథ రావు, డి.నెం.08/12/02, కొండలరావుపేట, నరసరావుపేట, గుంటూరు-522601.

బకాయి మొత్తం: తేది.31-12-2025 నాటికి రూ.50,28,624.43 పై + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ఆస్తి వివరములు: ఆస్తి నెం.1: నరసరావుపేట మున్సిపల్ పరిధి ఏరియాలో, పాత వార్డు నెం.4, కొత్త వార్డు నెం.12 సర్వే నెంలు.డి.నెం.322/డి, 322/డి, 323/బిఎ, 322/ఏలో మొత్తం 2034.65 చ॥గ॥లు స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: శారదాంబ థియేటర్ మరియు మిరియాల వెంకటేశ్వర్లు గారి ఆస్తి, దక్షిణం: 40 అ॥ల వెడల్పు మున్సిపల్ బజార్, పడమర: మున్సిపల్ బజార్, ఉత్తరం : దవల సావమ్మ మరియు ఇతరుల ఆస్తి. మరల తూర్పు: సాయి సుధ కన్‌స్ట్రక్షన్స్ వారి బఫర్ జోన్, మరల ఉత్తరం: సాయి సుధ కన్‌స్ట్రక్షన్స్ వారి బఫర్ జోన్. దీనిలో ఆంధ్రప్రదేశ్-522601, పల్నాడు జిల్లా, నరసరావుపేట టౌన్, ప్రకాష్ నగర్, కంభంపాలెంలో 48.08 చ॥గ॥లు అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో సిరి ఎస్టేట్ అపార్ట్‌మెంట్స్‌లో 3బిహెచ్‌కె ఫ్లాట్, ఫ్లాట్ నెం.306 శ్రీమతి రామిశెట్టి లక్ష్మీ ప్రసన్న గారికి చెందినది. హద్దులు: తూర్పు: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా, దక్షిణం: గ్రౌండ్ లోని ఓపెన్ ఏరియా, పడమర: ఈఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.305 మధ్య గల గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా, ఉత్తరం : కామన్ కారిడార్.

రిజర్వు ధర: రూ.29,45,000/-, ధరావత్తు: రూ.2,49,500/-, బిడ్ పెంపుదల : రూ.29,450/-

2 ఋణగ్రహీతలు మరియు హామీదారు: ఋణగ్రహీత: 1.మెస్సర్స్ పరమేశ్వర కాటన్ మిల్స్, ప్రొప్రయిటర్: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.6-214, వెల్లూరు రోడ్డు, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. హామీదారులు: 1.శ్రీకంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం మొదటి లేన్ ఎదురుగా, రాజేంద్రనగర్, గుంటూరు. 2.శ్రీమతి కంభంపాటి సుబ్బాయమ్మ, భర్త: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం మొదటి లేన్ ఎదురుగా, రాజేంద్రనగర్, గుంటూరు. 3.శ్రీ కంభంపాటి రవిచంద్ర, తండ్రి: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం.ఎఫ్2, మొదటి అంతస్తు, కృష్ణా రెసిడెన్సీ, 4/1, విద్యానగర్, గుంటూరు.

బకాయి మొత్తం: తేది.31-12-2025 నాటికి రూ.17,83,45,295.29/- + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: గుంటూరు, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, వేలూరు రోడ్డు, డి.నెం.179/సి/బి-35-42లోని మొత్తం 23387 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల సెమీ అర్బన్ ఇండస్ట్రియల్ షెడ్‌తో గల ఫ్యాక్టరీ భవనం. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.2085/1973, తేది:02.07.1973) స్థలంకు హద్దులు : తూర్పు : షేక్ పెద ఖాజా మరియు ఇతరులు, దక్షిణం: సర్కార్ డొంక, పడమర : సాదినేని చంద్రయ్య గారి ఆస్తి, ఉత్తరం: వడ్లమూడి రామయ్య గారి ఆస్తి.

రిజర్వు ధర: రూ.4,49,10,000/-, ధరావత్తు: రూ.44,91,000/-, బిడ్ పెంపుదల : రూ.4,49,100/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ https://www.unionbankofindia.bank.in/auction-property/viewauction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం ఫోన్ నెం.8197549630 & Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం

ఈ నోటీసు ప్రకటన పైన తెలిపిన లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 10.02.2026, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

(c) eenadu

నరసరావుపేట

• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

అన్న క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: చిలకలూరిపేట పట్టణంలో ఎన్టీఆర్ కూడలిలోని అన్న క్యాంటీన్‌ను పురపాలక సంఘం కమిషనర్ పి.శ్రీహరిబాబు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పారిశుద్ధ్య అధికారి వెంకటేశ్వరరావు ఉన్నారు.

కుటుంబ సర్వేకు సహకరించండి

నరసరావుపేట సెంట్రల్: ప్రతి కుటుంబానికి స్మార్ట్ ఫ్యామిలీ కార్డు అందించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు సహకరించాలని ఎంపీడీవో టి.వి.కృష్ణకుమారి మంగళవారం కోరారు. సర్వే చేసేందుకు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకు వస్తారని, వారికి సమాచారాన్ని అందించి సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008146652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో గుర్రాల చావిడి నుంచి చిన్న పీర్‌సాహెబ్ రోడ్డుకు వెళ్లే దారిలో ఓ ఇంటి నిర్మాణానికి సంబంధించిన సామగ్రిని కుప్పలుగా ఉంచారు. రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. **- బాషా, స్థానికుడు**
✔ సంబంధిత యజమానితో మాట్లాడి సమస్య పరిష్కరించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. **-వెంకటేశ్వరరావు, టీపీఎస్** – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? పట్టణ శివారు రావిపాడు పంచాయతీ కార్తీక నగర్‌లో దోమల స్వైరవిహారంతో ఇబ్బంది పడుతున్నాం. మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు. **- టి.శ్రీకాంత్**
✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి మురుగు కాలువల్లో పూడిక తీయించి బ్లీచింగ్ చల్లిస్తాం. దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. **- సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

? నరసరావుపేటలో కొన్ని ప్రాంతాల్లో యువకులు ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తొలగించి భీకర శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్నారు. దీనివల్ల చాలా ఇబ్బందిగా ఉంటోంది. **- సోమేశ్వరరావు, స్థానికుడు**
✔ ధ్వని కాలుష్యం సృష్టించే వారిని గుర్తించి వాహనాలు సీజ్ చేస్తాం. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. **- అరుణ, ఒకటో పట్టణ ఎస్సై** – న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

సకాలంలో చెల్లించిన వారికి రుణ పరిమితి పెంచుతాం

వినుకొండ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో కేంద్ర సహకార బ్యాంక్, వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్‌లు) ఆధ్వర్యంలో వివిధ రకాల రుణాలు రూ.470కోట్లు ఇచ్చినట్లు డీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు తెలిపారు. స్థానిక బ్యాంక్ శాఖ సమావేశ మందిరంలో డీజీఎం సుబ్బారావు, మేనేజర్ సుబ్బారావుతో కలిసి సొసైటీల సిబ్బందితో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రుణ వసూళ్ల కోసం ప్రతి బాకాదారుని ఇంటి తలుపు తట్టాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. సకాలంలో చెల్లించిన వారికి రుణ పరిమితి పెంచుతామన్నారు. రూ.లక్ష లోపు వ్యవసాయ రుణాలకు సున్నా వడ్డీ అని ఆపైన రూ.3లక్షల వరకు రూ.0.90 నుంచి 0.60పైసలు చెల్లిస్తే సరిపోతుందని తెలియజెప్పాలని సూచించారు. సమావేశంలో పలువురు పీఏసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్ విజయవంతానికి పిలుపు

శావల్యాపురం, న్యూస్‌టుడే : ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆర్థిక పరమైన సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 13న చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ వాణి జిల్లా కన్వీనర్ బిల్లా రాజారమేష్ తెలిపారు. మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో డీఎస్సీ-25 ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు ఎంప్లాయ్ హెల్త్ కార్డుల మంజూరుకు అవసరమైన ధ్రువపత్రాలను ఎన్టీఆర్ ఆరోగ్య ట్రస్టుకు ఆన్‌లైన్‌లో పంపిస్తున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విన్సెంట్ ఫిలోమినా, మహబూబ్ సుభానీ, మురళి, మోహన్‌తో పాటు ఉపాధ్యాయులు బడుగు జాన్‌ప్రిన్స్, శ్రీనివాసరావు, దిలీప్, మండల శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు వ్యాజ్యాల పరిష్కారంతో
కోటయ్యకు ప్రభ

వందల ఏళ్లుగా పోట్లూరు వాసుల మొక్కుబడి

న్యూస్‌టుడే, శావల్యాపురం

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించే కోటప్పకొండ తిరునాళ్లలో శావల్యాపురం మండలం పోట్లూరు గ్రామానికి చెందిన మొక్కుబడి ప్రభకు ప్రత్యేకత ఉంది. ఈ మొక్కుబడి ప్రభ నిర్మించడానికి ఓ కారణం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. గతంలో 1800 సంవత్సర కాలంలో గ్రామంలో ప్రజలు వివిధ సందర్భాల్లో గొడవలు పడి న్యాయ స్థానాల చుట్టూ తిరుగుతుండేవారు. కేసులు తేలక విసుగు చెందిన గ్రామస్థులు తమ కేసులు పరిష్కారం అయితే ప్రతి ఏడాది కోటయ్య కొండకు మొక్కుబడి ప్రభను నిర్మించుకుని వస్తామని మొక్కుకున్నారు. ఆ మరుసటి ఏడాదే కేసులు మాఫీ కావడంతో అప్పటి నుంచి ప్రతి ఏడాది గ్రామస్థులు సంవత్సరానికి ఒక బజారు వారు ప్రభను నిర్మించి కొండకు తీసుకుని వెళ్తున్నారు. గ్రామంలో మొత్తం 8 బజార్లు ఉండగా, ఈ ఏడాది తూర్పు బజారు వారు ప్రభ నిర్మాణ పనులు చేపట్టారు. ఆనవాయితీ ప్రకారం ప్రభను నిర్మించి, ముందురోజు గ్రామంలో ఊరేగించి, రాత్రికి గ్రామం నుంచి ప్రత్యేక వాహనాలపై కొండకు తరలిస్తారు. ఇప్పటికే గ్రామంలో మొక్కుబడి ప్రభ నిర్మాణం పూర్తయింది.

ఇత్తడి పూత పూసిన నందీశ్వరుడు

కొండపై విడిది.. పోట్లూరు ప్రభకు కోటయ్య కొండపై ప్రత్యేక విడిది కూడా ఉంది. ప్రభపై ఇత్తడి పూత పూసిన నందీశ్వరుడిని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తిరునాళ్ల రోజు నేరుగా కొండపైకి వెళ్లి ప్రభకు కేటాయించిన విడిది వద్ద ఉంచుతారు. ప్రభ కొండపైకి వచ్చిందంటే సమాచారాన్ని దేవాలయ అధికారులకు తెలియజేస్తారు. మిగతా భక్తుల క్యూలైన్లను నిలుపుదల చేసి నేరుగా గర్భగుడిలోకి నందీశ్వరుడిని తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేయడం ఆచారం. నందీశ్వరుడికి వడకట్టు బియ్యాన్ని అర్పిస్తారు. దేవాలయ అధికారులు తీసుకుంటారు. పూర్వ కాలంలో అయితే ప్రభను, నందీశ్వరుడిని గ్రామస్థులు మెట్ల మార్గం నుంచి మోసుకుంటూ కొండపైకి వెళ్లేవారమని, ప్రస్తుతం ఘాటు రోడ్డు ఏర్పాటు చేసిన తరువాత మొక్కుబడి ప్రభ, నందిని ట్రాక్టర్‌లో ఉంచి తీసుకెళ్తున్నామని గ్రామస్థులు పేర్కొన్నారు.

వర్షాలకు అతీతం.. కొత్తబావి బజారు ప్రభ ప్రత్యేకం

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం నరసరావుపేటలో మార్కెట్ సెంటర్ సమీపంలోని కొత్తబావి బజారు నుంచి కోటయ్య సన్నిధికి ఏటా ప్రభ నిర్మించడం ఆనవాయితీ. 1959లో శిందె నాగేశ్వరరావు, శిందె వెంకటేశ్వర్లు స్వామికి మొదటి ప్రభ నిర్మించారు. కాలక్రమేణా ఆయన వారసులు కొత్తబావి బజారుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో అన్ని వర్గాల వారి విరాళాలు సేకరించి కనకదుర్గా, మేళతాళాల నడుమ కొండకు ప్రభను తరలించి మొక్కుబడులు తీర్చుకోవడం ప్రారంభించారు. తిరునాళ్లకు 15 రోజుల ముందే సంప్రదాయ బద్ధంగా ప్రభ నిర్మాణం చేపడతారు. 35 అడుగుల ఎత్తులో దేవతా మూర్తులతో అందంగా అలంకరిస్తారు. పండగకు ముందు, తర్వాత రెండ్రోజులు పాటు స్థానికంగా పండగ నిర్వహిస్తామని నిర్వాహకులు శిందె వేణుగోపాల్, రాంబాబు, రమణ, వెంకటేశ్వర్లు తెలిపారు.

అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు.. తిరునాళ్లకు ముందు రోజు నుండే కొత్తబావి బజారు ప్రభ వద్ద మహిళా భక్తులు, చిన్నారుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలతో సందడి నెలకొంటుంది. 20 మంది మహిళలు కోలాటం, నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తారు. కనకదుర్గా, మేళతాళాలు, డీజే సౌండ్‌తో యువత పెద్దఎత్తున పాల్గొని ప్రభను కొండకు తరలిస్తారు. మహాశివరాత్రి రోజు రాత్రి కొండకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం ఇళ్లకు వచ్చి భక్తిప్రపత్తులు చాటుకుంటారు.

ప్రసన్నాంజనేయుడికి వడమాల సేవ

చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే : మండలంలోని బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో స్వామికి మంగళవారం ప్రత్యేక అభిషేకాలు, వడమాల సేవ, ఆకుపూజ నిర్వహించారు. పెద్దఎత్తున పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గుంటు కోటేశ్వరరావు, అర్చక బృందం దివి పవన్ చార్యులు, వరణ్, చక్రవర్తి, అంజనేయులు పాల్గొన్నారు.

తమలపాకు, వడమాల అలంకరణలో స్వామి

అమ్మవార్లకు పొంగలి నైవేద్యం

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రొంపిచర్లలోని పడమటిపాలెంలో వేంచేసి ఉన్న అంకమ్మ, పోలేరమ్మ తల్లి ఆలయాల తృతీయ వార్షికోత్సవ పూజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పొంగళ్లు తయారు చేసి ఆలయాల వద్దకు వెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు.

అలంకృతులైన పోలేరమ్మ

12న అభయాంజనేయస్వామి నగరోత్సవం

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణ శివారు విజయనగర్ కాలనీ రోడ్డులోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ తిరునాళ్ల ఈనెల 12న నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకుడు పమిడిపాటి ఉదయ్‌కిషోర్ తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా స్వామికి పంచామృత స్నపన, సహస్ర తమలపాకుల అర్చన తదితర పూజలు జరుగుతాయని చెప్పారు. అనంతరం స్వామి వారి నగరోత్సవం జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

14న వెంకన్న ఆలయ వార్షికోత్సవం

చిరుమామిళ్ల(చిలకలూరిపేట గ్రామీణ): నాదెండ్ల మండలం చిరుమామిళ్లలోని నామాల వేంకటేశ్వరస్వామి ఆలయం, ఎస్సీ కాలనీలోని శివాలయం వార్షికోత్సవాన్ని ఈనెల 14న నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు యన్నం శివారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో దాత నడికట్ల రామిరెడ్డి పాల్గొంటారన్నారు. స్వామికి ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు, పొంగళ్ల ఏర్పాటు, అన్నదానం ఉంటాయన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : పట్టణాభివృద్ధికి పురపాలకశాఖ మంత్రి నారాయణ రూ.5కోట్లు మంజూరు చేశారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలో 12, 14, 17 వార్డుల్లో రూ.5లక్షలతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి సంబంధించిన పనులకు కూటమి నాయకులతో కలిసి మంగళవారం భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా ఇతర మౌలిక వసతుల పనులు పూర్తి చేస్తున్నట్లు వివరించారు. పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో పురపాలకసంఘ ఛైర్మన్ షేక్ రఫాని, కమిషనర్ శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరికాయ కొడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

జగన్ బయటకొస్తే ప్రజలకు కష్టాలు.. తనను దారుణంగా ఓడించారన్న విద్వేషంతో జగన్ పరామర్శల పేరుతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. జగన్ వైఖరిపై సొంత పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారన్నారు. వైకాపా నేతలు ఆందోళన చెందాల్సింది జగన్ భద్రతపై కాదు.. ప్రజల భద్రతపై అన్నారు. జగన్ బయటకొస్తే తమకు ఏ ముప్పు ముంచుకొస్తుందోనని ఆందోళనలో ప్రజలున్నారని ఎద్దేవా చేశారు. కల్తీ నెయ్యి, పరకామణి చోరీ సహా తిరుమల క్షేత్రం పవిత్రతను జగన్ దెబ్బతీశారని విమర్శించారు. గతంలో తమకు జీతాలతో పనిలేదన్న జగన్.. ఇప్పుడు ఎందుకు అసెంబ్లీకి వస్తున్నారో చెప్పాలన్నారు.

ప్రతి మహిళా పారిశ్రామికవేత్త కావడమే లక్ష్యం

రిసోర్స్ సెంటర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు, డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో మంగళవారం మహిళా జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సమస్యలు పరిష్కరించేందుకు రిసోర్స్ సెంటర్ దోహదపడుతుందని చెప్పారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, స్వయం ఉపాధి కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి మాట్లాడుతూ రిసోర్స్ సెంటర్ ఏర్పాటుతో మహిళల్లో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని, మహిళలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ కేంద్రాలు అండగా ఉంటాయని తెలిపారు. ప్రతి మండల సమాఖ్యలో ఒక జెండర్ సెంటర్ ప్రారంభిస్తామని, జిల్లాలో ఇప్పటికే ఏడు సెంటర్లు ప్రారంభించామన్నారు. ఎంపీడీవో టి.వి కృష్ణకుమారి, ఏపీఎం భరత్‌కుమార్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాలొస్తే.. కూలడం తథ్యం

చిలకలూరిపేట పట్టణం పెదనందిపాడు రోడ్డు నుంచి డీఆర్‌ఎన్‌ఆర్ కళాశాల మీదుగా పసుమర్రు వెళ్లే రహదారిలో విద్యుత్తు స్తంభం సగానికి పైగా ఒరిగి తీగలు కిందకు వేలాడుతున్నాయి. చిన్నపాటి గాలి వీచినా పడిపోవడం ఖాయం అనిపిస్తోంది. ప్రమాదం జరగకముందే విద్యుత్తు స్తంభానికి మరమ్మతులు చేయాలని ఆ ప్రాంత వాసులు, అటు రాకపోకలు సాగించే ప్రయాణికులు కోరుతున్నారు. సమస్యను విద్యుత్తుశాఖ ఏఈ కరుణాకర్ దృష్టికి తీసుకెళ్లగా ఒరిగిన విద్యుత్తు స్తంభానికి మరమ్మతులు చేయిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

మురుగు పారక.. సమస్య తీరక

నరసరావుపేట పట్టణంలో పాతూరు శివాలయం వద్ద మురుగు కాలువలో ప్లాస్టిక్ పైపులు అడ్డంగా ఉండటంతో చెత్త వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు వృద్ధి చెంది రాత్రిళ్లు కంటి మీద కునుకు ఉండటం లేదని స్థానికులు వాపోతున్నారు. అటుగా రావాలంటే ముక్కు మూసుకోవాల్సి వస్తోందంటున్నారు. ఈ విషయమై పారిశుద్ధ్య అధికారి రామకోటయ్యను సంప్రదించగా వెంటనే ఆ ప్రాంతానికి సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్

ప్రయాణం.. ప్రమాదకరం

చిలకలూరిపేట - బొప్పూడి మార్గంలో ఓగేరు వాగు వంతెన దాటిన తర్వాత మలుపు వద్ద జాతీయ రహదారి దెబ్బతింది. వాడరేవు నుంచి చిలకలూరిపేట వరకు రహదారి నిర్మాణంలో భాగంగా మలుపు వద్ద భారీ వాహనాలు ఎక్కువగా రాకపోకలు సాగించడంతో ఈ సమస్య ఏర్పడింది. రోడ్డు లేచి గుంతలు పడ్డాయి. వాహనాలు ఈ మార్గంలో వెళ్లే సమయంలో దగ్గరకు వచ్చేవరకు గుంత కనిపించక సమస్య గుర్తించక ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని వాహనచోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్యను ఎన్‌హెచ్ -16 టెక్నికల్ మేనేజర్ జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ

చెట్టంత నిర్లక్ష్యం

నరసరావుపేట పట్టణంలో వరవకట్ట వద్ద పాత సెంట్రల్ బ్యాంక్ పక్కన ఉన్న విద్యుత్తు స్తంభాన్ని నేరేడు చెట్టు కప్పేసింది. ఈ చెట్టు ఎత్తుగా ఎదిగి తీగలకు తగులుతోంది. దీంతో పలుసార్లు కొమ్మలకు విద్యుత్తు సరఫరా అవుతోంది. ఎవరైనా పొరపాటున చెట్టును తాకితే ప్రమాదానికి గురికాక తప్పదని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. మొక్కను తొలగించాలని కోరుతున్నారు. దీనిపై విద్యుత్తు ఏఈ సురేంద్రను అడగ్గా సిబ్బందిని పంపి చెట్టు కొమ్మలు తొలగిస్తామని చెప్పారు.

– న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

వేసవి వస్తున్నా ఇలాగే వదిలేస్తారా?

చిలకలూరిపేట పట్టణం 17వ వార్డులోని పడ్డల కాలనీలో నాగలక్ష్మమ్మ, కనకదుర్గమ్మ, అంకమ్మ తల్లి అమ్మవార్ల ఆలయం సమీపంలో చేతిపంపు పాడైంది. కుళాయిల్లో నీటి సరఫరాకు అంతరాయం కలిగిన సమయంలో స్థానికులు ఈ చేతిపంపు నీటిని వాడుకోవడంతో పాటు తాగేందుకు కూడా ఉపయోగిస్తుంటారు. బోరు పాడై ఏళ్లు గడుస్తున్నాయని, బాగు చేయించమని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని స్థానిక మహిళలు వాపోతున్నారు. సమస్యను పురపాలక సంఘ ఏఈ మణికుమార్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి చేతి పంపును బాగు చేయిస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

వేణును సన్మానిస్తున్న కమ్మ సంఘం ప్రతినిధులు

గ్రూప్-2లో ప్రతిభావంతుడికి సన్మానం

కారుమంచి(శావల్యాపురం), న్యూస్‌టుడే: మండలంలో కారుమంచి గ్రామానికి చెందిన మన్నం వేణు ఇటీవల ప్రకటించిన గ్రూపు-2 ఫలితాల్లో రాష్ట్రంలో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవడమే కాక రాయలసీమ జోన్‌లో నాన్ లోకల్ కోటా కింద సబ్ రిజిస్ట్రార్ పోస్టుకు అర్హత సాధించారు. ఈ నేపథ్యంలో ఆయనను ఒంగోలులో కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతినిధులు శాలువాతో సన్మానించి, ప్రత్యేక జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ విద్యార్థులు వేణును ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని కోరారు.

ఏపీఏఐఎంఎస్ యాప్‌తో ప్రయోజనాలెన్నో!

చిలకలూరిపేట గ్రామీణ: రైతులు సెల్‌ఫోన్‌లో ప్లేస్టోర్‌లోకి వెళ్లి ఏపీఏఐఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆధార్ సంఖ్య ద్వారా ఓటీపీతో రిజిస్టర్ చేసుకుంటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చునని ఏవో సీహెచ్ సరిత రైతులకు సూచించారు. మండలంలో గోవిందపురం, కోమటినేనివారిపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రబీ సీజన్‌లో పంటలు వేసిన రైతులంతా ఈ- పంట నమోదు చేయించుకోవాలన్నారు. రైతులకు డ్రోన్ సేవలను వ్యవసాయశాఖ అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఏఈవో ప్రవీణ్, వీఏఏ షేక్ ఆయేషా పాల్గొన్నారు.

నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

గొరిజవోలు(చిలకలూరిపేట గ్రామీణ): రహదారులపై ప్రయాణం చేసేవారు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నాదెండ్ల ఎస్సై వెంకటేశ్వరరావు సూచించారు. గుంటూరు - కర్నూలు జాతీయ రహదారిపై నాదెండ్ల మండలం గొరిజవోలు పరిధిలోని పెట్రోలు బంక్ ఎదురుగా మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ద్విచక్రవాహనాలపై ప్రయాణించే వారు శిరస్త్రాణం ధరించాలన్నారు. కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు.

అవీ ఇవీ

గోశాల నిర్మాణానికి శ్రీకారం

నూజండ్ల: నూజండ్ల మండలాన్ని విద్యా, వైద్య హబ్‌గా మారుస్తామని ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్ పారా వెంకట లక్ష్మయ్య అన్నారు. దాట్లవారిపాలెం వద్ద గోశాల ఏర్పాటు, ఔషధ మొక్కల పెంపకం తదితర పనులకు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. సంఘ సంస్కర్త పీబీఆర్ ప్రసాద్ సహకారంతో నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు. డీసీసీ ఛైర్మన్ నక్కా బుల్లీశ్వరరెడ్డి, స్థానిక నేతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్తు సరఫరాకు చర్యలు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: జాలలపాలెం వద్ద పేదల కాలనీలో ఒక్క విద్యుత్తు నియంత్రికనూ తొలగించలేదని ఆశాఖ డీఈఈ టి.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేసిన ఆరోపణలపై స్పందించారు. సబ్ డివిజన్ పరిధిలో రూ.5.4 కోట్లతో అదనంగా 135 ట్రాన్స్‌ఫార్మర్లు, మూగచింతలపాలెం, నవాజ్‌కుంట వద్ద సబ్ స్టేషన్లలో రూ.2.1 కోట్లతో అదనపు లోడుకు రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్తు సరఫరా లక్ష్యంతో అవసరమైన చోట్ల నియంత్రికలు అమర్చుతున్నామని వివరించారు.

అమృత్ నిధులు రూ.23.60 కోట్లు మంజూరు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణంలో పలు ప్రాంతాల అభివృద్ధికి అమృత్ పథకం 2.0 కింద రూ.23.60 కోట్లు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే అరవిందబాబు తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో పబ్లిక్‌హెల్త్, మున్సిపల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చేసేందుకు రావిపాడు రోడ్డులోని కాసు బ్రహ్మానందరెడ్డి పార్కు ఆవరణలో రూ.10లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం గల ఓవర్‌హెడ్ ట్యాంక్, నూతన బైపాస్ రోడ్డులోని రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రూ.8 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మిస్తామన్నారు. నకరికల్లు చెరువు నుంచి శాంతినగర్ ఫిల్టర్‌హౌస్ వరకు 11 కి.మీ దూరం నూతన పైపులైన్ ఏర్పాటు, తాగునీటి పాత పైపులైన్ల మరమ్మతులు చేపడతామని చెప్పారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఈ దాసరి శ్రీనివాసరావు, ఈఈ శ్రీనివాసరావు, మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ రవికుమార్, డీఈ రఫీ, ఏఈలు, డీఈలు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు రవికుమార్ తదితరులు

15న వినుకొండలో గిరి ప్రదక్షిణ

వినుకొండ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 15న వినుకొండలో గిరిప్రదక్షిణ నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బి.రవికుమార్ తెలిపారు. కొండమెట్ల వద్ద వరసిద్ధి వినాయకస్వామి గుడిలో మంగళవారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వేంచేసిన కొండ చుట్టూ ఉదయం 10 గంటలకు ప్రదక్షిణ మొదలవుతుందని ఆయన తెలిపారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావాలని కోరారు. ఆయన వెంట సమరసత విభాగ అధ్యక్షుడు నాగపవన్‌కుమార్, కొలిశెట్టి సుబ్బారావు, గంటారావు తదితరులు ఉన్నారు.

ఆర్‌యూబీ స్థల పరిశీలన

నరసరావుపేట సెంట్రల్: పట్టణంలో మొదటి రైల్వేగేటు వద్ద ట్రాఫిక్ సమస్యతో నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. దీనికి సంబంధించి తాత్కాలిక రోడ్లు, ట్రాఫిక్ మళ్లింపు వంటి అంశాలపై ఆర్డీవో మధులత రైల్వే, మున్సిపల్ అధికారులతో చర్చించి మంగళవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ట్రావెల్స్ బంగ్లా నుంచి కలెక్టరేట్‌కు వెళ్లే మార్గం వైపునకు అండర్ బ్రిడ్జి నిర్మాణం చేసేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు. పనులు ప్రారంభమైన తరువాత సుమారు తొమ్మిది నెలల పాటు మొదటి రైల్వేగేటు మూసివేయడం జరుగుతుందని, అందుకు తగినట్లు ప్రజలు రాకపోకలు సాగించేలా చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ పోలీసులకు ఆర్డీవో సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాలరావు, మున్సిపల్ డీఈ రఫీ, టీపీవో సాంబయ్య, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

మ్యాప్ పరిశీలిస్తున్న ఆర్డీవో, రైల్వే అధికారులు

'బొల్లా అనాలోచిత నిర్ణయాలతో రైతులకు నష్టాలు'

వినుకొండ, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అనాలోచిత నిర్ణయాలతో శావల్యాపురం మండలం వేల్పూరు శీతల గిడ్డంగి నష్టాలు ఎదుర్కొంటుందని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు అన్నారు. తెదేపా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కేవలం 3 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించడం వల్ల కేంద్రం నుంచి రూ.1.60కోట్లు రాయితీ కోల్పోవాల్సి వచ్చిందన్నారు. నాడు చేసిన తప్పులు సరిదిద్దేందుకు తాము ప్రయత్నిస్తున్నామని ఇందులో భాగంగా నిల్వ సరకులకు 50శాతం వరకు రుణ సౌకర్యం కల్పించే ఆలోచనలో ఉన్నామన్నారు. 24 గంటలు నిరంతర విద్యుత్తు సరఫరా ఉన్నందున శీతల గిడ్డంగిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జాలలపాలెం వద్ద పేదల కోసం నిర్మించిన కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్లను మరోచోటకు తరలిస్తున్నారని బొల్లా చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. ఒక్కటైనా తీసుకెళ్లినట్లు రుజువు చేయాలని సవాల్ చేశారు. తిరుమల లడ్డూ కల్తీపై చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు వైకాపా తంటాలు పడుతుందని ఎద్దేవా చేశారు. సమావేశంలో ఎస్సీ సెల్ నాయకులు దాసయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పత్తి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మక్కెన మల్లికార్జునరావు

బాధ్యతాయుత పాత్రికేయం.. ప్రజాస్వామ్యానికి బలం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: సమాజంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రభుత్వ-ప్రజల అనుసంధానంలో పత్రికలు కీలకపాత్ర పోషిస్తున్నాయని కలెక్టర్ కృతికాశుక్లా అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం పల్నాడు జిల్లా అక్రిడిటేషన్ల కమిటీ సమావేశం నిర్వహించారు. మొదటి జాబితాలో లేని జర్నలిస్టుల దరఖాస్తులు పునఃపరిశీలించి అర్హులకు అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని తెలిపారు. సమావేశంలో జిల్లా సమాచార, పౌరసంబంధాల అధికారి దీప్తి, ప్రజా రవాణా అధికారి అజిత కుమారి, డీపీఆర్వో ఓంప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

రాకపోకలకు మార్గం సుగమం

వినుకొండ, రూరల్: వినుకొండ-నూజండ్ల మార్గంలో రైల్వే అండర్‌పాస్‌లో ఏర్పడిన గుంతలను మున్సిపల్ అధికారులు సిమెంట్ కాంక్రీట్ వేసి పూడ్చారు. దీంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు తప్పాయి. గోడల లీకేజీ వలన రోడ్డుపైకి నీరు చేరి గోతులు పడ్డాయి. ఆ నీటిని పంపేందుకు రోడ్డు తవ్వి ఏర్పాటు చేసిన కాలువ లోతు పెరిగి గాడి పడటంతో ఆటోలు, ద్విచక్రవాహనాల చక్రాలు దిగబడి ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలపై ఏఈఈ ఆదినారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ స్పందించి సమస్య పరిష్కరించారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడికి గాయాలు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం అదుపు తప్పి కింద పడటంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది కథనం మేరకు బెల్లంకొండకు చెందిన మేరిబాబు స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో ద్విచక్రవాహనంపై వెళుతుండగా లలితాదేవి కాలనీ సమీపానికి చేరుకోగానే వాహనం అదుపు తప్పి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతని తలకు తీవ్ర గాయమైంది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రుడిని ఏరియా వైద్యశాలకు తరలించారు.

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

కమనీయం.. లక్ష్మీనృసింహుని కల్యాణం

స్వామికి పూజలు చేస్తున్న అర్చకులు

దాచేపల్లి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తంగెడ గ్రామ అవతలి ఒడ్డున లక్ష్మీనృసింహస్వామి కల్యాణం మంగళవారం వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామి కల్యాణం పండితుల మంత్రోచ్ఛరణల నడుమ జరిగింది. పెద్దసంఖ్యలో భక్తులు హాజరై వేడుక తిలకించారు. ఆలయంలో ప్రత్యేక ఆర్జిత సేవలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఛైర్మన్ మట్టపల్లిరావు, ఈవో జ్యోతి తెలిపారు.

మంచి, చెడు స్పర్శలపై అవగాహన

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అనిత

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మంచి, చెడు స్పర్శలపై అవగాహనతో విద్యార్థినులు మెలగాలని గైనకాలజిస్టు అనిత తెలిపారు. పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం గుంటూరుకు చెందిన కిమ్స్ కడల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బాల్యదశ నుంచే బాలికలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. చెడు స్పర్శ, వేధింపులు ఎదురైనప్పుడు ధైర్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయిని మాధవిలత, ఎస్‌ఎంఈ రూపస్‌కుమార్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వెనుక 5, 6 వార్డుల పరిధిలోని గోపిరెడ్డి బజారులో వీధి దీపం వెలగక ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు, ఐదోవార్డు** ✔ మరమ్మతులు చేపట్టి దీపం వెలిగేలా చూస్తాం. - **మధుసూదనరావు, డీఈ**

? పట్టణంలోని నాగార్జున నగర్‌లో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా లేదు. - **స్థానికులు** ✔ రోడ్ల వెంట చెత్త, వ్యర్థాలు లేకుండా తొలగిస్తాం. పరిశుభ్రతతో ప్రజారోగ్యానికి చర్యలు తీసుకుంటాం. - **విజయసారథి, శానిటరీ ఇన్‌స్పెక్టర్** – న్యూస్‌టుడే, సత్తెనపల్లి

? 75త్యాళ్లూరు-అబ్బరాజుపాలెం గ్రామాల మధ్య కాలచక్ర రహదారిలో దుకాణ నిర్వాహకులు కొబ్బరి బోండాల వ్యర్థాలు, చెరకు గడల వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను గుట్టలుగా వేస్తున్నారు. ప్రయాణికులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు.
- **శ్రీనివాసరావు, 75త్యాళ్లూరు** ✔ వ్యర్థాలు పారబోయకుండా దుకాణ యజమానులకు నోటీసులు ఇస్తాం. వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించేలా చూస్తాం. - **సాయిలీల, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, పెదకూరపాడు

ప్రహరీ లేదాయె.. భద్రత కరవాయె

మాచర్ల (కారంపూడి), దుర్గి, రెంటచింతల, వెల్దుర్తి, న్యూస్‌టుడే

పలు ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పక్కన పాఠశాలల్లోని చిన్నారులకు ప్రమాదం పొంచిఉంది. ఆవరణల్లో కుక్కలు, పశువులు సంచరిస్తున్నాయి. పిచ్చిమొక్కలు, ముళ్లకంపలు పెరిగి విషపురుగుల బెడద పెరిగింది. రాత్రివేళల్లో బడులు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. మాచర్ల నియోజకవర్గంలోని 5 మండలాల పరిధిలో 287 పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో 65 పాఠశాలలకు ప్రహరీలు లేవు. ఓ వైపు కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తోంది. నాణ్యమైన విద్య అందిస్తోంది. మధ్యాహ్న భోజనం మెనూలో మార్పులు చేసింది. ఉచితంగా పుస్తకాలు, సమదుస్తులు వంటివి అందిస్తూ హాజరు పెంచుతోంది. కానీ ప్రహరీల నిర్మాణంపై దృష్టి సారించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఒప్పిచర్లలో ప్రహరీలేని ప్రాథమిక పాఠశాల

మండలం	పాఠశాలలు	ప్రహరీలు లేనివి
మాచర్ల	67	27
రెంటచింతల	80	9
దుర్గి	46	4
కారంపూడి	43	5
వెల్దుర్తి	51	20

తలుపులు, కిటికీలు ధ్వంసం

ప్రహరీలు లేకపోవడంతో బయటి వ్యక్తులు పాఠశాలల్లోని మరుగుదొడ్లను వినియోగిస్తూ అపరిశుభ్రంగా మారుస్తున్నారు. ఆవరణలో కొందరు పశువులను కట్టేస్తున్నారు. రాత్రి వేళల్లో ఆకతాయిలు తలుపులు, కిటికీలను ధ్వంసం చేస్తున్నారు. అధికారులు స్పందించి ప్రహరీలు నిర్మించేలా చొరవ తీసుకోవాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే ప్రవీణ్

మిట్టపాలెం(అచ్చంపేట), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. మంగళవారం ఆయన అచ్చంపేట మండలం మిట్టపాలెంలో ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులు పనిచేయాలని కోరారు. గత వైకాపా ప్రభుత్వంలో చేసిన తప్పిదాలతో ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. విద్యుత్తు హెల్పర్ చేతివాటం, ఎన్నెస్పీ కాలువకు నీటి పరిమాణం పెంపు తదితర అంశాలు గ్రామస్థులు ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలతో మమేకమై సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసరావు, మండల తెదేపా అధ్యక్షుడు ఆశీర్వాదం, సర్పంచి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

లింకు రోడ్లకు నిధులివ్వండి



మంత్రి లోకేశ్‌తో యార్డు ఛైర్‌పర్సన్ శోభారాణి, శ్రీనివాసరావు

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోని రెండు మండలాల్లో 40 గ్రామాలకు లింకు రోడ్ల నిర్మాణ అవసరాన్ని గుర్తించి నిధులు మంజూరు చేయాలని యార్డు ఛైర్‌పర్సన్ శోభారాణి, శ్రీనివాసరావు కోరారు. మంత్రి నారా లోకేశ్‌ను ఉండవల్లిలోని నివాసంలో మంగళవారం కలిసి వినతి పత్రం అందించారు. గతంలో ప్రతి ఆర్థిక సంవత్సరంలో రూ. 2 కోట్లతో లింకు రోడ్లు రూపుదిద్దుకునేవి అన్నారు. ఈ మేరకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఛైర్మన్ తెలిపారు.

సమ్మె విజయవంతం చేయరూ..

అచ్చంపేట: లేబర్ కోడ్స్‌ను తిప్పికొడదాం, 2025 కొత్త ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం అచ్చంపేటలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. సీపీఐ, సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు పార్టీ జెండాలతో ప్రదర్శన చేశారు.

మాచర్ల పట్టణం: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలంటూ సీఐటీయూ మాచర్ల డివిజన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ మంగళవారం నిర్వహించారు.

నేతి వేంకన్న ఉత్సవ కమిటీ నియామకం

రాజుపాలెం, న్యూస్‌టుడే: దేవరంపాడు నేతి వేంకన్న ఆలయ పాల్గుణ మాస తిరునాళ్ల వారాలకు సంబంధించి ఉత్సవ కమిటీ సభ్యులను నియమిస్తూ దేవాదాయశాఖ ఇన్‌ఛార్జి కమిషనర్ రామచంద్రమోహన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన పదకొండు మందిని కమిటీకి ఎంపిక చేశారు. అలాగే ఉత్సవాలకు ముఖ్య పండగ అధికారిగా త్రికోటేశ్వర దేవస్థానం, కోటప్పకొండ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖరరావు, తిరునాళ్ల నిర్వహణకు వివిధ ఆలయాలకు చెందిన 14 మంది అధికారులను నియమిస్తూ రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ ఆదేశాలిచ్చారు.

సత్రశాలలో వేడుకలపై సమీక్ష

రెంటచింతల, న్యూస్‌టుడే: సత్రశాలలో మహాశివరాత్రి వేడుకలపై అధికారులు సమీక్షించారు. మంగళవారం సత్రశాల ఆలయ కమిటీ ఛైర్మన్ గుండా శివయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎస్సై నాగార్జున మాట్లాడుతూ అశ్లీల నృత్యాలు నిషేధమని, గొలుసు దుకాణాల్లో మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఛైర్మన్ మాట్లాడుతూ 14వ తేదీ నుంచే సత్రశాలకు 30 ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు. స్నాన ఘాట్లు, క్యూ లైన్లు, దర్శన మార్గాల్లో పోలీసులు నిరంతరం నిఘా ఉంచాలన్నారు. . సమావేశంలో తహసీల్దార్ మేరి కనకం, ఈవో రామిరెడ్డి పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి కరపత్రాల ఆవిష్కరణ

విజయపురిసౌత్: సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన ధర్మకర్త పాండునాయక్ తెలిపారు. జయంతి కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు.

ఆర్థిక అక్షరాస్యత అవసరం

ముప్పాళ్ల: సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకునేందుకు ఆర్థిక అక్షరాస్యత అవసరమని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారిణి మాధురి అన్నారు. మంగళవారం ఆమె మాదల యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో జరిగిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో మాట్లాడారు. డిప్యూటీ రీజినల్ హెడ్ సోమేశ్వరరావు, మురళీమోహన్ తదితరులు మాట్లాడారు.

సీఎం సహాయనిధితో వైద్య భరోసా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధితో సామాన్య కుటుంబాలకు కూటమి ప్రభుత్వం వైద్య భరోసానిస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. పట్టణంలోని రఘురామ్‌నగర్‌లోని ప్రజావేదికలో మంగళవారం 28 మంది లబ్ధిదారులకు రూ.50.07 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. నాయకులు రామస్వామి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, శంకరరావు, ఎంపీపీ వీరభాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నకరికల్లు: మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కన్నా శంకుస్థాపనలు చేశారు. తురకపాలెంలో రూ. 32 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ కార్యాలయ భవనం, నకరికల్లులో రూ.కోటితో నిర్మించనున్న సీసీ రోడ్డు, మురుగు కాలువలకు శంకుస్థాపనలు చేశారు. గుండ్లపల్లిలో మంచినీటి పథకం పనులు ప్రారంభించారు. నాయకులు నాగోతు శౌరయ్య, కనుమూరి బాజీ, సాగి శ్రీను పాల్గొన్నారు.

ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజశేఖర్

గురజాల, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గురజాల రెవెన్యూ డివిజన్ కార్యాలయ సీనియర్ సహాయకుడు సూరేపల్లి రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడ ఎన్జీవో హోమ్‌లో రాష్ట్ర అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. గతంలో వీఆర్వో అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లాకు రెండుసార్లు, ఎన్జీవో సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేశారు. ఈ ఎన్నిక పట్ల ఆర్డీవో మురళీకృష్ణ, సిబ్బంది, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

ఎస్టీయూ ఏరియా కార్యదర్శి నియామకం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఎస్టీయూ పిడుగురాళ్ల ఏరియా కార్యదర్శిగా మన్నెం పుల్లారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సత్యనారాయణరాజును జిల్లా అధ్యక్షుడు రామిరెడ్డి నియమించారు. ప్రస్తుతం ఆయన జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఆయన నియామకం పట్ల స్టేట్ కౌన్సిలరు రామలింగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు నరసింహారావు, మండల గౌరవ అధ్యక్షుడు శంకరనారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

పట్లవీడులో వ్యక్తిపై దాడి

కారంపూడి, న్యూస్‌టుడే: ఓ వ్యక్తిపై తండ్రీ, కుమారుడు దాడి చేసిన ఘటన వెల్దుర్తి మండలం పట్లవీడు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన లక్ష్మయ్యపై సోమవారం రాత్రి ఎర్రపాలెం గ్రామానికి చెందిన సిద్ధయ్య, ఆయన కుమారుడు గోపి కర్రలతో దాడి చేశారు. దీంతో అతడి తలకు తీవ్రగాయమైంది. స్థానికులు అతడిని 108 వాహనంలో మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దాడికి వివాహేతర సంబంధం కారణమని తెలుస్తోంది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మౌలిక వసతుల కల్పనపై ఆరా

బెల్లంకొండ, న్యూస్‌టుడే: కేతవరం గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అటవీ, రెవెన్యూ అధికారుల విన్నపం మేరకు మంగళవారం తహసీల్దారు ప్రవీణ్, పిడుగురాళ్ల సర్కిల్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కుమారి పర్యటించారు. తమ గ్రామానికి రోడ్డు వసతితోపాటు కరెంటు, పాఠశాల, ప్రాథమిక వైద్యశాలలను ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని వారు చెప్పారు.

మహాశివరాత్రికి విస్తృత ఏర్పాట్లు

కల్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన చలువ పందిరి

అమరావతి, న్యూస్‌టుడే: అమరావతి అమరేశ్వరాలయంలో ఈ నెల 12 నుంచి 21 వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే ఆర్డీవో అధ్యక్షతన రెండుసార్లు సమన్వయ సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లపై చర్చించారు. భక్తుల ప్రత్యేక, ఉచిత దర్శనాల కోసం మూడు ప్రాకారాల్లో క్యూలైన్లు నిర్మించారు. ఎండ తగలకుండా షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. స్వామి కల్యాణం వీక్షించే భక్తుల కోసం చలువ పందిరి వేశారు. భక్తులకు దాహం తీర్చేందుకు 50 వేల నీళ్ల ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నారు. అమరేశ్వరఘాట్‌లో స్నానాలకు వసతులు కల్పిస్తున్నారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతామని అధికారులు తెలిపారు.

వంతెన నిర్మాణం.. శరవేగం

జానపాడురోడ్డు, పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని జానపాడురోడ్డులో రైల్వే పైవంతెన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గతేడాది అక్టోబరు రెండో వారంలో పనులు ప్రారంభించారు. ఓ వైపు మురుగు కాలువల నిర్మాణం, మరోవైపు విద్యుత్తు స్తంభాల మార్పిడి, ఇంకోవైపు తాగునీటి పైపుల మార్పు పనులు చేపట్టారు. వీటికి సమాంతరంగా రైల్వేగేటు నుంచి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వైపు మొదటి పిల్లర్లు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఎనిమిది పిల్లర్లకు గోతులు తీసి పుటింగ్‌లు ఏర్పాటు చేశారు. ఇటువైపు నాలుగు పిల్లర్ల సబ్‌స్ట్రక్చర్ పనులు పూర్తయ్యాయి. రైల్వేగేటు నుంచి జానపాడు వైపు వంతెన నిర్మాణంలో పది పిల్లర్లు నిర్మించాల్సి ఉంది. వాటికి పుటింగ్‌లు ఏర్పాటు చేశారు.

వచ్చే నెల నుంచి శ్లాబ్ పనులు.. వచ్చే నెల మొదటి వారంలో సూపర్ స్ట్రక్చర్ పనులు ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు. అంటే పిల్లర్లపై శ్లాబ్ పనులు చేపట్టనున్నారు. ఒకవైపు ట్రాఫిక్‌ను మళ్లించి సర్వీసు రోడ్డు నిర్మాణం ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నారు. రైల్వే పట్టాలపై బ్రిడ్జి నిర్మాణానికి డ్రాయింగ్‌ను సిద్ధం చేశారు. రైల్వే పోర్షన్‌లో బ్రిడ్జి నిర్మాణ పనులు కూడా వచ్చే నెలాఖరుకు పూర్తి చేస్తామని అధికారులు పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ పనులతో దుమ్ము ధూళి వస్తోందని, ఎక్కువగా నీరు చల్లించాలని వాహనదారులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అదుపు తప్పితే.. అంతే సంగతులు

వ్యవసాయ కూలీలను తరలిస్తున్న ఆటోలు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించట్లేదు. డ్రైవర్ స్టీరింగ్ కూడా తిరగనివ్వని విధంగా కిక్కిరిసి కూలీలు ఆటోల్లో ప్రయాణిస్తున్నారు. ఏకంగా 15 మందికి పైగా ఆటో ఎక్కిస్తున్నారు. అదుపు తప్పితే పరిస్థితి ఏమిటన్న ఆందోళన నెలకొంది. పట్టణంలోని తాలుకా సెంటర్ మీదుగా ప్రమాదకరంగా కూలీలతో ఆటోలు వెళుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. - **న్యూస్‌టుడే, సత్తెనపల్లి**

పగుళ్లిచ్చి.. ప్రమాదకరంగా మారి

గురజాలలోని వెంకటరావు కాలనీకి వెళ్లే సీసీ రహదారికి బీటలు వారి ప్రమాదకరంగా మారింది. సుమారు మూడేళ్ల కిందట రోడ్డు నిర్మించారు. అప్పట్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో తక్కువ సమయంలోనే పగుళ్లిచ్చింది. ద్విచక్ర వాహనదారులు ఆదమరిస్తే ప్రమాదాలు బారిన పడాల్సివస్తుందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.
- **న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ**

పొగ చుట్టేస్తోంది..!



కాలనీ పక్కనే ఇటుక బట్టీలు

మాచర్లలోని కోడెల శివప్రసాద్ కాలనీకి వెళ్లే రహదారిలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలు ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారాయి. బట్టీల నుంచి వచ్చే పొగ పరిసర ప్రాంతాల్లోని ఇళ్లను చుట్టేస్తోంది. ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. జబ్బుల బారిన పడుతున్నారు. బట్టీలకు సమీపంలోనే గ్యాస్ సిలిండర్లు నిల్వ చేసే గోదాము ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు ఇటుక బట్టీలను దూరంగా తరలించాలని కాలనీవాసులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, మాచర్ల పట్టణం**

గ్రామీణులకు నేత్ర పరీక్షలు

కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న ఆంధ్ర సిమెంట్స్ ఉద్యోగులు, సిబ్బంది

దాచేపల్లి, న్యూస్‌టుడే: శ్రీనగర్ గ్రామంలో ఆంధ్ర సిమెంట్స్ లిమిటెడ్ (సాగర్ గ్రూపు) ఆధ్వర్యంలో నరసరావుపేట మాక్స్‌విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. సుమారు 350 మంది కంటి పరీక్షలు చేయించుకోగా, 70 మందికి శస్త్రచికిత్సలు అవసరమని వైద్యులు గుర్తించారు. కొందరికి మందులు, కళ్లజోళ్లు అందజేశారు. ప్లాంట్ హెడ్ సుబ్బారావు, సర్పంచి నాగిరెడ్డి, హెచ్‌ఆర్ హెడ్ మణిప్రసాద్, శంకర్ నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: చుట్ట తాగే అలవాటు ఉన్న ఆ వృద్ధురాలికి అదే చేటు చేసింది. చుట్ట కోసం ఇంటి నుంచి దుకాణానికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మృతి చెందింది. ఎస్సై అనిల్‌కుమార్ వివరాల మేరకు.. మండలంలోని ఇరుకుపాలెం ఎస్సీ కాలనీకి చెందిన వీరమ్మ(80) చుట్ట కోసం సత్తెనపల్లి- నరసరావుపేట రోడ్డును సోమవారం రాత్రి దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కుటుంబ కలహాలతో బలవన్మరణం

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి బలవన్మరణం చెందిన ఘటన మాదల బీసీ కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పల్లపు దుర్గారావు(41)కు సమీప బంధువుతో వివాహమైంది. ఉపాధి పనుల కోసం భార్యతో కలిసి విజయవాడలో ఉంటున్న మరదలు ఇంటికి కొన్ని నెలల కిందట వెళ్లారు. భార్యతో మనస్పర్థలతో అక్కడి నుంచి పది రోజుల కిందట మాదలకు వచ్చాడు. సోమవారం వివాదాన్ని పరిష్కరించే ప్రయత్నాన్ని స్థానిక పెద్దలు చేశారు. భార్య విజయవాడకు వెళ్లిపోగా అతడు ఇక్కడే ఉన్నాడు. మాదలలో ఉండాలని భార్యకు చెప్పినా వెళ్లిపోయిందని దుర్గారావు కలత చెందాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందాడు.

హుండీల ఆదాయం లెక్కింపు

రెంటచింతల: మండలంలో రెండు ఆలయాల హుండీలు లెక్కించినట్లు ఈవో రామిరెడ్డి తెలిపారు. సత్రశాలలో రూ. 16,642, రెంటచింతల శివాలయంలో రూ. 17,246 జమైనట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఛైర్మన్ శివయ్య, ఇన్‌స్పెక్టర్ లీలావతి పాల్గొన్నారు.

రూ.4.97 కోట్ల ఉపాధి నిధులు మంజూరు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: గురజాల నియోజకవర్గంలోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఉపాధి హామీ పథకం ద్వారా 51 పనులకు రూ. 4.97 కోట్లు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చొరవ చూపి ప్రతిపాదనలు పంపడంతో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు.

గణపతి ఆలయ వార్షికోత్సవం

రెంటచింతల, న్యూస్‌టుడే: పాలువాయిజంక్షన్‌లోని కాణిపాక వరసిద్ధి విఘ్నేశ్వరుడి ఆలయ వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు. వేకువజామునే ప్రత్యేక పూజలు, చండీ హోమం, దేవతామూర్తుల కల్యాణం కనుల పండువగా జరిగింది. పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

అక్రమ కుళాయిలకు అడ్డేదీ?

గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల, మాచర్ల, న్యూస్‌టుడే: పట్టణాల్లో అక్రమ కుళాయి కనెక్షన్లు పెరిగిపోతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తూ.. మున్సిపాలిటీల ఆదాయానికి గండి కొడుతున్నా పట్టించుకునే వారే లేరు. ముఖ్యంగా గురజాల, దాచేపల్లి నగర పంచాయతీలు, పిడుగురాళ్ల, మాచర్ల మున్సిపాలిటీల్లో అధికారుల కళ్లు గప్పి అక్రమ కనెక్షన్లు ఏర్పాటు చేస్తున్నారు. వీటిని క్రమబద్ధీకరించి, ఆదాయం పెంపుపై కమిషనర్లు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. మరోవైపు నీటి పన్ను వసూళ్లలోనూ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. బకాయిలు పెరిగి, మున్సిపాలిటీలపై ఆర్థిక భారం పడుతోంది. తాగునీటి పథకాల నిర్వహణకు నిధుల సమస్య తలెత్తుతోంది.

☛ దాచేపల్లి నగర పంచాయతీలో 2,957 కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో అక్రమ కనెక్షన్లు 100 ఉన్నట్లు అధికారులు చెబుతున్నా.. వీటి సంఖ్య భారీగానే ఉంది. ఏడాదికి ఒక్కో కుళాయికి రూ. 1200 చొప్పున నీటి పన్ను వసూలు చేయాలి. ఆ లెక్కన ఏడాదికి రూ. 35,48,400 వసూలు కావాల్సి ఉండగా.. రూ. 7 లక్షల లోపే వస్తోంది.

☛ మాచర్లలో 8,332 కనెక్షన్లు ఉండగా, ఏడాదికి రూ. 99,63,800 పన్నుల రూపంలో రావాల్సి ఉంది. రూ. 1,77,85,488 బకాయి ఉంది.

☛ పిడుగురాళ్లలో అధికారికంగా 3,700 కనెక్షన్లు ఉన్నాయి. అక్రమంగా మరో 5 వేల వరకు ఉండవచ్చని అంచనా. నీటి పన్నుల వసూళ్లు నామమాత్రంగానే ఉన్నాయి.

☛ గురజాల నగర పంచాయతీలో 2,895 కుళాయిలు ఉన్నాయి. మరో 1,423 అక్రమ కనెక్షన్లు ఉన్నట్లు గుర్తించారు.

పోటీలు ప్రారంభిస్తున్న ఎస్సై పవన్‌కుమార్

దుర్గిలో బండ లాగుతున్న ఎడ్లు

జాతీయ స్థాయి ఎడ్ల పందేలు ప్రారంభం

మాచవరం, న్యూస్‌టుడే: శ్రీలక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్య స్వామి కల్యాణం సందర్భంగా మాచవరంలో జాతీయ స్థాయి ఎడ్ల పందేలు మంగళవారం ప్రారంభమయ్యాయి. పోటీలను ఎస్సై పవన్‌కుమార్ ప్రారంభించారు. పాల పళ్ల విభాగంలో 15 జతలు పాల్గొన్నాయి.

దుర్గి, న్యూస్‌టుడే: దుర్గిలో మూడురోజులుగా నిర్వహిస్తున్న ఎడ్ల బండలాగుడు పోటీలు మంగళవారం ముగిశాయి. న్యూ కేటగిరి విభాగంలో ఎనిమిది జతల ఎడ్లు పాల్గొన్నాయి. విజేతలకు దాతల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కమిటీ సభ్యులు రామ్మోహన్‌రావు, గోపాలరావు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేకు సాంకేతిక చిక్కులు

న్యూస్‌టుడే, తంగెడ, నారాయణపురం, రైల్వేస్టేషన్ రోడ్డు (దాచేపల్లి)

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు పారదర్శకంగా, వేగవంతంగా అందించాలన్న ఉద్దేశంతో కుటుంబ సర్వే చేపట్టారు. కుటుంబాల ఆర్థిక, సామాజిక పరిస్థితులు తెలుసుకుని, ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన సర్వేల్లో పొరపాట్లు, మ్యాపింగ్ తప్పిదాలు, డేటా అసమగ్రతలను సరిచేస్తూ.. మరింత కచ్చితత్వంతో డిజిటల్ విధానంలో సమాచారం సేకరిస్తున్నారు. అయితే సాంకేతిక ఆటంకాలు, సర్వర్ సమస్య, సిబ్బంది కొరతతో ప్రక్రియ నత్తనడకన సాగుతోంది.

సర్వర్ సతాయింపు.. సర్వే డిసెంబరులో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా సర్వర్ పనిచేయకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. డేటా అప్‌లోడ్ సమయంలో యాప్ పనిచేయక, నెట్‌వర్క్ మందగించడం జరుగుతోంది. దీంతో గడువును ఫిబ్రవరి 10 వరకు పొడిగించినా, ఇప్పటికీ లక్ష్యానికి దూరంగా ఉన్నారు. ఒక్కో ఇంటి వద్ద సుమారు 20 రకాల వివరాలు నమోదు చేయాల్సి వస్తోంది. గంటకు పైగా సమయం పడుతోంది. పలుచోట్ల కుటుంబ సభ్యులు అందుబాటులో లేక పదేపదే వెళ్లాల్సి వస్తోంది. దీనికితోడు సిబ్బంది కొరత ఉంది. వీఆర్వోలు పాసుపుస్తకాల పంపిణీ, భూ రీసర్వే పనుల్లో బిజీగా ఉన్నారు.

కేసానుపల్లిలో సర్వే చేస్తున్న సిబ్బంది

నగర పంచాయతీలో అధ్వానం.. దాచేపల్లి మండలంలో 14 పంచాయతీలు ఉన్నాయి. 9 సచివాలయాల్లో 50 మంది సిబ్బంది పని చేస్తున్నారు. మొత్తం 13,890 కుటుంబాలకుగాను ఇప్పటివరకు 5,364 కుటుంబాల సర్వే మాత్రమే పూర్తయింది. నగర పంచాయతీ పరిధిలో పరిస్థితి మరింత మందగించింది. 20 వార్డుల్లో 11,995 కుటుంబాలకు గాను 1,663 కుటుంబాల సర్వే మాత్రమే పూర్తి చేశారు. పలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సిబ్బంది ఉదయం, సాయంత్రం సమయాల్లో ఇంటింటికి వెళ్లి సర్వే వేగవంతం చేయాలని సూచించినట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు.

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది
చుండు తిరుమలేష్ S/o బుచ్చయ్య, ధరణికోట గ్రామము, అమరావతి (మం), పల్నాడు జిల్లా. నా యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ నెం.319/2012, డి.నెం. 356-1D3లో య.1.00 ధరణికోట గ్రామం, అమరావతి (మం) సంబంధించిన దండ భారతి కొన్న లింకు డాక్యుమెంట్ తీసుకొని అమరావతి సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం 9-2-2026వ తేదీన పోవుచుండగా దారిలో పోయినది. దొరికినవారు సంప్ర॥
✆ 9912203067

(c) eenadu

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

కూ.. చుక్‌చుక్.. కాస్త సేదదీరండి

విజయనగరం స్టేషన్‌లో అత్యాధునిక సేవలు

విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లు

రైలు బండి కాస్త ఆలస్యమైతే ప్రయాణికులు అల్లాడిపోతారు.. స్టేషన్ ప్రాంగణంలో ఉండలేక ఇబ్బందికి గురవుతారు.. పిల్లలు, వృద్ధులుంటే కష్టాలు మరింత తీవ్రమవుతాయి.. ఈ పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు అధికారులు ఇప్పటికే విజయనగరం రైల్వేస్టేషన్‌లో విశ్రాంత గదులను ఏర్పాటు చేశారు.. తాజాగా వాటిని మరింత మెరుగుపరిచారు. రిటైరింగ్ రూమ్స్, డార్మిటరీ సేవలను ప్రారంభించారు. సీసీ కెమెరాల భద్రతతో పాటు సిబ్బందితో నిత్యం పర్యవేక్షణ సైతం ఉంటుంది.

స్టార్ హోటళ్లకు మించి..

స్టార్ హోటళ్లను తలదన్నేలా గదుల్లో సౌకర్యాలను కల్పించారు. విలాసవంతంగా ఉండేలా సూట్ రూమ్స్, డీలక్స్ గదులు, డార్మిటరీ(సింగిల్ బెడ్)లను తీర్చిదిద్దారు. ఇవన్నీ ఒకటో నంబరు ప్లాట్‌ఫారంపై ఉన్నాయి.

- కుటుంబంతో వచ్చే వారి కోసం ప్రత్యేకంగా ఏసీ గదులున్నాయి. నాన్ ఏసీ సౌలభ్యాన్నీ సద్వినియోగం చేసుకోవచ్చు.
- టీవీ, కుర్చీలు, సైడ్ టేబుల్స్, వేడినీరు.. తదితరాలు అదనం. లాకర్ సౌకర్యం, ప్రతి మంచం వద్ద ఛార్జింగ్ పాయింట్లు పెట్టారు.
- ఏదైనా కావాలన్నా.. ఫిర్యాదు చేయాలనుకున్నా పక్కనే ఫోన్లు ఉంటాయి.
- మూడు గంటల నుంచి సుమారు రెండు రోజుల వరకు బుకింగ్ చేసుకోవచ్చు.

వారికెంతో ఉపయోగం..

విజయనగరం రైల్వే స్టేషన్ నుంచి నిత్యం 20 వేల మంది వరకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో రాయగడ, విశాఖ, హౌరా మార్గాల్లో వెళ్లే రైళ్లు ఆలస్యమైతే.. వీటిని సద్వినియోగం చేసుకోవచ్చు. ముందుగానే వచ్చి విశ్రాంతి సైతం తీసుకోవచ్చు. అర్ధరాత్రి దిగితే అక్కడే ఉండిపోవచ్చు. ప్రైవేటు లాడ్జీల కన్నా తక్కువ ధరలకే గదులు అందుబాటులో ఉంచినట్లు స్టేషన్ ప్రబంధకుడు ఎస్వీబీ.రావు తెలిపారు. అరకు, మన్యంలోని ఇతర పర్యాటక ప్రాంతాలకు వెళ్లేవారు ఎక్కువగా సందర్శిస్తున్నారని వెల్లడించారు.

గంటల వారీగా ఛార్జీలు ఇలా..(రూ.లలో)

గది రకం	పడకల సంఖ్య	3	6	9	12	24	48
సూట్	డబుల్ కాట్	800	1,050	1,400	1,850	2,250	3,500
డీలక్స్	డబుల్ కాట్	550	750	1,000	1,200	1,800	3,000
డార్మిటరీ	సింగిల్ బెడ్	300	400	500	600	900	1,400

పీఎన్ఆర్ ఉంటే..

ప్రయాణికులు గదుల కోసం గంటల తరబడి స్టేషన్‌లో వేచి చూడాల్సిన అవసరం లేకుండా ఐఆర్‌సీటీసీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునే వెసులుబాటును కల్పించారు. రిజర్వేషన్ టిక్కెట్(పీఎన్ఆర్ నంబరు) ఉన్న ప్రతిఒక్కరూ వినియోగించుకోవచ్చు.

డీలక్స్ గదిలో పడక

17న జిల్లాస్థాయి

చదరంగం పోటీలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని ఆర్సీఎం పాఠశాల వద్ద ఈనెల 17న జిల్లాస్థాయి చదరంగం పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కె.శ్రీధర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే పోటీలకు జిల్లాకు చెందిన 13, 15, 17, 19 సంవత్సరాల బాలబాలికలు హాజరుకావచ్చన్నారు. విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఇతర వివరాలకు 73964 23490 నంబరును సంప్రదించాలన్నారు.

ఈనాడు, పార్వతీపురం మన్యం

అధ్యక్షా.. ఇదీ మా సమస్య

నేటి నుంచి శాసనసభ సమావేశాలు

రాష్ట్ర శాసనసభ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు, తొమ్మిది మంది ఎమ్మెల్యేలు అమరావతికి వెళ్లారు. ఈ నేపథ్యంలో సభలో సమస్యలపై చర్చించాలని ప్రజలు కోరుతున్నారు. గళం వినిపించి, నిధులు రాబట్టాలని కోరుతున్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి అడుగులు పడే విధంగా చూడాలని విన్నవిస్తున్నారు.

నిధులొస్తేనే నీళ్లు

సాగునీటి ప్రాజెక్టులకు గత ప్రభుత్వ హయాంలో నిధులు విడుదల చేయలేదు. వెంగళరాయ కుడి ప్రధాన కాలువ పనులకు రూ. 25 కోట్లు, తోటపల్లి ప్రాజెక్టు అభివృద్ధికి రూ. 150 కోట్లు అత్యవసరం. గజపతినగరం బ్రాంచి కాలువ విస్తరణ మధ్యలో ఆగిపోయింది. 219.31 ఎకరాల సేకరణకు రూ.137.80 కోట్లు కావాలి. ఇలా మొత్తం ప్రాజెక్టులకు రూ.1,500 కోట్లు అవసరం.

తారకరామ.. ఈసారైనా తేలేనా

నాలుగు మండలాల్లో వేలాది ఎకరాలకు సాగునీరు, విజయనగరం జిల్లా కేంద్రం, త్వరలో అందుబాటులోకి రానున్న భోగాపురం విమానాశ్రయానికి తాగునీరు అందించేందుకు తారకరామ తీర్థసాగర్ కీలకం. గత బడ్జెట్‌లో కేటాయింపులు అంతంతమాత్రమే. దీనిపై చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు, నెల్లిమర్ల, విజయనగరం ఎమ్మెల్యేలు లోకం నాగమాధవి, అదితి గజపతిరాజు చర్చించాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తికి సుమారు రూ. 850 కోట్లు అవసరమని ఇంజినీరింగ్ అధికారులు పేర్కొన్నారు.

సగంలో నిలిచిన తారకరామ ప్రాజెక్టు ప్రధాన కాలువ తవ్వకం

విమానం ఎగిరేలోగా..

భోగాపురం విమానాశ్రయంలో కల్పించాల్సిన వసతులు, ఇతర నిర్మాణాలు, అనుసంధాన రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూముల సేకరణ, చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలో భవిష్యత్తులో వివిధ పరిశ్రమలు నెలకొల్పితే విమానాశ్రయానికి వీలైనంత త్వరగా చేరుకునేలా లింక్ రోడ్ల నిర్మాణ ప్రతిపాదనపై కూడా ప్రస్తావించాల్సిందే.

ఇవీ కావాలి..

- మన్యం జిల్లా ఏర్పాటై నాలుగేళ్లు అవుతోంది. కలెక్టరేట్ భవనాలకు స్థలం గుర్తింపు తప్ప అడుగు ముందుకు పడలేదు. ఐటీడీఏ భవనాల్లో నడుస్తోంది. నూతన కలెక్టరేట్ సహా చీపురుపల్లిలో పోలీసు సబ్ డివిజన్ కార్యాలయాలకు భవనాలు అవసరం.
- రెండు జిల్లాల్లో మంజూరైన సుమారు లక్ష ఇళ్లలో ఇప్పటి వరకు 60 శాతం పూర్తయ్యాయి. కాలనీల్లో మౌలిక వసతుల లేక పనులు ముందుకు కదలడం లేదు. దీనిపై కదలిక తేవాల్సి ఉంది.
- అర్ధాంతరంగా నిలిచిపోయిన ప్రభుత్వ భవనాలకు రూ. 150 కోట్లు అవసరం.

మాట్లాడుతున్న ఎస్పీ మాధవరెడ్డి

అవగాహనతో నేరాల కట్టడి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: అవగాహన ఉంటేనే నేరాల కట్టడి సాధ్యమవుతుందని ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాల్లో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎటువంటి అల్లర్లు, గొడవలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇతరులను అసౌకర్యానికి గురిచేసే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భక్తులు భారీగా హాజరయ్యే ఆలయాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలీసూ శిరస్త్రాణం ధరించి వాహనం నడపాలన్నారు. అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు, ఎస్బీ సీఐ రమణమూర్తి, సోషల్ మీడియా సీఐ శ్రీనివాసరావు, ఆర్ఐ నాయుడు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

జిల్లాలో.. : ఏటా జరుగుతున్న ప్రసవాలు: 12 వేల నుంచి 14 వేలు : రక్తలేమి బాధితులు: 8 వేల మందికిపైగా..

రక్తం బెంగ లేదమ్మా

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం పూర్తిగా ఎనిమిది, పాక్షికంగా మూడు మండలాల్లో విస్తరించి ఉంది. మైదాన మండలాలు మూడు మాత్రమే ఉన్నాయి. గిరిజన గర్భిణుల్లో ఎక్కువగా రక్తహీనత కనిపిస్తోంది. అవగాహన లోపం, తగినంత పోషకాహారం తీసుకోకపోవడం వల్ల ఎక్కువ మంది దీని బారిన పడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టింది. ఇప్పటివరకు రక్తం తక్కువగా ఉండే బాలింతలకు మాత్రమే ఇచ్చే ఫెర్రిక్ కార్బాక్సీ మల్టోస్(ఎఫ్‌సీఎం) ఇంజెక్షన్లను ఇక నుంచి గర్భిణులందరికీ ఇవ్వాలని నిర్ణయించింది.

- గర్భిణులకు ఎఫ్‌సీఎం ఇంజెక్షన్లు

ఆర్థిక భారం తగ్గేలా..

ఈ ఇంజెక్షన్ ధర బయట మార్కెట్‌లో రూ. 1,500. ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ. 2 వేల నుంచి రూ. 2,500 వరకు వసూలు చేస్తున్నారు. ఒకటి, రెండు సార్లు వేయించుకుంటే రక్తహీనత సమస్య త్వరగా పరిష్కారం అవుతుంది. ఇంతవరకు ప్రభుత్వం బాలింతలకు మాత్రమే ఇస్తోంది. వీటిని గర్భిణులకూ ఇవ్వాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది గర్భిణులకు మేలు చేకూరనుంది.

ఏటా ఇదీ పరిస్థితి..

జిల్లాలో ఏటా 12 వేల నుంచి 14 వేల వరకు ప్రసవాలు జరుగుతున్నాయి. ఇందులో మూడొంతుల మంది రక్తహీన బాధితులు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. గర్భిణులకు ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా పోషకాహారం అందిస్తోంది. పలు కారణాలతో చాలా మంది వీటిని సక్రమంగా వినియోగించుకోవడం లేదు. ఫలితంగా రక్తహీనత తప్పడం లేదు. దీంతో ప్రసవ సమయంలో తల్లి, బిడ్డల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంటోంది. ప్రసవం అయ్యాక రక్తం బాగా తక్కువగా ఉన్నవారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐరన్, సుక్రోజు సూది మందు వేసేవారు. ఎక్కువ సార్లు ఇంజెక్షన్లు ఇవ్వాల్సి రావడంతో బాలింతలు ఆసుపత్రికి పలుమార్లు రాకపోకలు సాగించడం వల్ల ప్రయాసకు గురయ్యే పరిస్థితిని ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్య పరిష్కారంలో భాగంగా ఏడాది క్రితం వైద్య ఆరోగ్యశాఖ పెద్దాసుపత్రుల్లో వీటిని అందుబాటులోకి తెచ్చింది.

ఆదేశాలు రావాల్సి ఉంది..

రక్తహీనత ఇతర రుగ్మతలకు దారితీస్తుంది. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన ఆహారం తినాలి. రక్తహీనత నుంచి త్వరగా కోలుకునేందుకు ఇవి దోహదపడతాయి. ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన వెంటనే సూది మందు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాం.

– జి.నాగభూషణరావు, డీసీహెచ్ఎస్

పురుగొస్తుందో.. పాముస్తుందో..

పాఠం ఎలా వినేది సారు!

పాచిపెంట మండలం బొర్రమామిడి పంచాయతీ బొడ్డపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (జీపీఎస్) ఇది. ప్రభుత్వాలు విద్యారంగ అభివృద్ధికి రూ. కోట్లు వెచ్చిస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలోని పరిస్థితులకు ఈ చిత్రం అద్దం పడుతోంది. పక్కా భవనం లేక.. పాక చుట్టూ తెరలు కట్టుకుని తరగతులు నిర్వహిస్తున్నారు. ఎటునుంచి ఏ పామో, పురుగో వస్తాయని నిత్యం భయాందోళన చెందుతున్నారు. దీనిపై ఏటీడబ్ల్యూ కృష్ణవేణి మాట్లాడుతూ.. ఐటీడీఏ పరిధిలో 58 పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించామన్నారు.

– న్యూస్‌టుడే, పాచిపెంట

దాటుతున్నాం రోడ్డు.. దగ్గరకు రాకండి

కుమ్మరిగుంట రహదారిలో మంగళవారం కనిపించిన దృశ్యమిది. నిన్నటి వరకు సీతానగరం, పార్వతీపురం మండలాల్లో తిరిగిన ఏనుగుల గుంపు ఇప్పుడు కొమరాడ చేరింది. దీంతో స్థానికంగా భయాందోళన వ్యక్తమవుతోంది. – న్యూస్‌టుడే, కొమరాడ

ముగిసిన ప్రయోగ పరీక్షలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియెట్ ప్రయోగ పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. వృత్తి విద్యా కోర్సుల వారికి గత నెల 27వ తేదీ నుంచి మూడు విడతలుగా నిర్వహించారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపులకు ఈనెల 1 నుంచి నిర్వహించారు. జిల్లాలో 10,026 మంది విద్యార్థులకు గాను వివిధ కారణాలతో 300 మంది గైర్హాజరయ్యారని డీఐఈవో వై.నాగేశ్వరరావు తెలిపారు

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, వీరఘట్టం

బాలల భవితకు విద్యాంజలి

ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధిచేసే దిశగా నడిపించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతున్నాయి. ఈ మేరకు 'విద్యాంజలి 2.0' కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకొచ్చాయి. పాఠశాలల సంరక్షణతో పాటు వాటి రూపురేఖలను మార్చాలన్నది దీని ఉద్దేశం. గదుల మరమ్మతులు, నిర్మాణం, ఫర్నిచర్, విద్యాసామగ్రి తదితర వాటిని అందించేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోనున్నారు.

ప్రజా భాగస్వామ్యంతో పాఠశాలల్లో అమలు

ఆగిన పనులు

వైకాపా ప్రభుత్వం నాడు-నేడు అంటూ హడావుడి చేసింది తప్పా.. పూర్తిస్థాయిలో సౌకర్యాల కల్పన జరగలేదు. రెండో విడతలో 535 పాఠశాలల్లో పనుల కోసం రూ. 144.51 కోట్లు కేటాయించారు. కేవలం రూ. 33.45 కోట్లు మాత్రమే వెచ్చించి వదిలేశారు. బిల్లులు చెల్లించక ఎక్కడ పనులు అక్కడే ఉండిపోయాయి. ప్రస్తుతం చాలాచోట్ల మరుగుదొడ్లు, ప్రహరీల కొరత వేధిస్తోంది. బోర్డులు, బల్లలు, తాగునీటి ఇబ్బందులున్నాయి. 'విద్యాంజలి' ద్వారా ఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల సహకారం కావాలని ప్రభుత్వాలు కోరుతున్నాయి.

- జిల్లాలో 1,576 ప్రభుత్వ బడులున్నాయి. వీటిలో ఉన్నత పాఠశాలలు 189, ఫౌండేషన్ 1,292, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు 95 ఉన్నాయి. వీటిలో 98 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. చాలాచోట్ల అదనపు గదులు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, ప్రహరీలు తదితర సౌకర్యాలు కల్పించాల్సి ఉంది.

అంతా సహకరిస్తే దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు చేయూత అందిస్తే పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయి.

– బ్రహ్మాజీరావు, డీఈవో

పుస్తకాల నుంచి పరికరాల వరకు..

దేశ పౌరులు, ప్రవాస భారతీయులు, వివిధ సంస్థలు(ఎన్జీవో), గ్రామస్థులు, కార్పొరేట్ సంస్థలు, పూర్వ విద్యార్థులు 'విద్యాంజలి' పథకం ద్వారా పిల్లలకు ఉపయోగపడే ఏ సహకారం అయినా అందించొచ్చు. వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకుంటే.. అందులో వివిధ రకాల సేవలు అందుబాటులో ఉంటాయి.

- మౌలిక సదుపాయాలు, వస్తురూపేణా, నీటి సౌకర్యం, డిజిటల్ పరికరాలు(కంప్యూటర్, టీవీ, ల్యాప్‌టాప్) అందించొచ్చు.
- నీతి కథలు, బాల సాహిత్యం, ఆదర్శవంతులైన వ్యక్తుల జీవిత చరిత్రలు తదితర పుస్తకాలను కూడా ఇవ్వొచ్చు.
- ప్రయోగ పరికరాలు, రసాయనాలు, విద్యార్థుల శారీరక దారుఢ్యానికి దోహదపడే యోగా, వ్యాయామ, క్రీడా పరికరాలు, స్వయం ఉపాధికి దోహదపడే క్రాఫ్ట్, డ్రాయింగ్, చేతివృత్తి పనులకు ఉపయోగపడే పరికరాలు సమకూర్చవచ్చు.
- కెరీర్ గైడెన్స్, సబ్జెక్టు బోధన విద్యా సామగ్రిని అవసరం మేరకు ఇవ్వొచ్చు.
- వెబ్‌సైట్: http://vidyanjali.education.gov.in

న్యూస్‌టుడే, పార్వతీపురం, గరుగుబిల్లి గ్రామీణం

గుర్రపుడెక్క.. ఇంతలా లెక్క

తోటపల్లి జలాశయంలో పరుచుకున్న గుర్రపుడెక్క

తోటపల్లి జలాశయం పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేసే జీవనాడి. కాలువలో నీరు విడుదల చేస్తే సెకనుకు 0.66 మీటర్ల వేగంతో 117 కిలోమీటర్లు ప్రవహించాలి. గుర్రపుడెక్క అడ్డుపడడంతో 0.15 మీటర్లు మాత్రమే ప్రవాహ వేగం నమోదవుతోంది. దీనివల్ల శివారు ఆయకట్టుకు నీరు చేరేందుకు ఎక్కువ సమయం పడుతోంది. ఫలితంగా రైతులకు అవసరమైన సమయానికి నీరు అందించలేని పరిస్థితి ఏర్పడుతోంది.

తోటపల్లి జలాశయానికి ఇదో గండం

జలాశయానికి గుర్రపుడెక్క పెద్ద సమస్యగా మారింది. విస్తారంగా పెరగడంతో సాగునీటి వ్యవస్థకు అవస్థలు ఎదురవుతున్నాయి. జలాశయంలో చేపల పెంపకం చేపట్టిన మత్స్యకారుల ఆదాయం కూడా తగ్గుతోంది. ఫలితంగా జిల్లా స్థూల ఆదాయ ఉత్పత్తిపై గుర్రపుడెక్క ప్రభావం చూపుతోంది.

- తోటపల్లి జలాశయ గర్భం అయిదు వేల ఎకరాలు. ప్రస్తుతం రెండు వేల ఎకరాలకు పైగా విస్తరించింది.
- ఎకరానికి 800 టన్నుల వరకు ఉంటుందని అంచనా.

రూ.18 కోట్లు అవసరం

ఎకరా విస్తీర్ణంలో డెక్కను తొలగించాలంటే తక్కువలో తక్కువగా రూ. 90 వేల వరకు ఖర్చవుతుందని అంచనా. ఆ లెక్కన రూ. 18 కోట్లకుపైగా అవసరం.

ఇది ప్రత్యామ్నాయం

- గుర్రపుడెక్కతో సేంద్రియ ఎరువు తయారు చేయొచ్చు.
- దీనిలోని పైబర్‌తో బ్యాగులు, ఇంట్లో ఉపయోగించే వస్తువులు తయారు చేయొచ్చు.
- కొన్ని చోట్ల స్వచ్ఛంద సంస్థలు ఈ ప్రక్రియ ద్వారా ఉత్పత్తులు రూపొందిస్తున్నాయి.

దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం.. గుర్రపుడెక్కతో వస్తువులు తయారు చేసేందుకు ఏ సంస్థ అయినా ముందుకు వస్తే వారికి యంత్రాంగం సహకరిస్తుంది. ఈ మేరకు స్వచ్ఛంద సంస్థల నుంచి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం.

– హెచ్.మన్మథరావు, తోటపల్లి కార్యనిర్వాహక ఇంజినీరు

(c) eenadu

పథకాల అమలులో మన్యం ప్రథమం

సమావేశంలో కలెక్టర్ ప్రభాకరరెడ్డి, పీడీ కనకదుర్గ, సీడీపీవోలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాల ప్రగతి సూచీల్లో మన్యం జిల్లా ఏ గ్రేడ్‌లో ఉందని ఆ శాఖ ముఖ్యకార్యదర్శి సూర్యకుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆ శాఖ పనితీరుపై కలెక్టర్ ప్రభాకరరెడ్డి, అధికారులతో దూరదృశ్య శ్రవణ సమావేశంలో సమీక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే పూర్వ విద్య పాఠశాలల హాజరు అంశంలో జిల్లా ముందు వరుసలో నిలిచిందని కితాబిచ్చారు. కేపీసీ సూచికల ఆధారంగా 95 శాతం మంది పిల్లలు హాజరవుతుండడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పార్వతీపురం, కురుపాం, సీతంపేట ప్రాంతాల్లో మరింత మెరుగైన పనితీరు చూపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

సూక్ష్మ ప్రణాళిక రూపొందించండి

ప్రతి ఐసీడీఎస్ పథకానికి సంబంధించి సూక్ష్మ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి ఆదేశించారు. ప్రగతిస్థాయి బలహీనంగా ఉన్న సెక్టార్లపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా యంత్రాంగం పనిచేయాలని చెప్పారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారత అధికారిణి టి.కనకదుర్గ, సీడీపీవోలు పాల్గొన్నారు.

మాత్రలు వేసుకుంటే బోద నుంచి రక్షణ

బలిజిపేట, గ్రామీణం, న్యూస్‌టుడే: డీఈసీ మాత్రలు వేసుకుంటే బోద వ్యాధి నుంచి రక్షణ పొందొచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి భాస్కరరావు తెలిపారు. పెద పెంకి గ్రామంలో ఎండీఏ కార్యక్రమాన్ని ప్రారంభించి, మాట్లాడారు. జిల్లాలో బలిజిపేట మండలంలో బోద వ్యాప్తి ఎక్కువగా ఉండటంతో సామూహికంగా మాత్రలు మింగించే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పెదపెంకిలో అత్యధికంగా బాధితులు ఉన్నారని చెప్పారు. 15 రోజుల పాటు మాత్రలు మింగించే కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. బలిజిపేట పీహెచ్‌సీ పరిధి గ్రామాల పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులతోనూ డీఈసీ మాత్రలు మింగించారు. జిల్లా మలేరియా నివారణ అధికారిణి వై.మణి, వైద్యుడు సూర్యకౌశిక్, ఎంపీడీవో వాణిశ్రీ, సర్పంచి పాపారావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధుడితో డీఈసీ మాత్రలు మింగిస్తున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

నైపుణ్యముంటేనే లైసెన్స్

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే

త్వరలో సెన్సార్ బోర్డులతో డ్రైవింగ్ పరీక్షలు

సిఫార్సులు, మాన్యువల్ విధానాలకు చెల్లు

వాహన డ్రైవింగ్ లైసెన్సుల జారీలో చాలానే అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. నడపడం రాకుండానే ఏజెంట్ల ద్వారా కొంత ముట్టజెబుతూ లైసెన్స్ తీసుకుంటున్నారు. దీనివల్ల ప్రమాదాలు జరిగి అమాయకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. దీనికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. ఆర్టీవో కార్యాలయం వద్ద ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్‌లను, సెన్సార్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. ఇవి అందుబాటులోకి వస్తే అక్రమాలకు చెక్ పడనుంది.

డ్రైవింగ్ పరీక్షకు హాజరైన అభ్యర్థులు

ప్రధాన నగరాల్లో..

రాష్ట్రంలో ఇప్పటికే ప్రధాన నగరాల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో విజయనగరం ఒకటి. జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయం వద్ద త్వరలో ఈ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఎటువంటి సిఫార్సులు లేకుండా.. నేరుగా ట్రాక్‌పై డ్రైవింగ్ చేయాల్సి ఉంటుంది. బాగా నడుపుతున్నారా? నిబంధనలు పాటిస్తున్నారా? తదితర అంశాలను ఆటోమేటెడ్ ట్రాక్ పసిగడుతుంది. తప్పులుంటే లైసెన్స్ మంజూరు కాదు. ఎటువంటి సిఫార్సులు, మాన్యువల్ విధానాలు చెల్లవు.

రోజుకు 60కు పైగా..

జిల్లాలో రెండు, మూడు, నాలుగు చక్రాల వాహనదారులు ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ తుది పరీక్ష కోసం ఆర్టీవో కార్యాలయాలకు రోజుకు 50 నుంచి 90 మంది వరకు వస్తుంటారు. ఎల్ఎల్ఆర్ విభాగంలో ఉన్న వారికి మొదటగా రహదారిపై ఏ విధంగా నడపాలనేదానిపై అవగాహన పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఇందులో ఉత్తీర్ణత అయితేనే ఎల్ఎల్ఆర్ వస్తుంది. అక్కడికి నెల రోజుల తర్వాత ఫైనల్ పరీక్ష ఉంటుంది. ఇందులో వాహనం నడపాల్సి ఉంటుంది. ఇంతకు ముందు మాన్యువల్ విధానంలో ఇది చేసేవారు. ఇకనుంచి మానవ ప్రమేయం లేకుండానే సెన్సార్ బోర్డుల ఆధారంగా నిర్వహిస్తారు. అన్ని పరీక్షలు సమగ్రంగా పాసైన వారికి మాత్రమే లైసెన్స్ ఇస్తున్నామని సీనియర్ ఎంవీఐలు మురళీకృష్ణ, దుర్గాప్రసాద్ తెలిపారు. సిఫార్సులకు తావివ్వడం లేదన్నారు.

త్వరలో ఏర్పాటు..

రాష్ట్రంలో ఇప్పటికే పలు చోట్ల కొత్త విధానం అమల్లోకి వచ్చింది. జిల్లాలో కూడా త్వరలో ఏర్పాటు చేయనున్నాం. డ్రైవింగ్‌లో నైపుణ్యముంటేనే లైసెన్సులు జారీ చేస్తున్నాం. అక్రమాలకు తావివ్వకుండా చర్యలు చేపడుతున్నాం. - మణికుమార్, ఉప కమిషనర్, రవాణాశాఖ

నిండుకుండకు చిల్లు

- దెబ్బతిన్న మడ్డువలస ప్రధాన గేట్లు
- అరకొర పనులతో అవస్థలు

ప్రధాన గేట్ల లీకుల ద్వారా వృథాగా పోతున్న నీరు

న్యూస్‌టుడే - వంగర

జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల్లో కీలకమైనది.. వేల ఎకరాలకు నీరు అందించే జలప్రదాయిని.. లక్షలాది మంది రైతులకు అండగా ఉండే వంగర మండలం మడ్డువలస జలాశయం నిర్వహణ నోచుకోవడంలేదు. ప్రధాన గేట్ల లీకులతో నీరు వృథాగా పోతున్నా.. పట్టించుకోవడంలేదు. జలాశయం వద్ద కొన్ని నెలలుగా చీకట్లు అలుముకుంటున్నాయి. గతంలో సుమారు 50 స్తంభాలు వేసి, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు. పర్యవేక్షణ లేకపోవడంతో చాలావరకు దొంగలు పట్టుకుపోయారు.

ఇదీ వాస్తవ పరిస్థితి..

విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని వంగర, రేగిడి, సంతకవిటి, జి.సిగడాం, పొందూరు మండలాల్లోని సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ జలాశయానికి 11 ప్రధాన గేట్లు ఉన్నాయి. ఇవి తుప్పుపట్టి రబ్బరు షీట్లు పాడైపోవడంతో నీరు వృథాగా నదిలోకి పోతోంది. ప్రభుత్వం 2022 సెప్టెంబరులో రూ.1.81 కోట్లు మంజూరు చేసింది. 2023 మే నెలలో గుత్తేదారు పనులు ప్రారంభించారు. 1, 2, 3, గేట్లకు మాత్రమే రబ్బరు షీట్లు వేశారు. మరమ్మతులు మొదలుపెట్టిన కొన్ని రోజులకే బిల్లుల సమస్య ప్రారంభమవడంతో పనులు మధ్యలో ఆపేశారు. దీంతో మిగిలిన 5, 6, 10, 11 గేట్లు మరమ్మతులకు నోచుకోలేదు.

బిల్లులు రాలేదు..

జలాశయంలో మిగిలిన మరమ్మతుల పనులు జాప్యం కావడంపై గుత్తేదారుడిని ప్రస్తావించగా.. రబ్బరు షీట్ల ఏర్పాటు, గేట్ల పైకి కిందకు కదిలేందుకు 30 రోప్‌లు వేశామని, గేట్లకు టర్బైన్ కెల్ ఏర్పాటు, యంత్రాలకు మెయింటెనెన్స్ తదితర పనులకు రూ.కోటి వెచ్చించామన్నారు. ప్రభుత్వం ఒక్క పైసా కూడా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తే.. పనులు ప్రారంభిస్తాం. జలాశయంలో నీరు ఖాళీ చెయ్యకుండా లీకులు అరికట్టేందుకు గతంలోనే 16 స్టాప్‌లాక్ గేట్లు తెచ్చి ఉంచారు, వీటిని దించాలంటే గ్యాంట్రీ క్రేన్ అవసరమన్నారు.

ప్రభుత్వానికి ప్రతిపాదించాం..

గ్యాంట్రీ క్రేన్ కోసం గతంలో టెండర్లు పిలిచినా.. గుత్తేదారులు రాలేదు. కొత్తగా రూ.2.50 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే గ్యాంట్రీ క్రేన్ కోసం టెండర్లు పిలుస్తాం. లీకులు అరికడతాం. విద్యుత్తు దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - అర్జున్, జలాశయం డీఈఈ

ఉపాధి పథకాన్ని నీరుగార్చొద్దు

మాట్లాడుతున్న జేడీ శీలం

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: దేశంలోని పేదలకు ఆసరాగా నిలిచే ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నించొద్దని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం కోరారు. మంగళవారం విజయనగరం వచ్చిన ఆయన తోటపాలెంలో ఉన్న పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కొత్త చట్టంతో పేదలకు అన్యాయం జరుగుతోందన్నారు. పనుల గుర్తింపు, చేపట్టడం, చెల్లింపులు.. ఇలా అన్నింటిపై పెత్తనం చెలాయించడం సరికాదన్నారు. గత పదేళ్లలో పూర్తిస్థాయిలో వేతన దినాలు అమలు చేయలేదన్నారు. నూతన విధానాన్ని పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్నామని, గ్రామస్థాయి నుంచి ఉద్యమం చేస్తామని చెప్పారు. గాంధీజీ పేరును తొలగించాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. డీసీసీ అధ్యక్షుడు విద్యాసాగర్, నాయకులు ప్రభాకర్‌రావు, నడిపేన శ్రీనివాసరావు, కరీమ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో భవిత సమాచారం

డిజిటల్ నమోదును ప్రారంభిస్తున్న డీఈవో బ్రహ్మాజీరావు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: భవిత కేంద్రాల్లో పిల్లలకు అందించే సేవల వివరాలను ఉన్నతాధికారులు సైతం ఎప్పటికప్పుడు సులభంగా తెలుసుకునేందుకు వీలు కలిగిందని డీఈవో బ్రహ్మాజీరావు అన్నారు. పార్వతీపురం భవిత కేంద్రంలో రెండు రోజులుగా నిర్వహించిన డిజిటలైజేషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో మంగళవారం పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని 26 మంది సహిత విద్య రిసోర్స్‌పర్సన్లు, 12 మంది స్కూల్ అసిస్టెంట్స్ స్పెషల్ ఎడ్యుకేటర్లకు డిజిటల్ విధానంపై శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఇక నుంచి ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధించే కృత్యాలు, అందించే సేవలు, హాజరు, అన్ని వివరాలను డిజిటల్ రికార్డు(ఆన్‌లైన్)లో పొందుపర్చాలన్నారు. సాంకేతికత విస్తరిస్తున్న నేపథ్యంలో బోధకులు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలన్నారు. కేరళకు చెందిన శిక్షణ సిబ్బంది వీణ, మిన్ను, రాష్ట్ర కీ రిసోర్స్‌పర్సన్లు మహాలక్ష్మునాయుడు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

పిలుస్తోంది.. ప్రతిభా పాఠశాల

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీ ఆధ్వర్యంలో సీతానగరం మండలం జోగింపేటలో నడుస్తున్న ప్రతిభా పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పథక నిర్వహణాధికారి సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన జారీ చేశారు. ఈ పాఠశాలలో ఎనిమిదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను కోరుతున్నట్లు పేర్కొన్నారు.

అర్హతలు ఇవి

★ సీతానగరం ప్రతిభా పాఠశాలలో చేరేందుకు బాలురు మాత్రమే అర్హులు.

★ ఎనిమిదో తరగతిలో 45 మంది, ఇంటర్ బైపీసీలో 45 మంది, ఎంపీసీలో 45 మంది విద్యార్థులు చేరేందుకు అవకాశం ఉంది.

★ 2025-26 విద్యా సంవత్సరంలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎనిమిదో తరగతి ప్రవేశానికి అర్హులు. అలాగే ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు ఇంటర్మీడియట్‌లో చేరేందుకు అర్హులు.

★ ప్రస్తుతం ప్రతిభా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వారు నేరుగా ఇంటర్‌లో చేరగా మిగిలిన స్థానాలనే భర్తీ చేస్తారు.

★ తల్లిదండ్రులు/సంరక్షకుల సంవత్సరాదాయం రూ.లక్ష లోపు ఉండాలి.

దరఖాస్తు ఇలా..

- మార్చి 4వ తేదీలోగా దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలి.
- www.aptwgurukulam.ap.gov.in, http:twreiscet.apcfss.in ద్వారా సమర్పించాలి.

ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక

దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి 8న ఎస్‌వోఈ జోగింపేట కేంద్రంగా పరీక్షలు జరుగుతాయి.

★ శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, ఏఎస్ఆర్, పోలవరం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, డా॥అంబేడ్కర్ కోనసీమ, ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల్లో చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.

కృత్రిమ అవయవాల అందజేత

లబ్ధిదారులతో పోర్ట్ అథారిటీ సహాయ కార్యదర్శి గిరీష్, ట్రస్ట్ ఛైర్మన్ జగదీష్

కొత్తవలస/వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని మంగళపాలెంలో గురుదేవ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విశాఖ పోర్టు అథారిటీ రూ.20 లక్షల సీఎస్ఆర్ నిధులతో వంద మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను మంగళవారం పంపిణీ చేసింది. అథారిటీ సహాయ కార్యదర్శి గిరీష్, ట్రస్టు ఛైర్మన్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ దర్శనం.. పులకించెను జనం

అలంకరణలో పోలమాంబ

వేడుకకు తరలివచ్చిన భక్తులు

శంబర(మక్కువ), న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర పోలమాంబ అమ్మవారి మూడోవారం జాతరలోనూ భక్తుల రద్దీ కొనసాగింది. మంగళవారం తెల్లవారుజాము నుంచే వనంగుడి, చదురుగుడి ఆలయాల్లో కొలువైన అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించారు. కోళ్లు, చీరలు, పసుపు, కుంకుమలు సమర్పించారు. ఉదయం 10 గంటలకే భక్తులతో క్యూలైన్లు నిండిపోవడంతో దూరప్రాంతాల నుంచి వచ్చినవారు ఇబ్బందులు పడ్డారు. ప్రత్యేక ఏర్పాట్లు లేక ఎండలోనే వేచి ఉండాల్సి వచ్చింది. రద్దీ ఎక్కువ కావడంతో స్వల్ప తోపులాట జరిగింది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈవో శ్రీనివాస్, ట్రస్టుబోర్డు ఛైర్మన్ నైదాన తిరుపతిరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రయాణికుల పడిగాపులు

శంబర మూడో జాతరకు వెళ్లే భక్తుల కోసం సాలూరు ఆర్టీసీ డిపో నుంచి ఉన్న వాటిలో యాభై శాతం బస్సులు నడిపారు. దీంతో బొబ్బిలి, పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్నం వైపు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. గంటల తరబడి పడిగాపులు కాశారు. ఆర్టీసీ కాంప్లెక్స్, మామిడిపల్లి, పోస్టాఫీసు వద్ద ఉన్న బస్టాండ్‌లు ప్రయాణికులతో కిటకిటలాడాయి. రెగ్యులర్ సర్వీసులతో పాటు, అదనంగా 30 బస్సులు, ఇతర డిపోల నుంచి మరో 15 శంబరకు నడపడం వల్ల సమస్య వచ్చిందని డీఎం ఆచారి తెలిపారు. - న్యూస్‌టుడే, సాలూరు

EENADU Classifieds

FINANCIAL SERVICES

ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్, ఇళ్ల స్థలాలు, పొలాలు, ఫ్యాక్టరీలు, స్థిరాస్తులు, కాలేజీలపై తక్కువ వడ్డీతో ఫైనాన్స్ చేయబడును. * నో సిబిల్/నో బ్రోకర్స్ * MSR గ్రూప్, వైజాగ్. Ph: 9121314141.

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ VZM, PPM జిల్లాలో పనిచేయుటకు పర్మినెంట్ జాబ్స్ BDE, ABMలు కావలెను. Q:డిగ్రీ, Age:28y above. జీ: 20k + TA DA + ఇన్సెంటివ్. Con:7794903939, 9676669176.

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణతోపాటు హాస్టల్ ఉచితం 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్సులు కలవు. * ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్.9121232328.

REAL ESTATE

PLOT FOR SALE

PLOT FOR SALE @ POOLBAGH ROAD, VZM 300 Sqyds (150Sqyds x 2) at SRIRAM VISWAMBARA LAYOUT Municipality Limits VIZIANAGARAM. Direct Parties, Loan Available 9642493519

SECURITY GUARDS

వైజాగ్‌సిటీ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పనికొరకు సెక్యూరిటీగార్డ్స్, రూమ్, భోజనం, PF, ESI కలదు. జీతం: 20 వేలు, 36 వేలు. Ph.: 6300071128.

JOBS

HDFC Lifeలో ఉద్యోగ అవకాశాలు ఫుల్ టైమ్ (డిగ్రీ) 25,000/- & పార్ట్ టైమ్ (10th) 15,000/- గృహిణులు, రిటైర్డ్, etc. Contact: 8247748056.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బియ్యం నిల్వ ఉంచితే కఠిన చర్యలు

రేషన్ దుకాణాలపై ఆరా తీస్తున్న జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి అశోక్

భామిని, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతి సరఫరా చేస్తున్న ఉచిత బియ్యాన్ని కార్డుదారులకు పంపిణీ చేయకుండా దుకాణాల్లో నిల్వ ఉంచితే సహించేది లేదని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బి.అశోక్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ఘనసర, భామిని జీసీసీ దుకాణాలను, బత్తిలి రేషన్ దుకాణంతో పాటు ధాన్యం మిల్లు, పెట్రోల్ బంక్‌లను ఆయన తనిఖీ చేశారు. జీసీసీ డిపోల్లోని స్టాక్ రిజిస్టర్లు, బియ్యం బస్తాలను పరిశీలించారు. నాలుగు బస్తాల బియ్యం నిల్వ ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు వీటిని పంపిణీ చేయాలని ఆదేశించారు. పక్కదారిపట్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. శాంపిల్ రైస్‌ను డిస్‌ప్లే బోర్డులో తప్పకుండా ఉంచాలన్నారు. బత్తిలి పెట్రోల్ బంక్‌లోని స్టాకు రికార్డులను పరిశీలించారు. నాణ్యమైన పెట్రోల్‌ను వినియోగదారులకు విక్రయించాలని సూచించారు. ఏఎస్‌వో షేక్ ఇబ్రహీం, డీలర్లు ఉన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	230	240

జనాభా వెయ్యి.. కుళాయిలు మూడు

తాగునీటి కుళాయి వద్ద నీరు పట్టుకుంటున్న మహిళలు

పాలకొండ పట్టణంలోని గారమ్మకాలనీలో తాగునీటికి కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక్కడ వెయ్యి మంది జనాభా ఉండగా కేవలం మూడే రక్షిత కుళాయిలు ఉన్నాయి. వీటి ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు పూర్తిస్థాయిలో చాలడం లేదు. ప్రత్యామ్నాయం కూడా లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. ఒకవేళ కుళాయి ద్వారా రాకపోతే ఆ రోజే అంతే సంగతులు. నాన్‌అమృత్ పథకం అమల్లోకి వస్తే పూర్తిస్థాయిలో తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. - న్యూస్‌టుడే, పాలకొండ

ఇంటి దీపం ఆరిపోయింది

చిక్కుడు కాయలు కోస్తుండగా జారిపడి..

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆ కుటుంబానికి పెద్ద దిక్కు ఆయన. టీ దుకాణం నడిపి ఇద్దరు కుమారులు, కుమార్తె, భార్యను పోషించాడు. ఇప్పుడిప్పుడే పిల్లలు చేతికి అందిరావడంతో ఆర్థిక కష్టాలు గట్టెక్కి.. ఆ ఇంటి గడపను ఆనందం పలకరిస్తోంది. ఈ తరుణంలో చిన్నపాటి ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోవడంతో విషాదం నిండుకుంది. ఈ ఘటన పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. బెలగాంకు చెందిన రాము(55) తన ఇంటి సమీపంలో చిక్కుడు కాయలు కోసేందుకు చిన్న గోడ ఎక్కాడు. ప్రమాదవశాత్తు కాలు జారి పడటంతో కింద ఉన్న రాయి తలవెనుక భాగంలో తగిలింది. తీవ్ర రక్తస్రావం కావడంతో జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం విజయనగరం తీసుకెళ్తుండగా మార్గంమధ్యలో మృతిచెందాడు. పెద్ద కుమారుడు కడపలో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. రెండో కొడుకు, కూతురు పట్టణంలోని వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నారు. ఇంటి దీపం ఆరిపోవడంతో కన్నీరుమున్నీరు అవుతున్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

గజపతినగరం, న్యూస్‌టుడే: తులసికోటకు పూజ చేస్తుండగా చీరకు నిప్పంటుకుని తీవ్రగాయాల పాలైన వృద్ధురాలు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ఎస్సై కిరణ్‌కుమార్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తబగ్గాం గ్రామానికి చెందిన బగ్గం శ్యామల(75) గతనెల 25న తులసికోట వద్ద దీపం వెలిగించి ప్రదక్షిణలు చేస్తుండగా ఆమె చీరకు నిప్పు అంటుకుంది. శరీరమంతా మంటలు వ్యాపించడంతో తీవ్ర గాయాలపాలై విజయనగరం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. కుమారుడు పూర్ణచంద్రరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయుడిపై విచారణ

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని, వేధిస్తున్నాడని ఆరోపణలు వచ్చాయి. దీనిపై డిప్యూటీ డీఈవో మోహన్‌రావు, ఎంఈవో తిరుమల ప్రసాద్ మంగళవారం దర్యాప్తు నిర్వహించారు. పాఠశాలకు వెళ్లి వివరాలు ఆరాతీశారు. ఎవరూ రాతపూర్వకంగా ఫిర్యాదు చేయలేదని ప్రధానోపాధ్యాయుడు వంగపండు గోపాలనాయుడు వివరించారు. తమ పిల్లలు ఓ సబ్జెక్టులో వెనుకబడుతున్నారని, సదరు ఉపాధ్యాయుడు కోపం తగ్గించుకుని బోధించాలని పాఠశాల కమిటీ ఛైర్మన్ గొర్లి అప్పారావు, తల్లిదండ్రులు మంగళవారం ఫిర్యాదు అందజేశారని ఎంఈవో తిరుమల ప్రసాద్ అన్నారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తానని డిప్యూటీ డీఈవో చెప్పారు.

కొట్లాటలో నలుగురికి తీవ్ర గాయాలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఇరు వర్గాల మధ్య జరిగిన కొట్లాటలో నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకొంది. ఎస్సై నవీన్‌పడాల్ వివరాల మేరకు.. మండలంలోని చందులూరు గ్రామానికి చెందిన కిరపర్తి ఎర్రినాయుడు, దేముడు అన్నదమ్ములు. గ్రామ సమీపంలోని కల్లంలో వీరికి చింత చెట్లు ఉన్నాయి. వాటిని దేముడు మంగళవారం కూలీలను పెట్టి కొట్టిస్తుండగా ఎర్రినాయుడు అడ్డుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. విషయం తెలుసుకున్న దేముడు కుమారుడు దేముడు నాయుడు, ఎర్రినాయుడు కుమారుడు సింహాచలం నాయుడు అక్కడికి చేరుకున్నారు. దీంతో ఇది కొట్లాటకు దారి తీసింది. దీనిలో ఇరువర్గాలకు చెందినవారు తీవ్ర గాయాలపాలవడంతో, ఎస్.కోట సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాలకు చెందిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వనాల మధ్యకు.. వినోదాల విందుకు

తాటిపూడి జల విహారానికి అనుమతులు

చుట్టూ కొండలు.. మధ్యలో గోస్తనీ నది పరవళ్లు.. గిరులను తాకే మేఘాలు.. అబ్బుర పరిచే బొమ్మలు.. ఆకట్టుకునే అందాలు.. వీటన్నింటికీ నిలయం గంట్యాడ మండలంలోని తాటిపూడి జలాశయం.. దీనికి సమీపంలో దట్టమైన అడవిలో ఉండే గిరి వినాయక కేంద్రం ప్రత్యేకమైనది. ఇక్కడికి వెళ్లేందుకు ఎట్టకేలకు జల విహారయాత్రకు అనుమతులు వచ్చాయి. ఈ నెలాఖరు నుంచి బోట్లు తిరగనున్నాయి. 2019లో జరిగిన పాపికొండలు ప్రమాదం తరువాత బోటు షికారును ఆపేశారు. తాజాగా డ్యామ్ సమీపంలో ఓ ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో కొన్ని రకాల పడవలు తిరుగుతున్నాయి. అక్కడి నుంచి కేంద్రానికి వెళ్లేందుకు అవకాశం లభించనుంది. ఈ పరిస్థితి లేకుంటే గుంతల దారిలో ఏడు కిలోమీటర్ల మేర రాకపోకలు సాగించాల్సి వచ్చేది.

ప్రకృతే కొలువుదీరినట్లు.. గిరి వినాయక కేంద్రంలో కాటేజీలు, అడవి జంతువుల బొమ్మలు, నివాసానికి అనుకూలమైన ప్రాంతాలున్నాయి. ఏసీ గదులు, సోఫాలతో కూడిన హాళ్లు ఆకట్టుకుంటాయి. కొండపైన ఉండే గిరి వినాయకుడు ఆధ్యాత్మికతను పంచుతాడు. ఇటీవల వీటన్నింటికీ రంగులు వేసి, ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. త్వరలో రోడ్డు పనులు కూడా జరగనున్నాయి. నెలాఖరున బోటు షికారును పునఃప్రారంభిస్తామని అటవీ శాఖ రేంజర్ రామ్‌నరేశ్ 'ఈనాడు'కు తెలిపారు. గతంలో కాటేజీల్లో పనిచేసిన 15 మందిని మళ్లీ విధుల్లోకి తీసుకుంటామని, పర్యాటకుల కోసం ట్రెక్కింగ్ ట్రాక్ కూడా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. - ఈనాడు, విజయనగరం

గిరి వినాయక కేంద్రంలో బొమ్మలకు రంగులు

(c) eenadu

డబ్బు చెల్లించినా.. డబ్బాలు రావు

సాలూరు పట్టణ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన చెత్త వేసే డంపర్ బిన్లు తుప్పు పట్టి.. పూర్తిగా పాడయ్యాయి. దీంతో చెత్త వేసినా రోడ్డు పైనే ఉండిపోతోంది. శ్రీనివాస కాలనీ, వడ్డి వీధి, కోట వీధి, రైల్వేస్టేషన్ రోడ్డు, పెదమార్కెట్, డబడిగాం తదితర ప్రాంతాల రోడ్లన్నీ చెత్తతో నిండిపోయినా.. ప్రజలు ఆ దారిలోనే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. విషయం పుర డీఈ ప్రసాద్ వద్ద ప్రస్తావించగా.. డంపర్ బిన్ల కొనుగోలుకు సీఎఫ్ఎంఎస్‌లో ఏపీ ఆగ్రో సంస్థకు నిధులు చెల్లించామని తెలిపారు. కానీ ఇంకా సరఫరా చేయలేదన్నారు. – న్యూస్‌టుడే, సాలూరు

పది కి.మీ.. ప్రయాణికుల పాట్లు

నీలకంఠాపురం నుంచి జరడ పంచాయతీ కేంద్రానికి వెళ్లే 10 కి.మీ. రహదారి పొడవునా గోతులు ఏర్పడి, రాళ్లు తేలి అధ్వానంగా తయారైంది. దీంతో చుట్టూ ఉన్న 9 గ్రామాల గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. ఐటీడీఏ జేఈ అధ్వానం వద్ద ప్రస్తావించగా.. రోడ్డు బాగు చేసేందుకు రూ.4 కోట్లు అవసరమవుతాయని ఉన్నతాధికారులకు నివేదిక అందించామన్నారు. మంజూరైన వెంటనే పనులు చేపడతామని చెప్పారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

మూణ్నాళ్ల ముచ్చటే

పార్వతీపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేసిన రక్షిత నీటి యంత్రాలు మూణ్నాళ్ల ముచ్చటగా మారాయి. దీంతో ప్రజలకు తాగునీటి తిప్పలు తప్పడం లేదు. ప్రాజెక్టు పరిధిలో పక్కా భవనాలున్న 48 కేంద్రాలకు ఈ యంత్రాలను అందించారు. కొన్నిరోజులు పనిచేసి తరువాత మొరాయించాయి. వీటిని బాగు చేయాల్సిన ఏజెన్సీ అందుబాటులో లేక గోడలకు అలంకారాలుగా మిగిలాయి. మండలంలోని నర్సిపురం, బంటువానివలస, చినబొండపల్లిలో పిల్లలకు బయటి నుంచి నీరు తెచ్చి అందిస్తున్నారు. విషయం సీడీపీవో రేఖారాణి వద్ద ప్రస్తావించగా.. క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

గారమ్మ కాలనీ.. ఘోషిస్తోంది

పాలకొండలో గారమ్మ కాలనీ సమస్యలతో ఘోషిస్తోంది. 15 ఏళ్ల పరిధిలో విస్తరించి ఉన్న పెద్దకాలనీ ఇది. పట్టణానికి శివారున ఉండడంతో నగర పంచాయతీ అధికారులు దృష్టిసారించడం లేదు. ఫలితంగా వీధి కాలువలు పూడికతో నిండిపోయాయి. దీంతో రహదారిపై మురుగు నీరు ప్రవహిస్తోంది. రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. దోమల బెడద ఎక్కువగా ఉంది. పారిశుద్ధ్య పనులు చేపడతామని కమిషనర్ రత్నరాజ్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

స్వచ్ఛమైన చెరువు.. పచ్చగా మారెను చూడు

పాలకొండ-వీరఘట్టం ప్రధాన రహదారిని ఆనుకుని అగ్నిమాపక కేంద్రం వద్ద ఉన్న రాయుడు చెరువు అధ్వానంగా మారింది. గతంలో దీన్ని అన్ని అవసరాలకు స్థానిక ప్రజలు వినియోగించేవారు. నిర్వహణ లేకపోవడంతో నాచు, ఇతర మొక్కలు పెరిగిపోయి నీరు పూర్తిగా కలుషితమైంది. చెరువు బాగుచేస్తే అగ్నిమాపక శకటంతో పాటు స్నానాలు చేసేందుకు ఉపయోగపడుతుంది. పాలకవర్గం సమావేశంలో చర్చించి శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

?: లావేటివలసలో పాడైన కుళాయి సిమెంటు దిమ్మె, బోరు పైపు రోడ్డు మధ్యలో ఉన్నాయి. - కె.శ్రీనివాసరావు ★ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. - అలెక్‌కుమార్, పుర ఏఈ – న్యూస్‌టుడే, సాలూరు

?: బల్లిలి మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. - గ్రామస్థులు ★ గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపడతాం. - శ్రీనివాసరావు, కార్యదర్శి – న్యూస్‌టుడే, భామిని

?: ముకుందాపురం-బొబ్బ రోడ్డు పనులు మధ్యలో నిలిపివేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పూర్తి చేయాలి. - మిన్నారావు, స్థానికుడు ★ త్వరలో పూర్తి చేస్తాం. - గౌరీ శంకర్, ఏఈ – న్యూస్‌టుడే, సీతంపేట

?: పాలకొండ శిథిలపేట వీధి శివారున ఉండే డ్రైనేజీ కాలువ పూడికతో నిండిపోయింది. - కె.భాస్కరరావు ★ తొలగిస్తాం. - రత్నరాజ్, కమిషనర్ – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

?: నాగర గ్రామంలోని సోలార్ తాగునీటి పథకం మరమ్మతులకు గురై నిరుపయోగంగా ఉంది. - శివ ★ పరిశీలించి, బాగుకు చర్యలు తీసుకుంటాం. - వేణు, ఆర్‌డబ్ల్యూఎస్, జేఈ – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

మూలుగుతున్న నిధులు.. నెలన్నరే గడువు..!

ఆర్థిక సంఘం పనుల దుస్థితి

పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనుల కోసం ఏటా కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేస్తోంది. ఆ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు వాటిని ఖర్చు చేయాలి, లేదా పనులైనా ప్రారంభించాలి. కానీ పార్వతీపురం పురపాలక సంఘంలో నిధులు ఉన్నప్పటికీ ప్రగతి కనిపించడం లేదు. మార్చి నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాల్సి ఉండగా నేటికీ కదలిక లేదు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలక

వందకు పదిహేను మాత్రమే..

పురపాలక సంఘంలో 2025-26లో రూ.12.25 కోట్లతో 100 పనులు ప్రతిపాదించారు. వీటిలో 18 పనులకు టెండర్లు పిలిచారు. 15 పూర్తి చేయగా.. రూ.1.58 కోట్లు చెల్లించారు. 3 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. వీటికి సంబంధించి రూ.26 లక్షలు చెల్లించాల్సి ఉంది. మిగిలిన 82లో.. 13 పనులకు రూ.1.23 కోట్లతో ఆరునెలల క్రితం టెండర్లు ఖరారు చేశారు. గుత్తేదారుతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇంతవరకు ప్రారంభించలేదు. మరో 27 పనులకు టెండర్లు పిలవడానికి ప్రస్తాలు సిద్ధం చేశారు. మార్చి చివరి నాటికి మిగిలిన రూ.10.41 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది.

బిల్లులు చెల్లించక..

సకాలంలో పనులు చేయకపోవడంతో తరచూ అంచనాలను సరిచేయాల్సి వస్తోంది. నాలుగేళ్లలో ఎనిమిది పర్యాయాలు అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచారు. గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడం, పనులు చేయడానికి వారు ముందుకు రాకపోవడంతో అంచనాలు సరి చేస్తూ టెండర్లు పిలుస్తున్నారు. ఈ ఏడాది పట్టణంలో కీలకమైన అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచినప్పటికీ పనులు ప్రారంభించడంలో తీవ్ర జాప్యం కొనసాగుతోంది. మార్చి నెలాఖరు నాటికి ప్రారంభించాల్సిన పనులకు సాంకేతిక అనుమతులు ఇంకా పొందాల్సి ఉంది.

రూ.7 లక్షలు మంజూరైనా రహదారులు, కాలువల నిర్మాణానికి నోచుకోని బరాటం వీధి

❖ పట్టణంలోని కంచర, బరాటం వీధులు, ఎస్ఎన్‌పీ, బంగారమ్మ, మణికంఠ, సాయిరామ్, రాజీవ్ కొత్త పోలమ్మ, వసుంధర తదితర కాలనీల్లో కాలువలు, రహదారులు శిథిలమై ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక సంఘం నిధులతో పనులు సక్రమంగా చేపడితే వసతులు సమకూరి, కొంతవరకు కష్టాలు తీరుతాయి. ఇకనైనా పనులు ప్రారంభించి, పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఒకేసారి ప్రారంభిస్తాం

ఈ నెలాఖరు నాటికి పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నీ ఒకేసారి ప్రారంభిస్తాం. పట్టణ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేశాం. 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు ఎస్సీఎస్పీ నిధులు రూ.1.50 కోట్లు అందుబాటులో ఉన్నాయి. ఎమ్మెల్యే విజయచంద్ర ప్రత్యేక దృష్టి సారించారు. పనులు వేగవంతంగా చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం.

– డి.పావని, పుర కమిషనరు

ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు

సభలో మాట్లాడుతున్న డ్వామా పీడీ

బలిజిపేట, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం కింద బలిజిపేట మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన రూ.21.58 కోట్ల పనులపై మంగళవారం ప్రజావేదిక నిర్వహించారు. డ్వామా పీడీ కె.రామచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన సభలో సామాజిక తనిఖీ బృంద సభ్యులు క్షేత్రస్థాయిలో బయటపడ్డ అక్రమాలను బహిర్గతం చేశారు. పెదపెంకి పంచాయతీకి సంబంధించి 23 మంది గృహ లబ్ధిదారులకు చెందిన నగదు రూ.2.18 లక్షలు పక్కదారి పట్టిందని, నమోదైన 11 మంది రైతుల పొలాల్లో కాకుండా వేరొకరి స్థలాల్లో నీటికుంటలు తవ్వినట్లు వెల్లడించారు. ఉపాధి పనులకు రాని వారి పేర్లు మస్తర్లలో నమోదు చేశారని, రూ.63 వేల అవినీతి జరిగిందన్నారు. ఏపీడీ శ్రీహరిరావు, ఎంపీడీవో శ్రీవాణి, విజిలెన్సు అధికారి తిరుపతిరావు, సాంకేతిక, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు ప్రస్తావిస్తా

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు

సీతానగరం, న్యూస్‌టుడే: డీఎస్సీ 2003 వారికి పాత పింఛను వర్తింపునకు మార్గం సుగమం అయ్యిందని, టెట్, పీఆర్‌సీ, ఐఆర్ ఇతర ఆర్థిక అంశాలపై శాసన మండలిలో ప్రస్తావిస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు తెలిపారు. మంగళవారం సీతానగరం విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రివర్స్ పీఆర్సీని సరిచేయాలని, కొత్త పీఆర్సీని ప్రకటించాలని, పదవీ విరమణ రోజునే ఆర్థిక బకాయిలు వచ్చే విధంగా ప్రయత్నిస్తానన్నారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తవిటినాయుడు, శశికుమార్, రవికుమార్, అప్పడుదొర తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలపై ఆరా

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో కేవీఎస్ పద్మావతి అన్నారు. మంగళవారం మొండెంఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. రికార్డులు, మందుల నిల్వలను పరిశీలించారు. ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై ఆరా తీశారు. వైద్యులు సీహెచ్ వెంకటేష్, సాహితి, సిబ్బంది పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు సంఘీభావం

పార్వతీపురం, న్యూస్‌టుడే: ఈనెల 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెకు కేంద్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఏపీ ఎన్జీవో సంఘం సంఘీభావాన్ని తెలియజేస్తుందని జిల్లా అధ్యక్షుడు జీవీఆర్ఎస్ కిశోర్, కార్యదర్శి కె.రంగాచారి తెలిపారు. ఇందులో భాగంగా ఆ రోజు ఉద్యోగులు భోజన విరామ సమయంలో కలెక్టరు కార్యాలయం ఎదుట ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఊరి బడిని కాపాడుకుందాం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం.. ఊరి బడిని కాపాడుకుందామని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎన్.శ్రీరాములు, కూర్మారావు పిలుపునిచ్చారు. మంగళవారం కురుపాం, మొండెంఖల్లు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలల్లో గోడపత్రికలను విడుదల చేశారు. కె.సూర్యనారాయణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

బీమా పథకాలపై అవగాహన

కొమరాడ, న్యూస్‌టుడే: వినియోగదారుల శ్రేయస్సు కోసం తపాలాశాఖ మంచి పథకాలను అమలు చేస్తోందని ఆ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం కోటిపాంలో అవగాహన సదస్సు నిర్వహించారు. పొదుపు, బీమా పథకాల గురించి వివరించారు. సర్పంచి సుగుణ, బి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

టైపిస్టుకు షోకాజ్ నోటీసు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయం టైపిస్టు బి.నాగశ్రీనివాస్‌కు జడ్పీ సీఈవో షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఎంపీడీవో కె.ధర్మారావు తెలిపారు. 2023 జూన్‌లో విధుల్లో చేరిన ఆయన కేవలం వారం రోజులు మాత్రమే పని చేశారని, ఆపై విధులకు గైర్హాజరు కావడంతో ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

పోస్టు కార్డు ప్రచారం

వీరఘట్టం, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలానికి చెందిన ఉపాధ్యాయులు మంగళవారం పోస్టు కార్డు ప్రచారం నిర్వహించారు. పీఆర్‌సీ కమిషన్ ఛైర్మన్‌ను నియమించాలని, 29 శాతం మధ్యంతర భృతి, పెండింగ్ డీఏల విడుదల, సీపీఎస్ రద్దు చేయాలని, పాత పింఛను విధానం అమలు తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు పోస్టు కార్డులు పంపారు.

హైరిస్క్ గర్భిణుల పట్ల అప్రమత్తత అవసరం

గర్భిణులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయపార్వతి

భామిని, న్యూస్‌టుడే: హైరిస్క్ గర్భిణుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రసవాలు జరిగేలా చూడాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయపార్వతి అన్నారు. మంగళవారం బత్తిలి పీహెచ్‌సీని ఆమె సందర్శించారు. ఈ-పీఎంఎస్ఎంఏ దినోత్సవం సందర్భంగా గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. రికార్డులను పరిశీలించి, మందుల నిల్వ, రక్త పరీక్షలపై ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గర్భిణులకు పోషకాహారం ఇవ్వాలని, ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తుండాలన్నారు. ఏబీహెచ్ఏ నంబర్‌తో మ్యాపింగ్, మొదటి త్రైమాసికంలో గర్భధారణ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. వైద్యులు రవీంద్ర, దామోదరరావు, సిబ్బంది ఉన్నారు.

పారిశుద్ధ్య పనులపై అసంతృప్తి

పాలకొండ, న్యూస్‌టుడే: పట్టణంలో పారిశుద్ధ్యం తీరుపై సబ్‌కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాథ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం పెదకాపువీధి, గారమ్మకాలనీ, గేదెలవారివీధి, నగరపంచాయతీ కార్యాలయం, ప్రధాన మార్కెట్, శాఖా గ్రంథాలయం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. కాలువలు పూడికతో నిండి ఉండడాన్ని గమనించిన ఆయన సిబ్బందిని ప్రశ్నించారు. పోతులగెడ్డ కాలువలో వ్యర్థాలు చూసి.. వెంటనే తొలగించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపర్చాలని ఆదేశించారు. కమిషనర్ రత్నరాజ్, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ హేమంత్ కుమార్, ఏఈ రాజు తదితరులు ఉన్నారు.

గారమ్మకాలనీ వద్ద ఉన్న కాలువను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

నేడు విద్యుత్తుకు అంతరాయం

పాలకొండ గ్రామీణం: పాలకొండ విద్యుత్తు ఉపకేంద్రం నిర్వహణ పనుల్లో భాగంగా నేడు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఈఈ విష్ణుమూర్తి తెలిపారు. పాలకొండ, నవగాం, లుంబూరు ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాలకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తామన్నారు.

వేప పిండి పంపిణీ

మక్కువ: పనసభద్ర పంచాయతీ పరిధిలోని 60 మంది రైతులకు జేకేఎస్ఆర్ఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో వేప పిండి, వేపనూనె పంపిణీ చేశారు. ఏవో సీహెచ్ భారతి, సంస్థ ప్రతినిధి నవీన్ తదితరులు ఉన్నారు.

జైరాజ్‌కు పురస్కారం

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణానికి చెందిన జైరాజ్ ఉత్తమ ఫొటో గ్రాఫర్, స్టూడియో అవార్డు అందుకున్నారు. తెలంగాణ ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఉమ్మడి రాష్ట్రాల హలో ఇండియన్ వెడ్డింగ్ ఫొటోగ్రఫీ ఫెస్టివల్‌లో పాల్గొన్నారు. అవార్డును అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పోసాని వీరేంద్ర, శ్రీనివాస గౌడ్ అందజేశారు.

నిర్వాసితుల కల సాకారమెప్పుడో?

శిథిలావస్థలో కాలనీలోని మంచినీటి పథకం

పాచిపెంట, న్యూస్‌టుడే: పెద్దగెడ్డ జలాశయం నిర్మాణం పూర్తయి.. సుమారు రెండు దశాబ్దాలు గడిచింది. కానీ ముంపునకు గురైన కొటికిపెంట గ్రామ నిర్వాసితులకు నేటికీ న్యాయం చేకూరలేదు. పునరావాస కాలనీల్లో సమస్యల కారణంగా దిక్కుతోచని పరిస్థితిలో కాలం వెళ్లదీస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

గ్రామంలో 283 కుటుంబాలకు ఆర్‌ఆర్ ప్యాకేజీ అందించారు. గరెళ్లవలస సమీపంలోని 18.54 ఎకరాలు ఇళ్ల స్థలాల కోసం కేటాయించి పట్టాలు ఇచ్చారు. ప్రస్తుతం కుటుంబాల సంఖ్య పెరగడంతో చాలడం లేదు. అర్హులైన 18 ఏళ్లు నిండిన యువకులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ వర్తింపజేస్తూ స్థలాలు కేటాయించాలని కోరుతున్నారు. గత ప్రభుత్వంలో జగనన్న ఇళ్ల కాలనీల పేరిట 50 కుటుంబాలకు మాత్రమే మంజూరు చేశారు. అవికూడా అనుకూలంగా లేకపోవడం, నిధులు చాలకపోవడంతో నిర్మాణాలు నిలిచిపోయాయి. ఇటీవల 120 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుత మార్కెట్ ధరల ఆధారంగా నిధులు ఇవ్వాలని కోరుతున్నారు.

మౌలిక సదుపాయాలు కరవు

కాలనీలో మౌలిక సదుపాయాలు కరవవుతున్నాయి. దశాబ్దాల కిందట నిర్మించిన రోడ్లు, కాలువలు పాడయ్యాయి. వెల్‌నెస్ కేంద్ర భవనం, మంచినీటి పథకం మరమ్మతులకు గురయ్యాయి. విద్యుత్తు సౌకర్యం లేదు. అదనపు బోర్లు ఏర్పాటు చేయాల్సి ఉంది.

ప్రతిపాదనలు పంపిస్తాం

కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు చొప్పున మంజూరుకు, రూ.1.10 కోట్లతో మౌలిక సదుపాయాలు, విద్యుత్తు, పాఠశాల, అంగన్‌వాడీ, సామాజిక భవనాల నిర్మాణాలకు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం.

– వెంకటేష్ (జేఈ, గృహనిర్మాణశాఖ), చిన్నంనాయుడు (పీఆర్ డీఈ)

వామపక్షాల ర్యాలీ

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: కార్మిక, ఉద్యోగుల హక్కులు హరించే విధంగా ప్రభుత్వాలు జీవోలు తీసుకువస్తున్నాయని వామపక్ష నాయకులు అన్నారు. ఈనెల 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం పార్వతీపురంలో బైక్ ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్య పరిచారు. ❖ గుమ్మలక్ష్మీపురం: ఈనెల 12న చేపట్టే సమ్మెలో పాల్గొంటున్నామని వెలుగు యానిమేటర్లు, హరిత రాయబారులు అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చారు. ❖ పాలకొండ గ్రామీణం: సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ సిబ్బంది అంతా ఎర్ర రిబ్బన్లు ధరించి విధులకు హాజరవుతామని ఈయూ జోనల్ కార్యదర్శి బీకే మూర్తి అన్నారు. స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, కార్యదర్శి పి.సుందరరావు, గౌరవ అధ్యక్షుడు ఎం.సూర్యనారాయణ ఉన్నారు. ❖ వీరఘట్టం: 12న నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ వ్య.కా.సం. బాధ్యులు గంగంపేటలో ప్రచారం చేశారు. ఎన్.సింహాచలం, ఇందిర తదితరులు ఉన్నారు.

చలో విజయవాడ విజయవంతానికి పిలుపు

మాట్లాడుతున్న మోహనరావు

పార్వతీపురం పట్టణం, కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: పీఆర్సీ సాధనకై ఈనెల 17న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఆర్.మోహనరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు కోరారు. మంగళవారం సుందరయ్య భవనంలో నిర్వహించిన సన్నాహక సభలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పీఆర్సీ ఇస్తామని చెప్పిన సీఎం చంద్రబాబు ఆ హామీని నెరవేర్చేందుకు తగిన సమయం కావాలని చెబుతున్నారని, ఇప్పటికే రెండున్నర ఏళ్లు ఉద్యోగులు, ఉపాధ్యాయులు కోల్పోయారన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కృష్ణారావు, కె.భాస్కరరావు, జిల్లా కార్యదర్శులు మురళీ, జ్యోతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా ఉద్యోగ మేళా

పాలకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని సత్యసాయి డిగ్రీ కళాశాలలో బుధవారం మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలిపారు. టాటా టెక్నాలజీస్, అపోలో ఫార్మసీ, మెడ్‌ప్లస్, భారత్‌బ్యాంకు, ఇసుజు మోటార్స్, ఫాక్స్‌కాన్ తదితర కంపెనీల్లో 500లకుపైగా ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు వివరించారు. అర్హులైనవారు ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు.

రోడ్ల అభివృద్ధికి రూ.17.50 కోట్లు

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం మండలంలో అధ్వానంగా ఉన్న ఏడు రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే విజయచంద్ర తెలిపారు. అధ్వానంగా ఉన్న జోగింపేట-పాపమ్మవలస, అసంపూర్తిగా ఉన్న ఏగోటివలస-గాదెలవలస, చినభోగిల కూడలి నుంచి బక్కుపేట, తామరకండి-బక్కుపేట, చెల్లంనాయుడువలస - వెంకటాపురం, కృష్ణరాయపురం-నిడగల్లు, లచ్చయ్యపేట- గుమ్మిడివరం గ్రామాలకు ఉన్న రహదారులకు ఉపాధి హామీ నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు.

ఈ-ఆటో ప్రారంభం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: గ్రామాలకు అందిస్తున్న ఈ-ఆటోలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బి.సురేష్ అన్నారు. మంళవారం జియ్యమ్మవలసకు కేటాయించిన మూడు రకాల చెత్తను తరలించే ఈ-ఆటోను జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీడీవో కె.ధర్మారావు, సిబ్బంది ఉన్నారు.

రాయితీపై పరికరాలు

పాచిపెంట, న్యూస్‌టుడే: రాయితీపై సూక్ష్మ బిందు సేద్యం పరికరాలను ప్రభుత్వం అందిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ జిల్లా అధికారి వి.రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని గోగాడవలసలోని వ్యవసాయ క్షేత్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. 5 హెక్టార్లు ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతులకు పూర్తి రాయితీపై ఇస్తున్నామన్నారు. బీసీ, ఇతరులు రూ.లక్ష విలువైన పరికరాలపై రూ.18 వేలు నుంచి రూ.22 వేల వరకు రాయితీ పొందవచ్చన్నారు. నెటఫిమ్ ప్రతినిధి రమణారెడ్డి, మైక్రో ఇంజినీరు కేశవరావు, లీలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పూటకో అసత్య ప్రచారం: సాలూరు: తిరుపతి లడ్డూ ప్రసాదంలో పంది కొవ్వు కలిసిందని ఓసారి, రసాయనాలు కలిశాయని మరోసారి ఇలా పూటకో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కేసులు పెట్టాలని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర అన్నారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. రఘు, రామకృష్ణ పాల్గొన్నారు.

65 మందికి శస్త్రచికిత్స

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల పరిధిలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, 65 మంది వృద్ధులకు శస్త్రచికిత్స అవసరమని గుర్తించినట్లు జిల్లా నేత్ర వైద్యాధికారి జీరు నగేష్‌రెడ్డి తెలిపారు. వీరిలో 23 మందిని విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రికి, మరో 42 మందిని విశాఖ శంకర్ ఫౌండేషన్‌కి మంగళవారం పంపినట్లు చెప్పారు. జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సూర్య కౌశిక్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే మంచి ఫలితం

సీతంపేట, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి, మంచి ఫలితాలు సాధించాలని ఐటీడీఏ ఏపీవో చిన్నబాబు అన్నారు. మంగళవారం సీతంపేట బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను డీడీ అన్నాదొరతో కలిసి సందర్శించారు. పిల్లలకు సూచనలు చేశారు. సందేహాలుంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతంగా ఉండాలని చెప్పారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెచ్ఎం వసంతలక్ష్మి, హెచ్‌డబ్ల్యూవో అమల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న ఏపీవో చిన్నబాబు

సాంకేతికతతో సాగు బాగు

అవగాహన కల్పిస్తున్న డీపీఎం

కొమరాడ, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని రిలయన్స్ సంస్థ డీపీఎం బాబూరావు అన్నారు. మంగళవారం చినఖేర్జిలలో జేకేఎస్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అధునాతన యంత్రాలతో సాగు చేస్తే పెట్టుబడులు తగ్గి.. ఆదాయం మెండుగా వస్తుందని చెప్పారు. సర్పంచి గంగాధర్, జేకేఎస్ ప్రోగ్రాం ప్రబంధకులు కృష్ణవేణి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పార్వతీపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 01/2022 in O.S. 12/2018
Between
శ్రీ ఉబ్బిశెట్టి కాళిదాసు ....DHR
And
1) శ్రీ చింతాడ శ్రీను
2) శ్రీమతి చింతాడ లక్ష్మి ....JDRS

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి జె.డి.ఆర్‌లకు హక్కు అనుభవం గల స్థిరాస్తి అనగా R.C.C. బిల్డింగును తే. 20-02-2026దీన పగలు పదిగంటల ముప్పై నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట బహిరంగముగా వేలం వేయబడును. కావునా వేలం పాట పాడుకొనదలచుకున్నవారు సదరు వేలంలో పాల్గొని వేలం పాట పాడుకొనవచ్చు.

షెడ్యూలు: విజయనగరం జిల్లా, పార్వతీపురం సబ్ డివిజన్, పార్వతీపురం మున్సిపల్ ఏరియా, పార్వతీపురం టౌన్, కొత్తవలస, వార్డు నెం. 11, బ్లాక్ నెం. 19, సర్వే నెం. 259/1, S.C. No.19588 అసెస్సుమెంటు నెంబరు: 1091011996.

కొలతలు: తూర్పు నుంచి పడమరకు 20 అడుగులు వెడల్పు, దక్షిణ నుంచి ఉత్తరకు 33 అడుగులు పొడవు. మొత్తం విస్తీర్ణం: 73.33 చదరపు గజాలు. మొత్తం ఇంటి నిర్మాణం 660 చదరపు అడుగులు.

విజయనగరం జిల్లా ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం టౌన్ కొత్తవలస, S.V.D. కాలేజ దరి, కొత్త పోలేరమ్మ వీధి రోడ్డుకు దక్షిణ భాగాన ఉన్నటువంటి R.C.C. బిల్డింగుకు హద్దులు: తూర్పు: మటారి కుమారి శ్లాబ్ ఇల్లు దక్షిణ: త్రిపురాన రవికుమార్ శ్లాబ్ ఇల్లు, పడమర: వేమల నిర్మల శ్లాబ్ ఇల్లు, ఉత్తర: సీసీ రోడ్డు.

DHR విలువ Rs. 5,00,000-00,
అమీను గారి విలువ Rs. 6,00,000-00
Further Hearing Date: 06-03-2026
By Order of the Court
గొట్టా శశిభూషణరావు, M.A., B.L.,
DHR తరపు అడ్వకేట్, గొట్టా వీధి, అగురువీధి దరి, బెలగాం, పార్వతీపురం, పార్వతీపురం మన్యం జిల్లా.
Cell Nos: 9441037247, 9182591044

GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR DISTRICT
E-PROCUREMENT SHORT TENDER NOTICE
Nit No.SE/AE2/APEWIDC/71/2025-26, Dated: 10.02.2026
Downloading commencement on 13.02.2026 and closing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited for Certain Civil Works in PVP Manyam District with an Estimate cost of Rs.100.00 Lakhs.
Further details may be viewed at http://tender.apeprocurement.gov.in. Contact APEWIDC Circle Office, Guntur - Mobile No.9703336838.
Note: Changes/ amendments if any will only be communicated through above e-procurement platform.
Sd/- Superintending Engineer, APEWIDC, Guntur.

(c) eenadu

పెరుగుతున్న గోదావరి.. నీటి విడుదల నిలిపివేత

దేవీపట్నం, పోలవరం గూడెం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు వద్ద పనుల కోసం గేట్లను తెరిచి నీటిని కిందకు విడుదల చేయడంతో గండిపోశమ్మ ఆలయం వద్ద గోదావరి క్రమంగా పెరుగుతోంది. సోమవారం నుంచి గోదావరి నీటిమట్టం పెరుగుతూ మంగళవారం సాయంత్రానికి అమ్మవారి ఆలయం సమీపంలోకి చేరింది. దండంగి-డి.రావిలంక గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బీ రహదారిపైకి వరద నీరు చేరడంతో రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. మన్యం నుంచి పురుషోత్తపట్నం, సీతానగరం పరిసర ప్రాంతాలకు వెళ్లే వాహన చోదకులతో పాటు అమ్మవారి ఆలయానికి వెళ్లే భక్తులు సైతం గంగంపాలెం నుంచి కొండమార్గాన పోశమ్మగండికి చేరుకుంటున్నారు. వరద పెరుగుతున్న క్రమంలో ముంపు గ్రామాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. సీతపల్లి వాగులు గోదావరి ప్రవాహం పెరుగుతోంది. పట్టిసీమ ప్రాంతంలో వేసిన పంట పడవల నీరు చేరడంతో రాకపోకలు సాగించే గ్రామస్థులు ఇబ్బందిపడ్డారు. ఈ నెల 15న మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్నందున పట్టిసీమ ఆలయానికి వెళ్లే భక్తులకు కూడా ఇబ్బందులు తప్పని పరిస్థితి ఉంది. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద నీటి నిల్వలు అధికంగా ఉండటం, గోదావరిలో నీటిమట్టం పెరుగుతుండటంతో సీలేరు ప్రాజెక్టులో డొంకరాయి ప్రధాన ఆనకట్ట నుంచి విడుదల చేస్తున్న నీటిని నిలుపుదల చేశారు.

డొంకరాయి ఆనకట్ట గేట్లు మూసివేత

లోయరు సీలేరు ప్రాజెక్టులోని డొంకరాయి ప్రధాన ఆనకట్ట ద్వారా డెల్టా రబీ పంటలకు ఇప్పటి వరకు 3.8 టీఎంసీల నీటిని విడుదల చేస్తుండగా.. మంగళవారం రాత్రి 7 గంటలకు నిలిపివేసినట్లు డ్యాం ఏఈఈ శివకుమార్ తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద గోదావరి నీటి నిల్వలు అధికంగా ఉండటంతో ప్రస్తుతం డొంకరాయి ప్రధాన ఆనకట్ట ద్వారా విడుదల చేసే 3,500 క్యూసెక్కుల నీటిని నిలిపివేయాలని ధవళేశ్వరం ఇరిగేషన్ అధికారులు సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీరును కోరారు. సీఈ కేవీ రాజారావు ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి 7 గంటలకు ఆనకట్ట 5, 6, 7 గేట్లను మూసివేశారు. ఇరిగేషన్ అధికారులు కోరినప్పుడు తిరిగి ఆనకట్ట ద్వారా నీటిని విడుదల చేస్తామన్నారు.

జిల్లా అభివృద్ధికి నిధులపై ప్రస్తావిస్తా

● ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

రంపచోడవరం, న్యూస్‌టుడే: కొత్తగా ఏర్పాటైన పోలవరం జిల్లాకు అవసరమైన వసతులు ఇంకా సమకూరలేదు. పూర్తిస్థాయిలో జిల్లా కార్యాలయాలు ఏర్పాటు కాలేదు. ఇంకా ఇన్‌ఛార్జి అధికారులతో పాలన సాగిస్తున్నారు. వారు అడపాదడపా వచ్చి వెళ్తయే తప్ప పూర్తిస్థాయిలో జిల్లా ప్రగతిపై దృష్టి సారించలేకపోతున్నారు. జిల్లా కేంద్రంలో వసతులు సమకూరాలంటే ప్రత్యేక నిధులు అవసరం. ఈ విషయాన్ని శాసనసభలో ప్రస్తావించేందుకు రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి సిద్ధమవుతున్నారు. బుధవారం నుంచి అమరావతిలో శాసనసభ సమావేశాలు జరగనున్నాయి. తొలిరోజు ఉదయం గవర్నర్ ప్రసంగం ఉంటుంది. మధ్యాహ్నం నుంచి జరిగే ఎస్టీ అడ్వైజరీ కమిటీ సమావేశంలో గిరిజన ప్రాంతాలకు సంబంధించి సమస్యలను ఎమ్మెల్యే ప్రస్తావించనున్నారు. రెండో రోజు జరిగే శాసనసభ సమావేశాల్లో నియోజకవర్గ సమస్యలపై ప్రస్తావిస్తానని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ● పోలవరం జిల్లాను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో నియోజకవర్గంలో భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులందరికీ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని, భూములకు సంబంధించి ప్యాకేజీ చెల్లించాలని కోరతానన్నారు. ● రంపచోడవరం నియోజకవర్గానికి సంబంధించి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి పక్కాగృహం మంజూరు చేయాలని ప్రస్తావిస్తానన్నారు. ● తాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు ఇంటింటికీ కుళాయి కనెక్షను, విద్య, వైద్యం, విద్యుత్తు తదితర సమస్యలను సభ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో వసతులు కల్పించాలని కోరతానన్నారు.

వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన

● 'పది' పరీక్షలు రాసేవారికి వసతి

న్యూస్‌టుడే - రాజవొమ్మంగి

కూటమి ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చింది. ప్రస్తుతం పదో తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రతి పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా చర్యలు చేపట్టింది. అందుకు తగ్గట్టుగా అధికారులు వంద రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నారు. గతంలో నిర్వహించిన పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా ఎ, బి, సి, డి గ్రేడులుగా విద్యార్థులను విభజించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ రోజువారీ పరీక్షలు కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ ఇంకా వెనకబాటులో ఉన్నవారిపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఉత్తీర్ణత సాధించేలా సన్నద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇటువంటి విద్యార్థుల కోసం జిల్లాలో నాలుగు ప్రత్యేక (సీజనల్) వసతి గృహాలను ఏర్పాటు చేశారు. సబ్జెక్టుల వారీగా పునశ్చరణ, సందేహాల నివృత్తికి ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించారు. సోమవారం ప్రారంభమైన ప్రత్యేక బోధన మార్చి 15వ తేదీ వరకు కొనసాగనుంది.

వసతిగృహాలు, వెనుకబడిన విద్యార్థుల వివరాలు..

పాఠశాల	బాలురు	బాలికలు
రంపచోడవరం బాలుర ఆశ్రమ పాఠశాల	56	-
రంపచోడవరం కేజీబీవీ పాఠశాల	-	15
చింతూరు గురుకుల పాఠశాల	65	-
చింతూరు బాలికల ఆశ్రమ పాఠశాల	-	52
మొత్తం	121	67

188 మంది.. నాలుగు కేంద్రాలు

జిల్లాలో మొత్తం 105 పాఠశాలల్లో 4,158 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. వీరిలో 25 జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన 188 మంది విద్యార్థులు వెనుకబడి ఉన్నట్లు విద్యాశాఖ గుర్తించింది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని ఉన్నత పాఠశాలల్లో గుర్తించిన వివరాలతో జాబితా రూపొందించారు. వీరి కోసం జిల్లాలో నాలుగు వసతి గృహాలను ఏర్పాటు చేశారు. నాలుగుచోట్ల 188 మందికి ఏర్పాట్లు చేశారు. రంపచోడవరం డివిజన్‌లో 71 మంది, చింతూరు డివిజన్‌లో 117 మందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.

నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యం..

జిల్లాలో పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా చర్యలు చేపట్టాం. వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నాం. ఇంకా వెనుకబడి ఉన్న విద్యార్థుల కోసం నాలుగుచోట్ల సీజనల్ వసతి గృహాలను ప్రారంభించి పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నాం.

- డాక్టర్ రామకృష్ణారావు, డీఈవో, ఉమ్మడి అల్లూరి జిల్లా

వివరాలు సరిదిద్దుకోండి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: విద్యార్థి జీవితంలో పదో తరగతి మార్కుల జాబితా చాలా కీలకమైనది. ఏమైనా పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకోవడం కొంచెం కష్టతరం. ప్రస్తుతం జిల్లాలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సంబంధించి పాఠశాల రికార్డుల్లోని వివరాల్లో ఏమైనా లోపాలు ఉంటే సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యూడైస్ పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ ఇచ్చింది. వివరాల సవరణ కోసం ఈ నెల 7 నుంచి 12వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. ఇక రెండు రోజులు మాత్రమే గడువు ఉంది.

ఏమేం మార్చుకోవచ్చంటే..

విద్యార్థి పేరు, తల్లిదండ్రుల పేర్లు, పుట్టుమచ్చలు, కులం, ఉపకులం, ఫొటో, సంతకాన్ని మార్పు చేసుకునే వీలుంది. పుట్టిన తేదీ మార్చడానికి మాత్రం అవకాశం లేదు. యూడైస్‌లో మార్చిన వివరాలను పాఠశాల రికార్డుల్లో కూడా సరిదిద్ది డీఈవో దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉంది. ఆయన్నుంచి నిర్ధారణ సంతకం తీసుకోవాలి.

కొత్త పండగల సందడి

గిరిజన గ్రామాల్లో ప్రస్తుతం పండుగల (కొత్త) సందడి నెలకొంది. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాల్లో భాగంగా ఉన్న ఈ పండుగలు గ్రామాల్లో కోలాహలంగా సాగుతున్నాయి. తాము పండించిన పంటలు, పప్పుధాన్యాలు, కూరగాయలతో పండగలు చేయడం ఆనవాయితీ. వీటినే 'కొత్త'లు అంటారు. ఈ సీజన్‌లో గిరిజనులు పండించే కందిపప్పు, చిక్కుడుకాయలు, రాగులు, అడ్డకాయలు వంటి వాటిని ఈ పండగలు అయ్యేవరకు తినరు. గ్రామంలోని ప్రజలంతా ఉమ్మడిగా వీటికి పండగలు (కొత్తలు) జరిపిన తర్వాతే తినడం ఆనవాయితీ. గ్రామంలో అందరికీ అనుకూలమైన రోజును గ్రామపెద్దలు నిర్ణయిస్తారు. పండగ రోజు ఉదయం నుంచి గ్రామస్థులంతా ఉపవాసం ఉండి, పంట ఉత్పత్తులతో తయారు చేసిన ఆహార పదార్థాలను దేవతలకు నైవేద్యం సమర్పిస్తారు. గ్రామ శివార్లలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం గ్రామంలోని చిన్నా పెద్దా సంప్రదాయ ఆటలు, పాటలు, కోలాటాలతో నృత్యాలు చేస్తూ గిరిజన సంస్కృతిని ప్రతిబింబించే విధంగా సందడి చేస్తారు. ప్రస్తుతం ఈ పండుగలు గిరిజన గ్రామాల్లో జోరుగా సాగుతున్నాయి.

- న్యూస్‌టుడే, మారేడుమిల్లి

పండుగలో సంప్రదాయ నృత్యం చేస్తున్న గిరిజన మహిళలు

రీసర్వే అమలుకు పటిష్ఠ ప్రణాళిక

పాడేరు పట్టణం, రంపచోడవరం, న్యూస్‌టుడే: భూవివాదాల పరిష్కారం, శాశ్వత భూహక్కుల పునరుద్ధరణ నిమిత్తం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీసర్వే 2.0ను పక్కాగా నిర్వహించేందుకు రెవెన్యూ అధికారులు మండలాల వారీగా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ సూచించారు. రీసర్వే అమలు, విధివిధానాలపై కలెక్టరేట్ నుంచి మంగళవారం అల్లూరి, పోలవరం జిల్లాల రెవెన్యూ అధికారులతో వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. రీసర్వేలో దొర్లిన తప్పులను సవరించేందుకు, కచ్చితమైన హద్దులు నిర్ణయించేందుకు రీసర్వే 2.0 చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించే ఈ సర్వేపై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. అధికారులు, మండల, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు కీలకంగా వ్యవహరించాలన్నారు. మ్యుటేషన్లు చేసే సమయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు, డిజిటల్ అసిస్టెంట్లు ద్వంద్వవైఖరితో వ్యవహరించవద్దని స్పష్టం చేశారు. భూదస్త్రాల మార్పు సమయంలో పారదర్శకంగా, జవాబుదారీతనంగా ఉండాలని సూచించారు. రెవెన్యూ అధికారుల లాగిన్‌కు వచ్చే భూసంబంధ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలన తరవాతే పరిష్కరించాలన్నారు. ప్రతి వారం గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. ఈకేవైసీ పూర్తి చేయడంలో సాంకేతిక సమస్యలను అధిగమించాలన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి ఎదురవుతున్న అడ్డంకులను తొలగించాలన్నారు. ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ శ్రీపూజ, ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

వీసీ ద్వారా జిల్లా అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

తగ్గని చలి.. వీడని మంచు

మన్యంలో చలి తీవ్రత మళ్లీ పెరిగింది. పొగమంచు దట్టంగా పడుతోంది. ఉదయం పది గంటల వరకు మంచు తెరలు తొలగడం లేదు. వాహన చోదకులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. కిలగాడ, కరిముఖిపుట్టు, జోలాపుట్టు, సుజనకోట ప్రాంతాల్లో మంగళవారం దారి కనిపించనంతగా పొగమంచు కమ్మేసింది. మత్స్యగెడ్డ పరివాహకంలో ఉన్న జోలాపుట్టు, పనసపుట్టు, సుజనకోట, దారెల, పెదగుడ ప్రాంతాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. పాడేరు సమీపంలోని వంజంగి మేఘాల కొండ సందర్శనకు వచ్చిన పర్యాటకులు మంచు అందాలను ఆస్వాదించారు. - న్యూస్‌టుడే, పాడేరు, ముంచంగిపుట్టు

అర్జీ.. ఇంటి నుంచే ఇవ్వొచ్చు

సమస్యల పరిష్కారం కోసం అధికారులకు వినతిపత్రాలు ఇచ్చేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం)కు వెళుతుంటారు. జిల్లా స్థాయిలో జరిగే ఈ కార్యక్రమానికి కచ్చితంగా పీజీఆర్ఎస్ నిర్వహించే రోజే వెళ్లాల్సి ఉంటుంది. మారుమూల గ్రామాల్లో ఉన్నప్పటికీ ఎంత సుదూర ప్రాంతమైన తప్పక జిల్లా కేంద్రానికి చేరుకోవాల్సిన పరిస్థితి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారితో కార్యాలయం రద్దీగా ఉంటే దరఖాస్తు అందజేసేందుకు గంటల తరబడి వేచి చూడాల్సి ఉంటుంది. ఇటువంటి ఇబ్బందులు పడకుండా ఇకపై ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసి రసీదు పొందే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది.

ఫిర్యాదు ఎలా చేయాలంటే..

గూగుల్‌లో https://pgrs.ap.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. పీజీఆర్ఎస్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి హోంను క్లిక్ చేసి లాగిన్ అవ్వాలి. సిటిజన్ ఆప్షన్‌ను ఎంపిక చేసుకుని ఆధార్ నంబరు నమోదు చేయగానే చరవాణి నంబరుకు ఓటీపీ వస్తుంది. దాని ద్వారా లాగిన్ అయిన తరువాత ఫిర్యాదు వ్యక్తిగతమా లేదా సమాజానికి సంబంధించినదో తెలియజేయాలి. ● ఫిర్యాదు చేసిన అనంతరం ఇది సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారికి చేరుతుంది. విచారణ చేసి నిర్దేశిత గడువులోగా సమస్య పరిష్కరిస్తారు. ● గొడవలు, నేరాలకు సంబంధించినదైతే ఆ అర్జీ సంబంధిత పోలీస్ స్టేషన్‌కు వెళుతుంది. ● టోల్ ఫ్రీ నంబరు ద్వారా కూడా సమస్యలు తెలియజేయవచ్చు. 1100కి ఫోన్ చేస్తే ఫిర్యాదు స్వీకరించి తగిన చర్యలు తీసుకుంటారు.

- న్యూస్‌టుడే, రాజవొమ్మంగి

ఈ-శ్రమ్.. కార్మికులకు భరోసా

న్యూస్‌టుడే - అడ్డతీగల

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేయడంతో జీవనోపాధికి భరోసా లభిస్తోంది. సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేసిన పథకాలను గత వైకాపా ప్రభుత్వం రద్దు చేసింది. పనులు కల్పించడం మాటెలా ఉన్నా ప్రోత్సాహకాలు నిలుపుదల చేయడంతో కార్మికులు ఆకలితో అలమటించాల్సి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచితంగా ఇసుక ఇస్తుండడంతో నిర్మాణ పనుల ప్రక్రియ ఊపందుకుంది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ ప్రోత్సాహకాల్ని పునరుద్ధరించాలని కార్మిక శాఖకు ఆదేశాలు రావడంతో ఆ దిశగా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పొందాలంటే కార్మికులు తప్పనిసరిగా ఈ-శ్రమ్‌లో నమోదు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు.

పథకాల పునరుద్ధరణ..

భవన నిర్మాణ మహిళా కార్మికులకు ప్రసూతి సాయంగా రూ.20 వేలు, వివాహానికి రూ.40 వేలు, సహజ మరణానికి మట్టి ఖర్చులతో కలిపి రూ.80 వేలు, పిల్లల చదువుకు ఏడాదికి రూ.3 వేలు చొప్పున గత తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రోత్సాహకాలు అందజేశారు. ప్రసూతి సాయం, వివాహాలు, సహజ మరణాలకు అందించే సహాయాన్ని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేయడంతో కార్మికశాఖ అధికారులు మార్గదర్శకాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు.

ఉచిత బీమా సదుపాయం

భవన నిర్మాణ కార్మికులు కామన్ సర్వీస్ సెంటర్లు, మీ-సేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ-శ్రమ్ కార్డులు పొందేందుకు ఆధార్, బ్యాంకు ఖాతా నంబరు, ఆధార్ లింక్ అయిన చరవాణి నంబరు(ఓటీపీ కోసం)తో వివరాలు నమోదు చేయించుకోవాలి. ఈ-శ్రమ్‌లో నమోదు చేయించుకున్న కార్మికుడికి కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షల ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తుంది. దేశంలో ఎక్కడైనా రేషన్ సరకులు తీసుకునే వెసులుబాటు ఉంది. ప్రమాదాలతో వైకల్యం పొందితే, వైకల్య శాతానికి అనుగుణంగా ఆర్థికసాయం మంజూరు చేస్తారు.

వివరాలు నమోదు చేసుకోవాలి..



ఉమ్మడి అల్లూరి సీతారామరాజు జిల్లాలో సుమారు లక్షల మంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారు. దాదాపు 72 వేల మందికిపైగా ఈ-శ్రమ్ కార్డుల కోసం నమోదు చేయించుకున్నారు. మిగిలిన కార్మికులంతా ఈ-శ్రమ్‌లో వివరాలు నమోదు చేయించుకోవాలి.

- ఎస్.గోవింద్, డీసీ, కార్మికశాఖ

చీకట్లో మృత్యు శకటాలు

రోడ్డుకం రైలు వంతెన రక్షణకు చిన్న వాహనాలు మినహా విజయవాడ వైపు వెళ్లే భారీ వాహనాలను కాతేరు మీదుగా గామన్ వంతెన పైకి మళ్లిస్తున్నారు. రాజమహేంద్రవరం నుంచి రోజూ సుమారు 50 బస్సులు, భారీ వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నాయి. వీటితో పాటు కొన్ని వందల మంది ఇటుగా ప్రయాణిస్తున్నారు. అంతటి ప్రధానమైన మార్గంలో కాతేరు అంబేడ్కర్ విగ్రహం నుంచి గామన్ వంతెన సర్వీస్ రోడ్డు వరకు సుమారు కిలోమీటరు మేర రాత్రిపూట విద్యుత్తు దీపాలు వెలగట్లేదు. దీనికితోడు రోడ్డుకు ఇరువైపులా లారీలు నిలుపుతున్నారు. జాతీయ రహదారిపై వాహనాలు నిలపడంతో జిల్లాలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పలువురు మృత్యువాతపడిన ఘటనలు ఉన్నాయి. అయినా సరే లారీలు వంటివి నిలపడం కలవరపాటుకు గురి చేస్తుంది. దీపాలు వెలిగేలా, వాహనాలు నిలపకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్

3 నెలల్లో ఆహ్లాద పర్యాటకం

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ప్రతిపాదిత ప్రాజెక్టు పనులను పూర్తిస్థాయిలో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పర్యాటక, సాంస్కృతికశాఖ అధికారులతోపాటు బోట్ వెండర్స్, హౌస్‌బోటింగ్ ఆపరేటర్లు, ఎకో స్పోర్ట్స్ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హౌస్‌బోటింగ్, జల క్రీడల కార్యకలాపాలకు సంబంధించిన బోటు డ్రైవర్లకు నైపుణ్య శిక్షణ, ధ్రువీకరణ, లైసెన్సింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి కేంద్రం విడుదల చేసిన ఆర్థిక వనరులను వినియోగంలోకి తీసుకురావాలన్నారు.

రవాణా శాఖ అధికారుల తనిఖీలు

టి.నగర్(రాజమహేంద్రవరం): జిల్లాలో అనధికారికంగా నిర్వహిస్తున్న పాఠశాల బస్సులు, ఆటోలను రవాణాశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 27 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు ఆర్టీవో సురేష్ మంగళవారం తెలిపారు. వాహనాల్లో పరిమితికి మించి పిల్లలను తీసుకెళ్లినా, నియమావళిని పాటించకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669

గంజాయి రవాణా మార్గాల్లో డ్రోన్లతో నిఘా

చింతపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ చొరవతో జిల్లాలో గంజాయి సాగును పోలీసులు పూర్తిగా నియంత్రించగలిగారు. సాగు తగ్గడంతో సహజంగానే గంజాయికి గిరాకీ పెరిగింది. గతంలో కేజీ రూ.5 వేలు ఉండే ధర డిమాండ్ పెరగడంతో రూ.10 వేలకు చేరింది. స్మగ్లర్లు ఎప్పటికప్పుడు కొత్త మార్గాలను అనుసరించి పోలీసుల కళ్లుకప్పి వేర్వేరు మార్గాల్లో రహస్యంగా నిర్దేశిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలోనే ఒక్కోసారి పోలీసులకు చిక్కుతున్నారు. ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతమైన సీలేరు మొదలు గూడెంకొత్తవీధి, అన్నవరం, చింతపల్లి పరిధిలో పోలీసులు నిత్యం ప్రధాన మార్గాల్లో వాహన తనిఖీలు చేస్తున్నారు. షిప్టుల వారీగా రేయింబవళ్లు తనిఖీలు చేస్తుండటంతో గంజాయిని ప్రధాన మార్గాల్లో కాకుండా స్మగ్లర్లు అడ్డదారులు వెతుకుతున్నారు. ఒడిశాలోని దగుడుపల్లిలో గంజాయిని సాగు చేయడమే కాకుండా ఎక్కడా పోలీసుల కంటపడకుండా, ఎవరికీ అనుమానం రాకుండా అటవీ ప్రాంతం మీదుగా గూడెంకొత్తవీధి మండలం జర్రెల, అక్కడి నుంచి చింతపల్లి మండలం కోటగున్నాలకు తీసుకొస్తున్నారు. అక్కడ వాగు దాటించి మరీ గంజాయిని పెద్ద ఎత్తున నిల్వ చేశారు.

బ్లాక్ స్పాట్లు గుర్తించాం... ప్రధాన మార్గాల్లో పోలీసుల నిఘా పెరగడంతో గంజాయిని తరలించేందుకు స్మగ్లర్లు ప్రత్యామ్నాయ మార్గాలు, అటవీ మార్గాన్ని ఎంచుకున్నట్లు గుర్తించాం. తరలిస్తూ పట్టుబడిన నిందితుల నుంచి కొంత కీలక సమాచారం లభించింది. గంజాయి రవాణాకు వీరు వినియోగించే మార్గాలను బ్లాక్‌స్పాట్లుగా గుర్తించి డ్రోన్లతో ప్రత్యేక నిఘా పెట్టనున్నట్లు చింతపల్లి ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా పేర్కొన్నారు. గంజాయికి సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసినా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

మాట్లాడుతున్న ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా, సీఐ వినోద్‌బాబు, ఎస్సై సాయిరామ్

నెల్లిపాక పీహెచ్‌సీలో వైద్య పరికరాలు అందజేసిన హ్యూందాయ్ సీఎస్ఆర్ గ్రూప్, సమరిటన్స్ సంస్థల ప్రతినిధులు

ఆసుపత్రికి వైద్య పరికరాలు అందజేత

ఎటపాక, న్యూస్‌టుడే: హ్యూందాయ్ సీఎస్ఆర్ గ్రూప్స్, సమరిటన్స్ సంస్థలు సంయుక్తంగా నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరికరాలను మంగళవారం అందజేశాయి. వర్టికల్ డీప్ ఫ్రిజ్, స్ట్రెక్చర్, ఐదు పడకల మేట్రిన్లు, బెడ్‌లు, సైడ్ క్యాబినెట్ స్టోరేజ్ రాక్‌లు, హైవీస్టాండ్లు తదితర సామగ్రిని పీహెచ్‌సీ డాక్టర్ దుర్గాప్రసాద్‌కు అందించారు. ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మన్యంలో ప్రజల వైద్య సేవలకు కృషి చేస్తున్న హ్యూందాయ్ సీఎస్ఆర్ గ్రూప్స్, సమరిటన్స్ సంస్థలను అభినందించారు. మరిన్ని సంస్థలు ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సేవలు అందించాలని కోరారు. అనంతరం సంస్థల ప్రతినిధులు మండలంలోని ఎర్రగుంటలపాడు గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో ముచ్చటించారు. సంస్థల ప్రతినిధి రాంకుమార్, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పథకం.. నిర్వహణలో నిర్లక్ష్యం

గిరిజన గ్రామాలకు తాగునీరు అందించే సత్యసాయి రక్షిత పథకం నిర్వహణపై నిర్లక్ష్యం వీడడం లేదు. నీరు వృథాగా పోతున్నా పట్టించుకుంటున్న దాఖలాలు కనిపించడం లేదు. వేసవికాలం వచ్చిందంటే నీటి కొరత మొదలవుతుంది. గిరిజన గ్రామాల్లో నీటి వనరులు అంతరించి పోతున్న పరిస్థితుల్లో పలు మండలాల్లో ప్రజలకు సత్యసాయి రక్షిత తాగునీటి పథకం ఆసరాగా నిలుస్తోంది. మారేడుమిల్లి మండలం కుట్రవాడలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి ప్లాంటు ద్వారా పాములేరు వాగు నీటిని సేకరించి, శుద్ధిచేసి మారేడుమిల్లి మండలంతోపాటు రంపచోడవరం, వై.రామవరం, గంగవరం మండలాల్లోని సుమారు 125 గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. పథకాన్ని ఏర్పాటు చేసి సుమారు రెండు దశాబ్దాలు గడిచిపోవడంతో పైపులైన్లు ఎక్కడికక్కడ పగిలిపోయి నీరు వృథాగా పోతోంది. అనేక ప్రదేశాల్లో లీకేజీలు ఏర్పడి నీరు రహదారులపై పారుతోంది. మారేడుమిల్లి నుంచి రంపచోడవరం వెళ్లే అంతర్రాష్ట్ర రహదారిలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం సమీపంలో, మాటు మామిడి వంతెన, దేవరపల్లి సమీపంలో లీకేజీలతో నీరు వృథాగా పోతోంది. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ శాఖలు స్పందించి నీటి వృథాకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది. లేదంటే వచ్చే వేసవిలో అవస్థలు తప్పవని గిరిజన గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, మారేడుమిల్లి

మారేడుమిల్లి శివారులో సత్యసాయి పథకం పైపులైను నుంచి వృథాగా పోతున్న నీరు

(c) eenadu

దాతృత్వ ప్రతీక.. దయనీయత వీడక..!

ప్రయాణికులు తాగేందుకు స్వచ్ఛమైన గోదావరి జలాలు అందించాలనే ఆశయంతో స్థానిక ఆర్టీసీ ప్రధాన బస్టాండ్ ముందు ప్రాంగణంలో పదేళ్ల కిందట లయన్స్ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఆదర్శ ఆధ్వర్యంలో దాతలు ఏర్పాటు చేసిన నిర్మాణం ఇది. నిర్వహణ కరవై కొన్నేళ్లుగా నిరుపయోగంగా మారింది. డిపో అధికారులు పట్టించుకోకపోవడంతో నిర్మించిన కొద్దికాలానికే మూతపడింది. నగరపాలక సంస్థ గోదావరి తాగునీటి పైపులైన్‌నూ తొలగించింది. పుష్కరాల నాటికి వినియోగంలోకి తేవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, వి.ఎల్.పురం (రాజమహేంద్రవరం)



రద్దీ మార్గం.. ప్రయాణం దుర్లభం

రాజమహేంద్రవరంలోని నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రైల్వేస్టేషన్ రోడ్డు పలుచోట్ల గుంతలతో అధ్వానంగా మారింది. నిత్యం రైళ్లు దిగి, ఎక్కేవారితోపాటు నగరంలోకి వచ్చివెళ్లేవారు ఈ దారి మీదుగానే ప్రయాణాలు సాగిస్తారు. ఎవరైనా ఏమరపాటుగా ఉంటే ప్రమాదం బారిన పడాల్సిందే. ఈ దారిలో ట్రాఫిక్ ఇక్కట్లూ షరా మామూలే అన్నట్లుగా వాహనదారులు నిత్యం యాతనపడుతుంటారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు (రాజమహేంద్రవరం)

వంతెన అంటే.. ఇలా ఉంటదా..

కోరుకొండ మండల పరిధిలోని శ్రీరంగపట్నం వెళ్లే ప్రధాన రహదారిలోని పెద్ద వంతెన ఇది. దీని మీదుగా ప్రయాణం సాగించాలంటే.. వాహన చోదకులు హడలిపోతున్నారు. ఎప్పుడు కూలుతుందో తెలియదు. రక్షణ గోడలు సరిగా లేకపోవడంతో వాహనాలు అదుపుతప్పితే 20 అడుగుల లోతులో కాలువలో పడిపోతామేమోననే ఆందోళన నెలకొంది. సంబంధిత శాఖల అధికారులు స్పందించి కొత్త వంతెనకు ప్రతిపాదించాలని పలువురు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కోరుకొండ

అంతర్వేది కళ్యాణోత్సవాల ఆదాయం రూ.1.24 కోట్లు

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవాల ఆదాయం రూ.1,24,26,945 వచ్చిందని ఏసీ నాగవరప్రసాద్ వెల్లడించారు. లడ్డూ ప్రసాదం ద్వారా రూ.31,27,560, శీఘ్ర దర్శనం ద్వారా రూ.23,12,800, కళ్యాణ టికెట్ల ద్వారా రూ.3,09,400, సుదర్శన హోమానికి రూ.80,000, అభిషేకానికి రూ.67,800, ప్రధాన హుండీల ద్వారా రూ.54,83,401, గుర్రాలక్క హుండీ రూ.1,02,679, అన్నదానానికి రూ.8,97,373, కట్నకానుకలు రూ.8,310, కేశఖండనకు రూ.1,875, ఇతరాలు రూ.35,747 సమకూరిందని తెలిపారు.

నర్సరీలపై 'తెల్ల దోమ' దాడి..!

కడియం, న్యూస్‌టుడే: కడియంలోని పచ్చని మొక్కలపై తెల్లదోమ దాడుల ప్రభావం తగ్గలేదు. ఆకులపై వాలి ఆవాసంగా మార్చుకుని కళావిహీనంగా మారుస్తున్నాయని నర్సరీ రైతులు వాపోతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈ సమస్య తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వారంతా అసహనం వ్యక్తం చేస్తున్నారు. తెల్లదోమ ప్రభావ తీవ్రత నివారణకు అంబాజీపేటలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు.

కడియపులంకలో తెల్లదోమ వ్యాప్తితో కళావిహీనంగా మారిన వాణిజ్య మొక్కలు

ప్రభావం ఇలా..

● తెల్లదోమ (రుగోస్ స్పైరలింగ్‌వైట్‌ఫ్లై) వల్ల కొబ్బరి, నర్సరీ మొక్కలపై ఆకుల అడుగు భాగంలో చేరి గుడ్లు పెడతాయి. దీంతో ఆకుముడత తెగులు వ్యాపిస్తుంది. ● పచ్చని ఆకుల నుంచి రసాన్ని పీల్చి పిప్పిచేస్తాయి. దీంతో పసుపురంగులోకి మారి దిగుబడి తగ్గుతుంది. ● కాలక్రమేణా ఇది ఆకులపై విసర్జించి తెల్లటి బూజు అభివృద్ధి చెంది నల్లటి పొడిగా ఆకులపై చేరుతుంది. దాంతో కిరణజన్య సంయోగ క్రియ జరగక చెట్లకు అందాల్సిన పోషకాలు తగ్గి ఆశించిన మేర కొబ్బరి ఉత్పత్తి జరగడం లేదు. ● 'తెల్లదోమ వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా వేపనూనెతో పిచికారీ చేయాలి, బారీ స్ప్రేయర్ల సాయంతో నీటిని తెల్లదోమ విసర్జించిన గుడ్లపై పిచికారీ చేయాలి. బదనికలు (మిత్రపురుగులు) వినియోగించి సమస్య నివారించవచ్చు.' అని జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎన్.మల్లికార్జునరావు అన్నారు.

అందమైన అక్షరం.. అదే విజయ లక్షణం..

న్యూస్‌టుడే, అంబాజీపేట

విద్యార్థి దశలోనే చేతి రాతను చక్కదిద్దుకోవాలంటారు ఉపాధ్యాయులు. ఇదే లక్ష్యంతో అంబాజీపేట మండలంలోని తొండవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, కాలిగ్రాఫర్ కుంచే బాలకృష్ణ విద్యార్థుల చేతిరాతను తీర్చిదిద్దుతున్నారు. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు అందమైన దస్తూరి అలవర్చేందుకు ఆయన పుస్తకాలు కొనిచ్చి నిత్యం మెలకువలు నేర్పిస్తున్నారు. తెలుగు, ఇంగ్లిష్‌లను నేర్పుతున్నారు. విద్యార్థులను ప్రోత్సహించి పాఠశాల ఆవరణను నిత్యం శుభ్రం చేయడం అలవాటు చేస్తున్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలు తదితరాలకు ప్రశంసాపత్రాలు, ధ్రువీకరణ పత్రాలపై ఈయనతోనే అధికారులు అందమైన అక్షరాలతో అంశాలు రాయిస్తారు. సేవలకుగాను ఈయనకు ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారమూ దక్కింది.

తొండవరం జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు చేతిరాతను నేర్పిస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బాలకృష్ణ

చక్కగా నేర్చుకుంటున్నారు..

చేతిరాతపై ఇప్పుడు ప్రతిఒక్కరూ దృష్టి సారిస్తున్నారు. దీనికోసం ప్రత్యేకంగా కోర్సులు ఉన్నాయి. మా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నేను ఉచితంగా నేర్పిస్తున్నా. వారంతా ఎక్కువగా, శ్రద్ధగా నేర్చుకుంటున్నారు. - కుంచే బాలకృష్ణ, ఉపాధ్యాయుడు

పరీక్షలకు ముందు ఇలా చేయండి..

▲ ఏకాగ్రతతో కేవలం పది రోజులు ప్రణాళికాబద్ధంగా చేతిరాతను సాధన చేస్తే గుండ్రని అక్షరాలు సొంతం. ▲ మొదట ఫోర్ రూల్స్ పుస్తకంలో వివిధ రకాలుగా అక్షరాలు రాయండి. ▲ అక్షరాలన్నింటినీ ఒకే పరిమాణంలో గీతపై పొందికగా పేర్చినట్లు రాయాలి. ▲ అక్షరాలు కొంచెం పక్కకు వాల్చి రాసేలా కూడా సాధన చేయాలి. ▲ మొదట ఫోర్‌రూల్స్ తరువాత డబుల్‌రూల్డ్ రాత పుస్తకంలో సాధన చేశాక సింగిల్‌రూల్డ్ వాడాలి. ▲ అక్షరాలు వంకరటింకరగా, గజిబిజిగా ఉంటే పరీక్షల్లో మార్కులు తగ్గుతాయని గుర్తించాలి. అందమైన దస్తూరికి శ్రద్ధ వహించాలి. ▲ రెండు పదాల మధ్య ఒక అక్షరం లేదా '0' పట్టేంత ఖాళీ స్థలం వదలాలి. రెండు వరుసల మధ్య అర అంగుళం దూరం వదలాలి. ▲ రాసేటప్పుడు కంటికి, కాగితానికి 30-35 సెంటీమీటర్ల దూరం ఉండాలి. ▲ పేజీకి 16 నుంచి 20 లైన్లకు మించకుండా రాయాలి.

విపక్షాల డైవర్షన్ రాజకీయాలు సాగవు : మంత్రి దుర్గేష్

నిడదవోలు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక విపక్ష నేతలు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన పర్యటనలో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. దీనిని సహించలేని వైకాపా నేతలు సమాజానికి విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష హోదా లేకపోయినా అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఓదార్పు యాత్రల పేరుతో అశాంతి సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. పరామర్శలకు వెళ్లే వారు బలప్రదర్శనలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఆ యాత్రల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడతామని కూడా కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కీలక చట్టాలను కూటమి ప్రభుత్వం రూపొందిస్తుందని తెలిపారు. నిడదవోలు నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి, గోదావరి పుష్కరాల నిర్వహణకు అవసరమైన నిధులు సమీకరిస్తున్నామన్నారు.

ఇసుక ర్యాంపుల్లో పనులు కల్పించాలని రాస్తారోకో

పెరవలి, న్యూస్‌టుడే: ఇసుక ర్యాంపుల్లో పనులు కల్పించాలని కోరుతూ కానూరుకు చెందిన కార్మికులు మంగళవారం పెండ్యాల వెళ్లే రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. పెండ్యాల ప్రాంతానికి చెందిన ఇసుక ర్యాంపును ఇటీవల తెరిచారు. అందులో పెండ్యాలతోపాటు పరిసర గ్రామాల వారికి మాత్రమే పనులు కల్పిస్తున్నారని, తమకు అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు. పెరవలి, నిడదవోలు పోలీసులు అక్కడకు చేరి రాస్తారోకో విరమించాలని కోరగా అంగీకరించలేదు. ఈ క్రమంలో స్వల్ప ఉద్రిక్తత, తోపులాటలు చోటు చేసుకున్నాయి. పోలీసులు ఇరుపక్షాలతో మాట్లాడి సయోధ్య కుదర్చటంతో పరిస్థితి తాత్కాలికంగా సద్దుమణిగింది.

కార్మికులను తరలించే ప్రయత్నంలో పోలీసులు

సంస్కృతి, జీవనశైలి పరిచయం చేద్దాం

కడియం, న్యూస్‌టుడే: పర్యాటక శాఖ ప్రవేశపెట్టిన హోమ్ స్టే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పర్యాటకులకు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయ జీవనశైలిని పరిచయం చేద్దామని టూరిజం ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.మూర్తి అన్నారు. కడియం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పర్యాటక ప్రాజెక్టులను ప్రోత్సహించడం ద్వారా మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని వివరించారు. పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచే మండువా ఇళ్లు, పురాతన సౌందర్యాన్ని కలిగిన భవనాలు ఈ కోవలో నమోదు చేసుకుని ఆదాయం చేకూర్చుకోవచ్చని పేర్కొన్నారు. దీనిపై ఆమోదయోగ్యమైన నిబంధనలను వివరించారు. ఆసక్తి కలిగిన ఔత్సాహికులను గుర్తించి వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏతో పాటు పలు శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో సూచనలిస్తున్న జిల్లా టూరిజం ప్రాజెక్టు డైరెక్టర్ మూర్తి

రూ.50 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కుడికాలును పోగొట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ పి.జోగారావు సతీమణికి ఏలూరు రేంజ్ ఐజి అశోక్‌కుమార్ రూ.50 లక్షల విలువైన ప్రమాద బీమా చెక్కును మంగళవారం అందించారు. గత సంవత్సరం జరిగిన ప్రమాదంలో ఆయన కుడికాలు కోల్పోయారు. భారతీయ స్టేట్ బ్యాంక్ పోలీస్ సాలరీ ప్యాకేజీ ద్వారా మంజూరైన బీమా సొమ్మును జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్‌తో కలిసి ఐజీ అందించారు. కార్యక్రమంలో ఎస్పీ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మహిళకు చెక్కు అందిస్తున్న ఐజీ అశోక్‌కుమార్

మరియగిరి.. దీవెనల సిరి

న్యూస్‌టుడే-ప్రత్తిపాడు

ప్రత్తిపాడులోని మరియగిరి.. లూర్దుమాత యాత్రా ఉత్సవాలకు ముస్తాబైంది. ఆర్‌సీఎం విశాఖ అగ్రపీఠం పుణ్యక్షేత్రాల్లో ఒకటైన ప్రత్తిపాడులోని మరియగిరి, తిరుకుటుంబ దేవాలయం(ఆర్‌సీఎం చర్చి) ప్రసిద్ధి. ఏడు దశాబ్దాలుగా క్రైస్తవుల ఆరాధ్య క్షేత్రంగా ఉన్న మరియగిరికి ఏటా ఫిబ్రవరి 11న మేరీమాత యాత్రా మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు తరలివచ్చే భక్తుల కోసం ప్రత్తిపాడు ఆర్‌సీఎం చర్చి ఫాదర్ ఒమ్మి మోహన్ ప్రసాద్ ఆధ్వర్యంలో చర్చికమిటీ ఏర్పాట్లు చేసింది. ఆర్‌సీఎం చర్చి నుంచి మరియగిరి వరకు తేరులపై లూర్దుమాతతో పురప్రదక్షిణ నిర్వహిస్తామని చర్చికమిటీ ప్రతినిధులు తెలిపారు.

నేడు లూర్దుమాత ఉత్సవం

ఆర్థిక నేరాలపై విస్తృత అవగాహన

ధవళేశ్వరం, రంగంపేట, న్యూస్‌టుడే: జిల్లాలోని రంగంపేట, బొమ్మూరు పోలీస్‌స్టేషన్లను మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ సందర్శించారు. పలు రికార్డులను, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. నమోదైన కేసులపై ఆరా తీశారు. అనంతరం కేసుల పరిష్కారానికి సంబంధించి పలు సూచనలు చేశారు. జిల్లా అంతటా ఆర్థిక నేరాలు, సామాజిక మాధ్యమాలు, మాదకద్రవ్యాలు, రోడ్డు భద్రతా నియమాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళలు, బాలికలపై జరిగే నేరాలు, అదృశ్యం కేసులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని, పోలీసింగ్‌లో సాంకేతికను పూర్తిస్థాయిలో వినియోగించాలని చెప్పారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా గోదావరి ఘాట్లు, శివాలయాల పరిసరాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేస్తామన్నారు. క్యూలు, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఎస్పీ నరసింహ కిషోర్, డీఎస్పీలు బి.విద్య, భవ్యకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ నరసింహ కిషోర్

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ధ్రువీకరణ పత్రాన్ని ప్రతినిధుల నుంచి అందుకుంటున్న వీసీ ప్రసన్నశ్రీ, చిత్రంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు

తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో నన్నయ 'వందేమాతరం' వేడుకలు

వీసీకి ధ్రువపత్రం అందించిన ప్రతినిధులు

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలో 21 వేల మంది విద్యార్థులు, సిబ్బందితో ఇటీవల నిర్వహించిన వందేమాతరం 150 ఏళ్ల వేడుక తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదైంది. ఈ మేరకు మంగళవారం వీసీ ప్రసన్నశ్రీకి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు డా.సీకే రాయుడు, టి.వెంకటవరప్రసాద్ సంబంధిత రికార్డు ధ్రువపత్రాన్ని అందజేశారు. వీసీ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడానికి ఈ వేడుకలు నిర్వహించామన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేశారన్నారు. విద్యార్థులు, సిబ్బంది విశేష భాగస్వామ్యం వహించి సామూహికంగా ఆలపించిన జాతీయ గేయం దేశభక్తి, ఐక్యతకు శక్తిమంతమైన చిహ్నంగా నిలిచిందన్నారు. వందేమాతరం వేడుకలు విజయవంతంగా నిర్వహించి రికార్డు సాధించిన నేపథ్యంలో వీసీ ప్రసన్నశ్రీ కి రిజిస్ట్రార్ కె.వి.స్వామి, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

నెల దాటినా పరిహారమేది?

మలికిపురం: ఇటీవల అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సంభవించిన ఇరుసుమండ బ్లోఅవుట్ ఘటనలో సమీప పొలాల్లో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జనవరి 5న ఇక్కడి ఓఎన్జీసీకి చెందిన మోరి-5 డ్రిల్లింగ్ సైట్‌లోని బావి నుంచి గ్యాస్ లీకైన విషయం తెలిసిందే. ఆ సమయంలో చుట్టూ ఉన్న వరిచేలు, కొబ్బరి, మామిడి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. నెల రోజులు దాటినా ఇంతవరకు ఆ సంస్థ అధికారులు తమను సంప్రదించలేదని, నష్టం గురించి సమాచారం తీసుకోలేదని కౌలురైతు పెచ్చెట్టి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రిల్లింగ్ సైట్‌ను ఆనుకుని సుమారు నాలుగు ఎకరాల పైబడి ఉందన్నారు. తూర్పువైపు దాళ్వానాట్లు వేసిన చేలోంచి అప్పటికప్పుడు తాత్కాలికంగా రోడ్డు వేశారని, మంటలను అదుపు చేయడానికి చేలో పూర్తిగా కాలువ నీటితో నింపివేశారన్నారు. ఫలితంగా పూర్తిగా పంట నష్టపోయామని వాపోయారు.

పర్యాటక ప్రాజెక్టు పనుల వేగవంతానికి ఆదేశాలు

రాజమహేంద్రవరం కలెక్టరేట్: జిల్లాలో పర్యాటక అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదిత ప్రాజెక్టుల పురోగతిపై కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం సమీక్షించారు. హౌస్‌బోట్స్ తయారుదారులను మరింత మందిని గుర్తించి, వారితో నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సరైన నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, మెరుగైన సేవలు అందించగలిగితే ప్రభుత్వం తరఫున పర్యాటక ప్రచార కార్యక్రమాలకు ముందుంటామన్నారు. వారం రోజుల్లో పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కడియం నర్సరీ ప్రాంతంలో చేపడుతున్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రైనేజీల ద్వారా చెరువుల్లోకి మురుగునీరు చేరకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగిన సాంకేతిక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్.మూర్తి, జిల్లా టూరిజం అధికారి పి.వెంకటాచలం, డీవీఎం పవన్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాడైన కూరగాయలతో భోజనమా?

▲ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు కిరణ్ ఆగ్రహం

రాజోలు, అమలాపురం కలెక్టరేట్, మామిడికుదురు, న్యూస్‌టుడే: ప్రభుత్వ వసతిగృహాల్లో రుచికరమైన ఆహారం అందించేందుకు చర్యలు చేపడతామని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు జక్కంపూడి కిరణ్ అన్నారు. రాజోలు మండలం శివకోటి ప్రభుత్వ గురుకుల వసతిగృహాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. పాడైన కూరగాయలు, గడువు ముగిసిన పల్లీ చిక్కీలను గుర్తించిన ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తెల్లవారుజామున నిద్రలేపి వంటగదిలో పనులు చేయిస్తున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. దీన్ని ఆనుకుని ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పాడైపోయిన కోడిగుడ్లను గుర్తించారు. కూనవరం ఎంపీపీ, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఆహారం రుచికరంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తానని వెల్లడించారు. అనంతరం మామిడికుదురు మండలం పైకాలపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించగా పాలు, గుడ్లు సరఫరా లేకపోవడాన్ని గుర్తించారు. అంతకుముందు కలెక్టరేట్‌లో పలు శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, అంగన్ వాడీల్లో లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో పోషకాహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీఎస్‌వో ఉదయ్‌భాస్కర్, తూనికల కొలతల అధికారి విశ్వేశ్వరరావు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

శివకోటి గురుకుల వసతిగృహంలో ఆహారం రుచి చూస్తున్న కిరణ్

హోంగార్డు ఇంట్లో చోరీ

రూ.10 లక్షల విలువైన నగదు, బంగారం అపహరణ

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలులోని హోంగార్డు ఇంట్లో మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో భద్రపర్చిన రూ.4.10 లక్షల నగదు, బంగారు ఆభరణాలు దోచుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం ఉర్లంకుల సత్య కృష్ణప్రసాద్ కాకినాడలో హోంగార్డుగా పనిచేస్తున్నారు. సోమవారం రాత్రి ఆయన విధుల నిర్వహణకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవరూ లేరని నిర్ధారించుకున్న దొంగలు ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి లోనికి చొరబడ్డారు. విధులు ముగించుకుని మంగళవారం ఉదయం వచ్చిన ఆయన చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీరువాలో భద్రపర్చిన నగదుతో పాటు, బంగారు ఉంగరం, నాలుగు గ్రాముల బంగారు లక్ష్మీదేవి విగ్రహం, రెండు గ్రాముల వేంకటేశ్వరస్వామి లాకెట్, 8 గ్రాముల వేంకటేశ్వరస్వామి విగ్రహం అపహరణకు గురయ్యాయి. వీటి విలువ దాదాపు రూ.6 లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు. పోలీసులు క్లూస్ బృందంతో ఇంటిని పరిశీలించారు. జాగిలాలను రప్పించి దొంగలు ఎలా వెళ్లింది ఆరా తీశారు. చోరీ జరిగిన తీరును అనపర్తి సీఐ సుమంత్, బిక్కవోలు ఎస్సై తెలుసుకుని ఇంటితో పాటు పరిసరాలు పరిశీలించారు. ఘటనపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

చోరీ జరిగిన ఇంటి వద్ద ఆధారాలు పరిశీలిస్తున్న సీఐ సుమంత్, పోలీసులు

భార్య మృతికి కారకుడైన భర్త అరెస్ట్

రాయవరం, న్యూస్‌టుడే: చరవాణిలో ఎక్కువగా మాట్లాడుతోందని భార్య నుంచి భర్త సెల్ తీసుకోవడంతో ఆమె మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో భర్తను అరెస్ట్ చేసినట్లు మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు తెలిపారు. రాయవరం మండలం సోమేశ్వరం గ్రామానికి చెందిన పాకలపాటి మహేష్ (పండు) గత నెల 9వ తేదీన రాత్రి భార్య వీరవెంకటలక్ష్మీదుర్గ ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడుతుందనే అనుమానంతో ఆమెను పరుష పదజాలంతో దూషించి ఫోన్ తీసుకున్నాడు. దీంతో మనస్తాపానికి గురైన ఆమె మరుసటి రోజు ఉదయం 6 గంటల సమయంలో ఇంట్లోనే ఫ్యాన్‌కి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఘటనపై ఎస్సై డి.సురేష్ బాబు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. భర్త మహేష్‌ను నిందితుడిగా గుర్తించి మంగళవారం అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	19,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-22,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds
AUTO
VEHICLES FOR SALE
Maruti Fronx Delta 2024 Model AP40D D0699 నెంబరు గల వాహనము ఏ కండిషన్ ఉన్నదో అదే కండిషన్ అమ్మబడును కలదు. సంప్రదించండి. సుందర్ ఫైనాన్స్ లిమిటెడ్, D.No: 76-5-29, గాంధీ వీధి, గాంధీపురం-2, రాజమండ్రి-533103. Con. Cell: 94409 09764, 85006 67203.
JOBS
BR INFRACON నందు పని చేయుటకు సైట్ ఇంజినీర్లు కావలెను. Q: డిప్లొమా, B.Tech/ M.Tech అర్హత కలిగి బిల్డింగ్ ఇంజినీర్స్ వర్క్స్ నందు 3 to 4 సంవత్సరముల అనుభవం కలిగి విజయవాడ, రాజమండ్రి, ఏలూరు జిల్లాల నందు పని చేయుటకు ఇష్టపడువారు, పూర్తి బయోడేటాను info@brinfracon.com కు పంపగలరు. ✆ 79955 57831.
BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్న బంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 81422 92071.
REAL ESTATE
PLOT FOR SALE
RAJAMAHENDRAVARAM CITY
రాజమండ్రి నారాయణపురంలో KSN ఐడియల్ స్కూల్ దగ్గర ఈస్ట్ ఫేసింగ్ 500 చ.గజాల స్థలము అమ్మబడును. Cont: ఫోన్/వాట్సాప్: 80718 57055.
GENERAL
కాకినాడ, మాధవనగర్, తిమ్మాపురం గ్రామ పంచాయతీ దగ్గర 350 చదరపు గజాల ఇంటి స్థలము అమ్మబడును. మిగిలిన వివరములకు సంప్రదించండి. ✆ 9849138170.
నెక్ మూవింగ్ కోడిగుడ్ల ధర
For the Information of Trade & Industry
తూర్పుగోదావరి జోన్ స్టాక్ క్లోజింగ్ సమయం చేసే ధరలు 100 గుడ్ల ధర రూ. 4-85 పైసలు
ఇతర వివరాలకు ఫోన్: 08857-226808
EENADU for Advertisement Contact: 8008597607
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రచురించేందుకు తగిన శ్రద్ధ వహిస్తాం. అయినా ప్రకటనల్లోని అంశాల వాస్తవికతకు ఈనాడు బాధ్యత వహించదు. పాఠకులు ప్రకటనదారులతో లావాదేవీలు జరిపే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

(c) eenadu

నిరుపయోగంగా పశువుల నీటితొట్టెలు

ఏజెన్సీ ప్రాంతంలో పలుచోట్ల పశువుల నీరు తాగేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కొక్క నీటితొట్టె నిర్మాణానికి రూ.33,220 కేటాయించి వీటిని ఏర్పాటు చేశారు. అయితే ఆ తొట్టెలలో నీటిని నింపేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో చుక్కనీరు కూడా లేక నిరుపయోగంగా మారాయి. కొన్ని చోట్ల చేతిపంపులు మరమ్మతులకు గురయ్యాయి. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రంపచోడవరం

ఏకాగ్రతతో పరీక్షలు రాయాలి

రంపచోడవరం: పదో తరగతి విద్యార్థులంతా ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత, కేజీబీవీ, బాలిక పాఠశాలల్లో జరుగుతున్న పదో తరగతి ప్రీఫైనల్ పరీక్షలను ఆయన పరిశీలించారు. మాట్లాడుతూ విద్యార్థులు ప్రథమస్థానంలో ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులందరూ కృషి చేయాలన్నారు.

గ్రామాల్లో చేతి పంపులు ఏర్పాటు

చింతూరు: సాఫిడ్, జాజు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మండలంలోని తాగునీటి ఎద్దడితో ఇబ్బందిపడుతున్న రామన్నపాలెం, ఏజీ కొడేరు, కన్నాపురం, మల్లెతోట గ్రామాల్లో, జమాల్‌ఖాన్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కారంగూడెంలో మంగళవారం మంచినీటి చేతి పంపులను ఏర్పాటు చేశారు.

ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

కూనవరం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కుమారస్వామి గుడెంలో ఈనెల 15న జరిగే ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తహసీల్దార్ ధర్మేంద్ర ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఎస్సై రామకృష్ణతో కలిసి ఆయన మంగళవారం ఆలయాన్ని, ఉత్సవాలు జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. గోదావరి నది ఒడ్డున ప్రయాణికుల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రాత్రి సమయంలో భద్రత, రాకపోకలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను చర్చించారు.

ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పిద్దాం

కూనవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పిద్దామని యూటీఎఫ్ నాయకులు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం టేకులబోరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. విద్యా రంగాన్ని కాపాడుకుందాం పేరిట గోడపత్రికలను ఆవిష్కరించారు. సంఘ ప్రధాన కార్యదర్శి కన్నారావు, నాయకులు రాంబాబు, మహేష్, చంద్ర, ప్రమీల, గౌతమి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఆసుపత్రి నుంచి 10మంది విద్యార్థుల డిశ్చార్జి

రంపచోడవరం: ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 13మంది విద్యార్థులలో పది మందిని మంగళవారం డిశ్చార్జి చేసి పంపించారు. దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 7న కలుషితమైన ఆహారం తినడంతో 109 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. గిరిజన సంక్షేమశాఖ డీడీ రుక్మాంగదయ్య ఆసుపత్రిని సందర్శించి వైద్యులతో మాట్లాడారు. పీవో ఆదేశాల మేరకు డీఎంహెచ్‌వో సరిత ఆధ్వర్యంలో దేవరపల్లి పాఠశాలలో ప్రత్యేక వైద్యక్యాంప్‌ను నిర్వహించారు. మరో ముగ్గురు విద్యార్థులు కూడా కోలుకుంటున్నారని తెలిపారు.

ఏకలవ్య విద్యాలయాల్లో ప్రవేశాలకు వేళాయె

✧ సీబీఎస్ఈలో బోధన ✧ ఈ నెల 28 వరకు దరఖాస్తులకు గడువు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో జాతీయ స్థాయిలో ఉన్నత ప్రమాణాలతో విద్య అందించాలనే లక్ష్యంతో ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశానికి నోటిఫికేషన్ జారీ అయింది. రూ. 50 రుసుముతో ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా ప్రవేశాలు ఉంటాయి. పోలవరం జిల్లా రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం, వై.రామవరం, మారేడుమిల్లి, చింతూరులో ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలు ఉన్నాయి.

పాఠశాల ప్రత్యేకతలు..

✦ సీబీఎస్ఈ సిలబస్‌తో 6 నుంచి 12వ తరగతి వరకు ఏకలవ్య పాఠశాలలు ఉంటాయి. ✦ ఒక్కో తరగతికి 60 మంది (బాలురు 30, బాలికలు 30) ఉంటారు. ✦ విశాలమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలు, ఆటస్థలం తదితర సౌకర్యాలు ఉంటాయి. ✦ బాలబాలికలకు వేర్వేరుగా ఆధునిక సౌకర్యాలతో డార్మిటరీలు, ఆధునిక వంట గది, విశాలమైన భోజనశాల, క్రీడా ప్రాంగణం, సాంస్కృతిక రంగాల్లో ప్రత్యేక శిక్షణ. ✦ స్మార్ట్ విద్యాబోధనలో భాగంగా విద్యార్థులకు డిజిటల్, వర్చువల్ విధానంలో తరగతులు నిర్వహిస్తారు.

అర్హత ఇలా..

ఆరో తరగతిలో ప్రవేశానికి 10 నుంచి 13 ఏళ్ల వయస్సు ఉండాలి. ✦ బాలబాలికలు ఏదైనా ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో అయిదో తరగతి చదివి ఉండాలి. ✦ విద్యాహక్కు చట్టం 2009, సెక్షన్ 4 ప్రకారం ఇంటి వద్ద ఐదో తరగతి చదివిన విద్యార్థులు కూడా అర్హులే. విద్యార్థి తల్లిదండ్రులు లేదా సంరక్షకులు డిక్లరేషన్ ఇవ్వవలసి ఉంటుంది. ✦ తెలుగు మాధ్యమంలో చదివిన వారూ రాత పరీక్ష అర్హులే. ✦ తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. లక్ష దాటకూడదు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తులు..

అర్హులైన విద్యార్థులు https://twreiscet.apcfss.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. నెలాఖరు వరకు గడువు ఉంది. హాల్ టికెట్లు మార్చి 10 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రాతపరీక్ష ఏప్రిల్ 4న నిర్వహించి, 24న ప్రాథమిక మెరిట్ జాబితా ప్రకటిస్తారు. మే 9, 24, జూన్ 10వ తేదీల్లో మూడు విడతలుగా మెరిట్ లిస్టులు ప్రకటిస్తారు. వివరాలకు సమీప ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలల్లో సంప్రదించవచ్చు.

జిల్లాలో ఆరు పరీక్ష కేంద్రాలు

✦ రాష్ట్రంలో 40 రాత పరీక్ష కేంద్రాలు ఉండగా, పోలవరం జిల్లాలో ఆరు కేంద్రాలు ఉన్నాయి. రంపచోడవరం, రాజవొమ్మంగి గురుకుల బాలికల పాఠశాలలు, రంపచోడవరం, అడ్డతీగల, చింతూరు గురుకుల బాలుర పాఠశాలలు, చింతూరు ఈఎంఆర్ఎస్ (కోఎడ్యుకేషన్) పాఠశాలల్లో పరీక్షలు నిర్వహిస్తారు.

పరీక్ష విధానం..

✦ అయిదో తరగతి సిలబస్ ఆధారంగా పరీక్ష నిర్వహిస్తారు. మెంటల్ ఎబిలిటీ 50, అర్థమెటిక్ 25, భాష (ఆంగ్లం, హిందీ, ప్రాంతీయ) 25 మార్కులు చొప్పున మొత్తం 100 మార్కులకు పరీక్ష ఉంటుంది.

సద్వినియోగం చేసుకోవాలి

సీబీఎస్ఈ సిలబస్‌తో ఆంగ్ల మాధ్యమం ఉన్న ఏకలవ్య పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. ఉత్తమైన ఫలితాలు సాధించేలా ఏకలవ్య పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధనతోపాటు వసతులు ఉన్నాయి. ఆసక్తి, అర్హత ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాలి. - శంకర్‌ప్రసాద్, కన్వీనర్ ప్రిన్సిపల్, మారేడుమిల్లి

భక్తులకు సౌకర్యాలు ప్రధానం

వరరామచంద్రపురం, న్యూస్‌టుడే: ఉత్సవాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించడం ప్రధానమని ఎటపాక సీఐ కన్నపరాజు నిర్వాహకులకు సూచించారు. తెదేపా మండల అధ్యక్షుడు బొర్రా నరేశ్ ఆధ్వర్యంలో వడ్డిగూడెం శివాలయ కమిటీ మంగళవారం సీఐను ఉత్సవాలకు ఆహ్వానించేందుకు కలిశారు. ఉత్సవాల నిర్వహణపై ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిద్ధు, శంకరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి మురళీ గంగాధర్

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

అడ్డతీగల, న్యూస్‌టుడే: వచ్చే నెల 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని అడ్డతీగల ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ న్యాయమూర్తి మురళీ గంగాధర్‌రావు సూచించారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో పోలీసులు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజీ పడదగిన సివిల్, క్రిమినల్ కేసులలో ఇరువర్గాల కక్షిదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

కిడ్నీ బాధితుడికి సీఎం సహాయ నిధి అందజేత

చింతూరు, న్యూస్‌టుడే: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాలుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. లక్ష మంజూరు చేశారని తెదేపా మండల అధ్యక్షుడు జమాల్‌ఖాన్ మంగళవారం చెప్పారు. నర్సింగపేటకు చెందిన దుమ్మిరి శేషు కుమారుడు కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నట్లు ఎమ్మెల్యే శిరీషాదేవి దృష్టికి తీసుకెళ్లగా సీఎం సహాయ నిధి ఆర్థికసాయం మంజూరుకు కృషి చేశారన్నారు. ఈ మొత్తంతో పాటు తమ ట్రస్టు ద్వారా అదనంగా రూ. 15 వేలు బాధిత కుటుంబానికి మంగళవారం అందించినట్లు తెలిపారు.

చెక్కు అందజేస్తున్న తెదేపా మండల అధ్యక్షుడు జమాల్‌ఖాన్

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

అడ్డతీగల: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగులకు నెల తరబడి వేతనాలు విడుదల చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఐక్య వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.ఏ. రతన్‌రాజ్ అన్నారు. మంగళవారం ఎల్లవరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ఆరేళ్లుగా ఉద్యోగులకు రావాల్సిన సరెండర్ లీవులు చెల్లించాలన్నారు. నిర్దిష్ట సమయంలో వేతన సవరణ కమిటీని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీఆర్సీలను వెంటనే విడుదల చేయాలన్నారు.

ఎల్లవరంలో మాట్లాడుతున్న రతన్‌రాజ్

డిప్యూటీ వార్డెన్ విధులను రద్దుచేయాలి

చింతూరు, న్యూస్‌టుడే: ఆశ్రమ పాఠశాలల్లో డిప్యూటీ వార్డెన్ విధులను రద్దు చేయాలని యూటీఎఫ్ ఆధ్వర్యంలో చింతూరులో ఏటీడబ్ల్యూవో శంకర్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. నూతనంగా నియమించిన ఉపాధ్యాయులను సర్వీసు నాలుగు నెలలు కాకుండానే డిప్యూటీ వార్డెన్ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులను ఇవ్వడంతో ఆందోళనకు గురౌతున్నారని చెప్పారు. తక్షణమే వారికి కేటాయించిన విధులను రద్దు చేయాలన్నారు. యూటీఎఫ్ గౌరవ అధ్యక్షుడు పండ కిష్టయ్య, జిల్లా కార్యదర్శి వెంకట నారాయణ, ప్రధాన కార్యదర్శి ముత్యాల, వివేక్, నాగేంద్రబాబు, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏటీడబ్ల్యూవోకు వినతి పత్రాన్ని అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

బాధ్యులపై చర్యలు చేపట్టాలి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజన విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలయిన ఘటనలో బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై తగిన చర్యలు చేపట్టాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్ అన్నారు. ఆయన మంగళవారం మారేడుమిల్లి మండలం దేవరపల్లి ఆశ్రమోన్నత బాలుర పాఠశాలను సందర్శించారు. అస్వస్థత నుంచి కోలుకుని పాఠశాలకు వచ్చిన విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు, వంట గది, తాగునీరు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. గతంలో ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు వాగుల్లో మునిగి చనిపోయిన దాఖలాలు ఉన్నా, మరుగుదొడ్ల సదుపాయం కూడా కల్పించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర కేటాయింపులతో వారికి పౌష్టికాహారం ఎలా అందుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

భక్తి శ్రద్ధలతో నైవేద్యాలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: మండలంలో పలు గ్రామాల్లో మంగళవారం రాజులబాబులు పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. పొలాల్లో చెట్లవద్ద విగ్రహాలకు ఉంచి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం మొక్కులను చెల్లించుకుని సహపంక్తి భోజనాలు చేశారు.

ఘనంగా పప్పుకోత పండగ

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక రెడ్డిపేట గంగాలమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పప్పుకోత పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గిరిజనులు సంప్రదాయబద్ధంగా చేసుకునే పండుగల్లో పప్పుకోతకు ప్రాధాన్యత ఉంది. గంగాలమ్మ తల్లి ఆలయ పూజారి ముత్యపోల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్దిరెడ్డి సత్యనారాయణ, తెదేపా నాయకులు ఛత్రపతి, నీలాపు సూరిబాబు, గిరిజన పెద్దలు సంకురు చిరంజీవిరెడ్డి, ముర్ల బాలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలానికి పాదయాత్ర

మోతుగూడెం: చింతూరు మండలం మోతుగూడెం పంచాయతీలోని పొల్లూరు గ్రామానికి చెందిన 30 మంది భక్తులు మంగళవారం భద్రాచలానికి పాదయాత్రగా బయలుదేరారు. శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ప్రధాన అర్చకస్వామి అయినవిల్లి కుమార్‌స్వామి శర్మ ఆధ్వర్యంలో ఈ పాదయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు సతీష్ రాఘవన్ నాయర్, శివరామకృష్ణ, పేపకాయల శ్రీను, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అసలే నీటి కొరత.. ఆపై వృథా..!

పరిశీలన

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజన విద్యార్థులకు విద్యతో పాటు, వసతి, భోజన సదుపాయాలను కల్పించి ప్రయోజకులను చేయాలనే ప్రభుత్వ సంకల్పం నీరుగారుతోంది. అడుగడుగునా సమస్యలతో ఆయా విద్యాలయాలు కొట్టుమిట్టాడుతున్నాయి. మారేడుమిల్లి మండలం దేవరపల్లి ఆశ్రమోన్నత బాలుర పాఠశాలలో నీటి సదుపాయం లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పాఠశాలలో ప్రస్తుతం సుమారు 275 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలకు అవసరమైన నీటి వసతి కోసం రెండు ట్యాంకులు, మోటార్లు, బోర్లు ఏర్పాటు చేసినా, అవి సక్రమంగా పని చేయడం లేదు. వాటిలో ప్రస్తుతం ఒక్కొక్కటి మాత్రమే పనిచేస్తున్నాయి. దీనితో నీటి సదుపాయం లేక శౌచాలయాలు నిరుపయోగంగా మారాయి. నీటి కుళాయిలకు సరైన ట్యాపులు బిగించకపోవడంతో నీరంతా వృథాగా పోతోంది. ఇవన్నీ పనిచేయక ఏళ్లు గడుస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో ట్యాపు పాడైన కుళాయి

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

రంపచోడవరం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతు, ఆదివాసీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లాల లచ్చిరెడ్డి, కుంజా దూలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక భవనంలో ఏఐకేఎంఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీపార్టీ పోలవరం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును యథావిధిగా కొనసాగించాలన్నారు. పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పి.అనసూయ, ఏఐకేఎంఎస్ ఉపాధ్యక్షుడు ఐ.రమణ, చిలకమ్మ, మంగిరెడ్డి, బాలురెడ్డి, లచ్చన్నదొర తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు లచ్చిరెడ్డి

హక్కులను కాలరాసే చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం

చింతూరు: కార్మికుల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలను వ్యతిరేకించాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సీసీం సురేశ్ అన్నారు. మంగళవారం చింతూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాలను రద్దు చేసేలా పోరాటాలు చేయాలన్నారు. ఇందులో భాగంగా 12న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం నిధులకు రాష్ట్ర వాటా 40 శాతం చెల్లించేలా చట్టం చేయడం వల్ల కార్మికులకు నిధులు వచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నాయకులు పాండ్రుం నాగార్జున్, పొడియం జానీ, కారం మనోజ్, పిడుగయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సురేశ్

రాజవొమ్మంగి: లేబర్ కోడ్‌ను రద్దు చేయాలంటూ ఈ నెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ రాజవొమ్మంగిలో మంగళవారం ఆటో ప్రచార జాతాను ప్రారంభించారు. లాగరాయి, కింద్ర, నెల్లిమెట్ల, తదితర గ్రామాల్లో జాతా జరిగింది. సీఐటీయూ మండల కో కన్వీనర్ కె.వెంకటలక్ష్మి, సీఐటీయూ మండల కన్వీనర్ టి.శ్రీనివాస్, నాయకులు రమణమ్మ, సత్యవతి, నూకరత్నం, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రతిభా విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలో పలుచోట్ల ఉన్న ప్రతిభా పాఠశాలల్లో 8వ తరగతి, జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సర ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ప్రవేశాలకు గిరిజన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభా పాఠశాలల్లో 8వ తరగతిలో ప్రవేశానికి పార్వతీపురం, శ్రీశైలంలో బాలురకు, విశాఖపట్నం, శ్రీకాళహస్తిలో బాలికలకు 45 సీట్లు చొప్పున ఉన్నాయన్నారు. ప్రతిభా జూనియర్ కళాశాలలకు సంబంధించి పార్వతీపురం, శ్రీశైలంలో బాలురకు, విశాఖపట్నం, శ్రీకాళహస్తిలో బాలికలకు ఎంపీసీ 45, బైపీసీ 45 చొప్పున, మల్లిలో కొండరెడ్డి బాలురకు, విస్సన్నపేట, తనకల్లులో బాలికలకు ఎంపీసీలో 40, బైపీసీలో 40 చొప్పున సీట్లు ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ సోమవారం నుంచి మొదలయిందని మార్చి 4 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. ప్రవేశపరీక్ష మార్చి 8న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉంటుందన్నారు. వివరాలకు సమీపంలోని గురుకుల పాఠశాలలు, గురుకుల జూనియర్ కళాశాలల్లో సంప్రదించాలని పీవో తెలిపారు.

శిరస్త్రాణం వినియోగంతో సురక్షిత ప్రయాణం

ఎటపాక, న్యూస్‌టుడే: వాహనదారులు సురక్షితంగా ప్రయాణం చేసేందుకు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, దాంతో పాటు వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని ఎటపాక సర్కిల్ సీఐ కన్నపరాజు, ఎస్సై అప్పలరాజు అన్నారు. మండల కేంద్రం పోలీస్‌స్టేషన్ సమీపంలో మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అందరికీ అవగాహన కల్పించారు.

వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న సీఐ, ఎస్సై

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

అడ్డతీగల, న్యూస్‌టుడే: కంటి ఆరోగ్యానికి ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని దుప్పులపాలెం వైద్యాధికారి శివప్రసాద్ రెడ్డి అన్నారు. జాతీయ అంధత్వ నివారణ దినోత్సవాల్లో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం రాయపల్లి బాలుర ఆశ్రమోన్నత ప్రాథమిక పాఠశాలలో దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు. మండల పరిధిలో 132 మంది విద్యార్థులు దృష్టిలోపంతో ఉన్నట్లు గుర్తించామని ఆప్తాల్మిక్ అధికారి యేసుపాదం తెలిపారు.

కళ్లజోళ్లు పంపిణీ చేసిన వైద్యాధికారి శివప్రసాద్

కొనసాగుతున్న వైద్య శిబిరం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అనారోగ్య పరిస్థితుల నుంచి క్రమంగా కోలుకుంటున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కొనసాగిస్తున్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సరిత ఆధ్వర్యంలో మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అక్కడే ఉండి విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తున్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి దినేశ్‌వర్మ, సీహెచ్‌వో శకుంతల, పీహెచ్ఎన్ జ్యోతి, ఏఎన్ఎం జయకుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొంటున్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

అడ్డతీగల, న్యూస్‌టుడే: గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని అడ్డతీగల సీహెచ్‌సీ సూపరింటెండెంట్ పి.సతీష్ అన్నారు. మంగళవారం స్థానిక సీహెచ్‌సీలో మాతృవందన యోజన కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆకుకూరలు, గుడ్లు, పాలు తప్పనిసరిగా ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. వైద్యాధికారులు మహేష్‌రెడ్డి, గైనకాలజిస్ట్ మోమినా, అనూష్, హర్ష, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుపైనే దృష్టిసారించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మారేడుమిల్లి ఎస్సై కె.శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ధూమపానం, మద్యపానం, గంజాయి, డ్రగ్స్ వంటి చెడువ్యసనాలు జీవితాలను నాశనం చేస్తాయని, వాటి జోలికి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వెంకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై శ్రీనివాసరావు

గంజాయి కేసులో కీలక నిందితుడి అరెస్టు

గంగవరం, న్యూస్‌టుడే: గంగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో కీలక నిందితుడు ఒడిశాకు చెందిన జగదీష్ బిస్వాస్‌ను మంగళవారం అరెస్టు చేసినట్లు అడ్డతీగల సీఐ బి.నరసింహమూర్తి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో రంపచోడవరం డీఎస్పీ సాయిప్రశాంత్ పర్యవేక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అంతర్ రాష్ట్ర సమన్వయంతో నిందితుడిని పట్టుకున్నట్లు చెప్పారు. హుకుంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మరో 100 కిలోల గంజాయి కేసులో బిస్వాస్ నిందితుడిగా ఉన్నాడన్నారు. నిందితుడిని కోర్టుకు తరలించగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. అక్రమ గంజాయి, డ్రగ్స్ రవాణాపై కఠిన చర్యలు కొనసాగిస్తామని సీఐ చెప్పారు. గంగవరం ఎస్సై బి.వెంకటేష్, సిబ్బంది రాంబాబు తదితరులు ఉన్నారు. కేసును చాకచక్యంగా ఛేదించిన సీఐ నరసింహమూర్తి, ఎస్సై వెంకటేష్, సిబ్బందిని జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.

దీర్ఘకాల సమస్యలపై చర్చ సాగేనా..?

నేడు మారేడుమిల్లి మండల పరిషత్తు సమావేశం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈసారైనా సమావేశం సజావుగా సాగుతుందా..? సమస్యలపై చర్చిస్తారా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గత నెల 28న మండల సమావేశం ఏర్పాటు చేయగా.. అభివృద్ధి పనుల వివరాలు తెలపడం లేదని, శంకుస్థాపనలకు ప్రజాప్రతినిధులను పిలవడం లేదని, ప్రొటోకాల్ పాటించడం లేదని నిరసన వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులంతా బహిష్కరించారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో అధికారులు సమావేశాన్ని వాయిదా వేశారు. బుధవారం సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

పరిష్కార మార్గం చూపరూ..

మండలంలో దీర్ఘకాల సమస్యలపై మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో చర్చించి పరిష్కార మార్గాలు చూపాలని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లాలో పెద్ద మండలమైన మారేడుమిల్లిలో సుమారు 71 గ్రామాలు ఉన్నాయి. మండలంలో అనేక లోతట్టు గ్రామాల్లో రహదారులు శిథిలస్థితికి చేరాయి. ప్రభుత్వం కొన్ని రహదారులను మంజూరు చేసినా అటవీ శాఖ అభ్యంతరాలు, మరికొన్ని ప్రభుత్వ శాఖల చొరవ లోపించడంతో పనులు ముందుకు సాగడంలేదు. కుండాడ, చింతలపూడి, రామన్నవలస, తూరుమామిడి, కడుమూరు,

శిథిలమైన మండల పరిషత్తు కార్యాలయ భవనం

ఉత్తలూరు, కొండవాడ, గుడిసె, నూరుపూడి తదితర గ్రామాల రహదారులు అధ్వానంగా ఉన్నాయి.

● ప్రముఖ పర్యాటక ప్రదేశంగా వెలుగొందుతున్న గుడిసకు కనీస రహదారి, తాగునీరు, వసతి సదుపాయాలు కరువయ్యాయి. ఎక్కడా అభివృద్ధి పనుల జాడ కానరావడం లేదు. ● మండలంలో సుమారు 14 ప్రాథమిక పాఠశాలలకు కనీసం పక్కా భవనాలు లేవు. అద్దె భవనాలు, పాకల్లో కొనసాగిస్తున్నారు. దొరచింతలపాలెం, మూసూరు, గొందివాడ, కెచ్చెలవాడ, వేజువాడ, తుర్రవాడ, పాములమామిడి-2, గుడిసె, గుంపెనగండి, ఎగవలస, పొట్లవాడ, వైదపూడి, దారవాడ, పెద్దూరు గ్రామాల్లోని పాఠశాలలకు కనీస భవనాలు లేవు. ● మారేడుమిల్లిలో బస్టాండు సదుపాయం కూడా లేదు. ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు ఎండ, వానల్లోనే బస్సుల కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి. బస్టాండు లేక బస్సులను రోడ్డుపైనే నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీని నిర్మాణానికి కనీసం స్థలం సేకరించలేని దుస్థితి ఉంది. ● మండల పరిషత్తు కార్యాలయ సొంత భవనం పూర్తిగా శిథిలస్థితికి చేరడంతో కొత్త భవన నిర్మాణం చేపట్టారు. కేటాయించిన నిధులతో పునాదులు కూడా వేయకుండానే అర్ధాంతరంగా నిలిపేశారు. కార్యాలయాన్ని కొత్తగా నిర్మించిన సామాజిక భవనంలో కొనసాగిస్తున్నారు. ● గిరిజనులకు కేటాయించిన గోశాల నిర్మాణాలు పూర్తి చేసిన లబ్ధిదారులకు బిల్లులు అందకపోవడంపై ఆందోళన చెందుతున్నారు.

రేషన్ దుకాణాలపై ఫిర్యాదు

కూనవరం, న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారాలపై అధికారులు శ్రద్ధ చూపించాలని సర్పంచులు సున్నం రాంబాబు, మడకం నాగమణి కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలో రేషన్‌దుకాణాలు సమయపాలన పాటించడం లేదన్నారు. చినార్యాకురులో 70 మందికి పోడు భూముల పట్టాలివడంలో జాప్యం, పెదార్యాకురు పోలవరం బాధితుల అర్హుల జాబితాలో సుమారు వందమంది పేర్లు పెండింగ్‌లో ఉండడంపై ప్రశ్నించారు. ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, ఎంపీడీవో ఆశీర్వాదం, తహసీల్దార్ ధర్మేంద్ర, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీడీవో

(c) eenadu

పదోతరగతి పరీక్షల పరిశీలకునిగా సుబ్బారెడ్డి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పదోతరగతి పబ్లిక్ పరీక్షల జిల్లా పరిశీలకునిగా విద్యాశాఖ అదనపు డైరెక్టర్ ఎ.సుబ్బారెడ్డిని నియమించారు. వంద రోజుల ప్రణాళిక అమలు, పదోతరగతి రెగ్యులర్, ఓపెన్ స్కూలు పరీక్షల నిర్వహణ వరకు పర్యవేక్షిస్తారు. మంగళవారం జిల్లాకు వచ్చిన ఆయన వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మాట్లాడి కొన్ని సూచనలిచ్చారు.

బీచ్ ఫెస్టివల్‌కు సమన్వయంతో పనిచేయాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న పాకల బీచ్ ఫెస్టివల్‌ను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. బీచ్ ఫెస్టివల్‌పై స్థానిక ప్రకాశం భవన్‌లో మంగళవారం జిల్లా అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నోడల్ అధికారిగా జడ్పీ సీఈవోను నియమించామన్నారు. సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీటి వసతి, పార్కింగ్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆహ్లాదం కలిగించేలా సాహస క్రీడలు, ఎగ్జిబిషన్, హెలికాప్టర్ రైడింగ్, లేజర్‌షోతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ కోర్టులను నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులను నడపాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో ఓబులేసు, జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, డీపీవో వెంకటేశ్వరరావు, డీఆర్డీఏ పీడీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజాబాబు

27న జిల్లా విద్యార్థుల అసెంబ్లీ సందర్శన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో 150 మంది విద్యార్థులకు అసెంబ్లీ సందర్శనకు అవకాశం కల్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి జిల్లా నుంచి విద్యార్థులను ఎంపిక చేసి కేటాయించిన తేదీ, స్లాట్ ప్రకారం సందర్శనకు వెళ్లనున్నారు. జిల్లా విద్యార్థులకు ఈ నెల 27వ తేదీ ఖరారు చేశారు. సింగరాయకొండ జిల్లా పరిషత్తు బాలికల ఉన్నతపాఠశాల, ఈతముక్కల, కొత్తపట్నం, మద్దిపాడు మండలం కారుమూడివారిపాలెం, ఉలవపాడు మండలం కరేడు, కొరిశపాడు మండలం మేదరమెట్ల పాఠశాలల్లో 8, 9 తరగతుల విద్యార్థులను ఎంపిక చేశారు.

ఏపీసీపీడీసీఎల్... రెండు సర్కిళ్లుగా విభజన

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

నూతన జిల్లాల ఏర్పాటుతో ప్రకాశం ఏపీసీపీడీసీఎల్ సర్కిల్ రెండు విద్యుత్తు సర్కిళ్లుగా ఏర్పాటు కానుంది. గతేడాది డిసెంబరు 31వ తేదీ నుంచి మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటైంది. ఈ మేరకు సీఎండీ పి.పుల్లారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2022లో జిల్లాల పునర్విభజన అనంతరం ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 38 మండలాలతోపాటు కందుకూరు నియోజకవర్గంలోని అయిదు మండలాలు కలిపి ప్రకాశం జిల్లా విద్యుత్తు సర్కిల్‌గా కొనసాగుతోంది. అదే సమయంలో అద్దంకిని బాపట్ల జిల్లాలో విలీనం చేయడంతో డివిజన్‌ను కూడా దాంట్లోనే కలిపారు. ఇటీవల జిల్లాల పునర్విభజన జరగడంతో అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు ప్రకాశంలో విలీనం కాగా; బాపట్ల సర్కిల్‌లో కొనసాగుతున్న అద్దంకి విద్యుత్తు డివిజన్‌ను తాజాగా జిల్లాలో కలిపారు. మార్కాపురం జిల్లాలో మొత్తం 21 మండలాలుండగా, దానికి అనుగుణంగా వినియోగదారులకు సత్వర సేవలందించేందుకు నూతన సర్కిల్ ఏర్పాటు చేశారు.

కనిగిరిలోకి ఆ రెండు మండలాలు

మార్కాపురం, కనిగిరి డివిజన్లు కలిపి మార్కాపురం సర్కిల్‌గా ఏర్పాటు చేశారు. అందుకు అనుగుణంగానే త్వరలో జిల్లా కార్యాలయ నిర్వహణకు అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేయనున్నారు. ఇప్పటివరకు దర్శి డివిజన్ పరిధిలో ఉన్న పొదిలి, కొనకనమిట్ల మండలాలను కనిగిరి డివిజన్‌లో విలీనం చేశారు. ప్రకాశం జిల్లాలో ఒంగోలు, అద్దంకి, కందుకూరు, దర్శి డివిజన్లు ఉండనున్నాయి. తదుపరి ఉత్తర్వులొచ్చే వరకు ప్రస్తుత ప్రకాశం సర్కిల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు మార్కాపురం బాధ్యతలు చూడనున్నారు. విద్యుత్తు సమస్యలకు సంబంధించి స్థానికంగా పరిష్కారం కాకుంటే యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం నియోజక వర్గాలకు చెందిన వినియోగదారులు, రైతులు వ్యయప్రయాసలతో ఒంగోలులోని జిల్లా కార్యాలయానికి వచ్చేవారు. నూతన సర్కిల్‌తో ఇక నుంచి అక్కడే పరిష్కార దిశగా చర్యలు తీసుకోనున్నారు.

రామాయపట్నం పోర్టుకు రైల్వే లైన్ వేయండి

అద్దంకి, తాళ్లూరు, న్యూస్‌టుడే: పిడుగురాళ్ల నుంచి అద్దంకి, ఒంగోలు మీదుగా రామాయపట్నంకు రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని ఒంగోలు, నరసరావుపేట ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మంగళవారం దిల్లీలో వినతిపత్రం అందించారు. అద్దంకి [illegible] రైల్వేలైన్ కావాలంటూ స్థానిక యువకులు ఇటీవల ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి వినతిపత్రం అందించారు. నడికుడి నుంచి శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో భాగంగా కనిగిరి వరకూ రైల్వే లైన్ పనులు పూర్తయినందున సికింద్రాబాద్ నుంచి కనిగిరికి న్యూ డెమో రైలును నడపాలని వారు కోరారు.

రైల్వేమంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపీలు

చీకట్లు తరిమేద్దాం... అంతటా ప్రకాశిద్దాం!

రాష్ట్రస్థాయిలో ఉమ్మడి ప్రకాశం వెనుకబాటుతనం

ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సమీక్షలో చర్చ

ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో రాష్ట్రంలో దిగువ నుంచి రెండో స్థానంలో నిలవడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా సోమవారం ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రులు, రాష్ట్ర సచివాలయ అధికారులతో నిర్వహించిన సమావేశంలో చర్చకు వచ్చింది. పనితీరు మెరుగు పరుచుకోవాలని జిల్లా అధికార యంత్రాంగానికి సీఎం దిశానిర్దేశం చేశారు.



– ఈనాడు, ఒంగోలు

వ్యవసాయం, దానికి అనుబంధ రంగాలైన పశుపోషణ, పౌల్ట్రీ రంగాల్లో ప్రగతి ఆధారంగా పాయింట్లు కేటాయించింది ప్రభుత్వం. జిల్లా 75 పాయింట్లతో అట్టడుగున నిలిచింది. కాకినాడ జిల్లా 94 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఏపే రంగాల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా వెనుకబడిందో ఉదహరించారు. లక్ష్యసాధనలో పత్తి 37, మినుములు 33, గుడ్ల ఉత్పత్తి 35, కోడి మాంసం 60, పట్టుపురుగులు 59 శాతం నమోదైనట్లు పేర్కొన్నారు. పాయింట్లు తక్కువ నమోదు కావడంపై కలెక్టర్ రాజాబాబు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. కొండపి నియోజకవర్గంలో ఖరీఫ్ సాగు ఆలస్యంగా ప్రారంభమైందని, వివరాలు యాప్‌లో నమోదు చేయలేదని, నమోదు చేసి ఉంటే ర్యాంకు మెరుగుపడేదని కలెక్టర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. నమోదులో సాంకేతిక ఇబ్బందులు ఎదురైనా, వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించి జిల్లా అట్టడుగు స్థానం నుంచి పైకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

పారిశ్రామికీకరణపై దృష్టి అవసరం

జిల్లా వాసులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడాలంటే పరిశ్రమల ఏర్పాటు ఎంతో కీలకం. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి ఓ పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ఉంది. క్షేత్రస్థాయిలో ఆ దిశగా జిల్లా అధికార యంత్రాంగం ప్రయత్నాలు చేయాల్సి ఉంది. పరిశ్రమల రంగం విషయానికొస్తే ఉమ్మడి ప్రకాశం జిల్లా 76 పాయింట్లతో 18వ స్థానంలో నిలిచింది. 99 పాయింట్లతో విశాఖ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంది. గ్రానైట్ అనుబంధ పరిశ్రమలు, పంట ఉత్పత్తులు, సముద్ర ఉత్పత్తులు ప్రాసెసింగ్‌కు విస్తారంగా అవకాశాలున్నందున ఆ దిశగా దృష్టి సారిస్తే ర్యాంకు మెరుగుపడటంతోపాటు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.

సేవల రంగం వికసించాలి

జిల్లా స్థూల దేశీయ ఉత్పత్తి మెరుగవ్వడంలో, ఉపాధి అవకాశాల విస్తరణలో సేవల రంగం (సర్వీస్ సెక్టార్) ఎంతో కీలకమైంది. జిల్లాను ఆనుకుని ఉన్న బాపట్ల పర్యాటకంగా అభివృద్ధి చెందుతోంది. ఇటీవల ఏర్పడిన ఈ జిల్లా రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలవగా, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఏడో స్థానంలో నిలిచింది. ఎంతో చరిత్ర ఉన్న ఒంగోలులో ఇప్పటికి స్టార్ హోటల్ ఒక్కటి అందుబాటులో లేకపోవడం గమనార్హం. హోటల్స్ వంటివి ఏర్పాటైతే పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందు తుంది. ప్రఖ్యాత విద్యాలయాలు తీసుకొస్తే దానికి అనుబంధంగా వసతిగృహాలు, శిక్షణ సంస్థలు వంటివి ఏర్పాటైతే సేవల రంగం విస్తరిస్తుంది. ఆ దిశగా జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రకృతి ప్రసాదించిన సముద్ర తీరాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దడం, జిల్లాలో ప్రముఖ దేవాలయాల్లో వసతులు మెరుగుపరిస్తే ఈ రంగం అభివృద్ధికి అడుగులు పడతాయి.

నల్లమలలో కాలిబాటన శ్రీశైలానికి వెళుతున్న భక్తులు

శివనామస్మరణలో నల్లమల

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే, శ్రీశైలంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు కాలినడకన వెళుతున్న వేలాది మంది భక్తుల శివనామస్మరణతో నల్లమల మారుమోగుతోంది. నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం వెంకటాపురం నుంచి భక్తులు నల్లమలలోకి ప్రవేశిస్తున్నారు. పులుల అభయారణ్యంలో 40 కి.మీల మేర కాలినడకన శ్రీశైలానికి చేరుకుంటున్నారు. ఆ మార్గంలోని దామెర్లకుంట, పెచ్చెరువు, బీముని కొలను తదితర ప్రాంతాల్లో పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులు అన్నప్రసాదం, అల్పాహారం, మజ్జిగ అందిస్తున్నాయి.

ఏడేళ్లుగా ఎదురుచూపులు

చిత్రంలో కనిపిస్తోంది ఉమ్మడి ప్రకాశం జిల్లాలో దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలం జమ్మలమడక నుంచి అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండలం చిన్నజమ్మలమడక వరకు గుండ్లకమ్మ నదిపై అసంపూర్తిగా నిలిచిపోయిన వంతెన నిర్మాణం. 2019లో తెదేపా ప్రభుత్వం రూ.12 కోట్లతో వంతెన నిర్మాణ పనులు ప్రారంభించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం గాలికొదిలేసింది. నిధుల కొరతతోపాటు నిర్మాణ వ్యయం పెరిగిపోవడంతో గుత్తేదారులు పనులను మధ్యలోనే వదిలేశారు. వంతెన నిర్మాణం పూర్తయితే ముండ్లమూరు, దర్శి, అద్దంకి, బల్లికురవ మండలాల ప్రజలు రాష్ట్ర రాజధాని అమరావతికి సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలవుతుంది. కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి వంతెన నిర్మాణం పూర్తి చేయాలని ఆయా మండలాల ప్రజలు కోరుతున్నారు.

–ఈనాడు, ప్రకాశం, న్యూస్‌టుడే, అద్దంకి

తీర ప్రాంత భద్రతది కీలక పాత్ర

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: దేశ భద్రతలో తీర ప్రాంత భద్రతది అత్యంత కీలక పాత్ర అని సీనియర్ కమాండెంట్ సంజీత్‌కుమార్ పేర్కొన్నారు. యువత మత్తు, మాదకద్రవ్యాల బారిన పడకుండా వారిలో చైతన్యం కల్పించేందుకు కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) కోల్‌కతా నుంచి కొచ్చి దాకా సైక్లథాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 28న కోల్‌కతా నుంచి ప్రారంభమైన ఈ సైక్లథాన్ వివిధ రాష్ట్రాల్లోని తీర ప్రాంతాల మీదుగా ప్రయాణిస్తూ బాపట్ల జిల్లా చీరాల మీదుగా మంగళవారం ఒంగోలుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం వద్ద బృందానికి పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్ల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్‌కుమార్ మాట్లాడుతూ వందేమాతరం రచించి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా మాతృభూమి రక్షణ, దేశం కోసం చేయాల్సిన త్యాగాలపై యువతకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ కె.శ్రీనివాసరావు, తాలూకా ఇన్‌స్పెక్టర్ టి.విజయ్‌కృష్ణ, ట్రాఫిక్ సీఐ ఎస్.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐఎస్ఎఫ్ సైక్లథాన్ బృంద సభ్యులకు వీడ్కోలు పలుకుతున్న జిల్లా పోలీసు అధికారులు

13 నుంచి పక్షుల గణన

న్యూస్‌టుడే, కంభం

కాలక్రమేణా కొన్ని రకాల పక్షులు కనుమరుగవుతున్న నేపథ్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు గ్రేట్ బ్యాక్‌యార్డ్ బర్డ్ కౌంట్ (జీబీబీసీ) కార్యక్రమం జరగనుంది. దీనిని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా, ఫౌండేషన్ ఫర్ ఎకోలాజికల్ సెక్యూరిటీ భాగస్వామ్యంతో నిర్వహించనున్నారు. దేశంలోని 70కిపైగా పక్షి పరిశీలన, ప్రకృతి, పరిరక్షణ సంస్థలను బర్డ్‌కౌంట్ ఇండియా సమన్వయం చేస్తోంది. దీంతో పక్షులు, వాటి స్థితిగతులను తెలుసుకునే వీలవుతుంది.

పాలిడ్ హారియర్

నమోదు ఇలా..

పక్షుల గణనను ఈ-బర్డ్ యాప్‌లో నమోదు చేస్తారు. ప్రత్యక్షంగా కనిపించినవి, పక్షి శబ్దాలు విన్నవాటిని యాప్‌లో నిక్షిప్తం చేస్తారు. కనీసం 15 నిమిషాల పాటు పక్షులను గమనించాలి. తెలియని పక్షి చిత్రం, రికార్డు చేసిన శబ్దాన్ని మెర్లిన్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే పక్షి వివరాలు కనిపిస్తాయి. ఈ నెల 12న ఇన్ టు ది వరల్డ్ ఆఫ్ బర్డ్స్ అనే ఉచిత ఆన్‌లైన్ కోర్సును ప్రారంభిస్తున్నారు. బర్డ్ కౌంట్ ఇండియా విడుదల చేసిన ప్రకటన ప్రకారం వీడియోలు, క్విజ్, ఫీల్డ్ అసైన్‌మెంట్‌ల ద్వారా పక్షుల పరిణామం, ప్రవర్తన, పర్యావరణ శాస్త్రం, సిటిజన్ సైన్సు వంటి అంశాలను కోర్సులో నేర్పిస్తారు.

గతేడాది 75 రకాల గుర్తింపు

గతేడాది జీబీబీసీలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి సుమారు 10 వేల మందికిపైగా పక్షి పరిశీలకులు పాల్గొన్నారు. దేశంలో సుమారు 1,300 రకాల పక్షి జాతులు ఉన్నట్లు గుర్తించారు. దేశ వ్యాప్తంగా గతేడాది ఫిబ్రవరి 14న 875 రకాల పక్షులను గుర్తించారు. రాష్ట్రంలో 151 రకాలను యాప్‌లో నమోదు చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనూ గతేడాది 75 రకాలు పక్షులు నమోదు చేశారు. వాతావరణ మార్పులతో కొన్ని రకాల పక్షులు అంతరించిపోతున్నాయి. యాప్‌ల్లో నమోదైన వివరాల ఆధారంగా పక్షులు సంరక్షణకు చర్యలు తీసుకోనున్నారు.

ఇక కరెంటు కష్టాలుండవ్..!

కొత్తగా 8 ఉపకేంద్రాల మంజూరు

న్యూస్‌టుడే, ఒంగోలు కలెక్టరేట్

పట్టణాలే కాదు...పల్లెల్లో సైతం యంత్ర పరికరాలు వినియోగం పెరగడం...చిన్న, మధ్య తరహా పరిశ్రమలు విస్తరించడంతో రోజురోజుకు విద్యుత్తు వినియోగం పెరుగుతోంది. తద్వారా దీర్ఘకాలంగా లోఓల్టేజీ సమస్య వెంటాడుతోంది. ప్రధానంగా వేసవిలో శీతల యంత్రాల వాడకంతో గ్రామీణ ప్రాంతాల్లోని పరివర్తకాల వద్ద తరచూ ఫీజులు పడిపోవడం పరిపాటిగా మారింది. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అవసరమైన చోట అదనంగా 33/11 కేవీ ఉపకేంద్రాల నిర్మాణంపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా గత ఏడాదిన్నరగా 7 ఉప కేంద్రాలు నిర్మించారు. మరో 10 కేంద్రాల పనులు పురోగతిలో ఉండగా; ఇప్పటికే పలుచోట్ల నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయి. తాజాగా ఉమ్మడి ప్రకాశం జిల్లాకు 8 మంజూరు కాగా; ఒక్కోదానికి రూ.4.50 కోట్ల చొప్పున కేటాయించారు. ఆయా ప్రాంతాల్లో త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు.

పల్లెలకు 24 గంటలపాటు సరఫరా: ఆర్డీఎస్ఎస్ (రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం) కింద ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. మరో ఏడాదిలోపు పూర్తవుతాయి. గ్రామాలకు 24 గంటలపాటు త్రీఫేజ్ విద్యుత్తు ఇవ్వాలన్నదే పథకం ఉద్దేశం. ప్రస్తుతం పట్టణాలకు త్రీఫేజ్ సరఫరా కొనసాగుతోంది. గ్రామీణ ప్రాంతాలకు ఈ అవకాశం లేకపోవడంతో సరఫరాలో ఆటంకాలు ఎదురవుతున్నాయి. వ్యవసాయానికి ఇస్తున్న 9 గంటల సమయంలో మినహాయిస్తే మిగిలిన సమయం అంతా సింగిల్ ఫేజ్ సరఫరా అవుతోంది. దీంతో చిన్న, మధ్య తరగతి పరిశ్రమల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్లెలకు త్రీఫేజ్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా ఆర్డీఎస్ఎస్ ఫేజ్-1 పథకం కింద 2022లో జిల్లాకు రూ.800 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అందులో కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన 40 శాతం కేటాయించాల్సి ఉంటుంది. నిధుల కొరతతో గత వైకాపా ప్రభుత్వం 10 శాతం పనులు మాత్రమే పూర్తి చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులను పట్టాలెక్కించింది. అవి పూర్తయితే గ్రామాల్లోని గృహ, వ్యవసాయ, పరిశ్రమలు ఇలా అన్ని కేటగిరీలకు 24 గంటలపాటు త్రీఫేజ్ సౌకర్యం అందుబాటులోకి రానుంది.

విద్యుత్తు సర్వీసుల వివరాలు

రకం	సర్వీసులు
గృహ	11,93,599
వాణిజ్య	1,34,845
పరిశ్రమ	32,090
వ్యవసాయ	2,37,151
ఇతర	4,967

టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో నూతనంగా నిర్మించిన విద్యుత్తు ఉపకేంద్రం

నియోజకవర్గాల వారీగా ఉపకేంద్రాల మంజూరు

నియోజకవర్గం	మండలం	ఉపకేంద్రం
కనిగిరి	కనిగిరి	గార్లపేట రోడ్డు
ఎస్ఎన్‌పాడు	చీమకుర్తి	పులికొండ
కొండపి	టంగుటూరు	పసుకుదురు
ఒంగోలు	ఒంగోలు	డీఎస్పీ కార్యాలయం
దర్శి	దర్శి	పెద్ద ఉల్లగల్లు
కనిగిరి	పీసీపల్లి	మురుగమ్మి
అద్దంకి	అద్దంకి	పేరాయపాలెం
అద్దంకి	జె.పంగులూరు	వి.కొప్పెరపాడు

మత్స్య సంపద పెంపుతో ఉపాధి

గుండ్లకమ్మ జలాశయం వద్ద చేప పిల్లల్ని నీళ్లలోకి వదులుతున్న మంత్రి, తదితరులు

మణికేశ్వరం (అద్దంకి), న్యూస్‌టుడే : మత్స్య సంపద పెంపుతో ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్తు మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి మండలం మణికేశ్వరం వద్ద గుండ్లకమ్మ నదిలో మంగళవారం ఉదయం 2.2 లక్షల చేపపిల్లల్ని వదిలారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మత్స్యశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు సీహెచ్ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వ హయాంలో మత్స్యకార కుటుంబాలను పెద్దఎత్తున ఆదుకున్నామన్నారు. రాయితీపై పడవలు, వలలు, మోపెడ్లు అందించినట్లు చెప్పారు. తద్వారా వారి జీవన ప్రమాణాల పెంపునకు తోడ్పాటు అందించామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మల్లవరం వద్ద పెద్దఎత్తున చేపపిల్లలను నదిలో వదిలినట్లు చెప్పారు. గుండ్లకమ్మ జలాశయం గేట్లు ధ్వంసమైనా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

గుండ్లకమ్మ జాలర్లకే అవకాశం

గుండ్లకమ్మ ఆధారంగా చేపల వేట సాగించే జాలర్లను గుర్తించి వారికి మాత్రమే వేటాడే హక్కు కల్పించినట్లు మంత్రి వివరించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచి రూతువేణి, తహసీల్దార్ శ్రీచరణ్, ఎంపీడీవో వరూధిని, డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు. ముందుగా మల్లేశ్వరస్వామి ఆలయంలో మంత్రి రవికుమార్ ప్రత్యేక పూజలు చేశారు.

సంకల్ప్ సిద్ధిరస్తు!

- ఇంటర్ విద్యార్థులకు ఈ నెల 20 వరకు ప్రత్యేక శిక్షణ
- పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం మెరుగుపరిచేందుకు కసరత్తు

ప్రభుత్వ కళాశాలల్లో చదివే ఇంటర్మీడియట్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు 'సంకల్ప్' కార్యక్రమం అమలు చేస్తున్నారు. ప్రధానంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించి ప్రతిఒక్కరూ ఉత్తీర్ణత సాధించేవిధంగా చేయడమే దీని ఉద్దేశం. ఇప్పటికే నిర్వహించిన ప్రీఫైనల్-1 పరీక్షల్లో మార్కుల ఆధారంగా ఎ, బి, సి గ్రేడ్లుగా విభజించి మంచి ఫలితాలు సాధించేందుకు కసరత్తు చేస్తున్నారు.

–ఈనాడు, ఒంగోలు

దర్శిలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 24 ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు కలిపి 5 వేల మంది వరకు విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం మెరుగుపరిచేందుకు విద్యాశాఖ గతేడాది నవంబరు 24వ తేదీన సంకల్ప్ కార్యక్రమం అమల్లోకి తీసుకొచ్చింది. విద్యార్థులు సన్నద్ధమయ్యేందుకు ప్రత్యేక విద్యాసామగ్రిని సైతం అందజేసింది. సబ్జెక్టు నిపుణులతో తరగతులు నిర్వహించడంతోపాటు విద్యార్థుల సందేహాలు సైతం నివృత్తి చేస్తున్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులతోపాటు ఏరోజుకారోజు స్లిప్ టెస్టులు నిర్వహించి వారిలో సామర్థ్యాలు పెంచేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షల్లో వచ్చిన మార్కులను ఎప్పటికప్పుడు ఇంటర్మీడియట్ బోర్డుకు ఆన్‌లైన్‌లో నివేదిస్తున్నారు. మార్కుల ఆధారంగా ఎవరు ఎక్కడ వెనుకబడి ఉన్నారో గుర్తించి పరీక్షల్లో రాణించేందుకు మానసికంగా సన్నద్ధం చేస్తున్నారు.

ప్రీఫైనల్ ఉత్తీర్ణత వివరాలు

సంవత్సరం	మొత్తం విద్యార్థులు	పరీక్ష రాసినవారు	ఉత్తీర్ణత సాధించినవారు	ఉత్తీర్ణత శాతం
ప్రథమ	2,765	1,745	1,052	60.29
ద్వితీయ	2,164	1,382	993	71.85

గ్రేడ్ల వారీగా విభజన

ఇప్పటికే ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ప్రీఫైనల్ నిర్వహించగా, ప్రథమ సంవత్సరంలో 60 శాతం, ద్వితీయ సంవత్సరంలో 71 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలు ఆధారంగా చూస్తే రాష్ట్రస్థాయిలో జిల్లా 14వ స్థానంలో ఉంది. మార్కుల ఆధారంగా గ్రేడులు కేటాయించి 'సి' గ్రేడులోని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఉన్న తక్కువ సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేవిధంగా చూస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులను సానపడుతున్నారు.

మంచి ఫలితాలు సాధిస్తాం

ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఫిబ్రవరి 20వ తేదీ వరకు సంకల్ప్ కార్యక్రమం కింద ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. కళాశాలలోనే మధ్యాహ్న భోజనం ఉండడంతో ఇక్కడే ఉంచి సాయంత్రం వరకు చదివిస్తున్నాం. గతేడాది కంటే మంచి ఉత్తీర్ణత సాధించేవిధంగా ముందుకెళ్తున్నాం.

– ఆంజనేయులు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

ఓటరు సేవలు మరింత సులభతరం

ఎలక్ట్రానిక్ ఓటరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవాలా? ఓటరు కార్డులో చిరునామా మార్చుకోవాలా? మీరు ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకోవాలా..? ఈ సేవలన్నీ ఒకేచోట లభ్యమవుతాయి. ఇందుకు భారత ఎన్నికల సంఘం ఈసీఐనెట్ యాప్‌తో పాటు వెబ్‌ఆప్షన్‌లోనూ అందుబాటులోకి తెచ్చింది. వీటి ద్వారా అన్ని రకాల ఓటరు సేవలు సులభంగా పొందవచ్చు. తొలుత చరవాణి నంబరు ఓటరు కార్డు నంబరులో రిజిస్టరు చేసుకుని ఉండాలి. గూగుల్ ప్లే స్టోర్‌లో నుంచి ఈసీఐనెట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. గతంలో మీ చరవాణి నంబరు ఓటరు కార్డు నంబరుతో ఎన్నికల పోర్టల్‌లో నమోదై ఉంటే సులువుగా లాగిన్ కావచ్చు. చరవాణి నంబరు నమోదు చేస్తే ఓటీపీ వస్తుంది. దీని ద్వారా ఈసీఐనెట్ యాప్‌లోకి వెళతారు. కొత్త ఓటరుగా ఫారం-6 ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు. చిరునామా మార్చుకోవచ్చు. చనిపోయినవారి ఓటర్లను జాబితా నుంచి తొలగించడానికి దరఖాస్తు చేయవచ్చు. మీ దరఖాస్తు ఏ దశలో ఉందో ట్రాక్ చేసుకోవచ్చు. కార్డులో తప్పులుంటే సరిచేసుకోవచ్చు. జాబితాలో మీ పేరు వెతుక్కోవచ్చు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన అనంతరం ఫిర్యాదులు చేసే వెసులుబాటుతోపాటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, వారి బయోడేటా, అఫిడవిట్లు ఇవన్నీ కూడా అందుబాటులో ఉంచుతారు. ఎన్నికల ఫలితాలను రౌండ్ల వారీగా తెలుసుకోవచ్చు. వెబ్ ఆప్షన్‌లోనూ ఇవి ఉన్నాయి. –న్యూస్‌టుడే, సీఎస్‌పురం

(c) eenadu

న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు, మద్దిపాడు

ఆటా.. చదువా..!

నిడమానూరు ఉన్నత పాఠశాలలో పరీక్షలకు సన్నద్ధమవుతున్న పదో తరగతి విద్యార్థులు

ప్రస్తుతం టీ-20 క్రికెట్ ప్రపంచ కప్పు పోటీలు జరుగుతున్నాయి. ఆ తరువాత ఐపీఎల్ మ్యాచ్‌లు ఉన్నాయి. మే నెల వరకు నాన్‌స్టాప్ టోర్నమెంట్లు జరగనున్నాయి. మరో వైపు ఈ నెల 23 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పదోతరగతి విద్యార్థులకు మార్చి 16 నుంచి పరీక్షలు మొదలు కానున్నాయి. ఈ నేపథ్యంలో క్రికెట్ వైపు ఏమాత్రం దృష్టి మరల్చినా ఉత్తమ ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఉపాధ్యాయులు, అధ్యాపకులు చెబుతున్నారు.

సంఘర్షణ నుంచి బయటపడాల్సిందే..

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ ఏడాది పదోతరగతి 28,632 మంది, ఇంటర్ 41,451 మంది పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఈ సమయం వారికి ఎంతో కీలకం. చక్కగా చదువుకుందామని అనుకున్నా.. కొద్దిసేపయినా క్రికెట్ మ్యాచ్ చూద్దామనిపిస్తుంది. ఈ సంఘర్షణ నుంచి బయటపడలేకపోతే పరీక్షల్లో భంగపాటు తప్పదు. ఆట ఈసారి కాకపోయినా మరోసారైనా చూడొచ్చు. చదువు మాత్రం అలా కాదు. ఏడాదంతా కష్టపడి చదివి చివరి దశలో

క్రికెట్ పోటీలతో విద్యార్థుల నిగ్రహానికి పరీక్ష

ఏకాగ్రతతో లేకపోతే కష్టమంతా వృథా అవుతుంది. అలా కాకుండా ఉండాలంటే చదువుపైనే మనసు లగ్నం చేయాలి.

తల్లిదండ్రులు ఏం చేయాలంటే..

క్రికెట్ అంటే కేవలం విద్యార్థులకే కాదు, తల్లిదండ్రులకు కూడా మక్కువే. ఈ పరిస్థితుల్లో వారే బాధ్యతగా వ్యవహరించాలి. పరీక్షలు, క్రికెట్ పోటీలు రెండూ ఒకే సమయంలో ఉండటంతో పిల్లలు క్రికెట్ వైపు ఆకర్షితులు కాకుండా చూడాల్సిందివారే. ఇందు కోసం వారు కఠినంగా వ్యవహరించాల్సిందే. పిల్లలు పుస్తకాలు పక్కనపడేసి, టీవీలకు అతుక్కుపోకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే సమయంలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు, స్వల్ప బహుమతులు ఇవ్వడం ద్వారా చదువుపై దృష్టిసారించేలా చూడవచ్చునని నిపుణులు సూచిస్తున్నారు.

గ్రేడ్-2 వీఆర్వోలకు ఉద్యోగోన్నతి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సీనియారిటీ ప్రాతిపదికన జిల్లాలోని 62 మంది గ్రేడ్-2 వీఆర్వోలకు గ్రేడ్-1 వీఆర్వోలుగా ఉద్యోగోన్నతి కల్పించారు. ఈ మేరకు సదరు ఉద్యోగులకు నియామకపత్రాలను స్థానిక ప్రకాశం భవన్‌లోని ఛాంబర్‌లో మంగళవారం డీఆర్వో ఓబులేసు అందజేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రవి పాల్గొన్నారు.

అసోసియేట్ ప్రొఫెసర్లకు..

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని ప్రభుత్వ వైద్యకళాశాల (జీఎంసీ)లో పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్లలో అయిదుగురికి ప్రొఫెసర్లుగా ఉద్యోగోన్నతి కల్పించడానికి స్క్రీనింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. వైద్యవిద్య రాష్ట్ర కార్యాలయంలో సమావేశమైన కమిటీ రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న వారికి పదోన్నతులు కల్పించడానికి డీపీసీ స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఒంగోలు కళాశాలకు సంబంధించి పాథాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న వి.అరుణకుమారి, ఫిజియాలజీలో డాక్టర్ ఎం.రేవతి, అనస్థీషియా విభాగంలో డాక్టర్ పి.చలపతి, ఓబీజీలో ఏపీ స్వరాజ్యలక్ష్మి, ఈఎన్‌టీలో డాక్టర్ ఎ.అజయ్‌లు ప్రొఫెసర్ పోస్టులకు అర్హత పొందారు. త్వరలో ఏర్పడే ఖాళీల్లో వారిని నియమించనున్నారు.

తమలపాకు రైతు నోరు పండుతోంది

ఆకు సేకరణలో కూలీలు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శుభకార్యాలు, పూజలు, తాంబూలానికి కీలకమైన తమలపాకుల ధరలు పెరిగాయి. దీంతో సాగు చేస్తున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ తోటలను జిల్లాలోని కందుకూరు మండలం మాచవరం గ్రామంలో అధికంగా సాగుచేస్తారు. కరోనాకు ముందు ఇక్కడ 250 ఎకరాలకు పైగా ఉండగా.. ప్రస్తుతం కొంత తగ్గింది. అప్పట్లో పంతం(150 ఆకులు) కేవలం రూ.20 నుంచి రూ.35 పలకగా.. ప్రస్తుతం రూ.80 నుంచి రూ.100 వరకు పలుకుతోంది. వీటిని ఇక్కడి నుంచి చెన్నై, బెంగళూరు, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. పది రోజులకోసారి నగదు వసూలుకు వెళుతుంటారు. ఎకరా సాగుకు రూ.లక్ష వరకు పెట్టుబడి అవుతోంది. ఆయా తోటలను రైతులు పవిత్రతకు చిహ్నంగా పెంచుతారు. పాదరక్షలు సైతం వేసుకొని వెళ్లరు. పనులకు వచ్చే కూలీలు సైతం అదే విధమైన నియమాన్ని పాటిస్తారు.

పనులకు ఇతర జిల్లాల నుంచి..

తోటల్లో తీగ కట్టడం, ఆకు కోతకు ఇతర జిల్లాల నుంచి కూలీలను రప్పిస్తున్నారు. స్థానిక మహిళలకు సైతం ఉపాధి దొరుకుతోంది. కొందరు రైతులు కోతల చొప్పున ఆకులను అమ్మకాలు చేస్తున్నారు. ఒకసారి తోట వేస్తే రెండేళ్ల వరకు దిగుబడి వస్తుంది. నెలకు రెండు కోతలు వస్తాయి. ప్రసుత ధరలు ప్రకారం ఎకరానికి ఒక కోతకు రూ.లక్షకు పైగా వస్తోందని కర్షకులు చెబుతున్నారు. గతంలో నష్టాలు వచ్చినా సాగు మానకుండా కొనసాగిస్తున్న వారు ఇప్పుడు లాభాలు కళ్లజూస్తున్నారు.

అందరికీ విద్య.. అందరి బాధ్యత

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అక్షరాస్యత శాతాన్ని పెంపొందించేందుకు నిర్వహిస్తున్న 'ఉల్లాస్-అక్షరాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 'అందరికీ విద్య-అందరి బాధ్యత' నినాదంతో ముద్రించిన గోడప్రతులను స్థానిక ప్రకాశం భవన్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 29 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల లోపు కేంద్రాలు పని చేస్తాయన్నారు. చివరి రోజున తుది పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఓబులేసు, డీఈవో ఎ.కిరణ్‌కుమార్, డీఆర్డీఏ పీడీ టి.నారాయణ, జడ్పీ సీఈవో చిరంజీవి, వయోజన విద్య డీడీ జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు నిర్మూలనపై వైద్యాధికారులకు శిక్షణ


మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, హాజరైన వైద్యులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: కుష్ఠు నిర్మూలన కోసం వైద్యాధికారులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ డి.వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం డీఎంహెచ్‌వో సమావేశ మందిరంలో లెప్రసీపై అవగాహన, గుర్తించడానికి తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇచ్చారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. అనుమానితులకు పరీక్షలు చేయడం ద్వారా భవిష్యత్తులో వచ్చే అంగ వైకల్యాన్ని అరికట్టవచ్చన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యం నెరవేరడానికి జిల్లాలోని శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. జీజీహెచ్ డెర్మటాలజీ హెచ్‌వోడీ ఏడుకొండలు, నెల్లూరు డమియన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ సతీష్, డాక్టర్ అజిత మానస, పీఎంవో సూరిబాబు, పీహెచ్‌సీల వైద్యులు, ఫిజియోథెరపిస్టులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవల్లో నిర్లక్ష్యం తగదు!

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ సేవల్లో నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. స్థానిక ప్రకాశం భవన్ నుంచి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల అధికారులతో మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేల్లో జిల్లా ప్రగతి మెరుగ్గా ఉండాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందుతున్న సేవలు, పీ4 సర్వే, ఉపాధి హామీ పనుల పురోగతి, పీ-4 బంగారు కుటుంబాలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీవో ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారి పి.శ్రీనివాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ అధికారుల విచారణ

చీమకుర్తి, న్యూస్‌టుడే: నెల్లూరు నుంచి వచ్చిన జీఎస్టీ అధికారులు చీమకుర్తిలోని కోట బజారులో మంగళవారం విచారణ చేపట్టారు. ఆ వీధిలోని ఓ ఇంటి చిరునామాతో నమోదైన గ్రానైట్ పరిశ్రమకు సంబంధించిన జీఎస్టీ చెల్లింపులపై విచారణ జరిపేందుకు ముగ్గురు అధికారుల బృందం చీమకుర్తికి చేరుకుంది. ఇంటికి తాళం వేసి ఉండటంతో ఫోనులో యజమానులను సంప్రదించే ప్రయత్నం చేశారు. డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారి నాయకత్వంలో ఈ బృందం విచారణకు వచ్చినట్లు తెలిసింది.

మహిళలపై వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ, ఇతర ప్రతినిధులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: దేశంలో మహిళలపై జరుగుతున్న వివక్ష, హింస, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పద్మ పిలుపునిచ్చారు. పీవోడబ్ల్యూ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో రచించిన 'మహిళా చట్టాలు అమలు అనుభవాలు- న్యాయం కోసం మహిళల సుదీర్ఘ ప్రయాణం' పుస్తకాన్ని స్థానిక మాదాల నారాయణస్వామి భవన్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల రక్షణ కోసం రూపొందించిన చట్టాలు కాగితాలకే పరిమితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమల్లో ఉన్న లోపాలు, పోలీసు-న్యాయ వ్యవస్థల వైఫల్యాలను ఈ పుస్తకం బలమైన ఆధారాలతో వెలుగులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. మహిళా చట్టాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, అమలులో ప్రజాప్రాతినిధ్యం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఎస్.భారతి, కార్యదర్శి వి.మంజుల, ఉపాధ్యక్షురాలు సీహెచ్.పద్మ తదితరులు పాల్గొన్నారు.

శుద్ధజలం సరఫరాకు రూ.12 లక్షల సాయం

మంత్రి గొట్టిపాటికి చెక్కును అందజేస్తున్న ప్రతినిధులు

అద్దంకి, బల్లికురవ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో శుద్ధజలం ప్లాంట్ల ఏర్పాటు నిమిత్తం భగీరథ కెమికల్స్ కంపెనీ రూ.12 లక్షల విరాళాన్ని అందించింది. ఈ మేరకు మంగళవారం చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కంపెనీ ప్రతినిధులు లింగమనేని వెంకటరామయ్య, సహచ శ్రీనివాసరావు చెక్కును అందజేశారు. సామాజిక బాధ్యతగా విద్యారంగానికి చేయూతనందించడం అభినందనీయమని ఈ సందర్భంగా మంత్రి వారిని అభినందించారు.

సమస్యలపై పోస్టు కార్డు ఉద్యమం

చీమకుర్తి, న్యూస్‌టుడే: వేతన సవరణ సంఘం ఛైర్మన్‌ను వెంటనే నియమించాలని, 29 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ బకాయిల చెల్లింపులకు సంబంధించి రూట్‌మ్యాప్ ప్రకటించాలనే డిమాండ్లతో యూటీఎఫ్ రాష్ట్ర వ్యాప్త పోస్టు కార్డు ఉద్యమం చేపట్టింది. ఇందులో భాగంగా చీమకుర్తిలో ఆ సంఘం శ్రేణులు ముఖ్యమంత్రికి లేఖలు రాసి పంపారు. ఈ పోస్టు కార్డులను స్థానిక తపాలా కార్యాలయం వద్ద గల డబ్బాలో మంగళవారం వేశారు. సంఘం కోశాధికారి ఎస్.చిన్నయ్య, కార్యదర్శి ఎస్.వెంకటేశ్వర్లు, నాయకులు టి.రోజారావు, సీహెచ్.శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాసరావు, వై.ఉమాదేవి, నాగార్జున, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తపాలా బాక్సులో ఉత్తరాలు వేస్తున్న యూటీఎఫ్ శ్రేణులు

సార్వత్రిక సమ్మె జయప్రదానికి పిలుపు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర కార్మిక, సంయుక్త కిసాన్ మోర్చా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఒంగోలు నగరంలో మంగళవారం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక నెల్లూరు బస్టాండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కలెక్టరేట్, చర్చి సెంటర్, ట్రంకురోడ్డు, అద్దంకి బస్టాండ్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని విమర్శించారు. ఉపాధిహామీ పథకాన్ని సవరిస్తూ వీబీ జీ రామ్ జీ పథకాన్ని అమలు చేయడం కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలపై భారం పెరుగుతుందన్నారు. అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందం మన దేశ రైతాంగ ప్రజా ప్రయోజనాలకు విఘాతం కల్పిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు జీవీ.కొండారెడ్డి, దుండూరి రంగారావు, ఎం.ఎస్.సాయి, పమిడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్న కేంద్ర కార్మిక, సంయుక్త కిసాన్ మోర్చా, ప్రజా సంఘాల నాయకులు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 54-20-1B/3F/U6, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, విజయవాడ (ఎస్ఎంఇ బ్రాంచ్-04246, ఒంగోలు, ప్రకాశం జిల్లా నుండి మైగ్రేట్ అయినది) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: మెస్సర్స్ సాయి కిరణ్ హైబ్రీడ్ సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ అలవాల శేఖర్ రెడ్డి, ప్లాటు నెం.183&187, APIIC-IALA, గ్రోత్ సెంటర్, గుండ్లపల్లి గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా-523211. రిజిస్టర్డ్ (లేదా) పరిపాలనా కార్యాలయం చిరునామా: మెస్సర్స్ సాయి కిరణ్ హైబ్రీడ్ సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ అలవాల శేఖర్ రెడ్డి, డి.నెం.58/6/15, నెహ్రూ నగర్, సంతపేట, ఒంగోలు-523001. ప్రొప్రయిటర్ మరియు హామీదారు: శ్రీ అలవాల శేఖర్ రెడ్డి, తండ్రి: అంజిరెడ్డి, డి.నెం.58-7-26, ఫ్లాట్ నెం.406, మహాలక్ష్మి డైమండ్ టవర్స్, సంతపేట, ఒంగోలు-523001. హామీదారు: శ్రీమతి దేవరపల్లి భారతి దేవి, భర్త: శ్రీ అలవాల శేఖర్ రెడ్డి, డి.నెం.58-7-26, ఫ్లాట్ నెం.406, మహాలక్ష్మి డైమండ్ టవర్స్, సంతపేట, ఒంగోలు-523001. (అకౌంట్ నెం: CC Loan A/c No:36526093390, GEC.1-40745314149) వారు తేది.22-10-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.3,50,13,895/- (అక్షరాల మూడు కోట్ల యాభై లక్షల పదమూడు వేల ఎనిమిది వందల తొంభై అయిదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఖర్చులు మొదలగునవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.22-10-2025న మీకు డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.07-02-2026న స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.22-10-2025 నాటికి చెల్లించవలసిన రూ.3,50,13,895/- (అక్షరాల మూడు కోట్ల యాభై లక్షల పదమూడు వేల ఎనిమిది వందల తొంభై అయిదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు, సంభవనీయ ఖర్చులు, ఛార్జీలు, మొదలగునవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, విజయవాడ (ఎస్ఎంఇ బ్రాంచ్-04246, ఒంగోలు, ప్రకాశం జిల్లా నుండి మైగ్రేట్ అయినది) వారి ఛార్జీకి లోబడి వుందునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తుల వివరములు

పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న స్టాక్స్, రావలసినవి మరియు అన్నీ ఇతర ప్రస్తుత ఆస్తులు, కంపెనీ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు స్థిర ఆస్తులు, భూమి & భవనం లేదా ఏదైనా ఇతర ఋణం తీసుకునే సంస్థ దాని వ్యాపారాన్ని కొనసాగిస్తుంది.

పార్ట్-2: ఆస్తి-1: ప్రకాశం జిల్లా, అద్దంకి సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.235, 238, ప్లాటు నెం.183లోని 2215.59 చ॥గ॥లు లేదా 1852.50 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం మరియు రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.3288/2008, తేది.27.09.2008 ప్రకారం మెస్సర్స్ సాయి కిరణ్ హైబ్రీడ్ సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ అలవాల శేఖర్ రెడ్డి, తండ్రి: అంజిరెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.182, దక్షిణం: ప్లాటు నెం.168, పడమర: ప్లాటు నెం.184, ఉత్తరం: 20 మీ॥ల వెడల్పు రోడ్డు.

ఆస్తి-2: ప్రకాశం జిల్లా, అద్దంకి సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామం, APIIC-IALA, గ్రోత్ సెంటర్ పంచాయితీ, సర్వే నెం.235, ప్లాటు నెం.187లోని 2547.48 చ॥గ॥లు లేదా 2130 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం మరియు రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2247/2007, తేది.26.07.2007 ప్రకారం మెస్సర్స్ సాయి కిరణ్ హైబ్రీడ్ సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ అలవాల శేఖర్ రెడ్డి, తండ్రి: అంజిరెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు: ప్రస్తుతం వున్న 20 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.164, పడమర: ప్లాటు నెం.186, ఉత్తరం: ప్లాటు నెం.188.

ఆస్తి-3: ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, ఒంగోలు టౌన్, సంతపేట (సిఆర్ దాస్ రోడ్డు), ఒంగోలు మున్సిపాలిటీ, వార్డు నెం.6, బ్లాక్ నెం.16, టి.ఎస్.నెం.674లోని 1293.3 చ॥గ॥లలో 40.41 చ॥గ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో డోర్ నెం.58-7-26, అసెస్‌మెంట్ నెం.26639తో మహాలక్ష్మి డైమండ్ టవర్స్, 3వ అంతస్తులో 1107 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.6 యావత్తు ఆస్తి మరియు రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2742/2004, తేది.05.06.2004 ప్రకారం శ్రీ అలవాల శేఖర్ రెడ్డి, తండ్రి: అంజిరెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు: బారూరి శ్రీరాములు & ఇతరులకు చెందినది, దక్షిణం: మున్సిపాలిటీ రోడ్డు, పడమర: మహాలక్ష్మి గోల్డెన్ టవర్స్, ఉత్తరం: అయ్యనేని పిచ్చయ్య ఆంజనేయ ప్రసాద్ మరియు ఇతరుల ఆస్తి. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

ఆస్తి-4: ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, ప్రస్తుతం ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, అన్నవరప్పాడు గ్రామం, సమీప డోర్ నెం.56-1-10, సర్వే నెం.106/4లోని 311.1/9 చ॥గ॥లు యావత్తు ఆస్తి మరియు రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.11630/2010, తేది.26.07.2010 ప్రకారం శ్రీమతి దేవరపల్లి భారతి దేవి, భర్త: అలవాల శేఖర్ రెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు: షేక్ అన్వర్ బాషా ఇతరులకు అమ్మినది-70 అ॥లు, దక్షిణం: తపరరెడ్డి శాంతకుమారి గారి ఆస్తి-40 అ॥లు, పడమర: కన్నెగంటి ప్రభాకరరావు గారికి అమ్మిన బాపనపల్లి సుగుణకుమారి గారి ఆస్తి-70 అ॥లు, ఉత్తరం: 40అ॥ల వెడల్పు రోడ్డు-40 అ॥లు.

ఆస్తి-5: ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, పిడతల గుడిపాడు పంచాయితీ & గ్రామం, సర్వే నెం.306/8ఎ1, 306/9ఎ, 335/2 & 335/3ఎలోని గుంటూరు, టౌన్ & కంట్రీ డైరక్టర్‌గారిచే ప్రతిపాదించబడిన ప్రతిపాదిత లేఅవుట్ ప్లాన్ నెం.17/2017జి, ప్లాటు నెం.40లోని 160.05 చ॥గ॥లు యావత్తు ఆస్తి మరియు రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.529/2018, తేది.05.03.2018 ప్రకారం శ్రీమతి అలవాల భారతి దేవి, భర్త: అలవాల శేఖర్ రెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు: 33 అ॥ల వెడల్పు రోడ్డు-33.6 అ॥లు, దక్షిణం: ప్లాటు నెం.39-43 అ॥లు, పడమర: ప్లాటు నెం.31-33.6 అ॥లు, ఉత్తరం: ప్లాటు నెం.41-43 అ॥లు.

తేది : 07-02-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఒంగోలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విజయవాడ

లారీ ఢీకొని మహిళ దుర్మరణం

మేదరమెట్ల: ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి లారీ ఢీ కొట్టడంతో ఓ మహిళ దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటన మండలంలోని మేదరమెట్లలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై మహ్మద్ రఫీ తెలిపిన వివరాల ప్రకారం..బాపట్ల జిల్లా మార్టూరు మండలం కోనంకి గ్రామానికి చెందిన మెడసరి మల్లేశ్వరి (42) మంగళవారం భర్తతో కలిసి కొరిశపాడు మండలం తమ్మవరానికి వచ్చారు. తిరిగి వారిద్దరూ ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరారు. మేదరమెట్ల బైపాస్‌లో వీరి వాహనాన్ని వెనుక నుంచి దూసుకొచ్చిన లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మల్లేశ్వరి అక్కడికక్కడే మృతి చెందారు. భర్త వెంకటేశ్వర్లుకు స్వల్ప గాయాలయ్యాయి. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి వైద్యశాలకు తరలించారు.

పంచాయతీ అభివృద్ధి అధికారి సస్పెన్షన్

ఒంగోలు గ్రామీణం, మద్దిపాడు, న్యూస్‌టుడే: విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు పంచాయతీ అభివృద్ధి అధికారి (గ్రామ కార్యదర్శి) టి.అజయ్‌కీర్తిని సస్పెన్షన్ చేస్తూ కలెక్టర్ పి.రాజాబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన దొడ్డవరం గ్రామ కార్యదర్శిగా పని చేసిన సమయంలో పంచాయతీ తీర్మానం లేకుండా పెట్రోలు బంకుకు ఎన్‌వోసీ జారీ చేశారు. దీనిపై జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు అందడంతో విచారణ చేపట్టి కలెక్టర్‌కు నివేదించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి అజయ్‌కీర్తిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

బంగారు దుకాణదారులను బెదిరించిన ఘటనపై కేసు

చీమకుర్తి: రూ.1.20 కోట్లు నగదు, కిలో బంగారం ఇవ్వాలని లేదంటే తుపాకులతో కాల్చి వేస్తా.. యాసిడ్‌తో దాడిచేస్తానంటూ చీమకుర్తిలోని సీఎస్ఎన్ బంగారు దుకాణం యజమానికి గుర్తు తెలియని వ్యక్తి లేఖ రాసి బెదిరించిన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బంగారు దుకాణం యజమాని చలువాది శ్రీలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రసాద్ మంగళవారం తెలిపారు. సోమవారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటన చీమకుర్తి పట్టణ వాసుల్లో కలకలం రేపింది.

జాతీయ స్థాయి హాకీ పోటీల్లో ప్రతిభ

మద్దిపాడు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి హాకీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడాకారులను మంగళవారం ఉపాధ్యాయులు అభినందించారు. ఈ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కావూరి సిరివల్లి మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14 విభాగంలో పోటీలకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించింది. మరో విద్యార్థిని మందా అను జార్ఖండ్‌లోని రాంచీలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-17 విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించింది. ఈ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన బాలికలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాల్యాద్రి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. హెచ్ఎం మాట్లాడుతూ.. పాఠశాల చరిత్రలో మొదటిసారి జాతీయస్థాయికి ఎంపికై రాణించడంలో వ్యాయామ ఉపాధ్యాయులు సౌజన్య, వనజలు కృషి ఉందని తెలిపారు.

క్రీడాకారులను అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 120, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

దశదిన కర్మకు వస్తూ.. వాహనం అదుపు తప్పి..

అద్దంకి, జె.పంగులూరు: బంధువుల దశదిన కర్మకు వస్తూ..ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఓ వ్యక్తి మృతి చెందారు. ఈ సంఘటన అద్దంకి మండలం కలవకూరు శివారులో చోటు చేసుకుంది. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు..మార్టూరు మండలం తాటివారిపాలేనికి చెందిన ఎం.శేషారావు(52) జ్వరంతో బాధపడుతున్నారు. గుర్రంవారిపాలెంలో బంధువుల దశదినకర్మ నిర్వహిస్తుండటంతో హాజరయ్యేందుకు బైక్‌పై బయల్దేరారు. రామకూరు-గుర్రంవారిపాలెం మధ్య మలుపులో వాహనం అదుపుతప్పి పడిపోయారు. వెంటనే గుర్తించిన రైతులు క్షతగాత్రుడికి సపర్యలు చేస్తుండగానే ఆయన మృతిచెందారు. సీఐ సుబ్బరాజు సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. మృతునికి భార్య, పదో తరగతి చదివే కుమారుడు ఉన్నట్లు బంధువులు వెల్లడించారు.

నాస్తిక మేళాను విజయవంతం చేయాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 14, 15 తేదీల్లో గుంటూరు జిల్లా నిడమర్రు వద్ద నిర్వహించనున్న 34వ నాస్తికమేళాను విజయవంతం చేయాలని ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకరరావు పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద మంగళవారం 'నాస్తికమేళా'కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాంఘిక, ఆర్థిక పోరాటాలు బొమ్మ, బొరుసు లాంటివని ప్రత్యామ్నాయ సంస్కృతిని రూపొందించడం ద్వారానే వ్యవస్థను మార్చగలమన్న నినాదంతో నిడమర్రులో మూడు దశాబ్దాలకు పైగా నాస్తికమేళా నిర్వహిస్తున్నట్లు వివరించారు. భౌతిక వాద, భావ విప్లవాన్ని మరింత శక్తివంతంగా కొనసాగించడం కోసం ప్రత్యామ్నాయ సంస్కృతి నిర్మాణానికి నాస్తిక మేళా దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) రెడ్‌స్టార్ భీమవరపు సుబ్బారావు, పలు సంఘాల నాయకులు దాసరి సుందరం, పేరయ్య, ఏ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సర్వేయర్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా రెవెన్యూ సర్వేయర్ల సంఘం రూపొందించిన నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను మంగళవారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాళం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, వై.బాబూరావు, కోశాధికారి పరిశుద్ధరావు, మేయర్ సుజాత, కార్పొరేటర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ తీరుపై ఆగ్రహం

పి.గుడిపాడు(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి నిధులు ఖర్చు చేస్తున్నా.. క్షేత్ర స్థాయిలో నిర్వహణ సక్రమంగా ఉండటం లేదని ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యుడు ఇండేల లక్ష్మీరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని పి.గుడిపాడులోని 1, 2 అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం-2లో విద్యార్థుల హాజరు పట్టిక తప్పుగా వేయడాన్ని గుర్తించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, విద్యార్థులు రోగాలబారిన పడే అవకాశం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రం-1లో 10.30 గంటలు అయినా చిన్నారులు రాకపోవడం, కోడి గుడ్లు నిల్వ ఉండటం, రికార్డులు సక్రమంగా నమోదు చేయకపోవడం వంటి వాటిని పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పరిశీలించాలని, నిర్వహణ సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రాథమికోన్నత పాఠశాల్లో వంట అక్కడ చేయకుండా ఏజెన్సీ నిర్వాహకులు వారి సొంత ఇంటి వద్ద వండటంతో పాఠశాల్లోనే వండేలా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మానాయక్, డీఎస్‌వో పద్మశ్రీ, పౌర సరఫరాల శాఖ డీఎం వరలక్ష్మి, జిల్లా బాలికా సంరక్షణ అధికారి కె.హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

పి.గుడిపాడులో రికార్డులు పరిశీలిస్తున్న ఆహార కమిషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డి

నటరాజ అలంకరణలో నిర్మమహేశ్వరుడు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి శ్రీపార్వతీదేవి సమేత నిర్మమహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం రాత్రి స్వామివారు చంద్రవాహనంపై నటరాజ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదాతలు యాదాల వెంకటేశ్వర్లు, ఎం.సుధీర్‌కుమార్, సునీల్‌కుమార్, టి.సూర్యనారాయణ, వెంకట సీతారామాంజనేయ ప్రసాద్ కుటుంబ సభ్యులను మేళతాళాలతో దేవాలయానికి ఆహ్వానించారు. ఉభయదాతలు, బంధువులతో ఆగమ నిర్వాహకులు దరిశి సుధాకర్, కె.బాలకృష్ణ, ఎం.సుబ్బనరసయ్య, మంత్రపుష్పార్చన, పూజలు జరిపించారు. అనంతరం స్వామివారిని భక్తుల దర్శనం కోసం గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమాల్లో ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, ఈవో ఎస్.నారాయణరెడ్డి, దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్). ✆ 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

శివకేశవ హోమ్‌కేర్ సర్వీసెస్ ఇంటిపని, వంటపని, బేబీకేర్ మంచానపున్న వృద్ధులకు 24గం॥ మీ ఇంటి వద్దనే ఉండి సేవ చేయుటకు పంపించబడును. విజయవాడ. ✆ 96760 38666.

JOBS

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలీకాలర్స్(10), DDOలు (10) కావలెను. ✆ 78010 32689.

ఒంగోలులో గల కాలేజి నందు పనిచేయుటకు అనుభవం గల వంటమాస్టర్, హెల్పర్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్రదించగలరు. ఫోన్ నెంబరు: 94406 81862.

SECURITY GUARDS

నెల్లూరుజిల్లా గూడూరు పరిసర ప్రాంతాలలోకి అనుభవం ఉన్న ASO & సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 12hrs డ్యూటీ, జీ.+PF, ESI, ఫ్రీ రూమ్, సబ్సిడీ ఫుడ్. 96189 71229, 9550214234

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపు లు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు..
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కందుకూరు

• కందుకూరు • కొండపి

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624

కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

గుడ్లూరు, న్యూస్‌టుడే

?: మండలంలోని దారకానిపాడు ప్రాథమిక పాఠశాల సమీపంలో వీధి దీపాలు వెలగడం లేదు. -ప్రేమ్‌రాజ్, స్థానికుడు

✓: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. -గోపాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి

లింగసముద్రం, న్యూస్‌టుడే

?: తిమ్మారెడ్డిపాలెంలో మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోయింది. దోమలు ఎక్కువగా ఉన్నాయి. -మాలకొండయ్య, స్థానికుడు

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. -శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ

మర్రిపూడి, న్యూస్‌టుడే

?: చిలంకూరు ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిపూట చీకట్లో రాకపోకలు సాగాల్సి వస్తోంది. -బాలగురవయ్య, స్థానికుడు

✓: మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. -నాగూర్‌వలి, ఎంపీడీవో

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లలు చదువుకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో సైకిళ్ల పంపిణీ చేస్తున్నట్లు ఎస్బీఐ ప్రాంతీయ మేనేజరు అప్పలరాజు తెలిపారు. స్థానిక ఎంఈవో కార్యాలయ ప్రాంగణంలో 20 మంది విద్యార్థినులకు సీఎస్ఆర్ కింద సైకిళ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు కె.సుబ్బారెడ్డి, ఎం.నాగకుమారశర్మ, ఎస్బీఐ అధికారి నాయక్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బావురుమంటున్న బోర్లు.. గొంతెండుతున్న ఊళ్లు!

వేసవి సమీపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో రక్షిత పథకాల ద్వారా తాగునీరు సరఫరా అవుతున్నా.. అవి మరమ్మతులకు గురైన సమయంలో ప్రత్యామ్నాయంగా ఉపయోగపడే బోర్లను పట్టించుకునే నాథుడు లేకుండా పోయారు. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, కొద్దిపాటి చర్యలతో ఉపశమన కలిగించవచ్చని అంటున్నారు. -న్యూస్‌టుడే, కందుకూరు, గుడ్లూరు:

గుడ్లూరు మిట్టపాలెంలో తాగునీటి బోరు ఇలా..

❖ కందుకూరు నియోజకవర్గంలోని గుడ్లూరు, కందుకూరు, ఉలవపాడు, లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల్లో ప్రస్తుతం నాలుగో వంతు బోర్లు మరమ్మతులకు గురయ్యాయి. పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో వాటిని సరిచేయించడం కోసం నెలల తరబడి సమయం పడుతోంది. ముఖ్యంగా రాళ్లపాడు జలాశయం నుంచి గుడ్లూరు రక్షిత పథకానికి సరఫరా అవుతున్న నీటిని కేవలం వాడకం కోసం మాత్రమే ఉపయోగిస్తుంటారు. తాగునీటికి స్థానికంగా ఉన్న బోర్లు, ఆర్వో ప్లాంట్ల నుంచి తెచ్చుకుంటారు. బోర్లు సక్రమంగా లేకపోవడంతో నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలం	మొత్తం బోర్లు	మరమ్మతులకు గురైనవి (సుమారు)
గుడ్లూరు	359	120
లింగసముద్రం	412	112
వలేటివారిపాలెం	348	96
ఉలవపాడు	325	103
కందుకూరు	420	86

❖ మండల కేంద్రం గుడ్లూరు మిట్టపాలెం ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న బోరు కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉంది. ❖ గాంధీ బొమ్మకూడలి, కారం మిల్లు కేంద్రం వద్ద, రాజుల బజారులోని వాటికి మరమ్మతులు చేయాల్సి ఉంది. ❖ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఉన్న బోరింగ్‌ను 20 రోజుల క్రితం మరమ్మతుల కోసం ఊడదీసి, సామగ్రిని పక్కన పెట్టారు. దీంతో 50 గృహాల వారు వాడుక నీటి కోసం అవస్థలు పడుతున్నారు.

క్రాష్ కార్యక్రమంలో బాగుచేయిస్తాం

వేసవికి ముందు తాగునీటి బోర్లను సరిచేయించేందుకు ప్రభుత్వం క్రాష్ కార్యక్రమం ప్రవేశపెట్టింది. ఇప్పటికే మరమ్మతులకు గురైన వాటిని గుర్తించాం. వాటన్నింటిని సరిచేయించి తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. -సాగర్, జేఈ, ఆర్‌డబ్ల్యూఎస్

ప్రజలంతా దేశభక్తి, ఐక్యతతో మెలగాలి

ఉలవపాడు, న్యూస్‌టుడే: ప్రజలంతా దేశభక్తితో మెలగాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తిచేసిన సందర్భంగా దేశభక్తి, ఐక్యతను చాటుతూ సీఐఎస్ఎఫ్ జవాన్ల సైక్లథాన్‌కు ఉలవపాడులో ఎమ్మెల్యే ఇంటూరు, డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో విద్యార్థులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉలవపాడు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. సరిహద్దుల్లో జవాన్లు రక్షణగా ఉండబట్టే మనమంతా ప్రశాంత జీవనం సాగిస్తున్నామని చెప్పారు. సైక్లోథాన్‌లో 35 మంది మహిళలుండటం విశేషమన్నారు. అనంతరం పాఠశాల వద్ద ర్యాలీని జెండా ఊపి ముందుకు సాగనంపారు. అంతకు ముందు సీఐఎస్ఎఫ్ కమాండర్ విక్రమ్‌సింగ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో సీఐ అన్వర్‌బాషా, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్సై సుబ్బారావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు స్థల పరిశీలన

కొండపిలో స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ కల్పనాకుమారి

కొండపి గ్రామీణం: కొండపిలో మహాత్మా జ్యోతిరావ్ పూలే బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా జేసీ కల్పనాకుమారి కొండపి పంచాయతీ పరిధిలోని కేజీ కండ్రికలో సర్వే నం-60లోని స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. అనంతరం ముప్పవరం గ్రామంలో భూముల రీసర్వేపై గ్రామ, మండల సర్వేయర్లతో సమీక్షించారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జలవనరుల శాఖ అధికారులు ఎంజే రవికుమార్, శివరామప్రసాద్, ఎంపీడీవో రామాంజనేయులు, డీటీ రవికుమార్, ఆర్ఐ శ్రీనివాసరావు, సర్వేయర్ రాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వెంకటాద్రిపాలేనికి చెందిన జడ బిట్టు అనే విద్యార్థి ఇటీవల తన ఇంటి వద్ద ఆడుకుంటూ గాయపడ్డాడు. అతడి శస్త్రచికిత్స నిమిత్తం వెంకటాద్రిపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యాశాఖాధికారులు కలిసి రూ.1.25 లక్షలు సమకూర్చారు. ఉపవిద్యాశాఖాధికారి పి.పి.నరసింహారావు, ఎంఈవోలు నాగకుమారశర్మ, కె.సుబ్బారెడ్డి చేతుల మీదుగా విద్యార్థికి మంగళవారం నగదు అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

బిట్టుకు నగదు అందజేస్తున్న విద్యాశాఖాధికారులు

లింగసముద్రంలో మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్ఎం సత్యనారాయణ

మహా శివరాత్రికి ప్రత్యేక సర్వీసులు

లింగసముద్రం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లింగసముద్రం, మొగిలిచర్ల గ్రామాల్లో జరిగే తిరునాళ్లకు కందుకూరు డిపో నుంచి 30 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఒంగోలు ఆర్ఎం డి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం దత్తాత్రేయస్వామి, తిరుమలశెట్టి కోటయ్య మందిరాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్త్రీశక్తి పథకం అమల్లో ఉన్నందున రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనంగా కూడా సర్వీసులను నడుపుతామని చెప్పారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట కందుకూరు సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, తెదేపా నాయకుడు గురునాథం, కేశరి రామయ్య ఉన్నారు.

'తిరుమల లడ్డూ కల్తీలో వైకాపాది మహాపాపం'

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించినా.. వైకాపా అధ్యక్షుడు జగన్, ఆ పార్టీ నాయకుల తీరు మారడం లేదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో 55 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.53.58 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుమల లడ్డూ కల్తీ విషయంలో వైకాపా మహాపాపం మూటగట్టుకుందన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో నాయకులు జె.నాగరాజు, కృష్ణారెడ్డి, రఫీ, సలాం, ప్రసాద్ పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని పిలుపు

కందుకూరు పట్టణం, గుడ్లూరు, సింగరాయకొండ గ్రామీణం, కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 12న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు మంగళవారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. నాయకులు కె.వీరారెడ్డి, బి.సురేష్‌బాబు మాట్లాడుతూ భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ రంగాలను ప్రైవేటు పరం చేయడంతో పాటు కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. దేశవ్యాప్త సమ్మెకు అందరూ సహకరించాలని కోరారు. ❖ గుడ్లూరులో సీఐటీయూ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, వెంకయ్య, సుభాని తదితరులు పాల్గొన్నారు. ❖ సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సింగరాయకొండలో ద్విచక్ర వాహనాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో రామనాంచార్లు, జాకీర్‌హుస్సేన్, రవికుమార్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు. ❖ కొండపి ప్రధాన వీధుల్లో నిర్వహించిన ప్రదర్శనలో ఏఐటీయూసీ, ఎఐఎఫ్‌టీయూ, సీఐటీయూ నాయకులు మస్తాన్, ప్రభాకర్, లక్ష్మి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో ప్రదర్శన నిర్వహిస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

గ్రూప్-I విజేతకు సత్కారం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామానికి చెందిన ఉదయ్‌కుమార్.. విజయం సాధించి డిప్యూటీ రిజిస్ట్రార్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో అతడిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం తన కార్యాలయానికి పిలిపించుకుని ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. కార్యక్రమంలో లక్కం రాజు నరేష్, ప్రభాకర్, సత్యం, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర సహాయకుడిపై సస్పెన్షన్ వేటు

❒ ఏపీవో, ఈసీలకు తాకీదులు

ఉలవపాడు, న్యూస్‌టుడే: మండలంలో ఉపాధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజావేదిక మంగళవారం స్థానిక ఏపీవో కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీడీ గంగాభవానీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బందిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావేదికకు హాజరుకానందుకు రామాయపట్నం క్షేత్ర సహాయకుడు బాలమురళీని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అతడితో పాటు టీఏ ప్రసన్నకుమార్‌పై కూడా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. తనిఖీ బృందానికి సరైన సమాచారం ఇవ్వలేనంత ఇబ్బందులేమైనా ఉన్నాయా అంటూ అధికారులను నిలదీశారు. సక్రమంగా పర్యవేక్షణ చేయనందుకు ఏపీవో, ఈసీలకు కూడా తాకీదులు ఇస్తున్నట్లు చెప్పారు. ఉలవపాడు, రామాయపట్నం, కరేడు, భీమవరం గ్రామాల్లో పక్కదారి పట్టిన రూ.1.75 లక్షలు రికవరీకి ఆదేశించారు. ప్రతి గ్రామంలో పని ప్రదేశంలో వివరాల పట్టికలు కనిపించలేదం లేదని తెలిపారు. భీమవరం, మన్నేటికోట గ్రామాల్లో కొలతల కన్నా ఎక్కువ నగదు చెల్లించినట్లు సమావేశం దృష్టికి వచ్చింది. కార్యక్రమంలో పీడీతో పాటు విజిలెన్స్ అధికారిణి విజయలక్ష్మి, ఎంపీడీవో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడు ప్రజావేదికలో అధికారులతో మాట్లాడుతున్న పీడీ గంగాభవాని

రూ.25 లక్షల అక్రమాలు

లింగసముద్రం, న్యూస్‌టుడే: మండలంలో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి హామీ పథకం పనుల్లో రూ.25 లక్షల అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీ బృందాలు నిగ్గుతేల్చాయి. నెల్లూరు జిల్లా డ్వామా పీడీ గంగాభవానీ అధ్యక్షతన మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక సభ నిర్వహించారు. మొత్తం 665 పనులకు రూ.9.63 కోట్లు చెల్లింపులపై పంచాయతీల వారీగా సమీక్షించారు. మెటీరియల్ కింద రూ.3.03 కోట్లు ఖర్చు చేశారు. జరిగిన పనులపై తనిఖీ బృందాలు పరిశీలన చేసి పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్లు గుర్తించారు. అయితే గ్రామసభలో నామమాత్రంగా రూ.32,243 రికవరీ వేసి అధికారులు చేతులు దులుపుకొన్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారిణి విజయలక్ష్మి, ఎంపీడీవో కె.శ్రీనివాసులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీచ్ ఫెస్టివల్‌పై అవగాహన ప్రదర్శన

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: నిత్యం ఒత్తిడితో ఉరుకులు, పరుగుల జీవనం సాగిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో.. బీచ్ ఫెస్టివల్ లాంటి కార్యక్రమాలు ఎంతో ఊరటనిస్తాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న పాకల బీచ్ ఫెస్టివల్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పట్టణంలో మంగళవారం 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, సబ్‌కలెక్టర్ డి.హిమవంశీ, డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని సందడి చేశారు. కోటారెడ్డి ఆసుపత్రి నుంచి ఎన్టీఆర్ కూడలి వరకు ప్రదర్శన సాగింది. ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ బీచ్ ఫెస్టివల్‌లో అనేక వినోద కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.అనూష, ఎంపీడీవో రత్నజ్యోతి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి, దామచర్లసత్య, సబ్‌కలెక్టర్ హిమవంశీ

సస్యరక్షణ చర్యలతో నాణ్యమైన దిగుబడులు

కందుకూరు గ్రామీణం: పత్తి, మిరపలో వచ్చే తెగుళ్లను నివారిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని ఏవో అబ్దుల్ రహీం పేర్కొన్నారు. మంగళవారం పాలూరు, దొండపాడు గ్రామాల్లో సాగుచేసిన పంటలను ఆయన పరిశీలించారు. పేనుబంక, తెల్లదోమ, నల్లి నివారణకు ఎకరానికి 20 పసుపు రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.

E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకొనబడిన బ్యాంక్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ పేర్కొన్న స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి పడిన దిగువ తెలిపిన బకాయిలు మొత్తం + వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను 'ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నదో అలాగే" పద్ధతిలో తేది:27-02-2026న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

ఇ-వేలం తేది&సమయం: 27-02-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది: ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఋణగ్రహీతలు / హామీదారులు / సహ ఋణగ్రహీతలు, బకాయి మరియు రిజర్వుధర, ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: ఋణగ్రహీతలు: 1. మెస్సర్స్ సిఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.501, ఫ్లాట్ నెం.129/ఎ, పిజెఆర్ ఆర్కేడ్, సాయి నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ - 500 072. 2. శ్రీ చల్లా శ్రీనివాసరావు, తండ్రి : కొండయ్య(మేనేజింగ్ డైరెక్టర్), ఫ్లాట్ నెం.501, శ్రీ సాయి నగర్ కాలనీ, నిజాంపేట క్రాస్ రోడ్స్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ - 500085. 3. శ్రీ చల్లా నాగేశ్వరరావు, తండ్రి : కొండయ్య (డైరెక్టర్), ఓగూరు గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523105. 4. శ్రీమతి చల్లా రామ తులశమ్మ, భర్త : శ్రీనివాసరావు (డైరెక్టర్), ఓగూరు గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523105. హామీదారులు/తనఖాదారులు: 1. శ్రీమతి చల్లా రమాదేవి, భర్త: నాగేశ్వరరావు, ఓగూరు గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523105. 2. శ్రీమతి చల్లా రామతులశమ్మ, భర్త: శ్రీనివాసరావు, ఓగూరు గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523105. 3. శ్రీ చల్లా శ్రీనివాసరావు, తండ్రి : కొండయ్య, ఫ్లాట్ నెం.501, శ్రీ సాయి నగర్ కాలనీ, నిజాంపేట క్రాస్ రోడ్స్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ - 500085. 4. శ్రీ చల్లా నాగేశ్వరరావు, తండ్రి : కొండయ్య, ఓగూరు గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523105. 5. శ్రీ చల్లా మాధవరావు, తండ్రి : కొండయ్య, ఓగూరు గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523105. 6. శ్రీ మర్రిపూడి కొండయ్య, తండ్రి : వెంకటేశ్వర్లు, ఓగూరు గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523105. 7. శ్రీమతి మర్రిపూడి కోటేశ్వరమ్మ, భర్త : కొండయ్య, ఓగూరు గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523105. 8. మెస్సర్స్ ఆర్‌కె టౌన్‌షిప్ ప్రమోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ ఎం. కొండయ్య, బోయిన్ చాంబర్స్, 3వ అంతస్తు, యల్లారెడ్డిగూడ, హైదరాబాద్ - 500 073. 9. మరణించిన శ్రీమతి చల్లా లక్ష్మమ్మ (హామీదారు) గారి ఎస్టేట్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారి లీగల్ వారసులు : ఎ) చల్లా శ్రీనివాసరావు, తండ్రి : కొండయ్య, బి) చల్లా నాగేశ్వరరావు, తండ్రి : కొండయ్య మరియు ఇతరులు, చిరునామా: ఓగూరు గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523105.

బకాయి మొత్తం: తేది.30-06-2025 నాటికి రూ.25,12,81,533.06 పై + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ఆస్తుల వివరములు: ఆస్తి నెం.1: ఐటమ్ నెం.1ఎ : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, పలుకూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 1041/3 లోని ఎ.5.23 సెంట్లు విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.125/1996, తేది.17.01.1996 ప్రకారం శ్రీమతి చల్లా రమాదేవి, భర్త: నాగేశ్వరరావు గారికి చెందినది. స్థలమునకు హద్దులు: తూర్పు : ఆర్.ఎస్.నెం.1042/1 లోని భూమి, దక్షిణం : మారేపల్లి వెంకయ్య & ఇతరుల భూమి, పడమర : గణేష్ కుంట కాలువ, ఉత్తరం : జి. హరిబాబు, కెవి రాఘవయ్య, కె. తాతయ్య గార్ల భూమి, ఐటమ్ నెం.1బి: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, పలుకూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 1042/1 లోని ఎ.6.67 సెంట్లు విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.125/1996, తేది.17.01.1996 ప్రకారం శ్రీమతి చల్లా రమాదేవి, భర్త: నాగేశ్వరరావు గారికి చెందినది. స్థలమునకు హద్దులు: తూర్పు : కె. నరసయ్య & చల్లా సుబ్బయ్య గార్ల భూమి, దక్షిణం : ఆర్.ఎస్.నెం.1042/3 లోని భూమి, పడమర : కె. నరసయ్య & చల్లా సుబ్బయ్య గార్ల భూమి, ఉత్తరం : దావర్ల విజయ గారి భూమి. మొత్తం విస్తీర్ణం : 11.90 సెంట్లు.

రిజర్వు ధర: రూ.79,86,600/-, ధరావత్తు: రూ.7,98,660/-, బిడ్ పెంపుదల : రూ.80,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.79,86,600/-, ధరావత్తు: రూ.7,98,660/-, బిడ్ పెంపుదల : రూ.80,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.28,15,965/-, ధరావత్తు: రూ.2,81,597/-, బిడ్ పెంపుదల : రూ.29,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.27,12,690/-, ధరావత్తు: రూ.2,71,269/-, బిడ్ పెంపుదల : రూ.28,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.17,90,100/-, ధరావత్తు: రూ.1,79,010/-, బిడ్ పెంపుదల : రూ.18,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.31,67,100/-, ధరావత్తు: రూ.3,16,710/-, బిడ్ పెంపుదల : రూ.32,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.17,90,100/-, ధరావత్తు: రూ.1,79,010/-, బిడ్ పెంపుదల : రూ.18,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.17,90,100/-, ధరావత్తు: రూ.1,79,010/-, బిడ్ పెంపుదల : రూ.18,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.57,92,351/-, ధరావత్తు: రూ.5,79,235/-, బిడ్ పెంపుదల : రూ.58,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.17,55,675/-, ధరావత్తు: రూ.1,75,568/-, బిడ్ పెంపుదల : రూ.18,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.51,29,325/-, ధరావత్తు: రూ.5,12,933/-, బిడ్ పెంపుదల : రూ.52,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.25,47,450/-, ధరావత్తు: రూ.2,54,745/-, బిడ్ పెంపుదల : రూ.26,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.8,46,855/-, ధరావత్తు: రూ.84,686/-, బిడ్ పెంపుదల : రూ.9,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.8,53,740/-, ధరావత్తు: రూ.85,374/-, బిడ్ పెంపుదల : రూ.9,000/-

[illegible] బ్లాక్ నెం.3, వార్డు నెం.10, ఆర్.ఎస్.నెం.600/1బి లోని 564.00 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.713/2006, తేది.13.03.2006 ప్రకారం శ్రీ చల్లా శ్రీనివాసరావు, తండ్రి : కొండయ్య గారికి చెందినది. స్థలమునకు హద్దులు: తూర్పు : 20 లింకుల వెడల్పు బజారు, దక్షిణం : షేక్ ప్యారీ జాన్ గారు అమ్మిన స్థలం, పడమర : 27 లింకుల వెడల్పు బజారు, ఉత్తరం : షేక్ మహబూబ్ బాషా గారి మిగిలిన స్థలం.

రిజర్వు ధర: రూ.12,39,300/-, ధరావత్తు: రూ.1,23,930/-, బిడ్ పెంపుదల : రూ.13,000/-

ఆస్తి నెం.16: ఆంధ్రప్రదేశ్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ & మండలం, సెయింట్ పీటర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వెనుక వైపు, డి.నెం.10-3-12, బ్లాక్ నెం.3, వార్డు నెం.10, ఆర్.ఎస్.నెం.600/1బి లోని 750.22 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.714/2006, తేది.13.03.2006 ప్రకారం శ్రీ చల్లా శ్రీనివాసరావు, తండ్రి : కొండయ్య గారికి చెందినది. స్థలమునకు హద్దులు: తూర్పు : షేక్ ఖాసిమ్ బీ గారి భూమి, దక్షిణం : కాకుమాని నరసింహం గారు అమ్మిన స్థలం, పడమర : కొనికి రామయ్య గారి భూమి, ఉత్తరం : రాక పోకలకు విడిచిపెట్టిన బజారు.

రిజర్వు ధర: రూ.16,52,400/-, ధరావత్తు: రూ.1,65,240/-, బిడ్ పెంపుదల : రూ.17,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ https://www.unionbankofindia.bank.in/auction-property/viewauction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం ఫోన్ నెం.9573621034 & Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం

ఈ నోటీసు ప్రకటన పైన తెలిపిన లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 10.02.2026
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

(c) eenadu

ఆటా.. చదువా..!

న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు, మద్దిపాడు

నిడమానూరు ఉన్నత పాఠశాలలో పరీక్షలకు సన్నద్ధమవుతున్న పదో తరగతి విద్యార్థులు

ప్రస్తుతం టీ-20 క్రికెట్ ప్రపంచ కప్పు పోటీలు జరుగుతున్నాయి. ఆ తరువాత ఐపీఎల్ మ్యాచ్‌లు ఉన్నాయి. మే నెల వరకు నాన్‌స్టాప్ టోర్నమెంట్లు జరగనున్నాయి. మరో వైపు ఈ నెల 23 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పదోతరగతి విద్యార్థులకు మార్చి 16 నుంచి పరీక్షలు మొదలు కానున్నాయి. ఈ నేపథ్యంలో క్రికెట్ వైపు ఏమాత్రం దృష్టి మరల్చినా ఉత్తమ ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఉపాధ్యాయులు, అధ్యాపకులు చెబుతున్నారు.

సంఘర్షణ నుంచి బయటపడాల్సిందే..

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ ఏడాది పదోతరగతి 28,632 మంది, ఇంటర్ 41,451 మంది పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఈ సమయం వారికి ఎంతో కీలకం. చక్కగా చదువుకుందామని అనుకున్నా.. కొద్దిసేపయినా క్రికెట్ మ్యాచ్ చూద్దామనిపిస్తుంది. ఈ సంఘర్షణ నుంచి బయటపడలేకపోతే పరీక్షల్లో భంగపాటు తప్పదు. ఆట ఈసారి కాకపోయినా మరోసారైనా చూడొచ్చు. చదువు మాత్రం అలా కాదు. ఏడాదంతా కష్టపడి చదివి చివరి దశలో

క్రికెట్ పోటీలతో విద్యార్థుల నిగ్రహానికి పరీక్ష

ఏకాగ్రతతో లేకపోతే కష్టమంతా వృథా అవుతుంది. అలా కాకుండా ఉండాలంటే చదువుపైనే మనసు లగ్నం చేయాలి.

తల్లిదండ్రులు ఏం చేయాలంటే..

క్రికెట్ అంటే కేవలం విద్యార్థులకే కాదు, తల్లిదండ్రులకు కూడా మక్కువే. ఈ పరిస్థితుల్లో వారే బాధ్యతగా వ్యవహరించాలి. పరీక్షలు, క్రికెట్ పోటీలు రెండూ ఒకే సమయంలో ఉండటంతో పిల్లలు క్రికెట్ వైపు ఆకర్షితులు కాకుండా చూడాల్సిందివారే. ఇందుకోసం వారు కఠినంగా వ్యవహరించాల్సిందే. పిల్లలు పుస్తకాలు పక్కనపడేసి, టీవీలకు అతుక్కుపోకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే సమయంలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు, స్వల్ప బహుమతులు ఇవ్వడం ద్వారా చదువుపై దృష్టిసారించేలా చూడవచ్చునని నిపుణులు సూచిస్తున్నారు.

గ్రేడ్-2 వీఆర్వోలకు ఉద్యోగోన్నతి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సీనియారిటీ ప్రాతిపదికన జిల్లాలోని 62 మంది గ్రేడ్-2 వీఆర్వోలకు గ్రేడ్-1 వీఆర్వోలుగా ఉద్యోగోన్నతి కల్పించారు. ఈ మేరకు సదరు ఉద్యోగులకు నియామకపత్రాలను స్థానిక ప్రకాశం భవన్‌లోని ఛాంబర్‌లో మంగళవారం డీఆర్వో ఓబులేసు అందజేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రవి పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవల్లో నిర్లక్ష్యం తగదు!

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ సేవల్లో నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. స్థానిక ప్రకాశం భవన్ నుంచి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల అధికారులతో మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేల్లో జిల్లా ప్రగతి మెరుగ్గా ఉండాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందుతున్న సేవలు, ఏకీకృత సర్వే, ఉపాధి హామీ పనుల పురోగతి, పీ-4 బంగారు కుటుంబాలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీవో ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారి పి.శ్రీనివాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తమలపాకు రైతు నోరు పండుతోంది

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శుభకార్యాలు, పూజలు, తాంబూలానికి కీలకమైన తమలపాకుల ధరలు పెరిగాయి. దీంతో సాగు చేస్తున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ తోటలను జిల్లాలోని కందుకూరు మండలం మాచవరం గ్రామంలో అధికంగా సాగుచేస్తారు. కరోనాకు ముందు ఇక్కడ 250 ఎకరాలకు పైగా ఉండగా.. ప్రస్తుతం కొంత తగ్గింది. అప్పట్లో పంతం(150 ఆకులు) కేవలం రూ.20 నుంచి రూ.35 పలకగా. . ప్రస్తుతం రూ.80 నుంచి రూ.100 వరకు పలుకుతోంది. వీటిని ఇక్కడి నుంచి చెన్నై, బెంగళూరు,

ఆకులు సేకరిస్తున్న కూలీలు

మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. పది రోజులకోసారి నగదు వసూలుకు వెళుతుంటారు. ఎకరా సాగుకు రూ.లక్ష వరకు పెట్టుబడి అవుతోంది. ఆయా తోటలను రైతులు పవిత్రతకు చిహ్నంగా పెంచుతారు. పాదరక్షలు సైతం వేసుకొని వెళ్లరు. పనులకు వచ్చే కూలీలు సైతం అదే విధమైన నియమాన్ని పాటిస్తారు.

పనులకు ఇతర జిల్లాల వారు..

తోటల్లో తీగ కట్టడం, ఆకు కోతకు ఇతర జిల్లాల నుంచి కూలీలను రప్పిస్తున్నారు. స్థానిక మహిళలకు సైతం ఉపాధి దొరుకుతోంది. కొందరు రైతులు కోతల చొప్పున ఆకులను అమ్మకాలు చేస్తున్నారు. ఒకసారి తోట వేస్తే రెండేళ్ల వరకు దిగుబడి వస్తుంది. నెలకు రెండు కోతలు వస్తాయి. ప్రసుత ధరలు ప్రకారం ఎకరానికి ఒక కోతకు రూ.లక్షకు పైగా వస్తోందని కర్షకులు చెబుతున్నారు. గతంలో నష్టాలు వచ్చినా సాగు మానకుండా కొనసాగిస్తున్న వారు ఇప్పుడు లాభాలు కళ్లజూస్తున్నారు.

అందరికీ విద్య.. అందరి బాధ్యత

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అక్షరాస్యత శాతాన్ని పెంపొందించేందుకు నిర్వహిస్తున్న 'ఉల్లాస్-అక్షరాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 'అందరికీ విద్య-అందరి బాధ్యత' నినాదంతో ముద్రించిన గోడపత్రికను స్థానిక ప్రకాశం భవన్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 29 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల లోపు కేంద్రాలు పని చేస్తాయన్నారు. చివరి రోజున తుది పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఓబులేసు, డీపీవో ఎం.వెంకటేశ్వరరావు, డీఆర్డీఏ పీడీ టి.నారాయణ, జడ్పీ సీఈవో చిరంజీవి, వయోజన విద్య డీడీ జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు నిర్మూలనపై వైద్యాధికారులకు శిక్షణ

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, హాజరైన వైద్యులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: కుష్ఠు నిర్మూలన కోసం వైద్యాధికారులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ డి.వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం జీజీహెచ్ సమావేశ మందిరంలో లెప్రసీపై అవగాహన, గుర్తించడానికి తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇచ్చారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. అనుమానితులకు పరీక్షలు చేయడం ద్వారా భవిష్యత్తులో వచ్చే అంగ వైకల్యాన్ని అరికట్టవచ్చన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యం నెరవేరడానికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. జీజీహెచ్ డెర్మటాలజీ హెచ్‌వోడీ డాక్టర్ ఏడుకొండలు, నెల్లూరు డామియన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ సతీష్, డాక్టర్ అజిత మానస, పీఎంవో సూరిబాబు, పీహెచ్‌సీల వైద్యులు, ఫిజియోథెరపిస్టులు పాల్గొన్నారు.

జీఎస్టీ అధికారుల విచారణ

చీమకుర్తి, న్యూస్‌టుడే: నెల్లూరు నుంచి వచ్చిన జీఎస్టీ అధికారులు చీమకుర్తిలోని కోటకట్ల వారి బజారులో మంగళవారం విచారణ చేపట్టారు. ఆ వీధిలోని ఓ ఇంటి యజమానికి నమోదైన గ్రానైట్ పరిశ్రమకు సంబంధించి జీఎస్టీ చెల్లింపులపై విచారణ జరిపేందుకు ముగ్గురు అధికారుల బృందం చీమకుర్తికి చేరుకుంది. ఇంటికి తాళం వేసి ఉండటంతో ఫోనులో యజమానులను సంప్రదించే ప్రయత్నం చేశారు. డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారి నాయకత్వంలో ఈ బృందం విచారణకు వచ్చినట్లు తెలిసింది.

మహిళలపై వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ, ఇతర ప్రతినిధులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: దేశంలో మహిళలపై జరుగుతున్న వివక్ష, హింస, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పద్మ పిలుపునిచ్చారు. పీవోడబ్ల్యూ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో రచించిన 'మహిళా చట్టాల అమలు అనుభవాలు- న్యాయం కోసం మహిళలు సుదీర్ఘ ప్రయాణం' పుస్తకాన్ని స్థానిక మాదాల నారాయణస్వామి భవన్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల రక్షణ కోసం రూపొందించిన చట్టాలు కాగితాలకే పరిమితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమల్లో ఉన్న లోపాలు, పోలీసు-న్యాయ వ్యవస్థ వైఫల్యాలను ఈ పుస్తకం బలమైన ఆధారాలతో వెలుగులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. మహిళా చట్టాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, అమలుపై ప్రజాపర్యవేక్షణ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఎస్.భారతి, కార్యదర్శి వి.మంజుల, ఉపాధ్యక్షురాలు సీహెచ్.పద్మ తదితరులు పాల్గొన్నారు.

శుద్ధజలం నిమిత్తం రూ.12 లక్షల సాయం

మంత్రి గొట్టిపాటికి చెక్కును అందజేస్తున్న ప్రతినిధులు

అద్దంకి, బల్లికురవ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో శుద్ధ జలం ప్లాంట్ల ఏర్పాటు నిమిత్తం భగీరథ కెమికల్స్ కంపెనీ రూ.12 లక్షల విరాళాన్ని అందించింది. ఈ మేరకు మంగళవారం చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కంపెనీ ప్రతినిధులు లింగమనేని వెంకట రామయ్య, సీహెచ్ శ్రీనివాసరావు చెక్కును అందజేశారు. సామాజిక బాధ్యతగా విద్యారంగానికి చేయూతనందించడం అభినందనీయమని ఈ సందర్భంగా మంత్రి వారిని అభినందించారు.

తపాలా కార్డు ఉద్యమం

చీమకుర్తి, న్యూస్‌టుడే: వేతన సవరణ సంఘం ఛైర్మన్‌ను వెంటనే నియమించాలని, 29 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పింఛను బకాయిల చెల్లింపులకు సంబంధించి రూట్‌మ్యాప్ ప్రకటించాలనే డిమాండ్లతో యూటీఎఫ్ రాష్ట్ర వ్యాప్త పోస్టు కార్డు ఉద్యమం చేపట్టింది. ఇందులో భాగంగా చీమకుర్తిలో ఆ సంఘం శ్రేణులు ముఖ్యమంత్రికి లేఖలు రాసి పంపాయి. ఈ పోస్టు కార్డులను స్థానిక తపాలా కార్యాలయం వద్ద గల డబ్బాలో మంగళవారం వేశారు. సంఘం కోశాధికారి ఎన్.చినస్వామి, కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు, నాయకులు టి.రోజారావు, సీహెచ్.శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాసరావు, వై.ఉమాదేవి, నాగార్జున, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తపాలా బాక్సులో ఉత్తరాలు వేస్తున్న యూటీఎఫ్ శ్రేణులు

మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని ఫిర్యాదు

ఉలవపాడు, న్యూస్‌టుడే: మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, తాగునీరు కూడా అందుబాటులో ఉండటం లేదని ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులు ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన స్పందించి సాయంత్రం అల్పాహారం కింద విద్యార్థులకు ఇచ్చే రాగి ఉండలను తెప్పించి బరువు తనిఖీ చేయించగా.. 50 గ్రాములు కన్నా తక్కువగా ఉండటంతో వార్డెన్ కుమారిని ప్రశ్నించారు. పిల్లలకు భోజనం పెట్టే విషయంలో ఇబ్బందులు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. మరోసారి ఇలా జరిగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం తప్పనిసరి

టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద ద్విచక్ర వాహనదారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

టంగుటూరు (సింగరాయకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు నిబంధనలు పాటిస్తూ.. తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు సూచించారు. టంగుటూరు టోల్ ప్లాజా వద్ద మంగళవారం సాయంత్రం సీఐ హజరత్తయ్య ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. శిరస్త్రాణం ధరించడం ద్వారా అనుకోని ప్రమాదాల నుంచి ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. సుదూర ప్రాంతాలకు ప్రయాణించే వారు తప్పకుండా మధ్యమధ్యలో విశ్రాంతి తీసుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్సై నాగమల్లేశ్వరరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 54-20-1B/3F/U6, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

(Rule 8(1)) **స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, విజయవాడ (ఎస్ఎంఇ బ్రాంచ్-04246, ఒంగోలు, ప్రకాశం జిల్లా నుండి మైగ్రేట్ అయినది) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: మెస్సర్స్ సాయి కిరణ్ హైబ్రీడ్ సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ అలవాల శేఖర్ రెడ్డి,** ప్లాటు నెం.183&187, APIIC-IALA, గ్రోత్ సెంటర్, గుండ్లపల్లి గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా-523211. రిజిస్టర్డ్ (లేదా) పరిపాలనా కార్యాలయం చిరునామా: మెస్సర్స్ సాయి కిరణ్ హైబ్రీడ్ సీడ్స్, (ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ అలవాల శేఖర్ రెడ్డి, డి.నెం.58/6/15, నెహ్రూ నగర్, సంతపేట, ఒంగోలు-523001. **ప్రొప్రయిటర్ మరియు హామీదారు: శ్రీ అలవాల శేఖర్ రెడ్డి,** తండ్రి: అంజిరెడ్డి, డి.నెం.58-7-26, ఫ్లాట్ నెం.406, మహాలక్ష్మి డైమండ్ టవర్స్, సంతపేట, ఒంగోలు-523001. **హామీదారు: శ్రీమతి దేవరపల్లి భారతి దేవి,** భర్త: శ్రీ అలవాల శేఖర్ రెడ్డి, డి.నెం.58-7-26, ఫ్లాట్ నెం.406, మహాలక్ష్మి డైమండ్ టవర్స్, సంతపేట, ఒంగోలు-523001. **(అకౌంట్ నెం: CC Loan A/c No:36526093390, GEC.1-40745314149)** వారు **తేది.22-10-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,50,13,895/-** (అక్షరాల మూడు కోట్ల యాభై లక్షల పదముూడు వేల ఎనిమిది వందల తొంభై అయిదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఖర్చులు మొదలగునవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.22-10-2025న** మీకు డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.07-02-2026న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.22-10-2025** నాటికి చెల్లించవలసిన **రూ.3,50,13,895/-** (అక్షరాల మూడు కోట్ల యాభై లక్షల పదముూడు వేల ఎనిమిది వందల తొంభై అయిదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు, సంభవనీయ ఖర్చులు, ఛార్జీలు, మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, విజయవాడ (ఎస్ఎంఇ బ్రాంచ్-04246, ఒంగోలు, ప్రకాశం జిల్లా నుండి మైగ్రేట్ అయినది)** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుమనుటకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తుల వివరములు

పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న స్టాక్స్, రావలసినవి మరియు అన్నీ ఇతర ప్రస్తుత ఆస్తులు, కంపెనీ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు స్థిర ఆస్తులు, భూమి & భవనం లేదా ఏదైనా ఇతర ఋణం తీసుకునే సంస్థ దాని వ్యాపారాన్ని కొనసాగిస్తుంది.

పార్ట్-2: ఆస్తి-1: ప్రకాశం జిల్లా, అద్దంకి సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.235, 238, ప్లాటు నెం.183లోని 2215.59 చ॥గు॥లు లేదా 1852.50 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం మరియు **రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.3288/2008, తేది.27.09.2008** ప్రకారం **మెస్సర్స్ సాయి కిరణ్ హైబ్రీడ్ సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ అలవాల శేఖర్ రెడ్డి, తండ్రి: అంజిరెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు:** ప్లాటు నెం.182, **దక్షిణం:** ప్లాటు నెం.168, **పడమర:** ప్లాటు నెం.184, **ఉత్తరం:** 20 మీ॥ల వెడల్పు రోడ్డు.

ఆస్తి-2: ప్రకాశం జిల్లా, అద్దంకి సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి (గ్రామం, APIIC-IALA, గ్రోత్ సెంటర్ పంచాయితీ, సర్వే నెం.235, ప్లాటు నెం.187లోని 2547.48 చ॥గు॥లు లేదా 2130 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం మరియు **రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.2247/2007, తేది.26.07.2007** ప్రకారం **మెస్సర్స్ సాయి కిరణ్ హైబ్రీడ్ సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ అలవాల శేఖర్ రెడ్డి, తండ్రి: అంజిరెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు:** ప్రస్తుతం వున్న 20 మీ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాటు నెం.164, **పడమర:** ప్లాటు నెం.186, **ఉత్తరం:** ప్లాటు నెం.188.

ఆస్తి-3: ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, ఒంగోలు టౌన్, సంతపేట (సీఆర్ దాస్ రోడ్డు), ఒంగోలు మున్సిపాలిటీ, వార్డు నెం.6, బ్లాక్ నెం.16, టి.ఎస్.నెం.674లోని 1293.3 చ॥గు॥లలో 40.41 చ॥గు॥ల అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటాతో డోర్ నెం.58-7-26, అసెస్మెంట్ నెం.26639తో మహాలక్ష్మి డైమండ్ టవర్స్, 3వ అంతస్తులో 1107 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.6 యావత్తు ఆస్తి మరియు **రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.2742/2004, తేది.05.06.2004** ప్రకారం **శ్రీ అలవాల శేఖర్ రెడ్డి, తండ్రి: అంజిరెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు:** బారాది శ్రీరాములు & ఇతరులకు చెందినది, **దక్షిణం:** మున్సిపాలిటీ రోడ్డు, **పడమర:** మహాలక్ష్మి గోల్డెన్ టవర్స్, **ఉత్తరం:** అయ్యనేని పిచ్చయ్య ఆంజనేయ ప్రసాద్ మరియు ఇతరుల ఆస్తి. **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

ఆస్తి-4: ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, ప్రస్తుతం ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, అన్నవరప్పాడు గ్రామం, సమీప డోర్ నెం.56-1-10, సర్వే నెం.106/4లోని 311.1/9 చ॥గు॥లు యావత్తు ఆస్తి మరియు **రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.11630/2010, తేది.26.07.2010** ప్రకారం **శ్రీమతి దేవరపల్లి భారతి దేవి, భర్త: అలవాల శేఖర్ రెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు:** షేక్ అన్వర్ బాషా ఇతరులకు అమ్మినది-70 అ॥లు, **దక్షిణం:** తపరెడ్డి శాంతకుమారి గారి ఆస్తి-40 అ॥లు, **పడమర:** కన్నెగంటి ప్రభాకరరావు గారికి అమ్మిన బాపసపల్లి సుగుణకుమారి గారి ఆస్తి-70 అ॥లు, **ఉత్తరం:** 40అ॥ల వెడల్పు రోడ్డు-40 అ॥లు.

ఆస్తి-5: ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్-రిజిస్ట్రారు ఆఫీస్, పిడతల గుడిపాడు పంచాయితీ & గ్రామం, సర్వే నెం.306/8ఏ1, 306/9ఏ, 335/2 & 335/3ఏలోని గుంటూరు, టౌన్ & కంట్రీ డైరెక్టర్‌గారిచే ప్రతిపాదించబడిన ప్రతిపాదిత లేఅవుట్ ప్లాన్ నెం.17/2017జి, ప్లాటు నెం.40లోని 160.05 చ॥గు॥లు యావత్తు ఆస్తి మరియు **రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.529/2018, తేది.05.03.2018** ప్రకారం **శ్రీమతి అలవాల భారతి దేవి, భర్త: అలవాల శేఖర్ రెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు:** 33 అ॥ల వెడల్పు రోడ్డు-33.6 అ॥లు, **దక్షిణం:** ప్లాటు నెం.39-43 అ॥లు, **పడమర:** ప్లాటు నెం.31-33.6 అ॥లు, **ఉత్తరం:** ప్లాటు నెం.41-43 అ॥లు.

తేది : 07-02-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఒంగోలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విజయవాడ

అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు ఇచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని సబ్‌కలెక్టర్ డి.హిమవంశీ సూచించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాస్‌పుస్తకాల పంపిణీ, సవరణలపై ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. పరిష్కరించలేని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకొనే రోజులు పోయాయని, వారి దగ్గరకే సిబ్బంది వెళ్లే రోజులు వచ్చాయని గుర్తించాలన్నారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి తహసీల్దార్ షేక్ హుస్సేనయ్య ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో దస్త్రాలను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ హిమవంశీ

పంచాయతీ అభివృద్ధి అధికారి సస్పెన్షన్

ఒంగోలు గ్రామీణం, మద్దిపాడు, న్యూస్‌టుడే: విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు పంచాయతీ అభివృద్ధి అధికారి (గ్రామ కార్యదర్శి) టి.అజయ్‌కీర్తిని సస్పెన్షన్ చేస్తూ కలెక్టర్ పి.రాజాబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన దొడ్డవరం గ్రామ కార్యదర్శిగా పని చేసిన సమయంలో పంచాయతీ తీర్మానం లేకుండా పెట్రోలు బంకుకు ఎన్‌వోసీ జారీ చేశారు. దీనిపై జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు అందడంతో విచారణ చేపట్టి కలెక్టర్‌కు నివేదించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి అజయ్‌కీర్తిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

బంగారు దుకాణదారులను బెదిరించిన ఘటనపై కేసు

చీమకుర్తి, న్యూస్‌టుడే: రూ.1.20 కోట్లు నగదు, కిలో బంగారం ఇవ్వాలని లేదంటే తుపాకులతో కాల్చి వేస్తా.. యాసిడ్‌తో దాడిచేస్తానంటూ చీమకుర్తిలోని సీఎస్ఎన్ బంగారు దుకాణం యజమానికి గుర్తు తెలియని వ్యక్తి లేఖ రాసి బెదిరించిన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బంగారు దుకాణం యజమాని చలువాది శ్రీలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రసాద్ మంగళవారం తెలిపారు. సోమవారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటన చీమకుర్తి పట్టణ వాసుల్లో కలకలం రేపింది.

ఎస్సీ కాలనీ వాసులకు అవగాహన కల్పిస్తున్న డీపీవో వెంకటేశ్వరరావు

తడి, పొడి చెత్తను విడిగా సేకరించాలి

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: హరిత రాయబారులు ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తలను విడిగా సేకరించి, సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు సూచించారు. మంగళవారం కొండపి గ్రామాన్ని ఆయన సందర్శించారు. మందుగా ఎస్సీ కాలనీలో పలు వీధుల్లో తిరిగి కాలువలు, చెత్తాచెదారాలను పరిశీలించారు. వర్మీ కంపోస్టు తయారీ ద్వారా వచ్చిన నగదును పంచాయతీలకు జమ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామాంజనేయులు, డిప్యూటీ ఎంపీడీవో అంజలీదేవి, పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 120, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

టంగుటూరు (సింగరాయకొండ గ్రామీణం,): చింతకాయలు కోస్తూ ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. టంగుటూరు మండలం మల్లవరపుపాడుకు చెందిన చౌటూరి చిరంజీవి(35).. తండ్రి సింగయ్యతో కలిసి సోమవారం మల్లవరపుపాడు-తూర్పునాయుడుపాలెం గ్రామాల మధ్య పంట పొలాల్లోని చింత చెట్టు ఎక్కి కాయలు కోస్తున్నారు. ఈ క్రమంలో చిరంజీవి కాలుజారి చెట్టుపై నుంచి కింద పడిపోవటంతో తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానికులు అతడిని ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు.

అక్షరాంధ్ర ప్రాధాన్యంపై అవగాహన

పొన్నలూరు, న్యూస్‌టుడే: మండలంలోని విప్పగుంట, మాలపాడు, చౌటపాలెం గ్రామ పంచాయతీలను డీడీవో డి.రాంబాబు మంగళవారం సందర్శించారు. విప్పగుంటలో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలకు పాఠాలు బోధించి అక్షరాస్యత ప్రాధాన్యంను వివరించారు. అనంతరం పంచాయతీలో అమలవుతోన్న కార్యక్రమాలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీవో దాసరి రాంబాబు, ఎంపీడీవో సుజాత, సుబ్రహ్మణ్యం, వెంకటరావు, ఎం.భారతి, నారాయణ, నాయుడు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజరు సురేష్ అన్నారు. మంగళవారం మండలంలోని పోలినేనిపాలెం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై కళాజాతా బృందం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ యుగంలో రాణించాలంటే ఆర్థిక అక్షరాస్యత అవసరమన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రవికిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

విప్పగుంటలో అక్షరాస్యత ప్రాధాన్యంను వివరిస్తున్న డీడీవో రాంబాబు

పేద విద్యార్థుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

టంగుటూరు(సింగరాయకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు ఇండేల లక్ష్మీరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా ఫులే బీసీ బాలికల, బాలుర గురుకుల పాఠశాలలను మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, రుచి చూశారు. కార్యక్రమంలో డీడీ లక్ష్మానాయక్, బాలల సంరక్షణ అధికారిణి హేమలత, డీఎస్‌వో పద్మశ్రీ, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గురుకుల పాఠశాలల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించకుంటే చర్యలు తప్పవని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు ఇండేల లక్ష్మీరెడ్డి హెచ్చరించారు. సింగరాయకొండ గురుకుల(బాలికల) పాఠశాలను మంగళవారం రాత్రి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దస్త్రాలు, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. దస్త్రాల నిర్వహణలో అవకతవకలకు పాల్పడుతున్నారని, విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని గుర్తించి సిబ్బందిని ప్రశ్నించారు. పొంతన లేని సమాధానాలు చెప్పడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనంతరం సరకుల నిల్వ గదిని పరిశీలించారు. కాలం చెల్లిన పప్పులు, ధాన్యాలు వండి పిల్లలకు పెడుతున్నారని తెలియడంతో గుత్తేదారు సంస్థను మార్చాలని అధికారులను ఆదేశించారు.

టంగుటూరు గురుకుల పాఠశాల విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలిస్తున్న లక్ష్మీరెడ్డి

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్). ✆ 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

శివకేశవ హోమ్‌కేర్ సర్వీసెస్ ఇంటిపని, వంటపని, బేబీకేర్ మంచానపున్న వృద్ధులకు 24గం॥ మీ ఇంటి వద్దనే ఉండి సేవ చేయుటకు పంపించబడును. విజయవాడ. ✆ 96760 38666.

JOBS

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలీకాలర్స్(10), DDOలు (10) కావలెను. ✆ 78010 32689.

ఒంగోలులో గల కాలేజి నందు పనిచేయుటకు అనుభవం గల వంటమాస్టర్, హెల్పర్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్రదించగలరు. ఫోన్ నెంబరు: 94406 81862.

SECURITY GUARDS

నెల్లూరుజిల్లా గూడూరు పరిసర ప్రాంతాలలోకి అనుభవం ఉన్న ASO & సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12hrs డ్యూటీ, జీ.+PF, ESI, ఫ్రీ రూమ్, సబ్సిడి ఫుడ్. 96189 71229, 9550214234

THE EENADU WAY CLASSIFIEDS
అధిక స్పందనలు పొందండి.
వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు..
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అద్దంకి
•అద్దంకి • దర్శి

రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధి

కొణిదెనలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న మంత్రి గొట్టిపాటి

బల్లికురవ, న్యూస్‌టుడే: రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం కొణిదెన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ రంగులు, గుర్తులు లేకుండా విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, నాణ్యమైన దుస్తులు అందజేస్తున్నారు. కొణిదెన పాఠశాల విద్యార్థులకు 237 సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొణిదెనకు చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యుడు తన్నీరు ఏడుకొండలును మంత్రి గొట్టిపాటి పరామర్శించారు.

జె.పంగులూరు: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొండమంజులూరులో రూ.30 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన సామాజిక భవనాన్ని స్థానిక మహిళలతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం రూ.2.30 లక్షల ఉపాధి నిధులతో నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద చింతల సహదేవుడు అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. రోడ్ల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి రూ.21.5 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో సీఎస్ఆర్ నిధులతో 20 సామాజిక భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. పాఠశాలలో అసంపూర్తి భవనాల వివరాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శింగారావు, ఎంపీడీవో కె.స్వరూపారాణి, మండల తెదేపా అధ్యక్షుడు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, బత్తుల వెంకట్రావు, రావుల వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాధారాణి, బొప్పూడి రాజేష్, కేవీ సుబ్బారావు, గుర్రం ఆదిశేషు పాల్గొన్నారు.

కళాసేవకు పురస్కారం

ఒంగోలు గ్రామీణం: భారత్ రంగ్ మహోత్సవ్ అంతర్జాతీయ నాటకోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరులోని విజ్ఞాన మందిరంలో ఆయుధ రోజులుగా జరుగుతున్న కార్యక్రమాల్లో కళా రంగానికి విశిష్ట సేవలు అందించిన కొప్పోలు చెందిన కట్టబ్రహ్మ రఘుపతికి సోమవారం రాత్రి పురస్కారం అందజేశారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే పుల్లారావు, ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు.

వీఆర్వోల నియామకం

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ముండ్లమూరు మండలానికి ఇద్దరు వీఆర్వోలు బదిలీపై వచ్చారు. నాయుడుపాలెం వీఆర్వోగా పనిచేస్తున్న బ్రహ్మాజీ తాళ్లూరు మండలం దోసకాయలపాడుకు బదిలీ అయ్యారు. దీంతో నాయుడుపాలెంకి అద్దంకి రామ్‌నగర్ పనిచేస్తున్న రాజశేఖర్‌రెడ్డిని, బొమ్మనంపాడు వీఆర్వోగా పనిచేస్తున్న జి.సుస్మితను పెదఉల్లగల్లుకు నియమిస్తూ అధికారులు ఉత్తర్వులిచ్చారు.

నామ్ నిర్వాసితులకు త్వరలో పరిహారం

'న్యూస్‌టుడే'తో ఆర్డీవో లక్ష్మీప్రసన్న
ముఖాముఖి

భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభించడంలేదన్న ఆందోళన ప్రాంతంలో నెలకొంది. దీనికితోడు నిర్వాసితుల కష్టాలు గట్టెక్కడం లేదు. ఇదే కాక ఇసుక అక్రమ తవ్వకాలు, ఆక్రమణలు గుట్టుచప్పుడు కాకుండా సాగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్నతో 'న్యూస్‌టుడే' మంగళవారం ముఖాముఖి నిర్వహించింది. ఆ వివరాలు.. న్యూస్‌టుడే, అద్దంకి

బాధితుల ఖాతాలకు నిధులు..

జిల్లాలో నామ్ ఎక్స్‌ప్రెస్ కీలకమైంది. దీని నిర్మాణంలో భాగంగా గోపాలపురం, చక్రాయపాలెం, సంతమాగులూరు మండలాల్లో ఏల్చూరులోని భూముల నిర్వాసితులను గుర్తించాం. మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో ప్రభుత్వం పరిహారం డబ్బులు కూడా మంజూరు చేసింది. ఒకటి, రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ అవుతుంది. అనంతరం రహదారి విస్తరణ పనులు చేపడతాం.

ప్రభుత్వ భూములపై సమగ్ర నివేదిక..

అద్దంకిలో కొన్నిచోట్ల ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. దీంతో ప్రభుత్వ భవనాలు నిర్మించడానికి కొంత ఇబ్బంది ఎదురవుతోంది. ఖాళీగా ఉన్న భూముల్ని వెంటనే గుర్తించి, చట్టప్రకారం చర్యలు తీసుకుని స్వాధీనం చేసుకోవడంలో వెనుకాడేది లేదు. పుష్కర కాలం క్రితం సుమారు 300 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లాయని ప్రాథమికంగా తెలిసింది. దీనిపై సమగ్ర నివేదిక రప్పించుకుని తగు చర్యలు తీసుకుంటాం.

ఉచితమంటూ యథేచ్ఛగా తవ్వేస్తే సహించం

ప్రభుత్వం పేదలను దృష్టిలో ఉంచుకుని ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చింది. అయితే ఉచితం ముసుగులో ఇష్టారాజ్యంగా తవ్వేస్తే సహించం. నిబంధనలకు లోబడి మాత్రమే తవ్వుకోవాలి. నదులు, వంతెనల పక్కన తవ్వకాలు జరిపితే చర్యలు తప్పవు. ఇటీవల అద్దంకి గుండ్లకమ్మలో ఇసుక తవ్వకం జరుపుతున్న పొక్లెయిన్, ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేశాం.

అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువగా భూ సమస్యలకు సంబంధించిన అర్జీలే వస్తున్నాయి. అందువల్లే వీటిపై ప్రత్యేక దృష్టి సారించాం. తహసీల్దార్లకు కూడా వాటి ప్రాధాన్యం గుర్తించాలని ఆదేశించాం. ఆర్థికపరమైన సమస్యలకు తప్ప మిగతా వాటిని సాధ్యమైనంత త్వరగానే పరిష్కరిస్తున్నాం. ఇక రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతుల వివరాలతో పాస్ పుస్తకాలను లబ్ధిదారులకు అందిస్తున్నాం. ఇందులో తప్పులు పునరావృతం అయితే అర్జీ ద్వారా తిరిగి సర్వే చేసి, తహసీల్దార్ స్థాయిలోనే ఇబ్బందిని దూరం చేస్తున్నాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

ముండ్లమూరు, న్యూస్‌టుడే:

?: మండలంలోని సుంకరవారిపాలెం నుంచి నాయుడుపాలెం వెళ్లే మట్టిరోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లు పెరిగి రాకపోకల వేళ రైతులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. వాటిని తొలగించి సమస్యను పరిష్కరించాలి. – నందయ్య, గ్రామస్థుడు

✓: సమస్యను ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కరించేందుకు కృషి చేస్తా. – వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ, ముండ్లమూరు

తాళ్లూరు, న్యూస్‌టుడే

?: తాళ్లూరులోని గాంధీబజారు, పూర్వపుకొట్ల బజారు వద్ద మురుగునీటి కాలువలు దుస్థితికి చేరాయి. మురుగునీరు నిలిచిపోవడంతోపాటు కాలువలపై చిల్లచెట్లు, పిచ్చి మొక్కలు దట్టంగా మొలిచి అధ్వానంగా ఉన్నాయి. సంబంధిత అధికారులు తక్షణచర్యలు చేపట్టి సమస్య పరిష్కరించాలి. –శ్రీను, స్థానికుడు.

✓: వెంటనే అక్కడి కాలువలు శుభ్రం చేయించి సమస్యను పరిష్కరిస్తాం. – శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో, తాళ్లూరు.

కురిచేడు, న్యూస్‌టుడే:

?: అలవలపాడు పంచాయతీలోని పెనగమూరు కాలనీలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో మహిళలు, పిల్లలు రాత్రి వేళ వీధుల్లో రాకపోకలు సాగించాలంటే ఆందోళనకు గురవుతున్నారు. – నాగేశ్వరరావు, స్థానికుడు

✓: కాలనీలో ఎక్కడెక్కడ వీధి దీపాలు లేవో పరిశీలించి, రెండు రోజుల్లో ఏర్పాటు చేయిస్తా. – వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి

అద్దంకి, న్యూస్‌టుడే

?: గరటయ్యకాలనీ ఆరో లైన్‌లో నవంబరులో విద్యుత్తు స్తంభాలు మార్చి కొత్తవి ఏర్పాటు చేశారు. అయితే పాత స్తంభాలకున్న వీధి దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయలేదు. దీనిపై అధికారులకు నివేదించినా స్పందన లేదు. – వేదాంత, గరటయ్యకాలనీ, అద్దంకి

✓: వెంటనే కొత్త వీధిదీపాలను బిగించి, సమస్యను పరిష్కరిస్తాం. – జీ.లోకేశ్, ఏఈ, అద్దంకి పురపాలక సంఘం

దర్శి, న్యూస్‌టుడే:

?: దర్శి మండలం పొతకమూరులో ప్రధాన రోడ్డుపైకి మురుగు చేరి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు పక్కన ఉన్న దుకాణదారుల నిర్లక్ష్యంతో ఈ సమస్య ఎదురవుతోంది.- పొతకమూరువాసులు

✓: సిబ్బందిని పంపి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. –సుధాకర్, ఈవోఆర్డీ, దర్శి

వ్యవసాయ యాప్‌తో సమగ్ర సమాచారం

యాప్ డౌన్‌లోడ్ చేయించిన ఏడీఏ బాలాజీనాయక్, ఏవో తిరుమలరావు

ముండ్లమూరు: వ్యవసాయ యాప్‌తో రైతులు పూర్తి సమాచారం తెలుసుకోవచ్చని దర్శి ఏడీఏ బాలాజీనాయక్ అన్నారు. మండలంలోని మారెళ్ల, శింగన్నపాలెం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేయడం జరిగిందన్నారు. అందుకోసం యాప్‌ను రూపొందించారన్నారు. యాప్ ద్వారా రైతులకు అవసరమైన సమాచారం అందుతుందని చెప్పారు. డిజిటల్ సేవలు, తెగుళ్ల నివారణ, ఈ క్రాప్ బుకింగ్, వాతావరణ సమాచారం, ప్రభుత్వ పథకాలు తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏవో తిరుమలరావు, వీఏఏలు రాధ, రైతులు పాల్గొన్నారు.

మురుగుకాలువల్లేక నిత్యం అవస్థలు

తాళ్లూరు, న్యూస్‌టుడే : మండలంలోని తూర్పు గంగవరంలో ప్రధాన రహదారిపై మురుగునీటి కాలువలు లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. తాళ్లూరువైపు రహదారిని సుమారు దశాబ్దం క్రితం రూ.లక్షలు వెచ్చించి సీసీ రహదారిగా అభివృద్ధి పర్చారు. అయితే రోడ్డుకు ఇరువైపులా మురుగునీటి పారుదల నిమిత్తం కాలువలు నిర్మించలేదు. దీంతో మురుగు నీరంతా రోడ్డుపైనే నిలిచిపోతోంది. నిత్యం వివిధ గ్రామాల నుంచి రాకపోకలు సాగిస్తున్న ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

తూర్పుగంగవరం రహదారిపై నిలిచిన మురుగునీరు

విద్యార్థులకు రక్త పరీక్షలు

దర్శి, న్యూస్‌టుడే: దర్శి మండలం రాజంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో చందలూరు పీహెచ్‌సీ వైద్యులు డా.బ్లెస్సీ ఆధ్వర్యంలో మంగళవారం 356 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలో పారిశుద్ధ్యం, నీటి ట్యాంకు శుభ్రత, క్లోరినేషన్, తాగునీటి ఏర్పాటు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. రక్తదానం చేయటం ద్వారా మరొకరి ప్రాణం ఎలా కాపాడవచ్చో వైద్యులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ల్యాబ్ సహాయకులు వసంతకుమార్, గాయత్రి, వెంకట్, సీహెచ్‌వోలు అశోక్‌రెడ్డి, జాన్‌విక్టర్, ప్రశాంతి, స్రవంతి, సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపల్లి పాఠశాలలో రక్త పరీక్షలు చేస్తున్న వైద్యులు, సిబ్బంది

ప్రశంసాపత్రం అందుకుంటున్న విద్యార్థి

ఆదిత్యకు అభినందన

తాళ్లూరు, న్యూస్‌టుడే : ఇటీవలి బాలోత్సవ్ పోటీల్లో బొద్దికూరపాడు ప్రాథమిక పాఠశాలలో (జనరల్) మూడో తరగతి విద్యార్థి ఆదిత్య మట్టి బొమ్మల తయారీలో జిల్లాస్థాయిలో ద్వితీయస్థానం సాధించారు. దీంతో పాఠశాల ఆవరణలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎంలు సుబ్రహ్మణ్యం, పోలంరెడ్డి సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేసి అభినందించారు.

నడి రోడ్డుపై నిర్లక్ష్యం

అద్దంకి పట్టణంలోని ప్రధాన రహదారిలో మంచినీటి పైపులైన్ మరమ్మతుల నిమిత్తం ఎనిమిది రోజుల క్రితం పైమూత తొలగించారు. ఆ తర్వాత ఏర్పాటు చేయడం మరిచారు. కనీసం అక్కడ ఎలాంటి సూచికలు పెట్టలేదు. ఏమాత్రం అదుపుతప్పి అందులో పడితే ముప్పు తప్పదు. దీనిపై ఏఈ లోకేశ్‌ను వివరణ కోరగా వెంటనే పైమూత ఏర్పాటు చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, అద్దంకి

ప్రభుత్వ స్థలంలో పంటల సాగు

విలువైన రెవెన్యూ స్థలాన్ని కొందరు ఆక్రమించి పంటలు సాగుచేశారు. నామ్ రహదారి వెంబడి సుమారు 32 సెంట్ల భూమిని గతంలో అగ్నిమాపక కేంద్రానికి కేటాయించారు. ఇందులో పూర్వపు కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి అగ్నిమాపక కేంద్రానికి దశాబ్దకాలం క్రితం శంకుస్థాపన చేశారు. పట్టణానికి దూరంగా ఉందనే కారణంతో సంబంధిత అధికారులు ఆసక్తి చూపలేదు. ఇదే అదనుగా కొందరు పంటలు సాగు చేశారు. మంగళవారం మణికేశ్వరం పర్యటనకు వచ్చిన రెవెన్యూ అధికారుల దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లగా..చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీచరణ్ తెలిపారు. - న్యూస్‌టుడే, అద్దంకి

త్రుటిలో తప్పిన ముప్పు

నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారిలోని పుట్టావారి పాలెం కూడలి సమీపంలో సుబాబుల్ కర్రతో వెళుతున్న లారీ మంగళవారం అదుపు తప్పి బోల్తాపడింది. అక్కడి కాంటా మలుపు వద్ద బ్యాలెన్స్ తప్పి ఒక్కసారే ఒరిగిపోయి బోల్తాపడింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. చోదకుడికి స్వల్ప గాయాలయ్యాయి. యంత్రాల సాయంతో లారీని పక్కకు తీసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు. - న్యూస్‌టుడే, సంతమాగులూరు

దర్శికి సురక్షిత జలం అందిస్తాం

దర్శి పట్టణవాసులకు పరిశుభ్రమైన తాగునీరు అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీరామమూర్తి తెలిపారు. తాగునీటి పరిశుభ్రతపై ఇటీవలకాలంలో పట్టణవాసుల నుంచి పలు ఫిర్యాదులొచ్చిన నేపథ్యంలో మంగళవారం కమిషనర్ ఎస్‌ఏపీ తాగునీటి పథకాన్ని పరిశీలించారు. ఫిల్టర్ బెడ్లు, క్లోరినేషన్, నీటి సరఫరా, ఇతర పరిస్థితులను పరిశీలించిన కమిషనర్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. - న్యూస్‌టుడే, దర్శి

దర్శి కేవీకేలో ధ్రువపత్రాలు అందుకున్న వారితో గుంటూరు లాం సహ పరిశోధన సంచాలకులు డా.దుర్గాప్రసాద్ తదితరులు

రైతుల ప్రయోజనమే లక్ష్యం

దర్శి, న్యూస్‌టుడే: రైతుల ప్రయోజనమే లక్ష్యంగా వ్యాపారం చేయాలని గుంటూరు లాం సహ పరిశోధన సంచాలకులు డా.దుర్గాప్రసాద్ అన్నారు. దర్శి కేవీకేలో 'దేశీ' కార్యక్రమంలో భాగంగా కోర్సు పూర్తి చేసిన 2024-25 బృందానికి ధ్రువపత్రాలు అందజేయటంతో పాటు 2025-26 బ్యాచ్‌కు మంగళవారం స్వాగతం పలికారు. కేవీకే కోఆర్డినేటర్ డా.రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రైతులకు పంటల సాగు, సస్యరక్షణ చర్యలపై అవగాహన పెంచటంతో పాటు మంచి దిగుబడులు వచ్చేలా సేవలు చేయాలన్నారు. కార్యక్రమంలో దోర్నాల మండల పరిధిలోని గిరిజన రైతులకు స్ప్రేయర్స్, టార్పాలిన్ పట్టలు, కోడి పిల్లలను అందజేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రవీంద్రబాబు, వెంకటేశ్వరరెడ్డి, మానస, ఏడీఏ బాలాజీనాయక్, ఇతరులు పాల్గొన్నారు.

నాణ్యమైన మొక్కలతో మంచి దిగుబడులు

మొక్కలు పరిశీలిస్తున్న ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.ధనుంజయరావు

దర్శి, న్యూస్‌టుడే: ఉద్యాన పంటలకు సంబంధించిన నర్సరీలను బలోపేతం చేసి నాణ్యమైన మొక్కలను రైతులకు అందించడం వల్ల మంచి దిగుబడులు సాధించొచ్చని వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.కె.ధనుంజయరావు అన్నారు. మంగళవారం దర్శి ఉద్యాన పరిశోధనా స్థానాన్ని ఆయన సందర్శించారు. నిమ్మ, బత్తాయి, మామిడి, కూరగాయల పంటలపై జరుగుతున్న పరిశోధనలను పరిశీలించి, మెరుగైన ఫలితాల కోసం శాస్త్రవేత్తలకు తగు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటల సాగు, రైతులకు అవగాహనతో పాటు వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తగు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పరిశోధనాస్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.ఎం.రవీంద్రబాబు, ఇతరులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో వసతిగృహం తనిఖీ

వివరాలు తెలుసుకుంటున్న డీఈవో శ్రీనివాస్

బల్లికురవ, న్యూస్‌టుడే: స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో నూతనంగా నిర్మించిన 'బి' గ్రేడ్ వసతిగృహాన్ని మంగళవారం బాపట్ల డీఈవో శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ అందుతున్న సదుపాయాల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. మెనూ పరిశీలించారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, రమేష్‌బాబు, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి గ్రామ సామాజిక తనిఖీలు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీలో జరిగిన పనులపై బుధవారం నుంచి గ్రామ సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఆర్‌పీ మల్లికార్జునరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024- 2025 సంవత్సరానికి సంబంధించి 17వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం జరుగుతుందన్నారు. తనిఖీ సమయంలో డీఆర్‌పీ, సిబ్బందికి క్షేత్ర, సాంకేతిక సహాయకులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏపీవోలు నాగరాజు, వెంకట్రావు, ఈసీ శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌ఆర్‌పీ మల్లికార్జునరావు, పక్కన అధికారులు

రైతులతో మాట్లాడుతున్న ఏవో ప్రసాదరావు

విచక్షణారహితంగా యూరియా వాడొద్దు

అవీ.. ఇవీ.. అన్నీ..

తాళ్లూరు, న్యూస్‌టుడే : పాడి పరిశ్రమ నిమిత్తం పెంచే పశుగ్రాసాల్లో యూరియాను విచక్షణా రహితంగా వాడొద్దని ఏఓ ప్రసాదరావు హెచ్చరించారు. మోతాదు ప్రకారం వాడాలని సూచించారు. మండలంలోని నాగంబొట్లపాలెంలో మంగళవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో పాల్గొని రైతులకు సూచనలు చేశారు. వివిధ రకాల గడ్డిజాతులు సుమారు పదివేల ఎకరాల్లో సాగులో ఉన్నాయన్నారు. నాణ్యమైనవి పశువులకు మేతగా వేస్తే అవి ఆరోగ్యంగా ఉంటాయన్నారు. పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

టిడ్కో అధికారుల నివేదిక..

అద్దంకి, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో అద్దంకిని 'ఏ' గ్రేడులో నిలిపినందుకు గాను మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి సత్కరించారు. అనంతరం టిడ్కో అధికారులు మంత్రి రవికుమార్‌ను కలిసి నివేదిక అందించారు. మొత్తం 960 ఇళ్లకు మెరుగులు దిద్దుతున్నామని, జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేసి లబ్దిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఏఈ నాగేశ్వరరావు తెలిపారు. తాను ఒకసారి పరిశీలిస్తానని మంత్రి వారితో చెప్పారు.

యూటీఎఫ్ నాయకుల వినతి...

అద్దంకి, న్యూస్‌టుడే : బుధవారం నుంచి జరగనున్న బడ్జెట్ సమావేశాలలో తగిన నిధులు కేటాయించాలని కోరుతూ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు మంత్రి రవికుమార్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం 'ఊరి బడిని కాపాడుకుందాం' అంటూ ముద్రించిన గోడపత్రాలను మంత్రికి కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వై.వెంకట్రావు, జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగన్నాథం బాబూరావు, బీవీ రత్నం, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నాయకుడు ఇడమకంటి మృతి

తాళ్లూరు, న్యూస్‌టుడే : తాళ్లూరులో మంగళవారం తాళ్లూరు మండల తెదేపా ప్రధాన నాయకుడు ఇడమకంటి శ్రీనివాసరెడ్డి (45) మృతి చెందారు. వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయాన్నే పొలానికి వెళ్లి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే మెరుగైన చికిత్స కోసం ఒంగోలుకు తరలిస్తుండగా మార్గంమధ్యంలో ప్రాణాలు కోల్పోయారు. దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త కడియాల లలిత్‌సాగర్ మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఎంపీ మాగుంట, మాజీ ఎమ్మెల్యేలు పాపారావు, బీసీ హెచ్.గరటయ్య, దర్శి నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్.పిచ్చయ్య, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా తెదేపా నాయకులు బెజవాడ సురేష్‌రెడ్డి తదితరులు సంతాపాన్ని తెలిపారు.

లారీ ఢీకొని మహిళకు గాయాలు

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే : శింగరకొండ అభయాంజనేయ స్వామి విగ్రహం సమీపంలో లారీ ఢీకొని మహిళకు గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. నామ్ రహదారిపై అద్దంకి పట్టణం వైపు ప్రయాణిస్తున్న లారీ ఓ మహిళను ఢీకొట్టింది. గాయాలైన ఆమెను ప్రత్యేక వాహనంలో ఒంగోలు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

రహదారుల పనుల పరుగు

వెంపరాల(అద్దంకి), న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం చొరవతో ఒక్కో రహదారి రాచబాటలా మారుతోంది. వెంపరాల-మైలవరం రోడ్డుతో పాటు జె.పంగులూరు మండలంలోని కొండమూరు-ముప్పవరం రోడ్ల నిర్మాణం పూర్తవడంతో రవాణా కష్టాలు దూరం కానున్నాయి. అద్దంకి మండలంలోని నామ్ రహదారి నుంచి వెంపరాల, ఉప్పలపాడు, మైలవరం, ఏలేశ్వరపాలెం వరకు సుమారు 10.2 కి.మీ. నిడివిన బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయింది. ఈ రహదారి నిర్మాణానికి గత ఏడాది అక్టోబరులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం నాబార్డు నిధులు రూ.5.10 కోట్లు మంజూరు చేశారు. ఇటీవల బీటీ నిర్మాణం పూర్తయింది. వాస్తవానికి 2014లోనే ఈ రహదారి మరమ్మతులకు గురైంది. 2019 మార్చి నెలలో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. తదనంతరం వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇది కాస్తా అటకెక్కింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రోడ్డును పూర్తిచేశారు.

వెంపరాల-మైలవరం రహదారి ఇలా

ఎట్టకేలకు మహర్దశ..

జె.పంగులూరు : కూటమి ప్రభుత్వం రాకతో గ్రామీణ రోడ్లు గాడిన పడుతున్నాయి. గత వైకాపా పాలనలో వీటిని నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గుంతల రోడ్లపై అదుపుతప్పి పడి పలువురు గాయాల పాలయ్యారు. ఈ నేపథ్యంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ గ్రామీణ రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించారు. అందులో భాగంగా మండలంలోని కొండమూరు నుంచి ముప్పవరం పెట్రోల్ బంకు వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. గతేడాది సెప్టెంబరులో పనులు ప్రారంభించారు. శరవేగంగా పనులుచేసి మంగళవారం బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. దీంతో గత దశాబ్ద కాలంగా గుంతల రోడ్డుతో పడిన కష్టాల నుంచి స్థానికులు గట్టెక్కనున్నారు.

కొండమూరు-ముప్పవరం రోడ్డు పనులు

(c) eenadu

ఒంగోలు

• ఒంగోలు • సంతనూతలపాడు

పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం

ఈనాడు మీ తోడు

చీమకుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని ఆర్‌ఎల్‌పురం జడ్పీఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గ్రానైట్ యజమానుల సంఘం అధ్యక్షులు శిద్దా సుధీర్ కుమార్ సమకూర్చిన అల్పాహారాన్ని గోల్డెన్ గ్రానైట్స్ మేనేజర్ ఏ.గిరిబాబు తదితరులు పంపిణీ చేశారు. మండలంలోని పలు పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 'ఈనాడు' చొరవతో దాతల ద్వారా అల్పాహారం పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఆర్‌ఎల్‌పురం పాఠశాల విద్యార్థులకు రానున్న 35 రోజుల పాటు అల్పాహారం అందజేసేందుకు సుధీర్‌కుమార్ ముందుకు వచ్చారు. ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్.పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అల్పాహార పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో గిరిబాబు, గోల్డెన్ గ్రానైట్స్ ప్రతినిధి మండవ శ్రీనివాసరావు, చీమకుర్తి గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సంఘం అధ్యక్షుడు కాట్రగడ్డ రమణయ్యలు మాట్లాడుతూ పది విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేస్తామన్నారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యాయులు వాకా వెంకటేశ్వర రెడ్డి, కరిచేటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎల్‌పురం విద్యార్థులకు బిస్కెట్‌ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న గిరిబాబు తదితరులు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మరమ్మతుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని కోర్టు సెంటర్, శ్రీగిరి కొండ, ఆర్పీ రోడ్డు, జమ్మిచెట్టు బజారు, సాయిబాబా గుడి, గద్దలగుంట, ట్రాఫిక్ పోలీసుస్టేషన్ తదితర ప్రాంతాల్లో బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ పాండు రంగారావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?: ఒంగోలు భాగ్యనగర్ మూడోలైన్ వాటర్ ట్యాంకు ఎదుటి వీధి ప్రారంభంలో ఇటీవల పైపులైన్ రిపేరుకు గుంత తవ్వి పూడ్చలేదు. ఆ ప్రాంతంలో కుళాయిలకు తాగునీరు సరిగా రావడం లేదు. –ఈశ్వరరావు, స్థానికుడు

✓: వాటర్‌వర్క్స్ సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం. –ఏసయ్య, మున్సిపల్ ఇంజినీర్

?: మంగమూరురోడ్డు నుంచి సమతానగర్‌కు వెళ్లే కాలువకట్ట రోడ్డులో కల్వర్టుకు పడమర వైపు వీధిదీపం వెలగటం లేదు.
–కోటేశ్వరరావు, స్థానికుడు

✓: సిబ్బందిని పంపించి వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. –ఏసయ్య,మున్సిపల్ ఇంజినీర్

?: ఒంగోలు నగరంలోని సీతారామపురంలో వేప చెట్టు అమ్మవారి గుడి రోడ్డులో కొత్త స్తంభాలు వేశారు. వాటికి వీధి దీపాలు ఏర్పాటు చేయలేదు. దీంతో రోడ్డులో పోవాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. –మధు, స్థానికుడు

✓: వెంటనే పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
–ఏసయ్య, మున్సిపల్ ఇంజినీర్
–న్యూస్‌టుడే, ఒంగోలు నగరం, ఒంగోలు కర్నూలు రోడ్డు

133 అంశాలకు ఆమోదం

• ట్రంకు రోడ్డు విస్తరణలో నష్టపోయే వారికి టీడీఆర్ బాండ్లు
• నగరపాలక కౌన్సిల్ సమావేశంలో పలు తీర్మానాలు

కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే:

ట్రంక్‌రోడ్డు విస్తరణకు సంబంధించి నష్టపోయే దుకాణదారులకు టీడీఆర్ బాండ్లు ఇచ్చేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో 134 అంశాలపై చర్చ జరగ్గా ఒకటి మినహా అన్నింటినీ ఆమోదించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రధానంగా ట్రంక్‌రోడ్డు విస్తరణపై సభ్యులు సందేహాలు లేవనెత్తగా కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ అధికారులు వివరణ ఇచ్చారు. మొత్తం 247 మంది దీనివల్ల నష్టపోతుండగా వారికి రూ.15 కోట్లు పరిహారం చెల్లించాల్సి ఉంటుందని అంచనావేశారు. టీడీఆర్ బాండ్లకు 77 మంది ఆమోదం తెలిపారు. దీంతో ముందుగా టీడీఆర్ బాండ్లు ఇవ్వడానికి తీర్మానించారు. పాత మార్కెట్ స్థలంలో పీపీపీ పద్ధతిలో దుకాణ సముదాయం నిర్మించడానికి దరఖాస్తుదారులు ఇచ్చిన ప్రతిపాదనలను ఆమోదించకుండా వాయిదా వేశారు. దీనిపై సమగ్రంగా చర్చించాలని నిర్ణయించారు. ముస్లిం షాదీఖానాను నగరపాలక సంస్థ నిర్వహించేలా నిర్ణీత అద్దెలను ప్రతిపాదిస్తూ చేసిన తీర్మానాన్ని ఆమోదించారు. కుక్కల బెడద వల్ల తాను స్వయంగా ఇబ్బంది పడిన విషయాన్ని కార్పొరేటర్ బి.నర్సయ్య వివరించారు. కుళాయిల్లో కలుషిత నీరు వస్తుందని సమస్య పరిష్కరించాలని కార్పొరేటర్ మస్తానమ్మ కోరారు. కొత్తమార్కెట్ నిర్మాణానికి సంబంధించి మార్కెటింగ్ శాఖకు చెల్లించాల్సిన బకాయిల గురించి ఈదర సురేష్‌బాబు వివరణ కోరారు. డిప్యూటీ మేయర్లు వేమూరి సూర్యనారాయణ, వెలనాటి మాధవరావు, కార్పొరేటర్లు దాచర్ల వెంకటరమణయ్య, టి.రవితేజ, అంబూరి శ్రీనివాస్, మలగా రమేష్, శాండిల్య, చింతపల్లి గోపి వివిధ అంశాలపై మాట్లాడారు.

ప్రతి డివిజన్‌కొక సామాజిక భవనం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని ప్రతి డివిజన్‌కు ఒక కమ్యూనిటీ హాలు నిర్మించాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. మంగళవారం కౌన్సిల్ సమావేశంలో నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. రూ.20 లక్షల వ్యయంతో సుమారు 150 మంది కూర్చొనే విధంగా కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని, దీనివల్ల పేదవర్గాల వారు చిన్న శుభకార్యాలు చేసుకోడానికి వీలు కలుగుతుందన్నారు. నగరంలో ప్రస్తుతం 21 పార్కులున్నాయని, కొత్తగా మరో రెండు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికోసం మినరల్ ఫండ్ నుంచి నిధులు ఇవ్వడానికి కలెక్టర్ అంగీకరించారన్నారు. ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్ ద్వారా ఇప్పటికి రూ.14 కోట్లు ఆదాయం వచ్చిందని, అనధికారిక కట్టడాలు, ప్లాట్ దారులు వెంటనే క్రమబద్ధీకరించుకోవాలన్నారు. మళ్లీ ఈ అవకాశం రాదని స్పష్టం చేశారు. అమృత్-2 కింద రూ.484 కోట్ల వ్యయంతో పైపులైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, ఫిల్టరేషన్ ప్లాంటు, మురుగునీటి శుద్ధి కేంద్రం పనులు త్వరలో ప్రారంభిస్తారన్నారు. అప్పుడు పాతపైపు లైన్లు తొలగించేందుకు రోడ్లు పగలగొట్టక తప్పదని, ప్రజలు సహకరించాలన్నారు. వీధి వ్యాపారుల కోసం స్మార్ట్ ఫుడ్ సెంటర్‌ను ఒకటో వేసవి చెరువు, పాత బైపాస్ పక్కన స్థలంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ద్వారా మినీ స్టేడియం అభివృద్ధికి రూ.1.70 కోట్లు, రంగారాయుడు చెరువు వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి రూ.74 లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణానికి ఏసీబీ కార్యాలయం సమీపంలో స్థలం కేటాయించడానికి ఆమోదం తెలుపుతూ కౌన్సిల్ తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశం అనంతరం అభివృద్ధిలో నగరం ఏ గ్రేడ్ సాధించినందుకు ఎమ్మెల్యే దామచర్లను, బీపీఎస్, ఎల్‌ఆర్‌ఎస్‌లో రాష్ట్రంలో ముందంజలో ఉన్నందుకు కమిషనర్‌ను మేయర్, కార్పొరేటర్లు సత్కరించారు.



ఎమ్మెల్యే దామచర్లను సత్కరిస్తున్న మేయర్, కౌన్సిలర్లు

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

చీమకుర్తి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు, బాలింతలు, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు యు.లక్ష్మీరెడ్డి సూచించారు. చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరిజన గురుకుల పాఠశాల, మండలంలోని యర్రగుడిపాడు అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుద్ధజల కేంద్రం పరిసరాలను శుభ్రం చేయాలని సూచించారు. గిరిజన బాలుర గురుకులంలో వంట గది, భోజన శాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. యర్రగుడిపాడులో ఓ అంగన్‌వాడీ కేంద్రం మూత వేసి ఉండటం, మరో కేంద్రంలో చిన్నారులకు భోజనం సిద్ధం చేయక పోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారిణి ఎస్.పద్మశ్రీ, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మానాయక్, ఒంగోలు డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వర్, ఎంఈవో శివాజి తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆహారాన్ని రుచి చూస్తున్న లక్ష్మీరెడ్డి

ఎంపీడీవోకు సన్మానం

మద్దిపాడు, న్యూస్‌టుడే: ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో మద్దిపాడు ఎంపీడీవో వల్లపనేని జ్యోతి అసిస్టెంట్ ట్రెజరీ అధికారిగా ఎంపికయ్యారు. ఆమెను మంగళవారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో ఏపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణ, రామిరెడ్డిల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరో ఉద్యోగానికి ఎంపికకావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఈమని శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జ్యోతిని సత్కరిస్తున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

ఇక్కడ కాస్త చూసి వెళ్లాల్సిందే!

ఇది కొత్తపట్నం రహదారిలోని కొప్పోలు యూనియన్ బ్యాంకు ఎదురుగా ఉన్న రోడ్డు పరిస్థితి. ఇక్కడ రహదారంతా గుంతలు పడటంతో రాకపోకల సమయంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పగటిపూట కాస్త గోతులు కనిపిస్తున్నా.. రాత్రి సమయాల్లో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

కొత్తపట్నం.. సేంద్రియ సాగుకు నిలయం

న్యూస్‌టుడే, కొత్తపట్నం

రోజురోజుకూ పెరుగుతున్న ఎరువులు, పురుగుమందుల ధరలు.. దీంతో రైతులపై పెట్టుబడి ఖర్చుల భారం.. ఫలితంగా అన్నదాతల చూపు ప్రకృతి సాగువైపు మళ్లుతోంది.

వ్యవసాయంలో ఆదాయం రావాలంటే పెట్టుబడులు తగ్గించుకుంటే తప్ప వీలుపడదు. దీనికి తోడు ప్రకృతి విపత్తులు, కరవు పరిస్థితులు వెంటాడుతుంటాయి. ఇలాంటి తరుణంలో కొందరు రైతులు ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందుకు ఒంగోలు నియోజకవర్గంలోని కొత్తపట్నం మండలం నిలయంగా మారింది.

ఏటీఎం, ఏగ్రేడ్ పద్ధతిలో..

మండల కేంద్రం కొత్తపట్నం, రంగాయపాలెం, గమళ్లపాలెం, రాజుపాలెం, వజ్జిరెడ్డిపాలెం, పాదర్తి, మోటుమాల, గుండమాల, ఈతముక్కల, మడనూరు, సంకువారి గుంట, ఆలూరు, అట్లూరు, కె.పల్లెపాలెం, గాడెపాలెం, పిన్నింటివారిపాలెం గ్రామాల్లో రైతులు అధికంగా సేంద్రియ సాగు చేస్తున్నారు. ప్రస్తుతం మండలంలో 3,100 ఎకరాల్లో 2,700 మంది రైతులు సాగుచేస్తున్నారు. రైతులు భూమిని రెండు విధాలుగా విభజించి ఏటీఎం, ఏగ్రేడ్ పద్ధతిలో వేరుశనగ 1,150 ఎకరాలు, వరి 500, చామగడ్డ 450, శనగ 350, మిర్చి 140, వంగ 10, ఆకుకూరలు 100 ఎకరాల్లో పండిస్తున్నారు. 30 ఎకరాల్లో బంతి, మల్లి తదితర పూలు సాగు చేస్తున్నారు. వీటితోపాటు మరికొన్ని పంటలను సైతం ప్రకృతి సాగు విధానంలోనే పండిస్తున్నారు.

గాడెపాలెంలో ఒకే పొలంలో వేసిన శనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలు

కషాయాలు సొంతంగానే తయారుకునేలా..

ప్రకృతి వ్యవసాయ విభాగం ద్వారా గ్రామ సంఘాలు ఏర్పాటు చేసి, ఒక ఐసీఆర్పీని నియమించి రైతులకు సూచనలు ఇస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూచనల మేరకు కషాయాలు, ద్రావణాలు సొంతగా పొలంలోనే తయారు చేసుకొని పంటలపై పిచికారీ చేయిస్తుంటారు. సేంద్రియ ఉత్పత్తులకు మార్కెట్‌లో డిమాండు ఉండడంతో ఒంగోలు తరలించి విక్రయిస్తున్నారు.

మణిపాల్ క్లినిక్



ఇప్పుడు
మన ఒంగోలులో
మణిపాల్ హాస్పిటల్ విజయవాడ
నుండి
కాలేయ & జీర్ణకోశ వ్యాధుల
ప్రముఖ వైద్య నిపుణులు
డా॥ బత్తిని రాజేష్
Consultant - Medical Gastroenterologist
ప్రతి నెల 2వ & 4వ శుక్రవారం మ॥ 2.00గం॥ల - సా॥ 4.00గం॥ వరకు అందుబాటులో ఉంటారు.
శాంతి నర్సింగ్ హోమ్
సుందరయ్యభవన్ రోడ్, ఒంగోలు. ✆ 70933 52666
మణిపాల్ హాస్పిటల్ విజయవాడ
వారధి దగ్గర, తాడేపల్లి - 522 501
ఫోన్: 08645 669966
https://www.manipalhospitals.com/vijayawada/
manipalhospitals
LIFE'S ON

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

పేర్నమిట్ట(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: మహిళలు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రమేష్ పేర్కొన్నారు. మంగళవారం పేర్నమిట్టలో పొదుపు సంఘాల మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాతాదారులు తప్పనిసరిగా బ్యాంకుల్లో ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరికి పడితే వారికి ఓటీపీలు చెప్పకూడదని సూచించారు. తెలియని యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రూడ్ సెట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లీడ్ బ్యాంక్ మేనేజర్ రమేష్

కేంద్ర నిర్ణయంతో పొగాకు రైతులకు మేలు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: పొగాకుపై ఎక్సైజ్ సుంకం తగ్గించడంపై రైతు నాయకులు బొడ్డపాటి బ్రహ్మయ్య, ఆళ్ల సుబ్బారావులు హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల వేలం కేంద్రాల్లో ధరలు మెరుగుపడి గిట్టుబాటు ధరలు వస్తాయన్నారు. పొగాకు రైతుల పరిరక్షణకు తోడ్పడిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. విదేశీ పొగాకును భారత మార్కెట్‌లోకి ప్రవేశించకుండా తీసుకున్న నిర్ణయం రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

బీచ్ ఫెస్టివల్ రీల్ ఆవిష్కరణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 14, 15 తేదీల్లో సింగరాయకొండ మండలం పాకల బీచ్‌లో నిర్వహించనున్న ఫెస్టివల్ నిర్వహణకు సంబంధించిన ప్రమోషన్ రీల్‌ను స్థానిక అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం రాత్రి అట్టహాసంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ.. చరిత్రలో నిలిచిపోయే స్థాయిలో నిర్వహించే ఈ ఉత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొనాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, నగర కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం ఇంటి పన్ను వసూలు తప్పనిసరి

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై క్షేత్రస్థాయిలో మండలంలోని పోతవరం, నిడమానూరు గ్రామాలను ఎంపీడీవో తేళ్ల రవికుమార్ మంగళవారం సందర్శించారు. సచివాలయ సిబ్బంది హాజరు, పనితీరు, రికార్డులను పరిశీలించారు. ఇంటి పన్ను చెల్లింపులు, పారిశుద్ధ్య పనులు, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షర ఆంధ్ర తదితర అంశాలపై సిబ్బందితో సమీక్షించారు. ఈ నెల 15వ తేదీ లోపు ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఒంగోలు రంగారాయుడు చెరువు పరిసర ప్రాంతంలో ప్రజలకు మరింత అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతోపాటు, అభివృద్ధి చేయాలని వాకర్స్ అండ్ జిమ్‌మేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ పి.రాజాబాబును కోరారు. వాకర్స్ సంఘం ప్రతినిధులు స్థానిక ప్రకాశం భవన్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వ్యాయామం నిమిత్తం పబ్లిక్ జిమ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పి.మల్లికార్జునరావు, ఏలూరి కొండలరావు, దాసరి పేరయ్య, లక్ష్మణరావు, భారతి తదితరులు పాల్గొన్నారు.

డైట్ కళాశాలలో వైద్య శిబిరం

మైనంపాడు(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: మైనంపాడు డైట్ కళాశాల్లో ఛాత్రోపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బందికి మంగళవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. సుధా డెంటల్ క్లినిక్ ఒంగోలుకు చెందిన వైద్యులు, స్మార్ట్ విజన్ ఐ ఆసుపత్రి వైద్యులు కె.అవినాష్, సుధారాణి, సందీప్‌లు నేత్ర, దంత పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు.

కళాసేవకు పురస్కారం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: భారత్ రంగ్ మహోత్సవ్ అంతర్జాతీయ నాటకోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరులోని విజ్ఞాన మందిరంలో అయిదు రోజులుగా జరుగుతున్న కార్యక్రమాల్లో కళా రంగానికి విశిష్ట సేవలు అందించిన కొప్పోలుకు చెందిన కాట్రగడ్డ రఘుపతికి సోమవారం రాత్రి పురస్కారం అందజేశారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే పుల్లారావు, ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, కొయ్యలపాడు, బసినేనిపల్లి కాపురస్తుడు శ్రీ దాసరి రంగయ్య గారి కుమారుడు వెంకటేశ్వర్లు అనువారు మాకు యిచ్చిన సమాచారము మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

లోగా తే.21.12.2022దిన క్రింది షెడ్యూలు దాఖలాస్థిని శ్రీ గోగినేని వెంకటశేషయ్య గారి భార్య సరోజని గారి వద్ద శ్రీ తీమార ధర్మరావు గారి భార్య శ్రీమతి ప్రమీల కొనుగోలు చేసి సంతనూతలపాడు స.రి. వారి ఆఫీసులో దస్తావేజు నెం. 5741/2022రుగా రిజిష్టరు పొంది, వారి స్వాధీనానుభవములో కలిగి నిర్వివాదముగా అనుభవించుచు ఆమె అవసరముల నిమిత్తం మా క్లయింటుకు విక్రయించుటకు ఖరారుపడియున్నారు. క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థికి సంబంధించి శ్రీ గోగినేని వెంకటశేషయ్య గారి భార్య సరోజని గారి పేరున గల ఒరిజినల్ రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 1106/2014రు ఆమె వద్ద పోయినది. అని మా క్లయింటుకు తెలిపియున్నారు. సదరు అగ్రిమెంటు షరతుల ప్రకారం మా క్లయింటు పై వారి వద్ద నుండి విక్రయ దస్తావేజు పొందుటకు సిద్ధంగా ఉండియున్నారు. కనుక క్రింది షెడ్యూలు దాఖలాస్థిపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములుగానీ, ఆక్షేపణలుగానీ, హక్కులు గానీ, తాకట్లుగానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన పదిహేను (15) రోజులు లోపల వ్రాతపూర్వకమైన ఆధారములతో క్రింది అడ్రసుకు తెలియపరచవలెను. లేనియెడల సదరాస్థి నిర్వివాదమైన ఆస్థియని ధృవపరచుకొని మా క్లయింటు వారి పేరుతో గానీ, వారి స్థానీయుల పేరుతో గానీ విక్రయపత్రం పొందగలరు. దరిమిలా సదరాస్థిపై ఎటువంటి ఆక్షేపణలు వచ్చిన యెడల అట్టివి చెల్లనేరవు మరియు మా క్లయింటు హక్కులను బద్ధపరచజాలవు అని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా - సంతనూతలపాడు స.రి. యిలాకా - ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్‌లో చేరిన పేర్నమిట్ట గ్రామ స.నెం.133రులో ప్లాటు నెం. 174రులో 300చ.గలులో పడమరవైపు 128.88 చగల స్థలముకు హద్దులు. **తూర్పు:** ప్లాటు నెం. 174రులో నిల్వ స్థలము. **దక్షిణం:** ప్లాటు నెం. 173రు. **పడమర:** ప్లాటు నెం. 175రు. **ఉత్తరం:** 30 అ.లు వెడల్పు గల రోడ్డు.

సం/- బొడ్డురామలింగం, బోడపాటి శ్రీనివాసరావు
అడ్వకేట్స్, డోరునెం. 8-513/జి1, బృందావన్‌నగర్, శ్రీసాయి ఎన్‌క్లేవ్, ఒంగోలు. ఫోన్: 9866588599
స్థలం: ఒంగోలు
తేది: 10.02.2026

జాతీయ రహదారిపై వ్యాన్ బోల్తా

మద్దిపాడు, న్యూస్‌టుడే: గ్రీన్ మ్యాట్‌లు తరలిస్తున్న మినీ వ్యాన్ బోల్తా పడిన సంఘటన మంగళవారం ఉదయం మండలంలోని వెంకటరాజుపాలెం 16వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు వైపు నుంచి ఒంగోలు వస్తున్న ఈ వాహనం వెంకటరాజుపాలెం బస్టాండ్ వద్ద టైర్ పగిలిపోయి అదుపు తప్పింది. ఈ ఘటనలో వ్యాన్‌లోపల ఉన్న వ్యక్తులకు స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు వారిరువురిని వైద్యశాలకు తరలించారు. హైవే జేసీబీ సహకారంతో వ్యాన్‌ను పక్కకు తీశారు.



వెంకటరాజుపాలెం వద్ద రోడ్డుపై వ్యాన్

పర్యాటకం.. హామీలకే పరిమితం

'సహజ సిద్ధంగా కొండల మధ్య అన్ని అనుకూలతలతో ఉన్న రామతీర్థం జలాశయం ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు చేపడతాం'. ఇక్కడి ప్రాజెక్టును సందర్శించిన సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తరచూ చెప్పే మాటలివి. ఆ దిశగా అడుగులు మాత్రం ముందుకు పడడం లేదు
–న్యూస్‌టుడే, చీమకుర్తి

రామతీర్థం జలాశయం

ప్రకృతి రమణీయత.. ఆధ్యాత్మికత

చీమకుర్తి మండలంలో నల్ల, ఎర్ర కొండల మధ్య సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో రామతీర్థం జలాశయం ఏడాది పొడవునా నీటితో కళకళలాడుతుంది. బోటు షికారుకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. జలాశయం దక్షిణం వైపు ఉద్యానవనం ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయి. చెంతనే దక్షిణ కాశీగా పేరొందిన రామతీర్థం పుణ్యక్షేత్రం ఉంది. ఈ క్షేత్రం పలు దేవాలయాల సమ్మేళనంగా అలరారుతోంది. క్షేత్రానికి ఆనుకొని ట్రెక్కింగ్‌కు ఎంతో అనుకూలంగా చీమకుర్తి కొండలు ఉన్నాయి. రామతీర్థం కూడలి నుంచి క్షేత్రానికి, అక్కడ నుంచి జలాశయానికి వెళ్లే మార్గంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గెలాక్సీ గ్రానైట్ గనులు ఉన్నాయి. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ)కి చెందిన భూముల్లోనూ క్వారీయింగ్ జరుగుతున్న నేపథ్యంలో పర్యాటకులకు వీటిని వీక్షించే అవకాశం కల్పించవచ్చు. సహజ సిద్ధంగా ఇన్ని అనుకూలతలు ఉన్న రామతీర్థం ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఈ ప్రాంత ప్రజలు ఎప్పటి నుంచో కోరుతున్నారు.

అందుబాటులో పంచాయతీ నిధులు..

రాష్ట్రంలో అత్యధిక ఆదాయ వనరుల వచ్చే జాబితాలో ఉన్న ఆర్‌ఎల్‌పురం పంచాయతీలో రూ.20 కోట్లకుపైగా నిధులు కొన్ని సంవత్సరాలుగా మూలుగుతున్నాయి. వీటితో జలాశయం వరకు సుందరంగా రహదారిని నిర్మించవచ్చు. డీఎంఎఫ్ నిధులు అందుబాటులో ఉన్నాయి. ఏపీఎండీసీ సంస్థ వద్ద మౌలిక వసతుల కల్పనా నిధులు రూ.10 కోట్లకు పైగానే ఉన్నాయి. ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయింపు చేయకుండానే రామతీర్థం ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు ఆర్థిక వెసులుబాటు ఉన్న నేపథ్యంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ విషయమై దృష్టి సారించాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. గ్రానైట్ అనుబంధ పరిశ్రమల నుంచి వచ్చే దుమ్ము, ధూళి నుంచి కాస్తంత ఉపశమనం పొందే దిశగా రిజర్వాయర్ ప్రాంతాన్ని పర్యాటక ధామంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అమృతమూర్తికి అశ్రునివాళి
ఆప్యాయత అనురాగాలకు మారుపేరుగా
మా అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి
మా భవిష్యత్తుకు బంగారుబాటలు వేసిన
మా తండ్రి గారైన
కీ॥శే పొనుగుమాటి రమణయ్యచౌదరి గారు
తేదీ: 31-01-2026 శనివారం స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో..
పొనుగుమాటి కుటుంబసభ్యులు
పెద్దకర్మ : తేది 12-2-2026 గురువారం
ఉ॥ 10.00గంటలకు టంగుటూరుమండలంలోని
కొణిజేడు గ్రామంలోని మా స్వగృహం నందు
జరుగునని బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

అన్ని ప్రాంతాల్లో.. సమాంతర అభివృద్ధి!

'ఈనాడు'తో కలెక్టర్ హిమాన్షు శుక్లా

ఈనాడు, నెల్లూరు: 'వ్యవసాయ ఆధారిత జిల్లాలో అన్ని ప్రాంతాలను సమాంతరంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. రామాయపట్నం పోర్టు ప్రకాశం జిల్లాలో కలిసినప్పటికీ.. బీపీసీఎల్, ఇండోసోల్ సంస్థల అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు జిల్లాలో విస్తృత అవకాశాలు ఉన్నాయి. కావలి, కోవూరు మధ్యలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు సుముఖత వ్యక్తమవుతోంది. దీంతో పాటు కావలి, దుత్తలూరు జాతీయ రహదారి వెంట పరిశ్రమలు ఏర్పాటు చేసే యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో పని చేస్తున్నాం' అని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. జిల్లాలో చేస్తున్న అభివృద్ధి పనులను 'ఈనాడు'కు వివరించారు. ఆ విషయాలు వారి మాటల్లోనే..

60వేల ఎకరాల కొత్త ఆయకట్టు

వరి పండించే పొలాల గట్లపై ఆయిల్ పామ్, కొబ్బరి చెట్లు నాటుతున్నారు. ఉదయగిరి, కలిగిరి ప్రాంతాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. ఉపాధి పథకం ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. జలాశయాల్లో నీరుండటం.. ప్రభుత్వ రాయితీలతో.. 60 వేల ఎకరాల కొత్త ఆయకట్టు పెరిగింది. 2,500 ఎకరాల్లో మినుము సేద్యం పరిశీలన ఇస్తున్నాం. కలువాయి మండలంలో వినియోగించే కోడిగుడ్లను నెల్లూరు నుంచి తీసుకువెళుతున్నట్లు తెలిసింది. దీంతో సుమారు 100 గ్రామాల్లో పౌల్ట్రీ సెక్టార్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం.

అనుకూలమైన స్థలాలు ఎన్నో..

జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన స్థలాలు ఉన్నాయి. బీపీసీఎల్‌కు ఇప్పటికే 3,500 ఎకరాలు అప్పగించాం. మరో 600 ఎకరాలు పురోగతిలో ఉంది. ఇండోసోల్‌కు 4,800 ఎకరాలకు.. 1200 అప్పగించాం. క్రిస్ సిటీకి సంబంధించి ఇప్పటికే 2,500 ఎకరాల భూసేకరణ జరిగింది. ఇంకో ఎనిమిది వేల ఎకరాలు చేయాల్సి ఉంది. ఎక్కడా అవకతవకలు జరగకుండా డ్రోన్ సర్వే చేయించాం.

పరిశ్రమల ఏర్పాటుకు..

జువ్వలదిన్నె హార్బర్ పనులు మార్చి చివరికి పూర్తి చేస్తాం. ఈ ప్రాంతంలో సాగర్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటుకానున్నాయి. ఇఫ్కో సెజ్‌లోనూ పరిశ్రమలు వస్తాయి. కావలి, ఉదయగిరి మధ్యలో రూ.వేయి కోట్లతో ఓ పరిశ్రమ రాబోతోంది. ఇందుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఇదే ప్రాంతంలో మరో నాలుగు పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఇవన్నీ జరిగితే.. అన్ని ప్రాంతాల్లో సమాంతర అభివృద్ధి ఉంటుంది.

కండలేరు కాలువలో.. కష్టాల పారుదల

గత ప్రభుత్వ కాలంలో చుక్కనీరు పారని కండలేరు ఎడమ కాలువకు కూటమి ప్రభుత్వ నిర్ణయంతో జలకళ వచ్చింది. కానీ.. పొదలకూరు శివారులో కాలువ లైనింగ్ అక్కడక్కడా దెబ్బతింది. దాంతో లక్ష్యం నెరవేరడం లేదు. వెంటనే మరమ్మతులు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయకట్టు రైతులు కోరారు. – ఈనాడు, నెల్లూరు

జల్‌జీవన్.. పనులు నిలిచెన్!

అసంపూర్తిగానే ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు

రూ. 50 కోట్లు చెల్లిస్తేనే..

గాజులపాడులో నిదానంగా సాగుతున్న పనులు

ఈనాడు, నెల్లూరు: జడ్పీ, న్యూస్‌టుడే: జలజీవన్ మిషన్(జేజేఎం)ను గత ప్రభుత్వ పాపాలు వెంటాడుతున్నాయి. 2019లో అమల్లోకి తెచ్చిన ఈ పథకాన్ని.. 2024 నాటికి పూర్తి చేసి, నిరంతరాయంగా గ్రామీణ నీటి సరఫరా విభాగం ప్రణాళిక. ఆ మేరకు పనులు మొదలైనా.. గుత్తేదారులకు బిల్లులు చెల్లించని ప్రభావం నేటికీ పనులపై కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం 25 శాతం కంటే తక్కువ జరిగిన పనులను రద్దు చేసి.. పురోగతిలో ఉన్న వాటిని పూర్తి చేయాలని నిర్ణయించినా.. అనుకున్నంత వేగం కనిపించడం లేదు. నిధుల్లో 50 శాతం కేంద్రం భరిస్తుండగా.. మిగిలినవి రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతోంది. మార్గదర్శకాల ప్రకారం రూ. 5 లక్షలు, రూ. 40 లక్షలు, రూ. 2 కోట్లు, రూ. 2కోట్లపైన విలువైన విడగొట్టి టెండర్లు పిలిచి గుత్తేదారులకు అప్పగించారు. బిల్లులు వస్తాయన్న ఉద్దేశంతో.. మొదట్లో పనులు వేగంగా జరిగినా.. ఆలస్యమవడంతో పనులకు విరామం ఇచ్చారు. ప్రస్తుతం జిల్లాలో రూ. 50 కోట్ల బకాయిలు ఉన్నాయి. దీంతో గుత్తేదారులు పనులు నిలిపివేయగా.. 154 మందికి అధికారులు నోటీసులు ఇచ్చారు.

3.99 లక్షల ఇళ్లకు కనెక్షన్లు

జిల్లాలో పథకం ప్రారంభానికి ముందు 4,57,710 గృహాలు ఉండగా, ప్రస్తుతం 4,60,415కు పెరిగాయి. వీటిలో 2.33 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉండగా.. జేజేఎం ప్రారంభించిన తర్వాత 3.99 లక్షలకు పెరిగాయి. ఇంకా 61,236 ఇళ్లకు కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని చెబుతుండగా.. ప్రస్తుతం చాలా చోట్ల పనులు ఆగిపోయాయి. ఆత్మకూరు నియోజకవర్గంలో 73, సర్వేపల్లిలో 76, కావలిలో 38 పనులు నత్తనడకన సాగుతున్నాయి. కొత్త కనెక్షన్లు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

- మంజూరైన పనులు: 2033
- అంచనా విలువ: రూ.435.17 కోట్లు
- పూర్తయినవి: 1262
- విలువ: రూ.141.25 కోట్లు
- పురోగతిలో ఉన్నవి: 557
- ఇంకా ప్రారంభం కానివి: 214
- పెండింగ్ బిల్లులు: రూ.50 కోట్లు

● దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విజయభాస్కర్ మాట్లాడుతూ.. 'బిల్లుల పెండింగ్ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే వస్తాయి. క్షేత్రస్థాయిలో పనులకు ఆటంకం కలగకుండా చూస్తున్నాం. చేసేందుకు ముందుకు రాని గుత్తేదారులకు నోటీసులు ఇస్తున్నాం. వీలైనంత త్వరగా పూర్తి చేయించేందుకు కృషి చేస్తా'మన్నారు.

అదే తీరు.. ప్రజారోగ్యానికి ఎసరు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: అధికారుల ఆదేశాలంటే లెక్కేలేదు. వారి హెచ్చరికలకు విలువే లేదు. వాహనాలు పట్టుకుంటున్నా.. అదే తీరు.. ఇదీ కొందరు చేపల సాగుదారులు, కోళ్ల వ్యర్థాల సరఫరా మాఫియా తీరు. ఇష్టానుసారం చేపల చెరువుల్లో మేతగా కోళ్ల వ్యర్థాలను వేసి.. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ఒక్క బుచ్చిరెడ్డిపాళెం ప్రాంతంలోనే ఇటీవల సుమారు 46 వాహనాల వరకు పట్టుకున్నా.. ఈ దందా ఆగడం లేదు. చెన్నై, బెంగళూరు నగరాల నుంచి పెద్దఎత్తున వ్యర్థాలను జొన్నవాడ వంతెన, ముంబయి రహదారి మీదుగా జిల్లాలోకి తీసుకొచ్చి.. చేపల చెరువుల్లో మేతగా వేస్తున్నారు. బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, విడవలూరు, కోవూరు మండలాల్లో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా ఉంది. దీనిపై మండల మత్స్యశాఖ అధికారి పొట్టయ్య మాట్లాడుతూ.. వ్యర్థాలను చేపల గుంతల్లో వేస్తే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

సాయిపేట.. కడప జిల్లా అంట!



COMMUNITY, NATIVITY & DATE OF BIRTH CERTI

that the Sri/Srimathi/Kumari KUKATI SUSEELA S/o / D/o / W/o / F/o
AIPETA village / Town of Kondapuram Mandal of YSR KAPADA Dis
(Golla) (BC-D, Sl.No.33) (BC-D) Community / Caste which is recog
ucation, dt.23.09.1970 as amended from time to time.

the Sri/Srimathi/Kumari KUKATI SUSEELA is a native of Z-150 Localit
uram Mandal of YSR KADAPA District of the State Andhra Pradesh.

that the place of Birth Sri/Srimathi/Kumari KUKATI SUSEELA
Mandal of YSR KADAPA District of the State Andhra Pradesh.

the Date of Birth Sri/Srimathi/Kumari KUKATI SUSEELA is 21 Day Mar
– One Nine Six Six as per the declaration given by his/her Father/Moth
he/she studied.

Certified By

Name : MALISETT
Designation : Tah

కొందరు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం తారస్థాయికి చేరింది. అందుకు నిదర్శనం.. కొండాపురం మండలంలోని గ్రామాలను పొరుగున ఉన్న వైఎస్ఆర్ కడప జిల్లాలో కలిపివేయడమే.. ఆ మేరకు ధ్రువీకరణ పత్రాలు సైతం ఇవ్వగా.. వాటిని తీసుకున్న వారు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల మండలంలోని సాయిపేటకు చెందిన కొందరు విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. వాటిని డౌన్‌లోడ్ చేసి చూస్తే.. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అనే చోట వైఎస్ఆర్ కడప అని ఉంది. ఈ విషయమై తహసీల్దారు సురేష్‌బాబును వివరణ కోరగా.. నాలుగు రోజులుగా ఈ సమస్య తలెత్తిందని.. జిల్లా అధికారులకు సమాచారం అందించామని తెలిపారు. – నూస్‌టుడే, కొండాపురం

కలిగిరి కూడలి

మృత్యు కూడళ్లు

సూచికలు.. దీపాలు సైతం కరవు

కలిగిరి, జలదంకి, న్యూస్‌టుడే

కావలి-దుత్తలూరు జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 167బీజీ) ప్రమాదాలు పెరుగుతున్నా.. నియంత్రణ దిశగా అడుగులు పడటం లేదు. సూచికలు, విద్యుద్దీపాలు లేకపోవడం తీవ్రతను పెంచుతోంది. ముఖ్యంగా కూడళ్లలో వాహనదారులు, ప్రజలు బిక్కుబిక్కుమంటూ సాగాల్సి వస్తోంది. ఇకనైనా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

● కలిగిరి తహసీల్దారు కార్యాలయం వద్దనున్న నాలుగు రోడ్ల కూడలి ప్రమాదాలకు నిలయంగా మారింది. నెల్లూరు మార్గం.. ఈ కూడలి నుంచే ఎన్‌హెచ్ 167బీజీని కలుస్తోంది. కలిగిరి నుంచి వచ్చే వాహనాలు ఇక్కడే జాతీయ రహదారి పైకి వస్తాయి. అన్ని వైపుల నుంచి వేగంగా వచ్చే వాహనాలకు.. నెల్లూరు వైపు నుంచి వచ్చేవి మలుపులో కనిపించడం లేదు. ఆ మేరకు ఇక్కడ సూచికలు, విద్యుద్దీపాలు లేవు. దాంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

● జలదంకి నాలుగు రోడ్ల కూడలిదీ అదే పరిస్థితి. గ్రామంలోని వాహనాలతో పాటు గట్టుపల్లి, తిమ్మసముద్రం నుంచి వచ్చే వాహనాలు ఇక్కడే ఎన్‌హెచ్‌ను ఎక్కుతాయి. పశువులు సైతం రహదారి పైకి చేరుతున్నాయి. ఇక్కడా సూచికలు, దీపాలు లేక రాత్రిళ్లు గందరగోళ పరిస్థితి నెలకొంటోంది.

ఇంకా ఎక్కడెక్కడంటే..

ఎన్‌హెచ్ 167బీజీపైన.. జలదంకి, 9వ మైలు, చినక్రాక, 11వ మైలు, అయ్యప్పరెడ్డిపాలెం, కలిగిరి, జిర్రావారిపాలెం, నాగిరెడ్డిపాలెం, వింజమూరు, బ్రహ్మేశ్వరం కూడళ్లలో రద్దీ ఎక్కువగా ఉంటూ.. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

పరిశీలించి చర్యలు

ప్రధాన సెంటర్లలో.. నాలుగు లైన్ల రహదారి ఉన్న కలిగిరి, జలదంకి, వింజమూరులో త్వరలోనే విద్యుద్దీపాలు ఏర్పాటు చేస్తాం. మిగిలిన గ్రామాల కూడళ్లలో దీపాల ఏర్పాటు డీపీఆర్‌లో లేదు.

– నాగిరెడ్డి, డీఈ, ఎన్‌హెచ్

ఆట.. అనర్హతకు పెద్దపీట!

❛ ఇటీవల ఓ క్రీడకు సంబంధించి జాతీయ స్థాయి పోటీలు జరిగాయి. అర్హత లేని క్రీడాకారుడికి అవకాశం కల్పించారు. తద్వారా ధ్రువపత్రం రాగా. క్రీడా కోటాలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. ❜

❛ బృంద క్రీడల్లో కొన్ని అసోసియేషన్లు చేతివాటం ప్రదర్శిస్తున్నాయని.. అర్హత లేని వారికి అవకాశం కల్పిస్తూ.. ధ్రువపత్రాలు అందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ❜

న్యూస్‌టుడే, నెల్లూరు (క్రీడా విభాగం)

జిల్లాలో దాదాపు 30కిపైగా క్రీడా సంఘాలు ఉండగా- వీటితో పాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉంది. అండర్-14, 17 పాఠశాల స్థాయి, అండర్-19 ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఏటా జరిగే వీటి ద్వారా రాష్ట్ర స్థాయి పోటీల నిమిత్తం జిల్లా నుంచి జట్లను ఎంపిక చేస్తారు. జాతీయ స్థాయి పోటీల్లో ఓడినా.. గెలిచినా.. పాల్గొన్నాడని ఇచ్చే ధ్రువపత్రమే లక్ష్యంగా కొందరు అడ్డదారులు తొక్కుతున్నారు. ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్, సాఫ్ట్‌బాల్, హాకీ, క్రికెట్ వంటి క్రీడల్లో 8 నుంచి 11 మంది క్రీడాకారులు ఉంటారు. పోటీల్లో పాల్గొనే ముందే వారి పేర్లు, వివరాలు ఇవ్వాల్సి ఉండగా.. ఇక్కడే చక్రం తిప్పి.. తమకు కావాల్సిన పేర్లను జోడించి.. ఆడిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

స.హ.చట్టం ద్వారా కోరినా..

ఓ క్రీడకు సంబంధించి.. ఎంత మంది క్రీడాకారులకు జాతీయ స్థాయి పోటీలకు అవకాశం కల్పించారు? ఎంత మంది ఏయే స్థానాల్లో ఉన్నారు? సీనియర్లు ఎంత మంది ఆడారు? తదితర వివరాలు కావాలని ఓ క్రీడాకారుడు.. ఓ క్రీడా సంఘానికి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశారు. నెలలు గడుస్తున్నా.. వివరాలు సమర్పించలేదు. దీంతో అక్రమాలు వెలుగులోకి వస్తాయనే ఇవ్వడం లేదనే విమర్శలు నెలకొన్నాయి.

శాప్‌కు.. ఫిర్యాదు చేయొచ్చు

నకిలీ, ఒకే పేరుతో రెండు అసోసియేషన్లు ఉండటంతో.. ఇటీవల శాప్ దృష్టి పెట్టింది. గుర్తింపు రెన్యూవల్ చేసుకోవాలని సూచించింది. క్రీడా సంఘాలన్నీ వాలంటరీ ఆర్గనైజేషన్లు. వాటిపై జిల్లా క్రీడాప్రాధికార సంస్థకు అధికారం ఉండదు. బాధితులు ఉంటే.. శాప్ అధికారులకు ఫిర్యాదు చేస్తే చర్యలు ఉంటాయి.

– ఎం.పాండురంగారావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి

శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

నగరంలోని మూలాపేటలో కొలువుదీరిన శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామివారి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం రాత్రి వేద పండితులు పూజలు నిర్వహించారు. నూతన కమిటీ సభ్యులతోపాటు ఈవో వెంకట శ్రీనివాసులరెడ్డి, భక్తుల సమక్షంలో అంకురార్పణ కార్యక్రమం జరిగింది. స్థానికంగా ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత నీలకంఠేశ్వర స్వామి దేవస్థానంలో కూడా అంకురార్పణ నిర్వహించారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(సాంస్కృతికం)

ప్రసన్నుడి కోవెల.. కొత్త కళ

బ్రహ్మోత్సవాల వేళ వడివడిగా సౌకర్యాలు

బిట్రగుంట, న్యూస్‌టుడే: కొండ బిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి కొత్త హంగులు సమకూరుతుండగా- బ్రహ్మోత్సవాల సమయానికి వాటిని అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుకు సాగుతున్నారు. ఈ సారి తిరుమల తరహాలో.. నవాహ్నిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ మేరకు ఇప్పటికే కొత్త వాహనాలు సమకూరగా.. ఉభయకర్తలు సైతం సిద్ధమయ్యారు. ఇక ఈ నెల 21వ తేదీ కొండ దిగువన పుష్కరిణి, కల్యాణ మండపం, రథశాల, తూర్పు దిశలో మెట్లు, విశాలమైన రోడ్లను దాతలు, అతిథులతో ప్రారంభించేందుకు ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి, ఈవో రాధాకృష్ణ సన్నాహాలు చేస్తున్నారు.

కొత్తగా ఏర్పాటవుతున్న తూర్పు దిశ మార్గం

ప్రత్యేకతలెన్నో...

బ్రహ్మోత్సవాల్లో ఈసారి పలు ప్రత్యేకతలు ఉండనున్నాయి. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దంపతుల దాతృత్వంతో నిర్మించిన పుష్కరిణిలో స్వామి విహరించనున్నారు. అమర ఛారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ బచ్చు కృష్ణ కుమార్, సంధ్య దంపతులు నిర్మించిన కల్యాణ మండపంలో స్వామి కల్యాణోత్సవం వైభవంగా జరగనుంది. తూర్పు వైపు మెట్ల మార్గం, రాజగోపురం ప్రత్యేకతను చాటనున్నాయి. కొండకు తూర్పు దిశలో.. దిగువన నిర్మించిన రథశాల నుంచి కొత్తగా ఏర్పాటు చేసిన రోడ్డుపై రథోత్సవం జరగనుంది.

విమానాశ్రయ భూములపై గ్రామసభ

దగదర్తి, న్యూస్‌టుడే: భూసేకరణలో లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి పరిహారం అందజేస్తామని ఆర్డీవో వంశీకృష్ణ తెలిపారు. కౌరుగుంటలో విమానాశ్రయం ఏర్పాటుకు భూసేకరణపై మంగళవారం జరిగిన గ్రామసభలో పాల్గొన్నారు. గ్రామంలో 87 ఎకరాలకు 65 మందికి పరిహారం పంపిణీ చేయాల్సి ఉంది. అందులో 18 మందిని గత గ్రామసభలో గుర్తించారు. తాజాగా మరో అయిదుగురిని ఎంపిక చేశారు. సభ విషయం చివరివరకూ తెలియకపోవడంతో తక్కువ సంఖ్యలో లబ్ధిదారులు హాజరయ్యారు. దీంతో గురువారం తిరిగి ఏర్పాటుచేస్తామని ఆర్డీవో ప్రకటించారు. తహసీల్దార్ లాజరస్, ఆర్ఐ ప్రియాంక, సీనియర్ అసిస్టెంట్ శివ, వీఆర్వో బాలనాగమ్మ పాల్గొన్నారు.

ఏదీ ఆరోగ్యరక్ష?

నిలిచిన న్యాప్‌కిన్ల సరఫరా

ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల సంక్షేమాన్ని పాలకులు విస్మరించారు. బాలికలకు న్యాప్‌కిన్ల సరఫరా ఆరేళ్లకు పైగా నిలిచిపోయింది. దీంతో అనారోగ్యానికి గురవుతున్నారు. ఈవిషయమై ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం పాలకుల తీరును తప్పుబట్టింది. బాలికలకు వీటిని తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించింది.

న్యూస్‌టుడే, జలదంకి, దుత్తలూరు

జిల్లాలో మొత్తం 2,507 ప్రభుత్వ పాఠశాలలుండగా ఆరో తరగతి నుంచి పది వరకు 39,612 మంది ఉన్నారు. 2014కు ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సర్కారు పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు 'నేస్తం' పేరుతో సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఆధ్వర్యంలో ఉచితంగా న్యాప్‌కిన్లు పంపిణీ చేసింది. వీటిని ఆయా పాఠశాలల్లో మహిళా సైన్సు లేదా మిగిలిన ఉపాధ్యాయినుల ఆధ్వర్యంలో ఉంచి అవసరమైనప్పుడు విద్యార్థినులకు అందించేవారు. ఎంతో ఉపయోగపడిన ఈ పథకం రెండేళ్లకే నిధుల లేమి సాకుతో నిలిచిపోయింది. విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తరువాత అధికారంలోకి వచ్చిన తెదేపా ప్రభుత్వం 'రక్ష' పథకం పేరుతో అయిదేళ్లపాటు పంపిణీ చేసింది. నిరుపేద, మధ్యతరగతికి చెందిన విద్యార్థినులు లబ్ధి పొందారు. 2019లో అధికారం చేపట్టిన వైకాపా ఈ పథకాన్ని పూర్తిగా నిలిపివేసింది. నాటి నుంచి విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా ఈ పథకాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రభుత్వం స్పందిస్తే మేలు

పేద, మధ్య తరగతికి చెందిన విద్యార్థినులు ప్రతి నెలా న్యాప్‌కిన్లు కొనుగోలు చేయాలంటే ఆర్థికంగా ఇబ్బందిగా ఉంటుంది. అదే ప్రభుత్వం ఉచితంగా ఇస్తే విద్యార్థినులు పాఠశాలకు గైర్హాజరవకుండా వస్తారు. –మేఘన, శిరీష



కందిపప్పు ఊసేలేదు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: చౌక దుకాణాల ద్వారా కార్డుదారులకు రేషన్ బియ్యం, పంచదార మాత్రమే ఇస్తుండగా- ఏ నెలకు.. ఆ నెల కందిపప్పు కోసం పేదలకు ఎదురు చూపులే మిగులుతున్నాయి. జిల్లాలో 7,21,524 కార్డులు ఉండగా- 1513 రేషన్ డిపోల ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నారు. ప్రతి నెలా మొదటి వారం నుంచి మూడో వారం వరకు డిపోలు తెరచి.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఈ-పోస్ పరికరాలు, ఈకేవైసీ అనుసంధానంతో సరకులు అందిస్తున్నారు.

బహిరంగ మార్కెట్‌లో కిలో రూ. 140

బహిరంగ మార్కెట్‌లో కిలో కందిపప్పు రూ. 140 పలుకుతుండగా.. చౌక దుకాణాల్లో రూ. 67కే ఇచ్చే అవకాశం ఉంది. ఇందుకోసం జిల్లాకు 721 మెట్రిక్ టన్నులు అవసరం. దాంతో కార్డుదారులు ఎప్పుడిస్తారా అని ఆరా తీస్తున్నారు. వారి ప్రశ్నలకు డీలర్లు సమాధానం ఇవ్వలేక సతమతమవుతున్నారు. ప్రభుత్వం స్పందించి.. బియ్యం, పంచదారతో పాటు కందిపప్పు, గోధుమ పిండి ఇవ్వాలని కార్డుదారులు కోరుతున్నారు. దీనిపై డీఎస్వో లీలారాణి మాట్లాడుతూ.. నిల్వలు రాగానే పంపిణీ చేస్తామన్నారు.

ప్రాజెక్టును పరిశీలిస్తున్న ప్రత్యేక పోలీసుల బృందం

దస్త్రం.. దాటని భద్రత

పోలీసు విభాగం అధికారులు ప్రాజెక్టు అధికారులను వెంట పెట్టుకుని మరీ.. సందర్శించారు. దాంతో నాటి సూచనలు, వాటి తీరుతెన్నులు చర్చనీయాంశమయ్యాయి.

● దీనిపై ప్రాజెక్టు ఈఈ శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ... రక్షణకు సంబంధించి అధికారులు పరిశీలన జరిపారు. వాటికి సంబంధించిన నివేదికలు సిద్ధం చేస్తున్నారు. అనంతరం ప్రభుత్వానికి ఇస్తారు. అక్కడి నుంచి వచ్చే సూచనల మేరకు చర్యలు ఉంటాయి అన్నారు.

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఉగ్రముప్పు ఉండే జలాశయాల పరిశీలనలో భాగంగా ప్రభుత్వ బృందాలు 2002, 2014లో సోమశిల జలాశయాన్ని పరిశీలించాయి. నాడు పలు సూచనలు చేశాయి. అవేవీ ఆచరణలోకి రాలేదు. కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. తాజాగా మరోసారి రాష్ట్ర

నాడు.. జలాశయం ప్రధాన కట్టడానికి కుడి, ఎడమలు, మధ్యలో, ఉత్తర కాలువ పక్క సెక్యూరిటీ గార్డులు ఉండే షెల్టర్లు ఉన్నాయి. కాలక్రమంలో ఉన్న వారు ఉద్యోగ విరమణ చేయగా.. తిరిగి నియామకాలు జరగలేదు. దాంతో అవి ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. ప్రధాన కట్టడంపై మొదట్లో లైటింగ్ ఉన్నా.. ఆ వ్యవస్థ దెబ్బతింది. మరమ్మతులు పట్టించుకోకపోవడంతో రాత్రిళ్లు అంధకారం నెలకొంటోంది. జలాశయం వద్ద సంచరించే వారి కదలికలపై నిరంతర పర్యవేక్షణకు సీసీ కెమెరాలు తప్పనిసరి అని చెప్పినా.. ఆ స్థాయిలో నిఘా లేదు. ప్రధాన కట్టడం నిర్వహణ సిబ్బందే పూర్తి స్థాయిలో లేరు. దాంతో నాటి సూచనలు ఏవీ అమల్లోకి రాలేదు.

నేడు.. రెండు జలాశయాల వద్ద సమగ్ర నిఘా వ్యవస్థ లేదు. రాత్రుళ్లు లైటింగ్ లేదు. భద్రత నామమాత్రంగా మారింది. నిఘా పెరగాలంటే సిబ్బంది నియామకాలు తప్పనిసరి. లేదంటే రక్షణ విభాగాలకు ఆ బాధ్యతలు అప్పగించాలి. ఇక్కడ ఆ రెండూ లేవు. ప్రాజెక్టుకు వచ్చేందుకు ఆశ్రమం నుంచి ఉన్న మార్గం, చెక్‌పోస్టు మీదుగా జలాశయంపైకి ఉన్న మార్గం రెండూ దెబ్బతిని అధ్వానంగా మారాయి. జలాశయం అవసరాలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా వేగంగా వెళ్లే రహదారి వ్యవస్థ అవసరం. కానీ, ఆ పరిస్థితి లేదు. రక్షణ కట్టడాల సమస్యలు సరేసరి. ఈ పరిశీలనైనా నామమాత్రం కాకుండా చూడాల్సిన అవసరం ఉంది.

ఫీజు రీయింబర్స్‌మెంటు విడుదలతో విద్యార్థులకు ఊరట

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద విద్యార్థుల ఉన్నతికి పాటుపడుతోంది. గత విద్యాసంవత్సరం ఫీజు రీయింబర్స్‌మెంటు అందించిన ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం మొదటి విడతగా నిధులు విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1200 కోట్లు మంగళవారం విడుదల చేయడంతో జిల్లాలోని డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఊరట లభించింది. ఎస్సీ విద్యార్థులు 20వేల మంది, బీసీ విద్యార్థులు 24,298 మంది చదువుతున్నారు. బీసీ విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరానికి రూ.2,054 కోట్లు ఇవ్వగా.. మిగిలిన బకాయిలు తాజాగా విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ఎస్సీలకు 2024-25 సంవత్సరానికి రాష్ట్ర కోటా కింద 10,753 మందికి ఇటీవల రూ.12.24 కోట్లు విడుదల చేసిందని మిగిలిన మొత్తాలు త్వరలో వారి ఖాతాల్లో పడనున్నాయని ఎస్సీ వెల్ఫేర్ అధికారులు పేర్కొన్నారు.

(c) eenadu

ఉపాధికి ఊతం

జీవనోపాధి మెరుగుపరిచేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. జ్యూట్ బ్యాగ్‌ల తయారీ, టైలరింగ్‌లో శిక్షణ ఇస్తున్నారు. వెంకటాచలం, ఆత్మకూరు, డీవీ సత్రం మండలాల్లో జరుగుతున్న శిక్షణలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 45రోజులపాటు మెలకువలు నేర్పించి, అనంతరం వారికి జ్యూట్ బ్యాగ్‌ల తయారీ, టైలరింగ్ మిషన్లు పంపిణీ చేస్తారు. మంగళవారం వెంకటాచలంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్), వెంకటాచలం

అడిగితే పురోగతి.. లేకుంటే అధోగతి

మర్రిపాడు మండలం ఏపిలగుంట వద్ద ఆర్అండ్‌బీ రోడ్డు దుస్థితి

– న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ), కావలి

నిధులున్నా.. రహదారుల పనులు పూర్తి చేయడంలో ర.భ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. ఏళ్లు గడిచినా కొన్ని మండలాల్లో పనులు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. ఇదీ జిల్లాలో ఆర్ అండ్‌బీ రోడ్ల పరిస్థితి. ఇటీవల జిల్లా పరిషత్ సమావేశంలో కూడా సభ్యులు సమస్య లేవనెత్తి.. అధికారులను నిలదీసే పరిస్థితి ఏర్పడింది.

వాహనాల తాకిడి ఉన్న రహదారులను గత వైకాపా ప్రభుత్వంలో గుర్తించారు. అందులో భాగంగా స్టేట్ హైవే, హైఇంపాక్ట్ రోడ్ల పేరుతో 2024లో నెల్లూరు గ్రామీణం, ఉదయగిరి, ఆత్మకూరు, సూళ్లూరు పేట, గూడూరు నియోజకవర్గాల పరిధిలో దాదాపుగా 11 పనులను మంజూరు చేశారు. వీటికి రూ.62.40 కోట్లు విడుదలయ్యాయి. నేటికీ పనులు జరుగుతున్నాయి. ప్రధానంగా మర్రిపాడు, ఆత్మకూరు మండలాల్లోని పనులు వేగంగా జరగాల్సి ఉంది. అధికారులను ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తే పురోగతిలోనే ఉన్నాయంటూ చెప్పుకొస్తున్నారు. నందవరం- ఉదయగిరి మధ్య దాదాపుగా 25 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు గత ఏడాదిలోనే పూర్తికావాల్సి ఉంది. ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఇదే పరిస్థితి కోట, వాకాడు, ఏఎస్‌పేట, ఓజిలి, ఆత్మకూరు, మర్రిపాడు మండలాల పరిధిలో ఉంది.

నిధులు మళ్లించారని ప్రచారం

గత పాలకవర్గంలోనే మంజూరయిన పనులకు సంబంధించి వెంటనే బిల్లులు రావనే ప్రచారం సాగింది. దీంతో గుత్తేదారులు పనులు వెంటనే చేయడానికి ఆసక్తి చూపలేదని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ కారణంతో పాటు జిల్లాకు వరుసగా తుపాన్లు రావడంతో గత ప్రభుత్వంలో చేసిన కొందరికి పాత పనులకు బిల్లులు రాకపోవడం, కొంతవరకు అధికారుల నిర్లక్ష్యం ఇలా పలు కారణాలతో పనులు చేయడంలో కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇటీవల జిల్లాకు వచ్చిన ర.భశాఖ ఈఎన్‌సీ శేషు కూడా ఈ విషయమై చర్చించారు. గ్రావెల్ సరఫరాలో కూడా పలు సమస్యలు ఎదురవుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా అధికారులు స్పందించి పనులు వేగవంతం చేయాలని ప్రజలు కోరారు.

● ఈ విషయమై ర.భ ఇంజినీరింగ్ అధికారులను ఆరా తీయగా.. ఇటీవల 80 శాతానికి పైగా పనులు పూర్తిదశలో ఉన్నాయని మిగిలినవి చేస్తామని తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచ్, తిరుపతి, ఫోన్ : 83285 65422

1వ అంతస్థు, యస్ వి క్యాంపస్ బ్రాంచ్, యస్‌వి యూనివర్శిటీ అడ్మిన్ బిల్డింగ్ వెనుక, యస్ వి యూనివర్శిటీ, తిరుపతి-517502

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

విషయం : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 & 9 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకోబడినదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టిన/ఛార్జి చేయబడిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని, సంబంధిత రుణగ్రహీతల నుంచి బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయిపడిన మొత్తాన్ని ఈ దిగువ తెలిపిన విధంగా భవిష్యత్తు వడ్డీ మరియు లీగల్ ఇతర ఖర్చులతో కలిసి తిరిగి రాబట్టుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే", "అక్కడ ఏమి ఉన్నది అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అను ప్రాతిపదికపై తేది.27-02-2026 న మధ్యాహ్నం 12.00 గం.ల నుంచి 5:00 గం.ల వరకు బహిరంగ ఇ-వేలం ద్వారా సెక్యూరిటీ క్రెడిటార్ విక్రయించెదరని ప్రత్యేకించి ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

1) ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు: 1) శ్రీ దబ్బుగొట్టు శ్రీనివాసులు, తండ్రి : డి.చిన కొండయ్య, మరియు శ్రీమతి దబ్బుగొట్టు వీర కుమారి, భర్త : దబ్బుగొట్టు శ్రీనివాసులు ఇరువురి నివాసం : చిరునామా 1: డి.నెం.15-6-115, ఫ్లాట్ నెం. 202, బాలాజీ రెసిడెన్సీ, వెంకటరామపురం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-524004. చిరునామా 2: డి.నెం.15-13-536, బలరామ్ నగర్, హరనాదపురం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా - 524003.
బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.57,19,159/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఇతర చార్జీలు.
స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్, వార్డు నెం.15, జేమ్స్ గార్డెన్ ఏరియా, సమీప డి.నెం.530, ప్లాటు నెం.02 మరియు 03, క్రొత్త సర్వే నెం.207, సర్వే నెం.1576/544 వద్ద ఒక్కొక్క అంతస్తు 1947.50 చ.అ.లు విస్తీర్ణం నిర్మాణపు ఏరియాతో 53 అంకణములు లేదా 424 చ.గ.లు విస్తీర్ణం గల భూమి లో నిర్మించిన సెమీ-ఫినిష్డ్ జి+2 ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనము యావదాస్తి శ్రీ దబ్బుగొట్టు శ్రీనివాసులు, తండ్రి : డి.చిన్న కొండయ్య గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : వేలూరు జగదీశ్వరన్ మొదలియార్ గారి ప్రహరీ గోడ, దక్షిణం : 40 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర : 40 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం : వీరయ్య చౌదరి గారి ప్రహరీ గోడ.
రిజర్వు ధర:రూ.2,33,00,000.00 ధరావతు:రూ.23,30,000.00 బిడ్ పెంపుదల మొత్తం:రూ.2,50,000.00

2) ఋణగ్రహీత/తనఖాదారు: 1) శ్రీ మన్నెం చంద్రశేఖర బాబు(లేటు), చట్టబద్ధమైన వారసులు ఫ్లాట్ నెం. 602, 6వ అంతస్తు, రాయల్ క్రూజ్ అపార్ట్‌మెంట్, ఈపూరు బిట్-1, పంటపాలెం గ్రామం, ముత్తుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా -524323.
2) శ్రీమతి మన్నెం కరుణ, భర్త : మన్నెం చంద్రశేఖర బాబు, ఫ్లాట్ నెం. 602, 6వ అంతస్తు, రాయల్ క్రూజ్ అపార్ట్‌మెంట్, ఈపూరు బిట్-1, పంటపాలెం గ్రామం, ముత్తుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా -524323
బకాయి మొత్తం : తేది.31.12.2025 నాటికి రూ.61,88,200/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఇతర చార్జీలు.
స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం, పంటపాలెం గ్రామం మరియు పంచాయితీ, ఈపూరు బిట్-1, సర్వే నెం.442/1లో మొత్తం భూమి విస్తీర్ణం 5275.6 చ॥గ॥లు నందు అవిభాజ్యపు వాటా 117చ॥గ॥లు లేదా 14.625 అంకణాలతో రాయల్ క్రూజ్ అపార్ట్‌మెంట్ నందు ప్లింత్ ఏరియా 2480 చ॥అ॥లు (కామన్ ఏరియాతో కలుపుకుని), మరియు కార్ పార్కింగ్‌తో సహా 6వ అంతస్తు లోని ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.602 ఆస్తి. శ్రీ మన్నెం చంద్రశేఖర బాబు(లేటు) మరియు శ్రీమతి మన్నెం కరుణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : ఉడతా శేషయ్య గారి భూమి, దక్షిణం : బివిఎల్ కంపెనీకి చెందిన భూమి, పడమర : వెంకటాచలం నుండి ముతుకూరు వెళ్ళు రోడ్డు, ఉత్తరం : పోరంబోకు భూమి. ఫ్లాట్ హద్దులు: తూర్పు : ఓపెన్ టు వరండా, దక్షిణం :ఓపెన్ టు
రిజర్వు ధర:రూ.48,60,000.00 ధరావతు:రూ.4,86,000.00 బిడ్ పెంపుదల మొత్తం:రూ.50,000.00

బ్యాంకు వారికి తెలిసిన తాకట్టు ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది మరియు సమయం : 27-02-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు
(వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

వేలం విక్రయం వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు రిజిస్ట్రేషన్ & లాగిన్, బిడ్డింగ్ రూల్స్ కొరకు దయచేసి వెబ్‌సైట్: https://baanknet.com మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx ను సందర్శించగలరు.

తేది : 10.02.2025, ప్రదేశం : తిరుపతి సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నెలాఖరు లోపు ఇళ్లు పూర్తవ్వాలి: ఎండీ

కావలి, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో ఇళ్ల నిర్మాణాలన్నీ ఈ నెలాఖరు లోపు పూర్తవ్వాలని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని లేఅవుట్‌లో ఇళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గుత్తేదారుల విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఇళ్లన్నీ నాణ్యతగా నిర్మించాలని స్పష్టంచేశారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారులు కృష్ణయ్య, వెంకటనారాయణ, డీఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ.14,909
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.1,19,272
వెండి గ్రాము :	రూ.278.70

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	123
లేయర్	90
బ్రాయిలర్స్	222
బ్రాయిలర్ స్కిన్‌లెస్	246
లేయర్ మాంసం	153

శాప్ లీగ్ క్రీడా పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేయండి

నెల్లూరు(కలెక్టరేట్): ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ 2026 సంవత్సరానికి సంబంధించి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించే శాప్ లీగ్స్ క్రీడా పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో స్పోర్ట్స్ అథారిటీ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ యువతతో పాటు చిన్న వయసులోనే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే శాప్ లీగ్ పోటీల ప్రధాన ఉద్దేశమన్నారు. ఈనెల 17 నుంచి జిల్లా స్థాయిలో చెస్ పోటీలతో లీగ్ పోటీలు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి నెల రెండు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెస్, బాక్సింగ్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్, వాటర్ స్పోర్ట్స్, బాస్కెట్‌బాల్, స్విమ్మింగ్, ఆర్చరీ తదితర 31 ప్రాధాన్య క్రీడా విభాగాల్లో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించి, రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లకు అర్హులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. డీఆర్వో విజయకుమార్, డీఎస్‌డీఓ పాండురంగారావు, డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుజాత, ఏఆర్ డీఎస్పీ చంద్రమౌళి, డీఈవో బాలాజీరావు, క్రీడా అసోసియేషన్ నాయకులు రమణయ్య, దేవిక, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

రేపు వైఎస్ షర్మిల నెల్లూరు రాక

నెల్లూరు(జడ్పీ): రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈనెల 12న జిల్లాకు రానున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మనుబోలు మండలం అక్కంపేటలో ఉదయం 11గంటలకు పర్యటించి, అక్కడి గ్రామస్తులు, ఉపాధి కార్మికులతో జరిగే సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం కావలి మండలం ఆముదాలదిన్నెలో మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే రచ్చబండ కార్యక్రమానికి హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి గోపాల్ రెడ్డి, పీసీసీ సభ్యులు ఉడతా వెంకట్రావు యాదవ్, సీనియర్ మహిళా నేత డాక్టర్ యశోధర, నాయకులు పాల్గొన్నారు.

విశ్రాంత అధికారులంతా ఒక్కటయ్యారు

నెల్లూరు(జడ్పీ): పంచాయతీరాజ్‌శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన చీఫ్ ఇంజినీర్ నుంచి ఈఈ, డీఈ, ఏఈలు, సాంకేతిక విభాగాల్లో పనిచేసిన వారంతా ఒక్కటయ్యారు. నెల్లూరు నగరంలోని ఓ హోటల్ ఇందుకు వేదికైంది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో సాదరకరంగా పంచుకున్నారు. రిటైర్డ్ పంచాయతీరాజ్ ఇంజినీర్ల సంఘం 2016లో ఏర్పడింది. దాన్ని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించారు. ఈ సందర్భంగా 75 సంవత్సరాలు పైబడిన ఏడుగురు సీనియర్ ఇంజినీర్లను సత్కరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా రిటైర్డ్ సీఈ సుబ్బారెడ్డి, అధ్యక్షులుగా షౌకత్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా రామిరెడ్డి, సహాయ కార్యదర్శిగా షేక్ మస్తాన్, కోశాధికారిగా పరమేశ్వర లింగం, 12 మంది సభ్యులను ఎన్నిక చేసుకున్నారు.

సమావేశమైన పీఆర్ మాజీ ఇంజినీర్లు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India

రీజనల్ కార్యాలయం, 2వ అంతస్థు, ఇంపీరియల్ టవర్స్, మాగుంట లే అవుట్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు -524003

ఇ-వేలం అమ్మకం ప్రకటన (చర / స్థిరాస్తుల అమ్మకం కొరకు)

విషయం : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దిగువ తెలిపిన బ్రాంచ్‌ల అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకోబడినదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టిన/ఛార్జి చేయబడిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని, సంబంధిత రుణగ్రహీతల నుంచి బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయిపడిన మొత్తాన్ని ఈ దిగువ తెలిపిన విధంగా భవిష్యత్తు వడ్డీ మరియు లీగల్ ఇతర ఖర్చులతో కలిసి తిరిగి రాబట్టుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే", "అక్కడ ఏమి ఉన్నది అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అను ప్రాతిపదికపై తేది.27-02-2026, మధ్యాహ్నం 12.00 గం.ల నుంచి సాయంత్రం 5:00 గం.ల వరకు బహిరంగ ఇ-వేలం ద్వారా సెక్యూరిటీ క్రెడిటార్ విక్రయించెదరని ప్రత్యేకించి ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది మరియు సమయం : 27-02-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు
(వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

బాలిరెడ్డిపాలెం బ్రాంచ్, బాలిరెడ్డిపాలెం, వాకాడు, తిరుపతి జిల్లా-524413. ఫోన్ : 9398082760

1) ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ గురు సాయి సీడ్స్, ప్రొప్రైటర్: శ్రీమతి భూపల్లి ప్రమీల, 7-26, గూడలి గ్రామం, గూడలి పోస్ట్, కోట మండలం, తిరుపతి జిల్లా-524413. హామీదారు/తనఖాదారు: శ్రీమతి భూపల్లి ప్రమీల, భర్త: పరంధామిరెడ్డి, చిరునామా-1 : 7-26, గూడలి గ్రామం, గూడలి పోస్ట్, కోట మండలం, తిరుపతి జిల్లా-524413. చిరునామా -2 : జాంద్రపేట, కాసిపురం పోస్ట్ ఆఫీస్, వాకాడు, కాసిపురం, తిరుపతి జిల్లా-524415.
బకాయి మొత్తం: తేది.31-01-2026 నాటికి రూ.14,59,826.00 పై. మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : తిరుపతి జిల్లా, కోట సబ్-రిజిస్ట్రేషన్, కోట మండలం, గూడలి గ్రామం మరియు గూడలి పంచాయతీ, పట్టా నెం.159, యూనిక్ నెం. 09033905159, సర్వే నెం.166 లోని 8 సెంట్లు లేదా 48.4 అంకణాలు లేదా 387.2 చదరపు గజాల విస్తీర్ణం భూమిలో నిర్మించిన గోడౌన్ యావదాస్తి శ్రీమతి భూపల్లి ప్రమీల, భర్త: పరంధామిరెడ్డి గారి పేరున గలదు. (తేది 12.05.2016 నాటి డాక్యుమెంట్ నెం.5103/2016, కోట ఎస్ఆర్ఓ. ద్వారా)
హద్దులు: తూర్పు: అల్లూరు చాముండేశ్వరరెడ్డి గారికి విక్రయించిన 9 సెంట్ల భూమి (ఈ దిశలో కొలత 95 లింకులు), పడమర: దొంక (ఈ దిశలో కొలత 112 లింకులు), ఉత్తరం: ఆర్ & బి రోడ్డు (ఈ దిశలో కొలత 85 లింకులు), దక్షిణం: తాళ్ళూరు పెంచలయ్యకు చెందిన భూములు (ఈ దిశలో కొలత 75 లింకులు).
రిజర్వు ధర : రూ.24,50,000.00 ధరావతు : రూ.2,45,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000.00

నెల్లూరు మెయిన్ బ్రాంచ్-1, డి.నెం.16-1-273, తిప్పరాజు వారి వీధి, టీవియస్ కళ్యాణ సదన్ ఎదురుగా, ట్రంక్ రోడ్డు, యస్‌పియస్ఆర్ నెల్లూరు-524001. ఫోన్ : 9888380122

2) ఋణగ్రహీత/తనఖాదారు: శ్రీ దుగ్గిరెడ్డి పృథ్వీ రాజ్ కుమార్, తండ్రి : డి.శ్యామ్ సుందర్ రెడ్డి, డి.నెం.25-5-8, సంజయ్ గాంధీ నగర్, నిప్పో వెనుక, పొదలకూరు రోడ్డు, నెల్లూరు.
బకాయి మొత్తం: తేది.31-01-2026 నాటికి రూ.88,29,963.37 పై. మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్, వార్డు నెం.24(పాత), ఎక్స్ ఆర్మీ కాలనీ, దర్గామిట్ట, క్రొత్త అసెస్‌మెంట్ నెం.1031034001, క్రొత్త డి.నెం.24/2/1071, పాత అసెస్‌మెంట్ నెం.21754, పాత డి.నెం.386/5, సర్వే నెం.584/2 వద్ద 18 అంకణములు లేదా 144 చ.గ.లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలము శ్రీ దుగ్గిరెడ్డి పృథ్వీ రాజ్ కుమార్ తండ్రి : లేటు శ్రీ దుగ్గిరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి గారి పేరున కలదు.
హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: దుగ్గిరెడ్డి శోభా అలియాస్ లంక శోభా గారికి చెందిన మిగిలిన స్థలం, పడమర: మున్సిపల్ స్థలం, ఉత్తరం: ఇంటికి ఆనుకుని ఉన్న షెడ్యూల్ స్థలం యొక్క స్వంత కాంపౌండ్ వాల్ మరియు పోచారెడ్డి జనార్ధన్ రెడ్డి గారికి చెందిన స్థలం.
రిజర్వు ధర : రూ.41,00,000.00 ధరావతు : రూ.4,10,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.41,000.00

ఏకె నగర్-1 బ్రాంచ్, మెయిన్ రోడ్, కరెంట్ ఆఫీస్ సెంటర్, ఏకె నగర్, యస్‌పియస్ఆర్ నెల్లూరు -524004 ఫోన్ : 9959152097

3) ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ అవింద ఫుడ్స్ అండ్ స్పైసెస్, ప్రొప్రయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీమతి కందేరి సురేఖ, డి.నెం:26-2-1618, ఎఫ్‌సిఐ గోడౌన్ దగ్గర, వెంకట రెడ్డి నగర్, యస్‌పియస్ఆర్ నెల్లూరు-524004
హామీదారు/ తనఖాదారు: శ్రీ కందేరి శ్రీనివాసులు, తండ్రి: నారప్ప నాయుడు, చాకలి వీధి, తురిమెర్ల, ఓరుపల్లె, కలిచేడు, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా -524409
బకాయి మొత్తం: తేది.31-10-2025 నాటికి రూ.9,11,612.17 పై. మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు: తిరుపతి జిల్లా, కోట-సబ్ రిజిస్ట్రేషన్, కోట మండలం, గూడలి గ్రామ పంచాయితీ, గూడలి గ్రామం, పట్టా నెం.84, సర్వే నెం.244, ప్లాటు నెం.60 వద్ద 30.33 అంకణములు లేదా 243 చగలు విస్తీర్ణం గల ఖాళీ భూమి యవదాస్తి శ్రీ కందేరి శ్రీనివాసులు, తండ్రి: నారప్ప నాయుడు గారిపేరున కలదు.
హద్దులు : తూర్పు : ఎమ్.వెంకటేశ్వర్లు గారికి చెందిన ప్లాటు నెం.59, దక్షిణం : పబ్లిక్ వీధి, పడమర : కె.రామయ్య గారికి చెందిన ప్లాటు నెం.61, ఉత్తరం : పి.శ్యామలమ్మ గారికి చెందిన ప్లాటు నెం.53.
రిజర్వు ధర : రూ.8,50,000.00 ధరావతు : రూ.85,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000.00

ముత్తుకూరు బ్రాంచ్-3, శివాలయం వీధి, ముత్తుకూరు, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా-524344, ఫోన్: 8484937764

4) ఋణగ్రహీత/ తనఖాదారు: 1. శ్రీ చనమల కోటేశ్వర రావు, తండ్రి: చనమల క్రిష్ణయ్య, ఇంటి నెం.1/114, బి.సి. కాలని, ముత్తుకూరు, ముత్తుకూరు మండలం, యస్‌పియస్ఆర్ నెల్లూరు - 524344, 2. శ్రీమతి చనమల నాగమణి, భర్త: చనమల కోటేశ్వర రావు, ఇంటి నెం.1/114, బి.సి. కాలని, ముత్తుకూరు, ముత్తుకూరు మండలం, యస్‌పియస్ఆర్ నెల్లూరు - 524344
బకాయి మొత్తం: తేది.31-01-2026 నాటికి రూ.16,76,784.00 పై. మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు: యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, ముత్తుకూరు గ్రామం, సాయినగర్, దగ్గరలో డి.నెం 1-108,సర్వే నెం. 486-1 మరియు 487-4, ప్లాటు నెం. 27 మరియు 40 విస్తీర్ణం 66.66 అంకణములు లేదా 533.28 చ॥గ॥లలో అవిభాజ్యపు వాటా 4.38 అంకణములు లేదా 35.04 చ॥గ॥లతో 'Pearl Homes Apartment', గ్రౌండ్ ఫ్లోర్, ఆర్.సి.సి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.జి2 యొక్క విస్తీర్ణం 1016 చదరపు అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకుని) కూడిన 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ సౌకర్యం కలదు. శ్రీ చనమల కోటేశ్వర రావు మరియు శ్రీమతి చనమల నాగమణి పేరున కలదు.
హద్దులు: తూర్పు: లేఅవుట్ రోడ్డు, దక్షిణం: లేఅవుట్ రోడ్డు, పడమర: లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.26 & 41.
ప్లాట్ సరిహద్దులు: ఉత్తరం: కామన్ కారిడార్, తూర్పు: కొంతభాగం లిఫ్ట్ మరియు కొంతభాగం ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: కొంతభాగం కామన్ స్టెప్స్, కొంత భాగం కామన్ కారిడార్.
రిజర్వు ధర : రూ.13,00,000.00 ధరావతు : రూ.1,30,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.13,000.00

తడ బ్రాంచ్, శ్రీ చెంగాళమ్మ నగర్, పోలీస్ స్టేషన్ వెనుక, తడ, తిరుపతి జిల్లా - 524121, ఫోన్: 97043 70680

5) ఋణగ్రహీత/ తనఖాదారు: శ్రీ కె. ముని కుమార్, తండ్రి: కాశి హరినాథ రెడ్డి, మల్లవారిపాళెం వెస్ట్ గ్రామం, ఇరుగులం పోస్ట్, సత్యవేడు మండలం, తిరుపతి జిల్లా-517646, సహ-ఋణగ్రహీత: శ్రీ కె. యుగంధర్ రెడ్డి, తండ్రి: కుప్పోని జయగోపాల్ రెడ్డి, పాత ఇరుగులం గ్రామం మరియు పోస్ట్, సత్యవేడ మండలం, తిరుపతి జిల్లా-517588.
బకాయి మొత్తం: తేది.26-04-2025 నాటికి రూ.17,60,633.42 పై. మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్, తడ రెవెన్యూ మండలం, తడ కండ్రిగ గ్రామం, చెంగాలమ్మ నగర్, మెట్ట భూమి, పట్టా నెం.175 లోని యస్‌హెచ్-5 రోడ్డు తూర్పు వైపున సర్వే నెం.114/4ఎ వద్ద కంప్రొమైజ్ చేయబడిన ఎ.3.60 సెంట్లులోని ప్లాటు నెం.80గా గల కెకెవి టవర్స్ పేరుతో గల రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ నందు 1607.03 చ.అ.లలో 200.87 చ.అ.లు విస్తీర్ణం స్థలము అవిభాజ్యపు వాటాతో 680 చ.అ.లు విస్తీర్ణం కామన్ ఏరియాతో సహా క్రింది అంతస్తులోని తూర్పు వైపు రెసిడెన్షియల్ ఫ్లాటు నెం.101 యావదాస్తి.
హద్దులు: తూర్పు: లేఅవుట్ ఫెన్సింగ్, ఉత్తరం: ఫ్లాట్ నెం.79 యొక్క ఖాళీ స్థలం, పడమర: 23 అ॥ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం. 81.
ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి మెట్లు మరియు కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర : రూ.15,00,000.00 ధరావతు : రూ.1,50,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.15,000.00

నెల్లూరు మెయిన్ బ్రాంచ్-2, డి.నెం.15/295/1, బృందావనం, నెల్లూరు టౌన్, యస్‌పియస్ఆర్ నెల్లూరు-524001. ఫోన్: 70046 74848

6) ఋణగ్రహీత/తనఖాదారు: శ్రీ షేక్ ఖాజా రసూల్, తండ్రి: రహ్మతుల్లా సాహెబ్, డి.నెం.8-2-609/రుం/1/ఏ3,జి.యస్.నగర్, రోడ్ నెం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
హామీదారు: శ్రీమతి షేక్ ఖాజాబీ, భర్త శ్రీ ఖాజా రసూల్, డి.నెం.8-2-609/రుం/1/ఏ3,జి.యస్.నగర్, రోడ్ నెం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
బకాయి మొత్తం: తేది.31-01-2026 నాటికి రూ.22,31,844.64 పై. మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, కొండాయపాలెం ప్రాంతం, వసంతోప్పు, వార్డు నెం. 26-1, సర్వే నెం. 1576/897, 1576/898, 1576/899, మరియు 1576/900, రీ-సర్వే నెం. 688లో, దగ్గరలో డోర్ నెం. 1720 ఫ్లాట్ నెం.2 మరియు 3 మొత్తం 420చ॥అ॥ల స్థలంలో 23.33చ॥అ॥ల విభజించబడని వాటాతో 'వైష్ణవి రెసిడెన్సీ', మూడవ అంతస్తు, ఫ్లాట్ నెం. టి-4, 842 చ॥అ॥ల విస్తీర్ణంలో ఉన్న నివాస ఫ్లాట్ శ్రీ షేక్ ఖాజా రసూల్, తండ్రి: రహ్మతుల్లా పేరిట కలదు.
హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.10లో గల స్థలం, దక్షిణం: ఫ్లాట్ నెం.4లో గల స్థలం, పడమర: లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం.1లో గల స్థలం.
ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: కొంత భాగం కామన్ కారిడార్ మరియు కొంత భాగం మెట్లు, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర : రూ.19,00,000.00 ధరావతు : రూ.1,90,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.19,000.00

ఆత్మకూరు బ్రాంచ్, మెయిన్ బజార్, ఆత్మకూరు, యస్‌పియస్ఆర్ జిల్లా - 524322, ఫోన్: 95500 77092

7) ఋణగ్రహీత/తనఖాదారు: శ్రీ షేక్ మహబూబ్ బాషా, తండ్రి : షేక్ ఖాజా రసూల్, డి.నెం.2-226ఎ, జేఆర్ పేట, ఆత్మకూరు, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా - 524322
సహ-ఋణగ్రహీత: శ్రీమతి షేక్ పర్వీన్, భర్త : షేక్ మహబూబ్ బాషా, డి.నెం.2-226ఎ, జేఆర్ పేట, ఆత్మకూరు, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా - 524322
సహ-హామీదారు: శ్రీమతి రాజా మోహన లక్ష్మి, భర్త : రాజా శ్రీనివాసరావు, మెయిన్ రోడ్డు, ఆత్మకూరు, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా - 524322
బకాయి మొత్తం: తేది.31.10.2025, నాటికి రూ.10,28,667.59 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఇతర చార్జీలు.
స్థిరాస్తి వివరములు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆత్మకూరు మండలం మరియు మున్సిపాలిటీ , జె ఆర్ పేట పొడిగింపు, కోరు మెట్ట, సర్వే నెం.955-1, పట్టా నెం.680, డి.నెం.2-226ఎలోని 136 చ॥గ॥లు లేదా 17 అంకణాల విస్తీర్ణం గల స్థలము మరియు అందుగల నివాస భవనముతో కూడిన ఆస్తి శ్రీ షేక్ మహబూబ్ బాషా, తండ్రి : షేక్ ఖాజా రసూల్ గారి పేరున కలదు.
హద్దులు: తూర్పు: బజార్, దక్షిణం: షేక్ ఖాజా రసూల్ గారి ఖాళీ స్థలం, పడమర: జెల్దారి వెంకటేశ్వర్లు గారి ఖాళీ స్థలం ఉత్తరం: మద్దిరెడ్డి అంజనేయులు గారి ఖాళీ స్థలం.
రిజర్వు ధర : రూ.11,00,000.00 ధరావతు : రూ.1,10,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,000.00

ఆత్మకూరు బ్రాంచ్, మెయిన్ బజార్, ఆత్మకూరు, యస్‌పియస్ఆర్ జిల్లా - 524322, ఫోన్: 95500 77092

8) ఋణగ్రహీత/తనఖాదారు: 1. శ్రీ తూమాటి హరికృష్ణారెడ్డి, తండ్రి: శ్రీ తూమాటి నారాయణ రెడ్డి, సందపసం పోస్టు, మర్రిపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా-524322, 2. శ్రీమతి తూమాటి మల్లేశ్వరి, భర్త: హరికృష్ణారెడ్డి, నందనవనం పోస్టు, మర్రిపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా-524322.
హామీదారు: శ్రీ నాగులపాటి శివయ్య లైన్‌మేన్ (APSPDCL), తండ్రి : నాగులపాటి శ్రీనివాసులు రెడ్డి, తూర్పు వీధి, ఆత్మకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా-524322.
బకాయి మొత్తం : తేది.31.10.2025, నాటికి రూ.14,88,838.26 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఇతర చార్జీలు.
స్థిరాస్తి వివరములు : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆత్మకూరు, ఆత్మకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ఆర్‌కె స్పార్క్ సిటీ లే అవుట్, ప్లాటు నెం.123, సర్వే నెం.895-1, 896-1 మరియు 897-1 లలోని 25.20 అంకణములు లేదా 202 చ.గ.లు విస్తీర్ణం గల భూమి ఆర్ కె స్పార్క్ సిటీ లే అవుట్ లోని ఆర్‌సిసి రూఫ్ ఇల్లు భవనము యావదాస్తి శ్రీ హరికృష్ణ రెడ్డి తూమాటి మరియు శ్రీమతి మల్లేశ్వరి తూమాటి గార్ల పేరున ఉన్నది.
హద్దులు: తూర్పు: 30 అ.లు వెడల్పు రోడ్, ఉత్తరం : ప్లాటు నెం.124, దక్షిణం : 30 అ.లు వెడల్పు రోడ్డు, పడమర : ప్లాటు నెం.110.
రిజర్వు ధర : రూ.35,00,000.00 ధరావతు : రూ.3,50,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.35,000.00

బ్యాంకు వారికి తెలిసిన తాకట్టు ఋణభారములు : లేవు

వేలం విక్రయం వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు రిజిస్ట్రేషన్ & లాగిన్, బిడ్డింగ్ రూల్స్ కొరకు దయచేసి వెబ్‌సైట్: https://baanknet.com మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx ను సందర్శించగలరు.

తేది: 03.02.2026, ప్రదేశం: నెల్లూరు సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

న్యూస్‌టుడే, కావలి, చిట్టమూరు

వన్యప్రాణి హతవీధి

జనావాసాల్లోకి వచ్చి మృత్యువాత

వన్యప్రాణులకు రక్షణ కరవవుతోంది. అటవీ ప్రాంతంలో ఆహారం, నీరు దొరకడం లేదు. దీంతో ఆకలిదప్పులు తీర్చుకోవడానికి జనావాసాల్లోకి పరుగులు పెడుతున్నాయి. ఈ సమయంలో రహదారులు దాటుతూ వాహనాలు ఢీకొని ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇలాగే మంగళవారం కావలి, బోగోలు మండలాల్లో రెండు జింకలు ప్రమాదానికి గురయ్యాయి. ఒకటి మృతి చెందింది. జిల్లాలో 50 వేల హెక్టార్ల వరకు అటవీప్రాంతం ఉంది. ఇందులో వన్యప్రాణులకు ఆహారం దొరకడం లేదు. దాహం తీర్చుకోవడానికి నీరు కూడా అందుబాటులో లేదు. వాస్తవంగా వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు అటవీ అధికారులు తొట్లు ఏర్పాటుచేసి నీరు నింపాలి. తొట్లు ఉన్నా వాటిలో నీరు కనిపించడం లేదు. దప్పికైతే జింకలు బయట ప్రాంతాలకు వస్తున్నాయి. నీటి కుంటలకు వెతుకుతూ ప్రమాదాలకు బలవుతున్నాయి. తరచూ ఈ ఘటనలు జిల్లాలో ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి.

నివారణ చర్యలు

- జింకల సంచారం ఉన్న ప్రాంతాల్లో సాసర్ పిట్స్ (సిమెంట్ కాంక్రీట్ తొట్లు) వంటివి సిద్ధం చేయాలి. వాటిలో నీటిని సమృద్ధిగా నింపేలా అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి.
- జాతీయ రహదారుల అంచున కట్టలు, తుప్పలు లేకుండా చూడాలి. అలాచేస్తే జింకలు రోడ్డుపై ఎగిరి దూకకుండా నడిచి వస్తాయి. వాహనదారులకు కూడా వాటి రాక స్పష్టంగా తెలుస్తోంది.

కావలి: బుడమగుంటలో గాయపడిన జింకను ఆసుపత్రికి తీసుకెళ్తున్న యువకులు

బలహీనమైనందునే

జింకల గుండె బలహీనంగా ఉంటుంది. శబ్దాలకు బెదిరిపోతాయి.. అధిక ధ్వనులు వినిపిస్తే పరుగులు తీస్తాయి. ఒక్కోసారి వాటి గుండె ఆగిపోతుందని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. బుడమగుంటలో జింకకు గాయాలవగానే స్థానికులు గమనించి సపర్యలు చేశారు. అటవీ శాఖ అధికారులకు ఫోన్లు చేస్తే స్పందించ లేదు. దీంతో దగ్గరలోని పోలీసులు ఆసుపత్రికి తరలించారు. గత ఏడాది కావలి అటవీ శాఖ రేంజ్ పరిధిలో నాలుగు వరకు ప్రాణాలు కోల్పోయాయి.

సంరక్షణకు కృషి చేస్తాం

రామిరెడ్డి, అటవీ రేంజ్ అధికారి, కావలి

జింకల సంరక్షణకు ప్రయత్నిస్తున్నాం. సాసర్ పిట్స్ నిర్మించే అంశాన్ని ఉన్నతాధికారులకు ప్రతిపాదిస్తాం. ఎక్కడైనా ప్రమాదానికి గురైనట్లు సమాచారం రాగానే వెంటనే స్పందిస్తున్నాం. ప్రాణాలు కాపాడేందుకు కృషి చేస్తాం.

యోగా సదస్సు విజయవంతం చేయాలి

వెంకటాచలం, న్యూస్‌టుడే: యువత, విద్యార్థుల్లో ఆరోగ్యం.. మానసిక ప్రశాంతతపై అవగాహన కల్పించేందుకు ఈనెల 13న నెల్లూరులో నిర్వహించనున్న 'యోగ సేతు- 2026' జాతీయ స్థాయి సదస్సును విజయవంతం చేయాలని వీఎస్‌యూ రిజిస్ట్రార్ సునీత కోరారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం గోడపత్రికలు ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ఇండియన్ యోగా అసోసియేషన్ (ఏపీ శాఖ), దిల్లీకి చెందిన ఇండియన్ యోగా అసోసియేషన్, జీవన్‌యోగా అనంతపురం, వీఎస్‌యూ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదస్సు నెల్లూరులోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించనున్నట్లు చెప్పారు. సదస్సుకు ఎడ్యుకేషనల్ ట్రస్టు అధ్యక్షులు స్వస్తి, వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఉదయ్ శంకర్, జిల్లా యోగా సంఘ అధికారి మహేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రార్, అధ్యాపకులు

IDBI BANK ఐడిబిఐ కృష్ణపట్నం పోర్ట్ శాఖ చిరునామా మార్పు పై పబ్లిక్ నోటీసు

[illegible]

తేది: 11.02.2026, కృష్ణపట్నం పోర్ట్ బ్రాంచ్ హెడ్ - కృష్ణపట్నం పోర్ట్ శాఖ

ఒత్తిడిని తట్టుకోలేక
హాస్టల్ నుంచి పరారీ..

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: చదువు ఒత్తిడి తట్టుకోలేక ఇద్దరు బాలురు హాస్టల్ నుంచి పారిపోయిన ఘటన నగరంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరుగ్రామీణ మండల పరిధిలోని నాలుగో మైలులో ఓ ప్రైవేటు పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఇద్దరు బాలురు అదే ప్రాంగణంలోని హాస్టల్లో ఉంటున్నారు. కొంతకాలంగా చదువులో ఒత్తిడి ఎక్కువ కావడంతో హాస్టల్లో ఉండలేకపోయారు. సోమవారం రాత్రి పాఠశాలలో వేడుక జరుగుతుండగా గేట్లు తీసి ఉంచారు. ఇద్దరూ పారిపోయారు. కొంతసేపటి తర్వాత సిబ్బంది గమనించి ప్రిన్సిపల్‌కు తెలిపారు. పోలీసులకు సమాచారం అందించారు. ఇద్దరు బాలురు మంగళవారం తమ ఇళ్లకు వెళ్లారని తెలుసుకుని ఊపిరి పీల్చుకున్నారు.

తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

విజిలెన్స్ దాడులు.. గుట్కా స్వాధీనం

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: బిల్లులు లేని పొగాకు ఉత్పత్తుల విక్రయాలు, నిల్వలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. గత కొన్ని రోజుల నుంచి నిఘా పెట్టిన అధికారులు సోమవారం అర్ధరాత్రి నగరంలోని పలు ట్రాన్స్‌పోర్టు కార్యాలయాల్లో తనిఖీలు జరిపారు. పప్పుల వీధి, స్టోన్‌హౌస్‌పేటలోని రెండు ట్రాన్స్‌పోర్టు కార్యాలయాల్లో రూ.5.30 లక్షల విలువజేసే గుట్కాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ కె.నరసింహారావు, డీటీవో కె. విష్ణువర్ధన్, ఆహార భద్రత సూపరింటెండెంట్ శాంతిభూషణ్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతు పనులు తనిఖీ చేస్తున్న ఎస్పీడీసీఎల్ సీజీఎం కృష్ణారెడ్డి

ట్రాన్స్‌ఫార్మర్లకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు

నెల్లూరు(విద్యుత్), న్యూస్‌టుడే: వేసవిని దృష్టిలో ఉంచుకొని ట్రాన్స్‌ఫార్మర్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని ఏపీఎస్‌పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగరంలోని ఎస్పీఎం మరమ్మతుల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాగునీరు, రైతులకు ఇబ్బందులు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. తరచూ కాలిపోతున్న వాటిపై సమగ్ర దర్యాప్తు చేపట్టి నివేదిక పంపాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ కె.రాఘవేంద్ర, ఈఈలు బాలకృష్ణ, శ్రీధర్, లక్ష్మీనారాయణ, డీఈఈ రాజాబాబు, ఏఈ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ ప్రయోగ పరీక్షలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జిల్లాలో గత నెల నుంచి జరుగుతున్న ఇంటర్ ప్రయోగ పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. చివరి రోజు ఉదయం జరిగిన పరీక్షకు 493 మందికి గాను 8 మంది, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 463 మందికి 21 మంది గైర్హాజరయ్యారని అధికారి డీ.వరప్రసాదరావు తెలిపారు. డీఈసీ ఏవో మూడు కేంద్రాలు, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు ఐదు కేంద్రాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 8 కేంద్రాల్లో తనిఖీ చేపట్టారు.

EENADU e Classifieds

PEOPLE CARE

OLD AGE HOME

శివకేశవ హోమ్‌కేర్ సర్వీసెస్ ఇంటిపని, వంటపని, బేబీకేర్ మంచానవున్న వృద్ధులకు 24గం॥ మీ ఇంటి వద్దనే ఉండి సేవ చేయుటకు పంపించబడును. విజయవాడ. ✆ 96760 38666.

REAL ESTATE

HOUSE FOR SALE

త్రీ ఫ్లోర్స్ ఇల్లు అమ్మకానికి కలదు, నెల్లూరు, రంగనాయకులపేట. రెడీ ఫర్ షిఫ్ట్. సెల్: 9916833533

TO LET

టెక్కేమిట్ట BLS అపార్ట్‌మెంట్‌లో ఈస్ట్‌ఫేస్ 1400 Sft, 2BHK ఫ్లాట్ నెం: 202, 24hrs కరెంట్, లిఫ్ట్‌తో అద్దెకు కలదు. 9491926097

APARTMENTS

నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్, సాయిబాబా మందిరం, అపోలో హాస్పిటల్‌కు దగ్గర 3 బెడ్‌రూం అపార్ట్‌మెంట్ 2 కార్ల పార్కింగ్ వసతితో అద్దెకు కలదు. ✆93471 00005

JOBS

PRO's required for attending Admission work. Salary based on the Qualification & Experience. Contact : 9247007000

Wanted MBA, B.Com, B.Sc. Graduates for Marketing and Office work and Drivers. Contact: 95027 38983

చిల్డ్రన్స్ పార్క్ మెయిన్ రోడ్‌లో Peeka Boo ప్లే జోన్‌లో పనిచేయుటకు Art, Craft & కంప్యూటర్స్ అనుభవం గల మహిళలు కావలెను. 94930 83073

డయాగ్నోస్టిక్స్ సెంటర్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Neuberg SS Diognostics, విజయమహల్ గేట్ దగ్గర. ✆ 9100794331

లేడి రిసెప్షనిస్ట్ కావలెను. నెల్లూరు టౌన్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు పనిచేయుటకు సంప్రదించండి. ✆ 83097 03972, 89850 97909

DRIVERS

అశోక్ లేలాండ్ దోస్త్ 4 వీలర్ వెహికల్‌ను నడుపుటకు అనుభవం వున్న ఇద్దరు డ్రైవర్లు కావలెను. సంప్ర: కామాక్షి ఫైప్ ట్రేడర్స్, సెల్: 9347101054

SECURITY GUARDS

నెల్లూరు జిల్లా గూడూరు పరిసర ప్రాంతాలలో పని చేయుటకు అనుభవం ఉన్న ASO & సెక్యూరిటీగార్డ్స్ కావలెను. 12 hrs డ్యూటీ, జీతం+PF, ESI, ఫ్రీ రూమ్ & సబ్సిడి ఫుడ్. ✆ 96189 71229

TOURS AND TRAVELS

1 రోజు యాత్రలు- 2, 21.2. తిరువాడి సూలం. తిరువిడంథై, పల్లి కొండయ్, తిరువళ్లూరు టికెట్ 1800 భోజనం. బస్సు K.వాసు, నెల్లూరు. 9491340504

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కావలి

•కావలి •ఉదయగిరి •ఆత్మకూరు

ఉత్సవాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

కావలి, న్యూస్‌టుడే: కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి అధికారులను సూచించారు. ఈనెల 26 నుంచి జరగనున్న బ్రహ్మోత్సవాలపై పలు శాఖల సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాశ్‌కు సూచించగా.. నీటి రవాణా పంచాయతీ ఆధ్వర్యంలో జరగాలని ఆయన బదులిచ్చారు. దీంతో పంచాయతీ కార్యదర్శి రాజేంద్రని ఎమ్మెల్యే అడగ్గా.. సర్పంచి తెలిపినట్లు ఖర్చు చేస్తామన్నారు. గుడి వద్ద దుకాణాలు, ఇతర రూపాల్లో ఆదాయం వస్తుంటే కనీస ఏర్పాట్లు చేయకపోతే ఎలాగని ఎమ్మెల్యే ప్రశ్నించారు. సర్పంచి కోసం నిధులు కాదని, స్వామి కోసం ఖర్చు చేయాలని సూచించారు.

వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని ఆందోళన

తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు, రైతులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : వెలిగొండ ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం, వెలిగొండ ప్రాజెక్టు సాధన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకుడు వెంకటయ్య మాట్లాడుతూ ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉన్న వెలిగొండ, పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్లను పూర్తి చేసి మెట్ట ప్రాంతాల్లో తాగు, సాగునీటి కష్టాలు తీర్చాలన్నారు. ఉప తహసీల్దారు షాజియాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాయబ్, మస్తాన్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

లేగదూడల సంరక్షణపై దృష్టి

రైతులకు బహుమతులు ఇస్తున్న అధికారులు

కలిగిరి, న్యూస్‌టుడే: పాడి రైతులు లేగ దూడల ఆరోగ్యం, సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పశుగణాభివృద్ధి సంస్థ ఈవో శ్రీనివాసరావు, శిద్ధనకొండూరు పీఏసీఎస్ ఛైర్మన్ ఎం. కృష్ణజీవిరెడ్డి తెలిపారు. మండలంలోని అనంతపురంలో మంగళవారం లేగ దూడల అందాల పోటీలు నిర్వహించారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన వాటికి బహుమతులు అందించారు. పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కలిగిరి ఏడీవీ సురేష్‌బాబు, పెదకొండూరు, శిద్ధనకొండూరు పశువైద్యులు లక్ష్మీప్రసాద్, వీరహరిణ్, సిబ్బంది మంజాన్ రావు, వెంకటేష్, తిరుపాలు, మధు, వెంగళ రావు, శ్రీను, బాలాజీ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు

కొండాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు తప్పవని వీఆర్వో చెన్నకేశవులు తెలిపారు. మండల పరిధిలోని మర్రిగుంటలో ఇంట్ల చిన్న అరకట్టు ప్రభుత్వ భూమిని ఆక్రమించి పొగాకు వేశారు. దీనిపై సర్పంచి గోపి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన వీఆర్వో పొలంలో హెచ్చరిక బోర్డు మంగళవారం ఏర్పాటు చేశారు.

రోడ్డెక్కితే తిరిగొస్తామా!

"రెండున్నరేళ్ల క్రితం కావలి మండలం గౌరవరం టోల్‌ప్లాజా సమీపంలో వేగంగా వెళుతున్న ఓ టిప్పర్ అదుపుతప్పి డివైడర్‌ను దాటి పక్కమార్గంలో ఎదురుగా వస్తున్న ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు మృత్యువాత పడ్డారు.

బోగోలు మండలంలోని ముంగమూరు తోటల వద్ద జలదంకి మండలానికి చెందిన కారు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన తల్లీకుమార్తెతో సహా అయిదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇవి కొన్ని ఉదాహరణలే.. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి."

జాతీయరహదారిపైనే..
జాతీయ రహదారుల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. జిల్లాలో నాలుగు జాతీయ రహదారులు ఉండగా.. 44వ నంబరు మార్గం రక్తసిక్తమవుతుంది. వివిధ ప్రాంతాలను బ్లాక్‌స్పాట్లుగా నిర్ధారించి హెచ్చరిక లైట్లు ఏర్పాటుచేసినా.. ప్రయోజనం స్వల్పమే. మొత్తం ప్రమాదాల్లో 60 శాతానికి పైగా మరణాలు చోటుచేసుకుంటున్నాయి.

కావలి, న్యూస్‌టుడే

ప్రధాన రహదారులు మెరుగుపడ్డాయి. వాహనాల వేగానికి కళ్లెం లేకుండాపోయింది. వేగంగా దూసుకెళుతున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఆయన వారికి శోకం మిగులుతోంది. తప్పు ఎవరిదైనా, కారణం ఏదైనా.. జీవితాలు బలవుతున్నాయి. కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఎంతోమంది క్షతగాత్రులవుతున్నారు. అవయవాలు దెబ్బతినడంతో వారి జీవితం నరకప్రాయంగా మారుతుంది.

కావలి శివారులో జాతీయ రహదారిపై గత నెలలో జరిగిన రహదారి ప్రమాదంలో ధ్వంసమైన వాహనం

ప్రధాన కారణాలివే
- టిప్పర్లు, భారీ వాహనాలు మరమ్మతులకు గురైతే వాటిని రోడ్డు పక్కన నిలిపేస్తున్నారు. రాత్రిళ్లు వాటిని గుర్తించలేక వేగంగా వెనుక నుంచి వచ్చి ఢీకొంటున్నారు.
- ఓవర్ టేక్ చేసే సమయంలో ముందున్న వాహనాల గురించి తెలుసుకోలేక ప్రమాదాల్లో చిక్కుకుంటున్నారు.
- చౌరస్తాల్లో మద్యం తాగి నడపడంతో వాహనంపై నియంత్రణ కోల్పోవడం..
- దూరప్రాంతాల నుంచి వచ్చే సమయంలో విశ్రాంతి లేకుండా గంటల తరబడి డ్రైవింగ్ చేస్తున్న సమయంలో నిద్ర మత్తుకు గురవడం.

కావలి డివిజన్‌లో ప్రమాదాలిలా..

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2023	182	99	231
2024	193	103	294
2025	216	121	299

జాగ్రత్తలు పాటించాలి: పి. శ్రీధర్, డీఎస్పీ, కావలి
ప్రమాదాల నియంత్రణకు మావంతుగా కృషి చేస్తున్నాం. ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరించాలి. అతివేగంతో అనర్థాలు జరుగుతాయి. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి. కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు పెట్టుకోవాలి. వాహన చోదకులు మద్యం తాగి నడపడం తగదు. నిద్రమత్తుకు లోనైతే విశ్రాంతి తీసుకోవాలి.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య- సంగం మండలం చెర్లోవంగల్లు గ్రామంలోని కామాక్షిదేవి సమేత భీమేశ్వరాలయానికి భక్తులు కాలినడక వెళ్లేందుకు నిర్మించిన మార్గంలో రక్షణ కమ్ములు లేకపోవడంతో ప్రమాదకరంగా ఉంది. **-బాలకృష్ణ, చెర్లోవంగల్లు**

సమాధానం- ఏర్పాటు కోసం ప్రతిపాదనలు చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. **- పి.రఘురామయ్య, ఆలయ కార్యనిర్వహణాధికారి**

? మర్రిపాడు మండలం రాయలపల్లో రూ.లక్షల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం భవనం నిరుపయోగంగా మారింది. వినియోగంలోకి తీసుకురావాలి. **- రవికుమార్, స్థానికుడు**

✓ పరిశీలించి వినియోగంలోకి తీసుకొస్తాం. **- శ్రీవాణి, పీఆర్ ఏఈ - మర్రిపాడు, న్యూస్‌టుడే**

? మార్గాంలో ఇళ్లకు తాగునీటి సరఫరాకు నిర్మించిన ట్యాంకును వినియోగంలోకి తీసుకురావాలి. **-రామయ్య, గ్రద్దగుంట**

✓ త్వరలో వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటాం. **- పురుషోత్తం, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్ - అల్లూరు, న్యూస్‌టుడే**

? మా కాలనీలోని పుట్ల వీధిలో ఓ సంపులు అడ్డంగా మట్టి కుప్పలు పోశారు. ఆ దారిలో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **- మల్లి సుబ్బారెడ్డి, గాయత్రీ నగర్, కావలి**

✓ ఈ విషయం మా దృష్టికి వచ్చింది. వారితో మాట్లాడాం. వారంరోజుల్లో తొలగిస్తామని సూచించాం. **- వంతంగి వెంకటేశ్వర్లు, ప్రణాళిక విభాగం కార్యదర్శి - కావలి, న్యూస్‌టుడే**

? ఏఎస్ పేట మండలం కావలి ఎదపల్లి గ్రామంలో శునకాల బెడద అధికంగా ఉంది. కుక్కల భయంతో పిల్లలను బడికి పంపాలంటే తల్లిదండ్రులు హడలిపోతున్నారు. **- రమణయ్య, గ్రామస్థుడు**

✓ అధికారులతో మాట్లాడి సమస్యను నివారిస్తాం. **-అనిల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి**

? మా గ్రామంలో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామ పరిసరాల్లో పరిశుభ్రత లోపించడంతో దోమల వ్యాప్తి అధికమైంది. **-సుబ్బారాయుడు, వడ్డిపాలెం**

✓ సిబ్బందిని పంపి కాలువలను శుభ్రం చేయిస్తాం. **-శిరీషయ్య, పంచాయతీ కార్యదర్శి**

? మడపల్లిలో చెరువుకు నీరు వెళ్లే కాలువ ఆక్రమణల్లో ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. **-శివారెడ్డి గ్రామస్థుడు**

✓ జల వనరుల శాఖతో సంయుక్త సర్వే నిర్వహించి చర్యలు తీసుకొంటాం: **కృష్ణయ్య, వీఆర్వో -న్యూస్‌టుడే, చేజర్ల**

కండక్టర్ సస్పెన్షన్‌పై ఆర్టీసీ కార్మికుల కన్నెర్ర

నినాదాలు చేస్తున్న కార్మికులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : కండక్టర్ జగదీష్‌బాబు సస్పెన్షన్‌ను రద్దు చేయాలని కోరుతూ స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట మంగళవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ స్త్రీశక్తి పథకంతో ప్రయాణికుల రద్దీ పెరిగిందన్నారు. ఈ క్రమంలో జరిగిన చిన్న పొరపాట్లపై తనిఖీ అధికారులు కేసులు నమోదు చేయడం, సస్పెన్షన్‌కు సిఫార్సు చేయడం దారుణమన్నారు. డిపో మేనేజర్ వాస్తవాలు విచారించకుండా కండక్టర్‌ను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో కమిటీ డిపో ఛైర్మన్ నాగరాజు, అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులపై వైకాపా అసత్య ప్రచారం : జనసేన

ర్యాలీ చేస్తున్న జనసేన నాయకులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: రాయలసీమ ప్రాజెక్టుల విషయంలో వైకాపా అసత్య ప్రచారాలు చేస్తోందని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ అన్నారు. జనసేన నాయకులు, వీర మహిళలు మంగళవారం వైకాపా దుష్ప్రచారాలకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. పురపాలక బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. వైకాపా అసత్యప్రచారాలతో ప్రజలను మోసం చేస్తోందన్నారు.

మన ఊరి బడిని కాపాడుకుందాం

కొండాపురం, న్యూస్‌టుడే : మన ఊరి బడిని కాపాడుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల గోడపత్రికలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొండాపురం జడ్పీ పాఠశాల హెచ్‌ఎం. వి. రాఘవేంద్ర, యూటీఎఫ్ అధ్యక్షుడు టి. నరసింహారావు, కార్యదర్శి ఎ. బ్రహ్మయ్య, పీడీ యారవ శ్రీనివాసులు, హేమలత పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పోస్టు కార్డుల ప్రదర్శన

అనుమసముద్రంపేట: సమస్యలు ముఖ్యమంత్రి పరిష్కరించాలని ఉపాధ్యాయులు కోరారు. మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో భోజన విరామ సమయంలో సీఎం చంద్రబాబుకు పంపించే పోస్టు కార్డులను మంగళవారం ప్రదర్శించారు.

హైలెవెల్ కెనాల్ పనులు చేయాలని రైతుల నిరసన

మర్రిపాడు : మండలంలో ఆగిన సోమశిల హైలెవల్ కెనాల్ పనులు పూర్తి చేయాలని ఏపీ రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ కోరారు. మంగళవారం మర్రిపాడులో సోమశిల హైలెవల్ కెనాల్ సాధన కమిటీ ఆధ్వర్యంలో మర్రిపాడు సెంటర్ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సాధన కమిటీ సభ్యులు మూలి వెంగయ్య, మల్లు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులునాయుడు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తిప్ప.. మళ్లీ తవ్వకాలు

సంగం కొండపై గుప్త నిధుల కోసం మళ్లీ తవ్వకాలు సాగుతున్నాయి. మంగళవారం స్థానికులు పరిశీలించగా తవ్వకాలకు సన్నాహాలు చేసిన ఆనవాళ్లు కనిపించాయి. నిచ్చెనలు, గునపాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో చెన్నై నగరంలో ముద్రించిన తమిళ ఫ్లెక్సీ కూడా ఉంది. ఎస్సై పి. రాజేష్ దృష్టికి తీసుకెళ్లగా అటవీ శాఖ ఆధ్వర్యంలో గొయ్యి పూడ్చించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. **-సంగం, న్యూస్‌టుడే**

దారంతా ఇసుక.. ప్రమాదాల చింత

ఇసుక తరలింపు వాహనాల నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దుత్తలూరు నుంచి వరికుంటపాడు వరకు వెళుతున్న 565వ నంబరు జాతీయ రహదారిపై ఇసుక పేరుకుపోయింది. దీంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈవిషయమై ఎన్‌హెచ్‌ఏఐ డీఈ నాగిరెడ్డి మాట్లాడుతూ ఇసుక తీయిస్తామని వివరించారు. **- న్యూస్‌టుడే, దుత్తలూరు**

సర్కారు విద్యుత్తేగా.. ఛార్జింగ్ పెట్టుకుందాం

స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విద్యుత్తును సొంత అవసరాలకు వాడుకుంటున్నారు. కార్లు, ద్విచక్ర వాహనాలకు ఛార్జింగు పెట్టుకుంటున్నారు. దీంతో ఆసుపత్రికి విద్యుత్తు బిల్లు పెరుగుతుంది. ఈ విషయమై ఆసుపత్రి డీడీవో కార్తీక్‌ను వివరణ అడగ్గా ఈవీ వాహనాల్లో విధులకు వచ్చినప్పుడు తిరిగి వెళ్లేందుకు ఛార్జింగ్ పెట్టుకున్నారని తెలిపారు. **- న్యూస్‌టుడే, వింజమూరు**

మురుగు పారక.. దుర్గంధం చింత

గ్రామంలోని గురుకుల పాఠశాల సమీపంలో మురుగు నీరు పోయేందుకు వసతి లేకపోవడంతో నిలిచిపోయింది. దీంతో సమీపంలో దుర్గంధం వెదజల్లుతోంది. దోమల బెడదతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, అల్లూరు**

పగుళ్లు..ఇక్కట్లు

ఈ చిత్రం పట్టణంలోని కచ్చేరిమిట్ట ప్రాంతంలో పగుళ్లతో దెబ్బతిన్న అంతర్గత రహదారి. చాన్నాళ్లుగా ఈ దుస్థితి నెలకొన్నా, పురపాలక అధికారులకు పట్టడం లేదు. గత ఏడాది రోడ్లకు మరమ్మతులు మమ అనిపించారు. ఆ రోడ్డంతా అలాగే ఉండడంతో వాహనదారులు మరో మార్గంలో రాకపోకలు సాగిస్తున్నారు. **-కావలి, న్యూస్‌టుడే**

ప్రతిభావంతులకు బహుమతులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : పట్టణంలోని ఎమ్మార్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వక్త-2026 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు మంగళవారం కళాశాలలో బహుమతులు పంపిణీ చేశారు. మండల వైకాపా కన్వీనర్ రాజగోపాల్‌రెడ్డి బహుమతులు సమకూర్చగా.. ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణస్వామి అందజేశారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా నాయకుడు దస్తగిరి అహ్మద్, సర్పంచి గౌస్‌మొహిద్దీన్, వైకాపా మండల యూత్ కన్వీనర్ ఎంఎ సలీం పాల్గొన్నారు. **కావలి :** ప్రతిభకి పేదరికం అడ్డు కాదని జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణాధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అన్నారు. గత ఏడాది పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన పేద విద్యార్థులకు రూ.5 వేల వంతున నగదు అందజేశారు.

మోసం కేసులో అల్లూరు వాసి అరెస్టు

ప్రొద్దుటూరు నేరవార్తలు: కడప జిల్లా ప్రొద్దుటూరులో నగదు తీసుకుని బెదిరించిన ముఠాని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు ఏఎస్పీ విభు కృష్ణ తన కార్యాలయంలో వెల్లడించారు. ప్రొద్దుటూరు గోకుల్‌నగర్‌కు చెందిన ఆదిమూలం గంగప్రసాద్‌కు రూ.33 లక్షలిస్తే రూ. 50 లక్షలు ఇస్తామని ఓ ముఠా చెప్పడంతో ఆశపడి వారి సూచన మేరకు రూ.500 నోట్ల కట్టల బ్యాగును ముట్టాకిచ్చారు. ఎంతసేపైనా తన ఖాతాలో రూ.50 లక్షలు జమ కాకపోవడంతో ముఠా సభ్యులను ప్రశ్నించడంతో మీ డబ్బు మీరు తీసుకెళ్లండంటూ వారు ఓ సూట్ కేసు ఇచ్చారు. ఇంటికెళ్లి బ్యాగును పరిశీలించగా అందులో డబ్బుకు బదులు తెల్లటి పేపర్లు ఉండటంతో రెండో పట్టణ ఠాణా పోలీసులను ఆశ్రయించడంతో గతేడాది జనవరి 7న కేసు నమోదు చేశారు. ఈకేసులో నిందితులైన కొమ్మడ్డి గంగులయ్య, పఠాన్ సత్తార్ అలియాస్ బాషా, అంకం నాగేష్, గోపాల్‌రెడ్డితో పాటు అల్లూరు లోని గాంధీ కాలనీకి చెందిన తిరుపతి పెంచలయ్యను అరెస్టు చేసి రూ.8.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ వివరించారు.

భూసార పరీక్ష.. దిగుబడులకు సూచిక

జిల్లాలో 33,750 మట్టి నమూనాల సేకరణే లక్ష్యం

సీతారామపురం, న్యూస్‌టుడే

మట్టి పరీక్షలు.. ఇవి సాగులో కీలకం. భూమిలో లోపాలు తెలుసుకొని సాగు చేస్తే దిగుబడులు బాగుంటాయి. ఎంతో మంది ఇవేవీ తెలుసుకోకుండా పంటలు వేసి నష్టపోతున్నారు. ఈనేపథ్యంలో కర్షకులకు దిశానిర్దేశం చేయడంతో పాటు సాగు ఖర్చు తగ్గించేందుకు ప్రభుత్వం ఏటా మట్టి పరీక్షలు చేయిస్తోంది. ఈసారి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు. ఇప్పటికే రైతుల పొలాల్లో నమూనాల సేకరణ ప్రారంభించారు.

జిల్లాలోని 2025-26 సంవత్సరానికి 238 క్లస్టర్ గ్రామాల్లో 33,750 మట్టి నమూనాల సేకరణే లక్ష్యంగా నిర్ణయించారు. 139 క్లస్టర్ గ్రామాల్లో సేకరణ ప్రారంభమైందని, 4800 వరకు సేకరించినట్లు అధికారులు ప్రకటించారు. ఈనెలాఖరుకు 14239 నమూనాలు సేకరించి, మార్చి నెలాఖరుకు పూర్తి చేయాలని భావిస్తున్నారు.

మట్టినమూనా సేకరిస్తున్న అధికారులు

ఇదీ ఉపయోగం

సేకరించిన మట్టిని ల్యాబ్‌కు పంపి వాటిలో లోపాలను గుర్తిస్తారు. నేల రంగు, స్వభావం, ఉదజని సూచిక, లవణ పరిమాణం, సేంద్రియ కర్బనం, నత్రజని, భాస్వరం, పొటాష్ ఎంత ఉందో పరీక్షిస్తారు. సూక్ష్మ, స్థూల పోషకాలను గుర్తిస్తారు. ఈమేరకు రైతులు వేటిని వినియోగించాలో అధికారులు సూచిస్తారు.

మార్చి నెలాఖరుకు పూర్తి

కలివెల కస్సయ్య, ఎస్టీఎల్ ఏడీఏ, ఏపీసీఎన్ఎఫ్

మార్చి నెలాఖరుకు లక్ష్యం పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈనెలాఖరుకు సగం లక్ష్యం పూర్తి చేయనున్నాం. జులై, ఆగస్టు నాటికి రైతులకు ఫలితాల కార్డులు ఇస్తాం.

వైభవంగా ధ్వజారోహణ

చెర్లోవంగల్లు (సంగం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని చెర్లోవంగల్లు కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం భక్తిశ్రద్ధలతో ధ్వజారోహణ వైభవంగా జరిగింది. డి. వెంకటసుబ్బయ్య, యం. బాలకృష్ణ, యం. మోహన్ కుటుంబసభ్యులు కైంకర్యం చేశారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు పి. రఘురామయ్య, కార్యనిర్వహణాధికారి రఘురామయ్య హాజరయ్యారు. సంగమేశ్వరాలయాన్ని ఎస్సై పి. రాజేష్, ఆలయ కార్యనిర్వాహణాధికారి రఘురామయ్యతో కలిసి పరిశీలించారు.

ధ్వజారోహణ చేస్తున్న అర్చకులు

పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

అల్లూరు, న్యూస్‌టుడే : గ్రామంలోని గురుకుల పాఠశాల (బాలికల విభాగం)లో అయిదో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సరిత ఒక ప్రకటనలో కోరారు. ఈనెల నాలుగో తేదీ నుంచి మార్చి నాలుగు లోగా అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న వారు అర్హులని వివరించారు.

ఆ పార్టీ వారే అక్రమాలకు పాల్పడుతున్నారు: భాజపా

జలదంకి, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన వారే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ రేషన్ బియ్యం, గ్రావెల్ తరలిస్తుండడం దారుణమని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు జి. భరత్‌కుమార్‌యాదవ్ ఆరోపించారు. మంగళవారం భాజపా మండల అధ్యక్షుడు ముడి కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో సమావేశం జరిగింది. సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన మా పార్టీ శ్రేణులను పలువురు ఎమ్మెల్యేలు విస్మరించడం తగదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జలదంకి ఎంపీటీసీ సభ్యుడు కె. మాధవరావు యాదవ్, వడ్డే శ్రీనాథ్‌రెడ్డి, చల్లా హనుమారెడ్డి, రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదిశేషమ్మకు అభినందనలు

దగదర్తి, న్యూస్‌టుడే: బిట్రగుంటలోని ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకమండలి సభ్యురాలిగా దగదర్తికి చెందిన కత్తి ఆదిశేషమ్మ ఎంపికైంది. ఈ సందర్భంగా స్థానిక తెదేపా కార్యాలయంలో నాయకులు మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. మొదటి సారిగా ఆలయ పాలకమండలిలో అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డి.వి. కృష్ణారెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీకాంత్ నాయుడు, వినయ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నుడి ఆలయ కమిటీ ఎక్స్ అఫిషియో సభ్యుడిగా వీపూరి

బిట్రగుంట : కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలిలో ఎక్స్-అఫిషియో సభ్యుడిగా ఆలయ ప్రధానార్చకుడు వీపూరి సత్యనారాయణాచార్యులును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్ల పాటు సభ్యుడిగా కూడా కొనసాగుతారు.

పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహించాలి

అనంతసాగరం : గ్రామాల్లో పారిశుద్ధ్యంపై పంచాయతీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీపీ సంపూర్ణమ్మ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.

కావలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి వారి కోర్టులో
(జూనియర్ డివిజన్)
E.P.No. 34 / 2025
OS No. 358 / 2021
Between:
కాకాని మాల్యాద్రి - DHR
Vs
గోచిపాతల వెంకటకృష్ణయ్య - JDR
వేలం ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయడం ఏమనగా ఈ నెంబరున ఈ దిగువ కనపరచిన E.P. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తేది 17-02-2026 దిన పై కోర్టులో పగలు గం॥ 10-30 ని॥లకు బహిరంగముగా వేలం జరుపబడును. కనుక పాటదారులు సదరు వేలంలో పాల్గొని వేలం పాట పాడుకొనవచ్చును.
ఆస్తి షెడ్యూలు
SPSR Nellore District Registration, Kavali Sub-Registration, Jaladanki Mandal, Annavaram Panchayath Survey No. 386-1A, Khata No. 533 an extent of Ac. 2-57 Cents dry land bounded by : East: Kavali Canal, West : Chinakraka Tank, South: Vattikala Pedamala Kondaiah Land, North : Donka
DHR Value : 5,00,000/-
Ameen Value : 12,85,000/-
Market Value : 10,63,980/-
Further hearing date : 25-02-2026
ఇట్లు : ఐ.సాయిప్రసాద్, B.A., B.L.
అడ్వకేట్, కావలి. SPSR నెల్లూరు జిల్లా

డివైడర్‌ను ఢీకొన్న ద్విచక్రవాహనం- ముగ్గురికి గాయాలు

సీతారామపురం , న్యూస్‌టుడే : ద్విచక్రవాహనం డివైడర్‌ను ఢీకొనడంతో ముగ్గురికి గాయాలైన సంఘటన సీతారామపురంలో మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని వేంపల్లితోకకు చెందిన కొమ్మి మహేష్, రాగి సుబ్బరాయుడు, రాగి నాని ద్విచక్ర వాహనంపై సీతారామపురం వస్తున్నారు. 167బీజీ, 167బీ జాతీయరహదారులు కలిసే కూడలిలో డివైడర్‌ను ఢీకొట్టారు. దీంతో మహేష్, సుబ్బరాయుడుకు తీవ్రంగా.. నానికి స్వల్పగాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈఎంటీ శ్రీనివాసులు ప్రథమ చికిత్స చేశారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన

ఉదయగిరి, న్యూస్‌టుడే: స్థానిక ఎంఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో పీఎం ఉషశ్రీ పథకంలో భాగంగా జరుగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను మంగళవారం ఏపీఈడబ్ల్యూఐడీసీ డీఈ సుబ్బారావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కళాశాలకు రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. రూ.3.50 కోట్లతో తరగతి గదులు, రూ.75 లక్షలతో ల్యాబ్ పరికరాలు, ఫర్నీచర్, గదుల మరమ్మతులు చేపడతామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.నారాయణస్వామి, గుత్తేదారులు జి. శ్రీనివాసులు, బి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

మూగజీవాలనేగా..

గోశాలపై అంతులేని నిర్లక్ష్యం

న్యూస్‌టుడే, దుత్తలూరు

మూగజీవాలని కాబోలు.. వాటికి సరిగా మేత కూడా పెట్టకుండా కడుపు కాలుస్తున్నారు. ఆకలితో అరుస్తున్నా పట్టించుకోవడం లేదు. అదేమంటే ఎక్కడా మేత దొరకడం లేదని చెబుతున్నారు. దండిగా నిధులున్నా కొనుగోలు చేయడానికి వెనుకాడుతున్నారు. దీంతో ఆకలికి తట్టుకోలేక ఆర్తనాదాలు చేస్తున్నాయి. ఇదీ నర్రవాడలోని వెంగమాంబ క్షేత్రంలోని గోశాలలో ఆవుల పరిస్థితి.

వెంగమాంబ దేవస్థానానికి అనుబంధంగా ఉన్న గోశాలకు భక్తులు ఆవులను అందజేస్తున్నారు. వీటి పోషణకు విరాళాలు కూడా వస్తున్నాయి. గతంలో 200 గోవులు ఉండేవి. భక్తులు పశుగ్రాసం, తవుడు ఇచ్చేవారు. దీంతో వాటి పోషణకు ఇబ్బంది ఉండేది కాదు. కొన్నాళ్లుగా వీరి నుంచి రావడం లేదు. ఈనేపథ్యంలో దేవస్థానం అధికారులే వాటి ఆలనాపాలన చూస్తున్నారు. దీంతో ఉన్నవాటికి సరిగా మేత పెట్టడంలో అలక్ష్యం వహిస్తున్నారు. ఆవుల సంఖ్య 40కి తగ్గిపోయింది.

గోశాలలో ఉన్న గోవులు

గతంలోనూ అక్రమాలు

గోశాలలో గతంలో అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శించిన ఘటనలు ఉన్నాయి. భక్తులు ఇచ్చిన పశుగ్రాసాన్ని అక్కడ పనిచేస్తున్న సిబ్బంది బయట రైతులకు అమ్ముకున్న సందర్భాలు ఉన్నాయి. మేత కొనుగోలు చేయకపోయినా చేసినట్లు నకిలీ బిల్లులు పెట్టిన నగదు స్వాహా చేసిన విషయాలు కూడా బయటపడ్డాయి. రెండేళ్ల క్రితం వ్యాధులతో పలు పశువులు మృత్యువాత పడ్డాయి. సక్రమంగా మేత వేయకపోవడం.. వ్యాధులకు గురైతే వైద్యం చేయించకపోవడంతో మృతి చెందినట్లు అధికారులు తేల్చారు. క్షేత్రంలోని గోవులకు ప్రతి నెలా పశువైద్యులతో పరీక్షలు చేయించాలి. అనారోగ్యంగా ఉంటే చికిత్స చేయాలి. కానీ ఆ ఛాయలే కనిపించడం లేదు. ఈవిషయమై ఆలయ ఇన్‌ఛార్జి ఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇటీవలే బాధ్యతలు చేపట్టానని.. మేత కొరత ఉన్న విషయం సిబ్బంది నా దృష్టికి తీసుకు రాలేదని వివరించారు. ప్రస్తుతం రెండు ట్రాక్టర్ల గ్రాసం తెప్పించామన్నారు. ఇక నుంచి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

(c) eenadu

విశ్రాంత ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

కోట: కోటలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో మంగళవారం తాలూకా యూనిట్ విశ్రాంత ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నికలు జయప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా వెంకటాచలం అధ్యక్షతన విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశం జరిగింది. పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. సభ్యుల సమ్మతితో నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. గౌరవాధ్యక్షుడిగా రాజారామిరెడ్డి, అధ్యక్షుడిగా కోదండరామిరెడ్డి, కోశాధికారిగా రంగయ్య పది మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

వెంకటాచలం తహసీల్దార్ బదిలీ

వెంకటాచలం: వెంకటాచలం తహసీల్దార్‌గా పని చేస్తున్న నాగినేని శ్రీనివాసులను రిలీవ్ చేస్తూ కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వానికి రిపోర్టు చేసుకోవాలని అందులో ఆదేశించారు. డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్‌కు ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగించారు.

గూడూరు

•గూడూరు • కోవూరు •సర్వేపల్లి

ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కళాశాల, యూనివర్సిటీ ఫీజులు చెల్లించే వరకు హాల్ టిక్కెట్లు ఇవ్వమని ప్రిన్సిపల్ విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని ఎస్‌కేఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు తెలిపారు. గూడూరులోని ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు: 79950 67034, సర్వేపల్లి: 80085 73980

సమస్య: గూడూరు పురపాలక పరిధిలో చవటపాలెంలో కొన్నిచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. ఆ మార్గంలో రాత్రి సమయాల్లో రాకపోకలు సాగించాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. – రామ్మోహన్, గూడూరు

సమాధానం: సిబ్బంది ద్వారా వీధి దీపాలు వేసేలా చర్యలు తీసుకుంటాం. – వెంకటేశ్వర్లు, పురపాలక కమిషనర్

? పొదలకూరులోని నీటి నాణ్యత పరీక్ష కేంద్రం శిథిలావస్థకు చేరింది. భవనంపై నుంచి పెచ్చులు ఊడిపడుతున్నాయి. వేరే చోటుకు మార్చాలి. – వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో మారుస్తాం. – రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

? తోటపల్లిగూడూరు మండల పరిధిలోని వెంకన్నపాలెం పాఠశాల వద్ద రోడ్డు అధ్వానంగా ఉంది. రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – వెంకటరావు, స్థానికుడు

✓ రోడ్డు నిర్మాణానికి నిధులు రాగానే పనులు చేపడతాం. – రమేష్, ఎంపీడీవో

? తోటపల్లిగూడూరు మండల పరిధిలోని పొలిపేట వద్ద వంతెనకు ఇరువైపులా గోడలు లేవు. అక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – సురేష్, స్థానికుడు

✓ మరమ్మతులు చేస్తాం. – నరేష్, ర.భ ఏఈ

? మనుబోలు కోదండరామపురంలోని పలు వీధుల్లో మురుగునీటి కాలువల్లో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. దోమల బెడద అధికంగా ఉంది. –సుబ్బయ్య, స్థానికుడు

✓ పరిశీలించి సిబ్బందితో కాలువలు శుభ్రం చేయిస్తాం. – శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి

? పొదలకూరు రూరల్ పరిధిలోని బిరదవోలు ప్రాథమికోన్నత పాఠశాల అదనపు గదులు అసంపూర్తిగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. – రమేష్, స్థానికుడు

✓ త్వరలో పూర్తి చేసి వినియోగంలోకి తెస్తాం. – శోభనాద్రి, ఎంఈవో–2

? కోట మండలం గూడలి ర.భ రోడ్డు వెంట ఇరువైపులా వృక్షాలు పెరుగుతున్నాయి. స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సిన అవసరముంది. – రాజేష్, స్థానికుడు

✓ పంచాయతీ సిబ్బందికి చెప్పి సమస్య పరిష్కరిస్తాం. – వేణు, డిప్యూటీ ఎంపీడీవో

? మనుబోలు మండలం మడమనూరు మిక్స్‌డ్ కాలనీలో మురుగునీటి కాలువలు అధ్వానంగా ఉన్నాయి. ఆ నీరంతా వీధుల్లో ప్రవహిస్తోంది. – భాస్కర్, స్థానికుడు

✓ పరిశీలించి కాలువలను శుభ్రం చేయిస్తాం. –శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: కోవూరు నియోజకవర్గంలో మరో నెల రోజుల్లో ధాన్యం చేతికొస్తున్న నేపథ్యంలో రబీ సీజన్‌కు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో ఆయన్ను మంగళవారం కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. సహకార సంఘాలకు పౌరసరఫరాల శాఖ నుంచి 2021 నుంచి రావాల్సిన కమీషన్ పెండింగ్‌లో ఉండడం వాటిని సకాలంలో చెల్లించక పోవడంతో నిర్వహణ భారంగా మారుతుందన్నారు. స్పందించిన కలెక్టర్ రూ. 6.89 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జేసీని ఆదేశించారు. ఆమె వెంట కోవూరు ఏఎంసీ ఛైర్‌పర్సన్ అనిత, పెన్నా డెల్టా ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ రావిళ్ల వీరేంద్ర, వంశీకృష్ణారెడ్డి తదితరులున్నారు. ● ప్రజారోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. బుచ్చిలో రూ. 1.16 కోట్లతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఛైర్‌పర్సన్ సుప్రజ, డీఎంహెచ్‌వో సుజాత, నాయకులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ఒత్తిడి దూరం

మనుబోలు, న్యూస్‌టుడే: ఆరోగ్యానికి నిత్య యోగా సాధన ఎంతో అవసరమని, విద్యార్థులు యోగాతో ఒత్తిడిని జయించవచ్చని పతంజలి యువ భారత్ యోగా శిక్షకుడు కోటేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యోగా, ప్రాణాయామం ఉపయోగాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ లావణ్యలత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

పొదలకూరులో ప్రదర్శనగా వస్తున్న భక్తులు

తోటపల్లిగూడూరు, పొదలకూరు, న్యూస్‌టుడే: తోటపల్లిగూడూరు మండలం వరిగొండలోని జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో సద్ది సమర్పణ కార్యక్రమం మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు బిందెల్లో సద్ది తీసుకొచ్చి సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాలు అందుకున్నారు. అయిదు మంగళవారాలు కార్యక్రమం నిర్వహించి మార్చి ఆరో తేదీన చల్లపిండి, పానకాలతో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్‌పర్సన్ కోడూరు రాజేశ్వరి తెలిపారు. ● పొదలకూరు గ్రామదేవత పోలేరమ్మతల్లికి చిట్టేపల్లి గ్రామస్థులు పొంగళ్లు పెట్టి మొక్కు తీర్చుకున్నారు. ఏటా సంక్రాంతి పండగ తరువాత ఐదో మంగళవారం నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామం నుంచి బుట్టల్లో అమ్మవారికి నైవేద్యం తీసుకొచ్చి మొక్కులు తీర్చుకున్నారు. బక్కయ్యనాయుడు, సుధాకర్, మస్తాన్ నాయుడు, తెదేపా నాయకులు మస్తాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు దవాఖానాలు.. ఆధునిక వసతులు

సీఎస్సార్ నిధులతో విస్తరిస్తున్న వైద్య సేవలు

వెంకటాచలం సీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన బెడ్లు

న్యూస్‌టుడే, వెంకటాచలం

గతంలో ప్రభుత్వ వైద్యశాలలకు వెళ్లాలంటే కొందరు వెనకడుగు వేసేవారు. అప్పులు చేసి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లేవారు.. నేడు ఆ పరిస్థితి మారింది.. సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ దవాఖానాలు కూడా కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సిద్ధమవుతున్నాయి. పరిశ్రమలు కేటాయించే సీఎస్సార్(కార్పొరేట్ సామాజిక బాధ్యత) నిధులతో మౌలిక వసతులు కల్పించడంతో ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య పెరిగింది.

బ్రహ్మదేవం వద్ద రూ.20 కోట్లతో..
ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం వద్ద రూ. 20 కోట్లతో 30 పడకల ఆసుపత్రితో పాటు అనుబంధంగా నర్సింగ్ కళాశాల నిర్మాణానికి ఎస్‌ఈఐఎల్ సంస్థ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే సోమిరెడ్డి భూమి పూజ చేయగా ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. భవిష్యత్తులో 50 పడకలు చేసేలా ప్రణాళిక రూపొందించారు.

సోమిరెడ్డి ప్రత్యేక చొరవతో..
అదే తరహాలో సీఎస్సార్ నిధులతో ఆసుపత్రుల్లో నిర్మాణాలు, పరికరాలు, సౌకర్యాల కల్పనకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో..
ఎస్‌ఈఐఎల్ సంస్థ అందించిన రూ. 1.10 కోట్లతో వెంకటాచలం, పొదలకూరు సీహెచ్‌సీల్లో వసతులు కల్పించారు. పొదలకూరులో డయాలసిస్ కేంద్రంలో మూడు బెడ్ల ఏర్పాటుతో పాటు, రెండు చోట్ల శస్త్రచికిత్స థియేటర్లను ఆధునికీకరించారు. అవసరమైన వైద్య పరికరాలు, ఈసీజీ యంత్రాలు, క్రిటికల్ కేర్ వెంటిలేటర్లు, ఇతర సామగ్రి కొనుగోలు చేసి అందుబాటులో ఉంచారు. వెంకటాచలంలో శుద్ధజలాల ప్లాంట్ ఏర్పాటు చేశారు.

పీహెచ్‌సీల్లోనూ సౌకర్యాలు..
ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వసతుల ఏర్పాటుకు రూ. 1.80 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. త్వరలో వసతులు కల్పించనున్నారు. వెంకటాచలం, పొదలకూరు సీహెచ్‌సీల్లో ఇతర విభాగాల వైద్యులు అందుబాటులో ఉండడంతో కాన్పులు, శస్త్రచికిత్సల కేసులు పెరిగాయి.

సార్వత్రిక సమ్మె విజయవంతానికి పిలుపు

విడవలూరులో ప్రదర్శన నిర్వహిస్తున్న సీఐటీయూ, సీపీఎం నాయకులు

గూడూరు, బుచ్చి, విడవలూరు, కోవూరు, సైదాపురం, న్యూస్‌టుడే: కార్మిక హక్కులను కాలరాసే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ విడవలూరులో మంగళవారం ప్రచార జాతా నిర్వహించారు. కార్యక్రమంలో తుళ్లూరు గోపాల్, రమేష్, కుడుముల మోహన్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.● కోవూరులోని సీతా పోలయ్య భవన్‌లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు మాట్లాడారు. నాయకులు శ్రీరాములు, సుజాతమ్మ, శేషయ్య, హరి, బాబు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.● బుచ్చిలో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. ● గూడూరులోని సీపీఎం కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేసి, సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వామపక్షాల నాయకులు రమణయ్య, శివకుమార్, శశికుమార్, ఇంద్రావతి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. ● సార్వత్రిక సమ్మెను కార్మిక సంఘాలు విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా గౌరవాధ్యక్షులు పోలయ్య సైదాపురంలో ఒక ప్రకటనలో తెలిపారు.

కళాశాల అభివృద్ధికి సహకారమందిస్తాం

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరు పంచాయతీ పరిధిలోని మన్నాధరావుపేటకు చెందిన చలంచర్ల ఏడుకొండలు ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డారు. కాలిఫోర్నియాలోని ఫాసిలం సిటీ డిప్యూటీ మేయర్‌గా ఉన్నారు. మంగళవారం ఆయన చదువుకున్న విడవలూరు ప్రభుత్వ కళాశాలను సందర్శించారు. ఆయన విద్యార్థులతో సమావేశమై కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. లక్ష్యాల సాధనకు మార్గనిర్దేశం చేశారు. కళాశాల అభివృద్ధికి తనవంతు సాయం చేస్తానని పేర్కొన్నారు. ఆయన్ను కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ సుజాత, వైస్ ప్రిన్సిపల్ మధు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఏడుకొండలు

స్పందించకుంటే ప్రమాదమే

తోటపల్లిగూడూరు మండలం పాపిరెడ్డిపాలెం కలుజు వద్ద కల్వర్టు దెబ్బతింది. నిత్యం వాహనాలు తిరిగే మార్గంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ధ్వంసమైతే తోటపల్లిగూడూరు, ఇస్కపాలెం, చిన్నచెరుకూరు తదితర గ్రామాలకు వెళ్లే వాహనదారులకు అవస్థలు తప్పవు. అధికారులు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.–న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

ఇసుక మేటలు.. ప్రవాహానికి అడ్డంకులు

విడవలూరులోని జాన్‌పేట వద్ద మలిదేవి కాలువలో ఇసుక మేటలు ఏర్పడి ప్రవాహానికి అడ్డంకిగా మారింది. బుచ్చి, కొడవలూరు, విడవలూరు మండలాల్లో పొలాల్లోని పులక నీరు వాగు ద్వారా ప్రవహించి, ఊటుకూరు వద్ద సముద్రంలో కలుస్తోంది. వేసవిలోనైనా పూడిక తీసి వరద ముంపు నుంచి కాపాడాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, విడవలూరు

ఆక్రమణల తొలగింపు

పడుగుపాడు పంచాయతీ ముస్లిం కాలనీలో మురుగు కాలువలు లేక నీరు రోడ్డుపై లేదా సమీప ఖాళీస్థలాల్లో చేరుతోందని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నిధులు మంజూరవడంతో రోడ్డు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను పొక్లెయిన్‌తో తొలగించారు. మిగతా వీధుల్లో కాలువలకు అడ్డుగా ఉన్న వాటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

రెండేళ్లుగా నిరుపయోగం

చిట్టేపల్లి హరిజనవాడ నివాసాల మధ్య ఏర్పాటు చేసిన బోరు మరమ్మతులకు గురై రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంది. నీరు సరఫరా చేస్తే మోటార్లు మరమ్మతులకు గురైతే వీటిని వినియోగిస్తామని గ్రామస్థులు చెబుతున్నారు. వేసవి కాలం సమీపిస్తుండడంతో అధికారులు స్పందించి బాగు చేయాలని విన్నవిస్తున్నారు.
– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

వరద ముంచెత్తుతోంది..!

విరువూరు ఏటి కాలువపై నిర్మిస్తున్న వంతెన పొలాల్లోకి వచ్చే విధంగా నిర్మిస్తున్నారని రైతులు వాపోతున్నారు. వర్షాకాలంలో నీరు ముంచెత్తుతోందని ఇబ్బందులు లేకుండా చేయాలని కోరుతున్నారు. అధికారులు మాట్లాడుతూ సాగుదారులకు ఇబ్బంది లేకుండా నిర్మిస్తామని పేర్కొన్నారు.– న్యూస్‌టుడే, పొదలకూరు

వినూత్న రీతిలో ఇంటి పన్ను వసూలు

పొదలకూరు, న్యూస్‌టుడే : పొదలకూరు మేజరు పంచాయతీలో మంగళవారం వినూత్నంగా యజమానికి ఇంటి పన్ను డిమాండు నోటీసుతో పాటు పుష్పగుచ్ఛాన్ని అందించి పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పన్ను చెల్లించాలని కోరారు. 2010 నుంచి రూ. 1.80 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాలు, షాపింగ్ కాంప్లెక్సులు, కాకాణి నగర్, రామనగర్, రామ మందిరం వీధి తదితర ప్రాంతాల్లో ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సిన వారికి నోటీసులిచ్చి సకాలంలో చెల్లించాలని కోరారు. మూడో సచివాలయం కార్యదర్శి తివేద్, పంచాయతీ సిబ్బంది ఖాదర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

పన్ను చెల్లించాలని డిమాండ్ నోటీసుతో రోజా పువ్వు ఇస్తున్న పంచాయతీ అధికారులు

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించండి

నిరసన తెలుపుతున్న చేనేత కార్మికులు

చిల్లకూరు, న్యూస్‌టుడే : చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టిసారించి పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు కటికాల వెంకటేశ్వర్లు, పముజుల శంకరయ్య డిమాండ్ చేశారు. మండలంలోని నెలబల్లిరెట్టపల్లి గ్రామంలో మంగళవారం చేనేతలతో కలిసి నిరసన వ్యక్తంచేశారు. ఈ నెల 22న చలో మంగళగిరి 'చేనేత గర్జన' మహాసభను విజయవంతం చేసేందుకు తరలిరావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

పక్కాగృహాలకు గ్రహణం

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వరిగొండ, వెంకన్నపాలెం, కొత్తపాలెం, నరుకూరు, చిన్నచెరుకూరు గ్రామాల్లో గత ప్రభుత్వ హయాంలో పక్కా గృహాలు మంజూరు చేశారు. స్థానికంగా పేదలు ఉండడంతో ఇళ్ల నిర్మాణాల బాధ్యతలను అప్పటి పాలకుల సూచనలతో అధికారులు గుత్తేదారులకు అప్పగించారు. అయిదు గ్రామాల్లో 360 ఇళ్లు నిర్మించేందుకు గుత్తేదారులు ముందుకొచ్చారు. అయితే ఇళ్ల నిర్మాణాలను పునాది వరకు నిర్మించి వదిలేశారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలు తీసుకొని ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు కాజేశారు. సిమెంట్, ఇనుము తీసుకుని ఇళ్ల నిర్మాణాలను అసంపూర్తిగా వదిలేశారు. ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో ఇటీవల విజిలెన్స్ అధికారులు తనిఖీ చేసి నిర్మాణాలు నాసిరకంగా ఉన్నాయని తేల్చారు. గుత్తేదారుల నిర్వాకంతో పేదలకు ఇంతవరకు ఇళ్లు పూర్తికాలేదని, లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వరిగొండ ఎస్టీ కాలనీలో పునాది దశకే పరిమితమైన గృహాలు

ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలి

చిల్లకూరు, న్యూస్‌టుడే: రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండటం ఎంతైనా అవసరమని రవాణాశాఖ అధికారులు ప్రభాకర్‌రావు, శాంతి పేర్కొన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై పోలీసులతో కలిసి మంగళవారం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. వాహనదారుల వద్ద పత్రాలను పరిశీలించారు. ద్విచక్ర వాహనచోదకులు విధిగా శిరస్త్రాణం వినియోగించాలని సూచించారు.

వాహనదారుల పత్రాలను పరిశీలిస్తున్న రవాణాశాఖ అధికారులు

ఆర్‌ఎస్‌కేల్లో సమృద్ధిగా యూరియా..!

న్యూస్‌టుడే, కలువాయి

గత నెలలో రాపూరు, సైదాపురం, కలువాయి మండలాల పరిధిలోని కొన్ని గ్రామాల్లో యూరియా అందక రైతులు ఇబ్బందులు పడ్డారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. వారం రోజుల్లో చివరిసారి యూరియా చల్లాల్సి ఉండడంతో కేంద్రాల వద్దకు వస్తున్నారు. పన్నెండు ఆర్‌ఎస్‌కేల్లో అధికారులు రైతులకు సరిపడ అందుబాటులో ఉంచారు.

చివరి దశలో ఉన్న వరి పంట

● కలువాయి, బ్రాహ్మణపల్లి, పెన్నబద్దెవోలు, వెంకటరెడ్డిపల్లి, కుల్లూరు, మాదన్నగారిపల్లి, నూకనపల్లి, తెలుగురాయపురం, వెరుబొట్లపల్లి, పెదగోపవరం తదితర గ్రామాల్లో 7060 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ఎకరాకు మూడు బస్తాల యూరియా అందజేశారు. ఇప్పటివరకు ఆర్‌ఎస్‌కేల ద్వారా 22,572 బస్తాలు, సొసైటీ ద్వారా 2508 బస్తాలను రైతులకు పంపిణీ చేశామని అధికారులు చెబుతున్నారు. జొన్న 1222, సెనగ 1015, కంది 260, అలసంద 235, పెసర 115, పొగాకు 90, పత్తి 35, వేరుసెనగ 40, మినుము 90 ఎకరాల్లో వేశారు. మండల పరిధిలో 10,212 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. వరి సాగు చివరి దశలో ఉండగా ఎప్పుడు పంపిణీ చేస్తారోనని ఎదురు చూస్తున్నారు. కొందరు ముందస్తుగా తీసుకెళ్లారు. అధికారులు స్పందించి మిగిలిన అయిదు వేల బస్తాల పంపిణీ చేయాలని అన్నదాతలు కోరుతున్నారు. ● ఏవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... యూరియా త్వరలో అందిస్తామని, అవసరమైన మోతాదులో మాత్రమే వినియోగించాలన్నారు.

బాలుడి మెడలో గొలుసు అపహరణ

ముత్తుకూరు: మండలంలోని ఒక ప్రైవేటు కళాశాలలో చదువుతున్న వెంకటాచలం మండలం పుంజులూరు పాడుకు చెందిన బాలుడి మెడలో బంగారు గొలుసు ఒక మహిళ అపహరించారు. విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పాడు. వారి ఫిర్యాదు మేరకు ముత్తుకూరు పోలీసులు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక సాయం అందజేత

మనుబోలు: ఆటో డ్రైవర్ నాగరాజు (బుల్లయ్య) కుటుంబ సభ్యులకు ఆటో డ్రైవర్ల అసోసియేషన్ తరపున మంగళవారం రూ. 12 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఇటీవల నాగరాజు అనారోగ్యంతో మృతిచెందారు. కుటుంబసభ్యులను పరామర్శించి అండగా ఉంటామని అ సంఘం అధ్యక్షుడు శివకుమార్ తెలిపారు.

ఎన్‌బీకేఆర్‌లో మెగా జాబ్‌మేళా

కోట, న్యూస్‌టుడే: కోట మండలం విద్యానగర్ లోని ఎన్‌బీకేఆర్ సైన్సు అండ్ ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం లక్ష్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో 16 కంపెనీల్లోని 900 ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి, కోఆర్డినేటర్ రాజేశ్ తెలిపారు. జిల్లాలోని పలు కళాశాలలకు చెందిన ఇంజినీరింగ్, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఇంటర్మీడియట్, పదో తరగతి చదివిన 350 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు.

చివరి మజిలీకి దారేది..!

దశాబ్దాలుగా అవస్థలు పడుతున్నా పట్టించుకోని అధికారులు

జనవరి 28న పొదలకూరు మండలం భోగసముద్రం గ్రామానికి చెందిన తిరిపాలయ్య అనే వృద్ధుడు మృతిచెందారు. శ్మశానానికి వెళ్లే దారిలేక అతి కష్టంతో పొలం గట్ల మీద మృతదేహాన్ని మోసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

మనుబోలు మండలం వీరంపల్లి పంచాయతీ కొండుపాలెం ఎస్సీ కాలనీలో ఇటీవల ఒకరు మృతిచెందారు. శ్మశానవాటిక లేక ఏటి గట్టున పూడ్చారు

న్యూస్‌టుడే, పొదలకూరు

గ్రామీణ ప్రాంతాల్లో చివరి మజిలీకి అవస్థలు తప్పడం లేదు. కొన్ని గ్రామాల్లో దారి లేక, మరి కొన్ని కాలనీల్లో వైకుంఠధామాలు నిర్మించక ఇబ్బందులు పడుతున్నారు. మోసుకెళ్లేందుకు దారి లేక పొలాల మీద నుంచి తీసుకెళుతున్నారు. గూడూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల్లో ఏళ్లు గడుస్తున్నా సమస్య పరిష్కారం కావడం లేదు.

సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో వైకుంఠధామాల వివరాలు

మండలం	పంచాయతీలు	లేని గ్రామాలు
పొదలకూరు	30	4
వెంకటాచలం	25	2
తోటపల్లిగూడూరు	22	3
ముత్తుకూరు	20	2
మనుబోలు	19	2
రాపూరు	21	2
సైదాపురం	33	3
కలువాయి	20	1

● పొదలకూరు మండలం భోగసముద్రం హరిజనవాడకు దారి లేక పొలాలగట్ల మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సూరాయపాళెంలో కొందరు భూమిని ఆక్రమించడంతో దారిలోనే పూడ్చాల్సిన దుస్థితి నెలకొంది. అయ్యగారిపాళెం వాసులు పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడంతో ఇటీవల వారే సొంతగా దారి ఏర్పాటు చేసుకున్నారు. ● రాపూరు మండలం కోటూరుపాడు, తాతిపల్లి గ్రామాల్లో పొలాల మీదుగా మోసుకెళ్లాంటే సాగుదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ● తహసీల్దారు శివకృష్ణయ్య మాట్లాడుతూ శ్మశాన వాటికల ఆక్రమణ, దారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు.

భోగసముద్రంలో శ్మశానానికి వెళ్లే దారి లేక పొలం గట్లపై మృతదేహాన్ని మోసుకెళుతున్న బంధువులు

● తోటపల్లిగూడూరు మండలం ముంగలదొరువు, కోడూరు పంచాయతీలో దారులు లేక ఇబ్బందులు పడుతున్నారు. వెంకటాచలం మండలం గొలగమూడి ఎస్సీ కాలనీ, మనుబోలు మండలం వీరంపల్లి పంచాయతీలోని కొండుపాళెం ఎస్సీ కాలనీ వాసులు ఏటి ఒడ్డున నిర్వహిస్తున్నారు. మనుబోలు గిరిజన కాలనీవాసులకు శ్మశానానికి వెళ్లే దారిలేదు. గురిందపూడి ఎస్సీ కాలనీలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

సామాజిక సేవకు అవార్డు ప్రదానం

సైదాపురం, న్యూస్‌టుడే: సామాజిక సేవే పరమార్థంగా భావించి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు అవార్డు అందుకున్నట్లు మేమున్నాం ఫౌండేషన్ నిర్వాహకులు గోపి అన్నారు. రాగనరామాపురానికి చెందిన ఆయన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. కొవిడ్, హుద్‌హుద్ లాంటి విపత్తుల సమయాల్లో ఎనిమిదేళ్లుగా నెల్లూరు, తిరుపతి జిల్లాల పరిధిలో మేమున్నాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలతోపాటు రక్తదాన శిబిరాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలతో గుర్తింపు తెచ్చుకున్న ఆయనకు సహచర మిత్రులు అభినందనలు తెలిపారు.

అవార్డు అందుకుంటున్న గోపి

బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు

కోట, న్యూస్‌టుడే: స్థానిక ఎంఆర్‌సీ భవనంలో మంగళవారం మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అంగన్‌వాడీ సహాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దిలీప్ కుమార్, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి మునికుమారి మాట్లాడుతూ గ్రామాల్లో బాల్యవివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు అర్హులైన చిన్నారులను తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం పోషకాహారం అందించాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్‌లో రక్తదాన శిబిరం

కోవూరు: కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు ప్రాథమిక సహకార సంఘం మహాజన సభ సమావేశం మంగళవారం నిర్వహించారు. రెడ్‌క్రాస్ సహకారంతో ఏర్పాటు చేసిన శిబిరంలో పలువురు రైతులు రక్తదానం చేశారు. సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రూ. కోటి నుంచి రూ. 50 కోట్ల టర్నోవర్‌కు పెరిగిందన్నారు. రూ. 20 కోట్ల వరకు బంగారు రుణాలు అందించినట్లు వివరించారు. విజిలెన్స్ డీటీ కృష్ణమోహన్, సొసైటీ డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

ప్రజా దర్బార్‌లో 168 అర్జీలు

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరునగర నియోజకవర్గంలో మంత్రి నారాయణ ఆదేశాల మేరకు ప్రతి 15రోజులకు ఒకసారి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తెలిపారు. మంగళవారం 5, 13, 42, 50 వార్డు సచివాలయాల పరిధిలో కమిషనర్ వైవో నందన్‌తో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 168 అర్జీలు వచ్చాయని, మౌలిక వసతులు, రోడ్లు, విద్యుద్దీపాలు ఏర్పాటు, కాలువల నిర్మాణం తదితర అంశాలతో పాటు పింఛన్లు, ఇంటి స్థలాలు కావాలని అడిగారని తెలిపారు. కమిషనర్ నందన్ మాట్లాడుతూ ప్రజా దర్బారు ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కప్పిర శ్రీనివాసులు, రేవతి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి శిక్షణను ప్రారంభిస్తున్న ఆరోగ్యాధికారి దినేష్‌కుమార్

ఘన వ్యర్థాల నిర్వహణ కీలకం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: ఘన వ్యర్థాల నిర్వహణ ఎంతో కీలకమైందని, శిక్షణ పొందిన వారు తమ పరిధిలోని డిజైన్లతో తడి, పొడి, హానికర వ్యర్థాలను విభజించడం, ఇంటిలో ఉత్పత్తయ్యే తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేసే పద్ధతులపై అవగాహన కల్పించాలని నగరపాలకసంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో పారిశుద్ధ్య కార్మికులకు ఘన వ్యర్థాల సామర్థ్యాల పెంపు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగరానికి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మంచి ర్యాంకు సాధించాలంటే అందరం సమిష్టిగా పని చేయాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయాలన్నారు.

అతివేగం.. అడ్డొస్తే ప్రాణాపాయం

ఇసుక ట్రాక్టర్లతో నగరంలో భయాందోళన

• ఇటీవల చింతారెడ్డిపాలెం వద్ద ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై రోడ్డు క్రాస్ చేస్తుండగా ట్రాక్టరు ఢీకొంది. ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు. మధ్యాహ్న సమయంలో ఈ ఘటన జరిగింది.

• తాజాగా నూతన పెన్నాబ్రిడ్జిపై ఇద్దరు యువకులు బైక్‌పై వెళ్తుండగా వెనక నుంచి ఓ ఇసుక ట్రాక్టరు ఢీకొంది. ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడికి గాయాలయ్యాయి.

• నెల్లూరు నగరంలో ట్రాక్టర్ల అతి వేగానికి ఇవి రెండు ఘటనలే సాక్ష్యం.

న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టరు

తికి మించి ఇసుకతో ట్రాక్టర్లు అతివేగంతో తిరుగుతున్నాయి. అడ్డొచ్చిన వారిని ఢీకొంటూ ప్రమాదకరంగా వెళ్తున్నాయి. ట్రాక్టర్లతో రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో ఇటీవల ట్రాఫిక్ పోలీసులు డ్రైవర్లకు అవగాహన కల్పించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అయినా వేగంగా వెళుతున్నాయి. పోలీసులు గట్టి చర్యలు తీసుకుంటేనే ఫలితాలు ఉంటాయి.

సమయం పాటించరు.. నిదానంగా వెళ్లరు. పరిమి

నిబంధనల అమలెక్కడ?

నగరంలోకి భారీ వాహనాలు, లారీలు, ట్రాక్టర్లు తదితర వాహనాలు తిరగాలంటే కచ్చితంగా నిబంధనలు పాటించాల్సిందే. ఉదయం 8 గంటల నుంచి నగర పరిధిలో తిరగకూడదు. ఒక వేళ అత్యవసరమైతే తప్పా.. ట్రాఫిక్ పోలీసు అధికారుల అనుమతితోనే తిరగాలి. రాత్రి 9 గంటల నుంచి తిరిగేందుకు అనుమతి ఉంది. నగరంలో ట్రాఫిక్ దృష్ట్యా నిబంధనలు అమలు చేస్తున్నారు. వెంకటేశ్వరపురం నుంచి అయ్యప్పగుడి వరకు నగరం విస్తరించి ఉంది. నిబంధనలన్నీ తుంగలో తొక్కి ట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా తిరుగుతున్నాయి. పరిమితికి మించి ఇసుక లోడ్ చేసుకుని మితిమీరిన వేగంతో వెళ్తున్నాయి. ఎప్పుడు పడితే అప్పుడు నగర రోడ్లపై తిరుగుతూ భయాందోళనలు సృష్టిస్తున్నారు.

శబ్దాలు.. ఆ పాటలు వింటూ

వేగంతో వెళ్లడమే కాదు.. పెద్ద శబ్దాలతో పాటలు వింటూ నగర ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పెన్నా బ్రిడ్జి నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లు తిరుగుతున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. మినీబైపాస్ రోడ్డు, అన్నమయ్య సర్కిల్, బీవీ నగర్ తదితర ప్రాంతాల్లో విచ్చలవిడిగా తిరుగుతూ భయాందోళనలు సృష్టిస్తున్నాయి. పోలీస్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

వెంకటరెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

ట్రాక్టర్ల డ్రైవర్లకు ఇటీవల అవగాహన కల్పించాం. అయినా మార్పు రాకుంటే చర్యలు తప్పవు. నిబంధనలు పాటించాల్సిందే.

జిల్లావ్యాప్తంగా కరెంటోళ్ల జనబాట

నెల్లూరు(విద్యుత్), న్యూస్‌టుడే : విద్యుత్తు వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా చేపట్టిన 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమం మంగళవారం జిల్లా వ్యాప్తంగా చేపట్టారు. ఆ శాఖ ఎస్‌ఈ కె.రాఘవేంద్రం నగరంలోని జెండావీధి, కోటమిట్ట తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ప్రతి మంగళ, శుక్రవారాల్లో చేపడతామన్నామని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) 80085 50332 80085 74001

సమస్య: అల్లీపురం వేమారెడ్డినగర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లోకి రావాలంటే భయపడుతున్నారు. ప్రజలు నిత్యం కుక్కకాటుకు గురవుతున్నారు. –పూర్ణచంద్రరావు

సమాధానం: కుక్కలను పట్టుకునేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, నగరపాలక సంస్థ వెటర్నరీ అధికారి

? నగరంలోని కపాడిపాలెంలో కాలువలను శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. – రమణి, స్థానికులు

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ దినేష్‌కుమార్, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

? నగరంలోని బాలాజీనగర్ ఎక్స్‌టెన్షన్ వెంగళరావునగర్ పోస్టాఫీసు వీధిలో ఏపీఎస్ఈబీ/ఎల్ స్తంభానికి వీధిదీపం వెలగడం లేదు. – గోపాలకృష్ణమూర్తి, స్థానికుడు

? నగరంలోని నవాబుపేట ప్రధాన మార్గం పుల్లమ్మ సత్రం రోడ్డులో విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. – లక్ష్మి

✓ వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. – ముజాహిద్దీన్, నగరపాలక సంస్థ, డీఈఈ

– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, నవాబుపేట)

ఆరునెలల్లో ఎత్తిపోతల పనులు పూర్తి

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: కొమ్మరపూడి గ్రామ ప్రజల చిరకాల కల అయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులను నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి గత ప్రభుత్వంలో పోరాడి మంజూరు చేయించినా.. నిధులు కేటాయించకపోవడంతో పనులు నిలిచిపోయాయని తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరురూరల్ నియోజకవర్గం పరిధిలోని కొమ్మరపూడి గ్రామంలో రూ.5.51 కోట్లతో జరుగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను అధికారులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిధులు కేటాయించడంతో పనులు శరవేగంగా సాగుతున్నాయని పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం 35వ డివిజన్ లేక్‌వ్యూ కాలనీలో రూ.6.50లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. కార్పొరేటర్ వాసంతి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాలన్నీ వినియోగంలోకి తేవాలి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ శాఖల బ్యాంకు ఖాతాలన్నీ వినియోగంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. వినియోగంలో లేని బ్యాంకు ఖాతాలు, నగదు నిల్వల వివరాలను ఎల్‌డీఎం మణిశేఖర్ వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఖాతాలు అవసరం లేకుంటే వాటిని రద్దు చేయాలన్నారు. డీఆర్‌వో విజయకుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

యునానీ వైద్యశిబిరం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం యునానీ ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పత్తేఖాన్‌పేట రైతుబజార్ వద్ద జరిగిన శిబిరానికి పలు వందలాది మంది రోగులు వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ఉచితంగా మందులు అందజేశారు.

సామాన్య భక్తులకు శీఘ్ర దర్శనం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: మహాశివరాత్రి (బ్రహ్మోత్సవాల్లో) ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని నెల్లూరు ఆర్డీవో అనూష అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని మూలాపేట శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన మహాశివరాత్రి రోజు భక్తులకు క్యూల్లో ఆలస్యం కాకుండా, సామాన్య భక్తులకు శీఘ్ర దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయంలో ప్రశాంత పరిస్థితులు ఉండాలని

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో అనూష

కమిటీ సభ్యులకు సలహాలు ఇచ్చారు. సమావేశానికి ఆలయ ఈవో శ్రీనివాసులురెడ్డి అధ్యక్షత వహించగా, చిన్న ఛైర్మన్ పుట్టా అజయ్ కుమార్, సభ్యులు లీలా కవిరాజు, శివకుమార్, గురుకుల్, సుధీర్ పాల్గొన్నారు.

వేడుకగా కాత్యాయని వ్రతం

నెల్లూరు(సాంస్కృతికం): నెల్లూరులోని దర్గామిట్ట రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం కాత్యాయని వ్రతాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై వ్రతాన్ని సామూహికంగా చేపట్టారు. కార్యక్రమానికి ఆలయ ఈవో కోవూరు జనార్దనరెడ్డి ఏర్పాట్లు చేశారు.

సేవలు మరింత బలోపేతం చేయాలి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే : ప్రత్యేక అవసరాల చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలని సమగ్రశిక్ష అభియాన్ ప్రాజెక్టు ఏపీసీ డాక్టర్ డి.వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌ఎస్‌ఏ ఏపీసీ వెంకటసుబ్బయ్య

మంగళవారం నగరంలోని డీఈవో కార్యాలయంలో దృష్టి యాప్ డేటా వాలిడేషన్ శిక్షణ కార్యక్రమంలో ఆయన ఉపాధ్యాయులు, ఐఈఆర్పీలను ఉద్దేశించి ప్రసంగించారు. చిన్నారులకు అందుతున్న సేవలు మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంవో సుధీర్‌బాబు, ఐఈ కోఆర్డినేటర్ ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధికి సహకరించండి

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: గత ఎన్నికల్లో కోటీశ్వరుడు పోటీ చేసినా తనను భారీ మెజార్టీతో గెలిపించారని నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నెల్లూరురూరల్ నియోజకవర్గం కందమూరు నుంచి ఉప్పుటూరు వరకు రూ.2.65 కోట్లతో నిర్మించిన బీటీ, సిమెంటు రోడ్లను తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచులను సాదరంగా స్వీకరిస్తానని, ఎన్నికలు లేని వేళ గ్రామాల్లో వివాదాలకు వెళ్లకుండా అభివృద్ధికి సహకరించాలని సూచించారు. రాబోయే సర్పంచి, ఎంపీటీసీ సభ్యుల ఎన్నికల్లో వంద శాతం స్థానాల్లో గెలవాలని తెలిపారు. ప్రజలంతా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ విజయకుమార్, ఉప సర్పంచి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

రద్దీవేళ పగలే పనులా?

నెల్లూరు నగరపాలక సంస్థ నగరంలో కల్వర్టులు, రోడ్డు ప్యాచ్ పనులు నిర్వహిస్తోంది. రద్దీగా ఉండే సీఏఎం ఉన్నత పాఠశాల వద్ద పగటి వేళ పనులు చేస్తుండటంతో ప్రయాణికులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గమ్యస్థానాలకు చేరుకోవడంలో జాప్యం జరుగుతోందని వాపోతున్నారు. రాత్రి వేళల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

వారమైనా స్పందించరే!

నగరంలోని కర్నాల మిట్టలో ఇటీవల ప్రధాన కాలువలో పూడిక తీసిన సిబ్బంది.. మట్టిని రోడ్డుపై వేశారు. ఇది కాస్త రూపాంతరం చెంది రోడ్డుపై మట్టి కుప్పలుగా తయారైంది. పూడికతీసి వారం రోజులు కావస్తున్నా మట్టిని తొలగించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టితో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

యువతా.. ఆదమరిస్తే ప్రమాదమే

పెట్రోల్ అయిపోయిందో.. పంక్చర్ అయిందో తెలియదుగానీ.. ఇద్దరు స్నేహితులు ఇలా ఒకరికొకరు వాహనాలపై వెళ్తున్నారు. ఏం జరగనంత వరకు బాగానే ఉంటుంది.. ప్రమాదం జరిగితే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. నడిరోడ్డులో కాకుండా రోడ్డు పక్కనే వెళితే వెనక వచ్చే వాహనాలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. – న్యూస్‌టుడే, నెల్లూరు (వేదాయపాలెం)

ఆరు నెలలకే ఛిద్రం

పొదలకూరురోడ్డును దాదాపు రూ.11 కోట్లు ఖర్చు పెట్టి అందంగా తీర్చిదిద్దారు. పలుచోట్ల ఆరు నెలలకు ఛిద్రంగా మారాయి. రోడ్డు కింది భాగంలో వెళ్లే తాగునీటి పైపులైన్లు ఎక్కువవడంతో అక్కడ లీకవుతుండటంతో ధ్వంసం చేస్తున్నారు. పైపులైన్ల మరమ్మతులు చేపట్టిన రోడ్డు వేయకుండా శిథిలాలతోనే పూడ్చేస్తున్నారు. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

ఆటో నగర్‌లో చెత్తకుప్పలు

జిల్లా కేంద్రంలో పారిశ్రామిక వాడ అయిన ఆటోనగర్‌లో చెత్త పేరుపోయింది. ఏ వీధిలో చూసినా గుట్టలుగా దర్శనమిస్తోంది. వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు నిండిపోయి దుర్గంధ భరితంగా మారాయి. కొందరు చెత్తకు నిప్పు పెడుతున్నారు. అధికారులు స్పందించి ప్రతి రోజూ చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

సంతపేట మార్కెట్‌లో సౌకర్యాలు కల్పిస్తాం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరునగరంలోని సంతపేట మార్కెట్‌లో మంత్రి నారాయణ ఆదేశాల మేరకు అన్ని మౌలిక వసతులు కల్పించి వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తెలిపారు. మంగళవారం కమిషనర్ వైవో నందన్‌తో కలిసి సంతపేట మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంగణంలోని 160 దుకాణాల్లో ఇప్పటికే 125 చోట్ల వ్యాపారాలు జరుగుతున్నాయని, 35 ఖాళీగా ఉన్నాయన్నారు. మార్కెట్ ప్రాంగణంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్‌ఈ రహంతుజానీ, సిటీప్లానర్ రఘునాథరావు, రెవెన్యూ అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌ను పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి మేయర్, కమిషనర్

సిగ్నలింగ్ వ్యవస్థ పరిశీలన

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నగరంలోని ఏడు ప్రధాన కూడళ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ పనితీరును నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. వ్యవస్థ పని చేసే విధానం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఈ రహంతుజానీ, డీఈఈ ముజాహిద్దీన్, ట్రాఫిక్ సీఐలు రామకృష్ణ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యోగా చేద్దాం.. పరీక్షల్లో రాణిద్దాం

విద్యార్థులకు నిపుణుల సూచన

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం	మార్చి 16
రాయనున్న విద్యార్థులు	27,931
ఇంటర్మీడియట్ పరీక్షలు	ఫిబ్రవరి 23 నుంచి
హాజరవుతున్న విద్యార్థులు	56,942

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

రాబోయేది పరీక్ష కాలం.. ఏడాదిపాటు చదివింది ఒక ఎత్తు.. చదివిన దాన్ని పరీక్షల్లో రాయడం మరో ఎత్తు. . ముఖ్యంగా పదో తరగతి, ఇంటర్ విద్యార్థులపై మార్కుల ఒత్తిడి అధికంగా ఉంది. దీన్ని తట్టుకోలేని కొందరు నీరసించిపోతుంటారు. చదువుపై దృష్టి పెట్టలేకపోవడం, చదివింది జ్ఞాపకం ఉండకపోవడం తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి వారికి యోగ ముద్రలు ఔషధంలా పని చేస్తాయని యోగా గురువులు స్వప్న, ముత్యాల రవీంద్ర చెబుతున్నారు. 21 రోజులు చేస్తే ఉపయోగంగా ఉంటుంది.

జ్ఞాన ముద్ర : పద్మాసనంలో కూర్చుని రెండు చేతులు మోకాళ్లపై ఉంచి బొటన వేలు, చూపుడు వేలు చివరలు కలిపి మిగతా వేళ్లను నిలువుగా ఉంచాలి. ఇలా 5 నుంచి 10 నిమిషాలు సాధన చేయాలి. దీని వల్ల మెదడు, శరీరం మధ్య సమన్వయం పెరిగి చురుకుదనం అలవడుతుంది. త్వరగా అలసిపోకుండా ఉంటారు.

ధ్యానముద్ర : పద్మాసనం లేదా సుఖాసనం వేసుకుని ఎడమచేయిపైన కుడిచేయి పెట్టి బొటనవేళ్లు ఒకదానితో ఒకటి తాకేలా చూడాలి. శ్వాసపై ధ్యాస పెట్టి పది నిమిషాలు సాధన చేయాలి. మనసు స్థిరంగా ఉంటుంది. ఏకాగ్రత పెరిగి చదివింది గుర్తుంటుంది. ఒత్తిడి తగ్గి చురుకుదనం పెరుగుతుంది.

ప్రాణముద్ర : పద్మాసనంలో కూర్చుని రెండు చేతుల బొటన, ఉంగరం, చిన్నవేళ్లు కలపాలి. ఉదయం పాఠశాలకు వేళ్లే ముందు 10 నిమిషాలు దీన్ని సాధన చేయాలి. అలసట తగ్గుతుంది.

హాకినీ ముద్ర : పద్మాసనంలో కూర్చుని రెండు చేతుల వేళ్లు ఒకదానిలోకి ఒకటి కలపాలి. చదవడానికి ముందు 5 నిమిషాలు సాధన చేయాలి. చిన్న, పెద్ద మెదడుల మధ్య సమన్వయం పెరుగుతుంది. ఆలోచనల్లో స్పష్టత వస్తుంది. నేర్చుకున్న అంశాలు ఎక్కువ కాలం గుర్తుంటాయి.

శూని ముద్ర : పద్మాసనంలో కూర్చుని రెండు అరచేతులు ఒకదానిపై ఒకటి ఉంచాలి. ఉదయం 5 నుంచి 10 నిమిషాలు ప్రశాంత వాతావరణంలో సాధన చేయాలి. ఒత్తిడి తగ్గి మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఏకాగ్రత అలవడుతుంది. నేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతుంది.

17న నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

నెల్లూరు (టౌన్), న్యూస్‌టుడే: జిల్లాలో 1-19 సంవత్సరాల మధ్య వయసు కలిగిన ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నివారణ మాత్రలను అందించాలని జేసీ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఛాంబరులో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 17న జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా బాలబాలికలకు ఆల్బెండాజోల్ మాత్రలను అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో వీటిని జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం గోడప్రతులు ఆవిష్కరించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత, డాక్టర్లు ఉమామహేశ్వరి, యశ్వంత్, సమగ్ర శిక్షా ఏపీసీ వెంకటసుబ్బయ్య, ఆర్‌ఐవో వరప్రసాద్, ప్రోగ్రాం మేనేజర్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న జేసీ వెంకటేశ్వర్లు, అధికారులు

రేపు తిరుపతిలో కిసాన్‌మేళా

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తిరుపతిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం(ఆర్ఏఆర్ఎస్) ప్రాంగణంలో ఈనెల 12న కిసాన్ మేళా జరుగుతుందని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త జి.లలితా శివజ్యోతి ప్రకటనలో తెలిపారు. సమగ్ర వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తారని, జిల్లా నుంచి పెద్దఎత్తున రైతులు పాల్గొనాలని కోరారు.

తెరపై ఈనాడు

పార్వీ సినిమాస్ (ఎం.I) షెడ్యూల్ : స్క్రీన్..1.. ఆరెంజ్ (తెలుగు) స్క్రీన్ 2. . మన శంకర వరప్రసాద్ (తెలుగు) స్క్రీన్ 3. అనగనగా ఒక రాజు (తెలుగు), యుఫోరియా (తెలుగు) **పార్వీ సినిమాస్ (స్పైస్) :** స్క్రీన్..1. అనగనగా ఒక రాజు (తెలుగు), యుఫోరియా (తెలుగు) స్క్రీన్ 2. విత్ లవ్ (తెలుగు), హనీ (తెలుగు), మర్దానీ 3 (హిందీ) స్క్రీన్ 3. ఎర్రచీర (తెలుగు), బార్డర్ 2, (హిందీ), శ్రీ చిదంబరం గారు (తెలుగు) స్క్రీన్.4.. బరాబర్ ప్రేమిస్తా (తెలుగు), స్కార్లెట్ (జపనీస్) స్క్రీన్.5.. మన శంకర వరప్రసాద్ (తెలుగు) **రైన్ సినిమా షెడ్యూల్ :** స్క్రీన్..1. అనగనగా ఒక రాజు (తెలుగు), విత్ లవ్ (తెలుగు) స్క్రీన్ 2. యుఫోరియా (తెలుగు), సుమతి శతకం (తెలుగు) స్క్రీన్ 3. మన శంకర వరప్రసాద్ (తెలుగు) స్క్రీన్.4.. శ్రీ చిదంబరం గారు (తెలుగు), ఆపరేషన్ పద్మ, ఆరెంజ్ (తెలుగు)

నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలి

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: రెవెన్యూ సిబ్బంది అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. మంగళవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో రెవెన్యూ విభాగంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ వసూళ్లతో పాటు నక్ష సర్వే నిర్వహిస్తూ నగరంలో ఇంకా పన్ను విధించని ఖాళీ స్థలాలు, నూతన అదనపు అంతస్తులు నిర్మించిన భవనాలు, కమర్షియల్ భవనాలను గుర్తించి వెంటనే ఆన్‌లైన్‌లో సరి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతకు పెద్దపీట

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలోని నీటిపారుదల కాలువలపై జరుగుతున్న నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి, నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ ఆదేశించారు. మంగళవారం కార్యాలయంలోని ఛాంబరులో రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, నీటిపారుదలశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. అర్బన్ తహసీల్దారు షఫి మాలిక్, సిటీప్లానర్ రఘునాథరావు, ఎస్‌ఈ రహంతుజానీ, ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు అనిల్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నాయకుల విమర్శలు సిగ్గుచేటు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: వైకాపా నాయకులు వక్ఫ్‌బోర్డు ఆస్తులకు సంబంధించి విమర్శలు చేయడం సిగ్గుచేటని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి సాబీర్‌ఖాన్ విమర్శించారు. మంగళవారం నెల్లూరులోని తెదేపా జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైకాపా జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ అంటూ ఓ డ్రామా ఆడుతూ ఆందోళన నిర్వహించారన్నారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులు వైకాపా హయాంలోనే అన్యాక్రాంతమయ్యాయని తెలిపారు. సమావేశంలో నాయకులు మౌలానా అజీజ్, పాషా మొహిద్దీన్, నౌషాద్, కాలేషా, బషీర్, జాఫర్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలకు అందని కమీషన్

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: కోవూరు నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. మంగళవారం కలెక్టర్ హిమాన్షు శుక్లాతో భేటీ అయ్యారు. ధాన్యం సేకరణ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందించారు. సహకార సంఘాలకు పౌర సరఫరాలశాఖ నుంచి రావాల్సిన కమీషన్ 2021 నుంచి పెండింగ్‌లో ఉందని సకాలంలో చెల్లించేలా చొరవ తీసుకోవాలని కోరారు. రైతులకు సకాలంలో గోనె సంచులను అందేలా చూడాలన్నారు. స్పందించిన కలెక్టర్ వివిధ ప్రాథమిక సహకార సంఘాలకు చెల్లించాల్సిన రూ.6.89 కోట్ల పాత బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జేసీని ఆదేశించారు.

ప్రైవేటు ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ తప్పనిసరి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సుజాత

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి ప్రైవేటు ఆసుపత్రి, క్లినిక్, ల్యాబ్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డీఎంహెచ్‌వో వి.సుజాత తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్, ల్యాబ్‌ల యజమానులతో నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ చట్టం కింద రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నిర్వహిస్తున్న వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డెమో కనకరత్నం, డీపీవో కె.రమేష్‌బాబు, ఏఎస్‌వో రమేష్, షైనీ, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు. ● నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సీహెచ్‌సీల, హెల్త్ సూపర్‌వైజర్లు, సీవోలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సమావేశం జరిగింది. డీఎంహెచ్‌వో సుజాత మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అనుసంధానం కాక.. అవస్థలే

బుజబుజనెల్లూరు– జాతీయ రహదారి మధ్య అసంపూర్తిగా రోడ్డు

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో రహదారుల అనుసంధానం సక్రమంగా జరగలేదు. కీలక మార్గాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వీటి వల్ల పలు ప్రాంతాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చాలా ప్రాంతాల్లో ఇటు, అటు రోడ్లు నిర్మించి మధ్యలో మట్టితో ఉంచారు. కొన్నిచోట్ల కల్వర్టులు నిర్మించకుండా ఉండటంతో ఇబ్బందులు కలుగుతున్నాయి.

ఎక్కడెక్కడంటే..

జాతీయ రహదారి నుంచి బుజబుజనెల్లూరు, ఆర్టీసీ కాలనీలకు వెళ్లే ప్రాంతాలకు రోడ్డును కలపకుండా మధ్యలో వదిలేశారు. సిమెంటు రోడ్లు, కాలువలు నిర్మించారు. అంతా బాగానే ఉన్నా.. ఈ రెండు రోడ్లను కలిపితేనే జనసంచారం సాగేది. అయ్యప్పగుడి జీఎన్‌టీ రోడ్డు నుంచి ఆటోనగర్, పొదలకూరురోడ్డులోని పోలీసు కాలనీ, విజయలక్ష్మీనగర్, గాధం రోశయ్యనగర్, ఇరుగాళమ్మ సంఘం, మనుమసిద్ధినగర్ తదితర ప్రాంతాల్లో మధ్య భాగాన్ని వదిలేసి, అటూ, ఇటూ సిమెంటుతో పూర్తి చేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి మధ్య భాగంలో రోడ్లు నిర్మించాలని నగరవాసులు కోరుతున్నారు.

(c) eenadu

నిలకడగా వృద్ధి.. పరుగులు పెట్టాలి ప్రగతి

ఈనాడు, పుట్టపర్తి: ఉమ్మడి అనంతపురం జిల్లాలో వృద్ధి రేటు నిలకడగా ఉంది. జిల్లా స్థూల దేశీయోత్పత్తి(జీఎస్‌డీపీ) పరంగా ర్యాంకుల్లో మార్పు లేదు. రాష్ట్రస్థాయిలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో శ్రీసత్యసాయి ఏ+, సేవా రంగాల్లో అనంతపురం ఏ+ గ్రేడ్‌తో మెరుగైన ప్రగతి సాధించాయి. సోమవారం అమరావతిలో ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రులు, ఆయాశాఖల కార్యదర్శుల సమావేశంలో జిల్లాలవారీగా జరిగిన ప్రగతిపై సమీక్షించిన నివేదికల్లో ఈ అంశాలు వెల్లడయ్యాయి.

కదిరి నియోజకవర్గంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిమ్మమ్మ మర్రిమాను, ప్రజాకవి యోగివేమన సమాధి, ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉండటంతో భక్తులు, పర్యాటకులు నిత్యం వేల సంఖ్యలో వస్తున్నారు. రూ.38 కోట్లతో రాయచోటి - కదిరి, రూ.595 కోట్లతో ముదిగుబ్బ-కొడికొండ చెక్‌పోస్టు వరకు రహదారులు నిర్మించారు.

ఆ మూడు భేష్..

రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వివిధ సూచికల ఆధారంగా ప్రభుత్వం కేటాయించిన గ్రేడ్‌లో శ్రీసత్యసాయి జిల్లాలోని హిందూపురం, పెనుకొండ, కదిరి సత్తా చాటాయి. ఉత్తమ పనితీరుతో రాష్ట్రస్థాయిలో 5, 6, 7 స్థానాల్లో నిలిచి ఏ+ గ్రేడ్‌లు సాధించాయి.

✦ హిందూపురం పట్టణంలో సౌకర్యాల కల్పనకు రూ.200 కోట్లతో పనులు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ పథకం కింద సీసీ రోడ్లు వేశారు.

✦ పెనుకొండ నియోజకవర్గంలో కియా కార్ల పరిశ్రమ రాకతో ప్రగతి పరుగులు పెడుతోంది. పెనుకొండ కొండపై రూ.14 కోట్లు వెచ్చించి రెండు వరుసల రోడ్డు వేయడంతో చారిత్రక, పురావస్తు కట్టడాలు, ఆలయాలను సందర్శించడానికి రాష్ట్రంతోపాటు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి పర్యాటకులు తరలివస్తున్నారు.

తలసరి ఆదాయంలో తగ్గిన ర్యాంకు

జిల్లా	సంవత్సరం	తలసరి ఆదాయం (రూ.ల్లో)	ర్యాంకు
శ్రీసత్యసాయి	2024-25	2,62,068	8
	2025-26	2,82,231	13
జీఎస్‌డీపీ		(రూ.కోట్లలో)	
శ్రీసత్యసాయి	2024-25	59,293	13
	2025-26	63,190	13
సేవారంగం..			
శ్రీసత్యసాయి	2024-25	15,499	20
	2025-26	17,449	20
వ్యవసాయ అనుబంధం			
శ్రీసత్యసాయి	2024-25	22,938	6
	2025-26	23,184	7
పారిశ్రామికం			
శ్రీసత్యసాయి	2024-25	16,404	9
	2025-26	17,619	9

హాజరుకండి.. పరీక్షలకు సిద్ధంకండి

పదోతరగతి విద్యార్థిని ఇంటికి వెళ్లిన కలెక్టర్

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు మండలం బండ్లపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ఇంటికి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ వెళ్లారు. మంగళవారం పుట్టపర్తి మండలం మామిళ్లకుంట క్రాస్‌లో ఉన్న గృహానికి వెళ్లి విద్యార్థిని తల్లిదండ్రులతో ఆయన మాట్లాడారు. విద్యార్థిని తరచూ గైర్హాజరవుతుండటంతో కౌన్సెలింగ్ ఇచ్చారు. నెల రోజుల పాటు జరగాబోయే పల్లిలోని కేజీబీవీ హాస్టల్‌లో చేర్పించి.. పదో తరగతి పరీక్షలు రాసేలా సిద్ధం అయ్యేలా ఒప్పించారు. ఈ మేరకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు వివిధ కారణాలతో గైర్హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులను గుర్తించాలన్నారు. వారిని సమీప వసతిగృహాల్లో చేర్పించి పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించారు. దీన్ని వెంటనే అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖాద్రీశా.. కోనేరు కొలిక్కిరాదేమి?

➡ ఆరేళ్లుగా ప్రహసనంగా పనులు ➡ పక్షం రోజుల్లో బ్రహ్మోత్సవాలు

కదిరిలో కొనసాగుతున్న కోనేరు పనులు

కదిరి, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులు కోనేటి స్నానానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తారు. పుష్కరస్నానం పాపవినాశనమని విశ్వసిస్తారు. అందుకు అనుగుణంగా దేవాదాయశాఖ దృష్టి సారించింది. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కోనేరు అభివృద్ధి, సుందరీకరణ పనులకు నిధులు మంజూరయ్యాయి. రెండు విడతల్లో నిధులు విడుదల చేసింది. ఈమేరకు 2019లోనే పనులు ప్రారంభించారు. ఆరేళ్లు దాటిపోతున్నా ఇప్పటికీ పనులు కొలిక్కి రాకపోవడం గమనార్హం. అసంపూర్తిగా దర్శనమిస్తున్న భృగుతీర్థంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 27న బ్రహ్మోత్సవాలు మొదలవనున్నాయి. అప్పటికైనా పూర్తయితే కోనేటి స్నానంతో దైవదర్శనం పొందాలని భక్తులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

ఉత్సవాల నాటికి సిద్ధం చేస్తాం

శ్రీనివాసరెడ్డి, ఆలయ ఈవో

ఆలయ కోనేరు పనులు నిరంతరాయంగా జరుగుతున్నాయి. ఇంకా ప్రహరీ, సుందరీకరణ వంటి పనులు మిగిలాయి. వాటిని ఉత్సవాల నాటికల్లా పూర్తి చేస్తాం. ఈసారి కోనేరులో నీటిని నింపుతాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సదుపాయాలు కల్పిస్తాం.

చక్రస్నానంతో సరి..

తొలి విడత కింద రూ.2.17 కోట్లు, మలి విడతలో రూ.4 కోట్లు విడుదలైనా పనులు ఆగుతూ.. సాగుతూ.. పూర్తవకుండా ఉన్నాయి. దీంతో ఏటా ఉత్సవాల సమయంలో శ్రీవారి చక్రస్నానానికి మాత్రమే నీటిని నింపుతున్నారు. ఉత్సవం తరువాత నీటిని వదిలేస్తుండటంతో భక్తులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పక్షం రోజుల్లో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. ఇప్పటికీ ప్రహరీ నిర్మాణం జరుగుతూనే ఉంది. సుందరీకరణ పనులు చేయాల్సి ఉంది. పనులు పూర్తయి ముక్తి మునక కోరిక తీరితే భాగ్యమేనన్న ఆశాభావాన్ని భక్తులు వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు ఊరట

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: ఫీజు రీయింబర్స్ బకాయిలు విడుదల కానుండటంతో విద్యార్థులకు ఊరట లభించనుంది. వైకాపా హయాంలో జగన్ పెట్టి వెళ్లిన బకాయిలను ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు పాత బకాయిలు విడుదల చేస్తున్నామని విద్యాశాఖ మంత్రి లోకేశ్ ప్రకటించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సొమ్ము జమ అయింది. ఇతర వర్గాల వారి బకాయిలు విడుదల కాలేదు. బకాయిలు చెల్లించని కారణంగా పలు కళాశాలల్లోని విద్యార్థులు ధ్రువపత్రాలు తీసుకోలేని పరిస్థితి ఉండేది. పాత బకాయిలు విడుదల కావడంతో విద్యార్థులకు ఉపశమనం లభించింది.

✦ శ్రీసత్యసాయి జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పాత బకాయిలు 32 వేల మంది విద్యార్థులకు రూ.60 కోట్ల వరకు జమ కానుంది. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు చెల్లిస్తే 35 వేల మంది విద్యార్థులకు రూ.50 కోట్లు కళాశాలల ఖాతాలకు జమ చేయాల్సి ఉంది.

పేదింటి కుసుమాలు.. క్రీడాకిశోరాలు

బుక్కరాయసముద్రం, గుత్తి, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం, సిద్దరాంపురం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చదువు, క్రీడల్లోనూ రాణిస్తూ సత్తా చాటుతున్నారు.

వ్యవసాయ కుటుంబం నుంచి..

పి.కొత్తపల్లికి చెందిన రామాంజనేయులు, రమణమ్మ వ్యవసాయం చేస్తూ కుమార్తె **నందిని**ని సిద్దరాంపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదివిస్తున్నారు. 'రగ్బీ పోటీల్లో జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పలు బహుమతులు గెలుపొందాను. కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర జట్టు తరపున జనవరి 30న దిల్లీలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటాను. గత ఏడాది డిసెంబరులో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో విజేతగా నిలిచా.. జాతీయ స్థాయిలో సత్తా చాటి జాతీయ జట్టుకు ఎంపిక కావడమే లక్ష్యం' అని నందిని చెబుతోంది.

కూలికి వెళ్తేనే...

గుత్తి మండలం అనగానిపల్లికి చెందిన నాగరాజు, రమాదేవి కుమారుడు **చరణ్** బుక్కరాయసముద్రంలో ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ 10వ తరగతి చదువుతున్నాడు. "తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్తేనే కుటుంబం గడిచేది. ఈ కష్టాలను దగ్గర నుంచి చూశా. . ఇవి తొలగాలంటే ఎలాగైనా ప్రభుత్వ కొలువు సాధించాలని, చదువుతోపాటు ఆటల్లో సత్తా చాటాలని నిర్ణయించుకున్నా. నెట్‌బాల్ పోటీల్లో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తున్నా.. ఇటీవల ఛత్తీస్‌గడ్‌లో జరిగిన జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ఏపీ తరపున పాల్గొన్నా" అని చరణ్ వివరించాడు.

అమ్మ కోసం..

భాగ్యనగర్ కాలనీకి చెందిన మున్నీ భర్త చనిపోవడంతో భవన నిర్మాణ పనులకు వెళ్లి కుమారుడు గిరిబాబుని బుక్కరాయసముద్రం పాఠశాలలో 8వ తరగతి చదివిస్తోంది. 'అత్యంత క్లిష్టమైన జూడో క్రీడను ఎంపిక చేసుకున్నా. . రాష్ట్ర, జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపా. ఇటీవల ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన 69వ జాతీయ కురాష్ పోటీల్లో రాష్ట్రం తరపున పాల్గొని కాంస్య పతకం సాధించా.. ప్రభుత్వ ఉద్యోగం సాధించి తల్లిని బాగా చూసుకుంటా.. అని గిరిబాబు చెబుతున్నాడు.

22న చేనేత గర్జన

ధర్మవరం న్యూస్‌టుడే: చేనేతల సమస్యలు పరిష్కరించాలని మంగళగిరిలో ఈనెల 22న నిర్వహిస్తున్న చేనేత గర్జనలో చేనేతలు పాల్గొనాలని రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, బండారు ఆనంద్‌ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని శమీనారాయణస్వామి ఆలయం ఆవరణలో వివిధ సంఘాల నేతలు సమావేశంలో మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు సంబంధించి 18 న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సభ నిర్వహిస్తున్నామని ఆనంద్‌ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా చేనేత గర్జన గోడపత్రాలను ఆవిష్కరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయశ్రీ, గిర్రాజు రవి, ప్రభాకర్, లక్ష్మీనరసింహులు, లక్ష్మీనారాయణ, పార్థసారధి, నాయకులు పాల్గొన్నారు.

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న చేనేత నాయకులు

రమణీయ సూరీడు.. రంగులించెను సూడు!

మండుతున్న సూర్యుడిలో.. కనువిందు రంగులెన్నో..అనంత నగరంలోని అంబేడ్కర్ ఫ్లై ఓవర్ వంతెనపై సాయంత్రం వేళలో సగం పసుపు, సగం ఎరువు రంగులో అగుపించింది. కొంతమంది యువత తమ చరవాణుల్లో నిక్షిప్తం చేసుకున్నారు. చలి వాతావరణంలో దుమ్ము, ధూళి కణాలు ఎక్కువగా ఉన్నపుడు.. గాలిలో తేమ శాతంలో తగ్గుదల ఉన్న సమయంలో ఇలాంటి సుందర దృశ్యం ఆవిష్కృతం అవుతుందని వాతావరణ శాస్త్రవేత్త నారాయణస్వామి చెబుతున్నారు.

\- న్యూస్‌టుడే, కమలానగర్ (అనంతపురం)

గమనం.. గండం

పామిడి మండలం కల్లూరు రహదారిలో పెన్నా నదిపై ఒక వంతెన ఉంది. ఈ వంతెనపై ఒక బస్సే వెళ్లేందుకు వీలుంది. ఎదురెదురుగా బస్సులు వస్తే ఇక నరకప్రాయమే. వంతెన రాకముందే ముందే పక్కన బస్సు నిలిపితే అవతలి వైపు నుంచి వచ్చే బస్సు వంతెన దాటిన రావాల్సి ఉంది. ఇరువైపులా ఎటువంటి రైలింగ్ లేకుండా ప్రమాదకరంగా ఉంది. కనీసం సిమెంట్ దిమ్మెలు లేవు. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా వంతెన కిందకు వాహనం వెళ్లిపోవాల్సిందే. రాత్రి వేళ ఇక్కడ విద్యుత్తు దీపాలు కూడా లేవు. చాలా జాగ్రత్తగా వాహనాలను నడిపించాల్సి ఉంది. - ఈనాడు, అనంతపురం

గొంతెండింది.. చిరు గళమెత్తింది!

వారంతా చిన్నారులు.. తాము ఎదుర్కొంటున్న సమస్యపై నిరసనగళంతో హోరెత్తించారు. నేరుగా ప్రజాప్రతినిధి ఇంటికే వెళ్లి ప్రశ్నించారు. దాహార్తి తీర్చాలని ఆందోళనకు దిగారు. ఈ ఘటన మంగళవారం బ్రహ్మసముద్రం మండలం నాగిరెడ్డిపల్లిలో చోటుచేసుకుంది. జిల్లా పరిషత్తు పాఠశాలలో తాగునీటి సమస్య నెలకొనడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజులుగా ఇదే పరిస్థితి. ఇక్కడ మొత్తం 167 మంది విద్యార్థులు ఉన్నారు. మధ్యాహ్న భోజనం చేయడానికి ఇంటి నుంచే బాటిళ్లలో నీటిని తెచ్చుకుంటున్నారు. కనీసం పళ్లేలు కడుక్కోవడానికి నీరు లేని దుస్థితి. ఈ పరిస్థితి వారిలో ఆగ్రహాన్ని తెప్పించింది. నేరుగా సర్పంచి సందీప్ ఇంటి వద్దకు వెళ్లి ఖాళీ ప్లేట్లు, గ్లాసులతో ధర్నా నిర్వహించారు. సమస్య పరిష్కరించాలని నినదించారు. సర్పంచి ఇంట్లో లేకపోవడంతో విద్యార్థులు వెనుదిరిగారు. ఈ సమస్యపై ఎంఈవో ఓబుళపతి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ విద్యాకమిటీతో చర్చించి నీటి సమస్య తీర్చేలా కృషి చేస్తామన్నారు. - న్యూస్‌టుడే. కళ్యాణదుర్గం గ్రామీణం, బ్రహ్మసముద్రం

సొంతింటి సాంత్వన

☛ వైకాపా హయాంలో ఐదేళ్లూ వేదనే

☛ కూటమి ప్రభుత్వ చొరవతో టిడ్కో ఇళ్ల కల సాకారం

హిందూపురంలోని ఓ ఇంటికి రంగు వేస్తున్న కార్మికుడు

పుట్టపర్తి, అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: పేదలకు సొంతిళ్లు అన్నది జీవితంలో ఓ గొప్ప అనుభూతి. గత తెదేపా హయాంలో టిడ్కో ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా కొన్ని ప్రాంతాల్లో తుది దశకు చేరే సమయంలో అప్పట్లో ప్రభుత్వం మారిపోయింది. సొంతింట్లోకి చేరాలన్న ఆశ అడియాశలు అయ్యాయి. గోడలకు వైకాపా రంగులు వేసి ఇళ్లలో కిచెన్, బండలు, తలుపులు, ఎలక్ట్రికల్ ఇతర సౌకర్యాలు కల్పించకుండా వదిలేశారు.

★ రోడ్లు, తాగునీరు, విద్యుత్తు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఐదేళ్లుగా పట్టించుకోకుండా ఉండటంతో పేదలు ఇళ్లలోకి చేరడానికి అవకాశం లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుత్తేదారులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వడంతో వారు అన్ని రకాల సౌకర్యాలను ఇళ్లలో ఏర్పాటు చేసి పనులను చక్కదిద్దారు.

★ ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో వివిధ దశల్లో ఉన్నాయి. ఇందులో కొన్నింటిని ఉగాది సందర్భంగా.. తాడిపత్రిలో 2,304 ఇళ్లు ప్రారంభించాలని, మరికొన్ని ప్రాంతాల్లో జూన్, జులైలో ప్రారంభించాలని చకచకా పనులు చేస్తున్నారు.

ప్రాంతం	మంజూరు	వివిధ దశల్లో ఉన్నవి
తాడిపత్రి	5184	4160
గుత్తి	96	96
పామిడి	1344	768
అనంతపురం	2304	432
గుంతకల్లు	2160	1440
రాయదుర్గం	1008	1008
ధర్మవరం	1440	1440
హిందూపురం	1200	1200
కదిరి	1104	1104
పుట్టపర్తి	432	432

పెరిగిన అంచనాలు..

గతంలో మౌలిక సదుపాయాలకు టెండర్లు పిలిచి వదిలేశారు. ప్రస్తుతం మళ్లీ అంచనాలు సిద్ధం చేసి పంపారు. ఇప్పటికే ఏడేళ్లు కావడంతో అంచనాలు పెరిగి ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. అనంతపురం జిల్లాలో రూ.327.61 కోట్లు, శ్రీసత్యసాయి జిల్లాలో రూ.101.25 కోట్లు వెచ్చిస్తే వంద శాతం పనులు పూర్తవుతాయని అంచనాలు సిద్ధం చేశారు.. పలు ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు నిర్మాణాలు, విద్యుత్తు, తాగునీరు ఇతరత్రా సౌకర్యాలన్నీ కల్పిస్తారు. కొన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు అన్నీ కల్పించి వాటిని ప్రారంభిస్తారు. రెండో దశలో మరికొన్ని ప్రాంతాల్లో పూర్తి చేసి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యులు/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

అనంతకు జలకళ

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంత జిల్లా 'జల'కళలాడుతోంది. రెండు జిల్లాల ప్రజల వరప్రదాయినిగా భావించే కృష్ణమ్మ.. తుంగభద్ర నదుల దీవెనలు పుష్కలంగా లభించాయి. కృష్ణా జలాలు హంద్రీనీవా కాలువ, తుంగభద్ర జలాలు హెచ్చెల్సీ ద్వారా జిల్లాకు చేరుతున్న సంగతి తెలిసిందే. మరో వైపు.. కరవుకు నిలయంగా మారిన ఉమ్మడి జిల్లాలోనూ సాధారణ వర్షపాతం నమోదైంది. ఇలా.. గడిచిన ఎనిమిది మాసాల (గతేడాది జూన్ నుంచి ప్రస్తుత నెల 10వ తేదీ) కాలంలో అనంత, శ్రీసత్యసాయి జిల్లాలకు 107.557 టీఎంసీలు చేరడం విశేషం. కాలువల్లో కొనసాగుతున్న ప్రవాహాలను మినహాయిస్తే... ప్రాజెక్టులు, చెరువులు, భూగర్భ జలాలను పరిగణలోకి తీసుకుంటే ప్రస్తుతం 63.667 టీఎంసీలు నిల్వ ఉంది. ఈనేపథ్యంలో గడిచిన ఖరీఫ్, రబీ సీజన్లలో కనీసం 2లక్షల ఎకరాలకుపైగా తడి, ఆరుతడి పంటలు సాగు చేసినట్లు తెలుస్తోంది.

హంద్రీనీవా: గతేడాది జులై 17 నుంచి కృష్ణా జలాలను ఎత్తిపోస్తున్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా మొత్తంగా 44.042 టీఎంసీలను ఎత్తిపోయగా అనంత జిల్లా సరిహద్దుకే 42.560 టీఎంసీలు చేరాయి. ఇందులో రెండో విడత కాలువ వెళ్లే శ్రీసత్యసాయి జిల్లాకే 24.052 టీఎంసీలు సరఫరా అయ్యాయి. ప్రస్తుతం జీడిపల్లి, గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి జలాశయాల్లో 4.659 టీఎంసీల నిల్వ ఉంది.

హెచ్చెల్సీ: గతేడాది జులై 19 నుంచి ఈ ఏడాది జనవరి 15వ తేదీ దాకా 29.131 టీఎంసీలు హెచ్చెల్సీకి విడుదల చేయగా.. జిల్లా సరిహద్దుకు 26.237 టీఎంసీలు చేరాయి. ప్రస్తుతం కణేకల్లు, పీఏబీఆర్, ఎమ్పీఆర్, చిత్రావతి, చాగల్లు, పెండేకల్లు, ముచ్చుకోట, సుబ్బరాయసాగర్.. తదితర జలాశయాల్లో కలిపి 17.298 టీఎంసీలు నిల్వ ఉన్నాయి.

చెరువులు

అనంత జిల్లాలో 304, శ్రీసత్యసాయి జిల్లాలో 1180 చెరువులు ఉన్నాయి. వీటి సామర్థ్యం 22.89 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 6.59 టీఎంసీలు నిల్వ ఉంది. ఇందులోనే మధ్యతరహా నీటి ప్రాజెక్టులైన బైరవాని తిప్ప, పేరూరు, యోగివేమన జలాశయాల నీటి నిల్వ గణంకాలు ఉన్నాయి.

లోటు లేదు..

వర్షపాతం:- వరుణుడు కరుణించడంతో లోటు వర్షపాతం నమోదు కాలేదు. అనంత జిల్లాలో సాధరాణ వర్షపాతం 462.7 మి.మీ అయితే.. గతేడాది జూన్ నుంచి ఈనెల 10వ తేదీ దాకా 456.4 మీమీ(164టీఎంసీలు) వాన పడింది. శ్రీసత్యసాయి జిల్లా సాధారణ వర్షపాతం 529.2 మి.మీ కాగా.. ఇప్పటి దాకా 503.9 మీమీ (159టీఎంసీలు) పడింది. రెండు జిల్లాల్లో మొత్తంగా 323 టీఎంసీలు నేలపై పడినట్లే. ఇందులో 9 నుంచి 12 శాతం భూమిలోకి ఇంకిందని అంచనా. 12 శాతాన్ని పరిగణలోకి తీసుకుంటే.. రెండు జిల్లాల్లోనూ 38.76 టీఎంసీలు భూమిలోకి ఇంకింది. మిగతా నీరంతా వాగులు, వంకలు, నదుల ద్వారా దిగువనకు వెళ్లిపోయింది. ప్రస్తుతం రెండు జిల్లాల్లో 33.010 టీఎంసీలు భూమిలో నీరు ఉంది.

పెద్దకర్మ

జననం : 24-12-1946
కీ॥శే॥ శ్రీ తరిమెల వెంకట రంగారెడ్డి గారు
మరణం : 01-02-2026
మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు, తరిమెల గ్రామం, శింగనమల మండలం
భౌతికంగా మా నుండి మీరు దూరమైనా మీ మధురస్మృతులు మా మదిలో నిలిచే ఉంటాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...
భార్య : తరిమెల భారతి
కుమారుడు : తరిమెల మహీధర్ రెడ్డి, కోడలు : తరిమెల కౌసల్య
మనవళ్లు : తరిమెల అభిరామ్ రెడ్డి, తరిమెల సిద్ధార్థ్ రెడ్డి
సోదరులు : తరిమెల కోనారెడ్డి, తరిమెల జయప్రకాష్‌రెడ్డి
తరిమెల కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు
పెద్దకర్మ: నేడు 11-02-2026 బుధవారం ఉ॥ 11 గం॥ నుండి మ॥ 1 గం॥ మధ్య శింగనమల మం॥, తరిమెల గ్రామంలోని మా స్వగృహం నందు జరుపబడును. Cell : 9440844999, 9902804454

వైకుంఠ సమారాధన

అనురాగం ఆప్యాయతలు పంచుతూ కుటుంబ ఉన్నతికై ...
కీ॥శే॥ శ్రీమతి P.గంగమ్మ గారు
జననం : 1937 మరణం : 30-01-2026

డాక్యుమెంటరీని ప్రదర్శిస్తున్న కమిషనర్ జబ్బార్‌మియా, అధికారులు

గుత్తి కోటపై డాక్యుమెంటరీ విడుదల

గుత్తి, న్యూస్‌టుడే : చారిత్రక గుత్తి కోటపై కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయ భాస్కర్ రూపొందించిన డాక్యుమెంటరీని మంగళవారం పురపాలక కమిషనర్ జబ్బార్‌మియా విడుదల చేశారు. కోటలోని చారిత్రక కట్టడాలతో కూడిన డాక్యుమెంటరీ తీయడంపై కమిషనర్ విజయ భాస్కర్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని లఘుచిత్రాలను రూపొందించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బాబాసాహేబ్, సుధాకర్‌నాయుడు, జిలాన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్మ విక్రయాలు ఎలా?

- కొనుగోలు కేంద్రాల్లేక విలవిల
- రైతులను మోసగిస్తున్న దళారులు

యాడికి, న్యూస్‌టుడే : యాడికి మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు సుమారు 2500 ఎకరాల్లో నిమ్మకాయల సాగు చేపట్టారు. దిగుబడి విక్రయానికి కొనుగోలు కేంద్రాలు లేక రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. వారు నిర్ణయించిన ధరకే రైతులు అమ్మాల్సి వస్తోంది. ఇది అన్నదాతలకు గిట్టుబాటు కావడం లేదు. దళారులు రాయలచెరువులో నిమ్మకాయల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీరు రైతులను నిలువునా దోచేస్తున్నారు.

● వారంలో మూడు రోజుల్లో (ఆదివారం, మంగళవారం, శుక్రవారం) మార్కెట్ ఉంటుంది. రోజుకు వెయ్యి నుంచి రెండు వేల బస్తాల వరకు క్రయవిక్రయాలు సాగుతాయి.

బయటి మార్కెట్‌లో ఇదీ పరిస్థితి

హైదరాబాద్, హుబ్బళ్లి తదితర పట్టణాల్లో బస్తా (1100 నిమ్మకాయలు) రూ.ఐదు నుంచి రూ.ఏడు వేల దాక ధర పలుకుతోంది. ఇదే బస్తా ఇక్కడ రూ.1500 నుంచి రూ.3 వేలు దాటడం లేదు. ఇందులో వెయ్యికి రూ.10 కమీషన్, కూలి రూ.10 ఇవ్వాల్సి ఉంటోంది. దీంతోపాటు దోసెడు నిమ్మకాయలు పక్కన వేసుకుంటారు. డబ్బులు మాత్రం మండీ వారిచ్చిన సమయాల్లోనే తీసుకోవాలి. దళారులను కట్టడి చేసి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడుయాదవ్ పేర్కొన్నారు.

మండీలో విక్రయానికి వచ్చిన నిమ్మ కాయల బస్తాలు

హిందీ పండిట్ల అంతులేని వ్యథ

గుంతకల్లు, న్యూస్‌టుడే : వైకాపా ప్రభుత్వంలో హిందీ పండిట్ శిక్షణ కళాశాలను మూసివేయడంతో నిరుద్యోగులు ఉద్యోగాలు పొందే అవకాశాన్ని కోల్పోతున్నారు. గుంతకల్లులోని దక్షిణభారత హిందీ ప్రచారసభకు చెందిన హిందీ పండిట్ శిక్షణ కళాశాలతో పాటు అనంతపురం, తెనాలి, రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్టణం తదితర పట్టణాల్లోని దాదాపు 14 శిక్షణ కళాశాలలను వైకాపా ప్రభుత్వం 2021 సంవత్సరంలో మూసివేసింది. కొన్ని కళాశాలల్లో పరీక్షల సమయంలో అవకతవకలు జరుగుతున్నాయనే అనుమానంతో ఆయా కళాశాలలను పూర్తిగా మూసివేసింది. పరీక్షలను పటిష్ఠంగా నిర్వహించి నిరుద్యోగులను ఆదుకోవాల్సింది పోయి ఏకపక్ష నిర్ణయంతో కళాశాలలను ప్రభుత్వం మూసివేయడం అన్యాయమని నిరుద్యోగులు వాపోతున్నారు.

మూతపడిన హిందీ పండిట్ శిక్షణ కళాశాల

కూటమి ప్రభుత్వంపైనే భారం

హిందీ పాఠ్యాంశంగా డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ చదివిన వారు, హిందీ కోర్సులకు సంబంధించి విశారద పరీక్ష ఉత్తీర్ణులైనవారు హిందీ పండిట్‌లుగా నియామకం పొందాలంటే శిక్షణ కళాశాలలో ఏడాది శిక్షణ పొంది ఉత్తీర్ణులు కావాల్సి ఉంది. ప్రతి కళాశాలలో సంవత్సరంలో 60 మందికి శిక్షణ ఇస్తారు. ఇలాంటి పరిస్థితి లేకపోవడంతో ఉపాధ్యాయ నియామక పరీక్షకు అభ్యర్థులు హాజరుకు అవకాశం ఉండటం లేదు. కూటమి ప్రభుత్వం కళాశాలలను ప్రారంభించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులు కోరుతున్నారు. దీనిపై గుంతకల్లులోని కళాశాల నిర్వాహకులను వివరణ కోరగా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన వెంటనే కళాశాలను ప్రారంభిస్తామని చెప్పారు.

బుగ్గరామలింగేశ్వరుడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ప్రత్యేక అలంకరణలో బుగ్గరామలింగేశ్వరుడు, రాజరాజేశ్వరి అమ్మవార్లు

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రిలోని పెన్నానది ఒడ్డున ఉన్న ప్రాచీన ఆలయం బుగ్గరామలింగేశ్వరుడి ఆలయంలో మంగళవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రామలింగేశ్వరుడు రాజరాజేశ్వరి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, అభిషేకాలు చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణలో రంగురంగుల విద్యుత్తు దీపాలను సుందరంగా అలంకరించారు. తాగునీరు, నీడ వసతి ఏర్పాటు చేశారు. జిల్లా దేవాదాయ ఉప కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ వన్నూర్‌స్వామి, ఈవో రామాంజనేయులు, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి నిర్వహణకు సమన్వయంతో పనిచేయాలి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అధికారులు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దామని కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాఘడ్‌లో జయంతి ఉత్సవాల సందర్భంగా కలెక్టర్ ఆనంద్ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం చక్కగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు సిబ్బంది కంట్రోల్ రూమ్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం సేవాలాల్ మహరాజ్, మాతా జగదాంబ దేవి అమ్మవారి ఆలయాల్లో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆర్డీవో శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీనివాసులు, ట్రస్టు ఉపాధ్యక్షుడు కేశవనాయక్, జనరల్ కార్యదర్శి అశ్వర్థ నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఖాద్రీశుని హుండీ ఆదాయం రూ.91.29 లక్షలు

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. 54 రోజులలో హుండీకి రూ.91.29 నగదు ఆదాయం సమకూరిందన్నారు. విదేశీ కరెన్సీలో కెన్యా 400 షిల్లింగ్స్, సింగపూర్ 2, కెనడా 5 డాలర్లుతో పాటు బంగారం 4 గ్రాములు, వెండి 170 గ్రాములు భక్తులు సమర్పించినట్లు వెల్లడించారు. లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయశాఖ తనిఖీ అధికారి ప్రసాద్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామీణ బ్యాంకు మేనేజరు రామకృష్ణారెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కానుకలు లెక్కిస్తున్న భక్తులు

లేపాక్షిలో శివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి

కరపత్రాలు విడుదల చేస్తున్న ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్, తదితరులు

లేపాక్షి, న్యూస్‌టుడే: పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన లేపాక్షిలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఐదు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలను అందరూ ఐక్యంగా ఉంటూ విజయవంతం చేద్దామని జిల్లా దేవాదాయశాఖాధికారి నరసింహరాజు, ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్ పేర్కొన్నారు. స్థానిక ఆలయంలో మంగళవారం ఆయన అధికారులతో కలిసి ఉత్సవాలకు సంబంధించి కరపత్రాలు విడుదల చేశారు. ఈనెల 14వతేదీ నుంచి 18 వరకు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 15వతేదీ ఉదయం ఆలయంలో రుద్ర హోమం, కల్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. రాత్రి జాగరణ సందర్భంగా సినీ గాయకులచే సంగీత కచేరీలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 16వతేదీ మధ్యాహ్నం 1గంటకు బ్రహ్మరథోత్సవం ప్రారంభం అవుతుందని భక్తులు 12గంటలకే ఆలయం వద్దకు చేరుకోవాలని ఆయన సూచించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్న మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ఏక్లింగ్ గోల్డ్ ట్రేడింగ్ కం. ✆ 7382114647.

COMPUTER EDUCATION

Lasyakrish టెక్నాలజీస్, ATP వారి తరపున, కంప్యూటర్ కోర్స్, మొబైల్ రిపేరీ నందు 3 నెలలు ఉచిత శిక్షణ + వసతి. కేవలం అమ్మాయిలకు మాత్రమే. ✆ 9642273066, 7674937927.

REAL ESTATE

LEASE/ RENT

స్కూలు లీజుకు కావలెను. అనంతపురం నగర పరిసరాలలో మంచి బిల్డింగ్ విశాలమైన గ్రౌండ్ అన్ని వసతులతో కూడిన స్కూల్ లీజుకు ఇవ్వదలుచుకొన్నవారు సంప్ర‌ః 9133399861.

LAND REQUIRED

ల్యాండ్ పార్ట్నర్స్ Land Partners కావలెను. మీ భూమిలో అపార్ట్‌మెంట్లు, విల్లాలు, వాణిజ్య ప్రాజెక్టులు నిర్మించు కోవాలనుకునే భూమి యజమానులు సంప్రదించగలరు. అభివృద్ధి చేయించుకొని లాభంపొందండి. ఆసక్తి కలవారు వెంటనే ఫోన్ చేయండి. ✆ 9133399861.

JOBS

Rajahamsa Grand ఇన్ Hotel నందు రూమ్‌బాయ్స్‌గా పనిచేయుటకు కావలెను. ✆ 9948266888.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

14న లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి

అనంతపురం (మూడో రోడ్డు), న్యూస్‌టుడే: మార్చి 14న ఉమ్మడి జిల్లాలోని అన్ని కోర్టుల్లో నిర్వహించే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ. భీమారావు అన్నారు. ఆయన మంగళవారం అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఎస్పీలు, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. వచ్చే లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కారం చూపాలన్నారు. తమ పరిధిలోని కేసులను పరిశీలించి, కక్షిదారులతో మాట్లాడాలన్నారు. ఇరువర్గాలను ఒప్పించి రాజీ మార్గంలో కేసులను పరిష్కరించాలన్నారు. మండల, డివిజన్ స్థాయి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కక్షిదారులకు తగిన సూచనలు తెలియజేయాలన్నారు. లోక్ అదాలత్‌ది అంతిమ తీర్పు అవుతుందన్నారు. అప్పీలుకు వీలులేని తీర్పు అన్నారు. ఇరువర్గాల విజయం సాధించామన్న సంతృప్తి దక్కుతుందని కక్షిదారులకు తెలపాలన్నారు. న్యాయ శాఖ ఉద్యోగులతో సమన్వయంతో పని చేస్తూ విజయవంతానికి పాటు పడాలన్నారు. ఎక్సైజ్ కేసులలో పరిష్కరించదగిన వాటిని గుర్తించాలన్నారు. రాజీ కాదగిన కేసులను రాజీ చేయించడానికి ఎక్సైజ్ అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి సత్యవాణి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజశేఖర్‌లు పలు కేసులను వివరించారు. ఎస్పీలు జగదీశ్, సతీష్‌కుమార్, డీఆర్వో మలోల పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాల ఎస్పీలు, రెవెన్యూ అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

బర్డ్‌ఫ్లూ వ్యాప్తిపై అప్రమత్తత అవసరం: జేడీఏహెచ్

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో కోళ్లకు బర్డ్‌ఫ్లూ సోకింది. ఆయా జిల్లాల సరిహద్దుల్లో ఉన్నాం. బర్డ్‌ఫ్లూ వ్యాపించకుండా జిల్లా అంతటా అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రేమ్‌చంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం సబ్‌డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో జేడీఏహెచ్ మాట్లాడుతూ.. జిల్లాలోని ఆయా మండల, పట్టణాల పరిధిలో ఉన్న కోళ్ల ఫారాలను తప్పనిసరిగా పశువైద్యులు తనిఖీలు చేయాలన్నారు. కోళ్ల యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. కోళ్ల రవాణా ఎక్కడ నుంచి జిల్లాకు దిగుమతి అవుతున్నాయో కూడా పరిశీలించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో బి-ఫార్మసీ పూర్తి చేసిన మహిళలకు పశుఔషధ విక్రయ కేంద్రాలను ఏర్పాటుకు అనుమతి ఇచ్చారన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద గ్రామాల్లో 18 ఏళ్ల పైబడిన వారంతా పాల ఉత్పత్తుల ద్వారా పరిశ్రమ ఏర్పాటుకు ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు. పశువ్యాధి నిర్ధారణ కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ.. జిల్లాలో బర్డ్‌ఫ్లూ లేదన్నారు. అయినా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. బర్డ్‌ఫ్లూ సోకిన కోళ్లు, బాతుల ద్వారా మనుషులకు వ్యాపించే తీవ్రమైన వ్యాధి. ఇది సాధారణంగా జ్వరం, దగ్గు, గొంతునొప్పి, కండరాల నొప్పులు, శ్వాసకోశ సమస్యలు వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. డీడీఏహెచ్ డాక్టర్ రమేశ్‌రెడ్డి, డీఎల్‌డీఏ ఈవో డాక్టర్ వెంకటేశ్, ఏడీఏహెచ్‌లు శ్రీలక్ష్మీ, రాధిక పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేడీఏహెచ్ డాక్టర్ ప్రేమ్‌చంద్, డీడీఏహెచ్ రమేశ్‌రెడ్డి, ఈవో వెంకటేశ్

రైతులకు సూచనలిస్తున్న ఏవో వెంకటకుమార్

ఎకరాకు 200 కిలోల జిప్సం వేసుకోండి

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: రబీలో బోర్ల కింద సాగుచేసిన వేరుసెనగ పంట ఊడ దశలో ఉంది. ఎకరాకు 200 కిలోల జిప్సం వేసుకుంటే కాయల మంచి దిగుబడి, నాణ్యతతో పాటు నూనె శాతం పెరుగుతోందని అనంతపురం గ్రామీణ వ్యవసాయాధికారి వెంకటకుమార్ సూచించారు. మంగళవారం అనంతపురం గ్రామీణంలోని మన్నీలా, ఉప్పరపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులతో కలిసి పొలాలను సందర్శించారు. వేరుసెనగ, రాగి పంటలను పరిశీలించారు. పంటలకు పట్టిన తెగుళ్లపై రైతులకు ఏవో వివరించారు. ఏఈవోలు మురళీకృష్ణ, భాగ్యశ్రీ, రైతులు, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి ఆస్తుల సంరక్షణకు కృషి

యాడికి: యాడికి చెన్నకేశవస్వామికి సంబంధించి అన్యాక్రాంతమైన ఆస్తులను స్వాధీనం చేసుకుని ఆలయానికే చెందే విధంగా కృషి చేస్తామని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన దేవాలయంలో గ్రామస్థులతో చర్చించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఆలయానికి దాదాపు 1200 ఎకరాల భూమి ఉందన్నారు. దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖల ద్వారా సమగ్ర వివరాలను సేకరించామన్నారు. పురాతన శివాలయం చుట్టూ అక్రమ కట్టడాలను తొలగిస్తామన్నారు. చెన్నకేశవస్వామికి 599 గ్రాముల బంగారు, 18.600 కిలోల వెండి ఆభరణాలు ఉన్నాయని ప్రధాన అర్చకులు హరిస్వామి జేసీకి వివరించారు.

దాయాదుల మధ్య ఘర్షణ.. ఒకరి మృతి

సోమఘట్ట(చిలమత్తూరు), న్యూస్‌టుడే: మండల పరిధిలోని సోమఘట్ట గ్రామంలో మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో ఇద్దరి దాయాదుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృత్యువాత పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. శంకరప్ప, తిరుపాల్(50)లు అన్నదమ్ముల పిల్లలు.. మంగళవారం సాయంత్రం ఇంటి స్థలం విషయంలో వీరిద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వారి పిల్లలు వీరిని వేర్వేరు రూముల్లో ఉంచి గడియ పెట్టారు. రాత్రి మరోసారి బయటకు వచ్చి ఒకరినొకరు కొట్టుకున్నారు. ఈ ఘటనలో తిరుపాల్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే గ్రామస్థులు ఆయనను బాగేపల్లి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులకు గ్రామస్థులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికి చేరుకుని పలు కోణాల్లో విచారణ చేపడుతున్నారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

వజ్రకరూరు, కుందుర్పి, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం కొనకొండ్లలో గుంతకల్- ఉరవకొండ ప్రధాన రహదారిపై, కుందుర్పి మండలం బండమీదపల్లిలో మంగళవారం మహిళలు తాగునీటి ఇక్కట్లు తీర్చాలని రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. వార్డుల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, అరకొరగా వచ్చి ఆగిపోతున్నాయని వాపోయారు. అధికారులకు సమస్య విన్నవించినా పట్టించుకోవడంలేదని నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనలతో వాహనాలు కొంతసేపు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న కొనకొండ్లలో పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. బండమీదపల్లిలో రెండు రోజుల్లో తాగునీటి సమస్య తీరుస్తామని కుందుర్పి ఎంపీడీఓ లక్ష్మీశంకర్ పేర్కొన్నారు.

కొనకొండ్లలో ఖాళీ బిందెలతో రాస్తారోకో చేస్తున్న మహిళలు

కంకర పరిచారు.. తారు మరిచారు!

విడపనకల్లు మండలం పాల్తూరు నుంచి గాజుల మల్లాపురం వరకు సుమారు నాలుగు కిలో మీటర్లు ఉంటుంది. గుత్తేదారు 10 నెలల కిందట మూడు కిలో మీటర్ల వరకు కంకర వేసి అర్ధాంతరంగా నిలిపివేశాడు. మరో కిలో మీటరు ఉన్న మట్టిదారి గుంతలుగా మారగా.. ఇప్పటికే కంకర వేసిన ప్రాంతంలోనూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులు నిలిచిపోయి నెలలు గడుస్తున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాల్తూరు నుంచి గాజుల మల్లాపురానికి తారు రోడ్డు వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పాల్తూరు నుంచి గాజుల మల్లాపురం వెళ్లే దారి ఇలా..

- న్యూస్‌టుడే, విడపనకల్లు

సిలిండర్లు రీఫిల్ చేస్తున్న ఇంటిపై దాడులు

పాలసముద్రం (గోరంట్ల), న్యూస్‌టుడే: పాలసముద్రంలో నివాస గృహాల నడుమ అనుమతులు లేకుండా భయానక వాతావరణంలో సిలిండర్లు రీఫిల్ చేస్తున్న భజంత్రీ ఆదినారాయణ అనే వ్యక్తి ఇంటిపై అందిన సమాచారం మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా 38 సిలిండర్లు లభించడంతో వాటిని జప్తుచేసి రెవెన్యూశాఖకు అప్పగించారు. ఇందులో సాధారణ, వాణిజ్య సిలిండర్లు ఉన్నాయి. తదుపరి చర్యల నిమిత్తం జిల్లా సంయుక్త కలెక్టర్‌కు నివేదిక పంపుతున్నట్లు అధికారులు వివరించారు. దాడుల్లో ఎస్సై గోపాలుడు, హెడ్‌కానిస్టేబుల్ భాస్కరనాయుడు, కానిస్టేబుళ్లు ఆదినారాయణ, నరేష్‌నాయుడు, సహాయ పౌరసరఫరా శాఖాధికారి రమేష్, మండల సీఎస్‌డీటీ శ్రీధర్, వీఆర్వో రమేష్ పాల్గొన్నారు.

ఆకతాయిల పనులతో అరటిపంట దగ్ధం

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : తిమ్మాపురం సమీపంలో ఉన్న కొండకు కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి నిప్పు పెట్టడంతో గడ్డితోపాటు పచ్చని చెట్లు కాలిపోయాయి. దీంతోపాటు కొండ దిగువ భాగంలో భూమిని కౌలుకు తీసుకొని అరటి పంట సాగు చేస్తూ గ్రామానికి చెందిన బోగి ప్రభాకరరెడ్డికి తీవ్ర నష్టం జరిగింది. మంగళవారం ఉదయం వెళ్లి పంటను పరిశీలించిన రైతు ప్రమాదంలో కాలిపోయిన చెట్లను చూసి లబోదిబోమంటూ బోరున విలపించారు. దాదాపు 3.49ఎకరాల్లో పంటకునష్టం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(1951 నాటి నిబంధన LXIII రాష్ట్ర ఆర్థిక సంస్థ చట్టమునకు లోబడి)

#28/453-E2, కలెక్టర్ ఆఫీస్ దగ్గర, పెన్నార్ భవనం వెనుక, అనంతపురం- 515001. ఫోన్ : 08554 275511

APSFC · ISO 9001 : 2015 CERTIFIED CORPORATION

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8(6) & 9(1) తో కలిసి చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్థిర చర ఆస్తుల విక్రయానికి

ఇ-వేలం అమ్మకం ప్రకటన

అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొనబడినట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన క్రింది రుణగ్రస్తులు మరియు హామీదారులనుండి బకాయిలు రాబట్టుకొనుటకు వారికి సంబంధించిన స్థిర/చర ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది" మరియు "ఏది అక్కడ ఉన్నదో అదే" ప్రాతిపదికన తేది. 16.03.2026 విక్రయించబడతాయని ఇందుమూలముగా ముఖ్యంగా రుణగ్రహీత (లు), హామీదారు (లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా కూడా దిగున తెలుపబడినవి. డిమాండ్ నోటీసు తేది 06.01.2023 స్వాధీనత తేది : 04.09.2023 (రూ. లక్షలలో)

ఋణగ్రహీత/ హామీలు/హామీదారులు	31-01-2026 నాటికి బకాయి మొత్తం	స్థిరాస్తి వివరములు	రిజర్వు ధర (లక్షల రూ॥లో)	ధరావత్తు ధర (లక్షల రూ॥లో)	బిడ్ పెంపుదల మొత్తం
మెసర్స్ లక్ష్మి ఇండస్ట్రీస్, సర్వే నెం.115-1. శ్రీనివాసపురము, నందలపాడు గ్రామము, తాడిపత్రి మున్సిపాలిటి మరియు మండలము, అనంతపురము జిల్లా. ప్రొ॥ శ్రీమతి డి. లక్ష్మిదేవి హామీదారులు : 1. శ్రీ డి. రాజేశ్వర రెడ్డి 2. శ్రీ డి. సుధీర్ రెడ్డి	రూ.39.46 లక్షలు మరియు 01.02. 2026 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు కలుప బడుతాయి.	ఐటమ్ నెం.1 : యూనిట్ కలిగిన భూమి మరియు భవనము, అనంతపురము జిల్లా, తాడిపత్రి మున్సిపాలిటి మరియు మండలము, నందలపాడు గ్రామము, సర్వే నెం. 115/1 నందు కలిగిన భూమి విస్తీరము 435.60 చ॥గ॥లు, దీనికి హద్దులు **తూర్పు:** లక్ష్మిదేవికి చెందిన ఆస్థి మరియు రోడ్డు, **పడమర:** డి.నారాయణమ్మకు చెందిన ఖాళీ స్థలం. **ఉత్తరము:** డి. నారాయణమ్మకు చెందిన ఖాళీ స్థలము, **దక్షిణము:** రోడ్డు (ప్రస్తుతము నివాస భవనము)	భూమి & భవనము మరియు ప్లాంటు & మెషినరీ ఐటమ్ నెం. 1 & 2 44.90	భూమి & భవనము మరియు ప్లాంటు & మెషినరీ ఐటమ్ నెం. 1 & 2 5.61	భూమి & భవనము మరియు ప్లాంటు & మెషినరీ ఐటమ్ నెం. 1 & 2 0.50
		ఐటమ్ నెం. 2 : ప్లాంటు మరియు మెషినరీ: 90 mm. ఎక్స్‌ట్రుడర్ మిక్సర్, 65 mm. ఎక్స్‌ట్రుడర్ ట్విస్టింక్ మెషిన్, టెన్సిల్ టెస్టింగ్ మెషిన్, రాడ్ బ్రేకింగ్ మెషిన్	ప్లాంటు & మెషినరి ఐటమ్ నెం. 2. 6.27	ప్లాంటు & మెషినరి ఐటమ్ నెం.2. 0.78	ప్లాంటు & మెషినరీ ఐటమ్ నెం.2. 0.10
		ఐటమ్ నెం.3. అనంతపురము జిల్లా, తాడిపత్రి మున్సిపాలిటి మరియు మండలము, నందలపాడు గ్రామం సర్వే నెం.115/1 నందు 787.95 చ॥గ॥లు కల నివాస స్థలము. దీనికి హద్దులు: **తూర్పు:** పబ్లిక్ రోడ్డు, **పడమర:** ప్రకాష్ రెడ్డికి చెందిన ఖాళీ స్థలము, **ఉత్తరము:** చెన్నా రెడ్డికి చెందిన ఖాళీ స్థలము, **దక్షిణము:** 12 అడుగుల రోడ్డు	ఇంటి స్థలం ఐటమ్ నెం. 3. 104.19	ఇంటి స్థలం ఐటమ్ నెం.3 13.02	ఇంటి స్థలం ఐటమ్ నెం.3. 0.50

ఈ-వేలం యొక్క తేది మరియు సమయం : http://bankauctions.in ద్వారా తేది 16-03-2026న ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 12.30 గం॥ల వరకు అమితంగా 5 ని॥ల ఆటో ఎక్స్‌టెన్షన్‌తో

టెండరు నందు పాల్గొనదలచిన బిడ్డర్లు ఇ-ఆక్షన్ కొరకు సవివరమైన నియమనిబంధనల కొరకు మరియు టెండరు దాఖలు కొరకు వెబ్‌సైట్ : https://esfc.ap.gov.in & https://bankauctions.in చూడవచ్చును. మరియు వెబ్‌సైట్ నందు కల అన్ని నియమ నిబంధనలకు టెండరుదారులు కట్టుబడిఉండవలెను. ధరావత్తును అకౌంట్ నెం. 147711100000098, (IFSC Code UBIN0814776). యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అశోక్ నగర్, అనంతపురము శాఖకు నెఫ్ట్ లేదా ఆర్.టి.జి.ఎస్ ద్వారా చెల్లించవలెను. ధరావత్తుతో కూడిన టెండరును సమర్పించడానికి ఆఖరు తేది: 12.03.2026 సా॥ 5.00 గం॥లోపు ఈ వేలం టెండర్ ఫారం, డిక్లరేషన్, జనరల్ నియమనిబంధనలు ఆన్లైన్ వేలం అమ్మకం కలిగిన ఈ వేలం బిడ్ కొరకు : https://esfc.ap.gov.in/ & https://bankauctions.in. ద్వారా లభించును.

వివరములకు/ సందేహాల నివృత్తికి ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి మొబైల్ నెం. 7799881693 కు సంప్రదించగలరు.

తేది : 11-02-2026

స్థలం : అనంతపురం

అధీకృత అధికారి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ, అనంతపురం

పోలీసుల అదుపులో కబ్జాదారులు?

అనంత నేరవార్తలు, కమలానగర్, న్యూస్‌టుడే: నగరంలోని శారదానగర్‌లో విశ్రాంత అధ్యాపకులకు చెందిన ఇంటిని నకిలీ డాక్యుమెంట్లతో కాజేయడానికి ప్రయత్నించిన కేసులో మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇంటి యజమానులు కనకదుర్గ, శ్రీలక్ష్మిలు శారదానగర్‌లో తాము నివసిస్తున్న ఇంటిని హిందూపురానికి చెందిన శకుంతలకు జీపీ చేయించినట్లు, అలాగే శకుంతల, శేఖర్ పేరుపై జీపీ చేయించినట్లు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఇంటిని కొట్టేయడానికి ప్రయత్నించారు. దీనిపై ఇప్పటికే వన్‌టౌన్‌లో కేసు నమోదైంది. విచారణలో భాగంగా నగరానికి చెందిన అమర్‌నాథ్, హిందూపురానికి చెందిన శకుంతల, శేఖర్, సుబ్రహ్మణ్యంలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

'ఆచూకీ తెలపండి'

పోలీసులు తమ కుటుంబ సభ్యులను తీసుకెళ్లారని, వారి ఆచూకీ తెలపాలని ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకుడు సాయి, నగరంలోని విద్యుత్తు నగర్‌కు చెందిన మహిళ రామలక్ష్మి కోరారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ ఐదు రోజుల క్రితం అర్ధరాత్రి కొంతమంది పోలీసులమంటూ తన తల్లి శకుంతలను, అమర్నాథ్‌ను తీసుకెళ్లారని వాపోయారు. తమవాళ్లు ఎక్కడ ఉన్నారో చెప్పాలని వేడుకున్నారు.

హత్యకేసులో ముగ్గురి అరెస్టు

పెనుకొండ, న్యూస్‌టుడే: రొద్దం మండలంలోని పెద్దకోడిపల్లిలో ఈనెల 3వ తేదీన జరిగిన లింగమయ్య హత్య కేసులో సోమవారం ముగ్గురి నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ కె. రాఘవన్ వెల్లడించారు. మంగళవారం స్థానిక సర్కిల్ పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దకోడిపల్లికి చెందిన బి. మనోజ్, బి.నవీన్, జి.ప్రభాస్, లింగమయ్యలు స్నేహితులు. లింగమయ్య స్నేహితుల కుటుంబంలోని ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని కక్ష పెంచుకున్నారు. ఈక్రమంలో మనోజ్ ఈనెల 3వ తేదీన లింగమయ్యను రెండు కోడి కత్తులతో గొంతులో పొడిచి హత్యచేసిన విషయం తెలిసిందే. నవీన్, ప్రభాస్‌లు మనోజ్‌కు సహకరించి పరారీలో ఉన్నారు. సోమవారం రొద్దం మండలంలోని పెద్దమంతూరు శివారులో సీఐ కె.రాఘవన్, రొద్దం ఎస్సై కె.వీరాంజినేయులు సిబ్బందితో కలిసి నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రెండు కోడికత్తులు, మూడు చరవాణులు, ఓ ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు సీఐ వివరించారు. పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లు, రొద్దం ఎస్సై కె.వీరాంజినేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ కె.రాఘవన్

చేపల వేటకు వెళ్లి యువకుడి దుర్మరణం

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని మరువపల్లి గ్రామానికి చెందిన హరీష్(21) చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నాలుగు నెలలుగా మరువపల్లిలో నివాసం ఉంటున్న రత్నమ్మ మంగళవారం కుమారుడితో కలిసి వంట చెరకు కోసం చెరువు వద్దకు వెళ్లింది. రత్నమ్మ ఇంటికెళ్లగా చేపలు పట్టేందుకు వెళ్లిన కుమారుడు హరీష్ ఎంతకీ రాకపోవడంతో చెరువు వద్దకు వెళ్లింది. అక్కడ కుమారుడి చెప్పులు, చరవాణి బయట ఉండడం గమనించి కేకలు వేసింది. చుట్టుపక్కల వారు వచ్చి నీటిలో గాలించి హరీష్ మృతదేహాన్ని వెలికి తీశారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ వివరించారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

మడకశిర గ్రామీణం: మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన గణేశ్(37) మంగళవారం గ్రామ సమీపంలోని చింతచెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా.. గణేశ్‌కు ఏడేళ్ల క్రితం కర్ణాటకలో నేరేడుగుంటలో వివాహమైంది. రెండేళ్ల క్రితం భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో ఇద్దరు పిల్లలను తీసుకుని ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి పలుమార్లు బతిమిలాడినా కాపురానికి రాకపోవడంతో మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అతడి తండ్రి రామకృష్ణప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్ తెలిపారు.

(c) eenadu

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

ఉపాధి పనులు కల్పించడంలో అలక్ష్యం తగదు

లేపాక్షి, న్యూస్‌టుడే: ఉపాధి కూలీలకు పనులు కల్పించడంలో సాంకేతిక, క్షేత్ర సహాయకులు అలక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ పీడీ విజయేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో మార్పులు తీసుకొచ్చిన నేపథ్యంలో గ్రామ సభల ద్వారా గుర్తించిన పనులను మార్చిలోపు పూర్తి చేయాలని, లేనిపక్షంలో కొత్తగా పనులు గుర్తించేందుకు వీలుకాదన్నారు. మండల వ్యాప్తంగా పనుల్లో పురోగతి లేనందున సాంకేతిక సహాయకులకు నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏపీడీ శివానందనాయక్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో చంద్రశేఖర్, ఈసీ మధుసూదన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

పాలసముద్రం ఆర్‌ఎస్‌కేలో ఏపీఎఫ్ఆర్ నమోదు చేస్తున్న ఏవో

నిర్లక్ష్యం చేస్తే ఆగిపోనున్న సంక్షేమ పథకాలు

మండలం	మొత్తం రైతులు	ఎఫ్ఆర్ నమోదు	చేసుకోవాల్సిన వారు
హిందూపురం	8483	6858	1625
గోరంట్ల	13008	10625	2383
పరిగి	9020	6753	2267
లేపాక్షి	8492	6858	1634
చిలమత్తూరు	9129	7109	2020
పెనుకొండ	8800	7233	1567
సోమందేపల్లి	8300	6523	1777
రొద్దం	13065	10948	2117

గోరంట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ (ఏపీఎఫ్ఆర్) తప్పనిసరిగా చేసుకోవాలని వ్యవసాయ శాఖాధికారులు సూచిస్తున్నారు. నిర్లక్ష్యం వహిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలు వర్తించవని చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలాకాలంగా కొనసాగుతోందని ఇంకా చాలా మంది రైతులు చేయించుకోవాల్సి ఉందని అంటున్నారు. నంబరు నమోదవుతుంది. పెనుకొండ, హిందూపురం వ్యవసాయ డివిజన్‌లో ఇంకా నమోదు చేసుకోవాల్సిన రైతుల సంఖ్య ఈవిధంగా ఉంది.

ఎలా చేసుకోవాలంటే

రైతు సమీప పరిధిలోని రైతుసేవాకేంద్రానికి ఆధార్‌కార్డుతో పాటు లింక్ అయిన మొబైల్ తీసుకెళ్లాలి. తద్వారా ఓటీపీ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది. ఆ తర్వాత ప్రతి రైతుకు ప్రత్యేకంగా 11 అంకెలతో కూడిన ఐడీ

తొందరగా చేయించుకుంటే లబ్ధి

ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రేషన్ వీలైనంత తొందరగా, తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించింది. తద్వారా అన్ని సంక్షేమ ఫలాలు అందుకునే వీలుంది. ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి. రైతులు స్పందిస్తే మంచిది. - శంకర్‌నాయక్, గోరంట్ల ఏవో

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: ఇందిరమ్మకాలనీలోని మసీదు వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. -సంతోష్‌కుమార్
సమాధానం: పరిశీలించి వెలిగేలా చూస్తాం. -తిప్పన్న, మున్సిపల్ లైటింగ్ సూపర్‌వైజర్, హిందూపురం.
సమస్య: దేవరహట్టి ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. -అశ్వర్థనారాయణ
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. -సతీశ్‌బాబు, సర్పంచి, దేవరహట్టి
సమస్య: మద్దనకుంట బీసీ కాలనీలో సక్రమంగా నీరు రాక ఇబ్బంది పడుతున్నాం. -శివన్న
సమాధానం: సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటాం. -అమరీశ్, పంచాయతీ కార్యదర్శి
–న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం, గుడిబండ

శిథిల వంతెనలు.. ప్రమాద ఘంటికలు

రైల్వేరోడ్డులో కల్లూరు సుబ్బారావు పార్కు వద్ద శిథిలమవుతున్న వంతెన

హిందూపురం (గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణం, పట్టణ పరిధిలో పలుచోట్ల రోడ్ల దిగువ, సమీపంలో ఉన్న వంతెనలు దెబ్బతిని శిథిలావస్థకు చేరుకున్నాయి. రోడ్ల మీదుగా వెళ్లే వాహనాల వేగానికి, పొరపాటున దూసుకెళితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఉదయం, సాయంకాలం పాఠశాలల, కళాశాలల బస్సులు, ఇతరత్రా వాహనాలు చలించడంతో కిక్కిరిసి ఉంటున్నందున ఏ క్షణానైనా ప్రమాదం పొంచియుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ పరిస్థితి కొన్ని నెలలుగా ఉన్నప్పటికీ మున్సిపల్, ఇంజినీరింగ్ అధికారులు, గ్రామీణ సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి దెబ్బతింటున్న వంతెన రోడ్లకు మరమ్మతులు చేసి శాశ్వత పరిష్కారం చూపడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజల్లో విమర్శలు ఉన్నాయి.

ఏయే ప్రాంతాల్లో వంతెన రోడ్లు ఉన్నాయంటే..

- తూముకుంట చెక్‌పోస్టు నుంచి గోళ్లాపురం వెళ్లే రోడ్డులో రైల్వే వంతెన దిగువ భాగంలో మట్టి గోడలు దెబ్బతిన్నాయి.
- సంతేబిదనూరు నుంచి చౌళూరు వెళ్లే రోడ్డులో తుంగేపల్లి సమీపంలో చిన్నగా ఉన్న వంతెన రోడ్డును విస్తరించాల్సి ఉంది.
- హిందూపురం నుంచి కొటిపి, కగ్గల్లు నుంచి పూలకుంట, రాచపల్లి నుంచి జంగాలపల్లి వెళ్లే రోడ్డులో లోతట్టుగా ఉన్నందున వర్షాకాలంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది.
- పట్టణంలోని రైల్వే రోడ్డులో కల్లూరు సుబ్బారావు పార్కువద్ద వంతెన దెబ్బతినడంతో ఈ రోడ్డును ఇరువైపులా విస్తరించాల్సిఉంది.
- బైపాస్‌రోడ్డులో పట్టుగూళ్లమార్కెట్ సమీపంలో చిన్నవంతెన రోడ్డు ప్రమాదంగా ఉన్నందున శాశ్వత మరమ్మతులు చేయాలి.
- పెనుకొండ రోడ్డులో ఎంపీడీవో కార్యాలయం, కొట్నూరు సమీపంలో ఉన్న మరవ లోతట్టుగా ఉన్న రోడ్డుపై వాహనాలు రాకపోకలు జరగాలంటే సమస్యలు ఏర్పడుతున్నాయి.

అధికారుల దృష్టికి తీసుకెళ్తాం

దెబ్బతిన్న వంతెనలు, విస్తరించాల్సిన రోడ్ల సమస్యను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. అవసరమైతే సమావేశమై పరిశీలించి నిధులు తెప్పించి శాశ్వత పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.: **దామోదరమ్మ, ఎంపీడీవో, మల్లికార్జున, హిందూపురం, మున్సిపల్ కమిషనర్**

సీఐటీయూ బైక్ ర్యాలీ

బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు

హిందూపురం (గ్రామీణం, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 12న దేశ వ్యాప్తంగా నేపథ్యంలో నిర్వహిస్తున్న సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జడ్.పి.శ్రీనివాసులు అధ్యక్షతన మంగళవారం హిందూపురంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. సంఘం నాయకులు వి.ఆర్.రాము, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం తనిఖీ

హిందూపురం, చిలమత్తూరు : మూడు నెలల కిందట చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై అనిశా అధికారులు దాడులు చేశారు. తాజాగా మంగళవారం అనిశా సిబ్బంది (ఏసీబీ) కార్యాలయం కేసుకు సంబంధించి కీలక ఆధారాల కోసం మరోసారి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చారు. అయితే కార్యాలయ సిబ్బంది దస్త్రాలు అందుబాటులో ఉంచకపోవడంతో సహకరించేందుకు ప్రయత్నించినా విధుల్లో ఉన్నవారు సహకారం చేయకపోవటంతో 2 గంటలు నిరీక్షించి కొన్ని దస్త్రాలు తమకు పంపాలని అధికారులకు సూచించి వెళ్లిపోయారు. అప్పటి సబ్‌రిజిస్ట్రార్ ప్రసాద్‌బాబుపై కేసు నమోదు చేసిన అధికారులు అతడికి అనుకూలంగా వ్యవహరించిన ప్రైవేట్ వ్యక్తులను, దస్త్రావేజు లేఖరులను ఇప్పటికే విచారించారు.

కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

రొద్దం: కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని తెదేపా మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బొక్సంపల్లి రామకృష్ణప్ప, సీనియర్ నాయకులు మాధవనాయుడు పేర్కొన్నారు. మండలంలోని నారనాగేపల్లి వద్ద నుంచి కర్ణాటక సరిహద్దు గ్రామమైన బుగుడూరు వరకు రూ.1.25 కోట్లతో నిర్మిస్తున్న తారు రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. పీఆర్‌డీఈఈ వెంకటరమణ, తెదేపా సీనియర్ నాయకులు చిన్నప్పయ్య, మండల కన్వీనర్ నరహరి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

పెనుకొండ: నాసన్, బెల్, ఎయిర్‌బస్‌లకు భూములిచ్చిన రైతులకు పునరావాసం కల్పించాలని వ్యకాసం(వ్యవసాయ కార్మిక సంఘం) జిల్లా కమిటీ సభ్యులు వెంకటలక్ష్మమ్మ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో వ్యకాసం నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

కొడిగెనహళ్లి (పరిగి): వంగలపల్లి రోడ్డు నుంచి బీచిగానపల్లి వరకు రూ.99లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం తెదేపా నాయకులు భూమి పూజ చేశారు. తెదేపా మండల కన్వీనర్ ఎస్ఎన్‌గోవిందరెడ్డి, నాయకులు బాలాజీ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని నిరసన

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న గ్రామ ప్రజలు

మడకశిర (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పత్తికుంటలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు ఖాళీ బిందెలతో స్థానిక ప్రాథమిక పాఠశాల ముందు మంగళవారం నిరసన చేపట్టారు. గ్రామంలో రెండు తాగునీటి బోర్లలో నీరు అడుగంటిపోయాయని, తాగునీటి కోసం వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి తెచ్చుకుంటున్నామని వాపోయారు. పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనం వండేందుకు ఇబ్బంది పడుతున్నారు. సత్వరమే కొత్తబోరు తవ్వించి తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ విషయమై ఎంపీడీఓ సోనియాను మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ ఛైర్మన్

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని కొట్నూరు, ఇందిరమ్మకాలనీ, అబ్దుల్ కలాంనగర్ కాలనీలను పర్యటించారు. ఆయన మాట్లాడుతూ కాలనీల్లో నూతనంగా రహదారులు, కాలువలు నిర్మాణం చేపడుతామన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో విడుదలైన రూ.92.50 కోట్ల నిధులతో కాలనీలో అభివృద్ధి దిశకు తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లికార్జున, మాజీ తెదేపా జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, లీగల్ సెల్ అధ్యక్షుడు శివశంకర్, తెదేపా నాయకులు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి సహకరించండి

మడకశిర, న్యూస్‌టుడే : మడకశిర నగర పంచాయతీలో పన్నుల వసూలు కొరకు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల వారి వార్డు పరిధిలో పన్ను వసూలుకు సహకరించాలని మున్సిపల్ ఛైర్మన్ నరసింహరాజు పేర్కొన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. పట్టణ అభివృద్ధి కొరకు నిధుల కొరత వేధిస్తోందని నీటి, ఆస్తి పన్నులు సక్రమంగా చెల్లిస్తే మరింత అభివృద్ధికి తోడ్పాటు అవుతుందని తెలిపారు.

శ్రీశైలం బస్సు సర్వీసుకు 6 రోజుల మస్టర్ ఇవ్వాలి

డిపో మేనేజరుకు వినతి పత్రం అందజేస్తున్న ఎన్ఎంయూ నాయకులు

మడకశిర గ్రామీణం: శ్రీశైలం బస్సు సర్వీసుకు ఆరు రోజుల మస్టర్ ఇవ్వాలని ఎన్ఎంయూ నాయకులు డిమాండ్ చేశారు. మడకశిర నుంచి శ్రీశైలం బస్సు 922 కి.మి. వీయూతో 90 శాతం ఓఆర్‌తో నడుస్తోందని, ఈ సర్వీసులో ఇద్దరు డ్రైవర్లు విరామం లేకుండా ఒకరు టిక్కెట్ జారీ చేస్తే, ఒకరు డ్రైవింగ్ చేస్తూ దాదాపు 30 గంటల సర్వీసు చేస్తున్నారని, నిబంధనల ప్రకారం 6 రోజుల మస్టర్ ఇవ్వాల్సి ఉండగా ఎంటీడబ్ల్యూ యాక్ట్ విరుద్ధంగా 4 రోజులే ఇస్తున్నారని ఎన్ఎంయూ డిపో కార్యదర్శి కరియప్ప, ఛైర్మన్ ముద్దప్ప, గ్యారేజ్ కమిటీ అధ్యక్షుడు రాము, కార్యదర్శి బాబూ తదితరులు వాపోయారు. డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సత్వరమే శ్రీశైలం సర్వీసుకు 6 రోజుల మస్టర్ ఇవ్వాలని డిపో మేనేజరుకు రంగభాష్యంకు వినతి పత్రం అందజేశారు.

విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ జయప్ప, సిబ్బంది

జాతీయ సమైక్యత శిబిరంలో విద్యార్థి ప్రతిభ

పెనుకొండ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని రాష్ట్రం తరపున ఈనెల 2వ తేదీ నుంచి 8 వరకు కర్ణాటకలో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని ప్రతిభ కనపర్చారు. మంగళవారం ప్రిన్సిపల్ జయప్ప, కళాశాల అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు. శిబిరంలో 15 రాష్ట్రాల నుంచి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

ఊరి చివర కట్టారు.. వృథాగా ఉంచారు

శిరివరంలో రూ.40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని వినియోగించకుండా వృథాగా వదిలేశారు. గత వైకాపా ప్రభుత్వంలో నాయకులు గ్రామానికి దూరంగా నిర్మించారు. దీంతో గ్రామస్థులెవ్వరూ అంత దూరం వెళ్లలేక గ్రామంలోనే ఉన్న పాత సచివాలయం వద్దకే వచ్చి తమ కార్యకలాపాలు చూసుకుంటుండటంతో దిష్టిబొమ్మలా మిగిలింది. –న్యూస్‌టుడే, లేపాక్షి

నీరు నింపితే ఉపయోగం

దిన్నేహట్టి గ్రామంలో నీటి ట్యాంకు వృథాగా ఉంది. నీరు నింపి సరఫరా చేయకపోవడంతో వ్యవసాయ బోర్ల నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. వేసవి కాలంలోనైనా నీరు నింపి సరఫరా చేయాలని కోరారు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీఓ నాగరాజునాయక్ మాట్లాడుతూ పరిశీలించి నీరు నింపి ప్రజల ఇబ్బందులు తీరుస్తామన్నారు.
–న్యూస్‌టుడే, గుడిబండ

నియంత్రిక.. ప్రమాద సూచిక

ఉదుగూరు సమీపంలో ప్రధాన రోడ్డు పక్కన నియంత్రిక చుట్టూ కంపచెట్లు పెరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. కొద్దిపాటి గాలులు వీచినా 11కేవీ విద్యుత్తు లైన్‌కు కొమ్మలు తగిలి నిప్పురవ్వలు వస్తున్నాయి. మేతకు వెళ్లిన సమయంలో గొర్రెలు, మేకలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ విషయమై ఏఈ సిద్దేశ్వరను వివరణ కోరగా కంపచెట్లను తొలగిస్తామన్నారు. –న్యూస్‌టుడే, అమరాపురం

విరిగిన కొమ్మ.. ఆగిన బస్సు

శెట్టిపల్లి శివారులో పెడబల్లి పెనుకొండ ప్రధాన రహదారిపై మంగళవారం మధ్యాహ్నం ఈదురుగాలులకు ఓ చెట్టు కొమ్మ విరిగిపడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎడబల్లి నుంచి పెనుకొండకు వస్తున్న ఆర్టీసీ బస్సు గంట పాటు నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న శెట్టిపల్లికి చెందిన తెదేపా మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు షేక్షావలి వెంటనే స్పందించి కొమ్మలను తొలగించడంతో రాకపోకలు యథావిధిగా కొనసాగాయి.
–న్యూస్‌టుడే, పెనుకొండ

వేగనియంత్రికలు ఏర్పాటు చేయండి

హిందూపురం పట్టణంలోని మూడు రహదారులు కలిసే చిన్నమార్కెట్ కూడలి నిత్యం రద్దీగా ఉంటుంది. పాఠశాలలు, ఆస్పత్రులు, దేవాలయాలు, బెంగళూరు, గౌరిబిదనూరు తదితర ప్రాంతాలకు వెళ్లాలన్నా ఈ రహదారి గుండానే వెళ్లాల్సి ఉంది. గతంలో వేణుగోపాలస్వామి ఆలయం సమీపాన స్పీడ్‌బ్రేకర్ ఏర్పాటు చేసినా తొలగించారు. అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హిందూపురం

ఆర్మీలో సేవలు.. ఎస్సైగా బాధ్యతలు

పెనుకొండలో బాధ్యతలు చేపట్టిన రవికుమార్



పెనుకొండ, న్యూస్‌టుడే: సాధారణంగా ఇండియన్ ఆర్మీలో పనిచేసి పదవీ విరమణ పొందిన అధికారులు కుటుంబంతో గడపడానికి ఎక్కువగా ఇష్టపడతారు. దేశ సేవలో 16 ఏళ్లు పూర్తి చేసిన తరువాత కూడా విశ్రాంత ఆర్మీ అధికారి పోలీస్‌శాఖలో ఎస్సైగా ఉద్యోగం సాధించి ఔరా అనిపించుకుంటున్నారు.

అన్నమయ్య జిల్లాలోని గాలివీడు మండల కేంద్రానికి చెందిన ఇడగొట్టి వెంకటయ్య, నాగేశ్వరమ్మలకు ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె. మొదటి కుమారుడు ఈ.రవికుమార్ 16ఏళ్ల వయసులోనే ఇండియన్ ఆర్మీకి ఎంపికయ్యారు. జూనియర్ కమాండింగ్ అధికారి హోదాలో 16 సంవత్సరాల 4నెలలు పాటు దేశంలోని మహారాష్ట్ర, రాజస్థాన్, హరియాణా, దిల్లీ, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, జమ్మూకశ్మీర్, కర్ణాటక రాష్ట్రాల్లో విధులు నిర్వహించి 2021లో స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఆర్మీలో విధులు నిర్వహిస్తూనే పొలిటికల్ సైన్స్‌లో ఎంఏ పూర్తి చేశారు. పదవీవిరమణ తరువాత రెండు బ్యాంకు ఉద్యోగాలు సాధించినా తృప్తి చెందలేదు. 2022 డిసెంబరులో వెలువడిన ఎస్సై నోటిఫికేషన్‌లో ఎస్సైగా ఎంపికయ్యారు. 2025 మార్చి 1వ తేదీన ఎస్సై శిక్షణ ముగించుకుని విధుల్లో చేరారు. మొదట ప్రొహిబిషన్ ఎస్సైగా శ్రీసత్యసాయి జిల్లా గాండ్లపెంట, పుట్టపర్తి పట్టణంలో విధులు నిర్వహించారు. ప్రస్తుతం పెనుకొండ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. భార్య గౌతమి, సంతానం నిఖిల్, వైష్ణవి ఉన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

సిద్దేశ్వర బ్రహ్మోత్సవాల్లో సౌకర్యాలు కల్పించాలి

మడకశిర : హేమావతి శ్రీహెంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోలీసు, దేవాదాయ, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 15 నుంచి నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, సీఐలు రాజ్‌కుమార్, సుబ్రహ్మణ్యం, ఎస్సైలు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం

సర్వసభ్య సమావేశానికి హాజరైన అధికారులు ప్రజాప్రతినిధులు

అమరాపురం, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజా ప్రతినిధులు సమష్టిగా కృషి చేస్తేనే అన్ని విధాలా మండలంలో అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర కుంచటి వక్కలిగ ఛైర్మన్ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పలువురు ఎంపీటీసీ సభ్యులు ఈ ఏడాది వర్షాలు లేక భూగర్భ జలాలు తగ్గి వ్యవసాయ బోర్లలో నీళ్లు రావడం లేదని, హంద్రీ నీవా కాలువ ద్వారా చెరువులకు నీరందించాలని కోరారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరలో అమరాపురం చెరువుకు నీరు చేరేలా చూస్తామని ఆయన తెలిపారు. వ్యవసాయంపై జరిగిన చర్చలో రబీ సీజన్‌కు రాయితీపై వేరుసెనగ విత్తనం రైతులకు అందించినట్లు ఏవో మంజునాథ్ తెలిపారు. ప్రధానశాఖ అధికారులు ఆయా శాఖల్లో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. తహసీల్దార్ లక్ష్మీనరసింహ, ఎంపీడీవో రామారావు, జడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, మడకశిర మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ గురుమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం చోరీకి వెళ్లి.. గ్రామస్థులకు పట్టుబడి

హిందూపురం : జుమాకులపల్లికి చెందిన వెంకటేశ్ తన భార్య నేత్రావతి ఇంటిలో దాచిన రూ.20వేలను సోమవారం అపహరించాడు. ఆ డబ్బుతో తన స్నేహితులైన మూర్తి, శంకర్ లతో కలిసి మద్యం తాగాడు. అంతటితో ఆగక ముగ్గురు కలిసి మంగళవారం వేకువజామున గ్రామంలోని ఓ గొలుసు దుకాణంలో మద్యం చోరీకి పాల్పడుతుండగా గ్రామస్థులు దొంగలుగా భావించి పట్టుకొనేందుకు ప్రయత్నించగా ఒకరు దొరికాడు. మరో ఇద్దరు పారిపోయారు. అతడిని స్తంభానికి కట్టేసి చితకబాది వదిలేశారు. పోలీసులను వివరణ కోరగా తమకు ఫిర్యాదు అందలేదన్నారు.

పదో తరగతి విద్యార్థి మృతి

గోరంట్ల : గోరంట్లలోని బీసీ బాలుర వసతి గృహంలో పదో తరగతి విద్యార్థి సాయినాథ్‌నాయక్(15) మంగళవారం అనంతపురం ఆసుపత్రిలో మృతిచెందాడు. బాలుడి తండ్రి తిరుపాల్‌నాయక్, హాస్టల్ వార్డెన్ ఆంజనేయులు తెలిపిన వివరాల మేరకు.. సాయినాథ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్దే ఉన్నాడు. పదోతరగతి ప్రీఫైనల్ పరీక్షలు ప్రారంభం కావడంతో సోమవారం హాస్టల్‌కు చేరుకుని పరీక్షకు హాజరయ్యాడు. మంగళవారం అనారోగ్యంతో ఉండడంతో అనంతపురం తీసుకెళ్లగా మృతిచెందాడు. సీఐ శేఖర్, ఏఎస్‌డబ్ల్యూ లీలావతి వసతి గృహం చేరుకుని విచారించారు.

చిరుత సంచారం.. తప్పదు అప్రమత్తం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎల్లోటి గ్రామంలో చిరుత సంచారంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో పొలాల వద్దకు వెళ్లేందుకు రైతులు జంకుతున్నారు. ఈ తరుణంలో అటవీశాఖ పెనుకొండ రేంజ్‌ఆఫీసర్ శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చాంప్లానాయక్‌లు సిబ్బంది దివాకర్, విజయభాస్కర్, సంజీవరాయుడు, భీమప్పలు మంగళవారం రాత్రి గ్రామానికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. చిరుత పిల్లలతో ఉందని రాత్రి వేళల్లో పొలాల వద్దకు ఒంటరిగా వెళ్ల వద్దని, కర్రతో వెళ్లాలని సూచించారు.

మూలకు చేర్చారు.. మరమ్మతు మరిచారు

చెత్త సేకరణకు ఇబ్బందులు పడుతున్న పంచాయతీ కార్మికులు

మడకశిర గ్రామీణం, అమరాపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పరిశుభ్రతను పాటించి ప్రజల ఆరోగ్యం పెంపొందించేందుకు పంచాయతీలకు కేటాయించిన చెత్త సేకరణ సైకిళ్ల మరమ్మతులకు నోచుకోవడం లేదు. దీంతో హరితరాయబారులు చెత్త సేకరణకు ఇబ్బందులు పడుతున్నారు. అరకొరగా సేకరించిన చెత్తను ఆరుబయటకు పడేయాల్సి వస్తోందని వాపోతున్నారు.

అమరాపురంలో చెత్తసేకరణ సైకిళ్లు ఇలా..

నెరవేరని లక్ష్యం..

గ్రామాల్లో తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి సంపద కేంద్రాలకు తరలించాల్సి ఉంది. నియోజకవర్గ వ్యాప్తంగా చెత్తను సేకరించే సైకిళ్ల పనిచేయకపోవడంతో వాటిని పంచాయతీ కేంద్రాల్లోనూ, సచివాలయాల ఆవరణాలలో మూలకు పడేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 67 పంచాయతీ కేంద్రాలకు దాదాపు 300 వరకు ఈ సైకిళ్లను ఇచ్చారు. ఇందులో చైన్లు, రిమ్ములు, టైర్లు తదితర పరికరాలు సక్రమంగా లేకపోవడంతో 200కు పైగా మూలనపడ్డాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

చెత్తసేకరణ సైకిళ్లు మూలకు పడిన విషయం వాస్తవమే. వాటి మరమ్మతుల విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. **-రామారావు, ఎంపీడీఓ, అమరాపురం మండలం**

విరిగిన సైకిళ్లు ఇలా

- మడకశిర మండలం బుళ్లసముద్రంలోని సచివాలయం ఆవరణంలో నాలుగు చెత్తసేకరణ సైకిళ్లు మూలనపడేశారు. ఆమిదాలగొందిలో ప్రధాన రోడ్డు పక్కన మూడు, మెళవాయిలో రెండు, చందకచర్లలో రెండు విరిగిన సైకిళ్లు మూలకు చేరి ఏడాదిపైబడుతోంది.
- గుడిబండ మండలం రాళ్లపల్లి, జమ్మలబండ, కొంకల్లు, మందలపల్లి, మోరుబాగల్, ముతుకూరు, కరికెర, గుణేమోరుబాగల్, పంచాయతీ కేంద్రాల్లో చెత్తసేకరణ సైకిళ్లు వినియోగంలో లేవు.
- అమరాపురం మండలం 13 పంచాయతీల్లో 90 శాతం చెత్తసేకరణ సైకిళ్లు పనిచేయడం లేదు. ఉన్న ఒకటి రెండు సైకిళ్లతోనే అరకొరగా చెత్తను సేకరించే పరిస్థితి నెలకొంది.
- అగళి మండలంలో 13 పంచాయతీల్లో 70 శాతం పైబడి సైకిళ్లు పనిచేయడం లేదు.

మన బడిని కాపాడుకుందాం

మడకశిర, న్యూస్‌టుడే : ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించి మన ఊరి బడిని కాపాడుకుందామని యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు భూతన్న పేర్కొన్నారు. పట్టణంలోని ఉపాధ్యాయ భవనం ఆవరణంలో మంగళవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పిద్దాం అనే నినాదం గల గోడ పత్రికలను విడుదల చేశారు. 2026-27 విద్యా సంవత్సరం జూన్‌లో ప్రారంభం అవుతుందని బడి ఈడు కలిగిన పిల్లలందరూ మన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకుందాం అని పిలుపునిచ్చారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహప్ప, మాలింగప్ప, జోగప్ప, తాలుకా సమన్వయకర్త మూడ్లగిరియప్ప, సీఐటీయూ నాయకులు శ్రీదేవి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా మా క్లయింట్ అయిన శ్రీ K.V.శ్రీనివాసులు S/o K.N.V.రత్నం గుప్త, D.No.7-7-20/A, S.V.D. రోడ్డు అనువారు క్రిందతెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెంబర్లు G.P.A.141/BK4/2008 మరియు Doc No: 2583/1984గా హిందూపురం SROలో రిజిస్టరు అయిన పత్రాన్ని పోగొట్టుకొన్నారు. అని తెలియజేసినారు. సదరి విషయమై హిందూపురం రూరల్ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసినారు. సదరి పోలీసు స్టేషను అధికారిగారు పైతెలిపిన ఒరిజినల్ దస్తావేజులు గుర్తించబడలేదు అని ధృవీకరించినారు. కావున ఎవరికైననూ ఒరిజినల్ దస్తావేజు నెం.G.P.A.141/BK4/2008 మరియు 2583/1984 గుర్తించిన యెడల క్రింద తెలిపిన న్యాయవాదికి తెలుపగలరు. మరియు షెడ్యూలు ఆస్తిపై ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలు గానీ, ఎటువంటి తాకట్లుగాని బ్యాంకు రుణములుగాని, కోర్టు వ్యవహారములుగాని ఉన్నయెడల క్రింద కనబరచిన న్యాయవాదికి 10 రోజులలోపు తెలియజేయవలెను.

షెడ్యూలు

శ్రీ సత్యసాయి జిల్లా మరియు రి.డి., హిందూపురం సబ్.డికి చేరి కిరికెర గ్రామపొలంలో గల ఆస్తి.

Govt Dry. Sy.No.43-3పైకి 0.42 పైకి 0.05 1/4 చ॥గ 254.1 గల ఆస్తికి **చెక్కుబంది: తూర్పు:** బెంగళూరు రోడ్డు, **పడమర:** హనుమక్క ఆస్తి, **ఉత్తరం:** S.బసప్ప ఆస్తి, **దక్షిణం:** కుంటన్న భార్య గంగమ్మ ఆస్తి.

పి.వి.శ్రీనివాస రెడ్డి, Advocate
D.No.26-4-1361/1, భవాని శంకర్ నగర్, మేళాపురం, హిందూపురం. 9440746213.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

కరాటే పోటీల్లో చిన్నారుల సత్తా

పతకాలను చూపుతున్న చిన్నారులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో 5వ అంతర్జాతీయ కరాటే పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న వారు పట్టణానికి చెందిన పునీత్(బంగారు), కుశాల్, నమ్రత సాయి(వెండి), వంశీకృష్ణ, వేదశ్రీ, ప్రణవి, శశాంక్(కాంస్యం) పతకాలు సాధించారు. మంగళవారం ఆ చిన్నారులను పలువురు సంతమార్కెట్‌లోని ప్రభుత్వ పాఠశాల్లో ఘనంగా సత్కరించారు. కరాటే మాస్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే భద్రత సాధ్యం

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ ఇందిర

బుక్కపట్నం: సమాజంలో బాలికలు, మహిళలు అప్రమత్తంగా ఉండటం వల్ల భద్రంగా ఉండగలరని డీఎస్పీ ఇందిర తెలిపారు. బుక్కపట్నం డిగ్రీకళాశాలలో మంగళవారం మీ భద్రత.. మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి డీఎస్పీతో పాటు ఆర్డీఓ సువర్ణ హాజరయ్యారు. మహిళా చట్టాలపై అవగాహనతో ఉండాలన్నారు. సమాజంలో మహిళలపై జరిగే వేధింపులు, గృహహింస, బాలికలపై నేరాలు వంటి ఘటనలు జరిగినప్పుడు భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. శక్తియాప్, సైబర్‌క్రైం, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై నారాయణరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: శివంపల్లి గ్రామంలో పొలాలకు వెళ్లేదారిలో విద్యుత్తు స్తంభం విరిగిపడి ప్రమాదకరంగా మారింది. తొలగించాలని అధికారులను కోరుతున్నా పట్టించుకోవడం లేదు **-శివయ్య, గ్రామ రైతు**

సమాధానం: సిబ్బందితో వెళ్లి పరిశీలించి స్తంభాన్ని తొలగిస్తాం. రైతులకు అవసరమైతే కొత్తది ఏర్పాటు చేస్తాం **-రవికుమార్, ఇన్‌ఛార్జి ఏఈ**

– న్యూస్‌టుడే తాడిమర్రి

సమస్య: మండలంలోని ఆదర్శపాఠశాల ఆవరణలో రక్షణ వలయం లేకుండా విద్యుత్తు నియంత్రికను ఏర్పాటు చేశారు. ఆటలు ఆడుకునే సమయంలో విద్యార్థులు అటువైపు వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. **- సుబ్రమణ్యం**

సమాధానం : రక్షణ వలయాన్ని ఏర్పాటు చేయిస్తాం. **- రవికిరణ్, ఆదర్శపాఠశాల హెచ్‌ఎం**

సమస్య: దాదులూరులో చెత్త సంపద కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడం వల్ల తడి, పొడి చెత్తను ఎక్కడపడితే అక్కడ నిల్వ చేస్తున్నారు. **- లింగమయ్య**

సమాధానం: చెత్త సంపద కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. త్వరలోనే పనులు చేపడుతాం. **- వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే కనగానపల్లి

జాతీయ రహదారి మలుపులు.. ప్రమాద సంకేతాలు

ముదిగుబ్బ, బత్తలపల్లి, నల్లచెరువు, తనకల్లు, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలో అనంతపురం నుంచి చెన్నై వెళ్లే 42వ జాతీయ రహదారిపై నిత్యం ఎక్కడో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారి నిర్మాణంలో ఇంజనీరింగ్ లోపాలు, బ్లాక్‌స్పాట్ల గుర్తింపు, పోలీసుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తున్నాయి. సైన్ బోర్డులు, సూచికలు, స్పీడ్‌బ్రేకర్లు, సిగ్నలింగ్ వ్యవస్థ సక్రమంగా అమలు చేస్తే ప్రమాదాలను నివారించవచ్చు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మృత్యుకూడళ్లు...

ముదిగుబ్బలోని కస్తూర్బా కాలనీ సమీపంలో బైపాస్ జంక్షన్ వద్ద నాలుగు లేన్ల రహదారి నుంచి రెండులైన్ల బైపాస్‌కు అనుసంధానం చేయడంలో నిర్మాణలోపం కారణంగా చాలాదూరం రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్నారు. బత్తలపల్లి నుంచి అనంతపురం వెళ్లే మార్గంలో బైపాస్ జంక్షన్ వద్ద మలుపు ఇరుకుగా ఉండటంతో పెద్దవాహనాలు డివైడర్లను ఢీకొంటున్నాయి.

ఎక్కువగా ఎక్కడంటే..

- తనకల్లులో మండ్లిపల్లి, చీకటిమానిపల్లి, గంగసానిపల్లి, బీటీక్రాస్‌లో రోడ్డు మలుపులు, ఎత్తుపల్లాలు ఉండటం, వీధిలైట్లు వెలగక ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి.
- నల్లచెరువులో జాతీయ రహదారిపై దేవరింటిపల్లి, రాట్నాలపల్లి, పాత రైల్వేస్టేషన్, పెద్దయల్లంపల్లి, చిన్నపల్లోల్లపల్లి దగ్గర మలుపులు, రోడ్డుపక్కన వాహనాలు నిలపడంతో ప్రమాదానికి కారణమవుతున్నాయి.
- ముదిగుబ్బలో రాళ్లఅనంతపురం, జొన్నలకొత్తపల్లి, క్రిష్టాపురం, సంకేపల్లిక్రాస్, బీఎస్ఎన్ఎల్ టవర్, పట్నం స్టేషన్ పరిధిలో ఎన్ఎస్‌పీ కొట్టాల, ఎం.కొట్టాల, మలకవేముల, నాగారెడ్డిపల్లి బ్రిడ్జి దగ్గర ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.
- బత్తలపల్లిలో రాఘవంపల్లి, లింగారెడ్డిపల్లి, నల్లబోయినపల్లి, రామాపురం, అప్రాచెరువు దగ్గర ప్రమాదాలు జరుగుతున్నాయి. ధర్మవరం వెళ్లే మార్గంలో వంతెన దగ్గర సర్వీసు రోడ్డు నుంచి రాంగ్‌రూట్‌లో వెళ్లడం ప్రమాదానికి కారణమవుతున్నాయి.

బత్తలపల్లి బైపాస్ జంక్షన్‌లో ప్రమాదకర మలుపు

చర్యలు తీసుకుంటాం

బత్తలపల్లి-పంగల్‌రోడ్డు మార్గం రీటెండర్ కోర్టు పరిధిలో ఉంది. త్వరలోనే నిర్వహణ పనులు చేపడతాం. ధర్మవరం వైపు వంతెన దగ్గర రాంగ్‌రూట్‌లో వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేస్తాం. ముదిగుబ్బ, బత్తలపల్లి బైపాస్ జంక్షన్‌ల వద్ద ప్రమాదాలు జరగకుండా స్పీడ్‌బ్రేకర్ల ఏర్పాటు, మార్పులు పరిశీలిస్తాం. బత్తలపల్లి నుంచి తనకల్లు వరకు బ్లాక్‌స్పాట్లను గుర్తించి సోలార్ బ్లింక్‌లైట్లు, సైన్‌బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. **- లక్ష్మీనరసయ్య, సుజిత, మంజుల, ఎన్‌హెచ్ ఏఈలు**

రాయితీ పథకాలు సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్

కొత్తచెరువులో మాట్లాడుతున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

కొత్తచెరువు, న్యూస్‌టుడే: స్వయం సహాయక మహిళలు, గ్రామీణ యువత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధిలో ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సూచించారు. కొత్తచెరువు వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో పీఎం సూర్యఘర్ పథకం, పీఎం మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ పథకాలపై విద్యుత్తు, హార్టికల్చర్ శాఖల అధికారులతో కలిసి మంగళవారం స్వయం సహాయక మహిళలకు అవగాహన కల్పించారు. ఇళ్లపై సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం 90 శాతం రాయితీ అందిస్తున్నారు. పీఎం మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం 35 శాతం రాయితీతో రూ.10 లక్షల వరకు బ్యాంకు రుణం అందిస్తోందన్నారు.

ఉన్నత విద్యతోనే ఉత్తమ భవిష్యత్తు

బుక్కపట్నం, న్యూస్‌టుడే: ఉన్నత విద్యతోనే విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు ఏర్పడుతుందని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. బుక్కపట్నం సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంగళవారం కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో వసతులపై ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ శ్రీనివాసులుతో ఆరా తీశారు. పర్యావరణం నిర్మాణం పూర్తి కాలేదని, ఉన్నత పాఠశాలలో కొన్నిట్లకా కళాశాల నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం స్కిల్ డెవలప్‌మెంట్ అధికారుల కోర్సులను నిరంతరాయంగా కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. తరగతి పరీక్షలకు విద్యార్థులు సమయం వృథా చేయకుండా పరీక్షలకు సిద్ధం కావాలని తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ కిష్టప్ప, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి హరికృష్ణ, ఆర్డీఓ సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు స్తంభానికి తీగలు తొలగింపు

స్పందనకు వందనం

కదిరి పట్టణం: 'అల్లుకున్న నిర్లక్ష్యం' శీర్షికన మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్రవార్తకు విద్యుత్తు శాఖ అధికారులు స్పందించారు. కదిరి పట్టణం బోయనపల్లి వద్ద సౌరవిద్యుత్తు టవర్ సమీపంలోని స్తంభానికి అల్లుకుపోయి ప్రమాదకరంగా ఉన్న పచ్చని మొక్కలను అధికారులు తొలగించారు.

ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్య పరీక్షలు

గాండ్లపెంట: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా గర్భిణులకు వైద్యాధికారి బాబాఫక్రుద్దీన్ వైద్య పరీక్షలు నిర్వహించారు. 68మంది వరకు పరీక్షలు చేసి రక్తహీనత, పౌష్టికాహార లోపం ఉన్న వారిని గుర్తించి తగు సూచనలు చేశామన్నారు. సీహెచ్‌ఓ నరేష్, ఆరోగ్య పర్యవేక్షకులు ఉపేంద్రరెడ్డి, విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

కాటికోటేశ్వర క్షేత్రంలో అన్నదానం ప్రారంభం

తాడిమర్రి: శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని చిల్లవారిపల్లి గ్రామ సమీపంలోని కాటికోటేశ్వర క్షేత్రంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని దాతలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాటికోటేశ్వర క్షేత్రంలో ఉత్సవాలు ముగిసేంత వరకు భక్తులకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

రాష్ట్రస్థాయి చెస్, సైక్లింగ్ పోటీలకు ఎంపిక

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల్లో ఈ నెల 17న చెస్, 24న సైక్లింగ్ పోటీల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాశాఖాధికారి కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల క్రీడాకారులను గుర్తించేందుకు వీటిని నిర్వహిస్తుందని వివరించారు. అండర్-13, 15, 17, 19 విభాగాల్లో చెస్, అండర్-18 వ్యక్తిగత విభాగాల్లో సైక్లింగ్‌లను జిల్లాస్థాయిలో నిర్వహించి విజేతలకు విజయవాడలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. సాయి, కోచ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో పది గొర్రెల మృతి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరిలోని బేరిపల్లి కాలనీలో గొర్రెలమందపై వీధికుక్కలు దాడిచేశాయి. మంగళవారం ఇంటికి సమీపంలో మందలోకి చొరబడి దాడి చేయడంతో పది గొర్రెలు మృతి చెందాయని బాధితురాలు అంజినమ్మ తెలిపారు. దీంతో లక్షరూపాయల మేరకు నష్టం వాటిల్లినట్లు బాధితురాలు వాపోయారు. స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

జూదరుల అరెస్టు.. నగదు స్వాధీనం

ధర్మవరం న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని పీఆర్టీ కాలనీలో మంగళవారం ధర్మవరం ఒకటో పట్టణ పోలీసులు దాడులు నిర్వహించి పది మంది జూదరులను అరెస్టు చేశారు. లక్ష్మీనారాయణకు చెందిన ఇంటిపై భాగంలో జూదం ఆడుతున్న వారి వద్ద రూ.69165 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఒకటో పట్టణ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

ఈశా ఫౌండేషన్ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కదిరి, నంబులపూలకుంట, న్యూస్‌టుడే: తిమ్మమ్మమర్రిమాను చెంత శివరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకొందామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. ఈనెల 14 నుంచి 16వరకు శివరాత్రి ఉత్సవాలను ఈశా ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కదిరిలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 14న తిమ్మమాంబ రథోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. 15న పల్లకీసేవ, ఆదియోగి శివ ఊరేగింపు, రుద్రాభిషేకాలు ఉంటాయన్నారు. 16న ముగింపు వేడుకలు జరుగుతాయన్నారు. ప్రభుత్వం తరఫున బొటానికల్, డీర్, పికాక్ పార్కులను ఏర్పాటు ప్రయత్నం జరుగుతోందన్నారు. అంతకుముందు తిమ్మమ్మమర్రిమాను పరిసరాల్లో వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈశా ఫౌండేషన్ ప్రతినిధులు హరి అక్కిరాజు, ప్రకాష్‌రెడ్డి, అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాసంలో ప్రత్యేక పూజలు

రామగిరి, న్యూస్‌టుడే : ఎమ్మెల్యే పరిటాల సునీత వెంకటాపురంలోని తన నివాసంలో శివమాలధారులతో ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఎగువపల్లి కొత్తగేరిలో మారెమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఏర్పాట్లను పరిశీలించారు. తోటలో సాగుచేసిన కొబ్బరి పంట ఆశించిన దిగుబడులు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక తెదేపా నాయకులు సుధాకర్, లింగా శ్రీధర్‌నాయుడు, ఎంపీటీసీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి నాంది భారత్

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయానికి నాంది పలికింది భారతదేశమే. వందల ఏళ్లనాడే ఈ వ్యవసాయంలో రైతులు అద్భుతాలు సృష్టించారని ఫ్రాన్స్ దేశీయులు డాక్టర్ బ్రూనో డోరియన్(సీనియర్ ఎకానమిస్ట్), క్యారీ లేపాల్ట్(పీహెచ్‌డీ పరిశోధకురాలు) తెలిపారు. సీఐఆర్ఈడీ(ఇంటర్‌నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్) ఆధ్వర్యంలో ధర్మవరంలోని వసంతపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సునీతా, హరినాథ్ అనే రైతులు అరటి పంటను, స్వల్పకాలిక పంటలను మంగళవారం వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు

బలిజల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలని వినతి

ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బలిజ సంఘం నాయకులు

పుట్టపర్తి, పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: బలిజ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలని మంగళవారం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డికి ఆ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. బలిజలను బీసీ జాబితాలో చేర్చాలని, కాపు కార్పొరేషన్‌కు జనాభా ప్రాతిపదికన ప్రత్యేక నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ నెల 16న జరిగే శ్రీకృష్ణదేవరాయల జయంతిని రాష్ట్ర పండుగా నిర్వహించాలన్నారు. తప్పకుండా బలిజల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ మార్కెట్ యార్డు ఛైర్మన్ శివప్రసాద్, ఓడీసీ తెదేపా కన్వీనర్ జయచంద్ర, బలిజ సంఘం నాయకులు చింతాదామోదర్, బాలగంగాధర్, సోమశేఖర్, చంద్ర, రామకృష్ణ, శ్రీనివాసులు, మణికుమారి తదితరులు పాల్గొన్నారు.

గోతులు పూడ్చండి సారూ..!

నల్లమాడ మండల పరిధిలోని కురమాల వెళ్లేదారి పాడైపోయి తారు దెబ్బతిని గుంతలమయమైంది. ఈ మార్గం గుండా మాలపల్లిగొల్లపల్లి, మసకవంకపల్లి, ఆకుల వారి పల్లె ప్రాంతాల నుంచి ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రయాణికులు, వాహనదారులు ఆదమరిచి ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. రాత్రివేళల్లో రాకపోకలు సాగిస్తుంటామని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నల్లమాడ

మరమ్మతులు.. తాగునీటి ఇక్కట్లు

పుట్టపర్తి పట్టణంలోని వివేకానందనగర్‌లో తాగునీటి పథకం మోటారు మరమ్మతులకు గురై పది రోజులు అవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులకు గురైందని మోటారు బయటకు తీశారు. దానిని అమర్చకుండా పరికరాలను రోడ్డు పైనే ఉంచారు. దీంతో బిందె రూ.5 చెల్లించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. తాగునీటి పథకాన్ని వెంటనే వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామని ఏఈ స్వాతి తెలిపారు.

–న్యూస్‌టుడే, పుట్టపర్తి

చెత్తకుండీలు లేవా?

ధర్మవరం పట్టణంలోని సంతమార్కెట్‌లో కాయగూరల వ్యర్థాలు ఎక్కడబడితే అక్కడ వేస్తుండటంతో అవి పేరుకొని దుర్వాసన వెదజల్లుతోంది. సకాలంలో పారిశుద్ధ్య కార్మికులు వ్యర్థాలను తొలగించకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు సంతలోని ఓ భాగంలో చెత్తను వేసేలా చుట్టూ కట్టేలకు తడకలు కట్టి దాన్ని నిర్మించారు. కానీ మూడు రోజులకే అవి విరిగిపోయాయి. దీనిపై పట్టణ శానిటేషన్ శ్యామ్‌సన్‌తో మాట్లాడగా ఉన్నతాధికారులతో చర్చించి శాశ్వత నిర్మాణాలను చేపడతామన్నారు. –న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

నిత్యావసరాల కిట్ల పంపిణీ

కదిరి, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండటంతో ప్రజలు సుభిక్ష జీవనం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కదిరిలోని అల్‌ఖైర్ వెల్ఫేర్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం 600మందికి నిత్యావసరాల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్‌ఖైర్ వెల్ఫేర్ ట్రస్టు చేస్తున్న సేవకు అందరి అభిమానం తోడవ్వాలని ఆకాంక్షించారు. భగవంతుడు ఇచ్చినంతలో కొంత తమవంతు ఇస్తున్నట్లు ట్రస్టు ఛైర్మన్ హాజీ అన్వర్ అలీఖాన్ తెలిపారు. ఛైర్‌పర్సన్ దిల్షాదున్నీసా, కౌన్సిలర్ ముస్తఫా, అనిల్‌కుమార్‌రెడ్డి, ఇర్ఫాన్, బహుద్దీన్, అత్తార్ మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

కదిరి పట్టణం: సాధారణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి అన్నారు. మంగళవారం కదిరి అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రౌడీషీటర్లుగా కేసులు నమోదైన వారు తీరు మార్చుకోకుండా ఉన్న ముగ్గురిని జైలుకి పంపామని తెలిపారు. మంగళవారం కదిరి పూల బజారుకు చెందిన బాలమురళీకృష్ణ, అబూబకర్, అంజాద్‌ఖాన్‌లను పీడీయాక్టు కింద జైలుకి పంపినట్లు వివరించారు. అర్బన్ సీఐ నారాయణరెడ్డి, పట్టణ ఎస్సై బాబ్జాన్ పాల్గొన్నారు.

ఆర్థిక డిమాండ్ల సాధనకు పోస్టుకార్డుల ఉద్యమం

కదిరి: ఉద్యోగ, ఉపాధ్యాయ ఆర్థిక డిమాండ్ల సాధనకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. కదిరి ప్రధాన పోస్టాఫీసులోని బాక్సుల్లో కదిరి పరిసర ప్రాంతాల నుంచి వెయ్యి కార్డులను సీఎం కార్యాలయానికి పోస్టు చేశారు. పీఆర్సీ కమిషన్ ఛైర్మన్‌ను నియమించి, 29శాతం మధ్యంతర భృతి, ఉద్యోగులు, పింఛనర్ల బకాయిల చెల్లింపుకు రూట్‌మ్యాప్ ప్రకటించాలన్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, మల్లికార్జున, రాష్ట్ర కౌన్సిలర్ తాహిర్‌వలి, జిల్లా మున్సిపల్ కమిటీ కన్వీనర్ మధుసూదన్‌లు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేద్దాం

తాడిమర్రి, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఆ దిశగా నాయకులంతా గట్టిగా కృషిచేయాలని సీపీఐ జిల్లా వేమయ్యయాదవ్ తెలిపారు. మంగళవారం తాడిమర్రిలో సీపీఐ నాయకులు నియోజక వర్గ సమావేశాన్ని నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటిని ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నాయకులకు సూచించారు. సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి మధు, మండల నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బల్లలు, కుర్చీల వితరణ

చిన్నప్పేట (చెన్నేకొత్తపల్లి): చిన్నప్పేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు ధర్మవరం పట్టణశాఖ ఐడీబీఐ బ్యాంకు యాజమాన్యం రూ.90 వేలు విలువ చేసే కుర్చీలు, ఇనుప బల్లలు, రైటింగ్ బోర్డులు, టేబుల్ అందజేశారు. బ్యాంకు బ్రాంచ్ మేనేజర్లు బాలమురుగన్, సిద్ధి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికోసం సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అందించామన్నారు. క్లస్టర్ ఛైర్మన్ ఆనంద్‌నాయక్, ప్రధానోపాధ్యాయుడు సాయినాథరెడ్డి, ఉపాధ్యాయుడు శివారెడ్డి, సీఆర్పీలు శివయ్య, నరసింహులు పాల్గొన్నారు.

గుప్త నిధులకు తవ్వకాలు..

బత్తలపల్లి న్యూస్‌టుడే: కట్టకిందపల్లి గ్రామం సమీపంలో పురాతనంగా వెలసిన కాటమయ్య స్వామి గుడి వద్ద గుప్త నిధుల కోసం తవ్వకాలు చేస్తున్న వ్యక్తులను బత్తలపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ధర్మవరం పట్టణానికి చెందిన సత్యనారాయణ, హరికృష్ణ, శ్రీనివాసులు, రమేష్‌లు కలిసి ఆలయంలో నిధులు ఉన్నాయని భావించిన తవ్వకాలు చేపట్టారు. సమాచారం అందుకున్న ఎస్ఐ సోమశేఖర్ సిబ్బందితో వెళ్లి అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

హక్కులకు భంగం తలెత్తితే ఫిర్యాదు చేయండి

ముదిగుబ్బ: భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులకు భంగం కలిగితే ఎవరైనా సరే కచ్చితంగా ఫిర్యాదు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి తెలిపారు. మంగళవారం ముదిగుబ్బ తహసీల్దార్ కార్యాలయంలో పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కస్తూర్బా పాఠశాల, బీసీ బాలికల వసతి గృహాన్ని ఆమె తనిఖీ చేశారు. తహసీల్దార్ మహేశ్వర్‌రెడ్డి, ఉప తహసీల్దార్ నారాయణస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ ప్రయోగ పరీక్షలు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు మంగళవారంతో ముగిశాయని డీఐఈవో చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు. ఉదయం పరీక్షకు 180 మందికి గాను 172 మంది, మధ్యాహ్నం పరీక్షకు 332 మందికి గాను 327 మంది హాజరయ్యారని తెలిపారు. 14 రోజుల పాటు జరిగిన ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా పూర్తి చేశామని తెలిపారు.

అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యం

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడమే అక్షరాంధ్ర కార్యక్రమం ఉద్దేశమని ఎంపీడీవో శకుంతల వెల్లడించారు. మంగళవారం ముదిగుబ్బలోని వెలుగు కార్యాలయంలో ఏపీఎం హేమలత ఆధ్వర్యంలో వీఓఏలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వయోజన విద్యా పర్యవేక్షకులు రవీంద్ర, ఎంపీడీవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో 191అక్షరాంధ్ర కేంద్రాల్లో 1,907 మంది నిరక్షరాస్యులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మంజుల, క్లస్టర్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్‌శాఖ డీఐజీ తనిఖీ

కదిరి పట్టణం, న్యూస్‌టుడే : రిజిస్ట్రేషన్లశాఖ డీఐజీ విజయలక్ష్మి మంగళవారం కదిరి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వ భూముల మార్కెట్ విలువను సవరించాక రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సాగుతున్న తీరుపై ఆరా తీశారు. తాజాగా జరిగిన వాటిని పరిశీలించారు. కార్యాలయంలో అనుసరించాల్సిన తీరుపై సబ్‌రిజిస్ట్రార్, సీనియర్ సహాయకులు కవితారెడ్డి, సిబ్బందికి సూచనలు చేశారు.

'వైద్య ఆరోగ్యశాఖ పనులు మాత్రమే కేటాయించండి'

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఏపీఎన్‌జీవో నాయకులు, ఏఎన్‌ఎంలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన పనులు మాత్రమే ఏఎన్‌ఎంలకు కేటాయించాలని ఏపీఎన్‌జీవో నాయకులు, ఏఎన్‌ఎంలు కోరారు. మంగళవారం కలెక్టరేట్లో కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌కి వినతిపత్రం అందజేశారు. ఏఎన్‌ఎం గ్రేడ్-3 సిబ్బందికి సచివాలయ పనులు కేటాయించవద్దు అని ఉత్తర్వులు ఉన్నా ఎంపీడీవో, సచివాలయం అధికారులు తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీఎన్‌జీవో అధ్యక్షుడు లింగా రామ్మోహన్, కన్వీనర్ ఈశ్వరనాయక్, నాయకులు రమాదేవి, ప్రమీలా, వేణుగోపాల్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

నిందితుడి అరెస్టు

ఓబుళదేవరచెరువు: దేవాలయాల హుండీలతో పాటు విద్యుత్తు నియంత్రికల్లోని రాగి తీగలను ఎత్తుకెళ్తున్న అంతర్ జిల్లా దొంగను మంగళవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపినట్లు సీఐ శ్రీనివాస్, ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపారు. మామిళ్లకుంట్లపల్లికి చెందిన నగిరిగిరి గంగరాజు 27 కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడన్నారు. ఆరు మంది కలిసి చేస్తున్నారని, ఈ ఆరు మందిలో ఐదుగురు సబ్ జైల్లో ఉండగా గంగరాజు మాత్రం తప్పించుకుని తిరుగుతున్నట్లు తెలిపారు. డబురువారిపల్లి గ్రామానికి చెందిన నరసింహారెడ్డి వ్యవసాయపొలం వద్ద పట్టుకుని, అతని వద్ద నుంచి 50 కిలోల రాగి తీగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఉత్తమ పోలీసులకు ప్రశంసలు

బత్తలపల్లి న్యూస్‌టుడే: విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బత్తలపల్లి పోలీసులకు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ప్రశంసాపత్రాలు అందజేశారు. మంగళవారం బత్తలపల్లి పోలీస్‌స్టేషన్‌ను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. అనంతరం ప్రశంసల కార్యక్రమం జరిగింది. ఇంకా మరిన్ని సేవలు అందించాలన్నారు.

ఆలయానికి ఆధునిక హంగులు

కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ మండలంలో ప్రసిద్ధిచెందిన వీరనారాయణస్వామి ఆలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతోంది. ఈ సారి కూటమి సర్కారు చొరవచూపడంతో ఆలయానికి నవకళ వచ్చింది. వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అభివృద్ధి పనులు చేయిస్తుండటంతో ఆలయ ప్రాంగణం రూపురేఖలు మారాయి. దీంతో భక్తులకు ఇక్కట్లు తీరి మెరుగైన సౌకర్యాలు సమకూరుతున్నాయి. దీంతో ఆధ్యాత్మిక కేంద్రం సరికొత్త శోభను సంతరించుకుంటోంది.

రూ.50 లక్షలతో అభివృద్ధి

ఆలయ ప్రాంగణంలో గతంలో మట్టిదారి ఉండటంతో భక్తులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. దీంతో ఆలయంలో మొత్తం సీసీ రోడ్లు నిర్మించారు. భక్తులకు వసతుల్లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మరుగుదొడ్లు, తాగునీటి కోసం నాలుగు ట్యాంకులు నిర్మించారు. నూతనంగా బోరువేసి నిత్యం తాగునీరు సరఫరా చేస్తున్నారు. అదే విధంగా కొత్తగా కుళాయిలు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటితో పాటు ఉచిత అన్నదానం చేస్తున్నారు. ఎంపీపీ ఆదినారాయణయాదవ్ సొంత నిధులు ఖర్చుచేసి దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా భోజనశాల నిర్మిస్తున్నారు. ఎంపీపీ నిధుల కింద అభివృద్ధికి రూ.50లక్షలు కేటాయించినట్లు తెలిపారు.

ఎద్దులబండ్ల ప్రదక్షిణకు భద్రత...

ఆలయ ప్రాంగణంలో వీరనారాయణస్వామి గద్దెచుట్టూ ఎద్దులబండ్లు ప్రదక్షిణ చేయడం ఆనవాయితీ. గతంలో వేగం, తోపులాటలో అనేక ప్రమాదాలు జరిగాయి. ఈ సారి అలా జరగకుండా ప్రదక్షిణచేసే ప్రాంతంలో మట్టితో చుట్టూ రక్షణ దిమ్మెలు ఏర్పాటు చేయిస్తున్నారు. గద్దె ప్రాంతంలో భక్తులకు ఇబ్బంది లేకుండా రెండు దారులు ఏర్పాటు చేశారు. 42వ జాతీయ రహదారి నుంచి సంకేపల్లి మీదుగా రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతుండటంతో కమ్మవారిపల్లి మీదుగా మట్టి రోడ్డు వేయించారు. పరస ఉత్సవాల్లో దుకాణాల ఏర్పాటుకు, పార్కింగ్‌కి మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

బాల్యవివాహాల విముక్తి రథాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ రవికుమార్

నల్లచెరువు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని తహసీల్దార్ రవి కుమార్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం దగ్గర బాల్యవివాహాల విముక్తి రథాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు. బాలురకు 21 ఏళ్లు, బాలికలకు 18 లోపు బాల్యవివాహాలు చేయడం నేరమని వివరించారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎంఈవోలు తిరుపాల్‌నాయక్, చెన్నకేశవుల ఆధ్వర్యంలో బాల్యవివాహాల రథాన్ని ప్రదర్శించారు.

తలుపుల, న్యూస్‌టుడే: గ్రామస్థాయి నుంచి బాల్యవివాహాలను అరికట్టాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జీవన జ్యోతి మండల సమాఖ్య(వెలుగు) ఏపీఎం రమణమ్మ పేర్కొన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో జెండర్-17 షెడ్యూల్ సమావేశాన్ని ఆమె మాట్లాడుతూ ప్రతి బాలికా ఉన్నత చదువు చదివేలా ప్రోత్సహించాలన్నారు. రక్తహీనత ఉన్న అమ్మాయిలను గుర్తించి మెరుగైన వైద్యం అందించాలన్నారు.

(c) eenadu

– న్యూస్‌టుడే, సోంపేట

వైకాపా హయాంలో రూ.కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లు అలంకారప్రాయంగా మారాయి. భవనాలు, పరికరాలు, ఇతర సామగ్రి సమకూర్చినా ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల నాణ్యత పరీక్షించేందుకు నిపుణులైన సిబ్బంది, నిర్వహణకు అధికారులను నియమించకపోవడంతో లక్ష్యం నెరవేరట్లేదు. అప్పట్లో అట్టహాసంగా ప్రారంభించినా రైతులకు ఉపయోగపడటం లేదు.

వికటించిన ప్రయోగం వికసించని ఫలితం..!

అలంకారప్రాయంగా అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లు

జిల్లాలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం రూ.6 కోట్లకుపైగా ఖర్చు చేసి భవనాలు, ఇతర నిర్మాణాలు చేపట్టారు. మరో రూ.కోటి వెచ్చించి పరికరాలు సమకూర్చారు. ఒక్కో ప్రయోగశాలలో వ్యవసాయాధికారితో పాటు ఇద్దరు విస్తరణాధికారులు, సబార్డినేట్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా ఆ విషయం పట్టించుకోకుండా ప్రారంభించేశారు. వ్యవసాయ శాఖ ఏడీ, ఏఈవోలకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఒకట్రెండు చోట్ల తప్పితే మరెక్కడా పెద్దగా పరీక్షలు జరగట్లేదు.

సోంపేటలోని అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ఇది. సిబ్బంది లేమి కారణంగా విత్తన పరీక్ష నిర్వహించే వీలు లేకుండా పోతోంది. గత ఖరీఫ్‌లో సోంపేట, ఇచ్ఛాపురం, కవిటి మండలాల పరిధిలో విత్తన పరీక్ష నిర్వహించకుండా శ్రీకాకుళం సన్నాలు వేసిన రైతులు భారీగా నష్టపోయారు. 3 వేల ఎకరాల మేర పంట నష్టం జరిగింది. జిల్లాలోని అన్ని ప్రయోగశాలల పరిస్థితి ఇలాగే ఉంది.

★ శ్రీకాకుళం నియోజకవర్గానికి సంబంధించి ల్యాబ్ ఇంకా ప్రారంభించలేదు.

★ సోంపేట, పలాస, టెక్కలి, కొత్తూరు, నరసన్నపేట, ఆమదాలవలస, రణస్థలంలో ప్రారంభించినా పూర్తి స్థాయిలో పరీక్షలు జరగట్లేదు.

★ కొన్ని చోట్ల నామమాత్రంగా విత్తన, ఎరువుల పరీక్షలు మాత్రమే జరుగుతున్నాయి.

★ నమూనాల సేకరణ, ఇతర కార్యకలాపాలు, పరీక్షల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

జిల్లాలో సాగు విస్తీర్ణం(ఎకరాల్లో..)..

★ వరి	:	4.25 లక్షలు
★ మొక్కజొన్న	:	24 వేలు
★ ఉద్యాన పంటలు	:	లక్ష
★ ఇతర	:	50 వేలు

చర్యలు తీసుకుంటాం..

అగ్రి ల్యాబ్‌లు ఏడీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం. వ్యవసాయశాఖ సిబ్బందినే డిప్యుటేషన్‌పై అక్కడ నియమించాం. శ్రీకాకుళంలో ఇంకా అందుబాటులోకి రాలేదు. మిగిలిన చోట్ల విత్తన పరీక్షలు జరుగుతున్నాయి. ఎరువులు, పురుగు మందుల పరీక్షల నిర్వహణకు కూడా చర్యలు తీసుకుంటాం. – త్రినాథస్వామి, జిల్లా వ్యవసాయాధికారి

కుప్పలు తెప్పలుగా లాభం రావాలని..!

అదేంటి.. రబీ సీజన్ కూడా ముగుస్తున్న సమయంలో వరి కుప్పలు కనిపిస్తున్నాయని అనుకుంటున్నారా..? మరేం లేదండీ.. వజ్రపుకొత్తూరు మండలం బెండిగెడ్డ ప్రాంత రైతులు ఖరీఫ్‌లో సాధారణ వరి రకాలు కాకుండా సోనా మసూరి సాగు చేశారు. సాధారణ రకాలను ప్రభుత్వ మద్దతు ధరలకు విక్రయించగా.. సోనా మసూరిని మాత్రం అధిక ధరల కోసం సమీప పొలాల్లో ఇలా కుప్పలుగా వేసి నిరీక్షిస్తున్నారు. బయట మార్కెట్‌లో అధిక ధర పలికితే మంచి లాభాలు పొందొచ్చనే ఉద్దేశంతో రైతులు ఎదురుచూస్తున్నారని ఏవో ధనంజయ్ తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

శ్రీముఖలింగం ఉత్సవాల పర్యవేక్షణకు కంట్రోల్ రూం

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీముఖలింగంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాల పర్యవేక్షణకు ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం శ్రీముఖలింగంలో ఉత్సవాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల సమయంలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేలా కంట్రోల్ రూం కేంద్రంగా పని చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు వారికి కేటాయించిన విభాగాల్లో నిరంతరం పర్యవేక్షిస్తుండాలని.. అత్యవసర పరిస్థితి తలెత్తినా, భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించాలని స్పష్టం చేశారు. విద్యుత్తు, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యారోగ్య, పోలీసు శాఖలకు చెందిన సిబ్బంది కంట్రోల్ రూంలో అందుబాటులో ఉండి క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీ మేరకు క్యూలైన్ల క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ మళ్లింపు వంటి అంశాలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేయాలన్నారు. 18న నిర్వహించనున్న చక్రతీర్థ స్నాన ఘట్టానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఏఎస్పీ కేవీ రమణ, టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావు, ఆర్డీవో సాయిప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

తరలిస్తుంటే చూడటమే.. తనిఖీ కేంద్రంలో డ్యూటీ..!

పైడిభీమవరం తనిఖీ కేంద్రం వద్ద పరిమితికి మించి లారీలో యథేచ్ఛగా తరలిపోతున్న ఇసుక

కేంద్రం దుస్థితి ఇదీ..

పైడి భీమవరం.. జిల్లా సరిహద్దు ప్రాంతం. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు, అనుమానాస్పద వాహనాలను పట్టుకునేందుకు ఇక్కడ ఓ తనిఖీ కేంద్రం ఏర్పాటు చేశారు. కొంత కాలం కింద పోలీసు, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా 24 గంటలూ వాహన తనిఖీలు చేసేవారు. జిల్లా ఉన్నతాధికారులు సైతం తరచూ కేంద్రాన్ని పరిశీలించేవారు. ఇప్పుడు పరిస్థితి అంతా మారిపోయింది. పేరుకే తప్ప అక్కడ తనిఖీలే జరగట్లేదు. షిఫ్టుల వారీగా ఓ పోలీసు సిబ్బందిని కాపలా పెడుతున్నారు. ఆయన ఒక్కరు ఏమీ చేయలేక షెడ్డులో కూర్చుని కాలం గడిపేస్తున్నారు. ఆగకుండా వెళ్తున్న ఇసుక వాహనాల నంబర్లు కొన్ని రిజిస్టరులో రాసుకొని తనిఖీ చేసినట్లు చూపించుకుంటున్నారు. నిఘా కెమెరాలున్నా ఉపయోగం లేని పరిస్థితి. అయినా ఊరి చివరన నిర్మానుష్య ప్రదేశంలో ఒక్కరే వాహనాలను ఎలా తనిఖీ చేస్తారో అధికారులకే తెలియాలని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ విషయమై జేఆర్‌పురం ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ రోజుకు ఒకరు అక్కడ విధులు నిర్వర్తిస్తున్నారని, రెవెన్యూశాఖ నుంచి ఎవరినీ పంపట్లేదని చెప్పారు. తహసీల్దార్ ఎస్.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తమ సిబ్బందిని కూడా పంపిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, రణస్థలం

కన్నపేగుకు కష్టం.. కోరుతోంది సాయం..!

నిరుపేద కుటుంబానికి పెద్ద కష్టమొచ్చింది. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న బిడ్డ విద్యుత్తు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యాడు. బాబు చేతిని తొలగించాలని వైద్యులు చెప్పగానే తల్లిదండ్రులు విలవిల్లాడిపోయారు. మంచంలో అల్లాడిపోతున్న బిడ్డను చూసి కన్నీరుమున్నీరవుతున్నారు. వైద్యం చేయించే స్తోమత లేక దాతల సాయానికి ఎదురు చూస్తున్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

వజ్రపుకొత్తూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన సింహాచలం, ధనలక్ష్మి దంపతుల కుమారుడు భువన్ వయసు మూడేళ్లు. వారం కిందట నానమ్మ తులసితో పాటు పక్కింటి మేడపైకి వెళ్లాడు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు ఇంటిపై వేలాడుతున్న విద్యుత్తు తీగలు తగలడంతో ఇద్దరూ ప్రమాదానికి గురయ్యారు. వారిని కుటుంబ సభ్యులు శ్రీకాకుళం జీజీహెచ్‌కు తరలించారు. 70 శాతం కాలిన గాయాలతో తులసమ్మ ప్రాణాపాయ స్థితిలో ఉండగా.. భువన్ ఎడమ చేయి మొత్తం కాలిపోవడంతో పాటు ఇన్‌ఫెక్షన్ సోకింది. దాన్ని తొలగించాలని, శస్త్ర చికిత్సకు రూ.2.50 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. గ్రామానికి చెందిన యువత కొంత వరకు సాయం చేశారు. దాతలు స్పందించాలని వేడుకుంటున్నారు.

ప్రత్యేక తరగతులకు మినహాయింపు ఇవ్వాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం, న్యూస్‌టుడే): మహాశివరాత్రి రోజున పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులకు మినహాయింపు ఇవ్వాలని డీటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు పేడాడ కృష్ణారావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూజారి హరిప్రసన్న, ఏవీ ప్రసాద్ ఓ ప్రకటనలో డిమాండు చేశారు. మహాశివరాత్రి మర్నాడు నిర్వహించనున్న జీవశాస్త్ర పరీక్ష వాయిదా వేయాలని కోరారు.

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

ఆకాంక్షలు వినాలి.. అధ్యక్షా అనాలి..!

దశాబ్దాలుగా జిల్లాలో అనేక అభివృద్ధి పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. సాగునీటి ప్రాజెక్టులు, క్రీడా సముదాయాలు, రహదారులు, ఫిషింగ్ హార్బర్లు, జెట్టీలు.. ఇలా ఎన్నో పూర్తి చేయాల్సిన ఆవశ్యకత ఉంది. శాసనసభ బడ్జెట్ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాకు నిధుల కేటాయింపుపై సర్వత్రా ఆశలు నెలకొన్నాయి. ఆ దిశగా ప్రజాప్రతినిధులు సభలో తమ గళం వినిపించి.. నిధుల వరద పారించాలని అంతా కోరుతున్నారు.

'ఆట'ంకాలు తొలగేనా..?

జిల్లా కేంద్రంలోని కోడి రామ్మూర్తి క్రీడా మైదానం అందుబాటులోకి రావాలంటే రూ.12.5 కోట్లు కేటాయిస్తే సరిపోతుంది. ఇంకా గదుల నిర్మాణం, విద్యుద్దీకరణ, క్రీడా సామగ్రి వంటివి సమకూర్చాల్సి ఉంది. పూర్తయితే బ్యాడ్మింటన్, టెన్నిస్, బాక్సింగ్, రన్నింగ్, హ్యాండ్‌బాల్, కబడ్డీ క్రీడాకారుల సాధనకు ఉపయోగపడుతుంది.

నిధులిస్తేనే నీరు పారేదీ..

★ వంశధార ఎడమ ప్రధాన కాలువ ఆధునికీకరణకు రూ.954 కోట్లు అవసరం. ఆ నిధులు కేటాయిస్తే 12 మండలాల్లోని 398 గ్రామాలకు సంబంధించిన 1,48,230 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందుతుంది. ఇప్పటికే కాలువపై రాతి కట్టడాలు దెబ్బతిన్నాయి, షట్టర్లు శిథిలమయ్యాయి. పూడిక తీత, కాంక్రీట్ లైనింగ్ పనులు చేపట్టాలి.

బూర్జ మండలం లచ్చయ్యపేట వద్ద నదుల అనుసంధానం కాలువ దుస్థితి

★ వంశధార-నాగావళి నదుల అనుసంధాన పనులు 73 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులకు రూ.40 కోట్లు అవసరం. పూర్తి చేస్తే ఎల్ఎన్‌పేట, సరుబుజ్జిలి, బూర్జ మండలాల్లోని 5 వేల ఎకరాలతో పాటు నారాయణపురం ఆనకట్ట కింద ఉన్న 18,527 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి కష్టాలు తీరుతాయి.

★ ఆఫ్‌షోర్ జలాశయం పనులకు ఈ ఆర్థిక సంవత్సరం రూ.283 కోట్లు సమకూరిస్తే డైవర్షన్ రోడ్డు, వరద కాలువ నిర్మాణంతో పాటు ఇతర కట్టడాలు చేపట్టొచ్చు. అలా జరిగితే తొలి దశలో వచ్చే ఖరీఫ్ నాటికి 4 వేల ఎకరాల ఆయకట్టుకు మేలు జరుగుతుంది.

కొంచెం చూడండి.. కష్టాలు దాటించండి

★ వంశధార నదిపై గార - వనిత మండలం మధ్య వంతెన నిర్మాణం పనులు 60 శాతం పూర్తయ్యాయి. ఈ ఏడాది రూ.35 కోట్లు ఇస్తే మిగిలింది పూర్తి చేయొచ్చు. ఇది అందుబాటులోకి వస్తే శ్రీకాకుళం, గార, కోటబొమ్మాళి, నరసన్నపేట, పోలాకి, సంతబొమ్మాళి మండలాలకు రవాణా సౌకర్యం మెరుగవుతుంది.

★ ఆమదాలవలస మండలం బలసలరేవు వద్ద నాగావళి నదిపై వంతెన నిర్మాణం 2007 నుంచి కొలిక్కిరాలేదు. కొంత మేర పిల్లర్ల పనులు జరిగాయి. రూ.40 కోట్లు కేటాయిస్తే వేగవంతం చేసి.. వచ్చే ఏడాదికి పూర్తి చేసేందుకు ఆస్కారం ఉంటుంది.

తీరంలో ఆశలు..

స్థానికంగా సరైన సదుపాయాల్లేక జిల్లా మత్స్యకారులు ఎంతో మంది వలసలు వెళుతున్నారు. వాటిని అరికట్టేందుకు ఇప్పటికే ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బరు కేటాయించారు. ఇందుకు రూ.365 కోట్లు సమకూరిస్తే పనులు పరుగులు పెడతాయి. మంచినీళ్లపేటలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణానికి సైతం రూ.13.98 కోట్లతో ప్రతిపాదనలున్నాయి. అవి కూడా కేటాయిస్తే గంగపుత్రులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

జిల్లాలో చోరీలు పెరుగుతున్నాయి. ఒంటిపై నగలుంటే చైన్ స్నాచర్లు అపహరిస్తున్నారు. ఇంటికి తాళమేసి వెళ్తుంటే దుండగులు కొల్లగొట్టేస్తున్నారు. ఆలయాలనూ వదలట్లేదు. కేసు ఏదైనా ఎత్తుకెళ్లేది మాత్రం బంగారం, వెండే. వాటి ధరలు ఆకాశాన్నంటుతున్న సమయంలో స్వర్ణాభరణాలే లక్ష్యంగా దొంగలు చెలరేగిపోతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు నెలల వ్యవధిలో 34 చోరీ కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

మెరుస్తుంటే ధర.. దోపిడీలతో దడ..!

పెరిగిన బంగారం, వెండి ఆభరణాల చోరీలు

పలాస పట్టణంలోని రోటరీ నగర్‌లో ఓ ఇంట్లో ఆదివారం చోరీ జరిగింది. దుండగులు 5 తులాల బంగారు నగలు ఎత్తుకెళ్లారు. కేసు ఛేదించిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు.

జిల్లాలో మూడు నెలల్లో వివరాలిలా..

★ మొత్తం కేసులు: 34	
★ చైన్ స్నాచింగ్: 08	★ ఇళ్లలో చోరీలు: 20
★ ఇతర: 06	
★ పోయిన బంగారం: 28 తులాలు	★ వెండి: రెండున్నర కిలోలు

భద్రత ప్రశ్నార్థకం..

భవిష్యత్తు ఆర్థిక అవసరాల దృష్ట్యా ప్రతి ఒక్కరూ బంగారం, వెండి కొనుగోళ్లపై ఇటీవల బాగా ఆసక్తి కనబరుస్తున్నారు. భద్రపరుచుకోవడంలోనే ఇబ్బందులు పడుతున్నారు. వాటి ధరలు రోజురోజుకు పెరిగిపోతుండటంతో చోరీలు పెరిగి.. భద్రత ప్రశ్నార్థకమవుతోంది.

పోలీసు హెచ్చరికలివీ..

- బంగారు వస్తువులతో చిన్నారులను బయటకు పంపొద్దు.
- వేకువజామున నగలతో వాకింగ్, పూలు కోసుకునేందుకు మహిళలు ఒంటరిగా వెళ్లొద్దు. నిర్మానుష్య ప్రదేశాల్లో తిరగొద్దు.
- శుభకార్యాలకు వెళ్లే సమయాల్లో ఎక్కువ నగలు ధరించి.. బైక్‌పై వెళ్తే ప్రమాదం కోరి తెచ్చుకున్నట్లే.
- నగలతో కారులో ప్రయాణించే సమయాల్లో అపరిచిత వ్యక్తులకు లిఫ్ట్ ఇవ్వొద్దు.

ఇవీ పాటిస్తే మేలు..

★ మహిళలు ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు గేటు, తలుపులకు తాళం వేసి ఉంచాలి. ఆ సమయంలో ఎవరైనా పిలిచినా వచ్చిన వారెవరో తెలిస్తేనే తలుపులు తెరవాలి.

★ డెలివరీ బాయ్స్ వచ్చినా వారిని గేటు బయటే ఉంచి మాట్లాడాలి.

★ ఇంట్లో ఒంటరిగా ఉన్నట్లు ఎవరికీ తెలియనీయొద్దు. అపరిచితులతో ఎక్కువగా మాట్లాడొద్దు.

★ ఇంట్లో బంగారం ఉంచడం అంత శ్రేయస్కరం కాదు. బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమం.

★ అనుమానితులు సంచరిస్తుంటే వెంటనే 100, 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు సూచించారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఉప్పు చేప.. ఉపాధినిస్తోంది..!

● ఇచ్ఛాపురం కేంద్రంగా వ్యాపారం

సావళ్లు, గుల్లరాళ్లు, నెత్తళ్లు, పూసపరిగలు, వంజరాలు, కట్టపరిగలు, రొయ్యపొట్టు, కవ్వాలు, మొరవలు, గులివిందలు, టెంకుసారలు, చెంపసారలు, కానాగర్రిలు, పొత్రాలు, గొరసలు.. ఈ పేర్లన్నీ ఏంటో అనుకుంటున్నారా..? ఇవన్నీ ఎండు చేపల్లోని రకాలు.. జిహ్వకు రుచితో పాటు జిల్లాలో ఎంతో మంది మత్స్యకారులకు వీటి ద్వారా ఉపాధి లభిస్తోంది. ఇచ్ఛాపురం కేంద్రంగా ఎండు చేపల వ్యాపారం ఆశాజనకంగా సాగుతోంది.

ఇచ్ఛాపురంలో ఎండు చేపలను సర్దుతున్న కార్మికురాలు

ఇచ్ఛాపురం మండలం డొంకూరు, సొన్నాపురం, కపాసుకుద్ది, మేకవరం, కళింగపట్నం తదితర తీర ప్రాంతాల్లో మత్స్యకారులు ఎక్కువగా ఈ రకం చేపల్ని సేకరిస్తారు. కొనుగోలు చేసిన వ్యాపారి.. రకానికి అనుగుణంగా వేర్వేరుగా ఉప్పులో ఊరబెడతారు. మూడు రోజుల తర్వాత ఎగుమతికి ముందు రెండు రోజులు బాగా ఎండబెడతారు. బాగా ఎండిన తరువాత మళ్లీ తూకం వేసి, వెదురు బుట్టల్లో నిల్వ చేస్తారు.

★ ఉప్పు చేపల్లో రకాల వారీగా ప్రత్యేక గుణాలుంటాయి. వాటిని వివిధ ఆహార పదార్థాలు, ఎరువులు, మందుల తయారీలో వినియోగిస్తుంటారు.

★ ఇచ్ఛాపురం రవాణా రంగ కేంద్రం నుంచి ఒడిశా, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, నేపాల్ ప్రాంతాలకు ఎక్కువగా పంపిస్తారు.

★ వర్షాకాలంలో ఈ వ్యాపారం అంతగా సాగదు. జనవరి నుంచి జూన్ వరకు నెలకు రూ.కోటి విలువైన ఎగుమతులు జరుగుతాయి.

★ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఇచ్ఛాపురం రవాణారంగ కేంద్రంతో పాటు స్థానిక మత్స్యకారులకు ఈ వ్యాపారం ఆర్థిక తోడ్పాటునందిస్తోంది.

ఇదే మా జీవనాధారం..

ఎండు చేపల పని బరువుగా కనిపించదు కానీ.. ఎక్కువ శ్రమ పడాలి. మూడు దఫాలు ఎండలో వేయాలి. ఆ చేపలను సాయంత్రం మళ్లీ సేకరించి.. బస్తాల్లో నింపుతుంటాం. ఇలా చేసినందుకు బస్తాకు రూ.40 ఇస్తారు. వ్యాపారులు ఇచ్చే సొమ్ముతో జీవనం సాగిస్తున్నాం. – వి.సుభాష్, కార్మికుడు

కృష్ణం వందే జగద్గురుం

మందసలో వాసుదేవ పెరుమాళ్ స్వామి బ్రహ్మోత్సవాలు నాలుగో రోజు మంగళవారం వైభవంగా జరిగాయి. ఉదయం యాగశాలలో విశేష హోమాలు, పారాయణ పూజలు చేశారు. అనంతరం కల్పవృక్షంపై వాసుదేవుడిని ఊరేగించారు. ఆలయం ప్రాంగణంలోని వేదికపై త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి ఆధ్వర్యంలో లక్ష్మీపూజ నిర్వహించారు. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం హంస, గజ వాహనాలపై దేవతామూర్తులను పురవీధుల్లో ఊరేగించి ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. – న్యూస్‌టుడే, మందస

బోర్‌వెల్ యజమానుల సమ్మె

టెక్కలిలో బోర్‌వెల్ యజమానుల సంఘ ప్రతినిధులు సమ్మెకు దిగారు. పెరిగిన ధరలను నిరసిస్తూ వాహనాలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. డ్రిల్లింగ్ బిట్‌లతో పాటు హేమర్, ఇతర విడిభాగాల ధరలు వారం వ్యవధిలో భారీగా పెరిగాయని ఆవేదన వ్యక్తంచేశారు. పెరిగిన డీజిల్ ధరలకు తోడు కార్మికులకు ఇచ్చే వేతనాలతో తమకు గిట్టుబాటయ్యే పరిస్థితి లేదని ఆందోళన చెందారు. కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించి ధరలు తగ్గించేందుకు చర్యలు చేపట్టి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు బి.లోకేశ్, పి.రామరాజు, బి.మన్మథరావు, బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

పట్టించుకోరా.. కుట్టించుకోవాల్సిందేనా..?

★ జిల్లా కేంద్రంలో దోమల నివారణకు కానరాని చర్యలు

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ఆరోగ్యం ముడిపడి ఉంటుంది. పట్టణాల్లో ప్రజారోగ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాల్సిన ప్రధాన బాధ్యత పురపాలక సంఘాలది. శ్రీకాకుళం నగరంలో పారిశుద్ధ్య పనులు పర్యవేక్షణకు నగరపాలక సంస్థలో ప్రత్యేకంగా ప్రజారోగ్య విభాగం ఉంది. ఏటా ఈ పనుల కోసం రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో రోజూ అధికారుల పర్యవేక్షణ లోపంతో పారిశుద్ధ్య పనులు ఆశించిన స్థాయిలో జరగక పరిసరాలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. శ్రీకాకుళం నగరంలో దోమలు పెరిగి ప్రజలు మలేరియా, డెంగీ, ఫైలేరియా తదితర వ్యాధుల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు.

బైరివానిపేట కూడలి వద్ద ఖాళీ స్థలంలో నిల్వ ఉన్న మురుగునీరు

● శ్రీకాకుళం నగరంలోని కాలువల్లో పూడిక తొలగించకపోవడంతో మురుగు నిల్వ ఉండి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. పురపాలక సంఘాల రిజర్వు స్థలాల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

● ప్రైవేటు స్థలాల యజమానులను గుర్తించి వారికి నోటీసులు జారీ చేసి, ఆ స్థలాల్లో నీరు నిల్వ లేకుండా శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాల్సిన పురపాలక సంఘాల ప్లానింగ్ విభాగం అధికారులు ఆ విషయాన్ని విస్మరిస్తున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని శ్రీకాకుళం నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ కమలాకర్ తెలిపారు.

ఏం చేయాలంటే..

★ వీధుల్ని శుభ్రం చేసి చెత్త నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి. ★ వ్యర్థాలు తొలగించిన చోట బ్లీచింగ్ చల్లాలి. ★ దోమలు లార్వాలు పెట్టకుండా ఉండేందుకు లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి. ★ నీరు బయటకు పంపించే అవకాశం లేని చోట, కాలువల్లో లార్వాలు దోమలుగా మారకుండా నివారించేలా ఆ నీటిలో గంబూషియా చేపలు విడిచిపెట్టాలి.

డివిజన్లు: 50 | జనాభా: 1.85 లక్షలు | పారిశుద్ధ్య సిబ్బంది: 496 మంది | ఫాగింగ్ యంత్రాలు: పెద్దది 1, చిన్నవి 4 | పనిచేస్తున్నవి: 2 | ఏటా చేస్తున్న వ్యయం: సుమారు రూ.25 లక్షలు

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి చర్యలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు హేమలత, కల్యాణి, కల్పన తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని ఎన్జీవో హోంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వైకాపా పాలనలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని.. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి తెలుగునాడు ట్రేడ్ యూనియన్, తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ చొరవ చూపుతున్నాయని తెలిపారు. తెదేపా నాయకులు మాదారపు వెంకటేష్, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు డి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నమెంట్ నూతన G.O ప్రకారం 2025-26సం॥ B.Sc నర్సింగ్‌లో జాయిన్ అగుటకు చివరి అవకాశం. సంప్రదించండి
ఇమ్మానుయేల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ B.Sc(N)
మాకవరపాలెం, అనకాపల్లి జిల్లా - 531113
Emmanuel Education With Values
అర్హత: ఇంటర్మీడియట్ Bi.P.C/MPHW
Cell: 8639695304/ 9394412512

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్ | లీగల్ ప్రకటనలు | జన్మదిన శుభాకాంక్షలు | జయంతి, వర్ధంతి | అంత్యక్రియలు,
వేడుక ఏదైనా.. ఈనాడును చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80085 97609

(c) eenadu

నేడు శ్రీవారి కల్యాణం

పాతపట్నం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగర పాలకసంస్థ మైదానంలో బుధవారం నిర్వహించనున్న శ్రీనివాస కల్యాణానికి అందరూ హాజరుకావాలని తితిదే హిందూ ధర్మ ప్రచార పరిషత్తు పర్యవేక్షకుడు ఎం.క్రాంతికుమార్ తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని తితిదే కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తిరుమల క్షేత్రం నుంచి వచ్చిన ఉత్సవ మూర్తులకు వేద పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహిస్తారని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి కుటుంబ సమేతంగా హాజరుకావాలని కోరారు. తితిదే కల్యాణం ప్రాజెక్టు పర్యవేక్షకుడు పి.హరికృష్ణ, జిల్లా ప్రాజెక్టు సహాయకుడు జె.శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తితిదే ధర్మప్రచార పరిషత్తు పర్యవేక్షకుడు క్రాంతికుమార్

శ్రీముఖలింగంలో వేడుకలకు వైద్యుల విరాళం

శ్రీముఖలింగంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి నరసన్నపేటకు చెందిన ప్రైవేటు వైద్యులు రూ.1.60 లక్షల విరాళమిచ్చారు. శ్రీకాకుళం నగరంలో మంగళవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కలిసి చెక్కు అందజేశారు. ఆయనను కలిసిన వారిలో డీసీహెచ్ఎస్ కల్యాణ్‌బాబు, వైద్యుల సంఘ ప్రతినిధులు పొన్నాడ గణేష్, బలగ మురళి ఉన్నారు. - న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం), నరసన్నపేట

ఏయూ అధ్యయన కేంద్రాన్ని కొనసాగించాల్సిందే

కలెక్టరేట్(శ్రీకాకుళం),న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని పురుషుల డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ఏయూ దూరవిద్య అధ్యయన కేంద్రాన్ని కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.చందు, పి.ఖగేష్ డిమాండు చేశారు. అధ్యయన కేంద్రం వద్ద మంగళవారం వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు అధ్యయన కేంద్రానికి వెళ్లగా ఇక్కడి సిబ్బందిని విశాఖపట్నానికి బదిలీ చేశారు.. ఇక్కడ ఎవర్నీ నియమించలేదని తెలిపారన్నారు. ఈ కేంద్రం ద్వారా సుమారు 1,500 మంది వివిధ కోర్సులు చదువుతున్నారు.. దీన్ని మూసేస్తే వారంతా ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. చిన్న ఉద్యోగులు, మహిళలు ఆదివారం తరగతులకు హాజరవుతూ, మిగిలిన సమయాల్లో ఇక్కడ చదువుకోవడానికి అవకాశం ఉండేదని.. అర్ధాంతరంగా ఎత్తివేస్తే వారంతా అవస్థలకు గురికాక తప్పదని పేర్కొన్నారు. కేంద్రాన్ని కొనసాగించాలని డిమాండు చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సుబ్రహ్మణ్యం, సురేష్, మురళి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు

ఎంఎస్‌పల్లి బీసీ బాలుర వసతిగృహంలో పది పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

మెరవాలి..మురవాలి!

వసతిగృహాల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రత్యేకంగా సన్నద్ధం చేసేందుకు ఇప్పటికే 100 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం వెనకబడిన పిల్లలపైనా ప్రత్యేక దృష్టి సారించింది. వంద రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు హాజరు కాకపోవడం, హాజరైనప్పటికీ పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని వారిని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రుల అనుమతితో ఎంపిక చేసిన వసతిగృహాల్లో చేర్పి సబ్జెక్టు ఉపాధ్యాయులతో శిక్షణ ఇచ్చి ఉత్తీర్ణులను చేసేందుకు ఫిబ్రవరి 9 నుంచి ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించింది. ● వెనకబడిన విద్యార్థుల ఆత్మవిశ్వాసం దెబ్బతినకుండా వారికి రైజింగ్ స్టార్స్‌గా నామకరణం చేసింది. ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు వీరికి ప్రత్యేక శిక్షణ ఇస్తోంది. ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థులకు వచ్చే సందేహాలను నివృత్తి చేసేందుకు ఒక్కో వసతి గృహానికి ఏడుగురు ఉపాధ్యాయులను నియమించింది. బాలికలకు కేజీబీవీల్లో, బాలురకు బీసీ బాలుర వసతి గృహాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

జిల్లాలో ఎంపిక చేసిన ప్రత్యేక వసతి కేంద్రాలు

● బాలురకు గార, పోలవరం, ఇచ్ఛాపురం, రాజపురం, ఎంఎస్‌పల్లి బీసీ వసతి గృహాలను ఎంపిక చేసింది. ● బాలికలకు పొన్నాడ, గార, లావేరు, పోలాకి, రణస్థలం, శ్రీకాకుళం, జలుమూరు, పొందూరు, కోటబొమ్మాళి, చాపర, సంతబొమ్మాళి, నందిగాం, మందస, సోంపేట, ఇచ్ఛాపురం కేజీబీవీలను కేటాయించింది. ● ఒక్కో వసతి కేంద్రంలో 40 నుంచి 50 మంది విద్యార్థులను చేర్చుకునేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. ప్రస్తుతం చేరికలు కొనసాగుతున్నాయి. ● ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా బాలుర వసతి గృహాల్లో 243 మంది విద్యార్థులు, కేజీబీవీల్లో 93 మంది విద్యార్థినులు చేరారు.

ఉత్తీర్ణతే లక్ష్యం

వివిధ కారణాలతో పరీక్షల్లో తప్పుతున్న విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసి వారు ఉత్తీర్ణత సాధించేందుకు ఈ ప్రణాళిక ఉపయోగపడుతుంది. తల్లిదండ్రుల అంగీకారంతోనే వసతి గృహాల్లో చేర్పి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాం. - **విలియం, విజయకుమారి, డిప్యూటీ డీఈవోలు, టెక్కలి, శ్రీకాకుళం**

పశువుల అక్రమ రవాణాపై కేసు నమోదు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: పశువుల్ని అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరిపై టెక్కలి పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జలుమూరు, నరసన్నపేట మండలాలకు చెందిన వ్యాపారి దుబ్బ సింహాచలం, డ్రైవరు దుంగ అప్పలనాయుడు నందిగాంలో ఏడు పశువులు కొనుగోలు చేసి వ్యానులో సంతకు తరలిస్తుండగా జగతిమెట్ట సమీపంలో పోలీసులు అడ్డుకున్నారు. పశువుల్ని సంరక్షణ కేంద్రానికి తరలించి నిందితులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు

గ్రంథాలయం.. నిర్వహణ భారం!

చిన్నారుల నుంచి పెద్దల వరకు జ్ఞానం పెంపొందించుకోవడానికి.. వ్యక్తిత్వ వికాసానికి దోహదపడేవి గ్రంథాలయాలు. వాటి పరిస్థితి క్రమేపీ దయనీయంగా మారుతోంది. నిర్వహణ పట్టించుకునే వారు కరవయ్యారు. మౌలిక వసతుల మాట అటుంచితే పాఠకులకు అవసరమైన పుస్తకాలూ అందుబాటులో ఉండటం లేదు. సిబ్బందికి రెండు నెలలుగా జీతాలు అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.

న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం, పలాస గ్రామీణం

అన్ని చోట్లా కొరత..

జిల్లాలో ఒక కేంద్ర, 44 శాఖ, 5 గ్రామీణ గ్రంథాలయాలు, 111 పుస్తక నిక్షిప్త కేంద్రాలు ఉన్నాయి. శాఖా గ్రంథాలయాల్లో లైబ్రేరియన్, అటెండర్, గ్రామీణ గ్రంథాలయాల్లో విలేజ్ లైబ్రేరియన్ ఉంటారు. అన్ని గ్రంథాలయాల్లో కలిపి 107 మంది సిబ్బంది అవసరం కాగా 33 మంది మాత్రమే ఉన్నారు. 13 మంది పొరుగు సేవల కింద విధులు నిర్వహిస్తున్నారు. కేంద్ర గ్రంథాలయంలో 11 మంది సిబ్బందికి ప్రస్తుతం ఇద్దరే ఉన్నారు. చాలా మంది లైబ్రేరియన్లు ఇబ్బంది పడుతూనే రెండు నుంచి మూడు గ్రంథాలయాల నిర్వహణ పర్యవేక్షిస్తున్నారు.

రూ.10 కోట్ల మేర బకాయిలు

స్థానిక సంస్థలు కొన్నేళ్లుగా సెస్సు బకాయిలు చెల్లించడం లేదు. ఇప్పటి వరకు సుమారు రూ.10 కోట్ల మేర రావాల్సి ఉందని సమాచారం. నిధుల కొరతతో గతేడాది ఆగస్టు నుంచి పత్రికలకు చందాలు, పింఛను పొందుతున్న వారికి పారితోషికాలు చెల్లించడం లేదు.

ఉద్యోగ అభ్యర్థులకు ఇక్కట్లు

కొన్ని శాఖా గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన కనీస పుస్తకాలు లేవు. ఉద్యోగులకు గతేడాది డిసెంబరు, ఈ సంవత్సరం జనవరికి సంబంధించి జీతాలు అందలేదు. ఉద్యోగ విరమణ పొందిన వారికి పింఛన్లు లేవు. కొందరు విశ్రాంత ఉద్యోగులకు ప్రయోజనాలు ఇవ్వలేదు. గ్రంథాలయాల విద్యుత్తు బిల్లులు చెల్లించడానికీ ఇబ్బంది పడుతున్నామని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

2 నెలలుగా జీతాలు అందక సిబ్బందికి తప్పని అవస్థలు

లోకేశ్ దృష్టికి తీసుకెళ్తాం..

గ్రంథాలయ సిబ్బందికి జీతాలు, ఉద్యోగ విరమణ పొందిన వారికి పింఛన్లు ఇవ్వాలంటే ప్రభుత్వం నుంచి శాలరీ గ్రాంటు కింద సుమారు రూ.ఐదున్నర కోట్లు, స్థానిక సంస్థల నుంచి పన్ను రూపంలో మరో రూ.ఐదున్నర కోట్లు రావాలి. ఈ కారణంగా జీతాల చెల్లింపు ఆలస్యమవుతోంది. త్వరలో మంత్రి నారా లోకేశ్‌ను కలిసి సమస్యలన్నీ నివేదిస్తాం. - పీరికట్ల విఠల్, ఛైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ

చేతిలో పతకాలు.. యాప్‌లో పత్రాలు!

క్రీడాకారులకు అవగాహన కల్పిస్తే మేలు

న్యూస్‌టుడే, పాతపట్నం

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక క్రీడా రంగం అభివృద్ధికి చర్యలు చేపట్టింది. ఉద్యోగ నియామకాల్లో క్రీడాకారుల కోటా పెంచింది. ఇటీవల క్రీడాకారుల ధ్రువపత్రాల భద్రత కోసం క్రీడా యాప్ అందుబాటులోకి తెచ్చింది. ఇందులోని డిజి లాకర్‌లో ధ్రువపత్రం తీసుకునే విధానంపై అవగాహన కల్పించడంలో జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ, కోచ్‌లు, క్రీడా సంఘాలు వెనకబడిపోతున్నాయి.

ఇదీ పరిస్థితి

జిల్లాలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్న క్రీడాకారులున్నారు. 3,014 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 2,66,736 మంది విద్యార్థులు చదువుతున్నారు. 118 కళాశాలల విద్యార్థులతో కలిపితే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ చూపుతున్న వారు.. పతకాలు సాధించిన వారు వేల మంది ఉన్నారు. శాప్ ఆదేశాల మేరకు 1999 నుంచి ఇప్పటి వరకు ధ్రువపత్రాలు క్రీడా యాప్‌లో భద్రపరుచుకోవచ్చు. చాలా మందికి దీనికి సంబంధించి రిజిస్ట్రేషన్ ఐడీ శాప్ నుంచి ఎలా తీసుకోవాలనే విషయం తెలియకపోవడం గమనార్హం.

ఎన్నో ఉపయోగాలు

జిల్లాలో త్రైక్వాండో, కరాటే, వాలీబాల్, కబడ్డీ, విలువిద్య, సాఫ్ట్‌బాల్, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, వెయిట్‌లిఫ్టింగ్, ఖోఖో, అథ్లెటిక్స్‌లో రాణిస్తున్న క్రీడాకారులున్నారు. ఇటీవల గ్రిగ్స్, పాఠశాల క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచారు. పత్రాలు భద్రంగా దాచుకోవడం.. అవసరమైన సమయంలో అవి దొరక్కపోవడంతో అవకాశాలు కోల్పోతున్నారు. ఈ యాప్ ద్వారా ప్రభుత్వ ప్రోత్సాహకాలు, ప్రకటనలు సులభంగా తెలుసుకోవచ్చు. డీఎస్ఏ కోచ్‌లు, పీఈటీలు, పీడీలు శాప్ ద్వారా క్రీడాకారుల గుర్తింపు ఐడీ తీసుకుని డిజి లాకర్‌లో నిక్షిప్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు 543 మంది క్రీడాకారులకు సంబంధించిన వివరాలను పొందుపర్చామని.. కోచ్‌లు, వ్యాయామోపాధ్యాయులు క్రీడాకారులకు అవగాహన కల్పించాలని సూచిస్తున్నామని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎ.మహేశ్ బాబు తెలిపారు.

పారదర్శకంగా పోటీ

యాప్‌లో నమోదైన క్రీడాకారులు వారికి అవసరమైనప్పుడు వాట్సప్, డిజి లాకర్ నుంచి డిజిటల్ సర్టిఫికెట్లు పొందొచ్చు. ఆన్‌లైన్ క్రీడాకారులను గుర్తించడంతో పాటు నైపుణ్యాలను తెలుసుకునే వీలుంటుంది. ఏడాదిలో జరిగే క్రీడల వివరాలు, ప్రాంతాలు, అవకాశాలను ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. నకిలీ ధ్రువపత్రాలతో వెనకబడిపోతున్న ప్రతిభావంతులకు ఈ యాప్‌లో నమోదు ద్వారా పారదర్శకంగా పోటీ పడొచ్చు.

అవకాశాలు పెరుగుతాయి..

ప్రభుత్వం రూపొందించిన క్రీడా యాప్ ఆధారంగా ధ్రువపత్రాలను డిజిటలైజేషన్ చేయడంతో పారదర్శకత పెరుగుతుంది. శత శాతం వినియోగంలోకి వస్తే ప్రతిభ గల క్రీడాకారులకు అవకాశాలు పెరుగుతాయి. - ఎంవీ రమణ, పీఈటీ, పీడీల సంఘం జిల్లా కార్యదర్శి

పరిపాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, చిత్రంలో కిల్లి కృపారాణి

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: 'పరిపాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు' అని కేంద్ర మాజీ మంత్రులు జేడీ శీలం (పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు), కిల్లి కృపారాణి పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. 'ప్రధాని మోదీకి బానిసలుగా ప్రాంతీయ పార్టీలు తయారయ్యాయి. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి భాజపా ప్రయత్నిస్తోంది. ఎన్నికల్లో ఓటు చోరీ విమర్శలు రాకుండా ఉండాలంటే ఎవరికి వేశామో చూసుకునేలా ఈవీఎం నుంచి చిన్న స్లిప్ బయటకు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఓటర్ల జాబితాలు డిజిటల్ రూపంలో ఇవ్వాలి. పోలింగ్ బూత్‌లో సీసీ కెమెరాల ఫుటేజీ ఇవ్వగలిగేలా ఏర్పాట్లు చేయాలి. ఉద్దానంలో తెల్లదోమ సమస్య పరిష్కరించాలి. తోటపల్లి, వంశధార, మడ్డువలస, ఇతర సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి. యూరియా కొరత లేకుండా పర్యవేక్షించాలి. మూలపేట పోర్టు నిర్వాసితులకు పరిహారం అందజేయడంలో జాప్యాన్ని నివారించాలి. కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సనపల అన్నాజీరావు, మాజీ అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు, నాయకులు అంబటి కృష్ణారావు, వి.వెంకటేశ్, కె.ప్రభాకరరావు, పూడి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయండి

కలెక్టరేట్(శ్రీకాకుళం),న్యూస్‌టుడే: సమగ్ర శిక్షాలో నియమితులైన పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆర్ట్, క్రాఫ్ట్, హెల్త్ పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిగిలిపెల్లి శ్రీనివాసరావు మంగళవారం ఓ ప్రకటనలో డిమాండు చేశారు. పదేళ్లుగా పని చేస్తున్న ఉపాధ్యాయులను ఒప్పంద ఉద్యోగులుగా పరిగణించడానికి వీల్లేదని స్పష్టం చేసిందని పేర్కొన్నారు.

కోనేరులో జారిపడి వృద్ధుడి మృతి

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం బుడుమూరు పంచాయతీ కూనపువానిపేట గ్రామానికి చెందిన మొండి సన్యాసి(71) కోనేరులో పడి మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సోమవారం మధ్యాహ్న సమయంలో గ్రామ సమీపంలో ఉన్న కోనేరులో స్నానానికి వెళ్లిన వృద్ధుడు ప్రమాదవశాత్తు జారి మునిగిపోయారు. స్థానికులు గుర్తించి బయటకు తీయగా అప్పటికే అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయారు. చికిత్స నిమిత్తం శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందారు. కుమారుడు సూరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె.అప్పలసూరి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట మోసం కేసులో ముగ్గురి అరెస్టు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట మోసం చేసిన ముగ్గుర్ని శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సీఐ ఈశ్వరరావు విలేకరులకు తెలిపారు. నగరంలోని కర్రా వీధికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఎస్.శ్రీనివాసరావు గతేడాది డిసెంబరు 21న ఆన్‌లైన్ ట్రేడింగ్‌పై అవగాహనకు యూట్యూబ్‌లో చూసి సబ్‌స్క్రిప్షన్ పొందారు. ప్రచారకర్త చెప్పిన ప్రకారం క్విబ్ (క్యూఐబీ) యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఆధార్, బ్యాంకు ఖాతా, పాన్ కార్డు నంబర్లు, ఇతర వివరాలు నమోదు చేశారు. ట్రేడర్ సూచించిన ఖాతాకు అదే నెల 22న రూ.50 వేలు, 23న షేర్ విలువ పెరిగిందని మరికొంత మొత్తాన్ని బదిలీ చేశారు. దశల వారీగా షేర్ల పేరిట జనవరి 16 వరకు రూ.1,03,55,000 చెల్లించారు. షేర్ ధనం తిరిగి పొందడానికి ప్రయత్నించే సమయంలో మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సైబర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. విజయవాడలోని కృష్ణలంకకు చెందిన దేవిరెడ్డి ప్రేమ్‌కుమార్, కేశినేని కిషన్ చౌదరి, రియాజ్ అహ్మద్ నిందితులని గుర్తించి అరెస్టు చేశారు. బాధితుడు పోగొట్టుకున్న మొత్తాన్ని రాబట్టాల్సి ఉంది.

చోరీ కేసులో ఇద్దరు..

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస మండలం లక్ష్మీపురం ప్రాంత పంట పొలాల్లోని బోరు బావి మోటారు చోరీ కేసులో ఇద్దరిని మంగళవారం అరెస్టు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. రెండు రోజుల కిందట చోరీ జరగగా బాధిత రైతుల ఫిర్యాదు చేయడంతో పి.చిన్న, చిరంజీవులును అరెస్టు చేశామని సీఐ పేర్కొన్నారు.

అధునాతన పద్ధతిలో ప్లీహం తొలగింపు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఓ వ్యక్తి ఉదరంలో అసాధారణంగా పెరిగిన ప్లీహంను విజయవంతంగా తొలగించామని మెడికవర్ ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంటెరాలజిస్టు డా.రుత్తల శ్యామ్‌ప్రసాద్ వంశీ, జనరల్ సర్జన్ డా.శిష్టు మనోజ్ తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. 'లావేరు మండలం గురుగుబెల్లి గ్రామానికి చెందిన బి.సత్యారావు కొన్నేళ్లుగా తీవ్రమైన ఆనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల మెడికవర్ ఆసుపత్రిలో చేరారు. అప్పటికి 6 గ్రాముల హిమోగ్లోబిన్, 20 వేలు ప్లేట్‌లెట్లు ఉన్నాయి. వైద్య పరీక్షల్లో 10 సెం.మీ. ఉండాల్సిన ప్లీహం 45 సెం.మీ. పెరిగినట్లు గుర్తించాం. భారీగా పెరిగిన ప్లీహాన్ని 4 గంటల పాటు లాప్రోస్కోపిక్ విధానం ద్వారా విజయవంతంగా తొలగించాం. శస్త్రచికిత్స అనంతరం మూడు రోజుల్లో హిమోగ్లోబిన్ 12 గ్రాములకు, ప్లేట్‌లెట్ల సంఖ్య 2.5 లక్షలకు చేరింది. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడింది' అని వివరించారు. మెడికవర్ శ్రీకాకుళం శాఖ బాధ్యులు డా.సాగరిక మాట్లాడుతూ ఆసుపత్రిలో అత్యాధునిక లాప్రోస్కోపిక్ విధానంలో మూడు నెలల్లో 100కు పైగా హెర్నియా శస్త్రచికిత్సలు మెస్ వేసే పద్ధతిలో చేసినట్లు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు రుత్తల శ్యామ్‌ప్రసాద్ వంశీ, శిష్టు మనోజ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం
శ్రీకాకుళం పట్టణాభివృద్ధి సంస్థ (సుడా), శ్రీకాకుళం.

ఈ ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

సూపరింటెండింగ్ ఇంజినీర్, సుడా, శ్రీకాకుళం వారిచే 01 పని నిమిత్తము DMF నిధులతో రూ.63.00 లక్షల అంచనా విలువతో ఈ ప్రొక్యూర్మెంట్ ద్వారా NIT No. 17/2025-26 dt:10.02.2026లో టెండర్స్ పిలువబడుచున్నవి. టెండర్లు 11-02-2026 నుండి ఈ ప్రొక్యూర్మెంట్ నందు లభ్యమగును. దరఖాస్తుదారులు సమాచారము కొరకు https://tender.apeprocurement.gov.in/login.html నందు చూడగలరు. ఇతర వివరములు కొరకు ఈ కార్యాలయపు పని వేళల యందు సంప్రదించగలరు.

సం/-
పర్యవేక్షక ఇంజినీరు, సుడా, శ్రీకాకుళం.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	255	275

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, దేవదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం, అరసవల్లి
శ్రీకాకుళం జిల్లా - 532401, సీల్డ్ టెండర్ -కం- ఈ-ప్రొక్యూర్మెంట్ ప్రకటన

1. రసవర్గములు (కిరాణా సామాగ్రి)	పై దేవస్థానమునకు చెందిన రసవర్గములు (కిరాణా సామాగ్రి) సప్లై చేయు లైసెన్స్ హక్కునకు ది 25.02.2026వ తేదిన ఉదయం 11.00 గం. లకు సీల్డ్ టెండర్ కం ఈ- ప్రొక్యూర్మెంట్ కోరడమైనది. టెండర్ షెడ్యూల్‌ను ది 11.02.2026 నుండి ది. 24.02.2026 సాయంత్రం గం 5.00 వరకు తీసుకొనవలెను. 25.02.2026వ తేదిన సీల్డ్ టెండర్లను ఉదయం.గం. 10.00 ల లోపుల టెండర్ బాక్స్ నందు వేసుకొనవలెను. తదుపరి సదరు సీల్డ్ టెండర్ ఉ. గం.11.00 లకు తెరవబడును. ఆ తదుపరి ఈ-ప్రొక్యూర్మెంట్ తెరవబడును. టెండర్ షెడ్యూల్ విలువ రూ. 500/-, EMD రూ. 5,00,000/- డి.డి రూపేన చెల్లించి సీల్డ్ టెండర్ వేసుకొనవలెను. మీ యొక్క ఆధార్ కార్డు మరియు ఇతర ధృవ పత్రములను టెండర్ షెడ్యూల్ నందు ఉన్న ప్రకారముగా సమర్పించి సీల్డ్ టెండర్ వేసుకొనవలెను. టెండర్ షరతులు మరియు వివరములు కొరకు వెబ్‌సైట్ www.tender.apeprocurement.gov.in అడ్రస్‌లో చూడగలరు మరియు ఇతర వివరములు కొరకు కార్యాలయ పని వేళల నందు తెలిసుకొనవచ్చు.
2. స్వచ్ఛమైన ఆవునెయ్యి (3వ సారి)	EMD రూ. 1,00,000/-, టెండర్ షరతులు మరియు వివరములు కొరకు వెబ్‌సైట్ www.tender.apeprocurement.gov.in అడ్రసులో చూడగలరు. మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల నందు తెలిసుకొనవచ్చు.

ఫోన్ నెంబర్ 8978914660 | వ్యవస్థాపక ధర్మకర్త | ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

ధ్యానం + యోగా = ఆరోగ్యం

ఒత్తిడి నుంచి ఉపశమనానికి దోహదపడుతున్న శిబిరాలు

న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

ఆధ్యాత్మిక కేంద్రాలు, సత్సంగాలు నిత్యం తీరిక లేని పనులతో హడావుడిగా ఉండే వారికి మానసిక ప్రశాంతత చేకూరుస్తున్నాయి. మానవ సంబంధాలు, సంప్రదాయాలు, ఆరోగ్య సూత్రాలు, ఆహార నియమాలు, ఆధ్యాత్మిక భావాలను ప్రచారం చేస్తూ జీవనశైలిలో మార్పు చేసుకోవడానికి దోహదపడుతున్నాయి. నిరంతరాయంగా పని చేయాల్సి వచ్చినా.. ఒత్తిడి తగ్గించుకోవడానికి ఏకాగ్రత పెంచుకోవడానికి ధ్యానం, యోగా దోహదపడుతాయని వివిధ సంస్థల గురువులు బోధిస్తున్నారు. శ్రీకాకుళం నగరంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ మూవ్‌మెంట్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, బ్రహ్మకుమారి ఆధ్యాత్మిక కేంద్రాలు, సత్యసాయి సేవా సంస్థలు, శిర్డీ సాయి మందిరాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరాలకు విశేషమైన ఆదరణ లభిస్తోంది.

పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో ధ్యానం చేస్తున్న విద్యార్థులు

● పిరమిడ్ స్పిరిచ్యువల్ మూవ్‌మెంట్ విద్యార్థుల కోసం ధ్యాన శిబిరాలు నిర్వహిస్తోంది. గురువు కోపూరి కోపూరి బిందు మాధవి ఆధ్వర్యంలో బృందం కళాశాలు, పాఠశాలలకు వెళ్లి ధ్యానం ఆవశ్యకత వివరిస్తున్నారు. చదువుపై దృష్టి కేంద్రీకరించడానికి ఎంతగానో ఉపకరిస్తుందని తగిన ఉదంతాలతో అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలో 13 పిరమిడ్ కేంద్రాలు ఉన్నాయని ఆమె తెలిపారు.

● ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో సుదర్శన క్రియ, యోగా, ధ్యానంపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కళాశాలలు, పాఠశాలల్లో శిబిరాలు ఏర్పాటు చేసి సాధన చేయిస్తున్నారు. ఏకాగ్రత పెంచడానికి.. మానసిక ఆందోళన తగ్గించుకోవడానికి ధ్యానం ఉపకరిస్తుందని ఆ సంస్థ గురువు ఎన్.కల్పన తెలిపారు.

● బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు, రాజయోగం, ధ్యానంపై అవగాహనకు శిబిరాలు నిర్వహిస్తున్నారు. సుమారు 25 శాఖల ప్రతినిధులు ఉదయం, సాయంత్రం కళాశాలలు, పాఠశాలలకు వెళ్లి శిక్షణ ఇస్తున్నారు. జీవితంలో యోగా, ధ్యానం భాగంగా చేసుకుంటే సత్ఫలితాలు ఉంటాయని బ్రహ్మకుమారీ విశ్వవిద్యాలయం ప్రతినిధి బీకే జ్యోతి వివరిస్తున్నారు.

కొబ్బరినార పరిశ్రమలతో మహిళా సాధికారత

ప్రసంగిస్తున్న శీబులాల్

లావేరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మహిళా సాధికారితే లక్ష్యంగా కొబ్బరి పీచు పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నట్లు రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయాధికారి వి.శీబులాల్ అన్నారు. లావేరు కేంద్రంలో మంగళవారం కొబ్బరి పీచు పరిశ్రమపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. కోనసీమలో కాయిర్ జియో టెక్స్‌టైల్ (భూవస్త్రం) ఏర్పాటుకు ప్రభుత్వం 8.5 ఎకరాలు కేటాయించిందన్నారు. జియో టెక్స్‌టైల్ (కొబ్బరినార)తో తయారు చేసిన జాలీలు రోడ్లు, కొండ ప్రాంతాలు, కాలువ గట్లు కొట్టుకుపోకుండా వినియోగించవచ్చన్నారు. ఏటా రూ.3,600 కోట్ల విలువైన కొబ్బరి పీచుతో తయారు చేసే వస్తువులు ఇతర దేశాలకు ఎగుమతులు అవుతున్నాయన్నారు. ప్రస్తుతం రాజమహేంద్రవరంలో ఉన్న ప్రాంతీయ కార్యాలయం నుంచి పంజాబ్, హరియాణా, దిల్లీ, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో సేవలందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,000 పరిశ్రమలు వరకు ఉన్నాయన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ ద్వారా పీచుపరిశ్రమ ఏర్పాటుకు రూ.10 వేల నుంచి రూ.5 కోట్ల వరకు రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలకు 35 శాతం రాయితీ అందిస్తామన్నారు. శ్రీలక్ష్మీ కొబ్బరిపీచు పరిశ్రమ అధ్యక్షుడు ఇనపకుర్తి మహేశ్వరరావు, వ్యవసాయాధికారి మహేష్‌నాయుడు, ఏపీజీబీ మేనేజర్ నాగరాజు పాల్గొన్నారు.

ఖాతాదారుల అభ్యున్నతే లక్ష్యం

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఖాతాదారుల అభ్యున్నతే లక్ష్యంగా సేవలందిస్తున్నామని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐవోబీ) మేనేజర్ ప్రియరంజన్ దళయ్ అన్నారు. ఐవోబీ 90వ వార్షికోత్సవాన్ని శ్రీకాకుళం నగరంలోని ప్రధాన శాఖలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో 50 సంవత్సరాలుగా 40 వేల మంది వినియోగదారులతో రూ.410 కోట్ల టర్నోవర్‌తో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలు, రైతులు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా సకాలంలో రుణాలు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. ముఖ్య ఖాతాదారు డా.వరాల నాయుడు జ్యోతి వెలిగించారు. సహాయ మేనేజర్లు రావాడ రమణమూర్తి, సుస్మితసాహు, సిబ్బంది రేగాన కీర్తి, పి.యూన్సీ, పి.జగదీశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చిదంబరం చెట్టియార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు అధికారులు, సిబ్బంది

EENADU Classifieds

FINANCIAL SERVICES

ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్, ఇళ్ల స్థలాలు, పొలాలు, ఫ్యాక్టరీలు, స్థిరాస్తులు, కాలేజీలపై తక్కువ వడ్డీతో ఫైనాన్స్ చేయబడును. * నో సిబిల్/నో బ్రోకర్స్ * MSR గ్రూప్, వైజాగ్. Ph: 9121314141.

JOBS

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణతోపాటు హాస్టల్ ఉచితం 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్సులు కలవు. * ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్.9121232328.

REAL ESTATE

FLAT FOR SALE

శ్రీకాకుళం DEO ఆఫీసు వెనుక శ్రీచైతన్య హైస్కూల్ దగ్గర లక్ష్మీనగర్ 3వలైన్‌లో AAప్లాజా 2nd ఫ్లోర్ 1070 SFT గల 2BHK ఫ్లాట్ నెం:301 అమ్మకమునకు కలదు 6 స్టీల్ డోర్స్ &ఫుల్ స్టీల్ గ్రిల్స్ ✆ విశ్వప్రభాకరరావు, సోంపేట 9490489471, 9182423492

SECURITY GUARDS

వైజాగ్‌సిటీ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పనికొరకు సెక్యూరిటీగార్డ్స్, రూమ్, భోజనం, PF, ESI కలదు. జీతం: 20 వేలు, 36 వేలు. Ph.: 6300071128.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

ఆలోచిస్తే క్షణం... నిలపొచ్చు నిండుప్రాణం

యువత ఆత్మహత్యలపై నిపుణుల సూచనలు

– న్యూస్‌టుడే, సోంపేట

★ సోంపేట దగ్గరలోని ఓ గ్రామంలో వివాహం జరిగిన ఐదు నెలలకే ఓ మహిళ క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడింది. తన భర్త మరొకరితో కలిసి ఉండటాన్ని చూసి రెండు, మూడుసార్లు హెచ్చరించినా వినకపోవడంతో బలవన్మరణానికి పాల్పడింది.

★ బారువ మేజర్ పంచాయతీలో బెట్టింగ్ యాప్‌ల బారిన పడి డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు.

★ భార్య వదిలి వెళ్లిపోయిందని సోంపేటలో మరో యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు.

★ కంచిలి మండలానికి చెందిన డిగ్రీ విద్యార్థిని ప్రేమ వ్యవహారం బెడిసి కొట్టడంతో ఉరివేసుకుంది. ★ ఎన్‌హెచ్ పక్కనే ఉన్న ఓ గ్రామానికి చెందిన యువకుడు విదేశంలో ఉద్యోగం చేస్తూ కోరుకున్న ఉపాధి లభించలేదనే బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు.

ఒక్క క్షణం ఆలోచిస్తే నిండు ప్రాణాలు నిలిపేందుకు అవకాశం ఏర్పడుతుందని, దానికి కుటుంబం, విద్యాసంస్థలతోపాటు సమాజం తోడ్పాటు అవసరం. చిన్న, చిన్న కారణాలతో నానాటికీ పెరుగుతున్న ఆత్మహత్యల నివారణకు కారణాలు, చేపట్టాల్సిన చర్యలపై నిపుణుల సూచనలు.

2025 నుంచి ఇప్పటి వరకు నమోదైన ఆత్మహత్యలిలా..

సర్కిల్	కేసులు
కాశీబుగ్గ రూరల్	10
కాశీబుగ్గ పట్టణ	19
ఇచ్ఛాపురం	15
సోంపేట	17

ఒత్తిడి అధిగమించే చర్యలు అవసరం..

★ ప్రపంచంలో ప్రతి 40 సెకన్లకు ఒక ఆత్మహత్య జరుగుతుంది. మహిళలు ఎక్కువ ప్రయత్నాలు చేస్తుండగా.. పురుషులు అధికంగా మరణిస్తున్నారు. ★ క్షణికావేశం, కుటుంబ కలహాలు, ఒత్తిళ్లు, ఆర్థిక, శారీరక, మానసిక సమస్యలు, మత్తుపదార్థాల అలవాటు వీటికి కారణాలుగా చెప్పొచ్చు. ★ విపరీతమైన కోపం, తరచూ ఏడవడం, ప్రవర్తనలో మార్పులు, భారంగా మారామని నిరాశ చెందడం, చావు గురించి మాట్లాడటం లాంటి అంశాల ద్వారా ఆత్మహత్యాయత్నం చేసే వ్యక్తులను గుర్తించొచ్చు.

★ ఆత్మహత్యకు ప్రేరేపించే అంశాలతోపాటు లక్షణాలు ఎవరిలో అయినా కనిపిస్తే వాళ్లు చెప్పే విషయాన్ని జాగ్రత్తగా వినాలి. వాళ్ల సమస్యను తక్కువగా చూడకుండా పరిష్కరించేందుకున్న అవకాశాలు, వాళ్లు లేకపోతే కుటుంబం ఎదుర్కొనే ఇబ్బందులు వివరించాలి. వైద్యులను సంప్రదించి సాధారణ స్థితికి తీసుకురావాలి.

– డాక్టర్ సునీల్‌కుమార్, మానసిక వైద్య నిపుణుడు

ప్రాథమిక దశ నుంచి అవగాహన తప్పనిసరి

★ తల్లిదండ్రులు పిల్లల మానసిక స్థితిని అంచనా వేయలేకపోతున్నారు. కుటుంబ స్థితిగతులతోపాటు సమాజంలో నెలకొన్న పరిస్థితుల గురించి తెలియజేయాలి. ★ ఎలాగైనా బతకొచ్చనే విషయం తెలియక వారు అనుకున్నది సాధించలేకపోతే అంతా శూన్యంగా భావించి నేరపూరిత చర్యలు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ★ ప్రాథమిక దశలో మానసిక, శారీరక, సామాజిక అంశాలపై అవగాహన కలిగించడంతోపాటు నైతిక విలువలు నేర్పించాలి. ★ సామాజిక మాధ్యమాలు, ఇతర వ్యవహారాల పట్ల పిల్లలు వ్యవహరించే తీరుపై నిరంతర నిఘా ఉంచాలి. ★ ఆకర్షణ, అడ్డగోలు సంపాదన, మత్తుతో జీవితాలు నాశనమయ్యే అంశాలపై అప్రమత్తతతో ఉండేలా చర్యలు అవసరం.

– రాంబుడ్డి గణపతి, మనోవికాస నిపుణుడు

తెరపై ఈనాడు

పలాసలో.. ఎస్వీ మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు హరిశంకర్: హనీ (మార్నింగ్, ఫస్ట్ షో), యుఫోరియా (మ్యాట్నీ, సెకండ్ షో) ఇచ్ఛాపురంలో.. పూర్ణ: మన శంకర వరప్రసాద్‌గారు సోంపేటలో.. ఎస్ఎస్‌మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు, శివ: నారీ నారీ నడుమ మురారి మందసలో.. మహేంద్ర: పాంచాలి – న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం, సోంపేట

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: దాసన్నపేట కూడలిలో రహదారులను కలిపే అనుసంధాన పనులు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. - ఎస్వీ రమణ, ఇచ్ఛాపురం

సమాధానం: గుంతలు పూడ్చే పనులతోపాటు ఇలాంటి సమస్యలు పరిష్కరిస్తాం. - ఎన్.రమేష్, పుర కమిషనర్ ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

బాహుదా.. నీరొచ్చినా ఆగదా

న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

బాహుదానది ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రధాన నీటి వనరు. జిల్లాలో వంశధార, నాగావళి, బాహుదా, మహేంద్రతనయ నదులు జిల్లాను ఆదుకుంటున్నాయి. మిగిలిన మూడింటికీ నీటి నిల్వ చేసే ఏర్పాట్లు ఉండగా, బాహుదానదిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఒడిశా జరడా కొండల్లో పుట్టి, ఆంధ్రాలో ఇచ్ఛాపురం మండలం బొడ్డబడ వద్ద ప్రవేశించి, 16 కిలోమీటర్లు ప్రయాణం చేసి, ఇదే మండలం డొంకూరు వద్ద సాగరంలో కలుస్తోంది.

❖ సాగరసంగమానికి ముందు కొన్ని గెడ్డలు, కాలువలు నదిలో అంతర్లీనమవుతున్నాయి. నదీ తీరం వెంబడి పుణ్యక్షేత్రాలు, ఆధ్యాత్మిక వేదికలున్నాయి. ఏ నది అయినా దక్షిణం నుంచి ఉత్తర దిశగా ప్రవహిస్తే, అది పుణ్యతీర్థంగా భావిస్తారు. అలా ఇచ్ఛాపురం పట్టణం పాతాళేశ్వర ఆలయం వద్ద బాహుదానది పుణ్యతీర్థంగా గుర్తింపు పొందింది.

ఇచ్ఛాపురం వద్ద వెలవెలబోతున్న నది

❖ మూడు నెలల కిందట నదికి సుమారు 60వేల క్యూసెక్కులకు నీరు చేరడంతో, ఒడ్డున కొలువుదీరి ఉన్న మహాశివుని విగ్రహం భుజాల వరకు నీట మునిగిపోయింది. అదే చోట ప్రస్తుతం చిన్నపాటి నీటికొలనులను తలపించేలా ఉంది. ఆ మాత్రం నీరు ఉందంటే.. శివాలయం వద్ద అడ్డుకట్ట వేయడమే కారణం. అడ్డుకట్ట ఉంటే, నీరు కాస్తా నిలిచేదని, ఎగువన కూడా నీరు ఉండటంతో వేసవిలో స్నానాదికాలు, పూజలకు ఉపయోగ పడేదని గ్రామీణ ప్రాంతీయులు అంటున్నారు. పుర అవసరాల కోసం కాకున్నా ఊట బావి వద్ద అడ్డుకట్ట కట్టాలని కోరుతున్నారు.

❖ పురపాలక సంఘంలో మంచినీటి సరఫరాకు నదితీరంలో ఏర్పాటు చేసిన ఊటబావుల నుంచి నీటిని తోడేవారు. దాని వల్ల వేసవికి ముందు ఊటబావుల వద్ద తాత్కాలికంగా అడ్డుకట్ట నిర్మించేవారు. ఈ ఏడాది ఆ అవసరం లేకపోయింది. ప్రభుత్వ విప్ డా.బెందాళం అశోక్ కృషి ఫలితంగా వంశధార జలాలతో పుర నీటి పథకం అనుసంధానం జరిగింది. దీంతో అడ్డుకట్ట కట్టే పనిలేదని పుర కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు.

పరిశీలిస్తున్నాం

బాహుదానది జలాలు వినియోగించేందుకు ప్రణాళికగా ముందుకు సాగుతున్నాం. ఇప్పటికే గ్రోయిన్ల అభివృద్ధికి ప్రతిపాదనలు చేశాం. వరదనీరు వృథాగా పోకుండా ప్రత్యేక ఏర్పాట్లపై పరిశీలిస్తున్నాం. వేసవిలో నీటి అవసరాలు తీరేలా అధికార యంత్రాంగానికి సూచనలు చేస్తాం.

– డా.బెందాళం అశోక్, ప్రభుత్వ విప్

పలకలు సరిచేశారు

స్పందనకు వందనం

ఇచ్ఛాపురం పురపాలక సంఘం పరిధి ప్రధాన రోడ్డులో పార్కు వద్ద సిమెంటు పలకలు సరిచేశారు. ఇవి సక్రమంగా లేకపోవడంతో స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పురాధికారులకు విన్నవించారు. దీనిపై స్పందించిన పుర కమిషనర్ నల్లి రమేష్ సమస్యను పరిష్కరించారు. ఇక్కడ పెద్ద కాలువ ఉండటంతో పిల్లలు అటుగా రావద్దని, బంగ్లా రోడ్డు మీదుగానే రాకపోకలు సాగించాలని సూచించారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సమస్య తీరింది..

ఇచ్ఛాపురం మండలం బెనుగానిపేట గ్రామంలో వారం రోజుల కిందట తాగునీటి కుళాయి మరమ్మతులకు గురై నీరు వృథాగా పోతోందని సరఫరాను పూర్తిగా నిలిపివేశారు. దీనిపై ఈ నెల 7న 'నిర్లక్ష్యానికి నిలువెత్తు నీరే సాక్ష్యం' శీర్షికన ఈనాడులో ప్రచురితమైన చిత్రకథనానికి గ్రామీణ నీటిపారుదల శాఖాధికారి విష్ణుమూర్తి స్పందించి మరమ్మతులు చేపట్టి గ్రామానికి నీటిని అందించారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

నిబంధనలు అనుసరించి సరకు పంపిణీ

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ, డీలర్ల ద్వారా వినియోగదారులకు సరకులు చేరవేయాలని తహసీల్దారు ఎన్.వెంకటరావు సూచించారు. పుర పరిధి ఏఎస్‌పేటలో ఉన్న పౌరసరఫరాల సరకుల నిల్వ కేంద్రాన్ని మంగళవారం సందర్శించి దస్త్రాలు పరిశీలించారు. వచ్చిన సరకులు, పంపిణీ, నిల్వల వివరాలు సరిచూశారు. వివిధ నిత్యావసర వస్తువుల అక్రమ రవాణా కేసుల్లో పట్టుబడిన 8,390 క్వింటాళ్ల బియ్యాన్ని వేలం వేయగా ఎవరూ పాల్గొనకపోవడంతో వాయిదా వేశారు. పౌరసరఫరాల ఉప తహసీల్దారు సంతోష్‌కుమార్, స్టాక్ పాయింట్ బాధ్యులు కిశోర్, ఆర్ఐలు సాహు, కృష్ణ, కౌన్సిలర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

సరుకును పరిశీలిస్తున్న తహసీల్దారు వెంకటరావు

అలరించిన నృత్యరూపకం

శ్రీనివాస కల్యాణోత్సవంలో ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన వెంకటేశ్వర డ్యాన్స్ అకాడమీ కళాకారులు శాస్త్రీయ నృత్యాలతో భక్తులను అలరించారు. టి.టి.డి. పురంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు బృందం ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు చిన్నారుస్వామి, జయలక్ష్మి పట్నాయక్ పర్యవేక్షణలో కళాకారులు వెంకటేశ్వర వైభవం, అన్నమయ్య సంకీర్తనలకు నృత్యరూపకాలను ప్రదర్శించారు. కళాకారులను తితిదే అధికారులు, అర్చకస్వాములు సత్కరించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, ఇచ్ఛాపురం గ్రామీణం

మూసేసి.. మురుగును ఆపేసి

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలోకి వెళ్లేందుకు దారి కోసం మురుగు కాలువ మూసుకుపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సోంపేటలోని ఆలయం నుంచి సోమేశ్వరాలయం సమీపం వరకు ఉన్న కచ్చా కాలువను పలు చోట్ల కప్పేయడంతో మురుగు ముందుకు కదలడం లేదు. కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలున్నాయని, అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని పంచాయతీ అభివృద్ధి అధికారి ఎం.శాంతికుమారి తెలిపారు. – న్యూస్‌టుడే, సోంపేట

భర్త మృతదేహానికి అంత్యక్రియలు

డోకులపాడుకు చెందిన పుక్కళ్ల రామచేంద్ర (39) కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఈయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నా ఇద్దరూ చిన్న పిల్లలు కావడంతో భార్య కుమారి అంత్యక్రియలు నిర్వహించారు. స్థానిక శ్మశానవాటికలో భర్త మృతదేహానికి మంగళవారం కుమారి చితిపెట్టారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

సదుపాయాలు లేకపోతే సహించం

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సరైన సదుపాయాలు కల్పించకపోతే సహించబోమని సీడీపీఓ పి.అరుణ హెచ్చరించారు. మందస మండలం మకరజోల కేంద్రాన్ని మంగళవారం సందర్శించి చిన్నారులతో మాట్లాడారు. సిలబస్ ప్రకారం ప్రీస్కూలు నిర్వహించాలని కార్యకర్తకు సూచించారు. మెనూ ప్రకారం ఆహారం అందివ్వాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు. కేంద్రం నిర్వహణలో సమయపాలన చూపాలన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు కేంద్రంలో ఉండాలని ఆదేశించారు.

– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

మద్యానికి దూరంగా ఉండాలి

మద్యంతో కలిగే అనర్థాలు తెలిపే అంశంపై స్థానిక యువత తీసిన వీడియో గీతం పోస్టరును మంగళవారం కాశీబుగ్గ డీఎస్పీ షేక్ షహబాజ్ అహ్మద్ ఆవిష్కరించారు. పుక్కళ్ల క్రియేషన్స్ సమర్పణలో యూట్యూబ్ ఛానెల్‌లో ఈ గీతాన్ని విడుదల చేశారు. సామాజిక చైతన్యం కలిగించే అంశాలను ప్రజలకు వివరించడంపై డీఎస్పీ అభినందించారు. పుక్కళ్ల రాజేంద్ర, వర్రి రిషి, కామరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

పంటలు కాపాడే ప్రయోగాలు

పంటలు పండించుకోవాలంటే వన్యప్రాణులు పొలాల్లోకి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. అప్పుడే కష్టానికి ఫలితం లభిస్తుంది. ఇందుకోసం రైతులు పలు ప్రయోగాలు చేస్తున్నారు. కొంత మంది పంటల స్థలాల చుట్టూ చీరలు కంచెలా ఏర్పాటు చేసుకుంటుండగా మరి కొంత మంది రైతులు వాటిని భయపెట్టేందుకు సీసాలు, డబ్బాలు, గిన్నెలతో శబ్దాలు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. శబ్దం వచ్చేలా ఏర్పాటు చేసి సీసా, ఇనుప రేకును ఈ చిత్రంలో చూడొచ్చు.

– న్యూస్‌టుడే, కంచిలి

రక్షణ గోడ నిర్మించరూ...

నారాయణబట్టి ప్రాథమిక పాఠశాలకు రక్షణ గోడ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. రహదారికి ఆనుకుని ఉండటంతో విశ్రాంతి సమయాల్లో విద్యార్థులు రోడ్డుపైకి వెళ్లకుండా ఉండేందుకు ప్రహరీ నిర్మించాలని కోరుతున్నారు. ఈ విషయం మండల విద్యాధికారి కె.చిట్టిబాబు వద్ద ప్రస్తావించగా సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ఘనంగా గ్రామదేవతల సంబరాలు

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఏఎస్ పల్లికి చెందిన ధర్మాన ఆదయ్య కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం గ్రామదేవతల సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతతో పాటు కంచమ్మ, మహాలక్ష్మి, ధనరాజతుల సమ్మ ఘటాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఎంపీపీ దేవదాస్‌రెడ్డి అమ్మ తల్లి ఘటాన్ని కాసేపు మోశారు. మధ్యాహ్నం అన్నసమారాధనకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏఎస్‌పల్లిలో అమ్మవారి ఘటాల ఊరేగింపులో ఎంపీపీ దేవదాస్ రెడ్డి

22న వేమన విగ్రహావిష్కరణ

స్వేచ్ఛావతి ఆలయంలో ప్రతినిధులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: యోగివేమన విగ్రహాన్ని ఆవిష్కరించే వేడుకలకు తొలి ఆహ్వాన పత్రాన్ని స్వేచ్ఛావతి అమ్మవారికి సమర్పించారు. ఇచ్ఛాపురం జోన్ రెడ్డిక సమాజం ఆధ్వర్యంలో కొత్త కొజ్జిరియా రెడ్డిక సామాజిక భవనం వద్ద నెలకొల్పిన విగ్రహాన్ని 22న ఆవిష్కరించేందుకు ముహూర్తం నిర్ణయించారు. ఈ మేరకు తొలుత స్వేచ్ఛావతి అమ్మవారికి మంగళవారం పూజలు చేశారు. అక్కడ నుంచి వివిధ గ్రామాల్లోని రెడ్డిక ప్రతినిధులను ఆహ్వానించేందుకు ద్విచక్రవాహనాలపై పయనమయ్యారు. పూరీ, గంజాం, శ్రీకాకుళం జిల్లాల రెడ్డిక మహాజన సభ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, రెడ్డికలకు ప్రతీక అయిన వేమన విగ్రహాన్ని నెలకొల్పినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు.

చింతామణి ఆలయానికి సాయం

అండమాన్‌లో నూతనంగా ప్రారంభం కానున్న చింతామణి అమ్మవారు ఆలయానికి కవిటి చింతామణి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చింతామణి అమ్మవారి రుణ సంఘం ద్వారా అక్కడున్న అగ్నికుల క్షత్రియ సంఘం సభ్యులకు రూ.50 వేలు వితరణ చేశారు. అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

పలాస గ్రామీణం: బొడ్డపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చైల్డ్‌లైన్ సంస్థ వారు 'బాల్య వివాహాల నిర్మూలన'పై మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు వీర్రాజు, సర్పంచి మదన్, ఢిల్లీరావు, అంగన్‌వాడీ సిబ్బంది లత, దానమ్మ పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం ఎప్పుడో..!

న్యూస్‌టుడే, కాశీబుగ్గ

కాశీబుగ్గలో నీటి పైపు లైను తరచూ మరమ్మతులకు గురవుతోంది. పెట్రోల్ బంకు నుంచి మండల పరిషత్తు కార్యాలయం సమీప గ్రామీణ నీటి సరఫరా కార్యాలయం ప్రాంతంలోని ట్యాంకు వరకు 20 ఏళ్ల కిందట వేసిన పైపు లైన్‌ను వినియోగించకుండా సుమారు 10 ఏళ్లు పాటు వదిలేశారు. దీంతో పలు చోట్ల పాడయ్యే పరిస్థితి నెలకొంది.

❖ ఈ క్రమంలో ఎలాంటి తనిఖీలు చేయకుండానే ఈ పైపు లైను ఆధారంగానే సిందూర జలసిరి పేరిట గతేడాది మేలో నీటి సరఫరాకు చర్యలు తీసుకున్నారు. వాస్తవంగా పాత పైపు లైను స్థానంలో కొత్తది ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయాల్సి ఉంది. కానీ అలా జరగలేదు. దీంతో ప్రారంభం నుంచే పలు చోట్ల లీకులు మొదలయ్యాయి.



మరమ్మతుల కోసం తీసిన గొయ్యి

❖ పాతజాతీయ రహదారి మసీదు ప్రాంతం నుంచి మండల పరిషత్తు కార్యాలయం వరకు 300 మీటర్ల పరిధిలో నెలలో ఏడు చోట్ల లీకులు బయట పడ్డాయి. దీంతో ఈ రహదారిలో ఎక్కడ చూసినా పైపు లైను మరమ్మతులకు తీసిన గోతులే దర్శనమిస్తున్నాయి.

❖ శ్రీనివాసనగర్ ప్రాంతంలో రెండు నెలలుగా లీకవుతున్న పైపులైనుకు ఆదివారం మరమ్మతులు చేయడంతో రోజంతా ఆ మార్గంలో రాకపోకలకు అంతరాయం కలిగింది. దీనిపై పలాస-కాశీబుగ్గ పుర కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్య తాత్కాలిక పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. శాశ్వత పరిష్కారానికి పైపు లైను మొత్తం మార్చాల్సి ఉందన్నారు.

మలుపు.. ప్రమాదానికి పిలుపు

కవిటి మండలం జల్లుపుట్టుగ నుంచి రాజపురం వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డులో పలు చోట్ల భారీ మలుపులున్నాయి. ఆయా చోట్ల సూచిక బోర్డులు, వేగ నియంత్రికలు లేకపోవడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఏఈ విక్రమ్‌ను వివరణ కోరగా వేగ నియంత్రికలున్నాయని, సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కాలువ గండి పూడ్చండి

శారదాపురం సమీపంలో వంశధార దేశబట్టి కాలువకు గత వరదల్లో గండి పడింది. దీంతో సిమెంటు రక్షణ గోడతో ఉన్న గట్టు సైతం కొట్టుకుపోయింది. ఇప్పటి వరకు గండి పూడ్చలేదు. గట్టు పటిష్ఠం చేయలేదు. దీంతో రక్షణ గోడ కూలిపోయే పరిస్థితి నెలకొంది. గండి పూడ్చడంతోపాటు గట్టు బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వంశధార శాఖ జేఈ రాజశేఖర్ తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

సోంపేటపై విశాఖ విజయం

ఇచ్ఛాపురంలో జరుగుతున్న అంతర్రాష్ట్ర టీ20 టోర్నమెంట్ ఉత్సాహభరితంగా సాగుతోంది. వెచ్చా జయంతి స్మారకార్థం ఇచ్ఛాపురం రాజావారి మైదానంలో మంగళవారం జరిగిన పోటీల్లో విశాఖపట్నం, సోంపేట జట్లు తలపడగా... సోంపేట నిర్ణీత 20 ఓవర్లలో 126 పరుగులకే కుప్పకూలింది. విశాఖ జట్టు 16.2 ఓవర్లలోనే నాలుగు వికెట్ల నష్టానికి 127 పరుగులు చేసి గెలిచింది. ఈ జట్టులో ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసిన అఖిల్‌కు నిర్వాహకులు ఉత్తమ ఆటగాడి జ్ఞాపిక అందించారు. కేశవరావు, దిలీప్, కృష్ణయ్య, షేక్‌మున్నా తదితరులు పాల్గొన్నారు. అంపైర్లుగా ప్రేమ్, మన్మథ, వ్యాఖ్యాతగా కృష్ణయ్య వ్యవహరించారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: సోంపేట: రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ డాక్టర్ ఎన్.దాసు కోరారు. కొర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం ఆయన అధ్యక్షతన జరిగింది. మందుల లభ్యత, పారిశుద్ధ్యం, ఇతర అంశాలపై చర్చించారు. పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు ఆమోదించారు. తహసీల్దార్ అప్పలస్వామి, వైద్యాధికారి భాస్కర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో ఐతమ్ విద్యార్థుల ప్రతిభ: టెక్కలి, న్యూస్‌టుడే: జాతీయస్థాయిలో క్వాంటమ్ సాంకేతికతపై నిర్వహించిన పోటీల్లో ఐతమ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సమస్య వివరణ విభాగంలో జాతీయ స్థాయిలోని మొదటిస్థానం దక్కించుకున్నారని డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారని పేర్కొన్నారు.

చీడపీడల నివారణకు చర్యలు

జింకిభద్ర పొలంలో టమాటా సాగులో చీడపీడల పరిశీలన

సోంపేట, న్యూస్‌టుడే: టమాటా సాగు చేస్తున్న రైతులు ఆకుమచ్చ, ఇతర తెగుళ్ల నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి సూచించారు. మంగళవారం జింకిభద్ర, బెంకిలిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పొలాల్లో నాటిన టమాటా సాగును పరిశీలించి పలు చీడపీడలు గుర్తించారు. వీటి నివారణకు చేపట్టాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు.

రైతులకు గుర్తింపు సంఖ్యతో ప్రయోజనాలు

ఇచ్ఛాపురం, ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీ (ఏపీఎఫ్ఆర్ ఐడీ) పొందడం ద్వారా ప్రభుత్వ పథకాలు చేరువ అవుతాయని, వ్యవసాయానికి సంబంధించిన ప్రయోజనాలు పొందొచ్చని ఇచ్ఛాపురం వ్యవసాయాధికారి పీపీవీ అజయ్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ నిర్దేశం మేరకు ఇచ్ఛాపురం పుర, మండల పరిధిలోని రైతులకు గుర్తింపు సంఖ్య (ఐడీ)ల నమోదు కోసం అవగాహన కల్పించారు. బెల్లుపడ రైతు సేవాకేంద్రంలో మంగళవారం నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికే 7,070 మంది నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. నమోదు కానివారు త్వరగా ఆధార్ కార్డు, బ్యాంకు పుస్తకం, భూమిపత్రాలతో సమీప రైతు సేవాకేంద్రాలను సంప్రదించాలన్నారు. వ్యవసాయానికి సంబంధించిన అన్ని పథకాలకు ఐడీ మూలంగా ఉంటుందన్నారు. ఈ మేరకు సిబ్బందికి మార్గదర్శకం చేశామని ఏవో వివరించారు.

బిలాయ్‌లో వాడబలిజ తెలుగు మహాసమ్మేళనం

సోంపేట, వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్‌లోని బిలాయ్‌లో ఈనెల 22న వాడబలిజ తెలుగు మహాసమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్ ఎం.బాబూరావు తెలిపారు. జిల్లాకు సంబంధించి తీర ప్రాంత గ్రామాల నుంచి ఉపాధి కోసం వెళ్లిన వాడబలిజ సామాజికవర్గ ప్రజలు వేల సంఖ్యలో బిలాయ్‌లో ఉంటున్నారు. వివిధ సమస్యలు, ఇతర అంశాల పరిష్కారానికి బిలాయ్ సత్నామ్ భవన్ సెక్టర్-6లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయ్ హాజరవుతున్నారని బాబూరావు తెలిపారు. ఈ మేరకు వాడబలిజ జాతీయసంఘం ప్రతినిధులు మంగళవారం ఆయనను కలిశారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొంటారని పేర్కొన్నారు.

కూటమితోనే అభివృద్ధి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని తెదేపా మండలాధ్యక్షుడు పొందల కృష్ణారావు అన్నారు. మంగళవారం రాజపురంలో రూ.50 లక్షలు, భైరాగిపుట్టుగలో రూ.1.65 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బెందాళం.అశోక్ చొరవతో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు వేస్తున్నట్లు పేర్కొన్నారు. జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు వై.బాసుదేవు ప్రధాన్, ఏఎంసీ ఛైర్మన్ మణిచంద్ర ప్రకాష్ పాల్గొన్నారు.

ఇటు నియంత్రిక.. అటు వాహనాల నిలుపుదల

పంజావీధిలో ఒకే చోట బ్యాంకు, రెండు సచివాలయాలు, ప్రాథమిక ఆదర్శపాఠశాల, వాణిజ్య సంస్థలున్నాయి. రోడ్డు అంచునే విద్యుత్తు నియంత్రిక ఉంది. ఆయా చోట్లకు వచ్చే వాహనదారులు రోడ్డుపైనే వాహనాలు నిలుపుతున్నారు. దీంతో మిగతా వాహనదారులు, బాటసారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. సమస్య పరిష్కారానికి పోలీసుల సహకారంతో చర్యలు తీసుకుంటామని కమిషనర్ రమేష్ తెలిపారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కంప్యూటర్, ప్రింటర్ వితరణ.. పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: రంగోయిలోని మోడల్ ప్రైమరీ స్కూల్‌కు అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి మచ్చ భాస్కరరావు కంప్యూటర్, ప్రింటర్‌ను మంగళవారం వితరణ చేశారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు జోగారావు పాల్గొన్నారు.

(c) eenadu

టెక్కలి

●టెక్కలి ●నరసన్నపేట ●పాతపట్నం

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి

సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, బగ్గు అర్చన

నరసన్నపేట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దిల్లీలో మంగళవారం కలిశారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోరుతూ ఇద్దరికీ విడివిడిగా వినతిపత్రాలు అందజేశారు. వంశధార కాలువల ఆధునికీకరణ, టూరిజం సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరారు. తెదేపా నియోజకవర్గ కన్వీనరు బగ్గు అర్చన పాల్గొన్నారు.

మల్లన్న హుండీ ఆదాయం లెక్కింపు

హుండీ లెక్కింపులో సిబ్బంది

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: రావివలసలోని ఎండల మల్లికార్జునస్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. మాజీ ఛైర్మన్ ఎల్ఎల్ నాయుడు, హరేరామ హరేకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో లెక్కింపు జరిగింది. 85 రోజులకుగాను రూ.2,02,540 ఆదాయం సమకూరినట్లు దేవాదాయశాఖ ఈవో గురునాథరావు తెలిపారు.

ప్రజాదర్బార్‌కు 516 అర్జీలు

సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, ఎమ్మెల్యే గోవిందరావు

పాతపట్నం, హిరమండలం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి సమక్షంలో భూ సమస్యలపై ఈ కార్యక్రమం నిర్వహించారు. ఐదు మండలాల నుంచి 516 అర్జీలు వచ్చాయి. ★ ద్విచక్ర వాహనాలను మరమ్మతులు చేసే కార్మికులకు మెరుగైన ఉపాధిని కల్పించాలని సాయిదుర్గ పెట్రోల్ అండ్ డీజిల్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోవిందరావుకు వినతిపత్రం అందజేశారు. ★ వంశధార నిర్వాసితుల పునరావాస కాలనీల్లో ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని జడ్పీటీసీ సభ్యుడు పి.బుచ్చిబాబు కోరారు.

ఘనంగా కలమట సాగర్ జన్మదిన వేడుకలు

నివగాంలో కలమట సాగర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న తెదేపా నాయకులు

కొత్తూరు, ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: నివగాం గ్రామంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. అభిమానుల మధ్య సాగర్ కేకు కోసి పంచిపెట్టారు. తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు మొదలవలస రమేశ్, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ పాల్గొన్నారు. ఎల్ఎన్‌పేటలో జిల్లా అధికార ప్రతినిధి శివ్వాల కిశోర్‌బాబు ఆధ్వర్యంలో కలమట జన్మదిన వేడుకలు నిర్వహించారు.

అస్తవ్యస్తం.. అవస్థలమయం

నిలిచిన ఆర్డీఎస్ఎస్ పనులు

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

ఇనుపరాడ్డుకు చుట్టేసిన విద్యుత్తు తీగలు

స్తంభాల దిగువ ఇదీ తీరు

వ్యవసాయ కనెక్షన్లు విడదీసి గ్రామాలకు నిరంతరం విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ (రీవాంప్‌డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం) పనులు నిలిచిపోవటంతో సర్వత్రా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో రూ.180 కోట్లతో 52 ఫీడర్లలో జరుగుతున్న పనుల్లో భాగంగా కోటబొమ్మాళి మండలంలో కొత్తపల్లి విద్యుత్తు ఉపకేంద్రం నుంచి జాతీయ రహదారిపై నారాయణపురం గ్రామం వరకు జరుగుతున్నాయి. ఈ పనులు గత కొద్దిరోజులుగా నిలిచిపోయాయి.

ప్రమాదకరంగా పనులు

కొత్తగా వేసిన స్తంభాల్లో కొన్నింటికి మాత్రమే కాంక్రీట్ వేశారు. మరో 11 స్తంభాలకు మట్టితో కప్పి వదిలేశారు. చలమయ్యపేట కూడలి నుంచి నారాయణపురం వైపు చెట్లపై అందినంత ఎత్తులో తీగలు వేలాడుతున్నాయి. నారాయణపురం పాఠశాల వీధిలో ఓ విద్యుత్తు స్తంభం వేయకుండా తీగలను ఇనుపరాడ్డుకు చుట్టేసి వెళ్లిపోయారు. మరికొన్ని ప్రదేశాల్లో పనికిరాని మొక్కలు తొలగించకుండానే స్తంభాలు ఏర్పాటు చేశారు. బమ్మిడిపేటలో అమర్చిన సింగిల్‌ఫేజ్ నియంత్రిక నుంచి ఆయిల్ లీకవుతోంది. ఎక్కడికక్కడ విద్యుత్తు తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. సరిచేయకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

రక్షణ కరవైంది..

సారవకోట, పాతపట్నం, జలుమూరు, ఒడిశా తదితర ప్రాంతాల ప్రయాణికులు, రైతులు, ప్రజలు నిత్యం రాకపోకలు చేస్తూనే ఉంటారు. కాంక్రీట్ వేయని స్తంభాల వద్ద రక్షణ కూడా లేదు. గడిచిన 15 రోజులుగా గ్రామాల్లో రాత్రి, పగలు విద్యుద్దీపాలు వెలుగుతున్నాయి. విద్యుత్తు తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. ఎప్పటికి పూర్తి చేస్తారో తెలియడం లేదు. – యుగంధర్, బమ్మిడిపేట

కొద్దిరోజుల్లో పరిష్కారం

పనులు బెంగాల్ కార్మికులు చేస్తున్నారు. అక్కడ జరుగుతున్న సర్వేలకు హాజరుకావాల్సి ఉండగా వెళ్లారు. అన్ని స్తంభాలకు పక్కాగా కాంక్రీట్ వేస్తాం. వీధి దీపాలు నిరంతరం ఎందుకు వెలుగుతున్నాయో పరిశీలిస్తాం. సదరు కార్మికులు వచ్చేందుకు ఆలస్యమైతే మరో బృందంతో పనులు పూర్తిచేస్తాం. – సత్యజగదీశ్, ఏడీ(కన్‌స్ట్రక్షన్స్), శ్రీకాకుళం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: రధజనబొడ్డపాడు పంచాయతీ సవరనీలాపురంలో చిన్న తరహా రక్షిత మంచినీటి పథకం ఉంది. మోటారు ద్వారా వచ్చే నీటిని నింపడానికి ఒకటే ట్యాంకు ఉండటంతో తాగు నీరు సరిపోవడం లేదు. **- ఉమాశంకర్, స్థానికుడు.** ★: సమస్యను సర్పంచి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. **- సంధ్య, పంచాయతీ కార్యదర్శి, రధజనబొడ్డపాడు** - న్యూస్‌టుడే, నందిగాం

?: జాతీయరహదారిపై కన్నేవలస వద్ద రోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అండర్‌పాస్ నిర్మించండి. **- శిమ్మ సోమేశ్వరరావు, కన్నేవలస** ★: సమస్యను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడికి విన్నవించాం. ఆయన ఎన్‌హెచ్ఏఐ అధికారులకు ఆదేశించారు. **-రావాడ రాజేష్‌కుమార్, సర్పంచి, కన్నేవలస** - న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

వంతెన ఇలా.. రాకపోకలెలా..?

పోలాకి మండలం ఒడిపాడు సమీపంలో పొలాలకు వెళ్లే మార్గంలో వంశధార కాలువపై నాలుగు దశాబ్దాల కిందట నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. రాకపోకలకు భయపడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. 40 ఏళ్లు దాటినా అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఈ విషయమై పీఆర్ జేఈ గోవిందరావు మాట్లాడుతూ పరిశీలించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

అంతిమయాత్రకూ ఇబ్బందులే..

ఎల్ఎన్‌పేట మండలం పెద్దకోటలోని గల శ్మశానానికి సరైన మార్గం లేకపోవడంతో పొలం గట్లపైనే శవాన్ని మోసుకెళ్తున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఆ గ్రామానికి చెందిన ముంగి అప్పలసూరి మృతి చెందడంతో మృతదేహాన్ని శ్మశానవాటికకు తీసుకెళ్లడానికి ఇబ్బందులు పడ్డామని, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రతిపాదనలు పంపించినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

పలకలు లేకపోతే ప్రమాదమే!

కోటబొమ్మాళి మండలం కొత్తపేటలో మురుగు కాలువలపై పలకలు లేకపోవడంతో చిన్నారులు ఆడుకునే సమయంలో ప్రమాదాల బారిన పడుతున్నారని గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు దుర్వాసన, దోమల బెడద తప్పడం లేదని, అధికారులు స్పందించి పలకలు అమర్చాలని కోరుతున్నారు. ఇప్పటికే గుత్తేదారులకు ఆదేశించినట్లు పీఆర్ ఏఈ అంజిత్ కుమార్ స్పష్టం చేశారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

శిథిలమైంది.. భయపెడుతోంది

నందిగాం మండలం దేవుపురం పంచాయతీ పాలవలసపేటలో ప్రాథమిక పాఠశాల భవనానికి ఆనుకుని ఉన్న పూర్వపు ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. పిల్లలు ఆ భవనంలో ఆడుకుంటున్నారని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ భవనాన్ని తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. శిథిల భవనాన్ని తొలగిస్తామని ఎంఈవో జి.నరసింహులు పేర్కొన్నారు – న్యూస్‌టుడే, నందిగాం

స్పందించండి.. తొలగించండి

కొత్తూరు మండలంలోని మెట్టూరు బిట్-1 పంచాయతీ పరిధిలోని రక్షిత తాగునీటి పథకం చుట్టూ తుప్పలు, పనికిరాని మొక్కలు పెరగడంతో అపరిశుభ్రత నెలకొంది. దీంతో పాముల బెడద పెరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు స్పందించి, చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాగర్ మాట్లాడుతూ పరిశీలించి, మొక్కలు తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

పాతపట్నం, న్యూస్‌టుడే: పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని టెక్కలి డిప్యూటీ డీఈవో పి.విలియం అన్నారు. మంగళవారం పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సూచనలు చేశారు. చేతి రాతను మెరుగు పరుచుకోవాలని, సందేహాలు నివృత్తి చేసుకుని, ఉపాధ్యాయుల సలహాలను అనుసరించాలని కోరారు. ★ పాఠశాలలో ఎస్సై కె.మధుసూదనరావు మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాలపై అవగాహన కలిగించారు. ప్రధానోపాధ్యాయులు ఎస్.వైకుంఠరావు పాల్గొన్నారు.

పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడిగా మామిడి

జలుమూరు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడిగా నరసన్నపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి మామిడి సత్యనారాయణ ఎంపికయ్యారు. ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ శీలం సమక్షంలో జిల్లా అధ్యక్షుడు సనపల అన్నాజీరావు ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ అధిష్ఠానానికి అభినందనలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కోటబొమ్మాళి: రానున్న బడ్జెట్ సమావేశాల్లో రజకులకు ఇచ్చిన హామీపై తీర్మానం చేయాలని రజకసంఘ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సాధికారిక సభ్యులు నౌపడ రామారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కోటబొమ్మాళిలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బీసీ సదస్సులో సీఎం చంద్రబాబునాయుడు రజకులను ఎస్సీల్లో చేర్చుతూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ అమలు చేయడం లేదని వెంటనే అమలు చేయాలని కోరారు.

అవగాహనతో వ్యాధి దూరం

పోలాకి, న్యూస్‌టుడే: మండలంలోని తలసముద్రం గ్రామంలో బ్రైటర్ ఫ్యూచర్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం కుష్ఠువ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ జిల్లా సమన్వయకర్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తిస్తే నివారణకు మందులు ఉన్నాయని తెలిపారు. ఈ లక్షణాలు ఉన్నవారికి ఉచితంగా తమ సంస్థ మందులు అందజేస్తుందన్నారు.

రేపు పీఎం సూర్యఘర్‌పై అవగాహన

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: పీఎం సూర్యఘర్ పథకంపై స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 12న అవగాహన కార్యక్రమం జరుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ నరసింహ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, సోలార్ వెండర్లు కార్యక్రమంలో పాల్గొని రిజిస్ట్రేషన్లు చేయాలని కోరారు.

భగవద్గీత అందరూ చదవాలి

జలుమూరు, న్యూస్‌టుడే: త్రైత సిద్ధాంత భగవద్గీత అందరూ చదవాలని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక తలసముద్రం కమిటీ సభ్యులు అన్నారు. చల్లవానిపేట, జలుమూరులో మంగళవారం ప్రచారం నిర్వహించారు. కమిటీ సభ్యులు శ్రీనివాస్, జనార్దనరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చక్రతీర్థ స్నానానికి పటిష్ఠ ఏర్పాట్లు

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: మహా శివరాత్రి సందర్భంగా శ్రీముఖలింగం శ్రీమధుకేశ్వర స్వామి చక్రతీర్థ స్నానానికి పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నట్లు తహసీల్దారు జామి ఈశ్వరమ్మ, ఆమదాలవలస సీఐ సత్యనారాయణ తెలిపారు. ఈనెల 18న ఈ కార్యక్రమం జరుగుతుందని, దానికి సంబంధించిన పారిశుద్ధ్య పనులను చేపట్టే విధంగా పంచాయతీ సిబ్బందికి సూచించాలని ఎంపీడీవో శ్రీనివాసరావును కోరారు. సరుబుజ్జిలి ఎస్సై బి.హైమావతి పాల్గొన్నారు.

శివాలయాలకు నూతనశోభ

ఎత్తురాళ్లపాడు (కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శివాలయాలు నూతనశోభను సంతరించుకుంటున్నాయి. మండలంలోని హరిశ్చంద్రపురం పంచధామక్షేత్రం, జర్జంగి ఉమాఫణీంద్ర, కోటబొమ్మాళి మల్లేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. యువత స్వచ్ఛందంగా సేవలందించేందుకు ముందుకు రావాలని ఆలయాల నిర్వాహకులు కోరుతున్నారు.

సందడిగా బల్ల పండగ

సారవకోట: సారవకోటలో రజకుల బల్ల పండగను మంగళవారం సందడిగా నిర్వహించారు. ముందుగా డప్పు, వాయిద్యాల మధ్య ముర్రాటలతో మహిళలు ప్రదర్శనగా స్వర్ణమణి గ్రామదేవత ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి చల్లదనం చేశారు. స్థానిక ఊర చెరువులో బల్లలకు పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

శివరాత్రి నుంచి యాత్రామహోత్సవం

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోటకు ఆనుకొని ఎత్తయిన కొండపై కొలువైన మండలాదీశ్వర స్వామివారి ఆలయ 63వ వార్షికోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం శివరాత్రి నుంచి మూడు రోజుల పాటు యాత్రామహోత్సవం నిర్వహిస్తారు. ఈ ఏడాది భక్తుల విరాళంతో కొండపై వినాయక మండపం, భజన చేయడానికి వీలుగా ఓ మండపం నిర్మించారు. ముఖ ద్వారం వద్ద అభివృద్ధి పనులు చేపట్టారు.

జాతీయస్థాయి పోటీల్లో ఐతమ్ విద్యార్థుల ప్రతిభ

విజేతలతో కళాశాల ప్రతినిధులు

టెక్కలి, న్యూస్‌టుడే: జాతీయస్థాయిలో క్వాంటమ్ సాంకేతికతపై నిర్వహించిన పోటీల్లో ఐతమ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సమస్య వివరణ విభాగంలో జాతీయస్థాయిలోని మొదటిస్థానం దక్కించుకున్నారని డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు తెలిపారు. బంగారు పతకంతో పాటు రూ.50 వేల పురస్కారాన్ని పొందారని చెప్పారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ చేతులమీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారని పేర్కొన్నారు.

చోరీ కేసులో ముగ్గురికి రిమాండ్ ... హిరమండలం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం దొంగతనం కేసులో ముగ్గురు నిందితులకు రిమాండ్ విధించినట్లు ఎస్సై వి.హేమంత్ కల్యాణ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 2025 డిసెంబరు నెలలో హిరమండలం మేజరు పంచాయతీ గిరిజాల వీధిలో ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు అప్పట్లో బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఆ కేసులో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని మంగళవారం కొత్తూరు కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి కె.రాణి వారికి 15 రోజులు రిమాండ్ విధించారని, అంపోలు జైలుకు తరలించినట్లు పోలీసులు చెప్పారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

జలుమూరు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యార్థులకు తర్ఫీదునివ్వాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రవిబాబు తెలిపారు. మంగళవారం లింగాలవలస, చల్లవానిపేట ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. అనంతరం మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించారు. ఎంఈవోలు మాధవరావు, ప్రసాదరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కొత్తూరు: మాతల వద్ద సోమవారం అర్ధరాత్రి ఎ.సురేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. మదనాపురం గ్రామానికి చెందిన ఈయన ఇంటికి వెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో అపస్మారకస్థితికి చేరుకున్నారు. స్థానికులు గుర్తించి క్షతగాత్రుడిని 108 వాహనంలో కొత్తూరు సామాజిక ఆసుపత్రికి, అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ పేర్కొన్నారు.

రైతులకు అందుబాటులో డ్రోన్ సేవలు

అన్నదాతలతో వ్యవసాయాధికారిణి సూర్యకుమారి

నరసన్నపేట గ్రామీణం: రైతులు పంటలకు పురుగు మందులు, ఎరువుల పిచికారీ చేసేందుకు డ్రోన్లు వినియోగిస్తే ఖర్చు, సమయం రెండూ ఆదా అవుతాయని వ్యవసాయాధికారిణి సూర్యకుమారి సూచించారు. చిక్కాలవలసలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో డ్రోన్ల ఉపయోగంపై రైతులకు అవగాహన కల్పించారు.

గిరిజన బాలురు.. మైదానంలో మెరికలు

వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

– న్యూస్‌టుడే, నందిగాం

క్రీడల్లో రాణిస్తున్న జయపురం బాలుర గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులు

నందిగాం మండలం రాంపురం పంచాయతీ జయపురం బాలుర గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులు ఆటల్లో రాణిస్తున్నారు. పాఠశాలలో మొత్తం 150 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులు తమ్మినాయుడు, వినయ్‌లు డిస్కస్‌త్రో, లాంగ్ జంప్, షార్ట్ పుట్ తదితర అథ్లెటిక్స్ ఆటల్లో జిల్లాలో రాణించి రాష్ట్ర స్థాయిలో పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటల్లో మండల స్థాయి, నియోజకవర్గ స్థాయిలో ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఇటీవల 9వ తరగతి విద్యార్థి బి.కృష్ణారావు జిల్లాలో నెట్ బాల్ పోటీల్లో రాణించి, రావులపాలెంలో ఈ నెల 27, 28 తేదీల్లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా తరపున ఆడుతున్నాడు.

రాష్ట్ర స్థాయిలో రాణిస్తా..

ఇటీవల జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో డిస్కస్‌త్రో, లాంగ్‌జంప్, షార్ట్‌పుట్‌లో ప్రథమ స్థానం సాధించాను. జిల్లాలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో రాణిస్తాను. ఇందుకు వ్యాయామోపాధ్యాయుల సహకారం తీసుకుంటాను. – సవర తమ్మినాయుడు, 10వ తరగతి

హైజంప్ అంటే ఇష్టం

నాకు హైజంప్ అంటే చాలా ఇష్టం. ఇటీవల జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో హైజంప్‌లో ప్రథమ స్థానం సాధించాను. పట్టుదలతో సాధన చేసి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పతకం సాధిస్తాను. – జన్ని వినయ్, 10వ తరగతి

సాధన చేయిస్తున్నాను

సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు విద్యార్థులను మైదానానికి తీసుకెళ్లి, వారికి నచ్చిన ఆటలో సాధన చేపిస్తున్నాను. మా పాఠశాల విద్యార్థి నెట్‌బాల్ పోటీల్లో రావులపాలెంలో జిల్లా తరపున ఆడుతున్నందుకు గర్వంగా ఉంది – వై.బసవరాజు, వ్యాయామోపాధ్యాయుడు

చీడపీడలపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

పోలాకి, పాతపట్నం, న్యూస్‌టుడే: ఈదులవలస గ్రామంలో మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి చిరంజీవి మాట్లాడుతూ ప్రస్తుతం చేపట్టిన పంటలైన మొక్కజొన్న, నువ్వులు అపరాల సాగు పరిశీలించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. విస్తరణాధికారి టి.శ్రీనివాస్ పాల్గొన్నారు. ★ రైతులు మొక్కజొన్న సాగులో విచ్చలవిడిగా ఎరువులు వాడకం మానుకోవాలని పాతపట్నం వ్యవసాయాధికారి కె.సింహాచలం అన్నారు. ఆర్.ఎల్.పురంలో రైతులకు అవగాహన చేశారు.

IN THE HONOURABLE COURT OF CIVIL JUDGE (JUNIOR DIVISION), TEKKALI
O.S. No. 23 /2025
Between:
Canara Bank, Tekkali, reptd by its Branch Manager -- Plaintiff
And
Sampthirao Sanjeevaraju, Proprietor, Sanjeeva Raju Enterprises – Defendant
To
Sampathirao Sanjeevaraju, Proprietor, Sanjveeva Raju Enterprises, Door No.5-2, Venkateswara Colony, Tekkali, Srikakulam District
NOTICE
Please take notice that the Hon'ble Court was pleased to Order Notice by way of Substituted Service of Summons to the defendant to appear before the Hon'ble Court on 13-2-2026 at 10-30 AM either in person or through an Advocate, to answer the claim in the above case, failing which, the case will be decided in your absence exparte.
By Order of the Hon'ble Court
D.V.Vivekananda
Advocate & Notary
Tekkali. Mobile No.9440436751

IN THE HONOURABLE COURT OF CIVIL JUDGE (JUNIOR DIVISION), TEKKALI
O.S. No. 21 /2025
Between:
Canara Bank, Tekkali, reptd by its Branch Manager -- Plaintiff
And
Sampthirao Sanjeevaraju, Proprietor, Sanjeeva Raju Enterprises -- Defendant
To
Sampathirao Sanjeevaraju, Proprietor, Sanjveeva Raju Enterprises, Door No.5-2, Venkateswara Colony, Tekkali, Srikakulam District
NOTICE
Please take notice that the Hon'ble Court was pleased to Order Notice by way of Substituted Service of Summons to the the defendant to appear before the Hon'ble Court on 13-2-2026 at 10-30 AM either in person or through an Advocate, to answer the claim in the above case, failing which, the case will be decided in your absence exparte.
By Order of the Hon'ble Court
D.V.Vivekananda
Advocate & Notary
Tekkali. Mobile No.9440436751

మాజీ ఎమ్మెల్యే పర్యటన

గులుమూరు గ్రామస్థులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, వైకాపా నాయకులు

హిరమండలం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం గులుమూరు, కొండరాగోలు గ్రామాల్లో ఆమె పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో వైకాపా కమిటీలు ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేశారు. సర్పంచి ఎం.చిన్నయ్య, ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: దుకాణాలు, ఆలయాల్లో విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై గణేశ్ సూచించారు. ఇటీవల పలుచోట్ల దొంగతనాలు పెరిగిపోతుండటంతో చిక్కాలవలస, కానుకుర్తివానిపేట, కుద్దాం కూడళ్లలో మంగళవారం పలు దుకాణాల్లో సీసీ కెమెరాల ఫుటేజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానిత వ్యక్తుల సంచారంపై సమాచారమివ్వాలన్నారు.

కానుకుర్తివానిపేట దుకాణంలో సీసీ ఫుటేజ్ పరిశీలిస్తున్న ఎస్సై గణేశ్

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

కేజీబీవీలో సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తున్న వెంకటేశ్

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: సైబర్ మోసాలపై విద్యార్థినులు అప్రమత్తంగా ఉంటూ కుటుంబ సభ్యులకు దీనిపై అవగాహన కల్పించాలని ఎస్ఎస్‌టీ చిగురుపల్లి వెంకటేశ్ పేర్కొన్నారు. ఎల్ఎన్‌పేట కేజీబీవీలో యూనియన్ బ్యాంక్, ఎస్ఎస్‌టీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాల్లో చిక్కుకున్నవారు 14448 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలన్నారు. హరినాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

నందిగాం, న్యూస్‌టుడే: విద్యార్థినులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యను అందించాలని ఎంపీడీవో, ఎంఈవో కుమార్ పట్నాయక్, జి.నరసింహులు పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను మంగళవారం పరిశీలించారు. బోధిస్తున్న పాఠాలు, వంట పాత్రల శుభ్రత, భోజన సదుపాయం గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో అమలు చేయాల్సిన అంశాలపై ప్రిన్సిపల్ మంజులతో చర్చించారు.



ప్రిన్సిపల్ మంజులతో మాట్లాడుతున్న ఎంపీడీవో, ఎంఈవో

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

ఇసుకతో విసుగెత్తుతున్నాం..!

రణస్థలం మండలం జేఆర్‌పురం కూడలిలో పైవంతెన నిర్మాణం జరుగుతుండటంతో ట్రాఫిక్ అంతా సర్వీసు రహదారుల్లోకి మళ్లించారు. అసలే ఇరుకు రహదారులు, నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై ఇసుక మేటలుగా పేరుకుపోవడంతో వాహనాలు జారి ప్రమాదాలకు గురవుతున్నామని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే ఇసుకను తొలగించాలని కోరుతున్నారు. గుత్తేదారు ప్రతినిధి మణికంఠ తెలియజేయగా ఇసుక వాహనాలు వెళ్లేటప్పుడు కింద పడిపోతోందని పరిశీలించి తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, రణస్థలం

• ఎస్‌వీసీ(రామలక్ష్మణ): మన శంకరవరప్రసాద్ గారు • మారుతి: సుమతీ శతకం, హనీ • కిన్నెర: విబి లవ్ • శ్రీదేవి: భర్త మహాశయులకు విజ్ఞప్తి • శ్రీకన్య: నారీ నారీ నడుమ మురారి • సూర్య: అనగనగా ఒక రాజు • సన్‌మార్క్: యుఫోరియా, 3 • సరస్వతి: ఆరెంజ్ (2010)
– న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: అక్కులపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 40 మంది విద్యార్థులకు అల్పాహారం అక్కులపేట-వేణుమ్మపేట సత్యసాయి సేవాసమితి సభ్యులు మంగళవారం పంపిణీ చేశారు. 'ఈనాడు'లో గతంలో 'సత్తువ లేకుండా సత్తా చాటేదెలా' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి పెద్దలు, సేవాసమితి సభ్యులు స్పందించి రోజూ విద్యార్థులకు అందిస్తున్నట్లు హెచ్‌ఎం జయలక్ష్మి తెలిపారు. సేవాసమితి కన్వీనర్ సూర్యారావు, జిల్లా విద్యాజ్యోతి ఇన్‌ఛార్జి జనార్దనరావు, సభ్యులు వెంకటరావు, సురేష్ పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక ప్రగతి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

గార (మొగదాలపాడు), న్యూస్‌టుడే: మహిళలు ఆర్థికంగా ఎదగడానికి స్వయం ఉపాధి అవకాశాలు ఎంతగానో తోడ్పాటు అందిస్తాయని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలం వత్సవలస పంచాయతీ మొగదాలపాడు గ్రామంలో మంగళవారం మత్స్యకార మహిళలకు స్వయం ఉపాధిపై 15 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. శిక్షణ అనంతరం నాబార్డు ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని.. స్వయం సహాయ సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాబార్డు, డీఆర్‌డీఏ, సెర్ప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జాగిలాలతో తనిఖీలు

చిలకపాలెం నుంచి పొందూరు వెళ్లే రహదారిలో మంగళవారం ఎచ్చెర్ల పోలీసులు నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సాయంతో వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి రవాణా అరికట్టేందుకు తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై జి.లక్ష్మణరావు తెలియజేశారు. – న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

మరుగున పడేశారు..!

పట్టణంలో వార్డులు : 23, జనాభా : 49 వేలపైనే, గృహాలు : దాదాపు 14 వేలు

న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

పట్టణంలో బహిరంగ మలవిసర్జన నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించాయి. ఇందులో భాగంగా సామూహిక, వ్యక్తిగత మరుగుదొడ్లు పెద్దఎత్తున నిర్మించారు. కానీ వీటి నిర్వహణ అధికారులు పట్టించుకోకపోవడంతో లక్ష్యం నీరుగారిపోతోంది.. అవి వినియోగంలో లేకపోవడం, శిథిలావస్థకు చేరడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇందుకు ఉదాహరణ ఆమదాలవలస మున్సిపాలిటీ..

వెంకయ్యపేట శివారు చెరువుగట్టుపై నిరుపయోగంగా ఉన్న సామూహిక మరుగుదొడ్లు

సమస్య ఉన్న ప్రాంతాలు

ఊసవానిపేట, గేదెలవానిపేట, పంతులపేట, పార్వతీశంపేట, తిమ్మాపురం, కృష్ణాపురం, సప్తస్వరాలు, మెట్టక్కివలస, ఐజేనాయుడుకాలనీ, వెంగళరావుకాలనీ, కద్దిరాం, బొడ్డేపల్లిపేట, వెంకయ్యపేట, లక్ష్ముడుపేట, రావికంటిపేట

పురపాలిక పరిధిలో శివారు రోడ్లు, చెరువుగట్లు బహిరంగ మల విసర్జనతో అధ్వానంగా మారాయి. ముఖ్యంగా మురికివాడలు, మరుగుదొడ్లు వినియోగం లేని ప్రాంతాల్లో తీవ్రత ఎక్కువగా ఉంది. ఆయా ప్రాంతాల ప్రజలకు సరైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో ఇదే పరిస్థితి.

ప్రధాన సమస్యలివీ..

- సామూహిక మరుగుదొడ్లు నిర్వహణ లేక పూర్తిగా దెబ్బతిన్నాయి.
- టీటీకి రన్నింగ్ వాటర్, విద్యుత్తు సదుపాయం కల్పించలేదు.
- నివాస ప్రాంతాలకు దూరంగా ఉన్నాయి. నిర్వహణ, పరిశీలన బాధ్యత ఎవరికీ పట్టలేదు.
- మట్టు పొలాలు, ముళ్లపొదలు ఉండటంతో పాములు, కుక్కలు, పందులు భయం వెంటాడుతుంది.
- ఒంటరిగా మహిళలు వెళ్లేందుకు భయపడుతున్నారు.
- పాడైపోయిన తలుపులు, లోపలి భాగాలు సరిచేయక లేదు.
- వినియోగం లేక శిథిలావస్థకు చేరుకున్నాయి.

నీరుగారిన స్వచ్ఛభారత్ లక్ష్యం

అందుబాటులోకి తెస్తాం.. స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి సమస్యను తీసుకెళ్తాం. త్వరలోనే మరమ్మతులు చేపట్టి అన్ని సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాం. – టి.రవి, పురపాలక కమిషనర్, ఆమదాలవలస

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

?: రైల్వే గేటు, వెంగళరావుకాలనీ, పాత ఆమదాలవలసలో కుక్కలు గుంపులుగా సంచరిస్తూ, వాహనాల వెంట పడుతున్నాయి. – ఎవి, స్థానికుడు ●: పరిశీలించి, చర్యలు చేపడతాం. – టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస ?: లింగాల ఎస్సీ కాలనీకి కొన్ని రోజులుగా తాగునీరు రావటం లేదు. – లక్ష్మి, స్థానికురాలు ●: రోజూ తాగునీరు అందేలా ఏర్పాట్లు చేస్తాం. – జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

కూరగాయల ధరలు

శ్రీకాకుళం రైతుబజారులో కూరగాయల నిన్నటి ధరలు (కిలో రూపాయల్లో) ● టమాటాలు 10 ● వంకాయలు 30/40 ● బెండ 44 ● పచ్చిమిర్చి 64 ● కాకర 44 ● బీర 40 ● కాలీఫ్లవర్ 20/25 ● క్యాబేజీ బుట్ట 20 ● క్యారెట్ 30 ● దొండ 38 ● బంగాళదుంపలు 20 ● ఉల్లిపాయలు 20/25 ● గోరుచిక్కుడు 46 ● ఆనప 16 ● అరటికాయ(జత) 16 ● గోల్కొండ చిక్కుడు 24 ● అల్లం 86 ● వెల్లుల్లి 140 ● బీట్‌రూట్ 30 ● క్యాప్సికమ్ 70 ● కీరదోస 46 ● పప్పుదోస 30 ● బరబటీలు 40 ● ములగ 20 – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

నమ్మండి.. శ్మశానవాటికే..

సరుబుజ్జిలి మండలం ఇప్పిలిపాలెం గ్రామంలో శ్మశానవాటికలో పిచ్చిమొక్కలు పేరుకుపోయాయి. వినియోగానికి వీల్లేకపోవడంతో దహన సంస్కారాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రహదారి పక్కనే కార్యక్రమాలు పూర్తి చేస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో ఎం.పావని వద్ద ప్రస్తావించగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.
– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

దుర్వాసన.. దోమల బెడద..

ఆమదాలవలస మండలం నెల్లిపర్తి గ్రామం పొందర వీధిలోని కాలువ వ్యర్థాలు, పనికిరాని మొక్కలతో అధ్వానంగా మారింది. దుర్వాసన, దోమల బెడద ఎక్కువైంది. అధికారులు స్పందించి వాటిని తొలగించాలని కోరుతున్నారు. ఈవోపీఆర్డీ గోపాలరావును వివరణ కోరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

పెచ్చులూడుతున్నా పట్టించుకోరా..

ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట ప్రాథమిక పాఠశాల భవనానికి పెచ్చులూడుతున్నాయి. భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడేం జరుగుతోందనని భయపడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈవో రాములు వద్ద ప్రస్తావించగా పరిశీలించి, చర్యలు చేపడతామన్నారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

తాగునీటి వెతలు తీర్చండి..!

జి.సిగడాం మండలం దేవరవలస గ్రామంలో రక్షిత మంచినీటి పథకం మరమ్మతులకు గురైంది. దీంతో తాగునీటికి అవస్థలు పడుతున్నారు గ్రామస్థులు వాపోతున్నారు. సుజలధార పథకం ద్వారా అందే నీరు సరిపోక సమీపంలోని నేల బావులు, ఇతర వనరులపై ఆధారపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఎంపీడీవో రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, జి.సిగడాం

ఎన్నాళ్లీ అసంపూర్తి పనులు

పొందూరు మండలం బురిడి కంచరాం గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మధ్యలోనే ఆపేశారు. దీంతో గ్రామస్థులు వైద్య సేవలకు దూరమయ్యారు. చిన్న సమస్యలకు కూడా మండలానికి వెళ్లాల్సిన పరిస్థితి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి, చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

లోపాలుంటే నమోదు చేయాలి

రణస్థలం, న్యూస్‌టుడే: ఉపాధి పనుల సామాజిక తనిఖీలు పక్కాగా చేయాలని ఎస్సార్పీ రాజేంద్ర అన్నారు. సామాజిక తనిఖీల బృందం, క్షేత్ర సహాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. మండలంలో రూ.29.74 కోట్ల ఉపాధి వేతనాలు, రూ.3.80 కోట్లు మెటీరియల్ పనులు జరిగాయని ఇవన్నీ సమగ్రంగా పరిశీలన చేయాలన్నారు. లోపాలుంటే నమోదు చేయాలన్నారు. ఎంపీడీవో ఈశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాదరావు, ఏపీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు కృషి

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. బలగ మెట్టు వద్ద మెడికవర్, కిమ్స్ వైద్య బృందం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సామాన్యులకు నాణ్యమైన వైద్య సేవలందించడంలో భాగంగా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్, నేత్ర, గుండె సంబంధిత, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.

సహస్ర కలశాలకు పూజలు

శ్రీకాకుళం నగరం పాలకొండ రోడ్డులోని కోదండ రామాలయంలో సుదర్శనేష్టి, లక్ష్మీనారాయణేష్టి సహిత మహా కుంభాభిషేక మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా మంగళవారం హోమం, సహస్ర కళాశాలకు పూజలు చేశారు. బుధవారం ఆలయ శిఖరంపై కుంభాభిషేకం నిర్వహించనున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.సర్వేశ్వరరావు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఈ నెల 12న పండిత సత్కారం, శాంతి కల్యాణంతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.
– న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

నులిపురుగుల నివారణపై అవగాహన

విద్యార్థులతో మాట్లాడుతున్న నైస్ ఫౌండేషన్ ప్రతినిధులు

రణస్థలం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా నైస్‌ఫౌండేషన్ ప్రతినిధులు మండలంలోని నారువ గ్రామంలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేతిగోర్లలో మట్టి లేకుండా చూసుకోవడం, మల విసర్జన తర్వాత సబ్బుతో చేతులు కడగడం, ఆరు నెలలకొకసారి నులిపురుగుల మందు వేసుకోవాలని సూచించారు. ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమనీయం..శ్రీనివాసుని కల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు, పాల్గొన్న భక్తులు

గార (కె.మత్స్యలేశం), న్యూస్‌టుడే: గార మండలం కళింగపట్నం - మత్స్యలేశం సాగరతీరంలోని మత్స్యనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం తితిదే-శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉదయం విష్ణు సహస్రనామ పారాయణం, నామ సంకీర్తన అనంతరం కోలాటం ఆడారు. అన్నప్రసాద వితరణ చేపట్టారు. సర్పంచు బుడ్డా లలిత దంపతులు కర్తలుగా వ్యవహరించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మత్స్యనారాయణస్వామిని దర్శించుకుని శ్రీనివాస కల్యాణంలో పాల్గొన్నారు. ఎంపీపీ గొండు రఘురాం, పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

పదేళ్లుగా యాతనే..

బూర్జ మండలం మామిడివలసలో మురుగు నీటి కాలువల నిర్మాణం లేకపోవడంతో గ్రామస్థులకు ఇబ్బందులు తప్పలేదు. సుమారు పదేళ్లుగా ప్రభుత్వాలు, నాయకులు, అధికారులు మారుతున్నా అవస్థలు పడుతున్నామని ప్రధాన వీధి, సాలి, ఎస్సీ వీధి వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నిల్వలు దోమలకు నిలయమై దుర్గంధభరితంగా మారింది. రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. దీనిపై ఎంపీడీవో ఆర్.తిరుపతిరావు వివరణ కోరగా పరిశీలించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బూర్జ

వ్యర్థాలు.. అనర్థాలు..!

ఆమదాలవలస మండలం వెంకయ్యపేట నుంచి కృష్ణాపురం, ఐజేనాయుడుకాలనీ, ఆమదాలవలస పట్టణానికి చేరుకునే రహదారిపై పక్కనే రాళ్లు, ఇనుప చువ్వలతో కూడిన పోగులు వేస్తున్నారు. దీంతో రాత్రివేళల్లో రాకపోకలు సాగించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై మున్సిపల్ ఏఈ జాన్సన్ వద్ద ప్రస్తావించగా రహదారి నిర్మాణానికి గుత్తేదారు మట్టి పోగులు వేస్తున్నారని, పరిశీలించి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

వరం కాలనీలో సమస్యలు కనండి..

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

శ్రీకాకుళం నగరంలోని వరం కాలనీలో ప్రజల అవసరాలకు సరిపడా మౌలిక సదుపాయాలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. ఇక్కడి సమస్యలు పరిష్కరించాల్సిన నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఏళ్ల తరబడి సౌకర్యాలకు దూరంగా ఉండాల్సి వస్తోంది.

- పారిశుద్ధ్య పనులు సైతం అంతంత మాత్రంగానే ఉన్నాయి. స్థానికులు వీధుల్లో చెత్త పడేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా తయారై దోమలతో ఇబ్బంది పడుతున్నారు.
- రహదారులు పక్కనే పేరుకుపోయిన పనికిరాని మొక్కలు ఇరువైపులా రహదారిపై చేరుతుండటంతో రాకపోకలకు ఆటంకంగా మారుతున్నా తొలగించేవారు లేరు.
- దోమల నివారణకు ఫాగింగ్ వంటి చర్యలు ఇప్పటి వరకు చేపట్టలేదు.
- అన్ని ప్రాంతాల్లాగే ఖాళీ స్థలాలను ఆక్రమించి కారుషెడ్లు, ప్రహరీలు నిర్మించేస్తున్నారు.
- కుక్కలు, పందులు స్వైర విహారం సరేసరి. వీధి దీపాల నిర్వాహణ అంతంతమాత్రమే.

సీసీ కాలువలకు నోచుకోని ఓ వీధి

కనీస సౌకర్యాలకు దూరంగా కాలనీ

కానరాని రోడ్లు, కాలువలు..

ఈ ప్రాంతంలోని పలు వీధులు సీసీ రహదారులు, కాలువలకు నోచుకోలేదు. వర్షాకాలంలో నీరు రహదారులపై నిల్వ ఉండిపోతుంది. రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. వాడుకనీరు బయటకు పోయే మార్గం ఉండటం లేదు. కొందరు ఇంటి ముందు గుంతలు తీసి మురుగునీటిని నిల్వ చేసుకోవాల్సిన దుస్థితి.

పరిష్కారానికి చర్యలు.. కాలనీలో ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. పారిశుద్ధ్య పనులు మెరుగుపరిచేలా దృష్టిసారిస్తాం. నిధుల లభ్యత ఆధారంగా పలు వీధుల్లో సీసీ రహదారులు, కాలువలు నిర్మిస్తున్నాం. మిగిలిన వీధుల్లో నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – కమలాకర్, నగరపాలక సంస్థ కమిషనర్, శ్రీకాకుళం

వైభవంగా మహాచండీ సుదర్శన యాగం

భక్తులతో స్వామివారికి అభిషేకం చేయిస్తున్న అర్చకులు

లావేరు, న్యూస్‌టుడే: శ్రీసీతా సమేత శ్రీరామచంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం మహాచండీ సహిత సుదర్శన యాగాన్ని వైభవంగా నిర్వహించారు. లోక కల్యాణార్థం, భక్తుల శ్రేయస్సును ఆకాంక్షిస్తూ గ్రామ పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. వేద పండితులు శాస్త్రోక్తంగా హోమ, గోపూజ, మండపారాధన, సూర్యనమస్కారాలు, లక్ష తులసార్చన, కుంకుమార్చన చేపట్టారు. ఆలయ అర్చకులు ఉమాశంకర్‌శర్మ పాల్గొన్నారు.

ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

జి.సిగడాం, న్యూస్‌టుడే: జి.సిగడాం మండలం గెడ్డకంచరాం గ్రామంలో సర్వే నంబరు 60తో సుమారు 66 సెంట్లు ప్రభుత్వ భూమిని బాతువ గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించుకున్నారని స్థానికులు కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. గతంలో ఈ స్థలంలో చెత్తనుంచి సంపద కేంద్రం మంజూరు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విన్నవించుకున్నారు.

మల్లన్న హుండీ ఆదాయం లెక్కింపు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: రావివలసలోని ఎండల మల్లికార్జున స్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. మాజీ ఛైర్మన్ ఎల్ఎల్ నాయుడు, హరేరామ హరేకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో లెక్కింపు జరిగింది. 85 రోజులకుగాను రూ.2,02,540 ఆదాయం సమకూరినట్లు దేవాదాయశాఖ ఈవో గురునాథరావు తెలిపారు.

పల్లెల అభివృద్ధే లక్ష్యం

జి.సిగడాం ఎస్సీ కాలనీలో సీసీ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన

జి.సిగడాం, న్యూస్‌టుడే: పల్లెల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెదేపా, భాజపా మండలాధ్యక్షులు కుమరాపు రవికుమార్, పైల విష్ణుమూర్తి అన్నారు. మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో సీసీ రహదారులకు మంగళవారం వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్తు తదితర మౌలిక సౌకర్యాలు ఏర్పాటుచేస్తామన్నారు. సర్పంచి గౌరీ, మజ్జి కన్నంనాయుడు, కోన వెంకటరావు పాల్గొన్నారు.

ప్రకృతి సాగుతో మేలు

పొలంలో పండిన ఆనపకాయను పరిశీలిస్తున్న ప్రకాశ్

రణస్థలం, న్యూస్‌టుడే: ప్రకృతి సాగు విధానంతో నేల సారం పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయ ఆర్టీఎల్ ప్రకాశ్ హితవు పలికారు. మంగళవారం కొండములగాం, తిరుపతిపాలెంలో సాగును పరిశీలించారు. ఈ పద్ధతితో నేల సారాన్ని, మనిషి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చన్నారు. వ్యవసాయ సిబ్బంది రాంబాబు, రాజు, సునీత పాల్గొన్నారు.

ఇదేనా.. ఆత్మగౌరవం..?

జి.సిగడాం మండలం దేవరవలస ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల పరిస్థితి ఇది. ఇక్కడ చదువుతున్న 160 మంది విద్యార్థుల్లో 90 మంది బాలికలే ఉన్నారు. మరుగుదొడ్ల తలుపులూడి శిథిలావస్థకి చేరుకున్నాయని దీంతో ఆరుబయటకు వెళ్లాల్సి వస్తోందని విద్యార్థినులు వాపోతున్నారు. అధికారులు స్పందించి కొత్తవి నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మండల విద్యాశాఖాధికారి అరసాడ రవి వద్ద ప్రస్తావించగా పరిష్కరిస్తామన్నారు
– న్యూస్‌టుడే, జి.సిగడాం

కళ్లద్దాలు సద్వినియోగం చేసుకోవాలి

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత కళ్లద్దాలను సద్వినియోగం చేసుకోవాలని గుత్తావల్లి పీహెచ్‌సీ నేత్ర వైద్యాధికారి బాబూరావు పేర్కొన్నారు. రొట్టవలస, పురుషోత్తపురం గ్రామాల్లో 30 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్నవారికి మంగళవారం కళ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్యాధికారులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాలు అందిస్తున్న బాబూరావు, ఉపాధ్యాయులు

ప్రభుత్వ బడులు కాపాడుకుందాం..

ప్రచార పత్రాలు ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

లావేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడులు ఉంటేనే పేద విద్యార్థులు చదువుకోవడం సాధ్యమవుతుందని ప్రధానోపాధ్యాయులు ఆర్.పూర్ణచంద్రరావు అన్నారు. పాఠశాలలో ప్రభుత్వ బడులను కాపాడుకుందాం పోస్టర్‌ను ఆవిష్కరించారు. పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలన్నారు. యూటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ గోవిందరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

(c) eenadu

కల్పవృక్ష వాహనంపై కల్పవల్లి

హనుమంత వాహనంపై ..

కల్పవృక్ష వాహన సేవలో అమ్మవారు

టీనగర్, న్యూస్‌టుడే: తితిదే ఆధ్వర్యంలోని చెన్నై టీనగర్ జీఎన్ చెట్టి రోడ్‌లోని శ్రీపద్మావతి అమ్మవారి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు భక్తుల కోరికలు తీర్చే కల్పవృక్ష వాహనంపై దర్శనమిచ్చారు. ఉదయం 11.30 నుంచి స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుంచి ఊంజల్ సేవ జరిగింది. రాత్రి 7 గంటలకు అమ్మవారు హనుమంత వాహనంపై భక్తులను కటాక్షించారు. బ్రహ్మోత్సవాలు 16 వరకు కొనసాగనున్నాయి.

ఒంటరి పోటీకి టీవీకే సిద్ధం: ఆదవ్ అర్జున

చెన్నై, న్యూస్‌టుడే: రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయడానికి టీవీకే సిద్ధంగా ఉందని ఆ పార్టీ ఎన్నికల ప్రచార నిర్వహణ ప్రధానకార్యదర్శి ఆదవ్ అర్జున తెలిపారు. పోయెస్ గార్డెన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... ప్రస్తుతం రాష్ట్రం ముఖ్యమైన సమస్యలను ఎదుర్కొంటోందని, ప్రభుత్వ ఉద్యోగావకాశాలను సృష్టించనున్నట్లు డీఎంకే తన మేనిఫెస్టోలో వెల్లడించినా అవి పూర్తిగతిలో లేదన్నారు. రాష్ట్రంలో మద్యం, గంజాయి చలామణి పెరిగిందని, విద్యాసంస్థలు, నివాస ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వాటి నిర్మూలనకు పోలీసుశాఖకు పూర్తి అధికారాలు ఇవ్వాలన్నారు. టీఎన్‌పీఎస్‌సీ పరీక్షలు సక్రమంగా జరగలేదని, బాధిత అభ్యర్థులకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 'పరాశక్తి' విడుదలై 'జన నాయగన్' థియేటర్లలోకి రాకుండా ఉండటం ద్వారా ఎవరు భాజపాతో సఖ్యతగా ఉన్నారో అర్థం కావడంలేదా అంటూ ఓ ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

మైనారిటీలకు ఏం చేశారు?

శ్వేతపత్రం విడుదల చేయాలి

అన్నామలై

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: మైనారిటీలకు డీఎంకే ప్రభుత్వం ఏం చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై తెలిపారు. తిరుప్పూర్‌లో ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ... విరుదునగర్‌లో రూ.10,242 కోట్ల విలువైన ప్రధానమంత్రి మిత్ర టెక్స్‌టైల్స్ పార్క్ ప్రాజెక్ట్ రానుందన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్‌తో ఎలాంటి విభేదాల్లేవన్నారు. అన్నింటికీ ఇప్పుడు బదులివ్వలేనని చెప్పారు. ఎన్నికలకు చాలా సమయం ఉందని, అన్ని ప్రశ్నలకు తర్వాత బదులిస్తానని తెలిపారు. మదురై ఎయిమ్స్ నిర్మాణం ఆలస్యానికి డీఎంకే ప్రభుత్వమే కారణమన్నారు. కేశవ వినాయగంతో తనకు అభిప్రాయబేధాలు లేవన్నారు.

మృగాలు మీదికొస్తున్నాయి!

- దశాబ్దకాలంగా 685 మంది మృత్యువాత
- బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

ఈనాడు-చెన్నై

పదేళ్లలో ఇలా..

దాడి చేసిన జంతువులు	మృతుల సంఖ్య
ఏనుగులు	522
అడవి దున్న	94
అడవి పంది	22
జింకలు	12
ఎలుగుబంటి	9
పులి	8
చిరుత	8
మొసలి	8
ఇతర	2

వన్యప్రాణులు, మనుషుల మధ్య జరుగుతున్న పోరాటాలు రాష్ట్రంలో ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఎప్పుడు ఏ జంతువు గ్రామాల్లోకి చొరబడుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. పశ్చిమ కనుమల్లో ఇవి ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఈ కనుమల పరిధిలోని తెన్‌కాశి, విరుదునగర్, తేని, తిరుప్పూర్, నీలగిరి, కోయంబత్తూర్ జిల్లాలతో పాటు సేలం, ధర్మపురి, కృష్ణగిరి, కన్నియాకుమరి, తిరునెల్వేలి, మదురై, ఈరోడ్ జిల్లాల్లో నమోదవుతున్నాయి. తాజా గణాంకాల ప్రకారం దశాబ్దకాలంగా 685 మంది మృత్యువాతపడ్డారు. 2025లో 43మంది మరణించారు. ఏకంగా 76.20శాతం మరణాలు ఏనుగుల దాడుల్లోనే జరిగాయి. అడవి దున్న, అడవి పందుల కారణంగా 93.13శాతం ప్రాణాలు పోయాయి. ఇక గాయపడినవారూ చాలామందే ఉన్నారు.

ఆహారం కోసమే..

❖ అడవుల నుంచి వన్యప్రాణులు జనావాసాల్లోకి అధికంగా వస్తుండటంతో అటవీశాఖ కారణాలు విశ్లేషించింది. ❖ అన్నామలై టైగర్ రిజర్వ్ చీఫ్ కన్జర్వేటర్ డి.వెంకటేష్ చెబుతున్న దాన్ని బట్టి.. అడవులకు ప్రమాదకరంగా స్థానికేతర చెట్ల ప్రభావం పెరిగింది. ఇవి ఎక్కువ విస్తీర్ణంలో పెరుగుతుండటంతో వన్యప్రాణులకు ఆహార సమస్య తలెత్తుతోంది. నీటి కొరత ఏర్పడుతోంది. ❖ ప్రత్యేకించి దిండుగల్ జిల్లాలోని అడవుల నుంచి ఏనుగులు ఆహారం కోసం బయటికొస్తున్నాయి. ఫలితంగా చుట్టుపక్కల గ్రామాల్లో నష్టం పెరుగుతోంది. ఇలా చాలా జిల్లాల్లో కనిపిస్తోంది. ❖ అడువుల్లో ఆక్రమణలు పెరగడం, తారురోడ్లు, అడవుల దగ్గర్లోని వాణిజ్య పంటల సాగులాంటివి జంతువుల్ని ప్రభావితం చేస్తున్నాయి. వాణిజ్య పంటలు వాటికి ఆహారంగా ఉన్నాయి. ❖ ఎక్కువ మరణాలు ప్రమాదవశాత్తూ చోటుచేసుకోగా.. మరి కొన్ని మానవ ప్రేరిత ప్రభావాలున్నాయన్నారు.

ప్రభావం చూపని సాంకేతికత

ప్రస్తుతం అటవీశాఖ ప్రభావిత జిల్లాల్లోని అడవుల పరిసరాల్లో ఏఐ సాంకేతికత ఉన్న కెమెరాల్ని అమర్చింది. వన్యప్రాణుల రాకను పర్యవేక్షిస్తోంది. పూర్తి ఫలితాలు రావడంలేదు. సాంకేతికత వినియోగించినా, ఆయా అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉన్న గ్రామాల్లో పహారా సిబ్బందిని నియమించినా.. దాడుల్ని అడ్డుకోవడం అటవీశాఖకు సవాలుగా మారుతోంది. ప్రభావిత గ్రామాల్లోని ప్రజలు భయంతో వణికిపోతున్నారు. కొందరు ఊర్లు వదిలే పరిస్థితి అక్కడక్కడా కనిపిస్తోంది.

ఒకటే దారి..

జంతువులు, మనుషుల మధ్య పోరాటాలు అపడానికి, మరణాల్ని నియంత్రించడానికి కేవలం ఒకే మార్గం ఉందని అటవీశాఖ పేర్కొంటోంది. స్థానిక ప్రజల సంపూర్ణ సహకారంతో ఈ పరిస్థితుల్ని కట్టడి చేయొచ్చని చెబుతున్నారు. అటవీశాఖ సూచనల్ని పాటిస్తూ ఆయా ప్రాంతాలవారు అప్రమత్తంగా ఉండాలని, కొన్ని మెలకువలు పాటించాలని వెల్లడిస్తున్నారు. ఈ మేరకు పలువురు గ్రామస్థులకు శిక్షణ ఇస్తున్నారు.

జిల్లా కార్యదర్శుల అభీష్టం మేరకే ఎన్నికల పొత్తు

ప్రేమలత

చెన్నై, న్యూస్‌టుడే: పార్టీ జిల్లా కార్యదర్శుల అభీష్టం మేరకే ఎన్నికల పొత్తు ఉంటుందని డీఎండీకే ప్రధానకార్యదర్శి ప్రేమలత తెలిపారు. అంబత్తూరులోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో డీఎండీకే ఏజెంట్ల సమాలోచన జరిగింది. ఎన్నికల వ్యూహం గురించి మాట్లాడిన తర్వాత ప్రేమలత ప్రసంగిస్తూ... రాష్ట్రవ్యాప్తంగా డీఎండీకే ఎవరితో కూటమి ఏర్పాటు చేస్తుందనే విషయంపైనే చర్చ జరుగుతోందన్నారు. పార్టీ కార్యకర్తలు, నిర్వాహకులు ఇష్టపడే కూటమితోనే పొత్తు పెట్టుకుంటామని, జిల్లా కార్యదర్శుల అభీష్టం మేరకే ఎన్నికల కూటమి ఉంటుందని స్పష్టం చేశారు. మార్చి 10వ తేదీలోపు ఎన్నికల ప్రకటన వెలువడవచ్చని, ఏప్రిల్ తొలి వారంలో ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. ఇందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

పాత్రికేయులపై ఎన్నికల బాధ్యుడి విమర్శలు

వేదికపై విరుగంబాక్కం ఎన్నికల బాధ్యుడు మారి మాట్లాడుతూ... తాను పార్టీ కోసం మూడుసార్లు జైలుకెళ్లానని, అందులో ఒకసారి పాత్రికేయుడిని కొట్టి వెళ్లానని తెలిపారు. పాత్రికేయుల వైఖరి చిరాకు తెప్పిస్తుందని, వారు తమ వైఖరి మార్చుకోకుంటే ఇంట్లోకి దూరి కొడతానంటూ ఊగిపోయారు. అక్కడే ఉన్న ప్రేమలత ఆయన వ్యాఖ్యలను ఖండించకపోవడం ప్రస్తుతం వివాదాస్పదంగా మారింది.

కష్టపడకుండా ఏదీ లభించదు

పిల్లలు తల్లిదండ్రుల నమ్మకాన్ని కాపాడాలి

కళాశాల బోధనా సిబ్బంది, విద్యార్థినులతో ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: పోటీ ప్రపంచంలో మహిళలు నిలదొక్కుకోవాలంటే ఒక డిగ్రీ ఉంటే చాలదని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. ఆల్ ఇండియా అసోసియేషన్ ఫర్ క్రిస్టియన్ హయ్యర్ ఎడ్యుకేషన్, ఉమెన్స్ క్రిస్టియన్ కాలేజ్ సంయుక్తంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమాన్ని చెన్నైలోని ఉమెన్స్ క్రిస్టియన్ కాలేజ్‌లో మంగళవారం నిర్వహించాయి. ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ... ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడానికి ముందే అందరూ ఇక్కడ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారంటూ చమత్కరించారు. ఒకేచోట పెద్ద సంఖ్యలో విద్యార్థినులను చూస్తున్నప్పుడు వారి కోసం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు స్ఫురణకు తెచ్చుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాల విద్య ముగించి ఉన్నత చదువులకు వెళ్లలేని విద్యార్థినుల పరిస్థితిని 'పుదుమై పెణ్' మార్చిందన్నారు. ఈ పథకం కింద సుమారు 8లక్షల మంది లబ్ధి పొందారని పేర్కొన్నారు.

సీఎం నోటివెంట రజనీ డైలాగ్..

విజయానికి అడ్డదారి లేదని, కఠిన శ్రమతోనే సాధించగలరని స్టాలిన్ తెలిపారు. 'కష్టపడకుండా ఏదీ లభించదు, కష్టపడకుండా లభించేది నిలవదు' అంటూ సూపర్‌స్టార్ రజనీకాంత్ ఓ సినిమాలో చెప్పిన డైలాగ్‌ను సీఎం గుర్తు చేశారు. తమ జీవితకాల పొదుపును పిల్లల చదువు కోసం ఖర్చుచేస్తున్న తల్లిదండ్రుల నమ్మకాన్ని కాపాడాలని హితవు పలికారు. మహిళలకు జ్ఞానమే నిజమైన అందమని, అది చదువు ద్వారా సాధ్యమని తెలిపారు. ఉద్యోగానికి వెళ్లినా ఆసక్తి ఉన్న రంగంలో పీహెచ్‌డీ వరకు చదవాలని సూచించారు. ఎంపీ దయానిధి మారన్, ఎమ్మెల్యేలు ఎళిలన్, ఇనిగో ఇరుదయరాజ్, పరందామన్ తదితరులు పాల్గొన్నారు.

వయోధిక దంపతులకు సన్మానం

దంపతులను సన్మానిస్తున్న సీఎం స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: వయోధిక దంపతులకు సన్మానాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. 70ఏళ్లు పూర్తయిన 2వేల మంది వయోధిక దంపతులను ఆలయాల తరఫున సన్మానించనున్నట్లు 2025-26వ ఏడాది హిందూ దేవాదాయ, ధర్మాదాయశాఖ పద్దుల్లో ప్రకటించారు. ఆ మేరకు గత ఏడాది నవంబరు 10న తిరువల్లికేణిలో 200 మంది దంపతులకు ఉప ముఖ్యమంత్రి స్టాలిన్ సన్మానించగా అదే క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 2వేల మంది దంపతులను సన్మానించారు. ప్రస్తుతం రెండో దశగా 20వేల మంది వృద్ధ దంపతులను సన్మానించేలా వేప్పేరిలో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. చెన్నై జోన్ ఆలయాలు తరఫున జరిగిన కార్యక్రమంలో 500 మంది వయోధిక దంపతులకు ధోవతి, చొక్కా, చీరలు, జాకెట్లు, పండ్లు, పసుపు, కుంకుమ, గాజులు, కుంకుమ భరణి వంటి వస్తువులు ముఖ్యమంత్రి స్టాలిన్ అందించి రాష్ట్రవ్యాప్తంగా 3వేల మంది దంపతులను సన్మానించడాన్ని ప్రారంభించారు. మంత్రి పి.కె.శేఖర్‌బాబు, కుండ్రకుడి ఆధీనం పొన్నంబల అడిగళార్, సిరవై ఆధీనం కుమరగురుభర స్వాములు, పేరూర్ ఆధీనం సంతానలింగ మరుదాచల అడిగళార్, మయిలం బొమ్మపుర ఆధీనం శివజ్ఞానబాలయ స్వాములు, వేళాంకురిచ్చి ఆధీనం సత్యజ్ఞాన మహాదేవ దేశిక పరమాచార్య స్వాములు తదితరులు పాల్గొన్నారు.

తాంబరం మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యం

డీఎంకే, అన్నాడీఎంకే కార్పొరేటర్ల వాగ్వాదం

బడ్జెట్ అంశాలను వివరిస్తున్న మేయర్ వసంతకుమారి

మామల్లపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా తాంబరం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం రసాభాసగా మారింది. మంగళవారం మేయర్ వసంతకుమారి అధ్యక్షతన సమావేశం ప్రారంభం కాగానే 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.1,447 కోట్ల బడ్జెట్ దాఖలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రూ.64.50 లక్షలతో అధునాతన మరుగుదొడ్ల నిర్మాణం కొనసాగుతోందన్నారు. కొత్తగా నాలుగు జోన్లలో రూ.5.41 కోట్లతో పార్కుల నిర్మాణం, 1, 2, 3, 5 జోన్లలో 9 చోట్ల రూ.7.92 కోట్లతో డివిజన్ కార్యాలయాలు నిర్మిస్తున్నామన్నారు. అనంతరం అన్నాడీఎంకే కార్పొరేటర్లు మాట్లాడుతూ గతేడాది ప్రకటించిన బడ్జెట్‌లో 20 శాతం పనులు కూడా జరగలేదని ఆరోపించారు. రూ.750 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు చేపడుతామని ప్రకటించారని, వాటి ప్రస్తుత స్థితి తెలియడంలేదన్నారు. తాంబరం కార్పొరేషన్ పరిధిలో ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ ఉన్నా అభివృద్ధి శూన్యమని ఆరోపిస్తూ మేయర్‌తో గొడవకు దిగారు. డీఎంకే, అన్నాడీఎంకే కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అన్నాడీఎంకే కార్పొరేటర్లు సమావేశాన్ని బహిష్కరించారు.

డీఎంకే పాలనలో ప్రాణానికి హామీ లేదు

మాట్లాడుతున్న అమ్మన్ అర్జునన్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: డీఎంకే పాలనలో ప్రాణానికి హామీ లేదని కోయంబత్తూరు ఉత్తర ఎమ్మెల్యే అమ్మన్ అర్జునన్ విమర్శించారు. కోయంబత్తూరు జిల్లా సింగానల్లూరులోని కస్టమ్స్ మైదానంలో ఓ ముఠా ప్రజలకు ఇబ్బందికరంగా మద్యం తాగినట్లు తెలిసింది. వారిని సింగానల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 56వ వార్డు అన్నాడీఎంకే కార్యదర్శి సురేశ్‌కుమార్, అమ్మా పేరవై జాయింట్ సెక్రటరీ ఈశా సెంథిల్ మందలించారు. ఆ తర్వాత సోమవారం బయటికి వెళ్తున్న సురేశ్‌కుమార్, ఈశా సెంథిల్‌ను ఆ ముఠా అడ్డుకుని వాగ్వివాదానికి దిగింది. ఆ ముఠా కత్తులతో సురేశ్‌కుమార్, ఈశా సెంథిల్‌పై దాడిచేసి పారిపోయింది. వెంటనే స్థానికులు ఇద్దరినీ కాపాడి ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. ఈ ఘటనపై సింగానల్లూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని ఆ ముఠా కోసం గాలిస్తున్నారు. కోయంబత్తూరు ఉత్తర ఎమ్మెల్యే అమ్మన్ అర్జునన్, సింగానల్లూరు ఎమ్మెల్యే జయరామన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అన్నాడీఎంకే నిర్వాహకులను మంగళవారం పరామర్శించారు. తర్వాత అమ్మన్ అర్జునన్ విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో గంజాయి చలామణి రోజురోజుకు పెరుగుతోందని, శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. నిందితులు పోలీసులకు, ప్రభుత్వానికి భయపడటంలేదని, ప్రజలు ఫిర్యాదు చేయడానికి ఎలా ధైర్యం చేస్తారని ప్రశ్నించారు.

రాహుల్ పిలుపుతో దిల్లీ వెళ్లిన డీసీసీ అధ్యక్షులు

డీఎంకే అధిష్ఠానంలో గుబులు

చెన్నై, న్యూస్‌టుడే: ఇటీవల నియమితులైన కాంగ్రెస్ జిల్లా కమిటీ అధ్యక్షులందరిని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ దిల్లీకి పిలిపించుకోవడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది డీఎంకే అధిష్ఠానంలో గుబులు పుట్టిస్తోంది. టీఎన్‌సీసీలోని 71 జిల్లాలకు కొత్త అధ్యక్షులను గతవారం ఏఐసీసీ ప్రకటించింది. నియామకాల్లో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వచ్చిన ఆరోపణల్లో ముగ్గురి నియామకాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ పిలుపు మేరకు జిల్లా కార్యదర్శులు దిల్లీ వెళ్లారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో టీవీకేతో కూటమి ఏర్పాటు చేయాలని కొందరు, అధికారంలో, ప్రభుత్వంలో భాగస్వామ్యం కావాలని మరికొందరు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో వాటిపై చర్చించడానికి, అభిప్రాయాలు కోరడానికి దిల్లీకి పిలిపించినట్లు ప్రచారం జరుగుతోంది. డీఎంకే కూటమిలోని పెద్ద పార్టీ కాంగ్రెస్ కావడంతో ఆ పార్టీలో జరుగుతున్న వ్యవహారాలను కూటమి నాయకత్వం నిశితంగా పరిశీలిస్తోంది.

నేడు కరూర్‌లో అంతర్జాతీయ చెస్ పోటీలు ప్రారంభం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్‌లో బుధవారం నుంచి అంతర్జాతీయ ఓపెన్ రేటింగ్ చెస్ పోటీలు ప్రారంభమవనున్నాయి. 15 వరకు కొనసాగనున్న పోటీల్లో భారత్‌తోపాటు అమెరికా, రష్యా తదితర పలు దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొననున్నారు. కరూర్ దళవాపాళయం ఎం.కుమారసామి ఇంజినీరింగ్ కళాశాలలో ఐదు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. అఖిల భారత దివ్యాంగుల చెస్ సమాఖ్య, కరూర్ జిల్లా దివ్యాంగుల చెస్ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగే పోటీల్లో 60 మంది దివ్యాంగులు సహా వెయ్యి మందికిపైగా పాల్గొంటున్నారు. విజేతలకు రూ.10 లక్షల బహుమతి అందించనున్నారు.

నినాదాలు చేస్తున్న దివ్యాంగులు

దివ్యాంగుల పింఛన్ పెంచాలి

సైదాపేట, న్యూస్‌టుడే: దివ్యాంగులకు అందించే నెలవారీ పింఛన్ రూ.6 వేలను పెంచాలని దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సంఘం డిమాండ్ చేసింది. చెన్నై కామరాజర్ రోడ్డులోని దివ్యాంగుల కమిషనరేట్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన జరిగింది. డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు. వారిని పోలీసులు అరెస్టు చేశారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. దివ్యాంగుల పింఛన్ రూ.10 వేలకు పెంచాలని తెలిపారు. మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందించాలని డిమాండ్ చేశారు.

డీఎంకే పాలనలో క్షీణించిన శాంతిభద్రతలు

నటి కస్తూరి

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: డీఎంకే పాలనలో మాదకద్రవ్యాల చలామణి పెరిగిందని, మహిళల భద్రత క్షీణించిందని నటి కస్తూరి ఆరోపించారు. కోయంబత్తూరు విమానాశ్రయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. డీఎంకే ప్రభుత్వం ప్రజలను మద్యపానప్రియులుగా మార్చేసిందని విమర్శించారు. కమల్‌హాసన్ ప్రసంగంలో త్యాగబ్రహ్మను అవమానించారని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన, తిరుప్పరంకుండ్రం సమస్య తదితరవాటిపై విజయ్ గొంతు విప్పలేదని విమర్శించారు.

12 నుంచి 15 వరకు పుదుచ్చేరి చలనచిత్రోత్సవాలు

లోగో ఆవిష్కరిస్తున్న సీఎం రంగసామి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి చలనచిత్రోత్సవాలు 12 నుంచి 15 వరకు నాలుగు వేర్వేరు ప్రదేశాల్లో జరగనున్నాయి. ఇందుకు సంబంధించి లోగో ఆవిష్కరణ మంగళవారం శాసనసభలోని సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి రంగసామి విడుదల చేశారు. జిగర్తాండ డబుల్ ఎక్స్, కడల్‌కన్ని చిత్రాలకు ఉత్తమ సినిమా పురస్కారం అందజేయనున్నట్లు ప్రకటించారు.

డిమాండ్ల సాధనకు రెవెన్యూ సిబ్బంది రాస్తారోకో

తిరుచ్చిలో రాస్తారోకో చేస్తున్న రెవెన్యూ సంఘాల సభ్యులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డిమాండ్లు నెరవేర్చాలని రెవెన్యూ సంఘాల సమాఖ్య తరఫున మంగళవారం తిరుచ్చి కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో జరిగింది. సర్వే శాఖ సిబ్బందికి మెరుగైన జీతాలు అందించాలని, గ్రామ సహాయకులు సర్వీసులో ఉండగా మరణిస్తే వారసులకు వారి విద్యార్హతల ఆధారంగా ఉద్యోగం కల్పించాలని రాస్తారోకో చేశారు. రెవెన్యూ సంఘాల సమాఖ్య సమన్వయకర్తలు ప్రేమ్‌కుమార్, విట్టుసెల్వం, అయ్యనార్ తదితరులు పాల్గొన్నారు. వారితో పోలీసులు జరిపిన చర్చలు విఫలం కావడంతో 200మందిని అరెస్ట్ చేసి తీసుకెళ్లారు.

కోయంబత్తూరు: కోయంబత్తూరు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రెవెన్యూ శాఖ సంఘాల సమాఖ్య తరఫున 80 మందికి పైగా మంగళవారం నిరసన తెలిపారు. పోలీసులు అక్కడికి చేరుకుని వారితో చర్చించడంతో నిరసన విరమించుకున్నారు.

కోవైలో.. →

పీఎంకేను కూటమిలో చేర్చుకోవడంపై నిర్ణయం సీఎందే

సెల్వ పెరుంతగై

చెన్నై, న్యూస్‌టుడే: పీఎంకేను డీఎంకే కూటమిలో చేర్చుకోవడంపై నిర్ణయం ముఖ్యమంత్రిదేనని, అందులో కాంగ్రెస్ జోక్యం చేసుకోదని టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై తెలిపారు. చెన్నై విమానాశ్రయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. డీఎంకే అధిష్ఠానంతో కూటమి చర్చలు కొనసాగుతున్నాయని, ఎలాంటి సాగదీత లేదన్నారు. డీఎంకే-కాంగ్రెస్ కూటమిపై ఎడప్పాడి పళనిస్వామికి బెంగ ఉందని, ఆయన అన్నాడీఎంకే చేజారిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలని పేర్కొన్నారు. భాజపా ఆక్టోపస్ వంటిదని, అన్ని పార్టీలను మింగుతోందని తెలిపారు. తర్వాత మింగబోయేది అన్నాడీఎంకేనని, ఇప్పటికే ముప్పావు భాగం మింగేసిందని విమర్శించారు. ఇకనైనా ఎడప్పాడి పళనిసామి అప్రమత్తమై పార్టీని కాపాడుకోవాలన్నారు. కేంద్రంలోని భాజపా పాలనకు వ్యతిరేకంగా 18న డీఎంకే కూటమి పార్టీలు ఆందోళనలు చేయనున్నాయని, అందరూ ఐక్యతగా ఉన్నామని తెలిపారు. పార్లమెంట్‌లోనే ప్రజాస్వామ్యం పురుడు పోసుకుంటోందని, అక్కడ చర్చలకు అనుమతించాలని కోరారు.

అయ్యా చుట్టూ ద్రోహులున్నారు: అన్బుమణి

ప్రతిజ్ఞ చేస్తున్న అన్బుమణి తదితరులు

సైదాపేట, న్యూస్‌టుడే: అయ్యా(రామదాస్) చుట్టూ ద్రోహులున్నారని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ తెలిపారు. అన్బుమణి తరఫున పీఎంకే రాష్ట్ర యువజన విభాగ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఇందులో పలు తీర్మానాలు ఆమోదించారు. అందరికీ ఉచిత, నాణ్యమైన విద్య అందించటం; సంఘవిద్రోహ చర్యలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించటం; తమిళ భాష, సంస్కృతి, సంప్రదాయం, నాగరికతను కాపాడటం; అందరికీ ఉచిత, మెరుగైన వైద్యం; వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం; ఉపాధి అవకాశాలు సృష్టించటం; అవినీతి లేని పాలన అందించడం తదితర పది తీర్మానాలు ఆమోదించారు. అన్బుమణి మాట్లాడుతూ.. రామదాస్ చుట్టూ ద్రోహులు ఉన్నారని, అందులో పెద్ద ద్రోహి జీకే మణి అని తెలిపారు. డీఎంకే కారణంగానే పీఎంకేలో సమస్యలు వచ్చాయని ఆరోపించారు. మంత్రి ఏవీ వేలుకు డబ్బులు పంచేందుకే 47 నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించారన్నారు.

బర్డ్‌ఫ్లూ నియంత్రణలో ఉంది

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో సరిగా ఉడికించని గుడ్లు తినొద్దని ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ సూచించారు. చెన్నై ఓమందూర్ ప్రభుత్వ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో రూ.8 కోట్లతో ఏర్పాటు చేసిన కార్డియాక్ క్యాథ్ ల్యాబ్‌ను మంగళవారం మంత్రి ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... డీఎంకే పాలనలోకి వచ్చిన తర్వాత గిండి సెంటినరీ ఆస్పత్రిలో రెండు కార్డియాక్ క్యాథ్ ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. సేలం, మదురై ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా ఇదే తరహా ల్యాబ్‌లు ప్రారంభించామన్నారు. బర్డ్‌ఫ్లూకు సంబంధించి అన్ని రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం నోటీసులు పంపిందన్నారు. చనిపోయిన కోళ్లను వండుకొని తినకూడదన్నారు. రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ నియంత్రణలో ఉందన్నారు. మనుషులెవరికీ ఇప్పటి వరకు సోకినట్లు నిర్ధారణ కాలేదని చెప్పారు.

ల్యాబ్‌ను పరిశీలిస్తున్న మంత్రి మా.సుబ్రమణియన్

(c) eenadu

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నంగనల్లూరు, రాయపురం ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం కలగనుందని విద్యుత్తు శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ● **రెడ్‌హిల్స్:** తిరువళ్లూర్ సమీపం పేరంబాక్కంలోని సబ్ స్టేషన్లో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేరంబాక్కం, కళాంబాక్కం, కొండంజేరి, నరసింగపురం, లక్ష్మీవిలాసపురం, ఓఎం మంగళం, శివపురం, ఎరైయామంగళం, మప్పేడు, కీళచ్చేరి, ఇరుంళంజేరి, కొడైయూరు తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదు. ● **కాంచీపురం:** కాంచీపురం సమీపం శిరుకావేరిపాక్కం, వైట్‌గేట్, అరియ పెరుంబాక్కం విద్యుత్తు ఉప కేంద్రాల్లో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కీళ్అంబి, పల్లఅంబి, ఆటోనగర్, ఆరియపెరుంబాక్కం, కూరం, చెంబరంబాక్కం, పుదుపాక్కం, పెరియకరుంబూర్, చిత్తేరిమేడు తదితర ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదు.

హోటల్ సిబ్బందిపై దాడి చేసిన హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా కాంచీకోయిల్ పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మోహన్‌కుమార్ సోమవారం రాత్రి గస్తీ నిర్వహించారు. అప్పుడు సురేష్ అనే వ్యక్తి నడుపుతున్న ఫాస్ట్‌ఫుడ్ హోటల్ తెరచి ఉంది. అందులో ముగ్గురికి పైగా ఉత్తరాది రాష్ట్రానికి చెందిన వారు పనిచేస్తున్నారు. మోహన్‌కుమార్ అక్కడకెళ్లి హోటల్ మూసేయాలని బెదిరించి అక్కడి వస్తువులను ధ్వంసం చేశారు. సిబ్బందిని దుర్భాషలాడి దాడికి పాల్పడ్డారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో జిల్లా ఎస్పీ సుజాత దర్యాప్తునకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో మోహన్‌కుమార్‌ను సస్పెండ్ చేశారు.

హోటల్‌లో సిబ్బందిని బెదిరిస్తున్న హెచ్‌సీ మోహన్‌కుమార్

తిరుమయిలై స్టేషనుకు చేరుకున్న టీబీఎం 'ఈగల్' వద్ద అధికారులు

తిరుమయిలై వరకు అప్‌లైన్ మెట్రో భూగర్భ పనులు పూర్తి

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ పనుల్లో పూందమల్లి-లైట్‌హౌస్ మార్గంలో తిరుమయిలై వరకు టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీఎం) 'ఈగల్' భూగర్భంలో అప్‌లైన్‌ను విజయవంతంగా పూర్తిచేసింది. లైట్‌హౌస్ నుంచి తిరుమయిలై స్టేషను వరకు భూగర్భ పనుల కోసం ఈగల్, ఫ్లెమింగో టీబీఎంలను 2024 జనవరిలో రంగంలోకి దించారు. ఈగల్ 9వ తేదీ తిరుమయిలై వరకు విజయవంతంగా తవ్వకాలు జరిపిందని సీఎంఆర్ఎల్ సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. తిరుమయిలైకి చేరిన 'ఈగల్'ను ప్రాజెక్ట్స్ డైరెక్టర్ టి.అర్జునన్ తదితరులు పరిశీలించారు.

చెన్నైలో స్పీడ్ పోస్ట్ 48 సేవలు

ప్రారంభించనున్న తపాలా శాఖ

– న్యూస్‌టుడే, వడపళని

తపాలా వినియోగదారులకు వేగవంతమైన, నమ్మదగిన డెలివరీ అందించేందుకు తపాలా శాఖ (ఇండియా పోస్ట్) చెన్నైలో 'స్పీడ్ పోస్ట్ 48' సేవలను ప్రారంభించనుంది. దీంతో పాటు కొత్త సేవలు కూడా అందుబాటులోకి రానున్నాయి. దేశవ్యాప్తంగా బలోపేతమైన వ్యవస్థను కలిగి ఉన్న తపాలా శాఖ ఇ-కామర్స్, లాజిస్టిక్స్ రంగానికి కూడా సేవలందించడానికి సరికొత్త ప్రణాళికలతో ముందుకొచ్చింది. వినియోగదారులు బుక్ చేసుకున్న తేదీ నుంచి 24 గంటలు లేదా 48 గంటల్లోపు డెలివరీ చేస్తామని ఆ శాఖ హామీ ఇస్తోంది. బుకింగ్, డెలివరీ సౌకర్యాలు చెన్నైలోని 97 తపాలా కార్యాలయాలలో అందుబాటులోకి రానున్నాయి.

చెన్నైలోని జనరల్ పోస్టాఫీస్

ఆరు మెట్రో నగరాల్లో..

చెన్నై, కోల్‌కతా, బెంగళూరులతో పాటు ఆరు మెట్రో నగరాల్లో ఈ సేవలను ప్రవేశపెడుతున్నట్లు తపాలా శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ నెలలో అధికారికంగా ప్రారంభం కానున్న రెండు రకాల సేవలు చెన్నైలో ప్రయోగాత్మకంగా అమలు కానున్నాయని, డెలివరీలు ఇ-కామర్స్ ప్లాట్‌ఫారాల మాదిరిగానే వన్ టైమ్ పాస్‌వర్డ్ పద్ధతితో కూడి ఉంటాయని, రెండు సేవలను ఎంచుకునే వినియోగదారులకు పోర్టల్, టెక్స్ట్ మెసేజ్ హెచ్చరికల ద్వారా సమాచారాన్ని తెలుసుకునే వీలుంటుందని, చెప్పిన తేదీకి పార్సిల్ డెలివరీ కాకుంటే వాపసు పొందవచ్చని, టారిఫ్‌లను క్రమబద్ధీకరిస్తున్నామని అధికారులు చెప్పారు.

కౌంటర్ పనివేళలు పొడిగింపు

చెన్నైలోని జనరల్ పోస్టాఫీస్(జీపీవో)లో రోజులో దాదాపు 40వేల స్పీడ్ పోస్టులు బుక్ అవుతుంటాయని చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ స్వాతి మధురిమ పేర్కొన్నారు. జనవరిలో చెన్నై జీపీవోలో స్పీడ్ పోస్ట్ 24, స్పీడ్ పోస్ట్ 48 సర్వీసుల కోసం దాదాపు 1,420 పార్సిళ్లు డెలివరీ చేశామన్నారు. ప్రయోగాత్మకంగా కౌంటర్ పనివేళలు ఉదయం 10 నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు పొడిగించామని, రాత్రిపూట కార్యకలాపాల వల్ల రోజువారీ పోస్టల్ లావాదేవీలు కూడా 400 వరకు పెరిగాయని పేర్కొన్నారు.

జిల్లాల్లోనూ సేవలు విస్తరించాలి

తపాలా శాఖ చేపట్టనున్న కొత్త చర్యలను పలువురు స్వాగతిస్తున్నారు. చెన్నై మహానగరంలోని తిరునింద్రవూర్ లాంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు కూడా నగర పిన్‌కోడ్లను విస్తరించాలన్నారు. తిరునింద్రవూర్‌కు చెందిన వినియోగదారులు తక్కువ టారిఫ్‌తో స్పీడ్ పోస్ట్ ద్వారా పార్సిళ్లు బుక్ చేసుకోవడానికి దూరాలకు వెళ్లాల్సి వస్తోందని, పొరుగు జిల్లాల్లోని అన్ని తపాలా కార్యాలయాలకు ఇలాంటి సేవలు విస్తరించాలని, ప్రయివేటు సేవలతో పోటీ పడేందుకు పట్టాభిరాం లాంటి ప్రాంతాల్లో తపాలా కార్యాలయాల్లో కౌంటర్ల పనివేళలను పొడిగించాలని కోరుతున్నారు.

హిందూ వ్యతిరేకులను ఓడిస్తాం

● కాడేశ్వర సుబ్రహ్మణ్యం

గిండి, న్యూస్‌టుడే: రానున్న శాసనసభలో హిందూ వ్యతిరేకులను ఓడిస్తామని హిందూ మున్నని రాష్ట్ర అధ్యక్షుడు కాడేశ్వర సుబ్రహ్మణ్యం తెలిపారు. తిరుప్పూరులో సోమవారం జరిగిన హిందూ మున్నని సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. తిరుప్పూరు జిల్లా ఈట్టి వీరంపాలయంలోని కుమరన్ కుండ్రు ఆలయాన్ని రెవెన్యూ శాఖ తొలగించిందని, ఇందుకు నిరసనగా ఈనెల 19వ తేదీ కొండత్తు కాళియమ్మన్ ఆలయంలో పూజలు చేసి ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. మురుగన్ విగ్రహాన్ని తొలగించిన చోటే తిరిగి ప్రతిష్ఠించాలని, రానున్న ఎన్నికలలో హిందూ వ్యతిరేకులను ఓడించడానికి తగిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

ఆన్‌లైన్‌లో ఉచిత ల్యాప్‌టాప్‌ల విక్రయం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందజేస్తున్నారు. అయితే ప్రభుత్వం అందజేస్తున్న ల్యాప్‌టాప్‌లను కొందరు విద్యార్థులు ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. విరుదాచలం ప్రాంతంలో విద్యార్థులు తక్కువ ధరకు ఆన్‌లైన్‌లో ల్యాప్‌టాప్‌లను విక్రయిస్తున్నారు. ఇటీవల ఫేస్‌బుక్‌లోనూ రూ.12 నుంచి రూ.18 వేల వరకు అమ్మకాలు జరిగాయి. వాటిపై ముఖ్యమంత్రి స్టాలిన్ చిత్రం కూడా ఉంది.

ముఖ్యమంత్రి చిత్రమున్న ల్యాప్‌టాప్

కరుణానిధి ట్రస్టు తరఫున 8 మందికి సాయం

చెన్నై, న్యూస్‌టుడే: కలైజ్ఞర్ కరుణానిధి ట్రస్టు తరఫున 8 మందికి ఈ నెల ఆర్థిక సాయాన్ని డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ అందజేశారు. కలైజ్ఞర్ కరుణానిధి ట్రస్టు తరఫున ఆర్థిక, వైద్య, విద్య అవసరాలు ఉన్నవారిలో ప్రతి నెలా 8 మందిని ఎంపిక చేసి వారికి రూ.25వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఆ మేరకు ఫిబ్రవరి నెల ఆర్థిక సాయం రూ.2లక్షలను మంగళవారం స్టాలిన్ అందజేశారు. వాటిని మదురై జిల్లా తత్తనేరికి చెందిన కలైసెల్వి, తేని జిల్లా ఉత్తమపాళైయానికి చెందిన సరస్వతి, దిండుగల్ జిల్లా మడపాళైకి చెందిన తమిళ్‌సెల్వి, రామనాథపురం జిల్లా లాంధైకి చెందిన గణేశన్, విరుదునగర్ జిల్లా అరుప్పుక్కోట్టైకి చెందిన ముత్తుసామి, తెన్‌కాశి జిల్లా కీళపావూర్‌కు చెందిన పేచ్చిముత్తు, తూత్తుకుడి జిల్లా ఉడన్‌కుడికి చెందిన సాహుల్ హమీద్, కన్నియాకుమరి జిల్లా మణవాళకురిచ్చికి చెందిన సాహుల్ హమీద్‌లకు రూ.25వేల చొప్పున అందజేయనున్నారు. వాటిని తపాలా ద్వారా డీడీగా పంపనున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది.

మామల్లపురంలో బయటపడిన పురాతన రాతి పునాది

మామల్లపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా మామల్లపురంలో బీచ్ టెంపుల్‌కు దక్షిణంగా 200 మీటర్ల దూరంలో ఇసుకలో కూరుకుపోయిన ఓ చిన్న రాతి గుట్ట గత నెల 29వ తేదీ బయటపడింది. ప్రస్తుతం సముద్రపు కోత పెరగడంతో చాలాఏళ్ల క్రితం పూడిపోయిన రాతిగుట్ట వెలుగుచూసింది. దీని ఉపరితలం తూర్పు-పడమర, ఉత్తర-దక్షిణ దిశగా మెట్ల రూపంలో చెక్కి ఉంది. పురావస్తు శాస్త్రవేత్తల బృందం ఐదో తేదీ మెట్లను కొలిచింది. ఈనెల 7న పురావస్తుశాఖ చెన్నై సర్కిల్ సూపరింటెండెంట్ సుశాంత్ కుమార్, ఇతర అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించి మాట్లాడారు. ఇప్పుడు బయటపడిన రాయి సునామీ సమయంలో బయటకు వచ్చినట్లు తాము భావిస్తున్నామని, రాతిపై చెక్కినవి మెట్లు కాదని, చిన్న ఆలయాన్ని నిర్మించే ప్రయత్నంలో పునాది వేయడానికి చెక్కారని తెలిపారు.

వెలుగుచూసిన రాయి

13న వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై మెరీనా బీచ్‌లోని వివేకానంద హౌస్ ఎదురుగా ఈ నెల 13వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం(సీఐఎస్ఎఫ్) తరఫున 'వందే మాతరం కోస్టల్ సైక్లోథాన్' సాంస్కృతిక ప్రదర్శన జరుగనుంది. సీఐఎస్ఎఫ్ దక్షిణ ప్రాంత ఇన్‌స్పెక్టర్ జనరల్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని సీఐఎస్ఎఫ్ ఓ ప్రకటనలో తెలిపింది.

ఎన్ఐటీతో 'ఎన్ఎల్‌సీఐఎల్' ఒప్పందం

వడపళని, న్యూస్‌టుడే: అనువర్తిత పరిశోధన, సాంకేతిక అభివృద్ధిలో పరిశ్రమల నుంచి విద్యా సహకారాన్ని బలోపేతం చేసేందుకు 'డెవలప్‌మెంట్ ఆఫ్ న్యూ మెటీరియల్ ఫర్ బకెట్ వీల్ టీత్ అండ్ ఇట్స్ లైఫ్ ఇంప్రూవ్‌మెంట్' ప్రాజెక్టు కోసం నేషనల్ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్(ఎన్ఎల్‌సీఐఎల్) తిరుచ్చిరాపల్లిలోని 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటీ)'తో సోమవారం ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఎన్ఎల్‌సీ ఇన్‌హౌస్ ఆర్ అండ్ డీ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సీనియర్ అధికారులు, ఎన్ఐటీ ఉన్నత ప్రతినిధులు పాల్గొన్నారు. రెండేళ్లపాటు జరుగనున్న ప్రాజెక్టు వ్యయం రూ.50.73 లక్షలు. ఈ సందర్భంగా ఎన్ఎల్‌సీ ప్రసన్న కుమార్ మోటుపల్లి మాట్లాడుతూ.. జాతి నిర్మాణంలో పరిశోధన, అభివృద్ధి కీలకపాత్ర పోషిస్తాయని, ఆపరేషనల్ ఎక్సలెన్స్‌ను సాధించడంలో ఆర్ అండ్ డీ ఆవిష్కరణలు కీలకమైనవని పేర్కొన్నారు.

ఒప్పంద పత్రాలతో ఇరు సంస్థల ఉన్నత ప్రతినిధులు

మార్చి 28న భారత్ గౌరవ్ తీర్థయాత్ర

వడపళని, న్యూస్‌టుడే: రాష్ట్రం నుంచి ఉత్తర భారతంలోని ఆధ్యాత్మిక ప్రదేశాల పర్యటనకు 'భారత్ గౌరవ్' పర్యాటక రైలు మార్చి 28న బయలుదేరనుంది. రైల్వే, ప్రయివేటు టూర్ ఆపరేటర్లు ఈ యాత్రను నిర్వహిస్తున్నారు. కోయంబత్తూరులో బయలుదేరే రైలు దిండిగల్లు, తిరుచ్చిరాపల్లి, విరుదాచలం, విళుపురం, చెన్నై ఎగ్మోర్ స్టేషను మీదుగా వెళ్తుంది. 11 రోజులపాటు జరిగే తీర్థ యాత్రలో వారణాసి, అయోధ్య, నైమిశారణ్య, మధుర, బృందావన్, హరిద్వార్, దేవ్‌ప్రయాగ్, జోషిమఠ్ వంటి ప్రదేశాలు సందర్శించవచ్చు. రైలు ప్రయాణం, బస, భోజనం, ఆయా ప్రదేశాల్లో రవాణా సదుపాయాలకు ఒకరికి ఏసీ త్రీటైర్ బోగీలో సుమారుగా రూ.45,950 ఛార్జీగా వసూలు చేస్తున్నారు. యాత్ర నిర్వాహకుల ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

'తిసై కాట్టుం ద్రావిడం' మహానాడుకు సీఎంకి ఆహ్వానం

చెన్నై, న్యూస్‌టుడే: 'తిసై కాట్టుం ద్రావిడం' మహానాడుకు విచ్చేయాలంటూ ముఖ్యమంత్రి స్టాలిన్‌కు ద్రావిడ తమిళర్ కట్చి తరఫున ఆహ్వానపత్రిక అందింది. ద్రావిడ తమిళర్ కట్చి ఆధ్వర్యంలో కోయంబత్తూర్‌లో ఈ నెల 15న 'తిసై కాట్టుం ద్రావిడం' పేరిట రాజకీయ మహానాడు జరగనుంది. ఈ నేపథ్యంలో తేనాంపేటలోని అన్నా అరివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ఆ పార్టీ అధ్యక్షుడు వెణ్మణి కలిసి మహానాడుకు విచ్చేయాలని కోరుతూ ఆహ్వానపత్రిక అందజేశారు. వెంట పార్టీ రాష్ట్ర సంయుక్త ప్రధాన కార్యదర్శి ఈరోడు పొన్నుసామి, కార్యదర్శి పేరరివాళన్, డీఎంకే వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి తదితరులు ఉన్నారు.

స్టాలిన్‌కు ఆహ్వానపత్రిక అందిస్తున్న వెణ్మణి

మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు రూ.10,354.14 కోట్లు విడుదల

కేంద్ర మంత్రి తోఖాన్ సాహు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నైలో మూడు వేర్వేరు మార్గాల్లో జరుగుతున్న మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ పనులు దాదాపు 49శాతం పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు కోసం కేంద్రం ఇప్పటివరకు రూ.10,354.15 కోట్ల నిధులు విడుదల చేసిందని కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి తోఖాన్ సాహు పేర్కొన్నారు. రాజ్యసభలో ఇటీవల డీఎంకే ఎంపీ రాజాతి అలియాస్ సల్మా ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం తన వంతు వాటాగా ఇవ్వాల్సిన రూ.9,500 కోట్ల విడుదలపై ప్రశ్నించారు. ఇందుకు కేంద్ర మంత్రి బదులిస్తూ.. సీఎంఆర్ఎల్ పేర్కొన్న అవసరాల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు నిధులు విడుదల చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్రం 2024 అక్టోబరులో ప్రాజెక్టు మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు రూ.10,354.15 కోట్లు విడుదల చేసిందని, సీఎంఆర్ఎల్ నిధులకు ఎలాంటి పెండింగులు లేవని వివరించారు.

'వాప్‌కాస్ లిమిటెడ్'కు రెండు కీలక ప్రాజెక్టులు

వడపళని, న్యూస్‌టుడే: కొడైకానల్‌లో 'హై ఆల్టిట్యూడ్ రోప్‌వే ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్(హెచ్ఏఆర్‌టీఎస్)', మామల్లపురంలో 'కేబుల్ ప్రొపెల్డ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్(సీపీటీఎస్) నిర్మాణాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు అందించేందుకు చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్(సీఎంఆర్ఎల్), తమిళనాడు పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (టిడ్కో) అనుబంధ సంస్థ అయిన 'చెన్నై మెట్రో అస్సెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్(సీఎంఏఎంఎల్)' న్యూదిల్లీలోని 'వాప్‌కాస్ లిమిటెడ్' సంస్థకు సోమవారం బాధ్యతలు అప్పగించింది. కొడైక్కానల్ ప్రాజెక్టుకు రూ.78.28 లక్షలు, మామల్లపురం ప్రాజెక్టుకు రూ.71.93 లక్షలతో సంస్థను నియమించింది. రెండు ప్రాజెక్టుల సమగ్ర నివేదికను సమర్పించేందుకు 120 రోజుల గడువు ఇచ్చింది. సీఎంఏఎంఎల్ ఛైర్మన్ ఎంఏ సిద్ధిక్, వాప్‌కాస్ లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజరు ఎన్.రామన్‌లు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. సీఎంఏఎంఎల్ సీఈవో శ్వేతా సుమన్ తదితరులు హాజరయ్యారు.

ఒప్పంద పత్రాలతో శ్వేతా సుమన్, ఎన్.రామన్ తదితరులు

ఏప్రిల్ రెండోవారంలో శాసనసభ ఎన్నికలు?

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్ర శాసనసభకు ఏప్రిల్ రెండో వారంలో ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ సన్నాహాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమబెంగాల్, అసోమ్ శాసనసభలకు ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో డీఎంకే ప్రభుత్వ హయాం మే 10కి పూర్తికానుంది. దానికి ముందుగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉండటంతో ఈ నెలాఖరు లేదా మార్చిలో నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. డిప్యూటీ ఎలక్షన్ కమిషనరు భానుప్రకాశ్ బుధవారం చెన్నై చేరుకుని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమాలోచన నిర్వహించనున్నారు. పోలింగ్ బూత్‌లు, ఓటర్ల సంఖ్యపై సమీక్షించనున్నారు. 5 రాష్ట్రాల శాసనసభ ఎన్నికలను పలు దశలుగా నిర్వహించాలని నిర్ణయించిన ఎన్నికల కమిషన్ రెండో దశలో తమిళనాడుకు పోలింగ్ నిర్వహించనుందని సమాచారం. ఏప్రిల్ 2వ వారంలో, ముఖ్యంగా ఏప్రిల్ 13న ఒకే విడతగా ఈ ఎన్నికలు జరగనున్నట్లు వినికిడి.

విద్యార్థినిపై సామూహిక అత్యాచారం కేసులో 42 మంది వాంగ్మూలం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరులో విద్యార్థినిపై సామూహిక అత్యాచార ఘటనకు సంబంధించి కరుప్పసామి, కాళీశ్వరన్, తవసిలను పోలీసులు అరెస్టు చేసి కోయంబత్తూరు సెంట్రల్ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. కేసు విచారణ కోయంబత్తూరు ఆల్ ఉమెన్ కోర్టులో నడుస్తోంది. గతవారం బాధితురాలు, ఆమె ప్రియుడు 6 గంటల పాటు జస్టిస్ సుందరరాజన్ ఎదుట రహస్య సాక్ష్యం ఇచ్చారు. ఈ కేసులో పోలీసులు, ప్రజలు తదితర 113 మందిని సాక్షులుగా తీసుకున్నారు. సాక్షుల విచారణ ఈనెల 6వ తేదీ నుంచి కొనసాగుతోంది. ఇప్పటి వరకు మొత్తం 42 మంది వాంగ్మూలం ఇచ్చారు.

'జన నాయగన్'కు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలన్న పిటిషన్ కొట్టివేత: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: జన నాయగన్ సెన్సార్ సర్టిఫికెట్ వ్యవహారమై రివైజింగ్ కమిటీని సంప్రదించడంతో హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న పిటిషన్‌ను సినిమా నిర్మాణ సంస్థ ఉపసంహరించుకోడంతో పిటిషన్‌ను కొట్టివేస్తూ మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. నటుడు విజయ్ నటించిన జన నాయగన్ సినిమాలో మత కల్లోలం సృష్టించే సన్నివేశాలు స్థానం పొందడంతో సెన్సార్ కమిటీ సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రివైజింగ్ కమిటీకి పంపుతూ సెన్సార్ బోర్డు ఛైర్మన్ ఉత్తర్వులు ఇచ్చారు. అనంతరం సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలని సినిమా నిర్మాణ సంస్థ తరఫున దాఖలైన పిటిషన్‌ను విచారించిన సింగిల్ జడ్జి జస్టిస్ ఆశ వెంటనే సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఉత్తర్వులను ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం రద్దు చేసింది. ఈ కేసును జస్టిస్ ఆశ మళ్లీ విచారణ జరపాలని, సినిమాను రివైజింగ్ కమిటీకి పంపడానికి వ్యతిరేకంగా రివిజన్ పిటిషన్ దాఖలు చేసేందుకు నిర్మాణ సంస్థకు అనుమతిచ్చింది. ఈ నేపథ్యంలో సినిమా సెన్సార్ సర్టిఫికెట్ వ్యవహారమై రివైజింగ్ కమిటీని సంప్రదించినట్లు, సింగిల్ జడ్జి ముందు ఉన్న పిటిషన్‌ను ఉప సంహరించుకుంటున్నట్లు కేవీఎన్ ప్రొడక్షన్స్ రిజిస్ట్రేషన్ శాఖకు ఉత్తరం పంపింది. ఆమోదించిన జస్టిస్ ఆశ పిటిషన్‌ను ఉప సంహరించుకునేందుకు అనుమతిచ్చి, పిటిషన్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

ఆలయ కాపలాదారుడి హత్య కేసు నిఖితకు నోటీసులు జారీ చేయాలని ఉత్తర్వులు

ప్యారిస్, న్యూస్‌టుడే: ఆలయ కాపలాదారుడు హత్య కేసులో నిఖిత దర్యాప్తునకు హాజరవ్వాలని నోటీసుల జారీకి కోర్టు ఉత్తర్వులిచ్చింది. శివగంగై జిల్లా తిరుప్పువనంకి చెందిన ఆలయ కాపలాదారుడు అజిత్‌కుమార్(28)ను పోలీసులు నగల చోరీ కేసులో దర్యాప్తు చేసేందుకు తీసుకెళ్లగా మృతిచెందాడు. అనంతరం మానామదురై ప్రత్యేక దర్యాప్తు బృందం పోలీసులు ఐదుగురిపై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. తర్వాత పోలీసు వాహన డ్రైవరు అరెస్టయ్యాడు. ఈ కేసులో డీఎస్పీ, ఇన్‌స్పెక్టరు తదితర నలుగురిని సీబీఐ అధికారులు చేర్చారు. నగలు చోరీకి గురైనట్లు ప్రొఫెసర్ నిఖిత అబద్ధపు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో నిఖితను నేరుగా పిలిపించి దర్యాప్తు చేసేందుకు అనుమతివ్వాలని మదురై జిల్లా కోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ఆమోదించిన కోర్టు నిఖితకు నోటీసులు జారీచేయాలని ఉత్తర్వులిచ్చింది.

కాంచీపురం త్యాగి మాధ్యమిక పాఠశాలలో మంగళవారం నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ కలైసెల్వి. చిత్రంలో మేయర్ మహాలక్ష్మి, ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. హిలారియా జోసిట్టా, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి సెంథిల్ తదితరులు

–కాంచీపురం, న్యూస్‌టుడే

సమీకృత పోలీస్ కార్యాలయ భవనం ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: కొళత్తూర్ శాసనసభ నియోజకవర్గంలో సమీకృత పోలీస్ కార్యాలయ భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఉత్తర చెన్నై అభివృద్ధి ప్రాజెక్టు కింద సీఎండీఏ తరఫున జవహర్‌నగర్, శివ ఇళంగో రోడ్డులో రూ.11.37 కోట్లతో కొళత్తూర్ పోలీస్ డిప్యూటీ కమిషనరేట్, కె.-5 పెరవళ్లూర్ పోలీస్‌స్టేషన్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, జిల్లా సైబర్ క్రైమ్ విభాగంతో కూడిన సమీకృత పోలీస్ కార్యాలయ భవనాన్ని నిర్మించారు. దానిని మంగళవారం ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నమ్మంబిక్కై ఇరుక్కై'(విశ్వాస కుర్చీ)లో కూర్చుని పిటిషన్‌దారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. శివ ఇళంగో రోడ్డులో చెన్నై మెట్రోవాటర్ బోర్డు తరఫున రూ.2.82 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన హెచ్2ఎస్ వాయు నియంత్రణ వ్యవస్థతో కూడిన ఐఓటీ ద్వారా పనిచేసే స్వయంచాలక మురుగునీటి పంపింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు. చెన్నై మహానగర పాలకసంస్థ తరఫున రూ.3.45 కోట్ల వ్యయంతో వాననీటి సేకరణ వ్యవస్థ, బాడ్మింటన్ స్టేడియం తదితర పలు వసతులతో నిర్మించనున్న స్పాంజ్ పార్కు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు.

కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

మోటారు ఆపకుండా వెళ్లిన ఉద్యోగులు

తడిచిపోయిన రూ.2 కోట్ల విలువైన వస్త్రాలు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తేనిలో రూ.కోట్ల విలువైన వస్త్రాలు నీటిలో తడిచిపోయాయి. పాత బస్టాండులో బంగారు నగలు, వస్త్ర దుకాణాలు ఉన్నాయి. ఈ దుకాణాలు తమ నీటి అవసరాల కోసం పైఅంతస్తులో ఒకే ట్యాంక్‌ను ఉపయోగిస్తున్నాయి. సోమవారం రాత్రి నగల దుకాణంలోని ఉద్యోగులు మోటార్ వేసి ఆపకుండా మర్చిపోయి ఇంటికి వెళ్లిపోయారు. మంగళవారం ఉదయం వస్త్ర దుకాణ యజమాని, ఉద్యోగులు రాగా నీరు వరదలా ప్రవహిస్తూ కనిపించింది. మోటారు ఆపకుండా వెళ్లినట్లు గుర్తించారు. బంగారు నగల దుకాణం కూడా నీటితో నిండిపోయింది. వస్త్ర దుకాణంలో దాదాపు రూ.2 కోట్ల విలువైన వస్త్రాలు నీటిలో తడిచిపోయినట్లు సిబ్బంది తెలిపారు.

ఎస్సై పరీక్షలో తప్పు సమాధానం ఇచ్చిన ప్రశ్నలకు మార్కులు ఇవ్వాలని పిటిషన్

ప్యారిస్, న్యూస్‌టుడే: ఎస్సై పరీక్షలో తప్పుగా సమాధానం ఇచ్చిన నాలుగు ప్రశ్నలకు 0.5 మార్కులు ఇవ్వాలని దాఖలైన కేసులో తమిళనాడు యూనిఫార్మ్డ్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ జవాబివ్వాలని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. వేర్వేరు జిల్లాలకు చెందిన కార్తిక్, శశికళ, జాన్ కోవిల్ పిళ్లై తదితరులు దాఖలు చేసిన పిటిషన్‌లో... తమిళనాడు యూనిఫార్మ్డ్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన ఎస్సై పరీక్షలో నాలుగు ప్రశ్నలకు తప్పుడు సమాధానాలు వచ్చాయని, వాటిని 0.5 మార్కులు ఇవ్వాలని వినతి ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ పుగళేంది.. యూనిఫార్మ్డ్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ జవాబివ్వాలని ఉత్తర్వులు ఇచ్చి విచారణ మార్చి మొదటి వారానికి వాయిదా వేశారు.

12, 14 తేదీల్లో పలు 'మెము' సర్వీసుల రద్దు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై ఎగ్మోర్-విళుపురం సెక్షనులోని మైలం, దిండీవనం మధ్య జరుగుతున్న సాంకేతిక పనుల కారణంగా పలు మెము రైళ్ల సర్వీసులను 12, 14 తేదీల్లో రద్దు చేసినట్లు దక్షిణ రైల్వే ఓ ప్రకటనలో తెలిపింది. ● తాంబరం-విళుపురం మెము 09.40 రైలు 12, 14 తేదీలు దిండీవనం వరకు నడుస్తుంది. ● విళుపురం-చెన్నై బీచ్ 13.30 రైలు 12, 14 తేదీల్లో దిండీవనం నుంచి బయలుదేరుతుంది. ● **ఆలస్యం... 17656** పుదుచ్చేరి-కాకినాడ పోర్ట్ 12న 13.30కి బయలుదేరే రైలు మార్గంలో రెండు గంటలపాటు ఆలస్యంగా నడుస్తుంది. ● తిరువనంతపురం డివిజన్‌లో జరుగుతున్న పనుల కారణంగా **16128** గురువాయూర్-చెన్నై ఎగ్మోర్ 11-14, 16-19, 21, 23-28, మార్చి 3 తేదీల్లో 23.15కు బయలుదేరే రైలు కొట్టయం మీదుగా వెళ్తుంది. ప్రయాణికుల కోసం కొట్టయం, చంగనస్సేరి, తిరువల్లా, చెంగనూర్‌లో ఆగుతుంది.

దోషులను కఠినంగా శిక్షించాలి

తమిళనాడు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ

టీనగర్, న్యూస్‌టుడే: కెనడాలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు, ఐటీ ఉద్యోగి చందన్ కుమార్ కాల్చివేతను తమిళనాడులోని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఖండించింది. కెనడా ప్రభుత్వం త్వరితగతిన స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని, ప్రవాస భారతీయులకు సరైన భద్రత కల్పించాలని డిమాండ్ చేసింది. బాధితుడి మృతదేహాన్ని భారత్‌కు తీసుకురావడానికి, ఈ కేసులో న్యాయం జరిగేలా చూడటానికి భారత విదేశాంగ శాఖ అధికారులు కెనడాలోని రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరపాల్సిందిగా కోరినట్లు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ పేర్కొన్నారు. చందన్ కుమార్ మృతిపై మహాసభ నిర్వాహకులు, సభ్యులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

(c) eenadu

ఆడియో ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆళి ఆడియో ఆవిష్కరణ

చెన్నై, న్యూస్‌టుడే: మల యాళ దర్శకుడు మాధవ్ రామ దాసన్ దర్శకత్వంలో శరత్‌కుమార్ ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'ఆళి'. ఇందులో ఇంద్రజిత్ జగన్, దేవికా సతీశ్, వైయాపురి, తామరైసెల్వి, శ్రీజిత్ రవి తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని 888 ప్రొడక్షన్స్, సెల్యులాయిడ్ క్రియేషన్స్ తరఫున సజిత్ కృష్ణన్ నిర్మిస్తు న్నారు. ఈ నెల 27న చిత్రం విడుదలకానున్న నేపథ్యంలో ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని చెన్నైలో నిర్వహించారు. సౌత్ ఇండియా ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు రవి, దర్శకుడు ఉదయ శంకరన్, పంపిణీదారులు అబ్బాస్ ఎ.జె.హరి తదితరులు ఆడియోను ఆవిష్కరించగా దానిని ప్రత్యేక అతిథులు, చిత్రబృందం స్వీకరించింది.

ఓ బటర్‌ఫ్లై టీజర్ విడుదల

చెన్నై: విజయ్ రంగనాథన్ కథ రాసి దర్శ కత్వం వహించిన చిత్రం 'ఓ బటర్‌ఫ్లై'. ఇందులో నివేదిత సతీశ్, సిబి, నాజర్, ఐశ్వర్య ప్రియ, చంద్రమౌళి, గీతా కైలాసం తదితరులు ముఖ్య తారాగణం. భార్యాభర్తల మధ్య ప్రేమ నేపథ్యంలో హారర్ కథాంశంతో ఈ చిత్రం రూపొందింది. ఫస్ట్‌లుక్ ఇటీవల విడుదలైన నేపథ్యంలో ప్రస్తుతం టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో థ్రిల్లర్, వావో ద్వేగాలతో కూడిన సన్నివేశాలు పోటీపడేసుకున్నట్లు చిత్రంపై అంచనాలను పెంచుతున్నాయి.

ప్రేక్షకులతో ముచ్చటించిన మై లార్డ్ చిత్రబృందం

చెన్నై: రాజు మురుగన్ దర్శకత్వంలో శశికుమార్, చైత్ర ఆచార్ జంటగా నటించిన 'మై లార్డ్' ఈ నెల 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చెన్నైలోని ఓ మాల్‌లో ప్రేక్షకులతో చిత్రబృందం ముచ్చ టించింది. సినిమా విశేషాలను పంచుకుంది. ప్రేక్షకుల ప్రశ్నలకు సమా ధానాలు ఇవ్వడంతో పాటు ఆట, పాటలతో సందడి చేసింది. బృందంలో శశికుమార్, చైత్ర ఆచార్, సంగీత దర్శకుడు షాన్ రోల్డన్, దర్శకుడు రాజు మురుగన్ తదితరులు ఉన్నారు.

శశికుమార్, చైత్ర ఆచార్ తదితరులు

విత్ లవ్ బృందానికి రజనీ ప్రశంస

చెన్నై: మదన్ దర్శకత్వంలో అభిషన్ జీవింత్, అనస్వర రాజన్ జంటగా నటించిన 'విత్ లవ్' చిత్రం విడుదలై విజయవంతంగా ప్రదర్శి తమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చిత్రబృందాన్ని నటుడు రజనీకాంత్ తన పోయెస్ గార్డెన్ నివాసానికి పిలిపించి ప్రశం సించారు. ఈ సందర్భంగా వారితో ఆయన ముచ్చటించడం, వారిని ప్రశంసించడం, వారితో ఫొటోలు దిగడం వంటి సన్నివేశాల వీడియోను చిత్ర నిర్మాతల్లో ఒకరైన సౌందర్య రజనీకాంత్ తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచుకున్నారు.

అభిషన్ జీవింత్‌ను అలింగనం చేసుకున్న రజనీ

14న రాష్ట్రానికి అమిత్‌షా రాక

సైదాపేట, న్యూస్‌టుడే: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈనెల 14వ తేదీ రాష్ట్రానికి రానున్నట్లు సమాచారం. సేలంలో 14వ తేదీ జరుగనున్న భాజపా కేంద్ర కమిటీ సమావేశంలో ఆయన పాల్గొననున్నట్లు తెలుస్తోంది. కార్యక్రమాలు ఇంకా నిర్ణ యించని నేపథ్యంలో త్వరలో అమిత్‌షా పాల్గొనే కార్యక్రమాల గురించి అధికారిక ప్రకటన విడుదలయ్యే అవకాశం ఉందని భాజపా వర్గాలు పేర్కొంటున్నాయి. అధికార ప్రతినిధి ఎం.అరుళ్‌మురుగన్ తెలిపారు.

'ఎన్నికల సంఘాన్ని ఎంతకు కొన్నారో?'

సైదాపేట, న్యూస్‌టుడే: ఎన్నికల కమిషన్‌ను అన్బుమణి వర్గం ఎంత ఖర్చు పెట్టి కొనిందో తెలియలేదని పీఎంకే ఎమ్మెల్యే అరుళ్ ఆరోపించారు. పీఎంకే అధికారిక అధ్యక్షు డిగా అన్బుమణి రామదాస్‌ను భారత ఎన్నికల సంఘం అంగీకరించింది. ఇందుకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో జరి గిన కేసు విచారణలో.. ఎన్నికల కమిషన్ నిర్ణయానికి ఎలాంటి నిషేధం లేదని కోర్టు తీర్పునిచ్చింది. ఈ నేప థ్యంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడిన రామదాస్ తరఫు ఎమ్మెల్యే అరుళ్.. ఎన్నికల కమిషన్‌ను ఎంత ధర పెట్టి కొన్నారో తెలియలేదని పేర్కొన్నారు.

కేశవ వినాయగంకు ఆర్ఎస్ఎస్‌లో సద్భావ్ పదవి

సైదాపేట, న్యూస్‌టుడే: తమిళనాడు భాజపా సంస్థాగత ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తప్పించిన కేశవ వినాయ గంకు ఆర్ఎస్ఎస్‌లో సద్భావ్ అనే కొత్త పదవి ఇచ్చారు. ఆర్ఎస్ఎస్ దక్షిణ భారత అధికార ప్రతినిధి శ్రీరామ్ విడు దల చేసిన ప్రకటనలో.. కేశవ వినాయగం తమిళనాడువ్యా ప్తంగా సద్భావ్ అనే పదవిలో కొనసాగుతారని, దాంతో పాటు ఉత్తర తమిళనాడు ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యు డిగా కూడా ఉంటారని పేర్కొన్నారు. గతంలో ఆర్ఎస్ఎస్‌లో పని చేసిన కేశవ వినాయగంను 2015లో తమిళనాడు భాజపా సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అన్నామలై తదితర పార్టీ నేతలు కొందరు కోరిక మేరకు పార్టీ పదవి నుంచి తప్పించినట్లు తెలిసింది.

శ్రీరామచంద్రలో ఎమర్జెన్సీ మెడిసిన్‌పై అవగాహన సదస్సు

వడపళని, న్యూస్‌టుడే: 'ఆసియన్ ఫుట్‌బాల్ కాన్ఫె డరేషన్ (ఏఎఫ్‌సీ), ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరే షన్(ఏఐఎఫ్ఎఫ్) సహకారంతో మంగళవారం శ్రీరామ చంద్ర సెంటర్ ఫర్ స్పోర్ట్స్ సైన్స్'(ఎస్ఆర్‌సీఎస్ఎస్ ఎస్) ఇంటర్నల్, సౌత్ ఆసియా రీజియన్ వైద్య నిపు ణులు, ఫిజియోథెరపిస్టుల నాలుగు రోజుల ఎమర్జెన్సీ మెడిసిన్, యాంటీ డోపింగ్ రీజినల్ కోర్సును నిర్వహిం చింది. ఏఎఫ్‌సీ మెడికల్ కమిటీ ఛైర్మన్ డాటో డాక్టర్ గురుచరణ్ సింగ్ మాట్లాడుతూ క్రీడల్లో స్పోర్ట్స్ మెడి సిన్‌ను ప్రోత్సహించడానికి, బలోపేతం చేయడానికి తరచూ సమావేశాలు, శిక్షణ కార్యక్రమాల ద్వారా అవగా

కార్యక్రమంలో పాల్గొన్న డాటో డాక్టర్ గురుచరణ్ సింగ్ తదితరులు

హన కల్పిస్తున్నదని అన్నారు. ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు కల్యాణ్ చౌబే, శ్రీ రామచంద్ర సెంటర్ ఫర్ స్పోర్ట్స్ సైన్స్ డైరెక్టర్, ఆచార్యులు ఎస్. ఆరుముగం తదితరులు పాల్గొన్నారు.

ఉదయనిధిని కలిసిన రాష్ట్ర హాకీ నిర్వాహకులు

సైదాపేట, న్యూస్‌టుడే: కొత్తగా ఎంపికైన తమిళనాడు హాకీ యూనిట్ నిర్వాహకులు అధ్యక్షుడు శేఖర్ మనోహరన్ నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను సోమవారం కలిశారు. వికెకిడి లోపం ఉండే వారికి జరిగిన ఆస్ట్రేలియా టెన్నిస్ 2026 పురు షుల సింగిల్స్, డబుల్స్‌లో రెండో స్థానంలో నిలిచిన క్రీడాకారుడు పృథ్వీ శేఖర్ ఉదయనిధి స్టాలిన్‌ను కలిసి శుభాకాంక్షలు పొందారు. కార్యక్రమంలో క్రీడాభివృద్ధి కమిషన్ సభ్య కార్యదర్శి జె.మేఘనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రితో నిర్వాహకులు

ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిలో రాష్ట్రం ముందంజ

సైదాపేట, న్యూస్‌టుడే: తమిళ నాడు ప్రపంచ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి కేంద్రంగా మారుతుందని పరిశ్రమల శాఖ మంత్రి టీఆర్బీ రాజా తెలిపారు. సౌత్ ఇండియా-ఎలక్ట్రానిక్స్ సప్లై చైన్-2026 అనే కార్యక్రమం చెన్నై ట్రేడ్ సెంటర్‌లో ప్రారంభమైంది. రెండు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో వాణిజ్య సంస్థలకు మధ్య వారధిగా ఉండనుంది. ఈ సందర్భంగా మంత్రి విలేక ర్లతో మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిలో తమిళనాడు ముందంజలో ఉందని తెలిపారు.

టీఆర్బీ రాజా

ముందుగా సమాధి కట్టుకున్న ఉపాధ్యాయుడి మృతి

టీనగర్, న్యూస్‌టుడే: జీవించి ఉన్నప్పుడే తనకు సమాధి నిర్మించుకుని వార్తల్లో నిలిచిన విశ్రాంత ఉపాధ్యాయుడు మరణించారు. శివగంగై జిల్లాకు చెందిన ముత్తు(81) విశ్రాంత ఉపాధ్యాయుడు. పదేళ్ల క్రితం సుమారు రూ. 10లక్షల వ్యయంతో తన పొలంలో సమాధి నిర్మించుకుని అందులో తన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తన అంతిమ సంస్కారాల విషయంలో కుటుంబ సభ్యులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. శనివారం ఆయన మరణించడంతో ముందుగా సిద్ధం చేసుకున్న సమాధిలోనే కుటుంబ సభ్యులు ఖననం చేశారు.

పొన్నేరిలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ప్రారంభం

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా పొన్నేరి మున్సిపాలిటీలో రూ.62.82 కోట్ల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టు పనులు మూడేళ్ల క్రితం ప్రారంభమయ్యాయి. మంగళవారం డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. జిల్లా కలెక్టర్ ప్రతాప్ మంగళవారం ప్రారంభించి అక్కడి భారీ ప్లాంట్‌ను పరిశీలించారు. చెన్నై జలవనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు జయసుధ, అసిస్టెంట్ ఇంజినీరు తమిళ్‌మణి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పరిమళం, కమిషనర్ ధనలక్ష్మి, తహసీల్దారు సోమసుందరం తదితరులు వెంట ఉన్నారు.

మురుగు శుద్ధి ప్లాంట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతాప్

ప్లస్‌టూ విద్యార్థి బ్యాగులోకి గంజాయి ఎలా వచ్చింది?

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుప్పూర్‌లోని కార్పొరేషన్ మహోన్నత పాఠశాలలో ప్లస్‌టూ చదువుతున్న విద్యార్థి బ్యాగులో గతే డాది డిసెంబరులో గంజాయి చిక్కిన వ్యవహారంపై విద్యాధికారులు విచారణ జరుపుతున్నారు. విద్యార్థి చేతికి గంజాయి ఎలా వచ్చిందనే కోణంలో ఆరా తీస్తున్నారు. తన అన్నకు గంజాయి తీసుకునే అలవాటు ఉందని, దానిని తన పుస్తకాల బ్యాగులో దాచిపెట్టాడని సదరు విద్యార్థి చెప్పినట్లు తెలిసింది.

విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం సమీపం ఏనాత్తూర్‌లోని శ్రీ శంకర కళాశాలలో మంగళవారం ప్రభుత్వం తరఫున ఉచిత ల్యాప్‌టాప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కేఆర్ వెంకటేశన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ఛైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి ఎస్.రామచంద్రన్ 828 మంది విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు అందజేశారు.

తూత్తుకుడి పోర్టు కార్యకలాపాల్లో ఏఐ

ప్యారిస్, న్యూస్‌టుడే: తూత్తుకుడి వీవోసీ పోర్టు కార్యకలాపాల్లో కృత్రిమ మేధ(ఏఐ) ఉపయోగించనున్నట్లు పోర్టు అధారిటీ ఛైర్మన్ సుశాంత కుమార్ పురోహిత్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పోర్టు కార్యకలాపాల్లో ఏఐ వినియోగించనున్నట్లు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ దిల్లీలో 16 నుంచి 20వ తేదీ వరకు ఏఐపై అంతర్జాతీయ సమావేశం జరగనుందన్నారు. ఏఐ ఉపయోగంతో పోర్టులో సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు.

మాట్లాడుతున్న పోర్టు అధారిటీ ఛైర్మన్ సుశాంతకుమార్ పురోహిత్

నిర్మాణ బిల్లులు రాలేదని వంతెన మూసేసిన గుత్తేదారుడు

వేలూర్, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా తిరుపత్తూరు సమీపం రాచమంగళం ప్రాంతానికి చెందిన శివాజీ(45) గుత్తేదారుడు. ఈయనకు రాచమంగళం పంచాయతీ పరిధిలో వంతెన నిర్మించారు. పనులు పూర్తయ్యి 15 నెలలవుతున్నా బిల్లులు అందకపోవడంతో ఆగ్రహించిన శివాజీ వంతెనపై రాకపోకలు సాగించకుండా తాళ్లను అడ్డుగా కట్టి మూసి వేశాడు. దీంతో గ్రామ ప్రజలు తిరుపత్తూరు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వంతెన వద్దకు వచ్చి తాళ్లను తొలగించారు. శివాజీపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'కొచ్చడైయాన్' నిర్మాత నాలుగు వారాల్లో నగదు చెల్లించాలి

చెక్కు మోసం కేసులో హైకోర్టు ఉత్తర్వు

ప్యారిస్, న్యూస్‌టుడే: చెక్కు మోసం కేసులో నాలుగు వారాల్లో రూ.2.52 కోట్లు చెల్లించకపోతే ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తారని 'కొచ్చడైయాన్' సినిమా నిర్మాతను మద్రాసు హైకోర్టు హెచ్చరించింది. ప్రముఖ నటుడు రజనీకాంత్ నటించిన 'కొచ్చడైయాన్'ను మీడియా వన్ గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించింది. విడుదలకు యాడ్ బ్యూరో అడ్వర్టైజింగ్ సంస్థ నుంచి రూ.10 కోట్లు అప్పు తీసుకుంది. దానిని తిరిగి చెల్లించేలా మీడియా వన్ గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ రూ.5 కోట్లకు రెండు చెక్కులను ఇచ్చింది. చెక్కులను బ్యాంకులో సమర్పించగా నగదు ఇవ్వడాన్ని ఆపేయాలని మీడియా వన్ గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యాంకుకి లేఖ పంపడంతో నగదు ఇవ్వలేదు. అనంతరం మీడియా వన్ గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్, దాని డైరెక్టరు మురళి మనోహర్‌లపై యాడ్ బ్యూరో అడ్వర్టైజింగ్ యజమాని అబిర్‌చంద్ నహార్ చెక్కు మోసం కేసు దాఖలు చేశారు. కేసును విచారించిన అల్లికుళం కోర్టు మురళి మనోహర్‌కి ఆరు నెలల జైలు శిక్ష, రూ.7.70 కోట్ల పరిహారాన్ని అబిర్‌చంద్ నహార్‌కు చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఈ తీర్పును చెన్నై సెషన్స్ కోర్టు నిర్ధారించింది. ఈ నేపథ్యంలో తీర్పును సవాలు చేస్తూ మురళి మనోహర్ 2023లో మద్రాసు హైకోర్టులో అప్పీల్ చేశారు. విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ సుందర్ మోహన్ ట్రయల్ కోర్టు తీర్పును సమర్థిస్తూ రూ.2.25 కోట్లను నాలుగు వారాల్లో మురళి మనోహర్ చెల్లించాలని లేదంటే ఆరు నెలల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు.

రైలు ఢీకొని యువకుడి మృతి

వేలూర్, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా వాణియంబాడి, కీత్తడపట్టి రైల్వే స్టేషన్ల మధ్య సోమవారం సాయంత్రం 26ఏళ్ల వయసున్న ఓ యువకుడు రైలు పట్టాలు దాటే క్రమంలో రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. జోలార్‌పేట రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. మృతుడు వానియంబాడి సమీపం వాయంపట్టు ప్రాంతానికి చెందిన తెన్నరసు(26) అని, ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో పని చేస్తున్నట్లు గుర్తించారు.

విద్యుదాఘాతంతో వ్యవసాయ కూలీ...

పొన్నేరి: తిరువళ్లూర్ జిల్లా పొన్నేరి సమీపం కావల్‌పట్టికి చెందిన చంద్రు(20) వ్యవసాయ కూలీ. ఆయన పళవేర్కాడు సమీపం పాక్కం గ్రామంలో మంగళవారం పందిరి వేస్తుండగా పైన వేలాడుతున్న విద్యుత్తు తీగ తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. తిరుపాళైవనం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రు (పాతచిత్రం)

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి...

వేలూర్: వేలూర్ జిల్లా పల్లికొండ సమీపం అగరం చ్చేరి కొల్లమంగళం ప్రాంతానికి చెందిన రాఘవన్(30) భార్య శ్వేత కేవీకుప్పం వద్ద ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది. సోమవారం రాత్రి విధులు ముగించుకున్న శ్వేతను ఇంటికి తీసుకురావడానికి రాఘవన్ ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. ఎంతకీ రాకపోవడంతో శ్వేత పలుమార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. ఇంతలో ఓ వ్యక్తి సమీపంలోని వంతెనపై రక్తపు మడుగులో పడి ఉన్నాడని తెలుసుకున్న శ్వేత పరుగున అక్కడకు చేరుకుంది. మృతుడు తన భర్తగా గుర్తించి విలపించింది. కేవీ కుప్పం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని మరొకరు...

వేలూర్: తిరుపత్తూరు జిల్లా ఆంబూరు సమీపం వీరం కుప్పం ప్రాంతానికి చెందిన శేఖర్(59), సెల్వి(50) దంపతులు. ఇద్దరూ మంగళవారం సాయంత్రం చిన్నగోమేశ్వరం జాతీయ రహదారిపై ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ లారీ ఢీకొంది. ప్రమాదంలో శేఖర్ అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన సెల్విని స్థానికులు అడుకంపారై ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆంబూరు తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పదంగా డీఎంకే నేత...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ జిల్లా పొన్నేరి సమీపం ఆలాడుకు చెందిన ప్రేమ్‌కుమార్(43) డీఎంకే నాయకుడు. ఈయన సోమవారం పొన్నేరి నుంచి చెన్నై సెంట్రల్‌కు వెళ్తున్న సబర్బన్ రైలెక్కి వెళ్లారు. రాత్రి ఇంటికి రాలేదు. కుటుంబీకులు పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. ఫిర్యాదు మేరకు పొన్నేరి రైల్వే పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా చెన్నై సెంట్రల్ నుంచి తిరువళ్లూర్‌కు వెళ్లిన రైల్లో ప్రేమ్‌కుమార్ మృతదేహం లభ్యమైంది. సెల్‌ఫోన్ చోరీకి గురైనట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో ఇద్దరు దివ్యాంగుల అరెస్టు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తెన్‌కాశి జిల్లా కడైయనల్లూరుకు చెందిన మహేంద్రన్(28) బధిరుడు. ఇతను తిరువళ్లూర్ జిల్లా పుళల్‌లో నివాసముంటూ అంబత్తూరు సమీపం పాడిలోని ప్రముఖ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా గతేడాది డిసెంబరు 26వ తేదీ అదృశ్యమయ్యాడు. కుటుంబీకులు పుళల్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తు చేపట్టారు. 2 నెలలుగా ఫోన్ స్విచ్ఛాఫ్ అని వస్తున్న క్రమంలో సోమవారం ఆన్ అయింది. పోలీసులు ట్రేస్ చేసి పాడిలోని వస్త్ర దుకాణంలో పనిచేస్తున్న తిరువళ్లూర్ సమీపం పుట్లూర్‌కి చెందిన దివ్యాంగులు లారెన్స్, వైద్యనాథన్‌లను మంగళవారం అరెస్టు చేశారు. మహేంద్రన్‌కు లారెన్స్ భార్యతో వివాహేతర సంబంధం ఉందని, విషయం తెలిసిన లారెన్స్.. వైద్యనాథన్‌తో కలిసి మహేంద్రన్‌ను చంపడానికి పథకం వేశాడు. ఆ మేరకు పుట్లూర్‌లోని తన ఇంటికి మహేంద్రన్‌ను డిసెంబరు 26న పిలిచాడు. పూటుగా మద్యం తాగించి మహేంద్రన్ మర్మాంగంపై దాడి చేయడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని ఇంటి వెనుక సెప్టిక్ ట్యాంకులో పడేశారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించారు. నిందితులను కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు.

గవర్నర్ కాన్వాయ్‌ని వెంబడించిన ఇద్దరు...

ప్యారిస్: గవర్నర్ ఆర్ఎన్ రవి సోమవారం రాత్రి తిరువాన్మియూర్‌లో జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి లోక్‌భవన్‌కి బయలుదేరారు. ఇదిలా ఉండగా అడయారు క్యాన్సర్ ఆస్పత్రి వద్ద వెళ్తుండగా గవర్నర్ వాహన శ్రేణిని అకస్మాత్తుగా ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంతో వెంబడించారు. వారిని పోలీసులు అడ్డుకోవడానికి యత్నించారు. కానీ వారు వేగంగా వెళ్లారు. గవర్నర్ కాన్వాయ్ లోక్‌భవన్ చేరుకున్న తర్వాత పోలీసులు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారు మద్యం మత్తులో ఉన్నట్లు తెలిసింది. వారిని గిండి పోలీసులకి అప్పగించారు. దర్యాప్తులో.. వారు విళుప్పురానికి చెందిన జీవా, కళ్లక్కురిచ్చికి చెందిన అన్బురాజ్ అని, పెరుంగుడిలో ఉంటూ ప్రైవేటు సంస్థలో పని చేస్తున్నట్లు తెలిసింది. సోమవారం రాత్రి ఇద్దరు మద్యం తాగి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అడయారు క్యాన్సర్ ఆస్పత్రి వద్ద ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టడంతో భయపడి గవర్నర్ కాన్వాయ్‌ని వెంబడిస్తూ వెళ్లినట్లు చెప్పారు. అనంతరం వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు.

దోపిడీ కేసులో మరో ముగ్గురు నిందితులు...

అన్నానగర్: చెన్నై పుళల్ కావాంగరై ప్రాంతానికి చెందిన వస్త్ర వ్యాపారి విజయకుమార్ ఇంట్లో గత నెల 30న దోపిడీ జరిగింది. ముసుగులతో ఇంట్లోకి చొరబడిన ఆరుగురు దుండగులు కుటుంబీకులను కత్తితో బెదిరించి 13 సవర్ల బంగారు ఆభరణాలు, 250 గ్రాముల వెండి వస్తువులు, రూ.25 లక్షల నగదు దోచుకువెళ్లారు. ఇందుకు సంబంధించి పోలీసులు ఇదివరకే ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం పరారీలో ఉన్న వ్యాసార్పాడికి చెందిన పుగళేంది, తిరుత్తణికి చెందిన అభిషేక్, తిరువళ్లూర్‌కు చెందిన జాన్సన్‌లను అరెస్టు చేశారు. వారి నుంచి 8 సవర్ల బంగారు ఆభరణాలు, రూ.3.5లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచి జైలుకు తరలించారు.



పుగళేంది, అభిషేక్, జాన్సన్

ప్రయాణికుడి బంగారం కాజేసిన ఆటో డ్రైవరు...

అన్నానగర్: కోయంబత్తూర్‌కు చెందిన రాజరాజన్ కుమారుడు శ్రీశాంత్ అమెరికాలో ఉంటూ గతేడాది నవంబరులో కోయంబతూర్ వచ్చారు. అదే నెల 14వ తేదీ వివాహ వేడుకలో పాల్గొనేందుకు చెన్నై వచ్చి తిరిగి కోయంబత్తూర్ వెళ్లడానికి బస్టాండుకు ఓ ఆటో ఎక్కారు. మరుసటి రోజు ఉదయం ఆటో డ్రైవర్ రాజరాజన్‌కు ఫోన్ చేసి తన ఆటోలో ఉన్న శ్రీశాంత్ స్పృహలో లేడని, ఎక్కడ దించాలో చెప్పమన్నాడు. అందుకు రాజరాజన్ స్నేహితుడి ఇంట్లో దించమని చెప్పాడు. రాత్రంతా తిరిగినందుకు రూ.8వేల ఛార్జీ అయిందని స్నేహితుడికి చెప్పి అతని వద్ద తీసుకుని వెళ్లాడు. స్పృహలోకి వచ్చిన శ్రీశాంత్ తన వద్ద ఉన్న బంగారం చోరీకి గురైందని పట్టినపాక్కం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు దర్యాప్తు జరిపి పట్టినపాక్కంకు చెందిన ఆటోడ్రైవర్ సబీర్ అహ్మద్‌ను సోమవారం అరెస్టు చేశారు. అతని నుంచి బిస్కెట్ రూపంలో ఉన్న 30 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని సోమవారం కోర్టులో హాజరుపరచి జైలుకు తరలించారు.



సబీర్ అహ్మద్

బాలికను అపహరించి పెళ్లి చేసుకున్న యువకుడు...

ఆర్కేనగర్: తంజావూర్ జిల్లా పట్టుకోట్టై ప్రాంతానికి చెందిన 23 ఏళ్ల యువకుడు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ప్లస్‌టూ చదువుతున్న 17ఏళ్ల బాలికతో పరిచయం పెంచుకున్నాడు. ఇదిలా ఉండగా పాఠశాలకు వెళ్లిన బాలిక ఆకస్మికంగా అదృశ్యమైంది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు జరిపారు. యువకుడే బాలికను అపహరించి తీసుకెళ్లినట్లు గుర్తించారు. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా ఆచూకీ కనిపెట్టారు. బాలికను పెళ్లి చేసుకున్నట్లు గుర్తించి వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోక్సో చట్టం కింద యువకుడిని అరెస్ట్ చేశారు.

లంచం తీసుకున్న వాణిజ్య పన్నులశాఖ అధికారిణి...

కోయంబత్తూరు: కోయంబత్తూర్‌లోని వాణిజ్య పన్నులశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేస్తున్న మహేశ్వరిని ఓ ప్రైవేటు సంస్థ అకౌంటెంట్ అఖిలేశ్ సంప్రదించారు. తన కంపెనీలో ఇన్‌పుట్ ట్యాక్స్‌గా రూ.11లక్షల రాయితీ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందుకు మహేశ్వరి రూ.లక్ష లంచం అడిగినట్లు తెలుస్తోంది. అయితే రూ.60 వేలు ఇస్తానని చెప్పిన అఖిలేశ్.. అవినీతి నిరోధకశాఖకు ఫిర్యాదు చేశారు. వారు రసాయనం పూసిన నోట్లను అఖిలేశ్‌కి ఇచ్చారు. ఆయన మహేశ్వరి భర్త ధనశేఖర్‌కు సోమవారం రాత్రి ఇస్తుండగా అనిశా అధికారులు ధనశేఖర్‌ను అరెస్టు చేశారు. తర్వాత మహేశ్వరిని కూడా అరెస్టు చేసి విచారించారు.



అరెస్టయిన మహేశ్వరి, భర్త ధనశేఖర్

క్రైం కార్నర్

దుకాణంలో రూ.4లక్షల విలువైన పట్టుచీరలు దొంగిలించిన ఉద్యోగి...

అన్నానగర్: చెన్నై చూలైమేడుకు చెందిన సుధన్ అనే వ్యక్తి టీనగర్‌లోని ఓ వస్త్ర దుకాణంలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. గతేడాది నుంచి దుకాణంలో ఖరీదైన పట్టు చీరలు కనిపించకుండా పోవడం గుర్తించారు. ఆదివారం పట్టు చీరల విభాగాన్ని పరిశీలించిన సుధన్.. అక్కడ పనిచేసే సైదాపేటకు చెందిన సురేష్ అనే ఉద్యోగి ఓ పట్టుచీరని చోరీ చేసి తీసుకెళ్లడాన్ని గమనించారు. అతన్ని పట్టుకుని మాంబలం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అతని నుంచి ఒక్కొక్కటి రూ.10వేలు విలువజేసే రెండు చీరలను స్వాధీనం చేసుకున్నారు. అతను ఇప్పటివరకు రూ.4లక్షల విలువైన 10 చీరలను దొంగిలించినట్లు తెలిసింది. అనంతరం కోర్టులో హాజరుపరచి జైలుకు తరలించారు.

నిందితుడు సురేష్

చోరీ కేసులో ముగ్గురు...

గుమ్మిడిపూండి: తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి సమీపం తురాపళ్లానికి చెందిన రాజా అనే వ్యక్తి ఫొటో స్టూడియో నడుపుతున్నారు. రెండ్రోజుల క్రితం స్టూడియోలో 2 కెమెరాలు, ఇతర పరికరాలు, రూ.7 వేల నగదు చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆరంబాక్కం పోలీసులు దర్యాప్తు చేపట్టి చెన్నై సెయింట్‌థామస్ మౌంట్ ప్రాంతానికి చెందిన గౌతమ్, అరక్కోణానికి చెందిన పార్థసారథి, ప్రభు అనే వ్యక్తులను మంగళవారం అరెస్టు చేశారు.

కారు చోరీ చేసి విక్రయించిన ఇద్దరు...

వేలూర్: తిరుపత్తూరు జిల్లా వాణియంబాడి సమీపం ముస్లింపూర్ ప్రాంతానికి చెందిన సద్దాం హుస్సేన్(40) వాహనాల కొనుగోలు, అమ్మకాలు చేస్తుంటారు. ఈయన తన ఇంటి ముందు నిలబెట్టిన కారు కొన్నిరోజుల క్రితం చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు వాణియంబాడి పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనుమానంతో సద్దాం హుస్సేన్ బంధువు మహ్మద్ వసీంని అదుపులోకి తీసుకుని విచారించారు. కారును తానే దొంగిలించి స్నేహితుడు మహ్మద్ ఇతియాస్ సాయంతో చెన్నైలో రూ.50 వేలకు విక్రయించినట్లు అంగీకరించాడు. దీంతో పోలీసులు కారును స్వాధీనం చేసుకుని మహ్మద్ వసీం, మహ్మద్ ఇతియాస్‌లను అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపరచి సోమవారం జైలుకు తరలించారు.

10 సవర్ల నగలు, నగదు చోరీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తంజావూర్ జిల్లా స్వామిమలై సమీపం ఇన్నంబూర్ గ్రామానికి చెందిన రేవతి భర్త చనిపోవడంతో వివాహాలైన ఇద్దరు కుమారుల వద్ద జీవిస్తోంది. ఇదిలా ఉండగా కుమారులు, కోడళ్లు మంగళవారం పనులకు వెళ్లిన తర్వాత రేవతి ఇంటికి తాళాలు వేసి బయటకు వెళ్లింది. మధ్యాహ్నం వచ్చి చూడగా తాళాలు పగులగొట్టి ఉన్నాయి. బీరువాలోని 10 సవర్ల బంగారు నగలు, రూ.లక్ష నగదు కనిపించలేదు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మదురై విమానాశ్రయంలో

రూ.9.5 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

ప్యారిస్, న్యూస్‌టుడే: మదురై విమానాశ్రయంలో రూ.9.5 కోట్ల విలువైన గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుడిని కస్టమ్స్ అధికారులు తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న చాక్లెట్ ప్యాకెట్లను గమనించి తెరచి చూడగా హైడ్రోఫోనిక్ గంజాయిగా గుర్తించారు. అతని నుంచి 9.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ.9.5 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు.

తల్లి మందలించడంతో బాలిక ఆత్మహత్య

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా కడంబత్తూరుకు చెందిన హరిబాబు కుమార్తె హేమదర్శిని(16) పేరంబాక్కంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్లస్‌వన్ చదువుతోంది. సరిగా పాఠశాలకు వెళ్లకపోవడంతో తల్లి మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన బాలిక సోమవారం రాత్రి పడక గదిలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కడంబత్తూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘర్షణలో ఉత్తరాది కార్మికుడి హత్య

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుప్పూర్ జిల్లా ఉడుమలై సమీపం వెన్నపట్టి గ్రామంలో సిమెంట్ రేకుల తయారీ పరిశ్రమ ఉంది. ఇందులో ఉత్తరాది రాష్ట్రాల కార్మికులు పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా సోమవారం రాత్రి అక్కడి వసతిగృహంలో మద్యం మత్తులో ఉన్న ఒడిశాకు చెందిన కార్మికులు అధిక శబ్దంతో పాటలు విన్నారు. వెంట ఉన్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన కార్మికులు శబ్దం తగ్గించాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఘర్షణ జరిగింది. ఒడిశాకు చెందిన ఏడుగురు కలిసి ఉత్తరప్రదేశ్ కార్మికులపై దాడి చేశారు. ఘటనలో సల్మాన్ అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని ఉడుమలై ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

బావిలో వ్యక్తి మృతదేహం లభ్యం

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ సమీపం పెరియకుప్పంకు చెందిన అన్బళగన్(56) వ్యవసాయ కూలీ. ఈయన ఈనెల 2వ తేదీ అదృశ్యమయ్యారు. కుటుంబీకులు పలుచోట్ల గాలించి ఆచూకీ తెలియకపోవడంతో మనవాళనగర్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం టీఎన్ఈబీ కార్యాలయం వెనుక ఉన్న బావిలో అన్బళగన్ మృతదేహాన్ని గుర్తించి పోస్టుమార్టానికి తరలించారు. మృతికి కారణాలు తెలియరాలేదు. కేసు దర్యాప్తులో ఉంది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

కన్నప్ప సారథ్యం.. కైలాసనాథుని ధ్వజారోహణం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: నిరుపమాన భక్తికి నిదర్శనమైన భక్తకన్నప్ప సారథ్యంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కైలాసనాథస్వామి ఆలయం వద్ద ధ్వజారోహణ పట్టం ఆద్యంతం రమణీయంగా సాగింది. ఆలయంలోని అలంకార మండపం నుంచి భక్తకన్నప్ప ఉత్సవమూర్తికి విశేష అలంకరణలు చేపట్టాక కైలాసగిరి పర్వత శ్రేణుల్లో కొలువుదీరిన కైలాసనాథస్వామి ఆలయానికి తీసుకువెళ్లారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సంకల్ప పూజలు నిర్వహించారు. భక్తుల శివనామస్మరణల మధ్య కొడితాడు సాయంతో దవళ వస్త్రాన్ని ధ్వజస్తంభం మీదకు చేర్చి ధ్వజారోహణ ఘట్టాన్ని జరిపారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టేసాయిప్రసాద్, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు.

కైలాసగిరి పర్వతశ్రేణుల మీదకు భక్తకన్నప్ప ఉత్సవమూర్తిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

నేడు శివయ్యకు..

బుధవారం శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ధ్వజారోహణ కార్యక్రమానికి శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. ఉదయం శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత సోమస్కందమూర్తి ఉత్సవమూర్తులను వెండి అంబారీపై పట్టణ వీధుల్లో ఊరేగించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆలయంలోని ధ్వజ స్తంభం వద్ద సంకల్ప పూజలు నిర్వహించి భక్తుల జయజయధ్వానాల మధ్య ధ్వజారోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.

కనురెప్పే.. కాటేస్తోంది..!

■ క్షణికావేశం.. బిడ్డలకు మరణశాసనం ■ ప్రతి సమస్యకూ పరిష్కారం ఉందంటున్న నిపుణులు

పుత్తూరు, న్యూస్‌టుడే: కడుపులో పడ్డ నలుసును కంటికి రెప్పలా చూసుకుంటూ నవమాసాలు మోసి.. ఈ బయట ప్రపంచంలోకి తెచ్చే అరుదైన అవకాశం అమ్మల సొంతం. గోరుముద్దలు తినిపించి కొండంత ధైర్యాన్ని నింపే ఆ అమ్మే.. అధైర్యంతో తల్లడిల్లుతోంది. కారణమేదైనా తనతోపాటు చిన్నారులను కాటికి తీసుకెళ్తోంది. మరణం ఎవరిదైనా దారుణమే.. మృత్యువు ఎంతటిదైనా ఘోరమే.. ! కానీ తన క్షణికావేశానికి మృత్యువును ఆహ్వానిస్తూ పిల్లలను సైతం బలిచేసే అధికారం తల్లికైనా ఎవరిచ్చారు? అనే ప్రశ్న అందర్నీ ఆలోచింపజేస్తోంది. ప్రతికూల పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని అనుకూలంగా మార్చుకోవాల్సిందిపోయి చిన్నారుల జీవితాల్ని చిదిమేస్తున్నారు. మారుతున్న కుటుంబ వ్యవస్థ, జీవనశైలితో నిత్యం ఏదోఒక ప్రాంతంలో ఇలాంటి ఘటనలు నిత్యకృత్యం కావడం ఆందోళన కలిగిస్తోంది.

- పుత్తూరు మండలం నేసనూరుకు చెందిన కన్నెప్పరెడ్డి కుమార్తె పద్మ పైడిపల్లికి చెందిన శివశంకర్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. వీరికి తేజ, లాస్య ఇద్దరు కుమార్తెలు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన పిల్లలిద్దరికీ ఉరివేసి తనూ తనువు చాలించారు.
- ఇటీవల హైదరాబాద్‌లో ఓ మహిళ ఇద్దరు బిడ్డలతో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ఆర్థికంగా ఉన్నవారే. ఏం కష్టం వచ్చిందో తెలియదుకానీ ఆ తల్లి ఇద్దరు పిల్లలతో రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నారు.

కారణాలు ఇలా..

- పెళ్లి తర్వాత ఎన్నో ఊహించుకొని అత్తవారింట్లోకి అమ్మాయిలు వెళ్తుంటారు. తీరా అక్కడి పరిస్థితులు చూసి ఒక్కసారిగా తమ ఊహలకు భిన్నంగా ఉన్నాయని బెంబేలెత్తుతుంటారు. మానసికంగా కుంగిపోతారు.
- అమ్మాయి తల్లిదండ్రులు, అబ్బాయి అమెరికాలో ఉన్నాడనో పెద్ద హోదాలో ఉన్నాడనో వెనుకా ముందు చూడకుండా వివాహాలు జరిపిస్తున్నారు. దీంతో అనేక సర్దుబాటు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి.
- పెళ్లి అవ్వగానే వెంటనే స్వతంత్రంగా కాపురం పెట్టాలి అనే ఆత్రుత ఎన్నో జంటల్లో ఉంటోంది. ఇలాంటి వారు ఒంటరిగా కష్టాల్ని ఎదుర్కొనే సమయాల్లో సరైన పరిష్కారం గుర్తించడంలో విఫలం అవుతున్నారు.
- ఉమ్మడి కుటుంబాలు తగ్గిన తరుణంలో తమ పిల్లల్ని ఎవరూ ఆదుకోరనే అభిప్రాయంలో ఉంటున్నారు. తర్వాత తమ పిల్లలు ఇబ్బందులు పడ రాదని వారినీ బలిపెడుతున్నారు.
- కొంతమందికి మానసిక సమస్యలు ఉంటాయి. సరైన చికిత్సలు లేకుంటే అవి మరింత జఠిలంగా తయారవుతాయి. దీంతో బాధితులు విపరీతంగా ప్రవర్తిస్తుంటారు.
- భరించలేని ఆర్థిక సమస్యలు, పుట్టింట్లో, అత్తారింట్లోనూ సమస్యలతో మరికొందరు చిన్న చిన్న తగాదాలకు తనువు చాలిస్తున్నారు.

ఉరేసుకుని మృతి చెందిన పద్మ

చిన్నారులు తేజ, లాస్య (పాతచిత్రం)

అవగాహనతో పరిష్కారం సులభమే..

గతంలోకంటే ఇప్పుడు వ్యక్తుల జీవనశైలి పూర్తిగా మారిపోయింది. వాస్తవంలో జీవించడం తగ్గిపోయింది. ప్రతి విషయంలో ఎదుటి వారితో పోల్చుకుంటున్నారు. దీంతో ఎన్నో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సమస్యల్ని క్రమంగా అవగాహన చేసుకోవాలి. ప్రత్యామ్నాయాల్ని చూడాలి. అన్ని అంశాలను పద్ధతిగా ఆలోచిస్తే ఎంతటి సమస్యకైనా పరిష్కారం ఉంటుంది. స్నేహితులు, నిపుణుల సలహా కోరడంలో తప్పులేదు. - డా.చంద్రశేఖర్, సూపరింటెండెంట్, వైద్య విధాన పరిషత్తు

చేయెత్తినా ఆపలేం.. ఆపినా చోటివ్వలేం

- బస్సులు, ట్రిప్పుల కొరతతో నిత్యపాట్లు
- 'స్త్రీశక్తి'తో వందశాతం దాటుతోన్న ఓఆర్

తిరుపతి (ఆర్టీసీ), న్యూస్‌టుడే: స్త్రీశక్తి పథకానికి మంచి ఆదరణ లభిస్తున్నా సమస్యలు వెంటాడుతున్నాయి. రద్దీ మార్గాల్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా తగినన్ని బస్సులు, ట్రిప్పులు నడపటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకటి పోయినా మరో బస్సు ఆగుతుందన్న నమ్మకాలు లేవని, ఒకవేళ ఆపినా ఎక్కే పరిస్థితి ఉండటం లేదని విద్యార్థినులు, ఉద్యోగినులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి రద్దీ వేళల్లో మరిన్ని సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

జిల్లాలో మొత్తం 911 ఆర్టీసీ బస్సులు ఉండగా స్త్రీశక్తి పథకానికి 356 బస్సులు కేటాయించారు. వీటిలో పల్లెవెలుగు 302, ఎక్స్‌ప్రెస్ 54, అల్ట్రా పల్లెవెలుగు 5 నడుపుతున్నారు. ప్రారంభంలో 70 నుంచి 80 శాతం ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్)తో నడిచిన బస్సులు ప్రస్తుతం వందశాతం దాటడంతో వేలాడుతూ ప్రయాణించాల్సి వస్తోంది.

మరిన్ని పెంచడానికి చర్యలు

ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయి. రద్దీ వేళల్లో అదనపు ట్రిప్పులు తిప్పుతాం. శ్రీకాళహస్తి మార్గంలో శ్రీకాళహస్తితో పాటు సూళ్లూరుపేట డిపోల బస్సులు నడుపుతున్నాం. గూడూరు, నెల్లూరు ఎక్స్‌ప్రెస్‌లు కచ్చితంగా శ్రీకాళహస్తికి వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. ఇతర సమస్యల పరిష్కారం పైనా దృష్టి సారిస్తాం. **- విశ్వనాథ్, డిప్యూటీ సీటీఎం**

సమస్యలు ఇలా..

- తిరుపతి- శ్రీకాళహస్తి, పుత్తూరు, సత్యవేడు, పుంగనూరు మార్గాల్లో కిటకిటలాడుతుండటంతో అవస్థలు తప్పడం లేదు.
- ఉదయం 6.30 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు బస్సులు కిక్కిరి ఉంటున్నాయి. తిరుపతి- శ్రీకాళహస్తి బస్సులు బస్‌స్టేషన్ నుంచే నిండుగా బయలుదేరడంతో మధ్యలో ఆపడం లేదన్న విమర్శలున్నాయి.
- తిరుపతి- గూడూరు, నెల్లూరు బస్సుల్లో శ్రీకాళహస్తి ప్రయాణికులను ఎక్కించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. కొన్ని బస్సులుబైపాస్ మీదుగా వెళ్తున్నాయని వాపోతున్నారు.
- డ్రైవర్లు, కండక్టర్లు ఖాళీ ఉన్నా ఆపకపోవడం, దురుసుగా వ్యవహరించడంపైనా విమర్శలున్నాయి.

ప్రభుత్వ సర్వీసులకు ప్రీపెయిడ్

■ స్మార్ట్ మీటరుకే సదుపాయం ■ త్వరలో అమలుకు చర్యలు

స్మార్ట్ మీటరు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: చరవాణి, టీవీలకు వినియోగదారులు రీ ఛార్జింగ్ చేయడం చూస్తున్నాం. ఇదే తరహాలోనే ప్రభుత్వ విద్యుత్తు సర్వీసుల(ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, వీధి దీపాలు, నగరపాలక, పురపాలక సంస్థలు, వాటర్ వర్క్స్)కు రీ ఛార్జింగ్(ప్రీపెయిడ్) విధానానికి ఏపీఎస్పీడీసీఎల్ సంస్థ శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ విద్యుత్తు సర్వీసులకు త్వరలో ప్రీపెయిడ్ విధానాన్ని ప్రారంభిస్తున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ సోమవారం జరిగిన అధికారుల సమీక్షలో పేర్కొన్నారు. ఈ దిశగా అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు.

కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు

చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలోని వాణిజ్య సర్వీసులకు స్మార్ట్ మీటర్లు అమర్చే ప్రక్రియ వేగంగా సాగుతోంది. ప్రభుత్వ సర్వీసులకు ఇప్పటికే స్మార్ట్ మీటర్లు అమర్చారు. వీటికే ప్రీపెయిడ్ సదుపాయాన్ని కల్పించనున్నారు. స్మార్ట్ మీటర్ల మొత్తానికి కమాండ్ కంట్రోల్ రూమ్ ఉంటుంది. ప్రీపెయిడ్ విధానంలో మూడు రోజుల ముందే బిల్లు చెల్లింపు గడువు ముగియనుందని వినియోగదారునికి మెసేజ్ వస్తుంది. బిల్లు చెల్లించకుంటే ప్రభుత్వ సర్వీసుకు విద్యుత్తు సరఫరా ఆగిపోతుంది. తర్వాత బిల్లు చెల్లింపు జరిగిన గంట లోపే ఆటోమెటిక్‌గా సరఫరా పునరుద్ధరణ చేస్తారు.

అమలు చేయనున్న సర్వీసుల వివరాలు..

జిల్లా	సర్వీసులు
చిత్తూరు	13,896
తిరుపతి	19,492
అన్నమయ్య	13,390

- ఈ ప్రక్రియ మొత్తం స్మార్ట్ మీటర్లు అమర్చిన కంపెనీ ఆధీనంలోనే కొనసాగుతోంది. పదేళ్ల పాటు వారి ఆధ్వర్యంలో కొనసాగనుండగా.. తర్వాత ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోకి రానుందని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు.

ఉచిత ఇసుక.. అయాచిత ఆర్జన

రోజూ 200 పైగా ట్రాక్టర్లలో తరలింపు

నాయుడుపేట, న్యూస్‌టుడే: ఉచిత ఇసుక కొందరికి కాసులు కురిపిస్తోంది. కొందరు మాఫియా నేతలు దీన్ని అనుకూలంగా మలచుకుని రూ.లక్షలు సంపాదిస్తున్నారు. స్థానిక అవసరాల పేరుతో నిత్యం వేల టన్నులు తరలిస్తుండటంతో గనులశాఖకు రావాల్సిన రాబడికి గండిపడుతోంది.

పరిశ్రమలు, వాణిజ్య భవనాలు, ప్రాజెక్టులు, వంతెనల వంటి నిర్మాణాలకు గుత్తేదారు సంస్థలు ప్రభుత్వం నిర్ణయించిన డంపింగ్ కేంద్రాల నుంచి మాత్రమే ఇసుక తీసుకోవాల్సి ఉంది. దీంతో ప్రభుత్వానికి సీనరేజీ రూపంలో కొంత రాబడి వచ్చే అవకాశం ఉంది. అయితే నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి మండలాల్లో ఇసుక తరలింపు ఇందుకు భిన్నంగా జరుగుతోంది. ప్రతి గ్రామంలో ఎవరికి వారు అక్రమంగా రీచ్‌లు ఏర్పాటు చేసి మేనకూరు, అత్తివరం సమీపంలోని పరిశ్రమలు, కాంక్రీటు మిక్సర్ ప్లాంట్లు, భవన నిర్మాణ పనులకు అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇందుకుగాను స్వర్ణముఖి నది పొర్లు కట్టలు, రోడ్లు ధ్వంసం చేస్తున్నారు.

రాణిగారితోట సమీపంలో తవ్వకాలు

అక్రమ రీచ్‌లు ఇక్కడే

నాయుడుపేట మండలం భీమవరం, చిగురుపాడు, అయ్యప్పరెడ్డిపాళెం, మూర్తిరెడ్డిపాళెం, మర్లపల్లి, అన్నమేడు, నాయుడుపేట పట్టణం తుమ్మూరు, ఏల్ఏసాగరం, బీడీకాలనీ, పెళ్లకూరు మండలంలో కప్పగుంటకండ్రిగ, రాణిగారితోట, పెన్నేపల్లి, దిగువచావాలి, కలవకూరు, చింతపూడి, పుల్లూరు, ఓజిలి మండలం జోష్యులువారికండ్రిగ.

రోజూ తరలింపు ఇలా..

స్వర్ణముఖి నుంచి రోజుకు 200 పైగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. భీమవరం, కలవకూరు ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలకు ఏకంగా జేసీబీలు వినియోగిస్తున్నారు. ఇక్కడి మూడు మండలాల్లో స్వర్ణముఖి నుంచి పదివేల క్యూబిక్ మీటర్లు అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయమై నాయుడుపేట, పెళ్లకూరు తహసీల్దార్లు రాజేంద్ర, హరికృష్ణలను వివరణ కోరగా అక్రమ తవ్వకాలు నియంత్రిస్తామని తెలిపారు.

క్యూలైన్లు పటిష్ఠమేనా..!

- 'శివరాత్రి' రద్దీ నేపథ్యంలో అప్రమత్తత అవసరం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. శ్రీశైలంలో శివభక్తులు తీవ్ర ఆగ్రహానికి గురికావడం, క్యూలైన్ల తలుపులు పగులగొట్టడం చర్చనీయాంశమైంది. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈదఫా శివరాత్రికి భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశముంది. ఇప్పటి నుంచే పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేసుకోకుంటే రద్దీ దృష్ట్యా ఇబ్బందులు తప్పవు. రెండేళ్ల క్రితం సర్వదర్శనం క్యూలైన్లల్లో భక్తుల మధ్య తోపులాటలు జరిగాయి.

రెండేళ్ల క్రితం తిరుమంజన గోపురం వద్ద క్యూలైన్లలో తోపులాట

వీటిని అనుసరిస్తే బాగు

- క్యూలైన్లు ప్రారంభం నుంచి మధ్యలో ఎగ్జిట్ గేట్లు ఏర్పాటు చేయడం, పోలీసులు, భద్రతా సిబ్బంది నిఘా కట్టుదిట్టం చేయాలి.
- అన్నీ క్యూలైన్లు మహాద్వారం వద్ద కలుస్తాయి. అక్కడ తోపులాటలు జరిగే అవకాశముంది.
- భక్తులందరూ ఆలయంలోనే ఉండిపోవడంతో తరచూ ఇబ్బందులు వస్తున్నాయి. దర్శనం అయిన వారికి బయటకు పంపేలా చూడాలి.
- క్యూలైన్లు నిలుపుదల చేసినప్పుడు భక్తులు అసంతృప్తికి గురికాకుండా.. ఇంకా ఎంత సమయం నిరీక్షించాలి..? ఏ సమయంలో క్యూలైన్లల్లో జనాన్ని పంపుతారన్న సమాచారాన్ని అందించాలి.
- శివరాత్రి రోజున ఉత్సవమూర్తులు బయటకు వచ్చే సమయం, మళ్లీ తిరిగి లోనికి వెళ్లే సమయంలో ముందస్తుగా మహాద్వారం వద్ద పరిస్థితిని అదుపులోకి తీసుకునేలా చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇలా నిరంతరం సామాన్య క్యూలైన్లను పర్యవేక్షించేలా ప్రత్యేకంగా అధికారులను నియమించడం, అక్కడ లోటుపాట్లను తరచూ గుర్తించి పరిష్కారమార్గాలు చూపే విధంగా చర్యలు చేపడితే లక్షన్నర మంది జనం వచ్చిన సులభతరంగా దర్శనాలు చేయించే వసతులు ఇక్కడి ఆలయంలో ఉన్నాయి.

పన్ను నొప్పి.. తలబొప్పి

■ గ్రంథాలయాలకు అందని సెస్సు ■ బకాయిలు రూ.33 కోట్లు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో మండలానికి ఒక డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని గొప్పలు చెప్పి తుస్సుమనిపించారు. అప్పట్లో గ్రంథాలయాలకు చెల్లించాల్సిన సెస్సు కూడా చెల్లించకుండా చేతులెత్తేయడంతో గ్రంథాలయాల నిర్వహణ, అభివృద్ధి కుంటుపడింది. దీంతో చేసేదేమీలేక చాలీచాలని సౌకర్యాలతో నెట్టుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది. నేటికీ స్థానిక సంస్థల నుంచి పన్ను బకాయిలు ఖాతాలకు చేరకపోవడంతో నిర్వహణ అధ్వానంగా మారింది. గ్రంథపాలకులు, పాఠకుల ఇక్కట్లు వర్ణనాతీతంగా మారాయి.

పీలేరు గ్రంథాలయం

నిర్వహణ చేయాల్సిందిలా..

పుర పాలికలు, పంచాయతీల్లో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక పన్ను ప్రజల నుంచి వసూలు చేస్తారు. ఆ మొత్తంలో గ్రంథాలయాలకు చెల్లించాలి. ఇలా చెల్లించిన సెస్సుతో సిబ్బందికి వేతనాలు, గ్రంథాలయాలకు కావాల్సిన పుస్తకాలు, గ్రంథాలు, దిన పత్రికలు, పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలు, ఉద్యోగ ప్రకటనలు, కావాల్సిన అభివృద్ధి పనులు చేపట్టడం తదితరాలకు వాటికి ఖర్చు చేస్తారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇదీ పరిస్థితి

- ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 171 గ్రంథాలయాలున్నాయి. వీటిలో రెగ్యులర్, పొరుగు సేవల్లో 48 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా రూ.33 కోట్లు బకాయిలు అలానే ఉన్నాయి.
- తిరుపతి నగరంలో రూ.23 కోట్లు, చిత్తూరులో రూ.5 కోట్లు, మదనపల్లె, శ్రీకాళహస్తి, పీలేరు పరిధిలోని గ్రంథాలయాలకు లక్షల్లో బకాయిలు అలానే ఉండిపోయాయి.

అన్నివిధాలా ఇక్కట్లు

ప్రజల నుంచి పంచాయతీ అధికారులు పన్ను వసూలు చేస్తున్నారు. గ్రంథాలయాలకు చెల్లించాల్సిన సెస్సు చెల్లించకుండా రూ.కోట్లలో బకాయిలు అలానే వదిలేశారు. దీంతో పాఠకులకు పుస్తకాలు కొనుగోలు చేయాలన్నా సరిపడా నిధులు లేక నిర్వహణ కష్టంగా మారింది.

నిధులు ఇస్తేనే మనుగడ

స్థానిక సంస్థలు బకాయిలు చెల్లిస్తేనే గ్రంథాలయాల మనుగడ సాధ్యం. నిర్వహణ సజావుగా సాగాలంటే ఆయా పురపాలికలు, పంచాయతీలు వెంటనే సెస్సు రూపంలో వచ్చిన నగదును ఖాతాల్లో జమ చేయాలి. రానున్న పోటీ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని పుస్తకాలు కొనుగోలు చేసి పాఠకులకు అందుబాటులో ఉంచాలంటే నిధుల కొరత వెంటాడుతోంది. **- శర్మ, జిల్లా కార్యదర్శి, గ్రంథాలయ సంస్థ**

వేగంగా ఎల్జీ పనులు

- త్వరితగతిన అనుమతులు ఇవ్వడంతోనే

ఈనాడు- తిరుపతి: శ్రీసిటీలో గతేడాది మే 8న భూమిపూజ జరిగిన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల తయారీ ప్రాజెక్టు నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఆరేళ్లలో రూ.5,001 పెట్టుబడులు ఆ సంస్థ పెడుతుండగా 2వేల మందికి ఉపాధి లభిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 36 ప్రాంతాల్లో ఎల్‌జీ.. గృహోపకరణాలు తయారు చేస్తుండగా అతి పెద్ద ప్లాంటు అమెరికాలో ఉంది. రెండో ప్లాంటు శ్రీసిటీలోనే నెలకొల్పారని.. ఎక్కడా లేనంత వేగంతో ఇక్కడ అన్ని శాఖలు అనుమతులు ఇచ్చాయని సంస్థ ప్రతినిధులు కితాబు ఇచ్చారని పరిశ్రమల శాఖ కార్యదర్శి తాజాగా జరిగిన సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు. తద్వారా అంతే శీఘ్రంగా పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు.

ముత్యపు పందిరిపై ముగ్ధ మనోహరుడు

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీనివాస మంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజైన మంగళవారం దేవదేవుడు ఉదయం సింహ వాహనంపై యోగ నారసింహుని రూపంతో భక్తలకు దర్శనమిచ్చారు. రాత్రి ముత్యపు పందిరి వాహనంపై కాళీయ మర్దనుడిగా ముగ్ధ మనోహర రూపంలో దేవేరులతో కలసి విహరించారు. వాహన సేవల్లో దేవతామూర్తుల వేషధారణతో భక్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బుధవారం ఉదయం కల్పవృక్షవాహనం, సాయంత్రం ఊంజలసేవ, రాత్రి సర్వభూపాల వాహనసేవలు జరగనున్నాయి.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటలు, రూ.300 ఎస్‌ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. సోమవారం శ్రీవారిని 74,130 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.4.03 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద మంగళవారం భక్తులకు 15 వేల సర్వ దర్శన టోకెన్లు జారీ చేశారు. మెట్టు నడకదారి భక్తులకు మరో 2 వేల టోకెన్లు జారీ చేశారు.

104 FM Tirupati
ఈ FM 104 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

పది నామినల్ రోల్స్‌లో తప్పులా?

- సవరణకు రెండ్రోజులే గడువు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : ప్రతిఒక్కరి జీవితంలో పదోతరగతి మార్కుల జాబితా ఎంతో కీలకమైంది. ఇందులో ఏచిన్న పొరపాటు ఉన్నా భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. ముఖ్యంగా ఉద్యోగాలకు ఎంపికైన సమయంలో.. ఆతర్వాత అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం తిరుపతి జిల్లాలో పదో తరగతి చదువుతున్న పలువురు విద్యార్థుల ఆధార్, పాఠశాల రికార్డుల్లోని వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తప్పుల సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో 27,658 మంది పదో తరగతి విద్యార్థులు ఉండగా సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలకు పాఠశాల యూడైస్ పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ ఇచ్చారు.

వీటిని మార్చుకోవచ్చు

విద్యార్థి, తల్లిదండ్రుల పేర్లు, శరీరంపై గుర్తులు (మోల్స్), కులం, ఉపకులం, ఫొటో, సంతకాన్ని మార్చుకునే వీలుంది. పుట్టిన తేదీ మార్చుకోవడానికి మాత్రం అవకాశం లేదు. యూడైస్‌లో మార్చిన వివరాలను పాఠశాల రికార్డుల్లో సరిదిద్దాక డిప్యూటీ డీఈవో దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత హెచ్‌ఎంలపై ఉంది. 12వ తేదీలోపు మార్పులు, చేర్పులు ఉంటే సరిదిద్దుకోవాల్సి ఉంటుందని, ఇప్పటివరకు జిల్లాలో 725 మంది విద్యార్థుల వివరాలు సరిచేశామని జిల్లా విద్యాధికారి కేవీఎస్ కుమార్ తెలిపారు.

రూ.350 కోట్లతో నగరపాలిక వార్షిక బడ్జెట్

- ప్రశాంతంగా ముగిసిన ఆఖరి సమావేశం

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకొని తిరుపతిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని నగరపాలక సంస్థ కౌన్సిల్ ప్రత్యేక ఆహ్వానితులు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. నగరపాలక సంస్థ 2026-27 వార్షిక బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశాలు మంగళవారం ఎస్వీయూ సెనెట్ హాల్లో మేయర్ డా.శిరీష అధ్యక్షతన నిర్వహించారు. కమిషనర్ ఎన్.మౌర్య ప్రవేశపెట్టిన రూ.350 కోట్ల బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. వార్షిక బడ్జెట్‌ను రూ.271 కోట్ల నుంచి రూ.350 కోట్లకు పెంచగలిగామని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైకాపా, కూటమి కార్పొరేటర్లు విమర్శలు ప్రతివిమర్శలు చేశారు.



బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతున్న మేయర్ శిరీష

కూటమి ప్రభుత్వం గౌరవించింది

వైకాపాతోపాటు కూటమి ప్రభుత్వం సైతం తనను గౌరవించి మేయర్‌గా కొనసాగించిందని, వరుసగా ఐదు వార్షిక బడ్జెట్లను ప్రవేశపెట్టే అవకాశం లభించిందని మేయర్ శిరీష అభిప్రాయపడ్డారు. గ్రేటర్ తిరుపతిగా బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం లభిస్తుందని భావించినప్పటికీ... అనివార్య కారణాలతో ఆలస్యమైందని, గ్రేటర్ తిరుపతి తథ్యం అని ఆమె అన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, సంస్మరణ, వర్ధంతి...
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

మా వైద్య నిపుణులను సంప్రదించండి - అపోలో చెన్నై ఆర్థోపెడిక్ & స్పైన్ క్లినిక్ @ తిరుపతి
Apollo HOSPITALS CHENNAI
పరిస్థితులు/ లక్షణాలు:
- భుజంలో నొప్పి
- వెన్నెముక, మోకీలు & తుంటి కీలు నొప్పి
- ఆస్టియోఆర్థరైటిస్
- బిగుసుకుపోయిన & వంగని భుజం
- స్పాండిలైటిస్
- రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఫ్రాక్చరు
- లిగమెంట్ సమస్యలు
- టెన్నిస్ ఎల్బో & దీర్ఘకాలిక భుజం సమస్యలతో బాధపడుతున్నవారు
- మోకీలు & తుంటి మార్పిడులు

డా. విజయ్ కిషోర్ కొండ్రెడ్డి
DNB (Ortho), D.Ortho, M.Ch (Ortho), FIA (Germany), FIAS (Australia)
హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్
సీనియర్ కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ సర్జన్
అపోలో హాస్పిటల్, చెన్నై
శుక్రవారం, 13 ఫిబ్రవరి 2026 | సా.4.00 గం. - రా.8.00 గం.లు
అపోలో క్లినిక్
29 ఓల్డ్ తిరుచానూర్ రోడ్, లక్ష్మీపురం సర్కిల్, తిరుపతి - 517501
అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 9491139025, 9985422583.

(c) eenadu

మల్లన్న తరఫున శివయ్యకు పట్టువస్త్రాలు

పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ట్రస్టుబోర్డు సభ్యురాలు సుబ్బలక్ష్మి, ఏఈవో హరిదాస్ తదితరులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీశైలం శ్రీభ్రమరాంబిక సమేత శ్రీమల్లికార్జున స్వామి ఆలయం తరఫున అధికారులు ఇక్కడి శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి పట్టువస్త్రాలను సమర్పించారు. మంగళవారం సువర్ణ మండపం నుంచి పట్టువస్త్రాలను మేళతాళాలతో తీసుకువచ్చి ఆలయంలోని దక్షిణామూర్తి సన్నిధి వద్ద సమర్పించారు. శ్రీశైలం ఆలయం నుంచి వచ్చిన ఏఈవో హరిదాస్, ట్రస్టుబోర్డు సభ్యురాలు సుబ్బలక్ష్మి దంపతులకు ఆలయం తరఫున తీర్థ ప్రసాదాలు అందజేశారు.

భూత వాహనంపై సోమస్కందమూర్తి

తిరుపతి (తితిదే): తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు మంగళవారం ఉదయం శ్రీ సోమస్కందమూర్తి, కామాక్షి సమేతంగా భూత, సింహ వాహనాలపై నగర పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవలు సాగాయి. భక్తులు బారులుదీరి దర్శించుకున్నారు. జేఈవో వీరబ్రహ్మం, ఏఈవోఎస్‌ రమేష్‌ కృష్ణ పాల్గొన్నారు.

రాయల రాజసం.. సాంకేతిక దర్పణం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: గోపురాలు.. భగవన్నిలయాలైన ఆలయాలకు మార్గాలను నిలుస్తాయి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన రాజగోపురం చారిత్రాత్మక మహాకట్టడంగా ఎంతో గుర్తింపు పొందింది. విజయనగర రాజుల కాలంలో నిర్మించిన నష్టికి అప్పుడు.. ఇప్పుడు ఎప్పుడూ తనదైన రాజసంతో భక్తజనకోటికి స్వాగతిస్తోంది.

నవయుగ నిర్మాణ సంస్థ నిర్మించిన రాజగోపురం

ఇదీ.. నేపథ్యం

1509 నుంచి 1529 దాదాపు ఇరవై ఏళ్ల పాటు రాజ్యపాలన చేసిన విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణదేవరాయలు 1516న శ్రీకాళహస్తిలో రాజగోపురాన్ని నిర్మించినట్లు చారిత్రాత్మక ఆధారాల ద్వారా తెలుస్తోంది. శత్రురాజైన గజపతులను ఓడించి తన విజయ ప్రస్థాన ప్రతీకగా 136 అడుగుల ఎత్తుతో ఏడు అంతస్తులతో ఈ మహాకట్టడాన్ని నిర్మించినట్లు ఆధారాలు విశదపరుస్తున్నాయి. అంతటి మహా కట్టడం.. 2010 మే 26వ తేదీన పేకముక్కలా కుప్పకూలింది.

నాటి సాంకేతికతకు దర్పణం

ప్రస్తుత రోజుల్లో.. చిన్నపాటి కట్టడమైనా సిమెంటు, స్టీలు లేకుండా నిర్మించడం కష్టమే. శ్రీకృష్ణదేవరాయలు హయాంలో నిర్మించినట్లుగానే ప్రస్తుతమున్న నూతన కట్టడాన్ని నిర్మించడం నేటి సాంకేతికతకు అద్దం పడుతోంది. కుప్పకూలిన రాజగోపురాన్ని సందర్శించిన ఐఐటీ నిపుణులు, గోపుర అధ్యయనాల బృందం పాత పద్ధతులతోనే తిరిగి గోపురాన్ని నిర్మించాలని సంకల్పించింది. ఈ నిర్మాణానికి ఉచితంగా కట్టించేందుకు నవయుగ నిర్మాణ సంస్థ ముందుకొచ్చింది. ఇంతటి మహాకట్టడ నిర్మాణంలో సిమెంటు, స్టీలు వాడకుండా గోపురాన్ని పునర్నిర్మించారు. ప్రధా

చరిత్రకు నిలువెత్తు నిదర్శనం

నంగా సున్నంపొడికి కరక్కాయ, బెల్లం, కర్పూరం చూర్ణాన్ని కలిపి మిశ్రమంగా తయారు చేసుకుని తద్వారా నిర్మాణ పనులు చేపట్టారు. వాటి ద్వారా.. రాతిబండలు, ఇటుకలను ఎంచక్కా అమర్చుకుంటూ నిర్మాణం పూర్తి చేశారు. ఇక గోపురంపై నిర్మించిన బొమ్మలకు అలరించేవిధంగా గుజ్జుతో పాటు సున్నం, బెల్లం, కర్పూరం మిశ్రమంతో తీర్చిదిద్దారు. 2017 ఫిబ్రవరి 1న తేదీన నూతన గోపురానికి కుంభాభిషేకం నిర్వహించారు. సిమెంటు కట్టడాలైతే.. మహా అంటే.. వందేళ్లు.. ఇంకా అంటే 150 ఏళ్లు ఉంటే గగనమే. అదే పాత పద్ధతులతో నిర్మిస్తున్న ఈ గోపురం వెయ్యేళ్ల వరకు ఢోకా లేదని సాంకేతిక నిపుణుల బృందం స్పష్టం చేయడం విశేషం.

సకల పాపహరణం.. గోపూజా ఫలం

సనాతన ధర్మంలో గోమాతకు ఉన్న ప్రాముఖ్యం మరే ఇతర జంతువుకు లేదు. ఈ పూజనే సకల దేవతల పూజగా పిలుస్తారు. ఎందుకంటే అందరు దేవుళ్లు గోమాతలో కొలువుదీరి ఉంటారన్నది విశ్వాసం. అందుకే శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేకువజామున నిర్వహించే గోమాతపూజ విశేష ఆదరణ పొందుతోంది.

ముక్కంటి ఆలయంలో నిర్వహించే గోమాత పూజ

సేవలు ఫలాలు

- ఆర్జిత సేవ రుసుం: రూ.200
- ఎంత మందికి అవకాశం: ఒకరు
- పూజా సమయం: ఉదయత్పూర్వం 4 గంటలకు
- పూజా నిర్వహణ ప్రదేశం: ఆలయంలోని దక్షిణామూర్తి సన్నిధి
- పూజా ఫలం : ఆర్థికాభివృద్ధి, ఆరోగ్యసిద్ధి, ఐశ్వర్యం. పూజ తర్వాత భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనం.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ఇంటిగ్రేటెడ్ చదువులు

- మూడు కోర్సుల్లో అప్రెంటిస్‌షిప్ డిగ్రీ ప్రోగ్రాం
- మహిళా వర్సిటీలో ఎన్‌ఈపీ-2020 అమలుకు చర్యలు

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: రాబోయే విద్యా సంవత్సరం నుంచి శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో జాతీయ విద్యావిధానం (ఎన్‌ఈపీ-2020) మార్గదర్శకాలను అనుగుణంగా కీలక సంస్కరణలు అమలు చేయాలని వీసీ ఆచార్య వి.ఉమ నిర్ణయించారు. మంగళవారం వర్సిటీలో నిర్వహించిన విభాగాధిపతుల సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థుల ఉద్యోగ యోగ్యతను పెంచే లక్ష్యంతో డిగ్రీస్థాయి కోర్సుల్లో అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాం (ఏఈడీపీ) అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

పరిశ్రమలకు అనుసంధానం

డిగ్రీ స్థాయిలో బీఎస్సీ స్టాటిస్టిక్స్, ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ఫుడ్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ.. ఈ మూడు కోర్సుల విద్యార్థినులకు డిగ్రీ చదువుతో పాటు అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ తప్పనిసరి చేయనున్నారు. ఏఈడీపీ అనేది అకడమిక్ విద్యతో పాటు పరిశ్రమల ఆధారిత శిక్షణను కలిపిన డిగ్రీ విధానం. ఈ విధానంలో విద్యార్థినులు ఫ్యాక్టరీలు, విద్యతోపాటు పరిశ్రమలు, పరిశోధన సంస్థలు, ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు, బయోటెక్నాలజీ సంస్థలు, గణాంక, డేటా ఆధారిత సంస్థలు.. ఇలాంటి చోట్ల ప్రత్యక్షంగా పనిచేస్తూ అనుభవం పొందే అవకాశం ఉంటుంది. దీనివల్ల డిగ్రీ పూర్తయ్యేనాటికి విద్యార్థినులకు విద్యతోపాటు ప్రాక్టికల్ అనుభవం లభిస్తుంది.

అకడమిక్ ప్రమాణాలు మెరుగు

సంస్కరణలు అమలుతో వచ్చే విద్యాసంవత్సరం నుంచి మహిళా వర్సిటీలో అకడమిక్ ప్రమాణాలు మరింత మెరుగుపడుతాయి. పరిశ్రమలతో అనుసంధానం బలోపేతం కావడం, జాతీయస్థాయిలో వర్సిటీ గుర్తింపు పెరగడం, ర్యాంకులు, ప్లేస్‌మెంట్ అవకాశాలు మెరుగుపడటం వంటి ప్రయోజనాలు కలుగుతాయని అధికారులు భావిస్తున్నారు.

తితిదేకు రూ.10 లక్షల విరాళం

తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరికి విరాళం డీడీ అందిస్తున్న దాత ఎన్.సుధారాణి కుటుంబం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు గుంటూరుకు చెందిన ఎన్.సుధారాణి రూ. 10,01,116 విరాళంగా అందించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తితిదే అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్యచౌదరికి విరాళం డీడీని అందజేశారు. దాతలను అదనపు ఈవో అభినందించారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

శ్రీవారి ఆలయం ఎదుట సినీ హీరోలు విశ్వక్‌సేన్, నారా రోహిత్

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు మంగళవారం దర్శించుకున్నారు. తెల్లవారుజామున అష్టదళపాద పద్మారాధన సేవలో హీరో నారా రోహిత్, ఉదయం వీఐపీ బ్రేక్‌లో సినీ హీరో విశ్వక్‌సేన్, నిర్మాత నాగవంశీ, విజయవాడ ఎమ్మెల్యే బొండా ఉమ దర్శించుకున్నారు.

తిరుమలలో తితిదే ఛైర్మన్ విస్తృత పర్యటన

భక్తులతో మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో అభివృద్ధి పనులు, సామాన్యులకు సౌకర్యాలపై తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు మంగళవారం అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ముందుగా తితిదే-ఐవోసీఎల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బయోగ్యాస్ ప్లాంట్ పురోగతిని పరిశీలించారు. అనంతరం ఎల్పీజీ గ్యాస్ నూతన ప్లాంట్ నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. తర్వాత స్థానిక సుదర్శన్ సత్రం వద్దకు చేరుకుని భక్తులతో మమేకమై సౌకర్యాలపై ఆరాతీశారు. సుదర్శన్ సత్రాన్ని తనిఖీ చేసి గదుల్లో వాటర్ లీకేజీ అరికట్టాలని ఆదేశించారు. ఈ భవనాన్ని ఆధునికీకరణ, పునర్నిర్మాణం చేసే విధంగా అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అక్కడే అన్నప్రసాదాలు పంపిణీ చేశారు డిప్యూటీ ఈవోలు సోమన్నారాయణ, భాస్కర్, వీజీవో సురేంద్ర, ఆరోగ్యాధికారి మధుసూదన్ పాల్గొన్నారు.

సమాజ శాంతి నెలకొల్పడమే లక్ష్యం



మాట్లాడుతున్న తితిదే జేఈవో శరత్, దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే దాస సాహిత్య ప్రాజెక్టు ద్వారా భక్తి మార్గంలో సమాజ శాంతి నెలకొల్పడమే ప్రధాన లక్ష్యమని తితిదే జేఈవో డాక్టర్ ఎ.శరత్ అన్నారు. తిరుమలలో మూడురోజుల పాటు నిర్వహించిన శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం ముగింపు కార్యక్రమానికి మంగళవారం ఆయన హాజరై మాట్లాడారు. మెట్లోత్సవంతో ధర్మప్రచారం, సనాతన ధర్మ సంరక్షణకు కృషి చేస్తున్నామన్నారు. వాలంటీర్లు, సేవకులు స్వామివారి ప్రతినిధులుగా భక్తిని ప్రజల్లో వ్యాప్తి చేయాలన్నారు. భక్తి మార్గమే వ్యక్తిగత, కుటుంబ, సమాజ శాంతికి పునాదని పేర్కొన్నారు. శ్రీవారి నామస్మరణే దీనికి మూలమని చెప్పారు. దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఆరణి

కిసాన్ మేళాలో రైతుల సూచనల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

తిరుపతి(పశువైద్య వర్సిటీ), న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఆధునిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చి ఆదాయం రెట్టింపు చేయడానికి కిసాన్ మేళాలు ఎంతో ఉపయోగ పడతాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. జాతీయ మాంస పరిశోధన సంస్థ, పశువైద్య కళాశాల సంయుక్తంగా నిర్వహించిన కిసాన్ మేళాను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యాన శాఖలు, అనుబంధ రంగాల వర్సిటీల ఉత్పత్తులు, పలు పురుగు మందులు, పాల ఉత్పత్తుల సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పశువైద్య వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ డా. జె.వి.రమణ, వర్సిటీ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం పశువైద్య వర్సిటీ విస్తరణ సంచాలకుల శోభామణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. 750 మంది రైతులకు ఉచితంగా లవణ మిశ్రమాన్ని అందజేశారు. పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ జగపతి రామయ్య, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ రెడ్డిశేఖర్ పాల్గొన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల వర్సిటీ ఉత్పత్తుల ప్రదర్శన ఆకట్టుకుంది.

నేడు సమగ్ర శిక్షాలో ముఖాముఖి

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లోని సమగ్ర శిక్షా విభాగంలో బుధవారం ఐదు పోస్టుల భర్తీకి ముఖాముఖి నిర్వహించనున్నట్లు ఆశాఖ అధికారులు మంగళవారం తెలిపారు. అసిస్టెంట్ సీఎంఓ, అసిస్టెంట్ ఏఎంఓ, ఏఎల్ఎస్ కోఆర్డినేటర్, రెండు ఏఎస్ఓ పోస్టుల భర్తీ చేపట్టాల్సి ఉంది.

పరిశోధన స్థానంలో కిసాన్ మేళా రేపు

తిరుపతి (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ వర్సిటీ పరిధిలోని తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో వ్యవసాయ శాఖ సహకారంతో ఈనెల 12న కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు పరిశోధన స్థానం ఏడీఆర్ సుమతి తెలిపారు. 'సమగ్ర వ్యవసాయం' అనే అంశంపై నిర్వహించనున్న మేళాలో వ్యవసాయ, అనుబంధ రంగాల్లోని సాంకేతిక అంశాల ప్రసంగాలు, రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి, ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. తిరుపతి, చిత్తూరు, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప జిల్లాల నుంచి రైతులు హాజరుకానున్నట్లు తెలిపారు.

ఎస్వీయూ డిగ్రీ విద్యార్థులకు చివరి అవకాశం

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల విద్యార్థులు గతంలో పాత నిబంధనల ప్రకారం డిగ్రీ చదివి, ఇంకా కొన్ని పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని వారికి చివరిసారిగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎస్వీయూ పరీక్షల నియంత్రణాధికారి రాజమాణిక్యం ఓ ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఆయా జిల్లాల పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో చదివి అప్పట్లో డిగ్రీ వార్షిక పరీక్షలు రాశారు. ఈ విధానంలో తప్పిన విద్యార్థులకు చివరిసారి అవకాశం ఇస్తున్నట్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 26 నుంచి పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులు ఫిబ్రవరి 20 తేదీ నుంచి విశ్వవిద్యాలయానికి నేరుగా వచ్చి, తమ వ్యక్తిగత ధ్రువీకరణ ఆధారం చూపి, హాల్ టికెట్లు పొందవచ్చని అధికారులు తెలిపారు.

హాల్ టికెట్లు సిద్ధం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: విజయవాడ కేంద్రంగా ఈనెల 14, 15వ తేదీల్లో నిర్వహించనున్న హెచ్ఎం అకౌంట్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల హాల్ టికెట్లు వెబ్‌సైటులో అందుబాటులో ఉంచాలని, 10వ తేదీ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని డీఈవో కేవీఎన్ కుమార్ తెలిపారు. అలాగే ఈనెల 14న నిర్వహించనున్న పీఈటీ పరీక్షల హాల్ టికెట్లను https:///www.bse.ap.gov.in లో మంగళవారం నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

వసతి గృహాల్లో మియావాకీ తోటలు

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: తక్కువ స్థలంలో చిట్టడవులను పెంచడాన్ని జపాన్ శాస్త్రవేత్త అకిరా మియావాకీ ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ విధానానికి ఆయన పేరునే మియావాకీగా పిలుస్తున్నారు. వేగంగా పెరిగే చెట్లను పెంచడం, నేల, అటవీ జీవ వైవిధ్యాన్ని పెంచడం, కార్బన్‌డయాక్సైడ్ నిర్మూలన, అటవీ స్థితిస్థాపకతను పెంచడం, సంప్రదాయకంగా నాటిన అడవుల కంటే మియావాకీ అడవులు ఎక్కువ స్థితిస్థాపకంగా ఉన్నట్లు స్పష్టమైంది. జపాన్ అనుసరిస్తున్న మియావాకీ పద్ధతిని రాష్ట్రంలోనూ అమలు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఇందులో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా చంద్రగిరి మండలాన్ని ఎంపిక చేశారు.

కావలెను

శ్రీరామ్ చిట్స్ & లైఫ్ ఇన్సూరెన్స్ కం॥ ప్ర. లిమిటెడ్ నందు పనిచేయుటకు యువతి/యువకులు కావలెను.

Qua : Any డిగ్రీ
Salary + Incentives

చిత్తూరు, మదనపల్లి, పలమనేరు, పాకాల, పుంగనూరు, కుప్పం, బంగారుపాళెం.

Divisional Manager : 9849824053
Branch Manager : 9000883237
అడ్రస్ : 11-458, II Floor Velkur Complex, OTK Road, CHITTOOR.

బహిరంగ వేలం

2026 ఫిబ్రవరి నెల : 11, 18, 26 తేదీలు

Vehicle No.	Description	Year
AP07TC2169	AL 3116 IL FBT	2012
TS08UD4449	AL 1616 IL FBT	2017
AP03AD4008	INNOVA EURO 4 2.5 G DIESEL 8 SEATER	2008
AP39NQ9120	VERNA CRDI SX(O) 1.6 DIESEL 5 SEATER	2012
AP04TW0649	AL 3118 IL FBT	2014
AP03CD1405	JCB 3DX	2016
AP39TV0056	MAHINDRA BOLERO PICK UP 1.7T BS6	2021
KA33A-8513	TOYOTA ETIOS DIESEL-P	2015
AP39TK0063	AL DOST PLUS	2020
AP03BJ4444	INNOVA EURO 3 2.5 VX DIESEL 7 SEATER	2015
AP27BD9189	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2016
AP39TN0131	MAHINDRA 475 DI XP PLUS	2020
AP03BW9198	ETIOS VX D DIESEL 5 SEATER	2017
AP26AW6886	ERTIGA VDI BS4 DIESEL 7 SEATER	2013
AP39UK0167	APE E-XTRA FX	2022
AP03TH1044	TATA ACE MEGA XL	2017
KA51C5933	CHEVROLET TAVERA NEO-P	2015
AP37TK5150	MAHINDRA BOLERO PICK UP 1.7T	2019
AP39TC9878	MAHINDRA BOLERO PICK UP 1.7T	2019
TN19J8590	SUMO GOLD EX BS4 DIESEL 8 SEATER	2013
AP03BX6606	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2016
AP39TF1928	FORCE TEMPO TRAVELLER-P	2015
AP39HA9106	JOHN DEERE 5310 HARVESTER	2015
AP03TB6775	SWARAJ MAZDA SARTAJ SCHOOL BUS-P	2013
AP03TB6774	SWARAJ MAZDA SARTAJ SCHOOL BUS-P	2013
AP39AC3935	NEW HOLLAND 3230	2019
AP16DP4966	SCROSS 1.3L ZETA DIESEL 5 SEATER	2016
AP39VF1877	AL 3123N FBT-T	2019
AP03AT4546	EECO 5 STR PETROL 5 SEATER	2011
AP39NS9882	ERTIGA ZDI BS4 DIESEL 7 SEATER	2014
AP03TB8822	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2014
AP03TA8436	BAJAJ RE DIESEL-P	2012
AP39JJ5562	JOHN DEERE 5310 HARVESTER	2021
AP39UP8838	TATA SIGNA 3525.TK BS6 FBT	2023
AP39NP9471	INNOVA EURO 3 2.5 G DIESEL 7 SEATER	2015
AP39NQ8623	ERTIGA VDI BS4 DIESEL 7 SEATER	2013
AP40A5547	SWIFT VXI BS6 PETROL 5 SEATER	2023
AP39WB6923	SWARAJ 843 XM	2022
AP39TH7397	MAHINDRA 275 DI TU	2019
AP31DJ1919	SCROSS 1.6L DELTA DIESEL 5 SEATER	2015
AP39NQ8355	ETIOS D 4D GD DIESEL 5 SEATER	2013
AP26TF1630	TATA LPK 2523 FBT	2016

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసులను పంపడమైనది. కాని ఖాతరు చేయనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, NH No.205, తూకివాకం గ్రామం, RPR కన్వెన్షన్ సెంటర్ ప్రక్కన, తిరుపతి-517320

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం.19-03-13/కె, 1వ అంతస్తు, హోండ షోరూమ్ దగ్గర, రేణిగుంట రోడ్డు, తిరుపతి - 517501, ఆం.ప్ర. ఫోన్ : 0877-2221287, 90000 80798

ఉగాదికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

బిరదవాడలో అధికారులతో మాట్లాడుతున్న ఎండీ అరుణ్‌బాబు

నాయుడుపేట, న్యూస్‌టుడే: మన ఇళ్లు, మన గౌరవం పథకం ద్వారా నిర్మాణంలోని పక్కా గృహాల నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని ఏపీ గృహ నిర్మాణశాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం నాయుడుపేట పట్టణం బిరదవాడ టిడ్కోగృహాల సముదాయంలో నిర్మాణంలోని వ్యక్తిగత గృహాలను పరిశీలించారు. అనంతరం నిర్మాణ పురోగతిపై అధికారులతో చర్చించారు. నాయుడుపేట పట్టణంలో 657, గ్రామీణంలో 165 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులకు జాప్యం లేకుండా బిల్లులు చెల్లించాలన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.

శైవాలయాల్లో విస్తృత స్థాయి భద్రత

సమీక్షిస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు, ఆలయ ఈవో టి.బాపిరెడ్డి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శైవాలయాల్లో విస్తృత స్థాయి భద్రత కల్పిస్తామని ఎస్పీ సుబ్బరాయుడు అన్నారు. ముక్కంటి ఆలయ ఆవరణలోని సమావేశపు హాలులో మంగళవారం ఆలయ ఈవో బాపిరెడ్డి, సబ్‌డివిజన్ల అధికారులతో సమావేశమయ్యారు. శైవాలయాలకు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు. రద్దీ దృష్ట్యా ఇప్పటికే అవసరమైన ఏర్పాట్లపై సూచనలు చేసినట్లు తెలిపారు. బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, అదనపు చెక్‌పోస్టులు ఏర్పాటు నిరంతర పర్యవేక్షణ చేపట్టే విధంగా సన్నాహాలు సిద్ధం చేశామని తెలిపారు. ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు, పార్కింగ్ ఏర్పాట్ల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముక్కంటి ఆలయంలో క్యూలైన్ల నియంత్రణ, ట్రాఫిక్ మళ్లింపు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. అదనపు ఎస్పీలు రవిమనోహరాచారి, శ్రీనివాసులు, డీఎస్పీలు మూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వినతులు సకాలంలో పరిష్కరించాలి: జేసీ

అధికారులతో మాట్లాడుతున్న జేసీ గోవిందరావు

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వినతులను సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జేసీ గోవిందరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. వినతుల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించమన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పొరబాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. డీడీవో నారాయణరెడ్డి, డీఎస్‌డబ్ల్యూ కో-ఆర్డినేటర్ జగదీష్ పాల్గొన్నారు. **తిరుపతి(నేరవిభాగం):** ఉద్యోగ జీవితంలో క్రీడలు మానసికోల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని జేసీ గోవిందరావు పేర్కొన్నారు. రెండు రోజులపాటు ఎస్వీయూ మైదానంలో నిర్వహిస్తున్న తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల ఎక్సైజ్ శాఖ స్పోర్ట్స్ మీట్‌ను మంగళవారం ప్రారంభించారు. ఉద్యోగులు ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. డీసీ విజయశేఖర్, ఏసీ శ్రీనివాసాచారి, తిరుపతి ఈఎస్ నాగమల్లేశ్వరరెడ్డి, ఏఈఎస్ వాసుదేవ చౌదరి పాల్గొన్నారు.

పెద్దజీయర్ మఠాన్ని పావుగా వాడుకుంటున్నారు: భూమన

తిరుపతి(జీవకోన),న్యూస్‌టుడే: 'కూటమి నేతలు వైకాపాను వ్యతిరేకిస్తూ భక్తికంటే పైరవీలు చేసే స్వాములను వాడుకుని మామీద బురదజల్లే యత్నం చేశారు. ఏకంగా పెద్దజీయర్ మఠాన్ని పావుగా వాడుకుని, పెద్దజీయర్ స్వామితోనే మాకు వ్యతిరేకంగా లేఖ రాయించారు. ఎంపిక చేసిన స్వాములు, పెద్దజీయర్ స్వామితో.. వారు రమ్మన్న చోటికి వచ్చి నెయ్యి కల్తీ అంశంపై బహిరంగంగా చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. కానీ చంద్రబాబు నడిపించే అధర్మ క్షుద్రహోమంలో పెద్దజీయర్ సమిధ కావొద్దని ఆయన పాదాలకు నమస్కరించి వేడుకుంటున్నా' అని తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదనే సిట్ నివేదికతో బెంబేలెత్తిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎంపిక చేసిన స్వాములతో జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడిస్తూ.. హిందూ వ్యతిరేకిగా ముద్రవేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

పన్ను లక్ష్యాలు సాధించాలి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పంచాయతీ కార్యదర్శులు పన్నుల వసూళ్లలో లక్ష్యాలు చేరుకోవాలని డీపీవో సుశీలాదేవి ఆదేశించారు. మంగళవారం ఆమె రైల్వే కోడూరులో పర్యటించారు. కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు కొత్తగా జిల్లాలో చేరినందున లక్ష్యాలు పూర్తి చేయడానికి ఈ నెలాఖరు వరకు గడువు విధిస్తున్నట్లు చెప్పారు. ఎంపీడీవో జయశ్రీ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి యువకుడు బలి

తిరుపతి(నేరవిభాగం): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. తిరుపతి రూరల్ సీఐ చిన్నగోవిందు వివరాల మేరకు.. తుమ్మలగుంట పంచాయతీ ఉప్పరపల్లి గ్రామానికి చెందిన **మాలే విక్రమ్** (19) కూలీ పనులు చేస్తుంటాడు. సోమవారం రాత్రి స్నేహితుడు రాజ్‌కుమార్‌తో కలసి బైక్‌పై యూనివర్సిటీ నుంచి హైవే వైపు తిరుమల నగర్ 5వ క్రాస్ వద్ద వెళ్తుండగా.. రామానుజపల్లి చెక్‌పోస్ట్ వైపు నుంచి ఉప్పరపల్లి క్రాస్ వైపు వెళుతున్న కారు.. బైక్‌ను ఢీ కొట్టింది. ప్రమాదంలో ఇద్దరూ గాయపడగా రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మాలే విక్రమ్ మృతి చెందాడు. రాజ్‌కుమార్ చికిత్స పొందుతున్నాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. ఏర్పేడు మండలం సరస్వతి కండ్రిగ గ్రామానికి చెందిన శ్రీహరి కారు నడిపినట్లు గుర్తించారు. వేగంగా అజాగ్రత్తగా.. ఎటువంటి సంకేతం ఇవ్వకుండా కారు నడుపుతూ ఢీ కొట్టినట్లు ప్రాథమికంగా గుర్తించారు. మృతుడి అక్క గీతాంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

మద్యం మత్తులో వచ్చిన ఉపాధ్యాయుడిపై వేటు

పెనగలూరు (పుల్లంపేట): మద్యం మత్తులో పాఠశాలకు వచ్చి తరగతి గదిలోనే నిద్రపోతున్న ఉపాధ్యాయుడిపై డీఈవో మంగళవారం చర్యలు తీసుకున్నారు. పెనగలూరు మండలంలోని చక్రంపేట ఆదర్శ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం తిరుపాల్ మద్యానికి బానిసై.. నిత్యం తాగి వస్తూ చిన్నారులకు అసౌకర్యం కలిగించేవారు. అతని స్థానంలో వాలంటీర్‌ను ఏర్పాటు చేయడంతో అతని ఆగడాలు పెరిగిపోయాయి. దీనిపై విద్యార్థులు వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. ఇవి ఉన్నతాధికారులకు చేరడంతో అతన్ని సస్పెండ్ చేస్తూ డీఈవో కేవీఎన్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈవో-1 గిరివరదయ్య తెలిపారు.

నియంత్రికల చోరీ ముఠా అరెస్టు

చంద్రగిరి, న్యూస్‌టుడే: వ్యవసాయ నియంత్రికల్లోని రాగితీగల చోరీకి పాల్పడుతున్న దొంగల ముఠాను చంద్రగిరి పోలీసులు అరెస్టు చేశారు. ఇద్దరి నుంచి రూ. 40 వేల విలువైన 36 కిలోల రాగితీగలు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల మల్లయ్యపల్లి, దోర్నకంబాల, నాగలచెరువు, బుచ్చినాయుడుపల్లిలో చోరీలు జరిగాయి. బాధితుల ఫిర్యాదుతో ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలతో సీఐ సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై రవిప్రకాష్‌రెడ్డి, ఏఎస్సై పురుషోత్తంఆచారి, పోలీసులు విచారణ ప్రారంభించారు. మంగళవారం నాగాలమ్మ మలుపువద్ద అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీలకు పాల్పడినట్లు తేలింది. వారిని అరెస్టు చేసి.. రాగితీగలు స్వాధీనం చేస్తున్నారు. నిందితులు మండలంలోని అగరాల గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్లా (అబ్దుల్‌కలాం), తిరుపతికి చెందిన షేక్ మహ్మద్ యూసఫ్‌గా పోలీసులు గుర్తించారు.

రేకుల షెడ్ల కూల్చివేత.. నలుగురిపై కేసు

తిరుపతి(నేరవిభాగం): గ్రామీణ మండలం తిరుమల నగర్ 3వ క్రాస్ మఠం భూముల్లోని ఐదు రేకుల షెడ్లు కూల్చివేసినట్లు సీఐ చిన్నగోవిందు మంగళవారం తెలిపారు. 'పాపిరెడ్డి గారి రెడ్డప్పరెడ్డి 2016 ఫిబ్రవరిలో గిరిధర్ మురారి, కొచ్చి శేషగిరి వద్ద తిరుమల నగర్ 3వ క్రాస్ వద్ద భూమి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆ స్థలంలో రేకుల షెడ్లు నిర్మించుకుని నివసిస్తున్నారు. గతేడాది తిరుపతి శ్రీనివాసపురం, పద్మావతి పురానికి చెందిన ఆదిలక్ష్మి, హరికృష్ణ, లతమ్మ, ఆమె కుమారుడు ఢిల్లీబాబు, బొట్టు శ్రీను మరికొందరితో కలసి ఆ భూములపై తమకు హక్కు ఉందని రెడ్డప్పరెడ్డిని బెదిరించారు. ఈ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున పది మంది వ్యక్తులు మాస్కులు ధరించి ఇనుపరాడ్లు, కర్రలతోపాటు జేసీబీ యంత్రాన్ని ఘటనా స్థలానికి తీసుకొచ్చారు. విద్యుత్తు సరఫరా నిలిపివేసి రేకుల షెడ్లు, ప్రహరీని కూల్చివేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీ విఘ్నేశ్వర్ స్వామి ఇంటీరియర్ డిజైనర్స్ కబోర్డ్స్, డబుల్‌కాట్ విండోస్ ద్వారాలు అల్యూమినియం వర్క్ మరియు అపార్ట్‌మెంట్ వర్క్ ప్లానింగ్ మిషన్‌తో పాటు వర్క్స్ చేయబడును. ✆ 95812 56014.

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతి IIT, IISERకేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల దగ్గరలో ఫైనల్ అప్రూవ్డ్ గల ప్లాట్లు అతి తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్. 99662 62221/ 95027 74175.

1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యంగిరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు ఆనుకొనిఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 95055 02346

LEASE/ RENT

GENERAL

COMMERCIAL SHOP PLACE FOR RENT

తిరుపతి కమర్షియల్ మున్సిపల్ కార్పొరేషన్ జంక్షన్‌లోని కరూర్ వైశ్యాబ్యాంక్ బిల్డింగ్ మొదటి అంతస్తులో మంచి వ్యాపారానికి అనువైన 550 చదరపు అడుగుల జాగా బాడుగకు కలదు.

-: CONTACT :-
90001 11272

JOBS

Wanted Telecallers, Marketing Executives & Counselors for reputed organization in Tirupathi. Con:7207073377.

Universal Educational Services Wanted Female Telecallers. Qualification: Any Degree, Tirupati ✆ 9676968115, 8179915301.

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్ పర్సన్స్, రిటైర్డ్ పర్సన్స్, వివాహితులు కావలెను. Age: 30 to 65, Qua: Inter-PG పాన్‌కార్డు తప్పనిసరి ✆ 76750 95860.

EENADU THE CLASSIFIEDS WAY

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

సింహ వాహనంపై ఆనందవల్లీదేవి విహారం

చంద్రగిరి, న్యూస్‌టుడే: మండలంలోని తొండవాడ పంచాయతీ స్వర్ణముఖి నది ఒడ్డునున్న అగస్త్యేశ్వర దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం సామివారి మూలమూర్తితో పాటు సపరివార దేవతామూర్తులకు అభిషేకం నిర్వహించారు. మయూర వాహనంపై శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి తిరువీధుల్లో విహరించారు. రాత్రి పట్టుపీతాంబరాలతో అలంకృతులైన అమ్మవారు సింహవాహనంపై తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

పశువైద్య వర్సిటీలో శిక్షణ కార్యక్రమం

తిరుపతి(పశువైద్య వర్సిటీ), న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర పశువైద్య వర్సిటీ పరిధిలోని రాష్ట్రీయ పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఆధ్వర్యంలో పశువుల్లో రోగ నిర్ధారణ నైపుణ్యాలను పెంపొందించడంపై శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. వర్సిటీ ఉపకులపతి డా.జె.వి. రమణ శిక్షణ తరగతులను ప్రారంభించారు.

విద్యార్థులకు అభినందన

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు దిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో పాల్గొని డ్రస్సాజ్ ఈవెంట్‌లో కేడెట్ ఆనంద్ రజతం, త్రివేణి కాంస్య పతకం సాధించారు. ప్రధానమంత్రి ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పాల్గొని ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ ఎన్.వేణుగోపాల్ రెడ్డి, ఎన్‌సీసీ అధికారి పురుషోత్తం నాయుడు అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

నగరపాలిక: 80080 20003, తిరుపతి (విద్య, తితిదే): 93936 28003
తిరుచానూరు: 80082 30008, మంగళం-జీవకోన: 80080 40005
తిరుపతి గ్రామీణ: 80085 74564, చంద్రగిరి: 80085 74561

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ? రామచంద్రాపురం మండలంలోని బలిజపల్లిలో విద్యుత్తు దీపాలు నిరంతరం వెలుగుతున్నాయి. **- స్థానికులు** ● పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి రాత్రి వేళ మాత్రమే దీపాలు వెలిగేలా చూస్తాం. **- శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ**

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: ? ఎన్జీవో కాలనీలో చెట్లు ఏపుగా పెరిగి పాములకు ఆవాసాలుగా మారాయి. **- జయలక్ష్మీ, ఎన్జీవో కాలనీ** ● పరిశీలించి చెట్లు తొలగించేందుకు చర్యలు చేపడతాం. **- శ్యాంసుందర్, నగరపాలిక ఎస్ఈ**

? బండారు కాలనీలో ఇళ్ల మధ్య చెత్త తరలింపు ప్రాంతాన్ని ఏర్పాటు చేసుకున్నారు. **- నాగరాజు, బండారుకాలనీ** ● పరిశీలించి గార్బేజ్ పాయింట్‌ను తరలిస్తాం. **- డా. యువ అన్వేష్, వైద్యాధికారి, నగరపాలిక**

? రాయల్‌చెరువు రోడ్డులోని రైతుబజార్ ఎదురుగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. **- శేఖర్‌బాబు, స్థానికుడు** ● అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తాం. **- ఖాన్, డీసీపీ, నగరపాలిక**

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: ? తుమ్మలగుంట పంచాయతీ ఎల్ ఎస్ ఆట్రియా అపార్ట్‌మెంట్ వద్ద వ్యర్థాలు తొలగించాలి. **- సురేష్, స్థానికుడు** ● పరిశీలించి వ్యర్థాలుంటే తొలగిస్తాం. **- వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి**

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ? మండల పరిధి ఒడ్డు కాలవ గ్రామంలో వేగనిరోధకాలు ఎత్తుగా ఉన్నాయి. ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. **- గుణ, స్థానికుడు** ● వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో**

ఖాళీ జాగా.. దోమలు పాగా

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ఖాళీ జాగాలు చిట్టడవులను తలపిస్తున్నాయి. మరికొన్ని మురుగునీటి చెరువులుగా మారాయి. నగరంలోని ఖాళీ స్థలాలతో కలిగే ఇబ్బందులపై ప్రజల నుంచి అధికారులకు ఫిర్యాదులు వెలువెత్తుతున్నాయి. అధికారులు స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నప్పటికీ వారి నుంచి స్పందన ఉండడం లేదు. కొందరు యజమానుల జాడ కూడా తెలియక అధికారులు చేతులెత్తేస్తున్నారు. కనీసం స్థలాలకు సంబంధించిన పన్నులు కూడా చెల్లించక బకాయిలు పెరిగిపోతున్నాయి.

మురుగు, వ్యర్థాలతో అవస్థలు

తిరుపతి, పరిసరాల్లో ఇంటి స్థలాల విలువ బాగా పెరిగింది. రూ.కోట్ల విలువైన జాగాలు కొనుగోలు చేసి వాటిని అలాగే ఖాళీగా వదిలేస్తున్నారు. వాటి సమీపంలో కొందరు ఇళ్లు, భవనాలు నిర్మించుకున్నారు. వారు ఖాళీ జాగాల్లోకి మురుగు వదులుతున్నారు. కొత్తగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, విలీన పంచాయతీల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. మరికొన్ని జాగాల్లో ఏళ్ల తరబడి పట్టించుకోకపోవడంతో దట్టమైన అడవులు తలపించేలా ఖాళీ జాగాలు తయారయ్యాయి.

సమస్య ఇక్కడే అధికం

మురుగునీటి సమస్య, చెట్ల పొదలతో నిండిన ఖాళీ జాగాల్లో నుంచి వచ్చే దుర్వాసన, దోమలతో చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు అవస్థలు పడుతున్నారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి వీధిలోనూ పురాతన భవనాలు, లేదంటే కూల్చివేసిన భవనాలు దర్శనమిస్తుంటాయి. పోస్టల్ కాలనీ, ముత్యాలరెడ్డి పల్లి, కైకాల చెరువు, మంగళం, జీవకోన, సత్యనారాయణపురం, కొర్లగుంట, కొత్తపల్లి, పద్మావతినగర్, బైరాగిపట్టెడ, తిమ్మినాయుడు పాలెంలో ఈ సమస్య అధికం. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో మురుగు నీటి పారుదల వ్యవస్థలు, రోడ్లు లేవు.

అపరిశుభ్రంగా ఖాళీ స్థలాలు

ముత్యాలరెడ్డి పల్లి పరిధిలో ఖాళీ జాగాలో ఉన్న చెత్త దిబ్బ

పన్నులు చెల్లించడం నామమాత్రమే

నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఖాళీ స్థలాల నుంచి పన్నులు కూడా వసూలు చేయడం అధికారుల బాధ్యత. క్షేత్రస్థాయిలో సిబ్బందిపై అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో వీఎల్‌టీ వసూలు నామమాత్రంగా సాగుతుంది. దశాబ్దాల కిందట కొనుగోలు చేసిన స్థలాల వివరాలు లభించక కనీసం నోటీసులు ఇచ్చే పరిస్థితి కూడా కనిపించడం లేదు.

గణాంకాలు: నగరపాలిక తిరుపతి | డివిజన్లు 50 | ఖాళీ స్థలాలు 2030 | పన్ను బకాయిలు రూ.13 కోట్లు | ఏటా లక్ష్యం రూ. 5.22 కోట్లు

ఎమ్మెల్యే నానికి ఆహ్వానం అందజేస్తున్న ఆలయ అధికారులు

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: మహా శివరాత్రిని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రం తలకోన సిద్ధేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి ఆలయ అధికారులు ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగమ శాస్త్రాలు, హిందూ ధర్మ సనాతన ఆచారాలకు అనుగుణంగా మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించాలని ఈఓ రవీంద్ర రాజుకు సూచించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సోమనాథరెడ్డి, తెదేపా మండలాధ్యక్షుడు రఘునాథ, మహేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాధితులు

‘అర్ధరాత్రి మా ఇళ్లు కూల్చేశారు’

తిరుపతి(భవానీనగర్) న్యూస్‌టుడే: అవిలాల గ్రామ రెవెన్యూ పరిధిలోని సిరి నివాసం మ్యూచ్‌వల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్‌లో 2015లో ప్లాట్లు కొనుగోలు చేశామని, సోమవారం అర్ధరాత్రి కొందరు ముఖానికి మాస్కులు వేసుకొని పొక్లెయిన్ల సాయంతో కొన్ని ఇళ్లను కూల్చివేశారని బాధితులు బాలాజీ, గురుప్రసాద్, రెడ్డప్పరెడ్డి, శివకుమార్ ఆవేదన చెందారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు. 2021 నుంచి ఓ వ్యక్తి ఆ స్థలం తమదని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అప్పట్లోనే ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. విద్యుత్తు సరఫరా నిలిపేసి, పిల్లలతో సహా బయటకు పంపించి ఇళ్లను నేలమట్టం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం తమకు భద్రత కల్పించాలన్నారు.

ప్రమాదం తప్పించారు

ఈనాడు కథనానికి స్పందన

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: స్థానిక అన్నమయ్య కూడలి సమీపంలో హథీరాంజీ కాలనీకి వెళ్లే మార్గంలో భూగర్భ డ్రైనేజీ మూత ప్రమాదకరంగా మారింది. సమస్యపై ‘కుంగడానికి సిద్ధం’ శీర్షికతో ‘ఈనాడు’లో వార్త ప్రచురించగా.. నగరపాలిక అధికారులు స్పందించి కొత్త మూత ఏర్పాటు చేశారు.

పాలకమండలి సభ్యులను సత్కరిస్తున్న ఆర్సీ మునికృష్ణ, ఆర్పీ శ్రీనివాసులు

కూటమి పాలనలో కష్టపడిన ప్రతిఒక్కరికీ గుర్తింపు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: కూటమి పాలనలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ నామినేటెడ్ పదవులు ఇవ్వడం ద్వారా తగిన గుర్తింపు ఇస్తున్నారని ఉపమేయర్ ఆర్సీ మునికృష్ణ అన్నారు. తిరుపతి కొత్తవీధిలోని శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ నూతన పాలకమండలి ఛైర్మన్‌గా నియమితులైన వినోద్, సభ్యుడు ప్రకాష్, అంకాళమ్మ ఆలయ ఛైర్మన్‌గా నియమితులైన కొండ రాజ్‌మోహన్‌రాయల్‌ను తెదేపా నాయకులు మంగళవారం ఘనంగా సత్కరించారు. గత ఎన్నికల సమయంలో కూటమి విజయం కోసం పనిచేసిన వారందరికీ నామినేటెడ్ పదవులు దక్కడం గర్వకారణమన్నారు. ఆర్పీ శ్రీనివాసులు, సుబ్బుయాదవ్, గంజి సుధాకర్‌రెడ్డి, జగన్నాథం, నాగప్రతాప్, దేవచారి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కార్యక్రమాలు తిలకిస్తున్న పద్మ విభూషణ్ డా.పద్మ సుబ్రహ్మణ్యం, వర్సిటీ వీసీ ఆచార్య జీఎస్ఆర్ కృష్ణమూర్తి

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: అఖిల భారతీయ సంస్కృత విద్యార్థుల సాంస్కృతిక యువ మహోత్సవంలో భాగంగా మూడోరోజు మంగళవారం వివిధ నాటక, నృత్య ప్రదర్శనల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక మహతి కళాక్షేత్రంలో పద్మ విభూషణ్ డాక్టర్ పద్మ సుబ్రహ్మణ్యం విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ ఆచార్య జీఎస్ఆర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

పెరుమాళ్లపల్లి సమగ్రాభివృద్ధిపై సమీక్ష

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి గ్రామీణ మండలం పెరుమాళ్లపల్లె గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తుడా ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తుడా కార్యాలయంలో మంగళవారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ భవనం, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామంలో మురుగునీటి వ్యవస్థ ప్రక్షాళన, చెత్త సేకరణ, పరిశుభ్రత చర్యల గురించి చర్చించారు. యువత కోసం ఓపెన్ జిమ్, ప్రజల ఆహ్లాదం కోసం పార్కు సుందరీకరణ తదితర వసతులు చేపట్టాలన్నారు. నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించేందుకు కొత్త పైప్‌లైన్ల ఏర్పాటు, వాటర్ ట్యాంకుల నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తుడా కార్యదర్శి డా. యన్.వి. శ్రీకాంత్ బాబు, ఎస్ఈ రవీంద్రయ్య పాల్గొన్నారు.

వాడిగా మొదలై.. ప్రశాంతంగా ముగిసి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరణి, చిత్రంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: ఐదేళ్ల పాలన పూర్తిచేసుకున్న తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆఖరు సమావేశం సూటిగా. స్పష్టంగా జరిగింది. మేయర్ డా.శిరీష అధ్యక్షతన మంగళవారం ఎస్వీయూ సెనెట్ హాల్లో ముందుగా బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కమిషనర్ ఎన్.మౌర్య సాధారణ కౌన్సిల్ సమావేశం అజెండాను ప్రవేశపెట్టారు. సంస్థకు వస్తున్న రాబడి, నగర అభివృద్ధి, జీతభత్యాల చెల్లింపు తదితర ఖర్చులను వివరిస్తూ బడ్జెట్ ప్రతిపాదనలను అధికారులు నివేదించారు. బడ్జెట్ ఆమోదం అనంతరం 42 అంశాలతో కూడిన సాధారణ కౌన్సిల్ సమావేశ అజెండాపై చర్చ ప్రారంభం అయింది. అన్ని అనుమానాలను అధికారులు నివృత్తి చేయడంతో వాటికి ఆమోదం లభించింది. వైకాపా కార్పొరేటర్లతో ఆ పార్టీ నేతలు ఇటీవల ప్రత్యేక సమావేశం నిర్వహించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గత అనుభవాల దృష్ట్యా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరినీ తనిఖీ చేసిన అనంతరమే లోపలికి అనుమతించారు. సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడారు. మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణంలో అవినీతి, టీడీఆర్‌ల పేరుతో వైకాపా నేతల దోపిడీ, గుత్తేదారులకు బిల్లులు చెల్లించకుండా చేసిన పనులు.. 700కు పైగా అనుమతి లేని అక్రమ కట్టడాలే వైకాపా సాధించిన అభివృద్ధి అంటూ విమర్శించారు. అనంతరం వైకాపా కార్పొరేటర్లు ఎదురుదాడికి యత్నించడంతో ఉపమేయర్లు ఆర్సీ మునికృష్ణ, ముద్ర నారాయణ గట్టిగా సమాధానం ఇచ్చారు. గొడవ చేయాలనే కొందరు కార్పొరేటర్లు వచ్చారని, ఇది ఆఖరి సమావేశం గౌరవంగా పూర్తి చేద్దామని కార్పొరేటర్ నరసింహాచారి వారికి సూచించారు. అనంతరం ప్రతి కార్పొరేటర్ తమ సమస్యలను వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం తూకివాకంలో రూ.65 లక్షలతో కుక్కల వసతి కేంద్రం ఏర్పాటుపై చర్చించారు.

పరిశోధక విద్యార్థినికి డాక్టరేట్

నాగమణి

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఫార్మసీ విభాగం పరిశోధక విద్యార్థిని, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ సహాయ సంచాలకురాలు డి.నాగమణికి వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆచార్య ఇందిరాముజిబ్ మార్గదర్శకత్వంలో ‘డిజైన్, ఫ్యాబ్రికేషన్ అండ్ ఇవాల్యుయేషన్ ఆఫ్ బక్కల్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ ఆఫ్ సెలెక్టెడ్ డ్రగ్స్’ అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారని ఎగ్జామినేషన్స్ డీన్ ఆచార్య అనురాధ తెలిపారు.

మరమ్మతులు.. మూణ్నాళ్ల ముచ్చటే

తిరుపతి గ్రామీణ మండలంలోని గాంధీపురం పంచాయతీ ధనలక్ష్మీనగర్ వద్ద మురుగు కాలువ నుంచి నీరు రోడ్డుపైకి చేరుతోంది. పది రోజుల ముందు ఈ ప్రాంతంలోనే మరమ్మతులు చేశారు. కానీ మళ్లీ అక్కడ నీరు పొంగుతోంది. ఈ కాలువ పక్కన పలు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ఈ మార్గంలో వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, తిరుపతి గ్రామీణం**

నిర్వహణ దూరం.. మొక్కలకు శాపం

నగరంలోని కులశేఖర్ ఆల్వార్ మార్గం మధ్యలో డివైడర్‌పై నాటిన పూల మొక్కలు ఎండిపోతున్నాయి. ఒకప్పుడు ఉద్యానాన్ని తలపించగా.. ఇటీవల కాలంలో మొక్కల సంరక్షణను మరిచారు. దీంతో కొన్ని మొక్కలు వాడిపోగా.. మరికొన్ని ఎండుతున్నాయి. వనానికి రక్షణగా గ్రిల్స్ లేకపోవడంతో పూలతోటలో కొందరు ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తున్నారు. ఉద్యానాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తిరుపతి (జీవకోన)**

ఫుట్‌పాత్‌లో పాతుకుపోయారు

అలిపిరి గరుడ కూడలి వద్ద ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలకు గురైంది. ఇక్కడి మొబైల్ టిఫిన్ వాహనం కారణంగా రాకపోకలకు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రద్దీ ప్రదేశాల్లో ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురికావడంతో కాలినడకన వచ్చే శ్రీవారి భక్తులు.. పాదచారులు అవస్థలు పడటం నిత్యకృత్యంగా మారింది. అధికారులు వాటిని తొలగించాలంటూ విన్నవిస్తున్నారు. **-ఈనాడు, తిరుపతి**

గుంత... నిర్లక్ష్యం లెక్కలేనంత

చంద్రగిరి- గంగుడుపల్లి మార్గంలోని మల్లయ్యపల్లి వద్ద ఐదు ప్రదేశాల్లో రోడ్డు ఛిద్రమై ప్రమాద భరితంగా మారింది. ఇదే మార్గంలో రామచంద్రాపురం మండలం నుంచి గ్రావెల్ టిప్పర్లు పెద్దఎత్తున రాకపోకలు సాగిస్తుండటంతో ఛిద్రమైంది. రాత్రివేళ ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్డును బాగుచేయాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, చంద్రగిరి**

ఎర్రచందనం కేసులో ఏడాది జైలు

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: ఎర్రచందనం అప్పీలు కేసులో ఓ నేరస్థుడికి ఏడాది జైలుశిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ తిరుపతిలోని రాష్ట్రస్థాయి ఎర్రచందనం కోర్టు ప్రత్యేక అదనపు జిల్లా సెషన్సు న్యాయమూర్తి ఎ.నరసింహమూర్తి మంగళవారం తీర్పు వెలువరించినట్లు ఆ కోర్టు ప్రత్యేక పీపీ ఎ.అమరనారాయణ, పోలీసు లైజన్ అధికారి హరినాథ్ తెలిపారు. 2017లో పిచ్చాటూరు పోలీసుస్టేషన్ పరిధిలో కేసు నమోదైంది. గతంలో తమిళనాడుకు చెందిన ఎం.సుబ్రమణి శరవణన్‌కు జైలుశిక్ష, జరిమానా విధించగా అప్పీలు దాఖలు చేసుకోగా దానిని కోర్టు కొట్టి వేసింది.

డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో 36 మందికి జరిమానా

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 36 మంది వాహన చోదకులకు జరిమానా విధిస్తూ తిరుపతి ప్రత్యేక కోర్టు రెండో తరగతి న్యాయమూర్తి షేక్ కరీముల్లా మస్తాన్ మంగళవారం తీర్పు వెలువరించినట్లు కోర్టు పోలీసు శివుడు, కోర్టు సిబ్బంది తెలిపారు. నగరంలో తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణాచారి పర్యవేక్షణలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. 36 మంది వాహన చోదకులు మద్యం తాగి వాహనాలు నడిపారు. వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. నిందితులు నేరం అంగీకరించారు. ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. ట్రాఫిక్ అంతరాయం కేసుల్లో పట్టుబడిన 8 మందికి రూ.4వేలు జరిమానా విధించారు.

పాల వ్యాన్‌లో బియ్యం పక్కదారి

చంద్రగిరి, న్యూస్‌టుడే: పూతలపట్టు- నాయుడుపేట జాతీయమార్గంలో గాదంకి టోల్‌ప్లాజా వద్ద సోమవారం అర్ధరాత్రి ఓ మినీ పాల వ్యాన్‌లో 6.25 టన్నుల 171 రేషన్ బియ్యం బస్తాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సరకును తిరుపతి నుంచి పలమనేరు తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై ప్రవల్లిక, సిబ్బంది తనిఖీలు చేపట్టారు. బియ్యంను పౌరసరఫరాల సంస్థ డీటీ సురేంద్రకు అప్పగించారు. వ్యాన్ చోదకుడు లక్ష్మీపతిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

డివైడర్‌పైకి దూసుకెళ్లిన బస్సు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి నుంచి చిత్తూరుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు నగరంలోని రామకృష్ణ డీలక్స్ కూడలిలో అదుపు తప్పింది. డ్రైవర్‌కు కళ్లు తిరగడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. డ్రైవర్‌తో పాటు నలుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రాథమిక చికిత్స అనంతరం ప్రయాణికులను మరో బస్సులో తరలించారు.

సూపరింటెండెంట్‌లకే చెక్‌పవర్

అనధికార సెలవులో డిప్యూటీ ఈవో

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదే అనుబంధ ఆలయాల్లో డిప్యూటీ ఈవోలు, ఏఈవోల కొరత వేధిస్తోంది. దీంతో ఆలయ సూపరింటెండెంట్‌లకే చెక్‌పవర్ ఇస్తున్నారు. తితిదే చరిత్రలో ఇలా జరగలేదని, అధికారుల కొరతతో ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం శ్రీ కపిలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న అనధికారికంగా దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. అలాగే ఆలయ ఏఈఓ సుబ్బరాజు గతేడాది ఆగస్టు 30న మృతి చెందారు. ఆ స్థానాన్ని భర్తీ చేయలేదు. ఫలితంగా ఆరు మాసాలుగా పాలనలో ఇబ్బందులు తప్పడం లేదు. శ్రీ కోదండరామ స్వామి ఆలయ డిప్యూటీ ఈవో లేకపోవడం, అక్కడి ఏఈఓగా రవి గతేడాది సెప్టెంబరులో పదవీ విరమణ పొందారు. అప్పటి నుంచి ఆ పోస్టులను భర్తీ చేయలేదు. మార్చిలో బ్రహ్మోత్సవాలు రానున్నాయి. ఈ నేపథ్యంలో పాలనా, ఆర్థిక అంశాల అధికారాలు సూపరింటెండెంట్‌లకే ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉత్తర్వులపై విమర్శలు వినిపిస్తున్నాయి.

● డిప్యూటీ ఈవో నాగరత్న 45 రోజుల సెలవుపై వెళ్లారు. అయితే ఆమె దరఖాస్తుకు ఈవో అనుమతి లేదని తెలిసింది. వాస్తవానికి సెలవు మంజూరైన తర్వాతే వెళ్లాలి. అందుకు విరుద్ధంగా ఆమె వెళ్లడంతో 12 ఆలయాల పర్యవేక్షణ లేకుండా పోయింది.

జ్యోతిర్లింగాల దర్శనానికి సైకిల్ యాత్ర

దేశంలోని జ్యోతిర్లింగాల దర్శనార్థం సైకిల్ యాత్రకు ఇద్దరు యువకులు బయలుదేరారు. ఒడిశా, అస్సాంకు చెందిన అశోక్ కిషన్, రాజు మొజిందర్ సామాజిక మాధ్యమాల్లో స్నేహితులు. వీరు ఓసారి శ్రీశైలంలో కలిశారు. అప్పటి నుంచి ఇద్దరూ కలిసి దేశంలోని జ్యోతిర్లింగాలకు వెళ్తున్నారు. మల్లికార్జున స్వామి దర్శనం అనంతరం వీరు సోమవారం తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్తూ గరుడవారధి పూర్ణకుంభం కూడలిలో కనిపించారు. పుణ్యక్షేత్రాలు.. సందర్శన ప్రాంతాలను తిలకిస్తున్నట్లు చెప్పారు.
- ఈనాడు, తిరుపతి

కొబ్బరికాయలు కొడుతున్న కూటమి నేతలు

సంకల్ప యాత్రకు సంఘీభావం

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ సంకల్పయాత్ర విజయవంతంగా పూర్తయిన సందర్భంగా కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ బ్రహ్మం చౌదరి మంగళవారం అలిపిరి శ్రీవారి పాదాల మండపం వద్ద ఆయనకు స్వాగతం పలికారు. శ్రీవారి పాదాల మండపం వద్ద 507 కొబ్బరికాయలు కొట్టి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఉపమేయర్ ఆర్‌సీ మునికృష్ణ, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: భర్త వేధింపులు తాళలేక భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన తిరుపతిలో చోటు చేసుకుంది. అలిపిరి ఎస్సై నరసింహారావు వివరాల మేరకు.. ఆటోనగర్‌లో ఉదయ్, మౌలిక (26) దంపతులు ఆరేళ్లుగా నివాసం ఉంటున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. కొన్నాళ్లుగా ఉదయం తరచూ వేధిస్తుండటంతో మనస్తాపానికి గురైన మౌలిక మంగళవారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

మంగళూరు పోలీసులపై దౌర్జన్యం.. కేసు నమోదు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: విధుల్లోని మంగళూరు పోలీసులను అడ్డుకున్న తిరుపతికి చెందిన వ్యక్తులపై కేసు నమోదు చేశారు. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.. తిరుపతి రూరల్ ధనలక్ష్మి నగర్‌కు చెందిన కలకపూడి బ్రహ్మారెడ్డిపై మంగళూరు నార్త్ పోలీస్ స్టేషన్లో కేసులో నమోదైంది. వారెంట్‌తో మంగళూరు నార్త్ పీఎస్ఐ పీతల్ అల్గోర్, సిబ్బంది శరత్, లోకేష్, సునీల్ కుమార్‌తో కలసి తిరుపతికి వచ్చారు. నిందితుడు బ్రహ్మారెడ్డిని గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించారు. వెంటనే అతను కొందరికి ఫోన్ చేసి పిలిపించుకుని అడ్డుకున్నారు. బ్రహ్మారెడ్డి తప్పించుకుని వాహనంలో వెళ్లిపోయారు. ఈ ఘటనపై తిరుపతి రూరల్ పీఎస్‌లో వారు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. నిఘా కెమెరాలు పరిశీలించి ఎస్ఎల్ఎన్ డవలపర్స్ ఎండీ ప్రసాద్, బ్రహ్మారెడ్డి డ్రైవర్ అమానుల్లా, స్నేహితుడు పొట్లయ్య నాయుడు, మరి కొందరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

అమర జవాన్ల పిల్లలకు ఆర్థిక సాయం

తిరుపతి(భవానీనగర్) న్యూస్‌టుడే: కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమర జవాన్ల పిల్లలకు నేషనల్ చిల్డ్రన్స్ ఫండ్ (ఎన్‌సీఎఫ్) ద్వారా ఆర్థిక సాయం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన, దిక్కుతోచని పరిస్థితుల్లోని పిల్లలకు ‘కేర్ అండ్ ఎడ్యుకేషన్’ పథకం కింద సాయం అందించనున్నట్లు వివరించారు. 25 ఏళ్ల వరకు అవకాశం ఉంటుందన్నారు. నిబంధనల ప్రకారం అర్హుల ఎంపిక ఉంటుందని తెలిపారు. వివరాలకు కలెక్టరేట్‌లోని జిల్లా బాలల సంరక్షణ కార్యాలయంలో (రూమ్ నం. 519, బి-బ్లాక్) ఉదయం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.30 వరకు సంప్రదించవచ్చని అందులో పేర్కొన్నారు.

అత్యుత్తమ స్థాయిలో నిలపాలి: జేఈవో

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదే ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద కళాశాలను దేశంలోనే అత్యుత్తమ కళాశాలగా తీర్చిదిద్దాలని, ఉన్నతంగా వైద్య సేవలు అందించాలని జేఈవో శరత్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఎస్వీ ఆయుర్వేద కళాశాల, అనుబంధ వైద్యశాలను పరిశీలించారు. వైద్యులు, అధ్యాపకులు, సిబ్బందితో కలిసి ఆయన పలు అంశాలపై మాట్లాడారు. కళాశాల వైద్యశాలలో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రాచీన ఆయుర్వేదం లోని విశిష్టత నేటి తరానికి చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బోధనా సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. ప్రిన్సిపల్ డా. రేణు దీక్షిత్, ఎస్ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, ఈఈ సుమతి పాల్గొన్నారు.

ముగిసిన అధ్యయనోత్సవాలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో జనవరి 28 న ప్రారంభమైన అధ్యయనోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఉదయం 6 గంటలకు ఆలయం నుంచి శ్రీ గోవిందరాజ స్వామివారు, శ్రీ ఆండాళ్ అమ్మవారు, శ్రీ విష్వక్సేనులవారు, శ్రీరామానుజాచార్యులు, శ్రీ నమ్మాళ్వార్, శ్రీ కూరత్తాళ్వార్, శ్రీ తిరుమంగై యాళ్వార్ ఉత్సవమూర్తుల ఊరేగింపు ప్రారంభమైంది. తిరుపతి వీధుల గుండా కపిలతీర్థానికి చేరుకున్న అనంతరం అక్కడ తిరుమంజనం, ఆస్థానం నిర్వహించారు. అక్కడినుంచి బయల్దేరి పిఆర్ గార్డెన్ మీదుగా మధ్యాహ్నం తిరిగి ఆలయానికి చేరుకుంది. సాయంత్రం 6.30 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో తిరుమల పెద్ద జీయర్ స్వామివారికి గజమాలలతో మర్యాద జరిగింది. అనంతరం సన్నిధిలో స్వామి, అమ్మవార్లకు ఆస్థానం నిర్వహించారు.

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

పురస్కారం అందుకుంటున్న తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి

తహసీల్దార్‌కు పురస్కారం

రేణిగుంట, న్యూస్‌టుడే: వెట్టి చాకిరి నుంచి పలు కుటుంబాలకు విముక్తి కల్పించినందుకు తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి పురస్కారాన్ని అందుకున్నారు. మంగళవారం బాండెడ్ లేబర్ సిస్టం(అబాలిషన్) యాక్ట్ అమల్లోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళగిరిలోని వీట్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేశారు. ఆయన్ను పలువురు అభినందించారు.

శ్రీఅగస్తీశ్వరాలయ పాలకమండలి నియామకం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా మండలంలోని పెద్దకన్నలిలో వెలసిన శ్రీఅగస్తీశ్వరాలయానికి పాలక మండలి నియమించారు. ఈ మేరకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆలయ ఛైర్మన్, సభ్యులకు నియామక పత్రాలను మంగళవారం అందజేశారు. ఛైర్మన్‌గా పెద్దకన్నలి గ్రామానికి చెందిన కన్నలి రామచంద్రారెడ్డితో పాటు మరో తొమ్మిది మందితో సభ్యులతో పాలకమండలి ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

కన్నలి రామ చంద్రారెడ్డి

కామధేనువుపై పరమేశ్వరుని విహారం

కామధేనువుపై వాల్మీకేశ్వరుడు, తిరుచ్చిపై మరగదాంబికాదేవి

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయంలో కొలువై కోరికలను నెరవేర్చే కామధేనువు వాహనంపై వాల్మీకేశ్వరుడు విశేషాలంకరణలో ఆసీనులై గ్రామ వీధులలో మంగళ వాద్యాల నడుమ విహరించారు. ఆలయంలో ఉదయం నిత్యకైంకర్యాలనంతరం ఉత్సవమూర్తులను అభిషేకించిన అర్చకులు సాయంత్రం కామధేనువుపై వాల్మీకేశ్వరుడు, తిరుచ్చిపై మరగదాంబికాదేవిని ఆసీనులను చేసి ఊరేగించారు. ఆలయ ఛైర్మన్ పద్మనాభరాజు, ఈవో లత, ప్రధానార్చకులు కార్తికేయన్, ఉభయదాతలు నరసింహులు, నేతలు పర్యవేక్షించారు.

గ్రామ దేవతలకు ఆహ్వానం

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని గుడిమల్లం శ్రీ పరశురామేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు గ్రామ దేవతలకు ఆహ్వానం పలికారు. ఆలయ వేదపండితులు మంత్రోచ్ఛారణలతో మంగళవారం గ్రామదేవత ఏకావళ్ళదేవికి అభిషేకాలు నిర్వహించారు. ఈవో రామచంద్రారెడ్డి, ఆలయ ఛైర్మన్ గిరినాయుడు పాల్గొన్నారు.

పూజా సామగ్రిని తీసుకొస్తున్న ఆలయ అధికారులు

వైభవంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

శ్రీకాళహస్తి(గ్రామీణం (ఏర్పేడు), న్యూస్‌టుడే: మండలంలోని తొండమాన్పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 15వ తేదీ నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నందున మంగళవారం ముసుగు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సేవ చేపట్టారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలతో శాస్త్రోక్తంగా ఆలయశుద్ధి కార్యక్రమం చేపట్టారు.

చెరువు ఆక్రమణలు ఆగేనా..?

● పొలాలుగా మారిన వైనం
● సాగు నీరు నిల్వకు ఇక్కట్లు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: చెరువులను అభివృద్ధి పరిచి రైతులకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మండలంలోని బొమ్మవరం, గాదెల, జిల్లెలమడక, గోవిందంపల్లె, పెద్దఓరంపాడు చెరువు మరమ్మతులకు గతంలో సుమారు రూ.10 కోట్లను కేటాయించింది. ఆ నిధులను వెచ్చించి చెరువు కట్టలను బలోపేతం చేయడమే కాకుండా ఆక్రమణలను తొలగించి చెరువుల సామర్థ్యాన్ని పెంచి అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాలను అధికారులు గాలికొదిలేశారు. చెరువు కబ్జాల జోలికి వెళ్లడం లేదు. ఒకప్పుడు ఏడాది పొడవునా నీటితో కళకళలాడిన ఇప్పుడు కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి. వందల ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయి.

రూ.కోట్లు విలువ చేసే భూములు

ప్రసిద్ధి చెందిన మంగంపేట ప్రాంతంలో ఉన్న గోవిందంపల్లె చెరువు, బ్రహ్మణ చెరువులు కబ్జాకు గురైన విషయం అధికారులకు తెలుసు. అక్కడ స్థలం రూ.కోట్లు విలువ చేస్తుందని కూడా తెలుసు. అయినా ఆక్రమణలను తొలగించేందుకు అధికారులు ముందుకు రావడంలేదు. గోవిందపల్లె చెరువు సుమారు 20 ఎకరాల మేరకు కబ్జాకు గురైంది. ఈ చెరువు మంగంపేట మైనింగ్ ప్రాంతానికి దగ్గరగా ఉండటంతో ఇక్కడ భూములకు రెక్కలు వచ్చాయి. కబ్జా అయిన భూమి రూ.కోట్లలో ఉంటుంది. బోయిమీదపల్లె వద్ద రాజమ్మ చెరువును 60 ఎకరాల వరకు స్థానికులు కబ్జా పొలాలుగా మార్చారు. పెద్దఓరంపాడు, కొత్తకోట, జిల్లెలమడక చెరువులు స్వల్పంగా కబ్జాకు గురవుతున్నాయి.

చర్యలు తీసుకుంటాం

చెరువులను సర్వే చేయాలని ఇప్పటికే పలుమార్లు రెవెన్యూ అధికారులను కోరాం. సర్వే సిబ్బంది కొరత వల్ల జాప్యం జరుగుతోంది. ప్రతి చెరువును సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తాం. ఆక్రమణలను తొలగిస్తాం. కబ్జాదారులపై చర్యలు తీసుకుంటాం.

- చంగలరాయుడు, డీఈ, నీటిపారుదలశాఖ, రైల్వేకోడూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308
ఓబులవారిపల్లె: 99664 67525
రైల్వేకోడూరు: 97035 72572

నారాయణవనం, న్యూస్‌టుడే: సమస్య: జీవన్ కండ్రిగ ఎస్సీ కాలనీలో కాలువల నిర్మాణం సక్రమంగా లేక పోవడంతో మురుగు నిల్వ చేరింది. - నాగరాజు, స్థానికుడు
సమాధానం: శుభ్రం చేయిస్తాం. - మురళి, సర్పంచి

పిరమిడ్ ధ్యాన ఆశ్రమంలో మహా శివరాత్రి వేడుకలు

కేవీబీపురం, న్యూస్‌టుడే: మండలంలోని కల్లూరు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వసుధైక కుటుంబ పిరమిడ్ ధ్యాన ఆశ్రమ ట్రస్టు ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలను నిర్వహించనున్నట్లు ట్రస్టు కార్యదర్శి పోతుగుంట వెంకటరత్నం నాయుడు తెలిపారు.

దాతలు అందజేసిన పుస్తకాలతో విద్యార్థులు

లక్ష్యంతోనే విజయం

ఏర్పేడు, న్యూస్‌టుడే: విద్యార్థి దశనుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవడంతో సులభతరంగా విజయాలను సాధించవచ్చునని పాపానాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సువర్ణ తెలిపారు. వే ఫౌండేషన్, మానవత రిలీఫ్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల విద్యార్థులకు మార్గదర్శిని పుస్తకాలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్ విద్య తర్వాత ఉన్నత విద్య, ఉద్యోగ విధానం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంకయ్య, పద్మనాభం, కేశవులు, అధ్యాపకులు ఉమ, రామాంజులు, వెంకటసురేష్, శ్రీమన్నారాయణ, శంకరప్ప పాల్గొన్నారు.

మూడేళ్లలో మురికి వీధుల్లేని గ్రామాలే లక్ష్యం

వరదయ్యపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగిస్తున్న కూటమి పాలనలో రానున్న మూడేళ్లలో వీధి వీధికి సీసీరోడ్లు ఏర్పాటు చేసి మురికి వీధుల్లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. పల్లెపండుగ పథకంలో భాగంగా డీపీఎంపీ సభ్యుడు గుత్తిత్యాగరాజు ఆధ్వర్యంలో ఇందిరానగర్ పంచాయతీ వద్దన్న తిప్పరం, కేటీ రోడ్డు నుంచి గోవర్ధనపురం ఉన్నత పాఠశాలకు నూతన సీసీరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. పాలక కమిటీ ఛైర్మన్ కుమార్, సర్పంచి వీరభద్రం, జనసేన నాయకులు తడ శ్రీను, విక్కీ, బాజపా అధ్యక్షుడు దిలీప్‌రాయల్, నాయకులు పురుషోత్తం, హరిప్రసాద్ చౌదరి పాల్గొన్నారు. ✦ రాజకీయాలకతీతంగా మండల ప్రగతిలో భాగస్వామ్యమై, ప్రజా సమస్యల పరిష్కారం ద్వారా ప్రజా మన్ననలు పొందినప్పుడే వ్యక్తికి సార్థకత ఏర్పడుతుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధికారులకు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ పద్మప్రియ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని నిర్మాణాలు ప్రారంభించని నేపథ్యంలో ఆరోగ్యకేంద్రాలు, రైతు సేవా కేంద్రాలను స్వాధీనం చేసుకుని ప్రజా సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చివరి సర్వసభ్య సమావేశం పూర్తిచేసుకుంటున్న సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయమ్మ, సీడీపీవో దేవకుమారి, ఏఎస్ గౌరి పాల్గొన్నారు.

భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

కైలాసగిరి పర్వతంపై సమస్త దేవతాగణాన్ని ఉత్సవాల కోసం ఆహ్వానిస్తున్న వేదపండితులు

భక్తకన్నప్ప ఉత్సవమూర్తి ఎదుట ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, తదితరులు

శాస్త్రోక్తంగా.. అంకురార్పణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తకన్నప్ప ధ్వజారోహణ ఘట్టం పూర్తయ్యాక.. బ్రహ్మోత్సవాలకు నాందీగా.. అంకురార్పణ మహోత్సవాన్ని ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి ఆలయ ఆవరణలోని అద్దాల మండపానికి సమీపంలో ఆలయ అనువంశిక ప్రధాన అర్చకులు స్వామినాథన్ గురుకుల్ నేతృత్వంలో ఈ వేడుకలు జరిగాయి. పుట్టమట్టిని తీసి ఉత్సవాలకు అంకురార్పణ చేపట్టారు

బ్రహ్మోత్సవాలకు రారండీ

సర్వాంతర్యామి శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలకు తరలిరావాలంటూ దేవతాసమూహాన్ని వేద మంత్రాలతో ఆహ్వానించారు. కైలాసనాథుని ధ్వజారోహణ పూర్తయ్యాక కైలాసగిరుల నుంచి వేద మంత్రాలు, ఢమరుక శబ్దాలతో సమస్త దేవతా సమూహాలను, యక్ష, కిన్నెర, కింపురుషాది దేవతలను శివయ్య పెళ్లిసందడిని చూసేందుకు రావాలంటూ ఆహ్వానించడం విశేషతను సంతరించుకుంది.

గొడుగులను వితరణగా ఇస్తున్న హిందూ ధర్మార్థ సమితి ట్రస్టు సభ్యులు

అవీ.. ఇవీ..

ప్రోటోకాల్ పాటించలేదంటూ పలువురు ట్రస్టు బోర్డు సభ్యులు ఆలయ అధికారులను నిలదీశారు. మీడియా కేంద్రాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ● ధ్వజారోహణ ఘట్టం చేశాక కొడితాడు పట్టు జారడంతో చాలాసేపు అవస్థలు పడి అప్పటికప్పుడు అర్చకులు సరిచేశారు. ● సంధ్యాలకు చెందిన కూరగాయల వ్యాపారి ప్రసాద్ 40 టన్నుల కూరగాయలను ఈవో బాపిరెడ్డికి అందజేశారు. తర్వాత ఆలయానికి చెన్నైకు చెందిన హిందూ ధర్మార్థ సమితి ట్రస్టు సభ్యులు గొడుగులు వితరణగా అందజేశారు. ట్రస్టు నిర్వాహకులు ఆర్.ఆర్.గోపాల్‌జీ, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బృందమ్మ, డిప్యూటీ ఈవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డికు అందజేశారు.

సాంస్కృతికోత్సవాల్లో ఈనాడు

దేవరాత్రి: బుధవారం శ్రీవారి ధ్వజారోహణం ఉదయం 10 నుంచి సాంస్కృతికోత్సవాలు ప్రారంభం. ఉదయం పురాణ ప్రవచనాలు, సంగీత కచ్చేరీలు. సాయంత్రం 6 గంటల నుంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులచే నృత్య ప్రదర్శన రాత్రి 7 గంటలకు ప్రముఖ గాయని సౌంటి గీతామాధురిచే సంగీత విభావరి కార్యక్రమం. రాత్రి 10 గంటల దుర్యోధన మయసభ, సత్య హరిశ్చంద్ర, రామాంజనేయ యుద్ధం పౌరాణిక నాటకాలు.

సాంస్కృతికోత్సవాలు.. ఆనందదాయకం

జ్యోతి వెలిగిస్తున్న సినీ దర్శకుడు అనిల్ రావిపూడి తదితరులు

నృత్య ప్రదర్శనతో ఆకట్టుకుంటున్న కళాకారులు

ధూర్జటి కళా ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాల ప్రారంభోత్సవానికి హాజరుకావడం ఆనందంగా ఉందని సినీ దర్శకుడు అనిల్ రావిపూడి అన్నారు. కళా ప్రాంగణం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ కొట్టేసాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి పాల్గొన్నారు. పలువురు కళాకారుల నృత్య ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. కడపకు చెందిన మహతిమన్నలా సంగీత విభావరితో వీనుల విందు చేశారు.

ఎరక్కపోయి.. ఇరుక్కుపోయి

బ్రహ్మోత్సవాలకు చతుర్మాడ వీధుల్లో చలువ పందిళ్లు వేశారు. అయితే కృష్ణారెడ్డి మండపం మలుపు వద్ద పందిరి కోసం నాటిన స్తంభాలను తప్పించబోయిన మెట్రో బస్సు మంగళవారం సాయంత్రం ఇలా ఇరుక్కుపోయింది. అతికష్టం మీద బస్సును వెనక్కి పంపి నిదానంగా మలుపు తిప్పించారు. దీంతో బస్సులోని ప్రయాణికులతో పాటు వెనుక ఉన్న వాహన చోదకులు కాస్తంత సమయం ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ఆగని మృత్యువాత.. వీడని దుర్గంధం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయానికి సమీపంలోని భరద్వాజతీర్థంలో మృత చేపల నిల్వలు వస్తూనే ఉన్నాయి. తాజాగా మంగళవారం పెద్ద సైజు చేపలు బయటకు వచ్చాయి. మంగళవారం దుర్గంధం రావడంతో అధికారులు ట్రాక్టర్ల ద్వారా వాటిని తొలగించారు. గోశాల నుంచి వచ్చే వ్యర్థపు నీటి నిల్వల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందంటూ ఇంజినీరింగ్ శాఖ అధికారులు చెప్తున్నారు.

మనోహర్‌కు ఘనసన్మానం.. నాగలాపురం, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఈయూ జోనల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైన మనోహర్‌ను తెదేపా నేతలు మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్‌నాయుడు, పార్టీ మండలాధ్యక్షుడు తిరులమరెడ్డి, పల్లికొండేశ్వరాలయ ఛైర్మన్ పద్మనాభరాజు, నేతలు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలు తీరుస్తాం .. తొట్టంబేడు, న్యూస్‌టుడే: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నట్టు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కల్లిపూడి వద్ద ఆయన సతీమణి రిషితారెడ్డితో కలిసి మంగళవారం తెలుగుగంగ ప్రాజెక్టు అనుబంధ 7వ బ్రాంచ్ కాలువపై రూ.22.5 లక్షలతో నిర్మించిన వంతెనను ప్రారంభించారు. ఇక్కడ శ్మశాన కష్టాలు పూర్తిగా తొలగించడం ఆనందంగా ఉందన్నారు. చెంచయ్యానాయుడు, ముని రాజానాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేయండి.. రేణిగుంట: సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులు చేయాలని ఎంపీటీసీ సభ్యులు కోరారు. ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు ఎవరికి కూడా కనీసం సమాచారం ఇవ్వడంలేదని, సమస్యల విన్నవించిన పరిష్కరించడం లేదని తెలిపారు. అనంతరం ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. పలువురు సర్పంచులు ఈ సమావేశానికి రాలేదు. ఎంపీడీవో రవిచంద్ర, సంధ్యారాణి పాల్గొన్నారు.

రోడ్డుపై ధర్నా.. సత్యవేడు: చెన్నై నుంచి సత్యవేడుకు వస్తున్న టిప్పరు మంగళవారం స్థానిక గంగమిట్ట వద్ద ఉన్న గంగమ్మకు చుట్టూ వేసిన గ్రిల్స్‌ను ఢీకొట్టింది. ఆగ్రహించిన స్థానికులు రోడ్డుపై ధర్నాకు దిగారు. టిప్పరు యాజమానిపై, నిర్లక్ష్యం వహించిన డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, మరమ్మతులకు గురైన గుడిని పునర్నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఎస్సై సాయినాథ్ చౌదరి సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్థులకు నచ్చజెప్పడంతో ధర్నాను విరమించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: బంగారు ఆభరణాల చోరీ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డితో కలిసి మంగళవారం వివరాలు వెల్లడించారు. రాఘవరాజపురం రాచపల్లెకు చెందిన చమర్తి అనసూయమ్మ మంగంపేట ఏపీఎండీసీలో అటెండరు. అదే గ్రామానికి చెందిన చెన్నమ్మ.. అనసూయమ్మ ఇంట్లో పని మనిషిగా ఉంది. ఈనెల 8న చెన్నమ్మ మధ్యాహ్నం ఇంటికి వెళ్లే సమయంలో ఆహారం సంచీకి బదులుగా అనసూయమ్మ బ్యాగ్ తీసుకెళ్లారు. అందులో రూ. 4 లక్షల విలువైన బంగారు ఆభరణాలు ఉన్నాయి. ఈ విషయం గమనించిన అనసూయమ్మ చెన్నమ్మకు ఫోన్ చేసి బ్యాగు తీసుకురమ్మని చెప్పారు. అందులో బంగారం కనిపించలేదు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు విచారణ చేపట్టగా చెన్నమ్మ మనవడు పాలేటి మురళి వాటిని దొంగిలించినట్లు నిర్ధారణ అయింది. అతన్ని అరెస్టు చేసి.. బంగారం స్వాధీనం చేస్తున్నట్లు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ చంద్రశేఖర్, ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి

ఎర్రచందనం కేసులో నిందితుడికి శిక్ష

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: మండలంలోని రెప్పాలపట్టు వద్ద 2014 సంవత్సరంలో ఎర్రచందనం రవాణాను పోలీసులు అడ్డుకుని కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడైన తమిళనాడులోని రెడ్‌హిల్స్‌కు చెందిన సుబ్రమణిశరవణన్(35)కు శ్రీకాళహస్తి కోర్టు 2019లో విధించిన శిక్షపై నిందితుడు తిరుపతి కోర్టులో అప్పీలు చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడికి కింది కోర్టు ఇచ్చిన తీర్పును ఖరారు చేస్తూ ఏడాది జైలుశిక్ష, రూ.5 వేల జరిమానాను తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడీజే విధించినట్లు ఎస్సై రాఘవేంద్ర మంగళవారం తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

రేణిగుంట: పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు... స్థానిక పాత చెక్‌పోస్టు సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కనే ఉన్న సిమెంట్ స్తంభాల వద్ద సుమారు 55 ఏళ్ల వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు తెలిపారు. మృతుడికి ఎటువంటి గాయాలు లేవని, అనారోగ్య కారణం లేదా మూర్ఛ వ్యాధితో మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. మృతుడు పసుపు రంగు చొక్కాయి, తెలుపు రంగు పంచె ధరించి ఉన్నట్లు తెలిపారు.

✚ సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్స్ రాక ✚
రెండవ శుక్రవారం 13.2.2026వ తేదీన "C.N.R. డయాగ్నస్టిక్ సెంటర్" రాజంపేట నందు
డా॥ సి.యస్.శ్రీనివాసరాజు, M.D., D.M (CARD)
గుండె వ్యాధుల సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్
బీపీ, గుండెదడ, చెమటపట్టడము, ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి, స్టంట్లు వేయబడును.
గురువారం 12.2.2026వ తేదీన ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు
డా॥ మనోజ్ బొజ్జా, M.S, M.Ch., Urology.
ప్రముఖ యూరాలజిస్ట్ మరియు ఆండ్రాలజిస్ట్, లేజర్, లాపరోస్కోపిక్ మరియు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్
C.N.R. డయాగ్నస్టిక్ సెంటర్
మెయిన్ రోడ్, R&B బంగ్లా ఎదురుగా, రాజంపేట
08565-251424. Cell : 9959681295

5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
R.R. డెంటల్ క్లినిక్
క్రిష్ణ థియేటర్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ఆర్.ఆర్. కాంప్లెక్స్ ప్రక్కన బస్టాండ్, రైల్వేకోడూరు, సెల్ : 9000014774.
రైల్వేకోడూరు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో అన్ని సౌకర్యాలు, సదుపాయాలతో ప్రారంభించిన మా హాస్పిటల్ 5వ వార్షికోత్సవ శుభసందర్భంగా ప్రతి ఒక్కరికీ మా శుభాకాంక్షలు తెలుపుతున్నాం.
మా ప్రత్యేకతలు
✦ శాశ్వత దంతాలను అమర్చడం
✦ రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్
✦ లేజర్ ట్రీట్‌మెంట్
✦ డెంటల్ ఇంప్లాంట్
✦ ఎత్తుపళ్ళకు క్లిప్ అమర్చడం
దారి : క్రిష్ణ థియేటర్ వెలుపల గేటు నుండి వెనుకవైపు మామూలు మెట్లు కలవు. ముందువైపు ఇనుప మెట్లు కలవు.

డా॥ కె.గీత డెంటల్ సర్జన్
డా॥ ఎన్.వినోద్ డెంటల్ సర్జన్ & ఇంప్లాంటాలజిస్ట్
వార్షికోత్సవ సందర్భంగా ఫిబ్రవరి నెల O.P. ఉచితంగా చూడబడును.

కూటమి రాకతో రోడ్లకు మహర్దశ

నూతనంగా నిర్మించిన రేణిగుంట-అన్నస్వామిపల్లె రోడ్డు

✦ ఏళ్ల సమస్యకు పరిష్కారం
✦ అభివృద్ధిలో మార్గాలు

రేణిగుంట, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో రోడ్ల సమస్యను పట్టించుకున్న పాపానా పోలేదు... దీంతో గ్రామాలకు వెళ్లే మార్గాలన్ని దారుణంగా అస్తవ్యస్తంగా మారడంతో పరిస్థితి దారుణంగా ఉండేది.. . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లపై శ్రద్ధ వహించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసింది.

రేణిగుంట మండలంలోని పలు ప్రధాన రోడ్లతో పాటు అనేక గ్రామాలను కలిపే రోడ్ల రూపురేఖలు మారిపోయాయి. గత హయాంలో తట్ట మట్టి కూడా వేసి రోడ్లను అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. మండల కేంద్రం నుంచి గ్రామాలకు వెళ్లే పలు రోడ్లలో ప్రయాణాలు దారుణంగా ఉండేది. ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర అవస్థలు పడేవారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇక్కడ రోడ్లకు మహర్దశ పట్టింది. పల్లెల్లో ప్రగతి పరుగులు పెడుతున్నాయి. వైకాపా హయాంలోని గుంతల దారులన్నీ నాబార్డ్, ఉపాధి, మండల, పంచాయతీ నిధులతో ఇక్కడ రోడ్లను చక్కదిద్దింది. రేణిగుంట-అన్నస్వామిపల్లె మార్గం, రేణిగుంట పంచాయతీలోని జ్యోతినగర్‌లో నూతన రోడ్లు నిర్మించారు.

ప్రచారంలో అవస్థలు చూసి...

ఎన్నికల ప్రచారంలో రేణిగుంట మండలంలోని అనేక రోడ్ల పరిస్థితి చూసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్ల సమస్య పరిష్కారిస్తామన్న మాటను నిలబెట్టుకున్నారు. ప్రధానంగా రేణిగుంట నుంచి అన్నస్వామిపల్లె వరకు రూ.35లక్షలతో, సూరప్పకశం నుంచి పాతురూ వరకు రూ.1.17 కోట్లు నాబార్డు నిధులతో రోడ్లు నిర్మించారు. ఉపాధి పథకం కింద పలు గ్రామాల్లో నిర్మాణాలు చేపట్టారు. మల్లెమడుగు రిజర్వాయర్ వైపు, గొల్లపల్లె ప్రాంతాల్లో పర్యాటక శాఖ ద్వారా రూ.2 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. తదితర ప్రాంతాల్లో రోడ్లకు సంబంధించి త్వరలో టెండర్లు చేపట్టనున్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ఓటువారిపల్లె: ఈనెల 12న దేశవ్యాప్తగా తలపెట్టనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నాయకుడు మాధరాజు గంగాధర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఓబులవారిపల్లె మండలం మంగంపేటలో త్రివేణి కార్మిక సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేసి అనంతరం గోడ పత్రికలను విడుదల చేశారు. త్రివేణి సంఘం నాయకులు పాల్గొన్నారు. **పుల్లంపేట:** వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని నాయకులు కోరారు. వెలుగు ఏపీఎం సుబ్బలక్ష్మమ్మకు ఈనెల 12న చేపట్టనున్న సమ్మెకు సంబంధించిన వినతిపత్రం అందజేశారు. సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు **తొట్టంబేడు:** సార్వత్రిక కార్మిక సమ్మెకు తొట్టంబేడు, శ్రీకాళహస్తి తాలుకా లారీ ఓనర్ల సంఘం మంగళవారం సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ నెల 12వ తేదీన తలపెట్టిన సమ్మెలో తామంతా స్వచ్ఛందంగా పాల్గొంటున్నట్లు ప్రకటించింది. నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య, కార్యదర్శి పెనగడం గురవయ్య, లారీ ఓనర్ల సంఘం అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి, పలువురు పాల్గొన్నారు. **రేణిగుంట:** తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రేణిగుంట పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పెంచిన జీతాలు వెంటనే చెల్లించాలని, ప్రతినెలా సకాలంలో వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో కార్మికులు సుబ్బరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

మంగంపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐటీయూసీ త్రివేణి కార్మిక సంఘం నాయకులు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, తిరుపతి
మొదటి అంతస్తు, ఎస్‌వి క్యాంపస్ బ్రాంచ్, ఎస్ వి యూనివర్సిటీ అడ్మిన్ బిల్డింగ్ వెనుక, ఎస్ వి యూనివర్సిటీ, తిరుపతి. ఫోన్: 83285 65422

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తి అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 & 9 ప్రకారము హామీగా పెట్టిన స్థిర ఆస్తుల విక్రయానికి 30 రోజుల నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6) తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకపు నోటీసు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకోబడినదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన/ఛార్జి చేయబడిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని, సంబంధిత ఋణగ్రహీతల నుంచి బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయిపడిన మొత్తాన్ని ఈ దిగువ తెలిపిన విధంగా భవిష్యత్తు వడ్డీ మరియు లీగల్ ఇతర ఖర్చులతో కలిసి తిరిగి రాబట్టుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే", "అక్కడ ఏమి ఉన్నది అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అను ప్రాతిపదికపై తేదీ:27-02-2026, మధ్యాహ్నం 12.00 గం.ల నుంచి 5:00 గం.ల వరకు బహిరంగ ఇ-వేలం ద్వారా సెక్యూరిటీ క్రెడిటార్ విక్రయించెదరని ప్రత్యేకించి ఈ కింద పేర్కొన్న ఋణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

ఋణగ్రహీత : శ్రీ రాజేష్ రెడ్డివల్లి, తండ్రి : కాటయ్య రెడ్డివల్లి, ఓబులపల్లి గ్రామం మరియు పోస్ట్, శ్రీకాళహస్తి మండలం, తిరుపతి జిల్లా- 517644.
బకాయి మొత్తం: తేదీ.31-01-2026 నాటికి రూ.39,39,221.30 పై. తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులు + లీగల్ ఖర్చులు సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు: తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలం, రాదులగుంట @ చిలుకవారి కండ్రిగ గ్రామం, 4వ వార్డు, సర్వే నెం.32/2,32/3,32/4 & 33/4లో ప్లాటు నెం.35,36,37(పార్ట్), 38,39,40,41,42,43లో 1303.33 చ॥గ॥ల భూమి నందు మయూరి టవర్స్ అపార్ట్‌మెంట్స్‌లోని 32.58 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా భూమితో, 2వ అంతస్తులో 1005 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియాతో గల రెసిడెన్షియల్ ప్లాటు నెం.204 రాజేష్ రెడ్డివల్లి గారికి చెందినది. అపార్ట్‌మెంట్ హద్దులు : తూర్పు: 16 అడుగుల సెట్ బ్యాక్, పడమర : 10 అడుగుల సెట్ బ్యాక్ మరియు 30 అడుగుల లే అవుట్ రోడ్డు, ఉత్తరం: 16 అడుగుల సెట్ బ్యాక్, దక్షిణం : 16 అడుగుల సెట్ బ్యాక్. ఫ్లాట్ హద్దులు : తూర్పు: కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.22,10,000/- ధరావత్తు : 2,21,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/-
బ్యాంకు వారికి తెలిసిన తాకట్టు ఋణభారములు: లేవు

ఇ-వేలం తేది మరియు సమయం : 27-02-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు
(వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

వేలం విక్రయం వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు రిజిస్ట్రేషన్ & లాగిన్, బిడ్డింగ్ రూల్స్ కొరకు దయచేసి వెబ్‌సైట్: https: //baanknet.com మరియు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx ను సందర్శించగలరు.
తేది: 10.02.2026, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని సీడీపీఓ శంషాద్‌బేగం కోరారు. మంగళవారం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెంచాలన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భిణులకు, చిన్నారులకు అందించాలన్నారు. పౌష్టికాహార వివరాల కరపత్రాలను విడుదల చేశారు. టాటా ట్రస్ట్ ప్రతినిధి అమరావతి, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

శివరాత్రి వేడుకలపై సమావేశం

దక్కిలి, న్యూస్‌టుడే: దేవుని వెల్లంపల్లి స్వయంభూలింగేశ్వర ఆలయంలో ఈనెల 15వ తేదీన నిర్వహించే శివరాత్రి వేడుకలపై మంగళవారం సమావేశం నిర్వహించారు. తహసీల్దారు శ్రీనివాసులు, నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు పర్యవేక్షించారు. చిట్టమూరు: యాకశిరిపల్లెపై ఏటా నిర్వహించే మహాశివరాత్రి వేడుకల్లో వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు కోరారు. మంగళవారం పరిశీలించారు.

అల్పాహారం అందించిన పవర్‌టెక్

తడ, న్యూస్‌టుడే: చిన్నమాంబట్టు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమాన్ని మాంబట్టు పారిశ్రామికవాడలోని రీజెన్ పవర్‌టెక్ పరిశ్రమ యాజమాన్యం మంగళవారం ప్రారంభించింది. 35 మంది విద్యార్థులు ఇక్కడ పదో తరగతి చదువుతున్నారు. పరీక్షల వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని యాజమాన్యం తెలిపింది.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేకాలంకరణ

వెంకటగిరి: పట్టణంలోని ఆత్మకూరు రోడ్‌ ధనలక్ష్మీపురంలో మంగళవారం సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అలంకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవమూర్తులను పుష్పాలు, ఆభరణాలు, పూలతో ముస్తాబు చేశారు.

తుడా నిధులతో డ్రైనేజీ కాల్వల నిర్మాణం: ఛైర్మన్

డ్రైనేజీ కాల్వలను పరిశీలిస్తున్న తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే విజయశ్రీ, నాయకులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: వరద ముంపు ప్రాంతాల్లో తుడా 60 శాతం, పురపాలక సంఘం 40శాతం నిధులతో ప్రధాన డ్రైనేజీ కాల్వల నిర్మాణాన్ని చేపడతామని తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నాయుడుపేట రాజగోపాలపురం, శ్రీరామ్‌నగర్, ఎంపీడీఓ కార్యాలయం, తుమ్మూరు పరిసర ప్రాంతాల్లోని డ్రైనేజీ కాల్వలు, రహదారులు, పాతశాలల్ని మంగళవారం తుడా ఛైర్మన్ స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీతో కలిసి పరిశీలించారు. స్థానిక శ్రీరామ్‌నగర్‌లోని వరద నీరు వెళ్లేలా శ్రీకాళహస్తి రోడ్డు వరకు రూ.1.50 కోట్లతో ప్రధాన డ్రైనేజీకాల్వ పనులు పూర్తి చేస్తామన్నారు. పొదుపు మహిళలకు సౌర విద్యుత్తు ఏర్పాటుపై అవగాహన కల్పించారు. గత పాలకుల్లో వైకాపా ప్రభుత్వం పురపాలక సంఘాలను నిర్వీర్యం చేసిందన్నారు. ప్రధాన సమస్యల్ని పరిష్కరిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని రెండు పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీలకు అవసరమైన నిధులు కేటాయిస్తామన్నారు. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ పాయింట్లు, పరిశీలన గొబ్బూరి కాయలను పీఎంగా మార్చే యంత్రాన్ని ప్రారంభించారు. తుమ్మూరులో కాల్వలు పరిశీలించారు. కమిషనర్ ఎన్.కే.హేమలత, పుర వైస్‌ఛైర్మన్ షేక్.రఫీ, ఏఎంసీ ఛైర్మన్ ప్రవీణ్, రాజేష్, పోలేరమ్మ కమిటీ ఛైర్మన్ సుబ్బారావు, మండల తెదేపా అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మునిగోపి, నాయకులు జీవీ ఆర్‌నాయుడు, రాజేంద్ర, రాజేష్, మాజీ ఎంపీపీ కన్నెమ్మ, ఆసుపత్రి, మార్కెటింగ్ కమిటీ సభ్యులు సంపూర్ణమ్మ, సుజాత, మాజీ కౌన్సిలర్ రేవతి, సురేష్, ప్రవీణ్‌నాయుడు, మండల జనసేన అధ్యక్షుడు సతీష్, జనసేన నాయకులు కృష్ణారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దాహమేస్తోందా..
15 రోజులు ఆగాల్సిందే

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలోని మల్లాం పంచాయతీ పరిధిలోని కొక్కుపాలెం గ్రామంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి 15 రోజులకు ఒకసారి తాగు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో గ్రామ సమీపంలోని దొరువు నీటిని వినియోగించుకుంటున్నారు. గ్రామానికి తాగునీరు సరఫరా అయ్యే ట్యాంక్ ఆరు కిలోమీటరు దూరంలోని జలవిద్యుపాలెంకు వస్తుంది. ఆ ట్యాంకుకు వాకాడు మండలంలోని పథకం నుంచి నీరు చేరుతుంది. ఆ ట్యాంకు నుంచి కొక్కుపాలెం, జలపెద్దిపాలెం, గిరిజనకాలని, పల్లంపర్తి గ్రామాలకు సరఫరా చేస్తారు. అయితే ట్యాంకుకు నీరు సక్రమంగా అందక పోవడంతో కొక్కుపాలెం గ్రామానికి 15 రోజులకు ఒకసారి విడుదల చేస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు.

మండలం	చిట్టమూరు
పంచాయతీ	మల్లాం
గ్రామం	కొక్కుపాలెం
జనాభా	వెయ్యి మంది

నట్లు గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామానికి తాగునీరు సరఫరా కాకపోతే మూడు కిలోమీటర్ల దూరంలోని మల్లాం, రామిగుంటపాలెం గ్రామాలకు వెళ్లి వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా కొందరు నీటి క్యాన్లను కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటున్నట్లు తెలిపారు. తమ గ్రామానికి ప్రత్యేక

కొక్కుపాలెంలో దొరువు నీటిని తెచ్చుకుంటున్న మహిళలు

కంగా మంచినీటి పథకం ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

● ఈ విషయమై ఎంపీడీఓ ఉమామహేశ్వరరావును వివరణ కోరగా సంబంధిత అధికారిని పంపి విచారించి తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామంలో వచ్చేది ఉప్పునీరు:

గ్రామంలో చేతి పంపుల నుంచి ఉప్పునీరు వస్తుంది. గ్రామ సమీపంలో రొయ్యలగుంతల కారణంగా మంచినీరు ఉప్పునీరుగా మారి

పలుమార్లు ఫిర్యాదు చేశాం

గ్రామంలో తాగునీటి ఇక్కట్లపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశాం. తిరుపతిలో జరిగిన భాజపా వారంలో తమ నేతలకు విన్నవించాం. ప్రజలు తాగునీటికి అల్లాడుతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదు.

\- పేట నరేష్‌రెడ్డి, మండల భాజపా అధ్యక్షుడు

మేమున్నాం.. మీకు తోడుగా..

నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

నాయుడుపేట, న్యూస్‌టుడే: సమస్య: నాయుడుపేట ఎల్ఏసాగర్ క్రీడా ప్రాంగణంలో హైమాస్టు దీపాలు వెలగుతున్నాయి. - సుబ్రహ్మణ్యం, స్థానికుడు
సమాధానం: పగటి పూట వెలగకుండా చర్యలు తీసుకుంటాం. - ఫజులుల్లా, కమిషనర్
సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్య: సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని మన్నారుపోలూరుకు వెళ్లే మార్గంలో ర.భ రహదారి పక్కన విద్యుత్తు దీపాలు వెలగడంలేదు. దీంతో రాత్రిళ్లు ఇబ్బందిగా ఉంది. - రత్నయ్య, స్థానికుడు
సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
\- కె.చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్

శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలోని పురాతన పుణ్యక్షేత్ర పంబలి శ్రీకామాక్షీదేవి సమేత శ్రీపాండురంగేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న మహా శివరాత్రి మహోత్సవాల ఏర్పాట్లను ఎస్సై నిశిల్ బాబు మంగళవారం పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కల్గకుండా ఉండేలా బందోబస్తు ఏర్పాటుకు ప్రణాళికను రూపొందించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ మధురెడ్డితో చర్చించారు.

CHANGE OF NAME & SURNAME

I, ATTHULURI VANI Alias VANI YAKASIRI
D/o. ATTHULURI GOPI NAIDU,
Residing at D.No. 3-2-203,
Swathanthrapuram, Sullurpeta
Town & Mandal, Tirupati
District, AP - 524121.
I inform that my School Certificates my name recorded as **ATTHULURI VANI (New Name)** but in my Aadhaar Card my name recorded as **VANI YAKASIRI (Old Name)**. I further declare that both names are one and the same Person.

వైకాపాను వీడి తెదేపాలో చేరిక

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: గతంలో వైకాపాలో చేరిన దొరవారిసత్రం మండల తెదేపా మాజీ ప్రధాన కార్యదర్శి నల్లా రెడ్డి వెంకటసుబ్బారెడ్డి మంగళవారం మళ్లీ సొంత గూటికి చేరుకున్నారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

వైకాపా నాయకులు సురేంద్రరెడ్డిని తెదేపాలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

ఆధ్వర్యంలో సుమారు 30 మంది కార్యకర్తలతో కలిసి నాయుడుపేటలోని ఎమ్మెల్యే నివాసంలో పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. సొసైటీ అధ్యక్షుడు శ్రీహరిరెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

తుడా ఛైర్మన్‌ను కలిసిన మెకానిక్‌లు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట పురపాలక సంఘం పరిధిలో డ్రైనేజీ కాల్వలను పరిశీలించేందుకు వచ్చిన తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డిని మెకానిక్‌లు కలిసి వినతి పత్రం అందించారు. మెకానిక్‌లకు ఆటోనగర్ ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరారు. మెకానిక్ అసోసియేషన్ నాయకులు, మెకానిక్‌లు, స్థానికులు పాల్గొన్నారు.

గుంతలు.. రాకపోకలకు తిప్పలు

సూళ్లూరుపేట మండలంలోని సుళ్లపల్లి గ్రామ పరిధిలోని ర.భ రహదారి గుంతలమయమై వాహన చోదకుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అటువైపు వెళ్లే ఆటోలు, స్కూలు బస్సులు, ద్విచక్ర వాహన దారులు ప్రయాణానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు మునిఉషా

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కళాశాలలో బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న జడ ముని ఉషా జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు

మునిఉషాను విజేతగా ప్రకటిస్తున్న నిర్వాహకుడు

ప్రిన్సిపల్ రేచలజాని మంగళవారం తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఏపీ కుస్తీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో జరిగిన నిర్వహించారన్నారు. అండర్ 17 బాలికల 43 కేజీల విభాగంలో రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాన్ని కైవసం చేసుకుని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

బలవర్ధక ఆహారంపై శిక్షణ

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక సీడీపీఓ కార్యాలయంలో బలవర్ధక ఆహారంపై మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. విజయవాడ హిస్ ఛారిటబుల్ ఫౌండేషన్ టాటా ట్రస్ట్ ప్రోగ్రామ్ అసోసియేట్ బి.సంతోషిణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పోషకాహార లోపంవల్ల కలిగే ఇబ్బందుల గురించి వివరించారు. సీడీపీఓ శ్రీమతి జ్యోతికిరణ్, అంగన్‌వాడీ హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో ప్రోగ్రామ్ అసోసియేట్ బి.సంతోషిణి, మహిళలు

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు జాబ్ మేళాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి లోకనాథం పేర్కొన్నారు. నాయుడుపేట డిగ్రీ కళాశాలలో మంగళవారం జాబ్‌మేళా నిర్వహించారు. ప్రిన్సిపల్ ప్రభాకరమూర్తి మాట్లాడుతూ చదువుకుని ఖాళీగా ఉన్నవారికి, చివరి ఏడాది చదివే వారికి జాబ్‌మేళాలో ఉపాధి దొరుకుతుందన్నారు. 13 బహుళజాతి కంపెనీలు ఎంపికలు నిర్వహించగా 123 మంది అర్హత సాధించినట్లు తెలిపారు. 17 మంది పూర్తి స్థాయిలో ఎంపికయ్యారన్నారు. అధ్యాపకులు వాసప్ప, అభ్యర్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి లోకనాథం, ప్రిన్సిపల్, అధ్యాపకులు

చేతి వృత్తులతో ఆర్థిక ప్రగతి

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: కుటుంబంలో కీలకపాత్ర పోషించే మహిళలు చేతి వృత్తులను నేర్చుకోవడం ద్వారా ఆర్థిక ప్రగతి సాధించవచ్చని నెల్లూరు జిల్లా ఐటీడీఏ పీఓ కృష్ణ తెలిపారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో దొరవారిసత్రంలోని ఎస్టీ మహిళలకు కాయిల్ సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు పలు రకాల చేతి వృత్తులను నేర్చుకోవడం ద్వారా కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. 30 మంది మహిళలకు 45 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపీడీఓ గోవర్ధన్, వెలుగుశాఖ అధికారులు, క్యాయిల్ సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ కృష్ణ

కొవ్వొత్తులతో నివాళి

నాయుడుపేట పట్టణం: నాయుడుపేట చంద్రబాబునగర్‌లో సోమవారం రాత్రి స్థానిక మహిళలు కొవ్వొత్తులతో నివాళి ర్పించారు. నెల్లూరు జిల్లాలో మైనర్ బాలిక హత్యకు కారకులైనవారిపై చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండు చేశారు.

ఆసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వృద్ధ(38) మృతి చెందాడు. మండలంలోని మేనకూరు సమీపంలో రాత్రి అస్వస్థతతో ఉండటంతో సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమ్మె జయప్రదం చేయాలి

వెంకటగిరి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని వామపక్ష నేతలు మంగళవారం ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. రమణయ్య, చెంగయ్య, శివ, పవన్, జాన్, నరసింహారావు పాల్గొన్నారు.

ఎవరెప్పుడు వస్తారో తెలియదు

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలోని పలు సచివాలయాల్లో పనిచేసే సిబ్బంది హాజరు అస్తవ్యస్తంగా మారుతోంది. సచివాలయంలో పనిచేసే సిబ్బంది ఎవరు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితిలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం ఓజిలి సచివాలయంలో కేవలం పంచాయతీ కార్యదర్శి మినహా మిగిలిన సిబ్బంది కనిపించలేదు. సచివాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనమిస్తోంది. దీంతో పలు సమస్యలతో సచివాలయానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

సచివాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

సింగిల్ నంబర్ల నిర్వాహకులపై దాడులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు ప్రాంతాల్లో సింగిల్ నంబర్ల నిర్వాహకులపై దాడులు చేసి పట్టుకున్నట్లు ఎస్సై ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో సింగిల్ నంబర్లు నిర్వహిస్తున్న పది మందిని అరెస్టు చేశామన్నారు. వీరి నుంచి రూ.7వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీ కార్యకర్త ఇంట్లో చోరీ

పెళ్లకూరు: మండలంలోని కప్పగుంతచెంగిరెడ్డి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త పగడల గీత ఇంట్లో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. నాలుగు సవర్ల బంగారు ఆభరణాలు, 800 గ్రాముల వెండి వస్తువులను అపహరించుకు పోయారు. బాధితులు గీత నాయుడుపేటలో ఉన్న అమ్మగారి ఇంటికి వెళ్లడాన్ని గుర్తించిన దొంగలు చోరీకి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

యమపాశాల్లా విద్యుత్తు తీగలు

మండలంలోని బూదూరు సమీపంలోని వ్యవసాయ పొలాల్లో విద్యుత్తు తీగలు యమపాశాల్లా వేలాడుతున్నాయి. మోటార్లకు ఏర్పాటు చేసిన త్రీఫేజ్ విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతున్నాయి. రైతులు ట్రాక్టర్లతో పొలం పనులు చేయాలన్నా, యంత్రాలతో పంట నూర్పిడి చేయాలన్నా ఇబ్బందులు పడుతున్నారు. గాలివీచినప్పుడల్లా సరఫరాలో అంతరాయం ఏర్పడి మోటార్లు దెబ్బతింటున్నాయి. - న్యూస్‌టుడే, దొరవారిసత్రం

విద్యుదాఘాతంతో వ్యక్తికి గాయాలు

బాలాయపల్లి: విద్యుత్తు నియంత్రికను సరిచేసేందుకు స్తంభమెక్కిన వ్యక్తి విద్యుదాఘాతంతో గాయపడ్డాడు. ఈ ఘటన మంగళవారం అంబలపూడిలో చోటు చేసుకుంది. ప్రైవేటు వ్యక్తి జి.రఘు మరమ్మతులు చేస్తుండగా చోటు చేసుకోవడంతో అధికారులు విచారణ చేపట్టారు.

విద్యుత్తులైన్లకు మరమ్మతులు

ఓజిలి, న్యూస్‌టుడే: కరెంటోళ్ల జనబాటలో భాగంగా మండలంలోని కర్రబల్లివోలు గ్రామంలో విద్యుత్తు లైన్లకు మంగళవారం అధికారులు మరమ్మతులు చేపట్టారు. స్థానిక ఏఈ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామాల్లో వేలాడుతున్న విద్యుత్తు తీగలు, వీధి దీపాలు, నియంత్రికలను సరిచేశారు. లైన్‌ఇన్‌స్పెక్టర్లు అమీర్‌మస్తాన్, లైన్‌మెన్ మధు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు పారదు.. సమస్య వీడదు

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలోని 21, 22, 23వ వార్డులుల్లోని ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. పురపాలక పరిధిలో సరైన మౌలిక వసతుల కల్పనలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఆరు వేలకు పైగా జనాభా ఉన్న ఈ ప్రాంతంలో మురుగు నీటి పారుదల వ్యవస్థ, పారిశుద్ధ్య నిర్వహణ లోపం, దోమలు, కుక్కలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కాలువలో నిలిచిన మురుగు

● పాలవెల్లివారివీధి, ఆత్రేయవీధిలో ప్రధానంగా రోడ్లుకి నీరు చేరడంతో పాదచారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. మురుగునీటి పారుదల వ్యవస్థ సరిగా లేక పోవడం, రోడ్లపై వ్యర్థాలతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో దోమల బెడదతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.

● నేతాజీవీధి, స్వతంత్రపురంలలో రహదారి పక్కన చెత్త వేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఫాగింగ్ చేసిన దాఖలాలు లేవు.

● స్వతంత్రపురం, రాఘవయ్యపేటవీధిలో దీపాల నిర్వహణ సక్రమంగా లేదు. స్తంభాలకు ఉన్న విద్యుత్తు దీపాలు వెలగడంలేదని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

మురుగునీటి పారుదల వ్యవస్థ సరిగా లేకపోవడంతో, కాలవలు పూడి పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. - సుబ్బయ్య

పరిష్కరిస్తాం

ఈ ప్రాంతాల్లోని సమస్యలు పరిశీలించి పారిశుద్ధ్య చర్యలు చేపడతాం.
\- కె.చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్

సత్యనారాయణరెడ్డిపై కేసు

● మరో నలుగురు వైకాపా కార్యకర్తలపై

పెళ్లకూరు, న్యూస్‌టుడే: మండలంలో చిల్లకూరుకు చెందిన ఎన్‌డీసీసీబీ మాజీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సర్పంచి పగడల హరిబాబు రెడ్డి, పిల్లమిట్ట మురళి, పోలయ్య మేస్త్రీ, రావులపాడు గ్రామానికి చెందిన మాతయ్యపై నాలుగు రోజుల క్రితం పోలీసులు కేసులు నమోదు చేశారు. ముందస్తు అనుమతి లేకుండా స్టేషన్ ఎదుట ఈనెల 7వ తేదీన బైఠాయించి పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంపై స్టేషన్ రైటర్ తిరుపతయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై డి.ఆదిలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)
రీజనల్ కార్యాలయం, 2వ అంతస్థు, ఇంపీరియల్ టవర్స్, మాగుంట లే అవుట్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు -524003

ఇ-వేలం అమ్మకం ప్రకటన (చర / స్థిరాస్తుల అమ్మకం కొరకు)

విషయం : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దిగువ తెలిపిన బ్రాంచ్‌ల అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకోబడినదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టిన/ఛార్జి చేయబడిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని, సంబంధిత రుణగ్రహీతల నుంచి బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయిపడిన మొత్తాన్ని ఈ దిగువ తెలిపిన విధంగా భవిష్యత్తు వడ్డీ మరియు లీగల్ ఇతర ఖర్చులతో కలిపి తిరిగి రాబట్టుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే", "అక్కడ ఏమి ఉన్నది అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అను ప్రాతిపదికపై తేది.27-02-2026, మధ్యాహ్నం 12.00 గం.ల నుంచి సాయంత్రం 5:00 గం.ల వరకు బహిరంగ ఇ-వేలం ద్వారా సెక్యూరిటీ క్రెడిటార్ విక్రయించెదరని ప్రత్యేకించి ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది మరియు సమయం : 27-02-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు
(వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

బాలిరెడ్డిపాలెం బ్రాంచ్, బాలిరెడ్డిపాలెం, వాకాడు, తిరుపతి జిల్లా-524413. ఫోన్ : 9398082760

1) ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ గురు సాయి సీడ్స్, ప్రొప్రైటర్: శ్రీమతి భూపల్లి ప్రమీల, 7-26, గూడలి గ్రామం, గూడలి పోస్ట్, కోట మండలం, తిరుపతి జిల్లా-524413. హామీదారు/తనఖాదారు: శ్రీమతి భూపల్లి ప్రమీల, భర్త: పరంధామిరెడ్డి, చిరునామా-1 : 7-26, గూడలి గ్రామం, గూడలి పోస్ట్, కోట మండలం, తిరుపతి జిల్లా-524413. చిరునామా -2 : జాంద్రపేట, కాసిపురం పోస్ట్ ఆఫీస్, వాకాడు, కాసిపురం, తిరుపతి జిల్లా-524415. బకాయి మొత్తం: తేది.31-01-2026 నాటికి రూ.14,59,826.00 పై మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను. స్థిరాస్తి వివరములు : తిరుపతి జిల్లా, కోట సబ్-రిజిస్ట్రేషన్, కోట మండలం, గూడలి గ్రామం మరియు గూడలి పంచాయతీ, పట్టా నెం.159, యూనిక్ నెం. 09033905159, సర్వే నెం.166 లోని 8 సెంట్లు లేదా 48.4 అంకణాలు లేదా 387.2 చదరపు గజాల విస్తీర్ణం భూమిలో నిర్మించిన గోడౌన్ యావదాస్తి శ్రీమతి భూపల్లి ప్రమీల, భర్త: పరంధామిరెడ్డి గారి పేరున గలదు. (తేది 12.05.2016 నాటి డాక్యుమెంట్ నెం.5103/2016, కోట ఎస్ఆర్ఓ ద్వారా) హద్దులు: తూర్పు: అల్లూరు చాముండేశ్వరరెడ్డి గారికి విక్రయించిన 9 సెంట్ల భూమి (ఈ దిశలో కొలత 95 లింకులు), పడమర: డొంక (ఈ దిశలో కొలత 112 లింకులు), ఉత్తరం: ఆర్ & బి రోడ్డు (ఈ దిశలో కొలత 85 లింకులు), దక్షిణం: తాళ్ళూరు పెంచలయ్యకు చెందిన భూములు (ఈ దిశలో కొలత 75 లింకులు).
రిజర్వు ధర : రూ.24,50,000.00 ధరావతు : రూ.2,45,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000.00

నెల్లూరు మెయిన్ బ్రాంచ్-1, డి.నెం.16-1-273, తిప్పరాజు వారి వీధి, టీవియస్ కళ్యాణ్ సదన్ ఎదురుగా, ట్రంక్ రోడ్డు యస్‌పియస్ఆర్ నెల్లూరు-524001. ఫోన్ : 9888380122

2) ఋణగ్రహీత/తనఖాదారు: శ్రీ దుగ్గిరెడ్డి పృథ్వీ రాజ్ కుమార్, తండ్రి : డి.శ్యామ్ సుందర్ రెడ్డి, డి.నెం.25-5-8, సంజయ్ గాంధీ నగర్, నిప్పో వెనుక, పొదలకూరు రోడ్డు, నెల్లూరు. బకాయి మొత్తం: తేది.31-01-2026 నాటికి రూ.88,29,963.37 పై మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను. స్థిరాస్తి వివరములు : యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, వార్డు నెం.24(పాత), ఎక్స్ ఆర్మీ కాలనీ, దర్గామిట్ట, క్రొత్త అసెస్‌మెంట్ నెం.1031034001, క్రొత్త డి.నెం.24/2/1071, పాత అసెస్‌మెంట్ నెం.21754, పాత డి.నెం.386/5, సర్వే నెం.584/2 వద్ద 18 అంకణములు లేదా 144 చ.గ.లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలము శ్రీ దుగ్గిరెడ్డి పృథ్వీ రాజ్ కుమార్ తండ్రి : లేటు శ్రీ దుగ్గిరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: దుగ్గిరెడ్డి శోభా అలియాస్ లంక శోభా గారికి చెందిన మిగిలిన స్థలం, పడమర: మున్సిపల్ స్థలం, ఉత్తరం: ఇంటికి ఆనుకుని ఉన్న షెడ్యూల్ స్థలం యొక్క స్వంత కాంపౌండ్ వాల్ మరియు పోచారెడ్డి జనార్ధన్ రెడ్డి గారికి చెందిన స్థలం.
రిజర్వు ధర : రూ.41,00,000.00 ధరావతు : రూ.4,10,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.41,000.00

ఏకె నగర్-1 బ్రాంచ్, మెయిన్ రోడ్, కరెంట్ ఆఫీస్ సెంటర్, ఏకె నగర్, యస్‌పియస్ఆర్ నెల్లూరు -524004 ఫోన్ : 9959152097

3) ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ అవింద ఫుడ్స్ అండ్ స్పైసెస్, ప్రొప్రయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీమతి కందేరి సురేఖ, డి.నెం:26-2-1618, ఎఫ్‌సిఐ గోడౌన్ దగ్గర, వెంకట రెడ్డి నగర్, యస్‌పియస్ఆర్ నెల్లూరు-524004 హామీదారు/ తనఖాదారు: శ్రీ కందేరి శ్రీనివాసులు, తండ్రి: నారప్ప నాయుడు, చాకలి వీధి, తురిమెర్ల, ఓరుపల్లె, కలిచేడు, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా -524409 బకాయి మొత్తం: తేది.31-10-2025 నాటికి రూ.9,11,612.17 పై మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను. స్థిరాస్తి వివరములు: తిరుపతి జిల్లా, కోట-సబ్ రిజిస్ట్రేషన్, కోట మండలం, గూడలి గ్రామ పంచాయితీ, గూడలి గ్రామం, పట్టా నెం.84, సర్వే నెం.244, ప్లాటు నెం.60 వద్ద 30.33 అంకణములు లేదా 243 చ.గలు విస్తీర్ణం గల ఖాళీ భూమి యావదాస్తి శ్రీ కందేరి శ్రీనివాసులు, తండ్రి నారప్ప నాయుడు గారిపేరున కలదు. హద్దులు : తూర్పు : ఎమ్.వెంకటేశ్వర్లు గారికి చెందిన ప్లాటు నెం.59, దక్షిణం : పబ్లిక్ వీధి, పడమర : కె.రామయ్య గారికి చెందిన ప్లాటు నెం.61, ఉత్తరం : పి.శ్యామలమ్మ గారికి చెందిన ప్లాటు నెం.53.
రిజర్వు ధర : రూ.8,50,000.00 ధరావతు : రూ.85,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000.00

ముత్తుకూరు బ్రాంచ్-3, శివాలయం వీధి, ముత్తుకూరు, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా-524344, ఫోన్: 8484937764

4) ఋణగ్రహీత/ తనఖాదారు: 1. శ్రీ చనమల కోటేశ్వర రావు, తండ్రి: చనమల క్రిష్ణయ్య, ఇంటి నెం.1/114, బి.సి. కాలని, ముత్తుకూరు, ముత్తుకూరు మండలం, యస్‌పియస్ఆర్ నెల్లూరు - 524344, 2. శ్రీమతి చనమల నాగమణి, భర్త: చనమల కోటేశ్వర రావు, ఇంటి నెం.1/114, బి.సి. కాలని, ముత్తుకూరు, ముత్తుకూరు మండలం, యస్‌పియస్ఆర్ నెల్లూరు - 524344 బకాయి మొత్తం: తేది.31-01-2026 నాటికి రూ.16,76,784.00 పై మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను. స్థిరాస్తి వివరములు: యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, ముత్తుకూరు గ్రామం, సాయినగర్, దగ్గరలో డి.నెం 1-108,సర్వే నెం. 486-1 మరియు 487-4, ప్లాటు నెం. 27 మరియు 40 విస్తీర్ణం 66.66 అంకణములు లేదా 533.28 చ॥గ॥లలో అవిభాజ్యపు వాటా 4.38 అంకణములు లేదా 35.04 చ॥గ॥లతో 'Pearl Homes Apartment', గ్రౌండ్ ఫ్లోర్, ఆర్.సి.సి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.జి2 యొక్క విస్తీర్ణం 1016 చదరపు అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకుని) కూడిన 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ సౌకర్యం కలదు. శ్రీ చనమల కోటేశ్వర రావు మరియు శ్రీమతి చనమల నాగమణి పేరున కలదు. హద్దులు: తూర్పు: లేఅవుట్ రోడ్డు, దక్షిణం: లేఅవుట్ రోడ్డు, పడమర: లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.26 & 41. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: కామన్ కారిడార్, తూర్పు: కొంతభాగం లిఫ్ట్ మరియు కొంతభాగం ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: కొంతభాగం కామన్ స్టెప్స్, కొంత భాగం కామన్ కారిడార్.
రిజర్వు ధర : రూ.13,00,000.00 ధరావతు : రూ.1,30,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.13,000.00

తడ బ్రాంచ్, శ్రీ చెంగాళమ్మ నగర్, పోలీస్ స్టేషన్ వెనుక, తడ, తిరుపతి జిల్లా - 524121, ఫోన్: 97043 70680

5) ఋణగ్రహీత/ తనఖాదారు: శ్రీ కె. ముని కుమార్, తండ్రి: కాశీ హరినాథ రెడ్డి, మల్లవారిపాళెం వెస్ట్ గ్రామం, ఇరుగులం పోస్ట్, సత్యవేడు మండలం, తిరుపతి జిల్లా-517646, సహ-ఋణగ్రహీత: శ్రీ కె. యుగంధర్ రెడ్డి, తండ్రి: కుప్పాని జయగోపాల్ రెడ్డి, పాత ఇరుగులం గ్రామం మరియు పోస్ట్, సత్యవేడ మండలం, తిరుపతి జిల్లా-517588. బకాయి మొత్తం: తేది.26-04-2025 నాటికి రూ.17,60,633.42 పై మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను. స్థిరాస్తి వివరములు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్, తడ రెవెన్యూ మండలం, తడ కండ్రిగ గ్రామం, చెంగాలమ్మ నగర్, మెట్ట భూమి, పట్టా నెం.175 లోని యన్‌హెచ్-5 రోడ్డు తూర్పు వైపున సర్వే నెం.114/4ఎ వద్ద కంప్రొమైజ్ చేయబడిన ఎ.3.60 సెంట్లలోని ప్లాటు నెం.80గా గల కెకెవి టవర్స్ పేరుతో గల రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ నందు 1607.03 చ.అ.లలో 200.87 చ.అ.లు విస్తీర్ణం స్థలము అవిభాజ్యపు వాటాతో 680 చ.అ.లు విస్తీర్ణం కామన్ ఏరియాతో సహా క్రింది అంతస్థులోని తూర్పు వైపు రెసిడెన్షియల్ ఫ్లాటు నెం.101 యావదాస్తి. హద్దులు: తూర్పు: లేఅవుట్ ఫెన్సింగ్, ఉత్తరం: ప్లాట్ నెం.79 యొక్క ఖాళీ స్థలం, పడమర: 23 అ॥ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 81. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి మెట్లు మరియు కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర : రూ.15,00,000.00 ధరావతు : రూ.1,50,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.15,000.00

నెల్లూరు మెయిన్‌బ్రాంచ్-2, డి.నెం.15/295/1, బృందావనం, నెల్లూరు టౌన్, యస్‌పియస్ఆర్ నెల్లూరు-524001. ఫోన్: 70046 74848

6) ఋణగ్రహీత/తనఖాదారు: శ్రీ షేక్ ఖాజా రసూల్, తండ్రి: రహ్మతుల్లా సాహెబ్, డి.నెం.8-2-609/యం/1/ఏ3,జి.యస్.నగర్, రోడ్ నెం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. హామీదారు: శ్రీమతి షేక్ ఖాజాబీ, భర్త శ్రీ ఖాజా రసూల్, డి.నెం.8-2-609/యం/1/ఏ3,జి.యస్.నగర్, రోడ్ నెం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. బకాయి మొత్తం: తేది.31-01-2026 నాటికి రూ.22,31,844.64 పై మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను. స్థిరాస్తి వివరములు : యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, కొండాయపాళెం ప్రాంతం, వనంతోపు, వార్డు నెం. 26-1, సర్వే నెం. 1576/897, 1576/898, 1576/899, మరియు 1576/900, రీ-సర్వే నెం. 688లో, దగ్గరలో డోర్ నెం. 1720 ప్లాట్ నెం.2 మరియు 3 మొత్తం 420చ॥అ॥ల స్థలంలో 23.33చ॥అ॥ల విభజించబడని వాటాతో 'వైష్ణవి రెసిడెన్సీ', మూడవ అంతస్తు, ఫ్లాట్ నెం. టి-4, 842 చ॥అ॥ల విస్తీర్ణంలో ఉన్న నివాస ఫ్లాట్ శ్రీ షేక్ ఖాజా రసూల్, తండ్రి: రహ్మతుల్లా పేరిట కలదు. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.10లో గల స్థలం, దక్షిణం: ప్లాట్ నెం.4లో గల స్థలం, పడమర: లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.1లో గల స్థలం. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: కొంత భాగం కామన్ కారిడార్ మరియు కొంత భాగం మెట్లు, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర : రూ.19,00,000.00 ధరావతు : రూ.1,90,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.19,000.00

ఆత్మకూరు బ్రాంచ్, మెయిన్ బజార్, ఆత్మకూరు, యస్‌పియస్ఆర్ జిల్లా - 524322, ఫోన్: 95500 77092

7) ఋణగ్రహీత/తనఖాదారు: శ్రీ షేక్ మహబూబ్ బాషా, తండ్రి : షేక్ ఖాజా రసూల్, డి.నెం.2-226ఎ, జెఆర్ పేట, ఆత్మకూరు, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా - 524322 సహ-ఋణగ్రహీత: శ్రీమతి షేక్ పర్వీన్, భర్త : షేక్ మహబూబ్ బాషా, డి.నెం.2-226ఎ, జెఆర్ పేట, ఆత్మకూరు, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా - 524322 సహ-పూచీదారు: శ్రీమతి రాజా మోహన లక్ష్మి, భర్త : రాజా శ్రీనివాసరావు, మెయిన్ రోడ్డు, ఆత్మకూరు, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా - 524322 బకాయి మొత్తం: తేది.31.10.2025, నాటికి రూ.10,28,667.59 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఇతర చార్జీలు. స్థిరాస్తి వివరములు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆత్మకూరు మండలం మరియు మున్సిపాలిటీ , జె ఆర్ పేట పొడిగింపు, కోరు మెట్ట, సర్వే నెం.955-1, పట్టా నెం.680, డి.నెం.2-226ఎలోని 136 చ॥గ॥లు లేదా 17 అంకణాల విస్తీర్ణం గల స్థలము మరియు అందుగల నివాస భవనముతో కూడిన ఆస్తి శ్రీ షేక్ మహబూబ్ బాషా, తండ్రి : షేక్ ఖాజా రసూల్ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: బజార్, దక్షిణం: షేక్ ఖాజా రసూల్ గారి ఖాళీ స్థలం, పడమర: బెల్దారి వెంకటేశ్వర్లు గారి ఖాళీ స్థలం ఉత్తరం: మద్దిరెడ్డి ఆంజనేయులు గారి ఖాళీ స్థలం.
రిజర్వు ధర : రూ.11,00,000.00 ధరావతు : రూ.1,10,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,000.00

ఆత్మకూరు బ్రాంచ్, మెయిన్ బజార్, ఆత్మకూరు, యస్‌పియస్ఆర్ జిల్లా - 524322, ఫోన్: 95500 77092

8) ఋణగ్రహీత/తనఖాదారు: 1. శ్రీ తూమాటి హరికృష్ణారెడ్డి, తండ్రి: శ్రీ తూమాటి నారాయణ రెడ్డి, నందనవనం పోస్టు, మర్రిపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా-524322, 2. శ్రీమతి తూమాటి మల్లేశ్వరి, భర్త: హరికృష్ణారెడ్డి, నందనవనం పోస్టు, మర్రిపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా-524322. హామీదారు: శ్రీ నాగులపాటి శివయ్య లైన్‌మేన్ (APSPDCL), తండ్రి : నాగులపాటి శ్రీనివాసులు రెడ్డి, తూర్పు వీధి, ఆత్మకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా-524322. బకాయి మొత్తం : తేది.31.10.2025, నాటికి రూ.14,88,838.26 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఇతర చార్జీలు. స్థిరాస్తి వివరములు : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆత్మకూరు, ఆత్మకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ఆర్‌కె స్పార్క్ సిటీ లే అవుట్, ప్లాటు నెం.123, సర్వే నెం.895-1, 896-1 మరియు 897-1 లలోని 25.20 అంకణములు లేదా 202 చ.గ.లు విస్తీర్ణం గల భూమి ఆర్ కె స్పార్క్ సిటీ లే అవుట్ లోని ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు భవనము యావదాస్తి శ్రీ హరికృష్ణ రెడ్డి తూమాటి మరియు శ్రీమతి మల్లేశ్వరి తూమాటి గార్ల పేరున ఉన్నది. హద్దులు: తూర్పు: 30 అ.లు వెడల్పు రోడ్, ఉత్తరం : ప్లాటు నెం.124, దక్షిణం : 30 అ.లు వెడల్పు రోడ్డు, పడమర : ప్లాటు నెం.110.
రిజర్వు ధర : రూ.35,00,000.00 ధరావతు : రూ.3,50,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.35,000.00

బ్యాంకు వారికి తెలిసిన తాకట్టు ఋణభారములు : లేవు

వేలం విక్రయం వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు రిజిస్ట్రేషన్ & లాగిన్, బిడ్డింగ్ రూల్స్ కొరకు దయచేసి వెబ్‌సైట్: https://baanknet.com మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx ను సందర్శించగలరు.

తేది: 03.02.2026, ప్రదేశం: నెల్లూరు సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

చుట్టూ వాహనాల కంచె.. పగలే చుక్కలు కనిపించె!!

గోపాలపట్నం వైపు వెళ్లేందుకు ఎన్ఏడీ కూడలి దాటాలంటే ముచ్చెమటలు పడుతున్నాయి. గత కొన్ని రోజులుగా ఇదే యాతన. మంగళవారం కూడా అదే పరిస్థితి. బీఆర్‌టీఎస్‌లోకి అన్ని వాహనాలను పంపకపోవడం, సర్వీస్ రహదారి ఇరుకుగా మారడం, చోదకులు ఇష్టారాజ్యంగా నడిపి అడ్డుగా రావడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోతున్నాయి. ఎన్ఏడీ పైవంతెన వద్ద ట్రాఫిక్ మరింత ఎక్కువ ఉంటోంది. ట్రాఫిక్ సిబ్బంది సంఖ్యను పెంచి అవస్థలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. – ఈనాడు, విశాఖపట్నం

నేడు, రేపు

ఏయూలో ఉద్యోగ మేళా

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎంప్లాయిమెంట్ అండ్ గైడెన్స్ బ్యూరో ఆధ్వర్యంలో ఈనెల 11, 12 తేదీల్లో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నారు. ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంట వరకు జరుగుతుందని యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్(యూఈఐ) డిప్యూటీ చీఫ్ దొరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 1205 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తాయన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లమో, బీఎస్సీ, ఫార్మసీ తదితర కోర్సులు చేసిన విద్యార్థులు అర్హులన్నారు.

వెబ్‌సైట్‌లో టీసీసీ హాల్‌టికెట్లు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ఈనెల 18 నుంచి 21 వరకు జరగనున్న టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) పరీక్షల హాల్‌టికెట్లు బీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఈఓ ఎన్.ప్రేమకుమార్ తెలిపారు.

ప్రణాళికే ప్రధాన 'భూమి'క

ఈనాడు, విశాఖపట్నం: విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రస్తుతం మెట్రో మార్గాల్లో ప్రభావితమయ్యే ఆస్తులను గుర్తించే ప్రక్రియ దాదాపుగా పూర్తయింది.

300 ఆస్తులకు నష్టం

★ కింద రవాణా వాహనాలు, పైన మెట్రో వెళ్లేలా 'డబుల్ డెక్కర్ తరహా'లో నిర్మించేందుకు డీపీఆర్ సిద్ధం చేశారు. ఇందుకు కొన్ని చోట్ల అదనంగా భూములు సేకరించాల్సి ఉంది. అక్కడా ప్రజల ఆస్తులకు సాధ్యమైనంత తక్కువ నష్టం కలిగేలా, ఎక్కువ ప్రభుత్వ భూములు తీసుకునేలా ప్రణాళిక చేశారు.

★ ప్రాజెక్టు మొదటి దశలో 46.23 కి.మీ. మేర మూడు కారిడార్లతో 42 స్టేషన్లు నిర్మించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం దిల్లీ పర్యటన నేపథ్యంలో మెట్రోకు ముందడుగు పడే అవకాశాలు మెరుగ వడంతో ఆ దిశగా కార్యాచరణ వేగవంతం కానుంది.

ఇదీ సంగతి..

కారిడార్లు : 3

స్టేషన్లు : 42

అవసరమైన స్థలం: 99.75 ఎకరాలు

అందుకయ్యే వ్యయం: రూ.882 కోట్లు

కారిడార్ 1 : స్టీల్‌ప్లాంటు-కొమ్మాది: 34.40 కి.మీలలో వచ్చే స్టేషన్లు 29

కారిడార్ 2 : గురుద్వారా-పాతపోస్టాఫీసు: 5.07 కి.మీ.లలో 6 స్టేషన్లు.

కారిడార్ 3: తాటిచెట్ల పాలెం-చినవాల్తేరు: 6.75 కి.మీ.లలో 7 స్టేషన్లు.

★ ప్రజల ఆస్తులకు నష్టం తగ్గించేలా కార్యాచరణ

★ 'మెట్రో' భూసేకరణలో వ్యూహాత్మకంగా ముందుకు

మెట్రో ప్రాజెక్టు భూసేకరణపై ప్రాథమిక ప్రకటన మార్చి రెండో వారంలో రానుంది. చాలా వరకు ప్రజల ఆస్తులకు నష్టం లేకుండా చూశాం. కోల్పోయిన వారికి కొత్త చట్టం ప్రకారం మంచి పరిహారం అందుతుంది. ఎలివేటెడ్ కారిడార్ల వద్ద స్టేషన్లు నిర్మించే చోట కొన్ని స్థలాలను మాత్రమే సేకరించాల్సి ఉంది' అని మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణాధికారి **సుధాసాగర్** పేర్కొన్నారు.

★ ఈ ప్రాజెక్టు మొదటి దశ పనులకు 99.75 ఎకరాలు అవసరం. ఇందుకు ప్రభుత్వ భూమి 87 ఎకరాలుంది.

★ ప్రైవేటు వ్యక్తుల స్థలాల్లో మూడొందల వరకు భవనాలు ప్రభావితం అవుతున్నాయి. వీటిల్లో వంద వరకు నివాస గృహాలు ఉంటే మిగిలిన 200 వాణిజ్యతరహావి ఉన్నాయి. మరికొన్ని ఖాళీ స్థలాలు.

★ పూర్ణమార్కెట్ ప్రాంతంలో వచ్చే మెట్రో స్టేషన్ వల్ల ఎక్కువ మంది పేదల ఇళ్లు ప్రభావితం అవుతున్నాయి. దీనిపై అభ్యంతరాలు వచ్చాయి. దీంతో ఆ స్టేషన్‌ను మున్సిపల్ స్టేడియం, ప్రభుత్వ పాఠశాల వైపునకు మార్చారు. దీనివల్ల కేవలం 40 ఆస్తులకే నష్టం పరిమితమైంది.

★ మద్దిలపాలెం పరిధిలో ఎలివేటెడ్ కారిడార్ వల్ల అక్కడ అదనపు స్థలం అవసరమైంది. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని సేకరిస్తున్నారు. సంపత్‌వినాయకుడి ఆలయానికి సమీపంలో నిర్మించే స్టేషన్ కోసం భారీ భవనాలకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ ఖాళీ స్థలాన్ని గుర్తించారు.

కొమ్మాది నుంచి మెట్రో నిర్మిత మార్గంలో కీలక ప్రాంతాలు

1. మధురవాడ	7. అక్కయ్యపాలెం
2. ఎండాడ	8. తాటిచెట్లపాలెం
3. హనుమంతువాక	9. ఎన్ఏడీ
4. మద్దిలపాలెం	10. షీలానగర్
5. సత్యం జంక్షన్	11. గాజువాక
6. గురుద్వారా	12. స్టీల్‌ప్లాంట్

కంపెనీలు అనేకం.. ఇది ఉద్యోగాల శకం!

ఈనాడు-విశాఖపట్నం: సాగర నగరం విశాఖ 'డేటా సెంటర్స్ హబ్'గా మారనుంది. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం అమరావతిలో జరిగిన మంత్రులు, కార్యదర్శుల సమీక్షలో మరోసారి వివరించారు. భీమిలి నియోజకవర్గం తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్‌కు అవసరమైన 308 ఎకరాలకు ఏపీఐఐసీ భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసింది.

తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్‌కు కేటాయించిన భూములు

★ కొన్ని రోజులుగా ఈ భూముల్లో నిర్మాణాలకు తగినట్లు చెట్ల తొలగింపు, మట్టి చదును పనులు వేగంగా జరుగుతున్నాయి. భూసార పరీక్షలు పూర్తయ్యాయి. మరో వైపు పరిహారం కూడా చాలా మంది రైతుల ఖాతాల్లో జమఅయింది. ఈ నెలలోనే శంకుస్థాపన ఉండొచ్చని అంచనా.

ఆసక్తి చూపి: 'విశాఖలో ఐటీ హబ్ కింద గూగుల్ 15 బిలియన్ యూఎస్ డాలర్స్ పెట్టుబడితో ముందుకొస్తోంది. త్వరలోనే 5 గిగా వాట్ సామర్థ్యంతో డేటా సెంటర్‌లు పెట్టే పరిస్థితికి వచ్చాం' అని చంద్రబాబు తాజాగా వివరించారు. అందులో గూగుల్ 1 గిగా వాట్ సామర్థ్యంతో ఏర్పాటు అవుతుంది. ఆ తర్వాత 50 మెగావాట్ల ఏఐ ఆధారిత డేటా ఎడ్జ్ సెంటర్‌ను సిఫీ, 500 మెగావాట్ల డేటా సెంటర్‌ను మెటా ఏర్పాటు చేయనుంది. రిలయన్స్ సంస్థ జాయింట్ వెంచర్స్‌తో ఒక గిగా వాట్ సామర్థ్యంతో విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. వీటితోపాటు మరో మూడు ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలతో చర్చలు జరగ్గా, విశాఖ వచ్చేందుకు ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది.

ఉద్యోగావకాశాలెన్నో

★ ఏపీఐఐసీ ద్వారా మధురవాడ ఐటీహిల్స్, కాపులుప్పాడలో ఇప్పటి వరకు 174 ఎకరాలు కేటాయించారు. 21 ఐటీ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించి కొన్ని కంపెనీలు భూములు స్వాధీనం చేసుకున్నాయి. ★ ఇప్పటికే మహతి భవన్‌లో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యకలాపాలకు ప్రారంభోత్సవం జరిగింది. 800 మంది ఉద్యోగులతో కార్యకలాపాలు త్వరలో ప్రారంభంకానున్నాయి. టీసీఎస్ సైతం తాత్కాలిక భవనంలో ఈ నెలలోనే కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. అలాగే కాపులుప్పాడలో కేటాయించిన 21 ఎకరాల్లో శాశ్వత క్యాంపస్‌కు భూమి పూజ చేయనున్నారు. ఈ 21 కంపెనీలు రూ.10,602కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఫలితంగా 1.10 లక్షల ఉద్యోగ అవకాశాలు యువతకు రానున్నాయి.

కళాత్మక ప్రతిభ

గాజు సీసాల్లోని ఈ కళారూపాలను విద్యార్థులు రూపొందించారు. విశాఖపట్నం సీతమ్మధారలోని ఓ పాఠశాల నిర్వాహకులు తమ విద్యార్థుల్లో కళాత్మక ప్రతిభకు తగిన శిక్షణ ఇచ్చి ఇలా తయారు చేయించారు. కొన్నాళ్లుగా తమ విద్యా సంస్థలో భద్రపరిచారు. ముందస్తు ప్రణాళిక, కార్యాచరణ, బృందస్ఫూర్తి, ఇంజినీరింగ్ సూత్రాలు అలవడేలా ఈ తరహా శిక్షణ ఇప్పిస్తున్నట్లు వివరించారు. –ఈనాడు,విశాఖపట్నం

ట్రాక్ నిర్మాణ పనుల పరిశీలన

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : తూర్పుకోస్తా రైల్వే కేకేలైన్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా మన్‌బార్-జరాతి స్టేషన్‌ల మధ్యలో నిర్మించిన ట్రాక్‌ను సౌత్ ఈస్టర్న్ సర్కిల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ బ్రిజేష్‌కుమార్ మిశ్రా పరిశీలించారు. మంగళవారం ఆయన వాల్తేర్ డీఆర్ఎం లలిత్ బోహ్రా, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఏజీ.శ్రీనివాస్, చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజినీర్ (నిర్మాణం) కేఎస్. వర్మ, ఇతర విభాగాల ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. రెండు ప్రధాన వంతెనలను పరిశీలించి, రైళ్ల రాకపోకలకు అనుమతులు ఇచ్చారు.

పరిశీలిస్తున్న బ్రిజేష్‌కుమార్ మిశ్రా, లలిత్‌బోహ్రా, తదితరులు

ఉక్కు డైరెక్టర్‌గా రాకేష్ నందన్ సహాయ్

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారం పర్సనల్ డైరెక్టర్‌గా డాక్టర్ రాకేష్ నందన్ సహాయ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖ ఉక్కు కంటే ముందుగా ఎన్టీపీసీ, ఐటీసీ, సీఏఎల్ వంటి సంస్థల్లో మానవ వనరుల విభాగంలో నాయకత్వ బాధ్యతలు నిర్వహించారు. విశాఖ ఉక్కు సంస్థాగత లక్ష్యాల సాధనలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారని సంస్థ వర్గాలు భావిస్తున్నాయి.

నారీ.. 'సిరి'

రికార్డు స్థాయిలో రుణాల మంజూరు

న్యూస్‌టుడే, కార్పొరేషన్

పాతనగరంలో నివాసం ఉంటున్న మత్స్యకార మహిళ ఆదిలక్ష్మి బ్యాంకు లింకేజీ ద్వారా రూ. లక్ష రుణం తీసుకుని చేపల వ్యాపారంలో పెట్టుబడిగా పెట్టింది. రోజూ వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తూ, ఆ సొమ్ముతో కుటుంబ పోషణతో పాటు, ప్రతి నెలా నిర్ణీత సమయానికి బ్యాంకు వాయిదా చెల్లిస్తోంది.

★ అదే మాదిరిగా విశాఖ నగరంలో జీవీఎంసీ నేతృత్వంలో బ్యాంకులు మంజూరు చేసిన రుణాలతో దాదాపు 53,264 మంది మహిళలు వివిధ రకాల వ్యాపారాలు చేసుకుంటూ, తమ సంపాదనతో కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటున్నారు.

★ ప్రధానంగా ఒంటరి మహిళలు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుంటూ... అన్నీ తామై కుటుంబాలను పోషించుకోవడంతో పాటు, పిల్లల చదువులు, వివాహాలు చేస్తున్నారు.

ఇదీ లెక్క..!

మహిళా సంఘాలు: 35,742

మొత్తం సభ్యులు: 3,58,672

ఈ ఏడాది రుణాలు పొందిన సంఘాలు: 24,569

కుటుంబాలకు అండగా..

1 ★ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి మహిళలు ఆర్థికంగా బలోపేతం, కుటుంబాలకు అండగా ఉండాలనే లక్ష్యంతో రుణాల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

★ మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో గత ఏడాది ఏప్రిల్ నుంచిఈ ఏడాది జనవరి వరకు రూ.606 కోట్లను మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. తెలుగు రాష్ట్రాల్లో మరే ఇతర స్థానిక సంస్థల్లో ఇంత పెద్ద మొత్తంలో రుణాల పంపిణీ లేదని అధికారులు చెబుతున్నారు.

3 ★ రుణం తీసుకున్న ప్రతి మహిళ నిర్ణీత గడువులోపు తిరిగి చెల్లిస్తుండడంతో, జీవీఎంసీ మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు నగరంలో బ్యాంకులు పోటీ పడుతున్నాయి. ఇప్పటి వరకు మొత్తం బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాలు దాదాపు రూ. 1031 కోట్లుగా ఉన్నాయి.

యూసీడీ పర్యవేక్షణ..!

రుణాల మంజూరులో ఎలాంటి అక్రమాలు జరగకుండా, నిర్ణీత సమయానికి నిధులు విడుదల చేయించడం, ప్రతి నెలా వాయిదాలు చెల్లించడం.. తదితర ప్రక్రియలను జీవీఎంసీ పట్టణ సామాజికాభివృద్ధి (యూసీడీ) విభాగం పర్యవేక్షిస్తుంది. సంఘం నిర్వహణతో పాటు, ఆర్థికపరమైన అంశాలు చర్చించేందుకు ప్రతి నెలా సమావేశం ఏర్పాటు చేస్తుంటారు.

★ గ్రూపులో సుమారు పది మంది సభ్యులు ఉండగా, అధ్యక్ష, కార్యదర్శులను ఎంపిక చేసి.. వారి ఆధ్వర్యంలో నిర్వహణ కొనసాగిస్తుంటారు. రుణాల సొమ్మును మాత్రం సభ్యుల వ్యక్తిగత ఖాతాలకే జమ చేస్తారు.

విద్యార్థినులూ.. డ్రోన్ పైలట్ కావొచ్చు..!

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థినుల్లో నైపుణ్యాలను పెంచి ఉపాధి అవకాశాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం 'ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్' కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చింది. ఇటీవల డాక్టర్ వీఎస్‌కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రోన్‌లపై నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. ఇందులో భాగంగా డ్రోన్ పైలట్, సర్వీసింగ్, మైక్రో గ్రీన్, భూసార పరీక్ష అనే నాలుగు అంశాలపై ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ సంస్థకు చెందిన ప్రతినిధులు శిక్షణ ఇచ్చారు. మహిళా సాధికారితకు కేంద్ర ప్రభుత్వం ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు తెలిపారు.

'పీఎం ఉచ్చతర్ శిక్షా అభియాన్'తో అవకాశం

జిల్లాలో మూడు డిగ్రీ కళాశాలల్లో అమలు

శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

బ్యాచ్‌కు 50 మంది చొప్పున..: మొదట ఈ ప్రాజెక్టు విజయనగరం జిల్లా ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వచ్చింది. తర్వాత విశాఖ జిల్లాలో డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు కేటాయించారు. దీని కోసం సుమారు రూ.కోటి నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక్కో కోర్సులో 17 అంశాలు ఉంటాయి. శిక్షణ వారం రోజులపాటు కొనసాగుతుంది. ఒక్కో బ్యాచ్‌లో 50మంది విద్యార్థినులకు శిక్షణ ఇస్తారు. 800 మంది విద్యార్థినులకు తర్ఫీదు అందించేలా ప్రణాళిక రూపొందించామని ప్రిన్సిపల్ విజయబాబు తెలిపారు.

ఇతర కోర్సుల్లోనూ..: డిజిటల్ మార్కెటింగ్, సైబర్ సెక్యూరిటీ, మైక్రో గ్రీన్స్, వీడియో ఎడిటింగ్, ఎంబ్రాయిడరీ, డేటా సర్వీసెస్ వంటి కోర్సుల్లోనూ శిక్షణ ఇస్తారు. 'ప్రస్తుతం కళాశాలలో ఒక బ్యాచ్‌కు తర్ఫీదు ముగిసింది. రెండో బ్యాచ్ ఈ నెల చివరి వారంలో ప్రారంభమవుతుంద'ని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల వారికి వరం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం గ్రామీణ విద్యార్థినులకు వరమని చెప్పొచ్చు. ప్రధానంగా వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వారికి ఇది మంచి అవకాశం. డ్రోన్లతో పొలాల్లో పురుగుమందులు పిచికారీ చేయడం, విత్తనాలు చల్లడం వంటి అంశాలపై మెలకువలను నేర్చుకున్నాం. బయట ఈ శిక్షణ పొందాలంటే కనీసం రూ. 5వేల వరకు ఫీజు వసూలు చేస్తారు.

– ఆర్.సునీత, డిగ్రీ ద్వితీయ సంవత్సరం, డాక్టర్ వీఎస్‌కృష్ణా కళాశాల

తీరానికి.. ఐఎఫ్ఆర్ కళ

ఆర్కే బీచ్‌లో మరికొద్ది రోజుల్లో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ(ఐఎఫ్ఆర్) జరగనుంది. ఇందుకు ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. పలు దేశాల నుంచి నౌకాదళాలు రానున్నాయి. ఈ నేపథ్యంలో బీచ్ దారిలో ఏర్పాటు చేసిన వివిధ దేశాల జెండాలతో ఆ ప్రాంతం సరికొత్త శోభ సంతరించుకుంది. –ఈనాడు, విశాఖపట్నం

ఒక్క క్లిక్‌తో.. రైతుల చెంతకే యంత్రాలు

పద్మనాభం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోంది. పంట పొలాల వద్దకే వ్యవసాయ యంత్రాలు వచ్చేలా ఆన్‌లైన్ బుకింగ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఏపీఏఐఎంఎస్ (ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) యాప్‌ను రూపొందించింది.

ఆన్‌లైన్ బుకింగ్‌తో..: చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు. ఒక్క క్లిక్‌తో క్యాబ్ బుకింగ్ తరహాలో ట్రాక్టర్లు, పురుగు మందుల పిచికారీ స్ప్రేయర్లు, వరి కోత, నూర్పిడి యంత్రాలు, రోటో వీడర్లను తక్కువ ధరకే అద్దెకు పొందవచ్చు. నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉండటంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవు.

ఎలా పొందాలంటే..: రైతులు ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌ను ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. రైతు వివరాలు నమోదు చేసి లాగిన్ అవ్వాలి. తరువాత ఏ విధమైన సేవ అవసరం, ఏ యంత్రం అవసరం, ఎంత విస్తీర్ణంలో పని చేయాలి తదితర వివరాలు నమోదు చేయాలి. ఈ సమాచారం కస్టం హైరింగ్ సెంటర్‌కు చేరుతుంది. సంబంధిత యంత్ర పరికరాలు ఉన్న రైతు లేదా సంస్థ.. రైతును ఫోన్‌లో సంప్రదించి ఎంత ఖర్చవుతుంది వంటి వివరాలన్నీ మాట్లాడుతారు. 'ఇద్దరికీ అంగీకారమైతే సంబంధిత రైతు కోరిన సమయంలో వెళ్లి యంత్రాలతో పని చేస్తారు. పని పూర్తయిన తర్వాత యాప్‌లో పూర్తయినట్లు నమోదు చేస్తారు' భీమునిపట్నం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బి.విజయ్‌ప్రసాద్ పేర్కొన్నారు.

ఉద్యోగాల ఆశ చూపి.. సైబర్ ముఠాకు అప్పగింత

ఏజెంట్ అరెస్టు

ఎండాడ, న్యూస్‌టుడే: విదేశాల్లో 'డేటా ఎంట్రీ' ఉద్యోగాలు కల్పిస్తామంటూ నిరుద్యోగులను మోసగించిన ఏజెంట్‌ను మంగళవారం సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నగరానికి చెందిన ఓ వ్యక్తికి టెలిగ్రామ్ ద్వారా మయన్మార్‌లో ఉద్యోగం ఉందని నమ్మించారు. అక్కడికి వెళ్లాక చైనా వారు నిర్వహిస్తున్న సైబర్ నేర ముఠాకు చెందిన కంపెనీలో చేర్పించారు. గతేడాది అక్టోబర్‌లో అక్కడ మిలటరీ దాడులు జరగడంతో భారత రాయబార కార్యాలయం చొరవతో బాధితుడు క్షేమంగా నగరానికి చేరుకున్నాడు. ఆపై సైబర్ క్రైం పోలీసులకు తాను మోసపోయిన విషయంపై ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేసిన పోలీసులకు కృష్ణా జిల్లాకు చెందిన పిల్లి అవినాష్ అనే ఏజెంట్ విదేశీ ఉద్యోగాలంటూ మయన్మార్‌కు పంపుతున్నట్లు తేలడంతో అరెస్టు చేశారు. సంబంధిత నేర ముఠాల వద్ద ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున కమీషన్ తీసుకుని నిరుద్యోగులను అప్పగిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.

With profound grief and sorrow, we inform the sudden demise of our beloved

Sri SIDDHA MALLIKARJUNA RAO Garu

23.01.1941 - 08.02.2026

PEDHA KARMA

ON 12th FEBRUARY 2026 THURSDAY

12:00 PM onwards at Padmavathi Hall, Gadiraju Palace, 1st Floor, Beach Road, Visakhapatnam.

WE WILL MISS YOU...

He was a wonderful human being, a beloved father, a loving husband, a patient teacher to his grand children, and overall a great sportsman on and off the field.

RAM PRATAP SIDDHA, SHANTI PRIYA SIDDHA PANDEY RAHUL PANDEY

ఫీజు చెల్లించకపోయినా.. హాల్ టికెట్ ఇవ్వాల్సిందే

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఈనెల 23 నుంచి మార్చి 18వ తేదీ వరకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు (ఆర్.ఐ.ఓ.) పి.మురళీధర్ తెలిపారు. మంగళవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. 'జిల్లా వ్యాప్తంగా జంబ్లింగ్ పద్ధతిలో ఆయా కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ప్రతి కేంద్రంలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. ఆయా కేంద్రాల వద్ద కళాశాల కోడ్, చిరునామాలతో కూడిన సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం' అని ఆర్ఐఓ పేర్కొన్నారు.

★ ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు మురళీధర్

★ 23 నుంచి 85 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులు: 80,956 మంది

ప్రథమ :	40,158
బాలికలు	19,995
బాలురు:	20,163
ద్వితీయ:	40,798
బాలికలు	20,333
బాలురు:	20,465

85 పరీక్ష కేంద్రాలు ఇవే..: ప్రభుత్వ కళాశాలలు 5, ఎయిడెడ్ 1, గిరిజన సంక్షేమశాఖ 1, సాంఘిక సంక్షేమశాఖ 1, ప్రయివేట్ కళాశాలలు 77.

హాల్ టికెట్లు నిలుపుదల చేస్తే చర్యలు: కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజులతో హాల్ టికెట్లు ముడిపెట్టకూడదని ఆర్ఐఓ తెలిపారు. త్వరలో హాల్ టికెట్లు రానున్నాయని తప్పనిసరిగా విద్యార్థులకు జారీ చేయాల్సిందే అన్నారు.

★ ఎవరికైనా నిలుపుదల చేసినట్లు ఫిర్యాదులు వస్తే తక్షణమే సంబంధిత కళాశాల గుర్తింపు రద్దు చేస్తామన్నారు.

★ పరీక్ష కేంద్రాలపై ఆర్.ఐ.ఓ., జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి, హైపర్ కమిటీ, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు.

★ వీటితోపాటు పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆర్.ఐ.ఓ..కార్యాలయం, అమరావతిలోని ఇంటర్ బోర్డు కమిషనర్ కార్యాలయానికి అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు.

రైళ్లలో ఎమర్జెన్సీ కోటా పెంచాలి: ఎంపీ

రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ శ్రీభరత్

మద్దిలపాలెం, గాజువాక, న్యూస్‌టుడే: విశాఖపట్నం మీదుగా వెళ్లే రైళ్లలో ఎమర్జెన్సీ కోటాను పెంచాలని ఎంపీ శ్రీభరత్ కోరారు. మంగళవారం రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను దిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు. 'విశాఖలో తాత్కాలిక రైల్వేజోన్ కార్యాలయాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలి. విశాఖ నుంచి హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, చెన్నై, విజయవాడలకు డిమాండ్ తగ్గట్లుగా రైళ్లు నడపాలి. వందేభారత్ రైళ్లకు దువ్వాడ స్టేషన్‌లో హాల్ట్ కల్పించాలి. గాజువాక నియోజకవర్గంలో బహుళ రైల్వే భూగర్భ వంతెనలు, రైల్వే పైవంతెనలు నిర్మించాలి. ప్రయాణికుల రద్దీ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ రైల్వేస్టేషన్‌ను విస్తరించాలి. కొత్తవలస రైల్వేస్టేషన్‌లో ప్రశాంతి, రాయగడ ఎక్స్‌ప్రెస్‌లు, కోర్బా- విశాఖపట్నం రైళ్లకు హాల్టు కల్పించాలి' అని శ్రీభరత్ కోరారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

(c) eenadu

సమాచార శాఖలో ఉద్యోగోన్నతులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖలో ఏపీఆర్ఓగా పని చేస్తున్న శ్రీనివాసరావుకు, ఏవీఎస్‌గా పని చేస్తున్న వెంకటరావుకు డివిజనల్ పీఆర్వోలుగా ఉద్యోగోన్నతులు లభించాయి. మంగళవారం వారిని తోటి ఉద్యోగులు సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు కె.సదారావు మాట్లాడారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వీలుగా... మీడియాతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉద్యోగోన్నతి పొందిన శ్రీనివాసరావు అనకాపల్లి జిల్లాకు, వెంకట్రావు అల్లూరి జిల్లాకు బదిలీ అయ్యారు. కార్యక్రమంలో డివిజనల్ పీఆర్వో నారాయణరావు, ఏఐఈ రామకృష్ణ, పీఆర్వో కిషోర్, సీనియర్ అసిస్టెంట్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావు, వెంకట్రావును సత్కరించిన ఉద్యోగులు

శివరాత్రికి 110 ప్రత్యేక బస్సులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : శివరాత్రి సందర్భంగా ఆర్కేబీచ్, అప్పికొండ తీరాల్లో పుణ్యస్నానాలు చేసే భక్తుల సౌకర్యార్థం నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి 110 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్‌ఎం బి.అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం ఆర్‌ఎం కార్యాలయంలో వివిధ డిపోల మేనేజర్లు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించి, పలు అంశాలపై చర్చించారు. భీమిలి, ఆరిలోవ, రవీంద్రనగర్, పెందుర్తి, కొత్తవలస, సింహాచలం, గాజువాక, కూర్మన్నపాలెంతో పాటు కల్యాణపులోవకు 5, మత్స్యగుండంకు 15 బస్సులు నడిపేందుకు ఆర్‌ఎం నిర్ణయించారు. సమావేశంలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ ఏ.గంగాధరరావు, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ కె.గంగాధర్, పర్సనల్ ఆఫీసర్ జె.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న ఆర్‌ఎం అప్పలనాయుడు

ఉద్యోగినుల భద్రతకు చర్యలు

కొమ్మాది, న్యూస్‌టుడే: నగరంలో ఉద్యోగినుల వసతి కష్టాలకు త్వరలో తెర పడనుంది. ఏపీకి తలమానికంగా మధురవాడ ఐటీ హబ్ అభివృద్ధి చెందుతున్న తరుణంలో మహిళా ఉద్యోగినులకు భద్రతతో కూడిన మెరుగైన వసతి కల్పించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మధురవాడ జోన్‌లో 5వ వార్డు పరిధి శివశక్తినగర్ సమీపంలో అత్యాధునిక వసతులతో నిర్మించనున్న 'వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్'కు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, కార్పొరేటర్ మొల్లి హేమలతతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1.42 ఎకరాల ప్రభుత్వ భూమిలో రూ.26.12 కోట్లతో సకల వసతులతో ఈ భవనం తీర్చిదిద్దుతామన్నారు. అయిదు అంతస్తుల్లో మొత్తం 96 గదులు నిర్మిస్తారని, 248 మందికి వసతి లభిస్తుందన్నారు. ఈ వసతిగృహం భవిష్యత్తులో ఉద్యోగినులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ... నగరంలో మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోందని, వారికి సురక్షిత, సౌకర్యవంతమైన వసతి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జెడ్సీ అయ్యప్పనాయుడు, 8వ వార్డు కార్పొరేటర్ ఎల్.అప్పారావు, తెదేపా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి అనిత, సీనియర్ నాయకులు వాండ్రాసి అప్పలరాజు, చిక్కాల విజయ్‌బాబు, వార్డు తెదేపా అధ్యక్షుడు నాగోతి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు, తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవన నిర్మాణ శంకుస్థాపనలో ఎమ్మెల్యే గంటా, కమిషనర్ కేతన్‌గార్గ్, తదితరులు

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీస్, డోర్ నెం.51-1-2/1, ఎమ్.ఆర్.ఒ. ఆఫీసు ఎదురుగా, పాత ఈనాడు జంక్షన్, సీతమ్మధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530013. ఫోన్ నెంబర్: 0891-2546710, మొబైల్ నెంబర్: 8527672972, ఇ-మెయిల్ ఐడి: crld.rovisakhapatnam@unionbankofindia.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన. [illegible]

ఇ-వేలం తేదీ & సమయం: 27-02-2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును

ద్వారకానగర్-1 బ్రాంచ్, విశాఖపట్నం. ఫోన్: 83698 50610

1 [illegible] బకాయి మొత్తం: రూ.53,29,225.97 [illegible]

రిజర్వు ధర: రూ. 47,56,000/- ధరావత్తు: రూ. 4,75,600/- బిడ్ పెంపుదల: రూ. 47,560/-

పోతిన మల్లయ్య పాలెం బ్రాంచ్, విశాఖపట్నం. ఫోన్: 0891-2556733, 9861321432

2 [illegible] బకాయి మొత్తం: రూ. 15,32,406.59 [illegible] ... పడమర: ఓపెన్ స్పేస్, ఉత్తరం: ఓపెన్ స్పేస్. ... వరండా మరియు ఫ్లాట్ నెం.E-4, దక్షిణం: ఫ్లాట్ నెం.E-9, పడమర: ఓపెన్ స్పేస్, ఉత్తరం: ఓపెన్ స్పేస్.

రిజర్వు ధర: రూ. 23,40,000/- ధరావత్తు: రూ. 2,34,000/- బిడ్ పెంపుదల: రూ. 24,000/-

బిడ్‌ను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు, వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లను పూర్తిగా పరిశీలించాలని బిడ్డర్లకు సూచించడమైనది. ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేవు.

తేది : 11.02.2026, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యుద్ధనౌకల పండుగకు విశాఖ ముస్తాబు

ఈనాడు-విశాఖపట్నం

విశాఖ సాగర తీరాన్ని యుద్ధనౌకల పండుగకు సిద్ధం చేస్తున్నారు. ఇందుకు ఆర్కే బీచ్ రోడ్డుతోపాటు, నగరంలో పలు ప్రాంతాలను ముస్తాబు చేస్తున్నారు. ఈనెల 15 నుంచి అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష (ఐఎఫ్ఆర్), మిలాన్ వేడుకలు జరగనున్నాయి. 60కిపైగా దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు హాజరుకానున్నారు. నగరంలో దాదాపు రూ.19 కోట్లతో అభివృద్ధి, సుందరీకరణ పనులు శరవేగంగా చేస్తున్నారు.

90 శాతం పూర్తి: మొత్తంగా ఐదు రోజులపాటు జరిగే కార్యక్రమాలకు దేశ, విదేశాల నుంచి అతిథులు, నేవీ ఉన్నతాధికారులు, భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకానున్నారు. ఐఎఫ్ఆర్‌కు ప్రధాన వేదికగా ఉన్న ఆర్కే బీచ్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. అతిథులు బస చేసే హోటళ్ల వద్ద, ప్రయాణించే మార్గాలు, కీలక కూడళ్లలో జీవీఎంసీ రూ.17.85కోట్లతో సుందరీకరణ పనులు చేపట్టింది. తారు రోడ్లపై లేయర్స్, డివైడర్స్‌కు రంగులు, ఫుట్‌పాత్‌ల నిర్మాణం, కూడళ్ల సుందరీకరణ ఇలా వందకు పైగా పనులు చేపట్టారు. ఇందులో తాత్కాలిక లైటింగ్ పనులు మినహా, మిగిలిన వాటిలో 90శాతం మేర పూర్తి చేశామని జీవీఎంసీ చీఫ్ ఇంజినీరు సత్యనారాయణరాజు తెలిపారు. సుందరీకరణలో భాగంగా ఉద్యాన విభాగం ద్వారా మరికొన్ని పనులు చేపడుతున్నారు. ఇటీవల

రంగులు వేసి.. సుందరంగా తీర్చిదిద్దారిలా..

రూ.19 కోట్లతో సుందరీకరణ పనులు

సీఐఐ భాగస్వామ్య సదస్సు సమయంలో పచ్చదనానికి ఎక్కువ నిధులు కేటాయించడంతో, ప్రస్తుతం ఎండిన మొక్కల స్థానంలో కొత్తవి, ఇతర పనులకు రూ.50 లక్షలే కేటాయించారు.

13 నుంచి నమూనా విన్యాసాలు

మిలాన్ విన్యాసాలకు సన్నద్ధతగా ఈనెల 13న ఆకాశంలో, సముద్రంలో, నేలపై నౌకాదళ విన్యాసాలకు రిహార్సల్స్ ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 15-20వరకు జరిగే కార్యక్రమాల్లో.. 15న నావెల్ బేస్ వద్ద 'మిలాన్ విలేజ్' ప్రారంభిస్తారు. 18న అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ రాష్ట్రపతి సమక్షంలో జరుగుతుంది. 19న మిలాన్, అదేరోజు సాయంత్రం సిటీ పరేడ్ నిర్వహించనున్నారు. ఇదే ప్రధాన ఆకర్షణగా ఉంటుంది. ఇందులో దేశ, విదేశ నౌకాదళాల కవాతు ఉంటుంది. మిగ్-29కే ఫైటర్ జెట్లు, ధ్రువ్ హెలికాప్టర్లు, నిఘా విమానాలు, పారాషూట్స్‌తో ఆకాశంలో అద్భుతమైన విన్యాసాలు, సముద్రంలో పలు ప్రదర్శనలు చేయనున్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన నౌకలు, సబ్‌మేరియన్ల ఆకృతులతో ఆకాశంలో డ్రోన్, లేజర్‌షోలు ప్రదర్శించనున్నారు.

శ్రావణ్

మహేష్

గణేష్

అర్ధశతకాలు.. అదుర్స్...!

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శేఖరరావు స్మారక క్రికెట్ పోటీల్లో భాగంగా మంగళవారం జరిగిన మ్యాచ్‌ల్లో పలువురు బ్యాటర్లు అర్ధశతకాలతో అదరగొట్టారు. రైల్వే స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో మెజెస్టిక్ సీసీ జట్టు 67 పరుగులతో వాల్తేర్ నైట్స్ జట్టుపై గెలుపొందింది. మెజెస్టిక్ బ్యాటర్ శ్రావణ్ 54 పరుగులు చేశారు. రెండో మ్యాచ్‌లో అమెచ్యూర్స్ సీసీ జట్టు 6 వికెట్ల తేడాతో ఛాంపియన్స్ సీసీ జట్టుపై గెలుపొందింది. అమెచ్యూర్స్ క్రీడాకారుడు ఉమామహేష్ 51 పరుగులు చేశారు. ★ త్రిష్న మైదానంలో జరిగిన తొలి మ్యాచ్‌లో మూన్‌స్టార్స్ సీసీ జట్టు 55 పరుగులతో వైజాగ్ గ్రీన్స్ జట్టుపై విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో వైజాగ్‌స్టార్ లైట్స్ సీసీ జట్టు 28 పరుగులతో హెచ్‌ఎస్ఆర్‌సీ జట్టుపై జయకేతనం ఎగురవేసింది. వైజాగ్‌స్టార్ క్రీడాకారుడు ఉమాగణేష్ 60 పరుగులు చేశాడు.

13న ఉద్యోగ మేళా

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: జిల్లా ఉపాధి కార్యాలయం, నేషనల్ కెరీర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఈనెల 13న ఉదయం 10గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయం సముదాయం, గర్ల్స్ ఐటీఐ సముదాయం, కంచరపాలెం ప్రభుత్వ ఐటీఐలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి డి.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు హాజరుకావాలని కోరారు.

ఆర్థిక నేరం కన్నుగప్పే యత్నంపై సీబీఐ నిఘా

నర్సీపట్నానికి చెందిన ఇద్దరి అరెస్ట్

ఈనాడు డిజిటల్ -అనకాపల్లి: ఆదాయపు పన్ను శాఖలో ఐఆర్ఎస్ హోదా కలిగిన ఓ ఉన్నతాధికారికి లంచం ఇవ్వజూపే ప్రయత్నంలో అనకాపల్లి జిల్లా నర్సీపట్నానికి చెందిన ఇద్దరు సీబీఐ అధికారుల వలకు చిక్కారు. ఈ నెల 5న జరిగిన ఈ అరెస్టు వ్యవహారం మంగళవారం వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఓ విద్యాసంస్థకు చెందిన ట్రస్టు ఖాతా నుంచి ఛైర్మన్ రాజేష్ రూ. 2 కోట్ల వరకు తన వ్యక్తిగత ఖాతాకు బదిలీ చేసుకున్నారు. ఐటీ రిటర్నులు సమర్పించినప్పుడు ఈ లావాదేవీలకు సంబంధించిన లోపాలు గమనించిన ఆదాయపు పన్నుశాఖ అధికారులు ఛార్టెడ్ అకౌంటెంట్‌కు అభ్యంతరాలను తెలియజేశారు. ఈ వ్యవహారం నుంచి బయటపడేందుకు ఆదాయ పన్ను అధికారులకు లంచం ఇవ్వాలని, రూ. 20 లక్షల వరకు అడుగుతున్నారంటూ రాజేష్ దృష్టికి శరత్‌కుమార్ తీసుకెళ్లారు. దాదాపు రూ. 14 లక్షలు వరకు ఇచ్చేందుకు రాజేష్ సుముఖత వ్యక్తం చేయడంతో డబ్బులు పట్టుకువెళ్లేందుకు నర్సీపట్నం రమ్మని ఆ శాఖలోని ఉద్యోగులకు శరత్‌కుమార్ సూచించారు. విషయం గుర్తించి నిఘా వేసిన సీబీఐ అధికారులు ఈనెల ఐదున ఆకస్మికంగా దాడి చేశారు. దాదాపు ఐదారు గంటలపాటు రికార్డులు తనిఖీ చేసి వీరిద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

ఏయూ దూరవిద్య అధ్యయన కేంద్రాలు యథాతథం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం దూరవిద్య, ఆన్‌లైన్ కేంద్రానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అధ్యయన కేంద్రాలు (స్టడీ సెంటర్లు)యథాతథంగా కొనసాగుతాయని కేంద్రం సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల గుంటూరు అధ్యయన కేంద్రం నుంచి ఒకరు, రాజమహేంద్రవరం 3, విజయవాడ 2, విజయనగరం 3, ఒంగోలు 1, శ్రీకాకుళం 3, కాకినాడ 3, ఏలూరు అధ్యయన కేంద్రం నుంచి ఒకరిని మొత్తం 17మందిని విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయానికి బదిలీ చేశారు. ఆయా బదిలీలు పూర్తిగా పరిపాలనా పరమైన నిర్ణయాలేనని సంచాలకులు పేర్కొన్నారు.

గీతం అధ్యాపకుడికి ప్రతిష్ఠాత్మక అవార్డు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: విజ్ఞాన, సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన శాస్త్రవేత్తలను గౌరవించే జాతీయస్థాయి పురస్కారం 'వాస్విక్' అవార్డు గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసీకి చెందిన అధ్యాపకుడు డాక్టర్ నితిన్ యాదవ్ ఇటీవల ముంబయిలో స్వీకరించారు. బయోలాజికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ విభాగంలో ఆయనకు ఈ గౌరవం లభించిందని గీతం అధికారులు మంగళవారం తెలిపారు. ముంబయికి చెందిన వాస్విక్ సంస్థ ఏటా సమాజానికి ప్రయోజనం చేకూర్చే వినూత్న పరిశోధనలు చేసి దేశీయ, అంతర్జాతీయ సవాళ్లకు దీర్ఘకాల పరిష్కారం చూపిస్తున్న శాస్త్రవేత్తలను ఈ అవార్డుతో సత్కరిస్తుందని పేర్కొన్నారు. ప్రజారోగ్యానికి అత్యవసరమైన పలు ఔషధాలపై పరిశోధనలు చేపట్టడంతో డాక్టర్ నితిన్‌కు ఈ అవకాశం లభించిందన్నారు.

సంస్థ ప్రతినిధుల నుంచి అవార్డు అందుకుంటున్న డాక్టర్ నితిన్‌యాదవ్

చందనోత్సవానికి పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి

సింహాచలం, న్యూస్‌టుడే: ఏప్రిల్ 20న సింహగిరిపై జరిగే చందనోత్సవం సందర్భంగా లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సింహాచలం దేవస్థానం ఈవో జె.వెంకటరావు ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఇంజినీరింగ్ అధికారులతో కలిసి సింహగిరిపై జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చందనోత్సవానికి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన చోట తాత్కాలిక 'ఫుట్ ఓవర్ వంతెనలు' ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కొండ దిగువన కార్యాలయంలో సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులు, మౌలిక వసతుల మెరుగు, తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఈఈలు సీహెచ్.రమణ, రాంబాబు, డీఈ హరిరాజు, ఏఈ తాతాజీ, ఏఈ రవిరాజు, తదితరులు పాల్గొన్నారు.

సింహగిరిపై అభివృద్ధి పనులను ఈవో వెంకటరావుకు వివరిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2024 model Bharat Benz 1917R, Regn No:AP39UZ2526. Contact Sundaram Finance Limited, Gajuwaka. Ph:9440909746.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్, అన్నితరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

INDUSTRY

INDUSTRIAL SHED

పెందుర్తి MSME ఇండస్ట్రియల్ పార్క్‌లో అద్దెకు షెడ్ కలదు. సైజు (65x150) సంప్ర॥ 9848294957, 9494126429.

PEOPLE CARE

OLD AGE HOME

అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

REAL ESTATE

FLAT FOR SALE

JAGADAMBA

Dabagardens 1025 Sft 2BHK 20yrs Old North Facing Flat For Sale. RK Towers beside Ramalayam behind BSNL. ✆ 9866677717.

HOUSE FOR SALE

MADDILAPALEM

Individual House for Sale H.B.Colony, Bhanu Nagar, 15Ft. Road, E/F. Opp: Appollo Pharmacy Road. Please Contact If you are Only Direct Buyer(Mediators Please Don't Contact). Ph: 7893766775.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డ ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

BHOGAPURAM

NH-5 కు అతిదగ్గరలో Bhogapuram Airport అనుకొని ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 9014367399.

PENDURTHI

చినముషిడివాడలో MSN ఉడా లేఅవుట్‌లో ఇంద్రాణి ఫంక్షన్ హాల్ సమీపంలో ప్లాట్‌నెం. 25, 183 1/2 చ॥గ॥ స్థలం అమ్మకంనకు కలదు. 8074640147.

WANTED

GENERAL

WANTED
One Independent Building for School purpose or old School setup for Long Lease in front of big road within main city of Vizag.
Contact Ph:
94408 78272

TO LET

COMMERCIAL

SIRIPURAM

Commercial Space VIP Towers Down with Very Good Connectivity Ideal for Offices, IT Cos, Startup Plug&Play, Gym's, Clinics, Guest Houses, Storage Spaces etc. 9573271122.

GENERAL

చినముషిడివాడ- సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ దరి 60F' రోడ్డును ఆనుకొని 1st ఫ్లోర్ 3000, గ్రౌండ్‌ఫ్లోర్ 1200 Sft. అద్దె/ లీజుకి కలదు. గొడౌన్, బ్యాంక్‌లకు,ఆఫీస్‌లకు etc. 9848176888.

JOBS

Walk-in Interview. 1. Chief Admn. Officer: M/F 7 No's, P.G., 35+, Retd. Central/ State/ Insurance Sectors, Gr-1, Gaz. Officers. Salary+ Perks 2.5 Lakhs, P.M. T&C Apply. 2. Senior Team Leaders: M/F, 12 No's, Degree, 30+, 3 years Admn. Exp. in any Sectors. Salary+ Perks 2 Lakhs, P.M. T&C Apply. 3. Co-ordinators: 15 No's, Educated Housewives, Work from Home, Part Timers. 1.50 lakhs P.M. T&C Apply. Int. on: 11th & 12th - Feb-2026. Con: General Manager, Rama Naidu, M.A., Ph: 7893784569.

Wanted Saree Shop 1) Cashiers, System Operators Content CreatorsEditors Salegirls, Security Gards. 6304492504, 8008352727.

Wanted Part / Full Time Sales Promoters for well reputed Real Estate Co. MVP Vizag. Ph: 9493244471, 9396972239.

Urgent Requirement following Senior Positions * Chief Administration Managers: 5 No's, M/F, Experienced / Retd. in any field. Interviews on: 11th & 12th Feb.26. ✆ 9553021026, 7702999763.

ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులో - ఫొటోషాప్ డిజైనర్స్ -2 సం॥ అనుభవం గలవారు సంప్రదించండి - అక్షర డిజిటల్ - ద్వారకానగర్, విశాఖపట్నం-16. ✆ 9290128958.

పార్ట్‌టైం హోమ్ ట్యూషన్స్ చెప్పడానికి సబ్జెక్ట్ వారీగా ట్యూటర్స్ అర్జంట్‌గా కావలెను. (LKG - ఇంటర్ అన్ని సబ్జెక్ట్స్). క్రిస్టియన్ ఎడ్యుకేషనల్ అకాడమీ, సీతమ్మధార, వైజాగ్. సంప్ర॥ 9121232327.

టోల్‌గేట్ & ఎయిర్‌పోర్ట్ కాంట్రాక్టర్స్ వద్దకు సూపర్‌వైజర్స్, క్రేన్ ఆపరేటర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ, ఫైర్&సేఫ్టీ, 10th డిగ్రీ, ITI, B.టెక్. జీ॥ 20K-35K. 9573635594, 9121044796.

MVPలో ఫంక్షన్ హాల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్ మగవారు కావలెను. ఫోన్: 9573973946.

వైజాగ్, అల్లిపురం లాడ్జిలో పనిచేయుటకు ఆడవారైన బాత్‌రూమ్ క్లీనర్ కావలెను. ఫోన్: 9441335999.

DRIVERS

పరవాడ ప్లాస్టిక్ కంపెనీకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & డ్రైవర్స్ (హెవీ/లైట్) కావలెను. జీతం॥ 15 నుండి 20 వేలు సంప్ర॥ 9493969749/ 9848899279.

SECURITY GUARDS

వైజాగ్‌సిటీలో అన్ని ప్రాంతాల్లో పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్, హౌస్‌కీపింగ్స్, ఆఫీస్ స్టాఫ్ లేడీస్ & జెంట్స్ కావలెను. రూమ్, భోజనం ఫ్రీ. జీతం॥ 18 వేలు, 36 వేలు. ✆ 6300071128.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఎటువంటి సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నమ్మకం పెరిగేలా వైద్యులు, సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. పెదవాల్తేరు ఛాతి ఆసుపత్రిలో మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలు, సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, పరిశుభ్రత తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య పరికరాలు, వాటి ప్రయోజనాలపై ఆరా తీశారు. పలువురు రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఛాతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

బకాయిల విడుదలకు విన్నపం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ.35 వేల కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని జిల్లా ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కోరారు. మంగళవారం ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, పి.రవీంద్రబాబు, కె.రవిబాబు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ను వేర్వేరుగా కలిసి వినతులు అందించారు. బకాయిలు విడుదల చేయడంతో పాటు, పీఆర్సీ ఏర్పాటు, నూతన పింఛను విధానం రద్దు, తదితర డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, ఇతర ప్రతినిధులు డీవీఎస్ఎన్.రాజు, శాంతిస్వరూప్, సుచరిత, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ చిరంజీవిరావుకు వినతి అందిస్తున్న ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

అమెరికా వీసా నిబంధనల్లో పెనుమార్పులు

మాట్లాడుతున్న నడుదూర్ ఎస్.కుమార్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అమెరికా వీసా నిబంధనల్లో పెనుమార్పులు సంభవించాయని అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్ అటార్నీ నడదూర్ ఎస్.కుమార్ అన్నారు. బీచ్‌రోడ్డు నోవోటెల్ హోటల్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది విద్యార్థులకు మంజూరు చేసిన ఎఫ్-1 వీసాల్లో 50 శాతం తగ్గుదల నమోదైందన్నారు. హెచ్-1బీ వీసా నిబంధనల్లో వచ్చిన మార్పులు, పెరిగిన ఫీజులు, గ్రీన్‌కార్డు కోసం సుదీర్ఘకాలం వేచి ఉండాల్సిన దృష్ట్యా భారతీయులకు ఈబీ-5 ఇన్వెస్టర్ ప్రోగ్రాం ఒక సురక్షితమైన, వేగవంతమైన ప్రత్యామ్నాయంగా మారుతోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు ఎఫ్-1 వీసాల గుర్తింపు పొందిన యూనివర్సిటీలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఘోషాసుపత్రికి 'ఐఎస్ఓ' ధ్రువీకరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రోగుల భద్రత, సేవల్లో నాణ్యత, రికార్డుల నిర్వహణ, మౌలిక వసతులు... ఇలా వివిధ అంశాలు 'ఐఎస్ఓ' ప్రమాణాలకు అనుగుణంగా ఉండడంతో నగరంలోని ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రికి (ఘోషాసుపత్రి) ఐఎస్ఓ ధ్రువీకరణపత్రం అందజేశారు. ఐఎస్ఓ ప్రతినిధులు ఆసుపత్రిని సందర్శించి, వివిధ అంశాలు పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ సమక్షంలో వీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషాప్రసాద్‌కు ధ్రువీకరణపత్రం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉషాప్రసాద్ మాట్లాడుతూ.. అందరి సమన్వయంతో మెరుగైన సేవలు అందిస్తున్నామని, భవిష్యత్తులోనూ కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి శివయ్య, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

హెచ్‌వైఎం ప్రతినిధి శివయ్య చేతుల మీదుగా ధ్రువీకరణపత్రం అందుకుంటున్న సూపరింటెండెంట్ ఉషాప్రసాద్, చిత్రంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్

13న ఉపాధ్యాయుల ఆందోళన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) ఆధ్వర్యంలో 13న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షురాలు చంద్ర పద్మావతి, కార్యదర్శి ఇమంది రాజు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు జీవీఎంసీ కార్యాలయం ఎదుట నిర్వహించే నిరసన ప్రదర్శనలో ఉపాధ్యాయులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పాత పింఛను విధానం అమలు, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ రద్దు.. తదితర డిమాండ్లు నెరవేర్చాలని వారు కోరారు.

ముగిసిన ఇంటర్ ప్రయోగ పరీక్షలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సైన్సు గ్రూపు విద్యార్థులకు ఈనెల 1 నుంచి నిర్వహించిన ప్రయోగ పరీక్షలు మంగళవారంతో ముగిశాయని ఆర్.ఐ.ఒ. మురళీధర్ తెలిపారు. చివరి రోజు మంగళవారం ఉదయం 82 కేంద్రాల్లో జరిగిన పరీక్షలకు 1234 మందికిగాను 1226 మంది (99.35) శాతం హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం 80కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 1075 మందికి 1050 మంది (97.67) శాతం హాజరయ్యారని పేర్కొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్డ్	206	230
స్కిన్‌లెస్	234	240

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1: శ్రీ చిదంబరం గారు
స్క్రీన్-2: మన శంకర వరప్రసాద్ గారు

విద్యా సామగ్రి అందజేత

చింతలగ్రహారం(వేపగుంట), న్యూస్‌టుడే: చింతలగ్రహారం జడ్పీ పాఠశాలలో మంగళవారం ఎస్టీయూ సహకారంతో 79 మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ అధ్యక్షులు పద్మావతి, ప్రధాన కార్యదర్శి పైడిరాజు, ప్రధానోపాధ్యాయిని నాగమణి, ఉపాధ్యక్షులు వరహాలుదొర, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ పుస్తకాలను వినియోగించి విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధించాలని, నూరు శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని వారు కోరారు.

పెందుర్తి

భూమి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ శానాపతి వసంత, కాలనీవాసులు

పార్కు అభివృద్ధి పనులకు శ్రీకారం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు పరిధిలోని చినముషిడివాడ ఎస్‌బీఎం నగర్‌లో పార్కు అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత మంగళవారం శంకుస్థాపన చేశారు. రూ.20లక్షలతో చేపట్టిన పనుల్లో భాగంగా పార్కు చుట్టూ కంచె నిర్మాణం, వ్యాయామశాలలు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మూర్తి, అంబిక, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ.10 నుంచి మ. ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ నుంచి తానాం వెళ్లే మార్గంలో ఊరచెరువు ప్రాంతంలో వీధిదీపాలు లేక రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్నాం. –అప్పలనాయుడు, పరవాడ
✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం. –మల్లికార్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో, పరవాడ

వేపగుంట, న్యూస్‌టుడే: ?: సింహపురికాలనీ బీఆర్టీఎస్ రహదారిలో గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి. –నాయుడు
✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. –శంకరరావు, జోనల్ కమిషనర్

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం బాలికల వసతిగృహం పక్కన వ్యర్థాలు పేరుకుపోయాయి. –పి.నాగేశ్వరరావు, సబ్బవరం
✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –పి.శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: మల్లునాయుడుపాలెం ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో చెత్త పేరుకుపోయింది. –కొటాన రామునాయుడు, మల్లునాయుడుపాలెం
✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –చైతన్య, మండల వార్డు, సచివాలయాధికారి, సబ్బవరం

బాలికల ఆత్మరక్షణకు ఆలంబన..

యుద్ధ విద్యపై పాఠశాలల్లో ఉచిత శిక్షణ

పరవాడ, న్యూస్‌టుడే: ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు చదువుకునే క్రమంలో పలు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. తల్లిదండ్రుల్లో వారి రక్షణకు సంబంధించి కొన్ని చోట్ల స్థానిక పరిస్థితుల ప్రభావంతో భయాందోళన నెలకొంటోంది. విద్యార్థి దశలోనే బాలికలు మార్షల్ ఆర్ట్స్ (యుద్ధ విద్య) బాగా నేర్చుకుంటే భవిష్యత్తులో ఆత్మరక్షణకు ఆలంబనగా నిలుస్తుంది. బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలనే లక్ష్యంతో సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో కరాటే, కుంగ్‌ఫూ, తైక్వాండో, జూడో, బాక్సింగ్ వంటి ఆత్మరక్షణ విద్యల్లోని మెలకువలను నిపుణులతో ప్రభుత్వం శిక్షణ ఇప్పిస్తోంది. రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ ప్రశిక్షణ్ కార్యక్రమం పేరిట దీన్ని అమలు చేస్తున్నారు.

దేశపాత్రునిపాలెం ఉన్నత పాఠశాలలో యుద్ధ విద్య నేర్చుకుంటున్న బాలికలు

● పెందుర్తి నియోజకవర్గంలో 32 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు 6 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో సుమారు 8వేల మందికిపైగా బాలికలు చదువుతున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పాఠశాలల్లో బాలికలకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా సర్కార్ కొవిడ్ సమయంలో దీన్ని నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బాలికల భద్రతపై దృష్టి సారించి గత ఏడాది నవంబరు నెలలో యుద్ధవిద్యలపై శిక్షణ ప్రారంభించింది. దీన్ని తొలుత 2నెలలు కొనసాగించగా.. తర్వాత మరో రెండు నెలలు పొడిగించారు. ఇందుకోసం నిపుణులను నియమించారు. వారు 6 నుంచి ఇంటర్ వరకు చదివే బాలికలకు శిక్షణ అందిస్తున్నారు. ఒక పాఠశాలలో ఏడాదికి 20 శిక్షణ తరగతులు ఉంటాయి. ఒక్కోటి 90 నిమిషాలు. బోధన సమయానికి అవరోధం లేకుండా కోచ్‌లు తరగతులు నిర్వహించి యుద్ధవిద్యలో రాణించేలా తీర్చిదిద్దుతున్నారు.

ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటున్నా. ఇందుకోసం పాఠశాలలో ఇస్తున్న శిక్షణ సద్వినియోగం చేసుకుంటున్నా. ఎక్కడైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైతే వాటి నుంచి ఎలా బయటపడాలో మెలకువలు నేర్పించారు. కొద్దినెలలకే దీన్ని పరిమితం చేయకుండా ఏడాది పొడవునా ఈ శిక్షణ కొనసాగిస్తే మంచిది.
–దుంగల జాహ్నవి, పదో తరగతి, పరవాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల

ఇటీవల ఆడపిల్లలపై లైంగిక దాడులు జరుగుతున్న నేపథ్యంలో బాలికలకు యుద్ధ విద్య ఎంతో ఉపయోగం. ఇక్కడి విద్యార్థినులకు కరాటే, థాంగ్‌టా, తైక్వాండోపై శిక్షణ ఇస్తున్నాం. బాలికలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ఈ సాధన వల్ల ఆరోగ్యంతో పాటు ఆత్మస్థైర్యం పెరుగుతుంది.
–మొల్లి తులసీరావు, మార్షల్ ఆర్ట్స్ శిక్షకుడు

వివిధ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

జ్ఞాపికలు అందుకున్న బాలలతో ఉపాధ్యాయులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జిల్లా స్థాయిలో జరిగిన అబాకస్, వేద గణిత పోటీల్లో స్థానిక ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రధానోపాధ్యాయిని కవిత తెలిపారు. విద్యార్థులు హార్విక్, కృష్ణ జగదీప్, అక్షయ్ కృష్ణ, ఆర్య, లలిత్ హసన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సంబంధిత బాలలను అభినందించారు.

వృద్ధాశ్రమంలో క్షవర సేవ

నిరాశ్రయులకు క్షవరం చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తికి చెందిన సాయి హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిరాశ్రయులకు క్షవర సేవ కార్యక్రమం జరిగింది. స్థానిక ఆయోలా వృద్ధాశ్రమంలో సుమారు 100 మంది వృద్ధులు, నిరాశ్రయులకు యువత క్షవరం చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు దాడి శ్రీను, సభ్యులు బయ్యవరపు సురేశ్, బయ్యవరపు చినబాబు, పెద్దపల్లి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

అ వీ ఇ వీ

● **నేడు నీటి సరఫరాకు అంతరాయం**

పెందుర్తి, న్యూస్‌టుడే: తాటిపూడి ప్రధాన పైపులైను మరమ్మతుల నేపథ్యంలో బుధవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు మంచినీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని పెందుర్తి జోన్ నీటి సరఫరా విభాగం ఏఈ రాజశేఖర్ తెలిపారు. పినగాడి, పరిశ్రమల బల్క్ వినియోగదారులతో పాటు తాటిపూడి ప్రధాన పైపులైను ద్వారా నీటి సరఫరా జరిగే ప్రాంతాలకు ఆయా సమయంలో సరఫరా ఉండదన్నారు.

● **వివాహిత అదృశ్యం**

పెందుర్తి, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఓ వివాహిత అదృశ్యమైనట్టు ఫిర్యాదు అందిందని సీఐ సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. పెందుర్తి జీవీఎంసీ యూజీడీఎం కాలనీకి చెందిన దాడి హేమలత (47).. కుమారుడు శశిప్రీతమ్‌తో కలిసి ఉంటున్నారు. భర్త ప్రసాదరావు ఉద్యోగ రీత్యా మరో చోట ఉంటారు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న హేమలత [illegible] ఈ నెల సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అంతటా వెతికినా ఫలితం లేకపోవడంతో, ఆమె వదిన స్వరూప కావడంతో కుమారుడు పెందుర్తి పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

● **నూతన కార్యవర్గం**

వేపగుంట, న్యూస్‌టుడే: కృష్ణానగర్ ఐహెచ్ఆర్‌సీ (ఇండో హ్యూమన్‌రైట్స్ కేర్) సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను యువతీ యువకులు వినియోగించుకోవాలని సంస్థ ఛైర్మన్ రాజాన ప్రసాదరావు కోరారు. ఈ మేరకు మంగళవారం సంస్థ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నిర్వహించిన నూతన కార్యవర్గ ఎన్నికలో స్కిల్ డెవలప్‌మెంట్ సలహాదారుగా వి.జగన్నాథరావు, ఉత్తరాంధ్ర కార్యదర్శిగా బి.అప్పలరాజు, విజయనగరం జిల్లా ఉపాధ్యక్షులుగా పి.రవికుమార్, సంక్షేమ కార్యదర్శిగా ఎస్.మధు, జాయింట్ సెక్రటరీగా ఎం.రవి ఎంపికయ్యారు. వారికి ఛైర్మన్ నియామకపత్రాలు అందజేసినట్లు నూతన కార్యవర్గ ప్రతినిధులు పేర్కొన్నారు.

● **'టిడ్కో లబ్ధిదారులపై వేధింపులు ఆపాలి'**

కార్పొరేషన్, న్యూస్‌టుడే : టిడ్కో గృహ లబ్ధిదారులపై వేధింపులు ఆపాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడారు. గృహాల లబ్ధిదారులు వెంటనే రుణాలు చెల్లించాలని బ్యాంకు అధికారులు వేధిస్తున్నారన్నారు. ఒక్కో లబ్ధిదారుడు తక్షణమే రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు చెల్లించాలని కోరడంతో, పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి, తగిన న్యాయం చేయాలని కోరారు. ఆందోళనలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఎస్.వెంకటలక్ష్మి, ఇతర సంఘాల ప్రతినిధులు లక్ష్మి, రామకృష్ణ, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

తాడి గ్రామాన్ని తరలించాలి

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మా కాలుష్య కోరల్లో చిక్కుకున్న తమ గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించి కాలుష్యం నుంచి విముక్తి కల్పించాలని ఆ గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును మంగళవారం వీరంతా పెందుర్తిలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఫార్మా కాలుష్యం వల్ల పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యేకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ఈ సమస్య పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయం ప్రస్తావించానని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సానుకూలంగా ఉన్నారన్నారు. ఈ నెలలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో మరోమారు దీన్ని ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాడి గ్రామ అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పంచకర్లతో తాడి గ్రామ అఖిలపక్ష నాయకులు

వైభవంగా రామచంద్రమ్మ జాతర

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి పరిసర 14 గ్రామాల ఆరాధ్య దేవత శ్రీరామచంద్రమ్మ అమ్మవారి జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎంపీపీ, ఉత్సవ కమిటీ ఛైర్మన్ మాసవరపు అప్పలనాయుడు, ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసన్, సర్పంచి శిరీష లక్ష్మి, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను మేళతాళాల నడుమ పుర వీధుల్లో ఊరేగించాక అనుపోత్సవం చేశారు. ఈ జాతరలో ఎల్ఈడీ విద్యుత్ దీపాల హోర్డింగులు, వరాహ నరసింహ రూపాలతో ఏర్పాటు చేసిన సెట్టింగ్ ఆకట్టుకుంది. బాణసంచా కాల్పుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాత్రి 8 గంటల నుంచి 14 వేదికలపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పోలీసులు శాంతిభద్రతలు పర్యవేక్షించారు.

పూజలందుకున్న అమ్మవారు

తరలివచ్చిన భక్తజనం

కొండచిలువ హల్‌చల్

సింహపురికాలనీ(వేపగుంట), న్యూస్‌టుడే: సింహపురి కాలనీలో కొండచిలువ హల్‌చల్ చేసింది. ఉదయం అది కాలువలో ఉన్నట్టు స్థానికులు గుర్తించారు. వెంటనే పాముల పట్టే మణికి సమాచారం అందించారు. సుమారు 9 అడుగుల పొడవున్న దాన్ని పట్టుకునేందుకు ఆయన చాలాసేపు శ్రమించాల్సి వచ్చింది. స్థానికుల సహకారంతో ఎట్టకేలకు దాన్ని బయటకు తీసి ఓ గోనె సంచిలో బంధించారు. తర్వాత అటవీ ప్రదేశానికి తీసుకెళ్లి వదిలేశారు. ఈ కాలనీ కొండప్రాంతానికి దగ్గరగా ఉన్నందున ఇటీవల వీటి సంచారం అధికమైనట్లు కాలనీవాసులు అంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాలనీలో శుభ్రత చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పాఠశాలలో ఆత్మీయ కలయిక

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గొల్లివాడ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి రవీంద్రబాబు, సర్పంచి సాలాపు వీరభద్రరావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. సర్కారు బడిలో చదివించడం వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాల గురించి వక్తలు వివరించారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థి నూకరాజు జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి 104 ఏరియా సమీప బాపూజీనగర్‌కు చెందిన చింతపల్లి శ్రీనివాస రెడ్డి, జ్యోతి రెడ్డి దంపతులు మంగళవారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో ప్రొటోకాల్ పర్యవేక్షకుడు త్రిమూర్తులు, పీఆర్వో నాయుడుకి అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ఘనంగా బంగారమ్మ పండగ

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామ దేవత బంగారమ్మ అమ్మవారి పండగ మంగళవారం ఘనంగా జరిగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజలు చేపట్టారు. గ్రామస్థులు జగన్మాతను దర్శించుకున్నారు. మహిళలు నూతన వస్త్రాలు, పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఊరేగింపు జరిగింది. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

భూలోకమాత అమ్మవారి పరస



చింతలగ్రహారం (వేపగుంట), న్యూస్‌టుడే: చింతలగ్రహారం పరిసర ప్రాంతాల ప్రజల ఆరాధ్యదైవం భూలోకమాత అమ్మవారి పరస మంగళవారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో పరస నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నాటక ప్రదర్శనలు అలరించాయి. ★ వేపగుంట సమీప సింహపురికాలనీ సీతారామాలయ వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం గణపతి హవనం పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పూజల్లో పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం లగిశెట్టిపాలెంలో దుర్గమాంబ, ఆరిపాక, టెక్కలిపాలెంలలో పైడితల్లమ్మ, బల్లిపాలెంలో పోలిపల్లి అమ్మవారి పండగలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి అమ్మవార్లను ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం ఆయా గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

పరదేశిమాంబకు నీరాజనం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ గ్రామప్రజల ఆరాధ్యదేవత శ్రీపరదేశిమాంబ అమ్మవారి పండగ మంగళవారం జరిగింది. భక్తులు ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మి, సర్పంచి సిరిపురపు అప్పలనాయుడు, నాయకులు పైలా శ్రీనివాసరావు, చుక్క రామునాయుడు, పైలా అప్పారావు(పెద బాబు), రెడ్డి శ్రీను, ఆలయ కమిటీ ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన ప్రారంభించారు. సాయంత్రం అనుపోత్సవం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

14న రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

అల్లిపురం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడాన్ని వ్యతిరేకిస్తూ 14న సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని పార్టీ జాతీయ సమితి సభ్యుడు జె.వి.సత్యనారాయణమూర్తి తెలిపారు. మంగళవారం అల్లిపురం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న 29 చట్టాలను ప్రధాని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయడంతో పాటు, ఇతర డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెకు సీపీఐ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగానికి సంబంధించిన నిందితులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ నగరంలో అంతర్గత రహదారులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలన్న జీవీఎంసీ ప్రతిపాదనలను సీపీఐ వ్యతిరేకిస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్, కార్యవర్గ సభ్యులు ఎం.పైడిరాజు, ఎం.మన్మథరావు సీఎస్.క్షేత్రపాల్‌రెడ్డి, ఎన్.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కోలాటం పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామంలో శ్రీరామచంద్రమ్మ పండగ సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి కోలాటం ప్రదర్శన పోటీలు మంగళవారంతో ముగిశాయి. ఈ పోటీల్లో లక్కవరం, సంపత్‌పురం, ముత్యాలమ్మపాలెం, వాడచీపురుపల్లి కోలాటం బృందాలు వరుస విజేతలుగా నిలిచాయి. వారికి రూ.15వేలు, 10వేలు, రూ.8వేలు, రూ.6వేలు చొప్పున నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను ఉత్సవ కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి కూండ్రపు శ్రీను, వియ్యపు చిన్నా, కూండ్రపు శ్రీరామ్మూర్తి, కూండ్రపు మధు, రొంగలి రమణమూర్తి, కూండ్రపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న ఉత్సవ కమిటీ ఛైర్మన్ అప్పలనాయుడు

★ వాడచీపురుపల్లిలో నిర్వహించిన జిలాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో చోడవరం, చోడవరం-1, పరవాడ, వాడచీపురుపల్లి జట్లు వరుస విజేతలుగా నిలిచాయి. వీరికి రూ.12వేలు, రూ.10వేలు, రూ8వేలు, రూ.6వేలు చొప్పున నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలు అందజేశారు.

రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

పెదగంట్యాడ : స్వతంత్రనగర్‌లోని చెత్తబదిలీ కేంద్రాన్ని తరలించాలని డిమాండు చేస్తూ యార్డు పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. 16 గ్రామాలకు సమస్యగా మారిన యార్డును ఖాళీ చేయించాలని, చెత్త దుర్వాసన నుంచి ముక్తి కలిగించాలంటూ ఆందోళనకారులు ప్లకార్డులతో నినదించారు. అఖిలపక్ష నాయకులు ఎం.రాంబాబు, ఎం.శంకరనారాయణ తదితరులు ప్రసంగించారు.


శిబిరంలో మాట్లాడుతున్న శంకరనారాయణ

నిర్మాణంలో ఉత్సాహం.. నిర్వహణ శూన్యం

దయనీయంగా సప్తగిరినగర్ పార్కు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే

జీవీఎంసీ అధికారులు పార్కుల నిర్మాణంలో చూపుతున్న ఉత్సాహం నిర్వహణలో చూపకపోవడంతో రూ.లక్షల ప్రజాధనం వృథా అవుతోంది. జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ సప్తగిరినగర్‌లోని పార్కు పరిస్థితి దయనీయంగా మారింది. ఇక్కడి అలమేలు మంగాదేవి ఆలయం వెనుక ప్రాంతంలో గతంలో పార్కు నిర్మించారు. కాలనీవాసులు సొంత నిధులతో కొంత మేర అభివృద్ధి చేయగా జీవీఎంసీ కంచె నిర్మించి బెంచీలు, ఆట వస్తువులు ఏర్పాటు చేసింది. కాలనీవాసులు పార్కు మధ్యలో చదువుల తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సరస్వతీ పార్కుగా నామకరణం చేశారు. పార్కు ఆవరణలో మొక్కలు నాటి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం పార్కు నిర్వహణ కొరవడి పాములకు ఆవాసంగా మారింది. తుప్పలు పెరిగిపోయి బెంచీల చుట్టూ పిచ్చిమొక్కలతో అపరిశుభ్రత నెలకొంది. ఎక్కడా పచ్చదనం కానరావడం లేదు.

శిథిలమైన పిల్లల ఆట వస్తువులు

★ పార్కు ఆవరణలో పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇనుప వస్తువులు తుప్పుపట్టి ప్రమాదకరంగా మారాయి. గతంలో ప్రహరీ నిర్మించకుండా కంచె వేసి వదిలేయడంతో రక్షణ కొరవడింది. పార్కు మధ్యలో హైమాస్ట్ దీపాలున్నా నిరుపయోగంగా మారాయి. విద్యుత్తు మీటర్లున్న ప్రాంతంలో భద్రత కొరవడింది. అధ్వాన పరిసరాల నేపథ్యంలో కాలనీవాసులు పార్కును వినియోగించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పార్కును శుభ్రం చేయించి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదివే
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.27.02.2026 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

తణుకు బ్రాంచ్ (49970) — **ఫోన్ నెం.08819-228699 , 223299**

1) ఋణగ్రహీత : 1) మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 2) శ్రీ బలుసు పద్మనాభం, మేనేజింగ్ పార్ట్‌నర్, మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 3) శ్రీమతి బలుసు వెంకటరత్నం, తండ్రి : వెంకటరావు, పార్ట్‌నర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.1-53, పసలపూడి (గ్రా.), ఉండ్రాజవరం (మం.), పిన్-534156., 4) శ్రీమతి బలుసు లలిత, భర్త : శ్రీ బలుసు పద్మానాభం, పార్ట్‌నర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 5) అలపాటి దేవికరాణి, భర్త : నెక్కలపూడి రమణ, పార్ట్‌నర్ : మెస్సర్స్ సత్య అగ్రిటెక్, సి-407, ప్యాలస్ హైట్స్, టోల్ గేట్ దగ్గర, శివాజీనగర్, కుర్మన్నపాలెం, విశాఖపట్నం, పిన్-530046.

బకాయి మొత్తం : రూ.9,55,46,983/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు

స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.-1 : ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/1, 2, 4, 5, 6, 7, 8, 18, 19 & 78/2, 3, 4 లలో ఉన్న ఎ.2.82 సెంట్లు రెసిడెన్షియల్ సెమి అర్బన్ ఖాళీ భూమి యావత్తు ఆస్తి శ్రీ బలుసు పద్మనాభం, తండ్రి : వెంకటరావు గారి పేరున ఉన్నది.

ఐటమ్ నెం.1 : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/18లో ఉన్న ఎ 0.22 సెంట్లు భూమి యావత్తు ఆస్తి నకు హద్దులు : ఉత్తరం : శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, తూర్పు : శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, దక్షిణం : రోడ్, పడమర : శ్రీ పోతల చిన్నోడు గారి భూమి.

ఐటమ్ నెం.2ఎ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం నందు మొత్తం ఎ 0.66 సెంట్లు భూమి, ఆర్ఎస్ నెం.79/8లో ఎ 0.30 సెంట్లు భూమి, ఆర్ఎస్ నెం.79/18లో ఎ.0.22 సెంట్లు భూమి, ఆర్ఎస్ నెం.79/1లో ఎ 0.10 సెంట్లు భూమి, ఆర్ఎస్ నెం.79/2లో ఎ 0.04 సెంట్లు భూమి. హద్దులు : తూర్పు : శ్రీ బొద్దు సింహాచలం మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ పోతల చిన్నోడు, శ్రీ పైలా సూరి బాబు మరియు శ్రీ బొద్దు అప్పలకొండ మరియు ఇతరుల భూములు. ఉత్తరం : శ్రీ గౌరుపూటి అయ్యబాబు మరియు ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ బందారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి.

ఐటమ్ నెం.2బి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/5లో ఎ 0.13 సెంట్లు భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ లాలం సన్యాసి మరియు ఇతరుల భూమి, ఉత్తరం : శ్రీమతి గౌరుపూటి దావుడమ్మ మరియు ఇతరుల భూమి, దక్షిణం : శ్రీ పైలా పడికొండ మరయు ఇతరుల భూమి.

ఐటమ్ నెం.2సి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/19లో ఎ 0.24 సెంట్లు భూమి నకు హద్దులు : తూర్పు : తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : శ్రీ బందారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, ఉత్తరం : శ్రీ బందారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, దక్షిణం : కెనాల్ మరియు రోడ్.

ఐటమ్ నెం.2డి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/2లో ఎ 0.50 సెంట్లు భూమి నకు హద్దులు : తూర్పు : పైలా పాడికొండ మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ బొద్దు సింహాచలం గారి భూమి, దక్షిణం : రోడ్.

ఐటమ్ నెం.2 ఇ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/6లో ఎ 0.11 సెంట్లు భూమి, ఆర్ఎస్ నెం.79/7లో ఎ 0.16 సెంట్లు భూమి, మొత్తం ఎ 0. 27 సెంట్లు భూమి నకు హద్దులు : తూర్పు : ట్యాంక్ బండ్, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గౌరుపూటి సన్యాసి రావు గారి భూమి, దక్షిణం : శ్రీ పైలా యెర్రినాయుడు, శ్రీ గౌరుపాటి సన్యాసి రావు మరియు శ్రీ పైలా రమణబాబు గార్ల భూమి.

ఐటమ్ నెం.2 ఎఫ్ : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/4లో ఎ 0.03 సెంట్లు భూమి నకు హద్దులు : తూర్పు : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : శ్రీ గౌరుపూటి అయ్యబాబు గారి భూమి, దక్షిణం : శ్రీ లాలం సన్యాసి గారి భూమి.

ఐటమ్ నెం.2 జి : విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/3లో ఎ 0.10 సెంట్లు భూమి, ఆర్ఎస్ నెం.78/4లో ఎ 0.67 సెంట్లు భూమి, మొత్తం ఎ 0.77 సెంట్లు భూమి నకు హద్దులు : తూర్పు : శ్రీ పైలా రాంబాబు మరియు శ్రీ పైలా అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం : అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి మరియు శ్రీ బొద్దు సింహాచలం గార్ల భూమి, దక్షిణం : గెడ్డ.

మొత్తం ఐటమ్‌లు 2ఎ నుండి 2జి వరకు ఎ 2.60 సెంట్లు భూమి, మొత్తం అన్ని ఐటమ్‌లలో ఎ 2.82 సెంట్లు భూమి = 13,648.80 చ.గ.ల స్థలం.

రిజర్వు ధర : రూ.3,54,64,000/- ధరావత్తు : రూ.35,46,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.3,55,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 27.02.2026 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనలు కొరకు దయచేసి https://baanknet.com లింకును సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల ఉమ్మడి ఫ్లాట్ ఫారం) మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: https://baanknet.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదిన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 02.02.2026, ప్రదేశం : భీమవరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గజిబి - మన శంకర వరప్రసాద్ గారు
రామలక్ష్మి - భర్త మహాశయులకు విజ్ఞప్తి
తాతా - శ్రీ చిదంబరం గారు
స్వర్ణ - విత్‌లవ్

ఈవోకు సమస్యలపై వినతి

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టిన జె.వెంకటరావును 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరాహ పుష్కరిణి వద్ద విజిగిరిపాలెం రోడ్డులో ప్రహరీ నిర్మాణం, సింహగిరి పై పంచ గ్రామాల సమస్యలు, తొలిపావంచా వద్ద దుకాణాల తీరువు సమస్యలను ఈవోకు విన్నవించారు. తెదేపా వార్డు అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గనిసెట్టి అవినాశ్, తదితరులు పాల్గొన్నారు.

జీవీపీలో సాంకేతిక సదస్సు ప్రారంభం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ గాయత్రీ విద్యాపరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాల మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఎలక్ట్రిక్ వెహికల్ తయారీ' అనే అంశంపై మంగళవారం సాంకేతిక సదస్సు ప్రారంభించారు. సదరు ఎలక్ట్రిక్ వెహికల్ రూపకల్పన సంబంధిత టెక్నాలజీ అంశాలపై విద్యార్థులకు పెప్ మోటార్ కార్పొరేషన్ (హైదరాబాద్) ప్రతినిధి హర్షిత్ వివరించారు. జీవీపీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.ఎస్.బోస్, డైరెక్టర్ ప్రొఫెసర్ పి.వి.విజయ్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్.హిమగిరీష్ మాట్లాడారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: బక్కన్నపాలెం(మధురవాడ)లో లబ్ధిదారుల లేఅవుట్‌లో చెత్త సేకరణకు పారిశుద్ధ్య సిబ్బంది రావడం లేదు. - లేఅవుట్ వాసులు ✓: తరచూ చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటాం. - సాయికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: దుర్గాలమ్మ గుడి (ఎండాడ) మలుపులో విద్యుత్ బల్బ్ ప్రమాదకరంగా ఉంది. - గోపి ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - సాయిరాం, విద్యుత్ అధికారి

?: బింద్రానగర్(పీఎంపాలెం)లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. - లక్ష్మి ✓: త్వరలో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - అయ్యప్పనాయుడు, జెడ్సీ

?: ఆర్టీవో లేఅవుట్ (సాగర్‌నగర్)లో సరైన రోడ్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. - క్రాంతి ✓: త్వరలో మరమ్మతులు చేపడతాం. - కోమలి, ఇంజినీరింగ్ అధికారి

?: సాయిప్రియా గార్డెన్స్ (మధురవాడ)లో రోడ్డంతా గుంతలు దర్శనమిస్తున్నాయి. - రవి ✓: త్వరలో రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - అయ్యప్పనాయుడు, జెడ్సీ

?: జాతీయ రహదారి కొమ్మాది కూడలిలో తరచూ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. - కిరణ్‌కుమార్ ✓: ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తాం. - సీఎంపాలెం, ట్రాఫిక్ పోలీసులు

మందకొడిగా.. ఏకీకృత సర్వే

పీఎంపాలెం, న్యూస్‌టుడే

ఏడో వార్డు మానం ఆంజనేయులునగర్‌లో సర్వే చేస్తున్న సచివాలయ కార్యదర్శులు

మధురవాడ జోన్‌లో యూనిఫైడ్ ఫ్యామిలీ (ఏకీకృత) సర్వే-2025 మందకొడిగా సాగుతోంది. ఆరంభంలో సాంకేతిక సమస్యలు తలెత్తడం, సచివాలయ ఉద్యోగుల వ్యక్తిగత విధుల కారణంగా ముందుకు సాగడం లేదు. వైకాపా ప్రభుత్వ హయాంలో వార్డు వాలంటీర్లతో కుటుంబ గణన (హౌస్ హోల్డ్ సర్వే)కు మ్యాపింగ్ చేయించారు. అప్పట్లో తప్పులు దొర్లడం, అనర్హులు అర్హులుగా చూపడం వంటి సమస్యలతో చాలా మంది ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. వాటిని సరి చేయడానికి కూటమి ప్రభుత్వం తాజాగా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎఫ్‌బీఎంఎస్)ను తీసుకొచ్చి యూనిఫైడ్ ఫ్యామిలీ (ఏకీకృత) సర్వే-2025కు శ్రీకారం చుట్టింది.

★ కుటుంబ వివరాల సేకరణ..: మధురవాడ జోన్ పరిధిలోని 5, 6, 7, 8, 98 వార్డుల్లోని అన్ని సచివాలయాల పరిధిలో గతేడాది డిసెంబర్ 20న సర్వే ప్రక్రియ ప్రారంభించారు. సర్వే జనవరి నెలాఖరు లోపు పూర్తి కావాల్సి ఉన్నా 35 నుంచి 40 శాతం మాత్రమే పూర్తయింది. ఈ సర్వేకు ప్రత్యేక యాప్‌ను రూపొందించారు. సాంకేతిక సమస్యలు వస్తున్నా నిర్దేశిత సమయానికి సర్వే పూర్తి చేయాలని ఉన్నతాధికారులు సిబ్బందికి సూచిస్తున్నారు. ఈ ప్రక్రియలో ప్రతి కుటుంబం నుంచి 20 రకాల వివరాలు సేకరించాల్సి ఉంది. కొన్ని ధ్రువపత్రాలను స్కాన్ చేసి యాప్‌లో నిక్షిప్తం చేయాల్సి ఉంటుంది. వేలిముద్ర, ఓటీపీ, ముఖ ఆధారిత గుర్తింపులో ఏదో ఒక దానితో సభ్యుల సమాచారాన్ని ధ్రువీకరిస్తేనే సర్వే పూర్తవుతుంది. వీటన్నింటిని క్రోడీకరించి లబ్ధిదారులకు ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు అందించనున్నారు. ఆయా వివరాల సేకరణకు ఒక్కో ఇంటి వద్ద సుమారు 45 నిమిషాల వరకు సమయం పడుతోందని సిబ్బంది చెబుతున్నారు. మరోవైపు సచివాలయ సిబ్బందికి మరిన్ని సర్వేలు, రోజువారీ విధుల నిర్వహణతో సమయం లభించని పరిస్థితి. రోజూ ఉదయం 6.30 గంటలకు సర్వే ప్రక్రియ ప్రారంభిస్తున్నారు. ఉదయం 10 దాటితే సాంకేతిక సమస్యలతో సర్వర్లు మొరాయిస్తున్నాయి. దీంతో ఒక్కో సచివాలయం పరిధిలో రోజుకి 5 నుంచి 6 కుటుంబాలకు మాత్రమే సర్వే అవుతోందని సచివాలయ కార్యదర్శులు చెబుతున్నారు.

★ యాప్‌ఎస్ సర్వేను త్వరగతిన పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి తెలియజేస్తున్నాం. ఈ ఏడాది సంక్రాంతి తర్వాత సర్వే వేగవంతంగా సాగుతోంది. ఒక్కోసారి సర్వర్ సమస్యతో ఇబ్బంది ఎదురవుతోంది. ఉదయం సమయంలో సర్వే సాగించేలా కార్యదర్శులు పర్యవేక్షిస్తున్నాం. - ఒ.అయ్యప్ప నాయుడు (జెడ్సీ, మధురవాడ జోన్)

★ మధురవాడ జోన్ పరిధిలో మొత్తం 67,865 కుటుంబాలను గుర్తించారు. వీటిలో ఇంత వరకు 29 వేల కుటుంబాలకు ఏకీకృత సర్వే పూర్తి చేశారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలు ప్రారంభిస్తున్న నార్త్ సబ్‌డివిజన్ ఏసీపీ ఎస్.అప్పలరాజు

కొమ్మాది, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో పోటీతత్వం అలవరచుకోవాలని నార్త్ సబ్‌డివిజన్ ఏసీపీ ఎస్.అప్పలరాజు అన్నారు. శ్రీచైతన్య విద్యా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ బి.ఎస్.రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ పేరుతో విశాఖ జోనల్ స్థాయి క్రీడా పోటీలు కొమ్మాది శాఖ క్రీడామైదానంలో మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. జోన్ పరిధిలోని 16 చైతన్య బ్రాంచిల నుంచి 1650 మంది విద్యార్థులు వాలీబాల్, ఖోఖో, త్రోబాల్, పరుగు, షాట్‌పుట్ తదితర పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు. పది కళాశాలల విద్యార్థులు బృందాలుగా ఏర్పడి దేశభక్తిని చాటేలా కవాతు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విశాఖ జోనల్ ఏజీఎం ఎం.వి.సురేష్, ఆల్ ఇండియా స్పోర్ట్స్ ఆర్పీ జి.రాజశేఖర్, ప్రాంతీయ ఇన్‌ఛార్జులు, ప్రసాద్, అలీ, రమణ, జోనల్ అకడమిక్ సమన్వయకర్త రాజేష్, ప్రిన్సిపాళ్లు, డీన్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

మధురవాడ, న్యూస్‌టుడే: కూటమి పాలనలో పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ప్రాంతాల వారీగా అభివృద్ధి పనులు చురుగ్గా చేపడుతున్నామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ ఏడో వార్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రూ.3.63 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు మంగళవారం వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మతో కలిసి స్థానిక ఆర్టీసీ కాలనీలో ఆయన శంకుస్థాపన చేశారు. నగరంపాలెం, ముత్యాలమ్మ ఆలయం వద్ద రూ.50 లక్షలతో రోడ్డు, మొగధారమ్మ కాలనీలో రూ.50 లక్షలతో రహదారి అభివృద్ధి, రూ.48 లక్షలతో ఆర్టీసీ కాలనీ, కళానగర్‌లో పార్కు స్థలాల చుట్టూ ప్రహరీల నిర్మాణం తదితరాలు, ఎన్‌జీఓస్, వాంబే కాలనీల్లో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం, మిధిలాపురి వుడా కాలనీ, బింద్రానగర్, కృష్ణానగర్ కాలనీల్లో కాలువలు, కల్వర్టులు నిర్మించనున్నారు. కార్యక్రమంలో జెడ్సీ ఒ.అయ్యప్పనాయుడు, ఇంజినీరింగ్ ఈఈ శాంతిరాజు, నాయకులు చిక్కాల విజయ్‌బాబు, తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పిళ్లా వెంకటరావు, వార్డు పార్టీ అధ్యక్షుడు కానూరి అచ్యుతరావు, రాష్ట్ర కాళింగ, నగరాల కార్పొరేషన్ల డైరెక్టర్లు మామిడి దుర్గారావు, నాగోతి సూర్యప్రకాష్, చెట్టుపిల్లి గోపి, పిళ్లా రాము, పిళ్లా మోహన్‌శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం వద్ద ఎమ్మెల్యే గంటా తదితరులు

షూటింగ్‌లో విద్యార్థి సత్తా

మధురవాడ, న్యూస్‌టుడే: రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ (ఆర్ఏఏపీ) ఆధ్వర్యంలో గచ్చిబౌలి (హైదరాబాద్)లోని శాట్స్ (ఎస్ఏటీఎస్) షూటింగ్ రేంజ్ వేదికగా ఇటీవల జరిగిన 25వ రాష్ట్ర స్థాయి షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మధురవాడ సిమ్స్ కళాశాల ఎంబీఏ విద్యార్థి మణికంఠ రెడ్డి సత్తా చాటాడు. రాష్ట్ర వ్యాప్తంగా 520 మంది అథ్లెట్లు పాల్గొన్న ఈ పోటీల్లో వివిధ విభాగాల్లో 5 స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్నాడు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ (జూనియర్ పురుషులు), 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్, 25 మీటర్ల సెంటర్ రైఫిల్ పిస్టల్, 25 మీటర్ల పిస్టల్ (జూనియర్ పురుషులు), 50 మీటర్ల ఫ్రీ పిస్టల్ విభాగాల్లో పతకాలు దక్కాయి. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సిమ్స్ కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపికా దాస్, ప్రిన్సిపల్ యు.లారెన్స్, డైరెక్టర్ డాక్టర్ సాయిప్రశాంత్, వ్యాయామ విభాగం సంచాలకులు డాక్టర్ రమేష్ తదితరులు మణికంఠ రెడ్డిని అభినందించారు.

మణికంఠరెడ్డిని అభినందిస్తున్న సిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపికాదాస్ తదితరులు

రాత్రి చదువులపై డీఈవో ఆరా

పదో తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో డీఈఓ ప్రేమ్‌కుమార్, ఇతర అధికారులు

కొమ్మాది, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో విద్యార్థులను అన్ని విధాలా సమాయత్తం చేసేందుకు జిల్లా విద్యాశాఖ సరికొత్తగా అడుగులు వేస్తోంది. విద్యార్థులు రాత్రి వేళల్లో ఎలా చదువుతున్నారో తెలుసుకునేందుకు డీఈఓ ఎన్.ప్రేమకుమార్ మంగళవారం రాత్రి కొమ్మాది దరి సాయిరాం కాలనీలోని విద్యార్థుల ఇళ్లను ఆకస్మికంగా సందర్శించారు. చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో చదువుతున్న పది విద్యార్థులను స్వయంగా కలిసి వారి చదువు వివరాలను తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. డీసీఈబీ కార్యదర్శి కృష్ణకుమార్, ఉప విద్యాశాఖాధికారి సోమేశ్వరరావు, చంద్రపాలెం ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకట్రావు, ప్రధానోపాధ్యయులు పైడిరాజు, వేణుగోపాల్, గిరి, జోగారావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సన్యాసిరావు, విద్యాకమిటీ ఛైర్మన్ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం: పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో వెనుకబడ్డ విద్యార్థుల కోసం 30 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ పేర్కొన్నారు. భీమిలి మండలంలో ఆయన పర్యటించి మాట్లాడారు.

ఫ్లెక్సీల చించివేతపై ఫిర్యాదు

ఆనందపురం, న్యూస్‌టుడే: బంటుబిల్లి వారి కళ్లాలు పంచాయతీ పరిధిలో సోమవారం రాత్రి కూటమి ప్రభుత్వ పథకాలకు చెందిన ఫ్లెక్సీలను ధ్వంసం చేశారని ఆ పార్టీ నాయకులు మంగళవారం ఆనందపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎప్పుడూ లేని విధంగా ఇటీవల రాత్రి వేళ ఫ్లెక్సీలు చించేస్తున్నారని పేర్కొన్నారు. రామాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీతో పాటు మరికొన్ని చోట్ల ధ్వంసం చేశారన్నారు. అందిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.శివ పేర్కొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: ఉన్నత చదువులకు డబ్బు కారణం కాకూడదనే ఉద్దేశంతో అక్షయ అనే పేద విద్యార్థినికి శ్రీ చైతన్య మాజీ సైనికుల సంక్షేమ సేవా సంఘం ఆర్థిక సహాయం అందించింది. తగరపువలస ఆంధ్రాబ్యాంక్ కాలనీ వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షులు కొట్ల గురయ్యరెడ్డి, తదితరులు రూ.15 వేల మొత్తాన్ని విద్యార్థినికి అందించారు. సంఘం ప్రతినిధులు చెల్లి గురుమూర్తి, టి.శ్రీనివాస్, కె.అప్పారావు, కొయ్య అప్పలనాయుడు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

బార్ కౌన్సిల్ కార్యవర్గ సభ్యుల ఎన్నికలకు ఏర్పాట్లు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర బార్ కౌన్సిల్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడానికి ఈనెల 13న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పోలింగ్ నిమిత్తం భీమిలి న్యాయవాద సంఘం మందిరంలో స్థానిక న్యాయవాదులు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు 23 మంది సభ్యులను ఎన్నుకోవడానికి పోలింగ్ నిర్వహిస్తున్నారు. 143 మంది నామినేషన్లు వేశారు. స్థానిక బార్ అసోసియేషన్‌లో సభ్యత్వం కలిగిన 70 మంది న్యాయవాదులకు ఓటు హక్కు కల్పించారు. భీమిలి న్యాయవాద సంఘ అధ్యక్షుడు, పోలింగ్ అధికారి ఎస్.అప్పారావు మాట్లాడుతూ భీమిలి న్యాయవాద సంఘం మందిరంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఓటర్లు బరిలో ఉన్న అభ్యర్థుల నుంచి ప్రాధాన్యత క్రమంలో ఐదుగురు అభ్యర్థులకు మించి ఓట్లు వేయాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ సిబ్బందిగా న్యాయవాదులు పి.బాలకృష్ణారావు, బి.వెంకటేశ్వరరావులను నియమించామన్నారు.

భవిత కేంద్రం పరిశీలన

పద్మనాభం: ఎంఈవో కె.రూపేష్ రెడ్డిపల్లి గ్రామంలోని భవిత కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించారు. భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

భీమునిపట్నం: అంగన్‌వాడీ సిబ్బందికి వేతనాలు పెంచాలని భీమిలి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిటూ) నాయకులు కోరారు. విశాఖలోని ఎం.వి.పి.కాలనీలో ఉన్న ఎమ్మెల్యే గంటా కార్యాలయంలో మంగళవారం ఆయనకు వినతిపత్రం అందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటలక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సంఘం అధ్యక్షురాలు కె.పద్మావతి, కార్యదర్శి ఎస్.శ్రీదేవి పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో శిక్షణ ఐఏఎస్‌లు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామిని మంగళవారం పలువురు శిక్షణ ఐఏఎస్‌లు దర్శించుకున్నారు. యువ ఐఏఎస్‌లు హరిప్రసాద్, ఎం.సుశాంత్‌కుమార్, సాక్షం భాటియా, పాటిల్ కృష్ణ బబ్రువాన్, దివ్యాంశ్ మీనా, అభిషేక్ కుమార్ సింగ్, అంకిత్ పాండేలకు అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఏఈవో తిరుమలేశ్వరరావు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు. శిక్షణ ఐఏఎస్‌ల బృందం వెంట డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, వీఆర్వో మణికంఠ పాల్గొన్నారు.

ఆలయ ప్రాంగణంలో శిక్షణ ఐఏఎస్‌లతో ఆలయ అర్చకులు, అధికారులు

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

పర్యవేక్షకుడు త్రిమూర్తులుకి విరాళం చెక్కు అందిస్తున్న దాత శ్రీనివాసరెడ్డి

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి 104 ఏరియా సమీప బాపూజీనగర్‌కు చెందిన చింతపల్లి శ్రీనివాసరెడ్డి, జ్యోతి రెడ్డి దంపతులు మంగళవారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో ప్రొటోకాల్ పర్యవేక్షకుడు త్రిమూర్తులు, పీఆర్వో నాయుడుకి అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

మర్యాదపూర్వక కలయిక

సింహాచలం, న్యూస్‌టుడే: నూతనంగా బాధ్యతలు చేపట్టిన సింహాచలం దేవస్థానం ఈవో జె.వెంకటరావు మంగళవారం జిల్లా ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. సీపీ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌లను వారి కార్యాలయాల్లో కలిసి అప్పన్న స్వామి ప్రసాదం, చిత్రపటం అందించి సత్కరించారు. ఈవో వెంట ఏఈవో తిరుమలేశ్వరరావు, ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

సీపీ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌కు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందిస్తున్న ఈవో వెంకటరావు

చిత్రలేఖనంలో మహిళకు అవార్డు

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 98వ వార్డు అడివివరం గ్రామానికి చెందిన ఔత్సాహిక చిత్రలేఖన కళాకారిణి మాధవి బాలసుబ్రహ్మణ్యంకు హైదరాబాద్‌కు చెందిన క్రియేటివ్ హార్ట్స్ సంస్థ గోల్డెన్ స్ట్రోక్ అవార్డు ప్రదానం చేసింది. ఈ నెల 8న హైదరాబాద్‌లోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో జాతీయ స్థాయి చిత్రకళా ప్రదర్శన జరిగింది. ఇందులో పాల్గొన్న మాధవి మైసూరు దసరా ఉత్సవాలకు సంబంధించిన జంబో సవారీ అంశంపై గీసిన వర్ణ చిత్రం వీక్షకుల ప్రశంసలు అందుకుంది. నిర్వాహకులు అంజి అకొండి, తదితరులు ఆమెను సత్కరించారు.

మాధవి బాలసుబ్రహ్మణ్యంకు అవార్డు అందిస్తున్న నిర్వాహకులు

జేసీ క్షేత్రస్థాయి పర్యటన

పద్మనాభం, న్యూస్‌టుడే: జిల్లా సంయుక్త కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి పద్మనాభం మండలంలో మంగళవారం పర్యటించారు. తొలుత తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. కృష్ణాపురం పంచాయతీ పరిధి సర్వే నెం.01లో సీఆర్‌పీఎఫ్‌కు కేటాయించిన 40 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ఎంఎస్‌ఎంఈ పార్కు, పీఎం కుసుమ్‌కు ప్రతిపాదించిన స్థలాన్ని సైతం పరిశీలించారు. త్వరితగతిన సంబంధిత స్థలాలను కేటాయించిన సంస్థలకు అప్పగించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆర్డీవో సంగీత్‌మాథుర్, తహసీల్దార్ కాకర ఆనందరావు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

సీఆర్‌పీఎఫ్‌కు కేటాయించిన స్థలం రికార్డులు పరిశీలిస్తున్న జేసీ విద్యాధరి

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

స్వయంగా తీర్చిదిద్దిన చిత్రాలతో విద్యార్థులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: దివ్యాంగ సంబంధిత విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి సమాజంలో వారిని భాగస్వామ్యం చేసేలా అంతా కృషి చేయాలని జిల్లా టూరిజం అధికారిణి (డీటీవో) మాధవి సూచించారు. రుషికొండ బ్లూఫ్లాగ్ బీచ్‌లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తీరంలోని రాళ్లపై నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు పెయింటింగ్‌తో వివిధ ఆకర్షణీయ చిత్రాలను తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను అధికారులు అభినందించారు.

ఇంజినీరింగ్ విద్యార్థి ఆచూకీ లభ్యం

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ పరిధిలోని చీమలమెట్టపాలెం గ్రామానికి చెందిన బోడసింగి వినయ్ (20) ఆచూకీ లభ్యమైనట్లు ఎస్‌ఐ ఎం.హరీష్ మంగళవారం వెల్లడించారు. కొమ్మాది సమీపంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో ఏడాది చదువుతున్న వినయ్ గత నెల 31న కళాశాల నుంచి అన్నవరం గుడికి అని చెప్పి బెంగళూరుకు పారిపోయినట్లు పేర్కొన్నారు. చరవాణి ఆధారంగా గుర్తించిన పోలీసులు కుటుంబీకులతో కలిసి అక్కడి నుంచి తీసుకొచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవం

కలశాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

పద్మనాభం, న్యూస్‌టుడే: మండల కాంప్లెక్స్ సమీపంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. పవిత్ర జాలలతో కూడిన 108 కలశాలతో గ్రామ వీధుల్లో మహిళలు ఊరేగింపు నిర్వహించి ఆలయానికి చేరుకున్నారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదానం నిర్వహించారు. ఆర్యవైశ్యుల సంఘం ప్రతినిధులు, ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు పిలుపు

కొమ్మాది, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్స్‌కు వ్యతిరేకంగా ఈ నెల 12న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జోన్ అధ్యక్షుడు డి.అప్పలరాజు కోరారు. మంగళవారం కొమ్మాది ప్రాంతంలోని చిరువర్తకులతో సీఐటీయూ నాయకులు సమావేశం నిర్వహించి మాట్లాడారు.

ఆనందపురం, న్యూస్‌టుడే: అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఆనందపురం కూడలిలో సిటూ నాయకులు ఆటోతో మంగళవారం ప్రచారం చేపట్టారు. నాయకులు జి.నర్సింహారావు, ఎం.రవిఅప్పలరాము, సత్తిబాబు, బంగారునాయుడు పాల్గొన్నారు.

పేరు మార్పు

నేను నాగోతి సన్యాసిరావు తండ్రి: నాగోతి రామారావు, చిరునామా: డి.నెం. 9-115/బి, కె. నగరపాలెం, భీమునిపట్నం, విశాఖపట్నం జిల్లా నివాసిని. తేది. 10-02-2026 అఫిడవిట్ ప్రకారం నాయొక్క పేరును నాగోతి సన్యాసిరావు నుండి **నాగోతి వినీత్**గా మార్చుకున్నాను. ఇకపై నాయొక్క అన్నిరకాల ఉత్తర ప్రత్యుత్తరములు నా కొత్తపేరు **నాగోతి వినీత్**తో జరుపబడును.

సమస్యల పరిష్కారానికి వినతి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: భీమిలి నియోజకవర్గంలోని కళింగ వైశ్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్లు, నియోజకవర్గ కళింగ వైశ్య సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందించారు. తమ సామాజికవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా ముగ్గురు డైరెక్టర్లను ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో పార్లమెంటు అధికార ప్రతినిధి చెట్టుపిల్లి గోపి, ఒమ్మి బాబూరావు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గంటాకు వినతిపత్రం అందిస్తున్న కళింగ వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు, ప్రతినిధులు

యువత ఆలోచనలకు 'స్పార్క్'

మధురవాడ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టి వారిని రేపటి తరం పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ రవి ఈశ్వరపు అన్నారు. మధురవాడ సీఎంటీ బిజినెస్ స్కూల్‌లో 'స్పార్క్' పేరుతో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో 5 రోజుల సాంకేతిక శిక్షణ సదస్సును మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో స్టార్టప్‌ల ప్రాముఖ్యత పెరిగిందని, విద్యార్థులు కేవలం ఉద్యోగాలకు పరిమితం కాకుండా పది మందికి ఉపాధినిచ్చే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. విద్యార్థుల నుంచి వ్యాపార ఆలోచనలు స్వీకరించి చివరి రోజున పరిశీలిస్తామన్నారు. ఎంపిక చేసిన ఉత్తమ ఆలోచనలకు 'ఫ్యూచర్ ఫౌండర్స్' గుర్తింపు ఇవ్వడంతో పాటు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పూర్తిస్థాయి ఆర్థిక సహకారం అందిస్తామన్నారు. ఆల్కోవ్ పార్టనర్స్ సహ వ్యవస్థాపకులు, సీఈఓ కిరణ్ కొరివి, ట్రాన్స్‌ఫార్మిక్స్ గ్లోబల్ ఎల్ఎల్‌పీ వ్యవస్థాపకులు, సీఈఓ ఇంతియాజ్‌అర్షద్ విద్యార్థులకు పలు విషయాలపై మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో సీఎంటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపికాదాస్, రీడ్ సంస్థల డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ కృష్ణమోహన్, డైరెక్టర్ డాక్టర్ అర్చన, తదితరులు పాల్గొన్నారు.

సదస్సుకు హాజరైన పలు సంస్థల సీఈఓలు, విద్యార్థులు

పారిశ్రామిక సంబంధాలతో నైపుణ్య వనరులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: పరిశ్రమలతో కలిసి విశ్వవిద్యాలయాలు సంయుక్త అధ్యయనాలు, కోర్సుల రూపకల్పన చేయడం ద్వారానే దేశానికి నైపుణ్యత గల మానవవనరుల్ని అందించొచ్చని గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ఆచార్య ఎస్.అనంతరామకృష్ణ పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ ప్యూర్ అండ్ అప్లైడ్ కెమిస్ట్రీ (ఐయూపీఏసీ) ఆధ్వర్యంలో గీతం రసాయనశాస్త్ర విభాగం భవిష్య నైపుణ్యాలు, గ్లోబల్ ఉమెన్స్ బ్రేక్‌ఫాస్ట్ పేరుతో మంగళవారం కార్యశాల నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. గీతం సంబంధిత విభాగం ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఆచార్య అనిమా ఎస్.దిదిచీ, లారెస్ ల్యాబ్స్ తదితర పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు సునీతా దంతా, సీహెచ్ ప్రీతి, డాక్టర్ ఎల్.కల్యాణి, గీతం కెమిస్ట్రీ విభాగాధిపతి ఆచార్య ఎన్‌వీఎస్ వేణుగోపాల్, తదితరులు హాజరయ్యారు. పలు ప్రముఖ ఔషధ పరిశ్రమల మహిళా పరిశోధకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న డీన్ అనంత రామకృష్ణ, విభాగాధిపతి వేణుగోపాల్ తదితరులు

బహిరంగ ప్రకటన

మా క్లైంటు విజయనగరం జిల్లా డిటో మండలం, ప్లాట్ నెం.7రు, ఇంజినీర్స్ ఎన్‌క్లేవ్, సారిక గ్రామం కాపురస్తులు పూసపాటి లేటు విశ్వనాధరాజు గారి కుమారులు రంగరాజు గారు ఇచ్చిన సమాచారం ప్రకారం విశాఖపట్నం, ఎం.ఐ.జి.-ఎ-78 సాగర్‌నగర్ వాస్తవ్యులు బుద్ధరాజు లేటు రాఘవరాజు గారి కుమారుడు వెంకటేశ్వరరాజు మరియు యితని కుమారులు వెంకట రాఘవరాజు, సతీష్‌కుమార్ మరియు కుమార్తె అనితలు వారి హక్కు అనుభవములలో యున్న ఈ క్రింద ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్థిని మా క్లైంటుకు సెంటు ఒక్కంటికి రూ.5,500/-ల ధర నిర్ణయించుకొని క్రయపరచుటకు అంగీకరించి మా క్లైంటు వద్ద నుంచి రూ.15,00,000/- అడ్వాన్సు తీసుకొని మా క్లైంటు పేరున తే. 19-12-2012 దిన క్రయపురోణి వ్రాయించి యిచ్చియున్నారు. నిర్ణీత కాలంలో వారి పేర్లు రెవిన్యూ రికార్డులలో నమోదు చేయించుకొని పట్టాదారు పాసు పుస్తకములు పొంది మా క్లైంటు నుంచి శేషించిన క్రయ ధనం పొంది షెడ్యూలు ఆస్థిని క్రయచీటీ వ్రాయించి యిచ్చుటకు అంగీకరించియున్నారు. గ్రామాంతరంలో యుందు నెపంతో బుద్ధరాజు వెంకటేశ్వరరాజు గారి వారసులు షెడ్యూలు భూమికి వారి పేరున రెవిన్యూ రికార్డులలో నమోదు చేయించుకొనుటకు ఇంతకాలం కాలయాపన చేసి చివరికి 2026వ సంవత్సరం జనవరి నెలలో రికార్డు చేయించుకున్న దరిమిలా శేషించిన క్రయ ధనం తీసుకొని తన పేరున షెడ్యూలు ఆస్థికి క్రయచీటి రిజిష్టరు చేయవల్సినదిగా మా క్లైంటు ముఖస్థంగా కోరినప్పటికి వారు కాలయాపన చేస్తున్నందున సదరు వెంకటేశ్వరరాజు వగైరాలపై మా క్లైంటు న్యాయస్థానంలో దావా వేయుటకు నిర్ణయించి కొన్నందున సదరు షెడ్యూలు ఆస్థి విషయమై సదరు ఆసామీలతో ఎవ్వరూ ఎటువంటి క్రయ విక్రయములు ఇతర లావాదేవీలు జరుపరాదని అట్లు చేసినప్పటికి అవి చెల్లనేరవని మరియు మా క్లైంటును బంధించవని ఈ ప్రకటన మూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: విశాఖపట్టణం జిల్లా భీమునిపట్నం మండలం అమనాం గ్రామం దాఖలా సర్వే నెం.113/1లో ఎ0-34 సెంట్లు విస్తీర్ణం గల జిరాయితీ మెట్టు భూమి.

విజయనగరం, తే. 10-02-2026

ఎస్.ఎన్.ఎం.రాజు
డి.వి.ఎస్.రాజు,
న్యాయవాదులు, విజయనగరం. సెల్: 9440462112

(c) eenadu

విశాఖ తూర్పు

కేకే లైనులో డీఆర్ఎం తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: తూర్పుకోస్తా రైల్వే వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా మంగళవారం కొత్తవలస- కిరండూల్ లైన్‌లో పర్యటించారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా పలు స్టేషన్లలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. పలు యార్డులు, రైల్వే కార్యాలయాలను తనిఖీ చేశారు. దిమిలి రైల్వే కాలనీలో నివాసితులతో మాట్లాడి మౌలిక వసతులు, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పట్టాలు, వంతెనలు, లెవల్ క్రాసింగ్‌లు, సొరంగాలు, సిగ్నల్ వ్యవస్థలను పరిశీలించారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ, భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 13వ వార్డు పాండురంగాపురం, వైజాగ్ కాలనీల్లో వేకువజాము నుంచి నీరు రావడం లేదు. వారం నీటికి ఇబ్బంది పడుతున్నాం. - సన్యాసమ్మ, పాండురంగాపురం ✓: జోర్లను పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. - డి.వి.చంద్రశేఖర్, సూపర్‌వైజర్

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ?: 17వ వార్డు ఎంవీపీకాలనీ సెక్టార్-4 ప్రశాంతి పార్కు మార్గంలో రహదారిపై చెత్తను తొలగించడం లేదు. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. - ప్రకాష్, ఎంవీపీకాలనీ సెక్టార్-4 ✓: తక్షణమే సిబ్బందిని పంపించి చెత్తను తొలగిస్తాం. - ప్రసాద్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: కైలాసగిరి కూడలి నుంచి హనుమంతువాక వరకు తారు రోడ్డును తవ్వేస్తున్నారు. రూ.కోటి వ్యయంతో రెండున్నరేళ్ల కిందట దీన్ని ఏర్పాటు చేశారు. - పాపారావు, విశ్రాంత ఉద్యోగి. ✓: భూగర్భ విద్యుత్తు లైను కోసం తవ్వుతున్నారు. పనులు పూర్తయిన వెంటనే తిరిగి రోడ్డును నిర్మిస్తాం. - చంద్రమౌళి, డీఈ.

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పదోవార్డు పాతడెయిరీఫారం కూడలి నుంచి ఇందిరానగర్ లక్ష్మీనారాయణ దేవాలయం వరకు వీధి దీపాలు వెలగడం లేదు. - సూర్యకళ, రాజీవ్‌నగర్. ✓: వీధి దీపాలను పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. - రామశంకర్, పర్యవేక్షకుడు.

ఎంవీపీకాలనీ(పెదవాల్తేరు), న్యూస్‌టుడే: ?: ఎంవీపీకాలనీ సెక్టార్-8లో కుళాయి నీరు వృథాగా పోతోంది. గత 15 రోజులుగా ఈ సమస్య నెలకొంది. - కృష్ణారావు, ఎంవీపీ కాలనీ ✓: వెంటనే సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. - శంకర్, వర్క్ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఈస్టుపాయింట్ కాలనీ జీసీసీ ఎదురుగా చెత్త పేరుకుపోయిందని ఈనెల 7న 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు స్పందించారు. సిబ్బందితో చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 15వ వార్డు హెచ్‌బీకాలనీ, సింహాద్రిపురంకాలనీ కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోతున్నాయని ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషోర్ స్పందించారు. సిబ్బంది చేత వ్యర్థాలను తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: వివేకానంద నగర్ సంపత్ వినాయక ఆలయానికి ఎదురుగా పార్కు గోడకు ఆనుకుని వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని మంగళవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి ట్రాఫిక్ ఎస్సై స్పందించారు. సిబ్బందితో వాహనాల యజమానులకు అవగాహన కల్పించి పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకున్నారు.

'మెట్రో'తో మారనున్న విశాఖ రూపురేఖలు

లాసన్స్‌బేకాలనీ (పెదవాల్తేరు), న్యూస్‌టుడే: విశాఖ మెట్రో రైలుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపడంపై భాజపా జిల్లా అధ్యక్షుడు ఎం.ఎన్.పరశురామరాజు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భేటీ అనంతరం ఈ నిర్ణయం వెలువడటం రాష్ట్ర ప్రగతిపై భాజపాకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టుతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు.

సిరిపురం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: మెట్రోరైలు ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో విశాఖపట్నం రూపురేఖలు మారనున్నాయని వి.ఎం.ఆర్.డి.ఎ. ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు నగర ప్రజల తరఫున ధన్యవాదాలు చెప్పారు.

ఐఎఫ్ఆర్ వేళ పచ్చదనంపై మరింత దృష్టి

సిరిపురం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్ష(ఐఎఫ్ఆర్) సందర్భంగా నగరంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాల్లో వి.ఎం.ఆర్.డి.ఎ. చేపట్టిన పనుల ప్రగతిని సంస్థ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ మంగళవారం పరిశీలించారు. కురుసుర సబ్‌మెరైన్ మ్యూజియం, సీహారియర్ మ్యూజియం వద్ద జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. పనులు వేగంగా పూర్తి చేయాలని, పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని, పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రధాన ఇంజినీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ భవానీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

బీఐఎస్ అధికారుల తనిఖీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: పాతనగరంలోని బంగారు విక్రయ దుకాణాల్లో మంగళవారం సాయంత్రం బీఐఎస్(బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హాల్‌మార్క్ కలిగిన ఆభరణాలను, బంగారు విక్రయాలను క్షుణ్నంగా పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని వ్యాపారులకు సూచించారు. బంగారు ఆభరణాల క్రయవిక్రయాల్లో ఎలాంటి మోసాలు జరిగినా... వెంటనే ఫిర్యాదు చేయాలని వినియోగదారులకు సూచించారు.

చీకటి నిండిన జీవితాల్లో కొత్త వెలుగులు..!

ఉపాధి దిశగా మానసిక దివ్యాంగ బాలలు

హిడెన్ స్ప్రౌట్స్ సంస్థ చేయూత

పెదవాల్తేరు, న్యూస్‌టుడే

మానసిక దివ్యాంగులు తమ పనులే చేసుకోలేరు. అలాంటివారు ఏదైనా వృత్తి విద్యా కోర్సులు నేర్చుకుని ఉపాధి పొందితే... వారి జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చినట్లే. పెదవాల్తేరు హిడెన్ స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగ సంస్థలోని బాలలు ఆ దిశగా సాగుతున్నారు. శరీరంపై అదుపు లేక ఇబ్బందులు పడుతున్న బాలలను కుటుంబ సభ్యులు ఈ సంస్థలో చేర్పిస్తున్నారు. ఇక్కడ వారిలో మార్పు తీసుకురావడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎవరి పనులు తాము చేసుకునే స్థాయికి చేరుకునేలా తీర్చిదిద్దుతున్నారు. తర్వాత యోగా, నృత్యం, పేపర్ బైండింగ్, మెకానిక్, బొమ్మల తయారీ, తదితర పనులు నేర్పిస్తున్నారు. యుక్త వయసు వచ్చే సరికి వారు ఆయా కోర్సుల్లో నైపుణ్యం పెంచుకుంటున్నారు.

బుక్ బైండింగ్ చేస్తున్న మానసిక దివ్యాంగులు

నేర్పిస్తున్న కోర్సులు ఇలా..: మానసిక దివ్యాంగుల్లో ఈ మార్పు రావడానికి సుదీర్ఘ సమయం పడుతుందని, అంత వరకు ఓపికగా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని సంస్థ నిర్వాహకుడు కండిపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ప్రధానంగా మానసిక సమస్య నయమైన తరువాత వివిధ ఉపాధి కోర్సుల్లో శిక్షణ పొందుతుంటారు. జిరాక్స్ మిషన్లు, బైక్ మెకానిక్, హౌస్ కీపింగ్, క్యాటరింగ్, కూరగాయల విక్రయం తదితర పనుల్లో చేరుతున్నారు. ఇప్పటి వరకు సుమారు 20 మంది వరకు హిడెన్ స్ప్రౌట్స్‌లో శిక్షణ తీసుకున్న వారు స్వయం ఉపాధి పొందారని పేర్కొన్నారు.

బైక్ మెకానిక్‌గా: ఆరిలోవకు చెందిన సత్యనారాయణ పదిహేను సంవత్సరాల పాటు మానసిక దివ్యాంగుల సంస్థలో శిక్షణ పొందాడు. మానసిక స్థితి కొంత మెరుగైన తర్వాత బైక్ మెకానిజం నేర్చుకున్నాడు. ప్రస్తుతం ఓ బైక్ రిపేర్ దుకాణంలో పనిచేస్తున్నాడు. చిన్న చిన్న రిపేర్లు చేస్తూ సహాయపడుతున్నాడు. యజమాని లేని సమయంలో దుకాణం నిర్వహిస్తున్నాడు. కొద్దిగా వేతనం పొందుతూ తన కాళ్లపై తాను నిలబడ్డాడు.

క్యాటరింగ్‌లో ఉపాధి: కంచరపాలెం ప్రాంతానికి చెందిన నాని పదేళ్లపాటు హిడెన్ స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో శిక్షణ పొందాడు. తన కాళ్లపై తాను నిలబడటానికి స్వయం ఉపాధి కోర్సులు నేర్చుకున్నాడు. ఓ క్యాటరింగ్ సంస్థలో చేరాడు. వంట చేయడంలో సహాయం అందించడంతోపాటు సామాన్లు తరలించడం లాంటి పనులు చేస్తూ ఉపాధి పొందుతున్నాడు.

రూ.3.51కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తదితరులు

ఉషోదయకూడలి(పెదవాల్తేరు), న్యూస్‌టుడే: జీవీఎంసీ 17, 19 వార్డుల పరిధిలో రూ.3.51కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపనలు జరిగాయి. ఉషోదయ కూడలి నుంచి బీచ్‌రోడ్డు ప్రధాన రహదారితో పాటు లాసన్స్‌బేకాలనీలో రహదారుల ఏర్పాటుకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.2.75 కోట్ల జీవీఎంసీ నిధులతో ఈ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం 17వ వార్డు పెదజాలారిపేట వద్ద రూ.16 లక్షల జీవీఎంసీ నిధులతో సామాజిక భవనం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా వార్డులో రూ.18 లక్షలతో చేపట్టనున్న రహదారులు, కాలువల నిర్మాణానికి, రూ.40 లక్షలతో యూజీడీ పనులకు భూమిపూజ చేశారు. తెదేపా విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కోడె వెంకట పట్టాభిరామ్ పాల్గొన్నారు.

'టిడ్కో' లబ్ధిదారులపై వేధింపులు ఆపాలి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: టిడ్కో గృహ లబ్ధిదారులపై వేధింపులు ఆపాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడారు. గృహాల లబ్ధిదారులు వెంటనే రుణాలు చెల్లించాలని బ్యాంకు అధికారులు వేధిస్తున్నారన్నారు. ఒక్కో లబ్ధిదారుడు తక్షణమే రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు చెల్లించాలని కోరడంతో, పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి, తగిన న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకటలక్ష్మి, ఇతర సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న ప్రజా సంఘాల ప్రతినిధులు

రేపు బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమ్మె

మురళీనగర్, న్యూస్‌టుడే: ఈనెల 12న బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు సమ్మె చేయనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని, ఉద్యోగుల వేతన సవరణ వెంటనే అమలుచేయాలని, 5జీ సేవలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ సమ్మె చేస్తున్నామని యూనియన్ నాయకులు పేర్కొన్నారు.

శిథిల కాలువ.. దోమలు వెల్లువ..!

దర్పణం

పదోవార్డు ఎస్ఐజీ నగర్‌లో కాలువ శిథిలావస్థకు చేరడంతో మురుగు పొంగి పారుతోంది. పదేళ్ల క్రితం వీటిని నిర్మించారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాల వీధి, వార్డు సచివాలయం వీధి, రామాలయం ఎదురువీధి, రామలింగేశ్వర కల్యాణ మండపం వీధులలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. దోమలు కూడా పెరిగిపోయాయని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. దీనిపై ఏఈ వసంత వివరణ కోరగా అంచనాలు తయారు చేశామని, అనుమతులు రాగానే కాలువ పనులు ప్రారంభిస్తామన్నారు. - విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

వేలాడుతున్న ప్రమాదం

బీచ్‌రోడ్డు పాండురంగాపురం వెళ్లే స్మార్ట్ పోల్‌కు ఉన్న విద్యుత్తు బాక్స్ వేలాడుతోంది. ఐ.ఎ.ఆర్. నేవీ రోడ్డులో ఒక పక్క బీచ్‌రోడ్డును ఆనుకుని ... మరో పక్క డివైడర్‌పై స్తంభాలకున్న విద్యుత్తు బాక్సులు వేలాడుతున్నా పట్టించుకోవడం లేదు. ప్రమాదం పొంచి ఉండటంతో పర్యాటకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - పెదవాల్తేరు, న్యూస్‌టుడే

క్లిక్ క్లిక్

గోడ కూలే వరకు పట్టించుకోరా..!

బీచ్‌రోడ్డు దరపార్కులోని గది ప్రహరీ బీటలు వారి ప్రమాదకరంగా మారింది. కొంతకాలంగా వాలిపోయి ఉండటంతో ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇది బీచ్‌రోడ్డుకు సమీపంలో ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆ ప్రాంతంలో పెద్దఎత్తున పర్యాటకులు తిరుగుతుంటారు. విశాఖ మ్యూజియానికి వెళ్లే రహదారి కావడంతో పాదచారులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి గోడను తొలగించాలని కోరుతున్నారు. - బీచ్‌రోడ్డు(పెదవాల్తేరు), న్యూస్‌టుడే

ఇళ్లల్లోకి వెళ్లాలంటే జంప్ చేయాల్సిందే..!

జీవీఎంసీ 22వ వార్డు పిఠాపురంకాలనీలో కాలువ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇళ్ల ముందు మట్టి పోగులు ఉండటంతో నివాసితులు అవస్థలు పడుతున్నారు. కనీసం నడవడానికి కూడా అవకాశం లేకపోవడంతో చెక్కలను ఏర్పాటు చేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పనులు వేగవంతమయ్యేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. - మద్దిలపాలెం, న్యూస్‌టుడే

ఫోకస్

సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు

ఆరిలోవ, న్యూస్‌టుడే: ముడసర్లోవ పార్కులో మంగళవారం ఏఐటీయూసీ (మోటారు వర్కర్స్) ఆధ్వర్యంలో సాధారణ సమావేశం జరిగింది. యూనియన్ అధ్యక్షులు షేక్ రెహమాన్ మాట్లాడుతూ మోటారు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్త్రీ శక్తి పథకంతో ఆటో కార్మికులు ఆదాయం కోల్పోతున్నారని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12న దేశవ్యాప్తంగా జరగబోయే సమ్మెలో మోటారు కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన కార్యదర్శి సీహెచ్ కాసుబాబు, నాయకులు కె.పాండురంగా, ఎస్.అప్పారావు, కె.రామిరెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యులు

స్మార్ట్ మీటర్లపై అవగాహన

సుందర్‌నగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : పదోవార్డు సుందర్‌నగర్ సామాజిక భవనానికి ఎదురుగా ఉన్న వివేకానందపార్కు వద్ద మంగళవారం ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో స్మార్ట్‌మీటర్ల వినియోగంపై అవగాహన కల్పించారు. జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సింహాచలం నాయుడు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల కారణంగా విద్యుత్ వినియోగం మనచేతుల్లో ఉంటుందని, బిల్లింగ్ వివాదాలను సులభంగా పరిష్కరించవచ్చన్నారు. మీటరును ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. స్థానికులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో డీఈ టి.కిరణ్‌కుమార్, ఏఈ ఎస్.శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల ఉపయోగాలను వివరిస్తున్న ఈఈ సింహాచలం నాయుడు

ఘనంగా ఐఓబీ వ్యవస్థాపక దినోత్సవం

సిరిపురం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్(ఐఓబీ) 90వ వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం వీఎంఆర్డీఏ బ్రాంచిలో ఘనంగా నిర్వహించారు. వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఐఓబీ సేవలు ఆదర్శ ప్రాయమైనవన్నారు. ప్రజల విశ్వాసమే బ్యాంకులకు అసలైన బలమని పేర్కొన్నారు. సంస్థ సంయుక్త కమిషనర్ కె.రమేష్, చీఫ్ అకౌంట్స్ అధికారి వై.హరిప్రసాద్, రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి, బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రణవ్ గోపాల్

భళా.. గురుకుల బాలలు..!

ఆరిలోవ, న్యూస్‌టుడే

శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనంలో ప్రావీణ్యం సంపాదించడంతోపాటు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో అవార్డులు కైవసం చేసుకుంటున్నారు. 'ఇక్కడ 5వ తరగతి నుంచి విద్యార్థులకు చిత్రలేఖనంలో శిక్షణ ఇస్తున్నారు. దీంతో వారిలో సృజనాత్మకత, జ్ఞాపకశక్తి పెరుగుతోంద'ని ప్రిన్సిపల్ శ్రీనివాసరావు చెబుతున్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో విద్యార్థులు సుమారు 33 బంగారు పతకాలు సాధించారని చిత్రలేఖనం ఉపాధ్యాయులు పి.సుధాకర్ తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో సుమారు 110 మంది విద్యార్థులు చిత్రలేఖనంలో ప్రావీణ్యం సాధించారన్నారు. ఇటీవల జరిగిన 8వ ఆలిండియా ఆర్ట్ కాంపిటేషన్ జూనియర్స్ విభాగంలో 15 బంగారు పతకాలు సాధించారని వెల్లడించారు.

'సేవ్ నేచర్' చిత్రానికి..: మా సొంతూరు శ్రీకాకుళం జిల్లా రణస్థలం దగ్గర కొండమండల గ్రామం. గురుకులంలో 6వ తరగతి చదువుతున్నా. ఇక్కడికి వచ్చాకా బొమ్మలు గీయడంపై ఇష్టం పెంచుకున్నా. ప్రకృతి చిత్రాలు గీయడంతో నైపుణ్యం సాధించా. 'సేవ్ నేచర్' పేరుతో గీసిన చిత్రానికి జాతీయ స్థాయిలో బంగారు పతకం లభించింది. చిత్రలేఖనంతో మానసిక ప్రశాంత కలుగుతోంది.- ఎన్. మధు

విద్యుత్తు పొదుపుపై..: ఆరో తరగతి చదువుతున్నా. మాది పాడేరు దగ్గర పల్లెటూరు. గ్రామానికి విద్యుత్తు సౌకర్యం అంతంతమాత్రమే. కొండల్లో ఉన్న పల్లెల్లో పవన, సౌర విద్యుత్తు తయారు చేసుకుని పొదుపుగా వాడుకోవాలనే అంశంతో బొమ్మ గీశా. దానికి ప్రథమ బహుమతి వచ్చింది. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఒక గంట సమయం చిత్రలేఖనం సాధన చేస్తున్నా. పెద్దయ్యాక పెద్ద ఉద్యోగం సంపాదించి అమ్మానాన్న కూలి పనికి వెళ్లకుండా పోషిస్తా. - సాయి హేమంత్



క్యారికేచర్ వేయడంలో దిట్ట: మా ఊరు తుని. రెండేళ్ల నుంచి పాఠశాలలో బొమ్మలు గీయడం సాధన చేస్తున్నా. వాతావరణ కాలుష్యంపై గీసిన చిత్రానికి ప్రథమ బహుమతి వచ్చింది. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ చిత్రాలు గీసి పోటీల్లో ప్రదర్శిస్తా. క్యారికేచర్‌లు బాగా వేస్తున్నానని మా టీచరు చెప్పారు. ఆ రంగంలో స్థిరపడాలని ఉంది. - బి.ఆదిత్య కల్యాణ్

చిత్రలేఖనంలో విశేష ప్రతిభ

జాతీయ స్థాయిలో అవార్డుల కైవసం

చిత్రాలతో పర్యావరణంపై చైతన్యం: మాది పాడేరు. గురుకుల పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నా. ఏడాది నుంచి చిత్రలేఖనం సాధన చేస్తున్నా. చెట్లను కాపాడండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి అంశంతో గీసిన చిత్రానికి బంగారు పతకం వచ్చింది. వృక్షాలు తగ్గిపోతుండటంతో కాలుష్యం పెరిగిపోతోంది. ప్రతి ఒక్కరూ వృక్ష ప్రేమికులు కావాలని, మొక్కలు నాటి పెంచాలని నా చిత్రాల ద్వారా చైతన్యం కల్పిస్తా. - హేమకుమార్

కొండవాలు ప్రాంతాల్లో వసతుల కల్పనకు ప్రాధాన్యం

హనుమంతువాక (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : కొండవాలు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. హనుమంతువాక నుంచి ప్రశాంతి నగర్ వరకు కొండవాలులో రూ.కోటి జీవీఎంసీ నిధులతో నిర్మించనున్న పైలట్‌వాటర్ స్కీం, సీసీ రోడ్లు, కాలువలకు ఎమ్మెల్యే వెలగపూడి మంగళవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. రానున్న వేసవి కాలంలో కొండవాలులో నీటిఎద్దడి రాకుండా ఈ పనులు వేగంగా, నాణ్యతతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వార్డు తెదేపా ఇన్‌ఛార్జి బుడుమూరి గోవింద్, అధ్యక్షుడు వేజెళ్ల సుబ్బరాజు, నాయకులు ఒమ్మి సన్యాసిరావు, పోలారావు, ఒమ్మి రాజు, బాదరు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

పైలట్‌వాటర్ స్కీంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

అప్పన్న సన్నిధిలో శిక్షణ ఐఏఎస్‌లు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామిని మంగళవారం పలువురు శిక్షణ ఐఏఎస్‌లు దర్శించుకున్నారు. యువ ఐఏఎస్‌లు హరిప్రసాద్, ఎం.సుశాంత్‌కుమార్, సాక్షం భాటియా, పాటిల్ కృష్ణ బబ్రువాన్, దివ్యాంశ్ మీనా, అభిషేక్ కుమార్ సింగ్, అంకిత్ పాండేలకు అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఏఈవో తిరుమలేశ్వరరావు స్వామి వారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

14న రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

అల్లిపురం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడాన్ని వ్యతిరేకిస్తూ 14న సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని పార్టీ జాతీయ సమితి సభ్యుడు జె.వి.సత్యనారాయణమూర్తి తెలిపారు. మంగళవారం అల్లిపురం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న 29 చట్టాలను ప్రధాని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయడంతో పాటు, ఇతర డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెకు సీపీఐ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగానికి సంబంధించిన నిందితులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ నగరంలో అంతర్గత రహదారులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలన్న జీవీఎంసీ ప్రతిపాదనలను సీపీఐ వ్యతిరేకిస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్, కార్యవర్గ సభ్యులు ఎం.పైడిరాజు, ఎం.మన్మథరావు సీఎస్.క్షేత్రపాల్‌రెడ్డి, ఎన్.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు సత్యనారాయణమూర్తి

సమస్యల పరిష్కారానికి డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్ ఉద్యోగులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సంఘం ప్రతినిధులు కోరారు. మంగళవారం ఆసుపత్రిలో నిర్వహించిన సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. ఏకరూప దుస్తులు మంజూరు చేయాలని, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, ఉద్యోగ విరమణ సమయంలో ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే డిమాండ్లు నెరవేర్చాలన్నారు. సంఘం సభ్యులు సూర్యం, రాజారావు, అప్పలస్వామి, నాగమణి, విజయ, లక్ష్మీకాంతం, పార్వతీ, వరలక్ష్మి పాల్గొన్నారు.

'గాంధీ చిన్న కథలు' పుస్తకావిష్కరణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి ఆచార్య వి.బాలమోహన్‌దాస్ రాసిన 'గాంధీ చిన్నకథలు-ద్వితీయ సంపుటి' పుస్తకావిష్కరణ కార్యక్రమం మంగళవారం ఏయూ కామర్స్ విభాగం సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఆర్ట్స్ అండ్ కామర్స్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జాలాది రవి అధ్యక్షత వహించారు. గీతం వర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి ఆచార్య ఎం.గంగాధరరావు ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. గీతం వర్సిటీ పూర్వ ఉపకులపతి ఆచార్య జి.సుబ్రహ్మణ్యం, రాయలసీమ వర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి ఆచార్య జేవీ ప్రభాకరరావు, రాజా కళాశాల (బొబ్బిలి) మాజీ ఇంగ్లిషు విభాగాధిపతి ఎస్.వినయ భూషణ్‌రావు, ఏయూ డీసీఎంఎస్ ఎం.ఉమాదేవి పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య గంగాధరరావు, ఆచార్య బాలమోహన్ దాస్ తదితరులు

ఏయూ సమాచారం

క్వార్టర్ ఫైనల్స్‌కు ఏవీఎన్, బుల్లయ్య కళాశాలల జట్లు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు క్వార్టర్ ఫైనల్స్ దశకు చేరుకున్నాయి. మంగళవారం పూల్ బీలో మిసెస్ ఏవీఎన్ కళాశాల, సాంకేతిక విద్యా పరిషత్‌కు మధ్య జరిగిన మ్యాచ్‌లో సాంకేతిక విద్యా పరిషత్ జట్టుపై ఏవీఎన్ కళాశాల జట్టు 22 పరుగులతో విజయం సాధించింది. బెస్ట్ బౌలర్‌గా వివేక్, బెస్ట్ ప్లేయర్‌గా ఎస్.కె.అమీర్ నిల్చారు. మరో మ్యాచ్‌లో వి.ఎస్.కృష్ణా కళాశాల, డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల జట్లు తలపడ్డాయి. ఇందులో బుల్లయ్య కళాశాల గెలుపొందింది. జీవీపీ ఇంజినీరింగ్ కళాశాల, బుల్లయ్య కళాశాల మధ్య జరిగిన మరో పోటీలో బుల్లయ్య కళాశాల విజయం సాధించింది. బుధవారం ఏవీఎన్, బుల్లయ్య కళాశాల జట్ల మధ్య క్వార్టర్ ఫైనల్స్ పోటీలు జరుగుతాయని ఏయూ వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్ తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలపై హర్షం

సిరిపురం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని వి.ఎం.ఆర్.డి.ఎ. ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1200 కోట్లను ప్రభుత్వం మంజూరు చేయడం హర్షణీయమన్నారు. గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రూ.కోట్ల మొత్తంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించిందన్నారు. ఈ మొత్తాన్ని నేరుగా కళాశాల యాజమాన్య ఖాతాల్లోకి జమ చేస్తోందన్నారు. బకాయిలు విడుదల చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా వసతిగృహం చీఫ్ వార్డెన్‌గా ఆచార్య ఆశాలత

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల మహిళా వసతిగృహం(మహారాణీపేట) చీఫ్ వార్డెన్‌గా ఎకనమిక్స్ విభాగం ఆచార్యులు డి.ఆశాలత నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. విద్యార్థినులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారం అందేలా పర్యవేక్షణ చేయాలని వీసీ కోరారు. ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జాలాది రవి పాల్గొన్నారు.

వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ నుంచి ఉత్తర్వులు అందుకుంటున్న ఆచార్య ఆశాలత

(c) eenadu

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

బస్‌షెల్టర్ ఉన్నా.. లేనట్లే..

తాటిచెట్లపాలెం కూడలిలోని బస్‌షెల్టర్ నిరుపయోగంగా మారింది. ఇక్కడ ప్రయాణికులు కూర్చునేందుకు వసతి లేకపోవడంతో కొందరు దీన్ని ద్విచక్ర వాహనాలకు షెల్టర్‌గా వినియోగిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితిలో ప్రయాణికులు బస్సుల కోసం రహదారిపై వేచి ఉండాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. –ఈనాడు, విశాఖపట్నం

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

జగదాంబకూడలి(ప్రకాశరావుపేట), న్యూస్‌టుడే ?: జీవీఎంసీ 29వ వార్డు ప్రకాశరావుపేట రామాలయం వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం లేదు. తీవ్ర దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం.–అశోక్, స్థానికుడు ✓: సిబ్బందిని పంపి, శుభ్రత పనులు చేయిస్తాం. –అప్పారావు, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్.

జ్ఞానాపురం, న్యూస్‌టుడే ?: జ్ఞానాపురం సమీప వడిచర్ల వీధిలోని కాలువల్లో పూడికలు పేరుకుపోవడంతో మురుగు ముందుకెళ్లడం లేదు. దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. –అనిల్, జ్ఞానాపురం. ✓: వెంటనే పూడికలు తీయించి, సమస్య పరిష్కరిస్తాం. –ప్రసాద్, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్.

అల్లిపురం, న్యూస్‌టుడే : ?: అల్లిపురం పరిసరాల్లో అపరిశుభ్రం నెలకొనడంతో దోమల వృద్ధి అధికంగా ఉంది. పలువురు రోగాల బారిన పడుతున్నారు. –రాజ్‌కుమార్, కొబ్బరితోట ✓: దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయిస్తాం.–డాక్టర్ కృష్ణంరాజు, ఏఎంహెచ్‌ఓ.

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు మురళీనగర్ సెక్టార్-8లో కాలువలు వ్యర్థాలతో నిండిపోవడంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. –ఆర్. రామకృష్ణ, స్థానికుడు ✓: సిబ్బందిని పంపించి కాలువలను శుభ్రం చేయిస్తాం. – వి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఆక్రమణలు.. అవస్థలు..!

★ నడకమార్గాలు, రహదారి మార్జిన్లలో దుకాణాలు

★ రాకపోకలకు వీలుండడం లేదని పలువురి ఆరోపణ

అల్లిపురం, న్యూస్‌టుడే

విశాఖ దక్షిణం పరిధిలోని ప్రధాన రహదారుల పక్కన ఉన్న నడకమార్గాలు ఎక్కడికక్కడ ఆక్రమణకు గురవుతున్నాయి. దీంతో రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలువురు ప్రధాన రహదారిపై ప్రయాణిస్తూ తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు.

రహదారి పక్కనే తుక్కు మూటలు

ఇదీ పరిస్థితి...! ✦ నియోజకవర్గంలో పూర్ణమార్కెట్, జ్ఞానాపురం, కొబ్బరితోట, కెప్టెన్ రామారావు కూడలి, అల్లిపురం, డాబాగార్డెన్స్, జగదాంబకూడలి, జ్యోతి థియేటర్ తదితర ప్రాంతాల్లో సమస్య తీవ్రత ఎక్కువగా ఉంది.

✦ చిరు వ్యాపారులు నడకమార్గాలపై దుకాణాలు ఏర్పాటు చేయడంతో తమ ఉత్పత్తులను రోడ్డుపైనే ప్రదర్శనగా ఉంచి, విక్రయిస్తున్నారు.

✦ షాపింగ్‌మాల్స్ నిర్వాహకులు తమ మాల్స్ ఎదురుగా ఉన్న నడకమార్గాలపై చిరు దుకాణాల ఏర్పాటుకు వీలుగా కొందరికి అద్దెకు ఇస్తుండడం గమనార్హం. ✦ ఇటీవల జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో ఆపరేషన్ లంగ్స్ పేరిట ఎక్కడికక్కడ దుకాణాలు, ఆక్రమణలు తొలగించారు. ఆ తర్వాత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.

తుక్కు సామగ్రి నిల్వతో.. ✦ దక్షిణంలోని 75 అడుగుల రహదారి, జ్ఞానాపురం, కొబ్బరితోట, వెలంపేట తదితర ప్రాంత ప్రధాన రహదారుల మార్జిన్లను తుక్కు వ్యాపారులు ఆక్రమించారు. ✦ పాత వాహన విడిభాగాలు, ప్లాస్టిక్ వస్తువులు నిల్వ ఉంచి.. అక్కడే ఎగుమతి, దిగుమతి, ఇతర వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ✦ ఇనుప సామగ్రిని తుక్కుగా మార్చే క్రమంలో భారీ శబ్దాలు రావడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ✦ కొందరు కార్మికులు గంగులగెడ్డ, ఎర్రిగెడ్డల్లో లభించే ప్లాస్టిక్ సామగ్రిని సేకరించి సమీపంలో ఉన్న తుక్కు దుకాణాల్లో విక్రయిస్తుంటారు. ✦ జనావాసాల మధ్య తీవ్ర దుర్వాసన, ఇతర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ✦ ఈ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు విన్నవించినా... అధికారులు పట్టించుకోవడం లేదని వారు చెబుతున్నారు. ఇప్పటికైనా దృష్టిసారించాలని డిమాండ్ చేస్తున్నారు.

సీఎం సహాయనిధితో ఆర్థిక భరోసా

సూర్యబాగ్(అల్లిపురం), న్యూస్‌టుడే : అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొనే బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ అన్నారు. సూర్యాబాగ్ సమీప దక్షిణం జోనల్ కార్యాలయంలోని విజన్ యూనిట్ ప్లాన్ విభాగంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దక్షిణం పరిధిలో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 11 మందికి రూ. 7,53,484 విలువైన చెక్కులు మంజూరు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పేదల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అనంతరం పలువురికి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కందుల నాగరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం

సిరిపురం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే : అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్ష (ఐఎఫ్‌ఆర్) సందర్భంగా నగరంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాల్లో వీఎంఆర్‌డీఏ చేపట్టిన పనుల ప్రగతిని సంస్థ కమిషనర్ ఎన్. తేజ్‌భరత్ మంగళవారం పరిశీలించారు. కురుసుర సబ్‌మెరైన్ మ్యూజియం, సీహారియర్ మ్యూజియం వద్ద జరుగుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేశారు. పనులు వేగంగా పూర్తి చేయాలని, పచ్చదనం పెంపుపై మరింత దృష్టి సారించాలని, పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రధాన ఇంజినీర్ వినయ్‌కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ భవానీశంకర్, తదితరులు పాల్గొన్నారు.

భార్య అదృశ్యంపై ఫిర్యాదు

మాధవధార, న్యూస్‌టుడే: భార్య అదృశ్యమైందని భర్త కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. పాత ఐటీఐ శ్రీరామ్‌నగర్‌కు చెందిన దంపతులకు ఏడాదిన్నర కిత్రం వివాహం అయింది. భర్త ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. సోమవారం విధులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి భార్య కనిపించలేదు. చుట్టు పక్కల వారిని వాకబు చేయగా ఆచూకీ తెలియకపోవడంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. 'భర్తతో కాపురం చేయడం ఇష్టం లేదని, ఇంటి నుంచి వెళ్లిపోతున్నా'నని ఆమె రాసిన లెటర్ దొరికింది. ఈ మేరకు భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంచరపాలెం పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దర్పణం

నిర్వహణ.. కొరవడే..!

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలోని మహారాణిపార్లర్ కూడలిలో ఇటీవల ఏర్పాటు చేసిన బాతుల ఫౌంటెయిన్‌కు సరైన నిర్వహణ లేక వెలవెలబోతోంది. సుమారు రూ. 50 లక్షలతో ఏర్పాటు చేసిన ఫౌంటెయిన్ తొలి రోజుల్లో ఆకర్షణీయంగా కనిపించింది. తర్వాత సరైన నిర్వహణ లేక అధ్వానంగా మారింది. నీటి సరఫరా లేక... ఎక్కడికక్కడ వ్యర్థాలు పేరుకుపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి... తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అసంపూర్తి పనులతో ఇక్కట్లు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : అక్కయ్యపాలెం ప్రధాన రహదారి పక్కన గెడ్డపై ఉన్న కల్వర్టు గతంలో కురిసిన భారీ వర్షాలకు కూలిపోయింది. దీంతో రాకపోకలు సాగించే ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై స్పందించిన జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు కల్వర్టు పునరుద్ధరణ పనులు చేపట్టారు. కొద్దిరోజులు పనులు చేపట్టి, ఆ తర్వాత నిలిపేశారు. పూర్తిస్థాయిలో నిర్మాణం జరక్కపోవడంతో అవస్థలు తప్పడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

ఇలా నిలిపేస్తే.. ఎలా..?

అల్లిపురం, న్యూస్‌టుడే : అల్లిపురం సమీప నెరేళ్లకోనేరు, రైల్వే రిజర్వేషన్ కౌంటర్ సర్కిల్, డీఆర్ఎం కార్యాలయం తదితర ప్రాంతాల్లో అనధికార పార్కింగ్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు పలువురు మెకానిక్‌లు ఎక్కడికక్కడ ఆటోలు, ద్విచక్ర వాహనాలను నిలిపి ఉంచి మరమ్మతులు చేస్తున్నారు. ఆ సమయంలో భారీ శబ్దాలు రావడంతో పాటు, రోడ్డుపైనే ఆయిల్, గ్రీజ్ వంటివి పేరుకుపోవడంతో నివాసితులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యపై జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగానికి, రెండో పట్టణ ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

దుర్గాలమ్మకు ప్రత్యేక పూజలు

పూర్ణమార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే : నగరంలోని వెలంపేట సమీప దుర్గాలమ్మ ఆలయ జాతర మహోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు దర్శనాలు కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ పైలా శేఖర్‌బాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బీఐఎస్ అధికారుల తనిఖీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పాతనగరంలోని బంగారం విక్రయ దుకాణాల్లో మంగళవారం సాయంత్రం బీఐఎస్(బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హాల్‌మార్క్ కలిగిన ఆభరణాలను, బంగారం బిస్కెట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని వ్యాపారులకు సూచించారు. బంగారు ఆభరణాల క్రయవిక్రయాల్లో ఎలాంటి మోసాలు జరిగినా... వెంటనే ఫిర్యాదు చేయాలని వినియోగదారులకు సూచించారు.

రేపు బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమ్మె

మురళీనగర్, న్యూస్‌టుడే: ఈనెల 12న బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు సమ్మె చేయనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని, ఉద్యోగుల వేతన సవరణ వెంటనే అమలుచేయాలని, 5జీ సేవలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ సమ్మె చేస్తున్నట్లు యూనియన్ నాయకులు పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

గురుద్వారా, న్యూస్‌టుడే: నగరంలోని ఆశీల్‌మెట్ట సెక్షన్ పరిధిలోని 11కేవీ హెచ్‌టీ లైన్లు మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-1 డీఈఈ పి.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. రమా ఆసుపత్రి, నవోదయ పాఠశాల, గురుద్వారా ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదని ఆయన పేర్కొన్నారు.

నూతన నియామకం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల మహిళా వసతిగృహం(మహారాణీపేట) చీఫ్ వార్డెన్‌గా ఎకనామిక్స్ విభాగం ఆచార్యులు డి. ఆశాలత నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. విద్యార్థినులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారం అందేలా పర్యవేక్షణ చేయాలని వీసీ కోరారు.

22 నుంచి పోలమాంబ ఉత్సవాలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 30వ వార్డు మందవారి వీధి, రజకవీధి సమీపంలో కొలువైన శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు 22వ తేదీ నుంచి ఘనంగా ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ కార్యదర్శి గుడివాడ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. కమిటీ సభ్యులు కుమార్, శంకర్రావు, లక్ష్మీప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న నిర్వాహకులు

పర్యవేక్షకుడు త్రిమూర్తులకు విరాళం చెక్కు అందిస్తున్న దాత శ్రీనివాసరెడ్డి

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి 104 ఏరియా సమీప బర్మాకాలనీకి చెందిన చింతపల్లి శ్రీనివాసరెడ్డి, జ్యోతి రెడ్డి దంపతులు మంగళవారం రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో ప్రొటోకాల్ పర్యవేక్షకుడు త్రిమూర్తులు, పీఆర్వో నాయుడుకి అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : తూర్పుకోస్తా రైల్వే వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా మంగళవారం కొత్తవలస- కిరండూల్ లైన్‌లో పర్యటించారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా పలు స్టేషన్లలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. పలు యార్డులు, రైల్వే కార్యాలయాలను తనిఖీ చేశారు. దిమిలిలో రైల్వే కాలనీలో నివాసితులతో మాట్లాడి మౌలిక వసతుల, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పట్టాలు, వంతెనలు, లెవిల్ క్రాసింగ్‌లు, సొరంగాలు, సిగ్నల్ వ్యవస్థలను పరిశీలించారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ, భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.

సిబ్బందితో మాట్లాడుతున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా

సమావేశంలో పాల్గొన్న సంఘం సభ్యులు

సమస్యల పరిష్కారానికి డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్ ఉద్యోగులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సంఘం ప్రతినిధులు కోరారు. మంగళవారం ఆసుపత్రిలో నిర్వహించిన సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. ఏకరూప దుస్తులు మంజూరు చేయాలని, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, ఉద్యోగ విరమణ సమయంలో ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని.. తదితర డిమాండ్లు నెరవేర్చాలన్నారు. సంఘం సభ్యులు సూర్యం, రాజారావు, అప్పలస్వామి, నాగమణి, విజయ, లక్ష్మీకాంతం, పార్వతీ, వరలక్ష్మి పాల్గొన్నారు.

14న రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

అల్లిపురం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడాన్ని వ్యతిరేకిస్తూ 14న సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని పార్టీ జాతీయ సమితి సభ్యుడు జె.వి.సత్యనారాయణమూర్తి తెలిపారు. మంగళవారం అల్లిపురం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న 29 చట్టాలను ప్రధాని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయడంతో పాటు, ఇతర డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెకు సీపీఐ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగానికి సంబంధించిన నిందితులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ నగరంలో అంతర్గత రహదారులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలన్న జీవీఎంసీ ప్రతిపాదనలను సీపీఐ వ్యతిరేకిస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్, కార్యవర్గ సభ్యులు ఎం. పైడిరాజు, ఎం. మన్మథరావు సీఎస్. క్షేత్రపాల్‌రెడ్డి, ఎన్.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు సత్యనారాయణమూర్తి

'టిడ్కో లబ్ధిదారులపై వేధింపులు ఆపాలి'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : టిడ్కో గృహ లబ్ధిదారులపై వేధింపులు ఆపాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడారు. గృహాల లబ్ధిదారులు వెంటనే రుణాలు చెల్లించాలని బ్యాంకు అధికారులు వేధిస్తున్నారన్నారు. ఒక్కో లబ్ధిదారుడు తక్షణమే రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు చెల్లించాలని కోరడంతో, పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి, తగిన న్యాయం చేయాలని కోరారు. ఆందోళనలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఎస్.వెంకటలక్ష్మి, ఇతర సంఘాల ప్రతినిధులు లక్ష్మి, రామకృష్ణ, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న ప్రజా సంఘాల ప్రతినిధులు

పేదోళ్ల పెళ్లిళ్లకు తప్పని కష్టాలు

కల్యాణ మండపాల్లేక తప్పని ఇక్కట్లు

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ కల్యాణ మండపాలు అందుబాటులో లేక పేద, మధ్యతరగతి ప్రజలు శుభకార్యాల నిర్వహణకు ఇబ్బందులు పడుతున్నారు. రూ.లక్షల ఖర్చుతో ప్రయివేటు మండపాల్లో పెళ్లిళ్ల చేసే స్తోమత లేక చిన్నపాటి సామాజిక భవనాల్లో, ఆలయాల్లో, రహదార్ల పైనే జరుపుకోవాల్సి వస్తోంది. జీవీఎంసీ కల్యాణ మండపాలు కొన్ని చోట్ల నిర్వహణ లేక నిరుపయోగంగా మారగా, మరి కొన్ని చోట్ల ప్రైవేటు వ్యక్తులకు లీజ్‌కు ఇచ్చేశారు.

✦ **నియోజకవర్గంలో ఒక్కటీ లేదు:** ఉత్తరం నియోజకవర్గంలో మాధవధార, తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం, గురుద్వార ప్రాంతాల్లో ఒక్క మండపం కూడా ప్రజలకు అందుబాటులో లేదు. మాధవధారలోని మాధవస్వామి కల్యాణ మండపంలో ఫ్యాన్లు, లైట్లు, ఇతర సదుపాయాలు ఏమీ లేవు. బుక్ చేసుకుంటే రూ.లక్ష పెట్టి బయట నుంచి అన్ని సామాన్లు తెచ్చుకోవాల్సిందే. ఈ మండపానికి మరమ్మతులు చేయిస్తామని ఏడాదిగా చెబుతున్నప్పటికీ, ఇప్పటి వరకూ ఆదిశగా చర్యలు లేవు. అక్కయ్యపాలెంలోని షాదీఖానా, న్యూకాలనీలోని సుబ్బలక్ష్మి కల్యాణ మండపాలను ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చారు. సీతమ్మధార వద్ద చేపట్టిన జీవీఎంసీ వివేకానంద కల్యాణ మండపం పనులు జరుగుతున్నాయి.

✦ నియోజకవర్గంలో 17 వార్డులుంటే 100కు పైగా ప్రైవేటు కల్యాణ మండపాలు ఉన్నాయి. పేద, మధ్య తరగతి ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ఆయా మండపాలను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో ఆర్థిక స్తోమతకు మించి ఖర్చు చేయాల్సి వస్తోందని సామాన్య ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కల్యాణ మండపాలను అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

మాధవధారలో నిరుపయోగంగా ఉన్న కల్యాణమండపం

సైబర్ నేరాలపై అప్రమత్తం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విద్యార్థులు ఇంటర్‌నెట్ వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాల బారిన పడకుండా చాకచక్యంగా వ్యవహరించాలని విశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజుల సూచించారు. మంగళవారం కళాశాలలో 'సురక్షిత అంతర్జాలం దినోత్సవం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు విద్యా సంబంధిత వెబ్‌సైట్లు మాత్రమే ఉపయోగించుకోవాలని, ఇతర వైబ్‌సైట్ల జోలికి వెళ్లరాదని సూచించారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా... సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో మోసం చేసేందుకు సిద్ధంగా ఉంటారని సూచించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులంతా సురక్షిత విధానాలు అవలంబించాలన్నారు. అధ్యాపకులు డి.అరుణ పద్మ, బి.అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ మంజుల

ఐక్య పోరాటాలతో హక్కుల సాధన

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : దేశంలో కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ... ఫిబ్రవరి 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ(సిటూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ.కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మహారాణిపేట పోస్టాఫీస్ ఆవరణలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్రంలోని భాజపా ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తోందని ఆరోపించారు. కేంద్రం విధానాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, ఐక్య పోరాటాలకు కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కో-కన్వీనర్ కుమారమంగళం, ఇతర సిటూ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాధవధార,న్యూస్‌టుడే: లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 12న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు భాగస్వాములు కావాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం బిర్లాకూడలి అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆటో కార్మికుల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. లేబర్ కోడ్స్‌ను తీసుకురావడంతో కష్టపడి పనిచేసే కార్మికులు పూర్తిగా నష్టపోతారన్నారు. సమ్మె ద్వారా సమస్యను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. సీఐటీయూ నాయకులు ఎస్.శ్రావణ్‌కుమార్, రాజశేఖర్, అనిల్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మహారాణిపేటలో కరపత్రాలు ప్రదర్శిస్తున్న సిటూ సభ్యులు

బిర్లాకూడలి వద్ద నిరసన తెలుపుతున్న సభ్యులు

'గాంధీ చిన్న కథలు' పుస్తకావిష్కరణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి ఆచార్య వి.బాలమోహన్‌దాస్ రాసిన 'గాంధీ చిన్నకథలు-ద్వితీయ సంపుటి' పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం ఏయూ కామర్స్ విభాగం సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జాలాది రవి అధ్యక్షత వహించారు. గీతం వర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి ఆచార్య ఎం.గంగాధరరావు ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. గీతం వర్సిటీ పూర్వ ఉపకులపతి ఆచార్య జి.సుబ్రహ్మణ్యం, రాయలసీమ వర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి ఆచార్య జేవీ ప్రభాకరరావు, రాజా కళాశాల (బొబ్బిలి) మాజీ ఇంగ్లిషు విభాగాధిపతి ఎస్.వినయ భూషణ్‌రావు, ఏయూ డీసీఎంఎస్ ఎం.ఉమాదేవి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మాధవధార, న్యూస్‌టుడే: మాధవ మురళీ నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆత్మీయ సమావేశం మంగళవారం మాధవధారలో నిర్వహించారు. నాయీబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని సంఘం అధ్యక్షుడు దేవగుప్త రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంపడాపు నూకరాజు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా రాజాన రమణాజీ, అధ్యక్షుడిగా కె.శివాజీ, ఉపాధ్యక్షుడిగా కె.సూర్యప్రసాద్, కార్యదర్శులుగా రాజాన రాముడు, పి.అప్పారావు, కోశాధికారిగా ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నారాయణ, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా ఎన్నికైన సభ్యులు

క్వార్టర్ ఫైనల్స్‌కు ఏవీఎన్, బుల్లయ్య కళాశాలల జట్లు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు క్వార్టర్ ఫైనల్స్ దశకు చేరుకున్నాయి. మంగళవారం పూల్ బీలో మిసెస్ ఏవీఎన్ కళాశాల, సాంకేతిక విద్యా పరిషత్‌కు మధ్య జరిగిన మ్యాచ్‌లో సాంకేతిక విద్యా పరిషత్ జట్టుపై ఏవీఎన్ కళాశాల జట్టు విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో వి.ఎస్.కృష్ణా కళాశాల జట్టుపై డాక్టర్ బుల్లయ్య కళాశాల జట్టు గెలుపొందింది. జీవీపీ ఇంజినీరింగ్ కళాశాల, బుల్లయ్య కళాశాల మధ్య జరిగిన మరో పోటీలో బుల్లయ్య కళాశాల విజయం సాధించింది. బుధవారం ఏవీఎన్, బుల్లయ్య కళాశాల జట్ల మధ్య క్వార్టర్ ఫైనల్స్ పోటీలు జరగనున్నాయి.

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

ఆధార్ శిబిరానికి స్పందన

ఆధార్ సేవలందిస్తున్న సిబ్బంది

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 71వ వార్డు పరిధి శ్రీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఉచిత ఆధార్ శిబిరం మంగళవారం ప్రారంభమైంది. వార్డు మాజీ కౌన్సిలర్ పప్పు రాజారావు శిబిరం ప్రారంభించి మాట్లాడుతూ.. ఉచిత సేవలను చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్ అధికారి తులసీరాం, ఆదిలక్ష్మీ, తులసీ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 13వ తేదీనాటికి పనులు పూర్తికావాలి

వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ ఆదేశం

పనులను పరిశీలిస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

ఎన్ఏడీకూడలి(కాకానినగర్): జీవీఎంసీ 90వ వార్డు కాకానినగర్ రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులను వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈనెల 13వ తేదీ నాటికి ఎట్టి పరిస్థితుల్లో పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని గుత్తేదారు సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. అనంతరం అండర్‌పాస్ పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఇంజినీర్లు వినయ్‌కుమార్, మధుసూదనరావు, విశ్వనాథ్ పాల్గొన్నారు.

అదిగో జాగ.. వేసెయ్ పాగా..

మాతృశ్రీ నగర్‌లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న షెడ్లు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : ప్రభుత్వ భూములను ఆక్రమణల పాలు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగానిదే. ప్రభుత్వాలు మారినా.. అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా ప్రజల ఆస్తిని కాపాడాల్సింది అధికారులే. కానీ ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా ఆక్రమణలు జరుగుతున్నా.. షెడ్లు వెలుస్తున్నా పట్టించుకోని వైనం కూర్మన్నపాలెం మాతృశ్రీనగర్‌లో జరుగుతోంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.

దశాబ్దాల క్రితం ఓ సొసైటీ లేఅవుట్ వేసి విక్రయించింది. ఆ సమయంలో ప్రభుత్వ భూములు విక్రయాలు సాగిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ యంత్రాంగం కదిలింది. సర్వే చేసి కూర్మన్నపాలెం సర్వే నెం.27, 29లు ప్రభుత్వ భూమిగా గుర్తించి ప్రహరీ నిర్మాణాలకు అప్పట్లో వుడాకు అప్పగించింది. రెవెన్యూ హద్దుల ప్రకారం వుడా ప్రహరీలు నిర్మించింది. అప్పటి నుంచి ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో ఇటీవల కాలంలో షెడ్ల నిర్మాణాలకు తెరతీశారు.

వుడా ప్రహరీ నిర్మించిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్నా రెవెన్యూ యంత్రాంగం దృష్టిసారించడం లేదు.

చర్యలపై మీనమేషాలెందుకో..: ఆరు నెలల క్రితం ఇక్కడ షెడ్లు నిర్మిస్తున్నపుడు 'ఈనాడు'లో వరుస కథనాలు రావడంతో రెవెన్యూ అధికారులు తూతూమంత్రంగా చర్యలు చేపట్టి వదిలేశారు. కొన్నాళ్లు నిర్మాణాలను నిలిపేసి మళ్లీ మొదలుపెట్టారు. కొందరి సిఫార్సులకు తలొగ్గి ప్రభుత్వ భూమి అప్పనంగా అప్పగించేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. రూ. కోట్ల విలువ చేసే భూముల్లో షెడ్లు నిర్మిస్తుంటే రెవెన్యూ కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఉంది.

సిబ్బందిని పంపించి పరిశీలిస్తా..: కూర్మన్నపాలెం పరిధిలోని మాతృశ్రీనగర్‌లో వుడా నిర్మించిన ప్రహరీలో షెడ్ల నిర్మాణాల అంశం గాజువాక తహసీల్దార్ త్రినాథ్ వద్ద ప్రస్తావించగా.. ఇంతవరకు తన దృష్టికి రాలేదన్నారు. సిబ్బందిని పంపించి షెడ్ల నిర్మాణంపై వివరాలు తెలుసుకుంటానన్నారు.

గాజువాక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

కమిషనర్ కేతన్‌గార్గ్

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, ఇతర విభాగాల అధికారులు

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అన్నారు. మంగళవారం గాజువాక క్లబ్‌లో గాజువాక జోన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. అన్ని వార్డులకు సమప్రాతినిధ్యం కల్పిస్తూ అభివృద్ధిలో ముందుండేలా చర్యలు చేపట్టామన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ పక్కాగా ఉండేలా విభాగాల అధికారులకు తగిన ఆదేశాలిచ్చామన్నారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గాజువాక యూజీడీ పనులు, పార్కుల అభివృద్ధి, రహదారుల విస్తరణకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. అన్ని వార్డులను ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, కార్పొరేటర్లు ఎ.జె.స్టాలిన్, తిప్పల వంశీరెడ్డి, బీఎన్ పాత్రుడు, పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, లేళ్ల కోటేశ్వరరావు, గంగారాం, ఇమ్రాన్, ఉరుకూటి చందు, రాజాన రామారావు, బొండా జగన్, ఇల్లపు వరలక్ష్మి, రౌతు శ్రీను, భూపతి రాజు సుజాత, పులి లక్ష్మీబాయి, మొల్లి ముత్యాలునాయుడు, గడసాల అప్పారావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీపైడిమాంబ అమ్మవారి పండగ

ఎన్ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెం గ్రామదేవత శ్రీపైడిమాంబ అమ్మవారి పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారిని ఉదయం 3 గంటల నుంచే దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు. ప్రధాన రహదారిలో భారీ పరస జరిగింది. పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు, కార్పొరేటర్లు బొమ్మిడి రమణ, జియ్యాని శ్రీధర్ అమ్మవారిని దర్శించుకున్నారు. బీఆర్టీఎస్ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వాహనాలు మళ్లించారు.

పూజలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే:

?: 76వ వార్డు పరిధిలోని పలు కాలనీల్లో కుళాయి నీరు వేళకు అందడం లేదు. ఎప్పుడు నీరు ఇస్తారో తెలియడం లేదు –నాగేశ్వరరావు, కనకరాజు, 76వ వార్డు. ✓: సిబ్బందికి తగిన ఆదేశాలు ఇచ్చాం. –కేదార్‌నాథ్, ఏఈ

?: పంతులుగారి మేడ రోడ్డులో కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయి. –అన్నపూర్ణ, గాజువాక. ✓: తగిన శుభ్రత పనులు చేపడతాం. –కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 89వ వార్డు సంతోష్‌నగర్ వీధి రోడ్లలో శిథిల కల్వర్టు మరమ్మతులు చేపట్టాలి. – శ్యామ్, సంతోష్‌నగర్. ✓: మరమ్మతులు చేపడతాం. – గాయత్రి, పనుల విభాగం ఏఈ

?: జీవీఎంసీ 52వ వార్డు కరాస మురుగు కాలువల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. – ఆదిబాబు, కరాస. ✓: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. – మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి 104 ఏరియా సమీప బాపూజీనగర్‌కు చెందిన చింతపల్లి శ్రీనివాసరెడ్డి, జ్యోతి రెడ్డి దంపతులు మంగళవారం రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో ప్రోటోకాల్ పర్యవేక్షకుడు త్రిమూర్తులు, పీఆర్వో నాయుడికి అందజేశారు. దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

జాబ్‌మేళాలో పలువురి ఎంపిక

గాజువాక, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్య శిక్షణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గాజువాక శ్రామికనగర్లోని ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. 17 కంపెనీలకు చెందిన యాజమాన్య ప్రతినిధులు హాజరుకాగా ఇంటర్వ్యూల్లో 225 మంది అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసి ఆఫర్ లెటర్లను అందజేశారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ వి.రామారావు, సంస్థ అధికారి టి.చాముండేశ్వరరావు, ప్లేస్‌మెంట్ అధికారులు రమేశ్ నాయుడు, కామేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.బాలకృష్ణ, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వి.తేజేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.వి.కృష్ణ, వై.ఈశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన అభ్యర్థులతో ప్రతినిధులు

రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న శంకరనారాయణ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: స్వతంత్రనగర్‌లోని చెత్తబదిలీ కేంద్రాన్ని తరలించాలని డిమాండ్ చేస్తూ యార్డు పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. 16 గ్రామాలకు సమస్యగా మారిన యార్డును ఖాళీ చేయించాలని, చెత్త దుర్వాసన నుంచి ముక్తి కలిగించాలంటూ ఆందోళనకారులు ప్లకార్డులతో నినదించారు. అఖిలపక్ష నాయకులు ఎం.రాంబాబు, ఎం.శంకరనారాయణ, కాలనీ సంఘాల నాయకులు నారాయణరావు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

డైరెక్టర్ దృష్టికి ఉక్కు సమస్యలు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారం పర్సనల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రాకేష్ నందన్ సహాయ్‌ను గుర్తింపు సంఘం నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ఎస్.ఎన్.రావు, డి.ఆదినారాయణ, డొక్కా నరసింగరావు, బీఎస్ఎన్, పీకేటి శ్రీనివాసరావు, శివరామకృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు నూతన డైరెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన గుర్తింపు సంఘం నాయకులు

శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడిలోని దివ్యజ్యోతి భవనంలో మహా శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రజాపిత బ్రహ్మకుమారీ సంస్థ సమన్వయకర్త రామకోటి తెలిపారు. ఈనెల 15న జ్యోతిర్లింగాల ప్రదర్శన ఏర్పాటు చేయనున్నామన్నారు. భక్తులంతా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : దువ్వాడ పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్‌లో భాగంగా సోమవారం రాత్రి రాజీవ్‌నగర్‌లో సోదాలు నిర్వహించారు. ఎలాంటి రికార్డులు లేకుండా తిరుగుతున్న మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గతంలో బెల్టుషాపులు నిర్వహించిన ప్రాంతాల్లో సోదాలు చేస్తూ అప్పారావు వద్ద అక్రమంగా నిల్వ చేసిన 15 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అప్పారావును అదుపులోకి తీసుకున్నారు.

ఎమ్మెల్యే పల్లాకు ఆహ్వానం

ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న హరిజన జగ్గయ్యపాలెం గ్రామ ప్రతినిధులు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 68వ వార్డు హరిజన జగ్గయ్యపాలెం గ్రామ ప్రతినిధులు, యువత మంగళవారం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుని కలిశారు. గ్రామంలో ఈనెల 14న జరిగే సీతారామ పరస మహోత్సవానికి రావాలని కోరారు. పరస ఉత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందజేశారు. వార్డు తెదేపా అధ్యక్షుడు అలమండ రాజు, గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పి.అప్పారావు, ప్రతినిధులు, గ్రామ యువత పాల్గొన్నారు.

విజ్ఞాన గనులకు... సామాజిక నిధులు

గ్రంథాలయాలకు 'కార్పొరేట్' సాయం

ఆధునికంగా మింది పాఠశాల గ్రంథాలయం

గాజువాక, అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : గ్రంథాలయాలు విద్యార్థుల విజ్ఞాన వికాసానికి ఎంతో దోహదం చేస్తాయి. రకరకాల పుస్తకాలు.. పత్రికలు.. అందుబాటులో ఉండటంతో విద్యార్థులు తమ మేధోశక్తిని పోటీ పరీక్షల్లో నెగ్గడానికి, సాహిత్యాభివృద్ధికి వీటిని ఉపయోగించుకుంటారు. అంతటి ప్రాధాన్యమున్న గ్రంథాలయాలకు కార్పొరేట్ సంస్థలు తోడ్పాటునందిస్తున్నాయి. సామాజిక బాధ్యత నిధులు అందిస్తుండటంతో గ్రంథాలయాలకు సౌకర్యాలు సమకూర్చుకోగలుగుతున్నారు.

★ మింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం చూస్తే ఆశ్చర్యపోవడం మనవంతవుతుంది. ఎందుకంటే ఎంతో ఆధునికంగా ఉంటుంది. అది ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన గ్రంథాలయం అంటే నమ్మలేం. విశాలమైన గది, పలు రకాల విలువైన పుస్తకాలు, కూర్చొనేందుకు వీలుగా స్టడీ టేబుల్, కుర్చీలు, ఫ్యాన్లతో ఆకర్షణీయంగా ఉంటుంది.

కోరమాండల్ సాయం..: పాఠశాలలో పిల్లల అవసరాల కోసం గ్రంథాలయం ఏర్పాటు చేయాలని హెచ్ఎం అంజనేయ, ఉపాధ్యాయులు ఆలోచించారు. కోరమాండల్ కర్మాగార సంస్థ ప్రతినిధులతో తమ ఆలోచన పంచుకున్నారు. దీంతో వారు సీఎస్ఆర్ నిధుల కింద రూ.5 లక్షలు ఇచ్చారు. ఆ నిధులతో భారీ టేబుల్, కుర్చీలు, లైట్లు, పుస్తకాలు పెట్టుకునేందుకు అల్మారాలు ఏర్పాటు చేశారు. దీంతో పాటు సంస్థ పుస్తకాల కోసం రూ.15వేలు ఇచ్చింది.

★ కోరమాండల్ లేడీస్ క్లబ్ వారు మరో రూ.25వేలు పుస్తకాల కోసం ఇచ్చారు. ఎస్ఎస్ఏ వారు కొన్ని పుస్తకాలు ఇచ్చారు. దీంతో ఇప్పుడు 8వేలకు పైగా పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులోకి వచ్చాయి. దీంతో విద్యార్థులు దీనిని చక్కగా వినియోగించుకుంటున్నారు.

గాజువాక శాఖా గ్రంథాలయానికి..: ప్రస్తుతం కొరతతో సతమతమవుతున్న గాజువాక శాఖా గ్రంథాలయానికి కోరమాండల్ ఇంటర్నేషనల్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద రూ.15లక్షలు నిధులు కేటాయించింది. ఆ నిధులతో కొత్తగా రీడింగ్ సెక్షను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ పనులు జరుగుతున్నాయి. ఆధునికీకరించి పాఠకులను అందుబాటులోకి తెస్తారు.

15న శివయ్యకు పాలాభిషేకం

సనత్‌నగర్(గాజువాక), న్యూస్‌టుడే: సనత్‌నగర్‌లోని ఉమామహేశ్వరస్వామి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో ఈనెల 15న మహా శివరాత్రి సందర్భంగా శివయ్యకు 2226 లీటర్ల ఆవుపాలతో మహాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పూజ్యం బంగారుశర్మ, పూజ్యం విష్ణుశర్మ, బి.తిరుపతిరావు తెలిపారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ కరపత్రాలను విడుదల చేశారు. ఆరోజు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయనున్నారు.

నేడు శ్రీ నూకాంబిక ఆలయ వార్షికోత్సవం

అలంకరణలో అమ్మవారు

మల్కాపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీ కాలనీలో వెలసిన గ్రామదేవత శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ 19వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త, వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెల్లవారుజాము నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించనున్నామన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపర్చడంలో అలసత్వం వద్దు

సింధియా, న్యూస్‌టుడే : పారిశుద్ధ్యం విషయంలో అలసత్వం తగదని జీవీఎంసీ పశ్చిమ జోన్ కమిషనర్ హైమావతి అన్నారు. మంగళవారం ఉదయం 58, 60వ వార్డుల్లో ఆమె పలు ప్రాంతాల్లో పర్యటించి పలు విభాగాల సిబ్బందికి సూచనలు చేశారు. శ్రీహరిపురం అన్న క్యాంటీనును సందర్శించారు. అక్కడి వాతావరణం గమనించారు. శానిటరీ సూపర్‌వైజర్ వెంకటేశ్వరరావు, మలేరియా విభాగం ఏడు వార్డుల అధికారి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

అన్నక్యాంటీనును పరిశీలిస్తున్న పశ్చిమ జోన్ కమిషనర్ హైమావతి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కణితిరోడ్డు(గాజువాక), న్యూస్‌టుడే : గాజువాక 66వ వార్డులో రూ.3.50 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. వార్డు కార్పొరేటర్ ఎండీ ఇమ్రాన్, వార్డు అధ్యక్షుడు గోమడ వాసు, మాజీ కార్పొరేటర్ మహ్మద్ రఫీ, జనసేన నాయకులు గంధం వెంకటరావు, కార్యదర్శి ఎండీ ముర్తుజా, పలువురు వార్డు నాయకులు పాల్గొన్నారు.

షిప్‌యార్డు సమస్యలపై సిటూ నిరసన

సింధియా, న్యూస్‌టుడే: హిందుస్థాన్ షిప్‌యార్డులో నెలకొన్న కార్మిక సమస్యలపై సంస్థ సిటూ కార్యకర్తలు మంగళవారం గేటు వద్ద నిరసన వ్యక్తం చేశారు. సిటూ కార్మిక సంఘ నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ సంస్థకు నాలుగు ఎల్‌పీడీ ఆర్డర్లను నామినేషన్ పద్ధతిలో ఇవ్వాలని కోరారు. పదోన్నతుల విధానం తక్షణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 12న జరగనున్న జాతీయ కార్మిక సమ్మెలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. నిరసనలో షిప్‌యార్డు సిటూ కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్ధరాత్రి... అరకు రహదారిపై...

అరకు రహదారిపై కొత్తవలస మండలం దేశపాత్రుని పాలెం వద్ద మంగళవారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో రెండు లారీలు ఢీకొన్నాయి. వీటిలో బొగ్గు రవాణా లారీ రోడ్డు పక్కకు దూసుకుపోయింది. అక్కడి తుప్పల్లో ఇరుక్కుపోయింది. ఈ ఘటనలో కంటైనర్ లారీ డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

–ఈనాడు, విశాఖపట్నం

ఘటనా స్థలంలో పరిశీలిస్తున్న పోలీసులు

లీకులు అరికట్టండి

దర్పణం

శ్రామికనగర్(గాజువాక), న్యూస్‌టుడే: గాజువాక 72వ వార్డు కుంచమాంబకాలనీలో రోడ్డునెంబర్-4లో భూగర్భ తాగునీటి పైపులైను పగిలి గతవారం రోజులుగా నీరంతా కాలువ పాలవుతున్నా జీవీఎంసీ నీటిసరఫరా సిబ్బంది పట్టించుకోవడం లేదు. పంపు ఆపరేటర్లు ఉదయం కుళాయిల వాల్వులు విప్పే సరికి పగిలిన లైను నుంచి నీరు ఉబికి నేరుగా కాలువలోకి చేరుతోంది. అసలే నీటి పొదుపు చెబుతున్న అధికారులు కళ్లెదుట వృథాగా పోతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని నివాసితులు ఆరోపిస్తున్నారు. దీంతో దిగువ ప్రాంతాలకు బొటాబొటిగా నీటి సరఫరా జరుగుతోంది.

లీకవుతున్న నీరు

ఆఖరి మజిలీలోనూ అవస్థలే..

అధ్వానంగా శ్మశానవాటిక

ఫోకస్

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాజువాక 65వ వార్డు బాపూజీకాలనీ శ్మశానవాటికలో అడుగడుగునా అసౌకర్యాలు పీడిస్తున్నాయి. ఎగువ నుంచి వచ్చే మురుగునీరు, అపరిశుభ్రత, మొరాయించే గొట్టపుబావి, వెలగని వీధి దీపాలు నరకం చూపిస్తున్నాయి. పదేళ్లక్రితం జీవీఎంసీ నిధుల నుంచి శ్మశానాన్ని అభివృద్ధి చేసినా నిర్వహణ చూసేవారు లేక వ్యర్థాలతో అధ్వానంగా తయారైంది. పలుమార్లు అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చెట్టుపోయే.. కుండీ వచ్చే..

కూర్మన్నపాలెం(దువ్వాడ), న్యూస్‌టుడే: దువ్వాడ రైల్వేస్టేషన్ మొదటి ప్లాట్‌ఫాంపై పెద్ద వృక్షం ఉండేది. దాన్ని రైల్వే అధికారులు తొలగించారు. దీనిపై ప్రయాణికుల నుంచి విమర్శలు రావడంతో ఆ చెట్టు తొలగించిన ప్రాంతం చుట్టూ రెయిలింగ్ ఏర్పాటు చేసి కుండీల్లో మొక్కలు పెంచుతున్నారు. ఆ చెట్టుకు ఈ కుండీలు ఎలా ప్రత్యామ్నాయం అవుతాయని ప్రశ్నిస్తున్నారు.

దువ్వాడ మొదటి ప్లాట్‌ఫాంపై చెట్టును తొలగించిన స్థలంలో ఏర్పాటు చేసిన మొక్కల కుండీలు

సిగ్నల్ దీపం.. అలంకారప్రాయం

మల్కాపురం, న్యూస్‌టుడే: చాలాచోట్ల సిగ్నల్‌లైట్లు అలంకారప్రాయంగా మారుతున్నాయి. వీటిని అక్కడున్న ట్రాఫిక్ వ్యవస్థను గాడిలోపెట్టేందుకు ఏర్పాటు చేయగా.. అసలు ఉపయోగించటం మానేశారు. పనిచేయనప్పుడు ఎందుకు పెట్టారనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయటమో, లేదా తొలగించటమో చేయాలి. షిప్‌యార్డు నుంచి మల్కాపురం వైపుగా వెళ్లే రహదారిలో అలంకారప్రాయంగా ఉన్న సిగ్నల్‌లైట్ చూడవచ్చు.

షిప్‌యార్డు నుంచి మల్కాపురం వైపుగా వెళ్లే రహదారిలో అలంకార ప్రాయంగా సిగ్నల్ దీపం

కనీస పింఛను అమలు చేయాలి

కరాస, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైన ఈపీఎఫ్-95 ప్రకారం కనీస పింఛను అమలు చేయాలని ఆల్ ఇండియా యునైటెడ్ యాక్షన్ కమిటీ ఆఫ్ ఈపీఎఫ్-95 పెన్షనర్స్ ఆర్గనైజేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం 52వ వార్డు, మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో ఉన్న విశాఖ ప్రాంతీయ భవిష్యనిధి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రైలు ప్రయాణాల్లో రాయితీ, భార్యభర్తలకు వైద్యసదుపాయం, అధిక పింఛను వంటి వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల జిల్లా సంఘం అధ్యక్షుడు గోపాలకృష్ణ, కుమార మంగళం, కనకేశ్వరరావు, అప్పలరాజు, కె.సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న విశ్రాంత యూనియన్ నాయకులు

క్వార్టర్ ఫైనల్స్‌కు ఏవీఎన్, బుల్లయ్య కళాశాలల జట్లు

ఏయూ ప్రాంగణం: ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు క్వార్టర్ ఫైనల్స్ దశకు చేరుకున్నాయి. మంగళవారం పూల్ బీలో మిసెస్ ఏవీఎన్ కళాశాల, సాంకేతిక విద్యా పరిషత్‌కు మధ్య జరిగిన మ్యాచ్‌లో సాంకేతిక విద్యా పరిషత్ జట్టుపై ఏవీఎన్ కళాశాల జట్టు విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో వి.ఎస్.కృష్ణా కళాశాల జట్టుపై డాక్టర్ బుల్లయ్య కళాశాల జట్టు గెలుపొందింది. జీవీపీ ఇంజినీరింగ్ కళాశాల, బుల్లయ్య కళాశాల మధ్య జరిగిన మరో పోటీలో బుల్లయ్య కళాశాల విజయం సాధించింది. బుధవారం ఏవీఎన్, బుల్లయ్య కళాశాల జట్ల మధ్య క్వార్టర్ ఫైనల్స్ పోటీలు జరగనున్నాయి.

సమ్మెతో కార్మిక హక్కులకు రక్షణ

సింధియా, న్యూస్‌టుడే: దేశవ్యాప్త కార్మిక సమ్మెతో జాతీయ స్థాయిలో కార్మిక హక్కులకు రక్షణ కలగనుందని అఖిలపక్ష కార్మిక సంఘ (సిటూ) నాయకులు కేఎం శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సాయంత్రం హిందుస్థాన్ జింక్ గేటు వద్ద గాజువాక, పారిశ్రామిక ప్రాంత అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశంలో ఆయన ప్రసంగించారు. దేశవ్యాప్త సమ్మె విజయవంతానికి అందరూ కృషిచేయాలన్నారు. అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు ఎం.జగ్గునాయుడు, బూసి వెంకటరావు, నాగభూషణం, సత్యాంజనేయ, అనిల్, రాంబాబు, లక్ష్మణమూర్తి, దొడ్డి రమేష్, ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం, న్యూస్‌టుడే : కేంద్రం ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించేలా ఇటీవల ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ విధానాన్ని రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాండ్రేగుల సత్యాంజనేయ డిమాండ్ చేశారు. జీవీఎంసీ 40వ వార్డు గాంధీగ్రాం వాల్‌చంద్ హీరాచంద్ కూడలి నుంచి జింక్ గేటు వరకు అఖిలపక్షాల యూనియన్ నాయకులు, కార్మికులతో కలిసి మంగళవారం సాయంత్రం భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగవిల్లి నాగభూషణం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జగ్గునాయుడు, గుడాల రాంబాబు, లక్ష్మణమూర్తి, అనిల్, పైడిరాజు, గండి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు కేఎం శ్రీనివాసరావు

అఖిలపక్ష యూనియన్ నాయకుల బైక్ ర్యాలీ

న్యాయవాదుల ఎన్నికల ప్రచారం

గాజువాక, న్యూస్‌టుడే: ఈనెల 13న జరగనున్న రాష్ట్ర న్యాయవాదుల సంఘం ఎన్నికలను పురస్కరించుకుని గాజువాక కోర్టు కాంప్లెక్సువద్ద మంగళవారం బరిలో దిగిన అభ్యర్థులు ప్రచారం చేపట్టారు. న్యాయవాద సభ్యులను కలిసి ఓట్లను అడిగారు. ఈ ఎన్నికల్లో గాజువాక నుంచి 200 మంది న్యాయవాదులు ఓటుహక్కు వినియోగించుకుంటారు. ప్రధాన ఎన్నికల అధికారిగా ఎం.పార్వతీశం వ్యవహరిస్తారు. బార్ అధ్యక్ష కార్యదర్శులు వేదమణి, చిరంజీవిల పర్యవేక్షణలో ఆరోజు ఎన్నికలు జరుగుతాయని బార్ సభ్యులు తెలిపారు.

(c) eenadu

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

కూ.. చుక్‌చుక్‌.. కాస్త సేదదీరండి

విజయనగరం స్టేషన్‌లో అత్యాధునిక సేవలు

రైలు బండి కాస్త ఆలస్యమైతే ప్రయాణికులు అల్లాడిపోతారు.. స్టేషన్ ప్రాంగణంలో ఉండలేక ఇబ్బందికి గురవుతారు.. పిల్లలు, వృద్ధులుంటే కష్టాలు మరింత తీవ్రమవుతాయి.. ఈ పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు అధికారులు ఇప్పటికే విజయనగరం రైల్వేస్టేషన్‌లో విశ్రాంత గదులను ఏర్పాటు చేశారు.. తాజాగా వాటిని మరింత మెరుగుపరిచారు. రిటైనింగ్ రూమ్స్, డార్మిటరీ సేవలను ప్రారంభించారు. సీసీ కెమెరాల భద్రతతో పాటు సిబ్బందితో నిత్యం పర్యవేక్షణ సైతం ఉంటుంది.

విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లు

స్టార్ హోటళ్లకు మించి..

స్టార్ హోటళ్లను తలదన్నేలా గదుల్లో సౌకర్యాలను కల్పించారు. విలాసవంతంగా ఉండేలా సూట్ రూమ్స్, డీలక్స్ గదులు, డార్మిటరీ(సింగిల్ బెడ్)లను తీర్చిదిద్దారు. ఇవన్నీ ఒకటో నంబరు ప్లాట్‌ఫారంపై ఉన్నాయి.

- కుటుంబంతో వచ్చే వారి కోసం ప్రత్యేకంగా ఏసీ గదులున్నాయి. నాన్ ఏసీ సౌలభ్యాన్నీ సద్వినియోగం చేసుకోవచ్చు.
- టీవీ, కుర్చీలు, సైడ్ టేబుల్స్, వేడినీరు.. తదితరాలు అదనం. లాకర్ సౌకర్యం, ప్రతి మంచం వద్ద ఛార్జింగ్ పాయింట్లు పెట్టారు.
- ఏదైనా కావాలన్నా.. ఫిర్యాదు చేయాలనుకున్నా పక్కనే ఫోన్లు ఉంటాయి.
- మూడు గంటల నుంచి సుమారు రెండు రోజుల వరకు బుకింగ్ చేసుకోవచ్చు.

వారికెంతో ఉపయోగం..

విజయనగరం రైల్వే స్టేషన్ నుంచి నిత్యం 20 వేల మంది వరకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో రాయగడ, విశాఖ, హౌరా మార్గాల్లో వెళ్లే రైళ్లు ఆలస్యమైతే.. వీటిని సద్వినియోగం చేసుకోవచ్చు. ముందుగానే వచ్చి విశ్రాంతి సైతం తీసుకోవచ్చు. అర్ధరాత్రి దిగితే అక్కడే ఉండిపోవచ్చు. ప్రైవేటు లాడ్జీల కన్నా తక్కువ ధరలకే గదులు అందుబాటులో ఉంచినట్లు స్టేషన్ ప్రబంధకుడు ఎస్‌వీబీ.రావు తెలిపారు. అరకు, మన్యంలోని ఇతర పర్యాటక ప్రాంతాలకు వెళ్లేవారు ఎక్కువగా సందర్శిస్తున్నారని వెల్లడించారు.

గంటల వారీగా ఛార్జీలు ఇలా..(రూ.లలో)

గది రకం	పడకల సంఖ్య	3	6	9	12	24	48
సూట్	డబుల్ కాట్	800	1,050	1,400	1,850	2,250	3,500
డీలక్స్	డబుల్ కాట్	550	750	1,000	1,200	1,800	3,000
డార్మిటరీ	సింగిల్ బెడ్	300	400	500	600	900	1,400

పీఎన్ఆర్ ఉంటే..

ప్రయాణికులు గదుల కోసం గంటల తరబడి స్టేషన్‌లో వేచి చూడాల్సిన అవసరం లేకుండా ఐఆర్‌సీటీసీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునే వెసులుబాటును కల్పించారు. రిజర్వేషన్ టిక్కెట్(పీఎన్ఆర్ నంబరు) ఉన్న ప్రతిఒక్కరూ వినియోగించుకోవచ్చు.

డీలక్స్ గదిలో పడక

ప్రాజెక్టుల భూసేకరణకు ప్రాధాన్యం

విజయనగరం అర్బన్: జిల్లాలో వివిధ ప్రాజెక్టుల భూసేకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి మంగళవారం అధికారులతో ఆన్‌లైన్‌లో సమీక్షించారు. ఉద్యాన మిషన్‌తో జిల్లా వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు వస్తాయని పేర్కొన్నారు. పట్టణాల్లో కూరగాయల విక్రయకేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. గృహనిర్మాణాల్లో ప్రగతి లేమిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. లబ్ధిదారులు నిర్మాణాలకు ముందుకొచ్చేలా చూడాలన్నారు. ఇంజినీరింగ్ అధికారులు బాధ్యత వహించాలని, క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు.

ఈనాడు, పార్వతీపురం మన్యం

అధ్యక్షా.. ఇదీ మా సమస్య

● నేటి నుంచి శాసనసభ సమావేశాలు

రాష్ట్ర శాసనసభ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు, తొమ్మిది మంది ఎమ్మెల్యేలు అమరావతికి వెళ్లారు. ఈ నేపథ్యంలో సభలో సమస్యలపై చర్చించాలని ప్రజలు కోరుతున్నారు. గళం వినిపించి, నిధులు రాబట్టాలని కోరుతున్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి అడుగులు పడే విధంగా చూడాలని విన్నవిస్తున్నారు.

నిధులొస్తేనే నీళ్లు

సాగునీటి ప్రాజెక్టులకు గత ప్రభుత్వ హయాంలో నిధులు విడుదల చేయలేదు. వెంగళరాయ కుడి ప్రధాన కాలువ పనులకు రూ.25 కోట్లు, తోటపల్లి ప్రాజెక్టు అభివృద్ధికి రూ.150 కోట్లు అత్యవసరం. గజపతినగరం బ్రాంచి కాలువ విస్తరణ మధ్యలో ఆగిపోయింది. 219.31 ఎకరాల సేకరణకు రూ.137.80 కోట్లు కావాలి. ఇలా మొత్తం ప్రాజెక్టులకు రూ.1,500 కోట్లు అవసరం.

తారకరామ.. ఈసారైనా తేలేనా

నాలుగు మండలాల్లో వేలాది ఎకరాలకు సాగునీరు, విజయనగరం జిల్లా కేంద్రం, త్వరలో అందుబాటులోకి రానున్న భోగాపురం విమానాశ్రయానికి తాగునీరు అందించేందుకు తారకరామ తీర్థసాగర్ కీలకం. గత బడ్జెట్‌లో కేటాయింపులు అంతంతమాత్రమే. దీనిపై చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు, నెల్లిమర్ల, విజయనగరం ఎమ్మెల్యేలు లోకం నాగమాధవి, అదితి గజపతిరాజు చర్చించాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాజెక్ట్ పూర్తికి సుమారు రూ.850 కోట్లు అవసరమని ఇంజినీరింగ్ అధికారులు పేర్కొన్నారు.

సగంలో నిలిచిన తారకరామ ప్రాజెక్టు ప్రధాన కాలువ తవ్వకం

విమానం ఎగిరేలోగా..

భోగాపురం విమానాశ్రయంలో కల్పించాల్సిన వసతులు, ఇతర నిర్మాణాలు, అనుసంధాన రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూముల సేకరణ, చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలో భవిష్యత్తులో వివిధ పరిశ్రమలు నెలకొల్పితే విమానాశ్రయానికి వీలైనంత త్వరగా చేరుకునేలా లింక్ రోడ్ల నిర్మాణ ప్రతిపాదనపై కూడా ప్రస్తావించాల్సిందే.

ఇవీ కావాలి..

- మన్యం జిల్లా ఏర్పాటై నాలుగేళ్లు అవుతోంది. కలెక్టరేట్ భవనాలకు స్థలం గుర్తింపు తప్పా అడుగు ముందుకు పడలేదు. ఐటీడీఏ భవనాల్లో నడుస్తోంది. నూతన కలెక్టరేట్ సహా చీపురుపల్లిలో పోలీసు సబ్ డివిజన్ కార్యాలయాలకు భవనాలు అవసరం.
- రెండు జిల్లాల్లో మంజూరైన సుమారు లక్ష ఇళ్లలో ఇప్పటి వరకు 60 శాతం పూర్తయ్యాయి. కాలనీల్లో మౌలిక వసతులు లేక పనులు ముందుకు కదలడం లేదు. దీనిపై కదలిక తేవాల్సి ఉంది.
- అర్ధాంతరంగా నిలిచిపోయిన ప్రభుత్వ భవనాలకు రూ.150 కోట్లు అవసరం.

కొత్తవలసలో ఈ రైళ్లకు హాల్ట్ ఇవ్వండి..

కొత్తవలస/వేపాడ, న్యూస్‌టుడే: కొత్తవలస రైల్వేస్టేషన్‌లో మూడు ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ కల్పించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు విశాఖ ఎంపీ శ్రీభరత్ మంగళవారం దిల్లీలో వినతిపత్రం అందజేశారు. శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అభ్యర్థన మేరకు ప్రశాంతి, రాయగడ, విశాఖ ఎక్స్‌ప్రెస్‌లకు హాల్ట్ కల్పించాలని కోరారు.

విద్యుత్తు సేవలపై 23 వరకు అవగాహన

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఏపీఈపీడీసీఎల్ విజయనగరం సర్కిల్ ఆధ్వర్యంలో ఈనెల 23వరకు స్మార్ట్ మీటర్స్ పక్వాడా కింద అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్ఈ ఎం.లక్ష్మణరావు తెలిపారు. ఆధునిక సాంకేతికత, విద్యుత్తు వినియోగం, పొదుపు, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు, మొబైల్ యాప్,చెల్లింపులు తదితర అంశాలపై సిబ్బంది సూచనలు చేస్తారన్నారు. గ్రామ, పట్టణ స్థాయిల్లో ప్రత్యేక సదస్సులు పెడతామన్నారు.

శ్రమిస్తే.. భవిత బంగారం

గరివిడి ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులను ప్రశ్నలు అడుగుతున్న కలెక్టర్

గరివిడి, న్యూస్‌టుడే: 'విద్యార్థులూ.. ఎలా చదువుతున్నారు. ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయా.. పాఠాలు అర్థమవుతున్నాయా.. మీకు ఏ సబ్జెక్ట్‌లో సందేహాలున్నాయి.. అన్నీ నివృత్తి చేసుకుని వంద శాతం ఫలితాలు సాధించాలి.' అని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం గరివిడి జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. తహసీల్దారు బంగార్రాజు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

భద్రత.. బహు జాగ్రత్త

ఏర్పాట్లపై సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన పుణ్యగిరి మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. మంగళవారం కొండపై జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయాలని పోలీసులకు సూచించారు. మహాశివరాత్రి రోజున ఈ జాతరకు లక్షన్నర మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. వాహనాల పార్కింగుకు ప్రత్యేకంగా స్థలాలను కేటాయించామన్నారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

గనుల్లో గద్దలు.. ఎత్తుకెళ్తున్నాయ్ ఖనిజాలు

చెలరేగుతున్న అక్రమార్కులు

రాజాం మండలం గార్రాజు చీపురుపల్లి వద్ద అక్రమ తవ్వకాలు

న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

అక్రమార్కులకు అడ్డులేకుండా పోతోంది. ప్రకృతి వనరులను కొల్లగొడుతున్నా.. ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతున్నా.. పట్టించుకునే నాథుడే లేడు. మట్టి, ఇసుక, మాంగనీస్ కాదేదీ అక్రమ రవాణాకు అనర్హం అన్నట్లు చెలరేగిపోతున్నారు. రాజాం మండలం గార్రాజు చీపురుపల్లి పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ, రైతుల జీడి తోటల్లో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా మాంగనీస్ నిక్షేపాలను కొల్లగొడుతున్నారు. రూ.లక్షలు విలువైన సరకు తరలిపోతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు.

మైనింగ్‌కు గుర్తించిన భూముల్లోనే..

గార్రాజు చీపురుపల్లి పంచాయతీ పరిధిలోని మాంగనీస్ ఖనిజ తవ్వకాలకు అనుకూలంగా ఉన్న ప్రదేశాలను గతంలో అధికారులు గుర్తించారు. నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపించారు. ఇక్కడ 181.215 ఎకరాలు పట్టాదారు భూములు, 154.365 ఎకరాలు ప్రభుత్వ భూముల్లో మాంగనీస్ ఖనిజాలు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 335.58 ఎకరాలు తవ్వకాలకు అనుమతుల కోసం గతంలో టెండర్లకు ప్రతిపాదనలు పంపించారు. ఈ టెండర్లు ఇంకా ఖరారు కాలేదు. ఇంతలోనే కొంతమంది ఖనిజాలను ఇష్టానుసారంగా తవ్వి అక్రమంగా తరలిస్తున్నారు.

రాత్రి వేళల్లో దందా..

రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా పెద్ద పెద్ద యంత్రాలతో ఇష్టానుసారంగా తవ్వుతున్నారు. దానికి సమీపంలోని వేరే ప్రాంతానికి తరలించి, పగటి పూట కూలీలను పెట్టి మాంగనీస్ రాళ్లను వేరుచేస్తున్నారు. దానిని లారీల్లో లోడు చేసి ఫెర్రో పరిశ్రమలకు తరలించేస్తున్నారు. ఇంత భారీగా అక్రమ రవాణా జరుగుతున్నా.. రెవెన్యూ, గనుల శాఖ అధికారుల్లో చలనం లేదు. ఎప్పుడో పండగకు వచ్చే చుట్టంలా తనిఖీలు నిర్వహించడం, తర్వాత వదిలేయడం పరిపాటిగా మారింది.

మాంగనీస్ రాళ్లను వేరు చేస్తున్న కూలీలు

కేసులు పెడతాం..: మాంగనీస్ తవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలిస్తాం. సంబంధిత వ్యక్తులు ఎంతటివారైనా సరే కేసులు నమోదు చేస్తాం. ఇప్పటికే అధికారులను అప్రమత్తం చేశాం. - సూర్యచంద్రరావు, డిప్యూటి డైరెక్టర్ మైనింగ్, విజయనగరం

న్యూస్‌టుడే, గంట్యాడ, గంట్యాడ గ్రామీణం

దిగులుపడకు ఛాంపియన్.. నువ్వు మళ్లీ గెలుస్తావ్

సైనికురాలిగా దేశసేవ చేయాలి.. కల సాకారానికి క్రీడను ఆయుధంగా మలచుకుంది ఆమె. అందుకు తగ్గట్టుగా ఉద్యోగ ప్రయత్నంలో త్రుటిలో అవకాశం చేజారినా నిరాశ చెందలేదు. ప్రతి అడుగు ఆత్మవిశ్వాసంతో వేస్తున్న ఆమెను ఒక్క ప్రమాదం ముందడుగు వేయకుండా ఆపేసింది. ఆశలను చిదిమేసింది.

అద్భుత విజయం

గంట్యాడ మండలం మురపాక గ్రామానికి చెందిన వర్రి హేమలత ఇంటర్ చదువుతుండగానే రెజ్లింగ్(కుస్తీ)పై ఆసక్తి పెంచుకున్నారు. రెండేళ్లపాటు కఠోర సాధన చేసి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో ఇప్పటికి ఎనిమిది టోర్నమెంట్లలో పాల్గొని మెరుగైన ప్రదర్శన ఇచ్చారు.

పతకంతో హేమలత(పాతచిత్రం)

బలమైన నీ సంకల్పాన్ని ఇవేవీ అడ్డుకోలేవ్ ఛాంపియన్.. శ్రమిస్తావ్.. ఎప్పటికైనా సాధిస్తావ్..

అంతులేని వేదన

ఈ నెల 6న బ్యాంకు ఉద్యోగానికి దరఖాస్తు చేసేందుకు ఆమె విజయనగరం వెళ్లారు. బంధువుల కోసం ఎదురు చూస్తుండగా రోడ్డుపై అతివేగంతో ఓ కారు ఆమె పైకి దూసుకొచ్చింది. కుడి కాలు పైనుంచి వాహన చక్రం వెళ్లిపోయింది. కళ్లలో నీళ్లు తప్ప.. కాలిలో చలనం లేదు. ఆసుపత్రిలో చేరిన ఆమె కుడి కాలు పూర్తిగా తొలగించాల్సి రావడంతో తన కలలు, ఆశయాలు కల్లలై.. కన్నీటితో కుమిలిపోయారు. కాలికి తీవ్ర రక్తస్రావం కావడంతో మరిన్ని శస్త్రచికిత్సలు అవసరమని వైద్యులు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబం ఉండిపోయింది.

సర్కారు ఆదుకుంటే సాంత్వన

హేమలతకు మేనమామ (సత్యనారాయణ)తో వివాహం జరిగింది. వీరికి రెండేళ్ల పాప. భర్త ప్రోత్సాహంతో క్రీడా పోటీల్లో రాణించారు. ఇటీవలే బీఎస్ఎఫ్ ఉద్యోగం చేరువలోకి వచ్చి చేజారిపోయింది. ఏడాదిలోపు ఉద్యోగం సాధిస్తానని భర్తకు మాటిచ్చిన ఆమె.. సంకల్ప సాధన దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో ఒక్క ప్రమాదం జీవితాన్ని తారుమారు చేసింది. ఆమె ప్రతిభను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని, కష్టం వేళ తోడ్పాటు అందించాలని కుటుంబీకులు, గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యార్థీ.. విజయం సాధించేయ్..

న్యూస్‌టుడే- గరివిడి, గుర్ల

సీజనల్ వసతిగృహాల్లో చదువులు ప్రారంభం

పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. విద్యార్థులకు ప్రత్యేక (సీజనల్) వసతి గృహాలను ప్రారంభించింది. జిల్లాలో ఆరు కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఇప్పటికే వందరోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. ప్రత్యేక తరగతులు, రోజువారీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అందులో వచ్చిన మార్కుల ఆధారంగా సామర్థ్యాలను గణించి, వారిని ఏ, బీ, సీ, డీ గ్రేడులుగా విభజించి పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు.

- జిల్లాలో పది పరీక్షలు రాయనున్న విద్యార్థులు: 22,959 మంది
- ప్రభుత్వ పాఠశాలల బాలలు: 16,143
- పూర్తిగా వెనుకబడిన వారు: 430
- ప్రత్యేక వసతి గృహాలు: చీపురుపల్లి, వియ్యంపేట, నెల్లిమర్ల డైట్, గజపతినగరం, బాడంగి, లోగిశ

బాలికలు కేజీబీవీలకు, బాలురు వసతి గృహాలకు

జిల్లాలో పదో తరగతిలో వెనకబడిన విద్యార్థులు 430 మంది వరకు ఉన్నట్లు విద్యాశాఖ గుర్తించింది. వీరిలో బాలికలను ఆయా ప్రాంతాల్లోని కేజీబీవీలు, బాలురులను ప్రత్యేక వసతి గృహాలకు తరలించారు. అక్కడే భోజన, వసతి కల్పిస్తున్నారు. ఇక్కడ ప్రతి సబ్జెక్టు బోధనకు ఒక ఉపాధ్యాయుడిని నియమించారు. రాత్రి వేళల్లో దగ్గరుండి చదివించడానికి ట్యూటర్లను ఏర్పాటు చేశారు. వెనుకబడిన విద్యార్థులందరినీ పరీక్షల్లో ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దడానికి నెల రోజుల పాటు ప్రత్యేక బోధన, శిక్షణ ఇవ్వనున్నారు.

ప్రత్యేక దృష్టి పెట్టాం..: పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధన కోసం వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. వారి కోసం ప్రత్యేకంగా సీజనల్ వసతి గృహాలను ఏర్పాటు చేసి, పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నాం. వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేస్తున్నాం. - మాణిక్యం నాయుడు, డీఈవో

గెలిచేశాం గురూ..

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలోని సంతపేట గ్రామంలో దుర్గమాంబ తీర్థ మహోత్సవం రెండో రోజు మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు ఉత్సాహంగా సాగాయి. లక్కవరం, కేఎల్‌బీ పట్నం, వల్లంపూడి ఎడ్లు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి.



'పవిత్రతను దెబ్బతీసేందుకే కల్తీ నెయ్యి'

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: తిరుమల పవిత్రతను, హిందువుల మనోభావాలను దెబ్బతీసేందుకే లడ్డూ ప్రసాదంలో వైకాపా నాయకులు కల్తీ నెయ్యిని వినియోగించారని జనసేన నాయకులు, డీసీఎంఎస్ మాజీ ఛైర్‌పర్సన్ ఎ.భావన, విక్రమ్ ఆరోపించారు. విజయనగరం నుంచి రామతీర్థం దేవస్థానం వరకు మంగళవారం బైక్ ర్యాలీని నిర్వహించారు. కల్తీ నెయ్యి అపచారంపై స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో విజయనగరం నియోజకవర్గ జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రూ.33 లక్షలిస్తే.. రూ.50 లక్షలు
జమ చేస్తామని మోసం

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మీరు రూ.33 లక్షలు ఇస్తే మీ బ్యాంకు ఖాతాలో రూ.50లక్షలు జమ చేస్తామని మోసగించిన ఘటన కడప జిల్లా ప్రొద్దుటూరులో జరిగింది. ఈ కేసులో ఏడాది తర్వాత నిందితులను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ప్రొద్దుటూరు ఏఎస్పీ విలేకర్లకు కేసు వివరాలు వెల్లడించారు. గోకుల్‌నగర్‌కు చెందిన ఆదిమూలం గంగాప్రసాద్‌కు రూ.33 లక్షలు ఇస్తే రూ.50 లక్షలు ఇస్తామని చెప్పడంతో ఆశతో ఆతను నగదు బ్యాగును వారి వద్దకు తీసుకెళ్లారు. సొమ్ము తీసుకున్నవారు ఆయన ఖాతాలో రూ.50 లక్షలు వేయకపోవడంతో మరలాను ప్రశ్నించారు. మీ డబ్బు మీరు తీసుకెళ్లండంటూ ముందుగా సమ్మెల్ల పథకం ప్రకారం ముందుగానే సూట్‌కేసులోని కింది వరుసలో తెల్లటి పేపర్లలో నింపిన అదే రంగు కలిగిన మరో బ్యాగును ఆతనికిచ్చి వెళ్లిపోయారు. బాధితుడు ఇంటికెళ్లి చూసేసరికి తెల్లటి పేపర్లు ఉండటంతో మోసపోయానని గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. దీనిపై గత దాది జనవరి 7న కేసు నమోదు చేశారు.

రూ.8.50 లక్షలు స్వాధీనం: నిందితులు ప్రొద్దుటూరు పట్టణంలో తిరుగుతున్న పులివెందుల మండలం రంగాపురానికి చెందిన కె.గంగు ఉల్లు, బెంగళూరులోని హొసనమరుఖల్లికి చెందిన పఠాన్ సత్తార్ అలియాస్ బాషా, విజయనగరం జిల్లా రాజాం మండలానికి చెందిన అంకం నాగేష్, హైదరాబాదు నగరం దిల్‌సుఖ్‌నగర్‌లోని శాలివాహన ప్రాంతానికి చెందిన గోపాల్‌రెడ్డి, నెల్లూరు జిల్లా అల్లూరు మండలానికి చెందిన తిరుపతి పెంచలయ్యలను అరెస్టు చేసి.. వారి నుంచి రూ.8.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ వివరించారు.

'బోద'ను తరిమికొడదాం
కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

గుర్ల, న్యూస్‌టుడే: జిల్లాలో బోదవ్యాధిని పూర్తిగా నివారించేందుకు ప్రతి ఒక్కరూ డీఈసీ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి అన్నారు. పాలవలస ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం డీఈసీ మాత్రలు వేయించారు. దోమల వల్లే బోదవ్యాధి వస్తుందని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గుర్ల మండలంలో ఎక్కువగా ఫైలేరియా కేసులు నమోదు కావడంతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో జీవనరాణి, ఎంపీపీ ప్రమీల, ఎంపీడీవో ప్రదీప్‌కుమార్, ఎంఈవో భానుప్రకాశ్, ఉప తహసీల్దారు నారాయణమ్మ, వైద్యాధికారి శ్రీధర్, సర్పంచి రాము పాల్గొన్నారు.

పిల్లలతో మాత్రలు మింగిస్తున్న కలెక్టరు

నైపుణ్యముంటేనే లైసెన్స్

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే

త్వరలో సెన్సార్ బోర్డులతో డ్రైవింగ్ పరీక్షలు

సిఫార్సులు, మాన్యువల్ విధానాలకు చెల్లు

వాహన డ్రైవింగ్ లైసెన్సుల జారీలో చాలానే అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. నడపడం రాకుండానే ఏజెంట్ల ద్వారా కొంత ముట్టజెబుతూ లైసెన్స్ తీసుకుంటున్నారు. దీనివల్ల ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. దీనికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. ఆర్టీవో కార్యాలయాల వద్ద ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్‌లను, సెన్సార్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. ఇవి అందుబాటులోకి వస్తే అక్రమాలకు చెక్ పడనుంది.

డ్రైవింగ్ పరీక్షకు హాజరైన అభ్యర్థులు

ప్రధాన నగరాల్లో..

రాష్ట్రంలో ఇప్పటికే ప్రధాన నగరాల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో విజయనగరం ఒకటి. జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయం వద్ద త్వరలో ఈ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఎటువంటి సిఫార్సులు లేకుండా.. నేరుగా ట్రాక్‌పై డ్రైవింగ్ చేయాల్సి ఉంటుంది. బాగా నడపుతున్నారా? నిబంధనలు పాటిస్తున్నారా? తదితర అంశాలను పరిశీ మేజిక్ ట్రాక్ పసిగడుతుంది. తప్పులుంటే లైసెన్స్ మంజూరు కాదు. ఎటువంటి సిఫార్సులు, మాన్యువల్ విధానాలు చెల్లవు.

రోజుకు 60కు పైగా..

జిల్లాలో రెండు, మూడు, నాలుగు చక్రాల వాహనదారులు ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ తుది పరీక్ష కోసం ఆర్టీవో కార్యాలయానికి రోజుకు 50 నుంచి 90 మంది వరకు వస్తుంటారు. ఎల్ఎల్ఆర్ విభాగంలో ఉన్న వారికి మొదటగా రహదారిపై ఏ విధంగా నడపాలేదనాపై అవగాహన పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఇందులో ఉత్తీర్ణత అయితేనే ఎల్ఎల్ఆర్ వస్తుంది. అక్కడికి నెల రోజుల తర్వాత ఫైనల్ పరీక్ష ఉంటుంది. ఇందులో వాహనం నడపాల్సి ఉంటుంది. ఇది కూడా ముందు మాన్యువల్ విధానంలో జరిగేది చేసేవారు. ఇకనుంచి మానవ ప్రమేయం లేకుండానే సెన్సార్ బోర్డుల ఆధారంగా నిర్వహిస్తారు. అన్ని పరీక్షలు సమగ్రంగా పాసైన వారికి మాత్రమే లైసెన్స్ ఇస్తున్నామని సీనియర్ ఎంవీఐ మురళీకృష్ణ, దుర్గాప్రసాద్ తెలిపారు. సిఫార్సులకు తావివ్వడం లేదన్నారు.

త్వరలో ఏర్పాటు..

రాష్ట్రంలో ఇప్పటికే పలు చోట్ల కొత్త విధానం అమల్లోకి వచ్చింది. జిల్లాలో కూడా త్వరలో ఏర్పాటు చేయనున్నాం. డ్రైవింగ్‌లో నైపుణ్యముంటేనే లైసెన్సులు జారీ చేస్తున్నాం. అక్రమాలకు తావివ్వకుండా చర్యలు చేపడుతున్నాం. - మణికుమార్, ఉప కమిషనర్, రవాణాశాఖ

నిండుకుండకు చిల్లు

- దెబ్బతిన్న మద్దువలస ప్రధాన గేట్లు
- అరకొర పనులతో అవస్థలు

ప్రధాన గేట్ల లీకుల ద్వారా వృథాగా పోతున్న నీరు

న్యూస్‌టుడే- వంగర

జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల్లో కీలకమైనది.. వేల ఎకరాలకు నీరు అందించే జలప్రదాయిని.. లక్షలాది మంది రైతులకు అండగా ఉండే వంగర మండలం మద్దువలస జలాశయం నిర్వహణకు నోచుకోవడంలేదు. ప్రధాన గేట్ల లీకులతో నీరు వృథాగా పోతున్నా.. పట్టించుకోవడంలేదు. జలాశయం వద్ద కొన్ని నెలలుగా చీకట్లు అలుముకుంటున్నాయి. గతంలో సుమారు 50 స్తంభాలు వేసి, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు. పర్యవేక్షణ లేకపోవడంతో చాలావరకు దొంగలు పట్టుకుపోయారు.

ఇదీ వాస్తవ పరిస్థితి..

విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని వంగర, రేగిడి, సంతకవిటి, జి.సిగడాం, పొందూరు మండలాల్లోని సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ జలాశయానికి 11 ప్రధాన గేట్లు ఉన్నాయి. అవి దెబ్బతిని రబ్బరు షీట్లు పాడైపోవడంతో నీరు వృథాగా నదిలోకి పోతోంది. ప్రభుత్వం 2022 సెప్టెంబరులో రూ.1.81 కోట్లు మంజూరు చేసింది. 2023 మే నెలలో గుత్తేదారు పనులు ప్రారంభించారు. 1, 2, 3, గేట్లకు మాత్రమే రబ్బరు షీట్లు వేశారు. మరమ్మతులు మొదలుపెట్టిన కొన్ని రోజులకే ఖరీఫ్ సీజన్ ప్రారంభమవడంతో పనులు మధ్యలో ఆపేశారు. దీంతో మిగిలిన 5, 6, 10, 11 గేట్లు మరమ్మతులకు నోచుకోలేదు.

బిల్లులు రాలేదు..

జలాశయంలో మిగిలిన మరమ్మతుల పనులు జాప్యం కావడంపై గుత్తేదారుడి వద్ద ప్రస్తావించగా.. రబ్బరు షీట్ల ఏర్పాటు, గేట్ల పైకి కిందకు కదిలేందుకు 30 రోప్‌లు వేశామని, గేట్లకు టర్బోల కెల్ ఏర్పాటు, యంత్రాలకు మెయింటెనెన్స్ తదితర పనులకు రూ.కోటి వెచ్చించామన్నారు. ప్రభుత్వం ఒక్క పైసా కూడా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తే.. పనులు ప్రారంభిస్తాం. జలాశయంలో నీరు ఖాళీ చెయ్యకుండా లీకులు అరికట్టేందుకు గతంలోనే 16 స్టాప్‌లాక్ గేట్లు తెచ్చి ఉంచాం. వీటిని బిగించాలంటే గ్యాంట్రీ క్రేన్ అవసరమన్నారు.

ప్రభుత్వానికి ప్రతిపాదించాం..

గ్యాంట్రీ క్రేన్ కోసం గతంలో టెండర్లు పిలిచినా.. గుత్తేదారులు రాలేదు. కొత్తగా రూ.2.50 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే గ్యాంట్రీ క్రేన్ కోసం టెండర్లు పిలుస్తాం. లీకులు అరికడతాం. విద్యుత్తు దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - అర్జున్, జలాశయం డీఈఈ

ఉపాధి పథకాన్ని నీరుగార్చొద్దు

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: దేశంలోని పేదలకు అండగా నిలిచే ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చొద్దు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం కోరారు. మంగళవారం విజయనగరం వచ్చిన ఆయన తోటపాలెంలో ఉన్న పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కొత్త చట్టంలో వేతనదారులకు అన్యాయం జరుగుతోందన్నారు. పనుల గుర్తింపు, చేపట్టడం, చెల్లింపులు.. ఇలా అన్నింటిపై పెత్తనం చెలాయించడం సరికాదన్నారు. గత పదేళ్లలో పూర్తిస్థాయిలో వేతన దినాలు అమలు చేయలేదన్నారు. నూతన విధానాన్ని పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్నామని, గ్రామస్థాయి నుంచి ఉద్యమం చేస్తామని చెప్పారు. గాంధీజీ పేరును తొలగించాల్సిన అవసరం ఏముందన్నారు. డీసీసీ అధ్యక్షుడు విద్యాసాగర్, నాయకులు ప్రభాకర్‌రావు, నడిపేన శ్రీనివాసరావు, కరీమ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేడీ శీలం

మార్చి 14న లోక్ అదాలత్

న్యాయవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న న్యాయస్థానాల పరిధిలో వచ్చేనెల 14న లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత తెలిపారు. పలు సివిల్, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను ఇరువర్గాల సమ్మతితో రాజీ చేసుకోవచ్చని చెప్పారు.

చికెన్ ధరలు

రకం	బ్యాగ్‌లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	230	240

పిలుస్తోంది.. ప్రతిభా పాఠశాల

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీ ఆధ్వర్యంలో సీతానగరం మండలం జోగింపేటలో నడుస్తున్న ప్రతిభా పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పథక సంచాలకురాలు సి.యశ్వంత్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన జారీ చేశారు. ఈ పాఠశాలలో ఎనిమిదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను కోరుతున్నట్లు పేర్కొన్నారు.

అర్హతలు ఇవి

★ సీతానగరం ప్రతిభా పాఠశాలలో చేరేందుకు బాలురు మాత్రమే అర్హులు.

★ ఎనిమిదో తరగతిలో 45 మంది, ఇంటర్ బైపీసీలో 45 మంది, ఎంపీసీలో 45 మంది విద్యార్థులు చేరేందుకు అవకాశం ఉంది.

★ 2025-26 విద్యా సంవత్సరంలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎనిమిదో తరగతి ప్రవేశానికి అర్హులు. అలాగే ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు ఇంటర్మీడియట్‌లో చేరేందుకు అర్హులు.

★ ప్రస్తుతం ప్రతిభా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వారు నేరుగా ఇంటర్‌లో చేరగా మిగిలిన స్థానాలనే భర్తీ చేస్తారు.

★ తల్లిదండ్రులు/సంరక్షకుల సంవత్సరాదాయం రూ.లక్ష లోపు ఉండాలి.

ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక

దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి 8న ఎస్టీల జోగింపేట కేంద్రంగా పరీక్షలు జరుగుతాయి.

★ శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, ఏఎస్ఆర్, పోలవరం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, డా.అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలో చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.

దరఖాస్తు ఇలా..

- మార్చి 4వ తేదీలోగా దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలి.
- www.aptwgurukulam.ap.gov.in, http:twreiscet.apcfss.in ద్వారా సమర్పించాలి.

వనాల మధ్యకు.. వినోదాల విందుకు

తాటిపూడి జల విహారానికి అనుమతులు

చుట్టూ కొండలు.. మధ్యలో గోస్తనీ నది పరవళ్లు.. గిరులను తాకే మేఘాలు.. అబ్బుర పరిచే బొమ్మలు.. ఆకట్టుకునే అందాలు.. వీటన్నింటికీ నిలయం గంట్యాడ మండలంలోని తాటిపూడి జలాశయం.. దీనికి సమీపంలో దట్టమైన అడవిలో ఉండే గిరి వినాయక కేంద్రం ప్రత్యేకమైనది. ఇక్కడికి వెళ్లేందుకు ఎట్టకేలకు జల విహారయాత్రకు అనుమతులు వచ్చాయి. ఈ నెలాఖరు నుంచి బోట్లు తిరగనున్నాయి. 2019లో జరిగిన పాపికొండలు ప్రమాదం తరువాత బోటు షికారును ఆపేశారు. తాజాగా డ్యామ్ సమీపంలో ఓ ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో కొన్ని రకాల పడవలు తిరుగుతున్నాయి. అక్కడి నుంచి కేంద్రానికి వెళ్లేందుకు అవకాశం లభించనుంది. ఈ పరిస్థితి లేకుంటే గుంతల దారిలో ఏడు కిలోమీటర్ల మేర రాకపోకలు సాగించాల్సి వచ్చేది.

ప్రకృతే కొలువుదీరినట్లు.. గిరి వినాయక కేంద్రంలో కాటేజీలు, అడవి జంతువుల బొమ్మలు, నివాసానికి అనుకూలమైన ప్రాంతాలున్నాయి. ఏసీ గదులు, సోఫాలతో కూడిన హాళ్లు ఆకట్టుకుంటాయి. కొండపైన ఉండే గిరి వినాయకుడు ఆధ్యాత్మికతను పంచుతాడు. ఇటీవల వీటన్నింటికీ రంగులు వేసి, ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. త్వరలో రోడ్డు పనులు కూడా జరగనున్నాయి. నెలాఖరున బోటు షికారును పునఃప్రారంభిస్తామని అటవీ శాఖ రేంజర్ రామ్‌నరేశ్ 'ఈనాడు'కు తెలిపారు. గతంలో కాటేజీల్లో పనిచేసిన 15 మందిని మళ్లీ విధుల్లోకి తీసుకుంటామని, పర్యాటకుల కోసం ట్రెక్కింగ్ ట్రాక్ కూడా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.

– ఈనాడు, విజయనగరం

గిరి వినాయక కేంద్రంలో బొమ్మలకు రంగులు

ఇంటి దీపం ఆరిపోయింది

చిక్కుడు కాయలు కోస్తుండగా జారిపడి..

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆ కుటుంబానికి పెద్ద దిక్కు ఆయన. టీ దుకాణం నడిపి ఇద్దరు కుమారులు, కుమార్తె, భార్యను పోషించాడు. ఇప్పుడిప్పుడే పిల్లలు చేతికి అందిరావడంతో ఆర్థిక కష్టాలు గట్టెక్కి.. ఆ ఇంటి గడపను ఆనందం పలకరిస్తోంది. ఈ తరుణంలో చిన్నపాటి ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోవడంతో విషాదం నిండుకుంది. ఈ ఘటన పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. బెలగాంకు చెందిన రాము(55) ఇంటి సమీపంలో చిక్కుడు కాయలు కోసేందుకు గోడ ఎక్కాడు. ప్రమాదవశాత్తు కాలు జారి పడటంతో కింద ఉన్న రాయి తలవెనుక భాగంలో తగిలింది. తీవ్ర రక్తస్రావం కావడంతో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయనగరం తీసుకెళ్తుండగా మార్గం మధ్యలో మృతిచెందాడు. పెద్ద కుమారుడు కడపలో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. రెండో కొడుకు, కూతురు పట్టణంలోని వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నారు. ఇంటి దీపం ఆరిపోవడంతో కన్నీరుమున్నీరు అవుతున్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

గజపతినగరం, న్యూస్‌టుడే: తులసికోటకు పూజ చేస్తుండగా చీరకు నిప్పంటుకుని గాయాల పాలైన వృద్ధురాలు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. ఎస్సై కిరణ్‌కుమార్ నాయుడు వివరాల ప్రకారం.. కొత్తబగ్గాంకు చెందిన బగ్గం శ్యామల(75) గతనెల 25న తులసికోట వద్ద దీపం వెలిగించి ప్రదక్షిణలు చేస్తుండగా చీరకు నిప్పు అంటుకుంది. మంటలు వ్యాపించడంతో తీవ్ర గాయాల పాలైంది. విజయనగరం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. కుమారుడు పూర్ణచంద్రరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కొట్లాటలో నలుగురికి తీవ్ర గాయాలు

లక్కవరపుకోట: ఇరువర్గాల మధ్య జరిగిన కొట్లాటలో నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకొంది. ఎస్సై నవీన్‌పడాల్ వివరాల మేరకు.. మండలంలోని చందులూరు గ్రామానికి చెందిన కిరపర్తి ఎర్రినాయుడు, దేముడు అన్నదమ్ములు. గ్రామ సమీపంలోని కల్లంలో వీరికి చింత చెట్లు ఉన్నాయి. వాటిని దేముడు మంగళవారం కూలీలను పెట్టి కొట్టిస్తుండగా ఎర్రినాయుడు అడ్డుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. విషయం తెలుసుకున్న దేముడు కుమారుడు దేముడు నాయుడు, ఎర్రినాయుడు కుమారుడు సింహాచలం నాయుడు అక్కడికి చేరుకున్నారు. దీంతో ఇది కొట్లాటకు దారి తీసింది. దీనిలో ఇరువర్గాలకు చెందినవారు తీవ్ర గాయాలపాలవడంతో, ఎస్.కోట సామాజిక ఆసుపత్రికి తరలించారు.

అమ్మ దర్శనం.. పులకించెను జనం

శంబర(మక్కువ), న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర పోలమాంబ అమ్మవారి మూడోవారం జాతరలోనూ భక్తుల రద్దీ కొనసాగింది. మంగళవారం తెల్లవారుజాము నుంచే వనంగుడి, చదురుగుడి ఆలయాల్లో కొలువైన అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించారు. కోళ్లు, చీరలు, పసుపు, కుంకుమలు సమర్పించారు. ఉదయం 10 గంటలకే భక్తులతో క్యూలైన్లు నిండిపోవడంతో దూరప్రాంతాల నుంచి వచ్చినవారు ఇబ్బందులు పడ్డారు. ప్రత్యేక ఏర్పాట్లు లేక ఎండలోనే వేచి ఉండాల్సి వచ్చింది. రద్దీ ఎక్కువ కావడంతో స్వల్ప తోపులాట జరిగింది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈవో శ్రీనివాస్, ట్రస్టుబోర్డు ఛైర్మన్ నైదాన తిరుపతిరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అలంకరణలో పోలమాంబ

కృత్రిమ అవయవాల పంపిణీ

కొత్తవలస/దేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని మంగళపాలెంలో గురుదేవ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విశాఖ పోర్టు అథారిటీ రూ.20 లక్షల సీఎస్ఆర్ నిధులతో వంద మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను మంగళవారం పంపిణీ చేసింది. అథారిటీ సహాయ కార్యదర్శి గిరీష్, ట్రస్టు ఛైర్మన్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో పోర్ట్ అథారిటీ సహాయ కార్యదర్శి గిరీష్, ట్రస్ట్ ఛైర్మన్ జగదీష్

పురపాలక సంఘ కార్యాలయము, బొబ్బిలి

రేఖా నెం. 01/2018/ఎ2. తే: 09.02.2026ది

వేలం ప్రకటన

2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా తే 01.04.2026ది నుండి తే 31.03.2027ది వరకు ఈ పురపాలక సంఘం యొక్క శ్రీమతి చెలికాని సీతయ్యమ్మ మున్సిపల్ మార్కెట్ నందు రోడ్డు మార్జిన్‌లోను రుసుములు వసూలు చేసుకొనే హక్కు మరియు మేకల కమేళా ఫీజులు వసూలు చేసుకొనే హక్కు గూర్చి తే. 19.02.2026ది ఉదయం గం॥ 11.00లకు పురపాలక సంఘ కార్యాలయములో బహిరంగ వేలం వేయబడును. కావున సదరు బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు లీజు నోటిఫికేషన్ గజిట్ నెం. 43/2026/ఏ8, తే. 02.02.2026ది లోని మరియు ఈ దిగువ తెలిపిన షరతులకు లోబడి వేలం పాట నందు పాల్గొనవలెను. పాటలో పాల్గొనదలచిన వారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరము నందు సాల్వెన్సీ మరియు ఈసి, పాటకు ముందుగా సంబంధిత శాఖాధిపతులచే జారీ చేయబడినవి మాత్రమే అనుమతించబడును. అటులు చేయనివారు వేలం పాటలో పాల్గొనుటకు అనర్హులు మరియు ఇందు విషయమై ఇదివరలో గుత్తలు సక్రమముగా చెల్లించకుండా బకాయిలున్న వారు మరియు వారి కుటుంబ సభ్యులు వేలము నందు పాల్గొనుటకు అనర్హులు. ఇంకను వివరములు పొందగోరు వారు ఈ పురపాలక సంఘ కార్యాలయము పనిచేయు వేళలలో రెవెన్యూ అధికారి/రెవెన్యూ విభాగం వారిని సంప్రదించి పాటలో పాల్గొనగలరు.

వ.నెం.	గుత్త వివరములు	కాల పరిమితి	ధరావత్తు	సాల్వెన్సీ విలువ
1	శ్రీమతి చెలికాని సీతయ్యమ్మ మున్సిపల్ మార్కెట్ మరియు రోడ్డు మార్జిన్‌లో ఆసీలు వసూలు చేసుకొనుటకు	తే.01.04.2026ది నుండి తే.31.03.2027ది వరకు	రూ. 1,00,000/-లు	రూ. 10,00,000/-లు
2	మేకల కమేళా ఆసీలు వసూలు చేసుకొనుటకు	తే.01.04.2026ది నుండి తే.31.03.2027ది వరకు	రూ. 20,000/-లు	రూ. 50,000/-లు

సం/- కమిషనరు, బొబ్బిలి పురపాలక సంఘం.

ఉపాధ్యాయుడిపై విచారణ

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని, వేధిస్తున్నాడని ఆరోపణలు వచ్చాయి. దీనిపై డిప్యూటీ డీఈవో మోహన్‌రావు, ఎంఈవో తిరుమల ప్రసాద్ మంగళవారం దర్యాప్తు నిర్వహించారు. పాఠశాలకు వెళ్లి వివరాలు ఆరాతీశారు. ఎవరూ రాత పూర్వకంగా ఫిర్యాదు చేయలేదని ప్రధానోపాధ్యాయుడు వంగపండు గోపాలనాయుడు వివరించారు. తమ పిల్లలు ఓ సబ్జెక్టులో వెనుకబడుతున్నారని, సదరు ఉపాధ్యాయుడు కోపం తగ్గించుకుని బోధించాలని పాఠశాల కమిటీ ఛైర్మన్ గొర్లి అప్పారావు, తల్లిదండ్రులు మంగళవారం ఫిర్యాదు అందజేశారని ఎంఈవో తిరుమల ప్రసాద్ అన్నారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తానని డిప్యూటీ డీఈవో చెప్పారు.

బొబ్బిలి మునిసిపాలిటీ - బహిరంగ నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 34/2025/G1, తేది: 24-01-2026

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించడానికి మరియు పట్టణ ప్రాంతాల ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకాన్ని జారీ చేసింది. అందులో భాగముగా అన్ని పట్టణ ప్రాంతాలకు ఆమోదం పొందని లేఅవుట్లు మరియు ప్లాట్ల క్రమబద్ధీకరణ నియమాలు, 2020 (LRS-2020)ను ప్రవేశపెట్టింది మరియు కటాఫ్ తేదీని 30-06-2025 వరకు పొడిగించుచు ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకంలో భాగంగా, బొబ్బిలి మునిసిపాలిటీ పరిధిలోని అన్ని అనధికార లేఅవుట్‌లను గుర్తించి G.O.Ms. No. 10 MA & UD, Dt. 08.01.2020 మరియు G.O.Ms.No. 134 MA & UD, Dt. 26.07.2025 ప్రకారం ఇన్-ప్రిన్సిపల్ లేఅవుట్ నమూనాలను సిద్ధం చేయుట జరిగినది. ఈ పురపాలక సంఘం పరిధిలో 90 అనధికార లేఅవుట్లను గుర్తించుట జరిగినది మరియు వీటిలో 81 ఆమోదించబడ్డాయి మరియు 4 తిరస్కరించబడ్డాయి మరియు 5 ప్రక్రియలో ఉన్నాయి. ఈ 81 వాటిలో బొబ్బిలి మునిసిపాలిటీ ఇటీవల 10 ఇన్-ప్రిన్సిపల్ లేఅవుట్ (IPLP)గా ఆమోదించడమైనది. సదరు ఆమోదించబడిన 10 ఇన్-ప్రిన్సిపల్ లేఅవుట్ల వివరాలను ఈ దిగువ పొందుపరచడమైనది.

వ. సంఖ్య	ఇన్-ప్రిన్సిపల్ లేఅవుట్ నెంబర్	లేఅవుట్ వేయబడిన ప్రాంతము మరియు సర్వే నెంబర్లు	విస్తీర్ణము	ప్లాటుల సంఖ్య
(1).	IPLP2020/DTCP-BUDA/ BBL/000073	మల్లంపేట రెవిన్యూ గ్రామము నందలి సర్వే నెంబరు: 219/1, 2, 3	ఎ. 2.85 సెంట్లు	67
(2).	IPLP2020/DTCP-BUDA/ BBL/000074	పాత బొబ్బిలి రెవిన్యూ గ్రామము నందలి సర్వే నెంబరు: 264/2, 11, 12, 13, 14, 16 & 17	ఎ. 0.97 సెంట్లు	29
(3).	IPLP2020/DTCP BUDA/ BBL/000075	గొల్లపల్లి రెవిన్యూ గ్రామము నందలి సర్వే నెంబరు: 243/3P	ఎ. 3.187 సెంట్లు	123
(4).	IPLP2020/DTCP-BUDA/ BBL/000076	మల్లంపేట రెవిన్యూ గ్రామము నందలి సర్వే నెంబరు: 232/4, 5, 6, 7; 266/6, 13, 14; 267/2, 3	ఎ. 4.04 సెంట్లు	79
(5).	IPLP2020/DTCP-BUDA/ BBL/000077	మల్లంపేట రెవిన్యూ గ్రామము నందలి సర్వే నెంబర్: 207/P	ఎ. 1.214 సెంట్లు	24
(6).	IPLP2020/DTCP-BUDA/ BBL/000078	గొల్లపల్లి రెవిన్యూ గ్రామము నందలి సర్వే నెంబరు: 198/2, 4, 7, 8 to 25; 579/9,12	ఎ. 6.996 సెంట్లు	245
(7).	IPLP2020/DTCP-BUDA/ BBL/000079	గొల్లపల్లి రెవిన్యూ గ్రామము నందలి సర్వే నెంబరు: 249/39, 40, 47, 49, 50, 52, 53, 54, 56, 57, 58, 59, 60, 61, 62, 63, 64, 65, 66, 71	ఎ. 5.54 సెంట్లు	130
(8).	IPLP2020/DTCP-BUDA/ BBL/000080	పాత బొబ్బిలి రెవిన్యూ గ్రామము నందలి సర్వే నెంబరు: 286/2	ఎ. 1.47 సెంట్లు	23
(9).	IPLP2020/DTCP-BUDA/ BBL/000081	పాత బొబ్బిలి రెవిన్యూ గ్రామము నందలి సర్వే నెంబరు: 174/2; 177/2, 3, 4, 5, 6, 7, 9, 178/4	ఎ. 2.166 సెంట్లు	52
(10).	IPLP2020/DTCP-BUDA/ BBL/000082	మల్లంపేట రెవిన్యూ గ్రామము నందలి సర్వే నెంబరు: 251/1, 2, 3, 4, 5, 6; 252/3, 5, 6, 7, 8, 9; 253/9; 270/2, 3, 4, 5, 6, 7, 8, 9	ఎ. 5.87 సెంట్లు	102

సెక్షన్ 8(1)C(ii) ఆఫ్ G.O.Ms. No. 10 MA & UD, Dt. 08.01.2020 ప్రకారం, పైన ఆమోదించబడిన ఇన్-ప్రిన్సిపల్ లేఅవుట్ విషయమున సాధారణ ప్రజల నుండి ఎటువంటి అభ్యంతరాలు గాని మరియు సూచనలు గాని ఉన్న యెడల లిఖితపూర్వక సమర్పించుటకు గాను తేదీ: 24-01-2026న బొబ్బిలి పురపాలక సంఘ కార్యాలయ రేఖా నెంబర్ 34/2025/G1 తే: 24-01-2026ది ద్వారా నోటిఫికేషన్ జారీ చేయడమైనది మరియు ఈ నోటిఫికేషన్ అందిన పదిహేను (15) రోజులలో సమర్పించవలసినదిగా కోరట జరిగినది.

తదుపరి, పైన ఆమోదించబడిన ఇన్-ప్రిన్సిపల్ లేఅవుట్ విషయమున సాధారణ ప్రజలు తమ అభ్యంతరాలను/సూచనలను ఈ పేపర్ ప్రచురణ జారీ చేయబడిన తేదీ నుండి పదిహేను (15) రోజులలోపు, బొబ్బిలి పురపాలక సంఘ కార్యాలయమునకు లిఖితపూర్వక సమర్పించవలసినదిగా కోరడమైనది. సదురు విషయమున ఏమియు దాఖలు కాని యెడల, ఎటువంటి అభ్యంతరాలు/సూచనలు మొదలైనవి లేవని పరిగణించబడునని మరియు అమలులో ఉన్న ప్రభుత్వ నిబంధనల ప్రకారం సదరు ఇన్-ప్రిన్సిపల్ లేఅవుట్లను ఆమోదించినట్లు పరిగణించబడునని తెలియచేయడమైనది.

సం/- యల్. రామలక్ష్మి, కమిషనరు, బొబ్బిలి పురపాలక సంఘం

EENADU Classifieds

FINANCIAL SERVICES

ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ ఇళ్ల స్థలాలు, పొలాలు, ఫ్యాక్టరీలు, స్థిరాస్తులు, కాలేజీలపై తక్కువ వడ్డీతో ఫైనాన్స్ చేయబడును. * నో సిబిల్/నో బ్రోకర్స్ * MSR గ్రూప్, వైజాగ్. Ph: 9121314141.

REAL ESTATE

PLOT FOR SALE

JOBS

HDFC Lifeలో ఉద్యోగ అవకాశాలు ఫుల్ టైమ్ (డిగ్రీ) 25,000/- & పార్ట్ టైమ్ (10th) 15,000/- గృహిణులు, రిటైర్డ్ etc. Contact: 8247748056.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ VZM, PPM జిల్లాలో పనిచేయుటకు పర్మినెంట్ జాబ్స్ BDE, ABMలు కావలెను. Q:డిగ్రీ, Age:28y above. జీ: 20k + TA DA + ఇన్సెంటివ్. Con:7794903939, 9676669176.

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణతోపాటు హాస్టల్ ఉచితం 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్సులు కలవు. * ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్.9121232328.

SECURITY GUARDS

వైజాగ్‌సిటీ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పనికొరకు సెక్యూరిటీగార్డ్స్, రూమ్, భోజనం, PF, ESI కలదు. జీతం: 20 వేలు, 36 వేలు. Ph.: 6300071128.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

?: కుంటినవలస ఉన్నత పాఠశాల తరగతిగదిపై నుంచి విద్యుత్తు తీగలు వెళ్తున్నాయి. - **సన్యాసిరావు** ★ తీగలు మార్చేందుకు రిజిస్ట్రేషన్ చేయాలని హెచ్‌ఎంకు సూచించాం. - **రామారావు, ఏఈ,** – న్యూస్‌టుడే, మెంటాడ

?: మేదరవీధి శివారు సీతాలక్ష్మి థియేటర్ దగ్గర కాలువలో చెత్త పేరుకుపోయింది. - **స్థానికులు** ★ తొలగింపజేస్తాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** – రాజాం పట్టణం

?: నాయుడువలసలో పొలాలకు వెళ్లే రహదారి గుంతలమయంగా ఉంది. - **స్థానికులు** ★ ఉన్నతాధికారులకు నివేదిస్తాం. - **త్రినాథరావు, ఏపీవో** – న్యూస్‌టుడే, రామభద్రపురం

?: పెదవేమలి పాఠశాల సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో వ్యర్థాలు నిండిపోయాయి. - **స్థానికులు** ★ తొలగింపజేస్తాం. - **విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి

గంట్యాడ గ్రామీణం: బుడతనాపల్లి సచివాలయం ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణాలు అసంపూర్తిగా వదిలేశారు. వార్త ప్రచురించడంతో నిర్మాణం పూర్తి చేశారు.

సమావేశాలకు అనుమతి తప్పనిసరి..

చీపురుపల్లి: వచ్చే నెల 7వ తేదీ వరకు సెక్షన్-30 పోలీస్ యాక్టు అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలు, ప్రజలు, సంస్థలు సభలు, సమావేశాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు సూచించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు.

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో మంగళవారం కూరగాయల ధరలు (కి.లో రూ.లలో) ★ టమాటా: 15 ★ వంకాయలు: 26 ★ దొండ: 40 ★ బీర: 50 ★ బెండ: 50 ★ కాకర: 46 ★ చిక్కుడు: 25 ★ ఆనపకాయ (ఒకటి): 26 ★ అరటి (జత): 20 ★ మునగ: 85 ★ ఉల్లి: 28 ★ బంగాళదుంపలు: 20 ★ అల్లం: 80 ★ వెల్లుల్లి: 120 ★ పచ్చిమిర్చి: 70 ★ క్యాబేజీ: 15/20 ★ క్యారెట్: 42 – న్యూస్‌టుడే, రాజాం

బొబ్బిలి

●బొబ్బిలి ●రాజాం ●గజపతినగరం ●చీపురుపల్లి

పన్ను వసూళ్లలో లక్ష్యాలు చేరుకోవాలి

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఆస్తి పన్ను వసూళ్లలో లక్ష్యాలు వందశాతం చేరుకోవాలని పురపాలిక కమిషనర్ రామలక్ష్మి అన్నారు. మంగళవారం సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. వార్డుల వారీ పన్నుల వసూళ్లలో పురోగతి ఉండాలన్నారు. కొన్ని అభివృద్ధి పనులకు టెండర్లు పిలవాల్సి ఉందని, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. డీఈ కిరణ్‌కుమార్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియపై ఆరా

గరివిడి: తప్పుల్లేకుండా పట్టాదారు పాసుపుస్తకాలను రూపొందించి రైతులకు అందించాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చారు. మంగళవారం గరివిడి రెవెన్యూ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పంపిణీకి సిద్ధం చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకాలను పరిశీలించారు. పంపిణీ ప్రక్రియ గురించి తహసీల్దారు బంగార్రాజును అడిగి తెలుసుకున్నారు.

కష్టాల పయనం.. కొలువుతో ఆదర్శం

న్యూస్‌టుడే- చీపురుపల్లి గ్రామీణం, తెర్లాం, రేగిడి, గుర్ల

తండ్రి ఆశయం, తల్లి అనారోగ్యం, గురువు ఇచ్చిన మనోధైర్యం.. ముగ్గురు కుమార్తెలను పెంచిన తల్లిదండ్రుల కష్టం.. పేద కుటుంబం, స్నేహితుల ప్రోత్సాహం.. అన్నీ తానై పెంచిన తండ్రి కష్టాలు.. ఆ యువతను ముందుకు నడిపాయి. ఒక్కొక్కరిది ఒక్కో కథ. అందరి లక్ష్యం ఒక్కటే. గ్రూప్-2లో విజయం సాధించడం. పుస్తకాలతో కుస్తీ పట్టి, ఇటీవల విడుదలైన ఫలితాల్లో సాధించి చూపించారు. కలలను సాకారం చేసుకుని నేటి యువతకు ఆదర్శంగా నిలిచారు.

గురువు ప్రోత్సాహం..

చీపురుపల్లి మండలం పెదనడిపల్లికి చెందిన **టొంపల రాంబాబు** గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదోతరగతి వరకు చదివాడు. 20 సూత్రాల ప్రణాళికపై రాష్ట్రస్థాయి పోటీల్లో మాట్లాడి, పదిలో మంచి మార్కులతో సత్తాచాటి నాటి ముఖ్యమంత్రుల చేతులమీదుగా పురస్కారాలు అందుకున్నాడు. పిల్లల చదువులు, కుమార్తెల వివాహాల కోసం తండ్రి అప్పులు చేయాల్సి వచ్చింది. మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేసిన రాంబాబు ఆ పరిస్థితిలో పోస్టల్ శాఖలో బీపీఎంగా చేరాడు. వచ్చే జీతం వడ్డీలు కట్టడానికే సరిపోయేది. ఆ సమయంలో చిన్ననాటి గురువు రమేష్‌నాయుడు భుజం తట్టారు. తోటి ఉపాధ్యాయులతో కలిసి ఆర్థికసాయం అందించి, చదువుకు ప్రోత్సహించారు. వారి నమ్మకాన్ని నిలబెడుతూ జోన్-1 పరిధిలో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యాడు.

తండ్రి కోసం..

గుర్ల మండలం మునకాలపేటకు చెందిన మునకాల గణపతి తండ్రి అప్పలనాయుడు వ్యవసాయం చేస్తుంటారు. తల్లి సూర్యకాంతం చిన్నప్పుడు చనిపోయారు. చిన్నప్పటి నుంచి వసతి గృహాల్లో ఉంటూ చదివాడు. డిగ్రీ చదివే సమయంలో అధ్యాపకుడు చెప్పిన మాటలు స్ఫూర్తి కలిగించాయి. 'నేను కష్టపడ్డాను. నీకు ఆ కష్టం వద్దని చదివించాను' అని తండ్రి చెప్పిన మాటలు గుండెల్లో పాతుకుపోయాయి. గ్రూప్- 2 ధ్యేయంగా కష్టపడి, ఉప తహసీల్దారు పోస్టుకు ఎంపికయ్యాడు.

స్నేహితుల చేయూత..

రేగిడి మండలం పనసలవలసకు చెందిన లోలుగు రామినాయుడు చిట్టెమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. ముగ్గురినీ చదివించే పరిస్థితి లేక చిన్న కుమారుడు **రామకృష్ణను** మెరకముడిదాం మండలం గరుగుబిల్లిలో తాతగారి ఇంటివద్ద ఉంచారు. అక్కడే మేనమామల సాయంతో పదోతరగతి వరకు చదివాడు. అనంతరం రాజాంలో డిగ్రీ పూర్తి చేసి, 2019లో సచివాలయ ఉద్యోగిగా ఎంపికయ్యాడు. రాజీనామా చేసి, గ్రూప్స్ ప్రయత్నం మొదలుపెట్టాడు. స్నేహితులు అన్ని రకాలుగా చేయూతనిచ్చారు. ఎక్సైజ్ ఎస్సైగా ఉద్యోగం సాధించాడు.

తల్లిదండ్రులకు అండగా..

తెర్లాం మండలం అప్పలంపేట గ్రామానికి చెందిన బెవర వెంకటినాయుడు, లక్ష్మి దంపతులకు వ్యవసాయమే జీవనాధారం. ముగ్గురు కుమార్తెలు. ఉన్న కొద్దిపాటి భూమిని సాగుచేస్తూ ముగ్గురినీ చదివించారు. ఇద్దరికి వివాహాలు చేశారు. చిన్నమ్మాయి **శ్రావణి** డిగ్రీ పూర్తిచేసింది. తల్లిదండ్రులను చూసి పెరిగిన శ్రావణి వారి కష్టాలు తీర్చేందుకు ఏదైనా చేయాలనుకుంది. శిక్షణ తీసుకుని ఉద్యోగం కోసం శ్రమించింది. గుంటూరు జిల్లా కోఆపరేటివ్ సొసైటీలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగం సాధించింది. కన్నవారి కన్నీళ్లు తుడిచింది.

పీఆర్‌సీ సాధనకు చలో విజయవాడ

మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పీఆర్‌సీ సాధనకు, ఆర్థిక పరమైన అంశాల పరిష్కారానికి ఈనెల 17న రణభేరి పేరుతో చలో విజయవాడ కార్యక్రమం చేపడుతున్నామని, ఉపాధ్యాయులంతా తరలిరావాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్ పిలుపునిచ్చారు. బొబ్బిలి వెలుగు కార్యాలయంలో మంగళవారం ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా పీఆర్‌సీ వేయలేదన్నారు. రూ.30 వేల కోట్లు బకాయిలున్నాయని తెలిపారు. సంఘం నాయకులు విజయగౌరి, ప్రసన్నకుమార్, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రీడాకారుడికి సత్కారం

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి నీటిపారుదల సర్కిల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న ఎం.కామేశ్వరరావు నేపాల్‌లో ఇటీవల జరిగిన అంతర్జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీల్లో దేశం తరపున పాల్గొని మూడు బంగారు పతకాలు సాధించారు. మంగళవారం సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు అప్పారావు, సిబ్బంది కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.

న్యూస్‌టుడే- బాడంగి

బాడంగి, రామభద్రపురం, తెర్లాం మండలాల ప్రజలకు ప్రధాన ఆధారం బాడంగి సామాజిక ఆసుపత్రి. మూడు మండలాల ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఇదే దిక్కు. ఇక్కడ అధునాతన పరికరాలు ఉన్నాయి. అన్ని సేవలు అందించే నిపుణులు ఉన్నారు. అయినప్పటికీ తెలియక కొంతమంది ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి చేతిచమురు వదిలించుకుంటున్నారు. ఆసుపత్రిని ఇటీవల రూ.8 కోట్ల వ్యయంతో 50 పడకల వైద్యశాలగా అభివృద్ధి చేశారు. రోజూ 150 వరకు ఓపీ ఉంటుంది. ఇన్‌పేషెంట్లు 60 మంది వరకు ఉండే వెసులుబాటు ఉంది. అన్ని రకాల శస్త్రచికిత్సలకు నిపుణులు ఉన్నారని, అన్ని ఆరోగ్య సమస్యలకూ చికిత్స అందిస్తామని సూపరింటెండెంట్ నాగేశ్వరరావు తెలిపారు. సేవలు వినియోగించుకోవాలని కోరారు.

ఫొటోథెరపీ పరికరం

నిపుణులున్నారు.. సేవలు అందిస్తారు

ఈ చికిత్సలు చేస్తారు..: ★ టి.బి, పక్షవాతం, ఊపిరితిత్తుల్లో నీరు చేరడం వంటి వాటికి చికిత్స అందిస్తారు. ★ రక్తహీనతతో బాధపడేవారికి రక్తం ఎక్కిస్తారు. ★ గర్భాశయ, ఎముకలు, ముక్కు, నేత్ర, హైడ్రోసెల్, హెర్నియా, పైల్స్ తదితర శస్త్ర చికిత్సలు చేస్తారు. ★ గుండెపోటు నుంచి ప్రాణాలు కాపాడేందుకు రూ.45 వేలు విలువైన స్టెమీ ఇంజక్షన్ అందుబాటులో ఉంది. ★ గర్భిణులకు 24 గంటల సేవలు. ★ నవజాత శిశువులు కామెర్లు బారిన పడితే చికిత్స అందించే ఫొటో థెరపీ పరికరాలు ఉన్నాయి. వీటికి ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.వేలల్లో తీసుకుంటారు. ఇక్కడ ఉచితం. ★ రక్త నిల్వ కేంద్రం ఉంది. ★ 64 రకాల రక్త పరీక్షలు చేస్తారు. వెంటనే రిపోర్టులు అందిస్తున్నారు. ★ ఎక్స్‌రే సేవలు ఉన్నాయి. ★ క్యాన్సర్ గుర్తింపు పరీక్షలు చేస్తారు.

ఫిర్యాదు చేయొచ్చు..

జనరల్ మెడిసిన్ ఇద్దరు, గైనకాలజీ ఇద్దరు, మత్తు నిపుణుడు, జనరల్ సర్జన్, ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్, దంత నిపుణులు ఉన్నారు. ★ ఆసుపత్రిలో ఎవరైనా లంచం అడిగినా.. సేవల్లో అంతరాయం కలిగినా 88972 88887 నంబరులో సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేయొచ్చు.

భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు

ఎస్సైకు సూచనలిస్తున్న డీఎస్పీ

వంగర, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వంగర మండలం సంగాం సంగమేశ్వరస్వామి దేవస్థానం వద్ద భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు అన్నారు. మంగళవారం స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఎస్సై షేక్‌శంకర్‌తో కలిసి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో మాట్లాడారు. క్యూలైన్‌లు, బారికేడ్‌లు, పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈనెల 15 నుంచి 21 వరకు జరగనున్న ఉత్సవాల్లో 100 మందితో బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అపరిచితులతో అప్రమత్తంగా ఉండండి

వంగర, న్యూస్‌టుడే: అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు అన్నారు. మంగళవారం వంగర కేజీబీవీని సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని, చదువుపై దృష్టిసారించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆపద సమయాల్లో 100 నంబరుకు ఫోన్ చేస్తే క్షణాల్లో పోలీసులు వచ్చి ఆదుకుంటారన్నారు. ★ **సంతకవిటి:** ఎస్సై గోపాలరావు వాసుదేవపట్నం కేజీబీవీలో అవగాహన సదస్సు నిర్వహించారు. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ తదితర అంశాల గురించి వివరించారు. పాఠశాల ప్రత్యేకాధికారిణి ఎ.ప్రభ తదితరులు పాల్గొన్నారు. ★ **రేగిడి:** సైబర్‌నేరాలు, శక్తియాప్, మహిళలు, బాలలపై జరుగుతున్న దాడులపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై బాలకృష్ణ అన్నారు. దేవుదళ కేజీబీవీలో బాలికలకు అవగాహన కల్పించారు.

వివాహిత అదృశ్యంపై కేసు

గంట్యాడ(పెదమజ్జిపాలెం): వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయి కృష్ణ తెలిపారు. మండలంలోని పెదమజ్జిపాలెం గ్రామానికి చెందిన వివాహిత రౌతు సత్యవతి ఈనెల 6న ఇద్దరు కుమార్తెలను తీసుకుని పుట్టింటికి చినబూరడపేట బయలుదేరింది. అక్కడకు చేరుకోకపోవడంతో భర్త ఈశ్వరరావు, బంధువులు వెతికారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో మంగళవారం భర్త ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

యువతి కనిపించడంలేదని ఫిర్యాదు

బొబ్బిలి గ్రామీణం: బొబ్బిలి మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి అదృశ్యంపై కుటుంబ సభ్యులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు యువతి ఇంటర్ వరకు చదివింది. బొబ్బిలిలోని ఓ ప్రైవేటు క్లినిక్‌లో పనిచేస్తోంది. ఈనెల 8న మధ్యాహ్నం గ్రామంలో దుస్తులు కుట్టించడానికి టైలర్ దగ్గరకు వెళ్లిందని, తిరిగి ఇంటికి రాలేదని, వెతికినా కనిపించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమేష్ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమం

చీపురుపల్లి: ఉద్యోగులు, పింఛనుదారుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ పోస్టు కార్డు ఉద్యమాన్ని చేపట్టినట్లు ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు మీసాల అప్పలనాయుడు తెలిపారు. చీపురుపల్లిలో మంగళవారం మాట్లాడారు. పీఆర్‌సీ వెంటనే నియమించి, పెండింగ్ డీఏలు విడుదల చేయాలన్నారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి లేఖలు రాస్తున్నట్లు చెప్పారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

బొబ్బిలి: బొబ్బిలి నుంచి రాయగడ వైపు కర్రల లోడుతో వెళ్తున్న లారీ మంగళవారం వేకువజామున బొబ్బిలి తారకరామకాలనీ సమీపంలో బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. చోదకుడు, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారు. ఫిర్యాదు అందలేదని సీఐ నారాయణరావు తెలిపారు.

ముగ్గురికి గాయాలు

గుర్ల: ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు గాయపడిన ఘటన గుర్ల మండలంలో చోటుచేసుకుంది. చీపురుపల్లి వెళ్తున్న గుజ్జంగివలసకు చెందిన ఆవాల రమణ, ఎదురుగా వచ్చిన ధనుంజయ్‌దొర, నవీన్ బైక్‌లతో పరస్పరం ఢీకొన్నారు. ముగ్గురూ గాయపడ్డారు. చికిత్స నిమిత్తం విజయనగరం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణరావు తెలిపారు.

డీఈవో పాఠశాల తనిఖీ

బాడంగి: బాడంగి ఉన్నత పాఠశాలను డీఈవో మాణిక్యంనాయుడు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదోతరగతి పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. ఉత్తీర్ణత శాతం పెంచే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. ప్రైవేటు వ్యక్తుల కార్యక్రమాలు పాఠశాల ఆవరణలో చేయకూడదని హెచ్చరించారు. ఎంఈవో లక్ష్మణదొర పాల్గొన్నారు.

కల్లం కాదు.. రహదారే

బొబ్బిలి మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు పంట కల్లాలుగా మారాయి. మినప, పెసర, ఉలవ చేలు ఆరబెడుతున్నారు. కల్లాలు తయారు చేయడం కష్టంగా ఉందని ఇలా చేస్తున్నారు. రహదారిపైనే నూర్పి గాలికి పట్టడంతో కళ్లల్లో ధూళి పడుతోందని, వాహనాలు బోల్తా పడుతున్నాయని చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొబ్బిలి నుంచి పిరిడి వెళ్లే దారిలో శివడవలస, కమ్మవలస, కొండదేవుపల్లి, పిరిడి గ్రామాల వద్ద, కోమటిపల్లి, కలవరాయి, జగన్నాథపురం, చింతాడ, పక్కి గ్రామాల వద్ద ఈ పరిస్థితి ఉంది. రహదారులపై చేలు ఆరబెట్టకూడదని, ప్రమాదాలు జరిగే అవకాశముందని ఎస్సై జ్ఞానప్రసాద్ తెలిపారు. చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

అభివృద్ధికి నోచుకునేదెన్నడో?

బొండపల్లి మండలం బోడసింగిపేట గ్రామంలో శ్రీలక్ష్మీనగర్ కాలనీకి సీసీ రోడ్డు లేదు. మౌలిక సదుపాయాలు లేక కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే మార్గం బురదమయంగా మారుతోందని, పాఠశాలలకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయం ఎంపీడీవో గిరిబాల వద్ద ప్రస్తావించగా.. త్వరలో రహదారి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బొండపల్లి

మధ్యలో బోరు.. వెళ్లేదెలా సారూ

రాజాం పట్టణంలోని మెంతిపేట ఎస్సీ కాలనీలో రహదారిలో రోడ్డు మధ్యలో బోరు ప్రమాదకరంగా ఉంది. ఇటువైపుగా రాజాం- రామభద్రపురం ప్రధాన రహదారి నుంచి మెంతిపేట, ఎస్సీ కాలనీకి రాకపోకలు సాగిస్తుంటారు. ఆటోలు, ట్రాక్టర్లు వచ్చే సమయంలో ఇబ్బందికరంగా ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను కమిషనర్ రామచంద్రరావు వద్ద ప్రస్తావించగా.. చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

60 గాంధీ విగ్రహాల ఏర్పాటుకు చర్యలు

రాజాం, న్యూస్‌టుడే: స్మారక గాంధీ నిధి ఆధ్వర్యంలో 60 మహాత్మాగాంధీ విగ్రహాలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర సభ్యుడు ప్రసాదరావు తెలిపారు. రాజాంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజాం పట్టణానికి చెందిన వ్యాపారవేత్త కొత్తా అనంతరావు ఇటీవల మృతి చెందడంతో ఆయన జ్ఞాపకార్థం వీటిని సమకూర్చేందుకు భార్య చంద్రావతి, కుమారుడు సాయిప్రశాంత్‌కుమార్ ముందుకొచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. పెంకి చైతన్యకుమార్, గట్టి పాపారావు, బీవీ అచ్యుత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి కలప కొరత తీర్చారు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి వీణ తయారీకి పనస కలప కొరత రావడంతో ఇబ్బందులు ఎదురవడంపై ఎమ్మెల్యే బేబినాయన ప్రస్తావించడంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. అటవీశాఖ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. కలప కొనుగోలు చేసి రాయితీపై కళాకారులకు ఇవ్వాలని ఆదేశించారు. దీంతో సమస్య తీరింది. కేంద్రంలో ఉన్న కలపను మంగళవారం జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిరడ అప్పలస్వామి, జనసైనికులు పరిశీలించారు. కళాకారులతో మాట్లాడారు. సమస్యలు తెలుసుకున్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉగాది రోజున సామూహిక గృహప్రవేశాలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లు పూర్తిచేయాలని ఎంపీడీవో రవికుమార్ కోరారు. దిబ్బగుడివలస రైతుసేవా కేంద్రంలో లబ్ధిదారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. గృహనిర్మాణశాఖ ఏఈ సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

చెరకు లారీ బోల్తా

రాజాం, న్యూస్‌టుడే: పట్టణం మీదుగా సంకిలి చక్కెర కర్మాగారానికి చెరకు లోడుతో వెళ్తున్న లారీ పాలకొండ రహదారిలోని సాయికృష్ణానగర్ సమీపంలో మంగళవారం బోల్తా పడింది. అత్యంత రద్దీ రహదారి కావడంతో ఆందోళన వ్యక్తమైంది. సామర్థ్యానికి మించి లోడింగ్ చేయడమే ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. లారీ కట్లు వదులవడంతో ఎడమవైపునకు చెరకు జారడం గుర్తించిన చోదకుడు, సహాయకుడు దిగిపోయారు. కొద్ది క్షణాలకే బోల్తా పడింది. రాత్రి 8.30 గంటల వరకూ వేరే వాహనంలోకి తరలించలేదు. భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి.

పేదల బియ్యం.. వ్యాపారులకు పరమాన్నం

న్యూస్‌టుడే- బొబ్బిలి గ్రామీణం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత బియ్యం పథకం పక్కదారి పడుతోంది. రేషన్ కార్డుదారుల వద్ద వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఇళ్లల్లో నిల్వచేసి ఒడిశాకు తరలిస్తున్నారు. విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. రేషన్ దుకాణాల సమీపంలోనే వ్యాపారులు తిష్టవేసి లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. నామమాత్రంగా పట్టుకుని కేసులు నమోదు చేసి, వదిలేస్తున్నారు. తర్వాత అదే దందా కొనసాగుతోంది. పేదల బియ్యాన్ని వ్యాపారులు పక్క రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారు.

బొబ్బిలిలో ఇటీవల పట్టుకున్న బియ్యం (పాత చిత్రం)

★ నియోజకవర్గం : బొబ్బిలి
★ మండలాలు: బొబ్బిలి, రామభద్రపురం, బాడంగి, తెర్లాం
★ ఏడాదిలో కేసులు : 16
★ పట్టుకున్న బియ్యం : 127.05 క్వింటాళ్లు

ఇదీ పరిస్థితి..

ఇటీవల బొబ్బిలి మండలం పారాదిలో వ్యాపారి నాగరాజు ఇంట్లో నిల్వచేసిన 4.45 క్వింటాళ్ల బియ్యాన్ని సీఎస్‌డీటీ సాయికృష్ణ పట్టుకున్నారు. ఏడాదిలో రామభద్రపురం మండలంలో ఒక కేసు నమోదు చేసి 5.25 క్వింటాళ్లు, బొబ్బిలిలో అయిదు కేసుల్లో 55 క్వింటాళ్లు, బాడంగిలో 5 కేసుల్లో 41.27 క్వింటాళ్లు, తెర్లాంలో 5 కేసుల్లో 25.53 క్వింటాళ్లు పట్టుకున్నట్లు చూపుతున్నారు. ఇవి చూపుతున్న లెక్కలు మాత్రమే. పట్టుకోకుండా రవాణా జరిగిపోయినవి లెక్కల్లో లేవు.

కార్డు రద్దు చేస్తాం..

రేషన్ కార్డుదారులు పీడీఎస్ ద్వారా అందించే సరకులను అమ్మడం నిషేధం. ఇతరులు బియ్యం కొనుగోలు చేయడం నేరం. తగిన శిక్షలు అమలు చేస్తాం. కార్డుదారుడు సరకులను దుర్వినియోగం చేసినట్లు తేలితే క్రిమినల్ కేసు నమోదు చేస్తాం. కార్డు రద్దు చేస్తాం. దీనికోసం డిపోల వద్ద బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం.

– రెడ్డి సాయికృష్ణ, స్వర్ణలత, సీఎస్‌డీటీలు బొబ్బిలి, తెర్లాం

ప్రజా సమస్యలపై స్పందించాలి

మానసను సత్కరిస్తున్న ఎమ్మెల్యే

బొబ్బిలి, న్యూస్‌టుడే: ప్రజా సంకల్ప వేదిక మానవ హక్కుల పరిరక్షణ కమిటీ విభాగానికి జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన గోన మానసను ఎమ్మెల్యే బేబినాయన మంగళవారం బొబ్బిలిలో సత్కరించారు. పట్టణానికి చెందిన పలువురు రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. వారిని అభినందించారు. ప్రజా సమస్యలపై స్పందించాలని, మానవహక్కులకు భంగం కలగకుండా చూడాలని కోరారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, తెదేపా పట్టణాధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

రామభద్రపురం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డిప్యూటీ డీఈవో మోహన్‌రావు అన్నారు. రామభద్రపురం ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించారు. పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బొబ్బిలి డివిజన్ పరిధిలో 63 జడ్పీ ఉన్నత పాఠశాలలు, 40 ప్రైవేటు పాఠశాలల్లో 4,937 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయనున్నారని తెలిపారు. 55 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. బాడంగి గురుకులం, గజపతినగరంలో బాలుర వసతి గృహం, తెర్లాం మండలం లోగిశ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల వద్ద విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు వంగపండు గోపాల్‌నాయుడు, ఉపాధ్యాయులు ఉన్నారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

తెర్లాం: మహిళా సంఘాల్లోని వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మండల సమాఖ్య అధ్యక్షురాలు డి.లలిత కోరారు. వెలుగు సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఆర్థిక సంవత్సరంలో రూ.6.20 కోట్లు స్త్రీనిధి రుణాలు లక్ష్యం కాగా.. 67 సంఘాలకు రూ.5 కోట్లు మంజూరయ్యాయన్నారు. స్థానిక స్టేట్‌బ్యాంకు ప్రబంధకుడు ఆదిత్యుడు, ఏపీఎం కె.ఉమామహేశ్వరరావు ఉన్నారు.

పాసు పుస్తకాల సవరణకు ఆదేశం

గంట్యాడ: భూముల రీసర్వే జరిగిన గ్రామాల్లో తప్పుల్లేని పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని విజయనగరం ఆర్డీవో దాట్ల కీర్తి అన్నారు. తహసీల్దారు కార్యాలయంలో సిబ్బందితో సమీక్షించారు. పెంటశ్రీరాంపురం, రేగుబిల్లి, వైఎస్సార్ పురం గ్రామాలకు చెందిన 2,197 పుస్తకాలు సరిచేసి అందించాలన్నారు. తహసీల్దారు నీలకంఠేశ్వర రెడ్డి, రీసర్వే డీటీ నాగలక్ష్మి, ఆర్ఐ ప్రసాద్ పాల్గొన్నారు.

మహిళా పోలీసుల పాత్ర కీలకం

గరివిడి: గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు మహిళా పోలీసుల పాత్ర కీలకమని ఎస్సై బి.లోకేశ్వరరావు అన్నారు. గ్రామ సచివాలయాల మహిళా పోలీసులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు, సారా, బెల్ట్ దుకాణాల నిర్వహణ, జూదం తదితర అంశాలపై నిఘా ఉంచాలన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

దత్తిరాజేరు: మండలంలోని పలువురు లబ్ధిదారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం విజయనగరంలో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఎం.సింహాచలం (దత్తి) కె.పార్థసారథి, ఎన్.లక్ష్మి (ఇంగిలాపల్లి), ఎం.గోపాల్ (భూపాలరాజపురం) పెంకి శ్రీరామలక్ష్మణ (పాచలవలస), నాగుళ్ల మోహన్‌రావు (వి.కృష్ణాపురం) తదితరులకు రూ.4.30 లక్షలు విలువైన చెక్కులను అందించారు. మండల కన్వీనరు చప్ప చంద్రశేఖర్ పాల్గొన్నారు.

14న మండల సర్వసభ్య సమావేశం

మెంటాడ: మెంటాడ మండల సర్వసభ్య సమావేశం ఈనెల 14న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.సుదర్శనం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని విభాగాల అధికారులు తమ మూడునెలల ప్రగతి నివేదికతో హాజరుకావాలని సూచించారు.

(c) eenadu

విజయనగరం
• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

విద్యాంజలిలో నమోదు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: విద్యాంజలి ద్వారా పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ఎంఈవోలు పూర్ణారావు, శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. విద్యాలయాల అవసరాలు తీర్చేందుకు దాతలు తరలి రావాలన్నారు.

తెరపై ఈనాడు

✦ ఎస్విఎస్: యుఫోరియా ✦ శ్రీకృష్ణ: అఖిరగాని ఒక రాజు ✦ ఆదిత్య: నారీ నారీ నడుమ మురారి ✦ లీలామహల్: బాబార్ ప్రేమిస్తా ✦ రంజని స్క్రీన్-1: మన శంకరవరప్రసాద్‌గారు ✦ రంజని స్క్రీన్-2: అపర్ణా పద్మ, యుఫోరియా, బాబార్ ప్రేమిస్తా ✦ హిమగిరి: మన శంకరవరప్రసాద్‌గారు ✦ సప్తగిరి: విత్ లవ్. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

?: గోవిందపురంలో వీధిదీపాలు నిత్యం వెలుగుతున్నాయి. విద్యుత్తు వృథా అవుతోంది. - స్థానికులు, గోవిందపురం. ● విద్యుత్తు శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం. - పంచాయతీ కార్యదర్శి, జి.సత్యం. – న్యూస్‌టుడే, పూసపాటిరేగ

?: చెల్లూరులో శివారు ప్రాంతాల్లో కాలువలను శుభ్రం చేయడం లేదు. - స్థానికులు ● కార్మికులతో పనులు చేయిస్తాం. - శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

మేమున్నాం... మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

?: కూర్మవరంలో స్తంభం కూలిపోయే స్థితిలో ఉంది. - స్థానికులు ● పరిశీలించి సరిచేస్తాం. - పి.రామారావు, విద్యుత్తు శాఖ ఏఈ, – న్యూస్‌టుడే, ఎల్.కోట

ఇంకా మట్టిరోడ్డే దిక్కు



విజయనగరం మండలంలోని శివారు ప్రాంతాల్లో పక్కా రహదారులు కానరావడం లేదు. గ్రూప్ ఇళ్లు, అపార్టుమెంట్ల సంఖ్యతో పెరుగుతున్నా సౌకర్యాలు కొరవడుతున్నాయి. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాల సమయంలో మట్టిదారులు బురదమయమవుతున్నాయని వాపోతున్నారు. జల్‌జీవన్ మిషన్ కింద కుళాయిలు వేస్తామని చెప్పారు.. ఇంతవరకు పనులు చేయలేదని పేర్కొంటున్నారు. ఆయా సమస్యలపై ఎంపీడీవో వెంకటరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

ఆ మార్గంలో దుర్వాసనే..!

శృంగవరపుకోట మండలంలోని ధర్మవరం పంచాయతీ శివారు సన్యాసయ్యపాలెం నుంచి టీవీఎస్ రోడ్డుకు వచ్చే రహదారి పక్కన చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. దోమల బెడద ఎక్కువై అనారోగ్యాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ మార్గంలోనే వేలాది భక్తులు వస్తుంటారని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సమస్యను పంచాయతీ ఈవో సాయికృష్ణ వద్ద ప్రస్తావించగా చెత్తను తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

ప్లాంటు ఉంది.. తాగునీరే లేదు

జామి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంటు మరమ్మతులకు గురైంది. దీంతో విద్యార్థులకు శుద్ధజలం అందడం లేదు. బాగు చేయించేందుకు నిధులు లేక అలా వదిలేశారు. ఈక్రమంలో బోరు నీరే ఆధారమవుతోంది. పూర్వ విద్యార్థులు, దాతలు స్పందించాలని ప్రధానోపాధ్యాయుడు కుమార్ శేఖర్ కోరారు. సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేసినట్లు వెల్లడించారు. – న్యూస్‌టుడే, జామి

రోగులకు అభయం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

మారిన ఆహారపు అలవాట్లు.. జీవన శైలి.. తదితర కారణాలతో రోజురోజుకూ వ్యాధుల ముప్పు పెరుగుతోంది. దీంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్నాయి. నిత్యం వేలాది మంది వరుస కడుతున్నారు. ఈక్రమంలో సర్కారు దవాఖానాల్లో ఓపీ ప్రక్రియ ఆలస్యమవుతోంది. గంటల తరబడి లైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు టోకెన్ విధానాన్ని ప్రవేశ పెట్టారు. ముందుగానే ఆన్‌లైన్‌లో తీసుకోవాలి. ఈ సేవలకు ఆభా యాప్‌ను వినియోగించుకోవచ్చు.



విజయనగరంలోని మహారాజా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన బ్యానర్, క్యూఆర్ కోడ్

పడిగాపులకు ముగింపు

విజయనగరంలోని మహారాజా, ఘోష ఆసుపత్రులకు నిత్యం 1300 నుంచి 1700 మంది వరకు రోగులు వస్తుంటారు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీ కనిపిస్తోంది. చరవాణులున్నవారు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సహాయకుల వివరాలు నమోదు చేయించినా సరిపోతుంది. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్(ఏబీడీఎం) కింద ప్రవేశపెట్టిన స్కాన్ అండ్ షేర్ పద్ధతి ద్వారా క్యూలైన్లలో నిలబడే పని లేకుండా నిమిషాల్లోనే ఓపీ కార్డు పొందవచ్చు.

అందుబాటులో స్కానర్..

యాప్‌ను తెరిచి ఆధార్ కార్డు నంబరు కొడితే 14 అంకెల ఐడీ వస్తుంది. అనంతరం ఆసుపత్రిలోని ఓపీ కేంద్రంలో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే టోకెన్ వస్తుంది. వెంటనే రోగి వివరాలు సంబంధిత విభాగం సిబ్బందికి చేరుతాయి. వారిని సంప్రదిస్తే ఏ వివరాలు చెప్పకుండానే రసీదు అందిస్తారు. ఈమేరకు నగరంలోని రెండు ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా సిబ్బందిని సైతం నియమించారు. వీరు రోగి ఆధార్, చరవాణి నంబర్లతో ఐడీని క్రియేట్ చేసి, అందిస్తున్నారు. ఈ సేవలన్నీ ఉచితమని, సద్వినియోగం చేసుకోవచ్చని ఆసుపత్రి సూపరింటెండెంట్ అల్లు పద్మజ తెలిపారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని శైవక్షేత్రాల్లో మహా శివరాత్రికి ఏర్పాట్లు చేస్తున్నట్లు శాఖ జిల్లా సహాయ కమిషనర్ కె.శిరీష తెలిపారు. మంగళవారం ఆమె 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. రామతీర్థంలోని ఉమాసదా శివాలయం, పుణ్యగిరి దారగంగమ్మ, ధర్మవరం సన్యాసేశ్వరస్వామి తదితర దేవాలయాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. ఈనెల 15, 16వ తేదీల్లో జాతరలు జరగనున్న నేపథ్యంలో సిబ్బందిని డిప్యుటేషన్‌పై పంపిస్తున్నామని, స్వచ్ఛంద సంస్థలు, సంఘాల సభ్యులు, ఎన్ఎంఆర్‌లు సేవలు అందిస్తారన్నారు.

ధర్మవరంలో కొలువు దీరిన సన్యాసేశ్వరుడు

ప్రత్యేకాధికారులు..

'ఉత్సవాల నిర్వహణలో భాగంగా రామతీర్థానికి కె.శోభారాణి, పుణ్యగిరి- వై.వి.రమణి, ధర్మవరం సన్యాసేశ్వరస్వామి ఆలయానికి ఈవో ప్రసాద్‌ను ప్రత్యేకాధికారులను నియమించారు. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లు, తాగునీరు, మజ్జిగ, తాత్కాలిక మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఆయా ఆలయాలతో పాటు విజయనగరంలోని రామలింగేశ్వరస్వామి, కాశీ విశ్వేశ్వరస్వామి, సుబ్రహ్మణ్యస్వామి, కుమిలి దేవాలయాల్లో ఉచిత దర్శనంతో పాటు ప్రసాదాలు అందజేయనున్నాం. ఈమేరకు ఈవోలకు ఆదేశాలిచ్చాం' అని పేర్కొన్నారు.

గజ ఈతగాళ్లు..

చెరువులు, నదులు ఉన్న చోట గజ ఈతగాళ్లు ఉంటారు. స్నానాల అనంతరం మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేస్తాం. అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో ఉత్సవ కమిటీల సహకారం తీసుకుంటాం. అన్నిచోట్లా విద్యుత్తు వెలుగులు, పుష్పాలంకరణ ఉండేలా చూస్తున్నాం. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల సహకారం తీసుకుంటున్నాం. విద్యుత్తు, రెవెన్యూ శాఖలతో కలిసి ముందుకెళ్లనున్నాం.

పారిశ్రామిక పార్కును నిర్మించి తీరుతాం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట మండలంలోని బొడ్డవర ప్రాంతంలో జేఎస్‌డబ్ల్యూ పారిశ్రామిక పార్కుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుందని డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ అన్నారు. మంగళవారం బొడ్డవర సమీపంలోని జిందాల్ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఇది పూర్తయితే 30 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. నిర్వాసితులకు పరిహారం అందకపోతే అధికారులను సంప్రదించాలన్నారు. వైకాపా నాయకులు ఎన్ని వదంతులు ప్రచారం చేసినా నిర్మించి తీరుతామన్నారు. భాజపా నాయకులు సీహెచ్ ఆర్‌కే.ప్రసాద్, రామకోటి, తెదేపా నాయకులు జుత్తాడ రామసత్యం, లగుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న డీసీఎంఎస్ ఛైర్మన్ కృష్ణ

మంత్రి లోకేశ్‌కు కర్రోతు వినతి

భోగాపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు ఉండవల్లిలోని మంత్రి నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. భోగాపురం, ముంజేరు, నందిగాం గ్రామ రైతులు ఐటీ హబ్‌కు భూ సేకరణ విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వినతిపత్రం అందజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో సమీక్షించి అన్నదాతలకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారని బంగార్రాజు తెలిపారు.

వినతిపత్రం ఇస్తున్న బంగార్రాజు

త్వరితగతిన సర్వే

భోగాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని మండల ప్రత్యేకాధికారి ఎన్.వెంకటేశ్వరరావు ఆదేశించారు. భోగాపురం మండలంలోని సవరవిల్లి, రావాడ, కౌలువాడ, ఎ.రావివలస సచివాలయాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే పురోగతిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏవో కామేశ్వరరావు, గృహ నిర్మాణశాఖ ఏఈ వర్మ తదితరులున్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

నగదు అందజేస్తున్న రైల్వే, రాష్ట్ర ఉద్యోగులు

కొత్తవలస/వేపాడ, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా గంధవరం గ్రామానికి చెందిన క్యాన్సర్ బాధితుడు ఎన్.చరణ్‌కు శస్త్ర చికిత్స నిమిత్తం రూ.60 వేల ఆర్థిక సాయాన్ని కొత్తవలస మండలంలోని మునగపాకవానిపాలెం గ్రామానికి చెందిన రైల్వే, రాష్ట్ర ఉద్యోగులు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో రైల్వే విశ్రాంత టీటీఎం అప్పలనాయుడు, దాసరి కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ రత్నాజీ పాల్గొన్నారు.

అయ్యన్నపేట: నగరానికి చెందిన చోదకుడు శ్రీనివాస్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందాడు. ఆయన కుటుంబానికి తోటి చోదకులు అండగా నిలిచారు. మంగళవారం రూ.20 వేలు అందించారు.

నిత్యాన్నదానానికి విరాళం

బియ్యం బస్తాల వద్ద గ్రూపు సభ్యులు

మయూరి కూడలి: విజయనగరంలోని సంతపేట వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి శ్రీవాసవీ ఛారిటీ గ్రూప్ మంగళవారం రూ.60 వేల విలువైన బియ్యాన్ని అందించింది. అధ్యక్షుడు ఆలవెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

12న రక్తదాన శిబిరం

ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఏపీ విద్యుత్తు ఉద్యోగుల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయనగరం జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 12న రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు యూనియన్ ప్రాంతీయ కార్యదర్శి సురగాల లక్ష్మణ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు దాసన్నపేట విద్యుత్తు భవన్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, సమస్యల పరిష్కారంపై దృష్టిసారించనున్నట్లు కమిషనర్ బి.బాలస్వామి అన్నారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధిదీపాల ఏర్పాటు పనులు సకాలంలో జరిగేలా చూస్తామన్నారు. అనంతరం కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, మేయర్ వెంపడాపు విజయలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందజేశారు. సహాయ కమిషనర్ అప్పలరాజు, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, ప్రజారోగ్య అధికారి కొండపల్లి సాంబమూర్తి, సహాయ సిటీ ప్లానర్లు హరిబాబు, రమణమూర్తి, ఈఈ ప్రసాద్ తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న కమిషనర్ బాలస్వామి

పరిహారం పెంచాలని రైతుల డిమాండు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస- విజయనగరం నాలుగో రైల్వే లైను నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణకు పరిహారం పెంచాలని రైతులు డిమాండు చేశారు. మండలంలోని నిమ్మలపాలెం, దత్తి, తుమ్మికాపల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలో రైల్వే సహాయ కార్యనిర్వాహక ఇంజినీరు జగదీష్, ఆర్డీవో కార్యాలయ సీనియర్ సహాయకుడు ప్రేమ్‌కుమార్ మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మలపాలెంలో పలువురు అన్నదాతలు మాట్లాడుతూ బహిరంగ మార్కెటులో సెంటు భూమి రూ.3 లక్షలు ఉందన్నారు. ప్రభుత్వ ధర కేవలం రూ.19 వేలు ఉండడంతో తీవ్రంగా నష్టపోతామని వాపోయారు. విశాఖ- రాయపూర్, విశాఖ- అరకు జాతీయ రహదారులకు రెండున్నర రెట్లు అదనంగా పరిహారం చెల్లించారని గుర్తు చేశారు. భూమికి భూమి ఇవ్వాలని, లేదంటే బహిరంగ మార్కెట్ ధరను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

నిమ్మలపాలెంలో గ్రామసభ నిర్వహణ

వినతిపత్రం అందజేత

అయ్యన్నపేట: యాజమాన్యం నిర్ణయించిన ప్రకారం తమకు జీతాలు చెల్లించాలని ఆర్టీసీ అవుట్ సోర్సింగ్ కార్మికుల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ కుమార్ డిమాండు చేశారు. మంగళవారం డిపో ప్రబంధకుడు జె.శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు.

రేపు బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమ్మె

విజయనగరం కోట: బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు గురువారం సమ్మె చేపట్టనున్నట్లు టెలికాం ఉద్యోగుల జిల్లా కార్యదర్శి అలుగు వెంకటరావు, ఎన్ఎఫ్‌టీఈ జిల్లా కార్యదర్శి గార అప్పారావు తెలిపారు. నగరంలోని కార్యాలయం ముందు సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.

సీటీయూ సందర్శన

విద్యావిభాగం: ఉత్తరాఖండ్‌కు చెందిన మీడియా ప్రతినిధుల బృందం విజయనగరంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది.

16 మంది బైండోవర్

ఎస్.కోట: బొడ్డవర సమీపంలోని జేఎస్‌డబ్ల్యూ పారిశ్రామిక పార్కు భూవివాదం నేపథ్యంలో ముందు జాగ్రత్తగా 16 మందిని బైండోవర్ చేశామని సీఐ నారాయణమూర్తి తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ఎంపీపీకి మాతృవియోగం

డెంకాడ: డెంకాడ ఎంపీపీ బి.వాసుదేవరావు మాతృమూర్తి సావిత్రమ్మ(80) మృతి చెందారు. ఆమె భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్యే అప్పలనాయుడు, తెదేపా మండలాధ్యక్షుడు భాస్కరరావు తదితరులు నివాళులర్పించారు.

మాజీ సర్పంచి మృతి

కొత్తవలస: తుమ్మికాపల్లి మాజీ సర్పంచి వి.అచ్చియ్యమ్మ(80) వృద్ధాప్య సమస్యల కారణంగా ఇంట్లోనే చనిపోయారు. ఆమె కుమారుడు కొండలరావు ప్రస్తుత సర్పంచిగా ఉన్నారు.

ఉపాధ్యాయినికి పురస్కారం

విద్యావిభాగం: విజయనగరంలోని కణపాక ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఆచంట మణి 'నేషనల్ ఇన్నోవేటివ్ శిక్షా రత్న' అవార్డుకు ఎంపికయ్యారు. విద్యలో వినూత్న బోధన, విద్యా రంగానికి ఆమె చేసిన కృషికి గానూ ఛత్తీస్‌గఢ్‌కు చెందిన సంస్థ అందించింది. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపిక కాగా.. అందులో ఈమె ఒకరు. డీఈవో యు.మాణిక్యం నాయుడు అభినందించారు.

జయప్రదం చేయాలి

విద్యావిభాగం: పీఆర్సీ, ఆర్థిక బకాయిల సాధన కోసం ఈనెల 17న నిర్వహించనున్నట్లు చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. జడ్పీ మినిస్టీరియల్ భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, రాము, తిరుపతినాయుడు, ఎస్.వెంకటరావు పాల్గొన్నారు.

భూ సమస్యపై పోరాడతాం

భోగాపురం: అభివృద్ధి పేరుతో భూములను తీసుకునేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాటం చేస్తామని వైకాపా నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని నందిగాం గ్రామంలో మండలస్థాయి కమిటీ నియామక సమావేశం మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గంలోని సమస్యలను మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు.

నిలిచిన యంత్రాలు

శృంగవరపుకోట: డీజిల్, హైమర్, బిట్లు.. తదితర రేట్లు విపరీతంగా పెరిగినందున పాత ధరలకు బోర్లు తీయలేమని ఏపీ బోర్‌వెల్స్ అసోసియేషన్ ప్రతినిధి ఎం.మంగరాజు తెలిపారు. మంగళవారం నుంచి సమ్మెలోకి దిగినట్లు ప్రకటించారు. ఈనెల 20 వరకు యంత్రాలన్నీ నిలిపివేస్తామన్నారు.

సంపుటి ఆవిష్కరణ

కంటోన్మెంట్: నగరంలోని గురజాడ గ్రంథాలయంలో మంగళవారం సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య సభలో వి.వెంకటరావు రాసిన 'శ్రమ పరిణామం- శ్రమ పరిమాణమూ' వ్యాస సంపుటిని సాహితీవేత్త జగన్నాథస్వామి ఆవిష్కరించారు. ప్రముఖ కవి గంటేడ గౌరునాయుడు, సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి చీకటి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

దర్పణాల అందజేత

లక్కవరపుకోట: ముస్తాబు కార్యక్రమంలో భాగంగా మండలంలోని 51 పాఠశాలలకు ఎంఈవో జి.శ్రీనివాసరావు దర్పణాలను అందజేశారు. కింద పడినా పగిలిపోవన్నారు. యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.వెంకటరమణ, ఎస్.సన్యాసిరావు తదితరులున్నారు.

జిందాల్‌ను వెనకేసుకురావడం తగదు

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ తదితరులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జిందాల్ సంస్థకు వత్తాసు పలుకుతూ మాట్లాడిన డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణకు మాట్లాడే అర్హత లేదని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్ల జగన్, జనసేన నాయకుడు ఆదాడ మోహనరావు అన్నారు. మంగళవారం బొడ్డవరలో జిందాల్ నిర్వాసితులతో కలసి విలేకరులతో మాట్లాడారు. రైతులను నిలువునా ముంచిన జిందాల్‌ను వెనకేసుకురావడం తగదన్నారు. నిర్వాసితులకు జరిగిన అన్యాయంపై నిజ నిర్ధారణ కమిటీ వేసి నిగ్గు తేల్చాలన్నారు. ఎంపీపీ సోమేశ్వర్రావు, సర్పంచి గనివాడ సంతోషికుమారి తదితరులు పాల్గొన్నారు.

పాసు పుస్తకాల పరిశీలన

అధికారులకు సూచనలు చేస్తున్న జేసీ మాధవన్

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా సంయుక్త కలెక్టరు సేదు మాధవన్ మంగళవారం సందర్శించారు. పెదఖండేపల్లి, ఆలుగుబిల్లి, చీడిపాలెం తదితర గ్రామాల రైతులకు చెందిన పాసు పుస్తకాలను పరిశీలించారు. తహసీల్దార్ డి.శ్రీనివాసరావు ఇతర అధికారులున్నారు.

భోగాపురం, న్యూస్‌టుడే: భోగాపురం మండల కేంద్రంలోని ఎంఎల్ఎస్ గోదాంను మంగళవారం డిప్యూటీ కలెక్టర్ ప్రమీలా గాంధీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలోని బియ్యం నిల్వల వివరాలు, రికార్డుల నిర్వహణ, తూనిక యంత్రాల పనితీరు.. తదితర అంశాలను ఆమె పరిశీలించారు. సరఫరాలో పారదర్శకత ఉండేలా నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. సూపర్‌వైజర్ స్వర్ణలక్ష్మి తదితరులున్నారు.

ధర్నా విజయవంతానికి పిలుపు

మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు అప్పారావు

విద్యావిభాగం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఉద్యోగులకిచ్చిన హామీల అమలు కోరుతూ రెండోదశ పోరాటంలో భాగంగా ఈ నెల 13న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు వై.అప్పారావు తెలిపారు. మంగళవారం మహారాజా సంస్కృత ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. విజయవంతం చేయాలని కోరారు.

కొత్తవలస/వేపాడ: దేశవ్యాప్తంగా ఈనెల 12న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఆటో కార్మికులు ఏఐటీసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మంగళవారం గోడప్రతులు విడుదల చేశారు. ఆటో యూనియన్ నాయకుడు ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

మంచితనానికి, మానవత్వానికి మారుపేరుగా మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసితిరి. మీ అకాల మరణం మాకు తీరనిలోటు... మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ జనపరెడ్డి ఈశ్వరరావు గారు
Ex. సర్పంచ్
TDP విశాఖ పార్లమెంట్ కమిటీ మెంబర్
బొడ్డాం గ్రామం, వేపాడ మండలం

భార్య: జనపరెడ్డి సన్యాసమ్మ
Ex. సర్పంచ్, బొడ్డాం
AMC డైరెక్టర్, కొత్తవలస

కుమారుడు: జనపరెడ్డి గుణవర్ధన్

కుమార్తె - అల్లుడు: నారంశెట్టి పావని - అప్పన్నబాబు
మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు
బొడ్డాం గ్రామప్రజలు

పెద్దకర్మ: తే॥ 11-02-2026ది బుధవారం బొడ్డాం గ్రామంలో మా స్వగృహమునందు జరుపబడును

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు విజయనగరం జిల్లా, విజయనగరం మండలం కాపురస్తులు అయిన గుండు లక్ష్మి W/o రమేష్ మరియు గుండు తేజ నిహారిక W/o పైడి రవీంద్ర గార్లు ఇచ్చిన భోగట్టా ప్రకారము, నా క్లయింట్లు విజయనగరం జిల్లా, విజయనగరం మండలం కాపురస్తులు అయిన మల్లపురెడ్డి సునీత W/o మల్లపురెడ్డి చిన్నరాజు గారి క్రయపురోణి మరియు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ అయిన మంగెన వెంకట లక్ష్మణస్వామి S/o శ్రీ రామ బ్రహ్మానందం మరియు మంగెన అన్నపూర్ణ నాగలక్ష్మి W/o వెంకట లక్ష్మణస్వామి మరియు మల్లపురెడ్డి చిన్నరాజు S/o మల్లపురెడ్డి గోపాలం గారి క్రయపురోణి మరియు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ అయిన మంగెన వెంకట లక్ష్మణస్వామి S/o శ్రీ రామబ్రహ్మానందం మరియు అడబాల నాగబాబు S/o రామమూర్తి గార్ల వద్ద నుండి దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తులను క్రయము పొందుటకు నిర్ణయించుకుని టోకెన్ అడ్వాన్స్‌ని ఇచ్చియున్నారు. సదరు ఆస్తులను మల్లపురెడ్డి సునీత W/o మల్లపురెడ్డి చిన్నరాజు గారు శ్రీ విజయనగరం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో దస్తావేజు నెంబర్ 4423/2015 మూలముగా మరియు మల్లపురెడ్డి చిన్నరాజు S/o మల్లపురెడ్డి గోపాలం శ్రీ విజయనగరం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో దస్తావేజు నెంబర్ 4422/2015 మూలముగా క్రయము పొందియున్నారు.

సదరు ఈ దిగువ తెలిపిన ఆస్తిని నా క్లయింట్ క్రయము పొందుటకు, ఎవ్వరికైనా ఎట్టి అభ్యంతరములు, అక్షేపణలు, కోర్టు తగాదాలు, లీజులు, క్రయపురోణి మరియే ఇతరములు వున్న యెడల ఈ బహిరంగ ప్రకటన తేది నుండి 7 రోజులలోగా ఈ ప్రకటనలోని నా యొక్క చిరునామాకు లిఖితపూర్వకంగా కాని లేదా ప్రత్యక్షంగా కాని తెలియపరచవలెను. లేని యెడల సదరు షెడ్యూల్ దాఖల ఆస్తి నిర్వివాద ఆస్తి అని రూఢీ పరచుకొని పైన తెలిపిన విక్రయదారు నుండి నా క్లయింట్ క్రయము పొందగలరు. పిదప ఎవ్వరూ సదరు దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తుల పరముగా నా క్లయింట్‌కు గల హక్కును ప్రశ్నించజాలరని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

దస్తావేజు నెంబర్ 521/2020 షెడ్యూల్

విజయనగరం జిల్లా, విజయనగరం యిలాకా, విజయనగరం మండలం ఇదివరలో ధర్మపురి గ్రామ పంచాయతీలో యుండి ప్రస్తుతము విజయనగరం మున్సిపాలిటీలో చేరినటువంటిన్ని ధర్మపురిలో సర్వే నెంబర్ 46/3లో భాగమునకు చెందిన 579చ॥గ॥ మరియు 336 చ॥గ॥ విస్తీర్ణముగల స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలములకు కొలతలు, హద్దులు వివరములు:

కొలతలు: తూర్పు పడమర్లకు ఉత్తర దిశ : 57 అడుగులు 9 అంగుళాలు (17.60 మీ.)
తూర్పు పడమర్లకు దక్షిణ దిశ : 57 అడుగులు 9 అంగుళాలు (17.60 మీ.)
ఉత్తర దక్షిణములకు తూర్పు దిశ : 46 అడుగులు 9 అంగుళాలు (14.24 మీ.)
ఉత్తర దక్షిణములకు పడమర దిశ : 48 అడుగులు (14.63 మీ.)

పూర్తి పర్మితి: 304చ॥గ॥ (254.14 చ.మీ.) దీనికి అత్తి దక్షిణముగా

కొలతలు: తూర్పు పడమర్లకు ఉత్తర దిశ : 57 అడుగులు 9 అంగుళాలు (17.60 మీ॥)
తూర్పు పడమర్లకు దక్షిణ దిశ : 58 అడుగులు (17.67 మీ॥)
ఉత్తర దక్షిణములకు తూర్పు దిశ : 42 అడుగులు 9 అంగుళాలు (13.03 మీ॥)
ఉత్తర దక్షిణములకు పడమర్ల దిశ : 42 అడుగులు 9 అంగుళాలు (13.03 మీ॥)

పూర్తి పర్మితి: 275 చ॥గ॥ (22.90 చ॥మీ॥) వెరశి 579 చ॥గ॥

హద్దులు: తూర్పు: చందక శ్రీనివాస్‌రావు గారి ఆస్తి
దక్షిణ : మల్లపురెడ్డి చిన్నరాజు గారి నుండి ఈ రోజున మంగెన వెంకట లక్ష్మణ స్వామి వగైరాలు క్రయపరచుకున్న ఖాళీస్థలం.
పడమర: గుండు జనార్ధనరావు గారి లే-అవుట్
ఉత్తరం: తూర్పు వైపునగల సిమెంట్ రోడ్డుకు రాకపోకలు నిమిత్తము ఏర్పాటు కాబడిన 20 అడుగుల వెడల్పు గల కామన్ రస్తా

ధస్తావేజు నెంబర్ 522/2020 షెడ్యూల్

కొలతలు: తూర్పు పడమర్లకు ఉత్తర దిశ : 58 అడుగులు (17.67 మీ॥)
తూర్పు పడమర్లకు దక్షిణ దిశ : 41 అడుగులు 9 అంగుళాలు (12.72 మీ॥)
ఉత్తర దక్షిణములకు తూర్పు దిశ : 57 అడుగులు 9 అంగుళాలు (17.60 మీ॥)
ఉత్తర దక్షిణములకు పడమర్ల దిశ : 63 అడుగులు 3 అంగుళాలు (19.27 మీ॥).

పూర్తి పర్మితి : 336 చ॥గ॥ (280.89 చ॥ మీ॥)

హద్దులు: తూర్పు: చందక రమణమ్మ W/o సీతారాం గారి ఆస్తి
దక్షిణం: గేదెల బంగారయ్య గారి ఖాళీస్థలం
పడమర: చందక బంగారయ్య గారి ఖాళీస్థలం
ఉత్తరం: మల్లపురెడ్డి సునీతా గారి నుండి ఈ రోజున మంగెన వెంకట లక్ష్మణ స్వామి వగైరాలు క్రయపర్చుకున్న ఖాళీస్థలం

ఇట్లు
సంఘంరెడ్డి మధుసూధనరావు, న్యాయవాది
శివాలయము వీధి, విజయనగరం, సెల్: 9440163944, 9052446888

(c) eenadu

ఈనాడు
పశ్చిమగోదావరి
బుధవారం ఫిబ్రవరి 11, 2026

పడుతుందా అడుగు.. పడిపోతుందేమో ముందు అడుగు

తాడేపల్లిగూడెం మండలం త్యాజంపూడి-వీరంపాలెం మధ్య ఎర్ర కాలువపై బండి బాట వంతెన నిర్మించారు. 2018లో నాణ్యత లోపంతో ఎర్రకాలువ వరద ఉద్ధృతికి కొట్టుకుపోయింది. అప్పట్లో రైతులు రాకపోకలకు తాత్కాలిక తీగల వంతెన ఏర్పాటు చేసుకున్నారు. నేడు ఆ తీగలు తుప్పు పట్టడంతో ప్రమాదపు టంచున నిలిచింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. - **న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం వన్‌టౌన్**

క్యాన్సర్ వైద్య శిబిరం నేడు

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వారి సహకారంతో కొణితివాడలో బుధవారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ తెలిపారు.

ఈ-ఆఫీస్ ద్వారానే కార్యకలాపాలు : జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల ద్వారా జరిగే కార్యకలాపాలన్నీ ఇక నుంచి ఈ-ఆఫీస్ నుంచే జరగాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఆ అంశంపై రెవెన్యూ ఉద్యోగులకు ఆయన మంగళవారం గూగుల్ సాయంతో అవగాహన కల్పించారు. రెవెన్యూ డివిజన్ అధికారులు రోజూ ఉదయం, సాయంత్రం ఈ-ఆఫీస్ ద్వారా ఫైళ్లను పరిశీలించాలని సూచించారు.

ఇటు రాకు.. వస్తే అంచుకు పోకు

ఆకివీడు రైల్వే క్యాబిన్ రోడ్డులో ఒక చోట అంచు పూర్తిగా కుంగిపోయింది. అక్కడున్న మురుగు బోదె లోతుగా.. ప్రమాదకరంగా ఉంది. ఎక్కడ వాహనాలు జారి అందులో పడతాయోనని నిత్యం భయాందోళనల మధ్య రాకపోకలు సాగిస్తున్నామని వాహనచోదకులు వాపోతున్నారు. సీసీ రోడ్డు అంచును పటిష్ఠపరచాలని కోరుతున్నారు. ఈ విషయమై నగర పంచాయతీ మేనేజర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - **న్యూస్‌టుడే, ఆకివీడు**

పశ్చిమ ప్రకాశించాలి.. ప్రగతిలో వికసించాలి

వ్యవసాయంలో ముందు.. పారిశ్రామికంగా వెనుక

ఈనాడు డిజిటల్-భీమవరం: రాష్ట్ర తలసరి ఆదాయంలో జిల్లా వాటా మరింత పెరగాలి. వ్యవసాయంలో పురోగతి సాధిస్తున్నా సేవా, పారిశ్రామిక రంగాల్లో మెరుగుపడాలి. ప్రాథమిక రంగాల పరంగా సేవల్లో ఏ+, వ్యవసాయంలో ఏ, పారిశ్రామిక రంగాల్లో సీ ర్యాంకులు సాధించింది. ఈ విషయం కలెక్టర్ల వర్చువల్ సదస్సులో వెల్లడించారు.

పరిశ్రమలపై దృష్టి సారించాలి.. తయారీ రంగంలో 2025-26 సంవత్సరానికి 19 పరిశ్రమలు నమోదై, స్థానికంగా 1411 మందికి ఉపాధి కల్పించేలా లక్ష్యం పెట్టుకోగా ఒక్కటి కూడా లేకపోవడంతో ఆఖరిలో నిలిచింది. జిల్లాలో ఆక్వారంగం చాలా కీలకమైంది. ఇందులో ప్రత్యామ్నాయం వైపు అడుగులు వేయడంతో పాటు నాణ్యమైన సీడ్, ఫీడ్, ఉత్పత్తులపై దృష్టి సారించాలి. కొబ్బరి క్లస్టర్ విధానం, డ్రోన్ టెక్నాలజీ, అరటి, మామిడి పంటల సంరక్షణ, సూక్ష్మ నీటి పారుదల, యాంత్రీకరణపై దృష్టి సారించారు.

సంవత్సరం	అంచనాలు (రూ.కోట్లలో)	వృద్ధి	రాష్ట్రంలో మనవాటా (శాతాలు)
జిల్లా స్థూల ఉత్పత్తి 11 స్థానం (జీడీడీపీ)			
2024-25	64,531	12.16	4.06
2025-26	73,970	14.63	4.20
వ్యవసాయం, అనుబంధ రంగం 3 ర్యాంకు			
2024-25	28,431	11.65	5.68
2025-26	33,058	16.27	6.12
పారిశ్రామిక రంగం 17 వ ర్యాంకు			
2024-25	8,675	18.38	2.47
2025-26	9,555	10.27	6.12
సేవా రంగం 11 వ ర్యాంకు			
2024-25	22,579	9.93	3.64
2025-26	25,577	13.28	3.65
తలసరి ఆదాయం 6 ర్యాంకు			
2024-25	రూ.2,98,864	11.79	
2025-26	రూ.3,38,488	14.41	

ప్రధాన రంగాల్లో పనితీరు సూచికలు

రంగం	ఇండికేటర్లు	స్కోరు	గ్రేడ్
వ్యవసాయ, అనుబంధం	31	86	ఏ
సేవలు	6	92	ఏ+
పరిశ్రమలు	4	38	సి

ప్రతిభకు వేదిక.. అవకాశం మీదిక!

కేంద్ర బడ్జెట్‌పై యువతకు క్విజ్ పోటీలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: విద్యార్థులు, యువతతో మమేకమయ్యేలా.. వారిలో స్ఫూర్తి నింపేలా ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమయం కేటాయిస్తున్నారు. గతంలో విద్యార్థుల్లో పరీక్షలంటే భయం తొలగించేందుకు, వందేభారత్ రైళ్ల ప్రారంభోత్సవం సందర్భంగా మరోసారి.. నేరుగా లేకుంటే వర్చువల్‌గా ప్రధాని విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఇలాంటి అవకాశమే మరోసారి కల్పించారు. 2026 కేంద్ర బడ్జెట్‌పై యువత అభిప్రాయాలను క్విజ్ పోటీల రూపంలో పంచుకునే సదావకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది.

ప్రధానితో మాట్లాడే అవకాశం.. 'మై భారత్' వెబ్‌సైట్‌లో క్విజ్ వివరాలు పొందుపరిచారు. https://mybharat.gov.in/quiz వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసి పోటీలో పాల్గొనవచ్చు. 15-29 ఏళ్ల మధ్య వయసున్న వారు అర్హులు. క్విజ్‌లో 30 బహుళైచ్ఛిక ప్రశ్నలుంటాయి. వీటికి 15 నిమిషాల్లో సమాధానాలివ్వాలి. 30కి 10 మార్కులు వస్తే అర్హత పొందినట్లు పరిగణిస్తారు. ఈ నెల 17వ తేదీ లోపు ఎప్పుడైనా ఆన్‌లైన్‌లో ఈ ప్రక్రియ పూర్తిచేయవచ్చు. పాల్గొన్న వారందరికీ ధ్రువపత్రాలు అందజేస్తారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రధాని నరేంద్ర మోదీతో వర్చువల్‌గా మాట్లాడే అవకాశం కల్పిస్తారు.

ఈ పోటీలపై అన్ని కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు 'మై భారత్' ఉమ్మడి జిల్లా బాధ్యుడు రాము తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో గర్భిణి మృతి
6లో

దారిలో నిల్చొని చూస్తోంది!

- ఎవరైనా వస్తారనీ.. నిర్మిస్తారనీ
- మూలుగుతున్న రూ.99 కోట్లు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే

భీమవరం - తాడేపల్లిగూడెం జిల్లాలోనే అత్యంత కీలకమైన రహదారి. ప్రభుత్వాలు మారుతున్నా దీని తలరాత దశాబ్దాలుగా మారక ప్రజలు ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు. కూటమి పాలనలో అయినా మారుతుందని ఆశగా ఎదురు చూశారు. అనుకున్నట్లే కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ చొరవతో 2024 అక్టోబరులో కేంద్ర ప్రభుత్వం కేంద్ర రహదారులు నిధులు (సీఎస్‌ఆర్) రూ.99 కోట్లు మంజూరు చేసింది. ఆ తర్వాత ఒక్క అడుగూ ముందుకు పడలేదు. నిధులున్నా.. పనులెందుకు జరగడం లేదో అసలేం జరుగుతుందో అర్థం కావడం లేదు.

భీమవరం-పిప్పర వరకు 16 కి.మీ దూరం. లోసరి వద్ద తీర ప్రాంత జాతీయ రహదారి నుంచి భీమవరం పట్టణం వరకు 15 కి.మీ. ఈ మొత్తం దూరాన్ని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించి అభివృద్ధి చేయాలి. గ్రామాలున్న చోట్ల సీసీ, మిగిలిన చోట్ల బీటీ రహదారులు నిర్మించాలి. పిప్పర నుంచి భీమవరం వైపు కొంత మేర పంట కాలువకు పటిష్ఠమైన రిటైనింగ్ గోడ నిర్మించాలి. దీని కోసం కొంత భూసేకరణ కూడా చేయాల్సి వస్తుంది.

రామలక్ష్మణ్‌నగర్ సమీపంలో ప్రమాదకరంగా మలుపు

ప్రస్తుతం ఇలా.. ● గరగపర్రు వద్ద పంట కాలువపై శిథిల వంతెన ప్రమాదకరంగా ఉండటంతో కొన్ని నెలల కిందట భారీ వాహనాల రాకపోకలను నిషేధించారు. ద్విచక్ర, తేలికపాటి వాహనాలు, ఆర్టీసీ బస్సులు మాత్రమే తిరుగుతున్నాయి. ● గొల్లలకోడేరు వద్ద మలుపు ప్రమాదకరంగా ఉండగా యండగండి, ఉణుదుర్రు, అప్పనవీడు తదితర చోట్ల రోడ్డు ఇరుకుగా ఉంది. ● లోసరి వైపు పట్టణ పరిధిలో దారి అధ్వానంగా తయారైంది. కొంత మేర తాజాగా ఆక్రమణలు తొలగించారు. ● రామలక్ష్మణ్ నగర్ వద్ద మలుపు, దశాబ్దాల కిందట నిర్మించిన చిన్న వంతెన ప్రమాదాలకు నిలయంగా మారాయి. ● గొల్లవానితిప్ప వద్ద రహదారి విస్తరణ జరగలేదు.

ఏమి చేయాలి?.. జిల్లాలో ప్రజాప్రతినిధులంతా సమస్య తీవ్రతను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించాలి. దీని కోసం అసెంబ్లీ సమావేశాలను వేదికగా చేసుకుని గళమెత్తాలి.

అనుమతి రావాలి.. సీఎస్‌ఆర్ నిధులు సిద్ధంగా ఉన్న విషయం వాస్తవమే. ఈ రోడ్డు సమస్య ప్రభుత్వం దృష్టిలో ఉంది. అనుమతి రాగానే టెండర్లు పిలిచి పనులు చేపట్టేందుకు శాఖాపరంగా సిద్ధంగా ఉన్నామని ర.భ శాఖ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

ఒడ్డుకు చేరకుండానే.. మృత్యు ఒడికి

తీరంలో ఆలివ్ రిడ్లే తాబేళ్ల కళేబరాలు

మొగల్తూరు, నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం నియోజకవర్గ పరిధిలో సముద్ర తీరానికి గత రెండు రోజులుగా పదుల సంఖ్యలో ఆలివ్‌రిడ్లే తాబేళ్ల కళేబరాలు కొట్టుకువచ్చాయి. మొగల్తూరు, నరసాపురం మండలాల పరిధిలో 19 కిలోమీటర్ల మేర సముద్ర తీరం విస్తరించి ఉండగా ఇటీవల 29 వరకు తాబేళ్ల కళేబరాలను అధికారులు గుర్తించారు.

పేరుపాలెంలో సముద్ర తీరానికి కొట్టుకువచ్చిన తాబేలు కళేబరం ఇది. చేపల వలలో చిక్కుకుపోవడం వల్ల ఇది మృత్యువాత పడినట్లు అధికారులు భావిస్తున్నారు.

వలల ప్రభావంతోనే.. ఆలివ్‌రిడ్లే తాబేళ్లు నవంబరు నుంచి మార్చి నెల మధ్య గుడ్లు పెట్టేందుకు సముద్ర లోతుల్లోంచి తీరానికి వస్తుంటాయి. ఈ క్రమంలో అవి మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వినియోగించే వలలకు చిక్కుకుని, ఇంజిను బోట్ల ప్రభావంతో గాయాలపాలై మృతి చెందుతున్నాయి. జిల్లాలోని సముద్ర తీరంలో తాబేళ్ల గుడ్ల సేకరణ, సంరక్షణ బాధ్యతలను అటవీశాఖ నిర్వహిస్తోంది. గత నెలన్నరలో 1,315 గుడ్లు సేకరించి సంరక్షణ కేంద్రంలో భద్రపరిచారు.

సంరక్షణకు చర్యలు.. తీరానికి చేరిన తాబేళ్లను రక్షిస్తున్నామని, వాటి గుడ్లను సేకరించి పిల్లలు బయటకు వచ్చే వరకు సంరక్షణ బాధ్యతలు చూస్తున్నామని ఫారెస్టు రేంజర్ ఎం.కరుణకుమార్ తెలిపారు. తాబేళ్లకు హాని జరగకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై మత్స్యకారులకు అవగాహన కల్పించేలా ఆ శాఖ అధికారులకు సూచనలు చేశామని జిల్లా అటవీశాఖాధికారి డీఏ కిరణ్ పేర్కొన్నారు.

ఆహారం సమృద్ధి.. సంతానం వృద్ధి

- కొల్లేరుకు 60 లక్షల విహంగాలు
- పూర్తయిన పక్షుల గణన

కైకలూరు, మండవల్లి, న్యూస్‌టుడే: కొల్లేరు పరీవాహకం పరిధిలో దేశ, విదేశీ విహంగాలు సందడి చేస్తున్నాయి. ప్రతి ఏటా ఇక్కడకు వచ్చే వాటి కంటే వీటి సంఖ్య రెట్టింపైనట్లు అటవీ అధికారులు గుర్తించారు. పులికాట్ సరస్సు తరువాత కొల్లేరులోనే భారీ సంఖ్యలో పక్షులు ఉండటం విశేషం. 208 పక్షి జాతులను గుర్తించగా సుమారు 60 లక్షల విహంగాలు కొల్లేరులో సేదతీరుతున్నట్లు నిర్ధారించారు.

అనువైన ఆవాసం

అరుదైన చిత్తడి నేలల్లో కొల్లేరు సరస్సు ఒకటి. వర్షాకాలం ప్రారంభం నుంచి వేసవి దాకా సరస్సులో సమృద్ధిగా నీరు ఉంటుంది. దీంతో 90 రకాల చేపలు, చిట్టి నత్తలు, పీతలు, ఎన్నో రకాల కీటకాలతో ఆహారానికి కొదవ ఉండదు. 77 వేల ఎకరాల విస్తీర్ణంలో భారీ వృక్షాలు, కిక్కిస పొదలు.. ఆటపాక, మాధవపురం పక్షుల సంరక్షణ కేంద్రాల్లో చెట్లు, ఇనుప గ్రిల్స్ ఏర్పాటుతో సంతానోత్పత్తికి అనువైన ఆవాసం కలిగి ఉండటంతో పక్షుల సంఖ్య రెట్టింపైంది.

పరిరక్షణకు పటిష్ఠ చర్యలు..

పక్షులను సంరక్షిస్తే భవిష్యత్తు తరాలు బాగుంటాయి. వాటి పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నాం. గణనలో గుర్తించిన సమాచారాన్ని జాతీయ, రాష్ట్ర వన్యప్రాణి అధికారులకు తెలియజేస్తాం. దీంతో వీటి సంరక్షణకు అవలంబించాల్సిన విధానాలు, ఆవాసాల ఏర్పాటు, ఆక్రమణలు, కాలుష్య నివారణకు దోహదపడతాయి.
- **బీఎన్ఎన్ మూర్తి, సీసీఎఫ్**

అటవీ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, పర్యావరణ నిపుణులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, పక్షి ప్రేమికులు పక్షుల గణనలో పాల్గొన్నారు. కొల్లేరు విస్తరించిన 9 మండలాల్లోనూ అత్యాధునిక సాంకేతికత డ్రోన్ కెమెరా ద్వారా వీటిని శాస్త్రీయంగా లెక్కించి రికార్డు చేశారు. గతంలో రెండు పదుల సంఖ్యలో వచ్చిన అరుదైన పక్షి జాతులు ఈ సారి వేలాది ఉన్నట్లు గుర్తించారు.

అరుదైన జాతుల గుర్తింపు

ఇందులో గ్రేటర్ ఫ్లెమింగో, నార్తర్న్ పింటెయిల్స్, గాడ్విట్స్, లేసర్ విస్లింగ్ డక్, లిటిల్ స్టిల్స్, పెయింటెడ్ స్టార్క్, ఎగ్రెట్స్, గ్రేహెడెడ్, ల్యాప్‌వింగ్, షెల్ డక్, ఎరోషియన్ క్యూట్ గూళ్లు కట్టుకుని ఆహారాన్ని సేకరిస్తూ సంతానోత్పత్తి చేసుకుంటున్నాయి.

కొత్త పనులివీ.. పాత సొమ్ములేవీ?

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని పట్టణాలు విస్తరించాయి. తృతీయ శ్రేణి.. స్పెషల్ గ్రేడ్ నుంచి నగరపాలక సంస్థల హోదా అందుకోనున్నాయి. ఉపాధి, విద్య, మెరుగైన జీవన ప్రమాణాలకు ఇవి కేంద్రాలుగా మారాయి. అలాంటి పట్టణాల్లో అభివృద్ధిపై బిల్లు బకాయిల భారం పడింది. గత వైకాపా హయాంలో ఎదుర్కొన్న ఇబ్బందుల నుంచి పట్టణాలు ఇంకా తేరుకోలేదు. పాత బకాయిలు చెల్లించకపోవడంతో కొత్త పనులు చేసేందుకు గుత్తేదారులు ఉత్సాహం చూపడం లేదు. ఆ ప్రభావం పట్టణాల అభివృద్ధిపై పడుతోంది.

భీమవరంలోని బుధవారం మార్కెట్ కూడలిలో ఉన్న మంచినీటి సర్వీసు రిజర్వాయర్ ఇది. మెట్లు శిథిలమయ్యాయి. ఇక్కడ పర్యవేక్షించాల్సిన అధికారి భవనమూ శిథిలమైంది. వాటన్నింటిని పూర్తి చేయడానికి రూ.24 లక్షలతో టెండరు ఆమోదించారు. పాత బకాయిలు చెల్లించకపోవడంతో పనులు చేసేందుకు గుత్తేదారులు ముందుకు రావడం లేదు.

వైకాపా అయిదేళ్లలో పనులు చేయించినా.. బిల్లులు సకాలంలో విడుదల కాలేదు. బిల్లు అప్‌లోడ్ చేయడానికి ఓ విధానం, చెల్లించడానికి మరో కొత్త విధానమంటూ కాలయాపన చేశారు. వాటి నుంచి ఇప్పటికీ ఒడ్డున పడలేదు. దీంతో పట్టణాల్లోని గుత్తేదారులు పనులు దక్కించుకునేందుకు ఉత్సాహం చూపడంలేదు.

రెండేళ్లుగా.. రహదారులు, డ్రెయిన్లు తదితర అభివృద్ధి పనులు పూర్తయిన 3 నెలల్లోపు బిల్లు మొత్తం చెల్లించాలి. అత్యవసర పనులకు వెనువెంటనే నగదు ఇవ్వాల్సి ఉన్నా.. రెండేళ్లుగా బిల్లు చెల్లింపులు లేవని గుత్తేదారులు వాపోతున్నారు. ప్రస్తుతం టెండరు ఆమోదమై రూ.30 కోట్లు విలువైన పనులు వేచి చూస్తున్నాయి. బిల్లులు సకాలంలో ఇవ్వకపోతే కొత్త పనులకు టెండరు వేసేందుకు వెళ్లలేమని గుత్తేదారులు చెబుతున్నారు. 'బిల్లులు సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేశాం. ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు బకాయిలు చెల్లించేలా ప్రతిపాదనలు పంపించాం.' అని పురపాలక రాజమహేంద్రవరం ఆర్డీ నాగనరసింహారావు తెలిపారు.

బకాయిలిస్తేనే ముందుకొస్తామంటున్న గుత్తేదారులు

పురపాలక సంఘంలో రూ.16 కోట్ల విలువైన పనులు పూర్తి చేశాం. రెండేళ్లుగా బిల్లులు చెల్లించడం లేదు. అప్పులకు ప్రతి నెలా వడ్డీ రూపంలో రూ.లక్షలు చెల్లించలేకపోతున్నామంటూ భీమవరంలోని గుత్తేదారులంతా కమిషనర్ రామచంద్రారెడ్డికి విన్నవించుకుంటున్న చిత్రమిది.

పట్టణాల వారీగా బకాయిలు (రూ.కోట్లలో)

	బకాయిలు	ప్రస్తుతం టెండరు ఆమోదమైన పనులు
భీమవరం	16	35
పాలకొల్లు	10	17
తాడేపల్లిగూడెం	3	30
నరసాపురం	2	15
తణుకు	8	9
ఆకివీడు	0.6	15

రాణా.. తందానా

తణుకు, న్యూస్‌టుడే: తణుకు నియోజకవర్గంలోని పోలీసు స్టేషన్ల పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. రోజుకో అధికారి వివిధ కారణాలతో స్టేషన్ విడిచి వెళ్లిపోతుండటం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కొన్ని రోజుల కిందట ఒకేసారి తణుకు రూరల్ సీఐతో పాటు తణుకు రూరల్, అత్తిలి ఎస్సైలు సెలవులోకి వెళ్లిపోవడం సంచలనంగా మారింది. ఇంతలోనే తణుకు పట్టణ స్టేషన్‌లో జరిగిన ఏసీబీ దాడిలో లంచం తీసుకుంటూ రైటర్ దొరికిపోవడం కలకలం రేపింది. ఇదే వ్యవహారంలో మంగళవారం పట్టణ సీఐ, ఎస్సైను వీఆర్‌కు పంపించడం మరి కొంతమంది సిబ్బందిలో గుబులు పుట్టిస్తోంది.

సెటిల్‌మెంట్లకు అడ్డాగా.. నియోజకవర్గంలో పోలీసు స్టేషన్లు సెటిల్‌మెంట్లకు అడ్డాగా మారాయి. అత్తిలి స్టేషన్ పరిధిలో కేసు కట్టాలంటే కిందస్థాయి సిబ్బందికి సొమ్ములు ఇచ్చుకోవాల్సిందేనని పలువురు బాధితులు వాపోతున్నారు. వాహనాల చోరీల వ్యవహారంలో కేసు కట్టకపోవడం, పీజీఆర్ఎస్ వినతులను ఫిర్యాదుదారుడు లేకుండా పరిష్కరించినట్లు చూపడం, యథేచ్ఛగా జూద కార్యకలాపాలు నిర్వహించినా పట్టించుకోకపోవడం ఇలా.. నియోజకవర్గ పరిధిలోని స్టేషన్లపై పెద్దఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఖాళీ అవుతున్న స్టేషన్లు.. ప్రస్తుతం తణుకు నియోజకవర్గంలోని కొన్ని పోలీసు స్టేషన్లలో ముఖ్య అధికారి లేకపోవడంతో ఇదే అదనుగా తీసుకుని కొంత మంది సిబ్బంది దండుకుంటున్నారు. ప్రస్తుతం తణుకు పట్టణ స్టేషన్ పరిధిలో ఒక సీఐ, ఒక ఎస్సై వీఆర్‌కు వెళ్లారు. తణుకు రూరల్ సీఐ, ఎస్సైతో పాటు అత్తిలి ఎస్సై ముగ్గురూ ఒకేసారి సెలవులోకి వెళ్లారు. దీంతో తణుకు రూరల్ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన దేశంశెట్టి వెంకటేశ్వరరావుకు పట్టణ సీఐగా అదనపు బాధ్యతలు ఇచ్చారు. ఇరగవరం ఎస్సై తణుకు రూరల్ ఇన్‌ఛార్జి ఎస్సైగా వ్యవహరిస్తున్నారు. అత్తిలి స్టేషన్‌లో మాత్రం కిందిస్థాయి ఉద్యోగులే ఉన్నారు.

ఏమైంది.. ఎందుకు రంగు మారింది..?

యండగండిలోని మంచినీటి చెరువులో నీరు రంగు మారి పైభాగంలో ఎర్రతెట్టులా పేరుకుపోతోంది. ఉదయం ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోందని గ్రామస్థులు చెబుతున్నారు. ఇటీవల బ్లీచింగ్, ముగ్గు కలిపిన మూటలు చెరువులో కట్టారు. అయినప్పటికీ ఎర్రని తెట్టు కనిపిస్తోంది. కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. చెరువు నీటిలో బ్లీచింగ్, ముగ్గు, బొగ్గు, ఇసుక కలిపి శుద్ధి చేస్తున్నామన్నారు. - **ఉండి, న్యూస్‌టుడే**

మరింత పెరిగిన వరద

కుక్కునూరు, న్యూస్‌టుడే: గోదావరిలో నీటిమట్టం మంగళవారం మరింత పెరిగింది. సోమవారం మిర్చి కూలీల ఆవాసాల చెంతకు చేరిన నీరు, తెల్లారేసరికి వాటిని ముంచేశాయి. దీంతో కూలీలు అర్ధరాత్రి పూట మెరక ప్రాంతాలకు చేరి, తెల్లవారిన తర్వాత వేరే ప్రాంతానికి వెళ్లిపోయారు. అనూహ్యంగా వరద పెరగడంతో రైతుల విద్యుత్తు మోటార్లు, ఆయిల్ ఇంజిన్లు మునిగాయి. అయితే వరద వల్ల ప్రమాదం ఉండదని, బుధవారం నుంచి తగ్గిపోతుందని అధికారులు చెబుతున్నారు.

అడ్డుకుంటారు... అభివృద్ధి జరగనివ్వరు

ఈనాడు ఏలూరు, కైకలూరు, న్యూస్‌టుడే

కొల్లేరు సమస్యను మానవతా దృక్పథంలో చూడాలని మూడు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న దానికి పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు సందర్భాల్లో చెబుతూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే కొందరు అధికారులు నిబంధనల పేరుతో కొల్లేరులో ఏం చేయాలన్నా అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలని చెప్పడం కొల్లేటివాసులు, కొందరు ప్రజాప్రతినిధులకు ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. కనీసం రహదారులకు నోచుకోవటం లేదని, తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని కొల్లేరు ప్రాంతానికి వెళ్లిన ప్రజాప్రతినిధులను స్థానికులు నిలదీయటం వంటివి ఇటీవల చోటుచేసుకున్నాయి. చివరకు ఇవి శాంతిభద్రతల సమస్యకు దారితీస్తున్నాయి.

డీఆర్సీలో గళమెత్తిన ప్రజాప్రతినిధులు

కొండగుట్టలు, అటవీ ప్రాంతాల్లో గిరిజనులకు రహదారులు నిర్మిస్తున్నారు. అక్కడ లేని చట్టాలు, అనుమతులు కొల్లేరు విషయంలోనే ఎందుకొస్తున్నాయి. ఇక్కడ నివసించేది మనుషులు కాదా? అని ఇటీవల జరిగిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో కొల్లేరు ప్రాంతానికి చెందిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ యంత్రాంగాన్ని నిలదీసి మధ్యలోనే వెళ్లిపోయారు. రహదారులు లేక ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే చింతమనేని అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతకు ముందే ఆ ప్రాంతంలో చేపల చెరువుల తవ్వకాలపై కొల్లేటివాసులకు, అటవీశాఖ అధికారులకు మధ్య తీవ్ర వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. ఇవి శాంతిభద్రతల సమస్యకు దారితీశాయి. అటవీ అధికారుల తీరుపై లంక గ్రామాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు.

జిల్లా అధికారిపై బదిలీ వేటు

ఏమైందో జిల్లా అధికారి బి.విజయతో పాటు రాజమహేంద్రవరం సర్కిల్ సీసీఎఫ్ మూర్తిని ప్రభుత్వం బదిలీ చేసింది. కొల్లేరు సమస్యపై సుప్రీంకోర్టు నియమించిన సాధికార కమిటీకి అవసరమైన నివేదికలను సీఎస్, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు వీరే అందజేస్తూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. 'నేను అభివృద్ధి పనులను అడ్డుకోలేదు. నిబంధనల మేరకే వ్యవహరించా. ఆయా పనులకు అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలని చెప్పా. బదిలీ అయిన మాట వాస్తవమే. ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు' అని జిల్లా అధికారి విజయ తెలిపారు.

అనుమతుల్లేక నిలిచిన పనులు మచ్చుకు కొన్ని..

● కైకలూరు మండలం గోకర్ణపురం నుంచి పైడిచింతపాడు 4 కి.మీ రహదారి. దీని మీదుగా 20 గ్రామాలకు వెళతారు. పెద్దింట్లమ్మ దేవస్థానానికి వెళ్లేందుకు ఏలూరు మీదుగా ఇదే దగ్గరి మార్గం. కనీసం దీనికి మరమ్మతులకు అవకాశమివ్వలేదని ఎమ్మెల్సీ వెంకటరమణ పేర్కొన్నారు. ● కైకలూరు సర్కారు కాలువ నుంచి పందిరిపల్లెగూడెం వరకు రూ.5 కోట్లతో తారురోడ్డు వేసినా అటవీ నిబంధనలతో మిగతా మార్గం వేయలేకపోయారు. ● మండవల్లి మండలం పెద ఎడ్లగాడి నుంచి పెనుమాకలంక 2.5 కిలోమీటర్ల రోడ్డు. దీని నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేశారు. ప్రజాప్రతినిధులు 3 సార్లు శంకుస్థాపన చేసినా అటవీ పరిధిలో ఉండటంతో సాధ్యపడలేదు. ● ఆటపాక-కోమటిలంక 2.5 కి.మీ దశాబ్దాలుగా కనీస మరమ్మతులకు నోచుకోలేదు.

(c) eenadu

ప్రయోగాత్మకంగా ఎంటీయూ 1293 వంగడం సాగు

వీరవాసరం, న్యూస్‌టుడే: చౌడు నేలల్లో వరి సాగుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో 2022లో మార్టేరు వ్యవసాయ పరిశోధనా సంస్థ సృష్టించిన ఎంటీయూ 1293 రకం వరి వంగడాన్ని బ్లాక్‌లో ప్రయోగాత్మకంగా సాగు చేయిస్తున్నట్లు ఉండి కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి ఎస్.మల్లికార్జునరావు తెలిపారు. భీమవరం, ఉండి నియోజకవర్గాల్లోని ఆకివీడు, కాళ్ల, చింతలకోటగిరిపుర గ్రామాల్లో రైతులకు మినీ కిట్లు అందజేసి వీటి సాగును పరిశీలిస్తున్నారు. మంగళవారం చింత లకోటిగిరిపురంలో సాగుతున్న ఎంటీయూ 1293 వరి వంగడం పైరును ఆయన పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఏవో బిస్మిబాబు, రైతులు ఉన్నారు.

పైరును పరిశీలిస్తున్న మల్లికార్జునరావు

సరి చూసుకోండి.. చేసుకోండి!

'పది' విద్యార్థుల వివరాల్లో సవరణలకు అవకాశం

మార్టేరు, భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పదో తరగతి మార్కుల జాబితాలో నమోదైన పొరపాట్లు, తప్పుల కారణంగా విద్యార్థులు తర్వాత కాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆధార్‌లో వివరాలు, పాఠశాల రికార్డుల్లో నమోదైన సమాచారానికి వ్యత్యాసాలు ఉంటున్నాయి. ఇలాంటి లోపాలను ముందుకు గుర్తించకపోవడంతో ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, ఉద్యోగ నియామకాల సమయంలో ఒక్కోసారి అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. ఇలాంటి సమస్యలకు చెక్ పెట్టేలా విద్యార్థుల వివరాల్లో సవరణకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. పదో తరగతి పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థుల పాఠశాల దస్త్రాలు, యూడైస్‌లో నమోదైన తమ వివరాలను సమగ్రంగా పరిశీలించుకుని తప్పులు ఉంటే పాఠశాల హెచ్ఎం ద్వారా సరి చేయించుకోవచ్చు.

రేపటి వరకు గడువు: వివరాల సవరణకు ఈ నెల 12వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉంది. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించి గడువులోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చూడాలని విద్యాశాఖ వర్గాలు కోరుతున్నాయి.

వీటికి అవకాశం.. విద్యార్థి, తల్లిదండ్రుల పేర్లు, శరీరంపై గుర్తులు (పుట్టుమచ్చలు), కులం, ఉపకులం, విద్యార్థి చిత్రం, సంతకంలో మార్పులు చేసుకునే వెసులుబాటు ఉంది. పుట్టిన తేదీలో మార్పులకు వీలు కల్పించలేదు. యూడైస్‌లో మార్చిన వివరాలను పాఠశాల రికార్డుల్లో కూడా సరిదిద్దాలి. డిప్యూటీ డీఈవో దృష్టికి తీసుకెళ్లాలి. ఆయన నుంచి అధికారిక నిర్ధారణ సంతకం తీసుకోవాలి. ఈ ప్రక్రియ పాఠశాలల హెచ్ఎంల పర్యవేక్షణలో జరుగుతుంది.

బహుమతి అందుకుంటున్న విద్యార్థులు, అధ్యాపకులు

క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్‌లో ప్రతిభ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్-2026లో భీమవరం విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు క్వాంటమ్ రంగంలో నూతన పరిష్కారాలు, ఆవిష్కరణాత్మక ఆలోచనల విభాగంలో ప్రతిభ సాధించారని ప్రిన్సిపల్ మంగళవారం తెలిపారు. దీంతో తమ కళాశాల విద్యార్థులను సీఎం చంద్రబాబునాయుడు అభినందించారని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బహుమతి అందుకున్న విద్యార్థి బృందాన్ని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్

Tender No: OPD/FFB AGENTS/TRANSPORT/157/2026 Dated: 11-02-2026

పామాయిల్ గెలల (FFB) సేకరణ మరియు రవాణా కొరకు e-టెండరు ప్రకటన

... 4. ముందూరు, 5. వేములపల్లి, 6. ములగలంపాడు, 7. భోగోలు, 8. ముడిచర్ల, కాకినాడ జిల్లా. 1. ఏలేశ్వరం 2. ప్రత్తిపాడు, 3. రంప లక్ష్మీపురం, 4. గోనాడ, 5. బపురువాక మరియు అదర్ ప్రోసెసింగ్ యూనిట్స్. 1. గోద్రేజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్, చింతంపల్లి, 2. నవభారత్ లిమిటెడ్, జంగారెడ్డిగూడెం-3, 3 ఎఫ్ ఆయిల్ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎర్రనగూడెం, పామాయిల్ గెలల సేకరణ కేంద్రాలలో పామాయిల్ గెలలు సేకరణ మరియు రవాణా కొంఱకు ఆసక్తి మరియు అనుభవం గల వారి నుండి e-టెండర్లను ఆహ్వానించుచున్నాము. ఈ e-టెండరు షెడ్యూళ్ళను https://www.apoilfed.com or www.NeML.in ద్వారా తేది. 11-02-2026 ఉదయం 10.30 నుండి డౌన్లోడ్ చేసుకోగలరు. టెండర్ల దరఖాస్తు విధానం మరియు చివరి తేది వివరాలు టెండరు షెడ్యూళ్ళలో పొందుపరచడమైనది. ఇతర వివరాలకు ఫోన్ నెం.లు 9866550051/9849901554 సంప్రదించగలరు. సం/- వి.సి. & మేనేజింగ్ డైరెక్టర్.

ముగిసిన రాష్ట్రీయ కర్మయోగి శిక్షణ తరగతులు

ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ కర్మయోగి లార్జ్‌స్కేల్ జనసేవా కార్యక్రమంపై ఏపీనిట్‌లోని బోధన, బోధనేతర ఉద్యోగులకు రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. మాస్టర్ ట్రైనర్లు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తమ సామర్థ్యాలు, జ్ఞానం, నైపుణ్యం, సేవా భావం పెంపొందించుకునేందుకు, పారదర్శకమైన పరిపాలనను అందించడానికి, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను చేరుకోవడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు.

శివరాత్రి మహోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

పాలకొల్లు అర్బన్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ రమేశ్ తెలిపారు. పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి ఏర్పాట్లను ఆయన మంగళవారం పరిశీలించారు. భక్తుల్లో వృద్ధులు, చిన్నారులకు ప్రత్యేక వరుసల్లో దర్శనానికి పంపేలా ఏర్పాట్లు చేయాలని స్థానిక అధికారులకు సూచించారు.

ఆలయ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

టిడ్కో ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయండి: జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: టిడ్కో ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులతో ఆయన మంగళవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. పట్టణాల్లో టిడ్కో ఇళ్ల నిర్మాణం, డంపింగ్ యార్డులు, రోడ్లు, డ్రెయిన్ల తదితర పనుల సంబంధించిన సమీక్ష జరిపారు. ఊరి నాటికి భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెంలో పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. అమృత్ పథకం పనులపై మాట్లాడారు. సీసీ కెమెరాల పనితీరు గురించి ఆడిగి తెలుసుకున్నారు. ఆయా పట్టణాల్లో చేపట్టిన పనుల పురోగతిపై ఆరా తీశారు. జిల్లా కేంద్రంలో ప్రకాశంచౌక్, అంబేడ్కర్ కూడళ్లలో ఉద్యానవనాల అభివృద్ధి చేయాలన్నారు.

అధికారులతో సమావేశమైన రాహుల్‌కుమార్‌రెడ్డి

కొనసాగుతున్న విజిలెన్స్ దాడులు

ఆరుగొలను(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలంలో విజిలెన్స్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే లారీలు, జేసీబీలు సీజ్ చేసిన మైనింగ్ అధికారులు మంగళవారం ఆరుగొలనులో అక్రమ తవ్వకాలను పరిశీలించి తిరుమల్లి గవనణి, డి.చిన్నా పల్లి పై కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఏజీ శ్రీధర్, ఎస్సైలు సీతారాం, నాగరాజు, రంజిత్, ఆర్ వెంకటరమణ(మైనింగ్), తహసీల్దార్ రాజారాజేశ్వరి, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తవ్వకాలను పరిశీలిస్తున్న అధికారులు

ఎల్ఐసీ నిధులతో 12 అదనపు తరగతి గదుల నిర్మాణం

దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే: ఆకివీడు మండలం దుంపగడపలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి భారత జీవిత బీమా సంస్థ(ఎల్ఐసీ) గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ ద్వారా ఇచ్చిన సీఎస్ఆర్ నిధులు రూ.1.7 కోట్లతో 12 అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు చేపట్టినట్లు ప్రిన్సిపల్ కె.సుజాత, సీడీసీ కార్యదర్శి డీవీ ప్రదీప్‌కుమార్ మంగళవారం తెలిపారు. పనులను మేలోపు పూర్తిచేసే దిశగా కృషి చేస్తున్నామన్నారు. కళాశాల అభివృద్ధి కమిటీ, పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో కళాశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించేందుకు, మెరుగైన విద్యా బోధన అందించేందుకు ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు.

తెలుగు బుక్ఆఫ్ రికార్డ్స్‌లో నన్నయ 'వందేమాతరం' వేడుకలు

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలో 21వేల మంది విద్యార్థులు, సిబ్బందితో ఇటీవల నిర్వహించిన వందేమాతరం 150 ఏళ్ల వేడుక తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదైంది. ఈ మేరకు మంగళవారం వీసీ ప్రసన్నశ్రీకి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు డా.సీకే రాయుడు, టి.వెంకటవరప్రసాద్ సంబంధిత రికార్డు ధ్రువపత్రాన్ని అందజేశారు. వీసీ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడానికి ఈ వేడుకలు నిర్వహించామన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేశారన్నారు. విద్యార్థులు, సిబ్బంది విశేష బాగస్వామ్యం వహించి సామూహికంగా ఆలపించిన జాతీయ గేయం దేశభక్తి, ఐక్యతకు శక్తిమంతమైన చిహ్నంగా నిలిచిందన్నారు.

ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న వీసీ ప్రసన్నశ్రీ.. చిత్రంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు

అటెండెంట్ పోస్టుకు దరఖాస్తు స్వీకరణ

ఏలూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: ఏలూరులోని 2వ స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ కోర్టులో కోర్టు అటెండెంట్ (అటెండర్) పోస్టును తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా జడ్జి ఎస్.శ్రీదేవి తెలిపారు. ఏపీ జ్యుడిషియల్ మినిస్టీరియల్ సర్వీస్ రిటైర్డ్ అయిన, బయట వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు 7, 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను తగిన ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 28వ తేదీలోగా ఏలూరులోని ఉమ్మడి జిల్లా జడ్జి కోర్టు కార్యాలయంలో అందజేయాలన్నారు.

జడ్పీ పాఠశాలల బలోపేతానికి వినతి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జడ్పీ ఉన్నత పాఠశాలలను బలోపేతం చేయాలని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ విద్యాశాఖ మంత్రి లోకేశ్‌కు కోరారు. అమరావతిలో మంగళవారం మంత్రిని కలిసి ఈ మేరకు విన్నవించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 369 జడ్పీ ఉన్నత పాఠశాలలుండగా 196లో మాత్రమే జీవ శాస్త్రం ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారని, నియామక ఉత్తర్వులు ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు.

అనుమానాస్పద స్థితిలో గర్భిణి మృతి

పెళ్లైన 8 నెలలకే ఘటన

'సమగ్ర విచారణ చేయాలి'

మండవల్లి, న్యూస్‌టుడే: వివాహమై ఏడాది కూడా నిండని 7 నెలల గర్భిణి అనుమానాస్పదంగా మృతి చెందిన హృదయ విదారక ఘటన మంగళవారం మండల వ్యాప్తంగా కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ శివారు ఎనికెపాడుకు చెందిన ఎన్.మేనస(24)కు 8 నెలల కిందట మండవల్లి మండలం నాగిరాయపుత్ర గ్రామానికి చెందిన నాగుల ప్రదీప్ అలియాస్ నానితో వివాహమైంది. భార్యాభర్తలిద్దరూ మండలంలోని లోకుమూడిలో నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం మేనస ఏడో నెల గర్భిణిగా ఉంది. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారు జామున 3.గంటల సమయంలో ఛాతీ నొప్పి రావడంతో కైకలూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతురాలి తల్లిదండ్రులు హుటాహుటిన కైకలూరు చేరుకుని కుమార్తె మృతదేహాన్ని చూసి బోరున విలపించారు.

రమాదేవి తన కుమార్తె మృతిపై సమగ్ర విచారణ చేయాలని పోలీసులను కోరారు. అత్తింటి వాయిలాల విషయంలో ఇరు కుటుంబాలకు మనస్పర్థలు రావడంతో మేనసను పుట్టింటికి పంపించేశారు. అనంతరం భర్త సమేతంగా చేయాలని తనతో పంపాలని ప్రదీప్ కోరడంతో ఈ నెల 4న పెద్దలు అంగీకరించి ఆయనతో పంపించారు. ఈ నెల 9న కుటుంబ సభ్యులతో మేనస ఫోన్‌లో మాట్లాడారు.. మంగళవారం మృతి చెందినట్లు సమాచారం ఇచ్చారని రమాదేవి పిర్యాదులో పేర్కొన్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై రామచంద్రరావు తెలిపారు. అంతకు ముందు గ్రామీణ సీఐ రవికుమార్ మృతదేహాన్ని సందర్శించి వివరాలు సేకరించారు.

మేనస మృతిపై ఆమె పుట్టింటి సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. మృతురాలి తల్లి పి.

తాటాకిల్లు దగ్ధం

మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అత్తిలి (గ్రామీణ), న్యూస్‌టుడే: అత్తిలి గాంధీనగర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు గదుల తాటాకిల్లు దగ్ధమైంది. గ్రామ రెవెన్యూ అధికారి ముత్యాలరావు తెలిపిన వివరాల ప్రకారం.. చిట్టాబత్తుల వెంకటలక్ష్మి, నరసింహారావులకు చెందిన తాటాకింట్లో మంగళవారం రాత్రి దీపం వెలిగించి వెళ్లగా ఆ సమయంలో గ్యాస్ లీకై మంటలు వ్యాపించాయి. క్షణాల వ్యవధిలో ఇల్లు మొత్తం అగ్నికి ఆహుతయ్యింది. అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేసింది. రెండు రోజుల కిందట బీరో పాడి రూ.3 లక్షలు తీసుకొచ్చి ఇంట్లో ఉంచినట్లు బాధితులు తెలిపారు. నగదుతోపాటు 8 కాసుల బంగారం, టీవీ, ఫ్రిడ్జ్, డబుల్ కాట్ మంచం, రేషన్, ఆధార్ కార్డులు కాలిపోయాయని వాపోయారు. ఆస్తి నష్టం రూ.15 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా.

మోటార్ సైకిళ్లపై తరలిస్తున్న గంజాయి పట్టివేత

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: మోటార్ సైకిళ్లపై గంజాయి తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని అనాజ్‌పూర్‌కు చెందిన బండారి శివ, జుబ్లీ వర్మ, జైపూర్ కాలనీకి చెందిన దుదాని లక్ష్మణ్ సింగ్, నాగోలుకు చెందిన మురారిశెట్టి ఆనంద్ రెండు మోటార్ సైకిళ్లపై పది గంజాయి ప్యాకెట్లను రాజమహేంద్రవరం వైపు నుంచి హైదరాబాద్ తీసుకెళ్తున్నారు. అంబర్‌పేట బస్టాండ్ వద్ద మంగళవారం వాహనాలు తనిఖీలు చేస్తున్న ఎస్సై సుధీర్, పోలీస్ సిబ్బందిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు అప్రమత్తమై ఆ ముగ్గురిని పట్టుకున్నారు. వారిని సోదా చేయగా వారి వద్ద పది గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ గంజాయి విలువ రూ.6.45 లక్షలు ఉంటుందని స్థానిక ఎస్సై సుధీర్ తెలిపారు. గంజాయి ప్యాకెట్లు, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఆ ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో రూ.ల్లో)

నెక్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 లిఫ్టింగ్ ధర 137 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

17, 24 తేదీల్లో జిల్లా స్థాయి క్రీడా పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 17న జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్.మోహనదాస్ తెలిపారు. అండర్-13, 15, 17, 19 విభాగాల్లో పురుషులు, మహిళలకు చదరంగం పోటీలు భీమవరం డీఎన్నార్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతాయన్నారు. జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు ఈనెల 24న జరుగుతాయని, ఈ పోటీల్లో విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES | JOBS

బంగారం బ్యాంకులో / ఏ పరిమితి లేకుండా ... వివరాలకు ... Ⓒ 81422 92071.

BR INFRACON నందు పనిచేయుటకు సైట్ ఇంజనీర్లు కావలెను. Q: డిప్లొమా, B.Tech/M.Tech అర్హత కలిగి బిల్డింగ్స్, ఇరిగేషన్ ఎక్స్‌పీరియన్స్ ఉన్నవారు ... ఏలూరు జిల్లాలో ... info@brinfra-con.com ... Ⓒ 79955 57831.

REAL ESTATE

FLAT FOR SALE

2BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ... ధర: 16,99,999/- సంప్రదించండి. Ⓒ 94414 58357.

PLOT FOR SALE

ఏలూరు నిమ్మకాయల దగ్గర SMR ఇండ్ల స్థలం అమ్మకము. 183 240 చ|గ|| ఇండి నిర్మాణమునకు అనుకూలం. సంప్రదించండి. Ⓒ 93810 31966.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

గమనిక ... ప్రకటనల విషయంలో ... పాఠకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ...

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర • For the Information of Trade & Industry • గోదావరి జోన్ ఫ్యాక్టరీ ధర ... రూ. 4.85 పై. తణుకు ఆఫీసు: 08819-224254

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India — A Government of India Undertaking

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదివే

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.27.02.2026 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

పాలకొల్లు UBI బ్రాంచ్ (49840) **ఫోన్: 08814-224482**

1) 1) ఋణగ్రహీత పేర్లు & చిరునామా: బైనపాలెపు ఈశ్వర దుర్గాప్రసాద్, తండ్రి: నాగరాజు, డి.నెం.3-16-1/2, రజకుల వీధి, శివరావుపేట, భీమవరం-534202
హామీదారుడు: బర్రి జయరాజు, తండ్రి: గంటయ్య, గిరిజ ఎన్‌క్లేవ్, వై.ఎన్.కాలేజ్ ఎదురుగా, నర్సాపురం-534275, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం: రూ.71,05,404.86 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
2) ఋణగ్రహీత పేర్లు & చిరునామా: బర్రి జయరాజు, తండ్రి: గంటయ్య, గిరిజ ఎన్‌క్లేవ్, వై.ఎన్.కాలేజ్ ఎదురుగా, నర్సాపురం-534275, పశ్చిమ గోదావరి జిల్లా.
హామీదారుడు: బైనపాలెపు ఈశ్వర దుర్గాప్రసాద్, తండ్రి: నాగరాజు, డి.నెం.3-16-1/2, రజకుల వీధి, శివరావుపేట, భీమవరం-534202
బకాయి మొత్తం: రూ.73,25,016.51 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు: పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరిధిలోని, పాలకొల్లు మండలం, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, క్రొత్త వార్డు నెం.18, పాత వార్డు నెం.27, టి.యస్.నెం.424, అర్.యస్.నెం.178 పద్ద 508 చ.గ.లు విస్తీర్ణం గల నివాసిత స్థలము యావదాస్థి బర్రి జయరాజు గారి పేరున కలదు.
హద్దులు: తూర్పు: బర్రి కుమార స్వామి గారి స్థలము, పడమర: రామానుజుల వినోద శాస్త్రి మరియు ఇతరుల స్థలము, ఉత్తరం: పాలపర్తి నాగేశ్వర రావు గారికి చెందిన లే అవుట్ రోడ్డు మరియు ఇతరులు, దక్షిణం: రామానుజుల వినోద శాస్త్రి మరియు ఇతరుల స్థలము.
రిజర్వు ధర: రూ.22,04,000/- ధరావత్తు: రూ.2,20,400/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.22,000/-

2) ఋణగ్రహీతల పేర్లు & చిరునామా: శ్రీ బర్రి కుమారస్వామి, తండ్రి: బర్రి గంటయ్య, ఇ.నెం.6-194, పెద్ద రోడ్డు మోడి, కలవపూడి పోస్ట్, పశ్చిమ గోదావరి జిల్లా-534236, హామీదారుడు: శ్రీమతి బర్రి శ్రీ వెంకటరమణ, భర్త: జయరాజు, 6-194/1, మోడి గ్రామం, కలవపూడి పోస్ట్, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534236.
బకాయి మొత్తం: రూ.70,76,877/-లు + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు: పశ్చిమగోదావరి జిల్లా-534260, పాలకొల్లు మండలం, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, అర్.యస్.నెం.178, సమీప డోర్ నెం.47-2-129 వద్ద 504 చ.గ.లు విస్తీర్ణం గల నివాసిత స్థలము యావదాస్థి బర్రి కుమార్ స్వామి, తండ్రి: బర్రి గంటయ్య గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: పి.వీర్రాజు & ఇతరుల భూమి, పడమర: బి.జయరాజు గారి భూమి, ఉత్తరం: పి. నాగేశ్వరరావు మరియు ఇతరుల భూమి & లే అవుట్ రోడ్డు, దక్షిణం: ఆర్.వినోద శాస్త్రి మరియు ఇతరుల భూమి.
రిజర్వు ధర: రూ.21,87,000/- ధరావత్తు: రూ.2,18,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.22,000/-

3) ఋణగ్రహీత: శ్రీ ఎలిపిన జాన్ విజయకర్, తండ్రి: చిన్న సుబ్బారావు, డి.నెం.15-10-10, బాపూజీనగర్, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534350.
హామీదారులు: శ్రీ కట్టా సత్యబిందు, భర్త: వెంకట రామకృష్ణ, డి.నెం.8-12, పిట్టల వేమవరం రోడ్డు, వడలి, పెనుగొండ మండలం, సిద్ధాంతం, పశ్చిమ గోదావరి జిల్లా-534326
బకాయి మొత్తం: రూ.63,55,832.36 /- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం ఎస్ఆర్ఓ & మండలం నందలి కొండ్రుప్రోలు రెవెన్యూ గ్రామము, బంధకవివారిపాము గా పిలువబడే ఆర్ఎస్ నెం.310 వద్దగల మొత్తము ఎ 1.23 సెంట్లు విస్తీర్ణం గల భూమి మరియు ఆర్ఎస్ నెం.309/1 వద్దగల ఎ 0.91 సెంట్లు భూమి ఏలూరు ఆర్.డి.ఓ వారి డి.డిస్ నెం.1882/2014 (ఎన్‌డిటి) తేది.24.11.2014. ద్వారా వ్యవసాయేతర భూమిగా మార్పు చేయబడిన, సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ ప్లాటులో గల భూమి యొక్క ఆస్తి.
ఆస్తి -1 నివాసయోగ్యమైన ప్లాటు నెం.1 యొక్క విస్తీర్ణం 299.48 చ॥గ॥లు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.-4 యొక్క స్థలం 7-45", దక్షిణం: 30 అడుగుల వెడల్పు గల రోడ్ 39'-2", పడమర: తాళ్ళప్రగడ వెంకయ్య గారి భూమి 75-0", ఉత్తరం: ఇతరుల భూమి 33-"0".
ఆస్తి -2 నివాసయోగ్యమైన ప్లాటు నెం.2 యొక్క విస్తీర్ణం 220.48 చ॥గ॥లు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.-3 యొక్క స్థలం 46-0", దక్షిణం: ఇతరుల భూమి 45'-5", పడమర: తాళ్ళప్రగడ వెంకయ్య గారి స్థలం 45-2", ఉత్తరం: 30 అడుగుల రోడ్ 41-"8" చ॥గ॥లు.
ఆస్తి -3 నివాసయోగ్యమైన ప్లాటు నెం.3 యొక్క విస్తీర్ణం 169.87 చ॥గ॥లు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.-6 యొక్క స్థలం 46-"8", దక్షిణం: ఇతరుల భూమి 33'-0", పడమర: ప్లాటు నెం.-2 యొక్క స్థలం 46'-0", ఉత్తరం: 30 అడుగుల రోడ్ 33-'0".
ఆస్తి -4 నివాసయోగ్యమైన ప్లాటు నెం.4 యొక్క విస్తీర్ణం 271.77 చ॥గ॥లు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.-5 యొక్క స్థలం 73-"10", దక్షిణం: 30 అడుగుల రోడ్ 33-'0"., పడమర: ప్లాటు నెం.-1 యొక్క స్థలం 74'-5", ఉత్తరం: 33 అడుగుల రోడ్ 33-'0".
ఈ పై హద్దుల మధ్య మొత్తం 961.60 చ॥గ॥లు ఆస్తి నెం.1 నుండి 4 వరకు అన్ని అనుభుక్త హక్కులతో.
రిజర్వు ధర: రూ.29,96,000/- ధరావత్తు: రూ.2,99,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.30,000/-

4) ఋణగ్రహీత పేరు: మల్లిరెడ్డి అనూష, భర్త: శ్రీ దొరబాబు, డి.నెం.2-163, రెడ్డి వారి వీధి, కాకులల్లింద్రవర్రు, ఇరగవరం, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా-534211.
హామీదారుడు: శ్రీ గుణ వెంకటేశ్వరరావు, తండ్రి: శ్రీ లక్ష్మీనారాయణ, ఇ.నెం.23-14-17/1, కోఆక్సిల్ రోడ్, వార్డు నెం.29, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా-534211
బకాయి మొత్తం: రూ.46,76,244.07 పై. + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు
స్థిరాస్తి వివరములు: పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు మున్సిపల్ ఏరియా. సమీప డి.నెం.35-4-11, ఆర్.ఎస్.నెం.32/9, రేణుక రెసిడెన్సీ లోని 1070 చ॥అ॥లు విస్తీర్ణంలో గల ఫ్లాట్ నెం.403 యావత్తు ఆస్తి శ్రీ గుణ వెంకటేశ్వరరావు గారి పేరున గలదు. హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై (డక్ట్), దక్షిణం: ఓపెన్ టు స్కై (డక్ట్), తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర: రూ.20,65,000/- ధరావత్తు: రూ.2,06,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.21,000/-

బుధవారం మార్కెట్ బ్రాంచ్, భీమవరం **ఫోన్: 08816-234189**

5) ఋణగ్రహీత: శ్రీ ఆకుల బాలాజీ గణేష్, తండ్రి: సత్యనారాయణ, డి.నెం.2-168, కొత్తట, ముత్యాలపల్లి గ్రామం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
హామీదారు: శ్రీ లింగా యేసు బాబు, తండ్రి: ఆంజనేయులు లింగా, డి.నెం.3-190, కొత్తట, ముత్యాలపల్లి గ్రామం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం: రూ.27,74,132.28 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు: ఆంధ్ర, పశ్చిమగోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, ముత్యాలపల్లిగ్రామం, ఆర్ఎస్ నెం.5/7 లో సమీప డోర్ నెం.2-168 వద్ద మొత్తము ఎ 3.07 సెంట్లు నందలి ఎ.0.85 సెంట్లుతోగల ఎ.0.10 సెంట్లు లేదా 484 చ॥గ॥లు విస్తీర్ణం తో ఉన్న స్థలం యావత్తు శ్రీ ఆకుల బాలాజీ గణేష్, తండ్రి: సత్యనారాయణ గారి పేరున ఉన్నది
హద్దులు: ఉత్తరం: 12'-0" వెడల్పు గల ఉమ్మడి రోడ్, తూర్పు: రోడ్, దక్షిణం: ఎ. సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి, పడమర: మిస్సమ్మ హాస్పటల్.
రిజర్వు ధర: రూ.8,96,000/- ధరావత్తు: రూ.89,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.9,000/-

6) ఋణగ్రహీత: చెన్నూరి సత్యనారాయణ, తండ్రి: రామబ్రహ్మం, డి.నెం.5-137, కాళీపట్నం, మొగల్తూరు మండలం, ప.గో.జిల్లా.
హామీదారు: సింహాద్రి వెంకట నరసింహారావు, తండ్రి: పాండురంగారావు, డి.నెం. 15-137/1, గొల్లగూడెం, మొగల్తూరు మండలం, ప.గో.జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం: రూ.72,50,532.45 పై. + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు
స్థిరాస్తి వివరములు: ప॥గో॥జిల్లా, మొగల్తూరు గ్రామం & మండలం, డోర్ నెం.15-138 సమీపంలో, ఆర్.యస్.నెం.491/2 (పాత ఆర్.యస్.నెం.490) లోని ఎ.7.27 సెంట్లలో ఎకరా.0.08 సెంట్లు లేదా 388 చ.గ.లు విస్తీర్ణం గల యావత్తు ఆస్తి సింహాద్రి వెంకట నరసింహారావు, తండ్రి: పాండు రంగారావు గారి పేరున కలదు.(తేది.29.05.1996 నాటి అమ్మకం దస్తావేజు నెం.972/1996 నందు తెలిపిన ఆస్తి వివరము ప్రకారం)
ఐటమ్ నెం.1: 242 చ.గ.ల స్థలమునకు హద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పర్నాల కాశీ విశ్వనాథం గారి స్థలం, తూర్పు: సింహాద్రి పోతురాజు గారి షెడ్డు మరియు రెండవ ఐటమ్ స్థలం పడమర: వీరా పాండురంగారావు గారి స్థలము. ఐటమ్ నెం.2: 146 చ.గ.ల స్థలమునకు హద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: సింహాద్రి పోతురాజు గారి షెడ్, తూర్పు: భీమవరం పోవు మెయిన్ రోడ్డు, పడమర: ఐటమ్ నెం.1 యొక్క ఇంటి స్థలము.
రిజర్వు ధర: రూ.36,92,000/- ధరావత్తు: రూ.3,69,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.37,000/-

7) ఋణగ్రహీతల పేర్లు & చిరునామా: శ్రీమతి మంతెన లక్ష్మి వెంకట నాగ దేవి, భర్త: మంతెన రవి వర్మ, డోర్ నెం 6-93/2 మునుసాబు గారి వీధి, పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం, పెన్నాడ, పశ్చిమ గోదావరి జిల్లా., ఆం.ప్ర. హామీదారు: శ్రీ మంతెన రవివర్మ, తండ్రి: మంతెన రాజం రాజు, డోర్ నెం.6-93/2 మునుసాబు గారి వీధి పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం, పెన్నాడ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం: రూ.20,31,570.00 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు: ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, ద్వారకా తిరుమల మండలం, కొమ్మర గ్రామం దక్షిణం వైపు, ఆర్.యస్.నెం.లు 4/2ఏ1, 4/2ఏ2, 4/2ఏ3, 4/2ఏ4, 4/2ఏ5, 4/2ఏ6, 4/2ఏ7, 4/2ఏ8, 4/2ఏ9, 4/2ఏ10, 4/2ఏ11, 4/2ఏ12, 4/2ఏ13, 4/2ఏ14, 4/2ఏ15, 4/2ఏ16, 4/2బి, 4/2సి1, 4/2సి2, 4/2సి3, 4/2సి4, 4/2సి5, 4/2సి6 లలోని టిఎల్‌పి నెం.126/2013/ఆర్ ప్రకారం ప్లాటు నెం.39 లోని 220 చ.గ.లు విస్తీర్ణం శ్రీమతి మంతెన లక్ష్మి వెంకట నాగదేవి, తండ్రి: సత్యనారాయణ రాజు పెనుమత్స గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: 33 అ.లు వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.22, ఉత్తరం: ప్లాటు నెం.40, దక్షిణం: ప్లాటు నెం.38.
రిజర్వు ధర: రూ.6,83,000/- ధరావత్తు: రూ.68,300/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.7,000/-

8) ఋణగ్రహీత: శ్రీమతి తిరుమల భవాని, భర్త: రామాంజనేయులు, డి.నెం.2-164/4, కాళీపట్నం గ్రామం, రంగా స్టాట్యూ సెంటర్, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
హామీదారులు: 1) శ్రీమతి లక్కు సత్యకుమారి, భర్త: శ్రీనివాస రావు, డి.నెం.25-45, కొత్తకాయలతిప్ప గ్రామం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. 2) శ్రీ ఆకుల సత్యనారాయణ, తండ్రి: గంగాజలం, డి.నెం.2-166, కొత్తతోట గ్రామం, ముత్యాలపల్లి, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం: రూ.27,82,191/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు: పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, ముత్యాలపల్లి గ్రామం, డి.నెం.2-168 దగ్గర, ఆర్.యస్.నెం.5/7 లోని సమీప డోర్ నెం.2-168 వద్ద మొత్తము ఎ 3.07 సెంట్లు నందలి ఎ.0.85 సెంట్లుతోగల ఎ.0.20 సెంట్లు లేదా 968 చ॥గ॥లు విస్తీర్ణం తో ఉన్న స్థలం యావత్తు శ్రీమతి తిరుమల భవాని, తండ్రి: ఎ.సత్యనారాయణ గారి పేరున ఉన్నది హద్దులు: తూర్పు: రోడ్, పడమర: మిస్సమ్మ హాస్పటల్, ఉత్తరం: అమ్మకందారుని మిగిలిన ఆస్తి, దక్షిణం: 12" వెడల్పు రోడ్డు.
రిజర్వు ధర: రూ.17,91,000/- ధరావత్తు: రూ.1,79,100/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.18,000/-

తణుకు బ్రాంచ్ (49970) **ఫోన్ నెం.08819-228699, 223299**

9) ఋణగ్రహీత: 1) మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 2) శ్రీ బలుసు పద్మనాభం, మేనేజింగ్ పార్టనర్, మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 3) శ్రీమతి బలుసు వెంకటరత్నం, తండ్రి: వెంకటరావు, పార్టనర్: మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.1-53, పసలపూడి (గ్రా.), ఉండ్రాజవరం (మం.), పిన్-534156., 4) శ్రీమతి బలుసు లలిత, భర్త: శ్రీ బలుసు పద్మానాభం, పార్టనర్: మెస్సర్స్ సత్య అగ్రిటెక్, డి.నెం.23-13-30, గండికోట వారి వీధి, సజ్జాపురం, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534211. 5) అలపాటి దేవికరాణి, భర్త: నెక్కలపూడి రమణ, పార్టనర్: మెస్సర్స్ సత్యఅగ్రిటెక్, సి-407, ప్యాలస్ హైట్స్, టోల్ గేట్ దగ్గర, శివాజీనగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం, పిన్-530046.
బకాయి మొత్తం: రూ.9,55,46,983/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు: ఆస్థి నెం.-1: ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/1, 2, 4, 5, 6, 7, 8, 18, 19 & 78/2, 3, 4 లలో ఉన్న ఎ.2.82 సెంట్లు రెసిడెన్షియల్ సెమి అర్బన్ ఖాళీ భూమి యావత్తు ఆస్తి శ్రీ బలుసు పద్మనాభం, తండ్రి: వెంకటరావు గారి పేరున ఉన్నది.
ఐటమ్ నెం.1: విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/18లో ఉన్న ఎ 0.22 సెంట్లు భూమి యావత్తు ఆస్తి నకు హద్దులు: ఉత్తరం: శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, తూర్పు: శ్రీ గుండం శివ రామిరెడ్డి గారి ద్వారా హక్కుదారునికి అమ్మిన భూమి, దక్షిణం: రోడ్, పడమర: శ్రీ పోతల చిన్నోడు గారి భూమి.
ఐటమ్ నెం.2ఎ: విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం నందు మొత్తం ఎ 0.66 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/8లో ఎ 0.30 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/18లో ఎ.0.22 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/1లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/2లో ఎ 0.04 సెంట్ల భూమి. హద్దులు: తూర్పు: శ్రీ బొడ్డు సింహాచలం మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర: శ్రీ పోతుల చిన్నోడు, శ్రీ పైలా సూరి బాబు మరియు శ్రీ బొడ్డు అప్పలకొండ మరియు ఇతరుల భూములు. ఉత్తరం: శ్రీ గౌరుపూటి అయ్యబాబు మరియు ఇతరుల భూమి, దక్షిణం: శ్రీ బందారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి.
ఐటమ్ నెం.2బి: విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/5లో ఎ 0.13 సెంట్లు భూమి నకు హద్దులు: తూర్పు: శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర: శ్రీ లాలం సన్యాసి మరియు ఇతరుల భూమి, ఉత్తరం: శ్రీమతి గౌరుపూటి దాపుడమ్మ మరియు ఇతరుల భూమి, దక్షిణం: శ్రీ పైలా పడికొండ మరయు ఇతరుల భూమి.
ఐటమ్ నెం.2సి: విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/19లో ఎ 0.24 సెంట్ల భూమి నకు హద్దులు: తూర్పు: తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర: శ్రీ బందారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, ఉత్తరం: శ్రీ బందారు దండి నాయుడు మరియు ఇతరుల భూమి, దక్షిణం: కెనాల్ మరియు రోడ్.
ఐటమ్ నెం.2డి: విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/2లో ఎ 0.50 సెంట్ల భూమి నకు హద్దులు: తూర్పు: పైలా పాడికొండ మరియు శ్రీ తాళ్ళూరి అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర: అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం: శ్రీ బొడ్డు సింహాచలం గారి భూమి, దక్షిణం: రోడ్.
ఐటమ్ నెం.2 ఇ: విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/6లో ఎ 0.11 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.79/7లో ఎ 0.16 సెంట్ల భూమి, మొత్తం ఎ 0. 27 సెంట్ల భూమి నకు హద్దులు: తూర్పు: ట్యాంక్ బండ్, పడమర: అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం: శ్రీ గౌరుపూటీ సన్యాసి రావు గారి భూమి, దక్షిణం: శ్రీ పైలా యెర్రినాయుడు, శ్రీ గౌరుపాటి సన్యాసి రావు మరియు శ్రీ పైలా రమణబాబు గార్ల భూమి.
ఐటమ్ నెం.2 ఎఫ్: విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.79/4లో ఎ 0.03 సెంట్ల భూమి నకు హద్దులు: తూర్పు: అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, పడమర: అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం: శ్రీ గౌరుపూటి అయ్యబాబు గారి భూమి, దక్షిణం: శ్రీ లాలం సన్యాసి గారి భూమి.
ఐటమ్ నెం.2 జి: విశాఖపట్నం కార్పోరేషన్ పరిధి, పరవాడ మండలం, పరవాడ గ్రామం, ఆర్ఎస్ నెం.78/3లో ఎ 0.10 సెంట్ల భూమి, ఆర్ఎస్ నెం.78/4లో ఎ 0.67 సెంట్ల భూమి, మొత్తం ఎ 0.77 సెంట్ల భూమి నకు హద్దులు: తూర్పు: శ్రీ పైలా రాంబాబు మరియు శ్రీ పైలా అప్పారావు మరియు ఇతరుల భూములు, పడమర: అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి, ఉత్తరం: అమ్మకందారులు కొనుగోలుదారులకు అమ్మిన భూమి మరియు శ్రీ బొడ్డు సింహాచలం గార్ల భూమి, దక్షిణం: గెడ్డ.
మొత్తం ఐటమ్‌లు 2ఎ నుండి 2జి వరకు ఎ 2.60 సెంట్ల భూమి, మొత్తం అన్ని ఐటమ్‌లలో ఎ 2.82 సెంట్ల భూమి = 13,648.80 చ॥గ॥ల స్థలం.
రిజర్వు ధర: రూ.3,54,64,000/- ధరావత్తు: రూ.35,46,400/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.3,55,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 27.02.2026 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నింబంధనలు కొరకు దయచేసి https://baanknet.com లింకును సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్థుల ఉమ్మడి ప్లాట్ ఫారం) మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ల సందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: https://baanknet.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది: 02.02.2026, ప్రదేశం: భీమవరం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మేమున్నాం.. మీకు తోడుగా..			
భీమవరం పట్టణం:	80085 74471	గుణుపూడి:	80085 74474
భీమవరం మండలం:	80085 74533	వీరవాసరం:	80085 74475
పాలకోడేరు:	80085 74467	ఉండి:	80085 74526
ఆకివీడు:	80085 74525	కాళ్ల:	94401 04042

వీరవాసరం, న్యూస్‌టుడే: ? తోలేరు ఎస్సీ కాలనీ, అంగన్‌వాడీ పరిసర ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. **- రాజు**

✔ పరిశీలించి మరమ్మతులు చేయిస్తా. **-ఫణికుమార్, పంచాయతీ కార్యదర్శి**

ఆకివీడు, న్యూస్‌టుడే: ? ఆకివీడులోని వారపు సంత (బుధవారం) స్థలం నిర్వహణ అధ్వానంగా ఉంది. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా సాగడం లేదు. **- సత్యనారాయణ, స్థానికుడు**

✔ స్థలాన్ని శుభ్రంగా ఉంచేలా పర్యవేక్షిస్తాం. దానిని మిగిలిన రోజుల్లో ఇతరులు వినియోగించకుండా చర్యలు తీసుకుంటాం. **- సాకేత్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పాలకోడేరు, న్యూస్‌టుడే: ? పాలకోడేరు రావిచెట్టు సెంటర్‌లో ఉదయం, సాయంత్రం సమయంలో ద్విచక్రవాహనాలను దుకాణాల ఎదురుగా రోడ్డుపై నిలుపుతున్నారు. అదే సమయంలో కళాశాల, పాఠశాలల బస్సుల రాకతో వాహనాలు అడ్డుగా ఉండటంతో తరచూ ట్రాఫిక్ సమస్య వస్తోంది. **- ఎం.రామకృష్ణ, పాలకోడేరు**

? అడ్డదిడ్డంగా రోడ్డుపై వాహనాలను నిలిపితే కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానా విధిస్తాం. **- ఎం.రవివర్మ, ఎస్సై**

తూడు తొలగింపు.. ఉండి, న్యూస్‌టుడే: చిలుకూరు పంట కాలువలో తూడు తొలగింపు పనులు జరుగుతున్నాయి. 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో మంగళవారం ప్రచురితమైన సమస్యకు స్పందించి పనులు చేపట్టారు.

చెత్త.. వీరవాసరం, న్యూస్‌టుడే: వడ్డిగూడెం-తలతాడితిప్ప రహదారిలో చెత్త పేరుకుపోయిందంటూ ఈనెల 4న 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు పంచాయతీ కార్యదర్శి కె.రామ్ శ్రీనివాస్ స్పందించి చెత్తను తొలగింపజేశారు.

● వీరవాసరం డ్వాక్రా సమాఖ్య భవనానికి వెళ్లే మార్గంలో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. దీనిపై ఈనెల 8న 'మేమున్నాం.. మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మి స్పందించి వాటిని తొలగింపజేశారు.

పైపులైన్‌కు మరమ్మతులు

పాలకోడేరు, న్యూస్‌టుడే: పెన్నాడ అగ్రహారం నాగుల చెరువుకు వేండ్ర జీఅండ్‌వీ కెనాల్ నుంచి నీటి సరఫరాను పునరుద్ధరించారు. పైపులైన్ లీకేజీతో పంట కాలువలోని కలుషిత నీటిని చెరువుకు మళ్లిస్తున్న వైనంపై 'ఈనాడు'లో 'ప్రారంభం అట్టహాసం.. పనుల తీరు పరిహాసం' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేయించినట్లు కార్యదర్శి వెంకట్రాజు తెలిపారు.

నేటి నుంచి మహా శివరాత్రి ఉత్సవాలు

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: నగరేశ్వర, మహిషాసుర మర్దని, వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో మహా శివరాత్రి ఉత్సవాలను బుధవారం నుంచి ఈ నెల 18వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఈవో గుబ్బల రామ పెద్దింట్లరావు తెలిపారు. తొలిరోజు నగరేశ్వర స్వామికి మేలుకొలుపు, అభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమార్చనలు, ధ్వజారోహణ చేస్తామని తెలిపారు.

భీమవరం

●భీమవరం ●ఉండి

ఆసుపత్రిలో ప్రసవాలు పెంచాలి: డీఎంహెచ్‌వో

రికార్డులు పరిశీలిస్తున్న గీతాబాయి

కొణితివాడ (వీరవాసరం), న్యూస్‌టుడే: ఆసుపత్రిలో ప్రసవాలు పెంచేలా ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి జి.గీతాబాయి అన్నారు. కొణితివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య మిషన్ పథకాలు, సీడీఎన్‌సీడీ, జాతీయ కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వేల రికార్డులు పరిశీలించారు. పీహెచ్‌సీ వైద్యుడు యు.నవనీత్, సిబ్బంది పి.ప్రభాకరరావు, దైవకృప తదితరులున్నారు.

పండించడం కంటే.. పాలానికెళ్లడమే కష్టం

అధ్వానంగా పుంత మార్గాలు

ఉండి, భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలతో రైతుల నుంచి మార్కెట్ కమిటీలు నిర్దేశిత చెస్‌ను వసూలు చేస్తున్నాయి. జిల్లాలో కీలక నియోజకవర్గాలైన ఉండి, భీమవరాల్లో వరి, చేపలు, రొయ్యలు, కొబ్బరి తదితర పంటల ఎగుమతుల ద్వారా ఏటా రూ.35.77 కోట్లు జమవుతోంది. వీటిలో కనీసం సగమైనా స్థానిక అవసరాలకు కేటాయించాలని రైతులు కోరుతున్నారు. ప్రధానంగా వ్యవసాయ భూముల్లోకి చేరే పుంత మార్గాలను పరిశీలిస్తే.. ఎక్కడ చూసినా.. అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. కొన్ని చోట్లయితే కనీసం ద్విచక్ర వాహనం కూడా వెళ్లలేని దుస్థితిలో ఉన్నాయి.

ఈ చిత్రం రామాపురంలో దిగబడిపోతున్న పుంత మార్గం. రామాపురం, పాములపర్రు, ఉప్పుగుంట ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు ఇదే దారి. వర్షాకాలంలో పూర్తి బురదకయ్యలా మారే ఈ ప్రాంతంలో కనీసం ఎడ్ల బండ్లపై కూడా ముందుకెళ్లలేని పరిస్థితి. దశాబ్ద కాలం నుంచి ఈ మట్టి మార్గాన్ని అభివృద్ధి చేయాలని రైతులు కోరుతున్నారు.

ఎక్కడెక్కడ ఎలా ఉన్నాయంటే

రెండు నియోజకవర్గాల్లో భీమవరం, ఉండి, ఆకివీడు ఏఎంసీలున్నాయి. జనవరి నెలాఖరుకు ఈ మూడు చోట్లా రూ.25.33 కోట్లు చెస్ వసూలైంది. రెండు చోట్లా సుమారు 300లకు పైబడే పుంత మార్గాలు నామరూపాలు లేకుండా పోయాయని రైతులు వాపోతున్నారు. 2017-18 సంవత్సరంలో ఉండి ఏఎంసీలో 24 చోట్ల పుంత మార్గాల్లో ఉపాధి హామీ పథకం, మార్కెట్ కమిటీ నిధులు 50:50 నిష్పత్తిలో రూ.1.15 కోట్ల వ్యయంతో అభివృద్ధి పరిచారు. ఆ తరువాత మిగిలిన మార్గాల అభివృద్ధి వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. వేసవి సీజన్‌లో పనులు చేపట్టకపోతే వర్షాకాలంలో వ్యవసాయ క్షేత్రాలకు చేరుకునేందుకు అన్నదాతలు మరిన్ని కష్టాలు చవి చూడాల్సిందే. ఈ అంశంపై ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతి రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

ఇది భీమవరం మండలం తాడేరులోని బురదమయంగా మారిన పుంత మార్గం. ఈ మండలంలో అధిక చోట్ల ఇదే పరిస్థితి. వ్యవసాయ ఉత్పత్తులను ఒడ్డుకు చేర్చుకునేందుకు అనువైన పరిస్థితులు లేక రైతులు పడే బాధలు అన్నీ ఇన్నీ కావు.

శ్రీవిజయలక్ష్మీదేవిగా మావుళ్లమ్మ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వార్షికోత్సవాల్లో భాగంగా భీమవరం మావుళ్లమ్మ మంగళవారం శ్రీవిజయలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

బాబాకు ప్రత్యేక పూజలు

తోలేరు (వీరవాసరం), న్యూస్‌టుడే: తోలేరు శిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని ప్రారంభించారు.

చెరువు సమస్య పరిష్కరించాలని వినతి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కట్లయ్య తదితరులు

ఆకివీడు, న్యూస్‌టుడే: కోళ్లపర్రులోని రజకుల చెరువు సమస్యను పరిష్కరించాలని రజక సంఘ జిల్లా అధ్యక్షుడు సి.కట్లయ్య కోరారు. ఈ అంశంపై మంగళవారం ఆకివీడు తహసీల్దార్ ఫరుక్‌ను కలిసి వినతిపత్రం అందించారు. పెరుమాళ్లు, దుర్గయ్య, పెద్దిరాజు, ఏసుబాబు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పించండి: జేసీ

ఈ-పంట వివరాలు నమోదు చేస్తున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

ఆకివీడు, న్యూస్‌టుడే: ఈ-పంట, ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ ద్వారా కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆయన ఆకివీడు మండలంలో పర్యటించారు. తొలుత ఆకివీడు తహసీల్దార్ కార్యాలయంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీపై సమీక్షించారు. అనంతరం చినకాపవరంలో ఈ-పంట నమోదు, డ్రోన్ బుకింగ్, డ్రోన్స్ పనితీరు పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. తర్వాత ఆకివీడులో రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరకుల నిల్వలు, బియ్యం నాణ్యతను పరిశీలించారు. 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారులకు డీలర్లు వారి ఇంటివద్దకే నిత్యావసర సరకులు తీసుకెళ్లి ఇస్తున్నారా? లేదా? అని ఆరా తీశారు. ఆర్డీవో కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి వెంకటేశ్వరరావు, ఏడీఏ ప్రతాప్‌జీవన్, తహసీల్దార్ ఫరూక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

13న పెదకాపవరంలో కేంద్ర బృందం పర్యటన

పెదకాపవరం (ఆకివీడు), న్యూస్‌టుడే: ఆకివీడు మండలం పెదకాపవరం గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా గుర్తించారు. ఈ నేపథ్యంలో గ్రామంలో 'ఐక్యరాజ్య సమితి పిల్లల అత్యవసర సహాయ నిధి సంస్థ (యూఎన్ఐసీఈఎఫ్)' అధికారుల బృందం శుక్రవారం పర్యటించే అవకాశం ఉందని పంచాయతీ కార్యదర్శులు కె.వెంకన్న, వి.శంకర్ తెలిపారు. ఈ బృందం ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులు, విద్యా బోధన తదితర అంశాలను పరిశీలించనున్నట్లు వారు పేర్కొన్నారు.

ప్రజల సంతోషమే లక్ష్యంగా పాలన: తోట

చెక్కులు పంపిణీ చేస్తున్న సీతారామలక్ష్మి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: అన్ని వర్గాల ప్రజల సంతోషమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరంలోని ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం 44 మందికి రూ.27 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ నిధి ఎంతో మందికి అండగా నిలుస్తోందన్నారు. అభివృద్ధి-సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలన్నారు. నాయకులు మెంటే పార్థసారథి, గంటా త్రిమూర్తులు, సుజాతారామచంద్రరాజు, యిందుకూరి రామలింగరాజు, వేండ్ర శ్రీనివాస్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే కూటమి ప్రభుత్వ అజెండా

పనుల ప్రణాళికను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల

పాలకోడేరు, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధే ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధులు రూ.1.50 కోట్లతో పాలకొల్లులో చేపట్టిన తాగునీటి చెరువు సుందరీకరణ పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రధాని మోదీ సహకారంతో నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. అనంతరం వంద పడకల ఆసుపత్రి, క్రైస్తవ శ్మశానవాటిక పనులను మంత్రి పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కర్, నాయకులు జీవీ, పెశ్చెటి బాబు, ఉన్నమట్ల కబర్ధి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి జీవితం స్ఫూర్తిదాయకం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వక్తలు అన్నారు. ఆంధ్రకేసరి ప్రకాశం జీవిత చరిత్ర-స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్ర అనే అంశంపై భీమవరం డీఎన్నార్ న్యాయ కళాశాలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ నెల 12న ప్రకాశం వర్ధంతి సందర్భంగా ... ప్రముఖుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేస్తామన్నారు.

తప్పుల్లేకుండా పాస్ పుస్తకాల పంపిణీ: డీఆర్వో

వివరాలు అడిగి తెలుసుకుంటున్న శివన్నారాయణరెడ్డి

తోలేరు (వీరవాసరం), న్యూస్‌టుడే: తప్పుల్లేకుండా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు అందించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణరెడ్డి ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు తప్పులు లేకుండా పంపిణీ చేసేందుకు తోలేరు రైతు సేవా కేంద్రంలో సిబ్బంది కసరత్తు చేస్తున్నారు. తోలేరు రైతు సేవా కేంద్రాన్ని డీఆర్వో మంగళవారం సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. రీసర్వే తప్పులను సవరించి రైతులకు స్వచ్ఛమైన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ఏవీ రామాంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

వాహనానికి బిగించిన లైట్లను తొలగిస్తున్న అధికారులు

ఉండి, న్యూస్‌టుడే: వాహనాలకు బిగించిన డెజలింగ్ లైట్ల వినియోగంతో జరుగుతున్న ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని భీమవరం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కేఎస్ఎన్ ప్రసాద్ తెలిపారు. 165 జాతీయ రహదారిపై ఉండి కోట్ల ఫంక్షన్ హాలు ఎదురుగా మంగళవారం వివిధ వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. డెజలింగ్ లైట్ల వినియోగంతో ఎదురవుతున్న అనర్థాలపై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ లైట్లు కంటిపై పడిపై చూపు తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయన్నారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి, డీటీవో కేఎస్ఎంవీ కృష్ణారావు ఆదేశాల్లో భాగంగా అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వాహనాలకు బిగించిన లైట్లను తొలగిస్తున్నామన్నారు. భీమవరం ఏఎంవీఐలు సత్యనారాయణ, రవికుమార్, తేజ, నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

పర్యటించి.. పరిష్కరించి

'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణంలోని లంకపేటలో నెలకొన్న పారిశుద్ధ్యం, మురుగు, తాగునీరు, విద్యుత్తు తదితర సమస్యల పరిష్కారానికి 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆయా సమస్యలను పరిశీలించారు. కొన్నింటికి అప్పటికప్పుడు మోక్షం లభించింది. సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, డీఈ తాతబ్బాయి, ఏఈ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మంచులోనూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా చేపట్టిన వాక్ విత్ కమిషనర్ కార్యక్రమాన్ని మంచులో ఉదయాన్నే ప్రారంభించారు. అధికారులతో కలిసి కమిషనర్ రామచంద్రారెడ్డి వీధి వీధి తిరిగారు. చెత్త సేకరిస్తున్నారా, ప్రతి ఇంటికి పారిశుద్ధ్య కార్మికులు వస్తున్నారా అని ఆరా తీశారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించాలని కార్మికులను ఆదేశించారు. డాక్టర్ బీవీ రాజు మార్గ్ పక్కన ఉన్న డ్రెయిన్‌లో మురుగు సజావుగా ప్రవహించేలా పనులు చేయించాలన్నారు. నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. దోమల ఉద్ధృతి, కుక్కల బెడద లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. స్థానికులు చెప్పిన సమస్యలను విని వాటిని వెంటనే పరిష్కరించేలా అధికారులకు సూచనలు చేశారు.

స్థానికులతో మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

చెత్తను డబ్బాల్లో వేయాలని స్థానికులకు చెప్పారు. పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, విద్యతో ఏ ప్రాంతమైనా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

గంటల వ్యవధిలో.. గంటల వ్యవధిలోనే పలు సమస్యలను పరిష్కరించారు. చెత్తను సేకరించారు. డ్రెయిన్లను శుభ్రం చేయించారు. ఆధార్ కార్డు లేదని చెప్పిన ఇద్దరి వివరాలు నమోదు చేసుకున్నారు. వీధి దీపాల మరమ్మతులు, మురుగు నిలిచిన చోట్ల మందు పిచికారీ చేయించారు. అంబేడ్కర్ కూడలి బీవీ రాజు విగ్రహ కూడలికి వెళ్లే దారిలోని రైల్వే అండర్‌పాస్‌లో మురుగు లేకుండా శాశ్వత విధానంలో పనులు చేయించాలని ఆదేశించారు. మురుగు ఉండకూడదన్నారు. పూడికను పారిశుద్ధ్య సిబ్బందితో తక్షణం తీయించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణకు సూచించారు.

దీక్షలో విద్యార్థి సంఘ నాయకులు

బకాయిలు విడుదల చేయండి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బి.గణేశ్ కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం నిరాహార దీక్ష చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.7వేల కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. కె.ఈశ్వర్, కె.కాంతి బాబు తదితరులు పాల్గొన్నారు.

పోరాటానికి మద్దతుగా నిలవండి

వెంప(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: కార్మికులు, రైతులపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఇంజేటి శ్రీనివాస్ కోరారు. ఫిబ్రవరి 12న నిర్వహించబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ తాడేరు, బేతపూడి, పెదగరువు, వెంప గ్రామాల మీదుగా సీఐటీయూ, రైతు సంఘం, కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ద్విచక్ర వాహన యాత్ర నిర్వహించారు. నాయకులు జుత్తిగ నర్సింహమూర్తి, ఆంజనేయులు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరం, న్యూస్‌టుడే: కార్మిక హక్కులు, ఉపాధి హామీ పథకం రక్షణకు ఈనెల 12న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జుత్తిగ నరసింహమూర్తి, సీఐటీయూ జిల్లా నాయకుడు ఎం.ఆంజనేయులు పిలుపునిచ్చారు. దేశ వ్యాప్త సమ్మె ప్రయోజనాలను వివరిస్తూ మంగళవారం వీరవాసరం బస్టాండ్ సెంటర్‌లో సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు అవగాహన కల్పించారు. అలమహారాజు, పోతుల మృత్యుంజయ, శ్యాంబాబు, యండమూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

అప్రమత్తత అవసరం

తణుకు, న్యూస్‌టుడే: చిన్న నిర్లక్ష్యాలే అగ్ని ప్రమాదాలకు కారణమవుతుంటాయని, అప్రమత్తతతో ఉండాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాలలో అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కర్మాగారాలు, ఆసుపత్రులు తదితర వాటిల్లో పని చేసే కార్మికులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.

కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్

కరపత్రాలు పంచుతున్న సీఐటీయూ నాయకులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, డ్రైవర్లు, క్లీనర్లకు కనీస వేతనం రూ.26 వేలు, ప్రమాద బీమా రూ.10 లక్షలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వాసుదేవరావు డిమాండ్ చేశారు. పట్టణంలోని పలు విద్యా సంస్థల డ్రైవర్లు, క్లీనర్లతో మంగళవారం సీఐటీయూ నాయకులు సమావేశాలు నిర్వహించారు. ఈనెల 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు ఎం.వైకుంఠరావు, డి.నాగేశ్వరరావు, పి.శ్రీను, కె.కృష్ణ, కోదండం, వీరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కుంగింది.. కింద పడేస్తోంది!

బీటలు వారి కుంగిపోతున్న జాతీయ రహదారి

ఆకివీడు నుంచి ఉండి వెళ్లే 165 నంబరు జాతీయ రహదారిలో ఆకివీడు శివారున తెల్ల వంతెన నుంచి సుమారు 300 మీటర్ల పొడవునా రహదారి కుంగి, బీటలువారి, గోతులు పడ్డాయి. ఒక పక్క కాలువ ఉంది. రోజూ ఈ రహదారిపై సుమారు 12 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. రాత్రి సమయంలో మరింత ప్రమాదకరంగా ఉంటుందని వాహన చోదకులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నారు. కానీ వాహనాల రద్దీ నేపథ్యంలో వెంటనే పరిస్థితి యథాతథంగా మారుతోంది. ఈ విషయమై ఎన్‌హెచ్ డీఈ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆ ప్రాంతంలో కాలువ వెంబడి రక్షణ గోడ నిర్మాణానికి ప్రతిపాదన పంపామన్నారు. నిధులు మంజూరు కాగానే నిర్మాణ పనులు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, ఆకివీడు**

కుక్కలతో బాధ.. దోమలతో రొద

19వ వార్డు నివేదన

జనాభా: 3,000

ఆకివీడు, న్యూస్‌టుడే: నగర పంచాయతీలోని 19వ వార్డులో సమస్యలు వెంటాడుతున్నాయి. మురుగు నీరు, అంతర్గత రహదారులు, దోమల సమస్య, కుక్కల స్వైరవిహారంతో ఇబ్బంది పడుతున్నారు.

ప్రాంతాలు: మాదివాడ పెద్దవీధి, ఆరేటివారి వీధి, ఆడపావారి వీధి, యాతంవారి వీధి, ముస్లింవీధి, బండారువారి వీధి, చిన్న మసీదు వీధి, ప్రధాన రహదారి, ముబారక్ ప్రాంతం, మోట్లుపల్లివారివీధి, పెద్దిరెడ్డివారివీధి, బండారువారివీధి

అభివృద్ధి చేయాల్సిన సీసీ రోడ్డు, డ్రెయినేజీ

ప్రధాన సమస్యలు ఇవీ.. ● పలు వీధుల్లో సీసీ రోడ్లను పునర్నిర్మించాలి. ● కల్వర్టుతో పాటు సీసీ డ్రెయినేజీని అభివృద్ధి చేయాలి. ● ప్రధాన రహదారిలో డ్రెయినేజీ లేక మురుగు సమస్య వెంటాడుతోంది. ● అల్పవిద్యుత్తు సమస్యను పరిష్కరించాలి. ● గతంలో ఏర్పాటు చేసిన 5 విద్యుత్తు స్తంభాలను మార్చాలి. పలు చోట్ల తీగలను సరిచేయాలి. ● పలు నివాస ప్రాంతాల్లో తాగునీటి పైప్‌లైన్ మార్చాలి. పూర్తిస్థాయిలో స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలి. ● దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ● కుక్కల బెడద తీర్చాలి.

దశలవారీగా పరిష్కరిస్తాం

కొన్ని రహదారులు, డ్రెయినేజీలు నిర్మాణ పనులు ప్రారంభిస్తాం, మిగిలిన వాటికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం. పైపులైన్ల మరమ్మతులు చేయిస్తాం. దోమలు నిర్మూలనకు, కుక్కల సంతతి నిరోధానికి శస్త్రచికిత్సలు చేయిస్తాం. **- కృష్ణమోహన్, పురపాలక కమిషనర్.**

ఉచిత నేత్ర పరీక్షలు

గొల్లవానితిప్ప(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా గొల్లవానితిప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం పలువురికి ఉచిత నేత్ర పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 15 మందికి శస్త్రచికిత్స అవసరం ఉన్నట్లు గుర్తించామని నేత్ర వైద్యుడు రామకృష్ణ తెలిపారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి అరుణకుమారి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి చెరువు పరిశీలన

యండగండి (ఉండి), న్యూస్‌టుడే: యండగండిలో రంగుమారిన మంచినీటి చెరువును ఉండి ఉప ఎంపీడీవో ఎస్వీఎస్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరనాథరాజు మంగళవారం రాత్రి పరిశీలించారు. ఇన్‌లెట్, అవుట్‌లెట్ల పనితీరును మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులో 30-40 చోట్ల ఇసుక, బ్లీచింగ్ కలిపిన బస్తాలు కట్టాలని గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావుకు సూచించారు.

డైరీ ఆవిష్కరణ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ ఉద్యోగుల సంఘం డైరీని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి కలెక్టరేట్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఆ సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షుడు జక్కరయ్య తదితరులు పాల్గొన్నారు.

దాతలు దన్నుగా.. ఆటకు అనువుగా..

పాఠశాలల్లో క్రీడా మైదానాల అభివృద్ధి

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల ఆట మైదానాల రూపురేఖలను దాతలు మార్చుతున్నారు. పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆట మైదానాల అభివృద్ధి, క్రీడా పరికరాలు, ఆట వస్తువుల ఏర్పాటుకు ముందుకొస్తున్నారు. ఇప్పటికే దాతల సహకారంతో పాలకోడేరు, మోగల్లు, శృంగవృక్షం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆట మైదానాలు అభివృద్ధి చెందాయి.

ఎక్కడెక్కడ అంటే.. పాలకోడేరులో సుమారు రూ.20 లక్షలకు పైగా వెచ్చించి మైదానాన్ని ఆటలకు అనువుగా తీర్చిదిద్దారు. వాలీబాల్, పరుగు, హ్యాండ్‌బాల్ తదితర క్రీడా కోర్టులను ఏర్పాటు చేశారు. మోగల్లులో ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల, పలువురు దాతల సహకారంతో ఖోఖో, హ్యాండ్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్టులను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇదే విధంగా తాజాగా గొరగనమూడిలో ఆదర్శ పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థులకు అనువుగా ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచి శివాజీరాజు ప్రోత్సాహంతో పలు ఆట వస్తువులు, పరికరాలను ఏర్పాటు చేశారు. ఇదే విధంగా గొల్లలకోడేరు మైదానాన్ని పూర్వ విద్యార్థుల సహకారంతో తీర్చిదిద్దారు. గతంలో ఎన్నడు లేని విధంగా పాఠశాలల ఆట మైదానాల అభివృద్ధి బాట పట్టడంతో ఇటు విద్యార్థులు, ఆటు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం రాష్ట్ర స్థాయి పోటీలకు వేదికగా మారిన పాలకోడేరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ఇది. ఒకప్పుడు పిచ్చి మొక్కలతో నిండిపోయి, అధ్వానంగా ఉన్న ఆట మైదానాన్ని దాతల సహకారంతో అభివృద్ధి చేశారు. పలు క్రీడా కోర్టులను ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లడ్‌లైట్లను సైతం పెట్టించారు.

గొరగనమూడి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు అనువుగా దాతలు ఏర్పాటు చేసిన ఆట వస్తువులు ఇవి. మైదానాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పలు పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.

కొల్లేరు సమస్య పరిష్కరించాలని వినతి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొల్లేరు సమస్యను పరిష్కరించి అక్కడి ప్రజలను ఆదుకోవాలని కోరుతూ ఏపీ రాష్ట్ర వడ్డీల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కొల్లేరు ప్రజలు సాంప్రదాయ చేపల వేటలో సహజ సిద్ధమైన చేపలు దొరకక, చేపల చెరువులు ధ్వంసం చేయడంతో జీవనాధారాన్ని కోల్పోయి అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కొల్లేరు సమస్య పరిష్కారానికి ప్రయత్నాలు చేస్తున్నామని తప్పక న్యాయం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారని వెంకటలక్ష్మి తెలిపారు.

చేపలచెరువు నందు చేపలు పెంపకము చేసుకొను లైసెన్సు హక్కునకు టెండర్-కమ్-బహిరంగ వేలంపాట ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం పట్టణం, శ్రీరామపురంలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో హక్కుభుక్తములో గల దిగువసుదహరించిన చేపల చెరువు నందు ది.01.04.2026 నుండి ది.31.03.2029 వరకు అగు 3వ సంవత్సరముల కాలము చేపల పెంపకము చేసుకొను లైసెన్సు హక్కును యిచ్చుటకు ది. 23.02.2026వ తేది సోమవారం మధ్యాహ్నం గం॥4.00 లకు శ్రీ శివ కేశవ స్వామి వారి దేవస్థానం, కొమరాడ గ్రామమందు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున సదరు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిచే టెండరు- కమ్-బహిరంగ వేలంపాట నిర్వహించబడును. ఆసక్తిగలవారు పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

క్ర.సం.	చేపల చెరువుయున్న గ్రామం	రీ.సర్వే నెం.	విస్తీర్ణం య.సెం.	ధరావత్తు మొత్తం రూ
1.	కొమరాడ గ్రామం, భీమవరం మండలం	94/3 94/4	0.36 0.18	10,000/-
		మొత్తం	0.54	

పాటషరతులు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిని అడిగి తెలుసుకొనవలెను.

భీమవరం ది.11.02.2026 | ఛైర్మన్ ధర్మకర్తల మండలి సభ్యులు | కార్యనిర్వహణాధికారి సెల్ : 99513 22799

(c) eenadu

నరసాపురం
• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

మార్చి 14న జాతీయ లోక్‌అదాలత్

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: జాతీయ లోక్‌అదాలత్‌ను మార్చి 14న పాలకొల్లు కోర్టు ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు పాలకొల్లు మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్.వరలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని సివిల్, పరిష్కారానికి అవకాశం ఉన్న క్రిమినల్ కేసులను లోక్‌అదాలత్‌లో రాజీ చేసుకోవచ్చునన్నారు. దీనివల్ల డబ్బు, సమయం ఆదా అవుతాయని తెలిపారు. సివిల్ కేసులు రాజీ చేసుకుంటే అప్పటికే చెల్లించిన కోర్టు ఫీజులను కూడా తిరిగి పొందవచ్చునని చెప్పారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రక్తదానం మహోన్నతం

రక్తదానం చేస్తున్న విద్యార్థినులు

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న వారి ప్రాణాలు నిలిపే రక్తదానం మహోన్నతమని పాలకొల్లులోని చాంబర్స్ డిగ్రీ కళాశాల ఛైర్మన్ కేవీఆర్ నరసింహారావు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 32 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, కళాశాల కార్యదర్శి కేవీ సీతారామరాజు, కోశాధికారి ప్రవీణ్‌బాబు, అకడమిక్ సంచా దారు ఏబీఎస్ మూర్తి పాల్గొన్నారు.

నేటి నుంచి మహా శివరాత్రి ఉత్సవాలు

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: నగరేశ్వర, మహిషాసుర మర్దని, వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో మహా శివరాత్రి ఉత్సవాలను బుధవారం నుంచి ఈ నెల 18వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఈవో గుబ్బల రామపెద్దింట్లరావు తెలిపారు. తొలిరోజు నగరేశ్వర స్వామికి మేలుకొలుపు, అభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమార్చనలు, ధ్వజారోహణ, 12న పుష్పవాహనంపై స్వామి ఊరేగింపు, దివ్య కల్యాణ మహోత్సవం, 13న నంది వాహన సేవ, 15న రథోత్సవం, 17న త్రిశూలోత్సవం, 102 ప్రభలతో గ్రామోత్సవం, 18న శ్రీపుష్పయాగోత్సవం జరుగుతాయని తెలిపారు.

హనుమకు అభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధి మొగల్తూరు రోడ్డులో ఉన్న భక్తాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం పంచామృతాభిషేకాలు, తమలపాకుల పూజలు నిర్వహించారు. స్వామిని తమలపాకులు, పూల మాలలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

డెక్క తొలగక.. నీరు సాగక!

నరసాపురం మండలంలో వేలాది ఎకరాల ఆయకట్టుకు ఆధారమైన దర్భరేవు-బియ్యపుతిప్ప పంట కాలువ ఇది. దీనిలో భారీగా గుర్రపుడెక్క, తూడు పేరుకుపోవడంతో శివారు ప్రాంతాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నరసాపురం గ్రామీణ, వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: రబీ వరి సాగు కీలక దశకు చేరిన వేళ అన్ని ప్రాంతాలకు సాగునీటిని సర్దుబాటు చేసేందుకు వంతుల వారీ విధానాన్ని అమలు చేస్తున్నారు. జిల్లాలో తరుణంలో పంట కాలువల నిండా తూడు, గుర్రపు డెక్క పేరుకుపోయి సాగునీటి ప్రవాహానికి అవరోధంగా మారాయి. శివారు భూములకు తగినంత నీరు చేరకపోవడంతో అవస్థలు తప్పడం లేదని అన్నదాతలు వాపోతున్నారు.

ఇదీ పరిస్థితి

● నరసాపురం నుంచి తీర ప్రాంత గ్రామాల్లో పొలాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించే నరసాపురం, వేములదీవి పంట కాలువల నిండా గుర్రపుడెక్కతో దర్శనమిస్తున్నాయి.

● రుస్తుంబాద, యర్రంశెట్టి పాలెం, సారవ గ్రామాలకు ప్రధాన

అధ్వానంగా పంట కాలువలు

ఆధారమైన శేషావతారం పంట కాలువతో పాటు సరిపల్లి-మల్లవరం పెదలంక, స్టేషన్‌పేట-లిఖితపూడి కాలువల్లో తూడు పెరిగిపోయింది.

● వాసవీ పెనుగొండ మండలంలో పంట కాలువల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో నీరు ముందుకు సాగడం లేదు. దేవ పంట కాలువ గర్భంలోనూ భారీగా గడ్డి పిచ్చిమొక్కలు పెరిగిపోయి డ్రెయినేజీని తలపిస్తోంది. కాలువల్లో వ్యర్థాలు తొలగింపునకు సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు.

వాసవీ పెనుగొండ మండలంలో దేవ పంట కాలువ దుస్థితి

ప్రక్షాళనకు చర్యలు

ప్రధాన, ఉప కాలువల్లో తూడు, గుర్రపుడెక్కను పూర్తిస్థాయిలో తొలగింపు పనులను సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టాం. పంట కాలువల ప్రక్షాళన పనులను వేగంగా పూర్తి చేసి సాగు నీటిఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం. - సీహెచ్ వెంకటనారాయణ, జలవనరులశాఖ డీఈ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం : 80085 74504	ఆచంట: 90631 44737
పాలకొల్లు : 80085 74510	వాసవీ పెనుగొండ: 80085 74469
పోడూరు : 90631 44741	పెనుమంట్ర: 91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ?జగలింక వారి వీధిలో డ్రెయిన్లు పూడిపోయి మురుగు నిలిచిపోతోంది. దోమల బెడద తీవ్రంగా ఉంది. - పి. సత్యనారాయణ, నరసాపురం

✓డ్రెయిన్లను శుభ్రం చేయిస్తాం. - పాశర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పాలకొల్లు ఆధ్యాత్మికం(?), న్యూస్‌టుడే: ?దేవునికోనేరు ప్రాంతంలో కొద్ది రోజులుగా డ్రెయిన్లను శుభ్రం చేయడం లేదు. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - రమేష్, పాలకొల్లు

✓శుభ్రం చేయిస్తాం. - లక్ష్మణ్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి

మొగల్తూరు, న్యూస్‌టుడే: ?గ్రామంలో వీధిదీపాలు వెలగడం లేదు. - భూషణం, ముత్యాలపల్లి

✓సమస్య పరిష్కరించేలా పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం. - ఎం.నవీన్‌కిరణ్, డిప్యూటీ ఎంపీడీవో

వ్యర్థాల తొలగింపు

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతంలో దొరబాబు గారి వీధిలో పాఠశాల సమీపాన చెత్త పేరుకుపోయిన తీరుపై ఈ నెల 6న 'ఈనాడు- మేమున్నాం...మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఆ ప్రాంతంలో వ్యర్థాల తొలగింపు పనులు చేయించారు.

వైభవంగా దాసాంజనేయుడి గ్రామోత్సవం

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటలో దాసాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా గ్రామోత్సవాన్ని మంగళవారం వైభవంగా జరిగింది. కళాకారుల నృత్యాలు, మేళతాళాల మధ్య ప్రత్యేక వాహనంలో స్వామి వారి ఉత్సవమూర్తులను ఊరేగించారు.

రామేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ. 1.74 లక్షలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: నత్తారామేశ్వరంలోని శ్రీరామేశ్వర స్వామి దేవస్థానంలో హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. ఆయుదు నెలల 20 రోజులకు రూ.1,74,462 ఆదాయం వచ్చినట్లు ఈవో వేమ తెలిపారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం భగ్గేశ్వరం కూడలి వద్ద ఉన్న విజయగణపతి ఆలయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామికి గరిక పూజలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు.

సువర్ణ ధనుస్సుకు పూజలు

రావిగొప్పు: ధనుస్సును దర్శించుకుంటున్న భక్తులు

పోడూరు, పెనుమంట్ర, న్యూస్‌టుడే: అయోధ్యలోని సరయూ నదీ తీరంలో నిర్మిస్తున్న 108 అడుగుల కల్యాణ రాముడు విగ్రహానికి అలంకరించే స్వర్ణ ధనుస్సుకు రావిగొప్పులోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, పొలమూరులోని పట్టాభి రామాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ధనుస్సుతో పాటు స్వామి వారి పాదుకలు, కల్యాణ రాముడు పంచలోహ విగ్రహాన్ని పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు.

అభివృద్ధే కూటమి ప్రభుత్వ అజెండా

పనుల ప్రణాళికను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల

పాలకొల్లు, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధే ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఏలూరు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ నిధులు రూ. 1.50 కోట్లతో పాలకొల్లులో చేపట్టిన తాగునీటి చెరువు సుందరీకరణ పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రధాని మోదీ సహకారంతో నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. అనంతరం వంద పడకల ఆసుపత్రి, క్షత్రియ శ్మశానవాటిక పనులను మంత్రి పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కర్, నాయకులు జీవీ, పెళ్ళేటి బాబు, ఉన్నమట్ల కబర్ది తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు విజ్ఞప్తి

మంత్రికి సమస్యలు వివరిస్తున్న రామరాజు తదితరులు

నరసాపురం, న్యూస్‌టుడే: తెదేపా నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడును అమరావతిలో మంగళవారం కలిసి పలు అంశాలపై మాట్లాడారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఏఎంసీ పరిధిలో పుంతరోడ్ల నిర్మాణాలు, రైతుల సంక్షేమానికి చేపట్టాల్సిన పనులకు నిధులు మంజూరు చేయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ ఆయన వెంట ఉన్నారు.

అన్ని గ్రామాలకూ రక్షిత తాగునీరు: ఎమ్మెల్యే

వాసవీ పెనుగొండ: కుళాయిని ప్రారంభించిన పితాని

మార్టేరు, న్యూస్‌టుడే: అన్ని గ్రామాలకూ రక్షిత తాగునీరు అందించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు. మార్టేరులో రూ.88 లక్షల వ్యయంతో నిర్మించిన తాగునీటి పథకాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచే దిశగా ముందడుగు వేస్తున్నట్లు చెప్పారు.

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: కోడేరుదేరుదిబ్బలో రూ. 27 లక్షలతో నిర్మించిన తాగునీటి ట్యాంకును, కుళాయిలను ఎమ్మెల్యే పితాని ప్రారంభించారు.

● వడలి పంచాయతీ కార్యాలయం వద్ద 'పల్లె పల్లెకు మన పితాని' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అనంతరం 273 మంది రైతులకు పట్టే రాయితీ సొమ్ము అందించారు.

సహాయ నిధితో పేద రోగులకు భరోసా

పోడూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధితో పేద రోగులకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట నియోజకవర్గ పరిధిలో పేద రోగులకు మంజూరైన సహాయ నిధి చెక్కులను ఆయన తన కార్యాలయం వద్ద మంగళవారం పంపిణీ చేశారు. 75 మందికి రూ.29 లక్షల మేర ఆర్థిక సాయం మంజూరైనట్లు తెలిపారు.

ఐఓబీ బ్యాంకు శాఖ ప్రారంభం

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని శివాలయం కూడలి వద్ద ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు శాఖను మంగళవారం ప్రారంభించారు. ఆ బ్యాంకుకు చెందిన ఉన్నతాధికారులు, న్యాయవాదులు, వైద్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థకు రూ.20 కోట్ల బకాయిలు

శేఖర్‌బాబును సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

పోడూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో పంచాయతీలు, పురపాలక సంఘాల నుంచి జిల్లా గ్రంథాలయ సంస్థకు రూ.20 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని ఆ సంస్థ జిల్లా కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు తెలిపారు. జిన్నూరులో శాఖా గ్రంథాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించి మాట్లాడారు. ప్రన్ను బకాయిలు వసూలు కాకపోవడంతో గ్రంథాలయాల అభివృద్ధికి నిధులు సమకూర్చలేకపోతున్నామన్నారు. గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్ నాగరాజు సహకారంతో పన్ను బకాయిల వసూలుకు కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స సూర్యనారాయణ రాజు, ప్రధాన కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు బూడిగ కృష్ణ తదితరులు శేఖర్‌బాబును సత్కరించారు.

'ఉపాధి హామీ'లో మార్పులు వద్దు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మార్పులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ప్రచార యాత్ర నిర్వహించారు. లక్ష్మణేశ్వరంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కంశెట్టి సత్యనారాయణ, నాయకులు బాతిరెడ్డి జార్జి, కవురు పెద్దిరాజు, గుత్తుల రామచంద్రుడు తదితరులు మాట్లాడారు. ఫిబ్రవరి 12న చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మహా శివరాత్రికి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని దేవదాయ శాఖ ఉప కమిషనర్ డీఎల్‌వీ రమేశ్ అధికారులను ఆదేశించారు. నత్తారామేశ్వరం, జుత్తిగ క్షేత్రాల్లో ఉత్సవాల ఏర్పాట్లను ఆయన మంగళవారం పరిశీలించారు. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించాక దుస్తులు మార్చుకునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు మంచి నీరు, చిన్నారులకు పాలు సమకూర్చుకోవాలని చెప్పారు.

చెత్త కుప్పలా.. శ్మశాన వాటిక

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలం కోడేరులో వశిష్ఠ గోదావరి తీరాన ఉన్న హిందూ శ్మశానవాటిక డంపింగ్ యార్డుల మారిపోయింది. చెరువుల్లో తవ్విన మట్టి, కొబ్బరి, ఇతర చెట్ల వ్యర్థాలను ఇక్కడ కుప్పలుగా పోయడంతో అంత్యక్రియలకు వచ్చే వారికి ఇబ్బందులు తప్పడం లేదని జనసేన గ్రామ అధ్యక్షుడు కుంపట్ల రమేశ్, స్థానిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై డిప్యూటీ ఎంపీడీవో బులిసూరన్నను సంప్రదించగా సమస్య పరిష్కారానికి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు చేస్తామన్నారు.

తవ్వేసి.. పూడ్చకుండా వదిలేసి!

పోడూరు, న్యూస్‌టుడే: వేడంగిపాలెంలో పైపు లైను మరమ్మతుల కోసం పలు చోట్ల గుంతలు తవ్వారు. సొసైటీకి ఎదురుగా రెండు చోట్ల, వేడంగి వైపు రహదారి మలుపు వద్ద గుంతలు తవ్వారు. మరమ్మతులు పూర్తయినా వీటిని పూడ్చకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బుద్ధేశ్వరరావును సంప్రదించగా వెంటనే గుంతలు పూడ్పించేలా సంబంధిత గుత్తేదారుడికి ఆదేశాలిస్తామన్నారు.

చక్కటి భవనం.. నిరుపయోగం!

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సీతారాంపురం సౌత్‌లో గ్రామ సచివాలయ భవనం నిరుపయోగంగా మారింది. 2014లో గ్రామ సమాఖ్య అవసరాల కోసం ఈ భవనాన్ని నిర్మించారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక దీనిని గ్రామ సచివాలయంగా వినియోగించారు. తరువాత సచివాలయాన్ని మరో భవనంలోకి తరలించారు. అప్పటి నుంచి ఈ భవనం నిరుపయోగంగా మారింది.

స్తంభాలే.. అవరోధం!

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు శివారు పూల పల్లి నుంచి బద్దేవానిపేట వైపు వెళ్లే రహదారి ఇది. విశాలంగా నిర్మించిన సీసీ రహదారికి మధ్యలో తీగల కోసం వేసిన స్తంభాలు, ఇనుప గొట్టాలను తొలగించకుండా వదిలేయడంతో వాహనాల రాకపోకలకు అవరోధంగా మారాయి.

శిరిగినీడికి సేవా పురస్కారం

నరసాపురం, న్యూస్‌టుడే: తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి ద్వారకా తిరుమలకు చెందిన రితిక ఫౌండేషన్ నుంచి సేవా పురస్కారం అందుకున్నారు. గుడివాడలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు, అతిథుల నుంచి నుంచి పురస్కారం అందుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

పోషకాహార కిట్ల పంపిణీ

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు ఎం.నవ్యజీవన్ ఆధ్వర్యంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకొల్లు రోటరీ క్లబ్ సభ్యులు 20 మంది క్షయ బాధితులకు పోషకాహార కిట్లు అందజేశారు.

తాబేళ్ల కళేబరాలకు పంచనామా

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెంసౌత్‌లో సముద్రతీరానికి కొట్టుకువచ్చిన ఆలివ్‌రిడ్లే తాబేళ్ల కళేబరాలకు అధికారులు మంగళవారం పంచనామా చేశారు. ఈ ప్రాంతంలో అటవీశాఖ సిబ్బంది గస్తీ నిర్వహిస్తుండగా తాబేళ్ల కళేబరాలను గుర్తించి ఆ శాఖ జిల్లా అధికారి డీఏ కిరణ్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ కరుణకుమార్, బీట్ ఆఫీసర్ కె.రామప్రసాద్ ఆధ్వర్యంలో మూడు తాబేళ్ల కళేబరాలకు వెటర్నరీ అసిస్టెంటు కె.రాము పంచనామా చేశారు. వలలకు చిక్కుకోవడం, ఇంజిన్ బోట్ల ప్రభావంతో శరీరంపై గాయాలతో అవి మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.

మద్యం తాగిన చోదకుడికి రూ.10 వేల జరిమానా

మొగల్తూరు, న్యూస్‌టుడే: మద్యం వాహనం నడుపుతూ పట్టుబడిన చోదకుడికి న్యాయమూర్తి రూ.10 వేల జరిమానా విధించారు. ఎస్సై జి.వాసు తెలిపిన వివరాల ప్రకారం.. మొగల్తూరులో పోలీసులు ఆదివారం వాహన తనిఖీలు చేశారు. ఓ చోదకుడు మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేశారు. అతడిని అతడిని సోమవారం కోర్టులో హాజరు పరచగా సెకండ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎన్.శంకర్ జరిమానా విధించారు.

సౌత్ జోన్ పోటీల్లో తృతీయ స్థానం

విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన సౌత్ జోన్ షూటింగ్ బాల్ టోర్నీలో సీతారాంపురం సౌత్‌లోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని ఎ.జాహ్నవి ప్రియ ప్రతిభ చూపి తృతీయ స్థానంలో నిలిచింది. ఆ విద్యార్థినిని కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పాలకవర్గ ఛైర్మన్ కొండవీటి వెంకట సత్యనారాయణ, పాలకవర్గ సభ్యుడు అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపల్ ఎస్.సురేశ్ కుమార్ అభినందించారు.

ఆసుపత్రిలో ప్రసవాలు పెంచాలి: డీఎంహెచ్‌వో

కొణితివాడ (వీరవాసరం), న్యూస్‌టుడే: ఆసుపత్రిలో ప్రసవాలు పెంచేలా ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి జి.గీతాబాయి అన్నారు. కొణితివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య మిషన్ పథకాలు, సీడీఎన్‌సీడీ, జాతీయ కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వేల రికార్డులు పరిశీలించారు. పీహెచ్‌సీ వైద్యుడు యు.నవనీత్, సిబ్బంది పి.ప్రభాకరరావు, దైవకృప తదితరులున్నారు.

రోగులకు ఆర్థిక సాయం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం కాపవరం, ఆగర్రు గ్రామాలకు చెందిన ముగ్గురు అనారోగ్య బాధితులకు కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, క్షత్రియ సంక్షేమ పరిషత్తు ప్రతినిధులు మంగళవారం రూ.30 వేల ఆర్థిక సాయం అందించారు. ఆయా సంస్థల అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు, చేకూరి సూరిబాబులు ఈ మొత్తాలను అందించారు.

తప్పుల్లేకుండా పాస్ పుస్తకాల పంపిణీ: డీఆర్వో

తోలేరు (వీరవాసరం), న్యూస్‌టుడే: తప్పుల్లేకుండా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు అందజేసేలా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు తప్పులు లేకుండా పంపిణీ చేసేందుకు తోలేరు రైతు సేవా కేంద్రంలో సిబ్బంది కసరత్తు చేస్తున్నారు. తోలేరు రైతు సేవా కేంద్రాన్ని డీఆర్వో మంగళవారం సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. రీసర్వే తప్పులను సవరించి రైతులకు స్వచ్ఛమైన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ఏవీ రామాంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నాయకర్‌కు వినతిపత్రం ఇస్తున్న సంఘ నాయకులు

నరసాపురం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌కు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నరసాపురం డివిజన్ నాయకులు మంగళవారం వినతిపత్రం అందించారు. 12వ పీఆర్సీ ప్రకటించాలని, డీఏ, మెడికల్ రీయింబర్సుమెంటు బిల్లుల బకాయిలు విడుదల చేయాలని కోరారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.క్రాంతికుమార్, జిల్లా కార్యదర్శి పి.కృష్ణకుమారి, రాష్ట్ర కౌన్సిలర్ శ్యాంసన్ పాల్గొన్నారు.

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఆర్థిక బకాయిల చెల్లించాలని కోరుతూ యూటీఎఫ్ పెనుగొండ మండల శాఖ సభ్యులు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు వడలిలో మంగళవారం వినతిపత్రం అందించారు. యూటీఎఫ్ నాయకులు కేతా వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనుబాబు పాల్గొన్నారు.

ఉత్సవాలకు శాంతి కమిటీ

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటలో రామేశ్వస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి నాలుగు సామాజిక వర్గాల ప్రతినిధులతో శాంతి కమిటీ ఏర్పాటు చేసినట్లు ఎస్సై కె.వెంకటరమణ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కమిటీ సభ్యులు ఎలాంటి గొడవలు జరగకుండా సేవలు అందిస్తారన్నారు.

'ఇసుక తవ్వకాల పేరిట వైకాపా దుష్ప్రచారం'

ఆచంట, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని ర్యాంపులో ఇసుక తవ్వకాలు జరుగుతుంటే.. ఆచంట పరిధి అనగర్లంక నుంచి ఇసుక తరలిస్తున్నట్లు వైకాపా శ్రేణులు అసత్య ప్రచారాలు, తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నాయని కూటమి నాయకులు పేర్కొన్నారు. ఆచంటలోని తెదేపా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెదేపా, జనసేన మండల అధ్యక్షులు సీహెచ్ సీతారాం, జె.బాలాజీ, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తదితర నాయకులు మాట్లాడారు. ఆచంట నియోజకవర్గ పరిధిలో ఇసుక తవ్వకాల దాఖలాలు లేవన్నారు. అయిదేళ్ల వైకాపా పాలనలో ఇసుకను అడ్డగోలుగా దోచుకున్న నాయకులు ఇప్పుడు కూటమి నాయకులపై, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణపై లేనిపోని ఆరోపణలతో బురదజల్లుతున్నారని ఆరోపించారు.

విద్యుత్తు సమస్యలకు మోక్షం

చిత్రాయ చెరువు గట్టు ప్రాంత వాసులతో మాట్లాడుతున్న ఏడీఈ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు రూరల్ పంచాయతీ పరిధి చిత్రాయచెరువు గట్టు ప్రాంతంలో అల్ప విద్యుత్తు సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సోమవారం జరిగిన 'ఈనాడు' ఫోన్ ఇన్‌లో ఏడీఈకి పలువురు ఫిర్యాదు చేశారు. దీనిపై ఏడీఈ సీహెచ్ రామకృష్ణ స్పందించి ఆ ప్రాంతాన్ని మంగళవారం సందర్శించారు. స్థానికులతో మాట్లాడి అక్కడ అదనపు పరివర్తకం ఏర్పాటుకు స్థలాన్ని ఎంపిక చేశారు. త్వరలోనే కొత్త పరివర్తకం ఏర్పాటు చేయిస్తామన్నారు. ఏవీఎస్‌కాలనీలో విద్యుత్తు తీగలను సరిచేయించారు.

ఫీజు బకాయిలు విడుదల చేయండి

ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ.7 వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కె. ఈశ్వర్, కార్యదర్శి టి. ప్రసాద్ కోరారు. నరసాపురం పట్టణంలో ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేశారు. అనంతరం ఆర్డీవో దాసిరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం బకాయిలు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అదుపు తప్పితే.. మడుగులోకే..

ఆచంట, న్యూస్‌టుడే: కోడేరు- మార్టేరు రహదారిలో తాడేరు డ్రెయిన్‌పై ఉన్న కల్వర్టు శిథిలమైంది. రోడ్డుకు, కల్వర్టు మధ్య గుంత ఏర్పడింది. ఏదైనా వాహనం చక్రం దీనిలో పడితే ముప్పు తప్పదు. అధికారులు ఆ ప్రాంతంలో రెండు పాత డ్రమ్ములను ప్రమాద సూచికగా పెట్టి చేతులు దులుపుకొన్నారు. కొడమంచిలి, నడిపూడి, సిద్ధాంతం వెళ్లే భారీ వాహనాలు ఈ కల్వర్టు మీదుగానే రాకపోకలు సాగిస్తాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య ఆర్‌అండ్‌బీ ఏఈ టీఆర్వీ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా మండలంలోని పాత వంతెనలు, కల్వర్టుల పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు.

రాళ్లు తేలి.. రూపు మారి!

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సీతారాంపురం నార్త్- రాజుగారితోట ప్రధాన రహదారి రాళ్లు తేలి అధ్వాన స్థితికి చేరింది. నరసాపురం నుంచి మొగల్తూరు, కొత్తపాలెం తదితర గ్రామాలకు వెళ్లే వాహన చోదకులు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి దుస్థితితో రాత్రి వేళ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఈ సమస్యపై పంచాయతీ రాజ్ ఏఈ వైవీఆర్ నాగేశ్వరరావు స్పందిస్తూ రహదారి అభివృద్ధికి ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం
• తాడేపల్లిగూడెం • తణుకు

మహాకుంభ నివేదనకు కూరగాయలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెంలో బలుసులమ్మ జాతర సందర్భంగా మార్చి 27న మహాకుంభ నివేదన జరుగుతుంది. దీనికి కావాల్సిన మొత్తం కూరగాయలను తాడేపల్లిగూడెం హోల్‌సేల్ కూరగాయల వర్తక సంఘం ఉచితంగా ఇవ్వనున్నట్లు సంఘ అధ్యక్షుడు ఎస్.వి.ఎస్.సత్తిబాబు మంగళవారం ప్రకటించారు.

రేపు మంచిలిలో క్యాన్సర్ వైద్య శిబిరం

అత్తిలి (గ్రామీణం), న్యూస్‌టుడే: అత్తిలి మండలం మంచిలిలో ఈనెల 12న భగవాన్ పూతరేకుల ఫ్యాక్టరీ వద్ద అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు శిరగాని నాగేశ్వరరావు ఆర్థిక సహకారంతో క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ శిబిరంలో వైద్యులు మహిళలకు రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

కొల్లేరు సమస్య పరిష్కరించాలని వినతి

ఏలూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: కొల్లేరు సమస్యను పరిష్కరించి అక్కడి ప్రజలను ఆదుకోవాలని కోరుతూ ఏపీ రాష్ట్ర వడ్డీల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మంతెపాల వెంకటలక్ష్మి ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కొల్లేరు ప్రజలు సంప్రదాయ చేపల వేటలో సహజ సిద్ధమైన చేపలు దొరకక, చేపల చెరువులు ధ్వంసం చేయడంతో జీవనాధారాన్ని కోల్పోయి అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కొల్లేరు సమస్య పరిష్కారానికి ప్రయత్నాలు చేస్తున్నామని తప్పక న్యాయం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారని వెంకటలక్ష్మి తెలిపారు.

అయ్యప్పకు చందనాలంకరణ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో కొలువైన అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేకంగా చందనాలంకరణ చేశారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు స్వామిని రకరకాల పుష్పాలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

13న సామూహిక సత్యదేవుని వ్రతాలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలం ఈడూరు గ్రామ వరాల వేంకటేశ్వరుడి ఆలయ ప్రాంగణంలో ఈనెల 13న ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రత సహిత శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తున్నామని ఆలయ అర్చకులు వాడపల్లి శివరామాచార్యులు తెలిపారు. 108 మంది దంపతులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. వ్రతంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదంతో పాటు స్వామివారి ప్రతిమ అందజేస్తామన్నారు. ఆ రోజు ఉదయం గ్రామోత్సవం నిర్వహిస్తామని తెలిపారు.

అప్రమత్తత అవసరం

మాట్లాడుతున్న శ్రీనివాస్

తణుకు, న్యూస్‌టుడే: చిన్న నిర్లక్ష్యంతో అగ్ని ప్రమాదాలకు కారణం అవుతుంటాయని, అప్రమత్తతతో ఉండాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాలలో అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్యాలయాలు, ఆసుపత్రులు తదితర వాటిల్లో పనిచేసే కార్మికులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదం సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలు, ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రాథమిక చికిత్స తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తణుకు అగ్నిమాపక అధికారి ఐ.అజయ్‌కుమార్, తెదేపా, జనసేన, భాజపా పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, కొమ్మిరెడ్డి శ్రీనివాసు, బొల్లాడ నాగరాజు, కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి ఉషారాణి, ప్రిన్సిపల్ యు.లక్ష్మీ సుందరీబాయి పాల్గొన్నారు.

ముందుకెళ్లని పనులు.. ప్రమాదకరంగా రాకపోకలు

వీరంపాలెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం ఎర్రకాలువ పరీవాహక గ్రామాల ప్రజలు, రైతులు వర్షాకాలం వచ్చిందంటే చాలు భయం గుప్పెట్లో జీవిస్తుంటారు. కాలువకు గండ్లు పడి పంట పొలాలను ముంచెత్తుతుంటాయి. ఈ క్రమంలో మండలంలోని వీరంపాలెం, తూర్పు గోదావరి జిల్లా త్యాజంపూడిని కలుపుతూ 2006లో బండి బాట వంతెన నిర్మించారు. కానీ నాణ్యత లోపంతో ఎర్రకాలువ ఉద్ధృతికి 2018లో కొట్టుకు పోయింది. ఏటా వరదలు వస్తున్నా నూతన వంతెన నిర్మాణానికి ప్రభుత్వాలు చొరవ చూపడంలేదు. దీంతో రైతులు తాత్కాలికంగా తీగల వంతెన నిర్మించుకుని, దానిపై ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు.

ఇదీ పరిస్థితి

వంతెన నిర్మాణానికి వైకాపా ప్రభుత్వం గత ఎన్నికల ముందు హడావుడిగా శంకుస్థాపన చేసి అక్కడితో సరిపెట్టింది. అనంతరం కూటమి ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ దీని నిర్మాణానికి రూ.8.88 కోట్లు మంజూరు చేయించారు. గత ఆగస్టులో పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో వర్షాలు పడటంతో పనులు నిలిచిపోయాయి. వర్షాలు తగ్గి నెలలు కావస్తున్నా ఇంకా పనులు ప్రారంభించక పోవడంతో రైతుల్లో ఆందోళన ప్రారంభమైంది. ప్రస్తుతం మాధవరం, అప్పారావుపేట, వీరంపాలెం మీదుగా త్యాజంపూడికి రూ.14 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీంతో వంతెన నిర్మాణం పూర్తయితే రైతుల కష్టాలు తీరతాయి.

తుప్పు పడుతున్న నిర్మాణ సామగ్రి

నిత్యం నరకం

వీరంపాలెం గ్రామానికి చెందిన రైతులు కాలువ అవతల సుమారు వెయ్యి ఎకరాలకు పైగా వరి సాగు చేస్తారు. వంతెన లేక పోవడంతో వ్యవసాయ ఉత్పత్తులు తరలించేందుకు పట్టిపాలెం మీదుగా సుమారు 4 కి.మీ. మేర తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి. తీగల వంతెన తుప్పుపట్టడంతో రైతులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. 'ఎర్రకాలువ వంతెన నిర్మాణ పనులు వర్షాల కారణంగా నిలిచాయి. వారంలో పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతాం' అని పంచాయతీ రాజ్ జేఈ ఎం.అలస్టీన్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99498 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? సత్యవతినగర్ చెట్లు రోడ్డులో పురపాలక కుళాయి మరమ్మతులకు తవ్విన గుంతను పూడ్చకపోవడంతో ప్రమాదకరంగా మారింది. - శ్రీనివాస్, స్థానికుడు

✔ త్వరితగతిన పూడ్చేలా చర్యలు చేపడతాం. -వెంకటేశ్వరరావు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్

? మసీదు సెంటరులోని కల్వర్టు వద్ద తీసిన వ్యర్థాలు రోడ్డుపై వేశారు. - కృష్ణ, స్థానికుడు

✔ చర్యలు చేపడతాం- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

వరిలో జింకు లోపంపై అశ్రద్ధ వద్దు

ఇరగవరం, న్యూస్‌టుడే: వరి చేలలో జింకు లోపంపై రైతులు అశ్రద్ధ వహించకూడదని మండల వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు సూచించారు. కంతేరు, కాకిలేరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జింకు లోపం కారణంగా పైరు ఎదుగుదల లోపిస్తుందన్నారు. ఎరువులు వేసినప్పటికీ వాటిని సంగ్రహించే శక్తి పైరుకు ఉండదన్నారు. దీని నివారణకు జింకుసల్ఫేట్ ఈటీడీఏ 12 శాతం మందు ద్రావణాన్ని ఎకరానికి 250 గ్రాములు తీసుకుని 200 లీటర్ల నీటితో కలిపి పిచికారీ చేయాలన్నారు.

రాధాకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

తణుకు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి బడ్జెట్‌లో నిర్దిష్టమైన కేటాయింపులు చూపాలని లేదా ప్రత్యామ్నాయ పరిష్కారాన్ని బడ్జెట్ ద్వారా తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తణుకు తాలూకా అధ్యక్షుడు అరవింద్ డిమాండ్ చేశారు. తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కరించాలని కోరుతూ ఆయన ఆధ్వర్యంలో ఉద్యోగులు మంగళవారం ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనర్లకు చెల్లించాల్సిన బకాయిలు ఇప్పటికే రూ.35 వేల కోట్లు ఉన్నాయన్నారు. నాలుగు విడతల డీఏ, సరెండర్ లీవ్‌లు, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించడం తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు జి.వెంకటేశ్వరరావు, ఎ.మధు, వి.ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా అరాచకాలను ప్రజలకు వివరించాలి: బొలిశెట్టి

పడాల, గణేష్‌నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: వైకాపా రాష్ట్రంలో చేస్తున్న అరాచకాలను, రౌడీయిజాన్ని కూటమి శ్రేణులు ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని పడాలలో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జల్‌జీవన్ పథకం కింద మంజూరైన నిధులు గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో వెనక్కి వెళ్లిపోయాయన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో రూ.47.70 లక్షలు మంజూరు చేయించి రక్షిత మంచినీటి పథకాన్ని పూర్తి చేశామన్నారు. వైకాపా తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం విడిది కార్యాలయంలో ఇస్లాం ధార్మిక రాష్ట్ర మహా సభల గోడ పత్రాలను ఆవిష్కరించారు. బలుసులమ్మ జాతర కార్యక్రమాలకు భాజపా పట్టణ అధ్యక్షుడు దువ్వా శ్రీను రూ.50 వేల నగదును ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆలయ అధికారులకు అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ చాపల మంగాబాయి, పెంటపాడు ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి, నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, అడపా ప్రసాద్, పైబోయిన వెంకట్రామయ్య, రామ్ లక్ష్మణ్, వాడపల్లి సుబ్బరాజు, కూటమి కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

పడాల: శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీనివాస్, కూటమి నాయకులు

భారీ వాహనమండి.. రహదారి పయనమండి

పెదతాడేపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి వద్ద జాతీయ రహదారి 216ఎపై మంగళవారం ఓ భారీ వాహనం పరిశ్రమ మిషనరీతో పయనించింది. లోడు లారీకి సాధారణంగా 10 టైర్లు ఉంటాయి. కానీ మిషనరీ తీసుకెళుతున్న లారీకి 98 టైర్లు ఉన్నాయి. దీన్ని ఆ మార్గం వెంబడి రాకపోకలు సాగించిన వాహన చోదకులు, పాదచారులు ఆసక్తిగా తిలకించారు.

బలుసులమ్మ జాతర వైభవంగా నిర్వహించాలి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం గ్రామదేవత బలుసులమ్మ జాతర అత్యంత వైభవంగా జరగాలని ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఏసుబాబు అధ్యక్షతన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో బలుసులమ్మవారి జాతరపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామదేవత బలుసులమ్మ జాతర కార్యక్రమాలు మార్చి 12వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరుగుతాయని, ఈ ఉత్సవాలకు సంబంధించి పట్టణంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో అన్ని వ్యాపార వర్గాలు వారికి తోచిన విధంగా జాతరకు ధన రూపేణా, సేవల రూపేణా సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ, ధర్మాదాయ, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బలుసులమ్మ కల్యాణ మండపంలో జాతరకు సంబంధించిన కరపత్రం, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు.

వెనుకబడిన విద్యార్థులకు వసతిగృహాల్లో ప్రత్యేక శిక్షణ

ఇరగవరం, న్యూస్‌టుడే: వెనుకబడిన విద్యార్థులు పదో తరగతిలో మంచి మార్కులు సాధించేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా వసతి గృహాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖాధికారి ఎస్.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. వివిధ పాఠశాలల నుంచి 15 మంది విద్యార్థులను ఎంపిక చేసి, వీరిలో 12 మంది బాలురను పోడూరు, పాలకొల్లు వసతిగృహాలకు, ముగ్గురు బాలికలను నరసాపురంలోని బాలికల వసతి గృహానికి పంపిస్తున్నామని వివరించారు.

రైతులకు అండగా సహకార సంఘాలు

తణుకు, న్యూస్‌టుడే: సహకార సంఘాల ద్వారా కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని కొత్తపాడు సొసైటీ అధ్యక్షుడు కారెం బాబూరావు పేర్కొన్నారు. మంగళవారం ఇరగవరం మండలం కొత్తపాడు సొసైటీ వద్ద నిర్వహించిన వడ్డీ రాయితీ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 590 మంది సభ్యులకు సుమారు రూ.8.50 లక్షల పావలా వడ్డీ రాయితీ అందజేసినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సహకారంతో కొత్తపాడు సొసైటీ ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు, రుణాలు అందిస్తున్నామన్నారు.

చిట్టడవి కాదిది.. సబ్‌జైలు ఆవరణే..!

తాడేపల్లిగూడెంలోని సబ్‌జైలు ఆవరణ చిట్టడవిని తలపిస్తోంది. ఏళ్ల తరబడి నిర్వహణ లేకపోవడంతో పాత వాహనాలు, వాటి చుట్టూ చెట్లు ఏపుగా పెరిగాయి. ఆవరణలో విషసర్పాలు సంచరిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పరిశీలించి పాత వాహనాలను వేలంవేసి, ఆవరణలోని తుప్పలను తొలగించాలని కోరుతున్నారు. -ఈనాడు, తాడేపల్లిగూడెం

ప్రమాదకరంగా మలుపు

ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగి నుంచి గుమ్మంపాడు వెళ్లే రహదారిలో రైల్వే గేటు దాటిన తర్వాత మలుపు ప్రమాదకరంగా ఉంది. అక్కడ చెట్లు గుబురుగా ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలను గమనించే లోపే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహన చోదకులు చెబుతున్నారు. రైల్వే గేటు తీసిన అనంతరం వేగంగా వెళ్లాలనే ఆత్రుతలో కొందరు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అక్కడ వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ సమస్యను ఆర్‌అండ్‌బీ ఏఈ యశ్వంత్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

కదలని చెత్త.. ఆగని లీకేజీలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే

6 వార్డు నివేదన

జనాభా : 3229

ప్రాంతాలు: డీఎస్ చెర్వులో కొంత భాగం, గాంధీబొమ్మలు, దుర్గమ్మ గుడి వీధులు, టీటీడీ కల్యాణ మండపం రోడ్డు తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలోని 6వ వార్డులో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా పురపాలక పైపులైన్లు తుప్పుపట్టి అనేక చోట్ల లీకేజీలతో మంచినీరు కలుషితం అవుతోంది. ఖాళీ స్థలాల్లో కొంతమంది రాత్రిళ్లు చెత్తవేసి వెళ్లిపోతుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. సాయంత్రం 5 గంటలు అయితే దోమలు స్వైర విహారం చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. 'కనక దుర్గ అమ్మ వారి గుడి ఎదురుగా ఉన్న మా ఇంటి ఎదురుగా ఉన్న పైపులైన్లలో మూడుచోట్ల నీరు లీకై తాగు నీరు కలుషితమవుతోంది. పరిసరాలు బురదమయంగా మారుతున్నాయి. దోమల బెడద ఎక్కువగా ఉంది' అని స్థానికుడు పసుపులేటి గణేష్ శ్రీనివాస్ వాపోతున్నారు. తాగునీరు లీకవుతున్న ప్రదేశాలను పరిశీలించామని, త్వరలో వాటికి మరమ్మతులు నిర్వహిస్తామని వాటర్‌వర్క్స్ డీఈ పవన్ తెలిపారు.

చెత్తతో నిండిన డ్రెయిను

దారీతెన్నూ లేదు

కుమ్మర్ల దిబ్బ వాసుల అవస్థలు

తణుకు, న్యూస్‌టుడే: ఇళ్లకు వెళ్లే మార్గం లేదు... ఇంట్లో మురుగు బయటకు వెళ్లే దారి లేదు.. కనీసం తాగునీరు కూడా రాలేని పరిస్థితి. ఇది గత 20 ఏళ్లుగా తణుకు మండలం తేతలిలోని కుమ్మర్ల దిబ్బ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న దుర్భర స్థితి. ఐదేళ్లకోసారి ఎన్నికలు వస్తున్నాయి. నాయకులు మారుతున్నారు కానీ మా బతుకులు మారడం లేదని కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నారు.

జాతీయ రహదారిని అనుకుని.. 20 ఏళ్ల కిత్రం జాతీయ రహదారిని అనుకుని ఈ కాలనీకి మార్గం ఉండేది. రహదారి విస్తరణలో భాగంగా దారి కోల్పోయారు. అప్పటి నుంచి వీరికి అన్ని రకాల మౌలిక సదుపాయాలకు దూరమయ్యారు. దీనికి తోడు ఇది జాతీయ రహదారికి 20 అడుగులు కిందకు ఉండటంతో రాకపోకలు సాగించేందుకు వృద్ధులు, చిన్నారులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలో గాయాలపాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇక ఎవరైనా అక్కడ ఇల్లు నిర్మించుకోవాలంటే వీరి బాధలు వర్ణనాతీతం. ఈ దారికి మరో వైపు 20 అడుగుల ప్రైవేటు స్థలం ఉంది. పంచాయతీ చొరవ చూపి దానిని గ్రామంలోని రహదారికి అనుసంధానం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మూటతో ప్రమాదకరంగా దిగుతున్న కాలనీ రైతు

ఇల్లు సగంలోనే ఆగిపోయింది.. నేను ఇల్లు కట్టుకుంటున్నా. దీని కోసం ఇసుక, మెటల్ తదితర నిర్మాణ సామగ్రిని జాతీయ రహదారి పైనే దింపుకోవాల్సి వస్తోంది. మళ్లీ అక్కడ నుంచి అదనంగా రూ.వేలు చెల్లించి లోపలికి మోయించుకోవాలి. మరో పక్క జాతీయ రహదారి అధికారులు ఇంటి సామగ్రిని అక్కడ దింపితే మాపై కేసులు పెడతామంటున్నారు. దీంతో ఇంటి నిర్మాణం సగంలోనే ఆగిపోయింది.

- చిట్టిమోను నాగమణి

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే ప్రభుత్వ లక్ష్యం

తణుకు, న్యూస్‌టుడే: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా వినికిడి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ఇద్దరికి వినికిడి పరికరాలను మంగళవారం స్థానిక కూటమి కార్యాలయంలో రాధాకృష్ణ అందజేసి మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో ఇరగవరం, అత్తిలి మండలాలకు చెందిన ఇద్దరు వారి సమస్యను తన దృష్టికి తీసుకొచ్చారని, దీంతో వారికి పరికరాలు సమకూర్చామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

తణుకు, తాడేపల్లిగూడెం అర్బన్, అత్తిలి (గ్రామీణం), న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు చేసి 29 చట్టాల అమలు కోరుతూ ఈ నెల 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం సత్యనారాయణ స్పిన్నింగ్ పరిశ్రమ వద్ద గేటు మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ జె.అనితకు సమ్మె నోటీసు అందజేసి మాట్లాడారు. ● దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు, కార్మికులు ఏకం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయం దగ్గర మంగళవారం తెల్లవారుజామున మున్సిపల్ కార్మికులందరితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ● ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం పట్టణంలో ఆటో కార్మికులకు, టాక్సీ వర్కర్లకు సమ్మె కరప్రతాలు పంపిణీ చేశారు. సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పి.సురేష్ కుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ● తాడేపల్లిగూడెం ఏఐటీయూసీ అనుబంధం మినీ ట్రక్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం సత్తిశెట్టి అప్పలరాజు అధ్యక్షతన జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను భాజపా ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ● అత్తిలి మండలం దంతుపల్లి, మంచిలి, ఆరవల్లి గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేతా గోపాలన్ శ్రామికులతో కలిసి ద్విచక్ర వాహనాలపై ర్యాలీ చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని ప్రదర్శన నిర్వహించారు. * లేబర్ కోడ్స్ అమలు చేయడం అంటే కార్మికులు, ఉద్యోగులు మెడకు ఉరితాడు వేయడమేనని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాజారామ్మోహన్‌రాయ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు విమర్శించారు. 12న జరగబోయే జాతీయ సమ్మెపై మంగళవారం తణుకు అమరవీరుల భవనంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ గుబ్బల గోపి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వీరు పాల్గొని మాట్లాడారు. ఎల్ఐసీ ఏజెంట్స్ రాష్ట్ర నాయకుడు పిఎల్.నర్సింహారావు, ఏఐటీయూసీ నాయకులు ముత్తయ్య, ఆదినారాయణబాబు, ఐకేపీ జిల్లా అధ్యక్షురాలు ఎ.నిర్మలాదేవి, వెంకటేశ్వరరావు, పి.శివకుమార్, పీవీ.ప్రతాప్ మాట్లాడారు.

అత్తిలి: ప్రదర్శనలో మాట్లాడుతున్న కార్మిక సంఘ నాయకులు

పెడల్ ఫర్ ఫ్రీడమ్ సైకిల్ యాత్ర

తణుకు, న్యూస్‌టుడే: సామాజిక స్పృహ, యువజన చైతన్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ, రెడ్ రోప్ మూవ్‌మెంట్ సంయుక్తంగా చేపట్టిన పెడల్ ఫర్ ఫ్రీడమ్ ఫేజ్-2 సైక్లింగ్ యాత్ర బుధవారం తణుకు చేరుకుంది. మైల్స్ ఫర్ మైండ్స్, జస్టిస్ ఫర్ ఆల్ అనే ప్రధాన ఇతివృత్తంతో మంగళవారం ఉదయం రాజమహేంద్రవరంలో ప్రారంభించిన ఈ యాత్రకు మధ్యాహ్నం తణుకు ఎస్‌సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీహెచ్.ఏడుకొండలు మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం, మానసిక ఒత్తిడి, సైబర్ మోసాలు వంటి సమస్యలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. రెడ్ రోప్ మూవ్‌మెంట్ వ్యవస్థాపకురాలు క్రిసోలైట్ సనమండ మాట్లాడుతూ వీధి నాటకాలు, ప్రత్యక్ష చర్చలతో సామాజిక న్యాయం, హెచ్ఐవీ, ఎయిడ్స్, లైంగిక విద్య, మహిళా భద్రత వంటి ముఖ్య అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యాత్రలో పాల్గొన్న విద్యార్థులు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై డ్రామా ప్రదర్శించి ప్రేక్షకులను ఆలోచింపచేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు భూపాల్, ఇందిరా కుమారి, నారాయణ, కనక మహాలక్ష్మి, అశోక్ కుమార్, జ్యోతికిరణ్మయి, పద్మశ్రీ పాల్గొన్నారు.

యాత్రలో పాల్గొన్న బృంద సభ్యులు

కోడి పందేల శిబిరంపై దాడి

కడియద్ద(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం కడియద్దలో మంగళవారం సాయంత్రం కోడి పందేల శిబిరంపై దాడి చేసి వారి నుంచి ఒక కోడి, రెండు కత్తులు రూ.1400 నగదు స్వాధీనం చేసుకున్నామని గ్రామీణ ఎస్సై జేవీఎన్ ప్రసాద్ తెలిపారు. నలుగురిని అదుపులోకి తీసుకున్నామని వివరించారు.

గూడెం మున్సిపాలిటీ ఎంహెచ్‌వో, ఏఎస్‌వో బదిలీ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో పనిచేస్తున్న మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఎన్.రాజు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌కు, అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్ కె.సురేష్ ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం వీరిద్దరినీ తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు సమక్షంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు.

శ్రద్ధాంజలి

మాకు అత్యంత ఆత్మీయులు,
ఇరగవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు
శ్రీ ఆకేటి కాశీ గారి తల్లిగారైన
శ్రీమతి ఆకేటి సీతామహాలక్ష్మి గారి
మరణమునకు చింతిస్తూ... ఆమె పవిత్ర ఆత్మకు
శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

తూర్పు విప్పర్రు పంచాయితీ పాలక వర్గం
సర్పంచ్: తమ్మిశెట్టి సత్యనారాయణ

ఆకుల చిన వెంకటలక్ష్మి ఉప సర్పంచ్	కూనపల్లి నాగమణి 1వ వార్డు మెంబర్
దొడ్డా మంగతాయారు 2వ వార్డు మెంబర్	శలా వీర నాగ ధనలక్ష్మి 3వ వార్డు మెంబర్
వుదిశి నాగ గంగాభవానీ 4వ వార్డు మెంబర్	జొన్నలగడ్డ మల్లేశ్వరరావు 5వ వార్డు మెంబర్
చిక్కాల వి.యస్.యస్.ఆర్.ఆంజనేయులు 6వ వార్డు మెంబర్	ఆకేటి చిన సత్యనారాయణ 7వ వార్డు మెంబర్
గన్నాబత్తుల సత్యనారాయణ 8వ వార్డు మెంబర్	గంజి రామలక్ష్మి 10వ వార్డు మెంబర్
సాక సుజాత 11వ వార్డు మెంబర్	పితాని అంజమ్మ 12వ వార్డు మెంబర్
మామిడిశెట్టి శ్రీనివాసు 13వ వార్డు మెంబర్	తాళ్ళపురెడ్డి వెంకట రమేష్‌బాబు 14వ వార్డు మెంబర్
జె.యన్.వి.విజయకుమార్ పంచాయితీ కార్యదర్శి గ్రేడ్2	పంచాయితీ సిబ్బంది

శ్రద్ధాంజలి



ఆప్యాయతానురాగాలతో మమ్ములను పెంచి,
మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీరు
మా నుండి భౌతికంగా దూరమైనా మీ జ్ఞాపకాలు
మా మదిలో ఎల్లప్పుడూ సదా చిరస్మరణీయం.
అలసి సొలసిపోయి.. విశ్రమించిన మీ పాదాలకు
మా హృదయ నివాళులు అర్పిస్తూ..
శివైక్యం చెందిన మీ పవిత్ర ఆత్మకు శాంతి
చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య: వుద్దంటి లక్ష్మీరాజ్యం

కుమారులు: రవికిషోర్, సాయికృష్ణ ప్రసాద్
కోడళ్ళు: రమాదుర్గాభవాని, రూప సుశీల
కుమార్తె: జంజనం విజయలక్ష్మి
అల్లుడు: శ్రీనివాసశివప్రసాద్
మనుమరాండ్రు, మనుమడు

శ్రీ వుద్దంటి విశ్వనాథం గారు
తాడేపల్లిగూడెం

జననం: 1947 మరణం: 02-02-2026

పెద్దకార్యం: ది. 12-02-2026 గురువారం తాడేపల్లిగూడెం, జూబ్లీ రోడ్, క్రైస్ట్ లూథరన్ చర్చ్ వెనుక గల మా స్వగృహము (లక్ష్మి నివాస్) నందు జరుపబడును. సెల్: 98494 93959, 98852 03462

(c) eenadu

లూర్దు మాత.. లోకానికి వెలుగు చుక్క

మారుతీనగర్(కడప), న్యూస్‌టుడే: లూర్దుమాత తిరునాళ మహోత్సవాలు కడప నగరం మరియాపురంలోని ఆంతోని చర్చిలో మంగళవారం మొదలయ్యాయి. విశాఖ జనరల్ ఫాదర్ ఎండీ ప్రసాదరావు తొలుత దివ్య బలిపూజను సమర్పించారు. డయాసిస్ ప్రొక్యూరేటర్ ఫాదర్ సురేష్ ఆధ్యాత్మిక సందేశాన్ని ఇచ్చారు. అనంతరం సంధ్య కూడలి నుంచి తేరుపై ప్రత్యేకంగా అలంకరించిన లూర్దు మాత విగ్రహాన్ని ప్రధాన వీధుల మీదుగా ఊరేగించారు. మరియాపురంలో పాత చర్చికి తీసుకొచ్చారు. ప్రార్థనల్లో విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

100 కిలోల ముత్యాలు.. 1.70 లక్షల పోట్లాలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఏప్రిల్ 1న నిర్వహించే సీతారాముల కల్యాణోత్సవానికి వంద కిలోల ముత్యాల తలంబ్రాలను తయారు చేయాలని తితిదే అధికారులు నిర్ణయించారు. భక్తులు, దాతలు ముందుకొచ్చి సేకరించాలని, లేకుంటే టెండర్ల ఆహ్వానించి కొనుగోలు చేయాలని ఉత్తర్వులిచ్చారు. ముత్యాల తలంబ్రాల తయారీకి బియ్యం 40 క్వింటాళ్లు, నెయ్యి 40 కిలోలు, కుంకుమ 25 కిలోలు, పసుపు 25 బస్తాలు, కవర్లు 1.75 లక్షలు అవసరమని అంచనా వేశారు. ఈదఫా శ్రీవారి సేవకులతో 1.70 లక్షల పోట్లాలు తయారు చేయించాలని ఆదేశించారు. వీటిని కల్యాణానికి వచ్చే భక్తులకు పంపిణీ చేయాలని కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.

అద్దం.. ప్రయాణంలో మూడో నేత్రం

ముకోసం

కమలాపురం, న్యూస్‌టుడే: నానాటికీ పెరుగుతున్న రహదారి ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటిలో చాలా వరకు చోదకుల తప్పిదాలే కారణం కావడం కలవరం పరుస్తోంది. కచ్చితంగా పాటించాల్సిన నియమాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. తమతోపాటు ఇతరుల ప్రాణాలతోనూ చెలగాటమాడుతున్నారు. అటువంటి వాటిలో అద్దం కూడా ఒకటి కావడం గమనార్హం.

- వెనుక ఏం వస్తుందో చోదకుడు వీక్షించేలా(రేర్ వ్యూ మిర్రర్) ప్రతి వాహనానికీ అవసరం. రవాణా శాఖ నిబంధనల్లో అద్దాన్ని మూడో కన్నుగా అభివర్ణిస్తుంటారు.
- మలుపు తిరిగేటప్పుడు, ముందు వెళ్తున్న వాహనాన్ని ఎడమ వైపు నుంచి అధిగమించేటప్పుడు విధిగా అద్దాల్లో గమనించాల్సి ఉంటుంది. లేకుంటే తల వెనక్కి తిప్పి చూస్తూ మలుపు తిప్పడం ప్రమాదాలకు కారణమవుతుంది.
- జిల్లాలోని ప్రమాదాల్లో 60 శాతం వరకు అద్దం లేకపోవడంతో చోటు చేసుకున్నవే ఉన్నాయని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు.
- వాహన తయారీలోనే ముందుగా అద్దాలు అమర్చినప్పటికీ, లేకుంటే కేసు నమోదు చేసి అపరాధ రుసుము కూడా విధించొచ్చని తెలిపారు.

24x7 సిబ్బంది ఉండరు.. సేవలందవు

ప్రజలు ఆరోగ్యంగా జీవించేందుకు.. అందరికీ నాణ్యమైన వైద్యసేవలు లభించడం ఎంతో అవసరం. అందుకు ఏర్పాటు చేసినవే ప్రభుత్వ వైద్యశాలలు. వైద్యారోగ్య సేవలు సక్రమంగా అందించే బాధ్యత వీటిదే. ఇటువంటి 24x7 వైద్య సేవలు అందించే కొన్నింటిని జిల్లావ్యాప్తంగా 'న్యూస్‌టుడే' బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా కొన్నిచోట్ల సిబ్బంది కొరత వేధిస్తుండగా.. మరికొన్నిచోట్ల అసౌకర్యాలతో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు వెల్లడైంది. సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపడితేనే మెరుగైన వైద్యం అందుతుంది. - న్యూస్‌టుడే బృందం

కాలికి చికిత్స చేస్తున్న ఆక్సిలరీ నర్సింగ్ ఉద్యోగి

కమలాపురం.. కట్టే నిరుపయోగం

కమలాపురం పట్టణంలో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ) సుమారు రూ. 7 కోట్లు వెచ్చించి మూడేళ్ల క్రితం పునర్నిర్మించారు. సిబ్బంది కొరతతో వినియోగించింది లేదు. కంటి వైద్యుడు లేరు. దంత వైద్యుడు సెలవులో ఉన్నారు. ఆరుగురు స్టాఫ్ నర్సులకు గాను నలుగురే ఉన్నారు.

కొండాపురం.. తిమిరంతో సమరం

● కొండాపురంలో ఇద్దరు వైద్యులు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకే అందుబాటులో ఉంటున్నారు. రాత్రి వేళ ఏఎన్‌ఎంలే దిక్కవుతున్నారు. స్టాఫ్ నర్సు, సూపర్‌వైజర్ పోస్టు ఖాళీగా ఉంది. ఎక్కువ మంది రోగులు వస్తే కూర్చోవడానికి సరిపడా కుర్చీలు లేవు. ● ఆసుపత్రి రోడ్డులో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి సమయంలో అంధకారంగా ఉంటోంది.

రాజంపేట.. వైద్యచికిత్సలెట్లా!

రాజంపేట సీహెచ్‌సీని వైద్యులు, వైద్య సిబ్బంది కొరత వేధిస్తోంది. 21 మంది వైద్యులకు గాను సహాయ సివిల్ సర్జన్, సీఎస్‌ఆర్‌ఎంవో పోస్టు, మత్తు సూది వేసే వైద్యుడు, ఆర్థో వైద్యుడు లేరు. 24 మంది స్టాఫ్ నర్సులకుగాను 17 మందే ఉన్నారు. ఎక్స్‌రే ఆపరేటర్, డార్క్‌రూం అసిస్టెంట్ రెండు పోస్టులు, ల్యాబ్‌లో ఒక పోస్టు ఖాళీగా ఉంది. మంగళవారం సూపరింటెండెంట్‌తో సహా ఐదుగురు వైద్యులు సెలవులో ఉన్నారు.

మైదుకూరు.. గైనకాలజిస్టు లేరు

మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి రోజుకు 250 నుంచి 300 మంది రోగులు వస్తుంటారు. ఆరు నెలలుగా గైనకాలజిస్టు లేరు. కాన్పుల విషయంలో సమస్యాత్మక కేసులను ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి, కడప సర్వజన ఆసుపత్రికి తరలించాల్సి వస్తోంది.

ఆసుపత్రుల్లో తప్పని అవస్థలు

రాజంపేట నియోజకవర్గంలోని సిద్దవటం, నందలూరు, ఒంటిమిట్ట, సుండుపల్లి మండల కేంద్రాల పరిధిలో వైద్య సిబ్బంది కొరత ఉంది. రాత్రిళ్లు డాక్టర్లు అందుబాటులో ఉండడంలేదు. దీంతో అత్యవసరమైతే రోగులు పట్టణాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. నందలూరు, సిద్దవటం ఆరోగ్య కేంద్రాల్లో కొందరు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. సిద్దవటం ఆసుపత్రిలో మహిళ, పురుషులు, చిన్నపిల్లలకు వేర్వేరు వార్డులు లేక అవస్థలు పడుతున్నారు.

తొట్టిగారిపల్లె.. వానొస్తే మునిగే!

తొట్టిగారిపల్లె 24 గంటల పీహెచ్‌సీలో సిబ్బంది కొరత వేధిస్తోంది. ఉన్న ఇద్దరు వైద్యుల్లో ఒకరు ఉన్నత చదువుల నిమిత్తం సెలవులో వెళ్లనున్నారు. స్టాఫ్‌నర్సులు ముగ్గురికి గాను ఇద్దరే ఉన్నారు. ఫార్మసిస్టు ఇక్కడ నుంచి బదిలీ చేశారు కాని ఇంతవరకు ఎవరినీ నియమించలేదు. జాతీయ రహదారి ఎత్తులో ఉండటంతో కొద్దిపాటి వర్షం వచ్చినా నీరు ఆసుపత్రిలోకి వచ్చి చేరుతోంది.

తీరంలో ఇసుక తోడేళ్లు.. తీరికున్నప్పుడే అధికారుల దాడులు

ఉక్కాయపల్లెలోని పెన్నానది నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు

సిద్దవటం సమీపంలోని పెన్నా నది ఇసుక అక్రమ రవాణాకు అడ్డాగా మారింది. ఉచితం ముసుగులో కొందరు అనుమతి లేని దోపిడీ సాగిస్తున్నారు. రేయింబవళ్లు యంత్రాలతో తవ్వకాలు.. ట్రాక్టర్లతో తరలింపులు చేపడుతూ జేబులు నింపుకొంటున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులేమో తమకు తీరికున్నప్పుడు నామమాత్రంగా దాడులు చేస్తున్నారు. ఆ తర్వాత అటువైపు చూడడమే మరిచిపోతున్నారు. - సిద్దవటం, న్యూస్‌టుడే

● **పెద్ద యంత్రాలతో భారీ గోతులు:** సిద్దవటం మండలంలోని ఉక్కాయపల్లె, టక్కోలు, మాధవరం, సిద్దవటంలోని గాంధీపాలెం, జంగాలపల్లె సరిహద్దుల్లోని పెన్నా నదిలో ఇసుక తవ్వకాలు సాగిస్తున్నారు. సిద్దవటంలోని గాంధీపాలెం, జంగాలపల్లె సరిహద్దుల్లో నిబంధనలకు విరుద్ధంగా పెద్ద యంత్రాలతో, ఇతర గ్రామాల్లో కూలీలతో తవ్వకాలు చేపడుతున్నారు. లోతుగా తవ్వకాలు సాగిస్తుండటంతో పెద్ద పెద్ద గోతులు ఏర్పడుతున్నాయి.

నదిలోకి రోడ్డేసి ఇష్టారీతిన తవ్వకాలు

నింపుకొంటున్నారు జేబులు

కడప, చలమారెడ్డిపల్లె, టక్కోలు, మాచుపల్లె, బాకరాపేట, దేవునికడప, సిద్దవటం, మాధవరం, నేకనాపురం, జ్యోతి, మరికొన్ని గ్రామాల నుంచి ట్రాక్టర్లలో ఇసుకను కడప, మాధవరం, ఆటూరు, బద్వేలు, మరికొన్ని ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇందుకుగాను ఇతర ప్రాంతాల నుంచి మట్టిని తెచ్చి పెన్నాలో ఏకంగా రోడ్డు నిర్మించారు. ఒక్కొక్క ట్రిప్పు ఇసుక ధర రూ. 2,500 నుంచి రూ. 5 వేల వరకు విక్రయిస్తూ జేబులు నింపుకొంటున్నారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు ఎప్పుడో ఒకసారి దాడులు చేసి ట్రాక్టర్లకు జరిమానా విధించిన చేతులు దులుపుకొంటున్నారు. అక్రమార్కులు ఆపై మళ్లీ జోరుగా తమ దోపిడీ పర్వం కొనసాగిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ శిరీమల బాబు మాట్లాడుతూ.. గతంలో పలుమార్లు ఇసుక అక్రమ రవాణాపై దాడులు చేసి ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇంకా కొనసాగడంపై సిబ్బందిని అప్రమత్తం చేస్తామని చెప్పారు. పెన్నాకు వెళ్లే దారుల్లో యంత్రాలతో గుంతలు తీయించి అక్రమ రవాణాను నివారించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆ ఊరు తాగుతున్నది కన్నీరు

అట్లూరు మండలంలోని రెడ్డిపల్లె ఎస్సీ కాలనీలో మూడు రోజులుగా మంచినీటి పథకం మోటారు పనిచేయడం లేదు. దీంతో అక్కడి వాసులు బిందెడు నీటికి పొలాల బాట పట్టారు. సమీపంలోని వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీటిని పట్టుకుంటున్నారు. అనంతరం ఆటోలో ఇళ్లకు తెచ్చుకుంటున్నారు. తాగునీటి పథకం పనిచేస్తున్నప్పుడు కూడా కాలనీలోని జలాశయం పైపులు లీకవుతూ తరచూ నీటి సమస్య తలెత్తుతోందని.. కాలిన మోటారుతో పాటు పైపులకూ మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. సమస్యపై పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. త్వరలో మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, అట్లూరు

గోమాతకూ ఓ సమాధి

సిద్దవటం, న్యూస్‌టుడే: కొందరు పెంపుడు జంతువులపై అమితమైన ప్రేమను పెంచుకుంటారు. కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఉంటారు. కుటుంబ సభ్యుల్లా చూసుకుంటారు. అవి తమకు దూరమైతే విలవిల్లాడిపోతారు. వాటి జ్ఞాపకార్థం కొందరు ఏదైనా కార్యక్రమాలు చేపడతారు. మరికొందరు విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటారు. సిద్దవటం మండలం కమ్మపాలెంలో మాత్రం తన ఇంటిలోనే ఆవుకు సమాధి ఏర్పాటు చేసుకున్నారు నల్లకట్ల పిచ్చయ్య అనే రైతు.

● **ఆవే ప్రాణం పోసిందని:** పిచ్చయ్య పశువులను పెంచుకుంటూ జీవనం సాగిస్తుంటారు. అతని కుమార్తె రమణమ్మ 2009లో పాపకు జన్మనిచ్చింది. శిశువు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స చేయించారు. పరిశీలించిన వైద్యులు బతకడం కష్టమంటూ ఉన్నత వైద్యానికి కడప తరలించారు. అదే సమయంలో ఇంట్లో ఉన్న ఆవు ఒక్కసారిగా మృతి చెందింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శిశువు ఆరోగ్య పరిస్థితి అనూహ్యంగా మెరుగుపడి ప్రాణాపాయం తప్పింది. ఆవు మృతి చెంది తమ బిడ్డకు ప్రాణం పోసిందని భావనతో ఇంట్లోనే అంత్యక్రియలు చేసి సమాధి నిర్మించారు. విగ్రహం కూడా ఏర్పాటు చేశారు. ఆ కుటుంబ సభ్యులు ఇప్పటికీ రోజూ ఆవు విగ్రహానికి పూజలు చేస్తుంటారు.

భూమికి ఎర్రతివాచీ పరిచినట్టు!

పశ్చిమాన ఎర్ర బంగారం ధగధగలు

మైలవరం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా మిరపను 2,500కు పైగా ఎకరాల్లో రైతులు సాగు చేస్తుంటారు. పశ్చిమ ప్రాంతంలో ఎర్రబంగారంగా పిలుచుకునే ఈ పంట సాగు ఎక్కువ. ఇందులోనూ అత్యధికంగా మైలవరం మండలంలో 1,700, పెద్దముడియం మండలంలో 600 ఎకరాల్లో సాగవుతుంది. ప్రస్తుతం ఆయా మండలాల్లో ఎండు మిరప కోత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కోత కోసిన దిగుబడులను గ్రేడింగ్ చేసేందుకు ఖాళీ పొలాలు, కల్లాల్లో ఆరబెడుతున్నారు. దీంతో చూసేందుకు భూమిపై ఎర్రటి తివాచీ పరిచినట్లుగా పరిసరాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. మిర్చి సాగుకు ఎకరాకు రైతులు రూ. లక్ష నుంచి రూ. 1.5 లక్షల వరకు ఖర్చు చేస్తుంటారు. ఎండు మిరప క్వింటా రూ. 19 వేల నుంచి రూ. 24 వేల వరకు పలుకుతోంది. గతం కంటే ఇప్పుడు ధర బాగుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రొద్దుటూరు.. చెత్తగా ఉందంటున్నారు

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్, ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి.. చిత్రంలో జేసీ నిధి మీనా, అధికారులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: 'ప్రొద్దుటూరులో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. 47 శాతం మంది పట్టణ వాసులు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇదే తీరు కొనసాగితే నేను, జేసీ నిధి మీనా ప్రత్యక్షంగా పర్యవేక్షించాల్సి వస్తుంది' అని కమిషనర్ రవిచంద్రారెడ్డిని ఉద్దేశించి కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ సమీక్షా సమావేశం పురపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జేసీ, ఎమ్మెల్యే పలు విషయాలు ప్రస్తావించారు. ఇవీ ఆ వివరాలు...

● పురపాలక సంఘంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాలి. కమిషనర్ తెల్లవారుజామునే రోడ్డు పైకి వస్తే సిబ్బందీ పని చేస్తారు. ● బొల్లవరం పురపాలక ప్లాట్లలో వేగం పెంచాలి. ● సుందరీకరణలో భాగంగా భూగర్భ డ్రైనేజీ నిర్మాణం అవసరం. వరద కాలువలు, రోడ్డు విస్తరణలో గృహాలు తొలగిస్తే బాధితులకు ప్రభుత్వ లేఅవుట్ స్థలాల్లో కేటాయిస్తాం. ● వైకాపా ప్రభుత్వ హయాంలో ఇంటి నిర్మాణాల కోసం లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసిన కంపెనీలు, కాంట్రాక్టర్లు పని చేయకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. ● ముక్తిరామలింగేశ్వరస్వామి దేవాలయం గడ్డికయ్యల భూములపై సమీక్షించి చర్యలు తీసుకోవాలి. ● మట్కా, క్రికెట్ బెట్టింగ్ వంటి వాటిని కట్టడి చేసేలా ఏఎస్పీ ప్రత్యేక చర్యలు చేపట్టాలి.

రైతేరాజు 6లో

జిల్లాకు 1,710 టన్నుల యూరియా

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాకు మరోమారు యూరియా వచ్చింది. రెండు వేర్వేరు ర్యాక్‌ల్లో వచ్చిన యూరియాను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రానాయక్ మంగళవారం పరిశీలించారు. మొదటి ర్యాక్‌లో జిల్లాకు 650 టన్నులు, రెండో ర్యాక్‌లో 1,060 టన్నులు వచ్చింది. ప్రైవేట్ డీలర్లకు 560 టన్నులు, మార్క్‌ఫెడ్‌కు 1,150 టన్నులు కేటాయించారు.

ఇస్కాన్‌లో రష్యన్ల రాగాలాపన

మారుతీనగర్, న్యూస్‌టుడే: కడప నగరం భాగ్యనగర్ కాలనీలోని ఇస్కాన్ మందిరంలో రత్నాకర అంబరీష స్వామి మహరాజ్ భక్త బృందం మంగళవారం సంకీర్తన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించింది. ఇందులో రష్యాలోని మాస్కో నగరానికి చెందిన భక్తులు 60 మంది భక్తులు పాల్గొని ఆకట్టుకున్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్తూ మార్గంమధ్యలో ఇస్కాన్ ఆలయాన్ని సందర్శించారు. ఇక్కడి సంకీర్తనల ఆలాపన, ఊరేగింపులో పాల్గొన్నారు. విదేశీయులు కాషాయ వస్త్రాలు ధరించి గీతాలు ఆలపిస్తూ ర్యాలీలో పాల్గొనడాన్ని నగర వాసులు ఆసక్తిగా తిలకించారు.

సంకీర్తనల ఆలాపనలో రష్యా వాసులు, భక్తులు

అయిపోయిన బడ్జెట్‌కు ఇప్పుడు ఆమోదం

కడప నగరపాలక, న్యూస్‌టుడే: అయిపోయిన పెళ్లికి మేళం అనే సామెతలా సాగింది కడప నగర పాలక సంస్థ బడ్జెట్ ఆమోదం తీరు. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కేఎంసీ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యేలు మాధవి, కృష్ణచైతన్య రెడ్డి, వైకాపా నుంచి తెదేపాలోకి వెళ్లిన ఎనిమిది మంది కార్పొరేటర్లు, మాజీ మేయర్ సురేష్‌బాబు లేకుండా పద్దెనిమిది నెలల తర్వాత కొత్త మేయర్ పాకా సురేష్ అధ్యక్షతన సాగింది. మూడున్నర గంటల సాధారణ సమావేశంలో మొత్తం 68 అంశాలు చర్చించారు. రూ. 743 కోట్ల విలువైన బడ్జెట్‌కు కేవలం 30 నిమిషాల్లో ఆమోదం తెలిపారు. ఇవీ సమావేశ ముఖ్యాంశాలు... ● పీపీపీ- రెస్కో మోడల్ పద్ధతిలో కాంట్రాక్టర్‌ను ఎంపిక చేస్తామని అధికారులు చెప్పగా.. కార్పొరేటర్లు మల్లికార్జున, షఫీ అభ్యంతరం తెలిపారు. ● వైఎస్సార్ ఫంక్షన్ హాల్, అంబేడ్కర్ భవన్, పాత రిమ్స్, నేక్‌నాంఖాన్ కళాక్షేత్రాలను ప్రైవేట్ వారికి అద్దెకివ్వరాదని నిర్ణయించారు. పాత రిమ్స్ స్థలం లీజు వివాదంపై కోర్టు ఆదేశాల మేరకు పురపాలక శాఖకు లేఖ రాయాలని తీర్మానించారు. ● ప్రభుత్వ స్థలాల చుట్టూ కంచె వేయాలనే ప్రతిపాదనను ఆమోదించారు. ● అల్మాస్‌పేట-మాసాపేట, చిలకలబావి- పాలెంపల్లి, మామిళ్లపల్లి ప్రధానరోడ్డు, ఐటీఐ కూడలి-రైల్వే వంతెన రోడ్డు, మద్రాసు రోడ్డులో కేంద్ర కారాగారం పక్కన శ్మశానాల వరకు వెళ్లే రోడ్ల విస్తరణకు తీర్మానించారు.

సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మేయర్ పాకా సురేష్, కార్పొరేటర్లు, అధికారులు

ముగిసిన ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు

కడప విద్య, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ విద్యార్థులకు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. చివరి రోజు ఉదయం 18 కేంద్రాల్లో 441 మందికి గాను 436 మంది, మధ్యాహ్నం 18 కేంద్రాల్లో 366 మందికి గాను 360 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా 11 మంది గైర్హాజరయ్యారు. ఆర్ఐవో వెంకటేశ్వర్లు పలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

పుణ్యక్షేత్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: మహా శివరాత్రి రోజున ప్రతి భక్తుడు శైవక్షేత్రాలను ప్రశాంతంగా దర్శించుకునేలా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. పర్వదినం రోజున చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై కడపలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసులతో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఇవీ ఆ విశేషాలు...

ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

● పుణ్యక్షేత్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలి. సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలి. ● పొలతల, నిత్యపూజకోన క్షేత్రాల్లో డ్రోన్, సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలి. వాటిని జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ గదికి అనుసంధానం చేయాలి. ● ఎక్కడా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి. అందుకు అనుగుణంగా ముందుగానే పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలి.

మహా శివరాత్రికి 1,454 బస్సులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: మహా శివరాత్రిని పురస్కరించుకుని కడప జోన్(కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, సత్యసాయి, తిరుపతి, అనంతపురం) వ్యాప్తంగా ఈ నెల 15న 1,454 ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఈడీ రాఘవ కుమార్ తెలిపారు. కడపలోని తన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇవీ ఆ వివరాలు...

ఈడీ రాఘవ కుమార్

● స్త్రీశక్తి పథకం అమలవుతుడడం. . రెండో శనివారం కలిసి రావడంతో రద్దీ ఉంటుందనే భావనతో పెద్ద సంఖ్యలో బస్సులను నడుపుతున్నాం. ● ఎనిమిది జిల్లాలోని 51 డిపోల పరిధిలో ఈ నెల 14, 15 తేదీల్లో ప్రత్యేక బస్సులు నడుస్తాయి. ● అత్యధికంగా శ్రీశైలానికి 460, పొలతలకు 138 సర్వీసులు కేటాయించాం. ● ప్రత్యేక బస్సుల్లోనూ స్త్రీశక్తి పథకం వర్తిస్తుంది.

కట్టడి చేయకున్నాం క్షమించు తల్లీ!

ఆందోళనకరంగా కిశోర గర్భధారణలు

ఈనాడు, కడప: అమ్మతనం ఓ వరం. సృష్టికి మూలం. బిడ్డకు జన్మనివ్వడం అతివకు పునర్జన్మం. ఇందుకూ సరైన వయసు అవసరం అనేది శాస్త్రీయం. జిల్లాలో పరిస్థితి అందుకు భిన్నం. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు, పాఠశాల మధ్యలో చదువు మానేయడం వంటి కారణాలతో కౌమార దశలో ఆరోగ్యంపై అవగాహన లేకుండానే కొందరు అమ్మలవుతున్నారు. ముఖ్యంగా పేద, వెనుకబడిన వర్గాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటోంది. ఈ పరిస్థితిపై అంతటా ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇంకా లక్ష్యానికి దూరం

జిల్లాలో కిశోర గర్భధారణ 5-8 శాతం మధ్యలో ఉన్నట్లు వైద్య ఆరోగ్య శాఖ నివేదిక వెల్లడించింది. 2024-26 ఆర్థిక సంవత్సరానికి 5 శాతానికి తగ్గించాలనే లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ.. పెరుగుదల రేటే కనిపించింది. అత్యంత తీవ్ర స్థాయిలో ఉన్న జిల్లాలతో పోలిస్తే కడప పరిస్థితి నియంత్రణలో ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నా.. లక్ష్యం కంటే అధికంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. తగ్గించేందుకు ముందస్తు చర్యలు అవశ్యం అనే విషయాన్ని నివేదిక సూచిస్తోంది.

● **సమన్వయం అవశ్యం:** కిశోర గర్భధారణలను తగ్గించేందుకు శాఖల మధ్య సమన్వయం అవసరమని నివేదిక పేర్కొంది. అవగాహన కార్యక్రమాలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కౌమార బాలికలకు కౌన్సెలింగ్ ఇవ్వడం, ఆరోగ్య పరీక్షలు, పోషణపై శ్రద్ధ అనేవి అవశ్యమని తెలిపింది. బాల్య వివాహాల నిరోధానికి గ్రామ స్థాయి పర్యవేక్షణ అవసరమని వెల్లడించింది.

● **ఈ చర్యలు అవసరం:** బాల్యవివాహాలు అధిక శాతం ఉన్న మండలాల గుర్తించడం.. కౌమార బాలికల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాల ఏర్పాటు.. పాఠశాల, అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సమన్వయం చేసుకోవడం.. తల్లిదండ్రులకు అవగాహన సమావేశాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టాలని నివేదిక సూచించింది.

5 శాతం దిగువకు తీసుకొస్తాం

బాల్య వివాహాల్లో జిల్లా ప్రస్తుతం మధ్యస్థ స్థాయిలో ఉంది. ఇది ఓ హెచ్చరిక సంకేతం. లక్ష్యమైన 5 శాతం కంటే దిగువకు తీసుకురావడానికి అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతాం. బాలికల విద్య కొనసాగింపే ప్రధాన లక్ష్యంగా అవగాహన కల్పిస్తాం. ఈ విషయంలో ఇతర శాఖలతో కలిసి పని చేసి లక్ష్యాన్ని సాధించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తాం.
- డాక్టర్ నాగరాజు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

(c) eenadu

నువ్వు సాగు.. ఇలా ఆదాయంతో నవ్వు



నువ్వుల పంట

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: సంప్రదాయ పంటల్లో నువ్వులు ఒకటి. రైతులు వరి కోసిన అనంతరం ఆ కొలె(వరి పంట అడుగు భాగం)లోనే తేమలో సాగు చేసేవారు. దిగుబడులు బాగా వచ్చేవి. కొందరు రైతులు ఇతర పంటల కొలెలోనూ వేసేవారు. ఖర్చు తక్కువతో పాటు నీటి తడులు అతి తక్కువగా ఇచ్చే పంటల్లో ఇది ప్రధానంగా చెప్పొచ్చు. నువ్వుల పంటసాగులో విత్తన ఎంపిక, దుక్కులు, ఎరువులు, విత్తే విధానం, విత్తన శుద్ధి, విత్తన రకాలు.. కడప ఊటుకూరు ఏరువాక కేంద్రం విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.కృష్ణప్రియ తెలిపారు.

- **నేల:** నీరు నిలవని తేలిక నేల, బరువు నేలలు బాగుంటాయి. క్షార నేలలు మాత్రం ఈ పంటకు పనికిరావు.
- **దుక్కులు:** భూమిని రెండు నుంచి నాలుగు మార్లు బాగా దుక్కి దున్నుకోవాలి. దున్నిన భూమిని ఇరుసాలు గుంటక పాయాలి.
- **రకాలు:** ప్రధానంగా పంట సాగుచేసేందుకు మంచి విత్తనాన్ని ఎంపిక చేసుకోవాలి. గౌరి, మాధవి, ఎలమంచిలి-11(వరాహ), ఎలమంచిలి-17 (గౌతమ్), ఎలమంచిలి-66 (శారద) రకాలు బాగుంటాయి. ఇప్పుడు కొత్తగా ఎలమంచిలి-146 రకం అందుబాటులోకి వచ్చింది. ఈ రకం కూడా బాగుంది. ఏరువాక కేంద్రం నుంచి ఈ రకాన్ని ఉచితంగా ఎస్సీ, ఎస్టీ రైతులకు ఇస్తున్నారు.
- **విత్తనం విత్తే విధానం:** ఎకరాకు 2 కిలోల నువ్వుల విత్తనం తీసుకుని అదే మోతాదులో ఇసుక కానీ బియ్యపు నూక కాని నువ్వులతో వాటిలో ఏదేని ఒక రకాన్ని కలుపుకొని గొర్రుతో ఈ నెలాఖరులోపు విత్తుకోవాలి.
- **విత్తనశుద్ధి:** ఒక కిలో విత్తనానికి 3 గ్రాముల కార్బెండజిమ్ లేదా మాంకోజెబ్‌తో విత్తనశుద్ధి చేసుకోవాలి. అలా చేయడంతో భూమి నుంచి సంక్రమించే తెగుళ్లను 21 రోజులు వరకు నివారించుకోవచ్చు. పంట తొలిదశలో రసం పీల్చే పురుగు నుంచి రక్షించుకునేందుకు కిలో విత్తనానికి 5 గ్రాముల ఇమిడాక్లోప్రిడ్ 70 డబ్ల్యుఎస్‌ను కలిపి శుద్ధి చేసుకోవాలి.
- **దూరం:** వరుసకు వరుసకు మధ్య 30 సె.మీ దూరం, మొక్కకు మొక్కకు మధ్య దూరం 15 సె.మీ దూరం ఉండాలి.
- **ఎరువులు:** దుక్కిలో ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువు చివరి దుక్కిలో వేసుకుని దున్నుకోవాలి. ఇది కాక 16 కిలోల నత్రజని, 8 కిలోల భాస్వరం, 8 కిలోల పొటాష్ ఎరువులను వేసుకోవాలి. ఇందులో నత్రజనిలో సగం దుక్కిలో మిగిలిన ఎరువులతో కలిపి వేసుకుంటే మిగిలిన సగ భాగాన్ని విత్తనం విత్తిన 30 రోజులకు కలుపు తీసిన తరువాత వేసుకోవాలని సూచిస్తున్నారు.

రైతు ప్రశ్న శాస్త్రవేత్త సమాధానం

ప్రశ్న: మామిడి పంట పూతకు రావడం లేదు, యాజమాన్య పద్ధతులను తెలపగలరు. **- శివనారాయణ, రైతు, హేమాద్రివారిపల్లి**

సమాధానం: ప్రస్తుతం మామిడి పూత బాగా వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో సక్రమంగా రాకపోతే రైతులు మిల్లీకే 13.0.45 మందులను 10 గ్రాముల లీటర్ నీటిలో కలుపుకొని పిచికారీ చేయాలి. అలాగే మోనోక్రోటోఫోస్ 1.6 ఎం.ఎల్, కంపేనియన్ 1.5 గ్రాము, జిగురు మందు 0.5 ఎం.ఎల్‌లను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేస్తే మామిడి తోటలో పూత రావడంతో పాటు మంచి దిగుబడి వస్తుంది.

- సునీల్ కుమార్, రాజంపేట ఉద్యానశాఖాధికారి - న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

రైతేరాజు

కోళ్లకు కొక్కెర.. అవసరం అప్రమత్తత

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువత, మహిళలు పెరటి కోళ్ల పెంపకంపై ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్లో నాటు కోడి మాంసానికి, గుడ్లకు మంచి గిరాకీ లభిస్తోంది. ఎంతోమంది మంచి ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు. ప్రస్తుతం వాటికి కొక్కెర వ్యాధి వ్యాప్తి చెందటంతో తీవ్ర నష్టం జరుగుతోంది. పెంపకందారులు సకాలంలో అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టాలని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఐ.సురేష్‌కుమార్‌రెడ్డి సూచించారు. కొక్కెర రోగం అన్ని వయసుల్లో కన్పిస్తోంది. సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయకపోతే మరణాల శాతం ఎక్కువగా ఉంటుంది. మాంసం, గుడ్ల ఉత్పత్తి తగ్గుతుంది. ఈ రోగం గాలి ద్వారా ఒక కోడి నుంచి మరో దానికి శరవేగంగా వ్యాపిస్తుంది. కలుషితమైన దాణా, నీరు, కోడి ఎరువు, గుడ్ల పెట్టెలు, వాహనాలు, మనుషులు, పరిసర ప్రాంతంలో తిరిగే కొంగలు, కాకులు ద్వారా విస్తరిస్తుంది. జబ్బు సోకిన కోళ్లు బాగా నీరసించి, మేత సరిగ్గా తినవు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే లసోటా టీకాను అందించాలి. విటమిన్లు, ఎలక్ట్రోలైట్లు అందిస్తే నష్టాన్ని తగ్గించవచ్చు. పాకల శుభ్రతపై పెంపకందారులు ప్రత్యేక దృష్టి సారిస్తే కొక్కెర వ్యాధి నుంచి కోళ్లను కాపాడుకోవచ్చునని ఆయన తెలిపారు.

అంతర పంటలతో.. లాభాలు మెండు

స్ఫూర్తి

జమ్మలమడుగు మండలం ఎస్.ఉప్పలపాడులో సాగు చేస్తున్న శనగలో అంతర పంటలను పరిశీలిస్తున్న రైతు రమేష్

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు మండలం గూడెంచెరువుకు చెందిన వెంకట రమేష్ ప్రకృతి వ్యవసాయంతో పంటలను సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని రూ.20 వేలు కౌలు చెల్లిస్తున్నారు. గతేడాది నవంబరులో ఆ పొలంలో శనగ విత్తనాన్ని వేశారు. పొలంలో సత్తువకు 40 రోజుల ముందే ప్రకృతి వ్యవసాయంతో పండించిన సుమారు 30 రకాల విత్తనాలను ఎకరాకు 30 కిలోల చొప్పున రెండు ఎకరాలకు 60 కిలోల విత్తనాలను (కందులు, కాకర, జొన్న, సజ్జలు, మినుము వంటివి) వెదజల్లారు. మొలకలు వచ్చిన వెంటనే దుక్కి దున్నేశారు. బీజామృతంతో విత్తన శుద్ధి అనంతరం శనగ సాగు చేశారు. ఈ పంటనే నమ్ముకోకుండా పొలం చుట్టూ జొన్న, అంతర పంటలుగా కుసుమ, నువ్వులు, సజ్జ, ఆవాలు వేశారు. పంట వచ్చిన 15 రోజుల తర్వాత ఒక ఎకరాకు రెండు లీటర్ల చొప్పున వేప కషాయం పిచికారీ చేశారు. మళ్లీ 15 నుంచి 20 రోజులకు పుల్లటి మజ్జిగ, చేప, బెల్లం ద్రావణం (10 కిలోల చొప్పున చేపలు, బెల్లం) కలిపి పిచికారీ చేసినట్లు రైతు తెలిపారు. మళ్లీ 20 రోజులకు ఏడు రకాల గింజల కషాయాన్ని ఎకరాకు రెండు లీటర్లను పిచికారీ చేశారు. ఇలా చేయడంతో తెగుళ్లు రాకుండా పంట దిగుబడి ఆశాజనకంగా ఉందని రైతు అన్నారు.

20వ తేదీ నుంచి కోతలు: ఒక్కో ఎకరాకు రూ.800 మాత్రమే ఖర్చయింది. ఒక్కో ఎకరాకు 6 నుంచి 7 క్వింటాళ్ల దిగుబడి రావచ్చు. అంతర పంటలతో అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉంది. ఈ నెల 20వ తేదీ నుంచి కోతలు మొదలు పెడతాను.

- వెంకట రమేష్, రైతు, గూడెంచెరువు

శివరాత్రికి శివాలయాలు సిద్ధం

- పుణ్యక్షేత్రాల్లో పరిశీలన
- ఏర్పాట్లు చేస్తున్న యంత్రాంగం

సిద్ధవటం: నిత్యపూజస్వామి కోవెల పరిధిలోని పంచలింగాల గుడి పరిసరాలను పరిశీలిస్తున్న తహసీల్దారు తిరుమలబాబు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: జిల్లాలో శైవ క్షేత్రాల్లో మహా శివరాత్రిని పురస్కరించుకుని శివనామస్మరణతో మార్మోగనున్నాయి. వేడుకలు వైభవంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులు ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఆలయ ధర్మకర్తల మండలి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, దాతలతో కలిసి అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నారు. జిల్లాలో మహా శివరాత్రి పర్వదినానికి 16 ఆలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.

★ జిల్లాలోని పొలతల మల్లేశ్వరస్వామి, నిత్యపూజకోన, మల్లేంకొండేశ్వర, లంకమల్లేశ్వర, అల్లాడుపల్లి వీరభద్రస్వామి, సిరిపురి అగస్త్యేశ్వరస్వామి, మోపూరి భైరవేశ్వర, పులివెందుల మిట్ట మల్లేశ్వరస్వామి, పుష్పగిరి లక్ష్మీ చెన్నకేశవ క్షేత్రం, అనిమెల సంగమేశ్వర, పుల్లూరు నాథ నాగేశ్వర, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, ఈశ్వరిదేవి మఠం, హత్యరాల కామాక్షి త్రైతేశ్వరస్వామి, అగస్త్యేశ్వర స్వామి, కన్యతీర్థం ఈశ్వరస్వామి క్షేత్రాలను సన్నద్ధం చేస్తున్నారు.

సీసీ కెమెరాలతో నిఘా

అటవీ ప్రాంతాల్లో శైవక్షేత్రాలు ఉండటంతో గస్తీ కోసం ప్రత్యేక పోలీసు బలగాలను రప్పిస్తున్నారు. నిఘా కోసం రద్దీ ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో సీసీ కెమెరాలు అమర్చుతున్నారు. పుణ్య స్నానం చేయడానికి జలపాతాలు, కోనేర్లు వద్ద జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎక్కడా అపరిశుభ్రత లేకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా మండలాల్లోని అధికారులు, పంచాయతీ, గ్రామ సచివాలయాల కార్యదర్శులకు ఆదేశాలందాయి.

మౌలిక వసతుల కల్పన

అనంత తేజోరూపుడు మహత్తర పరమేశ్వరుడు కొలువైన ముక్కంటి సన్నిధికి తరలిరానున్న సామాన్యులు, ప్రముఖులు సులువుగా దర్శనం చేసుకునేలా వేర్వేరుగా క్యూలైన్లు, బారికేడ్లు సిద్ధం చేస్తున్నారు. కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఇప్పటికే ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. శివ మందిరాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. వైద్య శిబిరాల ద్వారా అత్యవసర వైద్యం అందిస్తారు. శివాలయాలకు చేరుకునేలా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను నిలిపేందుకు అనువైన స్థలాలు ఎంపిక చేశారు.

అధికారులకు దిశానిర్దేశం చేశాం

ఈ నెల 15న మహా శివరాత్రిని పురస్కరించుకుని శైవ క్షేత్రాల దర్శనం కోసం తరలిరానున్న భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే ఆలయాల వారీగా ఎక్కడ ఏం వసతులు కల్పించాలని అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశాం. ఈ నెల 14, 15, 16 తేదీల్లో సమయస్ఫూర్తితో విధులు నిర్వహించాలని మా యంత్రాంగాన్ని ఆదేశించాం. భక్తులు సంతృప్తిగా దర్శనం చేసుకునేలా సకల సదుపాయలు కల్పిస్తున్నాం.

- సి.శంకర బాలాజీ, సహాయ కమిషనర్ దేవదాయశాఖ, కడప

13 నుంచి దర్గా ఉరుసు ఉత్సవాలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కడప నగరం రవీంద్రనగర్‌లో వెలిసిన చారిత్రాత్మక ఆస్థాన-ఏ-షహమీరియా దర్గా ఉరుసు ఉత్సవాలు ఈ నెల 13 నుంచి ప్రారంభం కానున్నట్లు ఆ దర్గా పీఠాధిపతి సయ్యద్‌షా హుసేనిబాషా షామీరి సాహెబ్ తెలిపారు. ఈ నెల 13న గంధం, 14న ఉరుసు ఉత్సవాలు ఉంటాయన్నారు. అదే రోజు రాత్రి నాతీయ ముషాయిరా కార్యక్రమాన్ని చేపట్టినున్నట్లు ఆయన వివరించారు. బనారస్, ఆగ్రా, బెంగళూరు ప్రాంతాల నుంచి ప్రముఖ కవులు పాల్గొంటున్నారన్నారు.

యూటీఎస్ యాప్ సేవల నిలిపివేత

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: రైలులో ప్రయాణించేందుకు జనరల్ టికెట్లు, ప్లాట్‌ఫాం టిక్కెట్ల కోసం ఉపయోగించే యూటీఎస్ యాప్ సేవలను మార్చి 1 నుంచి నిలిపివేస్తున్నట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రైల్వే ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇకపై రైలు వన్ యాప్ ద్వారానే ఈ సేవలు పొందవచ్చునన్నారు. రైలు ప్రయాణికులు ఈ విషయాన్ని గ్రహించాలని ఆయన కోరారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కడప నగరంలోని చిన్నచౌక్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ప్రధానాచార్యులు మాధవిలత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అయిదో తరగతి, జూనియర్ ఇంటర్‌లో ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9, 10 తరగతుల్లో అర్హులైన బాలికలు ఈ నెల 19వ తేదీలోగా ఆన్‌లైన్‌లో సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

భూత వాహనంపై వీరభద్రుడి ఊరేగింపు



← భూత వాహనంపై వీరభద్రస్వామి అలంకరణ

చాపాడు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రకాళిమాత సమేత వీరభద్రస్వామి భూత వాహనంపై దర్శనమిచ్చారు. మంగళవారం ఆలయ పురవీధుల్లో ఊరేగింపు భక్తజన సందోహంతో సందడిగా జరిగింది.

కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి అడుగులు

ఉక్కు పరిశ్రమకు కేటాయించిన భూములను పరిశీలిస్తున్న జేసీ నిధి మీనా

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి సన్నాహాలు ముమ్మరమయ్యాయి. ఈ పరిశ్రమ నిర్మించనున్న ప్రాంతాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ నిధి మీనా పరిశీలించారు. నిర్మాణ పనులకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై ఆర్డీవో సాయిశ్రీతో చర్చించారు. సున్నపురాళ్లపల్లె వద్ద 3,591 ఎకరాల్లో 30 లక్షల టన్నుల సామర్థ్యంతో జిందాల్‌కు చెందిన జేఎస్‌డబ్ల్యూ సంస్థ ఈ పరిశ్రమ నెలకొల్పనుంది. రూ.9 వేల కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో నిర్మాణాలు చేపట్టనుంది. ఆమె వెంట జమ్మలమడుగు మండల తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి, ఆర్ఐ న్యాయం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ శాఖలో అధికారిపై విచారణ

ఈనాడు, కడప: ఆయుష్ శాఖలో అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కడపలోని ప్రాంతీయ ఉప సంచాలకుల కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న పీవీ భాస్కర్ రెడ్డిపై అవినీతి ఆరోపణలున్నాయి. [illegible] విచారణ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. విచారణ కోసం కడపలోని [illegible] నియమించింది. [illegible] విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని విచారణాధికారిని ఆదేశించింది.

కలెక్టర్ వాహనానికి ప్రమాదం

చాపాడు, న్యూస్‌టుడే: మైదుకూరు-ప్రొద్దుటూరు రహదారిపై చాపాడు వద్ద ప్రమాదవశాత్తు జిల్లా కలెక్టర్ వాహనాన్ని బొలెరో గూడ్సు వాహనం ఢీకొంది. మంగళవారం రాత్రి కలెక్టర్ ప్రొద్దుటూరు పట్టణంలో సమావేశం ముగించుకుని కడప వెళుతుండగా చాపాడు వద్ద వెనుక నుంచి వేగంగా వస్తున్న బొలెరో ఢీకొట్టింది. ఈ ఘటనలో కలెక్టర్ వాహనం బంపరు దెబ్బతింది. [illegible] ఘటనపై కేసు నమోదు చేసి చాపాడు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

14.5 తులాల బంగారం.. రూ.67 వేలు చోరీ

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పట్టణంలో మంగళవారం పట్టపగలు మూడు ఇళ్లల్లో వరుస చోరీలు జరిగాయి. తాళం వేసిన ఇళ్లను దొంగలు లక్ష్యంగా చేసుకున్నారు. ఇళ్ల తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడ్డారు. బీరువాల్లో భద్రపరిచిన 14.5 తులాల బంగారు ఆభరణాలు, రూ.67 వేల నగదు దోచుకెళ్లారు. చోరీలకు పాల్పడుతున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. [illegible] గోపవరం మండలం శ్రీనివాస పురంలో ఓ ఇంటి ముందు ద్విచక్ర వాహనం దొంగలించే దొంగ దృశ్యాలు కూడా సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి.

సురేంద్రనగర్‌లో బీరువా తెరిచి చెల్లాచెదురుగా పడేసిన దుస్తులు

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని ఒకరు మృతి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప ట్రాఫిక్ ఠాణా పరిధిలో సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు సీఐ సురేశ్‌రెడ్డి తెలిపారు. రాజుపాళెం మండలం గోపాయపల్లెకు చెందిన బీరం నాగేశ్వరరెడ్డి (53) తన మనవడి పుట్టిన రోజు సందర్భంగా సోమవారం కడపకు వచ్చారు. వేడుకలు ముగిసిన తరువాత ద్విచక్ర వాహనంలో ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్తుండగా శక్తి డయాగ్నోస్టిక్ కేంద్రం వద్ద ఉన్న విద్యుత్తు స్తంభాన్ని వేగంగా వెళ్లి బలంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసినట్లు వివరించారు.

13 నుంచి సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా గుత్తి సమీపంలోని సేవాఘడ్‌లో ఈ నెల 13వ తేదీ నుంచి మూడు రోజుల పాటు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు జరుగుతున్నాయని ఈ మేరకు [illegible]

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో బంజారా సేవా సంఘం నేతలు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వినతి

పులివెందుల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను [illegible] పాల్‌రెడ్డిని యూటీఎఫ్ నాయకులు కోరారు. స్థానిక ఎమ్మెల్సీ నివాసంలో మంగళవారం ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులకు ప్రకటించాల్సిన ఐఆర్, పీఆర్సీ కమీషన్ బకాయిలు వంటి బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చర్చించి, నిధులు కేటాయించేలా చూడాలని విన్నవించారు. ఆ సంఘం ప్రాంతీయ కన్వీనర్ రామాంజనేయులు, తొండూరు మండల యూటీఎఫ్ అధ్యక్షుడు రమేష్‌బాబు, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి గంగమ్మ జాతర

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ఈ నెల 17, 18, 19వ తేదీల్లో మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ ఆలయంలో జరగబోయే జాతరకు సంబంధించి సీఐ కృష్ణంరాజునాయక్, మంత్రి మేనల్లుడు మౌర్యారెడ్డి, [illegible]

ఆప్‌కీ అవాజ్ నూతన కమిటీ

మారుతీనగర్, న్యూస్‌టుడే: [illegible]

మద్దతు ధరకే కందులు, మినుముల కొనుగోలు

లింగాల, న్యూస్‌టుడే: [illegible] ప్రొద్దుటూరు, కమలాపురంలో కందులకు క్వింటా రూ.8 వేలు, మినుములకు క్వింటా రూ. 7.800 అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రాప్‌లో పంట నమోదు చేసుకున్న రైతులు ఆయా రైతు సేవాకేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకుని.. వాటి ఆధారంగా ఉత్పత్తులు తీసుకురావాలన్నారు. విత్తనాల్లో తేమ శాతం 12 లోపు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఆధార్ లింకు అయిన బ్యాంకు ఖాతాకు నగదు జమచేస్తామని తెలిపారు.

సర్టిఫికేట్స్ పోయినవి

నా పేరు ముడే కార్తిక్ నాయక్, తండ్రి పేరు ముడే రామచంద్ర నాయక్ శనివారం 17-01-2026 నాడు నేను APSRTC బస్సు (బళ్లారి నుండి నెల్లూరు) ద్వారా తాడిపత్రి నుండి నెల్లూరుకి ప్రయాణించాను. ప్రొద్దుటూరు జిన్నా రోడ్ వద్ద సరుకు సామాను దించేటప్పుడు, ఒక జింగర్ విక్రేత బస్సు సైడ్ డిక్కీ నుండి జింగర్ బ్యాగులు దించేందుకు ఒక అపరిచిత వ్యక్తిని పిలిచాడు. ఆ వ్యక్తి ఉద్దేశపూర్వకంగా జింగర్ బ్యాగులతో పాటు నా ట్రాలీ బ్యాగ్‌ను కూడా తీసుకెళ్లాడు. ఆ వ్యక్తి తర్వాత ఆటోలో ప్రొద్దుటూరు బస్ స్టాండ్ వైపు వెళ్లిపోయాడు. ఆ తర్వాత అతన్ని గుర్తింపడం లేదా ట్రేస్ వేయడం సాధ్యం కాలేదు. ఆ కోల్పోయిన ట్రాలీ బ్యాగ్‌లో నా అసలు విద్యా ధ్రువపత్రాలు (Original Certificates) మరియు దుస్తులు ఉన్నాయి. ఆ ధ్రువపత్రాలు నా భవిష్యత్ విద్యా మరియు ఉద్యోగ దరఖాస్తులకు అత్యంత కీలకం. నా బ్యాగ్ లేదా సర్టిఫికెట్లు ఎవరికైనా దొరికినట్లయితే లేదా ఆ వ్యక్తి గురించి ఏమైనా సమాచారం తెలిసినట్లయితే దయచేసి వెంటనే నాకు తెలియజేయండి. సంప్రదించాల్సిన నెంబర్:

7093945269 (Whatsapp also)

13న పులివెందులలో ఉద్యోగ మేళా

పులివెందుల : పులివెందుల లయోలా డిగ్రీ కళాశాలలో ఈనెల 13న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి విజయ్ వినీల్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మేళాలో 15 కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. పది, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ చదవిన 18 సంవత్సరాలు పైబడి 40సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని వివరించారు.

కరాటే పోటీల్లో చిన్నారులకు పతకాల పంట

క్రీడాకారులతో డీఎస్‌డీవో గౌస్‌బాషా, కోచ్ విజయ్

కడప క్రీడలు, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం మక్తల్ మండలంలో ఈ నెల 8 జరిగిన ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు పతకాల పంట పండించారు. మొత్తం 14 బంగారు, 4 రజత పతకాలు సాధించినట్లు విజయ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ శిక్షకుడు విజయ్ తెలిపారు. కట్ట ఈవెంట్‌లో తాన్య, రోహన్, తన్విత్సాక్షి, సోనూపవన్, వజ్రదత్తు, అబ్దుల్లాఖాన్, మేఘనలు బంగారు పతకాలు సాధించగా.. అదే విభాగంలో లాస్య, రాహుల్ రజత పతకాలు సొంతం చేసుకున్నారు. అలాగే ఫైట్ ఈవెంట్‌లో మేఘన, అబ్దుల్లా ఖాన్, తాన్య, సోనూపవన్, తన్విత్సాక్షి, లాస్య, రాహుల్ గోల్డ్ మెడల్స్ అందుకోగా.. వజ్రదత్తు, రోహన్ రజత సిల్వర్ మెడల్స్ అందుకున్నారు. ఈ మేరకు డీఎస్‌డీవో షేక్ గౌస్‌బాషాను ఆయన ఛాంబర్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులు, కోచ్ విజయ్ కలిశారు.

డిగ్రీ పరీక్షలు రాసుకునేందుకు చివరి అవకాశం

వైవీయూ, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న సబ్జెక్టులన్నీ ఒకేసారి రాసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కృష్ణారావు తెలిపారు. 2010 నుంచి డిగ్రీ చదివి ఉత్తీర్ణులు కాని విద్యార్థులు పరీక్షలు రాసుకునేలా అవకాశం కల్పించాలని అభ్యర్థనలు రావడంతో విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య రాజశేఖర్ స్పందించి అనుమతిచ్చారన్నారు. 2010-14 బ్యాచ్‌లైన బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఎం, బీబీఏ, బీసీఏ మూడేళ్ల వార్షిక పరీక్షలకు హాజరుకావచ్చని సూచించారు. 2015-19 బ్యాచ్‌లలో 1, 2, 3, 4, 5, 6 సెమిస్టర్ విధానంలో చదివిన విద్యార్థులు ఆ పరీక్షలు రాసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ నెల 12 నుంచి మార్చి 16వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు www.yvuexams.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీకందాల గోవిందాచార్యులు ట్రస్ట్, తిరుపతి పట్టణము మరియు జిల్లా

ఖాళీ స్థలము లైసెన్సు హక్కునకు ఈ- టెండరు కమ్ సీలు టెండరు కమ్ బహిరంగ వేలము ప్రకటన

తిరుపతి జిల్లా తిరుపతి పట్టణము నందు గల శ్రీ కందాల గోవిందాచార్యులు ట్రస్టుకు తిరుపతి పట్టణము మరియు జిల్లా నందు T.S.No.3347లో 4,513 చదరపు అడుగులు /501.44 చదరపు గజములు ఈ క్రింద షెడ్యూల్ దాఖలు ఖాళీ స్థలము11 సంవత్సరముల కాలపరిమితికి లైసెన్సు నిమిత్తం శ్రీ గాలిగోపురం మఠం, తిరుపతి ప్రాంగణం వద్ద తేది 26.02.2026 ఉదయం.11.00గంటలకు G.O.Ms.No.866 రెవెన్యూ (ఎండోమెంట్స్-1) శాఖ తేది 08.08.2023 మరియు G.O.Ms.No.426 రెవెన్యూ (ఎండోమెంట్స్-1) శాఖ తేది.09.11.2015 అనుసరించి ఖాళీ స్థలము లైసెన్స్ హక్కునకు ఈ-టెండర్ కమ్ బహిరంగ వేలము.

వరుస సంఖ్య	గ్రామము& మండలం	సర్వేనెంబర్	విస్తీర్ణము	హద్దులు	ధరావత్తు	పాట జరుగు ప్రదేశము	లైసెన్సు కాలపరిమితి
1.	తిరుపతి	T.S.No.3347	4,513చదరపు అడుగులు/ 501.44 చదరపు గజములు	తూర్పు:ప్రైవేట్ఇల్లు పడమర:ట్రస్ట్ స్థలం ఉత్తరం:ట్రస్ట్ స్థలం దక్షిణం:గిరిధరదాస్ వీధి	రూ. 3,00,000/-	శ్రీగాలిగోపురం మఠం, తిరుపతి	11సం.లు

ఆసక్తిగలవారు పైన పేర్కొన్న షెడ్యూల్ ఖాళీ స్థలము లైసెన్సు పాటలో పాల్గొనవచ్చు. ఇ-టెండర్ వివరాల కోసం https://tender.apeprocurement.gov.in(Tender ID:895176) నందు తేది 25.02.2026 సాయంత్రం 5.00లోపల చూడవచ్చు. మరియు సీల్డ టెండర్ వేయువారు టెండర ఫారంనకు Room.No.705, 7th Floor, B Block, Collectorate Building, Tirupati నందు సంప్రదించగలరు. మిగిలిన వివరాలు ట్రస్ట్ కార్యనిర్వహణాధికారి వారి సెల్ నెంబర్: 9393608447ని సంప్రదించగలరు.

సం/- కార్యనిర్వహణాధికారి, శ్రీ కందాల గోవిందాచార్యులు ట్రస్ట్, తిరుపతి

నిలిచిన డయాలసిస్

- ఇబ్బందులకు గురైన కిడ్నీ రోగులు

బద్వేలు, న్యూస్‌టుడే : బద్వేలు డయాలసిస్ కేంద్రంలో మంగళవారం శుద్ధజల ప్లాంట్ మరమ్మతులైంది. ఆకస్మికంగా డయాలసిస్ నిలిపివేయడంతో వచ్చిన కిడ్నీ రోగులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ కేంద్రంలో 60 మంది దాకా ఈ తరహా రోగులు ఉన్నారు. రోజూ 12 మందిని మూడు షిఫ్టుల వంతున డయాలసిస్ చేస్తున్నారు. రోజు మాదిరే వచ్చిన 12 మంది రోగులకు ఉదయం తొమ్మిది గంటలకు డయాలసిస్ చేయడం మొదలు పెట్టారు. పది గంటల ప్రాంతంలో శుద్ధజలాన్ని టెక్నీషన్ పరీక్షించగా టీడీఎస్ వ్యత్యాసం ఉన్నట్లు బయటపడింది. జీరో శాతం టీడీఎస్ ఉండాల్సి ఉండగా 120 ఉన్నట్లు నిర్ధారణ అయింది. వెంటనే ఇలాంటి నీరు వాడటం రోగులకు క్షేమకరం కాదని డయాలిసిస్ ఆపేశారు. వచ్చిన రోగులకు శుద్ధజల ప్లాంట్ తయారు కాగానే డయాలసిస్ చేస్తాని చెప్పి పంపించారు.

మరమ్మతులకు వచ్చిన శుద్ధ జల ప్లాంట్

ప్లాంట్‌లో సాంకేతిక లోపం

రోగులకు డయాలసిస్‌కు ప్రత్యేకంగా వినియోగించే శుద్ధ జల ప్లాంట్‌లో సాంకేతిక లోపం రావడం సర్వసాధారణం. బుధవారం మరమ్మతులు చేయించి రోగులకు డయాలసిస్ సేవలందిస్తాం. విజయవాడ నుంచి టెక్నీషన్లు బుధవారం వస్తారు. శుద్ధ జలంలో టీడీఎస్ శాతం 120 ఉండటంతో డయాలసిస్ ఆపేశాం. ఈ కేంద్రం నిర్వహిస్తున్న సంస్థకు తెలిపాం.

- డాక్టర్ రామప్రసాద్, డయాలసిస్ కేంద్రం, బద్వేలు

EENADU Classifieds

BUSINESS SERVICES | JOBS

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

APPLE Digital Printing Press నందు పని చేయుటకు యువతీ యువకులు కావలెను. Y.జంక్షన్, కడప. సెల్: 9000934897.

కామర్స్, సివిక్స్, ఎకనామిక్స్, తెలుగు లెక్చరర్లు, క్లర్క్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. ఆసక్తి గలవారు సంప్రదించండి : 9966006758.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్

5 లైన్ల ప్రకటన రూ॥ 330/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248

PDTR: 8008597620

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM) రాజంపేట : 9441872651 బద్వేలు గ్రామీణ : 8008573493

?: బద్వేలులోని ఐలమ్మ కాలనీలో వీధి దీపాలు వెలగడంలేదు. రాత్రి వేళ ఇబ్బంది పడుతున్నాం. - **వెంకటేశు, ఐలమ్మ కాలనీ**

✓: వెలగని వీధి దీపాలను గుర్తించి మరమ్మతు చేయిస్తాం. అవసరం అయితే కొత్తవి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

?: బద్వేలు పూసలవాడలో ఇంటింటి చెత్త సేకరణ జరగడంలేదు. వీధుల్లో చెత్త నిల్వలు తరలించంకపోవడంతో పేరుకుని దుర్వాసన వస్తోంది. - **కేశవయ్య, పూసలవాడ**

✓: ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చూస్తాం. పేరుకుపోయిన చెత్త నిల్వలు ఎక్కడా లేకుండా తరలిస్తాం.

?: సురేంద్రనగర్‌లోని కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగు పారడంలేదు. పరిసరాలు దుర్వాసన వస్తున్నాయి. దోమల ఉద్ధృతి పెరగడంతో ఇబ్బందులు పడుతున్నాం. - **లోకేష్, సురేంద్రనగర్**

✓: పారిశుద్ధ్య సిబ్బందితో కాలువల్లో పూడిక తీయిస్తాం. మురుగు సాఫీగా పారేలా చేస్తాం. **(పై సమస్యలకు బద్వేలు పురపాలిక కమిషనర్ నరసింహారెడ్డి సమాధానమిచ్చారు.)** - న్యూస్‌టుడే, బద్వేలు గ్రామీణ

?: గోపవరం మండలం లక్కవారిపల్లెలో రోడ్లపై మురుగు పారుతోంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. పరిసరాలు దుర్వాస వస్తున్నాయి. - **స్థానికులు, లక్కవారిపల్లె.**

✓: రోడ్లను శుభ్రం చేయిస్తాం. రోడ్లపై మురుగు పారకుండా చర్యలు తీసుకుంటాం. - **వీరశేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి.**

?: గోపవరంలో రోడ్లకు ఇరువైపులా కంప చెట్లు పెరగడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **స్థానికులు, గోపవరం.**

✓: కంపచెట్లను తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. - **విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి.**

?: రాచాయపేటలో నీటి ట్యాంకును శుభ్రం చేసి చాలా రోజులు అయ్యింది. ట్యాంకు పాచి పట్టింది. - **రామయ్య, స్థానికుడు.**

✓: వెంటనే నీళ్ల ట్యాంకు శుభ్రం చేయిస్తాం. - **విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి.** - న్యూస్‌టుడే, గోపవరం

?: కంచిపాటివాండ్లపల్లిలోని రక్షిత నీటి పథకం మోటారు పనిచేయడం లేదు. సమస్య ఏమైనా ఉంటే పరిశీలించి పనిచేసేలా చర్యలు తీసుకోండి. - **స్థానికులు, కంచిపాటివాండ్లపల్లి**

✓: మరమ్మతుకు అవసరమైన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తాం. - **సురేష్‌బాబు, పంచాయతీ ప్రత్యేక అధికారి, సుండుపల్లి.** - న్యూస్‌టుడే, సుండుపల్లి

సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం

బద్వేలు గ్రామీణ : బద్వేలులోని రెడ్డయ్య మఠం వీధిలో కంకర తేలిన రోడ్డుపై రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్న వైనంపై ఈనెల 3న 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించారు. మంగళవారం ఆ వీధిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. రోడ్డు పనులు ప్రారంభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

సిద్దవటం, న్యూస్‌టుడే: మాధవరం-1లోని పాత గ్రామ పంచాయతీ భవనంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగించుకున్నారు. 'అక్షర దృష్టి' ఛారిటబుల్ ట్రస్టు, 'మా ఐ కేర్' ఆసుపత్రి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరంలో వైద్య నిపుణులు బృందంతో 50 మందికి పైగా ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు

ఏడేళ్లలో ఏడుగురు ఎస్‌ఐల బదిలీ

గాడిన పడని నేరాల అదుపు

సిద్దవటంలోని పోలీసుస్టేషన్

సిద్దవటం, న్యూస్‌టుడే : శాంతి భద్రతలు పరిరక్షించడం.. నేరాలు అదుపు చేయడం.. కేసులు దర్యాప్తు చేసి ఛేదించాల్సిన ఎస్‌ఐలకు సిద్దవటం పోలీసు స్టేషన్ కలిసి రావడంలేదు. వారు వచ్చిన కొన్ని నెలలకే విమర్శలు, ఆరోపణలు ఎదుర్కొంటూ మరొక మండలానికి బదిలీ అవుతుండటం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇక్కడికి కొత్తగా వచ్చిన ఎస్‌ఐలు మండలంపై పూర్తి అవగాహన కల్పించుకోక మునుపే వారి స్థాన చలనం కలగడం ఏడేళ్లుగా సాగుతోంది. పోలీసులు ఒక మండలంలో ఐదేళ్లు, రెండేళ్ల వరకు ఒకే చోట ఎస్‌ఐలు పనిచేయవచ్చనే నిబంధన ఉంది. గత ఏడేళ్ల కాలంలో ఎస్‌ఐలు సిద్దవటం పోలీసు స్టేషన్‌లో రెండేళ్లపాటు ఒకరు కూడా పనిచేసిన దాఖలాలు లేవు. 2023 ఆగస్టు, 2024 ఆగస్టులో ఇక్కడికి బదిలీపై వచ్చిన ఎస్‌ఐలు మూడు నెలలు మాత్రమే పనిచేసి బదిలీ అయ్యారు. 2019 మార్చిలో వచ్చిన ఎస్‌ఐ ఎనిమిది నెలలు, 2023 డిసెంబరులో వచ్చిన ఎస్‌ఐ తొమ్మిది నెలలు, 2021 జూన్, 2022 జులై నెలలో వచ్చిన ఎస్‌ఐలు ఏడాదిలోపే విధులు నిర్వర్తించి బదిలీ అయ్యారు. 2025 ఏప్రిల్‌లో వచ్చిన ఎస్‌ఐ పది నెలలు మాత్రమే పనిచేసి ఇటీవల కడపకు బదిలీ అయ్యారు. ఇలా పలువురు ఎస్‌ఐలు కనీసం రెండేళ్లు కూడా పనిచేయకుండా వరుసగా ఏడాది లోపే బదిలీ కావడంపై ఎన్నో విమర్శలు వస్తున్నాయి. ఇందులో కొందరు రాజకీయ బదిలీలకు గురై ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. సిద్దవటం మండలంలో ఎక్కువగా చోరీలు, రోడ్డు ప్రమాదాలు, జూదాలు, ఇసుక అక్రమ రవాణాలు కొనసాగుతున్నాయి. ఎస్‌ఐల స్థాన చలనంతో చోరీలు, గొడవలు, జూదం అదుపులోకి రాలేదు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే..

ఎస్‌ఐల బదిలీలు పలు రకాలుగా జరుగుతుంటాయి. సిద్దవటంలో తరచూ ఎస్‌ఐలు బదిలీలకు గురవుతుండటం అనేది వారి పని తీరుపై ఆధారపడి ఉండటం వల్లే జరిగింది. అన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే స్థాన చలనం కల్పిస్తారు. - **నరసింహారాజు, సీఐ, ఒంటిమిట్ట సర్కిల్**

నేటి నుంచి త్రేతేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

హత్యరాల త్రేతేశ్వరుని ఆలయం

మల్లెంకొండలో రోడ్డు పనులు పరిశీలిస్తున్న గోపవరం ఎంపీడీవో సురేష్‌బాబు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే : మండలంలోని హత్యరాలలోని త్రేతేశ్వరుని ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. బుధవారం అంకురార్పణ, ధ్వజావరోహణం, గురువారం తీర్థఉత్సవం, శుక్రవారం పిగిలికుంట ఉత్సవం, శనివారం సూర్యప్రభ వాహన సేవ, ఆదివారం మహా శివరాత్రి, కపాలేశ్వర ఉత్సవం, శిఖర దీపారాధన, హంస వాహన సేవ, లింగార్చన, లింగోద్భవం నిర్వహిస్తారు. సోమవారం శివపార్వతుల కల్యాణం, గుర్రపు వాహన, గజ వాహన సేవలు, మంగళవారం బ్రహ్మ రథోత్సవం, బుధవారం వసంతోత్సవం, గురువారం ధ్వజ అవరోహణం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ పూల నాగమణి తెలిపారు.

శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

సిద్దవటం: మండలంలోని వంతాటిపల్లె శివారులోని లంకమల అభయారణ్యంలో ఉన్న శ్రీనిత్యపూజస్వామి కోవెలలో మహా శివరాత్రి ఏర్పాట్ల కోసం మంగళవారం తహసీల్దారు తిరుమలబాబు స్థల పరిశీలన చేశారు. ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు మహా శివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ సోమశేఖర్, వీఆర్వో ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గోపవరం : మల్లెంకొండలో జరిగే మహా శివరాత్రి వేడుకలకు వచ్చే భక్తులకు కల్పించాల్సిన వసతులను మంగళవారం ఎంపీడీవో సురేష్‌బాబు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు


గోవిందమాంబ, వీరబ్రహ్మేంద్రస్వామి

రాజంపేట : పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. స్వామి, అమ్మవార్లకు పంచామృతాభిషేకాలు, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

రైతులతో మాట్లాడుతున్న రాజంపేట సబ్‌కలెక్టర్ భావన

వీరబల్లి, న్యూస్‌టుడే: రైతులకు ఇబ్బందులు కలిగించే ఇసుక ట్రాక్టర్ల యజమానులపై చర్యలు తీసుకుంటామని రాజంపేట సబ్‌కలెక్టర్ భావన తెలిపారు. బుధవారం ఆమె రాగిమానుదిన్నెపల్లె సమీపంలోని మాండవ్యనదిని పరిశీలించి అక్కడి రైతులతో మాట్లాడారు. వీరబల్లి మండలంలో వివాదాస్పదంగా ఉన్న భూ సమస్యలను, చెరువుల ఆక్రమణలను పరిశీలించారు. ప్రభుత్వం ఉచిత ఇసుక తరలించాలని అనుమతులు ఇస్తే ఇక్కడ ఇసుక మాఫియాగా తయారై సొమ్ము చేసుకుంటున్నారన్నారని, అధికారులు కొందరిపై మాత్రమే చర్యలు తీసుకుంటున్నారని స్థానిక ప్రజలు ఆమెతో చెప్పారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేయాలని తహసీల్దారు ఖాజాబీకి సబ్ కలెక్టర్ సూచించారు. అనంతరం సానిపాయి సచివాలయాన్ని తనిఖీ చేసి గ్రామంలో నెలకొన్న భూ సమస్య పట్ల విచారణ చేపట్టారు. ఆమెతో పాటు తహసీల్దారు ఖాజాబీ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

యూరియా మంజూరు

సిద్దవటం, న్యూస్‌టుడే: మండలంలోని సిద్దవటం, బొగ్గిడివారిపల్లె, పెద్దపల్లె రైతు సేవా కేంద్రాలకు మంగళవారం 39.6 మెట్రిక్ టన్నుల యూరియా మంజూరైందని ఏవో రమేష్‌రెడ్డి తెలిపారు. సిద్దవటంలో మంగళవారం ఆయన యూరియాను పరిశీలించారు. బుధవారం మూలపల్లె, గుండ్లమూల రైతులకు సిద్దవటంలోని వ్యవసాయ కార్యాలయంలో యూరియా పంపిణీ చేస్తామని ఆయన వివరించారు.

తెదేపా పటిష్ఠానికి మరింత కృషి

వీరబల్లి : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకే తెదేపా కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎం.భానుగోపాల్ రాజు అన్నారు. మండలంలోని పుత్రాజుగారిపల్లిలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజారాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్ఠతకు మరింత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సీతారామరాజు, రమణ, మధుసూదన్‌రాజు, ప్రభాకర్‌రాజు, శివకుమార్, రామాంజి, గంగాధర్ పాల్గొన్నారు.

బీసీ సింహగర్జన జయప్రదానికి వినతి

పోరుమామిళ్లలో బీసీ గర్జన గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : బీసీ హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 22న గుంటూరులో జరగనున్న బీసీ సింహగర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం బద్వేలు నియోజకవర్గ నాయకులు నరసింహ పిలుపునిచ్చారు. మంగళవారం పోరుమామిళ్ల ఆ పార్టీ కార్యాలయంలో గోడపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గుంటూరులోని బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో బీసీలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రామ్మోహన్, దినేష్, రమేష్, లీలాకృష్ణ, వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై గుంతలు..

తీరేదెన్నడు చింతలు

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండలం పరిధిలోని పలు గ్రామాల రహదారులు అధ్వానంగా మారాయి. గతంలో వేసిన రోడ్లంతా కంకర తేలి ప్రయాణం నరకంగా మారింది. దీంతో వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. అగ్రహారం నుంచి ఏటిగడ్డరాచపల్లి, పెద్దబలిజపల్లి, గుట్టకాడ బలిజపల్లి మీదుగా సామసేనిగడ్డ దళితవాడ వరకు సుమారు పాతిక సంవత్సరాల కిందట రోడ్డు వేశారు. అయితే అప్పట్లో గుట్టకాడ బలిజపల్లి వరకు మాత్రమే రహదారి పనులు జరిగాయి. సామసేనిగడ్డకు మాత్రం మట్టి రహదారితో సరిపెట్టుకున్నారు. దీంతో ఆ ప్రాంత వాసులు మా గ్రామానికి తారు రహదారి ఎప్పుడు వేస్తారా అని ఎదురుచూస్తున్నారు. తిమ్మసముద్రం-బింగివాండ్లపల్లి మార్గంలో కూడా రహదారి పరిస్థితి అధ్వానంగా మారింది. కంకరతేలి గుంతలతో ప్రయాణం నరకయాతనగా మారింది. ● తిమ్మసముద్రం నుంచి చింతలయ్యగారిపల్లి మార్గంలో రహదారి సైతం నిర్వహణ నిధులు రాక కంకర లేచి గుంతలు ఏర్పాడ్డాయి. గతంలో ఈ మార్గంలో మడితాడు, కురవపల్లె గ్రామాల వరకు బస్సుసర్వీసు తిరిగేది. ఈ రోడ్డు దుస్థితితో అధికారులు బస్సు సర్వీసును నిలిపేశారు. రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కంకరతేలి గుంతలు ఏర్పడిన తిమ్మసముద్రం-బింగివాండ్లపల్లి రహదారి

త్వరలో టెండర్లు..

అగ్రహారం, సామసేనిగడ్డ దళితవాడ రహదారికి రూ.1.61కోట్లు, తిమ్మసముద్రం-చింతలయ్యగారిపల్లి రహదారికి రూ.3.31కోట్లు ఏపీ గ్రామీణ రహదారుల అభివృద్ధి పథకంలో నిధులు మంజూరు అయ్యాయి. త్వరలో టెండర్లు పిలుస్తాం. ఆ వెంటనే పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. - **ముజీబ్‌బాషా, డీఈ(పీఐయూ), రాజంపేట**

గర్భిణులు రక్తహీనతను అధిగమించాలి

గర్భిణులకు సూచనలిస్తున్న వైద్యులు శిరీష, భావన

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : గర్భిణులు రక్తహీనత సమస్య అధిగమించాలని స్త్రీ గర్భకోశవ్యాధుల నిపుణురాలు డాక్టర్ ఆర్.శిరీష, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సి.భావన తెలిపారు. మంగళవారం ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత్ అభియాన్ (పీఎంఎస్ఎంఏ) కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చాలా మందికి రక్తంలో తగినంత హిమోగ్లోబిన్ ఉండటం లేదని చెప్పారు. ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వాలంటే తాజా ఆకుకూరలు, పండ్లు, కూరగాయాలను తీసుకోవాలని వివరించారు.

ఒంటిమిట్ట : మండలంలోని చింతరాజుపల్లె పంచాయతీలోని గర్భిణులకు 108 వాహనం సిబ్బంది సేవలందించారు. మంగళవారం ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత్ అభియాన్ (పీఎంఎస్ఎంఏ) కార్యక్రమం అమలులో భాగంగా ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆరోగ్య, ఆశా కార్యకర్తల ద్వారా సమాచారం ఇచ్చారు. అక్కడికి ఆర్టీసీ రవాణా వసతి లేదు. ఈ విషయాన్ని 108 వాహన సిబ్బంది సుబ్బారెడ్డి, భాస్కర్‌కు వైద్య సిబ్బంది చెప్పడంతో గర్భిణులను ఆశా కార్యకర్తల సహకారంతో స్థానిక ఆసుపత్రికి తీసుకొచ్చారు.

సుబ్రహ్మణ్యుడికి అభిషేకం

అలంకరణలో బాలసుబ్రహ్మణ్యం, గణపతిస్వామి

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేటలోని ఈడిగపాళెంలో వెలసిన వరసిద్ధివినాయక, బాలసుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో మంగళవారం స్వామివార్లకు పంచామృతాభిషేకాలను, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు స్వహస్తాలతో గణపతి, సుబ్రహ్మణ్యం స్వామికి అభిషేకాలు చేశారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన భాజపా నాయకుడు

రాజంపేట : రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌ని భాజపా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగోతు రమేశ్‌నాయుడు మంగళవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్- మనసులో మాట కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ని అందజేశారు.

రోడ్డెక్కిన మురుగు.. పరిసరాలు కంపు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే : బద్వేలు పురపాలికలోని శీలంవారిపల్లెలో వార్డు సచివాలయం ఎదుట కాలువ నిండి రోడ్డుపై మురుగు పారుతోంది. దీంతో స్థానికులతో పాటు సచివాలయ, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఉన్న సాగునీటి కాలువలో మురుగు కాలువలను కలిపారు. మురుగు ముందుకు పారకపోవడంతో పరిసరాలు దుర్వాసన వస్తున్నాయి. దోమల ఉద్ధృతి కూడా పెరగడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. పక్కనే ఉన్న చేతిపంపు నుంచి కాలువలోకి నీరు చేరుతోంది. కాలువ నిండి మురుగు రోడ్డుపైకి, ఖాళీ ప్రదేశాల్లోకి చేరుతోంది. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సచివాలయ ఎదురుగా ఉన్న మురుగు కాలువను పరిశీలిస్తామన్నారు. చేతిపంపు నీరు కాలువలోకి చేరకుండా ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయిస్తామన్నారు. పరిసరాలు శుభ్రం చేయించి సమస్య పరిష్కరిస్తామన్నారు.

ఎనిమిది బృందాలతో 80 శాతం సర్వే పూర్తి

తమ భూములను చూపించాలని ఆర్డీవో చంద్రమోహన్‌ను కలిసిన పట్టాదారులు

కాశినాయన, న్యూస్‌టుడే : కాశినాయన మండలం మూలపల్లె రెవెన్యూ పొలంలో జరిగిన భూఅక్రమాలు, కబ్జాలను వెలికి తీసి అర్హులకు లబ్ధిదారులకు న్యాయం చేసేందుకు మంగళవారం 8 బృందాలతో సర్వే చేపట్టారు. ఈ రెవెన్యూ పొలంలో భూములు ఉన్న వారందరికీ సమాచారం ఇచ్చారు. దీంతో రైతులు వచ్చి తమ వద్ద ఆధారాలు, వివరాలు అధికారులకు అందించారు. ఆర్డీవో చంద్రమోహన్ సర్వే తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. 20 ఎకరాలకు పైగా కంచె వేసిన పొలాలను, వందల ఎకరాల్లో నాటిన జామాయిల్ చెట్లను ఆర్డీవో పరిశీలించారు. గంగనపల్లెకి చెందిన ఓ వ్యక్తి నకిలీ పత్రాలు సృష్టించి అమ్మకాలు చేస్తున్నారని ఇది వరకే ఆర్డీవోకు ఫిర్యాదు అందింది. సదరు వ్యక్తి అనధికారికంగా జామాయిల్ చెట్లు పెంచుతున్నారని రైతులు తెలిపారు. ఇప్పటి వరకు 80 శాతం సర్వే పూర్తయిందని, మిగిలినది బుధవారం పూర్తి చేస్తామని ఆర్డీవో తెలిపారు.

వీధి పేరు మార్చొద్దని వినతి

రాజంపేట, న్యూస్‌టుడే : వీధి పేరు మార్చొద్దని రాజంపేటలోని మంగళవీధికి చెందిన ప్రజలు కోరుతున్నారు. పూర్వికుల నుంచి ఉన్న వీధి పేరును మార్చొద్దని విజ్ఞప్తి చేశారు. మార్చాల్సి వస్తే త్యాగరాజస్వామి, లేదా నాయీబ్రాహ్మణ వీధిగా మార్చాలని అధికారులను కోరారు.

భూ సమస్యతో ఘర్షణ.. ఒకరికి తీవ్ర గాయాలు

కలసపాడు, న్యూస్‌టుడే : మండలంలోని చింతలపల్లెలో భూ వివాదంలో సొంత తమ్ముడు అన్నపై దాడి చేశాడు. చింతలపల్లెలో అన్నాదమ్ముళ్లు సాధనకారి వెంకటేశ్వర్లు (67), సాధనకారి వెంకటరమణ మధ్య భూ సమస్య పరిష్కారంకాక వివాదంగా మారింది. ఈ క్రమంలో సోమవారం రాత్రి తమ్ముడు ఇనుప పైపుతో దాడి చేయడంతో అన్న వెంకటేశ్వర్లు గాయపడ్డారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మంగళవారం వెంకటరమణపై కేసు నమోదు చేశామని పోలీసు స్టేషన్ ఇన్‌ఛార్జి శివశంకర్ తెలిపారు.

కారు ఢీకొని ఒకరు ఆసుపత్రి పాలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట సీతారాముల కల్యాణ వేదిక సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యానగర్‌కు చెందిన సాంబయ్య(50)కు గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనంలో వెళ్తున్న ఆయన్ను వెనుక వైపు నుంచి వస్తున్న కారు ఢీకొంది. తీవ్రగాయాలు కావడంతో క్షతగాత్రుడ్ని స్థానికులు 108 వాహనంలో కడప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్స్ రాక

రెండవ శుక్రవారం 13.2.2026వ తేదీన "C.N.R. డయాగ్నస్టిక్ సెంటర్" రాజంపేట నందు

డా॥ సి.యస్.శ్రీనివాసరాజు, M.D., D.M (CARD)

గుండె వ్యాధుల సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్

బీపీ, గుండెదడ, చెమటపట్టడము, ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి, స్టంట్లు వేయబడును.

గురువారం 12.2.2026వ తేదీన ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు

డా॥ మనోజ్ బొజ్జా, M.S, M.Ch., Urology.

ప్రముఖ యూరాలజిస్ట్ మరియు ఆండ్రాలజిస్ట్, లేజర్, లాపరోస్కోపిక్ మరియు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్

C.N.R. డయాగ్నస్టిక్ సెంటర్

మెయిన్ రోడ్, R&B బంగ్లా ఎదురుగా, రాజంపేట

08565-251424. Cell : 9959681295

చోదకుల దూకుడు!

వేగంగా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్

వీరబల్లి, న్యూస్‌టుడే : వీరబల్లిలో వాహనాల వేగానికి కళ్లెం వేసే వారెవరూ కానరావడంలేదు. ద్విచక్ర వాహనాల దగ్గర నుంచి ఇసుక ట్రాక్టర్ల వరకు పోటీ పడి వేగంగా దూసుకెళ్తుండటంతో ఎక్కడ ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వీరబల్లి ప్రధాన రోడ్డులో ఎంపీడీవో కార్యాలయం నుంచి గురప్పగారిపల్లి రోడ్డు వరకు రెండు కిలోమీటర్ల వరకు సీసీ రోడ్డు ఉంది. రోడ్డుకు ఇరువైపులా వాణిజ్య సముదాయాలు ఉన్నాయి. చుట్టుపక్కల పల్లె వాసులందరూ ఇక్కడికి వచ్చి తమకు కావాల్సినవి కొనుగోలు చేసుకుని తిరిగి వెళ్తుంటారు. వివిధ పనుల కోసం వచ్చే జనాలతో ఈ దారి రద్దీగా ఉంటోంది. రోడ్ల పక్కనే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు.

వాహనాల వేగానికి కళ్లెం పడేనా

డ్రైవర్ల దౌర్జన్యం

సీసీ రోడ్డు పైగా ఎక్కడా స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో చోదకులు వాహనాలను వేగంగా నడుపుతున్నారు. మాండవ్య నదిలో ఇసుక ట్రాక్టర్లు వీరబల్లి ప్రధాన రోడ్డు మీదుగానే రాకపోకలు సాగిస్తున్నాయి. ఎక్కువ ట్రిప్పులు తిప్పాలనే లక్ష్యంతో ట్రాక్టర్ల డ్రైవర్లు దూసుకెళ్తున్నారు. వారు అత్యధిక వేగంతో వెళ్తుండటంతో ప్రమాదం జరిగితే ఎలా అని అడిన ప్రజలపై డ్రైవర్లు కొందరు దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. దీంతో ఎవరూ వారిని ప్రశ్నించే సాహసం చేయడం లేదు. దీనికి తోడు ఆటోలు, ద్విచక్ర వాహనాల వారు కూడా వేగంతోనే ప్రయాణం సాగిస్తున్నారు. గడికోట రోడ్డులో బస్టాండ్ వద్ద మలుపులున్నాయి. ఇక్కడ ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో అని ఆందోళన వ్యక్తమవుతోంది. వాహనాలు వేగంగా వెళ్తుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

చర్యలు తీసుకుంటాం



వీరబల్లి ప్రధాన రోడ్డుపై వేగంగా వాహనాలు నడపకుండా చర్యలు తీసుకుంటాం. వేగంగా నడిపే వారిపై జరిమానా విధిస్తాం. రోడ్లపై వాహనాలు నిలపకుండా చూస్తాం. - **సుస్మిత, ఎస్ఐ, వీరబల్లి**

దేశ ఆర్థిక వ్యవస్థకు కార్మికులే పునాది

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే : దేశ ఆర్థిక వ్యవస్థకు కార్మికులే పునాది అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం బద్వేలు మార్కెట్ యార్డు నుంచి నాలుగురోడ్ల కూడలి వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించామన్నారు.

రాజంపేట : కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దామని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సికిందర్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సి.రవికుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో వివిధ కార్మిక సంఘాలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

సిద్దవటం : ఈ నెల 12న జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అరవింద్‌కుమార్, కార్యదర్శి సురేష్‌బాబు కోరారు. సిద్దవటంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట మంగళవారం కార్మిక సంఘం నాయకులు, కార్మికులు సార్వత్రిక సమ్మె గోడ పత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు.

పోరుమామిళ్ల : ఈ నెల 12 జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు రవికుమార్, సఫా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆ సంఘం కార్యాలయం ఆవరణంలో దేశవ్యాప్త సమ్మె గోడపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు.

బద్వేలు : బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97626

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

ఎస్సీ కమిషన్ దృష్టికి సమస్యలు

పోరుమామిళ్ల : కడప జిల్లాలో దళితులకు జరుగుతున్న సమస్యలను ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్‌కు వివరించామని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదరావు తెలిపారు. జిల్లాలో ఇటీవల కాలంలో అనేక దౌర్జన్యాలు జరిగాయని చెప్పారు. బ్రహ్మంగారి మఠంలో జరిగిన జంట హత్యల కేసు త్వరగా విచారణ జరిపించాలని కోరామన్నారు. జిల్లాలో పర్యటించి దళితుల సమస్యలు పరిష్కరిస్తామని కమిషన్ ఛైర్మన్ తెలిపారని ప్రసాదరావు తెలిపారు.

ఉపాధ్యాయుడి మృతికి సంతాపం

వీరబల్లి: మండలంలోని ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.చంద్రానాయక్(50) మంగళవారం గుండె పోటుతో మృతి చెందారు. ఆయన స్వగ్రామం కడప. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఆయన మృతికి ఎంఈవో కృష్ణయ్య, ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

ముఖ్య ప్రకటన

కడప జిల్లా, కడప టౌన్, నియర్ సత్యసాయి స్కూల్, డి.నెం.8/790లో కాపురం ఉన్న షేక్ ముస్కిన్ సాబ్ కుమారుడు దాదేసాబ్ మాకు ఇచ్చిన సమాచారం మేరకు ఇవ్వు ముఖ్య ప్రకటన ఏమనగా..

కడప జిల్లా, టి.సుండుపల్లి మండలం మరియు గ్రామంలో ఉన్నటువంటి భూమి విషయమై 1. షేక్ సబ్జార్ బాషా, 2. షేక్ రజియాబి, 3. షేక్ బీబీజాన్ మరియు 4. షేక్ రహజాన్ అను వారు టి.సుండుపల్లి మండలంలో నివాసం ఉన్నవారిపై క్రింది కనబరిచిన షెడ్యూలు ఆస్తికి భాగపరిష్కారం కేసు O.S.No.86/2025గా, రాయచోటి రాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో కేసు వేసియున్నారు. ఈ కేసు ప్రస్తుతం రాయచోటి కోర్టు నందు విచారణలో ఉన్నది. అయితే ఈ కేసులో పైన కనబరిచిన ప్రతివాదులు అందరూ తప్పుడు దస్తావేజులు సృష్టించి కేసులోని ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని మాయమాటలు చెప్పి ఇతరులకు అమ్మేప్రయత్నం చేస్తున్నారని మాకు తెలిసినది. కేసు విచారణలో ఉండగా మా కక్షిదారునికి తెలియకుండా ఎవ్వరైనా క్రింద షెడ్యూలు ఆస్తిని అమ్మినా మరియు ఎవరైనా కొనిననూ అట్టి కొనుగోలు చట్టవ్యతిరేకం అగును. అంతేకాక కొన్నవారిపైన మరియు అమ్మినవారిపై మా కక్షిదారుడు తగు సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడును.

షెడ్యూలు: 1). S.No.2227 A.C.0.38 సెంట్లు పూర్తి 2). S.No.2248 A.C.0.37 సెంట్లు పైకి 0.2 1/2. 3). S.No.2226 A.C.0.53 సెంట్లు పైకి 0.26 1/2 సెంట్లు. 4). S.No.2228 A.C.0.26 సెంట్లు మరియు 1/8th Share Water Right in S.No.2248. 5). S.No.2188 లో ఇల్లు.

చెక్కుబంది: East-West: 105 Feet; North-South: 25 1/2 Feet, East: Site of Market, West: Piler Road, North: Medara Chennamma ఇల్లు. South: Satram Peran Sab ఇల్లు.

ఇట్లు

రాయచోటి ఆనంద్ కుమార్, అడ్వకేట్, రాయచోటి

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

డిప్యూటీ తహసీల్దార్ల బదిలీలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు మండలాల్లోని డిప్యూటీ తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. కడప తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ రాజేష్‌ను కాశినాయన మండలానికి.. అక్కడ పని చేస్తున్న రవిశంకర్‌ను కలెక్టరేట్‌లోని బీజీ సెక్షన్‌కు, అక్కడ పని చేస్తున్న తయ్యుబ్‌బాషాను కడప తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ చేశారు.

12 నుంచి ఆధార్ కేంద్రం ప్రారంభం

రాజుపాళెం, న్యూస్‌టుడే: రాజుపాళెంలో తపాలా కార్యాలయంలో ఈనెల 12, 13వ తేదీల్లో ప్రజల కోసం ప్రత్యేకంగా ఆధార్ క్యాంపు నిర్వహించనున్నట్లు ప్రొద్దుటూరు పోస్టల్ సూపరింటెండెంట్ కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు రోజుల పాటు క్యాంపు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అపోహలు వీడండి.. రక్తదానం చేయండి

శిబిరంలో మాట్లాడుతున్న పట్టణ సీఐ నరేష్ బాబు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: అపోహలు వీడి ప్రతి ఒక్కరూ తమ రక్తాన్ని దానం చేయాలని పట్టణ సీఐ నరేష్ బాబు సూచించారు. మంగళవారం స్థానిక ముద్దనూరు రోడ్డులోని శ్రీనివాస డిగ్రీ కళాశాల ఆవరణలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జమ్మలమడుగు శాఖ, కడప రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 34 మంది యువత రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడారు. సంస్థ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహులు, ఎస్ఆర్ రమణారెడ్డి, 76 సార్లు రక్తదానం చేసిన శివశంకర్‌రెడ్డి, డాక్టర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

రూ.3.75 కోట్లతో పొట్టిపాడు రోడ్డు ఆధునికీకరణ

రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, తదితరులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులోని పొట్టిపాడురోడ్డు ఆధునికీకరణ రూ.3.75 కోట్ల పనులకు ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి భూమిపూజ చేశారు. జిల్లా ప్రధాన రోడ్డు పథకం కింద పొట్టిపాడురోడ్డు, హౌసింగ్‌బోర్డు కాలనీ ప్రధాన వీధుల్లో పనులు చేపట్టనున్నారు. బుధవారపేట ప్రారంభం నుంచి 1200 మీటర్ల మేర సిమెంటు రోడ్డు పనులను చేపట్టనున్నట్లు డీఈ లక్ష్మీనరసింహులు, ఏఈ వెంకటరమణ చెప్పారు. ఈ నిధులతో 3 కి.మీల మేర పొట్టిపాడురోడ్డులోని ఉప్పారగువంక కాలనీ వరకు నూతన రోడ్డును నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పుల్లయ్య, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు తోట మహేశ్వరరెడ్డి, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల సమయం.. జాగ్రత్తలే ముఖ్యం

◆ ఆహారం, ఆరోగ్యం ఎంతో ప్రధానం ◆ తల్లిదండ్రుల సహకారం కీలకం

-న్యూస్‌టుడే, కొండాపురం

విద్యార్థి జీవితంలో పదో తరగతి పరీక్షలు కీలకమైనవి. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పది, ఈనెల 23వ తేదీ నుంచి మార్చి 24 వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగనున్నాయి. సమయం దగ్గర పడుతుండటంతో విద్యార్థులు ఆహారం, నిద్ర మాని చదువులో లీనమవుతున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో అభ్యాసంతోపాటు ఆహారం, ఆరోగ్యం ఎంతో ప్రధానమని, ఒత్తిడిని అధిగమిస్తేనే ఏకాగ్రత దరి చేరుతుందని విద్యా నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు. ఆరోగ్యం, ఆహార విషయంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తపై ప్రభుత్వ వైద్యులు సూచనలు ఇలా..

పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

ఏడు గంటల నిద్ర అవసరం

సరైన ఆహారం తీసుకోకుంటే వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. మాంసాహారం, టీ, కాఫీలకు దూరంగా ఉండాలి. రోజుకు కనీసం ఏడు గంటలు నిద్రపోవాలి. లేకుంటే జ్ఞాపకశక్తి తగ్గుతుంది. రోజూ కనీసం ఐదు లీటర్ల నీటిని తాగాలి. -రేహాన, వైద్యురాలు, తాళ్లప్రొద్దుటూరు

ఒత్తిడికి దూరంగా ఉండాలి

విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా, చరవాణి, సామాజిక మాధ్యమాల జోలికి వెళ్లకుండా ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలి. ఏకధాటిగా కాకుండా విశ్రాంతి తీసుకుంటూ చదివితే మంచి మార్కులు సాధించే అవకాశం ఉంది. పీచు పదార్థాలు, ఆకుకూరలు, కూరగాయలు, తాజా పండ్లు, పాలు తీసుకోవాలి. మితాహారం చాలా ఉపయుక్తం. -సుజాత, వైద్యురాలు, కొండాపురం

చరవాణి వినియోగం తగ్గించాలి

కంటి సమస్యలు విద్యార్థి దశలోనే రావడం ఆందోళనకరం. అతిగా టీవీ, చరవాణులు వినియోగించడమే ఇందుకు కారణం. వాటిని వీలైనంత వరకు తగ్గించాలి. విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన ఆహారం అందించాలి. బాగా నీరు తాగాలి. విటమిన్-ఎ ఉండే ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. వెలుగు బాగా ఉండే ప్రదేశంలో చదువుకోవాలి. -లక్ష్మీదేవి, ఆప్తాల్మిక్ అధికారిణి, కొండాపురం

ప్రజా సమస్యలపై కలెక్టర్‌కు వినతులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక పరిధిలోని మోడంపల్లెలో మురుగుకాలువల నిర్మాణాన్ని కొందరు వ్యక్తులు అడ్డుకుంటున్నారని పలు ప్రజా సంఘాల నాయకులు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం పట్టణానికి వచ్చిన కలెక్టర్‌తో స్థానికులు మాట్లాడారు. మోడంపల్లె ఎస్సీకాలనీలో మురుగునీరు బయటకు పారడానికి నిర్మిస్తున్న కాలువను కొందరు అడ్డుకున్నారన్నారు. పనులు జరిగేలా అధికారులను ఆదేశించాలన్నారు. పురపాలక అవుట్‌సోర్సింగ్ కార్మికులు మరణించినా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ నియామకం చేపట్టాలని, కొత్త కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని, పురపాలక సంఘ సామగ్రి ఇవ్వడం లేదని సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. పట్టణ ప్రణాళిక విభాగంలో పని చేస్తున్న వెంకటేశ్వర్లును కమిషనర్ తొలగించారని, తిరిగి నియామకం చేపట్టాలని కోరారు.

యూరియా పంపిణీ నేడు

దువ్వూరు : మండలంలోని చింతకుంట, దువ్వూరు-2, నీలాపురం, జిల్లెల్ల, పెద్దజొన్నవరం, ఇడమడక సేవా కేంద్రం పరిధిలోని గ్రామాల రైతులకు బుధవారం యూరియా పంపిణీ చేయనున్నట్లు ఏవో అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. అవసరమైన రైతులు పాసుపుస్తకం తీసుకువచ్చి యూరియా తీసుకుపోవాలని తెలిపారు.

మూతపడి 18 ఏళ్లు.. తెరుచుకోవడానికి ఇంకెన్నాళ్లు

స్థానిక ముద్దనూరురోడ్డులో ఉన్న తాతిరెడ్డి నరసింహారెడ్డి మెమోరియల్ ఉద్యానం మూతపడి సుమారు 18 ఏళ్లు అవుతోంది. సాయంత్రపు వేళల్లో ప్రజలు సేదతీరాలన్నా, చిన్న పిల్లలు ఆడుకోవాలన్నా పట్టణంలో ఎలాంటి పార్కులు లేవు. ఉన్నది మూతపడడంతో స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కన ఈ పార్కును ప్రారంభించారు. ఏడాది పాటు పిల్లలు, పెద్దలతో ఉద్యానం కళకళలాడింది. ఆ తర్వాత మూతపడడంతో ఆట వస్తువులు కూడా దెబ్బతిన్నాయి. అధికారులు స్పందించి పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, జమ్మలమడుగు

పారని అలుగు.. ఇళ్ల ముంగిట మురుగు

సర్వాయపల్లెరోడ్డులోని గానుగవీధివాసులకు మురుగు కష్టాలు వెంటాడుతున్నాయి. పక్కనే ఎర్రచెరువు అలుగు వంక ఉన్నా ముందుకు వెళ్లే దారి లేక వీధిలో నిల్వ చేరాయి. తమ వీధిలోకి మురుగు చేరుతోందని స్థానికులు ఎక్కడికక్కడ అడ్డుకట్టలు వేశారు. ఫలితంగా రాకపోకలకు సమస్యగా మారింది. మూడు నెలలుగా సమస్య ఉత్పన్నం అవుతున్నా పుర అధికారుల చర్యలు కరవయ్యాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ వై.రంగస్వామి తెలిపారు. -న్యూస్‌టుడే, మైదుకూరు

నీటి వృథా.. తప్పని వ్యథ

తాగునీరందక పలు చోట్ల ప్రజలు అవస్థలు పడుతుంటే కొన్నిచోట్ల నీరు వృథా అవుతోంది. కొండాపురంలోని ఆర్అండ్ఆర్ కాలనీలో మోటారు నుంచి ఇళ్లకు ఇచ్చిన పైపులైను లీకేజీ అవుతోంది. దీంతో రహదారిపై నీరు పారుతుండటంతో దారి అంతా పాచిపట్టింది. దీంతో వాహనచోదకులు, పాదచారులు సైతం ఇబ్బంది పడుతున్నారు. వెంటనే పైపులైన్‌కు మరమ్మతులు చేసి, విలువైన జలాలు వృథా కాకుండా చర్యలు చేపట్టాలి. -న్యూస్‌టుడే, కొండాపురం

చెట్టంత నిర్లక్ష్యం

దువ్వూరు మండలం చల్లబసాయపల్లె సమీపంలో 2.133 టీఎంసీల సామర్థ్యం కలిగిన తెలుగుగంగలో భాగమైన ఒకటో ఉప జలాశయం రెగ్యులేటర్ ముందు, వెనుక భాగంలో సిమెంట్ గోడలపై రావిచెట్లు మొలకెత్తాయి. పెద్దబండలను సైతం చీల్చుకుని వెళ్లే చెట్టు వేర్లు సిమెంట్ గోడలను దెబ్బతీసే అవకాశం ఉంది. రెగ్యులేటర్ భద్రత దృష్ట్యా చెట్ల తొలగింపునకు అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. -న్యూస్‌టుడే, మైదుకూరు, దువ్వూరు

అడగలేవని.. అంత అలుసా

పశువుల దాహార్తి తీర్చేందుకు ఉపాధి పథకం ద్వారా నీటి తొట్టెలు నిర్మించినా నిర్వహణ కరవైంది. శుభ్రం చేయకుండానే నీటిని నింపుతున్నారు. దువ్వూరు మండలం గుడిపాడు వద్ద తొట్టెలోని నీటిపై పాచి తేలియాడుతూండగా 'న్యూస్‌టుడే' కంటపడింది. ఇందులోని నీరు పచ్చగా ఉన్నాయి. నెలల తరబడి శుభ్రం చేయక పోవడంతో ఈ పరిస్థితికి దారితీసిందని చెప్పకనే చెబుతోంది. నీటితొట్టెలను శుభ్రం చేసేలా పాలకవర్గాలు, పంచాయతీ అధికారులు దృష్టి సారించాల్సి ఉంది. -న్యూస్‌టుడే, మైదుకూరు, దువ్వూరు

పుస్తకాలను విడుదల చేస్తున్న డీన్ శ్రీనివాస ప్రసాదు, చిత్రంలో అధ్యాపకులు

గొర్రెల పెంపకంతో మెరుగైన జీవనోపాధి

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెల పెంపకం ద్వారా మెరుగైన జీవనోపాధులను సుస్థిరం, బలోపేతం చేసుకోవాలని ప్రభుత్వ పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ శ్రీనివాస ప్రసాదు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ కళాశాలలో గొర్రెల పెంపకం, ఆదాయ వనరులపై ఎస్సీ మహిళా రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆధునిక, శాస్త్రీయ పద్ధతుల్లో వీటి మాంసం, పాలు, ఉన్ని, తదితర అనుసంధానంగా మార్కెటింగ్‌లో విక్రయాలు ద్వారా రాబడి ఏవిధంగా వస్తుందో మార్గాలను వివరించారు. హెచ్‌వోడీ రమణారెడ్డి మాట్లాడుతూ పోషకాహారంగా గొర్రెలకు మేత, వ్యాధుల నిర్ధారణ, సంరక్షణ చర్యలను తెలిపారు. ఈ సందర్భంగా గొర్రెలు పెంపకంతో జీవనోపాధులపై ప్రచురితమైన పుస్తకాలను విడుదల చేసిన వాటిని మహిళా రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంతకాల సేకరణ చేపడుతున్న సీపీఐ నాయకులు

షెడ్ ఏర్పాటుకు సంతకాల సేకరణ

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్‌లోని 1, 2వ ప్లాట్‌ఫాంపై ప్రయాణికుల సౌకర్యార్థం షెడ్డు ఏర్పాటు చేసేందుకు మంగళవారం సీపీఐ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ వద్ద ప్రయాణికుల నుంచి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఒకటో ప్లాట్‌ఫాం తూర్పు వైపు, రెండో ప్లాట్‌ఫాంనకు షెడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. నంద్యాల, రేణిగుంట డెమో రైలు టాయిలెట్ల బాక్స్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోనే అధిక రాబడి ఉన్న ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్‌ను సౌకర్యాల కొరత వేధిస్తోందని తెలిపారు. వారం రోజుల పాటు సంతకాలు సేకరించి రైల్వే ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు వివరించారు. వెంకట్‌రెడ్డి, బహ్మంరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

లడ్డూ తయారీలో కల్తీ తేలినా బుకాయింపు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిన విషయాన్ని అప్పటి పాలక మండలి ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి ఒప్పుకున్నా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదురెడ్డి బుకాయించడం సరికాదని జనసేన నాయకులు సుంకర మురళి ఓ ప్రకటనలో విమర్శించారు. పెన్నా నది తీరంలోని వారాహి అమ్మవారి దేవాలయాన్ని అటవీ అధికారులు పడగొట్టిన విషయంలో రాచమల్లు పవన్‌కల్యాణ్‌పై అనవసర వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

రూ.33 లక్షలిస్తే.. రూ.50 లక్షలు జమ చేస్తామని మోసం

◆ డబ్బు సంచులు మార్చి.. మాయాజాలం ◆ ప్రొద్దుటూరులో మోసగాళ్ల ముఠా అరెస్టు

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: 'మీరు రూ.33 లక్షలు ఇస్తే చాలు.. మీ బ్యాంకు ఖాతాలో రూ.50 లక్షలు జమ చేస్తా'మని ఆ మోసగాళ్ల ముఠా నమ్మబలికింది. అది నిజమని నమ్మిన వ్యక్తిని ఆ ముఠా నిండా ముంచింది. రూ.33 లక్షలు తీసుకుని బెదిరించి పరారవగా మోసపోయినట్లు గుర్తించి బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. ఈ కేసులో ఏడాది తర్వాత ఐదుగురు నిందితులతో కూడిన మోసగాళ్ల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వివరాలను మంగళవారం రాత్రి ఏఎస్పీ విభుకృష్ణ తన కార్యాలయంలో వెల్లడించారు. ప్రొద్దుటూరు పట్టణం గోకుల్‌నగర్‌కు చెందిన ఆదిమూలం గంగప్రసాద్ మోసగాళ్ల ముఠాకు చిక్కి మోసపోయాడు. రూ.33 లక్షలు ఇస్తే రూ.50 లక్షలు ఇస్తామని చెప్పడంతో అదనంగా రూ.17 లక్షలు వస్తుందని ఆశపడిన ఆయన వారి సూచన మేరకు రూ.500 నోట్ల కట్టల బ్యాగును ముఠా వద్దకు తీసుకెళ్లారు. ఆ డబ్బు సంచిని తమ సూట్ కేసులో సర్దేశారు. ఎంతసేపైనా తన ఖాతాలో రూ.50 లక్షలు డబ్బులు జమ కాకపోవడంతో ముఠా సభ్యులను ఆయన ప్రశ్నించడంతో మీ డబ్బు మీరు తీసుకెళ్లండంటూ ముఠా సభ్యులు పథకం ప్రకారం ముందుగానే సూట్‌కేసులోని కింది వరుసలో తెల్లటి పేపర్లలో నింపిన అదే రంగు కలిగిన మరో బ్యాగును అతనికిచ్చి వెళ్లిపోయారు. బాధితుడు ఇంటికెళ్లి బ్యాగును పరిశీలించగా అందులో డబ్బుకు బదులు తెల్లటి పేపర్లు ఉండటంతో ఆందోళన చెందారు. తాను మోసపోయానని గ్రహించి ప్రొద్దుటూరు రెండో పట్టణ ఠాణా పోలీసులను ఆశ్రయించడంతో గతేడాది జనవరి 7న కేసు నమోదు చేశారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ప్రొద్దుటూరు ఏఎస్పీ విభుకృష్ణ

రూ.8.50 లక్షల నగదు స్వాధీనం... కేసులోని నిందితులు ప్రొద్దుటూరు పట్టణంలో తిరుగుతున్న పులివెందుల మండలం రంగాపురానికి చెందిన కొమ్మడ్డి గంగులయ్య, బెంగళూరులోని హుసనమరణహళ్లి ప్రాంతానికి చెందిన పఠాన్ సత్తార్ అలియాస్ బాషా, శ్రీకాకుళం జిల్లా రాజాం మండలం పుచ్చల్‌వీధికి చెందిన అంకం నాగేష్, హైదరాబాదు నగరం దిల్‌సుఖ్‌నగర్‌లోని శాలివాహన ప్రాంతానికి చెందిన గోపాల్‌రెడ్డి, నెల్లూరు జిల్లా అల్లూరు మండలం గాంధీ కాలనీకి చెందిన తిరుపతి పెంచలయ్యను అరెస్టు చేసి వారి నుంచి రూ.8.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో రెండో పట్టణ సీఐ వంశీనాథ్, ఎస్.ఐ రాఘవేంద్రరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

మైలవరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని మండల పరిషత్ అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ అధ్యక్షత వహించి మాట్లాడారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. విద్యుత్తు, వ్యవసాయ, విద్య, వైద్యం, రోడ్లు, ఆయా శాఖల అధికారులు సమస్యలు పరిష్కరించాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవోలు శివశంకర్‌రెడ్డి, బషీర్‌బాషా, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం

దువ్వూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వాసుపత్రుల్లో గర్భిణులు సురక్షిత ప్రసవాలు చేయించుకోవాలని వైద్యాధికారులు హేమలత, సురేష్ బాబు సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పరిధిలో ప్రసవాలు చేయించుకుంటే జనని సురక్ష, మాతృత్వ వందన యోజన తదితర ప్రోత్సాహకాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి రాజగోపాల్, విజయకుమారి పాల్గొన్నారు.

ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించాలి

మైదుకూరు, న్యూస్‌టుడే : జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు అనుసంధానంగా పంట, పిల్ల కాలువల నిర్మాణానికి బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించాలని రైతు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.వి.రమణ డిమాండు చేశారు. నీరున్నా పంట పొలాలకు నీరు అందలేదన్నారు. తెలుగుగంగతోపాటు మైలవరం, గండికోట, చిత్రావతి, వామికొండ, సర్వరాయసాగర్ ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించాలన్నారు.

మసీదులో రాజకీయ సన్మానం తగదు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక నజురుల్లా మసీదులోని నమాజ్ వేదిక ఉన్న పవిత్రమైన స్థలంలో తెదేపా నాయకులు ఏర్పాటు చేసిన రాజకీయ సన్మానంపై కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గ సమన్వయకర్త ఇర్ఫాన్ బాషా మండిపడ్డారు. మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర షేక్ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ ముక్తియార్‌తోపాటు తెదేపా నాయకులకు సన్మానం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పవిత్రమైన మసీదులను రాజకీయాలకు వేదికగా వినియోగించవద్దని స్పష్టం చేశారు. అంజుమన్ కమిటీ రాజకీయాలకు అతీతంగా స్వతంత్రంగా పని చేయాలన్నారు.

సుంకుసత్రం స్థలం వేలం రద్దు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో రామేశ్వరంలోని థర్మల్ విద్యుత్తు కేంద్రానికి వెళ్లే స్థలంలో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వాముల మఠం 1.75 సెంట్ల స్థలంలోని నిర్మాణాలను వేలంపాట వేయగా కొందరు తమ స్థలమని అడ్డుపడడంతో మంగళవారం నిలిపివేసినట్లు ఈవో శ్రీధర్ తెలిపారు. ఈ స్థలం సుంకు వెంకటసుబ్బయ్య సత్రానికి చెందినవని, దేవాదాయశాఖ రికార్డుల్లోనూ ఈ స్థలం ఉందనే సమాచారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తిరిగి వేలంపాట నిర్వహిస్తానన్నారు.

స్థలం ఆక్రమించారని ఫిర్యాదు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: స్థానిక కోట వీధి సచివాలయం పరిధిలో తనకు సంబంధించిన ఆరడుగుల స్థలాన్ని ఇద్దరు వ్యక్తులు ఆక్రమించారని బాధితురాలు షేక్ మహబూబ్‌బీ మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఏవో అక్బల్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్డీవో సాయిశ్రీని కలిసి సమస్యను విన్నవించుకున్నట్లు చెప్పారు.

వీరభద్రుడి హుండీ లెక్కింపు

చాపాడు, న్యూస్‌టుడే: అల్లాడుపల్లె వీరభద్రస్వామి ఆలయంలో హుండీ ఆదాయం రూ.8.59 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఛైర్మన్ పెరుగు వీరనారాయణయాదవ్ తెలిపారు. మంగళవారం ఆలయంలోని శాశ్వత హుండీలను లెక్కించారు. ఒక గ్రాము బంగారు, 416 గ్రాముల వెండి వస్తువులు భక్తులు సమర్పించారన్నారు.

నేటి నుంచి బైక్ జాతా

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం బుధవారం (నేడు) నుంచి మూడు రోజుల పాటు బైక్ జాతా నిర్వహిస్తున్నట్లు ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి తెలిపారు. కడప ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. ఉక్కు పరిశ్రమతోనే రాయలసీమ అభివృద్ధి సాధ్యమన్నారు. కడప-బెంగళూరు రైల్వేలైన్‌కు ఇప్పటికీ వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా పాలకుల నిర్లక్ష్యంతో పూర్తి కాలేదన్నారు.

అసంపూర్తి వీహెచ్‌సీలు ఎప్పటికో పూర్తి?

◆ గత వైకాపా ప్రభుత్వం నిధుల మళ్లింపుతో దుస్థితి ◆ టెండర్ల జారీ కాక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

నిర్మాణ దశల్లో ఉన్న 40 విలేజ్ హెల్త్ క్లీనిక్ (వీహెచ్‌సీ)ల పూర్తికి మంజూరైన రూ.4.95 కోట్లతో టెండరు ప్రక్రియకు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు జాప్యం చేస్తున్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) నిధులతో అసంపూర్తిగా వదిలేసిన ఆయా నిర్మాణాలు చేపట్టేందుకు గతేడాది నవంబరు 22న జిల్లా కలెక్టరు ఆమోదం తెలిపారు. కాని మూడు నెలల వ్యవధిలో టెండరు జారీ కాలేదు. నిర్మాణ దశల్లో ఉన్న 40 వీహెచ్‌సీలు మార్చిలోపు పూర్తిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత వైకాపా పాలనలో నిధులను మళ్లించడంతో గుత్తేదారులకు బిల్లుల చెల్లింపులు లేక అసంపూర్తిగా ఉన్న కట్టడాల్లో ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలతోపాటు అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. దీంతో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేసేందుకు ఆయుష్మాన్ ఆరోగ్య భవనాలను పూర్తి చేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేపడుతోంది. గతేడాది అక్టోబరులో వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్న వీహెచ్‌సీలకు సంబంధించి పీఆర్ ఇంజినీర్లు పంపిన ప్రతిపాదనలను కలెక్టరు ఆమోదించారు. ప్రొద్దుటూరు మండలంలో 11 వీహెచ్‌సీలు, కొండాపురం 8, రాజుపాళెం 4, జమ్మలమడుగు, ముద్దనూరు, బ్రహ్మంగారి మఠం వేర్వేరుగా 3, మైలవరం, ఎర్రగుంట్ల, కమలాపురంలో 2 చొప్పున, పెండ్లిమర్రి, పెద్దముడియం మండలాల్లో 1 చొప్పున ఆయా కట్టడాలను చేపడతారు.

కొత్తపల్లె-2లో అసంపూర్తి నిర్మాణం

ఈ విషయమై జమ్మలమడుగు పీఆర్ విభాగం ఈఈ రాఘవరెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా సాంకేతికపరంగా విధివిధానాలపై స్పష్టత లేక రూ.4.95 కోట్లతో టెండరు ప్రక్రియ జారీకాలేదన్నారు.

సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలను నిరసిస్తూ ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ మేరకు జమ్మలమడుగు ఐసీడీఎస్ సీడీపీవో జయమ్మకు సమ్మెకు సంబంధించిన నోటీసును మంగళవారం ఏఐటీయూసీ యూనియన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అందజేశారు.

ముద్దనూరు, న్యూస్‌టుడే: ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, అంగన్‌వాడీ వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మంగళవారం సమ్మె గోడ పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

ఐసీడీఎస్ సీడీపీవో జయమ్మకు నోటీసును అందజేస్తున్న ఏఐటీయూసీ యూనియన్ నాయకులు

ఉపాధి హామీ సామాజిక తనిఖీ నేడు

కొండాపురం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకంలో భాగంగా మండలంలో జరిగిన అభివృద్ధి పనులపై ఓపెన్ ఫోరాన్ని బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నాగప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ చేపట్టినట్లు తెలిపారు.

రాజశ్రీ 2వ అదనపు జిల్లా కోర్టు, ప్రొద్దుటూరు

G.W.O.P. No.48/2025

మల్లెల ఉమ్మాయి హఫ్స, వయస్సు 13 సంగలు, తండ్రి లేట్ మల్లెల కరీంసాహెబ్ @ కరీం, మైనర్, ముస్లిం, గార్డియన్ మదర్ పేరు మల్లెల ఆమీరున్, భర్త లేట్ మల్లెల కరీంసాహెబ్, వయస్సు 48 సంగలు, డి.నెం.25/19, మట్టి మసీదు వీధి, ప్రొద్దుటూరు, కడప జిల్లా. ...Petitioner

VS

Nil ...Respondent

పై కేసులో పిటీషనరు తన మైనరు కూతురు పై సున్న షెడ్యూలు దాఖలా ఆస్తిని అమ్ముటకై కోర్టు వారిని అనుమతి కోరుచూ పై కేసు దాఖలు చేసియున్నారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల 31.3.2026వ తేదీన ఉ॥ 10.30 గం॥లకు హాజరై ఆక్షేపణలు తెలుపగలరు.

షెడ్యూలు

కడప జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు టౌన్, మునిసిపాలిటీ ఏరియా, మార్కెట్ రోడ్డు (వీధి), వార్డు నెం.18, డి.నెం.23, అసైన్‌మెంట్ నెం.12722, టచ్‌డు రూఫ్ మిద్దె గల ఇందుకు గల దిశలు. **తూర్పు:** అలవల సుబ్బరాయుడు జాయింట్ వాల్, **పడమర:** పబ్లిక్ రస్తా, **దక్షిణం:** మాకం నరసింహులు మిద్దె జాయింట్ వాల్, **ఉత్తరం:** సగల సుబ్బరాయుడు మిద్దె జాయింట్ వాల్.

By Order of Court
Bandela Obulesu, Advocate, Proddatur,
Musthaq Ahammad, Advocate.

(c) eenadu

కడప

•కడప •పులివెందుల •కమలాపురం

ఎంపికైన విద్యార్థులతో వైవీయూ లలితకళల విభాగాధిపతి కోట మృత్యుంజయరావు

జాతీయ స్థాయి చిత్రకళా కార్యశాలకు ఎంపిక

మారుతీనగర్, న్యూస్‌టుడే: బెంగళూరులోని చాణక్య యూనివర్సిటీలో ఈ నెల 13 నుంచి 28వ తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి సంప్రదాయ చిత్రకళా వర్క్‌షాప్‌నకు లలిత కళా విభాగం బీఎఫ్‌ఏ విద్యార్థులు ఎంపికైనట్లు విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు తెలిపారు. జాతీయ స్థాయి పెయింటింగ్ వర్క్‌షాప్‌నకు ఎంపికైన విద్యార్థులు లావణ్య, గీతాంజలి, వెంకటకార్తీక్, ధనుంజయలను వైవీయూ వీసీ ఆచార్య రాజశేఖర్, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాస్, ఫైన్ ఆర్ట్స్ విభాగం అధ్యాపకులు వెంటేష్, చినరాయుడు, ఈరప్ప, వాసవి, చంటి, సూరిలను ఆయన అభినందించారు.

మాట్లాడుతున్న జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ

కేంద్రీయ విద్యాలయంలో ప్రేరణ ఉత్సవం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: నగరంలోని పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయంలో ప్రేరణ మహోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా జడ్పీ సీఈవో ఓబులమ్మ హాజరై విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, నైతిక విలువల గురించి వివరించారు. చదువుతో పాటు వినూత్న కార్యక్రమాల్లో పాల్గొని తమలోని సృజనాత్మకతను వెలికితీయాలని ఆమె సూచించారు. అనంతరం విద్యార్థులకు పలు అంశాలపై ఉపాధ్యాయులు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

అపారిశుద్ధ్యం తలెత్తకుండా చర్యలు

సిబ్బందికి సూచనలిస్తున్న డీపీవో రాజ్యలక్ష్మి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: మహా శివరాత్రిని పురస్కరించుకుని శైవ క్షేత్రాల వద్ద ఎక్కడ అపారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చూడాలని జిల్లా పంచాయతీ అధికారిణి గండికోట రాజ్యలక్ష్మి ఆదేశించారు. ఈ మేరకు డీపీవో కార్యాలయంలో సిబ్బందితో ఆమె మంగళవారం సమావేశమయ్యారు. ఇటీవల ఇస్తేమా కార్యక్రమంలో ఎక్కడా అపారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా సిబ్బంది చక్కగా పనిచేశారని.. అలాగే మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో అదే స్ఫూర్తితో నిర్వహించాలన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయ పరిపాలనాధికారి ఖాదర్‌బాషా, డీఎల్‌పీవోలు మస్తాన్‌వలి, బాస్కర్, నూర్జహాన్, డిప్యూటీ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

రహదారులు అస్తవ్యస్తం

రాకపోకలకు సతమతం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: నగరంలోని వీధులు, శివారు ప్రాంతాల్లోని రహదారులు, మురుగు కాలువలు దయనీయంగా మారాయి. దాంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పన్నులు వసూలు చేస్తున్న అధికారులు.. వాటి మరమ్మతు దిశగా చర్యలు తీసుకోకపోవడంతో దుస్థితి కొనసాగుతోంది. ఉన్నతాధికారులైన దృష్టి సారించాల్సి ఉంది.

ఇదీ పరిస్థితి: కడప నగరంలో 50 డివిజన్లు ఉన్నాయి. వీటిల్లో ప్రధాన రహదారులు తప్పా, మిగిలినవన్నీ అధ్వానంగా ఉన్నాయి. కడప పాత బస్టాండులోని పాతపాలెం పెట్రోలు బంకు ఎదుట ఉన్న రహదారి మొత్తం గుంతలతో రాకపోకలకు కష్టంగా మారింది. కొన్ని నెలలుగా సమస్య నెలకొన్నా.. అధికారులు మాత్రం మరమ్మతులు చేయడం లేదు. నగర నడిబొడ్డునే ఈ దుస్థితి ఉండటంతో ప్రజలు పెదవివిరుస్తున్నారు.

● ఎన్జీవో కాలనీలోని మసీదు వద్ద ఇటీవల వరద కాలువను నిర్మించారు. సరిగా ఏర్పాటు చేయకపోవడంతో రోడ్డు పక్కనే పెద్ద గుంత పడింది. రాత్రి వేళల్లో వాహనదారులు గుర్తించక ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ఎన్జీవో కాలనీ, రవీంద్రనగర్‌లోని మక్కా మసీదు వద్ద సిమెంటు రహదారులు ధ్వంసమయ్యాయి. అలాగే మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. శివారు ప్రాంతాల పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

ఎన్జీవో కాలనీలో రోడ్డు పక్కన మొలిచిన మొక్కలు

భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలు

ఆలయంలో సామూహిక పూజలు చేస్తున్న భక్తులు

మారుతీనగర్(కడప), న్యూస్‌టుడే: కడప నగరం బిల్టప్ సమీపంలోని విజయదుర్గాదేవి ఆలయంలో రాహు కాల పూజలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని తెల్లవారు జాము నుంచి ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. వేదమంత్రాల మధ్య పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయంలో సామూహికంగా రాహుకాల పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
కడప: 8008573428, 8074174832
పులివెందుల : 8008573466
కమలాపురం : 8008573475

? : పాత కడప నుంచి బైపాస్‌కు వెళ్లే మార్గంలో రోడ్డుపైనే మురుగుపారుతోంది. దీంతో వాహనదారులు జారి ప్రమాదాల బారిన పడుతున్నారు. - పుల్లయ్య, స్థానికుడు

☑ : పారిశుద్ధ్య కార్మికులను పంపించి తగు చర్యలు తీసుకుంటాం. - రాకేష్, అదనపు కమిషనర్, నగరపాలక సంస్థ

- న్యూస్‌టుడే, జిల్లా సచివాలయం

? : విశ్వనాథపురం నుంచి అంగడివీధికి వెళ్లేమార్గంలో ఉన్న కాలువల్లో మురుగు తీయడంలేదు. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి దుర్వాసన వస్తోంది. - లక్ష్మీకల్పన, స్థానికురాలు

☑ : పారిశుద్ధ్య కార్మికులను పంపించి శుభ్రం చేయిస్తాం. - రాకేష్, అదనపు కమిషనర్, నగరపాలక సంస్థ, కడప

- న్యూస్‌టుడే, అరవిందనగర్ (కడప)

పంట మార్పిడితో తెగుళ్ల నివారణ

తమలపాకుల తోటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: పంట మార్పిడితో తెగుళ్లను నివారించవచ్చని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఉద్యాన అధికారులు తెలిపారు. మండలంలోని కొలుములపల్లెలో మంగళవారం తమలపాకుల తోటలను వారు పరిశీలించి.. రైతులకు పలు సూచనలు చేశారు. ఒకే పంట వేస్తుండటం వల్ల తెగుళ్లు ఎక్కువగా వస్తాయని వివరించారు. పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. కేవీకే శాస్త్రవేత్త మానస, ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి బైక్ జాతా

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం బుధవారం (నేడు) నుంచి మూడు రోజుల పాటు బైక్ జాతా నిర్వహిస్తున్నట్లు ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి తెలిపారు. కడప ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. ఉక్కు పరిశ్రమతోనే రాయలసీమ అభివృద్ధి సాధ్యమన్నారు. కడప-బెంగళూరు రైల్వేలైన్‌కు ఇప్పటికీ వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా పాలకుల నిర్లక్ష్యంతో పూర్తి కాలేదన్నారు. పీపీపీ విధానం ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ వారికి ఇవ్వడాన్ని ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసుయాదవ్, ఓబయ్య, ప్రతాప్‌రెడ్డి, అంకన్న, శ్రీనివాసులు, సూర్యవంశీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, చిత్రంలో నాయకులు

రిలే దీక్షలకు న్యాయవాదుల సంఘీభావం

మారుతీనగర్, న్యూస్‌టుడే: ఎర్రముక్కపల్లెలో ఇటీవల చట్ట విరుద్ధంగా ఓ ఇంటిని కూల్చిన దుండగులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ నాగభూషణం, పలువురు న్యాయవాదులు కోరారు. ఘటనా స్థలాన్ని మంగళవారం పరిశీలించి బాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు వారు సంఘీభావం తెలిపారు. కూటమి ప్రభుత్వంలో బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతోందన్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష, దళిత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ నాగభూషణం

ధర్నా జయప్రదానికి పిలుపు

చక్రాయపేట(వేంపల్లె), న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ఈ విషయమై 13న కలెక్టరేట్ వద్ద చేపట్టే నిరసనను జయప్రదం చేయాలని ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్‌రెడ్డి అన్నారు. వేంపల్లె బాలికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఒక డీఏను మాత్రమే అమలు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకొందని విమర్శించారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న సంగమేశ్వర్‌రెడ్డి

ఆరుగాలం శ్రమ.. జీవాలకు మేతగా

ఆరుగాలం కష్టపడి సాగు చేసిన నువ్వు పంటకు చీడపీడలు ఆశించాయి. మంచి దిగుబడులు వచ్చినా మార్కెట్‌లో విక్రయించడానికి నోచుకోలేదు. వినియోగానికి పనికి రాలేదు. దీంతో గొందిపల్లె చెందిన రైతు ఈశ్వర్‌రెడ్డి పంటను పొలంలోనే వదిలేశారు. దీంతో మంగళవారం జీవాలకు ఆహారమైంది. - న్యూస్‌టుడే, వేముల

రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తికి డిమాండ్

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని విశ్వనాథపురం రైల్వే అండర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. విశ్వనాథపురంలో సీపీఎం నగర కార్యదర్శి రామమోహన్ అధ్యక్షతన మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. భూమి పూజ చేసి ఏడాది కావస్తున్నా.. పనులు మాత్రం ప్రారంభించ లేదని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రమణయ్య, జిల్లా కార్యదర్శి చంద్ర, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలీ, అధ్యక్షుడు గౌస్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న అఖిలపక్ష నేతలు

సురక్షిత అంతర్జాల వినియోగంపై అవగాహన

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: కడప కలెక్టరేట్‌లో మంగళవారం నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ కేంద్రం జిల్లా సమాచార అధికారి ఎం.రవిశంకర్ ఆధ్వర్యంలో ఇంటర్నెట్ భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ట్రిపుల్ ఐటీ, ఇడుపులపాయకు చెందిన డీన్ డాక్టర్ రత్నకుమారి హాజరై సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై సూచనలు చేశారు.

కార్మిక చట్టాలు రద్దు చేయాలని డిమాండ్

మారుతీనగర్, న్యూస్‌టుడే: కేంద్రం ప్రవేశ పెట్టిన కొత్త కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని.. ఈ నెల 12న జాతీయ కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెను అఖిల భారత అభ్యుదయ వేదిక సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలుపుతుందని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హైదరవలి, గంగా సురేష్ తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కొత్త చట్టాలను రద్దు చేసి పాత చట్టాలను కొనసాగించాలన్నారు.

దివ్యాంగులకు సహకారం అవసరం

పులివెందుల, న్యూస్‌టుడే: దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ సహకారం అందించడం అలవాటు చేసుకోవాలని పులివెందులకు చెందిన దాత నారాయణరెడ్డి అన్నారు. స్థానిక వికలాంగుల నెట్‌వర్క్ కార్యాలయంలో కంభం తులశమ్మ వర్ధంతి సందర్భంగా 25 మంది దివ్యాంగులకు శీతల నీటి క్యాన్లను మంగళవారం పంపిణీ చేశారు. వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథ రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులు ప్రైవేట్‌కు అప్పగిస్తే ఊరుకోం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప నగరంలో ప్రభుత్వానికి చెందిన నేక్‌నామ్ కళాక్షేత్రం, అంబేద్కర్ భవన్, వైఎస్సార్ ఆడిటోరియం, పాతమున్సిపాలిటీలను ప్రైవేట్ వారికి అప్పగిస్తే చూస్తూ ఊరుకోమని మైనార్టీ హక్కుల పోరం రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరి హెచ్చరించారు. కడప ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తక్షణం రద్దు చేయాలని డిమాండు చేశారు. ప్రజాసంఘాల నాయకులు రాము, అయ్యవారయ్య, రమణయ్య, శ్రీకృష్ణ, సత్తార్, ఎస్వీ. రమణ, జాకీర్ పాల్గొన్నారు.

కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరికి గాయాలైన ఘటన మండల పరిధి పులివెందుల, కడప ప్రధాన రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు పాత సంగటిపల్లె ఎస్సీ కాలనీకి చెందిన మురళి, నాగయ్య సాయంత్రం స్థానిక బస్టాండ్ వద్ద బైక్‌పై రోడ్డు దాటుతున్నారు. ఈ క్రమంలో పులివెందుల నుంచి కడప వెళ్తున్న ఇన్నోవా కారు ఢీకొంది.

మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పుట్టిన రోజు వేడుకలు

పులివెందుల నియోజకవర్గ తెదేపా బాధ్యుడు, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి జన్మదినం సందర్భంగా మంగళవారం తెదేపా శ్రేణులు వేడుకలు నిర్వహించారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు జరిగాయి. పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని రవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. పులివెందులలో ఏర్పాటు చేసిన శిబిరాల్లో ఆయన పాల్గొని ప్రారంభించారు. నగరిగుట్టకు చెందిన వైకాపా కార్యకర్తలను కండువా కప్పి తెదేపాలోకి ఆహ్వానించారు. జడ్పీటీసీ లతారెడ్డి, రాష్ట్ర తెదేపా కార్యదర్శి తూగుట్ల మధుసూదన్‌రెడ్డి, కడప పార్లమెంటరీ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పులివెందుల, చక్రాయపేట,(వేంపల్లె), సింహాద్రిపురం, లింగాల

బీటెక్ రవి దంపతులను సత్కరిస్తున్న కడప పార్లమెంటరీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్‌రెడ్డి

వేంపల్లెలో రక్తదానం చేస్తున్న తెదేపా నాయకులు

ఉత్సాహంగా ఎడ్ల బల ప్రదర్శన

లింగాల, న్యూస్‌టుడే: లింగాలలో మంగళవారం నిర్వహించిన ఎడ్ల బలప్రదర్శన ఆకట్టుకుంది. ఈ పోటీల్లో కల్లూరుకు చెందిన పెరుమాళ్ల శివకృష్ణయాదవ్‌కు చెందిన వృషభాలు ఎక్కువ దూరం బండను లాగి మొదటి స్థానంలో నిలిచాయి. చౌటపల్లెకు చెందిన చంద్రశేఖరరెడ్డి ఎద్దు ద్వితీయ, నంద్యాల జిల్లా రామాంజనేయులుకు చెందిన ఎద్దు తృతీయ స్థానాలను దక్కించుకున్నాయి. విజేతలకు పార్నపల్లెకు చెందిన తెదేపా నాయకులు జొన్నలగడ్డ ధనుంజయ నాయుడు, దేవిరెడ్డి సంజీవరెడ్డి, తుమ్మలూరు గంగాధర్‌లు నగదు బహుమతులు అందజేశారు.

పెద్దదర్గాలో తెదేపా నేతల ప్రార్థనలు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: నగరంలోని పెద్ద దర్గాలో తెదేపా నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నూతన కమిటీలో ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ నజీముద్దీన్ నేతృత్వంలో పలువురు ముస్లిం ప్రతినిధులు మంగళవారం దర్గాను సందర్శించారు. అనంతరం పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు. నాయకులు ఖాదర్ బాషా, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

వీరబల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు ఎం.చంద్రానాయక్(50) మంగళవారం సాయంత్రం గుండె పోటుతో మృతి చెందారు. ఆయన స్వగ్రామం కడప. ఈయన గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. చంద్రానాయక్ మృతికి ఎంఈవో కృష్ణయ్య, ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

ఆల్మట్టి ఎత్తు పెంచితే ఆంధ్రులకు తీవ్ర అన్యాయం

చక్రాయపేట,(వేంపల్లె), న్యూస్‌టుడే: కర్ణాటక ప్రభుత్వం కృష్ణానది మీద నిర్మించిన ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచితే రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచేందుకు అక్కడి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

పుష్పగిరిలో బలి, వామన కుడ్య శిల్పం

వల్లూరు, న్యూస్‌టుడే: పుష్పగిరి చెన్నకేశవస్వామి ఆలయ గోడలపై బలిచక్రవర్తి వామనుడికి దానమిస్తున్న అద్భుతమైన కుడ్యశిల్పాన్ని శిల్పారులు అద్భుతంగా రూపొందించారని చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ మంగళవారం తెలిపారు. ఈ కుడ్య శిల్పంలో ఆనాటి ఆచారానికి, వాగ్దానానికి నీటిని ఉపయోగించేవారని తెలిపుతోందని వివరించారు. బలిచక్రవర్తి దానం, వామన అవతార ఘట్టం ఆవిష్కృతమైందని వెల్లడించారు.

రైతులకు అందుబాటులో యూరియా

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: రబీ సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని కడప డివిజన్ ఏడీ లక్ష్మీమాధవి తెలిపారు. మాచునూరులో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. మోతాదుకు మించి యూరియా వాడకూడదని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా అధికంగా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 50 మెట్రిక్ టన్నుల యూరియా బుధవారం వెల్లటూరు, పెండ్లిమర్రి, కొండూరు, నందిమండలం ఆర్ఎస్‌కేలకు పంపిణీ చేయనున్నట్లు ఏవో అరవింద్ నాయక్ తెలిపారు. రైతులు సంబంధిత ధ్రువపత్రాలతో వెళ్లి తీసుకోవచ్చని సూచించారు.

22 నుంచి జిల్లా మహాసభలు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప నగరంలో ఈ నెల 22, 23, 24 తేదీల్లో నిర్వహిస్తున్న ఏఐటీయూసీ 10వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, అధ్యక్షులు వేణుగోపాల్‌లు పిలుపునిచ్చారు. కడప ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మహాసభలకు సంబంధించి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. పారిశ్రామికవేత్తలకు రూ.లక్షల కోట్లు దోచిపెడుతోందని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వెంకటశివ, ఏఐటీయూసీ జిల్లా ఉప కార్యదర్శి బాదుల్లా ఉన్నారు.

విద్యుత్తు తీగల చోరీ

పులివెందుల, న్యూస్‌టుడే: పొలాల్లోని మోటారు తీగల చోరీ ఘటన మండలంలోని నల్లపురెడ్డిపల్లెలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల మేరకు గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి, లక్ష్మినారాయణరెడ్డికు చెందిన తోటల్లో పలువురు తీగలు దొంగిలించుకెళ్లారు. ఈ మేరకు వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

భవిష్యత్తు లక్ష్యాలపై అవగాహన తప్పనిసరి

చక్రాయపేట,(వేంపల్లె), న్యూస్‌టుడే: భవిష్యత్తు లక్ష్యాలపై విద్యార్థులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. ఆర్కే వ్యాలీలో ఇంజినీరింగ్ విద్యార్థులకు మంగళవారం అంతర్జాతీయ అవగాహన సదస్సు నిర్వహించారు. దక్షిణ కొరియాలోని విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విదేశీ విద్య, ఉద్యోగాలకు సంబంధించి పరీక్షల విభాగపు అధికారి కోనప్ప మాట్లాడారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

బిల్టప్, కడప న్యూస్‌టుడే: మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలని మత్స్య సహకార సంఘాల సమాఖ్య ఛైర్మన్ యాటగిరి రాంప్రసాద్ అధికారులకు సూచించారు. కడపలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చేపల మార్కెట్, మత్స్యకారుల సమస్యలతో పాటు తదితర అంశాలపై చేపట్టాల్సిన ప్రత్యేక కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో డీడీ రవికుమార్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, నాగరాజు, ఎఫ్‌డీవో బాలరాజు పాల్గొన్నారు.

అధికారితో చర్చిస్తున్న మత్స్యశాఖ ఛైర్మన్ యాటగిరి రాంప్రసాద్

పరిరక్షణ యాత్ర విజయవంతానికి వినతి

వేముల, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ బాధ్యుడు ధ్రువకుమార్‌రెడ్డి కోరారు. మండలంలోని గొల్లగూడూరు, చాగలేరు గ్రామాల్లో మంగళవారం పర్యటించి కూలీలతో మాట్లాడారు. ఈ పథకాన్ని మార్పుచేసి కూలీల కడుపు కొట్టేందుకు భాజపా ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆరోపించారు. పరిరక్షణ యాత్రలో భాగంగా ఈనెల 14న పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ కడపకు వస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున కూలీలు, కార్యకర్తలు పాల్గొనాలని వివరించారు.

రైతులు సాంకేతికత ఉపయోగించుకోవాలి

రైతులతో మాట్లాడుతున్న జిల్లా ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వరరెడ్డి

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతులకు రాయితీపై సూక్ష్మనీటి పరికరాలు అందిస్తోందని రైతులు ఉపయోగించుకోవాలని ఏపీఎంఐపీ జిల్లా ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఉద్యాన అధికారి మధుమల్లేశ్వరరెడ్డితో హిమకుంట్లలోని అరటి తోటలను మంగళవారం పరిశీలించారు. ధరల వివరాలను అడిగి తెలుసుకొన్నారు.

IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA
I.P. No. 1 / 2026

Shanivaram Subba Reddy, S/o S.Mohan Reddy, Aged about 29 years, residing at D.No 38/6161-78, Journalist Colony, Ramanjineyapuram, Kadapa. ... **Petitioner**

V/s

1. Peddireddy Rama Mohan Reddy, S/o P.Yarrapa Reddy. Aged about 59 years, business, residing at D.No. 1/92B, K.C. Agraharam, Kitchambapuram, Kadapa.
2. Nimmakayala Lakshmi Devi, W/o N. Bala Gangi Reddy, aged about 52 years, business, Residing at D.No 2/27, Isuka Palle, Hawaldaripeta, Pendlimarri Mandal, Kadapa.
3. ICICI Bank Limited, A Banking Company incorporated under the Companies Act, having its Registered Office at ICICI Bank Towers, Bandra–Kurla Complex, Bandra (East), Mumbai – 400051, Carrying on business through its branches, Represented by its Authorized Officer / ICICI Credit Card Division.
4. Slice Small Financial Bank Limited app, 1st and 3rd Floor, fortune central, Basistha Road, Basisthapur Bye Lane No.3, Beltola, Kamrup,Guwahati-Assam. ... **Respondents**

GENERAL PUBLIC NOTICE

The above-named petitioner/Debtor filed the above I.P. No. 1/2026 against the respondents to declare him as an insolvent and to discharge him from A schedule liabilities and also for other reliefs. If the respondents or any other persons are having objections appear before the above-named Court on **26.02.2026** at about 10-30 A.M. either in person or through your authorized counsel. Failing which the matter will be decided as exparte.

Jinka Nagamuni, Advocate, D. No 48/315, Ravindra Nagar, Kadapa.

(c) eenadu